The Hindu Philosophy of Life, Ethics and Religion.

ఓం తత్సత్

శ్రీమద్భగవద్గీతారహస్యము

అను

కర్మయోగశాస్త్రము

గీతాయొక్క బహిరంగపరీక్షణమును, మూలసంస్కృతశ్లోకములును, అర్థమును నిర్ణయించు టిప్పణములును, పాశ్చాత్త్యులయొక్కయు, హైందవుల ప్రయొక్కయు మతములను పోల్చిచూచుట మొదలగు వానితోఁ గూడినది.

మహారాష్ట్ర భాషయందు

లోకమాన్య శ్రీ బాలగంగాధర తిలక కృతము.

తెనాలి సంస్కృతకాలేజి ప్రధానోపాధ్యాయుఁడగు

నోరి. సుబ్రహ్మణ్యశాస్త్రిచే ఆంధ్రీకృతము.

శ్లో. తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర,
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః.

గీతాయు. 3. ౧౯.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

పునహా:

కేసరి ఆఫీసు వారిచే

ప్రకటితము.

క్రీ. శ. 1918. శాలివాహన శకము కాళయుక్తి సంవత్సరము.

PRINTED BY

V. RAMASWAMY SASTRULU & SONS,

AT THE 'VAVILLA' PRESS, TONDIARPET, MADRAS.—1918.

FIRST EDITION.—4000 COPIES.

అథ గ్రంథకర్తృసమర్పణమ్.

శ్లో. శ్రీగీతార్థః క్వ గంభీరః వ్యాఖ్యాతః కవిభిః పురా,
ఆచార్యైర్యశ్చ బహుధా క్వ మేఽల్ప విషయామతిః.

తథాపి చాపలాదస్మి వక్తుం తం పునరుద్యతః,
శాస్త్రార్థాన్ సంముఖీకృత్య ప్రత్నాన్ నవ్యైః సహోచితైః.

తమార్యాః శ్రోతుమర్హంతి కార్యాకార్య-దిదృక్షవః,
ఏవం విజ్ఞాప్య సుజనాన్ కాళిదాసాక్షరైః ప్రియైః.

బాలో గంగాధరశ్చాఽహం తిలకాన్వయజో ద్విజః,
మహారాష్ట్రే పుణ్యపురే వసన్ శాండిల్యగోత్రభృత్.

శాకే మున్యగ్ని వసుభూ-సంమితే శాలివాహనే,
అనుసృత్య సతాం మార్గం స్మరంశ్చాపి వచో † హరేః.

సమర్పయే గ్రంథమిమం శ్రీశాయ జనతాత్మనే,
అనేన ప్రీయతాం దేవో భగవాన్ పురుషః పరః.

† యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్,
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణమ్.
గీతాసు. ౯. ౨౭.



లోకమాన్య శ్రీ బాలగంగాధరతిలకగారి

సంగ్రహజీవనచరిత్రము.

ఏమహానీయుఁడు దొరతనమువారి బిరుదు లైహికాముష్మికసాధనములని భ్రమనొందక "లోకమాన్యుఁడ"ను ప్రజలిచ్చినబిరుదుచే జగద్విఖ్యాతిఁ గాంచెనో, ఏమహామహుఁడు దేశోద్ధరణమునకై కంకణముఁ గట్టుకొన్నవారికెల్లరకును మకుటప్రాయుఁడై సత్యాసక్తియందు హరిశ్చంద్రునిపగిది కడుఁ బాములఁ బడియును సత్యమును స్థాపించుచుండెనో, ఏమహాయశుఁడు భారతమాతృపుత్రులకెల్ల గురుస్థానము నలంకరించి రాజకీయ సాంఘిక విషయములందువలెనే, హిందూమత విషయములలో నైతము కృషిఁజేయుచు హిందూమతమునకు నూతనోజ్జీవమును గలిగించుచుండెనో, ఏమహామహుని పాదరజము సోకినంతనే సర్వపీడాపరిహారమగునని యాతమల్ ప్రాంతములందలి మహారాష్ట్రజనులు భావించుచుండిరో, ఏసద్గుణసంపన్ను నాంధ్రులు "భగవాన్ తిలక" యని పేర్కొనసాగిరో యా 'లోకమాన్యబాలగంగాధరతిలక' ధీవరుని పావనచరిత్రమును సంగ్రహముగ నెఱుఁగుట మహాభాగ్యము కదా!

మహారాష్ట్రమున రాజ్యమేలిన పేష్వాలును, నానాఫడ్నీస్, రాస్తే, గోపాలకృష్ణగోఖలే మొదలగుజగద్విఖ్యాతపురుషులెల్లరును కొంకణస్థ (అనఁగా: సహ్యాద్రిపర్వతములకును— (Western Ghauts) అరబ్బీసముద్రమునకును మధ్యనుండుదేశములోని) చిత్పవనబ్రాహ్మణులు. అట్టి పేరొందిన బ్రాహ్మణవంశస్థుఁడగు గంగాధరరామచంద్రతిలక (తిలకయను గృహనామముగల రామచంద్రరావుగారి కొమరుఁడగు గంగాధరరావు) అనువారు మహారాష్ట్రదేశములోని రత్నగిరి యను పట్టణమున నొకపాఠశాలలోఁ బ్రధానోపాధ్యాయులుగ నుండిరి. వీరిభార్య పార్వతీబాయి యను సతీమణి. ఈదంపతులు లొకకొమరుని ముప్పురుకొమార్తెలనుఁ బడసిరి. ఈకొమరుఁడే మనయిప్పటి కథానాయకుఁడగు బాలగంగాధరతిలక. వీరు శాలివాహనశకము సం ౧౭౭౮కి సరియగు రాక్షససంవత్సర ఆషాఢబహుళ ౬ షష్ఠి బుధవారము (క్రీ. శ 1856 సం. జూలై 23.) శుభలగ్నమున జననమందిరి. వీరికి బల్వంతరావు (లేక బాలగంగాధరతిలక) యని నామకరణముఁజేసిరి. బల్వంతరావు

గారికి పదేండ్లగునాటికి వారితల్లియగు పార్వతీబాయియు, వారిపదునాఱవయేట తండ్రి గంగాధరరావును కీర్తిశేషులైరి. గంగాధరరావు సదాచారసంపన్నుఁడగు పండితుఁడు. తనకొమరుఁడగు బల్వంతరావునకుఁ జిన్నతనమునుండి సద్విద్యాబుద్ధులు దగురీతిఁ గఱపుచుండెను. అందుచే బల్వంతరావు తనపదునైదవయేట హూణభాషలో ప్రవేశపరీక్షయం దుత్తీర్ణుఁడయ్యెను. మరుసటిసంవత్సరముననే పితృవియోగమాయెను. ద్రవ్యోపపత్తికిఁ గొఱతిలేమిచే నాంగ్లపాఠశాలయందుఁ జదువుచు క్రీ.శ ౧౮౭౭వ సంవత్సరమున బి. యే పట్టపరీక్ష నిచ్చెను. పిదప మూఁడేండ్లకు నుత్తమన్యాయవాదిపరీక్ష(యల్.యల్.బీ) యందును గృతార్థులైరి. కుశాగ్రబుద్ధియగు బల్వంతరావునకు దేశాభిమాన ముగ్గుపాలతోనే పోయఁబడినది. అది యాతరుణమున నాతనిని కార్యరూపముగఁ జూపఁ బ్రేరేపింపఁజొచ్చెను. అగర్కార్, విష్ణుశాస్త్రి, చిప్లంకార్, నామజోషి మున్నగు దేశాభిమానులతో నిప్పుడు మైత్రి కుదిరెను. ౧౮౮౦ సంవత్సరమున బల్వంతరావు, నూతనాంగ్లపాఠశాల నొకదానిం బ్రతిష్ఠించి దానియభివృద్ధికై రేయుంబవల్లు తదేకనిష్ఠతోఁ బనిఁజేయుచుండెను. పాఠశాలాభివృద్ధి కడుఁదృప్తికరముగ నుండెను. కావున తగుప్రయత్నపూర్వకముగ నొకకళాశాల (The Fergusson College) ను ౧౮౮౫వ సంవత్సరమున స్థాపించి వీరందఱందు పాధ్యాయులుగ నుండిరి. బాలగంగాధర తిలకుగారు గణితశాస్త్రమును, ప్రకృతిరసాయనశాస్త్రాదులను, సంస్కృతమునుఁ గూడ బోధించుచుండెను. వేతనమునకై పాటుపడు సామాన్యపుటుపాధ్యాయుల వలెగాక, వీ రనేకవిశేషాంశములను బోధించుచుండుటచే వీరియెడ విద్యార్థులపరిమితానురాగముతో మెలఁగెడువారు. "కళాశాలలో సంస్కృతమును బోధించునంతటి పాండిత్య మీమహనీయున కెట్లుకలిగెను? ఏగురువునొద్ద వీరుపదేశము నొందిరను ప్రశ్నలు సహజముగఁ బొడమునుగాని గురుముఖమున నభ్యసింపకయే వీరు స్వయముగ వేదములను, షడ్దర్శనములను కరతలామలకముగఁ జేసికొనిరి. ఇట్టి ధీమంతునెడల యనురాగము జనింపనివా రుందురా?

వీరిచే స్థాపితమైన పైకళాశాల దొరతనమువారివలన నెట్టి యుపకారమును బొందకయే, యీదేశమునకుఁ బ్రతిష్ఠ నార్జింపవలయునని యిమ్మహనీయుల యాశయము. కాని అగర్కారు మొదలగుసహకారులు భిన్నాభిప్రాయులగుటంజేసి, దినదినాభివృద్ధిఁ గాంచుచున్నకళాశాలాధ్యక్షులలో భిన్నాభిప్రాయములును, తన్మూలములగు వైషమ్యములును బొడమసూచనలు గన్పట్టెను. అట్టియెడ వీరయుక్తప్రతిష్ఠాపన మంతరించు ననుభీతివలనను, మఱికొన్ని కారణములవలనను, తన

మనస్సాక్షికి విరుద్ధముగఁ జరింపనివాఁడగుటచే, వీరాకళాశాలతోఁ దనకుగల సంబంధమును ౧౮౯౧ వ సంవత్సరములో వదలుకొనిరి. ఇందువలన నుభయపక్షములవారికిని వాదములు హెచ్చినవి. ప్రతికక్షులలోని అగర్కారుగారు "కేసరి" యనుపత్రికను, తిలకుగారు "మహారాష్ట్ర" యనుపత్రికను స్థాపించి వాదప్రతివాదములను జరుపసాగిరి. పిదప కొన్నినాళ్లకిరుపక్షములవారును సంపూర్ణ దేశాభిమాననిరతులు గావున నొకరినొకరు నిందించుటను మాని మరల మిత్రులైరి. వీరిరువురు కొల్లాపురపుమహారాజగు శివాజీరావు (Shivaji Row) బహద్దర్‌గారి విషయములోఁ దమపత్రికలయందు తీవ్రచర్చను జరిపిరని దండాధ్యక్షుఁడు (Magistrate) వీరిరువురను నేరస్థులఁ జేసి ౧౦౦ దినములు కారాగారమున నుండునట్లు విధించెను. అటుపిదప వీరిరువురకును సాంఘికమతవిషయములలో భిన్నాభిప్రాయములు బొడమినందున అగర్కారు కేసరిపత్రికను విడనాడి 'సుధారక్" అనుపత్రిక నారంభించిరి. పండితపక్షపాతియగు తిలకుగారు కేసరి పత్రికనుసైతము స్వీకరించి నడుపుచుండిరి.

ఇట్టిస్థితిలో నిండియాదేశపు శాసననిర్మాణసభలో "అంగీకారవయస్సు చట్టము"(Age of Consent Bill)విషయమై చర్చయొకటి ప్రారంభమాయెను. అది హిందువుల సాంఘికమతవిషయకమైనది. "దొరతనమువా రిట్టివిషయములలో నెట్టిబదనామిఁ గలుగఁజేసికొనినను హిందూప్రజలయాచారమునకు భంగకర" మని తిలకుగారికి తోఁచినది. కావున నట్టిచట్టము నధిక్షేపించుచు పండితులపక్షమవలంబించి యతిధైర్య, స్థైర్య, సామర్థ్యములతో మహానియులగుతిలకుగారు తీక్ష్ణముగ వ్రాసిరి. ఈతరుణముననే పునే (పునహా) పట్టణములో న్యాయశాస్త్రపాఠశాల (Law College)నొకదానిని నెలకొల్పి తిలకుగా రందు బోధించుచుండిరి. ఇదిమొదలు మనమహనీయులు రాజకీయాందోళనమునఁ గడుశ్రద్ధతో విశేషముగఁ బనిచేయసాగిరి.

శ్రీయుతి లోకమాన్యుల రాజకీయప్రయత్నములును, అందువలన నాసత్యసంధునకుఁ గలిగినయిక్కట్టులును ప్రస్తుతము మన కవసరములేదని తోఁచినను నట్టిముఖ్యవిషయములు లేక, వారిజీవితచరిత్ర యసంపూర్ణముగను, హాస్యాస్పదముగ నుండుటచే నీక్రింద నించుక వానిని మందలింపవలసివచ్చినది.

మహారాష్ట్రభాషలోఁ బ్రచురితమగుచున్న "కేసరి" పత్రికవలననే లోకమాన్యుల పేరుప్రతిష్ఠలు మహారాష్ట్రదేశమునందు హెచ్చుగాఁ బొచ్చెను. ఇంతి

యాగాక పూనానగరమునఁ బ్రసిద్ధినొందిన "బాపట్" కేసువలనను, ముంబయి (బొంబయి) రాష్ట్రీయమహాసభకుఁ గార్యదర్శిగానుండి చేసినపనివలనను, రాయఘుడమునందు శివాజీమహారాజుయొక్క సమాధిని పునరుద్ధరణఁజేసి దేశమునందామహారాజుస్మరణచిహ్నమును గౌరవించుటవలనను, పూనేపట్టణమున పురపాలకసభలో సభ్యుఁడుగనుండి వహించినశ్రద్ధవలనను, ముంబయిరాష్ట్రీయశాసననిర్మాణసభలో గౌరవసభ్యుఁడుగ నుండినందునను, సార్వజనికసభయందు జేసినకృషివలనను తిలకుగారికీర్తి దిగంతముల వ్యాపించి వారికి ప్రజానాయకత్వ మిప్పించెను.

ఇట్టిసమయమున పూనానగరమున మహామారిజాడ్యము ప్రబలమైనది. ఈ వ్యాధి నణచుటకు దొరతనమువారు చేయు ప్రయత్నములు ప్రజల కత్యప్రీతికరములాయెను. అల్లరు లారంభించెను. ౧౮౯౭ సం. జూన్ నెల ౨౨వ తేదీ నాడు 'ర్యాండు, లెఫ్టినెంటు అయర్స్ట్' అను నైరోపీయోద్యోగులు దుర్మరణము నొందిరి. ఇట్టిస్థితిలో నియల్లరులఁగూర్చి కేసరిపత్రిక సింహనాదముఁజేసెను; పునాలో జరిగిన శ్రీ శివాజి పట్టాభిషేకోత్సవదినమున లోకమాన్యుఁడిచ్చిన యుపన్యాసము ౧౮౯౭ సం జూన్ తే ౧౫ది కేసరియందు ప్రచురమాయెను. ఈసందర్భములు దొరతనమువారికి దుస్సహములై తిలకువంటినాయకులను శిక్షించినచో నల్లరులు తగ్గునని యెంచి, తిలకుగారిపై బొంబయిలోని యున్నతన్యాయస్థానమున (High Court) రాజద్రోహపునేర మారోపింపఁబడి విచారణకు వచ్చెను. ఈయభియోగమునకు పంచాయతీలుగా నార్గురైరోపియనులును, ముగ్గురుభారతీయులు నేర్పఱుపఁబడిరి. వీరిలో నైరోపియషట్కము తిలకుగారిని 'దోషి' యనియు, ముగ్గురు భారతీయులు 'నిర్దోషి' యనియు నభిప్రాయము నిచ్చిరి. న్యాయమూర్తి స్ట్రాచీ (Justice Strachy) గారు ఎక్కువమంది యభిప్రాయానుసారముగ శ్రీతిలకుగారికి ఒకటిన్నరసంవత్సరము కారాగారమునఁ గఠినశిక్ష ననుభవించునట్లు తీర్మానించిరి. ప్రధానన్యాయస్థానము వఱకు (Privy Council) నభియోగము కొంపోఁబడినది (అప్పీలు చేయఁబడినది) గాని తిలకుగారి కుపయోగము లేకపోయెను. అయినను సంస్కృతవిద్యాభిమాని యగు మాక్సుములరు (Prof. Max Muller) గారి ప్రేరేపణమున దొరతనమువారు తిలకుగారిని ౧౮౯౮ సం. సెప్టంబరు నెల. తే ౬దీ శిక్షనుండి విడుదలఁజేసిరి. కారాగృహమునుండి విడుదలకాగానే తిలకుగారు చెన్నపురిలో జరిగిన దేశీయమహాజనసభకేతెంచి యచటినుండియు సింహళమువఱకును యాత్రగావించి పునహానగరము మరలఁ జేరి శ్రీశివాజీమహారాజుయొక్క పట్టాభిషేకదినోత్సవము నతివైభవముతో జరుప నారంభించిరి.

మహారాష్ట్రదేశములో సొకసర్దారు "బాబామహారాజు" అనునతఁడు స్వర్గస్థుఁ డగుటచే (7-8-1897) బాలగంగాధరతిలకు, శ్రీకృష్ణకపర్ది, రావుసాహేబ్ కంభోజ్కార్, నాగపూర్ కార్ గార్లను తనయాస్తికి పాలకులుగ (Trustees) నియమించి, వారియిష్టానుసారము తనకు, తనభార్యయగు శ్రీశుకువార్ బాయి (లేక తాయిమహారాజు)యోగ్యుఁడగు చిన్నవానిని స్వీకారమొనర్చుట కనుజ్ఞ నిచ్చుచు మరణశాసనమును వ్రాసెను.

వీరిలో రావుసాహేబ్ గారును, పిదప నాగపూర్ కార్ గారును ట్రస్టీలై యుండుట మానుకొనిరి. తిలకుగారును, కపర్దిగారును, కంభోజ్కార్ గారును తాయిమహారాజు నిచ్ఛానుసారముగ నామెభర్తవంశమునకు సంబంధించిన జగన్నాథ్ అనువాని నేర్పాటుచేసి, తాయిమహారాజుచే దత్తస్వీకారము యథావిధిగఁ జేయించిరి. కాని, కొందఱి దురాలోచనలవలన నామె మఱియొక చిన్నవానినింగూడ స్వీకరించి జగన్నాథుని వెడలఁగొట్టెను. అంత జగన్నాథుని దత్తునుఁగూర్చి ట్రస్టీలు పునహాయందలి సబ్ జడ్జిగారి న్యాయస్థానమున వ్యాజ్యముఁ దెచ్చి యచ్చట జయమొందిరి. కాని తాయిమహారాజు బొంబయి హైకోర్టులో నప్పీలుచేసి గెలిచినది. అయినను ట్రస్టీలు ప్రధానన్యాయస్థానమున (Privy Council) నప్పీలుచేయఁగా జగన్నాథునిదత్తత స్థిరపడి వీరికి జయముగలిగినది. ఈసందర్భమున తిలకుగారును, మఱికొందఱును అబద్ధపుసాక్ష్యమును చెప్పినట్లును, మోసముచేసినట్లును వారిపై నేర మారోపింపఁబడినది. ఇందుకై తిలకుగారికి పదునెనిమిదిమాసములు కారాగారపుకఠినశిక్ష విధింపఁబడెను. కాని అపీలులో తిలకుగారు జయమొందిరి. మఱియు నీవ్యవహారమునందు తిలకుగారు వారిపరోపకారబుద్ధికై ప్రధానన్యాయస్థానమువలన మెప్పవడసిరి.

స్వదేశోద్యమము, విదేశవస్తుబహిష్కారము, జాతీయవిద్య, స్వరాజ్యాందోళనముల విషయములలో తిలకుగారు చేసినకృషి యింతింతయని వ్రాయనలవి కాదు. సర్వకాలసర్వావస్థలయందును దేశాభిమానమే స్వర్గతుల్యముగ నెంచు మహానీయుఁ డిట్టివిషయములలోఁ బట్టుదలను పెంపుచేయునుగాని యుపేక్ష వహించునా? సమర్థవిద్యాలయము, పైసానిధి (Paisa Fund) తలేగాను నందలి గాజుసామగ్రిఁ దయారుచేయు యంత్రశాల మున్నగువానికి వీరే కారకు లనవొప్పును. వీరెల్లప్పుడును రాజాంగవిధానమునందలి లోపముల నతితీక్ష్ణముగను, నిర్భయముగను, సహేతుకముగను 'కేసరి', 'మహారాష్ట్ర' పత్రికలయందు విమర్శించుచు చర్చించుచుండువారు. ౧౮౯౭వ సంవత్సరము డిసంబరు నెలలో సూరతు

పట్టణములో సమావేశమైన దేశీయమహాజనసభకు విఘ్నము తటస్థించినది. అప్పటి నుండియు దేశీయప్రముఖులలో మితివాదులు, అతివాదులు, అని రెండుపక్షము లేర్పడినవి. తిలకుగారును వారియనుచరులును అతివాదులుగ భావింపఁబడిరి. మితవాదులు దొరతనపువారి యనుగ్రహమునకు పాత్రులైరి. తిలకుగారే సూరతు దేశీయమహాజనసభ విఘ్నమగుటకు కారణులని మితవాదులు చెప్పి తిలకుగారిని నిందించుచువచ్చిరి. ఇంతవఱకును తిలకుగారు మితవాదులయభిప్రాయములకు లొంగక పోవుటయేగాక యప్పటిమితవాదులందఱిపుడు వారియభిప్రాయమును సరియే యని యొప్పుకొనిరి.

౧౯౦౮ వ సం. జూలై నెలలో మరల రాజద్రోహపునేరము తిలకుగారిపై యారోపింపఁబడెను. అందుకై బొంబయిలోని యున్నతన్యాయస్థానము (High Court) న విచారింపఁబడిరి. న్యాయమూర్తి "దావరు" గారు తిలకుగారిని నేరస్థులని తీర్మానించి యాఱుసంవత్సరములు కారాగారబద్ధునిగాఁ జేసిరి. కొద్దికాలము 'బర్మతి' యందు కారాగారవాసము చేయించినపిదప తిలకుగారిని బర్మాయందలి 'మాండలే'(Mandalay)కు రహస్యముగఁ గొంపోయి యచ్చోట కారాగారమున దొరతనమువా రుంచిరి. కాని, కఠినశిక్ష నుండి విడిశిక్షజేసి, దొరతనమువారు, తిలకు గారికి గ్రంథములు పఠించుట కవకాశ మొసఁగిరి. మాండలేయందు శిక్ష ననుభవించు కాలమున నీమహనీయునిసహధర్మచారిణి సత్యభామాబాయి స్వర్గస్థురాలాయెను. ఈవార్తను విని ధైర్యము చెడక భగవంతునిపై భారమువైచి తిలకుగారు శిక్షాకాలమును పూర్తిగ జరిపి 1914 వ సంవత్సరములో విడుదల చేయఁబడిరి. అప్పటినుండియు మరల దేశోపకారకార్యములయందు బద్ధకంకణులై శ్రీమతి, అనిబెసంటు దొరసానిగారికి సాయమొనర్చుచు నతివాదులను మితవాదుల నేకము చేయుటయేగాక 1916 వ సంవత్సరారంభమున పునహానగరమందొక "ఆంగ్లసామ్రాజ్యస్థస్వరాజ్య సంఘము"ను స్థాపించి తత్సంఘమున కధ్యక్షుఁడుగ నుండి స్వరాజ్యప్రాప్తియే భరతఖండమునకుఁ బరమావధి యనునమ్మకముతో నలుదెసల సంచరించి యుపన్యాసముల నిచ్చుటమూలమునను, పత్రికలయందు వ్యాసములు రచించి ప్రకటించుట మూలమునను అతిశ్రద్ధతో సర్వదా పనిఁజేయుచున్నారు. "రాజ్యాంగ విషయములలో సహజముగ నభిప్రాయభేద మెల్లవారికివలె నాకుఁగూడ నుండి నందువలన చక్రవర్తిగారి పరిపాలనమునకు నేను విరుద్ధభావమును వహించితినని గాని, విరుద్ధముగఁబని చేయుచుంటినని గాని యెంచుట హాస్యాస్పదము. అది నాయుద్దేశము గాని యాశయము గాని కాదు. పరిపాలనావిధానముల మార్చుటకు నైర్లండులో

మైరిషుస్వరాజ్యవాదులు ప్రయత్నించుచుండున ట్లిండియాలో మనము ప్రయత్నించుచున్నామనియును, దొరతనమువారిని వెడలఁగొట్టుటకుఁ బ్రయత్నించుట లేదనియును నేను స్పష్టపఱచుచున్నాను......నాగరికతగల పరిపాలనావిధానమునసేగాక, కాలక్రమముగ హిందూదేశములోని యన్నిజాతులకు నన్నితెగలకు నేకీభావముఁ గలిగించి తన్మూలమున సంయుక్తజాతీయత పెంపుఁబొందునట్లు బ్రిటిషు పరిపాలనము మహోపకార మొనరించుచున్నదని న్యాయముగఁ జెప్పఁబడుచున్నది. స్వాతంత్ర్యమును ప్రేమించుబ్రిటిషువారు గాక నింకెవరైనను మన పరిపాలకులైనచో మనజాతీయాదర్శము నింతగా నిర్మించి పెంపుఁజేయుటకు మనకు సహకారులై యుందురని నేను నమ్మను. ఇదియును బ్రిటిషు పరిపాలనమునఁగలుగు నితరప్రయోజనములను హిందూదేశాభివృద్ధిఁగోరు ప్రతివారును పూర్తిగ నెఱింగియున్నారు" అని శ్రీతిలకుగారు వ్రాసినారు. ("Bal Gangadhar Tilak," Ganesh & Co, PP. 346-347) బ్రిటిషుసామ్రాజ్యమునం దింతయభిమానముగల శ్రీతిలకుగారెట్లు రాజద్రోహియగును ?

1916-వ సంవత్సరాంతమున లక్ష్మణపురి(లక్నో)యందును, 1917 వ సంవత్సరాంతమునఁ గాళీఘట్టము (కలకత్తా) నందును జరిగినదేశీయమహాజనసభల కీమహనీయుఁ డతివైభవముతోఁ నేగి తన వాగ్గుంభనచే మాతృభక్తిని పెదచల్లెను. ఇండియాదేశపు పరిస్థితుల నింగ్లాండులోని ప్రజకుఁ దెల్పి, మనదేశమునకు స్వరాజ్యము నిచ్చునట్లు వారినభిముఖులఁజేయుటకై ఆంగ్లసామ్రాజ్యస్థస్వరాజ్యసంఘమువారిచే నియమింపఁబడి శ్రీతిలకుగారును, కపర్దిగారును, కేల్కారుగారును, విపినచంద్రపాలుగారును, సయ్యాదు హుస్సేనుగారును ఇండియాదేశపుప్రభుత్వమువారి యనుమతిఁబొంది యీ 1918 సం॥ రేప్రిల్ నెల తే 27వ దిని బొంబయిపట్టణమునుండి యింగ్లాండునకు రాయబారులుగఁ బయనంబై సింహళముఁజేరిరి ; కాని ఇంగ్లండులోని బ్రిటిషు దొరతనమువారి యుత్తరవుచొప్పున నాయుద్యమమును ప్రస్తుతము మానవలసినవారై పైనలువురును తమ యునికిపట్లకు మరలిరి.

రాజకీయాంశములయం దెన్నియిక్కట్టులు వాటిల్లినను, ధైర్యమును పోనాడక, సత్యమునందు నిరుపమాన మగుపట్టుదలఁగలిగి, స్వార్థముఁ ద్యజించి, లోకోపకారదీక్షితుఁ డగుటచే నీమహాత్మునందు "లోకమాన్య" బిరుదము సార్థకమైనది. ప్రపంచమునం దంతట వీరిని గారవింపనివా రుండరు.

ఈలోకమాన్యుఁడు లోకోత్తరమగు "మృగశీర్షానక్షత్రము" అను (Orion) గ్రంథమును హూణభాషయందు వ్రాసి, ఋగ్వేదము క్రీస్తుశకము

నకుఁ బూర్వ మధమము నాలుగు వేలసంవత్సరముల క్రిందట నుండినట్లు సిద్ధాంతము చేసెను.

1897 వ సంవత్సరమున నీమహామహుఁడు చెఱసాలయం దుండి (Arctic Home in the Vedas) "వేదములయందలి యార్యులయుత్తర ధ్రువ (శేత సముద్ర) నివాసము" అను నసాధారణప్రజ్ఞావిశేషములుగల గ్రంథమును వ్రాసెను. అం దనేకయుగముల క్రిందట నార్యు లుత్తర ధ్రువప్రాంతనివాసులై యుండిరనియుఁ బిదపఁ గారణాంతరములచే దక్షిణాభిముఖముగ వచ్చిరనియును, వందుఁ గొందఱు భరతభూమి కరుదెంచిరనియు, వారే యార్యావర్తమును తమ నివాసముగఁ జేసికొనిరనియును వేదములను బ్రమాణములుగఁ గైకొని వ్రాసి యున్నాఁడు. పాశ్చాత్యపండితులుసయిత మీగ్రంథమును దిలకించి యత్యద్భుత మొంది యదివఱకుఁ దమకుఁగల యభిప్రాయములను మార్చుకొని శ్రీలోకమాన్యుని సిద్ధాంతము నంగీకరించిరి.

1908 వ సంవత్సరము మొదలు 1914 వ సంవత్సరమువఱకు నాఱుసంవత్సరములు కారాబద్ధుఁడయ్యును, సతీవియోగముగల్గినను, ప్రవాసమున నుండుతరి సైతము హిందూమతము నుద్ధరింపఁబూని పలయుగ్రంథసామగ్రిని సేకరించికొని విమర్శనబుద్ధితోఁ బఠించి హిందూమతమునకు వన్నె దెచ్చిన నీభగవద్గీతారహస్యమును తన హైందవసోదరులకు నుపదేశించుటకై మాతృభాషాభిమాని గావున స్వభాషయగు మహారాష్ట్రభాషయందు భాషావైచిత్ర్యములను బెంపొందింపుచు "గీతారహస్యము, లేక కర్మయోగము" అను నుద్గ్రంథమును వ్రాసి 1914 వ సంవత్సరములోఁ జెఱసాలయందుండి విముక్తినొందినవెంటనే ప్రచురపఱచెను. ఈగ్రంథ మమూల్య మగుటచే మహారాష్ట్రభాష యలవాటులేని యితరపండిత పామరజనులెల్లరకును, సుబోధ్యమగునట్లు గుజరాతి, హిందీ భాషలలో భాషాంతరీకృతమై కర్నాటాంధ్ర ద్రావిడాదిభాషలయందుసైతము భాషాంతరీకరణంబు గావింపఁబడుచున్నది.

శ్రీలోకమాన్యతిలకుగారికి మువ్వురు కొమార్తెలును, మువ్వురుకొమారులును గలిగిరి. కొమార్తె లందఱును వివాహితలై తమతమభర్తలతోఁ గాపురములఁ జేయుచు సుఖముగ నున్నారు. పెద్దకొమారితకు 37 యేండ్లప్రాయము. కాని పెద్దకుమారుఁడు బి. ఏ. పరీక్షయం దుత్తీర్ణుఁడై 1903 వ సంవత్సరములో నకాల మరణమునొంది తలిదండ్రులకు మితిమీరిన దుఃఖముఁ గావించెను. ఇపు డుండు కుమారు లిరువురిలో పెద్దవాఁడు రామచంద్రరా వనువాఁడు, అతను యిరువది

మూఁడేండ్లవాఁడు, రెండవవాఁడు శ్రీధరరావు. ఇతఁడు యిరువదియొక్కయేండ్ల వాఁడు. వీరిరువురును కళాశాలలయందుఁ జదువుచున్నారు.

హిందూమతపోషకుఁడును, ప్రజానాయకుఁడును, పండితోత్తముఁడును, కర్మయోగియును, పరోపకారధురంధరుఁడును, సత్యసంధుండును, ధైర్యసాహసాది సద్గుణసంపన్నుండు నగు శ్రీలోకమాన్య బాలగంగాధరతిలకుచే నాంధ్రలోకమున కొసంగఁబడిన యీయుత్కృష్టగ్రంథము నాంధ్రులెల్లరును బఠించి కృతార్థులయ్యెదరుగాత! శ్రీకృష్ణభగవానులు లోకమాన్య బాలగంగాధరతిలకునకు నాయురారోగ్యైశ్వర్యాదు లొసంగి ప్రపంచమునందెల్ల నీగ్రంథప్రభావ మప్రతిమానమై వెలయించుగాత!

"ఓంతత్సత్.—"

తెనాలి.
15. 9. 18.

పెద్దిభట్ల. లక్ష్మీనరసింహం,
ప్లీడరు.

గ్రంథకర్తయొక్క ప్రస్తావన.

సంతాంచీ ఉచ్ఛిష్టేఁ బోలతోఁ ఉత్తరేఁ,
కాయ్ మ్యా పామరేఁ జాణవేఁ హేఁ.

"నేను చెప్పువాక్యములు సత్పురుషుల యుచ్ఛిష్టము. పామరుఁడ నగునేను వానిభేదము నేమెఱుంగగలను"? తుకారాం.

శ్రీమద్భగవద్గీతపై ననేకము లగుసంస్కృతభాష్యములు, టీకలు లేక ప్రాకృతభాషాంతరములు, మఱియు విస్తృతములు, సర్వసామాన్యము లగునిరూపణములు నుండగా నీగ్రంథమును ప్రచురించుటకు కారణము గ్రంథారంభమునను చెప్పఁబడినను గ్రంథములోఁ బ్రతిపాద్యములగు కొన్నివిషయములయొక్క వివేచన యందు చేయుటకు వీలులేకపోవుటచే వానినిఁ బ్రకాశింపఁజేయుటకై ప్రస్తావన దక్క మఱియొకమార్గ మేమియు లేదు. వీనిలో మొదటిది గ్రంథకర్తనుగురించినవిషయము (స్వవిషయము.) నాకు భగవద్గీతతో మొదటిపరిచయము నేటికి సుమారు నలుబదిమూఁడుసంవత్సరముల క్రిందట నైనది. క్రీ.సం. ౧౮౭౨-వ సంవత్సరమున నాతండ్రిగారు తా మంతిమావస్థయం దుండి భగవద్గీతపైనున్న "భాషావివృతి" యనుపేరి ప్రాకృతటీకను తమకు వినుపింపమని నాకాజ్ఞ యొసఁగిరి. అప్పుడు (అనఁగా: నాపదునారవయేట) గీతలయొక్క భావార్థము పూర్ణముగఁ దెలిసికొనుటకు శక్యముగాకుండెను. అయినను బాల్యమున మనస్సునకు సంభవించినసంస్కారము స్థిరమయి యుండునుగాన సంస్కృతముయొక్కయు నాంగ్లభాషయొక్కయు నభ్యాస మధికమైనపిదప గీతలపైనున్న సంస్కృతభాష్యములను, ఇతరములగు టీకలను ఇంగ్లీషునందును మహారాష్ట్రమునందును ననేకులగు పండితులచేఁ జేయఁబడిన వివేచనలనుసైత మప్పుడప్పుడు చదువుచుంటిని. కాని స్వకీయులతో యుద్ధము చేయుట గొప్పదుష్కార్యమని యెన్నిఁ ఖిన్నుఁడైన యర్జును నాయుద్ధమునందే ప్రవర్తింపఁజేయుటకుఁ జెప్పఁబడినగీతలయందు బ్రహ్మజ్ఞానము చేఁగాని,

భక్తిచేఁగాని మోక్ష మెట్లు లభించును? లేక యిట్టిగ్రంథమున మోక్షమార్గము యొక్క వివేచన యేలచేయవలయును? అనుశంక మనస్సున నేగల్గి యదియే ముందు ముందు ప్రబలుచుండెను. కారణ మేమన: గీతలయొక్క టీకయందును దానికి తగిన సమాధానము గన్పట్టలేదు. ఈశంక నాకేగాక యితరుల కేరికిని గలిగి యుండకపోదు. కాని టీకలనే చూచుచుందుమేని టీకాకారులచేఁ జెప్పఁబడిన సమాధానము సరియైనదకాకున్నను నదిదక్క మఱియొక సమాధాన మేమియు స్ఫురింపదు. కాన నన్నిటీకలను భాష్యములను దూరముగనునిచి కేవలగీతలనే స్వతంత్రముగ విచారించుచు పలుమారు పారాయణములనుఁ జేసియుంటిని. అప్పుడు టీకాకారులశైలిని వదలి మూలగీత నివృత్తికొఱకుఁగా దనియు, కర్మయోగపరమనియు, వేరేల? గీతయందున్న 'యోగి' యనువ్యస్తపదమే 'కర్మయోగ' మనునర్థమునఁ బ్రయోగింపఁబడిన దనియు నేను దెలిసికొంటిని; మహాభారతమును, వేదాంతసూత్రములను, ఉపనిషత్తులను, వేదాంతశాస్త్రముపై నున్నసంస్కృతగ్రంథములను, వాంగ్లగ్రంథములను పఠించినను నాయభిప్రాయమే దృఢమైనందున దానిని లోకమునఁ బ్రకాశింపఁజేయుటవలన నీవిషయమును గుఱించి యూహాపోహ లధికముగ నగుననియు, నిజమును నిశ్చయించుటకు సౌలభ్యము గలుగుననియు నూహచే నీవిషయములనుగురించి నాలుగైదుస్థలములయందు వెవ్వేఱుసమయముల సభలలో నుపన్యసించితిని. ౧౯౦౨-వ సంవత్సరము జనవరి నెలలో నాగపూరున నొకయుపన్యాసముఁ గావించితిని. మఱియు, కరవీర, సంకేశ్వరమఠాధిపతులగు శ్రీజగద్గురు శంకరాచార్యులవారల సమక్షమమున వారియాజ్ఞ ననుసరించియె ౧౯౦౪-వ సంవత్సరము ఆగష్టు నెలలో నీవిషయమునే యుపన్యసించితిని. నాగపూరులోఁ గావింపఁబడిన యుపన్యాస మప్పటి వార్తాపత్రికలలోఁ బ్రకటింపఁబడినది. నాకుఁ దోఁచిన యీవిషయమును వెల్లడింపవలయు ననుతలంపునే యవకాశము లభించినప్పుడెల్లను కొంతమంది గొప్పవిద్వాంసులసమక్షమునను వాదోపవాదములఁ జరుపుచుంటిని. నామిత్రులలోనే కై. శ్రీపతి బువాభింగార్కరుగా రొకరుండిరి. వారిసహవాసముచే భాగవతసంప్రదాయమునందున్న కొన్నిమహారాష్ట్రభాషయందలి గ్రంథములఁ జూచుట సంభవించెను. గీతారహస్యములోఁ జెప్పఁబడిన కొన్నివిషయములు బువాగారికిని నాకును జరిగినవాదోపవాదములయందె మొదట నిశ్చయింపఁబడెను. బువాగారీగ్రంథమును జూచువఱకును జీవించియుండకఁ బోవుట నాకు మిగులదుఃఖకరముగనున్నది. అది యట్లుండనిమ్ము; ఇట్లు గీతలయందు ప్రతిపాద్యమునైనవిషయము ప్రవృత్తిపరమైనదే యనుమతముస్థిరపడినది. దానిని

వ్రాయుదమను నిశ్చయము బహుకాలము క్రిందటనె కలిగెను. కాని ప్రస్తుత మందుఁ గన్పట్టుచున్న భాష్యములయందును, టీకలయందును, భాషాంతరముల యందును స్వీకరింపఁబడని యీగీతాతాత్పర్యము (అనఁగా: ప్రాచీనులగు టీకా కారులచే నిశ్చయింపఁబడని తాత్పర్యము) నాకుమాత్ర మేల గ్రాహ్యము కాదో కారణముఁ జూపక గ్రంథరూపముగఁ బ్రచురపఱచితినేని మిక్కిలి యన్యాయమై యుండును; టీకాకారులయందఱమతమును సంగ్రహించి వానియందుండులోప ములను సకారణముగఁ జూపించుటయును, గీతాధర్మముల నితరధర్మములతో లేక తత్త్వజ్ఞానముతో సరిపోల్చిచూచుటయు ననుకార్యము బహుప్రయాససాధ్యమయి నందున నది కొలఁదిదినములలో స్పష్టముగ నుపపాదింప శక్యముగాకుండెను. కాని నేను గీతలపై నొక క్రొత్త గ్రంథమును శీఘ్రముగ నే ప్రచురించుచున్నానని నా మిత్రులగు రా. రా. దాజీసాహేబ్ ఖరేగారిని కొంతతొందఱపఱచి మొదటనే ప్రచురించినను, నట్లుచేయుటకు నాకు సంపూర్ణమగుసామగ్రి యప్పటికి లేదని తోఁచినందున గ్రంథము వ్రాయుట యనుకార్యము జరుగకనేయుండెను; పిదప ౧౯౦౮-వ సంవత్సరము శిక్షితుఁడనై బ్రహ్మదేశము (బర్మా)లో మాండలేయను పట్టణమున నున్నప్పుడీగ్రంథము వ్రాయువిషయమున బొత్తుగ నిరాశనుజెంది యుంటిని. కాని గ్రంథము వ్రాయుటకు నావశ్యకమగుపుస్తకాదిసామగ్రి పునహా (పుణ్యపురి) నుండి నాయుండుచోటికిఁ గొనివెళ్లుటకు దొరతనమువా రనుమతించి నందున ౧౯౧౦-౧౧ సంవత్సరములసంధిలో (శక ౧౮౩౨) కార్తికశుఁ౧, ఫాల్గున బ. ౩౦ (అమావాస్యలోపల గ్రంథముయొక్క సామాన్యస్వరూపము (ముసాయిదా) మాండలేలో కారాగృహమున మొదట వ్రాయఁబడినది. పిమ్మట నాయా సమయములయందుఁ దోఁచినవిషయముల నప్పుడప్పుడు వ్రాయుచుండినను, పుస్తకములన్నియు నాయొద్దలేనందున ననేకస్థలములయందున్నలోపముల నచ్చోటినుండి విముక్తుఁడనైన పిదపఁ బూర్తిగా సవరించితిని. ఇప్పటికి నీగ్రంథములో వ్రాయవలసినవిషయములన్నియుఁ బూర్తియైనవియని చెప్పుటకు వీలులేదు. కారణ మేమన: మోక్షముయొక్కయు నీతిధర్మములయొక్కయు సిద్ధాంతములు గూఢములయినందున వానివిషయమై ప్రాచీనులు నవీనులు నైనయనేకపండితులును, వ్యర్థముగ గ్రంథబాహుళ్యముచేయక యీచిన్నగ్రంథమునందు నిర్ణయించుట కవకాశము కానంత, విస్తృతమగువివేచనఁ జేసియున్నారు. కాని మహారాష్ట్రికవివర్య లగు మోరోపంతుగారు—

కృతాంతకటకా మల-ధ్వజ-జరా దిసో లాగలీ,
పురః సర-గదాం సర్వేక్షుగడతాం తనూభాగలీ.

"యమునిసేనలోని విమలమగుధ్వజము నాకిప్పుడు కొంచెము కన్పట్టుచున్నది. రోగములతో యుద్ధముఁజేయుచు నాదేహము క్షీణించుచున్నది." అని చెప్పినట్లు నా స్థితియుఁ బ్రస్తుతమున నటులే యయినది. గృహస్థాశ్రమమందున్న సహచారిణియు మొదట పరమపదమును బ్రాపించినది. కాం మనచే గ్రహింపఁబడినవిషయమును, నాకు స్ఫురించినవిచారమును లోకములోఁ బ్రచురపఱచితినేని యెవ్వరైన సమానధర్ములు (నావంటివారు) ముందు వెలువడి పూర్తిచేయుదురని నమ్మి యీగ్రంథమును ప్రమరింపఁదలంచితిని.

సాంసారికకర్మలు గౌణములని, లేక త్యాజ్యములని నిశ్చయించి, బ్రహ్మజ్ఞానము, భక్తిమొదలగు కేవలనివృత్తిపరమగు మోక్షమార్గమే గీతలయందు నిరూపింపఁబడిన దనుమతము నాకు సమ్మతముకాకున్నను మోక్షప్రాప్తికి గలమార్గము బొత్తిగ వివేచింపఁబడలేదని నే ననని యారంభమునందె ముఖ్యముగఁ జెప్పుచున్నాఁడను. వేయేల? ప్రతిమనుఁజూడును శుద్ధమగుపరమేశ్వరస్వరూపమును దెలిసికొని దానినుండి తనయొక్క బుద్ధిని శక్యమైనంతనిర్మలముగను పవిత్రముగను చేసికొనుట గీతాశాస్త్రానుసారముగ నిజగముఁ నెల్లవారికి నవశ్యకర్తవ్యమనియు నీగ్రంథమున స్పష్టముగ నిరూపించితిని. కాని యిది గీతకు ముఖ్యమగువిషయము కాదు. యుద్ధముచేయుట క్షాత్రధర్మమైనను, కులక్షయము మొదలగుఘోరపాతకములు విపరీతముగసంఘటిల్లును. గావున నే యుద్ధము మోక్షప్రాప్తిరూపమగు నాత్మకల్యాణమును నశింపఁజేయునో యట్టిదానినిఁ జేయుదునా? మానుదునా? యని యర్జునుఁడు యుద్ధారంభమునందె కర్తవ్యమోహమును జెందెను. కాన నా మోహమును నివర్తింపఁజేయుటకై వేదాంతశాస్త్రాధారమున శుద్ధముగ కర్మాకర్మలను మోక్షోపాయమును పూర్ణముగ వివేచించి మఱియుఁ గర్మ లెప్పుడును వీడవు, వీడుటకు వీలుసైతము లేదనియు నిశ్చయించి యేయుక్తిచే కర్మ చేసినను, నేవిధమైన పాపమును తగులక తుదకు మోక్షముసైతము లభించునో, యాయుక్తియే యనఁగా: జ్ఞానమూలకమును భక్తిప్రధానము నగుకర్మయోగమే గీతలయందు భగవంతుఁడు ప్రతిపాదించెనని నాయభిప్రాయము. కర్మాకర్మలయొక్క లేక ధర్మాధర్మముల యొక్క యీవివేచనమునే యాధునికులగు కేవలాధిభౌతిక పండితులు నీతిశాస్త్ర

మని పేర్కొనుచున్నారు. ఈవివేచనము గీతలలో నెట్లు చేయఁబడినదో సామాన్య పద్ధతి ననుసరించి గీతలలోనిశ్లోకానుసారముగ వ్యాఖ్యానముచేసి నిరూపించుటకు సాధ్యము కాకపోలేదు. కాని, వేదాంతము, మీమాంసము, సాంఖ్యము, కర్మ విపాకము, లేక భక్తి మున్నగుశాస్త్రములయందున్న యనేకవాదములయొక్కయు ప్రమేయములయొక్కయు నాధారముచే కర్మయోగము గీతలయందు ప్రతిపాదింపఁబడినదనియు నాశాస్త్రము లప్పుడప్పుడు మిక్కిలి సంకుచితముగ ప్రతిపాదింపఁబడినదనియు నాశాస్త్రీయసిద్ధాంతములను ప్రథమమున తెలిసికొనవలయు ననియు, లేనిచో గీతలయందున్న వివేచనముయొక్క రహస్యము పూర్ణముగను శీఘ్రముగను మనస్సునకుఁ దోఁపదనియు నిశ్చయించి యిందులకై గీతలయందేయేవిషయములును సిద్ధాంతములును చెప్పఁబడినవో వానిని శాస్త్రీయరీతి ననుసరించి ప్రకరణములుగ విభజించి దానియందున్న ముఖ్యములగు యుక్తివాదములను సైతము గీతారహస్యమునందు మొదట సంక్షేపముగ నిరూపించినాఁడను. ఈపుస్తకమునందు మొదట వ్రాయఁబడిన గీతారహస్య మనునిబంధన మీవిధముగ కర్మయోగమునుగురించి వ్రాయఁబడినదియు, స్వతంత్రమైనదియు నగునొకచిన్న గ్రంథ మని చెప్పవచ్చును. కాని యేమిచెప్పినను ఇట్టిసామాన్యనిరూపణమునందు గీతలయందున్నశ్లోకములలో ప్రతిశ్లోకమును పూర్ణముగ విచారించుట శక్యముగాకపోయెను. కాన తుదకు గీతలలోని శ్లోకములన్నింటికి నర్థమువ్రాసి పూర్వాపరసందర్భములు మనస్సునకుఁదోఁచునిమిత్తమును, లేక ప్రాచీనులగు టీకాకారులు తమతమసంప్రదాయసిద్ధికొఱకు గీతయందలి కొన్నిశ్లోకముల నెట్లు తికమక జేసినదియు (గీ.౩.౧౭–౧౯; ౬–౩; మఱియు ౧౮–౨ చూడు) స్పష్టముగ నిరూపించుటకును, లేక గీతారహస్యమునఁ జెప్పఁబడినసిద్ధాంతములలోను, గీతలయందున్నసిద్ధాంతములలోను గీతలయందున్నసంవాదాత్మకపద్ధతిననుసరించి, యేయేసిద్ధాంతము లెక్కడెక్కడ నెట్లున్నది చూపుటకును, టీకారూపముగ భాషాంతరమునుజేసి యాయాస్థలములయందు క్రింద టిప్పణి వ్రాసితిని. ఈరీతిని బట్టి కొన్నికొన్నివిషయములకు ద్విరుక్తియయిన దనుటలో సందేహములేదు; కాని గీతాగ్రంథముయొక్క తాత్పర్యవిషయమై సామాన్యులగుచదువరులకుఁ ప్రస్తుతమున గల్గుభ్రమను పూర్ణముగ నివారించుట మఱియొకరీతిచే శక్యముగా దని తోఁచినందున గీతారహస్యవివేచనమును గీతలయొక్కభాషాంతరముకంటె వేఱుగ వ్రాసితిని; మఱియు దానిమూలమున వేదాంతము, మీమాంసము, భక్తి, మొదలగువిషయములయందు, గీతలయొక్కసిద్ధాంతములు, భారతము, సాంఖ్యశాస్త్రము, వేదాంతసూత్రములు, ఉపనిషత్తులు,

మీమాంసయు మొదలగు మూలగ్రంథములలో నెక్కడెక్కడ వ్రాయఁబడినవో వానిని పూర్వమునం దున్న ఇతిహాసములతోడను నాధారములతోడను గాన్పించుట కును, సన్న్యాసము కర్మయోగము ననురెండు మార్గములయందును గలభేదమును స్పష్టముగ నుపపాదించుటకును లేక గీతల నితరములును ధార్మికములు నగుమతముల తోడను తత్త్వజ్ఞానములతోడను పోల్చి వ్యావహారికమగుదృష్టిచే గీతలయందుగల మాహాత్మ్యమును యోగ్యముగ నిరూపించుటకును మిక్కిలియుపకారము గలిగెను. గీతలపై ననేకవిధములగుటీకలు బయలువెడలి గీతార్థము ననేకు లనేకవిధములఁ బ్రతి పాదింపనిచో నాగ్రంథమునందున్న సిద్ధాంతములకు నాధారభూతములగు మూల సంస్కృతవచనములను వ్రాయుట కేమియు నవసరము లేకపోవును. కాని యీకాల మిట్టిది కానందున నాచెప్పఁబడినగీతార్థము, లేక సిద్ధాంతము యుక్తమైనదియగునా? కాదా? యనువిషయమై యనేకులు సంశయపడవచ్చును. కాన నేఁజేయు సిద్ధాంత ములకుగల యాధారమును నాయాస్థలములయందు వ్రాసి మిక్కిలి ముఖ్యమగుప్రదే శములయందు *మూలసంస్కృతవచనములనుసైతము భాషాంతరముకావించి వ్రాసి యుంటిని. వీనిలో నెక్కువవచనములు తఱుచుగ వేదాంతగ్రంథములయందే ప్రమాణముగఁ గైకొనఁబడియుండుటచే జదువరుల కావచనము సహజముగ తెలిసి యుండుటంబట్టి వానియందున్న సిద్ధాంతములను, మనస్సులో నుంచుకొనుటకు, సులభముగ నుండుననియు, సంస్కృతవచనములను వ్రాయుటకు మఱియొక యంత రాయముగలదు. చదువరు లందఱును సంస్కృతమును దెలిసినవారె యగుట సంభ వింపనందున సంస్కృతము నెఱుగనివారలు సంస్కృతశ్లోకములనువదలి చదువుదు రేని యావచనములయర్థ మెచ్చోటను సందేహాస్పదముగనుండగూడదనియు మొత్త ముపై గ్రంథము నీతీరున రచించితిని. దీనినుండి సంస్కృతశ్లోకములకు శబ్దార్థ ములంబట్టి భాషాంతరముచేయక వానిసారాంశములనే యనేకస్థలములయందు నిర్వహింపవలసివచ్చెను. కాని మూలశ్లోకములను తప్పక పైనవ్రాసినందున నీరీతింబట్టి కొంచమైనను భ్రమచెందుదు రనిభీతిలేదు.

కోహినూరు మాణిక్యము విషయమై హిందూస్థానములోనుండి ఇంగ్లాండు నకుఁ గైకొనిపోయినపిదప నచ్చో నూతనమైనప్రకాశము వెలువడినదనియు, దానివలన నది మిక్కిలికాంతితోఁ గాన్పించుచుండుననియు లోకమునందు ప్రవాద కలదు. మాణిక్యమునకు సంబంధించు నీన్యాయము సత్యరూపమగు రత్నమునకును సంబంధించును. గీతలయందున్నధర్మము సత్యముయినదియు నభయమైనదియు నను విషయమయి సందియమేమియు లేదు. కాని యది యేకాలమున నేస్వరూపముగఁ

చెప్పఁబడినదో దేశకాలాదులస్థితి మాఱినందున నాతేజ స్సనేకులకంటి కిప్పు
డారీతిగఁ గాన్పించుటలేదు. ఏకర్మ మంచిదో, యేకర్మ చెడుదో నిశ్చయింపఁబడక
పోవుటయేగాక కర్మ నొనర్పవలయునా? వలదా? యనిసైతము సామాన్యముగ
ప్రశ్న చేయుకాలమునందు గీతలు చెప్పఁబడియుండుటంబట్టి వానియందు విశేష
భాగ మిప్పుడు కొందఱ కనావశ్యకముగఁ దోఁచుచున్నది. మఱియు నివృత్తిమా
ర్గీయులగుటీకాకారు లాగీతలకు మిక్కిలివ్యాఖ్యాములను జేసియుండుటచే గీతల
యందున్నకర్మయోగవివేచన మనేకులకు ప్రస్తుతము దుర్బోధముగ నున్నది. ఇంతియు
గాక యీకాలమున పాశ్చాత్త్యులదేశమున నాధిభౌతికజ్ఞానము విశేషముగ వృద్ధి
బొందుచున్నందున నధ్యాత్మశాస్త్రానుసారముగ పూర్వకాలమునందు చేయఁబడిన
కర్మయోగవివేచనలు ప్రస్తుతకాలమున పూర్ణముగ ననుకూలములుకావనియు ననే
కులగు దీనులైన విద్వాంసులయభిప్రాయమై యున్నది. ఈయభిప్రాయము సరియై
నదికాదని నిరూపించుటకై గీతారహస్యమునందలి వివేచనలయందు గీతలయొక్క
సిద్ధాంతములతో సదృశములగుపాశ్చాత్త్యపండితులయొక్క సిద్ధాంతమును నేనా
యాకడ సంక్షేపముగ వ్రాసియుంటిని. యదార్థముగఁ జూచితిమేని గీతలయం
దున్నధర్మాధర్మవివేచనల నీవిధమునఁ బోల్చిచూచుటచే గలుగు నధికమగు ప్రాబల్య
మేమియు లేదు. అయినను ప్రస్తుతకాలమందు గలిగినయాధిభౌతికశాస్త్రముయొక్క
యశ్రుతపూర్వమగువృద్ధిచే నెవరియొక్కబుద్ధి యాశాస్త్రమున నమ్మకముగలది
యాయెనో, లేక ప్రస్తుతకాలమునందున్న యేకదేశీయమగు విద్యాశిక్షణపద్ధతిచే
నీతిశాస్త్రముయొక్కవిచార మాధిభౌతికదృష్టితో ననఁగా: బాహ్యావిచక్షణముననే
జేయఁబడవలయునని శిక్షింపఁబడిరో వారికి మోక్షధర్మములు నీతియు ననురెండు
విషయములు నాధిభౌతికజ్ఞానమునకు పరమం దున్నవనియు, పూర్వకాలమున మన
శాస్త్రకారు లీవిషయమై చేసినసిద్ధాంతములకంటె వారలజ్ఞానముయొక్కగతి
నేటికిని విశేషదూరముగ పోలేదనియు, నింతియగాక పాశ్చాత్త్యదేశమునందును
నధ్యాత్మదృష్టిచే నీవిషయములయూహాపోహాలు నేటికిని చేయఁబడుచు నేయుండి
నను నీయాధ్యాత్మికగ్రంథకారులవిచారము గీతాశాస్త్రమునందలిసిద్ధాంతముల
కంటె విస్తారము వేఱుగ లేదనియు నీసరిపోల్చిచూచుటవలన స్పష్టమగును. గీతారహ
స్యమందలి వేర్వేఱగుప్రకరణములయం దున్నతులనాత్మకమగు వివేచనవలన నీవిష
యము స్పష్టమగును. కాని యీవిషయము మిక్కిలి వ్యాపకమైనందున పాశ్చా
త్త్యపండితులమతమునందలి సారాంశ మాయాకడ వ్రాయుట గీతార్థమును ప్రతి
పాదించుటయే నాయొక్కముఖ్యోద్దేశమైనందున గీతయందలి సిద్ధాంతములను

ప్రమాణములుగఁ గైకొని వానికిని పాశ్చాత్యనీతిశాస్త్రజ్ఞులయొక్క లేక పండితులయొక్క సిద్ధాంతములకు నెంతవఱకు కలయిక యుండునో చూపుటకొఱకే యనియు, నదియును సామాన్యులగు దేశభాషలను జదువువారలకు(మహారాష్ట్రము) వానియందలి సిద్ధాంతమును సుగమముగఁ దెలియునట్లుగనే, వ్రాసితిననియు నిచ్చో ముఖ్యముగఁ జెప్పవలసివచ్చెను. అనఁగా: రెండింటియందును గలభేదము స్వల్పమో యధికమో తెలసికొనఁదలచువారును నీసిద్ధాంతములయొక్క యుపపాదనమును పూర్ణముగను విరివిగను తెలిసికొనఁదలచువారును మూలభూతములగు పాశ్చాత్యగ్రంథములనే నిర్వివాదముగ చూడవలసియేయుండును. కర్మాకర్మవివేకము, లేక నీతిశాస్త్రముపై మొదటిమార్గప్రదర్శకమగుగ్రంథము 'అరిస్టోటల్' అనుపేరుగల గ్రీకుతత్త్వజ్ఞునిచే వ్రాయఁబడినదని పాశ్చాత్యవిద్వాంసులు చెప్పుచున్నారు. కాని 'అరిస్టోటల్' కంటెను పూర్వమునం దతని గ్రంథముకంటెను మిక్కిలివ్యాపకమైనదనియు నీవిషయములవిచారము మిక్కిలి తాత్త్వికమగుదృష్టితో శ్రీమహాభారతమునందును శ్రీమద్భగవద్గీతలయందును చేయఁబడినదనియు, నధ్యాత్మదృష్టితో గీతలయందు ప్రతిపాదింపఁబడిన నీతిసిద్ధాంతములకంటె వేఱగు నీతితత్త్వము నేటికిని బయల్పడలేదనియు, మాయభిప్రాయము. సన్న్యాసులవలె నుండి తత్త్వజ్ఞానముయొక్క విచారమునందు, శాంతముగ నాయుష్యమంతయు గడపుట మంచిదా ? లేక యనేకవిధము లగురాజకీయవ్యవహారములలో చిక్కులు పడుట యుక్తమా ? యనువిషయమై యరిస్టోటల్ చేఁ జేయఁబడిన వ్యాఖ్యానమంతయు గీతలయం దున్నది. మఱియు మనుజుఁడు చేయుపాపమంతయు నజ్ఞానముచేఁ జేయఁబడునది యను సాక్రెటీసుయొక్క మతమును నొకవిధముగ గీతలలో నంతర్భూతమయియేయున్నది. కారణ మేమన బ్రహ్మజ్ఞానముచే బుద్ధి సమమయిన పిదప వారొనర్చినకార్యములకు పాపము సంఘటిల్లుట శక్యముకాదని గీతలలోని సిద్ధాంతము. పూర్ణావస్థనుజెందిన పరమజ్ఞానియొక్క యాచరణమే నీతిదృష్టిచే నెల్లవారికిని పుస్తకమువలె ప్రమాణముగ నుండునని 'ఎపిక్యూరియన్' అనునట్టియు, 'స్టోయిక్' అనునట్టియు మార్గములయందలి గ్రీకుపండితులయొక్క మతములును గీతలలో చెప్పినట్లే యున్నవి. ఈమతములయందు వర్ణన వారిచేఁ జేయఁబడిన పరమజ్ఞానులయొక్క స్థితియు, గీతలయందు వర్ణింపఁబడిన స్థితప్రజ్ఞునియొక్క స్థితియును, నొకవిధముగనే యున్నవి. అటులే "మానవజాతులలో నెల్లవారికిని ప్రత్యేకము హితార్థమై ప్రవర్తించుట యనునదియే నీతియందలి పరమసిద్ధాంతము, లేక నికషోపలము," అనుమిల్లుయొక్కయు, స్పెన్సరుయొక్కయు, కోంటు మొదలగు

ఆధిభౌతికవాదులయొక్కయు సిద్ధాంతములును గీతలయందు వర్ణింపఁబడిన స్థిత ప్రజ్ఞునియొక్క "సర్వభూతహితేరతః" అను బాహ్యలక్షణములయందే సంగ్రహింపఁబడినవి. మఱియు కోంటుయొక్కయు, గ్రీనుయొక్కయు నీతిశాస్త్రములయందలి యుపపత్తులును, ఇచ్ఛాస్వాతంత్ర్యమువిషయమై యున్నసిద్ధాంతములును, ఉపనిషత్తులయాధారమునుబట్టి గీతలలో వర్ణింపఁబడినవి. గీతలయం దింతకంటె విశేష మేమియులేకున్నను గీత యందఱకును గౌరవింపఁదగినదే యుండవచ్చును. కాని యింతమాత్రముతోఁ దృప్తినొందక మోక్షము, భక్తి, నీతిధర్మములు ననువానివిషయమై యాధిభౌతికగ్రంథకారులకు స్ఫురించుచున్నవిరోధములును, లేక జ్ఞానము, కర్మము, ననువానివిషయమై సన్న్యాసమార్గావలంబుల మతానుసారముగ నుండువిరోధమును సత్యమైనది కాదనియు, బ్రహ్మవిద్యయొక్కయు, భక్తియొక్కయు, మూలసిద్ధాంతములే నీతికిని సత్కర్మములకును మూలాధారములనియు నిరూపించి జ్ఞానము, సన్న్యాసము, కర్మము భక్తియు ననువానికిఁ గల యోగ్యమగుపరస్పరసంబంధముచే మనుజుఁ డిహలోకమునందు జీవితకాలము నెట్లు గడుపవలసినదియు గీతలయందు నిర్ణయింపఁబడినది. గీతాగ్రంథ మీరీతిని ప్రధానముగ కర్మయోగపరమే యయినందుననే "బ్రహ్మవిద్యాంతర్గత (కర్మ-) యోగశాస్త్ర" మను పేరితో సమస్తవైదికగ్రంథములలోను దానికి నగ్రస్థాన మీయఁబడినది. "గీతా సుగీతా కర్తవ్యా కిమన్యైః శాస్త్రవిస్తరైః"—ఒక గీతాగ్రంథమునే పూర్తిగ చదివెనేని చాలును. మిగిలినశాస్త్రములనెడు గ్రంథవిస్తారములతో నేమిప్రయోజనము?" అని చెప్పిన దేమాత్రము నసత్యమైనది కాదు. కావుననే హిందూధర్మములకును నీతిశాస్త్రమునకుం గలమూలసిద్ధాంతములను తెలిసికొనవలయునని తలంచువా రీయపూర్వగ్రంథమునే మొదట చదువవలయునని వినయపూర్వకముగ పట్టుదలతోడను చెప్పుచున్నాఁడను. కారణ మేమన సాంఖ్యము, న్యాయము, మీమాంస, ఉపనిషత్తులు, వేదాంతములు మున్నగు క్షరాక్షరసృష్టిని, క్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానమును బోధించు ప్రాచీనశాస్త్రములు శక్యమగునంతపూర్ణావస్థలోనికి వచ్చినపిదప వైదికధర్మములకు జ్ఞానమూలకమగుభక్తి ప్రధానమైనదియు, కర్మయోగపరమైనదియు, చిట్టచివరకు గల్గినదగు స్వరూపమునందు ప్రకృతమున ప్రచారములోనున్న వైదికధర్మములమూలమును ననువవియే గీతలయందు ప్రతిపాదింపఁబడుటంబట్టి సంక్షేపముగను నిస్సందేహముగను ప్రస్తుతమందున్న హిందూధర్మములసిద్ధాంతములను బోధించు గీతవంటి

మఱియొక గ్రంథము సంస్కృతవాఙ్మయమున నెచ్చోటను లేదని చెప్పుట యతిశయోక్తి కానేరదు.

గీతారహస్యములోనున్న వివేచనయొక్క సామాన్యమగుస్వరూపము పైఁ జెప్పఁబడినదానింబట్టి చదువరులకు బోధపడగలదు. గీతలపై కర్మయోగపరమగు టీక మొదటినుండియు వచ్చునని గీతలపై శాంకరభాష్యముయొక్క మూఁడవ యధ్యాయారంభమున ప్రాచీనటీకాకారులయభిప్రాయము వ్రాయఁబడుటంబట్టి స్పష్టముగఁ గాన్పించును. ఆటీక లిప్పుడు దొరకవు; కాన గీతలకు కర్మయోగపరమును తులనాత్మకమును నగువివేచనమున కిదియే మొదటిగ్రంథ మని చెప్పుటకు నేమియు నభ్యంతరము లేదు. ఇందు కొన్నిశ్లోకముల కిదివఱకున్న టీకాకారులు వ్రాసినయర్థముకంటె వేఱగునర్థము వ్రాయఁబడినది. మహారాష్ట్రభాషయందు పూర్వము నెచ్చోటను సవిస్తరముగ వర్ణింపఁబడని యనేకవిషయములును నీగ్రంథమున సవిస్తరముగ వర్ణింపఁబడినవి. ఆవిషయములును వానికిఁగల యుపపత్తియును శక్యమయినంత సంక్షేపముగను సుబోధకముగను వ్రాయుటకు నే యత్నించితిని. చెప్పినమాట మరల చెప్పవలసివచ్చినను లక్ష్యపెట్టకయే శబ్దములయర్థము మహారాష్ట్రమునందు (ప్రాకృతభాషలో) నేటికిని సుప్రసిద్ధము కాలేదో యాశబ్దములకు పర్యాయశబ్దములను జేర్చియే యనేకస్థలములయందు ముఖ్యముగఁ బ్రతిపాదించితిని. ఇంతియకాక యీవిషయమునందలి ముఖ్యములగు సిద్ధాంతము లాయాస్థలములయందు సారాంశరూపముగ నుపపాదించి వేఱుగఁ జూపింపఁబడినవి. అయినను శాస్త్రీయములును,గూఢములు నగువిషయములచర్చ వాడుకలోనున్న శబ్దములతోఁ జేయుట మిక్కిలి కష్టము. ఆవిషయములకు సంబంధించిన మహారాష్ట్రములోని (ప్రాకృతభాషలోని) పారిభాషికశబ్దములు నేటికిని నిర్ణితములు కాలేదు. కాన భ్రమచేతను, దృష్టిదోషముచేతను, లేక కారణాంతరములచేతను నాసంబంధమగు నీక్రొత్తవివేచనయందు కాఠిన్యము, దుర్బోధత, (తెలిసికొనలేకపోవుట) అపూర్ణత మొదలగుదోషములు నుండియుండునని నేను పూర్ణముగఁ దెలిసికొనుచున్నాఁడను. అయినను భగవద్గీత చదువరులకు నపరిచితమయినది కాదు. గీత బహుజనులకు నిత్యమును పారాయణములో నుండును. దానిని శాస్త్రీయదృష్టితో నధ్యయనము చేసినవారును, చేయుచున్నవారును అనేకులు గలరు. అందునకై యాయధికారముగల పురుషులు తామీగ్రంథమును చదివినప్పుడు పూర్వోక్తములగుదోషములు కనఁబడునేని, యుపకారపూర్వముగ వానిని నాకుఁదెలుపవలయునని,నీగ్రం

థమును మరల ముద్రింపించునప్పు డట్టిలోపములను సవరింపవలయునేని సవరిం చెదననియు ప్రార్థించుచున్నాఁడను. నేనేదో యొకసంప్రదాయములోనివాఁడ ననియు, దానిని సిద్ధింపఁజేయుటకై యేదోనూతనార్థమును వ్రాయుచున్నాననియు ననేకు లూహింపవచ్చును. ఇందుకు గీతారహస్యమనుగ్రంథ మేదోయొకసంప్ర దాయ ప్రవర్తకునిగాని, లేక సంప్రదాయమును గాని యుద్దేశించి వ్రాయలేదని నేను నొక్కి వక్కాణించుచున్నాఁడను. నాబుద్ధిని బట్టి గీతయందలిశ్లోకములకు నేయర్థము సరళమైనదియనితోఁచెనో యాయర్థమును వ్రాసితిని. ప్రస్తుతమునందు సంస్కృతము విశేషప్రచారములోనుండుటచే నేచేయునర్థము సరళముగ నున్న దియు, లేనిదియు ననేకులకు సహజముగనే తెలియవచ్చును. ఇట్లు సరళమగునర్థమును జేసినను, దానియం దేదైన సాంప్రదాయార్థ మున్నచో నది గీతలోనిదే కాని నాదికాదు. "నాకు రెండుమూఁడుమార్గములను చెప్పి నన్ను భ్రమింపఁజేయక నాకు వానిలో శ్రేయస్కరమగు నొకమార్గమునే నిశ్చయముగ చెప్పుము." (గీ; 3. ౨; ౫. ౧) అని యర్జునుఁడు భగవంతుని స్పష్టముగ నడిగినందున గీతల యం దేదైననొక్కటియే నిర్ణీతమైనమతము ప్రతిపాద్యముగనుండవలయు నను మాట స్పష్టమే. (గీ. 3. 3౧) మఱియు నది యేదెయుండు నని గీతామూలమునే యర్థముఁజేసికొని నిరాగ్రహబుద్ధితో మనము చూడవలయును; మొదట నేదో యొకమతమునం దభిమానము నుంచుకొని దానికి సంబంధింపని శ్లోకములయర్థ ములను తలక్రిందు చేయరాదు. గీతలలోని నిజమగు రహస్యమునందలి సారాం శమే సంప్రదాయమునకైనను, పంథకైనను సంబంధించియున్నను దానిని గీతా భక్తులకుఁ దెలిపి భగవంతుఁడు తుట్టతుదకుఁ జెప్పిన ట్లీజ్ఞానయజ్ఞమునుఁ జేయు టకు నేప్రవర్తించితిని; ఆయజ్ఞమును పూర్తిఁజేయు నిమిత్తమై పైనఁ జెప్పఁబడిన జ్ఞానభిక్షను నాయొక్క దేశబంధువులును ధర్మబంధువులును నాకు పరమసంతో షముతో నిడుదురని నమ్ముచున్నాఁడను.

ప్రాచీనటీకాకారులచే ప్రతిపాదింపఁబడిన గీతాతాత్పర్యమునందును నే చెప్పిన గీతారహస్యమునందును నున్నభేదమునకుఁ గారణములు గీతారహస్యము నందు సవిస్తరముగ నిరూపింపఁబడినవి; కాని గీతాతాత్పర్యమునం దిట్టిమతభేదము లున్నను గీతలపై వ్యాఖ్యానముచేసినభాష్యకారులును, టీకాకారులును, పూర్వ మునగాని, యిప్పుడుగాని ప్రాకృతభాషలలో వ్యాఖ్యానములఁజేసినవారును నేనీ గ్రంథమును వ్రాయునప్పుడు నాకు సహాయులయినందున వారలయందఱకును నేను

కృతజ్ఞుఁడను(విధేయుఁడ) అని యిచ్చట ముఖ్యముగఁ జెప్పుచున్నాఁడను. అటులనే యేపాశ్చాత్త్యపండితుల గ్రంథములయందలిసిద్ధాంతముల నాయాకడ నుల్లేఖించితినో వారిచేసైతము నేను కృతోపకారుఁడనని యెన్నుచున్నాను. వేయేల? ఈ గ్రంథముల యన్నింటియొక్కయు, సహాయములేనిచో నీగ్రంథమును వ్రాయ గలుగుదునా; లేనా? యనువిషయము సందిగ్ధమైనందున నీప్రస్తావనారంభమున "సంతాఁచీ ఉచ్ఛిష్టేఁ బోలతోఁ ఉత్తరే"—నేను చెప్పువాక్యములు సత్పురుషుల యొక్క యుచ్ఛిష్టములే యని తుకారాంబువాగారియొక్కపదమును నేను వ్రాసితిని. ఎల్లప్పుడు నొకరీతిగనే యుండునదియనఁగా త్రికాలాబంధితమగుజ్ఞానమును బోధించునట్టి గీతలవంటిగ్రంథము కాలభేదముచే నూతనమగుస్ఫూర్తిని కలిగించుచున్నదనువిషయమం దాశ్చర్యమేమియులేదు. కారణ మేమన నిట్టివ్యాపకమగు గ్రంథమునకు నిదిసహజ మగుధర్మమే యైయున్నది. కాని యంతమాత్రముచే ప్రాచీనపండితు లిట్టిగ్రంథముపైఁ జేసినపరిశ్రమ వ్యర్థముకాదు. గీతకు, నింగ్లీషు, జర్మనీ మొదలగుభాషలలో జేసినభాషాంతరములును నిట్లే యుపయోగకరములై యున్నవి. ఈభాషాంతరములును తఱుచుగ ప్రాచీనులగుటీకాకారుల ననుసరించియే చేయఁబడియుండును. అయినను కొందఱు పాశ్చాత్త్యపండితులు గీతలకు స్వతంత్రరీతిచే నర్థముచేయుటకును విశేషముగుప్రయత్నము చేయనారంభించిరి. అయినను సత్యమగు (కర్మ—)యోగముయొక్క తత్త్వము, లేక వైదికములైన ధార్మికసంప్రదాయముల యితిహాసము బాగుగ గమనింపనందున, లేక బహిరంగపరీక్షణమునందె వారిదృష్టిని విశేషముగ వ్యాపింపఁజేయుటచే, లేక యితరములగు నిట్టికారణములచేతనే పాశ్చాత్త్యపండితు లీ వివేచనము ననేకస్థలములయం దపూర్ణముగను కొన్నిస్థలములయందు నిస్సంశయముగ భ్రాంతిఁ గలుగఁజేయునటులుగను తప్పులుగఁ జేసిరి. గీతలపై పాశ్చాత్త్యపండితుల గ్రంథముల నిచ్చోట విస్తరముగ పరీక్షించుటకుగాని, విచారించుటకుగాని యవసరములేదు. వారు సిద్ధాంతించిన ముఖ్యవిషయములనుగురించి నేచెప్పునదంతయు నీగ్రంథముయొక్క పరిశిష్టప్రకరణములో వ్రాసినాను. అయినను ప్రస్తుతమందు నేను జూచియున్న కొందఱు వ్రాసిన గీతలపై కొన్ని యింగ్లీషు లేఖనముల నిచ్చో చెప్పుట యావశ్యకము. మొదటిది మి. బ్రుక్సుది. మి. బ్రుక్సునతఁడు థియాసఫిస్టు (దివ్యజ్ఞానసామాజికుఁడు) భగవద్గీత కర్మయోగపరముగనే యున్నదని తా రచియించినగ్రంథమున నిరూపించెను. తనవ్యాఖ్యానమునందు నామతమునే ప్రతి

పాదించెను. రెండవది మద్రపురిలోని మి. యస్. రాధాకృష్ణ యనువారిది. అది చిన్న నిబంధనరూపముగ నమెరికాలోని సార్వరాష్ట్రీయనీతిశాస్త్రములబోధించు త్రైమాసికపత్రికలో ప్రచురింపఁబడినది. (జూలై. ౧౯౧౧) దానియందు ఆత్మ స్వాతంత్ర్యము, నీతిధర్మ మను రెండువిషయములలోను, గీత, క్యాంటుమతములతోఁ బోల్చి నిరూపింపఁబడినది. ఈసామ్య మితరవిషయములయందుసైతము వ్యాపకమైనదనియు, గ్రీకులయొక్క నైతికమగు నుపపత్తి క్యాంటుకంటెను గీతలతో నధికముగ సంబంధించియున్నదనియు నామతము. కాని యీ రెండువిషయముల వ్యాఖ్యానము నీగ్రంథమునందుఁ జేయఁబడియుండుటచే దాని నిచ్చోట మరల చెప్పనవసరము లేదు. అటులనే పండిత సీతానాథతత్త్వభూషణ యనువారియొక్క కృష్ణ; మఱియు గీత; యనిపేరు గలయాగ్రంథముసైతము ప్రస్తుతము ప్రచురింపఁబడినది. దానిలో నీపండితుఁడు గీతలపై వ్రాయఁబడిన ౧౨ పండ్రెండు వ్యాఖ్యానముల ముద్రించినాఁడు. కాని యీపండితునియొక్క గాని, మి. బ్రుక్సుయొక్క గాని ప్రతిపాదనమునకును, నాప్రతిపాదనమునకును గలభేదము లీగ్రంథమును జదువు నప్పుడు చదువరులకు స్పష్టములగును. అయినను పైనచెప్పినలేఖనములకంటె గీతా సంబంధములో నాయొక్క విచార మపూర్వము కాదనియు, గీతలయందున్న కర్మ యోగము వైపునకు లోకులు మిక్కిలియధికముగ లక్ష్యమునుంచుచుండుచిహ్నము కన్పట్టుచున్నదనియు నీయాధునికములగు లేఖనముల నన్నింటిని నేనభినందించు చున్నాఁడను.

ఈగ్రంథము మాండలేలో నున్నప్పుడు వ్రాయఁబడినదనుట నిజమే. కాని పెన్సిలుతో వ్రాయఁబడినదగుటచే దాని ననేకస్థలములయందుఁ గొట్టివేచి సవరణచేసినాఁడను. కాన పిదప నాపుస్తకము దొరతనమువారు శోధించి మరల నాకంపఁగా ముద్రింపించుటకై శుద్ధప్రతి వ్రాయవలసివచ్చెను. మఱియు నీకార్యమును నేనొక్కఁడనే చేసినచోఁ బ్రచురించుటకు నింకనెంతకాలమగునో తెలియదు; కాని, వామనగోపాలజోసిగారును, నారాయణ కృష్ణగోగటెగారును, రామకృష్ణదత్తాత్రేయపరాడకరుగారును, రామకృష్ణసదాశివ పింపుటుకర్ గారును, అప్పాజీవిష్ణుకులకర్ణీగారును, మొదలగుగృహస్థు లీకార్యమున మనఃపూర్వముగ సాహాయ్యముచేయుటచే శీఘ్రముగ పూర్తియైనందున వారియందరివిషయమునను కృతజ్ఞుఁడను. అట్లే రా. రా. కృష్ణాజీఖడిల్కరుగారును మఱియు విశేషముగ వేదశాస్త్రసంపన్ను లగుదీక్షితకాశీనాథశాస్త్రిలేలేగారును నీపనికై బొంబయి నుండి యిచ్చోటికి (పునహాకు)వచ్చి యీవ్రాసినగ్రంథమును చదివి యనేకములగు

నుపయోగకరములును, రహస్యవిషయములు నగువానిం దెలియఁజెప్పిరి. కావున
నీవిషయమున వారు నాకు మహోపకారులు. అయినను నీగ్రంథమునందున్న విషయ
ములయొక్క బాధ్యతయంతయు నాయదియే. గ్రంథ మీరీతిగ ముద్రింపించుటకు సిద్ధ
మైనది; కాని యుద్ధమువలన కాకితములుదొరకనిసమయము తటస్థించినది. అయినను
బొంబయిలోనున్న కాగల(కాకిత)యంత్రాధికారియగు మెసర్సు.దీ.పదమ్‌జీ వారు
ఉచితకాలమున నాయభిప్రాయానుసారముగ మంచికాకితముల నిచ్చుటచే నాలో
పము తీరినది. మఱియు గీతాగ్రంథము మంచిస్వదేశకాకితములపై నచ్చువేయఁబడి
నది. అయినను గ్రంథమును ముద్రించునప్పుడు నాయూహకంటె గ్రంథము వృద్ధి
నొందినందున మరల కాకితములకు లోపము వాటిల్లెను; మఱియు పునహా (పుణ్య
పురి) లోనున్న రే. కాకితయంత్రాలయముయొక్క యధికారిచే నాలోపము తీర్పఁ
బడనిచో నింకకొన్ని నెలలవఱకును నీగ్రంథము ప్రచురింపఁబడుటకు చదువరు లెదురు
చూచుచునే యుండవలసినవారు. కాన పైనజెప్పిన కాకితయంత్రాధికారులకు నేను
గాక చదువరులుసైతము కృతజ్ఞతను జూపవలయును. తుదకు శోధనీయపత్రములను
శోధించెడుకార్యము మిగిలెను. దీనిని. రా. రా. రామకృష్ణసదాశివపింపుటికరు
గారును, రా. రా. హరిరఘునాథభాగవతులుగారును స్వీకరించిరి. దానియందును
నాయొకడ వ్రాయఁబడిన యితరగ్రంథము లసంఖ్యాదికము సరిగ నున్నదా? లేదా?
యనుదానిని శోధించుటయు పొరబాటున్నచో చూపించుటయు ననుకార్యము
రా.రా. హరిరఘునాథభాగవతు లొక్కరే చేసిరి. అనఁగా వీరెల్ల వారిసహాయము
లేనిచో నీగ్రంథ మింతశీఘ్రముగ నాయొక్కనిచేతనే ప్రచురింపఁబడుట శక్యము
గాకనేపోవును. కాన వీరెల్లరకును నేను మనఃపూర్వకముగ ధన్యవాదములనిచ్చు
చున్నాఁడను. ఇప్పుడు ముద్రించుటయే యవశిష్టమైనందున చిత్రశాలాముద్రణా
యంత్రాధిపతి యీపుస్తకమును మనఃపూర్వకముగను, సావధానముగను, శీఘ్రము
గను ముద్రించెదనని యంగీకరించి తదనుసారముగ నీకార్యమును నెరవేర్చినందున
వారికి నేను ధన్యవాదముల నర్పించుచున్నాఁడను. క్షేత్రము ఫలించినను ధాన్య
మును పక్వముచేసి తినుటకు వీలగువఱకు ననేకుల సాహాయ్యము నపేక్షించునటులనే
కొన్నివిషయములలో గ్రంథకారునియొక్క స్థితి పరాధీనమైయుండును. ఎవరిది
కాకున్నను నాయొక్క స్థితి యటువంటిదిగనున్నదని చెప్పుటకు నాకాటంక
మేమియు లేదు; కావున పైనచెప్పినయట్లు నాకు సహాయపడినవారలపేరు లిచ్చో
వ్రాయఁబడినను లేకున్నను వారలకందఱకును తిరిగి యొకసారి ధన్యవాదముల
నిచ్చి యీప్రస్తావనను, ముగించుచున్నాఁడను.

ప్రస్తావన ముగిసినది. ఏవిషయమును విచారించుచు నేటివఱకు ననేకసంవత్సరములు కాలక్షేపమునుజేసితినో, దేనియొక్క నిత్యమగుసహవాసముచేతను చింతనచేతను మనస్సుకు విశ్రాంతిగల్గి యానందముగల్గినదో యావిషయము నన్నువదలి గ్రంథరూపముగ వెడలిపోవుట నామనస్సునకు కష్టముగనున్నను నేజేసిన యీవిచారమును రాఁగలతరమువారు నాకంటె నధికముగఁగాని లేక యున్నదియున్నట్లుగ గాని చేయునట్లు చేసితినిగదా యని నేను సంతసించుచున్నాఁడను. కాన వైదిక ధర్మములయందున్న రాజగుహ్య మనునీవిషయమును "ఉత్తిష్ఠత! జాగ్రత! ప్రాప్య వరాన్నిబోధత" — లెండు! మేలుకొనుఁడు! (మఱియు భగవంతునిచే నీయఁబడిన) ఈవరములను తెలిసికొనుఁడు! — అనుకఠోపనిషత్తునం దున్నమంత్రపూర్వకముగను ప్రేమ యను నుదకముతోఁడను (కఠ.3. ౧౪) ముందురాఁబోవుపాఠకులకు స్వాధీనముచేయుచున్నాఁడను. దీనియందే కర్మాకర్మలసంపూర్ణబీజ మున్నది. మఱియు నీధర్మములయొక్క యాచరణ స్వల్పమైనను, మహాసంకటమునుండి యుద్ధరించు నని స్వయముగ భగవంతుఁడే చెప్పెనని నిశ్చయపూర్వకముగఁ జెప్పుచున్నాఁడను. ఇంతకంటె విశేష మేమికావలయును? "చేసిననే కాని యేమియుఁ గానేరదు; అను సృష్టినియమమును మనస్సున నిడికొని నీవు మాత్రము నిష్కామబుద్ధితోఁ జేసినఁజాలును. కేవలస్వార్థపరాయణమగుబుద్ధితో సంసారముచేసి యలసి కాలమును వ్యర్థపఱపుమనిగాని, సంసారమును వదలుటకు సిద్ధుఁడవు కమ్మనిగాని గీతచెప్పదు. సంసారమునే మోక్షదృష్టితో నెట్లుచేయవలసినదియుఁ దెల్పుటకును మనుష్యమాత్రులకు సంసారమునందు నిజమగుకర్తవ్య మేదియో తాత్త్వికదృష్టితో నుపదేశించుటకును గీతాశాస్త్రము బయలువెడలినది. కావున పూర్వవయస్సుననే గృహస్థాశ్రమసంబంధమైన, లేక సంసారమునుగురించిన యీప్రాచీనమగుశాస్త్రమును శక్యమయినంత తొందరతో ప్రతిమనుజుఁడును తెలిసికొనకయుండఁగూడ దని మాత్రమే నాయొక్క కడపటి విజ్ఞపము.

పునహా, అధికవైశాఖము,
శకము. ౧౮౩౭.

బాలగంగాధరతిలక.

అనువాదకుని విజ్ఞాపనము.

అనువాదమును జేయువా రెల్లరును గ్రంథకారుని గుఱించియు నాగ్రంథములోని విషయమును గుఱించియు వ్రాయుట సంప్రదాయముగ నున్నది. కాని యీగ్రంథకారులు లోకమాన్యులును లోకవిదితులునగుటచే వారినిఁ బ్రకాశింపఁ జేయ నేజేయు యత్నములు సూర్యునిఁ జూపుటకై సంపాదింపఁబడు దీపాది సాధనములవలె యనవసరములగుటయే కాక వారిభూమికచే గ్రంథములోని విషయము సైతము వివరింపఁబడుటచే దానిఁగూర్చియు నాప్రయత్నమునకుఁ గొంచమైన నవకాశము గాన్పింపదు. కావున ననువాదకుఁ డేమైనను గ్రంథమును గురించి వ్రాయవలయునను సాంప్రదాయికోక్తిని నెఱవేర్చుటకై శ్రీమచ్ఛంకరభగవత్పాదులకును లోకమాన్యులకును గీతలవిషయమునఁ గలయభిప్రాయము లెంతవఱకు నేకీభవించునో యెంతవఱకు భేదించునో చూపుటకై నాశక్తికొలఁదిని నే నింత దనుక ఖండనమండనాదులవలనఁ దెలిసికొనినంతవఱకును చదువరులకు మనోరంజనముఁ గావింపఁ బూనెదను.

భగవత్పాదు లసామాన్యప్రజ్ఞ గలవారనియును, ఇట్టి యలౌకికప్రజ్ఞగల వారు సంస్కృతవాఙ్మయమున నేగాక మఱియెక్కడను లేరనియు వారియాధ్యాత్మికజ్ఞానము ననుసరించియే యధ్యాత్మప్రకరణమును వ్రాయుచున్నాననియు నిరూపించుటఁబట్టి చూడ నీగ్రంథకారులు తదనుయాయివర్గములోనివా రనియు వారికిని వీరికిని ముఖ్యాంశములలో భేదము విశేషముగ లేదనియుఁ జెప్పుటకేమియు నభ్యంతరము లేదు. కాని లోకమాన్యుల గ్రంథము వెలువడినపిదప కొన్నియంశములలో భగవత్పాదుల భాష్యమునకు విరుద్ధముగ నుండుటంబట్టి యీగ్రంథము సిద్ధాంతవిరుద్ధమనియు కావున నే భ్రమజనకమనియు నీగ్రంథకారుని గుఱించియు, నీగ్రంథమునందలి సిద్ధాంతములనుగుఱించియు మఱియొక యూహ కలుగవచ్చును. గాన శ్రీమచ్ఛంకరభగవత్పాదులవారికిని ఈగ్రంథకారులకును నిజముగ మతములో నేమైన భేద మున్నదా ? ఉన్నచో నది యెంతమాత్రపుభేదము ? మఱియు నాభేద మెచ్చోట ? వీరిలో నెవరు నుడివినది యాదరింపఁదగినది ? యని నిష్పక్ష

పాతబుద్ధితోఁ గొంతవఱకైన నిచ్చో నిరూపించుట యావశ్యకము. అయినను శ్రీభగవత్పాదులవారి గ్రంథమును సంపూర్ణముగఁ దెలిసికొనునంతశక్తి నాకు లేనందున ఖండనమండనలలోఁ బ్రవేశింపక వారిమతము నీగ్రంథకారు లెటుల గ్రహించియున్నారో చూపుటకై కొంచెము ప్రయత్నించెదను. అందు ప్రథమమున శ్రీశంకరభగవత్పాదులమతమును సంక్షేపముగఁ జెప్పెదను.

బంధమన జననమరణాదిరూపమగు సంసారము. మోక్షము, లేక ముక్తి యన జననమరణరూపమగు బంధమునుండి పూర్తిగ తప్పించుకొనుట. బంధము కర్మ వలనఁ బ్రాప్తమగును; మోక్షము బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే సిద్ధించును; ఈజ్ఞానము శ్రౌతస్మార్తకర్మలను నిష్కామబుద్ధితో నాచరించుటచే లభ్యమగును; జ్ఞానము కలిగినపిదప జ్ఞానముకలుగకముసుపు సంచితములైన (అనఁగా: ఏకర్మఫలము లారంభింపఁబడలేదో యవి) పుణ్యపాపకర్మలన్నియు నశించును. కాని యేకర్మల ఫలమారంభింపఁబడినందున జ్ఞానికి దేహము లభించినదో యాకర్మలుమాత్రము జ్ఞానముచే నశింపవు. అవి యుపభోగముచేతనే నశించును. "భోగేన త్వితరే క్షపయిత్వా సంపద్యతే"(బ్ర. సూ. ౪-౧. ౧౯.)అందువలన జ్ఞాని బ్రహ్మతాదాత్మ్యము నొందుటకు దేహప్రాప్తి సాధనములగు కర్మలు క్షయమగువఱకును వేచియుండవలసివచ్చును. మఱియు "అనారబ్ధకార్యే ఏవతు పూర్వే తదవధేః" (బ్ర. సూ. ౪. ౧. ౧౫.) జ్ఞానము కలిగినపిదప దేహపాతమువఱకు నుండు జ్ఞానియొక్క స్థితినే జీవన్ముక్తావస్థ యని పేర్కొనుచున్నారు. ఈయవస్థయందున్న జ్ఞానిచేఁ జేయఁబడు నేవిధమగు పుణ్యపాపకర్మలయొక్కయు కర్తృత్వ మాతని కుండదు. జ్ఞానమువలన వానికి ఫలమును బుట్టించుశక్తి నశించును. అవి యున్నను లేనివానితో సమానములే. మోక్షమునకుఁ బ్రతిబంధకములగు పూర్వోత్తరములగు పుణ్యపాపకర్మలు జ్ఞానముచే నశించును గావునను, అవి వాని నంటనేరవు కావునను జ్ఞానికి దేహపాతానంతర మవశ్యము ముక్తి లభించును. "తదధిగమ ఉత్తర పూర్వాఘయోరశ్లేష వినాశౌ తద్వ్యపదేశాత్" (బ్ర. సూ. ౪. ౧. ౧౩.) "ఇతరస్యాప్యేవ మసంశ్లేషః" (బ్ర. సూ. ౪. ౧. ౧౪.) అనునది శ్రీశంకరభగవత్పాదుల వారి మతసిద్ధాంతము.

శ్రీభగవత్పాదులవారిచేఁ జేయఁబడిన యీవేదాంతసిద్ధాంతము లోకమాన్యులకు సంపూర్ణముగ సమ్మతమైనదే. కాని జ్ఞానము కలిగినపిదప దేహపాతము పర్యంతమును జ్ఞాని కాల మెటుల గడపవలయునను ప్రశ్నమున కుత్తరమును జెప్పు

టలో మాత్ర మాచార్యులవారికిని లోకమాన్యులకును మతభేదము కలదు. ఆత్మ
జ్ఞానికి యాప్తసర్వకాముఁడగుటచే(సర్వకామములను బొందినవాఁడగుటచే) ప్రాప్త
వ్యమేమియును (అనఁగా: బొందఁదగిన దేదియును) లేనే లేదు. గాన నాతండు సర్వ
కర్మములను, కర్మసాధనములను యజ్ఞోపవీతము, శిఖ మొదలగు నన్నింటిని పరిత్య
జించి యుదరనిర్వాహార్థమై భిక్షాటనము మాత్రముఁ జేయవలయు ననియు మిగిలిన
కాలమునంతను నాత్మచింతనమునందే గడపవలయుననియు, మఱియొక కార్యము
నెంతమాత్రమునుఁ జేయఁగూడదనియు భగవత్పాదుల యభిప్రాయము. ఆత్మజ్ఞాని
తనకొఱకు గాకపోయినను లోకసంగ్రహార్థమే యైనను (అనఁగా: లోకుల కుపకా
రముఁ జేయవలయునను నూహతోనైన) వెనుకటివలెనే సర్వకర్మలనుఁ జేయుచు
నుండుటయే మిక్కిలి ప్రశస్తమనియు నలసునివలె కాలక్షేపమును మాత్రముఁ
జూచుకొనఁగూడదనియు, తిలకమహాశయుని యభిప్రాయము. భగవత్పాదులకును,
లోకమాన్యులకును మతభేదము జ్ఞాని జ్ఞానము కలిగినపిదప నెటులఁ బ్రవర్తింపవల
యు ననువిషయమునుగుఱించి వెలువడినది. వీనిలో శ్రీభగవత్పాదులవారిమార్గము
సన్న్యాసమార్గమనియు, నివృత్తిమార్గమనియుఁ బేర్కొనఁబడును. లోకమాన్యుల
మార్గము కర్మమార్గమనియు, ప్రవృత్తిమార్గమనియుఁ బేర్కొనఁబడును. వ్యాకరణ
మహాభాష్యగతములును, శంకరభాష్యగతములును నగు కొన్ని వాక్యములను నవీన
గ్రంథములలో నేకదేశిభాష్యమనియు, ప్రౌఢోక్తియనియుఁ జెప్పుచు వాదము
చేయుట గ్రంథకారులశైలి కావున నంతమాత్రముచే నవీనులని నిందింపక మనము
విచారమువైపుననే దృష్టినుంచి యుక్తిప్రతియుక్తులను పరీక్షింపవలయును. ఇట్టి
యుక్తులు బుద్ధిమంతులకు వానినిఁ జదివిన పిదపఁ దోఁచుటసైతము ప్రాచీన
గ్రంథములయందలి మహత్త్వమునకు మఱింత తోడుపడుటయే యగును. జ్ఞానము
కలుగనిచో ముక్తికలుగదనియు, నంతఃకరణశుద్ధిలేనిచో విచారముగుండా జ్ఞానము
కలుగుటకు వీలులేదనియు వర్ణాశ్రమవిహితములనుఁ జేసిననే గాని చిత్తశుద్ధి గలుగ
దనియుఁ జెప్పు శ్రీభగవత్పాదులవారి మతము లోకమాన్యులకును సమ్మతమే సంశయ
మేమియు లేదు. కాని సన్న్యాసాశ్రమమును స్వీకరించిననేగాని మోక్షము లభిం
చుటకు వీలు లేదని శ్రీభగవత్పాదులు సెప్పుచున్నారు. జ్ఞానము కలిగినచో వర్ణా
శ్రమవిహితమగు ననుష్ఠానముఁ జేయుచు నుండినను మోక్షము లభించునని
లోకమాన్య తిలకమహాశయులు సెప్పుచున్నారు. జ్ఞానము కలిగినపిదప సన్న్య
సాశ్రమమును స్వీకరించినచో మోక్షము లభింపదనిమాత్రము చెప్పరు. కాని
తిలకమహాశయుని మతమే శ్రుతిస్మృతిప్రమాణములచే సిద్ధమగుచున్నదో నిరూ

పించుట వారికిని కష్టమైన విషయమే. కావున నీవిషయ మేప్రమాణములచే సిద్ధ మగునో నిరూపించుట యావశ్యకము.

మొదట జ్ఞాని కర్మ చేయుటకు శక్యమగునా ? కానేరదా ? యనువిషయము విచారణను గావింపుదము. ఈవిషయమున నాచార్యశిష్యులగు శ్రీవిద్యారణ్యుల వారు "విద్వాంశ్చేత్తా దృశాంమధ్యే తిష్ఠేత్తదనురోధతః, కాయేన, మనసా, వాచా కరోత్యేవాఖిలాః క్రియాః" అట్టివారిలో (అనఁగా: జ్ఞానులలో) నుండ వలసినపుడు తత్త్వజ్ఞాని వారిననుసరించియే తన కాయిక వాచిక మానసికములగు కర్మల నన్నింటినిఁ జేయుచున్నాఁడని చెప్పిరి. (పంచదశి. ప్ర. ౭) శ్రీభగవత్పా దులును "కామప్రహాణేతు విద్యమాన మపి కర్మ పుణ్యాపుణ్యోపచయ కరం న భవతి" "ఉచ్ఛిన్నకామస్య విద్యమానాన్యపి కర్మాణి బ్రహ్మవిదో వంధ్యప్రసవాని భవంతి" కోరికలు నశించినపిదప కర్మయున్నను పుణ్యాపాపములను సంపాదింప నేరదు. కామములు నశించిన బ్రహ్మజ్ఞానియొక్క కర్మలున్నను ఫలమును సంపా దించునవి కావని బృహదారణ్యకభాష్యమునఁ జెప్పిరి. "విదుషా క్రియమాణమపి కర్మ పరమార్థతో௨కర్మైవ" గీతాభాష్యమునను (౪-౨౦) విద్వాంసుఁడు కర్మఁ జేసినను నిజముగ నది యకర్మయే యనియుఁ జెప్పిరి. భగవత్పాదులు జ్ఞానికి కర్మఁ జేయుటకు శక్యమగునని యొప్పుకొనుటయేగాక, "యస్యసర్వేసమారంభాః కామ సంకల్పవర్జితాః) జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః"(గీ.౪-౧౯) అనుశ్లోకముయొక్క భాష్యములో జ్ఞానులను ప్రవృత్తులనియు (ప్రవృత్తిమార్గా వలంబులనియు) నివృత్తులనియు (నివృత్తిమార్గావలంబులనియు) రెండు తెగలుగ విభజించి జ్ఞానులు జీవితమును గడపుటకు రెండుస్వతంత్రము లగుమార్గములు గల వని చూపించి, కొంతమందిజ్ఞానులు తమయిచ్ఛానుసారముగ లోకసంగ్రహమును చేయుటకును మఱికొందఱు తమశరీరనిర్వాహమును చేసికొనుటకును కర్మలనన్నిం టినిఁజేయుచునే యున్నారని స్పష్టముగఁజెప్పిరి. అచ్చో భాష్యమున 'అస్యయథో క్తదర్శినః (కర్మణ్యకర్మ అకర్మణి చ కర్మ పశ్యతః) సర్వే యావంతః సమారంభాః కర్మాణి... కామసంకల్పవర్జితాః కామైస్తత్కారణైశ్చ సంకల్పైర్వర్జితాః-ముధైవ చేష్టామాత్రా అనుష్ఠీయంతే ప్రవృత్తేన చేల్లోకసంగ్రహార్థం నివృత్తేన చేజ్జీవన మాత్రార్థం తం జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం......ఆహుః పరమార్థతః పండితం బుధాః".—"కర్మయం దకర్మదృష్టియు నకర్మయందు కర్మదృష్టియుఁ గలిగిన యీపురుషుని కర్మలన్నియుఁ గోరికలతోడను వానికి కారణభూతములగు సంకల్ప ములతోడను శూన్యములైనవో (అనఁగా: ప్రవృత్తిమార్గములోనుండునేని లోక

సంగ్రహముకొఱకును నివృత్తిమార్గములో నుండునేని జీవనముకొఱకును సేవనికర్మ లన్నియు వ్యర్థచేష్టవలె ననుష్ఠింపఁబడినవో) వానిని నిజముగ జ్ఞానాగ్నిచే దహింపఁబడినకర్మలు గలిగినపండితుఁడని బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారు" అని యున్నది.

పైవివేచనవలన జ్ఞానము కలిగినపిదప జ్ఞాని జీవితకాలమును గడపుటకై ప్రవృత్తిమార్గము నివృత్తిమార్గము ననునీరెంటిలోఁ దన కిష్టమువచ్చిన దేదో యొక మార్గమును గ్రహింపవచ్చునుగాన ప్రవృత్తిమార్గావలంబియగు నేని లోకసంగ్రహార్థమై యన్నికర్మలను, నివృత్తిమార్గావలంబియగునేని దేహధారణోపయుక్త మాత్ర మగుభిక్షాచరణాదికర్మను చేయుచు జీవితశేషమును నాత్మచింతనముచే గడుపవలయునని శ్రీభగవత్పాదులుసైత మంగీకరించినటుల నిర్వివాదముగనే సిద్ధమగుచున్నది. ఇంతియఁగాక జ్ఞాని క్షత్రియుఁడో, లేక వైశ్యుఁడో యగునేని స్వార్థమేమియు లేకపోయినను లోకులకై ప్రవృత్తిమార్గమునే యవలంబింపవలయును. నివృత్తిమార్గము నవలంబింపనే కూడదని సైత మాచార్యులు ముఖ్యముగఁ జెప్పుచున్నారు. "బ్రాహ్మణానామే వాధికారో వ్యుత్థానే"(బృ. భాష్యం) బ్రాహ్మణులకే సన్న్యాసాధికారముగాని క్షత్రియులకును వైశ్యులకును లేదు.

భగవత్పాదులమతము ననుసరించియే క్షత్రియులును, వైశ్యులును, జ్ఞానము గలిగిన పిదప లోకసంగ్రహార్థమై యనఁగా: కేవలము లోకోపకారముకొఱకై కడవఱకును కర్మలనుఁ జేయుచునే యుండవలయును. వారికి రెండవమార్గము లేనే లేదు. "ఇతరవర్ణాపేక్షయా వా యావజ్జీవశ్రుతిః నహి క్షత్రియవైశ్యయోః పారివ్రాజ్యపత్తి రస్తి" (బృ. భాష్యం). మఱియు బ్రాహ్మణులకుఁ బ్రవృత్తి నివృత్తిమార్గముల రెండింటియందును నధికార ముండుటచే వారి కిష్టమైనమార్గ మవలంబింపవచ్చునని స్పష్టమగుచున్న దని సారాంశము. ఈవిషయములో శ్రీభగవత్పాదులకును లోకమాన్యులకును నేమియు విరోధములేదని స్పష్టముగ నెల్లవారు నెఱుంగవలయును.

కాని, "తస్మాద్గీతాశాస్త్రే ఈషన్మాత్రేణాపి శ్రౌతేన స్మార్తేనవా కర్మణా ఆత్మజ్ఞానస్య సముచ్చయో నకేన చిద్దర్శయితుం శక్యః" (గీతాభాష్య. అ. ౨. శ్లో. ౧౦.) మఱియు "తస్మాద్గీతాశాస్త్రే ఆత్మజ్ఞానవతస్సన్న్యాస ఏవాధికారో నకర్మణీతి తత్రతత్ర ఉపదిష్టా దాత్మజ్ఞానప్రకరణే దర్శయిష్యామః" అనఁగా: "గీతలలో కొంచెమైన శ్రౌతములుగాని లేక స్మార్తములుగాని యగుకర్మలతో జ్ఞానమునకు సముచ్చయముఁ జెప్పఁబడిన ట్లెవరును చెప్పుటకు వీలులేదు" "కావున గీతాశాస్త్రమునం దాత్మజ్ఞానికి సన్న్యాసమునందే యధికారముగాని కర్మలయం

దధికారము లేనట్లు సిద్ధమగుచున్నదని జ్ఞానప్రకరణములయం దక్కడక్కడ నిరూపించెద''మని శ్రీభగవత్పాదులవా రనేకస్థలములయందుఁ జెప్పిన దానికర్థ మేమి యని శంకింపవచ్చును. అయినను శ్రీభగవత్పాదులవా రేజ్ఞానకర్మసము చ్చయ మశక్యమని చెప్పిరో దానికర్థము తెలియనందున నీశంక బయల్పడును. అది తెలిసికొనినచో నీప్రశ్నమున కవకాశమే యుండదు. కాన శ్రీభగవత్పాదులవా రశక్యమని చెప్పిన జ్ఞానకర్మసముచ్చయమున కర్థ మేమో యిచ్చో వివరించుట యావశ్యకము.

మోక్షము జ్ఞానముచేతనే లభించుననియు, మోక్షము లభించుటకై జ్ఞానమునకు కర్మాపేక్షయేమియు నుండదనియు, కర్మ యనునది జ్ఞానోత్పత్తికి కారణమనియు, అజ్ఞానము కలిగినచో కర్మలయావశ్యకత యేమియు నుండదనియు, జ్ఞానము మోక్షమునకు స్వతంత్రమయినసాధనమనియు శ్రీభగవత్పాదులవారి సిద్ధాంతము. దీనికి విరుద్ధముగ జ్ఞానమాత్రముచే మోక్షప్రాప్తికి వీలులేదనియు, జ్ఞానమునకు (ఆత్మజ్ఞానమునకు) కర్మసంబంధముండిననే తప్ప మోక్షము సిద్ధించుటకు వీలులేదనియు, నాత్మజ్ఞానము స్వతంత్రమైనదికాదనియు నది కర్మ కంగమనియు(అనఁగా: నేజ్ఞానమునకును,ఆత్మజ్ఞానమునకును,కర్మతో సముచ్చయము గలదో యాకర్మ సముచ్చితమగు జ్ఞానమే— (ఆత్మజ్ఞానమే) మోక్షము నిచ్చుటకు సమర్థమైనదనియు) కేవలాత్మజ్ఞానముచే మోక్షము దొరకుటకు వీలులేదనియు సముచ్చయవాదులు చెప్పుదురు. ఈజ్ఞాన, కర్మ,సముచ్చయపక్షమును (అనఁగా: కర్మ సముచ్చితమగు జ్ఞానముచేతనే మోక్షము సిద్ధించును, జ్ఞానమాత్రముచే మోక్షము ప్రాప్తించదనుపక్షమును) శ్రీభగవత్పాదులవారు తమభాష్యములో నాయాకడ ఖండించిరి. మఱియు దీనికి విరుద్ధమగుపక్షము నాచార్యులవారి భాష్యమును లెస్సగఁ జదివినవారికిఁ దెలియఁగలదు. ఉదాహరణము:— గీతాభాష్యమునందె "తస్మాద్గీతాసు కేవలాదేవ తత్త్వజ్ఞానా న్మోక్షప్రాప్తిః నకర్మసముచ్చితాదతి నిశ్చితోర్థః'' "యథా భగవతో వాసుదేవస్య క్షేత్రధర్మే చేష్టితం నజ్ఞా నేన సముచ్చీయతే పురుషార్థసిద్ధయే'' "తస్మాత్కేవలాదేవ తత్త్వజ్ఞానా న్మోక్ష ఇత్యేషో ఽర్థోనిశ్చితో గీతాసు సర్వోపనిషత్సుచ'' ఇత్యాదికము గీతాభాష్యమునందే చెప్పఁబడినది. ఈస్థలములయన్నింటి యందును పురుషార్థసిద్ధికొఱకు (అనఁగా: మోక్షప్రాప్తికొఱకు, నిశ్శ్రేయసముకొఱకు) ఆత్మజ్ఞానమునకు కర్మయొక్క సహాయ మేమియు లేదని యున్నది.

"అత్రమ కర్మాణి విద్యయా ఫలసిద్ధౌ నాపేక్ష్యంతే.'' (బ్ర. సూ. భా.౩. ४—౨౬) కేవలము జ్ఞానముచేతనే మోక్షముగల్గును అని యాచార్యులవారు చెప్పి

నట్లు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. ఎక్కడ 'పురుషార్థసిద్ధికొఱకు,' 'మోక్షప్రాప్తి కొఱకు మొదలగు శబ్దములనుఁ బ్రయోగింపకయే జ్ఞానకర్మ సముచ్చయము నిషేధింపఁబడినదో యది పురుషార్థసాధన మనుదృష్టితోడనే నిషేధింపఁబడినదని యెఱుంగవలయును. ఆచార్యులవారే జ్ఞానకర్మసముచ్చయపక్షమును ఖండించిరో అది గీతారహస్యకారులమతము కాదని నిర్వివాదమే. లోకమాన్యులే జ్ఞానకర్మ సముచ్చయమును చెప్పుచున్నారో యది యాచార్యులవారు నిషేధించిన సముచ్చయవాదము కాదు. కారణ మేమన, జ్ఞానము కల్గినపిదప లోకసంగ్రహార్థమై (మోక్షము కొఱకు గాదు) చేయఁబడిన కర్మ యాచార్యులవారిదృష్టినిఁబట్టి కర్మయే కాదు. "గీతాశాస్త్రే ....కర్మణాజ్ఞానస్య సముచ్చయో నకేనచిత్ దర్శయితుం శక్యః" అనిచెప్పి వెంటనే "యస్యతు అజ్ఞానా ద్రాగాదిదోషతో వా కర్మణి ప్రవృత్తస్య యజ్ఞేన దానేన తపసా వా విశుద్ధ సత్త్వస్య జ్ఞాన ముత్పన్నం పరమార్థతత్త్వవిషయ మేక మేవేదం సర్వం బ్రహ్మ అకర్తృచేతి తస్య కర్మణి కర్మ ప్రయోజనేచ నివృత్తేః లోకసంగ్రహార్థం యత్నపూర్వం యథాప్రవృత్త స్తథైవ ప్రవృత్తస్యకర్మణి యత్ప్రవృత్తిరూపం దృశ్యతే న తత్కర్మ యేన బుద్ధే స్సముచ్చయస్స్యాత్." (గీ. భా. అ. ౨. అవతరణము) అనుభాష్యగ్రంథమును చూడుము. (అనఁగా: గీతాశాస్త్రమునందు జ్ఞానముతో కర్మకు సముచ్చయము కలదని యెవరును నిరూపించుటకు వీలు లేదు) కాని యజ్ఞము దానము తపస్సు ననువాని సంబంధముచే నంతఃకరణము శుద్ధమైనందున నీసర్వమును బ్రహ్మయే యనియు నది కర్తృత్వ హీనమైనదనియు పారమార్థికవిషయమగు జ్ఞానముకలిగి, కర్మమునుండియు కర్మలప్రయోజనమునుండియు నెవరు నివృత్తిఁ బొందినారో వారు పూర్వమువలెనే యత్నపూర్వకముగ కర్మలలో వర్తించినట్లు కాన్పించినను వారు సేయునది కర్మయే కానేరదు. వారిజ్ఞానమునకు కర్మలతో సముచ్చయ మెటులుండును?

అటులనే "విదుషా క్రియమాణం కర్మ పరమార్థతోఽకర్మైవ తస్య నిష్క్రియాత్మదర్శన సంపన్నత్వాత్" "కర్మణ్యభిప్రవృత్తోపి నిష్క్రియాత్మదర్శన సంపన్నత్వాన్నైవ కించిత్కరోతి." (గీ. భా. ౪. ౨౦) "ఏవం లోకసంగ్రహం చికీర్షుణాఽపి క్రియమాణం కర్మ పరమార్థతోఽకర్మ బ్రహ్మబుద్ధ్యుప మృదితత్వాత్" "ఇదంతు బ్రహ్మ బుద్ధ్యుపమృదితార్పణాదిమత్కర్మ అకర్మైవతత్"— (గీ. భా. ౪. ౨౪) మొదలగు ననేకవచనముల నాచార్యులవారిభాష్యమునఁ జూపవచ్చును. వానిలో "నేను నిష్క్రియమగు బ్రహ్మను," అనుజ్ఞానము కల

వారు చేసినవి కర్మలే కావని యాచార్యులవారు నిశ్చయించి చెప్పినారు. దీని విషయమై పైనఁజూపిన ప్రమాణములు చాలునని నాయభిప్రాయము. ఆచార్యుల వారిసిద్ధాంతమునకును, లోకమాన్యులసిద్ధాంతమునకును లేశమాత్రమైనను విరోధము లేదనువిషయము నిర్వివాదముగనే యున్నది.

విరోధము లేకపోయినను రుచిభేదముమాత్రము గలదు. జ్ఞానము గలిగిన పిదప జ్ఞానికి జీవితమును (దేహపాతము వఱకు నుండుకాలమును) గడపుటకు ప్రవృత్తిమార్గము నివృత్తిమార్గము నను నీరెండిటి యందును సంపూర్ణముగ నధికారమున్నదని ఇరువురు నొప్పుకొన్నను జ్ఞాని కర్మసన్న్యాసమును గ్రహించి భిక్షావృత్తితో నుండుటయనునదియే శ్రేయస్కరమని యాచార్యులును, జ్ఞాని కర్మసన్న్యాసమునుఁ జేయక లోకోపకారార్థమై కర్మలను చేయుచునే యుండుట మిక్కిలి మంచిదనియు లోకమాన్యులు సెప్పుచున్నారు. "భిన్నరుచిర్హి లోకః" అనున్యాయమునుఁ బట్టి "నచ వేద సమ్యక్ ద్రష్టుం" అని యీ యిరువురిలో నెవరిని యనుటకు సాధ్యము కాదు.

ఇంతవఱకు శ్రీభగవత్పాదులవారికిని లోకమాన్యులకును గలయభిప్రాయము కలసియే యుండెను. అయినను ముందుఁ జెప్పఁబోవువిషయముం బట్టి వీరిరువురకు నపరిహార్యమగు నొకవిరోధము బయలువెడలును. జ్ఞానము కలిగినపిదప నివృత్తిమార్గమును స్వీకరించుట (అనఁగా: సర్వకర్మ సన్న్యాసముం జేయుట) మిక్కిలి శ్రేయస్కరమనియు గీతల కీమతమే సమ్మతమనియు శ్రీభగవత్పాదులవారు సెప్పుచున్నారు. ("తస్యాస్య గీతాశాస్త్రస్య సంక్షేపతః ప్రయోజనం పరం నిశ్శ్రేయసం......తచ్చ సర్వకర్మసన్న్యాస పూర్వకాత్ ఆత్మజ్ఞాన నిష్ఠారూపాత్ ధర్మాద్భవతి") జ్ఞానము కలిగినపిదప ప్రవృత్తిమార్గమును స్వీకరించుట (అనఁగా: సర్వకర్మలను చేయుచుండుట) మిక్కిలి మంచిదనియు, గీతల కీమతమే సమ్మతమైనదనియు లోకమాన్యులు సెప్పుచున్నారు (కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే "కర్మజ్యాయోహ్యకర్మణః") అని గీతలయొక్క ముఖ్యసిద్ధాంతము (గీ. ర. పుట. ४३३, ४३७ చూడు.)

ఈరెండుపక్షములలోను గీతలకు సమ్మతమైన దేది యని విచారింపవలసియున్నది. ఇప్పటికి సుమారు ౧౨౦౦ ల సంవత్సరములుగా శ్రీభగవత్పాదులవారి భాష్యము నందఱును పఠించుచుండుట బట్టి వారిపక్షమునే గీత యంగీకరించుచున్నదని దృఢమైన నమ్మకము కలదు. అట్టిస్థితిలో లోకమాన్యులు తమసిద్ధాంతమును నెరవేర్చుటకై చూపుచున్న ప్రమాణములను కొంచెము విచారింతము.

సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగంచ శంససి,
యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్.

(గీ. ౫. ౧.)

ఓకృష్ణా! యొకపరి సన్న్యాసమును, యొకపరి కర్మయోగమును, (అనఁగా: కర్మను చేయుచుండవలయునను మార్గమును) నుత్తమ మని చెప్పుచున్నావు. ఈరెంటిలో నేది మంచిదియో (మిక్కిలి ప్రశస్తమైనదో) దాని నొక్కదానినే నిశ్చయముగా నాకుఁ జెప్పుము. అనుప్రశ్నమునకు నుత్తరమిచ్చునపుడు—

సన్న్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరా వుభౌ,
తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే.

(గీ. ౫. ౨.)

కర్మసన్న్యాసమును కర్మయోగమును రెండును నిశ్శ్రేయకరములే (అనఁగా: మోక్షమును గలుగఁజేయునవియే), కాని (అనఁగా : మోక్షమును సంపాదించుటకు సమానమైనయోగ్యతఁ గలదైనను) యీరెంటిలో కర్మసన్న్యాసముకంటె కర్మయోగము విశేషమైనయోగ్యతఁ గలిగినది—అనుప్రశ్నోత్తరములు రెండును నిస్సందిగ్ధములైనవియు స్పష్టములునై యున్నవి. మొదటిశ్లోకమునందున్న శ్రేయ శ్శబ్దమునకు మిక్కిలి పశస్యము (బహుమంచిది) అని వ్యాకరణశాస్త్రానుసారముగ నర్థమును చెప్పవలయును. రెండుమార్గములలో నున్నతారతమ్యమునుగుఱించిన యర్జునుని ప్రశ్నమునకే 'కర్మయోగోవిశిష్యతే' కర్మయోగము మిక్కిలి గొప్పదని భగవంతుఁ డుత్తరమిచ్చినందున కర్మయోగపక్షమే మిక్కిలి గొప్పదని చెప్పుటకు ప్రమాణమని లోకమాన్యులు చెప్పుచున్నారు. జ్ఞానముకలిగినపిదప కర్మలు సేయ నక్కఱలేదనువిషయము భగవంతునకు సమ్మతమైనచో "ఏరెంటిలో సన్న్యాసమే శ్రేష్ఠ"మని యర్జునునకు నేల యుత్తరమీయలేదు? అట్లుచెప్పక "కర్మలను చేయుటయు, మఱియు కర్మలను వదలిపెట్టుటయు సమానముగనే మోక్షదాయకములని రెండవశ్లోకముయొక్క మొదటిపాదమునఁ జెప్పి పిదప 'తు' అనఁగా 'గాని' అనుపదమును ప్రయోగించి 'తయోః' అనఁగా ఏరెండుమార్గములలోను కర్మలను వదలుమార్గమునకంటె కర్మలను జేయవలయునను మార్గమే మిక్కిలి ప్రశస్తము (శ్రేయము) అని భగవంతుఁడు నిస్సందిగ్ధముగా విధించినందున సాధనావస్థయందు జ్ఞానము లభించుటకై యేనిష్కామకర్మలను జేయవలయునో వాని నే పిదప సిద్ధావస్థయందు సైతము లోకసంగ్రహార్థమై జ్ఞాని యామరణాంతమును కర్తవ్యములని

చేయుచునే యుండవలయు ననుమతము భగవంతున కిష్టమైనదని పూర్ణముగ సిద్ధమగుచున్నది. (గీతారహస్యము. పుట. ౫౭౯ చూడు.)

ఇచ్చో ప్రశ్నవలె సమాధానముసైతము స్పష్టముగను సరళముగను నున్నది. "కర్మమును వదలుట యుక్తమా? లేక చేయుట యుక్తమా?" అని యర్జునుఁడు ప్రశ్నచేయఁగా మోక్షదృష్టిలో నవిరెండును సమానములుగనున్నను కర్మను త్యజించుటకంటె నాచరించుటయే యుక్తమని భగవంతుఁడు సమాధానము చెప్పెను.

శ్రీశంకరులు చెప్పువిషయము నిచ్చోఁ గొంచెము గమనింపవలయును.— అర్జునుని ప్రశ్నకు నిది యాశయము కానేరదు. భగవంతుని సమాధానమునకును నిది యాశయము కానేరదు. నాలవయధ్యాయమున "కర్మణ్యకర్మ యః పశ్యేత్", (౪. ౧౮) మొదలు "యోగసన్న్యస్తకర్మాణం......కర్మాణి నిబధ్నంతి ధనంజయ" (౪. ౪౧) అనువఱకును భగవంతుఁడు సర్వకర్మసన్న్యాసమునుఁ జెప్పి, మరల "ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత" అనుశ్లోకముచే నీవు కర్మయోగము నాచరింపుమని చెప్పెను. కాని కర్మయోగకర్మసన్న్యాసములు స్థితిగతులవలె (కూర్చుండుట నడచుటవలె) పరస్పరవిరుద్ధములు గావున వీనిరెంటిని యొకఁడే, యొకసమయముననే యాచరించుట శక్యముకాదు. మంచిది; కాలభేదమునఁ జేయవలయునని చెప్పుదుమేని (అనఁగా: నొకదాని నాచరించి పిదప మఱియొకదాని నాచరింపవలయునందుమేని) అట్లు భగవంతుఁడు చెప్పలేదు. కాన నేదోయొకదానినే యాచరింపవలయును. వానిలో నేదియుక్తమో దానిని చేయుదమను నభిప్రాయమును మనస్సున నిడికొని యర్జునుఁ డడుగుచున్నాఁడు.—"యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితం" "యోగసన్న్యస్తకర్మాణం" అనుశ్లోకమున (మఱియు నింతకు పూర్వమున మఱికొన్నిశ్లోకములయందును) ఆత్మవేత్తనుద్దేశించి కర్మసన్న్యాసము చెప్పఁబడినదనియు "ఛిత్త్వైనం సంశయంయోగమాతిష్ఠ"యనుశ్లోకమునం దనాత్మవేత్తను గురించి కర్మయోగము సెప్పఁబడినదనియుఁ దోఁచి యీప్రశ్నమును చేసినటుల భగవంతుఁడు సెప్పిన యుత్తరమును బట్టి కాన్పించుచున్నది. కారణ మేమన: "సన్న్యాసం కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరావుభౌ" సన్న్యాసమును కర్మయోగమును రెండును మోక్షము నిచ్చునవే యని భగవంతుఁడు సమాధానమును జెప్పినాఁడు. కాని యీరెండును నాత్మవేత్తకు నిశ్శ్రేయసకరములా? ఆత్మవేత్తకు నిశ్శ్రేయసకరము లందుమేని యాత్మవేత్తకు నాత్మజ్ఞానముచేతనే నిశ్శ్రేయసము (మోక్షము) లభించునుగాన నతనికి

(ముక్తునకు) సన్న్యాసము ముక్తి నిచ్చునదా? లేక కర్మయోగమా? యను ప్రశ్నమే యసంగతమగును. కావున ననాత్మజ్ఞునకు (ఆత్మజ్ఞానములేనివానికి) నవి మోక్షము నిచ్చునవి యని చెప్పవలసివచ్చును. అనఁగా: ననాత్మవేత్తకే కర్మసన్న్యాసము కర్మయోగము నను నీరెండును మోక్షము నిచ్చునవి యని భగవంతుఁ డుత్తర మిచ్చుటంబట్టి యర్జునుని ప్రశ్నమును ననాత్మవేత్తనుగుఱించియే చేయఁబడినదని స్పష్టముగఁ గాన్పించుచున్నది.

(౧) "యోగసన్న్యస్తకర్మాణమ్" (౪. ౪౧) మొదలగుశ్లోకములం దాత్మవేత్త సన్న్యాసమునే గ్రహింపవలయునని చెప్పఁబడినది. (౨) 'తస్మా దజ్ఞానసంభూతమ్, (౪౪. ౨) మొదలగు శ్లోకములయం దనాత్మవేత్త కర్మయోగము నాచరింపవలయునని చెప్పఁబడినది. (3) కాని కర్మత్యాగము కర్మయోగము నను నీరెండును ననాత్మవేత్త నుద్దేశించియే చెప్పఁబడినవని యర్జునుఁడు భ్రమఁజెందెనని "నిశ్శ్రేయసకరా వుభౌ" అను భగవంతుని యుత్తరమువలనఁ గాన్పించుచున్నది. (౪) తాను తెలిసికొనిన విషయమును బట్టి "యనాత్మవేత్తకు కర్మలను త్యజించుట మంచిదా? కర్మయోగము మంచిదా?" యని యర్జునుఁ డడిగెను. (౫) ఆప్రశ్నమున ననాత్మవేత్త కర్మములను సన్న్యసించుటకంటె కర్మములను చేయుటయే లగ్గని, (యుత్తమమని) భగవంతుఁడు సెప్పిన భగవత్పాదులభాష్యము నందలి సారాంశము.

కాని యాత్మవేత్తచేతను చేయఁబడు కర్మసన్న్యాసకర్మయోగములలో నేది మిక్కిలి శ్రేయస్కరమని యర్జునుని ప్రశ్నమనియు నాత్మవేత్త కర్మలను త్యజించుటకంటె కర్మయోగము నాచరించుటయే మిక్కిలి శ్రేష్ఠమని భగవంతుఁ డుత్తర మిచ్చెననియు లోకమాన్యులగు తిలకమహాశయులు చెప్పుచున్నారు.

ఈరెండుమతములలో నేది యుక్తమో విచారింపవలయును. అందుకై తొలుత నాచార్యులమతమును విచారింతము. శ్రీభగవత్పాదులు భగవంతుని యుత్తరమునుబట్టి యర్జునుని ప్రశ్న కభిప్రాయమును తెలిసికొనవలయునని నిశ్చయించినారు. కాని భగవంతునియొక్క యుత్తరములో నేమి చెప్పఁబడినది యను విషయమే ముఖ్యముగ విచారింపఁదగినదై యున్నందున దానినిఁబట్టి ప్రశ్నమున కభిప్రాయమును నిర్ణయించుట శక్యముగాదని లోకమాన్యులు నుడివెదరు. అనఁగా నేవచనముయొక్క యర్థమును నిర్ణయింపవలయునో యావచనముయొక్క నిర్ణయింపఁబడినయర్థమునుండియే యితరవచనముల కర్థమును నిర్ణయించుటకు వీలు లేదని యభిప్రాయము. ఇందులకు శ్రీభగవత్పాదులవా రేయితరసాధనముల

యొక్క సంబంధముచే నర్జునుని ప్రశ్న కభిప్రాయమును నిశ్చయించిరో వానినే విచారించుట యావశ్యకము.

భగవంతుఁడు 'యోగసన్న్యస్తకర్మాణం' అనుశ్లోకమునం దాత్మవేత్త కర్మసన్న్యాసమునుఁ జేయవలయునని చెప్పినాఁడనియు దానికి పిదపనున్న 'తస్మాదజ్ఞానసంభూతం' అనుశ్లోకమున నాత్మవేత్త కర్మయోగము నాచరింపవలయునని చెప్పినాఁడనియు శ్రీభగవత్పాదులు సెప్పుచున్నారు. కాని వీరు సెప్పినసంగతి యెంతవఱకు యుక్తమైనదో చూచుటకై యీరెండుశ్లోకములను నర్థముతోఁగూడ వ్రాయవలయును.

శ్లో. యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్,
ఆత్మవంతం నకర్మాణి నిబధ్నంతి ధనంజయ. ౪౧
తస్మా దజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసి నాత్మనః,
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత. ౪౨
(గీ. అ. ౪.)

(౪౧) ఓయర్జునా! పరమార్థదర్శనరూప మగుయోగముచే నెవరు కర్మలను వదలిరో, మఱియు నేకత్వజ్ఞానముచే నెవరిసంశయము నశించినదో యాయాత్మవంతుని (అప్రమాదశీలుఁడగుపురుషుని) కర్మలు బంధింపవు. కావున జ్ఞానముగలిగిన పిదప కర్మలయొక్క లేపము తగులదు.—(౪౨)'తస్మాత్'—అ హేతువుచే (వస్తుస్థితి యిటులుండుటచే) నజ్ఞానమునుండి బయలువెడలినదియు, నీహృదయమునం దున్నదియు నగుసంశయమును జ్ఞానఖడ్గముచే ఛేదించి యోగమును (ఆత్మజ్ఞానోపాయమగు కర్మానుష్ఠానమును) ఆచరింపుము. ఓయర్జునా! నీవు యుద్ధమును జేయుటకై లెమ్ము.—అని శ్రీభగవత్పాదులవారు చేసినయర్థము. కాని మొదటి శ్లోకములోని మొదటిచరణమునకు నింకను స్పష్టముగ నర్థమును చేయవలయును. భాష్యములో 'యోగసన్న్యస్తకర్మాణం' అనుదానికి 'పరమార్థరూప మగుయోగముచే కర్మలను వదలివేసినవారు' అని యర్థమును జేసినను నాపరమార్థదర్శనము పరోక్షజ్ఞానమా? అపరోక్షజ్ఞానమా? యనియు కర్మలను వదలివేయుట యనఁగా కర్మలను స్వరూపతః (బొత్తుగా) త్యజించుటయా? లేక కర్మఫలత్యాగమా? యనురెండువిధములగు సందియములు బయలువెడలును. వానిలో నిచ్చో శ్రీభగవత్పాదు లేయర్థము నొప్పుకొనిరో మనకుఁ దెలియుటకు వీలులేదు. ఆనందగిరి వ్యాఖ్యానమునుఁ జూచితిమేని "తచ్చ (పరమార్థదర్శనం) ద్వైధసన్న్యాసపక్షే

పరోక్షం, ఫలసన్న్యాసపక్షే త్వపరోక్షమితి వివేకః"—అనఁగా : "సన్న్యస్త కర్మాణ" మనుటకు, కర్మలను స్వరూపతః వదలినవాఁడని యర్థమున, పరమార్థ దర్శన మనఁగా : నపరోక్షజ్ఞానమనియు, ఫలతః కర్మలను వదలినవాఁడ (కర్మఫల ములను వదలినవాఁడు)ను నర్థమున, "పరమార్థదర్శన" మనఁగా : పరోక్షజ్ఞాన మనియు నర్థమును చేసికొనవలయునని చెప్పుటచే నీరెండర్థములును యుక్తములైనవే యని యానందగిరిమత మేర్పడును. కాని దీనిచే నాచార్యులవారి కేయర్థము వివ క్షితమో తెలిసికొనుట కానందగిరి తోడ్పడఁడు. కాని కర్మలను బొత్తుగ త్యజిం చుట యనునర్థము "యోగసన్న్యస్త కర్మాణం" అనుదానికిఁ జేసినచో నుత్తరార్థ ముతో సుసంగతము కానేరదు. కారణ మేమన : "కర్మలను బొత్తుగా వదలిన వారిని కర్మలు బంధింపవు" అని చెప్పుటలో కర్మములే లేనిచో కర్మలు బంధింప వని చెప్పుటవలనఁ బ్రయోజన మేమియుండును ? నిషేధము ప్రాప్తిపూర్వకమై యుండునుగాన ప్రాప్తియే లేనపుడు నిషేధ మెటులుండును ? కర్మలు బంధింప వని చెప్పుటంబట్టియే కర్మ లున్నట్లు తెలియ వచ్చుచున్నది. అనఁగా : "యోగ సన్న్యస్త కర్మాణ"మనుశబ్దమునకు యోగముచే కర్మములను వదలినవాని (అనఁగా: కర్మలను బొత్తుగా త్యజింపక కేవలకర్మఫలములను, కర్మబంధనములను వదలిన వాని) నను నర్థమే యుక్తమగునట్లు కాన్పించుచున్నది.

'యోగసన్న్యస్త కర్మాణం' అను పదమున యోగయుక్తమునకు శ్రీభగవ త్పాదులు ప్రతిస్థలమునందును 'జేయుచున్న సమత్వబుద్ధియుక్తమగు కర్మానుష్ఠానము (జ్ఞానోపాయభూతమగు కర్మానుష్ఠానము) అను నర్థమును వదలి ప్రస్తుతమున 'పర మార్థదర్శరూపమగు జ్ఞాన'మని యపూర్వముగ నర్థముఁ జేసిరి. అనఁగా : నిచోట 'జ్ఞానముయొక్క యుపాయమునే జ్ఞాన' మనిరి. (సాధనమునే సాధ్యమనిరి) అని లోకమాన్యు లందురు. దీనింబట్టి యాచార్యులవారియర్థముకంటె లోకమాన్యులు చేసిన 'సమత్వబుద్ధియుక్తమగు కర్మానుష్ఠానము'అనునర్థమే మంచిదని మన మొప్పు కొన్నను ఆచార్యులు చెప్పిన యర్థము విరుద్ధముగ నుండదని తేలుచున్నది. కావున నీశ్లోకార్థమువిషయమై యేవిధమగు వాదమును లేనందున యోగశబ్దమున కాచార్యులవారు చేసిన 'పరమార్థదర్శన'మను నర్థమునే గ్రహించి, 'యోగ సన్న్యస్తకర్మాణం' అనుటకు 'జ్ఞానముయొక్క యోగముచే నెవరు కర్మలను త్యజిం చిరో' (అనఁగా : నెవరికి కర్మ సన్న్యాసము జ్ఞానఫలభూతమైనదో) యని యర్థము చేసికొని పిదప నున్న ౪-౪౨ శ్లోకభావము పై పునను మఱలుదము.

తస్మా దజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసి నాత్మనః,
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత.

ఈశ్లోకమునకు భాష్యములో నుండునదియు, పరస్పరవిరుద్ధముగ నుండు నట్లు తోఁచునదియు నగు భాగమునుమాత్ర మిచ్చో వ్రాసెదము.

"తస్మా త్పాపిష్ఠ మజ్ఞానసంభూతం......హృత్స్థం జ్ఞానాసి నాశోకమోహాదిహారం సమ్యగ్దర్శనం జ్ఞానం తదేవాసిః ఖడ్గః తేన జ్ఞానాసినా స్వస్య ఆత్మనః ......ఛిత్త్వా ఏనం సంశయం స్వవినాశహేతుభూతం యోగం సమ్యగ్దర్శనోపాయం కర్మానుష్ఠానం ఆతిష్ఠ కురు ఇత్యర్థః"

ఈభాష్యమునకు "నీవు జ్ఞానముచే నీసంశయమును ఛేదించుకొని పిదప జ్ఞానమును సంపాదించుకొనుటకై యుపాయము నవలంబింపుము" అని సంక్షేపముగ నర్థము. ఈయర్థము 'ముందుగ భార్యవలన సంతానమును బొంది పిదప వివాహమాడు'మని చెప్పినటులుండును కావున నీయనుపపత్తి ప్రస్తుతశ్లోకమున 'తస్మాత్' అను పదమును తీసివైచినఁగాని వారింపఁబడదు. మఱియు దీనిని తీసివైచితి మేని 'జ్ఞానము కలిగినపిదప కర్మయోగము నాచరింపు'మని భగవంతుఁ డర్జునునకుఁ జెప్పినటు లర్థమగును. అటులగునేని లోకమాన్యులయర్థము సిద్ధాంతమనియు, నది గీతలకు సమ్మతమైనదనియు తేలును. అది యటు లుండుగాక.

ఈ (౪.౪౨) శ్లోకమున భగవంతుఁడు 'ఆత్మజ్ఞానమును సంపాదించుకొనిన పిదప కర్మయోగము నాచరింపు'మని యర్జునునకుఁ జెప్పెనని సిద్ధమయినపిదప దీనికి ముందున (౪.౪౧) శ్లోకమున నాచార్యులుచెప్పినటుల భగవంతుఁడు జ్ఞానము కలిగినపిదప కర్మసన్న్యాసమును జెప్పినటులును(యోగసన్న్యస్తకర్మాణ మిత్యంతైర్వచనైః కర్మసన్న్యాసమవోచద్భగవాన్) పంచమాధ్యాయారంభమున మొదటి శ్లోకములో ననఁగ "సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి" అను శ్లోకమున నాత్మజ్ఞానము కలిగినపిదపనే సన్న్యాసము యుక్తమా? కర్మయోగము యుక్తమా? అని యర్జునుఁడు ప్రశ్నఁజేసెననియుఁ జెప్పుట, నేప్రామాణికులైనను విరుద్ధమని జెప్పఁజాలరు. కాని భగవంతునియుత్తరములంబట్టి 'జ్ఞానము కలుగక పూర్వము సన్న్యాసము మంచిదా? కర్మయోగము మంచిదా?' యని యర్జునుని ప్రశ్నమునకు అభిప్రాయమని శ్రీభగవత్పాదు లనుచున్నారు.

భగవంతుని యుత్తరముంబట్టి సైత మర్జునుఁడు జ్ఞానము కలిగినపిదప సన్న్యాసకర్మయోగములలో నేది మంచిదని యడిగె ననియు, జ్ఞానము కలిగిన పిదప కర్మయోగము మంచిదని భగవంతుఁ డుత్తరమును చెప్పెనని లోకమాన్యు లనుచున్నారు. కాని 'నిశ్శ్రేయసకరౌ' అనుదానికి యర్థము చేయునపుడు శ్రీభగవత్పాదు లేమేమికల్పింపవలసివచ్చెనో కొంచెము విచారింతము. (౧) (౪.౪౧) శ్లోకమునందలి యోగశబ్దమునకు జ్ఞానమని యర్థముఁ జేయుట, (౨) దానికి పరమందున్న(౪.౪౨)శ్లోకమునందలి యోగశబ్దమునకే జ్ఞానోపాయమని యర్థముఁజెప్పుట, (౩) దానివలన నాశ్లోకార్థమునందు సమాధానము చెప్ప నర్హముగానియనుపపత్తిని స్వీకరించుట,(౪)అర్జునునకు భగవంతుఁడు చెప్పినమాట తెలియలేదని చెప్పుట,(౫) 'కర్మయోగోవిశిష్యతే' యనునది యర్థవాదమని యంగీకరించుట, (౬) అర్జునుఁడు కేవలసన్న్యాసము, యోగము నను విషయములఁ బ్రశ్నించినను అజ్ఞానికర్తృకములగు సన్న్యాసము యోగము ననురెండు విషయములకును భగవంతుఁ డుత్తరము చెప్పెనని కల్పించుట, (౭) అయిదవయధ్యాయమునందలి నాల్గవశ్లోకమునందు సాంఖ్యము (అనఁగా: జ్ఞానోత్తరసన్న్యాసము) నిశ్శ్రేయసఫలప్రదమని ప్రతిపాదించి యీవిరోధమును పరిహరించునిమిత్తమై యింత శ్రమపడిరో యాయాపత్తిని తిరిగి తమమీదికిఁ దెచ్చుకొనుట, (౮) అయిదవ శ్లోకమున 'యోగైర్గమ్యతే' అను పదములకు మాత్రము "జ్ఞానప్రాప్త్యుపాయత్వేన ఈశ్వరే సమర్ప్య కర్మాణి ఆత్మనః ఫల మనభిసంధాయ అనుతిష్ఠద్భిః పరమార్థజ్ఞానసన్న్యాసప్రాప్తిద్వారేణ గమ్యతే" అను నింతపెద్దయర్థమును స్వీకరించుట. (౯) మొదటిరెండు శ్లోకములయందున్న సన్న్యాసశబ్దమునకు కేవలసన్న్యాసమని యర్థము చెప్పి, దానికి విరుద్ధముగ నాఱవశ్లోకమునందు 'సన్న్యాస'శబ్దమునకు పారమార్థికసన్న్యాసమని యర్థముఁ జెప్పుట.(౧౦)దానియందున్న బ్రహ్మశబ్దమునకు సన్న్యాసమనెడు విలక్షణార్థమును శ్రీభగవంతుఁడు స్వీకరించుచున్నాఁడనునది మొదలుగాగల సంగతులఁ జెప్పిరి. ఇంతియఁగాక యాచార్యులవా రీశబ్దములయర్థమును తలక్రిందుఁ జేయుటలోఁ జదువరులకు తిరిగి నివారింపరానియాపత్తి స్ఫురించుచున్నది. ఆయాపత్తి నాలుగైదుశ్లోకములయొక్క యర్థమునకు సంబంధించియున్నది. అది యెట్లనఁగా:—

సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి నపండితాః,
ఏకమప్యాస్థిత స్సమ్య గుభయో ర్విందతే ఫలమ్. ౪
యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగై రపి గమ్యతే,
ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి సపశ్యతి. ౫

ఇందులో రెండవశ్లోకముయొక్క యవతరణమునందు "ఏకస్యాపి సమ్యగనుష్ఠానాత్ కథం ఉభయోః ఫలం విందతే" ఇత్యాహ. రెండింటిలో దేనినో యొకదాని నుత్తమముగ నాచరించుటచే రెండింటియొక్క ఫలము నెట్లు పొందుచున్నాఁడని శంకించి సమాధానములును చెప్పుచున్నాఁడని చెప్పి "యత్సాంఖ్యైః జ్ఞాననిష్ఠైః సన్న్యాసిభిః ప్రాప్యతే స్థానం మోక్షాఖ్యం తద్యోగై రపి........ పరమార్థజ్ఞాన సన్న్యాస ప్రాప్తిద్వారేణ గమ్యతే ఇత్యభిప్రాయః" అనఁగా: 'సాంఖ్యులకు (జ్ఞానయుక్తసన్న్యాసులకు) మోక్షసంజ్ఞికమగు నేస్థానము లభించునో యది యోగులకును (కర్మ-యోగులకును) జ్ఞానయుక్తమగు సన్న్యాసము వలన ప్రాప్తమగును' అని చెప్పఁబడినది. జ్ఞానయుక్తుఁడగు సన్న్యాసికి సాక్షాత్తుగ మోక్షము లభించుననియు, (కర్మ-)యోగికి జ్ఞానయుక్తమగు సన్న్యాసము వలన మోక్షము దొరకుననియు దీనికి స్పష్టార్థము. అనఁగా: (కర్మ-)యోగి జ్ఞానయుక్తుఁడైన సన్న్యాసియైననేగాని మోక్షము లభింపదు. ఇంతియుఁగాక కర్మయోగము నాచరించినగాని, జ్ఞానయుక్తమగు సన్న్యాసము లభించుట దుర్లభమనియు శ్రీశంకరులు చెప్పుచున్నారు. (గీ. ౫-౬) "యేషాం సన్న్యాసపూర్వికా జ్ఞాననిష్ఠాదృశ్యతే తేషాం తయైవ లింగేన ప్రాగ్జన్మ సుభగవదర్పితకర్మనిష్ఠా అనుమీయతే, కారణమంతరేణ కార్యోత్పత్త్యయోగాత్". తదుక్తం. శ్లో. యాన్యతోన్యాని జన్మాని తేషు నూనం కృతం భవేత్, సత్కృత్యం పురుషేణేహ నాన్యథా బ్రహ్మణి స్థితిః" అని మధుసూదనసరస్వతియుఁ జెప్పెను. బ్రహ్మజ్ఞానముఁ గలిగినవారు ఈజన్మమున కొన్నను పూర్వజన్మమునసైన నిష్కామకర్మయోగానుష్ఠానము చేసిరేయుండవలయును. లేనిచో బ్రహ్మజ్ఞానము లభింపశక్యముకాదు.

కారణములేందే కార్యము పుట్టుటకు శక్యముకాదు. దీనింబట్టి (కర్మ)-యోగము, మఱియు సాంఖ్యము (జ్ఞానయుక్తసన్న్యాసము) అనువానిపౌర్వాపర్య క్రమమునకు వ్యభిచారములేదని నిర్వివాదముగ సిద్ధమగును. ఇట్టిస్థితిలో, "ఏకమప్యాస్థిత స్సమ్య గుభయో ర్విందతే ఫలమ్"మొదలగునది చెప్పుట బొత్తుగ నసంగతమని యుండదలుగును సులభముగఁ దెలియఁగలదు. కారణమేమన రెండుసాధనములును నొకఫలమునె స్వతంత్రముగ నిచ్చునవియయిననే కాని "ఏకమప్యాస్థిత స్సమ్య గుభయో ర్విందతే ఫలమ్" అని చెప్పుట కెప్పుడును శక్యము కాదు. ఈ సిద్ధాంత మొకదృష్టాంతముచే స్పష్టముగ దృఢపరుపవచ్చును.

వ్యాకరణాధ్యయనముచేఁ గలుగుఫల మొకపతంజలియొక్క మహాభాష్యమును బాగుగ నధ్యయనముఁ జేసిన ప్రాప్తమగును. లేక యొకసిద్ధాన్తకౌముదిని బాగుగఁ జదివినను గలుగును. సిద్ధాంతకౌముదిని బాగుగఁ జదువుకొన్నవానికి వ్యాకరణాధ్యయనఫలము లభించుటకు వాఁడు మహాభాష్యము నధ్యయనముఁ జేసియే యుండవలయుననునియమము లేదు. కావున మహాభాష్యమును సిద్ధాంతకౌముదియు ననువానివిషయములో ఫల మొకటియే; లేక "ఏకమప్యాస్థితస్సమ్యగుభయోర్విందతేఫలమ్" అని చెప్పవచ్చును. కాని యాసిద్ధాంతకౌముదియొక్క పూర్వార్థమును నుత్తరార్థమును వేఱుగఁ దీసికొందుమేని యారెంటికిని ఫలమొకటియే యనిగాని లేక "పృథక్పూర్వాపరౌ బాలాః ప్రవదంతి నపండితాః, ఏకమప్యాస్థిత స్సమ్య గుభయో ర్విందతే ఫలమ్, యత్పూర్వేణా ప్యతేజ్ఞానం తత్పరేణాపి గమ్యతే, ఏవం పూర్వం పరం చార్థం యఃపశ్యతి సపశ్యతి" అని చెప్పుటకు వీలుండునా? ఎప్పుడును సాధ్యముకాదు. ఏలయన రెండుభాగములును స్వతంత్రముగ వేఱువేఱుఫలముల నిచ్చునవి కావు. ఫలము నిచ్చుటకు నొకదాని యపేక్ష మఱియొకదానికి గలిగియే యున్నది. అటులనే కర్మయోగమనునది మోక్షరూపమగుఫలము నిచ్చుటకు స్వతంత్రమైనదికాదు. జ్ఞానయుక్తమగు సన్న్యాసము నవలంబించియేయున్నది. కౌముదియొక్క రెండుభాగములకును పౌర్వాపర్యసంబంధమున్నట్లు కర్మయోగమును సాంఖ్యమును నను(సాంఖ్యమన: జ్ఞానయుక్తసన్న్యాసము) నీరెంటికిని పౌర్వాపర్యసంబంధము కలదు. కాన కౌముదియొక్క పూర్వోత్తరభాగములవిషయమై పృథగిత్యాదికమును చెప్పుటకు వీలులేనటుల, కర్మయోగసాంఖ్యములవిషయమై గూడ "సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి"ఇత్యాదికమునుఁ జెప్ప వీలులేదు.

ఎనిమిదిశ్లోకములలో శ్రీభగవత్పాదులు పదిస్థలములయందు తికమకఁ జేయవలసినట్లు తటస్థించును గాన రెండుస్థలములయందును ననుపపన్నమగు నర్థమును స్వీకరింపవలసివచ్చునని సారాంశము.

కాని యింతక్లేశము 'నిశ్శ్రేయసకరౌ' అనునొకశబ్దముయొక్క యర్థము కొఱకుగదా! దాని కర్థము మాత్రము చేయుట యంతకష్టమైనపని కాదు. శ్రీశంకరులే "సర్వకర్మసన్న్యాసపూర్వక యాదాత్మజ్ఞాననిష్ఠారూపాద్ధర్మాత్ పరం నిశ్శ్రేయసం భవతి" అనియు, "త్యాగఫలం (గీ. ౧౮. ౮) జ్ఞానపూర్వక స్సర్వకర్మత్యాగస్యఫలం మోక్షాఖ్యం" అనియు నీ మొదలగుస్థలములయందుఁ జెప్పియుండుటవలన భగవంతుఁడగు శ్రీకృష్ణుని సంభాషణమునకుఁగూడ నర్థము

మార్చినఁ జాలును. ఇటులుండ శ్రీభగవత్పాదులు శ్రీకృష్ణుని యీమాట కింత విస్తృతమగునర్థము నేల చేయవలయునో తెలియదు. "అర్కే చేన్మధువిందేత కిమర్థం పర్వతం వ్రజేత్" అను న్యాయముచే నొకచోట గౌణార్థమును స్వీకరించుటచే నంతయు సమన్వయమైనచో, పదిస్థలములయందు గౌణార్థమును ననుపపన్నార్థమును కల్పించుకష్ట మెందులకు? "నిశ్శ్రేయసకరౌ" అనఁగా: యసప్రతిబంధకములు కావనిగాని, నిశ్శ్రేయసప్రతిబంధకనివారకము లనిగాని యర్థముఁ జేసినచో నన్నివిరోధములును పరిహృతములగును.

జ్ఞానము కలిగినపిదప కర్మయోగము నాచరించుటకు వీలులేదని చెప్పుట కును సాధ్యముఁ గాదు. అట్లు చెప్పుట టీకాకారు లెల్లరకును సాధ్యముఁగాదు:—

"సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
కుర్యాద్విద్వాం స్తథాఽసక్తః చికీర్షు ర్లోకసంగ్రహమ్."
(గీ. 3. ౨౫)

అని భగవంతుఁ డాజ్ఞ యిచ్చియున్నందున నీవిషయ మందఱు నంగీకరింపక తప్పదు. ఇప్పుడు జ్ఞాని కర్మను చేయుటకు వీలున్నదా? లేదా? యని నిరూపింపఁబడినది.

ఇఁక లోకమాన్యులు సెప్పునర్థమునఁ గలయనుపపత్తులను విచారించుదము. (౧) 'నిశ్శ్రేయస'శబ్దమునకు లాక్షణికార్థమును గ్రహించుట, (౨) యోగశబ్దమునకు కర్మయోగమను లాక్షణికార్థమునుఁ జెప్పుట, (3) తమకు సమ్మతమగు నర్థమునకు "కర్మజ్యాయోహ్యకర్మణః" "కర్మయోగోవిశిష్యతే" అను గీతావచనములు ప్రమాణములని చెప్పినను, స్మృతికి శ్రుతిమూలమున ప్రామాణ్యము గలదు గాని, స్వయముగఁ బ్రామాణ్యము లేనందుననే శ్రుతిమూలముఁ నీస్మృతికి ప్రామాణ్యము వచ్చినదనియు నిరూపింప వీలులేకపోవుట, (౪) "పురుషార్థసిద్ధికొఱ"కని చెప్పకయే సముచ్చయవాదమును ఖండించినచోట్ల నెల్ల "పురుషార్థసిద్ధియే" యని యధ్యాహారముఁ జేసికొనుట, (౫) లోకసంగ్రహార్థమై జ్ఞాని కర్మలనుఁ జేయుటయనునది లోకోపకారార్థమైనను నాలోకోపకారము సిద్ధించుటకు ప్రతిబంధకమువచ్చినచో దానిని నిరాకరించుటకొఱకు జ్ఞాని తన చిత్తమును బహిర్ముఖముగఁ జేయక తప్పకపోవుటయు, (౬) సాంఖ్యయోగమును మొదటఁ జెప్పి కర్మయోగమును పిదపఁ జెప్పినను ప్రశ్నము ననుసరించి సాంఖ్యయోగము మొదటఁ జెప్పఁబడినది గాని కర్మయోగమే భగవంతుఁడు గీతలకు ముఖ్యశాస్త్రార

మని యంగీకరించుచున్నాఁడనుట మొదలగు ననుపపత్తులు లోకమాన్యులగ్రంథము నందును గల వని విశదమగుచున్నది.

కాన విద్వాంసు లీవిషయమై తారతమ్యమును బాగుగ నాలోచించి విశేషములు చూపినచో నందఱకు నంగీకార్యమునుఁ బూజ్యముగ నుండుటకు సంశయ మేమియు లేదు. మఱియు నెవరైన బాగుగ పరిశీలించి దీనిపైని పూర్వపక్షసిద్ధాంతములరీతిని ఖండనమండనములఁ జూపుదురేని లోకమాన్యుల కావిషయములనుఁ దెలియపఱచి పునర్ముద్రణమునకైన ముద్రించునటులఁ బ్రయత్నించెద. ఈఖండనమండనాదులయందు లోకమాన్యులును మిక్కిలి యుత్సాహము గలవారలే. మఱియు "యుత్సారభూతం తదేవ గ్రాహ్యం" అనువిషయమున వారే యగ్రగణ్యులు గాన తమమాటయే గెలుపవల యునని యేనాఁడును ననరు. నేనెఱింగినవఱకు శ్రీభగవత్పాదులకును, శ్రీలోకమాన్యులకును నుండు తారతమ్యమును దిఙ్మాత్రముగఁ జూపించినాఁడను. శ్రీలోకమాన్యులు గీతలకు కర్మపరమగు భాష్యమును వ్రాసినారని చెప్పుటకు వీలులేదు. శ్రీశంకరభగవత్పాదులు వ్రాసిన జ్ఞానపరమగు భాష్యము ననుసరించి సిద్ధాంతభేదము లేకున్నను రుచిభేదము మాత్ర మున్నదని చెప్పుచు నీతారతమ్యవిచారము నింతటితో విరమించెదను.

ఈగ్రంథము నాంధ్రీకరించుటనుగుఱించిన స్వవిషయమును కొంచెము వ్రాయుచున్నాఁడను. ప్రథమమున నాకు మిత్రులును తెనాలిలో న్యాయవాదులునై యుండిన బ్రహ్మశ్రీ పెద్దిభొట్ల. లక్ష్మీనరసింహముగారిని కొనియాడ వలసియున్నది. వారే యీ యాంధ్రీకరణమునకు మూలస్తంభమువంటివారు. వారిసంబంధము దీనికై తటస్థించినవిధమును కొంచె మీ ప్రస్తావనయందు లేనిచో నేను ఏమాత్రమును కృతజ్ఞతయే లేనివాఁడ నగుదును. ఈలక్ష్మీనరసింహముగారికిని ధారువాడనివాసులును న్యాయవాదులు నగు శ్రీయుత. వి. బి. ఆలూరు. బి. ఏ., ఎల్. ఎల్. బి గారికిని విశేషమైత్రి. ఒకప్పుడు ధారువాడను శ్రీ. లక్ష్మీనరసింహముగారు పోయియుండగా శ్రీయుత. ఆలూరుగారు "గీతారహస్యము నాంధ్రీకరింపఁజేయుటకు శ్రీలోకమాన్యులు యత్నింపుచున్నారు. కావున నెవరినైన తగుమైనవారిని మీ రాలోచించి ప్రవర్తింపఁజేయుఁ"డని చెప్పి గీతారహస్యముగ్రంథముయొక్క మహారాష్ట్రప్రతి నొకదానిని వారిచేతి కిచ్చిరి. ఈగ్రంథమునుఁ గైకొని తెనాలికి వచ్చి నాకుఁ జూపిరి. నేను ఆగ్రంథములోని కొన్ని విషయములనుఁ జదివి యచ్చో గొప్పవా రగుకొందఱి కర్థముఁ జెప్పఁగా వారు

దీని నాంధ్రీకరింపుఁడని నన్ను ప్రోత్సాహపరచిరి. కాని, యాభాషను, శ్రీలోకమాన్యుల గొప్పశైలిని గమనించి యాంధ్రభాషకు వారిభావములనన్నియును మోచి కొనిడించుటకుశక్తిలేనివాఁడనుగనుకనంగీకరింపకయుంటిని. కాని, శ్రీలక్ష్మీనరసింహముగారీకార్యనిర్వహణమునకు నన్ను మిక్కిలి ప్రోత్సాహపరచుటయేగాక, తెనాలి యందుండు గొప్పవారందఱును, మిక్కిలిగా మాసంస్కృతకాలేజి కార్యదర్శి గారైన శ్రీపిల్లుట్ల. ఆంజనేయశాస్త్రులగారును నేనీకార్యమునుఁ బూనుకొను వఱకు నన్ను వదలకపోయిరి. నేనీకార్యమునకసమర్థుఁడనయినను గొప్పవారగు నిందఱియాజ్ఞయయినను నామార్గ మీయకఁబోవునా యని ధైర్యముతో నొప్పు కొనినందున, లోకమాన్యులును, నేను కాశీపట్టణములో బహుకాలము నివసించుట మొదలగుసంగతులను కర్ణాకర్ణిగా విని, యాంధ్రీకరింపుమని యాజ్ఞ నొసంగిరి. కాని, గ్రంథ మతివిస్తృతమైనందునను, సంస్కృతమును, నాంధ్రమును బాగుగఁ దెలిసి వ్రాయువారు లభ్యపడకపోవుటవల్లను కాలయాపనజరుగుచు కష్టపడు చుంటిని. అంతట నాతో విద్యాసంబంధము గలిగిన బ్రహ్మశ్రీ. బుర్రా పూర్ణయ్యశాస్త్రులవారను హైస్కూలుపండితులు శ్రీభారతమును వ్రాయునపుడు వేదవ్యాసులకు గజాననుఁడు తోడ్పడినటుల నాకుఁ దోడ్పడి యీగ్రంథమును సంపూర్ణముగ వ్రాసిరి. వారెంత బాగుగ వ్రాసినను శ్రీలోకమాన్యులశైలి మహారాష్ట్రభాషలో లోకోత్తరమగుటచేతను, గ్రంథ మతివిస్తృతమగుటచేతను నాలోచించి వ్రాసినచో నొకప్రుటయైనను పూర్తిఁజేయుట కశక్యముగ నుండినందున 'మక్షికాస్థానే మక్షికా' న్యాయముగ వ్రాసితిమి. కాని, విశేషణప్రాయముగా నుండు నాంధ్రభాషలోని కుపవాక్యప్రాయ మగుమహారాష్ట్రభాషను మార్చుట మహాప్రయాసమైనది. ఈస్థితిలో బ్రహ్మశ్రీ వేదాంత. శ్రీరామశాస్త్రులవా రను హైస్కూలుపండితులు పూర్వమునం దెపుడో నాయొద్ద వ్యాకరణ మభ్యసించి యుండి "ఏకాక్షరప్రదాతార" మనున్యాయము ననుసరించి నాయెడ విశ్వాసము నుంచి యీగ్రంథమును మొదటియక్షరము మొదలుకొని యంత్యాక్షరమువఱకును నాతో సమానముగ పరిశ్రమఁజేసి సరిచూచి సంస్కరించి బాగుఁజేసిరి. పై యిరువురును జీవనోపాయమైన నిర్బంధోద్యోగములయం దుండియు శ్రమను సహించి కార్యము నెఱవేఱునటుల నాకు దాసానుదాసులయి నా కీకార్యనిర్వహణమున చక్రరక్షకులుగ నుండినందున నేను వారికి మిక్కిలి కృతజ్ఞుఁడను. ఈ గ్రంథ మిటుల వ్రాయఁబడినను, దీని భాషారచన యాంధ్రలోకమునకు మెప్పు పుట్టించునట్లును, స్త్రీబాలురకును సుబోధక మగుసులభశైలి నేర్పఱచి చిత్తప్రత్తు

లను సరిచేసి ముద్రణమున కుపయుక్త మగునటుల పరిశ్రమచేసిన నెల్లూరుజిల్లా, పుదూరుగ్రామనివాసియగు పునుగు. సీతారామశాస్త్రులవా రను నామిత్రులు శ్రీ వావిళ్ల. రామస్వామిశాస్త్రులవారి కౌమారులు శ్రీ వేంకటేశ్వరశాస్త్రులవారి ప్రోత్సాహమునఁ జేసిన మితిలేని యుపకారమును వర్ణింపఁజాలను.

మఱియు నిందఱిసహాయమున ముద్రణాలయమునకు వ్రాతప్రతులు ముద్రణకు సిద్ధమైపోయినపిదప నీగ్రంథమును ప్రారంభముమొదలు తుదవఱకును మూలమహారాష్ట్రప్రతికి సరియైన యాంధ్రభాషాంతరముగలదై యున్నదా? లేదా? యని శోధించి పొరఁబడి వదలిన భాగములను నాకుఁ దెలిపి భాషాంతరమును దెప్పించియు తామే సవరింపఁజాలినవానిని ఓపికతో శ్రీ వావిళ్ల. వేంకటేశ్వరశాస్త్రులతోఁగూడి సవరించియు ప్రూఫుప్రతుల శోధించిన విద్వాంసులు శ్రీ మాన్. ఉత్పల. వేంకటనరసింహాచార్యులును నాకృతజ్ఞతకు పాత్రులు.

ఇఁక నీగ్రంథము ప్రచురింపఁబడుటకును, శ్రీలోకమాన్యులకు భరతఖండము లోనికీర్తి యీగ్రంథముచే నాంధ్రలోకమున మఱింత విస్తరిల్లవలయునని యత్యుత్సాహముతో శ్రీలోకమాన్యుల యాజ్ఞ ననుసరించి ముద్రించి ప్రకటించినవారును, నిందులకై యొకపర్యాయము కలకత్తాకును, నింకొకపర్యాయము బొంబాయికిని మఱియొకపర్యాయము పునహాకును మార్గాయాసమున కోర్చి పోయి, ముద్రణపరికరము లన్నియు ప్రస్తుతపు ఐరోపామహాసంగ్రామముచే నపారము లగు మూల్యములుగలవైనను, శ్రీలోకమాన్యులయందు తమకుఁగల యాంతరంగమును, బాహ్యమును నగు భక్తిచే వారియిష్టానుసారముగ రమ్యముగ ముద్రింపించి ప్రకటించిన శ్రీయుత వావిళ్ల. వేంకటేశ్వరశాస్త్రులవారి సహాయము లేనిచో నీగ్రంథము ప్రకటింపఁబడుటకు వీలు లేకయే పోవును గాన వారిని నే నేమని శ్లాఘింపవలయునో తోఁచలేదు.

కాని, పూర్వము చెప్పినకారణములను బట్టి విశేషకాల మాలస్యమైనందునకు క్షమింపవలసినదిగా నాంధ్రలోకమును ప్రార్థించుచున్నాఁడను. మఱియు నాకు మహారాష్ట్రభాషాజ్ఞానము చాలమిచేఁగాని, యక్షరయోజకుల దృష్టిదోషముచేఁగాని యితరములగు మఱికొన్ని కానరానికారణములచేఁగాని యనేకస్ఖాలిత్యము లుండవచ్చును. కావున బుద్ధిమంతులగు చదువరులు బాగుగ పరిశీలించి నాకుఁ దెలిపినచో వానిని శిరసావహించి పునర్ముద్రణమున బాగుచేయింతునని విన్నవించుచున్నాఁడను.

ఈగ్రంథము నాంధ్రీకరించు విషయమునను, నచ్చొత్తించుటయందును మొదటనుండియు నధికశ్రద్ధతోఁ బనిఁజేసియుఁ బ్రోత్సాహపఱచియు నాంధ్ర లోకమున కుపకారముఁ జేయుఁబూనిన బ్రహ్మశ్రీ, పెద్దిభొట్ల. లక్ష్మీనరసింహము గారును,ముద్రణాలయముననుండిన పండితులును నీగ్రంథముయొక్క సవరణలలో నిప్పటి స్థితికిఁ దోడ్పడినవారైన విద్వాన్. శ్రీ ఉత్పల వేంకటనరసింహాచార్యులును గ్రంథము సమాప్తియగునప్పటికి పరలోకగతులగుట యాంధ్రుల కందఱకును విచారకరముగనున్నది.

ఇట్లు,

శ్రీ దండిభొట్ల. విశ్వనాథశాస్త్రి భట్టాచార్యులవారిశిష్యుఁడును, గోదావరీతీర విరాజమాన రాజమహేంద్రవరపురసమీపమునందున్న మునికూడలిగ్రామ మభిజనంబుగ నున్న,

నోరి. సుబ్రహ్మణ్యశాస్త్రి,
వ్యాకరణాచార్యః.

గీతారహస్యమునందలి విషయములకు ఆయా ప్రకరణములయందున్న యనుక్రమణిక.

మొదటి ప్రకరణము - విషయప్రవేశము.

రెండవప్రకరణము - కర్మజిజ్ఞాస.

మూఁడవప్రకరణము - కర్మయోగశాస్త్రము.

నాల్గవప్రకరణము - ఆధిభౌతికసుఖవాదము.

సంబంధించినబుద్ధియొక్క మహత్త్వము ..పరోపకార మేలచేయవలయును...మనుష్యజాతియొక్క పూర్ణావస్థ ..శ్రేయమును, ప్రేయమును...సుఖదుఃఖముల యొక్క యనిత్యత త్త్వమును నీతిధర్మములయొక్క నిత్యత త్త్వమును ... ... (పుట. ౧౦౧—౧౨౫)

అయిదవప్రకరణము - సుఖదుఃఖవివేకము.

సుఖార్థమై ప్రతిజీవునియొక్క ప్రవృత్తియు ..సుఖదుఃఖములయొక్కలక్షణమును వానియందలిభేదమును...సుఖము స్వతంత్రమైనదా ? దుఃఖాభావరూపమైనదా?...సన్న్యసమార్గావలంబులయొక్క మతము...దానిఖండనము ..గీతలయందలిసిద్ధాంతము...సుఖదుఃఖము లనునవి రెండును స్వతంత్రములైన భావపదార్థములు...ఇహలోకమునందు ప్రాప్తమగు సుఖదుఃఖములయొక్క విపర్యయము ...సంసారమందు సుఖ మధికమా ? దుఃఖ మధికమా? ..పాశ్చాత్త్యులయొక్క సుఖాధిక్యవాదము. మనుజుఁ డాత్మహత్య చేసికొనకపోవుటమాత్రముచే సంసారము సుఖమయమని సిద్ధముకానేరదు...సుఖేచ్ఛయొక్క యపారమగువృద్ధి ..సుఖోపభోగముచే సుఖేచ్ఛ తృప్తిపొందుట కశక్యము కావున సంసారమున దుఃఖాధిక్యము...తదనుకూలముగ మనశాస్త్రకారులసిద్ధాంతము...శోపెన్‌హాయెర్ యొక్క మతము...అసంతోషముయొక్క యుపయోగము ..దానియొక్క దుష్పరిణామమును దప్పించుకొనుట కుపాయము ..సుఖదుఃఖానుభవమునకు నాత్మ వశమగుట, మఱియు ఫలాశయొక్క లక్షణము...ఫలాశను త్యజించుటచేతనే దుఃఖనివారణ మగును గాన కర్మత్యాగమును నిషేధించుట...ఇంద్రియనిగ్రహముయొక్క పరిమితి ..కర్మయోగముయొక్క చతుస్సూత్రి ..శారీరకమగు సుఖము పశుధర్మ మగుట...ఆత్మప్రసాదజమగు (ఆధ్యాత్మికమగు) సుఖముయొక్క శ్రేష్ఠత్వమును నిత్యత్వమును ఈరెండుసుఖములయొక్క మేళనమనునదియే కర్మయోగదృష్టిచే పరమసాధ్యము...విషయోపభోగసుఖము అనిత్యమును పరమసాధ్యమగుట కయోగ్యమును ..అధిభౌతికసుఖవాదముయొక్క అసంపూర్ణత ... ... (పుట. ౧౨౬—౧౬౫)

ఆఱవప్రకరణము - అధిదైవతపక్షమును, క్షేత్రక్షేత్రజ్ఞవిచారమును.

పాశ్చాత్త్యుల సదసద్వివేకదేవతాపక్షము ..దానితో సమానమైన మనోదేవతావిషయమై మనగ్రంథములయందున్నవచనములు...అధిదైవతపక్షముపై నాక్షే

భౌతికపక్షమువారి యాక్షేపణ .. అలవాటుచేతను (అభ్యాసముచేతను) కార్యా కార్యనిర్ణయము శీఘ్రముగ నగును... సదసద్వివేకమనునది వేఱైనశక్తి కాదు... అధ్యాత్మపక్షముయొక్క యాక్షేపణము, మనుష్యదేహరూపమగు గొప్పకర్మాగారము... కర్మేంద్రియములయొక్కయు జ్ఞానేంద్రియములయొక్కయు వ్యాపారము... మనస్సుయొక్కయు బుద్ధియొక్కయు వేర్వేఱగు కార్యములు... వ్యవసాయాత్మకమును వాసనాత్మకమును నగుబుద్ధులయొక్క భేదమును సంబంధమును .. వ్యవసాయాత్మక మగుబుద్ధి యొకటియే సాత్త్వికాదిభేదములచే మూఁడువిధములు... సదసద్వివేకబుద్ధి దానియందే యంతర్గతమగును వేఱుకాదు .. క్షేత్ర క్షేత్రజ్ఞవిచారముయొక్కయు, క్షరాక్షరవిచారముయొక్కయు స్వరూపమును కర్మయోగముతో సంబంధమును .. క్షేత్రశబ్దార్థము .. క్షేత్రజ్ఞునియొక్క యనఁగ నాత్మయొక్క యస్తిత్వము .. క్షరాక్షరవిచారముయొక్క ప్రస్తావన. ... ... (పుట. ౧౬౬—౧౯౯)

ఏడవప్రకరణము - కాపిలసాంఖ్యశాస్త్రము. లేక, క్షరాక్షరవిచారము.

క్షరాక్షరములను విచారించు శాస్త్రములు... కాణాదుల పరమాణువాదము... కాపిలసాంఖ్యము... సాంఖ్యశబ్దార్థము... కాపిలసాంఖ్యవిషయికమయిన గ్రంథములు... సత్కార్యవాదము... జగత్తునకు మూలభూతమగు ద్రవ్యము లేక ప్రకృతియొకటియే .. సత్త్వరజస్తమోగుణములనునవి దానియొక్క మూఁడుభాగములు... గుణత్రయముయొక్క సామ్యావస్థయు నన్యోన్యమేళనముచే నానాపదార్థములయొక్క యుత్పత్తియు... ప్రకృతి, అవ్యక్తమును, అఖండమును, ఏకమును, అచేతనమును .. అవ్యక్తములనుండి వ్యక్తము... ప్రకృతినుండియే మనస్సును బుద్ధియును... హేకేలు అనువానియొక్క జడాద్వైతమును, ప్రకృతినుండి యాత్మయొక్క యుత్పత్తియును సాంఖ్యశాస్త్రమునకు సమ్మతముకాదు... ప్రకృతి పురుషు లనునిరెండును స్వతంత్రమగు తత్త్వములు... వీనిలో పురుషుఁడకర్తయును, నిర్గుణుఁడు నుదాసీనుఁడు నైనందున కర్తృత్వ మంతయు ప్రకృతికే చెందియున్నది... రెంటియొక్క సంయోగముచే సృష్టియొక్క వ్యాప్తి... ప్రకృతి పురుషులయొక్క భేదమును తెలిసికొనుటచే కైవల్యము (మోక్షము) లభించుట ... మోక్ష మెవరికి ప్రకృతికా? పురుషునకా? సాంఖ్యమతమున పురుషు లసంఖ్య

లును వేదాంతులమతమున పురుషుఁ డొకఁడును ..త్రిగుణాతీతావస్థ...సాంఖ్యముయొక్కయు తత్సదృశమైన గీతలయొక్కయు సిద్ధాంతములయందు భేదము.

.... (పుట. ౨౦౦—౨౨౬)

ఎనిమిదవప్రకరణము - ప్రపంచముయొక్కయుత్పత్తియు, సంహారమును.

ప్రకృతియొక్క విస్తారము...జ్ఞానవిజ్ఞానముల లక్షణము...సృష్ట్యుత్పత్తిని గుఱించి వేర్వేఱగు క్రమములును తుదకు వాని కేకవాక్యతయు...ఆధునికమగు నుత్క్రాంతివాదముయొక్క స్వరూపమును దానికి సాంఖ్యులయొక్క గుణోత్కర్షతత్త్వములో సాదృశ్యమును ..గుణోత్కర్షవాదముయొక్క (లేక గుణపరిణామవాదముయొక్క) నిరూపణము ..ప్రకృతినుండి మొదట వ్యవసాయాత్మకబుద్ధియు పిదప నహంకారముయొక్కయు నుత్పత్తి . దానియొక్క త్రిఘాతముచే ననంతభేదములు...అహంకారమునుండి బయలుదేఱిన సేంద్రియ సృష్టియందు మనస్సులోగూడ పదునొకొండగుతత్త్వములయొక్కయు నింద్రియ సృష్టియందు తన్మాత్రరూపములయిన యైదుతత్త్వములయొక్కయు నుత్పత్తి... తన్మాత్రలైదేలయుండవలయును ? సూక్ష్మేంద్రియములు పదునొకం డేలకావలయును ? అనుదానికి కారణము...సూక్ష్మసృష్టియందుండి స్థూలమగు విశేషము... ఇరువదియైదుతత్త్వములు గలబ్రహ్మాండవృక్షము...అనుగీతలయందున్న బ్రహ్మవృక్షమును గీతలయందున్న యశ్వత్థవృక్షమును . ఇరువదియైదుతత్త్వములను వర్గీకరణముచేయు సాంఖ్యులయొక్కయు వేదాంతులయొక్కయు వేర్వేఱగురీతులు... వానికోష్టకము ..స్థూలములగు పంచమహాభూతములయొక్క యుత్పత్తివిషయమై వేదాంతగ్రంథములయందు వర్ణింపఁబడినక్రమము.. మఱియు పిదప పంచీకరణముచే స్థూలపదార్థములన్నియు...ఉపనిషత్తులయందున్న త్రివృత్కరణముతో దానిని పోల్చుట ..సజీవసృష్టియు లింగశరీరమును... వేదాంతమునందలి లింగశరీరమునకును సాంఖ్యులలింగశరీరమునకును భేదము...బుద్ధియొక్కభావమును వేదాంతములయం దున్నకర్మయు ..ప్రలయము ... ఉత్పత్తిప్రలయకాలములు...కల్పయుగమానములు...బ్రహ్మదేవునియొక్క రేయింబవళ్లును మొత్తముపై నాతని యా యుర్దాయమును...ఇతరములగు సృష్ట్యుత్పత్తిక్రమములతో విరోధమును, ఏకవాక్యతయును.... .... (పుట. ౨౨౭—౨౬౫)

తొమ్మిదవప్రకరణము - అధ్యాత్మము.

ప్రకృతియు పురుషుఁడు ననుద్వైతముపై నాక్షేపము... ఈరెండింటికంటె పరమందున్నవానిని విచారించుపద్ధతి... ఈరెండింటికంటెను పరమందున్నవాఁడు పరమాత్మ... అతఁడొక్కఁడే లేక పరపురుషుఁ డొక్కఁడే... ప్రకృతి (జగత్తు) పురుషుఁడు (జీవుఁడు) పరమేశ్వరుఁడనుమువ్వురు... గీతలయందు వర్ణింపఁబడిన పరమేశ్వరస్వరూపము ..వ్యక్తము లేక సగుణము నగురూపమును దానియొక్క గౌణత్వమును...అవ్యక్తమైనను మాయచే వ్యక్తమగును..అవ్యక్తమునకే సగుణమనియు, నిర్గుణమనియు, సగుణనిర్గుణమనియు మూఁడుభేదములు ..ఉపనిషత్తుల లోని తత్సదృశమగు వర్ణనము ..ఉపనిషత్తులయందు పాసనార్థమై చెప్పఁబడిన విద్యలును ప్రతీకములును . మూఁడువిధములగు నవ్యక్తరూపములయందును నిర్గుణమే శ్రేష్ఠము (పేజీ-౨౨౬, ౨౨౭) పైసిద్ధాంతమునకు శాస్త్రీయమగు నుపపత్తి...నిర్గుణమునకును సగుణమునకును గూఢ మగుసర్థము...అమృతత్వమునకు స్వభావసిద్ధమైన కల్పన.. సృష్టిజ్ఞాన మెట్లు గల్గును? మఱియు నెవరికిగల్గును?... జ్ఞానక్రియయొక్క వర్ణనమును, నామరూపములయొక్క వ్యాఖ్యయు... నామరూపము లనుదృశ్యమును వస్తుతత్త్వమును...సత్యముయొక్క వ్యాఖ్యానము .. నామరూపములు నశ్వరము లైనందున నసత్యములైనవియు వస్తుతత్త్వము నిత్యమైనందున సత్యమైనదియు...వస్తుతత్త్వమునదియే యక్షరబ్రహ్మము మఱియు నామరూపము లనునది మాయ... సత్యశబ్దమునకు మిథ్యాశబ్దమునకును వేదాంతము నందలి యర్థము ... అధిభౌతికశాస్త్రములు వేదాంతమునందలి యర్థము...అధిభౌతికశాస్త్రములు నామరూపాత్మకములు (పేజీ౩౦౦, ౩౦౧) ...విజ్ఞానవాదము వేదాంతులకు గ్రాహ్యము కాదు...మాయావాదము ప్రాచీనమైనది...నామరూపములచే నాచ్ఛాదింపఁబడిన నిత్యబ్రహ్మయొక్కయు శారీరమగు నాత్మయొక్కయు స్వరూప మొక్కటియే...ఇరువురను చిద్రూపులనియే చెప్పుదురు ..బ్రహ్మాత్మైక్యమనగా 'పిండమందున్నదే బ్రహ్మాండమం దున్నది,' ...బ్రహ్మానందము ..నేను అనుదానికి మరణము తురీయావస్థ లేక నిర్వికల్పసమాధి ..అమృతత్వముయొక్క హద్దు మఱియు మరణముయొక్క మరణము (పేజీ౩౧౭)...ద్వైతవాదముయొక్క యుత్పత్తి...గీతలును నుపనిషత్తులును నద్వైతవేదాంతమునే ప్రతిపాదించుచున్నవి ... సగుణమగుమాయ నిర్గుణమందె ట్లుత్పత్తియగుచున్నది ?...వివర్తవాదమును గుణపరిణామవాదమును..., జగత్తు, జీవుఁడు, పరమేశ్వరుఁడు అనువారివిషయమై

యధ్యాత్మశాస్త్రముయొక్క సంక్షిప్తమగు సిద్ధాంతము (పే౩౩౨)...బ్రహ్మముయొక్క సత్యతయు నసత్యతయు...ఓంతత్సత్ మొదలుగాగల బ్రహ్మనిర్దేశము...జీవుఁడు పరమేశ్వరునియొక్క 'అంశ' మెట్లగును?...పరమేశ్వరుఁడు దిక్కాలాదులచే నపరిచ్ఛిన్నుఁడు (పేజి౩౩౮) ..అధ్యాత్మశాస్త్రముయొక్క చరమసిద్ధాంతము... దేహేంద్రియములయందు నిండియున్న సామ్యబుద్ధి ..మోక్షస్వరూపముయొక్కయు సిద్ధావస్థయొక్కయు వర్ణనము (పేజి౨౪౮, ౨౪౯)...ఋగ్వేదమునందున్న నాసదీయసూక్తము నర్థముతో వివరించుట...పూర్వాపర ప్రకరణముల సంగతి

.... (పుట. ౨౬౬—౩౫౫)

పదియవ ప్రకరణము - కర్మవిపాకమును, ఆత్మస్వాతంత్ర్యమును.

మాయాసృష్టియు బ్రహ్మసృష్టియు ... దేహముయొక్క కోశములును కర్మకు నాశ్రయమగు లింగశరీరమును...కర్మయును నామరూపములును మాయయు నను వానికి గల పరస్పరసంబంధములును...కర్మయొక్కయు మాయయొక్కయు వ్యాఖ్యానము... మాయయొక్క మూల మగమ్యమైనందున మాయ పరతంత్రురాల యినను నానాదియయినది ..మాయాత్మకమగు ప్రకృతియొక్క వ్యాప్తి లేక,సృష్టి యనునదియే కర్మము .. కావున కర్మమును ననాదియె ..కర్మముయొక్క యఖండమగు ప్రయత్నము ..పరమేశ్వరుఁడు దానియం దేమియుఁ బ్రవర్తింపక కర్మానుసారముగనే ఫలము నిచ్చుచున్నాఁడు (పేజి ౩౬౬)...కాని కర్మ చేయుటకు సాధనములు...కర్మబంధముయొక్కయు ప్రవృత్తిస్వాతంత్ర్యముయొక్కయు ప్రస్తావన ...కర్మవిభాగము, ప్రారబ్ధము, క్రియమాణమును...ప్రారబ్ధకర్మణాంభోగా దేవ క్షయః ..మీమాంసకులయొక్క నైష్కర్మ్యసిద్ధివాదము వేదాంతులకు గ్రాహ్యము కాదు...జ్ఞానముదక్క కర్మబంధమునుండి విముక్తిచేయున దెద్దియును లేదు... జ్ఞానశబ్దార్థము ..జ్ఞానమును సంపాదించుకొనుటకు జీవుఁడు స్వతంత్రుఁడు (పేజి ౩౭౬, ౩౭౭)...కాని కర్మ చేయుటకు సాధనము లతనియొద్ద లేకుండుటచే నంత మాత్రమే పరాపేక్షగలవాఁడు ..మోక్షమునొందుట కాచరింపఁబడినకర్మ స్వల్పమైనను వ్యర్థముకానేరదు .. కావున నొకప్పుడైనను దీర్ఘప్రయత్నముచే స్వయముగనే సిద్ధించును ..కర్మక్షయముయొక్క స్వరూపము ..కర్మలను వీడుట శక్యముగాదు...ఫలాశను వదలుము ..కర్మల కుండుబంధకత్వము మనోమూలకము ...కర్మలు బంధకములుగావు...కాన జ్ఞాన మెప్పుడుగల్గినను దానినుండి మోక్షమనుఫలమే గలుగును...అప్పటికిని నవసానకాలముయొక్క మహత్వము (పేజి

౩౯౩, ౩౯౫)...కర్మకాండమును జ్ఞానకాండమును...శ్రౌతయజ్ఞమును స్మార్తయజ్ఞమును...కర్మపరమయిన గృహస్థాశ్రమవృత్తి...కర్మములు జ్ఞానయుక్తములనియు జ్ఞానవిరహితములనియు ... తదనుసారముగ వేర్వేఱగుగతి ... జీవన్ముక్తావస్థను వర్ణించుట .... (పుట. ౩౫౬—౭౧౨)

పదునొకండవ ప్రకరణము - సన్న్యాసమును, కర్మయోగమును.

సన్న్యాసమును కర్మయోగము నను నీరెంటిలోను శ్రేష్ఠమగుమార్గ మేది యని యర్జునుఁడు ప్రశ్నించుట...ఈమార్గములవంటివే పాశ్చాత్త్యులమార్గములు... సన్న్యాసము కర్మయోగము ననువానికి పర్యాయశబ్దములు...వీనిలో సన్న్యాస శబ్దముయొక్కయర్థము కర్మయోగము...సన్న్యాసమార్గమున కంగము కానందున రెండును స్వతంత్రములైనవి...టీకాకారు లీవిషయమున వ్రాసినయంగాంగీభావములు... ఈరెండుమార్గములలోను కర్మయోగమే శ్రేష్ఠమని గీతలయొక్క స్పష్టమగు సిద్ధాంతము ..సన్న్యాసమార్గీయులగు టీకాకారులచే చేయఁబడినవిపర్యాసము...అందుకు సమాధానము...అర్జునుఁ డజ్ఞానియనుకొనుటకు వీలులేదు... (పేజీ౩౬౬) ...కర్మయోగమే శ్రేష్ఠ మేలయాయె ననువిషయమై గీతలలోఁ జెప్పఁబడినకారణములు...ఈయాచార మనాదినుండియుద్వివిధములుగ నేయున్నది కాన శ్రేష్ఠత్వమును నిర్ణయించుట వ్యర్థము ..జనకునిచే వర్ణింపఁబడిన మూఁడు నిష్ఠలును గీతలయందు వర్ణింపఁబడిన రెండునిష్ఠలును...కర్మలు బంధకములని చెప్పుటచే వానినే వదలివేయవలయునని సిద్ధింపదు...ఫలాశను వదలుటచే నిర్వాహకము కానేరదు...కర్మవదలుట కశక్యము ..కర్మలను వదలుదుమేని యాహారము కూడ లభింపదు...జ్ఞానము కల్గినపిదప స్వార్థమైక ర్తవ్య మేమియు లేకున్నను,లేక వాసనాక్షయమైనను కర్మలు వీడవు...కాన స్వార్థబుద్ధి లేకున్నను జ్ఞానముకల్గిన పిదపను కర్మలు తప్పక చేయవలయును...భగవంతునియొక్కయు, జనకునియొక్కయు నుదాహరణము...ఫలాశాత్యాగము, వైరాగ్యమును, కర్మోత్సాహమును (పేజీ౩౮౬, ౩౭౭)...లోకసంగ్రహమును దానిలక్షణమును ..ఇదియె బ్రహ్మజ్ఞానమునకు నిజమగుపర్యవసానము...ఆలోకసంగ్రహమైనను చాతుర్వర్ణ్యానుసారముగను నిష్కామముగను చేయవలయును (పేజీ౪౬౪) ...స్మృతిగ్రంథములలో వర్ణింపఁబడిన యాశ్రమచతుష్టయమునందలి జీవితమును గడపుమార్గమును...గృహస్థాశ్రమ మాహాత్మ్యము ... భాగవతధర్మములు స్మార్తధర్మములన నెందటియర్థ మేమియో వివరించుట గీతలయందున్న కర్మయోగమన భాగవతధర్మములే ప్రతి

పాద్యమనుట...గీతలయందున్న కర్మయోగమునకును మీమాంసకుల కర్మమార్గమునకును భేదము...స్మార్తసన్న్యాసమునకును భాగవతసన్న్యాసమునకును గల భేదము...ఈ రెంటికినుండు నేకవాక్యత...మనుస్మృతియందున్న వైదికకర్మయోగమునకును, భాగవతధర్మములకును గల ప్రాచీనత...గీతలయందున్న యధ్యాయ సమాప్తిసూచకమగు సంకల్పమునకు గల యర్థము ..గీతలయొక్క యపూర్వతయు ప్రస్థానత్రయమునం దున్న మూఁడుభాగములకు సాదృశ్యము (పేజీ ౪౮౭)... సన్న్యాసమును (సాంఖ్యమును) కర్మయోగమును (యోగమును) ననునీ రెండు మార్గములయందును గలభేదాభేదములకు కోష్ఠకరూపము క్లుప్తమగునిరూపణము...దానిని ప్రతిపాదించునట్టి ఈశావాస్యోపనిషత్తునందలి మంత్రము... దానినిగుఱించిన శంకరభాష్యమునందలి విచారము ..మనుస్మృతియందును నితర స్మృతులయందును గల జ్ఞానకర్మసముచ్చయాత్మకములగు వచనములు. ... ...

.... (పుట. ౪౧౩—౫౦౬)

పండ్రెండవ ప్రకరణము - సిద్ధావస్థయు, వ్యవహారమును.

సంఘముయొక్క పూర్ణావస్థ ..పూర్ణావస్థయం దున్నవా రందఱును స్థితప్రజ్ఞులే...నీతియొక్క పరమావధి ... పాశ్చాత్త్యులమతానుసారముగ స్థితప్రజ్ఞుఁడు ...స్థితప్రజ్ఞునియొక్క విధి నియమములతో సంబంధించియుండదు...కర్మయోగియగు స్థితప్రజ్ఞునియొక్క స్థితియే పరమనీతి...పూర్ణావస్థయందలి పరమావధియగునీతియు, లోభులగు సామాజికులయొక్క నీతియు ననువానిభేదములు... దాసబోధయందు చెప్పఁబడిన యుత్తమపురుషనివర్ణన ..కాని యీ భేదముచే నీతిధర్మముల కుండునిత్యత్వము తగ్గదు. (పుట ౫౨౩)... స్థితప్రజ్ఞుఁ డీభేదవిషయమున నేమి చేయుచున్నాఁడు ?...సమాజమునకు శ్రేయస్సు, కల్యాణము, లేక సర్వభూతహితము...అయిన నీ బాహ్యధోరణికంటె సామ్యబుద్ధియే శ్రేష్ఠమయినది... అనేకుల కెక్కువహితమును సామ్యబుద్ధియు ననునీ రెండింటిని పోల్చిచూచుట... సామ్యబుద్ధిచే జగత్తునందలి యాచరణము...పరోపకారమును స్వీయమగుయోగక్షేమమును ... ఆత్మౌపమ్యబుద్ధియు...దానియొక్క వ్యాపకతయు, మాహాత్మ్యము, నుపపత్తియు..."వసుధైవ" కుటుంబము (పేజీ ౫౩౯, ౫౪౦)... బుద్ధి సమమయినను పాత్రాపాత్రవిచారము వదలనేరదు...నిర్వైరుఁ డనఁగా నిష్క్రియుఁడుగాని, లేక ప్రతిక్రియ చేయనివాఁడుగాని కాఁడు...ఎట్టివానిటులె... దుష్టనిగ్రహము...దేశాభిమానము, కులాభిమానము మొదలగువాని

కుపపత్తి... దేశకాలమర్యాదాపరిపాలనము ఆత్మసంరక్షణము ...జ్ఞానియొక్క కర్తవ్యము . లోకసంగ్రహమును కర్మయోగమును... విషయసమారోపము... స్వార్థమును, పరార్థమును, పరమార్థమును .. ... (పుట. ౫౦౭—౫౫౫)

పదమూఁడవప్రకరణము - భక్తిమార్గము.

నిర్గుణబ్రహ్మస్వరూపము అల్పబుద్ధిగల సామాన్యమనుజులకు దుర్బోధ్యము ... జ్ఞానప్రాప్తికి సాధనములును, శ్రద్ధయు, బుద్ధియు .. రెండింటికి నుండు పరస్పరాపేక్ష ..శ్రద్ధచే వ్యవహారసిద్ధి...శ్రద్ధచే పరమేశ్వరజ్ఞానము గల్గినను నిర్వాహకము కానేరదు...అది మనస్సునకుఁ దెలియుటకై నిరతిశయము, నిర్హేతుకము నగు ప్రేమచే పరమేశ్వరుని చింతింపవలసివచ్చును ..దీనిపేరే భక్తి .. సగుణమగు నవ్యక్తముయొక్క చింతనము కష్టమయమును దుర్ఘటమును ...కాన నుపాసనకు ప్రత్యక్షమయినవస్తువు కావలయును...జ్ఞానమార్గమును, భక్తిమార్గమును పరిణామమం దొకవిధమె యయినను జ్ఞానమువలె భక్తి స్వతంత్రమగు నిష్ఠ కానేరదు ... పరమేశ్వరుని భక్తికొఱకై గ్రహింపఁబడిన ప్రేమ గమ్యము ప్రత్యక్షమునగు రూపము...ప్రతీకశబ్దార్థకము ..రాజవిద్యయు, రాజగుహ్యము, అనుశబ్దములకు నర్థము...గీతలయందు చెప్పఁబడిన ప్రేమరసము...(పుట ౫౭౬, ౫౭౭) ..పరమేశ్వరుని యనేకవిభూతులలో నేదైనను ప్రతీకమగును ..అనేకులకు ననేకప్రతీకములును,వానినుండి కలుగఁబోవునర్థములును, వానిని తప్పించుటకుపాయము ప్రతీకముయొక్కయు, ప్రతీకసంబంధభావమునకును నుండుభేదము ...ప్రతీక మేదైనను భావనానుసారముగ ఫలమునొందును...వెవ్వేరగుదేవతల యుపాసన...వానియందును ఫలదాత పరమేశ్వరుఁడొక్కఁడె...దేవతలు కారు...ఏదేవతను భజించినను నాభజించుట విధిచోదితముగాని పరమేశ్వరునియొక్కభజనమే యగును...ఈదృష్టితోఁ జూచిన గీతలయందున్న భక్తిమార్గమునకు గలశ్రేష్ఠత్వము...శ్రద్ధయొక్కయు ప్రేమయొక్కయు శుద్ధత్వాశుద్ధత్వములు...ఉద్యోగముచే క్రమముగ సుధారణ ..మఱియు ననేకజన్మములయొక్కయంతమందు సిద్ధియు...శ్రద్ధయు, బుద్ధియు లేనివాఁడు చెడిపోవును;..బుద్ధిచేతను భక్తిచేతను తుదకు నొకఁడే యగు నద్వైతబ్రహ్మయొక్క జ్ఞానము ప్రాప్తమగును(పుట.౫౮౦)...కర్మవిపాకప్రక్రియయందున్నట్టియు నధ్యాత్మమందున్నట్టియు సిద్ధాంతములన్నియు భక్తిమార్గమునపైతము గ్రాహ్యములే ..ఉదాహరణముగ:—గీతలయందున్న జీవపరమేశ్వరులయొక్క స్వరూపము అయినను నీ

సిద్ధాంతములవిషయమున నక్కడక్కడ శబ్దభేదము లుండును.ఉదాహరణము:—కర్మయనఁగా: కర్మయోగమార్గమునందు పరమేశ్వరుఁడె యగును... బ్రహ్మార్పణమును, కృష్ణార్పణము నయినను నర్థభేద ముండునట్లు కన్పట్టునేని శబ్దభేదమును చేయలేదు ..గీతాధర్మములయందు గ్రహింపఁబడిన శ్రద్ధకును జ్ఞానమునకును సంబంధము... భక్తిమార్గమునకు సన్న్యాసధర్మముయొక్క యపేక్ష లేదు .. భక్తికిని కర్మకును విరోధము లేదు... భగవద్భక్తియు లోకసంగ్రహమును... తమతమకర్మలచేతనే భగవంతుని యజనపూజనములు ..జ్ఞానమార్గమున త్రైవర్ణికులకే యధికారము కలదు... భక్తిమార్గమున స్త్రీశూద్రాదుల కెల్లరకు నధికారము గలదు ... అంతకాలమునందైనను పరమేశ్వరుని యనన్యభావముచే శరణుఁ జొచ్చునేని ముక్తిగలుగును...గీతలయందున్న ధర్మముల కితరధర్మముల యన్నింటికంటె శ్రేష్ఠత్వము ... ... (పుట. ౫౬౦—౬౦౮)

పదునాల్గవప్రకరణము - గీతాధ్యాయసంగతి.

విషయమునుఁ బ్రతిపాదించుటకు శాస్త్రీయమనియు సంవాదాత్మకమనియు రెండుమార్గములు ..సంవాదాత్మకపద్ధతియందున్న దోషములు గుణములు ..గీతలయొక్క ప్రారంభము...ప్రథమాధ్యాయము ... ద్వితీయాధ్యాయమునందున్న 'సాంఖ్యమును యోగము'నను రెండుమార్గములనుండియే యారంభము...మూఁడు, నాలుగు, అయిదు అధ్యాయములయందున్న కర్మయోగవివేచనము...కర్మకంటె సామ్యబుద్ధి శ్రేష్ఠమైనది..కర్మలు వదలవు...సాంఖ్యనిష్ఠకంటె కర్మయోగము శ్రేయస్కరము ... సామ్యబుద్ధిప్రాప్తి కింద్రియనిగ్రహ మావశ్యకము ..ఆఱవయధ్యాయమునందున్న యింద్రియనిగ్రహసాధనములు...కర్మయు, భక్తియు, జ్ఞానము నని గీతలను విభజించుట యోగ్యము కాదు...జ్ఞానము భక్తియు ననునవి కర్మయోగమునందున్న సామ్యబుద్ధికి సాధనములు ..కాన 'త్వం తత్ అసి'యను దానిగుఱించి యాఱు అధ్యాయములు చెప్పఁబడలేదు .. ఏడవయధ్యాయము మొదలు పండ్రెండవయధ్యాయమువఱకు నుండు తాత్పర్యము .. ఈయధ్యాయములయందును భక్తియును, జ్ఞానము, గీతలయందు వేర్వేఱుగ వర్ణింపఁబడలేదు... ఒకదానిలో నొకటి చేర్పఁబడినది...మఱియు వానికి జ్ఞానవిజ్ఞానములని యొక్క పేరే పెట్టఁబడినది...పదుమూడవయధ్యాయము మొదలు పదునేనవయధ్యాయము వఱకును సారాంశము...పదునెనిమిదవయధ్యాయమునందున్న యుపసంహారము

కర్మయోగపరమైనదే...కాన నుపక్రమోపసంహారము మొదలుగాగల మీమాంసకుల నిబంధననుబట్టియు గీతలయందు కర్మయోగమే ప్రతిపాద్యమగును...చతుర్విధపురుషార్థములు...అర్థము, కామము ధర్మము ననుసరించియే యుండవలయును ..కాని మోక్షమునకును ధర్మమునకును విరోధము లేదు...గీతలకు సన్న్యాసపరమగు నర్థ మెట్లు చేయఁబడినది...సాంఖ్యము + నిష్కామకర్మము = కర్మయోగము...గీతలయందు లేని దేదియైనను తుదకు కర్మయోగమే ప్రతిపాద్యము...సన్న్యాసమార్గీయులకు విజ్ఞప్తి (ప్రార్థన) .. ...(పుట. ౬౦౯—౬౪౭)

పదునేనవప్రకరణము - ఉపసంహారము.

కర్మయోగశాస్త్రమునందును, ఆచారసంగ్రహమునందును గలభేదము...వేదాంతశాస్త్రముతో నీతిశాస్త్రమున కుపపత్తి కుదురదని భ్రమఁజెందుట...గీతయాయుపపత్తినే చెప్పుచున్నది...కేవల నీతిదృష్టిచే గీతాధర్మముల వివేచనము...కర్మకంటె బుద్ధి శ్రేష్ఠము...నకులోపాఖ్యానము...తత్సదృశములగు బౌద్ధక్రైస్తవసిద్ధాంతములు...అనేకుల కధికహితమును మనోదైవతము ననెడు నీరెండు పాశ్చాత్త్యసిద్ధాంతములతో గీతలయొక్క సామ్యబుద్ధిని పోల్చుట ..పాశ్చాత్త్యుల యాధ్యాత్మికపక్షముతో గీతలయందున్న యుపపత్తికి గలసామ్యము...కాంటు,గ్రీన్ అనువానిసిద్ధాంతము .. వేదాంతము నీతియు (పుట.౬౬౬)...నీతిశాస్త్రమునందు వేర్వేఱుమార్గములు పుట్టుటకు కారణము...పిండబ్రహ్మాండముయొక్క రచనవిషయమై మతభేదము...గీతలయొక్క యాధ్యాత్మికమగు నుపపాదనమందున్న మహత్త్వవిశేషము ..మోక్షము,నీతిధర్మములును, వ్యవహారము ననువాని నేకవాక్యత...క్రైస్తవసన్న్యాసమార్గము సుఖహేతుకమగు పాశ్చాత్త్యకర్మమార్గములు ..దానిని గీతలయందున్న కర్మమార్గముతోఁ బోల్చుట ..చాతుర్వర్ణ్యవ్యవస్థయందును నీతిధర్మములయందును భేదము...దుఃఖనివారకమగు పాశ్చాత్త్యకర్మమార్గమును నిష్కామగీతాధర్మములును (పుట. ౬౭౩) ...కలియుగమందున్న సంక్షిప్తమగు కర్మయోగమునుగుఱించిన యితిహాసము...జైనబౌద్ధయతులు...శంకరాచార్యులవారి సన్న్యాసమార్గము...తురకలరాజ్యము...భగవద్భక్తులు, సత్పురుషసముదాయమును, రామదాసుగారును...గీతాధర్మములు నేటికి వాడుకలో నుండుట...గీతాధర్మముయొక్క యభయత్వము, నిత్యతయు, సమతయు,.. దేవతాప్రార్థన.... .... (పుట. ౬౪౮—౬౯౭)

పరిశిష్టప్రకరణము - గీతలయొక్క బహిరంగపరీక్ష.

గీత మహాభారతమునందు యోగ్యమగు కారణముచే యోగ్యమగు స్థలము నందె చెప్పఁబడినది; ప్రక్షిప్తము కాదు ..(మొదటిభాగము)గీతయొక్కయు మహాభారతముయొక్కయు కర్తృత్వము ...గీతలయొక్క ప్రస్తుతమగు స్వరూపము ... మహాభారతముయొక్క ప్రస్తుతస్వరూపము... మహాభారతమున గీతలవిషయమగు నేడుల్లేఖములు ( )రెండింటియందును నొకవిధముననే యున్న శ్లోకములును, భాషాసాదృశ్యమును...నటులే యర్థసాదృశ్యమును...దీనినుండి గీతయు, మహాభారతమునను, రెండుగ్రంథములకును గ్రంథకర్త యొకటె యని సిద్ధించును. (రెండవభాగము) గీతలను ఉపనిషత్తులను పోల్చిచూచుట ...శబ్దసాదృశ్యమును, అర్థసాదృశ్యమును...గీతలయందున్న యధ్యాత్మజ్ఞానము గీతలలోఁ బ్రతిపాదింపఁబడినదే...ఉపనిషత్తులయందును గీతలయందును నున్న మాయావాదము ... ఉపనిషత్తులకంటె గీతలయందున్న విశేషము ... సాంఖ్యజ్ఞానము వేదాంతజ్ఞానము ననువానికి నేకవాక్యత...వ్యక్తోపాసన, లేక భక్తిమార్గము...కాని కర్మయోగమార్గముయొక్క ప్రతిపాదనము నెడు విశేష మన్ని గ్రంథములకంటెను గీతలయం దధికము ..గీతలయందున్న యింద్రియనిగ్రహార్థమై చెప్పఁబడినయోగము, పాతంజలయోగము, ఉపనిషత్తులును...(మూఁడవభాగము) గీతలయొక్కయు బ్రహ్మసూత్రములయొక్కయు ప్రాచీన నవీన భావము...గీతలయందు బ్రహ్మసూత్రములు స్పష్టముగ నుల్లేఖింపఁబడుట...బ్రహ్మసూత్రములయందు గీత'స్మృతి'శబ్దముచే ననేకపర్యాయము లుల్లేఖింపఁబడుట... రెండుగ్రంథములకును గలపౌర్వాపర్యవిచారము...బ్రహ్మసూత్రములు ప్రస్తుతమందున్న గీతలకు సమకాలీనములై యుండవచ్చును...లేదా ప్రాచీనములైనవి... కాని పిదప రచింపఁబడినవికావు...గీతలయందు బ్రహ్మసూత్రముల నుల్లేఖించుట ప్రబలమగు నొకకారణము...(నాల్గవభాగము) భాగవత ధర్మముల యొక్క యుదయమును గీతలును....గీతలయందున్న భక్తిమార్గము వేదాంతము, సాంఖ్యమును, యోగమును సంబంధించియే యున్నవి. వేదాంతులమతానుసారముగ గీతలలో తర్వాత చేర్పఁబడినవి కావు...వైదికధర్మములయొక్క యత్యంతమగు ప్రాచీనత్వము...కర్మ ప్రధానమైనది...తదనంతరము నజ్ఞానము యొక్కయు(అనఁగా: వేదాంతముయొక్కయు)సాంఖ్యవైరాగ్యములయొక్కయు

ప్రాదుర్భావమైనది... వీనికి నేకవాక్యత చిరకాలమునందే చేయఁబడినది ... పిమ్మట భక్తియొక్క యుద్భవమైనది... కాన భక్తికి పూర్వోక్తములగు మార్గములతో మొదటినుండియు నేకవాక్యత చేయుట యావశ్యకము... భాగవతధర్మముల యొక్క ధోరణియు నిదియే... గీతలయందున్న జ్ఞానకర్మసముచ్చయ ముపనిషత్తుల లోనిదే .. కాని భక్తిసంబంధముమాత్ర మధికముగ నున్నది... భాగవతధర్మముల యందలి ప్రాచీనగ్రంథములు...గీతయు నారాయణీయోపాఖ్యానము...శ్రీకృష్ణుని యొక్కయు సాత్త్వతములైన లేక భాగవతములయినధర్మములయొక్కయు నుదయ కాల మొక్కటియే... బుద్ధునికి పూర్వము సుమారేడెనిమిదివందలసంవత్సరములు అనఁగా: క్రీస్తునకు పూర్వము పదునైదువందలసంవత్సరములకు పూర్వము .. అని యంగీకరించుటకు కారణము... అట్లంగీకరింపనిచోఁ గలుగఁబోవు నవవస్థ .. భాగవతధర్మములయొక్క మూలస్వరూపము నైష్కర్మ్యపరము అనంతరము భక్తి పరమును... మూలభూతమగు గీత క్రీస్తునకంటె పూర్వమందు సుమారు తొమ్మిది వందలసంవత్సరముల క్రిందట బయలువెడలెను...(అయిదవభాగము) ప్రస్తుతమందున్న గీతలకాలము.... ప్రస్తుతమందున్న మహాభారతముయొక్కయు ప్రస్తుతమందున్న గీతలయొక్కయు కాల మొక్కటియే... వీనిలో ప్రస్తుతమందున్న మహాభారతము భాసునికంటెను నశ్వఘోషునికంటెను, నాశ్వలాయనుని కంటెను, నలెగ్జాండరుకంటెను, మేషాదిగణనకంటెను వెనుకనే యున్నది గాని బుద్ధిని యనంతరమున బయలువెడలినది... కాన సుమారైదువందలశకవర్షముల కంటె ప్రాచీనమైయున్నది... ప్రస్తుతమందున్న గీత కాళిదాసునికంటెను, బాణ భట్టునికంటెను, భాసకవికంటెను, పురాణములకన్నను, బౌధాయనునికన్నను, బౌద్ధధర్మములయందున్న మహాయానపథముకన్నను ప్రాచీనమైనది. అనఁగా: శక వర్షములకంటె నయిదుసంవత్సరములు ప్రాచీనము...(ఆఱవభాగము) గీతయు బౌద్ధగ్రంథములును...గీతలయందున్న స్థితప్రజ్ఞునియొక్కయు బౌద్ధమతము నందలి యర్హతునియొక్కయు వర్ణనమునందలి 'సామ్యము, బౌద్ధధర్మముయొక్క స్వరూపమును తత్పూర్వమున నున్న బ్రాహ్మణధర్మములనుండి దానియుత్పత్తియు... ఉపనిషత్తులయందున్న యాత్మవాదమును వదలి కేవల నివృత్తిపరమగు నాచారములనుమాత్రమే బుద్ధుఁడు స్వీకరించినాఁడు... బౌద్ధమతానుసారముగ నీయాచారమునకు దృశ్యములగు కారణములు, లేక నాలుగు అర్యసత్యలు... బౌద్ధమగు గార్హస్థ్యధర్మమునకును వైదికమగు స్మార్తధర్మమునకును గలసామ్యము... ఈవిచార

మంతయు మూలవైదికధర్మములలోనిదియే ... అయినను మహాభారతమును గీత యును నీవిషయమై వేఱుగ విచారించుటకు కారణము...మూలభూతములును నాత్మబోధకములును, నివృత్తిపరములును నధర్మములనుండియే పిదప భక్తిపరము లగు బౌద్ధధర్మములు బయలువెడలుట యసంభవము...మహాయానపంథయొక్క యుత్పత్తి...దానియందలి ప్రవృత్తిపరమగు భక్తిధర్మము, గీతలయం దుండియే గ్రహింపఁబడిన దని యంగీకరించుటకు కారణములు...మఱియు దానింబట్టి యేర్పడుగీతలయొక్క కాలనిర్ణయము ..(ఏడవభాగము) గీతలును, క్రైస్తవ బైబిలును ...క్రైస్తవధర్మములలోనుండి గీతలలోని కట్టిసిద్ధాంతమునయినను గ్రహించుట యసంభవము...యహూదీయధర్మములనుండి క్రైస్తవధర్మములు స్వతంత్రరీతిచే మెల్ల మెల్లగ బయలువెడలినవి కావు. అది దేనినుండి యుద్భ వించిన దనువిషయమై ప్రాచీనక్రైస్తవపండితులమతములు...ఏసీన్ పంథయును గ్రీకుతత్త్వజ్ఞానమును...బౌద్ధధర్మములకు క్రైస్తవధర్మములతో నుండువిలక్షణ సామ్యములు...వీనిలో బౌద్ధధర్మములకు ప్రాచీనత్వము నిస్సంశయము. బౌద్ధ యతులకు యహూదీయమతావలంబుల, దేశమునందు చిరకాలముక్రిందటనే ప్రవేశ మున్నది...కాన క్రైస్తవధర్మములయందున్న సిద్ధాంతములు బౌద్ధధర్మ ములనుండియె లేక గీతలనుండియె బయలుదేరినవి యని చెప్పుటకు పూర్ణమగు నవ కాశము... దానినుండి సిద్ధముకాఁబోవు గీతలయొక్క ప్రాచీనత్వము నిస్సంశయ ముగ నున్నది... ... . (పుట. ౬౫౮—౮౧౬)

గీతారహస్యమునందలి సంక్షిప్తములగు చిహ్నముల వ్యాఖ్యానము, సంక్షిప్త చిహ్నములచే చూపింపఁబడిన గ్రంథముల విషయమై పరిచయమును.

అథర్వ. అథర్వవేదము. కాండము, సూక్తము, ఋక్కులు, అనుక్రమముచే సంఖ్య.

అష్టా. అష్టావక్రగీత. అధ్యాయము, శ్లోకమును. అష్టకర్, మఱియు సంఘము యొక్క గీతాసంగ్రహపుస్తకము.

ఈశ. ఈశావాస్యోపనిషత్తు. ఆనందాశ్రమములోఁ బ్రచురింపఁబడినది.

ఋ. ఋగ్వేదము. మండలము, సూక్తము, ఋక్.

ఐ. లేక ఐ. ఉ. ఐతరేయోపనిషత్తు. అధ్యాయమును, ఖండమును, శ్లోకములును. ఆనందాశ్రమము. సంస్కరణము.

ఐ. బ్రా. ఐతరేయబ్రాహ్మణము. పంచికయు, ఖండమును. డ. హోదాయొక్క సంస్కరణము.

క. లేక కఠ. కఠోపనిషత్తు. వల్లియు, మంత్రమును. ఆనంద. సంస్క.

కేన. కేనోపనిషత్తు (=తలవకారోపనిషత్తు). ఖండమును, మంత్రమును. ఆనంద. సంస్క.

కై. కైవల్యోపనిషత్తు. ఖండమును, మంత్రమును. ఈ ఉపనిషత్తులు, నిర్ణయసాగరమున సంస్కరింపఁబడినది.

కౌషీ. కౌషీతక్యుపనిషత్తు, లేక కౌషీతకీబ్రాహ్మణోపనిషత్తు. అధ్యాయమును, ఖండమును. కొన్నిచోట్ల నీయుపనిషత్తు యొక్క ప్రథమాధ్యాయమునే బ్రాహ్మణానుక్రమమున తృతీయాధ్యాయమని చెప్పుదురు. ఆనంద. సంస్క.

గా. తుకారాం బువాగారి గాథ. దామోదర సాంబశివ రామసంస్కరణము. సన్. ౧౯౦౦.

గీ. భగవద్గీత. అధ్యాయము, శ్లోకము. గీ. శాం. భా. గీతాశాంకరభాష్యము, గీ. రా. భా. గీతారామానుజభాష్యము. గీతలకును శాంకరభాష్యమునకును ఆనందాశ్రమములో ముద్రింపఁబడిన పుస్తకముచివర అకారాదిక్రమముగ శబ్దములసూచి యుండినందున దానికర్తకు నేను చాల కృతకృత్యుఁడను. రామానుజభాష్యము వేంకటేశ్వరసమాచారముద్రాలయమున ముద్రింపఁబడినది; మాధ్వభాష్యము కుంభకోణమునందున్న కృష్ణాచార్యులవారిచే ముద్రింపఁబడినది. ఆనందగిరియొక్క టీకయు పరమార్థప్రపయను వ్యాఖ్యానమును, జగద్ధితేచ్ఛుముద్రణాలయమునందు ముద్రింపఁబడినవి. శ్రీధరీయు, వామని (మరాటీవ్యాఖ్యానము) నిర్ణయసాగరమున ముద్రింపఁబడినది. పైశాచ్యభాష్యము. ఆనందాశ్రమములో ముద్రింపఁబడినది. వల్లభసంప్రదాయానుసారి యగుతత్త్వదీపిక గుజరాతీప్రింటింగ్ప్రెస్‌లో ముద్రింపఁబడినది. బొంబయిలో నున్నమహాభారతమునందు నీలకంఠీ యచ్చుపడినది. బ్రహ్మానంది మద్రపురిలో నచ్చుపడినది. ఈవ్యాఖ్యానములన్నియుఁ జూడఁబడినవి. కాని వీనిలో పైశాచ్యభాష్యమును, బ్రహ్మానందియు దక్క మిగిలిన వన్నియు నింబార్కసంప్రదాయముయొక్క టీకతోనున్నూ ఇంకను కొన్నిటీకలతోనున్నూ కలసి ౧౫ టీకలతో గుజరాతీ ప్రింటింగ్ ప్రెస్సునందు ప్రస్తుతమునందె ముద్రించి ప్రకటించినందున యీయొక్కగ్రంథముచేతనే యన్నిపుస్తకములయుపయోగము గల్గును.

గీ. ర. లేక గీతా. ర. గీతారహస్యము. నాపుస్తకముయొక్క మొదటిభాగము.

ఛాం. ఛాందోగ్యోపనిషత్తు. అధ్యాయము, ఖండము, మంత్రము. ఆనంద. సంస్క.

జై. సూ. జైమినియొక్క మీమాంసాసూత్రములు. అధ్యాయము, పాదములు, సూత్రములు. కలకత్తాసంస్కరణము.

జ్ఞా. జ్ఞానేశ్వరీ. అర్థసహితము. ఇందిరాముద్రాలయము. సంస్కరణము.

తుకా. గా. తుకారాంబువాగారి గాథ. పైన. గా. చూడుము.

తై. లేక తై. ఉ. తైత్తిరీయోపనిషత్తు. వల్లీ, అనువాకము, మంత్రము. ఆనంద. సంస్క.

తై. బ్రా. తైత్తిరీయబ్రాహ్మణము. కాండము, ప్రపాఠకము, అనువాకము, మంత్రమును. ఆనంద. సంస్క.

తై. సం. తైత్తిరీయసంహిత. కాండము, ప్రపాఠకము, అనువాకము, మంత్రమును.

దా. లేక. దాస. శ్రీసమర్థులవారిచే చేయఁబడిన దాసబోధము. ధుల్యా సత్కార్యోత్తేజకసభయొక్క సంస్కరణము. చిత్రశాలాముద్రాలయమునం దచ్చుపడినది. కాండీయనువాద (?)

నా. పం. నారద పంచరాత్రములు. కలకత్తాసంస్కరణము.

నా. సూ. నారద సూత్రములు. బొంబయిసంస్కరణము.

నృసింహ. ఉ. నృసింహోత్తరతాపనీయోపనిషత్తు.

పాతంజల. సూ. పాతంజలయోగసూత్రములు. తుకారాంతాత్యాసంస్కరణములు.

పంచ. పంచదశీ. సటీకము. నిర్ణయసాగరసంస్కరణము.

ప్రశ్న. ప్రశ్నోపనిషత్తు. ప్రశ్నమును, మంత్రమును, ఆనం. సంస్కరణము.

బృ. లేక. బృహ. బృహదారణ్యకోపనిషత్తు. అధ్యాయము, బ్రాహ్మణము, మంత్రము. ఆనం. సంస్క. సామాన్యముగ కాణ్వపాఠము గ్రహింపఁబడినది. ఒకప్రదేశమునందుమాత్రము మాధ్యందినశాఖయొక్క పాఠము మాత్ర ముల్లేఖింపఁబడినది.

బ్ర. సూ. ముందున్న వేదాంతసూత్రము చూడు.

భాగ. శ్రీమద్భాగవతపురాణము. నిర్ణయసాగర సంస్కరణము.

భా. జ్యో. భారతీయ జ్యోతిశ్శాస్త్రము. కై. శంకరబాలకృష్ణదీక్షితకృతము.

మత్స్య. మత్స్యపురాణము. ఆనం. సంస్కరణము.

మను. మనుస్మృతి. అధ్యాయము, శ్లోకమును. డా. జాలీయొక్కసంస్కరణము. కాని మండలీకునియొక్క, లేక యింక మతియొవరియొక్క సంస్కరణమునందు నీశ్లోకములె తఱచుగ నిచ్చోటనే కాన్పించును. మనుస్మృతిమీది టీక మండలీకుని సంస్కరణమునం దున్నది.

మ. భా. శ్రీమన్మహాభారతము పిమ్మట యున్నయక్షరములు పెద్దయుపర్వములను అంకెలును అధ్యాయములకు శ్లోకములను సూచించునవి. బాబు ప్రతాపచంద్రరాయునిచే కలకత్తాలో ముద్రింపఁబడిన సంస్కృత ప్రతినె నే నన్నిచోట్ల నుపయోగించినాను. బొంబయిప్రతిలో నీశ్లోకములు చూడవలయు నేని కొంచెము వెనుకముందుగ దొరుకును.

మి. ప్ర. మిళిందప్రశ్నము. పాళీగ్రంథము. ఇంగ్లీషుభాషాంతరము. S. B. E.

ముం. ముండకోపనిషత్తు. ముండకము, ఖండకము, మంత్రమును. ఆనంద. సంస్కృ.

మైత్ర్య. మైత్ర్యుపనిషత్తు, లేక మైత్రాయణ్యుపనిషత్తు. ప్రపాఠకమును,మంత్రమును. ఆనం. సంస్కృ.

యాజ్ఞ. యాజ్ఞవల్క్యస్మృతి. అధ్యాయమును, శ్లోకమును. బొంబయిప్రతి. దీనిపై అపరార్కునిటీకయు. (ఆనంద. సంస్కరణము) ఒకటి రెండు చోట్ల నుల్లేఖింపఁబడినది.

యో. లేక. యోగ. యోగవాసిష్ఠము. ప్రకరణము, సర్గ, శ్లోకము. ఆఱవ ప్రకరణమునకు పూర్వార్ధమునకు (పూ.) అనియు ఉత్తరార్థమునకు (ఉ) అనియు రెండుభాగము లున్నవి. సటీకముగ నిర్ణయసాగరముద్రాలయములో సంస్కరింపఁబడినది.

రామ. పూ. రామపూర్వతాపిన్యుపనిషత్తు. ఆనంద. సంస్కృ.

వాజ. సం. వాజసనేయసంహిత. అధ్యాయము, మంత్రమును. వేబరనువాని సంస్కరణము.

వాల్మీకి. రా. లేక వా. రా. వాల్మీకిరామాయణము. కాండము, సర్గము, శ్లోకములు, బొంబయిసంస్కరణము.

విష్ణు. విష్ణుపురాణము. అంశము, అధ్యాయము, శ్లోకములు. బొంబయిసంస్కరణము.

వే. సూ. వేదాంతసూత్రములు లేక బ్రహ్మసూత్రములు. అధ్యాయము, పాదము, సూత్రము. వే.సూ.శాం.భా. వేదాంతసూత్రములు—శాంకర.

భాష్యము. అనందాశ్రమములో ముద్రింపఁబడినప్రతియే యంతట నుప యోగింపఁబడినది.

శాం. సూ. శాండిల్యసూత్రములు. బొంబయిలో సంస్కరింపఁబడినది.

శివ. శివగీత. అధ్యాయము, శ్లోకము. అష్టేకర్ సంఘముయొక్క గీతాసంగ్రహ సంస్కరణము.

శ్వే. శ్వేతాశ్వతరోపనిషత్తు. అధ్యాయము, మంత్రమును. అనంద. సంస్కరణము.

S. B. E. Sacred Books of the East Series.

సాం. కా. సాంఖ్యకారిక. తుకారాంతాత్యాగారిచే సంస్కరింపఁబడినది.

సూర్య. గీ. సూర్యగీతా. అధ్యాయము, శ్లోకములు. మద్రపురిలో సంస్కరింపఁబడినది.

హరి. హరివంశము. పర్వము, అధ్యాయము, శ్లోకము. బొంబయిలో సంస్కరింపఁబడినది.

టిప్పణి. ఇవియేగాక యింకననేకములగు, సంస్కృతగ్రంథములు, ఆంగ్లగ్రంథములు, పాలీగ్రంథములును యాకడ నుల్లేఖింపఁబడినవి. కాని వాని పేర్లు తఱుచుగ నక్కడనే వ్రాయఁబడియుండుటచే, లేక తెలిసికొనుటకు వీలుగ నుండుటచే నవి పైపట్టికలో నుదాహరింపఁబడలేదు.

గీతారహస్యములోని సామాన్యమగు అనుక్రమణిక.

శ్రీగణేశాయ నమః.

ఓమ్ తత్సత్.

శ్రీమద్భగవద్

గీతారహస్యము

అను

కర్మయోగశాస్త్రము

ప్రథమ ప్రకరణము.

విషయప్రవేశము.

"* నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్,
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్."

శ్రీమహాభారతము, ప్రథమశ్లోకము.

శ్రీమద్భగవద్గీత యనునది మన కున్న ధర్మగ్రంథములలో నత్యంత తేజస్వంత మును నిర్మలము నగు నొక రత్నముగా నున్నది. పిండబ్రహ్మాండజ్ఞానపూర్వకముగ గూఢమును పవిత్రము నగు నాత్మవిద్యాతత్త్వమును సంగ్రహముగనే కాక నిస్సంశయముగ సైతము చెప్పుచు నాయాధారమున మనుష్యమాత్రులకుఁ దమయా

---

* నారాయణుని, నరులలో నుత్తముఁ డగు నరుని, వేదవ్యాసుని, సరస్వతీ దేవిని నమస్కరించి తరువాత జయము (మహాభారతము)ను జదువవలయును. భా ర్యము పరమాత్మరూపు నరనారాయణు లను సిద్ధులు మహర్షులుగ నవతరించిన

ధ్యాత్మికపూర్ణావస్థను (పరమపురుషార్థమును) దెల్పుచు దానితోఁ గూడ భక్తి కేని యు, జ్ఞానమున కేనియుఁ, దుద కీరెంటికిని శాస్త్రమువలనఁ గలిగిన వ్యవహారము నకు యుక్తియుక్తమును మనోహరము నగుసంబంధము నేర్పఱిచి సంసారమున భ్రమించు జనులమనములకు శాంతిని, విశేషముగ నిష్కామకర్తవ్యాచరణము (ఫలమును గోరకయే శాస్త్రవిహితము లగుకర్మలను చేయుట) నందుఁ బ్రవృత్తినిఁ గలిగించు నిట్టి బాలబోధక గ్రంథము సంస్కృతమున నే కాక ప్రపంచము లోని యేవాఙ్మయప్రపంచమునను దొరకుట కడు దుర్లభము. ఈగ్రంథమును గేవలకావ్యదృష్టితోఁ బరిశీలించినను, నాత్మజ్ఞానముయొక్క యనేకగూఢసిద్ధాన్త ములను సులభశైలి నాబాలవృద్ధమునకు బోధపఱచుచు జ్ఞానముతోఁ గూడినభక్తి రసముచే నిండారుచున్నది గాన నీగ్రంథ ముత్తమకావ్యములలో గణింపఁ బడును. ఐనను సకలవైదికధర్మసారము నేగ్రంథమున భగవద్వాక్యముచేఁ జెప్పఁ బడియెనో యట్టిగ్రంథముయొక్క యోగ్యత యింత యని చెప్ప నెవ్వరితరము? భారతయుద్ధ మైనపిదప నొకనాఁడు శ్రీకృష్ణార్జునులు ప్రేమతోఁ బరస్పరము మాటలాడుకొనునపు డర్జునుఁడు భగవన్ముఖమునుండి గీతల మరల వినఁదలంచి శ్రీకృష్ణభగవానునితో—"యుద్ధారంభమున నీవు చేసినయుపదేశము మఱచితి. మరలఁ గృపతో ననుగ్రహింపవలయు"నని యడుగ "ఆయుపదేశ మప్పు డత్యంత యోగయుక్త మగుమనస్సులోఁ బం జేయఁబడినది గాన నావిషయ మారీతిఁగనే మరలఁజెప్పుట నాకును నశక్యమే" యని భగవంతుఁ డతనికి నుత్తరము చెప్పె నని యనుగీతారంభమునఁ జెప్పఁబడినది. (మ. భా. అశ్వమేధ. అ. ౧౬. శ్లో. ౧౦-౧౩).

తరువాత నా నరనారాయణులే శ్రీకృష్ణార్జునులుగ నవతరించి రని శ్రీమహాభారతములోనున్నది. [మ. భా. ఉ. ౪౮. ౭-౯, ౨౦-౨౨; వన. ౧౨. ౪౪-౪౬.] ఈనర నారాయణులే నిష్కామకర్మపరమగునారాయణీయము (భాగవతధర్మము)ను బ్రవర్తింపఁజేసిరి. కావుననే భాగవతధర్మమును బోధించు నన్నిగ్రంథముల యారంభమునను వీరినే నమస్కరింతురు. ఈశ్లోకమున 'వ్యాసం' అనుచో 'చైవ' అను పాఠాంతరము కలదని కొందఱందురు; కాని మా కది మంచి దని తోఁచుట లేదు. ఏల యన:—భాగవతధర్మములను నారాయణమహర్షి ప్రవర్తింపఁజేసినను, ఈధర్మముల లోని ముఖ్యగ్రంథము లగుభారతభగవద్గీతలను వ్రాసినవ్యాసులవారిని నమస్కరించుట మంచిదని తోఁచుచున్నది. మహాభారతమును పూర్వులు జయ మనిపేర్కొని యున్నారు. [మ. భా. ఆ. ౬౨. ౨౦].

నిజముగ నాలోచించిన భగవంతున కశక్య మేదియును లేదు. అయినను భగ వంతుఁడు సైతము మరలఁ జెప్ప నశక్య మనుటఁ జూడ గీతామహత్త్వ మెంత గొప్పదియో సుస్పష్ట మగును.

వైదికధర్మములలో వేలువేలుసంప్రదాయములకు వేదమువలె నీగ్రంథము సుమారు 2500 సంవత్సరములనుండి యెల్లవారలకు నేకరీతిగ మాన్యమును బ్రమా ణము నగుటకు భగవంతుం డిట్లు చెప్పుటయే కారణము. కావున నే:—

"సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః,
పార్థో వత్సః సుధీ ర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్."

"ఉపనిషత్తులన్నియు గోవులు; శ్రీకృష్ణభగవానుఁడు పాలుపితుకువాఁడు; బుద్ధిశాలి యగునర్జునుఁడు (ఆగోవులకుఁ జేఁపుఁదీయునట్టి) భోక్త యగువత్సము(లేఁగ దూడ); (ఇట్టియపూర్వసామగ్రిఁ గూర్చి) పితుకఁ బడినక్షీరమే గీతామృతము,"

అని స్మృతులకాలములో నేర్పడినగ్రంథములోని గీతాధ్యానశ్లోక మలం కారయుక్తమైనను యథార్థముగనే చెప్పుచున్నది. హిందూస్థానములోని యన్ని ప్రాకృతభాషలలోను దీనికి వ్యాఖ్యానములును భాషాన్తరీకరణములును, నిరూ పణలును జేయఁబడి యున్న వనుటలో నేమియు నాశ్చర్యము లేదు. ఇంతియ కాక పాశ్చాత్యులకు సంస్కృతమునఁ బ్రవేశముకలిగినపిదప గ్రీకు, లాటిన్, జర్మని, ఫ్రెంచి, ఇంగ్లీషు లోనగుభాషలలోనికిని, ఆభాషలలోనుండి సైత మితరభాషలలోనికిని దర్జుమా చేయఁబడుచునీయప్రతిమగ్రంథరాజ మిప్పటి కన్నిదేశములయందును బ్రసిద్ధిఁగాంచినది.

సర్వోపనిషత్సార మీగ్రంథమం దంతర్భూత మగుటయే కాక యీగ్రంథ మునకు "శ్రీమద్భగవద్గీతా-ఉపనిషత్" అనునది సంపూర్ణనామమై యున్నది. గీతలలోఁ బ్రత్యధ్యాయాంతమునందును నధ్యాయసమాప్తిని సూచించుసంకల్ప ములో "ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే," ఇవి మొదలగుశబ్దము లున్నవి. ఈసంకల్పము మూలభారతములో లేకున్నను గీతా గ్రంథముయొక్క పుస్తకములన్నింటిలో నియతముగ నుండుటవలన నియమపూర్వక ముగ పారాయణమునకై భారతమునుండి గీతలను వేఱుపఱిచినది మొదలు (గీతలపై నేవ్యాఖ్యానముంబుట్టకమునుపటినుండియు) నీసంకల్పము ప్రచారములో నున్న దని యనుమానప్రమాణముచే నిశ్చయింపఁబడినది. ఈదృష్టిచే గీతాతాత్పర్యమును

నిర్ణయించుటవలన నీసంకల్పమున నేమిమహత్త్వ మున్నదియు ముందుఁ జెప్పఁబడును. మొట్టమొదట నీసంకల్పములోని "భగవద్గీతాసు - ఉపనిషత్సు" అను నీరెండుపదముల విచారింపవలసియున్నది. 'ఉపనిషత్' అను నీశబ్దము మహారాష్ట్రాది భాషలలో నపుంసకమయినను సంస్కృతమున స్త్రీలింగమే; కావున "భగవంతునిచే గానముచేయఁబడిన (చెప్పఁబడిన) యుపనిషత్తు" అను నీయర్థమున 'భగవద్గీతా-ఉపనిషత్' అని విశేష్యవిశేషణభావము చెంటికింగుదిరినది. గ్రంథ మొక్కటియైనను గౌరవార్థముగ బహువచనప్రయోగములు వాడుకలో నుండుటవలన 'శ్రీమద్భగవద్గీతాసు - ఉపనిషత్సు' అని సప్తమీబహువచనాంతప్రయోగము చేయఁబడినది. ఈకారణముననే యాచార్యులవారిభాష్యములోఁ గూడ 'ఇతి గీతాసు' అని బహువచన ప్రయోగము చేయఁబడినది. ఐనను సంగ్రహముగఁ జెప్పవలసి వాదరార్థక బహువచనమును శ్రీమదిత్యాదిపదమును విడిచి యున్న జాతివాచకసామాన్యశబ్దమగు నుపనిషచ్ఛబ్దమును దీసివైచి కేన, కఠ, ఛాందోగ్యాదిసంక్షిప్తనామములవలె 'శ్రీమద్భగవద్గీతా - ఉపనిషత్' అను ప్రథమైకవచనాంతద్వయమును, మొదట 'భగవద్గీతా' అనియు, రానురాను, 'గీతా' అనియు నతిసంగ్రహముగ వాడఁబడినది. ఉపనిషచ్ఛబ్దము మొదటినామములో లేనియెడల, భారతం, భాగవతం, గోపీగీతం, ఇత్యాదిశబ్దములవలె నీగ్రంథనామము భగవద్గీత మని యేనియు గీత మని యేనియు నపుంసకలింగముగనే ప్రయోగింపఁబడి యుండును. అట్లు గాక భగవద్గీత యనియు, గీతయనియు స్త్రీలింగరూపప్రయోగమే యంతటఁ గానఁబడుచుండుటవలన నుపనిషచ్ఛబ్ద మెల్లప్పుడు నధ్యాహార్య మని తెలియనగును. అర్జునమిశ్రవిరచితమగు ననుగీతావ్యాఖ్యానమునను, గీతాశబ్దమునకు నిట్లే యర్థము చెప్పఁబడినది.

ఐనను గీతాశబ్దమేడుపదలశ్లోకములభగవద్గీతను మాత్రమె చెప్పక రూఢ్యర్థమువలన నితరము లగు ననేకజ్ఞానబోధకగ్రంథములనైతము చెప్పుచున్నది. మహాభారతమున శాంతిపర్వాంతర్గతమోక్షధర్మపర్వములోని కొన్నిచిన్నప్రకరణములకు, పింగళగీత, శంపాకగీత, మంకిగీత, బోధ్యగీత, విచఖ్యుగీత, హారీతగీత, వృత్రగీత, పరాశరగీత, హంసగీత, లోనగునామము లుండుటయు, నశ్వమేధపర్వములోని యనుగీతలో నొకభాగమునకు బ్రహ్మగీత యని వేఱుగ విశిష్టనామ ముండుటయు, నిందుకుఁ దార్కాణము. ఇంతియ కాక, అవధూతగీత, అష్టావక్రగీత, ఈశ్వరగీత, ఉత్తరగీత, కపిలగీత, గణేశగీత, దేవీగీత, పాండవగీత, బ్రహ్మగీత, భిక్షుగీత, యమగీత, రామగీత, వ్యాసగీత, శివగీత, సూతగీత, సూర్యగీత మున్నగు ననేకగీతలు

సుప్రసిద్ధములుగ నున్నవి. వీనిలోఁ గొన్ని స్వతంత్రరీతిగ నిరూపింపఁబడినవియు, మఱికొన్ని వేర్వేఱుపురాణములలో నిమిడియునై యున్నవి. ఎట్లన:— గణేశగీత గణేశపురాణముచివరఁ గ్రీడాఖండము ౧౩౮, ౧౪౮ యధ్యాయములలో నున్నది. అది కొంచెము శబ్దభేదముగ భగవద్గీతకు సరి యగు ప్రతిబింబ (ద్వితీయరూప) మనుట యేమియు బాధకము గాదు. ఈశ్వరగీత కూర్మపురాణోత్తరభాగమున మొదటిపదునొకండధ్యాయములలో నున్నది. తర్వాతియధ్యాయములలో వ్యాసగీత యారబ్ధమైనది. మఱియు స్కాందపురాణాంతర్గతసూతసంహితఁ జతుర్థప్రకరణ మగుయజ్ఞవైభవఖండములో నుపరిభాగమునఁ బ్రథమాధ్యాయము మొదలు పండ్రెండవయధ్యాయమువఱకు బ్రహ్మగీతయు, తరువాతి యెనిమిది యధ్యాయములలో సూతగీతయు నున్నవి. స్కాందపురాణములోని యీబ్రహ్మగీతకన్న వేఱగు మఱియొకబ్రహ్మగీత యోగవాసిష్ఠమున నిర్వాణప్రకరణమున నుత్తరార్ధములో ౧౭౩ వ సర్గ మొదలు ౧౮౧ వ సర్గవఱకు నున్నది. యమగీత మూఁడువిధములుగ నున్నది. అందు మొదటిది విష్ణుపురాణము తృతీయాంశమున నేడవయధ్యాయమునను, రెండవది యగ్నిపురాణమునఁ దృతీయఖండములో ౩౮౧ వ యధ్యాయమునను, మూఁడవది నృసింహపురాణమున నెనిమిదియవయధ్యాయమున నున్నది. రామగీతసంగతియు నిట్లే యున్నది. మావైపునఁ బ్రచారములోనున్న రామగీత యధ్యాత్మరామాయణమున నుత్తరకాండములో నయిదవసర్గలోనున్నది. ఈయధ్యాత్మరామాయణము బ్రహ్మపురాణములో నొకభాగముగ నంగీకరింపఁబడుచున్నది. ఇంతియకాక రెండవరామగీత చెన్నపురప్రాంతమున ప్రసిద్ధమగు 'గురుజ్ఞానవాసిష్ఠ-తత్త్వసారాయణ' నామకగ్రంథమం దున్నది. ఈగ్రంథము వేదాంతసంబద్ధమై జ్ఞాన, ఉపాసన, కర్మ లనుమూఁడుకాండములతోఁ గూడి యున్నది. పైగ్రంథములో నుపాసనాకాండద్వితీయపాదములోని మొదటిపదునెనిమిది యధ్యాయములలో రామగీత యున్నది. మఱియు మూఁడవదియగు కర్మకాండయొక్క తృతీయపాదములోని మొదటియైదధ్యాయములలో సూర్యగీత యున్నది. శివగీత పద్మపురాణములోఁ బాతాళఖండములో నున్న దని చెప్పుదురు; కాని పూనాలో నానందాశ్రమముద్రాశాలాముద్రిత మగుపద్మపురాణములో శివగీత కానరాదు. పండిత జ్వాలాప్రసాదుగారు తమయష్టాదశపురాణదర్శన మనుగ్రంథమున గౌడీయపద్మోత్తరపురాణమున శివగీత యున్న దని చెప్పిరి. నారదపురాణములో నితరపురాణములకువలెఁ బద్మపురాణమునకుఁ జెప్పబడినవిషయానుక్రమణికలో శివగీత పేరొక్కనఁ

బడియున్నది. ఇంతియకాక శ్రీమద్భాగవతపురాణములో నేకాదశస్కంధమునఁ బదుమూఁడవయధ్యాయమున హంసగీతయు నిరువదిమూఁడవయధ్యాయమున భిక్షుగీతయు నున్నవి. మూఁడవస్కంధములోని కాపిలేయోపాఖ్యానమును (౨౩-౩౩) 'కపిలగీత'యని యనేకులు వ్యవహరించుచున్నారు; కాని 'కపిలగీత'యని ప్రత్యేకముగ ముద్రితమైనస్వతంత్రగ్రంథము మాయొద్ద నున్నది. ఈకపిలగీత హఠయోగప్రధానమైనది. ఇది పద్మపురాణాంతర్గత మని దానియందే వ్రాయఁబడియున్నది. ఐన నిది పద్మపురాణమున దొరకమియ కాక యిందొకచో (౪-౭) జైన, జంగమ(లింగాయత), సోఫీల (ముసల్మానుసాధువుల) యుల్లేఖ ముండుటచేఁ దురుష్కసామ్రాజ్యానంతర మీ గీత వ్రాయఁబడియుండునని చెప్పవలసియున్నది. భాగవతపురాణమునంబోలె దేవీభాగవతమునను నేడవస్కంధమున ౩౧ వ యధ్యాయము మొదలు ౪౦ వ యధ్యాయమువఱకు నొకగీత యున్నది. దీనిని దేవి చెప్పుటచే 'దేవీగీత'యని యందురు. ఇంతియకాక భగవద్గీతాసారమే యగ్నిపురాణతృతీయ ఖండమున ౩౮౦ వ యధ్యాయమునను, గరుడపురాణపూర్వఖండమున ౨౪౨ వ యధ్యాయమునను గలదు. అటులే యోగవాసిష్ఠ మను గ్రంథము రామావతారమున వసిష్ఠునిచే రామున కుపదేశింపఁబడినదని చెప్పఁబడినను, ఈపురాణముననే యర్జునోపాఖ్యాన మను పేరఁ గృష్ణావతారమున భగవంతునిచే నర్జునునకుఁ జెప్పబడిన భగవద్గీతాసారము భగవంతుఁ డర్జునునకుపదేశించినయనేకశ్లోకములయానుపూర్వితోఁ గూడ నిర్వాణప్రకరణమున సువిపులముగ నున్నది. (యోగ. ౬. పూ. సర్గ. ౫౨-౫౮.) పునహాలో నచ్చుపడినపద్మపురాణములో శివగీత లేదని యిది వఱకే చెప్పియున్నాము; కాని శివగీత లేక పోయినను, ఈప్రతియొక్క యుత్తర ఖండములో అ. ౧౭౧ మొదలు ౧౮౮ వఱకు భగవద్గీతామాహాత్మ్యము వర్ణింపఁబడియుండుటయే కాక భగవద్గీతలలోనియొక్కొకయధ్యాయములోని మాహాత్మ్యము గుఱించి యొక్కొకయధ్యాయము రచింపఁబడియున్నది. దానిలో నీసంబంధమైనకథ సూచింపఁబడియున్నది. ఇదియునుంగాక వరాహపురాణములో నొక గీతామాహాత్మ్యము గలదు. శైవపురాణముననో వాయుపురాణముననో మూఁడవ విధ మగుమఱియొకగీతామాహాత్మ్యము గల దని చెప్పుదురు; గాని కలకత్తాలో ముద్రితమైనవాయుపురాణములో నది కానరాదు. గీతాధ్యాన మనునొకనవశ్లోకీప్రకరణము భగవద్గీతయొక్కముద్రితపుస్తకముల నారంభము ననే యున్నది. ఈ నవశ్లోకి యెచ్చటనుండి గ్రహింపఁబడినదో తెలియదు; కానియీశ్లోకములలో "భీష్మ

ద్రోణతటా జయద్రథజలా" అనుశ్లోక మించుక శబ్దభేదముగా నర్వాచీనకాలమునఁ బ్రసిద్ధుఁ డగుభాసకవిచే విరచిత మైన 'ఊరుభంగ' నామనాటకారంభమున వ్రాయఁబడినది. కావుననే యీధ్యానశ్లోకమునకుఁ దఱచుగా భాసకవికాలానంతరమునఁ బ్రచారము గలిగినటులున్నది. కారణ మేమన: ప్రసిద్ధకవీశ్వరుఁ డగుభాసుఁ డీశ్లోకమును గీతాధ్యానములోనుండి గ్రహించి యుండు ననుటకన్న గీతాధ్యానమే వేర్వేఱుగ్రంథములలోనిశ్లోకములఁ దీసి కొంచెము మార్చి నవీనముగ వ్రాయఁబడిన దనుట యుక్తియుక్తముగ నుండును. భాసకవి కాళిదాసుకన్నఁ బూర్వకాలికుఁ డగుటచే నెంతతగ్గించినను శకాబ్దములు మున్నూఱుకంటె నధికముగా నవీనుఁ డని చెప్పుటను వలనుపడదు. *

పైఁజెప్పఁబడిన సంగతులఁబట్టి భగవద్గీతల కే వేవియో యన్నెన్నియో వ్యాఖ్యానములును, భాషాంతరీకరణములును, కొంతమార్పు గలయితరగ్రంథములును, దాత్పర్యములును, మాహాత్మ్యములును, పురాణములలోనుండి వెలువడినట్లు స్పష్టమగుచున్నది. అవధూతగీత, యష్టావక్రగీత మొదలగుకొన్నిగీత లేపురాణమున నున్నవో తెలియకున్నను, పురాణమున లేకయే యున్నను నట్టిస్వతంత్రగ్రంథము లేకాలమున నెవరు రచించి రనునదియుఁ దెలియఁబడుట లేదు. అయినను నీసమస్తగీతలరచనాప్రకారమును, వానిలోనివిషయవిభాగప్రకారమును జూచిన నీగ్రంథములు భగవద్గీత సుప్రసిద్ధ మైనతర్వాతను, దానిలోకిఁ బూజ్యతం గనుగొనిన తర్వాతను రచింపఁబడినట్లు కన్పట్టుచున్నది. వేయేల? భగవద్గీతంబోలు నొకగీత తమ ప్రకృష్టమార్గమునను బురాణములను లేనిచో నామార్గమునకుఁ బూర్ణత్వము రానేరదని తలఁచియే యీభిన్నభిన్నగీతలు రచించియుందు రని చెప్పినను బాగుగ నుండును. భగవద్గీతలలో భగవంతుఁ డర్జునున కేరీతి విశ్వరూపముఁ జూపి జ్ఞానమును బోధించెనో యా విధముననే శివగీత, దేవీగీత, గణేశగీతలలోను వర్ణన మున్నది. మఱియు శివగీత, యీశ్వరగీత మొదలగు కొన్నిగీతలలో భగవద్గీతలలోని కొన్నిశ్లోకము లేమియు మార్పక యే వ్రాయఁబడియున్నవి. జ్ఞానదృష్టిచేఁ జూచినను భగవద్గీతలలోకన్న నీగీతలలో నేమియు విశేషము లేమియే కాక యధ్యాత్మజ్ఞానముఁ గర్మయు ననునీరంటిసంబంధములను జెప్పుటలోఁ గూడ భగవద్గీత యపూర్వశైలి వీనిలో నేగీతలోను స్వచ్ఛముగఁ గనఁబడదు. భగవద్గీతలలో పాంతం

---

* పైనఁ జెప్పినగీతలలో నధికభాగమును నింక ననేకగీతలను (భగవద్గీతతోఁ గూడ) రా. రా. హరిరఘునాథభాగవతులనువా రిప్పుడు ముద్రింపించి ప్రచురించుచున్నారు.

జలయోగ మేనియు, హఠయోగ మేనియుఁ, గర్మత్యాగరూపసన్న్యాస మేనియుఁ గావలసినంతవిరివిగ వర్ణింపఁబడ లేదని కొంతమంది కైనను తోఁచియునికింజేసి కృష్ణార్జునసంవాదరూప మగుభగవద్గీతకుఁ బూరణమనుపేర నుత్తరగీత వెనుక రచింపఁబడినది. మఱియు నవధూతగీత, యష్టావక్రగీత మొదలగుకొన్ని గీతలు కేవల మేకదేశమునే (అనఁగా సన్న్యాసమార్గమునే) ప్రతిపాదించు చున్నవి. యమగీత, పాండవగీత, మొదలగుకొన్ని చిన్నచిన్నగీతలు స్తోత్రములవలె మిక్కిలి సంక్షిప్తములుగను, భక్తిపరములుగను నున్నవి. శివగీత, గణేశగీత, సూర్యగీత లట్లుగాక సయుక్తికముగ జ్ఞానకర్మల సమర్థించిన వనుట నిజమే. అయినను వానిలోని ప్రతిపాదనప్రకారము పెక్కుచుగ భగవద్గీతనుండియే గ్రహింపఁబడుట వలన వానిలోఁ గ్రొత్తవిషయ మేమియుఁ గనఁబడదు. కావుననే ప్రగల్భమును వ్యాపకమునగు భగవద్గీతాతేజముముందఱఁ బిమ్మట వ్రాయఁబడిన పౌరాణికములగు చిన్నచిన్నగీతలవ్యాప్తి లేకపోవుటే. కాక యీప్రత్యేకములుగా నున్నగీతలు చిట్టచివరకు విపరీతముగ భగవద్గీతామహత్త్వమునే యధికముగను స్పష్టముగను స్థాపించుచున్నవి. మఱియు 'గీత' యనుశబ్దమునకు 'భగవద్గీత' యనునర్థమే ప్రధానముగ రూఢమైనది. అధ్యాత్మరామాయణమును, యోగవాసిష్ఠమును విస్తృతము లైనను భగవద్గీతకన్న నవీనము లనుసంగతి వానిచదువులనే స్పష్టమగుచున్నది. చెన్నపురప్రాంతమున ముద్రితమైన గురుజ్ఞానవాసిష్ఠ (తత్త్వసారాయణగ్రంథ) మతిప్రాచీనమని యనేకులుచెప్పుదురు; కాని మాకది మాత్రమట్లు తోఁపలేదు. ఏలయన : ఆగ్రంథములో సప్తోత్తరశతోపనిషత్తులుఁ బేర్కొనఁబడి యుండుటచే నదియన్నియుఁ బ్రాచీనములే యని యొప్పుకొనుటకు సాధ్యము కాదు. మఱియు సూర్యగీతఁ జూచినచో నందు విశిష్టాద్వైతసిద్ధాంతము కనఁబడుచున్నది. (౩. ౩౦) కొన్నికొన్నిస్థలముల భగవద్గీతనుండియే కోటీక్రమము (పూర్వపక్షసిద్ధాంతములరీతి) గ్రహింపఁబడినట్లు కనఁబడుచున్నది. (౧. ౬౮) కావుననే యీగ్రంథముకూడ, పిమ్మట, వేయేల? శ్రీశంకరాచార్యులవారియనంతరము వ్రాయఁబడి యుండు ననుట యుక్తమని తోఁచుచున్నది.

అనేకగీత లున్నను భగవద్గీతశ్రేష్ఠత్వము పైనఁ జెప్పఁబడినకారణమువలన నిర్వివాద మగుటం జేసి యితరగీతల లక్ష్యముసేయక భగవద్గీతను బరిశీలించుచు దానితాత్పర్యమును దమధర్మబంధువులకుఁ జెప్పుటనే తమజన్మసాఫల్యము సంభవించు నని యర్వాచీనులు, వైదికధర్మబోధకులు నగుపండితులు తలంచుచు వచ్చిరి.

గ్రంథవిమర్శనము రెండువిధములుగ నుండును. అవి, ౧. అంతరంగపరీక్ష, ౨. బహిరంగపరీక్షయనునవి; గ్రంథమును సమగ్రముగఁ బరిశీలించి యందలి మర్మమును, రహస్యమును, మథితార్థమును, లేక, ప్రమేయమును దెల్లముగ వెల్లడించుటకే యంతరంగపరీక్ష యని పేరు. ఎవ్వఁ డేకాలమున నెచ్చో గ్రంథమును రచించె ననియు, నా గ్రంథరచనాశైలి (భాష) యెట్లున్నది యనియుఁ, గావ్యదృష్టిచే నందు మాధుర్యమైనను బ్రసాదమైన నెంత యున్న దనియు, గ్రంథములోని శబ్దరచన వ్యాకరణసమ్మతముగ నున్నదియు, లేనిదియు, దానిలో నేవేని ప్రాచీన ప్రయోగము (ఆర్షము) లున్నవియు, లేనిదియు, నేయేసమయములయొక్క గాని, వ్యక్తుల యొక్క గాని నిరూపణలు కలవో లేవో యనియు, అందుండి గ్రంథకాలనిర్ణయమును జేయుటనుగుఱించి యైనను, ఆకాలమందలి సమాజస్థితినిగుఱించి యైనను తెలిసికొన సాధనము లున్నవియు, లేనిదియు, గ్రంథములోనివిచారము స్వతంత్రమైనదియుఁ, గానిదియు, నితరగ్రంథములనుండి తీసి వ్రాయఁబడెనేని యెచ్చటనుండి యేవిషయ మనునవి మొదలగు బాహ్యాంగములవివేచనకు బహిరంగపరీక్ష యని పేరు. గీతలమీఁద భాష్యములను గాని వ్యాఖ్యానములను గాని చేసిన ప్రాచీన పండితు లీబహిరంగపరీక్షపై నేమియు దృష్టి వేయలేదు; ఏలయన: భగవద్గీత యను నలౌకికగ్రంథమును బరీక్షించుచు బాహ్యాంగపరీక్షఁ జేయుట వారి యభిప్రాయమును బట్టి చూడ నేదే నొక యుత్తమపుష్పము కనఁబడినపు డాపుష్పపు సువాసనయు, వన్నెయు, సౌందర్యము ననువిషయములయం దుత్సాహము వదలి దానివెడల్పును బొడవును గొలుచుటవలెను, తేనెలో నిండిన తేనెతెట్టె నొకరికి నపుడు దానిరంధ్రములపరీక్షకుఁ గాల మంతయుఁ గడిపినట్లును వ్యర్థ మని తోఁచియే యని తోఁచుచున్నది; కాని పాశ్చాత్యపండితులవలె నిటీవలిపండితులు గీతయొక్క బాహ్యాంగములంగూడ విశేషముగనే పరీక్షించుచున్నారు. ఒక పండితుఁడు గీతలలోని యార్షప్రయోగముల నన్నింటి లెక్కించి చూచి యీ గ్రంథము ఏసుక్రీస్తుజన్మకంటెఁ గొన్నిశతాబ్దము లేనియుఁ ముందు వ్రాయఁబడి యుండు నని నిర్ణయించెను. దీనివలన గీతలలోనిభక్తిమార్గము తదుత్తరకాలమున వ్రాయఁబడి ప్రచారములోనున్న క్రైస్తవధర్మమునుండి గ్రహింపఁబడియుండు ననువారియూహ నిష్ప్రమాణ మని తేలుచున్నది. మఱియొకపండితుఁడు పదునాఱవయధ్యాయమున నిరూపింపఁబడిన నాస్తికధర్మప్రకరణమును జూచి యా ధర్మములు తఱుచుగ బౌద్ధమతసంబద్ధములు గాన బుద్ధునియనంతరము బౌద్ధమతమునుండి గ్రహించి వ్రాయఁబడియుండు నని యూహించెను. మఱియొక

పండితుఁడు పదునాఱవ యధ్యాయములోని "బ్రహ్మసూత్రపదైశ్చైవ," అను శ్లోకములో బ్రహ్మసూత్రములనియెడు [illegible] బ్రహ్మసూత్రానంతరము గీత వ్రాయఁబడియుండదు అనియెను; కాని [illegible] విరుద్ధముగఁ బ్రహ్మసూత్రములలోఁ [illegible] గీత [illegible] చేసికొనిన విషయము నిర్ణయింపఁబడుటచే [illegible] బ్రహ్మసూత్రములకు [illegible] వ్రాయఁబడిన [illegible]. మఱికొందఱు యొద [illegible] శ్లోకములు [illegible] ముఖ్యము [illegible] శ్లోకము [illegible], వానినే విస్త [illegible] వ్యాసుఁడు [illegible] చెప్పుచు [illegible] వ్రాయఁబడియుండు [illegible] యున్నవి [illegible] కొన్ని కొంపఱు గీత [illegible] శ్లోకి [illegible] యనియు, [illegible] శ్లోకి యనియు, మఱికొందఱు [illegible] శ్లోకముల [illegible] బ్రహ్మ [illegible] ముఖ్య [illegible] శ్లోకములు [illegible] చెప్పఁబడిన, ౧. [illegible] ముల లెక్కించుటయు [illegible].

[illegible] శ్లోకి [illegible]. ౧. "ఓ మి త్యేకాక్షరం బ్రహ్మ" (గీ. ౮. ౧౩); ౨. "[illegible] ప్రకీర్త్యా." (గీ.౧౧.౩౬); ౩. "సర్వేంద్రియ [illegible]" (గీ.౧౩.౧౪). ౪. "కవిం పురాణ మనుశాసితారం" (గీ. ౮. ౯); ౫. "ఊర్ధ్వమూల మధశ్శాఖం" (గీ. ౧౫. ౧); ౬. "సర్వస్య చాహం హృది సన్నివిష్టః" (గీ.౧౫.౧౫); ౭. "మన్మనా భవ మద్భక్తః" (గీ. ౧౮. ౬౫); అను శ్లోకములు మ త్ర మున్నవి. ఇట్లు భగవద్గీత కనేకములగుసంగ్రహగ్రంథములు వ్రాయఁబడినవి.

గులు కూడ వర్గీకరణములోఁ జాల నుపయోగకరములు *. కావున నిట్టి యుపయోగమున దృష్టి యుంచి నేనీగ్రంథరాజముయొక్క బహిరంగపరీక్షాంతర్గత మగు మహత్త్వమును బ్రతిపాదించుటకై యీగ్రంథ పరిశిష్టప్రకరణమునఁ గొంతవిచారణముఁ జేసి యున్నాను; కాని గ్రంథరహస్యము సంపూర్ణముగఁ దెలిసికొనఁ దలఁచినవారికి మాత్ర మీబాహ్యాంగపరీక్షవలన విశేష ముపయోగకర మగుసంగతి యేమియు లేదు. వాస్తవరహస్యము తెలిసికొన్నవారికిని నాబాహ్యాసేవ చేయువారికిని నుండుభేదము జూడ, మురారినాటకకర్త యొక్కఁ డొకసరస మైన దృష్టాంతము నిచ్చియున్నాఁడు. అదేమన:—

శ్లో. "అబ్ధి ర్లంఘిత ఏవ వానరభటైః కిం త్వస్య గంభీరతా,
మాపాతాళనిమగ్నపీవరతను ర్జానాతి మన్థాచలః."

"అగాధ మగుసముద్రప్రదేశ మెక్కడ నున్నదియు నెంత లోఁతున్నదియు విచారింపవలసిన నెవరు విచారింపవలయును? రామరావణయుద్ధప్రసంగమున గొప్పగొప్పవారుగ నెన్నఁబడి గబగబ దాటుగుల దాఁటి లంకలోనికి వెళ్ళినచపల వానరవీరులనా? అగాధ మగుసముద్రప్రదేశము వారి కెట్లు తెలియును? సముద్రమథనసమయమునఁ గవ్వముగఁ జేసి దేవతలు దేవదైత్యులును సముద్రముయొక్క యట్టడుగుభాగమున నదలిగో యీపర్వతమునకే గదా శరీర మంతయు మునుఁగుటం జేసి నిజ మైనలోఁతు తెలియును," అని మురారికవిచేఁ జెప్పఁబడిన యీన్యాయము ననుసరించి గీతారహస్యమును దెలిసికొన ననేకులగు పండితులచేతను నాచార్యులచేతను మథింపఁబడినయీగ్రంథముపై మనము సంపూర్ణదృష్టి నుంచవలయును. ఈపండితులలో మహాభారతకారుఁడే యగ్రగణ్యుఁడు. వేయేల? ప్రస్తుతగీతల కాయన యొకవిధ మగుకర్త యనినను దప్పు లేదు. కావున మహా

* తేనెపట్టెయందు తేనెపరిమాణము తక్కువ గానుండునట్లును, తేనెను వెలుపల నావరణముగ నుండు మైనము మిక్కిలి తక్కువగా నుండునట్లును తేనెటీఁగలు రంధ్రములఁ జేయును. (అనఁగా మైనముయొక్క తూనికయు ననియుండు ప్రదేశముయొక్క కొలఁతయు పృష్ఠఫలప్రమాణముగ నుండునట్లును జేయును. (౮-కి. ఘనఫలము ౮ × ౮ × ౮ = ౫౧౨. అదే ౮-కి పృష్ఠఫలము ౬౪) కావున గణితముచే నారంధ్రములఁ బరీక్షించుటవలన నైతము తేనెటీఁగలను ఘట్టుకతోనే కలిగిన యీగణితచాతుర్యమును తెలిసికొనుట కుపయోగించును.

భారతకారునిమతానుసారముగ గీతలతాత్పర్యమును ముందు సంక్షేపముగఁ జెప్పెదను.

"భగవద్గీత", లేక, "భగవంతునిచే గానముచేయఁబడిన యుపనిషత్తు," అను నీ పేరునుబట్టియే గీతలలో నర్జును నుద్దేశించి చేయఁబడినయుపదేశము ప్రధానముగ భాగవత (అనఁగా, భగవంతునిచేఁ బ్రవర్తింపఁజేయఁబడినధర్మ) మని కనఁబడుచున్నది. ఏలయన: శ్రీకృష్ణునకు "భగవాన్," అను పేరు సాధారణముగ భాగవతధర్మములలోఁ బ్రచారము గలిగియున్నది. ఈయుపదేశము క్రొత్తది కాదు. భగవంతుఁడు పూర్వ మీయుపదేశమునే వివస్వంతునకును, వివస్వంతుఁడు మనువునకును, మను విక్ష్వాకునకును, జేసినట్లు గీతలలోఁ జతుర్థాధ్యాయారంభమున నున్నది. (౪. ౧-౩) మహాభారతములో శాంతిపర్వముచివర "నారాయణీయధర్మముల యొక్క, లేక, భాగవతధర్మములయొక్క సవిస్తరనిరూపణములో బ్రహ్మదేవుని వేర్వేఱుజన్మములలో (కల్పాంతరములయందు) భాగవతధర్మములపరంపర యెట్లున్నదియు వర్ణింపఁబడినది. తుదకు బ్రహ్మదేవుని ప్రస్తుతజన్మములో (త్రేతాయుగమునందు)

శ్లో. "త్రేతాయుగాదౌ చ తతో వివస్వాన్మనవే దదౌ,
మనుశ్చ లోకభృత్యర్థం సుతా యేక్ష్వాకవే దదౌ.
ఇక్ష్వాకుణా చ కథితో వ్యాప్య లోకా నవస్థితః."

అని యీభాగవతధర్మము వివస్వంతుఁడు, మనువు, ఇక్ష్వాకువు, ననువారలకుఁ బారంపర్యముగఁ బ్రసరించిన దని యున్నది. (మా. మ. భా. శాం. ౩౪౮. ౫౧-౫౨.) ఈరెండుపరంపరలు పరస్పరము సంబంధించి యున్నవి. (గీత. ౪. ౧. మీఁద నావ్యాఖ్యానము చూడుము.) మఱియు వేర్వే ఱైనయీరెండుధర్మముల పరంపరయు నొకటియే యైనందున గీతార్థమును నీభాగవతధర్మమును నొకటియై యుండవలయు ననియు నీపరంపరైక్యమును బట్టియూహింపఁదగు; కాని యీ విషయము కేవలము అనుమితిచే (ఊహచే) లభ్యము కాదు. కారణ మేమన:— నారాయణీయధర్మములయొక్క, లేక, భాగవతధర్మములయొక్క నిరూపణము గల భారతముననే:—

శ్లో. "ఏవ మేష మహాన్ ధర్మ స్స తే పూర్వం నృపోత్తమ,
కథితో హరిగీతాసు సమాసవిధికల్పితః."

"రాజోత్తమా! జనమేజయా! ఇదియే గొప్పభాగవతధర్మము; ఇది విధి సహితముగను సంక్షేపముగను హరిగీతలయందు (భగవద్గీతలయందు) పూర్వము నీకుఁ జెప్పఁబడినది." (మ. భా. శాం. ౩౪౮. ౧౦.) అని వైశంపాయనులు జనమేజయునకు గీతాతాత్పర్యమును వర్ణించిరి. ఇంతియకాక యందే యొకయధ్యాయము వదలఁగఁ దదనంతరాధ్యాయమున:—

శ్లో. "సముపోఢే ష్వనీకేషు కురుపాండవయో ర్మృధే,
అర్జునే విమనస్కే చ గీతా భగవతా స్వయమ్."

(మ. భా. శాం. ౩౪౮-౮.)

"కౌరవపాండవులయుద్ధమం దుభయసేనలును యుద్ధమునకు సిద్ధమై యుండఁగా నర్జునుఁడు విమనస్కుఁడు కాఁగా (దిగులుపడఁగా) నతనికి భగవానుఁడు గీతను స్వయముగాఁ జెప్పె"నని నారాయణీయధర్మమున స్పష్టముగనే యున్నది. దీనినిఁబట్టిచూడ హరిగీతాశబ్దముచే, భగవద్గీతయే యిచ్చట వివక్షిత మనువిషయమున సంశయ మేమియు లేదు. గురుపరంపర యొక్కటియై యుండుటయ కాక, గీతాప్రతిపాదితమని స్పష్టముగ రెండుపర్యాయములు వర్ణింపఁబడిన "నారాయణీయధర్మములకు", లేక, "భాగవతధర్మములకే," "సాత్వతధర్మములు", లేక, "ఏకాంతికధర్మము"లని రెండవపేరు గలదు. మఱియు నాధర్మమును నిరూపించుచు శాంతిపర్వమునందలి—

శ్లో. "నారాయణపరో ధర్మః పునరావృత్తిదుర్లభః,
ప్రవృత్తిలక్షణ శ్చైవ ధర్మో నారాయణాత్మకః."

(మ. భా. శాం. ౩౪౭. ౮౦-౮౧.)

"ఈనారాయణీయధర్మము పునర్జన్మము నివారించునది(అనఁగా: పూర్ణమోక్షప్రద మగుచుఁ బ్రవృత్తిపరముగ నున్నది.)"అనుశ్లోకము దానిద్వివిధలక్షణములను నిర్వచించు చున్నది. అనంతర మీధర్మము ప్రవృత్తిపర మెట్లో యాసంగతి పూర్ణముగ స్పష్టీకరింపఁబడినది. ప్రవృత్తి యనఁగా: సన్యాసము పుచ్చుకొనక మరణపర్యంతమును చాతుర్వర్ణ్యవిహితనిష్కామకర్మఁ జేయుటయే, యనునర్థము ప్రసిద్ధముగనే యున్నది. కావున గీతలలో నర్జునునకుఁ జేసినయుపదేశము భాగవతధర్మసంబద్ధ మగుటచేతను, నాధర్మము ప్రవృత్తిపరముగా నుండుటచేతను, నాయుపదేశము ప్రవృత్తిపర మని మహాభారతకారుఁడు తలఁచె నని సుస్పష్ట మగుచున్నది.

అయినను గీత కేవలము ప్రవృత్తిపర మగు భాగవతధర్మమునే ప్రతిపాదింపలేదు. ఇఁక నేమన:—ఈ భాగవతధర్మమును

శ్లో. "యతీనాం చాపి యో ధర్మ స్స తే పూర్వం నృపోత్తమ,
కథితో హరిగీతాసు సమాసవిధికల్పితః."

(మ. భా. శాం. ౩౪౮. ౫౩.)

"దానితోపాటు (చాపి) యతులయొక్క (సన్యాసులయొక్క) నివృత్తిపరధర్మమును, ఓ రాజా! నీకు పూర్వము హరిగీతలలో విధానపూర్వకముగను, సంక్షేపముగను జెప్పఁబడినది." అని జనమేజయునకు వైశంపాయనుఁడు మరలఁ జెప్పెను. కాని ప్రవృత్తిధర్మముతోనే యతుల నివృత్తిధర్మముఁ జెప్పఁబడినను మను ఇక్ష్వాకువు మొదలగువారి గీతాధర్మపరంపర యతిధర్మములకు బొత్తిగ సంబంధించదు. భాగవతధర్మముతో మాత్రమే దాని సంబంధము. కావుననే గీతలలో నర్జునునకుఁ జేయఁబడిన యుపదేశము ముఖ్యముగ మనువు, ఇక్ష్వాకువు లోనగువారి పరంపరగ వచ్చిన ప్రవృత్తిపర భాగవతధర్మసంబద్ధ మగుటయు నాపరంపరాసంబంధమున (అనఁగా: ప్రధానముగా) ప్రవృత్తిపర యతిధర్మమును నిరూపించునదియై యున్నది. ఇది మహాభారతకారుని యభిప్రాయమని సంజయుని పూర్వోక్త వచనములయొక్క వాక్యములవలనఁ దెలియును. మహాభారతములోని యీ ప్రవృత్తిపర మగు నారాయణీయధర్మమును, భాగవతములోని భాగవతధర్మమును మొదట నొకటిగనే యుండె నని, పృథువు, ప్రియవ్రతుఁడు, ప్రహ్లాదుఁడు మొదలగు భగవద్భక్తుల కథలవలనఁ గాని, భాగవతములో మహిమయుక్తముగా నున్న నిష్కామకర్మ వర్ణనలవలనఁ గాని స్పష్ట మగుచున్నది. (భాగ. ౪. ౨౨. ౫౧-౫౨; ౭. ౧౦-౨౩; ౧౧. ౪-౬; చూడుము.) ఐనను భాగవతధర్మములలోఁ గర్మమార్గపు ప్రవృత్తితత్త్వమును సమర్థించుట భాగవతపురాణముయొక్క ఉద్దేశము కాదు. ఈ సమర్థనము మహాభారతమునందే, విశేషముగ గీతలలోనే చేయఁబడినది; కాని యీ సమర్థనముతోపాటు భాగవతధర్మమం దున్న భక్తిరహస్యమును దగురీతిని నాభారతమున వ్యక్తపఱుచుట వ్యాసులవారు మఱచిరి. భక్తి లేని కేవల నిష్కామకర్మ వ్యర్థము అని భాగవతమున నున్నది. (భాగ. ౧. ౫-౧౨; చూ.) ఈ సంగతితోఁడియే వ్యాసులు భారతములోని యీ లోపమును బూర్తి చేయుటకు భాగవతపురాణమును దర్వాతఁ బ్రత్యేకముగఁ జెప్పవలసి వచ్చె నని భాగవతారంభమున వర్ణింపఁబడియున్నది. భాగవతపురాణమును జెప్పుటకు ముఖ్యహేతు విదియే యని పై గ్రంథమువలన స్పష్ట మగుచున్నది. మఱియు నీ భాగవతరూపముగ ననేకవిధము లగు హరి

కథలు చెప్పఁబడుచున్నవి; కాని భాగవతధర్మములలోని భగవద్భక్తిమాహాత్మ్యము భాగవతములో వర్ణింపఁబడినట్లు భాగవతధర్మములోనికర్మపర మైనయంగముల వివేచన యచ్చో నంతగ వర్ణింపఁబడలేదు. వేయేల? సమస్తకర్మయోగమును భక్తి లేమి వ్యర్థ మని భాగవతకారునిమతము. (భాగ. ౧. ౫-౩౪.) కావున గీతాతాత్పర్యము నిశ్చయింపవలసివచ్చినప్పుడు, గీత యేభారతములోఁ జెప్పఁబడెనో, దానిలోనే యున్న నారాయణీయోపాఖ్యానమున కనుకూలముగ నిర్ణయించి తీరవలయును; కాని భాగవతపురాణము భాగవతధర్మసంబంధముగ నున్నను కేవలము భక్తిప్రధాన మగుటవలన నారాయణీయోపాఖ్యానసంబంధ మైన దనుటకు వీలు లేదు; ఒకవేళ నట్లున్నను భారత భాగవతముల యుద్దేశములును కాలములును వేర్వేరని యెఱిఁగియే చెప్పవలయును.

నివృత్తిసహితమగు గీతాధర్మములను, ప్రస్తుతభాగవతధర్మములయు, మూలస్వరూపము లేవి? ఇవి రెండు నొక్కటే గావచ్చునా? కాకున్న ముఖ్యమైన వేవి? మూలభాగవతధర్మముల ప్రక్రియాభేదములు కారణములు గలుగుచున్నవి? అను నిట్టిప్రశ్నల విచారము ముందుగ్రంథములో స్పష్టముగ నిరూపణ చేయఁబడును.

ఇంతవఱకు మహాభారతకాలీన మతానుసారముగ గీతాతాత్పర్యము వర్ణింపఁబడెను. ఇఁక గీతయందలి భాష్యకారులచేతను, టీకాకారులచేతను, నేఁడు నిశ్చయింపఁబడినదాని విచారము.

ఈభాష్యములలోను, టీకలలోను శ్రీశంకరాచార్యులవారి గీతాభాష్యమే యత్యంతప్రాచీన మగు ప్రక్రియాకాలమునఁ దలఁపఁబడుచున్నది. ఆభాష్యమునకన్నఁ బూర్వము గీతలమీఁద మంచిమంచిభాష్యములును టీకలును వ్రాయఁబడియుండె ననుట కేమియు సంశయములేదు; కాని యాటీకల ప్రక్రియము కనిపింపనందున మహాభారతానంతరము శ్రీశంకరాచార్యులవారియవతారమునకుఁ బూర్వము గీతల యర్థ మేవిధముగ యోజన చేయఁబడినదో తెలిసికొనుటకు సాధనము లేవియు లేవు. అయినను శాంకరభాష్యమునందే యున్న ప్రాచీనటీకాకారులమతస్వరూపనిరూపణమువలననే యాచార్యులవారికన్నఁ బూర్వపు టీకాకారులచే గీతలయర్థము మహాభారతకారానుకూలముగనే, జ్ఞానకర్మసముచ్చయాత్మకముగ (అనఁగా: జ్ఞానముతోఁగూడినే జ్ఞానియగువాఁడు మరణపర్యంతము స్వధర్మోక్తకర్మ చేయవలయు నని) ప్రవృత్తిపరముగ యోజన చేయఁబడిన దని స్పష్టమగు చున్నది. (గీ. శాం. భాష్య. ౨; లేక, ౩; వీని నుపోద్ఘాతము. చూ.) కాని వైదికకర్మయోగము బోధించు నీసిద్ధాంతము శ్రీశంకరాచార్యులవారి కంగీకర్తవ్యము కాకపోవుటవలననే యా

భగవద్గీతలోని కర్మయోగగ్రంథమున కతిప్రయాసతోను బట్టుదలతోను భాష్యము వ్రాసినా రని యీశాంకరభాష్యోపోద్ఘాతములోనే స్పష్టముగ నున్నది. వేయేల? భాష్యశబ్దార్థనిర్వచనమును గనుఁడు. భాష్యటీకాశబ్దములు రెండును సమానార్థకము లనుట కనేకప్రామాణికప్రయోగములు గలవు; కాని టీక యనుదానిలో మూలగ్రంథమునకు సులభమగు నన్వయమును, దానిలోనిశబ్దములకు సుగమమైన యర్థము నుండును. భాష్యకర్త లంతిమాత్రముతోఁ దృప్తిఁ జెందక, సంపూర్ణ గ్రంథమును న్యాయరీతిగఁ బర్యాలోచించుచు స్వమతానుసారముగ నాగ్రంథము లోనితాత్పర్యమును దదనుసారముగ గ్రంథార్థమును యోజించురీతిని కూడఁ జెప్పుదురు. గీతలమీఁదిశాంకరభాష్య మీరీతిగనే యున్నది; కాని గీతాతాత్పర్య నిరూపణములో నాచార్యులవారు భారతకారునిమతముకంటె వేఱుగాఁ జెప్పుటకుఁ గారణము నెఱింగింప ముందుగా నొకవిషయ మిచ్చటఁ జెప్పవలసియున్నది. అదేమన:—

వైదికధర్మము కేవలతాంత్రికము కాదు. దానియొక్క గూఢతత్త్వ మేమియో దెలిసికొనుటకుఁ బూర్వమే యుపనిషత్తులలో సూక్ష్మవిచారణ చేయఁబడినది; కాని యీయుపనిషత్తులు వేర్వేఱుఋషులచే వేర్వేఱుకాలములందు నిరూపింపఁబడుటంజేసి వానిలో ననేకవిషయములగు విచారములు గలవు. మఱియు వానిలోఁ జూపులకుఁ గొంచెము పరస్పరవిరుద్ధములుగ నుండునంశములుఁ గలవు. అయినను వైదికధర్మములలోనితత్త్వజ్ఞానవిచార మింతమాత్రముచే పూర్తికానేరదు. ఏల యన:—ఉపనిషత్తులలోఁ బ్రతిపాదితమైనజ్ఞానము తఱుచుగ వైరాగ్యపరమై (అనఁగా: నివృత్తిపరమై) యుండును. వేదాంతసూత్రము లుపనిషత్తుల కేకవాక్యతఁ జేయుటకే రచింపఁబడిన వగుటచే వానిలో వైదికప్రవృత్తిమార్గ సంబంధమైనతత్త్వ మెక్కుడను సవిస్తరముగఁ బ్రతిపాదింపఁబడలేదు. కావుననే వెనుకఁ జెప్పఁబడినరీతిగఁ బ్రవృత్తిమార్గప్రతిపాదకమైన భగవద్గీతనే నాయుభయ మందలిలోపమును బూర్తి చేయఁబడినది. ఈధార్మికతత్త్వజ్ఞానమును బూర్తి చేయునది యీభగవద్గీతయే కాన నీగ్రంథము సర్వాంగీకర్తవ్యమును, బ్రమాణమును నైయున్నది. తుదకు, ౧. ఉపనిషత్తులు, ౨. వేదాంతసూత్రములు, 3. భగవద్గీతయు ననునీమూఁడుగ్రంథములకును బ్రస్థానత్రయ మనుపేరు వచ్చినది. ప్రస్థానత్రయ మనఁగా: ప్రవృత్తినివృత్తిమార్గములకు రెంటికిని మార్గప్రదర్శకములును, తాత్త్వికవివేచన చేయునవియును, వైదికధర్మసంబద్ధములు నగుమూఁడు ముఖ్యాధారగ్రంథములు;

లేక, ఆవైదికధర్మమహాభవనమునకు మూఁడు ముఖ్యాధారస్తంభములై యున్నవి. భగవద్గీత కీవిధముగఁ బ్రస్థానత్రయమున సమావేశము కలిగినది. ఇట్లీప్రస్థానత్రయసామ్రాజ్య మేకకాలమందు స్థాపితమైనపిదప, నేమతధర్మము లీమూఁడు గ్రంథములకు సంబంధించి యుండవో, లేక, యీమూఁటిలో నేమతమునకు సమావేశము కానేరదో, యామతములు నాసంప్రదాయములును వైదికధర్మములలో గౌణములనియు నగ్రాహ్యము లనియు లోకులెన్నుచు వచ్చిరి. తుదకీవిషయ మెట్లు పరిణమించె ననఁగా:—అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము, శుద్ధాద్వైతము ననుమతములును (ఆమతసంబంధమైనసన్యాసము, భక్తి మొదలగు వైదికధర్మములయొక్క యేయేసంప్రదాయములు బౌద్ధధర్మము క్షీణించినపిమ్మట హిందూస్థానములోఁ బ్రచారమునకు వచ్చినవో యవియును) బయలుదేరుటచే వానిలోఁ బ్రతిసంప్రదాయప్రవర్తకుఁడైన శ్రేష్ఠాచార్యుఁడును ప్రస్థానత్రయములోనిమూఁడుగ్రంథములకును; (అనఁగా: భగవద్గీతకుఁగూడ) భాష్యములు వ్రాసి యీసర్వసంప్రదాయములు బయలుదేఱుటకుఁ బూర్వమే ధర్మగ్రంథము లని చెప్పఁబడి ప్రమాణభూతము లగునీమూఁడుగ్రంథములయందును దమసంప్రదాయమే సత్యముగా నిలుచు ననియు నితరసంప్రదాయము లీధర్మగ్రంథసమ్మతములు కావనియు సిద్ధము చేసి చూపుట ప్రాప్తమైనది.

కారణ మేమన:— తమసంప్రదాయమే కాక యితరమార్గములు గూడ, ప్రమాణభూతములగునీధర్మగ్రంథములమూలమున గ్రాహ్యములుగానున్నవని యొప్పుకొనినయెడలఁ దమసంప్రదాయముయొక్క మహత్త్వమునకు లోపము కలుగును. ఇట్లు లోపము కలుగుట యేసంప్రదాయమునకు నిష్టముకానేరదు; సంప్రదాయము ననుసరించి ప్రస్థానత్రయముమీఁదను భాష్యములు వ్రాయుట యనుమార్గ మారంభమైనతర్వాత వేర్వేఱుపండితులు తమతమసంప్రదాయములో నుండుభాష్యములయొక్క యాధారముననే తమచే రచింపఁబడినటీకలమూలమున గీతార్థముఁ బ్రతిపాదించుచు వచ్చిరి. మఱియు నాయాసంప్రదాయములలో నాయాటీకలకధికగౌరవము వచ్చుచుండెను. గీతలమీఁదఁ బ్రస్తుత మెట్టిభాష్యములును టీకలును కనఁబడుచున్నవో యాసర్వగ్రంథము లట్టి వేర్వేఱుసంప్రదాయములకు సంబంధించినయాచార్యులవి గాని పండితులవి గాని యై యున్నవి. ఈసర్వసంప్రదాయములలోను మొదటిది, అనఁగా: ప్రాచీనసంప్రదాయము, శ్రీశంకరాచార్యులదై యున్నది. తత్త్వజ్ఞానము ననుసరించిన యీసంప్రదాయమే హిందూస్థానములో బహుమాన్యముగా

నున్నది. శ్రీమదాద్యశంకరాచార్యులవారు శాలివాహనశకము ౭౧౦-వ సంవ
త్సరమున జన్మించి ముప్పదిరెండవసంవత్సరమున గుహాప్రవేశము చేసిరని ప్రస్తుతము
కొందఱు నిశ్చయించియున్నారు.(శాలి.శక.౭౧౦-౭౪౨)* ఆచార్యులవారు గొప్ప
యలౌకికజ్ఞానులై తమదివ్యసామర్థ్యముచే నాసమయమున సర్వదేశములయం
దును వ్యాపించియుండిన జైన బౌద్ధమతములను ఖండించి తమయద్వైతమతమును
స్థాపించిరి. మఱియు శ్రౌత స్మార్త వైదికధర్మసంరక్షణార్థమై భరతఖండములో
నాల్గుదిక్కులను నాలుగుమఠములను స్థాపించి, నివృత్తిపరమును, వైదికము నగు
సన్న్యాసధర్మమును, లేక, సంప్రదాయమును, కలియుగమున మరల స్థాపించిరి. ఈ
కథ యందఱకును తెలిసినదియే. ప్రతిధార్మికసంప్రదాయమునకును స్వాభావికముగా
రెండుభాగము లుండును. మొదటిది తత్త్వజ్ఞానసంబంధమైనది. రెండవది యాచా
రణసంబంధమైనది. మొదటిదానిలో పిండబ్రహ్మాండవిచారణచే పరమేశ్వరస్వ
రూప మేది యని తెలిసికొని యాసంగతిఁ జెప్పి మోక్ష మనఁగా నేమి యనునది
యోగశాస్త్రదృష్టిచే నిర్ణయింపఁబడును. రెండవభాగమున మోక్షము సిద్ధించుటకు
సాధనములు, లేక, యుపాయము లనునేవిటితో నీ ప్రపంచమున మనుష్యుఁ డెట్లు
ప్రవర్తింపవలసినదియును నిర్ణయింపఁబడును. కావున శాంకరమతమునందలి మొదటి
భాగమున నైతము లొకకొలఁది తత్త్వదృష్టిచే నిట్లు చెప్పుదురు.

౧. నేను, నీవు, లేక, మనుష్యులకుఁ గంటికి కగపడు ప్రపంచ మంతయును,
అనఁగా: సృష్టితో నుండు పదార్థముల కున్న నానాత్వము, సత్యము కాదు. ఈసమ
స్తమందు నొకటియు శుద్ధమును నిత్యమునైన పరబ్రహ్మము నిండి యున్నది.
మఱియు నట్టిపరబ్రహ్మమాయచేత మనుష్యులయింద్రియములకు నానాత్వము భాస
మాన మగుచున్నది. ౨. అట్లే మనుష్యునియాత్మయు మొదట పరబ్రహ్మరూప
ముగనే యున్నది. 3. జీవాత్మపరమాత్మల యేకత్వముయొక్క పూర్ణజ్ఞానము, అ
నఁగా: అనుభవాత్మకనిశ్చయము, కలిగిననే కాని యెవరికిని మోక్షము సిద్ధించుట
దుర్లభము. దీనినే యద్వైతవాదమని చెప్పుదురు. కారణమేమనఁగా:—ఏకమును
నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావమును నగుపరబ్రహ్మకంటె వేఱుగా స్వతంత్రమును
సత్యమునైనరెండవవస్తు వేమియును లేదు. నేత్రములకు గోచరించు నానాత్వము

* శ్రీమదాద్యశంకరాచార్యులకాల మింకను నూఱేండ్లు పూర్వమని మామ
తము. పరిశిష్టప్రకరణమున దానియాధారముల వ్రాసితిమి. కావున నచట చూచు
కొనవలయును.

మానసదృష్టియొక్క భ్రమ గాని, మాయయొక్క యుపాధిమూలమున నగు
చున్నయాభాసము గాని యై యున్నది. మాయ రెండవస్వతంత్రవస్తువు కాదు.
మిథ్యగా నున్న దని యీసిద్ధాన్తతాత్పర్యమై యున్నది. మఱియుఁ గేవలతత్త్వ
జ్ఞానవిచారమే కర్తవ్య మైనప్పుడు శాంకరమతచర్చ యింతకంటె నధికముగాఁ
జేయుట కావశ్యకత యుండదు. ఐనను శాంకరసంప్రదాయ మింతమాత్రము
తోనే పూర్ణము కానేరదు. అద్వైతతత్త్వజ్ఞానమునకు సంబంధించినదియు, శాంకర
సంప్రదాయములోనితత్త్వజ్ఞానమహత్త్వమంతటిమహత్త్వము గలదియు, నాచరణ
దృష్టిలో నున్నదియు నగు రెండవసిద్ధాన్తమేది యనఁగా:—

చిత్తము శుద్ధమై బ్రహ్మాత్మైక్యజ్ఞానము పొందుయోగ్యత తనకు వచ్చుటకు
స్మృత్యుక్తము లైనగృహస్థాశ్రమకర్మలు చేయవలసియున్నను నాకర్మలు సర్వదా
చేయ నక్కఱలేదు. తుదకు సర్వకర్మత్యాగము చేసి సన్న్యాసాశ్రమమునఁ బ్రవే
శించిననే తప్ప మోక్షప్రాప్తి దుర్లభము. ఏలయన:—కర్మజ్ఞానములు రెండును
చీఁకటియు వెలుతురునువలె పరస్పరవిరుద్ధములగుటచే సర్వవాసనలును కర్మ
లును వదలి పోయినఁ గాని బ్రహ్మజ్ఞానముయొక్క పూర్ణత్వము సిద్ధింపదు. ఈరెం
డవసిద్ధాన్తమును నివృత్తిమార్గమని కాని, తుదకు సర్వకర్మసన్న్యాసముఁ జేసి జ్ఞాన
ముననే మగ్నుఁడై యుండును గాన సన్న్యాసనిష్ఠ యని కాని చెప్పుదురు.

ఉపనిషత్తులలోను, బ్రహ్మసూత్రములలోను కేవలాద్వైతజ్ఞానోపదేశమే
కాక శాంకరసంప్రదాయ మగుసన్న్యాసమార్గముయొక్కయు పూర్వోక్తములగు
రెండుభాగములయొక్కయు నుపదేశమును కలదు. ఈతీరున నీరెండుగ్రంథముల
శాంకరభాష్యములలోను ప్రతిపాదనము చేయఁబడినది. భగవద్గీతలకుసైత మిదే
తాత్పర్య మని గీతలశాంకరభాష్యములో నిర్ణయింపఁబడినది. (గీతా. శాం. భా.
ఉపోద్ఘాతము; బ్రహ్మసూ. శాం. భా. ౨-౧-౧౪-చూడుము.) మఱియు దీనికి
ప్రమాణము:—"జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతేఽర్జున!"(గీ-౪-౩౭)
"జ్ఞానరూపాగ్నిహోత్రము సర్వకర్మలను దగ్ధముఁ జేసి బూడిద చేయుచున్నది."
అనియు, "సర్వం కర్మాఖిలం పార్థ! జ్ఞానే పరసమాప్యతే" (గీ-౪-౩౩) "సర్వ
కర్మలసమాప్తియు జ్ఞానమందే యగుచున్నది," అనియు నిట్టి గీతావాక్యములు
చూపింపఁబడినవి. సారాంశమేమన:— బౌద్ధధర్మసమాప్త్యనంతరమున నీవిశిష్ట
మార్గ మెక్కటియే శ్రేష్ఠమని నిశ్చయించి శ్రీశంకరాచార్యులవారు దీని స్థాపిం
చిరి. తదనుకూలముగనే గీతార్థమున్నది. పూర్వటీకాకారులు చెప్పినట్లు జ్ఞానకర్మల

సముచ్చయము గీతలలోఁ బ్రతిపాద్యము కాదు; కాని జ్ఞానప్రాప్తికి సాధనము అనఁగా: గౌణసాధనము. తుదను సర్వకర్మసన్యాసపూర్వక మగుజ్ఞానముచేతనే మోక్షము సిద్ధించు నని యీశాంకరసంప్రదాయసిద్ధాన్తమునే భగవద్గీతలలో శ్రీకృష్ణభగవానుఁ డర్జునున కుపదేశించెను. ఈవిషయము నిరూపించుటకే శాంకరభాష్యము వ్రాయఁబడినది. శంకరాచార్యులవారికంటె పూర్వమునం దీగీతలకు సన్న్యాసపరముగ నేదో యొకటీక యుండి యుండును. అది యిప్పు డలభ్యము. కావుననే గీతల యొక్క ప్రవృత్తిపర మైనటీకను తీసివైచి, దానికి నివృత్తిపర మైనసాంప్రదాయిక రూపమును కలుగఁ జేయుటయు శాంకరభాష్యమే మొట్టమొదట నారంభించిన దని చెప్పవలయును. శంకరాచార్యులభాష్యముండి వారిసంప్రదాయమున కను యాయు లైన మధుసూదనసరస్వతి మొదలగు నానేకటీకాకారు లీవిషయమున ముఖ్యముగ నాచార్యులవారినే యనుకరించిరి. పిదప నొకవార్త మఱియొకచమత్కారమగుకల్పన వెలువడెను. అది యేమన:—అద్వైతమతమునకు మూలభూతము లగు మహావాక్యములలో "తత్త్వమసి" "అది (అపరబ్రహ్మము) నీవు (శ్వేతకేతువు) అయితివి," అను ఛాందోగ్యోపనిషత్తులోనిముఖ్య మగునిమహావాక్యముయొక్క వివరణమే గీతలలో పదునెనిమిదియధ్యాయములలో నున్నది. కాని మహావాక్యములో నున్నపదములక్రమమును మార్చి మొదట "త్వమ్" అనియు, పిదప "తత్" అనియు, నటుపిమ్మట "అసి" యనియు నీపదములఁ జేకొని యీనూతనక్రమానుసారముగ నారంభము మొదలుకొని యాఱుఆధ్యాయములను భగవంతుఁడు నిష్పక్షపాతబుద్ధితో సమసగా సరిగా పంచిపెట్టినాఁడు. గీతలమీఁదఁ బైశాచభాష్య మనునదే సంప్రదాయానుసారమునను గాక స్వతంత్రముగా నున్నదనియు, నాభాష్యమును హనుమంతుఁడు (మారుతి) రచించె ననియు ననేకులు తలఁచుచున్నారు. కాని యిది సత్యము కాదు. భాగవతవ్యాఖ్యాన మొనర్చినహనుమత్పండితునిచేతనే యీభాష్యము రచింపఁబడి సన్న్యాసమార్గసంబంధిగ నున్నది. మఱియు నాభాష్యములో కొన్నిచోట్ల శాంకరభాష్యములో నున్నయర్థమే యాశబ్దములతోనే రచింపఁబడినది. ఇటులే పూర్వపం డైనను పిదప నైనను రచింపఁబడిన గీతలమహారాష్ట్రభాషాంతరీకరణములలో నైనను, ఆభాషలోని నిరూపణలలో నైనను, తెలుచుగ శాంకరభాష్యానుసారముగనే యర్థ మున్నది. ప్రొఫెసర్. మాక్సుమూలరుచే నచ్చొత్తింపఁబడినప్రాచ్యధర్మపుస్తకమాలలోను, కై. కాశీనాథపంత్ తెలంగుగారిచే నొనర్పఁబడినయాంగ్లభాషాంతరీకరణమునను, శ్రీశంక

రాచార్యులనుగాని, శాంకరసంప్రదాయపు లైనటీకాకారులనుగాని యనుసరించి యే యర్థము వ్రాయఁబడినది. ఇటులే భాషాంతరీకరణగ్రంథప్రస్తావనలో చివర వ్రాయఁబడినది.

గీతలమీఁద నైనను ప్రస్థానత్రయములోని గ్రంథములమీఁద నైనను, సాంప్రదాయికభాష్యగ్రంథములు వ్రాయునాచార మిటుల నొకతీరునఁ బ్రారంభ మైన పిదప నితరసంప్రదాయములయందును దానికే (శాంకరమునకే) యనుకరణము చేయఁ బడినది. మాయావాదమును, అద్వైతమును, సన్న్యాసమును ప్రతిపాదించు శాంకరసంప్రదాయానంతరమున దాదాపు ౨౫౦ సంవత్సరములకు శ్రీ రామానుజాచార్యుల [జన్మశకము ౯౩౮] వారిచే విశిష్టాద్వైతసంప్రదాయము ప్రవర్తింపఁ జేయఁబడినది. మఱియు నాసంప్రదాయమును స్థిరపఱచుటకు శ్రీ శంకరాచార్యుల వలెనే రామానుజాచార్యులును ప్రస్థానత్రయమువీఁదను (అనఁగా: గీతలమీఁదఁ గూడ) స్వతంత్ర మైనభాష్యమును రచించినారు. శ్రీ శంకరాచార్యులవారిమాయామిథ్యాత్వవాదము, నద్వైతసిద్ధాంతమును సత్యములు కావనియు, జీవుఁడు,జగత్తు, ఈశ్వరుఁ డనుసమూఁడుతత్త్వములును భిన్నము లైనను, జీవుఁడు (చిత్) జగత్తు (అచిత్) అనునీరెండును నొకయీశ్వరునిశరీరముగ నుండుటచేఁ జిదచిద్విశిష్టుఁ డగు నీశ్వరుఁ డొక్కఁడే యనియు, ఈశ్వరశరీరములో నున్నయీసూక్ష్మచిదచిద్వస్తువులందుండియే యనంతరమున స్థూలచిదచిద్వస్తువులు (అనఁగా: అనేకజీవములు, జగత్తులు) నిర్మింపఁబడుచున్న వనియు రామానుజులవారి సంప్రదాయము. మఱియు నీమతమే యుపనిషత్తులలో బ్రహ్మసూత్రములలో గీతలలోఁ బ్రతిపాదిత మని రామానుజాచార్యులవారు తత్త్వజ్ఞానదృష్టిచే నుడివిరి. (గీ. రా. భా. ౨-౧౨; ౧౩-౨) వేయేల? భాగవతధర్మములు విశిష్టాద్వైతధర్మము నాక్రమించుకొనుటకు వీరిగ్రంథమే కారణ మైన దని నక్కాణింపవచ్చును. కారణ మేమన:—తత్పూర్వమందు మహాభారతములోను గీతలలో నున్నభాగవతధర్మనిరూపణ మద్వైతమతమును స్వీకరించి రచియింపఁబడినట్లు కానఁబడుటయే. రామానుజాచార్యులవారు భాగవతధర్మమున నుండినవా రగుటచే గీతలలోఁ బ్రవృత్తిపర మగుకర్మయోగము ప్రతిపాద్య మనువిషయమును యథార్థముగ నూహింపవలసినవారే; కాని రామానుజాచార్యులవారికాలమున మూలభూతము లగుభాగవతధర్మములలోఁ గర్మయోగము విశేషభాగము లుప్తప్రాయమై దానికి తత్త్వజ్ఞానము ననుసరించి విశిష్టాద్వైతపర మైనదియు, నాచారము ననుసరించి ప్రధానముగ, భక్తిపర మైనదియు

నగుస్వరూపము ప్రాప్తమగుటచే, గీతలలో జ్ఞానము, కర్మ, భక్తి యను మూఁడును వర్ణింపఁబడినను, తత్త్వజ్ఞానదృష్టిచే విశిష్టాద్వైతము, నాచారదృష్టిచే వాసుదేవ భక్తియు ననునివి రెండే గీతలకు సారభూతములు. కర్మనిష్ఠయే జ్ఞాననిష్ఠాసంపాదకము. స్వతంత్రము కాదు, అని రామానుజాచార్యులవారిచే నిర్ణయింపఁబడినది. (గీ. రా. భా. ౧౮-౧; మఱియు ౩-౧; చూడుము) కాని యద్వైతిజ్ఞానస్థానమున విశిష్టాద్వైతమును, సన్యాసమునకు మాఱుగ భక్తియును శాంకరసంప్రదాయము కంటె రామానుజసంప్రదాయమున వేఱై యున్నను తుద కాచరణకాలమున భక్తియే కర్తవ్యముగఁ జెప్పఁబడును. మఱియుఁ జాతుర్వర్ణ్యమునకును స్వధర్మోక్త సాంసారికకర్మ లామరణాంతము చేయవలసినవియే యనుపక్షము గౌణముగ నున్నది. ఈకారణమున గీతలకు రామానుజులవారితాత్పర్యము సైత మొకవిధమైనకర్మసన్యాసయోగముగనే యున్న దని నుడువవలయును. కారణ మేమనః— కర్మలచేఁ జిత్తము శుద్ధమై, జ్ఞానోత్పత్తి యైనపిదపఁ జతుర్థాశ్రమమునఁ బ్రవేశించి, బ్రహ్మచింతనలో మునిఁగి యుండిన నేమి? ప్రేమచే నిరతిశయవాసుదేవ భక్తిప్రవాహమున నీఁదులాడిన నేమి? రెండుమార్గములును కర్మయోగదృష్టిచే నొక్కటియే, అనఁగా: నివృత్తిపరములే. మఱియు నీయాక్షేపణయే రామానుజాచార్యుల వారి యనంతరము వెలువడినసంప్రదాయములను సంబంధించుచున్నది.

“మాయామిథ్యాత్వవాదము సత్యము కాదు. కావున వాసుదేవభక్తిచేత నే తుదకు మోక్షము లభించుచున్నది. పరబ్రహ్మమును జీవునకును కొన్నియంశములచే నేకత్వ మున్నను నంశాంతరములచే భేద మొప్పుకొనుట పరస్పరవిరుద్ధ మై యసంబద్ధ మగును. కాన, నీరెండును సర్వదా భిన్నములే యని యెఱుంగవలయు. పూర్ణత్వము గాని, యంశముగుండవ నా రెంటికి నైక్యమగుట గాని, సంభవము కాదు,” అని శ్రీరామానుజాచార్యులవారియనంతరము వెలువడినమూఁడవసంప్రదాయముయొక్క యభిప్రాయముగ నున్నది. ఈకారణముచేతనే దీనిని ద్వైతసంప్రదాయ మని చెప్పుదురు. ఈసంప్రదాయప్రవర్తకు లగు శ్రీమదానందతీర్థులను రెండవపేరు గల శ్రీమధ్వాచార్యులవారు, ౧౧౨౧-వ శకవత్సరమున సమాధిస్థులైరి. మరణసమయమున ౭౯ సంవత్సరములవయస్సు గలవారై యుండి రని మాధ్వసంప్రదాయకులు వచించెదరు ; కాని డాక్టర్ భాండారకరునిచేఁ బ్రకటింపఁబడిన “శైవ, వైష్ణవ,ఆన్యుల పంథ” యనునాంగ్లగ్రంథము ౫౯-వ పేజీలో మధ్వాచార్యులవారికాలము ౧౧౧౯-వ శకవత్సరము మొదలు ౧౧౯౮-వ వత్సర

పర్యంతమై యున్న దని శిలాలేఖాదికము లగు ప్రమాణాంతరములచే నిశ్చయింపఁబడినది. శ్రీమధ్వాచార్యులు ప్రస్థానత్రయముమీఁద (అనఁగా: గీతలమీఁద సైతము) రచించిన భాష్యమునుండి యీసర్వగ్రంథములును ద్వైతసంప్రదాయ సంబంధములే యని తేలుచున్నది. "నిష్కామకర్మయొక్క మహత్త్వము గీతలలోఁ వర్ణింపఁబడినను, నిష్కామకర్మ సాధన మగును కాని, భక్తియే పరమము (ముఖ్య సాధనము.)" అని తమగీతాభాష్యములో శ్రీమధ్వాచార్యులవారు వక్కాణించుచున్నారు. "భక్తి సిద్ధమైనపిదపఁ గర్మ చేసినను చేయకపోయినను విశేషమేమియు లేదు." "ధ్యానాత్ కర్మఫలత్యాగః," "పరమేశ్వరధ్యానముకంటె (అనఁగా: భక్తికంటె) కర్మఫలత్యాగము, లేక, నిష్కామకర్మ, శ్రేష్ఠము"—ఇత్యాదికము లగు కొన్ని గీతావచనములే యీసిద్ధాంతమునకు విరుద్ధములుగ నున్నవి. ఈవచనములు పరమార్థముగా (అక్షరశః) సత్యములు కావు. అర్థవాదాత్మకము లని యెఱుంగ వలయును," అని భగవద్గీతల మాధ్వభాష్యములో నున్నది. (గీ. మా. భా. ౧౨-౧౩.)

నాల్గవసంప్రదాయము శ్రీవల్లభాచార్యులవారిది, (జన్మశకము ౧౪౦౧); శ్రీరామానుజాచార్యమధ్వాచార్యుల సంప్రదాయములవలెనే యీసంప్రదాయమును వైష్ణవమార్గములోనిదే; కాని విశిష్టాద్వైతద్వైతమతములకంటె జీవేశ్వరజగత్తుల సంబంధవిషయమున నీసాంప్రదాయికమతము వేరైనది. "మాయావిరహితమును (అనఁగా: శుద్ధజీవము) పరబ్రహ్మము నొక్కటియే; రెండుకావు" అని వచించుట యీ సంప్రదాయోద్దేశము. కావుననే వీరని శుద్ధాద్వైతు లని చెప్పుచున్నారు. ఆయినను శ్రీశంకరాచార్య మతానుసారముగ జీవబ్రహ్మల నైక్య మంగీకరింపక 'అగ్నివిస్ఫులింగ' న్యాయరీతిగ "జీవుఁ డీశ్వరాంశముగ నున్నాఁడు; మాయాత్మకజగత్తు మిథ్య కాదు. ఎందుచేత ననః—మాయయే పరమేశ్వరేచ్ఛచే నీశ్వరునుండి విభక్తమైనయొకశక్తిగ నున్నది. మాయాపరతంత్రుఁ డగుజీవునకు మోక్షప్రాప్తిజనక మగుజ్ఞాన మీశ్వరానుగ్రహము లేక లభించుట యసంభవము గాన భగవద్భక్తియే మోక్షమునకు ముఖ్యసాధన" మని యీసంప్రదాయమందలి రెండవ సిద్ధాంత మగుటచే శాంకరసంప్రదాయముకంటె నిది వేఱుగ నున్నది. ఈపరమేశ్వరానుగ్రహమునకే పుష్టి యనియు, పోషణ యనియు, నామాంతరము లుండుటచే నీసంప్రదాయమును పుష్టిమార్గ మనియుఁ జెప్పవాడుక గలదు. ఈసంప్రదాయము ననుసరించి గీతలమీఁద వ్రాయఁబడిన "తత్త్వదీపికా" దిగ్రంథములలోఁ బ్రతిపాదింపఁబడి నిశ్చయింపఁబడినవిషయ మేమన:—"సాంఖ్యజ్ఞానమును, కర్మ

యోగమును నర్జునున కుపదేశించి తుద కతనిచే భక్త్యమృతపానముఁ జేయించి భగవంతుఁ డతనిఁ గృతకృత్యునిఁ జేసినకారణమున గృహదారాదుల వదలివేయఁ దగినట్టి కేవలనివృత్తిపర మగుపుష్టిమార్గీయభక్తి యనునదే సర్వగీతాతాత్పర్యము. మఱియు నీహేతువుచే భగవంతుఁడు.— "సర్వధర్మా న్పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ" (గీ. ౧౮–౬౬) "సర్వధర్మములు వదలి నన్నొక్కనినే శరణు చెందుము." అని తుద కుపదేశించినాఁడు."

ఇదియుఁగాక నింబార్కాచార్యులవారిమతము రాధాకృష్ణపరమై భక్తి ప్రధాన మగునొక వైష్ణవసంప్రదాయముగ నున్నది; ఈయాచార్యులవారు శ్రీరామానుజాచార్యులవారి యనంతరమునను శ్రీమధ్వాచార్యులవారికిఁ బూర్వమునను (శక. ౧౧౫౮) నుండిరని డాక్టరు భాండారకరుగారిచే నిశ్చయింపఁబడినది. జీవేశ్వరజగత్తులు మూఁడును వేర్వేఱైనను జీవజగత్తులయస్తిత్వవ్యాపారములు స్వతంత్రములు గాక యీశ్వరేచ్ఛ నవలంబించియున్న వని గుణమూలభూతుఁ డగుపరమేశ్వరునియందే జీవజగత్తులసూక్ష్మత్వము లంతర్భూతము లగుచున్నవనియును నింబార్కాచార్యులవారిమతము. ఈమతసిద్ధాంతమునకు నింబార్కాచార్యులు వేదాంత సూత్రములమీఁద స్వతంత్రమగునొకభాష్యమును వ్రాసిరి. ఈసంప్రదాయము ననుసరించి కేశవకాశ్మీరభట్టాచార్యులవారు భగవద్గీతలకుఁ 'తత్త్వప్రకాశిక' యనునొకవ్యాఖ్య వ్రాసి యాగ్రంథమున గీతార్థ మీసంప్రదాయమున కనుకూలించి యున్నదని నిరూపించిరి. శ్రీరామానుజాచార్యులవారిసంప్రదాయమునకు నీసంప్రదాయమునకు భేదము చూపుటకు దీనిని ద్వైతాద్వైతసంప్రదాయ మని చెప్పుట యుక్తముగ నున్నది. నేత్రములకుఁ బ్రత్యక్షగోచరము లగువస్తువులు సత్యములని యంగీకరింపక పోవుటచే వ్యక్తముయొక్క యుపాసనము (అనఁగా: భక్తి) నిరాధార మగును. కొన్నికొన్ని యంశములలో నసత్య మగునను తలంపుచే శాంకరసంప్రదాయ మగుమాయావాదమును స్వీకరింపక ద్వైతవిశిష్టాద్వైతుల వేర్వేఱగు భక్తిపరసంప్రదాయములు ప్రవృత్తములైన వనుసంగతి స్పష్టమగుచున్నది. భక్తియొక్కయుపపత్తి సంబంధించుటకొఱకే యద్వైతమును మాయావాదమును వదలవలయు నని యెంచుట కకర్యము. మాయావాదమును నద్వైతమును స్వీకరించియే మహారాష్ట్రసాధుసత్పురుషులు భక్తిని సమర్థించియున్నందున నీమార్గము శ్రీశంకరాచార్యులకుఁ బూర్వమునందుండియు వచ్చుచున్నదని యూహ తోఁచుచున్నది. అద్వైతము, మాయామిథ్యాత్వము, కర్మత్యాగావశ్యకత

విషయప్రవేశము

యను శాంకరసంప్రదాయము లగుమూఁడుసిద్ధాన్తములు నీమార్గమున గ్రాహ్యములు గనే యున్నవి. * "తుజేహ్వా ఆహేఁదేవ తరి హా సులభ ఉపావ" "స్వామీ! సంసారమును దరించుటకు నీనాఁ పేగుట సులభ మగునుపాయము." (తుకా. గా. ౩౦౦౨. ౨) అని తుకారాంబావాగారివచనప్రమాణమున—"ప్రత్యక్షైక్యరూప మగుమోక్షము నొందుట కన్న యనేకసాధనములలో భక్తిమార్గము మిక్కిలి సులభమైనది." అని యీ సంప్రదాయములోని సమస్తజనుల కుపదేశింపఁబడినది గాన భగవద్గీతలలో నే:— "క్లేశో ఽధికతర స్తేషా మవ్యక్తాసక్తచేతసామ్" "అవ్యక్తబ్రహ్మయందుఁ జిత్తము దగులుట యధిక మైన క్లేశము" (గీ. ౧౨. ౫) అని ముందుగఁ గారణమునుజూపుచు వెంటనే "భక్తాస్తే ఽతీవ మే ప్రియాః" "నాభక్తులే నాకు మిక్కిలి ప్రీతిపాత్రులగుచున్నారు." (గీ. ౧౨. ౨౦) అని భగవంతుఁ డర్జునున కుపదేశించిన కారణముననే యద్వైతపర్యవసాయి యగుభక్తిమార్గమే గీతలలో ముఖ్యప్రతిపాద్యవిషయ మగును; అనియు వారు యుక్తిఁ జెప్పుదురు. శ్రీధరస్వాములవారు గీతకుఁ దమటీకలో (గీ. ౧౮. ౬౬) నీతాత్పర్యమునే వ్రాసిరి. ఐనను గీతల కీసంప్రదాయసంబంధ మగుజ్ఞానేశ్వరి యనుగ్రంథము మహారాష్ట్రభాషలో వ్రాయఁబడినను నుత్తమ మగునదిగనే యున్నది. ఇందు గీతాష్టాదశాధ్యాయముల లోను తొలినాలుగధ్యాయములలోఁ గర్మము, పిమ్మట నేడధ్యాయములలో నుపాసనయుఁ, దదనంతరాధ్యాయములలో జ్ఞానమును బ్రతిపాద్యము లని యున్నది. మఱియుఁ దమటీక శాంకరభాష్యప్రవేశమునకు మార్గదర్శక మగునట్లు రచింపఁబడిన దని జ్ఞానేశ్వరిగారు తమగ్రంథాంతమున స్వయముగఁ జెప్పియున్నారు. మఱియు గీతార్థము ననేకసరసదృష్టాంతములచే విస్తరింపఁజేసి వర్ణించు జ్ఞానేశ్వరిమహారాజుగారిశైలి యలౌకిక మగుటయకాక శ్రీశంకరాచార్యులవారికంటెను విశేషము భక్తిమార్గమును నిష్కామకర్మయును సమర్థించి యుండుటం జేసి జ్ఞానేశ్వరి యనుగ్రంథము గీతలమీఁద నొకస్వతంత్రభాష్యగ్రంథముగ నంగీకరింపఁబడఁదగినది. జ్ఞానేశ్వరమహారాజు తానుయోగి గాన గీతాషష్ఠాధ్యాయమునఁ బాతంజలయోగాభ్యాసవిషయము గలశ్లోకములకు టీకవిస్తరించి రచించెను. ఆయవయధ్యాయము సమాప్తియందు "తస్మా ద్యోగీ భవార్జున" "కావున నోయర్జునా! యోగి వగుము," (అనఁగా యోగాభ్యాసములోఁ బ్రవీణుఁడవుకమ్ము.) (గీ. ౬. ౪౬.) అని భగవంతుఁ డర్జునున కుపదేశము చేయుచు సర్వమోక్షమార్గ

ములలోఁ బాతంజలయోగము సర్వోత్తమ మని స్థాపించె నని జ్ఞానేశ్వరులు స్పష్టీకరించిరి.

సారాంశ మేమన:— గీతలలో నుపదేశింపఁబడిన ప్రవృత్తిపరకర్మమార్గము గౌణము (అనఁగా జ్ఞానమునకుఁ గేవలసాధనము); అని నిర్ణయించి, తమతమ సంప్రదాయములలో నిర్ణింపఁబడిన తత్త్వజ్ఞానమును, దానితోపాటు మోక్షదృష్టిచేఁ దమకు గర్తవ్యములని నిర్ణింపఁబడినయాచారములే, అనఁగా : మాయావాదాత్మక మగునద్వైతము కర్మసన్న్యాసము, మాయాసత్యత్వప్రతిపాదకవిశిష్టాద్వైతము వాసుదేవభక్తి, ద్వైతము విష్ణుభక్తియును, శుద్ధాద్వైతము భక్తియును, శాంకరాద్వైతము భక్తియును, లేక, పాతంజలయోగము భక్తియును, లేక, కేవలభక్తియు, కేవలయోగమును, కేవలబ్రహ్మజ్ఞానము ననున నేకవిధము లగుకేవల నివృత్తిపరము లైనమోక్షధర్మములు, గీతలలో ప్రతిపాద్యములుగా నున్న వని వేర్వేఱు భాష్యకర్తలును, టీకాకారులును తమతమగీతార్థములను నిశ్చయించి యున్నారు. *

భగవద్గీతలలోఁ గర్మయోగము ప్రధానముగఁ బ్రతిపాద్య మని యెవ్వరును చెప్పరని నే ననుటయే కాక ప్రసిద్ధులును మహారాష్ట్రకవులునగు వామనపండితులును నీసంగతినే చెప్పుచు గీతలకుఁ దమచే విస్తృతముగ రచియింపఁబడిన 'యథార్థదీపిక' యనుమహారాష్ట్రభాషాటీకయొక్క యుపోద్ఘాతమున మొదట.—"పరి ఆజీ భగవంతజీ, యాకలియుగామాజీ, జోతో గీతార్థ యోజీ, మతానురూప." "స్వామీ! యీకలియుగమున ననేకులు తమతమమతముల కనుకూలముగ గీతార్థమును వ్రాసికొన్నారు." అని చెప్పి యనంతరమున:— "కోణ్యామి నేతరీకోణీ గీతార్థఅన్యథావాఖాణీ, మజనావడే ఢీఘోరాచీహీకరణీకాయకరూజీ భగవంతా." "ఓ పరాత్పరా! ఏదో యొకకారణమున నందఱును గీతలకు తోఁచినటులెల్ల నర్థము వ్రాసిరి. కాని వీరు వ్రాసినయర్థము నాకిష్టములేదు. భగవంతుఁడా నేనేమి చేయుదును?" అని భగవంతునిసమీపమున నిందారూపముగ గాన మొనర్చిరి. అనేక

* వేర్వేఱుసంప్రదాయములను బ్రవర్తింపఁజేయునట్టి యాచార్యులగీతాభాష్యములును, ఆయాసంప్రదాయముల ననుసరించి భాష్యములమీఁద వ్రాసిన టీకలును, మొత్తమున పదిపన్నెండుటీకలు బొంబయిలో నున్నగుజరాతిప్రింటింగ్ ప్రెస్ ముద్రాక్షరశాలాధికారిచేఁ బ్రచురింపఁబడినది. వేర్వేఱుటీకాకారులయభిప్రాయముల నొక్కసారిగఁ జూచుట కీగ్రంథము మిక్కిలి యుపయోగించును.

సంప్రదాయములవారగు గీతాటీకాకారుల వేర్వేరు మతముల యీకోలాహలమును జూచి కొందఱు "ఈసంప్రదాయములును పరస్పరవిరుద్ధములుగాన వానిలో నొక్కటియే. గీతాప్రతిపాద్యమని నిశ్చయించి చెప్పుట సాధ్యముకాదు. అందుచేఁ బైనుదహరింపఁబడిన సర్వమోక్షసాధనములును, వానిలో నైతము ముఖ్యముగ కర్మభక్తిజ్ఞానము లనునీమూఁటిని స్వతంత్రముగను, వేర్వేరుగను, సంక్షేపముగను, సారవత్తరముగను, వర్ణించి భగవంతుఁడు రణభూమియందు యుదారబుద్ధిమున ననేక మోక్షోపాయముల కలవరములోనున్న యర్జునుని గీతలవలన సమాధానపఱుచుటచే నంగీకరించుట ప్రాప్తమైనది." అని యందురు. అనేకవిధమోక్షోపాయములయీ వర్ణనలు పరస్పరమసంబద్ధములు గావున నీ నేకవాక్యతఁ జేసి గీతలలో నిరూపింపఁబడిన దని [illegible] మనేకులు మనుచున్నారు. మఱియుఁ బదిగీతలలో నున్న బ్రహ్మవిద్యపై కర్మ్యంలెనుల [illegible] కినఁబడినను, వానిలో నున్నసత్యమైనసారము మిక్కిలి గూఢము. అందుచె గురుముఖమునగు నుండి వినక యెవ్వరికిని స్పష్టపడ దని యనేకులు చెప్పుదురు. (గీ.ర.౨౮) గీతలపై ననేకవ్యాఖ్యానము లున్నను వాని యర్థము తెలిసి కొనుటకు గురుముఖముకన్న వేఱు త్రోవలేదు.

ఈప్రకారము, ౧. మహాభారతకారులచే స్వయముగఁ బ్రతిపాదింపఁబడిన భాగవతధర్మముల ననుసరించినదియు, అనఁగా: ప్రవృత్తిపరమగునదియు, ౨. వారిపిదపఁ బ్రసిద్ధవిద్వాంసు లగు నాకాచార్యులచే, యోగులచే, భగవద్భక్తులచేఁ దమతమసంప్రదాయముల కనుకూలముగఁ బ్రతిపాదింపఁబడినదియు, ౩. శుద్ధనివృత్తిపరములును నై నయనేకవిధతాత్పర్యములఁ జూచి యేమియుఁ దోఁపక యెవ్వఁడైన "నిపరస్పరవిరుద్ధము లగు ననేకతాత్పర్యము లొక గ్రంథమునుండి వెలి పడుట శక్యమగునా?" యని సహజముగఁ బ్రశ్నఁజేయును.

శక్యమా యనుమాట పూర్తిముగి నుండనిమ్ము. ఇష్టమా? ఇష్టమగునేని యట్లుండుటకుఁ గారణమేమి' వేర్వేరుభాష్యకర్తలగునాచార్యులు, విద్వాంసులు ధార్మికులు నత్యంతసత్యశీలురు నైనమనువిషయమున నెవారికిని సంశయము లేదు. వేయేల? శ్రీశంకరాచార్యులవారంతటిమహాతత్త్వజ్ఞాని యింతపర్యంతమును జగమున పుట్టనే లే దన్న నతిశయోక్తి కానేరదు. కాని వారికిని వారివెంబడిప్రబలినయాచార్యులకు నింతమతభేద మేమి? గీతలలోనుండి యెల్లవారును దమతమ యిష్టానుసార మగునర్థము వెలువరించుట కది యొకయింద్రజాలమా? పూర్వోక్త సర్వసంప్రదాయములు నైతము వెలివడుటకుఁ బూర్వముననే రచియింపఁబడినగీత

యర్జునుని భ్రమ నశించుటకు శ్రీకృష్ణభగవానునిచే నుపదేశింపఁబడినదే కాని యితుల భ్రమవృద్ధిఁ బొందుటకుఁ గాదు. మఱియు నీగీతలలో నిశ్చితార్థ మొక్కటియే యర్జునున కుపదేశింపఁబడుటచే (గీ. ౧౮. ౧–౭) నతని కాయుపదేశ మటుల పరిణమించినది.

అటులే యైన నీగీతాతాత్పర్యవిషయమున నిన్ని భేదము లేల? సత్యమే! ప్రశ్న కఠినముగనే యున్నది; కాని దానికి సమాధానము విచారించినతర్వాతఁ గొంత సులువైనదిగ నుండును. అందులకు నొకదృష్టాంతము:— మధురమై, రసయుక్తమైన యొకపక్వాన్నమును (మిఠాయి) జూచి యొకఁ డది గోధూమధాన్యసంబంధి యనియు, మఱియొకఁడు ఘృతసంబంధ మనియు, నింకొకఁడు శర్కరాసంబంధి యనియుఁ దమతమయభిప్రాయముల ననుసరించి చెప్పినచోఁ వానిలో నేది యసత్య మని యందుము? ముగ్గురును దమతమయభిమతముల ననుసరించి యథార్థమునే చెప్పుచున్నారు. మఱియు నింతయైన నాపక్వాన్న మేది? యను ప్రశ్న కంతయైన సమాధానము తెలియక ప్రశ్న పూర్వము వలెనే యున్నది. ఏలన:— గోదుమలు, నేయి, పంచదార యను సమానద్రవ్యముల నేకముగఁ జేసి, అందుండి లాడు, జిలేబి, మోతిచూర్ మొదలగు ననేకపక్వాన్నములు (మిఠాయీలు) చేయుటకు వీలగుచుండుటచే, వానిలో ప్రస్తుతపక్వాన్న మేది యనుదాని నిర్ణయము, గోధూమప్రధాన మైనదనియు, ఘృతప్రధాన మైనదనియు, శర్కరాప్రధాన మైనదనియు చెప్పినంతమాత్రముననే యేమాట నిశ్చయము కాదు. మఱియు రెండవ దృష్టాంతము:— సముద్రమథనసమయమున నొకరికి అమృతము, నింకొకరికి విషము, మఱియు ననేకులకు ప్రాప్త్యనుసారముగ లక్ష్మి, కౌస్తుభము, ఐరావతము, పారిజాతము మొదలగు వేర్వేఱువస్తువులు లభించినంతమాత్రమున, సముద్రముయొక్క యథార్థస్వరూపనిర్ణయ మెటుల గోచరము లేదో, యటులే సాంప్రదాయికరీతి ననుసరించి గీతాసముద్రమథన మొనర్చినటీకాకారుల భిన్నభిన్న తాత్పర్యనిరూపణమాత్రముచే గీతాతాత్పర్యయాథార్థ్యనిర్ణయము గోచరము కాదు. మఱియుఁ గంసవధసమయమున సభామంటపములోనికి నిర్భీకముగాఁ బోయిన శ్రీకృష్ణభగవానుఁ డొక్కఁడే యొకొక వేర్వేఱుమనుష్యులకు వేర్వేఱుగ (అనఁగా మల్లురకు వజ్రమువలెను, కామినులకు మదనునివలెను, మాతాపితలకుఁ బుత్త్రునివలెను) భాసించినచో (భాగ. ౧౦. పూ. ౪౩. ౧౭.) యటులే, భగవద్గీత యొక్కటియె వేర్వేఱుసాంప్రదాయికులకు వేర్వేఱుగఁ గానిపించుచున్న దని చెప్పుట తప్పు కాదు. ఏధర్మసంప్రదాయ మైనను సాధారణముగఁ బ్రమాణభూతము

లగుధర్మగ్రంథముల ననుసరించి యుండవలయుననుట స్పష్టమే. కారణ మేమన:— ధర్మగ్రంథముల ననుసరించి యుండనిచో నాసంప్రదాయ మంతయు నప్రమాణమై లోకుల కనంగీకార్య మగును. కాన, వైదికధర్మముల సంప్రదాయము లెన్నియున్నను, ఈశ్వరుఁడు, జీవుఁడు, జగత్తు—వీనిపరస్పరసంబంధము మొదలగు విశేషవిషయములలోఁదక్క సాధారణ మగునితరవిషయములు సర్వసంప్రదాయములలో నొకవిధముగనే యుండును. మఱియు నాకారణముననే మనధర్మగ్రంథములలోని ప్రమాణభూతగ్రంథములపై నున్న సాంప్రదాయికభాష్యములలోఁ గాని, టీకలలోఁగాని నూటికి తొంబదియో, లేక, యింకను నధికసంఖ్యగలశ్లోకముల యభిప్రాయ మొక్క విధముగనే యోజింపఁబడియున్నది. ఉన్న భేదమంతయు మిగిలిన వచనముల సంబంధముచేతనే యున్నది. ఆశ్లోకములను సరళమైనయర్థమే చేసిన సర్వసంప్రదాయముల కొకేఁగనే యనుకూలత సంభవింపదు. ఈకారణముచే వీనిలోఁ దమసంప్రదాయముల కనుకూలముగ నుండుశ్లోకములు మాత్రమే ప్రధానవచనములనియు, నితరములు గౌణము లనియుఁ, బ్రతికూలవచనములుండినచో వానికర్థమును యుక్తిగ మార్చుచు, మఱియు సాధ్యమైనచోట సుగమములును సరళములు నైనవచనములలోఁ దమ కనుకూలముగ శ్లేషార్థము ననుమానమును దీయుచుఁ, దమసంప్రదాయమే యాగ్రంథమునుండి సిద్ధమగుచున్న దని వేర్వేఱు సాంప్రదాయికటీకాకారులు ప్రతిపాదనఁ జేయుచున్నారు. (గీత. ౨. ౧౨. ౧౬; ౩. ౧౯; ౬. ౩; ౧౮. ౨. శ్లోకములపై నావ్యాఖ్యానము చూడుము.) కాని యీతీరున నొకగ్రంథతాత్పర్యము నిర్ణయించుటయు, తమసంప్రదాయమే గీతలలోఁ బ్రతిపాద్యమై యుండవలయునని యైనను మఱి యేయభిమానము నైన నుంపక సమగ్రగ్రంథపరీక్షణము స్వతంత్రరీతితోఁ జేసి కేవలము దానినుండియే నందులోనియథార్థము వెలువరించుటయు, ననునీరెండుసంగతులు స్వభావముచేతనే యత్యంతభిన్నములుగా నున్న వనునది యెవరి కైనను సహజముగఁ దోఁపవచ్చును. గ్రంథతాత్పర్యనిర్ణయ మనువిషయమున సాంప్రదాయికదృష్టి, దోషయుక్త మని వదలినయెడల గీతాతాత్పర్యము లేవో చెప్పఁబడవలయును. గ్రంథమున కైనను, వాక్యముల కైనను నర్థనిర్ణయములో నత్యంతకుశలు రగుమీమాంసకుల కందఱకు మాన్య మగు

“ శ్లో. ఉపక్రమోపసంహారా వభ్యాసోఽపూర్వతా ఫలమ్,
అర్థవాదోపపత్తీ చ లింగం తాత్పర్యనిర్ణయే. ”

అనునొక ప్రాచీనశ్లోకము కలదు. ఏ వ్రాతకైనను ప్రకరణమునకైనను గ్రంథమునకైనను తాత్పర్యము నిర్ణయింపవలసినచోఁ బైశ్లోకమునఁ జెప్పఁబడిన యేడు సంగతులు సాధనభూతము లగుటచే వాని నన్నిటిని విచారణచేయవలయు నని మీమాంసకులందురు. వీనిలో "ఉపక్రమోపసంహారౌ", అనఁగా: గ్రంథాద్యంతములు, మొదటి రెండువిషయములై యున్నవి. ఎవరైన మనస్సున నేదోయొక నూతనోద్దేశము నుంచుకొని గ్రంథరచన కారంభించును. మఱియుఁ బ్రకృత మగు తన నూతనోద్దేశము సిద్ధమైనపిదప గ్రంథసమాప్తిఁ జేయును. కావుననే గ్రంథోపక్రమోపసంహారములను గ్రంథతాత్పర్యనిర్ణయవిషయమున ముఖ్యముగ విచారింపవలయును. సరళరేఖ యన నేమియో వివరించుటకు భూమితిశాస్త్రమున (అనఁగా: రేఖాగణితశాస్త్రమున) "ప్రారంభస్థానమునుండి కుడివైపునకైనను, నెడమవైపునకైనను, క్రిందికిగాని పైకిగాని వంపులేక నేరుగా వెళ్ళునో యది సరళరేఖ" యని చెప్పవలయునని నిర్ణయింపఁబడినది. గ్రంథతాత్పర్యమునకు నీ న్యాయమే సంబంధించియున్నది. ఏతాత్పర్యము గ్రంథాద్యంతములను వదలిపెట్టక యీరెండుగుర్తులకు సరిగా సమీపించియుండునో యది యాగ్రంథమునకు సరళ మగుతాత్పర్యమగును. ప్రారంభము మొదలు సమాప్తిపర్యంతము నడచుటకితరము లగుమార్గము లున్నను నవియన్నియు వంకరత్రోవలే యని యెఱుంగవలయును. ఆద్యంతములు చూచి యిట్టుల గ్రంథతాత్పర్యము స్థిరముగ నిశ్చయించి, పిమ్మట నా గ్రంథములో 'నభ్యాసము' (పునరుక్తి, లేక, మాటిమాటికి చెప్పినసంగతి) చూడవలయును. అందులకు కారణము; గ్రంథకారుని మనస్సులో నేసంగతి స్థిరపఱుపవలయు నని యుండునో అద్దానిసమర్థించుటకై పలుమారు అనేకకారణములచేఁ బ్రతిసమయమునను "కావుననే యీసంగతి సిద్ధమైన"దనియైనను, లేక, "యీసంగతి యిట్లొనర్పవలయు"ననియైనను మాటిమాటికి నిశ్చితమైనసిద్ధాంతమునే చెప్పును. గ్రంథతాత్పర్యమును నిశ్చయించుటలో నాలవ యైదవసాధనము లగు 'నపూర్వతయును, ఫలము'నై యున్నవి. అపూర్వత యన నవీనత్వము; ఏగ్రంథకారుఁడైనను తానొకక్రొత్త సంగతిని చెప్పక యెన్నఁడును నవీనగ్రంథరచనలోఁ బ్రవర్తింపఁడు. పూర్వము ముద్రణయంత్రములు లేనపుడు నైతె యిట్టుల ప్రవర్తింపలేదు. కావున నేదైననొక గ్రంథతాత్పర్యము నిర్ణయించుటకంటె ముందు నాగ్రంథములో నపూర్వత్వము, లేక, నవీనత్వ మేమి కలదో చూడవలసివచ్చును. అట్లనే యావ్రాతకైనను, గ్రంథమునకైనను, అనఁగా: వానినుండి లబ్ధమైనపరిణామ మేమియో, విచారింపవలయును.

ఏలన:—ఈఫలము సిద్ధింపవలయు ననియు, లేక, నిష్పన్నము కావలయునని తలంపు కలిగి గ్రంథము రచింపఁబడుటచే సిద్ధించినపరిణామము ననుసరించియే గ్రంథకర్త యొక్క యాశయ మవశ్యము నిర్ణయింపఁబడవలసియుండును.

ఆఱవ యేడవసాధనము 'అర్థవాదము, నుపపత్తియు; 'అర్థవాద' మనునది మీమాంసకుల పారిభాషికశబ్దము. (జై. సూ. ౧. ౨; ౧. ౧౫) మనసు నేసంగతి నేని ముఖ్యముగ విధించుటకు నైన, సిద్ధింపఁజేయుటకు నైన, నది సిద్ధ మైనపిదప నుపపాదనారీతుల సంసుములోఁ జేయుటకైనను, పోలికగుండ నేకవాక్యతఁ జేయుట కైనను, సాదృశ్యము నైనను భేదము నైనను నిరూపించుటకైనను, ఇతరపక్షములలో దోషములఁ జెప్పి స్వపక్షమున గుణమును నిరూపించుట కైనను, నలంకారార్థము గాని, యతిశయోక్తికిఁ గాని, యుక్తివాదమునకుఁ బోషక మను ప్రశ్న యొక్క పూర్వేతిహాససంబంధముచే నైనను, నితరకారణములచే నైనను నొకప్పు డేమియు నూతనోద్దేశము లేకపోయినను, ఇతరములగు ననేకవిషయప్రసంగములం బట్టి గ్రంథకారుఁ డీయర్థవాదము నుపయోగించుచుండును. ఇట్టిసమయములయందు గ్రంథకారునిచే వర్ణింపఁబడువిషయము కేవల మసంబద్ధముగా నుండక పోయినను గౌరవార్థమును, స్పష్టీకరణార్థమును, పూర్త్యర్థము నైనను జెప్పఁబడియుండుటచే నాయర్థవాదములు పరమార్థముగ సత్యము లై యుండు నని నియమము లేదు. వేయేల ? ఇట్టివిధానముల సంబంధములో నర్థవాదములు ప్రత్యక్షరముగ సత్యము లగునా? కావా' యని విచారించుటయందును, గ్రంథకారులు ప్రయత్నము చేయ రని సైతము చెప్పవచ్చును. *కావుననే యీవిధానములు ప్రమాణభూతములు (అనఁగా: వానిలోనున్న వేఱువేఱువిషయములసంబంధముచే గ్రంథకారుని సిద్ధాన్తమును దెలియఁజేయునవి) అని యంగీకరింపక, యవి కేవలము ప్రశంసాపరము (స్వార్థములు) లో, యాగంతుకములో, స్తుత్యర్థములో యని తెలిసికొని మీమాంసకులు వానికర్థవాదము లని నామం బిడిరి. మఱియు నర్థవాదాత్మకవిధానములను వదలియే, గ్రంథతాత్పర్యమును నిశ్చయించుచున్నారు. ఇంత విచారించినను తుద కుపపత్తిని సైతము

---

* ౧. గుణవాదము, ౨. అనువాదము, ౩. భూతార్థవాద మని యర్థవాదము మూఁడువిధములు. ౧. ఇతరప్రమాణములకు విరుద్ధమగునది గుణవాదము. ౨. ఇతరప్రమాణములవలన సిద్ధమగునది యనువాదము. ౩. ఇతరప్రమాణములకు విరుద్ధముగాని, ఇతరప్రమాణములవలన సిద్ధమగునదిగాని గాకుండునది భూతార్థవాదము.

చూచియే తీరవలయును. ఒకానొక నూతనవిషయనిరూపణకు బాధక ప్రమాణములను విమర్శించి తనయొక్క సాధక ప్రమాణములను తర్కశాస్త్రానుసారముగ నిరూపించుటయే యుపపత్తి యని యైన నుపపాదన మని యైనఁ జెప్పుదురు. ఉపక్రమోపసంహారరూపము లగురెండుహద్దులను మొదట స్థిర మైనపిమ్మట మధ్యమార్గ మర్థవాదోపపత్తులసంబంధముచే నిశ్చయించుటకు వీలగును. ఏవిషయ మప్రస్తుతముగాఁ గాని యానుషంగికముగాఁ గాని యున్నదో యానుషంగిక యర్థవాదమునుండియె తెలుసుకొనఁబడు చుండుటచే నొక పర్యాయ మర్థవాదముయొక్క నిర్ణయ మైనపక్షమున గ్రంథతాత్పర్యమును నిశ్చయించి చూచుమనుష్యుఁడు పెడత్రోవల నన్నిటిని వదలి వేయును. కుమార్గమును వదలి సుమార్గమునకు వచ్చినతర్వాత, నుపపత్తిసరణి, సముద్రముయొక్క తరంగములవలె, వాచకుల కైనను గ్రంథపరీక్షకుల కైనను గ్రమముగ దొర్లించుచుండఁ దనకుఁ దాత్పర్యపర్యంతమును సరళముగఁ దీసికొనిపోయి వదలును. మన ప్రాచీనమీమాంసకులచే నిశ్చయింపఁబడి వదలివేయఁబడినయీగ్రంథనిర్ణయనియమము సమస్తదేశములలో నున్నవిద్వాంసులకు నొకతీరుననే సమ్మత మగుటచే. వానియుపయోగవిషయము గాని, యావశ్యకతావిషయమునఁగాని యిక్కడ విశేషముగ వివేచన చేయ నక్కఱలేదు.*

ఇంతవిమర్శ యైనపిమ్మట సైత మెవ రైన "ఈమీమాంసకుల నియమము సంప్రదాయప్రవర్తక లగునాచార్యులకుఁ దెలియదా? వారిగ్రంథములనుండియే యవి మీచే గ్రహింపఁబడినయెడల వారిచే నిర్ణయింపఁబడిన గీతాతాత్పర్య మేకదేశీయముగ నున్న దనుటకుఁ గారణమేమి?" యని శంకింతురు. ఈప్రశ్నలకు సమాధానమును వచించెద:—దృష్టియొకపర్యాయము సాంప్రదాయిక మైన

---

* గ్రంథతాత్పర్యముల నిర్ణయించు నీ విషయములు ఇంగ్లీషువారివ్యవహారములలో సైతము గన్పట్టుచున్నవి. ఉదాహరణము— ఏదైన నొకతీర్పునందుఁ గావలసినవిషయము తేలనియెడల హుకుంనామాను (డిక్రి) చూచుకొని తీర్పుయొక్క యర్థమునుగాని, ఫలితార్థమును గాని నిర్ణయించుకొన వలసివచ్చును. ఆ తీర్పునందలి ముఖ్యాంశమును నిర్ణయించుట కుపయోగింపనిసంగతు లున్నయెడల నవి మఱియొకవ్యవహారమునందుఁ బ్రమాణములుగ నొప్పుకొనఁబడవు. ఇట్టివిషయము నింగ్లీషులో ఆబిటర్ డిక్టా (Obiter dicta) అనఁగా: ప్రకృతమునకు సంబంధింపనివిషయములందురు. బాగుగ విచారింతు మేని యదియు నర్థవాదములో నొకభేదము కావచ్చును.

పక్షమునఁ బ్రమాణభూతము లగు గ్రంథములలోఁ దమసంప్రదాయమే వర్ణిత మైన దని నిరూపించుటకు వీలైనవిధమునే సాంప్రదాయిక టీకాకారులు స్వీకరింతురు. ఏలన:— తమసంప్రదాయమే కాక, పైగ్రంథమునకు రెండవయర్థ మేమైన నున్న నది సత్యము కా దనియు స్థాపించుటకు నేదో హేతువు వేఱై యున్న దనియు, సాంప్రదాయికటీకాకారులు గ్రంథతాత్పర్యసందర్భమున ముందే నిశ్చయించుకొని యుందురు. మఱియుఁ దమమతమున కనుసారముగ మొదటనే సత్యమని నిశ్చయించుకొన్నయర్థమే యంతటను బ్రతిపాద్యముగ నున్న దని నిరూపించుచున్న యీటీకాకారులకు మీమాంసాశాస్త్రముయొక్క కొన్నినియమములకు బాధకలిగినను బూర్వోక్తమగు దృఢనిశ్చయముచే మీమాంసానియమముల మహత్త్వ మెంతమాత్ర మిష్టము కాదు.

హిందూధర్మశాస్త్రములలో 'మితాక్షర, దాయభాగము', మొదలగు గ్రంథములలో నున్న స్మృతివచనములయొక్క వ్యాఖ్య లేకవాక్యతను బట్టి మీమాంసాతత్త్వము ననుసరించియే (సాంప్రదాయికదృఢనిశ్చయములోనే) చేయఁబడుచున్నవి; కాని కేవలహిందూధర్మగ్రంథములలోనే యీపద్ధతి గ్రహింపఁబడలేదు. క్రైస్తవులయొక్కయు మహమ్మదీయులయొక్కయు ధర్మముల మూలగ్రంథము లగు 'బైబిలు, ఖురాను' లలోఁగూడ ననంతరము వెలువడినయనేకులగు నాయాసాంప్రదాయికగ్రంథకారులచేతను, నిట్లే యర్థాంతరములు సూచింపఁబడినవి. మఱియు బైబిలుయొక్క ప్రాచీననిర్ణయములలో నున్నకొన్నికొన్నివాక్యములకు నర్థమీ న్యాయము ననుసరించియే యూహూదీయుల (Jews) యర్థములనుండి, క్రైస్తవధర్మకర్తలచేఁ దమ కనుకూల మగునర్థము వేఱ్వేఱై కల్పింపఁబడియున్నది. వేయేల? ఏదైన నొకవిషయముపై నుండు ప్రమాణభూతగ్రంథములు గాని, లేఖములు గాని యెచ్చటెచ్చట మున్నే నిర్ణయింపఁబడియుండునో, మఱియు నెచ్చటెచ్చట ప్రమాణభూతము లగు నీనియమితగ్రంథములయాధారముచేతనే ముందు సర్వమును నిర్ణయింపఁబడవలయునో, నచ్చటచ్చట నిట్టిగ్రంథార్థనిర్ణయపద్ధతియే స్వీకరింపఁబడియుండునట్లు స్పష్టముగు మున్నది. ఆధునిక లగుగొప్పధర్మశాస్త్రపండితులును, వకీళ్లును, న్యాయాధిశులును ప్రాచీనప్రమాణభూతధర్మగ్రంథములయొక్కయు, నిర్ణయములయొక్కయు విషయమును దమమతమునకనుసారముగనే క్రిందమీఁదు చేయుట కిదియే కారణము. శుద్ధలౌకికవిషయముననే యిట్టిస్థితి సంభవించునెడల నుపనిషత్తులు – వేదాన్తసూత్రములువలెనే ప్రస్థానత్రయములోనిగ్రంథ మగుభగవద్గీతపైనను సంప్రదాయము ననుసరించి వేర్వేఱు

భాష్యములు బయలుదేరుట యాశ్చర్య మగుటకు నేమియుఁ గారణము లేదు; కాని యీసాంప్రదాయికమార్గమును విడిచి పూర్వోక్తరీతిగ భగవద్గీతయొక్క యుపక్రమోపసంహారాదికముపై దృష్టియుంచినచో, భారతీయయుద్ధారంభమునకంటెఁ బూర్వముననే కురుక్షేత్రమున నుభయసైన్యములు యుద్ధసన్నద్ధము లై పరస్పరముఁ బ్రత్యక్షముగ శస్త్రసంపాతనోద్యమమున నుండునంతలో, హఠాత్తుగ బ్రహ్మజ్ఞానప్రసంగితులఁ జెప్పుచు విమనస్కుఁడును సన్యసించుటకు సిద్ధుఁడు నైనయర్జునుని దనక్షాత్రకర్మయందుఁ బ్రవర్తింపఁజేయుటకు భగవంతునిచే గీత యుపదేశింపఁబడినదని తేలును. దుష్టుఁ డగుదుర్యోధనుని సహాయభూతు లై తమతో యుద్ధోపక్రమమునకై యెవ రెవరు వచ్చియున్నారో వారి నందఱను జూచుచుండ, నర్జునునకు వృద్ధుఁ డగుభీష్మపితామహుఁడును, గురుఁ డగుద్రోణాచార్యుఁడును, గురుపుత్రుఁ డగునశ్వత్థామయును, ప్రతిపక్షు లైనను బాంధవులే యగుకౌరవులును, నితరు లగుస్నేహితులును, నాప్తులును, సంబంధులును, మిత్రులును, మామలును, పినతండ్రులును, బావమఱఁదులును, రాజులును, రాజపుత్రులు మొదలగువారును, గనఁబడిరి. మఱియు "కేవలహస్తినాపురరాజ్యసంపాదనకొఱకే వీరిని జంపి కులక్షయాదిమహాపాపములను మనము చేయుట కుద్యుక్తుల మైతిమే" యనువిచార మర్జునునకు మనమున నుద్భవిల్లుటచేఁ జిత్తము మిక్కిలి క్షోభముఁ జెందెను. ఒకవైపున యుద్ధము చేయుమని క్షాత్రధర్మము చెప్పుచుండెను. పితృభక్తియు, గురుభక్తియు, బంధుప్రేమయు, సుహృత్ప్రీతియు మొదలగు ధర్మములు వెనుకకు లాగుచుండెను. యుద్ధము కర్తవ్య మైనను స్వీయులతోనే యగుటచేఁ బితామహగుర్వాదులహింసచే ఘోరపాతకము సంభవించును. చేయనియెడల క్షాత్రధర్మమే యంతరించును. ఇట్లొకవైపున గోయియు నొకవైపున నూయియు నుండుటచే రెండుపోతుల మధ్యమునఁ బడిన యొకదుర్బలప్రాణి యట్లవలె నర్జునునిగతి యాయెను. అర్జునుఁడు మహాయోధుఁ డనుమాట సత్యమే; కాని ధర్మాధర్మసంబంధమగు యనుబోధములో హఠాత్తుగఁ జిక్కుటచే నిజముగ నతనిముఖము వాడిపోయెను. దేహము గగుర్పొడిచెను. చేతివిల్లుజాఱిపోయెను. "నేను యుద్ధము చేయ" నని యేడ్చుచు రథముపై దిగులుచేఁ జతికిలఁబడెను. మఱియుఁ గడపటఁ జిరకాలమునుండి పరంపరగ వచ్చుచున్న క్షత్రియధర్మమునకంటె నధికమని స్వభావముగనే మిక్కిలి ప్రియమై తోఁచుచున్న మమత్వముయొక్క (అనఁగా: సమీపమందున్న బంధువులపైని స్నేహముయొక్క) మహత్త్వమును స్థిరపఱచుకొని మోహముచే "పితృవధ, గురువధ, బంధువధ, సుహృద్వధ, కుల

క్షయము మొదలగుఘోరపాపములఁ జేసి రాజ్యసంపాదనచేయుటకంటె నుదరం
భరిత్వముకొఱకు బిచ్చ మెత్తుట తప్పిదమా?" యనుకొని యర్జునుఁ డిట్లుచెప్ప
నారంభించెను. "ఈసమయమున శస్త్రమును విడలిన నన్నుఁ జూచి శత్రువులు
నాతలఁ దఱిగినను మేలే. యుద్ధమున స్వకీయులను వధించి వారినెత్తుటిచేనపరి
శుద్ధములు నభిశప్తము (అనఁగా: శాపమునొందినవి) లగుభోగముల నుపభోగిం
చుట కే నిష్టపడను. క్షాత్రధర్మ మెట్టిదైన నేమి? అందుకై పితృవధ, బంధువధ,
గురువధ మొదలగుభయంకరము లగుపాతకములఁ జేయవలసివచ్చెనేని నాక్షాత్ర
ధర్మము దగ్ధమగుఁ గాక? ఆక్షాత్రశక్తికి నిప్పంటుకొనుఁగాక! ఈసంగతిఁ దెలి
యనివారై ప్రతిపక్షులు దుష్టవర్తనులైనను నేను నైతె మఱులే ప్రవర్తించుట
యుక్తము కాదు. నాయాత్మకు నిజమగు కల్యాణ మెటు లగునో యాసంగతి
నేను జూచుకొనవలయును. మఱియు "నట్టివంటిఘోరపాతకముఁ జేయుట శ్రేయ
స్కర మని నాకుఁ దోఁపనియెడల క్షత్రధర్మ మెంతశాస్త్రోక్త మైనను నిట్టి
ప్రసంగమున నాకు దానితోఁ బనియేమి?" యని యాతనిమనంబే యాతనికి నిరు
త్సాహంబుఁ గల్పింపఁగ ధర్మసమ్మూఢుఁడై (కర్తవ్య మేదియో తోఁపనివాఁడై)
శ్రీకృష్ణుని శరణుఁ జొచ్చినపిమ్మట భగవంతుఁ డర్జునునకు గీతల నుపదేశించి
మార్గములోనికిఁ దెచ్చెను. మఱియు నాతనికి యుద్ధము కర్తవ్యమైనను, అసమ
యమున భీష్మాదులను వధింపవలయు ననుభీతి యాతనికిఁ గలుగుటచే యుద్ధము
చేయ నొల్లని యర్జునునకు నాయుద్ధమే స్వేచ్ఛచేఁ జేయవలసివచ్చెను. గీతలలో
నున్నరహస్యమును బయలుపఱుపవలసియున్న నది యీయుపక్రమోపసంహారము
లనుఫలము ననుసరించియే యుండవలయును. "భక్తిచే మోక్ష మెట్లు సిద్ధించును?
బ్రహ్మజ్ఞానముచే నైనను, పాతంజలయోగముచే నైన నది యెట్లు సిద్ధించును?"
ఇత్యాదికేవలనివృత్తిపరమార్గము, లేక, కేవలకర్మత్యాగరూపమగు సన్న్యాస
ధర్మమును, చెప్పుటవలన నిక్కడ నేమియుఁ బ్రయోజనము లేదు. శ్రీకృష్ణుని
మనంబున, నర్జునుఁడు సన్న్యసించి విరాగియై బిచ్చమెత్తుచు వనములకుఁ బోవలయు
నని యూహగాని; కౌపీనధారియై వేపాకుఁ దినుచు మరణాంతము యోగా
భ్యాసము చేయుటకొఱకు హిమవత్ప్రాంతములకుఁ బోవలయు నని తలంపుగాని;
ధనుర్బాణములకు బదులు, తాళము మద్దెల వీణయు నర్జునునిచేతికిచ్చి వాని నాదము
లోనే భక్తిచే భగవన్నామఘోషణముఁ జేయుచుఁ బ్రేమరూపానందభరితుం
డై కురుక్షేత్ర మనుధర్మభూమియందు భారతవర్షములోని సకలక్షాత్రసమాజము

నెదుట బృహన్నలచే వలె నర్జునునిచే మరల నాట్యము చేయింపవలయు నని కాని యభిప్రాయము లేదు. అజ్ఞాతవాసానంతరమునఁ గురుక్షేత్రమునఁ బ్రవేశించి చేయవలసిననాట్యము బృహన్నలనాట్యమునకంటెఁ గఠినమైనదియు భిన్నమైనదియు నై యున్నది. గీతలో నుపదేశించుచు ననేకస్థలములయం దనేకవిధము లగు కారణముల నిరూపించుచుఁ బరమ 'తస్మాత్,' అనఁగా: 'కావున', లేక, 'అహేతువలన' అను నర్థముగల పదము (అనఁగా: అనుమానదర్శకమహత్త్వబోధకపదమును) ప్రయోగించి "తస్మాద్యుధ్యస్వ భారత" "కావున నోయర్జునా! యుద్ధము సేయుము;" (గీ. ౨-౧౮) "తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః" "కావున నోకౌన్తేయా యుద్ధమునకుఁ గృతనిశ్చయుఁడ వగుము; లెమ్ము." (గీ.౨-౩౭) "తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర" "కావున నాసక్తిని వదలి నీవు చేయవలసినకార్యమును చేయుము." (గీ. ౩-౧౯) "కురు కర్మైవ తస్మాత్త్వం" "కావున నీవు కర్మనే చేయుము;" (గీ. ౪-౧౫) "మామనుస్మర యుధ్య చ" "కావున నన్ను స్మరించుచు యుద్ధము చేయుము." (గీ. ౮-౭) "సర్వకర్తయును సర్వకారయితయును నేనే యగుటచే నీవు నిమిత్తమాత్రుఁడవై యుండి యుద్ధమొనర్పుము. శత్రువుల జయింపుము." (గీ.౧౧-౩౩) "శాస్త్రప్రామాణ్యముచేఁ బ్రాప్తమైన కర్తవ్యము నొనర్చుటయే నీ కుచితముగ నున్నది." (గీ. ౧౬-౨౪) అని యిట్టి నిశ్చితార్థమును గర్మపరము నైన నుపదేశమును నర్జునునకుఁ జేసి పదునెనిమిదవయధ్యాయమున నుపసంహారాత్మకముగ "[illegible] స్వకర్మల నొనర్చియే తీరవలయును" (గీ. ౧౮-౬) అని నిశ్చితమును నుత్తమమునైన స్వమతమును భగవంతుఁ డుపదేశించెను. పిమ్మట నడుగుచు "అర్జునా! నీకజ్ఞానమోహ మిప్పటి కైనను నశించినదా? లేదా"? (గీ. ౧౮-౭౨) యని ప్రశ్న చేసి యడిగినపుడు.—

"శ్లో. నష్టో మోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాఽచ్యుత,
స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ॥

[గీ. ౧౮. ౭౩]

"స్వామీ! నాయజ్ఞానమును, సంశయమును నశించినవి; ఇంకఁ దమ యిష్టము ననుసరించినకార్యమును జేయఁగలను;" అని ప్రత్యుత్తరమును రాఁబట్టుకొనెను. ఇట్టుల వాగ్రూపముగనే యర్జునుఁడు ప్రత్యుత్తర మీయలేదు; తానాడినమాట సత్యమగునట్లుఁ జేసి ప్రసంగోపాత్తమైనయాయుద్ధమున భీష్మ కర్ణ

జయద్రథాదులను వధించెను. ఇందువలన ననేకు లర్జునునకు భగవంతునిచేఁ జేయఁబడినయుపదేశము నివృత్తిపర మగుజ్ఞానమునకును యోగమునకును భక్తికిని సంబంధించినదగుటచే, నదియే ముఖ్యప్రతిపాద్యవిషయ మని చున్నారు; కాని యుద్ధారంభమైనది కాఁబట్టి నడుమనడుమఁ గర్మను గొంతకొంత ప్రశంసించుచు భగవంతుఁడర్జునునిచే నాయుద్ధమును సమాప్తి నొందించెను. ఇచ్చట యుద్ధము నెఱవేర్చుట యనువిషయము ముఖ్యము కాదు. దీనిని ఆనుషంగిక మని కాని, యర్థవాదాత్మక మని కాని చెప్పుచున్నారు; కాని వారిట్టుల కోటిక్రమమును దబ్బిబ్బులఁగ నెటులో నిర్వహించినను గీతయొక్క యుపక్రమోపసంహారములకుఁ గాని ఫలమునకుఁ గాని యుపపత్తి కుదురదు. ఏలయన:—స్వధర్మానుసారముగఁ బ్రాప్తమైన కర్తవ్య మెట్టిదైనను మరణాంతము నొనర్చుచునే యుండవలసిన దానియొక్క మహత్త్వమును నావశ్యకతయు నీసమయమున భగవంతుండగు శ్రీకృష్ణునిచే నిరూపింపఁబడఁదగియున్నది. మఱియు నావిషయమును సిద్ధింపఁజేయుటకు వెనుకఁ జెప్పినటుల గీతలలో నెక్కడను సూచింపఁబడియుండలేదు. ఒకవేళ నట్లు సూచింపఁబడి యుండినను, బుద్ధిమంతుఁడును వివేకియు నైనయర్జునున కాయసంబద్ధము లగుసిద్ధాంతములు మనస్కరింపక యైన నుండవలయును.

భయంకర మైనకులక్షయ మగునదుసంగతి కంటికెదుటఁ గనఁబడుచుండఁగనే, "యుద్ధము కర్తవ్యమా? కాదా? కర్తవ్యమనుపక్షమును స్వీకరించినచోఁ బాపము లేకుండ నెట్లు చేయవలయును?" అనియే యర్జునునిముఖ్యప్రశ్నయై యున్నది. మఱియు నెంతకలవరము కలిగించినను, నిష్కామబుద్ధితో యుద్ధము చేయుమని యైనను, కర్మ చేయుమనియైనను జెప్పినయీసమాధానము (అనఁగా: ముఖ్యప్రశ్నకు సమాధానము) అర్థవాద మని చెప్పి తప్పించుకొనఁబూనుటకు సాధ్యము కాదు. యజమానునింట యజమానినే యతిథిగ భావించుటవంటిదగును. వేదాన్తము, భక్తి, పాతంజలయోగము ననునవి గీతలలోఁ బూర్తిగ నుపదేశింపఁబడలేదని మే మనము. మఱియేమన: గీతలలో నీమూఁడువిషయములకుఁ గలసంబంధము, పరస్పరవిరుద్ధధర్మములయొక్క భయంకర మైనయల్లరిలోఁ బడుటచే "ఈపని చేయుదునా? యీపనిచేయుదునా?" యని సందేహపడి, కర్తవ్యమూఢుఁడైనయర్జునునకుఁ గర్తవ్య మైన నిష్పాపమార్గమును బోధించి క్షాత్రధర్మానుసారముగ స్వీయశాస్త్రోక్తకర్మ నొనర్చుటకుఁ బ్రవృత్తుఁడగునట్లు చేయునదిగ నే యుండవలయు నని యందుము. ఈసందర్భమునఁ బ్రవృత్తిపరధర్మజ్ఞానమే ప్రస్తుతము ముఖ్యమగుటచే నితరవిషయములు

తత్సిద్ధ్యర్థము లగును,(అనఁగా: అనుషంగికము లగును). కాన, గీతాధర్మరహస్యము ప్రవృత్తిపరమే (కర్మపరమే) యయి యుండవలయు నను విషయము స్పష్టమగుచునే యున్నది; కాని, "యీప్రవృత్తిపరరహస్య మెద్ది!అది వేదాన్తశాస్త్రమునుండియే యెటుల నిష్పన్న మగును?" అనువిషయమై యేటీకాకారునిచే నైనను సరి యగు నిరూపణ చేయఁబడ లేదు. ఏటీకాకారులును గీతోపక్రమ గీతోపసంహారములను ఫలమును జూడకయే, గీతలలో బ్రహ్మజ్ఞానము గాని, భక్తిగాని తమతమసంప్ర దాయముల కనుకూల మగునటుల నివృత్తిపరదృష్టితో సిద్ధాన్తముచేయ నాసక్తు లై యున్నారు. భక్తికిఁ గాని జ్ఞానమునకుఁ గాని కర్మతో సదాసంబంధము గల్పిం చుటయే యొకమహాపాతకము. ఈశంకచే యొకరు చేసికొని శ్రీకృష్ణునిస్వీయచరి త్రను కంటియెదుట నుంచుకొని భగవద్గీతార్థము నిర్ణయింపఁబడవలయు నని వ్రాసి యున్నారు.*మఱియు శ్రీకాశీక్షేత్రమందు సమాధిస్థులును బ్రసిద్ధులు నద్వైతులు నగు పరమహంసశ్రీకృష్ణానందస్వాములవారు 'గీతార్థపరామర్శ'మను పేరు గలచిన్న సంస్కృతనిబంధమును వ్రాసియున్నారు. దానిలో "తస్మాద్గీతా •నామ బ్రహ్మ విద్యామూలం నీతిశాస్త్రమ్" "కావున గీత యన బ్రహ్మవిద్యనుండి సిద్ధ మగు నీతిశాస్త్ర (కర్తవ్యధర్మశాస్త్ర)" మని సిద్ధాన్తపఱచినారు. † జర్మనుపండి తుఁడు (ప్రో. డాయసన్) తనయుపనిషత్తులలో నున్న 'తత్త్వజ్ఞాన' మనుగ్రంథ ములో నొకచోట భగవద్గీతాసందర్భమున నీరీతిగనే వ్రాసియుండుటచే నితరులును ననేకు లగుపాశ్చాత్యులును, పౌరస్త్యులు (Oriental) నగు గీతాపరీక్షకులచే నీమతమే నిరూపింపఁబడినది. అయినను వీరిలో నెవరును సమగ్రగీతాగ్రంథమును బరీక్షించి కర్మపరదృష్టితో వానిలో నున్నసర్వప్రతిపాదనలయొక్క—గాని యధ్యా ములయొక్క—గాని సందర్భము లెట్లు కూడునో యావిషయమును స్పష్టముగ నిరూ

---

* ఈవ్యాఖ్యానకారునిపేరు [illegible] చిరకాలముక్రింద [illegible] కర్తిఖ్యాత్యాఖ్యానము [illegible] ... [illegible] దుత్తరముగుండ నాకుఁ దెలిపెను; కాని నా [illegible] "[illegible] దొందరలలో నాయుత్తర మెచ్చటనో పడిపోయినది. ఇంకను కున్నవ్యవహారపుఁ [illegible] గనుపడ లేదు.

† శ్రీకృష్ణానందస్వామి రచించిన గీతారహస్యము, గీతాధర్మప్రకాశము, గీతార్థపరామర్శము, గీతాసారోద్ధారము, ననునాల్గుగ్రంథములఁ జేర్చి యొకసంపు టముగనే రాజకోట యనుపట్టణమున ముద్రిత మైనది.

పించుటకుఁ బ్రయత్నము చేసినవారు కారు. అట్లు ప్రయత్నము చేయకపోవుటయే కాక, విపరీతముగా "ఈని ప్రతిపాదన కష్టసాధ్య" మని సైతము 'డాయసన్' అను పండితుఁడు వ్రాసియున్నాఁడు.* కావున గీతలఁ బరీక్షించి దానిలో నుండు విషయమును నిరూపించుటయే యీగీతారహస్యమను గ్రంథముయొక్క ముఖ్యోద్దేశము. కాని యిట్లు చేయుటకుఁ బూర్వము గీతాప్రారంభమునఁ బరస్పరవిరుద్ధము లగు నీతిధర్మములనడుమఁ జిక్కినయర్జునునిసంకటస్వరూపము స్పష్టపఱుచుట యావశ్యకము. ఇంతమాత్రముననే గీతలయందుండు విషయమర్మము వాచకులకుఁ బూర్తిగ గోచరముగా నేరదు. కావునఁ గర్మాకర్మల వివేచనయందలి సంకట మెట్లుండునో యదియు, "ఈకార్య మొనర్తునా? యాకార్య మొనర్తునా?" యని సందేహపడి యనేకప్రసంగములలోఁ జిక్కుపడినమనుష్యుఁ డెట్లుకర్తవ్యమూఢుఁడగునో (అనఁగా: దిక్కుఁదోఁపక యుండునో) యదియు, ననునీవిషయములు బాగుగఁ దెలియుటకై శాస్త్రములలోను నంతకంటె యధికముగ మహాభారతములోను నున్న యిట్టి ప్రసంగములలోని యనేకము లగునుదాహరణములచే నిప్పుడు ముందుగ విచారింతము.

ఇది విషయప్రవేశమను ప్రథమప్రకరణము.

---

* Prof. Deussen's Philosophy of the Upanishads P. 362-(English Translation, 1906.)

ద్వితీయప్రకరణము.

కర్మజిజ్ఞాస.

"శ్లో. కిం కర్మ కి మకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః." *

[గీ. ౪—౧౬]

భగవద్గీతాప్రారంభమునఁ బరస్పరవిరుద్ధములగు రెండుధర్మములలోఁ జిక్కు పడుటచే కర్తవ్యమూఢుఁ డగునట్టియను సంభవించినప్రసంగ మింతయును నూతనము కానేరదు. సన్యసించి జగద్గోష్ఠి నదలి యరణ్యములలో నుండువానియొక్కయు, లేక, అశక్తిచే జగత్తులోనియనేకము లగు నన్యాయములఁ [illegible] మౌనమున సహించు నట్టియుదరంభరులయొక్కయు సంగతియు వేఱుకాని, ప్రపంచగోష్ఠిలో గొప్పవాఁడును నిర్వాహకుఁడునై సంసారమందలిస్వకర్తవ్యమును ధర్మానుసారముగను నీత్యను సారముగను జేయవలసినవానికిట్టిసందర్భము (స్థితు) లనేకసమయముల సంభవించు చునే యుండును. అర్జునునకుఁ గర్తవ్యజిజ్ఞాసయు మోహమును యుద్ధారంభమునఁ గలిగెను. ఆమోహమే తుదకు యుద్ధమున మృతులగుబంధువులకు శ్రాద్ధములు చేయ వలసివచ్చినప్పుడు ధర్మరాజునకు సైతము కలిగెను. అట్టివానిమోహమును శాంతింపఁ జేయుటకు శాంతిపర్వము చెప్పఁబడియె. కర్మాకర్మసంశయమున, వేయేల? యిట్టి ప్రసంగము లెచ్చోట నున్నవో వెదకి కాని కల్పించికాని యీవిషయములపై గొప్ప గొప్పకవీశ్వరులచే సరసకావ్యములు నుత్తమనాటకములును రచింపఁబడినవి. ఉదా హరణార్థమై ప్రసిద్ధుఁడు నాంగ్లేయభాషలో ననేకనాటకకారుఁ డగు "షేక్స్పీ యరు" యొక్క "హామ్లెట్" అనునాటకమును గ్రహింతము. డెన్మార్కుదేశ మునఁ బూర్వకాలమున 'హామ్లెట' నురాజపుత్త్రుఁ డొకఁ డుండెను. వానిపిన తండ్రి, రాజును దనయన్నయు నైన 'హామ్లెట్' తండ్రిని జంపి, 'హామ్లెట్' త ల్లితో మైత్రి సంపాదించుకొని సింహాసనము సైతము నాక్రమించుకొనెను.

---

* "కర్మ యననేమి? అకర్మ యననేమి? యనువిషయమునఁ బండితులు సైతము పొరపడుదురు." అని శ్లోకార్థము. ఇచట అకర్మశబ్దమునకు కర్మాభావము, లేక తప్పు పని యని యర్థము చేసికొనవలయును. ఈశ్లోకవ్యాఖ్యానముఁ జూడుఁడు.

పాపి యగుపినతండ్రిం జంపి, పుత్త్రధర్మానుసారముగఁ బితౄణమునుండి ముక్తుఁడు గావలసినవాఁడా? లేక, కేవలము పినతండ్రియుఁ, దండ్రికిఁ బిమ్మట నతనితో సమానముగఁ బూజనీయుఁడును, సింహాసనారూఢుఁడు నను కారణముచే 'హామ్లెట్టు' ఊరకుండవలసినవాఁడా? ఇట్టి మోహములోఁ బడి, కలఁతఁ జెందినమనంబు గల్గినవాఁడును దరుణవయస్కుఁడునగు 'హామ్లెట్టు'న కెట్టియవస్థ సంప్రాప్తమైనదో కనుఁడు. ఆతరుణమున శ్రీకృష్ణునివంటి యోగ్యుఁడును మార్గదర్శకుఁడు సంరక్షకుఁడు నగు పురుషుఁ డాలోచన చెప్పుటకు లేకపోవుటచే, 'హామ్లెట్' వెఱ్ఱియెత్తి బ్రతుకవలసినవాఁడా? చావవలసినవాఁడా? ఈయవస్థలోఁ గర్తవ్యతావిచారముతో, పాపము హామ్లెట్టున కెటుల తుదకు మరణము సంభవించెనో యాచిత్ర మీనాటకమున నధికముగఁ జమత్కరింపఁబడినది. మఱియు 'కోరియలానెస' అను మఱియొక నాటకములో సైత మిటులే 'షేక్స్పియరు' మఱియొక ప్రసంగము వర్ణించియున్నాఁడు. శూరుఁడును రోమకదేశపువాఁడు నగు 'కోరియలానెస్' అనువాఁడు తన్ను రోమకపురవాసు లాయూరినుండి వెడలఁగొట్టుటచే నతఁడు రోమకదేశపుశత్రువులపక్షపువాఁ డైనదియే కాక వారిగుట్టును రోమకపురవాసుల కెన్నటికిని జెప్పనని వారి నమ్మకమునకై ప్రతిజ్ఞఁ జేసెను. పిమ్మటఁ గొంతకాలమున కీశత్రుసహాయముచే రోమకజనులపై దండెత్తి దేశముల జయించుచు రోమకపట్టణసింహద్వారమునందే రోమనులశత్రుసైన్యముల నిలిపెను. అప్పుడు రోమకపురమున నున్న స్త్రీలందఱును 'కోరియలానెస్' భార్యను, తల్లిని ముందుంచుకొనివచ్చి మాతృభూమివిషయమున నతనికిఁ గర్తవ్యము నుపదేశించిరి. పిమ్మట రోమకపురజనుల శత్రువులకిచ్చిన యభయవచనము నా 'కోరియలానెస్' తనే యతిక్రమించి ప్రవర్తింపవలసి వచ్చెను. కర్తవ్యాకర్తవ్యమోహమునఁ బడుట కిట్టియితరోదాహరణము లెన్నియో ప్రాచీనములైనవి జగత్తున నితిహాసగ్రంథములలో నున్నవి; కాని యింతదూరము మనము పరుగిడ నవసరము లేదు. మనమహాభారత మనుగ్రంథ మిట్టిసందర్భముల కొకగని యనునది యతిశయోక్తి కానేరదు. గ్రంథారంభమున (ఆ.౨) భారతమును వర్ణించుచు వ్యాసులవారు "సూక్ష్మార్థం న్యాయయుక్తం" "అనేకసమయాన్వితమ్" అని మహాభారతమునకు విశేషణములఁ జెప్పి, యీగ్రంథములో సర్వధర్మశాస్త్రములు నర్థశాస్త్రములు మోక్షశాస్త్రములు సైతము వర్ణితములై యున్నవని చెప్పుటయే కాక, యీవిషయమున "యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి న తత్క్వచిత్" (ఆ.౬౨. ౫౩) "ఇందులో నున్నవిషయములె యితరగ్రంథ

ములలో వర్ణితములైనవి. మఱియు నిచ్చో లేనివిషయము లెచ్చోటను వర్ణితములు కావు" అని యీభారతమాహాత్మ్యమును కొనియాడెను. వేయేల? సంసారమందలి యనేకాపత్ప్రసంగములలోఁ బ్రాచీను లగుమహాపురుషు లేయేవిధముగఁ బ్రవర్తించిరో యావిషయముల నియాఖ్యానము సులభముగ సామాన్యజనులకు బోధించునదగుటచే, భారతము మహాభారతమయ్యెను. కేవలము 'భారతయుద్ధ' మని యైనను, 'పాండవవిజయ' మని యైనను పేరుగల యితిహాసమును వర్ణించుటయే యైన నష్టాదశపర్వములు చెప్పునంతటియావశ్యకత యుండకయే పోవును.

"శ్రీకృష్ణార్జునసంవాదమును వదలినచో మన కీ మహాచర్చవలన లాభ మేమి? మన్వాదిస్మృతికర్తలు తమతమస్మృతులలో మానవు లెటుల సంసారమునఁ బ్రవర్తింపవలసినదియు, ఆసందర్భమున స్పష్టముగు నియమములను వ్రాయలేదా? "హింసను వధను చేయరాదు. నీతితోఁ బ్రవర్తింపవలెను. సత్యమాడవలెను. వృద్ధులను గురువులకు సమ్మాన మొనర్పవలెను. చౌర్యవ్యభిచారములు చేయరాదు;" ఇత్యాదు లగుసర్వసామాన్యనియమములు సర్వధర్మములలోను విధింపఁబడినవానిని జూచిన యెడల మరల నియల్లరిలోఁ బడుట కేమి కారణము?" అని కొంద ఱడుగుదురు; కాని విపరీతముగ నిటుల సైతము విచారింపఁబడినది. ఆయంశ మేమన:—జగత్తునసర్వ జనులు నెంతపర్యంత మీనియమము ననుసరించి ప్రవర్తింపరో, యంతపర్యంత మీ పామరజనులవలలోఁ బడి సజ్జనుఁడు తనసద్వర్తనము వదలక యుండవలయునా? లేక, వారిప్రతిక్రియనిమిత్తమై యెట్టివానియెడ్ల నట్లు ప్రవర్తించి తన్ను రక్షించు కొనవలయునా? ఇంతియకాక, యీసామాన్యనియమములు నిత్యములుఁ బ్రమాణము లని యంగీకరించినను, కర్తయగుపురుషున కనేకపర్యాయములు నీసామాన్యనియమ ములలో రెండుమూఁడు నియమము లొకసమయమున ప్రాప్తము లగుచున్నవి. మఱియుఁ గర్తయగుపురుషుఁడు "ఇది చేయుదునా? అది చేయుదునా?" యనువివే చనలోఁబడి వచ్చివాఁడగుచున్నాఁడు. అర్జునునకు సంప్రాప్తించిన ప్రసంగము వీనిలో నిదే; కాని యర్జునునకే కాక యితరు లగుగొప్పవారికి నిట్టిసందిగ్ధావస్థ యేల వచ్చునో యాసందర్భము మహాభారతములో ననేకస్థలములలో సమూలముగ విమర్శితమై యున్నది. ఉదాహరణ మేమన,:—మనువుచే సర్వవర్ణములకు సామాన్య మని చెప్పఁబడిన "అహింసా సత్య మస్తేయం శౌచ మింద్రియనిగ్రహః" (మను. ౧౦. ౬౩) అహింస, సత్యము, అస్తేయము, మనోవాక్కాయములశుద్ధతయు, నింద్రియ నిగ్రహము ననునవియైనసనాతననీతిధర్మములలో నహింసయొక్క విషయమే

మనము గ్రహింతము. "అహింసా పరమో ధర్మః" (మ.భా. ఆ. ౧౧. ౧౩) ఈ తత్త్వము మనవైదికధర్మములలోనే కాక యితరులసర్వధర్మములలోను ముఖ్యముగఁ బరిగణింపఁబడియున్నది. బుద్ధక్రీస్తుధర్మగ్రంథములలో నున్నయాజ్ఞలలో "హింస చేయకుము" అనునీయాజ్ఞ మనుస్మృతియందువలెనే యగ్రగణ్యమైనది. హింస యనఁగా: కేవలము జీవమును దీయుటయే కానేరదు. ఇతరప్రాణియొక్క మనసునకైనను శరీరమునకైనను నుపద్రవముఁజేయుటవైనను హింసయే! హింస యన: సచేతన మగుప్రాణికి నేవిధ మగు పీడకలిగింపక పోవుటయే; పితృవధ, మాతృవధ, మనుష్యవధ మొదలగునవి హింసలలో ఘోరము లై యున్నవి. కావున జగత్తులోని సర్వమతసంప్రదాయములలో నీయహింసాధర్మము సర్వధర్మముల లోను శ్రేష్ఠ మైన దని యంగీకరింపఁబడినది. ఐనను ప్రకృతము తెలిసికొనవలసిన విషయ మే మన,:—మనప్రాణము దీయుటకైనను, భార్య, కొమార్తె వీరిని బలాత్కారపఱచుటకైనను, మనయింటికి నిప్పంటించుటకైనను, మన స్థిరచరాత్మక సర్వధనహరణమునకైనను, నెవఁడైనదుష్టుఁడు కత్తి చేఁబూని సన్నద్ధుఁడు కాఁగా, సమీపమున రక్షకవాఁడు లేనప్పుడిట్టియాతతాయిని "అహింసా పరమో ధర్మః" అని చెప్పి కన్నులు మూసికొని యుపేక్షింపవలయునా? లేక యాదుష్టుని సామోపాయములచేతను, లేక, విననియెడల దండోపాయముల చేతను యథాశక్తిగ శాసింపవలయునా?

"శ్లో. గురుం వా బాలవృద్ధౌ వా బ్రాహ్మణం వా బహుశ్రుతమ్,
ఆతతాయిన మాయాంతం హన్యా దే వావిచారయన్."

(మను. ౮. ౩౫౦)

ఇటువంటియాతతాయి (దుష్టుఁడు)గురువుగాని, వృద్ధుఁడుగాని, బాలుఁడుగాని విద్వాంసుఁడగు బ్రాహ్మణుఁడుగాని యైనను నీవిషయముల విచారింపకయే నిశ్శంకముగ వానిఁ జంపి తీరవలయును; కారణ మేమన:—ఇట్టిసమయములలో హింసాసంబంధ మగుపాపము హింసకునికిఁ దగులదు. ఆతతాయి తనయధర్మము చేతనే చంపఁబడుచున్నాఁడు. అని మనుస్మృతికర్త చెప్పుచున్నాఁడు. మనువు చేతనేకాక యితరులగునవీనదండశాస్త్రకర్తల నీతిననుసరించి సైతె మాత్మసంరక్షణ మనుహక్కునకు గొప్పగౌరవ మంగీకరింపఁబడినది. ఇట్టిసందర్భములలో నహింసకంటె నాత్మసంరక్షణయోగ్యతయే యధికముగ నంగీకరింపఁబడినది. భ్రూణహత్య (గర్భస్థశిశుహత్య) యందఱచే నతిగర్హ్యముగ నెన్నఁబడినది; కాని తల్లికి హాని

కలుగునెడ నాగర్భస్థశిశువును మాత్రము నతికి పొఱవేయ నక్కఱ లేదా? యజ్ఞములో నున్న పశువధ వేదముచేతనే ప్రశస్తమని యంగీకరింపఁబడినది. (మను. ౫. ౩౧) అయినను పిష్టపశువును జేసి యదియు నొకానొకసమయమున నెఱవేర్పుటకు సాధ్య మగును.(మ.భా.శాం. ౩౩౭; అను. ౧౧౫.౫౬.) కాని వాయువులో, ఫలములలో, జలము మొదలగువస్తువులలో నిండి యత్యల్పము లగు నేకజీవములను జంపకుండ మనుష్యుఁ డెట్లు ప్రవర్తింపఁగలఁడు?. మహాభారతములో—

శ్లో. "సూక్ష్మయోనీని భూతాని తర్కగమ్యాని కానిచిత్
పక్ష్మణోఽపి నిపాతేన యేషాం స్యాత్ స్కంధపర్యయః."

(మ. భా. శాం. ౧౫. ౨౬.

"కన్నులకుఁ గనఁబడక పోయినను, వేని (యేజంతువుల) యస్తిత్వము తర్కముచేఁ దెలిసికొనఁబడునో యట్టిసూక్ష్మజంతువు లీజగమున నిండియున్నవి. అనఁగా: మనము మనకంటిరెప్పలను గదల్చినమాత్రముననే యీజీవములహస్తపాదాదులు విఱిగి క్రిందఁబడును." "ఇటులుండ హింసఁ జేయను, హింసఁ జేయనని నోట నన్నమాత్రమున నేమిప్రయోజనము?" అని యర్జునుఁడు చెప్పుచున్నాఁడు.ఈసారాసారమునే విచారణఁ జేసి యనుశాసనపర్వములో(అను. ౧౧౬)మృగయావిషయమును సమర్థించినారు.అరణ్యపర్వములో నున్న కథ యేమనఁగా:—కోపమున నొకపతివ్రతను భస్మము చేయుట కుద్యుక్తుఁ డైన బ్రాహ్మణునిప్రయత్నము నిష్ఫలము కాఁగా,నాబ్రాహ్మణుఁ డాపతివ్రతను శరణు వేఁడెను.పిమ్మట సత్యమగు ధర్మరహస్యమును తెలిసికొనుటకు నాబ్రాహ్మణు నొకానొకవ్యాధునిదగ్గ కాపతివ్రత పంపెను. ఆవ్యాధుఁడు మాంసవిక్రేతయయ్యు నత్యధిక మగుమాతృపితృభక్తి గలవాఁడై యుండెను. ఈవ్యాధునివ్యాపారమును జూచినయీబ్రాహ్మణున కత్యంత విస్మయమును, ఖేదమును గల్గెను. అప్పు డావ్యాధుఁడు బ్రాహ్మణునకు నిజమగు తత్త్వమును జెప్పి నమ్మకము కల్గునటుల చేసెను. జగత్తున నెవ రెవరిని దినుట లేదు? "జీవో జీవస్య జీవనం" (భాగ. ౧. ౧౩. ౪౬) ఈవ్యవహార మెల్లప్పుడును జరుగుచునే యున్నది.కావున నాపత్కాలమం దైన "ప్రాణ స్యాన్న మిదం సర్వం" (మను. ౫—౨౮;మహాభా. శాం. ౧౫. ౨౧) అనిస్మృతికారులచేత నే కాక యుపనిషత్తులలోసైతము స్పష్టముగఁ జెప్పఁబడినది. (వే. సూ. ౩. ४.౨౮; ఛాం. ౫.౨.౧; బృ-౬.౧-౧४). అందఱుచేతను హింస వదలి వేయఁబడినయెడల క్షాత్రధర్మముమాత్ర మెటుల నిలుచును? క్షాత్రధర్మము నశించినయెడఁ బ్రజలకు

రక్షకుఁడెవఁడు? ప్రతిమనుజుఁడు తనకంటె బలహీనుఁడగువాని నెల్లఁ బట్టి హింసించుట సంభవించును. సారాంశ మేమన:—నీతియొక్క సామాన్యనియమముల వలనఁ గొన్ని సమయములలో తప్పక కార్యనిర్వాహము గాకపోవుచున్నది. కావున నీతిశాస్త్రములో ముఖ్య మని చెప్పఁబడినయహింసయొక్క నియమములయందు సైతము కర్తవ్యాకర్తవ్యములతారతమ్యవిచారము లేకపోలేదు.

అహింసాధర్మము ననుసరించియే, క్షమ, శాంతి, దయ యనునీగుణములు శాస్త్రములోఁ జెప్పఁబడినవి; కాని యీశాంతి యన్ని సందర్భముల నెటుల నడచును?. శాంతముగ నుండువానిభార్యాపుత్త్రాదుల సైతము నితరులు వానియెట్టయెదుటనే యపహరించుకొనిపోకుండ నుండ రనునీకారణమును ముందునిరూపించి, పిమ్మట ప్రహ్లాదుఁడు తనమునిమనుమఁ డగుబలికి మహాభారతమున—

శ్లో. "న శ్రేయ స్సతతం తేజో న నిత్యం శ్రేయసీ క్షమా
....
తస్మా న్నిత్యం క్షమా తాత! పండితై రపవాదితా."

(వన. ౨౮. ౬-౮)

"సర్వదా క్షమయు, సర్వదా తైక్ష్ణ్యమును శ్రేయస్కరము గానేరదు. నాయనా! యీకారణముననే పండితులు క్షమ కపవాదమును జెప్పియున్నారు." అని చెప్పెను. పిమ్మట క్షమయే యోగ్య మను ప్రసంగములలోఁ గొన్ని ప్రసంగములు ప్రహ్లాదునిచే వర్ణితము లైనవి. అయిన నీ ప్రసంగముల నెట్లు తెలిసికొనవలయునో యాతత్త్వమును బ్రహ్లాదుఁడు చెప్పలేదు. కాని ప్రసంగమును దెలిసికొనక యీయపవాదము నెవఁడైన నుపయోగించిన, వాఁడే దుర్వర్తన గలవాఁడుగ నుండును. కావుననే యీప్రసంగము నెటుల నెఱుంగవలయునో యాతత్త్వము నెఱుంగుటయే యత్యంత మహత్త్వకారణముగ నున్నది.

జగత్తున సర్వదేశములలో సర్వధర్మములలో నాబాలవృద్ధముగ స్త్రీపురుషుల కన్నిటికంటె మాన్యముఁ బ్రమాణము నగురెండవతత్త్వము 'సత్యము.' దానిమహత్త్వ మెంతని వర్ణింతుము? సృష్టిలోఁ బ్రప్రథమమున "ఋతము" "సత్యము" నుత్పన్నము లైన వనియు, నాసత్యముచేతనే యాకాశము, పృథ్వి, వాయువు మొదలగు పంచభూతములును వ్యాపించి ధరింపఁబడినవనియు వేదములలోనే సత్యముయొక్కమహత్త్వము స్తుతింపఁబడినది. "ఋతంచ సత్యం చాభీద్ధా త్తప

సోఽధ్యజాయత." (ఋ.౧౦.౧౯౦.౧) "సత్యే నోత్తభితా భూమిః." (ఋ. ౧౦. ౮౫. ౧) ఇత్యాదిమంత్రములంజూడుము. "ఉండునది." అనఁగా "సదా నాస్తిత్వమును బొందునది కాదు," లేక, "త్రికాలములయందున బాధితముగ నుండునది." అని సత్యశబ్దముయొక్క ధాత్వర్థము. కావుననే "సత్యాత్ పరతా నాఽస్తి ధర్మః, సత్యమేవ పరబ్రహ్మ" "సత్యముకన్న వేఱగుధర్మము లేదు. సత్యమే పరబ్రహ్మస్వరూపము." అని సత్యముయొక్క యథార్థమహత్త్వము వర్ణితము. "నాస్తి సత్యాత్పరో ధర్మః" (శాం. ౧౬౨. ౨౪). ఈవచనము మహాభారతములో ననేకస్థలముల వచ్చియున్నది. ఇంతియకాక—

శ్లో. "అశ్వమేధసహస్రం చ సత్యం చ తులయా ధృతమ్
అశ్వమేధసహస్రాద్ధి సత్యమేవ విశిష్యతే."

(ఆ. ౭౪. ౧౦౨)

"వేయియశ్వమేధములను సత్యమును త్రాసున నుంచి తూచఁగ, సత్యమే యెక్కువ బరువగును" అనియును సామాన్యసత్యసంబంధమునఁ జెప్పఁబడినది. సత్యమాడుట యనుసంబంధమున మనువు—

శ్లో. "వాచ్యర్థా నియతాః సర్వే వాఙ్మూలా వాగ్వినిస్సృతాః
తాం తు యః స్తేనయేద్వాచం స సర్వస్తేయకృన్నరః."

(మను. ౪. ౨౫౬.)

"మనుష్యమాత్రుని సర్వవ్యవహారములు వాక్కుచే నడచుచున్నవి. ఒకని యూహ మఱియొకని కెఱుకపఱచుటకు శబ్దమువంటి ముఖ్యసాధన మింకొకటి కానేరదు. సర్వవ్యవహారములకు నాశ్రయభూతమగు నివాగ్మూలము నెవఁడు కొంచె మతిక్రమించునో (వాక్కును ప్రతారణచేయువాఁడగునో), వాఁడు సమస్తవిషయముల నొక్క పర్యాయమే మ్రుచ్చిలినవాఁడను" అని సవిశేషముగఁ జెప్పుచున్నాఁడు. కావుననే మనువు— "సత్యపూతాం వదేద్వాచమ్" (మను. ౬-౪౬) "ఏవిషయమును మాటలాడవలయునో దానిని సత్యముచే పవిత్రమొనర్చి మాటలాడుము" అని చెప్పెను. ఉపనిషత్తులలో సైతము—'సత్యంవద, ధర్మం చర" (తై. ౧.౧౧.౧) అని యితరధర్మములకంటె సత్యమునకే యగ్రస్థాన మియ్యఁబడుటచే, శరపంజరమువిూదఁ బడియున్న భీష్మాచార్యులవారిచే, శాంత్యానుశాసనికపర్వములలో సైతము యుధిష్ఠిరునకును సర్వధర్మముల నుపదేశించిన

భీష్ముల వారు తమప్రాణములను వదలుటకు పూర్వము—"సత్యేషు యతితవ్యం వ స్సత్యం హి పరమం బలమ్." (మ. భా. అను. ౧౬౭. ౫౦) అని, సర్వధర్మముల సారమని సర్వోపదేశములతుద నొకసత్యమే పరిపాలింపఁబడవలయునని చెప్పఁబడినది. బౌద్ధధర్మములలోను, క్రైస్తవధర్మములలోను నీ నియమానువాదమే చేయఁబడినటుల స్పష్టమగుచున్నది.

ఇటు లన్నిమతసిద్ధాన్తముల నుండి సిద్ధమైనదియు, స్థిరకాలస్థాయియు నగు సత్యమున కెట్టియపవాదముండదు నని యేరికైన స్వప్నమునన్నైనఁ దోఁచియుండునా? కాని, దుష్టులచే నిండియున్న యీప్రపంచమునఁ బ్రదుకుట మిక్కిలికష్టముగనున్నది. కావున తెలియవలసినవిషయము ప్రకృతమున నేమనఁగా:—ఎవరైనను ఘాతుకునిచేతులలోనుండి తప్పించుకొని దాగికొనుటకు పారిపోవుచు మనకు కనఁబడిన వెంటనె వెనుకనుండి వానిఁ జంపుటకుఁ జేతికరవాలముతో వెంబడించి వచ్చునాఘాతుకుఁడు "ఇప్పు డిటు పరువెత్తుకొని వచ్చినమనుజుఁ డేవైపున పోయెను?" అని మనల విచారించినా, మన మేమిసమాధానముఁ జెప్పవలయును? సత్యముచెప్పుదమా? పాపమా నిరపరాధప్రాణముల నసత్యమాడి రక్షింపవలెనా? ఇటు లేల యడుగవలయు ననిన, నిరపరాధి యగు ప్రాణియొక్కహింసను తప్పించుటయు సత్య మంత మహత్త్వముగలిగిన ధర్మమే శ్లో. "నాపృష్టఃకస్యచి ద్బ్రూయా న్నచాన్యాయేన పృచ్ఛతః." "అడుగనిదే యెవరితోను మాటలాడఁ గూడదు. మఱియు నన్యాయముగ ప్రశ్నఁజేసి విచారించినను సమాధానమియ్యరాదు."(మను. ౨. ౧౧౦; మ. భా. శాం. ౨౮౭. ౩౪) "జానన్నపి హి మేధావీ జడవ ల్లోక ఆచరేత్" "ఆవిషయము తెలిసినను పిచ్చివానివలె హూఁహూఁయనుచుఁ గాలక్షేపముఁ జేయవలయును." అని మనువు చెప్పుచున్నాఁడు. సరియే బాగుగనే యున్నది! హూఁహూఁ యని ధ్వనిచేయుట మాత్ర మసత్యమాడుట కాదా? "న వ్యాజేన చరే ద్ధర్మం" (మ. భా. ఆది. ౨౧౫. ౩౪) "మోసముఁజేసి నీతెలివితేటలను ధర్మమున నుపయోగింపకుము. ధర్మమును వంచన చేయరాదు. గాన నీవే వంచింపఁబడుదువు" అని భారతములోనే యనేకప్రదేశములలోఁ జెప్పఁబడియున్నది; కాని హూఁహూఁ యని కాలక్షేపముఁ జేయుటకు సైతము వీలులేనియెడల నేమిచేయవలయును? చోరుఁడు శస్త్రపాణియై ఱొమ్ముపై నెక్కి "నీద్రవ్య మెక్కడ నున్న?"దని యడుగ, సమాధానముఁ జెప్పనియెడల ప్రాణహాని యగునపు డేమి చెప్పవలయును? సకలధర్మరహస్యముల నెఱింగిన శ్రీకృష్ణభగవానుఁడు పూర్వోక్త

మైనఘాతుకుని విషయోదాహరణ మిచ్చి కర్ణపర్వములో నర్జునునకును, (కర్ణ. ౬౯. ౬౧) భీష్ములవారు శాంతిపర్వములోని సత్యానృతాధ్యాయమున యుధిష్ఠిరునకును

శ్లో. "అకూజనేన చే న్మోక్షో నావకూజేః కథంచన
అవశ్యం కూజితవ్యే వా శంకేరన్ వాఽ ప్యకూజనాత్
శ్రేయ స్తత్రానృతం వక్తుం సత్యా దితి విచారితమ్".
(మ. భా. శాం. ౧౦౯. ౧౫-౧౬)

"మాటలాడకుండఁగనే వదలించుకొనుట శక్యమైనపక్షమున నేమైనను సరే! మాట లాడ కూడదు; మాటలాడ వలసినదియే యావశ్యక మైనపక్షమునను, మాట లాడక పోయిన నితరులకు సందేహము కలుగుట సంభవించుపక్షమునను, అప్పుడు సత్యమాడుటకంటె నసత్యమాడుటయే మేలైనది." అని చెప్పి విచారణచేసి నిశ్చయించిరి. కారణ మేమన:—సత్యధర్మము కేవలశబ్దోచ్చారణమాత్రముతో సమాప్తము కానేరదు. కావున, ఏ వాగ్వ్యవహారముచే సమస్తజనులకుఁ గల్యాణ మగునో, యావాగ్వ్యవహారము కేవలశబ్దోచ్చారణముచేత యనర్థమైనంతమాత్రమున నింద్యమనుటకు సాధ్యము కాదు. దేనిచే సమస్తజనులకు హానికలుగునో యది సత్యము గాని, యహింస గాని కానేరదు.

శ్లో. "సత్యస్య వచనం శ్రేయ స్సత్యా దపి హితం వదేత్
య ద్భూతహిత మత్యంత మేత త్సత్యం మతం మమ."
(మ.భా. శాం. ౩౨౯. ౧౩; ౨౮౭. ౧౯)

"నిజ మాడుట ప్రశస్తము. సత్యముకంటె సర్వభూతహిత మైనమాట లాడుట ప్రశస్త మైనది. ఏలయన : దేనివలన సర్వభూతములకు నత్యంతహిత మగునో యదియే సత్య మని నాయభిప్రాయము" అని శాంతిపర్వమునఁ, దనకు సనత్కుమారులవారు చెప్పినటుల, నారదులు శ్రీశుకునకుఁ జెప్పినారు. "యద్భూతహితం" అనుపదమును జూడఁగ, నాధునికు లగు నాంగ్లేయోపయుక్తవాదుల స్మరణ కలుగుటచే నీవచన మెవనిచేతనో ప్రక్షిప్తముగ వ్రాయఁబడిన దేమో యను శంక నక్కఱలేదు. ఈవచనము మహాభారతమున నరణ్యపర్వాంతర్గత బ్రాహ్మణవ్యాధ సంవాదమున సైతము రెండుమూఁడు పర్యాయములు వచ్చినది. అందొకచో— శ్లో. "అహింసా సత్యవచనం సర్వభూతహితం పరం" (వన. ౨౦౬. ౭౩)అనియు, మఱియొకచోట— శ్లో. "య ద్భూతహిత మత్యంతం త త్సత్య మితి ధారణా"

(వన. ౨౦౭.౪)అనియుఁ గొంతపాఠభేదముగనున్నది. సత్యప్రతిజ్ఞుఁ డగుయుధిష్ఠిరుఁడు ద్రోణునకు "నరో వా కుంజరో వా" యని యుత్తర మిచ్చి వ్యామోహమును గలిగించుట కింతకంటె వేఱు కారణ మేదియులేదు. కావున నిట్టి యితరవిషయముల సైతమీన్యాయమే సంబంధించియుండును. హత్యఁజేసినమనుష్యునిజీవము నసత్యమాడి రక్షింపవలయు నని మనశాస్త్రములు వచింపవు. కారణ మేమన:—శాస్త్రములలో హత్యఁజేసినమనుష్యునకు దేహాంతప్రాయశ్చిత్త మైనను,వధయైనను జెప్పఁబడియుండుటచే నట్టివాఁడు శిక్షణీయుఁడుగను వధ్యుఁడుగను నగును. ఈవిషయమున నైనను,నింక నిట్టియితరప్రసంగములలో నైనను, నబద్ధపుసాక్ష్య మిచ్చు మానవునికిఁ బూర్వ మేడుతరముల పితరులును,ఇంక నంతకన్నఁబూర్వులును, అతఁడును తప్పక నరకమును బొందుదు రని శాస్త్రకారులును వచించి యున్నారు. (మను.౮. ౮౯-౯౯; మ. భా. ఆ. ౭.౩) కాని పైఁ జెప్పఁబడిన కర్ణపర్వములోని ఘాతుకునిప్రశ్నయందునవలె మనము సత్యము వచించినచో, నిరపరాధి యగుమానవుని ప్రాణము నిష్కారణముగఁ బోవుసంతేసమయము వచ్చె నేని యేమిచేయుదుము? 'గ్రీ'నను పేరు గలయొకయింగ్లీషు గ్రంథకర్త "నీతిశాస్త్ర పోద్ఘాత" మనుతనగ్రంథమున నిట్టి ప్రసంగములలో నీతిశాస్త్రము నోరు మూసుకొనియూరుకుండు నని వ్రాసినాఁడు; మనువు, యాజ్ఞవల్క్యులు నిట్టిప్రసంగములను సత్యాపవాదములలోఁ బరిగణింతురనుట సత్యమే. అయిన నట్లు చేయుటసైతము వారిమతమున సామాన్యముగ గౌణమై యుండుటచే, శ్లో. "తత్పావనాయ నిర్వాప్య శ్చరు స్సారస్వతో ద్విజైః." (యాజ్ఞ. ౨. ౮౩; మను ౮. ౧౦౪-౧౦౬) అని తుదకాతనికిఁ బ్రాయశ్చిత్తము విధింపఁబడినది. అహింసాపవాదమునుగుఱించి యాశ్చర్యపడక పోయినను కొంతమందిగొప్పయాంగ్లేయులు సత్యవిషయమున మనధర్మశాస్త్రకారులకుఁ బేర్లు పెట్టుటకు, (నాక్షేపించుటకు) ప్రయత్నించినారు.కావుననే ప్రమాణభూతు లగుక్రైస్తవధర్మోపదేశకులును, నీతిశాస్త్రగ్రంథకర్తలగు నాంగ్లేయులును నీవిషయమున వచించుదాని నిచ్చోఁ జెప్పుచున్నాను. "నాయసత్యసంభాషణచేఁ బ్రభువుసత్యమహిమ యధికమై వృద్ధిఁ బొందెనేని (అనఁగా: క్రైస్తవధర్మమున కధికప్రచారము కలిగెనేని) దానివలన నేనెటుల పాపి నగుదును?" (రోమ. ౩.౭) అని క్రీస్తుశిష్యుఁ డగు 'పౌల్' అనువానినోటనుండి వచ్చినసంభాషణ బైబిలుతొమ్మిదవయాజ్ఞలో (కరారులో) కనఁబడుచున్నది. ప్రాచీనక్రైస్తవధర్మోపదేశకు లెన్నిపర్యాయము లిటు లాచరించుచు వచ్చిరో యాసంగతి క్రైస్తవధర్మేతిహాసకారుఁ డగు "మిల్మ" ననువానిచేఁ జెప్పఁబడినది. ఎవరి నైనఁ

పీడించి యైనను, నిర్బంధించి యైనను బ్రవర్తించుట న్యాయ్యమని తలంచువారు వర్తమానకాలికు లగుపాశ్చాత్యనీతిశాస్త్రజ్ఞులలో సామాన్యముగ లేరని చెప్ప వచ్చును. అయినను సత్యధర్మము నిరపవాదమని వారును జెప్పరు. ఉదాహరణార్థము, "సిజ్విక్" అను పండితుని నీతిశాస్త్రగ్రంథము ప్రస్తుతపాఠశాలలలోఁ జదివింపఁబడుచున్నది గావున దానినే తీసికొందము. సిజ్విక్కు, కర్మాకర్మముల సంశయస్థలమున "సెక్కువజనుల కెక్కువసుఖ" మనునీతత్త్వముయొక్క యాధారముచే నీతినిర్ణయముఁ జేయుచు నీమార్గము ననుసరించి తుదకు నిట్టిప్రసంగములలోఁ బసిబాలురకును బిచ్చివారికిని నశక్తులకును (సత్యమాడినఁ బ్రకృతికపాయము గల్గువారికి) దమ శత్రువులకును చోరులకును (మాటలాడకపోయిన నిలువఁజాలని వారికి) తన్నుద్దేశించి యన్యాయముగఁ బ్రశ్న చేయువారికిని నుత్తరము చెప్పునప్పుడును, న్యాయవాదులు తమకర్తవ్యమునను, 'నసత్యసంభాషణ చేయుట తప్పు కా" దని నిశ్చయించెను. * మిల్లు తననీతిశాస్త్రగ్రంథమున వీని నపవాదములలోఁ జేర్చెను. † ఈయపవాదములే కాక సిజ్విక్కు తనగ్రంథములో "అందఱును సత్యముగనే నడచు కొనవలయు"నని చెప్పినను, "ఏరాజకీయపురుషునకుఁ దనకార్య స్థానము గుప్తముగ నుంచుకొనవలయునో యాతఁడితరులకును, వ్యాపారులకును, రాజకీయవిషయములలో నియతముగ సత్యమే చెప్పవలయునని నేను చెప్పుటలే" దనిసైతము వ్రాసినాఁడు. ‡ (మూఁడవస్థలములో నిట్టిసంగతియే పాదరీఘటులకును, సిపాయీలకును, జెందియున్న దని సిజ్విక్కు చెప్పియున్నాఁడు.) ఆధిభౌతిక దృష్టిచే నీతిశాస్త్రముయొక్క యూహాపోహలను జేసిన "లెస్లీస్టిఫన్" అను నింగ్లీషుగ్రంథకర్త యిట్టి మఱియొకయుదాహరణ మిచ్చి తుదకు "నామతమును బట్టి యేకార్యపరిణామము నైనను పూర్తిగ విచారించియే దాని నీతిమత్త నిశ్చయింపఁబడవలసినది. అసత్యసంభాషణచే నందఱును కళ్యాణ మగునని నాకు నిశ్చయము కలిగినపక్షమున నసత్యసంభాషణకు నేను భయపడువాఁడను గాను. మఱియు నీనిశ్చయ మిటులే యుండుటయు శక్య మగు నేని యాసమయము

* Sidgwick's *Methods of Ethics*, Book III. Chap. XI § 6. p. 355 (7th Ed.). Also see pp. 315-317 (same Ed.).

† Mill's *Utilitarianism*, Chap. II. pp. 33-34 (15th Ed. Longmans 1907).

‡ Sidgwick's *Methods of Ethics*, Book IV. Chap. III § 7. p. 454 (7th Ed.); and Book II. Chap. V. § 3 p. 169.

నం దసత్యసంభాషణమే కర్తవ్య మని నే ననుకొందు" నని వ్రాసినాఁడు. *నీతిశాస్త్రము నధ్యాత్మదృష్టిచే విచారణ చేయు "గ్రీన్" దొరగా రిటులే యుపన్యసించి "యీసందర్భములలో నీతిశాస్త్రము మానవుల సందేహనివృత్తిఁ జేయనేర" దని స్పష్టముగఁ జెప్పుచున్నారు. మఱియు సామాన్యవిధి యెద్దియైనను విధియే కావున, సదా యావిధిని బరిపాలించుటలో నేమాత్రమైనను మహత్త్వ మున్న దనిచెప్పక, సామాన్యముగ దానిని బరిపాలించుటలో మనకు శ్రేయస్సు కల దని మాత్రమే నీతిశాస్త్రము చెప్పు"నని తుదకు సిద్ధాన్తపఱిచెను. కారణ మేమన:— ఇట్టిసమయములలో మనము, కేవలము నీతిశాస్త్రముల కేవలమూలకములును క్షుద్రములు నైన మనమనోవృత్తులను త్యజించుట కభ్యసించు చుందుము. † నీతిశాస్త్రమును గుఱించి గ్రంథములు వ్రాసిన "బెయిను, హ్యూవెల్," మొదలగునితరాంగ్లేయ పండితులమతము నైతే మిట్టిదే. ‡

పైఁజెప్పఁబడినయింగ్లీషు గ్రంథకర్తలయొక్క మతమును, మనధర్మశాస్త్రకారులచే విధింపఁబడిననియమములను జూచినయెడల "సత్య" విషయమున నధికమగుపట్టుదల కలవా రెవరైనదియు సహజముగ గోచరించును.

శ్లో. "న నర్మయుక్తంవచనం హినస్తి న స్త్రీషు రాజన్! న వివాహకాలే
ప్రాణాత్యయే సర్వధనాపహారే పంచానృతాన్యాహురపాతకాని."
[మ. భా. ఆ. ౮౨. ౧౬]

"హాస్యమునందును, స్త్రీలవిషయమునందును, వివాహకాలమందును, ప్రాణాపాయము సంభవించునపుడును, తనసర్వధన మపహృతమగునపుడును— మొత్తముమీఁద నీయైదువిషయములయందును నసత్యసంభాషణము పాతకము కాదు." ఈవిషయము శాంతిపర్వమునను (శాం. ౧౦౯) మనుస్మృతి (మను. ౮. ౧౧౦) యందును కలదు. ఈతీరున మనశాస్త్రములలోఁ జెప్పఁబడియుండుట సత్యమే; కాని దీని

---

* Leslie Stephen's *Science of Ethics*, Chap. IX § 29. p. 369 (2nd Ed.) "And the certainty might be such a kind as to make me think it a duty to lie."

† Green's *Prolegomena to Ethics*, § 315. p. 379 (5th Cheaper Edition.).

‡ Bain's *Mental and Moral Science*, p. 445. (Ed. 1875); and Whewell's *Elements of Morality*, Book II. Chaps. XIII and XIV. (4th Edition. 1864).

యర్థము, స్త్రీలయొద్దఁ దప్పక యసత్యమాడవలయు ననికానేరదు. సిజ్విక్ దొరగా రేయూహానుమనంబున నిడుకొని బాలోన్మత్తరోగులవిషయముల నపవాదమును జెప్పిరో, యాయూహయే మహాభారతములో నభిప్రేత మైనది. ఐనను పారలౌకికము నాధ్యాత్మికము నైనదృష్టి కలవరింపఁ జేయునింగ్లీషు గ్రంథకర్తలింకను దూరముగఁ బోయి యాలోచించి వ్యాపారులు సైతము స్వలాభార్థ మసత్య మాడినను తప్పులే దనిరి. కాని "మత్తయి" చేఁ జెప్పఁబడినసతిమాత్రము మనశాస్త్రకర్తలచే నెప్పుడు నంగీకరింపఁబడలేదు. సత్యశబ్దోచ్చారణము కేవలవాచికశబ్ద మనియు, సర్వభూతహిత మన వాస్తవికసత్యమనియుఁ జెప్పి, యీరెంటికి విరోధము సంభవించిన యెడల, వ్యవహారదృష్టిచే నపరిహార్యమని యసత్య మాడి నిర్వహించుకొనుట కొన్నిస్థలములందు మనవారిచే నంగీకరింపఁబడినమాట సత్యమే. అయినను సత్యాది నీతిధర్మములు మనవారిమతములో నిత్యము (అనఁగా: సర్వకాలములయందు నేకరీతిగనే యబాధితము)లై యుండుటచే పారలౌకికదృష్టి ననుసరించిన నిది కొంచెమైనను సామాన్యముగఁ బాపముగనే యున్న దని నిశ్చయించి యందుకొఱకుఁ బ్రాయశ్చిత్తమును సైతము విధించిరి. ఈప్రాయశ్చిత్తములు నిరర్థకములని శుద్ధాధిభౌతికశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. ఈప్రాయశ్చిత్తములు విధించినవారియొక్కయు, ఏకారణమున నితరులచే నవి వ్యర్థములని చెప్పఁబడుచున్నవో వారియొక్కయు, దృష్టి యొకరీతిగ నుండకపోవుటచేఁ బూర్వోక్తము లగునీరెండుసత్యాపవాదములను గౌణముగనే యంగీకరింపఁ బడవలయునని సిద్ధాంతము చేయవలసి వచ్చుచున్నది. మఱియు నీయర్థమే యీసంబంధములో నాన్నకథానకములలోఁ బ్రతిపాదింపఁబడినది. ఉదాహరణము:—యుధిష్ఠిరుఁడు "నరో వా కుంజరో వా" యని తనపని కంతరాయజనక మగుప్రసంగమున నొక్కపర్యాయమే యెటులో చెప్పెను. ఈ హేతువుచేతనే యంతకుఁ బూర్వము నేల విడిచి నాలుగంగుళముల యెత్తున నంతరిక్షమున నడచెడియతనిరథము పిదప నితరులరథముల వలెనే నేలమీఁదనే నడచుచుండెను. తుద కాకారణముననే గడియ యైన నరకములో వాసము చేయవలసి వచ్చిన దని మహాభారతములోఁ జెప్పఁబడినది. (ద్రో. ౧౯౧. ౫౭–౫౮; స్వర్గ. ౩. ౧౫) ఇటులే భీష్మవధయుఁ క్షాత్రధర్మప్రమాణముగనే చేయఁబడినది. అయిన శిఖండిని ముందుంచుకొని యుద్ధము చేయుటచే నర్జునునకుఁ దనకుమారుఁ డగు బభ్రువాహనునిచే ననంతరమునఁ గలిగిన పరాభవమును సహించుట ప్రాప్త మైనది. (మ. భా. అశ్వ. ౮౧. ౧౦). ఈయుదాహరణములవలన ప్రసంగవిశేషములందుఁ

చెప్పఁబడినపూర్వోక్తాపవాదములు ముఖ్యము లగుప్రమాణములా కాకపోవుటచే మహాదేవుఁడు పార్వతికి చెప్పినటుల.—

శ్లో. "ఆత్మహేతోః పరార్థే వా నర్మహాస్యాశ్రయా త్తథా
యే మృషా న వదన్తీహ తే నరా స్స్వర్గగామినః."
(భా. అను. ౧౪౪.౧౯)

"స్వార్థమునకైనను, పరహితమునకైనను, హాస్యమున కైన, సెకృ—డ నైన నేపురుషుఁ డసత్యమాడఁడో యాతనికి స్వర్గప్రాప్తి యగు"నని మనశాస్త్రకారుల నిశ్చయసిద్ధ మగుతాత్త్వికసిద్ధాన్త మని చెప్పఁబడియున్నది. తనమాట నైనను ప్రతిజ్ఞనైనను పరిపాలించుట యనునది సత్యములో నంతర్భూత మగును. "హిమాలయ మైనఁ గదలిక నొందును. అగ్ని యైనఁ జల్లఁదనము నొందును. కాని నావాక్య మన్యథా కానేరదు" అని శ్రీకృష్ణునిచేతను, భీష్మునిచేతను చెప్పఁబడినది. (మ. భా. ఆ. ౧౦౩; ఉ. ౮౧.౪౮) భర్తృహరి సైతము.—

శ్లో. "తేజస్విన స్సుఖ మసూ నపి సంత్యజంతి
సత్యవ్రతవ్యసనినో న పునః ప్రతిజ్ఞామ్"

"తేజోవంతుఁడు సంతోషముగఁ బ్రాణముల నైన విడచును. కాని తనప్రతిజ్ఞను మాత్రము విడువఁడు." (భర్తృహరి. నీ. శ. ౧౧౦) అని సత్పురుషులను వర్ణించియున్నాఁడు. అటులే శ్లో "ద్విశ్శరం నాభిసంధత్తే రామో ద్వి ర్నాభిభాషతే." అని దశరథరామచంద్రునియొక్క— యేకపత్నీవ్రతములో సమానముగ నేకబాణవ్రతమును నేకవచనవ్రతమును సైతము ప్రసిద్ధము లై యున్నవి. మఱియు స్వప్నమునఁ జేయఁబడినప్రతిజ్ఞను సత్యముగఁ జేయుటకై హరిశ్చంద్రుఁడు చండాలునియింట నీళ్ళు మోసినటుల పురాణములలో కథయున్నది. కాని యిందులకు వ్యతిరేకముగ నింద్రాదిదేవతలు వృత్రాసురాదులతోఁ బ్రతిజ్ఞలఁజేసి వాని నుల్లంఘించి, లేక, యందులకై వానిలో నేవో కొన్ని కారణముల నాలోచించి, యైన నావృత్రాసురాదుల వధించి రని వేదములలో వర్ణితము లై యున్నవి. తదను సారముగనే హిరణ్యకశిపునివధవిషయక మగుసంగతి పురాణప్రసిద్ధము. ఇంతియ కాక వ్యవహారములలో సైతము కొన్ని ప్రతిజ్ఞలు న్యాయస్థానములలో న్యాయబహిర్భూతములని కాని, పరిపాలించుట కయోగ్యములని కాని యంగీకరింపఁబడుచున్నవి. అర్జునవిషయమై యిటులే యొకకథ మహాభారతములో వర్ణిత మై యున్నది.

“నీచే నున్న గాండీవము నితరుని కిమ్మని నన్నడుగువానిని నిస్సంశయముగ నఱికి చంపుదు” నని యర్జునుఁడు ప్రతిజ్ఞఁ జేసెను. పిమ్మట యుద్ధములో కర్ణునిచేఁ బరాజితుఁడైన యుధిష్ఠిరునినోట “నీ గాండీవముతో నేమి యుపయోగము? ఆధనుస్సును నీచేతనుండి పాఱవేయుము” అని యర్జునునుద్దేశించి నిరాశచే సాహసిక మగువార్త వెలివడఁగనే యర్జునుఁడు ఖడ్గపాణియై యుధిష్ఠిరుని జంపుటకు సిద్ధుఁ డయ్యెను. శ్రీకృష్ణుఁ డాసమయమున సమీపవర్తి యగుటచే, సత్యధర్మమనఁగా నేమియో, తత్త్వజ్ఞానదృష్టినవలంబించి సమర్మకముగ నిమర్శనఁజేసి “నీవు మూఢుఁడవుగ నున్నావు; ఇప్పటికిని నీవు ధర్మసూక్ష్మము తెలియ దయ్యె. ఆదివృద్ధులచే లెస్సగ నుపదేశింపఁబడవలయును.” “న వృద్ధా స్సేవితా స్త్వయా” “నీవు వృద్ధులసేవఁ జేయ లేదు.” నీప్రతిజ్ఞ నీవు పరిపాలింపఁదగినది యైనపక్షమున యుధిష్ఠిరుని నిందింపుము; ఏలయన:—గౌరవార్హులగువారికి నిర్భర్త్సనమే (నిందించుటయే) వధగనుండును.” అనియర్జునున కుపదేశించెను. మఱియు నవిచారణఁ దనచేతనే తాఁ జెచ్చుకొనఁబోవు జ్యేష్ఠభ్రాతృవధజన్యపాతకమునుండి, యర్జునుని నివర్తింపఁజేసె నని కర్ణుఁడు చెప్పెను. (మ. భా. కర్ణ. ౬౯) శ్రీకృష్ణునిచే నాసమయమునఁ జెప్పఁబడిన సత్యానృతవివేకమే యనంతరము శాంతిపర్వమున సత్యానృతాధ్యాయములో భీష్మునిచే యుధిష్ఠిరున కుపదేశింపఁబడినది. (మ. భా. శాం. ౧౦౯) మఱియు వ్యవహారములో నెల్లవారిచే నావిషయము గమనింపఁబడవలసినది. అయిన నీధర్మసూక్ష్మమెటు లెఱుంగవలయునో సూచించుట యసాధ్యము. కారణమేమన:—భ్రాతృధర్మము సత్యముకంటెఁ బ్రకృతోదాహరణమున శ్రేష్ఠమైనది యైనను, గీతలలో నిందుకు వ్యతిరేకముగ బంధుప్రీతికంటె క్షాత్రధర్మమె బలవత్తర మని నిర్ణయింపఁబడినదని చదువరులు సహజముగ నూహింతురు.

అహింసయు, సత్యము ననువానిలో నింతవాద ముండ నస్తేయమనుమూఁడవసామాన్యధర్మమునకైత మెంతవాద ముండిన నేమి యాశ్చర్యము! ఒకఁడు యథాన్యాయముగ సంపాదించినధనమును, నిరాటంక మగుచౌర్యముచే నైనను, బందిపోటుచే నైనఁ గొల్లఁబోవుట సంభవించినటులైన, ద్రవ్యసంచయము చేయుటయే యసంభవ మగుటచే నెల్లవారికి నష్టమగును. మఱియు జనులకట్టుఁబాటు చెడి యెల్లెడలను నేనియమమును లేకయే పోవు ననునంశము నిర్వివాదమే. కాని యీనియమముల కపవాద మున్నది. ఎటులన:—నలుదిక్కుల దుర్భిక్షము సంభవించుటచే, క్రయమున కైనను, గూలియొనర్చి సంపాదించుటకైనను, లేక, ధర్మార్థముగ నైనను

నాహారము లభింపక పోవుట యనునాపద సంభవింపఁగఁ జౌర్యముచే నాత్మసం రక్షణ చేసికొనఁదలఁచువారిని పాపు లని తలఁతుమా? ద్వాదశవర్షక్షామము సంభవింపఁగా విశ్వామిత్రున కిట్టి దురవస్థ ప్రాపించి యాముని శ్వపాకుని (కుక్కను తినువాని) యింటనున్నకుక్కమాంసము గలపాత్ర నెత్తికొని పోయి యభక్ష్యమగునాయన్నముచే నాత్మసంరక్షణఁ జేసికొనెనని మహాభారతములో నున్నది. (శాం.౧౪౧) శ్వపచునిచే విశ్వామిత్రునకు "పంచ పంచనఖా భక్ష్యాః" (మను. ౫. ౧౮) * మొదలగు శాస్త్రప్రమాణములవలన నభక్ష్యభక్షణము కూడ దనియు, నదియుఁ జౌర్యముచే బొత్తుగఁ దగ దనియు శాస్త్రానుసారముగ ననేకోపదేశములు చేయఁబడెను. కాని—

శ్లో. "పిబం త్యేవోదకం గావో మండూకేషు రువ త్స్వపి,
న తేఽధికారో ధర్మేఽస్తి మా భూ రాత్మప్రశంసకః."

"ఓరీ! కప్పలేడ్చుచున్నను గోవులు నీరు త్రాపక మానవు; నో రెత్తకుము; నాకు ధర్మోపదేశ మొనర్చుటకు నీ కధికారము లేదు. వ్యర్థముగ నీప్రగల్భతఁ జూపకుము" అని చెప్పి విశ్వామిత్రుఁ డాశ్వపచుని నవమానించెను. "జీవితం మరణా చ్ఛ్రేయో జీవన్ ధర్మ మవాప్నుయాత్." "బ్రతికియుండిన ధర్మ మొనర్పనగును. కావుననే ధర్మదృష్టి ననుసరించి చూచినను మరణముకంటె

---

* కుక్క, కోఁతి, మొద లగునైదుగోళ్లజంతువులలో నేదుపంది, అడవిపంది, కుందేలు, ఉడుము, తాఁబేలు అను నైదుజంతువులమాంసమే భక్షింపఁదగినది. (మను. ౫. ౧౮; యాజ్ఞ. ౧. ౧౭౭) ఈయయిదుజంతువులమాంసమే కాక ఖడ్గమృగపుమాంసముసైతము భక్షింపఁదగు నని మనువు ఒప్పుకొనెను. ఈవిషయము వికల్ప మని వ్యాఖ్యాతలయభిప్రాయము. ఈవికల్పమును వదిలిన యెడల మిగిలినయైదుజంతువులమాంసమే భక్షింపఁదగినది. "పంచ పంచనఖా భక్ష్యాః" అనుమనువచనమున కిదియే యర్థము; కాని,ఎవరు మాంసము తినవచ్చు నని విధి కలదో వా రీయైదుగోళ్లు గలజంతుమాంసమునుదప్ప వేఱుగుజంతుమాంసమును దినకూడదు. ఈజంతువులమాంసముల నెల్లవారును దప్పక తినవలయు నను నర్థముకాదని యీవ్యవస్థకు భావార్థమని మీమాంసకులు చెప్పుచున్నారు. ఈపారిభాషికార్థమును వారు పరిసంఖ్య యందురు. పరిసంఖ్యకు "పంచ పంచనఖా భక్ష్యాః" అనునదియే ముఖ్యోదాహరణము. మాంసభక్షణము నిషేధింపఁబడినదిమొద లీయైదుజంతువుల మాంసముసైతము నిషిద్ధమే యని యెఱుంగునది.

జీవితము శ్రేయస్కరము.'' అని యాసమయమున విశ్వామిత్రుఁడు సమాధానముచెప్పెను. మఱియు విశ్వామిత్రుఁడే కాక యిట్టిప్రసంగములలో 'నజీగర్తుఁడు, వామదేవుఁడు' మొదలగు ననేకమహాత్ములు నైతమిట్లే యొనర్చిరని యాచరణకర్తలయుదాహరణము మనువుచే నియ్యఁబడినది. (మను. ౧౦. ౧౦౫-౧౦౮) 'హాబ్సు'ను పేరుగలయాంగ్లేయగ్రంథకర్త తనగ్రంథమున ''ఒకానొక కఠిన మగుదుష్కాలమున, కొనుటవలనఁగాని,ధర్మార్థముగఁగాని యన్నము లభింపనప్పుడుదరపోషణార్థమై చౌర్యమునైనను సాహసమునైనను జేసినపక్షమున వానియా యపరాధము మన్నింపఁబడవలసినదే.'' యని చెప్పెను. † మఱియు 'మిల్ల'ను పండితుఁ డిట్టిసమయమున చౌర్యము నైనం జేసి తనప్రాణమును కాపాడుకొనుటయే మనుష్యునకుఁ గర్తవ్య మని వ్రాసెను. ''మరణముకంటె జీవితము శ్రేయస్కర'' మను నీవిశ్వామిత్రునిసిద్ధాంతముమాత్ర మన్నివిధముల నిరపవాదమై యున్నదా? జగమున బ్రతుకుటయే పురుషార్థము కానేరదు. కాకులును బలులఁ దిని యనేక వత్సరంబులు జీవించును. వీరపత్ని యగు 'విదుల'యను స్త్రీ, ''తనపుత్త్రులతోఁ బ్రక్కవైఁ బడి యవ్యక్తధ్వనులతో నడచుచు నూఱేండ్లింట స్వగృహకాలక్షేపముఁ జేయుటకంటె నొకగంటయైనను బరాక్రమజ్యోతిని జూపి మరణించుటయే గొప్ప''యని చెప్పెను. ''ముహూర్త్తం శ్రేయో న చ ధూమాయితం చిరం''(మ.భా. ఉ. ౧౩౨. ౧౫). ''నేఁడైనను, రేపైనను, దుదకు నూఱేండ్లకైనను, మృత్యువు తప్పనిదే''యని భాగవతమున నున్నది. (భాగ. ౧౦.౧.౩౮; గీత. ౨.౨౭) అట్లైన నీమరణవిషయమున, భయమైనను, రోదనమైనను, ఖేదమైనను, నాక్రోశమైనను బొంద నేల? అధ్యాత్మశాస్త్రప్రమాణముగ వీక్షించిన నాత్మ నిత్య మగుటచే దానికెల్లప్పుడు మరణము రానేరదు. కావుననే మరణవిచారము చేయుసమయముననే ప్రారబ్ధకర్మానుసారముగఁ బ్రాప్తమైనశరీరవిచారణయు ముఖ్యముగఁ జేయవలసియున్నది. ఈశరీరము, నడచుచు మాటలాడుచున్నను నాశము గలదియే'. కాని, యాత్మయొక్క శ్రేయస్సునకై యీజగత్తునఁ జేయవలసినకార్యములకన్నిటికిని నశ్వరమైన యీమానుషదేహమే ముఖ్యసాధనమగుటచేత నే ''ఆత్మానం సతతం రక్షేత్

† Hobbes' "*Leviathan*, Part II. chap. XXVII. p. 139 (Morley's Universal Library Edition). Mill's "*Utilitari-ainism*, Chap. V. p. 95. (15th Edn.)— "Thus to save a life, it may not only be allowable but a duty to steal etc."

ద్దారై రపి ధనై రపి" "భార్యచేతను, ధనముచేతనుం గూడఁ దన్నెపుడును రక్షించుకొనవలయు" నని మనువు చెప్పెను(మను. ౭.–౨౧౩). అయినను దుర్లభము నశ్వరమునైన యీమానవదేహమును వ్యయపఱిచి యింతకంటె నధికము శాశ్వతము నగునొకవస్తువును సంపాదించుకొనవలసి యుండుటచే, దేశముకొఱకును, సత్యముకొఱకును, ధర్మముకొఱకును, తనబాణము నైనను, వ్రతమునైనను, ప్రాణము నైనను సంరక్షించుకొనుటకును, మర్యాదకొఱకును, గీర్తికొఱకును, సర్వభూత హితముకొఱకును ననేకు లగుమహాత్ములచే ననేకసమయములలో నీతీవ్రకర్తవ్యాగ్ని హోత్రమందు నానందముగఁ దమప్రాణములుసైత మాహుతిగ వ్రేల్వఁబడినవి. (౧) వసిష్ఠమహామునియావును సింహమునుండి తప్పించుటకై తనదేహమును సింహమునకు బలియిచ్చుట కుద్యుక్తుఁడైనదిలీపుఁడు "మాబోఁటివారికిఁ బాంచభౌతిక శరీరములపై నాసక్తియుండదు. కావున జడమగు నాశరీరముపైఁ గరుణ చూపుట కంటె నాయశశ్శరీరవిషయమున నెక్కుడు దయయుంచుట శ్రేయస్కరము. కావున నటు లొనర్పుము." అని సింహమును బ్రార్థించినటుల రఘువంశగ్రంథమునందుఁ జెప్పఁబడినది (రఘు. ౨.౫౭). (౨) మఱియు సర్పప్రాణసంరక్షణార్థమై గరుడునకు స్వదేహమును జీమూతవాహనుఁ డర్పించుకొనినటుల కథాసరిత్సాగరమునను నాగానందమునను వర్ణితమైనది. (౩) మృచ్ఛకటిక యనునాటకమున

శ్లో. "న భీతో మరణా దస్మి కేవలం దూషితం యశః
విశుద్ధ స్స హి మే మృత్యుః పుత్రజన్మసమః కిల."

(మృచ్ఛ. ౧౦.–౨౭)

"నేను మరణమువలన భయపడను. కీర్తికిఁ గళంకము వచ్చిన దనియే నాకు దుఃఖముగ నున్నది. కీర్తి శుద్ధముగ నుండి చావు వచ్చినను నాకు సత్యముగఁ బుత్రోత్సవముతో సమాన మగునదియే" యని చారుదత్తుఁడు చెప్పెను. (౪) మఱియు నేతన్న్యాయానుసరణముగ నే, శిబిచక్రవర్తి తన్ను శరణుఁ జొచ్చినకపోతమును రక్షించుటకై శ్యేనరూపముతో నీకపోతము వెంటనంటి వచ్చినధర్మదేవతకుఁ దనదేహమునందలి మాంసమును గోసి యిచ్చెను. (౫) మఱియు దేవశత్రు వగు వృత్రాసురువధకై దధీచిమహర్షి యెముక యగువజ్రము కావలసి రాఁగా, సర్వదేవతలు నీఋషీశ్వరుని సమీపించి "శరీరత్యాగం లోకహితార్థం భవాన్ కర్తు మర్హతి." "మహానుభావా! సమస్తలోకములశుభమునకై తాము దేహత్యాగము జేయవలయును" అని విన్నవింప నాదధీచియు మహానందముతోఁ బ్రాణములు వదలి తనదేహమునందలితనయెముకను (వజ్రమును) దేవతల కిచ్చెను. ఈకథయంతయు

భారతమున వనపర్వములో నున్నది (వన. ౧౦౦;౧౩౧; శాం. ౩౪౨). (౮) కర్ణునకు శరీరముతోనే పుట్టినకవచకుండలములు హరించుటకై బ్రాహ్మణరూపధారియై యింద్రుఁడు దానశూరుఁడగు కర్ణుని యాచింపవచ్చునని యెఱింగి, సూర్యుఁడు మునుపే యాకవచకుండలముల నీర కొసంగవల దని సూచనగఁ గర్ణునకుఁ జెప్పెను. ఇంతియ కాక "నను దానశూరుఁడని కీర్తియున్నను కవచకుండలముల నిచ్చుటచే నీజీవితమునకపాయము రానున్నది. కాన వానిని మాత్ర మేరికి నియ్యకుము. ఏలన:— "మృతస్య కీర్త్యా కిం కార్యం" "మరణానంతరము కీర్తి వలన నుపయోగ మేమి?" అని సైతము పంత్రయగు సూర్యుఁడు కర్ణునకు నొక్కి చెప్ప, సూర్యవచనంబుల విని "జీవితే నాపి మే రక్ష్యా కీర్తి స్తద్విద్ధి మే వ్రతమ్." "నా ప్రాణముల నిచ్చియైనను నాకీర్తిని రక్షించుకొనుటయే నావ్రతము" (మ. భా. వన. ౨౯౯.౩౮). అని కర్ణుఁడు సూర్యునకు స్పష్టముగ సమాధానము నుడివెను. నేయేల? "చచ్చెద వేని స్వర్గమును బొందుదువు, జయించెద వేని రాజ్యభోగముల సుఖింతువు" (గీ. ౨.౩౭). ఇత్యాది క్షాత్రధర్మముగాని, "స్వధర్మే నిధనం శ్రేయః" (గీ. ౩.౩౫) అనుసిద్ధాంతముగాని యీన్యాయము నవలంబించియే యున్నది. మఱియు దాని ననుసరించియే, "కీర్తి పాహిఁ జాలా సుఖ నాహీఁ, సుఖ పాహతాఁ కీర్తి నాహీఁ" "కీర్తి కావలయు ననుకొనిన సుఖ ముండదు. సుఖము కావలయునను కొనినఁ గీర్తి యుండదు" (దాస. ౧౨.౧౦-౧౯; ౧౯.౧౦-౨౫) కావుననే "దేహత్యాగితాఁ కీర్తి మాగేఁ ఉరవీ, మనా సజ్జనా హేచి క్రియా కరావీ" "ఓమానస సజ్జనుఁడా మరణానంతరమున సైతము కీర్తి మిగులునట్లు పనిసలుపుము" అని శ్రీ సమర్థ రామదాసస్వామివా రుపదేశించిరి. పరోపకారమునఁ గీర్తి వచ్చునను నది సత్యమైనను జచ్చినపిదప నాకీర్తియొక్క యుపయోగ మేమి? మఱియు సంభావిత పురుషునకు దుష్కీర్తికంటె మరణ మైనను, (గీ. ౨.౩౪) జీవితముకంటె పరోపకారమైనను నధికప్రియ మని యేల తోఁచును? అనుప్రశ్నలకు సమాధానము వచించుట కాత్మానాత్మవిచారమునఁ బ్రవేశించుట కన్న వేఱుమార్గ మేదియుఁ గానరాదు. మఱియు సమాధానము వచించినను నేసమయమున జీవుఁ డుదారుఁ డగుట మంచిదియో, యేసమయమునఁ గాదో, యెఱుంగుటకై కర్మాకర్మశాస్త్రము సైతము విచారింప నగు. లేనియెడల నౌదార్యుఁడై యనంతకీర్తిని సంపాదించుకొనుట యటులుండ, మౌర్ఖ్యముచె నాత్మహత్య నొనర్చుకొనినపాపముమాత్రము పైఁబడక తప్పదు.

మాతాపితలును గురువును మొద లగు వంద్యులుఁ బూజ్యులు నగువారిని దేవతలవలెఁ బూజించుటయు, శుశ్రూషఁ జేయుటయు ననునివియే సామాన్యములును సర్వమాన్యములును నగుధర్మములలోఁ బ్రధానములుగ నెన్నఁబడుచున్నవి. కారణ మేమన:—అటుల కానిచో, కుటుంబముయొక్క గాని, గురుకులముయొక్క గాని, లేక, మొత్తమున సమాజముయొక్క గాని సరి యగువ్యవస్థ యేనాఁడు నుండ కయే పోవును. కావుననే స్మృతులలోనే కాక యుపనిషత్తులలోసైతము "సత్యం వద ధర్మంచర!" యని తొలుత బోధించి, యనంతరమందు "మాతృదేవో భవ, పితృదేవోభవ, ఆచార్యదేవో భవ" అని యధ్యయనము బూర్తి చేసికొని పోవుచున్న ప్రతిశిష్యునకును గురు వుపదేశింపవలయునని చెప్పఁబడినది (తై. ౧. ౧౧. ౧-౨). మహాభారతమునందలి బ్రాహ్మణవ్యాధోపాఖ్యానముయొక్క తాత్పర్యము సైత మిదియె (వన. అ. ౨౧౩); కానియీధర్మముల నాచరించునపుడు సైత మనేకవిధములగు నకల్పితప్రతిబంధకములు సంభవించుచున్నవి.

శ్లో. "ఉపాధ్యాయాన్ దశాచార్యః ఆచార్యాణాం శతం పితా
సహస్రం తు పితౄన్ మాతా గౌరవే ణాతిరిచ్యతే."

(మను. ౨. ౧౪౫)

"పదిమందియుపాధ్యాయులకంటె నాచార్యుఁడును, నూర్గురాచార్యుల కంటెఁ దండ్రియు, వేయిమందితండ్రులకంటెఁ దల్లియు గౌరవవిషయమున నధికులు" అని మనువు చెప్పుచున్నాఁడు. అయినను దల్లి మహాపరాధ మొనర్చె నని పితాజ్ఞచేఁ బరశురాముఁడు తనతల్లితలను నఱకెను. ఈకథప్రసిద్ధమైనదే (వన. ౧౧౬. ౧౪). మఱియు శాంతిపర్వమున చిరకార్యుపాఖ్యానమున (శాం. ౨౬౫)నిట్టి మఱియొకసందర్భమున, పితాజ్ఞానుసారముగఁ దల్లిని జంపుట శ్రేయస్కరమా? లేక, పితాజ్ఞాభంగము శ్రేయస్కరమా? యనునంశమున నీధర్మముల రెంటియొక్క తారతమ్యనిర్ణయమునకై యనేకసాధకబాధకప్రమాణములు నిరూపితములైనవి. మఱియు వేఱొకయధ్యాయములో వేఱొకవిచారణ సవిస్తరముగఁ జేయఁబడినది. వీనివలన నిటువంటిసూక్ష్మధర్మప్రసంగమున, నీతిశాస్త్రదృష్టి ననుసరించి యూహాపోహలు చేయుట యనునాచారము మహాభారతరచనాకాలమందుఁ బూర్ణమైనప్రచారమున నుండిన దని స్పష్ట మగుచున్నది. తండ్రియొక్క ప్రతిజ్ఞను సత్య మొనర్చుటకై శ్రీరామచంద్రుఁడు పదునాలుగువత్సరంబులు వనవాస

యొనర్చుట యాబాలవృద్ధ మెఱింగినదే కదా! కాని, పూర్వమందు మాతృసంబంధమునఁ జెప్పఁబడిన న్యాయమే తండ్రికి సైతము సంబంధింపఁజేయు సమయ మప్పుడప్పుడు రావచ్చును. ఉదాహరణము:—కుమారుఁడు స్వపరాక్రమముచే రాజయిన పిదపఁ దండ్రి యొనర్చిన నేరము సుతునియొద్దకు విచారణకు వచ్చిన, రాజగు సుతుఁడు తనయధికారము తీరునఁ దండ్రిని శిక్షింపవలయునా? లేక కన్నవాఁడని వదలవలయునా?

శ్లో. "పితాఽఽచార్య స్సుహృన్మాతా భార్యా పుత్రః పురోహితః
నాదండ్యో నామ రాజ్ఞోఽస్తి య స్స్వధర్మే న తిష్ఠతి."

(మను. ౮.౩౩౫.)

"తండ్రియు, నాచార్యుఁడును, మిత్రుఁడును, తల్లియు, భార్యయు, పుత్రుఁడును, పురోహితుఁడును, నింతకంటె నెవ్వరైనను స్వధర్మప్రమాణముగ నడువనియెడల రాజుచే దండింపఁబడఁదగినవారలే" యని మనువు నొక్కాణించి యున్నాఁడు (మ. భా. శా. ౧౨౧. ౬౦). కారణ మేమన:—ఈవిషయమునఁ బుత్రధర్మమునకంటె రాజధర్మ మధికయోగ్యత గలదై యున్నది. ఈధర్మము ననుసరించియే మహాపరాక్రమశాలియు, సూర్యవంశజుఁడు నగుసగరచక్రవర్తి తన పుత్రుఁడగు నసమంజుఁడు దుర్వృత్తిఁ బ్రవర్తించి ప్రజలను దుఃఖపెట్టుచున్నాఁడని స్పష్టముగ నెఱిఁగినప్పుడు తనరాజ్యమునుండి యతని వెడలఁగొట్టెను. ఇటుల మహాభారతమునను శ్రీరామాయణమునను వర్ణితమై యున్నది (మ. భా. వ. ౧౦౭; రామా. ౧.౩౮). మనుస్మృతియందు సైతి మిట్టిదే యొకవిషయ మున్నది. ఏమన:—అంగిరసుఁ డనుపేరు గలయొకబుషికి నల్పవయస్సుననే యుత్తమజ్ఞానముసిద్ధించుటచే నాతనిపినతండ్రులు మేనమామలు మొదలగుపెద్ద లతనియొద్ద నధ్యయనము సలుపుచుండిరి. అప్పుడొకనాఁడు పాఠము జరుగుచుండఁగ, శిష్యులను గురు వెప్పుడును బిలుచునటు లొకసందర్భమున నంగిరస్సునోటనుండి, పినతండ్రి మొదలగువారి నుద్దేశించి "బిడ్డలారా" యనుశబ్దము స్వభావముగ వచ్చెను. "పుత్రకా ఇతి హోవాచ జ్ఞానేన పరిగృహ్య తాన్!". అపుడేమి చెప్పుదు? ఆశిష్యు లగువృద్ధుల కందఱకుఁ గోపాగ్ని తల కెక్కుటచే "ఈపిల్లవాఁడు పొగరుబోతు" అని నిశ్చయించి యతనికిఁ దగినశిక్ష విధింపఁబడవలయు నని దేవతలయొద్ద నభియోగము (వ్యాజ్యము) దెచ్చిరి. ఉభయపక్షములయుక్తులను వాదములను

నాకర్ణించినపిదప, దేవతలు తుదకు "అంగిరస్సు చెప్పినదే న్యాయ్య" మని తీర్పుఁ జెప్పిరి. కారణమేమనః—

శ్లో. "న తేన వృద్ధో భవతి యేనాస్య పలితం శిరః,
యో వై యువాఽప్యధీయాన స్తం దేవా స్థవిరం విదుః."
(మను. ౨.౧౫౬)

"తల నరసినమాత్రముననే మనుజుఁడు పెద్దవాఁడు కానేరఁడు. తరుణ వయస్కుఁడైనను జ్ఞానవంతుఁడైనవాఁడే వృద్ధుఁడని దేవతలు తలఁచుచున్నారు" (మ. భా. వన. ౧౩౩.౧౧; శల్య. ౫౧.౪౭). మనువునకును, వ్యాసునకే కాక యీ ధర్మము బుద్ధునకును మాన్యమే. ఎటులనః—మనుస్మృతిలో నున్న పైశ్లోక ప్రథమ పాదము * 'ధమ్మపద' యను పేరుగల పాళీభాషలోఁ బ్రసిద్ధ మైననీతిపర మగు బౌద్ధగ్రంథములోఁ బ్రత్యక్షర ముండుటచే (ధమ్మపద. ౨౬౦) "కేవలవయస్సు చేతనే పరిపక్వమైనవానిజీవనము వ్యర్థము. సత్యముగ వృద్ధుఁడును ధార్మికుఁడు నగుటకు సత్యము నహింసయు మొదలగు సద్గుణము లుండి తీరవలయును." అని చెప్పుటచేతను, "చుల్లవగ్గ" యను పేరిటి మఱియొక బౌద్ధధర్మగ్రంథమున, "ధర్మమును నిరూపించుభిక్షువు నవీనుఁడైనను స్వయముగ నున్నతాసనోపవిష్టులగు ప్రాచీనులకుసైతము (నవీనునికంటెఁ బూర్వమే దీక్షనహించినవారికి; అనఁగాః వయోవృద్ధులగు భిక్షువులకుసైతము) ఈనవీనునిచే ధర్మ ముపదేశింపఁబడవలసినదే" యని బుద్ధునిచే నాజ్ఞాపింపఁబడిన దగుటచేఁ గూడ స్పష్ట మగుచున్నది (చుల్లవగ్గ. ౬. ౧౩-౧.). ప్రహ్లాదుఁడు తండ్రి యగుహిరణ్యకశిపుఁ దిరస్కరించి భగవంతుని ప్రత్యక్షము చేసికొనినట్లు పౌరాణికకథ నందఱు వినియే యున్నారు. మఱియు నాగ్రంథమునఁ జిన్నపెద్దలదే కాక పితాపుత్త్రులసర్వసామాన్యసంబంధములలో సైతము కొన్నొకప్పుడు చిన్నవానికే పూజ్యపదవి సంభవించినయెడల నాకార్యము ముగియు

* 'ధమ్మపద' గ్రంథమునకు ప్రాచ్యధర్మపుస్తకమాలయందు (Sacred Books of the East, Volume X) తర్జుమాయై యున్నది. చుల్లవగ్గ యను దానికి నాగ్రంథమాలలోనే (Volume XVII, XX) తర్జుమాయై యున్నది. 'ధమ్మపద' గ్రంథముయొక్క పాళీభాషలోనిశ్లోకము.— "న తేన థేరో హోతి యేనస్స పలితం సిరో, పరిపక్కో వయో తస్స మోఘ జిణ్ణో తి వుచ్చతి." 'థేర' శబ్దమునకు బౌద్ధయతు లని యర్థము. ఇది సంస్కృతభాషయందలి 'స్థవిర' శబ్దము యొక్క అపభ్రంశరూపము.

నంతవనుక నొండొకయుపాయము లేమిచే క్షణమాత్ర మాజన్యజనకభావము నుఱవనలసివచ్చు నని తాత్పర్యమగుచున్నది. కాని యిట్టిసమయము లభింపకున్నను నీన్యాయమును వలసినప్పుడెల్ల నుపయోగించుచు నెవ్వఁడేని దుష్టబాలుఁడు దండ్రినిఁ దిరస్కరించిన వానిని మనము పశువులలో గణింపకుందుమా? "గురుర్గరీయాన్ పితృతో మాతృతశ్చేతి మే మతిః" "తలిదండ్రులకన్నను గురువు శ్రేష్ఠుఁడు" (శాంతి. ౧౦౮. ౧౭). అని భీష్ముఁడు ధర్మరాజునకుఁ జెప్పెను. ఐనను మరుత్తుఁడనురాజు గురువు లోభమున నతని స్వయముగ వదలినపిదప నారాజు:—

"గురోరప్యవలిప్తస్య కార్యాకార్యమజానతః
ఉత్పథం ప్రతిపన్నస్య న్యాయ్యం భవతి శాసనమ్"

"కర్తవ్యాకర్తవ్యముల నెఱుఁగక గర్వమున నపమార్గమున సంచరించు గురువును సైతము శిక్షింపఁ దగును" అని చెప్పెనని మహాభారతమునఁ గలదు. ఆమహాభారతమున నీశ్లోకము నాలుగుచోట్లఁ గలదు (మ. భా. ఆ. ౧౪౨. ౫౨-౫౩; ఉ. ౧౭౯. ౨౪; శాం. ౫౭. ౭; ౧౪౦. ౪౮.). వీనిలో మొదటిపాఠము ముందుఁ జెప్పఁబడినదిగనున్నది. ఇతరస్థలములయందుఁ జతుర్థపాదస్థానమునఁ "దండో భవతి శాశ్వతః" అనియు "పరిత్యాగో విధీయతే" అనియుఁ బాఠాంతరము లున్నవి. కాని వాల్మీకిరామాయణమునం (రామా. ౨. ౨౧. ౧౩) దీశ్లోకము చెప్పినప్పుడెల్ల మొదటిపాఠమే కనఁబడుచున్నందున నే నాపాఠమునే యిచట గ్రహించితిని. భీష్ముఁడు పరశురామునితోడను, నర్జునుఁడు ద్రోణాచార్యునితోడను జేసినయుద్ధమున కీన్యాయమే మూలము; హిరణ్యకశిపుచే నియమింపఁబడిన ప్రహ్లాదునిగురువు భగవత్ప్రాప్తికి విరుద్ధ మగునుపదేశము నతనికిఁ జేయునప్పు డీన్యాయము ననుసరించియే ప్రహ్లాదుఁ డాయుపదేశమును నిరాకరించెను. శాంతిపర్వమునందు భీష్ముఁడు స్వయముగ శ్రీకృష్ణునితో "గురువు పూజ్యుఁడగుట సత్యమే కాని యతఁడును నీతికి బద్ధుఁడు గావలయును; కాదేని:—

"సమయత్యాగినో లుబ్ధాన్ గురూనపి చ కేశవ!
నిహన్తి సమరే పాపాన్ క్షత్రియస్స హి ధర్మవిత్"
(శాంతి. ౫౫. ౧౬)

"కేశవా! మర్యాదను, నీతిని, శిష్టాచారమును బరిపాలింపక లోభియుఁ బాపియు నగువాఁడు గురువయ్యును వానిని యుద్ధమునం జంపినక్షత్రియుఁడే

ధర్మజ్ఞుఁడు" అని చెప్పెను. ఇట్లే తైత్తిరీయోపనిషత్తునందును "ఆచార్యదేవో భవ" అని మొదటఁజెప్పి, వెంటనే "యా న్యస్మాకగ్‌ం సుచరితాని, తాని త్వయోపాస్యాని, నో ఇతరాణి" "మా సత్కర్మల మాత్ర మనుకరింపవలయును. ఇతరముల వదలవలయును" (తై. ౧. ౧౧. ౨). అని చెప్పఁబడియున్నది. దీనివలన నీవు పితృదేవుఁడ (తండ్రిని దైవముగఁ దలఁచువాఁడ) వైనను నాచార్యదేవుఁడ (గురువును దైవముగఁ దలఁచువాఁడ) వైనను దండ్రియైనను గురువైనను సురాపానముఁ జేయుచున్నారని సురాపానము సేయరాదు. కారణ మేమనః—తల్లిదండ్రి గురువు మున్నగు నందఱి యధికారముకన్న నీతిమర్యాదయొక్కయు ధర్మముయొక్కయు నధికారము మిక్కిలి బలవత్తరమైనదని యుపనిషత్తులయందు స్పష్టముగ సిద్ధాంతీకరింపఁబడియున్నది. "ధర్మమును గాపాడుము; ధర్మము నెవ్వఁడేని యతిక్రమించిన నది యతని నశింపఁజేయక మానదు" (౮.౧౪.౧౬). అని మనువు విధించుట కిదియే బీజము. "రాజు గురువుకన్న శ్రేష్ఠుఁడగు నొకదేవతయే" మను. ౭. ౮; మ. భా. శాం. ౬౮.౪౦). కాని యతఁడు గూడ నీధర్మము నుల్లఘింపఁ గూడదు. ధర్మము నతిక్రమించిన నతఁడును నశించు నని మనుస్మృతిలోఁ జెప్పఁబడుటచే మహాభారతమునందు నవిధియమే వేనుఁడు ఖనినేత్రుఁడు నను రాజుల కథానకములవలన స్పష్టపఱుపఁబడినది (మను. ౭. ౪౧; ౮.౧౨౮; మ. భా. శాం. ౫౯.౯౨-౧౦౦; అశ్వ. ౪.)

అహింసయు, సత్యము, నస్తేయము ననువానివలె నింద్రియనిగ్రహము గూడ సామాన్యధర్మములలోఁ బరిగణింపఁబడుచున్నది. (మను. ౧౦.౬౩). కామము, క్రోధము, లోభము ననునవి మనుష్యులకు శత్రువులై యుండుటవలనఁ బ్రతిమనుష్యుఁడును వానిని బూర్తిముగ జయించినం గాని యతనికి నాసమాజము నకును శ్రేయము గలుగదనుపదేశము సర్వశాస్త్రములందును జేయఁబడి యున్నది. కాఁబట్టియే విదురనీతియందును, భగవద్గీతయందును

"త్రివిధం నరక స్యేదం ద్వారం నాశన మాత్మనః
కామః క్రోధ స్తథా లోభ స్తస్మా దేత త్త్రయం త్యజేత్"
(గీత. ౧౬.౨౧. మహాభా. ఉ. ౩౨.౭౦)

"కామము, క్రోధము, లోభము ననుమూఁడును నరకమునకు ద్వారములై యాత్మనాశనముఁ జేయునవి. కావున వానిం ద్యజింపవలయును;" అని చెప్పఁబడినది. కాని గీతలలోనే భగవంతుఁడు "ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరత

ర్షభ." "ఓయర్జునా! ప్రాణిమాత్రమునందు ధర్మము ననుసరించి యేకామముండునో యది నేనే" (గీత. ౭-౧౧) యని తనస్వరూపమును వర్ణించి యున్నాఁడు. ఈ పై గ్రంథము ధర్మవిరుద్ధ మగు కామమే నరకమునకు ముఖ్యద్వారమనియు, నట్టిది కాక మఱియే విధమగు కామము భగవంతునకు మాన్యముగ నున్నదనియు స్పష్టమగుచున్నది. మఱియు "పరిత్యజేదర్థకామౌ యౌ స్యాతాం ధర్మవర్జితౌ" "ధర్మమునకు విరుద్ధములగు నర్థకామములమాత్రము విడువవలయును" (మను. ౪-౧౭౬) అని మనువుచేఁ జెప్పఁబడినది. సర్వప్రాణులును రేపే కామమహారాజున కధీనులుగ నుండకుండునట్లు శపథముఁ జేసికొని మరణపర్యంతము బ్రహ్మచర్యవ్రతమును బూనుట ట్లుద్దేశించినచో నేఁబదియేండ్లలో గాని, యెక్కువగఁ గిషిచిన నూఱేండ్లలోఁ గాని సమస్తజీవకోటిసృష్టియు లయించి యెచ్చట దచ్చటనే శూన్యమగును. ఇంతియ కాక యేసృష్టి నశింపఁ గూడ దని యాయానియముల భగవంతుఁ డవతరించుటయుఁ గలదో యదియంతయుఁ గొలఁదికాలముననే నశించిపోవును. కామక్రోధములు శత్రువు లనుమాట సత్యమే; కాని, యెప్పుడు?. నిరోధింపఁబడకున్నంతకాలమే!. సృష్టిప్రారంభమునుండి సృష్టిక్రమము జరుగుచుండుటకుఁ దగినంత నియమముతో వాని (కామక్రోధాదులయొక్క) యత్యంతావశ్యకత ప్రళయపర్యంతముండియే యున్నది. ఈవిషయము మన్వాదిశాస్త్రకారులకును సమ్మతమే (మను. ౫-౫౬). సర్వమును సరిగ నుంచుట యనఁగ నీకామక్రోధములను యోగ్యవిషయమున నుపయోగించుటయే కాని వానిని సమూలముగ నశింపఁజేయుట కాదు.

"లోకేవ్యవాయామిషమద్యసేవానిత్యాస్తుజన్తోర్నహితత్రచోదనా
వ్యవస్థితిస్తేషు వివాహయజ్ఞసురాగ్రహైరాసు నివృత్తిరిష్టా॥"

(భాగ. ౧౧. ౫. ౧౧)

"ఈలోకములో మైథునము, మద్యమాంసములసేవయుఁ జేయు మని యెవనికిఁ జెప్ప నక్కఱలేదు. వీనిని నరులు స్వభావముగనే యపేక్షించుచుందురు. ఈ మూఁడింటికి నేదేని వ్యవస్థ చేయుటకును నొకకట్టుఁబాటుచేసి సమయము నేర్పఱుపవలయును. కావుననే వివాహము, సోమయాగము, సౌత్రామణియజ్ఞము ననునవి యనుక్రమముగ శాస్త్రకారులచే యోజనచేయఁబడినవి. కాని వానియందును నివృత్తి(నిష్కామాచరణమే)యిష్టమైనదని భాగవతమునఁ జెప్పఁబడినది. ఈనివృత్తిశబ్దమునకుఁ బంచమ్యంతపదముతో సంబంధ ముండుటచే, 'ఈవిషయమునుండి నివృత్తి' యనఁగా 'ఆకర్మను బూర్ణముగ వదలుట' యని యే యర్థమగుచున్నది. వినను

గర్మయోగమునందు నివృత్తి యను విశేషణము కర్మకే సంబంధించియుండుటచే నివృత్తి కర్మయన నిష్కామబుద్ధితోఁ జేయఁబడుకర్మ యని యర్థమని యీకర్మయోగ ప్రకరణమునమనుసంధించవలయును. ఈయర్థమే మనుస్మృతియందును భాగవతమునందును స్పష్టముగనున్నది (మను. ౧౨.౮౯; భాగ.౧౧.౧౦.౧; ౭.౧౫.౪౭).

కిరాతార్జునీయమనుకావ్యమున నీకోపమానములకు మన విషయముగుణించి—

"అమర్షశూన్యేన జనస్య జన్తునా
న జాతహార్దేన చ విద్విషాదరః"

(భారవి. ౧. 33)

"ఏన కోపమానమైనను నెవనికి రోషముగాని చీఁదరకాని కలుగదో యట్టివానితో స్నేహమున్నను ద్వేషమున్నను ప్రయోజనము సున్నే" యని భారవి చెప్పినాఁడు. క్షత్రియధర్మప్రమాణముగఁ జూచిన యెడల—

"ఏతావా నేవ పురుషో య దమర్షీ య దక్షమః,
క్షమావా న్నిరమర్షశ్చ నైవ స్త్రీ న పునః పుమాన్."

(మ. భా. ౧౩౨. 33)

"ఎవనికి యవమానము సేయ నని కోపము గలుగునో, యెవఁ డవమానమును సహింపఁడో వాఁడే పురుషుఁడని చెప్పవలయును. అట్టిసమయమున నెవనికి రోషముగాని చీఁదరగాని కలుగదో వాఁడును నపుంసకుఁడును సమానులే" యని పెద్దలు వక్కాణించియున్నారు. లోకవ్యవహారము జరుగుటకు నియతముగఁ గ్రోధము గాని పరాక్రమముగాని యుపయోగించునవి కావు. క్షమయు నియతముగఁ గార్యసాధకము గా దనుసంగతి పైనఁ జెప్పఁబడినది. లోకమునకుఁ గూడ న్యాయము సంబంధించి యున్నది. ఏలయన:—సన్యాసి యయ్యును మోక్షమునే కోరవలసియున్నది గదా!.

శౌర్యము, ధైర్యము, దయ, శీలము, మైత్రి, సమత మున్నగుసకలసద్గుణములకుఁ బరస్పరవిరోధము లేకుండ దేశకాలాదులనుర్యాదయు సంబంధించియే యున్నదని వ్యాసుఁడు మహాభారతమున ననేకస్థలముల నాయాకథానకములలోఁ బ్రతిపాదించి యున్నాఁడు. ఏసద్గుణమైనను సర్వకాలసర్వావస్థలయందును నుపయోగించునట్లు లేదు.

"విపది ధైర్య మ థాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః."

(నీతి. ౬౩)

"కష్టకాలమునందు ధైర్యము, ఉత్కర్షకాలమునందు (శిక్షించుసామర్థ్యము శరీరమున నుండెడి)క్షమయు, సభయందు వాక్చాతుర్యము, యుద్ధమునందు శౌర్యము నుండవలయు" నని భర్తృహరి సుగుణములఁ బ్రకాశింపఁ జేయఁదగిన కాలములఁజెప్పి యున్నాఁడు. శాంతిసమయములయందు మత్తునివలెఁ బ్రగల్భవాక్యములఁ బల్కువారివలన నుపయోగ మేమి?. పెండ్లాము నింట నుండి భార్యముక్కు నత్తులోఁ గుండ గుచ్చి బాణము వేయఁగల మహావీరు లనేకులున్నను యుద్ధరంగమున ధనుర్ధరుఁ డని ప్రసిద్ధికెక్కినవాఁ డొకఁడో యొక్కఁడే యగును. ధైర్యాది గుణములు ప్రాశస్త్యసమయములయందే శోభించును. ఇంతియకాక యిట్టిసందర్భములు లేకున్నచో నా గుణముల సత్యపరీక్ష కానేరదు. సుఖసమయమునందు మిత్రులు సహాయులుగ నుందురు గాని "నికషగ్రావా తు తేషాం విపత్" "ఆపత్కాలమే వారికి నికషోపలము (బంగారము నొరసి తెలిసికొను నొరిపిడిరాయి)గ నున్నది." ప్రసంగవశమునందే దేశకాలములే కాక పాత్రాపాత్రవిషయము గూడ నిముడియున్నది. సమత్వము దక్క మఱియేగుణమును శ్రేష్ఠము గాదు. "సమ స్సర్వేషు భూతేషు" అనునది సిద్ధపురుషులలక్షణమని భగద్గీతలో స్పష్టముగనున్నది; కాని సమతయనఁగ నేమి? యోగ్యతఁ గనిపెట్టకయే యొకఁ డందఱికి సమముగ దానముఁజేసిన నతని బుద్ధిమంతుఁడందుమా? వెఱ్ఱివాఁడందుమా? భగవద్గీతలయందే "దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం విదుః" "దేశకాలపాత్రములవిచారించియిచ్చినదానమే సాత్త్వికదానము"(గీ.౧౭-౨౦). అని యీవిషయము నిర్ణయింపఁబడినది. కాలమర్యాద యనఁగ కేవలము వర్తమానకాలము ప్రధానముగ నుండునని కాదు. కాలమే యేవిధముల మాఱునో యాయావిధముల నెల్ల వ్యావహారికధర్మములందును మార్పు గలుగుచున్నది. కావుననే పూర్వకాలములలోని యొకానొకవిషయమునందలియోగ్యాయోగ్యతల నిర్ణయింపవలసినచో నాపూర్వకాలములలోని ధర్మాధర్మములవిజ్ఞానమును సైతము విచారింపవలసియుండును.

"అన్యే కృతయుగే ధర్మా స్త్రేతాయాం ద్వాపరే పరే
అన్యే కలియుగే నౄణాం యుగహ్రాసానురూపతః ॥"

(మను. ౧. ౮౫)

"యుగముల మానము ననుసరించి కృతత్రేతాద్వాపరకలియుగములలోని ధర్మములను భిన్నభిన్నములుగ నున్నవి" అని మనువును వ్యాసులును (మహాభా.

శాం. ౨౫౯. ౬) జెప్పుచున్నారు. మఱియుఁ బూర్వకాలమున స్త్రీలకు వివాహ మర్యాదయే లేదు. వారీవిషయమునందు స్వతంత్రులు ననావృతులు నై యుండిరి. కాని తరువాత నీయాచారమున దుష్పరిపాకము గనఁబడఁగనే శ్వేతకేతు వీవివాహమర్యాద నేర్పఱచెను(మ. భా. ఆ. ౧౨౨). ఇట్లే సురాపానవిషయమున నిషేధము తొలుదొలుత శుక్రాచార్యుఁడు ప్రవర్తింపఁజేసెను. ఈకథ మహాభారతమున నున్నది (మ. భా. ఆ. ౭౬) కావున నిసర్గసిద్ధ మాచారములో లేనికాలపు ధర్మములనిర్ణయమును, దరువాతికాలమునఁదలి ధర్మాధర్మములనిర్ణయమును భిన్నరీతిగనే చేయఁబడవలయు నని తేలును. మఱియు నారీతిగనే వర్తమానకాలధర్మ ముత్తరకాలమున మాఱినయెడలఁ దొల్లిటివలెనే భవిష్యత్కాలికము లగుధర్మాధర్మముల వివేచనయు భిన్నముగనే చేయఁబడవలయును. కాలమానానుసారముగ దేశాచారములును, కులాచారములును, జాతిధర్మములు నిట్లే మార్పుఁ జెందవలసి వచ్చును. కారణ మేమనఁగా:—ఆచారమే సర్వధర్మములకు మూలము. అయిన నొకయాచారమునకు మఱియొకయాచారముతో సమావేశము లేమిచే—

“ న హి సర్వహితః కశ్చి దాచార స్సంప్రవర్తతే
తే నైవాన్యః ప్రభవతి సోఽపరం బాధతే పునః.”

(మ. భా. శాం. ౨౫౯. ౧౮-౧౯)

“అందఱకు నెప్పుడు నొక్కతీరుననే సదా హితకర మగునాచారము లభింపదు. ఒకయాచారమును గ్రహించినచో రెండవది దానిని మించి యుండును. మఱియు నీరెండవయాచారమునకు మార్గ మిచ్చిన నది మూఁడవదానికి పూర్తిగ విరుద్ధ మగును.” అని యాచారభేదమును గూర్చి యొక్కొకయాచారమునకు నున్న తారతమ్యమును సైతము చూడవలసివచ్చు నని భీష్మునిచేఁ జెప్పఁబడినది. అది యటుండ నిమ్ము. కర్మాకర్మలయొక్క-గాని, ధర్మాధర్మములయొక్క-గాని సంశయమునకు సంబంధించిన పూర్వపక్షసిద్ధాన్తముల నన్నిటి సరిగ మాటలాడ నారంభించిన రెండవ మహాభారతమే వ్రాయవలసివచ్చును. గీతారంభమున క్షాత్రధర్మము-బంధుప్రేమ యనువానిమధ్యమునఁ జిక్కుకొనినయర్జునునిపై వచ్చినసందర్భము లోకవిలక్షణము కా దనియు, నట్టిసందర్భములు సంసారమునఁ గర్తయు గొప్పవాఁడు నగువానికిఁ బలుమాఱులు గలుగుచునే యుండు ననియు, నింతియ కాక యొకప్పు డహింసయు నాత్మరక్షణయు, మఱియొకప్పుడు సత్యము సర్వభూతహితమును, నింకొకప్పుడు దేహసంరక్షణయు యశస్సును, వేఱువేఱుకారణములచే నుపస్థితము లగుకర్తవ్యము

లైనను వీనిలోనే తిరుగుచుండుచు శాస్త్రోక్తములును సామాన్యములును సర్వసామాన్యములు నగునీతిశాస్త్రనియమముల ననుసరించి యేకర్తవ్యమును వదలని వానికి సైత మానియమము నుల్లంఘింపవలసినంత స్థితి యిటుల నిచ్చు ననియు, సాధారణమనుష్యులకే కాక గొప్పగొప్పపండితులను నట్టిసమయములఁ గార్యాకార్యవ్యవస్థితిఁ (కర్తవ్యాకర్తవ్యధర్మములను యమునను) జేయుట కేదేని నిశ్చిత మార్గము గాని యుక్తిగాని యున్నదో లేదో నెఱిసికొన నిచ్ఛ స్వాభావికముగ నిటుల కలుగు ననియుఁ జనులకందఱికి దెల్లమగుటకై విశదీకరణ చేయఁబడినది.

కలియుగాదిసంకటసమయమున నాపద్ధర్మములని శాస్త్రములఁ గొన్నియపవాదములు చెప్పఁబడియున్నమాట సత్యమే; ఉదాహరణము:—ఆపత్కాలమున బ్రాహ్మణుఁ డెక్కడి యన్నము గ్రహించినను దోషము లేదని స్మృతికారులు చెప్పియున్నారు. మఱియు ఛాందోగ్యోపనిషత్తులో "ఉషస్తిచాక్రాయణుని" చే నీ ప్రకారముగ నాచరింపఁబడినటుల కథ యున్నది (ఛాం. ౧. ౧౦; ౧. ౧౧). దానిలోను పైనఁ జెప్పఁబడినసందర్భమున శాస్త్రధర్మములకును, నాఁకలి దప్పి మొదలగునింద్రియవృత్తులకును విరోధము కలిగ యింద్రియములు లోకవ్యవహారమును, శాస్త్రధర్మము రెండవవైపునకును లాగుచుండును. పైఁజెప్పఁబడిన ప్రసంగములో నింద్రియవృత్తులకును శాస్త్రధర్మములకును గాక, శాస్త్రముననే రెండుధర్మములకుఁ బరస్పరవిరోధము గలుగుటచేఁ గర్తవ్యమిది యదా? యదియా? యనుసూక్ష్మవిచారణ చేయుట యావశ్యకముగఁ గన్పట్టును. మఱియు వీనిలోఁ గొన్నివిషయముల నిర్ణయము ప్రాచీనసత్పురుషు లట్టిసమయమున నాచరించినయాచరణమును బట్టియే సామాన్యులకు సైతము నిశ్చయింప శక్యమైయున్నను, మఱికొన్నిసందర్భములలో బుద్ధిమంతులకును సైతము భ్రమపడుచున్నది. కారణ మేమన:—ఎంత విచారపూర్వకముగఁ జేయుకొలఁదిఁ బూర్వపక్షసిద్ధాంతములు సమానయుక్తికముగ నున్నము లగుటచేఁ దుదకు నిర్ణయించుట గూఢముగ నున్నది. మఱియు యుక్తాయుక్తనిర్ణయము కానిచో మనచేతిమీఁదుగ నధర్మము గాని యపరాధము గాని చేయుట సంభవింపవచ్చును. ఇట్టిదృష్టితోఁ జూచినఁ ధర్మాధర్మములయొక్క గాని కర్మాకర్మలయొక్క గాని వివేచనయే యొకస్వతంత్రశాస్త్రమై తర్కవ్యాకరణములకన్న గూఢముగ నుండును. నీతిశాస్త్రమను శబ్దము ప్రాచీనసంస్కృతగ్రంథములందుఁ దఱచుగ రాజనీతిశాస్త్రపరముగ వాడఁబడియున్నది. అందుచేఁ గర్తవ్యాకర్తవ్యశాస్త్రమును ధర్మశాస్త్రమని చెప్పుట ప్రాచీనపద్ధతిగ నెయున్నది; కాని నీతిశబ్దములోనే కర్తవ్యమును సద్వర్తనము నిమిడియుండుటచేనే నవీనపద్ధతి ననుసరించియే ధర్మాధర్మముల

దైనను కర్మాకర్మల దైనను వివేచనను నీతిశాస్త్ర మనియే యీగ్రంథమునఁ జెప్పి నాఁడను. నీతియొక్క (కర్మాకర్మలయొక్క) గాని ధర్మాధర్మములయొక్క గాని వివేచన యనుశాస్త్రము గహనముగ నున్నది. ఈసంగతిఁ దెలుపుటకే "సూక్ష్మా గతి ర్హి ధర్మస్య" "ధర్మ (వ్యావహారిక నైతికనీతిధర్మ) స్వరూపము సూక్ష్మముగ నున్నది." అనువచనము మహాభారతమున ననేకస్థలములనిచ్చియున్నది. "పంచపాండవులచే నొక ద్రౌపది యెట్టులవివాహమాడఁబడినది? ద్రౌపదీవస్త్రాపహరణసమయమున భీష్మ ద్రోణాదులు న్యాయ్యహృదయులై యేలమౌనముఁదాల్చియుండిరి? మఱియు దుష్టుఁ డగుదుర్యోధనునిపక్షమున యుద్ధముఁ జేయుటకు భీష్మద్రోణులచేఁ దమపక్షము సమర్థింప "అర్థస్య పురుషో దాసో దాస స్త్వర్థో న కస్య చిత్" "పురుషుఁ డర్థమునకు దాసుఁడు. అర్థ మెవరికిని దాసుఁడు గాదు" (మ. భా. భీ. ౪౩. ౩౫) అని చెప్పఁబడి నది. ఈన్యాయము సరిగ నున్నదా? లేక, తప్పుగ నున్నదా? ఎట్లు దైనను "సేవా శ్వవృత్తి రాఖ్యాతా" (మను. ౪. ౬). అనఁగ సేవాధర్మము కుక్కవృత్తివలె నింద్యముగ గ్రహింపఁబడినదే, ధనమునకు దాసుఁడగుటయు బానిస, భీష్మాదులు దుర్యోధనుని సేవ నేలవదిలలేరు?" ఇవి మొదలగుప్రశ్నలకు సదుత్తరములు చెప్పుట మిక్కిలి కష్ట ముగ నుండును. ఇట్టిస్థలములలో నొక్కొక్క ప్రసంగానుసారముగ నొక్కొక్క నిర్ణయముఁ జేయుదురు. "సూక్ష్మా గతి ర్హి ధర్మస్య" "ధర్మతత్త్వము సూక్ష్మ మైనది" (మ. భా. అను. ౧౧. ౪౧) అనియుఁ, దర్వాత "బహుశాఖా హ్యనంతికా" (మ. భా. వన. ౨౦౮. ౨) "దాని కనేకములగుకొమ్మ లుండుటచే వానివలనఁ గలుగఁబోవునసమానములు ననేకములుగ నుండును" అనియు మహాభారతముననే చెప్పఁ బడి యున్నది. తులాధారజాజలిసంవాదమునఁ దులాధారుఁడే ధర్మమువిషయమై వివేచన చేయుచు "సూక్ష్మత్వా న్న స విజ్ఞాతుం శక్యతే బహునిహ్నవః" "ధర్మము, సూక్ష్మము ననేకాపవాదములు గలదియు నగుటచే ననేకవిషయములఁ దెలియఁబడదు" (మ. భా. శాంతి. ౨౬౧. ౧. ౩౭) అని వ్రాసినాఁడు. మహాభారతకారునకీసూక్ష్మ ప్రసంగము పూర్తిముగఁ దెలియుటవలన నీతివిషయములలోఁ బ్రాచీనమహాపురుష లచే నాచరింపఁబడినదానిఁ జెప్పుటకే భారతమున ననేకకథానకములు సంగ్రహింపఁ బడినవి. కాని సర్వవిషయములు శాస్త్రీయరీతిగ వివేచనఁ జేసి వానిలోనిసామాన్య మర్మమును భారతమునంటిధర్మగ్రంథములలో నెక్కడనైనఁ జెప్పుటయావశ్యకమే. పూర్వ మర్జునునకు శ్రీకృష్ణుఁడు కర్తవ్యవ్యామోహమును నివారించుట కుపదేశించిన యుపదేశము నాధారముగఁ జేసికొని వ్యాసుఁడు భగవద్గీతలో నీమర్మమును బ్రతిపాదించెను. మఱియు నాహేతువున గీతయనునది మహాభారతమునకు రహస్యోప

నిష్పత్తును శిరోభూషణమును నై యున్నది. ఇదియేకాక మహాభారతమే గీతలలోఁ బ్రతిపాదింపఁబడిన మూలభూతకర్మతత్త్వమునకు సోదాహరణమగు విస్తృతవ్యాఖ్యానమునై యున్నది. గీతాగ్రంథము మహాభారతములో నిటీవలఁ జేర్పఁబడిన దని యనేకులు [illegible] సూచించుచున్నాను. వేయేల? గీతాగ్రంథమున [illegible] దీనిలనఁ గలిగినదే యని చెప్పవచ్చును. ఏల యన:— కేవల వేదాన్తశాస్త్రమును (వేదాన్తమును బ్రతిపాదించు [illegible]), [illegible] ములనియును మాత్రము చెప్పవలసిన గ్రంథములు ఎన్నియో యున్నవి. వేదాన్తములో [illegible], [illegible] సమన్వయింపఁ జేయుటకు [illegible] మున స్థలమునఁ [illegible] పోలికల్పితము గాదు. గీతలలోనే [illegible] (గీ. ౧౮. [illegible]). [illegible] గీతాదృష్టాన్తలకుఁ జెప్పనవసరము లేదు. [illegible] మూలకు [illegible]. కాన గీతపఠ వారి తెలుసుకొని, గీతనే [illegible] చెప్పఁబడినగీతలయుపూర్వ్య కేమియును బాధ రానేరదు.

ఇది కర్మజిజ్ఞాస యను ద్వితీయప్రకరణము.

తృతీయప్రకరణము.

కర్మయోగశాస్త్రము.

"తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలం"*

(గీత. ౨.౫౦)

ఎవరికైన నేశాస్త్రమునందేనియుఁ బ్రవేశము కలుగఁజేసికొన నిచ్ఛ మొట్టమొదట లేనిచో వా రాశాస్త్రముల నభ్యసించుట కనధికారులు. మఱియు నట్టి యనధికారులకు వారి కాశాస్త్రములను జెప్పుట బోరగించినఘటముపై నీటిని బోయునటు లుండును. దానివలన శిష్యునకు నేమియు లాభము లేక పోవుటయే కాక గురువునకు నిష్ఫలశ్రమ మగుటచే నియిద్దఱికాలము వ్యర్థముగఁ గడచి పోవును. జైమిని బాదరాయణులచే, పూర్వోత్తరమీమాంసలయారంభమున "అథాతో ధర్మజిజ్ఞాసా" అనియు, "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అనియు సూత్రము లిందులకే వ్రాయఁబడినవి. ఎటుల ధర్మోపదేశము ధర్మేచ్ఛులకును, బ్రహ్మోపదేశము ముముక్షువులకును జేయఁదగినదో యటులే కర్మశాస్త్రోపదేశము సంసారమునందుఁ గర్మల నెట్లు చేయవలయునో తెలిసికొన నిచ్ఛ గలవారికే చేయఁదగినది. కావుననే యీగ్రంథమునఁ బ్రథమప్రకరణమున విషయప్రవేశమును, రెండవప్రకరణమునఁ గర్మజిజ్ఞాసాస్వరూపమును, కర్మయోగశాస్త్ర మహత్త్వమును దిగ్దర్శనముగఁ బ్రతిపాదింపఁబడినవి. ఈస్థలమునఁ బూర్వపక్షము గలదని ముందుగఁ దెలిసికొననిచో సిద్ధాంతమహత్త్వము పూర్ణముగఁ దెలియదు. మఱియు మహత్త్వము తెలియక పోవుటచే కేవలము పఠనమూలమున వచ్చినశాస్త్రమును ధారణ చేయుట (జ్ఞప్తినుంచుకొనుట) కష్టము. ఈకారణముననే మంచిగురువు, శిష్యునకు జిజ్ఞాస యున్నదా? లేదా? యని మొదటనే విచారించి యది లేనియెడల దానియుత్తేజనముఁ జేయుటకుసైతము ప్రయ

* "కావున యోగము నాశ్రయింపుము. యోగ మనఁగ కర్మల నాచరించుటయందలి చాతుర్యము, లేక, నేర్పు." అని యోగమునకు లక్షణము. ఈవిషయమునఁ జాలవిచారణ యీప్రకరణముననే చేయఁబడినది,

త్నించును. గీతలలోఁ గర్మయోగశాస్త్రనివేచన యీతీరుననే చేయఁబడినది. ఏ యుద్ధమునఁ దనచేతిమీఁదుగఁ బితృవధయు, గురువధయు, సహస్తరాజనవధయు, బంధువధయు నగునో యట్టిఘోరయుద్ధమును జేయుట న్యాయ్యమా? యన్యాయ్యమా? యనుశంకకు మనస్సునఁ దగిన యుత్తరము దొరకక చింతనొందినవాఁడగు సిద్ధుఁడు కాఁగాఁ బ్రాప్త, నిష్కామకర్మజేయుట వలనఁ గలుగు సత్ఫలత్యాగము నను లక్షణ మగునది, నలుగురు బడుచు స్వధర్మాచరణ మగుటయే కాక యపకీర్తికిని గురియగుదువు, నామర్దనమును జేసి యప్పటికిని వినక పోఁగా "అశోచ్యా నన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే" "నీవు శోకింపఁదగనివారికై శోకించుచున్నావు. ఇట్టియుకాక బ్రహ్మజ్ఞానుల పెద్దపెద్దమాటలను చెప్పుచున్నావు" (గీ. ౨.౧౧) అని కొంచెము పరిహాసముఁజేసి శ్రీకృష్ణుఁడు కర్మాకర్మ లనెడి ... చెను. ఆస్తుతులకు నిరాధారముకాదు. ... "ఏమిచేయఁదగును? ఏమిచేయఁదగదు?" ... గలుగునో పూర్వప్రకరణము ... ప్రతిబంధకములు ... ముక్తము గాదు. కాన, నేను ... చే జగత్తులోఁ గర్మ ... నో, ... కర్మల ... గాని పాపము ... ఫలలో, యట్టి 'యోగము' (యుక్తి) ... "తస్మాద్యోగాయ యుజ్యస్వ" "కావున నీవు ... " అని శ్రీకృష్ణుఁడు మొదట నర్జునునకుఁ జెప్పెను. ఈ యోగమునకే కర్మయోగశాస్త్రము ... నర్జునునకుఁ ... ంచిన సందర్భము ... నత్వమిదమునఁ బెద్దవిదము నగునిట్టి ... కావున గీతల లోఁ జేయఁబడిన కర్మయోగశాస్త్రవివేచనను ... నశ్యసించుట యావశ్యకము. కాని యీశాస్త్రమున నైనను బ్రతిపాదనలలోఁ రాఁబోవు ముఖ్యశబ్దముల యర్థము ... ములను ... వ్యాఖ్యానమును, నాశాస్త్రమున ... మూలభూత మగునట్టిదియు, మొదట సంక్షేపముగ నుండవలయును. ... గ్రంథమున ననేకవిధము లగునన్యథాజ్ఞానములు నుపపత్తులును గలుగును. ఈకారణముననే యీసామాన్యపద్ధతి ననుసరించి ముందుగ నీశాస్త్రమున రాఁబోవు కొన్నిముఖ్యశబ్దములయర్థమును బరీక్షించుచున్నాను. వానిలో మొదటిది కర్మశబ్దము.

ఈకర్మశబ్దము 'కృ' ధాతువువలన నిష్పన్నమైనది. కావున దానికి 'చేయుట' యని కాని, 'నడవడి' యని కాని, 'వ్యాపార' మని కాని యర్థము. మఱియు నా సామాన్యార్థమే గీతయందును వివక్షితముగ నున్నది. ఈశబ్దమునకు మీమాంసా శాస్త్రమునందు గాని యన్యస్థలములందు గాని యున్న సంకుచితార్థము లన్నియు గోచరములై పాఠకులు పొరపడకుండుటకై యిటుల చెప్పుచున్నాను. ఏమతగ్రంథమును విచారించినను దానిలో 'నిశ్శ్రేయసప్రాప్తి కేదేని యొక కర్మను జేయవలయు' నని చెప్పఁబడియే యుండును. ప్రాచీనవైదికధర్మానుసారముగ యజ్ఞయాగాదికములే కర్మలు. మఱియు నీయజ్ఞయాగాదు లెటుల చేయవలయునో యావిధులు వైదికగ్రంథములలో ననేకస్థలములయందనేకవిధములుగను, ఒకానొకచోట పరస్పరవిరుద్ధములుగను, గన్పట్టుచున్నయనేకవచనములకు సంగతమైనయేకవాక్యత యెటుల గలుగునో, నిరూపించుటకే జైమినియొక్క పూర్వ మీమాంసాశాస్త్రము ప్రవర్తించినది. జైమినిమతమున నీవైదికములు, లేక, శ్రౌతములు నగుయజ్ఞయాగాదులఁ జేయుటయే ముఖ్యమును ప్రాచీనము నగుధర్మముగ నున్నది. మనుష్యుఁ డేమిచేసినను యజ్ఞార్థముగనే చేయవలయును. అతఁడు ధనమార్జించినను యజ్ఞార్థమే; ధాన్యసంగ్రహము చేసినను యజ్ఞార్థమే యని తెలిసి తెలిసికొనవలయు నని మహాభారతమున నున్నది. (మ. భా. శాం. ౨౬. ౨౫) యజ్ఞమును జేయవలయు నని వేదమే విధించెను గాన యజ్ఞార్థమై చేయఁబడిన యేకర్మయైనను మనుష్యునకు స్వయముగ బంధహేతువు కాదు. యజ్ఞమునకు సాధనమే యగును. స్వతంత్రమైనసాధ్యము కానేరదు. కావున యజ్ఞమువలన వచ్చు ఫలములోనే యాసాధనములఫలముల తర్భావము లగును. సాధనములకు వేఱుగా ఫలము లేదు. కాని యజ్ఞార్థమై చేయఁబడినకర్మలు స్వతంత్రములుగా ఫలదాయకములు గానున్నను యజ్ఞముచేతనే స్వర్గప్రాప్తి(అనఁగా: మీమాంసకమతానుసారముగ నొకవిధ మగుసుఖప్రాప్తి) యగును. కావున నాస్వర్గప్రాప్తికొఱకే యజ్ఞకర్త యగుపురుషుఁ డిచ్ఛాపూర్వకముగ (అనఁగా: కావలయు నని) యజ్ఞమును జేయుచున్నాఁడు. కావుననే యజ్ఞమనుకర్మ ప్రత్యేకముగఁ బురుషార్థములలో నొకటిగఁ బరిగణింపఁబడుచున్నది. మనుష్యున కిష్టమైనవస్తువును పొందవలయు నను నిచ్ఛయే పురుషార్థ మని చెప్పుదురు. (జై. సూ. ౪.౧.౧; ౨) యజ్ఞమునకే 'క్రతు' వని పర్యాయపదము. కనుక 'యజ్ఞార్థ' శబ్దమునకు మాఱుగ 'క్రత్వర్థ' శబ్దమును మార్చుట యుక్తము. మఱియు యజ్ఞార్థములు (క్రత్వర్థములు) స్వతంత్రముగ ఫలము నీయనివి కావుననే బంధకములు కావు. మఱియు 'పురుషార్థములు' పురు

షునకు లాభదాయకములు, కావుననే బంధకములు. అని కర్మలన్నియు రెండువిధ ములు. సంహితలలోను బ్రాహ్మణగ్రంథములలోను నున్నవిషయమంతయు యజ్ఞయాగా దికములగురించియే. ఋగ్వేదసంహితలో నింద్రాదిదేవతాస్తుతిపరములగు సూక్తము లుండును. సత్యమే! కాని, వానివినియోగము యజ్ఞసమయముననే కర్తవ్యమగు టచే, సర్వశ్రుతిగ్రంథములును యజ్ఞాదికర్మప్రతిపాదకములే యని మీమాంసకులు చెప్పుదురు. ఏమియునుదెలిసికొనకయే చేసినను, బ్రహ్మజ్ఞానపూర్వకముగఁ జేసినను, వేదోక్తములగుయజ్ఞయాగాదికములఁ జేసిననే స్వర్గము సిద్ధించును గాని యూరకే యేమిచేసినను సిద్ధింపదని కర్మఠులు, లేక, యాజ్ఞికులు, లేక, కేవల కర్మవాదులు చెప్పుదురు. ఉపనిషత్తులలో నీయజ్ఞములు గ్రాహ్యములుగ నంగీకరింపఁబడినను వానియోగ్యత బ్రహ్మజ్ఞానమునకంటెఁ గ్రిందిదని నిశ్చయింపఁబడుటచే స్వర్గప్రాప్తి కలిగినను నిత్యమగు మోక్షసంపాదనకు బ్రహ్మజ్ఞానమే యావశ్యకమని చెప్పఁబడినది. భగవద్గీత రెండవయధ్యాయమునఁ జెప్పఁబడిన—"వేదవాదరతాః పార్థ నాన్య దస్తీతి వాదినః" (గీ. ౨. ౪౨) ఇత్యాదియజ్ఞయాగాదికర్మలను బ్రహ్మజ్ఞానము లేకుండఁ జేసినఁ బైనఁ జెప్పినట్టుల మోక్షము నీయనివే యగును. అట్లే గీతలలోని— "యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః" "యజ్ఞార్థము చేయఁ బడినకర్మలు తక్క మిగిలినకర్మ లన్నియు బంధహేతువులు" (గీ. ౩. ౯) అనునది యు మీమాంసకమతముయొక్క యనువాదమే. ఈయజ్ఞార్థకర్మలు (అనఁగా: శ్రౌతకర్మలు) గాక వేఱువిధ మైనవియు, ధార్మికదృష్టిచే నావశ్యకములు నైన కర్మలు చాతుర్వర్ణ్యభేదముచే, క్షత్రియులకు యుద్ధము, వైశ్యులకు వాణిజ్యము మొదలగునవి మనుస్మృత్యాదిగ్రంథములలోఁ జెప్పఁబడినవి. మఱియు నివి ముందుగా స్మృతులలోనే వ్యవస్థానుసారముగఁ జెప్పఁబడుటచే వీనిని స్మార్తకర్మ లని కాని స్మార్తయజ్ఞము లని కాని యందురు. ఈశ్రౌతస్మార్తకర్మలు గాక కొన్ని ధార్మికకర్మలు (వ్రతోపవాసాదికములు) పురాణములలో మొదట విస్తారముగఁ బ్రతిపాదింపఁబడుటచే వానిఁ బౌరాణికకర్మ లని చెప్పెదరు. ఈకర్మ లన్నియు, నిత్యములు, నైమిత్తికములు, కామ్యము లని మూఁడువిధములుగ విభజింపఁబడినవి. నియమముగఁ జేయఁబడు స్నానసంధ్యాదికములు నిత్యములు. వీనినాచరించుటచే నేమియు ఫలసిద్ధి కాని యర్థసిద్ధి కాని లేదు; కాని యాచరింపనియెడల దోషము వచ్చును. నైమిత్తికము లన నేదైన నొకకారణము మొదటఁ బ్రసక్త మగుటచేఁ జేయవలసివచ్చుకర్మలు. అవి అనిష్టగ్రహశాంతి ప్రాయశ్చిత్తము మొదలగునవి. దేనికొఱకు మనము శాంతిని గాని ప్రాయశ్చిత్తమును గాని చేసికొనుచున్నామో యా

నిమిత్తము పూర్వమందు సిద్ధముగానియెడల నీకర్మలయొక్క కర్తవ్యతయావశ్యకముగాదు. మన కేదేని యొకక్రొత్తవిషయమం దిచ్ఛ గలిగి దానిం బొందుట కనేకపర్యాయములు శాస్త్రానుసారముగ నేకర్మ లొనర్చెదమో యవి కామ్యకర్మలు. వర్షములు కురియుటకుఁ గాని, పుత్రప్రాప్త్యర్థము గాని యజ్ఞములు చేయుట కామ్యకర్మలలోనిది. నిత్యనైమిత్తికకామ్యములు గాక సురాపానము మొదలగు కొన్ని నిషిద్ధకర్మములుగలవు. అవి యెల్లప్పుడు త్యాజ్యము లని శాస్త్రములు విధించుటచే, నిషిద్ధకర్మలనఁబడును. నిత్యకర్మ లెవ్వియో, నైమిత్తికములెవ్వియో, కామ్యములును, నిషిద్ధములు నెవ్వియో, వానిని ధర్మశాస్త్రములు సిద్ధాంతీకరించియున్నవి. మఱియు 'మనచేఁ జేయఁబడిన యీకర్మ పాపకరమా? పుణ్యప్రదమా?' యని యెవనేని ధర్మశాస్త్రజ్ఞు నడిగిన నతఁడు ధర్మశాస్త్రవిధి ననుసరించి 'యీకర్మ యజ్ఞార్థమా? లేక, పురుషార్థమా?' యనియు, 'నిత్యమా? నైమిత్తికమా?' యనియు, 'కామ్యమా? నిషిద్ధమా?' యనియు విచారించి తర్వాత నిర్ణయమును జెప్పును. భగవద్గీతదృష్టి యీపండితదృష్టి కన్న మిగుల వ్యాపకము. వేయేల? ధర్మశాస్త్రదృష్టికి పై కూడ దూరదృష్టి యని చెప్పవచ్చును. శాస్త్రముచే నొకానొకకర్మ నిషిద్ధ మని చెప్పఁబడక యుండును. ఇంతయేల? అది విహితముగనే (అనఁగా: మనకుఁ గర్తవ్యములు గాఁ జెప్పఁబడినకర్మలలో నొకటిగనే) యుండును. ప్రకృతప్రసంగమున క్షాత్రధర్మమునే యుదాహరణముగ నెన్నుకొందము. ఇది యర్జునునకు విహితమే; కాని యంతమాత్రముచే నాకర్మ నతఁడు నియమముగఁ జేయవలసినది లేదు. ఒకవేళ చేసినను నది నియమముగ శ్రేయస్కరమే యని నమ్మకమును లేదు. మఱియు శాస్త్రవిధులలోనే యనేకసందర్భములు పరస్పరవిరుద్ధములుగ నుండు నని పూర్వప్రకరణమునఁ జెప్పఁబడియే యున్నది. అట్టిసమయమున, మనుష్యుఁడేమి చేయవలయునో నిర్ణయించుట కేదేని యుక్తి కలదా? ఉండిన నది యేది? యనువిషయమే గీతలచేఁ బ్రతిపాద్యము. ఆప్రతిపాదనఁ జేయుటకై పైఁ జెప్పఁబడినకర్మభేదము విశేషముగఁ బరిశీలింప నవసరము లేదు. యజ్ఞాగ్నివైదికకర్మలవిషయమునఁ గాని, లేక, నాలుగువర్ణముల యితరకర్మల విషయమునఁ గాని మీమాంసకు లొనర్చినసిద్ధాంతము గీతలలోఁ బ్రతిపాదింపఁబడిన కర్మయోగమున కెంతవఱకు సంబంధించి యుండునో నిరూపించుటకై మీమాంసకులసిద్ధాంతముపైతము గీతలలోఁ బ్రసంగానుసారముగ విచారింపఁబడినది. చిట్టచివరయధ్యాయములో యజ్ఞయాగాదికర్మలు జ్ఞానిచేఁ జేయఁదగినవా? కావా? యనుప్రశ్నకు సంక్షేపముగ నుత్తరము చెప్పఁబడినది (గీ. ౧౮. ౬). కాని గీతలలో

ముఖ్యముగాఁ జెప్పవలసిన విషయ మింతకన్న వ్యాపక మగుటచే గీతాప్రతిపాదనమునఁ గర్మశబ్దార్థము కేవల శ్రౌతకర్మయే యని కాని శ్రౌతస్మార్తకర్మలే యని కాని సంకోచము చేసికొనక యీ శ్రౌతస్మార్తకర్మలకన్న విశేషవ్యాపక మైనదిగ గ్రహింపఁబడవలయును. సారాంశ మేమన:—తినుట, త్రాగుట, ఆడుట, కూర్చుండుట, లేచుట, ఉండుట, ఉచ్ఛ్వాసనిశ్వాసముల విడుచుట, నవ్వుట, ఏడ్చుట, వాసనఁ జూచుట, మాటాడుట, పాడుట, వినుట, నడచుట, ఇచ్చుట, పుచ్చుకొనుట, నిద్రించుట, మేల్కొనుట, చంపుట, యుద్ధము చేయుట, మననధ్యానములఁ జేయుట, విధి గాని నిషేధము గాని చేయుట, దానముఁ జేయుట, యజ్ఞయాగాదులఁ జేయుట, వ్యవసాయము గాని వ్యాపారము గాని జేయుట, ఇచ్ఛయించుట, నిశ్చయించుట, నోరు మూసికొని యూరకుండుట, మొదలగునవి యన్నియు భగవద్గీతానుసారముగ కర్మశబ్దముచే వాచ్యములే; ఆకర్మలు కాయికము లైనను, వాచికము లైనను, మానసికము లైనను సరియే (గీ. ౫.౮-౯). వేయేల? దేహము జీవముతో నుండుటయు, చావుటయు సైతము కర్మయే. మఱియుఁ బ్రసంగానుసారముగ, జీవించుటయు, మృత్యువు నందుటయు నను రెండింటిలో నేది శ్రేయస్కర మను సంగతి విచారించుట యావశ్యకమై యున్నది. కొన్నిచోట్ల ప్రసక్త మైనయెడలఁ గర్మశబ్దమునకే కర్తవ్యకర్మ యని యైనను, విహితకర్మ యని యైనను, సమర్థ మగుచున్నది (గీ. ౪.౧౬.). మనుష్యులకర్మము విషయమున సమాధాన మాయెను. ఇఁక నింతకంటెను మొదటికిఁ బోయి స్వాభావిక (అచేతనముల) వస్తువుల వ్యాపారములకు సైతము కర్మశబ్దమే సంబంధించియున్న దని నిరూపింపవలయును. కాని దానివిచారణ యుత్తరగ్రంథమునఁ గర్మవిపాకప్రక్రియలోఁ జేయఁబడును.

కర్మశబ్దముకన్న మిక్కుటము సందేహాస్పద మైనది 'యోగ' శబ్దము. ఈశబ్దమునకుఁ బ్రస్తుతము సామాన్యముగా "ప్రాణాయామాది సాధనములచేఁ జిత్తవృత్తినైన నింద్రియముల నైన నిరోధించుట", లేక, "పాతంజలసూత్రోక్త మగుసమాధి.", లేక, "ధ్యానయోగము." కావున నీయర్థమందు నుపనిషత్తులలో సైత మీశబ్దము ప్రయోగింపఁబడినది (కఠ. ౬.౧౧); కాని యీసంకుచితార్థము భగవద్గీతలో సామాన్యముగ వివక్షితము కాదను విషయము తొలుత గమనింపవలయును. 'యోగ' శబ్దము 'యుజ' యనుధాతువునుండి నిష్పన్న మగుటచే దానిధాత్వర్థము, 'కలయుట' 'సంబంధించుట' 'సంపాదించుట' 'సంగతి' 'ఒకచోటనుండుట' యనువానిలో నేదేని యగును. మఱియు నుత్తరగ్రంథమున నట్టిస్థితి గలుగుటకు 'ఉపాయము' 'సాధనము' 'యుక్తి', లేక, 'నివర్తనోపాయ'మనియు నర్థము. "యోగ

స్సన్నహనోపాయధ్యానసంగతియుక్తిషు" (అమరము. ౩.౩.౨౨). అని యమరకోశములోఁ గూడ నీయర్థము లన్నియుఁ జెప్పఁబడియున్నవి. ఫలజ్యోతిషములో నేవేని కొన్ని గ్రహము లిష్టముగఁ గాని, యనిష్టముగఁ గాని యొకనికి జేసి యా గ్రహములయోగము నిష్టమని కాని యనిష్టమని కాని మనము చెప్పుదుము. "యోగక్షేమము"లనెడి సమాసపదమున నున్న "యోగ" పదమునకు "లభింపనివస్తువును సంపాదించుకొనుట" యను నర్థము (గీ. ౯-౨౨). భారతయుద్ధమున ద్రోణాచార్యుల జయింప శక్యము కాని తెలిసికొని యాయనను జయించుటకు నొక్క యోగమే 'సాధనమే', లేక, 'యుక్తియే' యున్నదని—"ఏకో హి యోగో ఽస్య భవేద్వధాయ" (మ.భా. ౧౮౧.౩౧) యని శ్రీకృష్ణునిచేఁ జెప్పఁబడినది. మఱియు నత్తఱ గ్రంథమున జరాసంధాదిరాజులు పూర్వము ధర్మసంరక్షణార్థమై యోగముచేతనే యెటుల చంపఁబడిరో యని చెప్పియున్నది. కృష్ణులవారు బాంధవుల బాలికల నపహరించిన పిదప నితరులు "యోగము యోగ" మని చెప్పుచు నతని వెంబడించిరని యనుశాసనపర్వమునఁ జెప్పఁబడియున్నది (మ. భా. ఉ. అ. ౧౩౨). మఱియు భారతమున నితరస్థలములయందు నీయర్థముననే యోగశబ్దము ప్రయోగింపఁబడినది. గీతలలో 'యోగ' 'యోగి' శబ్దములును వీనితో నేర్పడిన సామాసికశబ్దములు దాదాపుగ నెనుబదిగలవు; కాని యేనాలుగైదుస్థలములలోఁ దక్క (గీ. ౬.౧౨-౨౩) పాతంజలయోగ మనునర్థము విశేషముగ నెక్కడను నుపయోగము కానరాదు. యుక్తి, కౌశల్యము, సాధనము, ఉపాయము, కీలకము లను నర్థములే కొంచెము మార్పుతో నంతటను సుస్పష్టముగఁ బ్రయోగింపఁబడియుండుటచే గీతాశాస్త్రములోని వ్యాపకశబ్దములలోని యొకటి యని చెప్పుట కేమియు సందియము లేదు. అయినను 'యోగ' మనఁగాఁ సాధనము, కౌశల్యము, లేక, యుక్తి యని సామాన్యముగఁ జెప్పినను నంతియు సమకూడ నేరదు. కారణ మేమనఁగా:—వ్యక్తియొక్క యిచ్ఛననుసరించి యీసాధనము, సన్న్యాసమునకుఁ గాని, కర్మమునకుఁ గాని, చిత్తనిరోధమునకుఁ గాని, మోక్షమునకుఁ గాని, మఱియొకదానికిఁ గాని, తుదకు దేని కైనను సాధనము కావచ్చును. ఉదాహరణము:—గీతలలో నందందుచోటులలో భగవంతుని నానావిధ మగువ్యక్తసృష్టిని నిర్మించుకౌశల్యమునకుఁ గాని, యద్భుతసామర్థ్యమునకుఁ గాని 'యోగ' మనుశబ్దము ప్రయోగింపఁబడినది (గీ. ౭.౨౫; ౯.౫; ౧౦.౭; ౧౧.౮). ఈయర్థమునుబట్టియే భగవంతుఁడు యోగేశ్వరుఁ డని చెప్పఁబడినాఁడు. (గీ. ౧౮.౭౫) కాని గీతలలోని 'యోగ' శబ్దమున కివి యేవియును ముఖ్యార్థములు కావు. కావున 'యోగ' శబ్దముచే నేవిలక్షణ మగు కౌశల్యము, సాధ

నము, యుక్తి, లేక, యుపాయము, గీతలలో ముఖ్యముగ వివక్షితముగ నున్నదో దానిని జెప్ప "యోగః కర్మసు కౌశలం" "యోగ మనఁగా కర్మలఁ జేయుటయం దలి నేర్పరితనము, యుక్తి, చాతుర్యము, లేక, శైలి" (గీ. ౨. ౫౦) యను దానిచే నీశబ్ద వ్యాఖ్యానము గీతలలో [illegible] చేయబడినది. మరియు [illegible] శాంకరభాష్య ములో సైతము "యోగః కర్మసు కౌశలం" అను పదములకుఁ గల విషయమున స్వభావముగ నున్న బంధకత్వమును తొలఁగించెడి యుక్తియే యోగ మని యర్థము చేయఁబడినది. సామాన్యముగఁ [illegible] యోగ ములు, లేక, యుపాయము లుండును. వానిలో ముఖ్యమగు సాధనమునకు యోగ మనుశబ్దము విశేషముగ వాడఁబడుచున్నది. ఉదాహరణము:—ద్రవ్యసంపాదన చేయవలసినచో [illegible], [illegible]ము, ఉద్యోగము, కృషి, సేవ, ఋణము, శరీరపరి శ్రమము మున్నగు నేక సాధనములు [illegible]. వానిలో ప్రతిసాధ నమునకును 'యోగ'మను [illegible] ప్రయోగించుటకు వీలుండినను, ధనసంపాదనమునకు [illegible] ద్రవ్యమును సంపాదించు టయే ముఖ్యార్థము. [illegible] ముఖ్యము. 'ద్రవ్యప్రాప్తి యోగ'మని చెప్పు టయుఁ గలదు.

"యోగః కర్మసు కౌశలం" "కర్మ చేయుటలో నొకవిధమగు విశేషయుక్తియే యోగ" మని స్వయముగ [illegible] వ్యాఖ్యానము చేయుటచే వాస్తవముగ విచారింప గీతలలో [illegible] ముఖ్యార్థ [illegible] యను విషయమున శంక యనవసరము. కాని [illegible] యీ వ్యాఖ్యానమును దృష్టియుంచక గీతలకు గొప్పగొప్ప వ్యాఖ్యానములు వ్రాసినవారు [illegible] యనేకవిధముల గీతలయథార్థము [illegible] లోపమును నిరూపించుటకై [illegible] యున్నది. యోగశబ్దము గీత రెండవ యధ్యాయము మొట్టమొదట వచ్చియుండుట [illegible] దానియర్థము స్పష్టముగఁ జెప్పఁబడియున్నది. "[illegible], సాంఖ్యమత ప్రమాణముగ నుపపత్తిని జెప్పఁబడిన [illegible] యోగమార్గానుసారముగ నుపపత్తిని జెప్పుచున్నాను." (గీ. ౨-౩౯) [illegible] ప్రథమమున యజ్ఞయాగాది కామ్యకర్మలలో [illegible] ఫలాశామూలమున [illegible] వ్యగ్ర [illegible] (గీ. ౨. ౪౧-౪౬). పిదప నిటుల బుద్ధిని వ్యగ్రపరపనియక "ఆసక్తిని విడువుము. [illegible] కర్మల నే విడిచి వేయవలయు ననునభినివేశమునఁ బడకుము" అని వచించి "యోగస్థుఁడవై కర్మలను జేయుము"

(గీ. ౨. ౪౮) అని యుపదేశింపఁబడినది. మఱియు నచ్చో 'యోగ' మనఁగా సిద్ధి విషయకము గాని యసిద్ధివిషయకము గాని యగుసమత్వబుద్ధి" యని యోగశబ్దార్థము మొదట స్పష్టముగఁ జెప్పఁబడినది. పిదప "ఫలాశ వీడి కర్మ చేయుటకంటె సమత్వ బుద్ధిరూపమగు యోగమే శ్రేష్ఠమైనది (గీ. ౨-౪౯). బుద్ధిసమత్వయుక్త యగునెడలఁ గర్మసంబంధమగు పాపపుణ్యముల బాధ కర్తకుఁ దగులదు. కాన నీవీయోగమును సంపాదింపుము" అని చెప్పి యంటనె "యోగః కర్మసు కౌశలం" (గీ. ౨. ౫౦) అని యోగలక్షణము మరలఁ జెప్పఁబడినది. దీనిఁబట్టి చూడఁగఁ గర్మపాపము సంక్రమింపనిరీతిఁ గర్మఁ జేయుట యను సమత్వబుద్ధిరూపమగునే విశేషయుక్తి ప్రకృతమునఁ జెప్పఁబడినదో యాయుక్తికే కౌశల మని నామముగావున నీయుక్తిచేఁ గర్మను జేయుటయే యోగ మని గీతలలోఁ జెప్పఁబడినట్లు కనఁబడు చున్నది. మఱియు నిదియే పంచమాధ్యాయమున—"యోఽయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన మధుసూదన" "సమత్వబుద్ధిరూపమగు యోగము నిచే నాకుఁ జెప్పఁబడినది."(గీ. ౬. ౩౩) ను. యీశ్లోకమున స్పష్టముగ మరల స్పష్టపఱుపఁబడినది. జ్ఞాని యగువానికి విహితమైన కర్మలఁ జేయవలయునో యక్కర లేదో యనువిషయమున శ్రీశంకరాచార్యులవారికంటె మునుపే ముఖ్యమగునట్టి వచ్చుచున్న వైదికధర్మముల ననుసరించియె రెండుమార్గములున్నవి. వానిలో, జ్ఞానోత్పత్తియైనపిదప నన్నికర్మములను బొత్తిగ విడుచుట యొకమార్గము; జ్ఞానోత్పత్తియైనను గర్మలను విడువక వానిపుణ్యపాపముల బాధ తగులకుండునట్టి యుక్తిచే వానినే యామరణాంతము చేయుచుండుట రెండవమార్గము. ఈ రెండుమార్గముల నుద్దేశించియే గీతలలో మొదట (గీ. ౫–౨) సన్న్యాస మనియు, కర్మయోగ మనియు వాడఁబడినది. సన్న్యాస మనఁగా విడిచిపెట్టుట; యోగ మనఁగా సంబంధము. పర్యవసానమునఁ గర్మలత్యాగము, సంయోగము ననురెండును భిన్నమార్గములుగా నున్నవి. సాంఖ్యము, యోగము, "సాంఖ్యయోగౌ" యనఁబడు సంక్షిప్తము లగు వేఱు నామములు స్మృతిమైత్రిగ్రంథమున (గీ. ౫. ౫) నీరెండుమార్గముల ననుసరించియే వాడఁబడినవి. బుద్ధిని స్థిరముగఁ జేయుటకుఁ బాతంజలయోగములో నున్నయాసనాదులవర్ణన యాఱవయధ్యాయమునఁ గలదని నిజమే! కాని, యది యెవరికొఱకు? తపస్వికొఱకా? కాదు; కర్మయోగికొఱకు; (యుక్తిచేఁ గర్మలఁ జేయువానికొఱకు). అతఁడు సమత యను యుక్తిని సాధించుకొనుటకై చెప్పఁబడినది. కానిచో "తపస్విభ్యోఽధికో యోగీ" యనువాక్యమే యసంగతము నగును. ఇట్లే—"తస్మాద్యోగీ భవార్జున"(గీ. ౬. ౪౬) అని యీయధ్యాయాంతమున నర్జునునకుఁ జేయఁబడిన

యుపదేశముయొక్క యర్థము కూడ.—"యోగస్థః కురు కర్మాణి" (గీ. ౨-౪౮) "తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్"(గీ. ౨-౫౦) "యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత" (గీ. ౪-౪౨) యను శ్లోకముల నుండునర్థముతో సమానమైనది. [illegible] యనునట్టి యర్థము గ్రహించుటయే యుక్తమైయున్నది. కారణ మేమనః— పాతంజలయోగము నాశ్రయించి గీతయందు [illegible] మే. "కర్మయోగేన యోగినామ్" "యోగులు [illegible] ననుచున్నారు." (గీ. ౩-౩) [illegible], మహాభారతమున నారాయణీయోపాఖ్యానములయొక్క, లేక, [illegible] వివేచనలోనే యీయాధర్మాచరణ [illegible] "సుప్రయుక్తేన కర్మణా" (మ. భా. శాం. [illegible]) [illegible] చేసికొనుచున్నారని చెప్పబడినది. [illegible], 'యోగ' 'కర్మయోగ' యనునిరెండుశబ్దములను గీతలలో [illegible] డని స్పష్టమగుచున్నది. 'కర్మయోగ' [illegible] 'యోగ'మనుచిన్నపదమే గీతలలోను, మహాభారతములోను [illegible] వాడబడియున్నది. "నాచే [illegible] చెప్పబడిన యోగమే పూర్వము వివస్వంతునకుఁ జెప్పబడినది. (గీ. ౪.౧) [illegible] యీయోగము తర్వాత నష్టమగుట [illegible]" దని [illegible] వంతుడు [illegible] ప్రయోగించుటచేఁ బాతంజలయోగము [illegible] యని కాక, సాధనము కాక, [illegible] యర్థము గ్రహింపవలసివచ్చును. [illegible] శ్రీకృష్ణార్జునసంవాదమును సంజయుఁడు యోగమని చెప్పినప్పుడును (గీ. ౧౮. ౭౫) [illegible] సమ్మతమై యున్నది. శ్రీ శంకరాచార్యులవారు తాము సన్న్యాసమార్గప్రవర్తకులగుటచేఁ దమగీతాభాష్యారంభమునందే వైదికధర్మమునకు నివృత్తి యనియు, ప్రవృత్తి యనియును రెండుభేదములఁ జెప్పిరి. [illegible] ముఖ్యము, [illegible] చేయఁబడిన వ్యాఖ్యానము ననుసరించి యొకానొకచో "సమ్యగ్దర్శనోపాయకర్మానుష్ఠానం" (గీ.౪. ౪౨) [illegible] "యోగః యుక్తిః" (గీ.౧౦. ౭) అనియును జెప్పఁబడినది. అటులే మహాభారతమునసైతము "ప్రవృత్తిలక్షణో యోగః జ్ఞానం సన్న్యాసలక్షణమ్." (మ. భా. అశ్వ. ౪౩. ౨౫). "యోగ మనఁగా ప్రవృత్తి

మార్గము జ్ఞాన మనఁగా సన్న్యాసము, లేక, నివృత్తిమార్గము;" అని యీరెండు శబ్దములయర్థము గీతలలో స్పష్టపఱుపఁబడినది. మఱియు శాంతిపర్వముతుద, నారాయణీయోపాఖ్యానమునమాత్రము సాంఖ్యయోగశబ్దము లీయర్థమందే యనేకపర్యాయములు వచ్చియుండుటయే కాక, ఈ రెండు మార్గములును సృష్ట్యారంభముననే భగవంతుఁ డెందులకై యేర్పఱచినదియుఁ జెప్పఁబడినది (మ. భా. శాం. ౩౪౦; ౩౪౮). ఇదివఱలో నారాయణీయధర్మముగాని, భాగవతధర్మము గాని, ప్రవృత్తిప్రధానమనియు మొదటి ప్రకరణమున నుదాహరింపఁబడినమహాభారతవచనములవలన స్పష్టమగును. కావుననే సాంఖ్యమనఁగా నివృత్తిమార్గము, యోగమనఁగా ప్రవృత్తిమార్గము నను నర్థములను నారాయణీయధర్మములోనుండి, ప్రాచీనమును, సాంప్రదాయికమును నగునర్థమే గీతలలో వివక్షితముగ నున్నదని చెప్పవలసియుండెను. మఱియు నిర్ణయమే యేదేని సంశయమున్నయెడల "సాంఖ్యయోగౌ పృథగ్బాలాః," "యోగః కర్మసు కౌశలమ్." అను గీతలలోని యీశ్లోకములవ్యాఖ్యానములేగాక, "కర్మయోగేన యోగినాం" మొదలగు పైఁజెప్పఁబడిన గీతావచనములను [illegible] సింపఁబడుటచే గీతలలోని యోగశబ్దము ప్రవృత్తిమార్గ (కర్మయోగ)మునకు వచ్చునందే ప్రయోగింపఁబడినదనుటకు [illegible] సిద్ధమగుచున్నది. వైదికధర్మగ్రంథములలోనే కాక, పాళి, సంస్కృత, బౌద్ధధర్మగ్రంథములలో నీయము యోగశబ్దమీయర్థమందే ప్రయోగింపఁబడినట్లు కనఁబడుచున్నది. ఉదాహరణము:— శకము ౨౦౦ ప్రాంతమున వ్రాయఁబడిన 'మిలిందప్రశ్న' యను పాళీభాషా గ్రంథమున "పుబ్బయోగో" (పూర్వయోగ) యను శబ్దముండుటచే దానియర్థము "పుబ్బకమ్మ" (పూర్వకర్మ)యని యచ్చట వ్రాయఁబడినది. (మి. ప్ర. ౧. ౪.) మఱియు శాలివాహనశకారంభమున నుండిన యశ్వఘోషుఁడను కవియొక్క "బుద్ధచరిత" యనుసంస్కృతకావ్యముయొక్క ప్రథమసర్గములో ౫౦వ శ్లోకమున.—"ఆచార్యకం యోగవిధౌ ద్విజానామప్రాప్తమన్యైర్జనకో జగామ" "బ్రాహ్మణులచే యోగవిధి నభ్యసింపఁజేయుటయందు జనకమహారాజు ఆచార్యుఁడాయెను. జనకునికంటెఁ బూర్వమీ యాచార్యత్వ మేరికిని సంభవింప లే" దని చెప్పఁబడినది. ఇచ్చట 'యోగవిధి' యన, 'నిష్కామకర్మయోగవిధి' యనియే యర్థము చేయవలసియున్నది. కాని మేమన:—జనకుఁ [illegible] విధియే యని గీతాదిగ్రంథములు ఘోషించుటచే, నశ్వఘోషునిచే 'బుద్ధచరిత్ర'

మున(౯.౧౯—౨౦.) గృహస్థాశ్రమమున నుండియే మోక్ష మెటుల సంపాదింపఁ బడవలయునో నిరూపించుటకు జనకునియుదాహరణమే యియ్యఁబడినది. జనకునిచేఁ ప్రవర్తింపఁజేయఁబడిన మార్గమునకు యోగ మనియే పేరు. ఇంతవిషయ మిటు లీవాద గ్రంథములనుండి స్పష్టము కాగా మనుపటి గీతలలోని యోగశబ్దమునకును నీయర్థమే గ్రహింపవలసియున్నది. కారణ మేమన: జనకునిమార్గమే గీతలలోఁ బ్రతిపాద్యముగ నున్నదని గీతయే చెప్పుచున్నది (గీ. ౩. ౨౦). సాంఖ్యము, యోగము నను నీరెండుమార్గములవిషయమై యింక ముందు చెప్పఁబడును. 'యోగ' శబ్దప్రయోగము గీతలలో నేయర్థమున చేయఁబడిన దనువిషయము మాత్రమే ప్రస్తుతప్రశ్నయై యున్నది.

'యోగ' మనఁగా 'కర్మయోగ' మనియు, 'యోగి' యనఁగా 'కర్మయోగి' యనియు గీతలలో నున్నయర్థములకు ముఖ్యమగు నాయొక ప్రమాణము నిశ్చితమైనపిదప భగవద్గీతలలోఁ బ్రతిపాద్య మగువిషయము వేఱుగాఁ జెప్ప నక్కఱలేదు. భగవంతుఁడు తనయుపదేశమునకు యోగమని పేరిడియున్నాఁడు (గీ. ౪.౧-౩). మఱియు నాఱవయధ్యాయమున నర్జునుఁడును (గీ.౬. ౩౩) గీతలచివ రుపసంహారములో (గీ.౧౮. ౭౫.) సంజయుఁడును గీతలో నున్నయుపదేశమునకు 'యోగ' మని నామ మిడిరని పైనఁ జెప్పఁబడియే యున్నది. అటులే ప్రతిగీతాధ్యాయాంతమునను నధ్యాయసమాప్తిద్యోతక మగుసంకల్పమున స్పష్టము 'యోగశాస్త్ర' మను నదియే గీతలలోఁ బ్రతిపాద్యమైనవిషయ మని స్పష్టముగఁ జెప్పఁబడినది. కాని యీసంకల్పములోనున్నశబ్దములయర్థవిషయము ప్రస్తుతటీకాకారు లెవరును గమనించినటుల తోఁచదు. "శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు" అను నారంభమున నున్నరెండుపదము లైనపిదప, ఈసంకల్పములో "బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" యని రెండుశబ్దము లున్నవి. పైవానిలో మొదటి రెండుపదములకును నర్థము "భగవంతునిచే గానము చేయఁబడిన యుపనిషత్తులలో" నని యగుటచేఁ దర్వాత రెండుశబ్దములచేతను "బ్రహ్మవిద్యలో యోగశాస్త్రము, అనఁగా: కర్మయోగశాస్త్రము. ఇది దానిలో నుండువిషయము" మని యిప్పుడు స్పష్టపడుచున్నది. బ్రహ్మవిద్య యనఁగా బ్రహ్మజ్ఞానము. అది కలిగినపిదప జ్ఞానులగువారికి రెండు నిష్ఠలు గాని, మార్గములు గాని (గీ. ౩.౩) మాపడుచున్నవి. సాంఖ్యము, లేక, సన్న్యాస మనునది యొకమార్గము. అనఁగా:—జ్ఞానానంతరమున జగత్తులోని సర్వకర్మల వదలి విరక్తుఁడై యుండుట; రెండవది యోగము, లేక, కర్మయోగము. అనఁగా:—కర్మల వదలక వానిచే మోక్షప్రాప్తి కెప్పుడును నడ్డులేకుండుటయు కిచే

నియమముగ నొనర్చుట. ఈ రెండుమార్గములలో మొదటిదానికి జ్ఞాననిష్ఠ యనియు, మఱియొకనామమిడుటం జేసి దానివిశేషవివరణము యుపనిషత్తులలో ననేక ఋషులచేతను, నితర గ్రంథకర్తలచేతను జేయఁబడినది; కాని బ్రహ్మవిద్యాన్తర్గత మగుకర్మయోగము యొక్క కాని, యోగశాస్త్రముయొక్క కాని తాత్త్వికమగు నుపపాదనము భగవద్గీతయందుఁ దక్క మఱియెచటను గానరాదు. కావుననే యొకరిచే నీసంకల్పము ముస్ముందు రచింపఁబడినదో (అది గీతాప్రశ్నల క్రిందను స్పష్టముగ నుండుటచే గీతల కేవ్యాఖ్యానము చేయఁబడకమునుపే రచింపఁబడియుండును నని యనుమానము చేయఁబడినట్లు వెనుకనే చెప్పఁబడినది) వారికి గీతాశాస్త్రవిషయముయొక్క యపూర్వతను నిరూపించుటకొఱకు "బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" యను నీపదము లాసంకల్పములు నాగాహ్రికముననుగ హేతుకముగను వ్రాయఁబడినవి. వ్యర్థములుగాని మనఃకల్పితములుగాని కావనియు నిప్పుడు స్పష్టమగుచున్నది. మఱియు గీతలపై సాంప్రదాయికములగుటీకలు వ్రాయకమునుపు గీతలతాత్పర్య మేమని నిరయిరించుకొనకయు నీసంకల్పము చెప్పినే సహజముగఁ దెలియును. నా యదృష్ట మేమి. యోగమార్గప్రవర్తకుఁడును, సర్వయోగములకును సాక్షాదీశ్వరుఁడు నగు (యోగ + ఈశ్వర) శ్రీకృష్ణభగవానుఁడు సర్వభూతహితము కొఱకు స్వయముగఁ బట్టుపట్టి కైయంచిన మార్గముకును పూర్వ మర్జునునకు బోధించెనో యట్టికర్మయోగమును ప్రతిపాదించుట యనునది స్ఫురించినది. 'యోగము' 'యోగశాస్త్రము' అను గీతలలోని పదములకంటె, 'కర్మయోగము' 'కర్మయోగశాస్త్రము' అనుపదములు స్పష్టముగ నుండుట సత్యమే. కాని గీతలలోఁ బ్రతిపాద్యమగువిషయములో మరల నేనొక మైనసందేహము నుండవలదను తలంపుతో నీగ్రంథమునకును, నీప్రకరణమునకును "కర్మయోగశాస్త్రము" అను గొప్పనామము నే నిడితిని.

"ఒకకర్మను జేయుటకే, యెయ్యనేకయోగములు గాని, లేక, సాధనములు గాని కలవో వానిలో నేది మిక్కిలి మంచిదియు శుద్ధము నైనమార్గమో దానిని నియమముతో నాచరించుట శక్యమగునా? కాదా? కానియెడల దానికపవాద మేమి? మఱియు దేనికొఱకుఁ గలిగినది? మనము మంచిదనుకొనుమార్గ మేకారణమున మంచిది? ఏకారణమున మనము చెడుదనుకొనునది చెడుది? మఱియు నీమంచిచెడుగు లెవనిచే నేవిధముగ నిశ్చయింపఁబడవలయును? అట్లు నిశ్చయించుటకుఁ గారణ మేమి?" అనునిట్టివిషయము లేశాస్త్రముయొక్క యాధారముచే నిశ్చయింప వచ్చునో దానికి "కర్మయోగశాస్త్ర" మని కాని, గీతలలోనున్న సంక్షిప్తశబ్దానుసారముగ

“యోగశాస్త్ర”మని కొందరి నామము. మంచిచెడుగు లనుపదములు సామాన్యము లుగ నున్నవి. మఱియు న్యాయాన్యాయము లనియే యొకానొకప్పుడు శుభాశుభము లనియు, నింకొకసమయమున హితాహితము లనియు, వేఱొకసమయమున శ్రేయస్కరా శ్రేయస్కరము లనియు, మఱియొకప్పుడు పాపపుణ్యము లనియు పదముల వాడు చున్నారు. కార్యాకార్యములు, ధర్మాధర్మములు, న్యాయాన్యాయములు ననుద్వంద్వములను బోధించునట్టి పదములని చెప్పుదుము. ఆయిన నీశబ్దమునే ప్రయోగించు [illegible] వేర్వేఱుగ నుండుటచేఁ గర్మయోగశాస్త్ర [illegible] యున్నవి. ఏశాస్త్ర విచారము చేసినను [illegible] జేయవచ్చును. (౧) “జగత్తు [illegible] యములను గోచ రించునటులే యున్నవి; [illegible] లేమియు లేవు.” అనుమానముతోఁ [illegible] ఖాతికవివేచన [illegible] యని [illegible] చి, ఉత్పత్తి, ప్రకాశము, [illegible] పరీక్షించుట [illegible] ముగ [illegible] యంత్ర [illegible] “ [illegible] ములు [illegible] [illegible] మొదలగునవి [illegible], ఆకులు, పూవులు, కాయలు మొదలగు [illegible].” [illegible] కేవల బాహ్యదృష్టితో విచారించుట [illegible] యనఁ బడును. రసాయనశాస్త్రము, [illegible] శాస్త్రము మొదలగు నాధునికశాస్త్రములు [illegible]. నేయేల! ఇట్టి లోకవస్తువుల [illegible] తెలుసుకొన్న [illegible] వేఱేనది [illegible] విశేషము విచారించుట వలన ఫలమేమియు [illegible]. (౨) పూర్వోక్త మగు [illegible] “జగత్తులోని [illegible] ములవలెనే యుండునా? [illegible] మాత్రమే యగునా? లేక, వానియందు మఱియొకతత్త్వము [illegible] గలదా?” యనుమానముతో విచారించు నెడల [illegible] మొదటికేఁ బోయి విచారింపవలసి

వచ్చును. ఉదాహరణము:—పాంచభౌతిక మగుసృష్టిని, జడము, లేక, యచేతన మగుగోళములోఁ దపఃశక్తి యగుసూర్యనారాయణదేవుఁ డుండుటచే, నతఁడే జడ మగుసృష్టినిర్వాహము నడపించుచున్నాఁ డని చెప్పుటయే యాధిదైవిక వివేచన యనఁబడును. ఈమతము ననుసరించి చెట్టు, నీరు, గాలి, మొదలగుసర్వ పదార్థములలోను నానావిధములగు [illegible] దేవత లుండుటచే వారే జడపదార్థముల వ్యాపారములను నడపించుచున్నారని చెప్పఁబడును. (3) కాని, జడ సృష్టిలో నున్న వేలకొలఁది పదార్థముల [illegible] వేలకొలఁది వేర్వేఱుదేవత లున్నారని [illegible] "బాహ్యసృష్టి [illegible] సర్వవ్యాపారములను నడపించు మనుష్యుల [illegible] శరీరములలో నాత్మస్వరూపముగ నుండి ప్రాణులకు సకలసృష్టి జ్ఞానమును నిచ్చు [illegible] నింద్రియాతీత మగు నొకచిచ్ఛక్తియే యీజగత్తున నుండుటచే నాశక్తియే యీజగత్తును నడపించుచున్న" దని చెప్పుటయే యాధ్యాత్మికవివేచన యనును. ఉదాహరణము [illegible] వ్యాపారము [illegible] నేల? చెట్టు యాకులు కదలుటయు, [illegible] సూర్యుని యుదయాస్తమయములు [illegible] దేవతలు [illegible] లని [illegible] నధ్యాత్మ [illegible] నియమములు మార్గములు చాలకాలమునుండి [illegible] గ్రంథములలోనైనను వాని యుపయోగము [illegible] మున్నది. ఉదాహరణము:—"జ్ఞానేంద్రియములు, ప్రాణములు [illegible] దేవి?" [illegible] విచారించి జేయుచు [illegible] ఇంద్రియముల [illegible] సాక్షిస్వరూపము (ఆత్మ) [illegible] శ్రుతులలో [illegible] బలపిచేసిన [illegible] (బృ. ౧. ౫. ౨౧-౨౩; [illegible] ౧. ౨-౩; కౌషీ. ౨. ౮.). [illegible] నను జెప్పఁబడిన [illegible] యీమూఁటితో [illegible] వానిలో "అధ్యాత్మవిద్యా విద్యానాం" (గీ. ౧౦. ౩౨.) అనువాక్యము ననుసరించి యాధ్యాత్మిక [illegible] శాస్త్రకర్త [illegible] ముగ గౌరవించు చున్నారు. ఇటీవల [illegible] కొంతమార్పు ఫ్రెంచి (French) దేశమున ప్రసిద్ధుఁడు నగు "కొంటు" అను నాధిభౌతిక పండితుఁడు * ఆధిభౌతిక ప్రతిపాదనమే సరియైనది యనెను. అతఁడు "సృష్టికిఁ

* ఫ్రాన్సుదేశమున అగస్టుకొంట్ (Auguste Comte) అనువాఁడు వెనుకటిశతాబ్దమున నుండెను. ఈతఁడు, సమాజరచన, శాస్త్రీ[illegible]మగురీతిలో

బ్రాహ్మ మేతత్త్వమున్నదో తెలిసికొనవలసినది గాని తెలియవలసినది గాని యవస రము లేదనియు, నా [illegible] మనుష్య మగుటవలన (అనగా: ఎప్పుడును తెలిసి కొనుటకు వీలుకాదు [illegible]) [illegible] శాస్త్రములు మగుపెద్ద గృహనిర్మాణ [illegible], [illegible] జనము, [illegible], [illegible] లు, జ్వాలా ముఖులు, (అగ్నిపర్వతములు, Valcanoes) మొదలగు [illegible] వస్తువులను దొలుత జూచినప్పుడివి [illegible] మను [illegible] శక్తిచే ననుకొనియెను [illegible] మను ష్యులు [illegible] దేవు యొక యాత్మతత్త్వము [illegible] మానవీయ జ్ఞాన ప్రగతి (పద్ధతి) [illegible], [illegible] యనియు, కాని సృష్టి నీవిధమున విచారించి [illegible] శాస్త్రీయజ్ఞాన మున కేమియు [illegible] ధర్మములనే మనుష్యుల [illegible], దాని వలననే మనుష్యుల [illegible] ముక్తులు చూపించుటచే [illegible] కారంభిం చినదనియు, [illegible] శాస్త్రము నైన, నేవిషయము [illegible] సాధకముగ లాభదాయకము, [illegible] సామా నుసార ముగ సమాజశాస్త్రము యొక్క [illegible] శాస్త్రము యొక్క [illegible] తాత్త్విక విచారము జేయుట కీప్పుడి [illegible] గ్రహించి,

—

నెటుల విమర్శింపవలసిన [illegible] పెద్ద గ్రంథము సమాజశాస్త్ర ముపై రచించెను. ఏశాస్త్రము [illegible] మొదట Theological పద్ధతి ననుసరించి చేయవలయును. [illegible] Metaphysical పద్ధతి ననుసరించి చేయ వలయును. తుదకు దాని Positive స్వరూపము సిద్ధించును. అని యనేకశాస్త్ర ముల నాలోచించి యాతడు నిశ్చయించెను. ఈమూడు మార్గములకు బ్రాచీనము లగు [illegible] కాధిభౌతికము లను [illegible] నామములు [illegible] మునుండిరి. కాని యీమార్గములను '[illegible]' [illegible] కనిపట్టలేదు. [illegible] పూర్వకాల మున నున్నవియే. అయినను వాని నాతడు [illegible] క్రమమున నుపపాదించెను. వానిలో Positive (ఆధిభౌతిక) మార్గమే శ్రేష్ఠమని యాతడు [illegible]చెను. చాలును,

యితిహాసావలోకనముఁ జేసి ప్రతిమనుజుఁడును సర్వమానవజాతియందును ప్రేమ
యుంచి సదా సమస్తజనుల క్షేమకళ్యాణములకొఱకుఁ బ్రయత్నము చేయుటయే
జగత్తులోఁ బరమమైనధర్మ మని సర్వవ్యవహారశాస్త్రములమథితార్థ మీతనిచే
నిర్ణయింపఁబడినది. మిల్లు, స్పెన్సర్ మొదలగు నీతిశాస్త్రజ్ఞు లీమార్గమునే
పురస్కరించికొని చెప్పినారు. కాంటు, హెగెల్, శోఫెన్, హాయర్ మొద
లగు జర్మనుతత్త్వజ్ఞాని యాధిభౌతికదృష్టిచే నీతిశాస్త్రవివేచనముఁ జాల దని నిశ్చయించి
మనవేదాంతము ననుసరించి యాధ్యాత్మికదృష్టిచే నీతిసమర్థనమార్గము నీ
కాలమునఁ గొంతవఱకు నూతనముగ దేశాంతరములయందుఁ గల స్థాపించిరి.
ఈవిషయమై పెక్కు సంగతు లుత్తరగ్రంథమునఁ జెప్పెదను.

• విషయప్రతిపాదనమున నొక్కొక్కరి దృష్టియు, మార్గము నొక్కొక్కటి
యగుటచే, మంచిచెడుగు లను నర్థమునే చెప్పఁదలఁచినను, కార్యాకార్య
ములు, ధర్మాధర్మములు, మొదలగు శబ్దములను వేఱువేఱు పదములను ప్రయోగింప
వలసివచ్చినది. "క్షత్రియులకు ధర్మయుద్ధముకంటెఁ గర్తవ్యము లేదు. యుద్ధ
మును చేసినచో శ్రేయస్కర మగునా! కానిదా." యని యర్జునుని శంక (గీ.
౨.౭). ఆకర్మాకర్మవివేచనమునందుఁ బ్రశ్నలను సమాధానముఁ జెప్పునపుడు, భారత
యుద్ధములందు సైన్యములఁ జంపుటచే కలుగు పాపములను, మొదలైనవి సమాజము
నకుఁ గలుగునపకారములను, సాధారణవిచారములను జేసి, యుద్ధముఁ జేయుట న్యా
య్యమో యన్యాయ్యమో యని యాలోచించెను. కాని వేమన:—ఏకర్మకైనను
జగత్తులోఁ గలుగు నాధిభౌతికపరిణామము (అనఁగా: ప్రత్యక్షముగు బాహ్యపరిణా
మము)ను నవలీలయోచించి నైతికయుక్తాయుక్తములను నిర్ణయించుటకు, మఱియొక
సాధన మైనను, పద్ధతి యైనను, ఆధిభౌతికపండితులకు సమ్మతము కానేరదు. కాని
యిట్టియుక్తిమునే నర్జునునకు నిశ్చయము కలుగ పలేదు. ఎల యనఁగా:—
అర్జునునిదృష్టి యింతకంటె వ్యాపకముగ నుండెను. కేవల మీలోకమున నిశరీర
మునకే కాక, పరలోకమున సామ్యము నందు తృప్తిని పరిణామమును గలుగఁజేయు
నీయుద్ధము శ్రేయస్కర మగునా! కాదా! యనునిశ్చయమున, నిశ్చయ మాతని
కావశ్యకముగ నుండెను. యుద్ధమునను క్షత్రియులు చచ్చినఁ దమకు రాజ్య
ప్రాప్తియై యిహలోకము లభించునా! లభింపదా! లోకులకుఁ దమరాజ్యశాస
నము, మఱియధనరాజ్యభోగనముకంటె సుఖకర మగునా! కానేరదా! యను విషయ
ఈమాత్ర మైన కొంటు క్రొత్తగ విమర్శించెను. కొంటు రచించిన గ్రంథము లనే
కము లింగ్లీషులోనికిఁ దర్జుమా చేయఁబడినవి.

యమున నతనికి సంశయము లేదు. మఱి యే మన:— తాఁ జేయునది ధర్మ్యమా? అధర్మ్యమా? పుణ్యమా? పాపమా? యనువిషయము వానికి తెలిసికొనవలసిన దైయుండెను. మఱియు గీతలలో నున్న కర్మవివేచనము నాదృష్టితోనే చేయఁబడెను. గీతలలో కాక, మహాభారతములోని నానాప్రదేశములలో నుండు కర్మాకర్మల వివేచనము నిట్లనే (అనఁగా: పారలౌకికము నాధ్యాత్మికము నగు దృష్టితోనే) చేయఁబడుటచేతన [illegible] కర్మయొక్క మంచిచెడుగులను నిరూపించుట కైన [illegible] మనుటే [illegible] నన్ని స్థలముల వాడఁబడియున్నవి. కాని ధర్మము, [illegible] (అనఁగా: [illegible]) [illegible] ధర్మము నను నీ [illegible] ములను [illegible] ఖండించును. కానఁ గర్మయోగశాస్త్రమున [illegible] మునకు [illegible] ము వాడఁబడి నదో యనువిషయమున [illegible] యావశ్యకము. నిత్యవ్యవహారమునఁ బలుమారు "ధర్మ" మను శబ్దము "పారలౌకికసుఖము యొక్క మార్గము" అను నర్థమున ప్రయోగించుచుంటిమి. [illegible] మఱియు [illegible] "సత్యధర్మ" [illegible] మనుటఁ జెప్పినవాఁడు పారలౌకికకల్యాణమునకై [illegible], అనఁగా:— వైదిక, బౌద్ధ, జైన, క్రైస్తవ, మహమ్మదీయ, పారశీక [illegible] [illegible] యనుగుదు [illegible] [illegible] [illegible] సాధనభూతము [illegible] "అథాతో ధర్మజిజ్ఞాసా" [illegible] "ధర్మ" [illegible] ముగ నున్నది; కాని [illegible] యైహిక [illegible] తీర్థక్షేత్రములు [illegible], మొదలగు నైహిక [illegible] ధర్మము [illegible] వేర్వేఱుగఁ బ్రయోగించుచున్నది. [illegible] పారలౌకికధర్మము [illegible] మోక్షధర్మ మని కాక [illegible] ప్రయోగము [illegible], వ్యావహారికధర్మము [illegible] 'ధర్మ' [illegible] పదమును ప్రయోగించు [illegible]:— చతుర్విధపురుషార్థములను లెక్కించునపుడు, ధర్మార్థకామమోక్షము లని మనము చెప్పుచున్నాము. [illegible] మొదట "ధర్మ" శబ్దములో [illegible] మైనచో [illegible] జివరి మోక్ష మని వేఱొక పురుషార్థమును చెప్పవలసిన [illegible] ధర్మపదము [illegible] స్థలమందు,

జగత్తునఁ గాని, సంసారమునఁ గాని యున్న పలునీతిధర్మములే శాస్త్రకర్తల కిష్ట
మని చెప్పవలయును. దీనినే మనము కర్తవ్యకర్మ మని, నీతిధర్మ మని, సదాచరణ
మని ప్రస్తుతమునఁ జెప్పుచున్నాము; కాని ప్రాచీనసంస్కృతగ్రంథములలో 'నీతి'
లేక, 'నీతిశాస్త్రము' అనుశబ్దములు విశేషముగ రాజనీతినే యుద్దేశించి ప్రయో
గింపఁబడుచుండుటచేఁ గర్తవ్యకర్మ, సద్వర్తనము — వీనిసామాన్యవివేచనను 'నీతి
ప్రవచన' మని చెప్పక 'ధర్మప్రవచన' మనియే ప్రాచీనులు చెప్పుచు వచ్చిరి.
కాని నీతిధర్మశబ్దములవలె యిలలో పాశ్చాత్యభాషికపదము సంస్కృతగ్రంథములలో
గ్రహింపఁబడిన యనుసిద్ధాంతము కానేరాదు. కావున నేనును, కర్తవ్య, ధర్మ
శబ్దము లీగ్రంథమునందు నొకేయర్థమునందే ప్రయోగించితిని. మఱియును మోక్షవిచారము
చేయఁదగియున్న ప్రకరణమునకు "అధ్యాత్మ" మనియు, "భక్తిమార్గ" మనియు స్వతం
త్ర నామములు ప్రయోగింపఁబడినవి. మహాభారతమున ధర్మశబ్ద మనేకస్థలముల వచ్చి
యుండుటచే "ఒకని కొకని కార్యము చేయుట ధర్మప్రాప్త మయినది" అని
విశేషించి యనేక స్థలములలో ధర్మశబ్దము 'కర్తవ్యశాస్త్రము' లేక, 'తాత్కాలికసమాజ
వ్యవస్థాశాస్త్రము' అనునర్థమే ధరించియున్నది. మఱియుఁ బారలౌకిక
కల్యాణమార్గము చెప్పునప్పుడును (అనఁగా: శాంతిపర్వపు ఉత్తరార్ధమునందు)
మోక్షధర్మ మని వేఱుపేరు వాడఁబడినది. అయితే సన్యాసధర్మగ్రంథములలో
సైతము చాతుర్వర్ణ్యము లాకరిణుల చెప్పిన, ధర్మశబ్దమే పలుమారు లనేకస్థల
ములఁ బ్రయోగింపఁబడినది. భగవద్గీతయందు సైతము — "స్వధర్మ మపి చావేక్ష్య"
"స్వధర్మము నాలోచించిచూచినను" [గీ. ౨. ౩౧] అని యర్జునునకు
భగవంతుఁ డుపదేశించినప్పుడును, మఱియును ముందు — "స్వధర్మే నిధనం శ్రేయః పర
ధర్మో భయావహః" (గీ. ౩. ౩౫) అను స్థలమందును ధర్మశబ్ద మైహలౌకిక మగు
చాతుర్వర్ణ్యముయొక్క ధర్మ మనునర్థమునందే ప్రయోగింపఁబడినది. సమాజపు
సర్వవ్యవహారములను సరిగముగ నడిపించుటకొఱకును, నేదేని యొక వ్యక్తిమీఁదఁ
గాని సమాజముమీఁదనే కాని, సర్వభారమును పడనీయక నాసమాజము నన్నివిధ
ముల రక్షించుటకును బోషించుటకును, శ్రమవిభాగరూప మగుచాతుర్వర్ణ్య
వ్యవస్థ ప్రాచీను లగుమహాత్ములచే నేర్పఱుపఁబడినది. రానురా నీచాతుర్వర్ణ్యము
వారును కేవలజాతిమాత్రోపజీవులుగా (అనఁగా: సత్యములగుస్వకర్మల మఱచి
కేవలనామధారు లగుబ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులుగా) నుండి
రనువిషయము ప్రస్తుత మొకవైపున నుంచుదము. తొలుత నీయవస్థ సమాజధార

ణార్థమై బయలుదేరినది కావున చాతుర్వర్ణ్యములో నొకజాతి, స్వధర్మమును (కర్తవ్యము) వదలిపెట్టినఁ గాని, యొకకర్మము పూర్తిగ నష్టమైనప్పుడు దానిస్థాన మితరులు పూర్తి చేయకపోయినఁ గాని, సమాజమంతయు నావిధముననే పూర్తిగ వక్రమై క్రమక్రమముగ నశించును. కాదేని పూర్తిగ నిశ్చేష్టస్థైనఁ బొందును. ఈవిషయ మెల్లరకు స్పష్టముగఁ దెలిసినదే. చాతుర్వర్ణ్యవ్యవస్థ లేకుండఁ, దోఁచి నటులుగ వెలసిన యనేకసమాజములు పాశ్చాత్త్యఖండములలో నున్నవి; కాని చాతుర్వర్ణ్యవ్యవస్థ లేకపోయినను, నాయాసమాజముల స్వధర్మములును, పుట్టుకను బట్టి లేకున్నను గుణవిభాగరూప మగు వేఱొకవ్యవస్థచే నైన నాదేశములోని సమాజము లోఁ బ్రబలియున్న దనుసంగతి మనము మఱువఁగూడదు. సారాంశ మేమనఁగా:— ధర్మశబ్దమును మనము వ్యావహారికదృష్టితో నుపయోగించునప్పు డెద్దానిచే సర్వ సమాజము ధరింపఁబడి పోషింపఁబడునో యద్దాని మనము గ్రహించుచునే యున్నాము. 'అసుఖోదర్కము'—(పరిణామమున దుఃఖము నిచ్చు) ధర్మమును వదలవలయు నని మనువు చెప్పుచున్నాఁడు (మను. ౪. ౧౭౬). మఱియు శాంతిపర్వమునందు సత్యానృతాధ్యాయమున (శాం. ౧౦౯. ౧౨) ధర్మాధర్మములవివేచనయందు భీష్ముఁ డును, తత్పూర్వమునఁ గర్ణపర్వములో శ్రీకృష్ణుఁడును—

> “ధారణా ద్ధర్మ మిత్యాహు ర్ధర్మో ధారయతే ప్రజాః ।
> యత్స్యా ద్ధారణసంయుక్తం స ధర్మ ఇతి నిశ్చయః.
>
> [మ. భా. కర్ణ. ౬౯. ౫౯]

“ధర్మ” శబ్దము, “ధృ—ధారణే” యను ధాతువునుండి నిష్పన్న మగుటచే ధర్మముచేతనే ప్రజలు దలును జనులు. దేనిచే సమస్తప్రజలధారణ యగునో యదియే ధర్మమని నిశ్చితమగును.” అని చెప్పుచున్నాఁడు. కావుననే యీధర్మము వదిలిపోయినయెడల సమాజబంధనములు (కట్టుబాట్లు) చెడిపోయిన వని యెఱుంగ వలయును. సమాజము కట్టుబాట్లు చెడినయెడల, ఆకర్షణశక్తి లేనప్పు డాకసమున నుండుసూర్యాదిగ్రహములకును, చుక్కాని లేనప్పుడు సముద్రములోని నావకును, గలుగునవస్థయే సమాజమునకుఁ బొడమును. ఈశోచనీయావస్థను బొంది సమాజము నశింపఁగూడదు. కావున ద్రవ్యోపార్జనయుక్తమైనను సమాజరూప మగుఘటికా యంత్రమునకు హాని లేక యార్జింపవలయును. కామాదివాసనలఁ దృప్తిఁబొందింప వలసినచో, ధర్మాతిక్రమణము లేక చేయవలయును. ఈతీరున ననేకస్థలములలో వచించి భారతముతుద వేదవ్యాసులు—

శ్లో. "ఊర్ధ్వబాహు ర్విరౌ మ్యేష న చ కశ్చి చ్ఛృణోతి మామ్,
ధర్మా దర్థశ్చ కామశ్చ స ధర్మః కిం న సేవ్యతే."

"రెండుచేతుల నెత్తికొని యాక్రోశించుచున్నాను; కాని నాయాక్రోశము నెవ్వఁడును వినఁడు. ధర్మముచేతనే యర్థకామములు గలుగును. కావున నాధర్మము నేల యాచరింపరు?" అని చెప్పుచున్నారు. ఈధర్మదృష్టిచేతనే శ్రీమహాభారతమును, ఐదవవేద మనికాని, ధర్మసంహిత యనికాని చెప్పుచున్నారు. ఆధర్మసంహితాశబ్దములో "ధర్మ" శబ్దముయొక్క ముఖ్యార్థ మిదేనని గ్రంథములను వాచకుల మనస్సునకు గోచరించును. పూర్వోత్తరమీమాంసలను పారలౌకికార్థప్రతిపాదకములు లగు గ్రంథములు లైనేని భారతము సైతము ధర్మగ్రంథమే కావున "నారాయణం నమస్కృత్య" యను ప్రతీకశబ్దములచే మహాభారతము సైతము బ్రహ్మయజ్ఞము నందు నిత్యపాఠములలోఁ జేర్చఁబడియున్నది. పైఁ జెప్పఁబడిన ధర్మాధర్మనిరూపణలను విని యెవ్వరైనను, "1. సమాజధారణము, 2. రెండవ ప్రకరణమున సత్యానృతవివేకమందుఁ జెప్పఁబడిన సర్వభూతహితమును, అను నీరెండుతత్త్వములును మీకు మాన్యము లగునెడల మీదృష్టికిని, ఆధిభౌతికదృష్టికిని భేదమేమి? ఈరెండుతత్త్వములను దెలుపలేక ప్రత్యక్షముగ గనఁబడునవి యగదా? (అనఁగా నాధిభౌతికములే కదా)" యని ప్రశ్న చేయుదురు. ఈప్రశ్నపై సవిస్తరవిచారమును తరువాతి ప్రకరణమునఁ జేసియున్నాము. సమాజధారణమే ధర్మముయొక్క ముఖ్యమగు బాహ్యోపయోగమను సిద్ధాంతమును మేము గీకరించినను, వైదికులు గాని, ఇతరులు గాని యగు సర్వధర్మములలో శ్రేష్ఠమును, సాధ్యము నైన యాధ్యాత్మిక శ్రేయమును, లేక, మోక్షమును గమనించకయే నాదృష్టి చెప్పనేమి యనుకొనియ ననివార్యమనియుఁ జెప్పుచున్నారు. ఇదియే యాధిభౌతికమతములకంటె మనమతమున నున్న విశేషము. సమాజధారణము, సర్వభూతహితము ననునీ బాహ్యోపయోగములగు తత్త్వములు మా మోక్షమార్గమునకు బాధకము లగునెడల వానిని మేము నిరాకరించెదము. వైద్యశాస్త్రము సైతము శరీరారోగ్యముగుండ మోక్షప్రాప్తిసాధన మగుటచే గ్రహింపఁదగియున్న దని మాయాయుర్వేదగ్రంథములచేఁ బ్రతిపాదింపఁబడినచో, నీలోకమున వ్యవహార మెటుల చేయఁబడవలయునో, యీమహత్త్వవిషయమే శాస్త్రమున విచారింపఁబడవలయునో యట్టికర్మయోగశాస్త్ర మాధ్యాత్మిక మగు మోక్షజ్ఞానమును విడిచి మాశాస్త్రకర్తలచేఁ జెప్పఁబడిన దనుసంగతి యెప్పుడును సంభవింపదు. కావుననే, మోక్షమునకు (ఆధ్యాత్మికోన్నతికి) అనుకూలము లగుకర్మలే, పుణ్యము

లును, ధర్మములును, శుభములు నైనకర్మలు. మఱియు దానికిఁ బ్రతికూలము లగు కర్మలే పాపములు, నధర్మములు, నశుభములు నగుకర్మ లని తెలఁతురు. కావుననే కర్తవ్యము, కార్యము, అకర్తవ్యము, అకార్యము ననుశబ్దములయొక్క సర్థద్వయ ముండుటచేఁ గొంచెము సంకుచితములగు నున్నను ధర్మాధర్మశబ్దములనే తెలుపుటకుఁ బ్రయోగించుచున్నాను. దీనిలో నున్నమర్మ మిదియే. బాహ్యసృష్టిలో వ్యావహారిక మగుకర్మమగాని వ్యాపారముగాని ప్రస్తుతము ముఖ్యముగ విచారింపవలసియున్నను, అకర్మ బాహ్యవ్యాపారముయొక్క విచారములోఁ గూడనే యీవ్యాపార మాత్మయొక్క కల్యాణమున కనుకూలమైనదా లేక, ప్రతికూలమైనదా? యనువిచారము నైనను మనచే నియమముగఁ జేయఁబడుచున్నది. "నాకు హితమైనదా నని యడిగితే, ఇంతలో హితము మగు దానిని నేల చేయవలయు" నని ప్రశ్నకర్తలకు నేరుగ నడిగినయెడల, సామాన్యముగ నది మనుష్యస్వభావమునకుఁ దగినదే, మఱియు నతఁడు సమాధానముఁ జెప్పవలెను! మనశాస్త్రకర్తలకు గూడ యిందలి యీ ముఖ్యాంశము కనిపట్టెను. మఱియు నావ్యాపక మైన ధర్మశ్రేష్ఠకర్మ మహాభారత ప్రాంతము మహాభారతమున విచారింపఁబడుటచే నీగీతలో సమస్త మీభావము సంకుచితముఁ జేయఁబడినది. మానవుల కల్యాణమునకు మనుష్యులయొక్క 'పరమార్థ' (అనఁగా:ఆత్యంతిక్యము) మొదలగునవి ముఖ్యప్రయోజనములనుగ గణించి యాధారణే చేతనే కర్మాకర్మవివేచన మనవారు చేసిరని గ్రీకు పండితుల మత మగుటచే నా హితము విశ్వసిం యింకను దీని వారి "అరిస్టాటిల్" అనువాఁడు తననీతిశాస్త్రగ్రంథమున చెప్పుచున్నాఁడు. (౧.౨-౮) అయిన నాత్మహితమున నీవిషయమున సర్వజ్ఞులనవలె ప్రాధాన్యము 'అరిస్టాటిల్' ఈయలేదు. మనశాస్త్రకర్తలవలె మాత్రము కానేరదు. ఆత్మయొక్క కల్యాణము, లేక, ఆధ్యాత్మికపూర్ణావస్థ, యనునదియే ప్రసమానమైనదను ప్రాథమికమును ముఖ్యమును నగుసాధన మైయున్నది. మఱికొన్ని నీతిశాస్త్రకర్తలకు ఆత్మయొక్క ప్రధాన మైనదియు ఒకసాధనము నని మును కర్మాకర్మలవిచారణఁ జేయవలయును. ఆధ్యాత్మవిద్యను వదలి కర్మాకర్మవిచారమును జేయుట యుక్తము గాదని 'ఆరిస్టాటిల్' సిద్ధాంతకర్తెను. మఱియుఁ బ్రకృతము పాశ్చాత్యదేశములలోఁ గొందఱు పండితులచేఁ గర్మాకర్మవివేచన కీపద్ధతియే స్వీకరింపఁబడినటుల గోచరించుచున్నది. ఉదాహరణము:—జర్మను తత్త్వజ్ఞాని యగు "కాంటు" అనువానిచేఁ బ్రథమమున "శుద్ధబుద్ధిమీమాంస – (వ్యవసా

యాత్మికబుద్ధియొక్క మీమాంస)" యనునధ్యాత్మవిషయకగ్రంథము వ్రాయఁ బడినపిదప దానిపూరణ మని "వ్యావహారికబుద్ధిమీమాంస - (వాసనాత్మక బుద్ధియొక్క మీమాంస)" యనునీతిశాస్త్రగ్రంథము వ్రాయఁబడినది.* మఱియు నింగ్లాండులో సైతము 'గ్రీన్' అనువాఁడే తననీతిశాస్త్రోపోద్ఘాతమున, సృష్టికంటెఁ బాహ్యమందున్నయాత్మతత్త్వము మొదలుకొనియే చెప్పుట కారంభింపఁబడెను; కాని యీగ్రంథములకుఁ బ్రతినిధిగఁ [illegible] మాధిభౌతికపండితులనీతిగ్రంథములే మన దేశమందున్న యింగ్లీషుపాఠశాలలలోఁ దఱుచుగఁ జదివింపఁబడుటచే గీతలలో నున్న కర్మయోగశాస్త్రములోని తత్త్వజ్ఞానము మనలోని యింగ్లీషుచదివిన కొంతమంది విద్వాంసులకు సైతము సరిగా [illegible] వచ్చినది.

'ధర్మ' మను సామాన్యశబ్దమును ముఖ్యముగ వ్యావహారికనీతిబంధనలకు సైనను, సమాజధారణ[illegible]వ్యవస్థలకు సైనను, [illegible] ప్రయోగింతురో, యీవిషయము పైవివేచనవలనఁ దెలియును. మహాభారతము, భగవద్గీత లనుసంస్కృతగ్రంథములందే గాక, మహారాష్ట్రభాషాగ్రంథములలో సైతము, వ్యావహారికకర్తవ్యములు, లేక, నియమములు [illegible] ధర్మశబ్దము నియమముగఁ బ్రయోగింపఁ బడుచున్నది. 'కులధర్మ','కులాచార' శబ్దములను సమానార్థకములుగ నెన్నుచున్నాము. భారతయుద్ధమునఁ [illegible] చక్రమును పైకెత్తుటకు కర్ణుఁడు రథమునుండి క్రిందికి దిగినపిదప నర్జునుఁడు తన్ను చంపుట సన్నద్ధుఁడగుటఁ జూచి, "శత్రువు నిరాయుధుఁడై యున్నప్పుడు చంపుట 'యుద్ధధర్మము' కా" దని కర్ణుఁడు చెప్ప, శ్రీకృష్ణుఁడు, [illegible] ద్రౌపదీవస్త్రాపహరణము, ఏకాకిగ నుండినయభిమన్యుఁ బలువురు [illegible] చంపినదియును మొదలగు వెనుకటిసంగతుల జ్ఞప్తిపఱచి వానిలోఁ బ్రతివిషయమును—

"[illegible] తా [illegible] ధర్మ"

"ఓరీ రాధేయా! నీవు [illegible] డె నాయె!" నని యడిగినటుల మహారాష్ట్రకవి [illegible] వర్ణితమైనది. మఱియు

* కాంటను నతఁడు జర్మనిదేశపు తత్త్వవేత్తలలో నొకఁడు. ఈతఁడర్వాచీనమగు తత్త్వశాస్త్రమునకు మూలపురుషుఁడు. ఈతని Critique of Pure Reason. (శుద్ధబుద్ధిమీమాంస) అనునదియు, Critique of Practical Reason. (వాసనాత్మకబుద్ధిమీమాంస) అనునదియు ను రెండుగ్రంథములు సుప్రసిద్ధములు. "గ్రీను" గ్రంథమునకు Prolegomena to Ethies. అనిపేరు.

మహాభారతముననే యీ ప్రసంగమున "క్వ తే ధర్మ స్తదాగతః?" అని "ధర్మ" శబ్దము ప్రయుక్త మగుటచే తుదకిట్టిధర్మముఁ జేయువారికి "ఎట్టివాని కటులే" యనున్యాయానుసారముగ శాసనముఁ జేయుటయే యోగ్య మని నిరూపింపఁబడినది. సారాంశ మేమనఁగా:— సంస్కృతమున నైనను, మహారాష్ట్రాది దేశభాషల నైనను, పెద్దలచేఁ బ్రతివిషయమునను సద్వ్యాప్తిదృష్టితో సమాజధారణార్థమై విధింపఁబడిననియమములు "ధర్మ" శబ్దముచే బోధపడుచుండుట యంతట వాడుక యగుటచే నాశబ్దముననే, నేమన నీగ్రంథమున నాయర్థముననే ముఖ్యముగఁ బ్రయోగించితిని. సమాజధారణార్థమై పెద్దలు నియమించినదియు, సర్వసమ్మత మైనదియు నగు నీతియొక్క నియమములు (అనఁగా: శిష్టాచారములని మనచేఁజెప్పఁబడినవి) ఈదృష్టిచే ధర్మమునకు మూలము లగుచున్నవి. కావుననే మహాభారతమునను (అను. ౧౦౪. ౧౫౭), స్మృతులలోను "ఆచారః ప్రథమో ధర్మః" యని యైనను, "ఆచారః పరమో ధర్మః" (మను. ౧.౧౦౮) యని యైనను, ధర్మముయొక్క మూలములను జెప్పునప్పుడు "వేదః స్మృతిః సదాచారః స్వస్య చ ప్రియ మాత్మనః" (మను. ౨. ౧౨) అనువచనములు కనఁబడుచున్నవి; కాని కర్మయోగశాస్త్రమున నీతిమాత్రముననే సందేహము కాకపోవుటచే, ఏ యాచారము ప్రవృత్తమగుటకు హేతు వేమికారణమై యుండు ననువిషయము యొక్క సంపూర్ణము, రహస్యమును వెదకిచూచుట కనుగొనవలసిన యవసర మేమి గలదనో యను క్రమప్రకరణమునఁ జెప్పఁబడినది.

ధర్మశబ్దమునకుఁ బ్రాచీనగ్రంథములలోఁ జేయఁబడిన రెండువ్యాఖ్యానవిచారమును నైన నిచ్చట జేయవలయును. ఇది మీమాంసకులవ్యాఖ్యానము. "చోదనాలక్షణోఽర్థో ధర్మః" (జై. సూ. ౧. ౧. ౨). అని దానిలక్షణము. చోదనయనఁగాఁ బ్రేరణ; ఒకానొకయధికారి యొకపురుషుని, "ఇదిపని చేయు" మని యైనను, "వద్దు" ని యైనను విధించుట, లేక, యాజ్ఞాపించుట; యని దానియర్థము. ఏతత్పర్యంత మిట్టి చోదనచేత విధింపఁబడదో, లేక, శాస్త్రద్వారా ప్రాప్తము కాదో, యంతపర్యంతము నే విషయము నైన నెవరికైనను జేయుటకుఁ బూర్ణాధికార ముండును. ధర్మమనునది మొట్టమొదటఁ గట్టుబాటుమూలమున నిర్మింపఁబడిన దని దీనియభిప్రాయము. మరియుఁ బ్రసిద్ధుఁడును నాంగ్లేయగ్రంథకర్త యగు 'హాబ్స్' యొక్క మతముతో నీవ్యాఖ్యానము కొన్నికొన్నియంశములలో సంబంధపడియున్నది. ప్రతి

మనుష్యుఁడును మూర్ఖావస్థయం దాయాసమయములఁ గలుగుప్రబలమనోవృత్తుల ననుసరించి ప్రవర్తించును. కాని పిదప క్రమముగా నిట్టిస్వైరవర్తనము శ్రేయస్కరము కానేరదని తెలిసికొని యింద్రియములయొక్క యదృచ్ఛావ్యాపారమునకుఁ గట్టుబాటొనరించి, యాహద్దును దాఁటక పోవుటచేతనే యందఱకు శుభ మగు ననునిశ్చయమును బొందును. మఱియు, శిష్టాచారముచే నైనను, అన్య రీతిచే నైనను, దృఢమై యున్నహద్దును బ్రతిమనుష్యుఁడు రాజశాసనమువలెఁ బాలించును. ఇట్టి నిబంధనలు బాగుగ స్థిరత్వమును బొందినపిదప నవియే శాస్త్రము లగును. వివాహవ్యవస్థ పూర్వ మాచరణమున లేదు. దానిని మొట్టమొదట శ్వేతకేతు వాచరణలోనికిఁ దెచ్చెను. మఱియు సురాపానము శుక్రాచార్యులచే నిషేధింపఁబడిన దని వెనుకటిప్రకరణమునఁ జెప్పితిమి. శ్వేతకేతువును, శుక్రాచార్యులు నీనిబంధనలఁ జేయుటకు నిమిత్తము లేమై యుండు నని విచారింపకయే, యిట్టినిబంధన ననుసరించుటచే నిచ్ఛకర్తృత్వమును మాత్రమే మనసున నుంచుకొనుటచే "చోదనాలక్షణోఽర్థోధర్మః" అను "ధర్మ" శబ్దవ్యాఖ్యానము నిష్పన్న మైనది. పూర్వమున దానిమహత్త్వ మేమైనఁ దెలిసికొనినయెడల ధర్మమునం దైనను బ్రవృత్తి కలుగును. భుజించుట, పానముఁ జేయుట, యింద్రియసుఖప్రాప్తిఁ జెందుట యను నవి యొక్కని కైనఁ జెప్ప నక్కఱ లేదు. ఏలన: అవి యింద్రియస్వాభావిక ధర్మము లగుటయే కారణము. "న మాంసభక్షణే దోషో న మద్యే న చ మైథునే" "మాంసభక్షణ, మద్యపాన, మైథునములయం దేమియు దోషము(సృష్టికర్మకు విరుద్ధమగువిషయము) కానేరదు." (మను. ౫. ౫౬)అనుమనువచనమున కిదియే తాత్పర్యము. ఈవిషయములు మానవులకే కాక ప్రతిప్రాణికిని రాగముచేతనే ప్రాప్తములగుచున్నవి. "ప్రవృత్తి రేషా భూతానాం" సమాజధారణార్థమై (అనఁగా: సర్వజనసుఖనిమిత్తమై) యీరాగప్రాప్తమైన స్వేచ్ఛాచరణము నణఁగఁ ద్రొక్కుట, యనునదియే ధర్మము. కారణమేమియన:—

శ్లో. "ఆహారనిద్రాభయమైథునం చ సామాన్య మేత త్పశుభి ర్నరాణాం

ధర్మో హి తేషా మధికో విశేషో ధర్మేణ హీనాః పశుభి స్సమానాః."

"ఆహారము, నిద్ర, భయము, మైథునము ననునవి మనుష్యులకును పశువులకును సమానముగనే రాగప్రాప్తము లగుచున్నవి. ధర్మము (అనఁగా: వీనిని నీతియొక్క కట్టుబాటులోనుంచుట) అనునదియే మనుష్యునకును పశువునకును గల భేదము. ఇట్టి ధర్మములేనివారు పశువులతోనే సమానులు. మహాభారతమున శాంతిపర్వములో తత్సమానార్థకమగు శ్లోకముకలదు. (మ. భా. శాం. . ౮.

౨౯) ఆహారనిద్రాదులవిధి మొదలగు బోధించు భాగవతములోని శ్లోకము క్రింది ప్రకరణమున వ్రాయఁబడినది. దానిననుసరించియే భగవద్గీతయందును.—

"ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ
తయోర్న వశమాగచ్ఛేత్ తౌ హ్యస్య పరిపంథినౌ." (గీ. 3.34.)

"ఇంద్రియములయందు వానివాని యుపభోగ్యములు గాని త్యాజ్యములుగాని యగు పదార్థములయందు ప్రేమయును, ద్వేషమును స్వభావసిద్ధము లై యనుక్రమములుగ నున్నవి. వానికి వశము కాఁగూడదు. ఏలయనఁగా: రాగద్వేషములే మనుష్యుని శత్రువులని [illegible] చెప్పెను. స్వభావముగఁ బ్రాప్తము లగు [illegible] లక్షణమే భగవంతుని [illegible] గనున్నది. మనయింద్రియములు వానికి వాని విషయములందు సంచరించుటకుఁ [illegible] వానిని [illegible] నాకర్షించుచుండును. [illegible] మనుష్యుని [illegible] ధన్యులు వగుదురు. [illegible] యన్నను, "చోదనాలక్షణోఽర్థో ధర్మః" యన్నను, ధర్మముయొక్క (వ్యాపారిక మగునిబంధనయొక్క) వ్యాఖ్యానముఁ జేయునప్పుడు, [illegible] సంశయము వచ్చినయెడల దానిని [illegible] ముపయోగింపవు. [illegible] వ్యాఖ్యానము [illegible] దానిబాహ్యోపయోగము [illegible] చెప్పఁబడును. [illegible] ప్రథమమున [illegible] చే నిర్ణయింపఁబడిన [illegible] యొకయాచారమునకు మఱియొకయాచారము [illegible] ముండును. ఇంతియకాక యొకకర్మపరిణామమే యనేకము లగుటచేతను, ననేకఋషులవాదనలు భిన్నము లగుటచేతను, సంశయము పొడమినప్పుడు [illegible] యమున [illegible] మఱియొకమార్గ మాలోచింపవలసివచ్చును. [illegible] యుధిష్ఠిరుఁడు.—

"తర్కోఽప్రతిష్ఠః శ్రుతయో విభిన్నా నైకో ఋషిర్యస్య మతః ప్రమాణమ్,
ధర్మస్య తత్త్వం నిహితం గుహాయాం మహాజనో యేన గతః స పంథాః."
[మ. భా. వన. ౩౧౨. ౧౧౫]

"తర్కము చంచలము, (బుద్ధి తీవ్రముగ నున్నదుకొలఁదియు ననేకవిధానముల నగునట్లు గల్పనఁజేయును) శ్రుతి (వేదవిధి) యనేకవిధము. ధర్మశాస్త్రముయొక్క

ఋషివచనమైన నన్యులవచనమునకంటె నధికప్రమాణమని యనుటకు వీలులేదు. మంచిది! ఈవ్యావహారికధర్మముయొక్క మూలతత్త్వమును విచారింతమా, యదియు నంధకారబంధురముగ నున్నది (సామాన్యమానవబుద్ధికిఁ దెలిసికొన సాధ్యము కాకున్నది). కావున మహాజను లేమార్గము ననుసరించి యుందురో యది యే ధర్మమార్గ" మని సమాధానముఁ జెప్పెను. ఈయుత్తరము సరిగనే యున్నది; కాని మహాజను లన నెవరు? 'గొప్పవారు, గొప్పజనసమూహ' మని యా పదమున కర్థము కానేరదు. ఏసామాన్యమానవుల మనస్సున ధర్మాధర్మములవిషయమై యొకప్పుడును సంశయము గలుగదో, వారిచే విధింపఁబడినమార్గమున నడచుట (అంధే నైవ నీయమానా యథాऽన్ధాః) (కఠోపనిషత్తు) అని చెప్పినట్లు అంధకుటుంబరీ (గుడ్డివాని భాగవతమాలె) న్యాయముగ నుండును. మహాజనులన గొప్పశిష్టులనుకొన్నను, పూర్వశ్లోకమున నేయర్థమే యిమిడియున్నను, అశిష్టులవర్తన మెక్కుడను నేకరూపతను వహించియుండునటుల కానరాదు. ఉదాహరణము:— పాపరహితయు, నగ్నిపరిశోధితయు నగుజానకిని లోకాపవాదనివృత్తికై శ్రీరామచంద్రుఁడు కాననంబుల విడువఁ బంపెను. సుగ్రీవుఁడు తనకు సఖుఁ డగుటకై, తుల్యారిమిత్రుఁ (శత్రుమిత్రుల సమముగఁ జూచువాఁ) డని ప్రతిజ్ఞ యుండియు శ్రీరామచంద్రుఁడు, తన కేమియు నపరాధము చేయనివాలిని వధించెను. పరశురాముఁడు పిత్రాజ్ఞచే మాతృకంఠచ్ఛేద మొనరించెను. పాండవులనడత సరియైన దని యెంతువా యనిన, నైదుగురికి నొక్కతెయే భార్య. స్వర్గమందున్నదేవతలనడత నాలోచింతు మనిన, నొకఁ డహల్యాజారుఁడు; మఱియొకఁడు (బ్రహ్మ) మృగరూపమునఁ దనకూఁతునే యభిలషించుటం జేసి రుద్రశరవిద్ధుఁడై నేఁటికిని నాకసమునఁ బడియున్నవాఁడు. (ఐ. బ్రా. ౩. ౩౩) ఈసంగతియే మనస్సున నుంచుకొని, లవునిముఖమున—"వృద్ధా స్తేన విచారణీయచరితాః" "వృద్ధులకృత్యములగుఱించి విశేషముగ విచారింపఁగూడ" దని మనోహరముగ భవభూతి వర్ణించి యున్నాఁడు. ఇంగ్లీషులో "సైతాను" నితిహాసమును వ్రాయుచు నొకగ్రంథకర్త, సైతానుస్నేహితునకును దేవదూతకునుగలిగినపరస్పరకలహ స్థితియం దనేకపర్యాయములు దేవతలచేతనే దైత్యులు కపటప్రయోగమూలమున వంచింపఁబడినటుల స్పష్ట మగు చున్నదని వ్రాసియున్నాఁడు. మఱియు నిటులే కౌషీతకీబ్రాహ్మణోపనిషత్తులో (కౌషీ. ౩. ౧; ఐ. బ్రా. ౭. ౨౮) నింద్రుఁడు ప్రతర్దనునకు "నేను వృత్రాసురుని (వాఁడుబ్రాహ్మణుఁడైనను) జంపి

తిని. బ్రహ్మప్రతిపాదకబుద్ధుల నెఱుంగనిసన్యాసులను ముక్కలుముక్కలుగ నఱికి తోడేళ్లపాల చేసితిని. మాప్రతిజ్ఞల ననేకముల నుల్లంఘనఁ జేసినవారును, ప్రహ్లాదునియాప్తులును, గోత్రజులు నైనపౌలోమకాలఖంజనామరాక్షసుల వధించి తిని. ఇన్ని యొనర్చినను దానిచే "తస్య మే తత్ర న లోమ చ మా మీయతే" "నారోమమున కైనను వంకర కలుగలేదు." అని చెప్పెను. "నీకీగొప్పవారి దుష్కర్మల విచారము పనిలేదు. తైత్తిరీయోపనిషత్తులోఁ జెప్పఁబడినరీతిగ (తై. ౧. ౧౧. ౨) వారిమంచిచేఁతలనే యనుకరింపుము. మిగిలినవానిఁ ద్యజింపుము. పరశురామునివలెఁ బితాజ్ఞఁ బరిపాలింపుము; కాని మాతృవధ చేయకుము." అని యెవ రైనఁ జెప్పినచో "మంచిచెడుగుల నెఱుంగుటకు సాధన మేమి?" యను మొదటిప్రశ్నయే మరలఁ గలుగును. కావుననే వెనుకఁ జెప్పినరీతినఁ దనకృత్యములఁ జెప్పినపిదప నింద్రుఁడు ప్రతర్దనున కుత్తరగ్రంథమున "ఎవరు పూర్ణముగ నాత్మజ్ఞానులై యున్నారో వారికి మాతృవధ, పితృవధ, భ్రూణహత్య, స్తేయము మొదలగునితరకర్మలదోషము లంటవు. ఈవిషయము మనస్సున నిడుకొని 'అర్థ యన నేమి?' యనుటను మున్ముందు నీవు తెలిసికొనుము. అట్లైన నీకు సర్వ సందేహనివృత్తి యగును." అని చెప్పి యనంతరము ప్రతర్దనునకు బ్రహ్మవిద్య నుపదేశించెను. సారాంశ మేమన:—"మహాజనో యేన గతః స పంథాః" అను యుక్తి సామాన్యజనులకు సులభముగ నున్నను దానిచే మాత్రము సర్వకార్య నిర్వాహము కానేరదు. తుదకు మహాజనులనడవడియందలి సత్యమగుతత్త్వ మెంత గూఢముగ నున్నను నాత్మజ్ఞానమున రహస్యాంశములను విచారించుచుండువారము లకు దానినే శోధించి ప్రకటించుట యావశ్యకమగును. "న దేవచరితం చరేత్" "దేవతలబాహ్యచరిత్రనుమాత్ర మనుసరించి మనము ప్రవర్తింపఁగూడదు" అను వచనమున కిదియే కారణ మై యుండును. కర్మాకర్మల నిర్ణయించుట కింత కన్న న అగుసులభ మైనయుక్తి యనేకులచేఁ జెప్పబడినది. ఏమన: నీసద్గుణమునుపైతము విశే షముగ మనము వృద్ధి పొందనీయఁగూడదని తప్పక నియమము చేసికొనవలయును. అట్టి యతిప్రసంగముచే సద్గుణములే తుదకు దుర్గుణపర్యవసాయులగును. దానము సద్గుణమే. "అతిదానా ద్బలి ర్బద్ధః" "దాన మతి యగుటచే బలిచక్రవర్తి బంధింపఁబడెను." మఱియు గ్రీసుదేశమునఁ బ్రసిద్ధపండితుఁ డగు "అరిస్టాటిల్," తన నీతిశాస్త్రగ్రంథమునఁ గర్మాకర్మలనిర్ణయమున కీయుక్తినే చెప్పి ప్రతిసద్గుణము నతి యగుటచే నెటుల వ్యర్థమగునో స్పష్టముగ నిరూపించెను. కాళిదాసుపైతము కార్యమునఁగా పెద్దపులివంటిభయంకర మగు క్రూరకార్యము [illegible]

మిత్రత్వమే,యని నిశ్చయించి 'అతిథి' యను రాజు,ఖడ్గము-రాజనీతి యను నీరెంటి యొక్క యోగ్యమగు మిశ్రణముచే రాజ్యమును నడిపించుచుండె''నని (రఘు.౧౭. ౪౭)రఘువంశమున వర్ణించియున్నాఁడు."విశేషముగ మాటలాడెనేని వాచాలుఁడు, మితభాషియైనచో మందుఁడు,మిక్కిలి వ్యయముఁ జేసిన అతివ్యయకారుఁడు,కొద్దిగ వ్యయము చేసిన లోభి, ముందు నడచువాఁడు దుస్సాహసి, వెనుకకుఁ దిరిగినచో నసమర్థుఁడు,మిక్కిలి పట్టుదల (ఆగ్రహము) గలవాఁడు దీర్ఘక్రోధి,అదిలేనివాఁడు చంచలుఁడు, విశేషముగ నాశ్రయించువాఁడు నీచుఁడు, ఆశ్రయింపనివాఁడు గర్వి యనియందురు.'' అని భర్తృహరి మొదలగువారిచేఁ గొన్ని గుణదోషములు వర్ణింపఁబడి యున్నవి. కాని యిట్టినికషోపలముచే నైతము సాంతముగఁ బైవిమర్శ స్పష్టము కానేరదు. ఏలన: "అతి (అనఁగ విశేషము) యన నేమి? ఎవని నైన నియమముఁ దని యేల చెప్పఁగలయును? ఈసందేహము నెవ రెటుల దీర్పఁగలరు? ఒకనికిఁ గాని, యొక ప్రసంగమునఁ గాని,'అతి' యగునదియే, మఱియొకనికిఁగాని, మఱియొక ప్రసంగమునఁ గాని కొంచెపదమును. జన్మించుమాత్రముననే, సూర్యుని పట్టుకొనుటకై పైకెగిరిన మారుతి కేమియు నాపద యుక్తముగఁ దోఁపలేదు (వా. రామా. ౭. ౩౫). ఇందులననే వ్యాసము శిబికిఁ జెప్పినటుల ధర్మాధర్మసంశయము గలిగినపుడు ప్రతిమనుజుఁడు తుదకు.—

> "అవిరోధాత్తు యో ధర్మః స ధర్మః సత్యవిక్రమ
> విరోధిషు మహీపాల! నిశ్చిత్య గురులాఘవమ్.
> న బాధా విద్యతే యత్ర తం ధర్మం సముపాచరేత్.''

(మ. భా. వన. ౧౩౧. ౧౧-౧౨, మను. ౯. ౨౯౯).

పరస్పరవిరుద్ధధర్మముల తారతమ్యముల నైన, గురులాఘవముల నైనఁ జూచి ప్రతివిషయమునందు స్వబుద్ధిచే సత్యమగుధర్మనిర్ణయమును, లేక, కర్మనిర్ణయమును జేయవలయును; కాని, యింతమాత్రముచే 'ధర్మాధర్ములసారాసారములను విచారణచేయుటయే, సంశయసమయమున వానినిర్ణయమునకు సత్యమగుపరీక్షోపాయ'యని చెప్పుటకు సాధ్యము కానేరదు. కారణ మేమన:—ఎవనిబుద్ధి యెటు లుండునో దానుసారముగనే వేర్వేఱుపండితులు సారాసారవిచారమును నైతము వేర్వేఱువిధములుగఁ జేసి, యొకవిషయముననే నితిమిత్తానిర్ణయమును వేర్వేఱు విధములఁ జేసినటుల వ్యవహారములలోఁ బలుమాఱులు మనకు గోచరించు చున్నది. మఱియు నీయర్థమే "తర్కోఽప్రతిష్ఠః'' అను పూర్వోక్తవచనమున వర్ణితమైనది. కావున 'ధర్మాధర్మసంశయసంబంధ' మగు నీప్రశ్నను బొరపాటు

లేక నిర్ణయించుట కితరసాధనము లున్నవా! లేవా! ఉన్న యెడల నేవి! మఱియు ననేకసాధనము లున్నచో వానిలో నుత్తమ మగున దేది!"యనువిషయము విపులము మనము విచారింపవలయును. శాస్త్రము నిర్ధారణఁ జేయునది యిదియే. "అనేక సంశయోచ్ఛేది పరోక్షార్థస్య దర్శకమ్" అనేకశంకలు కలుగుటచే బుద్ధికిఁ దొలుత గోచరము గానివిషయములయందలి సందేహములను బోఁగొట్టి వానిలో నున్నయర్థ మును నిశ్శంకముగను సుగమముగను జేయుటయు, ప్రత్యక్షము కానిదియు ముందుఁగలుగునదియు నగువిషయమును యథార్థముగఁ దెలియఁజేయుటయు, ననునదియే శాస్త్రలక్షణము.మఱియు జ్యోతిశ్శాస్త్రము నభ్యసించుటచే రాఁబోవుగ్రహణముల సైత మెటుల చెప్పుట సాధ్యమగునో,యటుల విచారింపవలసినలక్షణములలో"పరోక్షార్థస్యదర్శకమ్"అను నుత్తరార్ధ సార్థకమైనట్టులను గాని యనేకసంశయములు జనించుటలో నవి యేవి యనునంశము తొలుతనే తెలియవలయును. కావుననే, యేశాస్త్రమునందైనను సిద్ధాంతపక్షమును జెప్పుటకు ముందుగ,నావిషయముపై రాఁగల పూర్వపక్షముల ననువాదముఁ జేసి వానియందలిదోషము లైనను,అపూర్ణత లైనను నిరూపించుట, సనాతనాధునాతనగ్రంథకారులపద్ధతిగ నున్నది. ఈపద్ధతినే స్వీకరించి గీతలలోఁ గర్మాకర్మనిర్ణయార్థమై ప్రతిపాదింపఁబడినసిద్ధాంతపక్ష మగు యోగమును (యుక్తిని) చెప్పుటకుఁ బూర్వ మీకర్మాకర్మనిర్ణయార్థ మేయే యితరప్రబలయుక్తులను పండితులు చెప్పుచున్నారో, వానినిసైత మిచ్చో నేను విచారించుచున్నాను.ఈయుక్తులు మనదేశమునఁ బూర్వమునవిశేషప్రచారములో లేకపోవుటయు, ముఖ్యముగఁ బాశ్చాత్యపండితులు వానినిటీవలఁ బ్రచారము నకుఁ దెచ్చుటయు సత్యమే. కాని యంతమాత్రమున వానివిచారణ యీగ్రంథ మందు మనము చేయఁగూడ దని చెప్పరాదు.కారణ మేమనః—కేవల ముఖ్యపక్ష ములను బోల్చి చూచుటకుమాత్రమే కాక,గీతలలో నాధ్యాత్మికమగు కర్మయోగ మహత్త్వమును గనిపట్టుటకు సైత మీయుక్తులు సంక్షేపముగ నైనఁ దెలిసికొనుట యావశ్యకము.

ఇది కర్మయోగశాస్త్ర మను తృతీయప్రకరణము.

చతుర్థప్రకరణము.

ఆధిభౌతిక సుఖవాదము.

"దుఃఖా దుద్విజతే సర్వ స్సర్వస్య సుఖ మీప్సితమ్."*

మ. భా. శాం. ౧౩౯. ౬౧.

"మన్వాదిశాస్త్రకారులు "అహింసా సత్య మస్తేయం" మొదలగువిధులను (నియమములను) విధించుటకుఁ గారణమేమి? అవి నిత్యములా? అనిత్యములా? వానివ్యాప్తి యెంతవఱకు? వానిలో మూలతత్త్వము లేవి? వానిలోఁ బరస్పరవిరుద్ధము లయినరెండుధర్మము లొకకాలముననే ప్రాప్తము లయిన నేధర్మమార్గము స్వీకరింపఁబడవలయును?" ఇత్యాది ప్రశ్నలను "మహాజనో యేన గతః స పంథాః" అనియో, లేక, "అతి సర్వత్ర వర్జయేత్" అనియో చెప్పుసామాన్యయుక్తిచే సమాధానము సంపూర్ణముగఁ గాకయుండుటచే వివేకులను బాగుగఁ జర్చించి విచారించి శ్రేయస్కరమగు మార్గమెద్దియో నిర్ణయించుటకైన నిశ్చితసాధనములు గలవా? లేవా? ఏదైన నొకదృష్టిచే పరస్పరవిరుద్ధము లగుధర్మములగురులాఘవములు, లేక, హెచ్చుతక్కువ లగుమహత్త్వము మనచే నిర్ణయింపఁబడుటకు శక్యమగునా?" అనువిషయము ప్రకృతము నిశ్చయింపఁబడును. ఇతర శాస్త్రీయప్రతిపాదనము ననుసరించి 'కర్మాకర్మవివేచన' విషయమునందును, ప్రశ్నయొక్క యూహాపోహలను జేయుటలో శైలియు, ఆధిభౌతికమనియు, నాధ్యాత్మికమనియు, నాధిదైవికమనియు మూఁడుమార్గములు గలవు. వానిలో నుండుభేదములు పూర్వప్రకరణమునఁ జెప్పఁబడినవి. అధ్యాత్మికశాస్త్రమే వీని యన్నిటిలో శ్రేష్ఠ మని మన శాస్త్రకారులయభిప్రాయము; కాని, యధ్యాత్మమార్గమహత్త్వము పూర్తిముగఁ దెలియుటకై మిగిలిన యాధిదైవికాధిభౌతికము లనురెండుమార్గముల విచారణఁజేయుట యావశ్యకమగుటచేఁ గర్మాకర్మపరీక్షణ విషయమున నాధిభౌతికమూలతత్త్వముల చర్చ (పరీక్ష) యీప్రకరణమునఁ దొలుతఁ జేయఁబడినది. ఇటీవల (అర్వాచీనకాలమున) నాధిభౌతికశాస్త్రము మిక్కిలి యభివృద్ధిఁ జెందెఁ గాన వ్యక్తపదార్థములయొక్క బాహ్యములు, లేక

---

* దుఃఖ మందుటకుఁ గష్టమై తోఁచును. సుఖము నందుటను గోరుదురు.

దృశ్యము లగు గుణముల విచారణయే ముఖ్యముగఁ జేయవలసివచ్చును. కావున నాధిభౌతికశాస్త్రపఠనములోనే యాయువునంతయు నెవఁడు గడపునో, లేక, యీశాస్త్రమునందున్న విచారణపద్ధతిలోనే యెవనికి పట్టుదల (అభిమానము) గలదో వానికి బాహ్యపరిణామముయొక్క విచారణ నొనరించుటయందే యభిరుచి తప్పక యుండును. మఱియు విస్తారముగఁ దత్త్వజ్ఞానదృష్టి కొద్దిగనో గొప్పగనో తెలియుటచే, నద్దానిని విచారించినను, నాధ్యాత్మికములును బారలౌకికములు నైన, లేక, యవ్యక్తములు నదృశ్యములు నైన, కారణములను వాఁడెక్కువగ గౌరవింపఁడు; కాని, యిట్టి కారణములచే నాధ్యాత్మికదృష్టి, లేక, పారలౌకికదృష్టి, వదలివేయఁబడినయెడల, ప్ర[illegible]లోఁ గలుగుచుండు జగత్తుయొక్క వ్యవహారము సా[illegible]ముగ [illegible]చుటకును, లోకసంగ్రహమునకును, నీతినిర్బంధ మావశ్యకమగుటచే పారలౌకికమునం[illegible] లేకో, లేక, యవ్యక్తమైనయధ్యాత్మజ్ఞానముపై, మఱియుఁ [illegible] పరమేశ్వరునిపై, నెవనికి విశ్వాసముండదో, యట్టి [illegible]లకు [illegible] కర్మయోగశాస్త్ర మత్యంత మహత్త్వము గలదని తోఁచుటచేఁ, గేవల మాధిభౌతికశాస్త్రరీతిగనే, (అనఁగ: కేవల మైహికదృశ్యయుక్తివాదమునుబట్టియే) కర్మయోగశాస్త్రములయొక్క యుపపత్తి చెప్పుట శక్యమగునా కాదా? యను విషయము పాశ్చాత్యదేశముననే, విశేష వివాదములు జరిగినవి. మఱియు నాచర్చ యిప్పుడు [illegible]మునే యున్నది. వివాదమున, ఈ ‘[illegible]—న—[illegible]’ [illegible] (ఆంగ్లేయు)లగు పాశ్చాత్యపండితులచే “నీతిశాస్త్రముయొక్క వివేచనం జేయుటలో నాధ్యాత్మికశాస్త్రవిశ్లేషణ యనవసరము లేదు. ఏకర్మయొక్క మంచి, లేక, చెడుది యను నిర్ణయము, ఆ (ప్రకృతి) కర్మయొక్క బాహ్యపరిణామము మనకెట్లు ప్రత్యక్షముగఁ గాన్పించునో, దాని సాయముననే చేయఁబడవలయును. మఱియుఁ జేయుటకును సాధ్యమగును” అని సిద్ధాంతము చేయఁబడినది. కారణ మేమన:—మనుజునిచేఁ జేయఁబడుకర్మలన్నియు సుఖప్రాప్తికొఱకును, దుఃఖనివృత్తికొఱకును జేయఁబడును. వేయేల! మనుజులకందఱకు సుఖమే యైహిక మయిన పరమసాధ్యము. మఱియు సర్వకర్మలయొక్క దృశ్యఫలము మానవునకు ప్రత్యక్షమైనయెడల, సుఖప్రాప్తి, దుఃఖనివృత్తి యీ రెంటియొక్క తారతమ్యము (అనఁగా: గురులాఘవము) నాలోచించి సర్వకర్మలకు నీతిమత్తను నిర్ణయించుటయే, ముఖ్యమార్గ మగును. [illegible]వు, వాలినకొమ్ములు గలిగి, సాధువై, యెక్కువపాల నిచ్చుచున్నదో,

అదియే మంచియావు" అని బాహ్యోపభోగములనుండి యేవ్యవహారమున నేపదార్థముయొక్క మంచిచెడుగులైనను నిశ్చయింపఁబడునెడల, నాతీరుననే "యేకర్మలనుండి సుఖప్రాప్తిరూపమైనదైనను, దుఃఖనివారణాత్మకమైనదైనను, బాహ్యఫలమధికమగునో, యదియే నీతిదృష్టిచేసైతము శ్రేయస్కరము"లని యొప్పుకొనవలయును. కేవలము బాహ్యములు, దృశ్యములునగు పరిణామముల గురులాఘవములఁజూచి, నీతిమత్తను నిర్ణయించుట యనెడు సులభమగు శాస్త్రీయమనగు కిటోపల (బంగారమునొరపెట్టు రాయి) ముండఁగ నందుకై యాత్మానాత్మవిచారములో దిగుట యనెడి ద్రావిడప్రాణాయామమును జేయుట యోగ్యముకానేరదు. "అర్కే చేన్మధు విందేత కిమర్థం పర్వతం వ్రజేత్?" * "సమీపమునందు (అనఁగా: కూర్చున్న ప్రదేశముననే) తేనె దొరకునేని తేనెపట్టును వెదకుటకై గుట్టలకు వెళ్ళనేల!" కర్మయొక్క బాహ్యపరిణామమునే చూచి, నీతిపక్షమును గాని, యనీతిపక్షమును గాని నిర్ణయించుపద్ధతికే మేమాధిభౌతికసుఖవాదమని నామ మిడినారము. కాని మేమనఁ:—నీతిమత్తను నిర్ణయించుటకై యీమతము ననుసరించి, యేసుఖదుఃఖములను నిర్ణయింపవలయునో యవి యన్నియుఁ బ్రత్యక్షముగఁ గాన్పించునవియు బాహ్యములును (అనఁగా: బాహ్యపదార్థములకును నింద్రియములకును సంయోగమగుటచేఁ బుట్టునవి, అనఁగ, నాధిభౌతికములు) నగుటచే నీమార్గమునైతము సర్వజగత్తును నాధిభౌతికదృష్టితో మాత్రమే విచారించుచున్న పండితులచేతనే ప్రతిపాదింపఁబడినది; కాని, యీవాదముయొక్క సవిస్తరమైనవిషయము నీగ్రంథమునందుఁ జెప్పుట సాధ్యము కానేరదు. వేర్వేఱు గ్రంథకారుల మతములను సంక్షేపముగఁ దెలుపుటకైనను స్వతంత్రగ్రంథము వ్రాయవలసివచ్చును. కావున భగవద్గీతలలోఁ గర్మయోగశాస్త్రస్వరూపమును, తన్మహత్త్వమును సంపూర్ణముగ దెలియుటకై నీతిశాస్త్రసంబంధముగల యీ యాధిభౌతికమార్గజ్ఞానమెంతవఱకు కావశ్యకమో యంతవఱకే యీప్రకరణమున సంక్షేపముగ నొక్కచోఁ గూర్చి నిరూపింపఁబడినది.

---

* ఈశ్లోకమందలి 'అర్క' శబ్దమునకు జిల్లేడుచెట్టనియు, ప్రత్తిచెట్టనియు ననేకు లర్థము చెప్పుచున్నారు; కాని బ్రహ్మసూత్రము 3. 4. 3 శాంకరభాష్యటీకయం దర్కశబ్దము సమీపార్థకమని యానందగిరిస్వామి చెప్పియున్నాడు. "సిద్ధస్యార్థస్య సంప్రాప్తౌ కో విద్వాన్యత్న మాచరేత్" అని యీశ్లోకముయొక్క యుత్తరార్థము.

ఇంతకంటె విశేషజ్ఞాన మెవరికైనఁ గావలసినచో, వారు పాశ్చాత్యపండితులయొక్క గ్రంథములనే చూచికొనవలయును. పరలోకవిషయ మయిన కాని, లేక, యాత్మవిద్యావిషయమయి కాని, యాధిభౌతికవాదు లుదాసీనులుగ నుందు రని వెనుకఁ జెప్పఁబడియున్నంతమాత్రముచేతనే యామార్గానుచరు లగువిద్వాంసు లందఱును స్వార్థపరు లని కాని, కుక్షింభరు లని కాని, నిర్దయులు అని కాని యెవ్వ రెన్న కొనఁగూడదు. పరలోకచింత లేకపోయినను, నైహికదృష్టిచే నైనను శక్యమైనంతవఱకు వ్యాప్తి కలుగఁజేసి సర్వప్రపంచముయొక్క కల్యాణార్థమై యత్నించుటయే మనుజుఁడైనవానికెల్ల కర్తవ్య మగునని యని మిక్కిలి విస్పష్టముగను, సంతసముతోను చెప్పు, కోంట్, మిల్, స్పెన్సర్ మొదలగు సాత్త్వికప్రవృత్తి గలిగినపండితులీమార్గములోనివారలే. మఱియు వారిగ్రంథము లుదాత్తములును, ప్రగల్భములు నగు ననేకవిధము లగువిచారములతో నిండియుండుటం బట్టి యవి యందఱిచేఁ జదువఁబడుటకు యోగ్యములై యున్నవి. కర్మయోగశాస్త్రము వేర్వేఱుగనున్నను 'జగత్తునకు కల్యాణ' మనెడి బాహ్యసాధ్యము విడువఁబడనంతవఱకు నీతిశాస్త్రప్రతిపాదన మనుమార్గము భిన్నమైనదనునంతమాత్రమున నాశాస్త్రజ్ఞులను పరిహసింపఁ గూడదు. అది యట్లుండనిమ్ము "నీతిశాస్త్రసిద్ధము లగుకర్మాకర్మలయొక్క నిర్ణయమునకై యేయాధిభౌతిక బాహ్యసుఖములను విచారింపవలయునో యవి యెవరివి? తనవియే యగునా? పరులవి యగునా? ఒకనివి యగునా? అనేకులవి యగునా?" యనువిషయమై మతభేదముండుటచే "నవీనులు ప్రాచీనులు నగునయాధిభౌతికవాదులును ముఖ్యముగ నెన్నివర్గము లగుదురు? మఱియు వారిమార్గ మెంతవఱకు నిలుచునదిగాఁ గాని, నిర్దోషముగాఁ గాని యున్నది?" అనువిషయమునే, యిప్పుడు క్రమముగ సంక్షేపముగ విచారింతము.

వీరిలో మొదటితరగతివారు కేవలము స్వార్థసుఖవాదులుగ నున్నారు. "పరలోకము పరోపకారము మొదలగునవి యున్నియు నసత్యము లగుటంజేసి యాధ్యాత్మికధర్మశాస్త్రములు వంచకులచే స్వోదరపూరణార్థమై వ్రాయఁబడినవి. ఈజగత్తున స్వార్థమే సత్యమైనది. మఱియు నేకృత్యముచే స్వీయ మగునాధిభౌతికసుఖము వృద్ధిఁబొందునో, యవియే న్యాయ్యములు, ప్రశస్తములు నని తెలియవలయు"నని యీమార్గములోనివారు వచించెదరు. మనహిందూదేశములో నిమతము చార్వాకులచే స్పష్టముగనే వక్కాణింపఁబడినది. రామాయణములో నయోధ్యాకాండము చివర, జాబాలిచే రామునకుఁ జేయఁబడిన కుటిలోపదేశము గాని,

మహాభారతములో నున్న కణికనీతి గాని (మ. భా. ఆ. ౧౪౨) యీమార్గమునవలం బించినయే యున్నవి. "పంచభూతము లేకీభవించినచో, వానికలయికవలన నాత్మ యనెడి గుణము బయలుదేఱుచున్నది. మఱియు దేహమును దగులఁబెట్టిన దానితో నాత్మ సైతము కాలిపోవును. ఆత్మవిచార మనునుపద్రవములోఁ బడక బుద్ధి మంతుఁ డగుపురుషుఁ డీదేహము జీవంతమై యున్నంతపర్యంతము "ఋణము చేసియైనను నేతినిఁ ద్రాగవలయును"—"ఋణం కృత్వా ఘృతం పిబేత్"— చచ్చినపిదప నేమియు చేయలేము, ఏమియునులేదు." అని చార్వాకు లనెడిమహాత్ములు నుడువుదురు. చార్వాకులు హిందూదేశమునందే పుట్టియుండుటచే నేతియె వారి కంఠయిష్ట మునందె ననితోఁచును. లేనిచో "ఋణం కృత్వా సురాం పిబేత్" అని యీసూత్రమునకు రూపాంతర మేర్పడియుండును. "ఎక్కడిధర్మము? ఎక్కడి పరోపకారము? ఈజగత్తున నేవస్తువు పరమేశ్వరునిచేఁ జేయఁబడినది? శివశివ! మఱచిపోతిని! పరమేశ్వరుఁ డెక్కడనుండి వచ్చినాఁడు? ఈజగత్తున నేఁ జూచిన వస్తువులన్నియు నేననుభవించుటకే కాని యీవస్తువులకు మఱియొకయుపయోగము లేనే లేదు. నేను మృతినొందినయెడల జగము మునిఁగియే పోవును. కావున నేను బ్రదికియున్నంతపర్యంత మీలోకమున నిదియు, నే పదియు, నీతియన సర్వమును నేను స్వాధీనపఱచికొని, నాకోరికల నన్నింటిని దీర్చికొనియెద. ఒకవేళ తపస్సునుగాని, దానమునుగాని, నేనుజేయునెడలఁ బ్రతిష్ఠకొఱకే చేయుదును. రాజసూయము నైనను, అశ్వమేధమునైనను జేసినఁ బ్రతిష్ఠకొఱకే చేయుదును. కావున నీజగత్తునకు "నేను" అనునదియే యొకకేంద్రము; "నేను" అనునదియే సమస్తనీతిశాస్త్రమునకును రహస్యముగనున్నది. మిగిలినదంతయు నసత్యమే." అని సారాంశము. మఱియు గీతలలో—

"ఈశ్వరోఽహ మహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ"

(గీతా. ౧౬. ౧౪)

"నేనీశ్వరుఁడను, నేనే యనుభవించువాఁడను, నేనే సిద్ధుఁడను, బలాఢ్యుఁడను, సుఖిని"యని గీతలలోఁ బదునాఱవయధ్యాయమునఁ జెప్పఁబడిన "అసురసంపత్తి" యీమతము నే యుపపాదించుచున్నది. శ్రీకృష్ణునిస్థానమున నిట్టివారిలో జాబాలివంటివాఁ డర్జునునివైపుననుండి యుపదేశింపవలసివచ్చినయెడల, తొలుతనే యర్జునుని కొంచెపకాయంగొట్టి "ఓరీ! నీవు మూర్ఖుఁడవా యేమి? యుద్ధములో దండులను జయించి యనేకవిధములగు రాజభోగములను, విలాసములను [illegible]

ఖింపఁదగిన బంగారమువంటి మంచిసమయము లభించినప్పుడు 'దీనిని చేయుదువా! మానుదువా?' యని వ్యర్థ మగుభ్రమనుపడియున్నావు. పిచ్చియెత్తెనా యేమి? ఇట్టితరుణము మరల లభింపదు. ఆత్మయెక్కడిది? సుహృద్బాంధవాదులఁ బట్టుకొని యేల కూర్చుండియున్నావు? లెమ్ము. శత్రువులజయింపుము. హస్తినాపుర సామ్రాజ్యమును, సుఖముగ నిష్కంటకముగ ననుభవింపుము. ఇందుచే నీకు గొప్ప శ్రేయస్సు కలదు. దృశ్య మగు నైహికసుఖము గాక యీజగత్తున మరేమున్నది?" అని యుపదేశించి యుండును; కాని హేయమయినదియు, స్వార్థపర మైనదియు, పొట్టపోసికొనుటకు మాత్ర మేర్పడిన యీరాక్షసోపదేశమునకుఁ దొలుతనే యర్జునుఁ డవకాశము నీయక శ్రీకృష్ణునితో —

శ్లో. "ఏతా న్న హంతు మిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన!
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిన్ను మహీకృతే?" (గీ. ౧.౩౫)

"ఈభూమియే కాదు. మూఁడులోకముల రాజ్యము సైతము (ఇంత గొప్ప విషయసుఖము) ఈయుద్ధముచే నాకుఁ దనంతటనే లభించునదియై యున్నను, దాని నిమిత్తమునకు సైతము కౌరవులను జంపుటకు నే నియ్యకొనను. వారు నన్ను జంపినను నొప్పికొందును." అని పలికెను. అర్జునుండు దొలుతనే స్వార్థపరాయణము (తనవిషయమునే పాటించుకొనుట మూలము గాఁగలవి) లనియు, నాధిభౌతికసుఖవాదసంబంధము లనియు, నిషేధించినయానుగమతమునందలివిషయముల నెత్తిచెప్పుటయే యీమతమును ఖండించుటయగును. ఇతరు లేమైనను సరే! ఒక్కస్వీయ మగువిషయోపభోగసుఖమే పరమపురుషార్థమని యెన్నినీతిమత్త (నీతి గలిగి యుండుట) కును, ధర్మమునకును గలవరపాటు గలుగఁజేయు నీయాధిభౌతికవాదుల యత్యంతనీచ (కనిష్ఠ)మార్గమును కర్మయోగశాస్త్రకర్తలగు సర్వగ్రంథకారులును, సామాన్యమనుజులును, మిక్కిలి నీతివిరుద్ధ మనియు, త్యాజ్య మనియు, గర్హ్య మనియు సిద్ధాంతపఱచిరి. వేయేల? ఈమార్గము నీతిశాస్త్ర మని కాని, నీతివివేచన మని కాని పేర్కొనుటకును, పాత్రము కానేరదు. కావున నివిషయమై విశేషవిచారముఁ జేయుచుఁ గాలక్షేపముఁ జేయక, ఆధిభౌతికసుఖవాదులలో రెండవవర్గమును విమర్శింతము.

ఒకస్వార్థపరత్వమే కాని, లేక, యొకకుటుంబపరత్వమే కాని యీజగత్తున లేదు, కారణ మేమన:—ఆధిభౌతికసుఖము ప్రతిమనుజునకు నిష్టమైనను దనసుఖ

మితరులసుఖోపభోగముల కడ్డమువచ్చిన యెడల, వారు మనసుఖమున కడ్డుచేయక మానరనునది ప్రత్యక్షానుభవముననే యున్నది. దానంజేసియే, యితరులగు పలువురాధిభౌతిక పండితులు, స్వీయ మగుసుఖమునైనను, స్వార్థమునైనను సాధింపవలసినప్పుడు లోకుల కౌత్మౌపమ్యము (అనఁగా: తనతోఁ బోలిక)గా నవకాశము నీయనివాఁడు తనుపసుఖము లభించుట శక్యము కానేరదు. కావున స్వసుఖము కొఱకే దూర మాలోచించి పరులసుఖమువైపునకు సైతము మనము మనదృష్టిఁ బ్రసరింపఁజేయవలసివచ్చునని వచించుచున్నారు. ఈయాధిభౌతికవాదులను నేను రెండనవర్గములోఁ గణనఁ జేయుచున్నాను. ఇచ్చోనుండియే నీతియొక్క యాధిభౌతిక మైనయుక్తికి నిజమైనయారంభమని చెప్పినఁ జెప్పవచ్చును. కారణ మేమనః సమాజమును బాగుపఱుచుకొనుట కాధారభూతము లగునీతినియమములు(అనఁగా: నిబంధనలు-కట్టుబాటులు) అక్కఱయే లేదని చార్వాకులవలెఁ జెప్పక, తద్విరుద్ధముగనే, యవి యందఱుచే నేల పాటింపఁబడవలయు ననువిషయమునకు స్వీయదృష్టిచేఁ గారణముఁ జెప్పుట కీవర్గములోనివారు ప్రయత్నించిరి. "ఒగత్తున నహింసాధర్మ మెటు లుత్పన్న మైనది? మఱియు లోకులు దాని నేల పాలించిరి?" అను నాత్మవిచారముఁ జేయుటకు, నాచే లోకులు హింసింపఁబడినయెడల లోకులచే నేను హింసింపఁబడుదు ననియు, నాసుఖమే నాసుఖోపభోగమున కంతరాయ మగుననియు నుండు నీస్వార్థపరత్వమూలక మగుభీతి తప్ప మఱియొకమూలకారణ మేమియుఁ గలుగదనియుఁ గన్పట్టుచున్నది. మఱియు నహింసాధర్మానుసారముగనే యితరధర్మములన్నియు నీస్వార్థపరత్వమనుకారణముచేతనే ప్రచారములోనికి వచ్చినవి. "మనము స్వసుఖానుభవసమయమునందు దేవుచున్నారము. మఱి యన్యుల కదితెట స్థించిన దయఁజెందుదుము. ఏలయనినః మనమును ముస్సుం దిట్టినయవస్థ రాఁగల దనుభీతిచే—అనఁగా: మనకు స్వసుఖముగ రాఁబోవుసుఖము తొలఁగిపోనునువచ్చినహేతువుచే; పరోపకారము, ఔదార్యము, దయ, మాయ, కృతజ్ఞత, నమ్రత, మైత్రి, మొదలగు సేగుణములనైనను జూచుటతోడనే లోకులహితముకొఱకు నేవి సాధనము లని తెలియవచ్చునో, వానిని మూలమునుండీ క్రమముగఁ జూచినయెడలఁ దన దియేయగుసుఖమునకు, లేక, స్వీయదుఃఖనివారణమునకు, అవి సాధనములుగ నేకన్పట్టెడిని. మనకుఁ బనిపడినయెడల పరులు మనకు సాహాయ్యముఁ జేయవలయు నను లోపల నుండునూహచే నితరుల కెవరికైనను దానమును, సాహాయ్యము నొసఁగుచున్నారు. మఱియు నితరులు తన్ను దయతోఁ జూడవలయు ననుతలంపుతోనే

తా నితరులయందు దయఁ జూపుచున్నాఁడు. ఏమియు లేక పోయినను లోకులచేఁ దాను మంచివాఁడని శ్లాఘింపఁబడవలయు ననుస్వార్థమూలకత్వహేతు వైనను, తతనిహృదయమందుండును. 'పరోపకార-పరార్థము' లనుశబ్దములు కేవలభ్రాంతి మూలకము లైనవే. మఱియు స్వార్థమన: స్వీయ మగుసుఖప్రాప్తి గాని, దుఃఖనివారణము గాని యగును. తల్లి తనబిడ్డకుఁ బాలిచ్చుటకుఁ గారణము, బిడ్డపైఁ బ్రేమ కానేరదు. మఱేమన: ఆమెకుఁ గలుగుపయోధరపీడయే. ఆదుఃఖనివృత్తికొఱకైనను, లేక, భవిష్యత్కాలమున బిడ్డలు తన్నుఁ బ్రేమించి తనకు సుఖము నిత్తురని యైనను, ఆమె స్వార్థసాధకోపాయమును జూచుకొనుచున్నది." అని రెండవ వర్గములోనివీరియుద్దేశము. తనసుఖముకొఱకే కానిండు. దూరదృష్టి కలిగి యితరులకు సైతము సుఖ మగునట్లుగా నుండునీతిధర్మము పాలింపఁబడవలయు నని యీమార్గమునందున్నవా రొప్పుకొనుటయే యీమతమునకును చార్వాకమతమునకును గలగొప్పభేదము. అయినను "మనుజుఁ డనఁగా: కేవలము విషయసుఖరూపమగుస్వార్థమనెడుమూసలో నుండి వెలువడినబొమ్మ" యని వచించుచార్వాకమతమే దీనిలోని ముఖ్యోద్దేశము. ఇంగ్లాండులో 'హాబ్సు' అనువాఁడును, ఫ్రాన్సులో 'హెల్వేసియస్' అనువాఁడును ఈమతమును బ్రతిపాదించిరి. అయిన నీమతములోనివారు 'ఇంగ్లాండు'లోఁ గాని, మఱియొకదేశమునఁ గాని విశేషముగ లేరు. 'హాబ్సు' యొక్క నీతిధర్మమునందలియుక్తి ప్రసిద్ధ మైనపిదప 'బట్లరు' * వంటివిద్వాంసులు దానిని ఖండించి "మొత్తముమీఁద మనుష్యత్వము, పొట్టపోసికొనుటకు మాత్రమే కానేరదు; స్వార్థానుసారముగనే భూతదయ, ప్రేమ, కృతజ్ఞత మొదలగుసద్గుణములు సైతము మనుజులయందు పుట్టినదిమొదలు, కొంచెమో గొప్పో యుండి యున్న" వని సిద్ధాంతపఱిచిరి. కావున నేవ్యవహారముల నైన, నేకర్మల నైన నీతిశాస్త్రానుసారముగ విచారించునపుడు, కేవలస్వార్థమువైపునకుఁ గాని, లేక, దూరదర్శిస్వార్థమువైపునకుఁ గాని చూడక, స్వార్థపరార్థము లనెడి

---

* 'హాబ్సు' యొక్క మత మాతని Leviathan అనుగ్రంథమునందుఁ జెప్పఁబడి యున్నది; 'బట్లరు' మతము నాతని Sermons on Human Nature అను గ్రంథమునం దున్నది. 'హెల్వేసియస్' యొక్క గ్రంథముయొక్క సారాంశము-'మోర్లే'యను వానిచే, తన Diderot అనుపుస్తకము పై నున్న గ్రంథమునందు (Vol. II. Chap. V.) వ్రాయఁబడి యున్నది.

మనుష్యస్వభావమునందలి నైసర్గిక ప్రవృత్తుల రెంటియందును దృష్టినుంచి తీరవలయును. ఆఁడుపెద్దపులివంటి క్రూరజంతువైనను దనశిశువుయొక్క సంరక్షణకై ప్రాణముల నిచ్చుటకు సిద్ధపడుచుండఁగ, మనుజులయందుఁ బ్రేమయుఁ బరోపకారబుద్ధియును నెడుగుణములు కేవలము స్వార్థమూలములుగనే పుట్టిన వని వచించుట వ్యర్థము. కేవలదూరదర్శిని యగుస్వార్థబుద్ధిచే ధర్మాధర్మములను పరీక్షించుట శాస్త్రదృష్టికిసైతము యోగ్యము కానేరదని సిద్ధమగును. ఒక సంసారమందుమాత్రమే వ్యాపించి యుండుటవలన నపరిశుద్ధ మగునంతఃకరణము గలవాఁడు, జగత్తున నితరుల నిమిత్తమని చెప్పుచుఁ జేయుపనుల నన్నిటి ననేకసమయములందుఁ దనహితముకొఱకే చేయుచున్నాఁ డనువిషయము ప్రాచీను లగుమనపండితు లెఱింగియే యున్నారు. "సాసూరాకీ రడే సూన, భావ అంతరీ చా ఖేన్న" "అత్తకొఱకుఁ గోడలేడ్చును. అంతరభావము ఖిన్నము." (గా. ౨౫౬౩. ౨) అని తుకోబా వచించెను. కావున నెందఱో పండితులు 'హెల్వేసియస్' గారికన్నను మిక్కిలి యెక్కువగ నాలోచించిరని తెలుచున్నది. ఉదాహరణ మేమన:—మనుజుల సమస్తము లగు (అనఁగా: స్వార్థములును బరార్థములు నగు) ప్రవర్తనలు దోషమయములుగ నున్నవి. "ప్రవర్తనాలక్షణో దోషః" (గౌ. సూ. ౧. ౧. ౧౮) అను గౌతమన్యాయసూత్రముయొక్క యాధారమున బ్రహ్మసూత్రభాష్యములో శ్రీ శంకరాచార్యులవారు వివరించిన (వే. సూ. శాం. భా. ౨. ౨. ౩) దానిమీఁద వ్యాఖ్యానముఁ జేయుచు శ్రీయానందగిరిస్వామి "మనహృదయములయందు కారుణ్యవృత్తి పుట్టుటవలన, మనకు రాఁబోవుదుఃఖముయొక్క నివారణకొఱకు మనము లోకులమీఁద దయఁజూపుచు పరోపకారమును జేయుచునే యున్నాము" అని వ్రాసెను. ఆనందగిరియొక్క యీయుక్తి తెలుచుగ మనదేశమునందున్న సర్వసన్యాసమార్గీయగ్రంథములలోఁ దప్పక యుండుటచే సర్వకర్మములును స్వార్థపరములు కావున త్యాజ్యము లగు నను నీసంగతియే దానినుండి ముఖ్యముగ సిద్ధముఁ జేయుట కర్వాచీనులు ప్రయత్నముఁ జేయుచున్నారు; కాని బృహదారణ్యకోపనిషత్తులో యాజ్ఞవల్క్యులవారికిని, వారిభార్యయగు మైత్రేయికిని రెండుస్థలములయందు జరిగినసంవాదములో, (బృ. ౨. ౪; ౪.౫) ఈకోటిక్రమమే చమత్కారముగ మఱియొకతీరున నున్నది. "నా కమృతత్వప్రాప్తి యెటు లగు?" నని మైత్రేయి యడుగ "ఓ మైత్రేయీ! భార్యకు భర్త ప్రియుఁడగుట యనునది భర్తకొఱకు గానేరదు; తనయొక్క ప్రీతికొఱకే. ఇటులె పుత్రుఁడు పుత్రునికొఱకు దండ్రి

కిష్టుఁడు కానేరఁడు. తండ్రి తనయుపకారముకొఱ కతనిం బ్రేమించుచున్నాఁడు.* ద్రవ్యము, పశువులు, మొదలగు నితరవస్తువులును నిటులె. "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి"— "ఆత్మప్రీత్యర్థమై సర్వవస్తువులు తనకుఁ బ్రియ మగుచున్నవి." మఱియు సమస్తప్రేమలు నీతీరున నే యాత్మమూలకము లయినచో, ఆత్మ యనఁగా (తా ననఁగా) నెవ రను విషయమును ప్రథమమున విచారణ చేయ నక్కఱలేదా?" అని యడిగిరి. కావుననే—"ఆత్మా వా అరే! ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః" "ఆత్మ యే వస్తువో (మొదట) చూడు, విను, దానియొక్క మనన ధ్యానములఁ జేయుము" అని యాజ్ఞవల్క్యులు చివర కుపదేశించిరి. ఈయుపదేశానుసారముగ నాత్మయొక్క నిజమగు స్వరూప మొకపర్యాయ మెఱింగి పిదప జగత్తంతయు నాత్మమయ మగుటచే స్వార్థపరార్థములకు భేదమే లేనటులు మనస్సునకు నిశ్చయ మగును. యాజ్ఞవల్క్యునియొక్క యీయుక్తివాదములచే నా యిరువురు చేసిన యనుమానములకు దాని కొకటి విరుద్ధములుగ నున్నవను విషయ మెల్లరకును సహజముగఁ దోఁచును. 'హాబ్సు' స్వార్థమునకే ప్రాధాన్యము నిచ్చుచున్నాఁడు. మఱియు సర్వము లగుపదార్థములను మూఢదృష్టియగువాఁడు స్వార్థములే యని తలఁచి స్వార్థము తప్ప నీజగత్తున రెండవ దేమియు లేదని వక్కాణించుచున్నాఁడు. ఇఁక యాజ్ఞవల్క్యుఁడు స్వార్థమునందున్న 'స్వ' (తనది) యనుపదముయొక్క యాధారమున నధ్యాత్మదృష్టితోఁ దనయాత్మయందే సర్వభూతములకును, సర్వభూతములయందుఁ దనయాత్మకును నవిరోధముగ నెటుల సమావేశమగు ననువిషయమును జూపి, స్వార్థపరార్థములనడుమఁ గలభేదమును భాసింపఁ జేయుద్వైతముయొక్క బంధమునే సమూలముగఁ బెఱికి పాఱవైచుచున్నాఁడు. సన్న్యాసమార్గమునకును, యాజ్ఞవల్క్యునిప్రవృత్తిమార్గమునకును గలవిషయములో మున్ముందు విశేషవిచారము చేయఁబడును. "సామాన్యమనుజులప్రవృత్తి స్వార్థపరము (అనఁగా: ఆత్మసుఖపరము)గ నుండును." అను నొకవిషయమునే కొంచె

---

* "What say you of natural affection? Is that also a species of self-love? Yes; All is self-love. *Your* children are loved only because they are yours. *Your* friend for a like reason. And *Your* country engages you only so for as it has connection with *yourself*." అని 'హ్యూమ్' అనునతఁడు జీకోటిక్రమముచే *Of the Dignity or Meanness of Human Nature* అను గ్రంథమున వ్రాసెను; కాని 'హ్యూమ్'యొక్క స్వమత మీమతమునకన్న భిన్నము.

మెక్కువగ గౌరవించిరయినను, అదియ యన్నివిధముల నిరపవాదముగ నున్నదని యెతింగిరయినను, మన దేశమునం దున్న ప్రాచీన గ్రంథకారులు దాని నాధారముగ నొనర్చుకొని, 'హాబ్సు'నకు విరుద్ధమగు నితరానుమానముల నెటులొనర్చిరో తెలియఁ జేయుటకుఁ గావలసినంతవఱకే యాజ్ఞవల్క్యాదులమత మిచ్చో నిరూపింపఁబడినది.

ఇంగ్లీషు గ్రంథకారుఁడగు 'హాబ్సు' ను, 'ఫ్రెంచి' పండితుఁడగు 'హెల్వేసియ'స్సును, ప్రతిపాదించినవిధముగ, మనుష్యస్వభావము బొత్తిగ స్వార్థపరము (అనఁగ: తమోగుణసంబంధము గలదికాని, రాక్షసధర్మము గలది కాని) కానేరదు. కావున స్వార్థముతోఁగూడ పరోపకారబుద్ధి యనుసాత్త్వికమనోవృత్తియు,మనుజుల హృదయమునందుఁ బుట్టుకతోడనే స్వతంత్రముగ నిర్మితమయిన దనియుఁ, బరోపకార మనఁగ, కేవలము దూరదర్శిస్వార్థము గా దనియు సిద్ధమయినపిదప,"స్వార్థమనఁగ,స్వసుఖము,పరార్థమనఁగ,నితరులయొక్క సుఖము" అను నీరెండుసిద్ధాంతముల యందును సమాన మగుదృష్టియుండుటవలనఁ గార్యాకార్యములనిర్ణయమును జేయుశాస్త్రముయొక్క రచన ప్రాప్తమగుచున్నది. ఇది యాధిభౌతికవాదుల యొక్క తృతీయవర్గము. అయినను, "స్వార్థ మయిన నేమి? పరార్థ మైన నేమి? ఈరెండును నైహికసుఖవాచకములే యగును. ఐహికసుఖముతప్ప మఱేమియు లేదు." అనునీయాధిభౌతికమత మీపక్షమునందు సుస్థిరత వహించి యుండును. "స్వార్థబుద్ధ్యనుసారముగఁబరార్థబుద్ధియు నైసర్గికమని భావించుటచే నితని విచారించునపుడు, స్వార్థానుసారముగనే పరార్థమును సైతము వీక్షించుట మనకుఁ గర్తవ్యమై యున్న"దని యీ పథమునందున్నవా రనుకొందు రనునది మాత్రమే యీ రెండుమార్గములకుఁ గలభేదము. "సామాన్యముగ స్వార్థపరార్థములలో విరోధము పుట్టదు. అందుచే మనుజుఁ డొనర్చుకర్మయంతయు తఱచుగ సమాజమునకును హితమే యగు చుండును. ఒకఁడు ద్రవ్యార్జన మొనరించిన,దానిమూలమున మొత్తము మీఁద సమాజమునకు హితమే యగు చుండును. కారణమేమన: సమాజ మనఁగ, ననేకుల సమూహమగుటచే నందుఁజేరిన ప్రతిమానవుఁడు నితరులకు నష్టము రానీయకుండఁ దనలాభమును బొందుటను బాటించినయెడల, మొత్తమువీఁద సమాజమునకుఁ గల్యాణమే యగును. ఇందుకొఱకై స్వసుఖమును సైతము పాటించుకొనుచు నేమాత్రమైన లోకహిత మొనరించుచు వచ్చినయెడల నటు లొనరించుట యతనికిఁ గర్తవ్య మగును." అని యీమార్గమం దున్నవారు సిద్ధాంతపఱచిరి. కాని యీపక్షావలంబకులు, పరార్థముయొక్క శ్రేష్ఠత్వము నంగీకరింపక ప్రతిపక్షము

మురుదు "స్వబుద్ధ్యనుసారముగనే, స్వార్థము శ్రేష్ఠమయినదా? పరార్థమే శ్రేష్ఠమైనదా? యనువిచారణఁ జేయవలయు"నని చెప్పుచుండుటచే, స్వార్థమునకును బరార్థమునకును విరోధము వచ్చినప్పుడు లోకులసుఖమునకై తనసుఖ మెంతవఱకుఁ ద్యాగముఁ జేయవలయునో నిర్ణయించుట యనుకష్టమునకు లోఁబడక పలుమాఱులు స్వార్థమునై పునకే మనుజుఁడు ప్రవర్తించుటకు వీలుండును. ఏలన: స్వార్థపరార్థములు రెండును సమానముగఁ బ్రబలము లని యెన్నఁబడినచో, సత్యమునకై ప్రాణముల నిచ్చుట గాని, రాజ్యమును గోలుపోవుట గాని యుండక పోవుటయే గాక, "ద్రవ్యరూపకముగ విశేషనష్టము గలుగునెడల నది సహింపఁబడవలయునా? యక్కఱలేదా?" యనువిషయమీమార్గమునం దున్నవారిమతమున నిర్ణీతము గానేరదు. ఒకానొకయుదారునిచేఁ బరార్థమై తనప్రాణము లీయఁబడినయెడల నొకప్పుడీమార్గములో నుండువా రాతనిస్తుతి యొనరింతురు; కాని తమ కట్టిసమయము సమకూరెనేని స్వార్థపరార్థము లను నీరెండుపక్షములందును బ్రవర్తింపఁజూచు పండితునకు స్వార్థమునందే మిక్కిలిపట్టుదల యుండునని వేఱుగఁ జెప్ప నక్కఱయుండదు. 'హాబ్సు' మతానుసారముగఁ, బరార్థమనునది స్వార్థముయొక్కఱయే దూరదర్శిప్రకార మని యంగీకరింపక, స్వార్థపరార్థములరెంటిని తక్కెడతట్టలలో వైచి తూచి వానితారతమ్యము ననుసరించి, స్వార్థమునే మిక్కిలి చాతుర్యముగ సిద్ధపఱుచుచున్నా మని యెఱుంగుటం జేసి యీమార్గములో నున్నవారు తమమార్గముదాత్తమో, లేక, నిపుణమో యయినచో, 'స్వార్థము (కాని, ఎటులైనను స్వార్థమే!)' అని వాపంబోడి దానిమహత్త్వమునే కొనియాడుచుందురు.* కాని, భర్తృహరి—

"శ్లో. ఏకే సత్పురుషాః పరార్థఘటకాః స్వార్థా న్పరిత్యజ్య యే
సామాన్యా స్తు పరార్థ ముద్యమభృతః స్వార్థావిరోధేన యే
తే ఽమీ మానవరాక్షసాః పరహితం స్వార్థాయ నిఘ్నన్తి యే
యే తు ఘ్నన్తి నిరర్థకం పరహితం తే కే న జానీమహే."

(నీతి. శత. ౭౪)

"తమలాభమును వదలి లోకులహిత మొనర్చువారు సత్యమయినసత్పురుషు లని వచింపవలయును. స్వార్థమును విడువకయే, లోకులవిషయమయి ప్రయత్నించు

---

* ఇంగ్లీషులో దీనిని enlightened self-interest అని చెప్పుదురు. [illegible] Enlightened అనుపదమును 'ఉదాత్త' మని లేక, 'శహాణా (నిపుణ)' [illegible] స్వీకరించితిమి.

చువారు సామాన్యు లగుదురు. మఱియు స్వలాభమునకై లోకులకు నష్టము గలుగఁ జేయువారు మనుజులు గారనియు రాక్షసు లని యెఱుంగవలయును. గాని యందఱకంటెను జివరవారల (అనఁగ: లోకహితమును నిరర్థకముగ నష్టపఱుచు వారల)కేమని పేరిడవలయునో మాకుఁ దెలియదు" అని వక్కాణించుచున్నాఁడు. ఇటులె రాజధర్మముయొక్క యుత్తమస్థితిని వర్ణించుచుఁగాళిదాసు—

"స్వసుఖనిరభిలాషః ఖిద్యసే లోకహేతోః
ప్రతిదిన మథవా తే వృత్తి రేవంవిధైవ."

(శాకుం. ౫. ౭.)

"స్వీయమైనసుఖమును గమనింపకయే నీవు ప్రతిదినమును లోకహితార్థమై కష్టమును జేయుచున్నావు. ఇటు లన నేల? నీవృత్తి, లేక, నీవ్యాపారము, ఇటులె యున్న" దని చెప్పెను. కర్మయోగశాస్త్రములో స్వార్థపరార్థము లను రెండుతత్త్వములను స్వీకరించి నానితారతమ్యముచే ధర్మాధర్మములఁ గాని, కర్మాకర్మములఁ గాని నిర్ణయింపవలయునని 'భర్తృహరి - కాళిదాసుల' యభిప్రాయము కానేరదు; అయినను పరార్థమై స్వార్థమును వదలి వేయువారలకు నాకాళిదాసభర్తృహరులచే నియఁబడియుండునగ్రస్థానమే, నీతిదృష్టితోఁజూచినను న్యాయ్యముగాఁ గన్పట్టుచున్నది. తాత్త్వికదృష్టికిఁ (అనఁగా: ఉన్నది యున్నటుల విచారించుసమయమున) బరార్థము శ్రేష్ఠమైనను, శుద్ధమగునీతియొక్క పరమావధి యేదియో తెలియకమున్ను సామాన్యవ్యవహారమున 'సామాన్య మానవుఁ' డెటుల వ్యవహరింపవలసినదియో మేము నిర్ణయించువిషయము కావున నిపుణస్వార్థమునకు మే మిచ్చునట్టియగ్రస్థానమే వ్యావహారికదృష్టికి యోగ్య మైనది* ఈమార్గము నవలంబించువార లీకాళిదాసభర్తృహరులవాదముపై యుక్తిఁ జెప్పుదురు. కాని మనమతానుసార మీయుక్తివాదమం దేమియు లాభము కాన్పింపదు. బజారులో నుపయోగములో నున్నతూనికయుఁ గొలఁతయు నెప్పుడును గొంచె మెచ్చుతగ్గులై యుండును. ఇటులె రాజస్థానములం దెల్లరకును బ్రమాణములుగ

* Sidgwick's *Methods of Ethics* Book I. Chap. II. § 2, pp. 18-29; also Book IV. Chap. IV. § 3 p. 474. ఈ మూఁడవమార్గము సిజ్విక్కుచేఁ గల్పింపఁబడినది కానేరదు. ఇఁక నేమన: సామాన్యముగ సుశిక్షితులగునాంగ్లేయు లనేకు లీమతమునే యవలంబించుటచే దానికి **Common sense morality** అనియును బేరుగలదు.

స్థిరపఱుపఁబడినతూనికలును, కొలఁతలును సైతము కొంచెము హెచ్చుతగ్గులై యుండిన మన మావిషయములో సరికానివానిని దూషింపమా? అటులే కర్మయోగశాస్త్ర మున నేమాత్రము లోపమున్నను నొప్పుకొనఁగూడదు. నీతిధర్మముయొక్క నిత్య శుద్ధపూర్ణస్వరూపమును శాస్త్రీయముగ నిర్ణయించుటకొఱకే నీతిశాస్త్ర మేర్పడి నది. కాని యీవిషయము నీతిశాస్త్రముచే నిర్ణయింపఁబడనియెడల నది నిష్ఫల మని చెప్పవలసియున్నది. 'అధికతమైనస్వార్థము' సామాన్యమనుష్యులయొక్క మార్గ మని 'సిడ్జ్విక్' వచించినవిషయము సత్యము కానేరదు. స్థితప్రజ్ఞుని విషయ మునే వచించుచున్నాఁడు; కాని [illegible] యను 'సమబుద్ధి' (సమతకలిగియుండుట) గల యీసామాన్యజనులమనము శోధింపఁబడినయెడల 'సిడ్జ్విక్' 'నిపుణస్వార్థ ము' గొప్పదనుట పొరపాటు [illegible] మైన [illegible]యొక్క గాని, సత్పురుషాచారములయొక్క గాని మార్గము [illegible] సామాన్యమార్గముకంటె వేఱుగా [illegible] సామాన్యమానవులలో [illegible]. మఱియు నియుక్త కమే శ్లోకములో స్థితప్రజ్ఞుని [illegible] మైనది.

(౧) కేవలస్వార్థ, (౨) దూరదర్శిస్వార్థ, (౩) ఉభయవాద (అనఁగా: ఉచ్చ స్వార్థమువు), అని యీమూఁడుమున [illegible] మార్గత్రయము నెంతపర్యాలోచనము [illegible] యందు ముఖ్యమైనది [illegible]; కాని యింతమాత్రముచే [illegible] కానేరవు. "ఒ క్కని సుఖమునకై మఱియొకని [illegible] సుఖదుఃఖముల యందలి తారతమ్యములను విచారించి, [illegible] కార్యాకార్యములను నిర్ణ యింపవలయును" [illegible] పండితులమార్గము పీనియన్నిటికన్న [illegible] బడినది, [illegible] యున్న [illegible] సమయమునందే, యొకకార్య ముచేతనే, సమాజములో [illegible] గాని, జగత్తునందుండు నెల్ల వారికిఁగాని సుఖమును [illegible] కానేరదు. ఒకరికి సుఖదాయక మని తోఁచినది [illegible] మఱియొకరికి [illegible] గూబలకు వెలుతు రిష్టము కాకపోయినను [illegible], అందుచేత [illegible] ప్రకాశము [illegible] యెవ్వరును [illegible], [illegible] కాదు [illegible] హితమును

* బెంథం, మిల్లు మొదలగు పండితుల మార్గమునకు [illegible] ప్రధానులుగ చెప్పుదురు.

(Greatest good of the greatest number అనుదానిని [illegible] (నిపుణ)' జనులకు పుష్కలసుఖము (ఎక్కువమందికి ఎక్కువసుఖము)" అని తర్జుమా

గలుగఁజేయునది కాదని కర్మయోగశాస్త్రము సైతము వక్కాణింపదు. మఱియు నీ కారణముచేతనే "లోకులయందఱియొక్క సుఖ"మునకునానికే "ఎక్కువమంది కెక్కువసుఖము" అని యిప్పు డర్థము సేయవలసివచ్చుచున్నది. సారాంశమే మనఁగా:—"ఎక్కువ సంఖ్యను కెక్కువసుఖము దేనిచేఁ గలుగునందునకే యది నీతిదృష్టికి న్యాయ్యము గ్రాహ్యము నగు పనిమై యుండునగు. మఱియు మనుఁ ప్రవర్తించుటయే యీ జగత్తున నందఱును సత్యముగఁ జేయఁదగినపని" అని యీ మతమునందలి ముఖ్యప్రాయము. ఆధిభౌతికసుఖవాదులయొక్క యీ తత్త్వ మాధ్యాత్మికపక్షమునకు సైతము మిక్కుమే. వేయేల? ఈసిద్ధాన్తము నాధ్యాత్మిక వాదులే బహుకాలముక్రింద బోధించి యున్నారు. ఆధిభౌతికవాదు లిప్పుడు దానిని మఱియొకవిధముగ నుపయోగించిరి. కేవలనే యీ రెండుమతములలోని భేదము చెప్పినను జెప్పవచ్చును. "సత్పురుషులయంతఃకరణము లోకులకు శుభమునకే కావున వారు నిజకీర్తియాయమునకు [illegible] సేయక పరోపకారమునే చేయుచుందురు" అని తుకారాం [illegible] యీ విషయమునె నెంచికొని చెప్పనక్కఱ లేదు. ఫలితార్థ మేమనఁగా:— ఈసిద్ధాన్తము సత్యమైనదను కాని యోగ్యమైనదని కాని యొప్పుకొననివారు లేరు. పూర్వోక్తము యోగసూత్రము (అనఁగా: కర్మయోగమున్నదను) నను జ్ఞానియొక్క లక్షణముల నుండును, "సర్వభూతహితే రతాః," "సర్వభూతములకును కల్యాణమును జేయుటలో వారు నిమగ్నులై యుందురు." అని భగవద్గీతలోనే రెండు పర్యాయములు స్పష్టముగఁ జెప్పఁబడి యున్నది. (గీ. ౫. ౨౫; ౧౨. ౪.) నీత్యాధర్మములయొక్క నిర్ణయమునకొఱకు సైతము మనశాస్త్రకారులు ఈసిద్ధాన్తమును నంగీకరించుచున్నారని రెండవప్రకరణములో వ్రాయఁబడిన —"యస్మాద్భూతహితం సత్యమితి ధారణా" అను మహాభారతవచనము దే స్పష్టమగును; కాని మనశాస్త్రకారులు వచించినటుల "సర్వభూతహితము నే, జ్ఞానియొక్క వర్తనకు సంబంధించిన బాహ్యలక్షణముగ నిర్ణయించి, ధర్మాధర్మనిర్ణయమునకై గాని నాయాపదర్థములయందు సాధారణలక్షణముగా నుపయోగించుటయు; నిజము త్రిసు నదియే ముఖ్యమగు సర్వస్వమని మనఁగికరించి యితరమును నెవియుయమును విచారింపక, కేవల మీపుట్టకీటు మీఁదనే నీతిశాస్త్రసంబంధమగు ధర్మాధర్మ నిర్ణయముటయు" ననుని రెండు విధసిద్ధాన్తము మిక్కిలి వ్యత్యాసముగ నున్నవి. ఆధిభౌతికపండితులు రెండవమార్గమును లగునాంగ్లేతిశాస్త్రమున కధ్యాత్మవిద్యతో సంబంధ మేమియును లేదని వక్కా-
sense m కావున వారు వచించున సంతోషమును సయుక్తికముగ నున్నదో ప్రస్తు

తము మనము విచారణ సేయవలయును. 'సుఖము' 'హితము' అను నీరెండుశబ్దములకు నర్థములో చాలభేదము కలదు. ప్రకృతమునం దాభేదము మూఁగముగ నుంచినను "సర్వభూతహిత" మనఁగా "ఎక్కువమందికి ఎక్కువసుఖము" అని యర్థముఁ జెప్పినను, కార్యాకార్యముల నిర్ణయము నొనర్చుటలోఁ గేవల మీసిద్ధాన్తమే యుపయోగింపఁబడినచో ననేకము లగుసందర్భములు గలుగు నని తోఁచుచున్నది. ని సిద్ధాన్తము నాధిభౌతికవాది యర్జునున కుపదేశముఁ జేయునెడల, "భారతయుద్ధములో నీకు జయము గలుగుటవలన నెక్కువప్రజ కెక్కువసుఖమగునట్టుల యుండునేని భీష్ముని జంపియైన నీవు యుద్ధముఁ జేయక తప్పదు" అని యర్జునునకుఁ జెప్పునా, చెప్పదా? ఈ యుపదేశము, పైకి సులభముగఁ గన్పట్టుచున్నను, కొంతవిమర్శించిన, దానిలోనుండునట్టి [illegible]యుఁ, ప్రతిబంధకములును దెలియును. అనేకులనఁగా నెందఱు? పాండవులబల మేడక్షౌహిణులును, కౌరవులబలము పదునొకొండక్షౌహిణులును గావున, పాండవులకపజయ మైనచోఁ గౌరవులపదునొకొండక్షౌహిణులకును సుఖమగునను నీయుక్తివాదమున పాండవులపక్షము న్యాయ్యముగ నున్నదని చెప్పనగునా? భారతయుద్ధమనియే చెప్ప నేల? అనేకము లగునితరసందర్భములలో సైతము నీతిమత్తా ([illegible]) నిర్ణయము కేవలము జనసంఖ్యను బట్టియే చేయుట పొరపాటు. లక్షమంది దుర్జనులకు సుఖము గలుగఁ జేయుదానికంటె, నొక్కసజ్జనునకు సుఖము గలుగఁజేయునదియే నిజమయినసత్కృత్యమని యెల్లరెఱుఁగుదురు. ఇట్లు లెక్కపెట్టుకొనుటకు నొక్కసజ్జనునిసుఖము లక్షమంది దుర్జనుల సుఖముకంటె నెక్కువది యగునని తెలిసినది. కావున నీ సిద్ధాన్తానుసారముగ 'అనేకుల కధికసౌఖ్యము' అనునదియే నీతిమత్తాపరీక్షకు సాధనమనెడు ప్రథమసిద్ధాన్తము నిలువఁజాలదు. కావున లోకులసంఖ్యయొక్క హెచ్చుతగ్గులను బట్టి యుండుటకును, నీతిమత్తకును, నిత్యసంబంధముండుటకు వీలులేదని చెప్పవలసివచ్చును. మఱియు సామాన్యముగ నందఱకు నప్పుడప్పుడు సుఖావహముగ నుండుదానియందే దూరదృష్టి గలవారికి, పరిణామమునం దందఱకు నసుఖమునే కలుగఁ జేయునదిగ నున్నదని తోఁచు ననుసంశయమును సైతము గుర్తించుకొనవలయును. ఉదాహరణమునకై, 'సాక్రటీసు' యొక్కయు, 'ఏసుక్రీస్తు' యొక్కయు విషయమును విచారింతము. వీరిరువురును, తమతమమతముల ననుసరించిన యెడల చిట్టచివరకు శుభము గలుగుననియే తమదేశబంధువులకు నుపదేశమును చేయుచు వచ్చిరి కాని, వారిదేశబాంధవులు వారిని 'సమాజశత్రువులను'గా నిశ్చయించి దేహాన్తమగు ప్రాయశ్చిత్తము వారికి విధించి యొనరించిరి. 'అనేకుల కధిక

సుఖ' మనెడి యీసిద్ధాంతము ననుసరించియే యిప్పటివారును, వారికి ప్రవర్తకు లగువారును బ్రవర్తించి యున్నారు; కాని యీకాలపుసామాన్యజనులయొక్క వర్తనము న్యాయ్యముగనున్నదని యిప్పుడు మనము వచింపము. సారాంశ మేమన:— 'అనేకుల కధికసుఖ' మనునదియే నీతియొక్క మూలతత్త్వ మని క్షణమాత్రము మన మొప్పుకొనినను, దానిచే "ఎక్కువమందికి సుఖము దేనివలన కలుగును? దానిని నిర్ణయించు టెట్లు? దానిని నెట్లు చేయవలయును?" అను ప్రశ్నముల కేమియు సదుత్తరముల నిచ్చుట సాధ్యము కానేరదు. సామాన్యముగ నీప్రశ్నలకు సమాధానము నిర్ణయించుట యను కార్యము తెలుపు సందర్భములం బట్టి యనేకుల కధిక సుఖము గలుగఁజేయవలసివచ్చినవారికి సులభము; కాని సామాన్యవిషయములలో నింత ప్రయత్న మవసరము లేదు. మఱియు మనోవ్యగ్రతకుఁ గారణములగు కొన్ని సందర్భములలో సామాన్యజనులకు, 'మనసుఖ మెందులో నున్న'దని నిర్దోషముగ విచారణ చేయఁదగినశక్తి లేకపోవుటచే, మేకలఁ గాయు మని పలికొప్పఁ జెప్పినట్లు, 'అనేకుల కధికసుఖ' మను నీతిసిద్ధాంతమునే యాయా యధికారు లగు లోకుల కుపదేశించినఁగూడ నేమి యుపద్రవము సంభవించునో యనుకొనవలసి వచ్చునని 'సాక్రటీసు - ఏసుక్రీస్తుల' యుదాహరణములవలన స్పష్టమగుచున్నది. "మానీతిసిద్ధాంతము దత్యుత్తమము సత్యమయినదే. కాని వివేకలేనివారు సరిగా నుపయోగము చేసికొననిచో మేమేమి చేయుదుము?" అనుసమాధానమున కేమియు నర్థము లేదు. కారణమేమన: "సిద్ధాంతము సత్యమైనను దాని నుపయోగించుటలో నెవ్వా రయోగ్యులు? అయధికారు లని నెఱుఁగు టెట్టుల నుపయోగ పఱచికొనవలయును?" మొదలగు ప్రశ్నలకు సమాధానము లనుమర్యాదలనుసైతము చెప్పవలయును. అట్టుల చెప్పలేనియెడల మనము, 'సాక్రటీసు'వలె నీతిమంతుల నిర్ణయించుటయను సమస్యల మని ప్రేమఁ జేసి, మంచిపనిని సైతము చెడఁ గొట్టికొనుట కవకాశము గలిగించుకొన్నవార మగుదుము.

ఒక్క సంఖ్యను బట్టియే నీతియొక్క యోగ్యమగు నిర్ణయము గానేరదు. మఱియు 'అనేకుల కధికసుఖ మెందున్న' దనునంశమును సిద్ధాంతముఁ జేయుటకు సిద్ధములుగ నుండు నే బాహ్యసాధనములు లేవు. ఈరెండే కాక యీమతములపై నితరము లగు కొన్ని గొప్పయాక్షేపణలు రావచ్చును. ఉదాహరణ మేమన:—ఒకానొక కార్యముయొక్క బాహ్యపరిణామమునుమాత్రముఁ బట్టియే యది న్యాయ్యమా? యన్యాయ్యమా. యనుదానికిఁ, బూర్తిగను సమాధానముగను సిద్ధాంతముఁ

చెప్పుట లేదనుచు లెక్కయిగాని కొంచెము విచారించినఁ దప్పక తెలియును. ఒక గడియారము సరియగుసమయమును తెలుపుచున్నదా లేదా? యని మాత్రము విచారించిన, “అది మంచిది యగునా? లేక, చెడ్డ దగునా?” యనుప్రశ్నయను నిర్ణయము చేయఁబడుచున్న దనుమాట సత్యమే; కాని మనుష్యులు చేయుపనుల కీపద్ధతిని సంబంధింపఁజేయుటకుఁ బూర్వము, మనుష్యుఁ డన, నొకగడియారముని గాని, యంత్రము గాని, కాదని మనము సిద్ధాంతము చేయవలయును. సత్పురుషు లందఱును జగత్తుయొక్క కల్యాణార్థమై పనులు చేయుట సత్యమే; కాని విపరీతముగ, లోకుల కల్యాణార్థమై చేయబడు పనులు చేయువారెల్ల సద్గుణయుక్తులగుదురు సాధువులగనే యగుదురని యనుటకు వీలుండదు. మనుష్యుని యంతఃకరణము సైతము మంచిదై యున్నదని నిరూపింపఁదగియున్నది. యంత్రములకు మనుష్యులకును గల గొప్పభేద మిదియే. కావుననే యజ్ఞానమువలనఁ గాని, పొరపాటువలనఁ గాని యెవఁడైన నపరాధము చేసినచో, నతఁడు క్షమింపఁదగినవాఁ డని యందురు. ఏకర్మమైన “మంచి దగునా? చెడ్డ దగునా? ధర్మ్యమగునా? అధర్మ్యమగునా? నీతియుక్తమా? కాదా?” యనుప్రశ్నయొక్క నిర్ణయ మాపనియొక్క బాహ్యఫలము (లేక, పరిణామము)ను మాత్రమే (అనఁగా:— ననేకుల కధిక సుఖప్రద మగునా? కాదా? యనుదానిని మాత్రమే) చూచి నిశ్చయింపఁగూడదు. ఆపని చేయువాని బుద్ధిని, లేక, యుద్దేశమును గూడ యోచింపవలసియున్నది. మనసుతో సంబంధించిన యాచర్చలయొక్క తాత్పర్యము. అమెరికాలోని యొకపట్టణమున కెల్లరకు నుపయోగించుటకై యెల్లవారికిని సుఖప్రదమగునట్లు ‘ట్రామువే’ బండి వేయవలసివచ్చెను; అయిన నాకార్యమునకై ముఖ్యులగు నధికారులు సమ్మతింపకపోయిరి. అప్పుడు ‘ట్రామువే’ వేయువారు ముఖ్యులగు నధికారులకు లంచమిచ్చిరి. పిదప వారు సమ్మతించిరి. వెంటనే ‘ట్రామువే’ పూర్తి యాయెను. పట్టణమునం దున్నయెల్లరికిని దానిమూలమున బహుసుఖమును లాభమును గలిగెను. పిదపఁ గొన్నిరోజులలో లంచము పుచ్చుకొనుట గూడ వెల్లడి యగుటచే ‘ట్రామువే’ వేయువారిపై (ట్రామ్వే వారిపై) నీ శాస్త్రసంబంధమగు (క్రిమినల్) వ్యవహారమారంభమాయెను. మొదటి పంచాయతీలో (జ్యూరీలో) నైకమత్య ముండదను నభిప్రాయమున, రెండవ పంచాయతీ యేర్పఱుపఁబడెను. వారు లంచమిచ్చినవారిని దోషులుగ నిర్ణయించినందున ‘ట్రామువే’ వేయువారు శిక్షింపఁబడిరి. ఈయుదాహరణమున ననేకుల కధికసుఖప్రద మైనదయినదానినే, నీతిసిద్ధాంతముగ గ్రహించు

వెడలఁ గార్యనిర్వాహము గానేరదు. లంచము నిచ్చుటచే 'ట్రామ్‌వే' పూర్తి
యయినదను బాహ్యపరిణామము ననేకుల కధికసుఖప్రద మైనదియే. అయిన నంతమా
త్రముచే లంచమిచ్చుట యనువిషయము మాత్రము న్యాయ్యము కానేరదు *
దానముఁజేయుట తన ధర్మ (దాక్ష్య) మని యెంచి నిష్కామబుద్ధితో దాన
మొనర్చుటయును, కీర్తికొఱకుఁ గాని, లేక, యే యితర స్వార్థఫలముకొఱకుఁ గాని దాన
మొనర్చుటయును, ఈ రెండు కార్యముల బాహ్యపరిణామ మొకటే యొక్కవిధము
గనే యుండినను, మొదటిది ధర్మము సాత్త్వికము, రెండవది రాజసమని భగ
వద్గీతలలో స్పష్టము చేయఁబడినది. (గీ. ౧౭. ౨౦—౨౧) మఱియు నాదానమే
యపాత్రునకీయఁబడిన, నది తామసమనియు, గర్హ్యమనియుఁ జెప్పఁబడినది.
లోకములో నెవఁడైన నొకఁడు దుష్కార్యమునకయి కొంత ద్రవ్యము
వెచ్చించు నేని, సత్కార్యమునకై శ్రమ తీసికొని నాలుగురూపాయలు వెచ్చించి
నను, నా రెంటివలన నగు బాహ్యపరిణామము సమానమే యని యెన్నరు. అయిన
ననేకుల కధికసుఖము జేసిరనఁ గలుగునని, బాహ్యపరిణామముచే విచారించు
నెడల నీ రెండు దానములు నీతిదృష్టికి సమానయోగ్యతలు గలిగినవి కావని యనుట
వలసివచ్చును. 'అనేకుల కధికసుఖము' అను నాధిభౌతిక సిద్ధాంతమున విశేషదోషము,
చెప్పఁబోవునదియే యున్నది. కర్తయొక్క మనస్సులో నున్న హేతువుయొక్క
గాని, బుద్ధియొక్క గాని విచారణయుం జేయుటకు నవకాశములేదు. మఱియు లోనికార
ణము నరయుటను మానిన యెడల ననేకుల కధికసుఖబాహ్యసుఖమనునదియే
బంగారము నొరయునట్టి యొరరాతితో బోల్పఁబడిన నీతిమత్త యను మొదటి
ప్రశ్నకు నిర్ణయము గలుగుచున్నది. స్వార్థ హేతువుగాని, సద్గుణము గాని
యనేకులతో నేర్పడిన దగుటచే, వాని సమస్యలు గాని నియమములు గాని
యోగ్యము లగునా? కావా? యనువిచారణఁ జేయునెడ వానియంతఃకరణ
మేటుల నున్నదని చూడను వీలు లేదు. "వాని చేసినదాని వలన ననేకుల కధికసుఖ
మగునా? కాదా?" యను బాహ్యవిచారము మాత్రముఁ జేసినఁ బూర్తి యగును;
గాని మఱియొకస్థలమున చెప్పినట్లు నియోగి యొక్క విషయము, పై యుదా
హరణచే నీ కైనను సులభముగనే తెలియును. "అనేకుల కధికసుఖ" మను
సిద్ధాంతము లక్షించును; కాని కర్తనియమమును నీతిదృష్టితో "న్యాయ్యమా? యన్యా

* ఈ యుదాహరణము, డాక్టర్ పాల్ కెరస్ అను వాని The Ethical Problem (pp. 58, 59. 2nd Ed.) అను పుస్తకమునుండి వ్రాయఁబడినది.

య్యెనా?'' యని విచారింపవలసినయెడల, బాహ్యవిషయమే కాక యనేకసంద
ర్భములలో ననేకులందరికిని ముఖ్యమైన విచారము మటి యాంతర్యకము; గాన,
[illegible]

* Kant's *Theory of Ethics* (tran. by Abbott) 6th Ed. p. 6.

† "For as actions are objects of our moral sentiment, so far only as they are indications of the internal character, passions and affections, it is impossible that they can give rise either to praise or blame, where they proceed not from these principles, but are derived altogether from external objects." Hume's *Inquiry concerning Human Understanding*, Section VIII Part ii (p. 368 of Hume's *Essays*, The World Library Edition).

[illegible]

‡ "Morality of the action depends entirely upon the intention, that is, upon what the agent *wills to do.* But the motive, that is, the feeling which makes him will so to do, when it makes no difference in the act, makes none in the morality." Mill's *Utilitarianism,* p. 27.

§ Green's *Prolegomena to Ethics,* § 292 note. p. 348. 5th Cheaper Edition.

"అనేకుల కధికసుఖ"మను నాధిభౌతిక పథమునఁ గర్తయొక్క బుద్ధిని గుఱించి యేవిచారణ లేకపోవుట యనునది యన్నింటిలోఁ బెద్దదోషము. కారణ మేమన:—మిల్లుయొక్క యుక్తి సత్యమని యంగీకరించినను, కేవలబాహ్యఫలము ననుసరించియే నీతిని నిర్ణయించు సిద్ధాంతము గొన్ని నియమములకు లొంగియున్నను (అనఁగా: ఏకదేశీయ మైనను), దాని నన్ని సందర్భములయందు సమానముగ నుపయోగించికొనుటకు వీలు గాదని, 'మిల్లు' వ్రాసినదానింబట్టియే సిద్ధమగుచున్నది. మఱియు "స్వార్థముకన్నఁ బరార్థ మేల శ్రేష్ఠము? అది యెట్టుల సిద్ధించును?" అనువిషయమునకు నేమియు సమాధానమును జెప్పక యీసిద్ధాంతము నవలంబించియే సర్వవిచారమును జేయుటవలన నుచ్చస్వార్థము (అనఁగా: సర్వులయొక్క స్వార్థము) గొప్పదని యనుటకు వీలు కలుగుననుమఱియొక యాక్షేపణ యీమతముపైఁ గలుగుచున్నది. స్వార్థపరార్థములు రెండును మనుష్యునితోఁ బాటు నిర్మింపఁబడినవైనయెడల స్వార్థముకంటె నందఱయొక్కయు హితము గొప్పదని యేల యొప్పుకొనవలయును? "అనేకుల కధికహితము దానిలో నున్నది గాన నటు లొనర్చు" మను సమాధానము సరిగాదు. ఏలన: లోకహిత మొనర్చునప్పుడు చాలవఱకు మనకును హితమగును. కావున "అనేకులకధికసుఖమును నే నేల చేయవలయును?" నను ప్రశ్న పుట్టదను మాట సత్యమే యైనను, ఆధిభౌతికవాదమునఁ జెప్పఁబడినమూఁడవ మార్గముకంటె నీనాలవమార్గమున నున్నభేద మిదియ కాఁబోలు! స్వార్థపరార్థములకు విరోధము వచ్చినచో 'ఉచ్చస్వార్థము'యొక్క మార్గము నంగీకరింపక స్వార్థమును విడిచి, పరార్థమును సాధించుటకొఱకుఁ బ్రయత్నించుటయే ప్రతిమనుష్యుని విధి యని యనుట నాల్గవయాధిభౌతికవాదులమతము. "ఆధిభౌతికమతములో నుండు నీభేదమునకు నెట్టిసమాధానముఁ జెప్ప నక్కఱయుండదా?" యంటి వేని యీమాటకు మా యాధిభౌతికపక్షములోనియొక విద్వాంసునకుఁ దోఁచుటచే నతఁడు చిన్నపురుగు మొదలు మనుష్యునివఱకు నుండుసమస్తప్రాణులయొక్క వ్యవహారపరిశీలన మొనరించి, "తనసంతతిని, జ్ఞాతులను పరిపోషించుటయు; నెవరికి నపకార మొనర్పక తనబాంధవులకుఁ జేయఁగలిగినంత యుపకారముఁ జేయుటయును నను గుణము చిన్నపురుగు మొదలు మనుష్యునివఱకు నంతకంత కెక్కువగఁ గాన్పించుచున్నది. కావున సజీవసృష్టియొక్క ప్రవర్తనలో నిదియ ముఖ్యమగు ధోరణిగఁ గన్పడుచున్నదని నుడువ వచ్చు"నని వచించెను. సజీవసృష్టిలో నీధోరణి తొలుత "సంతతి నుత్పాదించుట—రక్షించుట" యను విషయములలోఁ గాన్పించుచున్నది. స్త్రీపురుషభేదము లేనిసూక్ష్మకీటకసృష్టిలో

సైత యొకకీటక దేహము వృద్ధిఁబొందుచుఁ బొందుచుఁ బగిలి రెండుకీటకము లగుచు న్నది. లేక, సంతతికొఱకే (అనఁగా: పరులకైయే) యీచిన్న పురుగు తనదేహమును వదలి వేయుచున్నదని చెప్పినను జెప్పవచ్చును. అటులే సజీవసృష్టిలోనికీటకముల కన్నఁ బైమెట్టున నున్నవియు, స్త్రీపురుషరూపములు గలవియునగు ప్రాణులు సైత మీతీరుననే తమసంతతిని రక్షించుటకై స్వార్థత్యాగముం జేయుటవలన నానందము ననుభవించుచున్నవి. మఱియును నీగుణము క్రమక్రమముగ వృద్ధిని బొందుటచే మిక్కిలి మోటుతనము గలసంఘములలోసైతము సాహాయ్య మొనర్చుటకై సుఖముగనే ప్రవర్తించుచున్నారు. కావుననే సజీవసృష్టిలో శిరోమణి యగుమనుష్యుఁడు, 'పరార్థములోనే స్వార్థమునందువలె సుఖము ననుభవించుట' యనుసృష్టియొక్క పైమెట్టు నెక్కసాగించి, ముఖ్యముగ నడుమనుండు స్వార్థపరార్థములవిషయములలోఁ బ్రకృతియు భాసించుచున్నవిరోధమును శుద్ధముగఁ దీసిపాఱవైచుటకుఁ బ్రయత్నింపవలయును. ఇదియే యీజగత్తున మనుజునకు ముఖ్యకర్తవ్యము. * యుక్తివాదము సరియైనదిగనే యున్నది. పరోపకార మనుసద్గుణము మూఁగజంతువుల (అనఁగా: తిర్యగ్జంతువుల)లో సైతము తమపిల్లలకై మనకుఁ గానవచ్చుచున్నది. కావున జ్ఞానవంతు లగుమనుజులు దానిని పరమావధిగఁ బూర్తి యొనర్చుట యనునదియే పురుషార్థ మనుసిద్ధాంత మెంతయును గ్రొత్తది కానేరదు. ప్రస్తుతకాలమున నాధిభౌతికశాస్త్రజ్ఞానము మిక్కిలి వృద్ధిఁబొందుచుండుటఁజేసి యీసిద్ధాంతమున కాధిభౌతిక మైనసమాధాన మిచ్చి మిగుల యుక్తియుక్తముగఁ జెప్పవలసివచ్చు ననునది గొప్పసంగతియే. మనశాస్త్రకారులదృష్టి యాధ్యాత్మిక మైనను ప్రాచీనగ్రంథములలో—

శ్లో. "అష్టాదశపురాణానాం సారం సారం సముద్ధృతమ్
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్."

"పరోపకార మనునది పుణ్యము; మఱియు పరపీడ యనునది పాపము; ఇదియే యష్టాదశపురాణములయొక్క సారము" అని చెప్పఁబడినది. మఱియు భర్తృ

---

* ఈయుపపత్తి 'స్పెన్సరు' యొక్క Data of Ethics అనుగ్రంథమునందు వ్రాయఁబడినది. తనమతమునకు 'మిల్లు' మతమునకు నుండుభేదమును, స్పెన్సరు, మిల్లునకుం బంపినలేఖయందు వ్రాసినప్రత్యుత్తరమును నీగ్రంథమున సుస్పష్టముగ వ్రాయఁబడినవి. pp. 57, 123. Also See Bain's ***Mental and moral Science.*** pp. *721, 722.* (Ed. 1875).

హారియు— "స్వార్థో యస్య పరార్థ ఏవ స పుమానేకః సతామగ్రణీః." "పరార్థమే యెవరికి స్వార్థముగ నున్నదో వారే సత్పురుషులయందఱిలో శ్రేష్ఠులగుదురు" అని చెప్పుచున్నాఁడు. ఇట్లనే మన: చిన్నకీటకము మొదలుకొని మనుష్యులవఱకును సృష్టియందుఁ బైపై మెట్టునెక్కుట యనుమార్గమును విచారించునెడల "మానవులలోఁ బరోపకారబుద్ధి యనునొక సద్గుణముయొక్క యుత్కర్షమే వృద్ధినిఁ బొందినదా, లేక, దానితోఁబాటు న్యాయబుద్ధి, దయ, విదగ్ధత, దూరదృష్టి, తర్కము, శౌర్యము, ధృతి, క్షమ, యింద్రియనిగ్రహము, మొదలగునితరము లగుననేక సాత్త్వికగుణములకు సైతము క్రమాభివృద్ధి యైనదా?" యని మఱియొక ప్రశ్నము వెడలును. ఈవిచారమును గమనించిన, నితరసజీవప్రాణులకంటె మనుష్యులలో సమస్తసద్గుణములు నధికముగ నున్న వని చెప్పవలసివచ్చును. ఈ సాత్త్వికగుణముల సమూహమునకె మన మిప్పుడే 'మనుష్యత్వ' మని పేరుఁ బెట్టుదము. పరోపకారముకంటె మనుష్యత్వ మిట్లుగ శ్రేష్ఠము స్థిరపడిన పిదప నేకర్మయొక్క యోగ్యతాయోగ్యతల నైనను, లేక, నీతిమత్త నైనను, నిర్ణయించునపుడు నాయా కర్మ నొక్క పరోపకారదృష్టిచేతనే పరీక్షించుటకంటె, మనుష్యత్వముయొక్క—అనఁగ: మానవజాతులలో నితరప్రాణులకంటె నేయే గుణములయాధిక్య ముండునని తోఁచుచున్నదో వానియన్నిటియొక్కయు—దృష్టితోఁ బరీక్షించుట యావశ్యకముగ నుండును. అనఁగా: కేవలపరోపకారబుద్ధి మీఁదనే యాధారము నుంచి యేలాగైనను నిర్వాహము చేయుటకంటె, "అందఱియొక్కయు 'మనుష్యత్వ' మేకర్మచే వృద్ధిఁబొందునో, లేక, యా 'మనుష్యత్వ' మేకర్మచే శోభించునో, యదియే సత్కర్తవ్యము; అదియే నీతిధర్మము" అని మన మిప్పుడు చెప్పవలయును. మఱియు నీవ్యాపక మగుదృష్టి, నొక్కసారి యొప్పుకొనినయెడల "అనేకుల హితకరము"మనునది మనము నిర్ణయించిన మనుష్యత్వమున నొకయల్పభాగ మగును. కావున నీయల్పదృష్టితో నన్నిపనులయొక్కయు ధర్మత్వాధర్మత్వములను విచారింపవలయు ననుమతము లేశ మైన నిలువనేరదు. కావున మనుష్యత్వమునే ముఖ్యముగఁ జూడవలయునని తేలును. మఱియును మనుష్యత్వ మెట్టిదన్నదనువిషయముయొక్క సూక్ష్మవిచారమును సైతము చేయ నారంభింతు మేని యాజ్ఞవల్క్యులు చెప్పినటుల "ఆత్మా వా అరే! ద్రష్టవ్యః" అను ప్రశ్నయు సహజముగఁదోఁచును. నీతిశాస్త్రజ్ఞుఁ డగునొక యమెరికా గ్రంథకారుఁడు సముచ్చయాత్మక మగుమనుష్యత్వధర్మమునకే "ఆత్మ" యని పేరిడి వ్యవహరించెను.

కేవలస్వార్థము (స్వీయమగువిషయసుఖము) అనెడి యత్యల్పమార్గమునుండి పైపైకిఁ బోవుచున్న యీయాధిభౌతికసుఖవాదులమతమునఁ బరోపకారము చిట్టచివరకు మనుష్యత్వపర్యంత మెట్లుల రాఁగలసినదియు పూర్వోక్తవివేచనలవలన నెఱుంగనగును; కాని, మనుష్యత్వ మని చెప్పినను, నాధిభౌతికవాదులయొక్క మనస్సులలో తఱుచుగ సర్వజనులకును బాహ్యవిషయసుఖముయొక్క కల్పనయే ప్రధానమగుటచే నంతశ్శుద్ధియొక్క యైనను, అంతస్సుఖముయొక్క యైనను విచారణయే చేయనియాధిభౌతికవాదులయొక్క యీకట్టుకడపటిమార్గము మాయాధ్యాత్మికశాస్త్రకారులమతానుసారముగ నిర్దోషము గాదు. మనుజులసర్వప్రవృత్తియు సుఖప్రాప్త్యర్థమయి కాని, దుఃఖనివారణార్థమయి కాని జరుగు నని సామాన్యముగ నొప్పుకొనినను, "సత్యము, నిత్యము నైనసుఖమాధిభౌతికమా? (అనఁగ: ఐహికవిషయోపభోగమున నున్నదా?), లేక, మఱియొకదాని యందున్నదా?" యనుదాని సమాధానము మునుగ నిర్ణయింపక, యేయాధిభౌతికపక్షము నైన నిర్ణయించుటకు వీలు లేదు. శారీరకసుఖముకంటె మానసికసుఖముయొక్క యోగ్యత గొప్ప దని యాధిభౌతికవాదులు నైతే మొప్పుకొని యున్నారు. "పశువులనుభవింపఁదగినసుఖములన్నియు నీకుఁ గలుగఁ జేసెద, నీవు పశువుగ నుండుటకొప్పుకొందువా?" యని యడిగిన నెవ్వఁడు నొప్పుకొనఁడు. అటులే తత్త్వజ్ఞానముయొక్క గూఢవిచారములచేఁ బొందఁబడినవిలక్షణ మగుబుద్ధిశాంతియొక్క యోగ్యత, ఐహికసంపత్తికంటెను, బాహ్యవిషయోపభోగములకంటెను, వేయంతలెక్కువగ నుండు నని జ్ఞానులగువారికిఁ జెప్ప నవసరములేదు. మంచిది! లోకమతమును జూతుమేని యచ్చో నైతము నీతిమత్త, కేవల సంఖ్యను మాత్రమే యవలంబించి యున్నది. మనుష్యుఁడొనర్చున దంతయు నాధిభౌతికసుఖముకొఱకే చేయునుగాని యాధిభౌతికసుఖ మనునదే పరమసాధ్యమనెడుసిద్ధాంతము మాన్యమని లోకమంతయు నొప్పునటుల తోఁపదు. బాహ్యసుఖమునే కాక జీవితాశను సైతము నిర్లక్ష్యముగ వదలి, యాయాసందర్భములయందాధ్యాత్మికదృష్టితోఁ జూచిన, వానికంటె నధికయోగ్యత గలసత్యము మొదలగు నీతిధర్మములను పాలించునంతటిమనోనిగ్రహ ముండుటచేతనే, యామనుష్యుని యందు 'మనుష్యత్వ' ముండునటుల మన మెఱుంగఁగలయును. మఱియు నర్జునుని ప్రశ్నము సైతము "యుద్ధము సేయుటవలన నెవరి కెంతి సౌఖ్యము కలుగు?" నని కానేరదు. మ కేమి యన:—"నాయొక్క (అనఁగ: నాయాత్మయొక్క) శ్రేయము

దేనియందున్నదో నా కెఱుంగఁజేయుము" (గీ. ౨. ౭; ౩. ౨) అని శ్రీకృష్ణు నడిగెను. ఆత్మకు శాశ్వతమగు శ్రేయమైనను, సుఖమైనను నాత్మయొక్క శాంతి యందే యున్నది. కావుననే, యైహికసుఖమైనను, సంపత్తియైనను, నేమాత్రము లభించిన నామాత్రముచేతనే యీయాత్మకు సుఖమైనను శాంతియైనను గలుగు ననెడియాశ లేదు. "అమృతత్వస్య తు నాశాఽస్తి విత్తేన" అని బృహదారణ్యకోపనిషత్తులో నున్నది (బృ. ౨. ౪. ౨). కఠోపనిషత్తులో నచికేతునకుఁ బుత్రులు, పౌత్రులు, పశువులు, ధనము, ధాన్యము మొదలగు నేకవిధము లగు నైహికసంపదల నిచ్చుటకు మృత్యువు సిద్ధమై యుండెను. "ఆత్మవిద్యయే నాకుఁ గావలయును, సంపద కాదు." అని నచికేతుఁడు మృత్యువునకు స్పష్టముగ నుడివెను. మఱియు "ప్రేయ"మనఁగా: "ఇంద్రియములకు సుఖమని తోఁచు నైహిక ప్రీతి" యనియు, "శ్రేయ"మనఁగా: "ఆత్మయొక్క నిజమగు కల్యాణమే" యనియు, రెంటిని విడదీసి—

> "శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేతస్తౌ సంపరీత్య వివినక్తి ధీరః,
> శ్రేయో హి ధీరోఽభిప్రేయసో వృణీతే ప్రేయో మందో యోగక్షేమాద్వృణీతే." (క. ౧. ౨. ౨)

"ప్రేయము (తాత్కాలిక బాహ్యేంద్రియ సుఖము), శ్రేయము (సత్యముఁ జిరకాలికమునగు కల్యాణము) అనునవి మనుష్యునికి వచ్చినను, జాగ్రత్తగలవాఁ డీరెంటిలో శ్రేయమునే కోరును. ప్రేయమును [illegible] ప్రదానిఁగఁ దలఁచును. తెలివిలేనివాఁడు కాత్మకల్యాణమునకంటె ప్రేయమునే (అనఁగా: బాహ్యసుఖమే) మెచ్చుకొనును" అని చెప్పఁబడినది. కావుననే సంసారములో నున్న యింద్రియసౌఖ్యము లగు సుఖములే మనుష్యుల కిలోకమునఁ బరమసాధ్యము లనియు, మనుష్యుఁడు చేయునది యంతయు బాహ్యసుఖముకొఱకుగా (అనఁగా: ఆధిభౌతికసుఖముకొఱకుగా), సుఖకారణముకొఱకుగా [illegible] యున్నదనియుఁ జెప్పుట యోగ్యము కానేరదు.

ఇంద్రియగమ్యమగు బాహ్యసుఖమునకంటె, బుద్ధిగమ్యమగునంతస్సుఖము నకైనను, ఆధ్యాత్మికసుఖమునకైనను యోగ్యత యధికమగుటయే కాక, నేఁ డున్న విషయసుఖము ప్రపంచ [illegible] నేరదు. అనఁగా: [illegible] సత్యము. నీతిధర్మముయొక్క విషయ మట్లు కానేరదు. అహింస, సత్యము, మొదలగుధర్మములు బాహ్యోపాధినే

(అనఁగ: బాహ్యసుఖదుఃఖములనే) యవలంబింపక యెల్లప్పు డేకరీతిగ నన్నిసంద
ర్భములలోను సంబంధించు చున్నవి. కావుననే నిత్యములుగ నుండు నని యందఱు
నొప్పుకొనియే యున్నారు. "బాహ్యవిషయము నవలంబించి యుండనియన్నినీతి
ధర్మములకు నిత్యత్వ ముండుటకుఁ గారణ మేమి? లేక, యది యెచ్చో నుండివచ్చి
నది?" అనువిషయముల కాధిభౌతికవాదము నేమియు సమాధానము నీయఁదు.
కారణ మేమనఁగా: బాహ్యసృష్టియం దున్నసుఖదుఃఖము లన్నియు స్వభావము
చేతనే యనిత్యము లగుటచే నావిధముగ్గలయు లగువాదములపైఁ రచింపఁబడినవీతి
సిద్ధాన్తములును మిక్కిలి గట్టులయు లైన నగును (అనఁగా: అనిత్యము లగును).
మఱియు నా కారణమున సుఖదుఃఖములవిచారణఁ జేయక, "సత్యముసముత్తమై
ప్రాణము పోయినను సుక్తికేఁ యుఁగ"నునసత్యధర్మమును సంబంధించినత్రికా
లాబాధిత మగునిత్యత్వ మనఁగ "... లకెక్కకిసుఖము" అనుసిద్ధాన్తముచే సిద్ధము
కానేరదు. సామాన్యవ్యవహారములు సత్యమునకై ప్రాణము నీయవలసినసమయము
లట సించినపో, గొప్పగొప్పవారలు ... మసత్యమునే ... యి చు చున్నారు.
మఱియును శాస్త్రకారులు సహితము ... సమయముల ను మిక్కిలి ... గలిగ యుండి
రనువిషయమును మనము మాచినను, సత్యధర్మము నిత్యము లని యొప్పుకొన
వలసినయావశ్యకము లే దని ... జేయుదురు; కాని
యీవాదము ... లేదు. కారణ మేమన: సత్యముకొఱకుఁ బ్రాణముల నిచ్చు
సంతితీకర్ష్యము ... ప్రాణముల నిచ్చుట ... ము గలవారును, ఈనీతిధర్మము
యొక్క నిత్యత్వమును ... నొప్పుకొనుచున్నారు. ఈకారణముననే
మహాభారతమునం ... లగు
నన్నిధర్మములయొక్క విచారణను జేసి పిదపను, భారతసావిత్రిలోను, విదురనీతి
లోను వ్యాసులు—

శ్లో. "న జాతు కామాన్న భయాన్న లోభాద్ధర్మం త్యజేజ్జీవితస్యాపి హేతోః।
ధర్మో నిత్యః సుఖదుఃఖే త్వనిత్యే జీవో నిత్యో హేతు రస్య త్వనిత్యః॥"

"సుఖదుఃఖము లనిత్యములు; గాని (నీతి) ధర్మము నిత్యము. కావుననే సుఖే
చ్ఛచే నైన, భయముచే నైన, లోభముచే నైనఁ బ్రాణముఁ బోవుచుండుకొనవలసినయం
సమయమునం దైనను ధర్మము నెప్పుడును వదలరాదు. జీవము తొలుతనుండి నిత్య
మైన దగుటచే సుఖదుఃఖాదివిషయము లనిత్యములే యగును. కావుననే యనిత్యము

లగు సుఖదుఃఖముల విచారించుచుండక, నిత్యము లగు జీవములయొక్క ధర్మసంబంధమును సైతము చెప్పక జరిపలిచి యుండవలయును" అని యందఱకు నుపదేశించిరి (మ. భా. శాం. ౨౫. ౬౦; ఉ. ౩౯. ౧౭-౧౯). వ్యాసులవారియిట్టి యుపదేశ మెంత వఱకు యోగ్యమైన దను విషయమును జూచుటకై "సుఖదుఃఖముల నిష్కృష్ట స్వరూప మేమై యుండును? మఱియు దేనిని నిత్యసుఖమని చెప్పవలయును!" అనువిచార మిప్పుడు చేయవలయును.

ఇది యాధిభౌతిక సుఖవాద మను చతుర్థ ప్రకరణము.

పంచమప్రకరణము.

సుఖదుఃఖవివేకము.

"సుఖ మాత్యంతికం యత్తద్బుద్ధిగ్రాహ్య మతీంద్రియమ్"*

గీతా. ౬. ౨౧.

"ఈజగత్తునందుఁ బ్రాణిమాత్రుఁడును, 'సుఖ మెట్లు కలుగును?' లేక, 'ప్రాప్తమైనసుఖ మెట్లు వృద్ధిఁబొందును?' లేక, 'దుఃఖ మెట్లు పోవును?' లేక, 'యెట్లు తొలఁగును?' అనువిషయమునే యెల్లప్పుడు పరిశీలించుచుండును." అనుసిద్ధాన్తము సమస్తశాస్త్రకారులకు సమ్మతమే యగును. "ఇహ ఖల్వముష్మింశ్చ లోకే వస్తుప్రవృత్తయః సుఖార్థ మభిధీయంతే. న హ్యతః పరం త్రివర్గఫలం విశిష్టతర మస్తి." "ఈలోకమున నైనను, పరలోకమున నైనను సర్వప్రవృత్తులును సుఖముకొఱకే యగును. ధర్మార్థకామములకు దీనికంటె వేఱుఫలము లేదు." (మ. భా. శాం. ౧౯౦. ౯). అని శాంతిపర్వములో భృగువు భరద్వాజునకుఁ జెప్పియున్నాఁడు; కాని తమకు నిజ మగుసుఖ మెందుండునదియు తెలియంగక పోవుటచే మాయచే నాశవంతములను బొందునట్టి కొన్ని యవియే నిత్యము లైనవని నశించువాని వెంటఁ గాను, లేక, సుఖము నాశ లక్ష్యమనని యాశించువాని వెంటఁ గాని, మనుజుఁడు తనజీవితకాలము ముగిసి ప్రాణములు కంఠగతము లైనను, మృత్యువు కడ సాక్షాత్తుగఁ బైఁ బడినను, వేఱొకయాలోచననే చేయక వెనుకటి మరాశాగ్రస్తమునే మనస్సున నిల్పివేయుచుండును. మఱియు నీరీతిన సంసారచక్రము తిరుగుచుండుటచే సత్యము, నిత్యము నగుసుఖ మేది యని యెవరును విచారము సేయ రని యీశాస్త్రకారులయభిప్రాయము. "సంసారము బొత్తిగ దుఃఖమయముగ నున్నదా? లేక, సుఖప్రధానముగఁ గాని, దుఃఖప్రధానముగఁ గాని యున్నదా?" యనువిషయమై తత్త్వజ్ఞానులగు విదేశస్థులకును, పాశ్చాత్యులకును నత్యంతము మతభేదము లున్నవి. ఈయుభయపక్షములలో దేనిని గ్రహిం

* ఏది బుద్ధిచేతనే గ్రాహ్య మగుచు నింద్రియాతీత మగునో, అదియే యాత్యంతికసుఖము.

చినను ప్రతిమనుష్యుడును దనకు సుఖప్రాప్తి కలుగ నుండు మిక్కిలి సుఖమే సంప్రాప్తమగునటుల చేసికొనుటయే నిశ్శ్రేయసమని తలంచు నవిషయమున నెవరికిని మతభేదము కానేరదు. 'సుఖ' శబ్దమునకు మారుగ 'హితము', 'శ్రేయము', లేక, 'కల్యాణ'మని యర్థకమునకు బ్రయోగించుట వాడుకలో నున్నది. మరియు వానిలోని విశేష [illegible] ము జెప్పుదుము. అయినను 'సుఖ' శబ్దార్థమునందే సర్వవిధములగు సుఖములైనను, లేక, కల్యాణములైనను సమావేశ మగునని యంగీకరించిన, సామాన్యముగ [illegible] యొక్క ప్రయత్నములన్నియు సుఖార్థమే యగునను [illegible] లౌకికాంశము [illegible]; కాని, [illegible]—

"[illegible]" "[illegible] సుఖము; [illegible] (అనగా: మన కేది వలదో యది) [illegible];" ([illegible]) [illegible] భగవద్గీతలలో [illegible] ములు [illegible] చిన, [illegible] దోషరహితములు [illegible] 'ఇష్ట' శబ్దార్థము, '[illegible]', లేక, '[illegible]' [illegible] మగును. ఇంతియ కాక, [illegible] సాధ్యమగును. ఉదాహరణము—[illegible] మనము, '[illegible]' [illegible] మునకు '[illegible]' [illegible] మునకు [illegible] ములనగా [illegible] ('[illegible]', లేక, 'సుఖము' [illegible]; [illegible] నేడేమి కాలము [illegible] ప్తిచే (వ్యాప్తమగుట) సిద్ధాంతకర [illegible] యుక్తుల.— "[illegible] సుఖ"— "[illegible] కాలమగునో యదియే సుఖము"— "[illegible] ము"— "[illegible] (వేదన) మునకు ప్రతికూల మగునో యదియే [illegible] ఖము"—అని వ్యాఖ్యానము జేసి సుఖదుఃఖములనవి [illegible] యుండెను. ఈ వేదనలు తొలుత నుండియును (అనగా: పుట్టినది మొదలు) సిద్ధములును, కేవల [illegible] మ్యములు నగుటచే నైయాయికులయొక్క యీ వ్యాఖ్యానముకంటె నల్లత్కృష్టము సుఖదుఃఖములకు జెప్పుట సాధ్యము కానేరదు. ఈ వేదనారూపము లగుసుఖదుఃఖములు

బాహ్యాత్రిక మనుష్యులవ్యాపారముచేతనే వెలుగవడు ననునియమము లేదు. ఇంక నేమన: ఒకానొకప్పుడు కొందఱు దేవతలకోపముచేఁగూడ ననివార్యము (దుర్ధరము)లగు రోగము లుత్పన్నములగుటచే వానివలని దుఃఖము మనుజు లనుభవింపవలసివచ్చును. కావు ననే వేదాన్తశాస్త్రమునందుం దీసుఖదుఃఖములు సామాన్యముగ నాధిదైవికములు, నాధిభౌతికములు, నాధ్యాత్మికము లని త్రివిధములుగ విభజింపఁబడినవి. వానిలో దేవతలప్రసాదకోపములచే [illegible] లనుభవింపవలసివచ్చునో, వానికి సామాన్యము నాధిదైవికము లని పేరు. బాహ్యసృష్టిలో నున్న పృథివ్యాదిపంచ మహాభూతాత్మక పదార్థములకును [illegible] సంయోగముగలు గుటచే వచ్చు శీతోష్ణాదుల [illegible] సుఖదుఃఖములకు నాధి భౌతికము లని పేరు. [illegible], బాహ్యసంయోగము లేకయే కలుగు [illegible] లాధ్యాత్మికము లనియు నందురు. సుఖదుఃఖములను [illegible] వేదాన్తుల నీతి [illegible] సుఖదుఃఖము లలోఁ [illegible] ఆధిభౌతిక [illegible] బాహ్య మగు పదార్థములకు [illegible] సాధ్యము కానేరదు. [illegible] సుఖదుఃఖములలో [illegible] భేదము కాక [illegible], మానసికము లని [illegible] విభజింపవలెని వచ్చును; [illegible] సుఖదుఃఖములను [illegible] మొదట్లో చెప్పినయెడల నాధిదైవిక సుఖదుఃఖములు [illegible] దేవతలయును [illegible] సుఖదుఃఖములు [illegible] మనుజులు [illegible], లేక, [illegible] ననువిభ యము [illegible] వేదాన్తగ్రంథములలోని [illegible] సుఖదుఃఖములను [illegible] బాహ్యములు, లేక, శారీరములు [illegible], లేక, మానసికములు, అని [illegible] గల్పించి మొదటివానికి (అనఁగా: [illegible] బాహ్యములు, లేక, శారీరము లను సుఖ దుఃఖములను) నాధిభౌతికములు [illegible], లేక, మానసికములగు సుఖదుఃఖములను నాధ్యాత్మికము [illegible] గ్రంథములలో నాఁటి యోజించఁబడె

నవి. వేదాన్తగ్రంథములో నున్న పరిభాష ననుసరించి యాధ్యాత్మిక మని మూఁడవ వర్గీకరణమును చదవలేనాఁడను. కాని మేమియన: మా మతమున సుఖదుఃఖముల శాస్త్రీయవివేచనఁ జేయుటకు [illegible] యుద్ధోపయుక్త మగును. ముందు సుఖదుఃఖవివేచనఁ [illegible] వేదాన్తగ్రంథములయొక్క యు, మాయొక్క యు పరిభాషయందలి [illegible].

సుఖదుఃఖములు [illegible] లన్నను, [illegible] లన్నను బాధ లేదు. దుఃఖము [illegible]. కాని [illegible] దుఃఖములను [illegible], [illegible] నగు సుఖము లభించుటను [illegible] పురుషార్థ మని వేదాన్త- సాంఖ్యశాస్త్రముల [illegible] (సాం. కా. ౧; గీ. ౬. ౨౧—౨౨). "ఆత్యంతిక సుఖమే పరమావధి [illegible] నిర్ణీత మైనపిదప [illegible], [illegible] నగు సుఖమేదని [illegible]? ఆసుఖము లభించునా? లభింపదా? [illegible]" ఇత్యాదియవిచారణ సహజముగనే కలుగును. [illegible] నైయాయికుల [illegible] "[illegible] స్వాతంత్ర్యములు [illegible]" [illegible], "[illegible] దానియాభావమే [illegible]" [illegible] చున్నవి. [illegible] ముును [illegible] యాః [illegible] స్త్రీసంగమమునఁ [illegible] కలుల వచించినది—

"[illegible]"

"[illegible] దానినివారణయె సుఖ మని [illegible]." [illegible] సుఖపదార్థము వేఱుగ కానరాదు. [illegible] దానికి మాత్ర [illegible] యీ న్యాయము [illegible] కుపకారము చేయునది [illegible]

దుస్సహ మగు నేని యా దుస్సహత్వము దానిర్వృత్తి కొఱకై మనము పరోపకారముఁ జేయుదు మని యానందగిరిస్వామియు మన పూర్వప్రకరణములోఁ జెప్పఁబడినది. ఈపక్షము స్వీకరింపఁబడె నేని మహాభారతమున నొకస్థలమునందు:—

"తృష్ణార్తిప్రభవం దుఃఖం దుఃఖార్తిప్రభవం సుఖమ్."

(శాం. ౨౫. ౨౨; ౧౭౪. ౧౯.)

"ఏదైన నొక వస్తువు ప్రథమమున గావలెనన్న మై, దానివలనే దుఃఖమును, ఆదుఃఖ [illegible] వలనే సుఖము [illegible]"—అని సుఖదుఃఖము లెటుల వర్ణింపఁబడినవో, అటులే యర్థము చెప్పవలసి వచ్చును. "ప్రథమమున మనుజుని మనంబున నొక [illegible], లేక, వాసన, లేక, తృష్ణ గాని పుట్టినది యగును. దానివలన దుఃఖ మగు నని [illegible] సుఖ మగును. సుఖమను వేఱైన స్వతంత్ర పదార్థము లేదు [illegible]" అని సారాంశము. మఱి పైఁ జెప్పవలె నా? [illegible] తృష్ణ [illegible] లేక, తృష్ణాత్మకమైతే [illegible] త్యాగముఁ జేయని యెడల తృష్ణ [illegible] తృష్ణాదికము నిశ్శేషముగ [illegible] యగుట సంభవింపదు [illegible] చేయఁబడినది. [illegible] (బృ. ౪. ౪. ౨౨; వే. సూ. ౩. ౪. ౧౫), [illegible] ముఖ్యముగను [illegible] (౯. ౭; ౧౨. ౧౬), [illegible] (౩. ౪౬), [illegible] చేయఁబడినది. [illegible] (మోక్షము) [illegible] సంసారము నవలి సన్న్యాసమును [illegible] సిద్ధాంతమై యున్నది. [illegible] స్థాపింపఁబడినది. [illegible] సన్న్యాసమార్గము లేసిద్ధాంతము నను [illegible] లేదనియు, ఉన్నదంతయు [illegible] తృష్ణాదివికారములనే [illegible] 'స్వార్థపరార్థము' లనునుపద్రవము [illegible] (అనఁగా: శాంతి యనున

దిరయే) మిగిలి యుండవనియు విస్పష్ట మగుచున్నది; మరియు నీయభిప్రాయము ననుసరించియే [illegible] [illegible] లోను, అదే తీరున [illegible]—

"శ్లో. [illegible]
[illegible]."

"[illegible] (తా [illegible]) [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ([illegible])యు తె యైన [illegible] [illegible] ([illegible]) [illegible] మార్గములచే [illegible] [illegible] [illegible] నే యీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] (ఈ [illegible] [illegible] [illegible]). [illegible] మున నున్న [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] నదే. అయిన [illegible] [illegible] ముక్తియు గాదని [illegible] [illegible] [illegible] కులనివ [illegible] [illegible] మొదలగు [illegible] చేతనే యు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ([illegible]) [illegible] వులు [illegible], '[illegible]', '[illegible],' లేక, 'యుక్త'

* Rockhill's Life of Budda P. 33. 'ఈ [illegible]' [illegible] గలపాళి [illegible] (2.2) [illegible] [illegible] [illegible] [illegible] ప్రస్తము [illegible] [illegible] లేదు. దీనింబట్టి యీశ్లోకము [illegible] [illegible] గాకరయు [illegible] స్పష్టముగ [illegible].

యని చెప్పుదురు. ఇష్టమగు పదార్థము శీఘ్రముగ లభింపనియెడల సుఖము కలు గును. అందుచే నియిచ్ఛ తీవ్రమగుచుండును. లేదా, లభించినసుఖము చాలక యథాకాలకముగ [illegible] రంటికే తృష్ణ యను నామము ప్రాప్తమైనది; కాని [illegible] ద్రవ్యస్వరూపప్రాప్తి కొరకు [illegible] సుఖము తృష్ణామూలక [illegible] సాధ్యము కానేరదు. ఉదాహరణ మేమి యనఁ: [illegible] ప్రతిదినమునందును భోజనము [illegible] లేదు. నియత కాలమున [illegible]. లభించిన [illegible], దానిని సమా [illegible] యనుసిద్ధా న్తము [illegible] పట్టి జెల్లప్పు [illegible] సుఖము వెనుక నుండు [illegible] సాధ్యము కానేరదు. ఇటులే మన [illegible] ముండి యందు [illegible], లేక, [illegible] దేవ్య [illegible] హము గాన్పిం [illegible] బూర్వము [illegible], మనయను [illegible] వాలను [illegible] సమీ [illegible], నష్టాస [illegible] యములకు విస్తువులయం నుండు [illegible] స్వాభావికముగ నుండును [illegible] ముల [illegible] జేయు చు [illegible] యను [illegible] కాలముగను [illegible], లేక, యిచ్ఛ లేక పోయినను [illegible]'' [illegible] వప్పు [illegible]. ఈయభిప్రాయ మునె మనస్సున [illegible] "మాత్రాస్పర్శ" ముచే శీతోష్ణాదికముల యనుభవములు గలుగుటవలన సుఖదుఃఖము [illegible]'' నని గీతలలోఁ జెప్పఁబడినది. (గీ. ౨. ౧౪.) సృష్టిలోని బాహ్యపదార్థములను 'మాత్ర'యని పేరు. ఈబాహ్యపదార్థ

ములకు నింద్రియములకు సంయోగ మగునేని సుఖరూపము, లేక, దుఃఖరూప మగువేదన యుత్పన్న మగు నని చెప్పియుంటిమి; ఇదియే కర్మయోగముయొక్క సిద్ధాంతము. “పీనులను కఠినస్వన మేల యప్రియము గానుండును? నాలుకకు మధురరసము ప్రియముగా నేల యుండును? నేత్రములకుం బున్నమనాంటి వెన్నెల యానంద దాయకముగ నేల తోంచును” అను ప్రశ్నలకు సమాధాన మెవ్వరును చెప్పలేరు. జిహ్వకు మధురరసము లభ్యమైన తృప్తి కలుగు నని మాత్రము మనకుం దెలియును. అట్టి సుఖస్వరూప మిండ్రియాధీన మగుటచేం బిదప దానిపరిణామ మేమైనను నానేకసమయములయందు మనుష్యు నింద్రియ వ్యాపారము నవమయులలోనే [illegible] [illegible] తోంచును. ఉదాహరణ మేమనంగా: మన మేదేని యొక [illegible] [illegible] [illegible] కలనాటకమున్నట్టు (మాటలు)లవ్వ [illegible] [illegible] [illegible] మనయాలో చన [illegible] [illegible] [illegible]. [illegible] యొకప్పుడు [illegible] విరుద్ధముగ, నానేక సమయములం [illegible] [illegible] వ్యాపారము [illegible] [illegible] [illegible] హాస్యముగ నిడుకొనం[illegible] [illegible] [illegible] [illegible] మను. పవి వాండ్రు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్వర్గ ముగం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వారికి [illegible] సముగ నుండుటయే. [illegible] [illegible] లన్ని [illegible] [illegible] [illegible] యున్న దని చెప్పక—“శ్లో. ఇంద్రియ స్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ” “ఇంద్రియ ములకును, [illegible] [illegible] రాగము, ద్వేషము [illegible] రెండు వ్యవస్థితములై యున్నవి. [illegible] [illegible] [illegible] [illegible] స్వాభావికములుగనే యున్నవి”(గీ. ౩. ౩౪)—“[illegible] [illegible] [illegible] వ్యాపారమాత్ర కల్యాణకారకము లగునా? లేక, కల్యాణదాయక [illegible] లగు” నను విషయము మాత్రమే మనము విచారింప [illegible] [illegible] [illegible] యింద్రియముల యొక్కయు మనస్సుయొక్కయు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లోంబడక యీ [illegible] [illegible] [illegible] యింద్రియములను, మనస్సును మనయధీనములుగ [illegible] [illegible], వానియిష్టము వచ్చినట్లు [illegible] నడువ నీయంగూడ [illegible] [illegible] [illegible]. ఈ యుపదేశము [illegible] సర్వమనోవృత్తులను సమూలముగ నశింపంజేయవలె నని చెప్పుటకును, ధూమ్యా [illegible] [illegible] [illegible] [illegible]. జగత్తులోని సర్వపరాక్రమములను, లేక, కర్త

త్వములను బొత్తిగ నశింపఁజేయవలయు నని గీతాతాత్పర్యము గానేరదు. మఱి యేమన:- పదునెనిమిదియవయధ్యాయములో (౧౮. ౨౬) కర్తయందు సమబుద్ధి వెంటనే, ధృతి, ఉత్సాహము ననుగుణము లుండవలయు నని గీతాశాస్త్రము చెప్పుచున్నది. కాని యీవిషయమై మున్ముందు విశదముగ విచారింతము. ప్రస్తుతము "సుఖదుఃఖము లనునవి భిన్నవృత్తులా? లేక, యొకదానియభావమే రెండవదా?" యను విషయమమాత్రమే విచారించెదము; ఈవిషయమున గీతయభిప్రాయ మేది యనఁగ సుఖ ప్రాప్త్యప్రాప్తివిషయము జరుగుదు తెలియును. క్షేత్రమున నేమియో చెప్పుము సుఖదుఃఖములు వేర్వేఱుగ గణింపఁబడినవనుట (గీ. ౧౩. ౬.) మాత్రమే కాక, సుఖమునకు సత్త్వగుణముయొక్కయు, దుఃఖమునకు రజస్సుయొక్కయు లక్షణముల్ని చెప్పుటచే (గీ. ౧౪. ౬. ౯) సత్త్వరజోగుణములు వేర్వేఱుగ స్వీకరింపఁబడినవి. ఈహేతువుచే సుఖము దుఃఖములు రెండును విస్పర ప్రతియోగులైనను వేర్వేఱగు రెండువృత్తులని గీతలో నిర్ణయింపఁబడినట్లు స్పష్టముగనే యున్నది. ఏపనియైనను దుఃఖకరముగ నున్నదని చేయుటచే త్యాగఫలము రా దనియు, ఈత్యాగము రాజసము (గీ. ౧౮. ౮) చెప్పుటచే రాజసత్యాగమునకుఁ బదునెనిమిదియధ్యాయమునఁ జూపఁబడినవ్యాఖ్యానమే సైతము 'సర్వసుఖమును దుఃఖాభావమాత్రమే నేపే' యను సిద్ధాంతమునకు విరుద్ధముగ నున్నది.

"సర్వసుఖములును దుఃఖాభావరూపములు గాని, దుఃఖాభావరూపములు గాని కానందున సుఖదుఃఖము లనునవి రెండును స్వతంత్రవస్తువు లని యంగీకరించినను, ఈరెండువేదనలు పరస్పరవిరుద్ధములుగాఁ గాక, ప్రతియోగులుగాఁ గాని యగుటచే నేమియు దుఃఖానుభవము లేనివానికి సుఖముయొక్క రుచి తెలియుటకు శక్యమగునా? కానేరదా?" యను మఱియొక ప్రశ్న కలదు. మొదట దుఃఖానుభవము గలిగినఁ గాని సుఖముయొక్క రుచి తెలిసికొనుటకు శక్యము కాదని యనేకులయభిప్రాయమయి యున్నది. సుఖముయొక్క రుచి తెలియవలయు నేని పూర్వము దుఃఖానుభవ మావశ్యకము కానేర దనుటను స్వర్గమునందలిదేవతల నిత్యసుఖమును దృష్టాంతముగఁ గైకొని కొందఱు పూర్వోక్తవిషయమునకు విరుద్ధమునసే సమర్థింతురు. కారముగ దుఃఖపదార్థమును దేనినైనఁ దినకపోయినను, బెల్లము, పంచదార, మామిడిపండ్లు, అరఁటిపండ్లు మొదలగుపదార్థములయొక్క వేర్వేఱగుమాధుర్యము తెలిసింగినట్టులను, మున్నెగాదుఃఖానుభవము లేకపోయినను, దూదిమెత్తపై బరుండునప్పటికంటె హంసతూలికాతల్పమునఁ బరుండునప్పుడును, మేనాసవారిలోనున్నప్పటికంటె పాలకీలో నున్నప్పుడును, గలుగు

వేఱ్వేఱుగుసుఖము లెడతెగకుండ సదా యనుభవించుటచే విసువుకొనకుండ నుండుట యశక్యము గానేరదు; కాని యీజగత్తునందలి వ్యవహారముల నాలోచింపఁగా నివాదమే స్వాభావికముగఁ గాన్పించుచున్నది. దేవతలకును విశేషముగ సంకటములు లెటస్తిఁ చినట్లుల పురాణములలో ననేకదృష్టాంతము లుండుటచేతను, స్వర్గసుఖముగూడ పుణ్యమునకు పరిమిత మగుచేతను, స్వర్గమున నుండువారి దృష్టాంతము దీని సమర్థింపదు. (అనఁగా: ప్రకృతాంశసాధకముగా నేరదు.) ఒకవేళ సమర్థించిన నది మనకు ప్రకృతోపయోగి గాదు. లేదా "నిత్యమేవ సుఖం స్వర్గే" అనునది సత్యమని యంగీకరించినను, దానియందునే "సుఖం దుఃఖమిహోభయం" "ఈజగత్తున సుఖదుఃఖములు రెండును కలిసియే యున్నవి" (మ. భా. శాం. ౧౯౦. ౧౪.) అని చెప్పఁబడినది. దానిననుసరించియే సమర్థరామదాసుగారుసైతము—"జగీ సర్వసుఖీ అసా కోణ ఆహే, విచారే మనా త్వంచి శోధూన పాహే" "లోకమందు సర్వసుఖి యెవఁడు గలఁడు? ఓ మనసా నీవే బాగుగ విచారించి చూడుము" అని మనసునకు చెప్పిరి. అదియుగాక—

"సుఖం సుఖేనేహ న జాతు లభ్యం దుఃఖేన సాధ్వీ లభతే సుఖాని"

(మ. భా. వన. ౨౩౩. ౪)

"సుఖమునందే సుఖము పొందుట లక్ష్యము కానేరదు; సాధ్వి సుఖ పడుటకై కష్టము నోర్వవలయును" అని ద్రౌపది సత్యభామ కుపదేశించినదియు లోకానుభవము ననుసరించి యుండుట నిశ్చయమే యనవలయును. కారణ మేమి యనఁ: నేరేడుపండు పెదవిపైఁ బడినను నోటికి వచ్చుకొనవలసివచ్చును. నోటి యందుఁ బడినను దవడలు కదలించి నమలవలసివచ్చును. కష్టపడినపిదప ననుభవింపఁ గలుగుసుఖమునకును, సదాసుఖమునే యనుభవించువాని కా సుఖమునకును మిక్కిలి తారతమ్యము గల దనుటయు నిర్వివాదమే. కారణ మేమి యనఁ: సదా సుఖానుభవముచే, సుఖానుభవసాధనము లగు నింద్రియములశక్తి సైతము తగ్గును.

"ప్రాయేణ శ్రీమతాం లోకే భోక్తుం శక్తిర్న విద్యతే
కాష్ఠాన్యపి హి జీర్యన్తే దరిద్రాణాం చ సర్వశః."

(మ. భా. శాం. ౨౮. ౨౯.)

"తఱుచుగ భాగ్యవంతునకు పుష్టి యగు నన్నముఁ దినుట కైనను శక్తియుండదు. దరిద్రునకు కొయ్య లైనను పూర్తిగ జీర్ణము లగును". ఈసంగతి ప్రసిద్ధమే

యైనది కావున “ఐహిక మగువిచారణయే చేయునపుడు దుఃఖము ననుభవింపకయే సుఖమును మాత్ర మనుభవగోచరము చేసికొనదగునా? కానేరదా?” యను విషయమును విచారించుటకై స్వర్గముగ కాలయాపనఁ జేయుటచే నేమియుఁ బ్రయోజనము కాఁజాలదు. “సుఖస్యానంతరం దుఃఖం, దుఃఖస్యానంతరం సుఖమ్.” “సుఖము వెనుక దుఃఖము దుఃఖము వెంబడి సుఖము సంభవించుచుయే యున్నవి.” (మ. భా. వన. ౨౬౦. ౪౯; శాం. ౨౫. ౨౩) మఱియు మేఘసందేశకావ్యమున (మే. ౧. ౧౪) మహాకవికాళిదాసుఁడు—

> “కస్యైకాంతం సుఖ ముపనతం దుఃఖ మేకాంతతో వా
> నీచైర్గచ్ఛ త్యుపరి చ దశా చక్రనేమిక్రమేణ.

“ఎవని కైన సదా సుఖమే కలుగునా? లేక, దుఃఖమే కలుగునా? సుఖదుఃఖముల స్థితి చక్రనేమివలె నొకపుడు పైకిని మఱియొకపుడు క్రిందికిని వచ్చుచుండు” నని చెప్పినట్లు సుఖదుఃఖములవిరియు మెల్లప్పుడు జరుగుచునే యుండును. కాని యీ దుఃఖము మనసుఖముకంటె [illegible] వృద్ధిపఱచుట కేర్పడినది సరియే. లేక, ప్రకృతి [illegible] మగుసంసారము [illegible] కుపయోగించి నను సరియే. [illegible] సుఖమే లక్ష్యమట [illegible] సంసారము [illegible]; కాని దుఃఖ మేమాత్రము లేక సుఖముమాత్రమే యనుభవించ దగుట యీలోకమునమాత్ర [illegible]ము. మఱియొకలోకమున శక్యమగు నేమో.”

జగత్తునం [illegible], కేవలసుఖమయము గాకపోవుటచే సుఖము [illegible] “సంసారమున సుఖ మధికమా? దుఃఖ మధికమా?” [illegible] ప్రశ్న [illegible]. [illegible] సుఖమే పరమసాధ్య [illegible] “సంసారమునందు సుఖముకంటె దుఃఖమే యధిక [illegible], సంసారమునందలి [illegible] బడక, [illegible], లేక, [illegible], యాత్మహత్యఁ జేసికొని యుండు” నని యభిప్రాయపడుచున్నారు. మనుష్యుఁడు తనజీవితకాలము వృద్ధి యగుచున్న దని [illegible] లేదు. కావుననే సంసారమునందతనికి దుఃఖముకంటె సుఖమే యధికముగ ననుభవములో [illegible]. కావుననే, సుఖమనునదియే యందఱకును [illegible] ముఖ్యముగ [illegible] దని యెంచి ధర్మాధర్మనిర్ణయమును హితము తదనుసారముగనే చేయవలయును; కాని యాత్మహత్యకును,

సంసారసుఖమునకును గల్పించినసంబంధము బాగుగ నాలోచించిన సత్యము గానే రదు. ఒకానొకసమయమున, నెవఁడో యొకఁడు సంసారమున విసువుఁ జెంది ప్రాణ త్యాగమునుసైతము నొనర్చుచునే యున్నాఁడు; కాని యిట్టి వాఁడొనర్చుకార్య మును లోకు లపవాదములలో (అనఁగా: పిచ్చిపనులలో) నొకదానినిగఁ జెప్పుదురు. ఇందువలన జీవమును బోఁగొట్టుకొనుటయు, బోఁగొట్టుకొనకపోవుటయు, నను వానికి సంసారసుఖముతో [illegible] సామాన్య[illegible] దీని నొక స్వతంత్ర [illegible] చున్నది. నాగ రకు లగు[illegible] మిక్కిలి [illegible] విచా రించిన [illegible] కలుగును. [illegible] సృష్టిశాస్త్ర[illegible] 'చార్లెస్ డార్విన్' [illegible] గ్రంథములో [illegible] మిక్కిలి దక్షిణదేశముయొక్క ప్రాంతమున [illegible] మనుజుల వర్ణించుచు "ఈమనుష్యులు — పురుషులు [illegible] స్త్రీలు — [illegible] దేశ ములో సంచరించుచుందురు. [illegible] ము లను నిలువఁజేసికొనకపోవుట[illegible]. అయినను [illegible] యుట్టి మానుజను [illegible] సంసారము సుఖ మయ మని [illegible] సత్యమే. దానికిఁ [illegible], "నేను పశు వును గాను మానుజుఁడను" [illegible] మున్నాఁ డని తోఁచును. ఇతరము లగు [illegible] మనుష్యమును, ఎంత[illegible] యీసంసారముపై దృష్టి [illegible] యందు విశేషమగు నానందమును, బోఁగొట్టుకొనుట [illegible] సిద్ధము కాన [illegible] దానిసిగ [illegible]. మనుజుఁడే కాదు. పశుపక్ష్యాదులు [illegible] మాత్మహత్యఁ గావిం పవు. కావున [illegible] సంసారము [illegible] యెట్లు? అనఁగా: మనుజుఁ డైనను, [illegible], పశు[illegible] ప్రాణిమాత్రమున నే [illegible] జెంద కూడదు. [illegible] చేసిన [illegible] మాటలలోనే, [illegible] మున్నదనియు, ఆచే

* Darwin's Naturalist's Voyage Round the World, Chap. X.

తనము గలవానిలో సైతము మానవుఁడ నైతే ననునానందము సర్వశ్రేష్ఠమైన దనియు, సత్యమగునదియును మానవమే యెంతవుడు నచ్చుట క్లిష్టపడక పోవుటచేఁ దేలునవియు మనశాస్త్రకారులు సిద్ధాంతముఁ జేసిరి.—

> “భూతానాం ప్రాణినః శ్రేష్ఠాః ప్రాణినాం బుద్ధిజీవినః
> బుద్ధిమత్సు నరాః శ్రేష్ఠా నరేషు బ్రాహ్మణాః స్మృతాః.
> బ్రాహ్మణేషు చ విద్వాంసః విద్వత్సు కృతబుద్ధయః
> కృతబుద్ధిషు కర్తారః కర్తృషు బ్రహ్మవాదినః.”
>
> (మను. ౧. ౯౬. ౯౭; మ. భా. ఉద్యో. ౫. ౧–౨)

“అచేతనములలో సచేతనములును, సచేతనములలో సైతము బుద్ధిగలవియు, బుద్ధిగలవానిలో మానవులును, మానవులలో బ్రాహ్మణులును, బ్రాహ్మణులలో విద్వాంసులును, విద్వాంసులలో కృతబుద్ధులును (సంస్కృతబుద్ధిగలవారు), కృతబుద్ధులలో కర్తలును, కర్తలలో బ్రహ్మవాదులును”—అని మనశాస్త్రములలో నరునకింత శ్రేష్ఠత్వము [illegible] చెప్పఁబడిన మార్గము దీని ననుసరించియే చెప్పఁబడినది. యీ న్యాయము ననుసరించియే “చతురశీతి లక్షల యోనులలోను నరదేహము శ్రేష్ఠము; నరులలో ముముక్షువు, ముముక్షువులలో సిద్ధుఁడు” అని ప్రాకృత గ్రంథములలోఁ జెప్పఁబడినది. “నర దేహ దేవ్ ప్యారా” “అన్నిటికంటె తన ప్రాణము ముఖ్యమైనది” అని చెప్పఁబడిన దానియందు ఆత్మహత్య మగుటచే ఈ సంసారము దుఃఖమయమైనను ఆత్మహత్య చేసికొనువాని [illegible] డనియు, ధర్మశాస్త్రను సారముగఁ బాపులనియును జెప్పినది (మ. భా. కర్ణ. ౭౦. ౨౮). ఆత్మహత్యను జేసికొనుటను యత్నించుటయు నేరమని దండనీతిశాస్త్రజ్ఞులు నుడువుదురు. మనుష్యుఁ డాత్మహత్యఁ జేసికొనక పోవుటచే ఈ సంసారము సుఖమయ మనియును మానముఁ జేసికొనుటకు మార్గము లేదని యాలోచన సిద్ధాంతమయినపిదప “సంసారము సుఖమయమా? దుఃఖమయమా?” యను ప్రశ్నకు సమాధానముఁ జెప్పుటకుఁ బూర్వకర్మానుసారముగ నొక్కొక్కనికి తనకు లభించిన నరదేహము ననుస్వాభావికమగు నదృష్టము నొకవైపు నుంచి, [illegible] కారణమైనదానిని (అది లభించినపిదప నగుదానిని; అనఁగా సంసారమున నున్నపుడు యనుభవమాత్రము) మనము విచారింపవలయును. మనుష్యుఁడు జీవించియుండుటయు సంసారమునఁ బ్రవర్తించుటకుఁ గారణముగ నున్నది. ఆధ్యాత్మిక పండితులు చెప్పినటుల, “సంసారమందున్న సుఖాధిక్యమునకుఁ బూర్తియగునది లేదు; చాల పెంపకములయును బుద్ధి స్వాభా

వికముగనే యున్నది. అది సంసారమందున్న సుఖదుఃఖముల తారతమ్యముచేఁ బుట్టినది కానేరదు.'' అని మతియొక విధమున నుపపాదింపవచ్చును. కావుననే సంసారము సుఖమయముగా నున్నదను విషయము శివి [illegible] స్వాభావికముగ [illegible] సిద్ధము [illegible].

[illegible] మనుష్యజన్మము [illegible] భాగ్యము, [illegible] సంసారము [illegible] విషయములను [illegible] మనుష్యత్వము, మనుజులసంసారము ([illegible]) [illegible] వైశ్యముగాఁ జేసినపిదప, ''శ్రేష్ఠము [illegible] సంసారమందు సుఖమధికమా! [illegible]'' [illegible] ప్రమాణముగనున్న [illegible] స్తుతి [illegible] ఫలము [illegible] యను విషయముగ విచార [illegible] లేదు. ప్రస్తుతమని చెప్పుటకు [illegible] నున్నవిషయ మెల్లప్పుడు [illegible] పోవుచున్నాము. [illegible] లభించుచున్నదో [illegible] ముల నిర్ణయించుచున్నాము [illegible] క్రింద [illegible] సుఖముగ [illegible] విషయములను మిక్కిలి [illegible] క్రింద [illegible] బండిపైఁ ప్రయాణముఁ [illegible] ప్రయాణముఁ జేయుట [illegible] కాక, [illegible] కటము వల్ల [illegible] మైనప్పుడు మనకు మిక్కిలి [illegible] లక్ష్యపెట్టక మనుష్య ప్రస్తుత [illegible] ముల [illegible] ప్రస్తుత [illegible] క్తిని బట్టియు [illegible]. [illegible] దానికెప్పుడును [illegible]; [illegible] లమైనను [illegible] దానిసానమును మతియొకకోరిక [illegible] లయు నని లోకము; మానవునికోరిక [illegible] బాధ యెప్పటికిని [illegible] కానేరదు. ''[illegible] తృష్ణాక్షయరూపకముగనే యున్నది. ఎంతసుఖము లభించినను మనుష్యుఁడు [illegible] తుష్టిగనే యుండును.''

అనునీరెండువిషయముల భేదము నిప్పట్టున తెన్నగ గుర్తించుకొనవలయును: ప్రతిసుఖమును దుఃఖాభావరూపముగ నుండక పోవుటచే సుఖదుఃఖము లనునవి యింద్రియములస్వతంత్రము లగు రెండు వేదనలుగ నున్నవని చెప్పవలెను. ఒకప్పుడు లభించినయేసుఖములచే నైనను దృప్తినొందక యింకను సుఖమే కావలయునని చెప్పి యసంతుష్టుఁడుగ నుండుట వేఱు. ప్రస్తుతవాదము సుఖముయొక్క వస్తుస్వరూపమును సంబంధించి యున్నది. "ప్రాప్తమయిన సుఖముచే సంపూర్ణ మగుతృప్తి యగునా? కాదా?" యనునది వేఱు ప్రశ్న యయియున్నది. విషయవాసన యెల్లప్పుడు నొకతీరున నే వృద్ధినొందుచుండుటచే నవీనము నూతనము లగుసుఖములు లభింపకపోయినను ప్రాప్తమగుసుఖములనే యనుభవింపవలయునని తోఁచుటచే మనోవాంఛ యెంతయుఁ దఱుఁగదు. 'క్షీణతేజియస్' అను రోమకచక్రవర్తి జిహ్వాసుఖమును దఱచుగ ననుభవించుటకై భుజించినయన్నము నోటిద్వారముననె గ్రక్కి యనుదినము పక్కు నారగించువాఁడని యొకకథ గలదు; కాని, పశ్చాత్తప్తుఁడగుయయాతియొక్క కథ యింతకంటె నెక్కుడుబోధకముగ నున్నది. ఒకప్పుడు యయాతిని శుక్రాచార్యు లొకకారణమున వృద్ధుఁడవు కమ్మని శపించెను. మరల దయగలిగి యితరుల కాముసలితనము నిచ్చి, వారిపడుచుందనమును స్వీకరింపవచ్చునని శుక్రాచార్యుఁ డనుగ్రహించెను. అటనే యయాతి తన పుత్రుఁడగు 'పూరువు' యొక్క పడుచుందనముఁ గైకొని వేయిసంవత్సరము లొక్కతీరున విషయసుఖముల ననుభవించి తుదకు భూమిలో నుండు సకలపదార్థములును నొకమనుష్యుని కైనను సుఖాపేక్షణముల నిమిడఁజేయఁజాలవని తెలిసికొనెను. మఱియు—

"శ్లో. న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి
హవిషా కృష్ణవర్త్మేవ భూయ ఏవాభివర్ధతే."

(మ. భా. ఆ. ౭౫. ౪౯)

"సుఖోపభోగముచే విషయాపేక్షలు శమింపవు. హోమద్రవ్యముచే నగ్ని శమింపనట్లుల విషయోపభోగముచే విషయాపేక్షలు యధికాధికముగ వృద్ధి నొందును" అని యయాతి చెప్పెనని మహాభారతములోని యాదిపర్వమున వ్యాసులు వక్కాణించియున్నారు, మఱియు నీశ్లోకము మనుస్మృతి యందు నైత మున్నది. (మను. ౨. ౯౪). సుఖసాధనము లెంత యధికముగ నున్న నింద్రియాభిలాష మెల్లప్పుడు మితి లేక యభివృద్ధి నొందుచుండుటచే నెల్లప్పుడును సుఖ మమభి

వింప మనుజుఁడు కోరుచుండును. అందుచే సుఖేచ్ఛ యెప్పుడును శాంతి పొంద నేరదు. దాని కెట్టియాటంకమునైన నిలిగింపవలయు ననుటయే దీనితాత్పర్యము. ధర్మశాస్త్రగ్రంథకారులు [illegible] పురాతనము మాన్యముగుటచే, కామోపభోగము లనుఁ బ్రత్యేకముగ [illegible] నియమము [illegible] నని వా రందఱు తొలుత నుండియు చెప్పుచునే యున్నారు. [illegible] యీజగత్తునఁ బరమసాధ్యముగ నున్నదని చెప్పుజను [illegible] సిద్ధాంతమునే ఘనముఁ గొంచెము చూచినయెడల [illegible] దెప్పక తెలియును. వైదికమత సంబంధ మగు నీసిద్ధాంతము బౌద్ధగ్రంథములలోను స్వీకరింపఁబడుటచే యయాతికి ప్రతినిధిగ మాంధాతృ యను పురాణప్రసిద్ధుఁ [illegible] మనియె—

"న కహాపణవస్సేన తిత్తి కామేసు విజ్జతి
అపి దిబ్బేసు కామేసు రతిం సో నాధిగచ్ఛతి."

(ధమ్మపద. ౧౮౬–౧౮౭)

"కార్షాపణముల [illegible] వర్షము కురిసినను కోరికలు [illegible]. స్వర్గసుఖములు లభించినను కాముకుని మనస్సునకు శాంతి [illegible]". అని చెప్పినట్లు బౌద్ధగ్రంథములలో [illegible]. విషయోపభోగము ప్రాప్తి యగుట యీరీతి నెప్పటికిని [illegible] ప్రసాదమువ్యాసుడు "నేను [illegible] చుచున్నాను" అనియే యెప్పుడును [illegible]. [illegible] సేయుచుండునని తెలిసికొనినయెడల మహాభారతమున [illegible] చెప్పన [illegible]—

"సుఖాద్బహుతరం దుఃఖం జీవితే నాస్తి సంశయః"

(మ. భా. శాం. ౨౦౫. ౬; ౩౩౦. ౧౬)

"ఈజీవితమునందు (అనఁగా: సంసారమునందు) సుఖముకంటె దుఃఖమే యధికముగ నున్నది". మఱియు తుకారాం [illegible] చెప్పెను—

"సుఖ పాహతాఁ జవాపాడేఁ, దుఃఖ పర్వతాఏవఢేఁ"

(తుకా. గా. ౨౯౮౬)

"ఈసంసారమున సుఖమును విచారించిన నావగింజయంత యునియు, దుఃఖమును విచారించినఁ బర్వతమంత యనియు [illegible]యును" అని సిద్ధాంతముఁ జేయుట యవశ్యము. ఉపనిషత్తులసిద్ధాంత మిట్లే యగుటచే మైత్ర్యుపనిషత్తులోను (మైత్ర్యు. ౧. ౨–౪) గీతలలోను సైతము మనుష్యజన్మ మశాశ్వత

మనియు, దుఃఖాలయ మనియు, పృథ్వియందున్న సంసార మనిత్య మనియు నసుఖముగ నున్న దనియుఁ (గీ. ౯. ౧౫; ౯. ౩౩) జెప్పఁబడినది. జర్మని పండితుఁ డగు 'శోపెన్‌హావర్' అనువానికి సైత మిదియే సమ్మత మగుటచే దానిని సిద్ధపఱచుటకొఱ కొక నమత్కార మగుదృష్టాంతము చెప్పఁబడినది. అది యేది యనఁగా: మనుష్యుల కున్న సుఖేచ్ఛ లన్నిటిలో నెన్ని సఫలము లగుచున్నవో వానిఁబట్టి యతఁడు సుఖి యని తెలిసికొనుచున్నాము. సుఖేచ్ఛకంటె సుఖోపభోగము కొంచెమైనను దానింబట్టి యాతఁడు సుఖి యనుకొనుచున్నాము. ఈప్రమాణమునే గణితశాస్త్రము ననుసరించి చూపవలసినయెడల సుఖోపభోగమును సుఖేచ్ఛచే భాగించి, అపూర్ణాంకరూపముచే $\frac{\text{సుఖోపభోగము}}{\text{సుఖేచ్ఛ}}$ అని వ్రాయవలయును; కాని యీయపూర్ణాంకము మిక్కిలి విలక్షణముగ (అనఁగా: వేఱుగ) నున్నది. దానియొక్క (సుఖేచ్ఛయొక్క) ఛేదము, దానియొక్క (అనఁగా: సుఖోపభోగముయొక్క) యంశముకంటె నధికముగ వృద్ధి నొందుటచే నీయపూర్ణాంకము $\frac{౧}{౨}$ ఉన్నయెడల, పిదప $\frac{౩}{౧౦}$ (అనఁగా: అంశము త్రిగుణమైనయెడల ఛేద మైదంతలు వృద్ధిఁజెందిన యపూర్ణాంకముగ నప్పుడే) అగుచుండును. కావున మనుజుఁడు పూర్ణసుఖము గలవాఁ డగునని యాశించుట వ్యర్థముగ నున్నది. మనుష్యు సుఖ మెంత యున్న దని విచారించుచు నీయపూర్ణాంకముయొక్క యంశస్థానమునే మనము స్వతంత్రముగ విచారించుమేని యంశముకంటె ఛేదము విశేషము వృద్ధిఁ జెందిన దనువిషయమాలోచనకే రాఁజాలము; కాని కాలమాపనము నపేక్షింపక "మనుజుఁడు సుఖియా? దుఃఖియా?" యనుసంగతిమాత్రమే విచారింపవలసిన పుడు, అంశము, ఛేదము అనువీరంటిరియొక్క విచారణఁ జేయవలసివచ్చును; మఱియు నీయపూర్ణాంకము మొత్తమును భాగము కానేర దనుసంగతి మనస్సునకుఁ దోఁచును. "న జాతు కామః కామానాం" (మ. ౨. ౯౪) అనుమనువచనము యొక్క భావము నిదియే. సుఖదుఃఖములపరిమితిని తెలిసికొనుటకు, వేఁడిని కొలుచు యంత్రము (అనఁగా: థర్మామిటరు) వంటి నిశ్చిత మైనసాధనములు లేకపోవుటచే, వానితారతమ్యమునకు గణితశాస్త్రపద్ధతిగ నొనర్చిన ప్రస్తారము ననేకు లొప్పు కొనరు; కాని యీపూర్వపక్షసిద్ధాంతములరీతిఁగ నసారమం దున్న మనుజునకు సుఖ మెక్కు డని స్థిరపఱుచుట కట్టికొలఁది గాని తూనిక గాని కానరాదు. కావున సుఖియపక్షములకును సాధారణ మగునాయాక్షేప మిదివఱలోఁ జేయఁబడినయుప

పాదనలలో నున్న సామాన్యసిద్ధాంతమునకు (అనఁగా : సుఖోపభోగమునకంటె సుఖేచ్ఛ యనివార్యముగ వృద్ధినొందుటచే సిద్ధమగుసిద్ధాంతమునకు) నేమియు బాధకము గానేరదు. 'స్పెయిన్' దేశమును మహమ్మదీయులు పాలించుచుండఁగా మూఁడవ 'అబ్దుల్ రహిమానుఁడు' * (అక్కడి నొక న్యాయవంతుఁడును పరాక్రమవంతుఁడగు నొకరాజు) చక్రవర్తియై యుండి, తనదినము లెట్లు గడచుచుండెనో తెలియుటకై దినచర్య వ్రాయుచుండెను. దానివలన నేఁబదిసంవత్సరముల సామ్రాజ్యపాలనాకాలమునఁ దనకుఁ బదునాలుగుదినములు మాత్రమే పూర్ణసుఖమునఁ గడచినవని విదితమైనదని మహమ్మదీయచరిత్రములలోఁ జెప్పఁబడినది. "జగత్తున, ముఖ్యముగ యూరోపుఖండమున నున్న ప్రాచీనకాలపు తత్త్వజ్ఞానములను విచారించిన, వానిలో 'సంసారము సుఖమయి' యని వాదించువారియొక్కయు, 'దుఃఖమయి' యని వాదించువారియొక్కయు సంఖ్య సమానముగ నున్నట్లు కాన్పించుచున్న"దని యొకఁడు వ్రాసియున్నాఁడు.† [illegible] జాలమతి [illegible] యుండెను. సంసారసుఖదుఃఖములఁ [illegible] సన్న్యాసమార్గము నంటి యుండు "సుఖ [illegible] కాకపోవుట [illegible] నాశాస్వరూపము లగు [illegible] చెప్పుచు మా కిష్టము గాకపోయినను [illegible] అసంతోషమునుండి దుఃఖమును, [illegible] తెలిసికొనుటకైనను మనుష్యులు [illegible] కర్మములను (అవి [illegible] కైనను, లేక, [illegible] కైనను) వదలి [illegible] సంతుష్టుఁడుగ నుండవలయు నని చెప్పుట కేమి యవశ్యకత" యని యడుగును. మహాభారతమునందే — "అసంతోషస్య నాస్త్యంతో తుష్టిస్తు పరమం సుఖమ్." "అసంతోషమున కంతము లేక పోవుటచే, సంతోషము మనుష్యునకు పరమసుఖమై యున్నది" (మ. భా. వన. ౨౧౫. ౨౨) యని చెప్పఁబడియున్నది. జైనబౌద్ధధర్మములవారి [illegible] యీ మతమునే యవలంబించియున్నవి. పాశ్చాత్యదేశములందుఁ గల 'షోపెన్హాయర్'‡ అనునతఁడు [illegible] యీ మతమునే ప్రతిపాదించియున్నాఁడు; కాని దీనికి విరుద్ధముగ,

* Moors in Spain, p. 128. (Story of the Nations Series).

† Macmillan's Promotion of Happiness. p. 26.

‡ Schopenhauer's World as Will and Representation, Vol. II Chap. 46.

"నోట నపశబ్దములు వచ్చునని నాలుక గోసికొనవలయునా?" యనియు, "అగ్ని చే నెప్పుడైన నిండ్లు గాలిపోవునని యగ్నిని బొత్తిగ వదలి వంటలనుసైతము మానుకొనవలయునా?" యనియు విచారింపవచ్చును. కావున నగ్నికే కాక విద్యుచ్ఛక్తికి సైతము తగిననియమము నేర్పఱిచి తగుసాధనములతోఁ బ్రతిదినము మనము వాడుకొనుచుంటిమి, తృష్ణకు నసంతుష్టికి సైతము తగునియమముల నేర్పఱచి యుపయోగపఱుచుకొనుట యావశ్యకము కానేరదు. వీనిలో నసంతుష్టి యనునది యెల్లప్పుడు నేవిధమునను బొత్తిగ నుపయోగింపనిది కానేరదని యనునెడల నావిషయము ప్రత్యేకము; కాని బాగుగ విచారించిన నావిషయము మతుల స్థిరపడనేరదు. అసంతుష్టి యనంగా దురాశయు కాని, లేక, దుఃఖమే యని కాని, యర్థము కానేరదు. ఇట్టి యసంతుష్టి శాస్త్రకారులచే సైతము [illegible]బడి యున్నది. ఇది యేమనఁగా: మన మున్న స్థితిలోనే యెల్లప్పుడుండక, [illegible], శక్తికొలఁది, శాంతత్వమును, సమచిత్తత్వమును సాధించుచుఁ గ్రమముగ నెక్కువగ బాగుపఱుచుచు, మునుపున్న స్థితిని సాధ్యమగునంత [illegible] మూలకారణ మగు నసంతోషము పనికిరాదని చెప్పుటకేనాఁడును వీలు కానేరదు. ఎలయన: బ్రాహ్మణ, క్షత్త్రియ, వైశ్య, శూద్ర లను నాలుగు జాతులు గల మన సమాజమున, బ్రాహ్మణులు జ్ఞానమునను, క్షత్త్రియులు శౌర్యమునను, వైశ్యులు ధనధాన్యములయందును నభివృద్ధిఁ జెందుటయందు [illegible] వదలినపక్షమున నీసమాజము శీఘ్రముగ నశించిపోవునని చెప్ప నక్కఱలేదు. ఈయర్థప్రాయముగ మన [illegible] వ్యాసులవారు.—"యజ్ఞో విద్యా సముత్థాన మసంతోషః శ్రియం ప్రతి" "యజ్ఞము, విద్య, ఉద్యోగము, ఐశ్వర్యవిషయకసంతోషము ననునవి క్షత్త్రియులగుణములు" (మ. భా. శాం. ౨౩. ౯) అని ధర్మరాజునకుఁ జెప్పెరి. అటులనె 'విదుల' తన పుత్త్రునకుపదేశించుచు, "సంతోషో వై శ్రియం హన్తి" "సంతోషముచే నైశ్వర్యము నశించును" (మ. భా. ఉ. ౧౩౨. ౩౩) అని చెప్పెను. "అసంతోషః శ్రియో మూలమ్." (మ. భా. సభా. ౫౫. ౧౧)* అని మఱియొకచో సైతము న్నది. బ్రాహ్మణధర్మములలో సంతోషము మనుజునకు గుణ మని చెప్పఁబడినను, చాతుర్వర్ణ్యధర్మానుసారముగ ద్రవ్యవిషయమునఁ గాని, ఇహలోకమందలి యైశ్వర్యవిషయమునఁ గాని సంతోష మనియే దానియర్థము. తన కున్నజ్ఞానము చాలు నని బ్రాహ్మ

* Cf. "Unhappiness in the cause of progress." Dr. Paul Carus' The Ethical Problem, P. 251. (2nd Ed)

ణుండనుకొన్నను, వైశ్యశూద్రులు తమతమజాతిధర్మముల ననుసరించి తమకున్నవిదియే చాలు నని యనుకొన్నను, బుద్ధిపూర్వకముగ దమకు నష్టముం జేసికొన్నవా రగుదురు. అసంతోషమె యన్ని విధముల గొప్పతనమునకును, ప్రయత్నమునకును, నైశ్వర్యమునకును, మోక్షమునకును మూలమై యున్న దనునది యిందలిసారాంశము. ఈయసంతోషమును మనము పూర్తిగ వదలితిమేని యీలోకమునందును బరలోకమునందును మనకు మంచియవస్థ లభింపదని ప్రతిమనుజుండును తప్పక యెఱుకపఱచుకొనవలయును. భగవద్గీతలో సైతము శ్రీకృష్ణుని యుపదేశమును వినుచు—“భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మే ఽమృతమ్” “అమృతము వంటి నీసంభాషణను వినుచున్న నాకు తృప్తి కలుగుట లేదు. కావున మరల నీవిభూతిని వచింపుము” (గీ. ౧౦. ౧౮) అని యర్జునుం డడిగినపిమ్మట భగవంతుండు వెండియుం దనవిభూతిని చెప్పుటకుం బ్రారంభించెను; కాని యర్జునునకు “నీవు నీకోరికను పూనుకొనుము, అతృప్తి (అసంతోషము) యోగ్యము కానేర” దని భగవంతుం డుపదేశము చేయలేదు. దీనివలన మంచి (కల్యాణకారకము) విషయమున యోగ్య మగునసంతోషము నుంచుట భగవంతునకు సైత మిష్టమే యని సిద్ధమగుచున్నది. మఱియు—“యశసి చాభిరతి ర్వ్యసనం శ్రుతౌ” “కోరిక యుండవలయును కాని, యది యశస్సును సంపాదించునదై యుండవలయును; వ్యసనము సైతము నుండవలయును కాని, యది విద్యకు సంబంధించినదిగ నుండవలయును. ఇటువైన నవి నింద్యములు కానేరవు” అని భర్తృహరిలో నొకశ్లోకమున్నది. కామక్రోధాదివికారముల నశింపజేసినటుల యసంతోషమును సైతము పూర్తిగ నశింపజేయగూడదు. అటుల నశింపజేసిన నశుభములనే కాక శుభంబులను సైతము నశింపజేసినవాఁడగు నను మాట నిశ్చయమె. కావుననే విషయోపభోగములచేఁ దృప్తిఁజెందుటకు మాత్రమె యత్యాశను జెంది యిహలోకసుఖప్రవాహమునఁ బడిపోవువాని సంపత్తికి “ఆసురీసంపత్తి” యని గీతల పదునాఱవ యధ్యాయమునఁ బేరిడఁబడియున్నది. ఇట్టి యుత్తరోత్తరాభిలాషఁ జెందుటచే మనస్సులో నున్నసాత్త్వికవృత్తి నశించి యతం డధోగతినిఁ జెందుటయే కాక, తృష్ణోపశాంతి యెప్పుడును గలుగకపోవుటచేఁ గామోపభోగములయందలికోరిక యంతకంత కెక్కువై తుద కాతఁడు సంతుష్టిలేకయె చనిపోవును; కాని వీనికి వ్యతిరేకముగఁ దృష్ణయొక్కగాని, అసంతోషముయొక్కగాని యీదుష్పరిణామమును తప్పించుకొనుట కన్నితృష్ణలను, అన్నికర్మలను నొక్కసారిగనె వదలిపెట్టు

టయు సాత్త్వికమార్గము కానేరదు. వెనుకఁ జెప్పినతీరునఁ దృష్ణ, లేక, అసంతోషము అనునది రాఁబోవుగొప్పతనమునకు మూలమై యున్నది. కావుననే చోరభయము లేక యుండుటకై ధనికులరూపుమాపుటకు యత్నింపకయే, తృష్ణచే (అసంతోషముచే) నేది దుఃఖముగునో దానిని బాగుగ విచారించి దుఃఖకారకమగునాశను మాత్రము వదలుట యనుయుక్తిరూప మగుమధ్యమార్గమును స్వీకరింపవలయును: కావున సర్వకర్మలను వదలుటకుఁ గారణ మేమియుఁ గానరాదు. దుఃఖమును గలిగించునాశనుమాత్రము వదలి స్వధర్మానుసారముగఁ గర్మలు చేయుట యనుయుక్తిని, లేక, కౌశల్యమును యోగ మని కాని కర్మయోగ మని కాని చెప్పుచున్నారు. (గీ. ౨. ౫౦.) అదియ గీతలలో ముఖ్యముగఁ బ్రతిపాద్య మగుటచే గీతలలో నెట్టియాశ దుఃఖకారక మని నిరపఱుపఁబడినదో యనునంశము నిచ్చోట మఱికొంత విచారింతము.

మనుష్యుఁడు చెవులచే వినుచున్నాఁడు; త్వగింద్రియముచే స్పృశించుచున్నాఁడు; ముక్కుచే వాసనఁ జూచుచున్నాఁడు. ఇంద్రియముల యీ వ్యాపారము వానిస్వాభావికవృత్తి కనుకూలముగ నున్నచో సుఖమును, ప్రతికూలముగ నున్నచో దుఃఖమును గలుగునని సుఖదుఃఖముల వస్తుస్వరూపమునకు లక్షణము పూర్వమునందుఁ జెప్పఁబడినది; కాని సుఖదుఃఖముల విచార మీవ్యాఖ్యానముచేతనే సంపూర్ణము కానేరదు. ఆధిభౌతికసుఖదుఃఖములు గలుగుటకు, బాహ్యపదార్థములకు నింద్రియములకు సంయోగము కలుగుట మొట్టమొదట నావశ్యకము. ఐనను, ఈసుఖదుఃఖములయనుభవము మనుజునకుఁ బిమ్మట నేరీతిగఁ గలుగునని విచారించిన నింద్రియవ్యాపారముచేఁ గలుగునిసుఖదుఃఖముల నెఱుంగుట యను పని ప్రతిమనుజుఁడును తుదకుఁ దనమనస్సుచేతనే చేయవలసివచ్చునని స్థిరపడును. "చక్షుః పశ్యతి రూపాణి మనసా నతు చక్షుషా" "చూచుట యనుకార్యము మనస్సుయొక్క సాహాయ్యము లేక నేత్రముమాత్రాననే జరుగదు. ఆమనస్సు వ్యాకులముగ నున్నయెడల నేత్రములతోఁ జూచినను జూడనటులే యుండును" (మ. భా. శాం. ౩౧౧. ౧౭.) అని మహాభారతములో నున్నది. బృహదారణ్యకోపనిషత్తున సైతము "నామనస్సు మఱియొకచో నుండుటచే నాకు గోచరింపలేదు. (అన్యత్రమనా అభూవం నాదర్శం)" "నామనస్సు రెండవవస్తువునం దుండుటచే నాకు వినఁబడలేదు. (అన్యత్రమనా అభూవం నాశ్రౌషం)" అని చెప్పఁబడినది (బృ. ౧. ౫. ౩). దీనివలన నాధిభౌతికసుఖదుఃఖము లనుభవగోచరము

లగుటకు నింద్రియములు మాత్రమె కారణము కానేరవు. మఱియేమన: వానికి మనస్సుయొక్క సాహాయ్యముండి తీరవలయునని విస్పష్టమగుచున్నది. ఆధ్యాత్మికసుఖదుఃఖములు మానసికములే. ఇట్టుల నాలోచించుటచే నన్ని సుఖదుఃఖానుభవములుం దుదకు మనస్సునే యవలంబించియున్నవని కనఁబడుచున్నది. ఇది సత్యమగునేని, మనోనిగ్రహముచే సుఖదుఃఖానుభవములనిగ్రహము సైతము సాధ్యము కాకపోనేరదని ముందు స్వయముగనే సిద్ధమగును. ఈయభిప్రాయమునే మనస్సునం దుంచుకొని సుఖదుఃఖముల లక్షణములను, మనువు, నైయాయికులలక్షములకంటె వేఱుగఁ జెప్పియున్నాఁడు.—

“సర్వం పరవశం దుఃఖం సర్వమాత్మవశం సుఖమ్,
ఏతద్విద్యాత్సమాసేన లక్షణం సుఖదుఃఖయోః. (మనుస్మృతి. ౪. ౧౬౦)

“పరకీయముల (బాహ్యవస్తువుల) యధీనమైయున్నదంతయు దుఃఖము. మనస్సునకు స్వాధీనమైయున్నదంతయు సుఖము. ఇవియే సుఖదుఃఖములకు సంక్షిప్తములగు లక్షణములు.” నైయాయికులలక్షణములలో నున్న ‘వేదనా’ శబ్దమునందు శారీరకము, మానసికము నను రెండువిధము లగువేదన లుండుటచే సుఖదుఃఖముల బాహ్యవస్తుస్వరూపము సైతము దానిచేఁ జూపింపఁబడినది. మనువుయొక్క దృష్టి సుఖదుఃఖముల యాభ్యంతరానుభవము నే మాత్రమే యున్నదనువిషయమును గమనించునెడల సుఖదుఃఖములయొక్క యీ రెండులక్షణములలో విరోధ ముండదు. సుఖదుఃఖానుభవములను నింద్రియావలంబన మాత్రముగ లేకుండుటచే—

“భైషజ్యమేతద్దుఃఖస్య యదేతన్నానుచింతయేత్” (మ. భా. శాం. ౨౦౫. ౨)

“మనస్సుచే దుఃఖచింతనఁ జేయకుండుటయే దుఃఖనివారణకు దివ్యమైన యౌషధము”. ఈన్యాయమూలముగ నితిహాసములయందు సైతము మనస్సును స్థిరపఱుచుకొని సత్యముకొఱకును ధర్మములకొఱకును సుఖముగ నగ్నికాష్ఠములను (మండుచున్నకఱ్ఱలను) భక్షించినటు లనేకదృష్టాంతము లున్నవి. కావున మనము చేయఁదగినదంతయు మనోనిగ్రహముతో నందలి ఫలాశను వదలి సుఖదుఃఖముల యందు సమబుద్ధి నుంచి చేయవలయును. అట్టులు చేసినఁ గర్మములను వదలకపోయినను వానివలన మనసుఁ గలుగుబాధ మనకుఁదగులునని భయమైనను, తగులుటయైనను, ఉండనేరదని గీతలలోఁ జెప్పఁబడియున్నది. ఫలాశ వదలుట యనఁగా, ఫలము లభించినను దానివదలుట యనియైనను, లేక, ఫలమేరికి నేనాఁడును లభింపదని

వాసనయుంచుటయైనను, అగ్రము కానేరదు. ఇట్టి ఫలాశయు, మఱియుఁ గర్మ చేయుటయందుఁ గేవల మిచ్ఛ, ఆశ, హేతువు, లేక, ఫలమునందలి ప్రీతి కొఱకా నొకవిషయమును యోజించుటయు, అను వీనియందు విశేషమయినభేదము గలదు. కాలుసేతులు కదల్పవలయునని మాత్రమే యిచ్ఛపుట్టుటకును, ఎవనినైనఁ బట్టుకొనుటకొఱకో, లేక, తన్నుటకొఱకో కాలుసేతులను గదలింపవలయునని యిచ్ఛ పుట్టుటకును భేదమున్నది. మొదటికోరిక కదలించుటకు మాత్రమే కలుగుటచే దానియందితరకారణ మేమియు నుండదు. "ఈకోరికయే లేనిచో నెన్నిపనుల కాటంక మగును. ఈకోరిక యుండినచో ప్రతికర్మకు నేదో యొకపరిణామముగాని, ఫలముగాని యుండును" ననుజ్ఞానము నైజము ప్రయోజనమైన నెంతలయినను. జానసుమాత్రముఁ బొందుటయే కాక, యాఫలమునందు ప్రేమ యాకర్మ నొనర్చుటకు ననుకొనియే యేపనినైనను జేయుటయు స్వార్థమయిన ఫలమునకు. లేనిచో నెవ్వఁడు నేమియు పను లన్నియు వట్టివానివలె నిరర్థకము లగును. ఇట్టికోరికలును, హేతువులును, లేక, ప్రయోజనములును, తుదకు నొకసంకల్పము గలిగియుండవనియుఁ గానేరదు. వానిని వదలిపెట్టవలయునని గీతలోఁ జెప్పుట లేదు. అయినను వానియెడ నభిమానముగ నుండఁ డింతకంటెను కర్మఫలములు ప్రాప్తించుటచే "నేఁ జేయుచున్నకర్మ కీఫలము. నేనే పనిఁ జేయుచున్నానో యాకర్మ కీఫలము తప్పక లభింపవలయును నని చేయుచున్నాను" అను కర్మఫలమునందలి యిమ్మైక కర్తయొక్క బుద్ధిలో నున్నమమత్వాసక్తి, (అహంకారము, అభిమానము, అభినివేశము, లేక, ఆగ్రహము)చే మనస్సు ఆకర్షింపఁబడును. ఇష్టానుసారముగ ఫలము లభించుట కాటంకము కలిగినేని దుఃఖపరంపరయే యారంభ మగును. ఈ యాటంక మనివార్యమును, దైవకృత్యము నయ్యెనేని యేయుపాయము నుండదు. మనుష్యకృత్య మగునేని క్రోధద్వేషములు కలిగించి వీనిచేఁ బాపకర్మలను జేయించి, వీనిని నశింపఁజేయును. కర్మపరిణామమున యొకమమత్వయుక్తమగునియాసక్తికే 'ఫలాశ' యనియు, 'సంగ' మనియు 'అహంకారబుద్ధి' యనియు, 'కామ' మనియు వేర్వేఱుగ నామంబు లిడఁబడినవి. సంసారము నెన్నదుఃఖపరంపర కిచ్ఛ నుండియే సత్యమగు ప్రారంభమగు నను స్పష్టపఱచుటకు గీతలో రెండవయధ్యాయములో విషయసంగము నుండి కామమును, కామమునుండి క్రోధమును, క్రోధమునుండి మోహమును, తుదకు మనుజుని నాశమునుగూడ సంభవించు నని చెప్పఁబడినది. (గీ. ౨. ౬౨-౬౩) "జడసృష్టిలో నుండు చేతనములకర్మలను స్వయముగ సుఖములను మూల

ములు కాకపోవుటచే మనుష్యులకు వానియందుండుఫలాశ, కామము, సంగము అనునవియే సత్యముగ దుఃఖమూలములుగ నున్నవి” అని యిట్లు నిశ్చితమయినపిదప, దుఃఖశాంతికొఱకు విషయములయందలి సంగమును, కామమును, లేక, ఫలాశను మాత్రమే మనోనిగ్రహముచే వదలినఁజాలును. సన్న్యాసమార్గము ననుసరించువారు చెప్పునటుల సర్వవిషయములను, సర్వకర్మలను, సర్వకామములను వదలుట యావశ్యకము కానేరదు. ఇటులే ప్రతివిషయము న్యాయమున నిష్పన్నమగును. కావున “ఫలాశను వదలి యెప్పటివిషయముల నప్పుడు నిష్కామముగ నిస్సంగముగ నగు బుద్ధిచే సేవించువాఁడె సత్యముగ స్థితప్రజ్ఞుఁ” డని, పెక్కుగ గీతలలోఁ జెప్పఁబడినది. (గీ. ౨. ౬౪.) జగత్తున నున్నకర్మయొక్క వ్యాపారమున కెప్పుడును ప్రతిబంధ ముండదు. మనుజుఁడు జగత్తును వదలినను, ప్రకృతి స్వగుణధర్మానుసారముగఁ బ్రవర్తించుచునే యుండును. జడప్రకృతికి స్వీయములగు సుఖదుఃఖములు లేవు. మనుజుఁడు తనకు లేని మహత్త్వము నారోపించుకొని ప్రకృతివ్యాపారాసక్తుఁ డగుటచే సుఖదుఃఖములను బొందుచున్నాఁడు ; కాని యీ యాసక్తి గలబుద్ధిని వదలి “గుణాగుణేషు వర్తంతే” — “ప్రకృతియొక్క గుణధర్మముల ననుసరించి సర్వవ్యాపారములును నడుచుచునే యున్నవి” (గీ. ౩. ౨౮) అను నిర్ధారణలచే సర్వవ్యవహారముల నొనర్చువారల నసంతోషముయొక్క దుఃఖమేమియును బొందనేరదు. కావున సంసారము దుఃఖప్రధాన మని విలపింపక, లేక, దాని వదలివేయవలయు నని నమ్మక, ప్రకృతియొక్క వ్యాపారమును, ప్రకృతియే చేయుచున్నదని యెఱింగి —

> “శ్లో. సుఖం వా యది వా దుఃఖం ప్రియం వా యది వా ౽ప్రియమ్
> ప్రాప్తం ప్రాప్త ముపాసీత హృదయే నాపరాజితః.”
>
> (మ. భా. శాం. ౨౫. ౨౬)

“సుఖము గాని, దుఃఖముగాని, యేది యేవేళ నెటుల ప్రాప్త మగునో దానినాయా వేళలయందే మనస్సును వ్యాకులత్వమును బొందనీయక (అనఁగా: వ్యాకులుఁడ వై నీ కర్తవ్యమును వదలక) సేవింపుము.” అని వ్యాసులచే ధర్మరాజునకు బోధింపఁబడెను. సంసారమం దున్నకొన్నికర్తవ్యములు దుఃఖమును సహించి సైతము తప్పక చేయవలసివచ్చు ననుసంగతి మనంబున నిడికొన్నపక్షమున, నీయుపదేశముయొక్క మాహాత్మ్యము పూర్ణముగఁ దెలియును. భగవద్గీతలయందును— “యస్సర్వత్రానభిస్నేహ స్తత్త త్ప్రాప్య శుభాశుభమ్.” “శుభాశుభములు

ప్రాప్తము లయినను, ఎవఁడు నియమముగ నిస్సంగుఁడై వాని స్తుతినైనను, నింద నైనను జేయఁడో, వాఁడే స్థితప్రజ్ఞుఁడగును.'' (గీ. ౨. ౫౭) అని స్థితప్రజ్ఞలక్షణమును జెప్పి, యయిదవయధ్యాయమున— "న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య నోద్విజేత్ ప్రాప్య చాప్రియమ్.'' "సుఖము నొంది యుప్పొంగరాదు. దుఃఖము నొంది వ్యసనపడరాదు.'' (గీ. ౫. ౨౦) అని చెప్పెను. మఱియు రెండవయధ్యాయములో నీసుఖదుఃఖములు నిష్కామబుద్ధిచే సహింపవలయు నని చెప్పఁబడినది. (గీ. ౨. ౧౪-౧౫) మఱియొకస్థలమునందును నీయుపదేశమే మరల మరలఁ జేయఁబడినది. (గీ. ౫. ౯; ౧౩. ౯) వేదాంతశాస్త్రపరిభాషలో దీనికే "కర్మలను బ్రహ్మార్పణము చేయుట'' యని పేరిడుటచే, భక్తిమార్గమునందు 'బ్రహ్మార్పణ'మునకు మాఱుగా 'కృష్ణార్పణ'మను శబ్దమును ప్రయోగించుచున్నారు. ఇదియే సర్వగీతాసారము.

కర్మ యెట్టిదైనను, దానిని నొనర్చుటలో నిచ్ఛను, ఉద్యోగమును, వదలి పెట్టక స్వకర్తవ్యములందు ఫలాశను విడిచి, పరిణామములందు సంప్రాప్తము లగు సుఖదుఃఖముల ననుభవించుటకు సిద్ధుఁడగుచు నిస్సంగబుద్ధితోఁ జేయవలయును. అట్లు చేయు నెడల తృష్ణయొక్కగాని, యసంతోషముయొక్కగాని నివారణ మొనర్చుకొనక పోవుటచేఁ గలుగు దుష్పరిణామమును తప్పించుకొన వీలు కలుగును. ఇంతియకాక తృష్ణతోనే కర్మను నాశము నొనర్చుటచే జగత్తు నాశ మగు నను ప్రసంగమున కవకాశము లేకయే మనోవృత్తి శుద్ధమగును. గాన, నట్టికర్మ సర్వభూతహితప్రదముగ నుండును. ఫలాశను త్యజించుటకుఁ గూడ, వైరాగ్యముచే నింద్రియములను, మనస్సును, పూర్తిగ నిరోధింపవలసివచ్చు నను విషయము నిర్వివాదముగనే యున్నది; కాని యింద్రియములను స్వాధీనములుగ నుంచుకొని స్వార్థమునకు మాఱుగ వైరాగ్యముతోడను, నిష్కామబుద్ధితోడను, లోకసంగ్రహార్థమై యాయింద్రియములు తమతమపనులను జేయునట్లు చేయుటయు, సన్యాసమార్గానుసారముగఁ దృష్ణానివృత్తికొఱ కింద్రియముల సర్వవ్యాపారములను (అనఁగా: కర్మముల) నాగ్రహమువలన సమూలముగ నాశనము చేయుటయు ననువీరెంటికిని భూమ్యాకాశముల కున్నంత యంతర మున్నది. గీతలలోఁ జెప్పఁబడినవైరాగ్యమును, ఇంద్రియనిగ్రహమును మొదటిపద్ధతిలోనివి. రెండవపద్ధతిలోనివి కానేరవు. ఈతీరుననే యనుగీతలలోని జనక-బ్రాహ్మణసంవాదములో (మ. భా. అశ్వ. ౩౨. ౧౭-౨౩). బ్రాహ్మణరూపము ధరించివచ్చిన ధర్మదేవతకు జనకచక్రవర్తి—

శ్లో. "ఏనాం బుద్ధిం చ యాం జ్ఞాత్వా సర్వత్ర విషయో మమ
నాహ మాత్మార్థ మిచ్ఛామి గంధాన్ ఘ్రాణగతానపి.

నాహ మాత్మార్థ మిచ్ఛామి మనో నిత్యం మనోంతరే
మనో మే నిర్జితం తస్మా ద్వశే తిష్ఠతి సర్వదా".

"ఏ (వైరాగ్య) బుద్ధిని మనంబున నిడుకొని, సర్వవిషయముల నేసేవించు చున్నానో దానిని విశదీకరింపుచున్నాను. నాసికకు నాత్మార్థమై గంధము నాఘ్రాణించుటలేదు. (నేత్రములచే నాత్మార్థమై చూచుటలేదు. మొ.) మనస్సు నాత్మార్థమై (అనఁగా: స్వసుఖార్థమై) నుపయోగించుకొనుటలేదు. కావున నాసికను, (నేత్రములను ఇత్యాదుల) మనస్సును నేను జయించితిని నాయధీనములైయే యున్నవి." అని వచించెను. కేవల మింద్రియవృత్తిని మాత్రము నిరోధించుకొని మనస్సుచే విషయచింతనము జేయువాఁడు వంచకుఁడు. మనోనిగ్రహముచే కామ్య బుద్ధిని జయించి సకలమనోవృత్తులను లోకసంగ్రహార్థముగ స్వస్వవిషయముల కనుకూలము చేయువాఁడే శ్రేష్ఠుఁడని గీతలలో (గీ. ౩. ౬-౭.) నున్నదాని కిదియే తాత్పర్యము. "బాహ్యమైనజగత్తు నైన, లేక, యింద్రియవ్యాపారముల నైన నేను బట్టి పట్టలేను. స్వభావసిద్ధముగనే నున్నయింద్రియముల నిగ్రహ ముగలవాఁడైయున్నను అంతరింద్రియములు చలించుచు న్నవి" (గీ. ౩. ౩౩); విషయకాల మొక్కఁడలమునకే కాన్పించినను, కొంత తెలియ లేదు. నిగ్రహమంతయు మనస్సునను ఇంద్రియములను వ్యాపారము వలదని మన మట్టిఁగినవాని ఇంద్రియవృత్తులను, సకలకర్మములను, స్వకర్మములను, కాకుండఁ జేయుచు, నామమునఁ జేయుచు మనోనిగ్రహములోఁ బడక (గీ. ౨. ౪౭; ౧౮. ౪౯) మనోనిగ్రహముచే ఫలాశను వదలి సుఖదుఃఖములను సమానములుగ నెంచి (గీ. ౨. ౩౮) ఇతరులయెడ లోకసంగ్రహార్థమై సర్వకర్మములను శాస్త్రోక్తరీతిగఁ జేయుచుండుటయే కౌశల్యముయొక్క (బుద్ధియోగముయొక్క) మార్గమని సిద్ధమగుచున్నది. కావున నే—

"కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన
మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగో ఽ స్త్వకర్మణి. (గీ. ౨. ౪౭.)

"నీవు కర్మభూమియందు జన్మించినకారణంబున, కర్మములు సేయుటయందే నీకధికార మున్నది; అది సత్యము; కాని యీ యధికారము నీకు విహితమగుకర్మను

చేయుటకే యున్నదని గుర్తుంచుకొనవలయు" నని భగవంతుఁ డర్జునునకు మొదటఁ జెప్పియున్నాఁడు. 'ఏవ' అనుపదముచేఁ గర్మయందుఁ దప్ప నితరవిషయమున (అనఁగా: కర్మఫలవిషయమై) మనుష్యున కధికారము లేదని యర్థము సహజముగ నగును. వీనియందు మీరు లూహింపఁబడుటయే కాక రెండవపాదమున— "కర్మఫలవిషయమున నీ కెప్పు డధికారము లేదు. కారణ మేమనఁ:—కర్మఫలము యొక్క సంపాదనసాధనములు నీయధీనములు కానేరవు. అవి సదా పరమేశ్వరాధీనములుగఁ గాని, సృష్టియం దున్నకర్మవిపాకము ననుసరించి కాని, యున్నవి" అని భగవంతుఁడు మరల స్పష్టముగఁ జెప్పెను. ఫలవిషయమున మన కధికారము లేక పోవుటచే నిష్కామఫలము గలుగవలయు నని కోరుటయే వ్యర్థమగును. ఈమూఁడవ విషయము వైరి మనుమానాధీనము కాదు. కావున నిష్కామకర్మాభిలాషను మనమెందుకని వీడి యేకార్యమును చేయరాదు. కర్మవిపాకానుసారముగ నీవు చేయు సత్కర్మలకును వగినఫలము లభించును. దీని కేదాని చే నెక్కువగాని యక్కువగాని క్షీణముగఁ గాని నాశ్యముగఁ గాని యగుటకు వీలు లేదు. కావున నిష్కాముఁడవై మాత్రము నీ వుండవలెను" అని మూఁడవ పాదమునందుఁ జెప్పఁబడినది; కాని, "కర్మలఁ జేయుటవలన ఫలము" అని నకాటోపముచే నియమము గూర్చి పాటింపఁడు నిష్కర్మ మార్గముగ నిర్ణయించుటయే మంచిదని దోఁచినను యిప్పుట నిజ మయిన—ముఖ్యముగ సన్న్యాసమార్గములకు—ప్రియముగ దోఁచును. భగవంతు మాత్రము "కర్మను జేయక పోవుటలో (అకర్మణి) నీకాగ్రహము పొందదలము. నియతకార్యానుసారముగ ఫలాశను వదలి పెట్టి కర్మ నాచరింపుము" అని భగవంతుఁడు స్పష్టముగఁ జెప్పెను. కర్మయోగ దృష్టిచే నిశ్లోకములయం దున్న నాలుగుపాదములయు దెలి సిద్ధాంతములును, కర్మయోగశాస్త్రమునకు, లేక, గీతార్థములకు చతుస్సూత్రి యని చెప్పఁదగినంత మహత్త్వము గలవిగ నున్నవి.

సంసారమునందలి సుఖదుఃఖము లెప్పుడు నొకదానివెంబడి నొకటి వచ్చుచుండును గాని సుఖముకంటె దుఃఖరాశియే యధికముగ నున్నదని సిద్ధమయినను సాంసారికకర్మలను వదలిపెట్టి పోయినయెడల నిత్యుఁడు మానిస్పృతి కావలయు ననియు నిత్యమగు సుఖమును బొందవలయు ననియుఁ గోరు మానవుని ప్రయత్నము వ్యర్థమని యీ దినముఁ దోఁచును. అధ్యాత్మికసుఖమాత్రము (అనఁగా: ఇంద్రియగమ్య మగుబాహ్యవిషయోపభోగరూప మగుసుఖము) నపేక్షించినను వారికు

తెలిసికొనినసంగతి చెప్పని వచించుటకు సాధ్యము కానేరదు. చంద్రబింబమును బట్టుకొనుటకు [illegible] చంద్రబింబము లభింపనటుల, [illegible]

[illegible]

* It is better to be a human being dissatisfied than a pig satisfied; better to be Socrates dissatisfied than a fool satisfied. And if the fool, or the pig, is of a different opinion, it is because they only know their own side of the question. *Utilitarianism*. p. 14 (Longmans 1907.)

సుఖ మగునని మొత్తమువిూఁద తాత్పర్యముతేలును. ఈ సర్వసుఖములు నాత్మా ధీనములు (అనఁగా: బాహ్యా[illegible] లేనివి, లేక, యితరులసుఖమును తగ్గింప నవసరము లేకయే స్వప్రయత్నముచేతనే స్వయముగఁ బొందఁదగినవి) గావున మనమనో[illegible] యంతేగా నా సుఖ [illegible] "మన [illegible]" "మనస్సు [illegible]" [illegible] "శారీరక మగు (అనఁగా: [illegible], లేక, [illegible]) సు[illegible] మనస్సుఖము [illegible]. మనస్సుఖముకం[illegible] (అనఁగా: పరమాత్మ[illegible]క మైన) సుఖము [illegible]" [illegible] * [illegible] [illegible] దూరముగ [illegible] పరమసుఖము [illegible] [illegible] సుఖము సాత్త్విక ము, [illegible] "[illegible]సుఖం [illegible]" "[illegible] (అనఁగా: [illegible] తెలిసికొని [illegible] [illegible] మాత్మిక సుఖ[illegible] (గీ.౧౮.౩౭) [illegible] "[illegible] గలుగునట్టి యాధిక్యా [illegible] సుఖము[illegible] (అనఁగా: రాజసము); (గీ.౧౮. ౩౮.) [illegible] సుఖము తామసము (అనఁగా [illegible]) " [illegible] [illegible]బడినది. ఈప్రకరణ[illegible] శ్లోకము [illegible]. కావున నీ పరమ సుఖ[illegible] నీ స్థితిలో నుండి [illegible] గీ[illegible]యు చెప్పుచున్నది. (గీ. ౬. ౨౨.) ఈ యత్యంత[illegible]సుఖము [illegible] లేని దగుటచే దానిని సంపాదింపు[illegible] మనస్సు [illegible] కావలయును. ఈప్రసన్నత యేవిధమునఁ గలుగు[illegible] నిమగ్నుఁ డగువానియొక్క సుఖమును [illegible] సత్యము నగును. కావున వేమనయు:—

* Republic Book IX

నే ఁ మున్న యింద్రియసుఖములు [illegible] ఇంతియ కాక యేవిషయము మనయిం ద్రియములకు నేఁడు సుఖకరముగ [illegible] మనయింద్రియ ములకే [illegible] ఉదాహరణ మేమి యన: వేసవికాలములో [illegible], యదియె శీత కాలమున [illegible] సుఖేచ్ఛ యొక్క [illegible] 'సుఖ' [illegible] గింపఁబడినను, [illegible] కల దని [illegible]

[illegible]

ముగాక, [illegible] సుఖ మని [illegible] యుక్తముగ [illegible] కము. [illegible] యున్నది. ఈ యాత్మానందము [illegible] బాహ్యవాం [illegible] యుండుటవల

కాదు. కావున నది సర్వసుఖములలోను నిత్యమయినదియు స్వతంత్రమయినదియు శ్రేష్ఠమయినదియు నై యున్నది. దీనినే గీతలో 'నిర్వాణపరమగు శాంతి' యని చెప్పబడి యున్నది. (గీ. ౬. ౧౫.) స్థితప్రజ్ఞునియొక్క బ్రాహ్మీస్థితియందలి పరమావధియగు సుఖము నిదియే. (౨. ౭౧; ౬. ౨౮; ౧౨. ౧౨; ౧౮. ౬౨).

ఆత్మశాంతిగాని ఆత్మసుఖముగాని యత్యంతశ్రేష్ఠమగు సుఖమగుటచేతను, నది నిత్యమగుటచేతను, అది యెల్లరుఁబొందుటకు యోగ్యముగ నున్నదని నిర్ధారింపఁబడినది. [illegible] లోహములలో [illegible] మిక్కిలి విలువగలదైనను ఇనుము మొదలగు నితరలోహముల యావశ్యకత యెట్లు లేకపోదో, చక్కెర మిక్కిలి మధురమైనదైనను, ఉప్పు లేనిచో యెట్లుల పని జరుగదో, యట్లే ఆత్మసుఖము, లేక, శాంతి గొప్పదైనను లౌకికసుఖము నవసరము కాకపోనేరదు. ఏమి లేకున్నను [illegible] మైనను ఐహికవస్తులయొక్క సంబంధము శాంతికి [illegible] యావశ్యకమే. ఈ యభిప్రాయము చేతనే ఆశీర్వాదముయొక్క సంకల్పమున [illegible] కేవలము "శాంతిరస్తు" అని చెప్పక "శాంతిః పుష్టిః తుష్టిశ్చాస్తు" (అనగా: శాంతితోఁ గూడ పుష్టితుష్టులు [illegible] కావలయు) అని చెప్పుట [illegible] యున్నది. కేవలము శాంతిచేతనే తుష్టి యగు నని శాస్త్రకారుల కభిప్రాయము నగు నేని యీ సంకల్పమున 'పుష్టి' యను పదము చేర్చుట కేమి [illegible] ముండెడిది? [illegible] అయినను పుష్టి (అనగా: ఐహికసుఖముయొక్క యభివృద్ధి)యు కావలె నని యెప్పుడు ననుకొనఁదగును. కావున శాంతి, పుష్టి, తుష్టి (సంతోషము) అను మూఁడును యోగ్యముగ [illegible] పొందఁబడుఁగాక యని [illegible] కోవలయునని, ఈ సంకల్పమునందలి [illegible] మై యున్నది. [illegible] శాస్త్రసమ్మతము. నచికేతుఁడు మృత్యువుయొక్క (అనగా: యమునియొక్క) లోకమునకు వచ్చినపుడు యముఁడు నచికేతుని మూఁడు వరముల నడుగుమని చెప్పఁగాఁ [illegible] నాతఁడడిగిన మూఁడు వరముల [illegible] యీ యుపనిషత్తున విస్తారముగ వర్ణింపఁబడినది; [illegible] మని చెప్పఁగానే నచికేతుఁడొక్కమాఱే (మొదటనే) బ్రహ్మజ్ఞానము చెప్పుమని వర మడుగక "నా తండ్రి కోపించినాఁడు కావున నతనిని నాకు ప్రసన్నునిఁ జేయుము" అని మొదటివరమును, పదప "అగ్నియొక్క (అనగా: ఐహికసమృద్ధిని బొందించుటకు సమర్థమగు యజ్ఞాదికర్మలయొక్క) జ్ఞానము నుపదేశింపుము" అని రెండవవరము నడిగెను. ఈవరమును బొందిన

పిమ్మటఁ దనకు "నా కాత్మవిద్యను వ్యాఖ్యానింపు"మని మూఁడవవరము నడిగెను; గాని యీ మూఁడవవరమునకు మాఱుగ నింక విశేష మగుసంపత్తు నిచ్చెద నని చెప్పఁగా—ప్రేయఃప్రాప్తికి మాత్రమే సాధనము లగుయజ్ఞాదికర్మలయొక్క జ్ఞాన ప్రాప్తి యయినపిదప వానివలన నగునవి కొఱవ లేదని—"ఇప్పుడు మోక్షము నిచ్చునట్టిబ్రహ్మజ్ఞానమునే నా కుపదేశింపుము" అని నచికేతుఁడు పట్టుఁబట్టెను. ఈయుపనిషత్తు తుదనుండు మంత్రములో నున్నరీతిగ బ్రహ్మవిద్య, యోగవిధి (అనఁగా: యజ్ఞయాగాదికర్మలు) అను రెంటిని పొంది నచికేతుఁడు మోక్షమునొందెను. (కఠ. ౬.౧౮) అని సారాంశము. దీనివలన జ్ఞానకర్మసముచ్చయమే యీయుపనిషత్తునకుఁ దాత్పర్యమని సిద్ధాంత మగుచున్నది. ఇంద్రునివిషయమై యిట్టికథ యొకటి కలదు. ఇంద్రుఁడు స్వయముగ బ్రహ్మజ్ఞానముచేఁ బూర్ణుఁడై యున్నాఁడనునదియె కాక ప్రతర్దనున కాయనచే నాత్మవిద్య యుపదేశింపఁబడిన దని కౌషీతకీయుపనిషత్తులోఁ జెప్పఁబడినది. అయినను ఇంద్రునకు రాజ్యము పోయి ప్రహ్లాదుఁడు త్రైలోక్యాధిపతియయినపిదప దేవతలగురువగుబృహస్పతిని యింద్రుఁడు "శ్రేయస్సు దేనిలో నున్నదో దాని జెప్పుము" అనియడిగెను. అప్పుడు బృహస్పతి రాజ్యపదభ్రష్టుఁ డగునింద్రునకు బ్రహ్మవిద్య (అనఁగా: ఆత్మజ్ఞానము)నుపదేశించి "ఇదియె శ్రేయము (ఏతావచ్ఛ్రేయ ఇతి)" అని చెప్పెను; కాని యింద్రుని కింతమాత్రమునకే సమాధానము నొందక "ఇంక నెక్కువయున్నదా? (కో విశేషో భవేత్.)" అని మఱల నడుగ బృహస్పతి యింద్రుని శుక్రాచార్యుని కడకుఁ బంపెను. అచ్చోటను నటులే యాతనిచే "ప్రహ్లాదున కొక విశేషము తెలియును" అని శుక్రుఁడు పలికెను. ఇంద్రుఁడు బ్రాహ్మణవేషధారియై ప్రహ్లాదునికడకేఁగి శిష్యుఁడై కొంతకాలము సేవించినపిదప శీలము (సత్యముగను ధర్మముగను నడుచుట యనుస్వభావము) అను నదియె త్రైలోక్యాధిపత్యమును పొందుటకు మూలకారణము గాన నదియె శ్రేయస్సని ప్రహ్లాదుఁ డింద్రునకుఁ జెప్పెను. తరువాత "నీసేవచే నేను సంతుష్టుఁడ నయితిని. నీవడిగినవరమును నిచ్చెదను" అని ప్రహ్లాదుఁడు చెప్పఁగా "నీశీలము నా కిమ్ము" అని విప్రవేషధారి యగు నింద్రుఁడు కోరెను. ప్రహ్లాదుఁ డందులకు నొప్పియిన, వెంటనే శీలము, పిదప ధర్మము, సత్యము, సచ్చరిత్రము, తుద నైశ్వర్యము అనుదేవతలు ప్రహ్లాదుని యొడలినుండి వెడలి యింద్రునిశరీరమునందుఁ బ్రవేశించినవి. దానిమూలమున నింద్రుఁడు రాజ్యమును బొందెను. అని భారతమున శాంతిపర్వమున (శాం. ౧౨౪) భీష్ముఁడు ధర్మరాజున కొక ప్రాచీనకథను వ్యాఖ్యానించెను.

కేవల మొకరైశ్వర్యముకంటె నొకయాత్మజ్ఞాన మధికయోగ్యమైన దయినను, ఈజగత్తునందుండి వ్యవహరింపవలయు ననుకోరిక గలవానికి లోకానుసారముగ నైహికసమృద్ధి తనకుం గాని తనదేశమునకుం గాని సంపాదించుకొను నావశ్యకత ఏతి సిద్ధమగుచున్నది. కావున, మానవున కీజగత్తునం బరమసాధ్య మగునది యేమి యను ప్రశ్నకు శాంతియు పుష్టియు, ప్రేయము శ్రేయము; లేక, జ్ఞానము ఐశ్వర్యము, అను నీరెంటియొక్క సముచ్చయమే మా కర్మయోగశాస్త్రమునందలి కడపటి యుత్తర మని యీసుందరమయిన కథవలన స్పష్ట మగును. భగవంతునికంటె మతి యొకఁడు ఈజగత్తునందు శ్రేష్ఠుఁడు లేఁడో, ఏ మార్గము నవలంబించి యితరులు నడచుచున్నారో (గీ. ౩. ౨౩.) ఆభగవంతుఁడు సంపత్తిని (ఐశ్వర్యమును) వదలెనా యేమి?—

"ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః,
జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా." (విష్ణు. ౬. ౫. ౭౪.)

"సమగ్రమైనయైశ్వర్యము, ధర్మము, యశస్సు, సంపత్తి, జ్ఞానము, వైరాగ్యము, అను నీయాఱువిషయములకు 'భగ' మని పేరు." అని భగశబ్దమునకు వ్యాఖ్యానము పురాణములలోఁ జేయఁబడినది. ఈశ్లోకములో నైశ్వర్యశబ్దార్థము యోగైశ్వర్యములని తలఁచెదరు. కారణ మేమి యనఁ: 'శ్రీ' యన సంపత్తియర్థము. ఈ శ్లోకము మున్ను వచ్చియున్నదే. వ్యవహారములో నైశ్వర్యశబ్దమునందే సత్తకును, యశస్సునకును, సంపత్తికిని, జ్ఞానశబ్దమునందె వైరాగ్యమునకును, ధర్మమునకును సమావేశము నిచ్చుచేఁ బూర్వోక్తశ్లోకమునం దున్నసకలార్థములు జ్ఞానైశ్వర్యపదములచేతనే లౌకికదృష్టిచే స్పష్టపడు చున్నవని చెప్పుట కేమియు నభ్యంతరము లేదు. ఏమునిమిత్తము జ్ఞానైశ్వర్యములజంట భగవంతునిచే నంగీకరింపఁబడినదో యాహేతువుచే, నావిషయము ప్రమాణమే యని యెఱింగి యితరులు నైతము దాని నాచరింపవలయును. (గీ. ౩.౨౧. మ. భా. శాం. ౩౪౧. ౨౫). ఆత్మజ్ఞాన మను నదియె యీజగత్తునం బరమసాధ్య మనుసిద్ధాంత మనియు, సంసారము దుఃఖమయము గాన దాని బొత్తిగ వదలవలయుననియుం జెప్పువారు సన్న్యాసమార్గములోనివారు గాని, కర్మయోగమార్గములోనివారు కారు. వేర్వేఱుమార్గములం దున్న యీసిద్ధాంతముల నొకచోటికిం జేర్చి గీతార్థమును విపరీతముం జేయుట యోగ్యము కానేరదు. అయినను జ్ఞానవిహీన మగుసంపత్తి, అసురీసంపత్తియని గీతలలోనే చెప్పఁబడెను. కావున నైశ్వర్యముతోడ జ్ఞానమును, జ్ఞానముతోడ నైశ్వర్యమును,

శాంతితోడం బుష్టియు, బుష్టితో శాంతియును జతగా నుండి తీరవలయు నని సిద్ధ మగుచుండంగ జ్ఞానముతోంబాటు శాంతిపుష్టులు రెండు నేల యుండరాదు?. జ్ఞానములోపనైన నైష్కర్మ్యము కావలయు నని చెప్పినయెడల కర్మ చేయవలసినదనుట ముఖ్యముగనే ప్రాప్తమగును. ఏలన: "కర్మాణ్యారభమాణం హి పురుషం శ్రీర్నిషేవతే" "కర్మం జేయుచుండువానిని యాశ్రయించును శ్రీ (అనంగా: ఐశ్వర్యము) లభించును" (మను. ౯. ౩౦౦.) అని మనువు చెప్పినందున ప్రత్యక్షానుభవముచే నావిషయమే సిద్ధమగును. గీతలలో నర్జునునకుం జేసినయుపదేశము సైతి మటులె యున్నది (గీ. ౩. ౮.). మోక్షదృష్టిచేం గర్మ యావశ్యక మయినను కాకపోవుటచేం దుదకు (అనంగా: జ్ఞానప్రాప్త్యనంతరము) సర్వకర్మలు వదలియే తీరవలయు నని యనేకులు చెప్పుచున్నారు; కాని ప్రస్తుతము సుఖదుఃఖముల విచారమునాత్రమే కర్తవ్యమైనది గావున, మోక్షకర్మలస్వరూపము నిప్పుడికిని పరీక్షించవలయుననుటచే నాయాక్షేపణకు సమాధాన మిప్పుడు చెప్పుట సాధ్యము కానేరదు. ముందు ౯-౧౧ ప్రకరణములలో సన్న్యాసమును, కర్మయోగమును జక్కగ విచారించి పదునొకండవప్రకరణములో నీయాక్షేపము సరియైనది కాదని నిరూపించెదము.

సుఖదుఃఖములు రెండును భిన్నములును స్వతంత్రములు నయినవేదనలుగ నున్నవి. కేవలసుఖోపభోగముచేతనే సుఖేచ్ఛ తీరదు. కాని సంసారమందు నల్పసుఖము కంటెను దుఃఖమే యధికముగ నున్నట్లు కనంబడుచున్నది. ఈదుఃఖమును తప్పించుకొనుటకుం దృష్ణను, అసంతోషమును, కర్మములను నిర్మూలముగ నాశము సేయుట యోగ్యము కానేరదు. కావున సర్వకర్మఫలాశామాత్రమును వదలి సర్వకర్మములం జేయుచు రావలయు ననుట శ్రేయస్కరముగ నున్నది. కేవలవిషయోపభోగసుఖ మెప్పటికిని పూర్ణమగునది కాదు. అది యనిత్యమును, పశుధర్మము నగుటచే నింద్రియములు గలవారికందరికిని సాధారణమైనదియును, దానికంటె నత్యున్నతస్థానమున నుండవలయును. ఆత్మబుద్ధిప్రసాదముచేం బ్రాప్తమగు శాంతిసుఖ మను నదియే సత్య మగునిత్యసుఖము. ఆధ్యాత్మికసుఖ మాత్మాధీనమై శ్రేష్ఠమైనదైనను, ఈజగత్తున నాధ్యాత్మికసుఖము సాంసారికములగు నైహికవస్తువులతో సంబంధ మావశ్యక మగును. అందుచే నిహపరములదృష్టిలోం బ్రయత్నము (అనంగా: కర్మ) చేయవలయును. ఈవిషయము కర్మయోగశాస్త్రానుసారముగ సిద్ధమైనపిదప సుఖము కావలయు ననుమాటలో విచారించినను కేవలాధ్యాత్మికసుఖ మనునదియు

పరమసాధ్యమని యొప్పుకొని కర్మసంబంధమైనదియు కేవలసుఖదుఃఖాత్మకమయి నదియు నగు బాహ్యపరిణామముయొక్క తారతమ్యముచేతనే నీతిమత్తను నిర్ణయించుట యోగ్యము కానేరదని వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. ఏలయన: ఎప్పుడును స్వయముగఁ బరిపూర్ణావస్థనొందుటను సహజముగానున్నవు పరమసాధ్యమని యంగీకరించుట [illegible] కాక, యెండమావులయందు నిజముగ నీళ్లమున్నవనుటవలె నయోగ్యమగును. పరమసాధ్యమే యనిత్యము నపూర్ణము నయినయెడల దానిఁ గోరుటచే, మనయొడిలో నైనను ననిత్యవస్తువు తప్ప [illegible]! "ధర్మో నిత్యః సుఖదుఃఖే త్వనిత్యే" అను వచనమునందున్న యర్థమిదియే. "అనేకుల కధికసుఖ" మను పదార్థమేమియని తెలిసికొనుటలో నాధిభౌతికవాదులలో స్థైర్యము, చాల మతభేదము కలదు. మనుజుఁడనేక పర్యాయములు స్వకీయసుఖముల [illegible] సత్యముకొఱకును, ధర్మముకొఱకును ప్రాణము నిచ్చుటకు [illegible] నాధిభౌతికులు యప్పుడును నాధిభౌతికసుఖప్రాప్తియందే [illegible] చెప్పుట మాత్రము కాదు! యీపండితులలో ననేకులభిప్రాయ మట్టిదన్నను గావున, [illegible] నైనను [illegible] "అనేకుల కధికసుఖ" మను సూత్రమును "అనేకుల కధికహితము" లేక, "యనేకుల కధికకల్యాణ" మని మార్పవలె నని చెప్పిరి; కాని యిట్లు మార్చినను గర్తయొక్క [illegible] యుండవలయునో తేలదు. మొదలగునవి [illegible] నైనను స్థిరముగనున్నవి. మంచిది విషయసుఖములలో మానసికసుఖములనైనను [illegible], ఏకర్తయొక్క నీతిమత్తనైనను దాని బాహ్యపరిణామముచేతనే [illegible] నడేడి ప్రశ్నము [illegible] కొలఁది [illegible] లగును. కాని యిట్లు [illegible] కొంత మాత్రమే యొప్పుకొన్నచో! కావున [illegible]. అనేకుల కధికసుఖమును, మనుష్యునియొక్క [illegible], మొదలగు [illegible] స్వాభావ్యా[illegible] (అనఁగా: ఆధిభౌతిక మార్గములు) [illegible] లని స్థిరపఱచి [illegible] మగునట్లుంచి సుఖమును, దాని ననుసరించి యుండు కర్మయొక్క [illegible] పరీక్షఁ జేయవలయు [illegible] మాకర్మయోగశాస్త్రము [illegible] సిద్ధాంతీకరింపఁబడినది. ఏ [illegible] మైనను [illegible], దృశ్యసృష్టికంటె మారముగ నుండు [illegible] జ్ఞానమునం

ముఁ బ్రవేశించుట యవసరము లేదని శపథము సేయువారివిషయము వేఱు. అట్టి ప్రతిజ్ఞ లేనివారికి కర్మయోగశాస్త్రమున మనోబుద్ధులను శుద్ధపఱుచుకొనుటయే కాక, నిత్య మగు నాత్మ యొక్క నిత్యకల్యాణమే ప్రధాన మని చెప్పవలయు ననుట యుక్తిచేసిదియు ప్రాప్త మగుచున్నది. వేదాన్తములోనికిఁ [illegible] బ్రహ్మమయ మగుటచే వ్యవహారము సేయుటకు వీలు లేదని యనేకులు చెప్పు యుక్తి సరి యగునది కానేరదు. సామాన్యముగ, వేదాన్తమునఁ బ్రచారములో నున్న [illegible] [illegible] [illegible] టచే, [illegible] మార్గమున [illegible] [illegible] దోఁచుటచే, [illegible] ములలోఁ [illegible] యోగముల [illegible] కాలముగఁ జెప్పఁ బడక యుండుట [illegible]. [illegible] ధికులు [illegible] కర్మయోగములో [illegible] [illegible] గాం [illegible] వనియు, [illegible] యొక్క [illegible] మని గూఁ దెలుపుట [illegible]. [illegible] మార్గమునకే [illegible] [illegible] ముగ [illegible] [illegible], [illegible] నవలక, కర్మయోగశాస్త్రమున [illegible] [illegible] గ్రంథము [illegible] [illegible], అధ్యాత్మదృష్టి తోఁ [illegible] ములో నుండిన 'గ్రీన్' [illegible] [illegible] తన్న తో యది 'గ్రీన్' [illegible]. దృశ్య మగుసృష్టి [illegible], [illegible] ము, [illegible] ముఖ్యముగఁ గర్త వ్యతావిచారము [illegible] మగుసృష్టితోఁ [illegible].

"ఆత్మావా [illegible] [illegible] [illegible] [illegible]" అను యాజ్ఞవల్క్యుని [illegible] ముఖ్యముగ సంబంధించియే యున్నది. దృశ్య మగు [illegible] సిద్ధాన్తములు

* Prolegomena to Ethics, Book I; and Kant's Metaphysics of Morals (trans. by Abbot in Kant's Theory of Ethics).

తుదకు వెలువడినపక్షమున నధ్యాత్మవిద్యయొక్క మాహాత్మ్యము కానుపడదు. విపరీతముగ సర్వభూతములయందును నొకయాత్మయే యున్నదనువాదమును దృఢపఱుచుచునే యున్నదని నుడువఁగలను: అజ్ఞానులకవారి స్వయముగ తెచ్చిపెట్టుకొనిన నియమమును వదలి, మఱియును నేఁగుటకు వీలుకానేరదను దానికి ప్రతిక్రియ యేమియునులేదు. మనశాస్త్రవాదుల దృష్టియందు లెక్కించెను మారదక్క యగుటచే నధ్యాత్మదృష్టిచేఁ గర్మయోగశాస్త్రమునకుఁ బూర్తి మగనుపపత్తి చెప్పఁబడినది. కాని యీ యుపపత్తిని జెప్పుటకంటెఁ బూర్వమునందుఁ గర్మాకర్మపరీక్షయొక్క నితర పూర్వపక్షమును గూడ నేము విచారించుట యావశ్యక మగుటచే నామార్గము నవలంబించితిము.

రహస్యమున సుఖదుఃఖవివేకమను నైదవప్రకరణము.

షష్ఠ ప్రకరణము.

అద్వైతమతము - క్షేత్రక్షేత్రజ్ఞవిచారము.

"సర్వేషామపిచైతేషా మాత్మజ్ఞానం పరం స్మృతమ్." [illegible]

మను. ౧౨. ౮౫.

[illegible] మార్గమే కాక, [illegible] మతి యొక మార్గము గలదు. [illegible] కర్తలము, లేక, [illegible] కెంత సుఖమో, లేక, [illegible] సుఖా [illegible] యథకవ [illegible] విచారము [illegible] వేయేల [illegible] లేదు. [illegible] మనస్సున [illegible], దయ, పరోపకారము [illegible] మేమిట [illegible] ముక్తుల మగుచున్నాము. [illegible] శాస్త్రము [illegible] మన్నదని [illegible] గావున

* "[illegible] యటివాక్యము నే పలుకవలయును. [illegible] మనస్సునకు [illegible] దానినే [illegible] పలుకవలయును."

స్వభావ సిద్ధమగు (అనఁగా: ఒకదృష్టిలో స్వయంభువు) యగు దేవతగా నున్నది. న్యాయమూర్తి తనగద్దియపైఁ గూర్చున్నప్పుడు న్యాయదేవతచే స్ఫురింపఁజేయఁబడిన న్యాయమును నిర్ణయించుచున్నాఁడు. ఈస్ఫురణము వానిమనోవృత్తియందు లేనప్పుడతనివలన నన్యాయము జరుగును. న్యాయదేవతవలెనె, కారుణ్యము, దయ, పరోపకారము, కృతజ్ఞత, కర్తవ్యప్రేమము, ధైర్యము మొదలగుసద్గుణములయొక్క స్వాభావిక మగుమనోవృత్తిరూప దేవతగ నున్నవి. ఈదేవతలకు స్వరూపమెట్టిదైనదియుఁ బ్రతివానికిని సహజముగనే తెలియును; కాని, లోభముచేఁ గాని, ద్వేషముచేఁ గాని, మాత్సర్యముచేఁ గాని, లేక, యితరమగు యొక కారణముచేఁ గాని యీ దేవతలయొక్క స్ఫురణము తనయొక్క హృదయములో లేనివానిని దేవత లేమి చేయఁగలవు? ఇట్టి సంశయము కాదు, లేక, యనేకసమయములందు దేవతలకుఁ బరస్పరకలహ ముండుటచే నేకర్తవ్య మొనర్చునప్పుడే దేవతయొక్క స్ఫూర్తి బలవత్తర మని యెన్నవలెనను నాకౌఁ, మనము సంశయించుమాట సత్యమే. మఱియు నిట్టి దేహమును నియమించుటకు, న్యాయము, కరుణ మొదలగుదేవతలకంటె వేఱొకవానితో నాలోచించి పలుకనివ్వనని తోఁచును; కాని యిట్టి సమయములయందు నైతిక మాధ్యాత్మవిచారముయొక్క గాని, సుఖదుఃఖములతారతమ్యముయొక్క గాని కోలాహలములోఁ బడక మనము మనోదేవతయొక్క సాక్ష్యము నడుగుచు మేని, యాదేవతయే రహస్యమైన సమాధానము శ్రేయస్కరముగ నున్నదియు నటనే సరియైనది యని కని. అకారణముననే యనఁబడు సకలదేవతలకంటె మనోదేవతయే శ్రేష్ఠురాలు. 'మనోదేవతా' శబ్దమున, మనస్సునందు కోరిక, క్రోధము, లోభము మొదలగు వికారముల నుద్దేశింప లేదు, మనస్సున నున్న సదసద్వివేకము, ధర్మాధర్మము, లేక, స్వాభావికమైనట్టి యొక శక్తి మాత్రమే యీప్రకరణమున నుద్దేశింపఁబడినదని తెలియవలయును. ఈశక్తికే 'సదసద్వివేకబుద్ధి*' యని గొప్పపేరు కలదు. కావున సంశయము కలిగినను స్వస్థాంతఃకరణములోనను, శాంతములోనను విచారించినయెడల నీ 'సదసద్వివేకదేవత' యెప్పుడును సరియైన మార్గమే చూపును. ఇట్టిసమయములను "నీవు నీమనస్సున విచారించుకొమ్ము" అనియే మన పెద్దలకుఁ జెప్పుచున్నాము. ఏసద్గుణమున కేసమయమున నాతిమాహాత్మ్య మీయవలయునో యీమహాదేవత యొకపట్టిక (జాబితా)

* ఈ సదసద్వివేకబుద్ధియే యింగ్లీషులో Conscience అని చెప్పఁబడును. మఱియు అధిదైవతపక్షము Intuitionist School అని చెప్పఁబడును.

చెప్పుదును సిద్ధము చేసియుంచును గాన, దదనుసారముగ నాయాసమయ ములం దీమనోదేవత తననిశ్చయములను వెంటనే ప్రకటనఁ జేయును. ఒకానొకసమయమం దాత్మసంరక్షణమునకు నహింసకు విరోధము గలుగుటచే(అనఁగా: దుష్కాలము వచ్చినప్పుడు) ఆత్మసంరక్షణముఁ జేయవచ్చునా! కూడదా!యని మనము సంశయపడుదుమేని, మనము శాంతచిత్తులమై యీమనోదేవతకే యధీనము(కాలు నిచ్చుట) చేసితిమేని వెంటనే "ఆత్మసంరక్షణము చేయుము" అని నిర్ణయము వెలువడును. అటులనె స్వార్థమునకుఁ గాని, పరార్థమునకుఁ గాని, లేక, పరోపకారమునకుఁ గాని పరస్పరవిరోధము గలిగెనేని దానినిర్ణయమును సైతము నీమనోదేవత చెప్పినటులే చేయవలయును. శాంతముగ విచారింపఁగా మనోదేవత గృహములో నున్న యీ ధర్మాధర్మతారతమ్యపట్టిక యొకగ్రంథకారునకు లభించుటచే నతఁడు తనగ్రంథమున బ్రచురపఱచెను.* ఈపట్టికలో నమ్రతాపూర్వకమగు పూజ్యభావమునకు నగ్రస్థానము(అనఁగా: అన్నిటికన్న గొప్పది యగుస్థానము) ఈయఁబడెను. దానివెంబడి కారుణ్యమునకును, పిదప కృతజ్ఞత, ఔదార్యము, వాత్సల్యము మున్నగువానికిని, ఒకటివెంబడి నొకదానికి క్రమముగ నుచ్చస్థానము లీయఁబడినవి. ఉచ్చస్థానములం దున్న సద్గుణములకు నగ్రస్థానమున నున్న సద్గుణములకును విరోధము వచ్చెనేని యగ్రస్థానదేవతకే యధికారము మిగుల నీయవలయు నని యీగ్రంథకారుని యభిప్రాయము. కార్యాకార్యములను గాని ధర్మాధర్మములను గాని నిర్ణయించుట కాతని మతమునను దీనికంటె యోగ్యమగుమార్గము గాన్పింపదు. కారణమేమన: దృష్టిని మన మెంతదూరము ప్రసరింపఁజేసి యనేకుల కధికసుఖమెం దున్నదో దాని నిశ్చయించినను, అనేకులకు దేనియందు హితమున్నదో దానినే చేయుటకు శక్తిగాని యధికారము గాని యీతారతమ్యబుద్ధియందు లేనందున, తుదకనేకులహితము నే నేల చేయవలయు ననుసంశయముయొక్క నిర్ణయము కానిచే, మఱల నన్నిశంకలును యథాప్రకారముగఁ గలుగుచునే యున్నవి. ఏన్యాయమూర్తియును ప్రభువువలన నధికారము బొందకయే యొకన్యాయనిర్ణయమును జేసెనేని, యానిర్ణయముయొక్క ఫలి

* ఈ గ్రంథకారుని పేరు James Martineau. (జేమ్సుమార్టినో). ఈ విషయమును తన *Types of Ethical Theory* (Vol. II. P. 266. 3d Ed.) అను గ్రంథమున సూచించియున్నాఁడు. ఈమార్టినో ఈమార్గమునకు Idio-psychological అని పేరుపెట్టెను; కాని నేను దాని నాధిదైవతపక్షములోనే చేర్చితిని.

తమువలెనే, సుఖదుఃఖములను దూరదృష్టిచే విచారించి చేసినకార్యాకార్యముల నిర్ణయమును, "నీ విట్లు చేయుము. నీ కిది చేయఁ దగినదియే" యని కేవలదూరదృష్టి యెవరికిని జెప్పనేరదు. కారణమేమి యన: దూరదృష్టి యయినను మానుషకృత్య మగుటచే మానవులమీఁద నేయధికారము చేయ నేరదు. ఇట్టి విషయములో మన కంటె గొప్పయధికారి యెవఁడో వా రెవరైన నాజ్ఞాపకులుగ నుండవలయును. మనుజునికంటె శ్రేష్ఠ మగుటచే మానవునిపై నధికారము నలుపుటకు సమర్థ మగునీశ్వరదత్త సదసద్వివేకదేవతయే కలుగవలయును. ఈదేవత స్వయంభువు యగుటచే వ్యవహారమునసైతము "నా 'మనోదేవత' నాకు నిట్టిసాక్ష్య మీయదే" దని చెప్పుటయు వాడుకలోనే యున్నది. ఒకానొకఁడు నొకతప్పుకార్యముఁ జేసెనేని, వాఁడు తనంతట తానే సిగ్గుపడుట కాని, తానే యేవగించుకొనుట గాని యీమనోదేవతయొక్క శిక్షాఫలములే యగును. కావున నిస్వతంత్రలగుమనోదేవతలు గల రని సిద్ధమగును. కారణ మేమి యన: యేమనుజుఁడును తన్ను తానే యేల యేవగించుకొను? ననువిషయమున కేమియు యుక్తి లేదని యీమతమునందలియభిప్రాయము.

ఈచెప్పినమార్గ మాధిదైవతమార్గావలంబు లగుపాశ్చాత్యులది. పశ్చిమదేశమునందుండి వచ్చినక్రైస్తవధర్మోపదేశకు లీమార్గమును సాధారణముగ నంతట వ్యాపింపఁజేసిరి. వారిమతమున, ధర్మాధర్మములనిర్ణయించుటలోఁ గేవలాధిభౌతిక సాధనములకంటె నీయీశ్వరదత్తమగుసాధనము సులభమును, శ్రేష్ఠముగ నుండుటచే గ్రాహ్యముగ నున్నది. పూర్వము మనదేశములో నిట్టిస్వతంత్రమగుకర్మయోగశాస్త్రము లేకపోయినను, వెనుకఁ జెప్పినమతము లన్నియు ప్రాచీనగ్రంథములలోఁ బ్రసిద్ధము లగునేకస్థలముల స్పష్టముగఁ గాన్పించుచున్నవి. మనస్సుయొక్క వేర్వేఱువృత్తులను మహాభారతమున ననేకప్రదేశములయందు దేవతాస్వరూపముగ వర్ణించినట్లు కాన్పించుచున్నది. ధర్మము, సత్యము, వృత్తము, శీలము, శ్రీ, యిత్యాదిదేవతలు ప్రహ్లాదుని శరీరమునుండి వెలువడి యింద్రుని శరీరమునఁ జొచ్చినటుల పూర్వమునందుఁ జెప్పఁబడి యున్నది. కార్యాకార్యములను, లేక, ధర్మాధర్మములను నిర్ణయించు దేవతకే 'ధర్మ' మని పేరగుటచే, శిబిచక్రవర్తియొక్క సత్త్వమును బరీక్షించుటకు డేగరూపమునను, యుధిష్ఠిరునిఁ బరీక్షించుట కొకపరి యక్షరూపమునను, తుదకు శునకరూపమునను, అది ప్రకటమైనదని తెలియుచున్నది. స్వయముగ భగవద్గీతలలో సైతము (౧౦.౩౪) కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధ, ధృతి, క్షమ యనునవి యన్నియు దేవత లని వర్ణింపఁ

బడినవి. వానిలో స్మృతి, మేధ, ధృతి, క్షమ యనునవి మనోధర్మములుగ నున్నవి. మన స్సొకదేవత యగుటచేఁ బరబ్రహ్మముయొక్క ప్రతీక మని చెప్పి యుపనిషత్తులలో దాని యుపాసనయుఁ (ప్రతీకోపాసన) చెప్పఁబడినది (తై: ౩. ౪; ఛాం. ౩ ౧౮) "మనఃపూతం సమాచరేత్"—"మనస్సున కేది శుద్ధ మనితోఁచునో దానిని చేయ వలయును" అని మనువు చెప్పినప్పుడు (౬. ౪౬) 'మనస్సు' అనుశబ్దమునకు 'మనోదేవత' యనునర్థమే మనువుచే నుద్దేశింపఁబడి యుండు నని చెప్పవచ్చును. సామాన్యవ్యవహారమునందైతము "మనోదేవత కేది మాన్యముగ నుండునో దానినే చేయు" మని మనము చెప్పుచున్నారము. "మనఃపూత" శబ్దము మహారాష్ట్రభాషలో విపరీతముగ నున్నది. అనేకసమయములయందుఁ దోఁచిన ట్లుఁ జేసినవాఁడు మనఃపూతముగ సంచరించుచున్నాఁడని మహారాష్ట్రమునఁ జెప్పుచున్నారు; కాని యీశబ్దమునకు "మనస్సునకు శుద్ధ మని, లేక, పరిశుద్ధ మని తోఁచినదానినే చేయుము" అని సత్యమైనయర్థము. మనుసంహితయొక్క నాల్గవయధ్యాయమున—

"యత్కర్మ కుర్వతోఽస్య స్యాత్ పరితోషోఽన్తరాత్మనః
తత్ప్రయత్నేన కుర్వీత విపరీతం తు వర్జయేత్." (మను. ౪. ౧౬౧)

"ఏకర్మము చేయునప్పుడు మనయంతరాత్మ సంతసించునో దానినే ప్రయత్నపూర్వకముగఁ జేయవలయును; దానికి విపరీతముగ నున్నపక్షమున వదలవలయును" అని మనువే దానిని వివరించి చెప్పెను. అటులె చాతుర్వర్ణ్యధర్మము మొదలగు వ్యావహారికములయొక్క రీతుల మూలతత్త్వమును చెప్పుచు, మను యాజ్ఞవల్క్యాది స్మృతికర్తలందైతము—

"వేదః స్మృతిః సదాచారః స్వస్య చ ప్రియమాత్మనః
ఏతచ్చతుర్విధం ప్రాహుః సాక్షాద్ధర్మస్య లక్షణమ్." (మను ౨. ౧౨)

"వేదము, స్మృతి, శిష్టాచారము, మనయాత్మకు రుచించుట యనునీ నాల్గును ధర్మమునకు ముఖ్యములగు లక్షణములు"—అనియే చెప్పిరి. "తనయాత్మ కేది రుచించునో" యనఁగా: "మనస్సునకేది శుద్ధమనితోఁచునో" యనియు నర్థము. శ్రుతి, స్మృతి, సదాచారములచే నేకర్మయొక్క ధర్మాధర్మములనిర్ణయము కానేరదో దాని నిర్ణయించుటకు నాల్గవసాధనము మనఃపూతత్వ మని నిశ్చయించినటుల దీని వలన స్పష్టమగుచున్నది. మహాభారతమున నింద్రప్రహ్లాదులకు నొకటి ప్రకరణమునఁ జెప్పినసంగతి జరిగినపిదప 'శీల' లక్షణముఁ జెప్పుచు ధృతరాష్ట్రుఁడు—

"యదన్యేషాం హితం న స్యాత్ ఆత్మనః కర్మ పౌరుషమ్
అపత్రపేత వా యేన న తత్కుర్యాత్ కథంచన."

(మ. భా. శాం. ౧౨౪-౬౬.)

"మనము చేయు నేకర్మ లోకులకు హితము గాదో, లేక, దేనివిషయమై మన లో మన మెప్పుడు లజ్జపడవలసియుండునో యాకర్మ నెప్పుడును జేయరాదు"— అని చెప్పఁబడినది. 'లోకహితము గాకపోయినను' 'లజ్జ యగుచున్న'దనుపదముచే 'ఆనేకుల కేకహిత' మనునదియు, 'మనోదేవత' యనునదియు నగు నిరెండుపక్షములు నీశ్లోకముననే యొప్పుకొనఁబడినవని చదువరులకు స్పష్టముగఁ దెలియును. మనుస్మృతియందును సైతము—"ఏపనినైన చేసినప్పుడును, లేక, చేయుచున్నప్పుడును లజ్జ యగునో యది తామసము. మఱియు నేకర్మఁ జేయునప్పుడు లజ్జయుండదో, లేక, యంతరాత్మ సంతసములో నుండునో యది సాత్త్వికమనఁబడును. (మను. ౧౨. ౩౫-౩౭.)" అని యున్నది. మఱియు ధమ్మపద యనుపేరు గలబౌద్ధగ్రంథములో సైతి మీవిచారముఁ జేయఁబడియున్నది. (ధమ్మపద. ౬౭, మఱియు ౬౮ చూడుడు.) కర్మాకర్మలవిషయమైన సంశయము వచ్చినప్పుడు—

"సతాం హి సందేహపదేషు వస్తుషు ప్రమాణమంతఃకరణప్రవృత్తయః"

(శాకుం. ౧. ౨౧.)

"సత్పురుషులు సందేహస్థలములయందుఁ దమ యంతఃకరణముయొక్క సాక్ష్యమునే యంగీకరింతురు" అని మహాకవి కాళిదాసు సైతము వర్ణించుచున్నాఁడు. చిత్తవృత్తిని నిరోధించి, మనస్సు నొకవిషయముననే స్థిరముఁ జేయుటయే పాతంజలయోగముయొక్క కార్యము. మఱియు నీయోగశాస్త్రము మనదేశమున బహుకాలమునుండి ప్రచారములో నున్నది. అట్లే కర్మాకర్మల సందేహము కలిగినచో నంతఃకరణము స్వచ్ఛముగను, శాంతముగను గావించి కొని యోగ్యమని తోఁచినదానిఁ జేయవలయునను మార్గమును మనవారి కొరు తెవ్వరు నేర్పనవసరము లేదు. స్మృతిగ్రంథము లన్నిటిప్రారంభమున, స్మృతికర్తలగు ఋషులు దమచిత్తము నేకాగ్రముగఁ జేసికొనియే ధర్మాధర్మములఁ జెప్పుచున్నట్లు వర్ణింపఁబడియున్నది (మను. ౧. ౧). ఎవనియందైన నీరీతిగ మనస్సాక్షియను గైకొనుమార్గము సత్ప్రవర్తనమునకుఁ జూచుటకు మిక్కిలి సులభమై తోఁచును; కాని, 'శుద్ధమనస్సన నేమి' యనువిషయము తత్త్వజ్ఞానదృష్టితో సూక్ష్మముగ విచారించిన నీసులభమగుపక్షము తుదవఱకు నిలుచునది

కానేరవు. కావుననే కర్మయోగశాస్త్ర మను మహాప్రాసాదము ఈ స్తంభముల మీఁద మోక్షశాస్త్రకారులు నిర్మింపలేరు. ఈ తత్త్వజ్ఞాన మేది? యని యిప్పు విచారింపవలెను గాని దీనికిఁ బూర్వము పాశ్చాత్యులగు నాధిభౌతికవాదు లీయాధి భౌతికపక్షము నెటుల ఖండించిరో యావిషయము కొంచె మిప్పు విచారించె దను. కారణ మేమియనఁ: ఈవిషయమున నాధ్యాత్మిక [illegible] మార్గ ములకు కారణములు [illegible] తీరుననే యుం డుటచేఁ [illegible] నాధిభౌతిక [illegible] ములను జెప్పిన మీఁదట నాధ్యాత్మిక కారణములయొక్క మహత్త్వము, లేక, యుక్తాయుక్తములు [illegible] సులభముగఁ దెలియును.

ఆధిదైవతమార్గమువారు [illegible] [illegible] సమూహమున [illegible] యగ్ర స్థాన మిచ్చి యున్న [illegible] మను [illegible] మార్గమునఁ గర్తయొక్క [illegible] యని [illegible] చెప్పఁబడిన దో [illegible] పక్షమున [illegible] నున్నారు. కాని దీనిని [illegible] సూక్ష్మముగ విచారించిన మేఁ [illegible] ముల [illegible] యుపహాస్య మగుచో [illegible] సిద మగును. ఏవిషయము [illegible] విచారించి "యిది గ్రాహ్య మగునా? కాదా? [illegible] మగునా? [illegible] దా? చేసి నను [illegible] యము, లేక, [illegible] మగునా [illegible]" యని నిర్ణయిం చుట యనునది, ముఖ్య [illegible] మొదలగు [illegible] యములు [illegible] పోవుటచే [illegible] సిద్ధాన్తము [illegible] మను [illegible] ద్రియముగ నున్నదని యిదివరకే చెప్ప [illegible] కార్యా [illegible] ములను, లేక, ధర్మాధర్మ ములను [illegible] యని కాని చెప్పవచ్చును. ఈవిషయము [illegible] మార్గములో [illegible] చెప్పను లేని యందుల కవును విపరింపువారు లేరు. కాని, పాశ్చాత్యులగు [illegible] పక్షము దీని [illegible] పోయియున్నది. "మంచి, చెడుగు, (సత్తు, లేక, అసత్తు,) న్యాయము, లేక, యన్యాయము, ధర్మము, లేక, యధర్మము" అనువాని నిర్ణయిం చుటయు" మఱియు " [illegible] యొక పదార్థము "బయిపుగ నున్నదా! తెలిక గ నున్న దా! పచ్చగ నున్నదా! నల్లగ నున్నదా?" యనియు, లేక, [illegible] "సరియా! తప్పా" యని విచారించి నిర్ణయించుటయు" నను ఈ రెండువిషయ

ములు నత్యంతము వేర్వేఱుగ నున్నవి. రెండవదానినిర్ణయమును మనస్సు న్యాయ శాస్త్రపద్ధతిని చేయఁగలదు. మొదటిదానియం దున్నవిషయమును నిశ్చయపఱుచుటకు మనస్సు మిక్కిలి యసమర్థమగును. కావున నాకార్యమును మన మనస్సుననుండు సదసద్వివేచనశక్తియను మనశ్శక్తియే చేయుచున్నది." యని పాశ్చాత్త్యులలోని యాధిభౌతికవాదు లనుచున్నారు. "ఒక లెక్క 'సరిగానున్నదా, తప్పుగానున్నదా?' యని నిశ్చయించుటకు మన మా లెక్కలో నున్నరాశినైనను, గుణకారమునైనను బరీక్షించి చూచినపిదప మన మనస్సు స్థిరపఱచుచున్నాము. అనఁగా: ఈ విషయమును నిశ్చయించుటకంటె మున్నుగా రెండవవ్యాపారమును గాని, రెండవక్రియను గాని మనస్సు చేయవలసి యుండును." అని దానికిఁ గారణముఁ జెప్పవచ్చు; కాని మంచిచెడ్డల నిర్ణయము వట్టిది కానేరదు. ఒకఁడు చేసిన దానిని చెడ్డ దని మనకుఁ దోఁచిన వెంటనే "ఛీ వాఁడు దుర్వ్యాపారుఁడు" అని మనము నిర్ధారించుచున్నాము. అవియట్లే మన మేమియు విచారింప నక్కఱలేదు. అనఁగా: ఏమియు విచారింపక యుంటనే చేసిన నిర్ణయము, బాగుగ విచారించి చేసిన నిర్ణయము, అను నీ రెండు నొక్కటియగు మనస్సుయొక్క వ్యాపారములే యని చెప్పుటకు వీలు లేదు. దానికొఱకు సదసద్వివేచనశక్తి యనునది యొక స్వతంత్రమగు మానసికదేవత యని యొప్పుకొనవలయును. ఎల్లమనుజుల యంతఃకరణములలో శక్తి గాని, దేవత గాని యొకవిధముగనే యుండుటవలన నందఱును హత్య యనునది యొకటే తీరునఁ దప్పనితోఁచు ననవలసియు మెప్పున యుండఁగనిది కానేరదు. ఈ యాధిదైవిక యుక్తివాదమునకు నాధిభౌతికవాదులు—"ఏకాగ్రవిషయముయొక్క నిర్ణయమును మనము వేగముగఁ జేసినంతమాత్రమున ఏటికి, యేవిషయమున కర్తము మనము నిశ్చయించుచున్నామో యావిషయముకంటె వేఱుగ నున్న దేవత యనుటకు వీలులేదు. ఎట్లనఁగా: ఒకపనిని వేగిరముగనో, యాలస్యముగనో చేయుట యభ్యాసముం బట్టి యుండును. లెక్కవిషయమునే గమనింతము. వర్తకులు పుట్టి మొదలు నేర్చినదాఁక పిల్లల లెక్కలను నోటిపద్ధతినే చెప్పుచున్నారు. కావున నట్టి యుత్తమగణితముఁ జేయువాని దేహముకంటె గుణకారముఁ జేయునట్టిదేవత భిన్నము గా నేరదు. నిత్యాభ్యాసముచే నాకార్యవిషయ మంతయు భ్యాసములో నుండును. కొంచెమైనను విచారింపకయే దానిని సహజముగఁ జేయును. అట్లే బాగుగ గుఱిఁగొట్టగలవాఁడెగురుచున్న పావురమును సులభముగఁ దుపాకితోఁ గాల్చినంతమాత్రమున నా గుఱిఁ గొట్టుట యొక దేవత యని యనవు ననము. ఇంతియకాక గుఱికొట్టుట, యెగురు

మ్మన్న పక్షి వేగమును గొలుచుట, మొదలగు శాస్త్రీయోపపత్తులనవసరములని యివ్వ ర్థము. రణభూమియందు నిలువఁబడి వలుగిపల ద్వేషిని ప్రసరి పఁజే [illegible] నేని శత్రు సముదాయ [illegible] 'దివ్యోటియద' చక్రవర్తికిఁ [illegible] యునని చెప్పుచున్నారు; కాని యీ [illegible] శాస్త్రీయ [illegible] దేవ తగ నున్నదని [illegible] నితరము లనుమానించి [illegible] వాని కీ [illegible] బంధముగ [illegible] [illegible] చెప్పలేదు. [illegible] మేలుగాని, మఱియొకని బుద్ధి [illegible] [illegible]

[illegible]

చున్నాఁడు; కాని బాగుగ నాగరికత చెందిన పాశ్చాత్యుల రాష్ట్రములలో నైతము
సమీపరాష్ట్రములవారిని యుద్ధములో చంపుటయు స్వదేశభక్తి లక్షణ మని యెన్నె
దరు. సదసద్వివేచనాశక్తి రూపదేవత యొక్క నియమ మొక్కటే యగు నేని యీభేద మేల
యుండవలయును? అలవాటును బట్టి గాని దేశాచారమును బట్టి గాని సదసద్వివేచనా
శక్తిభేదము గల్గునని చెప్పుదమేని స్వయంభూత్వ నిత్యత్వములకు బాధకము.
మాటుపడమున నున్న మనుజుఁడు (నాగరుఁడు) క్రమముగ సంస్కృతుఁడు
కాఁగా వానిమనస్సును, బుద్ధియు వికసించు చుండును; ఈరీతిగఁ దెలివి వృద్ధిఁ
బొందినపిదప, మొదట మాటుపడములో నున్నప్పుడు విచారింపని విచారముల
నన్నిటిని, ఈసంస్కృతస్థితియందు (నాగరికత కలిగినపుడు) వేగముగ నిర్ణయింప
సమర్థుఁ డగును. [illegible] బుద్ధి వృద్ధిఁ బొందించుటయే నాగరికతకు
లక్షణము. నాగరికుఁడు, [illegible] మెల్లు
[illegible] దోఁచు
చున్నదో, [illegible] మెల్లమెల్లగ వృద్ధినొందు
[illegible] స్వయ
ముగ [illegible] యగునని తోఁచును.
సమీపమున, లేక, [illegible] నేత్రముల
యొక్క [illegible] పెట్టవలసివచ్చును.
ఈకార్య [illegible] జరుగుచున్నది; కాని,
[illegible] మని యందురా!
కావున మనుజుని యొక్క మనస్సు, లేక, బుద్ధి యనునది యెల్లప్పుడు నన్నివిషయముల
[illegible]
[illegible] బుద్ధిచే
[illegible] తెలివి తగ్గుగ
[illegible] వృద్ధిఁ బొందు నను
టయే [illegible] వేగ
ముగఁ జేయుట [illegible] నైతము
గమనించితి మేని మనస్సుయొక్క [illegible] సదసద్వివేచనాశక్తి
యనుభిన్నమును స్వతంత్రమును విలక్షణము నైనశక్తి యున్న దని యంగీకరిం
చుట కేమియు నావశ్యకత లేదనియు, పాశ్చాత్యాధిభౌతికవాదులచే సిద్ధాంతీకరిం
పఁబడిన మనప్రాచీన శాస్త్రకారుల యీవిషయమునందలి చివరసిద్ధాంతము నైతము

పాశ్చాత్యు లనువాధిభౌతికవాదులసిద్ధాంతమువలె నున్నది. స్పష్టము, శాంతము నగు నంతఃకరణములో నాకానాకవిషయములు విచారణ చేయవలయు ననుట వా రొప్పుకొనినదే; కాని ధర్మాధర్మముల నిర్ణయించు బుద్ధి యొకటి యనియు, తెలుపు తలంపులను నిర్ణయించు బుద్ధి యొకటి యనియు ననవసరము వారి కిష్ట మగునది కానేరదు. మన స్వదేశీయముగ నలవాటుపడి యున్నా యాయావిధముగనే మంచిచెడ్డలను నిర్ణయించును గావున మనస్సును సంస్కరించుకొనునట్లైన ప్రతి మానవుఁడును యత్నింపవలయు నని పైనెరుగువారు చెప్పుదురు; కాని, యీసంస్కార మెట్లు చేయవలయు ననువిషయమై నియమములు పైనేమి చెప్పఁబడినవి గాని, సదసద్వివేచనాశక్తి యనునది సామాన్యముగ దేనికంటె వేఱగు నొక యాశ్చర్యశక్తి యను విషయమును వారొప్పుకొనరు. మనుష్యుని జ్ఞాన మెట్లు కలుగునో యింద్రియములవ్యాపార మేవిధముగ నడచునో దానియొక్క సూక్ష్మపరీక్ష పూర్వమే చేయఁబడినది. ఈపరీక్షనే క్షేత్రక్షేత్రజ్ఞవిచార మని చెప్పుదురు. క్షేత్ర మనఁగా శరీరము; క్షేత్రజ్ఞుఁ డనఁగా నాత్మ. ఈక్షేత్రక్షేత్రజ్ఞులవిచారమే యాధ్యాత్మికవిద్యకు మూలము నైయున్నది. క్షేత్రక్షేత్రజ్ఞవిద్యాజ్ఞానము చెప్పఁగలిగినపిదప, సదసద్వివేచనాశక్తియే గాక యేయితరమనోదేవతలు నాత్మకంటె వేఱగువారు గాని, స్వతంత్రు లని కాని యనుటకు వీలులేనందున నాధిదైవతపక్ష మేల నిలువనేరదో సులభముగఁ దెలియును. కావున నే, యీస్థలమునం దా క్షేత్రక్షేత్రజ్ఞవిద్యను మనము కొంచెము విచారింతము. భగవద్గీతలలో నున్న యనేకము లగు సిద్ధాంతములయొక్క నిర్ణయమునకు నీతిశాస్త్రములమూలమునకుఁ జదువరులకు స్పష్టముగఁ దెలియఁగలదు. మనుష్యునియొక్క దేహ (పిండము, క్షేత్రము, లేక, శరీరము) మన కొక గొప్పకార్ఖానము (ఫ్యాక్టరి)గ నున్నదని చెప్పవచ్చును. ఈకార్ఖానములో నెట్లు వెలుపల నుండు పదార్థములను లోపలికిఁ దీసికొందురో, యెట్లు తీసికొనినపదార్థములను పరీక్షించి వ్యవస్థ చేసి పిదప కర్మాగారోపయోగమునకుఁ దగుపదార్థ మెద్దియో తగని దెద్దియో నిశ్చయించిపిమ్మట, వెలుపలనుండి లోపలికి వచ్చిన యసంస్కృతపదార్థముచే నూతనపదార్థమును నిర్మించి యెట్లు వెలుపలికిఁ బంపుదురో, యటులనే మనుజశరీరమునందుఁ బ్రతిక్షణమునందు ననేకవ్యాపారములు జరుగుచున్నవి. సృష్టిలో నుండు పాంచభౌతికపదార్థములయొక్క జ్ఞానము మనుజునకుఁ గలుగుటకు నింద్రియములె ప్రథమసాధనములుగ నున్నవి. జగత్తునం దున్న పదార్థములయొక్క సత్యస్వరూపము, లేక, మూలస్వరూప మేదియో యది యింద్రియములద్వారా తెలిసికొనుట కెవ్వరికిని సాధ్యము కానేరదు, మన

యింద్రియముల కాపదార్థము లెట్టుల గన్పట్టుచున్నవో యట్లే యవి యున్న వని యాధిభౌతికవాదు లనుకొనుచున్నారు; కాని [illegible] కైన [illegible] కొంత యింద్రియము పుట్టనేని [illegible] సృష్టియం దున్నపదార్థములగుణధర్మము లప్పు డున్నదానికంటె వేఱుగ నుండు నని చెప్ప నక్కఱ లేదు. మనుజుని యింద్రియములు రెండు విధములు గలవై యున్నవి. మొదటివి కర్మేంద్రియములు; రెండవవి జ్ఞానేంద్రియములు. హస్తములు, పాదములు, వాక్కు, గుదము, ఉపస్థ యనునవియైదు కర్మేంద్రియములు. మనము మనశరీరముచేఁ జేయు వ్యాపారము లన్నియు నీకర్మేంద్రియముల మూలముననే చేయుచున్నాము. మఱి [illegible]యును, ముక్కు, కన్నులు, చెవులు, నాలుక, చర్మము ననునైదును జ్ఞానేంద్రియములు. నేత్రములతో రూపమును, నాలుకచే రసమును, చెవులచే శబ్దమును, ముక్కుతో వాసనను, చర్మముచే స్పర్శను తెలిసికొనుచున్నాము. [illegible] పదార్థమును [illegible] దాని యొక్క [illegible], [illegible], [illegible], [illegible], స్పర్శము [illegible] వేఱుగ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జ్ఞానేంద్రియములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జ్ఞానేంద్రియములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కర్మేంద్రియములు [illegible] [illegible] పదార్థములను [illegible] [illegible] [illegible] బడి, [illegible] [illegible] [illegible] పదార్థరూపము [illegible] [illegible] పదార్థము [illegible] [illegible] ధర్మముయొక్క [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జ్ఞానేంద్రియవ్యాపారములు [illegible] [illegible] మన్నవి. జ్ఞానేంద్రియము [illegible] వ్యాపారము [illegible] [illegible] మూలమున [illegible] [illegible] పదార్థములు [illegible]; కాని జ్ఞానేంద్రియములు [illegible] వ్యాపారములయొక్క [illegible] జ్ఞానేంద్రియముల [illegible]

దున జ్ఞానేంద్రియములు జ్ఞాత లని వచించుటకు సాధ్యము కానేరదు. కావున నవి బాహ్యపదార్థములను లోనికి గైకొనిపోవు ద్వారములు మాత్రమే యని చెప్పఁబడినవి. ఈద్వారములలోనుండి పదార్థము లోపలికిఁబోయిన పిమ్మట దానికి ముందు వ్యవస్థ కల్పించుటపని మనస్సుదై యున్నది. ఉదాహరణమేమనగా: రెండుజాము లయినప్పుడు ౧౨ గంటలు కొట్టినప్పుడు గంట కన్ని కొట్టఁబడిన వను విషయము కర్ణము గ్రహింపలేదు. ఒక్కొక్క శబ్దము వేర్వేరుగ వినఁబడుటతో యాయా విధముగ వాయువుయొక్క కంపనలు మన చెవికిఁ దగులుటచే వాయుతరంగములగుండ ప్రత్యేకముగ నొక్కొక్కదానియొక్క వేర్వేరుగ సంస్కారములు మొదట మనసునఁ గలుగఁగా వానినన్నిటిని మొత్తముచేసి యన్ని గంటలు కొట్టినారని నిశ్చయించుటపని మనస్సు స్వయముగఁ జేయుచున్నది. జ్ఞానేంద్రియములు పశువులకున్నవి. గడియారమునందుండి యొక్కొక్క శబ్దములు చెవులకు వినఁబడును, ఒక్కొక్క శబ్దముయొక్కయు సంస్కారము వాని శ్రోత్రములనుండి మనస్సునకుఁ జేరును; గాని యా మన స్సన్నింటిని మొత్తముఁ జేసి ౧౨ గంటలాయెనని [illegible] కాలేదు. ఈవిషయమునే శాస్త్రీయపరిభాషయందు చెప్పవలసివచ్చినచో పశువులకు జ్ఞానేంద్రియ సంస్కారములకు వ్యవస్థచేయు జ్ఞానము కలుగదు, అనగా వాని మనస్సు [illegible] తెలిసి చెప్పవలెను. గీతయందు—"ఇంద్రియాణి పరాణ్యాహు రింద్రియేభ్యః పరం మనః." "ఇంద్రియములు బాహ్యపదార్థములకంటె శ్రేష్ఠములు. ఇంద్రియములకంటె మనస్సు శ్రేష్ఠము." (గీ. ౩. ౪౨.) అని చెప్పఁబడినదానికి పైన నిచ్చిన భావార్థము. 'మనస్సు స్థిరముగ లేనియెడల నేత్రములు తెఱచుకొని యున్నను కనఁబడదు, చెవులు తెఱచుకొని యున్నను వినఁబడ'దనువిషయము చెప్పఁబడియే యున్నది. ఈ యింద్రియములగుండ బాహ్యపదార్థములను దేహములోనికి మార్గములవలె మనస్సునకు ప్రవేశకుఁడు (గుమస్తా) ప్రవేశపెట్టి యుంచెడి కార్యకర్తయును (సరిసమాన) విచారించుచున్నాఁడని తాత్పర్యము. ఈవిచారము నెట్టు లనగా నానిష్టము, యుక్తదనుక లేనిది సామాన్యముగ మనస్సు చెప్పుచున్నదో, దాని నిశ్చయము [illegible] ములుగ నిర్ణయించవలసియున్నదో, యొక మనస్సునకే యుక్తాయుక్త భేదానుసారముగ చేయువాఁడను నిర్ణయించవలసియున్నదో, యావిషయము చెప్పకుండ నుండఁజాలదు.

జ్ఞానేంద్రియములగు ఏ మనస్సునకుఁ గలిగిన సంస్కారము లన్నిటిని ఏకత్రముచేసి, వానిని నిశ్చయముగ విచారించి (పరీక్షించి) వానిలో "మంచి చెడు

కొనుటేది? గ్రహింపఁదగిన దేది? విడువఁదగిన దేది? లాభమును గలుగఁజేయున
దేది? నష్టమును గలిగించున దేది?'' యనువాని ముందు నిర్ణయింపవలయును. ఇది
నిర్ణయించిన మీఁదట, ముందు దీనిలో నే విషయము మంచిదియో, లాభదాయకమో,
యోగ్యమో, కర్తవ్యమో యగునో, దానినే చేయుటకు మనము ప్రవర్తింతుము. అని
సామాన్యవ్యవహారములో నే యున్నది. ఉదాహరణము:— మన మొకయుద్యాన
వనములోనికి పోయిన మీఁదట నేత్రము శ్రోత్రము నాసాజ్ఞానేంద్రియములచేఁ బూల
తోఁటయందలి వృక్షములలోని పుష్పములయొక్క సంస్కారము మనమనస్సు
నకుఁ గలుగును. కాని "యీపుష్పములలో నేపుష్పములవాసన మంచిది? యేది
చెడుది?" అనుజ్ఞానము మనయాత్మకుఁ గలిగినఁ గాని యేపుష్పము నైనను బుచ్చు
కొందమను కోరిక మనస్సునకుఁ బుట్టదు. వానిఁ దెచ్చుకొనవలయు నని ప్ర
యత్నము నైనను చేయము. కావున (౧) జ్ఞానేంద్రియములచే బాహ్యపదార్థజ్ఞా
నము కలిగి సంస్కారసామగ్రియు (అనఁగా: సంస్కారములు) కొఱకు నిశ్చితమగు నొక
పట్టిక సిద్ధము కావలె నటు, (౨) ఆసంస్కారము లైనపిదప వానిమంచిచెడుగులయొక్క
సారాసారముల విచారించి యేవిషయము గ్రహింపఁదగినది, యేది గ్రహింపఁ
దగినది కాదు, అని నిశ్చయించుట, (౩) ఈ నిశ్చయమైనపిదప గ్రాహ్యవస్తువును
గ్రహించుటకును, అగ్రాహ్యవస్తువును త్యజించుటకును కోరిక గలిగి తదనుసార
ముగఁ బ్రవర్తించుట, అని మొత్తముపై మనోవ్యాపారములు మూఁడువిధములుగ
విభజింపఁబడుచున్నవి. ఇట్లు ప్రవృత్తి కలుగుట కీమూఁడుక్రియలలో నేమి
గు నిశ్చయము లేదు. ఏకదా యొకవిధముగనే యొకదాని వెంబడి మఱియొకటి
యుండవలయు నని నియమము లేదు. పూర్వమున పైనను జూపఁబడిన
యొకవిషయము కాలముచే నీ కోరిక యుండును. అయిన నంతమాత్రముచే నీ
మూఁడుక్రియలలో నేదియైనను కలదనిమాత్రము చెప్పుటకు సాధ్యము కాదు.
న్యాయస్థాన మొక్కటి గైకొనుము, దానియందు మొదట నుభయపక్షములవారు
గాని, లేక, వారిప్రతినిధులు గాని, తమతమపక్షమును న్యాయాధీశుని యెదుట
పటికారూపముగ నుంచినపిదప, ఉభయపక్షములను బూర్తిగ విచారించి న్యాయా
ధీశుఁడు తాను నిర్ణయించుచున్నాఁడు. న్యాయాధీశునిచేఁ జేయఁబడిననిర్ణయము
నిస్సంశయముగ వారిరువురు (అమలు) లోనికిఁ దెచ్చును. ఇది సామాన్యముగ
న్యాయస్థానములలో జరుగు కార్యవిభాగము. ఇటులే యింతియేల సామాన్య
ముగ గుమాస్తా యనిచెప్పఁబడిన మనస్సుయొక్క వ్యాపారములలో నైతము కార్య
విభాగ ముండును. వానిలో నెదుట నున్నవిషయములో సారాసారవివేచన చేసి,

కేవలవిషయమైన "ఇటులే యున్నది(ఏవమేవ). మఱియొకవిధముగ లేదు(నాన్యథా)" అని నిశ్చయించుట యను వ్యవసాయాత్మకము కార్యము కేవలము 'బుద్ధి' యను నింద్రియమునకే సంబంధించినది కావున వెనుకఁ జెప్పినమనోవ్యాపారములయన్నిటిలో ని సారాసారవివేచనాశక్తిని విడఁదీసినపిదప మిగిలినవ్యాపారము లన్నియు నే యింద్రియమునకే చెందునో దానికి మాత్రమే 'మనస్సు' అని పేరిడుట వేదాంత సాంఖ్యము లనెడుశాస్త్రములలో నభిమతమై యున్నది. (సాం. కా. ౨౩; ౨౭) ఈ (చిన్నదియగు) మనస్సే వ్యాయామాదికమై [illegible] కావున [illegible] (ఇది సంకల్పము), లేక, దీనికి విపరీతముగ [illegible] (వికల్పము), మొదలగు కల్పనలను బుద్ధియొదుట నిర్ణయమునకై ప్రదర్శించుచున్నది. కావున దీని 'సంకల్పవికల్పాత్మకము (అనఁగా: [illegible] యింద్రియము) మాత్రమే' అని చెప్పఁబడినది. 'సంకల్ప'శబ్దము [illegible] ప్రయోగింపఁబడుచున్నది. (ఛాందోగ్య. ౭. ౪. ౧. చూడుము). కాని యీమనస్సునకుఁ జెప్పినలక్షణము [illegible], సంకల్పశబ్దము [illegible] యొక [illegible] యని, తోఁచుట, [illegible], [illegible], [illegible], [illegible], [illegible], నిశ్చయించుట, [illegible], [illegible], మొదలగువ్యాపారముల [illegible] ప్రయోగింపఁబడినది; కాని, [illegible] కల్పన బుద్ధికి [illegible] వ్యాపారముమాత్రము [illegible] మనస్సు చేయుచున్నది [illegible] బుద్ధి [illegible] ముగ [illegible] యములు [illegible] (అనఁగా: [illegible]) [illegible] 'నా[illegible]' యొక్క [illegible] మనస్సే [illegible]. [illegible] మనస్సును మఱియొకవిధముగ [illegible]వ్యాఖ్యానము చేయవచ్చును. బుద్ధిచేఁ జేయఁబడిన నిర్ణయము [illegible] తీసికొని [illegible] వలయును. [illegible] మనస్సు [illegible] దని చెప్ప వచ్చును. [illegible] "వ్యాకరణము [illegible]చేయుట" అని [illegible] గలదు. [illegible] మిగిలినకార్యము లన్నియు బుద్ధిచేఁ జేయఁబడినవి. [illegible]ల యొక్క [illegible] విచారించునది మనస్సుకాదు. [illegible] విచారించి యీవస్తు [illegible] విధముగ నున్నది యను మొదలగువాని నిశ్చయించుటయు, [illegible] కార్యకారణముల నాలోచించి యొకనిశ్చయము [illegible] కార్యాకార్యనిర్ణయము నైనను చేయుటయు, అను నివ్యాపారము లన్నియు బుద్ధి చేయునవిగ నే యున్నవి. సంస్కృతమున

ఈ వ్యాపారమునకు 'వ్యవసాయ'మని, లేక, 'అధ్యవసాయ'మని చెప్పుదురు. కావున ఈ రెండు శబ్దముల నుపయోగించి బుద్ధియొక్కయు, (కనిష్ఠ మగు) మనస్సుయొక్కయు మధ్యమున నున్న భేదమును చూపుటకై—

"వ్యవసాయాత్మికా బుద్ధిః మనో వ్యాకరణాత్మకమ్."

(మ. భా. శాం. ౨౫౧. ౧౧)

"బుద్ధి (యను నింద్రియము) వ్యవసాయమును జేయునది (అనగా: సారాసారములను విచారించి నిశ్చయమును జేయును). మనస్సు (కనిష్ఠమయినది) వ్యాకరణము (అనగా: విస్తారము, లేక, ఇతర వ్యవస్థను కల్పించు-ప్రవర్తక మగు నింద్రియము) అయి యున్నది. (అనగా: బుద్ధి వ్యవసాయాత్మికగను, మనస్సు వ్యాకరణాత్మకముగను నున్నది)" అని మహాభారతమున వ్యాఖ్యానము మహాభారతములో జేయబడి యున్నది. భగవద్గీతలో గూడను "వ్యవసాయాత్మికా బుద్ధిః" యనియే యున్నది (గీ. ౨. ౪౪). అట్లుననే బుద్ధి యనగ సారాసారవివేకమును జేసి నిశ్చయించు నింద్రియ మని యున్నది. బుద్ధి యనగా [illegible]. ఏ వస్తువు మనయొద్దకు వచ్చునో, లేక, యెవరైనను జెప్పునో, దానిని [illegible] యనునదియే బుద్ధియొక్క పని. దానికి మంచియొక్క యైనను, చెడ్డ దైనను లేదు (మ. భా. వన. ౧౮౧. ౨౬.) సంకల్పము, వాసన, ఇచ్ఛ, స్మృతి, ధృతి, శ్రద్ధ, ఉత్సాహము, కారుణ్యము, ప్రేమ, దయ, కృతజ్ఞత, కామము, లజ్జ, ఆనందము, భీతి, రాగము, సంగము, ద్వేషము, లోభము, మదము, మాత్సర్యము, క్రోధము మొదలగునవి యన్నియు మనస్సుయొక్క గుణములు (బృ. ౧. ౫. ౩. మైత్ర్యు. ౬. ౩౦) కావున ఈమనోవృత్తి [illegible] కోరికతో దానిని [illegible] జేయుట [illegible] ప్రవృత్తి కలుగును. ఉదాహరణము:—మనుష్యుడు [illegible] ము, దరిద్రులని [illegible] బూరముగ [illegible] కూడినను, తనమనస్సులో నున్న కారుణ్యవృత్తి [illegible] పోయె నేని, యాదరిద్రునకు సాయము [illegible] యెప్పుడు [illegible]. [illegible] యని యిచ్ఛ గుండినను ధైర్యము లేనిచో [illegible]. మనస్సు చేయ నిశ్చయించు దాని [illegible] మాత్రమే బుద్ధి చెప్పును; కాని యిచ్ఛ, ధైర్యము మొదలగుగుణములు బుద్ధిధర్మములు కానేరవు. బుద్ధి స్వయముగ (అనగా: మనస్సుయొక్క సాయము లేకయే) యెప్పుడు నింద్రియములను ప్రేరణ చేయ నేరదు. విరుద్ధముగ క్రోధాదులవశ మగుమనస్సు స్వయముగ నింద్రియ

ములను ప్రేరణఁ జేసినను, బుద్ధియొక్క సారాసారవిచారము లేక కేవలము నో స్వాత్త్విప్రేరణమాత్రమున సంకల్పించుకర్మ శుద్ధవృష్టితో విచారించిన నిర్దోషముగనే యుండు నని నియమ ముండెను. ఉదాహరణము—బుద్ధి నుపయోగింపక కారు ణ్యవృత్తిమాత్రముతో నేని దానముఁ జేసిన నది యపాత్రదానమై దాని దుష్పరి ణామముగూడ ననుభవింతుము. సారాంశ మేమి యనఁగా—బుద్ధియొక్క సాహాయ్య ము లేనియెడల మనోవృత్తి ప్రవర్తించుట సరిగా నుండదు. కావున మానవునకు శుద్ధకర్మ సంఘటిల్లవలయునన్నను బుద్ధి శుద్ధముగను (అనఁగా: మంచిచెడుగులను దప్పులేక నిర్ణయించునదిగ), మనస్సు బుద్ధ్యనుకూలమై నడచునదిగను, ఇంద్రియములు మనో ధీనములుగను నుండవలయును. ఇటుల వానికిఁ బరస్పరసంబంధ ముండవలయును. బుద్ధిమనశ్శబ్దములే కాక యంతఃకరణచిత్తము లనుశబ్దములు కూడను ప్రచారమున నున్నవి. కీని లోనంతఃకరణశబ్దమునకు "లోపలనుండు కరణము, అనఁగా: ఇంద్రియ ము" అని ధాత్వర్థ మగుటచే, దానిలో సామాన్యముగ మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము మొదలగునవన్నియుఁ జేరును. మనస్సుతోఁ జేయు బాహ్యవిషయగ్రహ ణము (అనఁగా: చింతనము) చేయుటయు మనేనివ్యాపారము చిత్తమగును. (మ.భా. శాం. ౨౪౮. ౧౨) కాని సామాన్యముగ వీశబ్దము లన్నియు సమానార్థకములుగనే ప్రయోగించుటచే ననేకసమయములందు దేనియర్థ మెక్కడ నిశ్చితముగా తెలిసికొన లేక సందేహపడుచున్నారు. ఈసందేహము నంతఁగూడ దనియే యీశబ్దముల నన్ని టిని విడచి శాస్త్రీయపరిభాషలో, "మనోబుద్ధి" శబ్దములే భిన్నభిన్న మగునిశ్చి తార్థముల నుపయోగింపఁబడుచున్నవి. మనోబుద్ధుల నిటులవలె నిశ్చితపరచిన పిదప వ్యాయామఫలముఁ బోనుసంబంధము గనఁబడెను. బుద్ధి మనస్సుకంటె శ్రేష్ఠ మగుటచే, బుద్ధికి మనస్సు గుమాస్తాయగును. "మనసస్తు పరా బుద్ధిః" "మనస్సుకంటె బుద్ధి శ్రేష్ఠ మైనది, లేక, పరము నున్నది." (గీ. ౩. ౪౨) అను భగవద్వాక్యప్రభావము నిదియే. అయినను వనికిఁ జెప్పిన ట్టీగుమాస్తా గుణము రెండువిధము లగుపనులు చేయ వలసివచ్చును. (౧) వెలుపల నుండి (అనఁగా: జ్ఞానేంద్రియములద్వారా) లోపలికిఁ బ్రవేశించినవానిసంస్కారములను వ్యవస్థము జేసి బుద్ధి కెదురుగా నిసంస్కారము లను నిశ్చయార్థమై యుంచుటయు, (౨) బుద్ధిచే నిశ్చయింపఁబడిన పిమ్మట బుద్ధి యొక్క యాజ్ఞను గర్మేంద్రియముల కిచ్చి దానిమూలమున బుద్ధియందలియుద్దేశము సిద్ధించుటకు నావశ్యక మగుబాహ్యక్రియలను జేయించుటయు, నిట్లు దుకాణము పెట్టుటకొఱకు మొదట కొనుట, పిదపఁ గూర్చుండి యమ్ముటయు ననురెండుపనుల

ననేకసమయములం దొక్కఁడే గుమాస్తా చేయుచుండునట్టుల మనస్సుయొక్క స్థితియైయున్నది. ఇందలి తాత్పర్య మే మన:—మన మొక స్నేహితుని జూచితి మేని యప్పు డతనిని బిలువ నిచ్ఛ కలిగి 'ఓరీ' యనిపిలుతుము. అప్పు డంతఃకరణమున కెన్ని వ్యాపారములు గలుగునో చూతుము. తొలుత నేత్రములచే (అనఁగా: జ్ఞానేంద్రియములచే) మనమిత్రుఁడు సమీపమున నున్నాఁ డనుసంస్కారము మనోమూలమున బుద్ధికిఁ జేరఁగ దన్మూలమున నాపదార్థజ్ఞాన మాత్మకుఁ గలుగును. ఇంతటితో మొదటిపని (అనఁగా: జ్ఞానము పుట్టుట యను క్రియ) సమాప్త మయినది. పిమ్మట వాని తప్పక పిలువవలయునని యాత్మ బుద్ధిద్వారా నిశ్చయించును. బుద్ధియొక్క యీ నిశ్చయములను వ్యాపారములలోనికిఁ గొనిపోవుటకై మనస్సునకు మాటలాడవలయునని కోరిక కలుగుటచే మనస్సు కర్మేంద్రియములద్వారా 'ఓరీ' యని పలుకరించు చున్నది. పాణినీయశిక్షాగ్రంథమున, శబ్దోచ్చారణక్రియ యీరీతిఁగనే వర్ణింపఁబడియున్నది—

"ఆత్మా బుద్ధ్యా సమేత్యార్థాన్ మనో యుఙ్క్తే వివక్షయా
మనః కాయాగ్నిమాహన్తి స ప్రేరయతి మారుతమ్.
మారుతస్తూరసి చరన్ మన్ద్రం జనయతి స్వరమ్."

"ఆత్మ మొదట బుద్ధిద్వారా సకలవిషయములను గ్రహించుటచే మనస్సున మాటలాడవలయునను కోరిక పుట్టును. మనోమూలమునఁ గాయాగ్ని (జాఠరాగ్ని) వచ్చును. ఆకాయాగ్ని వాయువును బ్రేరణఁ జేయును. పిదప నీవాయువు హృదయమునందుఁ బ్రవేశించి మంద్రస్వరమును బుట్టించును." ఈస్వరమే ముందుపఁగ కంఠతాల్వాది స్థానములనుండి వెలువడును. పై శ్లోకములోని చివరి పాదములు రెండును మైత్ర్యుపనిషత్తులో సైతము కానఁబడుచున్నవి. (మైత్ర్యు. ౭. ౧౧.) అందువలన నీశ్లోకభాగము, లేక, శ్లోకమే పాణినికంటెఁ బ్రాచీనమైనదని తోఁచుచున్నది.* కాయాగ్నినే యాధునికశారీరశాస్త్రమునందు మజ్జాతంతువు లని యందు మున్నాము. కాని యీవ్యాపారములయొక్క జ్ఞానమును లోనికిఁ గొనిపోవు నదియు, బుద్ధియొక్క యాజ్ఞను మనస్సుద్వారా కర్మేంద్రియ

* మైత్ర్యుపనిషత్తు పాణినికంటెఁ బ్రాచీనమని 'మాక్సుమిల్లరు' అను పండితుఁడు వ్రాసియున్నాఁడు. Sacred Books of the East Series, Vol. XV. pp. 47-51. దీనిగుఱించిన యాధునికవిచారము పరిశిష్టప్రకరణమునఁ జూడఁ గావలెను.

మూలకు (గొలియ (జేయునవియు నగుమజ్జాతంతువులు వేర్వేఱుగ నున్నవి. కావుననే మనస్సులు పైతము రెండని యనవలయు నని పాశ్చాత్యు లగుశారీరశాస్త్రజ్ఞులు నుడువు చున్నారు. మనశాస్త్రకారులు మనస్సులు రెండని యు గీకరింపక, మనో బుద్ధులను విభజించి మన స్సొకయాత్మకముగ నున్న దని మాత్రమే (అనఁగ: అది కర్మేంద్రియ విషయములవిషయమై కర్మేంద్రియానుసారముగను, జ్ఞానేంద్రియ విషయముల విషయమై జ్ఞానేంద్రియానుసారముగను [illegible] నని మాత్రమే) చెప్పిరి కాని [illegible] తాత్పర్యము [illegible]. [illegible] శాస్త్రకారుల యభిప్రాయము [illegible], మనస్సు [illegible] జ్ఞానేంద్రియములవిషయమై [illegible] (అనఁగ [illegible]) [illegible] [illegible]

[illegible]

యుక్తము కానేరదు; కాని బుద్ధిశబ్దముయొక్క శాస్త్రీయ మగు విచారణ చేయక మునుపటినుండియును, బుద్ధియను నొకశబ్దము నే, (౧) సారాసారవివేచనఁ జేయునింద్రియము, (౨) ఆ యింద్రియవ్యాపారమూలమునఁ బిదప మానవునిమనస్సునందుఁ గలుగువాసన, లేక, ఇచ్ఛ, అను రెండర్థములయందు సామాన్యముగ లోకు లుపయోగించుచు నేయున్నారు. కాన మామిడియొక్క భేదమును జూపింపవలెనన్నచో నేని, పాలుతి చెట్టని యూహతోనైనను, లేక, పండని యూహతో నైనను 'మామిడి'యను శబ్దమును వాడినట్లు, 'బుద్ధి' శబ్దముయొక్క రెండర్థములయందలి భేదమును తెలియఁ జేయవలెనన్నచో [illegible] శాస్త్రీయ బుద్ధి [illegible] వ్యవసాయాత్మిక యని [illegible] 'వాసన'యు, 'బుద్ధిమాత్రమే' యని యొకను, స్పష్టముగఁ జెప్పవలె [illegible] 'వాసనాత్మిక బుద్ధి' యని యొకను జెప్పుచున్నారు. గీతలయందు 'బుద్ధి' శబ్దము [illegible] (గీ. ౨. [illegible]); [illegible]

[illegible]

* [illegible] Pure Reason అనియు, [illegible] Practical Reason, [illegible]

రములను రెండు స్వాతంత్ర్య గ్రంథములందు విశేషనఁ జేసెను. [illegible]ముగ విచారించిన, వ్యవసాయాత్మకబుద్ధిని స్థిర [illegible] చేయవలసినది యము పాతంజలయోగశాస్త్రమున నుండవలయును గాని, కర్మయోగశాస్త్రమున నుండవలసినపని లేదు. అయినను కర్మ అను విచారించుచు, కర్మలయొక్క పరిణామము చూచుటకు [illegible] వానికర్మలఁ జేయుం చువాసన (అనఁగా: వాసనాత్మకబుద్ధి)యెటు లున్నదో [illegible] చూడవలయు నని గీతలలో సిద్ధాంతీకరింపఁబడెను. (గీ. ౨. ౪౯); ఇదను[illegible]ముగనే వాసనలను విచారించితిమేని, [illegible]వాసనాత్మకబుద్ధి స్థిరముగను శుద్ధముగను [illegible] లేదో, వారి మనస్సునందు [illegible] [illegible] [illegible] నుండి యీవాసన లెప్పుడును శుద్ధములుగ నైనను పవిత్రములుగ నైన[illegible] నిశ్చయము లేదనియుఁ గాన్పించును (గీ. ౨. ౪౧). వాసనయు శుద్ధము కానియెడలఁ బిదప శుద్ధ మగుకర్మ మాత్రము [illegible] కావున కర్మయోగశాస్త్రమున నైనను "వ్యవసాయాత్మకబుద్ధి [illegible] ముగ [illegible] సాధనము [illegible] గాని, [illegible] యములు [illegible]" యని విస్తారముగ విచారించవలసిన [illegible] కలుగును. ఇందుకొఱకే [illegible] గీతలలో [illegible] [illegible] శుద్ధముగఁ జేయుట కొఱకు సాధన [illegible] పాతంజలయోగము విశేషనఁ జేయఁబడెను; కాని [illegible] [illegible] ప్రతిపాద్యముగ నున్న [illegible] [illegible] [illegible] గీతాశాస్త్రమున [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వలనఁ [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] వ్యాపారము [illegible] [illegible] మున్నదో [illegible], "[illegible] యొక్క కార్యము లెవ్వి! బుద్ధి [illegible] [illegible]" యనుట [illegible]. మనస్సును, వ్యవసాయాత్మకబుద్ధిని, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యగునో చూతము. [illegible] [illegible] [illegible] [illegible] యొక్క కార్యమగుటచేఁ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విచారించి నిర్ణయించు [illegible] యొక్క [illegible] [illegible] [illegible] తేలుగ నవకాశ ముండనేరదు. విషయముయొక్క సారాసారవివేకము నైనను జేసి నిర్ణయించి చెప్పవలసినవిషయము లనేకము లుండవచ్చును. వ్యాపారము,

యుద్ధము, దండనీతి, శిల్పశాస్త్రము, వర్తకము, కృషి మొదలగువాని ప్రతిప్రసంగమునందును సారాసారవివేకము నేర్పఱుపవలసివచ్చును. అంతమాత్రముచే దీని యందున్న వ్యవసాయాత్మిక యగుబుద్ధి భిన్నము కానేరదు. సారాసారవివేక మను పని యెల్లెడలఁ జూచిన నొక్కటిగనే యున్నది. కావున నావివేకము లేక నిర్ణయించుబుద్ధియు నొకటిగనే యుండవలయును. మనస్సు ననుసరించి బుద్ధియు శారీరధర్మము నగుటచేఁ బూర్వకర్మానుసారముగఁ బెక్కుతరములనుండి వచ్చుచున్న సంస్కారములచే నైనను, శిక్షణము మొదలగు నితరకారణములచే నైనను, బుద్ధి కొంచెము హెచ్చుతగ్గుగ సాత్త్వికముగ నైనను, రాజసముగ నైనను, తామసముగ నైన నుండవచ్చును. కావున నే యొకనిబుద్ధికి తోఁచునట్టివిషయము మఱియొకనిబుద్ధికిఁ దోఁపదు. కాని యీ మాత్రముచే బుద్ధీంద్రియము సదా వేఱుగనే యున్నదని చెప్పఁగూడదు. ఉదాహరణమునకు నేత్రమును జూతము. కొందఱకు మెల్లకన్ను లుండును. మఱికొందఱకు [illegible] కన్ను లుండును. కొందఱకు గ్రుడ్డి పువ్వు, కొందఱకు రేఁచీకటియు, [illegible] నుండును. ఇట్లున్నను నేత్రము నను నింద్రియ మొక్కటి కాక యనేకము లున్నవని మనము చెప్పుదుమా? బుద్ధియు నిట్లే యొక్కటియే యున్నది గాని యనేకములు లేవు. ఏబుద్ధి బియ్యమును గోధుమలను వేఱుగఁ దెలిసికొనుచున్నదో, యదియే రాతిని వజ్రమును వేర్వేఱని తెలిసికొనును. అదియే, తెలుపు నలుపు తీపు చేఁదును వేర్వేఱని యెఱుంగును. అదే యెక్కడ భయపడవలయునో, యెక్కడ నక్కఱ లేదో, స్వార్థ మేదియో, పరార్థ మేదియో, లాభ మెద్దియో, నష్ట మెద్దియో, యేది ధర్మమో, యేది యధర్మమో, చేయఁదగిన దెద్దియో, చేయఁదగని దెద్దియో, యను నీయన్ని విషయములయందలి తారతమ్యమును విచారించి తుదకు నిర్ణయించుచున్నది. సామాన్యవ్యవహారములో దానిని మనోదేవత యని యంతయు వేఱుగఁ జెప్పినను, తత్త్వజ్ఞానము ద్వారా దానిని విచారించిన నదియే వ్యవసాయాత్మికబుద్ధి యగును. ఈయభిప్రాయము నే మనస్సునం దుంచుకొని గీతలయొక్క పదునెనిమిది యవ అధ్యాయములో నొకబుద్ధినే సాత్త్వికమనియు, రాజసమనియు, తామసమనియుఁ ద్రివిధముగ విభజించి.—

"ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే
బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధిః సా పార్థ సాత్త్వికీ." (గీ. ౧౮. 30)

"ఏపనిని చేయవలయునో, దేనినిఁ జేయ నక్కఱ యుండదో, యేది చేయుటకు యోగ్యమో, యేది చేయుటకు యోగ్యము కానేరదో, దేనికి భయపడవల

యైనదో, దేనికి నక్కఱ లేదో, దేనియందు బంధమున్నదో, దేనియందు మోక్షమున్నదో, యెఱుంగఁగలబుద్ధి సాత్త్వికముగు మన్నది." అని నుడివినపిదప—

"యయా ధర్మమధర్మం చ కార్యం చాకార్యమేవ చ
అయథావత్ప్రజానాతి బుద్ధిః సా పార్థ రాజసీ." (గీ. ౧౮. ౩౧)

"ధర్మాధర్మములయొక్కయైన, కార్యాకార్యములయొక్కయైన, యథార్థనిర్ణయమును సరిగఁ జేయలేని (అనఁగా. పొరపడు) బుద్ధి రాజసము." అనియుఁ దుదకు—

"అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా
సర్వార్థాన్ విపరీతాంశ్చ బుద్ధిః సా పార్థ తామసీ." (గీ. ౧౮. ౩౨)

"అధర్మమునే ధర్మమని తలఁచునది గాని, లేక, సర్వవిషయములను విపరీతముగ (అనఁగా: తలక్రిందై) నిర్ణయించునది గాని యగుబుద్ధి తామసము" అని యర్జునునకు భగవంతుఁడు చెప్పెను. ఈవివేచనవలన మంచిచెడుగులను మాత్రమే వివేచించు సదసద్వివేకమను స్వతంత్రమగు నొకదేవత కలదని గీత యొప్పుకొన్నదని స్పష్టమగుచున్నది. ఎప్పుడును మంచిదానినే గ్రహించునది యుండవలెనే యుండునదని కేవలార్థము కానేరదు; కాని బుద్ధియొక్క స్థితియే యగుటచే మంచివస్తువులను వివేచించుట యను విశాలమైనధర్మ మంతయు నదే పూర్వసంస్కారములచేఁ గాని, యభ్యాసముచేఁ గాని, యింద్రియనిగ్రహముచేఁ గాని, లేక, ఆహారాదుల వలనఁ గాని కలుగును. ఈపూర్వసంస్కారములు మొదలగు కారణములు లేనప్పుడా బుద్ధియే యొక కార్యాకార్యనిర్ణయమునందే కాక యితరవిషయములందు సైతము రాజసము గాని, లేక, తామసము గాని కావచ్చునని మనకుఁ జెప్పిన శ్లోకముయొక్క భావార్థము. "కాలమునను, దేశమునను వేర్వేఱుదేశస్థు లగుమనుష్యులకు, బుద్ధియందు భేద మేలయుండును?" అను ప్రశ్నకు సిద్ధాంతముచే సమాధానము దొరకునట్లు, సదసద్వివేచనాశక్తిని స్వతంత్రదేవతగ నంగీకరించినయెడలఁ గుదరదు. తనబుద్ధిని సాత్త్వికముగఁ జేసికొనుటయే ప్రతిమనుష్యుఁడును జేయఁదగిన పని. ఇంద్రియనిగ్రహము లేక యిట్లుఁ జేయుట శక్యము కానేరదు. మనుజుని యొక్క వ్యవసాయాత్మకబుద్ధి యెంతపర్యంతము, నిజ మగుహితము దేనియందున్నదో యని సారాసారవివేచన మైనను పరీక్షయైనను జేయక, భ్రాంతిగ నింద్రియమార్గానుసారముగ నడచుచున్నదో, యంతపర్యంతము దానిని శుద్ధ మని నుడువరాదు. కావున బుద్ధిని, మనస్సునకు నైనను, ఇంద్రియములకు నైనను లోఁబడనీయక, బుద్ధి

యొక్క యధీనతలోనికే యింద్రియములను మనస్సును తెచ్చునట్టుల మనము నియమము చేయవలయును. భగవద్గీతలలో ననేకస్థలములయందీవిషయమె తెలుపఁబడియున్నది (గీ. ౨. ౬౭-౬౮; ౩. ౭-౪౧; ౬. ౨౪-౨౬); ఈకారణముననే కఠోపనిషత్తులో శరీరమును రథముగాఁ బోల్చి శరీరసంబంధులగునింద్రియరూపము లగుగుఱ్ఱములను విషయోపభోగమార్గమునందు నియమముగ నడపుటకు (వ్యవసాయాత్మక) బుద్ధియను సారథి, మనస్సనుకళ్ళెమును ధైర్యముతో బాగుగ లాగి పట్టుకొనవలయునని రూపకాలంకారముతోఁ జెప్పఁబడినది (కఠ. ౩. ౩-౯); మహాభారతమునను నైతము రెండుమూఁడుస్థలములం దీరూపకాలంకారమే కొద్దిభేదముతోఁ జెప్పఁబడినది (మ. భా. వన. ౨౧౧. ౨౩; స్త్రీ. ౭. ౧౩; అశ్వ. ౫౧. ౫). ఇంద్రియనిగ్రహముఁ గలుగువిషయమును జెప్పుటకు దీదృష్టాంత మెంతయుక్తముగ నున్నదియు గ్రీసుదేశములోఁ బ్రసిద్ధుఁడగు 'ప్లేటో' యను తత్త్వవేత్త నైతము తనగ్రంథమున (ఫేడ్రస్. ౨౪౬) ఇంద్రియనిగ్రహమునుగుఱించి వ్రాయుచు నీదృష్టాంతమునే యిచ్చుటఁ గలిగియును. భగవద్గీతయం దీదృష్టాంతము ప్రత్యక్షముగ లేదు; కాని పూర్వమునం దుదాహరింపఁబడిన గీతాశ్లోకమునందలి యింద్రియనిగ్రహము యొక్కవర్ణన, యీదృష్టాంతమును మనమునం దిడికొనియే చేయఁబడినదను విషయము పూర్వాపరసందర్భము నాలోచించినవారికిఁ దెలియక యుండదు. సామాన్యముగ (అనఁగా: శాస్త్రీయ మగుసూక్ష్మమైనభేదము నొనర్చుట యనావశ్యకమగునప్పుడు) దీనినే మనోనిగ్రహ మని చెప్పుదురు; కాని మానోబుద్ధులను గూర్చి చెప్పునట్టుల విచారించవలసినప్పుడు, నిగ్రహ మనుకార్యమును వ్యవసాయాత్మకబుద్ధి చేయవలయును గాని, మనస్సు చేయనేరదు. ఈవ్యవసాయాత్మకబుద్ధి శుద్ధ మగుటకుఁ బాతంజలయోగమందలి సమాధిచేనైనను, భక్తిచేనైనను, జ్ఞానముచేనైనను, ధ్యానముచేనైనను, పరమేశ్వరస్వరూపము నెఱింగి యన్నిజంతువులయందు నొక్కయాత్మయే కలదనువిషయమును బుద్ధియందు దృఢముగ నుంచుకొనవలయును. వ్యవసాయాత్మకబుద్ధి యీవిధముగ నాత్మనిష్ఠ కలదియై, మనోనిగ్రహము చే మనస్సును నింద్రియములను దానియధీనములుగ నుంచుట యభ్యాసమైనయెడల, ఇచ్ఛ, వాసన మొదలగుమనోధర్మములు (అనఁగా: వాసనాత్మకబుద్ధులు) స్వయముగనే శుద్ధములు పవిత్రములు నగుటచే శుద్ధసాత్త్వికకర్మమువైపునకు దేహేంద్రియాదులు స్వాభావికముగనే ప్రవర్తించును. అధ్యాత్మదృష్టితో విచారింప నివి యన్నియు సదాచరణమునకు మూలములు (అనఁగా: కర్మయోగశాస్త్రముయొక్క రహస్యములు).

మనోబుద్ధులయొక్క నియతి మగుప్రవృత్తి దప్ప సదసద్వివేకశక్తి యను స్వతంత్రదేవతను మనశాస్త్రకారు లంగీకరింపకపోవుటకుఁ గారణ మేమియో యీ వెనుకటివివేచనములవలనఁ జదువరులకు స్పష్టపడును. మనస్సును గాని, బుద్ధినిగాని గౌరవార్థమై దేవత యనువారిమతమునం దేమియు దోషము లేదు; కాని, దేనిని మనము మనస్సని, బుద్ధి యని చెప్పుచున్నామో దానికంటె వేఱగునదియు, స్వయముగఁ బుట్టినదియు, మూఁడవదియు నగుసదసద్వివేకదేవత, యథార్థమగువిచారముచే సిద్ధము కానేరదని యతనిచే నిర్ణయింపఁబడినది. "సతాం హి సందేహపదేషు..." అను నీవాక్యమందలి స్వారస్య మిప్పుడు స్పష్టపడును. ఎవనిమనస్సు శుద్ధముగను, ఆత్మనిష్ఠముగ నున్నదో, యతఁడు నిజయంతఃకరణమును సాక్ష్యముగఁ గైకొనుట తప్పుకానేరదు. వేయేల? ఆతఁడు తనమనస్సును శక్యమగునంత శుద్ధము చేసికొని, యేకర్మనైన నారంభించుటకు ముందుగ దానిసాక్ష్యముఁ గైకొనవలయు నని సైతము చెప్పవచ్చును; కాని మోసగాఁడు 'నే నిట్లే నడచుచున్నా' ననుటవలన నేమియు ప్రయోజనము లేదు. కారణ మేమి యన: అయినప్పుడు సదసద్వివేకనా శక్తియు నేకము కానేరదు. సత్పురుషునది సాత్త్వికము. మోసగానిది తామసము. సారాంశ మేమి యనఁగా: నాధిదైవతపక్షమువారు సదసద్వివేకమని చెప్పునది, దానిని తత్త్వజ్ఞానముద్వారా విచారణఁ జేసిన నది స్వతంత్రదేవత కానేరదనియు, వ్యవసాయాత్మకబుద్ధిస్వరూపములోనే యిదియొక భాగ (అనఁగా: సాత్త్వికస్వరూపము)మని యున్నదనియు మనశాస్త్రకారులసిద్ధాంతము. మఱియు నాసిద్ధాంతముచే నాధిదైవతపక్షము తనంతటఁ దానే ఖండింపఁబడును.

అధిదైవికపక్షమున కిట్టిదేశీయస్వామువు(పూర్వపక్షకోటిలోఁ జేరుట), అపూర్ణతయు, నాధిదైవతపక్షముయొక్క యీసులభ మగుయుక్తియు, నిష్ప్రయోజనము లని యిట్లు సిద్ధ మైనపిదప "కర్మయోగశాస్త్రము నుక్తయుక్తముగుటకు మఱియొక మార్గ మెద్దియైన నున్నదా లేదా?" యనునది విచారింపవలసివచ్చును. ఈమార్గమునే యాధ్యాత్మిక మందురు. కారణ మేమి యన:—బాహ్యకర్మలకంటె బుద్ధి శ్రేష్ఠమయిన దయినను సదసద్వివేకబుద్ధి యనునది యొకానొక స్వతంత్ర మయినదియు, స్వయముగాఁ బుట్టినదియు నగుదేవత కాదని నిశ్చయించినపిదప "శుభకర్మ సంఘటిల్లుటకు బుద్ధి నెట్లు శుద్ధముగ నుంచవలయును? శుద్ధబుద్ధియని దేనికి పేరు? బుద్ధిని శుద్ధ మెటుల చేయవలయును?" అను నీప్రశ్నలు కర్మయోగశాస్త్రమునందు సైతము విచారించుట యావశ్యక మగును. ఈవిచార మొక బాహ్యసృష్టినే విచారించునట్టి శాస్త్ర

మును! (అధిభౌతికశాస్త్రమును) వదలి, యాధ్యాత్మికజ్ఞానములోఁ బ్రవేశించినఁ గాని పూర్ణము గా నేరదు. ఆత్మయొక్క యైనను, పరమేశ్వరునియొక్క యైనను సర్వవ్యాపి యగుసత్యస్వరూపము పూర్ణముగ గోచరము కానిబుద్ధి శుద్ధము కానేరదని [illegible]మునందలిశాస్త్రకారులయొక్క సిద్ధాంతము. కావున నిట్టిబుద్ధి యని (అనఁగా: ఆత్మనిష్ఠ బుద్ధి యని) దేనిని జెప్పవలయునో తెలుపుటకే గీతయందధ్యాత్మశాస్త్రముయొక్క నిరూపణఁ జేయఁబడినది; కాని యీపూర్వాపరసంబంధము నాలోచించుకొనక, గీతయొక్క సాంప్రదాయిక టీకాకారులలోఁ గొందఱు వేదాంతమునునదియే గీతయందు ముఖ్యప్రతిపాద్యవిషయ మని నిశ్చయించుచున్నారు. గీతలలోఁ బ్రతిపాద్య మగువిషయసంబంధములో నేటీకాకారులచే నిర్ణయింపఁబడినయర్థము బాగుగ లేదని పైన సవిస్తరముగఁ జూపించెదము. బుద్ధియెట్లుల శుద్ధ మగునని విచారించుటకు నాత్మయొక్కయు విచార మావశ్యకమగునని మాత్రమే యిప్పుడు నిరూపింపవలసినవిషయము. ఈయాత్మవిచారము రెండువిధములుగఁ జేయవలయు (౧) తన, శరీరము, క్షేత్రము, లేక, శరీరముయొక్కయు మనస్సుయొక్కయు వ్యాపారములను పరీక్షించి దానివలన క్షేత్రజ్ఞరూపి యగు నాత్మయొక్కస్వరూప మేమియో నిష్పన్న మగు నని వివేచించుట మొదటివిధము (గీ. ౧౩. ౧౨) దీనినే శారీరక మని, లేక, క్షేత్రక్షేత్రజ్ఞవిచారమని పేరు. ఈ కారణముననే వేదాంతసూత్రములను "శారీరకసూత్రములు (శరీరముయొక్కవిచారము చేయునవి)" అని యనెదరు. ఇట్లు శరీరమును మనస్సును విచారించినపిదప, (౨) దానివలన నిష్పన్న మగుతత్త్వము, మనయెదుట నున్నదృశ్యసృష్టిని (అనఁగా: బ్రహ్మాండమును) పరీక్షించుటచే నిష్పన్న మగుతత్త్వము, నను నవి రెండును గలిసి యొక్కటిగ నున్నవా? లేక, వేఱుగ నున్నవా? యని విచారించుట రెండవవిధము. ఈసృష్టిపరీక్షను క్షరాక్షరవిచార మని, లేక, వ్యక్తావ్యక్తవిచారమని యందురు. క్షరము, లేక, వ్యక్తము, అనఁగా: సృష్టియందున్న సకలనశ్వరపదార్థములకు, అక్షరము, లేక, యవ్యక్తము, అనఁగా: సృష్టియందున్న యీనాశవంతములగుపదార్థములకు నాధారభూతమైనది నిత్యమైనతత్త్వముగ నుండును. (గీ. ౮. ౨౧; ౧౫. ౧౬). క్షేత్రక్షేత్రజ్ఞవిచారము వలనను, క్షరాక్షరవిచారము వలనను నిష్పన్నములయినయీ రెండుతత్త్వములను మరల విచారించుచు, నీ రెండును నెవరివలన వెలువడినవో, ఏది యీ రెండుతత్త్వములకంటెఁ బరముగ నున్నదో, ఏది సర్వమునకు మూలభూత మయిన తత్త్వమని నిష్పన్న మగునో, దానిని పరమాత్మ యని కాని, పురుష

షోత్తముఁ డని కాని చెప్పుదురు. (గీ. ౧౫. ౧౮) ఉపనిషద్గీతలయం దిది సంపూర్ణముగ విచారింపఁబడి తుదకు సర్వమునకు మూలభూత మగు పరమాత్మరూప మయిన తత్త్వముయొక్క జ్ఞానముచే బుద్ధి యెట్లుల శుద్ధ మగునో నిరూపించి, కర్మయోగ శాస్త్రమున కుపపత్తి చెప్పఁబడినది. కావున నీయుపపత్తి నెఱుఁగవలెనంటి మేని మనము కూడ నీమార్గముననే యవలంబింపవలయును. దానిలో బ్రహ్మాండజ్ఞానము, లేక, క్షరాక్షరవిచారము మును పటి ప్రకరణములోఁ జెప్పఁబడెను. సర్వవ్యాపక దేవతయొక్క నిత్యస్వరూపమును నిర్ణయించుటకు నీప్రకరణమునఁ బ్రారంభింపఁబడిన పిండజ్ఞానము, లేక, క్షేత్రక్షేత్రజ్ఞవిచారము పూర్ణముగ నున్నది గాన, దానిని మాత్రమే యిప్పుడు విచారించి ముగించెదము.

పాంచభౌతిక మగుస్థూలదేహము, పంచకర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు, జ్ఞానేంద్రియములయొక్క శబ్ద-స్పర్శ-రూప-రస-గంధాత్మకములగు నయిదువిషయములు, సంకల్పవికల్పాత్మక మగుమనస్సు, వ్యవసాయాత్మక మగు బుద్ధియు ననువానివిచారణ సంపూర్ణమయినను [illegible] విచారము పూర్ణము కానేరదు. మనోబుద్ధులు జడదేహమునందలి సాధనములు (అనఁగా: ఇంద్రియముల)కు నన్నిటికి ప్రాణరూప మగుచేతన (చలనాత్మకవ్యాపారము) లేనియెడల, మనోబుద్ధు లుండినను లేకపోయినను సమానముగ నే యుండును. అనఁగా: పై నుదహరింపఁబడినవి గాక, 'చేతన' యను మఱియొకతత్త్వము దేహమునందుఁ గావలయును. 'చేతనా' శబ్దమునకే యనేకపర్యాయములు చైతన్యమని యర్థమగుచున్నవి; కాని, చేతనాశబ్దమిచ్చోట చైతన్యమను నర్థమునఁ బ్రయోగింపఁబడ లేదని యెఱుఁగవలెను. చేతన యనఁగా: జడదేహమునందుఁ గన్పట్టెడు వ్యాపారములయొక్క చలనాత్మకక్రియ, చేష్ట, లేక, ప్రాణకిపుండుట యనువ్యాపారము మాత్రమే యిచ్చట నుద్దేశింపఁబడినది. ఏచిచ్ఛక్తిచే జడపదార్థములకు స్ఫూర్తియు చలనాత్మకక్రియ (అనఁగా: వ్యాపారము) కలుగునో యదియే చైతన్యము: ఈశక్తి యేది యని ప్రస్తుతము మనము విచారింపము. దేహమునందుఁ గాన్పించుచున్న 'ప్రాణకిపుండుట' యను వ్యాపారము (అనఁగా: చేతన) కంటె వేఱగునదియు, పరకీయము నాత్మీయము ననుభేదమునకుఁ గారణమైనదియు, మఱియొకవిధ మగుగుణము కలదు. కారణ మేమి యన: ఇదివఱకుఁ జెప్పఁబడిన బుద్ధి యనునింద్రియము కేవలము సారాసారములను విచారించి నిర్ణయమును జేయునది యగుటచే స్వపరభేదమునకు మూల మగు

నహంకార మాబుద్ధికంటె వేరైన దని మనుపవలసివచ్చును. ఇచ్ఛాద్వేషములు, సుఖదుఃఖములు మొదలగుద్వంద్వములు మనస్సుయొక్క గుణములే. నైయాయికు లివియాత్మగుణము లని యందురు. కావున నీతప్పును దిద్దుటకై వేదాన్తశాస్త్రము మనోగుణము లనియే బోధించుచున్నది. ఇంతేకాక పంచమహాభూతము లేమూలతత్త్వమునుండి యేర్పడినవో యాప్రకృతిరూప మగుతత్త్వము శరీరమునందే చేరును. (గీ. ౧౩. ౫-౬) ఈతత్త్వములన్నియు నేశక్తిచే స్థిరములుగ నుండునో యాశక్తి యీయున్నికంటెను వేఱుగ నున్నది. దానిని 'ధృతి' యని యందురు. (గీ. ౧౮. ౩౩) ఈవిషయముల నన్నిటి నొక్కచోటికి జేర్చినచో నేసముచ్చయ మగుపదార్థము నిష్పన్న మగునో, దానిని (సవికార) శరీర మనియు క్షేత్ర మనియు శాస్త్రములలోఁ జెప్పుదురు. దీనినే వ్యవహారమునందు, నశించుచున్నది, మాటలాడుచున్నది (సవికార) మనుష్యశరీర మనియు, లేక, పిండ మనియుఁ జెప్పుచున్నాము. క్షేత్రశబ్ద మిట్లు గీతాప్రమాణముచే నిర్ణయింపఁబడెను గాని, యిచ్ఛాద్వేషాదిగుణముల నెంచుచు నితర్యాఖ్యానములయందుఁ గొన్నిస్థలములలో రమారమిగ వ్రాయఁబడినది. విస్తారములో భేదము లేదు. ఉదాహరణము:—శాంతిపర్వమునందలి జనకసులభాసంవాదమునందు (శాం. ౩౨౦) శరీర మనఁ నేమియో తెలుపుచు పంచకర్మేంద్రియములు మొదలు జ్ఞానానికి మాత్రముగ కాలము, సదసద్భావము, విధి, శుక్రము, బలము నను పదునాఱు గుణములు చెప్పఁబడినవి. మనస్సుకారణముగ జ్ఞానేంద్రియములను బంచమహాభూతములలోనే చేసినవి యనుటను. గీతలలోనుగనున్న సంసరించి కాలమున కాలకారణమన యనును, విధి శుక్ర బలాదులను నితరమహాభూతములయందు చేరును, లేక, ప్రకృతియందును సంచారించు మని చెప్పవలసివచ్చును. ఏది యెట్లున్నను క్షేత్రశబ్దమున కంతయు నొక్కయర్థమునే చెప్పుదురు. మానసికము లైనను శారీరకము లైనను, అన్నివస్తువులును, గుణములును, ప్రాణరూపముగ చేతనతోఁ గూడిన సముదాయముతోఁ గలసి 'క్షేత్ర'మని చెప్పఁబడును. 'శరీర' మనుశబ్దము 'దేహ' మనునర్థమం దుపయోగింతురు. కావున దానికంటె నెక్కువ 'క్షేత్ర'మను శబ్ద మిచ్చో నుపయోగింపఁబడును. 'క్షేత్ర'మనుశబ్దమునకు 'చేను'అని ముఖ్యార్థము; కాని యీ ప్రకరణమున నాశబ్దము, సవికారము సజీవము నగుమనుష్యదేహమునందు లాక్షణికముగ నుపయోగింపఁబడినది. వెనుక నేను దీనినే గొప్పకార్యాలయ మని చెప్పితిని. వెలుపలినుండి కార్యాలయములోనికిఁ బదార్థములను దీసికొనుటకును, అక్కడినుండి (అనఁగా: ఫ్యాక్టరీలోనుండి) పదార్థములను వెలుపలికిఁ బంపుటకును యథాక్రమముగ జ్ఞానేంద్రియములు కర్మేంద్రియము లనునవి యీకార్యాలయమునకుఁ

దలుపులును, మనస్సు బుద్ధి చేతన యనునవి దానియందుఁ బని చేయువారును నై యున్నారు. ఈపనిచేయువారు సేయునదియుఁ, జేయఁబడునదియు నగుపనినే క్షేత్రముయొక్క వ్యాపార మనికాని, వికార మనికాని, లేక, ధర్మ మనికాని చెప్పుదురు.

క్షేత్రశబ్దమున కీతిసిన నర్థము నిశ్చయించినపిదప "ఈ క్షేత్రి (చేను) యెవ రిది? ఈకార్యాలయమునం దధికారి యెవరు? కలఁడా? లేఁడా?" యను సందేహము సహజముగ నిప్పుడు కలుగుచున్నది. 'ఆత్మ' యనుశబ్దము మనేకస్థలములయందు మనస్సు, అంతఃకరణము, లేక, తాను, స్వయముగ అను నీయర్థముల నుపయోగించుట కర్తముగ నున్నను నాపదమునకు క్షేత్రజ్ఞుఁడు, లేక, శరీరమునకు స్వామి యని యర్థమై యున్నది. మనుష్యులు సేయుమానసికములును శారీరికములు నగుపనుల నన్నిటిని, వానిబుద్ధి మొదలగు నింద్రియములును, చర్మము మొదలగుజ్ఞానేంద్రియములును, హస్తపాదాదికర్మేంద్రియములును జేయుచున్నవి. మనోబుద్ధులను నీ రెండింద్రియములు నిగుంపులోని కెల్ల శ్రేష్ఠములు. ఇవి శ్రేష్ఠములైనను నితరము లగునింద్రియములవలెఁ గేవలము జడదేహముయొక్క (అనఁగా: ప్రకృతి యొక్క) వికారములుగనే యున్నవి. (మును ప్రకరణమును జూడుము). కావున మనోబుద్ధు లనునవి యింద్రియములు శ్రేష్ఠము లయినను దేహముయొక్క వ్యాపారములకుఁ గేవలము నితరములు బాహ్యేంద్రియములవలె సేవ యుఁ జేయుటకు రావు. అట్లు చేయుట శక్యమును గానేరదు. మనస్సాలోచనఁ జేయుటయును, బుద్ధి నిశ్చయముఁ జేయుటయును సత్యమే కాని, యింద్రియములు సేయు కార్యములను, మనస్సును బుద్ధియు నెట్లు చేయు చున్నదనియు, నాయాసమయములను మనోబుద్ధులను బుట్టించెడు వేర్వేఱువ్యాపారములయొక్క యేకత్వజ్ఞానమును గాత్మ్యక మగు నేకీకరణము నెవరు చేయునదియు, నాయేకీకరణానుసారముగఁ బిదప సర్వేంద్రియములను దమతమవ్యాపారములయం దామనోబుద్ధులకనుకూలముగఁ జేయు చుటకు మార్గమును జూపువా రెవరైనను నిశ్చితము కానరాదు. మనుజులు జడదేహమే కార్యమును జేయుచున్న దనియుఁ జెప్పుటకు సాధ్యము కానేరదు. కాని మేము యనః శరీరమున నుండు చేతన (అనఁగా: ఇంద్రియముల జలించుట యను వ్యాపారము) నాశ మగునేని జడదేహము మిగిలియున్నను నేమియుఁ జేయనేరదు. జడదేహముయొక్క మాంసము, స్నాయువు మొదలగునవియును నన్నపరిణామము లగుటచే నెల్లప్పుడు నశించుచు నెల్లప్పుడుఁ గ్రొత్తగఁ బుట్టుచు నుండును. కావున 'నిన్న విషయమును

జూచినదియు, నేఁడు విషయమును జూచినదియు నే నొకఁడనే' యను నేకత్వబుద్ధి యెప్పుడు మాఱుచుండు జడదేహముయొక్క ధర్మమే యయి యున్న దని చెప్పఁ గూడదు. మఱియు! జడదేహమును వదలి చేతనయే స్వామి యని చెప్పితి మేని గాఢ నిద్రయందు ప్రాణాదివాయువుల యొక్క శ్వాసోచ్ఛ్వాసములు, లేక, రుధిరాభి సరణము (రక్తము ప్రవహించుట) మొదలగువ్యాపార (అనఁగా: చేతన) ము లున్నను 'నే'ననుజ్ఞాన ముండదు. (బృ. ౪.౧.౧౫-౧౭). కావున చేతన, లేక, ప్రాణములయొక్క వ్యాపారము, అనునది గుణమునందుఁ బుట్టినట్టి యొకవిధమగుగుణ మగుటచే సర్వేంద్రియవ్యాపారముల నేకీకరణముఁజేయుమూలభూత మగుస్వామి శక్తి కాదని సిద్ధమగుచున్నది. (కః. ౫.౫) 'నాయొక్క-యితరునియొక్క'యను నీ వ్యవస్థ్యంతవిశేషణములచే నహంకారరూప మగుగుణముయొక్క బోధ కలుగుచున్నది. కాని, 'అహం' మనఁగా నేనెవ రనునది (అనఁగా: నేనెవ రనునది) దానిచే నిర్ణీతము కాలేదు. 'నే'ననునది వాస్తవిక రూప మేమిటి యని ప్రశ్నమునుబట్టి వట్టియనుభవము లేకపోవుటచే నియమసూత్రమునందలి యేకల్పనయైనను జేయుట యనునది—"ప్రతీతి

కీండే బోలశే, శేషా ఘోచి కశా కీ వాచే, తోండ పసరూన కైసే సుచే, రడోన

తే." "అనుభవమునకు విరుద్ధముగ నేమి చెప్పినను సుక్క నోరుఁ దెఱచి మొఱఁ గునటులుండునే కాని సరిగా నుండ నేరదు." (దా. ౯.౫.౧౫.) అని సమర్థరామ దాసుగారు చెప్పినట్లుండును. అనుభవవిరుద్ధముగా నీవిషయము నొప్పుకొన్నను నింద్రియవ్యాపారములయొక్క యేకత్వమునకు యుక్తి సరిగానే సమరదు. "'నేను' అనునది వేఱుగ నొకపదార్థము కానేరదు గాన క్షేత్రశబ్దమున సమావేశము చేయుటకుఁ దగిన మనస్సు, బుద్ధి, చేతన, జడదేహము మొదలగు నన్నిటియొక్కయు సంఘాతమును 'నేను' అని చెప్పవచ్చును." అని యనేకు లందురు. కాని చెక్కపైఁ జెక్క నిడినమాత్రముచేతనే పెట్టె కానేరదు. గడియారముయొక్క చక్రముల నన్నింటి నొక్కచో నుంచినను దానియందు నడకపుట్టదు. ఈవిషయము మనము ప్రత్యక్షముగనే కనుచున్నారము. కావున సంఘాతమాత్రముచేతనే కర్తృత్వము వచ్చు నని చెప్పరాదు. సూత్రముయొక్క సర్వవ్యాపారములును బొత్తిగఁ బిచ్చివానివ్యాపారములవలె జరుగుట లేదు గాన, నొకవిధ మగు గతి, లేక, యుద్దేశము కారణమై యుండు నని యెవరికిని జెప్ప నవసరము లేదు. క్షేత్రమనుకార్యాలయమున బుద్ధి మొదలగునందఱుగుమాస్తాలకు నిఘారణి నెవరు కలుగఁజేయుచున్నారు! 'సంఘాతి' యనఁ బ్రోగగుట. సర్వపదార్థముల నొకచోఁ

శ్రో[illegible]గుచేసినను నవియన్నియుం గలిసి యొకచోట నుండుటకు దానిలో నుండి యొక త్రాడు ప్రచ్ఛానలసినమ్మను. అట్లు ప్రచ్ఛినను నది మరల నెక్కడ నైనను సంబంధము నవలి పోవును. ఈత్రాడేమయి యుండునని యిప్పుడు మనము విచారింపవలయును. సంఘాతము [illegible]గింద్రియలలో లేనిది కానేరదు. దానిగాన క్షేత్రములోనే చేయంబడుచున్నది (గీ. ౧౩. ౬). క్షేత్రమునకు యజమానుండెవడైనదియు నింకనే నిర్ణయము కానేరదు. సముదాయములో నేవైయునను త్రిగుణములు [illegible] కొ [illegible] ము; కాని యీమూడింటియందునే పని రాదు. కారణమేమి యనః ప్రాణ్యమున దేహాసము చేతను లేనట్టి జగత్తునందు త్రిగుణ [illegible] కావని [illegible] లగుపురుషుల పూర్వముగ విచారించి [illegible] (గీ. [illegible]). కాని యీసిద్ధాంతము కొంచెము కాలము దూరముగ [illegible], "[illegible] ఘాతమున [illegible] కా [illegible], క్షేత్రమునకు స్వామి యేమని కానేరదు" అని మరియొక ప్రశ్న ఎదపు సహజముగ వెలువడును. "ప్రత్యము [illegible] గుణములు [illegible]. గుణముల కేమయినం గొంచె [illegible] మి [illegible]. కావున సముదాయము [illegible] ములకు [illegible] మేము సముదాయముని యీ క్షేత్రమునకు స్వామి యని చెప్పుచున్నాము." అని యిప్పటి [illegible] శాస్త్రజ్ఞలు [illegible] చెప్పుచున్నారు. [illegible]; కాని [illegible] లో [illegible] మునకు [illegible] 'కార్య' యను[illegible]ను, '[illegible]' [illegible] 'ము[illegible]' అనుపదమును, 'భూమి నాకర్షించుట' [illegible] '[illegible]' [illegible] చెప్పుట లేదు. క్షేత్రముయొక్క [illegible] కొనసాగుచుండుటకును, క్రమముగను, సంబంధము వలుల [illegible] లకు [illegible] శక్తి [illegible] యనునది మాత్రము సర్వవాద మయినను, ఆశక్తియొక్క [illegible] మిప్పటికిని మనకుం దెలియకపోవుటయు నైనను, లేక, యీశక్తియొక్క [illegible] యథార్థానముయొక్కయో పూర్వస్వరూప మిప్పటికిని చెప్పుట సాధ్యము కాకపోవుటచే నైనను, ఆశక్తి యనునది లేదని చెప్పుట న్యాయ్యమా? [illegible] ములపైం దాను కూర్చుండి [illegible] యనగా [illegible] సంఘాతము [illegible] ఘాతము [illegible] యున్నదని చెప్పుటనైన [illegible]. కావున దేహేంద్రియాదిసంఘాతముయొక్క వ్యాపారము, దీనియొక్క [illegible]మైనను, లేక, లాభార్థమైన నగునో, యది యేదయినను సంఘాతముకంటె వేఱుగ నుండవలయు నని తర్కదృష్టిచే సైతము దృఢముగు ననుమానము [illegible]న్న దగును. సంఘాతముకంటె భిన్నముగ నుండువితత్త్వము

స్వయముగ సర్వవిషయములఁ దెలిసికొనున దగుటచే సృష్టియందున్న యితర పదార్థములవలె నది మనకు స్వయముగ గోచరము కాకపోవుట సత్యమే; కాని యింతమాత్రమునకే దానియొక్క యస్తిత్వమున కేమియు బాధరానేరదు: కారణ మేమి యన: సర్వపదార్థములును 'జ్ఞేయ'ములుగనే యుండవలయు నను నియమము లేదు. జ్ఞాతయు, జ్ఞేయము (అనఁగా: తెలిసికొనువాఁడును, అతనిచేఁ దెలియఁదగినవస్తువు) అని యవి రెండువర్గములుగ నున్నవి. రెండవవర్గములోఁ జేరనివస్తువు మొదటివర్గములోఁ జేరును గావున దానికి అస్తిత్వము, జ్ఞేయవస్తువునకు వలెనే పూర్ణముగ సిద్ధ మగును. వేయేల? సంఘాతమునకు దూరముగ నున్న యాత్మ తానే జ్ఞాత యగుటచే దానికిఁ గలుగఁబోవు జ్ఞానమున కది విషయము కాకపోయి నను నేమియు వాస్తవ్యము లేదనవచ్చును. ఈయభిప్రాయమును బట్టియే “ఓరీ సర్వమును దెలిసికొనువానిని దెలిసికొనుటకు మఱియొకఁ డెచ్చోనుండి వచ్చును?”—“విజ్ఞాతారమరే కేన విజానీయాత్?” అని బృహదారణ్యకోపనిషత్తు లో (బృ. ౨. ౪. ౧౪) యాజ్ఞవల్క్యునిచేఁ జెప్పఁబడియున్నది. కావున హస్త పాదాదీంద్రియములు మొదలు పైకిఁబోయిపోయి, ప్రాణము, చేతన, మనస్సు, బుద్ధియు ననేకవిధములు, వీని కధీనము లేకదేశీయములగు గుమాస్తాలకంటెను వేఱుగ మేలుముగ నుండునదియు, వానియన్నివ్యాపారముల నేకీకరణముఁ జేయు నదియు, వానివ్యాపారములందు వానివానిఁ బ్రేరణ చేయునదియు, వానియొక్క కర్మలకు సాక్షిభూత మగునదియు, వానికంటె నధికవ్యాపకమునను సమముగ నుండునదియు నగుశక్తి యీచేతనావిశిష్టము (అనఁగా:సజీవము) దేహమునందు (అనఁగా: క్షేత్రమునందు) వాసముఁ జేయుచున్న దని మనకు సిద్ధాంతము చేయ వలసివచ్చును. ఈసిద్ధాంతము సాంఖ్యవేదాంతశాస్త్రములరెంటి ననుసరించియే యు న్నది. అర్వాచీనకాలమునందు జర్మనీదేశపు తత్త్వజ్ఞుఁడు 'కాంటు' అనువతఁడు బుద్ధివ్యాపారములను సూక్ష్మముగఁ బరీక్షించి యీసిద్ధాంతమే తేలునని నిరూ పించినాఁడు. మనస్సు, బుద్ధి, అహంకారము, లేక, చేతన అనునవి యన్నియు దేహము (క్షేత్రము) యొక్క గుణములగను, లేక, యవయవములుగ నున్నవి. వీనికిఁ బ్రవర్తకుఁడు వీనికంటె వేఱుగను స్వతంత్రుఁడుగను, వీనికంటె వెలుపలి వాఁడుగను నున్నాఁడు. “యో బుద్ధేః పరతస్తు సః” (గీ. ౩-౪౨) వీనికే సాంఖ్య శాస్త్రములోఁ బురుషుఁడని పేరిడిరి. వేదాంతమునందు 'క్షేత్రజ్ఞుఁ'డనియు, 'క్షేత్ర మును దెలిసికొనువాత్మ' యనియుఁ జెప్పుచున్నారు. 'నేనున్నాను' అని ప్రతిమను

జ్ఞానముఁ గలుగునట్టి సాక్షాత్ప్రతీతియే దానియొక్క యస్తిత్వమునకుఁ బరమావధి. (వే. సూ. శాం. భా. ౩. ౩. ౫౩-౫౪) 'నేను లే'నని నోటను మాటలాడిన నవఁడు. 'లేను' అను క్రియాపదమునకుఁ గర్తయొక్క (అనఁగా: నాయొక్క, లేక, యాత్మయొక్క)యస్తిత్వము నతఁడు మఱియొకవిధముగ నొప్పుకొనుచునే యున్నాఁడు. 'నేను' అను నీయహంకారయుక్తమగు సగుణరూపముచే దేహమునం దిట్లు మనకు స్వయముగ వ్యక్తమగునాత్మయొక్క (అనఁగా: క్షేత్రజ్ఞునియొక్క), మొదటి నుండియు శుద్ధమును, గుణరహితము నయినస్వరూప మేది? యనువిచారము, శక్తికొలఁది నిర్ణయించుటకే వేదాంతశాస్త్రము ప్రవర్తించినది. (గీ. ౧౩. ౪); అయిన నీనిర్ణయము కేవలము దేహముయొక్క (క్షేత్రముయొక్క) విచారమునం దుండియే స్థిరము కానేరదు. క్షేత్రక్షేత్రజ్ఞులవిచారమే కాక బాహ్యసృష్టిని (అనఁగా: బ్రహ్మాండమును గూడ) విచారించి యేమి తేలునో చూడవలయునని పూర్వమునందుఁ జెప్పఁబడినది. బ్రహ్మాండముయొక్క యీవిచారమునకే క్షరాక్షరవిచార మని పేరు. క్షేత్రక్షేత్రజ్ఞవిచారముచే క్షేత్రమునందు (అనఁగా: దేహమునందు, లేక, పిండమునందు) ఏమూలతత్త్వ (క్షేత్రజ్ఞుఁడు, లేక, యాత్మ)మున్న దియు నిర్ణీతమగును. క్షరాక్షరవిచారముచే బాహ్యసృష్టి (అనఁగా: బ్రహ్మాండము) యందున్న మూలతత్త్వము తెలియును. పిండబ్రహ్మాండములయొక్క మూలతత్త్వము లిట్లు ముందు వేర్వేఱుగ బాగుగ విచారించి, యీరెండుతత్త్వములు నొకటియే యని నిశ్చయముగాఁ దెలిసినపిదప — అనఁగా: ఏది పిండమునందు గలదో యది బ్రహ్మాండమునందును గలదని — వేదాంతశాస్త్రమున సిద్ధాంతీకరింపఁబడినది. *ఇదియే సర్వ చరాచరసృష్టిలోఁ బరమసత్యమైనది. పాశ్చాత్యుల దేశమునందును నిట్టి యూహా

* క్షరాక్షరవిచారము - క్షేత్రక్షేత్రజ్ఞవిచారము నను మనశాస్త్రమున నున్నపక్షీకరణమును 'గ్రీన్'వంటి గారలుఁగనేయుండిరి. గ్రీనను Prolegomena to Ethics అను గ్రంథమున తాను చేసినయధ్యాత్మవివేచనను, Spiritual Principle in Nature అనియు, Spiritual Principle in man అనియు రెండుభాగములుగ విభజించి, పిదప దాని యేకత్వమును జూపెను. క్షేత్రక్షేత్రజ్ఞ విచారమునందు Psychology మొదలగుమానసశాస్త్రములును, క్షరాక్షరవిచారమునందు Physics, Metaphysics మొదలగుశాస్త్రములును చేరును. మఱియు వీని నన్నిటిని విచారించినపిదప నాత్మస్వరూపమును నిర్ణయింపవలసివచ్చు ననువిషయమును పాశ్చాత్యవిద్వాంసులుసైత మొప్పుకొందురు.

పోవ లుత్పన్నము లైనవి. కాంటుమొదలగు కొందఱు పాశ్చాత్యతత్త్వజ్ఞుల యొక్క సిద్ధాన్తము మనదేశమునందున్న వేదాన్తశాస్త్రజ్ఞులయొక్క సిద్ధాన్తములతో ననేకవిషయముల సంబంధించి యున్నది యని తెలిసికొంటిమేని యాధిభౌతికశాస్త్రముల కిప్పు డున్నంతవృద్ధి పూర్వకాలమున లేక పోయినను, వేదాన్తమునందున్న సిద్ధాన్తముల నాంతరదృష్టిచే బహుకాలముక్రిందనే శోధించి తీసినవారియలౌకిక బుద్ధివైభవమునకు నాశ్చర్యపడక మానము. ఆశ్చర్యపడుటయేగాక మనము వారిపై మంచియభిమానము నైత ముంచగలయును.

ఇది అధిదైవతపక్ష-క్షేత్రక్షేత్రజ్ఞవిచార మను షష్ఠప్రకరణము.

సప్తమప్రకరణము.

కాపిలసాంఖ్యశాస్త్రము, లేక, క్షరాక్షరవిచారము.

"ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి." *

గీతా. ౧౩. ౧౯.

శరీరము, శరీరస్వామి, లేక, యంతరాత్మ — క్షేత్రము, క్షేత్రజ్ఞుఁడు — అను వానిని విచారించినట్లే, వృక్షసృష్టి, దానియందలి మూలతత్త్వము — క్షరము, అక్షరము — అను వాని నన్నిటిని గూడ విచారించి యాత్మయొక్క స్వరూపనిర్ణయమును జేయవలయు నని పూర్వప్రకరణమునఁ జెప్పితిమి. ఈక్షరాక్షరసృష్టిని యోగ్య మగు విధమున విచారించునవి మూఁడు శాస్త్రములు. (౧) న్యాయశాస్త్రము, (౨) కాపిలసాంఖ్యము, (౩) వేదాన్తము; కాని, మొదటి రెంటిలోని సిద్ధాన్తముల నపూర్ణములుగ నిశ్చయించి, బ్రహ్మస్వరూపనిర్ణయము వేదాన్తశాస్త్రమున [illegible] రీతిని చేయఁబడినది. కావున వేదాన్తముయొక్క నుపపత్తి తెలిసికొనుటకుఁ బూర్వము నైయాయికులయొక్కయు, సాంఖ్యులయొక్కయు, కల్పనలేమి యని వాని నవశ్య మెఱుంగవలయును. బాదరాయణాచార్యులవారి వేదాన్తసూత్రములయందు నీ పద్ధతి యంగీకరింపఁబడినది. వారు నైయాయిక-సాంఖ్యమతములను రెండవ యధ్యాయములో ఖండించినారు. అయినను యా విషయము నిచ్చోట సంపూర్ణముగ చెప్పుట యసాధ్య మైనను, భగవద్గీతారహస్యము తెలియుట కావశ్యక మగునంతవఱకుఁ బ విషయము ముందు ప్రకరణమునఁ జెప్పుచున్నాము. నైయాయికసిద్ధాన్తముకంటె సాంఖ్యుల సిద్ధాన్తము మిక్కిలి గొప్పది. కారణ మేమి యనఁగ: బాదరాయణాచార్యులవారు (వే. సూ. ౨.౧.౧౨; మఱియు, ౨.౨.౧౭-౧౭) చెప్పినట్లుల కాణాదన్యాయమతములను, శిష్టులెవ్వరును, ప్రముఖుఁడు నగు నేవేదాన్తియు నొప్పుకొనక పోయినను, కాపిలసాంఖ్యశాస్త్రమందలి యనేకసిద్ధాన్తములు మనువు మొదలగువారి స్మృతులలోను, గీతలలోను సహితము గాన, వాని ముందుగఁ దెలిసికొనవలయును. సాంఖ్యశాస్త్రమునందలి యనేకకల్పనలు, వేదాన్తమునందు స్పష్టముగఁ గాన్పించు చున్నను, సాంఖ్యవేదాన్తులయొక్క చరమసిద్ధాన్తములు మిక్కిలి భేదములుగలవై

* ప్రకృతి పురుషు లనాదు లని యెఱుంగవలయును.

యున్న యనుసంగతి చదువరులకుఁ దెలియుటకై, మొదటనే యీవిషయమును జెప్ప వలసివచ్చెను. "వేదాన్తసాంఖ్యశాస్త్రముల రెంటియందును నంగీకరింపఁబడినకల్పన మెవ్వరిచేఁ గల్పింపఁబడినది?— వేదాన్తులచేతనా? సాంఖ్యులచేతనా?—" అనియు నొకప్రశ్న వెలువడుచున్నది; కాని యింతయగాధ మగువిచారము నీగ్రంథ మునఁ జేయుట సాధ్యము కానేరదు. ఉపనిషత్తులు (వేదాన్తము) సాంఖ్యము ననునివి రెండును నొకప్పుడు సహోదరులవలె నొక్కసారిగనే పుట్టినందున, నుప నిషత్తులలో నున్నమతము సాంఖ్యమతానుసారముగ నున్నది. కావున నాయుప నిషత్తులు రచించినవారిచే స్వతంత్రముగ శోధించి తీయఁబడియుండునా? లేక, సాంఖ్యశాస్త్రములోనుండి కొన్నిసిద్ధాన్తములఁ గైకొని వానిని వేదాన్తశాస్త్ర మున కనుకూలముగ మార్పుచేసి యుండిరా? లేక, ప్రాచీనము లగునుపనిషత్తుల యందున్న సిద్ధాన్తములనే కపిలాచార్యులవారు తనయిష్టానుసారముగ సంస్క రించి సాంఖ్యశాస్త్రరచనఁ జేసి యుండిరా? యని త్రివిధముగ నూహింపవలసి వచ్చుచున్నది; కాని యుపనిషత్తులు సాంఖ్యము ననునీరెండును ప్రాచీనములే యైనను వానిలో నుపనిషత్తు లధిక ప్రాచీనములు (శ్రుతులు)గ నున్నవని విచా రించిన మేము కడపటియూహ యున్నికకు కొంచె మెక్కుడుగ నెక్కుఁదగియున్న దని తోఁచును. ఎట్లయినను సరియే. తొలుత న్యాయసాంఖ్యసిద్ధాన్తములు మనకుఁ దెలిసినగాని వేదాన్తముయొక్క—ముఖ్యముగ గీతలలో వేదాన్తముయొక్క— తత్త్వము స్పష్టముగఁ దెలియదు. కావున నీ రెండు స్మార్తశాస్త్రములయొక్క క్షరాక్షర సృష్టిరచనావిషయమైన మతభేదమును ముందు మన మించుక విచారింతము.

"ఒకానొక విశిష్టమును, లేక, గృహీతమయిన విషయమునందుండి ముందు తార్కికానుసారముగ నేయనుమానముల నెట్లు తీయవలయును? ఈయనుమానముల లో నొప్పగునవి యేవి? తప్పగునవి యేవి? ఎందువలన? అనెడి యీన్యాయశాస్త్రమున ముఖ్య ముగఁ జెప్పఁబడువిషయము!" అని యనేకు లడుగుదురు. ఆప్రశ్నల యుక్తములు కానేరవు. అనుమానము మొదలగు ప్రమాణఖండనము న్యాయశాస్త్రమున కొక భాగముగ నున్నది; కాని, ఇది ముఖ్యము కాకపోవుటచేఁ బ్రమాణములె కాక, సృష్టియందున్న యనేకవస్తువుల (అనఁగా: ప్రమేయపదార్థముల) నొకటిగఁ జేసి యైనను, లేక వర్గీకరించి యైనను, క్రిందివర్గమునుండి పైవర్గమునకుఁ బోనుపోను, "సృష్టిలోని యున్నిపదార్థములకును మూలభూతము లగువర్గము లెన్ని?" లేక, "పదార్థము లెన్నియై యుండును? వాని గుణధర్మము లెవ్వి? వానియందుండి పదప

నితరపదార్థము లెట్లు పుట్టినవి? యేరీతిగ సిద్ధ మగును?" అనువిధ మగుప్రశ్నలన్నియు న్యాయశాస్త్రమునందు విచారింపఁబడుచున్నవి. వేయేల? ఇందుకొఱకే యీశాస్త్రము నిర్మింపఁబడినది. కేవల మనుమానఖండమును విచారించుటకుఁ గాదేర దని చెప్పినను జెప్పవచ్చును. కణాదునియొక్క న్యాయసూత్రాంథమును, పిదప రచనయు నిట్టిదే. కణాదానుయాయు లందఱు కాణాదులే. జగత్తునకు మూలకారణము పరమాణు వని వారిమతము. కణాదునియొక్క పరమాణువ్యాఖ్యానమును, పాశ్చాత్యులగు నాధునికశాస్త్రజ్ఞుల పరమాణువ్యాఖ్యానమును రెండు నొకరీతిగనే యున్నవి. పదార్థములను విభజించిన, తుట్టతుదకు విభాగార్హత లేనివానిని పరమాణువు (పరమ + అణువు) లని చెప్పుచున్నారు. ఈపరమాణువులు గుమికూడినకొలఁది వానియందు నవీనగుణములు సంయోగముచేఁ బుట్టుటవలన నేర్వేఱుపదార్థములు పుట్టుచున్నవి. మనస్సునకును ఆకాశమునకును పరమాణువు లున్నవి. అవి కలిసి యొక్కచో నుండిన చైతన్య మగును. పృథివి, అప్పు (జలము) తేజస్సు, వాయువు, వీనిపరమాణువులు స్వభావముగనే వేర్వేఱుగ నున్నవి. పృథివికి మూలభూత మగుపరమాణువునందు నాలుగుగుణములును (రూపము, రసము గంధము, స్పర్శము), జలపరమాణువునందు మూఁడుగుణములును, తేజఃపరమాణువునందు రెండును, వాయుపరమాణువున నొకగుణము నున్నవి. ఈరీతిన సర్వజగత్తును ననాదినుండియు సూక్ష్మములు, నిత్యములు నగుపరమాణువులచే వ్యాపింపఁబడినది. పరమాణువులు దక్క జగత్తునకు మూలకారణము లేదు. సూక్ష్మములు నిత్యములు నగుపరమాణువు లొకదానితో నొకటి కలియుట కారంభ మయినప్పుడు సృష్టియందు వ్యక్తపదార్థములు పుట్టును. వ్యక్తసృష్టియొక్క యుత్పత్తి విషయమై నైయాయికులచేఁ గల్పింపఁబడిన యీకల్పనకు 'ఆరంభవాద' మని పారిభాషికనామము. కొందఱు నైయాయికు లీపరమాణువులకంటెఁ బైన నేమి యున్నదియు విచారింపరు. మరణసమయమునం దీశ్వరుని స్మరింపు మని దగ్గఱ నున్న యాప్తులు చెప్పఁగ "పీలవః పీలవః పీలవః!"—"పరమాణువులు! పరమాణువులు!! పరమాణువులు!!!"—అని యొకానొకనైయాయికుఁ డన్నట్లు కథను జెప్పుచున్నారు. అయినను కొందఱు నైయాయికులు పరమాణువులయొక్క సంయోగమునకు నీశ్వరుఁడు నిమిత్తకారణ మని యంగీకరించి సృష్టియొక్క కారణపరంపరారూప మగుగొలుసును బూర్తి చేసికొనుచున్నారు. వీరిని సేశ్వరనైయాయికులని పిలిచెదరు. వేదాంతసూత్రములయొక్క ౨. వ యధ్యాయమునందలి

రెండవపాదమునందు మొదట నిపరమాణువాదమును (౨. ౨. ౧౧-౧౮), పిదప నీశ్వరుఁడు కేవలనిమిత్తకారణముగ నున్నాఁ డనుమతమును (౨. ౨. ౩౮-౩౯) ఖండింపఁబడినవి.

వెనుకఁ జెప్పిన పరమాణువాదముఁ జదివినయెడల పూర్వభాషాభ్యాసము చేసిన చదువరులకు, అర్వాచీనుఁడును రసాయనశాస్త్రజ్ఞుఁడు నగు 'డాల్టన్' అను పండితుఁడు ప్రతిపాదించినపరమాణువాదము స్మరణలోనికి రాకమానదు; కాని పాశ్చాత్యులదేశమునం దున్న 'డాల్టను' యొక్క పరమాణువాదము, 'డార్విన్' అనుపేరు గల ప్రసిద్ధుఁ డగుసృష్టిశాస్త్రజ్ఞునియొక్క యుత్క్రాంతివాదమువలన నెట్లు మూలబడినదో, యటులె పూర్వకాలమునందు హిందూదేశమున నైతము సాంఖ్యమతముచేఁ గాణాదమతము వెనుకకు మరలింపఁబడెను. మూలపరమాణువులకు కదలిక యెట్లువచ్చినదియుఁ గాణాదులు చెప్పలేరు. ఇంతియకాక, "వృక్షములు, మనుష్యులు, పశువులు మొదలగు సచేతనప్రాణులకు పైకెక్కుటకు మార్గమెటుల లభించినది? అచేతనములకు సచేతనత్వ మెటుల లభించును?" మొదలగు నితరము లయినను దేహములకు నీమతానుసారముగ సరి యగుసమాధానము రా నేరదు. ఈసంగతినిగుర్తించి బాగుగ పాశ్చాత్యులదేశమునందు ౧౯౦౦ శతాబ్దమునందు 'లామార్క్' 'డార్విన్' అను వారిచేతను, మనదేశమునందుఁ బూర్వమునఁ గపిలమహామునిచేతను చెప్పఁబడినది. ఒక్కమూలభూతపదార్థముయొక్క గుణములే వికసించుటచే సృష్టియొక్క సమస్తమగురచనయు నగుచున్న దని యీయిరువురమతము. ఈహేతువుచేతనే పూర్వమున హిందూదేశమునను, ప్రకృతమున పాశ్చాత్యులదేశమునను పరమాణువాదము వెనుకఁబడినది. అటులె పరమాణువు లవిభాజ్యములు కావనియిప్పటిపదార్థశాస్త్రజ్ఞులచే సిద్ధాంతీకరింపఁబడెను. ఇప్పు డెట్లు సృష్టిలోనియనేకపదార్థములను విడఁదీసియుఁ బరీక్షించియు ననేకసృష్టిశాస్త్రముల యాధారమునఁ బరిమాణువాదమును, లేక, ఉత్క్రాంతివాదమును, సిద్ధముఁ జేయుచున్నారో యట్లు పూర్వమున లేకుండెను. సృష్టియందలిపదార్థములయందు వేర్వేఱు క్రొత్తక్రొత్తవియు నగుప్రయోగములను చేసి చూచి వాని ననేకవిధములుగ విభజించి వానియందలిగుణధర్మముల నిశ్చయించుట, సజీవసృష్టిలో నున్ననవీనములును ప్రాచీనములు నగు ననేకప్రాణులయొక్క శారీరావయవముల నొకచోటికిఁ జేర్చి పోల్చుట, మొదలగునాధిభౌతికశాస్త్రజ్ఞులనూతనయుక్తులు

కణాదునకుఁ గాని, కపిలునకుఁ గాని తోఁపలేదు. వారిదృష్టియెదుట నాసమయ మున నున్న నితరసామగ్రితో మాత్రమే వారు సిద్ధాంతీకరించిరి. అయినను సృష్టి యొక్క వృద్ధి గాని, క్షయము గాని యెట్లు జరుగుచుండు ననువిషయములో సాంఖ్య శాస్త్రకారులచేఁ జెప్పఁబడినతాత్త్వికసిద్ధాంతములలోను, అర్వాచీను లగునాధి భౌతికసిద్ధాంతులతాత్త్వికసిద్ధాంతములలోను విశేషము భేదము కానరా దనుసంగతి యాశ్చర్యకరమై యున్నది. సృష్టిశాస్త్రజ్ఞానాభివృద్ధి యగుటచే నిప్పటిమున కాధి భౌతికోపపత్తి యిప్పుడు మిక్కిలి యుక్తియుక్తముగ నున్నదనుట నొప్పుకొందుము. కావున నాధిభౌతికజ్ఞానాభివృద్ధిచే మనుజులకు వ్యావహారికదృష్టియందు విశేష లాభము కలిగిన దనుటయందు సందేహము లేదు; కాని యొక్క యవ్యక్తమగుమూలప్రకృతినుండి నానావిధము లగువ్యక్తపదార్థసృష్టి యెట్లు గాయె ననువిషయమున నర్వాచీనాధిభౌతికశాస్త్రజ్ఞులు కపిలునికంటె విశేషముగ నేమి యు సమాధానము చెప్ప లేదని నిశ్చయముగఁ జెప్పవచ్చును. ఈసిద్ధాంతమును, ఓదప వాయాప్రదేశములయందు 'హెకెల్' యొక్క సిద్ధాంతమును బోల్చి చూచుటకై కొంచెము నిరూపించెదను. 'హెకెల్' అనునతఁడు ఈసిద్ధాంతముఁ గ్రొత్తగఁ గని పెట్టలేదు. 'డార్విన్' 'స్పెన్సరు' మొదలగు పూర్వాధిభౌతికపండితుల గ్రంథా ధారముచే, తాను స్వసిద్ధాంతమును బ్రతిపాదించినట్లు 'హెకెల్' తన గ్రంథముల లోఁ దేటతెల్లముగ వ్రాసికొనెను. అయిన నీసిద్ధాంతముల నన్నిటి నొకచోటఁ జేర్చి 'హెకెల్' 'ప్రపంచముయొక్క కిటుకు'* అను గ్రంథమున సంక్షేప ముగను సులభముగను జెప్పుటయు, కాలక్రమమునకు ఆ 'హెకెలు' వకేయాధిభౌతికతత్త్వముల యందు నాస్తిక్యమును గల్పించి, దానిమతము ప్రధానముగ నీముద్రప్రకారముగాఁ జెప్పఁబడుచున్నది. 'హెకెల్' చెప్పునవి విషయము మిక్కిలి యిఱుకులో నున్న దని చెప్పనక్కఱలేదు. కావున నిచ్చో నీసిద్ధాంతము నంతకంటె విశేషముగ విచారించుటకు శక్యము కానేరదు. ఈవిషయ మై విశేషముగ తెలిసికొనఁగోరువారు 'స్పెన్సర్' 'డార్విన్' 'హెకెల్' మొద లగు ప్రముఖులయొక్క గ్రంథములనే చూడవలయును.

* *The Riddle of the Universe* by Ernst Haeckle అను గ్రంథముయొక్క R. P. A. cheap Reprint అను మరల ముద్రింపించిన పుస్తకమును నేను ప్రకృతస్థలమున నుదాహరణార్థమై గ్రహించితిని.

కాపిలసాంఖ్యమును విచారించుటకు ముందుగ, 'సాంఖ్య'శబ్దముయొక్క వేర్వేఱగు రెండర్థముల నిచ్చుటఁ జెప్పుచున్నాము. మొదటియర్థము కపిలాచార్యులచేఁ జెప్పఁబడిన సాంఖ్యశాస్త్రము. అదియే యీ ప్రకరణమునందును, భగవద్గీతయందును నొకసారి (గీ. ౧౮. ౧౩) చెప్పఁబడినది; కాని యీయర్థమే కాక సమస్తమగు జ్ఞానమును సామాన్యముగ 'సాంఖ్య'మనియె పేర్కొనుట వాడుకయై యున్నది. కాన దానియందు వేదాంతశాస్త్రముసైతము చేరియున్నది. 'సాంఖ్యనిష్ఠ', 'సాంఖ్యయోగము' అను శబ్దములందున్న సాంఖ్యశబ్దమునకు నీసామాన్యార్థమే వివక్షితముగ నున్నది. భగవద్గీతలలో నీనిష్ఠయందున్నవారిని సాంఖ్యులని (గీ. ౨. ౩౯; ౩. ౩; ౫. ౪-౫; ౧౩. ౨౪) చెప్పినచోట, సాంఖ్యులనఁగా, నొకకాపిలసాంఖ్యమార్గమవలంబించినవార లని యర్థము గాదనియు, ఆత్మానాత్మవిచారముచే సర్వకర్మల సన్యసించి బ్రహ్మజ్ఞానమునందు మగ్నులయిన వేదాంతులు అనియుఁ జెప్పిరి. 'సాంఖ్య' మను శబ్దము 'సం-ఖ్యా' యను ధాతువునుండి యుత్పన్నమగుటచే లెక్కపెట్టువాఁడని మొదట నర్థమగును. కాపిలశాస్త్రమునందలి మూలతత్త్వముల లెక్క యిరువదియైదు గాన వానిని లెక్కించువాఁడను నర్థమునందు 'సాంఖ్య' మను నొకపేరు మొదట నుత్పన్నమైనది. పిదప సాంఖ్య మనఁగా: సామాన్యముగ సర్వవిధమైన తత్త్వజ్ఞానము, అని వ్యాపకార్థము కలుగఁజేసినటుల శబ్దశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. కావున మొట్టమొదటనుండియు కాపిలభిక్షువులను సాంఖ్యులని చెప్పుట వాడుకయగుటచే వేదాంతులగు సన్యాసులకుసైతము నాశబ్దమే యుపయోగింపఁబడుచున్నటుల తోఁచుచున్నది. ఎటులయినను సరే; సాంఖ్యశబ్దమున కీయర్థభేదమున సందేహము లేకపోవునిమిత్తమై యీప్రకరణమునకు 'కాపిలసాంఖ్యశాస్త్ర' మని నేఁ బేరు [?] స్పష్టముగ నిడితిని. కణాదన్యాయశాస్త్రమువలెనే యీకాపిలసాంఖ్యశాస్త్రమునందును, సూత్రము లున్నవి; కాని గౌడపాదాచార్యులుగాని, శారీరకభాష్యకర్తలగు శంకరాచార్యులుగాని, ఈసూత్రములను దమగ్రంథములలోఁ నాధారముగఁ [?] గైకొనకపోవుటచే నీసూత్రములు ప్రాచీనములు కావని యనేకుల యభిప్రాయము. ఈశ్వరకృష్ణునియొక్క 'సాంఖ్యకారిక'లను గ్రంథ మీసూత్రములకంటె ప్రాచీన మని యెన్నుచున్నారు. ఆకారికలపై శంకరాచార్యులవారి పరమగురువగు గౌడపాదులు గారు భాష్యముఁ జేసిరి. కావున శాంకరభాష్యమునందు సైతి మీకారికలే యనువాదము చేయఁబడినవి. మఱియు శ. స. ౫౭౦ [illegible] కంటె పూర్వమునందు జైనాభాష

లోనికి తర్జుమా చేయఁబడిన యీగ్రంథ మిప్పుడు లభించును. *"షష్టితంత్ర"మను నఱువది ప్రకరణములు గలగ్రంథ మంతకుఁ బూర్వమే సిద్ధమై యుండెను. దాని యందలి తాత్పర్యమే (కొన్ని ప్రకరణములను వదలి) డెబ్బదియార్యావృత్తములతో నీగ్రంథమునఁ జెప్పఁబడినది యని యీశ్వరకృష్ణుచే నీకారికలచివరఁ జెప్పఁబడినది. 'షష్టితంత్ర' మనుగ్రంథ మిప్పుడు లభింపదు కావున నీకారికలయాధారముననే కాపిలసాంఖ్యశాస్త్రముయొక్క మూలసిద్ధాంతముల నే నిచ్చో వివేచనఁ జేయుచున్నాను. మహాభారతమున సాంఖ్యమత మనేకాధ్యాయములందు నిరూపింపఁబడినది; కాని దానియం దన్నిచోట్లను వేదాంతమతము కలిసియుండుటచేఁ గాపిల సాంఖ్య మిది యని నిశ్చయించుటకు మఱియొకగ్రంథ మాలోచింపవలసివచ్చును. ఆవిషయములో సాంఖ్యకారికలకంటె నధిక ప్రాచీనమగు మఱియొకగ్రంథ మేదియుఁ గాన్పింపదు. "సిద్ధానాం కపిలో మునిః" "సిద్ధులలోఁ గపిలముని నేనే." (గీ. ౧౦. ౨౬) అని భగవంతుఁడు గీతలలోఁ జెప్పియుండుటచేఁ గపిలాచార్యుల యోగ్యత స్పష్టమగును. అయినను కపిలఋషి యెక్కడ నెప్పుడు పుట్టెనదియు తెలియదు. సనత్కుమారుఁడు, సనకుఁడు, సనందనుఁడు, సనత్సుజాతుఁడు,

---

* బౌద్ధగ్రంథములనుండి యీశ్వరకృష్ణులనాఁటివిషయ మిప్పుడు లెస్సగనే తెలిసికొనఁబడినది. బౌద్ధపండితుఁ డగు వసుబంధుని గురువు ఈశ్వరకృష్ణునకు సమకాలికుఁడును ప్రతిపక్షిగను నుండెను. వసుబంధునియొక్క జీవచరిత్రము పరమార్థునిచే (ఇ. స. ౪౯౯-౫౬౯లో) చైనాభాషలో వ్రాయఁబడినది. అది ఇప్పుడు ప్రసిద్ధమై ముద్రింపఁబడియున్నది. ఈహేతువుచే నీశ్వరకృష్ణునికాలము సుమారు ఇ. స ౪౫౦ అయి యుండును. అని డాక్టర్ 'టకకసు' అనువానిచే స్థిరపఱుపఁబడినది. Journal of the Royal Asiatic Society of Great Britain and Ireland, 1905 p. p. 33. 53. కాని డాక్టర్ 'విన్సెంట్ స్మిత్'అనువానియొక్క మతముంబట్టి వసుబంధునికాలమే ఇస్వీ సన్ యొక్క నాల్గవశతాబ్దముగ (సుమారు ౨౮౦-౩౬౦) ఉండవలయును. ఏలన: అతని గ్రంథములు ఇ. స. ౪౦౪ లో చైనాభాషయందు భాషాంతరీకరింపఁబడినవి. వసుబంధునికాలమిట్లు వెనుకకు లాగఁబడియుండుటచే నీశ్వరకృష్ణునికాలముగూడ నట్లనే సుమారు రెండు వందల సంవత్సరములు వెనుకకు(అనఁగా; ఇ. స. ౨౪౦ సుమారుకు)లాగవలసి వచ్చినది. Vincent Smith's Early History of India, 3rd. Edition, P. 328,

సనుఁడు, సనాతనుఁడు, కపిలుఁడు నను వీ రేడ్గురు బ్రహ్మమానసికపుత్త్రులనియు, వారికి జ్ఞాన మాజన్మసిద్ధ మనియు, శాంతిపర్వమున (౩౪౦. ౬౭) నొకచోఁ జెప్పఁబడినది. మఱియొకచోట (శాం. ౨౧౮) కపిలునకు 'ఆసురి' శిష్యుఁడనియు, నాయాసురికి పంచశిఖుఁడు శిష్యుఁ డనియు, నాతఁడు జనకునకు సాంఖ్యశాస్త్రముపదేశించెననియు నున్నది.మఱియు శాంతిపర్వమునందు (౩౦౧. ౧౦౮-౧౦౯) "సాంఖ్యులచే సృష్టిరచనాసంబంధము మొదలగువానిలోఁ జెప్పఁబడినవిషయమే పురాణములందు, నితిహాసములందు, నర్థశాస్త్రమున దన్నిదిక్కులఁ గాన్పించుచున్న"దని భీష్ముఁడు చెప్పినట్లు స్పష్టముగఁ గాన్పించుచున్నది. వేయేల? "జ్ఞానం చ లోకే యదిహాస్తి కించిత్సాంఖ్యాగతం తచ్చ మహన్మహాత్మన్." "ఈజగత్తున జ్ఞాన మెంతయు సాంఖ్యులవలననె వెలువడినది" (మ.భా.శాం ౩౦౧. ౧౦౯) అని చెప్పినను జెప్పవచ్చును. పాశ్చాత్త్యగ్రంథకారు లుత్క్రాంతివాదము నిప్పు డన్ని విషయముల నేల యుపయోగింతురో చక్కఁగ విచారించితి మేని, యుత్క్రాంతి వాదముయొక్క సిద్ధాంతముతో సమాన మగుసాంఖ్యశాస్త్రమును, మనదేశమునం దున్నవారును బూర్వము ప్రతివిషయమునందును గ్రహించి యుండుట యొక నూతనవిషయముగఁ దోఁపదు. (౧) గుణత్త్వోత్కర్షము, (౨) సృష్టిరచనయందలి యుత్క్రాంతితత్త్వము*, (౩) బ్రహ్మాత్మైక్యము ననునీ మూఁడుకల్పన లనేకవత్సరముల క్రిందనే యొకానొకమహాత్మునకు స్ఫురించినవి. కావున నేఁడు యూరోపుదేశమునందే సామాన్యసిద్ధాంతములు కాని, వ్యాపకతత్త్వములు కాని, ప్రచారములో నున్నవో, వానినె యనుసరించి తాము ప్రతిపాదించుట మనువారు సామాన్యముగ నన్నిదేశములలో నున్నగ్రంథములయందును లెస్సగఁ గాన్పించును.

కానిమ్ము; కాపిలసాంఖ్యశాస్త్రముయొక్క యభ్యాస మర్వాచీనకాలమునందుఁ దఱుచుగ నశించుటచే దాని నిప్పుడు ప్రస్తావించుట యవసరమైనది. ఇప్పుడు కాపిలసాంఖ్యశాస్త్రమునం దున్నముఖ్యసిద్ధాంతము లేవియో విచారిం

---

* 'ఉత్క్రాంతితత్త్వ' మనుశబ్దము Evolution Theory అను నర్థమున ప్రస్తుతము రూఢ మయిన మన నాశబ్దమునే నే నిచ్చో నుపయోగించితిని. కాని యుత్క్రాంతిశబ్దమునకు సంస్కృతమున 'మరణ'మనియర్థము; కావ, ఉత్క్రాంతితత్త్వమనుశబ్దముకంటె గుణవికాసము, గుణోత్కర్షము, లేక, గుణపరిణామ మను సాంఖ్యులయొక్క శబ్దమునే యుపయోగించుట మిక్కిలి ప్రశస్తముగ నుండునని నాయభిప్రాయము.

తము. ఈజగత్తున నూతనపదార్థమెప్పుడును బుట్టదు. కారణ మేమి యన: "శూన్యమునుండి (అనఁగా: తొలుత నేమియు లేకపోవుట యనుదానినుండి) శూన్యము తప్ప మఱియొకటి యేమియుఁ బుట్టుటకు వీలులేదు. కావున పుట్టినవస్తువునందుఁ (అనఁగా: కార్యమునందు) గానవచ్చుగుణములు దేనివలనఁ బుట్టినవో, దానియందు (అనఁగా: కారణమునందు) సూక్ష్మరూపముగ నైన నుండి తీరవలయు నని తప్పక యెఱుంగవలయు"నని సాంఖ్యశాస్త్రమునందలి మొదటిసిద్ధాన్తము(సాం. కా. ౯). "ఒకపదార్థము నశించుటచే దానినుండి మఱియొక పదార్థము పుట్టును." అని బౌద్ధకాణాదులసిద్ధాన్తము. "బీజము నష్టమైనపిదప దానియందుండి యంకురమును, అది నశించినపిదప దానినుండి వృక్షమును బుట్టుచున్న"దని వా రుదాహరణము నిత్తురు; కాని సాంఖ్యులును, వేదాన్తులును ఈమతము నొప్పుకొనరు. వృక్షముయొక్క బీజమునందున్న ద్రవ్యము నశింపక, యదియే భూమి, నీరు, గాలి యందుండి మఱియొక ద్రవ్యము నాకర్షించుకొనుటచే, బీజమునకు నంకురము క్రొత్తరూపమును(అనఁగా: ఆకృతిని) గలుగఁజేయును (వే.సూ.శాం.భా. ౨. ౧. ౨౪ చూడుఁడు). అట్లనే కొయ్యలు కాలినేని, దుమ్ము, పొగ మొదలగునవి దానిరూపాంతరములై యున్నవి. కట్టెలలోని ద్రవ్యము పూర్తిగ నశించుటచే, పొగ యను నూతనపదార్థము పుట్టలేదు. "కథ మసతః సజ్జాయేత" "ఏది యెప్పటికి లేనే లేదో, దానినుండి, యున్నట్టి పదార్థ మెట్లుపుట్టును" (ఛాం. ౬. ౨. ౨) అని ఛాందోగ్యోపనిషత్తులోఁ జెప్పఁబడినది. జగత్తుయొక్క మూలకారణమునకు "అసత్" అను శబ్దము ఉపనిషత్తులలో నక్కడక్కడ నుపయోగింపఁబడి యున్నది. (ఛాం. ౩. ౧౯. ౧; తై. ౨. ౭. ౧); కాని, దానికర్థము 'అభావము—లేమి' యని కానేరదు. నామరూపాత్మక మగువ్యక్తస్వరూపముయొక్క (అనఁగా: సృష్టియొక్క) యభావము మాత్రమే దానియర్థమని వేదాన్తసూత్రములందు సిద్ధాంతీకరింపఁబడెను. (వే.సూ. ౨. ౧. ౧౬—౧౭.) పాలవలనఁ బెరుఁగు పుట్టును గాని యుదకమునుండి పుట్టనేరదు. నువ్వులనుండి నూనె వచ్చును గాని ఇసుకనుండి రానేరదు. ఇట్టి ప్రత్యక్షానుభవములనుండియును సిద్ధాన్తము నంగీకరింపవలసివచ్చును. కారణమునందు లేనిగుణములు కార్యమునందు స్వయముగఁ బుట్టునని యంగీకరించినయెడల, నీటివలనఁ బెరుఁగేల పుట్ట దను ప్రశ్నకు సమాధానము చెప్పుట సాధ్యము కానేరదు. సారాంశ మేమి యన: స్వయముగ లేనిపదార్థమునుండి యిప్పు డస్తిత్వములో నుండుపదార్థములు పుట్టనేరవు. కావున నేకార్యమును విచారించినను దానియొక్క ప్రకృతిద్రవ్యాంశమును, గుణమును, మూల

కారణమునం దేరూపమున నయిన నుండి తీరవలయు నని సాంఖ్యులచే సిద్ధాంతీక
రింపఁబడెను. ఈసిద్ధాన్తమునకే సత్కార్యవాద మని పేరు. పదార్థములందున్న
జడద్రవ్యములును, కర్మశక్తియు నెప్పుడును నశింపవు. ఏపదార్థమున కైన నెన్ని
రూపాంతరములు వచ్చినను, తుదకు సృష్టియం దున్నముఖ్య మగుద్రవ్యాంశము
యొక్కయు, కర్మశక్తియొక్కయు మొత్తము మెప్పుడు నొకరీతిగనే యుండును
సిద్ధాంత మర్వాచీను లగుపదార్థవిజ్ఞానశాస్త్రజ్ఞులచే సైతము సిద్ధాన్తీకరింపఁబడెను.
దీపము వెలుగునప్పుడు చమురు నశించుచున్న దని మనకు గోచరించు చున్నను,
తైలపరమాణువులు పూర్తిగ నశింపక, కాటుక, పొగ, మొదలగుసూక్ష్మద్రవ్య
ములరూపము నొంది యస్తిత్వమును జెందియున్నవి. మఱియు నీసూక్ష్మద్రవ్యములఁ
గలిపి చూచిన మేని యంతయును, చమురుగ నుండుచున్నప్పుడు దానితోఁ గలిసిన
గాలియందలి పదార్థమును, అను నీరెంటియొక్కయు తూనిక సమానముగ నుండును.
మఱియు నీపద్ధతియే కర్మశక్తిని సంబంధించు నని యిప్పుడు సిద్ధ మయినది. కాని
యాధునిక పదార్థవిజ్ఞానశాస్త్రజ్ఞుల యొక్కయు సాంఖ్యశాస్త్రజ్ఞుల యొక్కయు
సిద్ధాన్తములు రెండును జూపుల కేకములుగఁ గనిపించినను, సాంఖ్యులసిద్ధాన్త మొక
పదార్థమునుండి మఱియొకపదార్థము పుట్టు ననునొకవిషయమునకు మాత్రమే
(అనఁగాఁ గార్యకారణభావమాత్రమునకే) సంబంధించును; కాని యర్వాచీన మగు
పదార్థవిజ్ఞానశాస్త్రమునం దున్నసిద్ధాన్తములు దీనికంటె నధికవ్యాపకములుగ నున్న
వనుట గుర్తింపవలయుఁగూడను. కార్యమందలియేగుణ మైనను గారణమున లేనిగుణ
ములనుండి పుట్టఁజాలదనునదియే కాక, కారణములకు కార్యస్వరూపము వచ్చినపిదప
నాకార్యమం దున్నద్రవ్యాంశమును, కర్మశక్తియును, లేశమైన నశింపక, పదా
ర్థములందు నెల్లప్పుడు స్థితులయం దున్నద్రవ్యాంశమునకును, కర్మశక్తికిని సంబంధిం
చినట్లు నిశ్చయము నిప్పుడు నన్యత్పత్తిముననే యగుచుండును గాని, ఎక్కువయైనను,
తక్కువయైనను గానేరదు." అని ప్రత్యక్షప్రయోగములవలన గణితపద్ధతితో నిప్పుడు
సిద్ధాన్తము చేయఁబడెను. ఇదియే యీరెండుసిద్ధాన్తములలో నుండుగొప్పభేదము.
ఈయూహతోఁ జూచినచో భగవద్గీతయందు "నాసతో విద్యతే భావః"—
"ఏది లేదో యది యెప్పుడును నస్తిత్వమునకు రానేరదు." ఈ మొదలగురెండవయధ్యా
యారంభమునఁ జెప్పఁబడినసిద్ధాన్తములు (గీ. ౨. ౧౬) మొదటను 'సత్కార్య
వాదము'వలెఁ గనఁబడినను, కేవలము కార్యకారణాత్మక మగుసత్కార్యవాదముకంటె
నర్వాచీనము లగుపదార్థవిజ్ఞానశాస్త్రము నందలిసిద్ధాన్తములకును, ఆసిద్ధాన్తముల
కును, అధికసామ్యమున్నట్లు గన్పించుచున్నది. పూర్వమునం దుదాహరింపఁబడిన

ఛాందోగ్యోపనిషత్తునందలి వచనముల కిదియే భావము. 'సత్కార్యవాదము' యొక్క సిద్ధాంతములను వేదాంతులు సైత మొప్పుకొందురు; కాని, యీ సిద్ధాంతములు, సగుణ సృష్టికంటె పైకిం బోలేవు. నిర్గుణమునుండి సగుణము పుట్టినటు లేలగాన్పించు ననుమానములకు సమాధానము చేయుటకుం జెప్పవలయుననియు వ్యాసవేదాంతశాస్త్రము యొక్క యభిప్రాయమని సారాంశము. ఈ వేదాంతమతము సవిస్తరముగ ముందుముందు నధ్యాత్మప్రకరణమున విచారింపంబడును. ఇప్పుడు సాంఖ్యులమత మెంతవఱకు వ్యాపించినదో యదిమాత్రమే విచారింపవలసినది. కావున సత్కార్యవాదము యొక్క సిద్ధాంతము నెఱుంగి విచారించి క్షరాక్షరవిచారశాస్త్రమునందు సాంఖ్యులు దాని నెటుల నుపయోగము చేసినదియు విచారింతము.

సాంఖ్యమతానుసారముగ నీ సత్కార్యవాదము సిద్ధమగు నేని దృశ్యసృష్టి యొక్క యుత్పత్తి, పూర్వమునం దేమియు పదార్థము లేనిదే శూన్యమునుండియే పుట్టినదనుమతము తెనంబటనే యడంగిపోవును. కారణము—'శూన్య' మనంగా 'లేద'ని యర్థము. 'ఏదియు లేనిదానియందుండి యునికిగలవస్తువులు పుట్టవు' అనియు స్పష్టార్థము. అనంగా: సృష్టి యేదైన నొకపదార్థమునుండి పుట్టినదై యుండవలయును. ఇప్పుడు మనకు సృష్టియందుం గనంబడునట్టియు లన్నియు నామూల పదార్థమునందు మొదలనుండియు నమునియందే సూక్ష్మముగ సిద్ధమగుచున్నవి. ఇప్పుడు సృష్టివైపునకుం జూచితిమేని దానియందు మనుష్యులు, పశువులు, మానుజులు, తాళ్లు, బంగారము, వెండి, వజ్రము, నీళ్లు, వాయువు మొదలగు నానేక పదార్థములు మన యింద్రియములకు గోచరము లగుచున్నవి. వానిరూపములును, గుణములును వేఱుగనే యున్నవి. ఈ భేదము, (అనంగా: నానాత్వము) స్థిరమగు నదియుం, మూలము నందున్నదియు కాకపోవుటచే నాయన్నియు సర్వవస్తువులయందున్న ద్రవ్య మొకటిగనే యున్నదని సాంఖ్యులసిద్ధాంతము. అర్వాచీనులగు రసాయనశాస్త్రజ్ఞులు కొన్ని కొన్ని ద్రవ్యములను వేఱుపఱచి మొదట యనుమానించి రందుపుత్త్వములు మూలపదార్థములని స్థిరపఱిచిరి. కాని, "యీయనువార ములు తత్త్వములును స్థిర మయినవి కాకపోవుటచే, మొదట నేదో యొకపదార్థమున్నది. ఆపదార్థమునందుండియే సూర్యుండు, చంద్రుండు, నక్షత్రములు, భూమి మొదలగు ప్రపంచమంతయుం బుట్టినవి" అని పాశ్చాత్యులగు పదార్థశాస్త్రవేత్తలు ఇప్పుడు నిశ్చయించిరి. కావున నాసిద్ధాంతవిషయమై విశేషవివేచన చేయ నక్కఱయుండదు. జగత్తునందలి యన్ని పదార్థములకు మూలభూతమగు ద్రవ్యమును సాంఖ్యశాస్త్రమునందు ప్రకృతి యని

నుడువుదురు. 'ప్రకృతిశబ్దార్థము 'మూలము (మొదలు)' అని యగుటచే నీప్రకృతి నుండి ముందుబుట్టఁబోవుపదార్థములను 'వికృతు'లని యైనను, 'మూలభూతద్రవ్యములవికారము' లనియైనను జెప్పుదురు;

కాని, యన్నిపదార్థములలోను ద్రవ్య మొక్కటియే యైనను, ఈద్రవ్యము నందలిగుణముగూడ నొక్కటియే యైనను, సత్కార్యవాదానుసారముగ నొక గుణమునుండియే యనేకగుణములు వెలువడుటకు వీలులేదు. ఱాయి, మన్ను, నీరు, బంగారము, మొదలగుజగత్తులోని వేర్వేఱుపదార్థములను జూచితిమేని, వాని యందు వేర్వేఱగు ననేకగుణము లుండునట్లుల గనఁబడును. కావున పదార్థమాత్రముయొక్క గుణములను దొలుతఁ బరీక్షించి యాగుణములె సత్త్వమని, రజస్సని, తమస్సని మూఁడువర్గములుగ సాంఖ్యులచే విభజింపఁబడినవి. కారణ మేమి యన: ఏపదార్థమును తీసికొన్నను, శుద్ధమును నిర్మలము నగుపూర్ణావస్థయు, తద్విరుద్ధ మగునికృష్టావస్థయు ననురెండుభేదములు సహజముగ నావస్తువున నుండుటచే, నికృష్టావస్థనుండి పూర్ణావస్థలోనికి వృద్ధినొందుచుండుటయే దానియొక్క ప్రవృత్తిగ నుండునట్లుల కానఁబడును. ఈమూఁడవస్థలలోను శుద్ధావస్థను సాత్త్వికమనియు, నికృష్టావస్థను దామసమనియు, ప్రవర్తకావస్థను రాజసమనియు విశేషణముల నిచ్చి సత్త్వము, రజస్సు, తమస్సు ననునీమూఁడుగుణములు నన్నిపదార్థములకు మూలభూత మగుద్రవ్యమునందు (అనఁగ: ప్రకృతియందు) ప్రారంభమున నేయున్న దని సాంఖ్యులు చెప్పుచున్నారు. వేయేల? ఈమూఁడుగుణములె ప్రకృతి యనియు ననవచ్చును. ఈమూఁడుగుణములలోను ఒకొకదానిసామర్థ్యము తొలుత నొకరీతిగ నుండుటచే, మొదట ప్రకృతి సామ్యావస్థయం దుండును. ఈసామ్యావస్థ జగత్తుయొక్క ప్రారంభదశయం దుండును. జగత్తు లయ మగునేని తిరుగ నుత్పన్న మగును. సామ్యావస్థయందు చలనము మొదలగున వేమియు నుండవు. సర్వము స్తబ్ధముగ నుండును. అనంతరమున నీమూఁడు గుణములు హెచ్చుతగ్గు లయ్యెనేని ప్రవృత్త్యాత్మక మగుచోగుణములచే మూలప్రకృతియందుండి యాయా పదార్థములు పుట్టినపిదప సృష్టి కారంభ మగును. సత్త్వరజస్తమోగుణములను నీ మూఁడును తొలుత సామ్యావస్థలో నుండుటచే వానియందు హెచ్చుతగ్గు లెట్లుల కలుగు నని యిప్పుడొకశంక వెలువడుచున్నది; కాని, ప్రకృతియొక్క స్వాభావికమూలధర్మమె యిది యని సాంఖ్యులు సమాధానము చెప్పుదురు. (సా. కా. ౬౧.) ప్రకృతి జడ మైనను స్వయముగ నే యది సర్వవ్యవహారములఁ జేయుచున్నది.

ఈమూఁడుగుణములలోను తెలివి యనునది సత్త్వగుణముయొక్క లక్షణము. అజ్ఞానము (తెలివిలేమి) తమోగుణధర్మము. రజోగుణ మనునది ప్రవర్తకము (అనఁగా: మంచిచెడుపనులయందుఁ బ్రవర్తింపఁజేయునది). ఈమూఁడు గుణములు ఎప్పుడును వేర్వేఱుగ నుండవు. అన్నిపదార్థములందును సత్త్వరజస్తమోగుణములు కలిసి యున్నవి. మఱియు నీకలయిక యెప్పుడును మూఁడుగుణముల న్యూనాధిక భావముననుసరించియే యుండును; మూలద్రవ్య మొకటి యైనను, గుణభేదముచే నొకమూలద్రవ్యమునుండియే, బంగారము, ఇనుము, మన్ను, నీరు, ఆకసము, మానవశరీరము మొదలగు వేర్వేఱు వికారములు పుట్టుచున్నవి. దేనిని మనము సాత్త్వికపదార్థమనెదమో దానియందు రజస్తమస్సు లను రెండుగుణముల కంటెను సత్త్వగుణముయొక్క పరాక్రమ మెక్కువగ నుండుటచే, దానియం దెప్పుడు నుండు రజస్తమోగుణము లణఁగఁ ద్రొక్కఁబడుటవలన మనదృష్టికి మాత్రము ప్రసరింపవు. రూఢిగఁ జూచితిమేని సత్త్వరజస్తమోగుణములు మూఁడును ఇతర పదార్థములందువలెనే సాత్త్వికపదార్థమునందును నున్నవని యెఱుంగవలయును. కేవల సాత్త్వికములును, కేవలరాజసములును, కేవలతామసములును లేనే లేవు. ప్రతి పదార్థమునందును మూఁడుగుణములయొక్కయు పరస్పరసంబంధము కలదు. ఈ హెచ్చుతగ్గు లగుటలో నేగుణము ప్రబల మగునో, దానినిబట్టి ప్రతిపదార్థమును, సాత్త్విక మనియు, రాజస మనియు, తామస మనియు మనము చెప్పుచున్నాము. (సాం. కా. ౧౨; మ. భా. అశ్వ. అనుగీత ౩౬; మఱియు, శాం. ౩౦౫. చూడుము) ఉదాహరణము:—మనశరీరములో రజస్తమస్సులకంటె సత్త్వ మధికమగునేని మన దేహమునందు జ్ఞానము వెలిఁగి సత్య మేదియో తెలియును. చిత్తవృత్తి శాంతమగును. ఇంతియేకాని, ఇట్టిసమయమునందు శరీరమున రజస్తమస్సులు బొత్తిగ లేకపోవు. అవి యణఁగియుండుటచే వాని సామర్థ్యము బయలుపడనేరదు. (గీ. ౧౪. ౧౦) సత్త్వమునకు మాఱుగ రజోగుణము ప్రబల మగునేని మానుషశరీరమందు లోభ ముత్పన్న మగుటచే, 'కావలయు' ననుకోరిక పుట్టి యనేకకృత్యములను జేయుటకు మనుజుఁడు ప్రవర్తించును. అటులనే సత్త్వరజస్సులకంటె తమస్సు ప్రబల మగు నేని, నిద్ర, ఆలస్యము, స్మృతిభ్రంశము మొదలగుదోషములు శరీరమునం దుత్పన్నము లగును. అనఁగా: జగత్తునందలి పదార్థములలో, బంగారము, లోహము, పాదరసము మొదలగు నానాత్వము లన్నియు ప్రకృతియందలి సత్త్వరజస్తమోగుణముల యన్యోన్యసంబంధముయొక్కయైనను, హెచ్చుతగ్గుల యొక్కయైనను ఫలమే యని తాత్పర్యము. మూలప్రకృతి యొకటియయినను నీనానాత్వ మెట్లు

పుట్టు ననువిచారమును 'విజ్ఞాన' మని చెప్పుచున్నారు. దీనియందె సకలాధిభౌతిక శాస్త్రములు చేరును. ఉదాహరణము:—రసాయనశాస్త్రము, విద్యుచ్ఛాస్త్రము, పదార్థవిజ్ఞానశాస్త్రము అను నీ సర్వవిధజ్ఞానములును విజ్ఞానములే యగును.

సాంఖ్యమునందలి యీ మూలప్రకృతి, 'అవ్యక్తము' (అనఁగా: ఇంద్రియములకు నగోచర మగునది,) దానియందలి సత్త్వరజస్తమోగుణముల యన్యోన్యసంబంధముచేఁ బుట్టెడు ననేకపదార్థములు మనయింద్రియములకు గోచరము లగుచున్నవి. అనఁగా: మనము చూచునదియు, వినునదియు, నాకునదియు, వాసన చూచునదియు, తాఁకునదియు వ్యక్త మని సాంఖ్యశాస్త్రమునఁ జెప్పఁబడెను. 'వ్యక్తము' అనఁగ: ఇంద్రియములకు స్పష్టముగ గోచర మగుపదార్థము. అదివానియాకృతిచే నైనను, రంగుచే నైనను, లేక, యింకొకగుణముచే నైనను వ్యక్త మగును. వ్యక్తపదార్థము లనేకము లుండుటచే వానిలో వృక్షము రాయి మొదలగు కొన్ని 'స్థూలములు'గను, మనస్సు, బుద్ధి యాకాశము మొదలగునవి కొన్నిపదార్థము లింద్రియములకు గోచరము (వ్యక్తము) లైనను 'సూక్ష్మములు'గను నున్నవి. సూక్ష్మ మనఁగా: 'చిన్నది' యని యిచ్చోట నర్థము కానేరదు. కారణమేమన: ఆకాశము సూక్ష్మమైనను, జగత్తునంతయు వ్యాపించియున్నది. కావున సూక్ష్మ మనఁగా: స్థూలముకంటె విభిన్నమని యైనను, వాయువుకంటె విరళ మని యైనను తెలియఁగవలయును. స్థూల సూక్ష్మశబ్దములచే నేపదార్థముయొక్క సంఘటన యెట్లున్నదో యెఱుఁగనగును. వ్యక్తావ్యక్తశబ్దములచే నావస్తువుయొక్క ప్రత్యక్షజ్ఞానము మనకుఁ గలుగుటకు వీలున్నదో లేదో తెలియును. కావుననే వేర్వేఱగు రెండుపదార్థములు సూక్ష్మములైనను వానిలో నొకటి వ్యక్తము, రెండవది యవ్యక్తము కాఁగలదు. ఉదాహరణము: వాయువు సూక్ష్మ మయినను స్పర్శేంద్రియముచే నది యెఱుంగఁబడుటవలన దానిని వ్యక్త మందురు. సర్వపదార్థములయొక్కయు మూలద్రవ్య మగు ప్రకృతి వాయువుకంటె నత్యంత సూక్ష్మ మగుటచే నేయింద్రియమునకును గోచరము కానేరదు. అందుచేతనే యవ్యక్త మగుచున్నది. ప్రకృతియే యింద్రియమునకు గోచరింపకపోయె నేని 'యది యున్నటుల ప్రమాణ మేమి?' యని యొక ప్రశ్న వెలువడును; కాని యనేకపదార్థముల నవలోకించినపిదప సత్కార్యవాదానుసారముగ నాయన్నిటియొక్క మూలరూప మింద్రియప్రత్యక్షములో గోచరింపకపోయినను, సూక్ష్మరూపముచే నుండియే తీరవలయును

నని యనుమానముచే సాంఖ్యులీ ప్రశ్నకు సమాధానముఁ జెప్పిరి (సాం. కా. ౧). మఱియు వేదాన్తులచే బ్రహ్మాస్తిత్వము సిద్ధపఱచుట కీయుక్తియే స్వీకరింపఁబడినది (కఠ. ౩. ౧౦-౧౩. మీఁదివానిపైని శాంకరభాష్యమును జూడుము). ప్రకృతి యత్యంతసూక్ష్మమనియు, నవ్యక్తమనియు నిట్లు నంగీకరించితిమేని నైయాయికులపరమాణువాదము స్వయముగనే భ్రష్టమగును. కారణమేమి యనఁగా:పరమాణువు లవ్యక్తములు నసంఖ్యములు నయినను ప్రతిపరమాణువును స్వాతంత్ర్యవ్యక్తిగాఁ గాని, యవయవముగఁ గాని యుండుటచే రెండుపరమాణువులనడుమ నేమిపదార్థమున్న దనుప్రశ్న మరల శేషించియేయున్నది. కావుననే, "ప్రకృతిలో పరమాణురూపమైనయవయవభేదము లేమిచే నది యెప్పుడునొకదాని కొకటి సంబంధించియే, లేక, యొకేటిగ నన్నే, నడుమ నేమియు ఖండము లేక, యవ్యక్తము (ఇంద్రియములకు గోచరము కానిది) నిరవయవము నగురూపముతో నెల్లప్పుడు నచటను వ్యాపించియున్నదని సాంఖ్యులు నిశ్చయించెదరు. పరబ్రహ్మాను వర్ణించుచు 'దాసబోధ' యనుగ్రంథమున శ్రీసమర్థరామదాసస్వామివారిచే—

"జకడే పహావే తికడే అపార, కోణీకడే నాహీపార.
ఏకజినసీ స్వతంత్ర, దూసరే నాహీ." (దాస. ౨౦. ౨. 3)

"ఎటుచూచిన నది (బ్రహ్మము) యపారముగనే యున్నది. ఎక్కడను దాని కంతము గానరాదు. అదియొక్కటే విధము గలదియు, స్వతంత్రమైనదియునై యున్నది. దానియందు ద్వైతము (మఱి యేమియు) లేదు." అని చెప్పఁబడెను. ఈవర్ణన సాంఖ్యులయొక్క ప్రకృతికి సైతము సరిపోవుచియే యున్నది. త్రిగుణాత్మకమగు నవ్యక్తము, స్వయంభువు నేకవిధమైనదియు నగుటచే నంతట నిండి లేక నిండి యున్నది. ఆకాశము వాయువు మొదలగు భేదము పిదపఁ గలిగినది; అవి సూక్ష్మము లయినను, వ్యక్తము లగుటచే వీని కన్నిటికి మూలభూతమగు ప్రకృతియే, స్థిరమైనదియు సర్వవ్యాపకము నగునవ్యక్తమయినది. అయినను వేదాన్తుల పరబ్రహ్మమునకు సాంఖ్యులప్రకృతికిని భూమ్యాకాశముల కున్నంతభేద మున్నది. కారణ మేమి యనఁగా: పరబ్రహ్మము, చైతన్యరూపమును నిర్గుణము నయినది. ప్రకృతి జడరూపమును, సత్త్వరజస్తమోమయ మయినదియు (అనఁగా: సగుణముగ)నై యున్నది; కాని యీ విషయములో విశేషవిచారము పిదపఁ జేయుదము. ప్రస్తుతము సాంఖ్యులయొక్క ఖరిమేమియనునది మనకువిచారణీయము. స్థూలసూక్ష్మములు, వ్యక్తావ్యక్తములు నను

శబ్దములకు నిర్వచనము చేసినపిమ్మట సృష్టియొక్క ప్రథమారంభమునఁ బ్రతిపదార్థము సూక్ష్మము నవ్యక్తము నగుప్రకృతియొక్క రూపమగుటచే వ్యక్తము (అనఁగా; ఇంద్రియగోచరము) అయెను. ప్రళయకాలమున నీవ్యక్తస్వరూపము నాశన మగు నేని మరల నవ్యక్తప్రకృతితోఁ గలిసి యవ్యక్తమగుచున్న దని చెప్పవలసివచ్చును. గీతలయందును నీమతమే యనువదింపఁబడినది. (గీ. అ. ౮ మఱియు, శ్లో. ౧౮) ఈయవ్యక్తప్రకృతికే 'అక్షర' మనియు, ప్రకృతినుండి పుట్టినసర్వపదార్థములకును 'క్షర'మనియు సాంఖ్యులిడిన నామములు. క్షరమనఁగ 'బొత్తిగ నశించు నది' యను నర్థమునుగ్రహింపక 'కేవలము వ్యక్తస్వరూపముయొక్క నాశ' మని మాత్రమే యిచ్చట నర్థము చెప్పవలయును. ప్రధాన మనియు, గుణక్షోభిణి యనియు, బహుధానక మనియు, ప్రసవధర్మిణి యనియు ప్రకృతికి నామాంతర ములున్నవి. సృష్టియందున్న యన్నిపదార్థములకును మూలము గావుననే ప్రధాన మనియు, ప్రకృతియొక్క గుణత్రయసామ్యావస్థను స్వయముగనే మార్చునదిగా వున గుణక్షోభిణియనియు, గుణత్రయరూప మగుపదార్థభేదముయొక్క బీజములు దానియందుండుటచే బహుధానక మనియు, దీనినుండి సకలపదార్థములుపుట్టుచు న్నవి (ప్రసూతములు) కావున ప్రసవధర్మిణి యనియు, నామములు ప్రకృతికిడు చున్నారు. ఈప్రకృతినే వేదాన్తశాస్త్రమునందు 'మాయ' (అనఁగా: మాయిక మగుదృశ్యము) అని చెప్పుచున్నారు.

సృష్టియందలిసకలపదార్థములు 'వ్యక్త' మనియు, 'అవ్యక్త'మనియు, లేక, 'క్షర' మనియు, 'అక్షర'మనియు రెండు వేఱుగ నున్నపిదప క్షేత్రజ్ఞవిచారమునఁ జెప్పఁబడినయాత్మ, మనస్సు, బుద్ధి, యహంకారము, ఇంద్రియములు ననునవి, సాంఖ్యమతానుసారముగ నేవర్గములోఁ జేర్పఁదగినవనునది మొదటిప్రశ్నయై యున్నది. క్షేత్రమును నింద్రియములును జడములే యగుటచే వ్యక్తమునందే యవి చేరును. కాని, మనస్సు, నహంకారము, బుద్ధియు ననువానికిని విశేషముగ నాత్మ కును, వ్యవస్థ యెట్టులచేయవలయునో. యూరపుఖండమునం దిప్పుడు ప్రసిద్ధుఁడును సృష్టిశాస్త్రవేత్తయు నైన 'హెకెల్' అను నాతఁడు మనస్సు, బుద్ధి, యహంకా రము, ఆత్మ యనునివి యన్నియు శరీరధర్మములుగానే యున్న వని తనగ్రంథము లలో నిరూపించుచున్నాఁడు. మనుజునిశిరస్సులోని మెదడు చెడె నేని, యతని స్మరణశక్తి నశించును. అతనికి పిచ్చియెత్తుటను మనము చూచుచున్నాము. అటులే శిరస్సుపై గాయము తగిలి యందలి మెదడులోనియొకభాగము చెడిపోయె నేని

యా భాగమునకు మానసికశక్తి లేనటుల గాన్పించుచున్నది. మనోధర్మ మనునది జడముయొక్క గుణముగనే యున్నది. సారాంశ మేమన:—జడమునుండి దాని నెక్కాలమునందును వేఱుపఱచుటకు సాధ్యము కానేరదు. కావుననే తలయందు మెదడువలెనే, మనోధర్మము, నాత్మయు ననువానిని, వ్యక్త మను వర్గములోనే చేర్ప వలయును. ఈరీతిగ వ్యవస్థ జేసిన మేని, యవ్యక్తము, జడప్రకృతి యనునవియె తుదకు నేకాకులై (౭ టిగ) మిగిలియుండును. కారణ మేమి యన:— సర్వవ్యక్త పదార్థములు నిమూలభూత మగునవ్యక్తమునుండియే పుట్టినవి. ప్రకృతి తప్ప జగత్తును నుత్పాదకుండు గాని, కర్త గాని మఱియొకండు లేడు. మూల ప్రకృతియొక్క శక్తి వృద్ధి యగుచుండగనే, దానికి 'చైతన్యము', లేక, 'యాత్మ' అను రూపాన్తరము వచ్చును. ఈమూలప్రకృతికిని, నకార్యకారణవాదమునకు వలె, విధానములును, నియమములును స్థిరము లయినవి; వానివలెనే సర్వజగత్తును, దానితోపాటు మనుజులును కారాగృహవాసులవలె నున్నారు. 'ఆత్మ' యని వేఱుపదార్థము లేదనుటయే కాక, యది యవినాశి గాదు, స్వతంత్రము నయినది గాదు. ఇంక మోక్ష మెచ్చటినుండి వచ్చును? 'నాయిచ్ఛానుసారముగ నేనేపని చేయుదు'నని యొక్కొకనికిం దోచునది భ్రమయే. ప్రకృతి యేమూలమున నాగునో యతండా మూల కేవలము. సారాంశ మేమి యన: "కై. ? కర మాధవరావు" యనువానిచే 'గలహాకర' యను నాటకారంభమున [illegible] పదములలో (పల్లవి) చెప్పినరీతిగ నున్నది.

> "విశ్వ సర్వ హేఁ మోఠేఁ గృహ హేఁ ప్రాణిమాత్ర త్యాంతీల కైదీ,
> పదార్థధర్మాఁచియా శృంఖలా త్యాఁతేఁ కోణీ న తోడీ."

"ఈప్రపంచ మంతయును నొకగొప్పకారాగృహము. ప్రాణులందఱును ఖైదీలు. పదార్థములయొక్క గుణధర్మములు అను ఈసంకెళ్ల నెవ్వరును త్రెంపంజాలరు." ఇట్లు సకల మగుచరాచరసృష్టియొక్క యు వ్యవహారము నడచుచున్నదని "హేకెల్" అను వాసమతము. సర్వసృష్టికిని మూల మైనరీతిగ జడమును నవ్యక్తము నగుప్రకృతి యొక్క యేదియు యగుటచే దనమతమునకు 'నద్వైత' మని* 'హేకెల్' పేరిడుకొనెను; కాని యీయద్వైతము జడమూలకము (అనగా:

---

* అద్వైతమునకు Monism అని 'హేకెల్' మొదట పేరిడెను. అందున్నై ది 'హేకెల్' ఒక స్వతంత్రముగ గ్రంథమును వ్రాసెను.

జడ మగునొక్క యాకృతియందె సర్వవిషయములను జేర్చునది) అగుటచే దీనిని జడాద్వైత మని కాని యాధిభౌతికశాస్త్రాద్వైత మని కాని నే నందును.

కాని, సాంఖ్యశాస్త్రకారు లీజడాద్వైతము నొప్పుకొనరు. మనస్సు, బుద్ధి, అహంకారము, ఇవి పంచభూతాత్మక మగుజడప్రకృతి ధర్మములుగ నున్న వను విషయమును వా రొప్పుకొందురు. తదనుసారముగ నవ్యక్త మగుప్రకృతియం దుండి క్రమముగ బుద్ధి, అహంకారము మొదలగు గుణములు పుట్టె నని సాంఖ్య శాస్త్రమునఁ దొలుతఁ జెప్పఁబడినది; కాని జడప్రకృతియందుండి చైతన్యముపుట్టుటకు వీలులేకపోవుటయే కాక, యెంత దైనను తనభుజములమీఁదఁ దా నెటుల యాసీనుఁడు కాలేఁడో, యటులే, ప్రకృతి తెలుసుకొనది, లేక, చూచునది, ప్రకృతికంటె వేఱగుపదార్థమైననే కాని "నేను దీని తెలుసుకొనుచున్నాను" అను సంభాషణమే ప్రచారములో నుండ నేరదు. సృష్టివ్యవహారము నంతటి మేని "నే తెలుసుకొనునదియు, లేక, చూచునదియు, నాకంటె వేఱుగ నున్న" దని యంద ఱకు ననుభవములోనే యున్నది. కావున జ్ఞాత జ్ఞేయము, చూచువాఁడు చూడఁబడువస్తువు, లేక, ప్రకృతిని చూచువాఁడు జడప్రకృతియు, అను నీరెండుపదార్థములును నారంభమునందుండి వేర్వేఱుగ నున్నవని సిద్ధాంతీకరించుట యావశ్యక మగునని సాంఖ్యులచే నిశ్చయింపఁబడినది. (సాం. కా. ౧౭.) పూర్వప్రకరణమునందు క్షేత్రజ్ఞుఁ డనియు, నాత్మ యనియుఁ జెప్పఁబడినపదార్థమె ద్రష్టయు, జ్ఞాతయు, ఉపభోక్తయు నగుటచే, ఈతనినే సాంఖ్యశాస్త్రమునందు 'పురుషుఁడు' అని, లేక, 'జ్ఞ' (జ్ఞాత) అని చెప్పుచున్నారు. ఈజ్ఞాత ప్రకృతి కంటె వేఱగుటవలన స్వభావముగనే ప్రకృతిసంబంధము లగుసత్త్వరజస్తమోగుణములకు దూరముగ నుండువాఁడు, అనఁగా: నిర్గుణుఁడును, వికారమును బొందనివాఁడును, జూచుట తెలుసుకొనుట మొదలగునవి తప్ప నితరమగు దాని నేమియును జేయనివాఁడును, అగుటచే జగత్తునందు జరుగుపటాటోప మంతయు నొకప్రకృతిధర్మమే యయి యున్నదని సిద్ధమగుచున్నది. సారాంశ మేమన: (౧) 'ప్రకృతి' యచేతనము, 'పురుషుఁడు' సచేతనుఁడు; (౨) ప్రకృతి పటాటోపమును జేయును, పురుషుఁ డుదాసీనుఁడు నకర్తయు నగును; (3) ప్రకృతి త్రిగుణాత్మకము, పురుషుఁడు నిర్గుణుఁడు; (౪) ప్రకృతి గ్రుడ్డిది, పురుషుఁడు సాక్షి; ఇట్లు రెండు వేర్వేఱుతత్త్వము లీసృష్టియం దనాదిసిద్ధములుగను స్వతంత్రములుగను స్వయంభువులుగను నున్నవి యని సాంఖ్యశాస్త్రసిద్ధాన్తము. దాని ననుసరించియే భగవద్గీత

అలో—"ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి," "ప్రకృతియు, పురుషుఁడు నను వీరిద్దఱు ననాదులుగ నున్నారు" (గీ. ౧౩. ౧౯) అని తొలుతఁ జెప్పి, వెంటనె—"కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతి రుచ్యతే" "దేహేంద్రియవ్యాపారములను ప్రకృతి యొనర్చుచున్న" దనియు, "పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతు రుచ్యతే" "పురుషుఁడు సుఖదుఃఖముల యనుభోగమునందు కారణమగుచున్నాఁ"డనియుఁ జెప్పఁబడినది; కాని, "ప్రకృతిపురుషు లిద్దఱనాదులు." అనుమతము గీతలయందుఁ జెప్పఁబడినను, ఈరెండుతత్త్వములు స్వతంత్రములు స్వయంభువులు నని గీత యొప్పుకొన దని యెఱుఁగవలయును. కారణమేమి యన: గీతలయందలి ప్రకృతి తన 'మాయ' యని భగవంతుఁడు చెప్పినాఁడు. (గీ. ౭. ౧౪; ౧౪. ౩) మఱియుఁ బురుషునివిషయములో సైతము—"మమైవాంశో జీవలోకే" "వాఁడు నాయంశమై యున్నాఁడు"(గీ.౧౫.౭.)అని చెప్పినాఁడు. అనఁగ: గీత సాంఖ్యశాస్త్రముకంటె నెక్కుడుగనే పిదాంచినది; కాని యిప్పుడే గీతపై పునకు దృష్టిని బోనియక సాంఖ్యశాస్త్రము ముందేమి చెప్పుననువిషయము విచారింతము.

సాంఖ్యశాస్త్ర ప్రమాణముగ సృష్టియం దున్న పదార్థములన్నియు, అవ్యక్తము (మూలప్రకృతి), వ్యక్తము (దానివికారము), పురుషుఁడు (జ్ఞుఁడు) అని మూఁడు వర్గములుగ నున్నవి. కాని వీనిలో వ్యక్తపదార్థముయొక్క స్వరూపము ప్రళయకాలమున నశించును; కావున మూలమున నదలియవ్యక్తప్రకృతి, పురుషుఁడు నను నీరెండుతత్త్వములును మిగిలియుండును. ఈరెండుమూలతత్త్వములు 'అనాదులు, స్వయంభువులు' నని సాంఖ్యులయొక్క సిద్ధాంతము. కావున వారిని ద్వైతులు (రెండుమూలతత్త్వముల నంగీకరించువారు) అని చెప్పుచున్నారు. వీరు ప్రకృతి పురుషులకంటె వ్యతిరిక్త మగునీశ్వరుని గాని, స్వభావమును గాని, కాలమును గాని, మఱియొకమూలతత్త్వమును గాని యొప్పుకొనరు.* కారణ మేమి యన: సగుణుఁ డగునీశ్వరుఁడు, కాలము, లేక, స్వభావము ననునవి యన్నియు,

* ఈశ్వరకృష్ణుఁడు శుద్ధనిరీశ్వరవాది; ఈతనిసాంఖ్యకారికలయందుమూలమగువిషయము డెబ్బది యార్యావృత్తములలో నిమిడ్చి చెప్పఁబడినదని తుద నున్న మపసంహారాత్మకము లగుమూఁడుశ్లోకములలోఁ జెప్పఁబడినది; కాని, 'కోల్‌బ్రుక్" అనువానిచేతను 'విల్సన్' అనువానిచేతను, జేయఁబడినయింగ్లీషు భాషాంతరముతోఁగూడి బొంబయిలో, రా. రా. తుకారామ తాత్యాచే ముద్రింపఁబడిన

వ్యక్తము లగుటచే నవ్యక్త మగుప్రకృతియందుండి వెలువడువ్యక్తపదార్థమునందె

పుస్తకములో మూలవిషయముపై నఱువదితొమ్మిదియార్యలుమాత్రమే యుండెను. అప్పుడు డెబ్బదియవశ్లోక మేది యని 'విల్సన్'నకు శంక కలిగెను. కాని యాశ్లోక మాతనికి లభింపనందున నాసందేహ మట్లే నిలచియుండెను. ఈలభింపనియార్యావృత్తము ప్రస్తుతముం దున్నవానిలో నఱువదియొకటవశ్లోకమునకుం దరువాతిదై యుండవలయునని నాయభిప్రాయము. ఆఱువదియొకటవశ్లోకముపై నున్నగౌడపాదాచార్యులంగారిభాష్యము రెంటికిం గలదు. మఱియు (౧౬౧) ఈభాష్యము నందలి ప్రతీకము లగుపదములం దీసి కూర్చు మేని,

*"కారణ మీశ్వర మేకే బ్రువతే కాలం పరే స్వభావం వా
ప్రజాః కథం నిర్గుణతో వ్యక్తః కాల స్స్వభావ శ్చ."

అని యగును. ఇది పూర్వోత్తరసందర్భములనుసైతము ననుసరించియే యున్నది. ఈయార్య నిరీశ్వరమతమును బ్రతిపాదించును గాన, వెనుకటివారలలో నెవరో తీసివైచినట్లు తోంచుచున్నది; కాని మూలశ్లోకములలో జామాతృశోధను (అనఁగా: జను వేమియు రానివాఁడైన నెఱుఁగక మామగారు తనయల్లునిం దాటియాకులలో వ్రాసినగ్రంథమునకు హరితాళము (కప్పు) పెట్టుమనఁగా, ఆమూర్ఖుఁడు ఆపుస్తకములోని గ్రంథము వ్రాయనిట్టియాకులకుసైతము హరిదళముపూసెనఁట. ఇట్టిదానికి జామాతృశోధ యనుపేరు) ఏ యీబుద్ధిమంతుఁ డాశ్లోకము యొక్క భాష్యమునుసైతము తీసివైచుటను మఱచినందున మనము శోధించి యాశ్లోకమును గనిపెట్టంగలిగితిమి. కాని యాజామాతృశోధకుని మన మిప్పుడుపకారిగ నెన్నవలయును. పూర్వము కొందఱు స్వభావమును, మఱికొందఱు కాలమును జగత్కారణముగఁ దలంచుచుండ, వేదాంతు లందఱికన్న నెక్కువలోఁతుగ విమర్శించి 'ఈశ్వరుఁడు జగత్కారణ'మని చెప్పిరి. ఇది 'శ్వేతాశ్వతరోపనిషత్తు'లోని యాఱవయధ్యాయమందలి తొలిమంత్రమువలనఁ దెలియుచున్నది. ఈమంత్ర మేమన:—

"స్వభావ మేకే కవయో వదన్తి కాలం తథాఽన్యే పరిముహ్యమానాః,
దేవ స్యైషా మహిమా తు లోకే యే నేదం భ్రామ్యతే బ్రహ్మచక్రమ్."

కాని, యీమూఁడుమూలకారణములను సాంఖ్యులొప్పుకొన రని తెలియఁ జేయుటకే పైఁ జెప్పినయార్యావృత్తమును, ఈశ్వరకృష్ణుఁ డఱువదిరెండవదానినిగా వ్రాసెను.

యవి చేరును. ఈశ్వరుఁడు నిర్గుణుఁ డని యున్నను సత్కార్యవాదానుసారముగ, నిర్గుణ మగుమూలతత్త్వమందుండి త్రిగుణాత్మక మగుప్రకృతి యేనాఁడును పుట్టనేరదు; కాని 'ప్రకృతియు, పురుషుఁడు' నను రెండుపదార్థములకంటె నీసృష్టియందు మూఁడవది యగుకారణ మేదియు లేదని వారిచే సిద్ధాంతీకరింపఁబడియున్నది. ఈరీతిగ రెండుమూలతత్త్వములను నిశ్చయించినపిదప నారెండుపదార్థములనుండియు సృష్టి యెటుల గలిగిన దనువిషయమును తమమతము ననుసరించి వారు వ్యవస్థ చేసిరి. నిర్గుణపురుషుఁడు స్వయముగ నేమి చేయుటకు సమర్థుఁడు కాకపోయినను ప్రకృతికి నతనికి సంయోగ మగునేని, యావు దూడకుఁ బాలిచ్చినటులును, సూదంటుఱాతిసామర్థ్యముచే నినుమున కాకర్షణశక్తి వచ్చినటులును, మూల మగునవ్యక్తప్రకృతి తనగుణములయొక్క (సూక్ష్ములు, స్థూలములు) వ్యక్తస్వరూపమును పురుషునియెదుటఁ జూపును. (సాం. కా. ౫౭) పురుషుఁడు సచేతనుఁడు, జ్ఞాతయు నైనను, కేవలు (నిర్గుణు)ఁ డగుటచే నతనియొద్ద స్వయముగఁ గర్మలను జేయుసాధనము లేమియు లేవు. ప్రకృతి, కర్మలను జేయునది యైనను, జడము, లేక, యచేతన మగుటచే నేపని చేయవలయునో దానికిఁ దెలియదు. కావున గ్రుడ్డివాఁడును, కుంటివాఁడును కలిసినపిదప, గ్రుడ్డివానిభుజముమీఁదఁ గుంటివాఁడు కూర్చుండుటచే నిరువురపనియు దారి సాగునటుల, జడప్రకృతికిని, సచేతనుఁ డగుపురుషునకును సంయోగము గలిగ నేని, సృష్టిలోనికర్మ కారంభమగును. (సాం. కా. ౨౧). మఱియు నాటకములందు ప్రేక్షకులమనోరంజనమునకై యేరీతిని నొకానొకనటుఁడు కొంతసేపు రాకవేషమును మఱికొంతసేపు మఱియొకవేషమును ధరించి యాడునో, యటులనే పురుషునియొక్క లాభము కొఱకు (పురుషార్థముకొఱకు) పురుషుఁ డేమియు ప్రత్యుపకారము చేయకపోయినను, ప్రకృతి, సత్త్వరజస్తమోగుణములయొక్క హెచ్చుతగ్గులచే ననేకవేషములఁ దాల్చి పురుషునియెదుట నాట్యముఁ జేయుచుండును. (సాం. కా. ౫౯) ఈప్రకృతియొక్క నాట్యమును మఱచి, మోహముచేఁ గాని, లేక, వృథాభిమానముచేఁ గాని (గీ. ౩. ౨౭) ప్రకృతియొక్క యీకర్తృత్వమును పురుషుఁడు తనపై ననవసరముగ వేసికొని సుఖదుఃఖము లనునాత్రాళ్ళతో నెంతవఱకుఁ దన్ను బంధించుకొనుచున్నాఁడో, యంతవఱకు నతని కెప్పుడును మోక్షము లభింపదు; కాని యెప్పుడు త్రిగుణాత్మకప్రకృతి వేఱయినది యనియు, తాను వేఱయినవాఁ డనియు జ్ఞానము పురుషునకుఁ గలుగునో, యప్పుడే యతఁడు ముక్తుఁ డగుచున్నాఁడు (గీ. ౧౩. ౨౯-

౩౦; ౧౪. ౨౦). కారణ మేమి యన: ద్రష్ట (చూచువాఁడు) యగుపురుషుఁడు నిజముగఁ దొలుతనుండి కర్తయు బద్ధుఁడును గాఁడు. వాఁడు స్వతంత్రుఁడుగను, స్వభావముగనే యకర్తయు నై యున్నాఁడు. ఈయున్నదంతయు ప్రకృతియొక్క కార్యము. వేయేల? మనోబుద్ధులుసైతము ప్రకృతియొక్క కార్యములే యగుటచే బుద్ధిసంబంధ మగుజ్ఞాన మంతయు ప్రకృతి చేయుపనులఫలమే యై యున్నది. ఈ జ్ఞానము, సాత్త్విక మనియు, రాజస మనియు, తామస మనియుఁ ద్రివిధముగ నున్నది. (గీ.౧౮.౨౦-౨౨) వానిలో బుద్ధికి సాత్త్వికజ్ఞానము కలిగె నేని "నేను వేఱు, ప్రకృతి వేఱు" అని తోఁచును. సత్త్వము రజస్సు తమస్సనునవి మూఁడు గుణములును బ్రకృతిసంబంధములే కాని పురుషునివి కావు. పురుషుఁడు నిర్గుణుఁ డగుటచేఁద్రిగుణాత్మక ప్రకృతియే యతనికి సహాయముగ నున్నది (మ. భా. శాం. ౨౦౪.౮). ఈసాహాయ్య మెప్పుడు స్వచ్ఛ మయినది యగునో, అనఁగా: ప్రకృతి వికార మగుబుద్ధి యెప్పుడు సాత్త్విక మగునో, యప్పుడు 'నేను వేఱు, ప్రకృతి వేఱు' అని తనసత్యస్వరూప మీస్వచ్ఛ మగునద్దమునందుఁ బురుషునకుఁ బ్రతిఫలించును; ప్రకృతి లజ్జగురాలునలె మరల నాపురుషునియెదుట నాట్యము సలుపదు. ఈయవస్థ ప్రాప్త మగునేని, సర్వపాశములను డి ముక్తుఁడై స్వాభావికమగు కైవల్యపదమును బొందును. కైవల్య మనఁగ: కేవలత్వ (ఒంటరితనము, లేక, ప్రకృతి సంయోగము లేక యుండుట;) మని యర్థము. కావునఁ బురుషునియీనైసర్గిక స్థితినె సాంఖ్యశాస్త్రమునందు, మోక్ష (విడుదల) మని చెప్పుచున్నారు; కాని, యట్టిస్థితియందు "పురుషుఁడు ప్రకృతిని విడుచునా? లేక, ప్రకృతియే పురుషుని విడుచునా?" యనునొకసూక్ష్మ మగుప్రశ్న సాంఖ్యులచే నడుగఁబడినది. "భర్తకంటె భార్యయె తొలఁగెనా?, లేక, భార్యకంటె భర్త పోట్లాడెనా?" అని ప్రశ్న చేయుట వలె నీప్రశ్నయు నిరర్థక మని యనేకులకు స్ఫురించును. కారణ మేమి యన: రెండువస్తువులు వియోగమును బొందు నేని, యొకటి దేనిని విడచె నని విచారించుట నిష్ప్రయోజన మగుటచే రెండును బరస్పరము సడలించుకొని పోయె నని మన బుద్ధికి గోచర మగును; కాని, కొంత సూక్ష్మముగ విచారించితి మేని, సాంఖ్యుల యీప్రశ్న వారియూహను బట్టి తప్పు కాదని తోఁచును. సాంఖ్యశాస్త్రానుసారముగఁ బురుషుఁడు, నిర్గుణుఁడు, నకర్తయు, నుదాసీనుఁడు నగుటచే, 'వదలిపెట్టుట,' లేక, 'పట్టుకొనుట' అనునిక్రియలయొక్క కర్తృత్వ మాసిద్ధాంతమును బట్టి పురుషున కుండ నేరదు. (గీ. ౧౩. ౩౧-౩౨) కావునఁ గర్తృత్వ మనునది

ప్రకృతిధర్మ మగుటచేఁ బ్రకృతియే పురుషుని విడిచిపోవుచున్నది. అనఁగా: ప్రకృతియే పురుషునియందుండి తన్ను ముక్తురాలినిగఁ జేసికొనుచున్నదని సాంఖ్యులచే సిద్ధాంతీకరింపఁబడెను. (సాం. కా. ౬౨; గీ. ౧౩. ౩౪) సారాంశ మేమి యన:—మోక్ష మన, వెలుపలినుండి పురుషునకు సంప్రాప్త మగువేఱైన యవస్థ కానేరదు; పురుషునియొక్క స్వాభావికమగు మొదటిస్థితికంటె వేఱగు స్థితియును గానేరదు. ముంజగడ్డియొక్క చర్మము, లోపల నున్న కాఁడకంటె వే ఱయినట్లును, లేక, లోనున్న నాఁచు నీటికంటె వేఱయినట్లును, ప్రకృతిపురుషుల సంబంధమైయున్నది. ప్రకృతియొక్క గుణములచే మోహమునుజెందినసామాన్య పురుషుఁడీభేదమును గుర్తింపలేక సంసార మనెడుచక్రములోఁ దిరుగుచున్నాఁడు. కాని, యీభేదమును తెలిసికొనినవాఁడే ముక్తుఁడగును. అతనినే 'జ్ఞాత' '(లేక, బుద్ధుఁడు) యనియు, 'కృతకృత్యుఁ' డనియు వచింతు రని మహాభారతములోఁ జెప్పఁబడియుండుటచే (మ. భా. శాం. ౧౯౪. ౫౮; ౨౪౮.౧౧; ౩౦౬. ౩౦౮), ఈ "ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్" (గీ. ౧౫. ౨౦) అను గీతావచనమునం దున్నబుద్ధిమచ్ఛబ్దమున కిదియే యర్థము. అధ్యాత్మశాస్త్రదృష్టితోఁ జూచినను మోక్షమున కిదియే సత్యస్వరూపమైయున్నది. (వే. సూ. శాం. భా. ౧. ౧. ౪) కాని, "పురుషుఁడు స్వభావముగ నే కేవలుఁ" డనుటకు కారణము చెప్పక, "యాత్మ యాదియందుండియుఁ బరబ్రహ్మరూపుఁడగుటచే నతఁడు మూలభూత మగురూపమును (అనఁగా: పరబ్రహ్మము) పొందుటయే" 'మోక్ష' మనునదియే, సాంఖ్యుల వేదాంతముకంటె నద్వైతవేదాంతమం దున్నవిశేషమైయున్నది. సాంఖ్యవేదాంతములయందున్నభేదము ముందుప్రకరణములో స్పష్టముగఁ దెలుపఁబడును.

పురుషుఁడు (ఆత్మ) నిర్గుణుఁడు, ఉదాసీనుఁడు, అకర్తయు ననుసాంఖ్యమతి మద్వైతులకుఁ బూర్ణముగ సమ్మతమైన దైనను, ఒకప్రకృతినే మానినవారును, స్వతంత్రులు నగుపురుషు లాదియందుండియు నసంఖ్యులున్నా రనెడి యీపురుషుల సంఖ్యావిషయసంబంధమగు కల్పనను వేదాంతు లొప్పుకొనరు (గీ. ౮.౪; ౧౩. ౨౦-౨౨; మ. భా. శాం ౩౫౧; మరియు, వే. శాం భా. ౨. ౧. ౧.). ఈమాయాభేదముచే జీవులు వేర్వేఱుగ వెలయుచున్నారు. సత్యముగఁ జూచిన సర్వము బ్రహ్మమే యని వేదాంతులసిద్ధాంతము; కాని, యేల ప్రతిమనుజునియొక్క జన్మమరణ సంసారము లనునవి వేర్వేఱుగ నున్నవో, ఎందుచేత, ఒకఁడు సుఖి, మఱియొకఁడు దుఃఖి యనుభేదము స్పష్టముగ కాన్పించు చున్నదో, యాకారణముల

చేతనే ప్రతియాత్మయు, లేక, ప్రతిపురుషుఁడు ననాదిగ వేర్వేఱగుటచే వారిసంఖ్య యు ననంత మగును. (సాం. కా. ౧౮) సకలసృష్టికిని ప్రకృతి, పురుషుఁడు నను రెండును మూలతత్త్వములే; కాని, దానియందున్న పురుషశబ్దముచే నసంఖ్యులగుపురుషులసముదాయము చెప్పఁబడు నని సాంఖ్యులయొక్క యర్థమైయున్నది. ఈయసంఖ్యులగుపురుషులయొక్కయు, త్రిగుణాత్మకప్రకృతియొక్కయు సంయోగముచే సృష్టియందున్న సర్వవ్యవహారములు నడుచుచున్నవి. ప్రతిపురుషునకును ప్రకృతికిని సంయోగ మగు నేని ప్రకృతి తనగుణములయొక్కవ్యాప్తి నాపురుషునియెదుటఁ బెట్టును. పురుషుఁడు దాని ననుభవించును. ఇట్లు జరుగఁగా జరుగఁగా నేపురుషునకుఁ జుట్టునున్న ప్రకృతి సాత్త్వికరూపమగునో, యాపురుషునకే (అందఱకుఁగాదు) నిజమగుజ్ఞానము కలుగును. అజ్ఞానము పూర్వముగఁ గలిగినపిదప, ప్రకృతియొక్క నాట్య మాఁగుటచే, తన మూలభూత మగుకైవల్యస్వరూపమును బొందుచున్నాఁడు; కాని, యతనికి మోక్షము లభించినను, మిగిలినవానికి సంసారము నడుచుచునే యుండును. పురుషుఁ డీరీతిగ కైవల్యస్వరూపమును బొందెనేని, యాక్షణమునందె యాపురుషుఁడు ప్రకృతిపాశమునుండి ముక్తుఁడై యుండవలయు నని యెవరికైనను దోఁపవచ్చును; కాని, సాంఖ్యమతానుసారముగ నట్లు కానేరదు. ప్రకృతివికారము లగుదేహేంద్రియములు మరణపర్యంత మతనిని వదులవు. అట్లగుటకుఁ గారణ మేమి యన: "ఎట్లు, కుమ్మరియొక్క చక్రము పైకుండ సిద్ధమయి తీసివేయఁబడినను, పూర్వసంస్కారానుసారముగఁ జక్రము కొంతసేపు తిరుగుచుండునో, యట్లే కైవల్యమును జెందినపురుషునియొక్క శరీరము కొన్నిదినములు మిగిలి యుండు"నని సాంఖ్యులు చెప్పెదరు. (సాం. కా. ౬౭) అయినను కైవల్యముఁ జెందినపురుషునకు నాశరీరమువలన నేమి యాటంకమైనను సుఖదుఃఖములయొక్క బాధయైన నుండనేరదు. కారణ మేమి యన: జడప్రకృతియొక్క వికార మగుదేహము సైతము జడ మగుటచే సుఖదుఃఖములు రెండును దానికి సమానములుగ నేయుండును. మఱియు సుఖదుఃఖములు పురుషుని వని చెప్పవలసివచ్చెనేని 'ప్రకృతియొక్క వ్యవహారమును, తానును వేఱగుటచే సర్వకర్తృత్వములు ప్రకృతిచే కాని తనవి కావు' అను నీతత్త్వము నాపురుషుఁ డెఱింగినందునఁ బ్రకృతియెంత నాట్యము చేయుచున్నను తా నుదాసీనుఁడుగనే యుండును. ఏపురుషుఁడు ప్రకృతియొక్క గుణత్రయమునుండి ముక్తుఁడయి జ్ఞానమునుబొందఁడో, యతనికి జననమరణప్రవాహము తప్పదు; కాని సత్త్వగుణాధిక్యముచే దేవ

యోనియందును, రజోగుణాధిక్యముచే మానవయోనియందును, తమోగుణప్రాబల్యముచే పశువులయందును పుట్టును. (సాం. కా. ४४,५४) ప్రతిమనుజునకును చుట్టునున్నప్రకృతి (అనఁగా: స్వబుద్ధి) యందున్నసత్త్వరజస్తమములయొక్క హెచ్చుతగ్గులచే జననమరణరూపమగుసంసారచక్రఫలము నతఁడు పొందును. "ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థాః" "సాత్త్వికవృత్తి గలిగినపురుషులు స్వర్గమునకుఁ బోదురు." మఱియు, తామసపురుషుల కధోగతి ప్రాప్తమగునని సైతము గీతలలో చెప్పఁబడినది. (గీ. ౧४. ౧౮) కాని, యీస్వర్గాదిఫలము లనిత్యములు. జననమరణములనుండి ముక్తుఁడు గావలయునని తలఁచెనేని, లేక, సాంఖ్యపరిభాషానుసారముగఁ బ్రకృతికంటె నుండుతినభేదము. కైవల్యమును, స్థిరముగ నుంచవలయునని తలంచె నేని, త్రిగుణాతీతుఁడై విరక్త (సన్యస్తుఁ) డగుట దక్క నతనికి వేఱొండుమార్గమేదియు లేదు. కపిలాచార్యులుగారి కీజ్ఞానమును, వైరాగ్యమును బుట్టుకతోడనే సంప్రాప్తము లైనవి. కాని, యెల్లరకు నిట్టిస్థితి పుట్టుకతోడనే కలుగుట దుర్లభము. కావున తత్త్వవివేక రూపమగుసాధనముచే ప్రకృతిపురుషుల నడుమనుండుభేదము నెఱిఁగి, తనబుద్ధిని శుద్ధము చేసికొనవలయునని ప్రతిమనుజుఁడును బ్రయత్నింపవలయును. ఈప్రయత్నముచే బుద్ధి సాత్త్విక మగునెడల, వెంటనే జ్ఞానము, వైరాగ్యము, ఐశ్వర్యము అనుగుణములు పుట్టుటచే తుదకు మనుజునకుఁ గైవల్యప్రాప్తి యగును. ఈస్థలమునం దైశ్వర్యశబ్దమునకు, 'ఇచ్ఛయించిన పదార్థముల నెల్లఁ బొందుటకుఁ దగినయోగసామర్థ్య'మని యర్థము. సాంఖ్యమతానుసారముగఁ గర్మము సాత్త్వికగుణములలోనే చేరును; కాని కేవలధర్మముచే కేవల స్వర్గమే ప్రాప్తమగును. జ్ఞానవైరాగ్య (సన్యాస) ములచే, మోక్షమును, లేక, కైవల్యమును బొందిన పురుషులయొక్క దుఃఖములు ఆత్యంతికముగ నివర్తించునని దానియందున్నకడపటిభేదము కపిలాచార్యులచే నిరూపింపఁబడినది.

దేహేంద్రియబుద్ధులలో మొదట సత్త్వగుణ మధిక మగుటచే నంతకంతకు శ్రేష్ఠుఁ డగుచుఁ దుదకు 'త్రిగుణాత్మకప్రకృతివేఱు, తాను వే'ఱనుజ్ఞానమునొందిన పురుషుఁడు 'త్రిగుణాతీతుఁడు', అనఁగా: సత్త్వరజస్తమస్సులనుమూడుగుణములకును దూరముగనుండువాఁ డని సాంఖ్యులు చెప్పుచున్నారు. ఈత్రిగుణాతీతావస్థయో సత్త్వరజస్తమోగుణములలో నేగుణమును శేషించియుండదు. కావున సూక్ష్మదృష్టితో విచారించిన, సాత్త్వికము, రాజసము, తామసము నను మూఁడు స్థితులకంటె నీ స్థితి వేఱుగనే యున్నదని యొప్పుకొనవలసివచ్చును. ఈయభిప్రాయమును

మనస్సున నుంచుకొనియే భక్తిని, సాత్త్వికము, రాజసము, తామసము నని విభజించి యీగుణత్రయాతీతుఁ డగుపురుషుఁడు నిర్హేతుకముగ నభేదభావముతోఁ జేయు భక్తికి నిర్గుణభక్తి యని నాలవపేరు పెట్టఁబడినది (భాగ.౩. ౨౯; ౭.౧౪). కాని, సాత్త్వికము, రాజసము, తామసము నను నీవర్గీకరణము కన్న నధికమగు వర్గీకరణములోఁ బ్రయత్నించుట యుక్తము కానేరదు. కావున నె సత్త్వగుణము యొక్క యత్యంతోత్కర్షచేతనే, తుదకు త్రిగుణాతీతావస్థ ప్రాప్త మగు నని యంగీకరించి సాత్త్వికవర్గమునందే దీనిని సాంఖ్యశాస్త్రజ్ఞులు చేర్చుచున్నారు. గీతయందు నా పద్ధతియే స్వీకరింపఁబడినది. ఉదాహరణము:— 'ఉన్న దంతయు నొకటే' యను నభేదాత్మకజ్ఞానమే సాత్త్విక మగునని గీతలలోఁ జెప్పఁబడినది. (గీ. ౧౮. ౨౦); గీతలలో సత్త్వగుణమును వర్ణించుచుఁ ద్రిగుణాతీతావస్థ పదునాలుగవయధ్యాయములోఁ దుదను వర్ణింపఁబడినది; కాని, ప్రకృతిపురుషు లను ద్వైతము భగవద్గీతలయం దొప్పుకొనఁబడకపోవుటచే నాగీతలలో 'ప్రకృతి, పురుష, త్రిగుణాతీత' మొదలగు సాంఖ్యుల పారిభాషికశబ్దము లన్నియుఁ గొంచెము భిన్నమగు నర్థమున నుపయోగింపఁబడినవి. అనఁగా: సాంఖ్యులయొక్క ద్వైతముపై నద్వైతపరబ్రహ్మముయొక్క యాచ్ఛాదన గీతలలో స్థిరముగ నే సిద్ధాన్తీకరింపఁబడిన దని యెఱుఁగవలయును. ఉదాహరణము:— సాంఖ్యులయొక్క ప్రకృతిపురుషభేదమే పదుమూఁడవయధ్యాయమున గీతలలోఁ జెప్పఁబడినది (గీ. ౧౩. ౧౯. ౩౪); కాని, యక్కడ నుండు ప్రకృతిపురుషశబ్దములు క్షేత్రక్షేత్రజ్ఞశబ్దములకు సమానార్థకములుగ నే యున్నవి. అటులె పదునాలవయధ్యాయమునందున్న త్రిగుణాతీతావస్థయు, త్రిగుణాత్మక యగు మాయయొక్క వ్యాప్తినుండి వదలఁబడి, ప్రకృతి పురుషులకంటె నతీతుఁ డగు పరమాత్మ నెఱుంగు సిద్ధపురుషుని దని చెప్పఁబడినది. ప్రకృతియు, పురుషుఁడు నను నీరెండును వేఱగు తత్త్వము లని [illegible]చే 'పురుషునకుఁ కైవల్యము', అనఁగనే, త్రిగుణాతీతావస్థ యని యంగీకరించువారు సాంఖ్యులు గారు. అధ్యాత్మప్రకరణమున నీభేదమును స్పష్టముగఁ జూపించెదను; గాని, గీతలలో నధ్యాత్మపక్షమే ప్రతిపాద్య మైనను, అధ్యాత్మతత్త్వముఁ జెప్పుచు సాంఖ్యపరిభాషను గాని, సాంఖ్యవాదమును గాని ప్రతిదిక్కున నుపయోగించి యుండుటచే గీతలు చదువుచున్నపుడు శుద్ధసాంఖ్యులమతమే గీతలలో గ్రహింపఁదగి యున్నదని భ్రమాత్మకజ్ఞానము పుట్టుట కవకాశ ముండును. కావున సాంఖ్యశాస్త్రమున నుండు సిద్ధాన్తమునకును గీతయందున్న సాంఖ్యసిద్ధాన్తమునకు నున్న భేద మిచ్చో

కాంతము చెప్పఁబడినది. ప్రకృతి పురుషులకు దూరమున పరబ్రహ్మరూప మగు నొకమూలభూతజగత్తత్త్వముండునదే దాని నుండి ప్రకృతిపురుషు లెల్లరు సృజింపఁబడి రను నీ యుపనిషత్తులయం దున్నయద్వైతసిద్ధాన్తమున కనుకూలమయినవి దక్క నితరసాంఖ్యసిద్ధాన్తము లగ్రాహ్యము లని వేదాన్తసూత్రభాష్యమునందు శ్రీశంకరాచార్యులు వచించినారు. (వే. సూ. శాం. భా. ౨. ౧. ౩) గీతలయందలి యుపపాదనము నిటులేయున్నది.

ఇది కాపిలసాంఖ్యశాస్త్రము, లేక, క్షరాక్షరవిచారము

అను సప్తమప్రకరణము.

అష్టమ ప్రకరణము.

విశ్వముయొక్క సృష్టి సంహారములు.

"గుణా గుణేషు జాయన్తే తత్రైవ నివిశన్తి చ". *

మహాభారత, శాంతి. 305. 23.

కాపిలసాంఖ్యము ననుసరించి జగత్తుయొక్క స్వతంత్రమైనమూలతత్త్వము లగు ప్రకృతిపురుషులయొక్క స్వరూపమును, ఈరెంటికిని సంయోగ మను నిమిత్త కారణము పుట్టినపిదప పురుషునియెదుట ప్రకృతిచే ప్రదర్శింపఁబడిన స్వీయగుణముల యాపణ (దుకాణ)మునందుండి యతఁడెట్లు ముక్తుఁడు గావలయు ననునంశమును, వివేచింపఁబడినవి; కాని యీ ప్రకృతియొక్క యాపణము, లేక, నాట్యము 'సంసార రూపమగుకొట్టు'అని యొకమహారాష్ట్రకవి స్పష్టముగఁ జెప్పినాఁడు. దానినే జ్ఞానేశ్వరమహారాజుగారు 'ప్రకృతియొక్క టంకసాల'యని చెప్పుచున్నారు. ఆ ప్రకృతి యొక్క సంసారము, అనఁగా: ప్రకృతి యేక్రమముగ పురుషుని యెదుట వ్యాపించునో దానియొక్క లయ మెటు లగునో యావిషయ, మింకను బాగుగ వివరింపఁ బడలేదు. కావున నీప్రకరణమునందు దానిని విచారించుచున్నాఁడను. ప్రకృతి యొక్క యీవ్యాపారము నే "విశ్వముయొక్క సృష్టియు సంహారము"నని చెప్పు చున్నారు. కారణ మేమన: ఈజగత్తంతయు, లేక, సృష్టి యంతయు, సాంఖ్య మతానుసారముగ నసంఖ్యు లగుపురుషులయొక్క లాభముకొఱకే ప్రకృతిచే నిర్మింపఁబడినది. ప్రకృతిచే సర్వబ్రహ్మాండము నెటుల సృజింపఁబడిన దనువిషయము 'దాసబోధ'లో రెండుమూఁడుస్థలములందు సరసముగ 'సమర్థుని'చేఁ జెప్పఁబడినది: కాని యందుండియే విశ్వముయొక్క 'ఉభారణీ (సృష్టి)' 'సంహారణీ (లయము)' అనుశబ్దముల నేను గైకొంటిని. అటులె భగవద్గీతలయొక్క, యేడవ యెనిమిదవ యధ్యాయములలో నీవిషయమే ముఖ్యముగ నిరూపింపఁబడుటచే, పదునొకండవ యధ్యాయము యొక్కయారంభమున—"భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ

---

* గుణములయందే గుణములు వుట్టుచున్నవి. వానియందే లయమును పైతము పొందుచున్నవి.

విస్తరశో మయా" "భూతములయొక్క సృష్టిప్రలయములు నీచేత విస్తారముగఁ జెప్పఁబడినవి. నాచేత వినఁబడినవి. ఇప్పుడు నాకు నీవిశ్వరూపమును జూపి కృతార్థునిఁ జేయుము." (గీ. ౧౧.౨) అని యర్జునుఁడు భగవంతుఁడగు శ్రీకృష్ణుని ప్రార్థించుటవలన, విశ్వముయొక్క సృష్టిసంహారములు క్షరాక్షరవిచారముల యొక్క ముఖ్యభాగములే యని స్పష్టమగుచున్నది. సృష్టియందలి యనేకము లగు (నానా) వ్యక్తపదార్థములలో నొక్కటియే యవ్యక్త మగుమూలద్రవ్య మున్న దని యెఱుఁగుట జ్ఞానము; (గీ. ౧౮. ౨౦). ఒకమూలభూత మగు నవ్యక్తద్రవ్యము నుండియే వేర్వేఱగు ననేకవ్యక్తపదార్థములు ప్రత్యేకముగ నెట్లు నిర్మింపఁబడిన (గీ. ౧౩. ౩౦) వని యెఱుఁగుట విజ్ఞానము; దానియందును క్షరాక్షరవిచారము చేరి యుండుటయే గాక, క్షేత్రక్షేత్రజ్ఞ జ్ఞానము నధ్యాత్మము నంపుపయుములును దాని యందే చేయుచున్నవి.

భగవద్గీతానుసారముగఁ బ్రకృతి తనంతట నుండునది సనాతన సమర్థ మయినది కాకపోవుటచే నీకార్యము పరమేశ్వరునిచ్ఛచేత నేనదము చున్నదని చెప్పఁ బడినది (గీ. ౯.౧౦); కాని, ప్రకృతి స్వతంత్ర మని కపిలాచార్యులు చెప్పినటుల యిదివఱకే చెప్పితిని. సాంఖ్యశాస్త్రానుసారముగఁ బురుషునియొక్క సంయోగ మనునిమిత్తకారణమే ప్రకృతియొక్క సంసారోత్పత్తి కనుకూలఁ జాలును. ఈవిష యములోఁ బ్రకృతి మఱియొకదాని నపేక్షింపదు. ప్రకృతి పురుషుంతో సంయోగ మగు వేని దానియొక్క టంకసాల ప్రారంభమగును. వసంతఋతువున చెట్లకు వృక్ష ములకు చిగుర్లు పుట్టి క్రమక్రమముగ పత్రపుష్పఫలములు పుట్టునో (మ. భా. శా. ౨౩౧. ౭౩; మను. ౧. ౩౦), అట్లే ప్రకృతియొక్క యాదిసామ్యావస్థ భంగ మగుటచే దానిగుణములు విస్తరిల్లు నని సాంఖ్యులు వచించుచున్నారు. వేద సంహితయందు, నుపనిషత్తులయందు, స్మృతులయందు నాప్రకృతిని మూల మని యనక, దీనికి ప్రతికేకముగ పరబ్రహ్మము మూల మని వచించి, దానియందుండి "హి రణ్యగర్భ స్సమవర్తతాగ్రే భూతస్య జాతః పతి రేక ఆసీత్". "మొదట హిరణ్య గర్భుఁడు పుట్టెను." (ఋ. ౧౦. ౧౨౧. ౧) ఈ హిరణ్యగర్భునియందుండి సర్వ సృష్టియును బుట్టెను (ఋ.౧౦.౭౨; ౧౦. ౧౯౦). లేక, మొదట నుదక ముత్పన్న మయినది (ఋ. ౧౦. ౮౨. ౬; తై. బ్రా. ౧. ౧. ౩. ౭; ఐ. ఉ. ౧. ౧. ౨). దానియందుండి సృష్టి, లేక, యాయుదకమునం దొకయండముపుట్టి దానియం దుండి బ్రహ్మదేవుఁడు, బ్రహ్మదేవునియందుండి, లేక, మూల మగునండమునుండి

రే జగత్తంతయు గలిగెను (మను. ౧. ౮-౧౩; ఛాం. ౩. ౧౯); లేక, యీ బ్రహ్మదేవుఁడే (పురుషుఁడు) సగము భాగము స్త్రీ యాయెను (బృ. ౧. ౪. ౩; మను ౧. ౩౨); లేక, జలోత్పత్తికి మునుపే పురుషుఁ డుండెను (కఠ. ౪. ౬). పరబ్రహ్మమునుండి మొదట తేజస్సు, జలము, పృథ్వి (అన్నము) యను నీమూఁడు తత్త్వములే పుట్టి వానియొక్క కలయికచేతనే పిదప సకలపదార్థములు నిర్మింపఁబడినవి. (ఛాం. ౬. ౨. ౬) అని జగదుత్పత్తి యనేకవిధములుగఁ జెప్పఁబడినది. అయిన నాత్మరూప మగుమూలబ్రహ్మమునుండియే యాకాశాదిపంచమహాభూతములు క్రమముగ వెలువడినవని (తై. ఉ. ౨. ౧) తుదకు వేదాన్తసూత్రములలో సిద్ధాన్తీకరింపఁబడినది. (వే. సూ. ౨. ౩. ౧-౧౫) ప్రకృతి, మహత్తు మొదలగుతత్త్వములును, కఠ. (౩. ౧౧) మైత్రాయణీ (౬. ౧౦;) శ్వేతాశ్వతరములు (౪. ౧౦; ౬. ౧౬;) మొదలగు నుపనిషత్తులలో స్పష్టముగనే చెప్పఁబడినవి. వేదాన్తులు ప్రకృతిని స్వతంత్రయని యొప్పుకొనకపోయినను శుద్ధబ్రహ్మమునందే మాయాత్మకప్రకృతి యనువికారము కల్పింపఁబడిన పిదప, తర్వాత నున్న జగత్తుయొక్క యుత్పత్తిక్రమవిషయమై వారికిని సాంఖ్యులకును మధ్య నేకవాక్యత యయినదని దీనివలనఁ గాన్పించుచున్నది. ఈకారణముచేతనే యితిహాసములందును, పురాణములందును, ధర్మశాస్త్రము మొదలగువానిలో నున్న జ్ఞాన మంతయు సాంఖ్యమునుండియే వచ్చిన దని మహాభారతమునందుఁ జెప్పఁబడినది (శాం. ౩౦౧. ౧౦౮-౧౦౯). ఇటులనుటచే విజ్ఞానము వేదాన్తులకుఁ గాని, పౌరాణికులకుఁ గాని కపిలునివలననే కలిగిన దని యర్థము కానేరదు. సృష్టియొక్క యుత్పత్తిజ్ఞాన మంతట నొకతీరుననే యున్నదని మాత్రమే దీనియభిప్రాయము. వేయేల? సాంఖ్యశబ్దము జ్ఞానమను వ్యాపకార్థమునందు యిక్కడఁ బ్రయోగింపఁబడినదనియుఁ జెప్పవచ్చును. అయినను శాస్త్రదృష్టిలో సృష్ట్యుత్పత్తిక్రమముయొక్క సంబంధము విశేషపద్ధతి మీఁదఁ గపిలాచార్యులచేఁ జెప్పఁబడినందున, భగవద్గీతలందును నీసాంఖ్యక్రమమే ముఖ్యముగ స్వీకరింపఁబడియున్నది. కావున దానినే యీప్రకరణమునందు వివేచన చేయుచున్నాఁడను.

ఇంద్రియములకగోచరమును (అనఁగా: అవ్యక్తము), సూక్ష్మమును, ఏకవిధమును నై నలుగడల నఖండముగ వ్యాపించియున్న నిరవయవ మగునొకమూలద్రవ్యముచే సర్వ మగువ్యక్తసృష్టియు నుత్పన్న మయిన దను నీసాంఖ్యసిద్ధాన్తము పాశ్చాత్త్యులదేశమందున్న యర్వాచీనాధిభౌతికశాస్త్రజ్ఞుల కిష్టమైనదియే. ఇంతియేకాక,

యీమూలద్రవ్యమం దున్నశక్తి క్రమక్రమముగ వృద్ధి యగుచున్నదనియు, ఈ పూర్వాపరక్రమము, లేక, సరణిని విడచి, నడుమనే చిన్నమొక్కవలె నిర్మాణము కాలే దనియు, వారిచే నిప్పుడు నిశ్చయింపఁబడినది. ఈమతమునే 'ఉత్క్రాంతివాద' మని నుడివెదరు. పాశ్చాత్యులరాష్ట్రములందు గతశతాబ్దములో మున్నందు శోధించి యీసిద్ధాంతమును తెలిసికొన్నప్పు డొక్కడు మహాకలహము వాటిల్లెను. దేవునిచే పంచమహాభూతములును, జంగమకోటియందున్న ప్రత్యేకప్రాణిజాతియు వేర్వేఱుసమయములందు వేర్వేఱుగను, స్వతంత్రములుగను నిర్మింపఁబడినవను మతమునే, ఈ యుత్క్రాంతివాదము వెలువడుటకు పూర్వము క్రైస్తవు లెల్లరు సత్యముగ నమ్మిరి క్రైస్తవమతపుస్తకములలో నున్నది. కావుననే యుత్క్రాంతివాదముచే నీసిద్ధాంతము తప్పని నాలుమూలల వ్యాపించినప్పుడు వలువసలనుండి యీ యుత్క్రాంతివాదులకును వారలకును వైరము నేఁటికిని కొద్దిగనో గొప్పగనో జరుగుచునేయున్నది. అయినను శాస్త్రీయ మగుసత్యముయొక్క బల మధికముగుటచే సృష్టియొక్క యుత్పత్తివిషయములో నిప్పుడు సకలవిద్వాంసులకు నద్బోధకముగ నది యిష్టముగనున్నది. ఈమతానుసారముగ "సూర్యమాలయందు మొదట నొకవిధ మగుసూక్ష్మద్రవ్యముండెను. దానివేగ యొక్కయో, లేక, యుష్ణముయొక్కయో, పరిమాణము కొంచెముతగ్గుటచే నాద్రవ్యము విశేషముగఁ దట్టమున భూమియు, సర్వగ్రహములును క్రమక్రమముగ నిర్మితములైనవి; సూర్యుఁడనునది తుదకు శేషించినయంశముగ నున్నది. పృథ్వి యనునది తొలుత సూర్యునివలె వేఁడి యగునొక ముద్దగానుండెను. దానియందున్న యుష్ణత క్రమముగాఁ దగ్గుగా మూలద్రవ్యములోఁగొంత పలచనగను, కొంత గట్టిగను నయినది. దానియందును, పృథ్విపై నున్న వాయువును, జలమును, వానిక్రింద భూమి యనునొకముద్దయు నేర్పడినది. పిదప వీమూఁటియొక్క సంయోగముచేత సజీవ నిర్జీవసృష్టి యంతయు వెలువడినది" అని పాశ్చాత్యులు చెప్పుదురు. 'డార్విన్' మొదలగుపండితులు మనుష్యులుసైత మిటులే చిన్నచిన్నకీటకములయందుండి క్రమముగ వృద్ధిఁ బొందుచున్నారని నిరూపించిరి. అయిన నాత్మ యనునట్టి మఱియొకమూలతత్త్వము నంగీకరింపవలయునా! లేదా యనువిషయమున యీ యాధిభౌతికవాదులకును నాధ్యాత్మికవాదులకును నిప్పటికిని విశేష మగుమతభేద మున్నది. 'హెకెల్' వంటి కొందఱుపండితులు జడమునుండియే వృద్ధి నొందుచు నాత్మ-చైతన్యము లుత్పన్నము లైన వని యంగీకరించి జడాద్వైతమును నిరూపించుచున్నారు. దీనికి విపరీతముగ "మనకుఁ గలుగుసృష్టిజ్ఞాన

మంతయు మనయాత్మసంబంధ మగు నేకీకరణవ్యాపారముయొక్క ఫల మగుటచే నాత్మయొక్క స్వతంత్రతత్త్వమని యంగీకరించుటయావశ్యకము.” అని కాంటు వంటియధ్యాత్మజ్ఞానులు నుడువుచున్నారు. కారణ మేమి యన:—బాహ్యసృష్టి నెఱుంగునాత్మ తనకే గోచరమగుసృష్టియొక్క యొకభాగమై యున్నదని, లేక, యీసృష్టినుండియే యిది యుత్పన్నమైనదని చెప్పుట తనభుజముపైఁ దానెక్కి నడచెద నని చెప్పునట్లుండును. కావున కేవలవాదముచే నిపలు కొప్పుకొనఁదగినది కాకపోవును. ఈకారణముచేతనే సాంఖ్యశాస్త్రమునఁ బ్రకృతిపురుషు లను నీ రెండుతత్త్వములను స్వతంత్రములుగ నంగీకరింపఁబడినవి. కావున నాధిభౌతిక సృష్టిజ్ఞానమెంత వృద్ధినొందినను సృష్టియం దున్నమూలతత్త్వముయొక్క స్వరూప వివేచన తప్పక వేఱువిధములచేఁ గావింపఁబడవలయునని నేఁటికిని నొప్పపా శ్చాత్యపండితులు చెప్పుచున్నారని సారాంశము. కాని యొకయే ప్రకృతియందుండి సర్వవ్యక్తపదార్థములు నేక్రమముగ వెలువడినవో యను దానిని విచారించితిమేని, పాశ్చాత్యులగు నర్వాచీనులును, సాంఖ్యశాస్త్రమునందు వర్ణితమైన ప్రకృతియొక్క వ్యక్తిని గూర్చిన తత్త్వమునందును, విశేష భేద మేమియు లేదని చెప్పవలసివచ్చును. కారణ మేమన: “అవ్యక్తమును, సూక్ష్మమును, ఏకరూపము నగు మూలప్రకృతియందుండియే క్రమక్రమముగ (సూక్ష్మము, స్థూలమునయిన) బహువిధ మగునవ్యక్తసృష్టి నిర్మాణ మైనది.” అను నీ ముఖ్యసిద్ధాంత మిరువురకును నేక రీతిగనే సమ్మతముగ నున్నది. కాని యాధిభౌతికజ్ఞాన మిప్పుడు విశేషముగ వృద్ధి నొందుటచే ‘సత్త్వరజస్తమస్సు’లను నీసాంఖ్యులయొక్క మూఁడుగుణములకు మాఱుగ నర్వాచీనులగుసృష్టిశాస్త్రజ్ఞులచే, గతి, ఉష్ణత, లేక, యాకర్షణశక్తి యనుగుణములే ప్రధానముగ నంగీకరింపఁబడినవి. సత్త్వరజస్తమస్సు లనెడు త్రిగుణములయొక్క హెచ్చుతగ్గు లనుటకంటె, గతి, యుష్ణత, లేక, యాకర్షణశక్తి యనువాని హెచ్చు తగ్గులనుటచే నాధిభౌతికశాస్త్రజ్ఞులకు శీఘ్రముగఁ దెలియునను మాట సత్యమే. అయినను—“గుణా గుణేషు వర్తంతే” (గీ. ౩. ౨౮). అని చెప్పఁబడిన గుణముల సంబంధ మగువ్యాప్తియొక్క, లేక, గుణోత్కర్షయొక్క, తత్త్వము రెండుపక్ష ములందును సమానముగనే యున్నది. గడియారపుఁజక్రమును గదలించితిమేని యది యేరీతిగ మెల్లమెల్లగ విప్పుకొని బాహుళ్యమునొందునో, యటులె సత్త్వరజస్తమో గుణములయొక్క సామ్యావస్థయందుండఁబడినప్రకృతి యనుగడియారము మెల్ల మెల్లగ నడలుచు వచ్చె నేని సర్వవ్యక్తసృష్టి నిర్మాణ మగు నని సాంఖ్యమునందుఁ

చెప్పఁబడినది. దీనికిని, ఉత్క్రాంతివాదమునకును వాస్తవముగ నేభేదమును లేదు. అయిన నిర్గుణోత్కర్షతత్త్వము క్రైస్తవధర్మములవలె తిరస్కరింపఁబడక, గీతల యందు నుపనిషదాదివైదికగ్రంథములందు నక్కడక్కడ నద్వైతవేదాంతము వలెనె యవిరోధముగ స్వీకరింపఁబడె ననువిషయము తాత్త్వికధర్మదృష్టిచే నెఱుంగఁ దగి యున్నది.

అది యట్లుండె నిప్పుడు; ప్రకృతియొక్క యీ ముఖ్యగుణత్రయ క్రమమును బోధించు చున్నయి సాంఖ్యశాస్త్రకారులు చెప్పిన దిప్పుడు విచారింతము. ఈక్రమము నే గుణోత్కర్షవాదము, లేక, గుణపరిణామవాద మని యనుచున్నారు. ఏకార్యము నైన నారంభించుటకుపూర్వమే 'నేనీకార్యమును చేయుదును' అని మనుజుఁడు నిశ్చయించి యుండును. లేక, వానికి కార్యము చేయుటకు బుద్ధి పుట్టెనని యనుటకు చెప్పనక్కఱ లేదు. చేయుట! ఉపనిషత్తులయందుగూడ సృష్టిమూలబ్రహ్మమునకు నొకపరమాత్మకు "మనము పెక్కుమందిగ నగుదుము" "బహుస్యాం ప్రజాయేయ"—అను సంకల్ప ముదయించినపిదప సృష్టియైన దని చెప్పఁబడినది (ఛాం. ౬. ౨. ౩; తై. ౨. ౬). ఇటులె యవ్యక్తప్రకృతి యైనను స్వయముగ సామ్యావస్థను వదలి వ్యక్తసృష్టిని నిర్మించుటకొఱకు మొదట నిశ్చయించుచున్నది. నిశ్చయ మనఁగా: వ్యవసాయము. దానిం జేయుట బుద్ధికి లక్షణ మయియున్నది. కావున నే ప్రకృతియందు వ్యవసాయాత్మికబుద్ధి యొకటియుత్పన్నమగు నని సాంఖ్యులచే సిద్ధాంతీకరింపఁబడెను. సారాంశ మేమియనఁ: దేనినైనను జేయుటకు మనుజునకుఁ బోలె బుద్ధిపుట్టినటులె, ప్రకృతికిని తాను వ్యాపారము చేయుటకు మొదట బుద్ధి పుట్టవలయును. మనుజప్రాణి సచేతన మగుటచే (అనఁగా: అప్రాణియం దున్న ప్రకృతిసంబంధమగుబుద్ధితో సచేతనపురుషుని (ఆత్మను) సంయోగ మగుటచే) మనుజునకుఁ గలిగినవ్యవసాయాత్మికబుద్ధి మనుజునకుఁ దెలియును గావునను, తా నే జడ మగుటచేఁ దనబుద్ధి నే తా నెఱుఁగదు గావున నీరెంటియందును విశేషభేదము గలదు. ఈభేదము పురుషసంయోగముచేఁ బ్రకృతియం దుత్పన్న మగు చైతన్యమూలమునఁ గలుగుచున్నది; అది శుద్ధజడప్రకృతియొక్క గుణము కానేరదు. మానవేచ్ఛతో సమముగ నుండు నట్టి 'అన్వయీవైద్యశక్తి' జడపదార్థమున నున్న దని యంగీకరించినఁ గాని గురుత్వాకర్షణములేక రసాయనక్రియయును, లోహచుంబకముయొక్క యాకర్షణప్రసారణములును మొదలగు కేవలజడసృష్టియందె స్పష్టముగఁ గాన్పించుచున్నగుణ

ములకు మూలకారణమును జక్కఁగఁ జెప్పుటకు వీలు లేదని* యర్వాచీనాధిభౌతిక సృష్టిశాస్త్రజ్ఞులైన యిప్పుడు చెప్పుచున్నా రనువిషయము తెలిసె నేని ప్రకృతి యందు మొదట బుద్ధి యనుగుణ ముత్పన్న మగు ననుసాంఖ్యసిద్ధాంత మాశ్చర్య ముగఁ దోఁచదు. ప్రకృతియందుఁ దొల్త నుత్పన్న మగు నిగుణమును, అచేతన మని యైనను, లేక, యసంవేద్య మను స్వయముగ నెఱుఁగుటకు వీలులేనిబుద్ధి యని యైనను జెప్పుదురు. కాని యేమిచెప్పినను మనుజునకు నుత్పన్న మగుబుద్ధియుఁ బ్రకృతికి నుత్పన్న మగుబుద్ధియు నొక్కటియను కొలఁది నొకవర్గములోనివే యనుసంగతి స్పష్టముగనే యున్నది. కావుననే యది కొన్నిస్థలములందు నొకేరీతిఁగ వ్యాఖ్యానము సలుపఁబడినది. ఈబుద్ధికే 'మహత్తు, జ్ఞానము, మతి, అసురి, ప్రజ్ఞ, ఖ్యాతి,' ఈ మొదలగునవి నామాంతరములు. వీనిలో 'మహత్తు' (పుల్లింగమనంబు ప్రథమైకవచనము 'మహాన్ = గొప్పది.') అనునది, 'ప్రకృతి యిప్పుడు గొప్పది యగుచున్నది' యనుకారణముచేఁ గాని, లేక, యీగుణశ్రేష్ఠ్యమూలమునఁ గాని యిడఁబడిన

* "Without the assumption of an atomic soul, the commonest and most general phenomena of Chemistry are inexplicable. Pleasure and pain, desire and aversion attraction and repulsion must be common to all atoms of an aggregate; for the movements of atoms which must take place in the formation and dissolution of a chemical compound can be explained only by attributing to them *Sensation and Will.*"—Haeckel in the *Perigenesi of the plastidule* cited in the Plantineau's *Types of Ethical Theory*. Vol. II. p. 399, 3rd. Edn. Haeckel himself explains this statement as follows—'I explicitly stated that I conceived the elementary psychic qualities of sensation and will which may be attributed to atoms to be *unconcious*, just as unconcious as the elementary memory which, I, in common with the distinguished Psychologist Ewald Hering, consider to be a common function of all organised matter or more correctly the living substances.'—*The Riddle of the Universe*. Chap. IX. p. 63, (R. P. A. Cheap Edn.)

దని తోఁచు చున్నది. ప్రకృతియందు మొదట నుత్పన్న మగు మహత్తు, లేక, బుద్ధి యను గుణము, సత్త్వరజస్తమోగుణముల కలయిక యొక్క పరిణామమే యగుటచేఁ ~~ప్రకృతివలెనే~~ బుద్ధి, దృష్టికి నొకటిగఁ గాన్పించినను పిదప ననేకవిధము లగుటకు సమర్థ మగును. కారణమేమియన: సత్త్వరజస్తమోగుణములు మూఁడునకు మూఁడుగఁ గాన్పించినను వానియొక్క కలయికలోఁ బ్రత్యేకము ననంతముగ నగు నీ మూఁడింటిలో నొక్కొక్కదానియొక్క యనేకము లగురీతులచే ననంతము లగుటకు సమర్థమగును. అవ్యక్త మగు ప్రకృతియందు నుత్పన్న మగు నీబుద్ధి ప్రకృతివలెనె సూక్ష్మముగ నున్నది. కాని, వ్యక్తావ్యక్తనామములకును, సూక్ష్మస్థూల శబ్దములకును బూర్వప్రకరణమునఁ జెప్పఁబడిన యర్థము ననుసరించి బుద్ధి ప్రకృతి వలెనె సూక్ష్మ మయిన దైనను ప్రకృతివలె నవ్యక్తము కానేరదు; కావున, దాని యొక్క జ్ఞానము మనుజునకుఁ గలుగను వీలగును. కావున నీబుద్ధి యిప్పుడు వ్యక్తము (అనఁగా: మనుజునకు గోచర మగు పదార్థము) లందే చేరును. మఱియు బుద్ధియే కాక, పిదప నుత్పన్నము లగు ప్రకృతివికారము లన్నియు వ్యక్త ములే యని సాంఖ్యశాస్త్రమునందు [illegible] ప్రకృతి తప్ప నితరము లగు తత్త్వములు వ్యక్తములు. కాని [illegible] అవ్యక్తప్రకృతిలో [illegible] వ్యక్తము వ్యవసాయాత్మకము నగుబుద్ధి యుత్పన్న మయినను ప్రకృతి యిప్పటికి నొకటిగనే యున్నది. ఏకత్వమును వదలి బహుత్వము నొందుటనే 'పృథక్త్వ' మని చెప్పుచున్నారు. ఉదాహరణము:— పాదరసము నేలపైఁ బడినను చిన్న చిన్న బిందువులుగ నగును. బుద్ధి పిదప స్థితము పృథక్త్వము, లేక, బహుత్వము నొందిననే తప్ప నొకప్రకృతినుండి యనేకపదార్థము లుత్పన్న మగుటకు శక్యము కానేరదు. బుద్ధియందుండి వెనుక నుత్పన్న మగు నాపార్థక్య మను గుణమునే యహంకారమని వచించెదరు. కారణ మేమన:— పృథక్త్వము 'నేను—నీవు' అను శబ్దములచేతనే వ్యక్తము చేయఁబడవచ్చును. మఱియు, 'నీవు–నేను' అనఁగనే, 'అహం–కారము'—అహం అహం (నేను, నేను) కారము—చేయుట—అగును. ప్రకృతియం దుత్పన్న మగు నహంకార మను గుణమునే స్వయంవేద్యము, అనఁగా దనకుఁ దెలి యని దని చెప్పినను చెప్పవచ్చును; కాని, మనుజునందున్న యహంకారమును, ఏ యహం కారముచే వృక్షములు, పాషాణములు, జలము, లేక, వేఱ్వేఱగు మూలపరమాణు వులు [illegible] నొందిన ప్రకృతియందుండి నిర్మితము లగునో యా యహంకారము

వను నీ రెంటియొక్క జాతియు నొక్కటియె. పాషాణమునకు చైతన్యము లేదు గాన 'అహ' మను జ్ఞాన ముండదు. నోరు లేదు గాన "నేను వేఱు—నీవు వేఱు" అని స్వాభిమానముతో మఱియొకరికిఁ జెప్పుట సాధ్యము కాకపోవుటయే భేదముగ నున్నది. ఇతరము లగువానియందుండి పృథక్త్వముగ నున్నదానియొక్క, అనఁగా అభిమానముయొక్క, లేక, యహంకారముయొక్క తత్త్వ మంతట నొకటిగనే యున్నది. ఈయహంకారమునే తైజస మని, అభిమాన మని, భూతాది యని, ధాతు వనియుఁ జెప్పిరి. అహంకార మనునది బుద్ధిలోని యొకభేద మగుటచేఁ దొలుత బుద్ధి యుత్పన్న మయినఁగాని యహంకార ముత్పన్నము కానేరదు. కావున నహంకార మనునది రెండవది, అనఁగా: బుద్ధికిఁ బిదప నుత్పన్న మగుగుణ మని సాంఖ్యులచే సిద్ధాంతీకరింపఁబడినది. సాత్త్విక రాజస తామసభేదములచే నహంకారమున్నట్లే బుద్ధివలె ననేకవిధము లగునని చెప్ప నక్కఱ లేదు. ముందుఁ జెప్పఁబోవు నిగుణములును, ఈరీతిగనే వేర్వేఱుగఁ ద్రిఘూతిముచే ననంతము లగును. వేయేల? వ్యక్తసృష్టియందుఁ బ్రతిపదార్థము నిరీతిగనే యనంత మగు సాత్త్విక రాజస తామసము లను భేదముల నొందును. ఈసిద్ధాంతము ననుసరించియే గుణత్రయవిభాగమును శ్రద్ధాత్రయవిభాగమును జెప్పఁబడినవి (గీ. అ. ౧౪; ౧౭.)

వ్యవసాయాత్మికబుద్ధియు నహంకారము ననునవి యవ్యక్తగుణములును మూలమగుసామ్యావస్థయం దున్న ప్రకృతియు నుత్పన్నము లగునేని ప్రకృతికి నేకత్వము పోవుటచే నందుండి యనేకపదార్థము లుత్పన్నము లగును. అయినను దాని సూక్ష్మత్వ మప్పటికిని స్థిరముగనే యుండును. అనఁగా: నైయాయికులసూక్ష్మపరమాణువుల కిప్పటి స్థూలరూపము గల్గునని చెప్పినను జెప్పవచ్చును. కారణ మేమన—అహంకారము పుట్టుటకు ముందు ప్రకృతి యఖండముగాను నిరవయవముగాను నుండును. కేవలబుద్ధియు, కేవలాహంకారము ననునవి నిజముగఁ జూచిన మేని కేవలగుణములుగ నున్నవి. కావునఁ బ్రకృతియొక్క గుణమును దవలే యవి యుండునని పూర్వోక్తసిద్ధాంతముయొక్క యర్థమును గైకొన నక్కఱ లేదు. మొదట నొక్కటియు, నిరవయవము నగు ప్రకృతియే దీగుణము లుత్పన్నము లగునేని దానికే బహుత్వమును, సావయవద్రవ్యాత్మక మగువ్యక్తరూపమును వచ్చునని యొత్తమిూఁద భావార్థకముగ నున్నది. మూలప్రకృతియం దహంకారముచే వేర్వేఱుపదార్థములను సృజించుశక్తి యిటులు పుట్టినపిదప వృద్ధినొంది రెండుశాఖ లయ్యెను. ఒకటి—

వ్యక్తములు మనుజులు మొదలగు సేంద్రియప్రాణులసృష్టి; రెండవది—నిరింద్రియ పదార్థములసృష్టి. ఈసకలమునందు ఇంద్రియశబ్దము "ఇంద్రియములు గల ప్రాణుల యొక్క యింద్రియములశక్తి" యని మాత్రమే యర్థమని తెలియవలయును. కారణ మేమనఁగా — సేంద్రియప్రాణులు జడదేహమునకే చెందును. జడమనఁగా: ఇంద్రియసృష్టి. ఈ ప్రాణులయొక్క యాత్మ భిన్నమై [illegible] మిత్తియొక్కవర్గములోఁ జేరును. సృష్టిని విచారించుచు, దేహమును, ఆత్మను వదలి యింద్రియములనే సాంఖ్యులు విభాగించిరి. సేంద్రియములు [illegible] ద్రియములు రెండు మూలపదార్థము [illegible] కలుగుట [illegible] గావున నహంకారమునందుండి దేహముక [illegible] దని చెప్పనక్కఱ యుండదు. వీనిలో నింద్రియ [illegible] ద్రియసృష్టిని సాత్త్వికము (సత్త్వగుణోత్పన్నమైనది), [illegible] ద్రియసృష్టిని తామసము (తమోగుణోత్పన్నమైనది), అని [illegible] సారాంశ మేమన—అహంకారము స్వశక్తిచే నానాపదార్థములను బుట్టించు చున్నప్పుడు దానియొక్కప్పుడు సత్త్వగుణోత్పన్న [illegible] కలుగుటచే, [illegible] ద్రియములును మనస్సును [illegible] ద్రియసృష్టికి మూలభూతము లగునేకాదశేంద్రియములును, [illegible] ద్రవ్యోత్పన్న కలుగుట [illegible], నిరింద్రియసృష్టికి మూలభూతము లగుపంచతన్మాత్రద్రవ్యములు [illegible] పన్నము లగుచున్నవి కాని, ప్రకృతి యొక్క సూక్ష్మత్వ మిప్పటికిని [illegible] మగుచున్నవి [illegible] సూక్ష్మములగుచున్నవి [illegible], స్పర్శము,

---

* ఇంగ్లీషులో నీవిషయము సంక్షేపముగఁ జెప్పవలసి [illegible] యిట్లు చెప్పవలయును —

The Primeval matter (*Prakriti*) was at first *homogenous* It resolved (*Buddhi*) to unfold itself, and by the principle of differentiation (*Ahamkara*) became heterogenous. It then branched off into two sections—one organic (*Sendriya*) and the other inorganic (*Nirindriya.*) There are eleven elements of the organic and five of the inorganic creation. *Purusha* or the observer is different from all these and falls under none of the above categories.

రూపము, రసము, గంధము, వానితన్మాత్రలును (అనఁగా ఒకదానితో నొకటి కలియక వేర్వేఱుగ నున్న ప్రథమగుణముయొక్క యతిసూక్ష్మములగు నుల స్వరూపములు), అనునవి విరంగ్రయసృష్టికి మూలకారణములగుచు, మనస్సుతోఁగూడ నేకాదశేంద్రియము లనునవి నింద్రియసృష్టికి బీజము లయియున్నవి. వీనిలోఁ మొదటి యైదింటి నేల గ్రహింపవలయునో, లేక, రెండవదగు నొకటి నేల గ్రహింపవలయునో యనువిషయము సాంఖ్యమునను సోపపత్తికముగ విచారణ సలుపఁబడిన ట్లున్నది. అర్వాచీను లగుసృష్టిశాస్త్రజ్ఞుల సృష్టియందున్న పదార్థములను, ఘనపదార్థము (కఠినము)లు ద్రవపదార్థము (పలుచనివి) లని వాయుపదార్థములని మూఁడుతెగలుగ విభజించియున్నారు; కాని పదార్థముయొక్క వర్గీకరణములో సాంఖ్యులు కొంచెము వేఱుగఁ జెప్పుదురు "సృష్టియందలి సకలపదార్థముల జ్ఞానమును మనుష్యుని జ్ఞానేంద్రియపంచకముద్వారా నే కలుగును. ఈ జ్ఞానేంద్రియముల రచన యొకయింద్రియమున కొకటియే తెలిసికొను నవిలక్షణముగ నున్నది. నేత్రములు వాసన నెఱుంగలేవు. వీనులు చూడలేవు. జిహ్వేంద్రియము రుచి నెఱుంగ లేదు వాలుక మాటల వినలేదు. నాసిక రూపమును గ్రహింపనేర"దని సాంఖ్యులు చెప్పుదురు. అయినను జ్ఞానేంద్రియములకును శబ్దస్పర్శరూపరసగంధము లనునయిదు విషయములు విషయము లేర్పడినవో, సృష్టియందలి యన్నిగుణములు నైదింటికంటె హెచ్చుగనున్నవని చెప్పుటకు వీలులేదు. కాని మేమి యన ఈయైదింటికంటె హెచ్చుగ గుణములుండు నని కల్పించినను, వానిని నెఱుంగుటకు సాధనమెవ్వియు లేవు ఈయయిదుగుణములలోను ప్రతిగుణము ననేకభేదములను బొందఁగలదు. ఉదాహరణము—శబ్దమనునది యొక్కటియైనను, సూక్ష్మము, స్థూలము, కర్కశము, పరుషము, స్నిగ్ధము, మంజులము నని యైనను, లేక, సంగీతశాస్త్రమునఁ జెప్పినట్టుల, నిషాదము, గాంధారము, షడ్జము మొదలగునవి యని యైనను, లేక, వ్యాకరణశాస్త్రానుసారముగ తాలవ్యము, ఓష్ఠ్యము, మొదలగునవి యని యైనను, ననేకభేదము లాకాశశబ్దమునకే యుండును. రసము, లేక, రుచి యనునది మొత్తమున నొకటియే యైనను, తీపి, పులుసు, చేఁదు, కారము, ఉప్పు, ఒగరు—అను వీనిచే ననేకవిధము లగును. రూప మొకగుణ మైనను, తెలుపు, నలుపు, అకుపసుపు, నీలము, ము, యెఱుపు వని యనేకవిధములుగ నున్నది. అటులే మాధుర్యము (తీపి) అనుక విశిష్టమగురుచిని తీసికొనినను, చెఱకుయొక్క తీపి వేఱు, పాలయొక్క తీపి వేఱు, పంచదారతీపి వేఱు, బెల్లపుతీపి వేఱు వని దానికిని మరల ననేకభేదములు

కలుగును. వేర్వేఱుగుణములను వేర్వేఱుగ కలయికను విచారించితిమేని యీగుణ వైచిత్ర్యము ననేకవిధములుగనై యనంతమగును. కాని యేమైనను పదార్థము యొక్క మూలగుణము లింతకంటె నెప్పుడును విశేషము కానేరవు. కారణమేమ నఁగ: ఇంద్రియము లైదుగనే యుండుటచేతను, ప్రతీంద్రియమున కొకేగుణము మగుటచేతను, అని యెఱుంగవలయును. కావున నొకశబ్దగుణమే కాని. లేక, స్పర్శ గుణమే కాని కలిగిన వేర్వేఱును (అనఁగా: రెండవగుణముయొక్క కలయిక లేని) పదార్థములు మనకుఁ గాన్పింపకపోయినను మూలమునందు కేవలశబ్దము, కేవల స్పర్శము, కేవలరూపము, కేవలరసము, కేవలగంధము—శబ్దతన్మాత్రము, స్పర్శ తన్మాత్రము, రూపతన్మాత్రము, రసతన్మాత్రము, గంధతన్మాత్రము—అను మూలప్ర కృతియొక్క వేర్వేఱు సూక్ష్మములగు తన్మాత్రవికారము లైదును, లేక, ద్రవ్యము లయినను నుండవలయునని సాంఖ్యులచే నిర్ధారింపఁబడినది. పంచతన్మాత్ర యొక్కగాని, వానియందుండి వెడలిన పంచమహాభూతములయొక్కగాని సంబ ధములో నుపనిషత్తులలోఁ జెప్పబడిన విషయము ముందు విచారింపఁబడును.

ఇంతల నిరింద్రియసృష్టియొక్క విచారము సలుపుటచే దానియం దైదుసూ క్ష్మములగు మూలతత్త్వములు మాత్రమే యున్నవని తేలినది. ఇపుడు సేంద్రి యసృష్టి విచారించితిమేని, జ్ఞానేంద్రియపంచకము మనస్సును ఇవి పనులొకటికొక వధిక మగుచు. ద్రియము లేటికి లేనట్లు కాన్పించుచున్నది. దీనిలో స్థూలదేహ మందు హస్తపాదాదీంద్రియములు స్థూలముగఁ గాన్పించినను నా ప్రతీ మునకు మొట్టమొదట సూక్ష్మతత్త్వమేదియైన నుండిననే కాని యింద్రియము వేర్వేఱుగ నుండుటకు వీలుపడదు. పాశ్చాత్యులగు నాధిభౌతికవాదుల ఉత్క్రాంతివాదమునందును దీని విచారము బాగుగనే జరిగినది. మిక్కిలి చిన్నది (అనఁగా: మొదట గోళాకారముగ నున్న) జంతువులకుఁ ద్వగింద్రియ మొక్క టే యున్నది. అతత్త్వమునుండియే యితరములగు నింద్రియములు క్రమక్ర మముగ నుత్పన్నము లగుచున్నవని యుత్క్రాంతిసృష్టిశాస్త్రజ్ఞులు నిర్ణయించెద రు. ఉదాహరణము:— మూలజంతువుయొక్క త్వగింద్రియమునకును, ప్రకా శమునకు సంయోగ మగుటచేత నేత్రము లుత్పన్నము లగును. (ఇది నె ప్రకాశము మొదలగువాని సంయోగముచే స్థూలేంద్రియములు ప్రాదుర్భవిం చను నాధిభౌతికవాదుల తత్త్వము సాంఖ్యులకు నైత మిష్టమగుటచే మహా భారతమందు,—

"శబ్దరాగా చ్ఛ్రోత్రమస్య జాయతే భావితాత్మనః
రూపరాగా త్తథా చక్షుః ఘ్రాణం గంధజిఘృక్షయా.

(మ. భా. శా. ౨౧౩. ౧౬).

"ప్రాణులకు, శబ్దములు వినవలయునని [illegible] నేని కివులును, రూపమును జూడవలయునని యిచ్ఛ కలిగి నేని నేత్రములును, వాసనను గ్రహింప వలయునని [illegible] నాసికయు నుత్పన్నములగును" అని [illegible] [illegible] ద్రియములు [illegible] నని చెప్పఁబడెను. కాని, సాంఖ్యు [illegible] — "త్రిగుణము [illegible] యుండే యాయాయి ద్రియము [illegible] సృష్టిలో [illegible] [illegible] ద్రియము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాలము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ద్రియములు [illegible] [illegible] [illegible] శాస్త్రము చెప్పును. ఈ [illegible] ద్రియములు మొదట [illegible] ద్రియము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ద్రియములు [illegible] లగుజ్ఞానేంద్రియములు మనస్సును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ద్రియసృష్టి [illegible] [illegible] "మనస్సు [illegible] ద్రియములు [illegible] (అనఁగా. జ్ఞానేంద్రియములు [illegible] [illegible] [illegible] [illegible] కర్మేంద్రియములు [illegible] [illegible] [illegible] ద్రియ

ములద్వారా స్వనహారములో నంచునదియు) అను నఖియవిధము లగు (అనఁగా: ఇంద్రియభేదానుసారముగ వేర్వేఱగు) పనులను చేయునది." అని పూర్వమున నాఱవప్రకరణమునఁ జెప్పఁబడినది. ఉపనిషత్తులలో నింద్రియములను ప్రాణము లని చెప్పిరి. ఈప్రాణము పంచభూతాత్మకము కానేరను. పరమాత్మయందుండి వేఱుగ నుత్పన్న మయినవి యని సాంఖ్యశాస్త్రమువలె నుపనిషత్తులు నభిప్రాయ పడుచున్నవి. (ముండ. ౨. ౧. ౩) ఈప్రాణములయొక్క (అనఁగా: ఇంద్రియములయొక్క) సంఖ్య నుపనిషత్తులలోఁ గొన్నిస్థలములయందు ఏడనియు, కొన్ని స్థలములయందు పది, పదునొకండు, పండ్రెండు, మఱియు పదుమూఁడనియుం జెప్పబడినది; కాని యుపనిషత్తులయం దున్న యీసర్వవాక్యములకు నేకవాక్యత నలుపఁబడెనేని యింద్రియసంఖ్య పదునొకండనియే సిద్ధమగునని వేదాంతసూత్రముల యాధారమున శ్రీశంకరాచార్యులు నిశ్చయించిరి (వే. సూ. శాం. భా. ౨. ౪.౫-౬); మఱియు గీతలయందు—"ఇంద్రియాణిదశైకం చ" "ఇంద్రియములు పదియు నొక్కటి-అనఁగా: పదునొకండు—"(గీ. ౧౩. ౫) అని సుస్పష్టముగ నే చెప్పఁబడెను. అనఁగా: ఈవిషయములో సాంఖ్యవేదాంతశాస్త్రముల రెంటికిని మత భేద మేమియు లే దని తాత్పర్యము.

సేంద్రియసృష్టియందు మూలభూతము లగుపదునొకం డింద్రియశక్తులును లేక, గుణములును, నిరింద్రియసృష్టికి మూలభూతము లగుపంచతన్మాత్రద్రవ్యము లును కలిసి క్రమముగ సాత్త్వికమును తామసము నయినయహంకారమునుండి యుత్పన్నము లైనపిదప, వానిలో పంచతన్మాత్రద్రవ్యములనుండి పంచమహాభూత ములును, (వీనికి 'విశేషము'లనియుం బేరు గలదు.) స్థూలనిరింద్రియపదార్థములును నిర్మింపఁబడుచున్నవి. యథాసంభవముగ సూక్ష్మము లగు నేకాదశేంద్రియము లతో సంయోగముకలుగుటచే సేంద్రియసృష్టియుఁ గలుగుచున్న దని సాంఖ్యులచే విశదీకరింపఁబడుచున్నది.

ప్రకృతియందుండి యున్న ప్రాదుర్భూతములు గాఁబోవు తత్త్వముల గుఱించి యింతపర్యంతము వర్ణింపఁబడిన సాంఖ్యులక్రమ మీక్రిందఁ గాన్పింపఁ బడిన వంశవృక్షమువలన స్పష్టముగఁ దెలియును.

బ్రహ్మాండవంశవృక్షము.

పురుషుఁడు → { ఈ రెండును స్వయంభువులు, మఱియు అనాదులు. } ← ప్రకృతి (అవ్యక్తమును సూక్ష్మమును.)

(నిర్గుణుఁడు. పర్యాయశబ్దములు — జ్ఞ, ద్రష్ట మొదలగునవి.)

(సత్త్వరజస్తమోగుణిని. పర్యాయశబ్దములు — ప్రధానము, అవ్యక్తము, మాయ, ప్రసవధర్మిణి మొదలగునవి.)

|

మహత్తు, లేక, బుద్ధి (వ్యక్తము సూక్ష్మము)
(పర్యాయశబ్దములు — అసురి, మతి, జ్ఞానము, ఖ్యాతి, మొదలగునవి.)

|

అహంకారము (వ్యక్తము సూక్ష్మము.)
(పర్యాయశబ్దములు — అభిమానము, తైజసము మొదలగునవి.)

|

(సాత్త్వికసృష్టి, అనఁగా: వ్యక్తమును సూక్ష్మేంద్రియములును.) | (తామసము, అనఁగా: నిరింద్రియసృష్టి)

పంచబుద్ధీంద్రియములు పంచకర్మేంద్రియములు మనస్సు | పంచతన్మాత్రలు (సూక్ష్మములు.)

|

విశేషములు, లేక, పంచమహాభూతములు, (స్థూలములు)

ఇరువది తత్త్వములు ౨౪ సంగ్రహము (సూక్ష్మము)

స్థూలపంచమహాభూతములు పురుషుఁడును గలసి మొత్తముపై తత్త్వము లిరువది దైదగును. వీనిలో మహత్తు, లేక, బుద్ధి యందుండి పుట్టినమూఁడుగుణములు మూలప్రకృతియొక్క వికారములు. అందును సూక్ష్మతన్మాత్రలును పంచస్థూలమహాభూతములును ద్రవ్యాత్మక మగువికారములు. కావున, బుద్ధియు, నహంకారమును, ఇంద్రియములును కేవలశక్తులుగాఁ గాని గుణములుగఁగాని యున్నవి. ఈ యిరువదిమూఁడు తత్త్వములు వ్యక్తము లనియు. మూలప్రకృతి యవ్యక్త మనియు

యీ రెంటికిని భేదము. ఈయిరువదిమూఁడుతత్త్వములలోను దిక్కును, కాలము నకు నాకాశమునందే యంతర్భావము [illegible] ప్పకొందురు, ప్రాణము వేఱని యంగీకరింపక, సర్వేంద్రియముల వ్యాపారములు ప్రాణము లగుచేసి వానినే యీప్రాణము లని యందురు. (సాం. కా. ౨౯) కాని, వేదాన్తశాస్త్రము నొప్పు కొనదు. ప్రాణము స్వతంత్రతత్త్వ మని యందురు. (వే. సూ. ౨. ౪. ౯) అట్ల తె, సాంఖ్యులు [illegible], ప్రకృతి [illegible], స్వయంభువులును, స్వతంత్రులును కానివియు, ఏకైక పరబ్రహ్మముయొక్క రెండువిభాగములే యని యీ వేదాన్తులు [illegible]. సాంఖ్యులును, వేదాన్తులును నడుమ నున్న యీభేదము గాక మిగిలినసృష్టియుత్పత్తి [illegible] యుభయపక్ష ములందును సమానముగనే యున్నది. ఉదాహరణము,—మహాభారతమునందున్న యనుగీతలలో రెండుపర్యాయములు బ్రహ్మవృక్షము, లేక బ్రహ్మవనము వర్ణింపఁ బడినది. (మ. భా. అశ్వ. ౩౫. ౨౦-౨౩; మఱియు శాం. ౨౫౪-౧౨-౧౫) ఈ సాం ఖ్యుల తత్త్వము ననుసరించియే యున్నది.

“అవ్యక్తబీజప్రభవో బుద్ధిస్కంధమయో మహాన్
మహాహంకారవిటప ఇంద్రియాంకురకోటరః।
మహాభూతవిశాఖశ్చ విశేషప్రతిశాఖవాన్
సదాపర్ణః సదాపుష్పః శుభాశుభఫలోదయః।
ఆజీవ్యః సర్వభూతానాం బ్రహ్మవృక్షః సనాతనః
ఏతం ఛిత్త్వా చ భిత్త్వా చ జ్ఞానేన పరమాసినా।
హిత్వా సంగమయాన్ పాశాన్ మృత్యుజన్మజరోదయాన్
నిర్మమో నిరహంకారో ముచ్యతే నాత్ర సంశయః।”

“అవ్యక్తము, (ప్రకృతి) దీనికి బీజము, బుద్ధి (మహత్తు) దీనికి [illegible] (బోదెయు), అహంకారము దీని ముఖ్యపల్లవము, మనస్సు, దశేంద్రియములును దీనిలో నుండు తొఱ్ఱలు, (సూక్ష్మ మహా) భూతములు (పంచతన్మాత్రలు) దీనికి పెద్దకొమ్మలు, విశేషములు (అనఁగా స్థూలపంచమహాభూతములు) దీనికి రెమ్మలు, ఏది యెప్పుడు నాకులు పుష్పములు శుభాశుభ ఫలములను గలిగి యుండునో యూరక సకలప్రాణులకు [illegible] ఆధారభూతమైనది. దీనిని తత్త్వజ్ఞానరూప మను [illegible] చీలిచి, ముక్కలుచేసి, జనన జరా మృత్యువులను గలిగించు సంగమయము లగు పాశములను [illegible] చేసి, మమత్వ బుద్ధిని, అహంకారమును వదలి, నిస్సంశయముగ ముక్తుఁ డగును.” సారాంశ

మేమనఁగా: ఈబ్రహ్మవృక్ష మనఁగా, సంసారరూప వృక్షము, లేక, ప్రకృతి, లేక, మాయయొక్క విస్తారము. దీనిని వృక్ష మని చెప్పుట యనుక్రమము బహు కాలమునుండియు (అనఁగా: ఋగ్వేదకాలమునుండియు) కలదు. ఉపనిషత్తులలో దీనికి 'సనాతన మైన యశ్వత్థవృక్ష' మని చెప్పినారు. (కఠ. ౬. ౧) కాని, యిక్కడ (అనఁగా: వేదాన్తమునందు) వృక్షముయొక్క మూలము (అనఁగా: పరబ్రహ్మము) పైనున్నదనియు, శాఖలన్నియు (దృశ్యసృష్టియొక్క విస్తారము) క్రిందనున్నవనియు మాత్రమే భేదము చెప్పఁబడినది. వైదికవర్ణనను, సాంఖ్యులతత్త్వములను సమన్వయించి గీతలలో నశ్వత్థవృక్షము వర్ణితమయిన దని గీతలలోని ౧౫. ౧; మొదలగు శ్లోకములపై నేను వ్రాసినటీకయందు స్పష్టముగఁ గనఁబఱిచియున్నాను.

పైన వృక్షరూపముగ వర్ణించిన యిరువదియైదు తత్త్వములకే సాంఖ్యులును వేదాన్తులును వేఱువిధముగ వర్గీకరణము చేసినారు. ఈవర్గీకరణమునందు పైతము కొంత పరిచయము కలిగియుండవలెను. ఈ యిరువదియైదు తత్త్వములను మూలప్రకృతి, ప్రకృతివికృతి, వికృతి, న-ప్రకృతి—న-వికృతి, అని నాల్గువర్గములుగా నున్నవని సాంఖ్యులు చెప్పుచున్నారు. (౧) ప్రకృతితత్త్వము మఱియొకదానియందుండి పుట్టినది కాకపోవుటచే దానిని మూలప్రకృతి యని చెప్పుదురు. (౨) ఈ మూలప్రకృతినుండి బయలువెడలిన మొదటి మహత్తత్త్వ ముండును. మహత్తత్త్వము ప్రకృతిచే పుట్టినది యగుటచే, ప్రకృతియొక్క వికృతి, లేక, వికారమయియున్నది. మఱియు నహంకారాదితత్త్వములు మహత్తత్త్వమునుండి పుట్టినవి గాన మహత్తత్త్వము నహంకారమునకు ప్రకృతి, లేక, మూలముగ నున్నది. ఇట్లు ఉండుటచే మహత్తత్త్వము, లేక, బుద్ధి యొకవైపున నహంకారమునకు ప్రకృతి, లేక, మూలము అయియున్నది. మఱియు రెండవవైపున మూలప్రకృతియొక్క వికృతి (అనఁగా: వికారము)గా నున్నది. కావున సాంఖ్యులచే దీని 'ప్రకృతి—వికృతి' యనువర్గములో చేర్పఁబడినది; ఇట్లే యహంకారమును పంచతన్మాత్రలను ప్రకృతివికృతివర్గములోనే చేర్పవలసియుండును. ఏతత్త్వము తానుస్వయముగ వేఱొకదానియందుండి పుట్టి (వికృతియై) పిదప మఱియొకతత్త్వమునకు మూలభూతము (ప్రకృతి) లగునో, వానిని 'ప్రకృతి-వికృతు'లని చెప్పుదురు. మహత్తు (మహాన్,) అహంకారము పంచతన్మాత్రలు అను ఏడుతత్త్వములు నిట్టివి యగును. (౩) పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, మనస్సు, స్థూలపంచమహాభూతములు అను పదునాఱుతత్త్వములనుండి పిదప నితరము లగు తత్త్వము లెవ్వియు పుట్టలేదు. కాని, యివియే మఱియొక

దానియందునుండి పుట్టినవి. కావున ఏపదియారు తత్త్వములను 'ప్రకృతి-వికృతు' లనక, కేవలము 'వికృతులు', లేక, 'వికారము'లని యందురు. (౪) పురుషుఁడు ప్రకృతి కాఁడు, వికృతియును కాఁడు. స్వతంత్రుఁడు, ఉదాసీనుఁడు, ద్రష్టయునై యున్నాఁడు. ఈశ్వరకృష్ణుఁ డీతత్త్వముల వర్గీకరణ మొనర్చెను—

"మూలప్రకృతి రవికృతిః మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త
షోడశకస్తు వికారో న ప్రకృతిర్న వికృతిః పురుషః." (సాం. కా. ౩)

"మూలప్రకృతి యనునది అవికృతి. (అనఁగా: దేనియొక్కయు వికారము కానేరదు.) మహత్తు మొదలగునవి యేడును (అనఁగా, మహత్తత్త్వము, అహంకారము, పంచతన్మాత్రలు—అనునవి) ప్రకృతివికృతులు. మఱియు మనస్సుతోఁ గూడ పదునొకం డింద్రియములును, స్థూల పంచమహాభూతములును గలసి పదునారు తత్త్వములును వికృతులే, లేక, వికారములే. పురుషుఁడు, ప్రకృతియును కాఁడు, వికృతియును కాఁడు." అని చెప్పఁబడెను. ఈ యిరువదియైదు తత్త్వములను, మఱల వ్యక్తము, అవ్యక్తము, జ్ఞుఁడు, అని మూఁడువిభాగములుగ చేయఁబడినవి. వానిలో మూలప్రకృతి యనునది యొక్కటియే అవ్యక్తము. ప్రకృతినుండి యుత్పన్నము లైనయిరువదిమూఁడు తత్త్వములును వ్యక్తములు. పురుషుఁడనువాఁడు 'జ్ఞ'ుఁడనఁబడును. ఇదె సాంఖ్యుల వర్గీకరణము. పురాణముల యందును, స్మృతులయందును, మహాభారతము మొదలగు ఇతరగ్రంథములయందును ఏ యిరువదియైదు తత్త్వములే వివరముగఁ జెప్పఁబడియున్నవి (మైత్ర్యు. ౬. ౧౦; మను. ౧. ౧౪-౧౫. చూడుము). కాని యుపనిషత్తులలో నవి యన్నియు పరబ్రహ్మమునందుండియే యుత్పన్నము లయినవనియున్నది. వానిలో ఏతీరుగ నయినను విశేషముగ వివేచన మైనను, వర్గీకరణ మైనను కాన్పించుటలేదు. ఉపనిషత్తుల తర్వాత పుట్టిన గ్రంథములందు మాత్రము ఈ వర్గీకరణము స్పష్టముగఁ గాన్పించుచున్నది; కాని పూర్వోక్తమగు సాంఖ్యుల వర్గీకరణముకంటె నది వేఱుగ నేయున్నది. మొత్తముపై తత్త్వము లిరువదియైదు. వానిలో పదునారుతత్త్వములు, సాంఖ్యుల మతమువలెనే వికారములు (అనఁగా: ఇతరతత్త్వములనుండి యుత్పన్నము లైనవి) కావున వానిని ప్రకృతి, లేక, మూలభూతపదార్థము, అను వర్గమునందుఁ జేర్పరేము. ఇవి గాక తొమ్మిది తత్త్వములు మిగిలియున్నవి;—౧ పురుషుఁడు, ౨ ప్రకృతి, ౩-౯ మహత్తు (మహత్తత్త్వము), అహంకారము, మఱియు పంచతన్మాత్రలు. వీనిలో పురుషుఁడును, ప్రకృతియును గాక మిగిలిన యేడుపదార్థములను ప్రకృతివికృతు లని సాంఖ్యులు చెప్పుదురు; కాని వేదాంతశాస్త్రమునందుఁ ప్రకృతిస్వతంత్ర

యని యొప్పుకొనకపోవుటచే నొకపరమేశ్వరునం దుండియే పురుషుడును ప్రకృతియు నుత్పన్నము లగునని సిద్ధాన్తము. ఈసిద్ధాన్తము నంగీకరించితి మేని, 'మూలప్రకృతి-ప్రకృతి-వికృతి'యను సాంఖ్యుల భేద మేమియు నుండ నేరదు. కారణ మేమి యనః ప్రకృతి యొకనొక పరమేశ్వరునందుండియే యుత్పన్న మైనది. కావున దానిని మూలమని చెప్పుటకు వీలు లేదు. కావున నే యది ప్రకృతివికృతివర్గములోనికి వచ్చును. కాబట్టి సృష్ట్యుత్పత్తిని జెప్పుచు నొకపరమేశ్వరునియందుండి యొకవైపున జీవుడును, రెండవవైపున (మహదాదు లగు నేడు ప్రకృతి-వికృతులు) కలిసి యెనిమిదివిధములైన ప్రకృతియు నిర్మితము లయినవని వేదాన్తులు నుడువుచున్నారు. (మ. భా. శాం. ౩౦౬. ౨౯; మఱియు, ౩౧౦. ౧౦. చూడుము). అనగా: వేదాన్తుల వర్గీకరణమునకు నిరువదియైదుతత్త్వములలో పరమాత్మతత్త్వములను విడిచి, మిగిలిన తొమ్మిదితత్త్వములకు 'జీవ' మనియు, 'అష్టధా ప్రకృతి'యనియు రెండువిధములుగ వర్గీకరణ చేయబడినది. వేదాన్తులయీ వర్గీకరణమే భగవద్గీతలో స్వీకరింపబడినది. కాని దానియందు స్వల్పముగ కొంచెము భేద ముండును. సాంఖ్యులు దేనిని పురుషుడందురో దానినే గీతయందు జీవుడని చెప్పెదరు. కావున దీని ననుసరించి యీశ్వరునియొక్క పరాప్రకృతి (అనగా: శ్రేష్ఠస్వరూపము)గ నున్న దని చెప్పబడినది; మఱియు సాంఖ్యులు దేనిని మూలప్రకృతి యందురో యదియే గీతయందు పరమేశ్వరునియొక్క 'అపర' (అనగా: కనిష్ఠ) స్వరూప మని చెప్పబడినది. (గీ. ౭. ౪-౫) ఇట్లు రెండువిధములుగ వర్గీకరణ మొనర్చినపిదప వానియందున్న ప్రత్యేకముయొక్క (అనగా: కనిష్ఠస్వరూపముయొక్క) భేదము చెప్పవలసినప్పుడు కనిష్ఠస్వరూపమునకు వానియందుండి యుత్పన్న మయినయితర తత్త్వములు జెప్పవలెను. కారణ మేమన: కనిష్ఠస్వరూపము (అనగా: సాంఖ్యులమూలప్రకృతి) ప్రకృతిభేదములలోనిది కానేరదు. ఉదాహరణము:—ఒక తండ్రికి బిడ్డ లెందఱో చెప్పవలసివచ్చినచో బిడ్డలతోనే తండ్రినిసైతము గణింపరాదు. కావున పరమేశ్వరునియొక్క కనిష్ఠస్వరూపమునకు ముందు భేదము లెన్ని యున్నవో చెప్పుచు వేదాన్తుల 'అష్టధా ప్రకృతి'లో, మూలప్రకృతిని విడిచి, మిగిలినమహత్తత్త్వము, అహంకారము, పంచతన్మాత్రలు నను ఏడే యామూలప్రకృతియొక్క భేదములు, లేక, ప్రకారములు నని చెప్పవలసివచ్చును. ఇట్లు లొవర్బృతి మేని పరమేశ్వరునియొక్క కనిష్ఠస్వరూపము, లేక, మూలప్రకృతి యేడు విధములుగ నున్న దని చెప్పవలసివచ్చును; కాని, పైజెప్పినవిధమున వేదాన్తులును ప్రకృతి యెనిమిదిభేదములు గలదానిగ వచించెదరు. వేదాంతులు చెప్పు

తొనిమిదివిధములకును, గీతలలోఁ జెప్పియుండెడువిధములకును గొంతవిరోధము గాన్పించును. ఈవిరోధములేకుండుటయు 'అష్టధాప్రకృతి' యని చెప్పుటయు గీతలకు నిష్టముగనే యున్నది.

కావున మహత్తత్త్వము, అహంకారము, పంచతన్మాత్రలు ననునవియేడింటిలోనే మనస్సను నెనిమిదియగుతత్త్వమును జేర్చుటచేఁ బరమేశ్వరుని కనిష్ఠస్వరూపము(అనఁగా: మూలప్రకృతి) ఎనిమిదివిధ(అష్టధా)ములయిన దని గీతలలోఁ జెప్పఁబడియున్నది. (గీ. ౭. ౫) దీనిలో మనస్సులోనే దశేంద్రియములును, పంచతన్మాత్రలును, పంచమహాభూతములును జేరును. కావుననే గీతలయందుఁగల వర్గీకరణమునకును సాంఖ్య-వేదాన్తుల వర్గీకరణమునకును భేదము కాన్పించినను తత్త్వములయొక్క మొత్తముసంఖ్య వానికి రెండింటికిని హెచ్చుతగ్గులుగ లేదని కాన్పించును. తత్త్వము లన్నిగ్రంథములలోను నిరువదియైదే. అయినను వర్గీకరణభేదమువలన ప్రమాదము కలుగకుండుటకై యీ మూఁడువర్గీకరణములు కోష్ఠరూపముగ నొకచోటఁ జేర్చి యిక్కడఁ జూపఁబడినవి. ఈకారణమున గీతలలో పదుమూఁడవయధ్యాయమున పై (౧౩. ౫) వర్గీకరణము నొప్పుకొనక, సాంఖ్యులు చెప్పునట్లే పంచవింశతితత్త్వములను వేఱుగఁ జెప్పఁబడినవి; వానివలన వర్గీకరణము భిన్నముగ నుండినను అన్నిప్రదేశములయందును తత్త్వసంఖ్య యొకటిగనే యున్నదని స్పష్టమగును.

పంచవింశతిమూలతత్త్వములయొక్క వర్గీకరణము.

సాంఖ్యుల వర్గీకరణము.	తత్త్వములు.	వేదాన్తుల వర్గీకరణము	గీతల వర్గీకరణము
న-ప్రకృతి-న-వికృతి	౧ పురుషుఁడు	పరబ్రహ్మయొక్క శ్రేష్ఠస్వరూపము.	పరాప్రకృతి
మూలప్రకృతి.	౧ ప్రకృతి.	పరబ్రహ్మయొక్క కనిష్ఠస్వరూపము(ఎనిమిదివిధములైనది)	అపరాప్రకృతి (ఎనిమిదివిధములైనది)
౭ ప్రకృతి-వికృతులు.	౧ మహత్తు ౧ అహంకారము ౫ తన్మాత్రలు		
౧౬ వికారములు.	౧ మనస్సు ౫ బుద్ధీంద్రియములు ౫ కర్మేంద్రియములు ౫ మహాభూతములు	వికారములని వేదాన్తులు [illegible] తత్త్వములను, మూలతత్త్వములలో నే లెక్కించుచున్నారు.	వికారములగుటచే నీ పదునాఱును తత్త్వములను మూలతత్త్వములలో గీత లెక్కింపదు.
	౨౫		

అది యటు లుండనిమ్ము. అదియందు సామ్యావస్థలోనే యుండునదియు, నేక స్వరూపమును, నిరవయవమును, అవ్యక్తమును, జడము నగుప్రకృతికి వ్యక్తసృష్టిని పుట్టించు నవ్యయము పేర్బుద్ధి కలిగినపిదప, నహంకారముచే దానియందె నానావ మగుబహుత్వము హెచ్చినపిమ్మట, పిదప నొకవైపున సాత్త్వికములును (అనగా: ఇంద్రియసృష్టికి మూలభూతములు, సూక్ష్మములు నగు నేకాదశేంద్రియములును) ర వేరొకవైపున నిరింద్రియములును (అనగా: తామసస్సృష్టికి మూలభూతములును సూక్ష్మములు నగుపంచతన్మాత్రలును) గుణమునుండి గుణములును, ఈగుణపరి ణామవాదానుసారముగ వెలువడుచున్నవని యనువివేచన సమాప్తమయి నది. ఇకను సృష్టి (స్థూలమహాభూతములైనను, వానియందుండి వెలువడునితర జడపదార్థములైనను) యెట్టిక్రమముగ వెలువడిన దనునది మిక్కిలి స్పష్టముగ వివ రింపబడినది. సాంఖ్యశాస్త్రమునందు యీయే స్థూలమహాపంచభూతములైనను, లేక, 'విశేషము'లనునవి యెట్లు గుణపరిణామముచే నుత్పన్నములైనవని మాత్రమే సాం ఖ్యశాస్త్రమునందు చెప్పబడెను. కాని, వేదాంతశాస్త్రములలోనున్న గ్రంథముల యందు వీటి ప్రత్యేకముగ విచారించబడుటచే ప్రసంగానుసారముగ వానియు త్పత్తిని స్పష్టముగ నిరూపించెదను. ఈనిరూపణము వేదాంతశాస్త్రము ననుసరించియుండును గాని, సాంఖ్యశాస్త్రానుసారముగ నుండనేరదు. స్థూల పృథ్వి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము ననువానికి పంచమహాభూతములు, లేక, విశేషములు, అని పేరు కలదు. వీనియొక్క యుత్పత్తిక్రమము తైత్తిరీ యోపనిషత్తునందు ఇట్లు చెప్పబడినది. "ఆత్మన ఆకాశస్సంభూతః, ఆకాశాద్వా యుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ, పృథివ్యా ఓషధయః...." "పరమాత్మయందునుండి(సాంఖ్యులు చెప్పునట్టులు జడమగుమూలప్రకృతియందునుండి కానేరదు.) మొదట ఆకాశము, నాకాశమునందుండి వాయువు, వాయువునం దుండి యగ్నియు, నగ్నియందుండి జలమును, జలమునందుండి పృథ్వియు నుత్పన్నము లైనవి." (తై.ఉ.౨.౧) ఈ యుపనిషత్తునందలి యీక్రమమునకు గారణము మాత్రము చెప్పబడలేదు; కాని యుత్తరవేదాంతగ్రంథములందు పంచమహాభూతముల నిర్మాణక్రమమున కుపపత్తి సాంఖ్యశాస్త్రోక్త మగుగుణపరిణామముయొక్క సిద్ధాంతము ననుసరించియే యోజింపబడినది. "గుణా గుణేషు వర్తన్తే" యను న్యాయమున నాదియందొక గుణమే గలపదార్థ ముత్పన్నమైనది. దానినుండి రెండుగుణములు గలదియు, మూడుగుణములు గలదియునగుపదార్థము లుత్పన్నము లయి వృద్ధిం జెందుట ప్రారంభమైనది. పంచమహాభూతములలో నాకాశము

నకు ముఖ్యముగ నొక శబ్దమే గుణ మగుటచే నాకాశము మొదట నుత్పన్న మైన పిదప వాయువు పుట్టెను. కారణ మేమి యన: వాయువునకు శబ్ద స్పర్శములను రెండుగుణము లున్నవి. గాలి విసరు నేని, వినఁబడుటయే కాక, యది మనయొక్క స్పర్శేంద్రియమునకు నెఱిమ గోచరమగుచున్నది. వాయువు వెంట నే యగ్ని పుట్టెను. కారణ మేమి యన: శబ్ద స్పర్శములను రెండు గుణములే కాక యీ యగ్నియందు రూప మను మూఁడవ గుణమును గలదు. ఈ మూఁడు గుణములే కాక రుచి, లేక, రస మను నాల్గవ గుణము జలము నందుండుటచే నగ్ని వెంబడి జల ముత్పన్నము గాఁగల యున్నది. తుదకు పృథ్వియం దీ నాల్గు గుణములకంటె గంధ మను నైదవ గుణము వెలి బడుచుండుటచే జలమునుండి పృథ్వి యుత్పన్నమైనదని సిద్ధాంత మగు చున్నది." అని [illegible] చెప్పఁబడెను. [illegible] సిద్ధాంతమే యు [illegible]. ([illegible]) [illegible] పంచమహాభూతముల [illegible] మున [illegible] — "[illegible]" "[illegible]" ([illegible]) [illegible] పంచమహాభూతముల [illegible] [illegible] మను [illegible].

"[illegible]
[illegible]" ([illegible])

"[illegible]" [illegible] నున్నది.
[illegible] —

"[illegible]
పృథ్వీ [illegible]
పృథ్వీ [illegible],

నానా స్వాద తేమగ, ఘర్ శ్జాన్.

. ...

అండజ, [illegible], స్వేదజ, ఉద్భిజ, పృథ్వీ ఖాణీ సకలాంచే బీజ,

[illegible] సృష్టిరచనేచే.

చార్ ఖాణీ చార్ వాణీ, చౌర్యాసీ లక్ష* జీవ యోని,

[illegible] బ్రహ్మాండ. (దాస. ౧౩.౩.౧౦.౧౫)

"పృథ్వియందు [illegible] ఉద్భిజ్జాదులు పుట్టుచున్నవి. పృథివికిని జలమునకును సంయోగ మేర్పడగ నా బీజములనుండి యంకురములు పుట్టుచున్నవి. ఆయంకురముల నుండి యనేకములగు [illegible] పుట్టుచున్నవి. పత్రములును పుష్పములును వాని వలన [illegible]. ఆపుష్పములనుండి యనేకవిధములై [illegible] గలపండ్లును [illegible]........అండజములు, జరాయుజములు, స్వేదజము, ఉద్భిజములు అను వానికన్నిటికిని పృథ్వియే మూలముగా [illegible] యున్నవి. ఈసృష్టిరచన మిక్కిలి [illegible] నాలుగు ఖనులును, నాలుగువాక్కు లును, ఎనుబదినాలుగులక్షల జీవయోనులును * త్రిలోకములును, పిండమును, బ్రహ్మాండమును [illegible]." అని సమర్థులచే జెప్పబడినదియు దీని

---

* ఎనుబదినాలుగులక్షల జీవయోనులు [illegible] చేయబడి నది. కావున [illegible] జెప్పబడినదని స్పష్టమగుచున్నది. అయిన [illegible] జెప్పబడినది కానేరదు. పాశ్చాత్యులగు [illegible] మనుష్యప్రాణులు సృష్టి [illegible] వెలువడి రని [illegible]. [illegible] పెద్దగోళముగ నున్న [illegible], అచిన్న పురుగు పిదప మనుష్య [illegible] ప్రత్యక్షముగా [illegible] మొదలగు [illegible] స్పష్టమగుచున్నది. [illegible] మొదలగు [illegible] క్రమముగా వృద్ధిం బొందంగా వాచేప రేడు చివరకు మనుష్యరూపమును బొందుటకు, మధ్య నున్న [illegible] [illegible] పడినట్లు [illegible] లుండవలయు

ననుసరించియే యున్నది; కాని పంచీకరణముచేఁ గేవలజడపదార్థములే (అనఁగా: దేహములే) యుత్పన్నములగును. ఈజడదేహమును సచేతనప్రాణిగఁ జేయుటకు, దీనితో, తొలుత సూక్ష్మేంద్రియములకును, పిదప నాత్మకును (అనఁగా: పురుషునకును) సంయోగ మావశ్యక మగుచున్నదని మఱవరాదు.

ఉత్తరవేదాంతగ్రంథములయం దుండుపంచీకరణము, ప్రాచీనము లగు నుపనిషత్తులయందు లే దనియు నిక్కచ్చి నడుగవలయును. తన్మాత్రలను, మహాభూతము లేనింటిని, ఛాందోగ్యోపనిషత్తులో తేజస్సు, జలము, అన్న(పృథ్వి) మను మూఁడుసూక్ష్మము లగుమూలతత్త్వములనే కొని, యీమూఁటియొక్క మిశ్రణముచే (అనఁగా: 'త్రివృత్కరణము'చే) బిదప వివిధసృష్టియు నిర్మిత మయిన దని చెప్పఁబడినది; మఱియు "అజా మేకాం లోహితశుక్లకృష్ణాం, బహ్వీః ప్రజాః

ననియు, శరీరములసంఖ్యయు నింతకంటె పదిరెట్లు సైతము కానగు ననియు, నొకయాంగ్లేయజీవశాస్త్రజ్ఞుఁడు గుణించెను. పిటియందున్న చిన్నజలచరము మొదలు మనుష్యప్రాణుల కన్న హెచ్చుగా నుండెను. వీనియందే చిన్నజలచరములకన్న పూర్వమందుండు సజీవజంతువులను సైతము కలుపుదుమేని యింక నెన్నిలక్షలశరీరములఁ గల్పింపవలయునో యూహించి నిర్ధారము చేయుటకు సైతము శక్యము కానేరదు. మనపురాణములయందున్న యెనుబదినాలుగులక్షలయోనులయొక్క కల్పనకంటె నాధిభౌతికశాస్త్రజ్ఞులయొక్క పురాణములయందున్న యోనులకల్పన యెంతయొక్కువగ నున్నదియు దీనివలన తెలియఁగలదు. కాలకల్పనవిషయమునఁగూడ నిటులే యుండును. సజీవసృష్టియందున్న సూక్ష్మజంతువు భూమిపై నెప్పుడు పుట్టినదియు స్థూలదృష్టిచే సైతము నిర్ణయించుటకు శక్యము కానేరదు. సూక్ష్మములగుజలచరములయుత్పత్తియు కోట్లకొలఁది సంవత్సరంబుల క్రిందట నాయెనని భూగర్భగతజీవశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. ఈవిషయమున సంక్షేపముగు వివేచనను గుఱించి "The Last Link by Ernst Haeckel with notes, etc., by Dr. H. Gadow (1898) అనుగ్రంథమును జూడుము. 'కూగాహో' యనువాఁ డీపుస్తకములోఁ జేర్చినయుపయోగకరము లగు రెండుమూఁడుపరిశిష్టములనుండి యీపైవిషయములు గ్రహింపఁబడినవి. పురాణములయందున్న యెనుబదినాలుగులక్షలయోనుల లెక్కలోఁ దొమ్మిదిలక్షలు జలచరములనియుఁ, బదిలక్షలు పక్షులనియు, పదునొకండులక్షలు కృములనియు, ఇరువదిలక్షలు పశువులనియు, ముప్పదిలక్షలు స్థావరములనియు, నాలుగులక్షలు మనుజులనియుం జెప్పఁబడినది. (దాసబోధ. ౨౦. ౬. చూడుము)

సృజమానాం సరూపాః." "ఎఱుపురంగు గలదియు (అనఁగా: తేజోరూపము గలదియు) తెల్లనైనదియు, (అనఁగా: జలరూపము గలదియు) నలరూపము (అనఁగా: పృథ్వీరూపము) గలదియు, మూఁడురంగులు (అనఁగా: మూఁడుతత్త్వములు) గలదియునైన యజ (అనఁగా: ఆఁడుమేక) యనుండి నానారూపాత్మక మగు ననేక ప్రజ (అనఁగా: సృష్టి) యుత్పన్న మైనది" అని శ్వేతాశ్వతరోపనిషత్తునఁ జెప్పఁబడినది. ఛాందోగ్యోపనిషత్తుయొక్క యాఱవయధ్యాయమున, శ్వేతకేతువునకును, వాని తండ్రికిని జరిగినసంవాదము కలదు. దానియందు నారంభమునందే శ్వేతకేతువునకు వానితండ్రి స్పష్టముగఁ జెప్పెను:— "ఓ పుత్రా! జగత్తున కారంభమున, "ఏకమేవాద్వితీయం సత్", తప్ప, అనఁగా: ఎక్కడ చూచినను, సర్వము, నేకము, నిత్యము నగుపరబ్రహ్మ తప్ప, మఱియొకటి యేమియును లేక యుండెను. ఏది యసత్తో (లేదో) దానియందుండి సత్తు (పదార్థము) ఎట్లుత్పన్న మగును? కావున నారంభమున సద్వస్తువే యంతటను నిండియున్నది. పిదప నాతని 'కనేకులు కావలయు' ననుసంకల్ప (అనఁగా: నేను పెక్కుమంది యగుదు ననుసంకల్ప) ముదయించుటచే దానియందుండి క్రమముగ సూక్ష్మ మగు తేజస్సు (అగ్ని), అప్పు (జలము), అన్నము (పృథ్వి) తత్త్వము లైనవి. పిదప నిమూఁడుతత్త్వములయందు జీవరూపముగఁ బరబ్రహ్మ ప్రవేశించఁగనే దానియొక్క 'త్రివృత్కరణ' మగుటచే జగత్తునందనేక నామరూపాత్మక వస్తువులు నిర్మితము లయినవి. సూర్యాగ్నియే (అనఁగా: సూర్యుఁడే), లేక, దీపజ్యోతి మగు తేజస్సునందలి యెఱుపే సూక్ష్మ తేజోరూప మగుమూల తత్త్వముయొక్కయు, తెలుపే (శుక్లము) సూక్ష్మ మగుజలతత్త్వముయొక్కయు, నలుపే సూక్ష్మ మగుపృథ్వీతత్త్వముయొక్కయుఁ బరిణామ మయి యున్నది. అటులనే మనుజుఁడు భక్షించు నన్నమునందును సూక్ష్మ తేజస్సు, సూక్ష్మమగు నప్తత్త్వము (నీరియొక్క తత్త్వము), సూక్ష్మపృథ్వీతత్త్వము ననునిమూఁడుతత్త్వములే నిండి యున్నవి. పెరుగును చిలికిన వెన్న వచ్చినటులనే పైనఁ జెప్పఁబడిన మూఁడుతత్త్వముల చేతను నిర్మించియున్న ముదరములోనికిఁ జొచ్చినపిదప, దానిలోనితేజస్సునకు అస్థియు, మజ్జయు, వాణియు, అను నిటుగా స్థూలము, మధ్యమము, సూక్ష్మము నగుపరిణామము లగును. మఱియు నటులనే యప్తత్త్వమునందుండి, మూత్రము, రక్తము, ప్రాణము నను నవియు, పృథ్వీతత్త్వమునందుండి పురీషము, మాంసము, మనస్సు నను నిమూఁడుద్రవ్యములును బుట్టుచున్నవి. (ఛాం. ౬. ౨-౬.) మూలము లగుమహాభూతములయిదింటిని నంగీకరింపక మూఁటినే యంగీక

రించి త్రివృత్కరణముచే సర్వదృశ్యపదార్థములయొక్క యుత్పత్తివ్యవస్థను జేయు (బోధించు) ఛాందోగ్యోపనిషత్తునందును నీమార్గమే కలదని వేదాంతసూత్రములలో (వే. సూ. ౨౦. ౪. ౨౦) చెప్పఁబడియున్నది. కావుననే పంచీకరణము పేరును బాదరాయణాచార్యు లుపయోగింపరు. అయినను తైత్తిరీయమునందును (తై. ౨. ౧) ప్రశ్నోపనిషత్తునందును (ప్ర. ౪. ౮) బృహదారణ్యకము (౪. ౪. ౫) మొదలగు నితరోపనిషత్తులందును శ్వేతాశ్వతరమునందును (౨. ౧౨) వేదాంత సూత్రములందును (౨. ౩ ౧-౧౪) తుదకు గీతలయందును (౭.౪;౧౩.౫;) నీమూడింటికి మారుగఁ బంచమహాభూతములు చెప్పఁబడినవి. గర్భోపనిషత్తునందు, మనుష్యదేహము పంచాత్మక మని యారంభమునందే చెప్పఁబడినది. మహాభారతమునందుఁగాని, పురాణములయందుఁగాని, నీనియుండుండి గ్రహించినయే పంచీకరణము స్పష్టముగఁ జెప్పఁబడినది (మ. భా. శాం. ౧౮౪.౧౮౬). ఇవ మవలన పంచీకరణకల్పన సర్వవేదాంతులకును సమాన గ్రాహ్యమై యున్నది. త్రివృత్కరణము మిగుల ప్రాచీన మైనను, దానికంటె వెలుగ నైనను నంగీకరించినపదప త్రివృత్కరణముయొక్క సిద్ధాంతమును పంచీకరణముయొక్క కల్పన ననుసరించియే వెలుపడినది కావున త్రివృత్కరణము వేరుకఁబడినదని స్పష్టముగఁ జెప్పచు చున్నది. మానవదేహము పంచమహాభూతములచేఁ జేయఁబడినదైనను, యీ పంచమహాభూతములలోఁ బ్రతిభూతము నయిదు విధములుగ శరీరమునందు విభజింపఁబడియున్నది. ఉదాహరణము:— త్వక్కు, మాంసము, అస్థి, మజ్జ, స్నాయువు నను నీయయిదు నన్నమయ మనుష్యునియొక్క పృథివీమయములు. ఇట్లు పంచీకరణ శబ్దముయొక్క యర్థము వదపు పృథక్కరణము. (మ. భా. శాం. ౧౮౪. ౨౦. ౨౫; మహారాష్ట్రభాషయందున్న దాసబోధలో, ౧౭. ౮. చూడుఁడు) ఈకల్పనయుఁ బూర్వోక్తమగు ఛాందోగ్యోపనిషత్తునందలి త్రివృత్కరణముయొక్క వర్ణనపై స్ఫురించినదే యని కాన్పించుచున్నది. కారణ మేమనఁగ అన్నము, నీరు, తేజస్సు, అప్పత్త్వము, పృథివ్యాదిమహాభూతములు యొక్కొక్కటి మూఁడుమూఁడువిధములుగ మనుష్యదేహమునందు స్పష్టమగుచున్నదని యందుఁ జెప్పఁబడినది.

మూలభూతమగు నవ్యక్తప్రకృతియందుండియైన, వేదాంతసిద్ధాంతానుసారముగఁ బరబ్రహ్మయందుండియైన ననేక నామరూపముల నుండు దృష్టిమూలమగు చేతనము (అనఁగా: సజీవములు, లేక, జడపదార్థములు) యెట్లు సర్జింపఁబడ నారంభించెను యను విషయము వివేచింపఁబడెను. ప్రస్తుతము సృష్టియందలి చేతనములయొక్క (అనఁగా: సజీవప్రాణులయొక్క)

యుత్పత్తివిషయములో సాంఖ్యశాస్త్రము చెప్పువిశేషమంతయు విచారించి, పిదప వేదాన్తశాస్త్రములో నున్న సిద్ధాన్తమునకును దానికిని నున్న సంబంధ మెంతవఱకని విచారించెదము. మూలప్రకృతివలన వెలువడినపృథివ్యాదిస్థూలపంచమహాభూతములును, సూక్ష్మమగునింద్రియములును, సంయోగమగు నేని, సజీవప్రాణులదేహము సిద్ధమగును; కాని యీశరీరము సేంద్రియమైనను జడమే. ఈయింద్రియములను ప్రేరేపించుతత్త్వము జడప్రకృతికంటె భిన్నమయినందున దానిని పురుషుఁడని చెప్పుచున్నారు. ఈపురుషుఁడు తొలుత అకర్త యగుటచే, వానికిని ప్రకృతికిని సంయోగమగు నేని సజీవసృష్టి యారంభమగును. మఱియు "నేను వేఱు, ప్రకృతి వేఱు" అను జ్ఞానము కలిగినపుడు ప్రకృతిపురుషులకిదివఱకున్న సంయోగము నశించుటచే ముక్తి కలుగును. లేనియెడల జననమరణప్రవాహమునందతఁడు పడవలసియే యుండును. ఇదియే సాంఖ్యులసిద్ధాన్తము వెనుకటిప్రకరణమునఁ జెప్పఁబడియున్నది; కాని 'పురుషుఁడు వేఱు-ప్రకృతి వే'ఱను జ్ఞానము లేనందున మరణము నొందినవాని (సాంఖ్యపరిభాషానుసారముగ పురుషునకు) ఈనవీనములగుజన్మము లెట్లుల ప్రాప్తము లగునను విశేషము మింటిదాఁకఁ జేయుకపోవుటచే దానివిషయమై యిప్పుడు జక్కఁగా విచారించుట మిక్కిలి యావశ్యకమయి యున్నది. జ్ఞానములేక చచ్చినమనుజుఁడు యాత్మ ప్రకృతిచక్రములోనుండి ముక్తి నొందనిమనుసంగము స్పష్టముగనే యున్నది. కొందఱేమి యనఁ: అట్లుల నేని, జ్ఞానమునకైనను, పాపపుణ్యములకైనను గౌరవము లేమిచే, మరణానంతరమునఁ బ్రతివ్యక్తియు ప్రకృతియందుండి మోక్షమును బొందుచున్న దని చార్వాకునివలెఁ జెప్పవలసివచ్చును. మంచిదే' మరణానంతరమునందాత్మయే (పురుషుఁడే) మిగిలియుండుట తానే నూతనములగుజన్మములను బొందుటకుఁ దగిన పని సలుపుచున్నాఁడని చెప్పితిమేని, పురుషుఁడకర్తయు నుదాసీనుఁడును కాన, సర్వకర్తృత్వ మీమూలభూతసిద్ధాన్తమునకు బాధను కలిగించును. ఇంతియె కాక యాత్మ స్వయముగనే నూతనజన్మములను బొందు నని యంగీకరించితిమేని, యిది దానిధర్మమగుటచే, జననమరణప్రవాహమునందుండి, యెప్పుడును ముక్తినొందుట సాధ్యము కాదని యనవస్థయుఁ బ్రాప్తమగును. కావున జ్ఞానములేకయే మనుజుఁడు మరణించినను, నూతనజన్మలను గలిగించుటకై యు ప్రకృతికిని పురుషునకును సంబంధము నుండవలయు ననియె స్పష్టమగును. అయినను మరణానంతరము స్థూలదేహమునకు నాశము గలుగుటచే నిసంబంధ మిప్పుడు స్థూలమహాభూతాత్మకప్రకృతితో కానేర దని స్పష్టమగుచున్నది; కాని ప్రకృతి యనఁగా నొకస్థూల

పంచమహాభూతములే యని యర్థము కానేరదు. ప్రకృతియందుండి మొత్తమున నిరువదిమూఁడుతత్త్వములు నిర్మితములగుచున్నవి. స్థూలమహాభూతములును నీయిరువదిమూఁటిలోను గడపటి యైదై యున్నవి. ఈకడపటి యైదయినతత్త్వములను (పంచమహాభూతములను) మొత్తమువీఁద నిరువదిమూఁడుతత్త్వములలో నుండి తీసివైచితి మేని మిగులునవి పదునెనిమిదితత్త్వములు. కావున జ్ఞానములేక మృతి నొందినమనుజుఁడు పంచమహాభూతాత్మకశరీరమునుండి (అనఁగా: కడపటియైదు తత్త్వములయందుండి) విముక్తుఁ డయినను ప్రకృతియొక్క యితరము లగుపదునెనిమిదితత్త్వములతో నున్నసంబంధమీమరణముచేఁ బోదని మొత్తముపై ఫలితార్థము తేలినది. మహత్తు (బుద్ధి) అహంకారము, మనస్సు, దశేంద్రియములు, పంచతన్మాత్రలు నను నివి పదునెనిమిదితత్త్వములు. (౨౬౧వ పుటలో బ్రహ్మాండము యొక్క వంశవృక్షమును చూడుము.) ఇవన్నియు సూక్ష్మములుగనే యున్నవి. కావున పురుషునకును, వీనికిని సంయోగము స్థిర మగుటచే, పుట్టినదేహమును స్థూలశరీరమునకు విరుద్ధ మగుసూక్ష్మశరీరము, లేక, లింగశరీరము అని చెప్పుచున్నారు. (సాం కా. ౪౦) ఒకానొకప్రాణి జ్ఞానవిహీనుఁడై మృతి నొందె నేని, మరణసమయము నందతనియాత్మతోనే ప్రకృతియొక్క పదునెనిమిదితత్త్వము లను నీలింగశరీరము స్థూలదేహమునుండి లేచి పోవును. జ్ఞానప్రాప్తి యగుపర్యంతము నాపురుషుఁడు నూతనజన్మల నొందవలసివచ్చును. మనుష్యుఁడు మృతి నొందినపిదప జీవముతో జడదేహమునుండి బుద్ధి, యహంకారము, మనస్సు, దశేంద్రియములును, వాని వ్యాపారములును నష్టమగుట ప్రత్యక్షసిద్ధమే. కావున లింగశరీరమునం దీపదమూఁడుతత్త్వములఁ జేర్చుట కేమియు నభ్యంతరము లేదు, కాని, "యీపదమూఁడుతత్త్వములతో, పంచసూక్ష్మతన్మాత్రలను లింగశరీరములోఁ జేర్చుట కేమియు గారణము కాన్పింపదు" అని దీనిపై ననేకులు శంకఁ జేయుదురు. "మహత్తు, అహంకారము, మనస్సు, దశేంద్రియములు నను నీపదమూఁడుతత్త్వములే ప్రకృతియొక్క గుణములు. నీడకు పదార్థముయొక్కయు, చిత్రమునకు గోడ, లేక, కాగితముయొక్కయు నాశ్రయము లెట్లవసరములో యట్లే యీగుణాత్మకములగు పదమూఁడుతత్త్వములు నొకచోట నుండుట కేదైన నొకయాధారము కావలయు" నని సాంఖ్యులు దీనికి నుత్తరమును వచించెదరు. దీనిలో నాత్మ (పురుషుఁడు) స్వయముగ నిర్గుణుఁడు, నకర్తయునగుటచే స్వయముగనే గుణముల కాధారము కానేరఁడు. మనుజుఁడు జీవించి యున్నప్పు డతనిదేహమునందున్న స్థూలపంచమహాభూతములె యీపదుమూఁడుతత్త్వముల కాశ్రయ మగుచున్నవి కాని మరణానంతరమున

(స్థూలదేహ నాశానంతరమున) స్థూలపంచమహాభూతములకు నీయాశ్రయ ముండ నేరదు. అప్పు డీగుణాత్మకము లగుతత్త్వములకు వేరయిన మఱియొక ద్రవ్యాత్మక మాశ్రయముగ నుండవలయును. మూలప్రకృతి యాశ్రయ మంటిమేని యది యవ్యక్తము,అవికృతము నగుస్థితిలోనుండుటచే (అనఁగా: అనంతము, సర్వవ్యాపక మునగుటచే) నొకచిన్నలింగశరీరమున బుద్ధ్యాదిగుణములకు నాధారము కానేరదు. కావున మూలప్రకృతియొక్క ద్రవ్యాత్మకవికారములలోనే, స్థూలమహాపంచభూతములకు మాఱుగ వానికి మూలభూతము లగుపంచసూక్ష్మతన్మాత్రద్రవ్యములకును, పూర్వోక్తములగుగుణములకునవెనే యాశ్రయము లనుతలంపున, లింగశరీరము నందు సమావేశము చేయవలసివచ్చును. (సాం. కా. ४०) అనేకులు సాంఖ్యగ్రంథ కారులు లింగశరీరమునకును స్థూలశరీరమునకును నడుమఁ బంచతన్మాత్రవికార మగు మూఁడవశరీరమును గల్పించి యది లింగశరీరమున కాశ్రయ మని ప్రతిపాదించు చున్నారు. కాని, సాంఖ్యకారికల యందున్న నలుబదియొకటవయార్యావృత్తమునకు సత్య మగునర్థ మట్టుల కానేరదు. కావున, టీకాకారులు భ్రాంతిచే మూఁడవశరీరమును గల్పించి రని మాయభిప్రాయము. ఏలన: ఈ యార్యావృత్తమునకు బుద్ధి మొదలుగాఁగలపదుమూఁడుతత్త్వములనే పంచతన్మాత్రలను లింగశరీరమునందుఁ జేర్చుటకుఁ గారణమును దెలుపుటఁ దప్ప మఱియొకయుద్దేశ మేమియు లేదని మా యూహ. *

* భట్టకుమారిలునిచే రచియింపఁబడిన 'మీమాంసాశ్లోకవార్తిక' మను గ్రంథములో నున్నయీశ్లోకములో (ఆత్మవాద. శ్లో. ६२)వారును మేము చెప్పినటులనే యీయార్యకర్థము వ్రాసినటుల కాన్పించుచున్నది.

"అంతరాభవదేహో హి నేష్యతే వింధ్యవాసినా
తదస్తిత్వే ప్రమాణం వా న కించి దవగమ్యతే."

అంతరాభవ, అనఁగా లింగశరీరమునకును స్థూలశరీరమునకును మధ్యనున్న, దేహము, లేక, శరీరము వింధ్యవాసికి సమ్మతము కాదు. ఇట్టిదేహ మున్న దని వచించుటకుఁ బ్రమాణము లేదు. ఈశ్వరకృష్ణుఁడు వింధ్యపర్వతమున నివసించుఁ గాన నతనికి వింధ్యవాసి యని పేరు.అంతరాభవశరీరమునకు గంధర్వ మనియు మఱియొక నామము గలదు. అమరకోశమున 3. 3. १3२ వ శ్లోకమును, దానిపై. రా. రా. 'కృష్ణజీగోవిందజీ'అనువానిచే ప్రచురింపఁబడిన'క్షీరస్వామియొక్క టీక'యను నీ గ్రంథముయొక్క ప్రస్తావనలోనిరొమనిమిదియవపుటను జూడుము.

సూక్ష్మము లగునను నెనిమిదితత్త్వములవికార మగుసాంఖ్యోక్తలింగశరీరము నకును, ఉపనిషత్తులలో వర్ణింపఁబడినలింగశరీరమునకును విశేషభేదములేదని కొంత విచారించిన నెవరికైనఁ దెలియును. "తృణజలూకి యేరీతిగ నొకగడ్డిపరకయొక్క చివరకుఁ బోయి యాప్రదేశమును పట్టుకొని మఱియొకపరకను ముందుకాళ్లతోఁ బట్టుకొని, వెనుకటితృణముపై నున్నతనవెనుకటి భాగము నెటుల లాగుకొనునో యట్లే యాత్మ యొకశరీరమునువదలి మఱియొకశరీరములోనికి వెళ్లుచున్న"దని, బృహదారణ్యకోపనిషత్తులో (౪. ౪. ౩) వచింపఁబడియున్నది; కాని, యీయొకదృష్టాంతమునుండియే, ఒకయాత్మయే మఱియొకశరీరములోనికి వెళ్లుచున్న దనియు, అదియు నొకశరీరము పోయినవెంటనే పోవుచున్న దనియు నీ రెండనుమానములు సిద్ధములు కానేరవు. కారణ మేమి యన: బృహదారణ్యకోపనిషత్తులోనే పిదప (బృ. ౪. ౪-౫) ఆత్మనెనె (సూక్ష్మము లగు) పంచభూతములు, మనస్సు, ఇంద్రియములు, ప్రాణములు, ధర్మాధర్మములు ననునవియు, శరీరమునుండి వెలుపడినటుల చెప్పఁబడినది. కావున, నాత్మకు స్వకర్మానుసారముగ నానాలోకములయొక్క ప్రాప్తి యగును గాన, నచ్చోఁ గొంతకాల ముండు నని చెప్పఁబడుచున్నది. (బృ. ౬. ౨. ౧౪—౧౫). ఈరీతిగనే ఛాందోగ్యోపనిషత్తునందును, జల మను మూలతత్త్వముతో నున్నజీవునికిఁ గలుగుగతి వర్ణింపఁబడుటచేత (ఛాం. ౫. ౩. ౩; ౫. ౯. ౧) దానికి వేదాన్తసూత్రములలో నిర్ణయింపఁబడినయర్థమునందుండియు (వే. సూ. ౩. ౧. ౧-౭) లింగశరీరమునం దుదకమువలె తేజస్సు, అన్నము ననుమూఁడుమూలతత్త్వములకును సమావేశము చేయుట ఛాందోగ్యోపనిషత్తునకు నిష్టముగనే యున్నదని స్పష్టమగును. సారాంశ మేమన—మహదాదిగ నను నెనిమిదిసూక్ష్మతత్త్వములచే నిర్మితమగుసాంఖ్యులలింగశరీరమునందు ప్రాణములు, ధర్మాధర్మములు (అనఁగా: కర్మలు) ననునవి చేర నేని వేదాన్తమం దున్నలింగశరీర మగు నని తేలుచున్నది; కాని సాంఖ్యశాస్త్రానుసారముగ నేకాదశేంద్రియములవృత్తియందును, ప్రాణములవృత్తియందును, బుద్ధీంద్రియవ్యాపారములయందును ధర్మాధర్మములుండును. కావున నీభేదము శబ్దకృతమే యగుటచే లింగశరీరముయొక్క ఘటనవిషయమయి వేదాన్తులకును సాంఖ్యులకును యథార్థముగ నేమియు భేదము లేదని సైతము చెప్పవచ్చును. ఈకారణమువలనే మైత్ర్యుపనిషత్తులో (మై. ౬. ౧౦) "మహదాదిసూక్ష్మపర్యంతం" అనుసాంఖ్యోక్త మగు లింగశరీరముయొక్క లక్షణము "మహదాద్యవిశేషాంతం" అని ఇట్లు పర్యాయ

శబ్దములచే సూచింపఁబడినటుల కాన్పించుచున్నది.* భగవద్గీతలయందు—"మనష్షష్ఠానీంద్రియాణి" "మనస్సు పంచజ్ఞానేంద్రియములు ననునవియే సూక్ష్మశరీర మగును" (౧౫. ౭) అని చెప్పినపిదప "వాయుర్గంధానివాశయాత్" "వాయు వెటుల పుష్పములలోని సుగంధమును హరించునో యటులే జీవము స్థూలశరీరమును వదలిపెట్టినను నీలింగశరీరమును దనతోఁ దీసికొని వెళ్లును" (౧౫. ౮) అని చెప్పఁబడియున్నది. అయినను గీతలలో నున్నయధ్యాత్మజ్ఞాన ముపనిషత్తులయందుండియే వెలువడిన దగుటచే నీశబ్దమునందే మనస్సుతోఁగూడి యాఱింద్రియములును, అయిదు కర్మేంద్రియములును, పంచతన్మాత్రలును, ప్రాణమును, పుణ్యపాపములును అను వీనియొక్క సంగ్రహము భగవంతున కిష్టమైన దని చెప్పవలయును. మనుజుఁడు మృతిఁ జెందెనేని యీజన్మయందలి పుణ్యపాపముల ఫలమును భోగించుటకొఱకుఁ పంచతన్మాత్రరూప మగుసూక్ష్మశరీరము ప్రాప్త మగు నని మనుస్మృతియందును చెప్పఁబడినది (మను. ౧౨. ౧౬-౧౭). "వాయుర్గంధానివాశయాత్" అని గీతలలో నున్నదృష్టాంతమునందుండి, యీశరీరము సూక్ష్మముగనున్నదని మాత్ర

* ముప్పదిరెండుపనిషత్తులు గలయానందాశ్రమప్రతియందు మైత్ర్యుపనిషత్తునందలి పైమంత్రమునకు "మహదాద్యం విశేషాంతం" అను పాఠము వ్రాయఁబడినది. దానినే టీకాకారులును స్వీకరించిరి. ఈపాఠమును స్వీకరించితి మేని యారంభమున నున్నమహత్తత్త్వమును లింగశరీరమునఁ జేర్చి 'విశేషాంతం' అను పదముతో సూచింపఁబడినవిశేషమును (అనఁగా: పంచమహాభూతములను) వదలవలసివచ్చును. అనఁగా: 'మహదాద్యం' అనుదానిలో మహత్తును స్వీకరించి, 'విశేషాంత' మనుదానిలో విశేషములను వదలవలయునని యర్థము చేయవలసివచ్చును. కాని యాద్యంతములు చెప్పఁబడినపుడు రెంటిని గ్రహించుట గాని, రెంటిని వదలివేయుటగాని యుక్త మగును. కావున 'మహదాద్యం' అనుపదములో చివర నున్న యనుస్వారమును తీసివైచి "మహదాద్యవిశేషాన్తం" (మహదాది+అవిశేషాన్తం) అని పాఠము గ్రహింపవలయు నని ప్రొఫెసర్ 'డాయసన్' అను నతఁడు చెప్పెను. ఇట్లు చేయుదు మేని, 'అవిశేషం' అని పదచ్ఛేదముఁ జేసి మహత్తునకు నవిశేషమునకు (అనగా:ఆద్యంతముల రెంటికిని) నొక న్యాయమే స[illegible]టచే రెంటికిని లింగశరీరమునందు సమావేశము కాఁగలదు. ఇదియే యీపాఠమునందలి విశేషగుణము. కాని యీపాఠమును గ్రహించిన నర్థమునందు భేదమేమియు నుండ దని గుర్తుంచుకొనవలయును.

మే సిద్ధ మగును. దానియొక్క యాకార మెంతో తెలియరాదు; కాని మహాభారతమునందున్న సావిత్ర్యుపాఖ్యానములో (మ.భా. వన. ౨౯౬. ౧౬) సత్యవంతునిస్థూల మగుశరీరమందుండి యంగుష్ఠమాత్ర పురుషుఁడు యమునిచే వెలికీడ్వఁబడె నని యున్నది,— "అంగుష్ఠమాత్రం పురుషం నిశ్చకర్ష యమో బలాత్."—ఈ వర్ణనవలన నీలింగశరీరము దృష్టాంతమున కైన నంగుష్ఠ మంతయాకారము గల దని యంగీకరించినటుల కాన్పించుచున్నది.

లింగశరీరము మనచర్మచక్షుస్సులకుఁ గాన్పింపక పోయినను నది యుండు నట్లు యనుమానముచే సిద్ధ మైనదియు, ఆశరీరమునకు స్థూలకార్యముల లేవనియు విచారించితిమి కాని, ప్రకృతిని పంచస్థూలమహాభూతములను వదలి శేషించినపదునెనిమిదితత్త్వములయొక్క సముచ్చయముచే లింగశరీరము నిర్మిత మగు నని చెప్పుటచే సర్వవిధములగు సంశయములు తీరవు. లింగశరీర మున్నస్థలములయందెల్ల నీపదునెనిమిదితత్త్వముల సముచ్చయమును, స్వస్వగుణధర్మానుసారముగ, మాతాపితలస్థూలదేహమునందుండి కాని, పిదప స్థూలసృష్టియందున్న యన్నమునందుండి కాని, హస్తపాదాదిస్థూలావయవములను, లేక, స్థూలేంద్రియములను పుట్టించి వాని పోషించువిషయమునం దేమియు సంశయము లేదు; కాని పదునెనిమిదితత్త్వములసముచ్చయముచేఁ గలిగినలింగశరీరము, పశువులు, పక్షులు, మనుజులు నను వేర్వేఱుదేహముల నేల పుట్టించునదియు నిప్పటికిని జెప్పవలసియే యున్నది. సజీవసృష్టియందున్న సచేతనతత్త్వములను, సాంఖ్యులు పురుషుఁ డని చెప్పుచున్నారు ; సాంఖ్యమతమునం దీపురుషు లసంఖ్యు లయినను, ప్రతిపురుషుఁడును స్వభావముగ నుదాసీనుఁడు నకర్తయు నగుటచేఁ బశుపక్ష్యాదిప్రాణులప్రత్యేక దేహములను నిర్మించుటయందుఁ గర్తృత్వము పురుషునివైపునకు రానేరదు. వేదాన్తసూత్రమునందుఁ బాపపుణ్యాదికర్మల పరిణామముచే నీభేద ముత్పన్నమగు నని యున్నది. ఈకర్మవిపాకవివేచన పిదపఁ జేసెదము. సాంఖ్యశాస్త్రానుసారముగఁ గర్మ యనునది ప్రకృతిపురుషులకంటె భిన్న మగువూఁడవతత్త్వ మనుటకు వీలులేదు. పురుషుఁ డుదాసీనుఁడుగ నున్నాఁడు. కావున నే కర్మ యనునది ప్రకృతిసంబంధములగు సత్త్వరజస్తమోగుణములవికారమే యై యున్న దన వలెనిపచ్చును. లింగశరీరములో నున్నపదునెనిమిదితత్త్వముల సముచ్చయములో బుద్ధి యనునది ముఖ్య మయినది. కారణ మేమి యన—బుద్ధియందుండియే యహంకారము మొదలగు పదునేడుతత్త్వము లుత్పన్నము లగును. వేదాన్తములో

గర్మ యని చెప్పఁబడుదానినె సాంఖ్యశాస్త్రములో సత్త్వరజస్తమస్సులను మూఁడుగుణముల హెచ్చుతగ్గులచేఁ గలుగుబుద్ధియొక్క వ్యాపార మని యైనను, ధర్మ మని యైనను, వికారమని యైన నందురు. బుద్ధియొక్క యీధర్మములకు 'భావము' అని పేరు గలదు. ఈసత్త్వరజస్తమోగుణముల తారతమ్యముచే నీభావ మనేకవిధములుగ నున్నది. పుష్పములకు వాసనవలె, వస్త్రములకు రంగువలె, లింగశరీరమునకు నీభావము లంటుకొని యుండును. (సాం. కా. ౪౦) ఈభావములవలెఁ గాని, వేదాన్తులపరిభాషయఁ దలికర్మవలెఁగాని, లింగశరీరముసైతము నూతనముగ జన్మింపవలసి వచ్చును. ఏకజన్మ మెత్తుచు మాతాపితలశరీరమునందుండి యేద్రవ్యమును లింగశరీర మాకర్షించుకొనుచున్నదో యాద్రవ్యములయందుసైతము మరల నితరములగుభావములు వచ్చుచున్నవి. దేవయోని, మనుష్యయోని, పశుయోని,వృక్షయోని యనుభేదము లీభావసంబంధ మగుసముచ్చయముయొక్క పరిణామము లగుచున్నవి. (సాం. కా. ౪౩. ౫౫) ఈసర్వభావములలో సాత్త్వికగుణములు వృద్ధి చెందిన మనుజునకు జ్ఞానవైరాగ్యములు ప్రాప్తము లగును. వానిమూలమున ప్రకృతి పురుషులభేదము తెలియును. అప్పుడు పురుషుఁడు మూలభూతమగుకైవల్యమును బొందును. మఱియు లింగశరీరము వదలి పోయె నేని, యతనిదుఃఖ మత్యంతము నివర్తించును. కాని యీప్రకృతిపురుషభేద మెఱుంగక సాత్త్వికగుణమే యుత్కర్షము నొందె నేని లింగశరీరము దేవయోనియందు (అనఁగా: స్వర్గమునందు) జన్మము నొందును. రజోగుణము ప్రబలమగు నేని మనుష్యయోనియందు (అనఁగా: పృథ్వియందు) జనించును. తమోగుణాధిక్య మగు నేని తిర్యగ్యోనియందుఁ బుట్టవలసివచ్చును (గీ. ౧౪. ౮). ఈతీరున మానవయోనిలో జన్మించినపిదప, రేతోబిందువునందుండి, క్రమముగ కలలము (మావి), బుద్బుదము, మాంసము, పేశి (గ్రుడ్డు), పిమ్మట వేర్వేఱుగస్థూలేంద్రియము లెటులు పుట్టు ననువిషయము "గుణా గుణేషు జాయన్తే" అనుసిద్ధాన్తము నవలంబించియే సాంఖ్యశాస్త్రములోఁ జెప్పఁబడినది. (సాం. కా. ౪౩; మ. భా. శాం. ౩౨౦). గర్భోపనిషత్తులోను దఱుచుగ నటులే చెప్పఁబడినది. సాంఖ్యశాస్త్రమునందలి 'భావ' శబ్దమునకుఁ బూర్వోక్త మగుపారిభాషికార్థము, వేదాన్తగ్రంథములలో నుద్దేశింపఁబడకపోయినను భగవద్గీతలలో— "బుద్ధి ర్జ్ఞాన మసమ్మోహః క్షమా సత్యం దమ శ్శమః" ఇత్యాదిగుణములను దీని పిదప నుండుశ్లోకమునందు భగవంతుఁడు 'భావము'లని పేర్కొనెను. (గీ. ౧౦. ౪-౫; ౭. ౧౨) అది తఱుచుగ సాంఖ్యశాస్త్రముయొక్క పరిభాషను ననుసరించిన

నిదుకొనిరయే చెప్పఁబడియుండు నని పూర్వోక్తమగువివేచనవలనఁ దెలియును. ఈ రీతున సాంఖ్యశాస్త్రానుసారముగ మూలము, నవ్యక్తము నగుప్రకృతియందుండి యైన, లేక, వేదాన్తానుసారముగ మూలము, సద్రూపము నగుపరబ్రహ్మమందుండి యైన, సృష్టియం దున్నసర్వసజీవపదార్థములును, నిర్జీవము లగువ్యక్తపదార్థము లును, క్రమముగ నిర్మితము లయినపిదప, సృష్టియొక్క సంహారసమయము వచ్చి నప్పుడు, పూర్వోక్త మగుసృష్టియొక్క గుణపరిణామక్రమమునకువిపరీతక్రమము గనె, సర్వవ్యక్తపదార్థములు నవ్యక్తప్రకృతియం దైనను, లేక, మూలభూత మగు బ్రహ్మమం దైనను లయమగుచున్నవని, సాంఖ్యవేదాన్తోభయశాస్త్రములయొక్క సిద్ధాన్తము. (వే. సూ. ౨. ౩-౧౪; మ. భా. శాం. ౨౩౨) ఉదాహరణము:— పంచమహాభూతములలో పృథ్వి జములలోను, జల మగ్నిలో, నగ్ని వాయువులో, వాయువాకాశములో, నాకాశము తన్మాత్రలలో, తన్మాత్ర లహంకారమునందు, నహంకారము బుద్ధి (మహత్తు) యందు, బుద్ధి, లేక, మహత్తు ప్రకృతియందు, వేదాన్తానుసారముగఁ బ్రకృతి మూలబ్రహ్మమందును లయము నొందుచున్నవి. సృష్టి ప్రారంభమయినపిదప లయ మగునంతకు నెంతకాల మగు ననువది యొక్క డను సాంఖ్యకారికలలోఁ జెప్పఁబడలేదు. అయినను మనుసంహితయందును (౧. ౬౬-౭౩), భగవద్గీతలందును (౮. ౧౭), మహాభారతమునందును (శాం. ౨౩౧) చెప్పఁబడినకాలగణన సాంఖ్యులకుసైతము మాన్యము కాకపోదు. మనయుత్తరా యణము దేవతలకుఁ బగలు, మనదక్షిణాయనము దేవతలకు రాత్రియు నగును; కారణ మేమి యన: సూర్యుఁడు మేరుపర్వతమునందు (అనఁగా: ఉత్తరధ్రువస్థాన మునందు) నుండు నని స్మృతిగ్రంథములందే కాక, జ్యోతిశ్శాస్త్రముయొక్క సంహితయందును వర్ణింపఁబడినది. (సూర్యసిద్ధాన్తము ౧. ౧౩; ౧౨. ౩౫-౬౭) అనఁగా: రెం డయనములు గలసి మనకు నొకయేఁ డగునేని దేవతలకు నొక యహోరాత్రమును, మఱియు మనకు ౩౬౦ సంవత్సరము లగునేని దేవతలకు ౩౬౦ యహోరాత్రములును, లేక, యొకవత్సరము నగును. కృత, త్రేతా, ద్వాపర, కలి యుగములని నాలుగుయుగము లున్నవి. కృతయుగమునకు నాలుగువేల వత్సరము లును, త్రేతాయుగమునకు మూఁడువేలవత్సరములును, ద్వాపరమునకు రెండువేల వత్సరములును, కలియుగమునకొకవేయివత్సరములచొప్పున నీయుగములు కల్పింపఁ బడినవి. కాని యొకయుగము సమాప్తి నొందినవెంటనె రెండవయుగము ప్రారంభము కామిచే, రెంటిమధ్యను సంధికాలముగ కొన్నివత్సరంబులు నడచు చున్నవి. కృత

యుగముయొక్క యాద్యంతసంధికాలములో నొక్కొకదానికి నన్నూఱుసంవత్సరము లును, త్రేతాయుగముయొక్క సంధులలో నొక్కొకదానికి మున్నూఱుసంవత్సరము లును, ద్వాపరముయొక్క యాద్యంతసంధులలో నొక్కొకదానికి ఇన్నూఱుసంవత్సరములును, కలియుగసంధికాలములో నొక్కొక్కదానికి నూఱుసంవత్సరములునుగలిసి వేయివత్సరములు కావున నాలుగుయుగములసంధిద్వయమునకు మొత్తముపై రెండు వేలవత్సరములు సంధికాల మగును. ఈరెండు వేలవత్సరములును, కృతయుగ, త్రేతాయుగ, ద్వాపరయుగ, కలియుగములకు మొదట వ్రాయఁబడినసంఖ్య ననుసరించి పదివేలసంవత్సరములును, కలిసి మొత్తముపై నాలుగుయుగములకున్న పండ్రెండు వేలవత్సరములును మనుష్యమానములా? దేవమానములా?. మానుష్యములే యందు మేని కలియుగ మారంభమై యిప్పటి కైదు వేలవత్సరము లగుటచే, వేయిమానవ సంవత్సరములు కలిగినకలియుగము సమాప్తిఁబొందుటయకాక దానిపిదప రాఁబోవు కృతయుగముసైతము సమాప్తమగుటచే మన మిప్పుడు త్రేతాయుగమున నున్నా మని చెప్పవలసివచ్చును. ఈవిరోధపరిహారార్థమై యీపండ్రెండువేలవత్సరములును దేవమానముచే గణనయని పురాణములయందు నిశ్చయింపఁబడినది. దేవతల పండ్రెండు వేలవత్సరంబులందు మేని మనుష్యులకు ౩౬౦ × ౧౨౦౦౦=౪౩,౨౦,౦౦౦ నలువదిమూఁడులక్షల యిరువదివేలవత్సరము లగును. ఇప్పటికి పంచాంగమునందున్న యుగపరిమాణ మీపద్ధతి ననుసరించియె యున్నది.(దేవతలయొక్క) యీపండ్రెండు వేలయేండ్లనఁగా: మనుష్యులకు మహాయుగము, లేక, దేవతల యుగ మగును. దేవతల డెబ్బదియొక్కయుగములకు మన్వంతర మని పేరు. పదునాలుగుమన్వంతరములు కలవు. మొదటిమన్వంతరముయొక్క ప్రారంభమునందును, చివరయందును, మఱియు, తర్వాత నుండు ప్రతిమన్వంతరముయొక్క అంతమున నుండు నాద్యంతకాలములోఁజేరి యొక్కొక్కటి కృతయుగమంత ప్రమాణము గలపదునైదుసంధికాలము లగుచున్నవి. ఈ పదునైదుసంధికాలములును, పదునాలుగుమన్వంతరములును కలిసి, దేవతలకు నొకవేయియుగములు, లేక, బ్రహ్మదేవునకు నొకదివస మగును. (సూర్యసిద్ధాంతము. ౧. ౧౫-౨౦) తిరుగ నిట్టివేయియుగము లగునేని బ్రహ్మదేవునకు నొకరాత్రి యగు నని మనుస్మృతియందును, మహాభారతమునందు నున్నది. (మను. ౧. ౬౯-౭౩; మఱియు, ౭౯; మ.భా.శాం. ౨౩౧. ౧౮-౩౧; మఱియు యాస్కునియొక్క నిరుక్తము. ౧౪. ౯ చూడు) ఈ గణనానుసారముగ బ్రహ్మదేవున కొకపగ లనఁగా; మనుష్యునకు నాలుగుపద్మము

ముప్పదిరెండుకోట్ల సంవత్సరము లగును. దీనికే కల్పమని పేరు * బ్రహ్మదేవుని యీదివసము, లేక, కల్పము, ఆరంభ మగునేని—

"అవ్యక్తా ద్వ్యక్తయ స్సర్వాః ప్రభవ న్త్యహరాగమే
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే." (గీ. ౮.౧౮)

"అవ్యక్తమునందుండి సృష్టియందున్న సర్వవ్యక్తపదార్థములు పుట్టుచున్నవి; మఱియు బ్రహ్మదేవునకు రాత్రి యారంభ మగునేని యీసర్వవ్యక్తపదార్థములును మరల నవ్యక్తములో లయము నొందుచున్నవి." అని భగవద్గీతలయందును (మఱియు, గీత.౯.౭ చూడుము) స్మృతిగ్రంథములందును మహాభారతమునందును నితరగ్రంథములందును చెప్పబడినది. ఇంతియకాక ప్రలయము పురాణాదికముల యందు మఱియొకవిధముగను నిరూపింపబడియున్నది; కాని సూర్యచంద్రాదిక మగు సకలసృష్టియు నప్పుడు (ఈప్రలయమునందు) నష్టముకానేరదు. గావున నీ ప్రలయమును, బ్రహ్మాండముయొక్క యుత్పత్తిలయములతోం బోల్చినపుడు, గణనకు రానవశ్యము లేనిదియగును. అనఁగా: లెక్కలోనే గ్రహించరు. కల్పమనఁగా: బ్రహ్మదేవున కొకపగలు గాని, రేయి గాని యగును. ఇట్టివి ౩౬౦ పగళ్లును, ౩౬౦ రాత్రులును నగునేని, అతనికి నొకవత్సర మగును. కావుననే బ్రహ్మదేవునియొక్క యాయుష్యము బ్రహ్మమానానుసారముగ నూఱుసంవత్సరములే యని కల్పించుటచే వానిలో సగమాయుష్యము చని రెండవసగముయొక్క (అనఁగా: ఏఁబదియొకటవ సంవత్సరముయొక్క) మొదటిదివసము, లేక, శ్వేతవరాహ మనుపేరు గలకల్ప మిప్పు డారంభమాయెను; ఈకల్పముయొక్క పదునాలుగుమన్వంతరములలో నాఱు మన్వంతరములు గడచి యేడవమన్వంతరముయొక్క (అనఁగా: వైవస్వతమన్వంతరముయొక్క) డెబ్బదియొక్క మహాయుగములలో నిరువదియేడుమహాయుగములు గడచినవి. ఇరువదియెనిమిదవమహాయుగమునందున్న కలియుగముయొక్క ప్రథమ పాదము (అనఁగా: చతుర్థభాగము) ప్రకృతము జరుగుచున్న దని పురాణాదిగ్రంథములలోనున్నది. (విష్ణుపురాణము ౧.౩. చూడు) శక॥ ౧౮౩౧-వ సంవత్సరమునకు నీ కలియుగముయొక్క ౫,౦౦౦ యేండ్లు గడచినవి. ఇట్లు లెక్కింతు మేని కలియుగమునందు ప్రలయ మగుటకు, శక॥ ౧౮౩౧-వ సంవత్సరమునకు మనుష్యమానప్రకార

---

* జ్యోతిశ్శాస్త్రానుసారముగ యుగాదిగణనయొక్క విచారమునకై శంకర బాలకృష్ణదీక్షితునిచే, తన 'భారతీయజ్యోతిశ్శాస్త్ర' మనుపేరు గలగ్రంథమున పలుతూఱు నిరూపింపఁబడినది. (చూడు. పు. ౧౦౩-౧౦౫; ౧౯౩ మొదలగునవి.)

ముగ ౩,౯౧,౦౦౦ వత్సరములు మిగులునని కాన్పించుచున్నది; ప్రస్తుతమన్వంతరపు తుదను గాని, లేక, వర్తమానకల్పాన్తమునఁ గాని, కాఁబోవుమహాప్రళయపుసంగతి దూరముగనే యున్నది. మనుష్యమానము ప్రకారము నాలుగుపద్మముల ముప్పది రెండుకోట్లసంవత్సరంబులకు బ్రహ్మదేవునకు ప్రకృతము నడుచుచున్న యీదినముయొక్క పూర్ణమధ్యాహ్నము (అనఁగా: ఏడవమన్వంతరము) ఇంకను ముగియలేదు.

ఇంతదనుక చేయఁబడినసృష్టిప్రళయములయొక్క విచారము, పరబ్రహ్మ వలన జగత్తు పుట్టిన దనునొక్కవిషయమును వదలి వేదాన్తశాస్త్రమునందును, సాంఖ్యశాస్త్రమునందును నుండుతత్త్వజ్ఞానము నవలంబించి యుండుటచే సృష్ట్యుత్పత్తిక్రమముయొక్క యీపరంపరనే మనశాస్త్రకారు లెప్పుడును ప్రమాణ మని నమ్ముదురు. భగవద్గీతలందు నిటులే నుడువఁబడినది. శ్రుతి, స్మృతి, పురాణముల లోఁగొన్నిస్థలములయందుఁ దొలుత బ్రహ్మదేవుఁడు, లేక, హిరణ్యగర్భుఁడు, జన్మించినాఁ డనియు, లేక, యుదకము నుత్పన్నమైన దానియందు పరమేశ్వరునిబీజమువల్ల నొకసువర్ణమయమగునండము వెలువడిన దనియు మొదలగుసృష్ట్యుత్పత్తిక్రమముయొక్క మఱియొకకల్పన స్పష్టముగఁ గాన్పించుచున్నదని యీప్రకరణారంభమున చెప్పఁబడియేయున్నది; కాని యీసర్వకల్పనలు గౌణము లని కాని, లేక, యుపలక్షణాత్మకములని కాని యెఱింగి వాని కుపపత్తిఁ జూపు ప్రసంగము వచ్చినప్పుడు, హిరణ్యగర్భుఁడు, లేక, బ్రహ్మదేవుఁడు ప్రకృతియే యగునని చెప్పవలసివచ్చును. భగవద్గీతలయందును—"మమ యోనిర్మహద్బ్రహ్మ" (గీ. ౧౪. ౩) "త్రిగుణాత్మకప్రకృతికి బ్రహ్మ యని పేరు గాన తనబీజమునుండి యీప్రకృతియందు త్రిగుణములచే ననేకమూర్తు లుత్పన్నములగు నని భగవంతునిచేఁ జెప్పఁబడినది. బ్రహ్మదేవునివలన నారంభమున దక్షాదిసప్తమానసపుత్త్రులును సప్తమనువులు నుత్పన్ను లయిరి. వారిచేఁ బిదపఁ జరాచరసృష్టి నిర్మింపఁబడినది. (మ. భా. ఆ. ౬౫-౬౭; మ. భా. శాం. ౨౦౭; మను. ౧. ౩౪-౬౩). మఱియు నేదియొకపర్యాయము గీతలలోఁ జెప్పఁబడినదో (గీ. ౧౦. ౬) అదియంతయు బ్రహ్మదేవుఁడు, అనఁగా ప్రకృతి యనియర్థము కావున, పూర్వోక్త మగుసాత్త్విక సృష్టియొక్క యుత్పత్తిక్రమమునకు సంబంధించియే యున్న దని వేదాన్తగ్రంథములలోఁ బ్రూపింపఁబడినది. ఇటులే యితరస్థలములందు నెఱుంగవలయును. ఉదాహరణము:—శైవములు, లేక, పాశుపతములు నగుదర్శనములందు శివుఁడు నిమిత్తకారణ మని యుండుటచే నతనియందుఁ జేష్ట, కార్యము, కారణము మొదలుగఁ

కలిసినయయిదుపదార్థము లుత్పన్నములయిన వని తలఁచుచున్నారు. మఱియు నారాయణీయములు, లేక, భాగవతధర్మములందు వాసుదేవుఁడు ప్రధానుఁ డని యనుకొనుటచే వాసుదేవునియందుండి తొలుత సంకర్షణుఁడు (జీవుఁడు), సంకర్షణునియందుండి ప్రద్యుమ్నుఁడు (మనస్సు), ప్రద్యుమ్నునియందుండి యనిరుద్ధుఁడు (అహంకారము), ఉత్పన్నము లయి రని చెప్పఁబడినది; కాని వేదాన్తశాస్త్రానుసారముగ జీవుఁ డనునతఁడు ప్రతిసమయమునందును నూతనముగఁ బుట్టువాఁడు కానేరఁడు. అతఁడు నిత్యుఁడు, సనాతనుఁడు నగుపరమేశ్వరునినిత్యమగు—కావుననే యనాది యగు—నంశమైనవాఁడు కాన, వేదాన్తసూత్రములయందలి రెండవయధ్యాయముయొక్క రెండవపాదములో (వే. సూ. ౨. ౨. ౪౨-౪౫) భాగవతధర్మములందున్న జీవునియుత్పత్తివిషయమున, పూర్వోక్తమతమును ఖండించి యీమతము వేదవిరుద్ధము గనుకనే త్యాజ్య మని చెప్పఁబడినది; మఱియు వేదాన్తసూత్రములలో నున్న యీసిద్ధాన్తము గీతలలో ననువాదము చేయఁబడినది (గీ.౧౩.౪;౧౫.౭). అటులే సాంఖ్యులు ప్రకృతిపురుషు లనెడు స్వతంత్రతత్త్వముల నంగీకరించుచున్నారు; కాని, యీద్వైతము గాక ప్రకృతిపురుషు లను రెండుతత్త్వములును, నిత్యుఁడు నిర్గుణుఁడు నగుపరమాత్మయొక్క విభూతులే యని వేదాన్తములయొక్క సిద్ధాన్త మగుటచే నది భగవద్గీతలయందును గ్రాహ్యమై యున్నది (గీ. ౯. ౧౦); కాని యీవిషయమై యధిక వివేచన ముందు ప్రకరణములోఁ జేయఁబడును. భాగవతధర్మములు, లేక, నారాయణీయధర్మములయందున్న వాసుదేవభక్తియు, ప్రవృత్తిపరధర్మములయొక్క తత్త్వమును భగవద్గీతలకు మాన్యములయినను, "వాసుదేవునియందుండి తొలుత సంకర్షణుఁడు, లేక, జీవుఁడుత్పన్నుఁ డాయెను. వానియందుండి పిదప ప్రద్యుమ్నుఁడు (మనస్సు), ప్రద్యుమ్నునియందుండి యనిరుద్ధుఁడు (అహంకారము) వెలువడె" ననెడి భాగవతధర్మములయందలియీకల్పన గీతలకు సమ్మతముకానందున, సంకర్షణుఁడు, ప్రద్యుమ్నుఁడు, అనిరుద్ధుఁడు ననువారినామములైనను గీతలలో నెచ్చటను లేవనిమాత్రమే ప్రస్తుతము చెప్పఁదగినది. పాంచరాత్రాగమములోఁ జెప్పఁబడినభాగవతధర్మములకంటె గీతలలోనున్నభాగవతధర్మముల కిదియే మహత్త్వము. భగవద్గీతలయందు భాగవతధర్మములు చెప్పఁబడినంతమాత్రముచే సృష్ట్యుత్పత్తులయొక్క క్రమవిషయమైనను జీవ-పరమేశ్వర-స్వరూపముల విషయమైనను, భాగవతాదిభక్తిసంప్రదాయము

౦డ్లు

లందున్న మతములు సైతము గీతలకు మాన్యములుగ నుండవలయు నని ప్రమాదముఁ జెందఁగూడదు. కావున నీవిషయము ముఖ్యముగ వ్రాయఁబడినది. సర్వవ్యక్తావ్యక్తస్వరూపము, లేక, క్షరాక్షరరూపము, అగుజగత్తునకు, సాంఖ్యశాస్త్రోక్తలగు ప్రకృతి-పురుషు లను నీరెంటికంటె పరమును, మూలము నగుమఱియొకతత్త్వమేదియైన నున్నదా? లేదా? యని విచారించెదము. దీనికె యధ్యాత్మ మనియు లేక, వేదాన్త మనియు పేరు.

ఇది విశ్వముయొక్క సృష్టిసంహారము లను అష్టమప్రకరణము.

నవమ ప్రకరణము.

అధ్యాత్మము.

“పర స్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః,
యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి.” *

గీతా. ౮. ౨౦.

క్షేత్రక్షేత్రజ్ఞవిచారములో క్షేత్రజ్ఞుఁ డని చెప్పఁబడువాఁడే సాంఖ్యశాస్త్రమునఁ బురుషుఁ డని చెప్పఁబడును. కావున సమస్తక్షరాక్షర (చరాచర) సృష్టియొక్క యుత్పత్తిసంహారములను విచారించినచో సాంఖ్యమతానుసారముగఁ దుదకుఁ బ్రకృతిపురుషు లనునవి రెండుతత్త్వములె స్వతంత్రములు, ననాదులు నగు మూలతత్త్వములుగ సిద్ధము లైనవి. పురుషుఁ డవతెగిని తనసుఖదుఃఖముల నన్నింటిఁ బోఁగొట్టుకొని, మోక్షము నొందుటకుఁ బ్రకృతికంటెఁ దనకున్న భేదమును (కైవల్యమును) తెలిసికొని, త్రిగుణాతీతుఁడు కావలయు ననువిషయము పూర్వోక్తము లగు రెండుప్రకరణములకును ఫలితార్థము. ప్రకృతిపురుషులసంయోగ మైన పిదప ప్రకృతి, పురుషునియెదుట తననాట్యము నెట్లు ప్రదర్శించుచున్న దను విషయములో సాంఖ్యులపద్ధతికంటె నర్వాచీన (నవీన) సృష్టిశాస్త్రజ్ఞులు కొంచెము వేఱుగఁ జెప్పుచున్నారు. ఆధిభౌతికశాస్త్ర మెట్లంతకంతకు వృద్ధిఁ బొందుచుండునో యట్లె యీపద్ధతియందింకను గ్రొత్తమార్పుల గలుగవచ్చును; కాని యొకయవ్యక్త మగుప్రకృతినుండియే సర్వవ్యక్తపదార్థములును సత్త్వరజస్తమోగుణముల హెచ్చుతగ్గులచే నిర్మితము లయిన వనుసాంఖ్యసిద్ధాంతమును మార్చుట సాధ్యము కానేరదు. అయిన నీవిషయము శాస్త్రాంతరమునకు సంబంధించినది గాని వేదాంతశాస్త్రమునకు సంబంధించినది కాదని యెంచి మన మీవిషయము

* ఆ (సాంఖ్యులయొక్క) యవ్యక్తముకంటె శ్రేష్ఠమును సనాతనము నగు మఱియొకయవ్యక్తపదార్థము కలదు. అది సర్వప్రాణులు నశించినను నాశము నొందనేరదు. అదియే యంతిమగతి యగును.”

లో వాదముఁ జేయుచు కాలమును గడపరాదు. కావున "పిండబ్రహ్మాండములకు మూల మగుశ్రేష్ఠతత్త్వ మెద్ది? మనుష్యుఁడు తద్రూపుఁ డెట్లగును?" అని నిశ్చయించుటకది (అవేదాన్తశాస్త్రము) ప్రవర్తిల్లెను; కాని తన యెదుట మఱియొక శాస్త్రమును ప్రవర్తింపనీయదు. సింహ మెదుట నక్కలవలె, వేదాన్తముయెదుట నితరశాస్త్రములు మౌనము వహించును. కావుననే—

"తావ ద్గర్జంతి శాస్త్రాణి జంబుకా విపినే యథా
న గర్జతి మహాశక్తిః యావ ద్వేదాన్తకేసరీ."

అని యొకప్రాచీనసుభాషితకారునిచే వేదాన్తయాథార్థ్య మిటుల వర్ణింపఁబడినది. ౧ క్షేత్రక్షేత్రజ్ఞవిచారణ నొనర్చిన పిదప సిద్ధ మగు ద్రష్ట (అనఁగా: పురుషుఁడు, లేక, యాత్మ) యు, ౨ క్షరాక్షరసృష్టియొక్క విచారణ చేసిన పిదప సిద్ధించుసత్త్వరజస్తమోగుణాత్మక మగునవ్యక్తప్రకృతియు ననునీరెండును స్వతంత్రములనుచు, జగత్తుయొక్క మూలతత్త్వ మీరీతిగ రెండువిధములుగ నంగీకరించుట యావశ్యక మని సాంఖ్యులు చెప్పుచున్నారు. కాని యింతకంటె లోతుగ విచారించి, సాంఖ్యమతానుసారముగ, పురుషులు నిర్గుణు లయినను వారనేకులుగ నున్నారు గాన నీయసంఖ్య లగుపురుషులకు లాభము దేనిలోనున్న దని యాలోచించి యాతీరునఁ బ్రతిపురుషునిఁ బ్రవర్తింపఁజేయుసామర్థ్యము ప్రకృతియం దున్న దని యంగీకరించుట యుచితముకాదనియు, విభక్తపదార్థముల కన్నింటికి నవిభక్త మగునవ్యక్తమును మూలతత్త్వము నగునొకటి "అవిభక్తంవిభక్తేషు" అనున్యాయమున నున్న దనియు, ఆ యవిభక్తపదార్థముయొక్క స్వాభావిక మగుజ్ఞానక్రియయే సృష్టికంతటను మూలమనియు, ఆ జ్ఞానక్రియయొక్క సాహాయ్యము చేతనే, సృష్టియం దున్న యనేకవ్యక్తపదార్థములకు నొకయవ్యక్తప్రకృతియందు సమావేశముఁ జేయనచ్చు ననియు, ఆ జ్ఞానక్రియచేతనే 'ప్రకృతియు-అసంఖ్యపురుషులు' నను నన్నిటికి నొకపరతత్త్వము నందే తుదకవిభాగముగ సమావేశము నిరాటంకముగఁ జేయనచ్చుననియు, ఆలోచింపఁగనే సాత్త్విక మగు తర్కదృష్టిచే మిక్కిలి సయుక్తికముగ నున్న దనియు వేదాన్తులు చెప్పుచున్నారు. (గీత. ౧౮. ౨౦-౨౨) వేర్వేఱుగ నుండుట యనునది యహంకారముయొక్క పరిణామముగ నున్నది. మఱియు పురుషులు నిర్గుణు లగుదు రేని యసంఖ్య లగు నాపురుషులందు వేర్వేఱుగ నుండుటయనుగుణముండ నేరదు. లేక, మొట్టమొదట మనుష్యు లసంఖ్యులు కా[illegible] ప్రకృతియం దున్నయహంకారగుణ మొకటి

యుపాధిచే నీయసంఖ్యత్వము వారియం దుత్పన్న మగునటుల గాన్పించుచున్న దని చెప్పవలసివచ్చును. ఇంతియకాక స్వతంత్రుఁడగుపురుషునకు స్వతంత్రమగు ప్రకృతితోఁ గలిగినసంయోగము సత్యమా? మిథ్యయా? యను మఱియొక ప్రశ్న వెలువడును. సత్య మని యందుమేని యది యెప్పుడును వదలిపోవుటకు శక్యము గాక పోవును గాన, సాంఖ్యమతానుసారముగ నాత్మకు ముక్తి యేనాఁడును లభింపదు. మఱియు మిథ్య యని యంగీకరింతుమేని, పురుషునిసంయోగకారణమున, ప్రకృతి తనవ్యాపారము నతనియెదుటఁ జేయుటకు నారంభించు నని చెప్పుట నిర్మూల మగును. ఆవు దూడకొఱకుఁ బాలిచ్చునటుల, ప్రకృతి పురుషునిలాభము కొఱకప్పుడును నాట్యము సేయుచున్న దనుదృష్టాంతముసైతము యుక్తియుక్తముగ లేదు. కారణ మేమి యన: గోగర్భమునందుండి దూడపుట్టుటచే దూడయందు గోవునకుఁ బ్రీతియుండునటుల ప్రకృతికి పురుషునియందు బ్రీతియున్న దని చెప్పుట సాధ్యము కానేరదు (వే. సూ. శాం. భా. ౨. ౨. ౩). ప్రకృతి పురుషు లిరువురును సాంఖ్యశాస్త్రానుసారముగ మొదటనుండియు నత్యంత భిన్నులు. ఎటులన: ప్రకృతి జడముగను, పురుషుఁడు సచేతనుఁడుగ నున్నారు. సృష్ట్యారంభమునం దీరెండుపదార్థములు నత్యంతభిన్నములును స్వతంత్రములు నగునేని, వానిలో నొకదాని ప్రవృత్తి రెండవదానిలాభార్థ మేల కావలయును? ఇది ప్రకృతికిస్వభావ మని యుపపాదించుట సరియగుసమాధానము కానేరదు. స్వభావ మని చెప్పితి మేని 'హెకెల్' పండితునిజడాద్వైత మేల తప్పగును? మూలప్రకృతియొక్క గుణములు వృద్ధిఁబొందుచు, దానిలోనే స్వయముగ జూచు నదియు, స్వయముగనుసైతము విచారించునదియు నగు చైతన్యశక్తి యుత్పన్న మగును. అనఁగా: ఇదిదానిస్వభావమై యున్నది. అని హెకెల్ చెప్పుచున్నాఁడు గదా!. కాని,యీమతము నంగీకరింపక, సాంఖ్యశాస్త్రము, ద్రష్ట(చూచువాఁడు) వేఱనియు,'దృశ్యసృష్టి వే'ఱనియు కొంతభేదము చెప్పినచో, నేన్యాయముచే నీభేద ముత్పన్నమగునో యాన్యాయమునే తరువాత సైత మింక కొంచె మేల యధికముగ నుపయోగింపకూడదు.? దృశ్యసృష్టి నెవ రెంత పరీక్షించినను, 'నేత్రములమజ్జాతంతువులం దీధర్మము లున్న'వని నిశ్చయించినను నిశ్చయించువాఁడు మరల భిన్నుఁడుగనే యున్నాఁడు. సృష్టిని చూచెడుపురుషుఁడు, దృశ్యసృష్టికంటె నీవిధముగ వేఱయినపిదప నీచూచువాఁ డెవఁ డని మనము కొంత విచారింపవలసియున్నది. "దృశ్యసృష్టియొక్క సత్యస్వరూపము మనయింద్రియములకుఁ గనఁబడున

ట్లున్నదా! లేక, కనఁబడుదానికంటె భిన్నముగ నున్నదా?" యని మనము విచారింపవలసినయెడల దానికేదైనను మార్గము కలదా? లేదా?" యను నీప్రశ్న కెప్పుడును సమాధానము చెప్పుట శక్యము కానేరదు. కావున ప్రకృతి-పురుషుఁడు ననురెండుతత్త్వములు నాదియందుండి భిన్నములు స్వతంత్రములుగ నున్న వని యంగీకరించుట యుక్తముగ నున్నదని సాంఖ్యులు చెప్పుచున్నారు; మఱియు నాకియాధిభౌతికశాస్త్రపద్ధతిచేతనే విచారించితిమేని సాంఖ్యమతము యుక్తివిరుద్ధముగ నున్నదనుటకు సాధ్యము కానేరదు. కారణమేమి యన:—సృష్టిలోనియితర పదార్థములు మనయింద్రియములకుఁ గాన్పించును గాన వానిగుణధర్మముల నెట్లు పరీక్షించుచున్నాఁడో యటులే 'చూచువాఁడు' (వేదాన్తులచే 'ఆత్మ' యని చెప్పఁబడువాఁడు) చూచువానియొక్క యింద్రియములకు (అనఁగా: తనయింద్రియములకు) భిన్నరూపముతో నెప్పుడుఁ గనఁబడఁడు; ఏపదార్థ మింద్రియములకు నీరీతిగ గోచరముకానేరదో (అనఁగా: ఇంద్రియాతీతమో) దానిని మానవేంద్రియములతో నెటు పరీక్షింపఁగలము? భగవద్గీతలయందే—

"నైనం ఛిందన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః." (గీ. ౨. ౨౩)

"ఆత్మ, సృష్టియందున్న యితరపదార్థములవలె తేజస్సు, ఉదకము మొదలగుపల్చనిపదార్థములసంయోగముచే ద్రవిల్లిమును జెందదు. పమునైనకత్తులు దానిని నఱకలేవు. నిప్పు దీనిని కాల్పలేదు. గాలి దీనిని శుష్కింపఁజేయలేదు." సృష్టియందున్న పదార్థములను బరీక్షించుటలో నాధిభౌతికశాస్త్రవేత్తల కున్నయుక్తులన్నియు నీవిషయములో నుపయోగింపవని సారాంశము; కాని యాత్మ నెట్లు పరీక్షింపవలయు ననుప్రశ్న కఠినముగఁ దోఁచును. కొంత విచారించితిమేని దానియం దేమియు కాఠిన్య మున్నటులఁ గాన్పింపదు. సాంఖ్యశాస్త్రమునందుమాత్రము పురుషుఁడు నిర్గుణుఁడుగ స్వతంత్రుఁడుగ నున్నాఁడని యెట్లు నిశ్చయింపఁబడినది?. తనయంతఃకరణమునందలి యనుభవముచేతనే చేయఁబడినదా? లేక, మఱియొకవిధముననా? అటులే ప్రకృతి-పురుషుల సత్యస్వరూపమును నిర్ణయించుటపైత మేల చేయఁగూడదు? ఆధిభౌతికశాస్త్రములకు, ఆధ్యాత్మికశాస్త్రములకు నందుగొప్పభేద మిదియే. ఆధిభౌతికశాస్త్రములయొక్క విషయము లింద్రియగోచరము లగుచున్నవి. అధ్యాత్మశాస్త్రవిషయ మింద్రియాతీతములు. (అనఁగా: కేవలస్వసంవేద్యములు=తమయంతట తామే తెలిసికొనఁదగినవి.) "ఆత్మ స్వసంవేద్య

మయినయెడల ప్రతిపురుషునకును దానిజ్ఞాన మెట్లుకలుగునో యట్లే కానిమ్ము అధ్యాత్మశాస్త్రముయొక్క యావశ్యకతయేమి?" యని యెవరయిన నడుగుదురు. ప్రతిమనుజునిమనస్సుగాని యంతఃకరణముగాని యొకేరీతిగ శుద్ధముగ నుండినేని యీప్రశ్న యోగ్యమైనది యగును. ప్రతిమనుజునిమనశ్శుద్ధి యొకను, లేక, శక్తి యొకను, ఏహేతువుచే నొకవిధముగ నుండదని మనకు ననుభవగోచరమగునో, యాహేతువుచే నెవరిమన స్సత్యంతశుద్ధముగను పవిత్రముగను విశాలముగ నున్నదో వారిప్రతీతినె (అనుభవమునె) యీవిషయమున మనము ప్రమాణముగ నంగీకరింపవలయును. ఏమియు లేకయే 'నాకటుల తోఁచుచున్నది', లేక, 'నీకిటులతోఁచును'అని వితండవాదము పెంచుటచే నేమియు లాభము లేదు. యుక్తివాదమును బొత్తిగ వదలుమని వేదాన్తము చెప్పదు. అధ్యాత్మశాస్త్రము నందున్న విషయము స్వసంవేద్యము కావుననె కేవలాధిభౌతికయుక్తులచే నిర్ణయించుటకు తగినది కానేరదు గావున నత్యంతశుద్ధము, పవిత్రము, విశాలము నగుమనస్సు కలిగినమహాత్ములీవిషయమునందు స్వీయము నపరోక్షము నయిన యేయనుభవమును చెప్పిరో దానికి విరుద్ధమగుయుక్తివాద మీశాస్త్రమందు గ్రహించుటకు వీలులేదని వేదాన్తశాస్త్రము చెప్పుచున్నది. అధిభౌతికశాస్త్రమున నెట్లు ప్రత్యక్షవిరుద్ధ మగు ప్రమాణము నంగీకరింపరో, యట్లే వేదాన్తశాస్త్రమునందును యుక్తికంటె స్వానుభవము, లేక, యాత్మప్రతీతియె మిక్కిలి గొప్పదని యంగీకరింతురు. ఈయనుభవమునకు ననుకూలమగు యుక్తినే వేదాన్తు లొప్పుకొందురు. శ్రీమచ్ఛంకరాచార్యులు వేదాన్తసూత్రభాష్యములో నీసిద్ధాన్తము నుడివిరి గాన నధ్యాత్మశాస్త్రము నభ్యసించువా రీవిషయమును తప్పక గుర్తుంచుకొనవలయును.

"అచింత్యాః ఖలు యే భావా న తాం స్తర్కేణ సాధయేత్
ప్రకృతిభ్యః పరం యచ్చ తదచింత్యస్య లక్షణమ్."

"ఇంద్రియాతీతము లగుటచే చింతించుటకు నశక్యము లగుపదార్థముల నొకతర్కముచేఁ గాని, యనుమానముచేఁ గాని నిర్ణయింపఁగూడదు;సర్వసృష్టికిని మూలమగు ప్రకృతికంటెఁ బరముగనున్న యీపదార్థ మిట్లు అచింత్య మగును." అని యొక ప్రాచీనశ్లోకము కలదు. అదే మహాభారతమునందును (మ. భా. భీష్మ. ౫. ౧౨), మఱియు 'సాధయేత్' అను దానికి మాఱుగ 'యోజయేత్'అనుపాఠభేదములో శంకరాచార్యులవేదాన్తసూత్రభాష్యమునందును వ్రాయఁబడినది (వే. సూ. శాం.భా. ౨.౧. ౨౭). ముండక, కఠోపనిషత్తులలో నీదియనే యాత్మజ్ఞా

నము కేవలతర్కముచే ప్రాప్తము కానేరదని చెప్పఁబడినది. (ముండ.3. ౨-౩;కఠ. ౨. ౮-౯; మఱియు, ౨౨). అధ్యాత్మశాస్త్రమునం దుపనిషద్గ్రంథముల మాహాత్మ్యము విశేషముండుటకు కారణ మిదియే. మనస్సు నేకాగ్రముగఁ జేయవలయు నను విషయమున పూర్వకాలమున భరతఖండమునందు విశేషచర్చ జరుగుటచేఁ దుదకు (పాతంజల)యోగశాస్త్ర మను నొకస్వతంత్రశాస్త్రము వెలువడెను. ఈశాస్త్రమునందు ప్రవీణులే కాక, సహజముగఁ బవిత్రము విశాలము నగుమనస్సు గలిగినగొప్పఋషీశ్వరులు తమమనస్సు నంతర్ముఖముఁ జేసి యాత్మయొక్క స్వరూప విషయమున నెుయనుభవమును, లేక, దానివిషయమున శుద్ధము శాంతమునగు తమబుద్ధికి స్ఫురించినవిషయములను నుపనిషత్తులలోఁ జెప్పిరి. కావుననే యధ్యాత్మతత్త్వము నిర్ణయించి యెుడ్లైనను మద కీశ్రుతులయందున్నయనుభవమును శరణుఁ జొచ్చుటఁ దక్క నింకొకమార్గము లేదు. (కఠ. ౪. ౧) మనుష్యులు తమతమబుద్ధి కుశలతచే నియాత్మానుభవమును బలపఱచుయుక్తివాదములను వేర్వేఱుగఁ జెప్పుదురు; కాని, వానిచే మూలభూతమగునను భవముయొక్క ప్రామాణ్యము హెచ్చు గాని, తగ్గు గాని కానేరదు. భగవద్గీత యనునది స్మృతిగ్రంథమే కాని,యీవిషయమున నుపనిషత్తులతో సమానముగనే దానియోగ్యతనుబట్టి యంగీకరింపఁబడుచున్న దని ప్రథమప్రకరణారంభమునను వక్కాణింపఁబడినది. కావున గీతలయందు నుపనిషత్తులయందును ప్రకృతికఁ బై పరముగ నున్నయీయచింత్యపదార్థవిషయమై చేయఁబడినసిద్ధాన్తముల నన్నిటిని తొలుత (కారణము నుడువక) సాధారణముగ నుపన్యసించి, దానికి శాస్త్రరీతిగ నుపపత్తి యెట్లు సంభవించునో యావిచార మీప్రకరణాంతమునఁ జేయఁబడును.

ప్రకృతి పురుషుఁడు నను సాంఖ్యులయొక్క ద్వైతమును, భగవద్గీతలో ప్పుకొనవు. ఈరెంటికి పరమం నున్నదియు సర్వవ్యాపకమును, అమృతమును నగు మూఁడవతత్త్వము చరాచరసృష్టికి మూలకారణ మని గీతలయందున్నయధ్యాత్మజ్ఞానము యొక్కయు, వేదాన్తశాస్త్రముయొక్కయు ముఖ్యసిద్ధాన్తముగ నున్నది. సాంఖ్యులచే నంగీకరింపఁబడినప్రకృతి యవ్యక్తముగ నున్నను, త్రిగుణాత్మకమే (అనగ: సగుణమే) యగును; కాని యేది సగుణమో యది నశ్వరమగుటచే నిసగుణము నవ్యక్తము నగుప్రకృతి నశించినపిదప మిగులునవ్యక్తమే సర్వసృష్టికి సత్యమును, నిత్యము నగుతత్త్వమగు నని ప్రకృతి-పురుషవిచారము చేయునప్పుడీప్రకరణారంభమున వ్రాయఁబడినవిషయము గీతలలోని (గీ. ౮. ౨౦) శ్లోకము

నందుఁ జెప్పఁబడినది. పిదప పదునైదవయధ్యాయమునందు, క్షరము-అక్షరము— వ్యక్తము-అవ్యక్తము— అని సాంఖ్యశాస్త్రానుసారముగ రెండుతత్త్వములను చెప్పినపిదప—

"ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః
యో లోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః." (గీ. ౧౫. ౧౭)

"ఈరెంటికంటెను భిన్నుఁ డగుపురుషుఁడె యుత్తముఁడు, పరమాత్మ యను పేరు గలవాఁడు, నవ్యయుఁడు, సర్వశక్తిఁగలవాఁడు నగును. మఱియు నతఁడె మూఁడులోకములను వ్యాపించి వానిని సంరక్షించుచున్నాఁడు" అని చెప్పఁబడినది. ఈపురుషుఁడు క్షరాక్షరము లగు—వ్యక్తావ్యక్తములగు—రెంటికంటెను పరముగ నుండుటచే నతనికి పురుషోత్తముఁ డను పేరు సార్థకమైనది. (గీ. ౧౫. ౧౮) మహాభారతమునందును పరమాత్మశబ్దమును వ్యాఖ్యానముఁ జేయుచు—

"ఆత్మా క్షేత్రజ్ఞ ఇత్యుక్తః సంయుక్తః ప్రాకృతై ర్గుణైః
తై రేవ తు వినిర్ముక్తః పరమాత్మే త్యుదాహృతః."
(మ. భా. శాం. ౧౮౭. ౨౪).

"ఆత్మ దేహమునందు బద్ధుఁ డగునేని యతనిని క్షేత్రజ్ఞుఁడు (జీవాత్మ) అని చెప్పుదురు. ఆజీవాత్మయే ప్రాకృతము లగు (అనఁగా; ప్రకృతియొక్క, లేక, దేహముయొక్క) గుణములయందుండి ముక్తుఁ డగునేని పరమాత్మ యనఁబడును." అని భృగువు భరద్వాజునకుఁ జెప్పెను. పరమాత్మవిషయమై యిద్దఱుఁ జేయఁబడిన రెండువ్యాఖ్యానములును భిన్నము లని తోఁచుట కవకాశమున్నను న్యాయముగ నవి భిన్నము లయినవి కానేరవు. క్షరాక్షరసృష్టి, జీవుఁడు, (లేక, సాంఖ్యశాస్త్రానుసారముగ నవ్యక్త మగుప్రకృతియు, పురుషుఁడు) నను నీరెంటికిని పరమునం దొకపరమాత్మయే యుండుటచే నొకప్పుడు క్షరాక్షరములకు పరముగను, నొకప్పుడు జీవమునకు, లేక, జీవాత్మకు (పురుషునకు) పరముగను నున్నాఁ డనియు, నొకపరమాత్మకే ద్వివిధముగ లక్షణము, లేక, వ్యాఖ్యానము చెప్పవచ్చును. ఈ యభిప్రాయము నే మనస్సున నుంచుకొని కాళిదాసు సైతము "పురుషునిలాభము కొఱకుఁ బ్రవర్తించుప్రకృతివి నీవే. సహజముగ నుదాసీనుఁడ వగుటచే నాప్రకృతిని చూచుపురుషుఁడును నీవే" అని పరమేశ్వరుని కుమారసంభవములో వర్ణించినాఁడు. (కుమా. ౨. ౧౩) అటులే గీతలలో భగవంతుఁడును, "మమయోని

ర్మహ ద్భవిష్యా” “ప్రకృతి నాకు యోని, లేక, నాస్వరూపములలో నొకటి” యనియు, జీవము, లేక,యాత్మ యనునది నాయంశముగనే యున్నది. (గీ. ౧౫. ౭) అనియుఁ జెప్పెను. మఱియు నేడవయధ్యాయములో—

> “భూమి రాపో ఽనలో వాయుః ఖం మనో బుద్ధి రేవ చ
> అహంకార ఇ తీయం మే భిన్నా ప్రకృతి రష్టధా.” (గీ. ౭. ౪)

“పృథ్వి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము, అని ప్రకృతి యెనిమిదివిధములుగ నున్నది” అనియు, (అపరేయమిత స్త్వన్యాం) “సర్వజగత్తు నెవరిచే ధరింపఁబడినదో యట్టిజీవమును నాయొక్క రెండవ ప్రకృతిగా నున్నది.” (౭. ౫) అనియు భగవంతుఁడు చెప్పుచున్నాఁడు. మహాభారతమున శాంతిపర్వములో సాంఖ్యులయొక్క పంచవింశతితత్త్వము లనేక ప్రదేశములందు వివేచన చేయఁబడెను. అయిన నీపంచవింశతితత్త్వములకుఁ బరముగ షడ్వింశ (౨౬.వది) మగు నొకపరమతత్త్వమున్న దనియు దానిని దెలిసికొనిన కాని మనుష్యుఁడు ‘బుద్ధుఁడు’ (జ్ఞాని) కానేరఁడనియు (శాం. ౩౦౭), అన్నిచోట్లను జెప్పఁబడినది. సృష్టియం దున్నపదార్థములను జ్ఞానేంద్రియములచే నెఱుంగుటయే మనసంబంధ మగు సృష్టి కావున, ప్రకృతికి, లేక, సృష్టికే యనేకపర్యాయములు జ్ఞాన మని పేరిడుటచే నీదృష్టిచేత నీపురుషుఁడు జ్ఞాతయగుచున్నాఁడు (శాం. ౩౦౬. ౩౫-౪౧); కాని సత్య మగు జ్ఞేయ మేది కలదో (గీ. ౧౩. ౧౨) యది, ప్రకృతియు, పురుషుఁడు (అనఁగా:—జ్ఞానము, జ్ఞాత)అను నిరువురికంటెను బరముగనే యున్నది. అదియే పరమపురుషుఁ డని గీతలలోఁ జెప్పఁబడినది. “ముల్లోకములను వ్యాపించి, దానిని సదా ధరించుమహాపురుషుని, లేక, పరమపురుషు నెఱుంగుము. వాఁడొక్కఁడు, అవ్యక్తుఁడు, నిత్యుఁడు, అక్షరుఁడు” అని భగవద్గీతయందే కాక వేదాన్తశాస్త్రమునం దున్నసర్వగ్రంథములలో స్పష్టముగఁ జెప్పఁబడినది. అక్షరము, అవ్యక్తము నను నీరెండువిశేషణములును సాంఖ్యశాస్త్రమునందు ప్రకృతినిఁ దెలుపుచున్నవి. కారణ మేమి యన: ప్రకృతికంటె నెక్కువ సూక్ష్మ మగు మఱియొకమూలకారణ మేదియు జగత్తునకు లే దని సాంఖ్యులు సిద్ధాన్తమొనర్చిరి (సాం. కా. ౬౧); కాని వేదాన్తదృష్టిచేఁ బరబ్రహ్మమే యక్షరము (ఎప్పుడు నాశము నొందనిది) అగుటచే నది యవ్యక్తము (అనఁగా: ఇంద్రియముల కగోచరము) అగును. కావున గీతలయం దక్షరావ్యక్తశబ్దములె ప్రకృతికంటె పరముగనున్న పరబ్రహ్మస్వరూపమును జూపించుటకు ప్రయోగింపఁబడు

న్నవి. ఈవిషయమును జనులు ముఖ్యముగ గమనింపవలయు (గీ. ౮. ౨౦; ౧౧. ౩౭; ౧౫. ౧౬–౧౭). ఈవేదాన్తమతానుసారముగఁ బ్రకృతి యవ్యక్తమయి నను దాని నక్షరమని చెప్పుట యోగ్యము కానేరదు. సత్యమే; కాని గీత ప్రకృతి పురుషులకంటె పరమం మన్నవాఁడగు పురుషోత్తమపురుషునియొక్క సర్వశక్తిత్వమునకు కలుగుబాధ నొప్పుకొనదు; కాని, మిగిలిన సృష్ట్యుత్పత్తిక్రమసంబంధము లోని సాంఖ్యశాస్త్రసిద్ధాన్తము గీతలకు నంగీకార్యమగును. కావున సాంఖ్యులచే నంగీకరింపఁబడిన పరిభాషను విడలక యీశబ్దములచేతనే గీతలయందు క్షరాక్షరముల (వ్యక్తావ్యక్తముల) యొక్క సృష్టి వర్ణింపఁబడినది; మఱియు దానియందుండియే బ్రహ్మస్వరూపమును చెప్పవలసినప్రసంగము తటస్థించినప్పుడు సందేహము లేకుండుటకై సాంఖ్యులయవ్యక్తముకంటె పరమగునవ్యక్తమును, సాంఖ్యులయక్షరముకంటె పరమగునక్షరము ననుమాటల కూర్చవలసివచ్చెను. ఉదాహరణము:— ఈప్రకరణారంభమున నున్నశ్లోకము వీక్షింపుము. 'అవ్యక్తము' 'అక్షరము' అను నీరెండుశబ్దములు నొకానొకప్పుడు సాంఖ్యులప్రకృతిని, మఱియొకప్పుడు వేదాన్తులపరబ్రహ్మము నుద్దేశించి(అనఁగా: రెండును వేర్వేఱువిధముల నుద్దేశించి) గీతలలోఁ గూర్పఁబడిన వని గీతలను జదువుచున్నప్పుడు తప్పక గమనింపవలయు నని సారాంశము. సాంఖ్యులయొక్క యవ్యక్తప్రకృతికంటె పరముగనున్న మఱియొకయవ్యక్తమే వేదాన్తానుసారముగ జగత్తునకు మూలమగును. జగత్తుయొక్క మూలతత్త్వసంబంధములో సాంఖ్యవేదాన్తులనడుమ నున్న భేదమిదియే. మూలమున నేయధ్యాత్మశాస్త్రమునం దున్న మోక్షస్వరూపము సైతము సాంఖ్యులమోక్షస్వరూపముకంటె నెట్లు వేఱగునో యయ్యది ముందుఁ జెప్పఁబడును.

'ప్రకృతి–పురుషుఁడు' అను నీసాంఖ్యులయొక్క ద్వైతము నంగీకరింపక యీరెండు నెవరివిభూతిగనున్నవో యట్టిపరమేశ్వరరూపము, లేక పురుషోత్తమరూపమగు మూఁడవనిత్యతత్త్వము జగదుత్పత్తికంటె పూర్వమునం దున్నదని చెప్పినపిదప, ఈమూలభూతమగుమూఁడవతత్త్వమేది యనియు, దానికిని ప్రకృతి పురుషులకును నెట్టిసంబంధ మున్నదనియు, ప్రశ్నలు సహజముగ వెలువడును. ప్రకృతి, పురుషుఁడు, పరమేశ్వరుఁడను నీముగ్గురినే యధ్యాత్మశాస్త్రమునందు జగత్తు, జీవుఁడు, పరబ్రహ్మము అని క్రమముగఁ జెప్పుచున్నారు. ఈమూఁడువస్తువులస్వరూపమును, వీని పరస్పరసంబంధమును నిర్ణయించుటయే వేదాన్తశాస్త్రమునకు ముఖ్యప్రయోజనము. కావున నుపనిషత్తులలో నెక్కడఁ జూచిన నిదియే చర్చింపఁబడినది. అయినను,

ఈవిషయములో సకలవేదాన్తులకు నైకమత్యము లేకపోవుటచేఁ గొందఱు జీవమాయా పదార్థములు తొలుత నొక్కటిగ నున్న వనియు, మఱికొందఱు జీవజగత్తులు పరమేశ్వరునికంటె పూర్వమునందు కొంచెముగనో యత్యంతముగనో భిన్నముగను నున్నవనియుఁ దలఁచుచున్నారు. అందువలననే యద్వైతులు, విశిష్టాద్వైతులు, ద్వైతులు నని వేదాన్తులు మూఁడు తెగలుగ నున్నారు. జీవము, జగత్తులవ్యవహారము సర్వము పరమేశ్వరేచ్ఛచే నడచుచున్న దనుసిద్ధాన్తము నందఱు నొప్పుకొనుచున్నారు; కాని మొదట నీమూఁడువస్తువులస్వరూప మాకాశమువలె నొకటిగ నఖండముగ నున్న దని యనేకు లొప్పుకొనుచున్నారు. జడము, చేతనము నొకటియగుట శక్యముకామిచే దానిమ్మపండులో ననేకబీజము లున్నకారణమున ఫలమున కేకత్వము లే దని యెంచఁ దగనియట్లు జీవజగత్తు లనునవి పరమేశ్వరునిలో నంతర్గతములయినను, అవి పరమేశ్వరునికంటె మొదట నుండి భిన్నములుగనే యున్న వనియు, మూఁడు నొకటిగనే యున్న వనియు నుపనిషత్తులలోఁ జెప్పినప్పుడు, దానిమ్మపండువలె నొకటియే యని దానికర్థమని యెఱుంగవలయు నని కొందఱు వేదాన్తు లందురు. జీవస్వరూపవిషయమై యిట్లు వేర్వేఱు మతము లొక్కపరియే వెలువడిన పిదప నుపనిషత్తులందును, గీతలందు నున్నశబ్దములకర్థము సైతి మాయా సాంప్రదాయికులచేఁ దమతమటీకలలో ననేకవిధములుగ మార్పఁబడినవి. అందువలన గీతలలో నున్న సత్యాభిప్రాయము తెలియఁబడకపోవుటచే గీతలలో నున్నవేదాన్తము ద్వైతమో యద్వైతమో యై యున్నదనునది గీతలలోని సాంప్రదాయకటీకాకారులమతానుసారముగ, ముఖ్యముగ నిరూపింపఁబడినవిషయముగ స్థిరపడినది. కానిమ్ము; ఈవిషయ మయి విశేషముగ విచారించుటకు మున్ను జగత్తు (ప్రకృతి), జీవుఁడు (ఆత్మ, లేక, పురుషుఁడు), పరబ్రహ్మము (పరమాత్మ, లేక, పురుషోత్తముఁడు) అను మూఁడింటి పరస్పరసంబంధమును గుఱించి, భగవంతునిచే నేమి చెప్పఁబడెనో విచారితము. ఈవిషయములో, గీతలయొక్కయు నుపనిషత్తులయొక్కయు తాత్పర్య మొకటియే యగుటచే గీతలయం దున్న విచారమంతయును పూర్వ ముపనిషత్తులలో నుండినదే యనియు, ఇఁక ముందు చేయఁబోవువివేచనయందుండి చదువరు లెఱుంగుదురు.

ప్రకృతి-పురుషు లిరువురికంటె పరము నున్న పురుషోత్తముని, పరమపురుషుని, పరమాత్మను, లేక, పరబ్రహ్మమును వర్ణించుచు భగవద్గీతలందు ‘వ్యక్తము-అవ్యక్తము (నేత్రములకు కాన్పించునది-కాన్పింపనిది)’ అని దానికి రెండుస్వరూప

ములు మొదట చెప్పఁబడినవి. వీనిలో వ్యక్తము (అనఁగా: ఇంద్రియములకు గోచరమగురూపము) సగుణముగనే యుండవలయు నని స్పష్టముగ నున్నది. అవశిష్ట మయినది యవ్యక్తము. ఈరూప మవ్యక్తము (అనఁగా: ఇంద్రియములకు గోచరము కానిది) అను మాట సత్యమే; కాని యది యింద్రియములకు గోచరము కాదను నంతమాత్రముచేతనే నిర్గుణముగ నుండవలయు నని చెప్పుటకు వీలు లేదు. కారణమేమనఁగా:—మన నేత్రములకుఁ గాన్పింపక పోయినను, దానియందు సర్వవిధములగుగుణములు సూక్ష్మరూపముగ నుండవచ్చును. కావున నవ్యక్తమే సగుణమనియు, సగుణ-నిర్గుణ మనియు, నిర్గుణ మనియు మూఁడువిధములుగ విభజింపఁబడినది. 'గుణ' శబ్దముచే మనుష్యుల బాహ్యేంద్రియములకే కాక మనస్సున కైనను గోచరము లగు సకలగుణములు నిక్కడ నుద్దేశింపఁబడినవి. పరమేశ్వరునియొక్క మూర్తిమంత మగు నవతార మైన శ్రీకృష్ణమూర్తి యీవిషయమునే యుపదేశించుటకొఱకు సాక్షాత్తుగ నర్జునునియెదుట నిలువఁబడి యుండెను. కావున గీతలలో నానాస్థలములందు "ప్రకృతి నా స్వరూపముగనే యున్నది" (గీ. ౯. ౮) "జీవుఁడు నాయంశముగ నున్నాఁడు." (గీ. ౧౫. ౭) "సర్వభూతములకు నంతర్యామి యగు నాత్మ నేనే" (గీ. ౧౦. ౨౦) "జగత్తులో నేదేది శ్రీమంతముగఁ గాని, లేక, విభూతిమంతముగఁ గాని యగుమూర్తిగ నున్నదో యది యంతయు నాయొక్క యంశముచేతనే యుత్పన్న మయినది" (గీ. ౧౦. ౪౧). "నాయందు మనస్సునుంచి నా భక్తుఁడవు కమ్ము" (గీ. ౯. ౩౪) "అటు లగుదు వేని నన్నే పొందుదువు. నీవు నాకిష్టుఁడ వని నేను ప్రతిజ్ఞఁ జేయుచున్నాను." (గీ. ౧౮. ౬౫) అని తనయొక్క వ్యక్తస్వరూపవిషయముననే భగవంతుఁడు ప్రథమపురుషముచే నిర్దేశించినాఁడు; మఱియు సకలచరాచరసృష్టియు తనవ్యక్తస్వరూపము సాక్షాత్తుగ నిండియున్నదని విశ్వరూపదర్శనముచే నర్జునునకు ప్రత్యక్షముగ నమకమును బుట్టించిన పిదప తుదకు నవ్యక్తము కంటె వ్యక్తము నుపాసించుట మిక్కిలి సులభము. కావున 'నీవు నాయందు భావమును నిలుపుము." (గీ. ౧౨. ౮) "నేనే బ్రహ్మకు, అవ్యయ మగు మోక్షమునకు, శాశ్వతమగుధర్మమునకు, పరమసుఖమునకు మూలస్థానముగ నున్నాను." (గీ. ౧౪. ౨౭) అని యర్జునున కుపదేశించెను. ఇందుచేఁ బ్రారంభమునుండి తుదవఱకును గీతలయందు భగవంతునియొక్క వ్యక్తస్వరూపమె ప్రధానముగ వర్ణింపఁబడిన దని చెప్పుట కేమియు నాటంకము కానరాదు.

కాని యింతమాత్రముచేత గీతలలో వ్యక్త మగు పరమేశ్వరుఁడె తుదకుఁ బొందఁదగినవాఁ డని చెప్పఁబడిన దనెడికేవల భక్త్యభిమానులగు కొందఱుపండి

తులయొక్కయు, టీకాకారులయొక్కయు మతము స్వీకరించుటకు సాధ్యము కానే రదు. కారణ మేమన:—పూర్వమునందు చెప్పఁబడినదానివలెనే తనవ్యక్తస్వరూపము మాయికమగుటచే దానికి పరమందున్నయవ్యక్తమే (అనఁగా: ఇంద్రియములకు గోచరము కానిస్వరూపమే) ముఖ్యముగ నున్న దని భగవంతుఁడు స్పష్టముగఁ జెప్పినాఁడు. ఉదాహరణము:—

"అవ్యక్తం వ్యక్తి మాపన్నం మన్యన్తే మా మబుద్ధయః
పరం భావ మజానన్తో మ మావ్యయ మనుత్తమమ్." (గీ. ౭. ౨౪)

—"నే నవ్యక్తుఁడ (అనఁగా: ఇంద్రియములకు నగోచరుఁడ) నైనను, మూర్ఖులు నన్ను వ్యక్తుఁడని యెన్నుచున్నారు. మఱియు వ్యక్తమునకుఁ బరముగ నున్న శ్రేష్ఠము నవ్యయము నగునాస్వరూపము నెఱుంగ లేరు." అని చెప్పి తరువాత శ్లోకములో "నేను నాయొక్క యోగమాయచే నాచ్ఛాదితుఁడ నగుటచే మూర్ఖులు నన్నెఱుంగ లేరు."(౭.౨౫)అని భగవంతుఁ డేడవయధ్యాయములోఁ జెప్పియున్నాఁడు. అటులే నాలుగవయధ్యాయములో "నేను జన్మవిరహితుఁడను, అవ్యయుఁడ నైనను స్వయముగ ప్రకృతి నధిష్ఠించి నా మాయచేతనే (స్వాత్మమాయయా) జన్మమెత్తుచున్నాను. అనఁగా: వ్యక్తుఁడ నగుచున్నాను." (గీ. ౪.౬)అని తనవ్యక్తస్వరూపమునకు నుపపత్తి చెప్పినాఁడు. ముం దేడవయధ్యాయములోఁ ద్రిగుణాత్మక ప్రకృతి యనునది నాదగు దైవి మాయ యగుటచే దాని నెవరు తరింతురో వారు నన్ను కలిసికొందురు. మఱియు మాయచే నష్టజ్ఞానులు, మూఢులు, నరాధములు నగువారు నన్నుఁ బొందరు" (గీ.౧౪.౧౫) అని చెప్పి తుదకు పదునెనిమిదియవయధ్యాయములో (గీ. ౧౮.౬౧.) "ఓయర్జునా! సర్వభూతములహృదయములందు జీవరూపముగ నీశ్వరుఁడే వాసముఁ జేయుచు తనమాయచేతనే సకలభూతములను యంత్రమునవలెనె త్రిప్పుచున్నాఁడు" అని యర్జునునకు శ్రీకృష్ణమూర్తి బోధించినాఁడు. అర్జునునకుఁ జూపినవిశ్వరూపమునే నారదునకు భగవంతుఁడు చూపినటుల భారతమునందలి శాంతిపర్వాంతర్గతమయిన నారాయణీయప్రకరణములోఁ జెప్పఁబడినది (భా. శాం. ౩౩౯); మఱియు నారాయణీయము లగు, లేక, భాగవతము లయిన ధర్మములే గీతలలోను ప్రతిపాద్యములని నేను మొదటప్రకరణములో నిరూపించి యున్నాను. నారదునకు నీరీతిగ సహస్రనేత్రములును రంగులును నితరము లగుదృశ్యగుణములును గలవిశ్వరూపమును జూపినపిదప—

"మాయా హ్యేషా మయా సృష్టా య న్మాం పశ్యసి నారద!
సర్వభూతగుణై ర్యుక్తం నైవం త్వం జ్ఞాతు మర్హసి."

(శాం. ౩౩౯. ౪౪.)

"నీవు చూచుచున్న నారూప మంతయును నాచే నిర్మిత మయిన మాయ. కావుననే సర్వభూతముల గుణములతో నేను కూడినవాఁడ నని యెఱుంగుము." అని యిట్లు భగవంతుఁడు చెప్పి "నా సత్యస్వరూపము, సర్వవ్యాపకము, అవ్యక్తము, నిత్యము నయినది. దానిని సిద్ధులు తెలిసికొందురు." (శాం. ౩౩౯. ౪౮) అనియుఁ జెప్పెను. కావున గీతలయందు చెప్పఁబడిన వ్యక్తస్వరూపముగూడ మాయికముగ నే యున్నది. కావున నుపాసనార్థమయి వ్యక్తస్వరూపము భగవంతునిచే గీతలలోఁ బ్రశంసింపఁబడినను పరమేశ్వరునియొక్క శ్రేష్ఠస్వరూప మవ్యక్త (అనఁగా: ఇంద్రియముల కగోచర)ముగుటచే నవ్యక్తుఁడు వ్యక్తస్వరూపమును ధరించుట యను నది యతని మాయ గ నే యున్న దనియు, ఈమాయ నతిక్రమించి శుద్ధము, దీనికంటె పరము శుద్ధము నగునవ్యక్తస్వరూపముయొక్క జ్ఞానము కలిగినఁగాని మోక్షము లభింప దనియు గీతలలోనిసిద్ధాంతముగ నున్న దని పూర్వోక్తవచనములనుండి నిర్వివాదముగ నే తెలియు నని సారాంశము. మాయ యన నేమియో విశేషముగ ముందు విచారించెదము. పూర్వోక్త మగువాక్యములను బట్టి యాలోచింపఁగా నీ మాయావాదమును శ్రీశంకరాచార్యులు నూతనముగఁ గల్పింపలే దనియు, అంతకు పూర్వమునందే భగవద్గీతలలోను, మహాభారతములోను, భాగవతాదిధర్మములలో నున్న దనియుఁ దెలియుచున్నది. శ్వేతాశ్వతరోపనిషత్తునందును—"మాయాం తు ప్రకృతిం విద్యా న్మాయినం తు మహేశ్వరమ్" "మాయ యన్న ప్రకృతి (సాంఖ్యులది) యగును. మఱియు నామాయను ధరించు పరమేశ్వరుఁడు [illegible] నామాయచేఁ బ్రపంచమును నిర్మించుచున్నాఁడు." (౪. ౧౦) అని సృష్టిక్రమము చెప్పఁబడినది.

పరమేశ్వరునియొక్క శ్రేష్ఠ మగుస్వరూపము వ్యక్తము కా దనియు నవ్యక్తముగ నున్న దనియు స్పష్ట మయినను, ఈశ్రేష్ఠ మగునవ్యక్తరూపము సగుణమా? నిర్గుణమా? యనియును కొంచెము విచారణీయము. కారణ మేమనఁగా:— సాంఖ్యశాస్త్రమునం దున్నప్రకృతి యవ్యక్త మైనను (అనఁగా: ఇంద్రియముల కగోచర మైనను) సగుణమై (అనఁగా: సత్త్వరజస్తమోగుణాత్మకమయి) యున్నది.

ఈసగుణ మైనయవ్యక్తరూప మగునొకదృష్టాంతము మనయెదుటనుండుటచేఁ బరమేశ్వరునియవ్యక్తము శ్రేష్ఠము నగుస్వరూపము నటులే సగుణముగ గ్రహింపవలయు నని యనేకులు తలంచెదరు. అవ్యక్తుఁడగు పరమేశ్వరుఁడు దనమాయచే నైనను వ్యక్తసృష్టిని నిర్మించుటవల్లను, సర్వప్రాణులహృదయములయందుండి వారి వారివ్యాపారములను వారిచేఁ జేయించుటవల్లను (గీ. ౧౮.౬౧), తాను సర్వయజ్ఞములకును భోక్తగా ప్రభువుగా నుండుటవల్లను (గీ. ౯. ౨౪), ప్రాణిమాత్రమునకు బుద్ధిని ప్రేరణఁ జేసి శ్రద్ధను బుట్టించువాఁ డగుటవల్లను, సుఖదుఃఖాది సర్వ 'భావ' ములను గలిగించువాఁ డగుటవల్లను, "లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్" (గీ. ౭. ౨౨) అని యున్నట్లు ప్రాణులయొక్క వాసనానురూపముగ ఫలముల నిచ్చుటవల్లను నవ్యక్తుఁడైనను (అనఁగా : ఇంద్రియములకగోచరుఁ డయినను) దయ, కర్తృత్వము మొదలగుగుణములతోఁ గూడినవాఁడు గావున సగుణుఁడే కావలయునని సిద్ధ మగుచున్నది. దీనికి విపరీతముగ — "న మాం కర్మాణి లిమ్పన్తి" "నన్ను కర్మలయొక్క గాని, గుణములయొక్క గాని యపరిశుద్ధత యెప్పుడును బాధింప నేరదు" (గీ. ౪. ౧౪)అనియు, ప్రకృతియొక్క గుణములచే **మోహముఁ** జెందినవారు ఆత్మనే కర్త యనుకొందురనియు (౩. ౨౭; ౧౪. ౧౯.), లేక, యవ్యయుఁడు నకర్తయు నగునీపరమేశ్వరుఁడే ప్రాణిమాత్రహృదయమునందు జీవరూపుఁడుగ నుండుటచె (గీ. ౧౩.౩౧) నన్నిజంతువుల కర్తృత్వము, కర్మయు నను నీరెంటిచే వ్యాయ్యముగ నసంబద్ధుఁడయినను నజ్ఞానముచె లోకులు మోహమును బొందుదు రనియు, భగవంతుఁడు సెప్పెను (గీ. ౫. ౧౪-౧౫). అవ్యక్తుఁడగు (అనఁగా: ఇంద్రియములకు గోచరముకాని) పరమేశ్వరునిస్వరూప మిట్లు సగుణ మనియు, నిర్గుణ మనియు, వేర్వేరుగఁ జెప్పఁబడలేదు; కాని కొన్నిస్థలములయందు నీరెండురూపముల నొక్కచోట మిశ్రమము చేసియు వ్యక్తుఁ డగుపరమేశ్వరుఁడే వర్ణింపఁబడెను. ఉదాహరణము:— "భూతభృన్న చ భూతస్థః" "నేను భూతముల కాధారభూతుఁడ నైనను వానిలోలేను" (గీ. ౯. ౫) అనియు, మఱియు "పరబ్రహ్మ సత్తును గాదు, అసత్తును గాదు" (గీ. ౧౩. ౧౨)అనియు, పదుమూఁడవయధ్యాయమునందు, "సకలేంద్రియములు గలవాఁడువలె భాసమానుఁడైనను సర్వేంద్రియవిరహితుఁడును, నిర్గుణుఁడును గుణములను భోగించువాఁడు"(గీ౧౩-౧౪) అనియు, "దూరమందున్నను సమీపమున నున్నాఁడు" (గీ. ౧౩. ౧౫) అనియు, "అవిభక్తుఁడుగను, విభక్తుఁడుగను గన్పట్టుచున్నాఁడు"

(గీ. ౧౩. ౧౬) అనియు పరమేశ్వరస్వరూపము పరస్పరవిరుద్ధముగ (అనఁగా: సగుణముగను నిర్గుణముగను) చెప్పఁబడినది. అయినను రెండవయధ్యాయముయొక్క ప్రారంభముననే "ఈయాత్మ, యవ్యక్తము, అచింత్యము, అవికార్యముగ నున్నది" (గీ. ౨. ౨౫) అని చెప్పి పదుమూఁడవయధ్యాయములో "ఈపరమాత్మ, యనాది, నిర్గుణుఁడు, నవ్యయుఁడు నగుటచే నతఁడు శరీరమునందున్నను నేమియుం జేయువాఁడు గా నేరఁడు. అతనికి దేని గంధముఁ దగులదు" (౧౩. ౩౧) అని శుద్ధమును, నిర్గుణమును, నిరవయవము, నిర్వికారము, అచింత్యము, ననాదియు నగునవ్యక్తస్వరూపముయొక్క శ్రేష్ఠత్వమే చెప్పఁబడినది.

భగవద్గీతానుసారముగ నుపనిషత్తులయందు నవ్యక్తుఁ డగుపరమేశ్వరుని స్వరూప మొకప్పుడు సగుణమనియు, నొకప్పుడుసగుణ–నిర్గుణ మనియు, నుభయ విధముగను, మఱియొకప్పుడు శుద్ధనిర్గుణమనియు మూఁడువిధములుగఁ జెప్పఁబడినటుల గాన్పించుచున్నది. ఉపాసనకు నెప్పుడు ప్రత్యక్షమూర్తి యెదురుగ నుండితీరవలయునని నియమము లేదు. నిరాకారము (అనఁగా: చక్షురాదిజ్ఞానేంద్రియములకు నగోచర) మగుస్వరూపమును సైతము నుపాసింపవచ్చును; కాని యెవరిని మన ముపాసింపవలయునో వారు చక్షురాదీంద్రియముల కగోచరు లైనను, మనస్సునకు గోచర మైననే కాని వారి నుపాసించుటకు శక్యము కానేరదు. ఉపాసన యనఁగా: చింతనము, మననము, లేక, ధ్యానముగా నుండును. మఱియుఁ జింతితపదార్థమునకు రూపము లేకపోయినను, మఱియొక యేగుణము లైనను మనస్సునకుఁ దెలిసిననేకాని మనుజుఁడు, మనస్సున దానిని చింతింపఁజాలఁడు. కావున నవ్యక్త (అనఁగా: నేత్రముల కగోచర) మగుపరమాత్మయొక్క చింతనము, మననము, ఉపాసన, యుపనిషత్తులలో నెక్కడెక్కడఁ జెప్పఁబడినదో యాయాప్రదేశములందవ్యక్తుఁ డగుపరమేశ్వరుఁడు సగుణుఁడుగనే కల్పింపఁబడినాఁడు. పరమేశ్వరుని యందుఁ గల్పింపఁబడినయాగుణము లుపాసకులయొక్క యధికారానుసారముగఁ గొంచె మెచ్చుతగ్గుగ వ్యాపకములు, లేక, సాత్త్వికములుగ నున్నవి. మఱియుఁ దమతమనిష్ఠానుసారముగ నుపాసనాఫలము వారికి ప్రాప్త మగును. "పురుషుఁడనువాఁడు క్రతుమయుఁ డగుటచే నెవరిక్రతు (నిశ్చయము) యెట్టిదో వారికి తదనుసారముగనె మరణానంతరమున ఫలము లభించును" అని ఛాందోగ్యోపనిషత్తున నున్నది. (౩. ౧౪. ౧) మఱియు దేవతలను భజించినవారు దేవతలను, పితరుల భజించినవారు పితరులను బొందుచున్నారు. (గీ. ౯. ౨౫) లేక, "యో యచ్ఛ్రద్ధ

ష్య ఏవ సః" "తనశ్రద్ధానుసారముగ సిద్ధిని బొందుచున్నాఁడు" (౧౭. ౩) అని భగవద్గీతలయందున్ను జెప్పఁబడినది. ఉపాసకుని యధికారభేదానుసారముగ నుపాస్యములు, నవ్యక్తము నగుపరమేశ్వరునియొక్క గుణములు నుపనిషత్తులయందు వేర్వేఱుగ వర్ణింపఁబడినవి. ఉపనిషత్తులయం దీప్రకరణమును 'విద్య'యని చెప్పుచున్నారు. విద్యయనఁగా నీశ్వరప్రాప్తి యొక్క (ఉపాసనానురూప) మార్గము. మఱియు నది యేప్రకరణమునఁ జెప్పఁబడినదో తుదకు దానికిఁగూడ 'విద్య'యనియే పేరు. 'శాండిల్యవిద్య' (ఛాం. ౩.౧౪) 'పురుషవిద్య' (ఛాం.౩. ౧౬-౧౭) 'పర్యంకవిద్య' (కౌషీ. ౧). 'ప్రాణోపాసన' (కౌషీ. ౨) మొదలయిన యనేకవిధోపాసన లుపనిషత్తులలోఁ జెప్పఁబడినవి. అవి యన్నియు వేదాన్తసూత్రములలోని మూఁడవయధ్యాయముయొక్క మూఁడవపాదమునందు వివేచనచేయఁబడినది. ఈప్రకరణమున దవ్యక్తపరమేశ్వరుఁడే, మనోమయుఁడు, ప్రాణశరీరుఁడు, భారూపుఁడు, సత్యసంకల్పుఁడు ఆకాశాత్ముఁడు, సర్వకర్ముఁడు, సర్వకాముఁడు, సర్వగంధుఁడు, సర్వరసుఁడుగ నున్నాఁడని సగుణత్వమే వర్ణింపఁబడినది (ఛాం.౩. ౧౪. ౨). కావున తైత్తిరీయోపనిషత్తునందు అన్నము, ప్రాణము, మనస్సు, విజ్ఞానము, ఆనందము నను నీరూపములచే బ్రహ్మోపాసన క్రమముగ మెట్లెక్కునట్లు చెప్పఁబడినది. (తై. ౨. ౧-౫; ౩. ౨-౬) బృహదారణ్యకమునందు (౨. ౧.) గార్గ్యుఁ డగుబాలాకి యజాతశత్రుఁ డనురాజునకు, ఆదిత్యుఁడు, చంద్రుఁడు విద్యుత్తు, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, లేక, దిక్కులు, వీనియం దున్నపురుషులు బ్రహ్మస్వరూపములుగ నుపాస్యులని తొలుత చెప్పినాఁడు; కాని సత్యమగు బ్రహ్మ దీనికంటె పరమందున్నాఁ డని యజాతశత్రువు బాలాకికిఁ జెప్పి తుదకు ప్రాణోపాసన ముఖ్యమని చెప్పినాఁడు. అయిన నీపరంపర యిచ్చటనే సమాప్తము కానేరదు. పూర్వోక్త మగుసకలబ్రహ్మస్వరూపములను 'ప్రతీకములు' (అనఁగా: నుపాసనార్థమై తీసికోఁబడినగౌణస్వరూపములు), లేక, 'బ్రహ్మనిదర్శకచిహ్నము'లని చెప్పుచున్నారు. ఈస్వరూపమునే మూర్తిరూపముగ నేత్రములయెదుట నునిచితి మేని ప్రతిమ యగును; కాని వాస్తవికమగు బ్రహ్మస్వరూపము దీనికంటె భిన్నముగ నున్నదని సర్వోపనిషత్తుల సిద్ధాన్తమయి యున్నది. (కేన. ౧. ౨-౮) ఈబ్రహ్మలక్షణములను జెప్పుచు ననేకస్థలములందు "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" (తైత్తి.౨.౧) "విజ్ఞాన మానందం బ్రహ్మ" (బృ.౩.౯.౨౮) — "బ్రహ్మ సత్యము (సత్), జ్ఞానము (చిత్), మఱియు ఆనందరూపము, లేక, సచ్చిదానందరూపముగ

మున్నది.'' అని సకలగుణములను త్రిగుణములలో నంతర్భావముఁజేసి వ్యాఖ్యాన మొనర్చిరి. మఱికొన్నిస్థలములయందు భగవద్గీతానుసారముగ "బ్రహ్మ సత్తును కానేరదు, అసత్తును కానేరదు'' (ఋ. ౧౦. ౧౨౯. ౧), లేక, "అణోరణీయాన్ మహతో మహీయాన్''—"అణువునకంటె చిన్నది. మహత్తుకంటె మహత్తు'' (కఠ. ౨. ౨౦). "తదేజతి తన్నైజతి తద్దూరే తద్వన్తికే'' "అది చలించునది. చలింపనిది. అది దూరమునందును సమీపమునందును నున్నది.'' (ఈశ. ౫; ముం. 3. ౧. ౭) మఱియు "సర్వేంద్రియగుణాభాసుఁడైనను సర్వేంద్రియవివర్జితుఁడు (శ్వేత. 3. ౧౭)'' అని యిట్టులు పరస్పరవిరుద్ధము లగుగుణము లాతనియందున్న వని చెప్పఁబడినది. తుదకు ఈసర్వలక్షణములను వదలి, "ధర్మాధర్మములకంటెను, కృతాకృతములకంటెను భూతభవిష్యత్తులకంటెను పరమందున్నదే బ్రహ్మ మని యెఱుంగుము'' అని మృత్యువుచే నచికేతువునకు బోధింపఁబడినది. (కఠ. ౨. ౧౪); మఱియు నట్లె మహాభారతమునం దున్న నారాయణీయధర్మములయందు బ్రహ్మ, రుద్రునకును (మ. భా. శాం. 3౫౧. ౧౧), మోక్షధర్మములయందు నారదుఁడు, శుకునకును చెప్పిరని యున్నది. (33౧. ४४) బృహదారణ్యకోపనిషత్తునందు (౨. 3. ౨) మొదట, బ్రహ్మయొక్క పృథివియు, జలము, నగ్నియు ననుమూఁడుమూర్తములగు రూపములని చెప్పి, యీయమూర్తముయొక్క సారభూత మగుపురుషుని రూపము, లేక, రంగు మాఱు నని చూపినపిదప, తుదకు 'నేతి నేతి' అనఁగా: "ఇంతవఱకు నేది చెప్పఁబడినదో యది కాదు, అది బ్రహ్మ కానేరదు.'' ఈసర్వమగునామరూపాత్మకమగుమూర్తామూర్తపదార్థములకంటె నేది 'యగ్రాహ్యము' 'అవర్ణనీయము'నగునో దానిని పరబ్రహ్మగా నెఱుఁగుమని యుపదేశింపఁబడినది. (బృ. ౨. ౬; వే. సూ. 3. ౨. ౨౨.) వేయేల? చెప్పుట శక్యము లగుపదార్థముల యన్నింటికంటెను బరముగ నున్నదె బ్రహ్మమగుటచే నవ్యక్తము నిర్గుణము నయినస్వరూపమును జూపుటకు 'నేతి నేతి'యనునది యొకచిన్ననిర్దేశము, లేక, ఆదేశము, సూత్రము, గుర్తు. కావుననే బృహదారణ్యకోపనిషత్తునందే యది నాలుగుపర్యాయములు చెప్పఁబడినది (3. ౯. ౨౬; ४. ౨. ४; ४. ४. ౨౨; ४. ౫. ౧౫). మఱియు నట్లే యితరములగు నుపనిషత్తులలోను "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ'' (తై. ౨. ౯), "అద్రేశ్యం (అదృశ్యము) అగ్రాహ్యం'' (ముం. ౧. ౧. ౬), "న చక్షుషా గృహ్యతే నాఽపి వాచా''(ముం. 3. ౧. ౮.)—నేత్రములకు గోచరింపనిదియు, వాక్కుతోఁ జెప్పనలవిగానిదియు—

"అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం
తథాఽరసం నిత్య మగంధవచ్చ యత్,
అనాద్యనంతం మహతఃపరం ధ్రువం
నిచాయ్య తన్మృత్యుముఖా త్ప్రముచ్యతే" (కఠ. 3. ౧౫)

"పంచమహాభూతములయొక్క శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము ననునైదుగుణములు లేనివాఁడును, అనాదిభూతుఁడు, ననంతుఁడు, నవ్యయుఁడును" అని పరబ్రహ్మయొక్క నిర్గుణము నచింత్యము నగుస్వరూపము చెప్పఁబడినది. (వే. సూ. 3. ౨. ౨౨-౩౦; చూడుము). మహాభారతము శాంతిపర్వములో నున్న నారాయణీయ, లేక, భాగవత ధర్మములఁ జెప్పునప్పుడును భగవంతుఁడు తననిజ మగుస్వరూపమును "అదృశ్యము, అఘ్రేయము, అస్పృశ్యము, నిర్గుణము, నిష్కలము, (నిరవయవము,) అజము, నిత్యము, శాశ్వతము నిష్క్రియముగ నున్న"దని నారదునకుఁ జెప్పి, తిన్నే "వాసుదేవ పరమాత్మ"యని చెప్పుచున్నారనియు, తానె, సృష్టిస్థితిలయములను జేయుత్రిగుణాతీతుఁ డగుపరమేశ్వరుఁడుగ నున్నాఁడనియు చెప్పియున్నాఁడు. (మ. భా. శాం. 33౯. ౨౧-౨౮)

భగవద్గీతలయందే కాక, మహాభారతాంతర్గతనారాయణీయ, లేక, భాగవత ధర్మములయందును, బరమేశ్వరునియొక్క వ్యక్తస్వరూపముకంటె నవ్యక్తస్వరూపము శ్రేష్ఠ మని చెప్పఁబడెను. మఱియు నిశ్రేష్ఠమగు నవ్యక్తస్వరూపము మరల సగుణ మనియు, సగుణ-నిర్గుణమనియుఁ దుదకుఁ గేవలనిర్గుణ మనియు, మూఁడువిధములుగ చెప్పఁబడినట్లు పూర్వోక్తములగువచనములవలనఁ దేలును. అవ్యక్తమును, శ్రేష్ఠము నగుస్వరూపమునకును బరస్పరవిరుద్ధములగు నీమూఁడుస్వరూపములకును సంబంధమెట్లుండును? ఈమూఁడింటిలోను సగుణనిర్గుణమను నుభయాత్మకరూపమే, సగుణమునుండి నిర్గుణమునందు (లేక, యజ్ఞేయమునందు)ఁ జేరుటకు మార్గము, లేక, సాధనముగ నున్నదని యెఱుంగవచ్చును. కారణమేమియనఁగా—తొలుత సగుణరూపజ్ఞానము కలిగినపిదప, క్రమముగా నొక్కొక్కగుణమును వదలుటచే నిర్గుణస్వరూప మనుభవగోచరమగును; ఈవిధముననే బ్రహ్మప్రతీకముయొక్క యుపాసన యుపనిషత్తులలో నెట్లెక్కనటుల చెప్పఁబడినది. ఉదాహరణమేమనగా:—తైత్తిరీయోపనిషత్తులోని భృగువల్లియందు మొదట నన్నమే బ్రహ్మ మని భృగువునకు బ్రహ్మచే నుపదేశింపఁబడినది. అనంతరమున, క్రమముగ, ప్రాణము, మనస్సు, విజ్ఞానము, ఆనందము నని బ్రహ్మస్వరూప మతనికిఁ దెలుపఁబడినది.

(తైత్తి.౩. ౨-౬)లేక, నిర్గుణమును, గుణబోధకము లగువిశేషణములచే వర్ణించుట యెప్పుడు శక్యము కానేరదు. కావున పరస్పరవిరుద్ధము లగువిశేషణములచే నాతనిని వర్ణించుట యుక్త మనియు చెప్పవచ్చును. కారణమేమనఁగా: 'దూర' శబ్దమునుగాని 'సత్' అను శబ్దమును గాని యుచ్చరించితిమేని యేదైన మఱియొకవస్తువు సమీపముగ నున్నదని కాని, లేక, అసత్తుగ నున్నదని కాని మనస్సునకుఁ దెలియుచుండును. కాని యొక బ్రహ్మమే యంతట నిండియుండఁగా నా బ్రహ్మకు దూర మని కాని, 'సత్' అని కాని విశేషణములున్న నది దేనికిసమీపమున నున్నదనియు, 'అసత్' దానికంటె నేది యనియు చెప్పుదుము? ఈకారణమున, "దూరమున లేదు. సమీపమున కానరాదు. సత్తుకానేరదు. అసత్తును గానేరదు." అను నీసంభాషణచే దూరమును సమీపమును, 'సత్-అసత్' మొదలగు పరస్పరసాపేక్షగుణముల జంటలు గాక మిగిలిననిర్గుణమే యన్నిచోట్ల, సదా నిరపేక్షముగను స్వతంత్రముగ నుండునదియగు బ్రహ్మ మని తెలియుటకుఁ బరస్పరవిరుద్ధము లగువిశేషణములు కలిగిన యీభాషనే వ్యవహారములో నుపయోగింపవలయును. ఇంతకంటెగత్యంతరము లేదు. (గీ. ౧౩. ౧౨). ఉన్నదంతయు బ్రహ్మమే యగుటచే, దూరమందును నదియె, సమీపమునందు నదియె, సదసత్తులు నదియే యగును. కావున మఱియొక దృష్టితోఁ జూచితిమేని యీబ్రహ్మను బరస్పరవిరుద్ధములగు విశేషణములచే నొక కాలమునందే రెండుగుణములు నున్నటుల చెప్పినను చెప్పవచ్చును. (గీ. ౧౧. ౩౭; ౧౩.'౧౫) కాని, సగుణ-నిర్గుణమని యుభయవిధములఁ జెప్పినదాని కిట్లుపపత్తి గాన్పించినను, సగుణ-నిర్గుణము లనునీపరస్పరవిరుద్ధస్వరూపము లొకపరమేశ్వరునికే యెట్లు సంభవించు నను ప్రశ్నకు వివరణము మిగిలియే యున్నది. అవ్యక్తుఁడగుపరమేశ్వరుఁడు వ్యక్తమగు, లేక, యింద్రియగోచరమగు స్వరూపమును ధరించుటయె యాతనిమాయగనున్నది; కాని వ్యక్తము, లేక, యింద్రియగోచరముగాక యవ్యక్తముగనే యుండి నిర్గుణము సగుణ మైనప్పుడు దాని నేమనిచెప్పవలయును? ఉదాహరణము:—నిరాకారుఁడగు నొకపరమేశ్వరుని, ఒకఁడు "నేతి నేతి" యనియు, నిర్గుణుఁడనియు, నొకఁడు సర్వగుణసంపన్నుఁడు, సర్వకర్త యనియు, దయాళువనియు, సగుణుఁడనియుఁ దలఁచుచున్నారు. అప్పుడు దీనికి కారణ మేమనియు, లేక, యించులో శ్రేష్ఠమగు పక్ష మేదియనియు, ఈనిర్గుణావ్యక్తబ్రహ్మయందుండి సర్వవ్యక్తసృష్టియు నెటులుత్పన్న మైనదనియు బాగుగ వ్యాఖ్యానముఁ జేయుట యావశ్యకము. సర్వసంకల్పములకు దాతయు నవ్యక్తుఁడు నగుపరమేశ్వరుఁడు యాథార్థ్యముగ సగుణుఁ డగుటచేతనే యుపనిషత్తులయందును, గీతయందును వర్ణింపఁ

బడిన నిర్గుణస్వరూపముయొక్క వర్ణన యతిశయోక్తిగఁ గాని, లేక, వ్యర్థమైనప్రశంసాపరముగఁ గాని యున్నదని చెప్పుట యధ్యాత్మశాస్త్రముయొక్క మూలాధారమును ఛేదించుటయే. కారణ మేమన—గొప్పఋషీశ్వరులు మనస్సు నేకాగ్రతఁ జేసికొనుటచే సూక్ష్మము శాంతము నగువిచారముచే "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ" (తై. ౨. ౯) "ఏదిమనస్సునకైనను దుర్గమమగునో, దేనిని వర్ణింప శక్తిలేదో", ఏది బ్రహ్మస్వరూపముగ నున్నదని తుదకు సిద్ధాన్తము సేయఁబడినదో, యట్టి యనుభవము అతిశయోక్తి యన్న, నామనస్సునకు ననంతము నిర్గుణము నగు బ్రహ్మయొక్క యవగాహనము గాక యుండుటవలన, సత్యబ్రహ్మము సగుణమే యయి యుండవలయునని నుడువుట, సూర్యునికంటె నాదివిటి బహుకాంతి గలది యనుటవలె నుండునందురు. ఒకసమయమున నీనిర్గుణస్వరూపోపపత్తి యుపనిషత్తులలోనైన, లేక, గీతలలోనైన లేనియెడల నావిషయము వేఱె యగును కాని వాస్తవముగ సత్యబ్రహ్మము సగుణము కానేరదు. భగవద్గీతలలో పరమేశ్వరునియొక్క శ్రేష్ఠము సత్యము నగుస్వరూప మవ్యక్తముగనే యున్న దనియు, నతఁడు వ్యక్తరూపమును ధరించుట యాతని మాయ యై యున్నదనియు, స్పష్టముగఁ జెప్పఁబడినది (గీ. ౭. ౬) ఇంతియ కాదు. ఇఁక నేమన: ప్రకృతియొక్క గుణములచే "మోహము నొందిన మూర్ఖలోకము, (అవ్యక్తము, నిర్గుణము నగు) ఆత్మకే కర్తృత్వ మున్నదని యెన్నుచున్నది." (గీ. ౩. ౨౭-౨౯;) ఈశ్వరుఁ డేమియు చేయుట లేదు. అజ్ఞానముచే లోకులు బద్ధులగుచున్నారు (గీ. ౫. ౧౫); అనఁగా: అవ్యక్త మగునాత్మ, లేక, పరమేశుఁడు మొదట నిర్గుణుఁడుగ నుండెను (గీ. ౧౩. ౩౧). ఆతనియందుఁ గర్తృత్వాదిగుణములను మోహముచేనైన నజ్ఞానముచేనైన నారోపించి యాతనిని సగుణునిగ నవ్యక్తునిగఁ జేయుచున్నారు. (గీ. ౭. ౨౪) (౧) గీతలయందు పరమేశునివ్యక్తస్వరూపము విశేషముగ వర్ణింపఁబడినను, పరమేశుని మూలభూతమును శ్రేష్ఠము నగుస్వరూపము నిర్గుణము నవ్యక్తము నయి యున్నది. మనుష్యులజ్ఞానముచేఁ గాని, మోహముచేఁగాని యతనిని సగుణుఁ డని యనుకొనుచున్నారు. (౨) సాంఖ్యులప్రకృతి, లేక, దానియొక్క వ్యక్తమగుదుకాణము (అనఁగా: సర్వజగత్తు) పరమేశునిమాయయై యున్నది. (౩) సాంఖ్యుల 'పురుషుఁడు' (అనఁగా: జీవాత్మ) ప్రారంభమునుండియుఁ బరమేశ్వరరూపుఁడును, పరమేశునివలె నిర్గుణుఁడు నకర్తగ నున్నాఁడు; కాని అజ్ఞానముచే నతనిని లోకులు కర్తగఁ దలంచుచున్నారు. ఇదియే పరమేశ్వరస్వరూపసంబంధములో గీతయొక్క

సత్య మగుసిద్ధాన్తముగ నున్న దని పైవివేచనవలన నిష్పన్న మగును. వేదాన్తశాస్త్ర సిద్ధాన్తము నిదియే. కాని పిదప నుత్పన్నము లైనవేదాన్తగ్రంథములలో నీసిద్ధాన్తమును జెప్పుచు 'మాయా ఽవిద్యలకు' రెంటికిని కొంచెము భేదము సెప్పఁబడినది ఉదాహరణము:—పంచదశిలో నాత్మయు, పరబ్రహ్మము నను నీరెండును బ్రారంభమున నేకస్వరూపమే యగుటచే నీచిత్స్వరూపి యగుబ్రహ్మము మాయయందుఁ బ్రతిబింబితుఁ డయినపుడు సత్త్వరజస్తమోమయగుణ మగు (సాంఖ్యులయొక్క మూల) ప్రకృతి నిర్మిత మగు నని తొలుతఁ జెప్పఁబడినది; కాని, తర్వాతగ్రంథములో నీమాయకే 'మాయ' యనియు 'అవిద్య' యనియు, భేదముఁ గల్పించి, "మాయయందుఁ ద్రిగుణములలో శుద్ధమైనసత్త్వగుణము వృద్ధియయినప్పు డది మాయగానే యుండును. మఱియు నీమాయయందుఁ బ్రతిబింబించినబ్రహ్మము సగుణము, అనఁగా: వ్యక్తుఁ డగునీశ్వరుఁడు (హిరణ్యగర్భుఁడు)" అని చెప్పినారు. మఱియు నీసత్త్వగుణమే కొంచెము 'అశుద్ధ'మగునేని యది యే 'యవిద్య' యగును. దానియందుఁ బ్రతిఫలించిన బ్రహ్మమును 'జీవుఁ'డని చెప్పుదురు (పంచ ౧. ౧౫-౧౭). ఇట్లు విచారించితి మేని పరబ్రహ్మమందుండి 'వ్యక్త మగునీశ్వరుఁడు' నిర్మితుఁ డగుటకు కారణము 'మాయ' యనియు, 'జీవుని' నిర్మించుటకు కారణ 'మవిద్య' యనియు, స్వరూపమునుబట్టి యొక్కటే యగుమాయకు భేదములు సేయవలసి వచ్చుచున్నది; కాని గీతలలో నిట్లు భేదములు సెప్పఁ బడలేదు. "భగవంతుఁడు స్వయముగ, నేమాయచే వ్యక్త మగు (అనఁగా: సగుణమైన) రూపమును ధరించెనో (౭. ౨౫) లేక, యేమాయచే నష్టధాప్రకృతి (అనఁగా: సృష్టియందలిసకలవిభూతియు) యెవరియందుండి యుత్పన్న మగుచున్నదో (౪. ౬) యామాయయొక్క యజ్ఞానముచే జీవుఁడు మోహమును బొందు చున్నాఁడు." (౭. ౪-౧౫) అని గీతలలోఁ జెప్పఁబడినది. అవిద్య యనుశబ్దము గీతలలో నెక్కడను లేదు. మఱియు శ్వేతాశ్వతరోపనిషత్తులో మాయామయ మగుప్రపంచమే 'అవిద్య'అని స్పష్టముగఁ జెప్పఁబడినది. (శ్వేత ౫. ౧) గాన నవీనవేదాన్తగ్రంథములలోఁ గేవలనిరూపణాసౌలభ్యముకొఱకుఁ జీవేశ్వరదృష్టిచేఁ జేయఁబడిన యవిద్యయు, మాయయు నను నీసూక్ష్మభేదము నొప్పుకొనక, మాయయు, అవిద్యయు, అజ్ఞానము అనుశబ్దములు సమానార్థకము లని చెప్పి, యాత్రిగుణాత్మక మాయయొక్కగాని, అవిద్యయొక్క, లేక, యజ్ఞానముయొక్కయు మోహముయొక్కయుఁ గాని సత్య మగు స్వరూపము సామాన్యముగ నేది యనియు, గీతలయందు నుపనిషత్తులయందు

నున్నసిద్ధాన్తములకు దానిచే నెటు లుపపత్తి గలుగు ననియు నీవిషయములు శాస్త్రరీతిగ సంక్షేపముగ నిప్పుడు వివేచనఁ జేయుదము.

నిర్గుణ-సగుణశబ్దములు, చూపులకుఁ జిన్నవిగఁ గాన్పించినను వానియందేయే యర్థము లున్నవో వానిని విచారించితి మేని, సత్యముగ సర్వబ్రహ్మాండమును కన్నుల యెదుట నిలువఁబడి యుండును. జగత్తునకు మూల మగునవాదిపరబ్రహ్మమేకము, నిష్క్రియము, నుదాసీనము నయి యుండఁగ, దానియందే మనుష్యుల కింద్రియ గోచరము లగున నేకవిధము లగువ్యాపారములుగాని, గుణములుగాని యుత్పన్నము లగుటచే వాయుఖండము ఖండములు గల దెటు లాయెను? అనియు, లేక, మొదట నేదియొకటిగ నుండెనో యదియే యనేకముగను వేర్వే ఱగువ్యక్తపదార్థములుగను నయి యేవిధముగఁ గాన్పించు ననియు, ఏపరబ్రహ్మమందు నిర్వికారమగుటచే మాధుర్యము, తిక్తము, కటువు, గట్టితనము, పలుచదనము, శీతము, ఉష్ణము మొద లగుభేదములు లేవో, దానియందే, వేర్వే ఱగురుచియు, కొంచె మెచ్చుతగ్గుగ గట్టి తనము-పలచదనము, లేక, చల్లదనము-వేఁడి, సుఖము-దుఃఖము, వెలుతురు-చీఁకటి, మృత్యువు-అమరత్వము, మొదలగు ననేకవిధద్వంద్వము లెట్లుపుట్టు ననియు, ఏబ్రహ్మము శాంతముగ నిర్వాతముగ నుండునో దానియందుండి నానావిధము లగు ధ్వనులు, లేక, శబ్దము లెట్లు పుట్టు ననియు, ఏపరబ్రహ్మమునందు, లోపల వెలుపల యని కాని, దూరము సమీపము నని కాని భేదములు లేవో దానియందే, వెనుక ముందు, దూరము దగ్గఱ, తూర్పు పడమర, మొదలగుభేదము లెట్లుకలుగు ననియు, ఏపరబ్రహ్మము అవికారియు, త్రికాలాబాధితము, నిత్యము, అమృతము నగునో దానియందుండి యాయా కాలములలో నాశమునొందుపదార్థము లెట్లుపుట్టునని యు, దేనికి కార్యకారణరూపస్పర్శయే లేదో యట్టిపరబ్రహ్మము మృత్తిక, ఘటము మొదలగు కార్యకారణరూపములచే మనకు దృగ్గోచర మేల యగుచున్న దనియు, మొదలగు ననేకవిషయములు పూర్వోక్తము లగుచిన్న (సగుణ-నిర్గుణ) శబ్దముల లోనే యిమిడి యున్నవి. లేక, సంక్షేపముగ చెప్పుదుమేని యొకనికే నానాత్వము, నిర్ద్వంద్వమునకు అనేకవిధము లగుద్వంద్వములును, అద్వైతమునకే ద్వైతమును, అసం గునకే సంగమును నెట్లు కలిగె ననువిషయ మిచ్చట విచారింప నలయును. సాంఖ్యు లు, నిత్యుఁడు నిర్గుణుఁడు నగుపురుషుఁడువలెనే త్రిగుణాత్మక మగు (అనఁగా: సగుణమగు) ప్రకృతియు, నిత్యమును స్వతంత్రముగ నున్న దని ప్రారంభముననె ద్వైతమును గల్పించుటచే నీయసందర్భము దూరముగఁ దొలంగునట్లు చేసిరి.

కావున జగత్తుయొక్క మూలతత్త్వమును శోధించి నిర్ణయించుమనుజునియొక్క స్వాభావికమనఃప్రకృతికి, ఈద్వైతముచే సమాధానము కాకపోవుటయే కాక, యుక్తివాదమునకుఁగూడ నిట్టిద్వైతము నిలువ నేరదు. కావున ప్రకృతి-పురుషులకంటె పరముగ విచారించి, సచ్చిదానందబ్రహ్మమునకు సైతము పైసోపాన మగునిర్గుణబ్రహ్మమే, జగత్తునకు మూలముగ నున్న దని యుపనిషత్కారులు సిద్ధాన్తీకరించిరి; కాని యిప్పుడు నిర్గుణమునందుండి సగుణ మెట్లుత్పన్నమైన దనుదానికి నుపపత్తి చెప్పవలయును. కారణ మేమి యనఁగా: "ఏది లేదో యది లేనే లేదు; దానియందు, ఉండునది యెప్పుడును కలుగ నేరదు." అని సాంఖ్యము యొక్కయు, వేదాన్తము యొక్కయు సిద్ధాన్తము. ఈసిద్ధాన్తానుసారముగ నిర్గుణమునుండి (అనఁగా: దేని యందు గుణము లేదో యాబ్రహ్మమునందుండి) సగుణములు (అనఁగా: దేనియందు గుణము లున్నవో అట్టిసృష్టియందలిపదార్థములు) ఉత్పన్నము లగుట శక్యము కానేరదు. కాని "సగుణ మెక్కడినుండి వచ్చినది? సగుణ మని చెప్పకపోవుదు మేని నేత్రముల కెదుట యెట్లు కాన్పించును? నిర్గుణమువలె సగుణము సత్యమే" యని చెప్పుదు మేని యింద్రియగోచరము లగుశబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము మొదలగు సకలగుణస్వరూపములు, నేఁడొకవిధముగను, రేపొకవిధముగను నెప్పుడును పరిణమించును. కావుననే నాశమునొందునదియు, వికారియు, నశాశ్వతము నగును. కావున సగుణసిద్ధికొఱకై నను (సర్వవ్యాపి యగుపరమేశుఁడు విభాజ్యుఁడని కల్పించి) నశ్వరుఁడుగ నున్నాఁడని చెప్పవలసి వచ్చును. మఱియు విభాజ్యముసైతము నశ్వర మగుటచే సృష్టినియమముయొక్క యల్లరిలో నెప్పుడును పరతత్త్వముగ సంచరించువానిని పరమేశ్వరుఁడని యెట్లు చెప్పవలయును? ఇంద్రియగోచరము లగుసకలసగుణపదార్థములు, పంచమహాభూతములయందుండి నిర్మితము లైనవి యని తెలిసికొనవలయును. వేదాన్తులవలెఁ గాని, యాధిభౌతికుల వలెఁగాని యీసర్వపదార్థములును, వ్యక్తముగాని, సగుణముగాని యగు మూలప్రకృతియందుండి నిర్మితములయిన వని యనుమానము నైనను జేయవలయు నని సారాంశము. ఏపక్షమును స్వీకరించిన, నశ్వరము లగుగుణము లెంతవఱకు నీమూలప్రకృతిని వదలిపోవో, యంతవఱకును, పంచమహాభూతములు, లేక, ప్రకృతిరూపమగు నీమూలపదార్థము జగత్తున నశింపనిదియై, స్వతంత్రముగను, లేక, యమృతమగుతత్త్వముగను నున్నదని యనుటకు వీలులే దనువిషయము నిర్వివాదముగనే యున్నది. కావున నెవరికి ప్రకృతివాద మిష్టమో వారు పరమేశ్వరుఁడు నిత్యుఁడు

స్వతంత్రుఁడు నమృతుఁడుగ నున్నాఁడని చెప్పుటను వదలవలయును. కాదేని, పంచమహాభూతములకంటె. లేక, ప్రకృతికంటె, సగుణమగు మూలప్రకృతికంటె పరముగా నున్నవిషయ మేమి యని శోధింపవలయును. ఇంతకన్న రెండవమార్గము లేదు. ఎండమావులలోని నీటిచే దప్పిపోవుటయు, నిసుకనుండి తైలముఁ దీయుటయు నెట్లు శక్యము కానేరదో, యటులే యేది బాగుగ నశ్వర మై యున్నదో దానియందుండి యెప్పుడైన నమృతత్వము నిష్పన్న మగుట యశక్య మగును. కావున నే యెంతసంపద కలిగినను, "అమృతత్వస్యతు నాశాఽస్తి విత్తేన" "సంపదచే నమృతత్వము లభించు నని యాశింప వలదు" (బృ. ౨.౪.౨) అని యాజ్ఞవల్క్యులు, మైత్రేయికి స్పష్టముగనే చెప్పిరి. అమృతత్వ మసత్య మందు మేని, రా జిచ్చిన యీనాము (బహుమానము) మనకు పిదప మనపుత్రపౌత్రాదులకు నాచంద్రార్కముగ ననుభవింపఁదగినదిగ నుండవలయు నని మనుజుఁడు గోరుచుండును. లేక చిరకాలస్థాయి యగు (అనఁగా: శాశ్వత మగు) కీర్తి లభించునవకాశము కలిగె నేని మనజీవితముపోయిననుసరియే లక్ష్యము చేయనట్లు కాన్పించుచున్నది. ఋగ్వేదమువంటి యత్యంత ప్రాచీనగ్రంథములో "ఓయింద్రా! నీవునాకు 'అక్షిత శ్రవము', అనఁగా: అక్షయ్య మగుకీర్తిని, లేక, ధనమును నిమ్ము." (ఋ. ౧.౯.౭) అనియు, "ఓసోమా! నీవు నన్ను వైవస్వత (యమ) లోకమున నమృతునిగాఁ జేయుము." (ఋ. ౯.౧౧౩. ౮) అనియు, పూర్వఋషులు ప్రార్థించుచున్నారు. మఱియు నర్వాచీనకాలమునందు నీదృష్టినే స్వీకరించుటచే "శీఘ్రముగ ననుభవములోనికి వచ్చినసుఖమును మఱవక ఇప్పు డున్నదియు, ఇఁక ముందు పుట్టఁబోవునదియు నగు మానవజాతికి చిరకాల ముందుసుఖమును గలుగఁజేయుటయనునదియే యీజగత్తునందు మనుష్యమాత్రునకు నీతిసిద్ధ మగుపరమకర్తవ్యముగ నున్న"దని స్పెన్సరు, కాంటువంటిముఖ్యు లగునాధిభౌతికపండితులు సెప్పుచున్నారు. తన శక్తి (జీవితమునకు) దూరమునం దున్న నిరంతరకల్యాణము (అనఁగా: అమృతత్వము) ఎందుండి వచ్చినది? అది స్వాభావిక మని నుడివినచో, ఈవినాశులగు రెండువస్తువులకంటెను, పరమున నొకయమృతవస్తు వున్నదని చెప్పవలసి వచ్చును. మఱియు నీయమృతవస్తువులే దని చెప్పినయెడల మనకు ప్రత్యక్షముగ నున్నమనోవృత్తియొక్క యనుభవమును మఱియొకవిధమున సమర్థించుటకు సాధ్యము కానేరదు. ఇట్టి యనుపపత్తి మనస్సున నిడుకొని యీప్రశ్న యేనాఁటికిని సమాధానముచెప్పఁదగినదికానేరదు. కావున దానిని విచారింపక, దృశ్యసృష్టియం దున్న పదార్థముల యొక్క గుణధర్మములకంటె మనస్సును పరువిడనీయకూడదని యనేకు లాధిభౌతిక

పండితు లుపదేశముఁ జేయుచున్నారు. ఉపదేశము సులభముగఁ గాన్పించును; కాని మనుజులమనస్సునందు,తత్త్వజ్ఞానము కావలయునని స్వాభావికముగఁ గలుగు కోరిక నెవరు మానుపఁ గలరు? మఱియు నియధిక మగు జిజ్ఞాస (ఎఱుంగవలయు ననుకోరిక) నొకపరి యుదయించినచో విజ్ఞాన మింతయు వృద్ధి యగును?మనుజుఁ డీభూమియం దవతరించినది మొదలు సర్వదృశ్యవస్తువులకు నశ్వరసృష్టికిని మూలభూతము నమృతము నగుతత్త్వ మేది యనియు, అది నా కెటుల ప్రాప్త మగు ననియు విచారము నెప్పుడును చేయుచునే యున్నాఁడు. అధిభౌతికశాస్త్ర మెంత వృద్ధిఁ బొందినను, అమృతత్వముయొక్క జ్ఞానముకొఱకైన యీస్వాభావిక ప్రవృత్తి సదామనుష్యునకు తప్పక కానేరదు. మనుజుఁ డీయధిభౌతికజ్ఞానము నంతయైనను వృద్ధిఁ బొందనిమ్ము; ఈసకలాధిభౌతికసృష్టివిజ్ఞానములను నొకవైపునకు నెట్టి, తత్త్వజ్ఞానము మనుజునియెదుట సదా పరువిడుచుండక మానదు. రెండువేలవత్సరంబులకు మును పీస్థితియే యుండెను. మఱియు నిప్పుడు పాశ్చాత్త్యులదేశము నందుసైత మావిధముగనే కాన్పించుచున్నది. వేయేల?మనుష్యబుద్ధియందు కాంక్ష తగ్గినదినమునందే "స వై ముక్తోఽథవా పశుః" "వాఁడే ముక్తుఁ డగును. కాని యెడల పశువగు"నని చెప్పవలసి వచ్చును.

కానిమ్ము, దిక్కులయొక్కయు కాలముయొక్కయు నియమము లేనిదియు, అనవచ్ఛిన్నము, అమృతము, అనాది, స్వతంత్రము, ఏకవిధము, స్వతంత్రము, నిరంతరము, సర్వవ్యాపకము, నిర్గుణము నగుతత్త్వముయొక్క అస్తిత్వవిషయ మైనను, లేక, యానిర్గుణతత్త్వమునుండి సగుణసృష్టి యెట్లువచ్చె ననువిషయమునుగుఱించి యైనను మనప్రాచీనము లగునుపనిషద్గ్రంథములలో నుండునుపపాదనకంటె నధికముగను సయుక్తికముగను నితరదేశములలో నుండుతత్త్వజ్ఞానులు నేఁటివఱకును శోధించియు నిర్ణయింప లేదు. అర్వాచీనుఁ డగు కాంటు తత్త్వజ్ఞుఁడు బాహ్యసృష్టియొక్క నానాత్వము నేకత్వముగ నెట్లెఱుంగవలయు నని సూక్ష్మముగ విచారించి యీయుపపత్తినె యర్వాచీనశాస్త్రరీతిగ నధిక స్పష్టముగ వ్రాసినాఁడు. కాంటుకంటె, 'హేకెల్' ఎక్కువలోతుగ విచారించి నను వీనిసిద్ధాన్తముసైతము వేదాన్తమునకంటె మించలేదు. 'సోఫెన్‌హాయర్' అను వానివిషయమును ఇటులే యున్నది.అతఁడు, లాటిన్ భాషలో తర్జుమా చేయఁబడినయుపనిషత్తులను జదువుకొనినపిదప, "జగత్తులో నున్నవాఙ్మయమునం దీ యుత్కృష్టమగు గ్రంథమునుండి, మనగ్రంథములలోనికి కొంతవిచారము తీసి

కానఁబడిన" దని తానె చెప్పినాఁడు; కాని యీగూఢమగువిచారమును దానికి సాధకబాధకము లగుప్రమాణములును, వేదాన్త మందలిసిద్ధాన్తములును, కాంటు మొదలగుపాశ్చాత్యతత్త్వజ్ఞానులసిద్ధాన్తమునకును దీనికిని నెంతసాదృశ్యము కలదో యెంతవైషమ్యముగలదో యదియును, లేక, యుపనిషత్తులు, వేదాన్తసూత్రములు మొదలగుప్రాచీనగ్రంథములందున్న వేదాన్తమునకును, తదుత్తరకాలికము లగు వేదాన్తమునకును స్థూలసూక్ష్మము లగుభేదము లేవియనునదియు, మొదలగువిషయముల నీచిన్న గ్రంథమున సవిస్తరముగ నిరూపించుట శక్యము కానేరదు. కావున గీతలయం దున్నయధ్యాత్మసిద్ధాన్తములయొక్క సత్యతను, యుక్తిని, మహత్త్వమును తెలియఁజేయుట కావశ్యకము లగుభాగములనె ముఖ్యముగ నుపనిషత్తులయొక్కయు, వేదాన్తసూత్రములయొక్కయు, శాంకరభాష్యముయొక్కయు నాధారమున నిచ్చో నేను దిగ్దర్శనన్యాయముననే నిరూపింతును. ప్రకృతి-పురుషు లనుసాంఖ్యోక్తమగుద్వైతముకంటె పరముగ నేమియున్నదని నిర్ణయించుటకై, సృష్టిని చూచువాఁడును (ద్రష్ట), దృశ్యమగుసృష్టియు ననునీద్వైతభేదము నందే నిలచియుండక, మొదట సృష్టిజ్ఞానముయొక్క స్వరూప మేమి? అది దేనిచే నేవిధముగఁ గలుగు ననునీవిషయములను సూక్ష్మముగ విచారింపవలసివచ్చును. బాహ్యసృష్టి యందలిపదార్థములు మనుష్యుల నేత్రముల కెటులు గాన్పించునో యటులే పశువులకుసైతము కాన్పించును; కాని, నేత్రములు నాసిక మొదలగు జ్ఞానేంద్రియములచే మనస్సున సమకూరుసంస్కారముల నొక్కటిగఁ జేయుశక్తి మనుజునియందు విశేషముగ నుండుటచే, మనుజునకు బాహ్యసృష్టియందున్న యన్ని పదార్థములయొక్క జ్ఞానమును గలుగును. అదియే పశువులకంటె మనుజునియందుండువిశేషమే. ఈవిశేషము ఫలము గాఁగలయేకీకరణశక్తి మనోబుద్ధులకంటె పరమగు నాత్మకుసంబంధించినదే యని పూర్వము క్షేత్రక్షేత్రజ్ఞవిచారములోఁ జెప్పఁబడినది. కేవల మొకపదార్థముయొక్క కార్యకారణభావమే కాక, సృష్టినియమము లనఁబడు నానాపదార్థములయొక్క కార్యకారణభావము మొదలగు అన్ని సంబంధములజ్ఞానముసైతము నాత్మసంబంధమైనదియే. కారణ మేమన: ఆయా పదార్థములు కంటికి కాన్పించినను, వానియందలి కార్యకారణభావాదిసంబంధము ప్రత్యక్షగోచరము కానేరదు. మఱియేమన: ద్రష్ట (చూచువాఁడు) తన మానసిక వ్యాపారముచే వానిని నిశ్చయించుచున్నాఁడు. ఉదాహరణము:—ఏదైన నొక పదార్థము మననేత్రములకుఁ గాన్పించెనేని, యాపదార్థముయొక్క రూపమును, గతిని వీక్షించి యది యొకసేనలో నున్నసిపాయి (కాలిబంటు) యని ముందుగ మనము

నిశ్చయింతుము. మఱియు నాసంస్కారము మనంబున స్థిరంబుగ నుండును. దీనికి పిదప మఱియొకపదార్థము కంటికిఁగాన్పించెనేని మరల నామానసిక క్రియ యా రంభమగుటచే నాపదార్థము మఱియొకనిపాయి యని మరల నిశ్చయింతుము.ఇటు లొకదానివెంబడి ఒకటి వేర్వేఱగులక్షణములతో వేర్వేఱుకాలములయందు మన స్సునకుఁ గలిగినయనేకసంస్కారములను స్మరణశక్తిచే జ్ఞప్తికిఁ దెచ్చుకొని వాని నన్నింటి నొక్కటిగఁ జేసినపిదప పురోభాగమునందుండి సైన్యము నడచిపోవు చున్నదని యెఱుంగుట యీవేర్వేఱు సంస్కారములచేఁ గలిగినయేకత్వజ్ఞానము నకు ఫలమగును. ఈసైన్యముయొక్క వెంబడి వచ్చుపదార్థమును దానిరూపమును బట్టి 'రాజు' అని నిశ్చయించినపిదప, సైన్యమను వెనుకటిసంస్కారములో నీ నవీనసంస్కారము గలియుటచే నీరాజుయొక్క సైన్యము పోవుచున్నదని మనము చెప్పుచున్నాము. ఇందువలన సృష్టిజ్ఞానము (అనఁగా: ఇంద్రియములకుఁ బ్రత్యక్ష ముగఁ గాన్పించునది) కేవలజడపదార్థము గానందున, నింద్రియములద్వారా మన స్సునఁ గలుగు ననేకసంస్కారములయొక్క యేయేకీకరణమును ద్రష్టయగు నాత్మ సేయుచున్నదో, దానికి జ్ఞానమనునది ఫలముగనున్నదని చెప్పుట న్యాయ్యమయియు న్నది. మఱియు నీకారణముననే భగవద్గీతలయందును "అవిభక్తం విభక్తేషు"— ఏది విభక్తముగ నున్నదో (వేర్వేఱుగనున్నదో) దానియందలి యవిభక్తత్వము లేక, ఏకత్వము దేని మూలమునఁ దెలియునో యదియే సత్యమగుజ్ఞానమని *జ్ఞాన లక్షణము సెప్పఁబడినది (గీ. ౧౮.౨౦). కాని యింద్రియములవలన మనస్సునందు మొదటఁ గలుగుసంస్కారమునకుఁ గారణమేమి యని తిరుగ సూక్ష్మవిచారము చేసితిమేని, కన్ను, చెవి, ముక్కు మొదలగునింద్రియములమూలమున ప్రతిపదా ర్థముయొక్క రూపము, శబ్దము, గంధము మొదలగు గుణములు మనకుఁ దెలిసినచో బాహ్యగుణములు గలద్రవ్యముయొక్క యంతరంగస్వరూపము మనయింద్రియ ములకు గోచరము కానేరదు. తడిమట్టినుండి ఘట ముత్పన్న మయినట్లు, మనము చూచుచున్నను తడిమట్టి యని చెప్పఁబడుపదార్థముయొక్క మూలమగుతాత్త్విక స్వరూప మెద్దియో మనకుఁ దెలియదు. జిగురు,తడియుట, మురికిరంగు,లేక,వట్రువ యాకారము (రూపము), మొదలగుగుణము లింద్రియములవలన మనస్సునకు వేర్వే

---

* Cf. "Knowledge is first produced by the synthesis of what is manifold." Kant's *Critique of Pure Reason*, p. 64, Maxmuller's translation 2nd. Edition.

ఱుగఁ దెలిసినపిదప నాసకలసంస్కారములను 'చూచు' నాత్మ యేకీకరణముఁ జేసి "ఇది తడిమన్ను"అని చెప్పుచున్నాఁడు. మన్ని ద్రవ్యముయొక్క గుణములు మనస్సునకుఁ దెలిసినపిదప వాని నేకీకరించి ద్రష్ట (చూచువాఁడు) దానిని ఘట మని చెప్పుచున్నాఁడు. ఏద్రవ్యముయొక్క తాత్త్వికస్వరూపము మాఱినదని చెప్పుట కేమియు కారణము లేకపోవుటచే, ఎఱ్ఱన, లోతు నగు నాకృతియు, గట్టిగవినఁబడుధ్వనియు, ఎండుట మొదలగుగుణములు మనస్సునకుఁ దెలిసినపిదప వాని నేకీకరించి ద్రష్ట (చూచువాఁడు) దానిని ఘట మని చెప్పును. ఈమార్పంతయు రూపమునందే యుండుటచే మనస్సునందుఁ బుట్టినయీగుణములయొక్క సంస్కారములను ద్రష్ట యేకీకరణముం జేసెనేని,యొక్క మూలద్రవ్యమునకే యనేక నామములు ప్రాపించునని సారాంశము. ఈయన్నింటికంటె సులభమగునుదాహరణ మేమి యని యందుమేని సముద్రము తరంగములుగను, సువర్ణ మలంకారములుగ నుండుటయే. కారణ మేమియన: రంగు, కాఠిన్యము, ద్రవత్వము, బరువు, తేలిక మొదలగునవి యొకవిధముగనే యుండును. రూపము, (ఆకారము) నామ మనునవియే యిచ్చో భేదమును బొందుచుండును. ఆహేతువుచేతనే యీసులభ మగుదృష్టాంతము వేదాన్తమునం దెప్పుడును వచ్చుచుండును. సువర్ణ మొక్కటియే యైనను, దానియొక్క యాకారములో నాయాసమయములందుఁ బుట్టుభేద మింద్రియముల మూలమున గ్రహించి సంస్కారముల నొక్కటిగఁ జేర్చి (ద్రష్ట) చూచువాఁడు తత్త్వము నెఱుంగుదృష్టిచే యొక్కటియే యగుమూలద్రవ్యమున కొకపరి కడియమని, మఱియొకపరి యుంగర మని, వేఱొకపరి కుండలమని, మొదలగు పేర్లను నామములుపెట్టును. అయిన నాయాకాలములయందు మాఱుచున్న పదార్థముల ఆకృతులును, నామములును నుపనిషత్తులలో నామరూపములని చెప్పుదురు గావనితరములగు నన్ని గుణములును నీనామరూపములలోనే చేరుచున్నవి.(ఛాం.౬. ౩.మఱియు ౪;బృ.౧.౪. ౭) కారణమేమి యన: ఏగుణమును విచారించినను దానికి కొన్నియైనను నామరూపము లుండకతప్పవు. ఈనామరూపములు ప్రతిక్షణమునందు మాఱునవియైనను వానికి మూలమైనదియు, నీనామరూపములకు వేఱగునదియును, నెప్పుడును మాఱని యొకద్రవ్య ముండును. ఉదకముపై ననేకవిధములగు తరంగములు వచ్చునటులె యొకమూలద్రవ్యముపై ననేకనామరూపము లను తరంగములు వెలువడునని రూఢిగఁ జెప్పనగును. మనయింద్రియములు నామరూపములకంటె వేఱగు నేవిషయమునైన నెఱుంగఁజాలవు. కావున నామరూపముల

కాధార మైనదియు, ఈ నామరూపములకంటె వేఱగునదియు నగుమూలమం దున్న ద్రవ్య మింద్రియగోచరము కానిమాట నిజమే; కా. సర్వజగత్తునకు నాధారభూత మగునితత్త్వ మవ్యక్త (అనఁగా: ఇంద్రియములకు తెలిసికొన శక్యము కానిది) మైనను నది 'సత్' (అనఁగా: సత్యముగ, సర్వకాలములందును, ఈ నామరూపము లందును, వీనిమూలమందును నుండునదియే) కాని, ఎప్పుడు నుండక పోవునది కానేర దని మనము నిశ్చయముగ నూహింపవచ్చును. కారణమేమియన: ఇంద్రియగోచరములగు నామరూపములుదక్క మూలమునం దేమియును లేదని చెప్పితిమేని, కంటెయు, కడియము నను పదార్థములు వేర్వేఱుగ నున్నను అవి యొకసువర్ణము చేతనే నిర్మింపఁబడినవని మనకుఁ గలుగుజ్ఞానమునకు నేమియు నాధార ముండ నేరదు. 'కంటెయున్నది, కడియమున్నది' యని మాత్రమే చెప్పఁగలము కాని, కంటె బంగారుకంటె యని చెప్పుటకు వీలులేదు. కావున కంటె సువర్ణ సంబంధ మయినది. ఈహారము స్వర్ణసంబంధముగ నున్న దనువాక్యములందు 'ఉన్నది' అని శబ్దముంబట్టియే బంగారమునకును, నామరూపాత్మక మగుకంటెకును, లేక, హారమునకును సంబంధము కలిగించుబంగారము, కుందేటికొమ్మువలె యభావరూప ము కానేరదు. కావున, సర్వాభరణములకు నాధారభూతము లగుద్రవ్యాంశములచేతనే 'బంగార' మనుశబ్దమునుండి బోధ యగుచున్నదని యీ న్యాయము వలన ప్రాప్త మగును. ఈ న్యాయమునే సృష్టియందుండు సర్వపదార్థములకు సంబంధింపఁ జేసితిమేని "ఱాయి, ముత్యము, రూప్యము, లోహము, కట్టెలు మొద లగుమనదృష్టికి కాన్పించుచున్న పదార్థములన్నియు నేదేని యొకనిత్యద్రవ్యముపై వేర్వేఱగు నామరూపము లనుపైపూఁతతోఁ బుట్టుచున్నవి. పూఁత మొదలగు నిఖిలభేదములు నామరూపాత్మకములుగనే యున్నవి; కాని మూలద్రవ్యసంబంధ ములయినవి కానేరవు. నానాప్రకారము లగు నామరూపములుగల మూలపదార్థము నందు నొకవిధమగుద్రవ్యమే యెప్పుడు నుండు" నని సిద్ధాన్త మగును. సర్వపదార్థములందు నిట్లు నిత్యరూపముగ నెప్పుడునుండుటనే సంస్కృతమునందు 'సత్తా సామాన్య' మని చెప్పుచున్నారు.

మనవేదాన్తశాస్త్రమునందున్న పూర్వోక్తసిద్ధాన్తములె 'కాంటు' మొదలగు నర్వాచీనులగు పాశ్చాత్యతత్త్వజ్ఞానులచే సైత మంగీకరింపఁబడినవి. మఱియు నామ రూపాత్మకమగు జగత్తునకు మొట్టమొదట నుండెడిపదార్థ మేదియైనను, నామ రూపములకంటె భిన్నము, నదృశ్యమునగుద్రవ్యమునకే వస్తుత త్త్వమనియు, నేత్రా

దీంద్రియములకు గోచరమగు నామరూపములకు పైఁ గాన్పించుదానికి దృశ్య మనియు వారి గ్రంథములలోఁ బేరు పెట్టఁబడినది.* వేదాన్తశాస్త్రమునం దెల్లప్పుడును మార్పు నొందెడు నామరూపాత్మకమగుదృశ్యమును 'మిథ్య', లేక, 'నాశవంత' మనియు, మూలద్రవ్యమును 'సత్యము', లేక, 'అమృతము' అనియు చెప్పుట యాచారమై యున్నది. సామాన్యజనులు 'చక్షుర్వై సత్యం', అనఁగా: 'కంటికిఁ గాన్పించు నదియే సత్యము' అని సత్యశబ్దమునకు వ్యాఖ్యానముఁ జేయుచుందురు. మఱియు వ్యవహారముఁ జూచితిమేని లక్షరూప్యములు మనకు లభించినటుల కలఁ గనుటయు, లక్షరూప్యము లని వినుటయు, లక్షరూప్యములు ప్రత్యక్షముగ లభించుటయు ననువానిలో నెక్కువగ నెచ్చుతగ్గు లున్నవని యెవరికిని చెప్ప నక్కఱలేదు. కర్ణాకర్ణికగ నొకకథను వినుటయు దానిని ప్రత్యక్షముగఁ గంటితోఁ జూచుటయు సంభవించినపుడు, చెవియు, కన్నును వీనిరెంటిలో దేనియం దధికశ్రద్ధ వహింపవలయునో చెప్పుటకై బృహదారణ్యకోపనిషత్తులో 'చక్షుర్వై సత్యం' అను వాక్యము చెప్పఁబడినది (బృ. ౫.౧౪.౪); కాని, 'రూప్య' మనుపదార్థము, 'రూప్య' మనుదృశ్యమైనపేరుచేతను, రూపముచేతను (అనఁగా: వర్తులాకారముచేతను) సత్యమగునా? కానేరదా? యని శాస్త్రమునందు నిర్ణయింపవలసినచో సత్యశబ్దముయొక్క యీసాపేక్ష మగువ్యాఖ్యాన మేమి యుపయోగించును? వ్యవహారమునందును మన మిటులే చూచుచున్నాము. ఏసమయమందయినను పరస్పరసంబంధము లేక యొకప్పు డొకమాటయు, మఱియొకప్పు డింకొకమాటయు నాడువాఁడబద్ధమాడువాఁ డని లోకు లందురు. రూప్య మనునామరూపములకు (లోపల నున్నద్రవ్యము మాత్రము కానేరదు) ఈన్యాయము సంబంధించును గాన వానిని సత్యమని యైనను, లేక, మిథ్య యనియైనను ఏల నుడువరాదు? ఇటులనుటకు కారణ మేమి యన: కంటికి నేఁడు కాన్పించెడి రూప్యముయొక్క 'రూప్య'మను నామరూపములను తీసివైచి, దానిస్థానమున 'గొలుసు', లేక, 'గిన్నె' యని నామరూపములు,

---

* కాంటుయొక్క *Critique of Pure Reason* అను గ్రంథమున నీ విచారము చేయఁబడినది. నామరూపాత్మకమగుజగత్తునకు మూలమగుద్రవ్యమునకు 'డింగ్ అన్ ఝిశ్' (Dirg an Sich = Thing in itself) అని యతఁడు పేరిడెను. దీనికే వస్తుతత్త్వ మని నేనుభాషాన్తరీకరించితిని. నామరూపములను పైకి కాన్పించుదృశ్యమునకు 'ఎరశాయనుంగ్' (Erscheinung — appearance) అని కాంటు నామమిడెను. వస్తుతత్త్వ మజ్ఞేయ మని కాంటు చెప్పుచున్నాఁడు.

లేపుపెట్టుటకు వీలున్నది. అనఁగా: నామరూపములయం దెప్పుడును భేద ముండు ననియు, లేక, ఐక్య ముండ దనియు మనకన్నులకుఁ గాన్పించుచునే యున్నది. ఇంతి యకాక మననేత్రములకుఁ గాన్పించునది తప్ప మఱియొకపదార్థము సత్యమైనది లేదని వచించితిమేని, యేకీకరణముయొక్క యేమానసిక క్రియయందు సృష్టిజ్ఞానము గలుగుచున్నదో యాక్రియయును నేత్రములకు గోచరింపనిదియే కావున నది అసత్యమని చెప్పవలసివచ్చును. దానినుండి మనకుఁ గలుగు జ్ఞానమంతయుఁగూడ నసత్య మని చెప్పవలసివచ్చును. దీనినైనను, లేక, యిటువంటి యితరాభ్యంతరముల నైనను గనిపెట్టి 'నేత్రములకు గోచరించునదియే సత్య'మనెడు లౌకికమును. సాపే క్షము నగు సత్యలక్షణమును నిజ మనక, యేది యవినాశియో (అనఁగా: ఇతరవిష యము నశించినను ఏది యెప్పుడును నశించునది కాకుండునో) యదియే సత్యమని సత్యశబ్దమునకు సర్వోపనిషత్తులయందును వ్యాఖ్యానము చేయఁబడినది. మఱియు నందుమూలముననే మహాభారతమునందును—

"సత్యం నామావ్యయం నిత్యం అవికారి తథైవ చ" *

(మ. భా. శాం. ౧౬౨. ౧౦)

"ఏది యవ్యయమును (అనఁగా: ఎప్పుడును నాశమునొందనిది) నిత్యమును (అనఁగా: ఎప్పుడును స్థిరముగనుండునది), మఱియు నవికారియు (అనఁగా: దేని యొక్క స్వరూప మెప్పుడును మాఱనిదియో) నగునో యదియే సత్యము."—అని సత్యలక్షణము చెప్పఁబడినది. ఇప్పు డొకమాటను, క్షణములో మఱియొకమాటను చెప్పువానిని వ్యవహారములో నన్ృతమాడువాఁ డనుటకు నిదియే కారణముగ నున్నది. సత్యమునకు నీనిరపేక్షమగులక్షణము స్వీకరింపఁబడె నేని, నేత్రములకుఁ గాన్పించినను, క్షణక్షణమును మాఱిపోవునామరూపము లసత్యములనియు, వానిచే నాచ్ఛాదితమును, వానికి మూలకారణమును, ఎల్లప్పు డొకతీరుననే యుండు నమృత మగువస్తుతత్త్వ మనునదియే—కంటికిఁ గాన్పింపకపోయినను—నిజమగుసత్యముగ నున్నదనియు, చెప్పవలసివచ్చును. భగవద్గీతలయందు—"యస్స సర్వేషు భూతేషు

---

* 'గ్రీన్' అను నతఁడు real (సత్తు, లేక, సత్యము) అను దానిని "Whatever anything is really, it is unalterably" అని వ్యాఖ్యానము చేసియున్నాఁడు. *(Prolegomena to Ethics, § 25)* గ్రీను యొక్క యీ వ్యాఖ్యయు, మహాభారతమునందలి యీవ్యాఖ్యయు తత్త్వమున కొక్కరీతి గనే యున్నవి.

నశ్యత్సు న వినశ్యతి" "సర్వపదార్థములును (అనఁగా: సర్వపదార్థములయొక్క నామరూపాత్మక మగుశరీరమును) నాశము నొందినను నేపదార్థము లేకపోవునది కాదో యదియే యక్షర మగు బ్రహ్మమగును." (గీ.౮.౨౦; ౧౩.౨౭) అని చెప్పఁబడినపరబ్రహ్మలక్షణమును నిటువంటిదియే. మహాభారతమునందు నారాయణీయ, లేక, భాగవత ధర్మముల నిరూపణయందును నీశ్లోకము "య స్స సర్వేషు భూతేషు" అను దానికి మాఱుగ, "భూతగ్రామశరీరేషు" అనుపాఠభేదముతో చెప్పఁబడినది (మ. భా. శాం. ౩౩౯.౨౩). అటులే గీతలలోని రెండవయధ్యాయము లో నున్న పదునాఱవ పదునేడవశ్లోకములకు నిదియె తాత్పర్యము. వేదాన్తము నందు అలంకారము 'మిథ్య' మఱియు సువర్ణము 'సత్య' మని చెప్పినప్పుడు, అలంకార ముపయోగము లేనిదని కాని, బొత్తిగ నసత్యమని కాని (అనఁగా: నేత్రములకు గాన్పించునది కాదని కాని) లేక, మట్టికి పూఁత వేయఁబడినదని కాని, లేక, మొదటినుండియు నస్తిత్వము లేనిదని కాని యర్థముచేయరాదు. మిథ్యాశబ్ద మిచ్చో పదార్థము యొక్క రంగు, రూపము మొదలగుగుణములను, ఆకృతిని (అనఁగా: దానిపై దృశ్యమగురూపమును) ఉద్దేశించి యోజింపఁబడినది కాని, లోనుండుమూలమగు ద్రవ్యము నుద్దేశించి ప్రయోగింపఁబడినది కానేరదు. కారణ మేమియన: తాత్త్విక ద్రవ్యము తప్పక సత్యముగనే యున్నదనుసంగతి గుర్తుంచు కొనవలయును. వేదాన్తులమతమున ప్రతిపదార్థముయొక్క నామరూపాత్మకమగు ముసుఁగులో నాదియం దేతత్త్వ మున్నదో విచారింపవలసియుండును; మఱియు తత్త్వజ్ఞానమునకు నదియే సత్యమగువిషయము. ఒకానొకనగను జేయించుకొనుటకు మనము విశేషము కూలి యిచ్చినను నాపత్కాలమునం దాయాభరణమును వర్త కులకు విక్రయింపవలసివచ్చినప్పు డాయాభరణమును 'బంగారుఖరీదునకు మాత్రమె తీసుకొందుము కాని దాని కైన కూలి నీయ' మని వర్తకులు మనకు నిశ్చయముగ చెప్పుటను లోకమున మన మనేకపర్యాయములు వినుచున్నాము. వేదాన్తులపరి భాషతో నీవిచారముఁ దెలుపవలసిన, వర్తకున కాభరణము మిథ్య యనియు, దాని యందలిబంగారము మాత్రమే సత్య మనియు చెప్పవలసివచ్చును. క్రొత్తయింటి నమ్ముచు నుందు మేని, యీరీతిగనె యాగృహముయొక్క రూపమును, దానిమంచి రచనను, నిర్మించుటకునైన సొమ్ము (కూలి) నంతను విచారింపక యింటికిఁ బట్టిన యిటికెలు సున్నము మొదలగుపదార్థములయొక్కయు, కట్టుసామానులయొక్కయు ఖరీదును కట్టి యింటి నమ్ము మని కొనువాఁడు చెప్పును. నామరూపాత్మకమగు జగత్తు మిథ్య, బ్రహ్మ సత్యము నని వేదాన్తులు చెప్పుటకు నర్థమిదియే యని చదువరు లెఱుంగ

వలయును. దృశ్యజగము 'మిథ్య' యనఁగా: జగత్తు కంటికి నగపడదని యర్థము చేయరాదు; కాని యొక ద్రవ్యముయొక్క యేనామరూపములనుండి పుట్టినజగత్తు నందు, ఏకములగు స్థలకృతములు గాని కాలకృతములు గాని యగుదృశ్యములు నశ్వరములుగ నున్నవో యవి మిథ్య యగుటచే, సర్వదృశ్యములయొక్క నామ రూపాత్మక మగుముసుఁగుక్రింద నెప్పుడు నుండునదియు, అవినాశియు, అవికా ర్యము నగుద్రవ్య మనునదియె నిత్యమును, సత్యము నని కానియథార్థ మగునర్థము. వర్తకునకు కడియము, కుండలము, హారము మొదలగునాభరణములు మిథ్యయనియు, వానియందున్న బంగారముమాత్రమే సత్య మనియు తోఁచును. కాని సృష్టికిఁగర్త యను స్వర్ణకారుఁడు, తనకార్యాలయములో నొక ద్రవ్యమునకే వేర్వేఱునామ రూపములను గల్పించి, దానితోనే, సువర్ణము, రాయి, కలప, జలము, గాలి మొదలగునిఖిలాలంకారములను జేయుచున్నాఁడు. కావున వేదాన్తి, వర్తకుని కంటె నింకను లోతుగ వెళ్లి బంగారము, వెండి, రాయి మొదలగునామరూప ముల నలంకారములవలెనే మిథ్య యని తలఁచుటచే నిఖిలపదార్థములమూలమం దున్న ద్రవ్యమె, 'అనఁగా: 'వస్తుతత్త్వ'మనునదియె సత్య మని (అవికారి యైనసత్య మని) సిద్ధాన్తమును జేయుచున్నాఁడు. ఈవస్తుతత్త్వమునకు నామరూపాదికమగు నేగుణమును లేకుండుటచే నది యింద్రియగోచర మగుట కెప్పుడును శక్యము కానే రదు; కాని నేత్రములకుఁ గాన్పింపకపోయినను, ముక్కుచే వాసనఁజూచి కనుఁ గొనుటకు వీలుకాకపోయినను, చేతులచే స్పృశింపఁబడకపోయినను, అవ్యక్తరూప ముచే నది యుండియే తీరవలయునని నిశ్చితమైనయనుమానమును జేయుటయే కాక, యెప్పుడును మాఱునది యనియు, జగత్తులోనుండు వస్తువులకన్నిటికి నిదియె సత్య మగువస్తుతత్త్వముగ నున్నదనియు, నిశ్చయము చేయవలసివచ్చును. దీనినె జగత్తున మూలభూతమగు సత్య మందురు; కాని సత్యమిథ్యాశబ్దములకు వేదాన్తశాస్త్రము నందున్న యీపారిభాషికార్థము నెఱుంగ లేక—లేక, సత్యశబ్దమునకు మనకిష్టమగు నర్థముండునా యుండదా యని విచారింపక—"మన నేత్రములకు ప్రత్యక్షముగఁ గాన్పించుచుండు జగత్తు నిజము వేదాన్తి మిథ్యయనిచెప్పుచున్నాఁడు. ఏమి చేయు దుము?" అని కొన్ని ప్రతిబంధములను జూపి పరకీయులును స్వకీయులు నగుకొందఱు పండితమ్మన్యు లద్వైతవేదాంతము నాక్షేపించుచున్నారు; కాని యొకస్కుఁడు చెప్పినట్టుల యంధునకు స్తంభము గాన్పింపకపోవుట స్తంభముయొక్క దోషము కానేరదు. నిత్యము మాఱునవి యగు (అనఁగా: నశ్వరమగు) నామరూపములు

సత్యములు కావు గాన నెవరికి సత్యముగ, అనఁగా: నిత్యముగ నుండెడితత్త్వమును జూడవలయు నని యున్నదో వారినామరూపములకంటె పరమును విచారింపవలె నని, ఛాందోగ్య (౬. ౧; ౭.౧), బృహదారణ్యక (౧. ౬. ౩), ముండక (౩. ౨. ౮), ప్రశ్నములు (౬. ౫) మొదలగు నుపనిషత్తులయం దనేకపర్యాయములు చెప్పఁబడియున్నది. ఈనామరూపములె కఠ (౨. ౫), ముండ (౧. ౨. ౯) కాద్యుపనిషత్తులలో 'అవిద్య'యనియు, తుదకు శ్వేతాశ్వతరోపనిషత్తులలో 'మాయ' (శ్వే. ౪.౧౦) అనియు చెప్పఁబడినవి; భగవద్గీతలయందును, 'మాయా' 'మోహ' 'అజ్ఞాన'శబ్దముల కాయర్థమే వివక్షితముగ నున్నది. జగత్తుయొక్క యారంభము సమయమున ఏపదార్థమంతయు నామరూపములు లేని దనియు (అనగా: నిర్గుణము నవ్యక్తము ననియు), పిదప దానికె నామరూపములు గలిగినవి కావున నదియే వ్యక్తముగను సగుణముగ నున్నదనియు బృహదారణ్యక ఛాందోగ్యములలోఁ జెప్పఁబడినవి. (బృ. ౧. ౪. ౭; ఛాం-౬. ౧. ౨-౩.) కావున వికారి, లేక, నశ్వరము లగునామరూపములకే 'మాయ' యని పేరుండుటచే, సగుణము, లేక, దృశ్యసృష్టి యనునది యొకమూలద్రవ్యముయొక్క (అనఁగా: ఈశ్వరునియొక్క) మాయకు సంబంధించిన క్రీడ, లేక, లీలగ నున్నదని చెప్పుదురు. ఇట్టిదృష్టిచేఁ జూచితిమేని సాంఖ్యుల ప్రకృతి యవ్యక్తమైనదైనను సత్త్వరజస్తమోగుణములు గలిగినది కావుననే నామరూపములుఁగల మాయయె యగును. అందుచే నీప్రకృతియందుండి పుట్టునదియు నెనిమిదవప్రకరణములోఁ జెప్పఁబడినదియు వ్యక్తము నగువిశ్వము యొక్కసృష్టి, లేక, గుకౌణము ననునవియు నామాయయొక్కసగుణరూపాత్మకములగు వికారములగుచున్నవి. కారణమేమి యనఁగా: ఎట్టిగుణమయినను ఇంద్రియములకు గోచరము కాక యుండదు. కావున నామరూపాత్మకముగనే యుండవలయును. అన్నియాధిభౌతికశాస్త్రములందు నిటులే మాయావిషయక మగుయుక్తికలవు. ఇతిహాసము, భూగోళశాస్త్రము, విద్యుచ్ఛాస్త్రము, రసాయనశాస్త్రము, పదార్థవిజ్ఞానశాస్త్రము, మొదలగు నేశాస్త్రమును విచారించినను వానియందలివిచారణలన్నియు నామరూపములవిచారణయే (అనఁగా: ఏపదార్థమున కైన నొకనామరూపములు పోయి మఱి వేఱగునామరూపము లెటుల కలిగినవనుదానిగుఱించియే) యైయున్నది. ఉదాహరణము:—దేనికి జలమని పేరున్నదో దానికి బాష్పమని పేరెప్పు డెట్లువచ్చును? లేక, యొకరాక్షసిబొగ్గురంగు గలనల్లనికణికనుండి, యెఱుపు, పసుపు, నలుపు మొదలగు ననేకవిధములగు రంగు (రూపు) లెట్లు గలుగును? ఈ

మొదలగు నామరూపములభేదముయొక్క విచారమె యీశాస్త్రములోఁ జేయఁబడినది. కావున, నామరూపములయందె పాతుకొనిపోయిన యీశాస్త్రములయొక్కయభ్యాసముచే నామరూపములపరముగ నుండుసత్యవస్తువుయొక్కబోధ కానేరదు. సత్యమగుబ్రహ్మస్వరూపమును శోధింపవలయుననువారు తమదృష్టి నీయాధిభౌతికములగు (అనగా: నామరూపాత్మకమగు) సన్నిశాస్త్రములకు పరముగఁ బ్రసరింపఁజేయవలయు నని స్పష్ట మగుచున్నది. మఱియు నీవిషయమే ఛాందోగ్యోపనిషత్తునందలి యేడవయధ్యాయముయొక్క ప్రారంభమునందున్న కథలో స్పష్టపఱుపఁబడినది. కథారంభమున, నారదఋషి సనత్కుమారునియొద్దకు స్కందుని యొద్దకుఁబోయి "నాకు నాత్మజ్ఞానముచెప్పు" మని యడిగెను; అప్పుడు సనత్కుమారుఁడు "నీవేమిచదివికొంటివో దానిని చెప్పినపిదప నేను చెప్పుచున్నా" ననెను. అందువకు నారదఋషి "నేను ఋగ్వేదము మొదలుగాఁగలనాల్గువేదములు, ఇతిహాసపురాణరూప మగునైదవవేదము, వ్యాకరణము, గణితము, తర్కశాస్త్రము, కాలశాస్త్రము, నీతిశాస్త్రము, వేదాంగములు, ధర్మశాస్త్రము, భూతవిద్య, క్షత్రవిద్య, నక్షత్రవిద్య, సర్పదేవజనవిద్య మొదలగునన్నింటిని జదివితి; కాని దానిచే నాత్మజ్ఞానము కలుఁగమిచే నేనిప్పుడు తమయొద్దకువచ్చితిని" అని చెప్పఁగా సనత్కుమారుడు నారదఋషితో "నీ వభ్యసించినవిద్యయంతయు నామరూపాత్మకమగుటచే సత్యమగు పరబ్రహ్మ మీనామబ్రహ్మముకంటె మిక్కిలి దూరముగ నున్నది" అనిచెప్పెను. పిదప క్రమక్రమముగ నది ఈనామరూపములకంటె (అనఁగా: సాంఖ్యుల యవ్యక్తప్రకృతికంటె) లేక, వాక్కు, ఆశ, సంకల్పము, మనస్సు, బుద్ధి (జ్ఞానము) ప్రాణము ననువానికంటెను పరముగ నున్నదని, క్రమక్రమముగ మెట్లెక్కించినటుల పరమాత్మస్వరూపమగు నమృతతత్త్వమును నారదున కుపదేశించెను.

మనుజులయొక్క యింద్రియములకు, నామరూపవ్యతిరిక్తమయినదానియొక్క ప్రత్యక్షజ్ఞానము లేక పోయినను, ఈయనిత్యమగు నామరూపము లనుముసుఁగులో, నేత్రములకు గోచరింపని (అనఁగా: అవ్యక్తమగు) దేదైనను నిత్యద్రవ్య ముండితీరవలయును. మఱియు తన్మూలముననే సర్వసృష్టియొక్క యేకత్వజ్ఞానమును కలుగునని పూర్వమునందలివివేచనకుఁ దాత్పర్యము. జ్ఞానమంతయు నాత్మకే కలుగును గావున నాత్మయనునతఁడు 'జ్ఞాత' (అనఁగా: తెలిసికొనువాఁడు). ఈజ్ఞాతకుఁ గలుగు జ్ఞానమంతయు నామరూపాత్మకమైనసృష్టిసంబంధమే కావున, నామరూపాత్మక

బాహ్యసృష్టియే జ్ఞానమై యున్నది (మ. భా. శాం. ౩౦౬. ౪౦). మఱియు నీనా
మరూపాత్మకసృష్టికి నారంభము నందున్నవస్తుతత్త్వమే జ్ఞేయమైయున్నది. ఈవర్గీ
కరణమునే స్వీకరించి భగవద్గీతలయందు "జ్ఞాతయనఁగా క్షేత్రజ్ఞుఁడగు నాత్మ; జ్ఞేయ
మనఁగా నింద్రియాతీతము నిత్యము నగుపరబ్రహ్మము" (గీ. ౧౩. ౧౨-౧౭) అనియు,
పిదప జ్ఞానమును త్రివిధముగ విభజించి భిన్నత్వము, లేక, నానాత్వముచేఁ
గలిగెడిసృష్టిజ్ఞానము రాజసమనియు, తుదకీనానాత్వముయొక్క యేకత్వముచేఁ
గలుగుజ్ఞానము సాత్త్వికమనియు చెప్పఁబడినది (గీ. ౧౮. ౨౦-౨౧). దీనిపై
జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయము నని త్రివిధముగ భేదములు కల్పించుట న్యాయ్యము
కానేరదు. మనకుఁ గలుగుజ్ఞానముకంటె నీజగత్తున వేఱొకటేమియున్నదో చెప్పు
టకు మనయొద్ద పూర్ణమగుసామగ్రి లేదు. అవు గుఱ్ఱము మొదలగుమనకుఁ గాన్పిం
చుబాహ్యవస్తువులన్నియు మనకుఁగలిగినజ్ఞానస్వరూపములే. మఱియు నీజ్ఞానము సత్య
మయినను నది దేనివలన నుత్పన్నమయినదో చెప్పుటకు జ్ఞానాతిరిక్తమగుమఱియొక
మార్గమే లేకపోవుటచే నీజ్ఞానముకన్న బాహ్యపదార్థ మనఁబడుస్వతంత్రవస్తు
వేమైన నున్నదా? ఈబాహ్యవస్తువుయొక్క ప్రారంభమున నేదైన మఱియొక
స్వతంత్రతత్త్వ మున్న దని చెప్పుటకు సాధ్యము కానేరదు. జ్ఞాత లేకపోయెనేని
జగ మందనే యుండదు. ఈవిధముగ విచారించితి మేని, జ్ఞాతృజ్ఞేయజ్ఞానములలో
జ్ఞేయ మనుమూఁడవవర్గ ముండదు గాన జ్ఞాతయు నతనికిఁ గలుగుజ్ఞానము నను రెండే
మిగులును. మఱియు నీయుక్తివాదమునే కొంచెము పైకి పోనిచ్చితి మేని జ్ఞాతయు
ద్రష్టయు ననువాఁడు నొకవిధ మగుజ్ఞానమే యగుటచేఁ గడపటిజ్ఞానముతప్ప మఱి
యొకవస్తువే యుండక పోవును. దీనినే 'విజ్ఞానవాద' మందురు. మఱియు దానిని
యోగాచారమార్గమం దున్న బౌద్ధులు ప్రమాణముగ గ్రహించుటచే, "జ్ఞాతయొక్క
జ్ఞానముతప్ప స్వతంత్ర మగు మఱియొకవస్తువు జగమున కానరాదు. వేయేల? జగమే
లేదు. ఉన్నదంతయు మనుష్యజ్ఞానముగ నున్న" దని బౌద్ధవిద్వాంసులు చెప్పిరి.
ఆంగ్లగ్రంథకారులలోను 'హ్యూము' వంటిపండితు లీవిధ మగుమతమునకుఁ బ్రాధా
న్యము నిచ్చుచున్నారు; కాని వేదాన్తు లీమతము నొప్పుకొనరు. కావున వేదాన్త
సూత్రములలో వ్యాసులవారును (వే. సూ. ౨. ౨. ౨౮-౩౨), ఈసూత్రముల
భాష్యములో శ్రీమచ్ఛంకరాచార్యులవారును ఈమతమును ఖండించినారు. మను
ష్యునియొక్క మనస్సునందుఁ గలిగినసంస్కారములే తుద కతనికిఁ దెలియు నను
విషయ మేమియు నసత్యము కాదు, దీనినే మనము జ్ఞాన మని చెప్పుచున్నాము;

కాని యీజ్ఞానమునకంటె వేఱగువస్తు వేమియు లేదని యందుమేని, గోవనుజ్ఞానము వేఱు, అశ్వ మనుజ్ఞానము వేఱు, నే ననుజ్ఞానము వేఱు, అను జ్ఞానములయందే మనబుద్ధికిఁ దోఁచుచున్న పృథక్త్వమునకుఁ గారణమేమి ? జ్ఞానముపుట్టుట యను మానసికక్రియ యంతట నొకటిగనే యున్నది. ఇంతియకాక మఱియొక టేమియు లేనియెడల అవు, గుఱ్ఱము ననుభేద మెచ్చోనుండి కలుగును?. స్వప్నమునందలి సృష్టివలె మనస్సు స్వయముగనే తనయిచ్ఛానుసారముగ జ్ఞానభేదమును గలుగఁ జేయు నని యెవరైనఁ జెప్పినను, స్వప్నసృష్టికంటె భిన్నమగుజాగ్రదవస్థయందలి జ్ఞానమునందుఁ గాన్పించు నొకవిధ మగుసుసంగతత్వమునకు కారణముఁ జెప్పుటకు సాధ్యము కానేరదు. (వే. సూ. శా. భా. ౨. ౨. ౨౮; ౩. ౨. ౪) ఇంతియకాక "జ్ఞానాతిరిక్త మగువస్తువే లేదు కావున 'ద్రష్టయొక్క మనస్సే యాయా పదార్థముల నన్నిటిని నిర్మించు చున్న'దని చెప్పినను, ప్రతిద్రష్టయును 'నామనస్సు' అని యెన్నుకొను నప్పుడు 'నే నే స్తంభముగ నున్నాను,' లేక, 'నేనే గోవుగ నున్నా' నని, సర్వజ్ఞానములు నస్మచ్ఛబ్దపూర్వకములుగనే యుండవలసివచ్చును; కాని యట్లుగాక 'నేను వేఱగుటచే నాకంటె స్తంభమును, గోవు మొదలగు పదార్థములును వేర్వేఱుగ నున్న' వని యందఱకును బ్రతీతి యుండుటచే ద్రష్ట యొక్క మనస్సునఁ గలుగు సర్వజ్ఞానములకు నాధారభూత మగుబాహ్యసృష్టి యం దితరమును బాహ్యము నగునేదైన నొకస్వతంత్రవస్తు వుండవలయును" అని శ్రీశంకరాచార్యులవారు సిద్ధాన్తీకరించినారు (వే. సూ. శాం. భా. ౨. ౨. ౨౮). కాంటుయొక్క మతమును నిదియె కావున, సృష్టిజ్ఞానము కలుగుటకు మనుజుని బుద్ధియొక్క యేకీకరణ మావశ్యక మైనను, ఈబుద్ధి సర్వవిధజ్ఞానములలోనిది, (అనఁగా: నిరాధారముగఁ గాని, లేక, నూతనముగఁ గాని పుట్టునది) కాదు. ఆ సృష్టియం దున్న బాహ్యవస్తువులయపేక్ష యెప్పుడును కలిగియే యుండవలయు నని యతనిచే స్పష్టముగఁ జెప్పఁబడినది. "ఇదేమి? శ్రీశంకరాచార్యులవా రొకప్పుడు బాహ్యసృష్టి మిథ్య యని నుడివి, బౌద్ధులమతమును ఖండించుచు, తమకు బాహ్య సృష్టియొక్క యస్తిత్వము ద్రష్టయొక్క యస్తిత్వానుసారముగనే సత్యముగ నుండు నని చెప్పుచు రేని యీరెండుపక్షముల కైకమత్య మెట్లు?" అని యిచ్చో నెవ రయిన నడుగుదురు; కాని యీప్రశ్నకుఁ బూర్వముననె యుత్తరము చెప్పఁబడినది. ఆచార్యులవారు బాహ్యసృష్టి మిథ్య యని కాని యసత్య మని కాని చెప్పినప్పుడు బాహ్యసృష్టియొక్క దృశ్యము లగునామరూపము లసత్యములే (అనఁగా: నశ్వరములే)

యని దాని యర్థమని తెలిసికొనవలయును. కాని నామరూపాత్మకమును బాహ్యము
నగు దృశ్యము మిథ్య యయినను దానియొక్క మూలమునం దేదియో యింద్రియాతీత
ము సత్యము నగునొకవస్తు వున్న దనుసిద్ధాన్తమునకు దానిచే నేమియు బాధ రానే
రదు. కావున క్షేత్ర క్షేత్రజ్ఞ విచారమునందు నశ్వరము లగుదేహేంద్రియాదినామ
రూపముల కాధార మగు నేదో యొకనిత్య మగునాత్మతత్త్వ మున్న దని సిద్ధాన్త
పఱచినటులు, నామరూపాత్మక బాహ్యసృష్టియొక్క యారంభమునందును ఏదో
యొకనిత్య మగుతత్త్వ మున్న దని చెప్పవలసివచ్చు ననియు, కావుననే దేహేంద్రియ
ములును బాహ్యసృష్టియు ననునిరండును ప్రతిదినము ను మారునవి (అనఁగ: మిథ్యా
భూతములగు) దృశ్యములు కావున వానికి మూలమున నున్నదియు, నిత్యమైనదియు
(అనఁగ: సత్యమగునదియు) నగు నొకపదార్థ మీరెంటిచే నాచ్ఛాదింపఁబడిన
దనియు వేదాన్తశాస్త్రముచే సిద్ధాన్తీకరింపఁబడినదని సారాంశము. "ఈరెంటిచే
నాచ్ఛాదింపఁబడిననిత్య మగుతత్త్వము వేర్వేఱుగ నున్నదా? లేక, యొకరూపముగ
నున్నదా?" యని ప్రశ్న వెంటనే వెడలును; కాని దీనిని విచారించుటకంటె
మున్నిమతముపై, దానియొక్క యర్వాచీనత్వవిషయమై రాఁగలయాక్షేపములను
గొంచెము విచారించెదము.

బౌద్ధులయొక్క విజ్ఞానవాదమును వేదాన్తశాస్త్ర మొప్పుకొనకపోయినను
కంటికిఁ గానఁబడు బాహ్యసృష్టియొక్క నామరూపాత్మక మగుస్వరూపము మిథ్య
యనియు, దాని కాధారముగ నున్న యవ్యయము నిత్యము నగుద్రవ్యము మాత్రమే
సత్యముగ నున్న దనియు నుడువు మాయావాద మనఁబడు శ్రీశంకరాచార్యులమతము
ప్రాచీనము లగునుపనిషత్తులలో లేకపోవుటచె వేదాన్తశాస్త్రముయొక్క మూల
భాగ మనిచెప్పుటకు సాధ్యము కా దని కొందఱందురు; కాని యుపనిషత్తులను
బాగుగ గమనించి యధ్యయనముఁ జేసితి మేని యీయాక్షేపములే నిరాధారములని
తోఁపక మానదు. "సత్య'శబ్దము వ్యవహారములోఁ బ్రత్యక్షముగఁ గంటికిఁ గాన్పిం
చువస్తువులవిషయమై ప్రయోగింపఁబడు" నని పూర్వమున నె వచించియున్నాము.
కావున సత్యశబ్దమునకీవ్యావహారికార్థము నే కైకొని యుపనిషత్తులయం దచ్చటచ్చట
నేత్రములకుఁ గాన్పించు నామరూపాత్మక బాహ్యపదార్థము సత్యమనియు,
ఆనామరూపములచే నాచ్ఛాదిత మగుద్రవ్యమునకు నమృత మనియుఁ బేరు లిడఁ
బడినవి. ఉదాహరణము:—బృహదారణ్యకోపనిషత్తులో (౧. ౬. 3) "తదేత
దమృతం సత్యేన చ్ఛన్నం" "అయమృతము సత్యముచేఁ గప్పఁబడినది" యని చెప్పి

యమృతసత్యశబ్దములకు వెంటనే "ప్రాణో వా అమృతం నామరూపే సత్యం తాభ్యా మయం ప్రాణశ్ఛన్నః" "ప్రాణ మనునది యమృతము. నామరూపము లనునది సత్యము. ఈనామరూపము లనుసత్యముచే బ్రాణ మాచ్ఛాదింపఁబడినది," అని వ్యాఖ్యానము చేయఁబడినది 'ప్రాణ'మనఁగా, 'ప్రాణరూపపరబ్రహ్మము'అని యిచ్చట నర్థము; మొదట నుపనిషత్తులలో దేనిని 'మిథ్య'యనియు 'సత్య'మనియుఁ జెప్పుచున్నారో, దానికే పూర్వమునం దనుక్రమముగ 'సత్యము', 'అమృతము' నను పేరులుండె నని దీనివలనఁ గాన్పించుచున్నది. అనేకస్థలములయందు దీయమృత పదార్థమువలన "సత్యస్య సత్యం" "కంటికిఁ గాన్పించుసత్యమునకు లోపలనుండునది చరమసత్య మగును" (బృ. ౨. ౩ ౬) అని చెప్పఁబడినది. కాని యుపనిషత్తులలోఁ గొన్ని ప్రదేశములలో నేత్రములకు గోచరించుసృష్టియే సత్య మనఁబడినది. ఇంతమాత్రముచేఁ బైఁ జెప్పఁబడినయాక్షేపము సిద్ధము కానేరదు. కారణ మేమి యనఁగా:—బృహదారణ్యకములోనే యాత్మరూపక మగుపరబ్రహ్మముదక్క నితర మగుసర్వమును 'ఆర్తం' అనఁగా నశ్వరముగ నున్న దని తుదను సిద్ధాన్తీకరింపఁబడెను (బృ. ౩. ౭.౨౩) జగత్తుయొక్క మూలతత్త్వమును మొట్టమొదట శోధించుటకుఁ బ్రారంభించినపుడు నేత్రములకుఁ గాన్పించుజగత్తే సత్య మని తొలుత నంగీకరించి దానిలో నున్నమఱియొకసూక్ష్మమగుసత్య మేది యని శోధకులు విచారించుటకు నారంభించిరి ఏదృశ్యసృష్టియొక్క రూపమును మనము సత్య మని యంగీకరించుచున్నామో యది వినాశియగుటచే దానిలో నేదో మఱియొకటి యవినాశి, లేక, యమృతమైనతత్త్వ మున్న దని పిదప స్పష్టముగఁ గాన్పించెను. రెంటిమధ్యనుండుభేదము విశేషము స్పష్టపఱుపఁబడవలసివచ్చినప్పుడెల్ల 'సత్యామృత'శబ్దముల రెంటికిని మాఱుగ 'అవిద్యావిద్య' లనియు, తుదకు 'మాయాసత్యము' లనియు', లేక, 'మిథ్యాసత్యము' లనియు నీపరిభాష ప్రచారములోనికి వచ్చినది. కారణ మేమి యనఁగా:—'సత్య'శబ్దమునకు 'నిత్యముగ నుండునది' యని ధాత్వర్థము కావున నెప్పుడును మాఱునవి (నశ్వరములు) అగు నామరూపములను సత్య మని చెప్పుట యుత్తరోత్తరముగ విశేషము తప్పనితోఁచుటను నారంభించెను; కాని యీ రీతిఁగ 'మాయా-మిథ్యా' శబ్దములు పిదపఁ ప్రచారములోనికి వచ్చినను జగత్తునందున్నవస్తువులలో మనకంటికిఁ గాన్పించుదృశ్యము, నశ్వరము నసత్యము ననియు, దానికి మూల మగు 'తాత్త్విక ద్రవ్యము' మాత్రము సత్తు, లేక, సత్యము ననియు విచారము చాలకాలముక్రిందటనుండి వచ్చుచునే యున్నది; మఱియు ఋగ్వేదములో

"ఏకం సద్విప్రా బహుధా వదన్తి" "మొట్టమొదట నొకటియు, నిత్యము(సత్) అగుదానినే విప్రులు (జ్ఞానులు) పలుపేరులతోఁ బిలుతురు" (౧. ౧౬౪. ౪౬; మఱియు, ౧౦. ౧౧౪. ౫). అనఁగా: ఒకసత్యవస్తువే నామరూపములచే వేర్వేఱుగఁ గాన్పించు నని చెప్పఁబడినది. 'ఒకరూపమునే యనేకరూపములుచేసి చూపించుట' యను నర్థమున ఋగ్వేదమందును 'మాయా'శబ్దము ప్రయోగింపఁబడి యున్నది. "ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే"—"ఇంద్రుఁడు తనమాయచే ననేకరూపముల నొందుచున్నాఁడు." (ఋ. ౬. ౪౭. ౧౮) అని చెప్పఁబడినది. 'మాయా'శబ్దము తైత్తిరీయసంహితలో నొకస్థలము నందు (తై. సం. ౩. ౧. ౧౧) ఈయర్థముననే ప్రయోగింపఁబడి యున్నది. తుదకు శ్వేతాశ్వతరోపనిషత్తులో సైతము 'మాయా'శబ్దము నామరూపార్థముననే యున్నది; కాని నామరూపములను 'మాయా'శబ్దముచే బోధించునభ్యాసము మొదట శ్వేతాశ్వతరోపనిషత్కాలముననే ప్రారంభ మైనను, నామరూపము లనిత్యములు, లేక, యసత్యము లను కల్పన తత్పూర్వమునందుండియే యున్నది. 'మాయా'శబ్దమునకు విపరీతార్థము చేసి శ్రీ శంకరాచార్యులచే నూతనముగఁ గల్పింపఁబడలేదు. ఇంతవఱకును నిర్వివాదముగ నున్నది. నామరూపాత్మకమగు సృష్టిస్వరూపము మిథ్య యని శ్రీశంకరాచార్యుల వలె స్పష్టముగఁ జెప్పుటకు ధైర్యము లేనివారు కాని, లేక, గీతలలో భగవానుఁడు చెప్పినటుల నాయర్థమునందు 'మాయా'శబ్దము నుపయోగించుకొనుటకు భయపడు వారు కాని కావలసియున్నెడల బృహదారణ్యకోపనిషత్తునందున్న 'సత్యామృతము' లనుశబ్దములను సంతోషముగ నుపయోగింపవచ్చును. ఏమి చెప్పినను నామరూపములు నశ్వరములు. వానిచే నాచ్ఛాదింపఁబడుతత్త్వ మమృతము, లేక, అవినాశి యనుభేదము ప్రాచీనవైదికకాలమునుండియు వాడుకలోనే యున్న దనుసిద్ధాన్తమున కేమియు బాధ రానేరదు.

అటులుండ నిమ్ము. మనయాత్మకు నామరూపాత్మకబాహ్యసృష్టియందున్న ప్రతిపదార్థముయొక్కయు జ్ఞానము కలుగుటకు నాధారభూతమై, దానిని పరీక్షించుటకు బాహ్యసృష్టియందున్న నానాపదార్థములకు నారంభమునందే 'ఒకానొక' మూలభూత మగునిత్యద్రవ్య ముండవలయును. లేనిది యీజ్ఞానము పుట్టుటకు వీలులేదనునది మాత్రము నిశ్చయమగుటచే నధ్యాత్మశాస్త్రముయొక్క పని సమాప్తము కానేరదు. బాహ్యసృష్టియొక్క యారంభమునుండి ఈనిత్యద్రవ్యమునే వేదాన్తులు 'బ్రహ్మము' అని చెప్పుచున్నారు; శక్యమగునేని యీబ్రహ్మస్వరూప

మేమి యని నిశ్చయించుటయు నావశ్యకమయి యున్నది. నామరూపాత్మకసర్వ ప్రపంచారంభమునం దుండునది నిత్యము నవ్యక్తమగుతత్త్వము గావున దాని **యొక్క** స్వరూపము నామరూపాత్మకమగుపదార్థమునవలె వ్యక్తమును స్థూలము **(జడము)** నగుటకు వీలులేదనుసంగతి స్పష్టముగనే యున్నది; కాని వ్యక్తమును స్థూలమునగు పదార్థమును వదలినను స్థూలములు గానట్టి మనస్సు, స్మృతి, వాసన, ప్రాణము, జ్ఞానము మొదలగు ననేకములగు నవ్యక్తపదార్థము లున్నవి. పరబ్రహ్మ మాపదార్థములలో నేదేని యొకస్వరూపముతో నుండుట యశక్యము కాదు. వీని లో ప్రాణముయొక్కయు, పరబ్రహ్మముయొక్కయు స్వరూప మొక్కటిగనే యున్నదని యనేకులు చెప్పుచున్నారు. జర్మన పండితుఁడు 'శోఫెనహావెర్' అనువాఁడు పరబ్రహ్మము వాసనాత్మక మని నిశ్చయించినాఁడు. వాసన యనునది మనోధర్మమగుటచే నీమతానుసారముగ బ్రహ్మము మనోమయుఁడుగ నున్నాఁడని చెప్పవచ్చును (తై. ౩. ౪); కాని యింతవఱకుఁ జేసినవివేచనయందుండి "ప్రజ్ఞానం బ్రహ్మ" (ఐ. ౩.౩), లేక, "విజ్ఞానం బ్రహ్మ" (తై. ౩. ౫)—అనఁగా: ఏకత్వముచే మనకుఁ గలిగినజడసృష్టియందున్న నానాత్వముయొక్క జ్ఞానమే బ్రహ్మముయొక్క స్వరూపముగ నుండవలయునని చెప్పవచ్చును. 'హెకెల్'యొక్క సిద్ధాంతము నైత మిట్టిదే. కాని యుపనిషత్తులలో చిద్రూపజ్ఞానమువలెనే సత్తునకును (అనఁగా: జగ త్తునందలి సర్వవస్తువులయస్తిత్వముయొక్క సామాన్యధర్మమునకును, లేక, సత్తా సామాన్యమునకును) నానందమునకును బ్రహ్మస్వరూపమునందే యంతర్భావ మగు టచే బ్రహ్మము సచ్చిదానందరూపముగ నున్నదని చెప్పఁబడినది. దీనికి విరుద్ధమగు మఱియొక బ్రహ్మస్వరూపము, ఓంకారము. సకలవేదములు, మొదట నోంకారము నుండియే వెలువడినవి. అది బయలు వెడలినపిదప నావేదము నందున్న నిత్యములగు శబ్దములయందుండియే పిదప బ్రహ్మదేవునిచే సర్వసృష్టియు నిర్మింపఁబడినది. (గీ. ౧౭. ౨౩; మ. భా. శాం. ౨౩౧. ౫౬–౫౮) ఈహేతువుచే నోంకారముదక్క మూలారంభమునందు మఱియొక టేదియు లేదని సిద్ధమగుచున్నది. దీనివలన నోం కారమనునదియే సత్యమయినబ్రహ్మస్వరూపముగ నున్నదని మాండూక్యతైత్తిరీయో పనిషత్తులలో నున్నది (మాండూక్య. ౧; తైత్తి. ౧. ౮); కాని శుద్ధ మగు నధ్యాత్మ దృష్టితో విచారించితిమేని పరబ్రహ్మముయొక్క యీసర్వస్వరూపములును కొంచె మించుమించుగ నామరూపాత్మకములుగనే యున్నవని తోఁచును. కారణ **మేమి యన: ఈసర్వస్వరూపములు మనుజులకు** నింద్రియగోచరము **లగుటచే**,

మనుష్యులీరీతిగఁ దెలిసికొనువిషయమంతయు నామరూపములలోనే చేరుచున్నది. కాని యీ నామరూపములకు మూల మగున నాదియు, లోపలను వెలుపలను నంతట నొకరీతిగ నిండియున్నదియు నేకవిధము నిత్యము నమృతము నగుతత్త్వము యొక్క (గీ. ౧౩. ౧౨-౧౭) వాస్తవికస్వరూప మెట్లు నిర్ణయింపఁబడును? ఎప్పుడయిన నీతత్త్వము మనయింద్రియములకు గోచరముగ నుండునదియే యని యనేకులగు నధ్యాత్మశాస్త్రజ్ఞులు చెప్పుటచే 'కాం'టనువాఁ డీప్రశ్నను మొదట విచారింపనేలేదు. అటులే యుపనిషత్తులయందును "నేతి నేతి"—అనఁగా: "దీని విషయమై యేమియుఁ జెప్పుటకు సాధ్యము కానేరదో" యట్టిబ్రహ్మము దీనికిఁ బరముగ నున్నది. అది నేత్రములకు గోచరము కానిది. "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ"—"వాక్కునకును మనస్సునకు నగోచరముగ నున్నది" అని పరబ్రహ్మముయొక్క, యజ్ఞేయ (తెలియని) స్వరూపము వర్ణింపఁబడినది. అయిన నీయగమ్యస్థితియందును బ్రహ్మస్వరూపముయొక్క యేకప్రకారము మన వారలకు బుద్ధిచే నిర్ణయించుటకు సాధ్య మగునని యధ్యాత్మశాస్త్రముచే నిశ్చయింపఁబడినది. వాసన, స్మృతి, ధృతి, ఆశ, ప్రాణము, జ్ఞానము మొదలైనపూర్వోక్తావ్యక్తము లగుపదార్థములలో నతిశయముగ వ్యాపక మయినది, లేక, శ్రేష్ఠమైనది లేదని విచారించి వీనియన్నింటిలోను శ్రేష్ఠముగ స్థిరపడినదియే బ్రహ్మస్వరూపమని యంగీకరింపవలయును. కారణమేమి యన సకలావ్యక్తపదార్థములయందును పరబ్రహ్మము శ్రేష్ఠమనునది నిర్వివాదమే. ఆశ, స్మృతి, వాసన, ధృతి మొదలగు వాని నీదృష్టితో విచారించితిమేని యివన్నియు మనోధర్మములగుటచే వీనికంటె మనస్సు శ్రేష్ఠము; మనస్సుకంటె జ్ఞానము శ్రేష్ఠము, జ్ఞానముకంటె బుద్ధి శ్రేష్ఠము, తుదకు బుద్ధియు దేనియధీనమై యున్నదో యట్టియాత్మ యన్నింటికంటె శ్రేష్ఠము. (గీ. ౩. ౪౨) అని క్షేత్రక్షేత్రజ్ఞవిచార ప్రకరణములోఁ జెప్పఁబడినది. వాసన, మనస్సు మొదలగు సర్వమగునవ్యక్తపదార్థములలో నాత్మ శ్రేష్ఠ (భూమన్) మగునేని పరబ్రహ్మముయొక్క స్వరూపము నదియే కావలయునని యీసముదాయమువల్ల తేలును. ఛాందోగ్యోపనిషత్తునందలి యేడవయధ్యాయమునం దీయుక్తివాదమె స్వీకరింపఁబడియున్నది. వాక్కుకంటె మన స్సధికయోగ్యత గలది (భూయస్), మనస్సుకంటె జ్ఞానము, జ్ఞానముకంటె బలము నని యీరీతిగఁ బైకిఁ బోయి పోయి యన్నింటిలో నాత్మ శ్రేష్ఠము (భూమన్) అగుటచే నాత్మయే పరబ్రహ్మముయొక్క సత్యమగుస్వరూప మగునని సనత్కుమారుఁడు నారదులకు

వకాణించెను. ఆంగ్లేయగ్రంథకారులలో 'గ్రీన్'అనువానిచే నీసిద్ధాన్తమే స్వీక రింపఁబడినది; కాని యతనియుక్తివాదము కొంత వేఱుగ నుండుటచే దాని నిచ్చో వేదాన్తపరిభాషతో సంక్షేపముగఁ జెప్పుచున్నాను. "ఇంద్రియములద్వారా మన మనస్సునందుఁ గలుగుబాహ్యనామరూపములయొక్క సంస్కారముల నొక్కటిగఁ జేసి మనయాత్మ కలుగఁజేయుజ్ఞానమునకు సంబంధించినబాహ్యసృష్టియొక్క వేర్వే ఱునామరూపములమూలమునకైతే మేకత్వము నొందిన యొకవస్తుతత్త్వ మేదైన నుండవలయును. లేనియెడల నాత్మయొక్క యేకీకరణమాత్రముచే నుత్పన్న మగు జ్ఞానము స్వకపోలకల్పితము నిరాధారము నగుటచే విజ్ఞానవాదమువలె నసత్యమగు ను."అని 'గ్రీన్' చెప్పుచున్నాఁడు. ఇందు దేనినైన నొకవస్తువును బ్రహ్మ మని చెప్పు చున్నాము; కాని కాంటుయొక్క పరిభాషను స్వీకరించి దానిని వస్తుతత్త్వమని 'గ్రీను' చెప్పుచున్నాఁడు. ఇదియే భేదము. ఏమిచెప్పినను వస్తుతత్త్వము (బ్రహ్మ ము) నాత్మయు నను పరస్పరసంబంధము గలిగిన రెండుపదార్థములే తుదకు మిగిలి యున్నవి. వీనిలో నాత్మ యనునది మనోబుద్ధులకంటెఁ బరమైనను (అనఁగా: ఇంద్రి యాతీతమయినను) ఆత్మానుభవము ప్రమాణమని యంగీకరించుటచే నీయాత్మ జడము కానేరదు. చిద్రూపి, లేక, చైతన్యరూపిగ నున్నదని యని మనము నిర్ణయించియున్నా ము. ఆత్మస్వరూపవిచారమున నిర్ణయించినపిదప బాహ్యసృష్టియందున్న బ్రహ్మస్వరూప మేది యని నిర్ణయింపవలసివచ్చును. ఈబ్రహ్మము, లేక, వస్తుతత్త్వము. (౧) ఆత్మ యొక్క స్వరూపమయి యుండునా?, లేక, (౨) ఆత్మకంటె వేఱుస్వరూప ముగ నుండునా? యనురెండేపక్షము లీవిషయములో సంభవించుచున్నవి. కారణ మేమి యనఁగా: బ్రహ్మము, ఆత్మ, యనునీరెండును గాక మూఁడవవస్తువే యిప్పుడు బొత్తిగ నుండనేరదు; కాని యేవైన రెండుపదార్థములు స్వరూపముఁబట్టి వేఱుగ నుండెనేని వానియొక్క పరిణామములు, లేక, కార్యములు నభిన్నములుగనే యుండవలయు ననునది మన కనుభవములోనున్నది. కావున పదార్థములయొక్క పరిణామమునుబట్టియే యీపదార్థము వేఱుగ నున్నదా? ఒకటిగ నున్నదా? యనువిషయము నేశాస్త్రమందైనను నిర్ణయించుచున్నాము. ఉదాహరణము:— "రెండుచెట్లయొక్క వేళ్లు, మొటికలు, చిగుళ్లు, కాండము, ఆకులు, పువ్వులు, కాయలు నొకేవిధముగ నుండెనేని యాచెట్లు నొకటె విధమగుచెట్లగును. లేక, వేర్వేఱై యుండెనేని చెట్లు వేఱగును." అని మనము నిశ్చయించుచున్నారము. ఇటులే ప్రస్తుతమందును విచారించితిమేని యాత్మయు, బ్రహ్మమును నొకస్వరూపముగనే యుండవలయు నని కాన్పించుచున్నది. కారణ మేమి యనఁగా: సృష్టియందున్న

వేర్వేఱుపదార్థములచే మనస్సునం దుత్పన్నములగు సంస్కారములకు నాత్మవ్యా
పారముచే నుత్పన్నమగు నేకీకరణమును, వేర్వేఱుబాహ్యపదార్థములయొక్క
యారంభమందుండువస్తుతత్త్వము (అనఁగా: బ్రహ్మ) ఈపదార్థములయొక్క నా
నాత్వమును లేకుండఁజేయునట్టియేకీకరణము, నను నీరెండును గలిసి యొకదానితో
నొకటి సంబంధించి యుండవలయును. లేనియెడల సర్వజ్ఞానములును నిరాధార
ములు, నసత్యములు నగునని ముందే చెప్పఁబడినది. ఒకవిధమే యగునవియు నన్ని
విధముల నొకదానితో నొకటిసమానమగు నేకీకరణమును జేయునవియు నగుతత్త్వ
ములు రెండు ప్రత్యేకప్రదేశములయం దున్నను నవి పరస్పరము భిన్నములుగ నుం
డుటకు వీలులేదు. వీనిలో నాత్మస్వరూప మగునదియే బ్రహ్మమునకును రూపము
కావలయు నని తనయంతటనే సిద్ధించును * కావున నేతీరున విచారించినను
బాహ్యసృష్టియందుండు నామరూపములచే నాచ్ఛాదిత మగుబ్రహ్మతత్త్వము నామ
రూపాత్మక మగుప్రకృతివలెనే జడము కాకపోవుటయేకాక, వాసనాత్మకబ్రహ్మ
ము, మనోమయబ్రహ్మము, జ్ఞానమయబ్రహ్మము, ఓంకారరూపియగుశబ్దబ్రహ్మము,
అనుబ్రహ్మస్వరూపములు సైతము దిగువమెట్లులోనివి యగుటచే, సత్యమగుబ్రహ్మ
స్వరూపము వీనికంటె పరముగను, వీనికంటె నధిక యోగ్యత గలదిగను (అనఁగా:
శుద్ధాత్మస్వరూపముగ) నున్నదని సిద్ధ మగుచున్నదని సారాంశము. గీతలయొక్క
సిద్ధాంతము సైత మిదియే యని యీసంబంధములో ననేకస్థలములయందు గీతలలోఁ
జెప్పఁబడినశ్లోకములయం దుండి స్పష్టమగును. (గీ. ౨.౨౦; ౭.౫; ౮.౪; ౧౩.౩౧;
౧౫. ౭-౮; మొదలగునవి). అయినను బ్రహ్మముయొక్కయు, నాత్మయొక్కయు
స్వరూప మొక్కటియే యనుసిద్ధాంతమును, కేవలమిట్టియుక్తివాదముచేతనే మన
ఋషులు మొదట శోధించి చెప్పినారని తలఁపరాదు. కారణమేమియన: అధ్యా
త్మశాస్త్రమునందు కేవలబుద్ధిసాహాయ్యముచే నేయనుమానము లైనను నిశ్చయించు
టకు సాధ్యము కానేరదు. ఆత్మానుభవము దానికెప్పుడును సంబంధించియే యుండ
వలయు ననునది యీప్రకరణారంభముననే చెప్పఁబడినది. ఇంతియకాక యాధి
భౌతికశాస్త్రమునందును ననుభవమే మొదటి దయినట్లును, దానియుపపత్తి వెంబడి
వచ్చినట్లును మన మెప్పుడును చూచుచునే యున్నాము. ఇట్లే పూర్వోక్తమగుబ్రహ్మా
త్మైక్యమునకు బుద్ధిగమ్య మగునుపపత్తి వెలువడుటకంటె వందలకొలఁదివత్సరంబుల
క్రిందట మనపూర్వు లగుఋషులు "నేహ నానాస్తి కించన" (బృ. ౪. ౧౯;

---

* Green's *Prolegomena to Ethics*, §§ 26—36.

కఠ. ౪. ౧౧)—"ఈసృష్టియందుఁ గాన్పించుచున్న యనేకత్వము సత్యము కానే రదు." దానికి మూలమునందు నలుగడల నొకటే యగునదియు నమృతము, అవ్యయము, నిత్యము నగుతత్త్వము గల దని (గీ. ౧౫. ౨౦) మొదట నిర్ణయించి తుదకు బాహ్యసృష్టి యందలి నామరూపములచే నాచ్ఛాదితము, నవినాశియు నగుతత్త్వమును, మనశరీరమునం దున్నబుద్ధికంటెఁ బరముగ నున్నయాత్మతత్త్వము నను నీరెండును నొక్కటియే, (అనఁగా: ఏకవిధములు, నమరములు, నవ్యయములుగ నున్నవి), లేక, బ్రహ్మాండములో నున్నతత్త్వమే పిండమున (అనఁగా: మనుజునిదేహమున) నున్న దను నీసిద్ధాన్తము వారియోగ (అంతర) దృష్టిచే శోధించి చెప్పఁబడినది. ఇదియే సర్వవేదాన్తములలోనిముఖ్య మగుసారాంశమని బృహదారణ్యకోపనిషత్తునందు యాజ్ఞవల్క్యులు మైత్రేయికిని, గార్గి వారుణి మొదలగువారికిని జనకునకును జెప్పిరి. (బృ. ౩. ౫-౮; ౪. ౪) "అహం బ్రహ్మాఽస్మి"— "నేనే పరబ్రహ్మముగా నన్నాను."—అని తెలిసికొనినవారె సర్వము తెలిసినవారుగ నున్నారని యీయుపనిషత్తులో మొదట చెప్పఁబడినది. (బృ. ౧. ౪-౧౦) ఛాందోగ్యోపనిషత్తుయొక్క యేడవయధ్యాయములో శ్వేతకేతువునకు నతనితండ్రి యద్వైతవేదాన్తముయొక్క యీతత్త్వమునే యనేకవిధములుగ బోధించినాఁడు. "ఒకమట్టిముద్దయం దున్నపదార్థమును దెలిసికొనుటచే మృత్తికయొక్క నామరూపాత్మక మగుసర్వవికార మేరీతిగ దెలియఁబడునో యటులె యేవస్తువుయొక్క విజ్ఞానము గలిగె నేని సర్వవస్తుజ్ఞానము దేనిచేఁ గలుగునో యట్టివస్తువును నాకుఁ జెప్పుము. అది నాకు తెలియదు." అని యధ్యాయారంభమున శ్వేతకేతువు తనతండ్రి నడిగెను; అప్పుడు నదులు, సముద్రము, ఉదకము, తీపి మొదలగు ననేకదృష్టాంతముల నిచ్చి "సృష్ట్యారంభమున నున్నద్రవ్యమును (తత్), నీవును (త్వమ్), అనఁగా: నీదేహమునం దున్న యాత్మ యనునదియును ఒక్కటియే—"తత్త్వమసి," నీవు నీయొక్క యాత్మ నెఱింగితివేని నీకు సమస్త జగత్తునకు మూలకారణము స్వయముగనె తెలియును; మఱియు మాటిమాటికి "తత్త్వమసి"—"అదె నీ వగుదువు," అని తండ్రి యతనికి వేర్వేఱగు తొమ్మిది దృష్టాంతములతో నుపదేశించెను. మఱియు మాటిమాటికిని, "తత్త్వమసి," "అదె నీ వగుదువు"—అను బ్రహ్మసూత్రము పునరావృత్తి చేయఁబడినది. (ఛాం. ౬. ౮-౧౬) "తత్త్వమసి" యని తొమ్మిదిమాఱులు సెప్పుటచే నభ్యాస మను తాత్పర్యలింగము సూచింపఁబడినది. "తత్త్వమసి" అనునది యద్వైతవేదాన్తముయొక్క

మహావాక్యములలో ముఖ్యవాక్యము. "పిండమందున్నదియే బ్రహ్మాండమందున్న" దని "తత్త్వమసి" యను దానియర్థము.

బ్రహ్మ మాత్మస్వరూపముగనే యున్నదని యిటుల నిర్ణయమైనది; కాని యాత్మ చిద్రూపి యని యనుటచే, బ్రహ్మమును చిద్రూపిగనే యున్నది యని యనేకు లెన్నుదురు. కావున బ్రహ్మముయొక్కయు నాత్మయొక్కయు సత్యస్వరూపము నిక్కడ మఱికొంచెము విస్తరించుట యావశ్యకముగ నున్నది. 'చిత్' (అనఁగా: జ్ఞానము) అనునది యాత్మయొక్క సాన్నిధ్యముచే జడాత్మకబుద్ధియందు త్పన్నమైన ధర్మము; కాని బుద్ధియొక్క యీధర్మము నాత్మయం దారోపించుట ధర్మము కాదు. కావున తాత్త్వికదృష్టితో నాత్మయొక్క మూలస్వరూపమును నిర్గుణము నజ్ఞేయము నని చెప్పవలయును గాన బ్రహ్మ మాత్మస్వరూపిగ నున్నను, నీ రెండును గాని, వీనిలో నేది యయిన నొకటి గాని, చిద్రూపిగ నున్న దని చెప్పుట కొన్నివిధములచే గౌణముగనే యున్నదని యనేకు లెన్నుచున్నారు. కేవలచిద్రూపముపైననే యీయాక్షేపముఁ జేయుట లేదు. ఇఁకనేమనఁగా: "సత్" అనుపదము పరబ్రహ్మమునకు విశేషణ మనుట సైతమేమియు న్యాయ్యమని తోఁపదు" అని యిటులు మొత్తముమీఁద నేర్పడును. కారణమేమియన: 'సత్,' 'అసత్' అను నీరెండుధర్మములు పరస్పరవిరుద్ధములై (అనఁగా: రెండు వేర్వేఱు వస్తువుల నుద్దేశించి చెప్పఁబడి) యున్నవి. ఎల్లప్పుడును వెలుతురు చూడనివాఁ డంధకారము నెఱుంగక పోవుటయే కాక, వెల్తురు, అంధకార మనుశబ్దములు సైతమతనికిఁ దెలియవు. 'సత్-అసత్' అనుశబ్దద్వంద్వమునకు నీ న్యాయమే వర్తించును. కొన్నివస్తువులు నశ్వరములగునని తెలిసెనేని, 'అసత్' (నాశముఁబొందునది), 'సత్' (నాశముఁబొందనిది) అని సర్వవస్తువులను రెండుగ విభాగింతుము. లేక, సదసత్తులను నీరెండుశబ్దములను దెలియఁజేయుటకు మనుష్యుని కనుదోయికి మున్ను రెండువిధములగు విరుద్ధధర్మము లుండవలసివచ్చుననునది స్పష్టముగనే యున్నది. కాని మూలారంభమున నొకవస్తువే యుండెనేని ద్వైత ముత్పన్నమైనపిదప రెండు వస్తువుల నుద్దేశించి ప్రచారములోనికి వచ్చిన 'సదసత్తు'లను సాపేక్షశబ్దములను నీమూలవస్తువునకు నెట్లు సంబంధింపఁజేయుదురు? కారణమేమి యనఁగా: దానిని 'సత్' అందుమేని యాసమయమున దానికి జతగా నింకొకటియైన 'అసత్'గా నున్న దా రేమి? యని శంక కలుగును. కావున పరబ్రహ్మ మిట్టిది యని చెప్పక "జగదారంభమున 'సత్తు' కాకపోయెను, 'అసత్తు'ను కాకపోయెను. ఏదియున్నదో యది

యొక్కటియే యుండెను. సదసచ్ఛబ్దములయొక్క ద్వంద్వము పిదప వెలువడినది." అని ఋగ్వేదమునందలి నాసదీయసూక్తమునందు సృష్టియొక్క మూలతత్త్వము వర్ణింపఁబడినది. (ఋ.౧౦.౧౨౯) మఱియు, సదసత్తులు, శీతోష్ణములు మొదలగు ద్వంద్వములనుండి ముక్తమయిన బుద్ధికలవాఁడీసకలద్వంద్వములకు పరముగ నున్న (అనఁగా: నిర్ద్వంద్వమగు) బ్రహ్మపదమును బొందుచున్నాఁడని గీతలలోఁ జెప్పఁబడినది. (గీ.౭. ౨౮; ౨. ౪౫). అధ్యాత్మశాస్త్రమునందున్న విచార మెంత గూఢముగను, సూక్ష్మముగ నున్నదియో దీనిం బట్టి తెలియును. కేవలతర్కదృష్టితో విచారించితిమేని పరబ్రహ్మముయొక్క, లేక, యాత్మయొక్క యీయజ్ఞేయత్వము తెలిసికొనుటకు వేఱుమార్గ ముండదు; కాని బ్రహ్మ మీరీతిని అజ్ఞేయమును, నిర్గుణమును కావుననే యింద్రియాతీత మయినను ఒక్కొక్కనికి తనయాత్మయొక్క సాక్షాత్ప్రతీతి (అనుభవము) యుండుటచే, ఈనిర్గుణాత్మయొక్క యేయనిర్వాచ్యమగు స్వరూపమును సాక్షాత్కారముచే మన మెఱుంగుచున్నామో, యదియే పరబ్రహ్మముయొక్కయు స్వరూపముగ నున్నదని కింవదంతి కలుగవచ్చును. దానివలన బ్రహ్మము నాత్మయు నేకస్వరూపులుగ నున్నా రనుసిద్ధాన్తము నిరర్థకము గానేరదు. ఈదృష్టితోఁ జూచితిమేని "బ్రహ్మము ఆత్మస్వరూపుఁడుగ నున్నాఁడు" అనుటకంటె దాని స్వరూపవిషయమై యధికముగ నేమియుఁ జెప్పుటకు సాధ్యము కానేరదు. మిగిలిన విషయములో నంతయు స్వానుభవాధీనముగనే యుండవలయును. బుద్ధిగమ్యమును శాస్త్రీయమునగుదానిని స్పష్టపఱుచుటలో శబ్దములచే శక్యమయినంతవివరించుట యావశ్యకము. కావున బ్రహ్మ మంతట నొకవిధముగ వ్యాపించినదయ్యును, అజ్ఞేయము, ననిర్వాచ్యముగనున్నను, జడసృష్టియొక్కయు, నాత్మస్వరూపియగు బ్రహ్మముయొక్కయు భేదమును స్పష్టపఱుచుటకే యాత్మయొక్క సాన్నిధ్యముచే జడప్రకృతియందు మనకు గోచరించుచైతన్యరూపమగుగుణమె యాత్మకు ప్రధానలక్షణ మని చెప్పి యాత్మయు బ్రహ్మము నను నీరెండును చిద్రూపములు చైతన్యరూపములు నని యధ్యాత్మశాస్త్రమునందుఁ జెప్పుచున్నారు. కారణమేమి యనఁగా: అట్లు చేయని నాఁడు ఆత్మబ్రహ్మములు రెండును నిర్గుణములు, నిరంజనములు, ననిర్వాచ్యములు నగుటచే వానియొక్క స్వరూపనిర్ణయవిషయమై మౌనముగ నుండవలయును. లేదా, శబ్దముచే నెవరేమి వర్ణించినను "నేతి నేతి, ఏతస్మాదన్యత్పర మస్తి" — "ఇది కాదు. ఇది (బ్రహ్మము) కాదు. (ఇవి నామరూపములు). సత్యమగు బ్రహ్మ మింతకంటె మఱియొకఁ డున్నది." అని యెప్పుడును లేదు

లేదను పాఠమును వల్లించుటకంటె మఱియొకమార్గ మేదియును లేదు (బృ. ౪. ౩. ౬). కావున, చిత్ (జ్ఞానము), సత్ (సత్తామాత్రత్వము, లేక, ఉనికి), మఱియు నానందము ననునవి బ్రహ్మస్వరూపముయొక్క లక్షణములని సామాన్యముగఁ జెప్పుచున్నాఁడు. ఈలక్షణము లితరలక్షణములకంటె శ్రేష్ఠము లయిన వనుటలో సందేహము లేదు. అయిన నీలక్షణములు శబ్దముచే నెఱుంగుటకు వీలుకలుగునంతటి బ్రహ్మస్వరూపముయొక్క పరిచయమును కలుగఁజేయునిమిత్తమయి చెప్పఁబడినవి. సత్యమగు బ్రహ్మస్వరూపము నిర్గుణమగుటచే దాని నెఱుంగుటకు వానియొక్క ప్రత్యక్షానుభవమె యుండవలయు ననుసంగతి మఱచిపోఁగూడదు. ఈయనుభవ మెట్లుకలుగఁగలదు? (అనఁగా: ఇంద్రియాతీతము గావుననే యనిర్వాచ్యమయిన బ్రహ్మస్వరూపము బ్రహ్మనిష్ఠున కేవిధమున నెప్పు డనుభవమునకు వచ్చును?) అనెడి యీవిషయమై మనశాస్త్రకారులచేఁ జెప్పఁబడినవివేచన నీక్రింద సంక్షేపముగఁ జెప్పుచున్నాను.

బ్రహ్మము నాత్మయు నొకటె యను నీసమీకరణమునే "పిండమందుండునదియే బ్రహ్మాండమం"దున్న దని చెప్పుచున్నారు. మఱియు నీబ్రహ్మాత్మైక్యముయొక్క యనుభవమైనపిదప జ్ఞాత(చూచువాఁడగు నాత్మ) వేఱనియు, జ్ఞేయము (అనఁగా: దృశ్యమగువస్తువు) వేఱనియు భేదముండుటకు వీలులే దనునది న్యాయ్యముగ సిద్ధమయినదియే. మనుజుఁడు బ్రతికియుండునంతవఱకును నేత్రములు మొదలగునింద్రియములును వానిని వదలిపెట్టలేనిగుణములును వేఱు, ఇంద్రియములకు గోచరమగువిషయము వేఱు ననునీభేద మెట్లు వదలిపోవును? ఈభేదము వదలకపోవునేని పరబ్రహ్మైక్యానుభవ మెట్లు కలుగును? అని యొకసందేహ మీవిషయములోఁ బుట్టుటకు వీలుగ నున్నది. మఱియు కేవలమింద్రియదృష్టితో విచారణఁజేసినను నీసందేహము చూచునంతటితోనే న్యాయవిరుద్ధముగఁ గాన్పింపనేరదు; కాని లోతుగ విచారించినయెడల నింద్రియములు బాహ్యవిషయములను జూడవలయు ననుకోరిక దానియంతట నదియే పుట్టనేరదు. "చక్షుః పశ్యతి రూపాణి మనసా న తు చక్షుషా" (మ. భా. శాం. ౩౧౧. ౧౭)— ఏవస్తువునైనఁ జూచుటకై (వినుట మొదలగు వానికిని) కన్నులకు (చెవులు మొదలగు వానికిని) మనస్సుయొక్క సాయము కావలసియుండును. మనస్సు శూన్యమైనయెడల వస్తువు కన్నులయెదుట నున్నను కాన్పింపదని పూర్వమునఁ జెప్పఁబడినది. ఈవ్యావహారికానుభవ మెఱింగినను, నేత్రాదీంద్రియములు వ్యాపా

రముఁ జేయుచున్నను, మనస్సు నింద్రియములసమీపమునుండి తొలఁగించితి మేని, యింద్రియములయొక్కయు, విషయములయొక్కయు ద్వంద్వములు బాహ్యసృష్టియందున్నను తనకు లేనట్టులె యగును. మఱియు మనస్సునద్వైతకేవల మాత్మయందె (అనఁగా: ఆత్మస్వరూపియగు బ్రహ్మమందె) యనురక్తమగుబ్రహ్మాత్మైక్యముయొక్క సాక్షాత్కారము తనకగునని సహజముగ ననుమానింపఁ బడుచున్నది. ధ్యానముచేతను, సమాధిచేతను, ఏకాంతోపాసనచేతను అత్యంతబ్రహ్మవిచారమందీమానసికస్థితి యుండువానికి దృశ్యసృష్టియందలిద్వంద్వములు, లేక, భేదములు కంటియెదుట నున్నను గాన్పింపనివియే యగును. మఱియు నద్వైతబ్రహ్మస్వరూపముయొక్క పూర్ణసాక్షాత్కారము స్వయముగనె కలుగును. పూర్ణబ్రహ్మజ్ఞానముచేఁ గడకఁ బ్రాప్తమగునీపరమావధి యగుస్థితియందు జ్ఞాత, జ్ఞేయము, జ్ఞానము ననునీమూఁడువిధములగు భేదము (అనఁగా: త్రిపుటి) బొత్తిగనే యుండదు. లేక, యుపాస్యోపాసకభావ మను ద్వైతము మిగులదు. కావున నీయవస్థ యితరుల కెవరికిని చెప్పుటకు సాధ్యము కానేరదు. కారణ మేమి యన: 'రెండవది' యనుశబ్దము నుచ్చరింపఁగనె యీయవస్థ చెడిపోవును. మనుజుఁ డద్వైతమునుండి ద్వైతములోనికి వచ్చె ననుసంగతి స్పష్టముగనే యున్నది. వేయేల? ఈయవస్థ నాకు తెలిసినది యని చెప్పుటసైతము కష్టము. కారణమేమనఁగా: నేనని చెప్పినను యితరునికంటె భిన్నుఁడను గాన మనస్సునకుఁ గాన్పింపవచ్చును. మఱియు బ్రహ్మాత్మైక్యమగుట కిది బాధకముగ నుండును. ఆకారణముచే "యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి...జిఘ్రతి...శృణోతి...విజానాతి, ... యత్ర త్వస్య సర్వ మాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్...జిఘ్రేత్...శృణుయాత్...విజానీయాత్,...విజ్ఞాతార మరే కేన విజానీయాత్, ఏతావదరే ఖల్వమృతత్వ మితి" "చూచువాఁడును, చూడఁబడుపదార్థము ననుద్వైత మెంతవఱకు నుండునో యంతవఱకు నొకఁ డితరుని చూచుచున్నాఁడు, వాసనఁజూచుచున్నాఁడు, వినుచున్నాఁడు, తెలిసికొనుచున్నాఁడు; కాని యివి యన్నియు నాత్మమయము లయినప్పుడు (అనఁగా: స్వపరభేదము లేనప్పుడు) యెవఁ డెవని చూచును, దేనిని వాసనఁ జూచును, దేనిని వినును, దేనిఁ దెలిసికొనును? ఓరీ! ఏది తానే జ్ఞాతయో (అనఁగా: తెలిసికొనువదియో) దానిఁ దెలిసికొను మఱియొక పదార్థము నెచ్చోనుండి తీసికొనిరాఁగలము" అని యాజ్ఞవల్క్యులు బృహదారణ్యకమునందీపరమావధిస్థితిని వర్ణించిరి (బృ. ౪. ౫. ౧౫; ౪. ౩. ౨౭). అందఱు

నితీరుననే యాత్మభూతులు, లేక, బ్రహ్మభూతులు నయినపిదప వారివిషయమయి భీతి, శోకము, లేక, సుఖదుఃఖాదిద్వంద్వములు నుండుటకు వీలుకానేరదు. (ఈశ. ౭) కారణమేమి యనఁగా: దేనివిషయమై భయపడవలసి వచ్చునో, దేనివిషయమై శోకింపవలసివచ్చునో, యది తనకంటె భిన్నముగ నుండవలయును. మఱియు బ్రహ్మాత్మైక్యముయొక్క యనుభవమయినపిదప నిట్టి యేభిన్నత్వమునకు నవకాశమే యుండదు. ఈదుఃఖశోకవిరహితమగు నవస్థకే యానందమని పేరు. ఈయానందమే బ్రహ్మమని తైత్తిరీయోపనిషత్తునందుఁ జెప్పఁబడినది. (తై. ౨. ౫; ౩. ౬). కాని యీవర్ణనయును గౌణముగనే యున్నది. కారణమేమి యనఁగా: ఆనందము ననుభవించువాఁడెవఁడు నిప్పుడెక్కడ నున్నాఁడు? కావున లౌకికానందములకంటె నాత్మానందము చాలవిలక్షణముగ నుండును. బృహదారణ్యకోపనిషత్తులోనే వర్ణింపఁబడినది. (బృ. ౪. ౩.౩౨) బ్రహ్మవర్ణనయందు వచ్చుచున్న యానందశబ్దముయొక్క యీగౌణత్వమును గమనించియే యితర ప్రదేశములందును, "బ్రహ్మ భవతి య ఏవం వేద" "ఎవఁడు బ్రహ్మమును తెలిసికొనునో వాఁడు బ్రహ్మమే" (ముం. ౩.౨.౯) యనుచున్నాఁడని మాత్రమే. (అనఁగా: 'ఆనంద' శబ్దమును దొలఁగించి) బ్రహ్మవేత్త యగుపురుషునియొక్క కవర్ణన చేయఁబడినది. ఉప్పుకల్లు నీటిలో కరగినపిదప నాసీటిలో నిభాగ ముప్పగ నున్నదనియు నిభాగ ముప్పగ నుండలేదనియు చెప్ప నుండినట్టుల బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలిగినపిదప సర్వము బ్రహ్మమయమే యగునని యీస్థితి దృష్టాంతముపనిషత్తులలో నియఁబడినది (బృ. ౨. ౪. ౧౨; ఛాం. ౬. ౧౩); కాని "జయాచీ వదే నిత్య వేదాంతవాణీ"—"ఎవని వాక్కెల్లప్పుడు వేదాంతమును నుడువునో"—యట్టి తుకారామబువాగారీదృష్టాంతమునకు మాఱుగ—

> "గోడపణేఁ జైసా గూళీ, తైసా దేవ జాలా సకళీ
>
> ఆతాం సాంగో కోణాపాశీ, దేవ సబాహ్యాభ్యంతరీ." (తు. గా. ౩౬౨౭.)

"ఓ నాయా బెల్లమున మాధుర్యము లోపలను వెలుపలను సమానముగ నెట్లుండునో యట్లే నలుదెసలను వ్యాపించి యుండుటచే నేవిధముగ భజించి నను నిన్ను నే జూపఁజాలను"—అను సిద్ధముయొక్క మధురము దృష్టాంతమును గైకొని తనయనుభవమును జెప్పెను. పరబ్రహ్మ మింద్రియముల కగోచరమును మనస్సున కగమ్యము నయిన నయ్యది స్వానుభవగమ్యమనుట (అనఁగా: వారివారి యనుభవముచేఁ దెలియఁబడునదియనుట) కిదియే తాత్పర్యము. పరబ్రహ్మమందున్న దశాడి

యజ్ఞేయత్వము, జ్ఞాత జ్ఞేయము నను నీ ద్వైత స్థితిలోనిదే కాని అద్వైతసాక్షాత్కా-
రములోనిదికానేరదు. నేను వేఱు జగత్తు వేఱను బుద్ధి యుండుకాలమున నేమి చేసినను
బ్రహ్మాత్మైక్యము పూర్ణముగ తెలియుంగుటకు శక్యము కానేరదు; కాని యేఱు సము
ద్రమును మింగలేకపోయినను సముద్రమునం బడుటచే నది సముద్రరూపమును
బొందునటుల పరబ్రహ్మములో మునింగినమనుజునకుం దదనుభవము కలుగును; మఱి
యు— "సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని" "సర్వభూతములు తన
యందును, తాను సర్వభూతములయందును" (గీ. ౬. ౨౯.) అనినటు లతనికి
బ్రహ్మమయ స్థితి సంభవించును. పూర్ణబ్రహ్మజ్ఞాన మిటులం కేవలస్వానుభవము నె
యవలంబించి యున్నది యను నీయర్థమును తెలియపఱుచుటకొఱకు— "అవిజ్ఞాతం
విజానతాం విజ్ఞాత మవిజానతాం"— "తనను పరబ్రహ్మము తెలిసినదని యను
వానికి తెలియలేదు. మఱియు తనను తెలియదనియను వానికి తెలిసియున్నది." (కేన.
౨.౩.)—అని పరబ్రహ్మస్వరూపము చక్కని విరోధాభాసాత్మకముగ వర్ణితమయి
నది. కారణమేమి యన: పరబ్రహ్మము తనకు తెలిసినదని యెవ్వండయినను చెప్పినప్పు
డు తాను (జ్ఞాత) వేఱును, తనకుం దెలిసిన (జ్ఞేయము) బ్రహ్మము వేఱును అను నీ
ద్వైతము మనస్సున నుత్పన్నమగుటచే నతనికి బ్రహ్మాత్మైక్యరూప మగునద్వైతాను
భవ మంతవఱకే యై యున్నది. ఈసమయమున న్యూన మయినది, లేక, యపూర్ణ
ముగ నున్నది యని చెప్పువానికి సత్యమగు బ్రహ్మము తెలియలేదని యతనిమాటచేత నే
సిద్ధమగుచున్నది. దీనికి విపరీతముగ తాను బ్రహ్మమను ద్వైతభేదము లేకపోవుటచే
బ్రహ్మాత్మైక్యముయొక్క పూర్ణానుభవము కలిగినప్పుడు తన కది 'తెలిసినది (అనంగా:
తనకంటె నితరమగునది యొకటి తెలిసినది) యనుమాటయె' యతనినోట వచ్చుటకు
వీలులేదు. కావున నీ స్థితియందు (తనకు బ్రహ్మము తెలిసినదని జ్ఞా. చెప్పుటకు నసమ
ర్థుం డగు స్థితియందు) అతనికి బ్రహ్మము తెలిసినదని చెప్పవలసివచ్చును. ఈరీతిన పూ
ర్తిగ ద్వైతభావము లోపించుటయు, జ్ఞాత పూర్తిగ పరబ్రహ్మములోం గలిసి లయ
మును బొందుటయు, నిశ్చయముగ నేకీభావమును బొందుటయును సామాన్యముగ
దుష్కరమని తోంచుచున్నది; కాని యాలోచింపంగ నే కష్టమని కాన్పించెడి యీ
'నిర్వాణ' స్థితి యభ్యాసముచే నైనను, వైరాగ్యముచే నైనను తుదకు మనుజునకు
సాధ్యము కాంగలదని మనశాస్త్రకారు లనుభవముచే సిద్ధాంతముం జేసిరి. 'నేను'
అను దానియొక్క ద్వైతభావ మీ స్థితియందు, నాశమునో, మరణమునో పొంది
యుండుటచే నాత్మనాశములో నిది యొకభేదముగ నున్నదని యనేకులు దలంచు

చున్నారు; కాని యీస్థితి ననుభవించినప్పుడు వర్ణించుట సాధ్యము కాకపోయి నను పిదప నది స్మరణలోనికి రావచ్చు ననువిషయము తెలిసె నేని పూర్వోక్తమగు శంక నిర్మూలమగు నని యందఱును దెలియును. * కాని సత్పురుషులయనుభవము దీనికంటెను బలవత్తర మగు ప్రమాణమై యున్నది. ప్రాచీను లగుసిద్ధపురుషుల యనుభవవర్ణన మటుండనిమ్ము; మొన్న మొన్నసైతము భగవద్భక్తశిరోమణి యగు తుకారామబువాయును—

"ఆపులే మరణ పాహిలే మ్యా డోళా, తో జాలా సోహళా అనుపమ."

(గా. ౩౫౭౯.)

"నేను నామృత్యువును నాకన్నులతోఁ జూచితి. ఇదియు నొకయనుపమ మగు నుత్సవముగ నేయున్నది"—అని యీపరమావధి యగుస్థితి నాలంకారికభాషలో నత్యుత్సాహముతోను, ధన్యతాపూర్వకముగను వర్ణించెను. వ్యక్తము, లేక, యవ్యక్త మగుసగుణబ్రహ్మము నుపాసించి ధ్యానముచే క్రమముగ గొప్పవాఁడగుచు నుపాసకుఁడు తుద కీటిస్థితిని బొందుచున్నాఁడు. అనఁగా:—"అహం బ్రహ్మాస్మి" "నేనే బ్రహ్మగ నున్నాను" (బృ. ౧. ౪. ౧౦) అను బ్రహ్మాత్మైక్యస్థితియొక్క సాక్షాత్కార మతనికి గుచున్నది. మఱియు నతఁడు దానిలో నేస్థితియం దుండు నది, లేక, యేయనుభవము బొందుచున్నదియు సైతె మతనికి గోచరింపనంతజ్ఞాన ములో మునిఁగి యుండును. జాగ్రదవస్థ స్థిరముగ నుండుటచే నీయవస్థ స్వప్న మని, లేక, సుషుప్తి యని వచించుటకు సాధ్యము. మఱియు జాగ్రదవస్థ యందు మేని జాగ్రదవస్థయందు సామాన్యముగఁ గలుగఁబోవు ద్వైతముయొక్క నిఖిలవ్యవహార

---

* ధ్యానముచేతను, సమాధిచేతను లభించెడి యద్వైతముయొక్క కాని యభేదముయొక్క కాని యీ యవస్థ, Nitrous-oxide gas అను పేరుగల యొక విధమగు గాలిని వాసనఁ జూచుటచే సైతము ప్రాప్తమగును. ఈగాలికే 'లాఫింగ్ గాస్' అని పేరు. *Will to Believe and other Essays on Popular Philosophy* by William James. pp. 294, 298. కాని యీ యవస్థ కృత్రిమ మైనది. సమాధిచేఁ గలుగునవస్థ సత్య మైనది. ఇదియే యీరెంటిలో నున్నభేదము. అయిన నీకృత్రిమావస్థయొక్క దృష్టాంతముచే నభేదావస్థయొక్క యస్తిత్వవిషయమై వాద మేమియు నుండదు. కాన నిక్కడ దాని వక్కాణించితి.

ములు నాఁగుచున్నవి. కావుననె స్వప్నము, సుషుప్తి, లేక, జాగ్రత యనునీమూఁడు వ్యావహారికావస్థలకంటె వేఱైనదియగు నిరయి యొకి నాల్గవయవస్థ, లేక, తురీయావస్థ యని శాస్త్రములందు నర్కాణింపఁబడినది. మఱియు నీ స్థితి నొందుటకు నిర్వికల్పసమాధియోగము (అనఁగా: దేనియందు ద్వైతసంబంధము లేశమాత్రము నుండదో యట్టి సమాధియోగమును) నభ్యసించుట యనునదియె పాతంజలయోగదృష్టిచే ముఖ్యసాధన మగుటచే గీతయఁ దన్నయీనిర్వికల్పసమాధియోగ మభ్యాసముచే సంపాదించుకొనుటకు మనుజుఁడు నిరాశఁ జెందరా దని చెప్పఁబడినది. (గీ. ౬. ౨౦–౨౩) ఈ బ్రహ్మైక్యస్థితియే జ్ఞానముయొక్క పూర్ణావస్థ. కారణ మేమియన: సర్వజగత్తును బ్రహ్మస్వరూపము (అనఁగా: ఒక్కటియే) అయినపిదప "అవిభక్తం విభక్తేషు"—అనేకము నేకత్వముఁ జేయుట—అని గీతయందు న్న జ్ఞానక్రియయొక్క విశేషజ్ఞాన మనను గలుగుటకు వీలు లేదు. అటులే నామరూపములకంటె పరమం దున్న యీయమృతత్త్వముయొక్క యనుభవమయినపిదప మనుజులకు జననమరణప్రవాహముస్థితిము స్వయముగనె నశించుచున్నది. కారణ మేమియన:జననమరణములును నామరూపములలోనివే. మఱియు వానికి పరముగనె యితఁడుండును. (గీ.౮.౨౧) ఈకారణముననే తుకారామునువా యీస్థితిని 'మరణముయొక్క మరణ'మని చెప్పెను.(గా. ౩౫౮౫); మఱియు యాజ్ఞవల్క్యుఁ డీకారణముచేతనే యీస్థితి నమృతత్వముయొక్క సీమ, లేక, పరాకాష్ఠ యని నుడువుచున్నాఁడు.ఇదియె జీవన్ముక్తావస్థ.ఈయవస్థయందు దాకౌశగమనము మొదలగుకొన్ని యపూర్వములు నలౌకికములు నగుసిద్ధులు లభించు నని పాతంజలయోగసూత్రముల లోను, ఇంక నితరస్థలములయందును చెప్పఁబడినవి. (పాతంజలసూ. ౩. ౧౬–౫౫) మఱియు నీకారణముననే యనేకులు యోగాభ్యాసవ్యసనమునఁ బడుచున్నారు. కాని యోగవాసిష్ఠములో వర్ణించినటు లాకాశగమనము మొదలగుసిద్ధులు బ్రహ్మనిష్ఠస్థితికి సాధ్యములు, లేక, భాగములు కావు. కావున జీవన్ముక్తుఁ డగుపురుషుఁ డీసిద్ధి నొందుటకు యత్నము చేయఁడు.మఱియు చెప్పవలసిన దేమిటంటే యిదియుఁ గలుగదు. (యోగ. ౫. ౮౯ మాదుము) కావున యోగవాసిష్ఠకారుఁడుమాత్రమే కాక గీతలలోను మీసిద్ధి యొచ్చటను చెప్పఁబడలేదు. ఇదియు చమత్కారమే (మాయయొక్కవిలాసమే) కాని, బ్రహ్మవిద్యకాదు. అని వసిష్ఠులు శ్రీరాములకుఁ జెప్పిరి. అది సత్యమే యయియుండును. సత్యము కాదని నేఁ జెప్పను; కాని యేమిచెప్పినను సిద్ధ బ్రహ్మవిద్యయొక్క విషయము కాదనుసంగతి మాత్రము నిర్వివాదముగ నున్నది. కావున "ఇట్టిసిద్ధులు లభించినను, లభింపక పోయినను, వానిని

లక్ష్యపెట్టక, లేక, వాని నిచ్ఛయింపక, లేక, వానికై యాశపడక, సర్వభూత ములందును నొకయాత్మయె కలదను నీపరమానందియగు బ్రహ్మనిష్ఠయొక్క స్థితి మనకు నేతీరున ప్రాపింపు నని యెన్నుచు, దాని నిమిత్తమై మనుజుఁడు యత్నింప వలయును. అణిమాదిసిద్ధు లనువ్యసనములోఁ బడరాదు." అని బ్రహ్మవిద్య చెప్పుచున్నది. బ్రహ్మజ్ఞాన మనునది యాత్మయొక్క శుద్ధావస్థ నున్నది; కాని కనుకట్టు, లేక, మాయికచమత్కారము కానేరదు. మఱియు నిట్టిచమత్కారముచే బ్రహ్మజ్ఞానమునకు మహిమ లేకపోవుటయే కాక బ్రహ్మవిద్యయొక్క మహత్త్వమునకు నీచమత్కార మనునది పూర్తముఁ జేయునదియుఁ గానేరదు. పక్షులును, ఇప్పుడు విమానములుకలిగినజనులును నాకసమునందు పఱుగిడుచుండు; కాని యంతమాత్రముచే వారిని బ్రహ్మవేత్త లనరు. వేయేల గమనము మొదలగుసిద్ధులను బొందినకొందఱు పురుషులు మాలతీమాధవీయనాటకములోనియఘోరఘంటునివలె క్రూరులుగను, ఘాతుకులుగను కూడ నుండవచ్చును.

బ్రహ్మాత్మైక్యరూపమగు నానందమయ స్థితియొక్క యనిర్వాచ్యానుభవ మితరులకు పూర్ణముగఁ జెప్పుటకు శక్యము కానేరదు. కారణ మేమి యన: వాఁడితరులకుఁ జెప్పవలసి వచ్చెనేని 'నేను-నీవు,' మొదలగుద్వైతభాషనె మాటలాడవలసి వచ్చును. మఱియు నీద్వైతభాషయం దద్వైతసర్వానుభవమును వ్యక్తీకరించుట సాధ్యము కానేరదు. కావున నుపనిషత్తులలో వర్ణింపఁబడిన యీపరమానంద స్థితియు అపూర్ణము, లేక, గౌణ మని తెలిసికొనవలయును. మఱియు నీవర్ణన గౌణమయినను సృష్ట్యుత్పత్తి, రచన మొదలగువాని గలియఁ జేయుట కనేకస్థలములం దుపనిషత్తులలో నున్నశుద్ధద్వైతవర్ణనయు గౌణ మనియే నుడువవలయును. ఉదాహరణ మేమి యన: ఆత్మస్వరూపము శుద్ధము, నిత్యము, సర్వవ్యాపియు, అవికారియు నై యున్నది. ఇట్టిబ్రహ్మమందునుండియే, పిదప హిరణ్యగర్భుఁ డను పేరుగలసగుణ పురుషుఁడు, లేక, నీరము మొదలగుసృష్టిలోని వ్యక్తపదార్థములు క్రమక్రమముగ నిర్మితము లైనవి యనియు, లేక, యీనామరూపముల నిర్మించినపిదప జీవరూపముగ పరమేశ్వరుఁ డందు ప్రవేశించెననియు (తై ౨.౬; ఛాం. ౬.౨-౩; బృ. ౧. ౪. ౭) నుపనిషత్తులలోఁ జెప్పఁబడిన దృశ్యసృష్టియొక్కయుత్పత్తి యద్వైతదృష్టిచే యథార్థము కానేరదు. కారణ మేమి యన: జ్ఞానగమ్యుఁ డగు నిర్గుణపరమేశ్వరుఁడే నలుదెసల వ్యాపించియుండెనేని యొకటి, రెండవదానిని బుట్టించె నని చెప్పుటయు తాత్త్వికదృష్టినిబట్టి నిర్మూల మగును; కాని సామాన్య

జనులకు సృష్టిరచనను దెలియఁ జేయుటకై వ్యావహారిక (అనఁగా: ద్వైతభాష) మనునదియె ముఖ్యమగుసాధన మగుటచే వ్యక్తసృష్టియొక్క (అనఁగా: నామ రూపములయొక్క) యుత్పత్తినిగుఱించి పైఁ జెప్పినచొప్పున యుపనిషత్తులలో నున్నది. అయినను వానియందు సైత మద్వైతభావ మధిక స్థిరముగనుండుటచే నిట్టి ద్వైతవ్యావహారికభాష ప్రయోగింపఁబడినను మూలమం దద్వైతమే సత్య మని యనేక ప్రదేశములందుఁ జెప్పఁబడినది. సూర్యుఁడు తిరుగుటలే దని నిశ్చయ జ్ఞానము కలిగినను సూర్యుఁ డుదయించుచున్నాఁ డనియు నస్తమించుచున్నాఁ డనియు మనము చెప్పుచున్నటులే యొకయాత్మరూపియగు పరబ్రహ్మ మఖండముగ నలుదెసల నిండియుండుటచే నది యవికార్య మనుట నిశ్చయ మని స్థిరమయి నను "పరబ్రహ్మమునుండి వ్యక్త మయినజగత్తు నిర్మితమైన'దను భాష యుప నిషత్తులలో నక్కడక్కడ నున్నది; మఱియు గీతలయందు నటులె 'నాయొక్క సత్యస్వరూప మవ్యయము నుత్తమునై యున్నది' (గీ. 7. ౨౪) అని చెప్పుచు, 'నేను సర్వజగమును పుట్టించినాను' (గీ. 4. ౬) అని భగవంతుఁడు చెప్పినాఁడు గాన దీనియందలి రహస్యమును కనిపెట్టినయెడల నవి శబ్దమును బట్టి సత్యములుగనే యున్నవి. అవియే ముఖ్యముగనున్నవి"యనియెన్ని, యనేకులగుపండితులు ద్వైతము, లేక, విశిష్టాద్వైత ముపనిషత్తులలోఁ బ్రతిపాదింపఁబడియున్నదని సిద్ధాంతీకరించు చున్నారు. అంతట నొకనిర్గుణమగుబ్రహ్మమే వ్యాపించియున్న దని యనునెడల నీయవికారియగుబ్రహ్మమందుండి వికారియు నశ్వరము నగుసగుణపదార్థ మెట్లు పుట్టిన దనుప్రశ్నకు సమాధాన ముండదు. కారణ మేమియన: నామరూపాత్మక సృష్టిని మాయయని చెప్పినను నిర్గుణబ్రహ్మమందుండి సగుణమగుమాయ పుట్టుటయే తర్కదృష్టిచే శక్యము కాకపోవుటవలన నద్వైతవాదయుక్తి శూన్య మగుచున్నది. వీనికంటె సాంఖ్యశాస్త్రమున చెప్పినటులు నామరూపాత్మక మగువ్యక్తసృష్టి యొక్క ప్రకృతివంటి యొకానొక సగుణము నవ్యక్తము నగురూపము నిత్య మని యొప్పుకొని, యంత్రములోనుండునావికవలె దానిలో నుండునదియు, పరబ్రహ్మ రూప మయినదియు నగుమఱియొక నిత్య మగుతత్వము జగమున నోతప్రోతము(వీడు గుపేక)గ నిండియున్న దనియు (బృ.3.7) నిరంటికిని దానిమ్మపండులోని విత్తులకు వలె నైక్యమే యను యంగీకరించుట మిక్కిలి ప్రశస్తముగ నుండు ననియు వారు చెప్పుదురు; కాని యుపనిషత్తులతాత్పర్య మీరీతిగ నిశ్చయించుట యుక్తము కాదని మామతము. ఉపనిషత్తులలో నొకానొకప్పుడు ద్వైతమును, మఱియొకప్పుడు, శుద్ధాద్వైతమును వర్ణించు చుండుటచే నిరంటికి నేకవాక్యత చేయవలసినయే

యున్నది; కాని యద్వైతవాదము ముఖ్య మని యంగీకరించి నిర్గుణబ్రహ్మము సగుణ మగుటకు మాత్రము మాయికమగుద్వైతముయొక్క స్థితి ప్రాప్త మయినటుల కాన్పించుచున్న దని యంగీకరించుటచే సర్వవచనములకును వ్యవస్థ కుదిరినట్లు ద్వైత పక్షము ప్రధాన మని యంగీకరించిన కుదురదు. ఉదాహరణము:—"తత్త్వమసి" ఈవాక్యమందున్న పదములయొక్క యన్వయము ద్వైతమతానుసారముగ నెప్పుడును బాగుగ కుదురదు. ద్వైతుల కీప్రతిబంధము తొలఁగకపోలేదు; కాని, తత్త్వం=తస్యత్వం— అనఁగా: నీకంటె భిన్నమగుదానిసంబంధుఁడవుగా నీవున్నావు, వాఁడే నీవు కావు—అని యేదో యొకవిధమున నీమహావాక్యమును సమన్వయించి ద్వైతులు తృప్తిఁజెందుదురు; కాని కొంత సంస్కృతజ్ఞాన ముండి, పక్షపాతము లేక విచారించు నెవల యొక్కొకనికి నిటులు క్రమము తప్పిచేయుట వలన నేర్పడునర్థము సత్యము కానేరదని వెంటనే తెలియును. కైవల్యోపనిషత్తున "స త్వ మేవ త్వ మేవ తత్" (కై. ౧. ౧౬) అని 'తత్' 'త్వమ్' అనుశబ్దములను క్రమము తప్పనటు లొనర్చి పైమహావాక్య మద్వైతపరముగనే యున్న దని సిద్ధాన్తము చేయఁబడినది. వేరేల? మొత్తముపై నుపనిషత్తులయొక్క మంచిమంచిభాగములను ఛేదించి తాఱుమాఱుసేయని యెడలను, తెలిసియు దానియందు దురుద్దేశమును బొందని యెడలను, ఉపనిషచ్ఛాస్త్రమునం దద్వైతమతము తప్ప వేఱొక రహస్యమున్న దని నిరూపించుటకు సాధ్యము కానేరదు. కాని యీవాద మెప్పుడును సమాప్తమగునది కానేరదు. కావున దానివిషయమై యిక్కడ విశేషము నేను విచారణఁ జేయుటచే వచ్చుఫలము లేదు. అద్వైతము గాక యితరమతములు రుచించువారు దానిని సంతోషముతో స్వీకరింపవచ్చును. మహాత్ములచే నుపనిషత్తులయందు "నేహ నా నాస్తి కించన" (బృ. ౪. ౪. ౧౯; కఠ. ౪. ౧౧)—ఈ సృష్టియం దేవిధమయిన నానాత్వము లేదు. ఉన్నదంతయు మూలమునందే "ఏక మేవాద్వితీయమ్" (ఛాం. ౬. ౨. ౨.) అని స్వానుభవమును స్పష్టముగఁ జెప్పి పిదప "మృత్యోః స మృత్యు మాప్నోతి య ఇహ నా నేవ పశ్యతి" "ఈజగత్తున నెవరికి నానాత్వము గాన్పించుచున్నదో వారు జననమరణము లనుచక్రమున పడుచున్నారు." అని చెప్పఁబడినమాహాత్మ్యముయొక్క యభిప్రాయ మద్వైతముతప్ప వేఱొకవిధముగ నుండుటకు సాధ్య మగునని నాకు తోఁపదు. కాని యనేకవైదికశాఖలం దనేకోపనిషత్తులుండుటచే మొత్తముపై సర్వోపనిషత్తులయొక్కయు తాత్పర్యమొక్కటియె యగునా? కానేరదా? యనువిషయ

మును శంకించుటకు నొకప్పుడు కొంతయవకాశము ప్రాపించును. గీతలలో నట్టి యవకాశము లేదు. గీత యనునది యొక గ్రంథమగుటచే దానియం దొకవిధమగు వేదాంతమే ప్రతిపాద్య మనువిషయము స్పష్టముగఁ గాన్పించుచున్నది; అది యేమి యని విచారింప నారంభించితి మేని, సర్వభూతములు నష్టమాయినను స్థిరముగ నున్నయొకవస్తువే నిజమయిన (గీ. ౮. ౨౦) సత్యమగుటచే పిండమందును బ్రహ్మాండమందును కలసి యంతటను నదియె నిండియున్నది. (గీ. ౧౩. ౩౧), అని అద్వైతపరముగ సిద్ధాంతమును జేయుట యావశ్యక మైనది. వేయేల' గీతలలోఁ జెప్పఁబడిన యాత్మౌపమ్యబుద్ధి యను నీతితత్త్వమునకు పూర్ణమగు నుపపత్తియు నద్వైతముకంటె వేఱొక వేదాంతదృష్టిలో కుదురదు. శ్రీశంకరాచార్యులవారికాలమునను, తదుత్తరకాలమునను వెలువడినయద్వైతప్రతిపాదకము లైనయనేకములగు కోటీలును, ప్రమాణములును మొదలగునవియన్నియు గీతయందు ప్రతిపాదింపఁబడినవి యని చెప్పవలయు నని నాయభిప్రాయముకాదు. ద్వైతులు, అద్వైతులు, విశిష్టాద్వైతులును, వీరిసంప్రదాయములును బయలువెడలుటకంటె పూర్వమె గీత పుట్టినది కావున, నేవిధ మగుసాంప్రదాయికయుక్తులును గీతలయందుండుటకు వీలులే దనిచెప్పుటకు మాకును నిష్టమే. కాని గీతల యందున్న వేదాంతము సామాన్యముగ శాంకరసంప్రదాయమునం దున్నజ్ఞానము ననుసరించి యద్వైతపరముగనె యున్నదిగాని ద్వైతపరము గా దనిచెప్పుట కేమియు బాధకము లేదు; కాని తత్త్వజ్ఞానదృష్టితో గీతయందును శాంకరసంప్రదాయమునందును, ఇట్లేకమత్యముండినను నాచారదృష్టిచేఁ గర్మసన్న్యాసముకంటె, గీత, కర్మయోగమునకు నధిక మగు మహత్త్వము నిచ్చినది యగుటచే గీతాధర్మము శాంకరసంప్రదాయముకంటె వేఱుగ నున్నదని నామతము; కాని దానిం బిదప విచారింతము. ప్రస్తుతము తత్త్వజ్ఞానముం గూర్చి చర్చించుచున్నాము; మఱియు నీతత్త్వజ్ఞానము గీతలయందు శాంకరసంప్రదాయమందు నొకరీతిదే యగుటచే నద్వైతముగ నుండు ననిమాత్రమే యిక్కడ చెప్పఁ దగినది. ఇతరసాంప్రదాయికభాష్యములకంటె గీతయొక్క శాంకరభాష్యమునకు నింతయధికమహిమ వచ్చుటకు కారణ మిదియే యయియున్నది.

సమస్తనామరూపములను జ్ఞానదృష్టిచేఁ జూచితి మేని యొకయవికారియు నిర్గుణము నగుతత్త్వమె స్థిరముగ నుండును. మఱియు నాకారణమున పూర్ణము సూక్ష్మము నగువిచారమునం దద్వైతసిద్ధాంతమే స్వీకరింపవలసివచ్చును. ఇంతమా

త్రము సిద్ధమైనపిదప, నిర్గుణము, నవ్యక్తము నగునొక ద్రవ్యము నందుండి నానా విధమగునవ్యక్తమైనసగుణసృష్టి యెట్లు కలిగినదియు నద్వైతవేదాంతదృష్టితో వ్యాఖ్యానము చేయవలసివచ్చును. నిర్గుణుండగుపురుషునివలె త్రిగుణాత్మకమగు ప్రకృతి (అనఁగా: సగుణప్రకృతి) యనాదియు స్వతంత్రము నని చెప్పి సాంఖ్యులీప్రశ్నను వదలించుకొని రని పూర్వమే చెప్పఁబడినది; కాని సగుణమగుప్రకృతి యీతీరున స్వతంత్ర మనిచెప్పినను జగత్తునకు మూలతత్త్వములు రెండగును గాన పూర్వము చెప్పఁబడిన యనేకకారణములంబట్టి పూర్ణముగ నిశ్చయింపఁబడిన యద్వైతమతమునకు బాధవచ్చును; మఱియు సగుణప్రకృతి స్వతంత్రమైన దని యొప్పుకొనవేని మూలమైన యొకనిర్గుణద్రవ్యమునందుండి నానావిధసగుణసృష్టి యెట్లుత్పన్నమైన దని చెప్పుటకు సాధ్యము కాదు. కారణమేమియన: నిర్గుణము నందుండి సగుణము (అనఁగా: ఏమియు లేకపోవుటనుండి మఱియొకటి యేదియు) ఉత్పన్నమగుటకు శక్యము కానేర దను సత్కార్యవాదముయొక్క సిద్ధాంతము నద్వైతులు సైతి మొప్పుకొందురు. ఇందువలన మూలమున రెండుపక్షములందును చిక్కుగనే యున్నది. అట్లైన నీచిక్కు వదలు టెట్లు? అద్వైతమును వదలివేయక నిర్గుణమునందుండి సగుణ ముత్పన్నమగుటకు మార్గము నుడువవలయును. అట్లు నిర్గుణమునందుండి సగుణము వచ్చుట సత్కార్యవాదమునకు విరుద్ధముగఁ గాన్పించును. ఇది గొప్పచిక్కే' చేయేల? అద్వైతసిద్ధాంతమును స్వీకరించుట కిదియే ముఖ్యమగుప్రతిబంధక మని యనేకులయభిప్రాయము. ఈకారణముచేతనే ద్వైతమతము వెడలినది; కాని యద్వైతులను పండితులు తమబుద్ధిబలముచే నీవికటమగుచిక్కును సైతము దాఁటుటకు నయుక్తికమును సాటి లేనిదియునగు నొకమార్గమును కని పెట్టిరి. సత్కార్యవాదముయొక్క, లేక, గుణపరిణామవాదముయొక్క సిద్ధాన్తము, కార్యకారణము లను నిరెండు నొకకోటియందే, లేక, యొకవర్గమునందే యున్నప్పుడు సమన్వితమగును. కావున సత్యమును, నిర్గుణము నగుబ్రహ్మమునందుండి సత్యమును సగుణము నగుమాయ యుత్పన్నమగుటకు వీలు లేదని యద్వైతవేదాంతులు సైతి మొప్పుకొందురు; కాని రెండుపదార్థములును సత్యములయినప్పుడే యీనియము నొప్పుకొందురు. ఎక్కడ నొకపదార్థము సత్యమును, రెండవపదార్థము కేవలము దానికి దృశ్యముగ నున్నదో యక్కడ సత్కార్యవాదము దానికి సమన్వయము కానేరదు. సాంఖ్యులు పురుషునివలె ప్రకృతిసైతము స్వతంత్రమును, సత్యము నగుపదార్థ మనియందురు. కావున నిర్గుణపురుషునియం

దుండి సగుణప్రకృతియొక్కయుత్పత్తి సత్కార్యవాదానుసారముగ నుపపన్న మని సమన్వయించుటకు సాధ్యము కానేరదు. కాని మాయ యనాది యయినను, నది సత్యమును, స్వతంత్రమును కాదు. గీతయందుఁ జెప్పినటుల 'మోహము' 'అజ్ఞానము' లేక, 'యింద్రియములకు గోచరించుదృశ్యము' నై యున్నదని యద్వైత వేదాన్తము యొక్క సిద్ధాంతమగుటచే సత్కార్యవాదమునందుండి యుత్పన్నమగు నాక్షేపణ యీయద్వైతసిద్ధాన్తమునకు తగుల నేరదు. కుమారుఁడు తండ్రియొక్క గుణపరిణామముచే పుట్టినాఁడని చెప్పుదుము; కాని తండ్రియనువాఁ డొకవ్యక్తియే యగుటచే నాతనికొడుకొకానొకప్పుడు బాలునియొక్కయు, తరుణునియొక్కయు, వృద్ధునియొక్కయు, వేషము వేసికొనునెడల నీవ్యక్తికిని, అసవాయుని యొక్క యనేకవేషములకును గుణపరిణామరూప మగు కార్యకారణభావ ముండదని మనకప్పుడును కాన్పించుచున్నది. అటులె సూర్యుఁ డొక్కఁడే యని నిశ్చితమైనపిదప నీటియందుఁ గాన్పించుసూర్యుఁడు భ్రమమాత్రుఁడనియు, గుణపరిణామమూలముచే నుత్పన్నుఁడగు వేఱొకసూర్యుఁడు కాఁడనియు చెప్పుచున్నాము. మఱియు దుర్భిణిచే నేగ్రహముయొక్క యైనను సత్యస్వరూపము నిశ్చయించిన పిదప కంటికి మాత్రమే కాన్పించు నాగ్రహస్వరూపము, కన్నులయొక్క దుర్బలతచేతను, నడుమ నత్యంతదూర ముండుటచేతను నుత్పన్నమగు కేవలదృశ్యముగనే యున్నదని జ్యోతిశ్శాస్త్రమున స్పష్టముగఁ జెప్పఁబడినది. ఏవిషయమైనను నేత్రాదీంద్రియములకు ప్రత్యక్షగోచర మైనంతమాత్రముచేతనే యీవిషయము స్వతంత్ర మైనదియు సత్యమయినదియు నని యంగీకరించుటకు వీలు లేదని చెప్పుట బాగుగనే యున్నది. మఱియు నాన్యాయమే యధ్యాత్మశాస్త్రమునకును సంబంధింపఁజేసి, జ్ఞానచక్షుస్స్వరూప మగు దుర్భిణిచే నిశ్చయింపఁబడిననిర్గుణపరబ్రహ్మ మనునదియె సత్యమైన దనియు, జ్ఞానశూన్యము లగుచర్మచక్షుస్సులకు గోచరము లగునామరూపము లీపరబ్రహ్మముయొక్క కార్యములు కావనియు, నింద్రియదౌర్బల్యముచే నుత్పన్న మగు కేవలభ్రమ (అనఁగా: మోహాత్మకదృశ్యము) యనియు చెప్పుట కేమి యభ్యంతరముండును? నిర్గుణమునందుండి సగుణ ముత్పన్నము కాదను నాక్షేపణ యిచ్చో సంబంధింప నేరదు. కారణ మేమియన: రెండువస్తువులు నొకకోటి (వర్గము) యందున్నవి కావు. ఒకటి సత్యముగను, మఱియొకటి కేవలదృశ్యముగను నున్నవి. మఱియు మూలమునం దొకసత్యవస్తువే యుండినను, చూచువారిదృష్టిభేదముచేఁ గాని, యజ్ఞానముచేఁ గాని, లేక, యంధత్వముచేఁ గాని యాయొకవస్తువుయొక్క

స్వరూపమే మారుచున్నటుల మనయనుభవములో నున్నది. ఉదాహరణము:—
చెవికి వినఁబడుశబ్దము, నేత్రములకుఁ గాన్పించురంగు నను రెండుగుణములు చూడుము. వీనిలో చెవికి వినఁబడుధ్వనిని మిక్కిలి సూక్ష్మముగఁ బరీక్షించి, 'శబ్ద'మనఁగా, గాలియొక్కబరువు, లేక, గతి యని యాధిభౌతికశాస్త్రజ్ఞులచేఁ బూర్ణముగ సిద్ధాన్తము చేయఁబడినది. అటులే చక్షుర్గోచరమగు ఎఱుపు, పసుపు, నలుపు మొదలగు రంగులును మూలము నందొకసూర్యప్రకాశముయొక్క వికారములే యగుటచే, సూర్యప్రకాశముగూడ నొకవిధమగుగతి, లేక, కదలికగనే యున్నదని యిప్పుడు సూక్ష్మశోధనయందు నిశ్చయింపఁబడినది. "గతి' మూలమునందొక్కటియె యయినను, ఆగతిచే కర్ణము శబ్దమును, నేత్రములు రంగును నిశ్చయించునేని, యీన్యాయమునే విశేషముగ వ్యాపకమగునట్లు సర్వేంద్రియములకు సంబంధింపఁ జేసినప్పుడేదయిన నొకయవికార్య మగుపదార్థముపై మనుజునియొక్క వేర్వేఱింద్రియములు తమంతటతామే శబ్దరూపాద్యనేకనామరూపాత్మకగుణముల యొక్క 'అధ్యారోపము' చేసి నానాప్రకారము లగుదృశ్యములను బుట్టించుచున్నవి. మూలమునందున్నయొకపదార్థమునందే దృశ్యములగు గుణములు, లేక, నామరూపము లుండవలసిన యవసరమేమియు లే"దని సమస్తనామరూపములయొక్క యుత్పత్తివిషయములో సత్కార్యవాదముయొక్కసాయము లేకపోయినను మంచిసమాధానమును జెప్పనచ్చును. మఱియు నీయర్థమును సిద్ధింపఁజేయుటకై రజ్జువునందు సర్పముయొక్క, లేక, శుక్తియందు రూప్యముయొక్కభ్రమ యుత్పన్నమగుటయు, లేక, నేత్రములందు చేతివ్రేలునుంచుటచే నొకపదార్థము రెండుగఁ గాన్పించుటయు, లేక, వేర్వే ఱగురంగుగలిగిన యుపనేత్రములను ధరించితిమేని యొకపదార్థమే వేర్వే ఱగురంగులతోఁ గాన్పించుటయు మొదలగు ననేకదృష్టాంతములు వేదాన్తశాస్త్రమునందుఁ జెప్పఁబడినవి. మనుజునియింద్రియము లతని నెప్పుడును వదలునవి కావు గావున, జగత్తునందలి నామరూపములు, లేక, గుణములు నెప్పుడు నతనికిఁ గాన్పించుననుసంగతి సత్యము; కాని యింద్రియవంతుఁ డగుపురుషునియొక్క దృష్టిచే జగత్తుయొక్క యేయింద్రియసాపేక్ష మగుస్వరూపము కాన్పించుచున్నదో యదియే యీజగత్తునకు మూలమందు నుండునది (అనఁగా: నిరపేక్షము నిత్యము నగుస్వరూపము) యని చెప్పుటకు వీల్లుగాలేదు. ప్రకృతిమునందు మనుజున కున్న యింద్రియము లన్నింటికంటె నెచ్చుతగ్గువి కాని యగునింద్రియము లుండెనేని, యీసృష్టి యతనికిఁ గాన్పించునట్లు కాన్పింపకపోవును. మఱియు నిది సత్య మగు

నేని చూచుపురుషులయొక్క యింద్రియాపేక్షనుంచక, సృష్ట్యారంభమున నున్న తత్త్వముయొక్క నిత్యము సత్యము నగుస్వరూపమెద్దియో చెప్పు మని యెవరయిన నడిగిన, ఆమూలతత్త్వము నిర్గుణ మగుటచే మనుజునకు సగుణముగఁ గాన్పించుట యతని యింద్రియధర్మముగనే యున్న దని సమాధానము చెప్పవలసి వచ్చును. ఆధిభౌతికశాస్త్రమునందు కేవల మింద్రియగోచరము లగువిషయములె పరీక్షింపఁ దగినవి యగుటచే నిట్టిప్రశ్నయే యెప్పుడును కలుగదు; కాని మనుజుఁడును వాని యింద్రియములును నశించినయెడల పరమేశ్వరుఁడును లేనివాఁడే యగును. లేదా, మనుజునకిది యిట్టిదని యని కన్పట్టుటచే నది త్రికాలాబాధితము, నిత్యము, నిరపేక్షము నగుస్వరూపముగనే యుండెనేయను నని చెప్పుటకు వీలులేదు. కావున జగదారంభమునను్న సత్యముయొక్క మూలస్వరూప మేది యనువిషయ మీ యధ్యాత్మశాస్త్రమునందు విచారించునప్పుడు మనుజునియొక్క యింద్రియముల యపేక్ష గలదృష్టిని వదలి కేవలజ్ఞానదృష్టిచే (అనఁగా: శక్య మగునంత బుద్ధిస్వలతచేఁ) దుదకు విచారింప వలసివచ్చును. అట్లు చేసిన మేని యింద్రియగోచరము లగుసర్వసగుణములును స్వయముగ వెలువడిన పరము బ్రహ్మయొక్క నిత్యస్వరూప మింద్రియాతీత (అనఁగా: నిర్గుణ) మగుటచే నదే యన్నింటిలోను శ్రేష్ఠ మనునది సిద్ధ మగును. నిర్గుణవస్తువుయొక్క సర్గన మెట్లు చేయును? ఇందువలననే పరబ్రహ్మముయొక్క కడపటి (అనఁగా: నిరపేక్షమును, సత్యము నగు) స్వరూపము కేవలనిర్గుణమే కాక, యనిర్వాచ్యముగ నున్న దనియు, ఈనిర్గుణస్వరూపమునందే మనుజునకు నతనియింద్రియములకు నుండు సంబంధముచే సగుణమగుదృశ్యవస్తువు కాన్పించుచున్న దనియు నద్వైతవేదాంతమున సిద్ధాంతము చేయఁబడినది. కాని నిర్గుణమును సగుణముగఁ జేయు నీశక్తి యింద్రియములకైన నెట్లువచ్చునని యిచ్చ మఱియొకప్రశ్న వెలువడును. "మానవజ్ఞానముయొక్క గతి యిచ్చట కుంఠిత మగును గాన యీయింద్రియములు జ్ఞానశూన్యము లగుటచేత, నిర్గుణపరబ్రహ్మమందు సగుణ జగత్తును, దృశ్య (కన్పట్టునది) మగునట్టి యీమాయాత్మ యజ్ఞానముయొక్క పరిణామముగ నున్నది, లేక, యింద్రియము లయినను పరమేశ్వరునిసృష్టియందుఁ గలిగినవే యగుటచే సగుణసృష్టి యను (ప్రకృతి), నిర్గుణపరమేశ్వరునియొక్క యొకదైవమాయగా నున్న దని మాత్రమే నిశ్చితముగ ననుమానించి యిచ్చో స్వస్థముగ కూర్చుండవలసివచ్చును" అని యద్వైతవేదాన్తశాస్త్రమునందు దీనికి సమాధానముఁ జెప్పుదురు. (గీ. ౭. ౧౪). అప్రబుద్ధులగు (అనఁగా: కేవలేంద్రియములచే చూచు వట్టి) లోకులకు పరమేశుఁడు వ్యక్తముగను, సగుణముగను గాన్పించినను, పరమే

శ్వరునియొక్క సత్యమును, శ్రేష్ఠము నగుస్వరూపము నిర్గుణ మగుటచే దానిని జ్ఞానదృష్టిచే తెలిసికొనుటయే జ్ఞానముయొక్క పరమావధి యనునది మొదలుగా గీతలయందు వర్ణింపఁబడినదానికి ముఖ్యకారణ మిప్పుడు తెలియును. కాని పరమే శ్వరుఁడు మూలమున నిర్గుణుఁడగుటచే నతనియందే మనుజునియొక్క యింద్రియము లకు సగుణసృష్టియొక్క వివిధమగుదృశ్యము కన్పట్టు ననునది యెటుల నిర్ణయింపఁ బడినను, ఈసిద్ధాంతమున 'నిర్గుణ'శబ్దముయొక్క యర్థ మేమి యని తెలిసికొనుటకు మఱికొంత వ్యాఖ్యానముఁ జేయుట యావశ్యకము. "గాలియొక్క తరంగములపై శబ్ద రూపాదిగుణములయొక్కయు, లేక, శుక్తియందు రూప్యముయొక్కయు నధ్యా రోపమ్ము మనయింద్రియములచే చేయఁబడినప్పుడు, గాలియొక్క తరంగములందు శబ్దరూపాదికముగాని, శుక్తియందు రూప్యముయొక్క గుణము గాని లే దనుసంగతి యథార్థమే; కాని యధ్యారోపితములగుగుణములు దానియందు లేకపోయినను, వానికంటె నితరములగుగుణములు మూలపదార్థమున లేనే లే వని చెప్పుటకు వీలు లేదు. కారణ మేమి యనఁగా: శుక్తియందు రూప్యముయొక్క గుణ మేమియు లేక పోయినను రూప్యముయొక్క గుణముకంటె నితర మగుగుణ ముండు నని మనము ప్రత్యక్షముగఁ జూచుచున్నాము. కాని యింద్రియములచేఁ దమయజ్ఞానమూల మున మూలబ్రహ్మమం దారోపింపఁ బడినగుణము లీ బ్రహ్మమందు లే వని చెప్పినను, నితరగుణము లీ పరబ్రహ్మమందు లేకపోవుట యెట్లు? మఱియు నుండెనేని యది నిర్గుణ మగుట యెట్లు?" అని యొకశంక యిచ్చో నుత్పన్న మగును. మఱియు మిక్కిలి యధిక మగుసూక్ష్మదృష్టితో విచారించితి మేని, యింద్రియములచే నధ్యారోపితము లగుగుణములకంటె మూలబ్రహ్మమునం దితరములగుగుణము లుండు నని యంగీక రించినను నవి మన కెట్లు తెలియును? మనుజునకుఁ దెలియుగుణములన్నియు వాని యింద్రియములమూలముననే తెలియును. మఱియు నింద్రియగోచరములు కానివి తెలియనే తెలియ వని తోఁచును. కావున నింద్రియములచే నధ్యారోపితము లగు గుణములకంటె పరబ్రహ్మమం దేయితరగుణము లుండినను నవి మనకుఁ దెలిసికొను టకు శక్యములు కావు; మనకు తెలిసికొనుటకు శక్యముకాని గుణములు పరబ్రహ్మ మం దున్న వని యనుటయు న్యాయ్యదృష్టిచే యోగ్యము కానేరదు. కావున గుణ శబ్దమునకు "మనుజునకుఁ దెలియుగుణములు" అని యర్థము. కావున నీయర్థమునందు బ్రహ్మము నిర్గుణమే యని వేదాంతులు సిద్ధాంతముఁ జేయుచున్నా రని సారాంశము. మనుజులకు నతర్క్యములగు గుణములుగాని, శక్తులుగాని మూలపరబ్రహ్మస్వరూప మునందు లే వని యద్వైతవేదాంతులు చెప్పరు. ఇతర వేదాంతులును చెప్పరు.

గాదేల? ఇంద్రియములయొక్క పూర్వమునందుఁ జెప్పఁబడినయజ్ఞానము, లేక, మాయ యనునది యామూలపరబ్రహ్మముయొక్కయే, యొకయతర్క్య మగుశక్తిగ నుండవలయు నని వేదాంతులు పైతము చెప్పుచున్నా రని పూర్వమునందె చెప్పఁబడినది.

త్రిగుణాత్మకమాయ (అనఁగా: ప్రకృతి) స్వతంత్రమగువస్తువు కాదుగాన, నేకవిధము, నేకము నైన నిర్గుణబ్రహ్మమందే మనుజునియింద్రియము లెప్పుడు నజ్ఞానమూలమున సగుణమగుదృశ్యము నధ్యారోపించుచున్నవి. ఈమతమును వివర్తవాద మని చెప్పుచున్నారు. నిర్గుణబ్రహ్మ మొకటియె మూలతత్త్వ మయియుండఁగా నానావిధమగుసగుణజగత్తు తొలుత నెటుల కలిగె ననుదానికద్వైతవేదాంతానుసారముగ నీసమాధానము చెప్పఁబడినది. కాణాదన్యాయశాస్త్రమునం దసంఖ్యములగు పరమాణువులే జగత్తునకు మూలకారణ మని సిద్ధాంతీకరింపఁబడినది. కావున నైయాయికు లీపరమాణువులను సత్యము లందురు. కనుక నీయసంఖ్యములగుపరమాణువులయొక్క సంయోగ మగుట ప్రారంభ మగునేని సృష్టియందలి యనేకపదార్థములు పుట్టుచుండు నని వారిచే నిశ్చయింపఁబడినది. ఈమతమునందు పరమాణువులకు సంయోగ మారంభ మయినపిదప సృష్టినిర్మాణ మగు నని చెప్పఁబడుటచే దీనిని 'ఆరంభవాద'మని చెప్పుదురు. కాని నైయాయికులయొక్క యీ యసంఖ్యపరమాణుకారణమతము నొప్పుకొనక 'ఒక్కటియు, సత్యమును, త్రిగుణాత్మకము నగుప్రకృతియె,' జడసృష్టికి మూలకారణముగ నున్న దనియు, ఈత్రిగుణాత్మకప్రకృతియం దున్నగుణములవికాసము చేతఁగాని, పరిణామము చేతఁగాని వ్యక్తసృష్టి నిర్మిత మగుననియు సాంఖ్యులు చెప్పుదురు. ఈమతమును గుణపరిణామవాద మని చెప్పుదురు. కారణ మేమి యనఁగా: ఒక మూలమగు సగుణప్రకృతియొక్క గుణవికారము చేతనే సర్వవ్యక్తసృష్టియు కలిగిన దని దీనియందు ప్రతిపాదింపఁబడినది; కాని యీరెండువాదములును నద్వైతవేదాంత మొప్పుకొనదు. పరమాణువు లసంఖ్యములగుటచే నద్వైతమతానుసారముగ జగత్తునకు మూలము కానేరవు. మఱియు ప్రకృతియొక్కటైన నది పురుషునికంటె భిన్నమయినదియు, స్వతంత్ర మయినదియు నగు ద్వైతముగూడ నద్వైతసిద్ధాంతమునకు విరుద్ధమైనదే; కాని యీరీతిగ నీరెండువాదములను వదలినమేని యొకనిర్గుణ మగు బ్రహ్మస్వరూపమునుండి సగుణసృష్టి యెటులు కలుగు ననుదానికి మఱియొక సమాధాన మేదైనను చెప్పవలసివచ్చును. కారణ మేమి యనఁగా: సత్కార్యవాదానుసారముగ నిర్గుణమునుండి సగుణ ముత్పన్నము కానేరదు. దీనిపై వేదాంతులు

చెప్పిన దేమనఁగా: సత్కార్యవాదముయొక్క యీసిద్ధాంతము కార్యకారణము
లను రెండుపదార్థములును సత్యములగుటవలననే సరిపోవును మూలపదార్థ మొక్క
టియే యగుటచే, దానికేవలదృశ్యరూపము మాఱుచోట నీన్యాయము సమన్వ
యింపదు. కారణ మేమియనఁగా: ఒకపదార్థమే వేర్వేఱుదృశ్యములుగఁ గా
న్పించుట యాపదార్థధర్మము కానేరదు. చూచువానియొక్క దృష్టిభేదముచే నీ
వేర్వేఱుదృశ్యము లుత్పన్నములు కాఁగలవని తప్పక మనకుఁ దోఁచును. * నిర్గుణ
బ్రహ్మమునుండి సగుణమగుజగత్తెట్లువచ్చె ననువిషయమును సైత మీవిధముగనే విచా
రించితి మేని బ్రహ్మము నిర్గుణ మనియు, మనుజునియొక్క యింద్రియముల ధర్మమూల
మున దానియందె సగుణమగుదృశ్య ముత్పన్నమగు ననియు చెప్పవలసివచ్చును.
దీనినే వివర్తవాద మందురు. వివర్తవాదమునం దొక్క మూల మగుసత్యద్రవ్యమే
యున్న దనియు, దానిపైననే యనేకములగు నసత్యము లగువానియొక్క (అనఁగా:
తప్పకుండ పరిణమించుదృశ్యములయొక్క) యాభాస మగు ననియుం జెప్పుదురు.
మఱియు గుణపరిణామవాదమున తొలుతనె రెండుసత్యద్రవ్యము లున్నవనియు
వానిలో నొకదానిగుణములు వికసితము లగుటచే జగత్తున నానాగుణయుక్తము
లగు నితరవస్తువు లుత్పన్నములగునవియు నందురు. రజ్జువునందు సర్పభావనయే వివ
ర్తము. నార త్రాడగుటయు, పాలు పెరుఁ గగుటయు గుణపరిణామము. ఈకా
రణముననే వేదాంతసారగ్రంథముయొక్క యొకప్రతిలో—

"యస్తాత్త్వికో ఽన్యథాభావః పరిణామ ఉదీరితః
అతాత్త్వికో ఽన్యథాభావో వివర్తః స ఉదీరితః." (వే. సా. ౨౧)

"ఒకానొకమూలవస్తువునందుండి తాత్త్విక (అనఁగా: సత్యమే) స్వరూప
మగుమఱియొకపదార్థము వెలువడుట (గుణ) పరిణామమందురు. మూలవస్తువు
మిథ్యగనె (అతాత్త్వికముగ) భాసించుట వివర్తమని చెప్పుదురు." అని యీ
రెండువాదలక్షణములు చెప్పఁబడినవి. ఆరంభవాదము నైయాయికులది. గుణ
పరిణామవాదము సాంఖ్యులది. వివర్తవాద మద్వైతవేదాంతులది. అద్వైతవేదాం
తమునందు పరమాణువులు గాని, ప్రకృతియనునది గాని సగుణములే గాన నిర్గుణ
బ్రహ్మముకంటె వేఱైనవియు, స్వతంత్రములయినవియు నని యొప్పుకొనరు; కాని

* ఇంగ్లీషుభాషలో నీయర్థమును వ్యక్తముఁ జేయవలసివచ్చినయెడల appearances are the results of subjective conditions, *viz.* the senses of the observer and not of thing in itself.

యీసత్కార్యవాదానుసారముగ నిర్గుణమునందుండి సగుణ ముత్పన్నమగుట యశక్య
మని యాక్షేపణ వచ్చును గావున నాయాక్షేపణను బరిహరించునిమిత్తము వివర్త
వాదము వెలువడినది. కాని యంతమాత్రముచే గుణపరిణామవాదమును వేదాంతి
యెప్పుడు నొప్పుకొనడు. ఇక ముం దొప్పుకొనబోడు. అని యనేకులు పొర
బడుచున్నారు. నిర్గుణబ్రహ్మమందుండి సగుణప్రకృతి (అనగా: మాయ) పుట్టు
టయే యశక్య మని యద్వైతమతముపై సాంఖ్యులయొక్కయు, లేక, యితరద్వై
తులయొక్కయు ముఖ్యమగునాక్షేపణకు పరిహారము (సరియగు సమాధానము)
కానేరదు. ఒకనిర్గుణబ్రహ్మమునందే మాయావికారము లగున నేకదృశ్యములు మన
యింద్రియములకుఁ గాన్పించుట శక్య మనిమాత్రమే తెలియఁజేయుట వివర్తవా
దమునకు ముఖ్యోద్దేశము. ఈయుద్దేశము సిద్ధించినపిదప (అనగా: ఒకనిర్గుణపర
బ్రహ్మమందే త్రిగుణాత్మక మగుసగుణప్రకృతియొక్క దృశ్యము కాన్పించుట శక్య
మని వివర్తవాదముచే సిద్ధమయినపిదప) నీప్రకృతి ముందు విస్తారమగుపరిణామ
మును బొందినదని యంగీకరించుటకు వేదాంతశాస్త్రముయొక్క యభ్యంతర మేమి
యు లేదు. 'మూలప్రకృతియే దృశ్యముగ నున్నది, సత్యము కానేరదు,' అని మాత్ర
మే యద్వైతవేదాంతముయొక్క ముఖ్యసిద్ధాంతము. ప్రకృతియొక్క దృశ్య మొక
పరి కనఁబడినపిదప మూల నాదృశ్యమునుండి పిదప వెడలుదృశ్యాంతరమును
స్వతంత్రమని యొప్పుకొనక, యొకదృశ్యముయొక్క గుణమునుండి, మఱియొక
దృశ్యముయొక్క గుణము, సరిగ నానాగుణాత్మకము లగుదృశ్యములు నుత్పన్న
ములగునని చెప్పుట కద్వైతవేదాంతముయొక్క యభ్యంతర మేమియు లేదు. కావు
ననే 'ప్రకృతియు నామాయయే' అని గీతలలో (గీ. ౭. ౧౪; ౪. ౬) [illegible]
జెప్పఁబడినను ఈశ్వరాధిష్ఠిత మగు (గీ. ౯. ౧౦) నీప్రకృతియొక్క కార్యమగు
ప్రపంచమంతయు "గుణాగుణేషు వర్తంతే" (గీ. ౩. ౨౮; ౧౪. ౨౩) యను
న్యాయముననే యగునని గీతలలోఁ జెప్పఁబడినది. "వివర్తవాదానుసారముగ మూల
మగునిర్గుణపరబ్రహ్మమం దొకప్పుడు మాయావికార మగుదృశ్య ముత్పన్న మైన
పిదప నీమాయికదృశ్యముయొక్క (అనగా: ప్రకృతియొక్క) కార్యమగుప్రపం
చముయొక్క యుపపత్తికొఱకు గుణోత్కర్షముయొక్క తత్త్వము గీతలకును మాన్య
మయి యున్నది." అని యిందువలన స్పష్టమగును. దృశ్యమగు నీజగత్తే మాయాత్మక
దృశ్యమంటి మేని యీదృశ్యమునందుండి యిట్టిరూపాంతరములకు గుణోత్కర్ష
వంటినియమ మేమియు నుండకూడదనియు చెప్ప నక్కర లేదు, విశాలమగుమా

యాత్మకదృశ్యము సైతము నియమబద్ధమై యున్నదని వేదాంతు లొప్పుకొనరు. మూలప్రకృతివలె నీనియమములును మాయికములుగనే యున్నవనియు, పరమేశ్వరుఁ డీసర్వమాయికనియమములకు నధిపతి యనియు, వానికంటె పరమునందుండువాఁ డగుబ్రహ్మ నాశనిసత్తచేతనే యీనియమములకు నిత్యత్వము ప్రాప్తమయిన దనియు, త్రికాలాబాధితమగునియమమును కల్పించుసామర్థ్యము దృశ్యరూపమగు సగుణము కాకున్నను, వినాశియగు ప్రకృతియం దుండుటకు వీలులేదనియు మాత్రమే వేదాంతులు చెప్పుదురు.

పూర్వోక్తమగు వివేచనచే జగత్, జీవ, పరమేశ్వరులు, లేక, యధ్యాత్మశాస్త్రపరిభాషానుసారముగ మాయ, (అనఁగా: మాయచే సృష్టమైనజగత్తు), ఆత్మ, పరబ్రహ్మము నను నీమూఁటియొక్క స్వరూపమును, వీనికిఁగలపరస్పరసంబంధమును తెలిసినను. అధ్యాత్మదృష్టిచే 'నామరూపములు,' వాని మూలముగ క్రిందనున్న 'నిత్యతత్త్వము,' అను నీతత్త్వమును సర్వపదార్థములు రెండువర్గములుగ నున్నవి. వీనిలోని నామరూపములనే సగుణమాయ, లేక, ప్రకృతియని చెప్పుచున్నారు. కాని, నామరూపములను మాయికముగ వంచితిమేని మిగిలిన 'నిత్యద్రవ్యమే' నిర్గుణముగ నుండవలయును. కారణమేమి యనఁగా: గుణములయినను నామరూపములు లేకయుండుటకు వీలులేదు. ఇది నిత్యమును, నవ్యక్తమును నగుతత్త్వమంటిమేని పరబ్రహ్మమే యగును. మఱియు మనుజునినేత్రేంద్రియముల కీనిర్గుణపరబ్రహ్మము నందుండి సగుణమాయ యుద్భవిల్లుచున్నట్లు కాన్పించుచున్నది. ఈమాయ సత్యపదార్థము కానేరదు. పరబ్రహ్మమమాత్రమే సత్యము. (అనఁగా: త్రికాలాబాధితము. మఱియు ఎప్పుడును పరిణామమును పొందనిపదార్థము.) దృశ్యసృష్టిసంబంధమైననామరూపములయొక్క సిద్ధాంతమును గుఱించియు, వానిచే నాచ్ఛాదింపఁబడిన పరబ్రహ్మముయొక్క స్వరూపమును గుఱించియు నీసిద్ధాంతము చెప్పఁబడినది. ఇప్పుడు మనుజునిస్వరూపమును వ్యాఖ్యానముగ విచారింపవలయునేని, మనుజునిదేహేంద్రియములనవి దృశ్యసృష్టియందున్నయితరపదార్థములవలెనే నామరూపాత్మకము (అనఁగా: ననిత్యమగు మాయయొక్క కోటియందుండునవి) లగుటవలన నీదేహేంద్రియములచే నాచ్ఛాదింపఁబడినయాత్మ నిత్యస్వరూపమగుపరబ్రహ్మయొక్క కోటిలోనిదయినది. లేక, బ్రహ్మము నాత్మయును నొకటే యని సిద్ధమగుచున్నది. బాహ్యసృష్టి నీహేతువుచే స్వాతంత్ర్యము సత్యము నగుపదార్థమని యంగీకరింపని యద్వైతులసిద్ధాంతమునకును, బౌద్ధులసిద్ధాంతమునకును నున్న భేదము చదువరులకుఁ దెలిసి

రమే యుండును. మఱియు వేదాంతశాస్త్రజ్ఞులు, బాహ్యసృష్టి నిత్యమును, మాఱునట్టి నామరూపములవలెనె యసత్యమును అని చెప్పి, యీ బాహ్యసృష్టియందును, మనుజుని దేహమునందును నైతె నొకే యాత్మస్వరూపమగు ద్రవ్యమే నిండియున్నదనియు, ఈయొకయాత్మతత్త్వమే తుదకు సత్యముగ నిలుచుననియు సిద్ధాంతీకరించుచున్నారు. అటులే సాంఖ్యులును 'అవిభక్తం విభక్తేషు' అను న్యాయముగ సృజింపఁబడిన పదార్థమునందలి నానాత్వముయొక్క యేకీకరణము జడప్రకృతిపర్యంతమె స్వీకరించుచున్నారు; కాని వేదాంతులు సత్కార్యవాదులు చేయు నాక్షేపమును తొలఁగించి 'ఏదియేమున్ననో యదియే బ్రహ్మమై యున్న'దని నిశ్చయించి సాంఖ్యులయొక్క యసంఖ్యపురుషులను వారి ప్రకృతికిని నొకపరమాత్మయందె యిప్పుడద్వైతముగ, లేక, యవిభాగముగ సమావేశము నొప్పుకొనిరి. శుద్ధాధిభౌతికపండితుఁడగు 'హేకెల్' అనువాఁడును, అద్వైతయే యనునది సత్యమె; కాని యదే యొకజడప్రకృతియందె చైతన్యమును నైతము గ్రహించుచున్నాఁడు. మఱియు వేదాంతము, వస్తువులకు ప్రాధాన్యము నిచ్చు దిక్కాలములచే ననవచ్ఛిన్నము, నమృతము, స్వతంత్రము నగు చిద్రూపపరబ్రహ్మమే సర్వసృష్టికి మూలముగ నున్నదని సిద్ధము చేయుచున్నది. ఈ 'హేకెల్'యొక్క జడాద్వైతమునకును, అధ్యాత్మశాస్త్రమునందున్న యద్వైతమునకును నదియె ముఖ్యంపు భేదమున్నది. అద్వైతవేదాంతముయొక్క యీసిద్ధాంతమే గీతయందుఁ జెప్పఁబడియున్నది. కావున నొక ప్రాచీనకవీశ్వరుఁడు—

> "శ్లో॥ కార్ధేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోటిభిః।
> బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః॥"

"కోటిగ్రంథముల సారము నర్ధశ్లోకమునఁ జెప్పుచున్నాను—(౧) బ్రహ్మ సత్యము, (౨) జగత్తు (అనఁగా: జగత్తునందలి సర్వనామరూపములును) మిథ్యాభూతములు, లేక, నశ్వరములు. మఱియు, (౩) మనుజునియొక్క యాత్మయు బ్రహ్మమును మూలమున నొకటిగనే యున్నవి. వేర్వేఱు కావు."—అని యద్వైతవేదాంతసారమును వర్ణించెను. ఈశ్లోకమునందలి 'మిథ్యా'శబ్దము బాగుగ లేదనుకొనువారు 'బ్రహ్మసత్యం జగత్ సత్యం' అని బృహదారణ్యకోపనిషత్తునందున్నట్టుల మూఁడవచరణమునకు సంతోషముగ పాఠాంతరమును చేయవలసివచ్చును. దానివాచ్యార్థము మాఱదని పూర్వమునందె చెప్పఁబడినది. అయినను దృశ్యమగుసర్వజగత్తును, అదృశ్యము, నిత్యము, మూలతత్త్వము నగు బ్రహ్మమును, సత్తు (సత్యము) అనవలయునా?

లేక, అసత్తు (అసత్య=అనృతము)అనవలయునా? యనువిషయమై యనేకులగు వేదాంతులు స్వర్థముగ విశేషవాదమును జేయుచుందురు. కావున నీవాదములయందున్న సత్య మగుబీజ మేమి? యనుదాని నిచ్చో కొంతవ్యాఖ్యానముఁ జేయుచున్నాఁడను. 'సత్' (సత్యము) అనునొకశబ్దముచేతనే వేర్వేఱగు రెండర్థములు స్ఫురించుటచే నీవాద మారంభమాయెను. మఱియు 'సత్'అనుశబ్దమును ప్రతిమనుజుఁడు నేయర్థమున ప్రయోగించునో యావైపునకు కొంతదృష్టిని బఱపితిమేని యేమియు వివాదముండ నేరదు. కారణమేమియన: బ్రహ్మ మదృశ్యమైనను నిత్యము, మఱియు నామరూపాత్మక మగుజగత్తు దృశ్యమైనను క్షణక్షణమునకు మాఱునది యను నీభేదమందఱును నొకరూపముగనే యొప్పుకొనఁదగినదిగ నున్నది. 'సత్' అనునట్టియు 'సత్య'అనునట్టియు శబ్దములు (౧) క్రమముగా నేత్రములకు ప్రకృతము స్పష్టముగాఁ గాన్పించునది, యనఁగా: వ్యక్తము (కాని రేపు దానిదృశ్యస్వరూపము మాఱినను సరె లేకపోయినను సరే),అని వ్యావహారికార్థముకలదిగను, (౨) నేత్రమునకగపడనిది (అనఁగా: అవ్యక్తము) ఐనను దేనియొక్క స్వరూప మెల్లప్పు డేకరీతిగనున్నదో, యెప్పటికిని మాఱదో యట్టిది, అని మఱియొకయర్థము కలదిగను నున్నవి. వీనిలో మొదటియర్థము నిచ్చగించువారు, నేత్రములకుఁ గాన్పించు నామరూపాత్మక మగుజగత్తు సత్యమనియు, పరబ్రహ్మము దానికి విరుద్ధము (అనఁగా: నేత్రములకుఁ గనఁబడనిది కావుననే అసత్తు, లేక, యసత్యము) అనియు చెప్పుచున్నారు. ఉదాహరణము:—తైత్తిరీయోపనిషత్తునందు దృశ్యసృష్టికి 'సత్'అనియు, దానికంటె పరమందున్నదానికి 'త్యత్'(అది) అనియు (అనఁగా: పరమందున్నది), లేక, యనృతము (కంటికగపడనిది) అనియు; 'సత్,' 'త్యత్'శబ్దములను బ్రయోగించి మూలారంభమందుఁ గలబ్రహ్మమును ద్రవ్యమే "సచ్చ త్యచ్చాభవత్, నిరుక్తం చానిరుక్తం చ, నిలయనం చానిలయనం చ, విజ్ఞానం చావిజ్ఞానం చ, సత్యం చానృతం చ" (తై. ౨-౬)—సత్తు (కంటియెదుట) మఱియు అది (పరమందున్నది), వాచ్యము అనిర్వాచ్యమును, సాధారమును నిరాధారమును, జ్ఞాతము అవిజ్ఞాతమును(అజ్ఞేయము), సత్యము అనృతము,—అని రెండువిధములుగ నైనదని తైత్తిరీయమునఁ జెప్పఁబడెను; కాని యిట్లు బ్రహ్మ మనృత మనినను, అనృత మనఁగా, అబద్ధ మనికాని యసత్య మనికాని యర్థము కానేరదు. కావున తైత్తిరీయోపనిషత్తులోనే పిదప "ఈయనృతమగుబ్రహ్మము జగత్తునకు 'ప్రతిష్ఠ' (అనఁగా: ఆధారము) డై యున్నది మఱియొకయాధారముయొక్క యపేక్ష లేదు. దాని నెఱింగినవాఁ

దభయమును బొందు"నని చెప్పఁబడినది. దీనివలన శబ్దభేదముచే వాచ్యార్థము మాఱ లేదనుమాట స్పష్టముగఁ గాన్పించుచున్నది. అటులె తుదకు "అస ద్వా ఇద మగ్ర ఆసీత్" — "ఈసమస్తమైనజగత్తు మొదట అసత్తు(బ్రహ్మము)గనే యుండెను." అని యున్నది. మఱియు ఋగ్వేదములో (౧౦. ౧౨౯. ౪) చెప్పినట్లు దానియం దుండి పిదప 'సత్' (అనఁగా: నామరూపాత్మకము వ్యక్తము నైనజగత్తు) వెలు వడిన దని చెప్పఁబడెను. (తై. ౨. ౭) దీనివలన 'అసత్' అను శబ్దమిక్కడ 'అవ్య క్తము' (అనఁగా: కంటికి నగపడనిది) అను నర్థమున నె ప్రయోగింపఁబడినట్లు స్పష్ట ముగఁ గాన్పించుచున్నది. వేదాంతసూత్రములయందు బాదరాయణాచార్యులవారు పూర్వోక్తము లగువచనములకు నిటులె యర్థము చేసినారు (వే. సూ. ౨. ౧. ౧౭); కాని, 'సత్' 'సత్య' శబ్దములకు, కంటికి నగపడనిది యయినను ఎల్లప్పుడు నుండు నది, లేక, నిలుచుండునది (అనఁగా: పూర్వమున వ్రాయఁబడిన రెండర్థములలో రెండవది) యను నర్థము నవలంబించువారు అవ్యక్తమైనను ఎప్పుడును మాఱని బ్ర హ్మమే 'సత్' లేక, సత్యము అనియును. దృశ్యమైన నామరూపాత్మకమగువానియును 'అసత్' అనఁగా, అసత్యము, వినాశి యని తాత్పర్యము అని చెప్పుచున్నారు. ఉదాహరణము. — "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్ కథ మసతః సజ్జాయేత" — "ఓనాయనా! సర్వజగత్తును తొలుత సత్తు (బ్రహ్మము)గ నున్నది; ఏది అసత్తో, (అనఁగా: లేకుండునదియో,) దానియందుండి సత్తు, (అనఁగా, నుండునది) యెటు లుత్పన్నమగును." అని ఛాందోగ్యములోఁ జెప్పఁబడినది. (ఛాం. ౬. ౨. ౧-౨) అయినను ఛాందోగ్యోపనిషత్తునందే యొకచోట నిదే బ్రహ్మ మవ్యక్తమను నర్థమున 'అసత్' అనుపేర బిలువఁబడినది. (ఛాం. ౩. ౧౯. ౧) * ఒకపరబ్రహ్మము నుద్దేశించియే వేర్వేఱుసమయములందును, వేర్వేఱు అర్థములయందును నొకపరి 'సత్' అనియు, నొకపరి 'అసత్' అనియు పరస్పరవిరుద్ధము లగునట్టి పేరులుయును (అనఁగా: వాచ్యార్థ మొక్కటియె యైనను శబ్దములను మార్చుటలో మాత్రము నా సాహిత్యము

* ఆధ్యాత్మశాస్త్రవిషయమై ఆంగ్లేయ గ్రంథకర్తలయందును Real అనఁగా: 'సత్' అను శబ్దము, జగత్తును దృశ్యమును (మాయను) ఉద్దేశించునా? లేక, వస్తుతత్త్వమునకు (బ్రహ్మమునకు) ఉద్దేశించునా? అను విషయమున మతభేదము కలదు. కాంటు దృశ్యమును సత్తు (Real) అనుకొని వస్తుతత్త్వమును అవినాశి యని చెప్పుచున్నాఁడు. కాని, హెగెల్, గ్రీన్, మొదలగువారు, దృశ్యమును 'అస త్' (unreal) అనుకొని వస్తుతత్త్వమును 'సత్' (Real) అని చెప్పుచున్నారు.

చేయు)పద్ధతి విడిపోయి, తుదకు బ్రహ్మము 'సత్తు', లేక, 'సత్యము' (అనఁగా: ఎప్పుడునుండునది), దృశ్యసృష్టి 'అసత్తు' (అనఁగా: నశ్వరము) అని మాత్రమె యొకపరిభాష స్థిరమైనది. భగవద్గీతయం దీచివరపరిభాష స్వీకరింపఁబడియున్నది. దీనిననుసరించియే రెండవయధ్యాయములో (గీ. ౨. ౧౬–౧౮) పరబ్రహ్మము 'సత్తు', మఱియు 'అవినాశి', యనియు, నామరూపములు 'అసత్తు' (అనఁగా: నశ్వరములు) అనియుఁ జెప్పఁబడినవి. మఱియు వేదాంతసూత్రములసిద్ధాంతముసైత మిటులే యున్నది. అయినను దృశ్యసృష్టిని 'సత్' అనియు, పరబ్రహ్మమును 'అసత్' లేక, 'త్యత్' (అది = పరమందున్నది) అనియు చెప్పునట్టి తైత్తిరీయోపనిషత్తునం దున్న ప్రాచీనపరిభాష యొక్క యాకారము నేటికిని బొత్తిగ నశింప లేదు. గీతలలో 'ఓం—తత్—సత్' అని యేపరబ్రహ్మనిర్దేశముఁ జేయఁబడెనో దానికి మూలార్థ మేమయినదియు నీ ప్రాచీనపరిభాషచె బాగుగ స్పష్టపడును. 'ఓం' అనునది గూఢాక్షరరూప మగు వైదికమంత్రము. ఇది యుపనిషత్తులలో ననేకరీతులుగ వ్యాఖ్యానము చేయఁబడినది (ప్రశ్న. ౫; మ ౧. ౨. ౧౫; ఛాం. ౧. ౧. ౧). 'తత్' అనఁగా, అది; లేక, దృశ్యసృష్టికంటె దూరమం దున్నయనిర్వాచ్యతత్త్వము, అనియు, మఱియు 'సత్' అనఁగా, కంటియెదుట నున్నదృశ్యసృష్టి సమస్తము బ్రహ్మముగనే యున్నదనియు నీ సంకల్పమునకు నర్థము. మఱియు నాయర్థమునకే "సదసచ్చాహమర్జున" "సత్" (అనఁగా: పరబ్రహ్మము.) 'అసత్' (అనఁగా: దృశ్యసృష్టి), అను రెండును నేనే" (గీ. ౯. ౧౯) యని భగవంతుఁడు గీతలలోఁ జెప్పినాఁడు. అయినను గీతలలో కర్మయోగము ప్రతిపాద్య మగుటచె ప్రసంగానుసారముగ 'ఓం తత్సత్' అనుదానియం దున్న 'సత్' అను శబ్దము యొక్క యర్థము లౌకికదృష్టిచే మంచిది (అనగా! సద్బుద్ధిచేఁ జేయఁబడినది, లేక, దేనియొక్క ఫలము మంచిది యగునో యాకర్మ) అని యర్థము. తత్ = దీనికి పరమందున్న, లేక, ఫలాశను విడిచి చేయఁబడిన కర్మ యని యర్థము చేసికొని యీబ్రహ్మనిర్దేశముచే సైతము కర్మయోగమునకుఁ బూర్ణ మను సమర్థన మగునని యేడవయధ్యాయములో కడపటఁ జెప్పఁబడినది. సంకల్పమునం దేది 'సత్' అని చెప్పఁబడినదో యది దృశ్యసృష్టి (అనఁగా: కర్మ) యే యగుటచే (ముందు ప్రకరణము చూడుము) ఈబ్రహ్మనిర్దేశమున కీకర్మపరమగునర్థము మూలభూత మగునర్థమునందుండియే సహజముగ నిష్పన్న మగును. ఓంతత్సత్, నేతి నేతి, సచ్చిదానంద, సత్యస్య సత్యం, అనునవియే కాక యింకను కొన్ని బ్రహ్మనిర్దేశము లుపనిషత్తులలోఁ జేయఁబడినవి; కాని గీతార్థము తెలిసికొనుటకు వానియుపయోగము లేకపోవుటచే నవి యిచ్చోఁ జెప్పఁబడవు.

జగత్తు, జీవుఁడు పరమేశ్వరుఁడు (పరమాత్మ)అను వీరికి పరస్పరసంబంధ మీరీతిన నిశ్చిత మయినపిదప "జీవము నాయంశముగనే యున్నది." (గీ. ౧౫.౭) మఱియు "నేనే యొకయంశముచే సర్వజగత్తును వ్యాపించి యున్నాను" (గీ. ౧౦-౪౨) అని భగవంతుఁడు గీతలయందును, బాదరాయణాచార్యులు వేదాంత సూత్రములలోను, చెప్పినదానియందు (వే. సూ. ౨. ౩. ౪౩; ౪. ౪. ౧౯), లేక, "పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాద స్యామృతం దివి."—'స్థావరజంగమము లందెల్ల వ్యాపించియుండు జగదాత్మ దశాంగుళప్రమాణుఁడు—'అని పురుషసూక్తమునందు నుండు 'పాద,' లేక, 'అంశ,' అను పదములకు నేమి యర్థమైనది సహజముగ నిరీత మగుచున్నది. పరమేశ్వరుఁడు, లేక, పరమాత్మ సర్వవ్యాపియైనను, నిరవయవుఁడును, ఒక్కఁడును, నామరూపవిరహితుఁడును కావున నే, ఛేదింపుటకు సాధ్యము కానివాఁడు (అచ్ఛేద్యుఁడు), వికారమును బొందనివాఁడు(అవికార్యుఁడు)నగుటచే నతఁడు వేర్వేఱగువిభాగము లగుటకు (అనఁగా: చిన్నచిన్న ముక్కలుగ నగుటకు) వీలుఁలేదు. (గీ. ౨. ౨౫) కావున నలుగడలను నిండియున్న యీయొక విధమయిన పరబ్రహ్మముయొక్కయు, మనుజశరీరమం దున్నయాత్మయొక్కయు భేదమును జూపుటకు శారీరాత్మ యనునతఁడు పరబ్రహ్మముయొక్క యంశమని వ్యవహారములోఁ జెప్పఁబడినదియైనను, 'అంశ-భాగ' శబ్దములకు, 'కోయఁబడిన(అనఁగా: వేఱయిన)ముక్క', లేక, 'దాడిమఫలముయొక్క యనేకబీజములలో నొకబీజము,' అని యర్థముఁ జేయక, "గృహమం దున్నయాకాశము, ఘటమం దున్నయాకాశము (మఠాకాశ-ఘటాకాశములు) ననున ట్లు సర్వవ్యాపక మగు నొకయాకాశముయొక్క భాగములుగనే యున్నవో యటులే యాత్మ యనునతఁడు పరమాత్మకు భాగముగ నున్నాఁడు." అని తాత్త్వికదృష్టితో దానికి నర్థముఁ జేయవలయును. (అమృతబిందూపనిషత్తును ౧౩ చూడుము.) సాంఖ్యుల 'ప్రకృతియు,' హేకెల్ యొక్క యాధిభౌతికజడాద్వైతమునందుఁ జెప్పఁబడిన యేకవిధతత్త్వమును, అను వీరెండును నీరీతిననే సత్యము నిర్గుణము నగుపరమాత్మయొక్కయే సగుణమగు (అనఁగా: పరిచ్ఛిన్నమైన) యంశములుగ నున్నవి. వేయేల? అధిభౌతికశాస్త్రముయొక్క పద్ధతిచే నేవేవి వ్యక్తము, లేక, యవ్యక్తము నగుమూలతత్త్వముగ (కాని, యది యాకాశమువలె నెంతవ్యాపక మయినను సరే) నున్నవో యవి యన్నియు సర్వస్థలములచేతను, సర్వకాలములచేతను, పరిచ్ఛిన్నము లయిన నామరూపములు కావుననే నశ్వరములుగ నున్నవి. అవి యున్నంతవఱకును (అనఁగా: అనామరూపము లెంతవఱకు వ్యాపించునో యంతవఱకును)బ్రహ్మము వానిచే నాచ్ఛాదింపఁబడు నను

నది సత్యమే కాని, పరబ్రహ్మము వానిచేఁ బరిచ్ఛిన్నము గాక వానియన్నింటియందు నోతప్రోతముగ (పడుగు పేకలుఁగ) నిండియుండుటచే నది గాక నింక వెలుపట నెంత మిగిలియుండెనో తెలియదు. పరమేశ్వరునియొక్క వ్యాప్తి యీదృశ్యసృష్టిని మించి యెంత యున్నదియో చూపుటకు, దశాంగుల, త్రిపాచ్ఛబ్దములు పురుషసూక్తములోఁ బ్రయోగింపఁబడినను, వానికి ననంత మని యర్థము వివక్షితముగ నున్నది. కారణ మేమనఁగ: యథార్థముగఁ జూచితి మేని, దేశకాలములు, తూనికలు, కొల్తలు, లేక, సంఖ్యయు ననునవియు నామరూపములభేదములే; మఱియు పరబ్రహ్మ మీసమస్తనామరూపములకంటె పరముగనే యున్నదని పూర్వమునందుఁ జూపఁబడియే యున్నది. ఈ కారణముననే నామరూపాత్మకమగు నేకాలముచే సర్వము గ్రసింపఁబడినదో యాకాలమును సైతము గ్రసించునది, లేక, పాకము చేయునది యగు నొక్క వేఱొక కాలదో యదియే పరబ్రహ్మ మని యుపనిషత్తులలో వర్ణింపఁబడినది. (మై. ౬. ౧౫). మఱియు "న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః"—"పరమేశ్వరునియొక్క స్థానమును ప్రకాశింపఁజేయుటకు సూర్యచంద్రాగ్నులవలె ప్రకాశముగల సాధనము లెవ్వియును లేవు గాన నది స్వయం ప్రకాశముగనే యున్నది." ఈమొదలగు వర్ణనలు గీతలలోను, ఉపనిషత్తులలోను (గీ. ౧౫. ౬; కఠ. ౫. ౧౫; శ్వే. ౬. ౧౪) నున్నవి; వానికిని నిదియే తాత్పర్యము. సూర్యచంద్రులు, నక్షత్రములు ననునవి యన్నియు నామరూపాత్మకము లయినవినాశి పదార్థములుగ నున్నవి. ఏదేవుని "జ్యోతిషాం జ్యోతిః" "తేజస్సునకు తేజస్సు" (గీ. ౧౩. ౧౭; బృ. ౪. ౪. ౧౬) అని చెప్పుచున్నారో యా స్వయంప్రకాశమును జ్ఞానమయము నగునట్టి బ్రహ్మము, ఈసర్వమునందును పరముగను ననంతముగను నిండియుండుటచే దానికి నితరములగు ప్రకాశింపఁజేయు పదార్థములయొక్క యపేక్ష లేకపోవుటయే కాక, సూర్యచంద్రాదులకు సైతము నున్న ప్రకాశ మీస్వయంప్రకాశమగు బ్రహ్మమునుండియే వచ్చుచున్న దని యుపనిషత్తులలో స్పష్టముగఁ జెప్పఁబడినది. (ముం. ౨. ౨. ౧౦) ఆధిభౌతిక శాస్త్రముయొక్క యుక్తిచే నింద్రియగోచర మగునదియు, నతిసూక్ష్మముగఁ గాని, లేక, యత్యంతదూరమునఁ గాని యున్న పదార్థమును విచారించిన, నది సర్వము దిక్కాలాదినియమములయొక్క నిబంధనమునకు లోఁబడిన నామరూపాత్మక మగుజగత్తుగ నున్నది. సత్యమగు పరమేశ్వరుఁడు దానియందుండియు, దానికంటె భిన్నుఁడును, దానికంటె విశేష వ్యాపకుఁడును, నొక్కఁడును, నామరూపమయమగుపాశముచే బంధింపఁబడనివాఁడును కావుననే, స్వతంత్రుఁడగుటచే, కేవల నామరూపములయొక్క విచారణ

మాత్రమే చేయునాధిభౌతిక శాస్త్రముయొక్క యుక్తులు గాని, లేక, సాధనములు గాని, యిప్పటికంటె శతగుణములు సూక్ష్మములుగను, ప్రగల్భములుగను వృద్ధిఁ బొందినను, జగత్తుయొక్క మూల మగు 'అమృతతత్త్వము' యొక్క జాడ వానిచేఁ దెలిసికొనుటకు సాధ్యము కాదు. అయవినాశము నవిభాజ్యము నగునమృతతత్త్వ మధ్యాత్మముయొక్క జ్ఞానముచేతనే యుదయించి తెలిసికొనవలసి యున్నది.

ఇంతవఱకు నధ్యాత్మశాస్త్రముయొక్క ముఖ్య సిద్ధాంతములును, వానికి శాస్త్రీయరీతిగా సంక్షిప్తముగ నున్న యుక్తులును జెప్పఁబడినవి. వీనివలన పరమేశ్వరునియొక్క నామరూపాత్మక మనుసగుణ విశ్వశక్తిస్వరూపము మాయికము నసిత్యముననియు, దానికంటె నవ్యక్తస్వరూపము మేలు శ్రేష్ఠమనియు, దానియందును నిర్గుణమే మేలు (అనఁగా: నామరూపాతీతమైనది) శ్రేష్ఠమైనదనియు, నిర్గుణమే యజ్ఞానముచే సగుణముగ భాసించు చున్నదని గీతలలో నేలచెప్పఁబడియున్నను, మొదలగు ప్రశ్నలకు సమాధానము బాగుగఁ జేసియుండెను. కాని యీసిద్ధాంతము ప్రస్తుతములోఁ దగు నట్టుండు పని (ప్రతిపాదించుట) యదృష్టమువలన కంటిసాధనము గలవాని చేయుటకు నుండిన చేయఁగలడు. దాని యందేమియును విశేషము లేదు. ఈసిద్ధాంతము తెలిసినయెడల మనస్సునందు బాగా హత్తుకొని, హృదయమునందు నాటుకొని, యెవ్వని కైనను సమబుద్ధి ప్రవేశించి, సర్వప్రాణులయందును నొక్క పరబ్రహ్మముయొక్క స్వరూపమే నిండియున్నదని తెలిసికొనుటకును, ఆపరబ్రహ్మముయొక్క జ్ఞానముచేనే యాపదలయందు సైతము సర్వవిషయములయందును సమత్వముతో నుండు నట్టి స్థిరమైన దేహస్వభావముగలుగుటకును, అనేకజన్మములనుండి యభ్యసింపఁబడిన ధ్యానము, ఇంద్రియ నిగ్రహము, దీర్ఘోద్యోగము, ధ్యానము, నుపాసనము ననువానియొక్క యావశ్యకత యుండును. కాని, యీయుక్తియొక్క సాహాయ్యమున "సర్వభూతములయందును నొక్కటియే యాత్మ కల"దను తత్త్వము సంపాదింపఁబడినను, ఎవనికి తనప్రత్యక్షమున సమబుద్ధి సహజముగ గోచరించి యున్నదో వానికే బ్రహ్మజ్ఞానముయొక్క సత్య మగుపరిపాకమైన దనియు, వానికే మోక్షము లభించిన దనియు గీతలలో నున్నది. (గీ. ౫. ౧౭—౨౦; ౬. ౨౧—౨౨). ఇది పూర్వోక్త మగుసర్వసిద్ధాంతములయొక్క సారభూతమును, శిరోభూషణము నగునధ్యాత్మశాస్త్రముయొక్క కడపటిసిద్ధాంతము. ఈయాచరణ మెవనియందుఁ గన్పట్టదో యతఁడు సంపూర్ణుఁడు కాఁడనియు, నతనిమనస్సు ఇప్పటికిని బ్రహ్మాగ్నిహోత్ర

మునందు బాగుగ పక్వము కాలేదనియుఁ దెలిసికొనవలయును. నిజమగు సాధువున కును, కేవల వేదాంతశాస్త్రజ్ఞునకు నుండు భేద మిద్దియ. మఱియు నీయభిప్రాయముచే తనే గీతలయందు జ్ఞానలక్షణమును జెప్పుచు "జ్ఞాన మనఁగా, బాహ్యసృష్ట్యారంభ మున నున్న పదార్థము బుద్ధికి కేవలము తెలియుటయే" యని వ్యాఖ్యానముఁ జేయక "అమానిత్వము, శాంతి, ఆత్మనిగ్రహము, సమబుద్ధి మొదలగు నుదాత్తమనోవృత్తులు విజృంభించుటచే నెవని చిత్తముయొక్క పూర్ణశుద్ధి యాచరణలో నెల్లప్పుడును వ్యక్తమగునో యతఁడే సత్యమగుజ్ఞానిగ నున్నాఁడు" అని చెప్పఁబడినది. (గీ. ౧౩. ౭-౧౧) జ్ఞానముచే వ్యవసాయాత్మక మగు నెవనిబుద్ధి యాత్మనిష్ఠ మైనదో (అనఁగా: ఆత్మానాత్మవిచారమున స్థిర మగుటచే నెవనిమనస్సునకు సర్వభూతాత్మైక్యజ్ఞాన ము కలిగినదో) యాపురుషుని వాసనాత్మకబుద్ధియు శుద్ధముగ నే యుండవలయు ననువిషయమునందు శంక యేమియు లేదు; కాని యెవరిబుద్ధి యెట్లు లున్నదో తెలిసికొనుటకు వాని యాచరణ తప్ప, యోగము లగు బాహ్యసాధనము లేమియులేవు గాన, జ్ఞాన సముద్భూతములలో నే శుద్ధ (వ్యవసాయాత్మక) బుద్ధియు, శుద్ధవాస నయు, (లేక, వాసనాత్మకబుద్ధియు), శుద్ధాచరణము నను మూఁడు శుద్ధవిషయ ములయొక్కయు సమావేశము చేయఁబడు ననియు, విశేషముగ పుస్తకజ్ఞానమును మాత్రమే విస్తరింపఁజేయు (అనఁగా: అపక్వజ్ఞానము లేని) నేకాలమున నీవిషయ మును బాగుగ గుర్తించుకొనవలయును. బ్రహ్మజ్ఞానయుక్త మై శుష్కమగు వాక్పాండి త్యమును జూపువారును విని 'వహ్వా వహ్వా' యని తల లూపువారును నాటకశాల లో నున్న సభాసదులవలె 'మరల నదే చెప్పు' మనువారును ననేకులు గలరు (గీ. ౨. ౨౯; కఠ; ౨. ౭). కాని పూర్వమునందుఁ జెప్పఁబడినట్టుల నెవఁ డంతర్బాహ్య శుద్ధుఁడో (అనఁగా: సామ్యశీలుఁడు) అగునో వాఁడే సత్యమగు నాత్మనిష్ఠుఁడు, వానికే ముక్తిలభించును. కేవల పండితులకు లభింపదు. వాఁ డెంతబుద్ధిమంతుఁ డై నను నెంత బహుశ్రుతుఁ డైనను లాభములేదు. "నాయ మాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన"—అని యుపనిషత్తులలో స్పష్టముగనే చెప్పఁ బడియున్నది. (కఠ. ౨. ౨౨; ముం. ౩. ౨. ౩) కావుననే—"ఘోకాసి పండిత

పురాణసాంగసీ, పరీతూఁ నేణసీ మీహేఁ కోణ." "పండితుఁడ వగుచు వేని పురా ణముఁ జెప్పెదవు. కాని నీ వెవఁడవో తెలిసికొన లేవు" అని తుకారామబువా గారు స్పష్టము వచించిరి. (గా. ౨౫౮౮) నాయొక్క జ్ఞాన మెంత యల్పమో చూ డుము, 'ముక్తిలభించును,' అనుమాట సహజముగనె నానోటనుండి వెలువడు

చున్నది.' అని యనుటకు నాత్మకంటె ముక్తి వేఱుగ నున్న దని యభిప్రాయమా యేమి? బ్రహ్మము-ఆత్మయు నను నివి యొకటిగనే యున్నవి యనుజ్ఞానోత్పత్తికి పూర్వము, ద్రష్టకును, దృశ్యమగుజగత్తునకును భేదముండెను కాని బ్రహ్మాత్మైక్యజ్ఞానము పూర్ణముగ కలిగినపిదప నాత్మ బ్రహ్మమందుఁ గలిసి పోవుటనే బ్రహ్మజ్ఞాని కూర్చున్నచోటనే, తానే బ్రహ్మస్వరూపుఁ డగుచున్నాఁ డనియు. ఈయాధ్యాత్మికావస్థనే 'బ్రహ్మనిర్వాణ'మనియు 'మోక్ష'మనియుఁ జెప్పుదురు. కావున వాఁడేమియు నెవరికి నీయనక్కఱ లేదు. ఎక్కడనుండియు మఱియొక పదార్థము రానక్కఱ లేదు. దీనికొఱకు మఱియొకలోకములోనికి వెళ్ళవలసినయవసరము లేదు. అని మనయధ్యాత్మశాస్త్రముచే నిశ్చయింపఁబడినది. పూర్ణముగ నాత్మజ్ఞాన మెప్పుడెక్కడ కలుగునో యాక్షణమునందే యాస్థలమునందె మోక్షమన్నది. కారణమేమియన: మోక్షమనునది యాత్మయొక్కమూలభూతమునగు శుద్ధావస్థగ నున్నది. వేఱుగాస్వతంత్రవస్తువుగాని, స్థలముగాని కానేరదు.

"మోక్షస్య నహి వాసోఽస్తి న గ్రామాంతర మేవ వా
అజ్ఞానహృదయగ్రంథినాశో మోక్ష ఇతి స్మృతః." (శిం.గీ. ౧౩. ౩౨)

"మోక్షమున కొకచోటు లేదు: ఒకయూరును లేదు. అనఁగా దానికొఱకెక్కడకును పోనక్కఱ లేదు. తనహృదయమున నున్నయజ్ఞానగ్రంథియొక్క నాశమునె మోక్ష మని చెప్పుచున్నారు" అని శివగీతలలో నున్నది. కావున నధ్యాత్మశాస్త్రమునందుండి నిష్పన్నమగు నిఫలితార్థమే "అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్" "ఎవరికి పూర్ణమగునాత్మజ్ఞానము కలిగినదో వారికి బ్రహ్మనిర్వాణరూప మగుమోక్షము కూర్చున్నచోటనె లభించును" (గీ. ౫. ౨౬) అనియు, "యస్సదా ముక్త ఏవ సః" (గీ.౫.౨౮) అనియు భగవద్గీతాశ్లోకముల యందును, "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి"— "బ్రహ్మమును దెలిసికొన్నవారు బ్రహ్మమే యగుచున్నారు"—(ముం. ౩. ౨. ౯.) మొదలగునుపనిషద్వాక్యముల యందును జెప్పఁబడినది. మనుష్యునియాత్మకు జ్ఞానదృష్టిచేఁ గలుగు నిపూర్ణావస్థనే 'బ్రహ్మభూతము' (గీ. ౧౮. ౫౪), లేక, 'బ్రాహ్మీస్థితి' (గీ. ౨. ౭౨) యని చెప్పుచున్నారు. మఱియు స్థితప్రజ్ఞుఁడు (గీ.౨. ౫౫-౭౨), భక్తుఁడు (గీ. ౧౨. ౧౩-౨౦), లేక, త్రిగుణాతీతుఁడు (గీ. ౧౪. ౨౨-౨౭) నగుపురుషునిగుఱించి భగవద్గీతయందును నితరగ్రంథములందు నున్న వర్ణనయంతయు నీయవస్థను గుఱించియే యై యున్నది. 'త్రిగుణాతీత' అను పదమువలన ప్రకృతి, పురుషులను రెంటిని స్వతంత్రములుగ నంగీకరించి సాంఖ్యులు చెప్పినట్లు 'పురుషునకు కేవల్యావ

మోక్ష' మనునదియే గీతలకు సమ్మత మని యనుకొనఁ గూడదు. మఱి యేమనఁగా: అధ్యాత్మశాస్త్రమునం దున్న "అహం బ్రహ్మాస్మి"—"నేనే బ్రహ్మముగా నున్నాను"—(బృ. ౧. ౪. ౧౦) అను బ్రాహ్మీస్థితి యొకానొకప్పుడు భక్తిమార్గము చేతను మఱియొకప్పుడు చిత్తనిరోధరూప మగు పాతంజలయోగమార్గము చేతను, ఇంకొకప్పుడు గుణాగుణవివేచనరూప మగు సాంఖ్యమార్గము చేతను ప్రాప్తమగు నని గీతల యొక్క యభిప్రాయము. ఈ మార్గములలో నధ్యాత్మవిచార మనుమార్గము కేవలము బుద్ధిగమ్య మనియు, సామాన్యమనుజులకు పరమేశ్వరస్వరూపజ్ఞానము కావలసిన యెడల భక్తి యనునదియె సులభసాధనముగ నున్న దనియు గీతలయందుఁ జెప్పఁబడి యుండుటచే దానియొక్క సవిస్తర మగువిచారము పదమూఁడవయధ్యాయము నందుఁ జేయఁబడును. సాధన మేదైనను కానిమ్ము; బ్రహ్మాత్మైక్యముయొక్క (అనఁగా: సత్య మగుపరమేశ్వరస్వరూపముయొక్క) జ్ఞానము కలుగుటచే, జగత్తునం దున్న నిఖిలభూతములలోను నొకయాత్మయే యున్న దని తెలిసికొనుటయు, తదనుసారముగ నాచరించుటయు ననునదియే యధ్యాత్మజ్ఞానముయొక్క పరాకాష్ఠ యగుటచే నీస్థితిని బొందినపురుషులే ధన్యులును కృతకృత్యులు నగుదు రని మాత్రము నిర్వివాదముగనే యున్నది. కారణ మేమియనఁగా: కేవల మింద్రియసుఖము మనుజులకును పశువులకును సమానముగ నుండుటచే మనుష్యజన్మముయొక్క సార్థకత గాని, లేక, మనుజునియొక్క మనుష్యత్వము గాని జ్ఞానప్రాప్తియందె యున్న దని పూర్వమునందు చెప్పఁబడియున్నది. సర్వభూతములయందును మనోవాక్కాయములచే నెప్పుడు నిట్టిసామ్యబుద్ధినుంచి సర్వకర్మలను చేయుటయే నిత్యముక్తావస్థ, పూర్ణయోగము, లేక, సిద్ధావస్థ యనియును చెప్పఁబడినది. గీతలలోఁ జెప్పఁబడిన యీయవస్థలలో పన్నెండవయధ్యాయమునం దున్న (జ్ఞా. ౧౨. ౧౫) భక్తునియొక్క వర్ణనకు వ్యాఖ్యానముఁ జేయుచు—

> పాఁగా జయాచియా ఠాయీఁ, వైషమ్యాచీ వార్తా నాహీఁ,
> రిపుమిత్రా దోహీఁ, సరిసా పాండు.
> కాఁ ఘరిచియాఁ ఉజియేడు కరావా, పారఖియాఁ అంధారు పాడావా,
> హేఁ నేణేచి గా పాండవా, దీపు జైసా.
> జో ఖాండావయా ఘావో ఘాలీ, కాఁ లావణీ జయానేఁ కేలీ,
> దోఘాఁ ఏకచి సాఉలీ, వృక్షు దే జైసా.

"ఓ పార్థా! ఎవనిహృదయమున వైషమ్యము నామమాత్రమైనను లేదో, యెవఁడు శత్రుమిత్రుల నిరువురిని సమానముగఁ జూచుచున్నాఁడో; ఓ పాండవా! దీప మేవిధమున 'ఈయిల్లు నాది గాన దీనిఁ బ్రకాశింపఁ జేయుదును' అని కాని, 'ఇది మఱియొకరియిల్లు గాన దీనిని బ్రకాశింపఁజేయను' అని కాని యనుకొనుట నెఱుంగదో, యావిధమున నెవఁడు భేదభావము నెఱుఁగఁడో; చెట్టు, తన్ను నాటినవానికిని తన్ను నఱకువానికిని సమానముగ నీడనిచ్చునట్లెవఁడు సముఁడుగ నుండునో" అని యీ తత్పూర్వమునందున్న (జ్ఞా. ౧౨. ౧౩) యధ్యాయమునందే—

శత్రుమిత్రాఁతేఁ ధరిజే, అథవా తేఁ ఆప్తజేఁ,
హేఁ కాఁహీఁచ నేణిజే, వసుధా జేవిఁ.
కాఁ రాయాచేఁ దేహ చాళఁ, రంకా పరౌతేఁ గాఁహిఁ,
హేఁ న మ్హణేచి కృపాళా, ప్రాణు జైసా.
గాఈచీ తృషా హరూఁ, కాఁ వ్యాఘ్రా విష హోఊని మారూఁ,
ఐసేఁ నేణేచి కాఁ కరూఁ, తోయ జైసేఁ.
తైసీ ఆఘవియాచి భూతమాత్రీఁ, ఏకపణేఁ జయా మైత్రీఁ,
కృపేశీ ధాత్రీఁ, ఆపణచి జే.
ఆణి మీ హేఁ భాష నేణే, మాఝేఁ కాఁహీఁచి న మ్హణే,
సుఖదుఃఖ జాణణేఁ, నాహీఁ జయా.

"ఎవఁడు శత్రుమునిగా సత్యముఁ జేయుటలకు ననియు నధమునకు సాంగత్యముఁ జేయరా దనియు నీభేదమును భూమివలె నెఱుంగఁడో; దయగలవాఁ డగు నెవఁడు రాజును గౌరవింపవలెననియు దరిద్రు నవమానింపవలెననియు మనస్సున నెన్నఁడో; నీరు, ఆవుయొక్క దప్పిని దీర్తు ననియు పులిని విషమై చంపుదు ననియుఁ దలంపనట్లు సర్వప్రాణులవిషయమై యొకని కేకరూపముగ మైత్రిగలదో; యెవఁడు స్వభావముచేతనే దయగలవాఁడో, యెవఁడు సుఖదుఃఖముల నెఱుంగఁడో, వాఁడే ముక్తుఁడు. అధ్యాత్మవిద్యచే నుదకు ప్రాప్తమగునది యింతకంటె నేమియు లేదు."

అనియు జ్ఞానేశ్వరమహారాజుగారు నేకదృష్టాంతములతో బ్రహ్మభూతుని యొక్క సామ్యావస్థను శుద్ధమహారాష్ట్రభాషయందు మిక్కిలిసరసముగను చమత్కారముగను నిరూపణచేసి యున్నారు. దానియందు గీతలలోని నాల్గుస్థలముల

యం దుండు బ్రాహ్మణస్థితిసంబంధ మగునర్థనయొక్క సారాంశ మున్నదియని వచిం చుట కేయభ్యంతరమును లేదు. అధ్యాత్మవిద్యచే నుదకుఁబొందఁదగిన ఫలమిదియే.

సర్వమోక్షధర్మములకు మూల మగునధ్యాత్మజ్ఞానముయొక్క పరంపర మన దేశమున నుపనిషత్తులు మొదలుకొని, తుకారాముబువాగారిపర్యంతము నవ్యాహతముగ నెట్లు వచ్చుచున్నదనియు నిప్పూర్వోక్త మగుపరిశీలనవలనఁ దెలియును. కాని యుపనిషత్తులకాలముకంటె పూర్వమునను సైతము (అనఁగా: అత్యంత మగు ప్రాచీనకాలమునుండియు) ఈదేశమున నీజ్ఞానము ప్రాదుర్భవించి యిప్పటికి క్రమ క్రమముగ నుపనిషత్తులలోని విచారములమూలముగ వృద్ధిఁ జెందిన దనువిషయము చదువరులకు తెల్లగఁ దెలియుటకై ఋగ్వేదమునందున్న బ్రహ్మవిద్యకు నాధారభూత మగునుపనిషత్తులయందలి యొక ప్రసిద్ధమగుసూక్తము భాషాంతరముతో ముందు వ్రాయఁబడును. సృష్టిని నగమ్య మగుమూలతత్త్వమేది? దానియందుండి యీ వివిధమగుదృశ్యసృష్టి యెట్లు గలిగె నుండును? ఈవిషయము మీసూక్తమున నిరూపింపఁబడినట్లు, ప్రగల్భమును, స్వాతంత్ర్యమును, మొదలుగాఁ జేయఁబడినదియు నగుతత్త్వజ్ఞానముయొక్క సమర్థకవిచారము, ధర్మగ్రంథములలో నేమూలగ్రంథమునను స్పష్టముగ విచారింపఁబడలేదు. ఇంతియకాక యిట్టి యధ్యాత్మవిచారముతో నిండినదియు, నంత ప్రాచీనమైనదియు నగు గ్రంథ మిప్పటికి నెక్కడను లక్ష్యము కాలేదు. కావున నే యనేకులు పాశ్చాత్యపండితులైనను ధార్మికమగునితిహాస దృష్టితోఁ గూడ నీసూక్తమునకు మిక్కిలిమహత్త్వముఁ గలదని యోజించి యాశ్చర్యచకితులై మనుజుని మనః ప్రవృత్తి నస్వారిమును నామరూపాత్మకము నగుసృష్టికి పరమందున్న సత్యము నది నిత్యము నగు బ్రహ్మశక్తిన పైన కేటుల సహజముగ నొఅగి యున్నదియుఁ దెలియఁ జేయుటకై తమతమభాషలలోనికి దీనిని మార్చుకొనిరి. ఈ సూక్తము ఋగ్వేదమున పదియవమండలమునందలి ౧౨౯ వది యైయున్నది. సూక్తారంభమునందుండు నాసదాసీదను పదమునుబట్టి దీనిని ''నాసదీయసూక్త''మని చెప్పుచున్నారు. మఱియు నిది తైత్తిరీయబ్రాహ్మణమునందును (౨. ౮-౯) చెప్పఁబడియున్నది. మహాభారతమునందు నారాయణీయ, లేక, భాగవతధర్మములందును భగవదిచ్ఛచే తొలుత సృష్టియెటు లయ్యె ననువిషయము మీసూక్తాధారముంబట్టియే వర్ణిత మైనది (మ. భా. శాం. ౩౪౨. ౮) సర్వానుక్రమణికాప్రమాణముంబట్టి యీసూక్తమునకు ఋషి పరమేష్ఠిప్రజాపతి, పరమాత్మ దేవత, గలిగి త్రిష్టుప్ ఛందము (అనఁగా: ప్రతిపాదమునకును బదునొకండక్షరములు, నాలుగుచరణములుగల ఋక్కు లేదు

కలవు. 'సత్' 'అసత్' అనుశబ్దములు ద్వ్యర్థము లగుటచే, జగత్తుయొక్క మూల ద్రవ్యమును 'సత్' అని చెప్పుటలో నుపనిషత్కారులకుఁ గల దని పూర్వమునం దీప్రకరణములోఁ జెప్పఁబడినమతభేద మే ఋగ్వేదమునందును స్పష్టముగఁ గాన్పించుచున్నది. ఉదాహరణము:—ఈమూలకారణవిషయములో నొకచోట "ఏకం సద్విప్రా బహుధా వదన్తి" (ఋ. ౧. ౧౬౪. ౪౬), మఱియొకచోట "ఏకం సన్తం బహుధా కల్పయన్తి" (ఋ.౧౦. ౧౧౪. ౫), అని చెప్పఁబడినది. ఏకమును సత్తును (ఎప్పు డుండునది) అగు దానినే లోకులు వేర్వేఱుగఁ బేర్కొనెదరు. కాని కొన్నిస్థలములయందు దీనికి విపరీతముగ నే "దేవానాం పూర్వ్యే యుగే ఽసతః సదజాయత" (ఋ. ౧౦. ౭౨. ౭) దేవతలయుత్పత్తికంటె పూర్వమందు సైత మసత్తునుండియే (అనఁగా: అవ్యక్తమునుండి) సత్తు (అనఁగా:వ్యక్తము) యొక్క సృష్టి యుత్పన్న మైన దని యితరస్థలములందును జెప్పఁబడినది. ఇంతియు కాక జగత్తుయొక్క మూలారంభమున హిరణ్యగర్భుఁ డుండెను. అమృతము మృత్యువు నను నీరెండును వానినీడలే. వానిచేఁ దిదప జగత్తంతయు నిర్మింపఁబడినది (ఋ. ౧౦. ౧౨౧. ౧-౨). పురుషుఁ డాదియందు విరాట్స్వరూపుఁ డై యుండెను. వానియందుండి యజ్ఞములద్వారా సర్వసృష్టియు నుత్పన్న మైనది. (ఋ.౧౦. ౯౦). ప్రారంభమున జల ముండెను. దానియందు ప్రజాపతి పుట్టెను. (ఋ.౧౦.౭౨.౬; ౧౦.౮౨.౬) లేక, ఋతసత్యములు రెండు ప్రథమమున నుత్పన్నము లైనవి. అనంతరము రాత్రి (అంధకారము), సముద్రము (జలము), సంవత్సరము మొదలగునవి యుత్పన్నము లైనవి. (ఋ.౧౦. ౧౯౦.౧) ఇట్లేదియో యొక దృశ్యతత్త్వమునుండి సృష్టి యుత్పన్న మైన దని ఋగ్వేదమునందె వేర్వేఱుగ వర్ణింపఁబడి యున్నది. ఋగ్వేదమున నిర్దిష్ట మగు నీమూలద్రవ్యములో నే తొలుత (౧) తైత్తిరీయబ్రాహ్మణమునందు "ఆపో వా ఇద మగ్రే సలిల మాసీత్" (తై. బ్రా. ౧. ౧. ౩. ౫)—ఈసర్వమును ప్రారంభమున పలుచనిది యైన జలముగ నుండెను—అని యుదకముయొక్కయు, (౨) తైత్తిరీయోపనిషత్తునందు "అసద్వా ఇద మగ్ర ఆసీత్" (తై.౨.౭)—ఇది తొలుత నసత్తుగ నే యుండెను—అని యసత్పదార్థముయొక్కయు, (౩) ఛాందోగ్యములో "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్" (ఛా. ౬. ౨)—ఈసర్వమును తొలుత సత్తుగ నే యుండెను—అని సత్పదార్థముయొక్కయు, (౪) "ఆకాశః పరాయణం" (ఛాం. ౧. ౯)—ఆకాశము సర్వమునకు మూలము—అని యాకాశముయొక్కయు, (౫) బృహదారణ్యకమందు "నైవేహ కించ నాగ్ర ఆసీ న్మృత్యు నైవేద మావృత మాసీత్ (బృ.౧. ౨. ౧.)—

ప్రారంభమున నిదంతయు లేకుండెను. సర్వము మృత్యువుచేతనే యాచ్ఛాదింపఁబడినది—అని మృత్యువుయొక్కయు; (౬) మైత్ర్యుపనిషత్తునందు "తమో వా ఇద మగ్ర ఆసీ దేకమ్." (మై. ౫. ౨)— ఈసర్వమును ప్రారంభమున నొకే తమస్సుగ (తమోగుణమే, అంధకారమై)యుండెను.—పిదప నందుండి రజస్సును, సత్త్వమును బుట్టినవి యని తమస్సుయొక్క యనువాదము చేయఁబడినది. అటులే యీ వేదవచనముల ననుసరించి మనుస్మృతిలో-

"ఆసీ దిదం తమోభూత మప్రజ్ఞాత మలక్షణమ్
అప్రతర్క్య మవిజ్ఞేయం ప్రసుప్త మివ సర్వతః." (మను. ౧. ౫. ౭)

"ఈసమస్తమును తొలుత తమస్సుచే (అంధకారముచే) వ్యాప్తమైనందున భేదాభేదముల నెఱుంగుటకు యోగ్యము కానిచే నగమ్యముగ నిద్రించినటు లుండెను. పిదప దానియం దవ్యక్తపరమాత్మ ప్రవేశించి జలమును ప్రారంభమున సృజించెను"—అని సృష్ట్యారంభము వర్ణితమైనది. సృష్ట్యారంభమున నున్నమూల ద్రవ్యసంబంధవిషయమై యీవిధము లగువేర్వేఱుకల్పనలు, నాసదీయసూక్తము పుట్టినసమయమునందును బ్రచలితములుగ నుండెనలయును. మఱియు నిం 'దేమూల ద్రవ్యము సత్యమని యెఱుంగవలయును?' అను ప్రశ్న యప్పుడే పుట్టియుండును. కారణ మేమి యనఁగా: దానియందు బీజము (అనఁగా: సత్యము) ఏమగు ననువిషయమై యీసూక్తముయొక్కఋషి యిట్లు వక్కాణించియున్నాఁడు.—

సూక్తము

నాసదాసీ న్నో సదాసీత్తదానీం
నాసీ ద్రజో నో వ్యోమా పరో యత్,
కిమావరీవః కుహ కస్య శర్మ
న్నంభః కిమాసీ ద్గహనం గభీరం.౧.

భాషాంతరము.

౧. అప్పుడు, అనఁగా: మూలారంభమున, అసత్తు లేకుండెను. సత్తును లేకుండెను. అంతరిక్షము లేకుండెను. దానికంటె పరమం దున్నయాకాశము లేకుండెను. (ఈ స్థితియందు) ఎవరు (ఎవరిని) ఆవరించి యుండిరి? ఎక్కడ? ఎవరి సుఖముకొఱకు? అగాధము, గహనమగు జలము నైతె మెక్కడ నుండెను? *

---

* మొదటిఋక్కుయొక్క నాలవచరణమున 'ఆసీత్ కిం'అని యన్వయించి, నే నీవిధముగ నర్థమును వ్రాసినాను. దానికి 'జలము అప్పుడు లే' దని భావార్థము (తై. బ్రా. ౨. ౨. ౯ చూడుము).

న మృత్యు రాసీ దమృతం న తర్హి
న రాత్ర్యా అహ్న ఆసీ త్ప్రకేతః,
ఆనీ దవాతం స్వధయా తదేకం
తస్మాద్ధాన్య న్న పరః కించ నాస.౨.

౨. అప్పుడు మృత్యువు, అనఁగా: మృత్యుగ్రస్తము, నశ్వరమునగు దృశ్య సృష్టి లేక యుండెను. కావుననే (రెండవది) అమృతము, అనఁగా: అవినాశియగు నిత్యపదార్థము (ఈభేదము కూడ) లేకయుండెను. (అటులె) రాత్రి, పగలను నీభేదము తెలియుటకై యే సాధనములు (=ప్రకేతములు) లేకపోయెను. (ఏది యున్నదో) అది యొకటియే స్వధచే, అనఁగా: దనశక్తిచే, వాయువువినాగా శ్వాసోచ్ఛ్వాసములను జేయుచున్నది, అనఁగా: స్ఫూర్తి కలదై యుండెను. దానికంటె వేఱొకవస్తు వేమియు లేకయుండెను.

తమ ఆసీ త్తమసా గూఢ మగ్రే
ప్రకేతం సలిలం సర్వ మా ఇదమ్,
తుచ్ఛ్యేనాభ్వపిహితం యదాసీత్
తపస స్తన్మహినా ఽజాయ తైకమ్.౩.

౩. అంధకారముండెను. ఆరంభమునం దిదియంతయు నంధకారముచే వ్యాప్తమును, (కనుక యు) భేదాభేదవిరహిత జలముగను నుండెను. లేక, అభు, అనఁగ: సర్వవ్యాపి యగు బ్రహ్మము (ఆరంభమున నే) తుచ్ఛముచేతనే, అనఁగా: అసత్యమగు మాయచేతనే, యాచ్ఛాదితమయినది— అని (యత్) ఏది (చెప్పఁబడుచున్నదో) అది (తత్) మూలమున నొకటియె (బ్రహ్మమే). తపస్సుయొక్క మహిమచే (రూపాంతరముచే) పిదపఁ బ్రకటమైనది.*

* కొందఱు టీకాకారు లీఋక్కుయొక్క తొలిమూఁడుచరణములు స్వతంత్రములని యంగీకరించి, "అంధకారము, దానిచే వ్యాప్తమగుజలము, లేక, తుచ్ఛముచే నాచ్ఛాదితమైన అభువు (శూన్యము) గానుండెను." అని వానికి విధానార్థకమగునర్థముంజేసిరి. కాని "ఆరంభమున నేమియు లేదు," అని యీసూక్తమునందలి

కామస్తదగ్రే సమవర్తతాధి
మనసో రేతః ప్రథమం యదాసీత్
సతో బన్ధు మసతి నిరవిందన్
హృదిప్రతీష్యా కవయో మనీషా. ౪.

౪. (దీనియొక్క) మనస్సుయొక్క యే రేతస్సు, అనఁగా: బీజము, ప్రారంభమున బయలువెడలెనో, యదే ప్రారంభమున కామము (అనఁగా: సృష్టిని నిర్మించు ప్రవృత్తి, లేక, శక్తి) అయ్యెను. (అదె) అసత్తునందు, అనఁగా: మూలపరబ్రహ్మమందు సత్తుయొక్క, అనఁగా: వినాశిదృశ్యసృష్టియొక్క, (మొదటి) సంబంధ మని జ్ఞాతలు అంతఃకరణమందు విచారించుకొని బుద్ధిచే నిశ్చయించినారు.

మొదటి రెండు ఋక్కులయందును స్పష్టముగఁ జెప్పఁబడి యున్నది. మూలారంభమున సదాకారముగాని, జలముగాని యుండె నని పూర్వము చెప్పఁబడినదానికి విరుద్ధముగ నీసూక్తమునందే చెప్పఁబడియుండుట యసంభవముగాన నది తప్పని నాయుద్దేశము. ఇంతియకాక యటు లక్ష్యముఁ జేసినను మూఁడవచరణమునందలి 'య'చ్ఛబ్దము నిరర్థక మని చెప్పవలసివచ్చును. అందుచే మూఁడవచరణమునందలి 'య'చ్ఛబ్దమునకు నాల్గవచరణములోని తచ్ఛబ్దముతో సంబంధము గలిపి నేను వ్రాసినట్లుగనే యర్థముఁ జెప్పక తప్పదు. 'మూలారంభమున జలము మొదలగు పదార్థము లుండెను' అని చెప్పువారికి సమాధానము చెప్పుట కీసూక్తమున నిబుక్కున్నది. మీరు చెప్పినటుల మూలమున తమస్సు జలము మొదలగుపదార్థములు లేవు. ఇఁక నేమన: ఈసమస్తప్రపంచము నొక బ్రహ్మమందుండియే పిదప వెలువడిన దని ఋషియొక్క యుద్దేశ మని చెప్పవలసివచ్చును. 'తుచ్ఛము' 'ఆభు' అను నీరెండును పరస్పరవిరుద్ధార్థములు కావుననే, తుచ్ఛమునకు విపరీతమగు గొప్పది, లేక, సమర్థ మయినదని, 'ఆభు' శబ్దార్థము జెప్పవలసి వచ్చును. ఋగ్వేదమునందింకను రెండుస్థలములలో 'ఆభు' శబ్దప్రయోగము కాన్పించుచున్నది. (ఋ. ౧౦. ౨౭. ౧-౪.). అచ్చో సాయణాచార్యులుసైత మీశబ్దమున కీయర్థమునే వ్రాసియున్నారు. పంచదశిలో (చిత్రదీప. ౧౨౯-౧౩౦) తుచ్ఛశబ్దమును మాయార్థకముగఁ బ్రయోగించి యున్నారు. (నృసిం. ఉత్త. ౯. చూడుము) చూడఁగా 'ఆభు'శబ్దమునకు శూన్యమని యర్థము కానేరదు. 'పరబ్రహ్మమే' యర్థమగును. "సర్వం ఆః ఇదమ్". ఇచ్చో 'ఆః' (అ + అస్) అనునది అస్ ధాతువుయొక్క భూతకాలరూప మైనందున దీనికి 'ఆసీత్' అనియర్థము.

తిరశ్చీనో వితతో రశ్మిరేషామ్
అధః స్విదాసీదుపరి స్విదాసీత్
రేతోధా ఆసన్మహిమాన ఆసన్
స్వధా అవస్తాత్ ప్రయతిః పరస్తాత్. ౫.

౫. (ఇది) రశ్మి, అనఁగా: దారము, లేక, కిరణము (యొక్క) (లోపల) అడ్డముగ వ్యాపించినది. ఇది క్రిందను మీఁదను వ్యాపించియున్నది. వీనిలో కొన్ని రేతోధా, అనఁగా: బీజప్రదము లాయెను. మఱియు (వృద్ధిఁబొంది) గొప్ప వయ్యెను. వాని యొక్క స్వశక్తి యీవైపునకును, ప్రయతి, అనఁగా: ప్రభావము, అవ్వైపునకును, (వ్యాపించి) యున్నది.

కో అద్ధా వేద క ఇహ ప్రవోచత్
కుత ఆజాతా కుత ఇయం విసృష్టిః
అర్వాగ్దేవా అస్య విసర్జనేనా
థ కో వేద యత ఆబభూవ. ౬.

౬. (సత్తు యొక్క) ఈ విసర్గము, అనఁగా: వ్యాప్తి, ఏమొక్క దానుండి వచ్చెను? లేక, యెందుండి వచ్చెను? (దీనిని) 'ప్ర', అనఁగా: విస్తారముగ, ఇచ్చోఁ జెప్పువాఁ డెవఁడు? నిశ్చయముగఁ దెలిసికొనుచున్నవాఁ డెవఁడు? దేవతలు సైతము (సత్సృష్టి యొక్క) విసర్గానంతరమున పుట్టినవారు. మఱి యదియెచ్చోనుండి వెలువడినదను నది యెవఁ డెఱుంగును?

ఇదం విసృష్టిర్యత ఆబభూవ
యది వా దధే యది వా న దధే
యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్
సో అంగ వేద యది వా న వేద. ౭.

౭. (సత్తు యొక్క) ఈ విసర్గము, అనఁగా: వ్యాపన మెచ్చోనుండి వచ్చినది? లేక, దీని నిర్మించినను, నిర్మింపక పోయినను సరే. అది పరమ మగునా కాశమునందుండెడి యీ జగత్తునకు నధ్యక్షుఁ డెవఁ డున్నాఁడో (హిరణ్యగర్భుఁడు) వాఁ డెఱిఁగియుండును; లేక, యెఱుంగకయు నుండును! (ఎవరు చెప్పఁగలరు?)

నేత్రములకును, లేక, సామాన్యముగ సకలేంద్రియములకును గోచరమును, వికారియు, వినాశియు, నానారూపాత్మకము నగు నానాదృశ్యములజాలములోనే చిక్కుకొని యుండిక దానికి పరమందు ఏదేని యేకము నమృతము నగు తత్త్వము గలదో దానిని జ్ఞానదృష్టిచేఁ గనిపెట్టుకొనుటయే సర్వవేదాంతశాస్త్రములరహస్యము. మఱియు నీ సారాంశ మనెడి వెన్న నుద్ధరించుచున్న పై సూక్తములోని ఋషి తొలుదొల్తనే యింతతప్పులేనిచక్కని యూహను జేయుటచే నాతనియంతర్జ్ఞాన మెంత తీవ్రముగ నున్నదియు స్పష్టముగఁ గాన్పించుచున్నది. మూలారంభమునందు (అనఁగా సృష్టియందున్న నానాపదార్థములయస్తిత్వము కలుగుటకు ముందు) ఏది గలదో యది 'సత్తు'గా నుండెనా? లేక 'యసత్తు'గా నుండెనా? మృత్యువుగ నుండెనా? లేక, అమృతముగ నుండెనా? ఆకసముగ నుండెనా? లేక, జలముగ నుండెనా? ప్రకాశముగ నుండెనా? లేక, యంధకారముగ నుండెనా? అను మొదలగు ననేక ప్రశ్నలను వేయుటలో వాదము పెట్టుకొనక, యొక్కపరి యీ యన్నింటికంటె మున్ను పనుగిడి యీ ఋషి విచారించున దేమియనఁగా: "సత్-అసత్, మర్త్యము-అమరము, అంధకారము-వెల్తురు, ఆచ్ఛాదించునది - ఆచ్ఛాదింపఁబడునది, సుఖమిచ్చునది-సుఖ మనుభవించునది, అను నద్వైతము యొక్క పరస్పరసాపేక్ష ములగు ద్వంద్వము, దృశ్యసృష్టి నిర్మిత మైనతరువాతిదియే యగుటచే సృష్టియందలి యీద్వంద్వములు పుట్టుటకుముందు (అనఁగా: ఒకటి-రెం డను భేదములు లేనప్పుడు) ఎవరు నెవరి నాచ్ఛాదింతురు? కావున మూలారంభమునం దున్న యేకవిధమగు ద్రవ్యమే 'సత్' అనియు, లేక, 'అసత్' అనియు, ఆకాశము, లేక, జలమనియు, ప్రకాశము, లేక, యంధకార మనియు, అమృతము, లేక, మృత్యువు మొదలగుపరస్పరసాపేక్ష ములు నేపేరిడుటకును యోగ్యము కానేరదు. అందుచే దేదికలదో అది సర్వ పదార్థములకంటె విలక్షణ మగుటచే నది యేకాకిగనే యూరంపుమున తనయపారమగుశక్తిచే నలుదిక్కులయందు స్ఫురించుచుండెను. దానితో సమాన మయినది, లేక, దాని నాచ్ఛాదించున దేదియు రెండవది లేదు." అని యీసూక్తముయొక్క ఋషి ప్రారంభముననే నిర్భయముగఁ జెప్పుచున్నాఁడు. రెండవఋక్కునందు 'ఆనీత్' అను క్రియాపదమునం దున్న 'అన్'ధాతువుయొక్క యర్థము శ్వాసోచ్ఛ్వాసములఁ జేయుట, లేక, స్ఫురణను బొందుట యని యగుటచే, ప్రాణశబ్ద మీధాతువువలననే వెలువడినది. కాని యేది 'సత్తు'ను 'అసత్తు'ను కానేరదో, అది సజీవప్రాణులవలె శ్వాసోచ్ఛ్వాస

ములను జేయు చున్నదనిమాత్ర మెవరు చెప్పఁగలరు? మఱియు శ్వాసోచ్ఛ్వాసములను నడుపుటకు వాయు వైన నెక్కడనుండి వచ్చును? కావున 'ఆనీత్' అనుపదమునకే 'అవాతం'=వాయువు లేనిదియే, 'స్వధయా' = స్వీయ మగుమహిమచే, యనుపదములను జతపఱచుటచే జగత్తుయొక్క మూలతత్త్వము జడము కాదను నీయద్వైతావస్థయం దున్నయర్థము, "అది యొక వాయువు దక్క (అనఁగా: వాయ్వపేక్ష లేక,) స్వశక్తిచేతనే శ్వాసోచ్ఛ్వాసములఁ జేయుచున్నది." అని ద్వైతమును బోధించునవిగా నుండుమాటలతో మిక్కిలి యుక్తిగ వర్ణిత మయ్యెను. మఱియుం దానిజూడఁగనే కాన్పించువిరోధమంతయు నాయద్వైతతత్త్వమును బోధించుశబ్దములయందలియసామర్థ్యముచే నేర్పడినది. "నేతి నేతి," "ఏకమేవాద్వితీయం," లేక, "స్వే మహిమ్ని ప్రతిష్ఠితః" (ఛాం ౭. ౨౪. ౧), —తనయొక్క మహిమచేతనే (అనఁగా: నితరాపేక్ష లేకయే,) యేకాకిగ నేయుండువాఁడు.—ఈ మొదలగు నుపనిషత్తులం దన్నపరబ్రహ్మాదైన యంతయు నీయర్థమునే బలపఱచునదిగ నున్నది. సర్వసృష్టియొక్క మూలారంభమున, ఏయనిర్వాచ్యతత్త్వము నలుగడల స్ఫురించుచుండెనని యీయుక్తిమునఁ జెప్పఁబడినదో, యదియే సర్వదృశ్యసృష్టియొక్క ప్రళయమగునప్పుడు నైత మవశిష్టముగ నుండునని స్పష్ట మగుచున్నది. కావున గీతలయందు, "సర్వపదార్థములు నశించినను నేది నాశ మొందదో" (గీ. ౮. ౨౦) అని యీపరబ్రహ్మమే కొన్నిపర్యాయపదములచే వర్ణిత మైనది. మఱియు "అది సత్తుగా నేరదు, అసత్తుగా నేరదు" (గీ. ౧౩. ౧౨) అని యీసూక్తము నాధారముగఁ గైకొని స్పష్టముగఁ జెప్పఁబడినది. కాని నిర్గుణపరబ్రహ్మముతప్ప రెండవపదార్థ మేమియు లేనియెడల "ఆరంభమున జలము, అంధకారము, లేక, అభువు, తుచ్ఛము నను వానియొక్క ద్వంద్వ ముండెను." అను మొదలగువర్ణన వేదాంతమం దుండుటచే నందులకు వ్యాఖ్యయెట్లుఁ జేయనగు ననుశంక పొడమును. కావున మూఁడవబుక్కులో నిది "జగదారంభమున నంధకారముండెను, లేక, యంధకారాచ్ఛాదిత మగుజల ముండెను, లేక, అభువు (బ్రహ్మము), దాని నాచ్ఛాదించుమాయయు(తుచ్ఛము) ననునీరెండును ప్రారంభమునం నుండియున్నవి." యని చెప్పియున్నాఁడు. ఇవి యంతయు నేకాకియు నేకవిధము నగుమూలపరబ్రహ్మముయొక్క తపోమహిమచేతనే క్రమక్రమముగ వివిధసంసారము నుత్పన్నమైనదను యొనర్చనవర్ణనగ నున్నది. కేవలమూలారంభప్రతిపాదకము కాఁజాలదు. ఈబుక్కునందపశబ్దముచే మూలపరబ్రహ్మముయొక్క జ్ఞానమయమగు

విలక్షణశక్తి వివక్షిత మగుచున్నది. ఈశక్తియే నాలుగవఋక్కున వర్ణింపఁబడెను. (ముం. ౧. ౧. ౯. చూడుము) కావున, "ఏతావానస్య మహిమాఽతో జ్యాయాంశ్చ పూరుషః" (ఋ. ౧౦. ౯౦. ౩) అనున్యాయానుసారముగ నీసర్వసృష్టి యనునది యెవరి మహిమయో యామూలద్రవ్య మీయన్నింటికంటె పరముగను శ్రేష్ఠముగను భిన్నముగనున్న దని మరల చెప్పనక్కఱ లేదు. కాని, చూడఁదగినవస్తువు-చూచువాఁడును, భోక్త-భోగ్యము, ఆచ్ఛాదకము-ఆచ్ఛాద్యము, తమస్సు-వెలుతురు, మర్త్యము-అమరము మొదలగుసర్వద్వైతము నీతీరుననే యొక పర్యాయమే పుట్టించి యేకము, నిర్భయము, చిద్రూపము, విలక్షణము నగు పరబ్రహ్మమే మూలారంభమున నున్న దని నిశ్చయించినను, ఈయనిర్వాచ్యము, నిర్గుణము, నేకము నగుతత్త్వమునుండి, యాకాశము, జలము, మొదలగు ద్వంద్వాత్మకము, వినాశి, సగుణము, నామరూపాత్మకము నగువివిధసృష్టిగాని, లేక, యీసృష్టికి మూలభూతక మగుత్రిగుణాత్మకప్రకృతి గాని, యెటు లుత్పన్నమయి నదియు చెప్పవలసినసమయము తటస్థింపఁగనే, మనస్సు, కామము, అసత్తు, సత్తు, అని యిట్టిద్వైతభాషయే యీఋషి యోచింపవలసియుండుటచేఁ నదకీవిషయము మనుష్యబుద్ధికి గోచర మగుదానికంటె పరమై యున్న దని యీఋషి స్పష్టముగఁ జెప్పుచున్నాఁడు. నాల్గవఋక్కునం దీమూలబ్రహ్మమే యసత్తుగఁ జెప్పఁబడినది; కాని దాని 'కేమి లే'దని యర్థము కానేరదు. కారణ మేమనఁగా: రెండవఋక్కునందే 'యది యున్న'దని స్పష్టముగఁ జెప్పఁబడినది. ఈసూక్తమున నేకాక, మఱియొకస్థలమునందును, దృశ్యసృష్టిని యజ్ఞముతోఁ బోల్చి, 'యీయజ్ఞ మొనర్చుటకు వలయు నాజ్యము సమిధలు మొదలగుసామగ్రి ప్రారంభము నెచ్చో నుండివచ్చినది?' (ఋ. ౧౦. ౧౩౦. ౩) అనియు, గృహదృష్టాంతమును గైకొని 'మూలమగునొక నిర్గుణమువలన నేత్రములకు ప్రత్యక్షముగఁ గాన్పించునదియు, నాకాశపృథ్వీరూపమగునదియు నగు నీభవ్యమగునింటిని నిర్మించుటకు కలప (మూలప్రకృతి) యెచ్చోనుండి కైకొనఁబడినది?' అనియు—కిం స్విద్వనం క ఉ స వృక్ష ఆస యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః—అనివ్యావహారిక భాషను స్వీకరించియే ఋగ్వేదమునందును, వాజసనేయసంహితయందును గూఢములగుప్రశ్నలు వేయఁబడినవి. (ఋ. ౧౦. ౩౧. ౭; ౧౦. ౮౧. ౪; వాజసం. ౧౭. ౨౦). ఈయనిర్వాచ్యము, ఏకాకియు, నేకమునగు బ్రహ్మముయొక్క మనస్సునందే 'సృష్టినిర్మింపవలయు' నని 'కామ' రూపమగుతత్త్వ మెటులో పుట్టె ననియు, వస్త్రములో నున్ననూలుపోఁగులవలెను, సూర్యప్రకాశమువలెను, దానియొక్క శాఖయే (అనఁగా: అంశమే) బయల్పడి

యంతటను (అనఁగా: క్రిందను పైనను వలుగడల) వ్యాపించి 'సత్తు'యొక్క సర్వ
వ్యాపకమును (అనఁగా: ఆకాశపృథ్వ్యాలనెడు ద్యావాపృథ్వ్యాము) నెట్లు నిర్మించిన
దియు నీసూక్తములో నాల్గవ, యేడవ ఋక్కులయందు. (వాజస. సం. ౩౩. ౭౪.)
చెప్పఁబడినది. అంతకన్న విశేషముగ సమాధానముఁ జెప్పుటకు సాధ్యముకానేరదు.
కావున నీసూక్తమందలియర్థము నే యుపనిషత్తులలోను "సోఽకామయత బహు
స్యాం ప్రజాయేయేతి" (తై. ౨. ౬; ఛాం ౬. ౨-౩)— ఈపరబ్రహ్మమునకే
యనేకమగుదు నని యిచ్ఛ పొడమినది—అనియు వర్ణింపఁబడినది. (బృ. ౧.౪.
చూ)అథర్వవేదమందును నీసర్వదృశ్యసృష్టికిని మూలభూత మగుద్రవ్యమునందుండి
యే ప్రారంభమున 'కామము' వెలువడినట్లు వర్ణితమైనది. (అథర్వ. ౯. ౨, ౧౯)
కాని "నిర్గుణమునుండి సగుణముయొక్కయు, అసత్తునుండి సత్తుయొక్కయు,
నిర్ద్వంద్వమునుండి ద్వంద్వముయొక్కయు, లేక, యసంగమునుండి సంగము
యొక్కయు నుత్పత్తి యెట్లు లగునో యావిషయము మనుష్యబుద్ధి కగమ్యముగ
నుండుటచే సాంఖ్యులవలె కేవలతర్కవశుఁడై మూలప్రకృతివలె రెండవస్వయం
భువును స్వతంత్రము నగుతత్త్వ మని యంగీకరింపక యేది తెలియదో దానినె
ఱుంగ నని చెప్పుము. కాని దానికొఱకు శుద్ధబుద్ధిచేతను, ఆత్మానుభవముచేతను,
నిశ్చిత మగునిర్వాచ్యబ్రహ్మముయొక్క యోగ్యతను దృశ్యసృష్టిరూప మగుమాయ
కు నిచ్చి పరబ్రహ్మవిషయ మగునద్వైతబుద్ధిని వదలుట న్యాయము కానేర"దని యీ
సూక్తముచే ప్రతిపాదించుచున్నాఁ డనునదియే యీసూక్తమునందలివిశేషము.
ఇంతియె కాక ప్రకృతి యనునది త్రిగుణాత్మక మగుజడస్వతంత్రపదార్థ మని
యంగీకరించినను,దానియందుండి సృష్టినిర్మాణ మగుటకు మొదలు బుద్ధిగాని(మహాన్)
లేక,యహంకారము గానియె ట్లుత్పత్తియయ్యె ననుప్రశ్నకు నుత్తరమిచ్చుట సాధ్య
ము కానేర దని యెఱుంగవలయును. మఱియు నీదోషము ఎప్పటికైనను వదలని
యెడల ప్రకృతి స్వతంత్ర మని యంగీకరించుటలో లాభ మేమి? మూలబ్రహ్మము
నందుండి ప్రకృతి(అనఁగా: సత్తు) యెట్లు నిర్మిత మయినదో తెలియ దని యందు
మేని చాలును. దానికొఱకు ప్రకృతి స్వతంత్రవని యంగీకరించుట యావశ్య
కము కానేరదు. మనుష్యబుద్ధికి సాధ్యము కాదన నేల? దేవతలకును సత్తుయొక్క
యుత్పత్తి యెట్లని యెఱుంగుటకు శక్యము కాదు. కారణ మేమియన: దేవతలును
దృశ్యసృష్టి యారంభ మైనపిదపఁ బుట్టినవార లగుటచే, వారియుత్పత్తికంటెఁ
బూర్వమున నున్నపదార్థము వారి కెట్లు తెలియును? (గీ. ౧౦.౨. చూ.) దేవతల

కంటెను హిరణ్యగర్భుఁడు పూర్వుఁడును, శ్రేష్ఠుఁడు నగుటచే నతఁ డొకఁడే యా
రంభమున "భూతస్య జాతః పతి రేక ఆసీత్" (ఋ. ౧౦.౧౨౧. ౧)—సర్వసృష్టి
కిని పతి(అనఁగా: రాజు, లేక, యధ్యక్షుఁడు)యై యుండెను—అని ఋగ్వేదమునందు
చెప్పఁబడినది. "అతని కీవిషయ మేలయెఱుక పడెను? తెలియదు నేని యది దుర్బోధ
మని యెట్లు చెప్ప నగు?" నని యెవరయిన నడిగెదరు. కావున నీప్రశ్నకు "అగును.
అతఁ డీవిషయమును తెలిసికొని యుండును" అని తొలుత గౌణముగ నుత్తరమిచ్చి,
వెంటనే "తెలియకుండనైన నుండవచ్చును! ఎవరు చెప్పఁగలరు?" అని యుత్త
రము సందిగ్ధముగఁ జెప్పెను. కారణ మేమియన: "పరమాకాశమున నుండువాఁ
డైనను నతఁడు నైతము సత్తుయొక్క కోటిలోఁ జేరినవాఁడే యగుటచే, సత్, అస
త్, ఆకసము, జలము నను వీనికంటె నైతము పూర్వమున నుండువిషయములయొక్క
నిశ్చయజ్ఞాన మీజగదధ్యక్షునికి నెచ్చటనుండి కలుగును?" అని తనబుద్ధిచేతనే బ్రహ్మ
దేవుని జ్ఞానసాగరముయొక్క లోఁతును కనుగొన్న యీఋషి యాశ్చర్యముచే
సాశంకముగఁ జెప్పుచున్నాఁడు; కాని యొకయసత్తునకే (అనఁగా: అవ్యక్తము
నిర్గుణము నగు ద్రవ్యమునకే) వివిధనామరూపాత్మకమగుసత్తుయొక్క (అనఁగా:
మూలప్రకృతియొక్క) సంబంధ మెట్లు కలిగినదియు తెలియకపోయినను మూల
బ్రహ్మ మొక్కటియే యను తన యద్వైతబుద్ధిని మాత్రము వదలఁడు. అచింత్యవస్తు
వనుగహనమున మనుష్యబుద్ధి, సాత్త్వికశ్రద్ధయొక్కయు నిర్మల మగు ప్రతిభయొ
క్కయు బలముతో సింహమువలె నిర్భయముగ సంచరించి దానియందలి యత
ర్క్యవిషయములను యథాశక్తి నెట్లు నిశ్చయింపఁగలుగునో యెఱుంగుట కిది
యొకగొప్పయుదాహరణము గాన ఋగ్వేదమునం దీసూక్త ముండుట నిజముగనే
యాశ్చర్యకరముగ నున్నది. ఈసూక్తమునం దున్నవిషయమును తొలుత బ్రాహ్మణము
లందును, (తైత్తి. బ్రా. ౨. ౮. ౯), ఉపనిషత్తులయందును, పిదప వేదాన్తశాస్త్ర
గ్రంథములయందును, మనదేశమందున్న వారిచేతను, నర్వాచీనకాలమందు పాశ్చా
త్త్యదేశములయందున్న కాంటు మొదలగుతత్త్వజ్ఞానులచేతను బహుసూక్ష్మముగ
విచారింపఁబడినది; కాని ఋషియొక్క శుద్ధబుద్ధికీసూక్తమున నేపరమసిద్ధాం
తము స్ఫురించినదో యాసిద్ధాంతమునే ప్రతిపక్షులకు విస్తృతవాదమునంటి యోగ్య
మగు నుత్తరము నిచ్చుటకై మిక్కిలిదృఢ మగుదానిగను, స్పష్ట మగుదానిగను,
తర్కదృష్టిచే నిస్సందేహమగుదానిగను చేయుటకంటె నెక్కువగ నేఁటివఱకు నెవ్వ
రును కార్య మొనర్చి యుండలేరు. ఇంతకంటె నెక్కువగఁ దెలిసికొనవలయు
నను పేరాశయు నుండఁదగదు.

అధ్యాత్మప్రకరణము ముగిసినది ! పిదప నందువిషయవిచారణకు మున్నుగ సింహావలోకనము తీరున నింతదనుక విచారించినవిషయము నాలోచింతము. కారణ మేమియనఁగా: ఇట్లు సింహావలోకనముఁ జేయకపోయితి మేని విషయానుసంధానము వదలి, కుమార్గమున సంచరించుటకు సంభవ ముండును. గ్రంథారంభమున వాచకులను విషయములోఁ బ్రవేశపెట్టినపిదప, కర్మజిజ్ఞాసాస్వరూపమును సంక్షేపముగఁ జెప్పి, మూఁడవప్రకరణమునం దున్న కర్మయోగశాస్త్రమునదియె గీతలయందు ముఖ్యప్రతిపాద్య మని నిరూపింపఁబడినది. పిదప నీ శాస్త్రమునకు నాధిభౌతికోపపత్తి యేకదేశీయ మనియు, నపూర్ణ మనియు, నాధిదైవికము కుంటి దనియు, సుఖదుఃఖవివేకపూర్వకముగ నాలుగు, ఐదును, ఆఱవప్రకరణములయందుఁ బ్రతిపాదించినపిదపఁ గర్మయోగమున కాధ్యాత్మికోపపత్తిఁ జెప్పుటకంటె పూర్వ మాత్మ యనఁగ నేమి యని తెలిసికొనుటకు నేడవప్రకరణమునందే మొదట క్షేత్రక్షేత్రజ్ఞవిచారణమును, పిదప నేడు, నెనిమిదిప్రకరణములలో సాంఖ్యశాస్త్రమునందలి ద్వైతానుసారముగ క్షరాక్షరములను విచారించి తుద కీప్రకరణమున నాత్మస్వరూప మేది యనియు, పిండబ్రహ్మాండములరెంటియందు నమృతము నిర్గుణము నగు నొకయాత్మతత్త్వమే యోతప్రోతముగను (పడుగుపేకగ) నిరంతరముగను నెట్లు నిండియున్నదియు నిరూపింపఁబడినది. మఱియుఁ సర్వభూతములయందు నొకయాత్మయే యనునిసమబుద్ధియోగమును సంపాదించి దానిని సర్వదా స్మరణయందుంచుకొనుట యనునదియే యాత్మజ్ఞానమునకును నాత్మసుఖమునకును పరాకాష్ఠయగుటచేఁ దనబుద్ధి నీతీరున శుద్ధ మగు నాత్మనిష్ఠావస్థకుఁ దెచ్చుకొనుటలోనే మనుష్యునకు మనుష్యత్వము (అనఁగా: నరదేహమునకు సార్థకత్వము, లేక, మనుజునకు పరమపురుషార్థము)గ నున్నదనియు నిశ్చయింపఁబడినది. మానవజాతికి నాధ్యాత్మిక మగుపరమసాధ్య మేది? యనున దీరీతిగ నిర్ణయించినపిదప జగత్తునఁ దనకుఁ జేయఁదగినవ్యవహారములన్నియుఁ దనచే నేధోరణిచేఁ జేయఁబడవలయునో, లేక, యీవ్యవహారము లేశుద్ధబుద్ధిచేఁ జేయఁబడవలయునో, దానిస్వరూప మెట్టిది?, అనెడి యీకర్మయోగశాస్త్రమునం దున్నముఖ్యమగుప్రశ్నకు నిందే సమాధానము స్వయముగఁ గాఁగలదు. కారణ మేమి యనఁగా: ఈసర్వవ్యవహారములును బరిణామమునందు బ్రహ్మాత్మైక్యరూప మగుసమబుద్ధికిఁ బోషకములు, లేక, యవిరుద్ధము లగురీతిగనే చేయఁబడవలయునని యిప్పుడు చెప్ప నక్కఱలేదు. అర్జునునకు భగవద్గీతలలోఁ గర్మయోగము

నందలి యీయాధ్యాత్మికతత్త్వమే యుపదేశింపఁబడినది ; కాని కర్మయోగము యొక్క ప్రతిపాదన మింతటితో ముగియదు. నామరూపాత్మకజగత్తునందున్న వ్యవహారమాత్మజ్ఞానమునకు విరుద్ధ మగుటచే జ్ఞాని దానిని వదలవలయు నని యనేకస్థలములయందుఁ జెప్పఁబడినది. ఇది సత్యమగు నేని జగత్తునందలిసర్వవ్యవహారములును త్యాజ్యములని నిశ్చయ మగుటచేఁ గర్మాకర్మశాస్త్రము సైతము నిరర్థక మగును. కావున నీవిషయమును నిర్ణయించుటకై కర్మయొక్క నియమము లెవ్వి? పరిణామ మేమి? లేక, బుద్ధి శుద్ధమైనను వ్యవహారము (అనఁగా: కర్మ) నేల చేయవలయును? మొదలగువిషయములను సైతము కర్మయోగశాస్త్రమునందు విచారింపవలసి యుండును. తదనుసారముగనే భగవద్గీతలయం దావిచారము చేయఁబడియు నున్నది. సంన్యాసమార్గీయజనుల కీవిషయముల యందలిమహత్త్వ మేమియుఁ దోఁపకపోవుటచే భగవద్గీతయం దున్న వేదాంతముయొక్కయో, లేక, భక్తియొక్కయో నిరూపణము సమాప్తము కాఁగానే తఱచుగఁ దమపుస్తకములఁ గట్టుబడ నారంభింతురు; కాని యట్లుచేయుట గీతలలో నున్నముఖ్యవిషయము నలక్ష్యముఁ జేయుటయే యని మామతము. ఈవిషయమును భగవద్గీతలలోఁ బూర్వోక్తమగువిషయమునకు నేమి సమాధానము చెప్పఁబడెనో యిప్పుడు క్రమముగ విచారించెదము.

ఇది అధ్యాత్మము నవమప్రకరణము.

దశమప్రకరణము.

—

కర్మవిపాకము - ఆత్మస్వాతంత్ర్యము.

* "కర్మణా బధ్యతే జన్తుః విద్యయా తు ప్రముచ్యతే"

మహాభారతము. శాంతి. ౨౪౧. ౭.

ఈజగత్తునందుగల పదార్థములన్నియు పరబ్రహ్మముగనే యున్నవి. పరబ్రహ్మముదక్క మఱియొకపదార్థ మేమియును లేదనుసిద్ధాంతము గూడ సత్యమైనను, మనుజుల కింద్రియగోచరములగు దృశ్యసృష్టియందలి పదార్థముల నధ్యాత్మశాస్త్రము ననుసరించి శోధించితిమేని యాపదార్థములలో నింద్రియగోచరమైనదియు, ప్రతిదినమును మార్పుఁజెందుచున్నట్టిదైన నశ్వరమయిన నామరూపాత్మకదృశ్యమును, ఆనామరూపములచే నాచ్ఛాదింపఁబడినదియు, అదృశ్యమగునదియు నగు నిత్యమయినపరమాత్మతత్త్వము నను సత్యాసత్యరూపములగు రెండుతెగలు గలవని తేలును. రసాయనశాస్త్రమునం దేపదార్థము లైనను విడఁదీయుటచే వానిలోని ద్రవ్యముల నెట్లు వేర్వేఱుగఁ జేయనగునో యాప్రకారముగనే యీరెండుతెగల నాలోకనమునకై యొకటి వేర్వేఱుగ నప్పుట సాధ్యము కానిపనియగునే; కాని జ్ఞానదృష్టిచే నారెంటిని విభజించి, శాస్త్రీయోపపాదనానారెంటికిని క్రమముగ 'బ్రహ్మ'మనియు, 'మాయ'యనియు, ఒకానొకప్పుడు 'బ్రహ్మసృష్టి' యనియు, 'మాయాసృష్టి' యనియుఁ జెప్పుచున్నారు. అయినను బ్రహ్మము నిత్యము సత్యము నైనది కాన బ్రహ్మసృష్టి యనుశబ్దమునందలి 'సృష్టి'శబ్దము గౌణార్థమున వాడఁబడెనని చెప్పవలెనే కాని, 'బ్రహ్మసృష్టి'పదముచే బ్రహ్మము నెవరో పుట్టించినారని యనుకొనఁగూడదు. ఈరెండుసృష్టులలోను దిక్కాలాదినామరూపములచే నపరిచ్ఛిన్నము, అనాది, నిత్యము, అవినాశి, అమృతము, స్వతంత్రము, సర్వదృశ్యసృష్టికి నాధారభూతమునై దానిలో నంతర్యామిగ నున్న బ్రహ్మముయొక్క-సృష్టిని జ్ఞానచక్షుస్సుచే విచారించి యాత్మ

---

* జంతువు, కర్మచే బంధింపఁబడును. విద్యచే విముక్తిఁ జెందును.

యొక్క శుద్ధస్వరూపము (అనఁగా: తనకుఁ బరమసాధ్య మగువిషయము) ఏది యైనదియు వెనుకటిప్రకరణములో విచారింపఁబడెను. మఱియు శుద్ధమగు నధ్యాత్మశాస్త్ర మిచ్చో ముగిసినదని యథార్థముగఁ జెప్పనగును; కాని మనుష్యునియాత్మ యాదియందు బ్రహ్మసృష్టిలో నుండినను, దృశ్యసృష్టియందలియితరవస్తువులవలె నదియు నామరూపాత్మక మగు దేహేంద్రియములచె నాచ్ఛాదితమగుటంబట్టి యీదేహేంద్రియాదికములగు నామరూపములును నశ్వరములే యై యున్నవి. కావున వీని నతిక్రమించి యమృతత్వ మెట్లు సంపాదింప నగునని, ప్రతిమానవునకును, స్వాభావికముగనే యిచ్ఛ పొడము చున్నది; కాని యిది నెఱవేఱుటకై మనుష్యుఁడు వ్యవహారములయం దెట్లు ప్రవర్తింపవలసినదియుఁ దెలిసికొనవలయును. కర్మయోగశాస్త్రమునం దున్న యీ విషయముల విచారింపవలసిన యెడల కర్మయొక్క నియమములచె బద్ధమును, ననిత్యము నగు మాయాసృష్టియొక్క ద్వైతరూపమును మన మిచ్చో విచారింపవలయును. పిండబ్రహ్మాండముల యందుఁ బోలిన నొక్కటే యయినట్టియు, నిత్యము, స్వతంత్రము నైనట్టియు నాత్మ యొకఁడే యనని, పిండమందున్నయాత్మ, బ్రహ్మాండమందున్నయాత్మను దెలిసికొనుటకేమి యాటంకమనియు, ఆయాటంకము నేలాగునఁ దొలఁగింపవలయు ననియు, ప్రశ్నలు తోఁచుట సహజముగనే కలుగును. ఈప్రశ్నలకు సమాధానముఁ జెప్పుటకై నామరూపముల నశ్యత్వము విచారింపనగు. కారణ మేమన: వేదాంతదృష్టిచె (౧) ఆత్మ, లేక, పరమాత్మ యనియు, (౨) దానిమీఁద నున్ననామరూపాత్మక మగునావరణ మనియు, సర్వపదార్థములును రెండే వర్గములుగ నుండుటచె నామరూపాత్మక మగునావరణముదక్క ఇతరమైనదేమియు నుండదు. నామరూపాత్మక మగునీపైపదార్థము, కొన్నిచోటుల ఘనీభవించియు, కొన్నిచోటుల విరళత్వము నొందియు నుండుటచే, దృశ్యసృష్టియందలిపదార్థములు సచేతనములనియు నచేతనములనియు రెండుతెగలనియు, సచేతనములలోఁ బశువులు, పక్షులు, మనుష్యులు, దేవతలు, గంధర్వులు, రాక్షసులు మొదలగు భేదము లుండుననియు వేదాంతశాస్త్రము చెప్పును. ఆత్మరూప మగు బ్రహ్మ మంతటను నిండియే యున్నది. అది పాషాణమునందును, మనుష్యులయందును సైత మున్నది; కాని, దీప మొక్కటియే యైనను, దాని నినుపపెట్టెలో నుంచినప్పుడును, స్వచ్ఛమగునద్దపులాంతరున నుంచినప్పుడును, భేదముగఁ గాన్పించునటుల, ఆత్మతత్త్వ మంతట నొకటియే యైనను దానిపైకోశములయొక్క, (అనఁగా:

నామరూపాత్మకమగు నావరణముయొక్క,) తారతమ్యముచే, అచేతనము సచేతనము నని భేదము బయలుపడుచున్నది. వేయేల? సచేతనములలో సైతము మనుష్యులు, పశువులును సమానముగ జ్ఞానమును సంపాదింపలేకపోవుటకు కారణ మిదియే. ఆత్మ యంతటను నొక్కటిగా నుండుట నిజమే; అయిన ననాదిగ నుండు నాయాత్మ నిర్గుణమును, నుదాసీనము నగుటచే, మనస్సు, బుద్ధి మొదలగు నామరూపాత్మకములగు సాధనము లేవియు లేనిది స్వయముగ నేమియు చేయనేరదు. ఈసాధనములు మనుష్యయోనియందు దక్క నితర స్థలములయందుండువానికి పూర్ణముగ లభ్యము కామిచే మనుష్యజన్మ మన్నింటిలోను శ్రేష్ఠ మని చెప్పనగు. ఈశ్రేష్ఠమగు జన్మములోనికి వచ్చినపిదప నాత్మయొక్క నామరూపాత్మకమగు నావరణమునకు, స్థూలసూక్ష్మము లనురెండు భేదములు కలుగుచున్నవి. వీనిలో స్థూలమగు నావరణము (అనగా: మనుష్యునియొక్క స్థూల దేహ మనునది) శుక్లశోణితాత్మకమనియు, అందలి శుక్లమునుండి స్నాయువులు, అస్థులు, మజ్జలును, శోణితమునుండి (అనగా: రక్తమునుండి) త్వగింద్రియము, మాంసము, కేశములు నుత్పన్నములగుననియు నంగీకరించి వీనికన్నింటికి 'అన్నమయకోశ'మని వేదాంతులు పేరిడిరి. ఈస్థూలకోశమును వదలి దానిలో నుండువానిని జూచుటకు యత్నించితిమేని, క్రమముగ వాయురూపముగ ప్రాణమయకోశము, మనస్సు (అనగా: మనోమయకోశము), బుద్ధి (అనగా: జ్ఞానమయకోశము) తుద కానందమయకోశము నుండును. ఆత్మ యనునది వీనికంటె పరముగ నున్నది. కావున నన్నమయకోశము మొదలుకొని యుత్తరోత్తరకోశముల బోధించుచు దైత్తిరీయోపనిషత్తునందు తుద కానందమయకోశమును జెప్పి వరుణుడు భృగువునకు నాత్మస్వరూపముం దెలియజెప్పెను. (తై: ౨. ౧-౫; ౩. ౨-౬) ఈకోశములలో నన్నమయకోశవ్యతిరిక్తములగు ప్రాణాదికోశములును, సూక్ష్మేంద్రియములును, పంచతన్మాత్రలు ననువానిని వేదాంతులు 'లింగశరీరము' (సూక్ష్మశరీరము) అని చెప్పుచున్నారు; కాని యొకయాత్మకు వేర్వేరుయోనులందు జన్మమెట్టుల గలిగె ననుప్రశ్నకు, బుద్ధికి ననేకభావములు గలుగుటవలన నట్లు గలిగెనని సాంఖ్యులు చెప్పిన సమాధానమునకు బదులుగ, ఇదంతయుం గర్మవిపాకము (కర్మఫలము) యొక్క పరిణామమని వేదాంతులు చెప్పుచున్నారు. ఈకర్మ లింగశరీరముయొక్క యాశ్రయముచే (ఆధారముచే) నిలుచుచున్నది. మఱియు నాత్మ స్థూలదేహమును విసర్జించి పోవుచుండెనేని యాకర్మయును 'లింగశరీరము' ద్వారా దానితోనే పోయి,

యాత్మను మఱల వేర్వేఱుజన్మముల నెత్తునటుల చేయునని గీతలందును వేదాంత సూత్రములందు నుపనిషత్తులయందును స్పష్టముగఁ జెప్పఁబడినది. కావున నామ రూపాత్మకములగుజననమరణము లను సుడినితరించి నిత్యమగుపరబ్రహ్మస్వరూపము నొందుటకు, లేక, మోక్షమును సంపాదించుకొనుటకు పిండమందుండు నాత్మ కా టంక మేమని యోచించునప్పుడు, లింగశరీరము కర్మను విచారింపవలసివచ్చును. ఈరెంటిలోను సాంఖ్యదృష్టిచేతను, వేదాంతదృష్టిచేతను లింగశరీరమును బూర్వ ముననె విచారించుటచే దానిని మరల విచారింప ననవసరము. ఏకర్మముననుండి బ్రహ్మజ్ఞానము లేకపోవుటయే గాక యనేకజన్మములనియెడిసుడిలో నాత్మ పడవలసి వచ్చెనో, యాకర్మయొక్క స్వరూప మెట్టిదైనదియు, అందుండి తప్పించుకొని యాత్మ యమృతత్వము నొందుటకు మనుజుఁ డజగంబున నెటుల ప్రవర్తింపవల సినదియుమాత్రమె యీప్రకరణమునందు వివరింపఁబడినది.

సృష్ట్యారంభకాలమున, మూలమగునవ్యక్తమును, నిర్గుణమగు పరబ్రహ్మ మును, దేశకాలాదినామరూపాత్మకమును సగుణము నగుశక్తిచే వ్యక్తమై (అనఁ గా: దృశ్యసృష్టిరూపమై) కనిపించుదానినె వేదాన్తశాస్త్రమునందు 'మాయ' యని చెప్పుచున్నారు. (గీ. ౭. ౧౪-౧౫). మఱియు కర్మయు దానియందే చేరును. (బృ. ౧.౬-౧) వేయేల? మాయ, కర్మ యను నీరెండుశబ్దములు సమా నార్థకములుగ నున్నవని చెప్పినను జెప్పవచ్చును. కారణమేమన: ప్రారంభమున నేదియైనను, కర్మ (వ్యాపారము) కలిగిననే కాని, యవ్యక్తము వ్యక్తమగుటగాని, నిర్గుణము సగుణమగుట గాని సంభవింపదు. ఇందుచేతనే "నేను నామాయచేఁ బ్రకృతిలో జననమందుచున్నాను." (గీ. ౪.౬) అని గీతలలో మొదట వక్కా ణించి, పిదప నెనిమిదియగుయధ్యాయములో "అక్షరపరబ్రహ్మమందుండి పంచ భూతములు మొదలగు వివిధసృష్టి కలిగించుక్రియయే కర్మ" అని కర్మకు లక్ష ణము చెప్పఁబడినది. (గీ. ౮. ౩). కర్మయనఁగా వ్యాపారము, లేక, క్రియ,— కాని యయ్యది మనుష్యనిర్మిత మేయైనఁ గావచ్చును. సృష్టియందలి యితర పదార్థసంబంధమైనదైనను గావచ్చును. లేక మూలసృష్టిని పుట్టించునది గానైన నుండవచ్చునని వ్యాపకమగునర్థము ప్రకృతముగ వివక్షితముగ నున్నది; కాని, యేకర్మయొక్క పరిణామమయినను నెప్పుడును నొకవిధమగు నామరూపముల మార్చి వానికి మాఱుగ మఱియొకవిధమగునామరూపముల నుత్పన్నముఁ జేయును. కారణమేమన: ఈనామరూపములచే నాచ్ఛాదితమగు మూలద్రవ్య మెప్పు

దును మాఱక యొకటిగనే యుండును. ఉదాహరణము: 'నూలు'అను నొకవస్తువు నదే నేయుటచే'నూలు'ను నామము వీడి'వస్త్ర'మను నామము సిద్ధించును. మఱియుఁ గుంభకారునివ్యాపారముచే 'మృత్తిక'యను నామము వీడి 'కుండ'యను పేరు వచ్చును. కావున 'మాయ'యన నేమియో చెప్పనప్పుడు, కర్మ యన నేమియో చెప్పక నామరూపములను రెంటిని మాత్రమే 'మాయ' యని పలువురు వాడు చున్నారు. అయినను కర్మను స్వతంత్రముగ విచారింపవలసివచ్చినప్పుడు కర్మ స్వరూపమును మాయాస్వరూపమును నొక్కటియే యని చెప్పవలసినసందర్భము కలుగును. కావున (౧) మాయ, (౨) నామరూపములను (౩) కర్మయు ననువి మూఁడును మూలమునం దొకస్వరూపముగనే యున్నవని ప్రారంభముననే చెప్పుట యధికసులభముగ నుండును. 'మాయ' యనఁగా సామాన్య[illegible]మున దానిస్వరూపమునకు నామరూపములు అనియు, వ్యాపారమునకుఁ గర్మయనియు నవాంతరనామములు కలుగుటచే మాయను గొంతసూక్ష్మభేదముగ కల్పించినను కల్పింప వచ్చును. లేకపోయినను పోవచ్చును. అయినను సామాన్యముగ విభేదముఁ జూపుట కావశ్యకత లేమిచే, ఈమూఁడుశబ్దము లనేకపర్యాయములు సమానార్థకములుగనే ప్రయోగింపఁబడుచున్నవి. పరబ్రహ్మముయొక్క యొకభాగమునందు, వినాశి యగుమాయయొక్క యీయాచ్ఛాదన,(లేక, యుపాధి=పైయావరణము) మన నేత్రములకుఁ గన్పట్టుచున్నదో, దానినే సాంఖ్యశాస్త్రమునందుఁ ద్రిగుణాత్మక ప్రకృతి యని చెప్పఁబడినది. సాంఖ్యులు—ప్రకృతి, పురుషుఁ డను ఈ రెండుతత్త్వములను, స్వయంభువులు, స్వతంత్రములు, అనాదులు నని యందురు; కాని, మాయయు, నామరూపములును, కర్మయు ననునవి, క్షణక్షణమున మాఱు నవి యగుటచే నవి నిత్యములనియు, అవికారులనియు, పరబ్రహ్మముయొక్క యోగ్యత గలవి. (అనఁగా: స్వయంభువులు స్వతంత్రములు) అనియుఁ జెప్పుట న్యాయదృష్టిచే నసమంజసము. కారణ మేమియన: నిత్యము, ననిత్యము నను రెండుకల్పనలు, బరస్పరవిరుద్ధములగుటచే నుభయమును నేకకాలమునందుండు టకు శక్యము కానేరదు. కావున వినాశి యగుప్రకృతి (అనఁగా: కర్మాత్మక మగుమాయ) స్వతంత్రము గాదనియు, ఏకమును, నిత్యమును, సర్వవ్యాపియు నగు నిర్గుణపరబ్రహ్మమందే మనుజునిదుర్బలము లగునింద్రియములకు సగుణమాయ యొక్క దృశ్యము కాన్పించుచున్నదనియు వేదాంతులచే నిశ్చయింపఁబడినది; కాని మాయ పరతంత్రమగుటచే నిర్గుణపరబ్రహ్మమందే యీయాకృతి కాన్పించు

చున్నదని చెప్పినమాత్రముననే మనకు సర్వనిర్వాహము కాజాలదు. సత్త్వరజస్తమోగుణపరిణామముచేఁ గాకపోయినను వివర్తవాదముచే నిర్గుణము నిత్యము నైనబ్రహ్మమందు వినాశియు సగుణము నగునామరూపముల (మాయ)స్వరూపము గాన్పించుటకు శక్యమయినను మనుష్యేంద్రియములకుఁ గాన్పించుచున్న యీ సగుణస్వరూపము నిర్గుణపరబ్రహ్మమందే క్రమమున నేసమయమున నేల చూపట్టుచున్నది? (అనఁగా: నిత్యము చిద్రూపియు నగుపరమేశ్వరుఁడు నామరూపాత్మకమును వినాశియు నగుజడసృష్టిని ఎప్పు డేల నిర్మించెను? అని సంగ్రహముగ) అనుమఱియొక ప్రశ్న యీస్థలమున వెలువడుచున్నది; కాని, ఋగ్వేదములోని నాసదీయసూక్తములోఁ జెప్పినట్లు ఈవిషయము మనుజునకేకాక, దేవతలకును, వేదములకు సైత మగమ్యమగుటచే (ఋ. ౧౦. ౧౨౯; తై. బ్రా. ౨. ౮. ౯) ఈప్రశ్నకు "ఇదియు నొకజ్ఞానదృష్టిచే నిశ్చయింపఁబడిన నిర్గుణపరబ్రహ్మము యొక్క యతర్క్య మగులీలగనే యున్నది" యను సమాధానమునకంటె నధికముగ నేమియు వచించుటకు వీలులేదు. (వే. సూ. ౨. ౧. ౩౩.) మనము చూచి నప్పటినుండియు నామరూపాత్మకమును వినాశియు నగు కర్మ, లేక, సగుణమగు మాయ, నిర్గుణపరబ్రహ్మమును సమానముగనే కాన్పించుచున్నదని యంగీకరించి యే ముందువిషయము నాలోచించుట యుక్తము. కావున మాయాత్మకమగు కర్మ యనాదిగ నున్నదని వేదాంతసూత్రములలోఁ జెప్పఁబడినది. (వే. సూ. ౨. ౧. ౩౫-౩౭) భగవద్గీతయందును ప్రకృతి స్వతంత్రముగాదనియు, 'మాయ' తనసంబంధమేయనియుఁ (గీ. ౭.౧౪) జెప్పి పిదప నీప్రకృతియుఁ బురుషుఁడును నియిరువురు ననాదులుగనున్నారని భగవంతుఁడే వక్కాణించియున్నాఁడు. (గీ. ౧౩. ౧౯) శ్రీమచ్ఛంకరాచార్యులవారును తను భాష్యమున మాయకు— "సర్వజ్ఞేశ్వరస్య ఆత్మభూతే ఇ వావిద్యాకల్పితే నామరూపే తత్త్వాన్యత్వాభ్యామనిర్వచనీయే సంసారప్రపంచబీజభూతే సర్వజ్ఞ స్యేశ్వరస్య 'మాయా' 'శక్తిః' 'ప్రకృతి'రితి చ శ్రుతిస్మృత్యో రభిలప్యేతే"—"ఏవి ఇంద్రియములయొక్క యజ్ఞానముచే మూలబ్రహ్మమందుఁ గల్పింపఁబడినవో, ఏవి సర్వజ్ఞుఁడగు పరమేశ్వరునకు నాత్మభూతములుగ నున్నటులు కాన్పించునో, యేవి జడములగుటచేఁ బరమేశ్వరునికంటె భిన్నములనియు నభిన్నములనియు (తత్త్వాన్యత్వమును) వచించుటకు సాధ్యము కానేరదో, యేవి జడసృష్టియొక్క (దృశ్యముయొక్క) వ్యాప్తికి మూలముగ నున్నవో, యానామరూపములనే శ్రుతిస్మృతిగ్రంథము

లలో సర్వజ్ఞుఁడగు నీశ్వరునియొక్క 'మాయ'యనియు, 'శక్తి' యనియు, లేక, 'ప్రకృతి' యనియుఁ జెప్పుచున్నారు." (వే. సూ. శాం. భా. ౨. ౧. ౧౪)అని లక్షణమును జెప్పిరి. మఱియు "ఈ మాయాసంబంధముచేతనే పరమేశ్వరునిచే సృష్టినిర్మితిమైనటుల కాన్పించుచున్నది. ఈమాయ వినాశియైనను, దృశ్యమగు సృష్టియొక్క యుత్పత్తికావశ్యకమును,నత్యంతోపయోగికరమును నయియున్నది. దానినె యుపనిషత్తులలో నవ్యక్తమనియు, ఆకాశమనియు, అక్షర మనియుఁ జేర్కొనినటుల స్పష్టముగఁ గాన్పించుచున్న" దనియు శ్రీశంకరాచార్యుల వారు దమభాష్యమునఁ జెప్పిరి. (వే. సూ. శాం. భా. ౧. ౪. ౩) చిన్మయుఁడును (పురుషుఁడును), అచేతనమగు మాయయు (ప్రకృతి) నను నీరెంటితత్త్వములును స్వయంభువులును, స్వతంత్రములును, అనాదులు నని సాంఖ్యులందురు; కాని వేదాంతి, మాయయొక్క యనాదిత్వము నొకకారణముచే కొంచె మంగీకరించినను, మాయ స్వయంభువు స్వతంత్రమునని చెప్పుట వాని కిష్టములేదని యిందువలనఁ గాన్పించుచున్నది. మఱియు నీకారణముచేతనే, సంసారాత్మకమగు మాయను, వృక్షరూపముగ వర్ణించుచు:—"న రూప మస్యేహ తథోపలభ్యతే నాంతో న చాదిర్నచ సంప్రతిష్ఠా" "ఈ సంసారవృక్షమునకు రూపము, అంతము, ఆది, మూలమును (అనఁగా: ఆధారస్థానము) లేవు" (గీ. ౧౫-౩). అని గీతయందును వ్రాయఁబడియున్నది. అటులె మూఁడవ యధ్యాయమునందు "కర్మ బ్రహ్మోద్భవం విద్ధి"—"బ్రహ్మమునుండి కర్మ ముత్పన్న మైనది." (గీ. ౩. ౧౫) "యజ్ఞః కర్మసముద్భవః—"యజ్ఞమైనను కర్మమునందుండియే యుత్పన్నమైనది" (గీ. ౩. ౧౪) లేక, "సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా—"బ్రహ్మదేవుఁడు యజ్ఞముల (కర్మల)తోఁ గూడిన ప్రజను(సృష్టి) సృజించెను; (గీ. ౩. ౧౦) ఈవచనముల కన్నింటికిని "కర్మయు (అనఁగా: కర్మరూపి యగుయజ్ఞమును) సృష్టియు (అనఁగా: ప్రజయు) ననునవి యన్నియు నొకకాలముననే సృజింపఁబడినవని తాత్పర్యము. కాని యాసృష్టి ప్రత్యక్షముగ బ్రహ్మదేవునిచే నిర్మింపఁబడినదని చెప్పినను. లేక, మీమాంసకులు చెప్పినటులు ఆబ్రహ్మదేవునిచే నిత్యమగు వేదశబ్దమువలన నిర్మింపఁబడినదని చెప్పినను నొకటె యర్థమగును. (మ. భా. శాం. ౨౩౧; మను. ౧. ౨౧) కావున, కర్మ యనః దృశ్యసృష్టి నిర్మాణ మగుసమయమున మూలమగు నిర్గుణబ్రహ్మమందుఁ గన్పట్టుచున్నవ్యాపార మని యందలిసారాంశము. ఈవ్యాపారమునే నామరూపాత్మక మగుమాయ యని పేర్కొనుచున్నారు; మఱియు

దిమూలభూత మగుకర్మయందుండియే, సృష్టియందలి సూర్యచంద్రాది సకలపదార్థములయొక్క వ్యాపారము క్రమముగ నుత్పన్నమైనది. (బృ. ౩.౮. ౯) జగత్తునందున్న సర్వవ్యాపారములకు మూలభూతమగు కర్మగాని మాయగాని యేది సృష్టిప్రారంభకాలమునందున్నదో యది యతర్క్యములగు బ్రహ్మలీలలలో నొకటిగ నున్నది. స్వతంత్రవస్తువు కాదని జ్ఞానులు తమబుద్ధిచే నిశ్చయించినారు; * కాని జ్ఞానికైన నివిషయ మగమ్యము. కావున నీలీలయు, నామరూపములు, లేక, మాయాత్మకకర్మ 'ఎప్పుడు' కలిగెనో మనకుఁ దెలియదు. కావున కేవలకర్మసృష్టియొక్క విచారమే కర్తవ్యమైనపు డీపరతంత్రమును, వినాశియు నగు మాయయును, ఇటులనే తదంగభూతమగుకర్మయు ననాదులని చెప్పుట వేదాంతశాస్త్రమునందు వాడుకయై యున్నది. (వే. సూ. ౨. ౧. ౩౫) అనాది యనఁగా సాంఖ్యులు చెప్పునతీరున, ప్రారంభమునందే పరమేశ్వరునివలె నిరారంభమును (మొదలులేనిదియు), స్వతంత్రము నని యర్థము కాదు. అనాదిశబ్దమునకు దుర్జ్ఞేయారంభము (తెలియఁబడని యారంభముకలది) అని యిస్థలమున వివక్షితార్థమని తెలియనగు.

కాని చిద్రూపమగు బ్రహ్మము కర్మాత్మకముగ (అనఁగా: దృశ్యసృష్టిరూపముగ) నేసమయమున నేహేతువువలన నైనదను విషయము మనకుఁ దెలియక పోయినను నీమాయాత్మక మగుకర్మయొక్క యనంతవ్యాపార మెటుల నడచునో దానినియమము నిశ్చితమై యుండుటచే వానిలోఁ బెక్కువిషయములను మనము బాగుగనే నిశ్చయింపఁగలము. దీనిలో మూలప్రకృతినుండి (అనఁగా: అనాదిమాయాత్మకకర్మనుండి) సృష్టియగుచున్న నామరూపాత్మకమగు వివిధపదార్థములును నేక్రమమున నిర్మింపఁబడిన వనువిషయము సాంఖ్యశాస్త్రానుసారముగ నెనిమిదియవప్రకరణమున వివేచింపఁబడుటచే, అర్వాచీనాధునికులగు నాధిభౌతికశాస్త్రజ్ఞుల సిద్ధాంతములు నేటికిని తాదాత్మ్యప్రదర్శనముకొఱకు నుదింపఁబడినవి. వేదాంతశాస్త్రము ప్రకృతిని పరబ్రహ్మమువలె స్వయంభువని చెప్పనిమాట సత్యమే; కాని ప్రకృతికనంతరము కలిగినదియు సాంఖ్యశాస్త్రమునందుఁ జెప్పఁబడినదియు

---

* "What belongs to mere appearance is necessarily subordinated by reason to the nature of the thing in itself."—Kant's *Metaphysics of Morals.* (Abbot's trans. in Kant's *Theory of Ethics* P. 81).

నగుక్రమము వేదాంతులకును సమ్మతమే యగుటచే దాని నిక్కడ మరలఁ జెప్ప నవసరము లేదు; కాని కర్మాత్మకమగు మూలప్రకృతివలన ప్రపంచసృష్టియొక్క పూర్వమునందుఁ జెప్పఁబడినక్రమమున మనుజునకు నేకర్మఫలములు భోగింప వచ్చునో వానివిషయమగుసామాన్యనియమము లేమియుఁ జెప్పఁబడలేదు. కావున మన మీవిషయములను వివేచించుట యావశ్యక మగును. దీనినే కర్మవిపాకమని చెప్పుచున్నారు. కర్మ యొకపర్యాయ మారంభమగునేని దానియొక్క వ్యాపార మాతీరుననే యఖండముగ నడచుచుండును. మఱియు బ్రహ్మదేవుని దినపరిమితి ముగిసినపిదప సృష్టియొక్క సంహారమైనను నీకర్మ బీజముగ మిగిలియుండి మరల సృష్ట్యారంభ మగునేని యది యాకర్మబీజమునుండి మరల వెనుకటివలెనే యంకురించును. ఇదియే కర్మవిపాకముయొక్క మొదటినియమము. కావుననే—

" యేషాం యే యాని కర్మాణి ప్రాక్ సృష్ట్యాం ప్రతిపేదిరే,
తాన్యేవ ప్రతిపద్యంతే సృజ్యమానాః పునఃపునః."

"ప్రతిప్రాణియుఁ బూర్వసృష్టియందే యేకర్మను చేయుచుండునో యవి యన్నియుఁ దప్పక (తనకు ఇచ్ఛయుండినను సరె, లేక యుండకున్నను సరే) యతనికి మరల వెనుకటివలెనే ప్రాప్తము లగుచున్నవి" అని మహాభారతకారుఁడు చెప్పుచున్నాఁడు. (మ. భా. శాం. ౨౩౧. ౪౮-౪౯; మఱియు గీ. ౮. ౧౮; మఱియు ౧౯ చూడుము). "గహనా కర్మణో గతిః" "కర్మయొక్క గతి తెలియుట దుర్లభము" (గీ ౪. ౧౭) ఇంతియకాక కర్మయొక్క నిర్బంధమును స్థైతము దెలిసికొనుట బహుకష్టముగనే యున్నది. కర్మయెవ్వనిని వదలలేదు. వాయువు కర్మచేతనే వీచుచున్నది. సూర్యచంద్రాదులుఁ గర్మచేతనే తిరుగుచున్నారు. మఱియు బ్రహ్మదేవుఁడు, విష్ణువు, శంకరుఁడును, సగుణదేవతలును గర్మచే బద్ధులయి యుండ నింద్రాదులవిషయము చెప్పనేల! సగుణమనఁగా నామరూపాత్మకము. మఱియు నామరూపాత్మక మనఁగా కర్మయే యని కాని, లేక, కర్మయొక్క పరిణామమని కాని యర్థమగును. మాయాత్మకకర్మయే ప్రారంభమున నెచ్చోనుండి వచ్చినదియుఁ జెప్పుటకు సాధ్యము కాదు. తదంగభూతుఁ డగుమనుష్యుఁ డనువాఁడు కర్మయొక్క సుడిలో తొలుత నెటులపడెనో యదియును జెప్పుటకు సాధ్యము కానేరదు; కాని యేవిధముచే నైనను గర్మయొక్క సుడిలో నొకసారి చొరఁబడెనేని యొకనామరూపాత్మక మగుదేహము నాశనమైనపిదపఁ గర్మయొక్క పరిణామమువలన నతని కీసృష్టియందు వేర్వేఱురూపములు ప్రాప్తములగుట

తప్పదు. కారణమేమి యన: కర్మశక్తి యెప్పుడును నశించునది కాదు. కావున నే
శక్తి యేయేరూపములతో నేఁడు గాన్పించుచున్నదో యదియ మఱియొకప్పు
డింకొక నామరూపములతోఁ బ్రకట మగునని యాధిభౌతిక శాస్త్రజ్ఞులచే నిశ్చ
యింపఁబడినది. *మఱియు నొకానొక నామరూపములు నాశమయినపిదప దానికి
వేఱ్వేఱగు నామరూపములు ప్రాప్తములగుట తప్పక యుండదేని యీవేఱ్వేఱగు
నామరూపంబులు నిర్జీవంబులైయే యుండును. దానికంటె భిన్నముగా నుండుట
కెప్పుడును శక్యము కానేరదనియుఁ జెప్పుటకు సాధ్యము కాదు. ఆధ్యాత్మదృష్టి
చేత నీనామరూపాత్మక పరంపరనే, జననమరణచక్రము, లేక, సంసారము అని
వచించెదరు. మఱియు నీనామరూపములకు నాధారభూతమగుశక్తినే సమష్టిరూప
ముచే బ్రహ్మమనియు, వ్యష్టిరూపముచే జీవాత్మయనియుఁ బేర్కొనుచున్నారు.
బాగుగఁ బరిశీలించితిమేని యీ యాత్మ పుట్టునదియు కాదు, చచ్చునదియుఁ
కాదు. నిత్యము (అనఁగా: స్థిరముగ నుండునది); కాని కర్మచక్రమునందుఁ బడి
యుండుటచే నొక నామరూపము నశించినపిదప దానికే మఱియొక నామరూపము
ప్రాప్తమగుట యనివార్యము. ఈదినమునఁ జేసినదంతయు రేపు భోగింపవలసి
వచ్చును. ఇంతియకాక నీజన్మమునందుఁ జేయునది రాఁబోవుజన్మమున భోగింప
వలసివచ్చును. ఈరీతిన నీభవచక్రము సర్వదా తిరుగుచునే యుండును. కేవలము
మనకేకాక మననామరూపాత్మకము లగుదేహములనుండి జనించుపుత్త్రులును,

---

* హిందూధర్మావలంబులును, ఆస్తికమతావలంబులును మాత్రమే పునర్జ
న్మముకలదని యంగీకరింపలేదు. బౌద్ధులుగూడ నాత్మనంగీకరింపకపోయినను వైదిక
ధర్మములందున్న పునర్జన్మను దమధర్మములయందుఁ బూర్ణముగ నంగీకరించియే
యున్నారు. కావున నిరువదియవశతాబ్దమునందుఁ బరమేశ్వరుఁడు చచ్చెనని చెప్పి
నట్టియు, దృఢమగు నిరీశ్వరవాదియు నగు 'నిత్షే' (Nietzete) యను జర్మనుపండి
తుఁడు సైతము పునర్జన్మవాదమును స్వీకరించియే యున్నాఁడు. కర్మశక్తి సర్వదా
రూపాంతరములఁ బొందుచునే యుండును. ఆరూపాంతరము లనంత గలవి. కాల
మనంత మగుటంబట్టి యొకసారి కలిగిన నామరూపములు మరల మరల కలుగక
మానవు. దీనివలన కర్మచక్రము (బంధము) ఆధిభౌతికదృష్టిచేఁ జూచినను సిద్ధమగు
నని చెప్పవలసియే యుండును. ఈకల్పన (ఉపపత్తి) నాకు స్వయముగనే స్ఫురిం
చిన దనియు నిత్షే వ్రాసియున్నాఁడు. Nietzsche's *Eternal Recurrence*
(Complete Works, Englih Tarns., Vol. XVI. P. P. 235—256.)

పౌత్రులును, ప్రపౌత్రులును, ఈకర్మఫలములనె యనుభవింపవలసి వచ్చును. అని మనుస్మృతియందును మహాభారతమునందును జెప్పఁబడియున్నది. (మను. ౪. ౧౭౩. మ. భా. ఆ. ౮౦. ౩).

" పాపం కర్మకృతం కించిత్ యది తస్మిన్న దృశ్యతే,
నృపతే తస్య పుత్రేషు పౌత్రేష్వపి చ నప్తృషు. (మ. భా. శాం. ౧౨౯)

"ఓ రాజా! ఎవరికైనను దమ పాపకర్మముల ఫలము తమ యనుభవమునకు రాకపోయినను, అది వారికొమారులకో, మనుమలకో, మునిమనుమలకో భోగింపవలసివచ్చును" అని శాంతిపర్వమున భీష్ముఁడు యుధిష్ఠిరునకుఁ జెప్పెను. కొన్ని యని వాక్యములను లోకులు వ్యవహరింపఁగా నిత్యము వినుచుండుటయు మనము ప్రత్యక్షముగఁ జూచుచునే యున్నాము. అయితే యొకఁడు పేదకులమున దరిద్రుఁడుగ జన్మించుటయును, నొకఁడు రాజకులమునందే సంపన్నుఁడై జననమొందుటయు నుపపత్తి కర్మవాదముచేతనే చెప్పవలసియుండును; మఱియు ననేకులు కర్మవాదమతమునె సత్యముగను పూర్ణముగను నమ్మియున్నారు. కర్మయొక్క- చక్రము, లేక, ఈఘటీయంత్ర మొకసారి తిరుగుటకుఁ బ్రారంభమగునేని తరువాత దానిఁ బరమేశ్వరుఁడు సైతము మాపలేఁడు. సర్వసృష్టియును పరమేశ్వరునిచేఁ బ్రవర్తిల్లుచున్నదని యనుకొంటిమేని, కర్మఫల మిచ్చువాఁడు పరమేశ్వరునికంటె వేఱొకఁడుండడు! (వే. సూ. ౩. ౨. ౩౮. శాం. భా. ౩. ౯) కావుననే గీతలో భగవంతుఁడు "లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్"—"నాచేతనే నియమితములగు నిష్టఫలముల మనుజుఁడు పొందుచున్నాఁడు." (గీ. ౭. ౨౨) అని స్పష్టముగఁ జెప్పుచున్నాఁడు. కర్మఫలములను నియమించుట యను కార్యము పరమేశ్వరునిదే యైనను నీకర్మఫలములు ప్రాణుల మంచి చెడుగుల ననుసరించి (అనఁగా: కర్మాకర్మల యోగ్యతకు తగిన రూపముగ) నిశ్చయింపఁబడును. కావునఁ బరమేశ్వరుఁ డీవిషయమున నిజముగ నుదాసీనుఁడే యగుటచే మనుష్యులలో మంచిచెడుగులను భేదమున్నను బరమేశ్వరుఁడు వైషమ్యము (విషమబుద్ధి), నైర్ఘృణ్యము (దయలేక పోవుట=నిర్దయాత్వము) అను దోషములకుఁ బాత్రుఁడు కాఁడని వేదాంతశాస్త్రముయొక్క- కడపటిసిద్ధాంతమై యున్నది. (వే. సూ. ౨. ౧. ౩౪) మఱియు నీహేతువుచేతనే "సమోఽహం సర్వభూతేషు"— "ఈశ్వరుఁ డందఱకును సమానముగ నున్నాఁడు"— (గీ. ౯. ౨౯) "నాదత్తే

కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః"—"పరమేశ్వరుఁ డెవరిపాపమును గైకొనఁడు. ఎవరిసుకృతమును గైకొనఁడు. కర్మయొక్క, లేక, మాయయొక్క స్వభావ మనుఘటీయంత్రము నడచుచుండుటచే నన్నిప్రాణులును దమతమ కర్మల ననుసరించి సుఖదుఃఖముల భోగింపవలసివచ్చును" (గీ. ౫. ౧౪-౧౫). నని గీతల లోను జెప్పఁబడినది. పరమేశ్వరేచ్ఛచే జగత్తునందుఁ గర్మ యెప్పుడు పుట్టెనని కాని, లేక, తదంగభూతుఁ డగుమనుజుఁడు మొట్టమొదట కర్మయొక్క పరిభ్రమణములలో నెట్లుల పడెనని కాని చేయుప్రశ్నకు నుత్తర మిచ్చుట మనబుద్ధికి శక్యము గాకపోయినను, కర్మవలనఁగలుగు పరిణామము(ఫలము) కేవలకర్మయొక్క నియమముచేతనే యుత్పన్నమగు నని స్పష్టముగ సిద్ధమగును. అందుచే జగత్తుయొక్క యారంభమునందుండి ప్రతిప్రాణియు నామరూపాత్మకమును, నవానియు నగు కర్మ యనెడి కారాగృహములోఁ బడినట్లు లున్నాఁడని మాత్రమే మనకు బుద్ధిచే నిశ్చయించుటకు సాధ్యమగును." అని పై నుదహరింపఁబడిన గీతావచనమునకు సారాంశము. "కర్మణా బధ్యతే జంతుః" అని ప్రారంభమునఁ జెప్పఁబడిన గీతావచనమునకు నైతి మిదియే యర్థము.

ఈయనాదియగు కర్మప్రవాహమునకే సంసారము, ప్రకృతి, మాయ, దృశ్యసృష్టి, సృష్టియొక్క నియమములు, అనునవి పర్యాయపదములు. కారణ మేమన: సృష్టిశాస్త్రముయొక్క నియమములే, నామరూపములయందుఁ బుట్టు మార్పులకును నియమములై యున్నవి; మఱియు తద్దృష్టిచేఁ జూచితిమేని యన్ని యాధిభౌతికశాస్త్రములును, నామరూపాత్మక మగుమాయయొక్క ప్రపంచము నందలి యవిచ్ఛిన్నతము లగును. ఈమాయయొక్క నియమములు, లేక, బంధనములు దృఢమైనవియును సర్వమును వ్యాపించినవియు నున్నవి. కావున నీమాయరూపాత్మకమగు మాయ సృజింపఁబడెకమును మఱియొకనిత్యతత్త్వమేదియు లేదని చెప్పునట్టి 'హేకెల్' వంటి కేవలాధిభౌతికశాస్త్రజ్ఞులీ సృష్టియను ఘటీయంత్రము నడచినట్లే నడచునే మనుజుఁడు నడువవలసివచ్చునని సిద్ధాంతముఁ జేసిరి. నామరూపాత్మక(వినాశ్య)మగునీసంసారమునుండి తనకు విముక్తి కావలయునని కాని, లేక, యీకర్మనొనర్చుటచే మనకమృతత్వము సిద్ధించుననికాని ప్రతిమనుజుఁడును భావించుట కేవలము భ్రమయే యని పండితులు వక్కాణించెదరు. జీవాత్మపరమాత్మలనునవి స్వతంత్రపదార్థములు కాకపోవుటచే నమృతత్వమే యసత్యము. ఇంతియకాక, యీజగత్తులో నేమానవుఁడైనను స్వయముగ నేకార్యమునైనను

చేయుటకు స్వతంత్రుఁడు కాఁడు. మనుష్యుఁ డీజన్మమునఁ జేయుపని యతనిచేఁ గాని యతనిపూర్వజులచేఁగాని పూర్వమునందొనర్పఁబడిన కృత్యములయొక్క పరిణామమే కాన, ఆకార్యముల నొనర్చుటగాని యొనరింపకయుండుట గాని యతని యిచ్ఛ నవలంబించి యెప్పుడు నుండ లేదు. ఉదాహరణము:— పరుల పదార్థ మొకటి కాన్పించెనేని దాని నపహరింపవలయు ననుకోర్కి లేకపోయినను, కర్మచేతఁగాని, లేక, వంశపరంపరగా వచ్చిన సంస్కారముచేఁగాని యపహరింపవలయు ననునూహ పుట్టి యనేకులు దాని నైనను తిరస్కరించుటకై ప్రవృత్తు లగుచున్నారు. "అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలా దివ నియోజితః"—"ఇచ్ఛ లేక పోయినను మనుష్యుఁడు పాపముఁ జేయును" (గీ. ౩. ౩౬) అని—గీతలయందుఁ జెప్పఁబడినవిషయ మెల్లయెడల నావిధముగనే సంబంధించును. ఈవిషయమున కేమియు భంగములేదని కాని, లేక, దానిని తప్పించుకొనుట కేమియు నుపాయము లేదని కాని, యీయాధిభౌతికపండితులమత మని సారాంశము. ఈ మతానుసారముగఁ జూచితిమేని, మనుజునకు నేఁడుపొడమినబుద్ధి గాని, యిచ్ఛ గాని మొన్నటికర్మఫల మనియు, ఇట్టికారణపరంపర కంతము లేమిచే మనుజుఁ డెప్పుడును తనస్వతంత్రబుద్ధిచే నేమియు నొనర్చుటకు సమర్థుఁడు కానేరఁ డనియు, లభించినదంతయుఁ బూర్వకర్మముయొక్క, అనఁగా దైవముయొక్క—ప్రాక్తనకర్మనే దైవ మని చెప్పుదురు—ఫలముగనేయున్న దనియుఁ జెప్పవలసి వచ్చును. మఱియు నితఁడు నేకర్మనైనఁ జేయుటకుఁ గాని, చేయకపోవుటకుఁ గాని, మనుజునకు స్వాతంత్ర్యము లేనియెడల, వానిచేతనే యాచరణ యీతీరున సంస్కరింపఁబడవలయుననియు, ఈతీరున బ్రహ్మాత్మైక్యజ్ఞానమును సంపాదించుటకై చిత్తము శుద్ధముగ నొనర్చుకొనవలయు ననియుఁ జెప్పుటయైతము వ్యర్థమే యగును. నదీప్రవాహమునఁ బడినకట్టెవలెనే, మాయ, ప్రకృతి, సృష్టిక్రమము, లేక, కర్మయొక్కప్రవాహ మెచ్చటికిఁ గొంపోవునో యచ్చటికే పోక, తానేమియుఁ జేయుటకు వీలుకానంతటిదుస్థ మనుజునకుఁ బట్టును. దానివలనఁ బ్రగతి (అనఁగా: మంచిగతి) కలిగినను, లేక, అధోగతి కలిగినను ననుభవింపక తప్పదు. మఱియును ప్రకృతిస్వరూపము స్థిరము కాదు. నామరూపములు ప్రతిక్షణమును మాఱును. కావుననే, యీమార్పు లేసృష్టినియమముచే నుత్పన్నము లగునో దానికి లొంగి మనుజుఁడు బాహ్యసృష్టియందుఁ దనకు లాభకారియగుపరివర్తనమును గూడినంతవఱకుఁ గల్పించుకొనవలయును. మఱియుఁ బ్రత్యక్షవ్యవహారములో

నిటులే యగ్నినిగాని, విద్యుచ్ఛక్తినిగాని మనుష్యుఁడు స్వలాభార్థమై యుపయోగించుకొనుచుండుట మనదృష్టికి గోచర మగుచునే యున్నది. అటులే, ప్రయత్నముచేతనే మనుష్యస్వభావముసైతము, కొంచెముగనో గొప్పగనో మార్చుటకు సాధ్యమగునదియు, అనుభవగోచర మగుచున్నదియనియు కొందఱాధిభౌతికు లగు నుత్క్రాంతివాదులు నుడువుచున్నారు; కాని సృష్టిరచనయందుఁ గాని, లేక, మనుష్యస్వభావమునందుఁ గాని మార్పు లేవియైనఁ బొడముచున్నవా! లేవా! లేక, యవి యొనర్చుట యావశ్యకమా? కాదా? యనునవి ప్రస్తుతమందలి ప్రశ్నలు కానేరవు. అందుచే నిమార్పు చేయుట కేబుద్ధిగాని, యిచ్ఛగాని, మనుజున కుత్పన్నమగునో, దాని నాపుటయు నాపకుండుటయు వానిస్వాధీనములై యున్నవా? లేవా? యనునదియే ప్రప్రథమమున నిర్ధరింపవలసినదిగ నున్నది. మఱియు నాధిభౌతికశాస్త్రరీతిగ నిబుద్ధిపుట్టుట, పుట్టకపోవుట యనునవియే "బుద్ధిః కర్మానుసారిణీ" యను న్యాయముచేఁ బ్రకృతియొక్క గాని, కర్మయొక్క గాని, సృష్టియొక్క గాని నియమములచేఁ బూర్వముననే నిశ్చయింపఁబడిన యెడల, ఈయాధిభౌతికశాస్త్రము ననుసరించి మనుజున కేకర్మయైనఁ జేయుటకుఁ గాని, చేయకపోవుటకుఁగాని స్వాతంత్ర్యము లేదని నిష్పన్న మగును. ఈవాదమును ౧ వాసనాస్వాతంత్ర్య మనియు, ౨ ఇచ్ఛాస్వాతంత్ర్య మనియు, ౩ ప్రవృత్తిస్వాతంత్ర్య మనియుఁ జెప్పుచున్నారు. మఱియుఁ గేవలము కర్మవిపాకముయొక్క గాని, కేవలాధిభౌతికశాస్త్రముయొక్క గాని, దృష్టిచేతనే విచారించితి మేని, యేమనుజునకైనను నేవిధమగు ప్రవృత్తిస్వాతంత్ర్యముగాని, యిచ్ఛాస్వాతంత్ర్యముగాని లేదనియు, ఇనుపపట్టాచే బంధింపఁబడిన చక్రమువలె కర్మయనువభేద్యమగుబంధనముచేఁ బ్రతిమనుజుఁడును నలుగడలను బిగింపఁబడియున్నాఁ డనియుఁ దుదకు సిద్ధాంతీకరింపవలసివచ్చును; కాని యీపనియం దంతఃకరణసాక్ష్యమును గైకొన్నపక్షమున, సూర్యుని పశ్చిమదిశయం దుదయింప చేయుటవంటిపని చేయుటకును మనకు సామర్థ్యము లేకపోయినను, మనము స్వయముగఁ జేయుపనియందలిసారాసారవిచారమును విచారించి చేయఁగలమో లేమో, లేక, యెచ్చో నొకమార్గము పాపముగను పుణ్యప్రదముగను నుండునో, యొకటి ధర్మము మఱియొకటి యధర్మముగ నుండునో, అచ్చో నిరెండుమార్గములలోను మంచిమార్గమునుగాని చెడుమార్గమునుగాని స్వీకరించుటకు మనము సమర్థుల మగుదుమో కామో యనువిషయములుమాత్రము మనయిచ్ఛాధీనములుగ నున్న

టులు గాన్పించుట మన మెఱుంగుదుము. ఈయెఱుక నిజమా? యబద్ధమా?
యని యిప్పుడు మనము విచారింతము. దీనియాధారముననే, చౌర్యము, హత్య
మొదలగు నేరములను జేసినవారిని అపరాధులని నిశ్చయించి శిక్షించుటవలన దీనిని
అసత్యమని చెప్పుటకు వీలులేదు. కర్మవాదము, కర్మవిపాకము, లేక, దృశ్యసృష్టి
యొక్క నియమములును అసత్యము లగును గాన, నిజమని చెప్పుటకును వీలులేదు.
ఆధిభౌతికశాస్త్రములందు కేవలజడపదార్థములయొక్క క్రియలుమాత్రమే విచా
రణీయములగుటచే నీప్రశ్న వెలువడదు; కాని, జ్ఞానవంతుఁడగుపురుషునియొక్క
కర్తవ్యాకర్తవ్యము లేక కర్మయోగశాస్త్రమునందు విచారింపఁబడునో, దానియం
దీప్రశ్న గొప్పది యగుటచే దీనికి సమాధానము చెప్పుట యావశ్యక మగును.
కారణమేమి యన: మనుజునకుఁ బ్రవృత్తిస్వాతంత్ర్యము లేదని యొకమాఱు
స్థిరపడెనేని, మఱల నితని బుద్ధిని శుద్ధముగ నుంచవలయుననికాని, లేక యీవి
షయమొనర్పవలయునని కాని, కూడదనికాని, యిది ధర్మ్యము,'ఇది యధర్మ్యము
అనికాని చెప్పువిధినిషేధశాస్త్రములయొక్క యన్నివిధములగు విధానములును
స్వయముగనే నశించుననియు (వే. సూ. ౨.౩. ౩౩) * పరంపరగఁ గాని, ప్రత్యక్ష
ముగఁ గాని, మహామాయ యను ప్రకృతియొక్క దాస్యమునందెల్లప్పుడు నుండుట
యనునదియె పరమపురుషార్థమనియు బయల్పడును. అట్టులయిన నిది పురుషార్థ
మెట్టులగును? మనస్వాధీనముగ నుండునదియె పురుషార్థమగును. ఎక్కడనైనను
మనకుఁ గొంచెము స్వాతంత్ర్యమైనను, స్వేచ్ఛయైనను నుండ నేరదో, యక్కడ
శౌర్యాగ్రహమును, దాస్యమును దప్ప మఱియొకటియేమి యుండును? నాగటికి
కట్టినయెద్దులవలె మనము ప్రకృతిపాశములోనే బద్ధులమై యుండుటచే [illegible]
కవి మహారాష్ట్రభాషలోఁ జెప్పినటుల "పదార్థధర్మాచియా శృంఖలా"—నిత్య
ము మన పాదములు పదార్థగుణము లను సంకెలచే బంధింపఁబడియుండవల

* వేదాంతసూత్రములయందుండు నీయధికరణమును, 'జీవకర్తృత్వాధి
కరణ'మని పేర్కొనుచున్నారు. దీనిమొదటిసూత్రము 'కర్తా శాస్త్రార్థవత్త్వాత్'
అనఁగా: విధినిషేధశాస్త్రములు సప్రయోజనములగుటకు జీవునకుఁ గర్తృత్వ మంగీ
కరింపవలయునని దీనిభావము. "స్వతంత్రః కర్తా" యనుపాణినియసూత్రమును
(పా. ౧. ౪. ౫౪) గమనించితిమేని, కర్తృశబ్దముచేతనే యాత్మస్వాతంత్ర్యము
తెలియఁబడును. మఱియు నీయధికరణ మీవిషయముననే (ఆత్మస్వాతంత్ర్యము
నకే) సంబంధించినది యని కన్పట్టును.

యును!—మనదేశములోనున్న కర్మవాదముచేతను, దైవవాదముచేతను, పాశ్చాత్త్యదేశములనుండి ప్రచారమునకు వచ్చిన ప్రాథమిక క్రైస్తవధర్మములం దున్న భవితవ్యతావాదముచేతను, అధునికకాలమునఁ బ్రచారమునకు వచ్చియుండు శుద్ధాధిభౌతికశాస్త్రమునందలి సృష్టిక్రమవాదముచేతను, ఇచ్ఛాస్వాతంత్ర్యము అను వంకకుఁ బండితులదృష్టి ప్రసరించియుండుటచేతను, ఈవిషయమధికముగఁ జర్చింపఁబడుచున్నది. ఆవిషయ మంతయు నిచ్చో వివరించుట యావశ్యకము. అందుచే, వేదాంతసూత్రములయందును, భగవద్గీతయందును నీశంకకే సమాధానమున్నదనునదిమాత్రమే యీప్రకరణమునందు విచారింపఁబడును.

*కర్మప్రవాహ మనాది యనునదియు, నొకసారి తగుల్కొనుటకుఁ బ్రారంభమయిన కర్మ యను ఘటీయంత్రమునందుఁ బరమేశ్వరుఁడు స్వతంత్రింపఁ డనునదియు నిజమే. అయినను దృశ్యసృష్టియే, అనఁగా కేవలనామరూపములు, కర్మ కాక, యీ నామరూపాత్మక మగునావరణమునకు నాధారభూతమై, యాత్మస్వరూపమును, స్వతంత్రమును, అవినాశియు నగు బ్రహ్మసృష్టి యుండు ననియు, మనుష్యదేహము నందున్న యాత్మ సత్యముగ, స్వాతంత్ర్యము గల పరబ్రహ్మముయొక్క యంశమే యనియు, అధ్యాత్మశాస్త్రముయొక్క సిద్ధాంతము. దీనిసాహాయ్యముచేతనే యనివార్యముగఁ గన్పట్టుచున్న ప్రాప్తకర్మబంధనాటంకంబునుండి సైతము దాటుటకు మార్గ మున్నది యని మనశాస్త్రకారులు నిశ్చయించిరి; కాని యీమార్గమును వివరించుటకుఁ బూర్వముంటిగఁ గర్మవిపాకప్రక్రియయొక్క వివరణ మింకను మిగిలియే యున్నది గాన దానిని బూర్తిఁ జేసికొనవలయును. "నరుఁడు దేని నెట్లు చేయుచున్నాఁడో దాని నట్లే యనుభవించును" అనునియమ మొకవ్యక్తికిమాత్రమే సంబంధించునది కాదు. ఒకమనుష్యునకెట్లో యట్లే యొకకుటుంబమునకును, ఒకజాతికిని, ఒకరాష్ట్రమునకును, వేయేల? సర్వజగత్తునకును స్వస్వకర్మ యనుభవింపక తీరదు. మఱియుఁ బ్రతిమనుజుఁడును నేదో యొకకుటుంబమునందుఁగాని, జాతియందుఁగాని, లేక, దేశమునందుఁ గాని చేరియుండును గాన తనయొక్క ఫలమునే కాక కుటుంబాదిసమష్టిసాహాయ్యములయొక్క కర్మఫలమును సైతము కొంత యనుభవింపవలసివచ్చును; కాని వ్యవహారమున తఱచుగ నొకమనుజునికర్మవిషయమై విచారణ యొనరింపవలసివచ్చినప్పుడు కర్మవిపాకప్రక్రియయందున్న కర్మవిభాగము తఱచుగ నొకమనుజునిమాత్రమే యుద్దేశింపఁబడినది. ఉదాహరణము. మనుజుఁ డొనర్చుపాపకర్మములను కాయికము లనియు, వాచికములనియు, మాన

వికము అనియు మూఁడువిధములుగ విభజించియున్నాఁడు. వానిలో వ్యభిచారము, హింస, చౌర్య మనునవి మూఁడును కాయికములు. వాక్పారుష్యము, అనృత సంభాషణము, అసంగతప్రలాపము, పిశునోక్తియు ననునవి నాలుగును వాచికములు. మఱియుఁ పరద్రవ్యాభిలాష, అన్యులగుఱించి యహితచింతన, దురాగ్రహము ననునవి మూఁడును మానసికములు; ఇవియన్నియుఁ బదివిధములగు నశుభములు (పాపకర్మలు). అని చెప్పి (మను. ౧౨. ౫-౭; మ. భా. అను. ౧౩) వానిఫలములను వక్కాణించెను; కాని యీభేదములెవియు నిత్యములైనవి కావు. కారణమేమియన: ఈయధ్యాయమునందే తర్వాత ముందఱ కర్మలు సాత్త్వికములనియు, రాజసములనియు, తామసములనియు, త్రివిధములుగ విభజింపఁబడినవి. తెలుపఁగ భగవద్గీతలోఁ జెప్పఁబడినట్లే యీత్రివిధములగుణములయొక్క-గాని, కర్మలయొక్క- గాని లక్షణములు చెప్పఁబడినవి. (గీ. ౧౮. ౧౧-౨౫; ౧౪. ౨౩-౨౫; మను. ౧౨. ౩౧-౩౪) కాని, కర్మవిపాక ప్రకరణమునందు, కర్మకు సామాన్యముగ వెలుపలికిఁ గన్పట్టుచున్నవిభాగ మింకొకటి వేఱుగ మున్నది. దానియందు సంచితములు, ప్రారబ్ధములు, క్రియమాణములు త్రివిధములుగ కర్మలు విభజన చేయఁబడియున్నవి. ఏమనఁగా— బాల్యాదికర్మమునఁ గాని యీ జన్మమునఁగాని— యీక్షణమువఱకుఁ జేసినకర్మలన్నియు 'సంచితములు'(అనఁగా: 'సంపాదింపఁబడినకర్మలు') అని చెప్పఁబడును. దీని నామమునే 'అదృష్ట'మని కాని మీమాంసకపరిభాషానుసారముగ 'అపూర్వ'మని కాని చెప్పుదురు. ఈకర్మ గాని క్రియగాని చేసినపుడు మనకుఁ గనులకుఁ గన్పట్టునో యంతటికే యది కాన్పించును. మఱియు నాపనియుముగిసిపోయినపిదప, నాకర్మ స్వరూపముచే నవశిష్టమై యుండకపోయినను, దానియొక్క- సూక్ష్మమును, కావలనే, యదృశ్యము నను నపూర్వముగాని, లేక, విలక్షణమగుపరిణామమాత్రము గాని యవశిష్టమై యుండుటవలన యీకర్మవానికిఁ బట్టుకొనియుండును. (వే. సూ. శాం. భా. ౩. ౨. ౩౯-౪౦) ఏమిచెప్పినను 'సంచిత', 'అపూర్వ', లేక, 'అదృష్ట' శబ్దములకు నిష్కర్షముగాఁ జేయఁబడినయన్నికర్మలయొక్క-యు పరిణామసముదాయ మర్థమునది నిర్వివాదము. ఈసంచితకర్మలన్నియు నొక కాలముననే యనుభవించుటకు శక్యము కానేరవు. కారణమేమన: ఈసంచితములగుకర్మలపరిణామములలోఁ గొన్ని మంచివియుఁ గొన్ని చెడువియు నగు(అనఁగా: పరస్పరవిరుద్ధములగు)ఫలముల నిచ్చుటకు సమర్థములగుచున్నవి. ఉదాహరణార్థము:— కొన్ని సంచితములు స్వర్గప్రదము

లును, కొన్నినరకప్రదములునగుటచే నాకర్మఫలములన్నియు నేక కాలముననే యనుభవించుటకు శక్యము కావు. ఒకదానిపిదప నొకదానిని భోగింపవలయును. కాన సంచితములలో నెన్నికర్మలయొక్క ఫలములు భోగించుటకుఁ బ్రథమమున నారబ్ధములయినవో వానినే 'ప్రారబ్ధము' లనియు, (అనఁగా: ఆరంభమయినసంచితములనియు,) చెప్పుచున్నారు. వ్యవహారమున ప్రారబ్ధశబ్దమునే 'సంచిత'మను శబ్దార్థమునం దెల్లప్పుడు నుపయోగించుచున్నారు; కాని యిది భ్రమ. సంచితముయొక్క (సమస్తపూర్వకర్మలసముదాయముయొక్క) యవాంతరభేదమే ప్రారబ్ధమని శాస్త్రదృష్టిచే సిద్ధమగుచున్నది. 'ప్రారబ్ధ'మన సకలసంచితములును కాకపోయినను సంచితములలో నేకర్మఫలము లనుభవించుటకుఁ బ్రారంభింపఁబడినవో యవియే ప్రారబ్ధము లగుచున్నవి. కావున నీప్రారబ్ధమునకే యారబ్ధకార్యమని మఱియొకపేరు. ప్రారబ్ధ సంచితములు కాక 'క్రియమాణ'మనుపేరుగలకర్మ మూఁడవది యని సామాన్యముగఁ జెప్పఁబడినభేదము. 'క్రియమాణ' శబ్దము వర్తమానకాలవాచి యగు 'శానచ్' ప్రత్యయముచేతను 'కృఞ్'ధాతువుచేతను నిష్పన్నమయినది. కావున "ఇప్పుడు మనము చేయుచున్నకర్మ"యని దానికర్థము; కాని ప్రస్తుతమందు మనముచేయుచున్నకర్మలు సంచితకర్మలలో నేకర్మలు భోగించుటకుఁ బ్రారబ్ధములైనవో వానియొక్క (అనఁగా: ప్రారబ్ధకర్మలయొక్క) పరిణామములే యగుచున్నవి. అందుచేతనే 'క్రియమాణ'మనునది కర్మయొక్క మూఁడవభేదము అని యంగీకరించుటకు హేతువు గానరాదు. ప్రారబ్ధము కారణము. క్రియమాణ మనునది దానియొక్క ఫలము (అనఁగా: కార్యము). కావున నీరెంటికిని భేదమున్నమాట నిజమే; కాని యీభేదమునకుఁ గర్మవిపాకప్రక్రియయం దెంతమాత్రము నుపయోగము గానరాదు. సంచితములలో నేకర్మలయొక్క ఫల మనుభవించుట కిప్పటికి నారంభముకాలేదో వానిని— అనఁగా: సంచితములో నుండి ప్రారబ్ధమును వదలి యవశిష్టమయినకర్మలను— బోధించుటకై క్రొత్తశబ్దములయావశ్యకత లేదు. కావుననే వేదాంతసూత్రములయందు ప్రారబ్ధమునే ప్రారబ్ధకార్య మనియును, ప్రారబ్ధము కానివాని ననారబ్ధకార్యమనియును జెప్పినారు. (వే. సూ. ౪.౧. ౧౫) సంచితకర్మ నీరీతిగ 'ప్రారబ్ధకార్య' మనియు 'అనారబ్ధకార్య' మనియు రెండువిధములుగ విభజించుట యనునదియే శాస్త్రదృష్టిచే మిక్కిలి సయుక్తికముగనున్నదని నాయభిప్రాయము. కావున 'క్రియమాణ' అను ధాతుసాధితశబ్దమును వర్తమానకాలవాచక మనుకొనక "వర్త

"మానసామీప్యే వర్తమానవద్వా" యను పాణినీయసూత్రానుసారముగ (పా. ౩. ౩. ౧౩౧) భవిష్యత్కాలవాచక మనుకొనినయెడల దానియొక్క యర్థము "ఏది ముందు భోగింపబడవలసియున్నదో యది" యని వచించుటకు సాధ్యమగును. మఱియుఁ గ్రియమాణ మనఁగ ననారబ్ధకార్య మనియు నర్థమగుటచే ప్రారబ్ధ క్రియమాణశబ్దములు రెండును గ్రమముగ వేదాంతసూత్రములందు 'ఆరబ్ధకార్య' 'అనారబ్ధకార్య' శబ్దములతో సమానార్థకములుగ నుండును; కాని క్రియమాణ శబ్దమున కిటుల ప్రస్తుత మెవ్వరు నర్థము చేయరు. క్రియమాణమన నిప్పుడు జరుగుచున్న కర్మ యని యర్థము చేయుచున్నారు. ఈయర్థమును గ్రహింతుమేని ప్రారబ్ధము యొక్క ఫలమే క్రియమాణమని చెప్పవలసివచ్చును. ఇంతియకాక యేకర్మల నారబ్ధకార్యములుగనున్నవో వానిని బోధించుటకు, సంచిత, ప్రారబ్ధ, క్రియమాణము లనుమూఁడుశబ్దములలో నెదియుఁ బనికి రానేరదని దీనిపై గొప్పయాక్షేపణ వచ్చుచున్నది. ఇంతియకాక క్రియమాణశబ్దముయొక్క రూఢ్యర్థమును వదలుటయు నసాధువగును. కావున సంచితములు, ప్రారబ్ధములు, క్రియమాణములు ననుకర్మయొక్క లౌకికభేదములను కర్మవిపాకక్రియయందు స్వీకరింపక, వానిని 'ఆరబ్ధకార్యములు', 'అనారబ్ధకార్యములు' నని రెండువర్గములుగనే నేను చేయుచున్నాను. మఱియు శాస్త్రదృష్టిచేఁ జూచిన నది మిక్కిలి సులభముగ నుండును. భోగించుట యను క్రియకు భోగింపఁబడినది (భూతము), భోగించుటకొఱ కిప్పుడే యారంభమైనది (వర్తమానము), ముందు భోగింపవలసినది (భవిష్యత్తు) అని కాలకృతములగు మూఁడుభేదము లున్నవి; కాని కర్మవిపాకశాస్త్రమునందుఁ గర్మకిట్టి మూఁడువిధములుగ విభజించుటకు శక్యము కానేరదు. కారణ మేమి యన: సంచితములో నేకర్మ ప్రారబ్ధమై భోగింపఁబడుచున్నదో దానిఫలములు మరల సంచితములోనే చేరును. కావున కర్మభోగమును విచారించుచున్నప్పుడు సంచితములో భోగించుటకు నారంభమైనవానిని ప్రారబ్ధము లైనవనియు, ఆరంభము కానివానిని, అనారబ్ధము లైనవనియుఁ జెప్పవలయును. ఇంతకన్న సంచితమును వర్గీకరణముఁ జేయుట యనావశ్యకము. సర్వకర్మఫలములకు నితియన రెండువిధముల వర్గీకరణము నొనర్చి వానికనుపయోగసంబంధములో సంచితమంతయు భోగ్య మను కర్మవిపాక ప్రక్రియ చెప్పుచున్నది. దీనిలో నేకర్మఫలములను భోగించుట కారంభమగుటచేఁ బ్రకృతమగు దేహము గాని జన్మ గాని లభించినదో (అనఁగా: సంచితములో నేకర్మలు ప్రారబ్ధమైనవో)

వానిని భోగించినందక్క నివృత్తి కలుగనేరదు. "ప్రారబ్ధకర్మణాం భోగాదేవ క్షయః" చేతిలో నుండు బాణము నొకసారి వదలితిమేని యయ్యది యెటుల చేతిలోనికి తిరుగ రానేరదో, దానిపాటున్నంతవఱకది యెటుల పోవలయునో యటులను, కుంభకారునిచక్ర మొకసారి త్రిప్పఁబడినయెడల నది యావేగసమాప్తి యగునంతవఱకును తిరుగుచునే యుండునటులను, ప్రారబ్ధము (అనఁగా: ఏకర్మ ఫలములు భోగించుటకు నారబ్ధములైనవో యాకర్మలు) ఆరంభమైనది సమాప్తము కావలయును. ఇది తప్ప మఱియొకగతి యేదియు లేదు; కాని యనారబ్ధకార్యము యొక్క గతి యట్లు కానేరదు. జ్ఞానముచే నీయనారబ్ధకర్మల నన్నింటిని నశింపఁ జేయనగు. ప్రారబ్ధానారబ్ధకార్యములలో నీభేదముండుటచే జ్ఞాని, జ్ఞానము కలిగినపిదప, నైసర్గికరీతిగ మరణపర్యంతమును (అనఁగా: దేహముతోనే ప్రారబ్ధమైనకర్మ ముగియుపర్యంతమును) శాంతముగ వేచియుండవలయును. అట్లు చేయక హఠమున దేహత్యాగము సేయునేని జ్ఞానముచే నతనియనారబ్ధకర్మక్షయ మైనను అతనిహఠముమూలమున నేదేహారంభమగు ప్రారబ్ధకర్మయొక్క భోగము పూర్తిగ నున్నదో దానిని భోగించుటకొఱకుఁ బునర్జన్మమెత్తవలసివచ్చు ననియు, మోక్షప్రతిబంధము సైతము కలుగు ననియు వేఱుగఁజెప్ప నక్కఱయుండదని వేదాంతసాంఖ్యము లనియెడు రెండుశాస్త్రములయందును వివరింపఁబడినది. (వే. సూ. ౪.౧. ౧౩-౧౫. మఱియు, సాం. కా. ౬౭) ఇంతియకాక హఠముచే నాత్మహత్య చేయుట యనుకర్మ నూతనముగనే యుత్పన్నమగుటచే దానిఫలమును భోగించుటకును నూతనజన్మము గ్రహించుట యావశ్యకమగును. ఆత్మహత్యను చేసికొనుట కర్మశాస్త్రదృష్ట్యా సైతము పాతకముగనే యున్నదని యిందువలన సిద్ధమగును.

కర్మఫలభోగదృష్ట్యా కర్మలయొక్క భేదము చెప్పఁబడినది. ఇప్పుడు కర్మబంధనమునుండి యెట్లు విముక్తి యగునో (అనఁగా: ఏయుక్తిచే విముక్తుఁడగుటకు సాధ్య మగునో) దానిని విచారించెదము. వీనిలో మొదటియుక్తి కర్మవాదులది. "అనారబ్ధకార్యములనఁగా:—ఈజన్మమునఁగాని, వేఱొకజన్మమునఁగాని—భోగింపవలసిన సంచితకర్మలు, అని యీశబ్దార్థమును నేను పైన వ్రాసియున్నాను; కాని యీయర్థమును గమనింపక యనేకులగు మీమాంసకులు కర్మబంధము నుండి వదలించుకొని మోక్షమును బొందుటకై వారిమతమం దొక సులభమార్గము నేర్పఱచియున్నారు. కర్మలు నిత్యములు, నైమిత్తికములు, కామ్యములు, నిషిద్ధములు నని చతుర్విధములుగ నున్నవి. వీనిలో సంధ్యాదినిత్యకర్మలను చేయకుండినపాపము

గలుగును. మఱియు నిమిత్తము ప్రాప్తమైనయెడల నైమిత్తికకర్మలను చేయవల యును. కావున నిత్యనైమిత్తికకర్మలును కర్తవ్యము లని మీమాంసకు లనుచున్నారు. అవశిష్టము లైనవి కామ్యములును, నిషిద్ధములునై యున్నవి. వీనిలో నిషిద్ధకర్మల నాచరించుటచేఁ బాపము లభించును. కావున నవి చేయఁదగవు. మఱియుఁ గామ్యకర్మలు చేయుదుమేని వానిఫలము ననుభవించుటకొఱకు పునర్జన్మ మెత్త వలసివచ్చును. కావున నవియుఁ జేయరాదు. ఇట్లు వేర్వేఱు కర్మలసంబంధమగు పరిణామముయొక్క తారతమ్యమును విచారించి చూచి మనుజుఁడు కొన్నికర్మల వదలి కొన్నిటిని యథాశాస్త్రీయముగఁ జేయుచుండెనేని వాఁడు స్వయముగనే ముక్తుఁడగును. కారణమేమి యన: ప్రారబ్ధకర్మల నీజన్మమునం దనుభవించుటచే నవి నశించును. ఈజన్మమున నిత్యనైమిత్తికకర్మలన్నిటినిఁ జేయుటచేతను నిషిద్ధ కర్మలఁ జేయకపోవుటచేతను నరకప్రాప్తి కలుగనే కలుగదు. కామ్యకర్మలను త్యజించుటచే స్వర్గాదులందలి సుఖము లనుభవించుటకు నావశ్యకత యుండదు. ఇహలోకము, నరకము, స్వర్గము ననుమూఁడుగతుల వీనివలనఁ దప్పినపిదప మోక్షము దక్క గత్యంతర మేదియు నుండ నేరదు" అనువాదమునే 'కర్మముక్తి వాద' మని కాని, లేక, 'నైష్కర్మ్యసిద్ధివాద' మని కాని చెప్పుచున్నారు. కర్మలను జేసినను నవి చేయఁబడనివిగనే యుండుటయే (అనఁగా: ఏపుణ్యపాపబంధన ములును కర్తకుఁ దగులకుండుటయే) 'నైష్కర్మ్య' మని చెప్పుచున్నారు. కాని మీమాంసకులప్రోక్త మగు యుక్తియం దీనైష్కర్మ్యము పూర్ణముగ సిద్ధింపదని వేదాంతశాస్త్రములో నిర్ణయింపఁబడినది. (వే. సూ. శాం. భా. ౪. ౩. ౧౪); మఱియు గీతయందును నీయభిప్రాయముచేతనే "కర్మ నారంభింపకుండు టచే నైష్కర్మ్యము పొందఁడు. విసర్జించుటచే నైనను సిద్ధి లభింప"దని చెప్పఁబడినది. (గీ.౩. ౪) "మొదట సర్వనిషిద్ధకర్మలను వర్జించుటయే యశక్యము. మఱియు నిషిద్ధకర్మమైన సంఘటిల్లెనేని నైమిత్తిక మగు ప్రాయశ్చిత్తముచే దానిదోషము లన్నియుఁ బరిహృతములు గావు." అని ధర్మశాస్త్రములోనే చెప్పఁ బడినది; కాని యీవిషయము శక్యమని యంగీకరించినను ప్రారబ్ధకర్మలయుపభో గముచేతను, ఈజన్మమునందు చేయఁదగినకర్మ లన్నియుఁ బూర్వోక్తరీతిగఁ జేయుట చేతఁ గాని, లేక చేయకుండుటచేతను గాని, సర్వసంచితకర్మలయొక్క సమూహ మును సమాప్త మగునను మీమాంసకులయొక్క యభిప్రాయము లేశమాత్రమున సత్యములు కావు. హేతు వేమి యనఁగా: రెండు 'సంచిత' కర్మలఫలములు పర

స్పరవిరుద్ధములు. ఉదాహరణము. ఒకదానిఫలము స్వర్గసుఖము, రెండవదాని ఫలము నరకయాతనము నయిన దాని నేకకాలమున నొకస్థలముననే భోగించుట యశక్యము. అందువలన నేఁడు ప్రారబ్ధమైనవియు, ఈజన్మమందే చేయఁదగినవియు నైనకర్మలను సమస్తమగు సంచితకర్మలయొక్కయు ఫలోపభోగము సమాప్తమగుట శక్యము కానేరదు.

"కదాచిత్ సుకృతం తాత కూటస్థమివ తిష్ఠతి,
మజ్జమానస్య సంసారే యావద్దుఃఖాద్విముచ్యతే."

(మ. భా. శాం. ౨౯౦. ౧౨)

"మానవుఁడు సంసారదుఃఖమునుండి విముక్తుఁడగువఱకు నెప్పుడైనను దా నొనర్చినపుణ్యము (దానిఫలము నతనికిమ్ముటకు మార్గము చేయుచు) స్థిరముగ నుండును." అని భారతమునందున్న పరాశరగీతలలోఁ జెప్పఁబడియున్నది. అటులే సంచితపాపకర్మలును సైతము ఫలము నిచ్చుటకై నిలిచియే యుండునని యూహింపనమ్మును. సంచితకర్మోపభోగ మొకజన్మముననే సమాప్తిఁ జెందకపోవుటచే నీసంచితకర్మలలో ననారబ్ధకార్యములగు కొన్ని యెప్పుడు మిగిలియే యుండును. మఱియు నీజన్మమునఁ జేయఁబడుకర్మలన్నియుఁ బూర్ణానాసక్తియను యుక్తిచేఁ జేయఁబడినను మిగిలిన యనారబ్ధకార్యసంచితములను భోగించుటకు మఱల జన్మమెత్తక తప్పదు. కావునఁ బూర్ణానాసక్తిని మీమాంసకులయొక్క సులభమగు మోక్షయుక్తి యసత్యమును, శాస్త్రవిరుద్ధమునని వేదాంతుల సిద్ధాంతము. ఏయుపనిషత్తునందును, కర్మబంధమునుండి వదలించుకొనుటకు నీమార్గము చెప్పఁబడలేదు. కేవలము తర్కబలముమీఁదనే నిలువఁబెట్టఁబడినది. ఈతర్కమైనను తుదవఱకు స్థిరముగ నుండనేరదు. కర్మముచేఁ గర్మమునుండి ముక్తిఁబొందుట యనునాశ పాపము, గ్రుడ్డివానికి గ్రుడ్డివాఁడు దారిఁ జూపి తీసికొనిపోవుచున్నట్లె వ్యర్థమని సారాంశము. అటులైన మఱియే గతి! మీమాంసకులయొక్క యుక్తిని స్వీకరింపక యాగ్రహముచే నిఖిలకర్మలను త్యజించి నిష్క్రియుఁగాఁ గూర్చుండుటచేఁ గర్మబంధములు వదలిపోవునని సదుపదేశమని యూహింపఁగూడ నేరదు. కానియేమి యన: అనారబ్ధములగుకర్మఫలము లనుభవింపఁదగిన విప్పటికిని కొన్ని మిగిలియుండుటయే కాక, కర్మను వదలివేయుట యనునాగ్రహము, స్వస్థముగఁ గూర్చుండుట యనునదియుండును దామసమగుకర్మలే గాన నీతామసకర్మలయొక్క ఫలములను సైతము ననారబ్ధసంచితములతో సమానముగ ననుభవించుటకై మఱల జన్మమెత్తక తప్పదు.

(గీ. ౧౮.౭. మఱియు ౮. చూడుము) ఇంతియకాక దేహ మున్నంతవఱకును, శ్వాసో
ఛ్ఛ్వాసములు గాని, లేక, శయనించుట, కూర్చుండుట మొదలగుకర్మలుగాని
జరుగుచునే యుండును. అందుచే సర్వకర్మలను వదలవలయు ననునాగ్రహము
సైతము వ్యర్థ మగును. ఈజగత్తున నెవరైన నొకక్షణమున నైన, కర్మ వదల లేద
నియు గీతలలో ననేకస్థలములయందుం జెప్పంబడినది. (గీ.౩.౫; ౧౮.౧౧. చూడుము).

కర్మ మంచిదియైనను, చెడ్డదియైనను, దానిఫలమును భోగించుటకు మనుజుం
డేజన్మమునైన నెత్తుటకు నిశ్చయముగ నుండవలయును. కర్మ మనాదియగుటచే
దానియొక్క యఖండవ్యాపారమునందుం బరమేశ్వరుండు సైతము ప్రతిబంధింప
లేడు. సర్వకర్మలను త్యజించుట శక్యము కాదు. మఱియు మీమాంసకులు చెప్పి
నటులం గొన్నికర్మలం ద్యజించి కొన్నికర్మలం జేయుటవలం గర్మబంధమునందుండి
విమోచనము కానేరదని పైంజెప్పినందున, కర్మాత్మక మగునామరూపము లను విన
శ్వరమగు చక్రమునందుండి విముక్తుండై, యాచక్రమునకు నాధారభూతమును,
నమృతమును, నవినాశియు నగుతత్త్వములోం గలసిపోవలయు ననుమనుజుని స్వాభా
వికేచ్ఛ నెఱవేఱుటకు మార్గమేదియని మొదటి ప్రశ్న మగుంబుట్టును. వేదము
లోను స్మృతులలోను బారలౌకికములగు యజ్ఞయాగాదులను జేయుటకుం బెక్కు
సాధనములు చెప్పంబడినవి; కాని మోక్షశాస్త్రదృష్టిచే నవి యన్నియుం గ్రింది
మెట్టున నున్నవియే యగును. కారణమేమి యనగా యజ్ఞయాగాదిపుణ్యకర్మలచే
స్వర్గప్రాప్తి యైనను, పుణ్యకర్మఫలము సమాప్తమైన వెనుక చిరకాలమున కైనను
నెప్పుడో యొకప్పుడు మరల క్రిందనున్నకర్మభూమియందు పడి తీరును. తప్పదు
(మ. భా. వన. ౨౫౯ మఱియు ౨౬౦; గీ. ౮. ౨౫; మఱియు ౯. ౨౧) ఇంత
వలనం గర్మ యనుపట్టుకారునుండి సంపూర్ణముగ విముక్తుండై యమృతత్త్వము
నందుం గలసిపోవుటకును, జననమరణరూప మగుసిరిమైన కల్లోలమును శమింప
జేయుటకును సరియగు మార్గము కానేరదని స్పష్టముగం గన్పట్టుచున్నది. ఈ
కల్లోలమును శమింపంజేయుటకు (అనంగా: మోక్షమును బొందుటకు) నధ్యాత్మ
శాస్త్రానుసారముగ జ్ఞానమునకు నొక్కటియే మార్గము. జ్ఞానమనంగా వ్యావహా
రిక జ్ఞానము, లేక, నామరూపాత్మకమగు సృష్టిశాస్త్రముయొక్క జ్ఞాన మ
యర్థము కానేరదు. బ్రహ్మాత్మైక్యజ్ఞానమే యిచ్చోట నర్థము. దీనినే 'విద్య'యనియం
దరు. మఱియు "కర్మణా బధ్యతే జంతుః విద్యయా చ ప్రముచ్యతే"—"మను
ష్యుండు కర్మచే బద్ధుండగుచున్నాండు. విద్యచే విముక్తుండగుచున్నాండు"—అ

యారంభమునఁ జెప్పఁబడినశ్లోకమునందలి 'విద్యా'శబ్దమునకు 'బ్రహ్మాత్మైక్యజ్ఞాన' మనునర్థమే వివక్షితమై యున్నది. భగవద్గీతలయందు—

"జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతేఽర్జున" (గీ. ౪. ౩౭.)

"జ్ఞానరూప మనునగ్నిచే నిఖిలకర్మలు భస్మము లగు చున్నవి." అని భగవంతునిచే నర్జునునకుఁ జెప్పఁబడినది. శ్రీమహాభారతమునందును—

"బీజాన్యగ్న్యుపదగ్ధాని న రోహంతి యథా పునః,
జ్ఞానదగ్ధైస్తథా క్లేశైర్నాత్మా సంపద్యతే పునః."

"వేఁచఁబడినగింజ లేరీతిన మొలకలెత్తవో యారీతిననే జ్ఞానముచేఁ గర్మల యొక్క క్లేశములు దగ్ధము లగునేని యాత్మ మరలఁ జెందవు." అని రెండుస్థలములయందుఁ జెప్పఁబడినది. (మ. భా. వన. ౧౯౯. ౧౦౬-౧౦౭; శాం. ౨౧౧. ౧౭) ఉపనిషత్తులయందు నిటులే "య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి స ఇదం సర్వం భవతి"—"నేనే బ్రహ్మగా నున్నానని యెవఁడు తెలిసికొనుచున్నాఁడో, వాఁడే యన్నియు నగుబ్రహ్మ మగుచున్నాఁడు." (బృ. ౧. ౪. ౧౦); తామరాకుల నుదకము నంటనటు లెవరికి బ్రహ్మజ్ఞానము గలిగెనో, వారిని కర్మలు దోషులనుగఁ జేయనేరవు (ఛాం. ౪. ౧౪. ౩); బ్రహ్మము దెలిసికొనినవారికి మోక్షప్రాప్తి యగును (తై. ౨. ౧.); సర్వము నాత్మమయముగ నున్నదని యెవఁడు తెలిసికొనునో వానికి పాపబాధ లేదు (బృ. ౪. ౪. ౨౩); "జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః"—"పరమేశ్వరునియొక్క జ్ఞానము కలిగినపిదప సర్వపాశములయం దుండియు విముక్తుఁడగును"—(శ్వే. ౫. ౧౩; ౬. ౧౩) "క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే"—"పరబ్రహ్మ జ్ఞానోత్పత్తి యైనపిదప వానియొక్క సర్వకర్మలు నశించును." (ముం. ౨. ౨. ౮)—"విద్యయాఽమృతమశ్నుతే"—"విద్యచే నమృతత్వము సిద్ధించును."—(ఈశ ౧౧. మైత్ర్యు. ౭. ౯) "తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి నాన్యః పంథా విద్యతేఽయనాయ"—"పరమేశ్వరునిఁ దెలిసికొనినయెడల నమరుఁడగును. దీనికంటె మోక్షప్రాప్తికి వేఱగుమార్గము లేదు (శ్వే. ౩. ౮);— ఈరీతిగ జ్ఞానమాహాత్మ్యమును బ్రతిపాదించువచనము లనేకములున్నవి. మఱియు శాస్త్రదృష్టిచే విచారించిన నీసిద్ధాంతమే దృఢమగును. కారణ మేమియన: దృశ్యసృష్టియందున్న పదార్థము లన్నియుఁ గర్మమయములైనను నీసృష్టికి నాధారభూతమగు పరబ్రహ్మముయొక్క లీలలే యైనను, ఏకర్మయుఁ బరబ్రహ్మమును బంధింపనేరదు; అన్నివిషయముల నొనర్చియుఁ బరబ్రహ్మము

తాను నిర్లిప్తుఁడుగనే యున్నాఁడని స్పష్టముగఁ గాన్పించుచున్నది. అధ్యాత్మ శాస్త్రానుసారముగ [illegible] నిఖిలపదార్థములును కర్మ (మాయ) పరబ్రహ్మము [illegible] యీ ప్రకరణ ప్రారంభమునందే చెప్పఁబడినది. కావున [illegible] మొదటి [illegible] (అనఁగా: [illegible]) [illegible] కాల [illegible] (అనఁగా: బ్రహ్మస్వరూపము [illegible]) బ్ర[illegible]. మఱియొక మార్గము లేదు. కాని [illegible] సర్వపదార్థములును [illegible] ముక్తుఁడయినను, బ్రహ్మస్వరూపము [illegible] బ్రహ్మస్వరూపము [illegible] [illegible] "[illegible]" — "[illegible] ముక్తుఁడు [illegible]" — అన్నట్లు ముక్తుఁడు [illegible] పరబ్రహ్మ స్వరూపము [illegible] (బ్రహ్మ [illegible]), [illegible] జ్ఞానము [illegible] [illegible] [illegible] సత్యముగ [illegible] శాస్త్రము [illegible] [illegible] విముక్త [illegible] (గీ. [illegible] మఱియు [illegible] మాణ.) [illegible] ముఖ్య [illegible] శబ్దజ్ఞానము [illegible], మానసిక క్రియ [illegible] మఱియు [illegible] [illegible] "మానసిక జ్ఞానము [illegible] [illegible] బ్రహ్మభూతుఁ [illegible] [illegible] బ్రాహ్మీస్థితి యనునదే [illegible] [illegible] ప్రకరణ [illegible] జ్ఞాన [illegible] ధములో నధ్యాత్మశాస్త్రము [illegible] సిద్ధాంతమని చెప్పియుంటిమి. [illegible] "జ్ఞానేన తు [illegible] [illegible] ప్రాప్యతే మహత్" — "జ్ఞానము (మానసిక క్రియారూపముగు జ్ఞానము) కలి

పిదప మనుజుఁడు యత్నము లొనర్చును. యత్నముచేతనే మహత్తత్త్వము (పరమే శ్వరుని)పొందును"—(మ. భా. శాం. ౩౨౦.౩౧) అని జనకునిచే సులభకుఁ జెప్పఁబడినది. మోక్షము లభించుట కింతకంటె వేఱొక మార్గముకలదని యధ్యాత్మ శాస్త్రమెప్పుడును జెప్పదు. శాస్త్ర మీవిధముగను జెప్పినపిదప శాస్త్రోక్తమార్గ మునందే మన కంటకము(ప్రతిబంధకము)లుండినచో వానిని తొలఁగించి మార్గమును బాగుపఱచుటయు, ఆమార్గమున నడచియు పరమోద్దేశమును నెఱవేర్చుకొను టయు మనుష్యుని (ప్రతిమనుజుఁడును) దనయత్నముచేతనే యొనరింపవలయును; కాని యీప్రయత్నములను, పాతంజలయోగము, అధ్యాత్మవిచారము, భక్తి, కర్మఫలత్యా గము మొదలగు ననేకమార్గములచేఁ జేయవచ్చును (గీ. ౧౩. ౨౪-౨౫). మఱియు [illegible] మిగి మనుష్యుఁడు [illegible] పొందును. కావుననే నిష్కామకర్మ యోగ [illegible] మార్గము [illegible] లోఁ [illegible] జెప్పిన పిదప దానిసిద్ధికొఱకు యమ—నియమ—ఆసన—ప్రాణాయామ—ప్రత్యాహార—ధారణా—ధ్యాన—సమాధిరూపములైన యోగాంగముల [illegible] యధ్యాయములోఁ జెప్పి [illegible] యధ్యాయము [illegible] పరమేశ్వర [illegible] యీజ్ఞానము కర్మయో గము [illegible] సాధ్యము [illegible] లేక, దాని కంటె [illegible] జెప్పఁబడినది. (గీ. ౬. ౪౫).

కర్మబంధనము [illegible] విముక్తి [illegible] మాత్రము కాదు. బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే [illegible] పరమేశ్వరుని కై కర్మల నాచరిం చుటచే మోక్షము లభించును. కర్మ [illegible] కేవల [illegible]. కారణ మేమనఁగా: [illegible]. [illegible] మని సిద్ధ మయినను [illegible] కొఱకు [illegible] ప్రకృతి [illegible] యత్నమును జేయుట మనుజుని స్వాధీనమై యున్నదా, లేక, నామరూపాత్మక ప్రకృతియధీనమై యున్నదా యను [illegible] ప్రశ్న యిప్పటికిని నట్లే యున్నది. "ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి"—"నిగ్రహ మేమి చేయును? ప్రతిప్రాణి యుస్వప్రకృత్యనుసారము నడచును." (గీ.౩.౩౩) "మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి"—"నీయొక్క ప్రయత్నము వ్యర్థము. నీ కక్కఱలేకపోయినను ప్రకృతి నిన్ను లాగును." (గీ. ౧౮. ౫౯ మఱియు ౨. ౬౦ చూడు); అని భగవంతుఁడే చెప్పెను, "బలవా నింద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి"—"విద్వాంసునినయిన నింద్రియములు లాగుకొని పోవును"(మను.

౨. ౧౧౨) అని మనువుచేతను జెప్పఁబడినది. మఱియుఁ గర్మవిపాకప్రక్రియ యొక్క నిష్కర్షయు నటులే యున్నది. కారణమేమియన: మనుజునియవస్థనం దున్న సర్వశ్రేణులును పూర్వకర్మమూలముననే యుత్పన్నములయినవని యంగీక రించినపిదప నొకకర్మవలన మఱియొకకర్మలోనికిని, దానినుండి మఱియొకకర్మలోని కిని లాగుకొనిపోవుటచే నీవిధమున నవిచ్ఛిన్నచక్రమునందలఁ జిక్కు యుండవల సియే వచ్చునని యూహింపవలసివచ్చును. నేయేల? కర్మయందుండి యావలికి దాఁటిపోవుటకై (విముక్తుఁడగుటకై) చేయునట్టి ప్రేరణయు, కర్మయే యనునవి కైతము విరుద్ధములే యని చెప్పినను యుక్తముగ నుండును. మఱియు నిది సత్యమగు నేని జ్ఞానము సంపాదించుకొనుటకు నెవ్వరును సమర్థులు గారని చెప్పవలసివచ్చును. నామరూపాత్మక సర్వదృశ్యసృష్టికి, నేత్రేంద్రియ మాధారభూతమయినదో, యదియే మనుష్యుని జడదేహమునందును నాత్మరూపముగ నివసించుచున్నది. కావున మను ష్యుని సంబంధములగు ద్వైతములయొక్క విచారము దేహము, ఆత్మయు నను నీరెంటిదృష్టితో నాలోచింపవలయునని యాధ్యాత్మశాస్త్రమున సవా ధానము చెప్పఁబడినది. వానిలో నాత్మస్వరూప మగు బ్రహ్మమూలమునం దేక విధము, నేకము నగుటచే నా యాత్మ స్వతంత్ర మగుటకు వీలులేదు. ఏమన చేతనన: ఒకపదార్థము మఱియొకపదార్థములో నగుటకు రెండవయొకటియు, నిది యొకటియు ననుభేదములు సిద్ధముగ నుండవలయును. ప్రకృతిస్థలమునందు నామ రూపాత్మక మగుకర్మయు నరయనే రూపింపబడిన పదార్థముగ నున్నది. మఱియు నీకర్మ మనిత్యమును, మూలమునందున్న పరబ్రహ్మముయొక్క లీలయు నగుటచేతను, పరబ్రహ్మముయొక్క యొకభాగమునందుండు దాని యూనికియుండినను పరబ్రహ్మము నది యొన్నఁడును దాసునిఁ జేసికొన నేరదనుటయును నిర్వివాదముగనే యున్నది. ఇంతియకాక యేయాత్మ కర్మసృష్టియందలి వ్యాపారముల నొక్కటిగ నొనర్చి సృష్టిజ్ఞానమును బుట్టించుచున్నదో యది కర్మసృష్టికి వేఱై భిన్నముగ నుండవల యును. అనఁగా: బ్రహ్మసృష్టియం దున్నదే కావలయునని పూర్వముననే చెప్పఁ బడినది. కావునఁ బరబ్రహ్మమును, మూలమునం దానియంశమగునట్టియు శరీర మైనట్టియు నాత్మయు నను నీరెండును మొదటినుండియు స్వతంత్రములు—. అనఁగా: కర్మాత్మకమగు ప్రకృతి కధీనములు కావు—అని నిష్పన్న మగుచున్నది. వీనిలోఁ బరమాత్మ యనంతమును, సర్వవ్యాపియు నెప్పుడును శుద్ధముక్తావస్థ యందే యుండునదియునై యున్నది. ఇంతకంటె మనుజునకు నధికముగఁ బర

మాత్మజ్ఞానము గోచరము కానేరదు; కాని యీపరమాత్మ యంశమగు జీవాత్మ ప్రప్రథమమున శుద్ధము, ముక్తస్వభావము, నిర్గుణము, అకర్తయునయినను, దేహము బుద్ధ్యాదీంద్రియములు నను వానియొక్క బంధనము లోఁబడియుండుటచేఁ దీ మనుజునియొక్క మనస్సున నెప్పుడు స్ఫురణమును బుట్టించుచున్నదో యప్పుడు దాని ప్రత్యక్షానురూపమగు జ్ఞానము మనకుఁ గలుగును. బట్టబయలు నందుండు నట్టి యావిరియొక్క వేగ మేమియుఁ గానరాకున్నను, దాని నొక భాండమున నించి, భాండపుమూఁతను బిగించిన మేని యా యావిరి వేగ మా భాండమునైఁ గాన్పించును. అటులే యనాదిపూర్వకర్మార్జితమగు దేహముచేతను, నింద్రియములచేతను, పరమాత్మయొక్క యంశభూతుఁడగు జీవుఁడు (గీ. ౧౫.౭) బంధింపబడినప్పు డీబంధనమునుండి యాతని విముక్తిఁ గలుగుటకై (మోక్షానుకూలమగు) కర్మలను జేయుటకు దేహేంద్రియములు ప్రవర్తించుచున్నవి. మఱియు దీనినే వ్యావహారికదృష్టి 'ఆత్మయొక్క స్వతంత్ర ప్రవృత్తి' యని చెప్పుదుము. 'వ్యావహారికదృష్టిచే' అని చెప్పుటకు హేతు వేమనఁ: శుద్ధముక్తావస్థయందు, లేక, 'తాత్త్వికదృష్టిచే' నాత్మ యిచ్ఛారహితమును, అకర్తయు నగుటచే సర్వకర్తృత్వములును ప్రకృతివిగనే యున్నవి (గీ. ౧౩.౨౯; వే. సూ. శాం. భా. ౨.౩.౪౦); కాని యీప్రకృతి స్వయముగనే మోక్షానుకూలములగు కర్మ నొనర్చునని సాంఖ్యులవలె వేదాంతులు చెప్పరు. కారణ మేమియనఁ: అటు లంగీకరించినచో జడప్రకృతి యంధపరంపరగా నజ్ఞానులను జ్ఞానులను ముక్తులను జేయునని వచింపవలసివచ్చును. మఱియు మూలమునందే యాత్మ యకర్తగ నుండెనో యది, యేనిమిత్తమును లేక తనసహజస్వభావముచేతనే ప్రవర్తకమగుననియు చెప్పుటకు సాధ్యము కానేరదు. కావున నాత్మ మూలమునం దకర్తయైనను బంధనమోచననిమిత్తముచే నది యీమాత్రమునకే ప్రేరకముగఁ గాన్పించును. ఏనిమిత్తముచేనైనను దాని కీయాగంతుక ప్రేరకత్వముకు పర్యాయము వచ్చునేని యది కర్మయొక్క నిమిత్తములయందుండు స్వతంత్రమైనదియే యగును. కావున పూర్వోక్తమగు నాత్మస్వాతంత్ర్యముయొక్క యీసిద్ధాంతము వేదాంతశాస్త్రమునం దిట్టి కొన్ని శబ్దములచే నుడువవలసివచ్చును. స్వతంత్రమన నిర్నిమిత్తమని యర్థము కాదు. మఱియు నాత్మ తనప్రథమమునందున్న శుద్ధావస్థయందుఁ గర్తగ నుండనేరదు. కాని ప్రతిసమయమునందును నియతిజీర్ణములగు కర్మకఫలను చెప్పుచు నుండక దీనినే సంక్షేపముగ నాత్మయొక్క స్వతంత్ర ప్రవృత్తి, లేక, స్వతంత్ర ప్రేరణ యని

చెప్పుట యథార్థమైయున్నది. ౧ ఆత్మ బంధనమను నుపాధిలోఁ బడియుండుటచే దానిమూలమున నయిదింద్రియములకు లక్ష్యమవ్వు [illegible] క్షేత్రము, ఆ బాహ్య సృష్టియందున్న పదార్థసంయోగముచే నింద్రియములను గలుగు [illegible] విశేషము లెక్కడికి [illegible] మనున్నవి. [illegible]ము, [illegible]ము, సుఖము మనునవి యింద్రియక్షేత్రములు. ఆత్మయొక్క క్షేత్ర [illegible] కర్మలను చేయువాని చెప్పుచుండును. మొదటిక్షేత్రము [illegible] బాహ్యము (అనఁగా: కర్మ సృష్టిలోనిది); [illegible] (అనఁగా: [illegible] సృష్టిలోనిది). [illegible] క్షేత్ర [illegible] లహము లోనే [illegible] కర్మసృష్టియొక్క క్షేత్రము [illegible] (౧౧. ౧ [illegible]) [illegible] యొక్క [illegible] క్షేత్ర [illegible]— దీనికే [illegible] జ్ఞానము, [illegible] — [illegible] వాత్మక్షేత్ర [illegible] మనని, [illegible] మనుష్యుని [illegible]—

" [illegible],
[illegible].
[illegible]''
([illegible]).

"స్వతంత్ర [illegible], [illegible], [illegible], [illegible], బుద్ధుఁడును, [illegible], స్వతంత్ర [illegible] మము నుండును.'' జ్ఞానము [illegible] మని [illegible] దీనికి [illegible] యర్థము; [illegible] దీనికి [illegible] క్షేత్ర [illegible] కృతిధర్మములు (అనఁగా: కర్మసృష్టి [illegible] క్షేత్రము) [illegible] మనుజుని [illegible] [illegible] కర్మలలోఁ [illegible], [illegible] జ్ఞానము [illegible] యనవి [illegible] యొక్క [illegible] దిగ వంతుఁడు—

" ఉద్ధరే దాత్మనాఽఽత్మానం నాత్మాన మవసాదయేత్,
ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః.'' (గీ. ౬. ౫)

“మనుష్యుఁడు స్వయముగనే తన్నుద్ధరించుకొనవలయును. తనకు తానే నాశము తెచ్చుకొనరాదు. కారణమేమనఁగా: ప్రతిమనుష్యుఁడును తానే తనకు బంధువుఁడును (హితకర్త) మఱియుఁ దానే తనకు శత్రువునై (నాశకర్త) యున్నాఁడు”—అని యాత్మస్వాతంత్ర్యముయొక్క (అనఁగా: స్వావలంబనముయొక్క) తత్త్వము నర్జునున కుపదేశించెను. మఱియు నీకారణముచే యోగవాసిష్ఠములో దైవమును నిరాకరించి పౌరుషముయొక్క మాహాత్మ్యము విస్తారముగఁ జెప్పఁబడినది. (యోగ. ౨. సర్గ. ౪-౮) సర్వభూతములయందు నొకయాత్మయే కలదను తత్త్వము నెఱింగి యట్టు ప్రవర్తించుటయే సదాచరణము గాని, లేక, మోక్షసాధనము గాని చెప్పుదురు. మఱియు శిష్టులు సదాచారమున దేహేంద్రియాదులను ప్రవర్తింపఁజేయుటయే బ్రహ్మదిగ జీవాత్మకు స్వాతంత్ర్యధర్మము. మనోవాగింద్రియముల యంత్రీకరణము సదాచారము కు నిత్యముగ సాధ్యము నిష్క్రమింపక. అటులయినచో సదాచారుఁడు తాఁ జేసినదానిగుఱించి పశ్చాత్తాపము నొందకున్నాఁడు. అద్వైతవేదాంతులు పండితులు దీనిని సదసద్వివేకబుద్ధి యంతఃకరణముయొక్క స్వాతంత్ర్యము స్ఫురణము నిరూపించెదరు; కాని తాత్త్వికదృష్టిచే విచారించినచో, బుద్ధీంద్రియములు జడప్రకృతియొక్క వికారములే యగుటచే, నవి స్వయముగ కర్మనియమములలో నుండి స్వయముగ విముక్తములగుటకు వీలులేదు. ఈ ప్రకారము బుద్ధీంద్రియములైనా, కర్మసృష్టికి, బహిర్భాగమున నాత్మకలదనే జగత్తునకు స్పష్టముగ మున్నది. ఈరీతిననే ‘ఇచ్ఛాస్వాతంత్ర్య’మును పాశ్చాత్యుల దృష్టి యందుదుము కాదు, వేదాంతదృష్టిచే నిరాకరింపఁబడినది. కారణమేమనఁగా: ఇచ్ఛయను మనోధర్మమే యగుటచే నెనిమిదియవ ప్రకరణమునఁ జెప్పినట్లు బుద్ధితోఁ గూడిన మనస్సును గర్మాత్మకము. జడప్రకృతియొక్క యసంవేద్య (తాను దానే తెలియఁగని) వికారమే యగును. కావున నది స్వయముగఁ గర్మయుగానీదు ప్రకృతి నుండి విముక్తము కానేరదు. కావుననే సత్యమగు స్వాతంత్ర్యము మనస్సునకును బుద్ధికిని లేదుచ నది యాత్మకేగనయు యని వేదాంతశాస్త్రము నిర్ణయింపఁబడినది. ఆత్మస్వాతంత్ర్యము నెవ్వను నియ్యవలసినది. ఎవరును బోఁగొట్టలేరు. స్వతంత్రమగుపరమాత్మయొక్క యంశమగు జీవాత్మ బంధనమునుండి ముక్తిపొందుటకు స్వతంత్రరీతి మనోబుద్ధులను బూర్వోక్తప్రకారముగఁ బ్రేరణఁ జేయును. ఈయంతఃకరణప్రేరణను దిరస్కరించి యెవఁడైనఁ బ్రవర్తించినచో తన నాశమును దానే తెచ్చుకొనినవాఁడగును.

[illegible]

[illegible]

[illegible]

నను వాలిధర్మగ్రంథములలో "అత్తనా (ఆత్మనా) చోదయఽత్తానం"—"తాను తన్ను స్వప్రయత్నముచే మంచిమార్గమునఁ బ్రవేశపెట్టుకొనవలయును."— అనియు నుపదేశింపఁబడినది. దీని సమర్థవాక్యము—

"అత్తా (ఆత్మా) హి అత్తనో నాథో అత్తా హి అత్తనో గతి,
తస్మా సఞ్ఞమయఽత్తానం అస్సం (అశ్వం) భద్రం వ వాణిజో."

(ధమ్మపద. ౩౮౦)

"తానే తనకుఁ బ్రభువగుటచేఁ దనయాత్మకంటెఁ దన్ను మఱియొకఁ డేదియును దరి పఱచఁజాలఁడు. కావున నొకవర్తకుఁడు తన మంచిగుఱ్ఱమును దానే స్వాధీనపఱచుకొనునట్లు మనల మనమే బాగుగ నిగ్రహించుకొనవలయును."— అని గీతయందువలె నాత్మస్వాతంత్ర్యముయొక్క యస్తిత్వమును [illegible] తియుఁ జెప్పఁబడినది. (మహాపరినిబ్బానసుత్త. ౨.౩౩-౩౫. చూడుము) [illegible] మును, [illegible] నే చెప్పవలయును. కావునమేమి యనఁగా: [illegible] నశకి సమ్మతము కాకపోయినను, ప్రయత్నముచే మనుజుఁడు [illegible], [illegible] మనయాత్మను [illegible] (అనఁగా: [illegible]) స్వీకరింపఁబడినది.

[illegible] మాత్మయే కలఁడని [illegible] ప్రాప్తి యటుల ప్రవృత్తికై [illegible], [illegible], [illegible] దనకుఁ [illegible] నిర్ధారించినను, [illegible] మాత్మను దన [illegible] యొక్క [illegible] మును [illegible] మఱియొక [illegible] నియమింపవలయును. [illegible] నైనను, సాధనములు [illegible] కాలము [illegible], మఱియు సాధనము [illegible] కాకపోయిన [illegible] కాలహరణ మెటు లగునో, యటులే జీవాత్మయుఁ [illegible] సాధనము లను, కాలమును, [illegible] జ్ఞానప్రాప్తికై ప్రయత్నముఁ జేయుటకు జీవాత్మ స్వతంత్రుఁడను మాట నిజమే కాని, తాత్త్వికదృష్టిచే మొదట నతఁడు నిర్గుణుఁడును, కేవలుఁడును, ఏవిధప్రకారమునను [illegible] చెప్పఁబడినట్లు క్షేత్రము

ఉండినను కుంటివాఁడే యగును. (మైత్ర్యు. ౩. ౨—౩; గీ. ౧౩. ౨౦) మఱియు
నిశ్చేరణానుసారముగ నేకర్మలనైనఁ జేయుటకు నవసరములును, కుమ్మరిచక్రము
మొదలగు సాధనములవంటివియు నగు సాధనములు గాని, సామగ్రులు గాని
యీయాత్మయొద్ద స్వీయము లైనవి లేవు. దేహమును, బుద్ధ్యాదీంద్రియములును
మాయాత్మక ప్రకృతియొక్క వికారములే యై యున్నవి. కావున జీవాత్మ మోక్ష
మును సైతము ప్రారబ్ధకర్మానుసారముగ ప్రాప్తమగు దేహేంద్రియాదిసాధన
ములనుననే సంపాదించికొనవలసివచ్చును. ఈదేహేంద్రియాదిసాధనములలో
బుద్ధి యను నింద్రియము ముఖ్య మైనందున నాత్మ యేవిషయమును నింద్రియ
ములద్వారా చేయవలసివచ్చినను మొదట నది బుద్ధినిఁ బ్రేరేపింపవలసివచ్చును;
కాని పూర్వకర్మానుసారముగను, ప్రకృతిస్వభావానుసారముగను, ఈబుద్ధి సదా
శుద్ధముగను, సాత్త్వికముగనే యుండునని నియమము లేదు. కావున త్రిగుణా
త్మక ప్రకృతియొక్క ప్రపంచమునండుండి ముక్తమయి యీబుద్ధి యంతర్ముఖ
మును, సాత్త్వికము, లేక, యాత్మనిష్ఠము (అనఁగా: ఆత్మయొక్క ప్రేరణారూప
మగు నాజ్ఞ ననుసరించి యతనికి శ్రేయస్కరమగునో యాకర్మల నే చేయు
టకు నిశ్చయమును గలుగఁజేయునది) యగుటకుఁ జిరకాలమునుండి వైరాగ్య మభ్య
సింపవలసివచ్చును. ఇంతయైనను, ఆఁకలి, దప్పి మొదలగుదేహధర్మములు సైతము
సంచితకర్మలయొక్క ఫలములను భోగించుట కొఱకే యైనవో అవి వానిని మరణ
పర్యంతము వదలనే వదలవు. కావున ఎట్టివాఁడగు జీవాత్మ దేహేంద్రియాదులచే
మోక్షానుకూలకర్మను గలుగఁజేయుచుట యను ప్రథమప్రేరణను స్వతంత్రుఁ
డైనను ప్రకృతిచతినే ముందస్సువిషయములను జేయుచుండవలసి యుండుటచే
వడ్రంగియైనను, సాలెవాఁడు, కుమ్మరి మొదలగుపనివాండ్రవలె, ఆయాత్మయే
ముఖ్యమైనదగును, దేహేంద్రియాదిసాధనములను శుద్ధములుగ జేసి తత్సాధ్యవ
తలో సంచికొనుప్రయత్నము చేయుచుదిగను నుండవలసివచ్చు నని తాత్పర్యము.
(వే. సూ. ౨. ౩. ౪౦) ఈకార్య మొక్కపర్యాయమునుట శక్యము గాన,
ధైర్యముచే మెల్లమెల్లగఁ జేయవలయును. అట్లు సేయునివాఁడు, మదించిన
గుఱ్ఱములవలెను యింద్రియములు త్రొక్కిపాఁడుచేయును. ఇందుకొఱకే యింద్రియ
నిగ్రహముఁ జేయుటకు బుద్ధియొక్క ధృతి, లేక, ధైర్యము సాయముగ నుండ
వలయు నని (గీ. ౬. ౨౫) గీతలలో భగవంతుఁడు చెప్పియున్నాఁడు. మఱియు
పదునెనిమిదియవయధ్యాయమున బుద్ధికి వలె, ధృతికిని సాత్త్విక, రాజస తామ

సము లను నైసర్గికములగు మూఁడు భేదములు చూపఁబడెను. (గీ. ౧౮. ౩౩-౩౫) వీనిలో తామస, రాజసము లను రెంటిని విడిచి బుద్ధిని సాత్త్వికముగ చేయుటకు నింద్రియనిగ్రహముఁ జేయవలసియుండును. కావున నాఱవయధ్యాయమునం దిట్టి యింద్రియనిగ్రహాభ్యాస మనుయోగమునకు యోగ్యస్థలమును, ఆసనమును, ఆహారమును సంక్షేపముగ వర్ణింపఁబడినవి. ఈరీతిన మెల్ల మెల్లగ (గీ. ౬. ౨౫) నభ్యాసము చేసినపిదప చిత్తము స్థిరమగుటచే నింద్రియములు స్వాధీనము లగుననియు నుత్తరకాలమునందుఁ గ్రమక్రమముగ (నొకేపర్యాయము కాదు) బ్రహ్మాత్మైక్య జ్ఞానము కలుగుటచే "ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ" (గీ. ౪. ౩౭-౪౧) యనినట్లు కర్మబంధము వదలిపోవుననియు గీతయందుఁ జెప్పఁబడినది; కాని భగవంతుఁ డేకాంతమునందు యోగాభ్యాసముఁ జేయవలయునని చెప్పుచుండుటచే (గీ. ౬. ౧౦) జగత్తుయొక్క సర్వవ్యవహారములను విడిచి యోగాభ్యాసమునందే యాయుర్దాయమునంతయు గడపవలయునని గీతాతాత్పర్యమని యెన్నఁగూడదు. ఏమైనను మనవద్ద సంపాదింపఁబడిన మూలధనము కొంచెముగనో గొప్పగనో యుండెనేని, దానితో వ్యాపారము నారంభించి మెల్ల మెల్లగ నావ్యాపారము చేతనే సంపన్నులమగునటులే క్రమముగ చిత్తస్థైర్యమును సంపాదించుకొనవలయునని గీతయందున్న కర్మయోగమునకుఁ దాత్పర్యము. తనకు శక్యమైనంత యింద్రియనిగ్రహమును సంపాదించికొని మొదట కర్మయోగము నవలంబించుటకు నారంభింపవలయును; పిమ్మట దానిచేతనే యంతకంతకు నెక్కువగ నింద్రియనిగ్రహము ప్రాప్తమగును; కాని రచ్చబల్లలమీఁద కూర్చుండి యోగాభ్యాసమొనర్చుటకు వీలులేదు. అట్లు రచ్చబల్లలపైని కూర్చుండి యత్నించుటవలన బుద్ధి కలవడిన యేకాగ్రతాభ్యాస మొకానొకప్పుడు తొలఁగుట కవకాశము గలదు. కావున కర్మయోగమును నిత్యము నాచరించుచున్నప్పుడప్పుడు కొంతకాలము నేకాంతముగ సేవించుటయు నావశ్యక మగును. (గీ. ౧౩. ౧౦) కాని యందులకై జగత్తుయొక్క వ్యవహారమును వదలవలయునని భగవంతుఁ డెక్కడను చెప్పలేదు. సాంసారిక వ్యవహారములు నిష్కామబుద్ధితోఁ జేయుటకు నైన నింద్రియనిగ్రహము కావలయునని చెప్పఁబడినది. కావున, దీనితోపాటు నిష్కామకర్మయోగమును యథాశక్తిగఁ బ్రతివాఁడును దప్పక నాచరింపవలయును. పూర్ణముగ నింద్రియనిగ్రహము సిద్ధమగునంతవఱకును కనుపెట్టికొని కూర్చుండఁగూడదని గీత యుపదేశించుచున్నది. మనుజుఁడు, బుద్ధిమంతుఁడు, నిగ్రహము గలవాఁడు నగు

లేని యిట్టియోగశాస్త్రమునందే సాంఖ్యమార్గమునందలిలోనే సామ్యబుద్ధిని స్థిరపఱచు కొను నని మైత్ర్యుపనిషత్తునందును, మహాభారతమునందును జెప్పఁబడినది. (మైత్ర్యు. ౬. ౨౦; మ. భా. శాం. ౨౪౫. ౧౫; అశ్వ. అనుగీత. ౧౯. ౬౬) కాని నిగ్రహముచేత నిరోధమైన బుద్ధియొక్క యీసాత్త్వికమును, సమమును, లేక, యాత్మనిష్ఠావస్థయు నను స్థితి యోగమార్గములను లక్షింపనేల లక్షింపకపోయినను, ప్రకృతిస్వభావానుసారముగ సాంఖ్యకర్మయోగములకైనను లక్ష్యము నగును. మఱియు నిత్యాభ్యాస వైరాగ్యములచే నీజన్మమునందుఁ బూర్ణముగ సిద్ధి ప్రాప్తము కాకపోయినయెడ కొక, ముందుజన్మమునందు మరల మొదటినుండియు సాధింపవలసిన పనిలేదు, కాని యీజన్మము నందలి యోగాభ్యాసము [illegible] పూర్వజన్మ [illegible] పూర్ణసిద్ధి యెప్పుడైనను లక్షింప [illegible] యిట్టి [illegible] [illegible] కర్మయోగము సాధన మాటకు ముక్తి [illegible] [illegible] స్వకర్మ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిట్టి [illegible] [illegible] [illegible] శ్రీకృష్ణుని, గీతయందలి యధ్యాయమున (గీ. ౬. ౩౭-౪౯) నర్జునుఁడు [illegible]. ఈప్రశ్నమునకు సాధ్యమగు నది యుపదేశమిదియు, [illegible] యోగసంస్కారము లన్నియు స్థిరముగ [illegible], 'యోగభ్రష్టుఁడు' కర్మయోగమును [illegible] సాధింపలేక, [illegible] మరల జన్మమునందు [illegible] త్నము [illegible] (పూర్వజన్మ [illegible] యింటి) యోగ [illegible], [illegible] "అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్" (గీ. ౬. ౪౫) [illegible] [illegible] [illegible] [illegible] మును [illegible] [illegible]. మఱియు "స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్" — "ఈధర్మముయొక్క (అనఁగా: కర్మయోగమార్గముయొక్క) స్వల్పాచరణము కూడ పెద్దభయము [illegible] నుండి విడిపించును." (గీ. ౨. ౪౦) అని యీసిద్ధాంతము ననుసరించియే రెండవయధ్యాయమునఁ జెప్పఁబడినది. మనుష్యునియొక్క [illegible] మొదటినుం డియు స్వతంత్రముగ నున్నను, బూర్వకర్మానుసారముగఁ బ్రాప్తమగు దేహము యొక్క ప్రకృతిస్వభావము శుద్ధము గానందున నొకజన్మమందే మనుజునకుఁ బూర్ణమగు సిద్ధి లభించుట దుర్లభ మని సారాంశము; కాని యంతమాత్రముచే

"నాత్మాన మవమన్యేత పూర్వాభి రసమృద్ధిభిః" (మను. ౪. ౧౩౭)—ఎవరును నిరాశచెందరాదు. లేక, యొకేజన్మయందే బహుసిద్ధిని సంపాదించుకొనుట యను దురాగ్రహమందుఁ బడి పాతంజలయోగాభ్యాసమునందే (అనఁగా: ఇంద్రియములను [illegible] జయించుటలోనే) తమ యాయుష్యమును వంచను వ్యర్థముగ వ్యయము చేయరాదు. ఆత్మ కేమియుఁ దొందర లేదు. ఈ జన్మమున సాధ్యమగునంత యోగబలమును సాధించి కర్మయోగముయొక్క [illegible] చేసి, దాని చేతనే మెల్ల మెల్లగ [illegible]—యంతకంతకు సాత్త్వికము, శుద్ధము నగును. కానఁ గర్మయోగముయొక్క యీ స్వల్పమగు నాచరణమే [illegible], చేయుచు [illegible] ముందుకుఁ ద్రోసి, [illegible], ఈ జన్మయందుఁ [illegible] నుత్తర జన్మము [illegible] ప్రవృత్తి లభింపఁజేయును. దానివలన [illegible] యోగమార్గముయొక్క [illegible] గాని, లేక, [illegible] యోగమార్గమునం [illegible] కౌప్యఁబడినది. (గీ. ౬. ౧౫ మీఁద నాటీక చూడు.) కేవల మీజన్మమునందే మోక్షము లభింపలేదని [illegible] మాత్రము స్వాతంత్ర్యమునకు, [illegible] మనము [illegible] యుండవలెను. [illegible] యందు గాని, లేక, [illegible] క్రమక్రమముగ [illegible] మనము కర్మయోగముయొక్క [illegible] జన్మమునఁ గాని, [illegible] జన్మమునఁ గాని [illegible]. [illegible] గాదు కాను "బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్మాం ప్రపద్యతే" (గీ. ౭. ౧౯) అన్నట్లుగ [illegible] యొకప్పుడు పూర్ణజ్ఞానము కలుగుటవలనఁ బ్రకృతియొక్క బంధము (అనఁగా పారతంత్ర్యము) పోయి [illegible] మూలభూతమయినదియు, పూర్ణమయినదియు, [illegible] (అనఁగా: మోక్షము) ప్రాప్తమగును. మనుజుఁ [illegible] "నర కరని కరతో నరకా నారాయణా హోయీ"* అని ప్రచారములో నున్నట్టి మహావేదాంతమునందలి సిద్ధాంతము ననుసరించు చున్నది. ఇందుచేతనే యోగవాసిష్ఠకారులు ముముక్షు ప్రకరణమునం దుద్యోగ

* నరుఁడు చేయఁదగిన కార్యమును చేసిన నరుఁడు నారాయణుఁ డగును.

మును శెక్కువిధములుగఁ బ్రశంసించి తుద కుద్యోగముచేతనే సర్వముఁ బ్రాప్త మగునవియు, నిస్సందేహముగ నుపదేశించినాఁడు (యో. ౬. ౪. ౧౨. ౧౮).

కానిమ్ము; "జ్ఞానమును సంపాదించవలయు నని ప్రయత్నము సేయుటకు జీవాత్మ మూలమునందు స్వతంత్రుఁ డగుటచేత, స్వావలంబనమార్గమున పురుషో ద్యోగముచేఁ దుద కెప్పటికైనను, ప్రాకృతకర్మ యొసఁగెడి బంధనము నుండి విముక్తుఁ డగును." అని నిశ్చయింపఁబడినను, కర్మక్షయ మన నేమి? యనియు నది యెప్పు డగునని యుఁ గలుగు ప్రశ్నమును పై మిఁక కొంచెము విశదముగ వ్యాఖ్యానముఁ జేయుదము. కర్మక్షయమనఁగ సర్వకర్మలబంధనమునుండి విడియుఁ బూర్ణముగ (అనఁగా: నిశ్శేషముగ) విముక్తి యని యర్థము; కాని మనుష్యుఁడు జ్ఞానియైనను నతనికి దేహ మున్నంతవఱకును నాఁకలి, దప్పి, నిద్ర, శ్వాసించుట మొదలగుకర్మలు విడువఁబోవుటలేదు, భోగించిననే కాని ప్రారబ్ధకర్మ నశింపదు. కావున నాగ్రహముచేత నతఁడు దేహత్యాగముఁ జేయరాదని పూర్వమునందుఁ జెప్పఁబడినది. జ్ఞానోత్పత్తికిఁ బూర్వముఁ జేయఁబడిన సంచితకర్మలును, జ్ఞానముచే క్షయించినను, జ్ఞానోత్పత్తియైనపిదప యావజ్జీవమును, జ్ఞానియగు పురుషుఁడు కొంచెముగనో గొప్పగనో కర్మలను జేయుట యావశ్యక మగును. కావున నప్పటికర్మలయందుండి యతనికి విముక్తి యెట్లు కలుగునని యు, విముక్తి కలుగనియెడల, పూర్వకర్మక్షయము గాని, మోక్షము గాని కలుగు టెట్లు నియు, శంక తోఁచుట సహజముగా నున్నది. నామరూపాత్మకము కాని, జ్ఞాని యొక్క నామరూపాత్మకమగు దేహము నిప్పుడు విడువఁబోయినను, అకర్మ దనపై వేసికొనకుండుట మొదలగునవియు నాత్మయొక్క యుపాస్యదశలో నుండుట గాన నింద్రియములను జయించి, కర్మల విషయమై ప్రతిజీవునకుఁ గలయాసక్తిని క్షయింపఁజేసిన మేని, కర్మలు చేసినను, వానియొక్క బంధనములను నశింపఁజేసినట్లే యగునని వేదాంతశాస్త్ర మీరీతిని సమాధానము నొసఁగు చున్నది. కర్మ స్వభావముగనే గుడ్డిదియు, నచేతనమును, మృత్యుప్రాయమునై యున్నది. కాన నది తనయంతట తా నెవని బంధింపను, విడిచిపెట్టను. తన యంతట యోగ్యమైనది గాని, యయోగ్యమైనది గాని కాదు. మనుజుఁడు తనజీవము నాశ్రయించి తనయిష్టము ననుసరించి యిది మంచిదా! చెడ్డ దదియా! యనియు, ధర్మ్యమైనదియా! లేక, యధర్మ్యమైనదియా! యని యాలోచించి నిశ్చయించుచున్నాఁడు. కావున నిమమత్వయుక్తముగునవళిలాగు వదలిపోయెదు

లేని, కర్మలఁ జేయుచున్నను, చేయక పోయినను కర్మబంధము వదలి పోయెనని చెప్పవచ్చును. ఇదియె సత్యమగు నైష్కర్మ్యము. కర్మత్యాగము కాదు; (గీ. ౩.౮) నియధికారము కర్మలు సేయుటయే. ఫలముయొక్క ప్రాప్త్యప్రాప్తులనునవి నియధికారములో నుండువిషయములు కావు (గీ. ౨. ౪౭.). "కర్మేంద్రియైః కర్మయోగ మసక్తః స విశిష్యతే"—"ఫలాశ లేక కర్మేంద్రియములను గర్మలను జేయనిమ్ము"—(గీ. ౩. ౭) "త్యక్త్వా కర్మఫలాసంగం" "కర్మఫలమును వదలి"—(గీ. ౪. ౨౦) "సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే" "సర్వభూతములయందును సమబుద్ధి గలిగిన పురుషుఁడు గర్మలఁ జేసినను నవి యతనిని బాధింపవు"—(గీ. ౫. ౭) "సర్వకర్మఫలత్యాగం కురు," "సర్వ కర్మఫలములను వదలుము"—"కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతే" "తప్పక చేయవలసిన పనులలంపునఁ జేయఁబడు కర్మలు సాత్త్వికములు"—(గీ. ౧౮. ౯), "చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య"—"సర్వకర్మలను నాకర్పించి నడువుము"—(గీ. ౧౮. ౫౭) అనునవి మొదలుగాఁగల గీతలలోని యనేక స్థలములయందున్న యుపదేశముల కిదియె బీజము. జ్ఞాని సర్వవ్యావహారికకర్మలను జేయవలయునా! లేదా! యను ప్రశ్న స్వతంత్రమైనది. గీతాశాస్త్ర మావిషయములో నేమి సిద్ధాంతముఁ జేయుచున్నదియు ముందు ప్రకరణమున విచారించెదము. జ్ఞానముచే సర్వకర్మలును భస్మమగుటయన నర్థమేమి యనువిషయము మాత్రము ప్రస్తుతము విచారణీయము. మఱియుఁ బూర్వోక్తములగు వచనముల వలన నీవిషయములో గీతాభిప్రాయ మేమియై యున్నదియు వ్యక్తమగును. వ్యవహారమందును నిన్యాయమునే మనమంతటను బ్రవర్తింపఁజేయుచున్నాము. ఉదాహరణము.— అజ్ఞానముచే నొకానొకఁడు రంపవానిని ద్రోసనేని, మన మా పురుషుని దుష్టుఁడని యనము; మఱియు దండనశాస్త్రనియమములోనైతము కేవల మనిచ్ఛచె సంభవించినహత్యలను హింసలలోఁ జేర్పరు. అగ్నిహోత్రముచే నిండ్లు తగులఁబడి పోయినను, వర్షాధిక్యముచే సస్యము కొట్టుకొనిపోయినను, అగ్నికిఁగాని, వర్షమునకుఁగాని, దోష మైనను నేరము నారోపింతురా? కేవల కర్మలవైపునకే దృష్టియుంచితిమేని ప్రతికర్మయందు నేదైన దోషమో యసత్యమో, లేక, చెఱుపో మనుష్యదృష్టికి గాన్పింపక తప్పదు—"సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః" (గీ. ౧౮. ౪౮) కాని గీత వదలిపెట్టుమని చెప్పిన దోష మిది కాకేరదు. మనుజునియొక్క యేకర్మనైనను శుద్ధమని కాని యశుద్ధమని కాని

చెప్పుచున్నాము; కాని యాశుభములు కర్మయందు లేవు. అవి కర్మ నాచరించు పురుషుని బుద్ధి నవలంబించి యున్నవని లెస్సగ గమనించి, కర్మలయందలి చెడు పును తీసివైచుట యన, కర్తయొక్క బుద్ధిని, లేక, మనస్సును, శుద్ధముగ నుంచుటయే యని గీతయందు సిద్ధాంతీకరింపఁబడినది (గీ. ౨. ౪౯–౫౧); మఱియు నుపని త్తులలోను—

> "మన ఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోః,
> బన్ధాయ విషయాసఙ్గి మోక్షే నిర్విషయం స్మృతమ్."
>
> (మైత్ర్యు. ౬. ౩౪; అమృతబిందు. ౨)

"మనుష్యులను (కర్మయొక్క) బంధము గాని, మోక్షము గాని సంభవించుటకు మనస్సునకే (ఏవ) కారణముగ నున్నది. మనస్సు విషయాసక్తమై యుండిన బంధమగును. మనస్సు నిర్విషయమైన నిష్కామము, లేక, నిస్సంగము అయిన మోక్షము లభించును."—అని కర్తయగు మనుష్యుని యొక్క బుద్ధి ప్రాధాన్యమీయఁబడినది. బ్రహ్మాత్మైక్యజ్ఞానము ప్రాప్తమైనట్టి బుద్ధికీ సామ్యావస్థ నేవిధముగఁ గలుగఁ జేయవలయునో గీతయందుఁ బ్రధానముగఁ జెప్ప బడినది. మఱియు నీయాసామ్యబుద్ధిచే కర్మలు చేయుచున్నను పూర్ణముగ కర్మక్షయమగును. నిరగ్ని యగుటచేఁ గాని (అనఁగా సన్న్యసించి యగ్నిహోత్రా కర్మలను వదలుటచేఁ గాని) లేక, క్రియాశూన్యుఁడుగ నుండుటచేఁ గాని (అనఁగ ఏకర్మలను చేయక యూరక స్వస్థముగఁ గూర్చుండుటచేఁ గాని) కర్మ క్షయము గాలేదు. (గీ. ౬. ౧) మనుష్యుఁడు నిచ్ఛ యున్నను, లేకున్నను ప్రకృతి యొక్క ఘటియంత్రము సదా నడచుచుండుటచే, దానితో పాటు మన వాఁడు సైతము తిరుగక తప్పదు. (గీ. ౩.౩౩; ౧౮.౬౦); ... యుజ్ఞాన స్థితియందు బ్రహ్మనిష్ఠయొక్క పారతంత్ర్యముతో గూడి నాట్యము చేయునట్లు నాచరింప యింద్రియనిగ్రహముచే బుద్ధి స్థిరముగను, శుద్ధముగను చేసి స్వకీయ వ్యవహా రములఁ శాస్త్రమునకుఁ ఏలను కర్తవ్యము లని, యనాసక్తబుద్ధితోడను శాంతముతోడను, కేవలము నర్పణమగు కర్తవ్యలని యను, స్థితప్రజ్ఞ లనియు బ్రహ్మపదమును ప్రాపించినపురుషు లనియు గీత చెప్పుచున్నది. (గీ. ౩.౭; ౪.౨౧; ౫.౭–౯; ౧౮.౧౧) జ్ఞాని యొకఁడే వ్యావహారిక కర్మను త్యజించి, సన్న్యాసి యును పుచ్చుకొని, వనములోని కేఁగి కూర్చుండి యుండవచ్చును; గాని, యీతరు వ్యావహారికకర్మలను వదలుటచే నాకర్మలు క్షయించినవని యున్నట భ్రమ

ఆతఁడు కర్మ చేసినను, చేయక పోయినను కర్మలపైఁ గలిగినట్టియు మనసియొక్క బుద్ధి సామ్యావస్థ నొందుటయే యగుననియు, కర్మ వదలుటచేఁ గాని, వదలి పెట్టక పోవుటచేఁగాని, కాదనియు నిశ్చయము బాగుగ గ్రహింపవలెను. అగ్నిచే చేర్చిన సంధనములు దగ్ధము లగునో అటులనే జ్ఞానముచేఁ గర్మలు దగ్ధములగు ననుదృష్టాంతముకంటె, తామరాకుపైఁ బడినను నీరు ఆయాకున కంట నటులే జ్ఞానికి (అనఁగా: బ్రహ్మార్పణముఁ జేసి, లేక, ఫలాసక్తిని వదలి కర్మలను చేయువానికి) కర్మయొక్క లేపము తగులదని చాలనుపనిషత్తులయందును, గీతయం దునున్న దృష్టాంతము కర్మయొక్క సత్యస్వరూపమును నిరూపించుటకు మిక్కిలి సమర్థముగ నున్నది. (ఛాం. ౪. ౧౪. ౩; గీ. ౫. ౧౦) కర్మలు నైసర్గికముగ నెప్పుడును నశింపవు; వాని వదలివేయ నక్కరయును లేదు; కర్మ యనఁగా నామరూపములును, నామరూపము లనఁగా దృశ్యసృష్టియు నైనయెడల విశ్వదృశ్యసృష్టియు నెందుల నష్టమగును? ... సత్యాత్మజ్ఞానానుసారము నందలి నామరూపములు మాఱుట యనుభేదము మాత్రమే యుండును. నామరూపాత్మక కర్మ, లేక, మాయ నిత్యము మాఱునది యగుటచే, ఈ నామరూపములు తనకు ... మార్చఁజేసికొనుటకు శక్యమయి నప్పటికిని నామరూపాత్మక కర్మను, సమూలముగ నశింపఁజేయుట యను పని యెట్లు జ్ఞానికైన నశక్యము. ఆపని పరమేశ్వరునికే యది శక్యమగు. (వే. సూ. ౪. ౪. ౧౭) కాని మొట్టమొదట నున్న యీ జడకర్మములను కర్మలయందు చేసినదియు, తనమనస్సునందిచ్ఛారూపముగా నుండు కర్మము కొనసాగించినదియు, మంచిచెడుగుల బీజములను మాత్రము నశింపఁజేయుట మనుజునకు శక్యమగును. ఆతఁడు దహింపఁ జేయవలసినది యిమంచి చెడుగుల బీజములనే. సర్వభూతములయందును సమత్వ బుద్ధి నొంది, సర్వవ్యాపారములయందు నున్న యీ మమత్వబీజము యెవరిచేఁ దగులఁ బెట్టఁబడినదో వారే నిష్కాములును, కృతకృత్యులును, ముక్తులు నగుటచే సర్వ వ్యాపారములు చేయుచున్నను వారికర్మము జ్ఞానాగ్నిచే దగ్ధమగునని చెప్పుచు న్నారు. (గీ. ౪. ౧౯; ౧౮. ౫౬) కర్మలటుల దగ్ధములగుట యనునది, మనోనిర్వికారయుక్తమును, బ్రహ్మాత్మైక్యముయొక్క యనుభవమును మాత్రమే యవలంబించి యుండును. అగ్ని యెప్పుడున్నప్పటికిని, తనదాహకశక్తిని వదలనట్లు బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలిగినతోడనే, వానియొక్క కర్మక్షయరూపమగు పరిణామము సంభవించును. కాలవిలంబన ముండదు. జ్ఞానము కలిగె నేని తత్క్షణమున నే కర్మ

క్షయ మగును. కాని యితరములగు నన్ని కాలములకంటెను మరణకాల మీవిష
యమునకు శ్రేష్ఠమయినదని చెప్పుదురు. కారణ మేమి యన: మరణ మనునది యా
యుర్దాయమునం గడపటికాలము; దానికంటె పూర్వమున నేకాలమునందైనను
బ్రహ్మజ్ఞానము కలుగుటచే నారబ్ధసంచితములు నశించినను, ప్రారబ్ధము నశింపదు
కావున నీబ్రహ్మజ్ఞానము కడవఱకు నొకరీతిని స్థిరముగ నుండకపోయె నేని మరణము
వచ్చులోపల ప్రారబ్ధకర్మానుసారముగ సంభవించు మంచివియు చెడ్డవియు నగ
కర్మలన్నియు సకామములగుటచే, వానిఫలము భోగించుటకుం దిరిగి జన్మింపక
తప్పదు. పూర్ణముగ జీవన్ముక్తుండయినవానికి నీస్థితి యెప్పుడు నుండుదను విషయమున
సందియ మేమియును లేదు; కాని యీవిషయమును శాస్త్రదృష్టిచే విచారింపవల
వచ్చినప్పుడు మరణమునకుం బూర్వమునం బుట్టినబ్రహ్మజ్ఞాన మొకానొకప్పుడు
మరణమువఱకు నుండకపోయిన నేవిగాం గలుగునను విషయమును నవశ్యము విచా
రింపవలసివచ్చును. కావున మరణమునకుం బూర్వమున నన్ని కాలములకంటె
మరణకాలమే మిక్కిలి శ్రేష్ఠమైనదని శాస్త్రకారులయభిప్రాయము. మఱియు
నప్పుడు (అనఁగా: మరణకాలమునందు) పూర్ణముగ బ్రహ్మాత్మైక్యజ్ఞానానుభవ మవ
శ్యము సంభవింపవలయును. లేనిచో మోక్షము సంభవింపదు. అని నిశ్చయించిరి
ఈయభిప్రాయముచేతనే "అంతకాలమున దనన్యభావమున నన్ను స్మరించుటచే
మనుజుండు ముక్తుం డగును." అని యుపనిషత్తులయాధారమున గీతయందుం జెప్ప
బడినది (గీ. ౮. ౫). ఈసిద్ధాంతానుసారముగ జన్మమంతయును దురాచారమునందే
గడిపినవాండు నైతము మరణసమయమునం బరమేశ్వరుని స్మరించెనేని ముక్తుం డగు
నని వచింప నలసివచ్చును. మఱియు ననేకులు దీనిని యుక్తమనియును సమ్మతింపరు
కాని కొంచెము విచారించితి మేని దీనియందేమియుం దప్పు లేదని తోంచుచున్నది
జన్మమంతయును దురాచారమునందు గడపినవానికి కేవలము మరణకాలమునందే
సుబుద్ధియు, బ్రహ్మజ్ఞానమును బుట్టుటకు వీలు లేదు. ఇతరవిషయములయందు వలెనే
బ్రహ్మనిష్ఠను సంపాదించుటయందును మనస్సునకు నభ్యాసము ముందుగా నుండవలయును
మఱియు నీజన్మమునం దొకపర్యాయమైన బ్రహ్మాత్మైక్యానుభవము గలుగనివాని
కిఁ గేవలము మరణకాలమునందే యది యొక్కసారిగ ప్రాప్త మగుట మిక్కిలి దుర్ఘ
టము. వేయేల! శక్యము కాదు. కావున ప్రతిమనుజుని చేతను, మనస్సును నిర్విషయ
ముగం జేసికొను నభ్యాసము, నిత్యము నాచరణలో నుంపఁబడె నేని, యంతకా
లమునందును నాస్థితి స్థిరముగ నుండుటకు నాటంకముండదు. కాన, మనుజుండు

తుదకు ముక్తుఁ డగుననియు గీతలు మఱియొకగొప్పవిషయమును జెప్పుచున్నవి. (గీ. ౭. ౬. ౭; మఱియు ౨. ౭౨. చూడు) అయినను పూర్వసంస్కారములు మొదలగుకారణముల మూలమున నెవనికైనను కేవలమరణసమయమునందు హఠాత్తుగా జ్ఞానము సంప్రాప్తము కావచ్చునని శాస్త్రమునందలిసారాంశము. ఇట్టి యుదాహరణము లక్షకొకటి గాని, కోటికొకటి గాని యుండవచ్చును; కాని యది యెంత దుర్లభము. దుర్ఘటమునువిచారము దూరమునసుంచి, యిట్టిస్థితి ప్రాప్తమగునేని, పిదప నేమి యగునని ప్రస్తుతము మనము విచారణచేయవలసియున్నది. మరణసమయమందైన నిట్టి జ్ఞాన ముత్పన్నమగుటచేఁ బురుషునియనారబ్ధకార్యమగు సంచితము క్షయ మగును; మఱియు నారబ్ధకార్యసంచిత మీజన్మ యందలి భోగము మరణకాలమునందు సమాప్తమగును. కావున నతని కే కర్మయును భోగింపవలసినయవసరము లేదు. సర్వకర్మలనుండి (అనఁగా: సంసారచక్రమునుండి) వాఁడు ముక్తుఁడగునని చెప్పనక్కఱ లేదు. ఈసిద్ధాంతమే "అపి చేత్ సుదురాచారో భజతే మా మనన్యభాక్"—"మిక్కిలిదురాచారుఁడైనను మనుజుఁ డనన్యభావముచేఁ బరమేశ్వరుని సేవించెనేని ముక్తుఁ డగును—(గీ. ౯. ౩౦) అని గీతయందుఁ జెప్పఁబడినది; మఱియు జగత్తునందున్నయితరధర్మములలో సైత మావిషయ మంగీకరింపఁబడినది. అనన్యభావమనఁగాఁ బరమేశ్వరునియందుఁ జిత్తవృత్తి పూర్ణముగ లయమును జెందుట యని యిచ్చట వివక్షిత మగునర్థము. చిత్తవృత్తిని మఱియొకచోట నుంచి నోటితో "రామరామ" యని జపించుట కాదని మాత్రమే యిచ్చట బాగుగ గమనింపవలసినవిషయము. అనారబ్ధములగుసంచితముల నన్నిటి నొకపర్యాయమే క్షయింపఁ జేయునట్టిమహత్త్వము గలది పరమేశ్వరజ్ఞానమని సారాంశము. ఈయవస్థ యెప్పుడు ప్రాప్తమైనను నిత్యమే కాని యీప్రాప్తిలో సైతము పూర్వమునందుఁ బ్రాప్తమైనది స్థిరముగ నుండుట గాని, పూర్వమున ప్రాప్తము గాని కాకపోయినను తుద కంతకాలమున నైనను బ్రాప్తమగుట గాని, యత్యంతావశ్యకము. అట్లు లేనియెడల మరణసమయమునందే వాసన మిగిలి యుండినను, దానివలననే తిరిగి జన్మించుట తప్పదనియు, పునర్జన్మ తప్పనియెడల మోక్ష మంతరించు ననియు మనశాస్త్రకారులచే సిద్ధాంతీకరింపఁబడినది.

'కర్మబంధ మన నేమి? కర్మక్షయ మని దేనినిఁ బేర్కొనుచున్నారు? మఱియు నది దేనిచే నొప్పఁ దగును?' అనువిషయములు చెప్పఁబడినవి. ఇప్పుడు కర్మక్షయ మయినవారికిని, కర్మబంధము వదలనివారికిని మరణానంతరమునందు

వైదికధర్మానుసారముగ నెట్టిగతి ప్రాప్తమగునో ప్రసంగానుసారముగ నిచ్చో కొంత విచారించి ప్రకరణమును సమాప్తిఁ జేయుదము. ఈవిషయమున నైతముపనిషత్తులయందుఁ బలుమాఱు చర్చలు సేయఁబడినవి. (ఛాం. ౪. ౧౫; ౫. ౧౦; బృ. ౬. ౨. ౨. ౧౬; కౌ. ౧. ౨-౩) వానియొక్క యేకవాక్యత వేదాంతసూత్రములయందలి నాలుగవయధ్యాయముయొక్క మూఁడవపాదమునందుఁ జేయఁబడినది. కాని యీచర్చనంతను నిచ్చోఁ జెప్పనక్కఱ లేదు. భగవద్గీతలలోఁ జెప్పఁబడిన రెండుమార్గముల (గీ. ౮. ౨౩-౨౭) విషయమును మాత్రమే ప్రస్తుతము మనము విచారించెదము. వైదికధర్మములలోఁ గర్మకాండమనియు, జ్ఞానకాండమనియు రెండు ప్రసిద్ధములగు భేదములు గలవు. వీనిలోఁ గర్మకాండమందు సూర్యాగ్నీంద్రవరుణాదులగు వైదికదేవతలను యజ్ఞములచేఁ బూజించి, వారిప్రసాదముచే నిహలోకమునందుఁ బుత్రపౌత్రాది సంతతిని, గవాశ్వాదికమును, లేక, ధనధాన్యాదిసంపత్తిని నొంది మరణానంతరమునందు సద్గతి గలుగఁజేసికొనవలయునది ముఖ్యముగ నుపదేశింపఁబడినది. ప్రస్తుతకాలమున నయ్యజ్ఞయాగాదిశ్రౌతకర్మములు లుప్తప్రాయములగుటచేఁ బైని చెప్పఁబడిన యుద్దేశము సిద్ధించుటకొఱకు దేవునియందు భక్తియును, దానకర్మములు మొదలగు శాస్త్రోక్తపుణ్యకర్మలను లోకులు సలుపుచున్నారు; కాని పూర్వకాలమునందు జనులు కేవలము స్వార్థమునకే కాక, సమాజముయొక్క కల్యాణముకొఱకును యజ్ఞములచేత దేవతల నారాధించుచుండిరని ఋగ్వేదమునుబట్టి స్పష్టముగఁ దెలియుచున్నది. కావున మేము యన: పైనఁ జెప్పినకార్యము సిద్ధిమై, యేదేవతలయొక్క సాహాయ్యము సంపాదింపవలయునో వారియొక్క (అనఁగా: ఇంద్రాదిదేవతలయొక్క) స్తుతితో ఋగ్వేదసూక్తము లన్నియు నిండియున్నవి. వానియం దచ్చటచ్చటను "ఓ దేవా! నాకు సంతతిని నిమ్ము" "మాకు నూఱేండ్ల యాయుర్దాయము నిమ్ము". "మమ్మును, మా సంతతిని, మా వీరులను, మా పశ్వాదులను హింసఁ జేయకుము." అని ప్రార్థింపఁబడినది.* ఈయజ్ఞయాగాదులు వేదత్రయమునను విహితములగుటచే నీమార్గమునకు 'త్రయీధర్మ' మని ప్రాచీననామము. ఈయజ్ఞ

* ఇట్టిమంత్రము లనేకములున్నవి. వాని నన్నిటినిఁ జెప్పక "మా నస్తోకే తనయే మా న ఆయౌ మా నో గోషు మా నో అశ్వేషు రీరిషః, వీరాన్మా నో రుద్ర భామితో వధీర్హవిష్మంతః సదమిత్త్వా హవామహే" (ఋ. ౧. ౧౧౪. ౮) అను [illegible] మంత్ర మొక్కటి చెప్పినను జాలును.

మెటులఁ జేయవలసినదియు బ్రాహ్మణగ్రంథములందు విస్తృతముగ వర్ణింపఁబడి నది. కాని వేర్వేఱగు బ్రాహ్మణములలో యజ్ఞములయొక్క విధుల వేర్వేఱగు ప్రకారముగఁ జెప్పుటచే వానిలో గ్రాహ్యము లేవి? యను సందేహము వెలువడుటచే, జైమిని యీపరస్పరవిరుద్ధములగు వాక్యములకు నేకవాక్యతను జేయుటకై యర్థనిర్ణాయక మగునియమములను సంగ్రహముగఁ జెప్పెను. జైమినియొక్క యీనియమములనే 'మీమాంసాసూత్రము'లని కాని, లేక, 'పూర్వమీమాంస' యని కాని వాడుదురు. ఆకారణముననే ప్రాచీనమగుకర్మకాండకు పిదప మీమాంసకమార్గ మని పేరు వచ్చినది. అదే యిప్పటికిని రూఢ మగుటచే, నేను ఈగ్రంథమునం దనేకపర్యాయము లాశబ్దమునే యుపయోగించినాను; కాని మీమాంస యనుశబ్దము పిదప ప్రచారములోనికివచ్చినను యజ్ఞయాగాదికము లను ఈకర్మమార్గ మతిచిరకాలమునుండియు ప్రచారములో నున్నదని తెలిసికొనవలయును. గీతలయందు మీమాంస యనుశబ్ద మెచ్చటను లేక పోవుటకును, దానికి బదులుగ 'త్రయీధర్మ' మనియు (గీ. ౯. ౨౦. ౨౧) 'త్రయీవిద్య' యనియు చెప్పఁబడుటకును నిదియే కారణము. యజ్ఞయాగాదిశ్రౌతకర్మప్రతిపాదకములగు బ్రాహ్మణగ్రంథములకు ననంతరకాలమునందలి వైదికగ్రంథములు, ఆరణ్యకములు, ఉపనిషత్తులునై యున్నవి. వీనియందు యజ్ఞయాగాదికర్మలు గౌణము లనియు, బ్రహ్మజ్ఞానమే శ్రేష్ఠ మనియుఁ బ్రతిపాదింపఁబడియుండుటచే వానికి నేకవాక్యతఁ జేయుట యావశ్యకమై యుండెను. ఈకార్యమును బాదరాయణాచార్యులవారు తమవేదాంతసూత్రములయందుఁ జేసిరి. ఈగ్రంథమును బ్రహ్మసూత్రము లనియు, శారీరకసూత్రము లనియు, నుత్తరమీమాంసయనియు వక్కాణించెదరు. ఈరీతిగ పూర్వము, ఉత్తరము అను మీమాంసలను క్రమముగఁ గర్మకాండకును, జ్ఞానకాండకును ప్రధానగ్రంథములై యున్నవి. వాస్తవముగఁ జూచితిమేని యీరెండుగ్రంథములును, ముఖ్యముగ మీమాంసాసంబంధములైనవియే (అనఁగా: వైదికవచనముల యర్థమును జర్చించునవియే) అయినను కర్మకాండప్రతిపాదకులను 'మీమాంసకు'లనియు, జ్ఞానకాండప్రతిపాదకులను 'వేదాంతు'లనియును ప్రస్తుతము వాడుకలో నున్నది. కర్మకాండవాదులు (అనఁగా: మీమాంసకులు) శ్రౌతధర్మమునందున్న చాతుర్మాస్యము, జ్యోతిష్టోమము మొదలగుయజ్ఞయాగాదికర్మలే ప్రధానము లని నుడువుచున్నారు. మఱియు వానినిఁ జేయువానికే వేదములయందలి విధులనుబట్టి మోక్షము ప్రాప్తించుననియు,

నెవరును యజ్ఞయాగాదికర్మలను విడిచిపెట్టకూడదనియు, విడిచినవారు శ్రౌతధర్మ
భ్రష్టులని యెఱుంగవలయు ననియు చెప్పుదురు. కారణమేమియన: సృష్టియొక్క
యుత్పత్తితోడనే వైదికయజ్ఞము లుత్పన్నము లైనవనియు, మనుష్యుఁడు యజ్ఞము
లనుచేసి దేవతలను తృప్తి నొందింపవలయుననియు, మఱియు దేవతలు సైతము వర్షము
మొదలుగాఁగల యైహికవిషయములు మనుజాని కావశ్యకములో వానిని పూర్ణ
ముగ నీయవలయుననియుఁ జెప్పెదరు. ఈచక్ర మనాదినుండియు నడచుచున్నది.
ప్రస్తుతమం దీవిచారమున విశేషమహత్త్వ మున్నటుల దోఁపదు. కారణ మేమి
యన: శ్రౌతధర్మములు ప్రచారమం దిప్పుడు లేవు. కాని గీతాకాలస్థితి భిన్నమగు
టచే భగవద్గీతయం దీయజ్ఞచక్రముయొక్క మహత్త్వము బాగుగ నేర్పఱుపఁబడినది.
అయిన నుపనిషత్తులందున్న జ్ఞానముకంటె నప్పుడును నీకర్మలకు మోక్షదృష్టిచే
గౌణత్వము వచ్చినదని గీతలలోనే (౨. ౪౧-౪౬) స్పష్టముగఁ జెప్పఁబడినది.
మఱియు నీగౌణత్వమే యహింసాధర్మముయొక్క ప్రచారముచేఁ బిదప విశేష
ముగ వృద్ధిఁబొందినది. యజ్ఞయాగాదికములు వైదికము లైనను, వానియందున్న
పశుహింస ప్రశస్తము కానేరదు. ధాన్యముచేతనే యజ్ఞమును జేయవలయునని భాగ
వతధర్మములయందు స్పష్టముగఁ బ్రతిపాదింపఁబడినది. (మ. భా. శాం. ౩౩౬. ౧౦
మఱియు ౩౩౭ చూడుఁడు) దానివలనను మఱియు కొన్నియంశములలోఁ బిదప జైనులు
సైత మిట్టిప్రయత్నములు చేసి యుండుటచేతను, శ్రౌతాగ్నిహోత్రమును సర్వదా
పాలించు సాగ్నిహోత్రులు కాశీవంటిపుణ్యక్షేత్రములలో సైతము కొందఱే
కన్పట్టుచున్నారు. ఈహేతువుచే జ్యోతిష్టోమాదిపశుయజ్ఞము లేడెనిమిదిసంవత్స
రముల కొకసారి జరుగుచుండువటుల వినఁబడుచున్నది. కావున శ్రౌతమార్గము
నకుఁ బ్రస్తుత మీస్థితి ప్రాప్తించినది. అయినను శ్రౌతధర్మము సర్వవైదికధర్మము
లకు మూలమగుటచే దానివిషయమై యాదరబుద్ధి నేఁటికిని స్థిరముగ నున్నది. జైమి
నీయసూత్రము అర్థనిర్ణాయకశాస్త్ర మగుటచేఁ బ్రమాణముగ నున్నది; కాని
శ్రౌతయజ్ఞాదిధర్మము లీరీతిగ వెనుకఁబడినను మన్వాదిస్మృతులందు వర్ణింపఁబడిన
యితరయజ్ఞము (అనఁగా: పంచమహాయజ్ఞములు) లిప్పటికిని ప్రచారమునందు
న్నవి. వానికిని పూర్వోక్తమగు శ్రౌతయజ్ఞయాగచక్రముల న్యాయమే ప్రవ
ర్తించును. ఉదాహరణము—మన్వాదిస్మృతికారులు, వేదాధ్యయనమును బ్రహ్మ
యజ్ఞ మనియుఁ, దర్పణమును పితృయజ్ఞమనియు, హోమమును దేవయజ్ఞమనియు,
బలిని భూతయజ్ఞ మనియు, నతిథిసంతర్పణమును మనుష్యయజ్ఞ మనియు, అహం

సాత్త్వికములును నిత్యములు నగునైదుగృహయజ్ఞములను జెప్పిరి. ఈయయిదుయజ్ఞములచేతను యథాసంఖ్యముగ, ఋషి, పితృ, దే., భూత, మనుష్యులనువారిని మొదటఁ దృప్తిఁ బొందించినపిదప నే గృహస్థునకు దా నన్నము దినవలయునని గార్హస్థ్యధర్మము విధింపఁబడినది. (మను. 3. ౬౫. ౧౨౩) ఈయజ్ఞమును జేయఁగా మిగిలినయున్నమును 'విఘస'మని చెప్పుదురు (మను. 3. ౨౮౫)ఇట్టి యమృతమును విఘసము నై యున్నమే గృహస్థులకు విహితమును శ్రేయస్కరమునై యున్నది మఱియు నిట్టినఁ జేయక యొరులకై నను కేవలము తనయుదరంభరణార్థమై యన్నమును వండుకొను వాఁడు పాపమునే భుజించును (అనఁగా. పాపమును) భక్షించుచున్నాఁడు. అతని 'యఘాశీ' అనవలయు నని మనుస్మృతియందే కాక ఋగ్వేదమునందును గీతయందును జెప్పఁబడినది (ఋ. ౧౦. ౧౧౭. ౬; మను, 3. ౧౧౮; గీ. 3 ౧౩) ఈస్మార్తపంచమహాయజ్ఞములే కాక, దానము, సత్యము, దయ, అహింస మొదలగు సర్వభూతహితప్రదములగు ధర్మములును, ఉపనిషత్తులయందును స్మృతులయందును గృహస్థులకు విహితములుగ విధింపఁబడినవి (తై. ౧. ౧౧). మఱియు దానియందే కుటుంబమును వృద్ధిపఱచి వంశమును స్థిరముగ నుంచుము. "ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః" అని స్పష్టముగఁ జెప్పఁబడినది. ఈకర్మలన్నియు నొకవిధమగు యజ్ఞములే యని చెప్పఁబడినవి. మఱియు బ్రాహ్మణుఁడు పుట్టుకతోడనే తిరిగి త్రివిధములగు ఋణముల (అనఁగా: అప్పుల) నుంచుకొని వచ్చుచున్నాఁడు. వానిలో మొదటిది ఋషులఋణము, రెండవది దేవతలఋణము, మూఁడవది పితరులఋణము. వీనిలో ఋషిఋణము వేదాభ్యాసముచేతను, దేవతలఋణము యజ్ఞముచేతను, పితరులఋణముఁ బుత్రోత్పత్తిచేతను దీర్చవలయును. లేనియెడల వానికి గతి లేదు. వానిని జేయుటకుఁ గారణము తైత్తిరీయసంహితలోఁ జెప్పఁబడినది * (తై. సం. ౬. 3; ౧౦. ౫) జరత్కారుఁడనువాఁడు వివాహమునకు ముందే యుగ్రతపంబు సేయ నారంభించినపుడు సంతానము లేమిచే నతనియొక్క పితరులను జేరు గలిపితిని లోకసంబున వ్రేలాడుచుండి యుతనికి కంటఁబడిరనియు, వారియాజ్ఞానుసారముగ మున్నా ఋషివివాహ మాడె ననియు భారతమునం దాదిపర్వమునం దొకకథ కలదు.

---

* "జాయమానో వై బ్రాహ్మణస్త్రిభి ర్ఋణవా జాయతే బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్య ఏష వా అనృణో యః పుత్రీ యజ్వా బ్రహ్మచారివాసీతి" అని తైత్తిరీయసంహితలోనివాక్యము.

(మ. భా. అ. ౧౩) ఈసర్వకర్మలను గాని, లేక, యజ్ఞములను గాని, కేవలము బ్రాహ్మణులే చేయవలయునని నియమము లేదు; కాని వైదికకర్మములు దక్క ఇతరములగు కర్మలు యథాధికారముగ స్త్రీశూద్రులకు పైతము విహితములగుటచే స్మృతికారులచేఁ జెప్పఁబడిన చాతుర్వర్ణ్యవ్యవస్థానుసారముగఁ జేయఁబడిన సర్వకర్మలును (అనఁగా: క్షత్రియుఁడు యుద్ధము మొదలగునవి)—యజ్ఞములే యగునని యజ్ఞశబ్దమునకు వ్యాపకమగు నర్థ మీప్రకరణమున నంగీకృతముగ నున్నది. ఏది యెవనికి విహితమో యదియె వానికి తపస్సగునని మనుస్మృతిచేఁ (౧౧. ౨౩౬) జెప్పఁబడినది. మహాభారతమునందు—

> "ఆరంభయజ్ఞాః క్షత్రాశ్చ హవిర్యజ్ఞా విశః స్మృతాః,
> పరిచారయజ్ఞాః శూద్రాశ్చ జపయజ్ఞా ద్విజాతయః."
>
> (మ.భా.శాం. ౨౩౭. ౧౨)

"ఆరంభము (ఉద్యోగము), హవిస్సు, సేవయు, జపము ననునివాల్గుయజ్ఞములును, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, బ్రాహ్మణులు ననునివాల్గువర్ణములకు యథాక్రమముగ విధింపఁబడినవి." ఈసృష్టియందలి మనుజులకెల్ల నిట్లు విధింపఁబడినకర్మలు యజ్ఞార్థమై బ్రహ్మదేవునిచే నిర్మింపఁబడినవగుటచే (మ. భా. అను ౪౮.౩; గీ. ౩.౧౦ మఱియు ౪.౩౨ చూడుఁడు) చాతుర్వర్ణ్యాదిసమస్తమైన శ్రౌతస్మార్త కర్మలు నొకవిధమగు యజ్ఞములే యగుచున్నవి. మఱియుఁ బ్రతిమనుజుఁడును తన యధికారమునకుఁ దగినట్టియజ్ఞములను (అనఁగా: శాస్త్రోక్తకర్మలను, లేక, పనులను, లేక, కర్తవ్యవ్యవహారములను) చేయకపోయెనేని సర్వసమాజమునకు నష్టము కలిగి కడపట దనకుఁ బైతము నపాయము సంభవించును. కావున నివ్యాపకార్థమునఁ బట్టి లోకసంగ్రహార్థమై యజ్ఞము లావశ్యకములని గీత చెప్పుచున్నదనిసారాంశము.

దీనిపైన వేదానుసారముగను చాతుర్వర్ణ్యాశ్రమవ్యవస్థానుసారముగను గృహస్థులకు విహితములగు యజ్ఞప్రధానములైన వృత్తులెల్లఁ గర్మమయములే యగుటచే ఐహసాంసారికకర్మలను పైతము ధర్మశాస్త్రము ననుసరించి సాంగోపాంగముగఁ (అనఁగా: విధియుక్తముగను, ధర్మయుక్తముగను ననుసారముగఁ) చేయుచుండెనేని యంతమాత్రము చేతనే మనుష్యుఁడు జననమరణప్రవాహములోనుండి ముక్తుఁడగునా? ముక్తుఁ డగుటకు మేని జ్ఞానమునందు మహత్త్వమేమి యున్నది? యని యొకప్రశ్న పొడమును. బ్రహ్మాత్మైక్యజ్ఞానముఁ బొందక కర్మలయందు విరక్తుఁడయిననే కాని, నామరూపాత్మకమాయయందుండి, లేక, జననమరణప్రవాహమునందుండి

విముక్తుఁడు కాఁడని జ్ఞానకాండమునందు (అనఁగా: ఉపనిషత్తులలో) స్పష్టముగఁ జెప్పఁబడినది. మఱియు శ్రౌతస్మార్తకర్మములం జూచితిమేని, ప్రతిమనుజుని యొక్క సంసారము కర్మప్రధానమే, లేక, వ్యాపకార్థమునందు యజ్ఞమయమైనదే యై యున్నదని కాన్పించుచున్నది. ఇంతియకాక, యజ్ఞార్థముగఁ జేయఁబడినకర్మలు, బంధకములు గావనియు, యజ్ఞములచేతనే స్వర్గప్రాప్తి యగుననియు, వేదములు చెప్పుచున్నవి. స్వర్గమును మోక్షప్రశ్న మటుంచినను ఇంద్రాదిదేవతలు సంతుష్టులైననే కాని వర్షము కురియదు. యజ్ఞములు చేయనివాఁడు దేవతలు సైతము సంతుష్టులు గారనియు బ్రహ్మదేవుఁడే పలికియున్నాఁడు. మఱియు యజ్ఞములు (అనఁగా: కర్మలు) చేయనిచో మనుష్యునకుఁ గల్యాణమైనరీతుల గలుగును?

> "అగ్నౌ ప్రాస్తాహుతి స్సమ్యగాదిత్య ముపతిష్ఠతే,
> ఆదిత్యాజ్జాయతే వృష్టిః వృష్టే రన్నం తతః ప్రజాః."

యజ్ఞములయందగ్నిలో హోమముచేయఁబడిన ద్రవ్యము లగ్నిగుండ సూర్యునిఁ జేరుననియు, సూర్యునివలన వాన కురియుననియు, వానవలన అన్నము గలుగుననియు, అన్నమువలనఁ బ్రజలు బ్రతుకుదురనియు నీహోమక్రియము మనుస్మృతియందును మహాభారతమునందును, ఉపనిషత్తులందును, గీతయందును జెప్పఁబడినది. (మను ౩. ౭౬; మ. భా. శాం. ౨౬౨. ౧౧; మైత్ర్యు. ౬. ౩౭; గీ. ౩.౧౪. చూడు) మఱియు నీయజ్ఞములు గర్మలచేతనే యగును గాన కర్మలు విడిచిన లోక మెట్లుల నడచును? యజ్ఞమయములగు కర్మలను విడిచితిమేని జగత్తను ఘటీయంత్రము నిలిచి పోవుటయే కాక యొకరికి నాహారము సైతము లభింప నేరదు. యజ్ఞయాగాది వైదికములు గాని, లేక, యితరములగు స్మార్తకర్మలు గాని, లేక, వ్యావహారిక యజ్ఞమయములగు కర్మలు గాని, వదలుమని మేము చెప్పము. వేయేల? వదలుమన్న యజ్ఞములను చక్రము మాఁగిపోయి నేని జగత్తునశించునని మీరు చెప్పినవిషయము మాకును సమ్మతమే. కావున కర్మమయయజ్ఞముల నెప్పుడును వదలఁగూడదని మేమును సిద్ధాంతీకరించుచున్నామని భాగవతధర్మములును గీతయు పైప్రశ్నకు నుత్తరమిచ్చుచున్నవి. (మ. భా. శాం. ౩౪౦; గీ. ౩.౧౬) ఐనను జ్ఞానవైరాగ్యములచేఁ గర్మక్షయమైననేకాని మోక్షములేదని జ్ఞానకాండమునందును (అనఁగా: ఉపనిషత్తులయందును సైతము) స్పష్టముగఁ జెప్పఁబడియున్నది. కావున నీరెండు సిద్ధాంతములను జేర్చి సర్వకర్మలను జ్ఞానపూర్వకముగ (అనఁగా: ఫలాశనువదలి నిష్కామబుద్ధితో, లేక, వైరాగ్యచిత్తముతో)ఁ జేయవలయునని మేము చెప్ప

మున్నాము. (గీ. ౩.౧౪.౧౫) స్వర్గములయొక్క కామ్యబుద్ధిని మనస్సున నిడికొని జ్యోతిష్టోమాదియాగములను జేసితివేని, వేదమునందుఁ జెప్పినరీతిన, స్వర్గఫలము నీకు లభించును. అందు సంశయ మేమియును లేదు. కారణమేమియన: వేదవిధి యెప్పుడు నసత్యము కానేరదు; కాని స్వర్గఫలము నిత్యము (స్థిరముగనుండు నది) కాదు.

"ప్రాప్యాంతం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయమ్,
తస్మాల్లోకాత్పునరైత్యస్మై లోకాయ కర్మణే. *

"ఇహలోకమునందుఁ జేయఁబడిన యజ్ఞయాగాదిపుణ్యకర్మలయొక్క ఫలము స్వర్గోపభోగముచే సమాప్తమగును. అనఁగా, యజ్ఞమును జేయుకర్తయగు ప్రాణి స్వర్గలోకమునందుండి యీకర్మలోకమునకు (భూలోకమునకు) మరల రావలసినవాఁడగును, (బృ. ౪. ౪.౬; వే.సూ. ౩. ౧. ౮; మ. భా. వ. ౨౬౦. ౩౯.) అని యుపనిషత్తులయందుఁ గలదు. స్వర్గమునుండి క్రిందికి వచ్చుమార్గము ఛాందోగ్యోపనిషత్తునందు వర్ణింపఁబడినది (ఛా. ౫.౧౦; ౩ ౯). "కామాత్మానస్స్వర్గపరాః" (గీ. ౨. ౪౩) అనియు "త్రైగుణ్యవిషయా వేదాః" (గీ. ౨. ౪౫) అనియు మాత్రముగ నీకర్మలనుద్దేశించియే భగవద్గీతయందును జెప్పఁబడుటయే కాక "గతాగతం కామకామా లభంతే" (గీ. ౯. ౨౧) "వారు స్వర్గమునకు నిహాము నకు సదా రాకపోకలు గలవారై యుండవలయు"ననియు స్పష్టముగఁ జెప్పఁబడినది. ఆత్మీయాతాయాతములను నశింపఁజేయు జ్ఞానప్రాప్తికలిగిననే కాని నిత్యమగు సమాధానము, పూర్ణావస్థ, లేక, మోక్షము లభింపదు. కావున యజ్ఞయాగాదికములనే కాక చాతుర్వర్ణ్యముయొక్క సర్వకర్మలను బ్రహ్మాత్మైక్యజ్ఞానముతోడను నాసక్తి లేకుండను జేయుదువేని కర్మలను స్థిరముగ నాచరించుచున్నను నీవు ముక్తుఁడవే యగుదువు. అని గీతోపదేశమునందలిసారము. (గీ. ౧౮. ౫-౬) దేవతల నుద్దేశించి, నువ్వులను గాని, ధాన్యమును గాని, పశువును గాని "ఇదం అముకదేవతాయై న మమ" యని చెప్పి యగ్నియందు హోమము సేయుటచేతనే యజ్ఞము చేసినట్లు కాదు. ప్రత్యక్షముగ పశువును జంపుటకంటె మనశరీరమందున్న కామక్రోధాదిరూప మగుపశు

* ఈమంత్రమునందలి రెండవచరణమును జదువునప్పుడు 'పునరేతి', మఱియు, 'అస్మై' యని పదవిభాగము చేసి చదువుచుగాని చరణమున నక్షరములు కొరవడ వలెను. వైదికగ్రంథములను జదువునప్పుడిటు లనేకస్థలములలోఁ జేయవలసివచ్చును.

వృత్తిని సామ్యబుద్ధిరూపమైనసంయమాగ్ని హోత్రమునందు హోమము సేయుట యను యజ్ఞము మిక్కుటమగు శ్రేయస్సు నిచ్చును. (గీ. ౪. 33) మఱియు నీ యభిప్రాయముచేతనే "యజ్ఞములలో నేనే జపయజ్ఞమును" (అనఁగా: జప యజ్ఞము శ్రేష్ఠమైనది) అని గీతలయందును, నారాయణీయధర్మములయందును భగవంతుఁడు చెప్పెను. (గీ. ౧౦. ౨౫; మ. భా. శాం. 3. 3౭) మనుస్మృతి యందును "అన్యములు చేసినను, చేయకపోయినను జపముచేతనే బ్రాహ్మణుఁడు సిద్ధినొందుచున్నాఁడు" అని చెప్పఁబడెను (మను. ౨. ౮౭). అగ్నియందు హవి విని వ్రేల్చుచు 'న మమ'—ఇది నాదికాదు—అని నుడివి యా ద్రవ్యమునందుం డిన మమత్వబుద్ధిని విడుచుట యనునదియే యజ్ఞమునందున్న ముఖ్యతత్త్వము. దానాదులకును నిదియే బీజము. యజ్ఞయాగాదులును దానాదులును సమానము లైనచో (అనఁగా: యజ్ఞముయొక్క యోగ్యత గలిగినచో) వేయేల! కర్మలయందుఁ దను కేవిధమగుస్వార్థమును లేకుండ శుద్ధబుద్ధితోఁ జేయునేని యవి యజ్ఞములే యగు నని చెప్పినను నది యతిశయోక్తి కానేరదు. యజ్ఞమను పదమున కీవ్యాఖ్యానము స్వీక రింపఁబడెనేని, మమతాశూన్యమగుబుద్ధిచే సలుపఁబడిన నిఖిలకర్మలును వ్యాప కార్థమును బట్టి గొప్పయజ్ఞములే యగును. మఱియు యజ్ఞార్థమై సలుపఁబడిన కర్మలు బంధకములు కానని, ద్రవ్యమయయజ్ఞమును సంబంధించు మీమాంసకుల న్యాయము ఈనిఖిలనిష్కామకర్మలయందు నుపయోగించును. మఱియు నీకర్మల సలుపునపుడును ఫలాశను విడుటచే స్వర్గమునకు రాకపోకలు సైత మంతరించి తుదకు మోక్షరూపమగు సద్గతి సిద్ధించును. (గీ. ౩. ౯) సంసారము యజ్ఞమయము, లేక, కర్మమయము; అయినను వానిఁ జేయువారు రెండువర్గములగుదురు. ఒకరు శాస్త్రోక్తప్రకారముగ ఫలాశను వదలక కర్మలనుజేయువారు (కర్మఠులు); రెండవ వారు నిష్కామబుద్ధిచేఁ గేవలము కర్తవ్యమనియెంచి యన్నికర్మలను సలుపువారు; (జ్ఞానులు) అనిసారాంశము. వీరిలో మొదటివారికి (కర్మఠులకు) స్వర్గప్రాప్తి వంటి యనిత్యఫలమును, రెండవవారికి(జ్ఞానులకు) మోక్షరూపమగు నిత్యఫలమును లభించును. అని గీతలయందలి సిద్ధాంతము. మోక్షార్థమై కర్మలను విడువుమని గీతలు చెప్పకపోవుటయే కాక త్యాగి (విడుట) శబ్దమునకుఁ గర్మత్యాగమర్థము కాదనియు గీతలయందంతటను దానికి ఫలత్యాగము విశిష్టమగు నర్థమనియుఁ బదునెనిమిదవయధ్యాయములోఁ బ్రారంభమున స్పష్టముగఁ జెప్పఁబడినది.

కర్మఠులకును కర్మయోగులగుజ్ఞానులకును లభించుఫలము లీతీరున భిన్నము లగుటచే దానిని బొందుటకు మరణానంతరమున ప్రతిమనుజుఁడును వేర్వేఱు

మార్గములచే స్వర్గలోకముల కేఁగవలసివచ్చును. ఈమార్గములకే యథాక్రమముగ 'పితృయాణ'మనియు, 'దేవయాన'మనియుఁ బేర్లు.(శాం. ౧౭. ౧౫. ౧౬ చూడు) ఉప నిషత్తులయాధారమున నీరెండుమార్గములును గీతలోఁ బరూపింపఁబడి నెనిమిదియగు నధ్యా యమున చెప్పఁబడినవి. జ్ఞానియగు పురుషుఁడు గాక, మొదటనుండియును జ్ఞానము లేకపోయినను నంత్యకాలమునందైన నది సిద్ధించినవాఁడు గాని (గీ. ౨. ౭౨)— దేహపాతానంతరము చితియందు దహింపఁబడిన పిదప నాయగ్నినుండి జ్యోతి స్సు(జ్వాల) యొక్క-రూపమున, పగలు శుక్లపక్ష ముత్తరాయణమునందలియాఱు మాసములు నను వానిలోఁ బయనించి ప్రయాణమును జేసినయెడ, బ్రహ్మపదమునకుఁ జేరుచున్నాఁడు. ఇప్పటికి చెప్పినవానికి పునరావృత్తి లేదు. గాని వాఁడు మరల మర్త్యలోకమునఁ బుట్టఁడు. కేవలము కర్మయోగుఁడుగ నున్నవాఁడును, జ్ఞాని కాని వాఁడును, అయగ్నియందుండి ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయ నమునందలి యాఱుమాసములు నను వానిలోనుండి ప్రయాణముఁ జేయును,చంద్ర లోకమునఁ జేరి,యచట చేయఁబడిన పుణ్యము యొక్క సర్వోపభోగముల ననుభ వించిన పిదప మరల నీలోకమున జన్మించును—అనునది యీ రెండుమార్గముల యందున్న భేదము. (గీ. ౮-౨౩; ౨౭) 'జ్యోతిః' (జ్వాల) అను దానికి మాఱుగ నుపనిషత్తులలో 'అర్చి' (జ్వాల) అను శబ్దమున్నది. మొదటిదానికి 'అర్చిరాది' మార్గమనియు, రెండవదానికి 'ధూమాది' మార్గమనియు పేరు. ఉత్తరాయణ ము త్తరధ్రువస్థానమునందున్న దేవతలకు పగలు, దక్షిణాయనము వారికి రాత్రి యగు ననుపరిభాషను తెలిసికొందుమేని యీరెండుమార్గములలో నర్చిరాది (జ్యోతి రాది) మార్గము మొదటనుండి దేవయాన మనియు, ధూమాది మార్గము పితృయాణ(దక్షిణాయన)మనియు స్పష్టమగును. జ్ఞానము నగ్నిప్రకాశ మయమును, పరబ్రహ్మమునకు 'జ్యోతిషాం జ్యోతిః' (గీ. ౧౩.౧౭) తేజస్సునకుఁ దేజస్సగుటచే దేహపాతానంతరము జ్ఞానియొక్క-మార్గము ప్రకాశమయముగ నుండుటయే యుక్తమగుటచే గీతయందు నీరెండు మార్గములను 'శుక్ల' మనియు 'కృష్ణ' మనియు పేర్లు పెట్టఁబడినవి. కాన వానిబ్రమమునకు ప్రకాశమయమనియు, నంధకారమయమనియు నర్థము. గీతయందు ఉత్తరాయణమునకుఁ బైఁ దర్వాత నున్న మెట్లు చెప్పఁబడలేదు; కాని యాస్కుఁడు నిరుక్తమునందు ఉదగయనము తర్వాత దేవలోకమును, సూర్యుఁడును, వైద్యుతపురుషుఁడును, మానసపురుషుఁడును, వర్ణింపఁబడిరి. (నిరుక్త. ౧౪.౯.) ఉపనిషత్తులలోఁ జెప్పఁబడిన దేవయానమున కేక

వాక్యములచే జేసి వేదాంతసూత్రములయందు నుత్తరాయణము తర్వాత సంవత్సరమును, వాయులోకమును, సూర్యుఁడును, చంద్రుఁడును, విద్యుత్తును, వరుణలోకమును, ఇంద్రలోకమును, ప్రజాపతిలోకమును తుదకు బ్రహ్మలోకము నని వరుస చెప్పఁబడినది. (బృ. ౫.౧౦; ఛాం. ౫. ౧౫; కౌషీ. ౧.౩ వే. సూ. ౪. ౩. ౧-౬)—

దేవయానము, పితృయానము ననుచి రెండుమార్గములయందు నున్నట్లు గీతయందు చెప్పఁబడినవి; కాని వేదాంతసూత్రములలో, దినము, శుక్లపక్షము, ఉత్తరాయణము మొదలగునవి సామాన్యముగఁ గాలవాచకములుగఁ జే, దేవయాన పితృయానము లను రెండుమార్గములను గాలముతో సంబంధ మెప్పుడైన నుండెనా ! లేదా ! యను ప్రశ్న కలుగును. దినము, రాత్రి, శుక్లపక్షము ననుశబ్దములు కాలపర్యాయము లైనను, అగ్ని, జ్వాల, వాయులోకము, విద్యుత్తు మొదలగునవి కాలవాచకములు గావు. మఱియు జ్ఞాని పగటియందుఁగాని, లేక, రాత్రియందుఁ గాని మరణము నొందుటచే నతనికి వేర్వేఱుగతులు ప్రాప్తములగునని యంగీకరింతుమేని జ్ఞానముయొక్క మహిమము మహాత్మ్యము తగ్గును. కావున వేదాంతసూత్రముల యందున్న అగ్ని, దినము, ఉత్తరాయణము మొదలగు శబ్దములన్నియుఁ గాల వాచకములని యనఁదగును. ఆశబ్దములు తత్తదభిమానిదేవతావాచకములని చెప్ప వలయును. కాన, సాధకునిజ్ఞానమును, గ్రహించునట్టి పురుషులయాత్మ వేర్వేఱు మార్గములచే బ్రహ్మలోకమునకును, చంద్రలోకమునకును బోవునని సిద్ధాంతము చేయఁబడినది. (వే. సూ. ౪.౨.౧౮-౨౧; ౪.౩.౪). కాని భగవద్గీత కీమతము సమ్మతమగునా ! కాదా ! యని శంక కలుగవచ్చును. కారణమేమియన: ఉత్తరాయణముతోఁ దర్వాతనున్న కాలభిన్నమగుమార్గము గీతయందుఁ జెప్పఁబడక పోవుటయే కాక, యీమార్గమును చెప్పుటకుఁ ముందు పూర్వమునందు, "ఏకాలమున మరణించిన కర్మయోగి వెనుకకు వచ్చునో ! యేకాలమున మరణించినవాఁడో యాకాలమును నీకుఁ జెప్పెదను" (గీ. ౮.౨౩) అని చెప్పి, భగవంతునిచే కాలము స్పష్టముగఁ జెప్పఁబడినది; మఱియు మహాభారతమునందు భీష్ముఁడు శరపంజరమునందు శయనించినప్పుడు శరీరమును వదలివేయుటకొఱకు నుత్తరాయణమునకై వేచియుండెనని చెప్పఁబడినది. (భీష్మ. ౧౨౦; అను. ౧౬౭) దీనివలన, దినము, శుక్లపక్షము, లేక, ఉత్తరాయణమును ఏకాలములో మరణించుటకు నెప్పుడైనను ప్రశస్తము లైనవని చెప్పినట్లుగ స్పష్టమగుచున్నది. ఋగ్వేదమునందును దేవయానము పితృయానము

వను రెండుమార్గములు చెప్పఁబడినవి. (ఋ. ౧౦.౮౮.౧౫ మఱియు బృ. ౬. ౨.౧౫) అక్కడను కాలమును వర్ణమే వివక్షితము. దీనివలనను మఱియు ననేకము లగు నితర ప్రమాణములవలనను నుత్తరగోళార్ధమునందున్న యేప్రదేశమునందు సూర్యుఁడు క్షితిజముపై నాఱుమాసము లెప్పుడును గానఁబడుచున్నాఁడో, యాస్థలమందు (అనఁగా: ఉత్తరధ్రువసమీపమునందు, లేక, మేరుస్థానమునందు) వైదిక ఋషు లుండునప్పుడు ఆఱుమాసములయొక్క యుత్తరాయణరూపమగు ప్రకాశకాలము మరణించువారికి ప్రశస్తమనియును వారుకి మొదట తెలుపడియుండునని నేను చెప్పియుంటిని. దానియొక్క సవిస్తరమగు వివేచనను మఱియొక గ్రంథములోఁ జేసినాను. కాని కారణమేమి యైన నది చిరకాలమునుండి యనుష్ఠానములో నున్న దనువిషయమున సంశయములేదు. ఈయనుష్ఠానమే దేవయానపితృయాణము లనురెండుమార్గములయందు స్పష్టముగ లేకపోయినను పర్యాయశబ్దములయం దంతర్భూతమయి యున్నది. వేయేల? ఈరెండుమార్గములను మాల మీప్రాచీనానుభవమే యని నేఁదలఁచెద. ఏలన: అట్లుకానివాఁడు, భగవద్గీతయందు దేవయానపితృయాణముల నుద్దేశించి యొకప్పుడు 'కాల'మనియు (గీ. ౮.౨౩) నొకప్పుడు 'గతి' లేక, 'సృతి' అనఁగా: మార్గము (గీ. ౮.౨౬ మఱియు ౨౭) యనియు వేర్వేఱర్థములు కలిగినశబ్దములు ప్రయోగింపఁబడుటకు కారణము కుదురదు. వేదాంతసూత్రము శాంకరభాష్యములోని దేవయాన పితృయాణశబ్దములకు కాలమని యర్థము స్పష్టపిద్ధమై యున్నది. అది కర్మయోగమునకే సంబంధించును. మఱియు నిజమగు బ్రహ్మజ్ఞాని, యుపనిషత్తులందుఁ జెప్పఁబడిన శ్రౌతమార్గమున (అనఁగా: దేవతాప్రయుక్తప్రకాశమయమగు మార్గముచే) బ్రహ్మలోకమునకేఁగుచున్నాఁడని భేదముకల్పించి, కాలరూపమును, దేవతారూపము నగు నర్థములకు వ్యవస్థచేయఁబడినది. (వే. సూ. శాం. భా. ౪. ౨. ౧౮–౨౧) కాని మూలసూత్రములఁ జూచితిమేని కాలార్థమును గ్రహించినట్లు గన్పట్టదు. ఉత్తరాయణాదిశబ్దములచే దేవతలను గల్పించి దేవయానమును బాదరాయణాచార్యులు నిశ్చయించిన దేవతారూపార్థమే వారిమతములో నంతట వర్తిస్తమై యున్నట్లు కాన్పించుచున్నది. మఱియు గీతలయందున్నమార్గ ముపనిషత్తులయందున్న యీదేవయానగతి వదలి స్వతంత్రముగ నుండునని చెప్పుట యుక్తముకాదు. కాని యిచ్చో నింతదూరము విచారింప నవసరములేదు. కారణమేమన: దేవయానపితృయాణములం దున్న దివసము, రాత్రి, యుత్తరాయణము మొదలగుశబ్దము లెతిహాసికదృష్టిచే మూ

లారంభమునందు కాలవాచకములగునా? కావా? యనువిషయములో మతభేద ముండినను నీకాలరూపార్థము విస్మట వదలిపోవుటచేఁ గాలము నపేక్షింపక మనుష్యుఁడెప్పుడు మృతిఁజెందినను జ్ఞాని తనకర్మానుసారముగఁ బ్రకాశమయమగు మార్గముచేతను, కేవలకర్మిఁ డంధకారమయమగు మార్గముచేతను బరలోకమునకుఁ బ్రయాణముఁ జేయును ననునదియే, దేవయాన, పితృయాణము లను రెండుపదములకు నర్థమనుచరమసిద్ధాంతము రూఢమగు విషయమనునది నిర్వివాదముగనే యున్నది; కాని దినము, ఉత్తరాయణము మొదలగుశబ్దములకు బాదరాయణాచార్యులవారు చెప్పినటుల దేవతలని యర్థము చెప్పుకొనినను, లేక, లక్షణచేఁ బ్రకాశమయమగు మార్గమున ముందుముందున్న మెట్టనియర్థముఁ జెప్పుకొనినను, దేవయాన పితృయాణము లను శబ్దములకు 'మార్గ' మనునది రూఢ్యర్థమగుటచేఁ బ్రకృతమున నదియు సిద్ధాంతమున కేమియు బాధకముకాదు.

దేవయానము పితృయాణము ననునీరెండుమార్గములు శాస్త్రోక్తములైనవే. అనఁగా: పుణ్యకర్మలఁజేయువారికే ప్రాప్తమగునవి. కారణమేమియన: పితృయాణమను మార్గము దేవయానమను మార్గమునకంటె క్రిందిమెట్టైనను, అదియుఁ జంద్రలోకమును (అనఁగా: నొకవిధమగు స్వర్గలోకమును) బొందింపఁజేయునదే యగుటచే నక్కడనుండు సుఖము ననుభోగించుటకు పాత్రుఁడగుటకై యిహలోకమునఁ గొన్నియైనను శాస్త్రోక్తములగు పుణ్యకర్మలనొనర్చి యుండవలయు నని స్పష్టమగు చున్నది (గీ. ౯. ౨౦-౨౧). కావున శాస్త్రోక్తములగు పుణ్యకర్మల నల్పముగనైన ననల్పముగనైనఁ జేయక, సంసారమున యాదృచ్ఛముఁబాపముఁజేయుచుండువారీరెండుమార్గములలో నేమార్గమునను వెళ్లరు. మరణానంతరమున నొకపర్యాయమే పశుపక్ష్యాది తిర్యగ్యోనులందు జన్మింతురు. లేక, తిరిగితిరిగి యమలోకమును (అనఁగా: నరకమును) జెందుదురని యుపనిషత్తులయందు స్పష్టముగఁ జెప్పఁబడినది. దీనినే మూఁడవమార్గమని చెప్పుదురు. (ఛాం. ౫. ౧౦. ౮; కఠ. ౨. ౬-౭) మఱియు భగవద్గీతలయందును కేవలపాపికి (అనఁగా: అసురపురుషునకు) ఇదే 'నిరయగతి' ప్రాప్తించు నని చెప్పఁబడినది. (గీ. ౧౬. ౧౯-౨౧; ౯. ౧౨; వే. సూ ౩. ౧. ౧౨ - ౧౩; నిరుక్తము ౧౪.౯.)

వైదికధర్మములయందున్న ప్రాచీనపరంపరానుసారముగ మనుజునకు మరణానంతరమునందు స్వకర్మానురూపమగు మూఁడుగతులును క్రమముగఁ బ్రాప్తమగునని పూర్వమునందుఁ జెప్పఁబడినది. వీనిలో దేవయానమార్గముచే మోక్షము

లభించుట నిజమే: అయిన నీమోక్షము క్రమక్రమముగ (అనఁగా: అర్చిరాది మజిలీ నొకదానివెంబడి నొకదాని నెక్కుటచేఁ దుదకుఁ బ్రాప్తమగును. కావున ఈమార్గమును 'క్రమముక్తి' యనియు, మరణానంతరమున బ్రహ్మలోకమునకు నేఁగఁగ వచ్చు చరమముక్తి గలుగుటను 'విదేహముక్తి' యనియు చెప్పుచున్నారు; కాని శుద్ధమగు చిత్తముగలవారు (అనఁగా: బ్రహ్మముయొక్కయు, ఆత్మయొక్కయు నేకత్వప్రత్యక్ష సాక్షాత్కారము మొదలే మనస్సున నిత్యమనుభవములో నున్నదో వారు) బ్రహ్మతాదాత్మ్యమును బొందుటకై మఱియొక ప్రదేశమున కేల పోవుదురు? మరణము నైన నేల వేచియుండవలయును? ఉపాసనార్థమై గ్రహింపఁబడిన సూర్యాది ప్రతీకముల వలనఁ గలుగుజ్ఞానము (అనఁగా: సగుణబ్రహ్మోపాసనచే నైన బ్రహ్మజ్ఞానము కలుగునో యది) తొలుతఁ గొంచెము అపూర్ణముగ నుండును. కారణమేమన: దానియందుండి సూర్యలోకము, లేక, బ్రహ్మలోకము మొదలగు వానికల్పన మనస్సునందు నిల్చియుండుటచే నది మరణసమయమునందును, కొంచెము న్యూనాధికభావముగ స్థిరముగ నుండవచ్చును. కావున ఈలోపమును నివారించి మోక్షమునందుటకట్టివారు దేవయానమార్గమునకే పోవలయు నని చెప్పుట సయుక్తికముగ నాయున్నదనియు శుద్ధమగు నధ్యాత్మశాస్త్రము, పూర్వము చెప్పఁబడిన విషయము కంటె నతిరిక్తమగు విషయమును నైతము చెప్పుచున్నది. కారణమేమియన: మరణసమయమునందెవరి కట్టి ధ్యానముగాని, క్రతువు, లేక, సంకల్పముగాని యుండునో వారికాగతియే సిద్ధించునని యధ్యాత్మశాస్త్రముయొక్క ముఖ్యసిద్ధాంతము (ఛాం. ౩. ౧౪. ౧); కాని సగుణోపాసనచేఁ గాని, లేక, యితరకారణములచేఁ గాని బ్రహ్మము జీవాత్మయు నద్వైతరూపమగు నిద్ధతర (తై. ౨. ౭) మనస్సునం భేదమాత్రమును లేనివారు నిశ్చయముగ బ్రహ్మరూపులే యగుటచే, నట్టిపురుషులు బ్రహ్మప్రాప్తినిమిత్తమై మఱియొక ప్రదేశమునకుఁ బోవలసిన యవసరము లేదని స్పష్టముగనే కన్పట్టుచున్నది. కావున శుద్ధమగు బ్రహ్మజ్ఞానముఁ బూర్ణుఁడు, నిష్కాముఁడైనవాఁడు "న తస్య ప్రాణా ఉత్క్రామంతి బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేతి"—"అతని ప్రాణము లెక్కడకి నేఁగవు. అతఁడు నిత్యబ్రహ్మభూతుఁడగుటచే, బ్రహ్మమందే లయమును బొందుచున్నాఁడు"—అని బృహదారణ్యకోపనిషత్తునందు (బృ. ౪. ౪. ౬) యాజ్ఞవల్క్యులు జనకునకు చెప్పిరి. ఇట్టిపురుషుఁడు "అత్ర బ్రహ్మ సమశ్నుతే"—"ఎచ్చోట నున్నవాఁ డచ్చోటనేయుండి బ్రహ్మ ననుభవించుచున్నాఁడు" (కఠ. ౬. ౧౪) అని బృహదారణ్యకము, కఠము నను

నీ రెండుపనిషత్తులయందును జెప్పఁబడినది. మఱియు నీశ్రుతి యాధారముచేతనే మోక్షముకొఱకు గ్రామాంతరమున కేఁగవలసినయవసరములేదని శివగీతలు వక్కాణించుచున్నవి. బ్రహ్మ మొకచోటనుండు నదియు, వేఱొకచోనుండనిదియు నని చెప్పుటకు సాధ్యముకాదు (ఛాం. ౮. ౪౫; ముం. ౨. ౨. ౧౧); కాని యెప్పుడైనను సంపూర్ణముగ బ్రహ్మప్రాప్తి కలుగుటకుఁ బూర్తి జ్ఞానియగు పురుషుఁ డుత్తరాయణము, సూర్యలోకము మొదలగుమార్గములచే నేలపోఁగవలయును? "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి"—"బ్రహ్మము నెఱింగినవాఁ డిహలోకమునందె బ్రహ్మమగుచుండు"—(ముం. ౩.౨.౯) కారణమేమియన: ఒకఁడు మఱియొకచోటికేఁగుటలో ఇక్కడ నక్కడ ననుస్థలకృతభేదముగాని, కాలకృతభేదముగాని యుండవలయును. ఈభేదము కడపటిది యగు(అనఁగా అద్వైతమును శ్రేష్ఠమునగు) బ్రహ్మానుభవమున నుండదు. కావున "యస్య సర్వ మాత్మై వాభూత్"(బృ. ౨. ౪.౧౪) అనియు, "సర్వం ఖల్విదం బ్రహ్మ" (ఛాం. ౩. ౧౪. ౧) అనియు, "అహం బ్రహ్మా స్మి" (బృ. ౧. ౪. ౧౦) అనియు నుపనిషత్తులలోఁ జెప్పఁబడిన నిత్యమగు స్థితికలిగినవాఁడు మఱియొకచోటికి బ్రహ్మప్రాప్తి కేలపోఁగును! వాఁడెప్పుడును బ్రహ్మభూతుఁడే. పూర్వప్రకరణాంతమునఁ జెప్పఁబడిన గీతయందు నిదే యీ యభిప్రాయముతోనే. "అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్"—"ద్వైతమును(అనఁగా: ద్విత్వభావమును) వదలి యాత్మస్వరూపమును దెలిసికొనిన వారు ప్రారబ్ధకర్మార్థమై దేహపాతమును నిరీక్షింపవలసి వచ్చినను, మోక్షప్రాప్తికెక్కడికిని బోవలసినయవసరములేదు. కావున బ్రహ్మనిర్వాణరూపమగు మోక్షమెప్పుడును వారికొఱకు సిద్ధముగనే యుండును;" (గీ.౫.౨౬)అనియు"ఇహైవ తై ర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః" (గీ. ౫. ౧౯)—ఎవని మనస్సునందు సర్వభూతాంతర్గత మగుబ్రహ్మాత్మైక్యరూపసామ్యము ప్రతిబింబితమైనదో (దేవయానమార్గాపేక్ష నుంచుకొనక యెక్కడనుండిన నక్కడనే యుండి జననమరణాదికమును జయించుచున్నాఁడో), లేక, "భూతపృథగ్భావ మేకస్థ మనుపశ్యతి"—"సర్వభూతములయందున్న నానాత్వము నశించి యవియంతయు నొకనికే యేకస్థముగ (అనఁగా: పరమేశ్వరరూపముగఁ) గాన్పింప నారంభమాయెనో," (గీ. ౧౩.౩౦)యతఁడు "బ్రహ్మ సంపద్యతే"—"బ్రహ్మమే యగుచున్నాఁడు"—(గీ.౧౩.౩౦.)అని పరిపూర్ణజ్ఞానియగు పురుషుఁడు వర్ణింపఁబడెను. అటులే దేవయానము, పితృయాణము నను రెండుమార్గములను పూర్ణముగ నెఱిఁగి కర్మయోగి మోహము

పొందును. (గీ. ౭. ౧౮) అని గీతలయందుఁ జెప్పఁబడిన పూర్వోక్తవచనములందు
న్న "తత్త్వతః తెలిసికొనినవాఁడు" అను పదమునకు సరియైన యర్థము "పరమావధి
యగు బ్రహ్మస్వరూపమును తెలిసికొనినవాఁడు" అని విశదీకరింపఁబడు
చున్నది. (భాగ. ౪. ౧౫.౫౬ చూడు). పూర్ణమగు బ్రహ్మభూతస్థితిగాని, లేక,
పరమావధియైన బ్రాహ్మీస్థితిగాని యిదియే. మఱియు శ్రీమచ్ఛంకరాచార్యులవారు
తమశారీరకభాష్యమునందు (వే. సూ. ౪. ౩. ౧౪) ఇదియే యధ్యాత్మజ్ఞానమున
కత్యంతపరాకాష్ఠయనియుఁ బ్రతిపాదించిరి. వేయేల! ఈ స్థితినొందుటకు మను
ష్యుఁ డొకవిధముగఁ బరమేశ్వరుఁడే కాఁగలఁడనని చెప్పవచ్చును. మఱియు నీరీ
తిగ బ్రహ్మభూతుఁడైయినపురుషుఁడు కర్మసృష్టియందున్న యే విధినిషేధములను
పాటింప నవసరములేని స్థితిని బొందుచున్నాఁడని యెవరును చెప్ప నక్కఱ
లేదు. కారణ మేమి యనఁ: ఈపురుషుని బ్రహ్మజ్ఞాన మెప్పుడును విడిచియుండదు.
కావున నీనిచేఁత లన్నియు నెప్పుడును శుద్ధమగునిష్కామబుద్ధితోఁ బ్రేరితము
లగును. కావున నే పాపపుణ్యములచే నలిప్తములుగ నుండును. ఈ స్థితి ప్రాప్తమయిన
పిదప బ్రహ్మప్రాప్తికొఱకు మఱియొకచోటునకుఁ బోవుటకును మరణించుటకును
(అనఁగా: దేహపాతమునకును) నావశ్యకత లేదు. ఇట్టి స్థితిప్రాప్తుఁడైన బ్రహ్మనిష్ఠుఁ
డగుపురుషుని "జీవన్ముక్తుఁ"డని వర్ణించెదరు (యో. వా. ౩. ౯) బౌద్ధు
లాత్మను, లేక, బ్రహ్మమును అంగీకరింపకపోయినను 'జీవన్ముక్త' యనునిష్కామావస్థ
యే మనుష్యునకు ముఖ్యముగ సాధ్యమని యందురు గానిఁ గొంచెము శబ్దభేదముచే
నదియే తమధర్మగ్రంథములయందు వారిచే సంగ్రహింపఁబడినది (పరిశిష్టప్రకర
ణము చూడుము). పరమావధియగు నిష్కామత్వరూపమయిన యీయవస్థయు,
సాంసారికకర్మలు నను వానికి స్వభావముగనె పరస్పరవిరోధము లుండును; గావున
నీయవస్థను బొందినవానికర్మలు స్వయముగనే నశించును. కావున నతనిని సన్న్యాసి
యని వచించెదరు; కాని గీతల మతము సమ్మతము కాదు. పరమేశ్వరుఁ డేరీతిగఁ
దానుఁ గర్మలఁజేయుచున్నాఁడో యారీతిగనే, జీవన్ముక్తుఁడును నిష్కామబుద్ధితో
లోకసంగ్రహార్థమై యామరణాంతము నన్ని వ్యవహారములను జేయుట మిక్కిలి
శ్రేయస్కరమై యున్నది నిష్కామత్వమునకును, కర్మలకును విరోధము లేదని
గీతలయొక్క సిద్ధాంత మనువిషయము వెనుకటిప్రకరణమునను బట్టి స్పష్టమగును.
గీతలయందలియీసిద్ధాంతము యోగవాసిష్ఠమునందును స్వీకరింపఁబడినది (యో.
౬. ఉ. ౧౯౯).

ఇది కర్మవిపాకము - ఆత్మస్వాతంత్ర్యము అను దశమప్రకరణము.

ఏకాదశ ప్రకరణము.

సన్న్యాసము - కర్మయోగము.

శ్లో. సన్న్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరావుభౌ,
। తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే. *

గీతా. ౫. ౨.

అనాదియగు కర్మచక్రమునుండి విముక్తుఁడగుటకు సర్వభూతములయం దేకముగ నున్న పరబ్రహ్మముయొక్క యనుభవాత్మక జ్ఞాన మనునదియొకటియే మార్గమగుటచే, ఈయవ్యాహత మగు బ్రహ్మముయొక్క జ్ఞానమును సంపాదించుటకు మనుజుఁడు స్వతంత్రుఁడగునా? కాఁడా? మఱియు నీజ్ఞానము కలుగుటకు మాయాసృష్టియందున్న యనిత్యవ్యవహారములను, లేక, కర్మలను వాఁడెట్లు సేయువలయు? ననువిషయము గతప్రకరణమున సవిస్తరముగఁ జెప్పఁబడెను; మఱియుఁ దుదకు బంధన మనుధర్మము కర్మసంబంధము కాక, మనస్సంబంధమైనది కావున, వ్యావహారికకర్మలయొక్క ఫలములం దున్న తనయాసక్తిని యింద్రియనిగ్రహముచేఁ దగ్గించి, యాకర్మలను శుద్ధముగా నిష్కామబుద్ధిచేఁ జేయునెడల మెల్ల మెల్లగ సామ్యబుద్ధిరూప మగు నాత్మజ్ఞానము దేహేంద్రియములయందుఁ జొచ్చుటచేఁ దుదకుఁ బూర్ణసిద్ధి సంఘటిల్లును. మోక్షరూపము పరమసాధ్యము, లేక, అధ్యా

---

* "సన్న్యాసము, కర్మయోగము ననునీరెండును నిశ్శ్రేయసకరములు (అనఁగా: మోక్షప్రదములు); కాని యీరెండింటిలోను గర్మసన్న్యాసముకంటె, కర్మయోగమహిమ యధికము." మొదటిచరణమునందున్న సన్న్యాసశబ్దార్థము కర్మసన్న్యాసశబ్దమున నుండి స్పష్టపఱుపఁబడెను. గణేశగీతయొక్క చతుర్థాధ్యాయారంభమున, గీతలయందున్న యీప్రశ్నోత్తరములు చెప్పఁబడినవి. అచ్చో ప్రస్తుత శ్లోకము, "క్రియాయోగో వియోగశ్చాప్యుభౌ మోక్షస్యసాధనే, తయోర్మధ్యే క్రియాయోగ స్త్యాగా త్తస్య విశిష్యతే". అని కొంతపాఠభేదముగాఁ జెప్పఁబడినది.

త్మిక మగుపూర్ణావస్థ ప్రాప్త మగుటకు నేసాధనముల నవలంబించుఁ బ్రవర్తింపఁ జేయవలయుననువిషయ మీరీతిగ నిశ్చయింపఁబడినది. ఇప్పు డీప్రకార మగు నాచరణముచే (అనఁగా: యథాశక్తి, యథాధికారముగ నిష్కామకర్మల నాచరించుటచే)ఁ గర్మబంధము వదలి చిత్తశుద్ధిచేఁ బూర్ణబ్రహ్మజ్ఞానము కలిగినపిదప (అనఁగా: సిద్ధావస్థలో), జ్ఞానియు, స్థితప్రజ్ఞుఁడు నగుపురుషుఁడు కర్మలను జేయుచునే యుండవలయునా? లేక, కొంతవఱకు లక్షించి కృతకృత్యుఁడగుటచే మాయాసృష్టియం దున్నలౌకికవ్యవహారములు నిరర్థకములు, జ్ఞానవిరుద్ధములు నని యెంచి పూర్తిగఁ గర్మలను వదలి వేయవలయునా? అనునొక్కవిషయము నిప్పుడు విచారింపవలయును. కారణమేమియనఁ: కర్మలను పూర్తిగ వదలుట, (కర్మసన్న్యాసము), మఱియు వాని నిష్కామబుద్ధిచే నామరణాంతము నడపుట (కర్మయోగము) అనునీరెండుపక్షములు శాస్త్రదృష్టిచే సమ్మతించును; మఱియు వానిలో శ్రేష్ఠ మని నిశ్చయింపఁబడినపక్షమును మనమున నిడుకొనియే తొలుత నుండియు (అనఁగా: సాధనావస్థయందుండియు) నాచరించుట సులభోపాయ మగుటచే నీరెంటియొక్క తారతమ్యమును విచారించిననే యిప్పుఁ గర్మాకర్మల యొక్క శాస్త్రోక్తవివేచన యొకటియైనను బూర్ణము గానేరదు. పూర్తి ముగ బ్రహ్మజ్ఞానము కలిగినపిదపఁ గర్మలను జేసినను, జేయకపోయినను సమానమే (గీ. ౩. ౧౮); కారణ మేమి యనఁగా: అన్నివ్యవహారములయందును కర్మ కంటె బుద్ధి శ్రేష్ఠమగుటచే, జ్ఞానముచే సర్వభూతములయందు సమబుద్ధి గలిగిన వారికి మంచి శుభాశుభములయొక్కయు లేపము లేదని (సంబంధముండ దని) యర్జునునకు (గీ. ౪. ౨౦. ౨౧) చెప్పినంతమాత్రమునఁ గర్మసన్న్యాస మునకు శ్రేష్ఠత్వము సిద్ధింపదు. ఏలయన "నీవు యుద్ధమునే చేయుము—యుద్ధ్యస్వ"—అని భగవంతుఁ డర్జునునకు నిశ్చయముగ నుపదేశించెను. (గీ. ౨. ౧౮); మఱియు నిష్కామముగ నుపదేశమును సమర్థించుటకుఁ జ్ఞానము కలిగినపిదప యుద్ధముఁ జేసినను సరే, చేయకయుండినను సరే, యనుసందిగ్ధ మగుమార్గము కంటె ఇంపైనదేది యయినను నిశ్చితము, లేక, ప్రబలమగు కారణము దానికిఁ జెప్పుట యావశ్యకము. విశేషము చెప్పనేల! ఒకకర్మయొక్క నియంత్రమగు పరిణామము ప్రత్యక్షముగఁ గాన్పించిన, తెల్పఁదగువాఁడు దాని నేల చేయవలయునని చెప్పుటకొఱకే గీతాశాస్త్ర ముపదేశింపఁబడినదై యుండుటచే, గీతలయం దలివిశేష మిదియే యగును. కరచే ముఖ్యఁ డగుదుర్యోధనునది సర్వ మగుచోని

జ్ఞాని కర్మ లేల చేయవలయును? కర్మక్షయ మనఁగా కర్మలను వదలుట యను నర్థము గాకపోవుటచే, కేవలము ఫలాశను త్యజించుటచేతనే కర్మక్షయ మగును. సర్వకర్మలను వదలిపెట్టుట శక్యము గాదు. ఈ మొదలగు సిద్ధాంతములు సత్యము లయినను శక్యములగు కర్మల నయిన వదలకూడదని దానియందుండి పూర్ణముగ సిద్ధింపదు. మఱియు న్యాయముగఁ జూచినను అదేయర్థము వెలువడును. కారణ మేమియన: తనకు నలుగడల నుదక మున్నచో నెటులైన బావి తన కెట్లావశ్యకము కానేరదో, యటులే కర్మచే సిద్ధమగుజ్ఞానము కలిగినపిదప జ్ఞానికిఁ గర్మయొక్క యపేక్ష యేమియు నుండదని గీతలలోనే చెప్పఁబడియున్నది. (గీ. ౨. ౪౬.) ఇందు కొఱకు మూఁడవ యధ్యాయముయొక్క యారంభమున తొలుత నర్జునుఁడు శ్రీకృష్ణుని, "కర్మకంటె సమ్యబుద్ధి, లేక, సామ్యబుద్ధి శ్రేష్ఠమని నీ యభిప్రాయమగు నేని స్థితప్రజ్ఞునివలె నేను నాబుద్ధిని శుద్ధముగ నుంచిన చాలునే; నన్ను యుద్ధమను ఘోరకర్మమునం దేల నియమించెదవు" అని యడిగెను (గీ. ౩. ౧). దాని కుత్తరమిచ్చుచు భగవంతుఁడు, "కర్మ యెవరికి వదలనే వదలరు," అను మొదలగు కారణములను జెప్పి నాలవయధ్యాయమునఁ గర్మలను సమర్థించినాఁడు; కాని సాంఖ్యము (సన్న్యాసము), కర్మయోగ మను రెండు మార్గములు శాస్త్రమునందుఁ జెప్పఁబడెనేని, జ్ఞానోత్పత్తియైన పిదప వీనిలో నెవ నికి నేది యిష్టమో వాఁడు దానిని స్వీకరింపవలయునని చెప్పవలసి వచ్చును. కావున యైదవయధ్యాయారంభమున నర్జునుఁడు "ఈరెండు మార్గములను కలియఁగూర్చి నాకుఁ జెప్పక యీరెంటిలో నేది శ్రేయస్కరమో యాయొక్క దానినే నాకు నిశ్చయించి నుడువుము" అని మరల భగవంతుని అడిగెను. (గీ. ౫. ౧.) "జ్ఞానోత్పత్తి యైనపిదపఁ గర్మలను చేయుట గాని, చేయకపోవుట గాని సమానమే యైన పక్షమున, నాయిష్టానుసారముగఁ జేసినఁ జేయుదును, లేదో మానుదును. వానిని చేయుటయే యుత్తమపక్ష మాయె నేని, నాకందలి కారణ మానతిమ్ము. నీయాజ్ఞానుసార మొనర్తును" అని యర్జునుఁ డడిగినయీ ప్రశ్న యపూర్వ మయినది కాదు. యోగవాసిష్ఠమునందు శ్రీరాములవారు వసిష్ఠుని, (యో. ౫. ౫౬. ౬) మఱియు గణేశగీతయందు (౪. ౧) వరేణ్యనామకరాజు గణేశుని యీవిషయమునే యడిగిరి. కేవలము మనదేశమునందే కాక ఐరోపాఖండమందును, ఎక్కడ తత్త్వజ్ఞాన విచారము తొలుత ప్రారంభమాయెనదో యట్టిగ్రీకుదేశమునందును పూర్వకాలమునం దీప్రశ్న బయలు వెడలెనని ఆరిస్టాటల్ యొక్క గ్రంథమువలనఁ గాన్పించుచున్నది. ఈప్రసిద్ధుఁ డగుగ్రీకుదేశస్థుఁ డైనతత్త్వవేత్త తానొనర్చిననీతిశాస్త్ర గ్రంథము

యొక్క యంతము (౧౦. ౪. మఱియు) నిదే ప్రశ్నను మనస్సులోనికిఁ దెచ్చుకొని, సంసారముయొక్క, లేక, రాజ్యకార్యభారముయొక్క యల్లకల్లోలములో నాయుష్యమునంతయు వ్యర్థపుచ్చుకొనుటకంటె, జ్ఞాని యగుపురుషుఁడు శాంతముగనే, తత్త్వవిచారములోఁ గాలయాపనఁ జేయుటయందె సత్యమును పూర్ణము నైన యానందమున్నదని తనమతము ముందుఁ జూపినాఁడు; కాని, యటుపిమ్మట వ్రాసిన ద్వితీయమగు రాజధర్మములం నున్న గ్రంథములో (౪. ౨. మఱియు ౩) "కొందఱు బుద్ధిమంతులు తత్త్వవిచారమునందును, కొందఱు రాజకార్యములయందును మగ్నులై యున్నారు. మఱియు నీరెండుమార్గములలో నేది మిక్కిలి మాన్యమో విచారించితిమేని ప్రతిమార్గము నంశతః సత్యముగ నే యున్నదని చెప్పవలసివచ్చును. అయినను కర్మకంటె యకర్మ మంచిది యని చెప్పుట తప్పు.* కారణమేమి యనఁగా: ఆయానందమయినను కర్మయే యగుటచే సత్యమగు శ్రేయఃప్రాప్తియు, పుష్కలముగ జ్ఞానయుక్తము నీతియుక్తమయినకర్మయందే యున్నదని చెప్పుటకు నభ్యంతరములేదు." అని యరిస్టాటల్ నుడివెను. అరిస్టాటల్ రెండు ప్రదేశములందును రెండుభిన్నప్రకారములుగఁ జెప్పినవిధానములఁ జూచితి మేని "కర్మ జ్యాయో హ్యకర్మణః"—"అకర్మకంటె కర్మ శ్రేష్ఠమైనది"— (గీ. ౩. ౮) అని గీతయొక్క స్పష్టమగు నుపదేశములోని మహిమ వాచకులకుఁ బ్రత్యేకముగ గమనమునకు తేవక్కఱయుండదు. 'అగస్టస్ కొంటు' అనుపేరు గల గతశతాబ్దమునందుఁ బ్రసిద్ధిగాంచిన ఫ్రెంచిపండితుఁడు తనయాధిభౌతికతత్త్వజ్ఞానమునందు—"తత్త్వవిచారమునందే మగ్నుఁడయి తనయాయుష్యమును గడుపుకొనుట శ్రేయస్కరమని చెప్పుట భ్రాంతిమూలకముగ నున్నది. మఱియు నేతత్త్వజ్ఞుఁడు నీతిగల తత్త్వవిచారమునందే యావజ్జీవము మగ్నుఁడై తనచే నగునంతవఱకు లోకులకు కల్యాణమొనర్పుటనువదలుట తనకు ప్రాప్తమగు సాధనములను దురుపయోగములుగఁ జేయుచున్నాఁడని చెప్పవలయును" అని చెప్పియున్నాఁడు. దీనికి విరుద్ధముగ జర్మనుతత్త్వశాస్త్రజ్ఞుఁ యగు 'షోపెన్‌హార్' అనువాఁడు "జగత్తునందున్న సర్వవ్యవహారములు,— విశేషము చెప్ప నేల? జీవించుటకూడ దుఃఖమయమగుటచేఁ దత్త్వజ్ఞానమున

* "And it is equally a *mistake to place inactivity above action*, for happiness is activity, and the actions of the just and wise are the realization of much that is noble." (Aristotle's *Politics*, trans. by Jowett. Vol. I. p. 212. The italics are ours)

సంపాదించి యీసర్వకర్మలను శక్యమగునంత శీఘ్రముగ వదలి వేయుటయే యీజగత్తునందు మనుజునకు సత్యమగు కర్తవ్య మని చెప్పియున్నాఁడు. కాంటు క్రీ. శ. ౧౮౫౭ సంవత్సరమునను, శోపెన హాయర్ క్రీ. శ. ౧౮౬౦ సం॥ నందును మరణము నొందిరి. శోపెన్‌హాయర్ యొక్క మార్గము జర్మనుదేశము నందు హార్ట్‌మన్ అనువాఁడు పిదపఁ బ్రచురముఁ జేసెను. స్పెన్సర్, మిల్లు, మొదలగు నాంగ్లేయతత్త్వవేత్తలమతము కాంటుమతమువలె నున్నదని చెప్పనక్కఱలేదు; కాని దీని కంతయు వాఁటి కేవల మర్వాచీనయాధిభౌతికపండితుఁడగు నిత్శేతన గ్రంథములోఁ గర్మలను వదలివేయువానిని "మూర్ఖులలో మూరశిరోమణి" యనుటకంటె నామాంతర మేమియు నిడుటకు సాధ్యము లేదని కర్మత్యాగము నందు బహుతీవ్రమగు నిసంగతి నుడివెను.*

ఐరోపాఖండమునందు 'అరిస్టాటల్' కాలము మొదలు నేఁటిపర్యంతము నీరెండువిషయములయందెట్లు రెండుపక్షము లున్నవో యటులే ప్రాచీనకాలము మొదల్కొని నేఁటి పర్యంతము భరతఖండమునందున్న వైదిక ధర్మములలో నివిష యములై రెండుమార్గము లాకేతమన వడుచున్నవి. (మ. భా. శాం. ౩౪౯. ౭౨)

---

* కర్మయోగము, మఱియు, కర్మత్యాగము (సాంఖ్యము, లేక, సన్న్యాసము) అనురెండుమార్గములకు సలీ అనువాఁడు Pessimism అనుతనగ్రంథమునందు అనుక్రమములో Optimism మఱియు Pessimism అనుపేరులను పెట్టియున్నాఁడు; కాని మనమతప్రకారం మాపేరులు సరిగావు. Pessimism అనుశబ్దము "విసుగు, లేక, నిరాశ నొందుట" అనుధ్వన్యర్థము నిచ్చుచున్నది; కాని సంసార మనిత్య మని యెఱిఁగి దానిని వదలినవాఁ డెప్పుడు నానందము గలవాఁడైయే యున్నాఁడు. మఱియు నతఁడు సంసారము వదలునప్పుడు సంతోషముతోనే వదలుచున్నాఁడు. కాఁబట్టి వానిని మామతప్రకారము Pessimist అని చెప్పఁగూడదు. దానికి బదులుగా కర్మయోగమునకు Energism అనియు, సాంఖ్యము, లేక, సన్న్యాసమార్గమునకు Quietism అనియు నింగ్లీషులోఁ బేర్లుపెట్టినఁ బ్రశస్తముగ నుండును. వైదికధర్మప్రమాణానుసారముగ నీరెండుమార్గములయందు బ్రహ్మజ్ఞాన మేకవిధమైనందున నీరెంటియందుఁ గలుగు నానందము, లేక, శాంతియు నేకవిధమే. కాఁబట్టి మే మీరెండుమార్గములలో నొకటి ఆనందమయము, రెండవది దుఃఖమయము అని కాని, లేక, ఒకటి ఆశావాదియు, రెండవది నిరాశావాది యని కాని పేర్కొనము

వీనిలో నొకమార్గమును సన్న్యాసమార్గము, సాంఖ్యనిష్ఠ, లేక, కేవలసాంఖ్యము, మఱియు జ్ఞానమునందే యెల్లప్పుడు మగ్నుఁడై యుండుటచే జ్ఞాననిష్ఠ యనియుం జెప్పుచున్నారు. రెండవదానిని కర్మయోగము, సంక్షేపముగ యోగము, మఱియు పర్యాయముగ కర్మనిష్ఠ యనియు నన్నారు. సాంఖ్యయోగశబ్దములు ననుక్రమముగఁ గాపిలసాంఖ్యము, పాతంజలయోగము అను నర్థము గీతలో వివక్షితములు కావని పూర్వమున మూఁడవ ప్రకరణమునఁ జెప్పఁబడినది; కాని సన్న్యాసశబ్దమునైతము కొంతసందిగ్ధమగుటచే దానియర్థ మిచ్చో నించుకంత బాగుగ విచారించుట యావశ్యకము. 'సన్న్యాస'శబ్దముచే వివాహము చేసికొనక, లేక, చేసికొన్నను దారపుత్రాదులను వదలి కావివస్త్రములను గట్టుకొనుట, లేక, కేవలము చతుర్థాశ్రమమును గైకొనుట యనునదియె యిచ్చట జెప్పఁదగినది కాదు. కారణ మేమి యన: వివాహముఁ జేసికొనక భీష్ముఁడా మరణాంతమును రాజ్యతంత్రమును నడుపుచునే యుండెను. బ్రహ్మచర్యమునుండియే నేపర్యాయము చతుర్థాశ్రమముం గైకొనిన శ్రీమచ్ఛంకరాచార్యులవారును, మామహారాష్ట్రదేశమునందలి నావఱకొంత బ్రహ్మచారి(గోసాయి)యైన శ్రీసమర్థరామదాసుగారును జ్ఞానప్రసారముచే జగదుద్ధారకములగు కర్మలఁ జేసిరి. జ్ఞానానంతరమున జగత్తునందలి వ్యవహారము లన్నియు కేవలము కర్తవ్యములే యని లోకకల్యాణార్థమై యవి చేయవలయునా, లేక, యవి మిథ్య యని బొత్తిగ వదలవలయునా యని ప్రశ్నయిచ్చట విచారించుట ముఖ్యవిషయముగ నున్నది. ఈవ్యవహారములను జేయువాఁడు కర్మయోగి యగును. కాని యతఁడు వివాహము చేసికొన్నను సరే, లేక పోయినను సరే, కాషాయవస్త్రములను గట్టుకొనినను సరే, లేక పోయినను సరే. విశేషము చెప్పనేల ! ఇట్టి పనులను జేయుటకు వివాహముఁ జేసికొనకపోవుట, కాషాయవస్త్రముల ధరించుట, లేక, పట్టణము వెలుపల విరక్తుఁడయి యుండుటయే యనేకసమయములయందు విశేషసులభముగ నుండును. కారణ మేమి యన: కుటుంబభారము నవ్యాపారము లేమిచే, తనయొక్క సర్వకాలపరిశ్రమమును, లోకకార్యమునకై వినియోగించుటకు నడ్డేమియు నుండదు. ఇట్టి పురుషుఁడు వేషముచే సన్న్యాసియై యుండినను, యథార్థముగ నతఁడు కర్మయోగియే యగును. అయినను దీనికి విరోధముగ, అనఁగా: జగత్తునందలి సర్వవ్యవహారములను నిస్సారము లని తెలిసికొని వానిని వదలి ఎవరు స్వస్థముగ నుందురో వారిని సన్న్యాసు లనవలయును; కాని వారు ప్రత్యక్షముగ చతుర్థాశ్రమమును గైకొనినసరే, లేకపోయినను సరే, యెటు లుండిన నుంద

వచ్చును. కావున గీతయొక్క కటాక్షము, కాషాయవస్త్రములయందుఁ గాని, ధవళ వస్త్రములయందుఁ గాని, లేక, వివాహమాడి యుండుటలోఁ గాని, లేక, బ్రహ్మ చర్యమున నుండుటలోఁ గాని, [illegible] లేదు. జ్ఞాని జగద్వ్యవహారమును చేయునా? లేదా? యను నొకవిషయము మనంబున నిడికొని సన్న్యాసము, కర్మ యోగ మను రెండు మార్గములకు గీతలయందు భేదముఁ జెప్పఁబడినది యని సారాం శము. మిగిలినవిషయము గీతాధర్మములందు మహత్త్వముఁ గలదియుఁ గాదు. సన్న్యాసము, లేక, చతుర్థాశ్రమము అను నీరెండు శబ్దములకంటెను కర్మసన్న్యాసము లేక, కర్మత్యాగ మను శబ్దములు ప్రకృతస్థలమునం దధికముగ సమర్థములు, నిస్సం దిగ్ధములుగ నున్నవి; కాని యీ రెంటికంటెను కేవలము సన్న్యాస మను నొకశబ్దమే యోజించుట యధికముగ ప్రచారములో నుండుటచే దానికి పారిభాషికార్థ మిచ్చుట స్పష్టముగఁ జెప్పఁబడినది. జగద్వ్యవహారము నిస్సార మని తోఁచు వారు సంసారమును విడిచి విరక్తులగుచున్నారు. మఱియు నరణ్యమున కేఁగి స్మృతిధర్మానుసారముగ చతుర్థాశ్రమమును గైకొనుచున్నారు. కావునఁ గర్మ త్యాగ మను నీమార్గమును సన్న్యాసమని చెప్పుదురు; కాని దానియందున్న ప్రధానభాగము కర్మత్యాగమయి యున్నది. కాషాయవస్త్రములు ప్రధానములు గావు.

పూర్ణ మగుజ్ఞానము కలిగినపిదపఁ గర్మలను జేయవలయునా? (కర్మయోగము), లేక, విడువవలయునా (కర్మసన్న్యాసము), అను రెండుపక్షము లీరీతిఁ బ్రచార ములో నుండినను గడపటి మోక్షము నొందుటకు నీరెండుమార్గములు స్వతంత్రము లనఁగా నొకటికొకటి సమానములై యున్నవి. లేక, కర్మయోగ మనునది పూర్వాంగ మనఁగా మొదటిమెట్టగుటచేఁ గడపటి మోక్షప్రాప్తికొఱకు కర్మలను విడిచి సన్న్యా సమునే గైకొనవలయు ననువిషయము గీతయొక్క సాంప్రదాయికటీకాకారులచేఁ జెప్పఁబడినది. గీతయొక్క రెండవ మూఁడవయధ్యాయములలో నీరెండు మార్గములు స్వతంత్రములుగ వర్ణింపఁబడినటుల కాన్పించుచున్నది. కాని యెప్పు డైనను సన్న్యాసాశ్రమమును స్వీకరించి సర్వసాంసారికకర్మలను విడిచినఁ గాని మోక్షము లభింపదని యొకవిషయమై యున్నదో — మఱియు '[illegible]ప్రాయమే గీతయందు ప్రతిపాద్యము కావలయు' ననుబుద్ధితో గీతలపై టీకను రచియించుటకై యెవరు ప్రవర్తించిరో — అట్టి టీకాకారులు "కర్మయోగ మనునది స్వతంత్రముగ మోక్షప్రాప్తి మార్గము కానేరదు. తొలుత చిత్తశుద్ధి

ర్థమై కర్మల నొనర్చుటకు సన్న్యాసమును గైకొనవలయును. సన్న్యాస మను నదియె తుది (అనఁగా: ముఖ్యమగు) నిష్ఠగ నున్నది" యని గీతలకుఁ దాత్పర్యమని చెప్పుచున్నారు; కాని యీయర్థమును స్వీకరింతు మేని, సాంఖ్యము (సన్న్యాసము), యోగము (కర్మయోగము) అనునవి, ఈజగత్తులో ద్వివిధ మగునిష్ఠలుగ నున్నవి. (గీ. ౩. ౩). యని భగవానుఁడు చెప్పినదానియందున్న 'ద్వివిధ' మన్న పదమునకు స్వారస్య మేమియు నుండదు. కర్మయోగశబ్దమునకు మూఁడర్థములు చేయవచ్చును. (౧) జ్ఞానము కలిగినను లేకపోయినను, యజ్ఞయాగాదిచాతుర్వర్ణ్యసంబంధమైనవిగాని, లేక, శ్రౌతస్మార్తసంబంధమయినవి గాని, యగు కర్మలను చేయుచునే మోక్షమును సంపాదించుకొనుచున్నాఁ డని మొదటియర్థము; కాని యీ మీమాంసకులపక్షము గీతలకు మాన్యము కానేరదు. (గీ. ౨. ౪౫). (౨) చిత్తశుద్ధికొఱకుఁ గర్మల నొనర్చుట (కర్మయోగము) యవశ్యమయినందున, కేవల చిత్తశుద్ధికొఱకే కర్మలను చేయుట యనునది రెండవయర్థముగ నున్నది. ఈయర్థముచేఁ గర్మయోగ మనునది సన్న్యాసమార్గముయొక్క పూర్వాంగము, లేక, మొదటిసాధన మగును; కాని గీతలయందు వర్ణింపఁబడినకర్మయోగ మిది కాదు. (౩) తనయాత్మయొక్క కల్యాణ మెట్టు లగునని యెఱుఁగు జ్ఞాని యుద్ధము మొదలుగాఁ గలస్వధర్మోక్తమగు సాంసారికకర్మముల నామరణాంత మొనర్పవలయునా! అక్కఱ లేదా! యనునదియె గీతలయందలి ముఖ్యవిషయ మగుటచే జ్ఞానియును చాతుర్వర్ణ్యముయొక్క కర్మములను నిష్కామబుద్ధిచే నొనర్పియే తీరవలయును. (గీ. ౩. ౨౫) అని గీతలయందున్న కర్మయోగమే యున్నది; మఱియు నది సన్న్యాసమార్గమునకుఁ బూర్వాంగ మెన్నఁడును కానేరదు. కారణ మేమి యన: ఈమార్గమునఁ గర్మ లెన్నఁడును వదలఁగూడనివి. విషయము ముఖ్యముగ మోక్షప్రాప్తిని సంబంధించినదియై యున్నది; కాని జ్ఞానము ప్రాప్తమగుటచే నిష్కామకర్మలు బంధకములు గానందున సన్న్యాసముచే నే మోక్షప్రాప్తి యగునో యదియె యీకర్మయోగముచేతను ప్రాప్త మగును (గీ. ౫. ౫.). అని గీతలలో స్పష్టముగఁ జెప్పఁబడినది. కావున గీతలలోఁ జెప్పఁబడినకర్మమార్గము సన్న్యాసమార్గమునకు పూర్వాంగము గామిచే జ్ఞానోత్తరములగు నీ రెండుమార్గములును, మోక్షదృష్టిచే స్వతంత్రములు (అనఁగా: తుల్యబలములు) గ నున్నవి. (గీ. ౫. ౨) ఇట్లే "లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా" (గీ. ౩. ౩) అను నీ గీతావాక్యార్థమును గైకొనవలయును. మఱియు

నీ హేతువు చేతనే మునుపున్న చరణములో "జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్" అని యీ రెండుమార్గములను భగవంతుఁడు వేర్వేఱుగ విడఁదీసి చూపి యుండుటచే మునుపదుమూఁడవయధ్యాయములో "అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే", అను శ్లోకమునందలి 'అన్యే' (కొందఱు), మఱియు 'అపరే' (ఇతరులు), అనురెండుపదము లీరెండుమార్గములును స్వతంత్రములుగ నంగీకరించినగాని తప్ప యున్వర్థకములు గావు (గీ. ౧౩. ౨౪). మఱియు నారాయణీయమునందున్న ప్రవృత్తిమార్గము (యోగము) గీతలయందును బ్రతిపాదింపఁబడినదో, మహాభారతమునందు పిదప వ్రాయఁబడిన యద్దానియొక్క యితిహాసమును బాదిన పైత మీసిద్ధాంతమే దృఢమగును. సృష్ట్యారంభమున భగవంతుఁడు హిరణ్యగర్భుని (బ్రహ్మదేవుని) సృష్టినుత్పన్నముఁ జేయుమని యాజ్ఞ నొసఁగఁగా వతనియందుండి మరీచ్యాదిసప్తమానసపుత్త్రులు పుట్టి, వారు సృష్టిక్రమమును బాగుగ నారంభించుటకు యోగమును అనఁగా: కర్మమయ మగు ప్రవృత్తిమార్గము నవలంబించిరి; మఱియు సనత్కుమారుఁడు, కపిలుఁడు మొదలగు నితరులగు నేడ్గురు బ్రహ్మ మానసపుత్త్రులు పుట్టినవెంటనే నివృత్తిమార్గము, అనఁగా: సాంఖ్యము నవలంబించి రని యీ రెండుమార్గములకు నుపపత్తిఁ జెప్పుటచే నీ రెండుమార్గములు మోక్షదృష్టిచే తుల్యబలములు, అనఁగా, వాసుదేవస్వరూపమగు నొకపరమేశ్వరునియొక్క ప్రాప్తిని గలుగఁజేయునవియు, వేర్వేఱుగను, స్వతంత్రములుగ నున్నవని ముందు స్పష్టముగఁ జెప్పఁబడినది. (మ. భా. శాం. ౩౪౭. ౭౪; ౩౪౯. ౬౩—౭౩) అటులనే యోగమునకు (అనఁగా: ప్రవృత్తిమార్గమునకు) బ్రవర్తకుఁడు హిరణ్యగర్భుఁడనియు, సాంఖ్యమార్గమునకు మూలప్రవర్తకుఁడు కపిలుఁడనియు, భేదముగాఁ జెప్పఁబడినది. హిరణ్యగర్భుఁడు ముందు కర్మలను వదలినాఁడని యెక్కడను జెప్పఁబడలేదు. దీనికి విరుద్ధముగ, సృష్టివ్యవహారము సరిగముగ నడుచు నిమిత్తమై భగవంతుఁడే కర్మరూపమగుయజ్ఞచక్రము నుత్పన్నముఁ జేసి, దానిని సంతతము ననుష్ఠానములో నుంచుమని వారికిని, ఇతరదేవతలకు నుపదేశించెనని వర్ణింపఁబడినది. (మ. భా. శాం. ౩౪౦. ౪౪-౭౫ మఱియు ౩౩౯. ౬౬, ౬౭ చూడు). దీనివలన సాంఖ్యమును, యోగమును రెండుమార్గములుగ తొలుత నుండియే స్వతంత్రములుగ నున్నవని నిర్వివాదముగ సిద్ధమగుచున్నది. గీతలయందున్న సాంప్రదాయికటీకాకారులు కర్మయోగమార్గమును గౌణత్వమీయవలయునని చేసిన ప్రయత్నములన్నియు బొత్తిగ సాంప్రదాయి

కాగ్రహముయొక్క పరిణామ మగుటచే కర్మయోగ మనునది జ్ఞానప్రాప్తికై
నను, లేక, సన్న్యాసమునకైనను, బాత్తిగ సాధనమగును; అని యీటీకాకారులచే
తెలియు వారిటీకలలో నచ్చటచ్చట చేయఁబడియున్న సూచనలన్నియు వారి స్వకల్పిత
ములైనవియే యనియు గీతకు సత్యమగు వ్యాఖ్యానములు కానేరవనియు ని[illegible]
స్పష్టమగును. గీతలలోని సన్న్యాసమార్గమునకు టీకలయందున్న ముఖ్యదోష
మిదియే యని మా యభిప్రాయము. మఱియు టీకాకారులయొక్క యీ సాంప్ర
దాయికాగ్రహము దాఁటిననే తప్ప గీతలయొక్క సత్యమగు రహస్య మెప్పుడును
బోధపడుట శక్యము కానేరదు.

“కర్మసన్న్యాస - కర్మయోగములను నీ రెండును స్వతంత్రముగ సమాన
ముగనె మోక్షప్రదములయి యున్నవి. వీనిలో నొకటి, రెండవదానికిఁ బూర్వాం
గము కానేరదు.” అని నిశ్చయించినను వానిచే సర్వవిషయములు సిద్ధింపవు.
కారణమేమి యన: రెండుమార్గములు సమానముగనె మోక్షప్రదము లగును.
వానిలో మన కిష్టమగు మార్గము మన మవలంబింపవలయు నని సిద్ధమగును;
మఱియు నర్జునుఁడు యుద్ధమునే చేయవలయు నని సిద్ధపడకపోవుటచే, భగ
వంతుని యుపదేశముచేఁ బరమేశ్వరజ్ఞానము గలిగినను తనకు స్వాభీష్టమగు దాని నను
సరించి, యుద్ధమునైనను జేయును, లేక, సన్న్యాసమునైనం గైకొను నని రెండు
పక్షములు సంభవించుచున్నవి. కావున “ఈ రెండుమార్గములలోను, మిక్కిలి
ప్రశస్తమైన దేదియో యా యొక్కమార్గమును నిశ్చయించి నాకుఁ జెప్పుము.”
(యచ్ఛ్రేయ - ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్)
(గీ. ౫. ౧) అని యర్జునుఁడు ~~కోరినదే యాచరింపుమటంచు నరదూరుని సహజ మగు మార్గమునే నరనుసరించు~~ విషయము నడిగెను. గీతయొక్క యైదవయధ్యాయము
ప్రారంభమున నర్జునుఁ డీవిధమున నడిగినపిదప, వెంటనె భగవంతుఁడు, “సన్న్యా
సము, కర్మయోగ మను నీ రెండుమార్గములు నిశ్శ్రేయసము (మోక్షము) నిచ్చు
నవి, లేక, మోక్షవిషయమున సమానయోగ్యత గలవియే యయిన నీరెంటిలో
కర్మయోగముయొక్క మహిమము, లేక, యోగ్యత గొప్పదిగ నున్నది
(విశిష్యతే)” యని యర్జునునకు (గీ. ౫. ౨) స్పష్టముగ నుత్తరమిచ్చెను. మఱియు
శ్లోకమునే యీప్రకరణారంభమున నేను వ్రాసియున్నాను. కర్మయోగము
యొక్క శ్రేష్ఠత విషయమై గీతలలో శ్లోక మొకటియే యున్నదని కాదు. “తస్మా
ద్యోగాయ యుజ్యస్వ” — “కావున నీవు కర్మయోగమునే స్వీకరింపుము”,—

(గీ. ౨. ౫౦) "మా తే సంగోఽస్త్వకర్మణి"—"కర్మను జేయకూడదని పట్టు పట్టకుము"—(౨.౪౭);

" యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున,
కర్మేంద్రియైః కర్మయోగమసక్తః స విశిష్యతే " (గీ. ౩. ౭)

"కర్మలను వదలుట యను పెను పట్టక యింద్రియములను మనస్సుచే నిరోధించి యనాసక్తబుద్ధితోఁ గర్మేంద్రియములచేఁ గర్మలను జేయుట యను యోగ్యత 'విశిష్యతే', అనఁగా మిక్కిలి విశేషమునై యున్నది."; కారణ మేమి యన: ఎప్పుడును "కర్మ జ్యాయో హ్యకర్మణః" — "అకర్మకంటె కర్మ శ్రేష్ఠము" (గీ. ౩. ౮) "కావున నీవు కర్మను జేయుము" (గీ. ౪. ౧౫); లేక, "యోగమాతిష్ఠోత్తిష్ఠ"—"కర్మయోగమును స్వీకరించి యుద్ధమునకుఁ బూనుము" (నిలువఁబడుము); (గీ. ౪. ౪౨) "(యోగీ) జ్ఞానిభ్యోఽపి మతోఽధికః" "జ్ఞానమార్గీయముకంటె (సన్న్యాసమునకంటె) కర్మయోగముయొక్క యోగ్యత అధికమైనది." "తస్మాద్యోగీ భవార్జున"—"కావున నో యర్జునా నీవు (కర్మ-)యోగివి కమ్ము (గీ. ౬. ౪౬); మఱియు "మామనుస్మర యుధ్య చ"—"నన్ను స్మరించి యుద్ధముఁ జేయుము." (గీ. ౮. ౭) మొదలగు నీప్రకారముగ నర్జునునకు గీతలయం దనేకస్థలములయం దుపదేశింపఁబడినది; దానియందును గర్మయోగము సన్న్యాసముకంటెను, లేక, అకర్మకంటె నధికయోగ్యత గలది యని నిరూపించుటకు 'జ్యాయః', 'అధికః', 'విశిష్యతే', అని స్పష్టమగు పదము లున్నవి. మఱియు పదునెనిమిదియవ యధ్యాయమునందున్న యుపసంహారమునందును "నియతకర్మను వదలుట యోగ్యము కామిచే ననాసక్తివిరహితుఁడ వయి సర్వకర్మల నెల్లప్పుడుఁ జేయుచుండవలయును. ఇదే నాయొక్క నిశ్చితము-ఉత్తమము నగుమతిముగ నున్నది;" యని భగవంతుఁడు మరల చెప్పినాఁడు. (గీ. ౧౮. ౬, ౭) దీనివలన సన్న్యాసమార్గముకంటె కర్మయోగమె గీతలయందు శ్రేష్ఠముగ నిశ్చయించినటుల నిర్వివాదముగ సిద్ధమగుచున్నది.

కాని "సన్న్యాసము, లేక, భక్తి యనువారలు ఉభయంతరి శ్రేష్ఠముగు కర్తవ్యము అగుటవలన గర్మయందు నది కేవలము చిత్తశుద్ధికే కారణ మగును. ముఖ్యమగు సాధ్యము, లేక, కర్తవ్యము కానేరదు" దని యేలిక సాంప్రదాయికమతముగ నున్నదో, వారికి గీతలయొక్క యీసిద్ధాంత మెటులు రుచించును! సన్న్యాసమార్గ

మువలెంటె గీతలయందుఁ గర్మయోగమునకు స్పష్టముగ నధికమహిమ చెప్పఁబడిన దను విషయము వారిలక్ష్యములోనికి రానిది కాదు; కాని యిది సత్యమని యంగీకరించెద రేని, తమసంప్రదాయముయొక్క యోగ్యతకు న్యూనత యగునని స్పష్టముగ నున్నది. కావున పంచమాధ్యాయారంభమున నర్జునిప్రశ్నయు నందులకు భగవంతునియుత్తర మునురెండును సరళములు సయుక్తికములు స్పష్టార్థము లయినను వానిమార్గము నెట్లు చూపవలయు ననువిషయములో సాంప్రదాయిక టీకాకారులకు బహుక్లేశము సంభవించినది. కారణ మేమి యన: సన్న్యాసము కర్మయోగ మనునిరెండుమార్గములును స్వతంత్రము లని యంగీకరించిననే తప్ప యీరెంటిలో నేమార్గము శ్రేష్ఠ మను ప్రశ్నయే పొడమదు. మఱియుఁ టీకాకారులు పక్కనిర్ణయించినటుల కర్మయోగము జ్ఞానమునకుఁ బూర్వాంగ మైన యెడల, పూర్వాంగము గౌణమనియు, జ్ఞానము, లేక, సన్న్యాసము శ్రేష్ఠ మనియుఁ జెప్ప నక్కఱ లేకయే సిద్ధముగుచున్నది. మఱియు నాటిన ప్రశ్నము విచారించుటకుఁ గారణ మేమియు నుండదు. కావున ప్రశ్న తగినదని యంగీకరింతు మేని యీరెండుమార్గములు స్వతంత్రములుగ నున్నవని యంగీకరింప వలసివచ్చును; మఱియు నటులే యంగీకరింతుమేని తమసంప్రదాయమే ముఖ్యమగు మోక్షమార్గమని చెప్పుటకు విరోధము వచ్చును. ఈవిషయమై యర్జునిని ప్రశ్నయే బాగుగ నుండ లేదని సూచించి, భగవంతుని యుత్తరముయొక్క తాత్పర్యము నైతము నటులే యున్న దని సూచించుటకై యీటీకాకారులు నిశ్చయించి యున్నారు. కాని యింతయాటోపముఁ జేసినను, "కర్మయోగముయొక్క యోగ్యత, లేక, మహత్త్వము విశేషము" (గీ. ౫ ౨) అను భగవంతుని యీస్పష్టమగు నుత్తరము యొక్క వ్యాఖ్య యిప్పటికిని కుదుర నే కుదురదు. కావున దీనికి "కర్మయోగో విశిష్యతే"—"కర్మయోగముయొక్క మహత్త్వ మధికము"—ఈవచనము కర్మయోగిని కేవలము స్తుతిఁ జేయునిమిత్తమై, అనఁగా: అర్థవాదాత్మక మగుటచే భగవంతుని మతమునందును సన్న్యాసమార్గము శ్రేష్ఠముగనే యున్న దని పూర్వాపరసందర్భవిరుద్ధముగఁ దమమనస్సుచేత నే రంధనకల్పనఁ జేసి యీటీకాకారు లెటు లైనను తామా సమాధానమును జేసికొనుటకుఁ బ్రారంభించిరి. (గీ. శాం. భా. ౫. ౨, ౬ ౧, ౨; ౧౮. ౧౧. చూడు) శాంకర భాష్యమునందే కాక రామానుజభాష్యమునందు నైతము ఈశ్లోకము కర్మయోగమును ప్రశంసించుచున్నది. అనఁగా: అర్థవాదాత్మకము అని యంగీకరింపఁ

బడినది. (గీ.రా.భా.౫.౧.) కారణమేమియన: రామానుజాచార్యులవా రద్వైతి కారపోయినను, వారిమతమున భక్తియనునది ముఖ్యసాధ్య మగుటచేఁ గర్మయోగ మనునది జ్ఞానయుక్త మగుభక్తికి సాధనముగ నె స్థిరపడుచున్నది. (గీ. రా. భా. ౩. ౧. చూడు). మూలగ్రంథముయొక్కయు, టీకాకారుల యొక్కయు సంప్రదాయములు వేర్వేఱగుటచే నటీకాకారులు దమమార్గము లె మూలగ్రంథమునందు వర్ణింపఁబడినవి యను దృఢజ్ఞానముచే నాగ్రంథముపై టీక యొనర్చుటకుఁ బ్రారంభించిరేని మూలగ్రంథ మెట్లు తలక్రిం దగు నను విషయ మిందువలన వాచకు లెఱుంగఁ గలరు. "అర్జునా! నీప్రశ్నము మంచిదిగాదు," అని శ్రీకృష్ణునకును, లేక, వేదవ్యాసులకును, సంస్కృతమున స్పష్టశబ్దములతోఁ జెప్పుటకు రాకుండెను కాఁబోలు? కాని, యట్లు సేయక "కర్మయోగమే విశేషయోగ్యతఁ గల" దని యనేకస్థలములలో స్పష్టముగఁ జెప్పి యుండుటచే సాంప్రదాయికులగు టీకాకారులు చేసిన పూర్వోక్తార్థము సరళముగ లేదని చెప్పవలసివచ్చును; మఱియుఁ బూర్వాపరసందర్భముఁ జూచితిమేని యీయనుమానము (అనుమితి = ఊహ) దృఢ మగును. కారణ మేమి యన: గీతలయందే, జ్ఞాని కర్మసన్న్యాసమును చేయక, జ్ఞానము గలిగినపిదప నైన మనాసక్తబుద్ధిచేఁ దనసర్వవ్యవహారములను జేయు చున్నాఁ డని యనేకస్థలములలో వర్ణింపఁబడినది. (గీ. ౨. ౬౪; ౩. ౧౯; ౩. ౨౫; ౧౮. ౯ చూడు). జ్ఞానముచేతను మోక్షము సిద్ధించునా! యనువిషయ మీస్థలమున శంకింపఁ జెప్పుకొని, కేవలజ్ఞానముచేతనే సర్వకర్మలు దగ్ధ మగుటచే మోక్షప్రాప్తి యగును; మోక్షప్రాప్తికిఁ గర్మావశ్యకత లేదు. అని గీతార్థమును శ్రీశంకరాచార్యులవారు తమభాష్యమునందు మొదట వ్రాసినారు. మఱియు నిందుండి "ఏహేతువుచే గీతాతాత్పర్యముంబట్టి మోక్షమునకుఁ గర్మయొక్క యావశ్యకత లేదో, యాహేతువుచేతనే చిత్తశుద్ధమగువెనలఁ గర్మలునిరర్థకము లగును. మఱియు నవి స్వభావముచేతనే బంధకములు (అనఁగా: జ్ఞానమునకు విరుద్ధములు) అగుటచే, జ్ఞానప్రాప్తియైన పిదప, జ్ఞాని వానిని వదలవలయు నను విశేషమతము భగవంతునకు గీతలయందు గ్రాహ్య మని చెప్పవచ్చును" అని యూహింపఁబడినది. జ్ఞానప్రాప్తి యైనపిదప జ్ఞానియుఁ గర్మలను జేయుచునే యుండవలయు ననుపక్షమునకే, 'జ్ఞానకర్మ సముచ్చయపక్ష' మని నామ మగుటచే శ్రీశంకరాచార్యులచేఁ బైఁ జెప్పఁబడిన యుక్తివాద మంతయుఁ దద్విరుద్ధ మగు ముఖ్యాక్షేపణగా నున్నది. ఈయుక్తివాదము మధ్వాచార్యులవారిచే నెతము సీక

తింపఁబడినది. (గీ. మా. భా. ౩. ౩౧. చూడుము). కాని యీయుక్తివాదము మాకు సమాధానకారకముగను, నిరుత్తరముగను లేదు. కారణ మేమియన: (౧) కామ్యకర్మలు బంధకము లగుటచే జ్ఞానవిరుద్ధము లయినను, ఆట్టి న్యాయము నిష్కామకర్మలకు సంబంధింపదు. మఱియు (౨) జ్ఞానప్రాప్తియైనపిదప మోక్షమునకుఁ గర్మ లక్కఱ లేక పోయినను వేఱొక బలవత్తర మగుకారణముచే, జ్ఞాని జ్ఞానసహితుఁడై నిష్కామకర్మలను జేయుట యావశ్యక మని సిద్ధించుటకు నావాదముచే బాధ యేమియు రానేరదు. ముముక్షువులకు చిత్తశుద్ధిని గలుగఁజేయుటయే యీజగత్తున కర్మయొక్క ముఖ్యముగు నుపయోగముగ నున్నది; లేక, యిందుకే కర్మ లుత్పన్నములయినవి యని నుడువరాదు. కావున, మోక్షము కేగాక, కారణాంతరమునకు స్వధర్మానుసారముగ ప్రాప్తముగు కర్మ సృష్టియందున్న నిఖిలవ్యవహారములను, జ్ఞానిపైతము నిష్కామబుద్ధిచేఁ జేయుట యావశ్యక మని చెప్పవచ్చును. ఈకారణము లెవ్వియో యవి ముందీప్రకరణమున సవిస్తరముగ విచారింపఁబడినవి. ప్రస్తుతమందు చెప్పవలసిన దేమనఁగా: సన్న్యాసమునకు గొనుటకు సిద్ధమైనయర్జునునకు పైకారణములను చెప్పుటకొఱకే గీతాశాస్త్రము ప్రవర్తింపఁబడినది యగుటచే చిత్తశుద్ధ్యనంతరమున మోక్షమునకుఁ గర్మయొక్క యావశ్యకత లేదనువట్టియుక్తివాదముచే గీతలయందు సన్న్యాసమార్గమే ప్రతిపాద్యముగ నున్నదని యనుమానించుటకు (అనుమితి—సోహం) సాధ్యము గాదు. జ్ఞానప్రాప్తి యయినపిదప సన్న్యాసాశ్రమముఁ గైకొని కర్మలను వదలవలె నని యనుట యొక్క మతము. నిజమే కాని యంతమాత్రముచే "గీతయొక్క తాత్పర్యము గూడ నదియే యై యుండవలయును, లేక, శాంకరము, ఆదియుం గాక మఱియే యితర సంప్రదాయ మగునదియు ధర్మ"మని మొదట పట్టుపట్టి తదనుకూలముగు నిట్లీవిధముగ గీతార్థము సమన్వయించుకొనవలయునని చెప్పుట యుక్తము. జ్ఞానోత్పత్తి యైనపిదపను, సన్న్యాసమార్గము నవలంబించుటకంటె కర్మయోగము నవలంబించుట యనునదియే యుత్తమపక్షముగ నున్నది. అని గీతలయొక్క సిద్ధాంతముగ నున్నది. దానిని యితర సాంప్రదాయ మనినను సరే, లేక, లేకున్న విడిచినను సరే. కాని, గీతలకుఁ గర్మయోగమే శ్రేష్ఠ మని యభిప్రాయము. అయినను, సన్న్యాసమార్గము శాస్త్రోక్తముగ విడలవలయునని గీతలకు వితిరస్కారములను సహింపని సంప్రదాయానుసారి యగు వాగ్రహము లేక పోవుటచే సన్న్యాసమార్గవిషయమై గీతల

యం చెప్పుట ననాదరబుద్ధి చూపఁబడలేదు. ఈ విషయమును బాగుగ గుర్తించుకొనవలయును. విపరీతముగ "సన్న్యాసము, కర్మయోగము నను రెండు మార్గములు సమానముగనే నిశ్శ్రేయసకరములు, అనఁగా మోక్షప్రదములు, లేక, మోక్షదృష్టిచే సమాన మైనమూల్యము కలవియె" యని భగవంతుఁడు స్పష్టముగఁ జెప్పినాఁడు. మఱియు ముందు "ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి"—"ఈరెండుమార్గము లొకటియే, అనఁగా, తుల్యబలము గలవిగనే యున్నవి యని యెఱుంగువాఁడే వాని నిజమగు తత్త్వము నెఱింగినవాఁడు". (గీ. ౫. ౫), లేక, కర్మయోగ మైనను దానియందు ఫలాశయొక్క సంన్యాసము చేయవలసియుండును—"న హ్యసంన్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన" (గీ. ౬. ౨.)—ఇటు లీప్రత్యేకము రెండు మార్గములను యుక్తిచేత శక్యమయినంత వఱకు యేకవాక్యత చేసి చూపింపఁబడినది. కాని జ్ఞానప్రాప్తి యయిన పిదప (తొలుత లేకపోయినను) కర్మసంన్యాసము చేయుట, లేక, కర్మయోగము స్వీకరించుట యను రెండు మార్గములు మోక్షదృష్టిచే సమానమయిన యోగ్యత గలవియే యైనను లోకవ్యవహారదృష్టిచే విచారము చేసినప్పుడు సంన్యాసము బుద్ధియందుంచుకొని, అనఁగా బుద్ధిని నిష్కామముగఁ జేసి, దేహేంద్రియములద్వారా లోకసంగ్రహార్థము మనకర్మ నామరణాంతము చేయుచునే యుండవలయును. ఈమార్గ మె యన్నిఁటియందును శ్రేష్ఠ మైనది. కారణ మేమి యనఁగా: సంన్యాసము, కర్మ యోగ మను నీరెండును మోక్షకారణములే యని భగవంతుఁడు నిశ్చయముగ నుపదేశించుటచే అదేరీతిని అర్జునుఁడు యుద్ధమునకుఁ బ్రవర్తించెను. జ్ఞానికిని అజ్ఞానికిని యుండు భేద మెయ్యది యనిన. శరీరకర్మము, అనఁగా: ఇంద్రియముల ద్వారా సంఘటిల్లు కర్మము లొండొంటి కిని జ్ఞానికి నజ్ఞానికి నిరువురకు నొక్కటియె యుండును; కాని యజ్ఞాని దాని నాసక్తబుద్ధిచేతను, జ్ఞాని యనాసక్త బుద్ధిచేతను జేయుచున్నాఁడు. (గీ. ౩. ౨౫) గీతయొక్క యీసిద్ధాంతమే.—

"ప్రాజ్ఞస్య మూర్ఖస్య చ కార్యయోగే సమత్వ మభ్యేతి తను ర్న బుద్ధిః."
(అవిమార. ౫. ౫)

"జ్ఞానికిని మూర్ఖునకును కర్మలు సంఘటిల్లు నపుడు దేహ మొక్కటిగనే యుండును. బుద్ధిమాత్రము వేఱుగ నుండును"—అని భాసకవి తననాటకములో వర్ణించినాఁడు

సంన్యాసమార్గానుయాయులగు కొందఱు టీకాకారులు "గీతయందు వర్ణించినట్లు కర్మలు చేయుమని యుపదేశించినది నిజము; కాని యిప్పుడు నజ్ఞాని యగుటచే

చిత్తశుద్ధికారకములగు కర్మలను జేయుటలోనే యతనికి నధికార మున్నదని మనం బున నుంచికొని, భగవంతుఁ డీవిషయము నుపదేశించెను" అని చెప్పుదురు. సిద్ధావస్థ యందుఁ గర్మత్యాగమే శ్రేష్ఠమని భగవంతునకు సమ్మతి. అటు లగు నేని యర్జును నకు "నీ వజ్ఞానివిగ నున్నావు" అని చెప్పుచుండఁగా, కఠోపనిషత్తునందు నచికేతుఁ డేరీతిని పూర్ణమగు జ్ఞానప్రాప్తి కొఱకు పట్టు పట్టెనో యటులనే యర్జునుఁడు సైతము పట్టుపట్టును. మఱియు నతనికిఁ బూర్ణజ్ఞానము నుపదేశింపవలసివచ్చును. మఱియు నటులు పూర్ణజ్ఞానము నుపదేశించినయెడల, యుద్ధమును విడిచి సంన్యా సముం గైకొనును. దానిచే యుద్ధముయొక్క తనవిధానము చెడిపోవును. ఈభీతిచేఁ దన కత్యంతప్రియభక్తుని మోసగించుటకు శ్రీకృష్ణుఁడు గీత నుపదేశించె నని యర్థ మగును. మఱియుఁ గేవలము తనసంప్రదాయమును సమర్థించుటకొఱకు భగవం తునిమీఁద, నత్యంతప్రియభక్తుని మోసపుచ్చె ననునింద మోపుట కెవరు ప్రవృత్తు లయ్యెదరో యట్టివారితో నెట్టివాదముఁ జేయక మౌనముతో నుండుట శ్రేయస్క రము. "నీవజ్ఞానివి కావునఁ గర్మను జేయుము" అని యర్జునునకు స్పష్టము లగుశబ్ద ములచేఁ జెప్పుటకు భగవంతున కేవిధమయిన భీతియు నుండుటకు కారణము లేనందు వనే, సామాన్యజనులు దమయొక్క భ్రామక మగుయుక్తివాదముచే మోసపోఁ గూడదనియే యీవిషయమును జెప్పుచున్నాము. మఱియు నింగుల కర్జునుఁ డేయాటంకమునైనఁ జెప్పెనేని యతనిని అజ్ఞానిగ నిశ్చయించియే యతనిచేతనే ప్రకృతిధర్మానుసారముగ యుద్ధముఁ జేయించుసామర్థ్యము శ్రీకృష్ణున కుండెను; (గీ. ౧౮. ౫౯ మఱియు ౬౧ చూడు). కాని యట్లు చేయక, జ్ఞానవిజ్ఞానముల నె న్నియు మాఱు చెప్పి (గీ. ౭. ౨; ౯. ౧; ౧౦. ౧; ౧౩. ౨; ౧౪. ౧.). పదునైదవ యధ్యాయము తుద "ఈశాస్త్రము నెఱుఁగుటచే మనుజుఁడు జ్ఞాతయుఁ గృతా ర్థుఁడు నగును." (గీ. ౧౫. ౨౦) అని భగవంతుఁ డర్జునునకుఁ జెప్పినాఁడు. మఱియు నీరీతిగ నతనిని పూర్ణజ్ఞానిని జేసినపిదప నతనియిష్టము ననుసరించియే యుద్ధముఁ జేయించెను. (గీ. ౧౮. ౭౩) దీనివలన జ్ఞాని, జ్ఞానప్రాప్తి యైనపిదప సైతము నిష్కామకర్మలను జేయుచుండుట యనుపక్షమే సర్వోత్తమ మని, భగ వంతుని యభిప్రాయమయినటుల స్పష్టముగా సిద్ధమగుచున్నది. ఇంతియేకాక యర్జునుని కేవల మజ్ఞాని యని చెప్పినను, అతనికి భగవంతుఁ డొనర్చిన యుపదేశ మును సమర్థించుటకై, భగవంతుఁడు, ఏజనకాదిప్రాచీనకర్మయోగుల యొక్కయు, పిదప తనయొక్కయు దృష్టాంత మిచ్చెనో, యవియన్నియు నజ్ఞానికి యిచ్చినవి

రెప్పుడును చెప్పుటకు సాధ్యము కానేరదు. కావున సాంప్రదాయికుల యాగ్రహముచే (పట్టుదలచే) నగు నీశుష్కకోటిక్రమము (వాదము) అన్నివిధముల ననుచితము, త్యాజ్యము ననియు, జ్ఞానయుక్త మగుకర్మయోగమే గీతలలో నుపదేశింపఁబడినది యనియు చెప్పుట న్యాయ్యముగనుండును.

మంచిది. జ్ఞానము కలిగినపిదప సిద్ధావస్థయందును, కర్మత్యాగము (సాంఖ్యము), కర్మయోగము (యోగము), అనునీరెండు మార్గములు మనదేశముననే కాక యితరదేశములయందు సైతము పూర్వాపరముగఁ బ్రవర్తించుచు వచ్చుచున్న ట్లింతవఱకు నిరూపింపఁబడినది. మఱియు (౧) ఈరెండు మార్గములు స్వతంత్రములు, తుల్యబలములు గనున్నవి. ఒకటి రెండవదానియంగము కానేరదు. (౨) వీనిలోఁ గర్మయోగమే మిక్కిలి శ్రేయస్కరమగును,—అని గీతాశాస్త్రముయొక్క యీ విషయసంబంధములో, నేముఖ్య మగురెండు సిద్ధాంతము లేవిగలవో, యవి స్పష్టముగనున్నను, సాంప్రదాయికటీకాకారులు, వాని నేల? యెట్లు? విపర్యాసముఁ జేసినారనువిషయమును స్పష్టపఱచుటకై యీప్రస్తావన యంతయుఁ జెప్పవలసి వచ్చినది. ఇప్పుడు సిద్ధావస్థయందును గర్మత్యాగముఁ జేయుటకంటె నిష్కామబుద్ధిచే నామరణాంతముఁ గర్మలను జేయుట యనుమార్గమే (కర్మయోగమే) యధికశ్రేయస్కరమని ప్రస్తుత ప్రకరణమందున్న ముఖ్యవిషయమును సిద్ధింపఁజేయుటకు గీతలయందు వ్రాయఁబడిన కారణముల నిరూపించెదము. వీనిలోఁ గొన్ని విషయములు సుఖదుఃఖవివేక ప్రకరణమునందు చర్చింపఁబడినవి. కాని యావివేచనము బొత్తిగ సుఖదుఃఖములను గుఱించియే యయియుండుటచే నక్కడ నీవిషయము పూర్ణముగఁ జర్చింపఁబడలేదు. కావున నీప్రకరణ మిందువలయి స్వతంత్రముగ నారంభింపఁబడినది. వైదికధర్మములకుఁ గర్మకాండ మనియు, జ్ఞానకాండ మనియు రెండుభాగము లుండుటచే వానియందుండు భేదము వెనుకటి ప్రకరణమునఁ జెప్పఁబడినది. వానిలోఁ గర్మకాండమందు, అనఁగా: బ్రాహ్మణాదిశ్రౌతిగ్రంథములయందు, ప్రతిగృహస్థుఁడు—వాఁడు బ్రాహ్మణుఁడైనను, లేక, క్షత్రియుఁడైనను—నగ్నిహోత్రముఁ జేయుచు జ్యోతిష్టోమాదియజ్ఞయాగములను దనతనయధికారానుసారముగఁ జేయవలయునని యాజ్ఞయందుండుటచే, వివాహమాడి ప్రతిమనుజుఁడును వంశవృద్ధిఁ జేయుట సైత మతనికిఁ గర్తవ్య మని స్పష్టముగ వచనములున్నవి. ఉదాహరణము: "ఏతద్వై జరామర్యం సత్రం య దగ్నిహోత్రమ్"—"అగ్నిహోత్రరూప మగుసత్రము నడిపింప

వలయును." (శ. బ్రా. ౧౨. ౪. ౧. ౧); "ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సీః"—"సంతతివిచ్ఛేదమును జేయకుము (సంతతమనుసూత్రముం ద్రెంపకుము)"—(తై. ఉ. ౧. ౧౧. ౧.) లేక, "ఈశావాస్యమిదం సర్వం"—"జగత్తునందున్న దంతయుఁ బరమేశ్వరునిచే నధిష్ఠింపఁబడినది. అనఁగా: 'నాది గాదు. అతనిది' యని తెలిసికొనవలయును." మఱియు నిష్కామబుద్ధిచే—

"కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః,
ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే."

"కర్మలను జేయుచునే నూఱుసంవత్సరములు (అనఁగాఁ బురుషాయుర్దాయము) సమాప్తియగునంతకు బ్రతుకుటకు నిచ్ఛగింపవలయును. 'ఏవం', అనఁగా నీయీశావాస్యబుద్ధిచేఁ గర్మలను జేసెనేని యాకర్మలయొక్క లేపము (బంధము), నిను (అనఁగా: పురుషునకు) తగులదు. ఇది తప్ప ఈలేపము(అనఁగా బంధనము)ఁ దప్పించుకొనుటకు రెండవమార్గము లేదు"—(ఈశ ౧ మఱియు ౨); " మొదలగు వచనములు చూడుము. కాని కర్మకాండములో నుండి జ్ఞానకాండములోనికి వచ్చితిమేని "బ్రహ్మవిదాప్నోతి పరం"—"బ్రహ్మజ్ఞానముచే మోక్షము లభించును"—(తై. ౨. ౧.) "నాన్యః పంథా విద్యతేఽయనాయ"—"జ్ఞానముఁ దప్ప మోక్షప్రాప్తికి రెండవమార్గము లేదు"—(శ్వే. ౩. ౮); "పూర్వే విద్వాంసః ప్రజాం న కామయన్తే. కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయమాత్మాఽయం లోక ఇతి తే హ స్మ పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి."—"ప్రాచీనులగు జ్ఞానులకు పుత్రాదులయొక్క యిచ్ఛ లేమిచే, నేహేతువుచే సర్వలోకములును మాయాత్మయే యైనవో, యాహేతువుచేతనే మాకు (రెండవది) ప్రజ యేల కావలయును?" అని యిట్లు చెప్పి, సంతతి, సంపత్తి - స్వర్గాది లోకములలో దేనియొక్క యాసను(అనఁగా: ఇచ్ఛను) నుంచక దానియందుండి నివృత్తులై జ్ఞానులు బొత్తిగ భిక్షాటనముఁజేయుచుఁ దిరుగుచున్నారు"—(బృ. ౪. ౪. ౨౨ మఱియు ౩. ౫. ౧); లేక, "ఈరీతిగ విరక్తుఁడయిన పురుషునకు మోక్షము లభించుచున్నది." (ముం. ౧. ౨. ౧౧), లేక, తుదకు "యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజేత్"—"ఏనిమిషమున బుద్ధికి విరక్తి కలిగెనో యానిమిషముననే సంన్యసింపవలయును;—(జాబా. ౪) ఇట్లు విరుద్ధపక్షము లగువచనములు వైదికగ్రంథములలో స్పష్టముగఁ గాన్పించుచున్నవి. ఈ ప్రకారముగ వేదాంతములో ద్వివిధముగ నుండుటచే (మ. భా. శాం. ౨౪౦. ౫.)

ప్రవృత్తి నివృత్తులలో, లేక, కర్మయోగ సాంఖ్యములలో శ్రేష్ఠ మగుమార్గ మేది యని నిర్ణయించుటకు, రెండవసాధన మేమయినను న్నదా? లేదా? యని విచారించుట యావశ్యకము. ఆచార మనఁగా శిష్టుల వ్యవహారము, పరిపాటి, లేక, ఆచరణము. అది యెట్లున్నదో దానినిం జూచి యీవిషయము నిర్ణయించుటకు శక్యమయి యుండును. కాని యీవిషయములో శిష్టాచారము సైత ముభయవిధముగ నున్నదని కాన్పించుచున్నది. శుక, యాజ్ఞవల్క్యులు మొదలగు వారు సంన్యాస మార్గమును; జనక, శ్రీకృష్ణ, జైగీషవ్యులు మొదలగు జ్ఞానులు కర్మమార్గము నవలంబించి రనియు నితిహాసములవలన స్పష్టమగును. ఈయభిప్రాయము చేతనే "తుల్యం తు దర్శనం" "ఆచారదృష్టిచే నీరెండుమార్గములును తుల్యములుగనే యున్నవి" (వే. సూ. ౩. ౪. ౯.) యని సిద్ధాంతపక్షము నందున్న కోటిక్రమములో బాదరాయణాచార్యులవారు చెప్పియుండుటచే.—

"వివేకీ సర్వదా ముక్తః కుర్వతో నాస్తి కర్తృతా,
అలేపవాద మాశ్రిత్య శ్రీకృష్ణజనకౌ యథా."

"పూర్ణముగ బ్రహ్మజ్ఞాని యైనను సర్వకర్మలను జేసియు శ్రీకృష్ణజనకుల వలె నకర్తయు, నలిప్తుఁడును, సర్వదా ముక్తుఁడుగనే యున్నాఁడు"—అని స్మృతి వచనమందు సైత మున్నది. * అటులే గీతయందు, మనువు, ఇక్ష్వాకువు మొదలగు కర్మయోగుల పరంపరఁ జెప్పిన పిదప "ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వై రపి ముముక్షుభిః" "దీని నెఱింగి జనకాది జ్ఞానులు కర్మ నొనర్చిరి" (గీ. ౪. ౧౫) యని చెప్పియుండుటచే, జనకుఁడె కాక యీ ప్రకారముగ ననేకులు కర్మ నొనర్చిరి యని యితరోదాహరణములు యోగవాసిష్ఠమునందును భాగవతమందును జెప్పఁబడినవి. (యో. ౫. ౭౫; భాగ. ౨ ౯. ౪౩-౪౫) జనకాదులకు పూర్ణబ్రహ్మజ్ఞానము లేదని యెవరైనను శంకింపవచ్చును. అయినను వీరందఱు జీవన్ముక్తులుగనే యున్నారని యోగవాసిష్ఠమునందు స్పష్టముగఁ జెప్పఁబడినది. మఱియు యోగవాసిష్ఠమునందే కాక మహాభారతమునందును వ్యాసులవారు తన పుత్రుఁ డగు శుకుని మోక్షధర్మములను బూర్ణముగఁ దెలిసికొనుటకై తుదకు

* ఈవచనము స్మృతులలో నున్నదని యానందగిరిస్వామి, కఠోపనిషత్తుపై (౨. ౧౯) నున్న శంకరభాష్యటీకయందు వ్రాసియున్నాఁడు. ఈవచన మేస్మృతి యందును మాకుఁ గాన్పింపదు.

బట్టుదలతో జనకుని యొద్ద కంపినటు లున్నది. (మ. భా. శా. ౩౨౫. మఱియు, యో. ౨. ౧. చూడు.) ఈతీరుననే యుపనిషత్తులయందు నశ్వపతి యను కేకయ రాజు ఉద్దాలకఋషికిని (ఛాం. ౫. ౧౧-౨౪), మఱియు కాశీరాజగు నజాత శత్రువు గార్గ్యుఁడగు బాలాకికిని (బృ. ౨. ౧.) బ్రహ్మజ్ఞానమును దెలిపినటుల కథ లున్నవి. అటుల నశ్వపతి, లేక, జనకుఁడు రాజ్యారంభము మొదలుకొని కర్మత్యాగ రూపసంన్యాసమును గైకొనినటుల నెక్కడను వర్ణింపఁబడలేదు. దీనికి విపరీతముగ జనకసులభాసంవాదమున జనకుఁడు "నేను ముక్తసంగుఁడ నై యాసక్తి నుంచక రాజ్యముఁ జేయుచున్నాను. మఱియు నాయొకహస్తము గంధముచేఁ బూయఁబడి నను, రెండవహస్తము శస్త్రముచే ఖండింపఁ బడినను నాకు సుఖదుఃఖములు సమా నములుగనే యున్నవి" అని యీమొదలగు తనస్థితిని వర్ణించి (మ. భా. శాం. ౩౨౦. ౩౬) పిదప సులభతో నిట్లు—

"మోక్షే హి త్రివిధా నిష్ఠా దృష్టా ఉన్యై ర్మోక్షవిత్తమైః,
జ్ఞానం లోకోత్తరం యచ్చ సర్వత్యాగశ్చ కర్మణామ్.
జ్ఞాననిష్ఠాం వద న్త్యేకే మోక్షశాస్త్రవిదో జనాః,
కర్మనిష్ఠాం త థైవాన్యే యతయ సూక్ష్మదర్శినః.
ప్రహాయోభయ మప్యేవం జ్ఞానం కర్మ చ కేవలమ్,
తృతీయేయం సమాఖ్యాతా నిష్ఠా తేన మహాత్మనా."

(మ. భా. శాం. ౩౨౦. ౩౮.)

"మోక్షప్రాప్తికొఱకు మూఁడువిధములగు నిష్ఠలను మోక్షశాస్త్రవేత్తలు వడువుచున్నారు. (౧) జ్ఞానమును సంపాదించి సర్వకర్మలను వదలుట; దీనినే కొందఱు మోక్షశాస్త్రజ్ఞులు జ్ఞాననిష్ఠ యని చెప్పుదురు. (౨) అటులె యితర మగు సూక్ష్మదర్శులగుజనులు కర్మనిష్ఠను జెప్పుదురు. కాని, జ్ఞానము, కేవల కర్మ, యనురెండునిష్ఠలను వదలి (౩) యీమూఁడవదగు (అనఁగా: జ్ఞానముచే నాసక్తిఁ బోఁగొట్టుకొని కర్మనుజేయుట) నిష్ఠయే (నాకు) ఆమహాత్ములచే (పంచ శిఖాచార్యులచే) వక్కాణింపఁబడినది."— నిష్ఠాశబ్దమునకు సామాన్యార్థము కడపటిస్థితి, ఆధారము, లేక, యవస్థ యగును. కాని యీస్థలమందును, గీతల యందును నిష్ఠాశబ్దమునకు "ఏవిధమయిన యాయుఃక్షేపణచే గుడకు మోక్షము లభించునో యాయాయుఃక్షేపణముయొక్క మార్గ"మని యర్థము వివక్షిత మగు టచే (ఆయుఃక్షేపణ మనఁగా తా నున్నంతవఱకు నాచరించువిధి) గీతలపై నున్న

శాంకరభాష్యమునందు సైతము నిష్ఠా=అనుష్ఠేయతాత్పర్యం, అనఁగా: యావజ్జీవ మేఁ యనుష్ఠేయమో, అనఁగా: ఏదియాచరింపఁదగినదో, దానియందు తత్పరత, అనఁగా: నిమగ్నుఁడయి యుండుట, యనియే యర్థమును జేసికొనవలయును. యావజ్జీవము నాచరణీయములగు నీమార్గములలో జైమిన్యాదిమీమాంసకులు జ్ఞానమునకు మహత్త్వము నీయక యజ్ఞాదికర్మలను జేయుట మాత్రముచేతనే మోక్షము లభ్య మగునని నుడివిరి.

"ఈజానా బహుభిః యజ్ఞైః బ్రాహ్మణా వేదపారగాః,
శాస్త్రాణి చే త్ప్రమాణం స్యుః ప్రాప్తా స్తే పరమాం గతిమ్."

కారణ మేమి యన: అటు లంగీకరింపకపోయితి మేని శాస్త్రముయొక్క- అనఁగా: వేదముయొక్క- యాజ్ఞ స్వర్గ మగునని ప్రతిపాదింపఁబడినది (జై. సూ. ౫. ౨. ౨౩ పైన శాబరభాష్యముం జూడుము); మఱియు నుపనిషత్కారులును, బాదరాయణాచార్యులవారును సర్వయజ్ఞకర్మలను గౌణములని నిశ్చయించి కేవల జ్ఞానముచే మోక్షప్రాప్తి యగుననియు, జ్ఞానము తప్ప మఱి దేనిచేనైనను మోక్షము లభించుట శక్యముకానేరదనియు సిద్ధాంతమును చేసినారు. (వే. సూ. ౩.౪. ౧,౨). కాని యీరెండు నిష్ఠలు గాక యాసక్తి విరహిత మగు కర్మలను జేయుట యనుమూఁడవనిష్ఠ పంచశిఖునిచే (స్వయముగ సాంఖ్యమార్గములో నున్నవాఁడయినను) తనకుఁ జెప్పఁబడినది యని జనకుఁడు వక్కాణించెను. "రెండు నిష్ఠలును గాక" యనువచనమువలన నీమూఁడవనిష్ఠ పూర్వమునం దయిన రెండునిష్ఠలలో నేనిష్ఠకు నంగము గాదు, అనఁగా స్వతంత్రముగనె వర్ణింపఁ బడినటుల స్పష్టముగ నున్నది. వేదాంతసూత్రములో సైతము (వే. సూ. ౩. ౪. ౩౨—౩౫) జనకునిచే గ్రహింపఁబడిన యీ మూఁడవనిష్ఠ నిరూపింపఁబడినది. మఱియు భగవద్గీతయందును జనకునిచే గ్రహింపఁబడిన యీమూఁడవనిష్ఠయే తుదవఱకు భక్తిని సంబంధింపఁజేసి ప్రతిపాదింపఁబడినది; కాని మీమాంసకులయొక్క- కేవలము, అనఁగా జ్ఞానవిరహితమగు, కర్మమార్గము మోక్షప్రదము గామిచె కేవలము స్వర్గప్రదముగనే యున్నదని గీతలయొక్క- సిద్ధాంతము. (గీ. ౨. ౪౨—౪౪; ౯. ౨౧.) ఈ హేతువుచే నేమార్గము మోక్షప్రదముగాదో దానిని నిష్ఠ యనుటకు సాధ్యము కానేరదు. కారణ మేమి యన: దేనిచేఁ దుదకు మోక్షప్రాప్తి యగునో యామార్గమునే నిష్ఠ యని చెప్పవలయు ననువ్యాఖ్యాన మందఱకు నంగీకార్యమె. కావున

నందలి మతములను సామాన్యముగ ననువదించునపుడు, జనకుఁడు మూఁడునిష్ఠలను జెప్పియుండినను మీమాంసకులయొక్క కేవలమైన, అనఁగా, జ్ఞానవిరహితమైన, కర్మమార్గనిష్ఠ నివర్గములో నుంచి తీసి వైచి సిద్ధాంతపక్షమున స్థిరముగ నుండెడు నిష్ఠలే గీతయొక్క మూఁడవయధ్యాయారంభమున వర్ణితమైనవి. (గీ.3.3.) కేవల జ్ఞానము(సాంఖ్యము), జ్ఞానయుక్తమగు నిష్కామకర్మయు(యోగము) నిరెండును అనిష్ఠలగును. మఱియు సిద్ధాంతీకరింపఁబడిన రెండునిష్ఠలతోను మూఁడవది యగు (జనకునిరీతిని మూఁడవది యగు) నిష్ఠను సమర్థించునిమిత్తమయి "కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః"—"జనకుఁడు మొదలగువారేరీతిని కర్మలను జేయుచు సిద్ధిని పొందిరో" (గీ. 3. ౨౦)—యని ప్రాచీనమగు సిద్ధాంతము చెప్పఁబడినది. జనకుఁడు మొదలగు రాజర్షులవిషయమును వదలినను వ్యాసులవారు విచిత్రవీర్యునివంశము నుద్ధరించు నిమిత్తము ధృతరాష్ట్ర పాండువులను క్షేత్రజాలగుపుత్త్రులను బుట్టించిరి. మఱియు మూఁడు వత్సరము లెడతెగని పరిశ్రమ యొనర్చి జగత్తు నుద్ధరించు నిమిత్తము మహాభారతమును వ్రాసిరి. మఱియు కలియుగమున స్మార్తము, అనఁగా సంన్యాసమునకు శ్రీశంకరాచార్యులవారును దమ యసామాన్యమగు జ్ఞానోద్యోగములచే, ధర్మసంస్థాపనను జేసిరి; ఇది యెల్లరెఱింగిన విషయమే. విశేషము చెప్ప నేల? బ్రహ్మదేవుఁడు స్వయముగఁ గర్మలనుజేయుటకుఁ బ్రవర్తించినప్పుడె సృష్ట్యారంభమయినందున, మూలబ్రహ్మవలన మరీచ్యాది సప్తమానసపుత్త్రు లుత్పన్నులై, వారు సంన్యాసముం గైకొనక సృష్టిక్రమమును నడిపించుటకయి యామరణాంతము ప్రవృత్తిమార్గమునే యవలంబించిరి. మఱియు సనత్కుమారుఁడు మొదలగురెండవసప్తమానసపుత్త్రులును బుట్టుట మొదలు విరక్తులేయై, నివృత్తిమార్గములోనివారైరట్లు మహాభారతమునందున్న నారాయణీయ ధర్మనిరూపణలో వర్ణింపఁబడినదని పైఁ జెప్పఁబడియే యున్నది. (మ. భా. శాం. ౩౩౯ మఱియు ౩౪౦) బ్రహ్మజ్ఞాని యగుపురుషుఁడు, లేక, బ్రహ్మదేవుఁడే యైనను గర్మలను జేయుచుండుట యను ప్రవృత్తిమార్గము నేల స్వీకరించు ననుదానికి వేదాంతసూత్రములలో "యావదధికారమవస్థితి రాధికారిణామ్"—"ఎవరికి నే యధికారము నీశ్వరనిర్మితమో యది పూర్ణమగు పర్యంతము కార్యమున నుండి విముక్తి కానేరదు" (వే. సూ. 3. 3. 3౨)—ఈరీతిగ నుపపత్తి చెప్పఁబడినది. ఈయుపపత్తిని పిదప పరీక్షించెదము. ఉపపత్తి యెట్లున్నను జగత్తుయొక్క యారంభము మొదలుకొని బ్రహ్మజ్ఞానులలోఁ గొందఱు ప్రవృత్తిమార్గా

ఫలంబులని, కొందఱు నివృత్తిమార్గావలంబు లని రెండుపక్షములవా రున్నారను విషయము నిర్వివాదముగనే యున్నది; దానివలన వీనిలో శ్రేష్ఠ మేది యని యీ నిర్ణయమునుండియే నిర్ణయించుటకు సాధ్యము కానేరదనియు స్పష్టమగుచున్నది. కాని పూర్వాచార మీరీతిన ద్వివిధ మగుటచేఁ గేవలాచారమున నుండియే, నివృత్తి శ్రేష్ఠమైనదా? లేక, ప్రవృత్తి శ్రేష్ఠమైనదా? యని సిద్ధాంతీకరించుటకు సాధ్యము కాకపోయినను గర్మబంధమునుండి విముక్తుఁడయిననే కాని మోక్షము లభింపదని నిర్వివాదముగ నుండెనేని, జ్ఞానప్రాప్తియైనపిదప తృష్ణామూలక మగుకర్మలయొక్క బంధనమును శక్యమయినంత త్వరలోఁ ద్రెంపి వైచుటయే శ్రేయస్కరము, అని కల్యాణమార్గమునందున్న జనులయొక్క కోటిక్రమ మయి యున్నది. మహాభారతమునందున్న శుకానుశాసనమున—దీనినె శుకానుప్రశ్న మనియుఁ జెప్పుదురు—సంన్యాసమార్గమె ప్రతిపాదించియుండుటచే నచ్చో శ్రీశుకులవారు—

> "యదిదం వేదవచనం కురు కర్మ త్యజేతి చ,
> కాం దిశం విద్యయా యాంతి కాం చ గచ్ఛంతి కర్మణా."

"వేదము కర్మలను విడువు మని చెప్పుచున్నది. మఱియుఁ గర్మలను జేయు మనియుం జెప్పుచున్నది; కాని విద్యచే, అనఁగా, కర్మవిహీన మగుజ్ఞానముచేతను, కేవలకర్మచేతను, నేమి గతి లభించును. ఇది నాకుఁ జెప్పుము." (శాం. ౨౪౦. ౧.) అని వ్యాసులవారి నడిగినపిదప నతనికి నుత్తర మిచ్చుచు శ్రీవ్యాసుల వారు —

> "కర్మణా బధ్యతే జంతుః విద్యయా చ ప్రముచ్యతే,
> తస్మాత్కర్మ న కుర్వంతి యతయః పారదర్శినః." (శాం. ౨౪౦. ౭)

"కర్మచేఁ బ్రాణి బంధింపఁబడును. మఱియు విద్యచే ముక్తుఁ డగును. కావున నెవరు పారదర్శులగు (పారంగతు లగు) యతులు, లేక, సన్న్యాసులో వారు కర్మలనుజేయరు."—అని నుడివిరి. ఈశ్లోకముయొక్క ప్రథమచరణము వెనుకటిప్రకరణమున నాచే చర్చింపఁ బడినది. "కర్మణా బధ్యతే జంతుః విద్యయా చ ప్రముచ్యతే" ఈసిద్ధాంతవిషయమై యేమియు వాదము లేదు. "కర్మణా బధ్యతే" అనఁగ, "జడము, లేక, యచేతన మగు కర్మ మెవరిని బంధింపఁ జేయదు, మఱియు వదలియు వేయదు? మనుజుఁడు ఫలాశచేఁ గాని తన యాసక్తిచేఁ గాని కర్మయందు బద్ధుఁ డయినాఁడు. ఈయాసక్తి వదలి

పోయినయెడల నతఁడు కేవల బాహ్యేంద్రియములచేఁ గర్మఁ జేసినను ముక్తుఁడె యగును" అని తేలునట్లు స్పష్టముఁ జూపింపఁబడినది. ఈయర్థమునే మనస్సున నుంచుకొని యధ్యాత్మరామాయణమునందు (౨. ४. ४౨.) రామచంద్రుఁడు లక్ష్మణునకు—

"ప్రవాహపతితః కార్యం కుర్వన్నపి నలిప్యతే,
బాహ్యే సర్వత్ర కర్తృత్వ మావహన్నపి రాఘవ!"

"కర్మమయ మగు సంసారముయొక్క ప్రవాహములోఁ బడినమనుజుఁడు, బాహ్యములు సర్వప్రకారములు నగుకర్మలను చేసినను, అలిప్తుఁడుగనే (సంబంధము లేనివానివలె) యుండుచున్నాఁడు." అని చెప్పెను. అధ్యాత్మశాస్త్రము యొక్క యీసిద్ధాంతమును బాగుగ గమనించితి మేని కర్మము దుఃఖమయ మనియు, దానిని వదలుట యావశ్యకము కామిచే, వ మనస్సును శుద్ధమును సమమును జేసికొని, ఫలాశ విడిచె నేని సర్వకార్యము లగునని కన్పట్టు చున్నది. కావున జ్ఞానమునకు కామ్యకర్మ మనువిరోధ మున్నను, నిష్కామకర్మమునకు జ్ఞానమునకు నేమియు విరోధముండ నేరదని తాత్పర్యము. ఈహేతువుచేతను గీత యందు "తస్మాత్కర్మ న కుర్వంతి"—"కావున కర్మలను జేయరు"—అను వాక్యమునకు మారుగ—

"తస్మాత్కర్మసు నిస్స్నేహా యే కేచి త్పారదర్శినః." (అశ్వ. ౫౧.౩౩).

"కావున పారదర్శి యగుపురుషుఁడు కర్మలయం దాసక్తి యుంచఁడు" అని వాక్యము లుండుటచేఁ దత్పూర్వమున—

"కుర్వతే యే తు కర్మాణి శ్రద్దధానా విపశ్చితః,
అనాశీర్యోగసంయుక్తా స్తే ధీరాః సాధుదర్శినః." (అశ్వ ౫౦.౬,౭)

"ఏజ్ఞానులు శ్రద్ధతో ఫలాశ నుంచక (కర్మ—) యోగమార్గము నవలంబించి కర్మలను జేయుచున్నారో వారే సాధుదర్శు లయి (బాగుగ నాలోచింగినవారుగ) యున్నారు." అని కర్మయోగమార్గము బాగుగఁ బ్రతిపాదింపఁబడినది. అరీతినే—

"య దిదం వేదవచనం కురు కర్మ త్యజేతి చ"

ఈపూర్వార్ధమును సంబంధించియే—

"తస్మా ద్ధర్మా నిమౌ సర్వా న్నాభిమానాత్సమాచరేత్"

"వేదము కర్మలను జేయుము. మఱియుఁ గర్మలను వదలుము" అని రెండు ప్రకారములుగఁ జెప్పుచున్నది. కావున—(కర్తృత్వముయొక్క) అభిమానము కొందక మనము మనసర్వకర్మలను జేయవలయును." (వన. ౨. ౩౭)—అని యరణ్య పర్వమున శౌనకులు యుధిష్ఠిరునకు నుపదేశించిరి. శుకానుప్రశ్నమందును—

"ఏషా పూర్వతరా వృత్తిః బ్రాహ్మణస్య విధీయతే,
జ్ఞానవా నేవ కర్మాణి కుర్వన్ సర్వత్ర సిద్ధ్యతి."
(మ. భా. శాం. ౨౩౭. ౧; ౨౩౪. ౩౯)

"జ్ఞానవంతుఁడై సర్వకర్మలను జేయుచునే సిద్ధిని సంపాదించుట బ్రాహ్మణునకుఁ బూర్వముకంటె పూర్వ మగు (పూర్వతర) వృత్తిగ నున్నది."—అని వ్యాసులవారు శుకునకు రెండుపర్యాయములు స్పష్టముగఁ జెప్పినారు. "జ్ఞానవా నేవ" యనుపదముచే జ్ఞానప్రాప్తియయినపిదప జ్ఞానయుక్తములగు కర్మలే యిచ్చో వివక్షితములని స్పష్టముగనే యున్నది. రెండుపక్షములందున్నయీవచనములను నిష్పక్షపాతబుద్ధితో శాంతముగవిచారించితి మేని "కర్మణా బధ్యతే జంతుః" ఈవాదక్రమముచే "తస్మా త్కర్మ న కుర్వన్తి" "కావునఁ గర్మలను జేయరు"— ఈకర్మత్యాగపర మగునమమానమొక్కటియే వెలువడదు. అందుచే "తస్మా త్కర్మసు నిస్స్నేహాః"—"కావున కర్మలయం దాసక్తిని యుంచరు"— ఈనిష్కామబుద్ధిచే కర్మలను జేయుట యను రెండవయనుమానము సైత మంత యోగ్యత గలదియే యని సిద్ధమగుచున్నది; ఈరీతిగ నీరెండనుమానములను మేమే కల్పించుటలేదు. స్పష్టముగ వ్యాసులవారును ఈయర్థమునే వ్రాసిరి.

"ద్వా విమా వథ పంథానౌ యస్మిన్ వేదాః ప్రతిష్ఠితాః,
ప్రవృత్తిలక్షణో ధర్మః నివృత్తిశ్చ విభాషితః." *
(మ. భా. శాం. ౨౪౦. ౬)

"సమానముగ వేదాధారముఁ గలిగిన యే రెండుమార్గము లున్నవో వానిలో మొదటిది ప్రవృత్తిపరమగు ధర్మము. రెండవది నివృత్తి (అనఁగా:

* ఈశ్లోకమునందలి నాలవచరణమునకు 'నివృత్తిశ్చ విభావితః' అనియు పాఠాంతరము గలదు. ఏపాఠము నంగీకరించినను మొదట 'ద్వావిమా' అని యంగీకరించి యుండుటచే నీరెండుమార్గములు స్వతంత్రము లైనవే యనువిషయము నిర్వివాదముగ నున్నది.

సన్న్యాస) పరమగుధర్మము"—అని ఈశుకానుప్రశ్నమునందలి శ్లోకమున స్పష్ట
ముగఁ జూపింపఁబడినది. అటులే నారాయణీయధర్మములలో సైత మీ
రెండుమార్గములును వేర్వేఱుగ (స్వతంత్రముగ) సృష్ట్యారంభమున నుండియూ
వచ్చుచున్నటుల వర్ణింపఁబడిన దని పూర్వమునందె చెప్పియున్నాను. కాని మహా
భారతమునందు ప్రసంగానుసారముగ నీరెండుమార్గములు వర్ణింపఁబడియుండు
టచేఁ బ్రవృత్తిమార్గమును వలె నివృత్తిమార్గమును సైతము సమర్థించువచనములు
నామహాభారతగ్రంథమునందే కాన్పించుచున్నవి; మఱియు గీతలపై నున్న సంన్యాస
మార్గీయటీకలలోనివి (అనఁగా: నివృత్తిమార్గముయొక్క వచనములే) ముఖ్యము
లని తెలిపి యవి తప్ప రెండవమార్గమే లేనటులును, అటులుండిన, నది గౌణము
(అనఁగా: సన్న్యాసమార్గమున కంగము) గ నున్నదనియును ప్రతిపాదించుటకుఁ
బ్రయత్నించుచున్నారు. కాని యీప్రతిపాదనము సాంప్రదాయికులయాగ్రహ
మునకు లోనిదిగనున్నది. అందుచే గీతార్థము సరళముగను, స్పష్టముగ నుండినను
ప్రకృతకాలమునం దది సందిగ్ధమైనది. "లోకే 'స్మిన్ ద్వివిధా నిష్ఠా" (గీ. ౩. ౩)
అని గీతలయందున్న యీ శ్లోకముతో సమానమయినదియె "ద్వావిమా వథ
పంథానా" అను శ్లోకమయియున్నది. అనఁగా: రెండుతుల్యబలము గలమార్గము
లిచ్చో చెప్పుటకు కారణమైయున్నది యని స్పష్టమగుచున్నది. కాని, యీస్పష్ట
మగు నర్థమునకుఁ గాని, లేక, పూర్వాపరసందర్భముపై ధ్యానమునకుఁగాని, లక్ష్యము
నుంచక యీ రెండుశ్లోకములందును రెండుమార్గములు ప్రతిపాద్యములు కావని
యు నొకేమార్గము ప్రతిపాద్యమనియు రూపించుట కనేకులు ప్రయత్నించు
చున్నారు

కర్మసన్న్యాసము (సాంఖ్యము), మఱియు నిష్కామకర్మ (యోగము) అని
వైదికధర్మములకు రెండుస్వతంత్రమార్గము లీవిధముగ నిష్పన్నము లయినచో, నవి
వైకల్పికములని యంగీకరింపక "సన్న్యాసముకంటె కర్మయోగముయొక్క మహ
త్త్వ మధికము" అని గీతలముఖ్యమగుసిద్ధాంతము కావున కర్మయోగముయొక్క
శ్రేష్ఠత్వమునుగూర్చి గీత లీవిధముగఁ జెప్పుచున్నవి. ఏజగత్తున మన ముందున్నా
మో యాజగత్తును, దానియందు మనము క్షణమాత్రము జీవించియుండుటయు నను
నవి సైతము కర్మలే యగు నేని కర్మలను వదలు టెట్లు? మఱియు నీజగత్తునందు
(అనఁగా: కర్మభూమియందే) యుండవలయు నేని కర్మ మనలను వదలు టెట్లు!
దేహ మున్నంతపర్యంతము క్షుత్పిపాసలు మొదలగు వికారములు వదలవని మనము

ప్రత్యక్షముగఁ జూచుచున్నాము. (గీ. ౫. ౭. ౯). మఱియు వాని నాపుటకు, బిచ్చమెత్తుకొనుట యను లజ్జాయుక్తమగు కర్మ నాచరించుటకు సైతము సంన్యాస మార్గానుసారముగ స్వాతంత్ర్యమున్నయెడల, ననాసక్తబుద్ధితో నితరవ్యావహారిక ములగు శాస్త్రోక్తకర్మల నొనర్చుటకైన నాటంకమేమి? కర్మపాశములో మనస్సు మగ్నమగుటచే బ్రహ్మానందము లభింపకపోవును, లేక, బ్రహ్మాత్మైక్యరూపమగు నద్వైతబుద్ధి గాని చెడిపోవు ననుభీతిచే నితరకర్మలను వదలెనేని అతనియొక్క మనోనిగ్రహ మిప్పటికి సైత మపరిపక్వముగనే యున్నదని చెప్పవలయును; మఱియు మనోనిగ్రహము దృఢము గాకపోవునేని చేయఁబడినకర్మత్యాగము గీతానుసారముగ మోహమయములు, లేక, మిథ్యాచారము లగును. (గీ. ౧౮. ౭; ౩. ౬) ఇంతియేకాక యీరీతిగ నపరిపక్వమగు మనోనిగ్రహమును చిత్తశుద్ధి ద్వారా పూర్ణమును జేయుటకు, నిష్కామబుద్ధిని వృద్ధిఁ జేయు యజ్ఞదానాదిగృహస్థాశ్రమసంబంధమగు శ్రౌతములు గాని, స్మార్తములు గాని యగుకర్మలనె యిట్టి మనుజుఁడు సేయవలయునని చెప్ప నక్కఱ లేకయే సిద్ధించును. ఈవిధమగు కర్మత్యాగ మెప్పుడును శ్రేయస్కరము కానేరదని సారాంశము. మనస్సు నిర్విషయమగుటచే మనుష్యునియొక్క స్వాధీనతలో నున్నదని చెప్పితిమేని యతనికి కర్మ చేయుట కాటంక మేమి? లేక, కర్మలను జేయనని వ్యర్థముగ నేల పట్టుపట్టవలయును? వర్షాకాలమునకు నిర్మింపఁబడిన ఛత్రము వర్షమునందే పరీక్షింపఁబడినట్లును;

"వికారహేతౌ సతి విక్రియంతే యేషాం న చేతాంసి త ఏవ ధీరాః."

(కుమార ౧. ౫౯)

"ఏకారణముచే వికార ముత్పన్నమగునో యాకారణము, లేక, యావిషయము కన్నుల కెదుట నుండినను, ఎవరియొక్క యంతఃకరణము మోహవికారమును జెందదో యాపురుషులే ధైర్యశాలు రని చెప్పవలయును"— అని కాళిదాసు చెప్పినటులును, కర్మలు సేయునప్పుడును మనోనిగ్రహము పూర్ణముగఁ గలిగినదా? లేదా? యని యితరులకును స్వయముగఁ గర్తకును దెలియఁగలదు. కావున ఏపక్షమునందు సైతము శాస్త్రముచే ప్రాప్తమయిన (అనఁగా: ప్రవాహపతితమగు) కర్మలను జేయవలయు ననియే సిద్ధమగుచున్నది. (గీ. ౧౮. ౬) "మనస్సు స్వాధీనముగ నున్నందున ప్రాప్తమయిన చిత్తశుద్ధి, కర్మలు చేయుటచే చెడిపోవు ననుభీతియు లేదు. కాని మోక్షప్రాప్తికి నావశ్యకముగ గాని వ్యర్థకర్మలను జేసి దేహమును కష్టపెట్టుట కిచ్చగింప" రని చెప్పితిమేని

కాయక్లేశభయముచే (అనఁగా: దేహమునకుఁ గష్టము కలుగునను భీతిచేఁ) జేయఁబడినయీకర్మత్యాగము 'రాజస' మయినందున, త్యాగమువలన నేఫలమును సంపాదించుకొనవలయునో యది యీప్రకారమగుకర్మత్యాగమును చేయుటలో సిద్ధింపదు. (గీ.౧౮.౮)కాని "కర్మలను వదలుటేల? అన్నికర్మలును మాయాసృష్టి యందయినవి కావున నే యనిత్యము లగుటచే బ్రహ్మసృష్టియందున్న నిత్యమగు నాత్మ దీనిలో పడుట యోగ్యము కానేర" దని యెవరయినను చెప్పినను అదియు సరియగు నుత్తరము కానేరదు. కారణ మేమి యన: పరబ్రహ్మమే స్వయముగ మాయచే నాచ్ఛాదితమగునేని మనుజుఁడు సైతే మాతీరున మాయలో ప్రవర్తించుట కాటంక మేమి? బ్రహ్మసృష్టి మాయాసృష్టియు నని సర్వజగత్తున నేరీతిగ రెండు భాగములు కన్పట్టుచున్నవో యదే రీతిని మనుష్యునియొక్క యాత్మ యనియు దేహేంద్రియము లనియు రెండుభాగములు గాన్పించుచున్నవి. వీనిలో నాత్మకును బ్రహ్మకును సంబంధమును గలుగఁజేసి, యాత్మను బ్రహ్మములో లయమును చేసినను, మఱియు నీబ్రహ్మాత్మైక్యజ్ఞానముచే బుద్ధిని నిస్సంగముగనుంచి కేవలము మాయిక మగు దేహేంద్రియములచే మాయాసృష్టియందున్న వ్యవహారములను జేసినను చాలును. ఈరీతిగ సంచరించితివేని, అనఁగా: మోక్షమునకుఁ బ్రతిబంధము కానేర దను టెంతియొ కాక దీనితో దానిని సంబంధింపఁజేసి, సృష్టియొక్క యేభాగము నైన నుపేక్షించిన, లేక, విచ్ఛేదముఁ జేసిన, దోషము తగులక బ్రహ్మసృష్టియు మాయాసృష్టియు—పరలోకము, ఇహలోకము—ఈరెంటియందు కర్తవ్యకర్మను జేయుటచే శ్రేయస్సు నీకు లభించును. ఈశోపనిషత్తునం దీసిద్ధాంతమే ప్రతిపాదింపఁబడినది. (ఈశ. ౧౧). కాని యీశ్రుతివచనములయొక్క విచార మనంతరము చేయవగు. ప్రస్తుతవిషయ మేమనఁగా: బ్రహ్మాత్మైక్యజ్ఞాన మనుభవించుజ్ఞాని మాయాసృష్టి యందలివ్యవహారమును, కేవలము శరీరముచేతను, మఱియు కేవలేంద్రియములచేత నే చేయుచున్నాఁడని యేది గీతలయందు వర్ణితమో (గీ. ౪. ౨౧; ౫. ౧౨) దాని యందున్న తాత్పర్య మిదియే. ఈహేతువుచేత నే పదునెనిమిదియవయధ్యాయమున "నిస్సంగబుద్ధిచే ఫలాశను వదలి ముఖ్యకర్తవ్యము లని కర్మలను చేయుటయే సత్య మగు 'సాత్త్విక' కర్మత్యాగ మగును. కర్మలను వదలిన సత్యమగు కర్మత్యాగము కానేర" దని సిద్ధాంతము చేయఁబడినది. కర్మ మాయాసృష్టియందున్నను, అది పరమేశ్వరుని యేయగమ్యమగుకారణమువలననో నిర్మింపఁబడియుండుటచే దానిని వదలుట యనువిషయము మనుష్యునిస్వాధీనముగ లేదు. పరమేశ్వరాధీనముగ

నున్నది. మఱియు బుద్ధిని నిస్సంగముగ నునిచి కేవలము శారీరకకర్మలను జేయుటచే నవి మోక్షమునకుఁ బ్రతిబంధకములు గావని నిర్వివాదముగనే యున్నది. అయిన చిత్తమున వైరాగ్య ముంచికొని కేవలేంద్రియములద్వారా శాస్త్రప్రాప్తములగు కర్మలను చేయుటలో నాటంక మేమి? “న హి కశ్చిత్ క్షణ మపి జాతు తిష్ఠ త్యకర్మకృత్” “ఈజగత్తున క్షణమాత్రమయిన నెవ్వఁడును గర్మ లేనిది యుండ నేరఁడు.” (గీ.3. ౫. ౧౮-౧౧) అని గీతలయందును “నైష్కర్మ్యం న చ లోకే ఽస్మి న్ముహూర్త మపి లభ్యతే” (అశ్వ. ౨౦. ౭)—“ఈలోకమునందును (ఎవ రికిని)క్షణమాత్ర మయినను కర్మ యదలిపో” దని యనుగీతలలోఁ జెప్పఁబడినది. మనుజులే కాక సూర్యచంద్రాదులు సైతి మొకేతీరునఁ గర్మను జేయుచున్నారు! విశేషము చెప్పనేల? కర్మయన సృష్టియనియు, మఱియు సృష్టియనఁ గర్మ యనియు నిశ్చితమగుటచే సృష్టి యనుఘటీయంత్రమునకు, లేక, కర్మకు క్షణమాత్రమైనను విశ్రాంతి లేదని మనము ప్రత్యక్షముగఁ జూచుచునే యున్నాము. “కర్మ యదలె నేని తినుటకొఱకు సైతమును దొరక”దని భగవంతుఁడు గీతలలోను (గీ. 3. ౮.) “అకర్మణాం వై భూతానాం వృత్తిః స్యా న్న హి కాచన” “కర్మ చేయని వాఁడు ప్రాణిమాత్రమునకు నిర్వాహము కానేరఁడు.” (వన. 3౨. ౮.) అని వన పర్వమునందు ద్రౌపది యుధిష్ఠిరునకును జెప్పి యుండుటచే, నావిధముననే దాస బోధయందును బ్రహ్మజ్ఞానముంజెప్పి పిదప “ప్రపంచ సాండూన పరమార్థ కేలా, తరీ అన్న మిళేనా ఖాయాలా”—“ప్రపంచమును వదలి పరమార్థమును సంపా దింతు వేని తినుటకు నన్న మైనను లభించదు”(దా.౧౨.౧.3) అని శ్రీసమర్థ రామ దాసుగారును చెప్పుచున్నారు. మఱియు స్వయముగ భగవచ్చరిత్రమును జూచి నను భగవంతుఁడు వేర్వేఱుగ నవతారంబుల నెత్తి, యీమాయికమగు జగత్తున సాధువులపరిత్రాణము, దుష్టులనాశము ననునిరెండుకర్మలనే జగత్తునందును జేయుచు వచ్చుచుండునటుల (గీ. ౪. ౮ మఱియు మ. భా. శాం. 33౯. ౧౦3 చూడుు) కాన్పించుచున్నది; మఱియు నీకర్మలను దాను చేయనినాఁడు జగత్తు చెడి నశించునని భగవంతుఁడే గీతలలోఁ జెప్పియున్నాఁడు. (గీ. 3. ౨౪) స్వయ ముగ భగవంతుఁడును ప్రపంచపోషణము నిమిత్తమై యీరీతిని గర్మలను జేయు చుండెనేని, జ్ఞాన ప్రాప్తి యైన పిదప మనుజుఁడు కర్మలు నిరర్థకములని చెప్పు టలో సార మేమియు లేదని స్పష్టముగ సిద్ధమగుచున్నది; కావున, “యః క్రియా వాన్ స పండితః”—“ఎవఁడు క్రియావంతుఁడో వాఁడె పండితుఁ డగును”

(మ. భా. వన. ౩౧౨.౧౦౯)ఈన్యాయముచే నర్జునుని నిమిత్తముగఁ జేసికొని భగవంతుఁ డందఱకు "ఈజగత్తునందు కర్మత్యాగ మేరికిని శక్యము గామిచే కర్మబాధ తొలఁగక పోవుటకై, తప్పక స్వధర్మానుసారముగఁ బ్రాప్తమగు కర్తవ్యములను ఫలాశ వదలి (అనఁగా : విరక్తబుద్ధిచే) చేయుటయను ముఖ్య మగుమార్గము (యోగము) మనుజుని యధికారములో నుండునదియు, నుత్తమముగ నున్నది" యని యుపదేశించెను. ప్రకృతి తనవ్యవహారములను దప్పక చేయుచునే యున్నది; కాని, దానియందున్న కర్తృత్వాభిమానముయొక్క బుద్ధిని నీవు వదలిన, ముక్తుఁడవే యగుదువు. (గీ. ౩. ౨౭; ౧౩. ౨౯; ౧౪. ౧౯; ౧౮. ౧౬.) ముక్తికొఱకుఁ గర్మను వదలుటగాని, లేక, సాంఖ్యులు చెప్పినటుల కర్మసన్న్యాసరూపమగు వైరాగ్యము గాని యావశ్యకము గాదు. మఱియు నీకర్మభూమియందుఁ గర్మలను బొత్తిగ వదలుటయు శక్యము గాదు. కర్మబంధమును త్రెంపుటకుఁ గర్మత్యాగమావశ్యకము గామిచే, కర్మఫలాశాత్యాగమున నిర్వాహమగుచున్నను, జ్ఞానముచే బుద్ధి నిష్కామమయినందున, సర్వవాసనలు క్షయించినపిదపఁ గర్మలను జేయుట యందుఁ బ్రవర్తించుట కేకారణము మిగిలియుండదు. మఱియు నాకారణమున, (అనఁగా: కాయక్లేశభయముచేఁగాక పోయినను వాసనాక్షయముచే) స్వయముగఁ గర్మలు వదలిపోవునని కొందఱు చెప్పుదురు. మనుజున కీజగత్తున పరమపురుషార్థము మోక్షమే యనియు, ఆమోక్షము జ్ఞానముచేఁ బ్రాప్తమయినవారికి, ప్రజ, సంపత్తి, లేక, స్వర్గాదిలోకములయందున్న సుఖములలో నేవిధమగు నీషణలు, (ఇచ్చట) నుండక పోవుటచే (బృ. ౩. ౫. ౧. మఱియు. ౪. ౪. ౨౨), కర్మలను వదలక పోయినను, అవి వదలుట యనునది యాజ్ఞానముయొక్క సహజమగు రీతినే కడపటిపరిణామముగ సంఘటిల్లు చుండును. ఈయభిప్రాయముచేతనే—

> "జ్ఞానామృతేన తృప్తస్య కృతకృత్యస్య యోగినః,
> న చాస్తి కించి త్కర్తవ్య మస్తి చే న్న స తత్త్వవిత్."

"జ్ఞానామృతముచేఁ దృప్తిఁబొందిన కృతకృత్యుఁడగు పురుషునకుఁ గర్తవ్యమగునవశిష్ట మేమియు నుండదు. మఱియు నుండెనేని వాఁడు తత్త్వవేత్త (జ్ఞాని) కాఁడు"—అని యుత్తరగీతలయందుఁ (౧. ౨౩) జెప్పఁబడినది. *కర్మలను వదలుట జ్ఞానికి తప్పదని యెవరు శంకించుటయు యుక్తము కాదు.

---

* ఈశ్లోకము శ్రుతులయందుండునటుల నిజముగఁ దెలియదు. వేదాన్తసూత్రములపై నున్న శాంకరభాష్యమున నీశ్లోకము కన్పట్టదు; కాని సనత్సుజాతీయ

విపరీతముగ బ్రహ్మజ్ఞానికి నిది యొక యలంకారముగనే యుండును. "అలంకారో హ్యయ మస్మాకం యద్బ్రహ్మాత్మావగతౌ సత్యాం సర్వకర్తవ్యతాహానిః" (వే. సూ. శాం. భా. ౧. ౧. ౪)—అని శ్రీశంకరాచార్యులవారు చెప్పియున్నారు. అయిన, గీతలలోను "తస్య కార్యం న విద్యతే" — "జ్ఞానము కలిగినపిదపఁ గర్తవ్య మేమియు నుండదు"—(గీ.౩. ౧౭). లేక, "సర్వవైదిక కర్మలతో నతనికి ప్రయోజన మేమియు నుండదు. (గీ.౨.౪౬.) మఱియు "యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే"— "యోగారూఢుఁ డగునేని యతనికి శమమనునదియే కారణ మగును (గీ. ౬. ౩.)—ఇటుల వచనము లున్నవి. ఇంతియే కాక "సర్వారంభ పరిత్యాగీ"—"సర్వోద్యోగముల నువదలి వేయువాఁడును" (గీ. ౧౨. ౧౬)—మఱియు "అనికేతః" అనఁగా: "ఇల్లులేనివాఁడు" (గీ. ౧౨. ౧౯) మొదలయినవిశేషణములు సైతము జ్ఞాని నుద్దేశించి గీతలయందు యోజింపఁబడినవి. దీనిగుండ జ్ఞానము కలిగినపిదప తమంతటనే కర్మలు వదలునని చెప్పుట భగవద్గీతలకు మాన్యమని యనేకులయభిప్రాయ మయియున్నది; గాని మామతానుసారముగ గీతలలోనివాక్యముల కీయర్థమును పైనఁజెప్పఁబడిన మొత్తముమీఁదియుక్తివాదమును బాగుగ లేవు. కావున తద్విరుద్ధముగ మేము చెప్పునదంతయు నిచ్చో సంక్షేపముగఁ జెప్పుచున్నారము.

మనుష్యుఁడు జ్ఞానము గలవాఁ డగునేని యతఁడన్నివిధములగు కోరికలును, లేక, వాసనలును వదలవలయునని చెప్పుటయే గీతలకు ముఖ్యముగ మాన్యము కానేరదని, పూర్వమున సుఖదుఃఖవివేక ప్రకరణములో నేను జూపియున్నాను. కేవలవాసన, లేక, కేవల మిచ్ఛ యుండుటయందు నేమియు దుఃఖము లేదు. దానియందు దాసక్తియె దుఃఖమునకు నిజమగుకారణముగ నున్నది. కావున సర్వప్రకారములగు వాసనలను నశింపఁజేయక జ్ఞాత కేవల మాసక్తిని వదలి సర్వకర్మలను జేయవలయు నని గీతాసిద్ధాంతముగ నున్నది. ఈయాసక్తి వదలిపెట్టఁబడెనేని, దానితో సమానముగనే సర్వకర్మలు వదలుటయు నవసరముగాదు; వేయేల? వాసనలు నశించినను సర్వకర్మలను వదలుట శక్యము కానేరదు. వాసన లున్నను లేకపోయినను

భాష్యములో శ్రీశంకరాచార్య లీశ్లోకమును లిఖియించి లింగపురాణములోనిది యని చెప్పినారు. అర్థముం బట్టి యిదిసన్న్యాసమార్గమునకు సంబంధించినదే కాని, కర్మయోగమునకు సంబంధించినది కానేరదని తెలియును. బౌద్ధగ్రంథములయందు సైత మిట్టి వచనములే యున్నవి. (పరిశిష్టప్రకరణము చూడుము).

శ్వాసోచ్ఛ్వాసాదికర్మ లనిశ మొకే తీరున నడుచుచున్నట్లు మనము చూచుచునే యున్నాము. క్షణమాత్రము జీవించియుండుటయుఁ గర్మయే యగుటచేఁ బూర్ణ జ్ఞానము కలిగినను తనవాసనచేతను, వాసనాక్షయముచేతను నవి వదలిపోనేరవు. కారణ మేమి యన: వాసన వదలిపోయిన నేజ్ఞానియుఁ బ్రాణముఁ బోఁగొట్టుకొన డను విషయము ప్రత్యక్షసిద్ధముగనే యున్నది; మఱియు దానివలన "న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్"— "ఎవరయినను కర్మ చేయుచుండిననే తప్ప యుండుటకు శక్యముకాదు" (గీ.౩.౫.)—అనువచనము గీతలలోఁ జెప్పఁబడినది. కర్మభూమియందు కర్మ, స్వభావముచే ప్రాప్తమును ప్రవాహపతితము నగుటచే నపరిహార్యముగ నున్నది. మనుష్యునియొక్క వాసనాధీనము కానేరదు. ఇది గీతా శాస్త్రముయొక్క కర్మయోగమునందలి ప్రాథమికసిద్ధాంతముగ నున్నదనియు, కర్మకును వాసనకును పరస్పరము నిత్యసంబంధము లేదనియు సిద్ధమయినపిదప వాసనాక్షయ మగుచుండఁగనే, కర్మక్షయమైయే యుండవలయు నని చెప్పుట నిరాధారము, నిష్ప్రయోజనము నగును. మఱియు వాసనాక్షయానంతరమున ప్రాప్తమైనకర్మలను జ్ఞాని యేరీతిగఁ జేయవలయు ననునది సహజముగనే తెలుపఁడును. ఈశంకకు సమాధానము గీతలయొక్క మూఁడవయధ్యాయమున వ్రాయఁబడినది. (గీ. ౩. ౧౭.౧౯ మఱియు దానిపై నాటీకను చూడుము) జ్ఞానికి, జ్ఞానప్రాప్తియైనపిదప,తనకు యని యేమికర్తవ్యము నుండదు. ఈమతము గీతలకు మాన్యముగనే యున్నది; కాని గీత, యీకారణమున కర్మమాత్రము వీడిపోదని పిమ్మట చెప్పుచున్నది. జ్ఞానికి కర్తవ్య మేమియు నుండదు. మఱియు కర్మ విడిపోనేరదు. అనేకుల కీరెండుసిద్ధాంతములును పరస్పరవిరుద్ధములుగఁ దోఁచుచుండును. కాని గీతలయందున్న విషయ మట్టిది కాదు. "కర్మమెందుచే నపరిహార్యమై యున్నదో యందుచేతనే జ్ఞాని జ్ఞానోత్తరమునందును, దానిని జేయుచుండవలయు"నని జ్ఞాన-కర్మలకుఁ బరస్పరసంబంధమును గీత చెప్పుచున్నది. జ్ఞానికి స్వార్థమగు కర్మ లేమియు నుండనందున స్వకర్మలను నిష్కామబుద్ధిచే చేయుచుండుటయే నతనికిఁ బ్రాప్తమగును. మూఁడవయధ్యాయముయొక్క ౧౭వశ్లోకమునందు "తస్య కార్యం న విద్యతే" యనుమాటలలో 'తస్య' (అనఁగా: జ్ఞాని యగుపురుషునకు) అనుమాట యధికమహత్త్వము గలదిగ నున్నది. మఱియు దానికి మొత్తముపై భావార్థ మెటుల యున్నది యన నతనికి స్వయముగ తనది యని యేమియు సంపాదింపఁదగినది లేదనుటచేతనే యతఁడు తనకర్తవ్యము నిప్పుడు (అనఁగా: జ్ఞానప్రాప్తియైన)పిదప

నిరపేక్షబుద్ధితోఁ జేయవలయును. మఱియును నీయర్థమే పందొమ్మిదియవశ్లోకము నందు 'తస్మాత్' అనుకారణబోధకపదము ప్రారంభమున నుండి "తస్మా దసక్త స్సతతం కార్యం కర్మ సమాచర"—"కావున శాస్త్రముచేఁ బ్రాప్తమయిన కర్తవ్యములను నిరాసక్తిని వదలి చేయుచుండుము. కర్మలను వదలి పెట్టకుము"—(గీ.౩.౧౯) ఈమాటలచే నర్జునునకు చెప్పఁబడినది యని తాత్పర్యము. మూఁడవయధ్యాయము నందున్న (గీ. ౧౭—౧౯) శ్లోకత్రయమునందు వ్యక్త మగునికార్యకారణభావమును, మఱియు నీయధ్యాయముల యందున్న మొత్తముమీద ప్రకరణములయొక్క సందర్భమునను లక్ష్య ముంచితిమేని సన్న్యసమార్గీయులు చెప్పినటుల "తస్య కార్యం న విద్యతే" యనునది స్వతంత్రసిద్ధాంతముగ నంగీకరించుట యుక్తము కాదని కాన్పించుచున్నది. దీనికిముందు వ్రాయఁబడిన దృష్టాంతములే యుత్తమమును, పూర్వము నైన యుత్తరము లగును. జ్ఞానప్రాప్త్యనంతరమున నేమైనను ములు మిగిలినవి యుండకపోయినను శాస్త్రముచే సంప్రాప్తములగు సర్వవ్యవహార కర్తవ్యములను జేయవలసియే వచ్చును. ఈసిద్ధాంతమును బలపఱచుటకు భగవంతుఁడు వెంటనే—

"న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి." (గీ. ౩. ౨౨)

"ఓ యర్జునా! 'నాకు' యని యీమూఁడులోకములయందుఁ గర్తవ్యమేదియును (అవశిష్టముగ), లేదు. లేక మఱియు నొకానొకవస్తువును సంపాదించుకొనుట(వాసన)యును లేదు. అయినను నేను కర్మను జేయుచునే యున్నాను. ఇది లక్ష్యములో నుంచుకొనుము" అని చెప్పెను. దీనియందున్న "న మే కర్తవ్యమస్తి"— "నాకు కర్తవ్య మేమియు మిగుల లేదు"—ఈశబ్దములు, "తస్య కార్యం న విద్యతే"—"అతని కేమియు కర్తవ్యముండదు"—ఈపూర్వ శ్లోకమునందున్న (గీ. ౩. ౧౭) శబ్దముల ననుసరించియే యున్నది; మఱియు దానివలన "జ్ఞానముచేఁ గర్తవ్య మవశిష్టమై యుండినను, విశేషము చెప్పనేల? యీకారణముచేతనే శాస్త్రమువల్ల సంప్రాప్త మగుసర్వవ్యవహారములు ననాసక్తబుద్ధితోఁ జేయవలయును." అనునర్థము నాలుగైదు శ్లోకములలోను నొక్కి వక్కాణింపఁబడియున్నది. అట్లు లేని పక్షమున 'తస్య కార్యం న విద్యతే' మొదలగు శ్లోకములలోఁ జెప్పినసిద్ధాంతమును దృఢీకరించుటకొఱకు భగవంతునిచేఁ జెప్పఁబడిన తనదృష్టాంతము బొత్తిగ సంబంధింపక పోవును. సిద్ధాంత మొకటియు, నుదాహరణ మందులకు విరుద్ధ మగువేఱొకటి యైన, ననవస్థ ప్రాప్తమగును. ఈయనవస్థను

తప్పించుకొనుటకు సంన్యాసమార్గీయటీకాకారులు "తస్మా దసక్తః సతతం కార్యం కర్మ సమాచర", అను దీనియందును 'తస్మాత్' అను శబ్దమునకు నర్థమును వేఱుగనే చేయుచున్నారు. "జ్ఞాని కర్మలను వదలు ననియే' గీతలలో ముఖ్య సిద్ధాంతముగ నున్నది; కాని యర్జునుఁ డట్టి జ్ఞాని కాక పోవుటచే—'తస్మాత్'—అతఁడు కర్మ చేయవలయునని భగవంతుఁడు చెప్పినాఁడు. కాని గీతోపదేశానంతరమందు నర్జునుఁడు జ్ఞానిగనే యున్నాఁడా?" యనుట బాగుగ నుండలేదని నేను పూర్వప్రకరణమునఁ జూపియుంటిని. ఇంతియకాక 'తస్మాత్' అను దాని శబ్దార్థ మీరీతిగ తలక్రిందు చేయఁబడినను "న మే పార్థాస్తి కర్తవ్యం" మొదలగు శ్లోకములయందు భగవంతుఁడు "తనకు కర్తవ్య మేమియు లేక పోయినను నేను కర్మలను జేయుచున్నా"నని ముఖ్యసిద్ధాంతముయొక్క సమర్థనార్థమై, ఏ తనదృష్టాంతమును చెప్పినాఁడో దానిసంగతియు నిపక్షమున బాగుగఁ గుదురదు. కావున "తస్య కార్యం న విద్యతే" ఈవాక్యమునందు 'కార్యం, నవిద్యతే' యనుశబ్దములు ముఖ్యములని యంగీకరింపక 'తస్య' యను శబ్దము ప్రధానముగ నంగీకరింపవలయును. మఱియు నట్లు చేసితిమేని "తస్మా దసక్తః సతతం కార్యం కర్మ సమాచర" యను దీని కర్థము "నీవు జ్ఞానివి యగుటచే స్వార్థముకొఱకుఁ గర్మ యక్కఱ లేనిమాట నిజమే. కాని నీకు స్వార్థమునకు నవసరము లేక పోయినను నాకు వల దను బుద్ధితో, అనఁగా నిష్కామబుద్ధితో, విహితకర్మలను జేయుము" అని యర్థమును జేయవలసివచ్చును. సంక్షేపముగ చెప్పుటకయి "నాకు వల"ద నుట కర్మను వదలి పెట్టుటకు కారణము కానేరదు. మఱియు కర్మ వదలివేయవలసినది కానందున శాస్త్రమువలన ప్రాప్తమయిన యపరిహార్యకర్మలను స్వార్థత్యాగబుద్ధితోఁ జేయవలయుననియె దానివలన ననుమానము వెలువడును. అని గీతలతాత్పర్యమై యున్నది. మఱియు ప్రకరణానుకూలమగు నర్థమును జూచిన నిదే యర్థమును గైకొనవలయును. ఇదియే కర్మసన్న్యాసకర్మయోగముల కుండుగొప్పభేదము. "నీకు నేమియు నవశిష్టము లేదు; కావున నీ వేమియును చేయకుము" అని సన్న్యాసపక్షీయులు చెప్పుచున్నారు ; మఱియు "నీ కేమి యవశిష్టము లేకపోయినను నీకు కర్తవ్య మగుదాని నంతయును స్వార్థపరమగువాసనను వదలి యెప్పుడనాసక్త బుద్ధితోఁ జేయుము" అని గీత చెప్పుచున్నది. "ఒకహేతువాక్యమునుండి యీతీరున వేర్వేఱగు రెండనుమానము లేల బయలుదేరుచున్నవి? గీత, కర్మ యపరిహార్యమని యంగీకరించియుండుటచే, కర్మను వదలు మనునసుమానము గీతలయందు తాత్త్విక

విచారానుసారముగ బయలుదేరుటయే శక్యముగాదు. అని దీనికి సమాధానమయి యున్నది. కావున 'నిష్ఫల'మను నిషేధవాక్యమునందుండియే, 'స్వార్థబుద్ధిని వదలి కర్మ చేయుము'మని గీతలయందనుమానము చేయఁబడినది. రామునకు బ్రహ్మజ్ఞానమంతయు నుపదేశించినపిదప నిష్కామకర్మయందుఁ బ్రవర్తింపఁజేయుటలో యోగవాసిష్ఠమున వసిష్ఠులు చెప్పినయుక్తివాదము సైత మిదియే విధమగుటచే, యోగవాసిష్ఠముయొక్క చివర భగవద్గీతయందలిస్పష్టాంతిమే శబ్దభేదము సైతముఁ గాన్పింపకుండ(యో. ౬. ఉ. ౧౯౯ మఱియు౨౧౬. ౧౪; గీ. ౩. ౧౯ యొక్క భాషాంతరమున నున్ననాటిప్పణి చూడుము) చెప్పఁబడినది. యోగవాసిష్ఠానుసారముగనే బౌద్ధధర్మమునం దున్న మహాయానపంథయొక్క గ్రంథములలో నివిషయములో గీతయొక్కయనువాదము చేయఁబడినది. కాని విషయాంతర మగునని దానిచర్చ నిచ్చో వదలి తద్విషయికవిచారము పరిశిష్టప్రకరణమునఁ జేయుదుము.

ఆత్మజ్ఞానము కలిగిన నేని 'నేను', మఱియు 'నాది' యను నహంకారము తలుపు భాషయే యేమియు నుండదు (గీ. ౧౮. ౧౬ మఱియు ౨౬). మఱియు దానివలన జ్ఞానియు 'నిర్-మమ'అని చెప్పుచున్నారు. నిర్మముఁ డనగా 'నాది—(మమ) అని చెప్పనివాఁ'డని యర్థ మగును; మఱియు జ్ఞానేశ్వరమహారాజుగారు జ్ఞానిని వర్ణించుచు నదే యర్థమును—

"అణి మీ హే భాష నేణే, మాఝేఁ కాహీఁచ నమ్హణే,
సుఖదుఃఖ జాణేఁ, నాహీఁ జయా."

జ్ఞాని తా ననుట (అహమనుట) నెఱుఁగఁడు. ఏవస్తువును 'నాది' 'మనది' యని చెప్పఁడు. సుఖదుఃఖజ్ఞానము లేనివాఁడుగ నుండును"—అను పద్యములో స్పష్టపఱచినారు—కాని బ్రహ్మజ్ఞానముచే 'నాది' మఱియు 'నేను' అను నీబుద్ధి వదలిపోయినను ఈ రెండు శబ్దములకుఁ బ్రతినిధిగ జగత్తు, మఱియు జగత్తుయొక్క—లేక, క్షేత్రదృష్టిలో మాటలాడవలసివచ్చె నేని 'పరమేశ్వరుఁడు' మఱియు, 'పరమేశ్వరునియొక్క'—అనుశబ్దము లప్పు డాస్థానమున వచ్చును, అని మఱచిపోకూడదు. జగత్తునందున్న ప్రతిసామాన్యమనుజుఁడును తనసర్వవ్యవహారములను నాయొక్క, లేక, నాకొఱకనియె చేయుచున్నాఁడు. కాని జ్ఞానికి మమతాబుద్ధి పోయియుండుటచే నీశ్వరనిర్మిత మగు జగత్తునందున్నసర్వవ్యవహారములును పరమేశ్వరునివిగ నున్నవి. మఱియు వానిని జేయునిమిత్తమయి తిన్న ప్రట్టించిననుబుద్ధితో (అనఁగా: నిర్మమబుద్ధితో) జ్ఞాని వ్యవహరించుటయే జ్ఞానికి నజ్ఞానికి

మన్న భేదము. (గీ. ౩. ౨౪. ౨౫). గీతల యొక్క యీసిద్ధాంతమును గమనించితి మేని "యోగారూఢుం డగుపురుషునకు పిదప శమము కారణ మగును" (గీ. ౬. ౩ మఱి దానిపై నాటిప్పణి చూడుము) అనుశ్లోకమునకు నేది సరియార్థ మనియుం దెలియును. గీతలటీకాకారు లీశ్లోకమునకు యోగారూఢునిచే పిదప 'శమము' అనఁగా శాంతి యనుమార్గ మవలంబింప వలయు ననియు, కర్మము లేదియుం జేయ నవసరము లేదనియు చెప్పఁబడినట్లు వ్యాఖ్యానించిరి. కాని యీయర్థము బాగుగ లేదు. శమ మనఁగా: మనస్సుయొక్క శాంతి యగును. మఱియు నిది కడపటి 'కార్యము' కానందున 'శమము' లేక 'శాంతి' యనునది మఱి యేదేనికైనను కారణ మగును—'శమః కారణ ముచ్యతే' యని యీశ్లోకములోఁ జెప్పఁబడినది. అప్పుడు చెప్పనక్కఱ యుండెడి యీ శమ మనునది 'కారణ' మని యంగీకరించినపిదప దానికి 'కార్య' మేమి? యని విచారింపవలసి యుండును. పూర్వాపరసందర్భమును విచారించితిమేని దానికి 'కర్మ' యే కార్యమగు నని నిష్పన్న మగును; మఱియు యోగారూఢుఁడు చిత్తమును శాంతముఁ జేసికొని యాశాంతి చేతనే తనకుఁ గర్తవ్యములగు వ్యవహారములను జేయవలయునని యీశ్లోకమున కర్థ మగును; టీకాకారులు చెప్పినటుల కర్మలను యోగారూఢుఁడు వదలుట సాధ్యము కానేరదు. అటులె 'సర్వారంభపరిత్యాగీ' అని 'కేతః' మొదలగు పదముల యర్థమును కర్మత్యాగపరముగఁ జేయక ఫలాశాత్యాగపరముగనె చేయవలయు నని యాయాస్థలములం దున్న గీతయొక్క భాషాంతరమునకు సంబంధించియున్న టిప్పణిలో నేను జూపించియున్నాను. ఫలాశను వదలి జ్ఞాని చాతుర్వర్ణ్యాది సర్వకర్మలను యథాశాస్త్రముగఁ జేయుచునే యుండవలయును. దానిని సిద్ధపఱచుటకు స్వీయముగ నుండునట్లు కాక, భగవంతుఁడు జనకాదులవగు [illegible] దృష్టాంతమును జూపించెను. జనకుఁ డొక కర్మయోగి. అతని స్వార్థబుద్ధి యెంతమట్టుకు వదలిపోయె ననఁగా తనరాజధాని తగులఁబడిపోవుచున్నను అందులో తనది పోవున దేదియు లేదని—"మిథిలాయాం ప్రదీప్తాయాం న మే దహ్యతి కించన" (శాం. ౨౭౫. ౪ మఱియు ౨౧౯. ౫౦)—అని యతఁడు స్వయముగనే చెప్పెను. కాని యీరీతిని స్వార్థముగాని, లాభాలాభములుగాని యెంతయును లేక పోయినను, రాజ్యముయొక్క నిఖిలవ్యవహారములను తా నేల చేయుచున్నా నని కారణమును జెప్పుచు జనకుఁడు స్వయముగ—

> "దేవేభ్యశ్చ పితృభ్యశ్చ భూతేభ్యో ఽతిథిభిః సహ,
> ఇత్యర్థం సర్వ ఏవైతే సమారంభా భవంతి వై."

దేవతలు, పితరులు, సర్వభూతములు, (అనగా: ప్రాణులు) మఱియు నతిథి—వీరి కొఱకు నిసర్గ్యావ్యవహారములు నడుచుచున్నవి. నాకొఱకుఁ గాదు. (మ. భా. అశ్వ. ౩౨. ౨౪) స్వార్థమైన కర్తవ్య మవశిష్టము లేకపోయినను లేక స్వయముగ నేవస్తువును బొందవలసియున్నను వాసన లేకపోయినను జనక శ్రీకృష్ణులవలె జగత్తునకు కల్యాణము చేయుటకు ప్రవృత్తులు కారేని యీజగత్తు ఉత్సన్న మగును.—'ఉత్సీదేయురిమేలోకాః'—అని చెప్ప నక్కఱలేదు. (గీ. ౩. ౨౪).

మఱికొందఱు "ఫలాశను వదలవలయును. సర్వప్రకారములగు నిచ్ఛలను వదల నవసరముండదు" అను గీతాసిద్ధాంతమునకును వాసనాక్షయసిద్ధాంతమునకును విశేషభేదము లేదు" అని చెప్పెదరు. కారణ మేమియన: వాసనాక్షయమైన నేమి ఫలాశను వదలిన నేమి ఉభయపక్షములయందును కర్మవిషయమై ప్రవర్తించుటకు నేమియు ప్రయోజనము లేమిచే నేపక్షమును స్వీకరించినను తుదకు కర్మత్యాగమే దానియొక్క పరిణామమగునని చెప్పుదురు; కాని యీయాక్షేపము అజ్ఞానమూలకము, అనఁగా 'ఫలాశా' శబ్దమునకు నిజమగునర్థము తెలియకపోవుటచే పుట్టినది. ఫలాశను వదలుట యనఁగా సర్వప్రకారములగు నిచ్ఛలను వదలుట, లేక, 'నేఁ జేసినకర్మలయొక్క ఫల మెవరికి నెప్పుడు లభింపకూడదు. మఱియు లభించెనేని దాని నెవరును గైకొనరాదు' అని బుద్ధినుంచుట యని యర్థము కాదంగున నాకు నేదోయొకఫల మవశ్యము ప్రాప్తముకావలయునని నేను ఈకర్మను చేయుచున్నానను నీప్రకారపుగు ఫలవిషయకమైన మమత్వముతోఁ గూడుకొనిన ఆసక్తికి, లేక, బుద్ధియొక్క ఆగ్రహమునకు ఫలాశ, సంగము, లేక, కామము అను పేరులు గీతయందు చెప్పఁబడినవి. వెనుక నైదవప్రకరణములోనే నేను వ్యాఖ్యానించియున్నాను; కాని ఫలము లభింపవలయునను ఇచ్ఛ, ఆగ్రహము, లేక, వృథా ఆసక్తి యుండకపోయినను, ప్రాప్తమగు కర్మ కేవలకర్తవ్య మని చేయుటకు బుద్ధియు నుత్సాహము నియాగ్రహముతో సమానముగ తనమనస్సునఁ గలుగక యుండదని చెప్పము. తనయొక్క లాభమే కాక యీజగత్తున రెండవదేదియుఁ గన్పట్టకపోవుటచే, కేవల ఫలేచ్ఛచేతనే, యేపురుషులు కర్మలు సేయుటయందు నిత్యము మగ్నులయి యున్నారో, వారుఫలాశను వదలి కర్మలనుచేయుట శక్యమని తోఁచువారుకారు. ఇది యథార్థమే కాని, జ్ఞానముచే నెవరిబుద్ధి సమము, విరక్తమైనదో వారివిషయ మట్టిది కానేరదు. ఏకార్యమునకైనను నాకు లభించుఫలము కేవలము నాయొక్క కర్మఫలమే యగు నను జ్ఞానము మొదటినుండియు తప్పైనది

యగును. నీటియొక్క ద్రవత్వము, లేక, యగ్నియొక్క యుష్ణత్వము అను వీనిసాహా
య్యము లేనియెడల మనుష్యుఁ డెంతయభ్యాసము చేసినను అతనియొక్క ప్రయత్న
ముచే పాకము సిద్ధించుటసాధ్యముకాదు; మఱియు నగ్ని మొదలగుపదార్థముల యీ
గుణధర్మము లుండుట, లేక పోవుట యనునది మనుష్యునకు స్వాధీనములోనిది లేక,
ప్రయత్నాధీనములోనిది కాదు. కావున కర్మసృష్టియందున్న నిసర్గసిద్ధమగు వివి
ధవ్యాపారములను, లేక, ధర్మములను యథాశక్తి మొదట నెఱింగి యీవ్యాపా
రము తనప్రయత్నమున కేవిధముగ ననుకూల మగునో యట్టిప్రకారమగు తనవ్యాపా
రమును జేయవలసివచ్చును. అనఁగా: మనుష్యప్రయత్నముచే లభించుఫల మంతయు
కేవల మతని ప్రయత్నముయొక్క ఫలము కామిచే నతనియొక్క కర్మయు, తద
నుకూల మగుకర్మసృష్టియొక్క యనేకస్వతస్సిద్ధమగు ధర్మములును, అను ఈరెంటి
యొక్క సంయోగమున కథఫల మగునని చెప్పవలయును; కాని మనుజుని
యొక్క ప్రయత్నము సఫలమగుటకు, నేవిధముగ నానాప్రకారములగు నేసృష్టి
వ్యాపారముయొక్క యనుకూలత కావలసివచ్చునో, యాయన్నిటియొక్క
యథార్థజ్ఞాన మతనికి ననేకసమయములయందు కలిగియుండదు. కొన్నిస్థలముల
యందు కలుగుటయును శక్యము కానేరదు. దీనినె దైవ మని చెప్పుదురు. తనయధీ
నము కానిది యగుటచే తనకు గోచరము సైతము కానట్టి సృష్టివ్యాపారముయొక్క
సాహాయ్యము ఫలసిద్ధి కేవిధమున నావశ్యకమగునేని "కేవలము నాయొక్క
ప్రయత్నముచేతనే నే నొకవిషయమును జేయుచున్నాను" అను నభిమానమును
వదలుటయే యుక్తమగునని చెప్పనక్కఱ లేకయే సిద్ధమగును. (గీ. ౧౮. ౧౪
౧౬ చూడు). కారణమేమి యన: కర్మసృష్టియొక్క జ్ఞాతము యజ్ఞాతమయిన
వ్యాపారము లీమనుష్యప్రయత్నముతో సంయోగమైనపుడు గాంచవచ్చుఫలము
కేవలకర్మయొక్క నియమముచేతనే పుట్టినద యగుటచే, మనము ఫలాశ నుంచినను,
నుంచక పోయినను దానివలన ఫలసిద్ధి యందేమియును భేదము లేక, మాఫలాశ
కేవలము మనకుమాత్రము దుఃఖకారక మగుట సంభవించుచున్నది. అయినను
కేవలము సృష్టివ్యాపారమే మనుజునకుఁ గావలసినవిషయమును స్వయముగ సమ
కూర్పనేరదు. అపూపము (అప్పము, లేక, అతిరసము) రుచికరముగ నుండుట
కేవిధముగ పిండిలోఁ గొంతమధురపదార్థముఁ జేర్పవలసివచ్చునో యటులనే కర్మ
సృష్టియందున్న నిసర్గసిద్ధమగు వ్యాపారము మనుష్యునకు లాభకారి యగుటకు
దానియందు మనుజుని ప్రయత్న మను కొంతబరు వైనను వేయవలసివచ్చును.

కావున జ్ఞానియు, వివేకియు, సామాన్యజనులవలె ఫలాసక్తిని, లేక, యహంభావమును వదలి జగద్వ్యవహారసిద్ధ్యర్థమై ప్రవాహపతితము, అనఁగా: కర్మయొక్క యనాది ప్రవాహమునందు యథాధికారముగ శాస్త్రమువలన తనవంతునకు వచ్చిన కర్మలయొక్క చిన్న పెద్దభాగములను శాంతముగ కేవలకర్తవ్యములని చేయుచున్నారు. మఱియు ఫలప్రాప్తికి, కర్మధర్మసంయోగముమీఁదఁ గాని, లేక, భక్తిదృష్టిచేఁ బరమేశ్వరునియొక్క యిచ్ఛమీఁద గాని నమ్మక ముంచి నిశ్చింతులై యున్నారు. "కర్మను చేయు పర్యంతమే నీయొక్క యధికారము. ఫలించుట యనునది నీస్వాధీనవిషయము కానేరదు." (గీ.౨.౪౭.) అను మొదలగు నర్జునునకుఁ జేసిన యుపదేశములం దున్న ముఖ్యార్థ మిదియే యగును. ఫలాశ నుంచక యీతీరునఁ గర్మఁ జేయుచుంటిమేని ముందా కర్మ లేదో యొక కారణమున నిష్ఫలములయిన, సత్కార్యము చేయుట యను మన యధికారము నందున్న కార్యము మన మొనర్చియుండుటచే నిష్ఫలత్వముయొక్క దుఃఖము మనకు తగులుట కేమియు నవకాశముండదు. ఉదాహరణము:—ఆయుష్యముయొక్క త్రాడు (శరీరమందున్న పోషకధాతువులయొక్క నైసర్గికశక్తి) బలిష్ఠముగ నుండిననే గాని, కేవలౌషధములచే రోగుల కెప్పుడును గుణము గలుగదని వైద్యశాస్త్రము నందు స్పష్టముగఁ జెప్పఁబడినది; మఱియు నా త్రాటియొక్క యీబల మనేక ప్రాక్తనములును, లేక, వంశాగతములు నగు సంస్కారములయొక్క ఫల మగుటచే నది వైద్యునిచేతనుండి సిద్ధమగు విషయము కానేరదు. మఱియు నాబల మెంత యున్నదని వైద్యునకు పూర్తిముగ నిశ్చయాత్మకమగు జ్ఞానము గలుగుటకును శక్యము గాదు. అయినను రోగికి నౌషధ మిచ్చుట తనకుఁ గర్తవ్యమని తెలిసికొని, పరోపకారబుద్ధితో నశక్తులను రోగులకు తమబుద్ధ్యనుసారముగ కొంత మంది వైద్యు లౌషధ మిచ్చుచుండుటలు మనము చూచుచునే యున్నాము. వైద్యుఁ డీతీరున తనకార్యమును నిష్కామబుద్ధితోఁ జేసినపిదప తనయౌషధముచేఁ గొందఱు రోగులకు నిమ్మళింపక పోవుటచే నుద్విగ్నుఁడు కాఁడనునదియే కాక, యొకానొకరోగి మొకానొక యౌషధముచే నిమ్మళించినది యని శాస్త్రీయనియమములను గొప్పశాంతచిత్తముతో వక్కాణించు చున్నాఁడు; కాని యావైద్యునికుమారుఁడే యస్వస్థుఁ డగునప్పు డతనికి నౌషధము నియ్య నలసిన సమయము వచ్చెనేని యాయుర్దాయ మనుమాత్రం తత్త్వమును మఱచి "నాకుమారుఁడు బాగుగ నుండవలయు" ననుమమత్వ యుక్తమగు ఫలాశచే నతని చిత్తము

విమోహముం జెందుటచే దండనవైద్యుని పిలువవలసివచ్చును ; లేక, దండన వైద్యుని సలహాయైనం బొందవలసివచ్చును. "కర్మఫలమునందు మమత్వరూపమగు వాసక్తి యని దేనిని చెప్పవలయును ? మఱియు ఫలాశ లేక పోయినను కేవలకర్తవ్య బుద్ధిచే నేపని నైన నెటులు చేయవలసివచ్చును ?" అను విషయము చిన్న యుదాహరణమునుండి లక్ష్యములోనికి రాంగలదు. ఈతీరున ఫలాశను నశింపం జేయుటకు జ్ఞానముచే మనస్సునందు వైరాగ్యము దృఢము కావలసినది యుక్తార్థమే ; కాని యేదయినను వస్త్రముయొక్క రంగును (రాగమును) తీసి వేయవలయునేని యా వస్త్రమును నశింపం జేయవలయునని యర్థ మెటులు కానేరదో, యాతీరున నే కర్మలయందు కామమును, సంగమును, లేక, రాగమును (అనంగా: ప్రీతిని) గాని యుంచంగూడదని చెప్పుటచే నాకర్మలనే వదలివేయవలయునని యర్థము కానేరదు. వైరాగ్యముతోం గర్మ చేయుటయే యశక్య మగు నేని యావిషయము వేఱు ; కాని వైరాగ్యముతోం గర్మలను జేయవచ్చునటులయేకాక కర్మ యొకరిని, ఎప్పుడును విడువదని మనము ప్రత్యక్షముగం జూచుచునే యున్నాము. కావున నజ్ఞానులే కర్మలను ఫలాశాపూర్వకముగం జేయుచున్నారో వానినే, జ్ఞాని జ్ఞానోత్తరమునందు సైతము, లాభాలాభములను సుఖదుఃఖఫలములను సమానములుగనె చూచుకొని (గీ. ౨.౩౮). ధైర్యముతో, ఉత్సాహముతో, శుద్ధ బుద్ధితో, అనంగా : ఫలవిషయమై విరక్తుండు, లేక, యుదాసీనుండై (గీ. ౧౨. ౧౬) కేవలము కర్తవ్య మని తమతమ యధికారానుసారముగ శాంతచిత్తముతోం జేయుచునే యుండవలయును (గీ. ౬. ౩) నిదియే నీతిదృష్టిచేతను మోక్షదృష్టిచేతను, నుత్తమమును, సత్యము నగు నాయుఃక్షేపణక్రమముయొక్క సిద్ధాంతముగ నున్నది. విశేషము చెప్పనేల ? అనేకులగు స్థితప్రజ్ఞులు, భగవద్భక్తులు, పరమజ్ఞానులును, వేయేల ! స్వయముగ భగవంతుండును ఈమార్గమునే స్వీకరించి యుండుటచే నీకర్మయోగ మార్గమే పురుషార్థమునకు పరాకాష్ఠయై యున్నది. మఱియు నీయోగముచేత నే పరమేశ్వరునియొక్క భజనపూజనములు సంఘటిల్లి తుదకు సిద్ధి సైతము సిద్ధించును. (గీ.౧౮.౪౬) అని భగవంతుండు కంఠోక్తముగ నే చెప్పియున్నాండు. ఇట్లు నిశ్చితమైనను, ఎవ్వరైనను స్వయముగ నే యీవిషయమున గుణదోషములు గ్రహించె నేని యది యతని దౌర్భాగ్య మని తెలిసికొనవలయును. పాశ్చాత్త్యపండితుం డగు స్పెన్సరునకు నధ్యాత్మదృష్టి సమ్మతింపదు. అయినను "జగత్తున నీవిషయమైన లోక పర్యాయమే సంఘటిల్లుట తనకు శక్యము కావందుచే వానికి కారణభూతములు,

అవశ్యకము లైనయనేకేతర విషయములు పూర్వమందే సంఘటిల్లునట్లు చేసికొనవల యును. పిదప ప్రయత్నములు సఫలములు, నిష్ఫలములు, లేక, న్యూనాధికఫల ములు గలవిగ నగుచుండు నని యాధిభౌతికరీతిచే నైతము నిశ్చితము. కావున సా మాన్యజను లకర్మనయినను ఫలాశచేఁ జేయుటకుఁ బ్రవృత్తు లయినను చతురుఁ డగుపురుషుఁడు ఫలమునందాగ్రహము (పట్టుదల) నుంచుకొనక శాంత్యు త్సాహములతోఁ గర్తవ్యమును జేయుచునే యుండవలయును" అను గీతాప్రమా ణము ననుసరించియే 'సమాజశాస్త్రముయొక్క అభ్యాసము' అను తన గ్రంథము నందుఁ గపిపట సిద్ధాంతమే చేయఁబడినది. *

కాని సంసారమునందు ప్రాప్తమగుకర్మలను ఫలాశను వదలి యావజ్జీవి తము నిష్కామబుద్ధిచే చేయవలయునని సిద్ధమయినను, ఈకర్మ లేహేతువుచే నే ప్రయోజనముకొఱకు ప్రాప్తములగుచున్నవో చెప్పిననేకాని కర్మయోగముయొక్క వివేచన పూర్ణముగఁ గానేరదు. కావున "లోకసంగ్రహ మే వాపి సంపశ్యన్ కర్తు మర్హసి"—"లోకసంగ్రహముపై దృష్టియుంచినను నీవుఁ గర్మ నాచ రించుట యుక్తమగును"—(గీ. ౩. ౨౦) అని కర్మయోగముయొక్క సమర్థన

---

* "Thus admitting that for the *fanatic*, some wild anticipation is needful as a stimulus, and recognising the usefulness of delusion as adopted to his particular nature and his particular function, the *man of higher type* must be content with greatly *moderated expectations*, while he perseveres with undiminished efforts. He has to see how comparatively little can be done, and yet to find it worth while to do that little: so uniting philanthrophic energy with philosophic calm"—Spencer's *Study of Sociology*, 8th Ed. p. 403. (The italics are ours.) ఈవాక్యమున fanatics అనుశబ్దమునకు మాఱుగ ప్రకృతిగుణములచే మూఢులు (గీ.౩.౨౯), అహంకారవిమూఢులు (గీ ౩.౨౭) లేక, భాసకవిచే నుప యుక్తమైన 'మూఢులు' అను శబ్దమును, మఱియు man of the highest type అను శబ్దమునకు మాఱుగ 'విద్వాన్' అను శబ్దమును (గీ. ౩. ౨౫) greatly moderated expectations అను శబ్దమునకు ఫలమునం దౌదాసీన్యము, ఫలా శాత్యాగము, అను సమానార్థకపదములను ప్రయోగింతుమేని Spencer నైతము గీతలయొక్క సిద్ధాంతము ననువదించువాఁడై కన్పట్టును.

జనకు భగవంతుఁ డర్జునునకు, విశేషమహిమగల ముఖ్యమగు నీయుపదేశము నిట్టి తుదయం దొనర్చెను. లోకసంగ్రహ మనఁగా: కేవలము మనుష్యులను ‘సంఘీభవింపఁజేయుట,’ లేక, ‘కర్మలను వదలిపెట్టుటకు స్వయముగ నధికార మున్నను అజ్ఞానులు కర్మ వదలఁగూడదు కావున వారి ప్రరోచన (ప్రవర్తింపఁజేయుట) నిమిత్తమై యాంత్రికముగ నాచరించుట యను నొక విధమగు వేషమని’ యర్థము కాదు. కారణమేమి యనఁగా: లోకు లజ్ఞానులుగ నుండవలయునని కాని, లేక, వారి నజ్ఞానులుగనే యుంచు నిమిత్తముగఁ గాని, జ్ఞానికి, కర్మల నాచరించు వేషము ధరియింపుమని చెప్పుటకు గీతలలో నేమి ప్రయోజనము లేదు. “వేషము దూరముగ నే యున్నది; కాని లోకు లీయపకీర్తిని ప్రకటనఁ జేయుదురు.” (గీ.౨.౩౪) మొదలగు సామాన్య జనులకుఁ దోఁచు యుక్తివాదములచే నర్జునునకు సమాధానము కానప్పుడు దానికంటె గొప్పవియును, తత్త్వజ్ఞానదృష్టిచే బలవత్తరములు నగు కారణములు భగవంతుఁ డిప్పుడు వక్కాణించుచున్నాఁడు. కావున సంగ్రహశబ్దమునకు ముద్దచేయుట, ఉంచుట, పాలించుట, నియమించుట మొదలగు నిఘంటువులోని యర్థము లన్నియు యథాసంభవముగ నిచ్చట చేసికొనవలెను. మఱియు నట్లు చేసినయెడల లోకుల సంగ్రహమునకు “వారి నేకత్ర సంబంధింపఁజేసి, పరస్పరానుకూల్యముగ నుత్పన్నమయిన సామర్థ్యము వారిపై సంఘటించునట్లు యొనర్చి పాలించుటయు, పోషించుటయు, లేక, నియమించుటయు, మఱియు నిట్టి వ్యాపారములగ తనయభివృద్ధి స్థిరముగ నుంచి, పిదప వారి శ్రేయఃప్రాప్తియొక్క మార్గములోఁ బ్రవర్తింపఁజేయుట” యని యర్థము లగును. ‘రాష్ట్రసంగ్రహ’ శబ్దము ఈయర్థమునందే మనుస్మృతిలో నుదాహరింపఁబడినది. (మను. ౭. ౧౧౪) శాంకరభాష్యమునందు “లోకసంగ్రహః=లోకస్యోన్మార్గప్రవృత్తినివారణం” అనఁగా “లోకులు చెడుత్రోవలలోనికి పోకుండ నివారించుట” యని యీశబ్దముయొక్క వ్యాఖ్యానము చేయఁబడినది. మఱియు దానివలన జ్ఞానముచే యథేచ్ఛగ నాచరించు జనులను నిపుణులను జేసి యభివృద్ధితో నొండొక ప్రదేశమున నుంచుట, మఱియు నాత్మోన్నతి (తనయభ్యుదయమునకు) యొక్క మార్గమునకుఁ బ్రవర్తింపఁజేయుట యని సంగ్రహ శబ్దమునకు నేను జేసిన యర్థములు అపూర్వములు, నిరాధారములు కావని కాన్పించును. ఇదియెల్ల ‘సంగ్రహ’శబ్దార్థమైనది. కాని ‘లోకసంగ్రహ’శబ్దమం దున్న ‘లోక’శబ్దము కేవలము మనుష్యవాచకము కాదనియును నిక్కడ చెప్పవలయును. జగత్తునందున్న యితర ప్రాణులకంటె మనుష్యుఁడు శ్రేష్ఠుఁడగుటచే మానవజాతియ

మగుకల్యాణము సైతము ముఖ్యముగ లోకసంగ్రహార్థ మగు ననుట నిజమే. అయినను భూర్లోకము, సత్యలోకము, పితృలోకము, దేవలోకము మొదలగు ననేకలోకములు, అనఁగా: ఏ జగత్తులు, భగవంతునిచే నిర్మింపఁబడినవో వానికిని సరియగు ధారణ, పోషణములై, యవి యన్నియు మంచిరీతిగనే నడుచుచుండ వలయు ననియే భగవంతుని యిచ్ఛ యగుటచే, మనుష్యలోకమున కెట్లో యట్లే యీసర్వలోకములయొక్క- వ్యవహారములును సుస్థితిచే నడిపింపవలయును. కావున (లోకానాం సంగ్రహః) అనుదానిలో నింతవ్యాపకముగు నర్థమిచ్చుట యుక్తముగ నున్నదని చెప్పవలసి వచ్చెను. మఱియు జనకుఁ డేకర్తవ్యమును స్వయముగఁ జేసెనో దానియందు దేవతలు, పితరులను భగవద్గీతయొక్క- మూఁడవయధ్యాయమునందును, మహాభారతమునందున్న నారాయణీయోపాఖ్యానమందును నేయజ్ఞచక్రము స్థాపింపఁబడినవో, దానియందు దేవలోకము, మనుష్యలోకమును,—వీనిధారణ కొఱకును నని బ్రహ్మదేవుఁడు యజ్ఞములను సృజియించినట్లుల చెప్పఁబడినది. దీనివలన నొకమనుష్యలోకముయొక్క- ధారణమునే కాక, దేవాది స్వర్గలోకముయొక్క-యును ధారణమును జేయుచు పరస్పరమును పరిస్ఫూర్తి శ్రేయస్సును సంపాదించుకొనుట యనునదియే 'లోక సంగ్రహ' పదముచే భగవద్గీతలయందు వివక్షిత మని స్పష్టముగు. సర్వసృష్టిని పాలించియు, పోషించియు లోకసంగ్రహముఁ జేయవలయు నని భగవంతునకుఁ గలయధికారమే, జ్ఞాని యైనపిదపఁ దనజ్ఞానముమూలముననే యతనికి సంప్రాప్త మగును. జ్ఞానుల కేదియును ప్రమాణమని తోఁచునో దానినే యితరులగు లోకులు ప్రమాణ మని యంగీకరించి యారీతిగ నాచరించుచున్నారు. (గీ. 3. ౨౧). కారణమేమియన: సర్వజగత్తునకును ధారణపోషణములు దేనిచే నగునని శాంతచిత్తముతోడను సమబుద్ధిచేతను విచారించి యదనుసారముగ ధర్మనియమముల విధించుట యనుకార్యము జ్ఞాను లదియే యగునని సామాన్యజనులు తలఁచుచున్నారు. మఱియు నిట్లు తలఁచుటయు తప్పకానేరదు. వేయేల? సామాన్యజనుల కేదియును బాగుగఁ దెలియక పోవుటచేతనే జ్ఞానిపై నీభారము నుంచుచున్నారని చెప్పినను చెప్పవచ్చును. ఈయభిప్రాయము నే మనస్సునం దిడికొని.—

“లోకసంగ్రహసంయుక్తం విధాత్రా విహితం పురా,
సూక్ష్మధర్మార్థనియతం సతాం చరిత ముత్తమం”.

(మ. భా. శాం. ౨౫౮. ౨౫.)

"లోకసంగ్రహముచేయుటయు, ధర్మసంశయము గలిగినసమయమం దేధర్మ మవలంబింపవలయునో చెప్పునట్టిదియునగు సాధుపురుషులయొక్క యుత్తమమగు చరిత్రము స్వయముగ బ్రహ్మదేవునిచేతనే యేర్పఱుపఁబడినది" అని శాంతి పర్వమునందు భీష్ముఁడు యుధిష్ఠిరునకుఁ జెప్పెను. లోకసంగ్రహ మనఁగా లేని పోనియధికారమును బూనుటగాని, లేక, యజ్ఞానములో లోకులఁ బ్రవేశ పెట్టుట యను యుక్తిగాని కానేరదు. జ్ఞానయుక్త మగు కర్మ జగత్తునందు లేక పోయెనేని జగత్తు నశించుట సంభవించును. కాన బ్రహ్మదేవునిచే నిర్మింపఁబడిన సాధుపురుషుల కర్తవ్యములలో నిదియొక ముఖ్యకర్తవ్య మని దీనివలన సిద్ధమగుచున్నది. మఱియు "నేను కార్యమును జేయనినాఁడు లోకము లన్నియు నుత్సన్నము లగును" (గీ. ౩.౨౪) అను భగవద్వచనమునకు భావార్థము నిదియే యైయున్నది. ఈజనులకు జ్ఞాని నేత్రముగ నున్నాఁడు. మఱియు నతఁడు లోకశేష తనపనులను వదలెనేని యీజగత్తు, గ్రుడ్డిదై నశింపక మానదు. సర్వనాశము కాక మానదు. జ్ఞానతే లోకు లను జ్ఞానవంతులుగఁ జేసియున్న శక్తిగలవాఁడు. ఈకార్యము కేవలము ముఖపాఠముచే (అనఁగా: ఉపదేశ మాత్రముచేతనే) తిప్ప నసాధ్యము సిద్ధము కాదు. కారణ మేమి యనఁగా: సదాచరణ మభ్యాసము లేకపోవుటచే పరిశుద్ధత నొందని బుద్ధి గలవారికి బ్రహ్మజ్ఞానము మాత్రమే చెప్పఁబడెనేని "ఇదం తయు నాది, మఱియు, నాదంతయు నాది" యని యుపదేశించినట్టు లగును. అట్టి వారు తమజ్ఞానమును దురుపయోగము చేయుదురు టులు స్వార్థపరులగుటకు నవ్వింపక మానరు. ఇంతియే కాక, యొకనియొక్క యుపదేశ మెందఱి సత్యమునైనను వారియొక్క యాచరణమును బట్టియే లోకులు పరీక్షించుచుందురు. కావున జ్ఞాని తాను కర్మ చేయక పోయిన యెడల సామాన్యజనులు లలసులగుటకు నది యొక కారణ మగును. దీనినే బుద్ధిభేద మని చెప్పుచున్నారు. మఱియు నీబుద్ధిభేదము లేక లోకులు సత్యముగ నిష్కాములై కర్తవ్యమునకు సిద్ధముగ నుండవలయునని జ్ఞాని సంసారమునందుండియే తాకర్మలచే లోకులను సదాచరణమున (అనఁగా నిష్కామబుద్ధిచే కర్మను జేయుటయందు) ప్రత్యక్షముగఁ బ్రవర్తింపఁ జేయుటయే యతనికర్తవ్యముగ (వేషముగ) పరిణమించును. కావున కర్మను వదలిపెట్టుటయం దధికార మతనికెప్పుడునుండదు. కావున స్వప్రయోజనార్థమై కాకపోయినను లోకసంగ్రహార్థమైనను తంవర్ణమునకు విధింపఁబడిన శాస్త్రములలోనియన్నికర్మలను యథాప్రకారముగ నతఁడు చేసియే తీరవలయునని గీతలయొక్క యభిప్రాయము.

కాని "జ్ఞాని చాతుర్వర్ణ్యముయొక్క కర్మలను నిష్కామబుద్ధిచేనైనను చేయ నావశ్యకము లేదు. వేయేల? చేయనే రాదు." అని సన్న్యాసమార్గీయుల మతము. కావున జ్ఞాని లోకసంగ్రహార్థమై కర్మలను చేయవలయునను గీతయొక్క సిద్ధాంతమును సన్న్యాసమార్గీయులగు టీకాకారులు క్రిందుమీదు చేసి, భగవంతుఁడు సైతము ప్రత్యక్షముగఁ గాకపోయినను మఱియొకవిధముగ నసత్యమగు నర్థమునే యుపదేశించినాఁ డనిచెప్పుటకు సైతము సిద్ధముగనే యున్నారు; కాని గీతయందున్న లోకసంగ్రహశబ్దమునకు ఈ రకమగు యర్థము సత్యమగునది కానేరదని పూర్వాపరసందర్భములవలన స్పష్టమగును. జ్ఞానికి కర్మత్యాగమునం దధికారము కలదనుమతమే మొదట గీతలకు మాన్యము కాదు. మఱియు నిది మాన్యము కాదని నిరూపించుటకు గీతలలోఁ జెప్పినకారణములలో లోకసంగ్రహ మనునదియె ముఖ్యమగు కారణముగ నున్నది. కావున జ్ఞాని కర్మలను విడిచివేయరాదు; మనుష్యులు తద్దుముకొనుటకై లోకసంగ్రహార్థము కర్మలను చేయు మనునుపదేశ మసత్యార్థము కాదని చెప్పుట సర్వవిధముల న్యాయ్య మగును. మఱియుఁ డీజగత్తు స్వప్రయోజననిమిత్తమై జన్మించలేదు. అజ్ఞానముచే సామాన్యజనులు స్వార్థమునందె నిమగ్నులగుచున్నారనుమాట సత్యమే. కాని "సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని"—"నేనుసర్వభూతములయందును సర్వభూతములు నాయందును నున్నవి—(గీ. ౬. ౨౯) అని యెవఁడు నట్లు జగత్తే యేకీభూతమయినదో, యతఁడే, "నాకు మోక్షము లభించెను. ఇప్పుడు లోకులు దుఃఖితులైనను వారిచింత నాకేల!" అని చెప్పనేని తననోటితోనే తజ్జ్ఞానమునకు న్యూనతఁ గలుగఁజేసికొనినవాఁడగును. జ్ఞాని కాత్మయనుస్వతంత్రవస్తువొక్కటి యేదైన నున్నదా? తనయొక్క యాత్మపై యెంతవఱకు నజ్ఞానరూపమగు నావరణముండెనో యంతవఱకుఁ దాను, లోకులనుభేదము స్థిరముగ నుండును; కాని జ్ఞానము కలిగినపిదప సర్వజనులయొక్క యాత్మయు నతనియొక్క యాత్మయె కావున యోగవాసిష్ఠమునందు వసిష్ఠులవారు.—

> "యావల్లోకపరామర్శో నిరూఢో నాస్తి యోగినః,
> తావద్రూఢసమాధిత్వం న భవత్యేవ నిర్మలమ్."
>
> (యోగ. ౬. పూ. ౧౨౮. ౯౪).

"ఎంతవఱకు లోకులను పరామర్శించుట (అనఁగా: లోకసంగ్రహ మను పని) కొంచె మైనను మిగిలియున్నదో యంతపర్యంతము యోగారూఢుఁ డగు

పురుషునియొక్క స్థితి నిర్దోషముగ నున్నదని యెప్పుడును చెప్పుటకు సాధ్యము కాదు" అని చెప్పెను. అతఁడు తనసమాధిసుఖమునందే మగ్నుఁడగునేని యొక విధముగ స్వార్థమును జూచుకొనువాఁడే యగును. సన్న్యాసమార్గీయు లీవిషయమును విచారింపకపోవుటయే వారి యుక్తివాదమునందున్న ముఖ్యమగు లోపము. ఏవాఁడును భగవంతునికంటె నధికుఁడగు జ్ఞానియు, నిష్కాముఁడును, లేక, యోగారూఢుఁడుగ నగుట శక్యము కాదు; కాని భగవంతుఁడయినను సాధుసంరక్షణము, దుష్టనాశనము, ధర్మసంస్థాపనము నను లోకసంగ్రహరూపము లగు కార్యములను జేయుటకే ప్రతియుగమునను నానా యవతారములఁ దాల్చు నేని (గీ. ౪. ౮), జ్ఞాని లోకసంగ్రహమును జేయుట వదలి "ఈ సర్వలోకములను బుట్టించిన పరమేశ్వరుఁడే వానిని దోఁచినట్లు ధారణపోషణములను జేయును. అట్టి పనిని జూచుట నాపని కాదే" దని తలఁచి యూరకుండుట యెన్నివిధములఁ దగుచితమగును? కారణమేమి యనఁ జ్ఞానము కలిగినపిదప పరమేశ్వరుఁడనియు, తాననియు, లోకులనియు భేదము మిగులకపోవును; ఉండిన నతఁడు జ్ఞానియె కాఁడు వేషధారి యని చెప్పవలయును. జ్ఞానముచే పరమేశ్వరస్వరూపి యగునేని పరమేశ్వరుఁడు చేయుకార్యములను పరమేశ్వరునివలె నిస్సంగబుద్ధితో చేయుట నాతనికి యేల తప్పిపోవును? (గీ. ౩. ౨౨. మరియు ౪. ౧౪ పరిగణ ౧౫) ఇట్లయిన పరమేశ్వరుఁడు చేయు పని యంతయు జ్ఞానియొక్క రూపముచే, లేక, జ్ఞానిద్వారముగనే చేయఁబడు కావున "సమస్తభూతములందు నొకయాత్మయే" యను పరమేశ్వరస్వరూపము యొక్క యపరోక్షజ్ఞానము కలిగినవారి మనస్సునం దన్ని భూతములయు మొదలుగాఁ గలయనంతప్రాణుల పూర్ణముగ స్ఫురణము వలనఁ స్వభావముగనే యతనియొక్క సర్వప్రవృత్తి లోకకల్యాణము చే జరుగుచుండవలయును. ఈయభిప్రాయముచేతనే—

> "జే కాఁ రంజలే గాంజలే త్యాసి మ్హణే జో ఆపులే,
> తోచి సాధు ఓళఖావా దేవ తేథేంచి జాణావా"
>
> (గా. ౯౬౧ ౧-౨).

"ఎవఁడు మిక్కిలి వ్యాకులు లైనవారిని, దుఃఖితులను, "నేను మీ వాఁడను. నేనుండఁగ మీకు భయము లే" దని చెప్పునో వాఁడే సాధువు. వాని యందే యీశ్వరుఁ డున్నాఁ" డనియు, లేక—

"పర ఉపకారీ వేచియేల్యా శక్తీ, తేణే ఆత్మస్థితీ జాణితలీ"—
(గా. ౪. ౫౭౨).

"ఎవఁడు పరోపకారమునందే తనశక్తిని వినియోగించునో వాఁడే యాత్మస్థితిని తెలిసికొన్నవాఁడు"— అనియును నిట్టి సాధువుల లక్షణమును జెప్పి—

"జగాచ్యా కల్యాణా సంతాంచ్యా విభూతి, దేహ కష్టవితీ ఉపకారే"—
(గా. ౯౨౯).

"సత్పురుషు లవతరించుట లోకకల్యాణార్థమే. వారు పరోపకారము కొఱకుఁ దమశరీరమును సైతము కష్టపెట్టుకొందురు"— అని తుకారాంబువా గారు సత్పురుషులయొక్క (అనఁగా: భక్తిచే పరమేశ్వరునియొక్క పూర్ణజ్ఞానముగలవారియొక్క) మాహాత్మ్యమును వర్ణించెను. మఱియు, "స్వార్థో యస్య పరార్థ ఏవ స పుమా నేకః సతా మగ్రణీః"— "పదార్థమేరికి స్వార్థమో యాపురుషుఁడె సాధువులలో శ్రేష్ఠుఁడు"— అని భర్తృహరి చెప్పెను. మన్వాది శాస్త్రకర్తలు జ్ఞానులు కారా? కాని వారు తృష్ణలను దుఃఖము గల దని భయపెట్టినను పరోపకారము మొదలగువాని ప్రవృత్తు లన్నియు నుండవలసినవే యని చెప్పి లోకసంగ్రహార్థము మిగుల శాస్త్రీయమర్యాదను బ్రవర్తింపఁజేసిరి. బ్రాహ్మణులకు జ్ఞానము, క్షత్రియులకు యుద్ధము, వైశ్యులకుఁ గృషి గోరక్షణము, శూద్రులకు సేవయు నని, యే యే గుణకర్మస్వభావానుసారము లగు వేర్వేఱు ధర్మములు శాస్త్రములయందు విధింపఁబడినవో యవి యొక్కొక వ్యక్తియొక్క హితముకొఱకే కాదు. మొత్తముపై సమాజమును కాపాడునిమిత్తమై కొందఱు యుద్ధముఁ జేయుటయే యెప్పుడు నభ్యసించి తప్పక సిద్ధముగ నుండవలయును. కొందఱు కృషివ్యాపారము, జ్ఞానార్జనము మొదలగు కార్యము లొనర్చి సమాజమునకు నితరములగు కొఱఁతలను బూర్తిఁజేయవలయు నని యిన్నియు చాతుర్వర్ణ్యములయొక్క కర్తవ్యవిభాగము లోకసంగ్రహార్థమై ప్రవర్తింపఁ జేయఁబడినది యని మనుస్మృతియందుఁ జెప్పఁబడియున్నది. గీతయొక్క యభిప్రాయము నదియే. (మను. ౧. ౮౭; గీ. ౪. ౧౩; ౧౮. ౪౧ చూడు). ఈచాతుర్వర్ణ్యధర్మములలో నేధర్మము మునిఁగిపోయినను దానింబట్టి సమాజము కుంటిదై తుదకు నశించుటయు సంభవింపవచ్చు నని పూర్వమునందే చెప్పఁబడినది. అయినను కృత్యవిభాగమునకును వ్యవస్థ యొకవిధముగనే యుండునని నియమము లేదు. ప్రాచీనుఁడు, గ్రీకుతత్త్వజ్ఞుఁడు నగు ప్లేటో యీవిషయముపై వ్రాసిన గ్రంథము

వంటివను, అర్వాచీనకాలమునందు ఫ్రెంచిశాస్త్రజ్ఞుఁ డగుకోంటను నతఁడు తన "ఆధిభౌతికతత్త్వజ్ఞానమునందును" సమాజధారణార్థమై సూచించిన వ్యవస్థ చాతుర్వర్ణ్యసదృశముగ నున్నను, వైదికధర్మమునందున్న చాతుర్వర్ణ్యవ్యవస్థకంటె కొంచెముగనో గొప్పగనో భిన్నముగనే యున్నది. యాగ్రంథమును జదివినవారి కెవరికైనను దెలియును. వీనిలోనే, సమాజవ్యవస్థ మంచిది యగునో, యీమంచి తనము సాపేక్ష మగుటచే, కాలమానముచేత దానియం దేమైనను భేద ముండ వచ్చునా ? యుండదా ? యని కొన్ని, యిట్టి యనేకశంకలు లచ్చట బయలుదేరు చున్నవి. కావుననే లోకసంగ్రహ మనునదియే యీకాలమందును పాశ్చాత్త్య దేశములలో నొకగొప్పశాస్త్రముగ నున్నది; కాని గీతాతాత్పర్యనిర్ణయ మను నదియే మనకు ప్రస్తుతవిషయ మగుట నీప్రశ్నను విచారించుటలోనే కాల యాపనఁ జేయుట కేమియు వీలులేదు. గీతాకాలమునందు చాతుర్వర్ణ్యవ్యవస్థ విశేషముగ నాచరణలో నుండుటచే నది మూలమునందో లోకసంగ్రహమును చేయుద మనుతలంపుననే ప్రవృత్తి మయిన దనునదియును వ్యావాదముగనే యున్నది. కావున చాతుర్వర్ణ్యవ్యవస్థానుసారముగ ప్రాప్తము లయిన తమకర్మ లను నిష్కామబుద్ధితో జేయుచు చేయవలసినదని జనులకు ప్రత్యక్షముగ మనస్సు నకు గోచరమగునట్లు జెప్పుట యని 'లోకసంగ్రహ'మను గీతయందున్న పదము నకు నర్థమని మాత్రమే యిచ్చట ముఖ్యముగ జెప్పవలసియున్నది. సమాజమునకు జ్ఞాని నేత్రమే కాక, గురువుమైతము నై యున్నాఁడు. కావునఁ బూర్వోక్త మగు లోకసంగ్రహమును చేయుటకు తన కాలమునందున్న సమాజవ్యవస్థయందు న్యూన మేమియయిన నుండెనేని శ్వేతకేతువువలె దేశకాలానురూపముగ దానిని తీసివైచి సమాజముయొక్క ధారణపోషణములశక్తిని చెడిపోనీయక నభివృద్ధిఁ బొందుమార్గమునకు సంబంధించిన యుద్యోగము చేయవలయు ననియు తుదకు ప్రాప్త మగును. ఇట్టిలోకసంగ్రహమును జేయుటకై జనకుఁడు సన్న్యాసమును బుచ్చు కొనక యామరణాంతము రాజ్యపాలనమునే చేయుచు నుండెను. మఱియు మొదట మనువు రాజుగా నుండుట కంగీకరించెను. ఈకారణముచేతనే "స్వధర్మ మపి చావేక్ష్య న వికంపితు మర్హసి."—"స్వధర్మానుసారముగ ప్రాప్తమయిన కర్మలవిషయమై దుఃఖించుట నీకు యోగ్యము కాదు—" (గీ. ౨. ౩౧) అనియు "స్వభావనియతం కర్మ కుర్వ న్నాప్నోతి కిల్బిషమ్"—"స్వభావగుణానురూప ముగ నిర్ణయింపఁబడిన (చాతుర్వర్ణ్యవ్యవస్థానుసారముగ విధింపఁబడిన) కర్మ

లను జేయుటచే నికేమియు పాపము రాదు"—(గీ. ౧౮. ౪౭.) అనియు, చాతుర్వ
ర్ణ్య ధర్మానుసారముగ బ్రాప్తమయిన యుద్ధమును చేయుమనియు నర్జునునకు
గీతలయందు మఱిమాటికి నుపదేశము చేయఁబడినది. యథాశక్తిగ నెవ్వరును పర
మేశ్వరుని తెలిసికొనవలసిన దప్పు. కేవల ఈజ్ఞానమును సంపాదించుకొను
టయే మనుష్యుని కీజగత్తునందు ముఖ్యముగఁ జేయఁదగినపని యని గీతయొక్క
సిద్ధాంతము; కాని యాత్మయొక్క యే స్థితియందు కల్యాణము గలదో దాని
యందె సమష్టిరూప మగునాత్మయొక్క. కల్యాణార్థమై యథాశక్తిగ ప్రయత్నిం
చుటకును వీలుండునుగాన లోకసంగ్రహమును జేయుట యనునదియే బ్రహ్మా
త్మైక్యజ్ఞానమునకు సత్యమైన పర్యవసాయ మని గీతయందు విశేషముగఁ జెప్పఁబడి
నది. అయిన నొకఁడు బ్రహ్మజ్ఞాని యగునేని యంతమాత్రముచేతనె యతఁడు
సర్వవిధము లగువ్యావహారికము లగుకార్యములను స్వహస్తములతోఁ జేయుటకుఁ
బాత్రుఁ డగునని తాత్పర్యము కాదు. భీష్ముఁడు, వ్యాసులు ననునియిరువురును
మహాజ్ఞానులును, పరమభగవద్భక్తులుగ నుండిరి; కాని వ్యాసులవారు, భీష్ములవారి
వలె యుద్ధముఁ జేసిరని యెవ్వరును నుడువరు. లేక, దేవుని విషయమున విచారిం
చినను జగత్తును సంహరించుట యనుకార్యము శంకరునకే మాఱుగ విష్ణువే చేయు
ట్లు కాదు. జీవన్ముక్తావస్థ యనునది మనస్సుయొక్క నిర్ణయాత్మకమున,
మనసు సమము శుద్ధము నయిన, బుద్ధికిని నాధ్యాత్మికోన్నతికిని కడపటిమెట్టయి
యున్నది. అది సాధకాంతకోద్యోగములయొక్క సామర్థ్యమును పరీక్షించుటకు
తులకాదు గనుక, స్వభావానురూపముగ ప్రవృత్తమైన చాతుర్వర్ణ్యాదివ్యవస్థ
ననుసరించియే కర్మల నామరణాంతము చేయుచుండుమా యనియే స్వధర్మానుసారము
గు కర్మలు. జ్ఞానముగలిగినపిదప లోకసంగ్రహార్థమై జ్ఞాని యాకర్మల నాచ
రించుచునే యుండవలయును. కారణమేమి యన: అకర్మలయుండె, వాఁడు నిప్ర
యుఁడు కావచ్చును. పొరపాటున నతఁడొకపనిఁ జేసినేని యందువలన సమాజ
మునకు నష్టము కలుగును. అని విశేషోపదేశము గీతలయందు మరల నిప్రకరణము
నందే రెండుపర్యాయములు చెప్పఁబడినది. (గీ. ౩. ౩౫. ౧౮. ౪౭) ఈశ్వర
నిర్మిత మగుప్రకృతి స్వభావగుణాను రూపమును ప్రతిమనుజునకును గలయావేర్వే
రగు యోగ్యతలనె యధికారములని చెప్పుచున్నారు; మఱియు "పురుషుఁడు
బ్రహ్మజ్ఞాని యైనను నియధికారానుసారముగ ప్రాప్తములగు కర్మలను లోక
సంగ్రహార్థమై యామరణాంతము నాచరింపవలయును. విడిచిపెట్టరాదు"—

"యావదధికార మవస్థితి రాధికారికాణాం"—(వే. సూ. ౩. ౩. ౩౨.) అని వేదాంత సూత్రములలోఁ జెప్పఁబడినది. వేదాంతసూత్రకారుల యీ యుపపత్తియు గొప్ప యధికారము గలవారికి వర్తించు నని యనేకులు చెప్పుచున్నారు. మఱియు నీసూత్రముయొక్క భాష్యములందుఁ దత్పూర్వార్థమై యీయఁబడిన యుదాహరణములం జూచితిమేని, యవి యన్నియు వ్యాసులు మొదలగు గొప్పయధికారుల సంబంధము లయినవి యని కాన్పించును. కాని మూలసూత్రమునం దధికారముయొక్క న్యూనాధిక భావవిషయమై యేమియుఁ జెప్పఁబడలేదు. కావున నధికారమనఁగా చిన్నదియు గొప్పదియు నగునన్ని యధికారములును గ్రహింప వలసి వచ్చును; మఱియు నీయధికారము వారి కెట్లు ప్రాప్తమగునని సూక్ష్మముగను స్వతంత్రముగను విచారించితిమే, మనుష్యులవలెనే సమాజమును, సమాజమువలెనె మనుష్యులును పరమేశ్వరునిచే సృజియింపఁ బడియుండుటచే వారి కంత బుద్ధిబలము, సత్త్వబలము, ద్రవ్యబలము, లేక, శరీరబలము స్వభావముగనే యుండునో, లేక, స్వధర్మముచేఁ బొందనగునో దాని ననుసరించి జగత్తుయొక్క ధారణ పోషణలను జేతనైనంతఁ జేయుటకుఁ గొంచెమో గొప్పయో యధికారము చాతుర్వర్ణ్యాదికముచేఁ గాని, యితర గుణకర్మ విభాగరూపమయిన సామాజిక వ్యవస్థచేఁ గాని ప్రతిమనుజునకును జన్మమొదలుకొని ప్రాప్తమగునని స్పష్టముగఁ గన్పట్టుచున్నది. యంత్రము బాగుగ నడచుటకు పెద్ద చక్రమువలెనే మిక్కిలి చిన్న చక్రమును నవసరమగునట్లే సర్వజగత్తు నీగొప్ప కార్యము, లేక, యీలోకమను మోటబాస, చెడకుండ కాపాడుటకు వ్యాసులు మొదలయిన వారి యొక్క గొప్పయధికారమువలెనె యితరులయొక్క చిన్న యధికారము సైతము పూర్ణముగను, తగినంతయు నవసర మున్నదని తెలిసికొనవలయును. కారణమేమి యన: కుమ్మరి కుండలను, సాలెవాఁడు వస్త్రములను నిర్మింపని యెడల రాజు యోగ్యముగ సంరక్షించినను లోకసంగ్రహ మను కార్యము పూర్తి కానేరదు; లేక, రైలు బండియం దొకానొక చిన్నయధికారి, లేక, యక్కడనుండు జండాను జూపు బంట్రోతు తనకర్తవ్యమును జేయఁడేని వాయువేగములతో రైలుబండి రాత్రింబగళ్లు ప్రస్తుతము నిర్భయముగ నెట్లు పరుగిడుచున్నదో యట్లు పరుగిడుటకు సాధ్యము కానేరదు. కావున వ్యాసులు మొదలగు గొప్ప యధికారులే కాక యితరులు సైతము—ఆతఁడు రాజైనను సరే, సామాన్యుఁ డగు మనుష్యుఁ డయిన నసరే—లోకసంగ్రహమును జేయుటకై తమకు యథాన్యాయముగ ప్రాప్త

మయిన చిన్నవియు, పెద్దవియు నగునధికారములను జ్ఞానము కలిగినపిదప వదలవలయు
నని యనుకొనక 'నాయధికారమునే నిష్కామబుద్ధితో యథాశక్తిగను, యథామ
తిగను, యథాసంభవముగ నామరణాంతము నాచరించుచుండవలయును' అని వేదా
న్తసూత్రకారులచైనఁ బడినయుక్తివాదముచేతనే యిప్పుడు నిష్పన్న మగును.
నేను గాకపోయినను మఱియొకరు పనిని జేయును గని చెప్పుట మంచిది కానే
రదు. కారణ మేమి యన: అట్లగునేని మొత్తముపై పని కొకమనుష్యుఁడు తక్కు
వగుటచే సమాజమున నున్నసంఘశక్తి తక్కువ యగును. ఇంతియె కాక జ్ఞాని
యే కార్యము నెంతబాగుగఁ జేయునో యారీతిగ నితరులకు నది సాధించుటకు శక్తి
యుండదు. కావున తదనుసారముగ లోకసంగ్రహము సైతము కుంఠిత మగును.
ఇంతియె కాక, జ్ఞానియొక్క కర్మత్యాగరూపమగు నుదాహరణములచే లోకుల
యొక్క బుద్ధియు చెడిపోవునని పూర్వముననె చెప్పఁబడినది. కర్మచేతఁ గలిగిన
చిత్తశుద్ధివలన తనయాత్మకు మోక్షము గలినంతమాత్రము చేతనె సంతుష్టుఁడు కా
వలయును. జగత్తునకు నాశము కలిగినను లక్ష్యముఁ జేయఁగూడదు. "లోకసంగ్ర
హధర్మం చ నైవ కుర్యాన్న కారయేత్"— "లోకసంగ్రహమును జేయను
గూడదు, చేయింపనుగూడదు" (మ. భా. అశ్వ. అనుగీత ౪౬. ౩౯)—అని
సన్న్యాసమార్గీయు లప్పుడప్పుడు చెప్పుట సత్యమే; కాని వ్యాసాదులయొక్క
నడవడికను గుఱించి చెప్పనట్టియుపపత్తివలననే దీనికి సమాధానము కలుగును;
లేక, వసిష్ఠపంచశిఖాచార్యులవంటివారు, శ్రీరామ జనకాదులకు వారివారియధికా
రానుసారముగ సమాజముయొక్క ధారణపోషణాదికార్యముల నామరణాంతముఁ
జేయవలయు నని చెప్పియుండుటనుబట్టి కర్మ వదలివేయవలయు నను సన్న్యాస
మార్గీయులయుపదేశ మేకదేశీయముగ నున్నది; కాని శాస్త్రముచే సిద్ధమైనదియు
నన్నివిధముల సత్యమయినదియు కాదని స్పష్టమగుచున్నది. కావున నిట్టియేక
పక్షీయ మగునుపదేశమును నమ్మక భగవంతునియొక్క స్వీయమగుదృష్టాంతము
ననుసరించి జ్ఞానము గలిగినపిదప సైతము తమయధికారము నెఱింగి తదనుసార
ముగ లోకసంగ్రహకారకములగు కర్మల నామరణాంతము నాచరించుటయే
శాస్త్రోక్తము, యుక్తము నగుమార్గ మని చెప్పవలయును. అయిన నీలోకసంగ్ర
హము సైతము ఫలాశచేఁ జేయఁదగినది కానేరదు. లోకసంగ్రహముయొక్క
ఫలాశ నైనఁ బెంచెనేని, కర్మ నిష్ఫలమగుటచే దుఃఖముకలుగక తప్పదు. కావున
'నేను లోకసంగ్రహము చేయుదు' నని యభిమానమును, లేక, ఫలాశను,

మనస్సులో నుంచుకొనక లోకసంగ్రహమును జేయుటకును కేవలకర్తవ్య బుద్ధి చేతనే చేయవలెనిమ్మను. 'లోకసంగ్రహార్థ' మనఁగా లోకసంగ్రహ రూప మగుఫలము లభించుట కని యర్థము కాదు. 'లోకసంగ్రహమేవాపి సంపశ్యన్' —"లోకసంగ్రహము నిమిత్తమైనను (సంపశ్యన్) నీవుకర్మలను జేయవల యును"—(గీ. ౩. ౨౦.) అని గీతలయందుఁ జెప్పఁబడుటయుఁ గారణమిదియే. లోకసంగ్రహ మనునది ద్వితీయము చెప్పుటయే. కాని యనాసక్తుఁడవై సర్వకర్మలను జేయవలయు నని యీశ్లోకమునకు ముందు శ్లోకమున (గీ. ౩. ౧౯) భగవంతుఁడు అర్జునునకుఁ జేసిన యుపదేశము లోకసంగ్రహమునకు సంబంధించినదని మఱువఁ గూడదు.

జ్ఞానకర్మలకుఁ గలవిరోధము జ్ఞానమునకును కామ్యకర్మలకునే కాని, జ్ఞానము నిష్కామకర్మయునాని కర్మవ్యవస్థకు నైనను విరోధము లేదు గాన కర్మ యపరిహార్యమును, లోకసంగ్రహమ్మునకే నావశ్యకము నగును. కావున జ్ఞాని యావజ్జీవము మనాసక్తముగ స్వధర్మబుద్ధితో చాతుర్వర్ణ్యములయొక్క కర్మ లను జేయుచునే యుండవలయునని శాస్త్రము యుక్తివాదముచే సిద్ధమాయెను. గీతలోని యీయుక్తివాదమునకుఁ జెప్పవలసినది వైదికధర్మములయందున్న స్మృతి గ్రంథములలో జెప్పఁబడిన నాలుగాశ్రమములలోని సన్న్యాసాశ్రమము యొక్క గతి యేమి యగునని సహజముగ మనస్సునకుఁ దోఁచును. మన్వాదిసర్వ స్మృతులయందును బ్రహ్మచారి, గృహస్థుఁడు, వానప్రస్థుఁడు, సన్న్యాసి యని నాలుగాశ్రమములు చెప్పఁబడియున్నవి, యజ్ఞయాగదానములు, లేక, చాతు ర్వర్ణ్యధర్మానుసారముగ ప్రాప్తమగుకర్మలను, శాస్త్రోక్తముగ నాచరణచే మొదటిమూఁడాశ్రమములలోఁ జేయుటవలన క్రమేణ చిత్తము శుద్ధమయిన పిదప తుదకు సర్వకర్మలను స్వరూపముతో వదలి పెట్టవలయును. మఱియు సన్న్యాసముం గైకొని మోక్షమును సంపాదింపవలయునని చెప్పఁబడినది. (మను. ౬. ౧. మఱియు ౩౩—౩౭ చూడు) దీనివలన యజ్ఞయాగములు దానాదికర్మ లును గృహస్థాశ్రమమునందు విహితములయినను నవి చిత్తశుద్ధికొఱకు, అనఁగా: విషయాసక్తియు, లేక, స్వార్థపరాయణబుద్ధిని వదలి పరోపకారబుద్ధి క్రమముగ వృద్ధిఁబొంది సర్వభూతములయందు నొక్కటేయాత్మ యున్నదని యెఱుంగునంతవఱ కాచరింపవలసియుండును. కావున నిట్టిస్థితి ప్రాప్తమయినపిదప మోక్షప్రాప్తి కొఱకు సర్వకర్మలను స్వరూపముతో త్యజించి సన్న్యాసాశ్రమమునే గైకొన

వలయు ననిసర్వస్మృతికారులయొక్కయు నభిప్రాయము నటుల స్పష్టమగుచున్నది. శ్రీశంకరాచార్యులవారు కలియుగమున స్థాపనఁ జేసిన సన్న్యాసమార్గమిదియే కావున స్మార్తమార్గీయుఁ డగు కాళిదాసుఁడును—

> ‘‘శైశవేఽభ్యస్తవిద్యానాం యౌవనే విషయైషిణామ్,
> వార్ధకే మునివృత్తీనాం యోగేనాంతే తనుత్యజామ్’’. (రఘు. ౧. ౮)

‘‘బాల్యమున విద్యాభ్యాసముఁ జేయువారును, (బ్రహ్మచర్యమున) యౌవనమునందు విషయోపభోగరూపమయిన గృహస్థాశ్రమధర్మము నాచరించువారును, ఉత్తరవయస్సున మునివృత్తితో నుండువారును, లేక, వానప్రస్థాశ్రమమునందుండువారును, తుదకు (పాతంజల) యోగముచే సన్న్యాసధర్మానుసారముగ ప్రాణమును బ్రహ్మాండమందున్న యాత్మయొద్దఁ బంపి శరీరమును వదలిపెట్టువారును’’ అని సూర్యవంశపు రాజులయొక్క మార్గము వర్ణించెను. అటులే మహాభారతమునందున్న శుకానుప్రశ్నమునను —

> ‘‘చతుష్పదీ హి నిఃశ్రేణీ బ్రహ్మణ్యేషా ప్రతిష్ఠితా,
> ఏతామారుహ్య నిఃశ్రేణీం బ్రహ్మలోకే మహీయతే’’ (శాం. ౨౪౧.౧౫).

‘‘(చతురాశ్రమరూపమగు) ఈ నాలుగుమెట్లను తెలిసికొనినవాఁడు తుదకు బ్రహ్మపదమును బొందును. ఈ నిచ్చెనపై నెక్కి, యనఁగా నొకయాశ్రమములో నుండి మఱియొకయాశ్రమమునకు మెట్టెక్కినట్లు ప్రవేశించి తుదకు బ్రహ్మలోకమునందు మహత్త్వమును బొందును’’ అని చెప్పి—

> ‘‘కషాయం పాచయిత్వాశు శ్రేణిస్థానేషు చ త్రిషు,
> ప్రవ్రజేచ్చ పరం స్థానం పారివ్రాజ్యమనుత్తమమ్.’’ (శాం. ౨౪౪. ౩)

‘‘ఈ నిచ్చెనయొక్క మూఁడుమెట్లయందును తన కిల్బిషమును (అనఁగా: స్వార్థపరాయణమగుబుద్ధి), లేక, విషయాసక్తిరూపమగు దోషమును మనుజుఁడు శీఘ్రముగ క్షయింపఁజేసికొని, పిదప సన్న్యాసమును గైకొనవలయును. పారివ్రాజ్య మనఁగా సన్న్యాసము. ఇదియే అన్నిటియందు శ్రేష్ఠమగుస్థానము’’— అని క్రమము వర్ణింపఁబడినది. ఒకయాశ్రమములో నుండి మఱియొకయాశ్రమమునకు ప్రవేశించుక్రమ మిట్టిదె మనుస్మృతియందును వర్ణింపఁబడినది. (మను. ౬.౩౪). కాని వీనిలోఁ గడపటిది యగు సన్న్యాసాశ్రమమున లోకులు వ్యర్థముగఁ బ్రవేశించిరేని జగత్తునందున్న కర్తృత్వము నష్టమగు

టచే సమాజము కుంటిదై యుండుననియు మానవునకుఁ బూర్ణముగఁ దెలిసియే యున్నది. కావున పూర్వాశ్రమమునందు గృహస్థధర్మానుసారముగఁ బరాక్రమ సంబంధములగునవియు, లోకసంగ్రహసంబంధములగునవియు నగు సర్వకృత్యములును తప్పక చేయవలయునని చెప్పి, యవి యయిన పిదప—

“గృహస్థస్తు యదా పశ్యేత్ వలీపలిత మాత్మనః,
అపత్యస్యైవ చాపత్యం తదాఽరణ్యం సమాశ్రయేత్.”(మను. ౬. ౨)

“శరీరమునకు ముడతలు పడుట కారంభమై, మనుమఁడు దృష్టికి గోచరమైన పిదప గృహస్థుఁడు వానప్రస్థుఁడై సన్న్యాసమును గైకొనవలయును” అని మనువు స్పష్టముగ నతని చెప్పియున్నాఁడు. ఈయాజ్ఞ యెంతవఱకు నవలంబింపవలయునో యను ప్రశ్నకు మనుస్మృతియందే “ప్రతిమనుజుఁడును జన్మము మొదలుకొని ఋషులయొక్కయు, దేవతలయొక్కయు, పితరులయొక్కయు మూఁడు ఋణములను (కర్తవ్యములను) మోయుచున్నాఁడు. కావున వేదాధ్యయనముచే ఋషులయొక్కయు, పుత్రోత్పాదనచే పితరులయొక్కయు, యజ్ఞకర్మలచే దేవతలయొక్కయు ఋణమును మొదట తీర్చినగాని తప్ప వాఁడు సంసారమును వదలి సన్న్యాసమును గైకొనుటకు వీలులేదు. అట్లు చేయకపోయెనేని జన్మము మొదలుకొని ప్రాప్తములగు నీఋణములను తీర్చకయే పోవుటచే నధోగతిని బొందును.” అని స్పష్టమాజ్ఞానము చెప్పఁబడినది. (మను. ౬. ౩౫-౩౭; మఱియు వెనుకటి ప్రకరణమునందుఁ జెప్పఁబడిన తై. సం. మంత్రమును చూడుము). ప్రాచీనము లగు హిందూధర్మశాస్త్రముల ననుసరించి తండ్రియొక్క ఋణమును, వ్యాజ్యప్రయుక్తుల నేమియుఁ జెప్పక, కుమారుఁడుగాని, మనుమఁడుగాని తీర్చవలసివచ్చును. ఎవ్వఁడైనను ఋణముఁదీర్పక చచ్చుట యనునది గొప్పదుర్గతికి కారణమని చెప్పియేయుండ, జన్మమొదలుకొని ప్రాప్తమగు పూర్వోక్తమహత్త్వము గలిగిన సామాజికకర్తవ్యమను ఋణమని చెప్పుటయం దాశాస్త్రకారులయుద్దేశ మేమయి యుండునదియుఁ జనులకు సహజముగ తేటపడును. స్మృతికారులచే విధింపఁబడిన యీకట్టుబాట్ల ననుసరించి సూర్యవంశపు రాజులు ప్రవర్తించిరి. మఱియు వారు కుమారుఁడు రాజ్యమును పాలించుటకు సమర్థుఁ డగునేని యతనిని గద్దెపై కూర్చుండఁబెట్టిన పిదప(పూర్వమునందు కాదు)గృహస్థాశ్రమములోనుండి స్వయముగ నివృత్తులయినారని కాళిదాసు రఘువంశమునందు చెప్పెను. (రఘు.౧.౮) ఈనియమమును పాలింపక మొదట దక్షప్రజాపతియొక్క హర్యశ్వులను పేరు

గలకుమారులైనను, అనంతరమున శబలాశ్వులను పేరుగల యనేకులగు పుత్రుల కును వివాహము గాకమునుపే నారదులవారు నివృత్తిమార్గము నుపదేశించుటచే వారు సన్న్యాసులైరనియు, గర్హ్యమైన యీ ప్రవర్తనవిషయమై నారదుని నిర్భర్త్సించి దక్షప్రజాపతి యాయనకు శాపంబిచ్చినట్లుల భాగవతంబునందుఁ జెప్పఁబడినది. (భాగ. ౬. ౫. ౩౫-౪౨). మనము సాంసారికకృత్యములను యథాశాస్త్రీయముగఁ బూర్తి చేసికొని మనకుమాత్రమే వ్యవహారసమర్థులగుదురేని, స్వస్థత్వమున సంసారమునందున్న యుపద్రవము లేమియు లేకుండుటకై మోక్షపరాయణులమై స్వేయమగునానందము చేతనే సంసారము నుండి నివృత్తుల మగుట కొఱకు గలయని యీయాశ్రమవ్యవస్థ యేర్పడినదని దీనివలన సిద్ధమగును. ఈహేతువుచేతనే విదురనీతియందు

> "ఉత్పాద్య పుత్రాననృణాంశ్చ కృత్వా
> వృత్తిం చ తేభ్యోఽను విధాయ కాంచిత్,
> స్థానే కుమారీః ప్రతిపాద్య సర్వా
> అరణ్యసంస్థోఽథ మునిర్బుభూషేత్." (మ. భా. ఉ. ౩౬-౩౯)

"గృహస్థాశ్రమమున కొడుకులను గని వారిని ఋణముక్తులనుజేసి వారియుదర పోషణము కొరకై నొక వృత్తిని కల్పించి యాఁడుపిల్లల యోగ్యమగుస్థలముల యందు నిచ్చి వివాహములఁజేసి పిదప వానప్రస్థుఁడై సన్న్యాసముం గైకొనుట కిచ్ఛయింపవలయును." అని విదురుఁడు ధృతరాష్ట్రునకుఁ జెప్పెను. మనదేశము నందున్న సామాన్యజనుల యొక్క సంసారసంబంధములోఁ బ్రస్తుత మున్న జ్ఞానమును దఱుమగ విదురుఁడు చెప్పినట్లే యున్నది. అయిన నేదో యొకప్పుడు సంసారమును విడిచి సన్న్యాసముఁ గైకొనుటయే మనుష్యమాత్రునకు పరమ సాధ్యమని యంగీకరించుటచే జగత్తునందున్న వ్యవహారముల సిద్ధికొఱకు స్మృతికారులచేఁ గావలయునని విభజింపఁబడిన పూర్వోక్తములగు మూఁడాశ్రమముల యొక్క శ్రేయస్కరము లగుమర్యాదలను మెల్లమెల్లగ వెనుకకు నడుచుటకుఁ బ్రారంభించినవి. మఱియు నొకానొకనికి పుట్టుకతోడనే కాని, లేక, యల్పవయస్సుననే కాని జ్ఞానము కలుగునేని యతఁడు నాఁడు మెట్టు నెక్కకయే నొక్కసారిగా నాలవమెట్టగు సన్న్యాసమును బొందవచ్చును. "బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్ గృహాద్వా వనాద్వా" (జాబా. ౪) ఇంతకంటె నేమియుఁ జేయఁ దగినపని లేదు. ఈయభిప్రాయముచేతనే—

"శరీరపక్తిః కర్మాణి జ్ఞానం తు పరమాగతిః,
కషాయే కర్మభిః పక్వే రసజ్ఞానే చ తిష్ఠతి." * (శాం. ౨౬౯. ౩౮)

"కర్మలు శరీరమందున్న విషయాసక్తిరూప మగురోగములను బోఁగొట్టుట కొఱ కుపయోగించును. జ్ఞాన మనునదియే సర్వోత్తమము; మోక్షసాధనము. కర్మలచే శరీరమందున్న కషాయము, లేక, యజ్ఞానరూపము గు రోగము నశించునేని జ్ఞానరసమునందు రుచి యుత్పన్నమగును" అని మహాభారతమునందు గోకాపిలీయసంవాదమునందు స్పష్టముగఁ జెప్పెను. అయితే మోక్షధర్మములోనున్న పింగళగీతలలో "నైరాశ్యం పరమం సుఖమ్", లేక, "యో ఽసౌ ప్రాణాంతికో రోగః తాం తృష్ణాం త్యజతః సుఖమ్"—"తృష్ణయనెడు మహాప్రాణాంతిక రోగము వదలినఁ గాని సుఖము లేదు." (శాం. ౧౭౪. ౬౫ మఱియు ౫౮). అని చెప్పఁబడినది. జాబాలోపనిషత్ప్రవాదాన్యోపనిషత్తులయందును "న కర్మణా న ప్రజయా ధనేన త్యాగే నైకే అమృతత్వ మానశుః"—"కర్మచేతను, ప్రజచేతను, లేక, ధనముచేతను లేదు; కాని త్యాగముచేతను, లేక, సన్న్యాసముచేతను కొందఱు పురుషులు మోక్షమును సంపాదించినారు."—అని కైవల్యోపనిషత్తునందును నారాయణోపనిషత్తునందును చెప్పఁబడినది. (కై. ౧. ౨; నారా. ఉ. ౧౨. ౩; మఱియు ౧౫. చూడు) జీవితము తుదవఱకు కర్మలను చేయుమనే యుపదేశమే గీతయొక్క సిద్ధాంత మగునేని యీవచనములకు గతియేమి? అర్జునుఁడు తనమనస్సులో నీ సందేహము నుంచుకొనియే పదునెనిమిదవ యధ్యాయారంభమున "అట్లయినచో నాకు సన్న్యాసమన నేమియో మఱియు త్యాగ మననేమియో విడఁదీసి చెప్పుము" (౧౮. ౧.) అని భగవంతుని యడిగెను; కాని యీప్రశ్నమునకు భగవంతుఁడు చెప్పిన యుత్తరమును చూచుటకు ముందు పూర్వమునందు స్మృతిగ్రంథములలోఁ బ్రతిపాదింపఁబడిన యీ యాశ్రమమార్గముతో కూడ మఱియొక తుల్యబలము గలిగిన వైదికమార్గమునుగూర్చి యిచ్చట సంక్షేపముగ విచారించుట యావశ్యకము.

బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్న్యాసములను నాశ్రమములతో నాలుగు పైకెక్కుమెట్లుగాఁ గల యీపద్ధతియే 'స్మార్త' మని (అనఁగా : స్మృతికారులచే

* వేదాంతసూత్రములపై నున్న శాంకరభాష్యమున (౩. ౪. ౨౬) నీశ్లోకము వ్రాయఁబడినది. అక్కడ "కషాయపక్తిః కర్మాణి జ్ఞానం తు పరమా గతిః, కషాయే కర్మభిః పక్వే తతో జ్ఞానం ప్రవర్తతే." అని పాఠాంతరముగ నున్నది. మహాభారతమున నున్నటులనే యీశ్లోకము నిచ్చట వ్రాసితిని.

విచారింపఁబడిన మార్గ మని) చెప్పుచున్నారు. కర్మలను జేయుమనియుఁ గర్మలను వదలిపెట్టు మనియు వేదము సంచున్న పరస్పరవిరుద్ధములగు విధుల కేకవాక్యత చేయు నిమిత్తమయి వయోభేదానురూపములుగ నీయాశ్రమములయొక్క వ్యవస్థ స్మృతికారులచే చేయఁబడినది. మఱియు కర్మలను స్వరూపముతోనే సన్న్యసించుట యనునదియే తుదను గమ్యస్థానమని యంగీకరించినయెడల నాసాధ్యమునకు వెనుకనున్న (సాధనమని స్మృతికారు లంగీకరించిన) యీయాశ్రమక్రమముయొక్క నాలుగు మెట్లుగలయీ మార్గమే యుత్తమ దప్పకాదు. ఆయాశ్రమక్రమమున కీవిధముగ నైక్యమెట్లను గల్పించుటచే జగత్తునందున్న వ్యవహారము లోపింపక పోవుటయే కాక వైదికకర్మయు నౌపనిషదజ్ఞానము ననునీరెంటినికూడ కలుపవచ్చు ననుమాట సత్యమే. అయిన నితరములగు మూఁడాశ్రమములకు నన్నమును బెట్టునది గృహస్థాశ్రమమే యగుటచే (మను. ౬. ౮౯) మనుస్మృతియందును, మహాభారతము నందును —

> "యథా మాతర మాశ్రిత్య సర్వే జీవంతి జంతవః,
> ఏవం గార్హస్థ్య మాశ్రిత్య వర్తంత ఇతరాశ్రమాః."

"తల్లియొక్క (స్త్రీయొక్క) యాశ్రయముచే సకలజంతువులును జీవించుచుండునటులే గృహస్థాశ్రమము నాశ్రయించుకొని యితరాశ్రమము లున్నవి" (శాం. ౨౬౮. ౬; మఱియు మను ౩. ౭౭ చూడుము) అని గృహస్థాశ్రమముయొక్క మహత్త్వము తుదను స్పష్టముగ నంగీకరింపఁబడినది; మఱియు మనువుచేత నితరాశ్రమములు నదులనియు గృహస్థాశ్రమము సాగర మనియుం జెప్పఁబడినది. (మను. ౬. ౯౦; మ. భా. శాం. ౨౯౫. ౩౯). గృహస్థాశ్రమముయొక్క శ్రేష్ఠత్వ మీరీతిగ నిర్వివాదమైనయెడల నెప్పుడైనను గృహస్థాశ్రమమును వదలి కర్మసన్న్యాసముఁ గైకొనుమని యుపదేశించుటయం దేమిఫల మున్నది? జ్ఞానప్రాప్తియైన పిదపనైనను గృహస్థాశ్రమమునందే కర్మలను జేయుట యావశ్యకమా? కాదా? యనియు సాధారణమైన జ్ఞాని సంసారమునుండి నివృత్తుఁ డగుటవలనఁ బ్రయోజన మేమి? యనియు ననుకొనవచ్చును; కాని స్వార్థబుద్ధితో వర్తించు సామాన్యజనులకంటెఁ గొంచెమైనను జెప్పు నిష్కామబుద్ధితో వ్యవహారించుపూర్ణజ్ఞానులే లోకసంగ్రహమును జేయుటకు సమర్థులును, పాత్రులు నగుదురు. కావున జ్ఞానమూలముతో నతనియొక్క యీసామర్థ్యము పూర్ణావస్థ నొందఁగనే, జ్ఞానికి సమాజమును వదలునంత స్వేచ్ఛయుండిన, చాతుర్వర్ణ్యవ్యవస్థ దేనిహితము

కొఱకు నిర్మింపఁబడినదో యాసమాజమునకే మిక్కిలి కష్టము కలుగుచున్నది. శరీరసామర్థ్యము లేక సమాజమును విడిచి యొంటరిగ నరణ్యమునకు వెళ్లిన నావిషయము వేఱు. మఱియు సన్న్యాసాశ్రమమునకు వృద్ధత్వము [illegible] నవధి నుంచుటలో ననువైనను నదియొ యభిప్రాయముగ నుండును; కాని యీశ్రేయస్కర మగుకట్టుబాటు పూర్వ మాచారములో లేనే లేదని పైన చెప్పియే యున్నాను. కావున కర్మలను జేయుమనియు విడువుమనియు నీ యుభయములగు వేదవిధులయొక్క పరస్పరవిరోధమును నివారించుటకు శాస్త్రములను మెట్లు గల పైకక్ష్యకుఁజెందిన స్మృతికారులచే నేర్పఱుపఁబడినను నీ వేదవాక్యముల యొక్క యేకవాక్యతఁ జేయుటను స్మృతికారుల [illegible]కారము,— వేరయిన స్మృతికారులకంటె [illegible] శ్రుతిమునకు [illegible]కారము నిర్వివాదముగ నున్నది. కావున నిపుడు జనకాదులయొక్క ప్రాచీనమగు జ్ఞానకర్మసముచ్చయాత్మకమగు మార్గమును భాగవతధర్మము లను పేరుతో పునరుజ్జీవితముగ నొనర్చు ప్రయత్నముగ సమాధి [illegible] భాగవతధర్మముల [illegible] మాహాత్మ్యవిచారము నే చేయుటకు [illegible] కలుపఁబడినది; కాని యీవిషయమై సవిస్తరముగ విచారణ [illegible] ప్రకరణమునఁ జేయఁబడెను. భాగవతధర్మములు భక్తిప్రధానములయినను నందు పరమేశ్వరజ్ఞానము కలిగినపిదప కర్మత్యాగరూపమగు సన్న్యాసముకంటె [illegible] ఫలాశను మాత్రము విడిచి జ్ఞాని లోకసంగ్రహార్థమై సర్వకర్మలను సదా [illegible] లో నామరణాంతము [illegible] మార్గమున్నది మహత్త్వము [illegible] పరచఁబడినది; కావున కర్మదృష్ట్యా [illegible] రెండుమార్గములు నొకటేనయినచో, అనఁగా: జ్ఞానకర్మసముచ్చయాత్మకము, లేక, ప్రవృత్తిపరము [illegible] బ్రహ్మయొక్క [illegible] పుత్రులగు నరనారాయణఋషులే యీప్రవృత్తిపరమగు ధర్మమును మొదట ప్రవర్తింపజేసిరి. ఆకారణమున నీధర్మములను 'నారాయణీయధర్మము' లని ప్రాచీనము లందురు. ఈయిద్దఱు ఋషులును పరమజ్ఞానులై లోకులకు నిష్కామకర్మను జేయుమని చెప్పువారును స్వయముగఁ జేయువారునై యుండిరి. (మ.భా. ఉ.౪౮.౨౧. మఱియు నాకాలమున నే "ప్రవృత్తిలక్షణశ్చైవ ధర్మో నారాయణాత్మకః" (మ.భా.శాం.౩౪౭.౮౧) అనియు, "ప్రవృత్తిలక్షణం ధర్మం ఋషిర్నారాయణోఽబ్రవీత్"— "నారాయణఋషిచే నారంభింపఁబడినధర్మము నామరణాంతము ప్రవృత్తిపర

ముగనే యున్నది." (మ. భా. శాం. ౨౧౭. ౨.)—అనియు మహాభారతమునందు చెప్పఁబడినది. ఇవియే సాత్వతములు, లేక, భాగవతధర్మములు. మఱియు నీసాత్వతధర్మములయొక్క, లేక, మూలభాగవతధర్మములయొక్క స్వరూపము "నైష్కర్మ్య లక్షణము" అనఁగా: నిష్కామప్రవృత్తిపరముగ నుండెనని భాగవతమునందు నైతము స్పష్టముగఁ జెప్పఁబడినది (భాగ. ౧. ౩. ౮ మఱియు ౧౧. ౪. ౬. చూడు) ఈప్రవృత్తిమార్గమునకే యోగమని మఱియొక పేరు గలదు. "ప్రవృత్తిలక్షణో యోగః జ్ఞానం సంన్యాసలక్షణమ్" అను గీతలలోని శ్లోకములవలన స్పష్టమగును. (మ. భా. అశ్వ. ౪౩. ౨౫); కావునను నారాయణునియొక్క యవతారమగు శ్రీకృష్ణునిచే, నరావతారమగు నర్జునున కుపదేశింపఁబడిన ధర్మములకు 'గీత'ల యందే 'యోగ' మని పేరిడఁబడినది. భాగవతము, స్మార్తము ననుమార్గము లుపాస్యభేదముచేత మొదట నుత్పన్నములైనవని, ప్రస్తుతమున ననేకు లెన్నుచున్నారు; కాని మాయభిప్రాయమున నిట్లెంచుట యసమంజసము. కారణమేమి యనఁ: ఈరెండుమార్గములందున్న యుపాస్యములు భిన్నములుగ నుండినను వానిలోని యాధ్యాత్మజ్ఞాన మొక్కటిగనే యున్నది. మఱియు నధ్యాత్మజ్ఞాన మను మూలమొక్కటియే యయి యుండఁగ నీయుదాత్తజ్ఞానమున పారంగతులయిన ప్రాచీనజ్ఞానులు కేవల ముపాస్యభేదముకొఱకు వివాదము లాడుచుండిరని చెప్పుటకు వీలు లేదు. ఈకారణముచేతనే యేదేవుని భజించి యోగము నవలంబించినను నది యొకపరమేశ్వరునకే చెందునని భగవద్గీతయం దనఁబడి (౯. ౧౪), శివగీతయందును (౧౨. ౪) చెప్పఁబడినది. మఱియు మహాభారతమునందున్న నారాయణీయగ్రంథములయందు నారాయణుఁడు, రుద్రుఁడు నొకఁడే యగుటచే, నెవరు రుద్రునకు భక్తులో వారు నారాయణునకు భక్తులనియు, నెవరు రుద్రునకు ద్వేషులో వారు నారాయణునకు ద్వేషులే యనియు నియువురు దేవతలు నభేదముగ వర్ణింపఁబడిరి. (మ. భా. శాం. ౩౪౧. ౨౦—౨౬ మఱియు ౩౪౨. ౧౨౯ చూడు) శైవులు, వైష్ణవులు ననుభేదము పూర్వమునందు లేదని మేము చెప్పము గాని, స్మార్తము, భాగవత మని భిన్నమార్గము లగుటకు శివుఁడు, లేక, విష్ణువు ననుపాస్యభేదము మూలకారణము కాదు; జ్ఞానము కలిగినపిదప నివృత్తిమార్గము నవలంబింపవలయునా? లేక, ప్రవృత్తిమార్గము నవలంబింపవలయునా? కర్మలను వదలవలయునా? యక్కఱ లేదా? యను నొకగొప్పవిషయమునమాత్రము మతభేదము కలిగి యీరెండుమార్గములు మొదటినుండియు ప్రచారములోనికి వచ్చినవని మా

యభిప్రాయమునందలి తాత్పర్యము. తర్వాత కొంతకాలము గడచినపిదప యీ భాగవతధర్మములలోనున్న యీప్రవృత్తిమార్గము, లేక, కర్మయోగము లోపింపఁ దానికే కేవల విష్ణుభక్తిపరము (అనఁగా: అనేకవిషయములలో నివృత్తిపరము అయినయాధునికస్వరూపము ప్రాప్తముకాఁగా దానిమూలమున 'నీదేవుఁడు శివుడైన, నాదేవుఁడు విష్ణువు' అని కేవలనామమాత్రమే యని మనుష్యులు వివాదము నారభించిరి. అప్పుడు స్మార్తభాగవతశబ్దములే యనుక్రమముగ శైవవైష్ణవశబ్దములతో సమానార్థకములై తుదకు యాధునికభాగవతధర్మములయొక్క వేదాంతము (ద్వైతము, లేక, విశిష్టాద్వైతము), మఱియు వేదాంతమునకు తగిన [illegible] అనఁగా: ఏకాదశి యొక్కయు, గంధములు పెట్టుకొను పద్ధతులయొక్కయు రీతులు స్మార్తపద్ధతులకంటె భిన్నములాయెను. కాని యీభేదము సత్యముగ మొదట నున్నదియు కాదని యీ స్మార్తశబ్దములవల్ల వ్యక్తమగును. భాగవతధర్మములు భగవంతునిచేఁ బ్రవర్తింపఁబడుటచే దానియందున్న యుపాస్యదైవము భగవంతుండగు శ్రీకృష్ణుఁడు, లేక, విష్ణువు అనుదానియందేమియు నాశ్చర్యము లేదు. కాని స్మార్తశబ్దమునకు స్మృత్యుక్తమని మాత్రమే యగుటచే స్మార్తధర్మమునందున్న యుపాస్యదైవము శివుఁడేయై యుండవలయునని యభిప్రాయము కానేరదు. కారణమేమి యనఁగా: మన్వాదిప్రాచీనస్మృతిగ్రంథములలో నొక్క శివునే యుపాసింపవలయునని యెక్కడను నియమింపలేదు. పైఁగా విష్ణువు యధికముగ వర్ణించిరి. కొన్నిస్థలములయందు గణపతిమొదలగువారు నుపాస్యులని చెప్పఁబడిరి. శివవిష్ణువులనుండి యిరువురును దేవతలే వైదికులు (అనఁగా: వేదములయందు వర్ణింపఁబడియుండువారు) గాన వీరిలో నొకరినే స్మార్తులని చెప్పుట యుక్తము కాదు. శ్రీశంకరాచార్యులవారిని స్మార్తమతమునకు ప్రవర్తకులని చెప్పుచున్నారు; కాని శాంకరమఠమునందు శారదయే యుపాస్యముగ నైనదగుటచే శాంకరభాష్యములో ప్రతిమాపూజావిషయమై చెప్పవలసిన సమయము వచ్చినప్పుడెల్ల శివలింగము నిర్దేశింపక సాలగ్రామమే, యనఁగా విష్ణుప్రతిమయే, యాచార్యుల వారిచే నుల్లేఖింపఁబడినది. (వే. సూ. శాం. భా. ౧. ౨. ౭; ౧. ౩. ౧౪ మఱియు ౪.౧.౩; ఛాం. శాం. భా. ౮. ౧. ౧.) అటులే పంచాయతనపూజయును మొదట శ్రీశంకరాచార్యులవారిచేతనే యారంభింపఁబడినదని కథగలదు. దీనివలన శివభక్తులు, విష్ణుభక్తులు నను విషయమున దృష్టియుంచక స్మృతిగ్రంథములయందలి ముందు వ్యాఖ్యానము చేయఁబడినదియు, మార్గదర్శకముగ

వర్ణింపఁబడినదియు శాస్త్రమర్యాదల ననుసరించి, తారుణ్యమునందు యథాశాస్త్రీయముగ సంసారముచేసి పిదప వార్ధకమున కర్మలను బొత్తిగ వదలి చతుర్థాశ్రమమును, లేక, సన్న్యాసమును గైకొనుటయే యొకరికిఁ దుట్టతుదకు పరమసాధ్యమగునో వారు స్మార్తులు. మఱియు జ్ఞానము నుజ్జ్వలభగవద్భక్తియు నను వానివలెనే యామరణాంతము గృహస్థాశ్రమమునందలి కర్మలనే నిష్కామబుద్ధితోఁ జేయవలయునని భగవంతునియొక్క యుద్దేశానుసారముగ నెవరు తలఁచుచున్నారో వారు భాగవతులనియు, నిదియే యీ రెండు శబ్దములకుఁ దొలుత నున్న యర్థమని సిద్ధమగుచున్నది. మఱియు నీహేతువుచేతనే సాంఖ్యము-యోగము నను నీ రెండు శబ్దములు సన్న్యాస కర్మయోగశబ్దములతోడను యథాక్రమము సమానార్థకములయి యున్నవి. భగవంతునియొక్క యవతారకృత్యములనుబట్టి చెప్పినను, లేక, జ్ఞానయుక్తగార్హస్థ్యధర్మములయొక్క మహత్త్వమును విమర్శించి చెప్పినను సన్న్యాసాశ్రమము లుప్తప్రాయమగుటచేఁ గలివర్జ్యములలో (కలియుగమునందు శాస్త్రముచే నిషేధింపఁబడినవానియందు) సన్న్యాసము చేర్పఁబడినది.* కాని, పిదప, జైనబౌద్ధధర్మముల యొక్క ప్రవర్తకులు కాపిలసాంఖ్యమతమును స్వీకరించి గృహస్థితిలో నుండి బయలువెడలి సన్న్యాసమును గైకొనినఁ గాని మోక్షము ప్రాప్తింపదను మతమును విశేషప్రచారములోనికి దెచ్చిరి. బుద్ధుఁడు నవయస్సుకాలముననే రాజ్యమును, దారపుత్త్రాదులను బరిత్యాగపూర్వకముగ భిక్షుదీక్షను గైకొనె నని యితిహాసములయందుఁ బ్రసిద్ధముగనే యున్నది. జైనబౌద్ధమతములను శ్రీశంకరాచార్యులవారు ఖండించినను, జైన, బౌద్ధులు విశేషముగఁ బ్రచారమునకుఁ దెచ్చిన సన్న్యాసధర్మమునకే శ్రౌతస్మార్తసన్న్యాసమని పేరిడి, దాని నాచార్యులవారు స్థాపించిరి. ఆకారణమునను గీతలయందు నీసన్న్యాసధర్మమే ప్రతిపాద్యముగ నున్నదని వారు

---

* నిర్ణయసింధువునందలి తృతీయపరిచ్ఛేదమున, కలివర్జ్యప్రకరణమును జూడుము. దానియందు—"అగ్నిహోత్రం గవాలంభం సన్న్యాసం పలపైతృకం, దేవరాచ్చ సుతోత్పత్తిః కలౌ పంచ వివర్జయేత్", మఱియు "సన్న్యాసశ్చ న కర్తవ్యో బ్రాహ్మణేన విజానతా" మొదలగు స్మృతివచనము లుదాహరింపఁబడినవి. "అగ్నిహోత్రము, గవాలంభము, సన్న్యాసము, శ్రాద్ధమున మాంసభక్షణము, నియోగము నను నైదును, కలియుగమున నిషేధింపఁబడినవి" యని యర్థము. వీనిలో సన్న్యాసము కూడదను విషయము శ్రీశంకరాచార్యులచే ఖండింపఁబడినది. సన్న్యాసము స్థాపింపఁబడినది.

గీతలకు పరినిష్ఠితార్థమును జేసిరి; కాని వాస్తవముగ విచారించితిమేని గీతయనునది స్మార్తమార్గగ్రంథము కానేరదు. సాంఖ్యము, లేక, సన్న్యాసమార్గమున నుండియే గీతకారంభమైనను పిదప సిద్ధాన్తపక్షమందలి ప్రవృత్తిపరములగు భాగవతధర్మములే యీగీతయందు ప్రతిపాద్యములుగ నున్న వనువిషయమున మహాభారతకారుని యొక్క వచనములు మొదటి ప్రకరణమునందె వ్రాయఁబడినవి. ఈరెండుమార్గములును వైదికములే యగుటచే వీని కన్నింటితోఁ గాకపోయినను ననేకములగు వాక్యములతో నేకవాక్యతఁ జేయుట సాధ్యమగును; కాని యిట్టి యేకవాక్యతను జేయుట వేఱు; గీతలలో సన్న్యాసమార్గమే ప్రతిపాద్యమగుటచే కర్మమార్గము నాయొక్క దన్నిన మోక్షప్రదమని చెప్పిన నది కేవల మర్థవాదము (అనఁగా: శాబ్దస్తుతి) ఐ యుండునని చెప్పుట వేఱు. రుచివైచిత్ర్యానుసారముగ నొకనికి భాగవతధర్మములకంటె స్మార్తధర్మములె యధికముగ రుచించును. లేదా కర్మ సన్న్యాసవ[illegible]కు సామాన్యముగఁ జెప్పఁదగినకారణములే వానికి బలవత్తరములుగఁ [illegible]యుక్తమే. ఉదాహరణము: శ్రీశంకరాచార్యులవారికి స్మార్తధర్మమే, లే[illegible]న్న్యాసధర్మమే యిష్టము గావున నితరములగు సర్వమార్గములును నజ్ఞానమూల[illegible]ని యనిరి. ఈవిషయమై యేరికిని శంక లేదు; "కాని యంత మాత్రముచే గీతలయొక్క భావార్థము నైకము నటులే యుండవలయునని నియమములేదు. గీతలయొక్క సిద్ధాంతము నీకిష్టము కాదేని దానిని స్వీకరింపకుము; కాని దానినుండి యీజగత్తున నాయుర్వ్యక్రమమునకు రెండువిధము లైన వియు, స్వతంత్రములైనవియు, మోక్షప్రదములగు మార్గములు గాని నిష్ఠలు గాని యున్నవి" అని గీతారంభమున జెప్పఁబడినదానికి "సన్న్యాసనిష్ఠయే సత్యమును శ్రేష్ఠము నయినమార్గ" మని యర్థము చేయుట యుక్తము కానేరదు. గీతలలో వర్ణింపఁబడిన రెండుమార్గములును వైదికధర్మములలో జనకయాజ్ఞవల్క్యులకంటె పూర్వమునుండియు స్వతంత్రరీతిగ ప్రవర్తించుచునే పరంపరగ వచ్చుచున్నవి. వీనిలో జనకునివలె సమాజముయొక్క ధారణపోషణము లను క్షత్రియధర్మానుసారము వంశపరంపరగఁ గాని, లేక, స్వసామర్థ్యముచేతఁ గాని లభించిన వారు జ్ఞానము గలిగినపిదప నైనను తమకర్మలను నిష్కామబుద్ధితో నాచరించుచు జగత్తునకు కల్యాణము చేయుటయందే సర్వాయుర్దాయమును వ్యయము చేయుచుండిరని స్పష్టముగనే తెలియుచున్నది. సమాజమునందున్న యీయధికారమున మనస్సున నుంచుకొనియే "సుఖం జీవంతి మునయో భైక్షవృత్తిం సమాశ్రితాః"

"మతములలో నుండుమను లానందముగ భైక్షవృత్తితో జీవించుచున్నారు" (శాం. ౧౭౫. ౧౧) అనియు—"దండ ఏవ హి రాజేంద్ర క్షత్రధర్మో న ముండనమ్" —"దండముచేతను లోకులధారణపోషణలు చేయుటయే క్షత్రియునకు ధర్మమగును. గొఱిగించుకొనుట కానేరదు." (శాం. ౨౩. ౪౬) అనియు మహాభారతమునం దధికారభేదమునుంబట్టి రెండువిధములుగ వర్ణింపఁబడినది; కాని యింత మాత్రముచే ప్రజాపాలనమునకు నధికారి యగుక్షత్రియుఁడు తనకంతవఱకే యధికారానుసారముగఁ గర్మయోగము విహితమనియు ననుకొనఁగూడదు. ఎవరికేకర్మఁ జేయుటయం దధికారముగలదో వారాకర్మను జ్ఞానముగలిగినపిదప సైతము చేయవలయునని కర్మయోగమునందున్న పూర్వోక్తవచనములకు సత్యమయిన భావార్థము. మఱియు నీకారణముచేతనే "ఏషా పూర్వతరా వృత్తిః బ్రాహ్మణస్య విధీయతే" "బ్రాహ్మణుఁడు సైతము జ్ఞానము గలిగినపిదప స్వీయాధికారానుసారముగ యజనయాజనాదికర్మలను జేయవలెను" (శాం. ౨౩౭)—అని భారతమునందుఁ జెప్పఁబడినది. మనుస్మృతియం దున్న సన్న్యాసాశ్రమమునకుఁ బ్రతినిధిగ వైదికకర్మయోగము సర్వవర్ణములకును వికల్పముగ విధింపఁబడినది. (మను. ౬. ౮౬-౯౬.) అట్లే భాగవతధర్మము కేవలక్షత్రియులకొఱకే యని యెక్కడను చెప్పియుండలేదు. పైఁగా స్త్రీశూద్రాదులకందఱకు నది సులభముగ నున్నదని చెప్పుటచే దానియొక్క మహాత్మ్యము స్తుతిచేయఁబడినది. (గీ. ౯. ౩౨.) మఱియు నిట్లే మహాభారతమునందు తులాధారుఁ డనఁగా వర్తకుఁడును వ్యాధుఁ డనఁగా కిరాతకుఁడును స్వధర్మమునే యాచరించుచు నాబ్రాహ్మణున కుపదేశము చేసిరని స్పష్టముగ కథ గలదు. (శాం. ౨౬౧. వన. ౨౧౫) భాగవతధర్మగ్రంథమున నీయఁబడిన నిష్కామకర్మయోగము నాచరించు ప్రముఖులయొక్క యుదాహరణములు శ్రీకృష్ణాదిక్షత్రియులవిమాత్రమే కావు వానియందు వసిష్ఠుఁడు, జైగీషవ్యుఁడు, వ్యాసుఁడు మొదలగు బ్రాహ్మణజ్ఞానులకును సమావేశము కలదు.

గీతయందుఁ గర్మమార్గమే ప్రతిపాద్యమైనను జ్ఞానము లేకుండ కర్మను చేయుట యనుమార్గము మోక్షప్రద మనునది గీత యభిప్రాయము కానేరదని తెలిసికొనవలయును. కర్మలును రెండువిధములుగఁ జేయుదురు. ఒకటి దంభముకొఱకు, లేక, యాసురీబుద్ధితోఁ జేయుట. రెండవది శ్రద్ధతోఁ జేయుట. వీనిలో దంభముకొఱకు కర్మలచేయుట, లేక, యాసురీమార్గము గీతలచేతనే కాక (గీ. ౧౬. ౧౬; మఱియు ౧౭. ౨౮.) మీమాంసకులచే సైతము గర్హ్యము, నరకప్రదమని చెప్పఁ

బడినది. ఋగ్వేదమునందుసైతము ననేకస్థలములయందు శ్రద్ధయొక్క మహత్త్వము వర్ణింపఁబడినది. (ఋ. ౧౦. ౧౫౧; తై. ౧౧౩. ౨ మఱియు ౨. ౧౨. ౫) మఱియు రెండవదాని విషయమై (అనఁగా: జ్ఞానము లేక పోయినను శాస్త్రమును నమ్మి కర్మలను జేయుట) పరమేశ్వరస్వరూపముయొక్క యథార్థజ్ఞానము లేక పోయినను శాస్త్రములపై విశ్వాసమునుంచి యజ్ఞయాగాదికర్మలను శ్రద్ధతోడనే యామరణాంతముఁ జేయుచు నుండుటచే మోక్షప్రాప్తి యగునని మీమాంసకులు చెప్పెదరు. మీమాంసకులయొక్క మార్గము కర్మకాండరూపముగ బహుకాలమునుండియు నున్నదని వెనుకటి ప్రకరణములోఁ జెప్పఁబడినది. వేదసంహితయందును, బ్రాహ్మణమునందును సన్న్యాసాశ్రమము నావశ్యకమని యెచ్చటను లేదు. పైగా గృహస్థాశ్రమమునందుండియే మోక్షము సంపాదింప నగునని వేదముయొక్క స్పష్టమైన విధానమని జైమిని చెప్పుచున్నాఁడు. (వే. సూ. ౩. ౪. ౧౭-౨౦ చూడుఁడు) వారు చెప్పునదేమియు నిరాధారము కాదు. కారణ మేమి యనఁగ: కర్మకాండయొక్క యీప్రాచీనమార్గము గౌణమని యనుట యుపనిషత్తులలోనే మొదట నారంభ మయినట్లుల కన్పించుచున్నది. ఉపనిషత్తులు వైదికములైనను, సంహితలకు, బ్రాహ్మణములకు ననంతరము బయలుదేరెనని దానియందున్న విషయప్రతిపాదనమును బట్టి స్పష్టమగును. పరమేశ్వరునియొక్క జ్ఞానము తత్పూర్వమునందు లేక పోలేదు; కాని మోక్షసంపాదనకు జ్ఞానము కలిగినపిదప వైరాగ్యముతోఁ గర్మసన్న్యాసముఁ జేయవలయు ననుమతముపనిషత్కాలమునందే యాచరణలోనికి వచ్చుట కారంభ మాయెను. ఇదంతటిచే మున సంహితా బ్రాహ్మణములలో వర్ణింపఁబడినకర్మకాండకు గౌణత్వము వచ్చినది. తత్పూర్వము కర్మనే ప్రధానముగ నంగీకరించుచు వచ్చిరి. వైరాగ్యయుక్తమగు జ్ఞానమునకు (అనఁగా: సన్న్యాసమార్గమునకు) నుపనిషత్కాలమున నీరీతిని ప్రాధాన్యము వచ్చినపిదప యజ్ఞయాగాదికర్మలను, చాతుర్వర్ణ్యాదిధర్మములను, జ్ఞాని సహజముగనే లక్ష్యముఁ జేసెను; మఱియు లోకసంగ్రహమును జేయుటకు మనకు కర్తవ్యమను జ్ఞానము మందగించుటకు నారంభించినది. స్మృతికారులు దమతమగ్రంథములలో గృహస్థాశ్రమమునందు యజ్ఞయాగాదిశ్రౌతకర్మలు, లేక, చాతుర్వర్ణ్యముయొక్క స్మార్తకర్మలు చేయుచునే యుండవలయునని చెప్పి గృహస్థాశ్రమముయొక్క మహత్త్వమును స్తోత్రము చేయుచుండినమాట సత్యమే; కాని స్మృతికారులయొక్క మతమునందుసైతము తుదకు వైరాగ్యమును, సన్న్యాసాశ్రమమును

శ్రేష్ఠము లైనవని యుండుటచే నుపనిషత్తులచేఁ గర్మకాండమునకు వచ్చినగౌణత్వము స్మృతికారులయొక్క యాశ్రమవ్యవస్థచే తగ్గుటకు శక్యముగాక పోయెను. ఇట్టి స్థితియందు జ్ఞానకాండ కర్మకాండలలో దేనికిని గౌణత్వము నీయక రెంటికిని భక్తితో సంబంధము కలుగఁజేసి యేకవాక్యతను జేయుటకు గీతలు ప్రవర్తించినవి. జ్ఞానము లేనిది మోక్షప్రాప్తి కలుగ నేరదనియు, యజ్ఞయాగాదికర్మలచే స్వర్గముకంటె నెక్కువ లాభసిద్ధి లేదనియు నుపనిషత్తులసిద్ధాంతము గీతకు మాన్యముగనే యున్నది (ముండ. ౧. ౨. ౧౦; గీ. ౨. ౪౧-౪౫); కాని సృష్టిక్రమము నడచుచుండుటకు యజ్ఞములయొక్క, లేక, కర్మలయొక్క చక్రము సైతము స్థిరముగ నుంచవలయును. కర్మలను వదలుమనుట యెప్పుడైనను వెఱ్ఱితనమే యనునదియు గీతలయొక్క సిద్ధాంతము. కావున యజ్ఞయాగాదిశ్రౌతకర్మలను గాని, చాతుర్వర్ణ్యాదివ్యావహారికకర్మలను గాని యజ్ఞానపూర్వక శ్రద్ధతోఁ జేయక జ్ఞానవైరాగ్యయుక్త మగు నూహతోఁ గర్తవ్యమనునూహతో మాత్రముఁ జేసెనేని యజ్ఞచక్ర మస్ఖలితముగ నుండును. కావున నీవు చేసినకర్మలన్నియు మోక్షమునకుఁ బ్రతిబంధకములు గావనియు గీత లుపదేశించుచున్నవి. జ్ఞానకాండకర్మకాండలకు (అనఁగా: సన్న్యాసమునకును గర్మకును) పరస్పరము సంబంధము కలుగఁజేయుట యను గీతలయొక్క శైలి స్మృతికారులయొక్క శైలికంటె నధికసరసముగ నున్నదని చెప్ప నక్కఱ లేదు. కానిమేమి యున్నను: వ్యష్టిరూపమగు నాత్మకుఁ గల్యాణమును గొంచెమైనను కొఱఁతఁ జేయక దానితో సంబంధించి సృష్టియందున్న సమష్టిరూపమగు నాత్మయొక్క కల్యాణమును సైతము గీతామార్గముచే సాధింపవచ్చును. కర్మలనాదులును, వేదప్రతిపాదితములు నగుటచే, జ్ఞానము లేకపోయినను శ్రద్ధచే చేయవలయునని మీమాంసకులు చెప్పుచున్నారు. అనేకములగు నుపనిషత్తులు (అన్నియు కావు) కర్మ గౌణమని నిశ్చయించి వైరాగ్యముచే దానిని వదలుమని చెప్పుచున్నవి. లేక యంతస్పష్టముగా చెప్పకపోయినను నాపక్షమున నెక్కువ పట్టుదల గలవియై యున్నవనియైనను చెప్పుటకు నభ్యంతరము లేదు; మఱియు పూర్వాశ్రమమునం దీకర్మలు సేయుచుండ చిత్తశుద్ధియైనపిదప వార్ధకములో వైరాగ్యముతో వానిని వదలి సన్న్యాసమును గైకొనుమని స్మృతికారులు పూర్వోక్తములగు రెండుమతములకు నుపయోగి భేదముచే (అనఁగా: ఆశ్రమవ్యవస్థచే) జేయఁబడినకర్మలయొక్క ఫలము మాత్రము స్వర్గమే కాని మఱియొకటి యేదియు కాదని యుపనిషత్తులలోను గీతలలోను చెప్పఁబడినది. దీని తర్వాత (అనఁగా: జ్ఞానము కలిగినపిదప) కర్మలను జేయవల

యును? చేయవలెనా లేదా యను విషయమై యుపనిషత్తులలోను మతభేదము కలదు. జ్ఞానముచే సర్వకామ్యబుద్ధులను నశింపచేసిన పిదప మోక్షమున కధికారియైన వాడు కేవలస్వర్గప్రాప్తిని కలుగజేయు కామ్యకర్మలను జేయుటవలన నేమియు ప్రయోజనము లేదని యనేకములగు నుపనిషత్తులలో నున్నది. మఱియు నీశావాస్యాద్యనేకోపనిషత్తులలో మృత్యులోకముయొక్క వ్యవహారము జరుగుటకొఱకు నికర్మలు చేయబడవలయునని ప్రతిపాదింపబడినది. ఉపనిషత్తులలో వర్ణింపబడిన యీ రెండుమార్గములలోను రెండవమార్గమే గీతలయందు ప్రతిపాద్యముగ నున్నదని స్పష్టమగుచున్నది. (గీ. ౫. ౨.); కాని మోక్షమున కధికారియైన జ్ఞాని లోకసంగ్రహార్థమై నిష్కామబుద్ధితో సర్వవ్యాపారములను చేయవలయునని చెప్పినను స్వర్గము దక్క మఱియొక ఫలములేని యజ్ఞయాగాదికర్మల నేల చేయవలయు ననుశంక యిక్కడ సహజముగ గలుగును. కావున నీశంకయే పదునెనిమిదవ యధ్యాయమున నారంభమున నుపస్థితమైనది. కావున, "యజ్ఞము, దానము, తపస్సు" మొదలగు కర్మలు తప్పక చిత్తశుద్ధిని గలుగజేయునవియు (అనగా: నిష్కామబుద్ధిని పుట్టించునవియు) వృద్ధిబొందించునవియు నగుటచే "వీనిని నైతము" (ఏతాన్యపి) ఇతరములగు నిష్కామ్యకర్మలవలెనే లోకసంగ్రహార్థమై ఫలాశయును, సంగమును లేకుండ జ్ఞాని తప్పక చేయవలయు"నని భగవంతుడు స్పష్టముగ నిర్ణయించి సిద్ధాంతము చేసినాడు. (గీ. ౧౮. ౬). పరమేశ్వరార్పణపూర్వకముగ సర్వకర్మల నీరీతిని నిష్కామబుద్ధితో జేయుచుండె నేని వ్యాపకార్థమునం దిది యొకగొప్పయజ్ఞ మగును; మఱియు నీయజ్ఞార్థమై చేయబడిన కర్మ బంధకము నైతము కానేరదు. (గీ. ౪. ౨౩). ఇంతియె కాక, సర్వకర్మలును నిష్కామబుద్ధితో జేయబడియుండుటచే యజ్ఞమువలన కలుగవలసిన స్వర్గప్రాప్తిరూప మగునదియు, బంధక మయినదియు నగు ఫలము రాక పోవుటచే నీకర్మలన్నియు మోక్షమున కంతరాయములు గానేరవు. కావున మీమాంసకుల కర్మకాండ గీతలలో స్థిరముగ నుంచబడినను నది యిట్టియుక్తిచే స్థిరముగ నుంచబడినది. దానివలన స్వర్గమునకు యాతాయాతములు సంఘటిల్లవు. సర్వకర్మలు నిష్కామబుద్ధితో జేయబడుచుండుటచే నందుకు మోక్షము కలుగక తప్పదు. మీమాంసకుల కర్మమార్గమునందును గీతలయోగమునందును నున్న మహత్త్వమునపు నీభేద మున్నది గాన రెండు నొకటి గావని తెలిసికొనవలయునని సారాంశము.

భగవద్గీతయందు ప్రవృత్తిపరమైన భాగవతధర్మమే, లేక, కర్మయోగమే ప్రతిపాద్యమగుటచే నీకర్మయోగమునకును మీమాంసకులయొక్క కర్మకాం

డను నున్న భేద మేదియో చెప్పఁబడినది. ఇఁక గీతలయందున్న కర్మయోగమున కును జ్ఞానకాండ నాశ్రయించి స్మృతికారులచేఁ జెప్పఁబడిన యాశ్రమవ్యవస్థకు నున్న భేదమును తాత్త్వికదృష్టితో నిప్పుడు కొంత విచారించెదము. ఈ భేదము మిక్కిలి సూక్ష్మమగుటచే వాస్తవముఁ జెప్పితి మేని యీవిషయమై వాదముఁ జేయ నవసరముండదు. జ్ఞానప్రాప్తి యగువఱకును చిత్తశుద్ధ్యర్థమై మొదటి రెండాశ్రమములయందలి కృత్యముల నందఱును చేయవలయు ననిరెండు పక్షములయందలి తాత్పర్యము. పూర్ణమగు జ్ఞానప్రాప్తి యయినపిదప కర్మలను చేయవలయునా? సన్న్యాసమును గైకొనవలయునా? యనియే మత భేదములలోని పట్టుదల; కాని యిట్టి పట్టుదల కొలఁదిమంది జ్ఞానులకే యుండును. కొందఱు కర్మలను జేసినను, చేయక పోయినను దానివిషయమై విశేషచర్చ చేయ నక్కఱయుండదని యనేకులకుఁ దోఁపవచ్చును; కాని యిట్లు చెప్పుట న్యాయ్యము కాదు. కారణ మేమి యన: జ్ఞానియొక్క వర్తన మితరు లందఱు ప్రమాణముగ నంగీకరింతురు. మఱియుఁ తుదకు నేది సాధ్యమగునో దాని ననుసరించియే మొదట నుండియు మనుష్యుఁడు తనప్రవర్తన నేర్పఱచుకొనును. కావున జ్ఞాని యేమి చేయవలయు నను ప్రశ్నము లౌకికదృష్టితోఁ జూచినను మహత్త్వముఁ గలదియే. స్మృతిగ్రంథములలో జ్ఞాని తుదకు సన్న్యాసమును గైకొనవలయు నని చెప్పఁబడి యున్నమాట సత్యమే; కాని శ్రౌతమార్గానుసారముగ నైత మీవిధి కపవాద మున్నదని పూర్వమునందు చెప్పఁబడినది. ఉదాహరణము: బృహదారణ్యకోప నిషత్తులో యాజ్ఞవల్క్యులవారు జనకునకు బ్రహ్మజ్ఞానమును విస్తారముగ నుపదేశించిరి; కాని "నీ విప్పుడు రాజ్యమును వదలి సన్న్యాసమును గైకొమ్ము" అని జనకున కెచ్చటను చెప్పలేదు. పైగా జ్ఞానులు జ్ఞానము కలిగినపిదప సంసారమును వదలి వేయుటకు కారణ మాసంసారము వారికి రుచింపక పోవుటయే యని (న కామయన్తే) చెప్పఁబడినది. (బృ. ౪. ౪. ౨౨) దీనివలన జ్ఞానము గలిగినపిదప సన్న్యాసమును గైకొనుటయుఁ గైకొనక పోవుటయు ననునది వారివారి యిష్టముంబట్టి యుండును.(అనఁగా: వైకల్పికముగ నున్నదియనుట). "బ్రహ్మజ్ఞానమునకును సన్న్యాసమునకును సంబంధము నిత్యము కాదు". అని బృహదారణ్యకోపనిషత్తుయొక్క యభిప్రాయమైనట్లు వ్యక్తమగుచున్నది. మఱియు బృహదారణ్యకోపనిషత్తునందున్న వచనముల కర్థము వేదాంతసూత్రములందు నిట్లే సమన్వయింపఁబడినది. (వే. సూ. ౩. ౪. ౧౫.) జ్ఞానము గలిగినపిదపఁ గర్మసన్న్యాసముఁ జేసిన

కాని మోక్షప్రాప్తి కానేరదని శ్రీశంకరాచార్యులవారి ముఖ్యసిద్ధాంత మగుటచే దానికి సర్వోపనిషత్తు లనుకూలములుగ నున్నవని చూపుటకై యీ తమభాష్యములో వారు ప్రయత్నించిరి. అయినను జనకాదులవలె జ్ఞానము గలిగినపిదప నైతము యథాధికారముగ నామరణాంతము కర్మలను జేయుచు నుట కేమియు నభ్యంతరము లేదని శ్రీశంకరాచార్యులవారు నైత మంగీకరించియే యున్నారు. (వే. సూ. శాం. భా. ౩. ౩. ౩౨; మఱియు గీ. శాం. భా. ౨. ౧౧ మఱియు ౩.౨౦. చూడుడు). మఱియు జ్ఞానము గలిగినపిదప గర్మలను బొత్తిగ వదలవలయు ననుట యిష్టము లేక పోవుటచేఁ గొందఱు జ్ఞానులు సన్న్యాసమునకు నైత మపవాదమని నిశ్చయించి యథాధికారముగఁ గర్మలను జేయుట యను నీమార్గమునకు నిష్ప్రతిబంధముగ నాశ్రయ మిచ్చుచున్నారని దీనివలన స్పష్టమగుచున్నది. ఈ యపవాదముయొక్క వ్యాప్తిని వృద్ధిఁబొందింపఁజేసి చాతుర్వర్ణ్యవిహితకర్మలు జ్ఞానప్రాప్తికి గలిగినపిదప నైతము లోకసంగ్రహార్థమై కేవలకర్తవ్యమని నిష్కామబుద్ధితోఁ బ్రతివాఁడుఁ జేయవలయునని గీతలు చెప్పుచున్నవి. కావున గీతాధర్మము వ్యాపకమైనను దాని యందున్న తత్త్వము సన్న్యాసమార్గీయులదృష్టికి నైతము సగ్రాహ్యముగనే యున్నదని సిద్ధ మగుచున్నది. మఱియు వేదాంతసూత్రములలో నైత మజ్ఞానయుక్తమగు కర్మయోగము సన్న్యాసమునకు వికల్పముగ గ్రహింపఁబడినది యీసూత్రములను ప్రత్యేకముగఁ జదివినయెడల స్పష్టమగును (వే.సూ. ౪. ౨౬. ౩౭); అయినను నిష్కామబుద్ధిచేనైన నామరణాంతముఁ గర్మలనే చేయవలసినయెడల స్మృతిగ్రంథములందుఁ జెప్పఁబడిన కర్మత్యాగరూపచతుర్థాశ్రమమునకు (అనఁగా: సన్న్యాసాశ్రమమునకు) గతి యేమియో యిప్పుడు చెప్పవలసియున్నది. భగవంతుఁ [illegible]డైనను కర్మత్యాగరూపమగు సన్న్యాసమును గ్రహించినచే కాని మోక్షము లభింపదని చెప్పవనియు యజ్ఞమును వదలిపెట్టుటకు భగవంతుని వాక్యమునందియే తన కనుమతి కాఁగలదనియు నర్జునుఁ డెన్నుచుండెను; కాని పదునేడవ యధ్యాయముయొక్క-తుదవఱకుఁ గర్మత్యాగరూపమగు సన్న్యాసాశ్రమముయొక్క విషయమునైనను భగవంతుఁ డెత్తలేదు. ఫలాశను వదలు మనియే ప్రతిసారియు మందును నుపదేశింపఁగ నర్జునుఁడు పదునెనిమిదవయధ్యాయముయొక్క- యారంభమున "సన్న్యాసమనఁగను, త్యాగమనఁగను గలతత్త్వమును నాకుఁ జెప్పు" మని భగవంతుని నడుగ ప్రశ్నఁ జేసెను. అర్జునప్రశ్నమునకు నుత్తర మిచ్చుచు భగవంతుఁడు

“అర్జునా! యింతవఱకుఁ జెప్పిన కర్మయోగమార్గమునందు సన్న్యాసము లేదని తలఁచితివేని యాయూహ తప్పు. కర్మయోగి మొత్తముపై సర్వకర్మలను కామ్యములనియు (అనఁగా: ఆసక్తబుద్ధిచేఁ జేయఁబడినవి యనియు) నిష్కామములనియు (అనఁగా: ఆసక్తబుద్ధిని వదలి చేయఁబడినవి యనియు) రెండువిధములుగఁ దలఁచుచున్నాఁడు. (వీనికి మనుస్మృతి ౧౨. ౮౯. యందు ననుక్రమముగ ‘ప్రవృత్త’ కర్మలనియు ‘నివృత్త’ కర్మలనియు పేరులున్నవి) వీనిలోఁ గామ్యము లను వర్గములోని కామ్యకర్మలన్నియుఁ గర్మయోగి బొత్తిగ వదలివేయుచున్నాఁడు. అనఁగా: వానిని ‘సన్న్యాసము’ చేయుచున్నాఁడు. మిగిలినవారు నిష్కామములు, లేక, నివృత్తములునై యున్నారు. ఈనిష్కామకర్మలను కర్మయోగి చేయుచున్నమాట సత్యమే; కాని వాని యన్నిటిలో ఫలాశ సర్వదా ‘త్యాగము’ చేయఁబడియున్నది. ఇంతమాత్రము చేతఁ గర్మయోగమార్గమునందు ‘సన్న్యాసము’ ‘త్యాగము’ నెక్కడ వదలఁబడినవి? స్మార్తమార్గమునందున్న వారలు కర్మలను బొత్తిగ సన్న్యసింతురు. దానికి ప్రతినిధిగ కర్మమార్గమునందున్న యోగులు కర్మఫలాశను పరిత్యజింతురు. కావున మొత్తముపై రెండుపక్షములనుండియు సన్న్యాసము స్థిరముగనే యున్నది” (గీ. ౧౮. ౧-౬ పైన నాటీకను చూడుము). వేయేల! సర్వకర్మలను పరమేశ్వరార్పణముగ నిష్కామబుద్ధితోఁ జేయువాఁడు గృహస్థాశ్రమములో నున్నను నిత్యసన్న్యాసియని యనఁబడును. (గీ. ౫. 3) ఇది భాగవతధర్మములయొక్క ముఖ్యతత్త్వము. మఱియు నీతత్త్వమే భాగవత పురాణమునందు సర్వాశ్రమధర్మములను జెప్పినపిదపఁ దుదను నారదునిచే యుధిష్ఠిరున కుపదేశింపఁబడినది. వామనపండితుఁడు గీతలపై వ్రాసిన తనటీకయందు

౪౬౦ పుట ౧౫ పంక్తిలో వే. సూ. ౪. ౧౬. 3౫. అను దానికి మాఱుగ వే. సూ. ౩. ౪. ౧౬; 3. ౪. ౩౨-3౫ అని చదివి పిదప ఫుట్‌నోటును చదువుఁడు.

వేదాంతసూత్రములయందలి యీయధికరణముల కర్థము శ్రీశాంకర భాష్యమున కొంత వేఱుగ వ్రాయఁబడినది. కాని ‘విహితత్వాచ్చాశ్రమకర్మాపి’ (3. ౪. 3౨) అనుసూత్రమునకు “జ్ఞాని యాశ్రమకర్మలను జేయుటయైన యుచితమే. కారణమేమన: అవి విధిప్రాప్తములు” అని యర్థమని నాయభిప్రాయము. జ్ఞాని కర్మలను జేయుటయుఁ, జేయకపోవుటయు ననురెండు పక్షములును వేదాంతసూత్రములయందు స్వీకరింపఁబడినవని మామతమునందలి సారాంశము.

(అనఁగా యాజ్ఞవల్క్యస్మృతియందు — ౧౫. ౨) చెప్పినట్లు "శిఖా బోధుని తోడిలా దోరా" "జుట్టు గొఱిగించుకొని జంధ్యమును తీసివైచి, లేక, చేతి దండమును బట్టి బిచ్చ మెత్తుకొనినను" లేక, సర్వకర్మలను వదలి యరణ్యమున కేగినను నది సన్న్యాసము కాదు. సన్న్యాసమును, వైరాగ్యమును బుద్ధిధర్మములు; దండము, శిఖ, యజ్ఞోపవీతము వీనియొక్క ధర్మములు కావు. అవి దండాదులధర్మములే కాని బుద్ధియొక్క (అనఁగా: జ్ఞానముయొక్క) ధర్మములు కానిచో, రాజచ్ఛత్రముయొక్కగాని, లేక, గొడుగుయొక్కగాని కఱ్ఱను చేతిలో ధరించుకొనినవానికిని సన్న్యాసులకు ప్రాప్తమగు మోక్షమే సిద్ధింపవలసియుండును.

"త్రిదండాదిషు యద్యస్తి మోక్షో జ్ఞానేన కస్యచిత్,
ఛత్రాదిషు కథం న స్యాత్ తుల్యహేతౌ పరిగ్రహే"

(శాం. ౩౨౦. ౪౨)

అని జనకసులభాసంవాదమున చెప్పఁబడినది. కారణమేమియన: దండపరిగ్రహము (అనఁగా: చేతిదండమును బట్టుట) మోక్షహేతువనినయెడ రెండుస్థలములయందును సమానమే; కాని, కాయిక, వాచిక, మానసిక సంయమము సత్యమగు త్రిదండము (మను. ౧౨. ౧౦) కావున సత్యమగు సన్న్యాసమనఁగా కామబుద్ధియొక్క సన్న్యాసమే యనుట తాత్పర్యము (గీ. ౧౮. ౨); మఱియు నదియు భాగవతమార్గమును వదలకుండునట్లు (గీ. ౬. ౨) బుద్ధిని స్థిరముగ నుంచుకొనుటగాని, లేక, భోజనాదికర్మలు గాక సాంఖ్యమార్గమునందుఁ గూడ సైతము కడ వఱకును వదలిపోవు; కాన త్రిదండిసన్న్యాసము గాక కర్మత్యాగరూపమగు సన్న్యాసము గాని కర్మయోగము గాని లేదు. కావున నామమాత్రము స్మృతివిరుద్ధముగను, త్యాజ్యముగనున్నదనియు చెప్పి సన్న్యాసి కౌపీనమును ధరింపవలయునా? లేక, ధాతువస్త్రములనే ధరింపవలయునా? యను క్షుద్ర ప్రశ్నలవేసియు వివాదము చేయుచు కూర్చుండుట నిష్ఫలము:—

"ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి"

"సాంఖ్యమును కర్మయోగమును మోక్షదృష్టితో విచారించిన వేఱు కావని యొఱింగినవాఁడే పండితుఁడు" అని భగవంతుఁడు గొప్ప అభిమానబుద్ధితో వక్కాణించెను. (గీ. ౫. ౫) మఱియు మహాభారతమునందును ఏకాంతికధర్మము (భాగవతధర్మము) "సాంఖ్యయోగేన తుల్యో హి ధర్మ ఏకాంతసేవితః." (శాం. ౩౪౮. ౭౪) అని సాంఖ్యధర్మములతో సమానముగనే యున్నట్లు చెప్పఁబడినది.

కావున స్వార్థమును పరార్థమున లయింపఁ జేసికొని తమతమ యోగ్యతానురూపముగ వ్యవహారమునందు ప్రాప్తమయిన సర్వకర్మములను సర్వభూతహితార్థమై యామరణాంతము నిష్కామబుద్ధితోఁ గేవలము కర్తవ్యమని చేయుచుండుటయే సత్యమయిన వైరాగ్యము, లేక, 'నిత్యసన్న్యాసము' (౫. ౩) అని సారాంశము. కావున కర్మయోగమార్గమున నుండువాఁడు కర్మలను బొత్తిగ సన్న్యసించి యెప్పుడును బిచ్చమెత్తఁడు; కాని బాహ్యాచరణవిషయములో చూపుల కొకరీతి భేదము కాన్పించినను, సన్న్యాసమునందును, త్యాగమునందును నున్న సత్యమగు తత్త్వము కర్మయోగమార్గమునందును, స్థిరముగనే యుండును. కావుననే స్మృతిగ్రంథములయందు సన్న్యాసాశ్రమవ్యవస్థకును, నిష్కామకర్మయోగమునకును విరోధము లేదని గీతలయొక్క కడపటిసిద్ధాంతము.

పైనఁ గావింపఁబడిన వివేచనచే ననేకులు "సన్న్యాసధర్మములకు కర్మయోగములో నేకవాక్యతఁ జేయుటకు గీతలలోఁ గావింపఁబడిన యంతచర్చకును స్మార్తధర్మములు, లేక, సన్న్యాసధర్మములు ప్రాచీనము లగుటయు, కర్మయోగమార్గము పిదప వెలసినదగుటయు మాత్రమే కారణ" మని యెన్నవచ్చును; కాని యితిహాసమును బట్టి విచారించిన సత్యము వస్తుస్థితి యది కానేరదని యేరికైనఁ గన్పట్టును. వైదికధర్మములయొక్క యత్యంత ప్రాచీనస్వరూపము కర్మకాండాత్మకమే యని పూర్వమునందే చెప్పఁబడినది. ఔపనిషదికజ్ఞానముచే పిదప కర్మకాండకు గౌణత్వము వచ్చుట కారణమైనది. మఱియుఁ గర్మత్యాగరూపమగు సన్న్యాసము క్రమేణ ప్రచారములోనికి వచ్చుచుండెను. వైదికధర్మవృక్షముయొక్క వృద్ధికిది రెండవమార్గమైనను; కాని యట్టిసమయములం దుపనిషత్తులందున్న జ్ఞానమునకుఁ గర్మకాండముతో సంబంధముఁ గలుగఁజేసి జనకాదిజ్ఞానులు తమకర్మల నామరణాంతము నిష్కామబుద్ధితో నాచరించుచునే యుండిరి. అనఁగా: వైదికధర్మవృక్షముయొక్క యీ రెండుమార్గములును రెండువిధములుగ నున్నవని చెప్పవలయును. మొదటిది జనకాదులది. రెండవది యాజ్ఞవల్క్యాదుల మార్గము. స్మార్తాశ్రమవ్యవస్థ మూఁడవమార్గము; కాని రెండవమార్గము ననుసరించి మూఁడవమార్గము రెండువిధము లగును. స్మృతిగ్రంథములలోఁ గర్మత్యాగరూపమగు చతుర్థాశ్రమముయొక్క మహత్త్వము స్తుతింపఁబడి యుండునది సత్యమే; కాని దానివలెనే సన్న్యాసాశ్రమముయొక్క వికల్పమను సంబంధముచే జనకాదులయొక్క జ్ఞానయుక్తకర్మయోగము సైతము స్మృతికారులు చెప్పిరి. సర్వస్మృతి

గ్రంథములకును మూలభూతమైన మనుస్మృతినే యుదాహరణముగఁ దీసికొందము. ఈస్మృతియొక్క యాఱవయధ్యాయమున మనుష్యుఁడు, బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము ననునాశ్రమములలో క్రమముగ నైయాశ్రమమునఁ బ్రవేశించుచుఁ గర్మత్యాగరూపమగు చతుర్థాశ్రమమునఁ బ్రవేశింపవలయునని చెప్పఁబడినది; కాని సన్న్యాసాశ్రమముయొక్క (అనఁగా: యతిధర్మముయొక్క) యీనిరూపణము సమాప్తియైన పిదప "ఈ యతులయొక్క (అనఁగా సన్న్యాసియొక్క) ధర్మము చెప్పఁబడినది. ఇప్పుడు వేదసన్న్యాసులయొక్క కర్మయోగమును జెప్పుచున్నాను" అని ప్రస్తావించియు, గృహస్థాశ్రమమే యితరాశ్రమములకంటె నెట్లు శ్రేష్ఠమో చెప్పియు, మనువు సన్న్యాసాశ్రమముయొక్క, లేక, యతిధర్మముయొక్క వికల్పమను నిష్కామగార్హస్థ్యవృత్తియొక్క కర్మయోగమును వర్ణించెను. (మను. ౬. ౮౬—౯౬); మఱియు పిదప పండ్రెండవయధ్యాయమునందు దానికే 'వైదిక కర్మయోగ' మని పేరిడి యీమార్గముకూడ చతుర్థాశ్రమమంత నిశ్శ్రేయసకరమని (అనఁగా: మోక్షప్రదముగ నున్నదని) చెప్పెను. (మను. ౧౨. ౮౬. ౯౦) మనువుయొక్క యీసిద్ధాంతము యాజ్ఞవల్క్యస్మృతియందు కూడ వర్ణింపఁబడినది. (యాజ్ఞ. ౩. ౨౦౪ మఱియు ౨౦౫) అటులే యాస్కుఁడును, కర్మలను విడిచిపెట్టు సన్న్యాసికిని, జ్ఞానయుక్తమయిన కర్మలను చేయు కర్మయోగికిని నొక్కటే గతియే ప్రాప్తమగునని తన నిరుక్తమునందు తెలిపియున్నాఁడు (ని. ౧౪. ౯.). ఇంతియె కాక యీవిషయమయి ధర్మసూత్రకారుల గ్రంథము సహితము ప్రమాణమయి యున్నది. ఈధర్మసూత్రములు గద్యాత్మకములై యగుటచే శ్లోకములలో వ్రాసినస్మృతిగ్రంథములకంటె ప్రాచీనములై యుండవలయునని విద్వాంసులయభిప్రాయము. ఈ యభిప్రాయము మంచిది యగునా? కాదా? యని ప్రస్తుతమునందు విచారించుటకు అవకాశము లేదు. అది మంచిదైనను చెడుదైనను, పైన మను యాజ్ఞవల్క్య స్మృతులయందు చెప్పఁబడినవచనములకంటె కూడ గృహస్థాశ్రమముయొక్క, లేక, కర్మయోగముయొక్క మహత్త్వము ధర్మసూత్రములయందు దృఢముగ వర్ణింపఁబడినదని ప్రస్తుత ప్రకరణమునందు ముఖ్యవిషయము. మను, యాజ్ఞవల్క్యులు కర్మయోగమును చతుర్థాశ్రమమునకు వికల్పముగ చెప్పినారు; కాని బౌధాయనాపస్తంబు లిట్లు చెప్పక గృహస్థాశ్రమమే ముఖ్యమయినదనియు దానిచే నమృతత్వము ప్రాప్తి యగుననియు స్పష్టముగ వక్కాణించిరి. బౌధాయనధర్మసూత్రమున "జాయమానో వై బ్రాహ్మణః త్రిభిః ఋణవా జాయతే"—"ప్రతిబ్రాహ్మణుఁడును జన్మమొందలుగొని

మూఁడుఋణములను దనవీఁపుపై వైచికొని వచ్చినాఁడు"—అనునది మొదలుగాఁ గల తైత్తిరీయ సంహితయందున్న వచనములను మొదట చెప్పి యనంతర మీఋణములఁ దీర్చుకొనుటకొఱకు యజ్ఞయాగాదిపూర్వకముగ గృహస్థాశ్రమము నాశ్రయించువాఁడు బ్రహ్మలోకము నొందుచున్నాఁడనియు, బ్రహ్మచర్యమును గాని, సన్న్యాసమును గాని ప్రశంసించువారలు దుమ్ములోఁ గలసిపోదురనియుఁ జెప్పఁబడినది. (బౌ. ౨. ౬.౧౧.౩౩.మఱియు ౩౪) మఱియు నాపస్తంబ సూత్రమునందును నవి యటులే విధింపఁబడి యున్నవి. (ఆప. ౨. ౯. ౨౪. ౮) ఈ రెండుధర్మసూత్రములలోను సన్న్యాసాశ్రమము వర్ణింపఁబడకపోలేదు దానిని వర్ణించినను గృహస్థాశ్రమముయొక్క మహత్త్వ మధిక మయినది యని చెప్పఁబడినది. దీనివలనను, "విశేషముగ మనుస్మృతియందు కర్మయోగమునకు 'వైదిక'మని విశేషణ మిచ్చుటచేతను కర్మత్యాగరూపమగు సన్న్యాసాశ్రమము కంటె నిష్కామకర్మయోగయుక్త గృహస్థాశ్రమము మనుస్మృతియొక్క కాలము కంటెను ప్రాచీనమని తెలియుచున్నది; మఱియు మోక్షదృష్టిచే దానియొక్క యోగ్యత చతుర్థాశ్రమముతో సమముగానే గణింపఁబడుచుండెను" అను నీరెండు విషయములు స్పష్టముగనే స్థిరపడుచున్నవి. గీతలపై నున్నటీకాకారులయొక్క విశ్వాసము సన్న్యాసముపై, లేక, కర్మత్యాగయుక్తభక్తిపైనే యుండుటచే వారియొక్క టీకలలోఁ బూర్వోక్తములగు స్మృతివచనము లుల్లేఖింపఁబడినట్టుల కానరావు; కాని వారిపక్షమును లక్ష్యము చేయక పోయినను కర్మయోగముయొక్క ప్రాచీనత్వ మిందుచేఁ దెలియఁగలదు. వేయేల! కర్మయోగమార్గ మీతీరున ప్రాచీనమయిన దగుటచే యతిధర్మములకు వికల్పమని దానిని స్మృతికారులు గ్రాహ్యముగ నంగీకరించుచు వచ్చినారనియు చెప్పుటకు నభ్యంతర ముండదు. ఇది వైదిక కర్మయోగము. శ్రీకృష్ణునికంటె పూర్వకాలమునందు జనకాదు లీమార్గమునే యాచరించుచుండిరి; కాని భగవంతుఁడు పిదప దానియందు భక్తిభాగమును వైచి యధికముగఁ బ్రవర్తింపఁజేయుటకే దానికే 'భాగవతధర్మ' మని నూతననామకరణముఁ జేసిరి. భగవద్గీత సన్న్యాసముకంటెను, కర్మయోగ మీతీరున నధికమహత్త్వము గలది యని నిశ్చయించి యుండుటచే దానికి పిదప గౌణత్వము వచ్చి సన్న్యాసమార్గములో సద్వ్రతమైన దేల యయినదియు నైతిహాసికదృష్టితో నిటుపైన విచారించెదము. కర్మయోగము స్మార్తమార్గమునకు పిమ్మటిది కాదనుటకు కారణము, పురాతనవైదికకాలమునుండియు వచ్చుచున్నదని మాత్రమే యిక్కడ చెప్పవలసియున్నది.

భగవద్గీతయొక్క ప్రత్యధ్యాయపుసమాప్తియందును "ఇతి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" అని యున్న సంకల్పము నందలి రహస్యము చదువరుల కిప్పుడు సంపూర్ణముగఁ దెలియును. భగవంతునిచేఁ జెప్పఁబడిన యుపనిషత్తులయం దితరములగు నుపనిషత్తులయందువలెనే బ్రహ్మవిద్య యుండియే యున్నది; కాని యొక బ్రహ్మవిద్యయే యుండుటలేదు. ఇంక నేమన బ్రహ్మవిద్యయందు సాంఖ్యులనియు, యోగులనియు (వేదాంతులగు సన్న్యాసులనియు, వేదాంతులగు కర్మయోగులనియు) వెలసిన రెండుమార్గములలో యోగము (అనఁగా: కర్మయోగము) యొక్క ప్రతిపాదన మీభగవద్గీతకు ముఖ్య విషయమని పూర్వోక్తముగు సంకల్పమువలన స్పష్టమగుచున్నది. వేరేల? భగవద్గీతోపనిషత్తనునది కర్మయోగమునకు ముఖ్యగ్రంథ మగునది యని చెప్పుట కేమియు నభ్యంతరముండదు. కాని మేమియుఁ: కర్మయోగము వైదికకాలము నందుండియు వచ్చుచున్నదైనను "కుర్వన్నేవేహ కర్మాణి"(ఈశ. ౨) అనియు, "ఆరభ్య కర్మాణి గుణాన్వితాని" (శ్వే. ౬. ౪.) అనియు "యజ్ఞ స్వాధ్యాయాదికర్మలను వైతము చేయవలెను"వనియు (తై. ౧. ౯.) చిన్నచిన్న వచనములు తప్ప ఈ యుపనిషత్తులలోఁ గర్మయోగ మొక్కటను సవిస్తరముగ వివేచింపఁబడలేదు. భగవద్గీత యనునదియే దానిపై ప్రమాణగ్రంథముగ నున్నది; మఱియు భారతభూమియందున్న కర్తలగు పురుషుల చరిత్రమును జెప్పు భారతము వంటి యధ్యాత్మశాస్త్రము నవలంబించి కర్మయోగముయొక్క యుపపత్తి చెప్పఁబోవుట యనునది కాలదృష్టితో విచారించినను యోగ్యమే యగును. ప్రస్థానత్రయమందును భగవద్గీత చేల సమావేశము చేయఁబడినది? యను ప్రశ్నకి నిప్పుడు సరియగు నుపపత్తి కుదిరినది. ఉపనిషత్తులు మూలభూతము లయిన నవి యనేకులగు ఋషులచేఁ జెప్పఁబడియుండుటవలన వానియందున్న విచారము సంకీర్ణమగును, కొన్నిస్థలములయందుఁ బరస్పరవిరుద్ధముగ నుండును; కావున నుపనిషత్తులవలెనే వానికి నేకవాక్యతను జేయు వేదాంతసూత్రములను ప్రస్థానత్రయమందు గణనఁ జేయుట యావశ్యక మగును; కాని యుపనిషత్తులు, వేదాంతసూత్రములు వీనికంటెను గీతలయం దాధిక్యము లేనియెడల ప్రస్థానత్రయమునందు గీతలను సంగ్రహించుటకుఁ గారణమేమియు నుండదు. కాని యుపనిషత్తులయొక్క యభిప్రాయము చూపునపు డెక్కుడుగ సన్న్యాస మార్గమువైపునకే యుండుటచే దానియందు జ్ఞానమార్గమే విశేషముగఁ బ్రా

పాదింపఁబడినది. మఱియు భగవద్గీతయం దీజ్ఞానము నవలంబించి భక్తియుక్తమగు కర్మయోగము సమర్థింపఁబడినది. చెప్పితి మేని గీతాగ్రంథమునకు నపూర్వత సిద్ధమగుటచే దానివలనే ప్రస్థానత్రయముయొక్క మూఁడుభాగములకు సార్థకత వ్యక్తమగును. కారణమేమియన: వైదికధర్మములకుఁ బ్రమాణభూతము లగు గ్రంథములయందు జ్ఞాన-కర్మ (సాంఖ్యము, యోగము) లను నీరెండు వైదికమార్గములను విచారింపఁబడనియెడల ప్రస్థానత్రయమును నంతె యపూర్ణముగనే యుండును. ఉపనిషత్తులు సామాన్యముగ నివృత్తిపరములయినను గీతకు ప్రవృత్తిపరమయినయర్థము చేసినయెడల ప్రస్థానత్రయమునందున్న మూఁడుభాగములందును విరోధము గలుగును గాన వానియొక్క ప్రామాణ్యమునకే లోపము వచ్చునని యనేకు లభిప్రాయపడుచున్నారు. సాంఖ్యము (అనఁగా : సన్న్యాసము) అనునది యొక్కటియే సత్యమగు వైదికమార్గ మయినయెడల నిశ్శంక యుక్తమగును; కాని యిమిలేకపోయిన నీశావాస్యాదికములగు కొన్ని యుపనిషత్తులలో కర్మయోగము స్పష్టముగ నుల్లేఖింపఁబడిన దని పైన చెప్పియే యున్నారు. కావున వైదికధర్మప్రవర్తకు లొకపక్షమునే (అనఁగా : సన్న్యాస పక్షమునే) తెలిసికొనక దానికి బ్రహ్మవిద్య యనునది యొక టే యనియు, నీ సాంఖ్యము, కర్మయోగము ననునవి మోక్షదృష్టిచే తుల్యబలములగలవి యగుటచే దాని కడిదోడము చేయులు నయియున్నవి యని గీతానుసారముగ సిద్ధాంతము చేసిన పక్షమున నుపనిషత్తులకును, గీతకును విరోధ ముండదు. వేయేల? ఉపనిషత్తులయం దొకమార్గమును గీతలయందు రెండవ మార్గమును సమర్థింపఁబడి యుండుటచేఁ బ్రస్థానత్రయముయొక్క యీరెండు భాగములు రెండుహస్తములవలె పరస్పరవిరుద్ధములు గాక సహాయకారులే యగునని కాన్పించుచున్నది. అట్టిగీతలయం దొకేవల ముపనిషత్తులయొక్క ప్రతిపాదనమే యున్నదని యంగీకరించుటచే పిష్టపేషణన్యాయముగ గీతలకుఁ గలిగిన వైయర్థ్య మిప్పు డుండదు. మఱియు గీతలపైనున్న సాంప్రదాయటీకాకారు లీ విషయము నుపేక్షించియుండుటచే సాంఖ్యము యోగము అను రెండుస్వతంత్ర మార్గములయొక్క పురస్కర్తలను తిమాతముహర్షులను సమర్థించుకొనుటకై చెప్పినట్టి ముఖ్యకారణములను వానియందున్న సామ్యవైషమ్యములను సులభముగను తొందరగను తెలియునిమిత్తమయి ముందు వ్రాయఁబడిన కోష్ఠకద్వయములో నీకారణము లేకదాని కనుగుణ మఱియొకట సంక్షేపముగఁ జూపింపఁబడినవి. స్మృతిగ్రంథములలోఁ బ్రతిపాదింపఁబడిన (అనగా : స్మార్తమయిన)

శ్రమవ్యవస్థయందును మూలభాగవతధర్మములయందును ముఖ్యములైన భేదము లేవైనదియు నీకోష్ఠకమువలనఁ గాన్పించును.—

బ్రహ్మవిద్య, లేక, ఆత్మజ్ఞానము
ప్రాప్తమయినపిదప

కర్మసన్న్యాసము (సాంఖ్యము)	కర్మయోగము (యోగము)
౧. మోక్ష మాత్మజ్ఞానముచేతనే లభించును. కర్మచే నింపదు. జ్ఞానరహితమయినను శ్రద్ధతోఁ జేయఁబడిన యజ్ఞయాగాదికర్మలచే లభించుస్వర్గసుఖ మనిత్యము.	౧. మోక్ష మాత్మజ్ఞానముచేతనే లభించును. కర్మచే లభింపదు. జ్ఞానవిరహితమయినను శ్రద్ధతోఁ జేయఁబడిన యజ్ఞయాగాదికర్మలచే లభించుస్వర్గసుఖ మనిత్యము.
౨. ఆత్మజ్ఞానము కలుగుటకు నింద్రియనిగ్రహముచే బుద్ధి స్థిరమును, నిష్కామమును, విరక్తమును, సమమును కావలయును.	౨. ఆత్మజ్ఞానము కలుగుటకు నింద్రియనిగ్రహముచే బుద్ధి స్థిరమును, నిష్కామమును, విరక్తమును, సమమును కావలయును.
౩. కావున నింద్రియముల కందు విషయపాశములను త్రెంచి ముక్తుఁడ వగుము.	౩. కావున నింద్రియములయొక్క విషయములనువదలక వానియందే వైరాగ్యముతోఁ బ్రవర్తించుచు నింద్రియనిగ్రహమును బాగుగ నభ్యసించుము. నిష్కామమనఁగా: నిష్క్రియ గాదు.
౪. తృష్ణామూలకములగు కర్మములు దుఃఖమయములుగను బంధకములుగ నున్నవి.	౪. కర్మము బంధకము దేని వలన కలుగునని బాగుగ విచారించి చూచిన యచేతనములగు కర్మ లెవరిని బంధించునవియు, విడుచునవియు కాక పోవుటచే వానివిషయమై కర్తయొక్క మనస్సునందున్న కామము, లేక, ఫలాశ యనునదియే బంధమునకును దుఃఖమునకును మూలమగునని స్పష్టమగును.
౫. కావున చిత్తశుద్ధి కలుగువరకు కర్మలను జేసినను, తుదకు వదలవలయును.	౫. కావున చిత్తశుద్ధ్యనంతరము నైతము ఫలాశను వదలి, ధైర్యముతో నుత్సాహముతో, సర్వకర్మలను

జేయుము. కర్మలను వదలవలయు నని యెంచినను వదలవు. సృష్టియే కర్మ. దానిని వదలకూడదు.

౬. యజ్ఞార్థము చేయఁబడినకర్మలు బంధకములు గామిచే గృహస్థాశ్రమమునం దవి చేసినను తప్పు కాదు.

౬. నిష్కామబుద్ధితో, లేక, బ్రహ్మార్పణవిధిచే, చేయఁబడినసర్వకర్మలు నొక గొప్ప 'యజ్ఞ' మే. కావున స్వధర్మవిహితములయిన సర్వకర్మలు నిష్కామబుద్ధితో కేవలకర్తవ్యములని యెప్పుడును చేసియే తీరవలయును.

౭. దేహధర్మములు వదలుటకు వీలైనవి గాకపోవుటచే సన్న్యాసము గైకొనినపిదప భిక్ష మెత్తుకొనుట తప్పు కాదు.

౭. నాటకొనుట భిక్ష మెత్తుటయు కర్మయే. ఇంతియ కాక యది లజ్జాత్యాగరూపమయినది. ఇట్టి కర్మలను చేయఁగనంగ లేని యితరకర్మలను మాత్రము నిష్కామబుద్ధితో నేల చేయరాదు? ఇది గాక గృహస్థాశ్రమము లేనిచో, భిక్ష పెట్టువా రెవరు?

౮. జ్ఞానము కలిగినపిదప నెవనికిని కర్తవ్యము లేమియు నుండవు. లోకసంగ్రహము కొఱకైను చేయ నవసరము లేదు.

౮. జ్ఞానము కలిగినపిదప నాత్మహితార్థము పొందవలసిన దేమియు నుండక పోయినను కర్మ వదలిపోదు. కావున శాస్త్రముచే విధింపఁబడినవి నాకక్కఱ లేదను నిర్మమబుద్ధితో లోకసంగ్రహమునైనను దృష్టిని బ్రసరింపఁజేయుచుండుము. లోకసంగ్రహము నెవరును వదలిపెట్టకూడదు. ఉదాహరణమునకై భగవంతుని చరితముం జూడుము.

౯. అయిన నధికారి యగుపురుషుఁడు జ్ఞానము గలిగినపిదప సన్న్యాసమున కపవాద మనునూహతోఁ దన వ్యావహారికములయిన యధికారములను జనకాదులవలె నాచరింపరాదను నపుడు రేమియు తప్పుకాదు.

౯. గుణవిభాగరూపమగు చాతుర్వర్ణ్యవ్యవస్థానుసారముగ చిన్నవియుఁ బెద్దవియు నగు నధికారము లందఱకును జన్మమొదలుకొని యుండియే యున్నవి. మఱియు స్వధర్మానుసారముగ ప్రాప్తములయిన యీయధికారములను లోక

సంగ్రహార్థమై యుండఱును నిస్సంగ బుద్ధితో నామరణాంతము వర్ణ్యాంతరములు చెప్పబడిన నాచరింపవలయును. కారణ మేమియన: ఈవిక్రమము జగత్తు యొక్క ధారణమునకై పరమేశ్వరునిచే నిర్మింపబడినది.

౧౧. కాని యేమైనను కర్మత్యాగరూపమగు సన్న్యాసమే శ్రేష్ఠము. ఇతరాశ్రమములకర్మలు చిత్తశుద్ధికి సాధనములు, లేక, ప్రాథమికసన్నాహములు. కావున జ్ఞానమునకును, కర్మకును సహజముగనె విరోధముకలదు. కావున పూర్వాశ్రమమునందు సాధ్యమగునంతవఱకు చిత్తశుద్ధిగలుగఁజేసికొని జ్ఞానముకలిగిన పిదప కర్మత్యాగరూప మగుసన్న్యాసమును గైకొనవలెను. చిత్తశుద్ధి పుట్టుకతోనే కాని, లేక, పూర్వజన్మమున్నే కాని కలిగినయెడల గృహస్థాశ్రమమునందలి కర్మలను చేయుచు కూర్చుండు నవసరముండదు. కర్మలను స్వరూపముతోనే త్యజించుట (స్వరూపతస్త్యాగము) సత్యమగు సన్న్యాసమగును.

౧౧. సాంసారికకర్మలను శాస్త్రోక్తవిధముగా చేసిన చిత్తశుద్ధి కలుగుట సత్యమే; కాని చిత్తశుద్ధి యొక్కటియే కర్మల ఫలము కాదు. జగత్తుయొక్క వ్యవహారము నడిపింపవలయుననుటయు కర్మముయొక్క ఫల మయినదియె. అట్లె కామ్యకర్మలకును, జ్ఞానమునకును విరోధమున్నను, నిష్కామకర్మకును, జ్ఞానమునకును ఏమియు విరోధము లేదు. కనుక చిత్తశుద్ధి కలిగినపిదప నైనను, ఫలాశను వదలి చాతుర్వర్ణ్యముయొక్క కర్మలను నామరణాంతము నిష్కామబుద్ధితో జగత్తుయొక్క సంగ్రహార్థమై యాచరింపవలెను. ఇదియే సత్యమగు సన్న్యాసమగును. కర్మలను పూర్తిగ వదలి వేయుట (స్వరూపతస్త్యాగము) యెప్పుడును నుచితమును శక్యమును కానేరదు.

౧౨. కర్మసన్న్యాసమును గైకొనిన పిదప శమదమాది ధర్మములను పాలింపవలయును.

౧౨. జ్ఞానము కలిగిన పిదప ఫలాశాత్యాగరూప సన్న్యాసమును గైకొని శమదమాదిధర్మములనే కాక యాత్మౌపమ్యదృష్టితో ప్రాప్తములగు సర్వధర్మములను పాలింపవలయును. మఱియు శమముతోడనే (అనఁగా: శాంతవృత్తితోడ) శాస్త్రవిధిచే ప్రాప్తములయిన

	సర్వకర్మలను లోకసంగ్రహార్థమై యామరణాంతమును చేయుచుండుము. నిష్కామకర్మలను వదలిపెట్టకుము.
౧౨. ఈమార్గ మనాదియైనదియు, శ్రుతిస్మృతిప్రతిపాదితమైనదియు నై యున్నది.	౧౨. ఈమార్గ మనాదియైనదియు శ్రుతిస్మృతిప్రతిపాదితమునై యున్నది.
౧౩. శుక, యాజ్ఞవల్క్యాదు లీమార్గముననే నడచిరి.	౧౩. వ్యాస, వసిష్ఠ, జైగీషవ్యాదులును, జనక-శ్రీకృష్ణాదు లీమార్గముననే నడచిరి.

తుదకు మోక్షము.

ఈరెండుమార్గములు (అనగా: నిష్ఠలు) బ్రహ్మవిద్యామూలకములు. ఈరెండు పక్షములయందును మనస్సుయొక్క నిష్కామావస్థయు శాంతియు నొక్కవిధము ననే యుండవలయును. కాన రెండుమార్గములచేతను తుద కొకమోక్షమే ప్రాప్తమగును. (గీ: ౫. ౫) జ్ఞానము కలిగినపిదప కర్మలను వదలిపెట్టుటయు, కామ్యకర్మలను వదలి నిష్కామకర్మలను నిత్యము చేయుచుండుటయు ననునది మాత్రమే యీరెంటియందును ముఖ్యమయిన భేదము.

కర్మత్యాగము, కర్మను జేయుటయు నను పైన చెప్పిన రెండుమార్గములును జ్ఞానమూలకములు, అనగా జ్ఞానము గలిగినపిదప జ్ఞానిచే స్వీకరింపబడినవియు, నాచరింపబడినవియు నై యున్నవి; కాని కర్మను వదలిపెట్టుటయు, కర్మను చేయుటయు నను రెండు విషయములును జ్ఞానము లేకపోయిన నుండవచ్చును. కావున నీయజ్ఞానమూలకములగు కర్మలయొక్కయు, కర్మత్యాగముయొక్కయు వివేచన యిచ్చట జేయుట కొంత యావశ్యకమగును. గీతయొక్క పదునెనిమిది యవ యధ్యాయమున జెప్పబడిన త్యాగముయొక్క మూడువిధములకును నిదియే కారణము. జ్ఞానము లేక పోయినను కొందఱు కాయక్లేశభయముచే కర్మలను వదలిపెట్టుచున్నారు: ఇది గీతలలో రాజసత్యాగ మని చెప్పబడినది. (గీ. ౧౮. ౮) అట్లే జ్ఞానము లేకపోయినను కేవలము శ్రద్ధచేతనే యనేకులు యజ్ఞయాగాది

కర్మలను చేయుచున్నారు; కాని కర్మలను జేయుట యను నీమార్గము మోక్ష ప్రదము కానేరదు. మఱియు నింక నేమన: స్వర్గప్రదముగనే యున్నదని గీత చెప్పు చున్నది. (గీ. ౯. ౨౧) యజ్ఞయాగాది శ్రౌతధర్మములు ప్రస్తుతమున ప్రచారములో లేకపోవుటచే, మీమాంసకుల సంబంధమగు నీకేవలకర్మమార్గవిషయమై గీతయొక్క సిద్ధాంతము ప్రస్తుతమున విశేషోపయోగి కానేరదని యనేకులు తలంచు చున్నారు; కాని యది సత్యమైనది కాదు. కారణ మేమియన: శ్రౌతము లైనయజ్ఞ యాగములు మునిఁగిపోయినను, స్మార్తయజ్ఞములు, అనఁగా చాతుర్వర్ణ్యముయొక్క కర్మ లిప్పటికిని నడుచుచునే యున్నవి. కావున నజ్ఞానముచేతనైనను, శ్రద్ధతో యజ్ఞయాగాది కామ్యకర్మలను చేయువారివిషయములో గీతలో నున్న సిద్ధాంతము, జ్ఞానము లేకపోయినను శ్రద్ధతో చాతుర్వర్ణ్యాదికర్మలను జేయువారికిని, ప్రకృతమందున్న స్థితియందు పూర్తముగ సంబంధించియే యుండును. జగత్తునందలి వ్యవహారము విషయమై విచారించితిమేని, యిట్టిసమాజమునందే (అనఁగా: శాస్త్రము మీఁదనే శ్రద్ధ నుంచి [illegible] దముకర్మలను జేయులోకులయొక్క సమాజము నందే) విశేషముగు గొప్పతన మున్నదని కాన్పించును; కాని, వారికి పరమేశ్వర స్వరూపము పూర్తముగఁ దెలియక యుండును. కావున గణితశాస్త్రమునందు ఉప పత్తిని తెలిసికొనక కేవలము రీతిగ గణితమును జేయులోకులయొక్క నెడలి శ్రద్ధా వులను కర్మఠులు నయినలోకులయొక్క యవస్థ యగును. సర్వకర్మలను శాస్త్రోక్త విధిచేత శ్రద్ధతోఁ జేయుచుండుట వలన నవి యెప్పుడు పుణ్యప్రదములు, అనఁగా స్వర్గప్రదము లగునను విషయమున నేమియు సందేహము లేదు. జ్ఞానము లేనిదే మోక్షము సిద్ధించుట శక్యము కాదని శాస్త్రములయొక్క సిద్ధాంతము గాన స్వర్గ ప్రాప్తికంటె నధికఫల మీకర్మఠులకు లభించుట శక్యము కాదు. కావున స్వర్గసుఖము కంటె పరమానందమున్న యమృతత్వము బొందఁదగిన వారును, నయమృతత్వమే ముఖ్య మైన పురుషార్థ మనుకొనువారును, మొదట సాధనముగను, పిదప సిద్ధావస్థయందు లోకసంగ్రహార్థముగను కర్తవ్యముమీఁద నామరణాంతము "సర్వభూతముల యందు నొక్కయాత్మయే కల" దనుజ్ఞానయుక్తబుద్ధితో, నిష్కామకర్మలను జేయు మార్గమునే స్వీకరింపవలయును. ఈసర్వాయుమును గడుపుకొనుటలో నన్నిమార్గముల కంటె నీమార్గము ఉత్తమ మయినది. గీతల ననుసరించి పైన చెప్పఁబడిన క్రమమం దున్నయీమార్గము కర్మయోగమని చెప్పఁబడినది; మఱియు దీనినే కర్మమార్గ మని యు, లేక, ప్రవృత్తిమార్గ మనియుఁ జెప్పుదురు. కర్మమార్గము, ప్రవృత్తిమార్గము

నను రెండు శబ్దములచేతను, జ్ఞానవిరహితమైనను శ్రద్ధతోఁ గర్మలను జేయువారికి స్వర్గప్రద మగుమార్గముయొక్క బోధయు సామాన్యముగఁ గలుగుచున్నది. కావున జ్ఞానవిరహితమైనను శ్రద్ధాయుక్తమగుకర్మమును, జ్ఞానయుక్త నిష్కామకర్మమును అను నీరెంటియొక్క భేదమును దెలియఁజేయుటకు వేర్వేఱగ శబ్దములను బ్రయోగించుట యావశ్యక మగును. మఱియు నీకారణముచేతనే మనుస్మృతియందును, భాగవతమందును, మొదటిదానికి (అనఁగా : జ్ఞానవిరహితమగుకర్మకు) 'ప్రవృత్తికర్మ' యనియు, రెండవదానికి (అనఁగా: జ్ఞానయుక్త మగు నిష్కామకర్మకు) 'నివృత్తికర్మ' యనియు వేర్వేఱగు పేరులు పెట్టఁబడినవి. (మను. ౧౨. ౮౯; భాగ. ౭. ౧౫. ౪౭). కాని యీశబ్దములు నామమాత్రమునందే చాలినంత నిస్సందిగ్ధములుగ లేవు. కారణమేమి యనఁగా 'కర్మనుండి నివృత్తి యగుట,' యని సామాన్యమైనయర్థము నివృత్తిశబ్దమునకు [illegible] 'నివృత్తి'శబ్దమునకు ముందు 'కర్మ' యనువిశేషణమును సంబంధపఱచుచున్నారు. అట్లొనర్చిన యెడల 'నివృత్తి' అనువిశేషణమునకుఁ గర్మయందుండి [illegible] యర్థము గాక, నివృత్తికర్మ=నిష్కామకర్మ, యను మాత్రముపై నర్థము నిష్పన్నమగును. కాని యేమి చెప్పినను 'నివృత్తి'శబ్దము [illegible] కర్మత్యాగముయొక్క కల్పనయే మనస్సునకుఁ దోఁచకమానదు. కావున జ్ఞానయుక్తనిష్కామకర్మలను జేయుమార్గమును 'నివృత్తి, లేక, నివృత్తికర్మ'యని చెప్పక 'కర్మయోగ'మని చెప్పుటయే యుక్తమని నాయభిప్రాయము. కారణమేమనఁ: కర్మశబ్దమునకు యోగశబ్దము చేర్చఁబడినచో 'మోక్షమునకు బాటంకము రానికర్మలను జేయుయుక్తి' యని దానిస్వభావముగ నర్థమగును. కావున జ్ఞానయుక్తకర్మలయొక్క నిరాసము [illegible]. [illegible] గీతలయందున్నకర్మయోగము జ్ఞానమూలకముగ నున్న [illegible] కర్మమార్గము, లేక, ప్రవృత్తిమార్గము అని చెప్పుట కేమియు నభ్యంతరము లేదు. కొన్నిస్థలములయందు నేనును భాషావైచిత్ర్యముకొఱకీశబ్దములను గీతలయందున్న కర్మయోగము నుద్దేశించియే ప్రయోగించి యున్నాను. అది యట్లుండుఁగాక. కర్మను జేయుట, లేక, వదలుట యనునవి యిట్లు జ్ఞానమూలకములు, నజ్ఞానమూలకములు నని రెండువిధము లగుచున్నవి. వానిలోఁ బ్రతిదానివిషయమును గీతాశాస్త్రముయొక్క యభిప్రాయ మీదిగువ వ్రాసిన తీరున నున్నది.—

ఆయుష్యక్రమణమునకు మార్గము. (జీవితకాలము గడపుమార్గము)	శ్రేణి.	గతి.
౧. కామోపభోగమే మానవునియొక్క పురుషార్థమని యెంచి యహంకారము, ఆసురీబుద్ధి, దంభము, లేక, లోభము—వీనితోడ కేవలసుఖముకొఱకై కర్మలను జేయుట (గీ ౧౬.౧౬)—ఆసురము, లేక, రాక్షసమార్గము:	అధమము.	నరకము.
౧. సర్వభూతములందు నొక్కటే యాత్మయే కల దను పరమేశ్వరస్వరూపము యొక్క యథార్థజ్ఞానము లేకపోయినను వేదవిధిని, లేక, శాస్త్రవిధి ననుసరించి శ్రద్ధతోను, నీతితోను దమతమ కామ్యకర్మలను జేయుట. (గీ. ౨.౪౧–౪౪; మఱియు ౯. ౨౦)—కేవలకర్మము, త్రయీధర్మము, లేక, మీమాంసకమార్గము.	మధ్యమము (మీమాంసక మతములో ఉత్తమము)	స్వర్గము. (మీమాంసక మతమున మోక్షము.)
౧. శాస్త్రోక్తములగు నిష్కామకర్మలచే పరమేశ్వరజ్ఞానము కలిగిన పిదప వైరాగ్యముచే సర్వకర్మలను వదలి కేవలజ్ఞానమునందే నిమగ్నుడై యుండుట (గీ. ౫. ౨)—కేవలజ్ఞానము, సాంఖ్యము, లేక, సన్యాసమార్గము.	ఉత్తమము. [illegible]	మోక్షము [illegible]
౧. మొదట చిత్తశుద్ధికొఱకు, పరమేశ్వరుని యొక్క జ్ఞానము కలిగిన పిదప లోకసంగ్రహార్థముగా, మరణాంతము నిష్కామబుద్ధితో కర్మలను చేయుచునే యుండుట. (గీ. ౫. ౨)—జ్ఞానకర్మసముచ్చయము, కర్మయోగము, లేక, భాగవతమార్గము	సర్వోత్తమము	మోక్షము.

కావున మోక్షప్రాప్తిని గురించి కర్మలావశ్యకములు కాకపోయి నను, ఆకర్మలోఁ గూడిన యితరకారణములగురించి—అనఁగా కర్మ లపరిహార్యము లయినను ఇతరకారణములు జగత్తుయొక్క ధారణపోషణములకొఱ కావశ్యకములై యందున—నిష్కామబుద్ధితో చెప్పఁడును సర్వకర్మలను జేయుమనే యుండ వలయు ననుపక్షము సర్వోత్తమమని గీతలలో నిశ్చయి పఁబడినది. లేదా "కృత బుద్ధిషు కర్తారః కర్తృషు బ్రహ్మవాదినః" (మను. ౧. ౯౭) అను మనువచనాను సారముగ కర్తృత్వమునకును బ్రహ్మజ్ఞానమునకును ముడు పరస్పరసంబంధమే యన్నిటిలో నుత్తమ మనియు, కేవలకర్తృత్వము, కేవలబ్రహ్మజ్ఞానము ననునవి ప్రత్యేక మేకదేశీయములుగ నున్నవనియు గీతలవగమనిష్ఠాతి మని సారాంశము.

వాస్తవముగ విచారించిన నీప్రకరణ మిచ్చే సమాప్త మయినది; కాని గీతల యొక్క సిద్ధాంతము శ్రుతిస్మృతిప్రతిపాదిత మని నిరూపణచేయుటకై పూర్వ మునఁ జెప్పఁబడిన వచనములలోని తుద రెండు మాటలను చెప్పట యావశ్యకము. కారణమేమి యన: ఉపనిషత్తులపై నున్న సాంప్రదాయికభాష్యము నుబట్టి సర్వో పనిషత్తులును సన్న్యాసపరములు, లేక, నివృత్తిపరములుగ నున్నవని యనేక లభి ప్రాయపడి యుండెం. ఉపనిషత్తులలో సన్న్యాసమార్గము ప్రతిపాద్యము కాదని మేము చెప్పుటయే లేదు. పరబ్రహ్మ మనునది యే సత్యమని యనుభవములోనికి వచ్చిన పిదప "కొందఱు జ్ఞానులు పుత్రైషణ, విత్తైషణ, లోకైషణల నపేక్షింపక మాకు సంతతితో ప్రయోజన మేమి సమయాత్మయే లోకమని యెన్నికొనుచు నిత్య కొనుచు నానందముగ నుందుము న్నారము" అని బృహదారణ్యకోపనిషత్తులోఁ జెప్పఁబడినది (౪. ౪. ౨౨); కాని యీపక్షమునే సర్వబ్రహ్మజ్ఞానులును స్వీకరింప వలయు నని నియమము బృహదారణ్యకములో చెప్పుటను లేదు. వేయేల! ఈయు పదేశము నొందినజనకచక్రవర్తియు బ్రహ్మజ్ఞానముయొక్క శిఖరము నెక్కి యమృ తత్వము నొందెనని యుపనిషత్తులలోఁ జెప్పఁబడెను; కాని యాతఁడు యాజ్ఞ వల్క్యులవలె సంసారమును వదలి సన్న్యాసము గైకొనిన ట్లెక్కడను గానరాదు. కావున జనకునియొక్క నిష్కామకర్మమార్గము, యాజ్ఞవల్క్యులయొక్క కర్మ సన్న్యాసమార్గము నను నీరెండును బృహదారణ్యకోపనిషత్తునకు వికల్పముగ సమ్మత మయినటుల స్పష్టమగుచున్నది. మఱియు వేదాంతసూత్రకారులును, అయిన మానమునే చేసిరి. (వే. సూ. ౩. ౪. ౧౫) కఠోపనిషత్తు దీనికంటె మీఁదిమెట్టెక్క నది. దానిలో మామతమునం దున్ననిష్కామకర్మయోగమే ప్రతిపాద్యముగ నున్న

దని వెనుక నేనన ప్రకరణములోనే నిరూపించియున్నాను. ఛాందోగ్యోపనిషత్తు నందును (ఛా. ౮. ౧౫. ౧) కర్మయే ప్రతిపాద్యమనుటయే ముదకు "గురునియొద్ద యధ్య యనముఁ జేసి యనంతరము కుటుంబములోనుండి, ధర్మముతో నడుచువాని బ్రహ్మ లోకమును బొందును. మరలరాఁడు" అని స్పష్టముగఁ జెప్పఁబడినది. మఱియు తైత్తిరీయశ్వేతాశ్వతరోపనిషత్తులయందున్న యీయర్థము కలిగిన వాక్యములు పైనఁ జెప్పఁబడినవి. (తై. ౧. ౯ మఱియు శ్వే. ౬. ౪). ఇంతియేగాక యుపనిషత్తు లలో నెవరెవరికి బ్రహ్మజ్ఞానము నుపదేశించినో వారు గాని, లేక, బ్రహ్మ జ్ఞానము నొందినవారికి శిష్యులు గాని, యాజ్ఞవల్క్యులవలె నన్యులును కర్మత్యాగ పూర్వకముగ సన్న్యాసమును పుచ్చుకొనినవారల స్పష్టముగ నున్నట్లు లేదు; యిం గాక వారు గృహస్థాశ్రమమునందే యుండినారని వారిచరిత్రవలనఁ గన్పట్టు చున్నది. కావున నన్నియుపనిషత్తులును సన్న్యాసపరములు కావు; కొన్నిం టిలో సన్న్యాసకర్మయోగములయొక్క వికల్పమును, మఱికొన్నిటిలో జ్ఞానకర్మ యోగముల సముచ్చయమును బ్రతిపాదింపఁబడినవనియుఁ జెప్పవలసియున్నను; కాని యుపనిషత్తులమీఁద నున్న సాంప్రదాయిక భాష్యములలో విశేషమును జెప్పక సర్వోపనిషత్తులు నొకయర్థమే కలవి యనియే చెప్పుచున్నారు. కావున సాంప్ర దాయిక టీకాకారులయొక్క చేతులలో గీతలవలె నుపనిషత్తులకు నొక యర్థ ప్రాప్త మయినది. ఎట్లనఁగా గీతలలో నున్న కొన్ని శ్లోకములవలెనే, యుపనిషత్తులలో నున్న కొన్ని మంత్రములకును వ్యాఖ్యానకారులు బలాత్కారముగఁ దమతమమతముల కనుకూల మగునర్థముఁ జేయుటకు నారంభించిరి యని సారాంశము. ఈశావాస్యో పనిషత్తు నుదాహరణముగఁ దీసికొనుము. ఈయుపనిషత్తు చిన్నది. పదునెనిమిది శ్లోకములుమాత్రమే కలిగినదైనను నితరోపనిషత్తులకంటె నధికమైన యోగ్యత గల దని చెప్పుచున్నారు. కారణమేమి యనఁగా: ఈ యుపనిషత్తు వాజసనేయసంహిత యందుమాత్రమే చెప్పఁబడినది. ఇతరోపనిషత్తు లారణ్యక గ్రంథములందు చెప్పఁ బడియున్నవి; మఱియు సంహితకంటె బ్రాహ్మణమును, బ్రాహ్మణముకంటె యా రణ్యకగ్రంథము నుత్తరోత్తరముగ తగు ప్రామాణ్యము గలదనువిషయము నందఱు నొప్పుకొందురు. ఈశావాస్యోపనిషత్తంతయును (అనఁగా: ఆరంభము మొదలు తుద వఱకును) జ్ఞానకర్మసముచ్చయాత్మకముగ నేయున్నది. దీనియందలి మొదటిమంత్ర మున (శ్లోకమునందు) "జగత్తునందున్నదంతయు నీశావాస్యము—అనఁగా: పర మేశ్వరాధిష్ఠితము—అని తెలిసికొనవలయును" అని చెప్పి రెండవమంత్రమునందు

"యావజ్జీవము నాయుస్సునంతయు నిష్కామకర్మలను జేయుచునే యుండవలయు నని యిచ్ఛగింపవలయును" అని స్పష్టముగనే యున్నది. వేదాంతసూత్రములందు కర్మయోగమును వివేచన చేయవలసినయవసరము లేకపోయినను ఇతరగ్రంథముల యందును శంకరాచార్యులనుసరించిన యీవచనములు జ్ఞానకర్మసముచ్చయపక్షమునకు సమర్థకములని వ్రాయఁబడినవి; కాని యీశావాస్యోపనిషత్తు వేదాంతసూత్రముచేఁ బూర్వము కానేరదు. ఈయుపనిషత్తులోఁ జెప్పఁబడినయీవిధానమును సమర్థించుటకై మొదట నవిద్యను (అనఁగా: కర్మను), పిదప విద్యను (అనఁగా: జ్ఞానమును) వేరువేరుగ వర్ణించి తొమ్మిదవ మంత్రమున నవిద్యతో (అనఁగా: కర్మతో) కేవలము వాదించువారు అంధకారమున ప్రవేశించెదరు; కేవలవిద్యయందు (అనఁగా: బ్రహ్మజ్ఞానమునందు మాత్రమే) మగ్నులయినవారు విశేషముగ నంధకారములోఁ బడుదురు." అని చెప్పఁబడినది. కేవల మవిద్య (కర్మ), కేవలము విద్య (జ్ఞానము) అను రెండింటియొక్క ప్రత్యేకత్వము న్యూనతను జూపించినపిదపఁ బదునొకండవ మంత్రమునందుఁ గ్రిందఁ జెప్పఁబడినరీతిగ 'విద్యా ఽవిద్య' లను రెండింటియొక్క సముచ్చయముయొక్క యావశ్యకత చెప్పఁబడినది.—

"విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ,
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే"

"విద్యను (జ్ఞానము) నవిద్యను (కర్మము) ఒకదానితో నొకటి కలిసి యున్నవని యెవఁడెఱిఁగినవాఁడు, అవిద్యచేత (అనఁగా: కర్మచేత) మృత్యువును (అనఁగా: నాశవంతమైన ప్రపంచముయొక్క మాయాసృష్టిని) దాఁటి, విద్యచే (అనఁగా: బ్రహ్మజ్ఞానముచే) నమృతత్వమును బొందుచున్నాఁడు."—అని యీమంత్రమునకు స్పష్టము, సరళము నగు నర్థము. మఱియు నీయర్థమునకే విద్యను 'సంభూతి' యనియు, (అనఁగా: జగత్తుయొక్క మూలకారణమనియు) దానికంటె భిన్నమైనయవిద్యను 'అసంభూతి' యనియు, లేక, 'వినాశ' మనియు మఱియొక పేరు పెట్టి, పిదప నున్న మూఁడుమంత్రములలో నిదియే మరల చెప్పఁబడినది. (ఈశ. ౯-౧౪) దీనివలన మొత్తముపై యీశావాస్యోపనిషత్తు విద్యను, నవిద్యను నొకకాలముననే (ఉభయం సహ) సముచ్చయముగా ప్రతిపాదించునని వ్యక్త మగుచున్నది. మంత్రముల నున్న 'విద్యా ఽవిద్యా' శబ్దములవలెనే మృత్యువు, అమృతము అను శబ్దములును పరస్పరవిరుద్ధములుగ నున్నవి. వీనిలో నమృత మనఁగా అవినాశిబ్రహ్మ మనునర్థము స్పష్టముగ నున్నది. కావున తద్విరుద్ధమయిన

మృత్యుశబ్దముచే నశ్వరమైన మృత్యులోకము, లేక, యిహలోకముయొక్క సంసారమని యర్థము నిశ్చయించుచున్నారు; మరియు నీయర్థమునందే యీ రెండుశబ్దములును ఋగ్వేదమునందలి నాసదీయసూక్తమునం [illegible]. (ఋ. ౧౦. ౧౨౯. ౨) విద్యాదిశబ్దముల [illegible] మైనయర్థమును గ్రహించుటయే నిద్యయె జ్ఞానము, అవిద్య = కర్మము, అమృతము = బ్రహ్మము, మృత్యువు = మృత్యులోకము అని తెలిసికొనుము. ఈశావాస్యమందు [illegible] చెప్పఁబడిన, పదునొకండవ మంత్రముయొక్క యర్థమును చేయు నప్పుడు [illegible] మేని యీమంత్రముయొక్క ప్రథమచరణమునందు, విద్యావిద్యలు నేకకాలీనసముచ్చయము [illegible] చెప్పఁబడి [illegible] కలవి దయె [illegible] నని [illegible] నుడువుచు, [illegible] ఫలములు [illegible], రెండవచరణమునందు నిరెంటిలో నొక్కొక్కదాని [illegible] ఫలము [illegible] దియు వేర్వేరుగఁ జెప్పఁబడినదని మొదటఁ గన్పట్టును. ఈశావాస్యమునందు ఈరెండుఫలములు [illegible] లుగానే యున్నవి. కావున జ్ఞానకర్మలను నిరెంటిని నేకకాలీనసముచ్చయము [illegible] ప్రతిపాదింపఁబడినది. మృత్యులోక [illegible] ప్రపంచమును [illegible] నడిపించుటయు, [illegible] గముగ దాటుటయు [illegible] నిరెంటికిని, లోకసంగ్రహము [illegible] చేయఁబడినది మోక్షమును సంపాదించుకొనుట [illegible] యేకమే; [illegible] యాముక్తి నొందఁబడరాదని [illegible] లోకసంగ్రహము [illegible] నావశ్యకమయినందున, జ్ఞాని యీ లోకసంగ్రహకారకము లగు కర్మలను [illegible] గీతలవిశిష్టాంశము; [illegible] సిద్ధాంతము [illegible] బ్రహ్మము చే "అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే" అను పై మంత్రమునందున్నది. గీతయందు [illegible] నిమిత్తుల [illegible] యుండుటయే కాక, యీశావాస్యమునందున్న [illegible] స్పష్టముగ [illegible] బడి. యర్థమే గీతయందు సవిస్తారముగ ప్రతిపాదింపఁబడి. దని దీనివంటి [illegible]. ఈశావాస్యమునందున్న గలవాక్యములను [illegible] బ్రాహ్మణముయొక్క యారణ్యకమున [illegible] ఉపనిషత్తు కలదు. కావున దానిలో "శుద్ధ విద్యయందు (బ్రహ్మజ్ఞానము [illegible]) [illegible] విశేషమైన యంధకారములోఁ బ్రవేశించును". [illegible] యీశావాస్యమునందలి తొమ్మిదవమంత్రము [illegible] ములతో సైతము స్వీకరింపఁబడినది. (బృ. ౪. ౪. ౧౦) ఈబృహదారణ్యకోపనిషత్తునందే జనకునికథ యున్నది. మరియు జనకుని దృష్టాంతమే కర్మయోగసమర్థనార్థమై భగవంతునిచే గీతలలో వక్కాణింపఁబడియె. (గీ. ౩. ౨౦) దీనివలన

ఈశావాస్యమునందును, భగవద్గీతయందున్న కర్మయోగమునకును పూర్వమునందు నేను నిర్దేశించిన సంబంధమే యధికదృఢముగను నిస్సంశయముగను సిద్ధమగును.

కాని యన్యోపనిషత్తులలోను మోక్షప్రాప్తికి నొక్కమార్గమే ప్రతిపాద్యమనియు, అదియు వైరాగ్యము, లేక, సన్న్యాసముతో కూడుకొని యున్న దనియు, ఉపనిషత్తులలో రెండుమార్గములు చెప్పుటకు వీలు లేదనియుం జెప్పునట్టి సాంప్రదాయికులు దమసిద్ధాంతమునకు ననుకూలమగుటకై యీశావాస్యోపనిషత్తులలోనున్న స్పష్టార్థకములైన మంత్రములకు, బలాత్కారముగ నింకొకయర్థమును జెప్పవలసినవారగుదురు. అట్లు చేయనియెడల వీని ప్రదాయమునకు నా మంత్రము ప్రతికూలములగును. అది యట్లగుట వారికిష్టము కాదు. కావుననే పదునొకండవ మంత్రమును వ్యాఖ్యానము జేయుచు శ్రీశంకరాచార్యులు దమభాష్యమునందు 'విద్యా'శబ్దమునకు జ్ఞానమని యర్థము చెప్పక నుపాసన యని యర్థము చెప్పిరి. 'విద్యా'శబ్దమునకు నుపాసన యని యర్థముం జెప్పుటను వీలులేక పోలేదు. శాండిల్య విద్య మొదలగువానియందు దానికి నుపాసన యని యర్థము వివక్షితమయి యున్నది; కాని యది ముఖ్యార్థము కానేరదు. శ్రీశంకరాచార్యులవారికీయర్థము తెలియక కాని తోచక కాని యుండలేదు. అట్లు తోచుటకు వీలును లేకపోలేదు. “విద్యయా విందతే ఽమృతం” (కేన. ౨. ౧౨), లేక, “ప్రాణస్యాధ్యాత్మం విజ్ఞాయామృతమశ్నుతే” (ప్రశ్న. ౩. ౧౨) అని యితరములగు నుపనిషత్తులలో గూడ మీమంత్రమునందలి పదము లున్నవి. మైత్ర్యుపనిషత్తుయొక్క యేడవ ప్రపాఠకమునందు “విద్యాం చావిద్యాం చ” అను పూర్వోక్తవాక్యమైన యీశావాస్యమునందలి పదునొకండవ మంత్రము మూడు శ్లోకములతో సహితము గ్రహింపబడి యున్నది. దానిని సంబంధించియే, నాకు పూర్వమున నున్న కఠోపనిషత్తు. ౨. ౪. ౧౩. ౨. ౫ వ ను నీమంత్రము లున్నవి. అనగా: ఈ మూడుమంత్రములు నొకటొకదాని వెంబడి నొకటి చెప్పఁబడి యున్నవి. వానిలో మధ్యమంత్రము యీశావాస్యములోనిది. మరియు దానియందును 'విద్యా'శబ్ద మున్నది. కావున కఠోపనిషత్తునందు విద్యాశబ్దమున కున్నయర్థమే (అనగా: జ్ఞానమనునదే) యీశావాస్యమునందును స్వీకరింపఁబడిన దని మైత్ర్యుపనిషత్తుయొక్క యభిప్రాయమైనట్లు స్పష్టమగుచున్నది; కాని యీశావాస్యముపై నున్న శాంకరభాష్యములో “విద్య” యనగా ఆత్మజ్ఞానమనియు, 'అమృత' మనగా మోక్షమనియు నీరెండు శబ్దములకు చేయఁబడినయర్థమే యీశావాస్యమునందలి పదునొకండవమంత్రమున గ్రహింపఁ

బడిన రెండింటిల, జ్ఞానము (విద్య), మఱియు, కర్మము (అవిద్య) అనువానియొక్క సముచ్చయము ఈ యుపనిషత్తులలో చెప్పబడినదని చెప్పవలసియున్నది; మఱియు నే హేతువుచే సముచ్చయమే(మిశ్రణము) న్యాయ్యమును యుక్తమును గానేరదో [illegible] విద్య [illegible] దేవలోకి [illegible] అని చెప్పఁబడినది. మఱియు "జ్ఞానము కలిగినను [illegible] కర్మలు చేయుగూడదు; [illegible] సముచ్చయము (మిశ్రణ) [illegible] ప్రతిపాదనము [illegible] కావున [illegible] విద్యా [illegible] సంప్రదాయానుసారముగా [illegible] వాక్యముయొక్క [illegible] చేయఁబడినదని [illegible] ప్రతిపాదక [illegible] దృష్టితోఁ [illegible] 'విద్యా' శబ్దముయొక్క [illegible] "విద్యాం చావిద్యాం చ" [illegible] ఒకేవిషయ [illegible] గ్రామమును [illegible] ప్రాప్తి [illegible] "లోకే [illegible] ద్విష్ఠా [illegible]" [illegible] చెప్పబడినది. [illegible] వచ్చునని [illegible] ఉపనిషత్తులలో [illegible] జ్ఞానసిద్ధియును, [illegible] ఉపనిషత్తులలో జ్ఞానకర్మ సముచ్చయము(మిశ్రణము) [illegible] యీశావాస్యోపని [illegible] ఫలము, [illegible] బడుట [illegible] శ్రీమచ్ఛంకరాచార్యులవారియొక్క టీకయందు పరలోకమైనయర్థమునకు [illegible], సన్న్యాసనిష్ఠాపరముగు [illegible] వాక్యములైపునకు విశేష

ముగ ప్రసరించినదని చెప్పుటకు మఱియొక కారణమును గలదు. తైత్తిరీయోపనిషత్తు యొక్క శాంకరభాష్యములో (తై. ౨. ౧౧) "అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే" అని యీశావాస్యమంత్రము నుండి యీభాగమే వ్రాయబడినది. దానికి సంబంధించియే "తపసా కల్మషం హన్తి, విద్యయాఽమృతమశ్నుతే" అని మనుస్మృతియు (మను. ౧౨. ౧౦౪) చెప్పబడినది; వీటియందు ఈరెండు వచనములయందున్న 'విద్యా' శబ్దమునకు నొక్కయర్థమే (అనగా: బ్రహ్మజ్ఞాన మనుముఖ్యార్థమే) యాచార్యులవారిచే స్వీకరింపబడినది. కాని యాచార్యులవారిచ్చే "తీర్త్వా=దాటి" అను పదమునకు మృత్యులోకమును దాటుటయను క్రియ పూర్తియైనవెను (ఒకకాలమున నే కాదు) విద్యచే నమృతత్వము ప్రాప్తమగుటయను క్రియ [illegible] చెప్పు [illegible] కాని యీ యర్థము "సహ" [illegible] పూర్వార్థము [illegible] [illegible] యీశావాస్యము [illegible] శాంకరభాష్యములో [illegible] [illegible] [illegible] శాంకరభాష్యము [illegible] వ్యాఖ్యానము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భాష్యము [illegible] [illegible] ఉదాహరణము:—వాజసనేయసంహితోపై (అనగా: ఈశావాస్యోపనిషత్తుపై) ఉవటాచార్యులవారిచ్చిన భాష్యమునందున్న "విద్యాం చావిద్యాం చ" [illegible] వ్యాఖ్యానమున 'విద్య' యను [illegible] 'విద్య' [illegible] [illegible] మోక్షము [illegible] అనంతాచార్యులచే [illegible] వ్రాయబడినభాష్యములో విజ్ఞానకర్మసముచ్చయా (మిశ్రణము)త్మకమైనయర్థ ముండుటయే గాక, తుదకు "ఈమంత్రసిద్ధాంతమును,

"యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే" (గీ. ౫. ౫) యను గీతావచనమునం దున్న యర్థమును బోలినదియె గాన యీగీతాశ్లోకమునం దున్న 'సాంఖ్య యోగ' శబ్దములను క్రమముగ జ్ఞానమునకును కర్మమునకును వాచకము లగు నని యిం స్పష్టముగ వ్రాయఁబడినది. *అట్లే యాజ్ఞవల్క్యస్మృతిమీఁద నున్న (యా. ౩. ౫౭ మొదలు ౩. ౫౯) టీకలో నపరార్కుఁడును ఈశావాస్యము యొక్క పదునొకండవ మంత్రమును గ్రహించి యనంతాచార్యులవలెనే జ్ఞానకర్మసముచ్చయాత్మకమైన యర్థమును జెప్పెను. ఈకారణములను బట్టి యీశావాస్యోపనిషత్తునందున్న మంత్రమునకు శాంకరభాష్యమునకంటె వేఱగు నర్థమును నేను క్రొత్తగ నిప్పుడు చేయలేదని చెప్పవలయును గాని.

ఈశావాస్యోపనిషత్తునందున్న మంత్రముల సంబంధములోనే యీవిచారణ జరిగినది. ఇప్పుడు శాంకరభాష్యమున నున్న "తపసా కల్మషం హంతి విద్యయాఽమృతమశ్నుతే" యను మనువచనమును గూర్చి విచారింతము. మనుస్మృతి యొక్క పండ్రెండవ యధ్యాయమున నీశ్లోకము ౧౦౪ వదియై యున్నది. అప్రకరణము వైదికకర్మయోగ సంబంధమైనది. మను. ౧౨. ౮౬. శ్లోకమునుబట్టి కన్పట్టును. కర్మయోగము యొక్క యీవివేచన యిట్లుండెను:—

"తపో విద్యా చ విప్రస్య నిఃశ్రేయసకరం పరమ్,
తపసా కల్మషం హంతి విద్యయాఽమృతమశ్నుతే."

"తపస్సు (ధర్మ) విద్య రెండును (అనఁగా జ్ఞానము) బ్రాహ్మణున కుత్తమమైన మోక్షసాధనములుగ నున్నవి" అని మొదటిచరణములో జెప్పి

* ఈశావాస్యోపనిషత్తునందున్న యీభాష్యము లన్నియు పూనాలో నున్న ఆనందాశ్రమము ద్వారా ముద్రింపఁబడిన యీశావాస్యోపనిషత్తుపుస్తకమునఁ జేర్పఁబడినవి. యాజ్ఞవల్క్యస్మృతికిఁ గల యపరార్కుల వ్యాఖ్యయును ఆనందాశ్రమమునందే ముద్రింపఁబడినది. ప్రొ, మాక్సుమూలరుచేఁ జేయఁబడిన యుపనిషద్భాషాంతరీకరణము ఈశావాస్యమునకు శాంకరభాష్యానుసారముగఁ జేయఁబడలేదు. దీనికి కారణము వారెఱుఁడు తనభాషాంతరీకరణగ్రంథమునందే చివర జెప్పెను.(Sacred Books of the East Series Vol. I. pp. 314—320). అనంతాచార్యులభాష్యము వారికి మూలమునను సిద్ధింపలేదు. మఱియు శాంకరభాష్యమునం దిమంత్రములకు వేఱుగునర్థ మేల చేయఁబడినది యని యాతనికిఁ దెలిసినట్లు కన్పట్టదు.

వానిలోఁ బ్రతిదానికి నుపయోగ మేమియో తెలుపుటకు "తపస్సుచే దోషములు నశించినందున విద్యచే నమృతము (అనఁగా మోక్షము) లభించును." అని రెండవ చరణములోఁ జెప్పఁబడినది. ఇందువలన జ్ఞానకర్మసముచ్చయమే (మిశ్రణమే) యిచ్చో మనువున కిష్టము గాన నీశావాస్యమునందలి పదునొకండవ మంత్రము యొక్క యర్థమే మనువుచే నీశ్లోకమునందు వర్ణింపఁబడినదని స్పష్ట మగును. ఈ యర్థమే హారీతస్మృతియందున్న వచనములను బట్టి యధికముగ దృఢ మగును. ఈహారీతస్మృతి స్వతంత్రముగనే యుపలబ్ధమైనది. ఇదియుఁ గాక నృసింహపురాణమునందును (నృ. పు. అ. ౫౭-౬౧ మఱియు ౬౧. ౯-౧౧ చూడుము) చెప్పఁబడినది. హారీతస్మృతియందు (౭. ౯-౧౧) జ్ఞానకర్మసముచ్చయసంబంధములో నీ క్రింద వ్రాయఁబడిన శ్లోకము లున్నవి.

"యథాఽశ్వా రథహీనాశ్చ రథా వాశ్వైర్వినా యథా ।
ఏవం తపశ్చ విద్యా చ ఉభావపి తపస్వినః ॥
యథాన్నం మధుసంయుక్తం మధు చాన్నేన సంయుతమ్,
ఏవం తపశ్చ విద్యా చ సంయుక్తం భేషజం మహత్.
ద్వాభ్యామేవ హి పక్షాభ్యాం యథా వై పక్షిణాం గతిః,
తథైవ జ్ఞానకర్మాభ్యాం ప్రాప్యతే బ్రహ్మ శాశ్వతమ్."

"ఏరీతిగ రథము లేనిచో యశ్వములును, అశ్వములు లేనిచో రథమును (పనికిరావో) తపస్వియొక్క తపస్సును విద్యయు నను రెంటి స్థితియు నట్లే యున్నది. ఏరీతిగ నన్నము మధువుతో సంయుక్త మైననో, మధువు నన్నములో సంయుక్త మయిననో యారీతిగనె తపస్సును విద్యయు సంయుక్తము లగునేని యొకగొప్ప యౌషధ మగును. ఏరీతిగ పక్షులయొక్క గతి రెండు రెక్కలయొక్క సంబంధముచేఁ గలుగునో యారీతిగనే జ్ఞానకర్మలచేత శాశ్వతమగు బ్రహ్మమును పొందును"—హారీతస్మృతియం దున్న యీవచనములు వృద్ధాత్రేయస్మృతియందలి రెండవ యధ్యాయమునందు నున్నవి. ఈవచనములం బట్టియు, విశేషముగ వానిలో నున్న దృష్టాంతములం బట్టియు మనుస్మృతియందున్న వచనముల నేమి యర్థముఁ జేయవలయునో స్పష్ట మగును. చాతుర్వర్ణ్యముయొక్క కర్మను తపశ్శబ్దములోనే సమావేశముఁ జేయుట మనువున కిష్ట మని పూర్వమునందే చెప్పఁబడినది. (మను. ౧౧. ౨౩౬); మఱియు తైత్తిరీయోపనిషత్తునందు "తపస్సు, స్వాధ్యాయ ప్రవచనము" మొదలగునవి యాచరింపవలయు నని (తై. ౧. ౯.)

చెప్పుటయు, జ్ఞానకర్మ సముచ్చయపక్షము నే స్వీకరించి చెప్పఁబడినదని యిప్పుడే స్పష్టమగును. యోగవాసిష్ఠముయొక్క తాత్పర్యము కూడ నిదియే యగుట కారణ మేమనఁగా: ఈ గ్రంథారంభము "నాకు ముక్తియొక్క ప్రాప్తి కేవలజ్ఞాన చేతనా కేవలకర్మచేతనా లేక, యీరెంటియొక్క సముచ్చయముచేతనా అనిశ్చయమును నాకు చెప్పు" మని సుతీక్ష్ణుఁ డడిగెను. మఱియు దానికి సమాధానముఁ జెప్పుటకు హారీతస్మృతియందలి పక్షి రెక్కలను దృష్టాంతమిచ్చి "ఆకాశమునందున్న పక్షులకు యెట్లు రెండు రెక్కలచేతనే యెగిరిన జ్ఞానకర్మములు రెండింటిచేతను నాకు ప్రాప్తియగును. కేవలమొక్కదానిచేతనే ప్రాప్తి లే"దని మొదటఁ జెప్పి, పిదప నాయర్థమును విస్తరముగ నిరూపఁజేసి చూపించుటకే యోగవాసిష్ఠ గ్రంథమంతయుఁ జెప్పఁబడినది. (యోగ. ౧. ౧. ౬-౯ అటులే ముఖ్య కథలయందు వసిష్ఠుఁడు రామునకు "జీవన్ముక్తునికి బుద్ధి శుద్ధముగ నుండి ప్రకృతి వ్యవహారములను జేయుము" (యోగ. ౫. ౧౭. ౧౮–౨౬. అనియు "కర్మలను త్యజించుటకంటె నాచరించుట యుక్తము గాన మిదె (యోగ. ౬ ఉ. ౨. ౪౨) స్వధర్మానుసారమైన రాజ్యమును పాలించుము" (యోగ. ౫. ౫. ౨౪ మఱియు ౬. ఉ. ౨౧౩. ౫౦) అనియు నానాస్థలములయందు మరలమరల నుపదేశించెను. గ్రంథముయొక్క యుపసంహారమును, శ్రీరామచంద్రుఁడు పిదపఁ జేసిన కార్యములును నారీతినే యున్నవి; కాని యోగవాసిష్ఠముపై టీక వ్రాసినవారు సన్న్యాసమార్గీయులగుటచే, పక్షియొక్క రెండు రెక్కలయుపమానము స్పష్టమగుచున్నను "జ్ఞానకర్మలు రెండును నేకకాలమున విహితములు కావు" అను తమ సిద్ధాంతముగా చెప్పిరి; కాని యీయర్థము బలాత్కారమున వచ్చినదియు, క్లిష్టమయినదియు, సాంప్రదాయికముగ నున్నదనియు ననుభవము టీకలేని మూలగ్రంథమును జదివినవారికి కనఁబడును స్పష్టముగ దెలియును. యోగవాసిష్ఠమువలె, గురుజ్ఞానవాసిష్ఠ—తత్త్వసారాయణ మను గ్రంథము దక్షిణప్రదేశమున ప్రసిద్ధముగ నున్నది. దానిలో జ్ఞానకాండ మనియు, ఉపాసనాకాండ మనియు, కర్మకాండ మనియు మూఁడుభాగము లున్నవి ఈ గ్రంథము లోకు లెన్నదగినంత ప్రాచీన మయినదిగాఁ గనఁబడదని మేము పూర్వమువనే చెప్పియున్నాము; కాని యది ప్రాచీనము కాకపోయినను, జ్ఞానకర్మసముచ్చయమే దానియందు ప్రతిపాదిత మగుటచే నిప్రసంగమున దాని నుల్లేఖించుట యావశ్యకమైనది. దీనియందలి వేదాంత మద్వైతము. దీనికి నిష్కామకర్మపై

విశేషకటాక్షమున్నందున దీనియందున్న సంప్రదాయము శ్రీశంకరాచార్యుల వారిసంప్రదాయము కంటె వేఱుగను, స్వతంత్రముగ నున్నదని చెప్పుటకు గత్యంతరమేమియు నుండదు. ఈసంప్రదాయమునకు చెన్నపుర (మద్రాసు) ప్రాంతమున '[illegible]వాద్వైతము' అని పేరు. మఱియు విషయమును బట్టి చూచితిమేని గీతలయందున్నకర్మయోగమున కిది యొక ప్రతిబింబమని తోఁచును. అయినను కేవలభగవద్గీతాధారముచేతనే యీసంప్రదాయము సిద్ధపఱుపక ముఖ్యముగా నుపనిషత్తులలో నాయర్థమే నిజ మనుచు దానియందుఁ జెప్పఁబడియున్నది. మఱియు రామగీతయు, సూర్యగీతయు నను రెండు క్రొత్త గీతలు సైతము వెలయుచున్నవి. అద్వైతమతమును స్వీకరించుట యనఁగా కర్మసన్న్యాసపక్షమునే స్వీకరించుట యని యనేకులు తలంచుకొను విషయ మీగ్రంథములవలన నిరసింపఁబడును. అయితే, సంహిత, బ్రాహ్మణము, ఉపనిషత్తులు, ధర్మసూత్రములు, మనుయాజ్ఞవల్క్యస్మృతులు, మహాభారతము, భగవద్గీత, యోగవాసిష్ఠము, తుదకు తత్త్వసారాయణము మొదలగు గ్రంథములయందు ప్రతిపాదింపఁబడిన నిష్కామకర్మయోగము, శ్రుతులచే ప్రతిపాదితము కాదనియు, కేవలసన్న్యాసమే శ్రుతిస్మృతిప్రతిపాదితముగ నున్నదనియు చెప్పుట సైతము సాంప్రదాయికులయందు దుర్గ్రాహ్యముగ నున్నది. పైన చెప్పిన యాధారముల వలన నిశ్చయము స్పష్టమగును.

అట్లుండగ నిమ్ము; స్వార్థలోకముయొక్క వ్యవహారము నడిపించుట, లేక, లోకసంగ్రహార్థమై యథాధికారముగ నిష్కామబుద్ధితో నాచరించుట, మోక్షప్రాప్తికి జ్ఞానము సంపాదించుట యను నీ రెంటికి నొక్కసమయమున సముచ్చయము (మిశ్రణము) ను జేయుటయును, లేక, మహారాష్ట్రకవి యైన "శివదినకేసరి" యనువారిచే వర్ణింపఁబడినట్లు—

"ప్రపంచ సాధుని పరమార్థాచా లాహో జ్యానే కేలా,
తో నర భలా భలా రే భలా భలా."

"ఎవఁడు ప్రపంచమును సాధించి పరమార్థమును సైతము సాధించునో వాఁడే యుత్తముఁడు"—అను నిర్ణయమే గీతలయందు ప్రతిపాద్యమై యున్నది. ఈకర్మయోగమార్గము చిరకాలమునుండి ప్రవర్తిలుచున్నదియు, జనకాదులచే

వాచరింపఁబడినదియు నై యున్నది. మఱియు భగవంతుఁడు దానియొక్క యధిక ప్రచారమును పునరుజ్జీవనమును జేసియుండుటచే దానినె భాగవతధర్మము లని చెప్పుచున్నాను. ఈ మొదలగు విషయము లేరీతిగ సిద్ధించినపిదప నీమార్గమునం దున్న జ్ఞానులు తమపరమార్థములోఁ దమప్రపంచము నేరీతిగ నడిపింతురో చూచుటయు లోకసంగ్రహదృష్టిచే నావశ్యకమయి యున్నది; కాని యీప్రకరణము మిక్కిలిగొప్పది యైనందున దానిస్పష్టీకరణమును తరువాయిప్రకరణములో చేయుదము.

ఇది సన్న్యాసము - కర్మయోగము
అను నేకాదశప్రకరణము.

ద్వాదశప్రకరణము.

సిద్ధావస్థ - వ్యవహారము.

> "సర్వేషాం యః సుహృన్నిత్యం సర్వేషాం చ హితే రతః,
> కర్మణా మనసా వాచా స ధర్మం వేద జాజలే."*
>
> మ. భా. శాం. ౨౬౧. ౯.

బ్రహ్మజ్ఞానము గలిగి బుద్ధి యత్యంతము సమము నిష్కామము నయిన పిదప మనుష్యునకు నేవిధమగు కర్తవ్యము నవశిష్టమయి యుండదు. అందువలన క్షణభంగురమగు సంసారమందున్న దుఃఖమయములు, తుచ్ఛములు నగువ్యవహారములను జ్ఞాని విరక్తిచే పూర్తిగ వదలవలయునని చెప్పుమతమునందలి పండితులకు, కర్మయోగము (అనఁగా : గృహస్థాశ్రమమునందున్నవర్తన) అనునది యొకవిచారార్హమగు శాస్త్రముగ నున్నదని తోఁచుట యెప్పటికిని సంభవింపదు. సన్న్యాసాశ్రమమునఁ బ్రవేశించుటకు పూర్వము చిత్తశుద్ధియు, జ్ఞానము నుండవలయును గాన, వారును, సంసారముఁ జేయునప్పుడు చిత్తశుద్ధిని గలుగఁజేయుధర్మముల నాచరింపవలయునని యొప్పుకొందురు; కాని యెప్పుడైనను సంసారమునందే యెల్లప్పుడుండుట వెఱ్ఱితనమగుటచేఁ బ్రతిమనుజుఁడును శక్యమగునంత త్వరలో సన్న్యాసమును గైకొనుటయే జగత్తునందు పరమమగు కర్తవ్య మని యంగీకరింతుమేని కర్మయోగమునకు స్వతంత్రమగు మహిమ యుండ నేరదు. కావున సంసారమెట్లు చేయవలసినదియు విచారింప నవసరమే లేదు. ఒకవేళ విచారించినను నాయా సందర్భముల కనుగుణమగునట్లు స్వల్పముగ విచారించి మన్వాదిశాస్త్రకారులు చెప్పినచతురాశ్రమస్థములను సోపానములమార్గమున పైపైకిఁ బోవుచు శీఘ్రముగ సన్న్యాసమార్గమును గుదమెట్టుపైకిఁ బోవలయును. కావున గార్హస్థ్య

---

* ఓ జాజలీ! కర్మచేతను, మనస్సుచేతను, వాక్కుచేతను నందఱిహితమునందు నాసక్తిగలవాఁడును, నందఱకు నెల్లప్పుడును స్నేహితుఁడునైనవాఁడే ధర్మము నెఱింగినవాఁడు (అని చెప్పవలయును).

ధర్మమందలి ధర్మాధర్మవిచారరూపమగు విషయమున సన్న్యాసమార్గమునందలి పండితులు విశేషముగఁ బ్రవేశింపరు. సన్న్యాసమార్గమునకుఁ బురస్కర్తయగు శ్రీశంకరాచార్యులవారు గీతాభాష్యమున గీతలలో నున్నకర్మపరమగువచనముల నుపేక్షించికాని, కేవల మవి ప్రశంసాపరము (అర్థవాదము) లని కల్పించికాని, కర్మసన్న్యాసధర్మమే గీత లన్నిటిలోను ప్రతిపాద్యముగ నున్నదని, గీతలఫలితార్థమును గూర్చి నిర్ణయించుటకును, అనేకులగు టీకాకారులు నివృత్తిపరము (అనఁగా: కేవల నివృత్తిపరము)గను, లేక, పాతంజలయోగపరముగను నిర్ణయించుటకును, ఈ మోక్షమార్గమునే భగవంతుఁడు రణభూమియందు అర్జునునకు నుపదేశించెనని తమతమ సంప్రదాయానుసారముగ గీతలరహస్యమును నిరూపించుటకును, కారణమిదియే. సన్న్యాసమార్గమునం దున్న యధ్యాత్మజ్ఞానము దోషశూన్యమైనది యగుటచే దానిబలమునఁ బొందదగు సామ్యబుద్ధి, లేక, నిష్కామావస్థ యను నది గీతలకు గ్రాహ్యము సమ్మతము నను విషయమున సందేహమాత్రమును సంశయము లేదు. అయినను మోక్షప్రాప్తి యగుటకై తుదకు కర్మను బొత్తిగ విడువవలయు నను సన్న్యాసమార్గముయొక్క మతము గీతలకు గ్రాహ్యము కానిచో బ్రహ్మజ్ఞానమునే సిద్ధించు వైరాగ్యముతోడను, సమత్వముతోడను జ్ఞాని జ్ఞానము కలిగినపిదప నైతము సర్వవ్యవహారములఁ జేయవలయు ననుట గీతలయొక్క విశేష సిద్ధాంతము. పూర్వప్రకరణమున నేను సవిస్తరముగ నిరూపించియున్నాను. జగత్తునందు జ్ఞానయుక్తమగు కర్మను విడిచినచో జగత్తు గుడ్డిదై నశించును. మఱియు నీతిగాన నది నశింపకుండునట్టుల సులభముగ వారి ప్రవర్తింపఁజేయవలయునని భగవంతుఁడు చెప్పియున్నాఁడు. కావుననే జ్ఞానియు సకల ప్రాపంచికకర్మలను నిష్కామబుద్ధితో నొనర్చుచు సామాన్యజనులకు సద్వర్తనమును భారమున ప్రత్యక్షముగఁ జూపవలయును. వేయేలఁ? ఈమార్గమే మిక్కిలి శ్రేయస్కరమగను, గ్రాహ్యముగ నున్నదని నడిచిన పిదప నట్టి జ్ఞాని జగత్తు నందున్న వ్యవహారముల నెట్లు చేయునని మామట యథార్థకము. కారణ మేమి యన: ఇట్టి జ్ఞానియొక్క నర్తనము (అనఁగా: లోకుల కతనచేఁ జెప్పఁబడిన విషయము) గ్రంథమే యగుటచే నిగ్రహము నెఱఁ డెట్లు నడపించుచున్నాఁడో చూచితిమేని, ధర్మాధర్మములు, కార్యాకార్యములు, లేక, కర్తవ్యాకర్తవ్యము లనువాని నిర్ణయించుటకు మనము శోధించుచున్న సాధనములును, యుక్తులును స్వయముగనే ప్రాప్త మగును. సన్న్యాసమార్గముకంటె కర్మయోగమార్గమం

గున్న విశేష మిదియే. ఏపురుషునియొక్క వ్యవసాయాత్మకబుద్ధి యింద్రియనిగ్రహముచే స్థిరమై "సర్వభూతములయందు నొకయాత్మయే" యను సామ్యముయొక్క పరిచయము చేసికొనుటకు సమర్థమైనదో, వానియొక్క వాసనయు శుద్ధముగ నుండవలయును. మఱియు వాసనాత్మకబుద్ధి యీరీతిని శుద్ధము, సమము, నిర్మమము, పవిత్రము నగునేని, యితనిచేతినుండి యేపాపమును లేక యే మోక్షప్రతిబంధకమగు కర్మయు సంభవించుటయే యశక్యమగును. కారణమేమి యన: మొదట వాసనయు, ననంతరము తదనుకూలమగు కర్మయు నను క్రమము గలదు. శుద్ధమైన వాసనచేతనే యేదేని కర్మ శుద్ధముగనే యుండవలయును. ఏది శుద్ధమో యదియే మోక్షానుకూల మగును. అనఁగా: పారలౌకిక కల్యాణమున కాటంకము లేక యీసంసారమున మనుష్యుఁడు తుదకు నెట్లు ప్రవర్తింపవలయునని మనము చేసిన 'కర్మాకర్మలయొక్క విచికిత్స' యొక్క గాని, 'కార్యాకార్యవ్యవస్థితి' యొక్క గాని, వికటమగు ప్రశ్నకు తిన్నగ నిట్టిచోటనే యుత్తరమిచ్చు గురువు లభించునని తాత్పర్యము. (తై. ౧. ౧౧. ౪; గీ. ౩. ౨౧.) అర్జునున కిట్టిగురువు శ్రీకృష్ణరూపముగ నిలువఁబడి యుండెను. మఱియు 'నాజ్ఞాని యుద్ధాదికర్మలను బంధకములని వదలవలయును గాదా?' యని యర్జునునకుఁ బొడమిన సంశయము నగురువు తీర్చివైచి జగత్తునందున్న వ్యవహారముల నేయుక్తిచేఁ జేసిన పాపము తగులదో దాని నధ్యాత్మశాస్త్రానుసారముగ నర్జునునకు బాగుగ బోధించెను. మఱియు నీవిధముగ యుద్ధము చేయించెను; కాని యిట్టి బోధఁ జేయుగురు వెల్లరకు నెల్లప్పుడును లభించుట శక్యము కాదు. మఱియు నిమహాపురుషులయొక్క బాహ్యాచరణమునే సర్వదా యవలంబించియుండుట సాధ్యము కాదు. ఈవిషయమును, "మహాజనో యేన గతః స పంథాః" అను వచనమును విచారించినప్పుడు వెనుక మూఁడవ ప్రకరణములోనే చెప్పియున్నాము. కావున జగత్తునకు పుస్తకము నిచ్చు నిజానియొక్క మార్గము సూక్ష్మముగఁ బరీక్షించి దానియందున్న సత్యమగు బీజము, మూలతత్త్వము నదియును విచారించుట యావశ్యకము. దీనినే కర్మయోగశాస్త్రమని చెప్పుచున్నాము. మఱియు పైన జ్ఞాని యని చెప్పఁబడినవాని స్థితియు, కృతియు నీశాస్త్రమునకు మూలాధారములు. ఈజగత్తునందున్న పురుషు లందఱు నీరీతిగ నాత్మజ్ఞానులు నకర్మయోగులు నైనయెడల కర్మయోగశాస్త్రమున కేమియు నావశ్యకత యుండదు. నారాయణీయధర్మములయం దొకచోట—

"ఏకాన్తినో హి పురుషా దుర్లభా బహవో నృప,
యద్యేకాన్తిభి రాకీర్ణం జగత్ స్యాత్ కురునందన।

అహింసకా రాత్మవిద్భిః సర్వభూతహితే రతైః,
నైవేత్ కృతయుగ ప్రాప్తిః ఆశీఃకర్మవివర్జితా.''

(శాం ౩౪౮. ౫౧-౫౩)

"ఏకాంతికము లైన (ప్రవృత్తి పరములగు) భాగవతధర్మములను పూర్ణముగ నాచరించుపురుషులు విశేషముగ లభించుట దుర్లభము. ఆత్మజ్ఞానులును, అహింసకులును, సర్వభూతహితార్థమయి సంచరించుట మొదలగు నేకాంతధర్మములు గలజ్ఞానులును, జగత్తునందు నిండియుండిరేని ఆశీః కర్మలు (అనఁగా: కామ్యములు, లేక, స్వార్థబుద్ధిచేఁ జేయఁబడిన కర్మలు గలవారు) జగత్తునం దెచ్చోటను లేక పోవుదురు. కావున మరల కృతయుగము ప్రాప్తమగును"—అని చెప్పఁబడి యున్నది. కారణ మేమన: ఆ స్థితియం దందఱును జ్ఞానులే. కావున నెవరును నితరులకు నష్టమును గలుగఁ జేయరు. ఇంతియె కాక ప్రతిమనుజుఁడు 'నెల్లరకుఁ గల్యాణ మిచ్చువాఁడు' నననదియే మనస్సున నుంచుకొని, యాతీరున, శుద్ధాంతఃకరణముతోను సామ్యబుద్ధితోను వర్తనమును గావించుకొనును. సమాజమున కిట్టిస్థితి పూర్వమునందు (అనఁగా: బహుప్రాచీనకాలమునం దొకానొకప్పుడు) ఉండెననియు, మరల నెప్పుడయినను ప్రాప్తమగుననియు మనశాస్త్రకారులమతమయి యున్నది. (మ. భా. శాం. ౫౯. ౧౪); కాని పాశ్చాత్యపండితు లర్వాచీనములగు నితిహాసముల సాధారము "పూర్వమున నట్టిస్థితి లేనే లేదు; కాని యిఁకముందు మాత్ర మొకానొకప్పు డయినను మానవజాతియొక్క సంస్కారముచే ప్రాప్తము కావచ్చు." నని చెప్పుదురు. ఎట్లైన నుండనిమ్ము; ఇతిహాసవిచారము ముఖ్యకర్తవ్యము కాదు. సమాజముయొక్క యత్యుత్కృష్టస్థితియందు (అనఁగా: పూర్ణావస్థయందు) ప్రతిమనుజుఁడును పరమజ్ఞానియై యుండుననియు, వాని వర్తనము శుద్ధము, పుణ్యకారకము, ధర్మ్యము, లేక, కర్తవ్యముయొక్క పరాకాష్ఠ యని యంగీకరింపఁదగిన దనుమతి యిరువురకును సమ్మతమనియు ననుట కేమియు నభ్యంతరము లేదు. ప్రసిద్ధుఁడు నాంగ్లేయసృష్టిశాస్త్రజ్ఞుఁడు నైన 'స్పెన్సరు' అనువానిచే నీమతము తాను రచించిన నీతిశాస్త్రగ్రంథముయొక్క తుట్టతుదఁ బ్రతిపాదింపఁబడి యున్నది. పూర్వకాలమున గ్రీసుదేశమందలి తత్త్వజ్ఞానులచే నైన నీసిద్ధాంత మొప్పుకొనఁబడియుండెరియే యనియు నతఁడు చెప్పినాఁడు * గ్రీకుతత్త్వవేత్తయగు ప్లేటో యనువాఁడు తన గ్రంథమున "తత్త్వ

* Spencer's *Data of Ethics*, Chap. XV, pp. 275—278 స్పెన్సరుచే Absolute Ethics అని పేర్కొనఁబడెను.

జ్ఞానికి ప్రశస్తమని తోఁచుకర్మయే శుభకారకము, న్యాయ్యము నగును. సామాన్యులకీధర్మము తెలియ నేరదు. అట్లు తెలియకపోవుటకు కారణమేమి యన: వారు తత్త్వజ్ఞానియొక్క నిర్ణయమునే ప్రమాణముగఁ గైకొందు” రనివ్రాసెను. ‘అరిస్టాట’లను పేరు గలమఱియొక గ్రీసుదేశీయ తత్త్వజ్ఞాని తన నీతిశాస్త్రముపై నున్న గ్రంథములో (౩. ౪) “జ్ఞానియొక్క నిర్ణయ మెప్పుడును తప్పులేనిదియై యుండును. అతనికి నిజమగు తత్త్వము తెలియుటయే దానికి కారణము మఱియు జ్ఞానియొక్క యానిర్ణయమే, లేక, ప్రవర్తనమే యితరులకు ప్రమాణభూతమగు” నని చెప్పెను. ‘ఎపిక్యూరస’ను పేరు గలమఱియొక గ్రీసుదేశీయతత్త్వజ్ఞుఁడు ఇట్లు ప్రమాణభూతులగు పరమజ్ఞానులను వర్ణించుచు “శాంతుఁడును, సమబుద్ధిఁగల వాఁడును,—వేయేల ! పరమేశ్వరునివలె యెల్లప్పుడు నానందమనుభవించుచున్నవాఁడై యుండును. కావున లోకుల కతనివలనఁ గాని యతనికి లోకులవలనఁ గాని కొంచెమైనను భయ ముండదు.” అని యిట్లు చెప్పినాఁడు.* భగవద్గీతయందున్న స్థితప్రజ్ఞుని యొక్క, లేక, త్రిగుణాతీతునియొక్క, లేక, పరమభక్తునియొక్క, లేక, బ్రహ్మభూతుఁడైన వానియొక్క వర్ణనలో నున్న కొన్నిసామ్యములు నదియుఁ జదువరులకుఁ దెలియును. “యస్మాన్నోద్విజతే లోకో, లోకాన్నోద్విజతే చ యః”—“ఎవనివలన లోకులు ఉద్విగ్నులు కారో, లేక, యెవనికి లోకులను జూచిన నుద్వేగము దోఁపదో” (గీ. ౧౨. ౧౫) యనియు, “ఎవఁడు నిత్యసంతుష్టుఁడును, హర్షము-ఖేదము, భయము-విషాదము, సుఖము-దుఃఖము మొదలగుద్వంద్వములనుండి ముక్తుఁడై యెల్లప్పుడు తనయందె సంతుష్టుఁ డగునో” (ఆత్మన్యేవాత్మనా తుష్టః. గీ. ౨. ౫౫) యనియు, “త్రిగుణముల వలన నెవనియంతఃకరణము చంచలము కానేరదో” (గుణైర్యో న విచాల్యతే. గీ. ౧౪. ౨౩) అనియు, “స్తుతి, నిందలు గాని, మానావమానములు గాని యెవనికి సమానములో” యనియు, మఱియు “సర్వభూతాంతర్గతమగు నాత్మైక్యము నెఱింగి, (౧౮. ౫౫) సామ్య

* Epicurus held the virtuous state to be "a tranquil, undisturbed, innocuous, non-competitive fruition, which approached most nearly to the perfect happiness of the Gods." who "neither suffered vexation in themselves, nor caused vexation to others." *Spencer's Data of Ethics* p. 278, Bain's ***Mental and Moral Science*** Ed. 1875, p. 530 దీనినే Ideal Wise Man అనిచెప్పిరి.

బుద్ధితో నాసక్తిని వదలి, ధైర్యముతో, నుత్సాహముతోఁ దనకర్తవ్యకర్మను చేయు వాఁడు, లేక, సమలోష్టాశ్మకాంచనుఁడు"(౧౪.౨౪) అనియును బలుతెఱంగులు భగవద్గీతయందును స్థితప్రజ్ఞునిలక్షణములు మూఁడునాలుగు పర్యాయములు సవిస్తరముగఁ జెప్పఁబడియున్నవి. కావున నిదియే సిద్ధావస్థ, లేక, బ్రాహ్మీస్థితి యని చెప్పఁబడెను. యోగవాసిష్ఠాదిగ్రంథకారు లీస్థితినే జీవన్ముక్తావస్థ యని చెప్పుచున్నారు. ఈస్థితి ప్రాప్తమగుట మిక్కిలి దుర్ఘటమగుటచే జర్మను తత్త్వవేత్తయగు 'కాంటు' అనువాఁడు "గ్రీకుపండితులు వర్ణించిన యీ తత్త్వములను లోపల మనస్సున నింపుకొనిమ్మత్తిను, సర్వోత్తములైన గుణములను 'శుద్ధవాసనను' మానవదేహధారినిగ కల్పించి, గ్రీకుపండితులు పరమాత్మయైనజ్ఞాని యనియు, నతఁడు తుఁదకు పురుషునిరూపమనియు, చిత్రించి కల్పనఁ జేసిరి." అని చెప్పెను; కాని యీస్థితి కల్పనికము గాదనియు, మనోనిగ్రహముచేతను, ప్రయత్నముచేతను నిహలోకముననే ప్రాప్తమగుననియు, మన శాస్త్రకారులయొక్కయు సిద్ధాంతముగ నున్నది. ఇట్టియవస్థ ప్రత్యక్షముగఁ బొందినమహాత్ములు మనదేశమున ప్రసిద్ధమైయున్నారు. అయిన నీయవస్థ సామాన్యము కాదు. వేయింటిలో నొకానొకఁడే యీ పరమసిద్ధిని బడయుటకు ప్రయత్నించుచున్నాఁడు. మఱియు నిట్టి ప్రయత్నము చేయువారిలో నొకానొకఁడు మాత్రమే అనేకజన్మముల యనంతరమునందు పరమావధియగు నీస్థితిని తుదకుఁ బొందునని గీతయందే స్పష్టముగఁ జెప్పఁబడినది (గీ. ౭. ౩).

"స్థితప్రజ్ఞావస్థ, లేక, జీవన్ముక్తావస్థ యెంతదుష్ప్రాపమయినను నీపరమావధిరూపమయిన సిద్ధిని యొకపరి ప్రాప్తమయినవానికి కర్మయోగముయొక్క, లేక, నీతిశాస్త్రముయొక్క నియమములతో నెట్టి దేమియు పని యుండదు". అని స్థితప్రజ్ఞునిపైఁ జెప్పిన లక్షణములచే వ్యక్తమగును. కారణమేమి యన: పరమావధిగ శుద్ధము, సమము, పవిత్రమునగు బుద్ధియే నీతియొక్క సర్వస్వము; కావున నిట్టి స్థితప్రజ్ఞులైన పురుషులకు నీతినియమములను సంబంధింపఁ జేయుట యనునది, స్వయంప్రకాశుఁడైన సూర్యునియొద్ద నంధకార మున్నదని కల్పించి యాయనకు దివిటీ చూపించుటవలె నసమంజసమగును. "ఏపురుషుఁడైన నీపూర్ణావస్థ నొందెనా? లేదా?' యను సంశయ ముండవచ్చును; కాని యేరీతిచేత నయినను పూర్ణావస్థ నొందినవాఁడని యొకప్పుడు నిశ్చయింపఁ బడినవానియొక్క పాపపుణ్యములవిషయమై యధ్యాత్మశాస్త్రమున పైనఁజెప్పఁబడిన

సిద్ధాంతముకాక రెండవకల్పనను జేయుటకే వీలు నుండనేరదు. ప్రభుత్వమొకని యందుఁగాని, లేక, పురుష సమూహమునందుఁగాని యధిష్ఠిత మయియుండునట్టును నారాజనియమముల చేత ప్రజలు బంధింపఁబడినను రాజు బంధింపఁ బడనట్లును, రాజధర్మజ్ఞులగు అనేక పాశ్చాత్యు లంగీకరించుచున్నారు. అటులనే నీతియొక్క రాజ్యమున స్థితప్రజ్ఞుని యధికారము చెల్లును. అతని మనస్సునం దేకామ్యబుద్ధియు నుండదు. కావున కేవలము శాస్త్రముచే ప్రాపించిన కర్తవ్యములు చేయునేకాని, యితర హేతువులచేఁ గర్మల నొనర్చుట కతఁడు ప్రవర్తింపఁడు. ఆకారణముననే, పాపము, పుణ్యము, నీతి, అనీతి, యనుశబ్దము లత్యంతము నిర్మలము శుద్ధము నగు వాసనగల యీపురుషునియొక్క వర్తనకు నెప్పుడును సంబంధింపవు. పుణ్య పాపములు రెండింటికిని పరమగు గమ్యస్థానము నతఁడు చేరియున్నాఁడు.

"నిస్త్రైగుణ్యే పథి విచరతాం కో విధిః కో నిషేధః?"

"త్రిగుణాతీతులయినవారిని విధినిషేధరూపము లయిన నియమములు బంధింపనేరవు."—అని శ్రీశంకరాచార్యులవారును, "ఉత్తమమయినరత్నమునకు సానపెట్టుట యనావశ్యకమయినట్లె నిర్వాణపదవి కధికారులయిన వారి వారి కర్మలను విధినియమరూపములయొక్క యాటంకములు కలుగఁజేయ నవసరము లేదు." అని బౌద్ధగ్రంథకారులు సైతము వ్రాసియున్నారు. (మిళింద ప్రశ్న. ౪. ౫. ౭). కౌషీతక్యుపనిషత్తునందు "ఆత్మజ్ఞానికి మాతృహత్య పితృహత్య భ్రూణహత్య మొదలగు పాపములు సైతము తగులవు." అని యింద్రుఁడు ప్రతర్దనునకుఁ జెప్పినాఁడు (కౌషీ. ౩. ౧). ఎవరి కహంకారబుద్ధి సర్వదా వదలిపోయెనో యతఁడు లోకులను చంపినను పాపపుణ్యములచే లిప్తుఁడు కాఁడు. (గీ. ౧౮. ౧౭) అను గీతలయం దున్నదానికి నిదియే తాత్పర్యము. (పంచదశి. ౧౪. ౧౬ మఱియు ౧౭ చూడుము) 'ధమ్మపద'మను పేరుగల బౌద్ధగ్రంథమునందును, ఈతత్త్వముయొక్క యనువాదము చేయఁబడినది. (ధమ్మపద, శ్లోక. ౨౯౪ మఱియు ౨౯౫ చూడుము)* వేయేల? బైబిలుయొక్క తొమ్మిద యుపదేశమునందు "నాకన్నినియమములు (ఒకరీతిననే) ధర్మములై యున్నవి" (౧. కొరిం. ౬. ౧౨; రోమ. ౮. ౨) అని క్రీస్తుశిష్యుఁడగు 'పాల్' అనువాఁడు చెప్పినదానికిఁ గాని,

*"యో మాం విజానీయా న్నాస్య కేన చ కర్మణా లోకో మీయతే న మాతృవధేన న పితృవధేన న స్తేయేన న భ్రూణహత్యయా," అని కౌషీతక్యుపనిషత్తునందలి వాక్యము. ధమ్మపదమునందలి శ్లోకములు క్రిందఁ జెప్పఁబోవురీతినున్నవి—

లేక, "ఎవరు దేవుని పుత్రులో (పూర్ణభక్తు లయినారో) వారివలన నెప్పుడును పాపము సంఘటిల్లుటకు శక్యము కాదు" (జాన. ౧. ౩. ౯) అను ఈ 'జాను' వాక్యములకుఁగాని యిదే తాత్పర్య మని మాయభిప్రాయము. శుద్ధబుద్ధికి ప్రాధాన్య మీయక కేవలబాహ్యకర్మలనుండియే నీతిమత్తను గ్రహించి నిర్ణయించుటకు నభ్యసించినవారి కీసిద్ధాంతము చమత్కారముగఁ దోఁచును. మఱియు వెనుకటి వాక్యములకు 'విధినిషేధములకు పరమందున్నవాఁడు', అనఁగా: 'తోఁచినటుల మంచిచెడుగుల నొనర్చువాఁడు' అని తమమనస్సుచే నర్థము నూహించుకొని "స్థితప్రజ్ఞునకు సర్వానుకూల్యములును చేయుట కధికారము గల"దని పైనఁ జెప్పఁబడిన సిద్ధాంతమును కొందఱు విపర్యాసమును జేయుచున్నారు; కాని బుద్ధివానికి స్వార్థము నాస్పదముగ కపోవుట యనునది స్వార్థముయొక్క దోషము కానందులకే, పక్షపాతమానముచే, నంధులగు నాక్షేపకులకు పైసిద్ధాంతమునందలి యర్థము సరిగ గ్రహింపక పోవుటయు వారిదోషమే కాని యీసిద్ధాంతమునందలి దోషము కానేరదు. ఎవరియొక్క శుద్ధబుద్ధినైనను బాహ్యాచరణమునుండియే పరీక్షింప వలనగునని చెప్పుట గీతలకును సమ్మతమే; కాని యీనికషోపలము (ఒరిపిడిఱాయి) ననుసరించియే యొకరియొక్క శుద్ధబుద్ధిని పరీక్షించుట నేఁటికిని

"మాతరం పితరం హంత్వా రాజానో ద్వే చ ఖత్తియే,
రట్ఠం సానుచరం హంత్వా అనీఘో యాతి బ్రాహ్మణో.
మాతరం పితరం హంత్వా రాజానో ద్వే చ సొత్థియే,
వేయ్యగ్ఘపంచమం హంత్వా అనీఘో యాతి బ్రాహ్మణో"

ధమ్మపదమునందలియీకల్పన కౌషీతక్యుపనిషత్తునుండి గ్రహింపఁబడినట్లు స్పష్టముగఁ గన్పట్టుచున్నది; కాని బౌద్ధగ్రంథకర్తలు మాతృవధ, పితృవధ యని యర్థమును గ్రహింపక, మాత యనఁ దృష్ణ యనియు, పిత యన నభిమాన మనియు నర్థముల రచింపుదురు; కాని యీశ్లోకమునందున్న నీతితత్త్వము బౌద్ధగ్రంథకారులకు బాగుగఁ దెలియకపోవుటచే నిటు లౌపచారికార్థమును గ్రహించినారని మామతము. కౌషీతక్యుపనిషత్తునందు, "మాతృవధేన, పితృవధేన," మొదలగు మంత్రములకంటె పిదప నింద్రుఁడు వృత్రాసురుని (అనఁగా: బ్రాహ్మణుని) జంపిన నా పాపము తనకుఁ దగుల దనెను. ధమ్మపదముయొక్క యాంగ్లేయానువాదమున (S.B. E. Vol. pp. 70 71) మాక్సుములరుచేఁ జేయఁబడినటీకయు పొరపాటని మామతము.

కొంచెమైన నవశిష్టమయియే యున్నదో, యట్టియపూర్ణావస్థయందున్న జనులకు పూర్వోక్తసిద్ధాంతమును అధ్యాత్మవాదియు సంబంధింపఁజేయుట కిచ్ఛయింపఁడు; కాని యెవనిబుద్ధి పూర్ణముగ బ్రహ్మనిష్ఠమును, అపరిమితముగ (నిస్సీమముగ) నిష్కామము నయిన దను విషయమున నాయంతయు సంశయము నుండదో, యట్టి పూర్ణావస్థను చేరిన సత్పురుషుని విషయము వేఱుగనే యుండును. కావున నాఁడు డొకానొకకృత్యమును లోకదృష్టికి విపరీతముగ నొనర్చినను నతనిబుద్ధి పూర్ణముగ శుద్ధము సమము నయినదని పూర్వమునందే నిశ్చయింపఁబడి యుండుటచే నాకృత్యములు చూపులకు లుండినను వానియందున్న బీజము నిర్దుష్టముగనే యుండవలయును. లేదా యది శాస్త్రదృష్టిచే నేదో యొకయోగ్యమగుకారణముచేతనే సంఘటిల్లినదియై యుండును. సామాన్యజనులయొక్క కృత్యములవలె లోభమూలకము, లేక, యనీతితో కూడుకొన్నదిగ నుండుటకు వీలులేదని న్యాయ్యముగ నె సిద్ధ మగును. బైబిలులో 'అబ్రహా'మనువాఁడు తనపుత్త్రుని బలియిచ్చుటకుఁ గడఁగిన నతనికి పుత్త్రహత్య గావించిన పాపము దగులలేదు లేదే. బుద్ధునియొక్క శాపముచే నతనిమామగారు చచ్చినను మనుష్యవధవలన వచ్చినపాతక మతనికి తగులలేదు. మఱియుఁ దర్శించినను పరశురాములకు మాతృహత్యవలన పాతక మతనికి న ఘటిల్లలేదు. వీనికన్నిటికిని కారణ మిదియె. కావున "నీయొక్క బుద్ధి పవిత్రము నిర్మలము నగునేని ఫలాశను వదలి కేవలక్షాత్త్రధర్మానుసారముగ యుద్ధమునందు భీష్మద్రోణులను జంపినను పితామహగురుహత్యలవలని పాతకము నిన్నుఁ దగులదు. కారణమేమన: ఇట్టివారలయందు నీశ్వరసంకేతము సిద్ధించుటచే నీవు నిమిత్తమాత్రముగనే యైయున్నావు." (గీ. ౧౧. ౩౩) అని గీతలయందర్జునునకుఁ జేయఁబడిన యుపదేశము నందలి తత్త్వము నిదియే. లోకములో నొకలక్షాధిపతి యొకపేదవానిని మోసపుచ్చి రెండుపైసలు గైకొనినను వానిని దోచుఁ దనక, పేద యగువాఁడేదో యొకయపరాధము చేసియుండుటచే లక్షాధిపతి వానిని శిక్షించి యుండునని కల్పించుచున్నారు. ఈన్యాయ మన్నింటికంటె నెక్కువ యుక్తియుక్తముగ, లేక, పూర్ణముగ, స్థితప్రజ్ఞులయొక్కయు, అర్హతులయొక్కయు, మహాభగవద్భక్తులయొక్కయు వర్తనకు సంబంధించి యుండును. కారణ మేమి యన: లక్షాధీశుని బుద్ధియైన నొకప్పుడు చలించును; కాని స్థితప్రజ్ఞునియొక్క బుద్ధిని ఈ వికారము లెప్పుడును స్పృశింపనేరవని నిశ్చయింపఁబడినది. సృష్టికర్తయగు

పరమేశ్వరుఁడు సర్వకర్మలను జేసియు నేరీతిగ పాపపుణ్యములచే లిప్తుఁడు కాఁడో, యట్లె బ్రహ్మభూతుఁడైన యీసాధుపురుషుని స్థితియు నెప్పుడును పవిత్రముగను నిష్పాపముగ నుండును. [illegible] ఆయా సమయములయం దిట్టివారు పూర్వమునందు స్వయముగఁ బ్రవర్తించిన (ఆచరించిన) దానింబట్టియే విధినియమములయొక్క నిర్మాణము లేర్పడుచుండును. మఱియు నాకారణముననే యీ సత్పురుషుఁ డావిధినియమములకు [illegible] ఎప్పుడు [illegible]దాసీనుఁడుగ నుండునని చెప్పుచున్నారు. వైదికధర్మములయందె గాక బౌద్ధ క్రైస్తవ ధర్మములయందును, దీనిసిద్ధాంతమే స్పష్టముగఁ జెప్పుచున్నది. ప్రాచీన గ్రీకు తత్త్వజ్ఞానులకును నీతత్త్వమే మాన్యమై యున్నది; మఱియు నర్వాచీన కాలమునందు కాంటు * అనువాఁడు [illegible] శాస్త్రవిషయకమగు గ్రంథమునందు దీనినే [illegible]

[illegible]

* "A perfectly good will would therefore be equally subject to objective laws (viz., laws of good), but could not be conceived as *obliged* thereby to act lawfully, because of itself from its subjective constitution it can only be determined by the conception of good. Therefore *no imperatives* hold for the Divine will, or in general for a *holy* will; *ought* is here out of place, because volition is already of itself necessarily in unison with the law" Kant's *Metaphysics of Morals* p. 31. (Abbott's trans, in Kant's *Theory of Ethics* 6th Edn.) [illegible] దేశీయము [illegible] (Superman) [illegible] ఆగ్రంథమునకు *Beyond Good and Evil* అనిపేరు.

భవతి ప్రభో, కిమాచారః"—"పురుషుఁడు త్రిగుణాతీతుఁ డెట్లగును? అతని యాచార మేమై యుండును? మఱియు నది మనకెట్లు తెలియును?" (గీ. ౧౪. ౨౧) అని శ్రీకృష్ణునర్జునుఁ డడిగిన ప్రశ్నయు నియభిప్రాయముతోడనే. సరాబు నొద్దకు నొకస్వర్ణాభరణమును పరీక్షార్థమై తీసికొని పోయినయెడల తనయొద్ద నమూనా(మాదిరి)కొఱకుంచుకొని యుండు పండ్రెండు వన్నెలబంగారుకణికతో పరీక్షించినపిదప దానియొక్క వన్నె మొదలగువానిని నిశ్చయించునటులె, కార్యాకార్యములను, లేక, ధర్మాధర్మములను నిశ్చయించుటకు స్థితప్రజ్ఞునివర్తనము నొకనికషోపలము (ఒరిపిడిరాయి) కలదు. కావున దానిని తినకుఁ దెలుపు మని యీప్రశ్నయందలిగర్భితార్థము. అర్జునునియొక్క యీప్రశ్నకు నుత్తర మిచ్చుచు శ్రీకృష్ణులు వర్ణించిన స్థితప్రజ్ఞునియొక్క, లేక, త్రిగుణాతీతునియొక్క స్థితి సన్న్యాసమార్గమునకుఁ జెందినవారికిఁ గాక కర్మయోగులకుఁ గానేరదని యనేకులు చెప్పుచున్నారు. కారణ మేమియన. ఇట్టిపురుషుల నుద్దేశించియే 'నిరాశ్రయః' (గీ. ౪. ౨౦) మొదలగువిశేషణములు గీతలయందుఁ బ్రయోగింపఁబడి యుండుటయే. ద్వాదశాధ్యాయమున స్థితప్రజ్ఞుఁ డెట్లుండునని వర్ణించునపుడు దానియందు 'సర్వారంభపరిత్యాగీ' (౧౨. ౧౬) అనియు, 'అనికేతః' (౧౨. ౧౯) అనియు స్పష్టముగ పదములే యున్నవి; కాని, 'నిరాశ్రయ' 'అనికేత' పదములకు 'ఇంటిలో నుండి యరణ్యములలో తిరుగు' వాఁడని వివక్షిత మగునర్థము గాదు. ఈ "అనాశ్రితః కర్మఫలం" (గీ. ౬. ౧) అనునదియు దీనితో సమానార్థము కలదియే; అనఁగా: "కర్మఫలముల నాశ్రయింపనివాఁడు" అని కాని "అఫలమునందు మనస్సు లేనివాఁడు" అని కాని యర్థముఁ జేయవలయునని గీతయొక్క భాషాంతరమున నన్నయాయాశ్లోకములయొక్క టిప్పణమునుండి స్పష్టముగఁ గాన్పించును. ఇంతియ కాక స్థితప్రజ్ఞునియొక్క వర్ణనలోనే "వాఁ డింద్రియములను తనస్వాధీనతలో నుంచుకొని విషయములయందు సంచరించువాఁడు, అనఁగా, నిష్కామకర్మలను జేయువాఁడుగ నున్నాఁడు" (గీ. ౨. ౬౪). అని చెప్పియున్నది. నిరాశ్రయపద మున్నశ్లోకమునందే "కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్ కరోతి సః" "సర్వకర్మలను జేసినను వాఁ డలిప్తుఁడుగనే యుండును"—అని యున్నది. పండ్రెండవయధ్యాయమునందున్న అనికేతాదిపదములకును, నీవిధముననే యర్థము గ్రహింపవలయును. కారణ మేమి యన: ఈ యధ్యాయమున మొదట కర్మఫలత్యాగమును (కర్మత్యాగమును

కాదు) ప్రశంసించి చివర (గీ. ౧౨. ౧౨) ఫలాశను త్యజించి కర్మలను జేయు టచే గలుగుశాంతికి నిదర్శనముగా జెప్పుటచే యనంతరమందు భగవద్భక్తుల యొక్క లక్షణములు చెప్పఁబడినవి. మఱియు నటులనే పదునెనిమిదియవయధ్యా యమునందును నాసక్తివిరహితములగు కర్మలను జేయుటచే శాంతి యెట్లు లభిం చునదియుఁ దెలుపుటకయి బ్రహ్మభూతుఁడు మరల వర్ణింపఁబడెను (గీ. ౧౮. ౫౦). కావున నివన్నియు సన్న్యాసమార్గములోనివి కాక కర్మయోగు లగు పురుషులవియే యై యున్నవని యంగీకరింప వలసియున్నది. కర్మయోగియైన స్థితప్రజ్ఞుఁడును, సన్న్యాసి యైనస్థితప్రజ్ఞుఁడును, వీరియిరువురియొక్క బ్రహ్మ జ్ఞానము, శాంతి, ఆత్మౌపమ్యము, నిష్కామబుద్ధి, లేక, నీతితత్త్వ మనునవి వేర్వేఱుగ నుండునని దీనితాత్పర్యము కాదు. ఇరువురును పూర్ణబ్రహ్మజ్ఞాను లయి యుండుటచే నిరువురి మానసికస్థితియు, శాంతియు నొకతీరుననే యుం డును; కాని యీయిరువురిలో నొకఁడు శుద్ధశాంతియందు నిమగ్నుఁడై యితరుల నెవ్వరిని లక్ష్యముఁ జేయఁడు. రెండవవాఁడు, ఆత్మౌపమ్యబుద్ధిచే, వ్యవహారమునందు యథాసంభవముగను నిత్యము నుపయోగించుచుండు ననునదియే కర్మదృష్టిచే నిరు వురిలో నుండు మహత్త్వముయొక్క భేదము. కావున వ్యావహారిక ము ధర్మాధర్మవివేచన యనుపనిలో నెట్టి ప్రత్యక్షమైనట్టి ప్రమాణము నంగీకరింప వలయునో యటిస్థితప్రజ్ఞుఁడు కర్మలను జేయువాఁడుగనే యుండవలెను. కర్మ లను వదలిన సాధువులు, లేక, భిక్షువులు లోకులకు మాదిరిగా నుండలేరని న్యాయముగా భావింపవలసియున్నది. కర్మలను పరిత్యజించుటకు వాస్తవికత లేదు; అవి వదలను నిద్రము వదలవు. బ్రహ్మాత్మైక్యజ్ఞానమును సంపాదించుకొని కర్మ యోగియగు వ్యవసాయాత్మకబుద్ధిని సామ్యావస్థయందుంచెనేని దానితో పాటుగ నే వాసనాత్మకబుద్ధియు, తప్పక శుద్ధము, నిర్మలము, పవిత్రము నగును. కావున కర్మలయొక్క బంధనములు నీకు సంఘటిల్లవనునదిగీతయం దర్జునునకుఁ జేయఁబడిన సర్వోపదేశముయొక్కయు సారమయి యున్నది. మఱియు నీకారణముననే యీ ప్రకరణారంభమున వ్రాయఁబడినశ్లోకములో "కేవల వాక్కుచేతను మనస్సుచేతనే కాక ప్రత్యక్షముగఁ గర్మలచేతను నెవఁడు స్నేహితుఁడును హితకర్తయు నగుచున్నాఁడో వానినే ధర్మజ్ఞుఁ డని చెప్పవలయును." అను ధర్మతత్త్వమును జాజలికి చెప్పుచున్న తులాధారుఁడు వాఙ్మనసములకు ప్రాధాన్యమును నిర్దేశించి నటులే వాఙ్మనసములకంటె ముందుగఁ గర్మల హైరము ప్రధానములుగ నిర్దేశించెను.

కర్మయోగియగు స్థితప్రజ్ఞుఁడు, లేక, జీవన్ముక్తుఁడు తనబుద్ధి సర్వభూతములయందును సామ్యమును బొందియున్నదో, మఱియు తనయొక్క స్వార్థము పరార్థమునందు లయమగునో, యట్టి స్థితి గలిగినపిదప నీతిశాస్త్రమును సవిస్తరముగఁ జెప్పనవసరము లేదు. ఏలన: అతఁడు దనంతనే స్వయం ప్రకాశుఁడు, లేక, బుద్ధుఁడాయెను. అర్జునునియధికార మిట్టిది యగుటచే "నీవు నీబుద్ధిని సమము, స్థిరమునగునట్లు చేయుము. కర్మలను వదలివేయుమనని స్వార్థ మగుత్రిములోఁ బడక స్థితప్రజ్ఞునివలె బుద్ధిని సామ్యమున నిలిపి స్వధర్మానుసారముగ ప్రాప్తములయిన సర్వసాంసారిక కర్మలను చేయుము" అనుదానికంటె వానికి విశేషముగ నుపదేశింపవలసిన యావశ్యకత యుండదు. ఆయన నీ సామ్యబుద్ధిరూపమగు యోగ మందఱకు నొకజన్మమునందే ప్రాప్త మగుటయు శక్యము కానేరదు. కావున సామాన్యజనుల కొఱకు స్థితప్రజ్ఞునియొక్క వర్తనము నిజముగ కొంత పరీక్షింపవలయునని పైనఁ జెప్పఁబడియే యున్నది. కాని దీనిని విచారించునప్పుడు మఱికొన్నిటిని యితరము గమనింపవలయును. మనము విచారించుచున్న స్థితప్రజ్ఞుఁడు కృతయుగమునందలి పూర్ణావస్థను బొందినసమాజమున నున్నవాఁడు కాఁడు. ఇఁక నేమనఁగా: ఏసమాజమున ననేకులు స్వార్థమునందే నిమగ్నులయి యుండిరో యట్టి కలియుగమునందున్నసమాజమునం దతఁడు నడుమికొనువాఁడుగ నుండవలయును. కారణ మేమియన: మనుష్యునియొక్క జ్ఞాన మెంతపూర్ణమైనను తనబుద్ధి యెంత సామ్యావస్థను జెందియుండినను, కామక్రోధాదులయొక్క నడుమ చిక్కుకొనక పరిశుద్ధబుద్ధి గలిగినలోకులవలెనే సంచరించుచు, అహింస, శాంతి, దయ, క్షమ మొదలగు నిత్యములను పరమావధులు నగు సద్గుణములనే సర్వవిధముల నెల్లప్పుడును విడువక యుండిననే కాని యాసమాజము నిర్వహింపలేఁడు.* అనఁగా: అందఱువారును స్థితప్రజ్ఞులే యగుసమాజమునందున్న పరాకాష్ఠయగు నీతి, లేక, ధర్మాధర్మ

* "In the second place, ideal conduct such as ethical theory is concerned with, is not possible for the ideal man in the midst of men otherwise constituted. An absolutely just or perfectly sympathetic person, could not live and act according to his nature in a tribe of cannibals. Among people who are trecherous and utterly without scruple, entire truthfulness and openness must bring ruin". Spencer's *Data of Ethics*. Chap. XV, p. 280. స్పెన్సరు దీనికి Relative Ethics అని పేరిడెను.

ములును, మఱియు కల్లవారును లోభులే యగు సమాజమునందున్న ధర్మాధర్మ ములును అనునవి కొంతయయినను వేఱుగనే యుండవలయును; అట్లు కాకపోయి నేని సాధువు ఈజగత్తును వదలవలసివచ్చును. మఱియు నంతటను దుష్టులసామ్రా జ్యమే యగును. ఇట్లనుటచే సాధువు సమతాబుద్ధిని వదలవలయునని దీనికి నర్థము కానేరదు. అయిన సమతలలో భేద మున్నది. "బ్రాహ్మణే గవి హస్తిని" —"బ్రాహ్మణుఁడు, గోవు, ఏనుగు మొదలగువాని విషయములో" (గీ. ౫. ౧౮) పండి తులబుద్ధి సమముగ నుండునని గీతయందుఁ జెప్పఁబడినది. కావున గోవునకై తెచ్చిన గడ్డిని బ్రాహ్మణునకును, బ్రాహ్మణులకొఱకై వండిన యన్నమును గోవునకును, పెట్టునేని యతనిని సమము పండితుఁడని యనువారెవరు? సన్న్యాసమార్గమునందుండు వారీప్రశ్న నంతగొప్పది యని యెన్నకపోయినను, కర్మయోగశాస్త్రజ్ఞు లట్ల నరు. కృతయుగమున నున్న సమాజముయొక్క పూర్ణావస్థయు, అందున్న ధర్మాధర్మ ములస్వరూపమును నెట్టిదని విచారించి దేశకాలానుసారముగ వాని పరిణామము మార్పులయినో నిశ్చయించి, స్వార్థపరాయణులసమాజమునందు స్థితప్రజ్ఞుఁడు సంచరించుచున్నాఁడు. మఱియు కర్మయోగశాస్త్రమున నున్న వికటప్రశ్న మిది యే యని చదువరులకు రెండవప్రకరణమువలనఁ దెలియఁగలదు. స్వార్థపరాయ ణులపై కోపించక, లేక, వారియొక్క లోభబుద్ధిని జూచి తనమనస్సునందలి సామ్యమును చెడిపోనీయక యీవిధముగ జనులకల్యాణార్థమై సాధువు నిష్కామబుద్ధితోను వైరా గ్యముతోఁ దనయుద్యోగమును వర్తిల్లఁజేయుచునే యుండును. ఈతత్త్వమునే మనదేశములోని శ్రీసమర్థరామదాసస్వామిగారు దాసబోధయొక్క పూర్వార్ధ మున మొదట బ్రహ్మజ్ఞానమును జెప్పి, లోకులను నిపుణులుగఁ జేయుటకై వైరాగ్య ముతో (అనఁగా: నిస్పృహత్వముతో) లోకసంగ్రహమై వ్యాపారమును గాని, యుద్యోగమును గాని చేయుస్థితప్రజ్ఞుని, లేక, యుత్తమపురుషుని వర్ణించుటను, పెక్కుదశకములలో (దాస. ౧౧. ౧౦; ౧౨. ౮-౧౦; ౧౫. ౨) నారం భించిరి. మఱియు పిదప పండ్రెండవదశకమున జ్ఞానియొక్క, అనఁగా: జ్ఞాత

"On the evolution—hypothesis, the two (Absolute and Relative Ethics) presuppose one another; and only when they co-exist, can there exist that ideal conduct which Absolute Ethics has to formulate, and which Relative Ethics has to take as the standard by which to estimate divergencies from right, or degrees of wrong." అని యతఁడు చెప్పుచున్నాఁడు.

యొక్క కథ, గోష్ఠి, యుక్తి, యంత్రము, ప్రసంగము, సాక్షేపము, తర్కము, ధూర్తత, రాజకరణము, సహిష్ణుత, తీక్ష్ణత, ఔదార్యము, అధ్యాత్మ జ్ఞానము, భక్తి, యలిప్తత్వము, వైరాగ్యము, ధృష్టత, ఇచ్ఛ, నియతముగనుండుట, నిగ్రహము, సమత, వివేకము మొదలగు నేకగుణముల నెల్లవారు నభ్యసింపవలయునని చెప్పినారు (దాస. ౧౫. ౨.); కాని యీనిస్పృహులు లోభులలో సంచరింపవలసి వచ్చినందున—

> "ఘటాసీ ఆణావా ఘట, ఉద్ధటాసీ పాహిజే ఉద్ధట,
> ఖటనటాసీ ఖటనట, అగత్య కరీ." (దాస. ౧౯. ౯. ౩౦.)

"వ్రాత్యునితో వ్రాత్యునే చేర్పవలయును. పిచ్చివానితో పిచ్చివానినే కూర్పవలయును. వెఱ్ఱిపట్టుదల గలవానితో నట్టివానినే కలసికొనునట్లు చేయవలయును"—అని యిట్లు గురుప సమర్థులవా రుపదేశించిరి. పూర్వావస్థలోనుండి వ్యవహారములోనికి దిగుట, అనఁగా: అత్యున్నతమైన మెట్టుయొక్క ధర్మాధర్మముల యందు కొంతయో గొప్పయో భేదముఁ జేయవలసివచ్చుట యనునది నిర్వివాదముగనే యున్నదని తాత్పర్యము.

పూర్వావస్థయందున్న సమాజమునుండి క్రిందికి రాఁడు, అనఁగా: అనేక విషయములయొక్క సారాసారములను విచారించి పరమావధియగు నీతి ధర్మలో కొంతగనో, లేక, గొప్పగనో భేదము చేయవలసి వచ్చెనేని, నీతిధర్మము నిత్య మెట్లగును! మఱియు "ధర్మో నిత్యః" అని వ్యాసులవారు భారతసావిత్రియందు చెప్పినందులకు గతియేమి? యని దీనిపై నాధిభౌతికవాదులు శంకింతురు. అధ్యాత్మదృష్టిచే సిద్ధమగు ధర్మముయొక్క నిత్యత్వము కేవలము కాల్పనికమగుటచే నన్ని సమాజములయొక్క స్థితిని నానాకాలములందు "అనేకుల కధిక సుఖము" అను సిద్ధాంతముచేఁ బ్రాప్తమగు నిశితత్త్వమే సత్యమగు నీతినియమమగునని వారందురు; కాని యీ పూర్వపక్షరీతి బాగుగ లేదు. భూమితిశాస్త్రమునందుఁ జెప్పఁబడినటుల నేయంత్రమును వెడల్పులేని సరళమగు రేఖ గాని, లేక, యేమాత్రమును తప్పులేని వర్తులమగుపరిధి గాని యొవరికిని వ్రాయుటకు సాధ్యము కాకపోయినను, అట్లు సాధ్యము కాని హేతువుచే సరళరేఖయొక్క గాని, లేక, శుద్ధవర్తులరేఖయొక్క గాని శాస్త్రీయమగులక్షణము తప్పు గాని నిరర్థకమయినది గాని కానటులే, యేమాత్రమును లోపము లేనిదియు, సరళమును శుద్ధము నయినదియు నీతినియమములు గలిగినది యున్నదై యుండవలయునని చెప్పుట

తప్ప, లేక, వ్యర్థము కానేరదు. ఇంతియకాక యేవిషయముయొక్క యయినను పరమావధి యైన తత్త్వస్వరూప మేదియో మొదట నిశ్చయించిననే కాని వ్యవహారమునందుఁ గన్పట్టునట్టి యావిషయముయొక్క యనేకస్వరూపములను సంస్కరించుట, లేక, సారాసారవిచారముఁ జేసి దానియందున్న తారతమ్యమును దెలిసికొనుట శక్యము కానేరదు. మఱియు నిదే కారణముననే మేలిమిదని బంగారు మేలిమియని [illegible] ముందు నిర్ణయించుచున్నాము. దిక్కులను జూపు ధ్రువనక్షత్రము నైపునకుఁ గాని, ధ్రువనక్షత్రమునైపునకుఁ గాని చూపక యహోరాత్రము [illegible] దరి [illegible]ములయొక్కయు, వాయువుయొక్కయు తారతమ్యమునే చూచి [illegible] వానిమాటిమాటికి మార్గ[illegible] [illegible] నేని యుత్తరమునకే గలుగు [illegible] పరమావధిస్వరూపము [illegible] గకి [illegible] మాత్రమే [illegible] మనుష్యు[illegible] [illegible]. కావున [illegible] విచారించినచో ధ్రువునివలె స్థిరము నిత్యము నైన [illegible] మొదట నిశ్చయము [illegible] మఱియు [illegible] (పద్ధతి) [illegible] సుఖదుఃఖము మొదలగు [illegible] [illegible] సుఖదుఃఖము [illegible] అనిత్యములు [illegible] [illegible] (అనఁగా బాహ్య[illegible]ములయొక్క) [illegible] నిత్యము [illegible] [illegible] బాహ్య సుఖదుఃఖముల యొక్క [illegible] [illegible] మూలములు [illegible] [illegible] దాఁటవలసియుండె [illegible] [illegible] పరమావధి [illegible], సర్వభూతములయందు [illegible] యను నధ్యాత్మజ్ఞానముయొక్క [illegible] యనఁగా: ఆత్మ [illegible] జగత్తు [illegible] [illegible] చెప్పఁబడియే యున్నది. "ధర్మో నిత్యః సుఖదుఃఖే త్వనిత్యే"—"ధర్మముయొక్క, లేక, సదాచారముయొక్క తత్త్వము నిత్యము. మఱియు సుఖదుఃఖము లనిత్యములగు నున్నవి"—అను వ్యాసవచనములయొక్క తాత్పర్యము నిదియే యయి యున్నది. [illegible], లోకులు నైన వారిసమాజమునందు అహింస సత్యము మొదలగు నిత్యము లగు నీతిధర్మములను బూర్ణముగఁ

చాలించుటకు సాధ్యము కాదనుట సత్యమే; కాని వారియొక్క దోష మీ యనిత్య ధర్మములపైఁ బెట్టుట యోగ్యము కానేరదు. సూర్యునియొక్క కిరణముల ప్రసారముచే నొకపదార్థముయొక్క నీడ యొక సరళమైన ప్రదేశమునందు సరళముగను నిమ్నోన్నతప్రదేశమున నిమ్నోన్నతముగను పడినందున, ఆ యసమతామూలమున నీ నిమ్నోన్నతముగ నుండి యుండవలదనెడి యనుమానించుటకు సాధ్యము కానట్లుగనే, నష్టుల సమాజమునందలి నీతిధర్మముల పరాకాష్ఠయొక్క శుద్ధస్వరూపము స్పష్టముగఁ గన్పట్టకపోవుటచే నపూర్ణావస్థయందున్న సమాజమునందు స్పష్టముగఁ గన్పించెడి నీతిధర్మములయొక్క యపూర్ణస్వరూపమే ముఖ్యము, లేక, సృష్టిమొదటనుండునది యని చెప్పుటకు సాధ్యము కాదు. ఇది సమాజపు పాక్షికమై యున్నది. నీతియందలిదోషము కాదు. కావున స్పెన్సరువారు శుద్ధము నిత్యము నయిన నీతిధర్మములయందుమై వానిని తెలిసికొని సమాజ మున్నతస్థితికి వచ్చి పూర్ణావస్థను జెందవలయునని ప్రయత్నించుచున్నారు. లోభుల సమాజమున నెట్లుండెడినో నపరిహార్య మనుకొనుచుండెడి నిత్యమయిన నీతిధర్మములకు నేదైనయపవాదము మనశాస్త్రకారులచేఁ జెప్పఁబడినను వానికియుతమై ప్రాయశ్చిత్తమును చెప్పుచున్నారు. మఱియు "పాశ్చాత్త్యులకు నాధిభౌతికులైన నీతిశాస్త్రజ్ఞులే యపవాదమునే ప్రకారాంతరమునఁ బ్రతిపాదించుచున్నను, ఆ యపవాదమును నిర్ణయించుటకు నుపయోగకరమైన బాహ్యఫలములయందలి తారతమ్యముయొక్క తత్త్వమును, క్రమముగ నీతియొక్క మూలతత్త్వమని వారనుకొనుచున్నారు."—అని పూర్వప్రకరణమున నేను చూపిన భేదమునందున్న మహత్త్వ మిప్పుడు పాఠకులకు స్పష్టమగును.

స్థితప్రజ్ఞుఁడైన జ్ఞానియొక్క వర్తనము, బుద్ధియు, నీతిశాస్త్రమునకుఁ బునాది యగుటచే దానియందుండెడి వెలుగును నీతియొక్క నియమము నిత్యమయినను, సమాజముయొక్క యపూర్ణావస్థయందుఁ గొంచెమో, గొప్పయో యేల మార్చవలసి వచ్చునని యు, అది యూహింపకున్న మారినయెడల నీతి నియమములయొక్క నిత్యత్వమునకు దానివలన బాధయు కలుగదనియుఁ జెప్పఁబడినది. ఇప్పుడు స్థితప్రజ్ఞుఁడు కాని యపూర్ణావస్థ గలసమాజమునఁ జేయుచున్న వర్తనకు కారణము, లేక, మూలతత్త్వము ఏమని మొదట చేయఁబడిన శంకను విచారింతము. ఈవిచారము రెండువిధములుగఁ జేయవచ్చునని వెనుక నాలవ ప్రకరణమునఁ జెప్పఁబడినది. అందు కర్తయొక్క బుద్ధిని ప్రధానముగ నంగీకరించి చేయునది మొదటిది. అతని బాహ్యవర్తనము ననుసరించి చేయునది రెండవది.

ఏవిలో రెండవదృష్టిచే విచారించితిమేని "స్థితప్రజ్ఞుఁడు చేయువ్యవహారవ మన్నియు తెలుసుకొనఁగ నందఱు జనులయొక్క హితార్థమే యయి యున్నవి" అని స్పష్టపడును. పరమజ్ఞానులగు సత్పురుషులు "సర్వభూతహితే రతాః" "సర్వభూతములయొక్క కల్యాణమునందు నిమగ్నులై యుందురు" అని గీతలలో రెండుపర్యాయములు చెప్పఁబడినది. (గీ. ౫. ౨౫; ౧౨. ౪); మఱియు నీయర్థమే మహాభారతమునందును అనేకప్రదేశములయందును చెప్పఁబడినది. స్థితప్రజ్ఞుఁడైన సిద్ధపురుషుడును, అట్టియహింసాదినియమములునే, ధర్మముయొక్కయు, సదాచరణముయొక్కయు గ్రంథము లగునని నేనిదివరలో చెప్పియున్నాను. ఈయహింస మొదలగు నియమము లేలకొఱకున్నదియు, నీధర్మములలక్షణ మేమిటో యనియు, చెప్పుచు "అహింసా సత్యవచనం సర్వభూతహితం పరం" — "అహింసయు సత్యభాషణము నను నీధర్మములు సర్వభూతహితార్థములై యున్నవి" (వన. ౨౦౬. ౭౩) "ధారణా ద్ధర్మ మిత్యాహుః" — "జగత్తును ధరించుచున్నది కావున ధర్మము" (శాం ౧౦౯. ౧౨) — "ధర్మం హి శ్రేయ ఇత్యాహుః" — "ఏది కల్యాణమో యదియే ధర్మము" (అను. ౧౦౫. ౧౪) — "ప్రభవార్థాయ భూతానాం ధర్మప్రవచనం కృతం" — "లోకులయభ్యుదయార్థమే ధర్మశాస్త్రములు చెప్పఁబడినవి" — (శాం. ౧౦౯. ౧౦ — "లోకయాత్రార్థ మే వేహ ధర్మస్య నియమః కృతః, ఉభయత్ర సుఖోదర్కః" — "లోకవ్యవహారము నడిపించుటకు నుభయలోకములయందు కల్యాణము కావలయునని ధర్మాధర్మములు నియమింపఁబడినవి" (శాం. ౨౫౮. ౪.) అని ధర్మముయొక్క బాహ్యోపయోగమును జూపునట్టి వచనములు మహాభారతమునందు చెప్పఁబడినవి. అట్లే ధర్మాధర్మసంశయసమయములందు జ్ఞానులను—

"లోకయాత్రా చ ద్రష్టవ్యా ధర్మ శ్చాత్మహితాని చ."

"లోకవ్యవహారము, నీతిధర్మము, తమకల్యాణము ననునీబాహ్యవిషయములను బాగుగ విచారించి" (అను. ౩౭. ౧౬; వన. ౨౦౬. ౯౦) పిదప నేది చేయవలయునో యని నిశ్చయించుకొనవలయునని భారతమునం జెప్పఁబడినది మఱియు వనపర్వమునందు శిబిచక్రవర్తి ధర్మాధర్మనిర్ణయమునకై యీయుక్తి నుపయోగించినాఁడని యున్నది. (వన. ౧౩౧ మఱి ౧౨. చూడు) ఈవచనము వలన సమాజముయొక్క యుత్కర్ష మనునదియే స్థితప్రజ్ఞునియొక్క యాచరణమునందలి బాహ్యధోరణి యని స్పష్టమగుచున్నది. మఱియు నిది సత్యమగునేని యనేకుల కధికసుఖమని కాని, సుఖోద్భవమునకుఁ గలవ్యాపకార్థము ననుసరించి

హితము, కల్యాణము ననికాని, ఆధిభౌతికవాదులు చెప్పునట్టి హితతత్త్వమునే యధ్యాత్మవాదు లేల స్వీకరింపరని సహజముగ ప్రశ్న బయలువెడలును; కాని యటు లొప్పుకొనిన "అనేకులకధికసుఖ"మను హితసూత్రమునందు బుద్ధికి నాత్మప్రసాదమువలనఁ గలుగఁబోవు సుఖమునకును, లేక, యున్నతికిని పారలౌకికకల్యాణమునకు నంతర్భావము కాలేదను నొకగొప్పదోష మున్నదని వెనుక నాలుగవప్రకరణములోఁ జెప్పియుంటిని; కాని 'సుఖశబ్దార్థమును' అధికముగ వ్యాపకముగఁ జేసి యీదోషము ననేకవిధముల నివారింపవచ్చును; మఱియు హితధర్మముయొక్క నిత్యత్వసంబంధములో పైనఁ జెప్పఁబడినయాధ్యాత్మికోపపత్తియు ననేకులకు విశేషమహిమ గలదని తోఁచును. కావున హితశాస్త్రముయొక్క యాధ్యాత్మికములు నాధిభౌతికములు నయినమార్గములందున్నమహత్త్వములపు భేద మేమియో యిక్కడ దాని నింకను కొంచెము స్పష్టముచేయుట యావశ్యకముగ నున్నది.

ఏకర్మయైనను హితదృష్టిచే యోగ్య మయినది యగునా? కాదా? యని విచారించుటకు (౧) ఆకర్మకు కేవలబాహ్యఫలము (అనఁగా: జగత్తునందు దృశ్యమగు పరిణామము) ఏమికలిగినదో, యేమికలుగఁగలదో దానిని జూచుటయు, (౨) ఆకర్మను జేయువానియొక్క బుద్ధి (అనఁగా: వాసన) యెట్లున్నదో దానిని జూచుకొనుటయు ననురెండుమార్గములు గలవు. మొదటిదానిని ఆధిభౌతికమార్గ మని చెప్పుచున్నారు. రెండవదానియందు మరల రెండుపక్షములు బయలువెడలుచున్నవి. ఈరెండుపక్షములకును వేర్వేఱుపేరు లున్నవి. శుద్ధమైనకర్మ సంభవిల్లుటకయి వాసనాత్మకబుద్ధి శుద్ధముగ నుండవలసివచ్చును. మఱియు వాసనాత్మకబుద్ధి శుద్ధముగ నుండుటకు వ్యవసాయాత్మక (అనఁగా: కార్యాకార్యములను నిర్ణయించు) మగుబుద్ధి స్థిరము, సమము, శుద్ధముగ నుండవలయు నని వెనుకటిప్రకరణములోఁ జెప్పఁబడియున్నది. ఈసిద్ధాంతానుసారముగ నెవరియొక్కయు కర్మ శుద్ధముగ నున్నదా? లేదా! యని చూచుటకు వారివాసనాత్మకమగు బుద్ధి శుద్ధముగ నున్నదా? లేదా? యని చూడవలసివచ్చును. కర్తయొక్క బుద్ధి (అనఁగా: వాసన) శుద్ధమైనదా! లేదా! యనుదానినిశ్చయము చేయుటకు వ్యవసాయాత్మకమగు బుద్ధియొక్క శుద్ధత నుండియే చేయవలసివచ్చు నని యిందలి సారాంశము. (గీ. ౨. ౪౧) ఈవ్యవసాయాత్మకబుద్ధి సదసద్వివేచనాశక్తిరూపమయినస్వతంత్రదేవత యని యంగీకరించితిమేని, యది ఆధిదైవికమార్గ మగును. మఱియు నీబుద్ధి స్వతంత్రమైన దైవతము కానేరదు. మఱి యీమనః ఆత్మయొక్క యొకయంతరింద్రియమై యున్నది. మఱియు దానివలన బుద్ధి ప్రధాన మని యంగీకరింపక యాత్మ ప్రధాన మని యంగీకరించి

వాసనయొక్క శుద్ధతను విచారింతుమేని యది నీతినిర్ణయముయొక్క అధ్యాత్మిక
మార్గ మయినది. ఈయున్నిమార్గములలో నాధ్యాత్మికమార్గమే శ్రేష్ఠ మని మన
శాస్త్రకారులు చెప్పెదరు; మఱి యర్వాచీన తత్త్వవేత్తయు, ప్రసిద్ధుఁడు నగు కాంటు
బ్రహ్మాత్మైక్యసిద్ధాంతమును స్పష్టముగ వ్రాయకపోయినను, తననీతి శాస్త్రవివేచ
నను, శుద్ధబుద్ధి మొదలుకొని, అనఁగా: నొకవిధమగు నధ్యాత్మదృష్టిచేత నే
యారంభించి యటులేల చేయవలయునో యందులను పూర్ణముగ సోపపత్తికముగ
నైతిము వ్రాసెను. *గ్రీనుయొక్క యభిప్రాయమును నిదియే; కాని యీవిషయమై
యన్నియూహాపోహలను నీచిన్న గ్రంథమునఁ జేయుటకు సాధ్యము కానేరదు.
నీతిమత్తను పూర్తిగ నిర్ణయించుటకుఁ గర్మలయొక్క బాహ్యఫలములవైపున దృష్టి
నుంచుటకంటె, దానికర్తయొక్క శుద్ధమగుబుద్ధి వైపునను విశేషముగ నేల
యుంచవలసినదియు నొకటిరెండుదాహరణములతో వివరించి మఱికనాలుగవప్రక
రణములో స్పష్టముగ వ్రాసియే యున్నాను. ఈసంబంధములో విశేషమగువిచా
రమును పిదప పన్నెండవప్రకరణములో పాశ్చాత్త్యములు, పౌరస్త్యములు నగు
నీతిమార్గములను పోల్చి చెప్పునప్పుడు చేయుదును. ఇప్పుడు చెప్పునదేమన:
కర్తయైనను సంఘటిల్లుటను నాకర్మను జేయవలయునని బుద్ధి మొదట కావలని
వచ్చును గాన, కర్మలయొక్క యోగ్యతాయోగ్యతల విచారముసైతము బుద్ధియం
దలిశుద్ధతాశుద్ధతలమీఁదనే సర్వాంశములచేతను పూనఁబడియుండును. బుద్ధి
సరియైనది కానియెడల కర్తయు నయోగ్యమైనదియే యగును. కేవల బాహ్యకర్మ
కూడ నిది యైనంతమాత్రమున, బుద్ధియు చెడుదిగనే యుండవలయు నని
యనుమితి చేయుటకు సాధ్యము కాదు. కొందఱిమేలు యనఁగా: నుంచి పోవుటచేఁ
గాని, పాపాలుచేఁ గాని, యజ్ఞానముచేఁ గాని బాహ్యకర్మ లట్టగును; మఱియు
నాకర్మలను నీతిశాస్త్రప్రకారముగ చెడువి యని చెప్పుట సాధ్యము కాదు.
'అనేకుల కధిక సుఖ'మనునీతితత్త్వము బాహ్యపరిణామమునకు మాత్రమే సంబం
ధించును. మఱియు సుఖదుఃఖాత్మకమగు బాహ్యపరిణామమును నిశ్చయించుచే
కొలుచుటకు బాహ్యసాధనము నింకను వెలువడలేదు. కావున నీతిమత్తకు నీ
నికషోపలము (ఒరపిడిరాయి) చేతనే తప్పక యథార్థనిర్ణయము కాఁగలదని నమ్మిక
లేదు. అటులే మనుష్యుఁ డెంతనేర్పరి యైనను, వానియొక్క బుద్ధి శుద్ధము కాని
యెడల ప్రతిసమయమునను, ధర్మమునే యాచరించునని నియమము లేదు. అతనిక

---

* See Kant's *Theory of Ethics*, trans. by Abbott, 6th Ed. especially *Metaphysics of Morals* therein.

విశేషముగ స్వార్థము గల ప్రసంగమున నేమి చెప్పఁబడియెను,—"స్వార్థే సర్వే విముహ్యంతి యేఽపి ధర్మవిదో జనాః" (మ. భా. విరా. ౫౧. ౪). "మనుజుఁ డెంతజ్ఞానియు, ధర్మవేత్తయు నేర్పరియు నయినను సర్వభూతములయందును సముఁడు కానియెడల, వాని కర్మలు, తప్పక శుద్ధములుగను, లేక, నీతిదృష్టిచే నిర్దోషములుగ నుండునని నియమములేదు" అని యిందలి సారాంశము. కావున నీతిని విచారించుచున్నప్పుడు, కర్మయొక్క బాహ్యఫలముకంటె కర్తయొక్క బుద్ధియే ప్రధానముగ విచారింపఁబడవలయును. సామ్యబుద్ధియే సద్వర్తనమునకు నిజమగు బీజమని మన శాస్త్రకారులు సిద్ధాంతముఁ జేసిరి. మఱియు భగవద్గీతయందు సైతము—

* "దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ,
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః." (గీ. ౨. ౪౯)

అని యర్జునునకు భగవానునిచేఁ జేయఁబడిన యుపదేశమునందున్న రహస్య మిదియే. ఈ శ్లోకమునందున్న బుద్ధిశబ్దమునకు జ్ఞాన మర్థముగఁ గొని కర్మయు జ్ఞానము నను రెంటిలో జ్ఞానమునకే శ్రేష్ఠత్వ మీయఁబడెనని యనేకులు చెప్పు చున్నారు; కాని యీయర్థము పొరపాటని మా మతము. బుద్ధియోగ మనఁగ సమత్వ బుద్ధియోగమని యిక్కడ శాంకరభాష్యములో నర్థము వ్రాయఁబడినది. కావున యథార్థముగఁ జూచితిమేని దానికి కర్మపరముగ నర్థము చేయవలయును. అట్లు చేసిన సరిగముగ నన్వయింపఁగలము. కర్మను జేయువారు రెండువిధములుగ నున్నారు. ఒకరు ఫలమును గోరి చేయువారు (అనఁగా: ఈకర్మవలన నెందఱి కెంత సుఖము గలుగునో యని యాలోచించి చేయువారు), మఱియొకరు బుద్ధిని సమముగను నిష్కామముగను నుంచి కర్మను జేయువారు. వీరు తాము కర్మలుచేయు నప్పుడు కర్మసంబంధ యోగముచే నేపరిణామముగలిగినను లక్ష్యపెట్టరు. వీనిలో "ఫలహేతవః" అనఁగా ఫలమును గోరి కర్మలను జేయువారు, నైతికదృష్టిచేఁ గృపణులు (అనఁగా: తక్కువవారు) అని నిశ్చయించి, సమత్వబుద్ధిచేఁ గర్మలను జేయువారు శ్రేష్ఠులని యీశ్లోకమున నిశ్చయింపఁబడినది. "దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ"—"ధనంజయా! సమత్వబుద్ధియోగముకంటె

---

* "ధనంజయా! (సమ)బుద్ధిరూపమగు యోగముకంటె, (కేవల) కర్మ నికృష్ట మైనది. గాన (సమ) బుద్ధినే యాశ్రయింపుము. ఫలమును గోరి కర్మను జేయు వారు కృపణులు, (అనఁగా: తక్కువవారు)" అని యీశ్లోకమునకు సరళమగు నర్థము.

కేవలకర్మ యత్యంతనికృష్టము"—అని యీశ్లోకముయొక్క మొదటిరెండు చరణములలో నున్న తాత్పర్య మిదియే. "మఱియు భీష్మద్రోణుల నే నెట్లు చంపుదును?" అనుని యర్జునునిప్రశ్నకు నిదియే యుత్తరము. చంపుటయూ, చచ్చుటయూ ననుక్రియలను మాత్రమే చూడక మనుజుఁడే స్థితిలో నాపనిని జేయుచున్నాఁడో దానిని జూచవలయునని దీనియందున్నభావార్థము ; కావున "నీవు బుద్ధిని (అనఁగా : సమబుద్ధిని) శరణు పొందుము" అని యీశ్లోకముయొక్క మూఁడవ చరణము నుపదేశింపఁబడినది. మఱియు నుపసంహారాత్మకమగు పదునెనిమిదవ యధ్యాయమందును "బుద్ధియోగము నాశ్రయించి నీవు నీకర్మలను జేయుము" అని భగవంతుఁడు చెప్పినాఁడు. గీత కేవలకర్మయొక్క విచారము కనిష్ఠమని తెలిపి కొనినది. కావుననే యాకర్మకు ప్రేరకమగు బుద్ధియొక్క విచారమే శ్రేష్ఠమని చెప్పుచున్నదని గీతయందలి మఱియొకశ్లోకమువలన వ్యక్త మగుచున్నది. పదునెనిమిదియవ యధ్యాయము కర్మయొక్క మంచి చెడుగులు వర్ణింపఁబడినవి. అనఁగా: సాత్త్వికములు, రాజసములు, తామసములు నని మూఁడువిధములుగ జెప్పఁబడినవి. ఒకకర్మఫలమునే గీతయుద్దేశించినయెడల ననేకులకు సుఖము నిచ్చు కర్మయే సాత్త్వికమని భగవంతుఁడు చెప్పియుండును; కాని యటులు చెప్పక "ఫలాశను వదలి నిస్సంగబుద్ధిచే చేయఁబడిన కర్మలు సాత్త్వికములు, లేక, యుత్తమము లైనవి" యని పదునెనిమిదియవయధ్యాయమున చెప్పఁబడినది. (గీ. ౧౮. ౨౩). గీత కర్మాకర్మవివేచనఁ జేయుచు కర్మలయొక్క బాహ్యఫలములకంటె కర్తయొక్క నిష్కామము సమము నిస్సంగము నయినబుద్ధికే యధికమయిన మహత్త్వ మిచ్చుచున్నదని దీనివలన స్పష్ట మగుచున్నది. మఱియు నిన్యాయమునే స్థితప్రజ్ఞుని యొక్క వర్తనకు సంబంధింపఁజేయవలెను. స్థితప్రజ్ఞుఁడే సామ్యబుద్ధిచే తనతో సమానులైన వారితోడను, తక్కువవాండ్రతోడను (అనఁగా: అందఱితోడను), వ్యవహరించుచున్నాఁడో, యాసామ్యబుద్ధియే యతని యొక్క యాచరణకు సత్యమయిన బీజము కావున నియాచరణముచేఁ గాఁబోవు సర్వభూతహిత మాసామ్యబుద్ధియొక్క బాహ్యము నానుషంగిక మయిన పరిణామమే యని సిద్ధ మగును. అట్లే యొకరియొక్క బుద్ధి పూర్ణమయిన సామ్యావస్థ నొందినదో వారు లోకుల కాధిభౌతికసుఖమును మాత్రమే కలిగించుటకై తమ యొక్క సర్వవ్యవహారములను చేయుట సంభవింపదు. వారు మఱియొకరి కుపకారము చేయు రనుమాట సత్యమే; కాని యిది వారికి ముఖ్యమగు ధ్యేయము కానే

రము. ఇఁక నేఁటి సమాజమునం దున్న మనుష్యులయొక్క బుద్ధి యంతకంతకు
శుద్ధమగుచు రాఁగాఁ గడ కెల్లవారును దమ తమ యాధ్యాత్మిక పూర్ణావస్థ నొంద
వలయు నని ప్రయత్నము చేయుచుండవలెను. మనుజులయొక్క కర్తవ్యములలో
శ్రేష్ఠము సాత్త్వికము నైన కర్తవ్య మిదియే. కేవల మాధిభౌతికమయిన సుఖ
వృద్ధియొక్క ప్రయత్నమును సేయు [illegible] కాని రాజకీయుని కాని యెన్నను.

కర్మాకర్మ నిర్ణయమార్గమే కర్మయొక్క బాహ్యఫలమును లక్ష్యపెట్టక
కర్తయొక్క శుద్ధబుద్ధికే ప్రాధాన్య మీయవలయునని గీతలయొక్క సిద్ధాంత
ముపైన నాక్షేపము "కర్మఫలముల నెప్పుడుఁ జూడక యోగ్యులు కేవలశుద్ధబుద్ధినే విచా
రింప వలయునని చెప్పినయెడల శుద్ధబుద్ధి గలిగిన మనుష్యుఁడే దేనైన [illegible] కృత్య
మును జేసినను తప్పు లేదని సిద్ధమగును. మఱియు నాతనికి సర్వదుష్కృత్యము
లను జేయుటకు స్వాతంత్ర్యము లభించును." అని యీ సిద్ధాంతముపై నాక్షేపముఁ
జేయుచున్నారట నాకల్పన కానేరదు. ఇఁక నేఁటి కాలమునఁ గొందఱు క్రైస్తవమత
బోధకులు విశేషముగ గీతాధర్మములపైఁ జేసిన యాక్షేపమును నేను జూచియున్నాను.
* కాని యీ యాక్షేప మిచ్చినవారిలోనే మరి యనేకమూలముల నాగ్రహ
ములు గన్నదని చెప్పుటకు వారేమియు చెప్పఁ జాలరు. పదునేఁ డాఫ్రి
కాలో నున్న యొకానొక కల్లరివానిచే స్వీకరింపఁబడిన రాష్ట్రములయం
దున్న [illegible] ముల [illegible] యనునట్టి [illegible] నవాత్ముఁడు [illegible]
నగునో యంతే యీ క్రైస్తవమతములు [illegible] వైదికధర్మములయం దున్న
సిత్థప్రజ్ఞునియొక్క యాధ్యాత్మిక పూర్ణావస్థను [illegible] సికొనుట కైనను సర్వమైనది
కాదు. ఏలయన: నాకు స్వర్గసంబంధమును స్వర్గపు [illegible] గ్రహము పెరిగెను, తాము
నము [illegible] నకుమనోవికారము [illegible], నకస్మాలె [illegible] నని చెప్పుట కేమి
యు [illegible] లేదు. [illegible] ప్రవేశింపగు కొంటు అను
[illegible] యొక్క బాహ్యఫలమును లక్ష్యపెట్టక [illegible]
కర్తయొక్క బుద్ధి [illegible] యని [illegible] వ్రాసిన తన

* కలకత్తా యందలి యొక క్రైస్తవమతగ్రంథ [illegible] మాక్షేపించినందున
వానికి 'ముబ్బుస్సీ' అను [illegible] సమాధాన మతని Kurukshetra
(కురుక్షేత్ర) అను [illegible] యొక్క [illegible] ద్వారా [illegible]. గావున
దానిం జూడుమది. (*Kurukshetra*, Vyasashrama, Adyar, Madras, pp.
48—52).

గ్రంథమున ననేకస్థలములలో వ్రాసెను.* కాని దానిపై నెవరును నిట్టియాక్షేపమును జేసినవారు నాకెవ్వరికిఁ గాన్పింపలేదు. ఇఁక నది గీతలయందు సన్న్యాసతత్త్వమునకు మాత్రమే యెట్లు సంబంధించును? యది సర్వభూతములయందును సమబుద్ధి నుంచి పరోప కారమును జేయుట యనునది దేహస్వభావముగనే వచ్చును. మఱియు నప్పటిము నుండి మృత్యువు వచ్చుట యెట్టిక్కైనా యట్లుతే యీపరమజ్ఞానమును బరమ శుద్ధబుద్ధియుఁ గలిగిన వానినుండి సుకర్మలు సంఘటిల్లుటయే యొక్కటి గుణము. కర్మలయొక్క బాహ్యఫలములను విచారించుట నూతన ముపదేశము గీత చెప్పినప్పుడు దానికి మనసు నచ్చినయర్థము కేవలము నుద్దేశము కాదు; ఇంక నేమనఁగ దండనము తెలిసి, లోకము చేయఁగాని, పరోపకారమును జేయునేమ మును జేసికొనవలెనని, సర్వభూతములయందు నొక యాత్మయే యున్నదని తెలిసికొనుటచే బుద్ధియందుఁ గలుగు సామ్యమును సమతయును కలిగి కర్మ చేయుచునే యుండుట తెలిపెను. కావున, నిష్కృత్యముయొక్క యయోగ్యతాయోగ్యత లను విచారించునప్పుడు కర్మలయొక్క బాహ్యపరిణామముకంటె కర్తయొక్క బుద్ధినే ప్రధానముగ విచారింపవలెనని గీత చెప్పుచున్నది. సంక్షేపముగఁ జెప్పవలెనని నేను, నిర్మమత్వ యనునది కేవలము నిష్కామమైనకర్మయందు లేదనేగా. ఇట్టి యున్న కర్మలచేఁ గర్తయొక్క బుద్ధి నాలుగు విధముల దుష్టమనని గీతయొక్క సిద్ధాంతము; కాని యీ యాధ్యాత్మికసిద్ధాంతమునుగూర్చి సత్యమైనతత్త్వమును దెలిసికొనక యొకరికిఁ దోఁచినట్టు వారు చేసిన యొడల వారు రాక్షసులు, లేక, తామసులు నని గీతల లోనే చెప్పఁబడినది. (గీ. ౧౮. ౨౫) ఒకవేళ బుద్ధి సమముగ నేని, వానికి కర్త

* "The second proposition is: That an action done from duty derives its moral worth, *not from the purpose* which is to be attained by it, but from the maxim by which it is determined."... The moral worth of an action "cannot lie anywhere but in the *principle of the will*, without regard to the ends which can be attained by action." Kant's *Metaphysic of Morals* (trans. by Abbott in Kant's *Theory of Ethics*, p. 16. The italics are author's and not our own). And again "When the question is of moral worth, it is not with the actions which we see that we are concerned, but with those inward principles of them which we do not see." p. 24. *Ibid.*

వ్యాకర్తృత్వవిషయమై విశేషముగ నుపదేశించు నక్కఱలేదను నీతితత్త్వము సాతింగివారు తుకోబా గారు శివాజీమహారాజు గారికి—

"కల్యాణకారక అర్థ యాచా ఏక, సర్వాం భూతీం ఏక ఆత్మా."

"సర్వభూతములయందును నొకయాత్మయే కలదని తెలిసికొనుటయే దీనికి శ్రేయస్కర మగువిషయము" అని భగవద్గీతానుసారముగ కర్మయోగమును నొక తత్త్వమునే యుపదేశించిరి. (తు. గా. ౪౪౬౫. ౯.) కాని పూర్ణమైన సామ్యబుద్ధియే సదాచరణమునకు నిజమైనను, కర్మలను జేయువాఁడు బుద్ధి యీవిధముగ పూర్ణమును, శుద్ధమును నగు పర్యంతము నేమియుఁ జేయక యూరకుండవలయు నని దీనినుండి యనుమితి చేయరాదని యిచ్చోట నింకొకసారి చెప్పవలయును. "స్థితప్రజ్ఞావస్థ బుద్ధిని శుద్ధము చేయుట యనునది పరమశ్రేయము; కాని యిది పరమశ్రేయమని యెన్నియో జన్మములు సిద్ధించునంతవఱకును నేమియుఁ జేయకుండను నొక ప్రతిమనుజుఁడును శక్యమైనంతమాత్రమే సహాయముతోఁ దనకర్మలను జేయుచు నుండెదనేని వానిచేతనే బుద్ధి యంతకంతకు శుద్ధమై తుదకు పూర్ణముగ సిద్ధి ప్రాప్తించును. పూర్ణముగ సిద్ధి లభించినను కర్మలను జేయనని యాగ్రహము పెట్టుకొని కాలమును వ్యర్థముగఁ గడుపరాదు." అనునది మొదలుగాఁ గల యుపదేశములు గీతలయొక్క సారాంశముగనే చేయఁబడినవి. (గీ. ౬. ౪౫).

'సర్వభూతహితము', లేక, 'అనేకుల కల్యాణము' అను నీతితత్త్వము బాహ్యమైన కర్మమాత్రమే సంబంధించినను, కొన్నాళ్లవఱకు నది యుండనిదియు (పైన చెప్పినట్లు) కల్పమునుండి యున్నది. కాని 'సర్వభూతములయం దొకటే యాత్మ' యను స్థితప్రజ్ఞునియొక్క సామ్యబుద్ధి మూలగ్రాహిణి యగుటచే, నదియే నీతినిర్ణయమును విషయమున ... యీ గీతాసిద్ధాంతము యూరకేగ సిద్ధమైనను, దాని చే వ్యవహారమందు ... యైన ... నేకు లాక్షేపణఁ జేయుచున్నారు; కాని యీ యాక్షేపము, ఆధునిక పాశ్చాత్యసమార్గీయులైన స్థితప్రజ్ఞులయొక్క జగత్తునందున్న వ్యవహారమును జూచినచోఁ దోఁచియుండును; కాని స్థితప్రజ్ఞుఁడైన కర్మయోగియొక్క వర్తనకు నది సంబంధింపదని కొంచెము విచారించిన నెవరికైన సహజముగఁ దోఁచకమానదు. వేయేల? సర్వభూతములయందును నొకయాత్మయే కలదని కాని, యాత్మౌపమ్యబుద్ధి యని కాని చెప్పఁబడు నీతితత్త్వములచే వ్యావహారిక నీతితత్త్వముల కెట్టుపపత్తి కుదురునో యట్లు మఱియొక తత్త్వముచేతనైనను కుదురదని చెప్పినను చెప్పవచ్చును. సర్వదేశ

ములయందును, నీతిశాస్త్రముల యన్నింటియందును, ప్రధానమని చెప్పఁబడిన పరోపకారధర్మము నుదాహరణముగ తీసికొందము. ఇతరులయందుండు నాత్మయే నాయందును గలదను నీయాధ్యాత్మికతత్త్వముచే సిద్ధమైన యీ సమబుద్ధి కనుగొనిన శ్రేయోర్థస్థానికవాదమునెట్లు గనుగొని. అధిభౌతికశాస్త్రజ్ఞులీ విషయమునఁ దమశక్తి నంతయు వినియోగపఱిచినను పరోపకారబుద్ధి యనునది యొకసహజగుణమనియు, నది యుత్క్రాంతివాదమునఁ జెప్పిన ప్రకారము క్రమముగాఁ బెరుగుచున్నదనియుమాత్రమే చెప్పుదురు. అంతమాత్రమున పరోపకారమునకు నిత్యత్వము సిద్ధించునా? పోవుటయే కాక స్వార్థపరార్థముల నడుమ వివాదము వచ్చినపుడు ఇతర మపక్షములను నాలచేసికొనుటెట్లు? ఇట్టి సందర్భములయందు యాఱు 'జ్ఞానస్వార్థ' పరమార్థ మున తనపక్షమును సాధించుకొనుటకు సాధనము సిద్ధమునని వానికి నాలు గవ ప్రకారమునఁ జెప్పరాయే నున్నాను; కాని యీ విధమును నడచుట “పరో పకారబుద్ధికి నిత్యత్వము సిద్ధమైనను నేను ప్రయత్నమును సర్వభూతములయందు నొకయాత్మయే కలదని యున్నకొని ప్రయత్నమునుజేయుఁడు నల్పస్వతును సర్వభూత హితమునే చేయవాఁడు కీర్తించినను వారికి స్వముకోర్యసర్వవా మట్టుకొఁగలను? మఱియు నిట్లు యోగ క్షేమముచే నడచినయెడల వాఁడు లోకులకు కల్యాణ మెట్లు చేయఁగలఁడు?” అని శంకలఁ జేయుదురు; కాని యీ శంకలు యథార్థములు గాని క్రొత్తవిగాని కావు. “నేహాభిక్రమనాశోస్తి ... స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్” (గీ.౨.౪౦) అని యున్నట్లు ... గీతయందే యాప్రశ్న మునకు నుత్తరమిచ్చును. “మఱియు నధ్యాత్మశాస్త్రమునందున్న యుక్తివాదము చే పైతము వదయ నిప్పన్నమగును.లోకులకు గల్యాణము నొనర్చుటకు ముద్దగలవాని భోజనాదికమును పైతము విడలేలయనన ఔదార్యము లేనేరదు. ఇది యెటన: తనయొక్క దేహధారణమును లోకోపకారముకొఱకే యుంచుకొన్నాఁడనను యుతనికి బుద్ధి పుట్టవలయును. ఇట్టి బుద్ధి పుట్టినప్పుడే యింద్రియములు స్వాధీనముగ నుండుట చే లోకకల్యాణమగును” అని జనకునిచేఁ జెప్పఁబడినది. (శాం. భా. అశ్వ. ౩౨). మఱియు నీకారణముననే యజ్ఞము నొనర్చి యజ్ఞశేషాన్నమును గ్రహించువారు ‘అమృతాశు’లని చెప్పవలయునని మీమాంసకసిద్ధాంతమున గీతలలోఁ జెప్పఁబడి నది. (గీ.౪.౩౧) కారణ మేమియన: ప్రాణిద్రవ్యము చే యనునది జగత్తుయొక్క ధారణపోషణములనిమిత్తమగు కర్మయే కావున లోకకల్యాణకరమగు నీ కర్మను జేయునప్పుడు డబలి యొద్దేశము నిర్వాహకమగుననియు,నట్టి నిర్వాహమును జేయవలయు

ననియు, స్వార్థముకొఱకు యజ్ఞరూపముగు క్రమమును జెడఁగొట్టుట మంచిది కా దనియు వారిచే సిద్ధాంతీకరింపఁబడిన వ్యావహారికదృష్టితోఁ జూచినను—

"తో పరోపకార కరితచి గేలా, పాహిజే తో జ్యాలా త్యాలా,
మగ కాయ ఉణే తయాలా, భూమండళీ."

అను దాసబోధయందు (౧౯. ౮. ౧౦) సమర్థులవారు చెప్పినది యథార్థముగ నే యున్నదని యనుభవమునకు వచ్చును. సారాంశమేమన: లోకకల్యాణార్థమై ప్రయత్నించువానియొక్క యోగక్షేమము లాటంకపఱుపఁబడుట యీ జగత్తున నెప్పుడును గనుపడదు. పరార్థమును జేయుటకుమాత్రము మనుజుఁడు నిష్కామబుద్ధితో సిద్ధముగ నుండవలయును. లోకులందఱు తనయందును, తాను సర్వలోకములయందు నున్నట్లు తెలిసిన యొకనికి పృథక్ముగ నిఁక స్వార్థము పరార్థము ఉండెనా? యను ప్రశ్నయే యవకాశము లేదు. "నేను వేఱు, లోకులు వేఱు" అను ద్వైతబుద్ధిచే "ఆ నేనుల కితర (పరుల) సౌఖ్యమును" జేయుటకు ప్రయత్నించువానిమనస్సునందు పైనఁ జెప్పఁబడిన భావములు అన్నియుఁ గల్గుచున్నవి. కాని, 'సర్వం ఖల్విదం బ్రహ్మ' యను సద్వైతబుద్ధితోఁ బరోపకారమును జేయుటకుఁ బ్రవృత్తులైనవారి కిట్టి శంకయే యుండదు. సర్వభూతాత్మైక్యబుద్ధిచే నుత్పన్నమగు సర్వభూతహితముయొక్క యీ యాధ్యాత్మికతత్త్వమును, మఱియు స్వార్థపరార్థముల ద్వైతముయొక్క (అనఁగా నా నేనులకు గలుగు సుఖములయొక్క తారతమ్యముచే వెలువడు లోకకల్యాణముయొక్క) బాహ్యదృష్టితత్త్వమును నను నీ రెంటి నడుమ నున్న భేదమును తెలిసికొనవలసియున్నది. లోకకల్యాణమును జేయవలయునని మనస్సులో నుంచుకొని సాధువులు లోకకల్యాణమును జేయరు. ప్రకాశము నిచ్చుట సూర్యున కెట్లు సహజమై యున్నదో సర్వభూతాత్మైక్యరూపమగు బ్రహ్మజ్ఞానముచే మనస్సున పూర్ణమగుజ్ఞానము పరిణమించిన ఫలము, లోకకల్యాణమును జేయుటయే యీ సాధువులకు దేహస్వభావమై పోవును. మఱియు దేహస్వభావ మీరీతిగ పరిణమించెనేని సూర్యుఁడితరపదార్థములను బ్రకాశింపఁజేయుచునే స్వయముగఁ బ్రకాశించునటులు సాధువులయొక్క పరార్థమగు ఉద్యోగముచేతనే వారికిని యోగక్షేమములు స్వయముగ సిద్ధములగును. పరోపకార మొనర్చుట యనుదేహస్వభావము, అనాసక్తబుద్ధియును నీ రెండింటికి జతకలిసి, పిదప నెన్నిసంకటములు వచ్చినను, సరకుసేయక సహించుట యుక్తమా! లేక, లోకకల్యాణమునువదలుట యుక్తమా!

యను రెండింటియొక్క తాత్పర్యము పరిశీలించక, బ్రహ్మాత్మైక్యబుద్ధితో సాధు
వులు తమయుద్యోగమును మానకయే యుందురు. మఱియు సమయము వచ్చిన
దేహమును విడుచుటకు సైతము వెనుదీయరు; కాని స్వార్థపరార్థములను భిన్నము
లుగ నెన్ని, వానిని తక్కెడలోఁ బెట్టి పిదప ముల్లెటు వంగునో చూచి,
ధర్మాధర్మములను నిర్ణయించుటను నేర్చుకొనినవారికి తీవ్రమైన లోకకల్యాణేచ్ఛ
పుట్టుట కష్టమును వలదేను. కావున సర్వభూతహితముయొక్క తత్త్వము భగవ
ద్గీతకు సమ్మతమైనను, దీనికి నుపపత్తి యనేకులకుఁ గలుగు నధికసంఖ్యాసుఖము
యొక్క తారతమ్యముచేత యోచించుట కూడదనిక, జను లనేకులున్నను, లేక,
తక్కువయున్నను, వారికి సుఖ మధికమగునా తక్కువ యగునా? యను విచా
రము సైతము నాగంతుకము కావుననే కృపణమని నిశ్చయించి, శుద్ధమైన వ్యవహా
రమునకు [illegible]మైన సామ్యబుద్ధిఁ గలయుపపత్తి యధ్యాత్మశాస్త్రమున నున్న నిత్య
మగు బ్రహ్మజ్ఞానముయొక్క యాధారమున గీతలయందుఁ జెప్పఁబడెను.

సర్వభూతహితార్థము ప్రయత్నించుట, లేక, లోకకల్యాణము చేయుచుండుట
లేక, పరోపకారము చేయుట, యనునీని కధ్యాత్మదృష్టిని సయుక్తికమగు నుప
పత్తి యెట్లు సంబంధమనో దీనివలనఁ దెలియును. ఇప్పుడు సమాజమునందున్న
యొకఁ డితరులతో నెట్లు సంచరింపవలయుననువిషయమున సామ్యబుద్ధియొక్క
దృష్టిచే మనశాస్త్రములయందుఁ జెప్పఁబడినముఖ్యనియమములను విచారించెదము.
“యత్ర వా అస్య సర్వ మాత్మైవాభూత్” (బృ. ౨.౪.౧౪.) “ఎవని సర్వము న
త్మమయమైనదో, వాఁడు సామ్యబుద్ధితోడనే యెల్లవారితో వ్యవహరించుచున్నా”
డని బృహదారణ్యక, ఈశావాస్య (ఈశా. ౬) కైవల్య (కై.౧.౧౦) వనిషత్తు
లయందును, మనుస్మృతియందును (మను. ౧౨. ౯౧; మఱియు ౧.౧౨౫) చెప్పఁబ
డియున్నది. మఱియు నీతత్త్వమే “సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని”
అని గీతలయొక్క యాఱవయధ్యాయమున (గీ. ౬. ౨౯) నక్షరములనైన మార్చ
కయుల్లేఖింపఁబడినది. సర్వభూతాత్మైక్యముయొక్క, లేక, సామ్యబుద్ధియొక్క
తత్త్వమునకే యాత్మౌపమ్యదృష్టి యనునది రూపాంతరము. కాఁగా నేను మఱియు
సర్వభూతములయందు నేనును, నాయందు సర్వభూతములు నున్నయెడల నే
నాతో వ్యవహరించుకొనునట్లే యితరభూతములతో వ్యవహరించుకొనవలయు
నని దానివలన సహజమైన యనుమితి వెలువడును. కావుననే “ఆత్మౌపమ్యదృ
ష్టితోడను సమత్వముతోడను నెల్లరతో వ్యవహరించువాఁడే యుత్తముఁడును, క

యోగియు, స్థితప్రజ్ఞుఁడు ననఁబడును" అని చెప్పి యర్జునుఁ డిట్లు నడుచుటకు భగవంతుఁ డనంతర ముపదేశించెను. (గీ.౬.౩౦-౩౨) అర్జునుఁ డధికారి యగుటచే నీ తత్త్వమును విశేషముగ గీతలలో వర్ణించుట కావశ్యకత లేక యుండెను; కాని సామాన్యజనులకు నీతియొక్కయు, ధర్మముయొక్కయు బోధను గలుగఁ జేయు నిమిత్తమై రచియింపఁబడిన మహాభారతమునం దనేకస్థలములయం దీతత్త్వమును జెప్పి (మ.భా.శాం. ౨౩౮.౨౧; ౨౬౧.౩౩), వ్యాసులవారు దానియందున్న రహస్యమును, వ్యాపకమైనయర్థమును స్పష్టముఁ జేసిరి. ఉదాహరణము:—ఉపనిషత్తులయందును, గీతలయందును సంక్షేపముగఁ జెప్పఁబడిన యాత్మౌపమ్యముయొక్క యీ తత్త్వమే—

"ఆత్మోపమస్తు భూతేషు యో వై భవతి పూరుషః,
న్యస్తదండో జితక్రోధః స ప్రేత్య సుఖ మేధతే."
(మ.భా.అను. ౧౧౩. ౬).

"ఏపురుషుఁడు పరులను తనవలెనే యెన్నునో, యెవఁడు క్రోధమును జయించినాఁడో, వాఁడు పరలోకమునందు సుఖము నొందును" అని మొదట చెప్పి యొకఁ డితరులతో నెట్లు వ్యవహరింపవలసినదియు చెప్పుట యిక్కడనే సమాప్తి కామిచే పిదప—

"న తత్పరస్య సందధ్యాత్ ప్రతికూలం యదాత్మనః,
ఏష సాంక్షేపతో ధర్మః కామా దన్యః ప్రవర్తతే."
(మ. భా. అను. ౧౧౩. ౮)

"తనకేది ప్రతికూలమని (అనఁగా : దుఃఖకారకమని) తోఁచునో దానిని లోకులయందు ప్రయోగింపఁ జేయఁగూడదు. ఇదియే సర్వధర్మములకును నీతులకును సారము. మిగిలిన సర్వవ్యవహారములును లోభమూలకములుగనే యున్నవి"— అని చెప్పి పిదప—

"ప్రత్యాఖ్యానే చ దానే చ సుఖదుఃఖే ప్రియాప్రియే,
ఆత్మౌపమ్యేన పురుషః ప్రమాణ మధిగచ్ఛతి.
యథా పరః ప్రక్రమతే పరేషు తథా పరే ప్రక్రమంతేఽపరస్మిన్,
తథైవ తేషూపమా జీవలోకే యథా ధర్మో నిపుణేనోపదిష్టః."
(మ. భా. అను. ౧౧౩. ౯, ౧౦.)

"సుఖము దుఃఖము, ప్రియము నప్రియము, దానము నిషేధము నను నీ సర్వవిషయములయందును ప్రతిమనుజుఁడును దనకేది యిష్ట మగునో దానిని జూచి

యితరుల విషయమునను నిది యిట్లనే యనుకొనవలయును. తా మేరీతిగ నితరులతో వ్యవహరించుచున్నారో యారీతిగనే యితరులును తమతో వ్యవహరించెదరు కావున దానినే యుపమానముగ నుంచుకొని యింగితమగు నాత్మౌపమ్యముచే వ్యవహరించుట యనునదియే బుద్ధిమంతులు ధర్మమని చెప్పి యున్నారు.” —అని బృహస్పతి యుధిష్ఠిరునకుఁ జెప్పెను. “న తత్పరస్య సందధ్యాత్ ప్రతికూలం యదాత్మనః” అను శ్లోకము విదురనీతియందుఁగూడఁ జెప్పఁబడినది. (ఉద్యో. ౩౯. ౭౨); మఱియు శాంతిపర్వమునందు (శాం. ౧౬౭. ౯.) మరల విదురుఁడీ తత్త్వమునె యుధిష్ఠిరునకుఁ జెప్పెను; కాని లోకులకీ సంశయము నివృత్తమగునదికాదు. కారణమేమి యన: ఏవి దేని సుఖకారకము లగుచున్నవో లోకుల కవి సుఖకారకములని యనుట యీ యాత్మౌపమ్య నియమములో నొక భాగము; ఒకనికి సుఖకారకమని తోఁచునదో యదియే లోకులకును సుఖకారకమగును. కావున లోకులకు సుఖకారకము లేవియని నిర్ణయమైన దానినుండి నిశ్చయాత్మకమగు ననుమానము వెలువడదు. యొకని ప్రవృత్తిని ద్వంద్వమని నిలకపోవు. కావున భీష్ముఁడు యుధిష్ఠిరునకు రెండు భాగములను జెప్పుచు నింతకంటె బాగుగ వివరించెను.

> “యదన్యైర్విహితం నేచ్ఛే దాత్మనః కర్మపూరుషః,
> న తత్పరేషు కుర్వీత జానన్నప్రియమాత్మనః.
> జీవితుం యః స్వయం చేచ్ఛేత్ కథం సోఽన్యం ప్రఘాతయేత్,
> యద్యదాత్మని చేచ్ఛేత తత్పరస్యాపి చింతయేత్.”
>
> (శాం. ౨౫౮. ౧౯. ౨౧.)

“మనకై యితరులు ఏయాచరణ మాచరింపరాదని మన మెన్నెదమో, అట్టి యాచరణమును మనస్సునఁ దలఁచికొని, మనము లోకులకుఁ జేయరాదు. తాను జీవింపవలయు నని యెవ్వనికి కోరిక కలదో యతఁ డితరుల నెట్లు చంపును? తనకుఁ గావలెనని కోరునదో యది యితరులకుఁ గూడ లభింపవలెనని యెన్నుకొనవలయును”—అని యీ నియమముయొక్క రెండు భాగములును స్పష్టముగ నుల్లేఖింపఁబడినవి. మఱియొక స్థలమున ఈనియమములనే చెప్పుచు ‘అనుకూలము’, లేక, ‘ప్రతికూలము’ అను విశేషణముల నుపయోగింపక, యొక్కటిగా ధర్మమును నిట్లు చెప్పినారు—

> “తస్మాద్ధర్మప్రధానేన భవితవ్యం యతాత్మనా,
> తథాచ సర్వభూతేషు వర్తితవ్యం యథాత్మని. (శాం. ౧౬౭. ౯.

"ఇంద్రియముల నిగ్రహించి ధర్మానుసారముగ నుండవలయును; మఱియును దనయందువలెనె సర్వభూతములయందును బ్రవర్తింపవలయును"—అని విదురుఁడు చెప్పెను. కారణ మేమన: శుకానుప్రశ్నలో వ్యాసులు

"యావా నాత్మని వేదాత్మా తావా నాత్మా పరాత్మని,
య ఏవం సతతం వేద సోఽమృతత్వాయ కల్పతే."

(మ. భా. శాం. ౨౩౮. ౨౨.)

"తనయొక్క శరీరమునం దెంత యాత్మ యున్నదో యంత యాత్మయే యితరుని శరీరమునందును కలదు. దీని నెప్పుడును తెలిసికొనుచున్నాఁడో వాఁడె యమృతత్వమును (మోక్షమును) నొందుటకు సమర్థుఁ డగును." అని చెప్పిరి. బుద్ధుఁ డాత్మ యున్నదని యొప్పుకొనువాఁడు కాఁడు. ఎప్పటికి నాత్మవిచార మనునది వ్యర్థమైన యల్లరిలో పడఁద్రోయునని యాతఁడు స్పష్టముగ వక్కాణించెను. అయినను బౌద్ధభిక్షువు లితరులతో నెటులు వర్తింపవలసినదియు చెప్పుచు

"యథా అహం తథా ఏతే యథా ఏతే తథా అహం,
అత్తానం (ఆత్మానం) ఉపమం కత్వా (కృత్వా) న హానే య్యనఘాతయే."

"నే నెట్లో అటులనే వీరును, వీరెటులో యటులనే నేను అని తనయుపమానము తెలిసికొని (ఎవ్వరిని) చంపను కూడదు. చంపింపను సైతము రాదు."—అని యాత్మోపమ్యదృష్టి నుపదేశించెను. (సుత్తనిపాతము నాలకసుత్త. ౨౭. మాను.) 'ధమ్మపద' అను పేరు గలమఱియొక పాళీబౌద్ధగ్రంథమునందును (ధమ్మపద. ౧౨౯; మఱియు ౧౩౦) పై శ్లోకముయొక్క రెండవచరణము రెండుసారు లక్షరపు మార్పు సైతము లేక చెప్పఁబడియున్నది. మఱియు పిదప మనుస్మృతి (౫.౪౫), మహాభారత (అను. ౧౧౩-౫) ములను నీరెండు గ్రంథములయందును స్పష్టముగ గన్పడుచున్న శ్లోకము క్రిందఁ జెప్పఁబడినరీతిగ పాళీభాషయందు దనువాదింపఁబడినవి.

"సుఖకామాని భూతాని యో దండేన విహింసతి,
అత్తనో సుఖమేసానో (ఇచ్ఛన్) పేచ్య సో న లభతే సుఖం."

"ఎవఁడు తనకు లెనే సుఖముఁ గోరు మఱియొక ప్రాణిని తనయొక్క (అత్తనో) సుఖార్థమై దండముచే హింసించునో వానికి చచ్చినపిదప (పేచ్య=ప్రేత్య) సుఖము లభింపదు"(ధమ్మపద. ౧౩౧). ఆత్మయొక్క యస్తిత్వము మాన్యముకాకపోయినను ఆత్మౌపమ్య మనునీపదము బౌద్ధగ్రంథములలోఁ గాన్పించుచున్నందున

బౌద్ధగ్రంథకారు లీవిచారమును వైదికగ్రంథములయందుండియే గైకొనిరని స్పష్ట మగును; కాని దీనివిషయమై విశేషవిచారము నిచటఁ జేయుదను. "సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని" అనునట్లు లేరి స్థితి యున్నదో వారితరులతో వర్తించునపుడు ఆత్మౌపమ్యబుద్ధితోడనే యెప్పుడును బ్రవర్తించుచున్నారనియు, నిదియే యాచారవ్యవహారమునకు ముఖ్యమగు నైతికతత్త్వ మనియు, మేము చిరకాలము నుండి యెఱింగియున్నామనియు, వైదికవచనములవలన స్పష్టముగనే కాన్పించును. సమాజమునం దొకమనుష్యుఁడు మఱియొకనితో నెట్లుల వర్తింపవలయునో నిర్ణయించుటకు నాత్మౌపమ్యబుద్ధియొక్క యీసూత్రము "అనేకుల కధికహిత"మను నాధిభౌతికతత్త్వముకంటె, ముఖ్యము, నిర్దోషము, నిస్సందేహము, వ్యాప్తము, స్వల్పము, అజ్ఞానులకు సైతము వేగముగఁ దెలియునది యనియును [illegible] * ధర్మాధర్మశాస్త్రములయొక్క రహస్యము (ఏక సంక్షేపతో ధర్మః), లేక, మూల తత్త్వమనువారి కధ్యాత్మదృష్టిచే ప్రవృత్తి [illegible] కర్మయొక్క [illegible] జ్ఞానమును మాత్రమునే పరీక్షించు నాధిభౌతికులవాదము [illegible]; కావున ధర్మాధర్మశాస్త్రములయందున్న యీప్రధానయమనియమములు కర్మయోగముయొక్క యాధిభౌతికదృష్టి [illegible] పాశ్చాత్త్యపండితులయొక్క గ్రంథములలో ప్రాముఖ్యస్థానము [illegible] కేవల మాత్మౌపమ్యదృష్టియొక్క సూత్రము నొకమూల [illegible], సమాధానము [illegible] "అనేకుల [illegible] సుఖము" మొదలగు [illegible] తత్త్వము [illegible] ప్రయత్నము చేయుదురు; [illegible] యుపనిషత్తులయందును, మనుస్మృతియందును, గీతలయందును, మహాభారతముయొక్క యితరప్రకరణములయందును, [illegible]ధర్మములయందును, [illegible] ములందును, [illegible] ములందును ఆత్మౌపమ్య [illegible], [illegible] తత్త్వమునకే ముఖ్యస్థానమీయఁబడినదని స్పష్టమగుచున్నది. [illegible] యొక్కయు (J[illegible]) [illegible] యొక్కయు ధర్మగ్రంథములయందున్న "[illegible]

* "[illegible] మసందిగ్ధం సారవద్విశ్వతోముఖం, అస్తోభ మనవద్యం చ సూత్రం సూత్రవిదో విదుః" అని సూత్రశబ్దమునకు వ్యాఖ్యానముఁ జేయుచుందురు. గానముయొక్క [illegible]కర్యమునకై కొన్నిమంత్రములయందుఁ బ్రయోగింపఁ [illegible] బడు నిరర్థకములగు నక్షరములను స్తోభ లందురు. సూత్రములయం దిట్టి [illegible] కమగు నక్షరము లుండవు. కావున నిలక్షణమున నస్తోభ మనువిశేషణము వేయఁ బడినది.

యిరుగుపొరుగువాండ్రను నీవలెనే ప్రేమించుము" (లెవి. ౧౯. ౧౮; మాథ్యూ ౨౨. ౩౯) అనునాజ్ఞయు నీనియమములయొక్క రూపాంతరమే యై యున్నది. క్రైస్తవులు దీనిని సువర్ణసూత్రమని (అనఁగా; బంగారువంటిమూల్యము గలిగిన నియమమని) చెప్పుచున్నారు; కాని యాత్మైక్యమునకు నుపపత్తి వారిగ్రంథములలో లేదు. "లోకులు తనవిషయమున నెట్లు ప్రవర్తింపవలయునని తనకు తోఁచునో అట్లే తాను వారివిషయమునఁ బ్రవర్తింపవలయును." (మ. ౭. ౧౨. ల్యూ. ౬. ౩౧) అనుక్రీస్తుయొక్క యుపదేశమును ఆత్మౌపమ్యసూత్రమున కొకభాగమే. గ్రీకుదేశపుతత్త్వజ్ఞుఁడగు అరిస్టాటిల్ యొక్క గ్రంథమున, నొకనితో నొకనికి గలవ్యవహారమునకు సంబంధించిన, యీతత్త్వమే, యక్షరమార్పు సైతము లేక చెప్పఁబడినది. అరిస్టాటిల్ క్రీస్తుపూర్వము సుమారు మూఁడువందల సంవత్సరకాలమునకుండినవాఁడు; కాని యరిస్టాటిల్ కను పూర్వము సుమారు రెండువందలసంవత్సరకాలమునకుండిన చీనాతత్త్వజ్ఞానియగు ఖూ-ఫ్యూ-త్సే (ఆంగ్లేయభాషలో నీతనిపేరిరూపము ఖాన్ఫ్యూషియస్) అనువానిచేత నాత్మౌపమ్యదృష్టియొక్క పైన చెప్పఁబడిననియమములు చైనాభాషయొక్క సరిణేనింబట్టి యొక గ్రంథములోనే చెప్పఁబడినవి. కాని మనదేశమునం దీతత్త్వము ఖాన్ఫ్యూషియస్ కంటె బహుపూర్వమున నుపనిషత్తులలోను (ఈశ. ౬; కే. ౧౩.), భారతమునందును, గీతయందును, "ఆప్నసత పరా వేత్తే మానితౌత్తే" అని (దాస. ౧౨. ౧౦. ౨౨) మహారాష్ట్రమందలి సత్పురుషుల గ్రంథములలోను చెప్పఁబడినది. తన దృష్టాంతముఁబట్టి యితరులనెఱుఁగవలయునని చెప్పుటయు ప్రచారములో నున్నది. ఇంతియకాక దాని శాస్త్రీయోపపత్తియు మనప్రాచీనులగు శాస్త్రకారులచేఁ జెప్పఁబడినది. వైదికేతరధర్మములయందుఁ గాని వితర్కములయొక్క యీసర్వమాన్యసూత్రము వ్రాయఁబడినను దానికి నుపపత్తి చెప్పఁబడలేదు. మఱియు బ్రహ్మాత్మైక్యరూపమగు తత్త్వజ్ఞానముచేఁ గాక, మఱిదేనిచేతను నీసూత్రమునకుఁ దగిననుపపత్తి దొరకదని గుర్తించుకొనినయెడల గీతయందున్న యాధ్యాత్మికమయిన నీతిశాస్త్రముయొక్క గాని, కర్మయోగముయొక్క గాని మహత్త్వము వ్యక్తమగును.

సమాజమునందు మనుష్యులొకనితో నొకఁ డెట్లు వ్యవహరింపవలయు ననువిషయములో "ఆత్మౌపమ్య" బుద్ధియొక్క సులభమగు నీనియమ మింత వ్యాపకమును, సుబోధకమును, అన్నివైపుల వ్యాపకమును జెందినదియు గా నున్నదా!

లేదా! యని విచారించి సర్వభూతములయందు నుండు నాత్మైక్యము గుర్తించి "(ఆత్మవత్) సమబుద్ధిచే నితరులతో వ్యవహరించుచుండుము" అని యొకపరి నిర్బంధించినపిదప, లోకులపై దయయుంచుము; వారికి యథాశక్తిగ సాయముఁ జేయుము; వారికి కల్యాణ మొనర్పుము; వారికి నభ్యుదయమార్గమును జూపుము; వారిని ప్రేమించుము; వారికి అసహ్యము గలుగున ట్లొనర్పకుము; వారిని దుఃఖపెట్టకుము; వారితో న్యాయముగను సమముగను వర్తించుము; ఏవారిని నిర్బంధింపకుము; ఎవ్వరి ద్రవ్యము నపహరింపకుము; ఎవ్వరిని హింసింపకుము; వారితో నసత్యముగ మాటలాడకుము; అనేకుల కధిక కల్యాణము చేయునట్లుగను బుద్ధిని నిత్యమును మనస్సునందుంచుకొనుము; ఎల్లవారు నొకపితాపుత్త్రులమే యని వారివిషయమున బంధుప్రేమతో వ్యవహరించుము. అను మొదలగు నుపదేశములను వేర్వేఱుగఁ జేయ నక్కఱలేదు. ఎవరికైనను దమసుఖదుఃఖములు, లేక, కల్యాణము జేసియుండున్నదియు సహజముగనే తెలియును. మఱియు, సంసారమున సంచరించుచు "ఆత్మా వై పుత్త్రనామాసి" యని కాని "అర్ధం భార్యా శరీరస్య" యని కాని యున్న గాని తన్ననుసరించియే తన స్త్రీపుత్త్రులను ప్రేమింపవలయునను న్యాయముయొక్క యనుభవము కుటుంబవ్యవస్థచే నతనికి ప్రాప్తమగుచున్నది; కాని కుటుంబమునుండి యీ "ఆత్మౌపమ్యబుద్ధి" యను పాఠము నభ్యసించుటకు మొదటిసాధన మగును. దీనియందె సర్వదా లగ్నుఁడై యుండక కుటుంబము తర్వాత మిత్రులు, ఆప్తులు, గోత్రజులు, గ్రామస్థులు, జాతిబంధువులు, ధర్మబంధువులు. మఱియుఁ గడకు కేవల మనుష్యులు, అన్నిభూతములు, అని యీతీరున క్రమముగాఁ నీ ఆత్మౌపమ్యబుద్ధిని విస్తారము వ్యాపకముఁ జేసి తనయందే యాత్మ గలదో, యదే సర్వభూతములయందున్నదని యని తెలిసికొనుటయుఁ గడ కాతఁడు వర్తించుటయు ననునది, జ్ఞానమునకును ఆశ్రమవ్యవస్థకును పరమావధి యైన (లేక, మనుష్యమాత్రులకు సాధ్యమైన) సీమ యగునని యాత్మౌపమ్యబుద్ధిరూపమైన సూత్రమునకుఁ గడదియు వ్యాపకమగు నర్థము. మఱియు నీపరమావధియొక్క స్థితిని పొందుయోగ్యత, యేయే దానా కర్మలచేత వృద్ధిఁజెందుచున్నదో యాకర్మలన్నియు, చిత్తశుద్ధికారకములని, శాస్త్రములచే గృహస్థాశ్రమమునఁ గర్తవ్యములని మొత్తముపైన సిద్ధ మగును. కారణ మేమి యన: చిత్తశుద్ధి యనఁ దానికి నిజమగు నర్థము స్వార్థబుద్ధిని వదలి బ్రహ్మాత్మైక్యమును తెలిసికొనుటయే. కావుననే గృహస్థాశ్రమమునందలి కర్మలను స్మృతికారుల విధించినారని పూర్వమునను వచింపఁబడినది. యాజ్ఞవల్క్యులు మైత్రేయికిఁ జేసి "ఆత్మా వా అరే ద్రష్టవ్యః" మొదలగు నుపదేశములయందీ రహస్యమే యున్నది

"ఆత్మా వై పుత్రనామాసి" అని యాత్మయొక్క వ్యాప్తికి సంకోచమును గలుగఁ జేయక, "లోకో వై అయ మాత్మా" అని దానిస్వభావముగ నుండువ్యాప్తిని తెలిసికొని, "ఉదారచరితానాం తు వసుధైవ కుటుంబకమ్"—"గొప్పవారికి పృథ్వియే కుటుంబము"—అనుసిజ్ఞానముచేత ప్రతిమనుజుఁడు తనవ్యవహారములను జేయుచుండవలయునని యధ్యాత్మజ్ఞాన మనుపునాదిపైఁ గట్టఁబడిన కర్మయోగశాస్త్ర మను మందిరిము ఎల్లవారికిఁ జెప్పుచున్నది. మఱియు నీవిషయమున మనకర్మయోగశాస్త్ర మితరదేశములయందలి ప్రాచీనము నర్వాచీనము నగు నేకర్మయోగశాస్త్రమునకు నోడిపోక యుండుటయే కాక, యిది యున్నంటిని లోఁబఱచుకొనుటచే పరమేశ్వరునివలె పదియంగుళము లన్నింటికంటె మిగిలియుండునని నాయొక్క నిశ్చయము.

కాని, యాత్మౌపమ్యభావముచే "వసుధైవ కుటుంబకం" అను వేదాంతసంబంధమైనదియు, వ్యాపకమైనదియు నగుదృష్టి గలిగినపిదప దేశాభిమానము, కులాభిమానము, ధర్మాభిమానము మొదలగు నెసద్గుణములచే కొన్నికులములు, లేక, రాష్ట్రము లిప్పు డభ్యుదయమును బొందుచున్న వనికొన్పించుచున్నవో యాసద్గుణము లన్నియు నశించునటులయే గాక యెవఁరైనను తన్ను జంపుటకు వచ్చినను, "నిర్వైర స్సర్వభూతేషు" (గీ. ౧౧. ౫౫) అను గీతావాక్యమున కనుసారముగ వానిని చంపఁబడిదేఁ గొలుకపోవుటయే యొక్క ధర్మమగును గాన (పుస్తకము ౩౭౭. చూఁడు) దుష్టులకు ప్రతీకారము నశింపదు. దానివలనను వారియొక్క దుష్టకృత్యములను సాధువులు సహాయించవలసినవా రగుదురు. మఱియు దుష్టుల యొక్క ప్రాబల్యము వ్యాపించుటచే ముత్తముపై సమాజముకుఁగాని, రాష్ట్రమునకుఁగాని వారివలన నాశము గలుగు నని దీనిపై ననేకులు యుక్తిఁ జెప్పుదురు. "న పాపే ప్రతిపాపః స్యాత్ సాధురేవ సదా భవేత్"—"దుష్టునితో దుష్టుఁడు కాఁగూడదు, సాధుత్వము తోడనే సంచరింపవలయును"—(మ. భా. వన. ౨౦౬. ౪౪). కారణ మేమి యనఁగా: దౌష్ట్యముచేతను, వైరముచేతను వైర మెప్పుడును నశింపదు "న చాపి వైరం వైరేణ కేశవ వ్యుపశామ్యతి;" పైగా జాతిని దుష్టుఁడైనవాఁడు మనచే పరాజితుఁడైన పిదప వాఁడు మనస్సునం దధిక క్లేశమునే పొందును. ఇంతియగాక తిరిగి కసి దీర్చుకొనుటకు సమయము వేచి యుండును. "జయో వైరం ప్రసృజతి;" కావున దుష్టులను శాంతిచేతనే నివారించుట యుక్త మగును; అని మహాభారతమున స్పష్టముగఁ జెప్పఁబడినది. (మ. భా. ఉద్యోగ. ౭౧. ౫౯; మఱియు ౬౩). మఱియు, భారత

ముసందున్న యీశ్లోకమే బౌద్ధధర్మగ్రంథములలో వ్రాయఁబడి యున్నది. (ధమ్మపద. ౫; మఱియు ౨౦౧. మహావగ్గ ౧౦. ౨. ౩. చూఁడు) "అరిలెగా నీవు నీవైరులకు ప్రతిక్రియఁ జేయుము" (మాత్థ్యూ. ౫. ౪. ౪). మఱియు "ఒక చెంపపై నెవఁడైన నొకదెబ్బఁగొట్టినయెడల వానికి నీరెండవచెంపను గొట్టుటకై చూపుము" (మాత్థ్యూ. ౫. ౩౯. ల్యూక్ ౬. ౨౯) అని క్రీస్తువుచెప్పెను. మీయింత్రిత్వమను వాదము చేయఁబడినది. క్రీస్తుకంటె పూర్వమున్న చైనాదేశపు తత్త్వజ్ఞుఁడు లా-ఓ-త్సే అనువాఁడును నిట్లే చెప్పెను. మా మహారాష్ట్రసాధుమండలములో నేకనాథమహారాజులుంగారు కూడ నీరీతి నాచరించినట్లు కథయును గలదు. క్షమకు, లేక, శాంతికిని పరాకాష్ఠను ముట్టుకొను సూచించు నీయుదాహరణము మిక్కిలి గొప్ప దానిలోఁ జేరినది కాదనుట కేమియు కారణము కానరాదు. సత్యానుసారము గనే క్షమ యనుధర్మము పైవిధము గుదుత(అనఁగా: సమాజముయొక్క పూర్వావస్థయందు) నపవాదము లేనిదియై రూపములో మాత్రము ఉండునను సంశయము లేదు. నేయేల? ప్రస్తుతపు పూర్వావస్థయందున్న సమాజమున నసేక సమయము లలో శాంతికి సిద్ధి ముఖ్యము కోపము చెడ కానేదని కొప్పించుచున్నది. మనుష్యుఁడను మనోన్యాయమునకు సహాయ మొనర్చుటకై యీరీతిని నప్పుడు మాత మని ప్రయత్నింపఁగా నాచ్చినవారిలో ఆతామహులు, గురువులు మొదలగు పూజ్యులు గాన్పించిరి. ... దుర్యోధనుని దౌష్ట్యమునకు ప్రతిక్రియఁ జేయునిమిత్తమై పన్నగించిన పన్నెండింటిని నమ్మలేదు, ధనలోభము నొందుటయు ననునవియే కాక గురువులను నాకిని శస్త్రములతో చంపుట యనగు నిష్కారి కర్మపతము ... లసినట్టుగని తోఁచెను. (గీ. ౨. ౫). మఱియు, "న పాపే ప్రతిపాపః స్యాత్" అను న్యాయము ప్రకారము దుర్యోధనుఁడు దుష్టుఁడే కాన నతనివలె మనము కూడ దుష్టులము కారాదు. "...ఁడు మనలను చంపినను (గీ. ౧. ౪౬) మనము నిర్వైరమగు శాంతి క్షమముతో స్వస్థముగ నాసీనులమై యుండుటయే యోగ్యమగును" అని చెప్పుట కారంభించెను. అర్జునునియొక్క యీసంశయమును బోఁగొట్టుటకొఱకే గీతాశాస్త్రము ప్రవర్తించినది. కావున నీవిషయము గీతలలో బాగుగ వివేచింపఁబడిన తెరేఁ ములగుధర్మగ్రంథములలో నెక్కడను స్పష్టముగఁ గాన్పింపదు. ఉదాహరణము:—బౌద్ధ క్రైస్తవధర్మ ములు రెండును నిర్వైరత్వమును వైదికధర్మమువలె స్వీకరించుచున్నవి. కాని లోకసంగ్రహమును, ఆత్మసంరక్షణమును, లక్ష్యము సేయక సర్వకర్మలను వదలి సన్న్యాసమును గైకొనువానియొక్క వర్తనమును, బుద్ధియు, సామ్యమును,

నిర్వైరము నైనను, నాయనాసక్తము, నిర్వైరము నైన బుద్ధితోడనే సర్వవ్యవ
హారములును జేయుచున్న కర్మయోగియొక్క వర్తనము నను నీరెండును సర్వాం
శములయందును నొకటియే యనుటకు వీలులేదనువిషయము బౌద్ధ క్రైస్తవ ధర్మ
గ్రంథములలో స్పష్టముగ నిచ్చటను చెప్పఁబడలేదు. పైగా క్రీస్తుచేఁ జెప్పఁ
బడిన నిర్వైరత్వరూపమగు క్రింద చెప్పఁబడిన యుపదేశమునకును, జగత్తునం
దున్న నీతియొక్క సౌభాగ్యతకును మేలగు నొనర్చుట పాశ్చాత్త్యులగు నీతిశాస్త్ర
జ్ఞుల కొకవిధముగాఁ దోఁచెను. * మఱియు నిత్శేయను పేరు గలయర్వాచీన
జర్మనుపండితుఁడు నిర్వైరత్వ మనుకర్మనిత్త్వము దాసత్వమువంటిదియు, ఘాతు
కము గుటచే నదియే క్రైస్తత్వ మని చెప్పవట్టి క్రైస్తవధర్మములచే నైతికపాఖండ
మున నిర్వీర్యముగాఁ జేయఁబడినదని తనగ్రంథమున స్పష్టముగ వ్రాసెను; కాని
మనదేశమునందలి యీసర్వగ్రంథమును చూచినను, సన్న్యాసము కర్మయోగము
నను నీరెండుమార్గములమధ్యమున నీవిషయములో భేదము చేయవలయు నను
విషయము, గీతలకే కాక మనుస్మృతిని పూర్ణముగ నంగీకృతము, సమ్మతము నయినదని
స్పష్టమగును. కారణ మేమి యన: "క్రుధ్యంతం న ప్రతిక్రుధ్యేత్" — "కోపము
వచ్చినవానిపై నీవు గూడ కోపగించకుము" (మను. ౬. ౪౮) — అను నీనియమము
మనువు గార్హస్థ్య ధర్మములయందును, లేక, రాజధర్మములయందును గాక కేవల
యతిధర్మములయందే చెప్పఁబడినది; కాని వీనిలో నేదన నేమార్గములో
నున్న దనువిషయమును గాని, దానినే కప నుపయోగించుకొనవలయు నను విష
యమును గాని చూపింపక, సన్న్యాసము కర్మయోగము ననురెండుమార్గముల
యందును పరస్పరవిరుద్ధము లగుసిద్ధాంతములను సమానపఱచు యొక్కచోట
చెప్పుట యనుపద్ధతిని ప్రస్తుతపు టీకాకారు లారంభించినందువలన నీకే పర్యాయ
ములు కర్మయోగమునందున్న నిజమగుసిద్ధాంతవిషయమై యెట్టుల వ్యామోహమును
బొందుచున్నదియు, నేను వెనుక నైదవప్రకరణమున చూపియున్నాను. గీతలపై నున్న
టీకల యీ సాంప్రదాయికమగుమార్గమును వదలుచు నేని నిర్వైరశబ్దమునకు భాగవతధర్మ
యందు గల కర్మయోగి యేయర్థమును జేయునదియు సహజముగఁ దెలియును. కారణ
మేమి యన: కర్మయోగి యగు గృహస్థుఁడు టీకసమయములలో దుష్టులతో నెట్లు
వ్యవహరింపవలసినదియు, "తస్మాన్నిత్యం క్షమా తాత పండితైరపవాదితా"

* See Paulsen's *System of Ethics*, Book III. Chap. X. (Eng. Trans.) and Nietzsche's *Anti-Christ*.

—"నాయనా! ఇందుకొఱకే పండితులచే క్షమ కెప్పుడును నపవాదము చెప్పఁబడినది"—(మ. భా. వన. ౨౮. ౮) అని పరమభక్తుఁడగు ప్రహ్లాదునిచేఁ జెప్పఁబడినది. మనకు నేవి దుఃఖదాయకము లయినవో యట్టికర్మలను చేసి యితరులను దుఃఖపెట్టకూడ దనునది యాత్మౌపమ్యదృష్టియొక్క సామాన్యధర్మ మనుమాట సత్యమే; కాని యీధర్మమునకు ప్రతిబంధకులగు నితరులు మనల దుఃఖపెట్టఁగూడ దనుధర్మమును పాలించువారు లేని సమాజమునం దొక్కఁడే యీధర్మమును పాలించియు నుపయోగము లేదని మహాభారతమునందు నిర్ణయింపఁబడినది. ఈసమతాశబ్దమే రెండువ్యక్తులలో సంబంధించినది. అనఁగా: సాపేక్షము. కావునఁ జంపవచ్చువాని జంపిన హింసాదోషము లేదిపోవుటలే దుష్టులను యోగ్యముగ శిక్షించుటచే సాధుపురుషునియొక్క యాత్మౌపమ్యబుద్ధికిఁ గాని, నిర్వైరత్వమునకుఁ గాని, యేమియుఁ గొఱత రానేరదు. పైఁగా దుష్టులయొక్క యన్యాయమునకు ప్రతీకారము చేయక యితరులను సంరక్షించుట యను శ్రేయము పైతము నతనికి సిద్ధించును. పరమేశ్వరుని బుద్ధికంటె సాధుపురుషునియొక్క బుద్ధి, విశేషసమత్వము నొందలే దని యెల్లవారు తలంచినదయొకదా? అట్టి పరమేశ్వరుఁడు పైతము సాధుసంరక్షణార్థమును, దుష్టనిగ్రహార్థమును, అనేకసమయములం దవతారములు దాల్చి లోకసంరక్షణను జేయుచున్నాఁడే, (గీ. ౪. ౮; మరియు ౯); ఇఁక నితరులవిషయ మేమి చెప్పవలయును? "సుహృదా సంయుంజకః" అనుదృష్టి కలుగుటచేఁ గాని, ఫలాశను వదలుటచేఁ గాని భేదము లేకయే యుండవలయు నని చెప్పుట భ్రాంతిమూలకమై యున్నది. ఫలాశయందు మనుష్యబుద్ధి ప్రధానముగ నుండు నదియు, దానిని వదలినచే కాని పాపపుణ్యము లంటకుండ విడువఁబడుట లేదనియు గీతలయొక్క సిద్ధాంతము. కాని యొకని కేది యోగ్యము కాదో దానిని నిర్ణయించుట స్వార్థమునకు హాని మఱియొకటి లేకపోయినను దుష్టులకు సహాయము చేసి యుక్తులగు సాధువులకును నష్టమూలమున సమాజమునకును నష్ట మొనర్చిన పాపము తగులక తప్పదు. సకలసమానమైన యైశ్వర్యము గల కోటీశ్వరుఁడు బజారునకు కూరగొనుటకై పోయి కొత్తిమీర కూరకును కట్ల లక్షరూపాయల నిమ్మనో యుండలే పూర్ణమైన సామ్యావస్థ నొందిన పురుషుఁడెవని కేది యోగ్యమగునో దానియొక్క తారతమ్యమును మఱచుఁడు. అతనియొక్క బుద్ధి సమమైనది యగుట సత్యమే; కాని 'సమతా'శబ్దముయొక్క యర్థము గోవునకు వేయుగడ్డి మనుష్యులకును, మనుష్యుల కిడునన్నము గోవులకును వేయుట యని తలంపఁ గూడదు. గీతలయందును నీ న్యాయముచేతనే కేవలము

దాతవ్య మని యే సాత్త్వికదానమును చేయవలయు నని యున్నదో యదియును, ‘దేశే కాలే చ పాత్రే చ’ అనఁగా: ‘దేశమును కాలమును పాత్రమును చూచియే దానము నీయవలయు (గీ. ౧౭. ౨౦)’—నని భగవంతునిచేఁ జెప్పఁబడినది. సాధువుయొక్క సామ్యబుద్ధిని వర్ణించు జ్ఞానేశ్వరమహారాజుగా రట్టి సాధువునకు పృథ్వియొక్క యుపమానము నిచ్చినారు. ఈపృథ్వికే ‘సర్వంసహ’ యని మఱియొకపేరు. కాని యీ ‘సర్వంసహ’ యన్నవారు సైతము తన్నొవ్వనఁ గాలితో తన్నిరేని ఆపన్నినవారి యరికాలికంటె బలము గలదెబ్బను ఇగిలించి తనయొక్క సమతాబుద్ధిని వ్యక్తము చేయుచున్నది’ మనస్సున వైరము లేక పోయినను (అనఁగా: నిర్వైరుఁడైనను) ప్రతీకార మెట్లు చేయునో దీని వలన బాగుగ వ్యక్తమగును; మఱియు నీకారణముచేతనే స్వయముగ భగవంతుఁడు “యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్”—“ఎవరు నన్నెట్లు సేవించుచున్నారో యట్లే వారికి ఫలము నే నిచ్చుచున్నాను”—(గీ. ౪. ౧౧) అని యట్లే యాచరించియు, “వైషమ్య—నైర్ఘృణ్య”దోషముల నొందఁడని కర్మవిపాకశాస్త్రమునఁ జెప్పఁబడినది. అట్లే వ్యవహారమునందును వ్యావహారికనియమములయందును సైతము హత్యఁ జేసినవానికి మరణశిక్ష విధించు న్యాయాధీశ్వరుఁ డతనికి విరోధి యని యెవ్వరును ననరు; బుద్ధి నిష్కామమయి సామ్యావస్థనుఁ జేరినేని యామనుష్యుఁడు తనయిచ్ఛచే నెవరికి నపకార మొనర్పఁడు; అయినను నితరుల కేదైన నపకారము గలిగినయెడల నది యితని కర్మకు ఫలమనియు నిష్కామబుద్ధి గలిగిన ‘స్థితప్రజ్ఞుఁ’డిట్టి సమయములయందు చేయు పని పాపులను మాత్రమే, సుజనులవలెనే యెంత ఘోరమైనను దానియొక్క శుభాశుభఫలముల బంధన మతనికిఁ దగులదనియు నధ్యాత్మశాస్త్రముయొక్క సిద్ధాంతము. (గీ.౪.౧౪; ౯. ౨౮; మఱియు ౧౮. ౧౭. చూఁడుము). దండశాస్త్రనియమములయందును సతి మాత్మసంరక్షణమునఁ జెప్పఁబడినియమము లీతత్త్వమును బట్టియే రచియింపఁబడినవి. లోకులు “రాజప్రకమ్ము” అని విన్నవింపఁగా “అనాచారముతో సంచరించుచు లోకులను శిక్షించుటకై రాజ్యమును స్వీకరించి నేను పాపమునకు లోఁబడుట కిష్టపడనని మనువు మొదట చెప్పె”నని యొకకథ యున్నది. కాని “తమబ్రువన్ ప్రజాః మా భైః కర్తౄనేనో గమిష్యతి”(మ. భా. శాం. ౬౭. ౨౩)—“లోకులందరిని భయపడకుము; పాప మెవరిదో వారికే తగులును; నీవు రక్షించిన పుణ్యముమాత్రము సిద్ధించు” నని చెప్పి “ప్రజారక్షణార్థమై నీకగువ్యయమునకై మేము నీకు పన్ను నిచ్చెదము.” అని ప్రతిజ్ఞఁ జేసిన పిదప మనువు రాజుగా నుండుట

క్షపడెను. సారాంశ మేమి యనఁగా: నాఘాతమంతయే ప్రత్యాఘాతమును నచేతనసృష్టియం దున్న కర్మలసంబంధ మైనదియు నెప్పుడును మార్పును జెంద నిదియు నగునియమమునకే, సచేతనసృష్టియందు నెట్టివాని కట్టివాఁడే కావలయు ననునది రూపాంతరము. సామ్యావస్థ నొందని బుద్ధి గల సామాన్యజను లీకర్మవిపాకముయొక్క నియమములలోఁ దమమమత్వబుద్ధిని ప్రవేశపెట్టి క్రోధముతోనైనను ద్వేషముతోనైనను అఘాతముకంటె నధికముగ ప్రత్యాఘాతముఁ జేసి దానివిషయమై కసిఁదీర్చుకొనుచున్నారు. మఱియు తమకంటె నెవ్వఁడైన దుర్బలుఁ డున్న యెడల వానియందు లేనితప్పు నొకదానిని గల్పించి దానికి ప్రతీకారముఁ జేయు మిషతో నతనిసొత్తు నపహరించి తమకు లాభమును గలుగఁజేసికొనుటకై యెల్లప్పుడు ప్రవర్తించుచుందురు; కాని, కసి దీర్చుకొనుటను, వైరమును, అభిమానమును, క్రోధముచేతఁగాని, లోభముచేతఁగాని, ద్వేషముచేతఁగాని, దుర్బలుల పీడించుటను, గర్వముచేత తనపౌరుషత్వమును, విలాసమును, సత్తును, శక్తిని వెలియఁజేయునట్టి యీబుద్ధి సామాన్యజనులవలె మనస్సులో లేనివారికి, తమమీఁద వచ్చిపడిన బంతిని వెనుకకుఁ ద్రిప్పివేయుటమాత్రముచే (అనఁగా: తమకుఁ గలిగినయపకారమునకుఁ బ్రత్యపకారముఁ జేయుటచే) తమయొక్క శాంతమును, నిర్వైరమును, సమము నయినట్టి బుద్ధిని చెడఁగొట్టుకొనక యుండుటయే కాక జగత్తునందు దుష్టుల ప్రాబల్యముచే దీనులకు నన్యాయము కాఁగూడదని యిట్టి ప్రత్యాఘాతరూపమైన కర్మను చేయుట లోకసంగ్రహదృష్టిచే వారికి ధర్మమనియును (అనఁగా: కర్తవ్యమనియును) (గీ.౩. ౨౫.) నిట్టి సమయములయందు సమబుద్ధిచేఁ జేయఁబడిన ఘోరయుద్ధముసైతము ధర్మ్యము, శ్రేయస్కరము నగుననియును గీతలయం దున్న సంపూర్ణోపదేశమునకు సారము. ఎల్లవారిలోడను నిర్వైరముగనే వ్యవహరింపవలయును. 'దుష్టులతో దుష్టులుగా నుండరాదు, కోపపడువానిపై కోపపడరాదు.' అను నీధర్మతత్త్వములు స్థితప్రజ్ఞుఁడైనకర్మయోగికి మాన్యములు కాకపోవు కాని, నిర్వైరుఁడనఁగా: నిష్క్రియుఁడు, లేక, ప్రతీకారశూన్యుఁడు నని కేవలసన్న్యాసమార్గమునందున్న యర్థమును సన్న్యాసి యొన్నక "వైర మనఁగా: మనస్సునందున్న దుష్టబుద్ధి, దానిని విడవవలయు ననునదిమాత్రమే నిర్వైరపదార్థము" అనియెఱింగి లోపల దుష్టబుద్ధి లేక, "కర్మ యెవనిని విడదు, కావున కేవలము లోకసంగ్రహార్థమును, లేక, ప్రతీకారార్థము నావశ్యకమునైనది. శక్యమగునంతకర్మను నుత్సాహముతోడను వైరాగ్యముతోడను నిస్సంగబుద్ధితోడను చేయవలయును" అనికర్మయోగులు చెప్పుచున్నారు (గీ. ౩. ౧౯). కావున కేవలము నిర్వైరపదమును యోజింపక—

"మత్కర్మకృత్ మత్పరమో మద్భక్తః సంగవర్జితః,
నిర్వైరః సర్వభూతేషు యస్స మామేతి పాండవ." (గీ. ౧౧. ౫౫)

అను శ్లోకము 'మత్కర్మకృత్' అనఁగా: నాయొక్క (అనఁగా: పరమేశ్వరుని) ప్రీతికొఱకు కర్మలను జేయువాఁడు, "అనఁగా: పరమేశ్వరార్పణబుద్ధితో సర్వకర్మములను జేయువాఁడు" అని చెప్పి పిదప మహత్త్వ బోధకమయిన మఱియొక విశేషణమును వేసి భగవంతునిచే నిర్వైరత్వమునకును నిష్కామకర్మకును గీతల యందు ధర్మదృష్టిచే సంబంధ మేర్పఱుపఁబడెను. మఱియు నీశ్లోకము సర్వగీతాశాస్త్రముయొక్క సారమని శాంకరభాష్యమునందును నితరములగు టీకయందును జెప్పఁబడినది. బుద్ధిని నిర్వైరముగఁ జేసికొనుటకుఁగాని, చేసికొనిన పిదపఁగాని కర్మలను వదలవలయునని గీతలలో నెచ్చటను లేదు. ప్రతీకారార్థమై యేకర్మలు చేయవలసినవై యున్నవో యవి యీరీతిగ నిర్వైరత్వముతోడను పరమేశ్వరార్పణబుద్ధితోడను చేసినచో నేని కర్తకు వానియొక్క పాపము, లేక, దోష మేమియు తగులదు. ఇంతియే కాక, ప్రతీకారముయొక్క కార్యము సమాప్తమగునేని ప్రతీకారము చేయఁబడినవానికే 'ఆత్మౌపమ్యదృష్టిచే' కల్యాణమును చింతించు బుద్ధియు మనస్సునుండి తొలఁగిపోనేరదు. ఉదాహరణము.—రావణునియొక్క దుష్కృత్యముల వినయము నిర్వైరుఁడు, నిష్పాప దైవ శ్రీరామచంద్రుఁడు యుద్ధమున వధించిన పిదప నాతనికి నుత్తరక్రియలఁ జేయుటకు విభీషణుఁడు సంకోచించుచున్నప్పుడు

"మరణాంతాని వైరాణి నివృత్తం నః ప్రయోజనమ్,
క్రియతా మస్య సంస్కారో మమాప్యేష యథా తవ."
(వాల్మీకి రా. ౬. ౧౦౯. ౨౫).

"వైరము (రావణాసురునిమనస్సునందున్నది) మరణముతో సమాప్తమైనది. మాయొక్క కార్యము (దుష్టులవినాశము నొందించుట) సమాప్తమైనది. ఇప్పుడితఁడు నీ కెట్టివాఁడో (అన్నయో) నాకును నటులే యయి యున్నాఁడు. కావున నితనికి నగ్నిసంస్కారమును జేయుము"—అని శ్రీరామచంద్రుఁడు విభీషణునకుం జెప్పెను. రామాయణమునందున్న యీతత్త్వము భాగవతమందును నొకచోట నున్నది (భాగ. ౭. ౧౯. ౧౩). భగవంతుఁడు దాను సంహరించినదుష్టులకే పిదప దయాళువై సద్గతి నిచ్చెనని యితరపురాణములలోనున్న కథలకును నిదియే కారణము. ఈవిచారమునంతను మనస్సున నిడికొని, "ఉద్ధటానీ పాహిజే ఉద్ధట" అని సమర్థులవారు చెప్పిరి. మహాభారతమునందు—

"యో యథా వర్తతే యస్మిన్ తస్మిన్నేవం ప్రవర్తయన్,
నాధర్మం సమవాప్నోతి న చాశ్రేయశ్చ విందతి." (మ. భా. ఉ. ౧౭౯. ౩౦)

"ఎవఁడెట్లు వర్తించుచున్నాఁడో యట్లు వానితో మనము వర్తించుటచే నధర్మము (అనీతి)సంఘటిల్లదు. అకల్యాణము గలిగిను కాదు." అని భీష్ములు పరశురామునకుఁ జెప్పిరి. మఱియు శాంతిపర్వమునందున్న సత్యానృతాధ్యాయమున—

"యస్మిన్ యథా వర్తతే యో మనుష్యః తస్మిన్ తథా వర్తితవ్యం స ధర్మః,
మాయాచారో మాయయా బాధితవ్యః సాధ్వాచారః సాధునా ప్రత్యుపేయః."

"తనతో నెవఁ డెట్లు వర్తించుచున్నాఁడో యట్లే యాతనితో వర్తించుట ధర్మము. మాయగలపురుషునితో మాయావిగను సాధువుతో సాధువుగను వ్యవహరింపవలయును" (మ. భా. శాం. ౧౦౯. ౨౯; మఱియు ఉద్యో. ౩౬. ౭)—అని యీయుపదేశము నిచట యుధిష్ఠిరునికి చేయఁబడినది. ఇట్లే ఋగ్వేదమునను ఇంద్రుని యొక్క మాయావిత్వము విషయమున యుద్ధముననే "త్వం మాయాభి రనవద్య మాయినం......వృత్రం అర్దయః"—"నిష్పాపుఁడవైన యింద్రుఁడా! మాయావి యైనవృత్రాసురుని నీవు మాయచేతనే చంపితివి" (ఋ. ౧౦. ౧౪౭. ౨; ౧. ౮౦. ౭) అని ప్రశంసించియున్నది. భారవికవిచే తన కిరాతార్జునీయకావ్యమునందు—

"వ్రజంతి తే మూఢధియః పరాభవం
భవంతి మాయావిషు యే న మాయినః". (కిరా. ౧. ౩౦)

"మాయావులతో నెవరు మాయావులు కారో వారు నాశనము నొందుదురు"—అని ఋగ్వేదమునందలి తత్త్వమే యనువదింపఁబడినది. కాని యీ ఫలమునందు మఱియొకటి ప్రియము తెలిసికొనవలయును. [illegible] నను ప్రతీకారము చేయుట సాధువునకు శక్యముగాని యెడల సామ్యముగ చేయవలయును. కారణమేమి యనఁగా: ఇతరుఁడు దుష్టుఁడైనంత మాత్రమున మనము వానితో సమానముగ దుష్టులము కావలసినదిగాదు. ఒకఁడు తోలుముక్కు గలవాఁడాయె నని యితరులును తమముక్కును కోసికొనఁగూడదు గదా? అట్లు చేయుట ధర్మము కాదు. "న పాపే ప్రతిపాపః స్యాత్" అను సూత్రమునకు సత్యమైన యర్థ మిదియే. మఱియు నీ కారణముచేతనే విదురనీతియందు "న తత్పరస్య సందధ్యాత్ ప్రతికూలం యదాత్మనః"—"తమకేది ప్రతికూలమని తోఁచునో దాని నితరుల విషయమున ప్రయోగింపఁగూడదు"—అను నీతితత్త్వమును ధృతరాష్ట్రునకు విదురుఁడు చెప్పిన వెంటనే

‘‘అక్రోధేన జయేత్ క్రోధం అసాధుం సాధునా జయేత్,
జయేత్ కదర్యం దానేన జయేత్ సత్యేన చానృతమ్.’’

‘‘(ఇతరులయొక్క) క్రోధమును శాంతిచేతను, దుష్టులను సాధుత్వముచేతను, లోభిని దానముచేతను, అనృతమును సత్యముచేతను జయింపవలయును’’ అని చెప్పెను.(మ. భా. ఉ. ౩౮. ౭౩. ౪౮). ధమ్మపదయను పేరితో పాలీ భాషలో నున్న బౌద్ధనీతిగ్రంథమునందు శ్లోకము—

‘‘అక్కోధేన జినే కోధం అసాధుం సాధునా జినే
జినే కదరియం దానేన సచ్చేనాలీకవాదినం.’’

అని యున్నది యున్నట్లుగనే యనువదింపబడెను. (ధమ్మపద. ౨౨౩, మాండ్). శాంతిపర్వమునందు యుధిష్ఠిరున కుపదేశించుచు భీష్ముడును—

‘‘కర్మ[illegible]తి దసాధూనాం అసాధూన్ సాధునా జయేత్
ధర్మేణ నిధనం శ్రేయో న జయః పాపకర్మణా.’’ (శాం. ౯౫. ౧౬).

‘‘దుష్టుల యొక్క దుష్కృత్యములను సాధువులచే నివారింపవలయును, కాని సాధువునః పాపకర్మచేత పొందు జయముకంటె ధర్మముచేత (అనగా: నీతిచేత) మరణము వచ్చినను శ్రేయస్కరమగును’’ అని యీనీతితత్త్వము యొక్క మహత్త్వమును కొనియాడెను; కాని యిట్టిసాధుత్వముచే దుష్టుల యొక్క దుష్కృత్యములు నివారింపబడ కొకపోయినను, లేక, సామోపచారము [illegible] పోయినను ‘‘కంటకేనైవ కంటకం’’ అను న్యాయమును, చేతిలో లాగిన పైకిరానిముల్లును లోహవికారమయిన ముల్లుచేతనే (అనగా సూదిచేతనే) వెలుపలికి లాగుట యావశ్యకమగును. (దాస. ౧౯. ౯. ౧౨-౩౧) కొంత మేరకు యనగా: సత్యవంతులైనను లోకసంగ్రహార్థమై దుష్టులను నిగ్రహించుట సాధించుటకై సాధుపురుషులను సమదృష్టితో ప్రత్యేకమైన కర్తవ్యము. ‘‘సాధుత్వముచేత దుష్టుని జయింపవలయు’’ నను వాక్యమునందు దుష్టులను జయించుట, లేక, నివారించుట యనునది సాధువులకు ముఖ్యకర్తవ్యముగ నున్నదను విషయమును బాగుగ పట్టుకొనియే తత్సిద్ధ్యర్థమై మొదట నేయుపాయమును యోజింపవలయునో నిర్ణయింపబడినది. సాధుత్వముచే నివారించుటకు శక్యము కాకపోయెనేని ఎట్టివారికట్టివాడై దుష్టులను నివారింపవలెను. అతిని దుష్కృత్యములకు సాధువులు సంతోషపూర్వకముగ తమదేహమును బలి యీయవలయునని మన గ్రంథకారులెక్కడను ప్రతిపాదించియుండలేదు. తనయొక్క దుష్టకృత్యముచే లోకుల

గొంతులను గోయుటకుఁ బ్రవర్తించినవానితో నితరులు తమసాధుత్వముతోడనే వ్యవహరింపవలయునని చెప్పుటకు నేవిధమయిన నైతికపుఁజిక్కును లేదని ముఖ్యముగఁ దెలిసికొనవలయును; వేయేల ? సాధువు లిటు లోకకార్యమును జేయవలసివచ్చినప్పుడు దానియొక్క బాధ్యత శుద్ధబుద్ధిగల సాధువుల మీఁద నుండక దుష్టులసంబంధమైన దుష్కృత్యములయొక్క పరిణామమే యగును గాన నా దుష్టులనే యావిషయమై బాధకులనుగఁ బట్టుకొనవలయు నని ధర్మశాస్త్రము నందే స్పష్టముగఁ జెప్పఁబడినది. (మను. ౮. ౧౯; మఱియు ౩౫౧); మఱియు బుద్ధుఁడు తాను దేవదత్తుని శాసించుటకు నుపపత్తిని బౌద్ధగ్రంథకారులును నీ తత్త్వముమీఁదనే సమన్వయించిరి. (మిళింద. ప్ర. ౪. ౧. ౩౦-౩౪. చూఁడు). జడసృష్టియొక్క వ్యవహారమునందు ఆఘాతప్రత్యాఘాతరూపములయిన యీ కర్మలను నిత్యము లయినవిగను నత్యంతము సమానములుగ నుండును; కాని మనుష్యులవ్యవహారము వారియొక్క యిష్టానుసార మగుటచేతను, పైఁజెప్పిన త్రైలోక్యచింతామణిమాత్రలు దుష్టునకు నెప్పు డుపయోగింపవలయునో నిశ్చయించుటకయి సంబంధించుధర్మజ్ఞానము మిక్కిలి సూక్ష్మమగుటచేతను మనము చేయుదమని తలఁచిన పద్ధతి యోగ్యమయినదా ? లేక, యయోగ్యమయినదా ? ధర్మ్యమా ? లేక, యధర్మ్యమా ? యనువిషయమై గొప్పవారును నానాసంశయములయందు మోహము నొందుట సత్యమే.—"కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః" (గీ. ౪. ౧౬) అని గీతలో నున్నది. కావున నిట్టిసమయములందు విద్వాంసుఁ డెప్పుడును కొంచెమో గొప్పదో స్వార్థబుద్ధితో కార్యములను జేయుచున్నవారి పాండిత్యమును గాని, కేవలశాస్త్రవిశారదులను గాని యన్నివిషయముల విశ్వసింపక, ప్రశాంతమైన సామ్యావస్థను జేరినట్టియు, పరమావధి యయినట్టియు, సాధువుయొక్క శుద్ధబుద్ధినే తుదకు శరణుచొచ్చి యాగురువుయొక్క నిశ్చయము ననుసరించియే యాచరింపవలయును. కారణ మేమి యన: కేవలతార్కికపాండిత్య మెంత యధికమో యన్ని యుక్తు లంతకంతకు వెలువడును. కావున శుద్ధబుద్ధి లేని కేవలపాండిత్యముచే నిట్టి వికటప్రశ్నల కెప్పుడును సత్యమును సమాధానకరము నగుసిద్ధాంతము లభింపదు; దానిని శుద్ధమును నిష్కామమును నైనబుద్ధిగలిగినగురువులే యుపదేశింపవలయును. సర్వమాన్యులైనశాస్త్రకారులబుద్ధి యీప్రకారముగ శుద్ధమగును. కావున 'తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ'—"కార్యాకార్యములను నిర్ణయించుట యనుపనిలో నీవు శాస్త్రమును ప్రమాణ మని యంగీకరింపవలయును" (గీ. ౧౬. ౨౪) అని భగవంతుఁ డర్జునున కుపదేశించెను. అయినను కాలమానాను

సారముగ శ్వేతకేతువువంటి సాధుపురుషులకు పిదప నీశాస్త్రమునందు సైతము మార్పులను చేయుట కధికారము నచ్చునని గుర్తించుకొనవలయును.

నిర్వైరుఁడును శాంతుఁడు నైనసాధువుయొక్క యాచరణవిషయములో నిప్పుడు లోకులకుఁ గలభ్రమ, కర్మయోగమార్గము లుప్తప్రాయమై సంసారమంతయు త్యాజ్య మని చెప్పునట్టిసన్న్యాసమార్గము ప్రస్తుతమందు వలుగడల విశేషవృద్ధిని పొందియుండుటచే, సంభవించినది. నిర్వైరి యగు నేని నిష్ప్రతీకారి గాఁగావలయునని గీతలయొక్క యుపదేశమును నుద్దేశము కాదు. ఎవరికి లోకసంగ్రహవిషయమై లక్ష్యము లేదో యతనికి జగత్తున దుష్టులు ప్రబలమైనను, కాకపోయినను, మఱియు నతని ప్రాణము యుండినను, పోయినను, సమానముగనే యుండును. కాని పూర్ణావస్థ నొందినకర్మయోగి, సర్వభూతాత్మైక్యము నెఱిఁగి సర్వభూతములయందును నిర్వైరముగ వ్యవహరించుచున్నను, అనాసక్తబుద్ధిచేత పాత్రాపాత్రతలయొక్క సారాసారమును విచారించి స్వధర్మానుసారముగ ప్రాప్తమయిన కర్మలను చేయుట మానఁడు. మఱియు నట్లు చేయఁబడిన కర్మల వలన కర్తయొక్క సామ్యబుద్ధి కేమియు కొఱఁత రానేరదని కర్మయోగులు చెప్పుదురు. గీతాశాస్త్రమునం దున్నకర్మయోగముయొక్క యీతత్త్వమును స్వీకరించిన పిదప కులాభిమానము, దేశాభిమానము మొదలయిన కర్తవ్యధర్మములకును కర్మయోగశాస్త్రానుసారముగ యోగ్యమైన యుపపత్తి చెప్పుటకు సాధ్యమగును. సర్వమానవజాతికిని, వేయేల ? ప్రాణిమాత్రమున కంతకు దేనిచే హితమగునో యదే ధర్మ మనునది పరమసిద్ధాంత మయినను, పరమావధిరూపమయిన యాస్థితి నొందుటకు, కులాభిమాన, దేశాభిమాన, ధర్మాభిమానము లనునవి పై కెక్కుటకు మెట్లగుటను, కాన దానియొక్క యావశ్యకత యెప్పుడు నావశ్యకత కాక పోనేరదు. నిర్గుణబ్రహ్మప్రాప్తికి, సగుణోపాసన మావశ్యకమైనట్లు 'వసుధైవకుటుంబకం' అనుబుద్ధి కలుగుటకు, కులాభిమాన, జాత్యభిమాన, ధర్మాభిమాన, దేశాభిమానములు మొదలగుమార్గము లావశ్యకములుగ నున్నవి; మఱియు సమాజమున్న ప్రతితరము నినిచ్చినచేతనే పై కెక్కుచుండును గాన దీనినిచ్చినను స్థిరముగ నునుపవలసివచ్చును. అట్లే తనపరిసరజనులుగాని, రాష్ట్రములుగాని తక్కువస్థితిలో నుండఁగా నొకపురుషుఁడు గాని, రాష్ట్రము గాని తా నొక్కఁడు నెప్పుడు నున్నతస్థానము నుండవలయునని యెంచినను నదియు సంభవింపదు. కారణ మేమియన: పరస్పరవ్యవహారమున "ఎట్టివాసి కట్లే" యను న్యాయముచే దైపై మెట్ల నున్నవారు క్రింది క్రింది మెట్లపై నున్నలోకుల

యన్యాయమునకు ప్రతిక్రియచేయుట యాయాసమయములయందావశ్యక మని పైనఁ జెప్పఁబడియే యున్నది. జగత్తునందున్న యందఱిస్థితియు సంస్కారము కానుకాను, ఏనో యొక సమయమున వారెల్లరును, సర్వభూతాత్మైక్యమును బొందుదు రను విషయమున నేమియు సందేహము లేదు. ఏమి లేకపోయినను అట్టి స్థితిని బొందుద మనుకోరిక మనుష్యమాత్రునకుఁ బుట్టుటయు నయుక్తము కాదు. కాని యాత్మోన్నతియొక్క యీపరమావధిస్థితి యెల్లరకు ప్రాప్త మగునంతవఱకు నితరరాష్ట్రములయొక్క స్థితిని గాని, సమాజములస్థితిని గాని, మనంబున నిడికొని సాధువులు తమతమసమాజములకు తత్తత్కాలములయందు శ్రేయస్కరములగు దేశాభిమానాదిధర్మములనే యుపదేశింపవలయు నని న్యాయముగ నె సిద్ధమగును. ఇంతియకాక, యిట్లే మనంబున నునుపఁదగిన మఱియొక విషయమేమన: ఇంటి పైపై యంతస్థులు కట్టి పూర్తిచేసినను, క్రింది యంతస్థులు తీసి వైచుటకు వీలు లేనట్లును, చేతిలో పట్టాకత్తి యున్నంతమాత్రమున, చిన్న యాయుధముయొక్క యావశ్యకత తీఱనట్లును, సూర్యుఁ డున్నను నగ్నియావశ్యకత యుండునట్లును, సర్వభూతహిత మనునంతటి మెట్టుమీఁదికి చేరినను, దేశాభిమానమే కాక, కులాభిమానముయొక్కయు నావశ్యకత యుండకపోదు. కారణమేమి యన: సమాజమును సంస్కరించుట యనుదృష్టితోఁ జూచితిమేని మనము తలపెట్టినకులాభిమాన మనుకార్యము కేవలము దేశాభిమానముచేతనే కానేరదు. మఱియు దేశాభిమానమనుకార్యము కేవలము సర్వభూతాత్మైక్యదృష్టిచే నైతము సిద్ధి కానేరదు. అనఁగా: సమాజముయొక్క పూర్వావస్థయందు నైతము సామ్యబుద్ధి వలెనే దేశాభిమానము,కులాభిమానము మొదలగుధర్మములును నావశ్యకము లగును. కాని కేవలము తనదేశముయొక్క యభిమాన మనునదియే తనకు పరమసాధ్య మని యంగీకరించినపిదప నొకరాష్ట్రము తనలాభమునకై మఱియొకరాష్ట్రమున కెంత నష్టము నైనను జేయుట కెట్లు సిద్ధ మగుచున్నదో యట్లే సర్వభూతహితమే పరమసాధ్యమని యంగీకరించుటయు సాధ్యము కాదు. కులాభిమానము, దేశాభిమానము, తుదకు సర్వమానవజాతియొక్కహితము ననువీనిలో విరోధము వచ్చునేని క్రింది క్రిందిమెట్లయందున్నధర్మమును పైపైమెట్లమీఁద నున్నధర్మముకొఱకు వదలి పెట్టవలయునని చెప్పుటచే, సామ్యబుద్ధిచే పూతమైన నీతిధర్మములయొక్క మహత్త్వమును, విశేషమును జెప్పఁబడును. యుద్ధమునందు కులక్షయమగుచుండఁగా దుర్యోధనునకుఁ గోపము వచ్చునను తలంపున, పాండవులకు రాజ్యభాగము నియక

పోవుటకంటె, దుర్యోధనుఁడు విననియెడల, కుమారుఁడైనను నతని నొక్కరునే వదలుట యోగ్యమని ధృతరాష్ట్రునకు నుపదేశించుచు దానిని సమర్థించుటకు

“త్యజే దేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్,
గ్రామం జనపదస్యార్థే ఆత్మార్థే పృథివీం త్యజేత్.”

“కులము (సంరక్షించుట) కొఱకు నొకనిని, గ్రామముకొఱకు కులమును, సర్వలోకసమూహముకొఱకు గ్రామమును, ఆత్మార్థమై పృథివిని వదలవలయును”— (మ. భా. ఆది. ౧౧౫. ౩౮. సభా. ౬౧. ౧౧) అని విదురుఁడు చెప్పినశ్లోకము నందలి మూఁడుచరణములతాత్పర్యమును నిదియే. నాలవచరణమునందాత్మసంరక్షణముయొక్క మహత్త్వము చెప్పఁబడినది. ఆత్మశబ్దము సామాన్యముగు సర్వనామమగుటచే నాత్మసంరక్షణమనుచో వ్యక్తి మొదలుకొని యుండునట్టి యేకత్వము నొందినసమూహమునకును, జాతులకును, దేశమునకును, రాష్ట్రమునకును వర్తించును; మొదటను కులముకొఱకు నొకవ్యక్తిని, గ్రామముకొఱకు గులమును, దేశముకొఱకు గ్రామమును, వదలవలయునని పూర్వమునందుఁ జెప్పఁబడిన పైపై నున్నతవర్గములకంటెను అధికమైనది, యాత్మశబ్దముయొక్క యర్థము వీని యన్నిటికంటె నెక్కుడు విస్తారమహత్త్వము కలిగినదియై యుండవలయునని స్పష్టముగఁ గాన్పించుచున్నది. అయినను కొందఱు స్వార్థపరులు, లేక, శాస్త్రానభిజ్ఞులగు నీచరణమునకు స్వప్రతిపాదమునకు విపరీతముగ (అనఁగా: కేవలము స్వార్థపరముగ) నర్థమును జేయుచున్నారు. కావున, నాత్మసంరక్షణమను నీతత్త్వ ముదరంభరిత్వ సంబంధమైనది కాదని యిక్కడ చెప్పవలయును; కారణమేమి యన: ఏశాస్త్రకారులు కేవలశాస్త్రపరమగు చార్వాకమతమును రాక్షసమతమని నిర్ణయించిరో (గీ. అ. ౧౬.) యాశాస్త్రకారులే స్వార్థముకొఱకు జగత్తునైనను నశింపఁ జేయవచ్చునని యెవరికైనను చెప్పుట యెప్పుడును సంభవింపదు. పైశ్లోకమునందున్న ‘అర్థే’ యనుశబ్దార్థము కేవల స్వార్థపరము కాదు. “సంకటములు వచ్చునప్పుడు వానిని నివారించుకొనుటనిమిత్తమై” అని యర్థముఁ జేసికొనవలయును; మఱియుఁ గోశకారులు నాయర్థమునే వ్రాసినారు. ఉదరంభరిత్వము నాత్మసంరక్షణమునను సిద్ధాంతమునకును గొప్పతారతమ్య మున్నది. కామోపభోగేచ్ఛచేతను, లోభముచేతను, స్వలాభార్థము జగత్తునకు నష్టముఁ గలుగఁ జేయుట యుదరంభరిత్వము. ఇది యమానుషము, గర్హ్యము నైనది. కావున నొకనియొక్క హితముకంటె ననేకులయొక్క హితమును, మన మెక్కువగా గమనింపవలయునని పైనున్నశ్లోకమునందలి మొదటి మూఁడుచరణములయందును

చెప్పఁబడినది. అయినను సర్వభూతములయందును నొకయాత్మయే యుండుటచేఁ బ్రతిమనుజునకు నీజగత్తులో సుఖముగ నుండుట యనునైసర్గికమైన హక్కు సమానముగనే యున్నది. మఱియు నీసర్వసామాన్యమగు మహత్త్వమును, నైసర్గికమగు హక్కును గమనింపక, జగత్తునందు నొకవ్యక్తికి గాని, యొకసమాజమునకుఁగాని, నష్టముఁ జేయునధికారము మఱియొక వ్యక్తికిఁగాని, సమాజమునకుఁగాని,—బలముచేతను, సంఖ్యచేతను, నెక్కుడుగ నున్నంతమాత్రముననఁగాని యితరులయొద్ద నున్నవస్తువుల నపహరించెడి సాధనము లధికముగ నున్నంతమాత్రముననఁగాని—నీతిదృష్టిచే నెప్పుడును ప్రాప్తము కానేరదు. ఒకని హితముకంటెఁ గాని కొంతమందియొక్క హితముకంటెఁగాని, యనేకుల హిత మధికమయిన యోగ్యత గల దనుయుక్తివాదముచేత, సంఖ్యచే గొప్పదయిన సమాజముయొక్క స్వార్థపరిత్వ ద్రనమునే యిచ్చో నెవరయిన సమర్థించినయెడల నాయుక్తివాదము రాక్షస మని తెలిసికొనవలయును. కావున నితరు లిటు లన్యాయముగఁ బ్రవర్తించిరేని యనేకులకే కాక సర్వసృష్టికిని నగుహితముకంటె నాత్మసంరక్షణ అనఁగా: తన్ను సంరక్షించుకొనుటయొక్క నైతికమగుహక్కు బలవత్తరముగు మన్నదని నాలుగవచరణముయొక్క భావార్థము. మఱియు మొదటి మూఁడుచరణములందు వర్ణింపఁబడినయర్థమున కీసంబంధముచేత గలిగినమహాత్వాపవాదము దానివలెనె చెప్పఁబడినది. (ఇంతియె కాక) మనము జీవించినయెడల లోకకల్యాణమును చేయుదుము. లోకహితదృష్టిచే విచారించినను, విశ్వామిత్రుఁడు చెప్పినట్లు “జీవన్ ధర్మ మవాప్నుయాత్”—“బ్రతికితిమేని ధర్మము నాచరింతుము” అని. కాని కాళిదాసునిచేతుల “శరీర మాద్యం ఖలుధర్మసాధనం”—“శరీరమానునదియె సర్వధర్మములకు మూలసాధనమగును” (కుమార. ౫. ౩౩) అనఁగా:—మనువు చెప్పినటుల “ఆత్మానం సతతం రక్షేత్”—“తాను తన్నెల్లప్పుడును రక్షించుకొనవలయు”నని గాని చెప్పవలసివచ్చుననియు గమనింపవలయును. కాని యాత్మసంరక్షణ యనునీహక్కు జగత్తుహితముకంటె నీతీయన శ్రేష్ఠమయినను ననేకవిషయములలో కులముకొఱకును, దేశముకొఱకును, ధర్మముకొఱకును, లేక, పరోపకారార్థమును సత్పురుషులు స్వేచ్ఛచేతనే ప్రాణములను సైతము వదలుచున్నారని వెనుక రెండవప్రకరణమునందుఁ జెప్పఁబడినది. కాని, నీతత్త్వమే పైశ్లోకమునందున్న మొదటిమూఁడుచరణములలోను వర్ణితమైనది. ఇట్టి సమయములయందు మనుజుఁ డాత్మసంరక్షణ యనుతన శ్రేష్ఠమైన హక్కును బుద్ధిపూర్వకముగ వదలుకొనుటచే వాకృత్యముయొక్క నైతికయోగ్యతయు నన్నింటికంటె

శ్రేష్ఠ మని తెలిసికొనవలయును. అయిన నీసమయ మెప్పుడు వచ్చునదియుఁ దప్పు లేక నిశ్చయించుటకు, కేవలపాండిత్యము గాని, లేక, తర్కశక్తి గాని పూర్ణము కానేరదు. దీనికొఱకు విచారించుచున్న మనుజునియొక్క యంతఃకరణము మొదట శుద్ధము సమము కావలయునని ధృతరాష్ట్రసంబంధమగు పైయుదాహరణమువల ననే రూఢమగుచున్నది. విదురుఁడు సేసినయుపదేశమును ధృతరాష్ట్రుఁడు దెలిసి కొనలేని మందబుద్ధి కాఁడు. కాని పుత్త్రస్నేహమువలన నతనిబుద్ధి సమము కాలే దని మహాభారతమునందే చెప్పఁబడినది. కుబేరునకు లక్షరూప్యములు కావలసినచో నతని కెట్టికొఱంతయు నుండదను లోకపరి యొకనికి బుద్ధి సమమైనపిదప వానికి, కులాత్మైక్యము, దేశాత్మైక్యము, ధర్మాత్మైక్యము మొదలగునల్పవిధములగు నైక్యములకు నెప్పుడును లోపము రాదు. బ్రహ్మాత్మైక్యము నందివియన్నియు నంతర్భూతము లగుచున్నవి; మఱియు దేశధర్మములు, కులధర్మములు మొదలగుసంకుచితధర్మములలో గాని, సర్వభూతహిత మనువ్యాపకధర్మములో గాని, వారివారి స్థితి ననుసరించి గాని, వారి యాత్మసంరక్షణార్థమై కాని, యేకాలమున నెవరి కేది శ్రేయస్కర మగునో దానినె వారి కుపదేశించి, జగత్తుయొక్క ధారణపోషణ లను కార్యమును సత్పురుషులు నడిపించుచున్నారు. మానవజాతియొక్క ప్రకృతియందు దేశాభిమాన మనునదియే ముఖ్యమగు సద్గుణ మగుటచే నాగరకతను జెందినరాష్ట్రములు సైతము సమీపమున నున్నశత్రువులయొక్క రాష్ట్రమున నున్నజనులను స్వల్పమగు కాలములో నాయాసందర్భములయం దెట్లు చంపవగునా యని విచారించుటయందును, దానియొక్క ప్రయత్నమునందును, తమయొక్క జ్ఞానమును, కౌశల్యమును, ద్రవ్యమును నుపయోగించుచున్న దనునది సత్యమే; కాని యంతమాత్రముచే, దేశాభిమానమనునదియే, నీతిదృష్టిచే మానవజాతికి పరమసాధ్య మని యనుటకు వీలులేదని స్పెన్సరు, కాంటు మొదలగుపండితులు తమగ్రంథములలో స్పష్టముగఁ బ్రతిపాదించియున్నారు. మఱియు, వారిప్రతిపాదనకుఁ దగులని నీయాక్షేప మధ్యాత్మదృష్టిచే సిద్ధమైన సర్వభూతాత్మైకత్వరూపతత్త్వమునకుమాత్ర మెటులు తగులునో తెలియదు. పిల్ల చిన్నదయినను దానిధారణకు యోగ్యమగు వస్త్రములు దాని శరీరము ననుసరించియే యుండవలయును. ఇంతియ కాక కొంచెము పెద్దవిగ (అనఁగా: వృద్ధి పొందుచున్నయవయవములకు ననుకూలించునటు లేర్పఱిచి యుంచవలసియుండుటులనే సర్వభూతాత్మైక్యబుద్ధిచే మొదట సాధ్యముగ దేని నెదుటఁ బెట్టవలయునో యది యతనియొక్క యధికారమున కనురూప మైనదిగఁగాని, లేక, దానికంటె కొంచె మధికమైనదిగఁగాని యుండిననే యతనికి శ్రేయస్కరమగును,

గొప్ప పనినైనను వానిశక్తికి మించినదానిని వెంటనే చేయుమని చెప్పినయెడలను దానిచే నతని కెప్పుడును కల్యాణము కానేరదు. పరబ్రహ్మ మింత యని నియమ మేమియు లేకపోయినను, ఉపనిషత్తులలో దానియొక్క యుపాసన యంతకంత కెక్కువగఁ జెప్పఁబడుటకు కారణ మిదియే. కావున నెల్లవారును స్థితప్రజ్ఞులే యైన సమాజమునందు క్షాత్త్రధర్మముయొక్క యావశ్యకత లేకపోయినను జగత్తునందున్న యితరసమాజములయొక్క తత్కాలస్థితిని బట్టి "ఆత్మానం సతతం రక్షేత్" అను తత్త్వము ననుసరించి మనధర్మశాస్త్రములయందున్న చాతుర్వర్ణ్యవ్యవస్థలో క్షాత్త్ర ధర్మము చేర్పఁబడినది. మఱియు సుప్రసిద్ధగ్రీకుతత్త్వజ్ఞుఁడగు ప్లేటో యనువాఁడు తనగ్రంథమునందు నుత్తమోత్తమ మనునూహతోఁ జెప్పినసమాజవ్యవస్థయందును నియమానుయుక్తమయిన యభ్యాసముచే యుద్ధశాస్త్రమందు ప్రవీణులగు వర్గము నకు సమాజరక్షణ మనుపనియందు ప్రాముఖ్యము నిచ్చెను. తత్త్వజ్ఞానులు, పరమావధికిఁ జేరినవారును, శుద్ధము నూత్నము నయినవారును, స్థితియొక్క శిఖరముల మగ్నులయినను దానియందే తాత్కాలికము, నపూర్ణము నైనసమాజవ్యవస్థను విచారింపక మానరని దీనివలన స్పష్టమగును.

సర్వవిషయముల నీతీరున విచారించితి మేని, బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే తన బుద్ధిని నిర్విషయమును, శాంతమును, సర్వభూతములయందు నిర్వైరమును, సమమును నైన దానిఁగ నుంచుటయుఁ దనకీస్థితి ప్రాప్తమగుటచే సామాన్యులయిన యజ్ఞాను లను భీషింపక తాను సర్వసాంసారికకర్మలను వదలి (అనఁగా: కర్మసన్న్యాస మార్గమును స్వీకరించియు) నిజనులయొక్క బుద్ధి చెడనియక, దేశకాలస్థితులం బట్టి యెవరి కేది యోగ్యమగునో వారికి దానినే యుపదేశించియుఁ దననిష్కామ కర్తవ్యాచరణచేత యథాధికారముగ సద్వర్తనయొక్క రీతిని దృష్టాంతపూర్వ ముగఁ గాన్పించియు నెల్లవారిని మెల్లమెల్లగ వీలైనపుడెల్ల శాంతతచేఁ గాని, యుత్సాహముచేఁ గాని గొప్పమార్గమును జేర్చుటయను ననునదియే జ్ఞానికి సత్య మగుధర్మమని సిద్ధమగుచున్నది. ఆయాసమయములయందవతారములఁ దాల్చి భగ వంతుఁడు సేయుకార్యమంతయును నిదియే; మఱియు జ్ఞాని యావిధనే యాచరిం చుచు ఫలాశను వదలి యీజగత్తునందున్న స్వకర్తవ్యమును శుద్ధబుద్ధిచేఁ (అనఁగా: నిష్కామబుద్ధిచే) నెప్పుడును యథాశక్తిగఁ జేయుచునే యుండవలయును. వేయేల? దానియందు మరణము సిద్ధించినను దానిని గొప్పయానందముతో స్వీక రింపవలయును (గీ. ౩. ౩౫). తన కర్తవ్యమును (అనఁగా: ధర్మమును) వదలరాదని సమస్తగీతాశాస్త్రముయొక్కయు తాత్పర్యము. దీనినే లోకసంగ్రహమనియు

సత్యమైన కర్మయోగ మనియుఁ జెప్పనగును. ఒక వేదాంతమే గాక దానియాధారమునఁ గర్మాకర్మలయొక్క పైనఁ జెప్పఁబడిన హేతువులన మొదట యుద్ధమును మాని బిచ్చమెత్తుకొనుటకు సిద్ధుఁడైన యర్జునుఁడు పిదప స్వధర్మానుసారముగ ఘోరయుద్ధమును చేయుటకు—భగవంతుఁడు చెప్పుచున్నాఁడనియు కాక స్వేచ్ఛచే సైతము—ప్రవర్తించెను. అర్జునునకు నుపదేశింపఁబడిన స్థితప్రజ్ఞునకు సంబంధించిన సామ్యబుద్ధియొక్క యీతత్త్వము కర్మయోగశాస్త్రమునకుఁ బునాది యగుటచే దానినే ప్రమాణముగఁ గైకొని దానియాధారముచేఁ బరాకాష్ఠయైన నీతిమత్తకు నుపపత్తి యెట్లు కుదురునదియుఁ జెప్పినపిదప నాత్మౌపమ్యదృష్టితో సమాజమునం దొకనితో నొకఁడు కలసి యెట్లు వ్యవహరింపవలసినదియు “ఎట్టివానికి నట్టివాఁడే” యను న్యాయముచేఁ గాని పాత్రాపాత్రతల మూలమునఁ గాని, పరాకాష్ఠ యయిన నీతిధర్మములలో నేమి భేద ముండునదియు; నపూర్ణావస్థయం దున్న సమాజమునందు వ్యవహరించుచున్న సాధువు విషయమున నపవాదాత్మకము లెవ్వి యెట్టి మార్గములు వలసినదియు మొదలగు కర్మయోగశాస్త్రమునం దున్న గొప్పవిషయములను సంక్షేపముగ నీప్రకరణమునందు విమర్శఁ జేసియే యుంటిని. ఈయుక్తివాదమే న్యాయము, పరోపకారము, దానము, దయ, అహింస, సత్యము, అస్తేయము మొదలగునిత్యధర్మములకు వర్తించును. కాని ప్రస్తుతమం దపూర్ణముగు సమాజముయొక్క వ్యవస్థయందు సమయానుసారముగ నేమిమార్పుఁ జేయవలసియున్నదియుఁ దెల్పుటకు నీధర్మములలోఁ బ్రతివిషయముపై నొక్కొక్క స్వతంత్రగ్రంథము వ్రాసినను, నావిషయము సమాప్తము కానేరదు; భగవద్గీతయొక్క ముఖ్యోద్దేశమును నది కానేరదు. అహింసాసత్యములును, సత్యాత్మసంరక్షణలును, ఆత్మరక్షణశాంతులును మొదలగువానిలోఁ బరస్పరవిరోధము లుండుటచేఁ గర్తవ్యాకర్తవ్యసంశయ మాయా సమయములయం దెట్లుత్పన్న మగునదియు నీగ్రంథమున రెండవ ప్రకరణమునందు దిగ్దర్శనముగఁ జెప్పఁబడినది. ఇట్టి సమయములయందు సాధువు “నీతిధర్మము, లోకయాత్రావ్యవహారము, స్వార్థము, సర్వభూతహితము” మొదలగు విషయములయొక్క తారతమ్యమును విచారించి పిదప కార్యాకార్యములను నిర్ణయించు ననుట నిర్వివాదము. మహాభారతమునందు శ్యేనముచే శిబిచక్రవర్తికి నీవిషయము స్పష్టముగఁ జెప్పఁబడినది. మరియు ‘సిజ్విక్’ అనుపేరు గలయాంగ్లేయగ్రంథకారుఁడు దననీతిశాస్త్ర గ్రంథమునం దనేకోదాహరణములతో నీ విషయమును విస్తారముగ వర్ణించెను; కాని యంతమాత్రముచే స్వార్థపరార్థముల

యొక్క సారాసారమును విచారించుటయే నీతినిర్ణయముయొక్క తత్త్వ మగు నని యనేక పాశ్చాత్త్య పండితులచేఁ జేయఁబడు నను మితిమాత్రము మనశాస్త్రకారు లెప్పుడు నొప్పుకొనరు. కారణమేమి యన: ఈసారాసారవిచార మనేకసమయములయందు "నావంటివాఁడె యన్యుఁడు" నను సామ్యబుద్ధి మొదట స్థిరముగ లేకయే కేవలతార్కిక మగుసారాసారవిచారముచేఁ గర్తవ్యాకర్తవ్యముల నెప్పుడును దప్పులేక నిర్ణయించుటకు వీలులేనంత సూక్ష్మమగును, ననైకాంతికముగను (అనఁగా: అనేకానుమితులచే సిద్ధ మగునదిగను) నుండును. మఱియు నిది "ఒక నెమలి పింఛమును విప్పి యాడుటం జూచి, పింఛము లేని మఱియొక నెమలి యాడుటవలె హాస్యాస్పదముగ నున్నది" అని మనశాస్త్రకారు లందురు. మిల్లు మొదలుగాఁగల యుపయుక్తతావాదులగు పాశ్చాత్త్య నీతిశాస్త్రజ్ఞులయొక్క యుపపాదనయందు ముఖ్యముగ నున్న యపూర్ణత్వ మిదియే. గరుడపక్షి మేఁకపిల్ల నాకాశమున కెగఁ దన్నుకొని పోయెనని కాకియు నట్లు చేయఁబోయిన నపాయము నొందక తప్పదు. కావున సాధువులయొక్క బాహ్యయుక్తినిమాత్ర మవలంబించి యుండక యంతఃకరణమునం దెప్పుడును స్ఫురించుచున్న సామ్యబుద్ధినే తుదకు శరణుఁ జెందవలయును. సామ్యబుద్ధియే కర్మయోగశాస్త్రమునకు సత్యమైన మూలమని గీత చెప్పుచున్నది. అర్వాచీనాధిభౌతికపండితులలోఁ గొందఱు స్వార్థపరులైనను, కొందఱు పరార్థులుగనే యున్నారు. (అనఁగా: 'అనేకులకధిక హిత'మనునది నీతికి మూలతత్త్వముగ నున్నదని ప్రతిపాదించుచున్నారు.) కాని కర్మలయొక్క బాహ్యపరిణామములకే సంబంధించి యున్న యీతత్త్వముచే నన్నివిషయములయందును నిర్వాహము కానందున, కర్తయొక్క బుద్ధి యెంతవఱకు శుద్ధమైనదియు నవశ్యముగ విచారింపవలసివచ్చునని నేను నాల్గవప్రకరణమునందుఁ జెప్పియున్నాను. కర్మలయొక్క బాహ్యపరిణామసంబంధమైన సారాసారమును విచారించుటయే నేర్పరితనమునకును, దూరదర్శిత్వమునకును లక్షణ మగుట సత్యమే, కాని దూరదర్శిత్వమును, నీతియు ననుశబ్దములు సమానార్థకములు గావు. కావున బాహ్యకర్మలయొక్క, సారాసారవిచారమే కేవల ప్రాపంచికుల క్రియారూపమగు సద్వర్తనమునకు సత్యమగు బీజము కాదు గాన సామ్యబుద్ధిరూపపరమార్థమే నీతికి పునాది యని మన శాస్త్రకారులు నిర్దేశించి యున్నారు; మఱియు మనుష్యులయొక్క (అనఁగా: జీవాత్మయొక్క) పూర్ణావస్థ యేది యని యోగ్యముగ విచారించినను, ఈసిద్ధాంతమునే యవలంబింప వచ్చును. కారణ మేమి యన: లోభముచే నితరుల మోసపుచ్చుట యందలి నేర్పును అనేకుల కధిక సుఖమును దేనివలనఁ గలుగునో దెలిసి

గానునట్టి శుష్క-బ్రహ్మజ్ఞానమే ప్రతిమనుజునకును పరమసాధ్యమని యేవారును నుడువరు. మనస్సు, లేక, యంతఃకరణము శుద్ధముగ నుండుపురుషుఁడే యుత్తముఁడనఁబడవలసినవాఁడు. వేయేల ? అంతఃకరణము, నిర్మలము, నిర్వైరము, శుద్ధము కానియెడల కేవలబాహ్యకర్మల సంఖ్యయందలి తారతమ్య విచారములో మునిఁగి యుండును గాన సత్తు సంచరించువాఁడు వేషధారిగ పరిణమించినను పరిణమింపవచ్చును (గీ. 3. ౬.). కర్మయోగశాస్త్రమునందు సామ్యబుద్ధిని ప్రమాణముగ నంగీకరించెనేని యీదోష ముండనేరదు; సామ్యబుద్ధిని ప్రమాణముగ నంగీకరింతుమేని మిక్కిలి యత్యంతరము గలుగుసమయమున ధర్మాధర్మనిర్ణయార్థమై జ్ఞానవంతుఁడైన సాధువునే శరణు నొందవలసివచ్చునను మాట సత్యమే; కాని దానికేమియును చికిత్స లేదు. ఒకానొకగొప్పవ్యాధి యుత్పాదించినయెడల వైద్యుని సహాయము లేక యారోగమునకు, నిదానమును, చికిత్సయుఁ జేయుటకు శక్యముకాని యట్లే ధర్మాధర్మసంశయములయొక్క- వికటస్థలములందు సత్పురుషులయొక్క- సహాయము లేనిది "అనేకుల కధికహిత"మను నొకసాధనము చేతనే సామాన్యజనుఁడు దానొనర్చు కార్యములయందలి ధర్మాధర్మములను నిస్సంశయముగ నిర్ణయింపవలయు ననియభిమానము చెందునేని వ్యర్థుఁడగును. సామ్యబుద్ధిని వృద్ధిఁబొందించు నభ్యాసమునకుఁ బ్రతిమనుజుఁడును ప్రయత్నింపవలయును. మఱియు నీక్రమముగ జగత్తునందున్న యెల్లవారిబుద్ధియుఁ బూర్ణమగుసామ్యావస్థను బొందినపుడే కృతయుగప్రాప్తి యగును. కావున మానవజాతికి పరమసాధ్యమగు పూర్ణావస్థ యెల్లవారికిని ప్రాప్తమగును. కార్యాకార్యశాస్త్రముయొక్క- ప్రవృత్తి యీకారణముచేతనే కలిగినది. మఱియు నాకారణమున నాధారము నైతిక సామ్యబుద్ధిగనుండు పునాదిమీఁదనే కట్టఁబడవలయును; కాని యింత దూరదృష్టితో విచారింపక నీతిమత్తకు ముఖ్యమగు లౌకిక నికషోపల (ఒరపిడిరాయి) మనుదృష్టితో విచారించినను గీతయందున్న సామ్యబుద్ధియొక్క- పక్షము పాశ్చాత్త్యుల యాధిభౌతికవాదవైపిక మార్గములకంటె నధికమైనయోగ్యత గలది కావున రహస్యమును దెలుపునదిగను నిలువఁబడునని పిదప పదునైదవప్రకరణమునఁ జేయఁబోవు తారతమ్యపరీక్షవలన స్పష్టమగును. గీతాతాత్పర్యనిరూపణమునందలి మహత్త్వమునకు నవశిష్టమైయున్న భాగమును గీతారహస్యనిరూపణకంటె ముందుగఁ బూర్తిఁ జేయుచున్నాను.

ఇది సిద్ధావస్థ - వ్యవహారము అను ద్వాదశ ప్రకరణము.

త్రయోదశప్రకరణము.

భక్తిమార్గము.

"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః."*

(గీ. ౧౮. ౬౬.)

సర్వభూతాత్మైక్యరూపమగు నిష్కామబుద్ధియే కర్మయోగమునకును, మోక్షమునకును మూలమగుటచే నిశ్చయముగ బ్రహ్మాత్మైక్యజ్ఞానమునే యెల్లరు ప్రాప్త మగు నదియు నిశ్చయమైనది. ప్రారంభమునందు స్వధర్మానుసారముగఁ బ్రాప్తములయిన కర్తవ్యముల నాచరించుటను గూర్చి యాలోచించినదియు నీ తత్త్వమును నాధ్యాత్మదృష్టిచే విచారింపఁబడెను; కాని యీగన్నియు నింత ప్రతిపాద్యమైనవియు నంతమాత్ర ముచేఁ బూర్తి గాలేదు. కొంద రనుమానము: బ్రహ్మాత్మైక్యజ్ఞానము సరియే, నిజముగు సత్యము, శాస్త్రము నగుబడ "జ్ఞానముతో పవిత్రమగు మఱియొకవస్తువు జగత్తున లేదు" (గీ. ౪. ౩౮) అను విషయము నిశ్చయముగ నుండినను, నింత దనుకఁ జేసినవిచారణయు, తద్ద్వారా సామ్యబుద్ధిని సంపాదించికొనుటకుఁ జెప్పఁబడినమార్గమును బుద్ధిగమ్యము లగుటచే, నావిషయ పూర్తిముగ నాకళించుటకు తీవ్ర బుద్ధిని ప్రయోజనముఁ జేయవలెయుండి తర్కింపవలయునుగదా, మఱి యీ బుద్ధిప్రతి లేనివాఁడశ్లాఘ్యములచేతను మునిఁగిపోయెనని తాత్పర్యమా? అనుకొనఁగ సామాన్యజనులకుఁ గలుగును; దీనికి ... గొప్పగొప్పవారలు సైతము వినాశియును, నామరూపాత్మకమునగు మాయచే నాచ్ఛాదింపఁబడిన యవ్యక్తస్వరూపముగు పరబ్రహ్మము వర్ణింపుచు "నేతి నేతి" యని చెప్పియూరకుందురని పిదప సామాన్యజనసామాన్యుల కది యెట్లు తెలియును? కావున నిగహనమయిన బ్రహ్మజ్ఞానము మాయకు యల్పగ్రాహకశక్తి కఠినముగుట కేమైన

* "అన్నివిధములగు ధర్మములను (అనఁగా: పరమేశ్వరప్రాప్తిసాధనముల నన్నిటిని) విడచి నన్నొక్కనినే శరణము పొందుము. నేను నిన్ను సర్వపాపముల నుండి విముక్తునిగఁ జేయుదును." ఈశ్లోకార్థ మీప్రకరణాంతమున బాగుగ వివరింపఁబడినది. చూడుము.

సులభమార్గము కలదా యని యెవరయిన నడిగినను దోష మేమి? ఆత్మను (అనఁగా: బ్రహ్మను) ఆశ్చర్యచకితులై వర్ణించువారు, వినువారు ననేకు లుండినను, అది యేరికిని దెలియదని గీతలయందును కఠోపనిషత్తునందును జెప్పఁబడినది (గీ. అ. ౨౯; కఠో. అ. ౭). ఈవిషయమై శ్రుతియం దొకకథ కలదు. అ దేమన:—"మహానుభావా! నాకు బ్రహ్మజ్ఞానము నుపదేశింపు" మని బాష్కలుఁడు బాహ్వుఁడనువాని నడుగ నతఁ డేమియుఁ జెప్పక యూరకుండెను. బాష్కలుఁడు మరల నట్లే యడిగెను; కాని యప్పటికిని బాహ్వుఁ డూరక యుండెను. ఇటుల నాలుగైదుమారు లడిగినను నేమియుఁ జెప్పక తుదకు "ఓరీ! నీప్రశ్నకు సమాధానము నే నింత దనుక నొకవిధముగఁ జెప్పుచునే యున్నాను; నీ కది తెలియలేదు. నే నేమి చేయఁ గలవాఁడను? బ్రహ్మస్వరూప మేవిధమునను జెప్పుటకు సాధ్యము కానేరదు. మాటలాడక యూరకుండుట యనునదియే బ్రహ్మకు లక్షణ మని యెఱింగితివా?" యని బాష్కలుని బాహ్వుఁ డడిగెను (వే. సూ. శాం. భా. ౩. అ. ౧౭). నోరు మూసికొని చెప్పుటకు సాధ్య మగునదియు, కనుదోయి మూసికొనిన పిదప కనఁబడునదియు, తెలియుట మానినపిదపఁ దెలియునదియు నని యిందలి సారాంశము (కేన. అ. ౧౧). దృశ్యసృష్టివిలక్షణము, అనిర్వాచ్యము, అచింత్యము నగు నీపరబ్రహ్మమును సామాన్యబుద్ధిగలమనుజులెట్లు తెలిసికొందురు? తద్ద్వారా సామ్యావస్థయు సద్గతియు నెట్లు కలుగును? సర్వభూతములయందును నొకయాత్మయే యనుపరమేశ్వరస్వరూపముయొక్క-యనుభవాత్మకము, యథార్థము నగుజ్ఞానము కలిగి మనుజు లెల్లవారికిని పూర్ణమగు యున్నతస్థితి సంభవించుటకు తీవ్రమగు బుద్ధి దక్క మఱియొక మార్గమే లేనియెడల జగత్తునందున్న లక్షలకొలఁది మనుజులు బ్రహ్మప్రాప్తిని గుఱించి యాశ నయినఁ జెందక స్వస్థముగఁ గూర్చుండవలసివచ్చును. కారణ మేమి యన: బుద్ధిమంతులగు మనుజులు కొలదిమందిగనే యుందురు. బుద్ధిమంతుఁడు చెప్పిన దానిపై విశ్వాస ముంచిన, కార్యము నిర్వహించు ననుకొన్నను, బుద్ధిమంతులలోను ననేకమతభేదములు స్పష్టముగఁ గాన్పించుచున్నవి. ఇంతియె కాక, విశ్వాస ముంచిన యెడల కార్యము నెఱవేఱునని చెప్పుదు మేని, యాగూఢమగు జ్ఞానమును సంపాదించుటకు, విశ్వాసమును, లేక, శ్రద్ధను వహించుట యనుబుద్ధికంటె వేఱగు మఱియొకమార్గ మున్నదని మొత్తముపై ప్రాప్తమగును. మఱియు నిజముగ విచారించితిమేని, శ్రద్ధలేనిది జ్ఞానమునకుఁబూర్ణత సంభవింపనేర దనియే స్పష్టమగుచున్నది. "జ్ఞాన మంతయు బుద్ధిచేతనే ప్రాప్తమగును. దానికి మఱియొకమనోవృత్తి సాహాయ్య

మక్కఱ లేదు.'' అను నీతివాక్యమే ప్రధానముగాఁ గలశాస్త్రమునందే జన్మ
మును వృథసేయుట కర్కశబుద్ధిగల పండితులయొక్క స్వభావమై యున్నది.
రేపు ప్రాతఃకాలమున సూర్యుఁడు మరల నుదయించు ననుసిద్ధాంతము నుదాహరణ
ముగ గ్రహింపుము. ఈసిద్ధాంతమందలి జ్ఞాన మత్యంతము నిశ్చితముగనే యున్న
దని మనము చెప్పుచున్నాము. ఏలన: మనము, మనపూర్వులును నీక్రమము నింత
దనుక నబాధితముగఁ జూచినారము కాని కొంచెము దూరదృష్టితో విచారించితి
మేని మనమును మనపూర్వులును [illegible] ప్రతిదినమును ప్రాతః
కాలమున సూర్యోదయము నగుటను జూచియుండుట సూర్యుఁడు రేపును
ప్రాతఃకాలమునందే యుదయించుట కప్పుడును కారణము కానేరదు; లేక,
ప్రతిదినమును నీవు చూచుట కొఱకేఁ గాని, చూచుటచేఁగాని సూర్యుఁ డుద
యింపఁడు; సూర్యోదయమగుటకు కారణములు వేఱుగనే యుండునటులు
కాన్పించుచున్నవి. మఱియు నీవు ప్రతిదినము జూచుచుండుట రేపు ప్రాతః
కాలమునందు సూర్యుఁ డుదయించుటకు కారణము కాకపోయినచో రేపు
సూర్యోదయము దేనవలన నగును? చిరకాల మొకవస్తువుయొక్క యనుభవము
క్రమ మొకరీతినే యబాధితముగ నున్నదని స్పష్టముగఁ గాన్పించిన పిదప నాక్రమ
మికపైన నట్లనే యుండు ననుకొనుటయు నొకవిధమగు శ్రద్ధయే. మఱియు
నిట్టివానికి మనము 'అనుమానము' అని చమత్కారమగు పేరిడినను, నీయను
మానము బుద్ధిగమ్యమై కార్యకారణాత్మకము కానేరదు. ఎందువలన? మొదట
శ్రద్ధాత్మకముగనే యున్నదని [illegible] తీరఁగ
నున్నది గాని, [illegible] మన నిశ్చయము
నందలి వాస్తవిక విషయమును విచారించితిమేని మొదటనే యది [illegible]
మై యుండును. కారణ మేమి యనఁగా: తర్కమునకు తీరుపగ నుండునట్టి జ్ఞానము మన
బుద్ధికి ప్రత్యక్షముగ నగుపడుచుండుట సత్యమే; కాని యెల్లరకు తర్కా
తీతముగనే యుండునని చెప్పునప్పుడు బుద్ధికి నమ్మకముతో సంబంధ ముండితీరును.
అటులే ప్రత్యక్షానుభవము లేనినమ్మకముయొక్క సహాయముచేతనే రేఖాగణితమం
దంతిమమార్గము పోయినను కలిసికొనని రెండుసమాంతరరేఖలుండు నను సిద్ధాంత
మును ప్రత్యక్షానుభవ మగునటుల బోధించును. ఇట్టియే కాక జగత్తునందలి
వ్యవహారము లన్నియు శ్రద్ధ, ప్రేమ, మొదలుగాఁ గల నైసర్గికమనోవృత్తులచేతనే
నడచుచున్నది. కావున నివృత్తుల నిరోధించుటం దప్ప బుద్ధికి మఱియొక కార్యము
లేదు. బుద్ధిచే నిర్ధారణయొక్క గాని మంచిచెడుగులను నిశ్చయించిన పిదప నటు

వెనుకఁ జేయఁదగిన వ్యవహారముల నడిపించుట మనోవృత్తియొక్క యధీనమై యున్నదని యిదివరలో క్షేత్ర క్షేత్రజ్ఞ విచారమునందుఁ జెప్పితిమి. కావున బుద్ధిగమ్య జ్ఞానము పూర్ణ మగుటకును, పిదప నాజ్ఞానము బుద్ధిలో నుండి యాచరణయందును, కృతియందును ప్రవేశించి, సఫల మగుటకును, నీజ్ఞానమునకు, నమ్మకము, దయ, వాత్సల్యము, కర్తవ్యప్రేమ మొదలగు నితరమనోవృత్తుల యొక్క యపేక్షయు తప్పక యుండును. మఱియు నేజ్ఞాన మీమనోవృత్తిని శుద్ధముగను, సప్రయత్నముగను చేసికొని వానియొక్క సాహాయ్యము నపేక్షింపదో యది శుష్కము, నపూర్ణము, శుష్కమయము, వంధ్యము లేక, యపక్వము నని తెలిసికొన వలయును. అవును. తుపాకీమందు లేనిది, యొకసీసపుగుండుచే మాత్రమే తుపాకీయొక్క పని సాగనట్లే, ప్రేమ, నమ్మకము మొదలుగాఁగలమనోవృత్తులయొక్క సాహాయ్యము లేనిది, కేవలబుద్ధిగమ్యమగు జ్ఞానమేదియు నిలువఁజేయ దనుసిద్ధాంతమును ప్రాచీనులగు ఋషీశ్వరులు పూర్తిగ నెఱుంగుదురు. ఉదాహరణము. అవ్యక్తము, సూక్ష్మము నగుపరబ్రహ్మమే దృశ్యమైనసర్వజగత్తునకు మూలకారణ మని సిద్ధాంతీకరించుటకై శ్వేతకేతువునకు దండ్రి మఱ్ఱికాయను దెచ్చి "దానిలో నేమి యున్నదో చూడుము" అనిచెప్పెను. శ్వేతకేతు వాపండును పగులఁ గొట్టి చూచి, "లోపల చిన్నచిన్న పెక్కు బీజము లున్న"వని నుడివెను. "వాని యందలి యొకబీజమును గైకొని దానిని పగులఁ గొట్టి లోపల నేమి యున్నదో చెప్పు" మని తండ్రి చెప్పఁగా, శ్వేతకేతువు వానిలో నొకబీజమును గైకొని పగిల్చి "లోపల నేమియుఁ గాన్పింపదే" దనెను. పిదప తండ్రి "ఓరీ! లోపల నీకుఁ గాన్పింపని దాని నుండియే యీవట మను గొప్పవృక్షము పుట్టియున్న" దని చెప్పి తుదను "శ్రద్ధత్స్వ"—"దీని మీఁద విశ్వాసముంచుము"—అనఁగా: "నీ వియును వినను మాత్రము విని నోటితో మాత్రమనునని చెప్పక యీతత్త్వమును హృదయములో నుంచుకొని దీనియొక్క యాచరణమునందుఁ బ్రవేశపెట్టు" మని తండ్రి యతని కుపదేశించి నట్లు ఛాందోగ్యోపనిషత్తునందుఁ జెప్పఁబడెను. (ఛాం. ౬. ౧౨). సూర్యుఁడు రేపు ప్రాతఃకాలమునం దుదయించు నని నిశ్చయాత్మకముగ జ్ఞానము గలుగుటకు సైతము నమ్మిక యావశ్యక మయినచో సర్వసృష్టికిని మొట్టమొదట నుండునట్టి మూలతత్త్వము, అనాదిగను, అనంతముగను, సర్వకర్తగను, సర్వజ్ఞముగను, స్వతంత్రముగను, చైతన్యరూపముగ నున్నదని, పూర్ణముగ నెఱుంగుటకు, బుద్ధియను నినుపదారిగుండ శక్యమైనంత దూరము పోయిన పిదప శ్రద్ధాదారి ననుసరించి

దైనను, దానికంటె పరమందైనను, కొంత నమ్మకమును ప్రేమయు ననెడికాలి తోపనే వెళ్లవలయు ననునది నిర్వివాదమై యున్నది. మఱియు 'నే నెవరిని తల్లియనియు, దేనిని నే వంద్యురా లనియుఁ బూజ్యురా లనియు నెన్నుకొనుచున్నానో యామె నే యితరు లొక సామాన్య స్త్రీ యనియో, లేక, నైయాయికులయొక్క శాస్త్రీయశబ్దాడంబరానుసారముగ "గర్భధారణప్రసవాది స్త్రీత్వసామాన్యావచ్ఛేదకావచ్ఛిన్నవ్యక్తివిశేష" మనియో తలఁచుచున్నారు;—ఒక చిన్న వ్యవహారికోదాహరణమునుండి కేవల తర్కముచేఁ గలుగు జ్ఞానమునకు, నమ్మకము, ప్రేమయు ననువానియందుఁ బోవుటచే దానియందేమిభేదము కలుగునో యది యందఱకును సహజముగఁ దెలియును. మఱియు నీకారణముచేతనే కర్మయోగులలో నైతము నమ్మకము గలవాఁడు శ్రేష్ఠుఁ డని గీతలలోఁ జెప్పఁబడినది (గీ. ౬. ౪౭). "అచింత్యాః ఖలు యే భావా న తాం స్తర్కేణ చింతయేత్"—"ఇంద్రియాతీతము లగుటచే నే పదార్థముల చింతించుట సాధ్యముకానేరదో వానియొక్క స్వరూపనిర్ణయము కేవల తర్కమూలమున నే చేయఁగూడ"దని పూర్వమునందు చెప్పినతీరున నధ్యాత్మశాస్త్రమునందును సిద్ధాంతము చేయఁబడినది.

నిర్గుణపరబ్రహ్మమును సామాన్యమనుజులు దెలిసికొనుటకష్టమనునది మాత్రమే యాటంకమైన యెడల బుద్ధిమంతులలో మతభేద మున్నను, నీయాటంకమును శ్రద్ధచేతను, లేక, విశ్వాసముచేతను పోఁగొట్టవచ్చును. కారణమేమి యన: ఈపురుషులలో నధికముగ విశ్వసనీయుఁ డెవఁ డని చూచి మన మతనివాక్యము మీఁదనే శ్రద్ధ యుంచినఁ జాలును (గీ. ౧౩-౨౫). తర్కశాస్త్రమునం దీమార్గమును "ఆప్తవచనరూపమైన ప్రమాణ"మని చెప్పుచున్నారు. ఆప్తులనఁగా: విశ్వసనీయులగుపురుషులు. జగత్తుయొక్క వ్యవహారమును బరికించితి మేని వేలకొలఁది జను లాప్తవాక్యమును విశ్వసించియే తమవ్యవహారములను నడిపించుచున్నారని కాన్పించుచున్నది. రెండయిదులు పది యగుటకు బదులుగ నే దేల కావు? లేక, యొకటి వెంబడి నింకొకటి వేసితి మేని రెండు గాక మఱియొకం డెందు కగుచున్నది? అను నీప్రశ్నల కుపపత్తిని, లేక, కారణమును జెప్పుటకు సమర్థులయినవారు కొలఁది మందియే యున్నారు. అయినను నీసిద్ధాంతమును నమ్మకమని యంగీకరించియే జగత్తులో నెల్లరును వ్యవహరించుచున్నారు. హిమవత్పర్వతముయొక్క యెత్తు అయిదు మైళ్లా? లేక పదిమైళ్లా? యనునంశమున ప్రత్యక్షమగు జ్ఞానము గలవారు స్వల్పముగనే యుందురు. అయినను హిమాలయముయొక్క యెత్తెంత యని పిల్లల నెవరయిన నడిగిరేని పాఠశాలలో భూగోళవర్ణనయొక్క పుస్తకమునందు,

చదువుకొన్న ౩౬౦౦౦ అడుగులయొత్తనుసమాధానమును వేగముగఁ జెప్పుదుము. కాని యీరీతిననే బ్రహ్మ మెట్లున్నదని యెవరైన నడిగిన నిర్గుణముగ నున్నాడని యుత్తర మిచ్చుట కభ్యంతరమేమి? అది నిజముగ నిర్గుణముగ నున్నదా? లేదా? యని పూర్తిగఁ బరిశీలించి దానియొక్క సాధక బాధక ప్రమాణములను విచారించు నంతబుద్ధి సామాన్యజనులకు లేకపోయినను నమ్మకమను మనోధర్మము కేవలమహా బుద్ధిమంతులగు పురుషులకే లభ్య మగునను నియమము లేదు. కేవలాజ్ఞానులకు సైతము నమ్మక ముండకపోదు. మఱియు నమ్మకముచే నజ్ఞాని తనవ్యవహారముల నెప్పుడును జేయుచుండినయెడల నానమ్మకముచే బ్రహ్మము నిర్గుణమని యెఱుంగుటకు నేమియు నభ్యంతరము లేదు. మోక్షధర్మములయొక్క యితిహాసముల బాగుగ విచారించినయెడల జ్ఞాని బ్రహ్మస్వరూపవిషయమై చర్చఁ జేసి యది నిర్గుణ మని నిశ్చయింపక మునుపే సృష్టికి మూలకారణమైనట్టియు సృష్టియందున్న నశ్వరములును ననిత్యములునైన పదార్థములకంటె విలక్షణమైనదియు నొకానొకపదార్థము, అనాద్యంతము, అమృతము, స్వతంత్రము, సర్వశక్తియుతము, సర్వజ్ఞము, సర్వవ్యాపియు నయిన తత్త్వమని తననమ్మకముచేతనే తెలిసికొని, యాబ్రహ్మ నేదో యొకరూపముచే నుపాసన జేయుచున్నటులఁ గన్పట్టుచున్నది. ఈజ్ఞానమునకు నుపపత్తి యాసమయమునం దతనికి చెప్పుటకు సాధ్యము కాని మాట సత్యమే; కాని యాధిభౌతికశాస్త్రమునందు సైతము మొదట ననుభవము ననంతరము దానికి నుపపత్తియు ననియే క్రమము. ఉదాహరణము—భాస్కరాచార్యులవారికి పృథ్వియొక్కయు తుదకు న్యూటనునువానికి సమస్తము నగు ప్రపంచమునందలివస్తువుల గురుత్వాకర్షణయొక్కయు కల్పన తోఁచుటకు మున్నె వృక్షమునుండి పండు క్రిందికి జారి పడు ననువిషయ మెల్లవారికి తెలిసినదియే. అధ్యాత్మశాస్త్రమునకును నీన్యాయ్యమే వర్తించును. నమ్మకము ప్రాప్తమయిన జ్ఞానమును పరిశీలించి దానికి నుపపత్తిని జేర్చికొనుట బుద్ధియొక్క కార్యమే కాని సర్వదా యోగ్యమయిన యుపపత్తి చెప్పలేకపోయినంతమాత్రముచేతనే, నమ్మకముచే ప్రాప్తమయినజ్ఞానము భ్రమయే యనుటకు సాధ్యము కాదు.

అది యట్లుండనిమ్ము. బ్రహ్మము నిర్గుణమను జ్ఞానముమాత్రముచేతనే కార్యము నిర్వహించునెడల పైనఁజెప్పినటుల నాకార్యమును నమ్మకముచే సైతము నెఱవేర్ప వచ్చు ననుదాని విషయమై సంశయ మేమియు లేదు(గీ. ౧౩. ౨౫). కాని వెనుక తొమ్మిదవప్రకరణమునఁ జెప్పినటుల మనుష్యునకు నీజగత్తునందు పరమసాధ్య మగు బ్రాహ్మీస్థితి యనఁగా నేసిద్ధావస్థ గలదో దానిని బొందుట బ్రహ్మము నిర్గుణ మను

శుష్కజ్ఞానము కలుగుటచే సాధ్యము కానేరదు. చిరకాలాభ్యాసముచేతను, నెడ తెగకయుండుటచేతను, విజ్ఞానము హృదయమందును దేహేంద్రియములందును నుండునజ్ఞానమును భేదించుకొనిపోయి యాచరణద్వారా బ్రహ్మాత్మైక్యబుద్ధి దేహస్వభావముగ మారవలయును; మఱియు నట్లగుటకుఁ బరమేశ్వరస్వరూపమును బ్రేమచే నాకలించుకొని మనస్సును దదాకారముగఁ జేయుట యనునదియె యొకమార్గముగ నున్నది. ఈమార్గము, లేక, సాధనము మనదేశమున చిరకాలమునుండి వచ్చుచున్నది. దీనినే యుపాసన, లేక, భక్తియని చెప్పుచున్నారు. "సా(భక్తిః)పరానురక్తిరీశ్వరే"—"ఈశ్వరునియందలి నిరతిశయమగుప్రేమనే భక్తి యని చెప్పుచున్నా"రని భక్తిలక్షణము శాండిల్యసూత్రములందు వ్రాయఁబడినది. (శాండి. సూ. ౨)పర మనఁగా: కేవలము నిరతిశయమను నదినదియు కాక నిర్హేతుకము ననియు నర్థమే కాన, నాయనురక్తి నిష్కామముగను నిరంతరముగ నుండవలయును.—"అహైతుక్యవ్యవహితా యా భక్తిః పురుషోత్తమే" (భాగ. ౩. ౨౯. ౧౨)—అని భాగవతపురాణమునందుఁ జెప్పఁబడినది. కారణ మేమి యనఁగా: "ఓపరమేశ్వరా! నాకది కావలయు నిది కావలయు"నని ప్రార్థించునప్పుడుండు భక్తి సహేతుక మగును. కావున కామ్యములగు వైదికయజ్ఞయాగాదికర్మలకువలె దీనికిని కొన్నియంశములయందైనను క్రియాస్వరూపము సంభవించును. భక్తి యిట్లు వ్యాపారి (అనఁగా: రాజసము) యగునేని నాసాధనవలన పూర్ణముగ చిత్తశుద్ధి కానేరదు; మఱియుఁ జిత్తము పూర్ణముగ శుద్ధముకానిచో నాధ్యాత్మికోన్నతికి, లేక, మోక్షప్రాప్తి కాటంకము కలుగక మానదు. అధ్యాత్మశాస్త్రమునం దున్న పూర్ణనిష్కామత్వముయొక్క తత్త్వ మీరీతిన భక్తిమార్గమునందును స్థిరముగ నున్నది. గీత, యీభగవద్భక్తులను నాల్గువిధములుగ విభజించెను. వానిలో ఆర్తి (అనఁగా: ఏదో యొకకార్యముకొఱకుఁ బరమేశ్వరుని యందు భక్తిగలవాఁడు) క్రిందిమెట్టులోనివాఁడు. మఱియుఁ బరమేశ్వరుని తెలిసికొనుటచే సంపాదించుకొనవలసిన దేమియు లేకపోయినను (గీ. ౩. ౧౭) నారదాదులవలె జ్ఞాని యితరనిష్కామకర్మల నాచరించినట్లు కేవలకర్తవ్యబుద్ధిచేఁ బరమేశ్వరుని భజించునో వాఁడె సర్వభక్తులలో శ్రేష్ఠుఁడని చెప్పఁబడినది (గీ. ౭. ౧౬. ౧౭). ఈభక్తి భాగవతపురాణమునందు—

> "శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనమ్
> అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మనివేదనమ్."
>
> (భాగవత. ౭. ౫. ౨౩).

అను ౯ తొమ్మిదివిధములుగఁ జెప్పఁబడినది. అదే నారదునియొక్క భక్తి సూత్రములయందు పదునొకండు విధము లని చెప్పఁబడినది (నా. సూ. ౮౨). కాని యీసర్వవిధములగు భక్తులను మహారాష్ట్రమునందున్న దాసబోధ మొదలగు గ్రంథములయందు విస్తృతముగ నిరూపింపఁబడినది; కాన వాని విషయమై యిచ్చో విశేషచర్చ చేయను. భక్తి యెట్టిదయినను, పరమేశ్వరునిమీఁద నిరతిశయముగను, నిర్హేతుకముగను ప్రేమ నుంచి వృత్తి తదాకారముగఁ జేయుట యను సామాన్యకార్యము ప్రథమమునఁ గేవల మనస్సుచేతనే చేయవలయు నని స్పష్ట మగుచున్నది. కారణ మేమి యనఁగా బుద్ధి యనున దింద్రియము కేవలము మంచి చెడుగులను, ధర్మాధర్మములను, లేక, కార్యాకార్యములను నిర్ణయించుటకంటె విశేష మేమియుఁ జేయునది కాకపోవుటచే మిగిలిన సర్వమానసిక కర్మలను మనస్సుచేతనే చేయవలసి వచ్చు నని వెనుక నాలవ ప్రకరణములోఁ జెప్పఁబడినది. అనఁగా: ఉపాసనను మనస్సుచే నుపాస్యముఁ (అనఁగా: దేనిపై ప్రేమ నుంచవలయునో యావస్తువును) నను రెండువిషయము లుండవలయును. కాని యుపనిషత్తులలో, నేశ్రేష్ఠమయిన బ్రహ్మస్వరూప ముపపాదింపఁబడినదో యది యింద్రియాతీతము, అవ్యక్తము, అనంతము, నిర్గుణము "ఏక మే వాద్వితీయః" అగుటచే నుపాసన నచ్చోనుండి యారంభము చేయుటకు శక్యము కానేరదు. కారణ మేమి యనఁగా: ఈ శ్రేష్ఠమగు బ్రహ్మస్వరూప మెప్పు డనుభవగోచరమగునో యప్పుడు మనస్సు భిన్నముగ నుండదు. అనఁగా: ఉపాస్యము ఉపాసకుఁడు, లేక, జ్ఞాత, జ్ఞేయము అను రెండును నేకరూపము లగుచున్నవని వెనుక నధ్యాత్మ ప్రకరణములోఁ జెప్పఁబడినది. నిర్గుణబ్రహ్మము చరమసాధ్యముగ నున్నది; సాధనము కాదు; మఱియు నేసాధనముతో నైనను నిర్గుణబ్రహ్మముతో తాదాత్మ్యమును (ఏకరూపము) సంపాదించుకొనుటకు పాత్రత మనస్సునకుఁ గలిగినదే కాని యీ శ్రేష్ఠమగు బ్రహ్మస్వరూపసాక్షాత్కారము కాదు. కావున సాధనములను సమకూర్చుకొని చేయు నుపాసనలో విషయమగు బ్రహ్మస్వరూపము రెండవతరగతిలోనిది. (అనఁగా: ఉపాస్యము నుపాసకము నను భేదములో మనస్సునకు గోచర మగునది సగుణమే యని తాత్పర్యము). మఱియు నందువలన నుపనిషత్తులలో నచ్చటచ్చట బ్రహ్మయొక్క యుపాసన జెప్పఁబడినదో యచ్చటచ్చట నుపాస్యబ్రహ్మము అవ్యక్తమయినను సగుణమే వర్ణింపఁబడినది. శాండిల్యవిద్యయందు దేని నుపాసింపు మని చెప్పియున్నదో యాబ్రహ్మ మవ్యక్త మనిరాకారము నయినను, మన ప్రాణశరీరము, సత్యసంకల్పము, సర్వగంధము, సర్వ

రసము, సర్వకర్తయు నని మనస్సునకు గోచరమగు గుణములతోఁ గూడి యుండవల యునని ఛాందోగ్యోపనిషత్తునందుఁ జెప్పఁబడినది (ఛాం. ౩. ౧౪). ఉపాస్యబ్రహ్మ మిచ్చోట సగుణ మైనను 'అవ్యక్తము' అనఁగా: నిరాకారమై యున్నది. కాని మనుజులమనస్సుయొక్క స్వభావము ననుసరించి పరిశీలింపగా "సగుణవస్తువులలో సైత మేది యవ్యక్తమో (అనఁగా: ఏదయిన నొకరూపము గంధము మొదలగుగుణము లేకపోవుటచే నేత్రాదీంద్రియములకు గోచరము కాదో) దానిపై ప్రేమ నుంచుటచేఁ గాని, లేక, దాని నెల్లప్పుడును చింతించుటచేఁ గాని, మనస్సు నద్దానివిషయమై స్థిరమైనదిగ నొనర్చికొని వృత్తిని తదాకారముగఁ జేయుటయే మిక్కిలి కష్టమైనది. యేలయన? దుఃఖసాధ్యమైనది. కారణ మేమి యన, మనస్సనునది స్వభావముగనే చంచలమైనందున నింద్రియగోచరమగు నేవస్తువైనను, నాధారార్థమై మనస్సున కెదురుగ నుండినఁగాని విషయమునను స్థిరమగుటకు వీలులేక మాటిమాటికిఁ జెలియనటులే యుండును. చిత్తస్థైర్యమను నీవ్యానసికకర్మ గొప్పగొప్ప జ్ఞానులకు సైతము దుష్కరముగఁ దోఁచును; సామాన్యమనుజునివిషయమై యేమి చెప్పవలయును? కావున భూమితిశాస్త్రము నభ్యసించుచున్నప్పు డేరీతిగ ననాది యనంతము వెడల్పులేనిది కావుననే యవ్యక్తమయినది. అయినను, నిడివి యను గుణము దానియందుండుటచే, సగుణమైనరేఖయొక్క కల్పన మనస్సున కెట్టుటకై యారేఖయొక్క చిన్నభాగమును, నమూనాగా, బల్లపై వ్యక్తముగ వ్రాసిచూపవలసి వచ్చునో యారీతిగనే సర్వకర్త, సర్వశక్తియుతుఁడు, సర్వజ్ఞుఁడు గను కనే సగుణుఁడైనను నిరాకారుఁడు (అనఁగా: అవ్యక్తుఁడు) నగుపరమేశ్వరునియందు ప్రేమ స్థిరమై వృత్తి తదాకార మగుటకు మనస్సున కెదురుగ నేదైన (అనఁగా: ప్రత్యక్షనామరూపాత్మకమగు వస్తువు) నుండిననే కాని సామాన్యులకు సాధ్యము కానేరదు.* యేమన? మొదట దేనినైన నొక వ్యక్తవస్తువును చూచిననే కాని

* ఈవిషయమున, "శ్లో. అక్షరావగమలబ్ధయే యథా స్థూలవర్తులదృషత్పరిగ్రహః,
శుద్ధబుద్ధపరిలబ్ధయే తథా దారుమృణ్మయశిలామయార్చనమ్."

"అక్షరములను దెలిసికొనుటకై (బాలురకు) గుండ్రనిఱాతిముక్కల నక్షరములనుగఁ జెక్కి చూపించుటవలెనే (నిత్య) శుద్ధబుద్ధపరబ్రహ్మజ్ఞానము కలుగుటకొఱకు కొయ్యలు, మన్ను, ఱాయి వీనితోఁ జేయఁబడిన విగ్రహములను స్వీకరించుచున్నారు" అని యోగవాసిష్ఠమున నున్నదని కొందఱనియెదరు; కాని, యీశ్లోకము గురుయోగవాసిష్ఠమునఁ గానరాదు.

యవ్యక్తవస్తువుయొక్క కల్పన మనుజులయొక్క మనస్సునందు స్ఫురించుటకు శక్యము గాదు. ఉదాహరణము: ఎఱుపు, పసుపు మొదలగు వ్యక్తపురంగులను మొదట నేత్రములతోఁ జూచినపిదప 'రంగు' అను సామాన్యమును, అవ్యక్తము నగుకల్పన మనుష్యునియొక్క మనస్సునందు స్ఫురించుచుండు ననియు, మఱియొక విధమున స్ఫురింప దనియు స్పష్టమగుచున్నది. కాని దానిని నీవు మనుజునియొక్క మనస్స్వభావ మనియైనను జెప్పుము, లేక, దోష మనియైనను జెప్పుము. ఏమి చెప్పినను మనస్సుయొక్క యీస్వభావ మెంతపర్యంతము దేహధారి యగుమనుజు నకుఁ దీసి పారవైచుటకు సాధ్యము కాదో యంతపర్యంతము నుపాసనార్థమై (అనఁగా: భక్తికొఱకు) నిర్గుణములో నుండి సగుణములోనికిని, దానియందు కూడ, నవ్యక్తమగు సగుణమునుండి వ్యక్తమయిన సగుణములోనికిని, దిగినఁ గాని సాధ్యము కానేరదు. కావున వ్యక్తోపాసనయొక్క మార్గ మనాదినుండియు ప్రచారములోనికి వచ్చి యున్నది. తుదకు రామతాపనీయాద్యుపనిషత్తులయందు సైతము, ప్రత్యక్షముగ మానుషరూపధారియగు వ్యక్తమయిన బ్రహ్మస్వరూపము యొక్క యుపాసన చెప్పఁబడినది. మఱియు భగవద్గీతయందు సైతము—

"క్లేశో ఽధికతర స్తేషాం అవ్యక్తాసక్తచేతసామ్
అవ్యక్తా హి గతి ర్దుఃఖం దేహవద్భి రవాప్యతే."

"అవ్యక్తమునందుఁ జిత్తము నేకాగ్రముగఁ జేయుట చాల కష్ట మగును, కారణ మేమి యనఁగా: దేహేంద్రియధారులైన మనుజులకు నీయవ్యక్తమగు గతిఁ బొందుట స్వభావముగఁ గష్టమగును." (గీ. ౧౨. ౫),—అని యీసిద్ధాంతమే సోపపత్తికముగ ననువదింపఁబడినది. ఈప్రత్యక్షమార్గమునే 'భక్తిమార్గ' మను చున్నారు. బుద్ధిచేఁ బరబ్రహ్మయొక్క స్వరూపమును నిశ్చయించినపిదప అపర బ్రహ్మముయొక్క యవ్యక్తస్వరూపమునందు విచారణమాత్రముచేత మనస్సును స్థిరపఱచుకొనుట యొకానొకబుద్ధిమంతునకు శక్యమగును. ఎవరికిని సాధ్యము కాకపోదు ; కాని యీరీతిననే యవ్యక్తమునందు మనస్సును సక్తముఁజేయుట యనుకార్యమైనను నమ్మకముచేతను, ప్రేమచేతను మాత్రమే సిద్ధించునది యగు టచే నీమార్గమునందును శ్రద్ధ, ప్రేమలయొక్క యావశ్యకత యుండక తప్పదు. కావున నిజముగ విచారించినయెడల సచ్చిదానందబ్రహ్మోపాసనను సైతము ప్రేమమూలక మగుభక్తిమార్గమునందే చేర్పవలయును. అయినను ధ్యానార్థమయి యీమార్గమునందుఁ గైకొనఁబడిన యీ బ్రహ్మస్వరూపము తొలుతనుండియు నవ్య

క్తమును, కేవలబుద్ధిగమ్యమును(అనఁగా: జ్ఞానగమ్యమును) ప్రధానమును నగుటచే నీ క్రియను భక్తిమార్గ మనక, నధ్యాత్మవిచారము, అవ్యక్తోపాసన, లేక, కేవల ముపాసన, లేక, జ్ఞానమార్గము ననుట పరిపాటి; మఱియు నుపాస్యబ్రహ్మము సగుణముగనే యుండవలసివచ్చినను, అదియే యవ్యక్తమునకు మాఱుగ వ్యక్తముగ నుండుటయు, నావ్యక్తస్వరూపము లందు సైతము, ముఖ్యముగ మనుష్యదేహ ధారిగ స్వీకరింపఁబడెనేని, యట్లు స్వీకరించుటయే భక్తిమార్గముగును, కాని, మార్గములు రెండైనను రెంటింటియందు నొకే పరమేశ్వరుఁడే, పొందఁదగినవాఁ డును, తుద కొకే సామ్యబుద్ధియే మనస్సునందుఁ బుట్టును గాన దమశమ యధికా రానుసారముగ నొకేమే మవిరోధకే యెప్పటకు నీరెండును ననాదిసిద్ధములును వేర్వేఱైనవియు నగునిచ్చెనలుగ నున్నవి. మార్గము వేఱగుటచే సాధ్యములు వేఱైనవి కావని స్పష్టముగఁ గాన్పించుచున్నది. వీనిలో నొకనిచ్చెనకు బుద్ధియు, రెండవదానికి శ్రద్ధయు, ప్రేమయు మొదటి మెట్లుగ నున్నవి. మఱియు నేమార్గ మునుండి వెడలినను, తుద కొకే పరమేశ్వరునియొక్కయే, యొకే విధముగు జ్ఞానమే కలుగుటచే, నొకవిధమే యగు మోక్షము లభించు నను సిద్ధాంతము సైతము రెండు మార్గములందు నొక్కరీతినే స్థిరముగ నున్నది; కాని 'జ్ఞానమార్గము శ్రేష్ఠమా? భక్తిమార్గము శ్రేష్ఠమా?' యని చర్చించుటచే లాభ మేమి? రెండు సాధనములును మొదట నధికారితారతమ్యముఁ బట్టి వేర్వేఱైనను పరిణామమునందు సమానమైన యోగ్యత గలవియే కావున రెంటికిని 'అధ్యాత్మ'మను యొకే పేరు గలదనియును జెప్పఁబడెను (గీ. ౧౦. ౧). కాని సాధనము సంబంధమున భక్తిజ్ఞానము లను రెండును సమానమయిన యోగ్యతఁ గలవియే యైనను భక్తియనునది యెప్పుడును నిష్ఠ కాదు. జ్ఞాన మనునది నిష్ఠ (అనఁగా: సిద్ధావస్థయందలి కడపటి స్థితి) కావచ్చు ననునది యీరెండింటిలో నున్న భేదము. అధ్యాత్మవిచారముచేఁ గాని,యవ్యక్తోపాసనచేఁ గాని కల్గుపరమేశ్వరుని జ్ఞానమే భక్తి చేఁ గలదనుమాట (గీ ౧౮. ౫౫) సత్యమే; కాని యీజ్ఞానము కలిగినపిదప నాపురుషుఁడు సంసార మును వదలి, యాజ్ఞానమునందే మగ్నుఁడై యుండు యెడల నతనిని గీత 'జ్ఞాన నిష్ఠుఁడని' చెప్పును; 'భక్తినిష్ఠుఁ'డని చెప్పదు. కారణమేమి యనఁగా : భక్తి యనుక్రియ యుపాస్యము నుపాసకుఁడు నను ద్వైతభావముతోఁ గూడినది యగు టచే కడపటి ద్వైతబ్రహ్మాత్మైక్యస్థితియందు భక్తి గాని యితరమయిన యేయుపాసన గాని యుండ నేరదు. భక్తికి పర్యవసానము జ్ఞాన మగుటచే భక్తి యనునది దానికి సాధనము. సాధ్యము కాదు. కావున నవ్యక్తోపాసన యను విషయమున జ్ఞాన మను

నది యొకప్పుడు సాధనమైనప్పటికిని బ్రహ్మాత్మైక్యముయొక్క యపరోక్షానుభవ మను విషయమున నాజ్ఞానమే నిష్ఠ(అనఁగా: కడపటి స్థితి) కాఁగలదని సారాంశము. మఱియు నీ భేదమును జూపించుట నావశ్యకమైనప్పుడు, జ్ఞానమార్గజ్ఞాననిష్ఠాశబ్దములను,సమానార్థకములుగఁ బ్రయోగింపక యవ్యక్తోపాసనయొక్క సాధనావస్థయందున్న స్థితిని దెలియఁజేయుటకు 'జ్ఞానమార్గ' మనియు, జ్ఞానము కల్గినపిదప సకలకర్మల పరిత్యజించి జ్ఞానమునందె మగ్నుఁడై పోవునట్టి సిద్ధావస్థయందున్న వాని స్థితిని దెలియఁ జేయుటకు 'జ్ఞాననిష్ఠ' యనియు రెండుశబ్దములు ప్రయోగింపఁబడినవి. అనఁగా: అవ్యక్తోపాసన, లేక, అధ్యాత్మవిచారము అనువిషయమున జ్ఞానమనునది యొకసారి సాధన మగునేని (అనఁగా: జ్ఞానమార్గ మగు నేని)అపరోక్షానుభవ మను విషయమునం దదియే నిష్ఠ (అనఁగా : తుదదయినట్టియుఁ గర్మత్యాగరూపమయినట్టియు నవస్థ) కాఁగలదు. మఱియుఁ గర్మయొక్క విషయము నటులె యున్నది. శాస్త్రోక్తమర్యాదానుసారముగ జిత్తశుద్ధ్యర్థమయి యేకర్మ మొదట చేయవలసివచ్చునో యది సాధన మగును. ఈకర్మలచేఁ జిత్తశుద్ధి కలిగి పరిణామమునందు జ్ఞానమును శాంతియు ప్రాప్త మగును. కాని ముందీజ్ఞానమునందే మగ్నుఁడు గాక శాంతిచే నామరణాంతమును నిష్కామకర్మలను జేయుచుండె నేని, జ్ఞానయుక్తనిష్కామకర్మ యను విషయమునందు కర్మ యనునది నిష్ఠకావచ్చును (గీ. ౩. ౩). భక్తివిషయ మట్లు కానేరదు. భక్తి యనునది కేవలము మార్గము. జ్ఞానప్రాప్తికి సాధనము నిష్ఠ కాదు. కావున గీతారంభమునందు జ్ఞానము (సాంఖ్యము), యోగము (కర్మ) అను రెండునిష్ఠలనే యుపన్యసించి వానిలోఁ గర్మయోగనిష్ఠయొక్క సిద్ధికొఱకు నుపాయములు, సాధనములు, విధులు, లేక, మార్గములు నేవియో చెప్పుచు(గీ.౭. ౧), నవ్యక్తోపాసన(జ్ఞానమార్గము),వ్యక్తోపాసన(భక్తిమార్గము) యనునవి యన్నదమ్ములవలె పూర్వాపరములై నడచివచ్చుచున్న రెండుసాధనములని చెప్పి యారెంటిలో నవ్యక్తోపాసన క్లేశమయ మగుటచే, వ్యక్తోపాసన, లేక, భక్తి యను సాధన మధిక సులభము (అనఁగా: ఎల్లవారికి నాచరించుటకుఁ దగినట్లున్నది) అని చెప్పఁబడినది. "తుజ వ్హావాఅహేదేవ తరి హా సులభ ఉపాయ" (గా ౩౦౦౨)—అనియే యీవిషయమున గీత చెప్పును. ప్రాచీనోపనిషత్తులలో జ్ఞానమార్గమే విచారింపఁబడియున్నది. మఱియు శాండిల్యాదిసూత్రములు, లేక, భాగవతాదిధర్మములును భక్తమార్గముయొక్క మాహాత్మ్యము నే స్తుతించుచున్నవి. కాని జ్ఞానమార్గభక్తిమార్గములకు సాధన మను సంబంధముచే నధికారితారతమ్యమును బట్టి భేదమును జూపి రెండింటికిని తుదకు నిష్కామకర్మతో నైక్యము చేయుట

యను కార్యము గీతలయందువలె సమబుద్ధితో, నేయితర ప్రాచీనగర్మగ్రంథము నందును చేసినట్లు స్పష్టముగఁ గాన్పింపదు.

సర్వభూతములయందొక పరమేశ్వరుఁడే యని యీశ్వరస్వరూపముయొక్క యథార్థమును, ననుభవాత్మకమయిన జ్ఞానము గలుగుటకు దేహేంద్రియధారులైన మనుజు లేమి చేయవలసినదియు, పైన చెప్పిన ప్రకారముగ విచారించితిమేని, అనాదియు, ననంతము, ననిర్వాచ్యము, నచింత్యము, 'నేతి నేతి' యను వాక్యములచేఁ జెప్పఁబడునదియు నగు నీపరమేశ్వరస్వరూపము శ్రేష్ఠమయిన దయినను నది నిర్గుణము, అజ్ఞేయము, అవ్యక్తము నగుటచే మనము ననుభవములోనికి వచ్చినప్పు డుపాస్యుఁడు, నుపాసకుఁడు నను నీద్వైతభావ ముండక పోవుటచే నుపాసన యచ్చోనుండి యారంభింపఁబడుటకు శక్యము కాదనియు, నది సాధ్యము గాని, సాధనము కాదనియుఁ దోఁచును. మఱియు తద్రూపమగు నద్వైతముయొక్క స్థితి నొందుటకు నుపాసన యనునది యుపాయము గావున, నీయుపాసన కొఱకై యేవస్తువు కైకొనఁదగినదో యది సగుణముగనే యుండ వలసివచ్చును. సర్వజ్ఞుఁడు, సర్వశక్తియుతుఁడు, సర్వవ్యాపియు, నిరాకారుఁడు నగు బ్రహ్మముయొక్క స్వరూప మటు లున్నది. అనఁగా సగుణముగ నున్నది. కాని యది కేవలము బుద్ధిగమ్యము, అవ్యక్తము, (అనఁగా: ఇంద్రియములకు నగోచరము) అగుటచే నుపాసన నొనరించుట క్లేశమగును. ఈయుపాసనకొఱకు పరమేశ్వరునియొక్క యీరెండుస్వరూపములకంటె, నేపరమేశ్వరుఁ డచింత్యుఁడును, సర్వసాక్షియు, సర్వవ్యాపియు, సర్వశక్తియుతుఁడును, జగదాత్మయు నయి మన మాతనితో మాటలాడునట్లు మనతో మాటలాడునో, మనపై మమతను జెందునో, మనకు సన్మార్గమును జూపి సద్గతి నిచ్చునో, యెవరిని మనము మనసంబంధమైనవాఁ డని చెప్పుదుమో, మనయొక్క సుఖదుఃఖముల నెవరికిఁ దెలియఁ జేయవలయునో, యెవరు మనయొక్క యపరాధములను క్షమింతురో, నేను నీవాఁడ ననియు నీవు నావాఁడ వనియు మన మెవనితోఁ జెప్పుదుమో, యెవఁడు మనలఁ దండ్రివలె రక్షించునో, తల్లివలెఁ బోషించునో, లేక, "గతిర్భర్తా ప్రభుః సాక్షీ నివాసః శరణం సుహృత్" (గీ. ౯. ౧౮)—నాయొక్క గతి, నాకు పోషణకర్త, నాకు ధని, నాకు సాక్షి, నాయొక్క నివాసమునను నాయొక్క విశ్రాంతికిని నివాసస్థానమో, నాయొక్క కడపటి యాధారమును మూలస్తంభమును, నాయొక్క స్నేహితుఁడును, కింకరుఁడునై యుండెనో, పిల్లవానివలె నే

నెవరిని ప్రేమతోడను, లాలనతోడను జూతునో, యట్టి సత్యసంకల్పుఁడును, సకలైశ్వర్యసంపన్నుఁడును, దయాసాగరుఁడును, భక్తవత్సలుఁడును, పరమపవిత్రుఁడును, పరమోదారుఁడును, పరమకారుణికుఁడును, పరమపూజ్యుఁడును, సర్వసుందరుఁడును, సకలగుణనిధానమును, లేక, సంక్షేపముగఁ జెప్పవలెనివచ్చినచో సగుణుఁ డనియు, ప్రేమగమ్యుఁ డనియు, వ్యక్తుఁడనియు (అనఁగా: ప్రత్యక్షరూపధారి యనియు), సులభుఁడు నగు పరమేశ్వరుఁడే మనుజాతియొక్క భక్తికొఱకు స్వభావముగనే యవతరించుచున్నాఁడని, ఈధర్మముఁ జూచినను గాన్పించుచున్నది. మూలమునందు 'ఏక మేవాద్వితీయం' అయిన పరబ్రహ్మము, ప్రేమయు, శ్రద్ధయు మొదలుగఁ గలిగినమనోమయములగు నుపనేత్రములచే మనుజులకు గోచర మగును. కడపట చెప్పఁబడిన రెండువిధములయిన స్వరూపములనే వేదాంతశాస్త్రమునం దీశ్వరుఁడని యనుచున్నారు. "పరమేశ్వరుఁడు సర్వవ్యాపి యైనను పాండురంగమూర్తియు, విఠోబాయును నేల చిన్నమూర్తులుగ నున్నారు?" అను ప్రశ్నమునకు "హారితుకొమ్హణె అవఘా ఏకలా, పరిహాథాకులా భక్తసారీ." "ఒకహరియే యంతటను వ్యాపించినవాఁడుగను,సర్వసముఁడుగ నున్నాఁడు; అయినను భక్తికొఱకు ఆభగవంతుఁడు కొద్దివాఁ డగుచున్నాఁడు"—అని తుకారాంబువాగారు సమాధానమును జెప్పిరి (గా. ౩౮. ౭). ఈసిద్ధాంతమే వేదాంతసూత్రములయందు వ్రాయఁబడినది (౧. ౨. ౭). ఉపనిషత్తులలో నేయేస్థలములయందు బ్రహ్మోపాసన వర్ణింపఁబడినదో యాయాస్థలములయం దెల్ల ప్రాణము మనస్సు మొదలగు సగుణవస్తువులును,వ్యక్తవస్తువులును మాత్రమే నిర్దేశింపఁబడక యొకానొకప్పుడు సూర్యుఁడు (ఆదిత్యుఁడు), లేక, యన్నము మొదలగు సగుణము లగు వ్యక్తపదార్థములయొక్క యుపాసనయుఁ జెప్పఁబడినది (తై. ౩. ౨. ౬; ఛాం. ౭). మఱియు శ్వేతాశ్వతరోపనిషత్తునందు "మాయాం తు ప్రకృతిం విద్యాత్ మాయినం తు మహేశ్వరమ్"—"ప్రకృతికి మాయ యని పేరు గాన, నామాయకధిపతి యగువాఁడే మహేశ్వరుఁడు" (శ్వే. ౪. ౧౦) అని యీశ్వరలక్షణము చెప్పినపిదప "జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః"—"ఈదేవుని తెలిసికొనె నేని సర్వపాశములనుండియు ముక్తుఁడగును (౪-౧౬) అని యనేకస్థలములయందు గీతలయందువలెనే సగుణుఁ డని చెప్పఁబడినది (గీ. ౧౦. ౩.). ఉపాస్య బ్రహ్మముయొక్క చిహ్నము, అనవాలు, అవతారము, అంశ, లేక ప్రతినిధి యని పేర్కొని యుపాసనార్థమై యాప్రత్యక్షము లైన యీనామరూపాత్మకములగు వస్తువులనే వేదాంతశాస్త్రమునందు

'ప్రతీక' మని చెప్పుదురు. ప్రతీక (ప్రతి+ఇక) అనఁగాఁ దనవైపునకు, 'ప్రతి = తెలిసిన' అని ధాత్వర్థము గాన నేవస్తువుయొక్క యేదైనను నేప్రదేశమునకు మొదట గోచరమై దానిమూలమున నసలువస్తువుయొక్క జ్ఞానము మనకుఁ గలుగునో యాభాగమును 'ప్రతీక'మందురు. ఈన్యాయముచే సర్వవ్యాపియగు పరమేశ్వరుని జ్ఞానము గలుగుటకు నాతనియొక్క యేదైనొక ప్రత్యక్షమగు భాగమును, లేక, అంశరూప మయినవిభూతియు ప్రతీకముగాఁగలదు. ఉదాహరణము: మహాభారతమునందున్న బ్రాహ్మణవ్యాధసంవాదమునందు వ్యాధుఁడు బ్రాహ్మణునకు నధ్యాత్మజ్ఞానమును జెప్పినపిదప తుదకు "ప్రత్యక్షం మమ యో ధర్మస్తం చ పశ్య ద్విజోత్తమ"—"నాయొక్క ధర్మము నిప్పుడు ప్రత్యక్షముగఁ జూడుము" (మ. భా. వన. ౨౧౩.౩) అని చెప్పి యాబ్రాహ్మణుని వ్యాధుఁడు వృద్ధులగు తనతల్లిదండ్రులకడకుఁ దోడ్కొని పోయి, "వీరు నాకుఁ బ్రత్యక్షదేవతలు" అని మనస్సున ధ్యానించుకొని యీశ్వరుని సేవించునట్లుల సేవించుటయే నా ప్రత్యక్షధర్మ మని చెప్పెను. మఱియు నీయభిప్రాయమునే మనస్సున నిడికొని తన వ్యక్తస్వరూపముయొక్క యుపాసనను చెప్పక మునుపు భగవంతుఁడు గీతలయందు భక్తిమార్గము—

"రాజవిద్యా రాజగుహ్యం పవిత్ర మిద ముత్తమమ్,
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తు మవ్యయమ్."

"(సర్వవిద్యలలోను శ్రేష్ఠమైనది) (రాజవిద్యయు) (సర్వగుహ్యములలోను శ్రేష్ఠమైనది) (రాజగుహ్యము) ఉత్తమమును బవిత్రమును ప్రత్యక్షముగఁ గాన్పించునదియు, ధర్మానుకూల మయినదియు, సుఖముగ నాచరించుటకు యోగ్యమయినదియు, నక్షయ్యమును నైనది" (గీ. ౯. ౨) అని చెప్పెను. రాజవిద్యారాజగుహ్యములను నీరెండు సమాసములకును 'విద్యానాం రాజా' యనియు 'గుహ్యానాం రాజా' యనియు (విద్యలకు రాజు, మఱియు గుహ్యములకు రాజు) విగ్రహము గాఁ, సమాసమైనపిదప దానియందున్న రాజశబ్దము సంస్కృతవ్యాకరణనియమానుసారముగ పూర్వమునందుఁ బ్రయోగింపఁ బడవలసివచ్చును. కాని దీనిని మఱియొకవిధముగ "రాజ్ఞాం విద్యా (రాజులయొక్క విద్య) యని మఱియొక విగ్రహముఁ జేసికొని, యనేకులు యోగవాశిష్ఠమునందు చెప్పఁబడినటులు (యో. ౨. ౧౧. ౧౬. ౧౮.), ప్రాచీనులగు ఋషులు రాజులకు బ్రహ్మవిద్య నుపదేశించినందున బ్రహ్మవిద్యకే, లేక, యధ్యాత్మజ్ఞానమునకే, రాజవిద్య

యనియు, రాజగుహ్య మనియు పేర్లు వచ్చినవనియు, కావున గీతలయందున్న రాజ
విద్యా రాజగుహ్యము లను నీరెండుశబ్దములకును రాజుల కుపదేశింపఁబడిన
విద్యయు గుహ్యము నని యర్థము చెప్పవలయుననియు (అనఁగా: అధ్యాత్మ
జ్ఞానము వివక్షితము గాని, భక్తి వివక్షితముగా నేరదనియు) వారి యభిప్రాయము.
గీతలలోనున్న మార్గమును మనువు, ఇక్ష్వాకు మొదలగు రాజులయొక్క పరంపర
చేతనే ప్రవర్తింపఁజేయఁబడినది (గీ. ౪. ౧). కాన, 'రాజవిద్యా రాజగుహ్యం'
అను నీరెండుశబ్దములను రాజులయొక్క విద్య, రాజులయొక్క గుహ్యము
(అనఁగా: రాజమాన్యములగు విద్యాగుహ్యము) లనునర్థములందే గీతలలోఁ బ్రయో
గింపఁ బడలేదని చెప్పుటకు సాధ్యము కాదు. కాని యీయర్థమును స్వీకరించి
నను ప్రకృతస్థలమునందున్న యీశబ్దములు జ్ఞానమార్గము నుద్దేశించి ప్రయోగింపఁ
బడలేదని తెలిసికొనవలయును. కారణమేమి యనఁగా: ఈశ్లోకము గీతలలో నే
యధ్యాయమునఁ జెప్పఁబడినదో దానియందు నుత్తమమైన భక్తిమార్గమె ప్రతి
పాద్యమై యున్నది (గీ. ౯. ౨౨—౩౧). మఱియు సాధ్యమైన బ్రహ్మ మొక్క
టయినను, అధ్యాత్మవిద్యయందున్న సాధనాత్మకమైన జ్ఞానమార్గము కేవలము
బుద్ధిగమ్యమును, 'అవ్యక్తగతినే యవ్యక్తము' సదుఃఖకారకము గాని గీతలయందే
స్పష్టముగఁ జెప్పఁబడినందున (గీ. ౧౨. ౫) తద్విరుద్ధముగ దానినే భగవంతుఁ
డిప్పుడు ప్రత్యక్షావగమం అనఁగా: వ్యక్తము మఱియు 'కర్తుం సుసుఖం' అనఁగా:
ఆచరించుట సుఖకారక మనియు చెప్పుట సంభవించునని తోఁచును. కావున
ప్రకరణ సామ్యముకొఱకును, కేవల భక్తిమార్గమునకే సరిగ సంబంధించునది యగు
టచేతను, రాజవిద్యాశబ్దమునచే భక్తిమార్గమె యిచ్చో వివక్షితమయి యున్నదని
సిద్ధమగును. 'విద్య' యనుశబ్దము కేవల బ్రహ్మజ్ఞానవాచకముగ నేగాక పరబ్రహ్మ
నెఱుఁగుటకు నేసాధనములు, లేక, మార్గములు గలవో తద్వాచకముగ నైత ముప
నిషత్తులలోఁ బ్రయోగింపఁబడినది. ఉదాహరణము, శాండిల్యవిద్య, ప్రాణవిద్య,
హార్దవిద్య మొదలగునవి; మఱియు వేదాంతసూత్రములలోఁ దృతీయాధ్యాయము
నందలి తృతీయపాదమునం దుపనిషత్తులలోఁ జెప్పఁబడిన యీ సర్వప్రజ్ఞలును
(అనఁగా: సాధనములు) విచారింపఁబడినవి. ఈవిద్య గుప్తముగనుండుటచే ముఖ్య
శిష్యులకే తప్ప నితరుల కెవ్వరికిని పూర్వ ముపదేశింపకుండ నుండిరనియు, నుప
నిషత్తులయందుఁ గానిపించుచున్నది. కావునను విద్యను గైకొనినను నది గుహ్య
ముగనే యుండవలయును; కాని బ్రహ్మప్రాప్తిని గుఱించి సాధనభూతములైన
యీయేగుహ్యవిద్యలు, లేక మార్గములు గలవో యవి యనేకము లున్నను వాని

యన్నింటిలోను గీతలయందున్న భక్తిమార్గరూపమగువిద్యయే యనఁగా: సాధనమే శ్రేష్ఠము. (విద్యానాంచ, గుహ్యానాం చ రాజా). కారణ మేమి యన: జ్ఞానమార్గమునందలి విద్యవలె యది 'యవ్యక్తము' కాక, నేత్రములకుఁ బ్రత్యక్షముగఁ గాన్పించునదిగ నున్నది. మఱియు నందువలన దానియొక్క యాచరణమును సుఖముగఁ జేయవచ్చును అని మామతమునందు పైశ్లోకమునకు భావార్థకముగనున్నది. గీతలయందు కేవలము బుద్ధిగమ్యమగు జ్ఞానమార్గమే ప్రతిపాద్యమైనయెడల వైదిక ధర్మములయందున్న సర్వసాంప్రదాయములవారికిని వేలకొలఁది వత్సరములుగ నేటివఱకుఁ నీగ్రంథవిషయమున నింతగౌరవ ముండునా యని తోఁచును. లోకులకు గీతయందున్న మాధుర్యము, ప్రేమ, లేక, రసపూర్ణత యనునది దానియందుఁ బ్రతిపాదింపఁబడిన భక్తిమార్గముయొక్క పరిణామమే యై యున్నది. పరమేశ్వరునియొక్క ప్రత్యక్షావతారమైన శ్రీకృష్ణుఁడే మొదటగీతాధర్మములఁ జెప్పువాఁడు, మఱియు దానిలోను, అజ్ఞేయమగు పరబ్రహ్మముయొక్క శుష్క-జ్ఞానమును జెప్పక ప్రత్యేకముగను "నాయందుసర్వము ఓతప్రోతముయియున్నది" (గీ. ౭. ౭.) "ఈసమస్తమును నాయొక్క మాయయే" (గీ. ౭. ౧౪); "నాకంటె వేఱుగు రెండవవస్తువేదియులేదు." (గీ. ౭. ౭.); "నాకు శత్రువులును మిత్రువులును సమానులే." (గీ. ౯. ౨౯); "నేనే యీజగత్తును బుట్టించినాఁడను" (గీ. ౯. ౪) అనియుఁ, తుదకు "నేనే బ్రహ్మమునకు; మోక్షమునకును మూలభూతుఁడను (గీ. ౧౪. ౨౭.). "నేను పురుషోత్తముఁడను (గీ. ౧౫. ౧౮.); కావున సర్వధర్మములను వదలి నీవు నన్ను ఒకనినే సేవింపుము. నేను నిన్ను సకలపాపములలో నుండి ముక్తుఁడనుగఁ జేయుదును; భయపడకుము." (గీ. ౧౮. ౬౬) అనియు తనయొక్క సగుణమును, వ్యక్తము నయినరూపము నుద్దేశించి భగవంతుఁ డర్జునున కుపదేశించెను. అందువలన సమదృష్టి, పరమపూజ్యుఁడును ప్రేమపూర్ణుఁడు నయినపురుషోత్తముని యెదుట మనము సాక్షాత్తుగా నిలువఁబడియున్నామని శ్రోతకు భావను పుట్టును గాన నాత్మజ్ఞానమునం దతనికి దృఢనిష్ఠ గలుగుటయే కాక యొకప్పుడు జ్ఞానము, భక్తి యనువానిని వేఱువేఱుగ విభజింపక జ్ఞానమునందు భక్తియును, భక్తియందు జ్ఞానమును గుంభితముగ నుండుటచే జ్ఞానభక్తులు, లేక, బుద్ధిప్రేమలు అనువానికిఁ బరస్పరవిరోధము లేమిచే పరమేశ్వరునియొక్క జ్ఞానమువలెనే దానియందున్నరసము సైతము మనుష్యగోచర మగును. మఱియు సర్వభూతములయందు నాత్మౌపమ్యబుద్ధి స్ఫురించుటచేఁ దుదకుఁ జిత్త

మునకు విలక్షణమగు శాంతియు, సమాధానసుఖమును ప్రాప్తమగును. పాలలోఁ బంచదార వేసినటుల దీనియందే కర్మయోగముయొక్క భారము వేయఁబడినది; కాని గీతలయందున్న జ్ఞానము ఈశావాస్యోపనిషత్తులోఁ జెప్పినటుల మృత్యువును, అమృతమును—అనఁగా: ఇహలోకము పరలోకము—కలిసి శ్రేయస్కర మగు నని మనపండితులు సిద్ధాంతము చేసినందుల కేమియు నాశ్చర్యము లేదు. పైవివేచనవలన, భక్తిమార్గమనఁగా నేమి? జ్ఞానమార్గమునందును భక్తిమార్గమునందును గల సామ్యవైషమ్యము లేవియైనదియు, భక్తిమార్గమును రాజమార్గము (రాజవిద్య) సులభమైన నిచ్చెన యని యేల చెప్పుచున్నదియు, గీతలయందు భక్తి స్వతంత్రనిష్ఠ యని యెందులకుఁ జెప్పఁబడదో యదియుఁ జదువరులకు స్పష్టమగును; కాని జ్ఞానప్రాప్తికి నీసులభము, ననాది, ప్రత్యక్షమునగు మార్గమునందు సైతము మోసపోవుస్థల మేది గలదో దాని నిప్పుడు చెప్పవలయును. చెప్పనంతట నామార్గమునఁ బోవుబాటసారులు భ్రమపడి యపమార్గమునఁ బడవచ్చును. భగవద్గీతలో నీయపమార్గము స్పష్టముగఁ జెప్పఁబడినది. వైదికభక్తిమార్గమునం దితరమగు భక్తిమార్గములకంటె నుండు విశేష మిదియే. పరబ్రహ్మమందగు మనస్సుయొక్క యాసక్తి దృఢమై చిత్తశుద్ధి ద్వారా సామ్యబుద్ధి యుత్పన్న మగుటకు సామాన్య మనుజులయెదుట పరబ్రహ్మముయొక్క "ప్రతీక" మని యేదైన నొక సగుణవస్తు వనఁగా వ్యక్తమగు వస్తు వుండవలయును. లేనిచోఁ జిత్తము స్థిరము కానేరదను నది మాత్రమే విచారింప, నది యెల్లరకు నంగీకార్యముగ నున్నను, ఈప్రతీకము లెట్లుండవలయు ననువిషయమున ననేకపర్యాయములు కలహించుచున్నారనియు, నితిహాసములవలన స్పష్టమగును. అధ్యాత్మజ్ఞానదృష్టిచేఁ జూచితి మేని యీపరమేశ్వరుఁడు జగత్తునం దెచ్చటను లేకపోఁడు. మఱియు భగవద్గీతలయందును అర్జునుఁడు "నిన్ను ఏయేవిభూతులయొక్క రూపముచేఁ జింతింపవలయునో (భజింపవలయునో) ఆవిభూతులను నాకుఁ జెప్పుము" (గీ. ౧౦. ౧౭) అని శ్రీకృష్ణుని ప్రశ్నచేసి పిదప పదియవయధ్యాయమునందు భగవంతుఁ డింద్రియములలో మనస్సు, స్థావరములలో హిమాలయము, యజ్ఞములలో జపయజ్ఞము, సర్పములలో వాసుకి, దైత్యులలో ప్రహ్లాదుఁడు, పితరులలో నర్యముఁడు, గంధర్వులలో చిత్రరథుఁడు, వృక్షములలో నశ్వత్థము, పక్షులలో గరుడుఁడు, మహర్షులలో భృగువు, అక్షరములలో అకారము, ఆదిత్యులలో విష్ణువు, మొదలగుస్థావరజంగమాత్మక మగు సృష్టియందు నాలుగుమూలలు వ్యాపించియున్న తనయనేకవిభూతులను వర్ణించి తుదకు—

"యద్యద్విభూతిమత్ సత్త్వం శ్రీమదూర్జితమేవ వా,
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్." (గీ. ౧౦. ౪౧);

"ఓ యర్జునా! ఏయేవస్తువులు వైభవముతోడను, లక్ష్మితోడను, ప్రభావముతోడను కూడుకొనియున్నవో యవి యన్నియు నా తేజస్సుయొక్క యంశమునుండి పుట్టినవని యెఱుంగుము" వివేక మేమి చెప్పవలయును? నాయొక్క యొకఅంశముచేతనే యీసర్వజగత్తును వ్యాపించియున్నాను అని చెప్పెను. మఱియు దీనియనంతరమునందు నధ్యాయములో విశ్వరూపదర్శనముచే నీసిద్ధాంతమున నర్జునునకుఁ బ్రత్యక్షజ్ఞానము పుట్టునట్లు చేయఁబడినది. జగత్తున కంటికిఁ గాన్పించు వస్తువులు, గుణములు, పరమేశ్వరునియొక్క రూపములే (ప్రతీకములే) యైనయెడల, వానిలోఁ బరమేశ్వరుఁ డొకదానియందే యున్నాఁడనియు మఱియొకదానియందు లేఁడనియు నెవఁ డెట్లు చెప్పును? అతఁడు దూరమునందున్నను సమీపమునందున్నాఁడు; సద్రూపుఁడు నసద్రూపుఁడు నగుటచే నీరెండింటికి పరమందున్నాఁడు; లేక, గరుడుఁడు- సర్పము, మృత్యువు-చచ్చువాఁడును, విఘ్నకర్త-విఘ్నహర్త, భయకృత్తు-భయనాశనుఁడు, ఘోరుఁడు-అఘోరుఁడు, శివుఁడు-అశివుఁడు, వృష్టిని కలుగఁజేయువాఁడు - అరికట్టువాఁడును (గీ. ౯. ౧౯ మఱియు ౧౦. ౩౨) నతఁడే యయి యున్నాఁడని యంగీకరించుటయే శాస్త్రమూలముగఁ దెలియును. మఱియు భగవద్భక్తుఁడగు తుకారాంబువాగారును—

"తుకా మ్హణే జే జే బోలా, తే తే సాజే యా విఠ్ఠలా".
(తు. గా. ౩౦౬౨. ౪)

"మన మేరీతిగఁ జెప్పినను నది యాభగవంతునియొక్క మహిమకుఁ దగియే యుండును."—అని చెప్పిరి. జగత్తుయొక్క ప్రతివస్తువును ఇట్లంతమునుబట్టి పరమేశ్వరునియొక్క సర్వవ్యాపకమగురూపము నొక్కసారిగ కనిపెట్టలేనివారియవ్యక్తము శుద్ధము నయినరూపమును దెలిసికొనుటకు సాధనములని, లేక, ప్రతీకములని యీయనేకవస్తువులలో నే వస్తువునైనను మొదట నుపాసనార్థమై గ్రహించుటకు నభ్యంతర మేమి? కొందఱు మనస్సునుపాసించెదరేని, కొందఱు జపయజ్ఞములను ద్రవ్యయజ్ఞములను జేయుదురు. ఒకఁడు గరుడుని భజించెనేని యొకఁడు 'ఓమ్' అనుమంత్రాక్షరమును జపియించును. కొందఱు విష్ణువును, కొందఱు శివుని, కొందఱు గణపతిని, కొందఱు భవానిని భజింతురు. కొందఱు మాతాపితరులను పరమేశ్వరుఁడనుబుద్ధితో సేవింతురు. కొందఱు వానికంటె వ్యాపకమైన విరాట్పురుషునియొక్క యుపా

సన శ్రేష్ఠమని యెన్నుదురు. కొందఱు సూర్యుని భజింపుఁడని చెప్పుదురేని, మఱి కొందఱు సూర్యునికంటె కృష్ణుఁడును, రామచంద్రుఁడును శ్రేష్ఠు లని నుడువుదురు; కాని యీసర్వవిభూతియు మూలమునం దొక్కటిగనే యున్న దనుదృష్టి యజ్ఞానముచేఁ గాని మోహముచేఁ గాని చెడిపోవుటచే, లేక, ధర్మమునందు మొదట నేమియు లేమిచే నిట్టియుపాసనలయందే పృథగాభిమాన ముత్పన్నమగును. కావున ననేకసమయములయందు యుద్ధముఁ జేయవలసినంతె యవకాశము గలుగును. వైదిక, బౌద్ధ, జైన, క్రైస్తవ, మహమ్మదీయ ధర్మములయందున్న పరస్పరవిరోధముల నొకవైపున నుంచినను, నొకసగుణమును వ్యక్తము నైన క్రైస్తవమతమునందే యుపాసకులలో విధిభేదములచే నొకరి నొకరు చంపుకొనునట్టిసమయము వచ్చినదని యిరోపాఖండపు ఇతిహాసమునుండి కాన్పించుచున్నది. మఱియు మనదేశమునందున్న సగుణోపాసకులలో నైతె మొకరిదేవుఁడు నిరాకారుఁ డగుట మఱియొకరి సాకారదేవునికంటె బాగుగ నున్నాఁడని వివాదము నేఁటికిని జరుగుచునే యున్నది. భక్తిమార్గమునం దుద్భవించు నీవివాదము నుతీర్మానించుట కేదైన మార్గ మున్నదా? ఉండెనేని యది యెద్దియో చెప్పినఁ గాని భక్తిమార్గము నిరపాయము కానేరదు. కావున గీతయం దీప్రశ్న కేమి యుత్తర మీయఁ బడినదో యిప్పుడు కొంచెము విచారింతెము. హిందూస్థానమునందలి ప్రస్తుతపుస్థితిలో నీప్రశ్నకు యోగ్యమగు నుత్తర మిచ్చుట విశేషమహత్త్వము గలదని చెప్ప నక్కఱ లేదు.

మనస్సును స్థిరపఱచుకొని సామ్యబుద్ధిని సంపాదించుకొనునిమిత్తమై పరమేశ్వరునియొక్క యనేకములగు సగుణవిభూతులలో నేదో యొకజాతియొక్క స్వరూపమును మనస్సున మొదట నుంచుకొనుటయు, లేక, ప్రతీకముని ప్రత్యక్షముగ కంటియెదుట నుంచుకొనుటయు ననునీసాధనము ప్రాచీనము లగు నుపనిషత్తులయందును నుతము చెప్పఁబడినది. లుదకు రామతాపిని వంటియుత్తరోపనిషత్తులలోను, గీతలయందును మాఁడిరూపధారియు, సగుణుఁడు నయినపరమేశ్వరుని యొక్క నిస్సీమము, ఏకాంతము నైన భక్తి యనునదియె పరమేశ్వరప్రాప్తికి ముఖ్యమైన సాధనముగ నంగీకరింపఁబడినది; కాని సాధన మను మిషచే వాసుదేవభక్తి ప్రధానముగఁ జెప్పఁబడి యున్నను నధ్యాత్మదృష్టిలో విచారించితి మేని 'ప్రతీకము' అనఁగా నొకవిధమైనసాధన మగుటచే సత్యుఁడును, సర్వవ్యాపియు, నిత్యుఁడు నైన పరమేశ్వరుఁడు వీనిలో నేప్రతీకమునందు నుండుటకు వీలులేదని

వేదాంతసూత్రానుసారముగ (వే. సూ ४. ౧. ४.) గీతలయందును పిదప స్పష్టముగఁ జెప్పఁబడినది. విశేష మేమి చెప్పవలయును? నామరూపాత్మకమయిన వ్యక్తమును (అనఁగా: సగుణమగు నేవస్తువును) గైకొనినను నది మాయాసంబంధమే యగుటచే సత్యమైన పరమేశ్వరుని చూడవలసినయెడల దృష్టి నివిధమగు సగుణమయిన రూపముకంటె పరముగనే యుంచవలయును. భగవంతుని యొక్క అనేకవిభూతులలో నర్జునునకుఁ జూపిన విశ్వరూపముకంటె విశేషవ్యాపకమగు విభూతి యుండ నేరదని స్పష్టమగుచునే యున్నది. అయిన నీవిశ్వరూపమునే భగవంతుఁడు నారదులవారికిఁ జూపి "నీవు చూచునట్టి యీ నారూపము సత్యమయినది కాదు. ఇది మాయ యగుటచే నాయొక్క సత్యస్వరూపమును జూచుటకు దీనికంటె పరముగనే విచారింపవలయును" అని చెప్పెనని నారాయణీయధర్మములలోఁ జెప్పఁబడినది. (భా. శాం. ३३౯. ४४) గీతయందును—

"అవ్యక్తం వ్యక్తి మాపన్నం మన్యంతే మా మబుద్ధయః,
పరం భావ మజానంతో మమావ్యయ మను త్తమమ్."

"నే నవ్యక్తుఁడ నైనను మూఢులగు లోకులు నన్ను వ్యక్తుఁడు (గీ. ७.२४) అనఁగా మనుష్యదేహధారి యని తలఁచుచున్నారు. (గీ. ౯. ౧౧); కాని యది సత్యము కాదు. నాయొక్క యవ్యక్తస్వరూపమే సత్య మైనదని శ్రీకృష్ణుఁ డర్జునునకు బోధించెను. అటులనే యుపనిషత్తులలో మనస్సు, వాక్కు, సూర్యుఁడు, ఆకాశము మొదలగు ననేకములును వ్యక్తములు నవ్యక్తములు నగు బ్రహ్మప్రతీకము లుపాసనార్థమై చెప్పఁబడియున్నను తుదకు వాక్కునకును, నేత్రములకును, వీనులకును, గోచర మగునది బ్రహ్మముకాదు గాన—

"య న్మనసా న మనుతే యే నాహు ర్మనో మతిమ్,
త దేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే. (కేన. ౧. ५-౮).

"మనస్సుచే నేది తలఁచుకొనుటకు సాధ్యము కాదో, పైఁగా మనస్సే యెవరి మననశక్తి యధీనముగ నుండునో యది సత్యమైన బ్రహ్మ మని నీవు తెలిసికొనుము. దేనిని ప్రతీక మని యుపాసించుచున్నారో యది (నిజమయిన) బ్రహ్మము గాదు."—అని స్పష్టముగఁ జెప్పబడినది. మఱియు "నేతి నేతి" వాక్యముల కును నదియే యర్థము. మనస్సు, ఆకసము, లేక, వ్యక్తోపాసనయొక్క మార్గానుసారముగ సాలగ్రామము, శివలింగము, శ్రీకృష్ణునియొక్క, లేక, సాధుపురుషునియొక్క వ్యక్తమగు మూర్తి, లేక, శిలామయము లేక ధాతుమయ

మయిన దేవతామూర్తులు గలదేవాలయము, లేక, మూర్తి లేకుండుమందిరములు మసీదులు మొదలగువానిలో దేనిని గ్రహించినను నివియన్నియు పిల్లలయొక్క క్రీడాశకటములవలె స్థిరీకరించుటకు (అనఁగా: చిత్తప్రవృత్తిని పరమేశ్వరుని వైపునకు వంచుటకు) సాధనము లగును. వారివారి సంతోషానుసారముగఁ గైకొనఁబడిన రంగువస్త్రములు, చందనము, లేక, కలశము మొదలగునవి కుంటివానికి బండివలె నధికారానుసారముగ నుపాసనార్థమై చెప్పఁబడిన ప్రతీకము లెంత యిష్టము లైనను సత్యమగు పమేశ్వరుఁడు "ఈప్రతీకములలో లేఁడు" "న ప్రతీకే న హి సః" (వే. సూ. ౪. ౧. ౪)——దానికి పరముగ నున్నదని తుదకు తెలిసికొనవలయును. మఱియు నీకారణముచేతనే "నామాయ యెవరికి తెలియదో యట్టిమూఢులు నన్ను తెలిసికొనలేరు" అని భగవద్గీతలయందు సైతము సిద్ధాంతము చేయఁబడిన (గీ. ౭. ౧౩——౧౫ చూడు) భక్తిమార్గమునం దున్న మనుష్యులను దరింపఁజేయుటకై సజీవములు గాని, నిర్జీవములు గాని యయిన మూర్తులయందుఁ గాని, శిలామయములగు భవనములయందుఁ గాని లేముగాన నీప్రతీకములకంటె శ్రేష్ఠమయిన యీశ్వరభావననే యాప్రతీకమునందు తనసౌలభ్యము కొఱ కుపాసకుఁ డుంచుకొనుటయే సత్యమైనతారక మగును. ప్రతీకము శిలామయ మైనను, ధాతుమయ మయినను, లేక, మఱియొకటి యైనను నేమియు విశేషము లేదు. ప్రతీకముకంటె శిలాదులయోగ్యత యెప్పుడు నధికము కానేరదు. ప్రతీకమునందు దేభావన యెటులుండు నటులే యీభక్తియొక్క ఫలమును పరమేశ్వరుఁడు——ప్రతీకముగాదు——నీ కిచ్చుచున్నాఁడు; గాని యీప్రతీకము మంచిదా? లేక, యాప్రతీకముమంచిదయా? యని వివాదపడుటవలన నేమియు విశేషము లేదు. నీయొక్క భావము శుద్ధముకానియెడల ప్రతీక మెంతమంచిదైన నేమి ప్రయోజనము? దినమంతయు లోకులను ముంచవలయునని వ్యాపారము చేయుచు సంధ్యాకాలమునందు, లేక, రాత్రియందు దేవాలయములోనికి దేవతాదర్శనమునకుఁ గాని, లేక, యొకానొక నిరాకారదేవునిమందిరమం దుపాసించు నిమిత్తమయి కాని వెళ్లుటచేఁ బరమేశ్వరప్రాప్తి యగుట యెట్లు సంభవించును?

"విషయీ లోక శ్రవణా యేతీ, తే బాయకాం కడేచ పహాతీ,
చోరటే లోక చోరూన జాతీ, పాదరక్షా." (దాస. ౧౪. ౧౦. ౨౬)

"కొందఱు వైషయికులు కథాశ్రవణముఁ జేయుచు స్త్రీలనే చూచుచుందురు. దొంగ లాసమయముననే చెప్పుల నెత్తుకొని పోవుదురు"——అని పురాణ

ములను వినుటకొఱకును దేవాలయములకును బోవుకొందఱిని సమర్థులు వర్ణించి వారు. కేవలదేవాలయములయందుఁ గాని, దేవతలయొక్క మూర్తులయందే కాని తారకత్వ ముండినయెడల వీరికిని ముక్తి లభింపవలయును. పరమేశ్వరునియందు భక్తి మోక్షార్థమయి యుపయోగించును; కాని, వ్యావహారికము లైన, లేక, స్వార్థము లైన విషయములయం దపేక్ష గలవారు వేర్వేఱు దేవతలనే యారాధింపవలయునని యనేకు లెన్నెదరు. మఱియు నిస్వార్థబుద్ధిచే వారీదేవతలవెంటఁ బడుదురని గీతలయందు నున్నది. (గీ. ౭. ౨౦.) కాని యాదేవతలు వారియారాధనచే సంతసించి ఫలమును తామే యిత్తురు. ఈజ్ఞానము తాత్త్వికదృష్టి ననుసరించి నిజమైనది కాదని యీగీతయే చెప్పఁ జెప్పుచున్నది. "ఏవాసన నైనను మనస్సులో నుంచికొని యే దేవత నారాధించు నాయారాధనయొక్క ఫలము నిచ్చుట యనుకార్యము సర్వవ్యాపియగు పరమేశ్వరునిదియేయై యున్నది. దేవతలది కాదు" అని యధ్యాత్మశాస్త్రముయొక్క స్థిరమయిన సిద్ధాంతము. (వే.సూ. ౩. ౨. ౩౮-౪౧) మఱియు నదియే గీతాతాత్పర్యము. (గీ. ౭. ౨౨) కాని ఫలమిచ్చు పరమేశ్వరుఁ డీరీతిగ నొక్కఁడే యైనను వారివారి యుక్తాయుక్తములగు భావనల ననుసరించి వేర్వేఱగు ఫలము నిచ్చుచుండుటచే (వే. సూ. ౨. ౧. ౩౪-౩౬) నాయాదేవతలయొక్క, లేక, ప్రతీకములయొక్క యుపాసనాఫలములు వేర్వేఱుగ నున్నట్లు మనకుఁ గాన్పించును. మఱియు నీయభిప్రాయమునే మనస్సున నిడికొని—

"శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సః"

"మనుష్యుఁడు శ్రద్ధామయుఁడై యున్నాఁడు. ప్రతీక మేదైనను, నెవరి కెట్టి శ్రద్ధ గలదో యట్లు వారగుదు" రనియు(గీ. ౧౭. ౩; మైత్ర్యు. ౪. ౬;) లేక—

"యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః,
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మామ్."
(గీ. ౯-౨౫)

"దేవతలను భజించువారు దేవలోకమును, పితరులను భజించువారు పితృలోకమును, భూతముల భజించువారు భూతములను, నన్ను భజించువారు నన్నును బొందుచున్నా" రని లేక—

'యే యథా మాం ప్రపద్యంతే, తాం స్తథైవ భజామ్యహమ్.'

"ఎవరు నన్నెటుల భజించుచున్నారో వారి నే నట్లు భజించుచున్నాను" (గీ. ౪. ౧౧)—అనియు భగవంతుఁడు చెప్పినాఁడు. సాలగ్రామ మనునది యొక

బాయిరే. దానియందు విష్ణుభావమునుంచి పూజింతురేని విష్ణులోకమును జెందుదుము. ఆప్రతీకమునే, యక్షరాక్షసాదిభూతములయొక్క బాధలనుండి భయపడి యవియే గొప్పవని యెన్ని, వానిగా భజింతుమేని యాయాయక్షరాక్షసాది భూతములయొక్క భావము ననుసరించి యుండును. ప్రతీకమును బట్టి యుండదు. అనుసిద్ధాంతము మనసర్వశాస్త్రకారులకు సమ్మతమయినదే. మఱియు వ్యవహారమునందు సైతము మూర్తిని పూజించుటకంటె ముందుగఁ బ్రాణప్రతిష్ఠాపనఁ జేయు నాచారమునందున్నరహస్య మిదియే. ఏదేవతయొక్క భావనచే మూర్తియొక్క పూజ చేయవలయునో, యాదేవత ప్రాణప్రతిష్ఠ దానియందుఁ జేయుచున్నారు. మూర్తియందు పరమేశ్వరునియొక్క భావన నుంచక మూర్తి యనఁగా నేదో యొక యాకారము గలిగినమన్ను, ఱాయి, లేక, లోహ మనునూహతో దాని నెవరును బూజింపరు. ఎవఁ డైన పూజించె నేని గీతలయందలి పైఁజెప్పఁబడిన సిద్ధాంతానుసారముగ నతనికి మన్నుయొక్క గాని, లేక, ఱాతియొక్క గాని గతి ప్రాప్త మగు ననునది నిర్వివాదమయి యున్నది. ప్రతీకమునకును, దానియందుంచినభావనకును నీరీతిగ భేదము నెఱిఁగినపిదప ప్రతీక మేదయిన దానివిషయమై పెనఁగులాడుటకు కారణ మేమియు నుండ నేరదు. కారణమేమి యన: ప్రతీక మనఁగ నే దేవుఁడను బుద్ధి యిప్పు డుండ నేరదు. సర్వకర్మలయొక్క ఫలము నిచ్చుసర్వసాక్షియగు పరమేశ్వరునియొక్కదృష్టి భక్తులభావన ననుసరించియే యుండును. కావున "దేవుఁడు భావన నే యపేక్షించును. ప్రతీకము నపేక్షింపఁడు" అని తుకారాంబువా చెప్పినాఁడు. భక్తిమార్గమునందలి యీతత్త్వమును తెలిసికొనినవారియొక్క మనస్సునందు తా ముపాసించు నీశ్వరస్వరూపమే, లేక, ప్రతీకమే సత్యమైనదను. నితరప్రతీకము లసత్య మయిన వనుదురాగ్రహ ముండదు. ఎవరి ప్రతీక మెట్టులున్నను, దానియందు పరమేశ్వరుని భజించువారి కొకయొక పరమేశ్వరు నే పొందుదు రను నుదారబుద్ధియు నుత్పన్నమగును; మఱియు—

"యే ఽ ప్యన్యదేవతాభక్తాః యజంతే శ్రద్ధయాన్వితాః,
తే ఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకమ్." (గీ. ౯. ౨౩)—

"విధి, యనఁగ బాహ్యోపచారము, లేక, సాధనము శాస్త్రోక్తముగఁ గాక పోయినను నితరదేవతలను శ్రద్ధతో (వారియందు శుద్ధమగు పరమేశ్వరభావమునుంచి) పూజించువారు, మఱియొకవిధముగ నన్నే పూజించుచున్నారు." అని భగవంతుఁడు చెప్పినదానియందు నమ్మకము గలుగుటకుఁ బ్రారంభ

మగును. భాగవతమునం దీయర్థమే కొంచెము శబ్దభేదముతో వర్ణింపఁబడినది. (భాగ. ౧౦. పూ. ౪౦. ౭—౧౦) శివగీతయందు మాత్రము పైశ్లోకమే మాత్ర మక్షరమును పొల్లుపడక వ్రాయఁబడినది. (శివ. ౧౨. ౪) మఱియు "ఏకం సద్విప్రా బహుధా వదన్తి" (ఋ. ౧. ౧౬౪. ౪౬) అను వేదవచనమునకుఁ దాత్పర్య మిదియే. దీనివలన నీ తత్త్వము వైదికధర్మములలో బహుకాలము క్రిందట నుండియుఁ బ్రవర్తించుచున్నదని సిద్ధమగుచున్నది. మఱియు నిటీవలివారగు శ్రీశివాజి మహారాజువంటి వైదికధర్మనిరతులగు పురుషులు సర్వోత్కృష్టులుగా నున్నప్పుడు సైతము పరధర్మాసహిష్ణుత యను దోషమువారియం దేమాత్రముఁ గాన్పింపకపోవుట యీపైనఁ జెప్పిన సిద్ధాంతఫలమే యయియున్నది. ఈశ్వరుఁడు సర్వవ్యాపియు,సర్వసాక్షియు,సర్వజ్ఞుఁడు,సర్వశక్తిగలవాఁడును నైయున్నాఁడు. వేయేల? ఈగుణము లన్నింటికంటెను పరమునందును నున్నాఁడు. (అనఁగా అచింత్యుఁడుగ నున్నాఁడు)అని సత్యమైన తత్త్వమును తెలిసికొనక యొకకాలము నందును, నొకదేశమునందును, నొకతల్లిగర్భమునందును, నొకరంగుతోను, నొక పేరుతోడను, లేక, యాకృతితోడను నున్నాఁడని, తా నెన్నుకొనిన వ్యక్త స్వరూపమును మాత్రమే సత్యమని తలఁచి నామరూపాత్మకమగు మిథ్యాభిమాన మును జెంది దానికొఱకు కత్తి (తరవారి) తో నొకరిప్రాణము నొకరు తీసి వైచుపర్యంతము వచ్చుట యనునది మనుష్యులయొక్క శోచనీయములగు మూఢా వస్థలకు లక్షణము. గీతలయందున్న భక్తిమార్గమునకు'రాజవిద్య'యని పేరున్నమాట సత్యమే; కాని "నాయొక్క దృశ్యస్వరూపముకూడ మాయయే. నాసత్యస్వరూ పమును జూడవలయునేని యీమాయను దాఁటి పరమునకు వెళ్లుము" అని స్వయ ముగ భగవంతుఁడు యథార్థము నుపదేశించి నట్లుపదేశించి "అవిభక్తం విభక్తేషు" అనుసాత్త్వికజ్ఞానదృష్టితో సర్వధర్మములయందున్న యైక్యమును దెలియఁజేసి భక్తిమార్గమునందున్న వివాదకారణములగు విషయములను సమూలముగ నశింపఁ జేయు ధర్మోపదేశకుఁడు మొదట నెచ్చో నుదయ మయినదియు, లేక యట్టిగురుని మతము ననుసరించువా రెక్కువగ నేదేశమున నున్నదియు పరిశీలించినయెడ భారత భూమికి వగ్రస్థాన మీయవలయునని చెప్పుటయే న్యాయ్య మయి యున్నది. 'రాజవిద్యయు, రాజగుహ్యమునను నీ ప్రత్యక్షములగు పక్షు'లనాయాసముగ వశమై యుండ నజ్ఞానమను సులోచనమును నేత్రములకు పెట్టుకొని యది బాగు లేదని చెప్పుటకు మనలో కొందఱు క్షణమాత్రమైనను సిద్ధముగ నుండుట యను నది మనదురదృష్టమే యగును.

ప్రతీక మేదైనను భక్తిమార్గమువలనఁ గలుగుఫలము ప్రతీకమందు మనముంచు భావనసంబంధమైనదియే కాని ప్రతీకమమూలమైనది గాదు; కావున ప్రతీకముల విషయమై వివాదపడుటవలన కార్య మేమియు లేదనుమాట సత్యమె; కాని ప్రతీకమునందు వేదాంతదృష్టిచే శుద్ధమగు నేపరమేశ్వరునిభావము నుంచవలసి వచ్చునో యాశుద్ధమగుపరమేశ్వరుని స్వరూపముయొక్క కల్పన యనేకుల కొకసారియే చేయుటకు, వారిప్రకృతినిబట్టి గాని, లేక, యజ్ఞానమువలనఁ గాని తెలుసుగా శక్యము గాకుండునని యనేకు లందురు; కాని యట్టివారికి ప్రతీకమునందు శుద్ధభావముంచి పరమేశ్వరప్రాప్తిని కలుగఁజేసికొనుటకు మార్గ మేది? భక్తిమార్గమునందు జ్ఞానముయొక్క కార్యములను నమ్మకముతోఁ జేసికొనవచ్చును. కారణ మేమి యన: శుద్ధపరమేశ్వరస్వరూపమును విశ్వాసముచే, లేక, శ్రద్ధచేఁ దెలిసికొని ప్రతీకమునందు నాభావననుంచినఁ జాలునని చెప్పుటవలన ప్రయోజనము లేదు. కారణ మేమి యన: భావన యను చుటయైనను, మనస్సుయొక్క ధర్మమే; అయినను, దానికి తోడుదెవో, గొప్పయో బుద్ధియొక్కసాహాయ్య ముండిననే కాని యెప్పుడును కార్యము నేఱవేఱదు. ఇతరములగు మనోధర్మములవలెనే శ్రద్ధాప్రేమలొకవిధముగ గుడ్డివే యగుటచే "దేనియందు శ్రద్ధ యుంచవలెను, దేనిమీఁద కూడదు; లేక, దేనిమీఁద ప్రేమ యుంచవలయును, దేనిమీఁద కూడ"దనువిషయము కేవలము శ్రద్ధకుఁ గాని, లేక, ప్రేమకుఁ గాని యెప్పుడును దెలియదు. ఈకార్యమును ప్రతిమనుజుఁడును తనబుద్ధిచేతనే తెలిసికొనవలయును; కారణ మేమియన: సారాసారములను వివేచన చేయునది బుద్ధియే కాని మఱియొక యింద్రియము కాదు. కావున నొకానొకనిబుద్ధి తీవ్రము గాకపోయినను శ్రద్ధ నెచ్చట నునుపవలయునో తెలిసికొనంతవఱకైనను నది సమర్థముగ నుండవలయును. లేనియెడల వట్టిశ్రద్ధచేతవలెనె, వట్టిప్రేమచేతనైతము బద్ధుఁడై రెండుగోతులలోను బడును. పైగా, అనఁగా: శ్రద్ధలేని కేవలబుద్ధియె కార్యము చేయునేని, తర్కించుటచే నది యేవైపునకు నొరుగునో నియమము లేదు. బుద్ధి యెంత యధికముగ తీవ్రమయినదో యంతయధికముగనే భ్రమింపఁ జొచ్చును. ఇంతియేగాక శ్రద్ధమొదలగు మనోధర్మములు దప్ప కేవలము బుద్ధిగమ్య మగుజ్ఞానమునందే కర్తృత్వశక్తియు నుత్పన్నము కానేరదని యీప్రకరణారంభముననే చెప్పఁబడినది. కావున శ్రద్ధయును, జ్ఞానమును, లేక, మనస్సును, బుద్ధియు ననువాని కెల్లప్పుడును సంబంధ ముండవలసివచ్చును. కాని మనస్సును బుద్ధియు నను నీరెండును త్రిగుణాత్మకము

అగు ప్రకృతియొక్క వికారములే యగుటచే వానిలోఁ బ్రతివస్తువును బుట్టుక లోనే సాత్త్వికము,రాజసము,తామసము ననిమూఁడుభేదములు గలదికావచ్చును; మఱియు వానికి సంబంధము స్థిరముగ నుండినను,నాయామనుష్యులం దేరీతిగ నది శుద్ధాశుద్ధముగ నుండునో యారీతిగనే మనుష్యునియొక్క స్వభావము, జ్ఞానము, వ్యవహారమును వేఱువేఱగుచున్నవి. కేవలము బుద్ధియే పుట్టుక మొదలపరిశుద్ధము, రాజసము, లేక, తామసముగ నుండెనేని దానిచేఁ జేయఁబడిన మంచిచెడుగుల నిర్ణయము సరియైనదిగ నుండకపోవుటచే గ్రుడ్డిదయిన శ్రద్ధ సాత్త్వికమైనను బంధకముగనే యుండును; మఱియు శ్రద్ధయే జన్మ మొదలు నపరిశుద్ధమైన యెడల బుద్ధి సాత్త్వికమైనను నుపయోగింపదు.కారణ మేమి యన:ఇట్టిసమయముల యందు బుద్ధి నిశ్చయించినదానినే శ్రద్ధ యొప్పుకొనక పోవును ; కాని సామాన్యముగ మనస్సును బుద్ధియు ననునవి యొక్కొక్కటియు నపరిశుద్ధముగ నుండక యెవరియొక్క బుద్ధి పుట్టుక మొదలపరిశుద్ధముగ నుండునో, వారియొక్క మనస్సును, శ్రద్ధయు నపరిశుద్ధముగనే యుండును. మఱియు నీయపరిశుద్ధబుద్ధి,స్వభావముగనే యపరిశుద్ధముగ నుండు శ్రద్ధ నంతకంత కెక్కువ భ్రమలోఁ బడఁద్రోయును. ఈస్థితియందుఁ బరమేశ్వరునియొక్క శుద్ధస్వరూపము నెవరెంత యుపదేశించినను నది వారిమనస్సునందు పూర్ణముగ స్థిరపడదు; లేక, యనేకపర్యాయములు —అనఁగా: విశేషముగ శ్రద్ధయు, బుద్ధియు, ననురెండును పుట్టుకనుండి మొదలుగ నపక్వములును, దుర్బలము లగునేని—ఆయుపదేశమునకే, వాఁడు విపరీతార్థమును జేయునని వ్యవహారమునందును స్పష్టమగుచున్నది. ఉదాహరణము—క్రైస్తవధర్మోపదేశకుఁ డాఫ్రికాలో నున్ననల్లనియాకృతి గలయొకజాతిజనులకు క్రైస్తవధర్మము నుపదేశించుచు నిచ్చినప్పుడు వారి కాకసమునందున్న తండ్రియొక్క గాని, లేక, క్రీస్తుయొక్క గాని వాస్తవికకల్పన నేమియు జేయుటకు శక్యము కాదు. మనము చెప్పినదంతయు వారియొక్క యపక్వబుద్ధి ననుసరించి యసత్యమే యనియుఁ దా మసత్యమునే గ్రహించుచున్నామనియు వారికిఁ దోఁచును. ఆకారణమున నిట్టివంటివారికి సంస్కరింపఁబడిన ధర్మమును దెలిసికొనునంత యోగ్యత వచ్చుటకు వారిని నాగరికులయొక్క యోగ్యతకుఁ దైకొని రావలయునని యొక యాంగ్లేయగ్రంథకర్త వ్రాసియున్నాఁడు. * గురు వాక్కుఁడైనను శిష్యుల

* "And the only way, I suppose, in which beings of so low an order of development (e. g. an Australian savage or a Bushman) could be raised to a civilized level of feeling and

మధ్యమున భేద మగపడుననియు, సూర్యుఁ డొక్కఁడైనను నతని ప్రకాశము చేత సూర్యకాంతము మండును, మట్టిముద్దయట్లు మండదనియు, అను నీభవభూతి వాక్యమున కిదియే యర్థము (ఉ.రామ.౨.౪); మఱియు నీకారణముచేతనే పూర్వ కాలమునందు శూద్రులు మొదలయిన యజ్ఞజాతులు వేదశ్రవణమునకు ననధికారు లని చెప్పినటుల గన్పట్టుచున్నది. † గీతయందలి పదునెనిమిదియవ యధ్యాయమున నీవిషయము చెప్పఁబడి యుండుటచే బుద్ధి కెట్లు స్వభావముగనె, సాత్త్విక రాజస తామసభేదము లుండునో (౧౮. 30-3౨) యట్లె శ్రద్ధయు స్వభావముచేతనే సాత్త్వికాదులగు మూఁడు భేదములు గలది యగునని పదునేడవయధ్యాయము(౧౭. ౨) యొక్క యారంభమునందు చెప్పిన పిదప, ప్రతిమనుజునియొక్కయు దేహ స్వభావము ననుసరించి వారివారి శ్రద్ధయుఁ బుట్టుక మొదలుకొని యీరీతిగ వేర్వే అగును (౧౭. 3) గాన సాత్త్వికశ్రద్ధగల పురుషుఁడు సహజముగ దేవతలను, రాజసశ్రద్ధ గలపురుషుఁడు సహజముగ యక్షరాక్షసులను, తామసశ్రద్ధగల వాఁడు భూతపిశాచాదులను నమ్మి భజించునని భగవంతుఁడు చెప్పెను. (గీ. ౧౭. ౪-౬) కాని మనుష్యునియొక్క శ్రద్ధ మంచిదిగఁగాని, చెడుదిగఁగాని యుండుట యనునది యీరీతిని వృద్ధిఁబొందుచున్న స్వభావము నవలంబించి యుండెనేని మొదట యధార్థికగ శక్తి నశ్యసించుటచే నీశ్రద్ధ యంతకంతకు నెక్కువగ స్వతంత్రమగుచు నెప్పుడయినను పూర్ణమగుశుద్ధమైన (అనఁగా: సాత్త్వికమైన) యవస్థనుబొందునా? బొందదా? యను ప్రశ్న, పిదప సహజముగనే యుత్పన్న మగును. జ్ఞానమును సంపాదించుకొనుటకు మనుజుఁడు స్వతంత్రుఁడగునా? కాఁడా? యను కర్మవిపాక ప్రక్రియయందుఁడు ప్రశ్నయొక్కయు, భక్తిమార్గమునందున్న పైప్రశ్నయొక్కయు స్వరూప మొక్కటియే యగుటచే సమాధానము నైత మొక్కటిగనే యుండవలయును. నాయొక్క శుద్ధస్వరూపమునందు నీవు మన స్సును స్థిరపఱచుకొనుము —"మయ్యేవమన ఆధత్స్వ"(గీ. ౧౨.౮)—అని యర్జు నునకు మొదట నుపదేశించి, పిదప "నాయందు చిత్తమును స్థిరముగనుంచుట

thought would be by cultivation continued through several generations; they would have to undergo a gradual process of humanization before they could attain to the capacity of civilization." Dr. Maudsley's *Body and Mind* Ed. 1873. p. 57.

† See Maxmuller's *Three Lectures on the Vedanta Philosophy* pp.72, 73.

నీచేత కాకపోయెనేని యభ్యాసమును (మాటిమాటికిఁ బ్రయత్నమును) చేయుము. అభ్యాసము సైతము కానియెడల నానిమిత్తమయి చిత్తశుద్ధికారకము లగు కర్మలను జేయుము. అదియును గానినాఁడు కర్మఫలములను ద్యజించుము, అందు మూలమున నన్నుఁబొందుము" అని పరమేశ్వరుని స్వరూపమును మనస్సులో దృఢపఱచుకొనుటకు భగవంతుఁడు చెప్పిన వేఱువేఱుమార్గములకును (గీ. ౧౨. ౯-౧౧; భాగ. ౧౧. ౧౧. ౨౧-౨౫) నిదియే కారణము. మొదట దేహస్వభావము, లేక, ప్రకృతి తామసమైనచోఁ బరమేశ్వరునియొక్క శుద్ధస్వరూపమునందు చిత్తమును స్థిరముగఁ జేయు నుద్యోగము సైత మొకసారియే, లేక, యొక జన్మమునందే సఫలము కానేరదు; కాని కర్మయోగమునందువలె భక్తిమార్గమునందు నేమియు వ్యర్థము కానేరదు. కావున—

"బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే,
వాసుదేవః సర్వమితి స మహాత్మా సుదుర్లభః" (గీ. ౭. ౧౯.)

"ఒకసారి భక్తిమార్గము నవలంబించినపిదప నీజన్మమునఁ గాకపోయినను మఱుజన్మమునను, ఆజన్మమునఁ గానిచో మఱునటిజన్మమునను, నొకప్పుడు కాకపోయినను మఱియొకప్పుడైనను, 'సర్వమును వాసుదేవాత్మకముగనే యున్నదను పరమేశ్వరస్వరూపముయొక్క సత్యమగుజ్ఞానము మనుజునకుఁ గలుగును. ఆజ్ఞానముచే నతనికి ముక్తి లభించును." అని భగవంతుఁ డెల్లవారికి నాశ్వాసవచనము నిచ్చుచున్నాఁడు. ఆఱవయధ్యాయమునందును నిట్లే "అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్" (గీ. ౬. ౪౫) అని కర్మయోగము నభ్యసించువారి నుద్దేశించి చెప్పఁబడినది. మఱియు భక్తిమార్గమునకును నాన్యాయమే వర్తించును. ప్రతీకమునం దేదేవతాభావము నుంచవలయునో దానియొక్క స్వరూపము నీయొక్క దేహస్వభావమును బట్టి మొదటనే సాధ్యమైనంత శుద్ధముగఁ గల్పించి యారంభింపవలయును. చిరకాల మిట్లు చేయఁబడిన భావనకు ఫలమును గొంతకాలమునకుఁ బరమేశ్వరుఁ (ప్రతీకము గాదు) డిచ్చును (౭. ౨౨) కాని తర్వాత చిత్తశుద్ధికి నితరసాధనాపేక్ష యేమియు నుండక పోవుటచేఁ దోఁచినట్లాచరింపఁబడుచున్న పరమేశ్వరునియందు నిత్యభక్తిచేత నీభావన సంస్కరింపఁబడును. పరమేశ్వరవిషయకజ్ఞానము వృద్ధిఁబొందుటచేఁ దుదకు "వాసుదేవః సర్వం" అని మనస్సునకు దృఢనిశ్చయము కలిగి దానిచే నుపాస్యోపాసకు లను భేదము నశింపఁగాఁ దుదకు శుద్ధమగు బ్రహ్మ

మునం దాత్మకు లయ మగును. మనుష్యుఁడు తనయుద్యోగమును మాత్రము వదల కూడదు. కర్మయోగమును దెలిసికొనుటమాత్రమైన పిదప సుడిగుండములోఁ బడిన వాఁ డొడ్డునకు లాగఁబడినట్లు సంసారమునఁ బడినవాఁడు పూర్వసిద్ధి వైపునకు నేరీతిగ లాగఁబడు ననఁగా (గీ. ౬. ౪౪) భక్తిమార్గమునందున్న భక్తుఁ డొకా నొకప్పుడు తన్ను పరమేశ్వరుని స్వాధీనము చేసెనేని యతని నిష్ఠను వృద్ధిఁ బొందించుచు భగవంతుఁడే యతనికిఁ దన స్వరూపముయొక్క పూర్ణజ్ఞానమును దుదకుఁ గలుగఁ జేయును (గీ. ౭ ౨౧; ౧౦. ౧౦.); మఱియు నాజ్ఞానముచేతనే (కేవలము శుష్కమును బుద్ధిదియు నయిన శ్రద్ధచేఁ గాదు) భగవద్భక్తునకుఁ దుదకుఁ బ్రాహ్మమగు సిద్ధి లభించునని గీతాధర్మములయొక్క సిద్ధాంతమని యిందలి సారాంశము. భక్తిమార్గముచే నీమెట్లు నెక్కఁగా చివరకుఁ బ్రాప్తమగు స్థితియు, జ్ఞానమార్గముచేఁ బ్రాప్తమగు కడపటి స్థితియు ననునీరెండు నొకటియే గావున గీతలలోఁ బండ్రెండవ యధ్యాయమునందు భక్తిమంతుఁడైన పురుషుని ధర్మము యొక్కయు స్థితియొక్కయు వర్ణనయు రెండవయధ్యాయమునందున్న స్థితప్రజ్ఞునియొక్క వర్ణనయు నీరెండును నొక్కరీతిగ నున్నవని యీవర్ణనలు చదివినప్పుడెవరి కయినను స్పష్టముగఁ దెలియును. జ్ఞానమార్గభక్తిమార్గము లను నీరెండును నారంభమున భిన్నములుగను నధికారము ననుసరించి యొకఁడు మొదటి మార్గమునను మఱియొకఁడు రెండవమార్గమునను వెళ్ళుచుండినను నీరెండు మార్గములును దుద కొకచక్కఁ గలియుటచే జ్ఞానికిఁ గలుగు గతియే భక్తునకును బ్రాప్త మగునని దీనివలన స్పష్టమగును. జ్ఞానమార్గమున మొదటినుండియు బుద్ధిచేఁ దెలిసికొనఁబడినయెడల భక్తిమార్గమునందు శ్రద్ధచేత గ్రహింపఁబడియుండుటయే యీరెంటియందును భేదము; కాని ప్రారంభమునందున్న యీభేదము పిదప లేదు గాన—

"శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః,
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి మచిరే ణాధిగచ్ఛతి." (గీ. ౪. ౩౯)

"శ్రద్ధ గలవాఁ డింద్రియనిగ్రహముచేత జ్ఞాననిష్ఠుఁ డయ్యెనేని బ్రహ్మాత్మైక్యరూపమయిన జ్ఞానముయొక్క యపరోక్షానుభవము సంఘటిల్లినందున మరల నాజ్ఞానముచేతనే శీఘ్రముగ పూర్ణజ్ఞానము లభించును." లేక—

"భక్త్యా మా మభిజానాతి యావాన్యశ్చాస్మి తత్త్వతః,
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్." (గీ. ౧౮. ౫౫.)

"భక్తిచేత నన్ను దెలిసికొనును (అనఁగా: పరమేశ్వరుఁ డెవఁడైనదియు నెంతవాఁడైనదియు తాత్త్వికజ్ఞానము గలుగును). మఱియు నీజ్ఞానము గలిగిన పిదప (మొదట కాదు) భక్తుఁడు నన్నే కలసికొనుచున్నాఁడు." అని భగవంతుఁడు సెప్పియున్నాఁడు. (గీ. ౧౧. ౫౪. చూడు) * పరమేశ్వరుని యొక్క పూర్ణజ్ఞానము కలుగుటకు నీరెండుమార్గములు దక్క మూఁడవమార్గము లేదు. కావున నెవరికి జ్ఞానమును భక్తియు నుండదో యతఁడు మాత్రము—"అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి" (గీ. ౪. ౪౦)—బొత్తిగ మునిఁగిపోవలయు నని గీతలయందే స్పష్టముగఁ జెప్పఁబడినది.

శ్రద్ధచేతను భక్తిచేతను దుదకుఁ బూర్ణమగు బ్రహ్మాత్మైక్యజ్ఞానము గలుగు నను విషయముపై ననేకులగు తార్కికు లుపాస్యము వేఱు నుపాసకుఁడు వేఱు నను ద్వైతభావముచేతనే భక్తిమార్గ మారంభింపఁబడు నేని తుదకైనను బ్రహ్మాత్మైక్యరూపమయిన యద్వైతజ్ఞాన మెట్లు గలుగునని యడుగుదురు. గాని యీయాక్షేపణము కేవలము భ్రాంతిమూలకమై యున్నది. ఐక్యజ్ఞానము కలిగిన పిదప భక్తి యొక్క ప్రవాహ మాఁగిపోవునని మాత్రమే యీయాక్షేపకుల యభిప్రాయమైనయెడల నాయభిప్రాయమున కేమియుఁ బొరపాటు లేదు. కారణ మేమి యన: ఉపాస్యము, నుపాసకుఁడు, నుపాసనయు నను నీత్రిపుటి నశించినపిదప భక్తి యనఁబడువ్యాపారము నిరుద్ధ మగు నను విషయము మధ్యాత్మశాస్త్రమునకు మాన్యము గనే యున్నది; కాని ద్వైతమూలకమైన భక్తిమార్గముచేఁ దుదకు నద్వైతము యొక్క జ్ఞానము కలుగుటయే శక్యముకాదని యీయాక్షేపమునకు నర్థమైనయెడల నీయాక్షేపము నిర్మూలకమని తర్కమువలననే గాక ప్రసిద్ధులైన భగవద్భక్తులయొక్క యనుభవముచే సిద్ధమగును. పరమేశ్వరునియందు భక్తునియొక్క చిత్తమెట్లంతకంతకు నెక్కువగ స్థిరమగునో దాని ననుసరించియే భేదబుద్ధియు నశించుట తర్కశాస్త్రదృష్టిచే నేమియు తప్పు కాదు. కారణ మేమి యన: బ్రహ్మసృష్టియందు నైతము పాదరసమువంటి పదార్థముయొక్క లేశములు మొదట వేర్వేరై కొన్నిం

---

* ఈశ్లోకమునందలి "అభి" యను నుపసర్గవలన భక్తి, జ్ఞానమునకు సాధనముగాదు. మఱి యేమన: స్వతంత్రమగు సాధ్య మని నిరూపించుటకు శాండిల్య సూత్రమున (సూ. ౧౫) ప్రయత్నము చేయఁబడినది; కాని యాయర్థ మితరము లగుసాంప్రదాయికార్థములవలె నాగ్రహపూర్వకముగఁ జేయఁబడినది గాని, సరళమైనది కాదు.

చుచున్నను బిదప వాని నన్నింటిని నొకచోటఁ జేర్చుటకునేమియు నాటంకమును లేనట్లే యితరవిషయములయందు సైత మేకీకరణక్రియకు మొదట నున్న భిన్నత్వము నుండియే యారంభ మగుట మనము ప్రత్యక్షముగఁ జూచుచునే యున్నాము; కీటకము భ్రమరధ్యానముచేఁ దుదకుఁ దానే భ్రమరమగు న్యాయము నెల్లవా రెఱింగినదియే; కాని తర్కముకంటె సాధువులయొక్క ప్రత్యక్షానుభవమే యీ యాక్షేపణకు ననదృశమైన యుత్తరము. గాన వారిలో భగవద్భక్తశిరోమణియగు తుకారాంబువావంటి వారియొక్క యనుభవము నీవిషయమున నెక్కువప్రమాణ మని యెన్నెదను. తుకారాంబువాగారి యధ్యాత్మజ్ఞాన ముపనిషదాది గ్రంథములయొక్క యధ్యయనముచేఁ గలిగినదని యెవరికిని జెప్ప నక్కఱ లేదు. అయినను వారియొక్క గాథయందు సుమారు మూఁడునందలయేఁబది యభంగ లద్వైతస్థితిని వర్ణించుచున్నవి. మఱియు నాయన్నింటిలోను "వాసుదేవ స్సర్వం" అను నట్టిదికాని (గీ. ౭. ౧౯), లేక, బృహదారణ్యకోపనిషత్తునందు యాజ్ఞవల్క్యులు వర్ణించినట్లు "సర్వ మాత్మై వాభూత్" అను నట్టిదిగాని యగునర్థమే స్వానుభవముచేఁ బ్రతిపాదింపఁ బడినది. ఉదాహరణార్థమై—

గోడ పణే జైసా గూళీ, తైసా దేవ జాలా సకళీ,
ఆతాం భజో కోణే పరీ, దేవ సబాహ్య అంతరీ.
ఉదకా వేగళా, నవ్హే తరంగ నిరాళా,
హేమ అలంకారా నామీ, తుకా మ్హణే తైసే ఆమ్హీ. (గా. ౩౬౨౪.)

"బెల్లము లోపలను వెలుపలను సమముగానే తియ్యనై యున్నట్లు భగవంతుఁడును లోపలను వెలుపలను గూడ సమముగా నిండియున్నందున నెట్లు భజించినను భజింపవచ్చును. నీటికంటె తరంగము వేఱు కానట్లును, బంగారుకంటె నగ వేఱు కానట్లును నేను భగవంతునికంటె వేఱగువాఁడను కాను" అని తుకారాంబువా చెప్పెను. వీనిలో మొదటిరెండు చరణము లధ్యాత్మప్రకరణమునందు వ్రాసియే యుపనిషత్తులందున్న బ్రహ్మాత్మైక్యజ్ఞానముతో దానియందున్న యర్థమునకు పూర్ణసామ్యమును చూపియున్నాను. భక్తులయొక్క పరమావస్థను తుకారాంబువాగారు స్వానుభవముచే నీరీతిగ వర్ణించియుండినందున నేతార్కికుఁడైనను, 'భక్తిమార్గముచే నద్వైతజ్ఞానము గలుగుట' శక్యము గాదని కాని, లేక, దేవునిమీఁద మూఢవిశ్వాసము నుంచుటచేతనే మోక్షము లభించును గాన

జ్ఞాన మక్కఱ లేదని కాని భాష్యకారులవలె ప్రతిపాదించుటకు సాహసించుట యాశ్చర్యకరముగ నున్నది.

భక్తిమార్గముచేతను, జ్ఞానమార్గముచేతను సాధ్య మగునది తుద కొక్కటియే యగుటచే "పరమేశ్వరునియొక్క యనుభవాత్మకమైన జ్ఞానముచేతనే చివరకు మోక్షము లభించు నను సిద్ధాంతము రెండుమార్గములయందును స్థిరముగ నుండుటయు కాక యధ్యాత్మ, లేక, కర్మవిపాక ప్రకరణములందు వెనుకఁ జెప్పఁబడిన సిద్ధాంతము లన్నియుఁ గూడ గీతలయందున్న భక్తిమార్గమునందు స్థిరముగనే యున్నవి. ఉదాహరణము: భాగవతధర్మములయందు వాసుదేవరూపుఁడయిన పరమేశ్వరునుండి సంకర్షణరూపమయిన జీవ ముత్పన్నమయిన దనియుఁ, దర్వాత సంకర్షణునినుండి ప్రద్యుమ్నుఁడు (అనఁగా: మనస్సును), ప్రద్యుమ్నుని నుండి యనిరుద్ధుఁడు (అనఁగా: అహంకారము) పుట్టెదరని చతుర్వ్యూహరూపమగుసృష్టియొక్క యుత్పత్తిని కొందఱు ప్రతిపాదించుచున్నారు. మఱియుఁ గొందఱు నాల్గువ్యూహములలోను మూఁటినొప్పుకొందురు. మఱికొందఱొక వాసుదేవుఁడే సత్యమైనవ్యూహ మందురు. జీవునియొక్క యుత్పత్తివిషయమైన యీమతములు సత్యమైనవి కావు. అధ్యాత్మదృష్టిచే జీవుఁడు సనాతన పరమేశ్వరునియొక్క సనాతనమగు నంశమని యుపనిషత్తులయొక్క యాధారమున వేదాంతసూత్రములయందు నిశ్చయింపఁబడినది (వే. సూ. ౨. ౩. ౧౭; మఱియు ౨. ౨. ౪౨-౪౫ చూడుఁడు). కావున కేవలభక్తిమార్గమునందున్న చతుర్వ్యూహకల్పనను వదలి వేసి జీవునిసంబంధములో వేదాంతసూత్రకారులయొక్క పైసిద్ధాంతమే భగవద్గీతలయందును స్వీకరింపఁబడినది. (గీ. ౨. ౨౪; ౭-౨౦; ౧౩. ౨౨. మఱియు ౧౫. ౭. చూడుఁడు). సారాంశ మేమి యన: వాసుదేవభక్తియు, కర్మయోగము నను నీరెండుతత్త్వములును భాగవతధర్మములలోనుండి గీతలలోనికి గ్రహింపఁబడినను, క్షేత్రజ్ఞరూపుఁడయిన జీవునియొక్కయు, పరమేశ్వరునియొక్కయు స్వరూపవిషయము నైనదియు, నధ్యాత్మజ్ఞానముకంటె వేఱగునదియు నగు నే గ్రుడ్డికల్పనకుఁ గాని, లేక, యజ్ఞానులయొక్క కల్పనకుఁ గాని గీతయందేమాత్రము నాధారము లేదని దీనివలనఁ స్పష్ట మగును; కాని భక్తియు, నధ్యాత్మము ననురెంటికిఁ గాని, లేక, శ్రద్ధయు జ్ఞానము ననువానికిఁ గాని పూర్ణమగు జత కలుపుటలో గీత యింత ప్రయత్నించినను నధ్యాత్మశాస్త్రముయొక్క సిద్ధాంతమును, భక్తిమార్గములోనికే గైకొనుటకు, కొంచెముగనో గొప్పగనో శబ్దభేదము చేయవలసివచ్చునని యు

గీతలయందు దట్లు లక్ష్య ముంచుకొనవలయును. జ్ఞానమార్గమున నుండునదియు, భక్తి మార్గమునందున్నదియు నగు సిద్ధముచే గీతలలో నొకానొకప్పుడు దృష్టిచేతను, జ్ఞానదృష్టిచేతను చెప్పఁబడిన సిద్ధాంతములయందు పరస్పరవిరోధ ముండుటచే నావిషయములలో గీత యసంబద్ధముగ నున్నదని యనేకులు పొరఁబడినట్లు కాన్పించుచున్నది; కాని యీవిరోధము స్వభావముగ సత్యమైనది కామిచే నధ్యాత్మమునకును, భక్తికిని మనశాస్త్రకారులు చేసిన యేకవాక్యత దెలియక పోవుటచే నీశంక బయలువెడలుచున్నదని మాయభిప్రాయము. కావున నీవిషయమై యిచ్చట కొంచెము విస్తరించుట యావశ్యకమయి యున్నది. పిండమందును బ్రహ్మాండమందును నొకయాత్మయే నామరూపములచే నాచ్ఛాదితమైనది యని యధ్యాత్మశాస్త్రముయొక్క సిద్ధాంతము గాన "ఏయాత్మ నాయందుఁ గలదో యదియే సర్వభూతములయందును కలదు"—"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని"—అని కాని (గీ. ౬. ౨౯) లేక "ఇదంతయు నాత్మయే"—"ఇదం సర్వ మాత్మైవ" అని కాని యధ్యాత్మశాస్త్రము ననుసరించి మేము చెప్పుచున్నాము; మఱియు దీని ననుసరించియే "తుకా మ్హణే ఆతాం ఉరలో ఉపకారాపురతా." —"ఈకనంబడుచుండుటయు నే ననియే తోఁచుచున్నది."(గా.౪౪౪౭.౪)—అని తుకారాంబువాగారు చెప్పిరి; కాని యవ్యక్తమును పరమాత్మకే భక్తిమార్గమునందు వ్యక్తమగుపరమేశ్వరునియొక్క స్వరూపము ప్రాప్తమగును. కావునఁ బైసిద్ధాంతమునకుఁ బ్రతినిధిగ నిప్పుడు "యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి"—"నేను (భగవంతుఁడను) సర్వభూతములయందును సర్వభూతములు నాయందును నున్నవి—" (౬. ౨౯). యని కాని, లేక, "వాసుదేవ స్సర్వ మితి"—"ఈయున్నదంతయు వాసుదేవమయముగనే యున్నది"—(౭. ౧౯) యని కాని, లేక "సర్వభూతా న్యశేషేణ ద్రక్ష్య స్యాత్మన్యథో మయి"—"జ్ఞానము కలిగినపిదప సర్వభూతములను నీయందును పిదప నాయందును జూచెదవు"—(గీ. ౪. ౩౫) అని గీతలయందుఁ జెప్పఁబడినది; మఱియు నీకారణముచేతనే భాగవతపురాణమునందును—

> "సర్వభూతేషు యః పశ్యే ద్భగవద్భావమాత్మనః,
> భూతాని భగవ త్యాత్మ న్యేష భాగవతోత్తమః."

"నేను వేఱు, భగవంతుఁడు వేఱు, మఱియు లోకులు వేఱనుబుద్ధిని మనస్సున నుంచక నేనును భగవంతుఁడును నొకటియే యనుభావన నెవఁడు సర్వ

భూతములయందు నుండుచున్నాఁడో, మఱియు సర్వభూతములు భగవంతుని యందును తనయందును నున్నట్లు తెలిసికొనుచున్నాఁడో వాఁడు భాగవతులలో శ్రేష్ఠుఁడు"—అని భగవద్భక్తులయొక్క లక్షణము చెప్పఁబడినది. (భాగ. ౧౧. ౨. ౪౫ మఱియు ౩. ౨౪. ౪౬.) అయినను వాస్తవముగ విచారించితిమేని యధ్యాత్మశాస్త్రమునందున్న 'అవ్యక్త పరమాత్మ' యనుశబ్దమునకు మాఱుగ 'వ్యక్త పరమేశ్వరుఁ'డను శబ్దము యోజింపఁబడుటమాత్రమే యిప్పుడున్న భేదమని స్పష్టమగుచున్నది. అధ్యాత్మశాస్త్రమునందున్న పరమాత్మ యవ్యక్తమగుటచే సమస్తజగత్తును నాత్మమయముగనే యున్నదని యధ్యాత్మశాస్త్రమునందున్న యుక్తివాదముచే సిద్ధించినది; కాని భక్తిమార్గము ప్రత్యక్షముగఁ గలిగియుండదగుటచేఁ బరమేశ్వరుని యనేకములయిన వ్యక్తవిభూతులను జెప్పి, ప్రత్యక్షమగు విశ్వరూపదర్శనముచే సర్వజగత్తును పరమేశ్వరమయమే యైనదని (ఆత్మమయమయినదని) చెప్పి యప్పుడర్జునునకు దివ్యదృష్టి నిచ్చి సాక్షాత్కారముఁ గలుగఁజేసినాఁడు. (గీ. అ. ౧౦ మఱియు ౧౧) అధ్యాత్మశాస్త్రమునందుఁ గర్మక్షయము జ్ఞానముచేఁ గలుగునని చెప్పఁబడినది; కాని సగుణుఁడగు పరమేశ్వరుఁడు దప్ప జగత్తునందు మఱియొకటేమియును లేమిచే, జ్ఞానము, కర్మ, జాతి, కర్త, కారయిత, ఫలదాతయు వాఁడే యయియున్నాఁడని భక్తిమార్గముయొక్క సిద్ధాంతము. సంచితము, ప్రారబ్ధము, క్రియమాణము మొదలయిన కర్మభేదము లనుసరింపఁబడక కర్మను జేయుటకు బుద్ధి నిచ్చువాఁడును, లేక, కర్మత్యాగమును జేయువాఁడును నొకపరమేశ్వరుఁడే యనియుఁ బ్రతిపాదించుట కిప్పుడు సాధ్యమగును. ఉదాహరణము:—తుకారా దేవుని నేకాంతమునందు ప్రార్థించి, స్పష్టముగను ప్రేమపూర్వముగను—

"ఏక పాండురంగా ఏక మాత, కానీం బోలేన ఐకేం ఏకాంతీ,
అమ్హాం కరితాం సంచిత, తరీ ఉచిత కాయ తుఝేం."

"ఓ పాండురంగా! ఏకాంతమున నొకమాటఁ జెప్పెదను వినుము. కర్మయే మమ్ము దరింపఁజేయు నెడల నీవు చేయునట్టియుపకార మేమి?" యని అడిగి (గా. ౪౯౯) యీయర్థమునే సిద్ధాంతరూపముగ మఱియొకప్రదేశమునందును (గా. ౧౦. ౨౩).—

"ప్రారబ్ధ క్రియమాణ, భక్తాం సంచిత నాహీం జాణ,
అవఘా దేవచి ఝాలా పాహీం, భరోనియా అంతర్బాహీం."

“ప్రతివాదములు భక్తుల కవసరము లేదు. ఈశ్వరుఁ డొక్కఁడే లోపలను, వెలుపలను, నంతటను వ్యాపించి యున్నాఁడు”—అని చెప్పెను. మఱియు భగవద్గీతలయందును “ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశే ఽర్జున తిష్ఠతి”(౧౮. ౬౧)—“ఈశ్వరుఁడె సర్వలోకుల హృదయములందును వసించి వారిచే యంత్రములచేతను వలె, సర్వకర్మలను జేయించుచున్నాఁ” డని భగవంతుఁడు చెప్పెను. కర్మవిపాక ప్రక్రియయందు జ్ఞానముఁ గలుగఁజేసికొనుటకై తనకుఁ బూర్ణముగు స్వాతంత్ర్య మున్నదని సిద్ధాంతీకరింపఁబడినది. కాని దానికి వ్యతిరేకముగ నిప్పు డీబుద్ధిని సైతము పరమేశ్వరుఁడే యిచ్చుచున్నాఁడు.—“తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్.” (గీ. ౭. ౨౧). అనియు, “దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతి తే” (గీ. ౧౦. ౧౦)—అనియుఁ జెప్పఁబడినది. లోకమున జగత్తులో నున్న సర్వకర్మలును పరమేశ్వరునియొక్క సత్తచేత నడుచును; గావున వాయువు నతని భీతిచే విసరును. సూర్యచంద్రు లతనిశక్తిచేతనే నడుచుచున్నారు. (కఠ. ౬. ౩. బృ. ౩. ౮. ౯). వేయేల? అతనియిచ్ఛ లేకయే వృక్షముయొక్క యాకైనఁ గదలదు. అని భక్తిమార్గమునందుఁ జెప్పుచున్నారు. మఱియు దానివలన మనుష్యుఁ డనువానిని నిమిత్తముగ ముందుంచుకొని (గీ. ౧౧. ౩౩) యతనియొక్క హృదయమునందుండి తనసర్వవ్యవహారములను బరమేశ్వరుఁడే, యంత్రముచేతను వలె, చేయించుచున్నాఁడు, అని భక్తిమార్గమందు ప్రమాణములు కలవు—

“నిమిత్తాచా ధని కేలా అసే ప్రాణీ, మాఝేం మాఝేం మ్హణోని వ్యర్థ గేలా.”
(గా. ౨౩౧౦. ౪)

“జీవుఁడు నిమిత్తమాత్రముగ స్వతంత్రుఁడు గాన వ్యర్థముగ నిది నాది యిది నాది యనుకొనిఁ జెడిపోవును.” అని తుకారాంబువా చెప్పెను. జగత్తుయొక్క వ్యవహారమును, సుస్థితియు, స్థిరమై యుండుట కెల్లవారును కర్మలను జేయవలయును; కాని యజ్ఞానులు కర్మ నాది యని తలఁచి చేయునట్లు చేయక జ్ఞాని బ్రహ్మార్పణబుద్ధితో నారాయణార్పణము సర్వకర్మలను చేయునని యీశావాస్యోపనిషత్తునందున్న తత్త్వమే పైఁ జెప్పిన యుపదేశములోని సారము. మఱియు ఈయర్థమే—

“యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్,
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణమ్.” (గీ. ౯. ౨౭)

"దేనిని దేనినిఁ జేయుదువో, తినియెదవో, యజించెదవో, యిచ్చెదవో, వాని నన్నింటిని మదర్పణము చేయుము"—అట్లైన నీకుఁ గర్మలయొక్క బంధనము తగులదని యీశ్లోకమున భగవంతుఁ డర్జునున కుపదేశించెను. భగవద్గీతలో నున్న యీశ్లోకమే శివగీతలయందు నున్నది (౧౪. ౪౫); ఇంతియె కాక—

"కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా ఽనుసృతస్వభావాత్,
కరోతి యద్యత్సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయేత్తత్."

(భాగ. ౧౧. ౨. ౩౬).

"కాయము, వాక్కు, మనస్సు, ఇంద్రియములు, బుద్ధి, లేక, యాత్మ వీనిప్రవృత్తిచేఁ గాని, లేక, స్వభావానుసారముగఁ గాని మనము చేయునదంతయు పరాత్పరుఁడైన నారాయణునికి సమర్పింపవలయును"—అను భాగవతమందలి శ్లోకమునందును నాయర్థమే యున్నది. కావున నధ్యాత్మశాస్త్రమునందు దేనిని జ్ఞానకర్మసముచ్చయపక్ష మనియు, ఫలాశాత్యాగ మనియు, బ్రహ్మార్పణపూర్వక మగు కర్మ యనియు, చెప్పుచున్నారో (గీ. ౪. ౨౪; ౫. ౧౦; ౧౨. ౧౨) దానికే యిప్పుడు 'కృష్ణార్పణపూర్వకకర్మ' యని క్రొత్తపేరు వచ్చినది. భక్తిమార్గమునందున్నవారు భోజనసమయమునందు, గడ్డ నోటిలోఁ బెట్టుకొనినను 'గోవింద గోవింద' యనుటకు కారణ మీకృష్ణార్పణబుద్ధియే యని సారాంశము. తనసర్వవ్యవహారములను లోకోపయోగార్థమై నిష్కామబుద్ధితో నడుపుచున్న వని జ్ఞానియగు జనకుఁడు చెప్పెను. కావున భగవద్భక్తులు తమభోజనాది వ్యవహారముల నైతము కృష్ణార్పణబుద్ధితోడనె చేయుచున్నారు. ఉద్యాపనలను, బ్రాహ్మణభోజనములను, లేక, యితరములగు నిష్టాపూర్తములగు కర్మలను చేసినతుదకు "ఇదం కృష్ణార్పణమస్తు" అని కాని, లేక, "హరిర్దాతా హరిర్భోక్తా" యని కాని చెప్పి యుదకమును వదలుట యనునాచారమునకు మూలము భగవద్గీతయందున్న యీశ్లోకమే. ఏలన: ఆసంకల్పమందున్న సత్యమైన రహస్యమును దెలిసికొనక యుపాధ్యాయుఁ డీసంకల్పమును చిలుకవలె చెప్పుటయు, యజమానుఁడును నావిటివానివలె నర్థమును తెలిసికొనకయే యుదకమును వదలుట యనుకవాతును (అనఁగా: డ్రిల్లును) చేయుటయు సంభవించుచున్నది, కాని మూలము నవిచారించితి మేని, కర్మఫలాశను వదలి వైదికకర్మను చేయుట యను నిదియే తెలియును. మఱియు దీని నాక్షేపించుటచే శాస్త్రమునకు వైగుణ్యమేమియు రాదు. అట్టివారి యజ్ఞానమమాత్రము వ్యక్త మగును. జీవితకాలమునఁ జేయుసర్వకర్మ

లును, వేయేల? జీవించుట యనుకర్మ సైత మీరీతిగ కృష్ణార్పణబుద్ధితో, లేక, ఫలాశను వదలి చేసిన పిదప పాపవాసన యెక్కడ నుండును? మఱియుఁ గుకర్మమైన నెట్లు సంభవించును? లేక, "లోకోపయోగార్థమగు కర్మను జేయుము. లోకోపకారార్థమై ప్రాణమును బోఁగొట్టుకొమ్ము" అని వేఱుగ నుపదేశ మేల చేయవలయును? నేను, లోకులు నను నిద్దఱకును పరమేశ్వరునియందును, బరమేశ్వరుని కీయిద్దఱియందును సమావేశము కలదు గాన స్వార్థపరార్థములను రెండును కృష్ణార్పణరూపముగ పరమార్థమునందే కలసిపోవును. "జగాచ్యా కల్యాణా సంతాచ్యా విభూతి, దేహ కష్టవితీ ఉపకారే"—"సత్పురుషు లవతరించుట జగత్తుయొక్క కల్యాణముకొఱకే. వారు పరోపకారముకొఱకుఁ దమశరీరము నలయించుకొందురు"—అనుతుకారాముయొక్క యభంగమే యెల్లెడలను సమన్వయమగును. కృష్ణార్పణబుద్ధిచే స్వకర్మలను జేయుపురుషునకు శ్రేయమగు యోగక్షేమములు బంధకములు గావని యుక్తివాదముచే గతప్రకరణమునందు సిద్ధము చేయఁబడినది; మఱియు నాహేతువుచేతనే యిప్పుడు భక్తిమార్గమునందు "తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్" (గీ. ౯. ౨౨) అని భగవంతుఁడు గీతలయందుఁ జేయూఁత నిచ్చియున్నాఁడు. శ్రేష్ఠమయిన మెట్టునకుఁ జేరినజ్ఞాని సామాన్యజనులకు బుద్ధిభేదమును జేయక వారి నెట్లు సన్మార్గమునకుఁ ద్రిప్పవలయునో (గీ. ౩. ౨౬) అరీతిగనే శ్రేష్ఠులగు భక్తులును గ్రిందితరగతివారైన భక్తులయొక్క శ్రద్ధ నిలుపును పోనీయక వారివారి యధికారానుసారముగఁ బైమెట్టునకుఁ జేర్పవలయునని వేఱుగఁ జెప్ప నక్కఱ లేదు. కావున నధ్యాత్మశాస్త్రమునందు, లేక, కర్మవిపాకమునందు సిద్ధాంతీకరింపఁబడిన వన్నియు నీరీతిగఁ గొంత శబ్దభేదముతో భక్తిమార్గమునందును స్థిరములుగనే యున్నవి. అటులుండుట భక్తిజ్ఞానములకు సంబంధము కలుగఁజేయుట యనుపద్ధతి మనదేశములో బహుకాలముక్రిందటనుండియు ప్రవృత్త మయినదని యిందలి సారాంశము.

కాని శబ్దభేదముచే నర్థభేదము గలుగునేని పైనఁ జెప్పఁబడిన శబ్దభేదము సైతము చేయును. కారణ మేమి యనఁగ ఏది యెట్లున్నను నర్థము ప్రధాన మగును. ఉదాహరణము:— జ్ఞానప్రాప్తికొఱకు ఎవరికి వారు యత్నించి, యాత్మోద్ధారము చేసికొనవలయు ననుకర్మవిపాకప్రక్రియయందున్నసిద్ధాంతము నీకార్యమును సైతము పరమేశ్వరుఁడే చేయుచున్నాఁ డనుశబ్దభేదముతోఁ జెప్ప మూఢు లలసులై యత్నమే చేయరు. ఈకారణముననే "ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు

రాత్మనః”—“తానే తనకు శత్రువును, తానే తనకు మిత్రుఁడును”—(గీ. ౬. ౫) అను తత్త్వము భక్తిమార్గమునందును తెలుపుఁగ, నున్నది యున్నటులే, (అనఁగా: శబ్దభేదము చేయక) చెప్పవచ్చును. “ఆపులే లోకాచే కాయ బా గరే జ్యాచే త్యానే అనహిత కేలే”—“బుద్ధిపూర్వకముగ తనకు తానే యపకారము చేసి కొనిన నితరుల కేమి నష్టము?” (గా. ౪౪౪౯) అను తుకోబాయొక్క యభంగయే వెనుక వ్రాయఁబడినది. కాన దీనికంటె విశేషస్పష్టముగ—

> “నాహీం దేవాపాశీ మోక్షాచే గాఠోళే, ఆణూని నిరాళే ద్యావే హాతే,
> ఇంద్రియాంచా జయ సాధూనియాం మన, నిర్విషయ కారణ అసే తేథే.”
> (గా. ౪౨. ౯౭)

“ఎవరికైన నిచ్చుటకు దేవునివద్ద మోక్షమను మూటలేదు. ఈ మోక్షమును సాధించుట కింద్రియముల జయించుటయు, మనస్సును నిర్విషయముగఁ జేయుటయే ముఖ్యసాధనములు”—అని తుకారాముబువాగారు చెప్పిరి. “మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః” అనుదానికిఁ దుల్యమగు నుపనిషత్తులో నున్న మంత్రము వెనుక పదియవ ప్రకరణమునందు వ్రాయఁబడినది. పరమేశ్వరుఁడు జగత్తునందున్న సర్వఘటితమూర్తిములను, కర్తగను, కారయితగ నున్నాఁ డనుట సత్యమే; అయినను దానివలన యాతనికి నిర్దయతయు, పక్షపాతము నను దోషములు లేక పోవునిమిత్తమై వారివారికర్మానుసారముగ ఫలము నిచ్చెనను కర్మవిపాకప్రక్రియయందున్న సిద్ధాంతమును సైత మీకారణముచేతనే శబ్దభేదము లేకుండ భక్తిమార్గముఁదను స్వీకరించుచున్నారు. అటులే యుపాసనార్థమై యీశ్వరుని వ్యక్తుఁ డనినను వ్యక్తములగు పదార్థము లన్నియు మాయ యనియు, సత్యమగు పరమేశ్వరుఁడు వానికి పరమయినవాఁడనియు నధ్యాత్మశాస్త్రమునందున్న తత్త్వమును సైతము మనదేశమునందున్న భక్తిమార్గీయులు విడువరు. మఱియు నాకారణమున గీతలయందు వేదాంతసూత్రములయందుఁ బ్రతిపాదింపఁబడిన జీవస్వరూపసంబంధసిద్ధాంతముగ నొప్పుకొనఁబడినదని వెనుకఁజెప్పియున్నారు. మనుష్యునియొక్క మనస్సు ప్రత్యక్షమువైపునకు, లేక, వ్యక్తమువైపునకు సహజముగఁ బ్రవర్తించుస్వభావమును తత్త్వజ్ఞానముయొక్క గూఢమగు సిద్ధాంతములలో నేకవాక్యతను జేయుట యను వైదికధర్మములయొక్క శైలియే యుత్తరదేశములయందున్న వారియొక్క భక్తిమార్గముల

యందు స్పష్టముగఁ గాన్పింపదు. వీరొకపర్యాయము పరమేశ్వరునియొక్క యొకానొకసగుణవిభూతికి సంబంధించి వ్యక్తుఁడు వచ్చెనేని వానియందే నిమగ్నులగుచున్నారు. మఱియు నదిగాక, వారికి మఱియొక పేదియుఁ గాన్పింపకపోవుట చేత తమసగుణప్రతీకములవిషయమై వృథాభిమానము వారి హృదయములయందు నుత్పన్నమగుచున్నది. మఱియు టు లగునేని తత్త్వజ్ఞానము వేఱనియు, శ్రద్ధయొక్క భక్తిమార్గము వేఱనియు నసత్యమగుభేదముల నేర్పఱచుచున్నారు. కాని తత్త్వజ్ఞానము మనదేశమునందు చిరకాలము క్రిందటనే కలిగియుండుటచే గీతాధర్మమునందు శ్రద్ధకును, జ్ఞానమునకును విరోధము లేదు. వైదికమగు జ్ఞానము శ్రద్ధాపూరితమగునేని వైదికభక్తిమార్గము జ్ఞానరూపముగ నుండును. మఱియు నాకారణము, మనుష్యుఁడేమార్గము ననుసరించినను తుదకు సద్గతినే పొందును. అవ్యక్తజ్ఞానముయొక్కయు, వ్యక్తమగుభక్తియొక్కయు మేళనమునందలిమహత్త్వమును, కేవలవ్యక్తమగు వస్తువునందే బయలువెడలినధర్మమునందున్న పండితులు గమనింపకపోవుటచే, నామతమందున్న యేకదేశీయులకును, తత్త్వజ్ఞానదృష్టిచే గీతాధర్మములయందు విరోధము భాసించుట యొకయాశ్చర్యము కాదు. కాని సంతోషమెట్టున్నది యనఁగా: వైదికధర్మములయందలి గుణమును గ్రహింపక, దానికే మఱలో ననేకు లగు ననుకరణములయు లిటికల పేరులు పెటుటకుఁ బ్రవర్తించుటఁ జూడ సంతోషము మిన్న "అథవా ఽభినివిష్టబుద్ధిషు, వ్రజతి వ్యర్థకతాం సుభాషితమ్;"—"అసత్యజ్ఞానముచే నొకసారి మనస్సు గ్రసింపఁబడెనేని యామనుజుఁడు సత్యవాక్యములను మనసున పట్టఁడు"—అని మాఘకావ్యము నందుఁ జెప్పఁబడిన (౧౬. ౪౩) వాక్యమునకు నిది యొకగొప్పయుదాహరణము.

చతురాశ్రమమునకు స్మార్తమార్గమునందున్న గౌరవము భక్తిమార్గమునందు, లేక, భాగవతధర్మములయం దుండనేరదు. వర్ణాశ్రమములయొక్క ధర్మము భాగవతధర్మములచే నైతము వరింపఁబడియుండును; కాని యాధర్మముయొక్క ముఖ్యోద్దేశము భక్తియందే యుండును; కావున నుత్కటమైనభక్తి గలవాఁడు, గృహస్థుఁడైనను వానప్రస్థుఁడైనను, లేక, వైరాగి యైనను నందఱికంటె శ్రేష్ఠుఁడు. వర్ణాశ్రమముల విషయమై భాగవతధర్మములయం దేమియు విధినిషేధము లుండవు. (భాగ. ౧౧ ౧౮. ౧౩, ౧౪ చూడు) సన్న్యాసాశ్రమము స్మార్తధర్మములలో ముఖ్యమయినది. భాగవతధర్మములలో నట్టిది కాదు; అయినను భాగవతధర్మము లెప్పుడును విరక్తులు కాఁగూడ దనునియమము లేదు. గీతలయందే సన్న్యాసము కర్మయోగము నను

నీ రెండును మోక్షదృష్టిచే సమానములైనవియే యని చెప్పఁబడినది. కావున చతుర్థాశ్రమమునఁ బ్రవేశింపక పోయినను సాంసారికకర్మలను వదలి వైరాగులయిన వారు భక్తిమార్గమునందుఁ బ్రవేశించుటకు వీలులేకపోలేదు. వేయేల? పూర్వము నుండియు నీమతము కొంచెమున్నట్లుసైతము స్పష్టమగుచున్నది. అయినను నాకాలమున నది యతిప్రచారములో నుండకపోవుటచే భగవద్గీతలయందు కర్మత్యాగముకంటె కర్మయోగమునకే యధికమహత్త్వమియ్యఁబడినదని పదునొకండవప్రకరణమునందు నేను స్పష్టముగ నిరూపించినాను. కర్మయోగముయొక్క ప్రచారము కాలాంతరమందు లుప్తమగుటచే భగవద్భక్తుఁడనఁగా సాంసారికకర్మలను త్యజము చేయక వైరాగ్యముతో కేవలము భక్తియందె మగ్నుఁడైనవాఁడని యిటీవల భాగవతధర్మీయులు సైతము సామాన్యముగ తలఁచుచున్నారు. కావున నీవిషయములో గీతలయొక్క ముఖ్యమగుసిద్ధాంతమును, సత్యమగు నుపదేశమును, నేమయి యుండుననిభక్తిపక్షముగ నింకొంచెము మరల వివరించుట యావశ్యకమయి యున్నది. భక్తిమార్గము లేకున్న, లేక, భాగవతధర్మములయందున్న బ్రహ్మమును జెప్పితిమేని బొత్తిగ సగుణభాసనయే యగును. ఈభగవంతుఁడు స్వయముగ నే జగత్తను ఘటీయంత్రమును నడపుచున్నాఁడు. మఱియు సాధుసంరక్షణార్థమును, దుష్టనిగ్రహార్థమును నాయావేళలయం దవతారముల నెత్తుచు జగత్తుయొక్క ధారణపోషణములఁ జేయుచున్నాఁడు. మఱియును, భగవద్భక్తులును లోకసంగ్రహార్థమై యాపుస్తకమునే యావృత్తి చేయుచుండవలయు నన్న విషయములు వేఱుగ చెప్పనక్కఱ లేదు. హనుమంతుఁడు రామచంద్రునకు మహాభక్తుఁడుగ నుండెను; కాని, రావణాదిదుష్టులను తనపరాక్రమముచె శిక్షించుట యనుకార్యమును విడలేదు. భీష్ములవారిని భగవద్భక్తులలోనె చేర్చిరి; కాని యాతఁడామరణాంతము బ్రహ్మచారిగ నుండినను, స్వధర్మానుసారముగ స్వకీయులను, రాజ్యమును సంరక్షించుట యనుకార్యమును వదలలేదు. భక్తిచే పరమేశ్వరజ్ఞానము కలిగినపిదప భక్తులకు స్వీయహితముకొఱకై పొందవలసిన దేమియు నుండదు. సత్యమే కాని, ప్రేమమూలక మగుభక్తిమార్గముచే, దయయు కారుణ్యమును, కర్తవ్యప్రీతియు మొదలగు నుదాత్తమనోవృత్తులను దొలఁగఁద్రోయదు. పైఁగా నావిషయమున నత్యంతనిష్ఠ లగుచున్నారు. మఱియు కర్మలు చేయవలయునా? చేయ నక్కఱ లేదా? యనుతార్కిక వివాదముఁ బడక.—

"జ్యాసి ఆపంగితా నాహీఁ, త్యాసి ధరీ జో హృదయీఁ,
దయా కరణే జే పుత్రాసీ, తేచి దాసా అణి దాసీ." (గా. ౯౬౦)

అన్నట్లు అభేదబుద్ధితో వెనుక పదునొకండవప్రకరణములోఁ జెప్పినట్లు “జగాచ్యా కల్యాణీ సంతాచ్యా విభూతి, దేహ కష్టవీతీ ఉపకారే”(గా. ౯–౨౫,౩) అని స్వభావముగనే భగవద్భక్తులయొక్క వృత్తి లోకసంగ్రహపరముగ పరిణమించును. పరమేశ్వరుఁడే సృజించి దానియందు సర్వవ్యవహారములను జేయుచున్నాఁడని చెప్పుటకు గాని యీసృష్టియొక్క వ్యవహారమే సులలితముగ నడచుటకు చాతుర్వర్ణ్యాదివ్యవస్థ యాతని యిచ్ఛచేతనే నిర్మితి మయినదని స్పష్టమగుచున్నది; మఱియు గీతలయందు “చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః” (గీ. ౪. ౧౩) అని భగవంతుఁడు స్పష్టముగఁ జెప్పియున్నాఁడు. అనఁగా: వారు వారు తమ యధికారానుసారముగ సమాజముయొక్క యీకార్యములఁ జేయుచు లోకసంగ్రహమును చేయవలయు నని పరమేశ్వరుని యుద్దేశమయి యున్నదనియు, పరమేశ్వరునియిచ్ఛచే నడచుచున్న సృష్టియందలి వ్యవహారములలో నొకానొక భాగమును మనుజుని నిమిత్తమాత్రముగఁ జేసి యతనిచేఁ జేయించుటకొఱకే పరమేశ్వరుఁ డతనిని జన్మింపఁజేయుచున్నాఁ డనియు, (పుట్టుకయందు ప్రవేశపెట్టుచున్నాఁ డనుట) పరమేశ్వరుఁ డతనికొఱకై యోచించిన యీకార్యములను మనుజుఁడు చేయకయుండెనేని పరమేశ్వరు నవమానము చేసినపాప మతనికిఁ గలుగుననియు తాత్పర్యము. ఈకర్మలు నావియని, లేక, నేను వానిని నానిమిత్తమై చేయుచున్నానని యహంకారబుద్ధి మనస్సులో నుండెనేని యాకర్మల మంచిచెడుగులను నీ వనుభవింపవలసివచ్చును; కాని పరమేశ్వరునియొక్క మనస్సునం దేమిచేయింపవలయునని యున్నదో దానినే నన్ను నిమిత్తముగ నుంచుకొని యాతఁడు చేయుచున్నాఁ డని (గీ. ౧౧. ౩౩.) భావించి పరమేశ్వరార్పణపూర్వకముగ, కేవలము స్వధర్మము లని యీకర్మలను నీవు చేసితేను నేమియు తప్పు గాని యయోగ్యత గాని లేదు. పైఁగా నిష్కామస్వధర్మాచరణము సర్వభూతాంతర్గతుఁడగు పరమేశ్వరుని యందలి యేకవిధమైన సాత్త్వికభక్తియే యగునని గీతలు చెప్పుచున్నవి. “సర్వప్రాణిమాత్రములయొక్క హృదయములందుండి పరమేశ్వరుఁడే వానిని నటింపఁజేయుచున్నాఁడు. కావున నే నీకర్మను జేయుచున్నా ననియు, వదలుచున్నా ననియు ననుకొనుట వ్యర్థమే. ఫలాశను వదలి సర్వకర్మలను కృష్ణార్పణబుద్ధితోఁ జేయుచుండుము. ఈకర్మలను నేను చేయనని నీవు నిగ్రహము చేసినను, ప్రకృతిధర్మానుసారముగ, నవి నీకు చేయవలసియే వచ్చును. కావుననే స్వార్థముల నన్నింటిని పరమేశ్వరునియందు లయింపఁజేసి పరమార్థబుద్ధితోడను వైరాగ్యబుద్ధితోడను లోకసంగ్రహార్థమై నీవు

కర్మలను జేయవలయును. నేను వానిని జేయుచునే యున్నాను; నాయొక్క యుదాహరణమును జూడుము; నావలె సంచరింపుము"—అని తనసర్వోపదేశము యొక్క తాత్పర్యమును భగవంతుఁడు గీతలయొక్క చరమాధ్యాయమునం దుప సంహారరూపముగ మరల చెప్పినాఁడు. జ్ఞానమునకును, నిష్కామకర్మకు నెట్లు విరోధము లేదో యట్లే భక్తికిని, కృష్ణార్పణబుద్ధిచేఁ జేయఁబడిన కర్మలకును విరోధ ముండదు. మహారాష్ట్రదేశమునందు భగవద్భక్తశిరోమణి యగుతుకారాంబువా గారును భక్తిచే "అణోరణీయాన్ మహతో మహీయాన్" (కఠ. ౨. ౨౦; గీ. ౮. ౯)—"పరమాణువుకంటె చిన్నదియు, పెద్దదియు" నని కఠోపనిషత్తులోఁ జెప్పఁబడిన యీపరమేశ్వరస్వరూపముతోఁ దనకుఁ గలిగినతాదాత్మ్యమును వర్ణించుచు—

"అణురేణియా థోకడా, తుకా ఆకాశావేవఢా,
గిళుని సాండిలే కళివర, భవభ్రమాచా ఆకార.
సాండిలీ త్రిపుటీ, దీప ఉజళలా ఘటీ,
తుకా మ్హణే ఆతా, ఉరలో ఉపకారాపురతా" (గా. ౩౫౮౬).

అని, నే నిప్పుడు పరోపకారార్థము మాత్రమే యయియున్నా నని స్పష్టముగఁ జెప్పినాఁడు. సన్న్యాసమార్గీయానుసారముగ నే నిప్పు డేపనియుఁ జేయ నక్కఱలేదని చెప్పలేదు.

"భిక్షాపాత్ర అవలంబణే, జళో జిణే లాజిరవాణే,
ఐసియాసీ నారాయణే, ఉపేక్షిజే సర్వదా." (గా. ౨౫౯౫.)

లేక—

"సత్యవాదీ కరీ సంసార సకళ, అలిప్త కమళ జళీ జైసే,
ఘడే జ్యా ఉపకార భూతాంచి తే దయా, ఆత్మస్థితి తయా అంగీ వసే."
(గా. ౩౭౬౦. ౨, ౩)

అను నీయభంగములవలన నీవిషయములో తుకారాంబువాగారి యభిప్రాయ మేదియో వ్యక్తమగును; కాని తుకారాంబువాగారు సంసారియై యున్నను వారి యొక్క జీవితకాలము కొంచెము కర్మత్యాగముపై పునకే యుండెను. కావున నక్కటభక్తివలెనే యామరణాంతము నీశ్వరార్పణపూర్వకమైన నిష్కామకర్మాచరణమును బ్రవృత్తిపరములగు భాగవతధర్మములకు లక్షణమే యగును. లేక, గీతల

యొక్క సిద్ధాంతమును బూర్ణముగఁ దెలిసికొనవలయునని యుండెనేని తుకారాం బువాగారే, శివాజీమహారాజాగారికి "సద్గురుని శరణు నొందు"మని తెలుపుటకు జెప్పినసంగతులను శ్రీ సమర్థరామదాసస్వాముల వారియొక్క దాసబోధగ్రంథము నుండి తెలిసికొనవలయును. భక్తిచేతఁ గాని, జ్ఞానముచేతఁగాని పరమేశ్వరుని యొక్క శుద్ధస్వరూపమును కృతకృత్యులగుసిద్ధులు దెలిసికొందురు. "శహాణే కరూన సోడావే, బహుత జన" "నిస్పృహుఁడు తనయొక్క వ్యాపారములను యథాధికారముగ నెటు లారంభించుచున్నదియు చూచి జనులు తమ తమ వ్యవహార ములను చేయుటకు నభ్యసింపవలయును" (దాస. ౧౯. ౧౦. ౧౪) అనియు, "కేల్యా విణ కాహీంచ (హోత) నాహీం," (దాస. ౧౯. ౧౦. ౨౫; ౧౨. ౯. ౬; ౧౮. ౭. ౩) అనియు ననేకపర్యాయములు చెప్పి చివరదశకమునందు—

"సామర్థ్య ఆహే చళవళేచే, జో జో కరీల తయాచే
పరంతు యేథే భగవంతాచే, అధిష్ఠాన పాహిజే "(దాస. ౨౦.౪.౨౬)

అని కర్మయొక్క సామర్థ్యమును, భక్తియొక్క తారకత్వమును సమర్థుల వారు పూర్ణముగ సమన్వయించినారు. గీతయందు "మామనుస్మర యుద్ధ్య చ" —"నన్ను నిత్యమును స్మరించుము, యుద్ధమును సైతము చేయుము"—(గీ. ౮. ౭) అని యెనిమిదియవ యధ్యాయమున నర్జునునకు భగవంతుఁడు చేసిన యుపదేశ మునం దున్నదియు, లేక, కర్మయోగులలోనె భక్తిగలవాఁడు శ్రేష్ఠుఁడు (గీ. ౬. ౪౭) అని యాఱవయధ్యాయపుచివరఁ జెప్పఁబడినదియు నగువాక్యముల యందుండు తాత్పర్య మిదియే. కావుననే తుదకు పదునెనిమిదియవ యధ్యాయ మునందును-

"యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వ మిదం తతమ్,
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః." (గీ. ౧౮. ౪౬)

"ఎవఁ డీసర్వజగత్తును నిర్మించినాఁడో యాతనిని స్వధర్మానురూపముగ నిష్కామకర్మలచేత (కేవలవాక్కుచేతనే, లేక, పుష్పములచేఁ గాదు) పూజించి మనుష్యుఁడు సిద్ధిని పొందుచున్నాఁడు" అని చెప్పఁబడినది. వేయేల? సర్వ ధర్మానురూపమగు నిష్కామకర్మానుష్ఠానము సైతము, సర్వభూతాంతర్గతుఁడును విరాట్స్వరూపుఁడు నగుపరమేశ్వరునియొక్క యొకవిధమగు భక్తియే, పూజయే, యుపాసనయే యగును. అని యీశ్లోకమునకును, గీతలకును భావార్థమ్ము సిద్ధాంతము

యున్నాది. "స్వధర్మానురూపములగు కర్మలచేఁ బరమేశ్వరునిఁ బూజింపుము" అని చెప్పుటచే "శ్రవణం కీర్తనం విష్ణోః" మొదలగు నితరములైన నవవిధభక్తులును గీతలకు సమ్మతములు కావని తలఁపరాదు. ఇఁక నేమనఁ:కర్మలు గౌణము లని వదలి యీనవవిధమగుభక్తియందే మగ్నుఁడౌట యుక్తము కాదు; తనకు శాస్త్రముచే విధింపఁబడినకర్మలను జేయుచునే యుండవలయును; కాని వానిని స్వీయములైన వని తలఁచి చేయక పరమేశ్వరుని స్మరించి యాతనిచే నిర్మింపఁబడిన జగత్తుయొక్క సంగ్రహార్థమై యీకర్మ లాతనివే యనునిర్మమబుద్ధితోఁ జేసినయెడల కర్మలోప ముండదు. పైఁగా నీకర్మలచేతనే పరమేశ్వరునియొక్క సేవ, భక్తి, యుపాసన సంఘటిల్లి పాపపుణ్యములు తగులక పోవుటచేఁ దుదకుఁ బూర్ణమగు సద్గతి లభించునని గీతలు చెప్పుచున్నవి. గీతలయొక్క యీసిద్ధాంతము నెఱుఁగక గీతలమీఁద భక్తిపరులగు టీకాకారులు గీతలయందు భక్తియే ప్రధాన మని తలఁచి కర్మలు గౌణములని గీతార్థమును తమగ్రంథములలోఁ బ్రతిపాదించు చున్నారు; కాని సన్న్యాసమార్గీయు లగు టీకాకారులమతమునకే భక్తిపరులగు టీకాకారుల యీతాత్పర్యమును నేకదేశీయముగ నున్నది. గీతలయందున్న భక్తి మార్గము కర్మప్రధానమగుటచేఁ గేవలము పుష్పములచేతను, వాక్కులచేతనే కాక స్వధర్మోక్తనిష్కామకర్మచే సైతము పరమేశ్వరునియొక్క పూజన మగు ననియు నిట్టిపూజనము ప్రతిమనుజుఁడు నవశ్యము చేయవలయు ననియు దాని యందుండు ముఖ్యతత్త్వమై యున్నది. మఱియుఁ గర్మమయమగు భక్తియొక్క యీతత్త్వము గీతలయందువలె నింకొకస్థలమున నెచ్చటను ప్రతిపాదింపఁబడక పోవుటచేతనే గీతలయందున్న భక్తిమార్గమున కీవిశేషమే లక్షణమని చెప్పవలయును. జ్ఞానమార్గము భక్తిమార్గము ననువానికి కర్మయోగదృష్టిచే నిట్టి యేకవాక్యత సర్వశ్రేష్ఠముగ నున్నను, జ్ఞానమార్గముకంటె భక్తిమార్గమునందు విశేష మహత్త్వము గలదని స్పష్టముగఁ జెప్పవలయును. జ్ఞానమార్గము సర్వమును బుద్ధిగమ్యమే యగుటచే నల్పబుద్ధి గలసామాన్యులకది క్లేశమయమగును. భక్తి మార్గము శ్రద్ధామూలకమును, ప్రేమగమ్యమును, ప్రత్యక్షము నగుటచే దాని నాచరించుట యెల్లవారికిని సులభ మగునని పూర్వమునందే చెప్పఁబడినది; కాని, క్లేశమే కాక జ్ఞానమార్గమునందుఁ బ్రతిబంధకముఁ గలదు. జైమినియొక్క మీమాంసను గాని, లేక, యుపనిషత్తులను గాని, వేదాంతసూత్రములను గాని జూచితిమేని వానియందు శ్రౌతములగు యజ్ఞయాగాదికములయొక్కయు కర్మసన్న్యాస పూర్వముగ 'నేతి నేతి' వాక్యగమ్యుఁడగు పరబ్రహ్మముయొక్కయు చర్చయే

నిండి యుండుటచే స్వర్గప్రాప్తికి సాధనభూతములగు శ్రౌతయాగాదికర్మలు గాని, మోక్షప్రాప్త్యర్థములు యుపయోగించు నుపనిషదాదివేదాధ్యయనము గాని, చేయునధికారము మొదటి మూఁడువర్ణములవారికే యని చివరకు నిర్ణయింపఁబడినది. (వే. సూ. ౧. ౩. ౩౪-౩౮) ఈమూఁడు వర్ణములయందున్న స్త్రీలకును, చాతుర్వర్ణ్యానుసారముగ సర్వసమాజమునకును హితార్థమై కృషి, లేక, యితర వ్యాపారములను జేయు సామాన్యస్త్రీపురుషులకును, మోక్షమెట్లు లభించునదియు నీగ్రంథములలో విచారింపలేదు. మంచిది ఇట్లు వేదమున స్త్రీశూద్రాదుల కధికారము లేదు గాన వారి కెప్పుడును ముక్తి లభించుట శక్యముగాదని చెప్పుదు మేని యుపనిషత్తులలో గార్గి మొదలగువారును, పురాణములలో విదురుఁడు మొదలగువారును, జ్ఞానులై సిద్ధినిఁ బొందినారని (వే. సూ. ౩.౪. ౩౬-౩౯) యున్నది గాన మొదటిమూఁడు వర్ణముల పురుషులకే మోక్షప్రాప్తి యగునని సిద్ధాంతముఁ జేయుటకు సాధ్యము కాదు. మఱియు స్త్రీశూద్రుల కందఱకును ముక్తి లభించుట శక్యమగునని యందుమేని వారికి జ్ఞానప్రాప్తి సాధనము లేవియో చెప్పవలయును. బాదరాయణాచార్యులు "విశేషానుగ్రహాచ్చ"—"పరమేశ్వరుని యొక్క విశేషానుగ్రహము"—(వే. సూ. ౩. ౪. ౩౮) అను సాధనమును జెప్పుచున్నారు; మఱియుఁ గర్మపరమగు భక్తిమార్గ మను రూపముచేతనే యిది విశేషానుగ్రహాత్మక సాధనము. "స్త్రీలు, శూద్రులు, లేక, (కలియుగమునందున్న) నామధారక బ్రాహ్మణులు శ్రుతిని వినఁగూడదు; గాన భారతమందును (అనఁగా గీతలలోను) నిరూపింపఁబడినది." అని భాగవతమునందు చెప్పఁబడినది. (భాగ. ౧. ౪. ౨౫.) ఈమార్గముచేఁ బ్రాప్యమగు జ్ఞానమును నుపనిషత్తులయందున్న బ్రహ్మజ్ఞానమును నొకవేళ యొక్కటే యయినను, స్త్రీ-పురుషులు, లేక, బ్రాహ్మణ-క్షత్రియ-వైశ్య-శూద్రు లను భేద మిప్పుడు లేదు గాన—

"మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తేఽపి యాంతి పరాం గతిమ్."(గీ.౯.౩౨);

"ఓయిపార్థ! నన్నాశ్రయించి స్త్రీలు, వైశ్యులు, శూద్రులు, లేక, అంత్యజాతులయిన యేపాపయోనులు గలరో వారును పరమ మగు సిద్ధి నొందుదురు." అని యీరహస్యముయొక్క విశేషగుణము గీతలలో వర్ణింపఁబడినది. మఱియు నీశ్లోకమే మహాభారతమునందున్న అనుగీతాపర్వమునందు మరల వ్రాయఁబడినది. (మ. భా. అశ్వ. ౧౯. ౬౧) జనపర్వాంతర్గత మగు

బ్రాహ్మణవ్యాధ సంవాదమునందు మాంసము విక్రయించువ్యాధునిచే బ్రాహ్మణునకును, శాంతిపర్వమునందు తులాధారునిచే (అనఁగా: వైశ్యునిచే) జాజలి యను విప్రుఁడగు తపస్వికిని స్వధర్మానుసారముగ నిష్కామబుద్ధితోఁ గర్మ నాచరించుటచే మోక్ష మెట్లు లభించునో నిరూపింపఁబడినదని కథ చెప్పఁబడినది (మ. భా. వన. ౨౦౬ - ౨౧౭; శాం. ౨౬౦ - ౨౬౩). దీనింబట్టి సమబుద్ధిగలవాఁడు వృత్తిచేత సాలెవాఁడైనను వర్తకుఁడైనను, లేక, కటికవాఁడే యైనను శ్రేష్ఠుఁడే యనియు నెవనియొక్క యోగ్యతయైనను వ్యాపారమునైనను జాతిని నవలంబించియుండదను, సర్వవిధముల నతనియొక్క యంతఃకరణశుద్ధినే యవలంబించి యుండుననియు, భగవంతుఁడు చెప్పినాఁడని స్పష్టమగును. సామాన్యజాతి యందున్న సర్వజనులకు నీరీతిగ మోక్షద్వారము తెఱవఁబడియుండుటచే సమాజమునం దొకవిధమగు విలక్షణమగు నే జాగృతి (అనఁగా: స్ఫూర్తి) యుత్పన్నమగునో దానియొక్క స్వరూపమును మహారాష్ట్రమునందున్న భాగవతధర్మముల యొక్క యితిహాసములయందుండి సహజముగఁ దెలిసికొనుటకు యోగ్యమయి యున్నది. పరమేశ్వరునకు స్త్రీయైనను, బ్రాహ్మణుఁడైనను, చండాలుఁ డైనను సమానులే. "దేవుఁడు భావమును నాఁకలి గలవాఁడు." ప్రతీకమును సంబంధించినవాఁడు కాఁడు. నలుపుఁ దెలుపు వనువర్ణములయొక్క భేదము లేదు. మఱియు స్త్రీపురుషు లని కాని, లేక, బ్రాహ్మణచండాలాదులని కాని భేదము లేదు. తుకోబా

> బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర, చాండాళాఁ ఆహే అధికార,
> బాళే నారీనర, ఆదికరోని వేశ్యాహీ.
> తుకా మ్హణే అనుభవేఁ, ఆమ్హీఁ పాడియలేఁ రాశీఁ,
> ఆణికహీ దైవే, సుఖ ఘేతీ భావికేఁ. (గా. ౨౩౭౨. ౫, ౬)

అని చెప్పుచున్నారు. వేయేల! "మనుజుఁ డెంతదురాచారుఁడైనను నంతకాలమున్నైనను ననన్యభావముతో భగవంతుని శరణుఁ జొచ్చెనేని పరమేశ్వరుఁ డతనిని మఱచిపోఁ"డని (గీ. ౯. ౩౦; ౯. ౫౭) గీతాశాస్త్రముయొక్క సిద్ధాంతము. 'వేశ్యా'యను శబ్దమును పైనయున్న 'అభంగ'లోఁ జూచి యనేకులగు విద్వాంసులకు నొకానొకప్పు డసహ్యము తోఁచును; కాని యట్టిజనులకు నిజమగు ధర్మతత్త్వము తెలియదని చెప్పవలయును. హిందూధర్మములయందే కాక బౌద్ధధర్మములయందును నీ సిద్ధాంతమే స్వీకరింపఁబడియున్నది. (మిళిందప్రశ్న. ౩. ౭. ౨)

'ఆమ్రపాలి' యనుపేరి వేశ్యకును, 'అగులీమాల' యనుపేరి చోరునకును దీక్ష యిచ్చినటుల నాధర్మగ్రంథములలోనే కథ యున్నది; మఱియు క్రైస్తవుని వధస్తంభముమీఁద నెక్కింపఁబడిన యిరువురు దొంగలలో నొకఁడు మరణసమయమునందుఁ గ్రీస్తువును శరణు చొచ్చినందున నే క్రీస్తు, వానికి సద్గతి నిచ్చినదని క్రైస్తవధర్మగ్రంథములలో సైతమొకకథ యున్నది (ల్యూక. ౨౩. ౪౨ మఱియు ౪౩) తమధర్మముపై శ్రద్ధ యుంచు వేశ్యసైతము ముక్తిని పొందుచున్నదని స్వయముగ ఏసుక్రీస్తే యొకచోట చెప్పినాఁడు (మాథ్యూ. ౨౧. ౩౧. ల్యూక. ౭. ౫౦) మంచిది అధ్యాత్మదృష్టిచే చూచినను నీసిద్ధాంతమే సిద్ధమగునని పూర్వము నందు పదియవప్రకరణమునఁ జెప్పియే యున్నాను; కాని యీధర్మతత్త్వము శాస్త్రముచే నిర్వివాదముగ నున్నను జన్మమంతయు దురాచారములోఁ గడపినవాని కంతకాలమునందే భగవంతుని యనన్యభావముతో శరణు చొచ్చుటకు బుద్ధిపుట్టుట సంభవింపఁదగినది కాదు; మఱియు నంతకాలమునఁ గలుగుయాతనయందు యంత్రమువలె 'రా'యనినపిదప 'మ'యనుటకై నోరు మూయుటయు శ్రమయే యగుటచే, తెఱచిననోరు మూసికొనుటయైన విశేషముగ నిష్పన్నము కానేరదు. కావున మరణసమయమునందే కాకపోయినను సర్వాయుర్దాయము నందును దప్పక నాయొక్క స్మరణమును మనస్సులో స్థిరముగ నుంచుకొని స్వధర్మానుసారముగ సర్వవ్యవహారములను పరమేశ్వరార్పణబుద్ధితోఁ జేయుచుండుము. కాని నీవు జాతితో నెవఁడైనను కర్మలను చేసిన ముక్తుఁడవే యగుదు వని భగవంతుఁ డెల్లవారికి నిశ్చయపూర్వకముగఁ జెప్పినాఁడు. (గీ. ౯. ౨౬. ౨౭. మఱియు ౩౦. ౩౪) ఇట్లు వర్ణముయొక్కయు, నాశ్రమములయొక్కయు, జాతులయొక్కయు, లేక, స్త్రీపురుషాదులయొక్కయు భేదము నుంచక యుపనిషత్తులయందున్న బ్రహ్మాత్మైక్యజ్ఞానమును, వ్యవహారలోపమును చేయక, నాబాలవృద్ధమునకును సులభము చేసి యిచ్చెడిగీతలయందున్న భక్తిమార్గముయొక్క యీసామర్థ్యమును, సమతయు ననుభవగోచరమయ్యేనేని "సర్వధర్మములను వదలి, నీవు నన్నొకనినే శరణము నొందుము. నిన్ను నేను సర్వపాపములనుండియు ముక్తునిఁ జేయుదును. తొందరపడకుము" అని ప్రతిజ్ఞాపూర్వకముగ భగవంతుఁడు గీతలయొక్క కడపటియధ్యాయమునందున్న రహస్యము స్పష్టముగనే యున్నది. వ్యవహారమునందు పాపములనుండి యలిప్తుఁడయి పరమేశ్వరప్రాప్తిరూపమగు నాత్మశ్రేయస్సును సంపాదించుకొనవలయు నను ప్రత్యక్షమార్గమే, లేక,యుపాయమే, ధర్మమని, వ్యాపకమగునర్థమునం దీస్థలమున నుపయోగింపఁబడినది. అను

గీతయందున్న గురుశిష్యసంవాదములో నహింసాధర్మము, సత్యధర్మము, వ్రతములు,ఉపవాసముల, జ్ఞానము, యజ్ఞయాగములు, దానము, కర్మ, సన్న్యాసము మొదలగు ననేకవిధములగు నుపాయములను ననేకులు ప్రతిపాదింతురుగదా' వానిలో సత్య మేదియో చెప్పుమని ఋషులు బ్రహ్మదేవుని ప్రశ్నించిరి. (అశ్వ.౪౯); మఱియు శాంతిపర్వమునందును (శాం. ౩౫౪), గార్హస్థ్యధర్మము, వానప్రస్థధర్మము,రాజధర్మము, మాతృపితృసేవాధర్మము,క్షత్రియులకు రణాంగణమునందు మరణము,బ్రాహ్మణులకు స్వాధ్యాయము మొదలగు ననేకధర్మములును, లేక, స్వర్గప్రాప్తికి ద్వారములు, శాస్త్రమునందుఁ జెప్పఁబడియుండుటచే వానిలో గ్రాహ్యమగు ధర్మమేది' యను ప్రశ్నము, ఉంఛవృత్త్యుపాఖ్యానమందుఁ జేయఁబడినది. వేర్వేఱు ధర్మమార్గములు, లేక, ధర్మములు పైకి పరస్పరవిరుద్ధములుగ నున్నట్లు తోఁచును; కాని సర్వభూతములయందును సామ్యబుద్ధి, యనుధర్మము చరమసాధ్య మైనది. ఆసామ్యబుద్ధి పైధర్మములో నేదైననొకధర్మముపై ప్రీతి దృఢమై, శ్రద్ధచే మన స్సైకాగ్ర మగుటచే ప్రాప్తమగుటవలన నీసర్వప్రత్యక్షమార్గముల యొక్క యోగ్యతను శాస్త్రకారు లొకటిగనే తలఁచుచున్నారు; అయిన, నీయనేకమార్గములయొక్క, లేక, ప్రతీకోపాసనలయొక్క చిక్కులోఁబడి మనస్సు భ్రమపడవచ్చును. కావున చిత్తశుద్ధియొక్క యనేక ధర్మమార్గములను వదలి "నీవు నన్నొకనినే శరణు నొందుము. నేను నిన్ను సర్వపాపములనుండి ముక్తునిఁ జేయుదును, భయపడకుము." అని యర్జునునకే కాక, యర్జునుని నిమిత్తముగఁ జేసికొని యందఱకును భగవంతుఁడు చివరకు నిశ్చితమైన ముగింపు మాట నిచ్చినాఁడు.

"జళో తే జాణో జళో తే శాహాణోప, రాహో మార్ఝూ భావ విఠ్ఠలపాయీ,

జళీ తో ఆచార జళీ తో విచార, రాహో మన స్థిర విఠ్ఠలపాయీ."

(గా. ౩౪౬౪).

అని తుకారాంబువాగారును,అట్లె సర్వధర్మనిరసనపూర్వకముగ దేవునివద్ద తుదకు నడుగుచున్నారు. నిశ్చయపూర్వక మగునుపదేశమునకు, లేక, ప్రార్థనకు, ఇదిపరమావధియై యున్నది.

శ్రీమద్భగవద్గీతారూపమగు సువర్ణసాత్త్రయందు 'భక్తి'యనునది కడపటి యోగిర మగును. ప్రేమ యనుగ్రాసమును పుచ్చుకొనుము. నేను అపోశనమును వైచుటకు సిద్ధుఁడ నగుదును.

ఇతి భక్తిమార్గ మను త్రయోదశప్రకరణము.

చతుర్దశ ప్రకరణము.

గీతాధ్యాయసంగతి.

"ప్రవృత్తిలక్షణం ధర్మం ఋషి ర్నారాయణో ఽ బ్రవీత్" *

(మ. భా. శాం. ౨౧౭—౨).

కర్మలను చేయుచునే యధ్యాత్మవిచారముచే, లేక, భక్తిచే సర్వాత్మైక్య రూప మగు సామ్యబుద్ధి సంపూర్ణముగ లభించుచున్నది. వెంటనే సన్న్యాసమును గైకొనుట యను పెడత్రోవయందు పోక సంసారమునందు శాస్త్రవిధిచే ప్రాప్తములయిన సర్వకర్మలను కేవలము కర్తవ్యములని తప్పక చేయుచుండవలయును. అట్లు చేయుట యనునదియే యీజగత్తునందు మనుజులకు పరమపురుషార్థము, లేక, యాయుష్యక్రమణమునకు నుత్తమమార్గము. దీనిని భగవద్గీతల యందు (అనఁగా: భగవంతునిచే గానము చేయఁబడిన యుపనిషత్తులయందు) ప్రతిపాదింపఁబడినదని యింతవఱకుఁ జేసినవివేచనవలనఁ గాన్పించును. అయిన నీగ్రంథమునం దీయర్థము నేను చెప్పినక్రమము, గీతాగ్రంథమునందు క్రమము కంటె వేఱుగ నున్నది. కావున నావిషయమున భగవద్గీతయందెట్లు పట్టిక యేర్పఱుపఁబడినదియు నిప్పుడు కొంచెము పరీక్షించుట యావశ్యకము. రెండుపద్ధతులుగనే విషయనిరూపణమును జేయ నగును. ఒకటి శాస్త్రీయము. రెండవది పౌరాణికము. వీనిలో సర్వజనులకు సహజముగ తెలియువిషయములనుండి ప్రతిపాద్యవిషయముయొక్క మూలతత్త్వమెట్లు నిష్పన్న మగునని, సాధక బాధక ప్రమాణములను తర్కశాస్త్రానుసారముగ క్రమముగ సిద్ధము చేసి చూపుచుటకు శాస్త్రీయపద్ధతి యని పేరు. భూమితిశాస్త్ర మీపద్ధతిలో నుత్కృష్టమైనది.

---

* "నారాయణఋషి ప్రవృత్తిపరములగు ధర్మములను చెప్పెను." నరనారాయణు లను నిరువురిలోనివారె యీనారాయణఋషి. మఱియు నీయిరువురే క్రమమున అర్జున శ్రీకృష్ణులై యవతరించిరని పూర్వము చెప్పఁబడి యున్నది. ఇటులే నారాయణీయ ధర్మములు గీతలయందు చెప్పఁబడిన వనువిషయమై, మహాభారతము నందున్న వచనములు పూర్వమందు చూపఁబడినవి.

న్యాయసూత్రములయందును, వేదాంతసూత్రములయందును నున్నయుపపాదన యీవిధముగనే యున్నది. కావున భగవద్గీతయందు బ్రహ్మసూత్రము లుల్లేఖింపఁ బడినప్పుడెల్ల, వానియందున్న విషయము హేతుయుక్తములును, నిశ్చయాత్మకములు నయిన ప్రమాణములచే సిద్ధమైనటుల వర్ణింపఁబడినది. "బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః" (గీ. ౧౩. ౪) కాని భగవద్గీతయందున్న నిరూపణము శాస్త్రీయమైనను నది యీశాస్త్రీయపద్ధతిచేతనే చేయఁబడలేదు. భగవద్గీత సులభముగను, మనోరంజకముగు శ్రీకృష్ణార్జున సంవాదరూపముగను నున్నది. మఱియు నాకారణముననే ప్రత్యధ్యాయసమాప్తియందును "భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" యనుశబ్దముల తర్వాత "శ్రీకృష్ణార్జునసంవాదే" యను గీతానిరూపణముయొక్క స్వరూపదర్శకములగు శబ్దములున్నవి. ఈనిరూపణయందును, 'శాస్త్రీయ' నిరూపణయందును నున్న భేదమును జూపించుటకై సంవాదాత్మకమగునిరూపణము 'పౌరాణిక' మని మాచేఁ జెప్పఁబడినది. ఏడువందల శ్లోకములలో వివరింపఁబడిన యిట్టిసంవాదాత్మకము, లేక, పౌరాణికమగు నిరూపణమునందు 'ధర్మ' మనువ్యాపకశబ్దమున కర్థమగు సర్వవిషయములను, సవిస్తరముగ నూహాపోహలు చేయుట యెప్పుడును శక్యము గాదు; కాని త్రోటకము (ఒకవిధమగు నాటకము)రీతిచే నైనను గీతలయందుఁ గాన్పించు ననేకవిషయములు పరస్పరవిరోధము లేక విచారింప నాశ్చర్య మగును. మఱియును దానింబట్టి గీతాకారులయొక్క యలౌకిక సామర్థ్యము వ్యక్త మగుటచే గీతలయందున్న యుపదేశ మత్యంతయోగయుక్తమైన చిత్తములోఁ జేయఁబడినదని యనుగీతలయొక్క యారంభమునఁ జెప్పఁబడిన మాట సత్యమే యని తోఁచును. అర్జునునకుఁ బూర్వమునందె తెలిసినదానిని మరల సవిస్తరముగఁ జెప్పవలసిన యవసరమేమియు లేను. "నేను యుద్ధ మను ఘోరకర్మమును జేయుదునా? వలదా? చేయుదు నన్న నెట్లు చేయుదును" అని యతనికి సందేహము కలిగెను. మఱియు శ్రీకృష్ణుఁడు తనకు నేదైన నొకయుక్తివాదమును జెప్పినేని దానిమీఁద నర్జునుఁడు మఱియొక యాక్షేపణను జేయుచుండెను. ఈప్రకారముగ నడచుచున్న ప్రశ్నోత్తరరూపమగు సంవాదమునందు గీతలలోనివిచారణ సాధారణముగఁ ద్రోటకముగను, లేక, సంక్షిప్తముగను, లేక, యెప్పుడైన నొకప్పుడు పునరుక్తముగను నుండును. ఉదాహరణము:—త్రిగుణాత్మకప్రకృతిసంబంధమగు వర్ణన కొంచెము భేదముగ రెండు ప్రదేశములయందు (గీ. అ. ౭ మఱియు ౧౪)

చేయఁబడినది. స్థితప్రజ్ఞుఁడు, భగవద్భక్తుఁడు, త్రిగుణాతీతుఁడు, బ్రహ్మభూతుఁడు ననువారియొక్క స్థితి యొక్కటియైనను వేఱువేఱుదృష్టిచేఁ బ్రతిసమయమునం దును పునరుక్తి చేయఁబడినది. అట్లు లేనప్పు డర్థము, కామము ననునవి ధర్మమును వదలి చేయునప్పుడు గ్రాహ్యము లగు ననువిషయము "ధర్మావిరుద్ధః కామోఽస్మి" (౭. ౧౧) అను శ్లోకవాక్యమునందే సూచనగఁ దెలియఁ జేయఁబడినది. గీత లలో నన్ని విషయములు వచ్చియున్నను శ్రౌతధర్మములు, స్మార్తధర్మములు, భాగ వతధర్మములు, సాంఖ్యశాస్త్రము, పూర్వమీమాంస, వేదాంతము, కర్మవిపా కము మొదలగు గ్రంథములయందున్న ప్రాచీనసిద్ధాంతముల యాధారముచే గీత లలోఁ జెప్పఁబడిన జ్ఞానముయొక్క పరంపరఁ దెలియనివారి మనస్సు, గీతలను చదువునప్పుడు భ్రమము చెందుట సంభవించును. మఱియు ప్రతిపాదనయొక్క సరణి సరిగఁ దెలియనిచో గీత యనఁగ నేదో యొకగందరగోళముగ నుండును. లేదా, శాస్త్రీయపద్ధతి ప్రచారములోనికి వచ్చుటకు పూర్వమే గీత యుపదేశిం పఁబడి యుండునని తోఁచును. మఱియు దానివలన గీతలలోఁ బ్రతిప్రదేశమునం దును నపూర్ణతయు, విరోధము నిండియుండు ననియు, లేక, యేమియు లేక పోయినను తనబుద్ధికైనను గీతలయందున్న జ్ఞాన మగమ్యముగ నున్నదనియు సంభ వించును. సంశయనివృత్తికొఱకు టీకలఁ జూచితి మేని యవియు ననేకస్థలముల యందు వేర్వేఱు సంప్రదాయముల ననుసరించి చేయఁబడినదియై యుండుటచే టీకాకారుల మతములలో నున్న పరస్పరవిరోధములకు నేకవాక్యతను జేయుట దుర్ఘటమై మనస్సు విశేషముగ భ్రమఁజెందును. ప్రసిద్ధిఁ జెందిన కొందఱు చదు వరులు సైతి మీవిధమైన భ్రాంతియందుఁ బడినట్లు మనసుఁ దెలిసియే యున్నది. ఈ ప్రతిబంధకము లేక పోవునిమిత్తమై గీతలయందు ప్రతిపాద్యములగు విషయ ములను నా తెలివికొలఁదియు, శాస్త్రీయ క్రమముతోఁ దెలిపి యింతపర్యంతము వివరించితిని. ఇప్పు డావిషయములె శ్రీకృష్ణార్జున సంభాషణలో నర్జునుని ప్రశ్నను, లేక, శంక ననుసరించి యేయేవిధముగ వర్ణింపఁబడినవో, చెప్పితిమేని, యీ వివరణము పూర్ణ మగును. మఱియు మొత్తముపై నన్నివిషయములను జెప్పఁబోవు ప్రకరణమునం దుపసంహారమును జేయుటకు సులభమగును.

మనహిందూదేశము జ్ఞానముయొక్కయు, వైభవముయొక్కయు, యశస్సు యొక్కయు, స్వరాజ్యముయొక్కయు సుఖము ననుభవించుచున్నట్లు నలుదిక్కు లను ప్రశంసఁ జెందినసమయమునం దొకసర్వజ్ఞుఁడును, మహాపరాక్రమవంతుఁ డును, యశస్వియు, పరమపూజ్యుఁడు నయినక్షత్రియునిచే, మఱియొక గొప్ప

వాఁడగు ధనుర్ధరునిక్షత్రియధర్మరూపమగు స్వకార్యమునందుఁ బ్రవర్తింపఁ జేయుట కొఱకు గీతయుపదేశింపఁ బడినదని చదువరులు మొదట గుర్తుంచుకొనవలయును. జైనధర్మములకును, బౌద్ధధర్మములకును ప్రవర్తకులగు మహావీరుఁడు, గౌతమబుద్ధుఁడు ననువార లిరువురును క్షత్రియులే; అయిన నాయిరువురును వైదికధర్మములయం దున్న కేవల సన్న్యాసమార్గమునే యంగీకరించి క్షత్రియాది సకలవర్ణములకును సన్న్యాసధర్మముల నాచరించుట కభ్యనుజ్ఞ నిచ్చినట్లు శ్రీకృష్ణమూర్తి యభ్యనుజ్ఞ నియ్యలేదు. ఇఁక నేమన: క్షత్రియులే కాక, బ్రాహ్మణులు సైతము నివృత్తి మార్గమునం దెల్లప్పుడును శాంతి నభ్యసించినట్లు, నిష్కామబుద్ధితో నిఖిలకర్మల నామరణాంతము నాచరించుట యనుమార్గమును స్వీకరింపఁ బడవలయును. అని భాగవతధర్మముల నుపదేశించెను; కాని యుపదేశ మెట్టిదియైనను దాని ననుష్ఠించుట కేదియో యొకకారణ ముండి తీరవలయును; మఱియు నాయుపదేశము సఫల మగుటకు శిష్యునియొక్క మనస్సునందు "ఈయుపదేశముయొక్క జ్ఞానమును గలుగఁ జేసికొనవలయు" నను కోరికయును మొదట తీవ్రముగ నుండవలసి వచ్చును. కావున నీరెండువిషయములును స్పష్టము చేయుటకై వ్యాసులవారు గీతలలోని ప్రథమాధ్యాయమునందు శ్రీకృష్ణుఁ డర్జునున కీయుపదేశమును జేయుటకు కారణ మేమియో సవిస్తరముగ వర్ణించినారు. కౌరవపాండవసైన్యములు యుద్ధమునకు సిద్ధములై కురుక్షేత్రమున నిలువఁబడెను. యుద్ధప్రారంభము కాఁ బోవుచుండెను. ఇంతలో నర్జునుఁడు చెప్పఁగా శ్రీకృష్ణుఁడు రథమును దోలుకొని పోయి రెండుసైన్యముల మధ్యమునను నిలువఁ బెట్టి "నీ వవరితో యుద్ధము చేయ వలయునో యాభీష్మద్రోణాదులను జూడు" మని యర్జునునితో ననెను. అప్పు డర్జునుఁడు రెండుసైన్యములను గలయఁజూడఁగనే "మనగురువులును, పినతండ్రులును, పితామహులును, శ్వశురులును, బంధువులును, పుత్త్రులును, మనుమలును, స్నేహితులును, నాప్తులును, గొప్పవారును, గురుబంధువులును, మొదలయిన వారు రెండుపక్షములయందు నిండియున్నారు. ఈయుద్ధమున నందఱును నశింతురు" అని వాని మనమునకుఁ దోఁచెను. యుద్ధము సైతము తలవని తలంపుగా సంభవించినది గాదు. నిశ్చితమగుటచే రెండువైపులను సైన్యముయొక్క సన్నాహము చిరకాలమునుండి నడచుచుండెను. అయినను నీయుద్ధము తమలో తమకే యగును గావున కులక్షయముయొక్క ప్రత్యక్ష స్వరూపము తనకుఁ గనఁబడు చున్నట్లుండఁగా నర్జునునివంటిమహాయోధకు సైత మేవగింపుకలుగుటచే "అయ్యొ

రో ! నాకు రాజ్యము వచ్చినను తలంపున మాకులమునకు భయంకరమగు క్షయమును నేను జేయఁబోవుచున్నాను గదా ? ఇట్లు కులక్షయముఁ జేయుట కంటె భిక్షమెత్తుకొనినమాత్రమునఁ దప్పేమి?'' యనుమాట లతనినోటినుండి వెలువడెను. మఱియు "నను శత్రువులు జంపినను మంచిదే; కాని త్రైలోక్య రాజ్యముకొఱకైనను పితృవధ, గురువధ, బంధువధ, కులక్షయమువంటిఘోరపాతక ములను నేను చేయ నిచ్ఛయింపను." అని శ్రీకృష్ణునితోఁ జెప్పెను. అతని శరీరమం తయు వణఁకసాగెను. కాలుసేతులకు శక్తిలేకపోయెను. మఱియు "నోరెండ నారం భించెను. ముఖమున చెమట పట్టెను. చేతులందున్నధనుర్బాణములు వీడెను. పాప మాయర్జునుఁడు తనరథము పైనిలువలేక వెంటనే కూలఁబడెను." అనుకథయంతయుఁ బ్రథమాధ్యాయమునందు కలదు. ఈయధ్యాయమును "అర్జునవిషాదయోగ" మని చెప్పుచున్నారు. కారణ మేమి యన:గీతలయందంతటను బ్రహ్మవిద్యాంతర్గత(కర్మ-) యోగశాస్త్రమను నొయొకవిషయమే ప్రతిపాద్యముగ నున్నను ప్రత్యధ్యాయము నందు నేవిషయము ముఖ్యముగఁ బ్రతిపాదింపఁబడుచున్నదో యది యీకర్మయోగ శాస్త్రమున నొకభాగ మనుతలంపునఁ ప్రత్యధ్యాయమునకును దానియందున్న విష యము ననుసరించి యీయోగ మీయోగమని వేఱువేఱుపేరులు పెట్టఁబడినవి; మఱియు నీయోగములన్నియుఁ గలసి "బ్రహ్మవిద్యయందున్నకర్మయోగశాస్త్ర" మగును. ప్రథమాధ్యాయమునందున్న యీకర్మకుఁ గలమహత్త్వము నీగ్రంథారం భమున నే చెప్పినాను. కారణ మేమి యన: ప్రశ్న పూర్తిగఁ దెలియనిచో, సమా ధానముపైతము సరిగాఁ దోఁపదు. "సాంసారికకర్మలనుండి నివృత్తుఁడవయి భగవద్భ జనమును నారంభింపుము, లేక, సన్న్యాసముం గైకొనుము" అనునది గీతలయొక్క తాత్పర్యమగునేని యర్జునుఁడు యుద్ధమను ఘోరకృత్యమును వదలి బిచ్చమెత్తు కొనుటకుఁ దొలుతనే సిద్ధుఁడయి యుండుటచే నీయుపదేశము నతనికిఁ జేయ నావ శ్యకమే లేక యుండును. ప్రథమాధ్యాయముయొక్క కడపట "మేలుమేలు! ఏమి మంచివిషయమును జెప్పితివి ! నీకుఁ గలిగినవిరక్తిని జూచి నా కానంద మయి నది! మనమిరువురమును నీకర్మమయమగు సంసారమును వదలి సన్న్యాసాశ్రమము చేతఁ గాని, లేక, భక్తిచేతను గాని మనయాత్మకుఁ గల్యాణము నొనర్చుకొందము." అని యర్థముగలయేదో యొకశ్లోకమును శ్రీకృష్ణుఁడు చెప్పియుండును గాని యంతటి తోనే గీత ముగిసియుండును. మఱియు నిచ్చో యుద్ధము జరిగినను వ్యాసులవారు దానిని మూఁడుసంవత్సరములు వర్ణించుచు (మ. భా. ఆ. ౬౨. ౫౨) వ్యర్థముగ కాలయాపనఁజేసినవారై యుందురు. శ్రీకృష్ణార్జునులకు పైనయీయుద్ధమువలనఁ

గలుగుపాప మంటక యుండును. కురుక్షేత్రమునఁ గూడిన యనేకులగు మహారథు లర్జునుని శ్రీకృష్ణుని పరిహాసము చేసియే యుందురు; కాని తమయాత్మకు శుభము కోరువా రిట్టియుపహాస్యము నేమియు లక్ష్యముచేయరు; జగత్తేమను కొన్నను ననుకొనుఁగాక! "యదహ రేవ విరజేత్తదహ రేవ ప్రవ్రజేత్"—"ఏక్షణమునందు విరక్తికలుగునో యాక్షణముననే సన్న్యసింపవలయును. ఆలస్యము చేయఁగూడదు"—(జా. ౪) అని యుపనిషత్తులయందును చెప్పఁబడియున్నది. అర్జునునివిరక్తి జ్ఞానపూర్వమైనది కాదు. మోహపూర్వకమన్నను నది విరక్తియే. అంతమాత్రముచేత నైనను జగత్తు కార్యమయినది. మోహమును వీడఁగొట్టి విరక్తినే పూర్ణమగు జ్ఞానమూలక మగుదానిగాఁ జేయుట భగవంతునిశక్యము గాక పోదు. పురుషుఁ డేకారణముచేత నైనను సంసారముపైన నేవగింపు కలిగె నేని, తదనుగుణముగానే మొదట వదలి, పిదప పూర్ణమగుసిద్ధిని పొందినట్లు భక్తిమార్గము నందును, సన్న్యాసమార్గమునందు ననేకములగు నుదాహరణములు కలవు. అర్జునునకు నిట్టియవసరమే కలిగియుండును. సన్న్యాసమును గైకొనుటకై వస్త్రములకు రంగు వేయుటకు కొంచెము జేగురును, లేక, భక్తిచే భగవన్నామసంకీర్తనము చేయుటకు మృదంగాదిసామగ్రియు నున్నచోటనే (అనఁగా: కురుక్షేత్రమునందే) లభింపక పోలేదు.

కాని యటు లేమియుఁ జేయక యర్జునునియూహలకు వ్యతిరేకముగ ద్వితీయాధ్యాయ ప్రారంభమునందే "ఓరీ! ఈమూర్ఖత (కశ్మలము) నీ కెచ్చో నుండి వచ్చెను? ఈనపుంసకత్వము (క్లైబ్యము) నీకు శోభింపదు; ఇది నీకీర్తిని పాడు చేయును; కావున నీదుర్బలతను (దౌర్బల్యమును) వదలి, యుద్ధమునకు నిలువుము" అని శ్రీకృష్ణు డర్జునునకుఁ జెప్పెను. అయినను వట్టివానివలె మొదటి దుఃఖకథనే మరలఁ జెప్పుచు, "నేను భీష్మద్రోణాదిమహాత్ముల నెట్లు చంపుదును! చచ్చుట మంచిదగునా? చంపుట మంచిదగునా? యీసంశయమునందు నామనస్సు వ్యాకులమైనది. కావున వీనిలో నేధర్మము శ్రేయస్కరమో యది నాకుఁ జెప్పుము. నేను నిన్ను శరణు చొచ్చి యున్నాను." అని దీనుఁడై పలుకఁగా నర్జునునకు దౌర్భాగ్య దేవత బాగుగఁ బూని యుండునని శ్రీకృష్ణుఁడు తెలిసికొనెను. మఱియు కొంచెము నవ్విన ట్లగపడితి "అశోచ్యా నన్వశోచ స్త్వం" మొదలగు వాక్యముల నతని కుపదేశించుటకు భగవంతుఁ డారంభించెను. కావున జగత్తునందున్న జ్ఞానులాచరించుచున్న "కర్మలను వదలి వేయుట" మఱియు "కర్మలను చేయుట" యను

రెండుమార్గములను (అనఁగా: నిష్ఠలను) నక్కడనుండియే భగవంతుఁడు తనకుపదేశ మును జేయ నారంభించెను; మఱియు నీరెండునిష్ఠలలో, నేనిష్ఠను నీవు గైకొనినను నీవు పారపడినవాఁడవే యని యర్జునునకు భగవంతుఁడు మొదటనే చెప్పెను. అనం తరమం దేజ్ఞాననిష్ఠయొక్క గాని, లేక, సాంఖ్యనిష్ఠయొక్క గాని యాధారముచే నర్జునుఁడు కర్మసన్న్యాసవిషయమున మాటలాడ నారంభించెనో, యాసాంఖ్య నిష్ఠయాధారము చొప్పున మొదట "ఏషా తేఽభిహితా బుద్ధిః"(గీ. ౨. ౧౧-౩౯.)అనుపర్యంతము శ్రీకృష్ణుఁ డుపదేశించెను. తర్వాత నీయధ్యాయముయొక్క సమాప్తిపర్యంతము కర్మయోగమార్గము నవలంబించి యుద్ధమునునదియే నీకు నిజ మయినకర్తవ్యమని చెప్పెను. "ఏషా తేఽభిహితా సాంఖ్యే..." ఇటునంటి శ్లోకము, "అశోచ్యా నన్వశోచ స్త్వం..."అనుశ్లోకమునకు పూర్వమునం దుండె నేని కర్మయోగరూపార్థమే స్పష్టమై యుండును; కాని సంభాషణయొక్క రీతిలో "సాంఖ్యమార్గమును ప్రతిపాదించినపిదప నిప్పుడు యోగమార్గానుసారముగఁ బ్రతిపాదించుచున్నాను." అని చెప్పెను. ఎటులైన నర్థమొకటియే. సాంఖ్యము, (లేక, సన్న్యాసము) యోగము, (లేక, కర్మయోగము) వీనిమధ్యముననున్న భేద మును పూర్వముననె పనునొకండవప్రకరణము స్పష్టపఱచియున్నాను. కావున దానిని పునరుక్తి చేయక చెప్పున దేమన:చిత్తశుద్ధికొఱకు స్వధర్మానుసారముగ వర్ణా శ్రమవిహితకర్మల నొనర్చి, జ్ఞానప్రాప్తియైన పిదప మోక్షముకొఱకు సర్వకర్మ లను వదలి సన్న్యాసముం గైకొనుట సాంఖ్య మనియు, కర్మల నెప్పుడు వదలక, తుదవఱకును వానినె నిష్కామబుద్ధితోఁ జేయుచునే యుండుట యోగము, లేక, కర్మయోగ మనియు చెప్పుచున్నారు. సాంఖ్యమార్గమునందున్న యధ్యాత్మజ్ఞానా నుసారముగ నాత్మయనునది, యవినాశియు, నమర మగుటచే "భీష్మద్రోణాదు లను నేను చంపవలసివచ్చును"అనుదానియొక్క జ్ఞానమే మిథ్యాభూత మయినది; కారణ మేమియన: "ఆత్మ చచ్చునదియు, చంపఁబడునదియు కాదు. మనుజుఁడు తనవస్త్రములను మార్చుకొనునట్లే యాత్మ యొకదేహమును వదలి రెండవదేహము నందుఁ బ్రవేశించును. దీనివలన వాఁడు చచ్చినవాఁడని తలఁచి శోకించుట యుక్తము కాదు."అని భగవంతుఁ డర్జునునకుఁ జెప్పెను. మంచిది; "నేను చంపుదును"అను నది భ్రమ మని యంగీకరించినను యుద్ధమేల చేయవలయునని యందువేని,"శాస్త్ర విధి ననుసరించి ప్రాప్తమైనయుద్ధమును మానకపోవుట యనునదియే క్షత్రియ ధర్మమై యున్నది. మనుజు లీసాంఖ్యమార్గమునందు మొదట నీవర్ణాశ్రమధర్మ

ముల నాచరించుటయే శ్రేయస్కరమని యంగీకరించుచున్నారు. గాన నీవట్లు చేయక పోయితివేని లోకులు నిన్ను నిందించెదరు; వేయేల? యుద్ధమునందుఁ జొచ్చుటయే క్షత్రియునకు ధర్మము. కాన వ్యర్థముగ నేల శోకించెదవు? నేను చంపువాఁడను, వాఁడు చచ్చువాఁడు నను నీకేవలకర్మదృష్టిని వదలి నేను కేవలము నాధర్మమునే చేయుచున్నా ననుబుద్ధితో ప్రవాహపతిత మైనకార్యముల చేయుచున్నచో, నాకర్మవలన నీకేవిధ మగు పాపమును తగులదు.” అని సాంఖ్యమార్గాను సారముగ నీయుపదేశము చేయఁబడినది; కాని చిత్తశుద్ధికొఱకు మొదట సర్వకర్మలను జేసి,చిత్తశుద్ధికలిగినపిదప సర్వకర్మలను వదలి సన్న్యాసమును గైకొనుటయే సాంఖ్యమార్గానుసారముగ శ్రేష్ఠమని యంగీకరించిన యెడల వైరాగ్యము కలిగిన తోడనే యుద్ధమును చేయకుండ తప్పించుకొనుటను వెంటనే సన్న్యాసమును గైకొనుట మంచిదికాదా యేమి? యనుశంక మిగిలి యున్నది. గృహస్థాశ్రమమును పూర్ణముగ నిర్వహించి పిదప వార్ధకమునందు సన్న్యసింపవలయును. తారుణ్యమునందు గృహస్థాశ్రమముననే యుండవలయునని మన్వాదిస్మృతికర్తల యొక్క యాజ్ఞ యని చెప్పుటచే ప్రయోజనము లేదు. కారణ మేమి యన: ఎప్పుడైనను సన్న్యాసముఁ గైకొనుట శ్రేష్ఠమైనప్పుడు, సంసారమున నేవపుట్టి నప్పుడే యాలస్యమును జేయక సన్న్యసించుట యుక్తమగును; మఱియు నీహేతువుచేతనే యుపనిషత్తులందును “బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్ గృహాద్వా వనాద్వా” అను వచనము లున్నవి (జా. ౪) సన్న్యసించుటచే లభించుగతియే రణాంగణమందు మృతినొందుటచే క్షత్రియునకుఁ బ్రాప్తమగును—

“ద్వావిమౌ పురుషవ్యాఘ్రౌ సూర్యమండలభేదినౌ,
  పరివ్రాడ్యోగయుక్తశ్చ రణే చాభిముఖో హతః. (మ.భా.ఉద్యో. ౩౨.౬౫)

“ఓపురుషశ్రేష్ఠుఁడా సూర్యమండలమును భేదించి బ్రహ్మలోకమునకుఁ బోవువా రిద్దరే. ఒకఁడు యోగయుక్తుఁ డయిన సన్న్యాసియు, మఱియొకఁడు యుద్ధమం దభిముఖుఁడై యుద్ధము చేయుచు చచ్చువాఁడును”—అని మహాభారతమునం దున్నది. కౌటిల్యునియొక్క (అనఁగా చాణక్యునియొక్క) యర్థశాస్త్రమునందును నీహేతువుచేతనే—

“యాన్ యజ్ఞసంఘై స్తపసా చ విప్రాః
స్వర్గైషిణః పాత్రచయైశ్చ యాంతి,

క్షణేన తా న్యతియాంతి శూరాః

ప్రాణాన్ సుయుద్ధేషు పరిత్యజంతః."

"స్వర్గేచ్ఛ గల బ్రాహ్మణు లనేకములగు యజ్ఞముల చేతను, యజ్ఞపాత్రల చేతను, తపస్సుచేతను, నేలోకమును బొందుదురో యుద్ధమునందు బ్రాణముల విడనాడు శూరు లొక క్షణములోనే యాలోకముకంటె పరమగు లోకమును బొందుదురు. (అనఁగా: తపస్వులకును సన్న్యాసులకును మాత్రమే కాక, యజ్ఞయాగాదులను చేయు దీక్షితులకు సైతమే గతి లభ్యమగుచున్నదో యది రణాంగణమందు చనిపోయిన క్షత్రియులకు ప్రాప్తమగును," అని యొక శ్లోకము వ్రాయఁబడినది. (శాంతి. ౧౦. ౩. ౧౫౮-౧౫౭ మరియు మ. భా. శాం. ౯౮-౧౦౦). "యుద్ధమువంటి స్వర్గద్వారము క్షత్రియుల కొక్కొక్కప్పుడే తెఱవఁబడును. యుద్ధమునందుఁ జచ్చెనేని స్వర్గమును జయమును, సంపాదించుకొనుమేని పృథ్వీరాజ్యమును లభించును. (౨. ౩౨, ౩౭); ఈ గీతలయందున్న యుపదేశము యొక్క తాత్పర్య మిదియే; కావున సన్న్యాసమును గైకొన్నను, యుద్ధములోఁ జచ్చినను ఫలము సమానమే, అనియు సాంఖ్యమార్గానుసారముగఁ బ్రతిపాదింపవచ్చును. ఏమి చెప్పినను యుద్ధమే చేయవలయునని ముఖ్యార్థమే మార్గమందున్న యుక్తివాదము చేతను పూర్ణముగ సిద్ధము కాదు. సాంఖ్యయోగ మార్గమునందున్న యీ ప్రతిబంధమును గమనించియే భగవంతుఁడు సాంఖ్యయోగము తర్వాత కర్మయోగమును బ్రతిపాదించుటను నారంభించి గీతలయొక్క కడపటి యధ్యాయము పూర్తియగు పర్యంతము కర్మయోగమునే (అనఁగా: కర్మలను చేసియే తీరవలయునని యు, అవి మోక్షమునకుఁ బ్రతిబంధకము కాకపోఁగా నాకర్మలను చేయుచుండఁగనే మోక్షము లభించుననియుఁ బ్రతిపాదించువిషయమునే) వేర్వేఱగు ప్రమాణములను జెప్పి శంకానివృత్తిపూర్వకముగ సమర్థించెను. ఏకర్మయైనను సాధువా? యసాధువా? యని నిశ్చయించుటకు, ఆకర్మయొక్క బాహ్యపరిణామముకంటె కర్తయొక్క వాసనాత్మకబుద్ధి శుద్ధమా? యపరిశుద్ధమా? యని మొదట చూడవలయుననునది కర్మయోగమునందున్న ప్రధానమగు సిద్ధాంతము. (గీ. ౨. ౪౯). కాని వాసన శుద్ధమైనదా? యపరిశుద్ధమైనదా? యని నిశ్చయించుట యను కార్యము సైతము తుదకు వ్యవసాయాత్మకబుద్ధి మూలమున నగుటచే సదసద్వివేకమును జేయు బుద్ధీంద్రియము స్థిరముగ నుండిననే కాని, వాసనయు, శుద్ధమును, సమమును గానేరదు. కావున వాసనాత్మకబుద్ధి శుద్ధమగుటకు వ్యవసాయాత్మకమగు బుద్ధీంద్రియమును సైతము సమాధిచే మొదట స్థిరము చేయవలయునని

చెప్పఁబడినది. (గీ. ౨. ౪౧) జగత్తునందలి సామాన్యవ్యవహారములను జూచితి
మేని యనేకులు స్వర్గాదికములగు వేర్వేరు కామ్యసుఖములను బొందుటకొఱకై
యజ్ఞయాగాది వైదిక కామ్యకర్మల నాచరించుచున్నారు; కావున వీరిబుద్ధి నేఁ
డీఫలముకొఱకును, రేపు మఱియొకఫలముకొఱకును ప్రయత్నించును. (అనఁగా:
స్వార్థమునందే మగ్నమయినదియుఁ, దప్పక మాఱునదియు, లేక, చంచలముగ
నుండునదియు నని స్పష్టమగుచున్నది; కాని జనులకు స్వర్గసుఖాద్యనిత్యఫలము
కంటె గొప్పదియగు (అనఁగా: మోక్షరూపమగు) నిత్యసుఖము లభించుటకు వీలు
లేదు. కావున వైదికకర్మలయందలి యీస్వార్థములను వదలి నిష్కామబుద్ధితోఁ
గర్మలను జేయ నభ్యసింపవలయును. కర్మలను జేయుటకే నీకు నధికారము కలదు.
వానియొక్క ఫలము మాత్రము నీయధీనము కాదు. (౨, ౪౭) ఫలము నిచ్చు
వాఁడు పరమేశ్వరుఁడని తెలిసికొని కర్మఫలము లభించినను, లేకున్నను సరియే
యని సమబుద్ధితోఁ గేవలము కర్తవ్యములనియే కర్మలను జేయువానికి కర్మల
యొక్క పుణ్యపాపములు తగులవు; కావున నీసమబుద్ధినే యాశ్రయింపుము.
ఈసమబుద్ధిని యోగము—అనఁగా: పాపము తగులకుండ కర్మలను జేయుటయను
యుక్తి—అని చెప్పుచున్నారు; ఈయోగమును నీవు సాధించితివేని కర్మలను
జేసినను నీకు మోక్షము లభించును. మోక్షార్థమయి కర్మసన్న్యాసము చేయవల
యునని నియమము లేదు. అని ఈ మొదలగుకర్మయోగమునందలి రహస్యములను భగ
వంతుఁ డర్జునునకుఁ జెప్పుట కారంభించెను. (౨. ౪౭-౫౩). ఎవనియొక్క బుద్ధి
యీతీరున సమమయినదో యతఁడు స్థితప్రజ్ఞుఁడని చెప్పవలసినవాఁడని భగవం
తుఁడు చెప్పిన పిదప (౨. ౫౩), స్థితప్రజ్ఞుఁ డెటుల నాచరించుచున్నాఁడో
దానిని నాకుఁ జెప్పుమని యర్జునుఁడు మరల ప్రశ్నచేసెను. కావున రెండవ
యధ్యాయముయొక్క కడపట స్థితప్రజ్ఞుని వర్ణించి తుదకు స్థితప్రజ్ఞునియొక్క
స్థితినే బ్రాహ్మీస్థితి యనుచున్నారని చెప్పెను. అర్జునునిచే యుద్ధమును చేయిం
చుటకై గీతలయందు చేయఁబడిన యీయుపదేశ మీజగత్తునందు జ్ఞానులకు
గ్రాహ్యము లయిన "కర్మలను వదలిపెట్టుటయు" (సాంఖ్యము) "కర్మలను చేయు
టయు" (యోగము) అను నీరెండునిష్ఠలనే మొదలుగఁ జేసికొని చేయఁబడినది
కావున, యుద్ధ మెందులకుఁ జేయవలయు ననుప్రశ్నకు మొదట సాంఖ్యనిష్ఠాను
సారముగ నుపపత్తి చెప్పఁబడినదని యిందలి సారాంశము ; కాని యీయుప
పత్తి యపూర్ణముగ నుండునని యాలోచించి, వెంటనే యోగమార్గానుసారముగ
(కర్మయోగానుసారముగ) జ్ఞానోపదేశ మారంభించెను. మఱియు నీకర్మయోగము

యొక్క- స్వల్పమగు నాచరణ మెట్లు శ్రేయస్కర మగునదియు చెప్పిన పిదప కర్మయోగమునందు కర్మకంటె నాకర్మకు ప్రేరకమగు బుద్ధినే శ్రేష్ఠమని చెప్పు దురు గాని స్థితప్రజ్ఞునివలె బుద్ధిని స్థిరముగఁ జేసికొని కర్మలను జేసితివేని ఏ కేవిధమయిన పాపములు తగుల వనునదియు మాత్రమే రెండవయధ్యాయమునం దుపపాదన చేయఁబడినది. ఇందుపైన నేవిధమగు ప్రశ్నలు ఉదయలువెడలునో చూతము. గీతలలోనియుపపాదన కంతకును మూలమగువిషయము రెండవయధ్యా యమునం దుండుటచే దానివిషయమై విపులముగ వివేచన చేయఁబడెను.

"కర్మయోగమార్గమునందు సైతము కర్మకంటె బుద్ధియే శ్రేష్ఠమయినది గనుక నేను నాయొక్క-బుద్ధిని స్థితప్రజ్ఞుని బుద్ధివలెనే సమముగ నుండునట్లు చేసితి నేని చాలును; నన్ను యుద్ధమువంటి ఘోరకర్మలఁ జేయుమని యేల చెప్పు దువు?" అని తృతీయాధ్యాయముయొక్క-యారంభమునం దర్జునుఁ డడిగెను. ఏలన: కర్మకంటె బుద్ధి శ్రేష్ఠమని చెప్పుటచే "యుద్ధ మేల చేయవలయును? బుద్ధిని సమముగ నుండునట్లు చేసి యుదాసీనుఁడుగ నేల కూర్చుండరాదు?" అను ప్రశ్న లకు నిర్ణయములు కాలేదు; గాన నటు లడిగెను. బుద్ధిని సమముగ నుంచుకొనియు, కర్మలను సన్న్యసించుట సాధ్యము కాకపోదు; కాని సమబుద్ధి గలిగిన పురుషుఁడు సాంఖ్యమార్గమునందువలె కర్మలను వదలుట కేమి యాటంకము కలదు? అను ప్రశ్నకు భగవంతుఁ డిక్రిందఁ చెప్పఁబోవునట్లు సమాధానము చెప్పెను. "పూర్వము నందు నేను సాంఖ్యము, యోగము ననురెండు నిష్ఠలు చెప్పితిని, నిజమే; కాని ఎవనికైనను కర్మలను బూర్తిగ వదలుట యశక్యము. ఎంతదనుక వాఁడు దేహ ధారియై యుండునో యంతదనుక ప్రకృతి, స్వభావముగనే, యతనిచేఁ గర్మలఁ జేయించును; మఱియును, ప్రకృతియొక్క- యీకర్మలు వదలిపోవు గనుక, నిం ద్రియనిగ్రహముచేత బుద్ధిని స్థిరముగను, సమముగను జేసికొని, కేవల కర్మేంద్రియ ములతోడనే, నీయొక్క- కర్తవ్యకర్మలను జేయుచుండుట యధిక శ్రేయస్కర మగును. కావునఁ గర్మలనుచేయుము. కర్మలను చేయనివాఁడు నీకాహారము సైతము లభ్యపడదు. (౩. ౩–౮) కర్మ లనునవి పరమేశ్వరునిచేతనే పుట్టింపఁ బడినవి; మనుజుఁడు కల్పించినవి కావు. బ్రహ్మదేవుఁడు సృష్టిని, ప్రజలను నిర్మించి యాసమయమునందే 'యజ్ఞములను' సృజించి, యీయజ్ఞములచేత మీరు మీకు కావలసినదానినెల్ల సంపాదించుకొనుఁడని చెప్పెను; మఱియు నీయజ్ఞము, కర్మను జేయకుండ సిద్ధముకాదు గావున, యజ్ఞమనఁగాఁ గర్మయే యగును.

కావున మనుజాలును, గర్మయు నను నీరెండును నొకసారియే యుత్పన్నములయిన వని చెప్పవలయును. కాని యీకర్మలు కేవలయజ్ఞముకొఱకే యయియుండుట చేతను, యజ్ఞము లనునవి మనుజానకు కర్తవ్యము లగుటచేతను నీకర్మఫలములు మనుజానకు బంధకములు గావు. జ్ఞానియైనవానికి స్వీయములగు కర్తవ్యము లేమియు నుండవు. మఱియు లోకములో నతని కేమియు ప్రతిబంధకము లుండవు అనుమాట సత్యమే; కాని యంతమాత్రముచే కర్మలను చేయకూడదని సిద్ధము కాదు. కారణ మేమన: కర్మయే వారిని వదలిపోదు గాన, స్వార్థముకొఱకుఁ గాకపోయినను, లోకసంగ్రహార్థమైనను నిష్కామబుద్ధితోఁ జేయవలయునని యూహించుట యావశ్యకమగును. (౩. ౧౭-౧౯) ఈవిషయమును మఱియుఁ నిదుకొనియే, జనకాదులగు జ్ఞానులు పూర్వము కర్మలను జేసిరి. నేను కర్మలను జేయుచునే యున్నాను. ఇంతియ కాక లోకసంగ్రహమును జేయుటయే (అనఁగా: లోకులకు తనవంటివారిని మంచియభిప్రాయమును గలుగఁజేసి వారిని మంచిత్రోవకుఁ ద్రిప్పుటయే) జ్ఞానికి కర్తవ్యములలో నొకముఖ్యకర్తవ్య మగును. మనుష్యుఁ డెంతజ్ఞానము కలవాఁడైనను నతనికి ప్రకృతిసంబంధము బొత్తిగా వదలిపోదు; కావున కర్మలను వదలిపెట్టుట మిక్కిలి యసంగతము. కాన కర్తవ్యములను నూహతో స్వధర్మానుసారముగ కర్మలను జేయుము నావశ్యకమగు నేని యీకర్మల యందే మృతిఁజెందుట శ్రేయస్కరము. (౩. ౩౦-౩౫) అని యీయధ్యాయము నందు భగవంతుఁ డుపదేశించెను. భగవంతుఁ డిట్లుగ ప్రకృతికి సర్వకర్మలయొక్కయు, కర్తృత్వము నిచ్చియుండుటచే మనుష్యునియొక్క యిచ్ఛ యేమియు లేదు; గాని వాఁడు పాపము నెట్లు చేయుచున్నాఁడని యర్జునుఁ డడిగినప్పుడు కామక్రోధాదివికారములు బలాత్కారముగ మనస్సును భ్రష్టముగఁ జేయుచున్నవి; కావున నింద్రియములను నిగ్రహించి ప్రతిమనుజుఁడును తన మనస్సును స్వాధీనములో నుంచుకొనవలయునని సమాధానముఁ జెప్పి యీయధ్యాయమును భగవంతుఁడు సమాప్తము చేసెను. స్థితప్రజ్ఞునికివలె బుద్ధి సమమయినను కర్మ లెవ్వరిని వదలిపెట్టవు. కావున స్వార్థముకొఱకు కాకపోయినను లోకసంగ్రహార్థమై నిష్కామబుద్ధిచే కర్మలను జేయుచునే యుండవలసివచ్చును గనుకను, కర్మయోగావశ్యకత సిద్ధము చేసి "నాకు సర్వకర్మల నర్పింపుము" (౩. ౩౦. ౩౧) అని భగవద్గీతలలోఁ జెప్పినట్లు పరమేశ్వరార్పణపూర్వకముగఁ గర్మలను జేయుట యనుభక్తిమార్గమునందున్న సిద్ధాంతమునకు నిత మీయధ్యాయమునందె యారంభమైనదనియు నిందలిసారాంశము.

అయినను నీవివేచనము మూఁడవయధ్యాయమునందు పూర్ణము కాకపోవుటచే నాల్గవయధ్యాయమునందును అవివేచనమునే చేయుట నారంభించెను. ఇంత పర్యంతము చేయఁబడిన ప్రతిపాదనము కేవల మర్జునుని యుద్ధమునందుఁ బ్రవర్తింపఁ జేయుటకు నవీనముగ రచింపఁబడియుండెనేమో యనుసంశయమును దీర్చుటకై నాల్గవయధ్యాయారంభమునందు నీకర్మయోగమునకు (అనఁగా: భాగవతధర్మములకు, లేక, నారాయణీయధర్మములకు) త్రేతాయుగమునందుండిన పరంపర చెప్పఁబడినది. మొదట (అనఁగా: యుగారంభమునందు) నేనే యీ కర్మయోగమును వివస్వంతునకుఁ జెప్పితిని. వివస్వానుఁడు మనువునకును, మను విక్ష్వాకువునకును జెప్పిరి; కాని మధ్య సంప్రదాయము విచ్ఛిన్నమయినందున నా యోగమును (కర్మయోగమార్గమును) నేను నీ కిప్పుడు మరల చెప్పినానని శ్రీకృష్ణుఁడు చెప్పఁగా నిప్పటివాఁడవగు నీవు వివస్వంతునికంటె పూర్వ మెట్లుంటివని యర్జునుఁ డడిగెను. అప్పుడు సాధుసంరక్షణమును, దుష్టశిక్షణమును, ధర్మస్థాపనమును జేయుటకై తా ననేకములగు నవతారముల నెత్తుదు నని యీప్రశ్నకు సమాధానముఁ జెప్పి యీరీతిగ లోకసంగ్రహకారకములగు కర్మలను నేను జేయుచున్నను నాకు వానివిషయమై యాసక్తిలేమిచే వానిపాపపుణ్యాదిఫలములు తగులవని కర్మయోగమును సమర్థించి, యీసిద్ధాంతమును దెలిసికొనియే జనకాదులు పూర్వమునఁ గర్మలను జేసిరి. నీవును నటులే చేయుమని యర్జునునకు భగవంతుఁడు మరల నుపదేశించెను. మూఁడవయధ్యాయమున "యజ్ఞార్థమై చేసినకర్మలు బంధకములు కావ"ని మీమాంసకులు చెప్పిన సిద్ధాంతమునే మరల చెప్పి, తిలలను తండులములను హోమము చేయుటయు, లేక, పశువులను జంపుటయు ననునది యొక విధమగు యజ్ఞ మనుమాట నిజమే; కాని యీద్రవ్యమయమగుయజ్ఞము కొద్ది తరగతిలోని దనియు, సంయమాగ్నియందు కామము, క్రోధము మొదలగు నింద్రియవృత్తులను హోమము సేయుట, లేక, 'నమమ'యని చెప్పి సర్వకర్మలను బ్రహ్మమునందాహుతిఁ జేయుట యనుయజ్ఞము పైతరగతిలోని దనియు, యజ్ఞములనుగుఱించి విస్తృతముగను, వ్యాపకముగను, విమర్శించి యీయజ్ఞముకొఱకు ఫలాశను వదలి, కర్మలను చేయుచునే యుండవలయునని బోధించెను. కారణమేమి యన: మీమాంసకన్యాయానుసారముగ యజ్ఞార్థమయి చేయఁబడినకర్మలు స్వయముగ బంధకములు కాకపోయినను యజ్ఞములయొక్క ఫలములు లభించినప్పు డాఫలములమూలమున బంధకము లగును. కావున యజ్ఞములను పైతము నిష్కామబుద్ధితోఁ జేసినేని యజ్ఞార్థమయి చేయఁబడిన కర్మలును, యజ్ఞము,

నను రెండును గూడ బంధకములు కావు. తుదకు సర్వభూతములును, తనయందున్న వని కాని, భగవంతునియందున్నవని కాని కలిగిన జ్ఞానమునకే సామ్యబుద్ధి యని పేరు. మఱియు నీజ్ఞానము గల్గెనేని, సర్వకర్మలును భస్మమగును గాన వాని బాధకత్వము దగులదు. "సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే"—"సర్వకర్మలును జ్ఞానమందు లయ మగుచున్నవి;" కర్మలు స్వయముగ బంధకములు గావు. అజ్ఞానముచే బంధము కలుగుచున్నది. కావున నజ్ఞానమును వదలుము; మఱియుఁ గర్మయోగము నాశ్రయించి యుద్ధమునకు సిద్ధుఁడవుకమ్ము;—అని చెప్పి యీయధ్యాయము పూర్తి చేయఁబడినది. కర్మయోగమార్గసిద్ధికొఱకైనను సామ్యబుద్ధిరూపమగు జ్ఞానముండుట యావశ్యక మగును; గాన నీయధ్యాయమునందా జ్ఞానముయొక్క ప్రస్తావన చేయఁబడిన దని యిందలి సారాంశము.

కర్మయోగముయొక్క యావశ్యకత (అనఁగా: కర్మల నేల చేయవలయు ననుదాని కారణములు) మూఁడు నాలుగధ్యాయములలోఁ జెప్పఁబడెన ననునది నిజమే; గాని రెండవయధ్యాయమునందే సాంఖ్యజ్ఞానమును జెప్పి, పిదప కర్మయోగవివేచనను జేసి, యందును కర్మకంటె బుద్ధి శ్రేష్ఠ మని నొక్కి చెప్పఁబడి యుండుటచే, నీరెండుమార్గములలో శ్రేష్ఠమైన దేదియో చెప్పుటయే యిప్పటికి ప్రాప్య మగును. కారణ మేమన: రెండుమార్గములును సమానమయిన యోగ్యత గలవియె యగుటచే, వీనిలో నెవరి కేమార్గము మంచిది యని తోఁచునో, వారాదామార్గమును స్వీకరింప వలయునని తోఁచునే కాని, కర్మయోగమునే స్వీకరింపవలయు ననుటకు కారణ మేమియు లేదు. మనస్సులో నీసంశయ ముండుటచేతనే, "సాంఖ్యము-యోగము ననురెండునిష్ఠలను కలసిపోవునట్లు చెప్పక, యీరెండిఁటిలోను శ్రేష్ఠమయిన దేదియో నిశ్చయించి, దానినే యిప్పుడు చెప్పుము వేని యారీతిగ నాచరించుటకు నాకు సులభమగు"నని పంచమాధ్యాయముయొక్క యారంభమున నర్జునుఁడడిగెను. మఱియు రెండుమార్గములును నిశ్శ్రేయసకరములు (అనఁగా: ఒకే రీతిని మోక్షప్రదములు) అయినను వానిలోఁ గర్మయోగము గొప్పది—"కర్మయోగో విశిష్యతే"—యని స్పష్టముగఁ జెప్పి యర్జునుని సందేహమును బోఁగొట్టెను. (గీ. ౫.౨) ఈసిద్ధాంతమునే దృఢము చేయు నిమిత్తమయి సన్న్యాసముచే, లేక, సాంఖ్యనిష్ఠచే నేమోక్షము సిద్ధించుచున్నదో, గూఢమోక్షమే కర్మయోగముచే సైతము లభించుటయె కాక, కర్మయోగమునందావశ్యకమని చెప్పఁబడిన నిష్కామబుద్ధి ప్రాప్తమగునఁ గాని సన్న్యాసము సిద్ధము కాదనియు, ప్రాప్తమయినపిదప యోగమార్గముచేఁ గర్మలను చేయుచున్నను బ్రహ్మప్రాప్తి

కాకపోదనియు భగవంతుఁడు మరల చెప్పెను. కావున సాంఖ్యము, యోగము ననునవి వేర్వేఱని వాదులాడిన నేమి లాభము? నడుచుట, సంభాషించుట, చూచుట, వినుట, ఆఘ్రాణించుట మొదలగు పందలకొలఁది సంఖ్యగల కర్మలు, వదలి వేయుమన్నను వదలకపోయినచోఁ, గర్మలను వదలిపెట్టుద మని నమ్ముకొనక, వానినే బ్రహ్మార్పణబుద్ధితోఁ జేయుట యనునదియే నేర్పరితనమునకు లక్షణము. కావున తత్త్వజ్ఞాని నిష్కామబుద్ధితోఁ గర్మలఁ జేయుచు వాని మూలమునఁ గడకు శాంతిని, మోక్షమును బొందుచున్నాఁడు. ఈశ్వరుఁడు నీతోఁ గర్మలను జేయుమనియు చెప్పఁడు. ఇది యంతయు ప్రకృతియొక్క నాట్యము. మఱియు బంధనమను కర్మము మనస్సుదే యయియుండుటచే సమబుద్ధి గలవాఁడు నేయుకర్మ లతనిని బాధింపవు. వేయేల? శునకము, చండాలుఁడు, బ్రాహ్మణుఁడు, గోవు, హస్తియు ననువానివిషయమయి సమమయినదృష్టి కలవాఁడును, సర్వభూతాంతర్గత మగు నాత్మైక్యమును దెలిసికొని తనయొక్క వ్యవహారములను చేయ నారంభించినవాఁడును నగువానికి కూర్చున్నచోటనే బ్రహ్మనిర్వాణ రూపమగు మోక్షము లభించును. మోక్షప్రాప్తికొఱకు మఱియొకచోటున కెక్కడికి పోనక్కఱ లేను, లేక, సాధనముల మూట నక్కఱలేదు. అతఁడు సదా ముక్తుఁడుగనే యుండు నని యీయధ్యాయమున తుదకుఁ జెప్పఁబడినది.

ఆఱవయధ్యాయమునందు దీనివిషయమే ప్రతిపాదనయగుటచేఁ గర్మయోగము సిద్ధముగుటకు, సంబంధించుసమబుద్ధిని సంపాదించుకొను నుపాయము లేవియో చెప్పఁబడినవి. ప్రథమశ్లోకమునందుఁ గర్మఫలము నపేక్షింపక, కర్తవ్యములని ప్రాప్తములగు కర్మలను చేయుచున్నవాఁడే సత్యమైనయోగి, సత్యమైన సన్న్యాసియునియు, నగ్నిహోత్రాదికర్మల వదలి స్వస్థముగ కూర్చున్నవాఁడు సన్న్యాసి కాఁడనియు, భగవంతుఁడు తనమతమును స్పష్టముగఁ జెప్పి యనంతరమందు కర్మయోగమున బుద్ధిని స్థిరము చేయుటకు నింద్రియనిగ్రహరూపములగు నేకర్మలు చేయవలసియుండునో యవి తాను స్వయముగనె చేయవలయు ననియు, నట్లుచేయనిచో, నానేరము తనమీఁదనే యొసఁగుటకు సాధ్య పడుననియు, చెప్పి యాత్మస్వాతంత్ర్యము వర్ణింపఁబడినది. మఱియు మొదట నింద్రియనిగ్రహరూపమగు యోగము నెట్లు సాధింపవలసినదియు నీయధ్యాయమునందు ముఖ్యముగ పాతంజలయోగదృష్టిచే వర్ణింపఁబడినది. అయినను యమ నియ మాసన ప్రాణాయామాది సాధనములచే నింద్రియముల నిగ్రహించినను, అంతమాత్రముచేఁ బ్రయోజనము

లేదు గాన, పిదప నాతనియొక్క వృత్తి "సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని" యనినటుల గాని, లేక, "యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి" (౬.౨౯,౩౦)యనినటుల గాని సర్వభూతములయందు సమమైనది గావలయును. ఇట్టి యాత్మైక్యజ్ఞానముయొక్క యావశ్యకతయు నీయధ్యాయమునందు వర్ణింపఁబడినది. ఇట్టి సమబుద్ధిరూపమగు యోగ మొకజన్మమునందు సాధ్యము గాకపోయినచో, మరుసటిజన్మమునందు సైతము మరల మొదటినుండియే యారంభము చేయవలసివచ్చును. మఱియు నీరీతిగ ఘటీయంత్రమురీతి నెప్పుడు నారంభమె యగునేని యీమార్గముచే మనుజునకు సద్గతి లభించుట కెప్పటికైన వీలున్నదా? యని యింతలో నర్జునునకు సందేహము కలిగెను. ఈసంశయమును నివారించుటకై యోగమార్గమున నేమియు వ్యర్థము కాదు. పూర్వజన్మము నందలి సంస్కారము నిలచి యుండును గాన మరుసటిజన్మయందు వెనుకటికంటె నధికముగ నభ్యాస మగుననియు, క్రమక్రమముగ తుదకు సిద్ధి లభించుననియు, చెప్పి యంతమునందు కర్మయోగ మీరీతిగ శ్రేష్ఠమును, క్రమముగ సుసాధ్యము నగుటచే, ఫలాశతో కర్మలను చేయుట, తపస్సును చేయుట, యజ్ఞానముచే కర్మసన్న్యాసమును గైకొనుటయు నను నీమార్గముల నన్నింటిని వదలి నీవు యోగివి (అనఁగా: నిష్కామకర్మయోగము నాచరించువాఁడవు)కమ్మని యీయధ్యాయముయొక్క తుద నర్జునునకు మరల స్పష్టముగను, నిశ్చయముగను భగవంతుఁడు వక్కాణించెను.

కర్మయోగముయొక్క వివేచన మీ మొదటియాఱధ్యాయములందును సమాప్తమాయెన దనియు, దీని పిమ్మట జ్ఞానమును భక్తియు నను నీరెండు నిష్ఠలను 'స్వతంత్రములే'(అనఁగా: పరస్పరనిరపేక్షములు, లేక, కర్మయోగమునకు సదృశములైనవి,కర్మయోగమునకంటె వేఱైనవి) అనియు, దానికి ప్రతినిధిగ వికల్పము లను మాటతో నాచరించుటకు యోగ్యములైనవి కావని భగవంతుఁడు చెప్పెననియు, పిమ్మట నేడవ యధ్యాయము మొదలు పండ్రెండవయధ్యాయము పర్యంతము భక్తియు,పిదప శేషించిన యాఆధ్యాయములందును జ్ఞానమును చెప్పఁబడియుండుటచే పదునెనిమిదియధ్యాయముల నీరీతిగ విభజించితిమేని, కర్మయు భక్తియు, జ్ఞానము నను వీనిలో నొక్కొకదానికంతకును నాఱేసి అధ్యాయములు వచ్చుటచే నీమూఁడును గీతయందు సమానములుగనె యున్నవనియు ననేకులందురు; కాని యీమతము మంచిది కాదు. "సాంఖ్యనిష్ఠానుసారముగ యుద్ధ

మును వదలుదునా? లేక, యుద్ధముయొక్క ఘోరపరిణామ మెదుటఁ గన్పట్టినను యుద్ధమునే చేయుదునా?" యనియు, చేయవలసి వచ్చునేని, యాపాపము నెట్లు పోఁగొట్టుకొందుననియు నర్జునునకు గొప్పసంశయము గలిగెను. జ్ఞానముచేతను, కర్మచేతను మోక్షము లభించును. నిక్కమైనచో భక్తి యను మూఁడవ నిష్ఠ యైతము మోక్షసాధన మగు నను నిశ్చితమైన సమాధానముచే నర్జునుని సంశయము నివారింపదని, పంచమాధ్యాయారంభమునందున్న శ్లోకము బట్టి స్పష్టమగును. ఇట్టియుకాక యర్జునుఁడొక నిర్ణయాత్మక మయినమార్గమును విచారించుచున్నప్పుడు, సర్వజ్ఞుఁడును, చతురుఁడు నగు శ్రీకృష్ణుఁడాముఖ్యవిషయమును వదలి, మూఁడు స్వతంత్రములును, వికల్పాత్మకములు నైనమార్గములను జూపించెనని చెప్పుటయు న్యాయవిరుద్ధము. నిజముగఁ జూచినను గీతయందు 'సన్న్యాసము' 'కర్మయోగము' అను నీరెండు నిష్ఠలే విచారింపఁబడి (గీ. ౫. ౧), వానిలో 'కర్మయోగమే' యధికశ్రేయస్కరమని స్పష్టముగ సిద్ధాంతము చేయఁబడినది. (గీ. ౫. ౨) భక్తియను మూఁడవ స్వతంత్రనిష్ఠ యెక్కడను చెప్పఁబడలేదు. అనఁగా: జ్ఞానమును, కర్మయు, భక్తియు ననుమూఁడును స్వతంత్రము లైననిష్ఠలను కల్పనయు సాంప్రదాయికటీకాకారులు కల్పించినదే యని తాత్పర్యము. గీతలయందు కేవలమోక్షోపాయములే విచారింపఁ బడినవనియు వారిమతము; గాన నీమూఁడు నిష్ఠలను, వారు భాగవతమునుండి గ్రహించి యుందురు (భాగ. ౧౧. ౨౦. ౬); కాని భాగవతపురాణముయొక్కయు, భగవద్గీతయొక్కయు తాత్పర్య మొకటి కాదనువిషయము నీటీకాకారు లెఱుంగరు. కేవలకర్మచే మోక్షము లభింపదు. మోక్షమునకు జ్ఞానము కావలయు ననుసిద్ధాంతమును భాగవతకారులును నొప్పుకొందురు; కాని జ్ఞానము, నైష్కర్మ్యము ననునవి మోక్షప్రదములయినను, ఈరెండును (అనఁగా: గీతలయందున్న నిష్కామకర్మయోగము) భక్తి లేకుండ శోభింపవు— "నైష్కర్మ్యమప్యచ్యుతభావవర్జితం న శోభతే జ్ఞానమలం నిరంజనం"—అని భాగవతపురాణము చెప్పుచున్నది (భాగ. ౧౨. ౧౨. ౫౨ మఱియు ౧. ౨. ౧౨) దీనింబట్టి విచారించితిమేని భాగవతకారులు భక్తి యనునదియే నిజమగునిష్ఠ (అనఁగా: కడపటిది యగుమోక్షప్రదమగుస్థితి) యని యంగీకరింతు రని స్పష్టమగుచున్నది. భగవద్భక్తు లీశ్వరార్పణబుద్ధితోఁ గర్మలఁజేయు నక్కఱలేదని కాని, చేయవలయునని కాని భాగవతము చెప్పదు. "నిష్కామకర్మను జేయవలయునా? అక్క

లేదా!" యనునది యంతయు భక్తియోగములోనిదే. (భాగ. ౩. ౨౯. ౪-౧౯); భక్తి లేకపోయినయెడల కర్మయోగమంతయు తిరిగి సంసారమునందు (అనఁగా: జననమరణప్రవాహమునందు)ఁ బడవేయునదియే యగు నని (భాగ. ౧. ౫. ౩౪, ౩౫.) భాగవతము చెప్పుచున్నది. భాగవతకారులకిట్టి మతము భక్తిమీఁదనే యుండుటచే వారు నిష్కామకర్మయోగమును భక్తియోగములోఁ గలిపి, భక్తి యనునదియే యొకసత్య మైననిష్ఠ యని ప్రతిపాదించిరని యిందలిసారాంశము; కాని, భక్తి యనునదియే గీతలయందు ముఖ్యముగ ప్రతిపాద్యమయిన విషయములలోనిది గాదు గనుక, భాగవతమునందున్న సిద్ధాంతము, లేక, పరిభాష గీతలలోఁ జేర్చుట యనునది, వల్లితాఁటను రావిచెట్టున కతికించినట్లుండును. పరమేశ్వరజ్ఞానములేని యేయితరసాధనము చేతను మోక్షప్రాప్తి కామిఁచే నీజ్ఞాన సంపాదనకు భక్తి సులభమగుమార్గముగ నున్నది యని చెప్పుట గీతలకు నిష్టమే! కాని యీమార్గమే ముఖ్యమైనదని పట్టినట్లుగ మోక్షప్రాప్తికి నావశ్యకమగు జ్ఞానమును గుఱించి యేయితరమార్గము సులభముగఁ గాన్పించునో యామార్గముచేత వారు దానిని సంపాదించుకొనవలయు నని గీత చెప్పును; గాన తుదకు (అనఁగా: జ్ఞానప్రాప్త్యనంతరమున) కర్మలను చేయవలయునా? అక్కఱయుండదా! యనునదియే గీతలయందున్న ముఖ్యవిషయము. జీవన్ముక్తుఁడు శరీర మున్నంత కాలమును కర్మలను చేయవలయునా? వదలివేయవలయునా? యనువిషయము మొదలుకొనియే భగవద్గీత లారంభింపఁ బడియున్నవి; గాన, వీనిలో మొదటి మార్గమునకు భాగవతకారుల యప్రాధాన్యముగ, భక్తియోగ మని పేరు పెట్టలేరు. మహాభారతాదులలోఁ గర్మలను చేయుటకు 'కర్మయోగ' మనియు, 'కర్మనిష్ఠ' యనియు, జ్ఞానము గలిగినపిదప కర్మలను వదలుటకు 'సాంఖ్యము' లేక, 'జ్ఞాననిష్ఠ' యనియు, నారాయణీయధర్మములయందున్న ప్రాచీననామములే గీతలలో స్థిరముగ నుంపఁబడినవి. గీతలలో నున్న యీపరిభాషను స్వీకరించి విచారించితిమేని, భక్తి యనునది జ్ఞానము, కర్మయు ననువానిలో సమానమైన మూఁడవ స్వతంత్రనిష్ఠ యగుట యెప్పుడును వీలులేదని తోఁచును. కారణమేమి యన: 'కర్మలను చేయుట' - 'చేయక పోవుట అనఁగా: వదలుట' (యోగము, సాంఖ్యము) అను అస్తి నాస్తి రూపము లయిన రెండుపక్షములు తప్ప కర్మవిషయమైన మూఁడవపక్ష మెప్పుడు నుండదు. కావున భక్తునియొక్క నిష్ఠ యేది యని గీతానుసారముగ నిశ్చయింప వలసివచ్చెనేని, వాఁడు భక్తుఁ డన్నంత మాత్రముచేతనే వానిని నిర్ణయింపక యాతఁడు కర్మలను చేయుచున్నాఁడా! లేదా!

యని విచారింపవలయును. భక్తి యనునది పరమేశ్వర ప్రాప్తికి నొక సాధనము. సాధన మనునర్థమునందు భక్తినే 'యోగ' మని చెప్పుటకు సాధ్యమయినను (గీ. ౧౪. ౨౬) అది కడపటి 'నిష్ఠ' యగుటకు సాధ్యము కాదు. భక్తిచేఁ బరమేశ్వరజ్ఞానము కలిగిన పిదప కర్మలను జేసినేని కర్మనిష్ఠ యనియు, చేయకపోయె నేని సాంఖ్యనిష్ఠ యనియు చెప్పవలయును. వీనిలోఁ గర్మ చేయుట యనునిష్ఠ యధిక శ్రేయస్కరమని భగవంతుఁడు తన యభిప్రాయమును పంచమాధ్యాయమునందు స్పష్టముగఁ జెప్పినాఁడు; కాని "కర్మలను జేయుట పరమేశ్వరజ్ఞానము కలుగుటకు ప్రతిబంధక మగును; మఱియుఁ బరమేశ్వరజ్ఞానము లేనిచో మోక్షము లేదు." అని కర్మయోగముమీఁద సన్న్యాసమార్గీయులయొక్క యొకానొక యాక్షేపణ కలదు. ఈ యాక్షేపము నిజమయినది కాదు. సన్న్యాసమార్గముచే నే మోక్షము లభించుచున్నదో యదియే కర్మయోగమార్గముచే నైనను లభించును. (గీ. ౫. ౫.) అని పంచమాధ్యాయమునందు సామాన్యముగఁ జెప్పఁబడినది; కాని యీ సామాన్యసిద్ధాంతము నిప్పుడు విపులముగఁ జెప్పనందున, నపూర్ణముగ నున్నదిగా నేయున్నదియును (అనఁగా: కర్మలను జేయుటచేతనే తుదకు పరమేశ్వరజ్ఞానము గలిగి మోక్షమెట్లు లభించు ననియు) నిప్పుడు భగవంతుఁడు సవిస్తరముగ నిరూపించుచున్నాఁడు. ఈ హేతువుచేతనే యేడవయధ్యాయ ప్రారంభమునందు, భక్తి యనుస్వతంత్ర నిష్ఠను వేఱఁ జెప్పలేదని స్పష్ట—

"మయ్యాసక్తమనాః పార్థ యోగం యుంజన్మదాశ్రయః,
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు." (గీ. ౭. ౧)

"ఓ పార్థుఁడా! నాయందు చిత్తము నుంచియు, నన్నాశ్రయించియు, యోగమును (అనఁగా: కర్మయోగమును) ఆచరించుచునే యేవిధముగ నాయొక్క నిస్సంశయమగు పూర్ణజ్ఞానము కలుగునో దానిని (నీకు చెప్పుచున్నాను) వినుము" —దీనిలో మొదటిది, అనఁగాఁ బైనఁ జెప్పఁబడిన "మయ్యాసక్తమనాః" అంటి శ్లోకమునందున్న "యోగం యుంజన్" (అనఁగా: కర్మయోగము నాచరించుచున్నవాఁడై) యనుపదములు మిక్కిలి మహత్త్వము గలవి; కాని దానినే టీకాకారులును బాగుగ గమనించినట్లు తోఁపదు. యోగ మనఁగా: మొదటి యాఱు అధ్యాయములలో వర్ణింపఁబడిన కర్మయోగము కర్మయోగము నాచరించుచున్నఁగా, నేప్రకారముగ భగవంతునియొక్క పూర్ణజ్ఞానము కలుగునో యావిధని చెప్పుటను నిప్పుడు (అనఁగా: యేడవయధ్యాయము మొదలుకొని) ఆరంభింపఁబడినదని, యీశ్లోకార్థము. అనఁగా:

మొదటి యధ్యాయములకును, పిదప నుండునధ్యాయములకును, ఈవిషయసందర్భమున సంబంధ మేమియో తెలుపుటకయి యీశ్లోక మేడవయధ్యాయారంభమున ముఖ్యముగ వ్రాయబడినది. కావున నీశ్లోకమును గమనింపక "ఆఱవయధ్యాయము తర్వాత భక్తినిష్ఠ స్వతంత్రరీతితో నిరూపింపబడిన"దని చెప్పుట కేవల మన్యాయ్యము. తిలక్! ఇట్లనుటకు నర్థము లేదు(గూడదను నాహాలోడనే "యోగం యుంజన్" అనుపదము నీశ్లోకమునందు ముఖ్యముగ వ్రాయబడినవని చెప్పినను చెప్పవచ్చును. గీతలయందున్న తొలియైదధ్యాయములందును కర్మల యావశ్యకతను నిరూపించి సాంఖ్యమార్గముకంటె కర్మయోగము సిద్ధాంతీకరింపబడినది. మఱియు పిదప నాఱవయధ్యాయమున కర్మయోగమున కావశ్యకమగునింద్రియనిగ్రహమును సంపాదించుటకు పాతంజలయోగమునందున్న సాధనములు నిరూపింపబడినవి; కాని యింత మాత్రమున కర్మయోగము పూర్ణముగ నిరూపింపబడలేదు. ఇంద్రియనిగ్రహమనగా: కర్మేంద్రియములయొక్క యొకవిధమగు నభ్యాసము. ఈయభ్యాసముచే నింద్రియములు తమస్వాధీనములోనికి వచ్చుననుమాట సత్యమే; కాని మనుజుని వాసన యశుద్ధమగునేని యింద్రియములను స్వాధీనతలో నుంచికొని యుపయోగము లేదు. కారణ మేమియన: వాసన యశుద్ధమయినచో నింద్రియనిగ్రహరూపమయిన యీసిద్ధిచే జారణమారణోచ్చాటనాది దుష్కృత్యముల ననేకులు చేయుదురు. కావున నింద్రియనిగ్రహముతో పాటుగనే వాసనయును "సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని" యున్నట్లు శుద్ధము కావలయును. (గీ. ౬. ౨౯) అని యాఱవయధ్యాయముననే చెప్పబడినది. మఱియు వాసనయొక్క యీశుద్ధి బ్రహ్మాత్మైక్యరూపమగు పరమేశ్వరునియొక్క శుద్ధస్వరూపమును తెలిసికొనినంగాని లభ్యము కాదు కర్మయోగమున కావశ్యకమగు నింద్రియనిగ్రహము సంపాదించుకొన్నను 'రసము', అనగా: విషయములయందలి ప్రీతి పోవలసినంత పోదని యిందలి తాత్పర్యము ఈ రసము, లేక, విషయవాసన నశించుటకు పరమేశ్వరునియొక్క పూర్ణజ్ఞానమే కావలసియున్నదని గీతలయందలి ద్వితీయాధ్యాయమునందే చెప్పబడినది (గీ. ౨. ౫౯). కావున నీపరమేశ్వరునియొక్క జ్ఞానము కర్మయోగము నాచరించుచుండగనే యేవిధముగ కలుగునో యావిధమునే భగవంతుడు ఏడవయధ్యాయము మొదలుకొని చెప్పుచున్నాడు. "కర్మయోగము నాచరించుచున్నను" అనుపదమునకు కర్మయోగము నాచరించుచునే యీజ్ఞానమును సంపాదించుకొనవలయు ననియు దానికొఱకు కర్మలను విడవనక్కఱ లేదనియు సిద్ధమగును; మఱియు నీకారణమున కర్మయోగముయొక్క స్థానమునందు వికల్పముగ

భక్తియు, జ్ఞానము అను నీ రెండు స్వతంత్ర మార్గములు గలవని యేడవయధ్యాయము మొదలుకొని చెప్పఁబడినదని చెప్పుట నిర్మూల మగును. గీతయందున్న కర్మయోగము, భాగవతధర్మములలో నుండియే తీసికొనఁబడుటచే కర్మయోగమునందున్న జ్ఞానప్రాప్తియొక్క విధులఁ జెప్పుట యనఁగనే, భాగవతధర్మములలో నున్న, లేక, నారాయణీయములగు ధర్మములం దున్న విధులే యగునయే. మఱియు నీయభిప్రాయము చేతనే "ప్రవృత్తిపరములగు నారాయణీయధర్మములు వానియందున్న విధులతో కూడ భగవద్గీతలయందు వర్ణింపఁబడినవి." అని వైశంపాయనులవారు జనమేజయునకు శాంతిపర్వముయొక్క తుదను చెప్పినారు (మొదటి ప్రకరణారంభమున వ్రాయఁబడిన శ్లోకమును చూడుఁడు). వైశంపాయనుఁడు చెప్పిన తీరున దీనియందే సన్న్యాసమార్గమునందున్న విధులకును నంతర్భావ మగును. కారణమేమి యన: కర్మలఁ జేయుటయు, వదలుటయు నను నీ రెండు మార్గములఁ గలను భేద మున్నను రెండుపక్షములయందును సంబంధించు జ్ఞానవిజ్ఞానము లొకటియే యగుటచే జ్ఞానము సంపాదించుటకు రెండు మార్గములయందున్న విధియు నొకటియే యగును. అయినను "కర్మయోగమును నాచరించుచున్నవాఁ డగుచు" అను ప్రత్యక్షమగుపదములను పై శ్లోకమునఁ బ్రయోగించినందున నే గీతలయందున్న యేడవ యధ్యాయమునను, పిమ్మట నున్నయధ్యాయములయందును జ్ఞానవిజ్ఞానములయొక్క నిరూపణము ముఖ్యముగఁ గర్మయోగపరిపూర్తికొఱకే చేయఁబడినది. సన్న్యాసమార్గపువిధు లీ రెండు మతములయందును నుపయోగించునవి గాన నాయధ్యాయములయందు చెప్పఁబడినవి. కర్మయోగమును వదలి కేవలసన్న్యాసనిష్ఠను సమర్థించు నిమిత్తమయి యీజ్ఞానవిజ్ఞానములు చెప్పఁబడలేదని స్పష్టముగ సిద్ధ మగుచున్నది. సాంఖ్యమార్గీయులు జ్ఞానము గొప్పదనియు, కర్మ గాని, భక్తి గాని యట్టిదని యొప్పుకొనరు. మఱియు గీతలయందు భగవద్భక్తి, సులభము ప్రధానము నని చెప్పుటయే కాక యధ్యాత్మజ్ఞానమును, భక్తిని గప్పము, నాయందు గలమనస్సుతో "యుద్ధము (అనఁగా: కర్మను) చేయుము." అని యర్జునుని కుపదేశించెను. (గీ. అ. ౮; ౧౧. ౩౩; ౧౬. ౨౪; ౧౮. ౬) కావున గీతలయందున్న యేడవయధ్యాయము మొదలు, పిమ్మటి యధ్యాయములయందును జేయఁబడిన జ్ఞానవిజ్ఞానములయొక్క నిరూపణము వెనుకటి యాఱధ్యాయములలోఁ జెప్పఁబడిన కర్మయోగముయొక్క పరిపూర్త్యర్థమును, సమర్థనార్థమును చెప్పఁబడినవి కేవలసాంఖ్యనిష్ఠయొక్క గాని, కేవలభక్తియొక్క గాని స్వతంత్రమగు సమర్థన మిచ్చు వివక్షితము గాదని సిద్ధాంతము చేయవలసివచ్చును. మఱియు నిట్లు సిద్ధాంతము చేసిన పిదప, కర్మ, భక్తి,

జ్ఞానము ననుమూఁడును గీతలయందలి స్వతంత్రమయిన భాగములు కాకపోవుటయే కాక "తత్త్వమసి" యను మహావాక్యమునందు మూఁడే పదములుండుటచే గీతలయొక్క యధ్యాయములు పదునెనిమిది యున్నవి. "మూఁడాఱులు పదునెనిమిది" యను లెక్కచే నాఱాఱధ్యాయము లొక్కొక్కటిగ నుండునట్లు గీతలను మూఁడుసమాన భాగములు చేసి మొదటియాఱధ్యాయములందు 'త్వం' పదముయొక్కయు, రెండవ యాఱింటియందు 'తత్' పదముయొక్కయు, మూఁడవయాఱింటియందు 'అసి' పదముయొక్కయు వివేచన చేయఁబడినదని చెప్పుటయిదియు సైతము శుద్ధ కాల్పనికమయినదని యిపుడు స్పష్టమగుచున్నది. కారణ మేమి యనఁ: గీత యందంతటను కేవల బ్రహ్మజ్ఞానమే ప్రతిపాద్యముగ నున్నది. మఱియు 'తత్త్వమసి' యను మహావాక్యముయొక్క నిర్దేశముకంటె నెక్కువ గీతలయందేమియు లేదను నేకదేశీయ పక్ష మిప్పుడుండదని యుండిన దనువిషయము సైత మిట్టె సిద్ధముగాన వలయును.

భగవద్గీతయందు భక్తి, జ్ఞానములయొక్క వివేచన యెందుకు చెప్పఁబడినదియు నిదివఱ కొకసారి విచారించి పిదప నేను మొదలుకొని పదునేడవయధ్యాయముయొక్క సమాప్తిపర్యంతము, పదునొకండవ యధ్యాయముయొక్కయు విషయము సహజముగఁ దెలియుటకు యోగ్యముగ నున్నది. పరమేశ్వరస్వరూపముయొక్క జ్ఞానము, బుద్ధి నిశ్చయముగను, సమముగ నుండునట్లు పరమేశ్వరస్వరూపమును విచారించుట నొకప్పుడు క్షరాక్షరదృష్టితోను, నొకప్పుడు క్షేత్రక్షేత్రజ్ఞదృష్టితోను, చేయవలసియుండుటచే, నాసందర్భమునందు కలదో, యా ప్రశ్నముల కిదివఱకే సిద్ధాంతము లొకటి యాఱవ ప్రకరణమునందు చెప్పియున్నాము. అవియే యిప్పుడు గీతలలోఁ జెప్పఁబడినవి; కాని పరమేశ్వరస్వరూపము నిట్లుగ విచారించుటకు కారణ మెందుకు మేమి యదియొకప్పుడు వ్యక్తమును (ఇంద్రియగోచరము) మఱియు నొకఁ డవ్యక్తము ననుగాని స్పష్టమగుచున్నది; కాని యీరెండు స్వరూపములలోను శ్రేష్ఠమైన దేది? యాశ్రేష్ఠస్వరూపమునుండి కనిష్ఠస్వరూప మెట్లుత్పన్నమాయెననునది యేమొదలుగాఁగల యనేక ప్రశ్నములయొక్కయు విచారణ మీరూపములందు చేయవలసివచ్చెను. అట్లే పరమేశ్వరునియొక్క పూర్ణజ్ఞానము గలిగి బుద్ధి స్థిరముగను, సమముగను, నాత్మనిష్ఠము నగుటకుఁ బరమేశ్వరునియొక్క వ్యక్తోపాసనయా? లేక, అవ్యక్తోపాసనయా? చేయుట మంచిది? యను విషయము సైత మిపుడు నిర్ణయింపవలసివచ్చెను.

ఈవిషయము నంతను ప్రమాణపురస్సరముగ చెప్పుటకు పదునొకండధ్యాయ
ములు పట్టుట యొకయాశ్చర్యము కాదు. ఇట్లు లనుటచే గీతలయందు భక్తిజ్ఞాన
ములకు బొత్తిగ వివేచన లేదని నాయభిప్రాయము కాదు. ఇ(క నేమన:
కర్మయు,భక్తియు,జ్ఞానము ననునీమూ(డు విషయములు, లేక,నిష్ఠలు, స్వతంత్రము
లని, అన(గా తుల్యబలము లని, కల్పించి గీతలలోని పదునెనిమిది యధ్యాయ
ములను నన్నదమ్ములకువలె నీ మూ(డింటికే సమానముగ భాగించుట యుక్తము
కాదనియు, జ్ఞానమూలకము, భక్తిప్రధానము నగుకర్మయోగ మను నొకనిష్ఠయే
గీతలలో నన్నియధ్యాయములయందును, ప్రతిపాద్యముగ నున్నదనియు, భగవ
ద్గీతయందు చెప్ప(బడిన సాంఖ్యనిష్ఠ, జ్ఞానవిజ్ఞానములు, లేక, భక్తి యనువాని
నిరూపణము కర్మయోగనిష్ఠయొక్క పూర్తికొఱకే యనుబంధముగ చేయ(బడి
నది గాని, ప్రత్యేక మావిషయప్రతిపాదనమునకు కాదనియు నాయభిప్రాయము.
ఇప్పు డుపస్థితాంతానుసారముగ కర్మయోగముయొక్క పూర్తి సమర్థనలకొఱకు(
జెప్ప(బడిన జ్ఞానవిజ్ఞానములకు నధ్యాయసంగతి యెట్లు విభజింప(బడినదో చూతము.

ఏడవయధ్యాయమునందు క్షరాక్షరసృష్టియొక్క,(అన(గా: బ్రహ్మాం
డముయొక్క) విచారము నారంభించి యీసృష్టియంతయు— పురుష(
డును ప్రకృతియు—నాయొక్కయే పరాపరములయిన స్వరూపము లనియు,
నిమాయకంటె పరముగనున్న యవ్యక్తస్వరూపమును తెలిసికొని నన్ను సేవించు
వారియొక్క బుద్ధి సమమగుటకై, వారికి నేను సద్గతి నిచ్చుచున్నా ననియు
నవ్యక్తముయొక్క, లేక, యక్షరబ్రహ్మముయొక్క జ్ఞానమును, మొదట
భగవంతుడు చెప్పి "సకలదేవతలును, సకలభూతములును, సకలయజ్ఞములును,
సకలకర్మలును, సకల మగునధ్యాత్మమును, నేనే యయి యున్నాను. నేను తప్ప
యీజగత్తునం దేదియు లే"దని తనస్వరూపమును వర్ణించెను. అనంతరమునందు
ఎనిమిదియవయధ్యాయములో నారంభమునందు "అధ్యాత్మము, అధియజ్ఞ
ము, అధిదైవము. అధిభూతము వన నేమి యన్నమాట తనకు జెప్పు మని యర్జున(
డడుగ నిశబ్దములయొక్క యర్థమును చెప్పి భగవంతు(డిట్లు నాస్వరూపమును
తెలిసికొనినవారిని నేను మఱవ నని చెప్పెను. మఱియు "సర్వజగత్తునందును, అవి
నాశి,లేక, యక్షర మగుతత్త్వ మేది? సర్వజగత్తునకు సంహార మెప్పు డెట్లగును?
పరమేశ్వరస్వరూపమును దెలిసికొనిన పిదప,పురుషులకు నేగతి ప్రాప్త మగును?"
అనువివరణములు సంక్షేపముగ వివేచింప(బడినవి. తొమ్మిదవయధ్యాయమునను

విషయము నే ప్రతిపాదించుచు "నలుగడల నీరీతి నిండియున్న యవ్యక్తుఁడగు పరమేశ్వరునియొక్క వ్యక్తస్వరూపమును భక్తిచే తెలిసికొని యనన్యభావముతో నతని శరణు చొచ్చుటయే బ్రహ్మప్రాప్తికి ప్రత్యక్షముగఁ గన్పడు సులభమార్గము, లేక, రాజమార్గ మగును. మఱియు దీనినే రాజవిద్యయని కాని, లేక, రాజగుహ్య మని కాని చెప్పుదు" రని చెప్పఁబడినది. భగవంతుఁ డీమూఁడధ్యాయములందును, జ్ఞానవంతుఁడును, భక్తిమంతుఁడు నైన పురుషుఁడు కర్మలను చేయుచునే యుండవలయునని కర్మమార్గముయొక్క ప్రధానసిద్ధాంతమును నడుమ నడుమ సూచించుచునే యుండెను. "తస్మాత్సర్వేషు కాలేషు మా మనుస్మర యుధ్య చ,"—"కనుక సర్వకాలములయందు నన్ను స్మరించుము. యుద్ధము చేయుము" (౮. ౭) అని యెనిమిదవ యధ్యాయమున చెప్పఁబడినను "సర్వకర్మల నాకర్పణము చేయుటచే కర్మలయొక్క శుభాశుభములగు ఫలములనుండి నీవు ముక్తుఁడ వగుదువు". అని తొమ్మిదియవ యధ్యాయమునందు (౯. ౨౭, ౨౮) చెప్పఁబడినది. "సర్వజగత్తును నావలననే పుట్టినది. నాస్వరూపమే యదియై యున్నది."అని,పూర్వమునందు చెప్పఁబడి దశమాధ్యాయమునందు జగత్తునందలి ప్రసిద్ధ వస్తువులు నాయొక్క విభూతులే యైయున్నవని యనేకోదాహరణములచే నర్జునుకు బోధించినపిదప నర్జునుని ప్రార్థన వలన పదునొకండవ యధ్యాయమునందు తన విశ్వరూపమును ప్రత్యక్షముగఁ జూపించి పరమేశ్వరుఁ డగు నేనే నలుగడల వ్యాపించియున్నా నను విషయముయొక్క సత్యత భగవంతునిచే నర్జునుని యనుభవమునకుఁ గొని రాఁబడెను. కాని యీలాటి విశ్వరూపమును జూపించి సర్వకర్మలను చేయువాఁడను నేనే యయి యున్నానని యర్జునునకు నమ్మకము గలిగించిన వెంటనే "సత్యముగు కర్తను నేను. నీవు నిమిత్తమాత్రముగ నున్నావు కావున నిస్సందేహుఁడవై యుద్ధమును చేయు"మని భగవంతుఁడు చెప్పినాఁడు. (గీ.౧౧.౩౩)సర్వజగత్తునందును నొకఁడే పరమేశ్వరుఁ డున్నాఁ డని యిట్లు సిద్ధమయినను, "నే నవ్యక్తముగ నున్నను నన్ను మూఢులు వ్యక్తముగఁ దెలిసికొనుచున్నారు" (౭. ౨౪) "యదక్షరం వేదవిదో వదంతి"—"ఎవరిని వేదవేత్తలక్షరుఁ డని చెప్పుచున్నారో", "అవ్యక్తమునే యక్షర మని చెప్పుచున్నారు" (౮..౨౧) "నాయొక్కనిజమగు స్వరూపమును దెలిసికొనక, నేను మనుష్యదేహధారి నని మూఢు లనుకొనుచున్నారు" (౯. ౧౧), "విద్యలలో నధ్యాత్మవిద్య శ్రేష్ఠము" (౧౦. ౩౨) అనియు

"త్వ మక్షరం సదస త్పరం యత్"(౧౧. ౩౭) అని యర్జునుఁడు చెప్పిన రీతిగను, ప్రతిస్థలమునను పరమేశ్వరునియొక్క యవ్యక్తస్వరూపమే ముఖ్యమని వర్ణింపఁబడి యుండుటచే వ్యక్తపరమేశ్వరోపాసన చేయవలయునా ? లేక, యవ్యక్తోపాసన చేయవలయునా ? యను విషయము పండ్రెండవయధ్యాయముయొక్క యారంభమున నర్జునుఁ డడిగెను. అప్పుడు భగవంతుఁడు తొమ్మిదవయధ్యాయమునందు వర్ణింపఁబడిన వ్యక్తస్వరూపముయొక్క యుపాసన సులభ మని తనమతమును చెప్పి రెండవయధ్యాయమునందు స్థితప్రజ్ఞుని వర్ణించినట్లే పరమభగవద్భక్తులయొక్క స్థితిని వర్ణించి యీయధ్యాయమును సమాప్తము చేసినాఁడు.

కర్మ, భక్తి, జ్ఞానము నని గీతను మూఁడు స్వతంత్రము లైన భాగములుగఁ జేయుటకు సాధ్యము గాకపోయినను నేడవయధ్యాయము మొదలుకొని యారంభింపఁబడిన జ్ఞానవిజ్ఞానములను, భక్తి యనియు, జ్ఞానమనియు రెండువిధములుగ స్వభావముగనె విభాగింపవచ్చునని యనేకులయొక్క యభిప్రాయము. కావున రెండవషట్కాధ్యాయి, భక్తిపరమై యున్నదని వారు చెప్పుదురు; కాని కొంచెము విచారించినయెడల నియ్యది కూడ సత్యమయినది కాదని యెవరికైనను దోఁచకమానదు. కారణ మేమి యనః ఏడవయధ్యాయముయొక్క యారంభము క్షరాక్షరసృష్టియొక్క జ్ఞానవిజ్ఞానములతోనే చేయఁబడినది; కాని భక్తితోఁ జేయఁబడలేదు. మఱియు భక్తియొక్క వర్ణనము పండ్రెండవయధ్యాయమునందు సమాప్తమయినదని చెప్పవలెనని యన్ననేని తర్వాతి ప్రత్యధ్యాయములోను, ప్రతిస్థలమునను నాస్వరూపము బుద్ధికిఁ దెలియ కానివారు శ్రద్ధతో "ఇతరులవచనముల విశ్వసించి నన్ను ధ్యానింపవలయును." (గీ. ౧౩.౨౫). "ఎవఁడు నాయం దవ్యభిచరితముగు భక్తిని చేయుచున్నాఁడో వాఁడే బ్రహ్మభూతుఁ డగును". (౧౪. ౨౬) "పురుషోత్తమరూపమును తెలిసికొనినవాఁడు నాయొక్క భక్తినే చేయుచున్నాఁడు" (గీ ౧౫. ౧౯) అనియు, పదునెనిమిదవయధ్యాయమునందు "సర్వధర్మములను విడిచి నన్ను భజింపుము" (గీ. ౧౮. ౬౬) అనియుఁ బలుమాఱు భక్తియే యుపదేశింపఁబడినట్లు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. కావున కేవలము రెండవషట్కాధ్యాయియందే భక్తి యుపదేశింపఁబడినదని చెప్పుటకు వీలులేదు. అటులనె జ్ఞానముకంటె భక్తి వేఱని భగవంతునియభిప్రాయమైనచోఁ జతుర్థాధ్యాయమునందు, జ్ఞానముయొక్క ప్రస్తావనఁ జేసి(౪. ౩౪—౩౭) "అజ్ఞానము నే, విజ్ఞానముతోడ" నిప్పుడు చెప్పుచున్నానని యేడవయధ్యాయమున (అనఁగా: పై యూక్ష

పకులమతము ననుసరించి) భక్తిపరమగు నవమాధ్యాయముయొక్క యారంభమునందు భగవంతుఁడు చెప్పకయే యున్నాఁడు. (౭. ౨) దీనికి పరమందున్న తొమ్మిదవ యధ్యాయమునందు రాజగుహ్యమును, రాజవిద్యయు (అనఁగా: ప్రత్యక్షావగమ్య మగుభక్తిమార్గము) చెప్పఁబడిన మాట నిజమే; కాని యధ్యాయారంభమునందే "విజ్ఞానసహితజ్ఞానమును నీకుఁ జెప్పుచున్నాను" (౯. ౧) అని చెప్పెను. దీనివలన గీతలలో, భక్తియు జ్ఞానమునందే చేర్పఁబడెనని స్పష్టమగును. పదియవయధ్యాయ మునందు భగవంతుఁడు తన విభూతిని వర్ణించెను; కాని దానినే యర్జునుఁడు పద నొకండవ యధ్యాయముయొక్క యారంభమున నధ్యాత్మ మని చెప్పెను (౧౧. ౧); మఱియు పరమేశ్వరుని వ్యక్తస్వరూపముయొక్క జ్ఞానము జరుగుచుండ నడుమ నడుమ వ్యక్తస్వరూపముకంటె నవ్యక్తస్వరూపము శ్రేష్ఠ మని చెప్పఁబడినది పైన వక్కాణించియుంటిమి. ఈవిధముగాఁబట్టి "వ్యక్తోపాసనఁ జేయువలయునా లేక, యవ్యక్తోపాసనఁ జేయువలయునా" యని యర్జునుఁడు పండ్రెండవ యధ్యాయము యొక్క యారంభమున నడిగె వ్యక్తముకంటె వ్యక్తముయొక్క యుపాసన (అనఁగా: భక్తి) సులభమని యుత్తరమిచ్చి వెంటనే పదుమూఁడవయధ్యాయము నందు క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క జ్ఞానమును జెప్పుట కారంభించి, యేడవయధ్యా యముయొక్క యారంభమునందువలె పదునాల్గవయధ్యాయారంభమునందును "పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞాన ముత్తమమ్" "మరల నీకు జ్ఞాన విజ్ఞానములనే పూర్ణముగఁ జెప్పుచున్నాఁడను"—(౧౪. ౧) అని చెప్పఁబడినది. మఱియు విజ్ఞానమును జెప్పుచు భగవంతుఁడు భక్తివిషయము గూడ నందును నిరూ పణించెను. దీనివలన జ్ఞానము భక్తియు నను విభాగమును వేర్వేఱుగ చెప్పుటను భగ వంతుని యుద్దేశము కాదని యేడవయధ్యాయము మొదలుకొని యారంభింపఁబడిన జ్ఞానవిజ్ఞానములయందె యీరెండును సంశ్లిష్టములై యున్నవని స్పష్టమగుచున్నది. భక్తి వేఱు, జ్ఞానము వేఱు ననునది సాంప్రదాయికసంప్రదాయములయొక్క యభిమా నముచే వెలువడిన నాటకము. గీతయొక్క యభిప్రాయము మది గాదు. వ్యక్తోపాసన యందు (జ్ఞానమార్గమునందు) అధ్యాత్మవిచారముచేఁ బరమేశ్వరస్వరూపము యొక్క యేజ్ఞానము సంపాదించుకొనవలయునో యదే భక్తియందును నావశ్యక మగును; కావున వ్యక్తోపాసనయందు (భక్తిమార్గమునందు) అజ్ఞానము నారంభ మున నితరులవలన శ్రద్ధతో గ్రహింపవచ్చును. (౧౩. ౨౫) కావున భక్తిమార్గము ప్రత్యక్షావగమ్యమును సామాన్యముగ సర్వలోకులకును సుఖకారకమును (౯. ౨), ఇంతియకాక జ్ఞానమార్గము (లేక, యవ్యక్తోపాసన) క్లేశమయమును(౧౨. ౫)

అనుదానికంటె నీరెండుసాధనములయందును భేదమున్నటుల గీత చెప్పదు. పరమేశ్వరస్వరూపముయొక్క జ్ఞానమును బొందిన పిదప బుద్ధిని సమము చేయుట యనుకర్మయోగమునందున్న సాధ్య మీరెండుసాధనములచేతను సమానముగనే ప్రాప్తమగును. కావున వ్యక్తోపాసనయు నవ్యక్తోపాసనయు ననురెండును భగవంతునకు సమానముగనే గ్రాహ్యములు. అయినను జ్ఞానియగు నొండెవరో గొప్పవారో యుపాసనఁ జేయవలయును గాని, చతుర్విధభక్తులలోను భక్తిగలజ్ఞాని శ్రేష్ఠుఁడని చెప్పి (గీ. ౭. ౧౭) జ్ఞానమును భక్తియు ననురెంటియందు నున్న విరోధమును భగవంతుఁడు నివారించెను; కాని యేమయినను జ్ఞానవిజ్ఞానముల వివరణము ప్రసంగానుసారముగ నొకానొకయధ్యాయమునందు వ్యక్తోపాసనయొక్కయు, మఱియొకయధ్యాయమునం దవ్యక్తోపాసనయొక్కయు విశేషముగ వర్ణన తప్పక చేయవలసివచ్చెను; కాని యంతమాత్రముచే నిది వేఱుగ నున్నదని భ్రమఁ జెందఁ గూడదు. కావున నే భగవంతుఁడు పరమేశ్వరుని వ్యక్తస్వరూపవర్ణనను జేయుచు, వ్యక్తస్వరూపముకంటె నవ్యక్తస్వరూపముయొక్క గొప్పతనమును, వ్యక్తమును వివరించునప్పుడు భక్తియొక్క యావశ్యకతను చెప్పచు వచ్చెను. అయినను విశ్వరూపముయొక్కయు, విభూతియొక్కయు వర్ణనకే మూఁడునాలుగధ్యాయములు పట్టెను. కాన నీ మూఁడునాలుగధ్యాయములకును (ఏడధ్యాయికిఁ గాదు.) స్థూలదృష్టిచే "భక్తిమార్గ" మని పేరిడుట యెవరికియైన నిష్టమే యగునేని యట్లు చేయుటకు నాటంక మేమియు లేదు; కాని యేమి చెప్పినను గీతలయందు, భక్తిని జ్ఞానమును విడఁదీసి యీరెండుమార్గములు స్వతంత్రములుగ నే వర్ణింపఁబడినవి యని చెప్పుటకు సాధ్యము కాదని నిశ్చితమగును. కర్మయోగమునందుఁ బ్రధానముగఁ జెప్పఁబడిన సామ్యబుద్ధి నొందుటకు పరమేశ్వరునియొక్క సర్వవ్యాపకమగు స్వరూపముయొక్క జ్ఞానము కావలయుననియు; ఈజ్ఞానము వ్యక్తముయొక్క యుపాసనవలనఁ గలిగినదైనను, అవ్యక్తోపాసనవలనఁ గలిగినదైనను నిష్టమే; లక్ష్యముదక్క యింకను భేదమేమియు లేదనియు నిందలి సారాంశము. ఇదియే యీచేయఁబడినవివేచనకు ఫలము గాన, నేడవయధ్యాయము మొదలుకొని పదునేడవయధ్యాయమువఱకు నున్నవిషయము లన్నింటికిని గీతలలో జ్ఞానవిజ్ఞానములని కాని, యధ్యాత్మమని కాని యొక్క పేరె పెట్టఁబడినదని తెలిసికొనవలయును.

అది యటులుండుఁగాక; ఇప్పుడు పరమేశ్వరుఁడే సర్వబ్రహ్మాండమును, లేక, క్షరాక్షరసృష్టిని వ్యాపించినాఁ డని విశ్వరూపదర్శనముచే నర్జునుని 'కర్మ

చక్షుస్సు'లను ప్రత్యక్షమగునను భవమును గలుగఁజేసినపిదప నీపరమేశ్వరుఁడు పిండమునందు అనఁగా: మానుషశరీరమునందు, లేక, క్షేత్రమునందు, ఆత్మ యను రూపముతో నుండెను గాన నాత్మయొక్క, అనఁగా: క్షేత్రజ్ఞునియొక్క, జ్ఞానమే పరమేశ్వరునియొక్క (పరమాత్మయొక్క) జ్ఞానమగు నను నూహతో క్షేత్రక్షేత్రజ్ఞవిచారము నిప్పుడు పదుమూఁడవయధ్యాయమునఁ జేసెను. వీనిలో మొదట పరమాత్మను (అనఁగా: పరబ్రహ్మమును) "అనాదిమత్పరం బ్రహ్మ..." మొదలగు నుపనిషద్వాక్యముల యాధారముచే వర్ణించినపిదప క్షేత్రక్షేత్రజ్ఞవిచారమే 'ప్రకృతియు' 'పురుషుఁడు' నను సాంఖ్యవివేచనయం దంతర్భూతమగునని నిరూపింపఁబడినది; మఱియుఁ దుదకుఁ బ్రకృతిపురుషులను భేదమును దెలిసికొని సర్వగతమగు నిర్గుణపరమాత్మను "జ్ఞానచక్షువులతోఁ" జూచినవారె ముక్తులగుదురని చెప్పఁబడినది. అయినను అసాంఖ్యమందును "సర్వకర్మలను ప్రకృతియే చేయుచున్నది. ఆత్మ కర్త గాఁదు." అని తెలిసికొనుటచేఁ గర్మలు బంధకములు గావు. (౧౩. ౨౯) అని కర్మయోగముయొక్కయు, "ధ్యానేనాత్మని పశ్యంతి" (౧౩. ౨౪) అని భక్తియొక్కయు సూత్రములు స్థిరముగ నుంపఁబడినవి. పదునాల్గవయధ్యాయమునందు నీజ్ఞానమునే ముందు చెప్పుచు, నొక యాత్మయే, లేక, పరమేశ్వరుఁడే యంతటను నిండియున్నను, సత్త్వము, రజస్సు, తమస్సు నను ప్రకృతిగుణములయొక్క భేదముచే జగత్తునందు వైచిత్ర్య మెట్లుత్పన్నమగునదియు సాంఖ్యశాస్త్రానుసారముగఁ జెప్పి, ప్రకృతియొక్క ఖేలనమును దెలిసికొనినవారును, తాను కర్తగాదని యెఱింగి పరమేశ్వరుని భక్తియోగముచే సేవించువారును మాత్రమే నిజముగ త్రిగుణాతీతులు, ముక్తులు నని చెప్పఁబడుచున్నారు, తుదకు స్థితప్రజ్ఞునియొక్కయు భక్తునియొక్కయు స్థితివలెనే త్రిగుణాతీతునిస్థితియు నర్జునుఁ డడుగుటచేఁ జెప్పఁబడినది. పదునేనవ యధ్యాయమునందు, మొదట శ్రుతులలోనక్కడక్కడనున్న పరమేశ్వరుని యొక్క వృక్షరూపమగువర్ణననే చెప్పి, తర్వాత సాంఖ్యులు ప్రకృతియొక్క దుకాణమని చెప్పునదియే యీయశ్వత్థవృక్ష మని చెప్పి, తుదకు క్షరము నక్షరము నను నీరెండింటికిని పరమందున్న పురుషోత్తముని దెలిసికొని, యతని భజించుటచే మనుజుఁడు కృతకృత్యుఁ డగునని యీయర్జునునకు భగవంతునిచే నుపదేశింపఁబడినది. పదునాఱవయధ్యాయమునందు ప్రకృతిభేదముచే జగత్తునం దెట్టి వైచిత్ర్యముత్పన్న మగునో యటులే మనుష్యులలో దైవము దైవీసంపత్తియు

ఆసురీసంపత్తియు ననురెండుభేదములు గలవని చెప్పి యట్టిసంపదలు గలవారి యొక్క కర్మ లెట్లుండునదియు, వారి కేగతి ప్రాప్తమగుఁదియు వర్ణింపఁబడినది. త్రిగుణాత్మకప్రకృతియొక్క గుణవైషమ్యమువలనఁ గలుగువైచిత్ర్యము, శ్రద్ధ, దానము, తపస్సు, యజ్ఞములు మొదలగువానిలో నెట్లు కాన్పించునని యర్జునుఁ డడుగ నావిషయము పదునేడవయధ్యాయమునందు వివేచింపఁబడినది. తుదకు 'ఓంతత్సత్' అను బ్రహ్మనిర్దేశమునందున్న తత్ పదమునకు, నిష్కామబుద్ధిచే చేయఁబడినకర్మ యనియు, సత్ అనుపదమునకు మంచికర్మ (కామ్యబుద్ధిచేఁ జేయఁబడినకర్మ) అనియు నర్థము చేసి యీసామాన్యబ్రహ్మనిర్దేశము నైతము, కర్మయోగమార్గమునకే యనుకూలమగునని యు సూచింపఁబడినది. జగత్తునందు లుగడల నొకపరమేశ్వరుఁడే యున్నాఁడు; కాని యతనిని విశ్వరూపదర్శనముచేఁ దెలిసికొనినను, జ్ఞాననేత్రముచేఁ దెలిసికొనినను ఫలము సమానమే; ఏలన: శరీరమందు క్షేత్రజ్ఞుఁడనువాఁడే క్షరసృష్టియందున్న యక్షరుఁడును వాఁడే. వాఁడే దృశ్యసృష్టియందు నిండియున్నవాఁడును, దానికి వెలుపట (అనఁగా: పరముగ) నున్నవాఁడును అతఁ డొక్కఁడైనను, ప్రకృతియొక్క గుణభేదములచే వ్యక్తసృష్టియందు నానాత్వము, లేక, వైచిత్ర్యము గన్పట్టుచున్నది. మరియు నిమాయచేత, లేక, ప్రకృతియొక్క గుణభేదముచేత, జ్ఞానము, శ్రద్ధ, తపస్సు, యజ్ఞము, ధృతి, దానము ననువానియందును, మనుష్యులయందును ననేకములగు భేదములు గలుగుచున్నవి; కాని యీభేదముల యంతటియందును నున్న ఐక్యమును దెలిసికొని, యేకము, నిత్యము నగునా తత్త్వముయొక్క యుపాసనను—వ్యక్తోపాసనను గాని యవ్యక్తోపాసనను గాని—చేసి ప్రతిమనుజుఁడును తనయొక్కబుద్ధిని స్థిరముగను సమముగను జేసికొని యీ నిష్కామము, సాత్త్వికము, లేక, సామ్యము నగుబుద్ధితోడనే కేవలకర్తవ్య మని జగత్తునందున్న స్వధర్మానుసారముగ ప్రాప్తమగు వ్యవహారములనన్నింటిని చేయవలయునని యీపదునొకఁడవయధ్యాయముయొక్కయు తాత్పర్యమని యిందలిసారాంశము. ఈ జ్ఞానవిజ్ఞానముల గ్రంథముయొక్క (అనఁగా: గీతారహస్యముయొక్క) పూర్వప్రకరణములలో నేను సవిస్తరముగఁ బ్రతిపాదించియుంటిని గాన నేడవయధ్యాయము మొదలుకొని పదునేడవయధ్యాయమువఱకు నుండు నధ్యాయములయొక్క యభిప్రాయ మీప్రకరణమునందు విశేషముగ విస్తరింపఁబడలేదు. అధ్యాయములసంగతిని జూచుట మాత్రమే ప్రస్తుత ముద్దేశింపఁబడి యుండినందున నాకార్యమునకు కావలసిన భాగమే యిచ్చట వర్ణింపఁబడినది.

కర్మయోగమార్గమునందు కర్మలకంటె బుద్ధి శ్రేష్ఠమగుటచే, ఈబుద్ధి శుద్ధము సమము నగుటకు సాక్షాత్కారము లగు పరమేశ్వరుని సర్వవ్యాపిత్వముయొక్క (అనఁగా: సర్వభూతాంతర్గతమగు నాత్మైక్యముయొక్క) "జ్ఞానవిజ్ఞానములను" చెప్పుట కారంభించి, యధికారభేదానుసారముగ వ్యక్తముయొక్కయు, నవ్యక్తముయొక్కయు నుపాసనచే నీజ్ఞానము హృదయములోఁ బ్రతిబింబించినపిదప బుద్ధికి స్థైర్యమును, సమతయు, నెట్లు ప్రాప్తమగునదియు, దానిచేత నే కర్మలను వదలి పెట్టకపోయినను నుదయు మోక్ష మెట్లు లభించునదియు, క్షరాక్షరుల యొక్కయు, క్షేత్ర క్షేత్రజ్ఞులయొక్కయు, వివేచనపూర్వముగ నింతపర్యంతము నిరూపింపఁబడినది. అయినను బుద్ధి యిట్లు సమమగునపిదప కర్మలను త్యజించుట కంటె ఫలాశను వదలి లోకసంగ్రహార్థమై యామరణాంతమును కర్మలనే చేయుచుండుట యధికశ్రేయస్కరమని భగవంతుఁడు నిర్ణయముఁ జేసెను. (గీ.౫.౨). కావున స్మృతులలో వర్ణింపఁబడినసన్న్యాసాశ్రమము మీకర్మయోగమున నంద నేరదనియు,దానివలన మన్వాదిస్మృతిగ్రంథములకును నీకర్మయోగమునకును విరోధ ముండవచ్చునను అనియు నొక సందేహమును మనస్సునందిడికొని సన్న్యాసము, త్యాగము నను నిరండింటియొక్క రహస్యమేమియో నాకుఁ జెప్పుమని పదునెనిమిదవ యధ్యాయముయొక్క ప్రారంభమునఁ దర్జునుఁ డడిగెను. దానికి సన్న్యాసమనఁగా విడిచిపెట్టుట యని మొదట స్థాపించి.మఱియు కర్మయోగమార్గమునందు, కర్మల వదలిపెట్టకపోయినను, ఫలాశను వదలిపెట్టి నందున కర్మయోగమునుకూడ తత్త్వమున విచారింప సన్న్యాసమే యగునని భగవంతుఁడు సమాధానము చెప్పెను. కారణ మేమి యన: సన్న్యాసివేషమును స్వీకరించి, భిక్ష నెత్తుకొనకపోయినను బుద్ధి నిష్కామముగ నుండుట యను స్మృత్యుక్తమైన వైరాగ్యముయొక్కయు, సన్న్యాసముయొక్కయు సిద్ధాంతము కర్మయోగమునందును కలదు; కాని ఫలాశ వదలిపోవు నేని స్వర్గప్రాప్తియుండదే యాశయము నుండదుగాన,యజ్ఞయాగాదిశ్రౌతకర్మలను చేయునక్కఱలేదని మఱియొక సందేహమిచ్చుటఁ గలుగును. ఈశంకను నివారించుటకై, యీకర్మలు చిత్తశుద్ధికారకములు గాన వానినిసైత మితరకర్మలనువలెనే చేయవలయును; కాని నిష్కామబుద్ధితో చేసి యజ్ఞచక్రమును లోకసంగ్రహార్థమయి స్థిరముగ నుంచవలయునని భగవంతుఁడు తననిశ్చితమయినమతమును చెప్పినాఁడు. ఈరీతిగ నర్జునుని ప్రశ్నమునకు నుత్తరముఁ జెప్పినపిదప, జ్ఞానము, కర్మ, కర్త, బుద్ధి, ధృతి, సుఖము, అనువవి

ప్రకృతిస్వభావానురూపముగ సాత్త్వికము, రాజసము, తామసము నని మూఁడు భేదములు గలవియై యున్నవని నిరూపించి గుణవైచిత్ర్యముయొక్క విషయము పూర్తి చేయఁబడినది. అనంతరము వీనిలో నిష్కామకర్మ, నిష్కామకర్త, ఆసక్తిరహితబుద్ధి, అనాసక్తివలనఁ గలుగుసుఖము, "అవిభక్తం విభక్తేషు" అను న్యాయము ననుసరించి కలుగు నాత్మైక్యజ్ఞానము ననునవియే, సాత్త్వికములు, శేష, శ్రేష్ఠము లని నిశ్చయింపఁబడినది. పిదప నీసిద్ధాంతము ననుసరించియే చాతుర్వర్ణ్యములవారును దమతమకర్మల నాచరింపవలయునని చెప్పి, చాతుర్వర్ణ్యధర్మముచే ప్రాప్తము లయినకర్మములను సాత్త్వికబుద్ధితో (అనఁగా: నిష్కామబుద్ధితో) కేవలకర్తవ్యము లని చేయుచుండుటచేతనే మనుజుఁడు జగత్తునందు కృతకృత్యుఁ డగుటచేఁ గడకు నతనికి శాంతియు మోక్షము లభించు నని చెప్పఁబడినది; మఱియుఁ గర్మలను వి ప్రకృతిధర్మము లగుటచే వానిని విడిచిపెట్టుదమ నిన్ను విడలవు. కావున సర్వకర్తయు, కారయితయుఁ బరమేశ్వరుఁడే యనుతలంపుతో నతనిని శరణుఁ జొచ్చి సర్వకర్మలను నిష్కామబుద్ధితోఁ జేయుచుండుము. నేనే యాపరమేశ్వరుఁడను. నాయందు విశ్వాసము నుంచి నన్ను భజింపుము. నేను నిన్ను సర్వపాపములనుండియు ముక్తునిగఁ జేయుదును." అని యర్జునునకు భక్తిమార్గము నిశ్చయముగ నుపదేశించి భగవంతుఁడు గీతలయం దున్న ప్రవృత్తిపరము లగు ధర్మములయొక్క వాస్తవమును జెప్పి సమాప్తిఁ జేసెను. ఇహలోకపరలోకములరెంటిని విచారించి, జ్ఞానవంతులగు కొందఱు ప్రచారములోనికిఁ దెచ్చిన సాంఖ్యము, యోగము ను రెండు నిష్ఠలే, మొదలుగ గీతలయం దుపదేశము ప్రారంభింపఁబడి యున్నదనియు, వానిలో గొప్పదని పంచమాధ్యాయమునందు వరింపఁబడినదియు, ఆఱవ యధ్యాయమునందుఁ జెప్పఁబడిన పాతంజలయోగముచే సిద్ధించునదియు, సర్వాలపమునోకి ప్రధానయములలో పిండబ్రహ్మాండ జ్ఞానపూర్వకముగ నిరూపింపఁబడిన విధుల ననుసరించి యాచరించుచుండుటచే పరమేశ్వర జ్ఞానమును మోక్షమును గలుగఁజేయునదియు నైన కర్మయోగమే పదునెనిమిద వయధ్యాయమునందును సమర్థింపఁబడినదనియు నందలి సారాంశము. మఱియు మోక్షరూపమగు నాత్మకల్యాణమునకు ప్రతిబంధకము లేకుండుటకై పరమేశ్వరార్పణపూర్వకముగ కేవలము కర్తవ్యము లను బుద్ధితో స్వధర్మానుసారముగ లోకసంగ్రహార్థమై సర్వకర్మలను జేయుచునే యుండుట యను నీయోగము (శేష, యుక్తి) యొక్క భగవత్ప్రణీతమగు నిశ్రేష్ఠత్వోపపాదనమును వినిన వెంటనే యర్జునుఁడు సన్న్యాసమును గైకొని భిక్ష నెత్తుకొనవలయునని తన

మనస్సులోఁ గలిగిన యూహను వదలి, భగవంతుఁడు చెప్పుచున్నాఁడని మాత్రమే కాక, కర్మాకర్మశాస్త్రము పూర్ణముగఁ దెలియుటచే బుద్ధిపూర్వముగ నైతము యుద్ధము చేయుటకుఁ బ్రవృత్తుఁ డయ్యెను. అర్జునుని యుద్ధమునందుఁ బ్రవర్తింపఁ జేయుటకై గీత యారంభింపఁబడి యితఁ డట్లు ప్రవర్తింపఁగనే సమాప్తి సేయఁ బడినది. (౧౮. ౭౩)

గీతయొక్క పదునెనిమిదియధ్యాయములందు నున్న పైనచెప్పఁబడిన యధ్యాయసంగతిని బట్టి విచారింప గీతయందు కర్మ, భక్తి, జ్ఞానములు అను ప్రత్యేకములగు మూఁడు స్వతంత్రనిష్ఠలును గలపులగము గాని, యానిష్ఠలనెడు గుడ్డపేలికలను పట్టుపేలికలను జేసి కుట్టినబొంత గాని కాదనియు, భక్తిజ్ఞానములను నూలుపోగులను పట్టుపోగులను గీత యను మగ్గమున నాయాస్థలముల నమర్చి మనోహరముగ నేయఁబడిన కర్మయోగ మను నొకవిధమగు నమూల్యవస్త్రమనియు, నది మొదటినుండి చివరదాఁక నత్యంతయోగయుక్తమగు చిత్తముతో నిర్మింపఁబడినదనియుఁ గన్పట్టును. నిరూపణముయొక్క పద్ధతి, సంవాదాత్మకమగుటచే శాస్త్రీయపద్ధతికంటె కొంచెము సడలముగానే యుండును; కాని సంవాదాత్మకమగు నిరూపణమున శాస్త్రీయమగు పద్ధతియొక్క కాఠిన్యము పోయి, దానికి మారుగ సులభత్వమున, ప్రేమరసయుక్తతయు గీతయందు నిండియున్నదనియుఁ దెలిసికొనిన, శాస్త్రీయపద్ధతియందున్న హేతువును బట్టి యేసంగతినైన నూహించుట యను కేవలబుద్ధిగ్రాహ్యమును, నీరసమును నైన ముష్టియుద్ధము వదలిపోవుట యెవనికిని నేమాత్రము తప్పనితోఁచదు. అటులె గీతానిరూపణపద్ధతి పౌరాణికమైనను, లేక, సంవాదాత్మకమైనను, గ్రంథమును పరీక్షించునట్టి మీమాంసకుల పద్ధతులనైన నన్నిసాధనములచేతను బరీక్షించి గీతయొక్క తాత్పర్యము నిశ్చయించుటకు ప్రతిబంధ మేమియు నుండ నేరదని యీగ్రంథమున వారిని బూర్తిగ విచారించితిమి. గీతాప్రారంభమునందే, క్షాత్రధర్మానుసారముగ యుద్ధముఁ జేయుటకు నిలిచియున్న యర్జునుఁడు ధర్మాధర్మవిచికిత్సయను సుడిగుండములోఁ బడఁగా, నతనికి వేదాంతశాస్త్రముయొక్క యాధారమునఁ బ్రవృత్తిపరమగు కర్మయోగమ్మును నుపదేశించుట యను చెప్పుటకు నిమిత్తమయి గీత ప్రవర్తించినదని స్పష్టముగనే తెలియును. మఱియు గీతయొక్క యుపసంహారమును, ఫలమును ననుసరించియును నట్టివియే (అనఁగా: ప్రవృత్తిపరములే) యని ప్రథమ ప్రకరణముననే నేను నిరూపించియున్నాను. పిదప గీతయందు నర్జునునకుఁ జేయఁబడిన యుపదేశమునందు "నీవు యుద్ధమును (అనఁగా: కర్మనే) చేయుము" అని

స్పష్టముగ పది పండ్రెండు సారులును నాయర్థమే వచ్చునటులు పెక్కు-
సారులు (అభ్యాసముగ) చెప్పఁబడెను. సంస్కృతవాఙ్మయమునందు భగద్గీత
దప్ప కర్మయోగముయొక్క యుపపత్తిని జెప్పునట్టి మఱియొక గ్రంథము లేదు.
దీనియందు అభ్యాసమును, అపూర్వతయు ననునీ రెండు ప్రమాణముల
చేతను గీతలయొక్క కర్మయోగపరత్వ మెట్టుల యధికముగ వ్యక్తమగునో
చెప్పఁబడినది. మీమాంసకులు గ్రంథతాత్పర్య నిర్ణయమును జేయుటకై చెప్పిన
లింగము లను నిరూపములలో అర్థవాదమును, ఉపపత్తియు నను నీ
రెండును మిగిలినవి వానివిషయమయి మొదట నాయా ప్రకరణములందును,
గీతలయందున్న యధ్యాయక్రమము ననుసరించి యీ ప్రకరణమునందును జేయఁ
బడినవిచారణను బట్టి కర్మయోగమే గీతలయందుఁ బ్రతిపాద్యమగు విషయమని
నిశ్చయమగుచున్నది కావున మీమాంసకులయొక్క గ్రంథతాత్పర్య నిర్ణయమును
జేయునట్టి షడ్విధలింగముల (బరిశీలించి చూచినను గీతాగ్రంథమునందు జ్ఞాన
మూలమును భక్తిప్రధానము నగు కర్మయోగమే ప్రతిపాద్యమని నిర్వివాదముగ
సిద్ధమగును ఇది గాక గీతాతాత్పర్యములు సాంప్రదాయికము లగువిషయమున
సందేహ మేమియు లేదు; కాని యీ తాత్పర్యములు సాంప్రదాయికదృష్టితోఁ
దీయఁబడినను గీతయొక్క యీసాంప్రదాయికార్థము—అందునను విశేషముగ
సన్న్యాసపరమగునర్థము—నను న్వయించుటకు నవకాశ మెట్లు కలిగినదియు నిరూ
పించిననే కాని యీ సాంప్రదాయికార్థచర్చ పూర్తము కానేరదు కావున నీ
సాంప్రదాయికటీకాకారులు గీతకు సన్న్యాసపరము లర్థము నెటుల చేయుచు
వచ్చిరో యిచ్చోఁ గొంచెము విచారించి యీ ప్రకరణమును ముగించెదము

మనుజుఁడు బుద్ధిమంతుఁ డగు ప్రాణి యగుటచే బ్రహ్మాండములయందున్న
తత్త్వమును దెలిసికొనుటయే వానికి ముఖ్యమగుకార్యము, లేక, పురుషార్థ మని
మన శాస్త్రకారుల సిద్ధాంతము మఱియు ధర్మశాస్త్రములందు దీనినే 'మోక్ష'మని
చెప్పుచున్నారు. అయినను దృశ్యసృష్టియొక్క వ్యవహారమును గమనించి యీపురు
షార్థము ధర్మము, అర్థము, కామము, మోక్షము నను నామములతో చతుర్విధ మయిన
దని శాస్త్రములలోనె చెప్పఁబడెను. 'ధర్మ' శబ్దమున కిక్కడ వ్యావహారికము,
సామాజికము, నైతికము ననర్థము నెఱుంగవలయు. ఇది పూర్వమునందు చెప్పఁ
బడినది. పురుషార్థ మిట్లు చతుర్విధ మని యంగీకరించిన పిదప దానియొక్క నాలు
గంగములును పరస్పరపోషకము లగునా? కావా? యను ప్రశ్నము తలంతటనే

పుట్టినను వీనిలో పిండమందును బ్రహ్మాండమందు నున్నతత్త్వమును దెలిసికొనినం గాని మోక్షము లభింపదు; కాని నామార్గమే ప్రాప్తము కావలయు ననువిషయమున శాబ్దిక మగు మతిభేద మున్నను తత్త్వమును బట్టి మతిభేదము లేదు. తుదకీ గీతాశాస్త్రమునకుం గూడ నీసిద్ధాంతము సమ్మతమే. అట్లే యర్థకామములను పురుషార్థములు సంపాదించుకొనవలసినప్పటికిని నీతిధర్మములకు విరుద్ధము కానిరీతిని సంపాదింపవలయునను విషయముపైతము భగవద్గీత పూర్తిగ నొప్పుకొనును. ఇప్పుడు ధర్మమును (అనఁగా: వ్యావహారికమగు చాతుర్వర్ణ్యధర్మమును) మోక్షమునను వానికి పరస్పరసంబంధ మేమియో నిర్ణయించుటమాత్రమే మిగిలియున్నది. వీనిలో మొదట ధర్మముచే చిత్తశుద్ధి కలిగిననే కాని మోక్షము నను విషయమును గురించి యిరువురు మాటలాడవలసినపనిలేదు. పిదప ముట యున్న పక్షములవారంకని నిష్కర్షించిరి. ఈచిత్తశుద్ధి కలుగుటకు విశేషకాలము పట్టును. కావున మోక్షమే ముఖ్యపురుషార్థమను దృష్టితో పూర్వమునందే 'ధర్మముచే' సంసారమును పూర్తిగా చేసికొనవలయు ననయే సిద్ధాంతమగును. (మను. ౬. ౩౫-౩౭) సన్న్యాసమనఁగా వదలిపెట్టుట; మఱియు ధర్మముచే సంసారమును సిద్ధము చేసికొనినవారు వదలిపెట్టుట యుక్తము, లేనిచో, లేక, యొకరిసంసారము బాగుగ సాధింపఁబడలేదో యట్టివ్యర్థునకుఁ బరమార్థ మయి నెట్లు సిద్ధించును? (దాస. ౧౨. ౧. ౧-౧౦ మఱియు ౧౨. ౫. ౨౧-౩౧ చూడుము). కారణ మేమి యనఁగా: సాఫల్యము ప్రాపంచిక మైనను, పారమార్థిక మయినను అది సిద్ధించుటకు దీర్ఘప్రయత్నమును మనోనిగ్రహమును సామర్థ్యమును మొదలగు గుణములయొక్క యపేక్ష సమానముగనే యుండును; మఱియు నీగుణములు లేనివానికే సాఫల్యమును ప్రాప్తము కాదని స్పష్టమగుచున్నది; కాని యనేక విషయము నొప్పుకొని చిరకాలప్రయత్నముచేతను మనోనిగ్రహముచేతను నాత్మజ్ఞానము కలిగిన పిదప జగత్తులోనున్న విషయోపభోగరూపములగు సర్వవ్యవహారములను నిస్సారములుగఁ దోఁచు ననియు, సర్పము తనకు నిరుపద్రవముగ కుబుసమును వదలిపెట్టునట్లు జ్ఞాని సమస్తమగు నైహికవిషయములను వదలి కేవలపరమేశ్వరస్వరూపమునందే లీనుఁడై యుండు ననియుఁ జెప్పుదురు. (బృ. ౪. ౪. ౭) ఈమార్గమున జీవితకాలమును గడపుట యను వ్యవహారమును పైతము వదలి జ్ఞానమునకు మాత్రమే ప్రాధాన్య మీయఁబడినది. దీనిని జ్ఞాననిష్ఠ యని కాని, సాంఖ్యనిష్ఠ యని కాని, లేక, సర్వవ్యవహారములను వదలిపెట్టుటచే సన్న్యాసనిష్ఠ యని కాని చెప్పుదురు; కాని గీతాశాస్త్రము దీనికి విరుద్ధముగ

మొదట చిత్తశుద్ధి నిమిత్తమయి కావలసియుండు కర్మము చిత్తశుద్ధి కలిగినపిదప స్వప్రయోజనార్థమై విషయోపభోగరూపము లగువ్యవహారములనుజేయుట తుచ్ఛమైనను, లోకసంగ్రహార్థమై స్వకర్మమును, కర్తవ్యమును, అనుతలంపున నిష్కామబుద్ధితోఁ జేయుట యావశ్యకమగుననియు, జ్ఞాని యీరీతిగ చేయనియెడల లోకుల కుపదేశించువాఁడెవఁడు నుండకపోవుటచే జగత్తు నశించు ననియు, ఈకర్మభూమియందు కర్మ మెవ్వరిని కూడ వదల దనియు, బుద్ధి నిష్కామ మగుచున్నయెడల చేయఁగలసిన కర్మలఁ జేసినను నవి మోక్షమునకుఁ బ్రతిబంధకములు కానేరవు కావున సంసారమును వదలక యితరులవలెనే జగత్తునందలి సర్వవ్యవహారములను విరక్తబుద్ధితో నామరణాంతమును జేయుట జ్ఞానికిని కర్తవ్యముగఁ బరిణమించు ననియుఁ జెప్పుచున్నది. గీతలయం దుపదేశింపఁబడి యీ యాయుష్యక్రమణ మను మార్గమే కర్మనిష్ఠ, లేక, కర్మయోగ మని చెప్పఁబడినది; కాని కర్మయోగ మీరీతిని శ్రేష్ఠ మని నిశ్చయింపఁబడినను ఆనిర్ణయము నిమిత్తమై సన్న్యాసమార్గము యొక్క నింద గీతలయం దెక్కడను చేయఁబడలేదు. పైఁగా నదియు మోక్షప్రదముగనే యున్నదని చెప్పఁబడినది. సృష్ట్యారంభమునందు సనత్కుమారాదులును, పిదప శుకయాజ్ఞవల్క్యాదులును, స్వీకరించినదానిని భగవంతుఁడైనను పూర్తిగ వదలి వేయవలయునని యెట్లు చెప్పును? అనియు, జగత్తునందున్న వ్యవహారములు నీరసములుగఁ దోఁపక సమ్యగ్ములుగఁ దోఁచుటయుఁ గొన్నియంశములలోఁ బ్రారబ్ధకర్మానుసారముగ ప్రాప్తమగు బుద్ధితో నుటయు స్వభావముగ నుండుటచేతనే స్పష్టముగ నున్నది. జ్ఞానముగలిగినను ప్రారబ్ధకర్మను భోగించిననే కాని విముక్తి గలుగ దని పూర్వమునందె చెప్పఁబడినది. కావున ఈ ప్రారబ్ధకర్మానుసారముగఁ బ్రాప్తమగుబుద్ధి స్వభావముచే నొకానొకజ్ఞానికి సంసారముపై విరక్తి కలుగుటచే నాతఁడు సన్న్యాసమును గైకొనినచో నాతని నిందింపఁగూడదు. ఆత్మజ్ఞానముచే నిస్సంగమును పవిత్రము నైనబుద్ధిగల సిద్ధుఁ డేమైన నితరులకు కర్మను జేసినను జేయక పోయినను నతఁడు మానవబుద్ధి సంబంధమైన శుద్ధత యొక్క పరమావధిని, స్వభావముగనే విషయములయం దాసక్తి గలదియగుటచే నివారింప శక్యము కానిమనోవృత్తిని, స్వాధీనముగ నుంచుకొనుట యను మానవసామర్థ్యమును లోకులకుఁ బ్రత్యక్షముగఁ జూపుట యను నెప్పు లోకసంగ్రహదృష్టితోఁ జూచినను సామాన్యమైనది కాదు. సన్న్యాసధర్మము విషయమై లోకమునందుఁ గలయాదరమునకు నిజమయిన కారణ మిదియే

యగుటచే నది గీతలకును మోక్షదృష్టిచే సమ్మతమయి యుండెను; కాని వృద్ధి నొందు చున్నస్వభావమును మాత్రమే (అనఁగా ప్రారబ్ధకర్మమును మాత్రమే) గమనింపక పూర్ణమగు నాత్మస్వాతంత్ర్యము గలజ్ఞాని జ్ఞానము గలిగిన పిదప నీకర్మభూమియం దెట్లు చరింపవలయునో శాస్త్రయుక్తితో విచారింప నారంభింతు మేని, కర్మత్యాగపక్షము గౌణమగుటచే స్మృత్యారంభమున మరీచ్యాదులచేతను, పిదప జనకాదులచేతను నాచరింపఁబడి కర్మయోగమే జ్ఞానులు లోకసంగ్రహార్థమై స్వీకరింపవలయు నని గీతానుసారము సిద్ధాంతము చేయవలసి వచ్చును. కారణ మేమియన పరమేశ్వరనిర్మితమగు సృష్టిని నడపించుట యనుకార్యమును జ్ఞాని చేయవలయు నని యిప్పుడు తేలుటనే ప్రాప్త మగుచున్నది మఱియు ఈమార్గమునందు జ్ఞానసామర్థ్యముమీఁదనే కర్మసామర్థ్యముయొక్క భారమును నవిరోధముగఁ బడియుండుట. ఈకర్మయోగము కేవలసాంఖ్యమార్గముకంటె మొత్తముమీఁద నధికయోగ్యత గలదియని నిశ్చయ మగుచున్నది.

సాంఖ్యము, కర్మయోగము నను నీరెండు మార్గములలో నున్న ముఖ్యమగు భేద మేమి యను నీరీతి విచారించియుండిన సాంఖ్యము నిష్కామకర్మ = కర్మయోగము అని సమీకరణము నిష్పన్నమగును కాన, వై[illegible]వారు చెప్పినట్లుల గీతయందలి ప్రవృత్తిపరమగు కర్మయోగముయొక్క ప్రతిపాదనము నందె సాంఖ్యమార్గముయొక్క యనుకరణము సహజముగ నిమిడి యున్నట్లు కాన్పించుచున్నది. ఈ కారణముననే సన్న్యాసమార్గీయటీకాకారులకు సాంఖ్యమే, లేక, సన్న్యాసమార్గమే గీతలలోఁ బ్రతిపాద్యమని చెప్పుట పరిపాటియై యున్నది. వారు గీతలయందున్న కర్మ శ్రేయస్కర మని నిశ్చయించుటకు చెప్పఁబడిన శ్లోకములను గమనింపరు; లేదా యన్నియు నర్థవాదాత్మకములని (అనఁగా ఆనుషంగికములగు ప్రశంసాత్మకములని) చెప్పి సులభముగఁ గాన్పించు నర్థమును కాదనికాని, లేక, యేదయిన మఱియొక యుక్తిఁ బెట్టి కాని, పైనున్న సమీకరణములోనుండి యొకప్పుడు నిష్కామకర్మలను తీసివేయుటకు, అనఁగా: వానియొక్క సమీకరణమే సాంఖ్యము = కర్మయోగ మగుటచే గీతలలో సాంఖ్యమార్గమే ప్రతిపాద్యమని చెప్పుటకు, ప్రయత్నింతురు; కాని యీరీతిగఁ జేయఁబడిన యర్థము గీతలయొక్క యుపక్రమోపసంహారముల కత్యంత విరుద్ధ మగును. మఱియు గీతలయందున్న కర్మయోగము గౌణమనియు సన్న్యాసము ముఖ్య

కునియము ననుకొనుట యొకయింటియజమానుని నతనియింటిలోనే యాగంతుకునిగ నిశ్చయించి యాగంతుకుని యజమానునిగ నెంచుటవంటిది యగును. ఈవిషయమును నీగ్రంథమునం దక్కడదక్కడ వ్యక్తము చేసి చూపించుచేయున్నాఁడను. మఱియు దానియందే కేవలవేదాంతము, కేవలభక్తి, లేక, కేవలపాతంజలయోగము మాత్రమే గీతలలో ప్రతిపాద్యమనుమతమును ఖండించినాఁడను. గీతలలో లేనిదేది? వైదికధర్మములయందుగు మోక్షప్రాప్తికై చెప్పఁబడినముఖ్యసాధనములును, ముఖ్యమార్గములును కొంచము కొంచెమైను గీతలలోఁ గైకొనఁబడియే యున్నవి. మఱియు నిట్లుగ్రహింపఁబడినను "భూతభృన్న చ భూతస్థః" (గీ ౯ ౫) అను న్యాయము ననుసరించి గీతలయందున్న సత్యముగు రహస్యము మాత్రమే యన్ని మార్గముల కంటెను వేఱుగనే యున్నది. జ్ఞానప్రాప్తి కానిది మోక్షము లేదని సన్న్యాసమార్గమునందున్న (అనఁగా ఉపనిషత్తులయందున్న) సిద్ధాంతము గీతలలో లేకపోలేదు. ఉదేమన జ్ఞానికి నిష్కామకర్మలతో సంబంధము గలుగఁ జేయుట బట్టి గీతలయందున్న [illegible] యత్యర్థ్యములును సహజముగఁ జేరియున్నవి అయినను సన్న్యాసమును, వైరాగ్యము ననువానికి కర్మలను వదలిపెట్టుట యని యర్థము చేయక, ఫలాశను వదలుటలోనే నిజముగు వైరాగ్యమును సన్న్యాసమును కలదని చెప్పి, యీ నిత్యానిత్యులయొక్క కర్మసన్న్యాసముకంటె నిష్కామకర్మయోగమే యధిక శ్రేయస్కరమని గీతాశాస్త్రమునందు ముదురు సిద్ధాంతీకరింపఁబడినది; వేదవిహితములగు యజ్ఞయాగాది కర్మలు, కేవలయజ్ఞార్థము చేయఁబడిన ను బంధకములు గావను కర్మకాండులగు మీమాంసకుల యొక్క మతమునుకూడ గీతలకు మాన్యమయినదియే; కాని యజ్ఞశబ్దార్థమును విస్తృతముఁ జేసి, ఎల్లరు చేసినసర్వకర్మలు నొకగొప్పయజ్ఞమే యగును గాన చాతుర్వర్ణ్యము విహితములగు కర్మల నన్నిటిని నిష్కామబుద్ధితో చేయుచునే యుండుటయే ప్రతిమనుష్యునకు కర్తవ్యమని గీతలచే దానియందు బరువు మోపఁబడినది. మఱియు నుపనిషత్తులలోని సృష్ట్యుత్పత్తిక్రమముకంటె సాంఖ్యులమతములోని సృష్ట్యుత్పత్తిక్రమము ప్రధానముగ గీతలలో నంగీకరింపఁబడినది అయినను ప్రకృతిపురుషులనుకొన కాక సృష్ట్యుత్పత్తిక్రమపరంపర యుపనిషత్తులయందున్న నిర్గుణపరమాత్మపర్యంతమును తీసికొనిపోఁబడినది. అధ్యాత్మజ్ఞానము కేవలము బుద్ధిచేతనే పొందుట కష్టమగుటచే, శ్రద్ధచేతను, భక్తిచేతను దానిని బొందవలయును నని వాసుదేవభక్తియందున్న, లేక, భాగవతధర్మముల

యందున్న, లేక, నారాయణీయధర్మములయందున్న విధియును గీతలయందు వర్ణింపఁబడినది; కాని యీవిషయములో సైతము భాగవతధర్మములనే యన్ని విధముల ననుకరింపక వాసుదేవునియందుండి సంకర్షణుఁడు, లేక, జీవుఁడు పుట్టెనని భాగవతధర్మములయందున్న జీవులయొక్క యుత్పత్తిక్రమమును వేదాంతసూత్రానుసారముగ ఖండించి భాగవతధర్మములయందున్న భక్తిని, ఉపనిషత్తులయందున్న క్షేత్రక్షేత్రజ్ఞవిషయిక సిద్ధాంతమునకును పూర్ణముగ సంబంధము కలదని నిరూపింపఁబడినది. ఇదిగాక మోక్షప్రాప్తికి మఱియొక సాధనము పాతంజలయోగము; కాని పాతంజలయోగ మనునదియే జీవితకాలమున ముఖ్యకర్తవ్యమని గీతలలో లేకపోయినను, బుద్ధి సమమగుటకు నింద్రియనిగ్రహముయొక్క యావశ్యకత యుండుటచే నంతవఱకును పాతంజలయోగమునందున్న యమనియమాదిసాధనముల నుపయోగించుకొమ్మని గీత చెప్పును. సారాంశమేమియన: వైదికధర్మములలో మోక్షప్రాప్తికై చెప్పఁబడినసాధనము లన్నియు కర్మయోగముయొక్క సాంగోపాంగవివేచన చేసినప్పుడు భగవద్గీతయందు ప్రసంగానుసారముగ కొంచెమో గొప్పయో చెప్పవలసివచ్చెను; ఈవర్ణనలన్నియు స్వతంత్రములని చెప్పితిమేని యసంగతత్వము సంభవించి గీతలయందున్న సిద్ధాంతము పరస్పరవిరుద్ధముగ నున్నట్లు తోఁచును. ఆయా సాంప్రదాయికటీకాకారులవలన నది యధికముగ దృఢ మగుచున్నది; కాని బ్రహ్మజ్ఞానమునకును, భక్తికిని సంబంధము కలుగఁజేసి దానిమూలమున తుదకు, కర్మయోగమును సమర్థించుటయే గీతలలోని ముఖ్యప్రతిపాద్యమగువిషయ మని నేను పైనచెప్పినరీతిగ సిద్ధాంతముఁ జేయునెడల నివిరోధము లేమియు నుండవు. కావున పూర్ణవ్యాపకదృష్టిచే తత్వజ్ఞానములో భక్తికిని,కర్మయోగమునకును సంబంధమును పూర్ణముగఁ గలుగఁజేయుట యను గీతలయందున్న యలౌకికచాతుర్య మాశ్చర్యకరముగాక మానదు. ఇతరనదు లెన్ని వచ్చి కలసినను గంగయొక్కస్వరూపము మాఱనట్లే గీతలలో నెన్నిమతముల కలయిక యున్నను వానియందు కర్మయోగమనునదియే ముఖ్యముగ ప్రతిపాద్యమగువిషయమునకు భంగము రాదు; కాని కర్మయోగ మీరీతిని ముఖ్యవిషయ మైనను దానితోనే మోక్షధర్మముయొక్క రహస్యమును దీనియందు సుందరముగ నిరూపింపఁబడియున్నది. అసలుకే కార్యాకార్యనిర్ణయార్థమై చెప్పఁబడిన గీతాధర్మమే—"స హి ధర్మ స్సుపర్యాప్తో బ్రహ్మణః పదవేదనే" (మ.భా. అశ్వ.౧౬.౧౨)—బ్రహ్మపదమును దెలిసికొనుటకును పూర్ణముగ సమర్థ

మగును. మఱియు నీమార్గమున నడుచువారు మోక్షప్రాప్తికొఱకు మఱియొకయను ష్ఠానము చేయ నక్కఱలేదని యనుగీతారంభమునందు భగవంతుఁడర్జునునకు స్పష్టముగఁ జెప్పెను. వ్యావహారికములగు కర్మల నన్నిటిని త్యజించిననే కాని మోక్షప్రాప్తి గలుగదని చెప్పుసన్న్యాసమార్గీయుల కిది రుచింపదని నే నెఱుంగుదును; కాని దానికి నేనేమియు ప్రతిక్రియ యేమియు లేదు. గీతాగ్రంథము సన్న్యాసమార్గమును గాని మఱియొక నివృత్తిపరమగుమార్గము గాని బోధింపనిదిమాత్రమే కాక జ్ఞానము గలిగినపిదప సైతము కర్మసన్న్యాసము చేయవలయునా? యక్కఱ లేదా? యను శంకకు బ్రహ్మజ్ఞానదృష్టిలో సయుక్తికమగు నుత్తరము నిచ్చుటకే ప్రవర్తించినది; కావున, భగవద్గీతను కూడ సన్న్యాస మియ్యవలయునను భ్రాంతిలోఁ బడక సన్న్యాసమార్గప్రతిపాదకములగు నితరవైదిక గ్రంథములను జూచియే సన్న్యాసమార్గము ననుసరించువారు సంతుష్టులయి యుండవలయును. లేదా, గీతలయందే సన్న్యాసమార్గమును భగవంతుఁడు నిరభిమానబుద్ధితో నిశ్శ్రేయసకరమని చెప్పెనో దానినే సమబుద్ధితో సాంఖ్యమార్గీయులును ననుసరింతురు గాక. ఏలన: సాంఖ్యులును "జగత్తును నడిపింపవలయునని పరమేశ్వరుని యభిప్రాయము. మఱియు నా పరమేశ్వరుఁడును దత్తత్సమయములయం దవతారముల నెత్తుచు నున్నాఁడు గనుక, జ్ఞానము గలిగినపిదప సైతము నిష్కామబుద్ధితో వ్యావహారికకర్మల నాచరించుచుండవలయునని భగవంతుఁడు గీతలలో నుపదేశించినమార్గమె కలికాలమందు యుక్తముగ నున్నది." అని చెప్పుటయే వీని నన్నింటిలో నుత్తమమగుపక్షము.

గీతాధ్యాయసంగతి యను చతుర్దశప్రకరణము.

పంచదశ ప్రకరణము.

ఉపసంహారము.

తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్యచ. * గీత. అ. 8.

గీతలయందున్న యధ్యాయములసంగతిఁ జూచినను, దానియందున్న విషయములను మీమాంసకులపద్ధతిలో వేర్వేఱుగ విచారించినను సాంప్రదాయిక టీకాకారులు కర్మయోగమును గౌణముగ నిశ్చయించి గీతల కనేకవిధములఁ జెప్పిన తాత్పర్యము యథార్థము కాదు. ఉపనిషత్తులయందున్న యద్వైతవేదాంతమును భక్తితోఁ గలిపి, దానిమూలమున జ్ఞాని, జ్ఞానము గలిగినపిదపఁ దనజీవితకాలము నెట్లు గడపవలసినదనియుఁ దెలుపుటయే (అనఁగా: జ్ఞానభక్తులతోఁ గూడిన కర్మయోగమే) గీతలకు నిజమగుతాత్పర్య మగునని స్పష్టపడుచున్నది. మీమాంసకులు చెప్పినరీతిని కేవలము శ్రౌతస్మార్తకర్మల నెల్లప్పుడును జేయుచుండుట శాస్త్రోక్తమయినను, జ్ఞానప్రాప్తి లేక కాఁబోవునట్టి తాంత్రిక క్రియలచే బుద్ధిమంతునకు సమాధానము కానేరదు. మఱియు నుపనిషత్తులయందున్న ధర్మమును జూచినచో నది కేవలము జ్ఞానమయ మగుటచే నల్పబుద్ధిగలవారల కది తెలియుట కష్టము. ఇంతియకాక దానియందున్న సన్న్యాసమార్గము సైతము లోకసంగ్రహమునకు విరుద్ధముగ నున్నది. కావున బుద్ధి (జ్ఞానము), ప్రేమ (భక్తి), కర్తృత్వము నను వానినన్నిటిని తగినట్లు కలిపి, మోక్షమునకుఁ బ్రతిబంధము లేనట్లును లోకవ్యవహారము సులలితముగ నడుచునట్లును, జ్ఞానమూలకమును, భక్తిప్రధానమును నామరణాంతము నాచరింపఁదగినట్టియు కర్మపరమగునట్టియు, ధర్మమును భగవంతుఁడు గీతలయం దుపదేశించెను. మఱియు దీనియందె కర్మాకర్మశాస్త్రము యొక్క యభిప్రాయమంతయు నున్నది. వేయేల? ఈధర్మము నర్జునున కుపదేశిం

---

* "కావున సర్వకాలములయందు నన్ను స్మరించుచు యుద్ధముఁ జేయుము." యుద్ధముఁ జేయు మనుశబ్దము ప్రసంగము ననుసరించి ప్రయోగింపఁబడినది. ఈశబ్దమునకుఁ గేవలము యుద్ధముఁజేయు మనియే యర్థము కానేరదు. యథాధికారముగఁ గర్మలఁ జేయు మని యెఱుంగవలయును.

చుటకు కర్మాకర్మలయొక్క వివేకమే మూలకారణమైన దని గీతలయొక్క యుప క్రమోపసంహారములను బట్టి స్పష్టమగుచున్నది. ఏకర్మనైనను ధర్మ్యమును, పుణ్యమును, న్యాయ్యమును, శ్రేయస్కరమును నని కాని, అధర్మ్యమును, పాపప్రదమును, అన్యాయమును, గర్హ్యము నని కాని చెప్పవచ్చును. అది యెట్లన: ఉపపత్తిని, లేక, రహస్యమును చెప్పక యీవిషయ మీరీతిగఁ జేయఁబడిన యెడల శుద్ధమనియు, నింకొకరీతిగఁ జేయఁబడిన యెడల నపరిశుద్ధమనియు విధిని మాత్రము దెలుపునది యగును. "హింసఁ జేయకుము, చౌర్యమును జేయకుము. సత్యమును జెప్పుము. (సత్యంవద, ధర్మంచర) మొదలగు విధానము లట్టివే. మన్వాదిస్మృతులలోను, నుపనిషత్తులలోను నీపద్ధతి స్పష్టముగ నున్నది; కాని మనుష్యుఁడు జ్ఞానము గల ప్రాణియగుటచేఁ బూర్వోక్తము లగుకేవలవిధులచేఁ బురుషునకుఁ దృప్తికలుగక పోవుటచే నీ నియమముల విధించుటకుఁ గారణమేమియో యెఱుంగవలయు నని స్వభావముగనే తోఁచును. పిదప నీ విచారమును జేసి చేసి యీవిషయములయం దున్న నిత్యమును మూలము నగుతత్త్వమును శోధించి ప్రకటనఁ జేయును. వ్యావహారికధర్మముల కీరీతిగ నంతమును జూచి వాని యందున్న మూలతత్త్వములను శోధించి బయటికిఁ దీయుట శాస్త్రములు సేయు పని యగుటచే, నీవిషయములయొక్క విధులను సమకూర్చి చెప్పుటయే యాచార సంగ్రహ మని చెప్పవచ్చు. కర్మమార్గముయొక్క యాచారసంగ్రహము స్మృతిగ్రంథములయందున్నది. భగవద్గీతయం దాయాచారముయొక్క మూలతత్త్వము లేమియో సంవాదాత్మకముగు, లేక, పౌరాణికము గు పద్ధతితో శాస్త్రీయముగు వివేచన చేయఁబడినది. కాన భగవద్గీతయందు ప్రతిపాద్యమగు విషయమును కర్మయోగము అని మాత్రమే చెప్పుటకంటె కర్మయోగశాస్త్రమని చెప్పుట మిక్కిలి మంచిది. ఈయోగశాస్త్రమనుశబ్దము భగవద్గీతలయొక్క యధ్యాయ సమాప్తిసూచకమగు సంకల్పమునందున్నది. గీతలయందున్న యీకర్మయోగశాస్త్రమునకే పారలౌకికదృష్టిని వదలునట్టి (అనఁగా: అప్రధాన మనుకొను) పాశ్చాత్య పండితులు సద్వర్తనశాస్త్ర మనియు, నీతిశాస్త్రముయొక్క మూలతత్త్వ మనియు, కర్తవ్యశాస్త్ర మనియు, కార్యాకార్యవ్యవస్థితి యనియు, లేక, సమాజధారణ శాస్త్ర మనియు, నాయాలౌకికనామములఁ బెట్టుచున్నారు. మఱియు వారిమార్గములు, నీతిమీమాంసాపైతము లౌకికములుగనే యున్నవి; గాన నిట్టిపాశ్చాత్య పండితులగ్రంథముల చదువుకొనినవారిలో ననేకులు సంస్కృతవాఙ్మయమునందు

సదాచరణముయొక్క, లేక, నీతియొక్క కారణముల నెవరును నిర్ణయించి వ్రాయలే దనియు, మనదేశమునందున్న గొప్పతత్త్వజ్ఞానశాస్త్రము వేదాంతమే యనియు, ప్రస్తుతమందున్న మనవేదాంతగ్రంథములను జూచితిమేని సాంసారిక కర్మల విషయమైనవి, తఱుచుగ నుదాసీనము లగుననియు, నిఁక కర్మయోగ శాస్త్రముయొక్క (అనఁగా: నీతిశాస్త్రముయొక్క) విచార మెక్కడ చేయలే దనియు, వ్యాకరణము, న్యాయము మొదలగు గ్రంథములయందు నీవిచారణయుం డుట శక్యము కాదనియు, స్మృతిగ్రంథములయందు విధులసంగ్రహమే తప్ప మఱేమియు లేదనియు, నాకాలమున మనశాస్త్రకారులు మోక్షముయొక్క- గహనమగువిచారములలో నిమగ్నులయి యుండుటచే సదాచరణముయొక్క, లేక, నీతిధర్మములయొక్క మూలతత్త్వమును వివేచించుట మఱచి యుండిరనియు నను కొనుచున్నారు. మహాభారతమును గాని, భగవద్గీతను గాని, బాగుగ పరిశీలనఁ జేయుచుఁ జదువుకొనిన నీయభిప్రాయ ముండదు; కాని మహాభారత మతివిస్తర మగుటచే దాని నంతయుఁ బూర్తిముగను జదివి, వానియందున్నవిషయములను దెలిసికొనుట కష్టమగును; ఇఁకయు గీత చిన్నదైనను సాంప్రదాయికటీకాకారుల యొక్క యభిప్రాయానుసారముగ దానియందొకమోక్షప్రాప్తియొక్క జ్ఞానమే చెప్పఁబడినదని యెన్నుదురు; కాని యెవరు సన్న్యాసము కర్మయోగము నను నీ రెండుమార్గములును మనదేశమునందు వేదము లున్నప్పటినుండియు నాచరణములో నున్నను, సన్న్యాసమార్గమున నున్నవారికంటె నెప్పుడైనను కర్మయోగము నను సరించువారిసంఖ్య వేయిరెట్లెక్కువగ నున్నదనియు, పురాణేతిహాసములయందు వర్ణింపఁబడినమహాపురుషు లెల్లరును, కర్మయోగమునకే పురస్కర్తలనియు నను కొనరు; కాని వీరిలో నొకరైనను తమ కర్మయోగశాస్త్రమును సమర్థింపవలయు ననుబుద్ధి పుట్టలేదాయేమి? యని యడిగిన, సమస్తజ్ఞానమును బ్రాహ్మణులయం దుండుటచేతను, వేదాంతి బ్రాహ్మణకర్మనిమిత్తమై యుదాసీనుఁడై యుండుట చేతను, కర్మయోగముమీఁద గ్రంథమేమియు రచియింపఁబడలేదని సమాధాన మొసఁగినను జెప్పినను నదియు సయుక్తికము కానేరదు. కారణ మేమి యన: ఉపనిషత్కాలమందును, తదనంతరకాలములందును జనక శ్రీకృష్ణులవంటిజ్ఞానులు క్షత్రియులలో నుండిరి; మఱియు వ్యాసులవారివంటి బుద్ధిమంతు లగుబ్రాహ్మణులు గొప్పగొప్పవారైనక్షత్రియులయొక్క యితిహాసముల వ్రాసియున్నారు. ఈయితి హాసమును వ్రాయుచు నాగొప్పవారిచరిత్రలయందలి రహస్యముల చెప్పనక్కఱ లేదా? యందుమని యారహస్యమనఁగా కర్మయోగము, వ్యవహారశాస్త్రము. కాన

దానిని జెప్పుటకే మహాభారతమున ప్రతిస్థలమునందును సూక్ష్మముగ ధర్మాధర్మముల వివేచింబి, ప్రతిస్థలమునందును జగత్తుయొక్క ధారణపోషణలకు కారణమయినసదాచారముయొక్క (అనఁగా: ధర్మములయొక్కయు, మూలతత్త్వముల యొక్కయు) మోక్షదృష్టిని నదలక గీతలయం దూహాపోహాలచేఁ జెప్పఁబడినది. ఇతరములగు పురాణములలో సైతము నిట్టియనేకములగుప్రసంగములు కలవు; కాని గీతయొక్క తేజము నెదుట యితరములగు వివేచనలకాంతులు ప్రసరింపక పోవుటచే భగవద్గీత యనునది కర్మయోగశాస్త్రమునందు ప్రధానగ్రంథమై యున్నది. ఈకర్మయోగముయొక్క నిజమగుస్వరూపమును పూర్వప్రకరణము నందె సవిస్తరముగ నిరూపించియున్నాను. అయినను గీతలయందు వర్ణింపఁబడిన కర్మాకర్మలయొక్క యాధ్యాత్మికమూలతత్త్వములతో, పాశ్చాత్యపండితులచేఁ బ్రతిపాదింపఁబడిన నీతియొక్కమూలతత్త్వము లెంతపర్యంతము సంబంధించియుండునో యని పోల్చుటయే తులంతప్ప గీతాధర్మములనిరూపణ పూర్ణమయినదని చెప్పుటకు సాధ్యముకాదు. ఈసరిచూచుటలో రెండుపక్షములయందలి యధ్యాత్మజ్ఞానమును చక్కఁగఁ బరిశీలింపనలసివచ్చును; కాని పాశ్చాత్యుల యాధ్యాత్మికజ్ఞానము, మనవేదాంతములయందలి జ్ఞానముకంటె నెక్కువగ నేఁటి వఱకుఁ గనపడుటలేదు. ఈవిషయము నెల్లవారు నొప్పుకొందురు. గావున మన యధ్యాత్మశాస్త్రమును, పాశ్చాత్యుల యధ్యాత్మశాస్త్రమును పోల్చి సరిచూడ నలసిన యవసరి మేమియు లేదు. * కాని నీతిశాస్త్రమునకు శాస్త్రరూపు లుపపత్తి చెప్పలేదని యనేకులు దలఁచుచున్నారో యట్టి నీతిశాస్త్రముతో, లేక, కర్మయోగముతోఁ బోల్చి సరిచూచుటయే మిగిలి యున్నది; కాని యీ యేకవిషయము విచారమే పూర్ణముగఁ బ్రతిపాదించుటకు మఱియొకగ్రంథము వ్రాయవలసినంత

* వేదాంతము, పాశ్చాత్యతత్త్వజ్ఞానముతో సరిపోల్చుటను ప్రొఫెసర్ 'డాయు'సనువాఁడు The Elements of Metaphysics అనుగ్రంథమున నచ్చుటచ్చుటఁ జేసెను. ఈగ్రంథపు రెండవకూర్పు చివర "On the Philosophy of Vedanta" అను విషయమును గుఱించి 1893 స.॥ ప్రొ. డాయుసన్ భరతఖండమునకు వచ్చినప్పుడు బొంబయిరాయలేషియాటిక్ సొసయిటిలో యుపన్యాసము నిచ్చినవిషయము సైతము తెలుపఁబడినది. ఇంతియకాక "The Religion of Philosophy of Upanishads"అను డాయసన్ గ్రంథముసైత మీ విషయమునుంగుఱించి ముఖ్యముగఁ జదువఁదగినది.

యధికముగ నున్నది. అయిన నీగ్రంథమునం దీవిషయమును సంపూర్ణముగ నుప
పాదించుటకు నిడము లేకున్నను దిగ్దర్శనార్థమై దానియం దున్న కొన్ని ముఖ్య
విషయముల నీయుపసంహారమునందు వివేచనఁ జేయుచున్నాను.

సదాచరణము, దురాచరణము, ధర్మము, అధర్మము ననువిషయముల విచా
రించితి మేని యవి జ్ఞానియొక్క కర్మలనే సంబంధించియుండును. కాన నీతి గలిగి
యుండుట కేవలము జడకర్మయందు లేదు. బుద్ధియందే యున్న దని కొందఱము
విచారము చేసిన నెల్లవారికిఁ దెలియును. "ధర్మో హి తేషా మధికో విశేషః"
"ధర్మాధర్మజ్ఞానమే బుద్ధిమంతులగు మనుష్యులకుఁ గలవిశేషము" ఈ వచనము
యొక్క తాత్పర్య మిదియె. ఒకయెద్దు మనలను పొడుచుటచేతనే యది పోట్లగి
యనియు, దయలేనిదయినని యనియు మనము చెప్పుదుము. నిజమే; కాని
యెద్దు పొడిచెనేని దానిపై నెవరును రాజుకడ్డ ఫిర్యాదు (వ్యాజ్యము)
చేయరు. ఒక్కప్రవాహము వచ్చి సస్యము కొట్టుకొనిపోయిన యెడల "అనేకుల
కధికనష్టము గలుగుటచే" నెవ్వరును దానిని దురాచారమని కాని, బంది
పోటు చేయునది యని కాని యనరు. దీనిపై ననేకులు "ధర్మాధర్మముల యొక్క
నియమములు మనుజునియొక్క వ్యవహారములనే సంబంధించియుండునని యొకప్పు
డంగీకరించిన పిదప మనుజునికర్మలయు వలె మంచిచెడుగుల విచారించవలసి
నాగ, నాకర్మలనుండిమాత్రమే లేల చేయరాదు?" అని ప్రశ్నఁజేయుదురు.
ఈ ప్రశ్నకు సమాధానముఁ జెప్పుట యంతకష్టము కాదు. కారణ మేమియన:
అచేతనవస్తువులు, పశుపక్ష్యాదు లగు మూఢ ప్రాణులయొక్క విషయమును వదలి
మనుజునికృత్యములనే విచారించినను వారిలో స్థితము వెఱ్ఱివాండ్రును, నజ్ఞాను
లును, కొందఱము తప్పు చేసినను లోకమున (అనఁగా: వ్యావహారికనియమముల
యందు) క్షమింపఁబడఁ దగినవారని యెన్నఁబడుదురు గాన, మనుజునికర్తల
యందలి మంచిచెడుగులను నిశ్చయించుటకుఁ గర్త బుద్ధిపూర్వకముగ నాకర్మలను
జేసినప్పటికిని నాకర్మలయొక్క పరిణామ మతనికి తెలియునా? తెలియదా? యను
విషయమునే ముఖ్యముగ విచారింపవలసి వచ్చును. ఒకశ్రీమంతుఁడగు గృహస్థుఁడు
ధనమంతో నానుపాదముగ విశేషముగ దానము నిచ్చుట యేమియుఁ గష్టము
కాకేరను; కాని యీవిషయము మనకిష్టమైనను దానియొక్క సత్యము నైతిక
మాహాత్మ్యము నిశ్చయింపవలసివచ్చినప్పుడు సహజముగఁ జేయఁబడినదానమును
మాత్రమే దానిని నిశ్చయింపఁ గూడదు. ఈశ్రీమంతుఁ డగు గృహస్థునిబుద్ధి నిజ

ముగ శ్రద్ధాయుక్తముగ నున్నదా? లేదా? యని చూడవలసివచ్చును. మఱియు దానిని నిర్ణయించుట కీదానము సహజముగ చేయఁబడినది కాదనుటకు హేతువు కొన్నిం పనిచో నాదానముయొక్క యోగ్యత శ్రద్ధాపూర్వకముగఁ జేయఁబడిన దానముతో సమానముగ నున్నదని యెట్లనుకొనవచ్చు? నిదానము శంకించుటకైనను యోగ్యమగు కారణ ముండును. సర్వధర్మాధర్మములను వివేచించినపిదప మహాభారతమునందు కడపట నీవిషయ మొకకథయందు సుందరముగ వర్ణింపఁబడినది. యుధిష్ఠిరుఁడు రాజ్యారూఢుఁడై పిదపఁ జేసిన గొప్పయశ్వమేధమునం దన్నదానముచేతను, ధనదానముచేతను ననేకులు సంతుష్టులై యుధిష్ఠిరుని ప్రశంస చేయ నారంభించిరి. అప్పు డక్కడ కొకముంగిస (నకులము) వచ్చి—"ఈప్రశంస యంతయు వ్యర్థము. పూర్వమునం దీకురుక్షేత్రమునందె యుంఛవృత్తిచేతను (అనఁగా: పరిమార్గయందలిగింజల నేఱుకొని తినుటచేతను) కాలము గడపుచుండిన యొక దరిద్రబ్రాహ్మణుఁడు తానును దారపుత్రులు ననేకదినము లుపవాసములు చేసి యొకదినమున నతిథికి [illegible] లభించిన పేలపిండి నంతను సమర్పించి చేసిన యతిథియజ్ఞమున కీయుధిష్ఠిరుని యజ్ఞము సమానము కాదు." అనిచెప్పెను. (మ. భా. అశ్వ. ౯౦.) ఈ ముంగిసయొక్క ముఖమును సగము శరీరమును బంగారు వికారమైనదిగ నుండెను. యుధిష్ఠిరుని యజ్ఞముయోగ్యత యీదరిద్రబ్రాహ్మణుఁ డతిథి కిచ్చిన మారెఁడు పేలపిండితో సమానమైనది కాదు. ఏలన:—"ఈబ్రాహ్మణుని యింటిలో నతిథుల యుచ్ఛిష్టమునందు పొరలాడుటచే, నాముఖమును సగముశరీరమును బంగారు వికారమైనది; కాని యుధిష్ఠిరునియజ్ఞమంటపమునందు పొరలాడుటచే మిగిలినశరీరము బంగారము కాలేదే" యని యది చెప్పెను. ఇచ్చట కర్మయొక్క బాహ్యపరిణామమును గమనించి యనేకుల కధికహితకరమైనదని మనము కొంచెము విచారించితిమేని యొకయతిథిని తృప్తి నొందించుటకంటె ననేకజనుల తృప్తి నొందించుయోగ్యత లక్షమడుంగు లధిక మని నిర్ణయింపవచ్చును; కాని కేవలము ధర్మదృష్టిచేఁ గాకపోయినను, నీతిదృష్టిచే మాత్రము చూచిన నీనిర్ణయము సరిగ నుండునా? ఉండదు. ఏలన: ఎవరికైనను పుష్కలముగు ద్రవ్యమును సంపాదించుట గాని, లేక, లోకోపయోగార్థమై గొప్పగొప్పపనులు చేయుట గాని సంభవించుట వారిసద్వర్తనము ననుసరించియే యుండును. మఱియు దరిద్రుఁడగు బ్రాహ్మణునకు గొప్పయజ్ఞము చేయుట సాధ్యము కానిహేతువుచే నతఁడు యథాశక్తిగఁ జేసిన స్వల్పకృత్యముయొక్క నైతికమగు, లేక, ధార్మికమగు మూల్యము తక్కువ యగునేని దరిద్రుఁడు

శ్రీమంతునివలె నీతిమంతుఁడును ధార్మికుఁడు ననుటకు చెప్పుడు సాధింప నక్కఱ లేదని సిద్ధాంత మగును. ప్రకృత కథయం దాత్మస్వాతంత్ర్యానుసారముగ తనబుద్ధిని శుద్ధముగ నుంచుట బ్రాహ్మణుని యధీనమై యుండెను. మఱియు నతని స్వల్పకృత్యమును బట్టి యతనిపరోపకారబుద్ధి యుధిష్ఠిరుని బుద్ధియంత శుద్ధముగానే యున్నదనుటయందు నేమియు సంశయము లేదు. అతనియొక్కయు, నతనిస్వల్పకృత్యముయొక్కయు నైతికమూల్యమును యుధిష్ఠిరుని మహాయజ్ఞముయొక్క నైతికమూల్యముతో సమానమైనదే; వేయేల? దరిద్రుఁడును ననేక దినము లుపవాసము చేయువాఁడును, అనఁగ, బ్రాహ్మణుఁ డన్నదానముచే నతిథిప్రాణముల సంరక్షించినపుడు చేసిన స్వార్థత్యాగమునుబట్టి యాతనియొక్క బుద్ధి యెంత శుద్ధమైనదియు స్పష్టమగుచునే యున్నది. కావున మేమియనఁ: ధైర్యాది గుణములవలె శుద్ధబుద్ధియొక్క నిజమైనపరీక్ష కష్టకాలమునందె చేయవలయు ననువిషయము నెల్లవారు సమ్మతింతురు కాన, సంకటకాలమునందునైతే మెవరి యొక్క నైతికముగు సత్యము చలింపదో వాఁడె సత్యముగు నీతిమంతుఁ డని కాంటనువాఁడు నైతము తనసీతిగ్రంథారంభమునఁ జెప్పెను. ముంగిసయొక్క యభిప్రాయము నిదియె, కాని రాజ్యారూఢుఁడయిన పిదప (అనఁగా: సంపత్కాలమునందు) చేయఁబడిన యొక్కయశ్వమేధముచేఁగాక యంతకుమునుపు (అనఁగా: ఆపత్కాలమునందు, లేక, యనేక ప్రతిబంధములు కలిగినప్పుడు) బ్రాహ్మణుని శుద్ధబుద్ధివలె యుధిష్ఠిరుని శుద్ధబుద్ధి పరీక్షింపఁబడినది; కావున ధర్మాధర్మనిర్ణయముయొక్క పైనఁజెప్పఁబడినన్యాయముచేత యుధిష్ఠిరుఁడు ధార్మికుఁడె యని మహాభారతకారుని సిద్ధాంతము గాన నతఁడు ముంగిస నిందించుచున్న దని చెప్పెను. అయినను, అశ్వమేధము చేయువానికిఁ గలుగుగతియే బ్రాహ్మణునకు లభించినదని చెప్పఁబడుటచే బ్రాహ్మణుని కర్మసంబంధమైనయోగ్యతయు, యుధిష్ఠిరుని యజ్ఞముకంటె యధికముకాక పోయినను నిరెంటి యొక్కయు నైతికమును, ధార్మికము ననుమూల్యము, సమమైనదే యని మహాభారతకారుని యభిప్రాయము నిర్వివాదాంశము. వ్యవహారమునందునైన మీన్యాయము ననుసరించియే యొకానొకలక్షాధికుఁడు ధర్మకృత్యమునకు వేయిరూప్యము లిచ్చినను, దరిద్రుఁ డొక్కరూప్యము నిచ్చినను వారిరంటియొక్క నైతిక మగుమూల్యము సమానమే యని యెన్నుదుము. చందా యనుశబ్దమునుండి యీదృష్టాంత మెవరికైనను క్రొత్తదిగా నెన్న నగును. మహాభారతమున ముంగిసకథయందుఁ జేయఁబడిన ధర్మములయొక్క వివేచనయందే—

"సహస్రశక్తిశ్చ శతం శతశక్తిర్దశాపి చ,
దద్యాదపశ్చ యః శక్త్యా సర్వే తుల్యఫలాః స్మృతాః."
(మ. భా. అశ్వ. ౯౦. ౯౭)

"వేయి గలవాఁడు నూఱును, నూఱు గలవాఁడు పదియును, లేక, యెవ రయిన యథాశక్తిగ కొంతనీళ్లను నిచ్చినను వారెల్లరును తుల్యఫలులు, అనఁగా: సమానమైన యోగ్యత గలవారుగనే యున్నారు"—అని యున్నది. మఱియు, "పత్రం పుష్పం ఫలం తోయం" (గీ. ౯. ౨౬) అను నీగీతావాక్యముయొక్క తాత్పర్యమును నిదియే. మనధర్మములయందె కాక, క్రైస్తవధర్మములయందును నీసిద్ధాంతమే యంగీకరింపఁబడినది. "దైవముచే నెవరికి పుష్కలముగ నీయఁబడినదో వారినుండి యధికఫలము నపేక్షింతుమన్నారు." (ల్యూక్. ౧౨. ౪౮). అని క్రీస్తు నొకచోట చెప్పెను. ఒకదినమున క్రీస్తు దేవాలయమునకు పోఁగా, ధర్మార్థమై ద్రవ్యము సేకరించుటకుఁ బ్రారంభించిరి. అప్పుడచ్చో నత్యంతదరిద్రురాలగు నొకవిధవ తనవద్దనున్న రెండుపైసలను ధర్మార్థ మీయఁగాఁ జూచి "యీయామె యితరులకందఱికంటె గొప్పధర్మము నాచరించిన" దని క్రీస్తు తాను చెప్పినట్లు బైబిలులో మఱియొకచోట చెప్పఁబడినది. (మార్క్. ౧౨. ౪౩. మఱియు. ౪౪) కర్మయొక్క యోగ్యత కర్తయొక్క బుద్ధింబట్టి నిశ్చయింపవలసి వచ్చును. కర్తయొక్క బుద్ధి శుద్ధముగనేని చిన్నకర్మ యైనను గొప్ప కర్మలకంటె ననేకసమయములయందు గొప్పకర్మలయొక్క నైతిక మగుయోగ్యతను పొందుననువిషయమును క్రీస్తుకూడ నొప్పుకొని యున్నాఁడని దీనిని బట్టి స్పష్టమగును. విరుద్ధపక్షమునందు (అనఁగా: బుద్ధి శుద్ధము కానప్పుడు) కర్మలయొక్క నైతికమూల్యముపై దాని కేమి మార్పు సంఘటిల్లునో విచారించితిమేని హత్య చేయుట యనుకార్యమొక్క తీరే కాన్పించును; కాని తన్ను జంపవచ్చువప్పుడు స్వసంరక్షణార్థమై చంపుటయు, నొకానొక శ్రీమంతుఁడగు పాంథుని ద్రవ్యమును దోఁచుకొనుటకై మార్గమధ్యమున వానిం జంపుటయు ననునీరెండువిషయములును నైతికదృష్టిచే సమములయినవి కావు. జర్మనుపండితుఁడగు షిల్లర్ అనువాఁడీవిధమగు నొక ప్రసంగమును తనయొక్క "విలియంటెల్" అను పేరుగలనాటకముయొక్క కట్టకడపట వర్ణించెను. మఱియు నచ్చట నతఁడు బుద్ధియొక్క శుద్ధాశుద్ధతలంబట్టి బాహ్యమున సమానములయిన రెండుకృత్యములయందును గలదని చెప్పినభేదమే స్వార్థత్యాగమును, స్వార్థహత్యయు ననువానిలో నున్నభేదము. కర్మలు చిన్నవైనను,

పరిగణనము లేదు. వానిలో నైతికదృష్టిచే సంభవించు భేదమే హేతుభూతమగు కర్తచే సంభవించుచున్నదని దీనివలన స్పష్టమగుచున్నది. ఈ హేతువునే, ఉద్దేశము, వాసన, బుద్ధి యని చెప్పుచున్నారు. కొందఱు మేమి యన: బుద్ధిశబ్దమునకు వ్యవసాయాత్మక మగు నింద్రియమని శాస్త్రీయార్థమైనను, జ్ఞానము, వాసన, హేతువు ననునవి యన్నియు బుద్ధీంద్రియముయొక్క వ్యాపారఫలములే యగుటచే వానిని కూడ బుద్ధి యని చెప్పుట వాడుకయై యున్నది గాన, స్థితప్రజ్ఞునియొక్క సామ్యబుద్ధియందు వ్యవసాయాత్మకబుద్ధియొక్క ధర్మము చేరునని పూర్వమే యందు చెప్పఁబడినది. యుద్ధము చేయుటచే ననేకజనములకు కల్యాణము గలుగునో మొదలగు నైతికప్రశ్నము నెప్పుడు గలుగునో యప్పుడు యర్జునునకు భగవంతుఁడు చెప్పెను. పైఁగా, భగవంతుఁడు "నీవు యుద్ధము చేయుటచే భీష్ముఁడు చచ్చునా? ద్రోణుఁడు చచ్చునా యను ప్రశ్న గాదు" అనియు "నీవే బుద్ధితో యుద్ధము చేయుటకు సిద్ధపడియున్నావను ప్రశ్న" యనియు, "నీయొక్క బుద్ధి స్థితప్రజ్ఞునిబుద్ధివలెనై యున్నచో, ఆ శుద్ధము, పవిత్రము నగు బుద్ధితో నీయొక్క కర్తవ్యములను చేయుచుండ భీష్ముఁడు గాని, ద్రోణుఁడు గాని మృతులైనను ఆ పాపము నిన్ను తగుల దనియు, భీష్ముని చంపుట యను ఫలమును కావలెనని కోరి, నీవు యుద్ధము చేయుట లేదనియు, నీవు జన్మము నొందలేని వాని కొఱకుగా లభించియుండు రాజ్యముయొక్క విభాగమును నీ వడిగితి వనియు, అట్లయినను యుద్ధము తప్పిపోవునని తపస్సు చేసినను నీ పాపము పోదనియు, శౌర్యము, ధైర్యము అను సద్గుణములచే కార్యము నెఱవేర్చినవాఁడు మేమియు లేకపోవుటచే నీవు యుద్ధకార్యమును చేయుటలో దోషమే లేదనియు, పైఁగా ధర్మయుద్ధమునందు క్షాత్రధర్మమగు వాక్యము నంగీకరించుటకై బ్రాహ్మణుఁడై భిక్షాటనమును చేసినను యోగ్యతకు తగని ఆ క్షత్రియధర్మము ననుసరించి, లోకసంగ్రహార్థమై యా వాక్యము యుద్ధముచే సంపాదించుకొనుట నీకు కర్తవ్యమే యగుననియు చెప్పెను. (మ. భా. ఉ. ౭౨ మఱియు ౭౩; వనపర్వ 33. ౪౮. మఱియు. ౫౦) భగవంతుని శ్రేష్ఠమగు వివాదము ననుసరించియే వ్యాసులవారు శాంతిపర్వమునందు యుధిష్ఠిరునకు సమాధానమును గలుగఁజేసిరి (శాం. అ. ౨౩. మఱియు. ౨౪.); కాని కర్మాకర్మనిర్ణయార్థమై బుద్ధి యొకటియే శ్రేష్ఠమని యంగీకరించినను శుద్ధబుద్ధి యనఁగా నేమియో యిష్టము చెప్పుట యావశ్యకమగును. కొందఱు మేమియన: మన

న్మను బుద్ధియు ననునవి ప్రకృతియొక్క వికారములు. అవి పుట్టుకలోనే సాత్త్విక
ములు, రాజసములు, తామసము లని మూఁడువిధములు. కావున బుద్ధికంటెను
పరమం బున్న నిత్యమగు నాత్మయొక్క సర్వభూతములయందును నొకటిగ నుండు
స్వరూపమును దెలిసికొని యారీతిగనే కార్యాకార్యముల నిర్ణయించు బుద్ధినే
యీశాస్త్రమునందు శుద్ధము, లేక, సాత్త్వికమని చెప్పవలయు నని గీతయందు
చెప్పఁబడి నది. ఈసాత్త్వికబుద్ధినే సామ్యబుద్ధి యనియు ననెదరు. మఱియు దాని
యందున్న 'సామ్య' శబ్దమునకు సర్వభూతాంతర్గత మగునాత్మయొక్క యేకత్వ
మును సామ్యమును దెలిసికొనునది యని యర్థము. ఏబుద్ధి యీసామ్యమును
దెలిసికొనదో యది శుద్ధమును సాత్త్వికమును కాదు. [illegible]విషయము
నందు సామ్యబుద్ధి యీరీతి శ్రేష్ఠ మని యంగీకరించిన పిదప బుద్ధియొక్క యీ
సమతను లేక సామ్యము నెట్లు తెలిసికొనవలయు నను ప్రశ్న పిదప వెలువడును.
కారణమేమి యనఁగ: బుద్ధి యనునది యంతరింద్రియమగుటచే నది మంచిదై
యున్నదో చెడుదై యున్నదో నేత్రములకు గోచరము కాదు. కావున బుద్ధిసమము
గను, శుద్ధముగను నున్నదా! లేదా యని పరీక్షించుటకు మొదట మనుజుని
బాహ్యాచారముల వైపునకు దృష్టిని వ్యాపింపఁ జేయవలయును; లేనియెడల
నాయొక్క బుద్ధి మంచిది యని నోటితో చెప్పి కావలసిన పను లన్నియు చేయు
టకు నారంభించును. కావున నిజమైన బ్రహ్మజ్ఞాని యనువానియొక్క స్వభా
వమునుండియే తెలిసికొనవలయును. మాటలు మాత్రమే చెప్పువాఁడే యైనచో
వాఁడు నిజముగ సాధువు కాఁడని శాస్త్రమునందు సిద్ధాంతీకరింపఁ బడినది.
భగవద్గీతలయందు స్థితప్రజ్ఞునియొక్క, లేక, భగవద్భక్తునియొక్క లక్షణములను
చెప్పుచు నట్టి పురుషుఁడు జగత్తునం దితరులతో నెట్లు సంచరింపవలయునో
యీవిషయమే ముఖ్యముగ వర్ణింపఁబడినది; మఱియు పదునాఱవయధ్యాయము
నందు జ్ఞానముయొక్క వ్యాఖ్యానము సైత మీయుద్దేశముతోడనే చేయఁబడి
నది. (అనఁగా: జ్ఞానముయొక్క స్వభావముపై నేమి పరిణామము సంఘటిల్లునో
చెప్పఁబడినది). బ్రహ్మజ్ఞానమును బొత్తిగ వదలివేయవలయునని గీతలు చెప్పుట
లేదని యిందువలనఁ స్పష్టముగఁ గన్పట్టును. కాని యొకానొకనియొక్క బుద్ధి
సమముగ నున్నదా లేదా, యని పరీక్షించుటకు వానిబాహ్యకర్మలును
నడతయు ముఖ్యసాధనములు. సంకటకాలమున నవి మిక్కిలి ముఖ్యసాధనములు;
కావున నొకబాహ్యవర్తనమును బట్టియే పొరపాటు లేకుండ నితరు[illegible]

పరీక్షించుట సాధ్యము కాదనియు, గుర్తు నుంచుకొనవలయును. కారణ మేమి యన: ఆయా సమయములయందు బాహ్యకర్మ మల్పమయినను దానియొక్క నైతిక మగు మూల్యము గొప్పదియే యగునని నకులోపాఖ్యానముం బట్టి సిద్ధ మగు చున్నది. కావున బాహ్యకర్మ కొలదిదియైనను గొప్పది యైనను, ఒకనికి సుఖకర మైనను అనేకులకు సుఖము నిచ్చున దైనను బుద్ధి పూర్తిగ శుద్ధమగుటకు నింత కంటె నెక్కువ మాహాత్మ్యము నిచ్చి యీబాహ్యకర్మలనుం బట్టి మాత్రము విచారించిన నీతిమత్తకు యోగ్యమగు నిర్ణయము కానేరదని మనశాస్త్రకారులు నిశ్చయించిరి. మఱియు దీనిం బట్టియే కర్మకంటె బుద్ధి శ్రేష్ఠము. (గీ. ౨. ౪౯) అని గీతలోని కర్మయోగమునందు సమము, శుద్ధము నగు బుద్ధికే (అనగా: వాసనకే) ప్రాధాన్య మియ్యఁబడినది. గీతకంటె నర్వాచీనమగు నారదపాంచరాత్రము లనుపేరు గలభాగవతధర్మములయందున్న యొకగ్రంథమునందు మార్కండేయులు.—

> "మానసం ప్రాణినా మేవ సర్వకర్మైక కారణమ్,
> మనోనురూపం వాక్యం చ వాక్యేన ప్రస్ఫుటం మనః."
>
> (నా. పం. ౧. ౭. ౧౮.)

"లోకులయొక్క సర్వకర్మలకును మనస్సే యొక (మూల) కారణము. మాట యామనస్సు ననుసరించి యుండును. సంభాషణను బట్టియే మనస్సు ప్రకట మగును." అని నారదునకుఁ జెప్పిరి. మనోనిశ్చయము గలిగినపిదప సర్వకర్మలును సంఘటిల్లుచున్న వని సారాంశము. కావున కర్మాకర్మల నిర్ణయించుటకు గీతల యందున్న శుద్ధబుద్ధియొక్క సిద్ధాంతమునే బౌద్ధగ్రంథకారులు సైతము స్వీక రించిరి. ఉదాహరణము. ధమ్మపద మనుపేరు గలబౌద్ధులయొక్క ప్రసిద్ధమగు నీతి గ్రంథారంభము:—

> "మనోపుబ్బంగమా ధమ్మా మనో సేట్ఠా మనోమయా,
> మనసా చే పదుట్ఠేన భాసతి వా కరోతి వా.
> తతో నం దుక్ఖ మన్వేతి చక్కం వ వహతో పదం."

"మొదట మనోవ్యాపారము నదంతరమున ధర్మాధర్మములయాచరణయును సంభవించును. గాన నీవిషయమునందు మనస్సే ముఖ్యము; మనస్సే శ్రేష్ఠమగు టచే నీసర్వధర్మములును మనోమయములే యని చెప్పవలయును. కావున కర్త యొక్క మనస్సు శుద్ధము గాని, దుష్టము గాని యగునో భాషణమునకును, కర్మ కును వంతమంగి చెడుగులు సంఘటిల్లును గాన వాని ననుసరించియే యతనికి, సుఖ

దుఃఖములును ప్రాప్తములగు" నని యున్నది. * అటుపై యొక్క పర్యాయము పూర్తిగ శుద్ధమును నిష్కామము నయినమనస్సు గల స్థితప్రజ్ఞుఁ డగుపురుషునివల ననే పాపమును సంభవించుటకు శక్యము కాదు. అన్నిపనులను చేసినను నతనికి పాపపుణ్యము లంటవని యిందలిసారాంశము. దీనినిబట్టి యుపనిషత్తులలోను, గీత యందును చేయఁబడిన కర్మవిషయనుమానము పైతము (కౌషీ. ౩. ౧; గీ. ౧౮.౧౭) బౌద్ధులకు సమ్మతమే యని స్పష్ట మగును. కావున నర్హతుఁడు (అనఁగా: పూర్ణావస్థ నొందినపురుషుఁడు) తప్పక శుద్ధుఁడును, నిష్పాపుఁడు నయి యుండునని బౌద్ధ గ్రంథములలో ననేకస్థలములయందు చెప్పఁబడినది. (ధమ్మపద. ౨౯౪; ౨౯౫; మిలింద ప్రశ్న. ౪. ౫. ౭).

నీతినిర్ణయమును కార్యమును సదసద్వివేకదేవతకే స్వాధీనము చేయుపాశ్చాత్యులయాధిదైవిక పద్ధతియు "అనేకుల కధిక హితము దేనిలో నున్నది?" యని బాహ్యపరీక్ష మాత్రము చేసి నీతినిర్ణయించునట్టి పాశ్చాత్యాధిభౌతిక పద్ధతియు నను నీరెండును లేక దేశీయములును, శాస్త్రీయములు నగుకట్టుబాట్లను బట్టియు పూర్ణము లనియు పైవివేచనను బట్టి సహజముగఁ దోఁచును. కారణమేమియన: సదసద్వివేక మనునొక దేవత గాని, వస్తువు గాని లేదు. వ్యవసాయాత్మకబుద్ధి యందే యది యంతర్భావము నొందును. మఱియు నటులంతర్భావమును చేయుదుమేని ప్రతిపురుషునియొక్కయు స్వభావమును బట్టి యతనిసదసద్వివేకబుద్ధి సాత్త్వికము, రాజసము, తామసము నగును. గాన దానియొక్క కార్యాకార్యనిర్ణయమెల్లప్పుడును తప్పు లేనిదిగ నుండుటకు వీలులేదు. మఱియు "అనేకుల కధికసుఖము" దేనిలో నున్నదో పరీక్షించునట్టి భౌతికనీతిపక్షము చేసినమాత్రమే నీతిమత్తను సిద్ధాంతీకరించితి మేని కర్తలను చేయుపురుషునియొక్క బుద్ధి నేమియు విచారించినటుల కానేరదు. ఒకానొకఁడు తన కార్యముయొక్కయు వ్యభిచారముయొక్కయు ననిష్టములను బాహ్యపరిణామములను మాత్రము శక్య మగునంత తగ్గించుటకు, లేక, రహస్యముగ నుంచుటకు మొదటనుండియు జాగరూకతతో

---

* ఈపాళీశ్లోకమున కనేకులు కర్త్యర్థములను చేయుచున్నారు; కాని యీశ్లోకము కర్మాకర్మనిర్ణయార్థమై మన కున్నట్లున్నదని చూపవలయునని సిద్ధాంతము ననుసరించి రచియింపఁబడినదని మాయభిప్రాయము. మాక్సుముల్లరుగారు వర్చినధమ్మపదముయొక్క యాంగ్లేయభాషాంతరీకరణమునం దీశ్లోకము మీఁది టిప్పణిచూడుఁడు. S. B. E. Vol. X. p.p. 3, 4.

నుండి యేదైనను కుటిలముగు పన్నుగడను చేసి నేని, యతనిదుష్కృత్యము లాధి
భౌతిక దృష్టినే నంతగ నిందింపఁదగినది కాదని చెప్పవలసివచ్చును. కావున
కేవలవైదికధర్మమునందే కాయిక, వాచిక, మానసిక శుద్ధతయొక్క యావశ్యకత
వర్ణింపఁబడలేదు.(మను. ౧౨. ౩-౮;౯. ౨౯)ఇఁక నేమి యన: బైబిలులో స్థూలము,
వ్యభిచారమను పాపము కేవలకాయికమే యనక పరస్త్రీని పురుషుఁడును, పర
పురుషుని స్త్రీయును, వాంఛించుటయు వ్యభిచారమునందే గణింపఁబడినది.(మాథ్యూ
౫. ౨౮); మఱియు బౌద్ధధర్మమునందును స్థూలము కేవలకాయికమే కాక వాచిక
మును మానసికమును నయినశుద్ధత స్థాపితి మావశ్యకమునుంచవలయునని చెప్పఁబడినది.
(ధమ్మపద. ౯౬.౩౯౧. చూడుము)మఱియు గీతయందుఁగ యింతకంటె నధికముగ విచా
రించి,"బాహ్యసుఖమునటుండనిమ్ము పరమసాధ్య మని యెంచుమని ప్రేమనుమఱియును
ప్రతిరాష్ట్రమును నాశమసాధ్యమగురాష్ట్రసుఖమును సంపాదించుకొనునిమిత్త
మయి ప్రయత్నము చేయుటచే నొండొరులకు కలహము సంభవించునమ్ము" నని చెప్పు
చున్నాఁడు. బాహ్యసుఖము నొందుటకు సంపాదింపు బాహ్యసాధనములు తెలియు
చుగ నితరులసుఖమును లోపింపనీయక మనము లక్ష్యపెట్టుకొనుట కర్తవ్యము.
సామ్యబుద్ధియే పరమసాధ్యమని యెంచుచేని దానినిమిత్తమై ప్రయత్నించినప్పు
డట్టియుపద్రవ ముండదు. ఏలన: ఈయాత్మస్వభావమాత్రమము (అనఁగా: ఇతరుని
సుఖమున కడ్డురాక యొకనిసుఖమును వాని పొందుటకు శక్యమగును). ఇది యొ
కాక యాత్మైక్యమును తెలిసికొని సర్వభూతములయందును సమముగఁ బ్రవర్తించు
స్వభావముగలవారియొక్క చేయుపాఁడుగ కామ్యముగఁ గాని,బహిరంగముగఁ గాని,
యేవిధముగు దుష్కృత్యమును చేయుట సంభవింపదు గాన,"అనేకులకధికసుఖము
గలుగుపని యెప్పుడును విచారించి చేయుచుండుము," అనియు నతనికి చెప్పవలసి
యావశ్యకత యుండదు. కారణ మేమి యన: మనుజుఁ డెవఁడగనే, యేకార్యము
నైనను సారాసారమును విచారించి చేయువాఁడని యర్థమగుచున్నది. నైతికకర్మ
యొక్క నిర్ణయముకొఱకు నాత్రము సారాసారవిచార సామర్థ్యము కాదు.
ఈసారాసారములను విచారించునప్పు డంతఃకరణ మెటులుండవలయునో తెలిసి
కొనుట ముఖ్యకర్తవ్యము. కారణమేమి యన: ఎల్లవారియంతఃకరణములు నొక
విధముగ నుండవు. కావున నంతఃకరణమందు దప్పక సామ్యబుద్ధి స్థాపింపుమనే
యుండవలయునని చెప్పితిమేని, యనేకులహితముయొక్క సారాసారవిచారమే
కాక, భూతములయొక్క గాని, లేక, ప్రాణిమాత్రముయొక్క గాని హితమునం
దలి సారాసారముల వైపున కారణమని తెలుఁగఁ జెప్పనక్కఱలేదు. మానవ

జాతియందున్న ప్రాణులసంబంధములోనే కాక, నోరులేని జంతువులసంబంధములో స్థిరము మనుష్యునకు కొంతకర్తవ్య ముండును; గాన దానిని కార్యాకార్యశాస్త్రములయందుఁ జేర్పవలయునని పాశ్చాత్యపండితులుసైత మిప్పుడు చెప్పనారంభించిరి. మఱియు నివ్యాపకమగుదృష్టితో చూచిన, యనేకుల కధికహితమను దానికంటె సర్వభూతహిత మనుశబ్దమె యధికవ్యాపకమైనది గాన సామ్యబుద్ధియందివి యన్నియుఁ జేరును. ఒకానొకబుద్ధి శుద్ధమును, సమమును కాలేదని యనినచో "అనేకుల కధికసుఖము" ఏపనులవలనఁ గలుగునదియు నిశ్చయించుట యను పని యతనికి తప్పులేకుండఁగ నేర్పఁజాలు శక్తియున్నను నీతిధర్మమునైపున కతఁడు ప్రవర్తించుటకు వీలులేదు. కారణమేమి యనఁ: ఏకార్యమునైపున నైనను ప్రవర్తించుట యను పని శుద్ధమగు మనస్సుచేయవలసియే యున్నది. శుద్ధము గానిమనస్సు చేయఁజాలదు. శుద్ధమనస్సులేనిది మనుజునియొక్క స్వభావమును, లేక, మనస్సును పరిశీలించుటకు నీకేమియు సాధనము లేదు. అతఁడు చేసినసర్వయము సరిగా నుండెనే యనుటమాత్రముచేఁ గర్తవ్యాకర్తవ్యములయొక్క సరియగుననియు, నీకార్యము నీతివేలునని యొకనైనఁ జెప్పినను, వారును సత్యము వాడినవారు కారు. కారణ మేమి యనఁ: సుఖదుఃఖములన నేమైనను, సామాన్యముగ నందఱకును దెలిసినను నన్నివిధములగు సుఖదుఃఖముల తారతమ్యమును విచారించునప్పుడే సుఖదుఃఖముల కేవిలువ యున్నదియు మొదటనే నిశ్చయింపవలసియున్నది. మఱియు నీపని చేయుటకు వేఁడిన కొల్పుయంత్రముగాటి యొక్క బాహ్యసాధన మిప్పుడుగాని యిటు పిమ్మటఁగాని యుండుట సంభవింపదు; గాన సుఖదుఃఖములకు తగినవిలువను నిశ్చయించుట యనుపని ప్రతిమనుజుఁడును తనకుఁ దనమనస్సుచేతనే చేయవలసియున్నది; కాని నానాటివాఁడే యిటుముఁడును నాత్మౌపమ్యబుద్ధి మనస్సునందుఁ దము గానివాఁడు పరులసుఖదుఃఖముల తీవ్రతను బాగుగఁ దెలిసికొనుట కెప్పుడును వీలులేదు; గాన నీసుఖదుఃఖములయొక్క సత్యమగు మూల్యమును చెప్పుట కతనికి సాధ్యము కాదు; మఱియుఁ దారతమ్యనిర్ణయమునైన యతనిచేఁ జేయఁబడిన సుఖదుఃఖముల విలువలలోనే సహజముగ భేదములుగలది గాన, దానింబట్టి గుణనలెక్కను, నాతనిచేఁ జేయఁబడిన లెక్కయంతయు తప్పిపోవును. కావున "అనేకుల కధికసుఖము" ను జూచుట యను వాక్యమునందున్న 'చూచుట' యను క్రియ కెలెక్కను సరియగుట యని యర్థము చేయక యాత్మౌపమ్యము గలిగినదియు, నిర్లోభమయినదియు, బుద్ధితోన నేకులగుపరులయొక్క సుఖములయందలి యథార్థమగుమూల్యమును మొదట నిశ్చయించుట యని యర్థముఁ జేసినచో, సర్వ

భూతములయందు సమానమగు శుద్ధము నగుబుద్ధియే నీతిమత్తకు నిజమగు బీజమగునని తుదకుఁ జెప్పవలసివచ్చును. నీతిమత్త యనునది నిర్మమము, శుద్ధము, ప్రేమపూర్ణము, సమము, సత్ప్రశీలము నగునంతఃకరణముయొక్క ధర్మమయి యున్నది. కేవలము సారాసారముయొక్క ఫలము గాదు. కావుననే భారతయుద్ధానంతరమందు ధర్మరాజు రాజ్యము నేలెను గాన పుత్త్రునియొక్క పరాక్రమముచే కృతార్థురాలయిన కుంతి, ధృతరాష్ట్రునితో, వానప్రస్థాశ్రమధర్మము నాచరించుటకై యడవికిఁ బోవునప్పుడ నేకుల కధికహితమును జేయుమందుమని చెప్పక “మనస్తే మహదస్తు చ”— “నాయనా! నీయొక్క మనస్సు ఎప్పుడు గొప్పది యగుఁ గాక”— (మ. భా. ఆశ్ర. ౧౭. ౨౧)యనియే తుదకుఁ జెప్పెను. అనేకుల కధికసుఖము దేనివలనఁ గలుగునో విచారించుటమాత్రమే నీతివాక్య నైతికసత్యమును, శాస్త్రీయమును, సులభము నైన పరీక్ష యని పాశ్చాత్యపండితులు చెప్పుటచేఁ దనకెల్ల యితరులందఱును శుద్ధమనస్సు గలవారయి యున్నారని మొదట నొప్పుకొని పిదప నీతియొక్క నిర్ణయము నేరీతిగఁ జేయవలసినదియు చెప్పినట్లు కాన్పించుచున్నది; కాని యీపండితు లొప్పుకొనిన విషయము సత్యము కాదు; కావున దానియందున్న నీతినిర్ణయతత్త్వము లేక దేశయములును నపూర్ణములు నగును. వారియొక్క వ్రాతలఁ బట్టియే మనస్సు స్వభావముగ మిక్కిలి పరిశుద్ధమైనదియు, పాపమునుండి భయపడునదియు నగునట్లు ప్రయత్నించుటకు మాఱుగ నెవ్వరైనను తమకర్మలయొక్క బాహ్యపరిణామమును పరిశీలించిన చాలు నని భ్రమపుట్టును. మఱియు స్వార్థపరత్వమును వదలనివారు, యంత్రధారులు, కుర్కర్మములతో వాదించువారు, వేషధారులు నగుదురు (గీ. ౩. ౬). కావున ముక్తిమార్గమునకు సమాజమునకు వారివలన నష్టము గలుగవచ్చును. కావున నీతిమత్తయను కసోపలముతో పరీక్షించినను కర్మయొక్క కేవలబాహ్యపరిణామమును విచారించుట యనుమార్గము అపూర్ణమును కృపణము నగునని నిశ్చయించి బాహ్యకర్మలను బట్టియే వ్యక్త మగునదియు, సంకటసమయమునందు స్థిరము దృఢముగ నుండునదియు నగు సామ్యబుద్ధియే యీకర్మయోగమునందు తుదకు శరణు పొందవలయును. జ్ఞానయుక్తమును, సంపూర్ణము నగు శుద్ధబుద్ధి యనునదియే సదాచరణమునకు సత్యమగు నికసోపలముగ నున్నది యని గీతయందు చేయఁబడిన సిద్ధాంతమే పాశ్చాత్యాధిభౌతికాధిదైవికమతములకంటెను మిక్కిలి నిర్దోషముగ నున్నది యని నేను నిశ్చయించుచున్నాను.

నీతిశాస్త్రముపై నున్నయాధిభౌతికములు నాధిదైవికములు నయినగ్రంథములను వదలి యాధ్యాత్మికదృష్టిచే నీతిని విచారణ చేయుపాశ్చాత్యపండితులు

గ్రంథములఁ జూచితి కేని నీతిమత్తను నిర్ణయించుట యనుకార్యములో గీతల యందు వలె వానియందును కర్మకంటె శుద్ధమగుబుద్ధికే, విశేష ప్రాధాన్య మీయఁ బడినట్లు స్పష్టముగఁ గాన్పించును. ప్రసిద్ధుఁడగు కాంటను జర్మనుతత్త్వవేత్త వచించిన నీతియొక్కయు నాధ్యాత్మిక మగుమూలతత్త్వమును రెండవనీతిశాస్త్రముపై నున్న యితరగ్రంథముల నుదాహరణముగఁ గైకొనుము. కాంటు * సర్వభూతాత్మైక్యముయొక్క సిద్ధాంతమును వ్రాయకపోయినను, వ్యవసాయాత్మకము, వాసనాత్మకము నగుబుద్ధినే సూక్ష్మముగ విచారించి, (౧) యేకర్మయొక్క నైతికమూల్యమునైనను నాకర్మవలన నెంతమందికెంతసుఖము గలుగునని బాహ్యపరిణామముఁ బట్టియే నిశ్చయింపక కర్మను జేయువానియొక్క వాసన యెంత శుద్ధమైనదియు పరిశీలించియే నిశ్చయింపవలసినది యనియు, (౨) మనుజునియొక్క యీవాసన, లేక, వాసనాత్మక మగు నీబుద్ధి యింద్రియసుఖములయందు లోభము గలది గాక, యెల్లప్పుడును శుద్ధమగు (వ్యవసాయాత్మిక)బుద్ధియొక్క యాజ్ఞయందు (అనఁగా: నీబుద్ధిచే నిశ్చయింపఁబడిన కర్తవ్యాకర్తవ్యములయొక్క నియమానుసారముగ) నడుచుచు నుండెనేని యది శుద్ధమును, పవిత్రమును స్వతంత్రము నని యెఱుంగ వలయు ననియు, (౩) ఇంద్రియజయమును జేయుటచే నీవిధముగ చిత్తశుద్ధి గల్గినవాని కేవిధమైన నీతి నియమమును విధింప నవసరము లేదనియు, ఈ నీతినిబంధనము సామాన్య మనుజుల నిమిత్త మేర్పడెననియు, (౪) ఇట్లు చిత్తశుద్ధి గలిగిన నిదపఁ బోఁచినపని యెవరెవరె యితరులను చేసినదో నేమియగునో యని విచారించి చెప్పవలసినదనియు, (౫) వాసనయొక్క యీశుద్ధతకును స్వతంత్రతకు నుపపత్తి కర్మసృష్టిని వదలి బ్రహ్మసృష్టిలోనికిఁ బ్రవేశించినఁ దప్ప కుదురనేర దనియు నిశ్చయించెను; కాని యాత్మయు బ్రహ్మసృష్టియు నను వానిసంబంధములో కొంతు విచార మపూర్ణముగ నున్నది. గ్రీనువారి,

---

* Kant's *Theory of Ethics*, trans. by Abbott 6th Ed. ఈ పుస్తకమునందీ సిద్ధాంతములన్నియు వ్రాయఁబడియున్నవి. మొదటి సిద్ధాంతము ౧౦, ౧౨, ౧౬ మఱియు ౨౪వ పేజీయందును, రెండవది ౧౧౨ మఱియు ౧౧౫ పేజీలయందును, మూఁడవది ౩౧౨ ౫౮, ౧౨౧, మఱియు ౨౯౦ పేజీలయందును, నాలవది ౧౭, ౩౫, ౫౫ మఱియు ౧౨౯ పేజీలయందును, మఱియు నైదవది ౭౦, ౭౨ మఱియు ౫౦ పేజీలయందును చదువరులకు నీవిషయము గాన్పించును.

కాంటుదొరయొక్క మార్గము ననుసరించువాఁడే యైనను "తననీతిశాస్త్రో పోద్ఘాతమునందు" బ్రహ్మాండమునఁ దగమ్యములగు నిత్యములే యాత్మస్వరూపములో మనుజుని దేహమునందు దంశములయిన వని మొదట నిరూపించి, పిదప మనుజుని శరీరమునందున్న నిత్యము స్వతంత్రము నగుతత్త్వమునకు (అనఁగా: ఆత్మకు)ఁ దనయొక్క సర్వభూతాంతర్గత మగుసామాజికపూర్ణస్వరూపమును బొందవలయునని యిచ్ఛగలదే, మనుజుని సదాచరణము వైపునకు ప్రవర్తింపఁ జేయుచున్నది యనియు, దానియందే మనుజునకు నిత్యము స్థిరము నగు కల్యాణము గలదనియు, విషయసుఖ మనిత్యమనియు ప్రతిపాదించెను.* కాంటు, గ్రీ ననువారిరువురి దృష్టియు నాధ్యాత్మికమే యైనను వ్యవసాయాత్మకమగు వ్యాపారమునందే చిక్కుపడి యుండుటకు, కర్మాకర్మవివేచనయొక్కయు, వాసనాస్వాతంత్ర్యముయొక్కయు నుపపత్తిని గ్రీను, పిండమునందును బ్రహ్మాండమునందును కలిసి, యేకత్వములో వ్యక్తమగుశుద్ధమైనయాత్మ స్వరూపమువద్దకుఁ గైకొని పోయి, వాదమునకు వదలిపెట్టులేఁ గాన్పించు నని యిందలి సారాంశము. కాంటు, గ్రీను లనునాధ్యాత్మికులగు పాశ్చాత్యనీతిశాస్త్రజ్ఞులయొక్క యీసిద్ధాంతమును (౧) బాహ్యకర్మలకంటె కర్తయొక్క (వాసనాత్మకమగు) బుద్ధియే శ్రేష్ఠమైన దనియు, (౨) వాసనాత్మకబుద్ధి యాత్మనిష్ఠమై, నిస్సంశయము పరము నగునేని యనయుండుటనే పవిత్రమును శుద్ధము నగుననియు, ఈ రీతిగ నమమును, నిరమను సమనబుద్ధి గల స్థితప్రజ్ఞుఁడు విధినియమములకుఁ బరమందున్న స్థితయందుఁ దనంతటనే యుండు ననియు, (౩) ఆతని స్వభావముచే, లేక, యాత్మైక్యబుద్ధిచే నిర్ణయించు నీయొక్క నియమము సామాన్యమనుజులకు పుస్తకమువలె ప్రమాణముగుచున్న దనియు, (౪) పిండమునందును బ్రహ్మాండమునందును నొక యాత్మస్వరూప మగుతత్త్వమే యుండుటచే దేహమునందున్న యాత్మ తనయొక్క శుద్ధమును పూర్ణమునగు స్వరూపమును (మోక్షమును) బొందుటకు సేయుకఁ జెందుననియు, ఈ శుద్ధస్వరూపమును గాలిసిగాని లేని సర్వభూతములయందును నాత్మౌపమ్యబుద్ధి ప్రాప్త మగుననియు, గీతయందున్న సిద్ధాంతమును నన్నియంశములలోను సమానములుగ లేకపోయినను వానియందుఁ గొంత విలక్షణ మగుసామ్యమున్నదియు నెల్లవారికి సహజముగఁ దెలియుచునే యున్నది. అయినను, బ్రహ్మ, ఆత్మ, మాయ, ఆత్మస్వాతంత్ర్యము, బ్రహ్మాత్మైక్యము, కర్మ

* Green's *Prolegomena to Ethics* § 99, 174—179 and 223—232.

విపాకము మొదలగు విషయములయందు వేదాంతశాస్త్రసిద్ధాంతము కాంటు, గ్రీనుల సిద్ధాంతముకంటె నెక్కువ శ్రేష్ఠమైనదని నిశ్చిత మగుటచే నుపనిషత్తుల యందున్న వేదాంతముయొక్క యాధారమునఁ జేయఁబడిన గీతలయందున్న కర్మయోగముయొక్క వివేచన మాధ్యాత్మికదృష్టిచే మిక్కిలి నిస్సందిగ్ధము, పూర్ణము నయియున్నది; మఱియు ప్రస్తుతమందున్న జర్మను పండితులఁ జగు డాయిసనను వేదాంతివి వివేచనయొక్క యీమార్గమునే తనయొక్క "అధ్యాత్మశాస్త్రము యొక్క మూలతత్త్వము" అను గ్రంథమునందు స్వీకరించెను. డాయసనను వాఁడు శోపెనహారను వనువానిమతము ననుసరించువాఁ డగుటచే "సంసారముయొక్క కారణము వాసనయే కావున నది నశించినఁగాని దుఃఖము నివర్తించుటకు వీలులేదు. వాసనాక్షయమును జేసికొనుటయే ప్రతిమనుజునకును కర్తవ్యము" అను శోపెనహారునియొక్క సిద్ధాంతము నెక్కువ గౌరవించును; మఱియు నీయాధ్యాత్మికసిద్ధాంతమునుబట్టి కర్మోపపత్తి యెట్లు కుదురునదియు పైఁజెప్పఁబడిన గ్రంథముయొక్క మూఁడవభాగమున వాఁడు స్పష్టముగ నిరూపించెను. వాసనాక్షయమునకుఁ గాని, వాసనాక్షయమైన పిదపఁ గాని కర్మలను త్యజింప నక్కఱలేక పోవుటయే కాక, వాసన పూర్ణముగ క్షీణమైనదియు లేనిదియు పరోపకారార్థము చేయఁబడినిష్కామకర్మలచే వ్యక్తమైనట్లు దీనిచేతను వ్యక్తము కాదు. కావున నిష్కామకర్మయే వాసనాక్షయమునకు లక్షణమును, ఫలమును నని నిరూపించి వాసనయొక్క నిష్కామతి యనునదియే సదాచారమునకును, నీతిమత్తకును మూలముగ నున్నదని డాయసన్ ప్రతిపాదించెను. మఱియు నాతనిగ్రంథమున "తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర" (గీ. ౩. ౧౯) అనుగీతయందున్న శ్లోకము వ్రాయఁబడినది.* దీనిబట్టి డాయసన్ వానికి నుపనిషత్తుల గీతలను చదువుటచేతనే తోఁచియుండెనని స్పష్టమగుచున్నది. ఏదిలాగుననైనను; డాయసన్, గ్రీన్, శోపెనహార్, కాంటు వారలకు నీ పూర్వమునందైనను,—వేయుల సంవత్సరములకు ముందే యనేకసంవత్సరముల క్రిందటనే యీ విచారము మనదేశమునందు ప్రచలితమై యున్నదను విషయము సామాన్యమైనది కాదు. వేదాంతమును, సంసారమును విడనాడి మోక్షమును సంపాదించుకొనుట యను శుష్కమగు వాదముకాని యర్వాచీనులగు ననేక

* See Deussen's Elements of Metaphysics, Eng. trans. 1909. P. 304.

[illegible]

* Empiricism, on the contrary, cuts up at the roots the morality of intentions (in which, and not in actions only, consists the high worth that men can and ought to give themselves)...Empiricism, moreover, being on this account allied with all the inclinations which (no matter what fashion they

చెప్పవలెను. కాంటుదొర యీవిషయముపై "శుద్ధ (వ్యవసాయాత్మిక) బుద్ధియొక్క మీమాంస" యనియు, "వ్యావహారిక (వాసనాత్మిక) బుద్ధియొక్క మీమాంస" యనియు రెండుగ్రంథములను వ్రాసినాడు; కాని భగవద్గీత యందు [illegible] తత్త్వజ్ఞానమునకు విరుద్ధము [illegible] విషయములను చేరియుండుటయే కాక, ప్రధానమూలకమగు కర్మమార్గముయొక్కయే వివేచనము దాని యందు చెప్పబడియుండుటచే గీత యన్నిటికంటె యెక్కువగ గ్రాహ్యమును ప్రమాణభూతమును నయియున్నది.

నీతికర్మములు ప్రమాణమాత్రముకలవని [illegible], కేవలకర్మకర్తలయొక్క పరిశుద్ధ [illegible] నైతికతత్త్వము [illegible] దృష్టితో జూచినను, 'సామ్యబుద్ధియే' శ్రేష్ఠము [illegible] గీతలోని యాధ్యాత్మికపక్షము దక్క నీతిశాస్త్రమునందు మతియొక మార్గము [illegible] బడినదియైనా, [illegible] మయినదియూ కాంచెను [illegible] [illegible] వాలకి [illegible] అనుకేవలముగల [illegible] [illegible] [illegible] [illegible] మూలతత్త్వముల [illegible] [illegible] ప్రస్థానములయొక్క

put on degrade humanity when they are raised to the dignity of a supreme practical principle, is for that reason much more dangerous." Kant's *Theory of Ethics*, pp. 163 and 236-238. See also Kant's *Critique of Pure Reason* (trans. by Max-muller) 2nd. Ed. pp. 640-657.

[1] See *The Ethical Problem*, by Dr. Carus, 2nd Ed. p. III. "Our proposition is that the leading principle *in* ethics much be derived from the philosophical view back of it. The world-conception a man has, can alone give character to the principle *in* his ethics. Without any world-conception we can have no ethics (*i. e.* ethics in the highest sense of the word). We may act morally like dreamers or somnambulists, but our ethics would in that case be a mere moral instinct without any rational insight into its *raison d'etre*."

రచనావిషయమై యేర్పడిన నొకనిశ్చిత మగుమతిముండిననే కాని, నిజముగఁ బొడచిన నైతికప్రశ్నయే నలుపడదు. పిండబ్రహ్మాండములయొక్క రచనావిషయమై స్థిర మగుమతము లేక పోయినను తనచేయిమాయుగ నొకానొకప్పుడు నైతికమగువర్తనము జరుగవచ్చును; కాని యీవర్తనము నిద్రలోనివ్యాపారము వలె నుండును గాన దీని నైతిక మని చెప్పుటకు మాఱుగ దేహధర్మానుసారముగ సంభవించునట్టి కేవలకాయికచేష్ట యని చెప్పవలయును," అని సమాధానముఁ జెప్పుచున్నాఁడు. ఉదాహరణ మేమి యన: తాఁను పెద్దపులి యయినను తనపిల్లల సంరక్షణార్థమై తన ప్రాణముల నిచ్చుటకు సిద్ధపడును. ఇట్టి తన మాతృప్రేమ [illegible] పెద్దపులివర్తనము నైతికమనక [illegible] జన్మముచే సిద్ధమగు స్వభావ మని మేము చెప్పుచున్నాము. నీతిశాస్త్రప్రతిపాదనము [illegible] మార్గము [illegible] ప్రశ్నకు సమాధానము [illegible]. కాఁగా మేము [illegible] ముల ప్రతిపాదన [illegible] మేము మొదలను గూఢములగు ప్రశ్నలకు సమాధానము [illegible] యొక్క వ్యాపారము [illegible] లతో [illegible] స్థితిమ [illegible] ప్రతి పురుషుఁడును [illegible] యమును [illegible]. దానిలో, నైతిక [illegible] లేదు; కాని యీగూఢములగు ప్రశ్నల [illegible] మ [illegible] లయుండిన [illegible] నిత్యములు [illegible], [illegible] ప్రచారములో [illegible] పృష్టికిని కర్త [illegible] మేశ్వరుఁడే యనియు, వాఁడే యీజగత్తును సృజించి సదాచారముల [illegible] నియమములను [illegible] వాఁడనియు చెప్పబడియున్న [illegible] బ్రహ్మాండముల యొక్క యీకల్పన ననుసరించి దానిలోఁ జెప్పఁబడిన విధినియమములే నీతిశాస్త్రమునకు మూలము [illegible] లక్ష్య [illegible]; కాని [illegible] విధినియమములు వ్యవహారమునకు చాలవని తోఁచినపుడు విధినియమములఁ [illegible] (అనఁగా: [illegible]) [illegible] మేశ్వరుఁడే సదసద్వివేకశక్తి [illegible] యిచ్చెనని చెప్పనారంభించిరి; కాని [illegible], [illegible] సదసద్వివేకశక్తియొక్క [illegible] కాలమున [illegible] మేశ్వరుని యిచ్చయే [illegible] శాస్త్రమునకు [illegible] యయినను, పరమేశ్వరునియీయిచ్ఛ యనేకుల [illegible] గాను, [illegible] నిర్ణయించుట [illegible] మనకు [illegible] యున్నో, దాని

యొక్క స్వరూపమును దెలిసికొనుటకు మఱియొక సాధనము లేదనుమతము ప్రచారములో నున్నది. ఈయన్నిమతములవారికిని [illegible] జెప్పఁబడినసగుణపరమేశ్వరుఁడే జగత్తునకు కర్త యనియు, మనుజుఁడు నీతిపరుఁడై సంచరింపవలయు ననియు నను నాతనియాజ్ఞయే యెల్లవారి కభిమతముగుటచే [illegible] బ్రహ్మాండముల యొక్క రచనాసంబంధమున [illegible] మాత్రము నాధారముగఁ గైకొని యీ యన్నిమతములు వెలువడినవి; కాని [illegible] బ్రహ్మాండములయొక్క రచనావిషయిక సిద్ధాంతములు సరిగ లేవని యాధిభౌతిక శాస్త్రములయొక్క [illegible] నను [illegible] వచ్చిన పిదప, పరమేశ్వరునివంటి సృష్టికర్త [illegible] నీతిశాస్త్రమును [illegible] సమ్మ [illegible] కట్టవచ్చు [illegible] లేక, [illegible] యనుద్విధ్యుత్పత్తియములే నీతిశాస్త్రమునకు మూలము [illegible] లయియున్న [illegible] ప్రతిపాదనయందు దనేకుల [illegible] యుండ [illegible] చెప్పక, యది మనుజునకు [illegible] ప్రవృత్తిగ [illegible] మాత్రమే చెప్పుటకు వీలగును. అయినను [illegible] ప్రవృత్తి [illegible] మాత్ర [illegible] యొక్క [illegible] కాని సృష్టియందు దృశ్యములు పదార్థములకు [illegible] నిత్యమ [illegible] ము [illegible] విమాణము [illegible] నా [illegible] దయు [illegible] ప్రతిపాదనము [illegible] ప్రబంధకములు కన్పట్టినను [illegible] దృశ్యములు [illegible] యెట్లైన [illegible] లేదు [illegible] ప్రయత్నమును జేసిరి. [illegible] [illegible] బ్రహ్మాండముయొక్క [illegible] లో [illegible] యుండుటచే [illegible] చెప్ప [illegible] శాస్త్ర [illegible] భేదము గలుగుచున్నది [illegible] బ్రహ్మాండములయొక్క రచన [illegible] మాధిభౌతికము, నాధిదైవికము, నాధ్యాత్మికము నను మతముల వలె [illegible] శాస్త్రముయొక్క [illegible] ప్రకారమునందు మూఁడువిధములుగ భేదముఁ గల్పించి పిదప ప్రస్తుతమార్గమునందు నున్న ప్రముఖ

సిద్ధాంతములను నేను వేర్వేఱుగ విచారించితిని. సర్వమగు దృశ్యసృష్టియు సగుణ
పరమేశ్వరునిచే సృజింపబడెనని చెప్పువారు తమ ధర్మపుస్తకములయం దున్న
పరమేశ్వరాజ్ఞచే నిర్మింపబడిన సదసద్వివేకశక్తిరూప మనుదేవతయే [illegible]
ముగ [illegible] శాస్త్ర[illegible] చేయుదురు. దీనినే నేను ఆధిదైవికమార్గమని చెప్పియుంటిని.
కాని [illegible] చెప్పినను [illegible]
సృష్టియొక్క [illegible]
నుండియను [illegible] మనుజునిబుద్ధికి [illegible] చెప్పువారు, [illegible]
[illegible], లేక, [illegible] యొక్క [illegible], అను [illegible]
[illegible] యొక్క [illegible] మనుచున్నారు. మఱియు
[illegible] దృశ్యము [illegible]
ప్ర[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] శాస్త్ర [illegible]
[illegible] నియమములను [illegible]
[illegible] నియమములను [illegible]
చుచున్నారు. [illegible]
[illegible] శుద్ధముగ [illegible] వచ్చుచున్నారు.
[illegible] (రజా) [illegible]
[illegible] నియమములను [illegible] శాస్త్ర [illegible] నియమములను పూర్వ
పక్షముచేసి [illegible] నియమములను [illegible] ప్ర[illegible] చినదికాదు.
హింసను చేయకుము; సత్యమును సంభాషింపుము; పరోపకారముం జేయుము;

మొదలగు నీతినియమములు బహుకాలమునుండియుఁ బ్రచారములోనే యున్నవి. కాని నీతి యం[illegible] ప్రవృత్తిపొందుటకు సులభోపాయము లభించుటకై యీ నీతినియమములయం[illegible] తత్త్వమేమి యను సంతియె నీతిశాస్త్రమునందు చూడవలసి యున్నది. మఱియుఁ దానినింబట్టి నీతిశాస్త్రమునందలి యేమతమును జూచినను ప్రస్తుతమునందు ప్రచారములో నున్న నీతినియమములును, మార్గములును సమానములుగనే యున్నవి. దానియందు కలుగుభేద ముపపత్తియొక్క స్వరూపభేదములందఁ గలిగినది. మఱియు నీభేదము కలుగుటకు ప్రకృతమార్గము నందును నున్న ఈ బ్రహ్మాండముల యొక్క రచనాసంబంధములో వేఱుగనున్న మతములే ముఖ్యకారణములు [illegible] చెప్పినవిషయమే సత్యమని కాన్పించుచున్నది.

నీతిశాస్త్రమును గూర్చి [illegible], [illegible], కాంటు మొదలగు పాశ్చాత్య తాత్త్విక [illegible] బాహ్యసృష్టియొక్క సుల [illegible] తత్త్వమును వదలి "[illegible]" లేక, "అనేకుల [illegible] బాహ్యతత్త్వముమీఁద [illegible] ప్రయత్నముఁ జేసిరి. మఱియుఁ ఈ బ్రహ్మాండముల సంబంధములోఁ [illegible] వదలి రమనది [illegible] బ్రహ్మాండముల యొక్క రచనాసంబంధములగు [illegible], [illegible] సృష్టియం దేమి? నా సృష్టి [illegible] బాహ్యసృష్టి స్వతంత్రము [illegible] మూల తత్త్వమేది? [illegible] మఱి [illegible], [illegible] ప్రాధాన్యము నెట్టివలయును? [illegible] మనము [illegible] ధూమము [illegible] యొక్క [illegible] సకలము [illegible] మనము మన సుఖముల [illegible] ప్రశ్నలు [illegible] లోఁతుగ విచారింపవలసి యుండును. లేక [illegible] మనోవృత్తి కర్మ మయము [illegible] దృశ్యసృష్టి [illegible] నైసర్గిక ప్రవృత్తియె యున్నది. ఈ [illegible] కాదు. కావున నీప్రవృత్తికి మూల మేమని యెవరికి చూపవలసియున్నదో వా రధ్యాత్మశాస్త్రమునందున్న నిర్ణయము

తత్త్వజ్ఞానము వైపునకు మరలిననే తప్ప గత్యంతరము మేమియును లేదు; మఱియు ఈకారణముచేతనే గ్రీనువాఁడు [illegible] శాస్త్రగ్రంథమునందు [illegible] యాత్మకు జగ సృష్టియొక్క జ్ఞానము గలుగుచున్నదో [illegible] యాత్మ జగత్తుకంటె వేఱుగనుండ వలయునని [illegible] చెను. 'కాంటు' అనువాఁడు నందలి [illegible] యాత్మ బుద్ధిని విశేషించి [illegible] శాస్త్రమును [illegible] ను. మను ష్యుఁడు తనసుఖముకొఱకుఁగాని, యితరుల [illegible] సుఖముకొఱకుఁగాని, పుట్టినాఁడని చెప్పుట [illegible] సహజముగ సత్యము కానేరదు. కేవలము [illegible] కొఱకే [illegible] వీలుగ మహా త్ముల మనస్సు [illegible] ముగ [illegible] సుఖము గలుగవలయునని [illegible] మాత్రము [illegible] యొక్క [illegible] యొక్క [illegible] సత్యమగ [illegible] మాహాత్మ్యము [illegible] జగత్తు నందు [illegible] మాహాత్మ్యము [illegible] పరమాహాత్మ్యము [illegible] సూర్యము [illegible] (కర్మ [illegible]) [illegible] కర్మ [illegible] స్వరూపము [illegible] విజ్ఞానము [illegible] కర్మయోగ [illegible] [illegible] ప్రవర్తింపుడు [illegible] మేము యున్; [illegible] గలుగు [illegible] యున్నది. [illegible] 'మార్గ' మనెదరు. [illegible] నిరూపించుటకు వీలులేదు. కాబట్టి [illegible] శాస్త్రముయొక్కయు, [illegible] ముయొక్కయు, [illegible] చేయునప్పుడు [illegible] కర్తవ్యముకై [illegible] వలయును. సర్వాత్మైక్యరూప

మగు నవ్యక్తమూలకత్వమునను సర్వభూతహితేచ్ఛ యనునదియే యొకయవ్యక్త స్వరూప మగుటచే నగుణపరమేశ్వరుడును, ద్వైతసృష్టియు ననునీరెండును కూడి సర్వభూతాంతర్గతము, సర్వవ్యాపియు నవ్యక్తము ననునాత్మయొక్క వ్యక్త మగు స్వరూపములే యయి యున్నవి. మఱియు నవ్యక్తస్వరూపముకంటె హెచ్చి పోయి, యవ్యక్తమును నాత్మయొక్క జ్ఞానము సంపాదించిననే కాని జ్ఞానము నకుం బరిపూర్తి కాకపోవుటయే కాక, దేహమునందున్న యాత్మయొక్క పూర్ణా నందము పొందుట యనునదియు ప్రతిమనుష్యునకును నిజకర్తవ్యమగు పరమకర్తవ్యము. ఈవిషయమునకై మీమాంసము లేనిది సిద్ధము కానేరదు. పిండిని విచారించుము, ధర్మమును విచారించుము, వ్యవహారమును విచారించుము. లేక, వేదశాస్త్రమును విచారించినను "సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే" — అధ్యాత్మ జ్ఞానమే యెల్లవానికిం గడపటి మెట్టు. మఱియు మనయొక్క భక్తిమార్గము వలన మాత్రత్వజ్ఞానమునే యొందవలెను. కావున జ్ఞానదృష్టిచే నిష్పన్నమగు సామ్యబుద్ధిరూపతత్త్వమే, మోక్షమునకును, సదాచారమునకును మూలము. సిద్ధాంతము మనశాస్త్రకారులు స్థిరముగ నిర్ణయించి యున్నారు. జ్ఞానప్రాప్తి కలిగిన పిదప కర్మల నన్నింటిని పరిత్యజించవలెననునది వేదాంతులయొక్క యూహయే వేదాంతశాస్త్రమునందు సిద్ధాంతమునందున్న గొప్పలోపముగనుక జ్ఞానము కలిగినను కర్మలను సన్యాసము లేదని వాసనాక్షయమైనను జ్ఞాని పరమే శ్వరార్పణపూర్వకముగ లోకసంగ్రహార్థమై యామరణము కర్తవ్యమనుతలంపుతో సర్వకర్మలను చేయవలెను యని కర్మయోగముయొక్క సిద్ధాంతము గీతలో విస్తారముగ చెప్పబడినది. ఈ మోక్షమునకు కర్మలను విడువవలెను యుద్ధము చేయుము యనుటకు గీతలో నుపదేశము చెప్పబడినమాట సత్యమే; కాని యా యర్జునునికి ప్రసంగము ననుసరించి చెప్పబడినది. (గీ. [illegible]) అష్ట మునిగాని విద్యాంసుడు, వ్యాపారి కాకుండును, క్షత్రి కాకుండును, లోహకారుండును, వైద్యుండును, వ్యాపారుండును, ... మొదలయినవారలందరును దమ తమ యధికారానురూపముగ స్వధర్మానుసారము నిష్కామబుద్ధితోం జేయుచు జగత్తుయొక్క ధారణపోషణలను జేయవలయును. ఈవ్యాపారము స్వభావముగ నే ప్రాప్తమైనట్టి నిష్కామబుద్ధితోం బ్రవర్తించిన లేని వారి కిపాపమేమియు నంటదు. కర్మలన్నియు నొక్కటే గండి సమానమైనవే; దోషము కర్తయొక్క బుద్ధియందున్నది గాని కర్మయందు లేదు; కావున బుద్ధిని సమ

ముగఁ జేసి సర్వోత్కృష్టులం జేయుటచేఁ బరమేశ్వరుని యుపాసన నటించుము. కావున పాపము తొలఁగి పోవుటయే కాక తుదకు సిద్ధి కలుగును;—అని యీయుపదేశ మునకెంతయు తాత్పర్యము ; కాని యేమైన సర్వరము ద్వైశ్యప్రవృత్తికంటె పైకి పోయి యాత్మానాత్మ విచారమును లోఁతు దిగ్గలోకి దిగుట తెగదని (విశేషముగ నర్వాచీనకాలమందు) యెన్నువారు, బ్రహ్మాత్మైక్యరూపమైన పరమసాధ్యమును పైమెట్టున వదలి మానవాంతికి కళ్యాణము, లేక, సర్వభూతహితము మొద లగుసిద్ధాంతములను క్రిందిమెట్టున నున్న యాధిక్షాత్మకములను, ద్వైత్యములను ననిత్యములునగు నైతిక్యములద్వారా యుండియే నీతిశాస్త్రవివేచన నారంభించు చున్నారు; కాని యొకానొకవృక్షపు కొమ్మ కొట్టిజేసినంత మాత్రము అదెట్లు నూతనమైనది కానియట్లే, సాధిశ్చయక పండితులచే నిర్మింపఁబడిన నీతిశాస్త్ర మపూర్ణమైనను క్రొత్తది కాదు. మనదేశమున నుబ్రహ్మాత్మైక్యము నంగీకరింపక ప్రతిమనుజునియందు స్వభావసిద్ధమగు సాంఖ్యశాస్త్రజ్ఞులగు పండితులు స్వ తము జగత్తుయొక్క ధారణ పోషణ లెట్లగుచున్నదనియు, వివాదమే గుణములచే నగుచున్నదనియు విచారించి, సత్త్వము, రజస్సు, తమస్సను మూఁడు గుణములయొక్క లక్షణములను నిర్ణయించిరి. మఱియు వానిలో సాత్త్వి కము లగు సద్గుణములను, పరమాత్మ్యప్రపంచములనగా చేయుటయే మనుజుని కర్తవ్య మనియు దానివలననే తుదకు త్రిగుణాతీతావస్థ ప్రాప్తమగుటయే మానవుని లక్ష్యము ననియు, ప్రతిపాదింపఁబడినది. మఱియు గీతయందలియొక్క పదునేడు పదునెని మిది యధ్యాయములను కొంచెము సాంఖ్యతో సమానముగ చెప్పఁబడినది. * సాత్త్వికములగు సద్గుణములయొక్క పరమోత్కృష్టి యనినను, లేక, [illegible] చారవారముగ పరోపకారబుద్ధి యనినను, మానుష్యముయొక్క వృద్ధి యనినను, సర్వ మొక్కటియే. ఆధ్యాత్మికమును, లేక, నీతియు నిర్ణయాత్మకముగ [illegible] త్త్వము అన్నియు స్పష్టముగ నిర్దేశ పఱచుటయేకాక, ధర్మాధర్మములయొక్క నియమ ములకు లౌకికమగు, లేక, బాహ్యమగు నడవడిక మేము యని విచారించుమని ప్రతి ధర్మము సర్వభూతహితార్థమే (అనఁగా: లోకముల కల్యాణార్థమే)యయి యున్న

* బాబుకిశోరీలాల్ సర్కార్, ఎం. ఏ., బి. ఎల్ గారిచే వ్రాయఁబడిన "*The Hindu System of Moral Science.*" అను నామముగల చిన్నగ్రంథమున, వారు పైని మీఁదిలాగే, సత్త్వరజస్తమము లను త్రిగుణములనే యాధారముగఁ గొని యీవిషయమును ప్రతిపాదించిరి.

దనియు మహాభారతమునందు స్పష్టముగఁ జెప్పఁబడియున్నది; కాని యవ్యక్త మునందు నమ్మకము లేకపోవుటవలన తాత్త్వికదృష్టితో కార్యాకార్యనిర్ణయము చేయుటకు నాధిభౌతికశాస్త్రములు చాల వని యెంచిరి, వానియందె విశేష గ్రంథముల రచియించి పాశ్చాత్యులగు నాధిభౌతికపండితులు వ్యక్తముచేతనే యెట్లైనను సర్వనిర్వాహమును చేసినట్లు చేయక, యాత్మతత్త్వములయొక్క పరంపరను, పిండబ్రహ్మాండములకు మూల మగునదియు, నవ్యక్తమును, నిత్యము నగు తత్త్వము పర్యంతము కొనిపోయి, మోక్షము, నీతిధర్మము, వ్యవహారము నను నీ మూఁడింటికిని తత్త్వజ్ఞానాధారముచె భగవంతుఁడు గీతలయందు పూర్ణ ముగు నేకవాక్యతను నిరూపించెను. మఱియు దానింబట్టి కార్యాకార్యనిర్ణయ మును చేయుటకుఁ జెప్పఁబడిన ధర్మమే మోక్షమును కలుగఁజేయుటకు సామర్థ్యము కలది యని యనుగీతల యొద్ది [illegible] మునందు స్పష్టముగ చెప్పఁబడినది (మ. భా. అశ్వ. ౧౬.౧౨) మోక్షధర్మము, నీతిశాస్త్రము, లేక, అధ్యాత్మజ్ఞానము, నీతి యను వాని నన్నిటిని నేకము [illegible] లేదనువా [illegible] యుపపాదనమహిమ నొప్ప కానను; కాని యా [illegible] గీతలయం దున్న కర్మయోగము యొక్క ప్రతిపాదన [illegible] శ్రేష్ఠమును, గ్రాహ్యము నని తోఁచక మానదు. హిందూస్థానమునందలి యధ్యాత్మజ్ఞానము యొక్క వృద్ధి చిరకాలమునుండి మఱియొకచోట లేకపోవుటచే నితరదేశముల యందు కొంచెమును కర్మయోగమున కిట్టి [illegible]కమగు నుపపాదనము వెలువడు టకు వీలులేదు. కావుననే యట్టిగ్రంథ మెచ్చటను లేదేమో.

మహాభారతమునందున్న [illegible] శాశ్వత మనుటచే దానికంటె సుఖము [illegible] (గీ. ౯. ౩౩) "కర్మ జ్యాయో హ్యకర్మ ణః"—[illegible] నిష్కామబుద్ధితో లోకకల్యాణార్థమై చేయుచుండుటయే శ్రేయస్కరమని గీతల యందు [illegible] (గీ. ౩. ; ౫. ౨) సాధక బాధకములను కారణముల విచారము పూర్ణము [illegible] ప్రకరణమునఁ జేయఁబడెను; కాని గీతలయం దున్న యీ కర్మయోగమును పాశ్చాత్య్ఙ్కర్మమార్గములోఁ గాని, లేక, మనదేశ మందున్న సన్యాసమార్గమును పాశ్చాత్యకర్మత్యాగపక్షముతోఁ గాని పోల్చి చూచునప్పు డీసంబంధములో కొంచెము విశేషముగ వివరింపవలసి వచ్చును. దుఃఖమయమును, నిస్సారము నగుసంసారమునుండి నివృత్తుఁడయిననే కాని మోక్ష ప్రాప్తి కాదేర దను నిమితము వైదికధర్మములయందు, మొదట నుపనిషత్కార

లును, సాంఖ్యులును ప్రచారములోనికి కొనివచ్చిరి. తత్పూర్వమునందున్న వైదిక ధర్మములు ప్రవృత్తిపరములుగనే (అనగా: కర్మకాండాత్మకములుగనే) యుండెను; కాని వైదికేతరధర్మముల విచారించితిమేని వానిలో ననేకమతములయం [illegible] మొదట నుండియు సన్న్యాసమార్గమునే స్వీకరించినటులు కన్పట్టుచున్నది. ఉదాహరణము:—జైనము, బౌద్ధము ననునీరెండుధర్మములును మొదటనుండియు నివృత్తి పరములే. క్రైస్తధర్మమునైన మట్టియే. సంసారమును వదలి యతిధర్మానుసారముగ నుండవలయు ననియు, స్త్రీలవైపునకు జూడను గూడదనియు, లేక, వానితో సంభాషింపనైనను గూడదనియు బుద్ధుడు తనశిష్యులకు [illegible] విధించె (మహాపరినిబ్బాణసుత్త [illegible]) [illegible] క్రైస్తధర్మములను నుపదేశింపబడినవి. "[illegible] శ్రేయస్కరము" అని క్రీస్తు పుపదేశించెను. (మాథ్యూ. ౧౯. ౧౨) "[illegible], [illegible] — పెళ్ళిలే చేయకుండుటెల్ల యోగ్యకార్యమే [illegible]" [illegible] పాలను క్రైస్తవుపదేశించెను. (౧. కొరిం. ౧౦. ౩౧); ఈయుపదేశములు [illegible] శాస్త్రపద్ధతిలో [illegible] ర్పణపూర్వకముగ [illegible] నని గీతయందున్న యుపదేశములో [illegible] శము లయి యున్నవి. (గీ. ౬. [illegible]) కాని యీ మాత్రముచే గీతా ధర్మానుసారముగ క్రైస్తధర్మములు ప్రవృత్తిపరములై యున్నవనుట సిద్ధము కానే రదు. [illegible] మనుష్యుల [illegible] ముక్తుడు కావలయునను క్రైస్తధర్మములయందు [illegible] పారము గృహస్థాశ్రమము [illegible] కాదు [illegible] క్రైస్తు యొక్క [illegible] సన్న్యాసపరములుగ [illegible] చెప్పవలయును. క్రైస్తు [illegible] "[illegible] తరులను, [illegible] శ్రేమ [illegible] నుపదేశించిన [illegible] ములను యధాశక్తిగాను నేను పాలించుచునే యున్నాను. పూర్ణముగ [illegible] మృతత్వము లభించుటకు నాయందేమిలోపమున్నదో [illegible]" అని [illegible] గృహస్థుడు [illegible] నడుగగా "గృహదారాదికము [illegible] కాని, లేక, దరిద్రునకు [illegible] సాధు క్తుడు గనుము" అని క్రీస్తు స్పష్టముగ నతనికి [illegible] (మాథ్యూ. ౧౯. ౧౬–౩౦ మరియు మార్కు. ౧౦. ౨౧–౩౧); నటుపిమ్మట శిష్యులవైపునకు మరలి వారితో "ఒంటెసూదిబెజ్జములో నుండి దూరిపోవచ్చును; గాని యీశ్వరుని రాజ్యమునందు శ్రీమంతునకు ప్రవేశము గలుగుటకష్టము" అని చెప్పెను. "అమృతత్వస్య తు నాశాఽస్తి విత్తేన" "[illegible] నమృతత్వము లభించదని యాజ్ఞ

పకుడు."(బృ. ౨. ౪. ౨.) అని యాజ్ఞవల్క్యులు మైత్రేయికిఁ జేసిన యుపదేశమున కిది యనుకరణ మని చెప్పవచ్చును. "అమృతత్వమును సంపాదించుకొనుటకు సాంసారికకర్మలను విడువ నక్కఱలేదు. వానినే నిష్కామబుద్ధితోఁ జేసినఁ జాలును." అని గీతలయందు భగవంతుఁ డుపదేశించినట్లు క్రీస్తువాక్యము నుపదేశింప లేదు. పైఁగా "పరలోకసంపత్తి పరమేశ్వరుఁడు నను రెంటియందు ననివార్యమగు విరోధ మున్నది" యనియు,(మత్తయి ౬. ౨౪) "మాతాపితరులను, గృహదారాదికములను, భార్యాపుత్రులను, తోఁబుట్టువులను, అన్నలను, చెల్లెండ్ర, తమ జీవితమును ద్వేషమునందలి వానిని నాశిష్యులనుట చెప్పదగును గాదే"దనియు నుపదేశించియు లున్నది. (లూక్. ౧౪. ౨౬–౨౭) "క్రైస్తవులు స్త్రీలను స్పృశింపకపోవుట సర్వోత్తమపక్షము"(౧. కొరిం. ౭. ౧) అని క్రీస్తుశిష్యుఁడు పౌలనువాఁడు స్పష్టముగ నుపదేశించెను. అటులనే "మనసు ఎన్నమునిమ్మనది తల్లి ∗ మనకేమి యగును మనసు నెవ్వఁడగు నీశ్వరేచ్ఛం జేయుచుండెడు వాఁడె మాకు మాతాపితరులును, బంధువుఁడు నయియున్నాఁడు" (మత్తయి. ౧౨. ౪౬–౫౦) అని క్రీస్తునోటి నుండి వచ్చిన మాటకును "కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయ మాత్మాయం లోకః" అను బృహదారణ్యకోపనిషత్తులో నున్న సన్న్యాసపరమగు వచనమునకును(బృ. ౪. ౪. ౨౨) గల్గు సామ్యమును నే నిదివఱకే నిరూపించి యున్నాను. ప్రత్యక్షముగ నైతికముగా నున్న యీవాక్యములం బట్టి వైదిక కర్మములవలెనే క్రైస్తవధర్మమును మొదటినుండియు సంసారమును విడిచి వేయుమని చెప్పునదియే, (అనఁగా సన్న్యాసపర మైనదియే) యని సిద్ధమగుచున్నది. మఱియు క్రైస్తవధర్మములయొక్క ప్రాచీనేతిహాసములు చూచినను "క్రైస్తవులు ధనసంపాదనము చేయవలదు ద్రవ్యముల నుంచుకొనవలదు" (మత్తయి. ౧౦. ౯. ౧౦), అను క్రీస్తుయొక్క యుపదేశానుసారముగ మొదటినాటి క్రైస్తవోపదేశకులు, ఫకీరులుగనే యుండిరని కాన్పించుచున్నది. క్రైస్తవోపదేశకులు, పోప్, క్రైస్తవసాధువులు గార్హస్థ్య

∗ "కానే కౌంతేయ స్త్రీభిః" అని శ్రీ[illegible]ములయొక్క ప్రసిద్ధమగు శ్లోకములోని యుపదేశ మశ్వఘోషుని బుద్ధచరిత్రయందు (౬. ౪౫) బుద్ధుని వాక్యమునుండి "కాన్వా. మాతుః క్వ సా మమ" యని వచ్చిన యీ యుపదేశముపైని సన్న్యాసమార్గమును తప్పక యవలంబింపఁ జేయునదియే.

[1] See Paulsen's *System of Ethics*. (Eng. trans.) Book 1. Chap. 2 and 3; esp. pp. 89—97. "The new (Christian)

ధర్మానుసారముగ సంసారము నడుపుట యను నాచారము పిదప కల్పింపఁబడిన సంస్కరణమువలన సంభవించినది. మూలమగు క్రైస్తవధర్మము కాదు. నేటికిని శోపెన్‌హోయర్ సంసారము దుఃఖమయము కావున త్యాజ్య మనియే చెప్పెను. మఱియు గ్రీసుదేశమున చిరకాలము క్రిందటనే తత్త్వవిచారము లోనే [illegible] శ్రేష్ఠమా? లేక, లౌకిక [illegible] రాజకీయ ములగు కార్యములను సాధించుట శ్రేష్ఠమా? యను ప్రశ్నము పుట్టినదని పూర్వమున చెప్పియే యుంటిని. పాశ్చాత్యుల యీకర్మత్యాగపక్షమును, మన దేశమునందున్న సాంఖ్యమార్గమును [illegible] సమానములుగనే యున్నవి; గాని యామార్గమును సమర్థించు పాశ్చాత్యులయొక్కయు, పౌరస్త్యులయొక్కయు పద్ధతులు వేఱుగాని చెప్పవచ్చును. [illegible] సారాంశము; కాని కర్మత్యాగమార్గముకంటె కర్మమార్గమే మేలు [illegible]:—కర్మత్యాగమార్గమును సాధించుటకు నాధునిక పాశ్చాత్య పండితులు చెప్పునట్టి కారణముల [illegible] గీతయందు [illegible] సుఖము [illegible] ఉండదు [illegible] సుఖము—([illegible] సుఖము) అనువదియే [illegible] సుఖము గలుగుటకు [illegible] పాశ్చాత్యులను [illegible]

converts seemed to renounce their family and country . . . their gloomy and austere aspect, their abhorrence of the common business and pleasures of life, and their frequent predictions of inpending calamities inspired the pagans with the apprehension of some danger which would arise from the new sect." *Historians' History of the World*, Vol. VI. p. 318 [illegible]

[illegible], or *Faust* ([illegible]) [illegible] "Thou shalt renounce! That is the eternal song which rings in everyone's ears: which, our whole life-long every hour is hoarsely singing to us." (*Faust* Part I. lines 1195—1198). [illegible] క్రైస్తవధర్మము [illegible] మఱియు [illegible] చెప్పవచ్చును.

మార్గీయుల యభిప్రాయము; మఱియు దానిం బలపఱుచుటకై సంసారమందున్న దుఃఖమునకంటె మిక్కిలి తక్కువ సుఖమే యుండుననియు వారిలో ననేక పండితులు వాదించుచున్నారు. ఈ సమూహమునుబట్టి విచారించినయెడల పాశ్చాత్త్యులకర్మమార్గము ననుసరించుజనులు "సుఖము లభించును నను వారొకటి సంసారమును జేయువా"రని యొకతెగయు, "సంసారమునందు విసుగు జెందినవా"రని మఱియొకతెగయు నిట్లు పాశ్చాత్త్యకర్మత్యాగపక్షావలంబులు రెండుతెగలుగనున్నారని చెప్పవలసియున్నది. మఱియు నకారణముగానే వారిని "ఆశావాదు"లనియు, "నిరాశావాదు"లనియు నను క్రమముగ పేర్కొనుచున్నారు;* కాని మద్గీతయందు చెప్పబడిన రెండు నిష్ఠలును వీనికంటె భిన్నములై యున్నవి. తనయొక్క గాని, లోకులయొక్క గాని యైహికవిషయసుఖమునకొఱకు గాక చేతనే సంసారమునందు ప్రవృత్తులగుదురు గాన సామ్యబుద్ధిరూపమగు మనశ్శాంతియందు కొంచెమైనను భేద ముండదు. వెనుక (గీతలోఁ జెప్పిన రీతిగా) సంసారము సుఖమయము మైనను, దుఃఖమయమైనను సాంసారికకర్మలను విడువక మనుజుని కర్తవ్యమనియు దానియందలి సుఖదుఃఖముల విచారించుటవలన నేమియు ప్రయోజనము లేదనియు, సుఖకరమైనను దుఃఖకరమైనను మనుష్యజన్మము లభించుటయే మహాభాగ్యమని యెన్ని, కర్మసృష్టియొక్క యీ యపారవ్యవహారమునందు ప్రాప్తమగు వానిచే సంతోషించుచును జీవయాత్రకొరకు "దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః" (గీ.౨.౫౬) అను న్యాయము ననుసరించి (అనగా సామ్యబుద్ధితో) సహించుచును, జగత్తుయొక్క ధారణపోషణములకై తమ యధికారము ననుసరించి తమ శాస్త్రము ప్రాప్తమయిన కర్తవ్యముయొక్క భాగమును ఫలము సంసారముకొఱకు నిష్కామబుద్ధితో నాచరించుచును చేయు

జేమ్సు సలీ (James Sulli) తా వ్రాసిన *Pessimism* అను గ్రంథమున Optimist అనియు Pessimist అనియు రెండుమార్గముల నిరూపించినాడు. వానిలో Optimist అనగా ఉత్సాహము కలవాడనియు, Pessimist అనగా సంసారములో విసుగుజెందినవాడనియు నర్థము. ఈశబ్దములు గీతలోని సాంఖ్యశబ్దములతో సన్యాసముల సమానార్థకములు గావని నేను పూర్వము చెప్పితిని (పృ.౩౦౧ చూడుము) చెప్పబడినది. మఱియు నావిషయమే యిచ్చట వివరింపబడినది. సుఖదుఃఖవాదమువలని పూర్వమున వర్ణింపబడిన మూఁడవమార్గమునకు సలీయనువాడు Meliorism అనుపేరిడెను.

ముంచుటయే మనుజాతికి [illegible] మనియు, [illegible] చెప్పను. గీతాకాలమునందు చాతుర్వర్ణ్య [illegible] ప్రచారములో నున్న [illegible] పామాజికకర్మలు చాతుర్వర్ణ్య [illegible] ముగ ప్రతివానికి ప్రాప్తము లగునని యున్నది. కావున [illegible] స్వభావజ [illegible] అను క్రమమిట్లు నిశ్చయము వదియుం జెప్పఁబడినది. (గీ. ౧౮. ౪౧–౪౪). కాని యీ మాత్రముచే గీతల యందలి [illegible] చాతుర్వర్ణ్య [illegible] సమాజవ్యవస్థ [illegible] యున్నదని చెప్పరాదు. [illegible] మొదలగు [illegible] చాతుర్వర్ణ్య [illegible] కాదనియు, [illegible] సామాన్యము [illegible] ప్రాప్తమగు [illegible] మహా [illegible]. కావున చాతుర్వర్ణ్యములో [illegible] ధర్మము [illegible]. [illegible] జేయవలసిన [illegible] సామాన్య [illegible] భారత మునందు [illegible] చెప్పఁబడియున్నది. (శాం. ౬౦. ౧౨ ౧౨) కావున గీతలయందున్న [illegible] సమాజవ్య [illegible] ప్రతిపాదింపఁ బడినది. శాస్త్రము [illegible] పర్యాయము [illegible] గీతలయందున్న [illegible] ముల యందలి [illegible] కాని [illegible] సామాన్య [illegible] విచారింప [illegible] కావున [illegible] సమాజములకు [illegible] చెప్పఁబడినది. [illegible] చెప్పఁబడినది. [illegible] చాతుర్వర్ణ్య [illegible] ప్రచార ములో [illegible] చాతుర్వర్ణ్య [illegible] ప్రమాణములతో వను, [illegible] జన్మ [illegible] కాని, [illegible] మార్గమై [illegible] గీతాశాస్త్రము [illegible]

పరిణమించినదో, ధర్మముపైతము నశింపక యుండదు. ఇరాక్ దేశములో నుండి పారశీకధర్మములఁ దొలఁగించుటకు ప్రసిద్ధియే కారణము. కావున భరతఖండమున వైదికధర్మముపైతము (సమూలచ్ఛేద విస్మృతి) సమూలముగ నశింపఁబోవు సమయము వటసించెను; కాని బౌద్ధధర్మములు నశించిన పిదప వేదాంతమునకువలె గీతలయందున్న భాగవతధర్మములకును పునరుజ్జీవనము కలుగుటచే మన దేశము ఈ దుర్భరావస్థ నుండి తప్పించుకొనెను. దౌలతాబాదుయొక్క హిందూరాజ్యమును మహమ్మదీయులు నాశము చేయుటకు పూర్వమున కొన్ని సంవత్సరముల క్రిందట మహారాష్ట్ర దేశమున శ్రీ జ్ఞానేశ్వరమహారాజుగారు భగవద్గీతలకు వ్యాఖ్యానము మహారాష్ట్రభాషలో వెలయింపఁజేసిరి. బ్రహ్మవిద్యను మహారాష్ట్రభాషయందు సులభముగ వ్యాపింపఁజేసిరి. మఱియు హిందూదేశముయొక్క యితర ప్రదేశములలోను నీసమయమునందే గీతలయందున్న భక్తిమార్గము నిరూపించు సాధువులును సత్పురుషులును విశేషముగ ప్రకాశములోనికి వచ్చిరి. వైరాగ్యయుక్తమగు భక్తిమార్గము పెద్దదైనను, యవన, బ్రాహ్మణ, చండాలాదులకు నొకటేయము, సమముగ, జ్ఞానమూలకముగ నగు గీతా ధర్మములయొక్క నూతనస్వరూపమగు భక్తిమార్గము దేశమునందు లెక్కలేని కాలమునకే వ్యాపించెను. కావున హిందూధర్మములు పూర్ణముగ నశించిపోవు సమయము లేకపోవుటయే కాక, కర్మములను సన్యాసధర్మములను సైతము దాని వివరములను (గీతాధర్మవివరములను) కొంత ప్రచారము చేయుట సాధ్యమయ్యెను. సాధువులు సత్పురుషులు వెలయుచుండఁ జేయుటకు వీలైనది. మఱియు నిసమయమునకే యవనులకును కృష్ణభక్తిని "నామాచారము" యనువాఁడు తన యొక్క భక్తిని సర్వోత్తములను మహమ్మదీయులకు భక్తిసాంప్రదాయము గావించెను. నవీన భక్తిమార్గము వ్యాప్తిజ్ఞానాదికము కాక కేవలము తాంత్రికశ్రద్ధ యొక్క ప్రభుత్వమునందే కల్గియున్నదో, దాని కర్మమార్గమును సామర్థ్యము కలదానిగ నొనర్చుట కెవరును దిక్కు కలుగకపోయెను; అయినను భాగవతధర్మము యొక్క సాధువుల పునరుజ్జీవనము సత్పురుషులు దాన్ని కాలమునందే సంభవించినటులు, నీ దేశము కర్మమార్గముగ భక్తిమార్గమునే యనుసరించె (అనఁగా: ఏకదేశము లయమై, ఆర్యులకు భాగవతధర్మము తీసికొనిపోయిన కొన్ని కాల మున కొంచెముపట్టి నిలువనియుండలేదు, గృహస్థాశ్రమము కాదని, కర్మసన్యాసము ప్రాప్తము మార్గముయొక్క యోగము, లేక, సాధనమని చెప్పుటకు మాత్రమే నిది భక్తిమార్గ మున కొంచెము మిగిలి యీ సమయమునందున్న భాగవతధర్మములయొక్క సాధుసంఘ ములు, పండితులును, ఆచార్యులును నిర్ణయించుట ప్రారంభించిరి. ఆకాలమున

తెలుపఁబడిన యీసర్వసాధారణమగు సిద్ధాంతమునకు విరుద్ధముగ శ్రీసమర్థ రామ దాసస్వామివారు తాము రచియించిన దాసబోధగ్రంథములో నిరూపించినారు. మఱియును గీర్వాణముయొక్క సర్వముగుమహత్త్వము శుద్ధముగను, లేట తెల్లముగను మహారాష్ట్రభాషయందుఁ జెప్పఁబడినది. కావున తెలుఁగుఁగోరువారు సమర్థులయొక్క దాసబోధను,— [illegible] స్థితము ముఖ్యముగ నామర్థ్యమును జనులకు [illegible]. శ్రీసమర్థులవారు [illegible] మహా[illegible] లక్షించెను; మఱియు మహారాష్ట్ర[illegible] స్థితము విడప కర్మయోగముయొక్క తత్త్వమును [illegible] వారి తోఁచినప్పుడు శాండిల్యసూత్రములకును బ్రహ్మసూత్రములవలె [illegible] మహాభారతమును గద్యాత్మకముగ భాషాంతరీకరణముఁ జేసిరి. అట్లే [illegible] ([illegible]) [illegible] మున రచియి [illegible] [illegible] యుతివాదికముగ [illegible] దాని వర్ణించుట [illegible] వారియును ఈభాషాంతరములు [illegible] నున్న [illegible] [illegible]. ఈపద్ధతి [illegible] ప్రచారములోను [illegible] [illegible] మహాభారతమందున్న [illegible] తత్త్వముల [illegible] గీతాశాస్త్రములందు గన్న కర్మయోగమునందు [illegible] మనకు [illegible] మఱల జనులెల్ల [illegible]; కాని కర్మయోగముయొక్క పున రుజ్జీవనము [illegible] [illegible].

[illegible] [illegible]; [illegible] శాస్త్ర[illegible] అను విశే[illegible] కర్మమునం[illegible] పతివ్రత, తేజస్సు, లేక, సామర్థ్యము [illegible] [illegible] సత్వగుణధర్మములయొక్క ముఖ్యదయము [illegible] మాహాత్మ్యము నష్టము కాలే దనవచ్చును [illegible] [illegible] దరి యును. "[illegible]" [illegible] ప్రాముఖ్యము సామాన్యముగ [illegible] 'పారలౌకికము'-'వ్యావహారికము', లేక, 'మోక్షధర్మము'-'నీతిధర్మము' అని రెండు విధములుగ నున్నదని [illegible] చెప్పుచున్నాను. వైదిక ధర్మమునం[illegible], [illegible]ధర్మమునం[illegible], లేక, [illegible]ధర్మమునం[illegible], జగత్తు యొక్క [illegible], [illegible] లక్ష్య[illegible] [illegible] ముఖ్యోద్దేశ్యము గాన, మోక్షధర్మము[illegible] వ్యావహారికము అగు ధర్మాధర్మములను నిర్ణయింపు[illegible] గొప్పదియో విశదింపఁ

బడినవి. కేవలము పూర్వకాలమునందు మోక్షధర్మములు వేఱనియు, వ్యావహారిక ధర్మములు వేఱనియు భేదము లేకయే యుండెనని చెప్పినను చెప్పవచ్చును. కారణ మేమి యనఁ పరలోకమునందు సద్గతి లభించుటకై యీజగత్తునందలి యాచరణము శుద్ధముగనే యుండవలయు నని యందఱు నెఱుఁగుదురు. ఇంతియె కాక, గీతలలోఁ జెప్పినట్టుల పారలౌకికములు నైహికములగు కల్యాణములకుఁ బునాదియొక్కటియే యని యందఱు నొప్పికొందురు; కాని యాధిభౌతికజ్ఞానప్రసారముచే, ప్రస్తుతమున పాశ్చాత్యదేశములందు నీజ్ఞానము దృఢముగ నుండకపోవుటచే మోక్షధర్మములు తప్ప మిగిలిన నీతినియమములకు (అనఁగా: ఏనియమములచే జగత్తుయొక్క ధారణపోషణము లగునో యానియమములకు) నుపపత్తి చెప్పుటకు సాధ్యమగునా? కాదా? యను విచార మారంభమై కేవలాధిభౌతికమను (అనఁగా దృశ్యము, లేక, వ్యక్తమగు) పునాదిమీఁదనే సమాజధారణశాస్త్రరచన [illegible]. అయితే కేవలము వ్యక్తమునందే కార్యనిర్వాహము [illegible] వ్యక్తము, [illegible] [illegible] కూడ వ్యక్తములవ్యక్తము [illegible] మామిడిచెట్టు, [illegible]చెట్టు అనునవి [illegible] వృక్షము లనుమాట సత్యమే; కాని వృక్షమను [illegible] దృశ్యవస్తువును [illegible], వ్యక్తి [illegible] [illegible] బోధింపనేరదు. [illegible] మనుష్యుని [illegible] ప్రచారములో నున్నవి. అవ్యక్తము యొక్క [illegible] [illegible] వ్యక్తియొక్క వేదయి [illegible] [illegible]; కాని వ్యక్తమును [illegible] కాదు; [illegible] వ్యక్తముయొక్క [illegible] యొక్క [illegible] [illegible] వాక్యము [illegible] [illegible] చెప్పలేరు [illegible] [illegible]. కావున [illegible] దృష్టిచే [illegible]శాస్త్రము [illegible] [illegible] [illegible] [illegible] బ్రహ్మముయొక్క [illegible] [illegible] [illegible] [illegible] " [illegible] ", [illegible] [illegible] [illegible] [illegible] పూర్వమున [illegible]. మఱియు [illegible] [illegible], జన్మ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రవృత్తి [illegible] [illegible] [illegible] [illegible] వ్యాఖ్యానము తోడను సహాయింపుటయు వానిని [illegible] దనయాయనంతియు వ్యాయము

చేయుటయు, లేక, యీతనికిఁ జెందు సమస్తమగు స్వార్థములను యజ్ఞము చేయు టయు ననునవియు ప్రథమములును ముఖ్యములునగు కర్తవ్యములయి యున్నవని యనేకులకు (నాటిలోఁ గొందఱు మిశ్రివాస్యు) పాశ్చాత్యపండితులును నిప్పుడు బహువ్యర్థముగ నుపదేశించుచున్నారు. ఫ్రెంచి పండితుఁడగు కోంటు ప్రతిపా దించిన ధర్మమునకు [illegible] సాధనగుటచే దానిమునకే "సకల-మానవ-జాతి ధర్మము", లేక, సంక్షేపముగఁ జెప్పవలసియుండిన నిది "మానవధర్మము" అను పే రిడి యతఁడు గ్రంథమునందు వ్రాయుచున్నాఁడు * అర్వాచీనకాలమునందున్న జర్మన్ పండి తుఁడగు 'నీత్షే' యొక్క మతమును [illegible] యున్నది. క్రైస్తవ మున [illegible] పంచాశ్ [illegible] గ్రంథమున [illegible] [illegible] చెప్పఁబడియున్నది. అధ్యాత్మశాస్త్రమందునుండి సమత్వమునిచ్చు నట్టిదు చెప్పను. అయినను పాశ్చాత్యపండితులు [illegible], [illegible], [illegible] వర్గము [illegible] [illegible], [illegible] [illegible] [illegible] స్వార్థములకు [illegible] ములు చేయుటయు, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నొందియున్నదియు, [illegible] దేశమున [illegible] [illegible] మునకే సమాజ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్యము, పరమసాధ్యము [illegible] [illegible] [illegible] గ్రంథములలో [illegible] ప్రతిపాదించి నారు. అధ్యాత్మశాస్త్రము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నప్పు డేదయిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పరుగు [illegible] [illegible] [illegible] [illegible] సంపాదించు [illegible] [illegible] వను, లేక, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] టకు [illegible] [illegible] కర్తలను [illegible] [illegible] పాశ్చాత్య [illegible] శాస్త్ర ఉపదేశించు [illegible] [illegible] సాదృశ్యము [illegible] (అనఁగా : [illegible]) యగును. కాని, [illegible] [illegible] యీయుపదేశము [illegible] [illegible]

* కోంటు గ్రంథము Religion of Humanity అను పేరను మ ధర్మము కోంటు [illegible] A System of Positive Polity (Eng. trans. in four Vols.) అను గ్రంథమునందు [illegible] [illegible]. ఈ. [illegible] దృష్టియొక్క [illegible] [illegible] [illegible] యీ గ్రంథమునం [illegible] ముగఁ జర్చింపఁబడినది.

తత్త్వజ్ఞానసాధ్యమగు కేవలాద్వైతసిద్ధి ధర్మములకు విరుద్ధమైనను, నధ్యాత్మ దృష్టిచే సర్వభూతాత్మైక్యజ్ఞానరూపమగు సాధ్యమగుటచే, లేక, కర్మయోగి యగు స్థితప్రజ్ఞునియొక్క పూర్ణావస్థయగుటచే, [illegible] రచియింపఁబడిన ధర్మశాస్త్రముల యందున్న, లేక, నీతిశాస్త్రములయందున్న పరమసాధ్యము లగు సిద్ధాంతములలో చేరియున్న యాధిభౌతిక సాధ్యములన్నియును నవిరోధముగఁ జేరును. కావున నధ్యాత్మజ్ఞానముచే పరిపూర్ణమైన నైతికదృష్టి మిథ్యయైన నణఁగిపోవునని యెంచుటకు భయపడ నవసరములేదు. పరమసాధ్య [illegible] యని యనక [illegible] మానవ [illegible] మాత్రమే [illegible] ముగ [illegible] కాని, లేక పూర్ణావస్థయే పరమసాధ్య మని యనినను పశువులకును మనుజులకును సామాన్యమగు నాధిభౌతిక సాధ్యములకంటె [illegible] నాధిక్య మేమి యున్నది? అని కాని విపరీతముగు ప్రశ్న [illegible]. ఈ ప్రశ్నకు సమాధానము చెప్పుటకు ప్రయత్నించినచో నాధ్యాత్మదృష్టిని విడిచి సమస్తచరాచరసృష్టియొక్క [illegible] పరమతత్త్వమునే [illegible] నొందవలెనని వచ్చును. ఆధిభౌతికశాస్త్రము లిప్పటికాలమునందు నత్యంతపూర్ణముగ వృద్ధి [illegible]. మానవజాతియొక్క ద్రవ్యసృష్టిజ్ఞానము పూర్వముకంటె [illegible] ముగ [illegible] "[illegible]" యను న్యాయముచే [illegible] యాధిభౌతికజ్ఞానమును సంపాదించినట్టి ప్రాచ్యులవారికి సంస్కరింపఁబడిన నీతులను పాశ్చాత్యుల గ్రంథముల [illegible] లక్షించవలసిన [illegible] మయిన [illegible]; కాని ఆధిభౌతికశాస్త్ర మెంత వృద్ధినొందినను జగత్తుయొక్క మూలతత్త్వముల [illegible] మానవజాతియొక్క స్వాభావిక ప్రవృత్తికి కేవల మాధిభౌతికవాదముచే పూర్ణముగ సమాధాన మెప్పుడును దొరకదు. కేవలము వ్యక్తసృష్టియొక్క జ్ఞానముచేతనే సమస్తసిద్ధాంతము కానేరదు; గాన నామరూపాత్మకమగు వ్యక్తసృష్టియొక్క యావరణమున నేదో యొక యవ్యక్త మగుతత్త్వ మున్నదని [illegible] స్పెన్సరువంటి [illegible] వాదులును నొప్పుకొనుచున్నారు; కాని యాతత్త్వముయొక్క స్వరూపమిట్టిది యని యెఱుంగుటకు సాధ్యము కాదు; గాన దానియొక్క యాధారముచే, నీతిశాస్త్రమునకు నుపపత్తిఁ జెప్పుటకు వీలు లేదని వారు చెప్పుదురు. జర్మను తత్త్వవేత్త యగు కాంటు కూడ నవ్యక్తమగు సృష్టితత్త్వముయొక్క యజ్ఞేయత్వము నంగీకరించుచునే యున్నాఁడు. అయినను నీతిశాస్త్రముయొక్క యుపపత్తి

యాథార్థ్యము తత్త్వము చేతనే సమస్తము [illegible] యతని యుద్దే శము. శ్రీ శంకరాచార్యులవారుకూడ [illegible] యాథార్థ్య తత్త్వము [illegible] యున్నదని ప్రతిపాదించెను. [illegible] శాస్త్రముపై [illegible] గ్రంథకర్తలు [illegible] విశిష్టతత్త్వమే [illegible] రూపముచే నంశ ముగ [illegible] మూలంబు ప్రాదుర్భూతమైన దనెను. గీతయు "మమై వాంశో జీవలోకే జీవభూతః సనాతనః" అని స్పష్టముగఁ జెప్పుచున్నది "జగత్తు యొక్క [illegible] యాథార్థ్య తత్త్వము, నిత్యమును, ఒకటియు, నవ్యక్తమును, స్వతంత్రము, [illegible] యున్న దనుటకంటె విశేషముగ నేమియుఁ జెప్పుటకు సాధ్యము కాదు." అని యుపనిషత్కారుల సిద్ధాంతము. ఈ సిద్ధాంతముకంటె [illegible] యెప్పుడయినను సంభవించునని [illegible] కాని [illegible] జగత్తుయొక్క మూలమునందున్న యాథార్థ్యము తత్త్వము [illegible] కాదు. కావున (అనఁగా [illegible]) [illegible], [illegible], [illegible], క్రియను బోధించునట్టి [illegible] తత్త్వము [illegible] తెలిసెను. కావున [illegible] చెప్పుగాని; కాని యాథార్థ్య తత్త్వసంబంధమై [illegible] చెప్పుటకు [illegible] సాధ్యము కాదు గనుకనే, [illegible] స్వల్పముగ [illegible] యొక్క [illegible] [illegible] దాని యాథార్థ్య [illegible] చెప్పవలసిన [illegible] చెప్పుటకుఁ బ్రతిబంధక [illegible] ముగఁ దెలి యును. [illegible] — ఉదాహరణము. — [illegible] [illegible] [illegible] [illegible] రము [illegible] [illegible] నామరూపాత్మకము [illegible] యొక్క [illegible] మంచి [illegible]. మరియు [illegible] నామరూపాత్మకమగు [illegible] శాస్త్రము [illegible] నమయములో సం [illegible]. కాని గీతయొక్క [illegible] కాదు. అధ్యాత్మదృష్టిచే [illegible] యొక్క [illegible] యొక్క యాథా ర్థముచేఁ గర్మాకర్మరూపములగు [illegible] యొక్క మూలతత్త్వ [illegible]

నిశ్చయించుటయే గీతయందలి ముఖ్యవిషయమై యున్నది. ఆధ్యాత్మిక పరమసాధ్య మగు మోక్షము విషయమయి యాధిభౌతిక మార్గ మొకవేళ యుదాసీనముగ నుండు ననినను, నీతిలేక ధర్మములయొక్క మూలతత్త్వముల నిర్ణయించుటకును పై యాధిభౌతికపక్ష మపూర్ణమే యగును. మఱియు, ప్రవృత్తి స్వాతంత్ర్యము, లేక, నీతి ధర్మముల నిత్యత్వము, లేక, యమృతత్వము పొందుద మని మానవుని మనస్సు నందున్న స్వాభావికేచ్ఛ, మొదలగు గూఢవిషయముల నిర్ణయము దానిచేఁ గాఁజాలదు. అంతనిమిత్తమై యాత్మానాత్మవిచారములోనికే మనము ప్రవేశింపవలసి యున్నదని నేను పూర్వమున్న ప్రకరణములలో నిరూపించియున్నాను; కాని, యధ్యాత్మశాస్త్రముయొక్క కార్యమింతమాత్రముచే సమాప్తము కానేరదు. జగత్తుయొక్క మూలమందున్న యమృతతత్త్వము నెల్లప్పుడు నుపాసించుట చేతను, పరోపకారాదులు చేతను మనుజుని యాత్మ కొక విధముగ శాంతి లభించును. దాని మూలమున మానవునియొక్క శీలమునందు (అనఁగా స్వభావము నందు) గలుగునట్టి భేదమే సదాచరణమునకు మూలమయి యుండుటచే, మానవ జాతియొక్క పూర్ణావస్థ లేదనలఁ గలుగు సాధనము మధ్యాత్మశాస్త్రముచే నిర్ణయింపఁబడునట్లు కేవలాధిభౌతిక సుఖవాదముచే నిర్ణయింపఁబడదని యేర్పడుచున్నది. కాన మేమి యిం కేవలసుఖము మానవుని పశువులకును సాధ్యమై యగుటచే జ్ఞానియగు మనుజుని బుద్ధికి దానివలన నెప్పుడును బూర్ణమగు సమాధానము కల్గుటకు వీలులేదు. మఱియు సుఖదుఃఖము లనిత్యములు, ధర్మము నిత్యము నియు పూర్వమునందే సవిస్తరముగఁ బ్రతిపాదింపఁబడినది. ఈదృష్టిచే విచారము చేయఁగా మేమి గీతయందున్న పారలౌకిక ధర్మమును, నీతిధర్మమును, జగత్తునందున్న నిత్యము, అమృతమయము నగు తత్త్వముయొక్క యాధారముచేఁ బ్రతిపాదింపఁబడియుండుటచేఁ బరమార్థమగు గీతాధర్మము, మనుజుఁడే యున్నతస్థితిలో నున్నదృష్టితో మానవకృత్యములను విచారించు కేవలాధిభౌతికజ్ఞానమునకు నెప్పుడును తగ్గిపోని కాలాతీత సత్యమును, నిత్యము నై యున్నదనియు, హైందవుల దివ్యమగు యీ గ్రంథమునుగాని, ధర్మమునుగాని, లేక, మతమును గాని, విచారింపవలసినయెడల, గ్రహింపకుండ నుంచవలెననియు తోఁచుచున్నది. జనకునకు బ్రహ్మజ్ఞానము నంతయు నిరూపించిన పిదప "అభయం వై ప్రాప్తోఽసి"—"నిర్భయమగు స్థానమును బొందినవాఁడ వయితివి" (బృ. ౪. ౨. ౪) అని యాజ్ఞవల్క్యులు జనకునకుఁ జేసినయుపదేశమే యీగీతా

ధర్మములజ్ఞానముకన్నను ననేకవిషయములలోఁ బూర్తిగ సంబద్ధమని చెప్పి వను చెప్పవచ్చును.

ఈరీతిగ నన్నింటికంటెను, నిత్యమును, వ్యాపకమునయి యుండుటచే నమము, అనఁగా వర్ణముచేతఁ గాని, జాతిచేఁ గాని, దేశముచేతఁ గాని, లేక, యితర ముగు దేనిచేతఁగాని భేదము కలుగక యుండునట్టి [illegible] సద్గతినే యిమ్మనదియూ, నితర ధర్మముల విషయమయి యోగ్యమగు సహిష్ణుతను జూపునదియూ, వనుజ్ఞాన-భక్తి-కర్మలతోఁ గూడిన గీతాధర్మము సనాతనవైదికధర్మవృక్షము యొక్క-యత్యంత మధురము నమృతము నయిన ఫలమయి యున్నది. వైదికధర్మము యందు మొదట ద్రవ్యమయము, లేక, పశుమయము నయిన యజ్ఞమునకే (అనఁగా: కేవల కర్మకాండమునకే [illegible] ప్రాధాన్యము [illegible] మహత్త్వముండెను; కాని పిదప నుపనిషత్తులందున్న జ్ఞానము చే [illegible] కర్మకాండమునకు [illegible] మని నిశ్చయమై పిదప దానియందు [illegible] సాంఖ్యశాస్త్రము [illegible] మైనది. కాని యీజ్ఞానము సామాన్యజనులకు నగమ్యమగుటచే [illegible] వ్యక్తోపాసనము విశేషముగ [illegible] మహాభారత [illegible] ఉపనిషత్తులలోనున్న ధర్మముల [illegible], లేక, [illegible] ప్రాబల్యము [illegible] మగు [illegible]. ఈ [illegible] ఉపనిషత్తులయందున్న కేవలము బుద్ధిగమ్యమగు బ్రహ్మజ్ఞానమును [illegible] భక్తియు [illegible] మునకు [illegible] వ్యాముతోఁ [illegible] కర్మ [illegible] ప్రాచీన [illegible] "దవ [illegible] ముగ, [illegible] ఉపనిషత్తులలోను, [illegible] మహాభారతములోను, [illegible] నముఁ [illegible] ఉపనిషత్తులయందు, [illegible] త్వములో [illegible] పరమార్థమును [illegible] యుండె [illegible] [illegible] [illegible] మున్నది.' అని [illegible] యుండగను గీతాధర్మము [illegible] పచ్చి [illegible] నది. మరియు [illegible] కర్మము, బుద్ధి (జ్ఞానము), ప్రేమ (భక్తి) యను [illegible] మూఁడింటి [illegible] ముగ [illegible] [illegible] గీతాధర్మము [illegible] పారమున [illegible]. [illegible] ధర్మమును [illegible] కర్మములను [illegible] సర్వభూతహితార్థమై [illegible] [illegible] [illegible] భూమి [illegible] పరమేశ్వరుని కృపాపాత్రముగుటచే జ్ఞాన

యొక్కయో గాక యైశ్వర్యముయొక్కయు శిఖరమును పొందియుండెను. మఱియు నీయుభయలోక శ్రేయస్కరమును, పూర్వేతరము నగుధర్మము వదలిపోయినప్పు డీదేశమునకు నికృష్టస్థితి ప్రాప్త మగునని యొకటిని చెప్పనక్కఱలేదు. కావున భక్తిని, బ్రహ్మజ్ఞానమునకును, కర్తృత్వమునకును కలయికను విధించునదియు, సమమును, తేజస్వంతము నగుగీతాధర్మముచేఁ బరమేశ్వరునియొక్క యజనపూజనములను జేయుసత్పురుషులు మరల నీదేశమునం దుత్పన్నులగుదురు గాక యని భగవంతుని తుదకు ప్రార్థించి గ్రంథమునందు న్యూనాధికము లేవియైన నున్నచో వానిని చదువరులు సమాధానదృష్టితో సంస్కరించుకొనవలయునని క్రిందఁ జెప్పఁబోవు మంత్రముచే (ఋ.౧౦.౧౯౧. ౪) విన్నవించి గీతలయొక్క యీరహస్యవివేచన నిట్లు పూర్తిఁ జేయుచున్నాఁడను.

సమానీ వ ఆకూతిః సమానా హృదయాని వః,
సమాన మస్తు వో మనో యథా వః సుసహాసతి.
యథా వః సుసహాసతి. *

* ఈమంత్రము ఋగ్వేదసంహితలో కడపటనున్నది. యజ్ఞమండపమున కూడుకొన్నవారల నుద్దేశించి చెప్పఁబడినది. "మీయొక్క యభిప్రాయము లేకవిధమైనవియు, మీయంతఃకరణము లేకవిధమైనవియు, మీమనస్సులు నేకవిధమైనవియు నగుఁగాక. మీయందలి సాహచర్యమునకే (సంఘశక్తిచే) కార్యమంతయు దృఢమగును" అని యీమంత్రార్థము. అసతి = అస్తి యనునది వైదికరూపము. 'యథా వః సహాసతి' యని రెండుమాఱులు చెప్పుట గ్రంథసమాప్తిని సూచించుటకొఱకై యున్నది.

ఇతి ఉపసంహారము పంచదశ ప్రకరణము.

ఓం శ్రీకృష్ణార్పణమస్తు.

పరిశిష్ట-ప్రకరణము.

గీతయొక్క బహిరంగపరీక్షణము.

"అవిదిత్వా ఋషిం ఛందో దైవతం యోగ మేవ చ,
యోఽధ్యాపయేజ్జపేద్వాపి పాపీయాన్ జాయతే తు సః."*

స్మృతి.

భారతయుద్ధమునందు కాఁబోవు భయంకరమగు కులక్షయముయొక్కయు, తిక్షయముయొక్కయు స్వరూపము ప్రత్యక్షముగఁ గాన్పించిన పిదప, క్షాత్రధర్మమును విడచి, సన్న్యాసమును గైకొనుటకు సిద్ధపడు నర్జునునిచే యుద్ధము చేయించుటకు, కర్మయోగము మిక్కిలి శ్రేయస్కరమనియు, కర్మయోగమున బుద్ధియే ప్రధానమగుటచే, బ్రహ్మాత్మైక్యజ్ఞానముచేఁ గాని, పరమేశ్వరభక్తిచేఁ గాని సమత్వమును బొందినబుద్ధితో స్వధర్మానుసారముగ కర్మమును జేయుచుండుటచేతనే మోక్షప్రాప్తి కలుగుననియు, మోక్షము లభించుట కింతకంటె వేఱొక యుపాయము మఱియొండు లేదనియు, వేదాంతశాస్త్రానుసారముగ శ్రీకృష్ణుఁ డర్జునుని యుద్ధమునం దెట్టుల ప్రవర్తింపఁజేసెననియు, వెనుకటి ప్రకరణములో సవిస్తరముగ నిరూపింపఁబడినది. గీతకు నిజమగు తాత్పర్య మిట్లు నిర్ణయింపఁబడినపిదప భగవద్గీత కేవలము వేదాంతపరముగాను, నివృత్తిపరముగాను నున్న దనువిపరీతమైన (అన్యథా) జ్ఞానము గలుగుటచేఁ బుట్టిన "గీతలం

* "దేవతను ఋషిని, ఛందస్సును, వినియోగమును దెలిసికొనక యేమంత్రము నైనను జెప్పువాఁడును, జపము సేయువాఁడును పాపి యగును." ఈ వచన మేస్మృతిలోనిదియో తెలియరాదు; కాని, ఆర్షేయ బ్రాహ్మణ (ఆర్షేయ. ౪) మను శ్రుతియందు "యో హ వా అవిదితార్షేయచ్ఛందో దైవతబ్రాహ్మణేన మంత్రేణ యాజయతి వాఽధ్యాపయతి వా స్థాణుం వర్చ్ఛతి గర్తం వా ప్రతిపద్యతే" అనఁగా: మంత్రముల కన్నిటికిని ఋషి ఛందస్సు మొదలగునవి కలవు. వానిని దెలిసికొని కాని మంత్రమును బఠింపఁ గూడదని యున్నది. కావున సద్గ్రంథములను సైత మట్టి ఋషి ఛందస్సు మొదలగువానిని దెలిసికొనియే పఠింపవలయును.

భారతములో నుంచఁబడిన యవసర మేమి?'' యనునది మొదలుగాఁ గలసందేహ మిప్పుడు తనంతటనే వదలిపోవును. కారణ మేమి యన: కర్ణపర్వమునందు సత్యానృతములను వివేచనఁ జేసి యర్జునుని యుధిష్ఠిరవధనుండి నివర్తింపఁజేసినటులే, గీతయందున్న యుపదేశము యుద్ధమునందు తప్పక ప్రవర్తింపఁజేయుట యావశ్యకమై యున్నది. కావ్యదృష్టిచేఁ జూచినను, మహాభారతమున నిట్టి ప్రసంగము లనేకము లనేకస్థలముల నున్నందున, వాని యన్నిటియందున్న మూలతత్త్వ మొక్కటే చెప్పను గాన, ఆమూలతత్త్వము భగవద్గీతలయందు సైతము చెప్పఁబడినది. కావున వ్యావహారికధర్మాధర్మములయొక్క గాని, లేక, కార్యాకార్యవ్యవస్థితి యొక్క గాని నిరూపణ పూర్ణముగా గీతలలోఁ జేయఁబడినదని యిప్పుడు సిద్ధమగుచున్నది. వనపర్వమునఁ దున్న బ్రాహ్మణవ్యాధసంవాదములో, వ్యాధుఁడు తనకులవృత్తియగు మాంసవిక్రయవ్యాపారమ [illegible] చేయు చున్నదియు, వేదాంత శాస్త్రాధారముచే వివేచన చేయఁబడినది. శా[illegible]న తులాధార జాజలి సంవాదమునను నిటులే తులాధారుని వాణిజ్యవ్యాపారము సమర్థింపఁబడినది;(వన. ౨౦౮—౨౧౫. మఱియు శాం. ౨౬౦-౨౬౩) కాని యీయుపపత్తులాయా వ్యాపారముల నిమిత్తము చెప్పఁబడినవి. అటులనే యహింస, సత్యము మొదలగు విషయముల వివేచనము మహాభారతమున ననేకస్థలములయందుఁ జేయఁబడినను నవియును నేక దేశీయములే (అనఁగా: ఆయావిషయములకు మాత్రము సంబంధించి యున్నవే) కావున మహాభారతమున నివి ప్రధానవిషయములని చెప్పుటకు వీలులేదు. శ్రీకృష్ణుఁడు, అర్జునుఁడు మొదలగు నీ మహాపురుషులయొక్క గొప్పకార్యములను వర్ణించుటకు వ్యాసులవారిచే మహాభారతము రచియింపఁబడినదో యామహాపురుషులయొక్క చరిత్రరూప మగు గ్రంథము ప్రమాణముగాఁ జేకొని ప్రతిమానవుఁడును నా చరిత్ర ననుసరించి ప్రవర్తింపవలయునా? వలదా? యను విషయముల పైని యిట్టియొకదేశీయమగు వివేచనచే నిర్ణయించుటకు వీలు లేదు. సంసారము నిస్సారమగుటచే నిప్పుడైన సన్న్యసించుటయే శ్రేష్ఠ మగునేని శ్రీకృష్ణుఁడును పాండవుల నటులేల యొనర్పలేదు. వారటు లొనర్పమి యటులుండ, వారొనర్పనదానిని వ్యాసులు గౌరవించి మూఁడు సంవత్సరంబు లేక దీక్షతో (మ. భా. ఆ. ౬౨. ౫౨) నొకలక్షగ్రంథము నేల వ్రాసిరి! యని సందేహము సహజముగఁ గలుగును. వర్ణాశ్రమాచితకర్మములు చిత్తశుద్ధ్యర్థమై చేయవలయునని చెప్పుట యీ ప్రశ్నకుఁ దగిన సమాధానము కానేరదు. కారణ

కేవల: స్వధర్మాచరణము గాని, ప్రపంచమునందలి యితరవ్యవహారములు గాని సన్న్యాసదృష్టిచే గౌణములే యని యంగీకరింపవలసివచ్చును. కావున మహాభారతములో, నేమహాపురుషులయొక్క చరిత్రలు వర్ణింపఁబడినవో యామహాపురుషులయొక్క నడవడికఁగూర్చి "మూలే కుఠారః" అను న్యాయముచేఁ బ్రాప్తమగు పూర్వాక్షేపమును నిరసించి "సంసారమును చేయవలయునా! వలదా! చేయవలయునేని సంసారమునందుఁ బ్రతిమనుజుఁడు నెఱపఁ దగు తమతమ వ్యాపారములం జేయుచున్నను, నాకర్మలచే మోక్షప్రాప్తి నాటంకము గలుగక!" దని మహాభారతమునందు నెచ్చోటనైన సవిస్తరముగఁ జెప్పుట యావశ్యకమయి యుండును; కాని శ్రీమహాభారతమునం దున్న నలోపాఖ్యానము, రామోపాఖ్యానము మొదలగు నుపాఖ్యానములయం దీవివేచనఁ జేయుట యుక్తముగా నుండదు. కారణ మేమన: ఆయుపాంగములందలి వివేచనయు గౌణమే (అప్రధానము) యనవలసివచ్చును. అటులే వనపర్వమునందును, శాంతిపర్వమునందును నున్న యనేకవిషయములయొక్క కలయికయే (అనఁగా: మిశ్రణమే) గీతయందు సంగ్రహగ్రంథము గాన, దానియొక్క మహత్త్వమునకు లోపమగును. కావుననే యుద్యోగపర్వము సమాప్తియైన పిదప, ప్రధానకర్మమగు యుద్ధమారంభమగుసమయమునందే, కర్మదృష్టిచే, నాక్షేపింపఁబడిన యపరిహార్యములగుప్రశ్నములకే కర్మాకర్మవివేచన మను నిస్వతంత్రశాస్త్రముఁ, సోపపత్తిముగ విచారింపఁబడినది. శ్రీకృష్ణుఁడు యుద్ధారంభమున నే యర్జునునకు గీత నుపదేశించె ననుపరంపరాగతమగు కథను క్షణమాత్రము దూరముగ నుంచి, మహాభారత మనునది ధర్మాధర్మనిరూపణార్థము రచియింపఁబడిన యొకయార్షమగు మహాకావ్యమనుబుద్ధితో విచారించినను, గీతను చెప్పుటకు భారతమున నిర్దేశింపఁబడినస్థలమే గీతామహత్త్వమును లోకులకు వెల్లడించుటకు కావ్యదృష్టిచే నుచితము యోగ్యమునగు నున్నదని దీనిఁబట్టి కన్పట్టుచున్నదని యిందలి సారాంశము.

గీతలలోఁ బ్రతిపాద్యమగు విషయమును, నాగీత భారతమునఁ జెప్పఁబడిన స్థలమును నెట్టుల యుక్తాయుక్తముగ విచారించిన పిదప, గీతయందలి జ్ఞానమును రణభూమియందుఁ జెప్పవలసిన యావసరమేమియు లేకపోవుటచే, ఈగ్రంథము పిదప [illegible] మహాభారతమునఁ జేర్పఁబడియుండును. లేనిచో భగవద్గీతయందు పది శ్లోకములో, లేక, మూఁడుశ్లోకములో ముఖ్యము లగును. మిగిలినవి యితరప్రకరణములలోని భాగములే కావచ్చు; కాని ముఖ్యములు కావను శంకయు నుండదు.

కారణమేమి యన: ధర్మనిరూపణార్థమై రచియింపఁబడినభారతమును మహాభారత మునుగాఁ జేయుటకొఱ కిదియును మహాభారతమునం దీప్రదేశమున వ్రాయఁబడినదయునని నిశ్చయించుకొని, యీవిషయమును పూర్ణముగ నిరూపించుట కన్నిస్థలములయందవకాశము వచ్చినను మహాభారతకారుఁడు లక్ష్యము చేయలేదను విషయ మితరప్రకరణములంబట్టి తెల్లమగును. అయినను గీతయొక్క బహిరంగ పరీక్షణవిషయమున వెలువడినయితరపూర్వపక్షముల నాయాసందర్భముంబట్టి విచారించి,యది యెంత మాత్రము సత్యమో యని యెఱుంగవలయును. కావున వానిలో (౧)గీతలు-మహాభారతమును, (౨) గీతలు - ఉపనిషత్తులును, (౩) గీతలు - బ్రహ్మసూత్రములును, (౪) భాగవతధర్మముల యుదయము—గీతయును,(౫) గీతయొక్క కాలమును, (౬) గీతలు-బౌద్ధగ్రంథములును, (౭) గీతలు - క్రైస్తవులబైబిలును, అను నియేడువిషయములం గూర్చి యీప్రకరణమున నేడుభాగములు క్రమముగ విచారింపఁబడినవి. దీనిని విచారించుచు, మహాభారతము,గీతలు, బ్రహ్మసూత్రములు,ఉపనిషత్తులు మొదలగుగ్రంథములను కేవలము కావ్యమనుబుద్ధితో(అనఁగా: వ్యావహారికమును, ఐతిహాసికము నగుదృష్టితో) బహిరంగపరీక్ష చేయుట యాచారము. కావున నేనును పైవిషయము నాదృష్టితోనే యిప్పుడు విచారింతును.

౧-భాగము—గీతలు - మహాభారతమును.

శ్రీకృష్ణునివంటి మహాత్మునియొక్క చరిత్ర నైతిక మని నిశ్చయించుటకై, కర్మయోగపర మగుగీత మహాభారతమునందు తగుమైనకారణములతోఁ దగినస్థలమున నుంచుటచే గీత మహాభారతమునందలి యొక భాగమే యని యెంచవలయును.ఇందులకుఁ బూర్వము చెప్పినయనుమానమే, యీరెండుగ్రంథములను పోల్చి చూచి పరీక్షించితిమేని దృఢమగును; కాని యిట్లు పోల్చి చూచి పరీక్షించుటకు ముందుగ నీరెండుగ్రంథములయొక్క యిప్పటి స్వరూపమువిషయమై కొంచెము విచారింపవలయును.గీతాగ్రంథమున నేడునూఱుశ్లోకము లున్నవని శ్రీమచ్ఛంకరాచార్యులవారు తమగీతాభాష్యముయొక్క ప్రారంభముననే స్పష్టముగఁ జెప్పిరి. ప్రస్తుతము దొరకునట్టియన్ని ప్రతులయందును నన్నిశ్లోకములే స్పష్టముగఁ గాన్పించుచున్నవి. ఈయేడునూఱుశ్లోకములలో నొకశ్లోకము ధృతరాష్ట్రుని వచనము. నలువదిశ్లోకములు సంజయునివి.ఎనుబదినాల్గర్జునునివి. మిగిలిన ఐదువందల డెబ్బదియైదు శ్లోకములు భగవంతునివి; కాని బొంబాయిలో నున్న గణపతికృష్ణాజీ ముద్రణాలయమునఁ బ్రచురింపఁబడిన మహాభారత ప్రతిలో భీష్మపర్వమునందు గీతలలోని పదు

తొమ్మిదియధ్యాయములును ముగిసిన పిదప (అనఁగా: భీష్మపర్వమునందలి నలువది మూఁడవయధ్యాయపుటారంభమున) నయిదున్నరశ్లోకములలో వర్ణింపఁబడిన గీతామాహాత్మ్యము:—

"షట్శతాని సవింశాని శ్లోకానాం ప్రాహ కేశవః,
అర్జునస్సప్తపంచాశత్ సప్తషష్టిం తు సంజయః।
ధృతరాష్ట్రః శ్లోకమేకం గీతాయా మాన ముచ్యతే."

గీతలోఁ గేశవుని యాఱునూటిరువది శ్లోకములును, నర్జునుని యేఁబదియేడును, సంజయుని యఱువదియేడును, ధృతరాష్ట్రుని దొకటియు, మొత్తమేడునూటనలువదియైదు శ్లోకములున్నవనియుఁ జెప్పఁబడినది. ఈశ్లోకములు చెన్నపురి రాజధానిలో నున్న పాఠము ననుసరించి, కృష్ణాచార్యులచే ముద్రింపఁబడిన మహాభారతప్రతులయందుఁ గాన్పించుచున్నవి; కాని కలకత్తాలో ముద్రితమైన మహాభారతప్రతులలో నవి చూడఁగాఁ గాన్పింపవు. మఱియు భారతటీకాకారులగు నీలకంఠులీయైదున్నరశ్లోకములను "గౌడైః న పఠ్యంతే" అని గౌడులకు పాఠము లేనట్లు వ్రాసిరి. కావున నవియు ప్రక్షిప్తములుగఁ గాన్పించుచున్నవి. ప్రక్షిప్తము లని యనినను, గీతలో నేడునూటనలువదియైదు (అనఁగా: ప్రస్తుతము దొరకు శ్లోకములకంటె నలువదియైదు శ్లోకము లెక్కువ) శ్లోకము లెవరికెప్పుడు లభించినవో చెప్పుటకు సాధ్యము కాదు. మహాభారతగ్రంథము విస్తీర్ణమగుటచే దానిలో నితరశ్లోకములఁ జేర్చుట, లేక, యున్నవానిని తీసివైచుట సంభవింపవచ్చును; కాని గీతవిషయ మట్టిది కాదు. గీతయనుగ్రంథము సదా పారాయణములో నుండుటచే వేదమువలె గీత నంతను నోటికి రాఁజేయువా రనేకులు పూర్వమున నుండిరి. నేటికిని గొందఱుండియే యున్నారు. ప్రస్తుతమున్న గీతలో విశేషపాఠాంతరములు గాన్పింపవు. కొందఱు పాఠాంతరములును టీకాకారులకుఁ దెలిసియే యుండుటకుఁ గారణ మిదియే. ఇంతియకాక గీతాగ్రంథమునం దేడునూఱు శ్లోకములను (అనఁగా: ఏడువందలు) చేయఁగూడదను హేతువుచేతనే దానియందు నేడునూఱు శ్లోకములు గూర్పఁబడినవనియుఁ జెప్పవచ్చును; కాని బొంబాయిలోను, చెన్నపురిలోనున్న భారతప్రతులలోఁ జెప్పినటువంటి నలువదియైదు శ్లోకములు (మఱియు నవి యున్నయెడల గీతవంతు సరిగ్గ యెక్కువగ నున్నదని చెప్పవచ్చును। కారణమేమన: సంజయునియొక్కయు నర్జునునియొక్కయు శ్లోకముల సంఖ్య ప్రస్తుతప్రతుల యందున్నదానికంటె యెక్కువయుండును కేశవుని (అనఁగా: మూఁడునూటయిరువదినాలుగుగ కే)

యున్నది. మఱియుఁ బదునొకండవ యధ్యాయమునందున్న "పశ్యామి దేవాన్..." (౧౧.౧౫-౩౧) మొదలగు పదునేడు శ్లోకములతో సమానముగ నితరములగు పది శ్లోకములును మఱిభేదముచే సంజయునివిగ నెన్నుటకు వీలు కలదు. కావున సంజయునియొక్కయు నర్జునునియొక్కయు శ్లోకముల సంఖ్య యొకటియే యైనను, కొక్కరి శ్లోకములను వేర్వేఱుగా గణించుటలో మాఱుపడి యుండునని చెప్పవచ్చును; కాని ప్రకృతప్రతులలో భగవంతుని వగు నైదునూఱందల డెబ్బదియైదు శ్లోకములకును మాఱుగ నాఱునూఱందల యిరువది శ్లోకములు (అనఁగా: నలువదియై దెక్కువగ) ఎట్లేర్పడెనదియుఁ దెలియదు. గీతలయొక్క స్తోత్రములు, లేక, ధ్యానములు, లేక, యిట్టి యితర ప్రకరణములును గీతలలోఁ జేర్పఁబడియుండునని చెప్పితిమేని యా ప్రకరణములు బొంబయి యందున్న భారతప్రతులలో వ్రాయఁబడక పోవుటయే కాక యీ ప్రతులలోనున్న గీతలలోను ఏడునూఱందల శ్లోకములే యున్నవి. కావున ప్రస్తుతమందున్న యేడునూఱందల శ్లోకములుగల గీతనే ప్రమాణముగాఁ గైకొనక తప్పదు. గీతాపాఠము మాట యటు లుండనిమ్ము. మహాభారతస్థితిఁ జూచితిమేని యీ విరోధ మేమియు లేదని చెప్పవలసి వచ్చును. మహాభారత సంహితయందు నొకలక్షశ్లోకము లున్నవియని భారతమునందే చెప్పఁబడినది; కాని ప్రస్తుతము ముద్రితము లైన ప్రతులలో నన్ని శ్లోకములు లేవు. ఆయా పర్వములయందున్న యధ్యాయములయొక్క సంఖ్యయు, భారతమందుఁ జెప్పఁబడిన యనుక్రమణికానుసారముగ లేదని రావుబహదూర్ చింతామణిరావు వైద్య యను వారిచే, భారతముపై నున్న తమటీకాగ్రంథములో స్పష్టముగ నిరూపింపఁబడినది. ఇట్టి స్థితిలో మహాభారతమును, గీతలను పోల్చి చూచి పరీక్షఁజేయుటకై, యీ గ్రంథములలో నేదో యొక దానిని నిశ్చితముగ ప్రతిఁ గైకొనక తప్పదు. కావున శ్రీమచ్ఛంకరాచార్యులవారిచేఁ బ్రమాణముగ నంగీకరింపఁబడిన సప్తశతిశ్లోకగీతను, కలకత్తాలో బాబూ ప్రతాపచంద్ర రాయిగారిచే ముద్రింపఁబడిన మహాభారతముయొక్క ప్రతిని, ప్రమాణముగఁ గైకొని నేమును వానిని బోల్చి చూచి పరీక్షించినాఁడను. మఱియు మహాభారతమునుండి కైకొనఁబడిన శ్లోకములకును నీ గ్రంథమునందు స్థలనిర్దేశమును, కలకత్తాలో నచ్చుచేయఁబడిన పూర్వోక్తమగు మహాభారతప్రతి ననుసరించియే చేసినాఁడను. ఈశ్లోకములే బొంబయి, లేక, చెన్నపురి రాజధానిలో నున్న పాఠముల ననుసరించి ముద్రింపఁబడిన కృష్ణాచార్యుల ప్రతియందుఁ గూడ, వారిచే నిర్దేశింపఁబడినచోట లేకపోయినను, కొంచెము వెనుకగనో, ముందుగనో చూచిన దొరకును.

ఏడునూరుశ్లోకములు గలగీతాగ్రంథమును కలకత్తాలోని బాబూ ప్రతాప చంద్రరాయిగారి మహాభారత ప్రతిలోఁ బరీక్షించితిమి, భగవద్గీత మహాభారతమునందలి యొక భాగమని మహాభారతములో ననేకస్థలములయందుఁ గన్పట్టుచున్నట్లు మొదట తీరపడును. అస్థలములలో మొదట భగవద్గీతయొక్క మొదటి ప్రస్తావన, యాదిపర్వారంభమున రెండవయధ్యాయములో వ్రాయఁబడినవిషయసూచిక యందున్నది. "పూర్వోక్తం భగవద్గీతాపర్వ భీష్మవధ స్తతః" (మ. భా. ఆ. ౨. ౬౯). అని తెలిపి పర్వములను వర్ణించినప్పుడు చెప్పి, యనంతరమునం దష్టాదశపర్వములయందున్న యధ్యాయములను శ్లోకములను లెక్కించుచు భీష్మపర్వముయొక్క వర్ణనలో—

"కశ్మలం యత్ర పార్థస్య వాసుదేవో మహామతిః,
మోహజం నాశయామాస హేతుభి ర్మోక్షదర్శిభిః."

(మ. భా. ఆ ౨. ౨౪౭)

"దేనియందు (గీతయందు) మోక్షమార్గమునకు గారణంబులం జూపి యర్జునునియొక్క మనస్సున మోహమువలనఁ బుట్టిన కశ్మలమును వాసుదేవుఁడు పోఁగొట్టెనో." అని భగవద్గీతను గుఱించి స్పష్టముగాఁ జెప్పఁబడెను. అటులనే యాదిపర్వపు ప్రథమాధ్యాయములో "యదాశ్రౌషం" అని ప్రత్యేకశ్లోకమునఁ బ్రారంభించి యుద్ధవార్తలఁ దెలుపువారియందు తనకు నిరాశ యేర్పడుటను గూర్చి ధృతరాష్ట్రుఁడు చెప్పుచు "అర్జునునకు మోహము గలిగి కడపటి ప్రత్యక్షమూర్తియగు నీ విశ్వరూపముఁ జూపించెనని వింటినో నాకు యుద్ధజయము గలుగు విషయమై నిరాశయైనది" అని చెప్పఁబడినది. (మ. భా. ఆ. ౧. ౧౪౯) ఆదిపర్వమునందున్న యీమూఁడుచోట్లను భగవద్గీతల ననుసరించినవిదప శాంతిపర్వపు కడపటిభాగమున నారాయణీయాధ్యాయముల నందున్న గీతల ప్రస్తావన ముఁదల చేయఁబడినది. నారాయణీయములు, సాత్వతములు, ఏకాంతికములు, భాగవతములు అనునవి యొక్కటే ధర్మపు పర్యాయపదములు. నారాయణీయమునందు, నర, భగవంతునిచే శ్వేతద్వీపమున నారదున కుపదేశింపఁబడిన భక్తియుక్త ప్రవృత్తిమార్గ మీయధ్యాయములం దుపదేశింపఁబడినది. (శాం. ౩౩౪-౩౫౧) వాసుదేవుని భక్తితోఁ గూడినదియు సంపూర్ణ జగద్వ్యవహారములకు స్వధర్మాచరణమును జేయుచుండుటచేతనే మోక్షప్రాప్తి యగునని యీభాగవతధర్మమునందలి సిద్ధాంతము. కావుననే భగవద్గీతలయందు నైన మిటులనే కర్తవ్యా

గము సన్న్యాసమార్గముకంటె శ్రేష్ఠ మని ప్రతిపాదింపఁబడినదని పూర్వప్రక
రణముననే నిరూపించితిని. ఈ నారాయణధర్మములయొక్క పరంపరను వర్ణిం
చుచు నీధర్మములు సాత్త్వతుగ నారాయణునివలన నారదునకుఁ బ్రాపించుటచే,
నాధర్మమే "కథితో హరిగీతాసు సమాసవిధికల్పితః" (మ. భా. శాం ౩౪౬.
౧౦) హరిగీతలయందు, లేక, భగవద్గీతలయందు చెప్పఁబడినట్లు వైశంపాయనులు
జనమేజయునకుఁ జెప్పిరి. అటులే పిదప ౩౪౮ వ యధ్యాయములో నెనిమిదియవ
శ్లోకమున—

"సముపోఢే ష్వనీకేషు కురుపాండవయో ర్మృధే,
అర్జునే విమనస్కే చ గీతా భగవతా స్వయమ్."

"ఐకాంతికములైన, లేక, నారాయణీయములైన ధర్మములయొక్క యీవిధి
పూర్వమున కురుపాండవ యుద్ధప్రసంగమునందు విమనస్కుఁడైన యర్జునునకు భగ
వంతునిచే నుపదేశింపఁబడిన" దని చెప్పి నారాయణధర్మములకు యోగము అన్నిటి
లోను పరంపరను జెప్పి, యీధర్మములును యతులయొక్క (అనఁగా: సన్న్యా
సులయొక్క) ధర్మములు నను నిరెండును 'హరిగీతల'లో నుండునటుల మరలఁ
జెప్పఁబడినది. (మ. భా. శాం. ౩౪౮. ౫౩) ఆదిపర్వ శాంతిపర్వములలో
నున్న యీప్రస్తావనలే కాక యశ్వమేధపర్వమునందున్న యనుగీతాపర్వములో
నైతము మఱియొకసారి భగవద్గీతప్రస్తావన యుదాహరింపఁబడినది. భారత
యుద్ధము సమాప్తమయినపిదప యుధిష్ఠిరుని పట్టాభిషేకమైన కొంతకాలమునకు
శ్రీకృష్ణార్జునులొకనాఁడు ఏకాంతముగ నుండునపుడు శ్రీకృష్ణుఁడు "ఇప్పు డిక్కడ
నాకేమియుఁ బనిలేదు. ద్వారకకుఁ బోదలఁచుచున్నా" నని యర్జునునితో ననఁగా,
అర్జునుఁడు "పూర్వము యుద్ధారంభమున నీవు చేసినయుపదేశమును మఱచితిని.
కావున నా యుపదేశమునే మరల నాకుఁ జేయు" మని శ్రీకృష్ణుని వేఁడెను. (అశ్వ.
౧౬). అర్జునుని ప్రార్థనానుసారముగ ద్వారకకుఁ బోవుటకు పూర్వమే శ్రీకృష్ణుఁ
డనుగీతను జెప్పెను. ఈయనుగీతయందు మొదట "యుద్ధారంభమున నీకు చేసిన
యుపదేశమును నీవు మఱచితివని నీ యవివేకము మేలైనది కానేరదు. ఆ యుపదేశము
నటులే మరలఁ జేయుట నాకు నైతము సాధ్యము కానేరదు. కావున నీకు మారుగ
మఱియొకవిధ మేమైన నీకుఁ జెప్పెదను" (మ. భా. అశ్వ. అనుగీత. ౧౬. ౯-౧౩)
అని భగవంతునిచేతనే చెప్పఁబడియున్నది. కావున ననుగీతలో నున్నకొన్ని
ప్రకరణములు నైతము గీతలలో నుండుకొన్ని ప్రకరణములవలెనే యున్నవి. అను
గీతయందున్న గీతలయొక్క యీప్రస్తావనతోఁ జేరి మహాభారతమున గీతాప్రస్తా

నన యేను పర్యాయములు స్పష్టముగఁ జేయఁబడినది. అనఁగా: భగవద్గీతయును నది యిప్పు డున్నమహాభారతము నందలి యొకభాగమే యని తదంతర్గతముగ గ్రంథమునుబట్టియే సిద్ధమగుచున్నది.

కాని యెంత స్పష్టముగఁ జెప్పినను సందేహములు పుట్టుచునే యుండును గాన, నే చెప్పిన యీరెండు నిదర్శనములచేతను తృప్తిపడక యనేకు లీ ప్రస్తావనలను మాత్రము మహాభారతమునందుఁ దిరుగఁ జేర్చి యుండఁ గూడదా? యని యడుగు దురు. [illegible] లమునుబట్టి గీత యనునది మహాభారతమునందలి యొక భాగమగునా? కాదా? యను సంశయము వారిమనస్సున శాశ్వతముగ నుం డును. గీతాగ్రంథము కేవలము బ్రహ్మజ్ఞానపరముగ నున్నదని యనుకొనుటచే వారికిట్టి తోఁచుచున్నది; కాని యీగీతాగ్రంథము జ్ఞానపర మనునిశ్చయమే మొదట సత్యము కాదని నేను పూర్వము నవిస్తరముగ నిరూపించి యున్నాఁ డను. కావున నిజముగఁ జూడఁగ నిప్పు డీసంశయ మెక్కువ లేదు. అయిన నింతమాత్రముచేతనే పూర్తి యయినదని తలఁపక యితరకారణములచే నైత మీశంక యనవసర మైనదనియు నేనిప్పుడు నిరూపించుచున్నాఁడను. ఏదైన రెండుగ్రంథముల [illegible] యనుశంక గలిగి నపుడు కావ్యపరీక్షకులు శబ్దసాదృశ్యము, అర్థసాదృశ్యము నను రెండువిష యములను ముఖ్యముగ విచారించెదరు. ఈరెంటిలో శబ్దసాదృశ్యమునకే గాక, మొత్తముమీఁద భాషయొక్క శైలిని సమానమను దృష్టితో విచారించినయెడల గీతయందలి భాష మహాభారతమునందలి భాషతో నెంత వఱకు పోలియున్నదో చూడవలయును; కాని మహాభారతగ్రంథ మతి విస్తరముగుటచేఁ బ్రసంగానుసారముగ దానియందున్న భాషయు ననేకస్థల ముల ననేకవిధములుగ నున్నది. ఉదాహరణ మేమన: కర్ణపర్వమునందున్న కర్ణా ర్జునుల యుద్ధవర్ణనము జూచినచో దానియందలి భాషాశైలి యితరప్రకరణ ములయందున్న భాషాశైలికంటె వేఱుగ నున్నట్లు గాన్పించుచున్నది. కావున గీత యందలి భాష మహాభారతమునందలి భాషతోఁ బోలియున్నదో లేదో చెప్పు టకు సాధ్యము కాకేరదు. అయినను సామాన్యముగ విచారించితిమేని, రై. కాశీ నాథపంత్ తెలంగు * చెప్పినరీతిగా గీతయొక్కభాషయు, స్మృతులయొక్క

* రై. కాశీనాథ త్ర్యంబక తెలంగుగారిచే రచియింపఁబడిన భగవద్గీ తకు నాంగ్లేయభాషాంతరము మాక్సుమ్యులరుచే సంపాదింపఁబడిన ప్రాచ్యధర్మ

రచనయు, నార్షముగ, లేక, ప్రాచీనముగ నున్నదని చెప్పవచ్చును. ఉదాహరణ మేమన: అంతవత్ (గీ. ౨.౧౮), భాష (గీ. ౨.౫౪.), బ్రహ్మ (=ప్రకృతి, గీ. ౧౪.౩), యోగ (=కర్మయోగ), పాదపూరక మగు అవ్యయము 'హ' (గీ. ౨. ౯) మొదలగు శబ్దములు గీతయందు ఏయర్థమున ప్రయోగింపబడినవో యాయర్థమందవి కాళిదాసాదుల గ్రంథములయందు ప్రయోగింపబడినట్లు స్పష్టముగ గాన్పింపదని కాశీనాథపంతు చెప్పెను. పాఠభేదము లేని దైనను గీతలో ౧౧. ౩౫-వ శ్లోకములో 'నమస్కృత్వా' యను పాణినీయవ్యాకరణవిరుద్ధ మగు రూపమును, గీ. ౧౧. ౪౮-వ శ్లోకమున 'శక్య అహం' అని పాణినీయవ్యాకరణవిరుద్ధసంధియు కలవు. ఇటులనే "సేనానీనా మహం స్కందః" (గీ. ౧౦. ౨౪) అను శ్లోకమున 'సేనానీనాం' అను షష్ఠియును పాణినీయసమ్మత మయినది కాదు. ఆర్ష మగువృత్తరచనల కుదాహరణములు శ్రీ. తెలంగు గారు స్పష్టముగ నిరూపించినవారు కారు; కాని పదునొకండవయధ్యాయమున విశ్వరూపవర్ణనమందలి (గీ. ౧౧. ౧౫-౫౦) ముప్పదియారు శ్లోకముల సంక్షిప్తరచన యార్షముగ నున్నదని వారు చెప్పినట్లు నాకుం దోచుచున్నది. ఈశ్లోకములలో ప్రతిచరణమునను పదునొకం డక్షరములు లేవు; కాని గణములు మాత్రము మొదటిచరణ మింద్రవజ్రావృత్తముగను రెండవది యుపేంద్రవజ్రముగను, మూడవది శాలినీవృత్తముగను, నాల్గవది మరియొకవృత్తముగ నున్నవి. ఇట్లు వేర్వేరు పదునొకండు వృత్తములయందలి చరణము లీముప్పదియారుశ్లోకములయందును (అనగా ౧౪౪ చరణములయందును) స్పష్టముగ గాన్పించుచున్నవి. అయినను ప్రతిచరణమందును నక్షరములు పదునొకండు మాత్రమేయనియు, మొదటిదియు, నాల్గవదియు, ఎనిమిదవదియు, పదునొకండవదియు నగు నక్షరములు గురువులుగను, నాల్గవది తప్పక లఘువుగను నుండుటయు నియమముగ గాన్పించుచున్నది. దానివలన బుద్ధిమంతులకు గాని, ముద్రణకర్తలయందుం గాని యీయార్షవృత్తమునందలి శ్లోకములు సవరింపబడిన ట్లూహింపవలసి

పుస్తకమాలయందు (Sacred Books of the East Series, Vol. VIII.) ముద్రింపబడినది. ఈగ్రంథమునకు నాంగ్లేయభాషలో వ్రాయబడినదియు గీత అను పీఠికారూప మగులేఖము ప్రస్తావనగా చేర్చబడినది. శ్రీ. తెలంగు గారి మతానుసారముగ నీప్రకరణమును వ్రాయబడిన లేఖ మంతయు (ఒకటి రెండు చోటుల) నీప్రస్తావన ననుసరించియే వ్రాయబడినది.

యున్నది. కాళిదాసుయొక్క కావ్యములయందును బహుకాలపత్తురములు గలయట్టి విషమవృత్తము లెక్కువను గాన్పించవు. శాకుంతలనాటకములో నున్న "అమీ వేదిం పరితః క్లృప్తధిష్ణ్యాః" అను శ్లోక మార్షఛందస్సులోనిదియు; కాని కాళిదాసు దీనిని "ఋక్ఛందస్సు" అనక "ఋగ్వేదమునందున్న ఛంద"స్సని యనెను. ఇందువలన గీతాగ్రంథ మార్షవృత్తములు ప్రచారములో నున్నప్పుడే రచియింపఁబడెనని వెల్లడికాఁ గన్పట్టుచున్నది. మహాభారతమున మఱియొక స్థలమందును త్రైత మాన్నిశబ్దములును వేదములోని వృత్తములును గాన్పించుచున్నవి. ఇంతియకాక యీరెండు గ్రంథములలో నున్న భాషయొక్క పోలికను నొక శ్లోకము లోకతీయునదే యుండుట మిక్కిలి నిస్సంశయమగు తార్కాణము. మహాభారతమునందలి యున్ని శ్లోకములను వెదకి వానిలో నెన్ని శ్లోకములు గీతలలో నున్నవో పాటపాటు లేకుండ నిశ్చయించుట మహాప్రయాసము అయినను మహాభారతమును జాగ్రత్తగా జదివినప్పుడు దాని యందు సమానార్థకములచేఁ గాని, కొంచెము పాఠభేదముచేఁ గాని, గీతలయందలి శ్లోకములవలెఁ గాన్పించుచున్న శ్లోకముల సంఖ్య కొంచెముగనే యున్నది. దానిచే భాషాసాదృశ్యముయొక్క విషయము సహజముగనే సమర్థింపవచ్చును. గీతలలోను మహాభారతమునందును (కేవల గ్రంథములలో, క్రింద వ్రాయబడిన) శ్లోకములును శ్లోకార్ధములును కేవలశబ్దములను బట్టి కాక, కొన్ని శ్లోకములు కొంచెము శబ్దభేదమును బట్టియే సమానములుగనే కాన్పించుచున్నవి.—

గీతలు.	మహాభారతము.
౧. ౯. నానాశస్త్రప్రహరణాః ... శ్లోకార్ధము.	భీష్మపర్వము. ౫౧. ౪ గీతలలో నున్న రీతిని దుర్యోధనుఁడు తన సైన్యమును ద్రోణాచార్యులకడ మాట్లాడుచున్నాఁడు.
౧. ౧౦. అపర్యాప్తం ... అనుశ్లోకము.	భీష్మ. ౫౧. ౬.
౧. ౧౨-౧౯. పర్యంతము శంఖముల శ్లోకములు.	భీష్మ. ౫౧. ౨౨-౨౯ కొంచెము శబ్దభేదముగ గీతలలో నుండునట్లే యున్నది.
౧. ౪౫. అహో బత మహత్పాపం ... శ్లోకము.	ద్రోణ. ౧౯౭. ౫౦ కొంచెము శబ్దభేదముతో గీతలలోని శ్లోకమువలెనే యున్నది.

౨. ౧౯. ఉభౌ తౌ న విజానీతః... శ్లోకార్ధము.	శాంతి. ౨౨౪. ౧౪. కొంచెము పాఠభేదముగా బలివాసవసంవాదములోను కఠోపనిషత్తునందును (౨.౧౯) నున్నది.
౨. ౨౮. అవ్యక్తాదీని భూతాని ... శ్లోకము.	స్త్రీ. ౨. ౬; ౯. ౧౦. అవ్యక్తమునకు మారుగా అభావము చెప్పబడినది. మిగిలినదంతయు నొకటె.
౨. ౩౧ ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయో ... శ్లోకార్ధము	భీష్మ. ౧౨౪. ౩౬. భీష్ముడీశబ్దములనే కర్ణునకు చెప్పుచున్నాడు.
౨. ౩౨. యదృచ్ఛయా ... శ్లోకము.	కర్ణ. ౫౭. ౨. 'పార్థ' శబ్దమునకు మారుగ 'కర్ణ' శబ్దము ప్రయోగించి కర్ణునకు దుర్యోధనుడు చెప్పుచున్నాడు.
౨. ౪౬ యావానర్థ ఉదపానే ... శ్లోకము.	ఉద్యో. ౪౫. ౨౬. సనత్సుజాతీయ ప్రకరణమున కొంచెము పాఠభేదముగ చెప్పబడినది.
౨. ౫౯. విషయా వినివర్తంతే ... శ్లోకము.	శాంతి. ౨౦౪. ౧౬ మను-బృహస్పతి సంవాదమున నీశ్లోకమే యున్నది.
౨. ౬౭. ఇంద్రియాణాం హి చరతాం .. శ్లోకము.	వన. ౨౧౦. ౨౬ బ్రాహ్మణ-వ్యాధసంవాదమున కొంచెము పాఠభేదముగ మొదట రథస్వరూపముగను వర్ణింపబడినది.
౨.౭౦ . ఆపూర్యమాణమచలప్రతిష్ఠం .. శ్లోకము.	శాంతి ౨౫౦. ౯. శుకానుప్రశ్నమున నీశ్లోకమే పఠింపబడినది.
౩.౪౨. ఇంద్రియాణి పరాణ్యాహుః ... శ్లోకము.	శాంతి. ౨౪౫. ౩ మఱియు ౨౪౭. ౨. కొంచెము పాఠభేదముతో శుకానుప్రశ్నమున రెండుమారు లీశ్లోకము చెప్పబడినది; కాని యీశ్లోకము మూలము కఠోపనిషత్తులో నున్నది. (కఠ. ౩. ౧౦).
౪. ౭. యదా యదా హి ధర్మస్య ... శ్లోకము.	వన. ౧౮౯. ౨౭. మార్కండేయప్రశ్నమునం దీశ్లోకమే యున్నది.
౪.౩౧. నాయం లోకోఽస్త్యయజ్ఞస్య ... శ్లోకార్ధము.	శాంతి ౨౬౭. ౪౦. గోకాపిలీయాఖ్యానమునందు వ్రాయబడినది. అట్లునే

	ప్రకరణమంతయు యజ్ఞమునకుఁ జేరి నదియె.
౪.౪౦. నాయం లోకోఽస్తి న పరో... శ్లోకార్ధము.	వన. ౧౯౯. ౧౧౦. మార్కండేయసమస్యాపర్వమునందీశబ్దములతో నేపఠింపఁబడినది.
౫.౫ యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం .. శ్లోకము.	శాంతి. ౩౦౫. ౧౯ మఱియు ౩౧౬. ౪ ఈ ౨. దుస్థలములయందు కొంచెము పాఠభేదముగ వసిష్ఠ-కరాళ, మఱియు, యాజ్ఞవల్క్య - జనక సంవాదముల యందున్నది.
౫ ౧౮. విద్యావినయసంపన్నే... శ్లోకము	శాంతి. ౨౩౮. ౧౯. శుకానుప్రశ్నమున నీశబ్దములతోనే వ్రాయఁబడినది. ఉద్యోగ. ౩౪ ౬౪, ౬౫. విదురనీతిలోని పదములతో వ్రాయఁబడినది.
౬ ౫ ఆత్మైవ హ్యాత్మనో బంధుః ... శ్లోకార్ధమును, మఱియు ముందటి శ్లోకార్ధమును	
౬. ౨౯. సర్వభూతస్థమాత్మానం ... శ్లోకార్ధము.	శాంతి ౨౩౮. ౨౧. శుకానుప్రశ్నమున మనుస్మృతియందు (మను. ౧౨. ౯౧) ఈశావాస్యోపనిషత్తునందు (ఈశ. ౬) మఱియు కైవల్యోపనిషత్తునందు నీశబ్దములతో నిది (కై. ౧. ౧౦) చెప్పఁబడినది.
౬. ౪౪. జిజ్ఞాసురపి యోగస్య ... శ్లోకార్ధము.	శాంతి. ౨౩౫. ౭ శుకానుప్రశ్నమున కొంచెపాఠభేదముతోఁ జెప్పఁబడినది.
౮. ౧౭. సహస్రయుగపర్యంతం ... ఈశ్లోకము యుగమానమును తెలుపు చెప్పకమునకే గీతలు వ్రాయఁబడినవి.	శాంతి. ౨౩౧. ౩౧. శుకానుప్రశ్నమున నీశ్లోకమే వచింపఁబడినది. మఱియు యుగమానమును తెలుపు పూర్వమునందు శ్లోకము వ్రాయఁబడినది. మనుస్మృతియందు నిది మొదటి కొంచెపాఠభేదముతో నున్నది. (మను ౧. ౭౩).
౮. ౨౦. యః స సర్వేషు భూతేషు... శ్లోకార్ధము.	శాంతి.౩౩౯. ౨౩. నారాయణీయధర్మమునందు కొంచెపాఠభేదముగ రెండు మారులు వ్రాయఁబడియున్నది.

౯.౩౨. స్త్రియో వైశ్యా స్తథా... ఈశ్లోకమంతయు,పూర్వశ్లోకపూర్వార్ధమును.	అశ్వమేధపర్వ. ౧౯. ౬౧.౬౨. అను గీతయం దీశ్లోకమే కొంత పాఠభేద ముగ వ్రాయఁబడినది.
౧౩. ౧౩. సర్వతః పాణిపాదం... శ్లోకము.	శాంతి. ౨౩౮.౨౯. అశ్వమేధ. ౧౯. ౪౯. శుకానుప్రశ్నమునందును అను గీతలయందును ఇంక నితరస్థలముల యందు నీశ్లోకమే యున్నది. ఈశ్లోకము మొదట శ్వేతాశ్వతరోపనిషత్తు లోనిది.
౧౩. ౩౦. యదా భూతపృథగ్భావ... శ్లోకము.	శాంతి. ౧౭.౨౩. యుధిష్ఠిరుఁడర్జునునితో నీశబ్దములతోనే చెప్పెను.
౧౪.౧౮. ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థాః... శ్లోకము.	అశ్వమేధ. ౩౯.౧౦. అనుగీతయందు గురుశిష్యసంవాదములో నీశ్లోకమే యున్నది.
౧౬. ౨౧. త్రివిధం నరకస్యేదం... శ్లోకము.	ఉద్యోగ. ౩౨. ౭౦. విదురనీతియందు అక్షరము తప్పకుండ నున్నది.
౧౭.౩. శ్రద్ధామయోఽయం పురుషః... శ్లోకార్ధము.	శాంతి. ౨౬౩.౧౭. తులాధార-జాజలి సంవాదమున శ్రద్ధాప్రకరణములో నున్నది.
౧౮. ౧౪. అధిష్ఠానం తథా కర్తా... శ్లోకము.	శాంతి. ౩౪౭. ౮౭. నారాయణీయధర్మములయం దీశ్లోకమే యున్నది.

ఇట్లు ౨౭ సంపూర్ణ శ్లోకములును, ౧౨ శ్లోకార్ధములును, గీతయందును, మహాభారతమునందలి యాయా ప్రకరణములయందును, కొన్ని యొకపదములతోను, కొన్ని కొంత పాఠభేదముతోను నొకవిధముగనే యున్నట్లు గాన్పించుచున్నది. సూక్ష్మముగా వెదకినచో నింతకంటెను మఱికొన్ని సమానములగు శ్లోకములు, శ్లోకార్ధములు కన్పట్టును. రెండేసి శబ్దములు, లేక, మూఁడేసి శబ్దములు గాని, లేక, శ్లోకపాదములు గాని, గీతయందును మహాభారతమునందును నొకవిధముగనే యున్న వెన్నికొరకునో పరికించితిమేని పైనుదాహరింపఁబడిన శ్లోకముల పట్టిక గొప్పది యగును;* కాని యీశబ్దసామ్యమును వదలి యితర ప్రకరణములును, గీతలును నొకరిచేతనే రచియింపఁబడిన వని చెప్పక తప్పదు. ప్రకరణముల వెన్నింటిని పరి

* మహాభారతమంతయు దృష్టిలోఁ జూచితిమేని, గీతయందును, మహాభారతమందును సమానమగు శ్లోకపాదములు (అనఁగా: చరణములు) నూఱుకంటె

కలిపినచో పూర్వోదాహృతములగు 33 శ్లోకములలో ౧ శ్లోకము మార్కండేయ ప్రశ్నయందును, ౪ శ్లోకము మార్కండేయసమస్యయందును, ౧ శ్లోకము బ్రాహ్మణవ్యాధసంవాదమందును, ౧ విదురనీతియందును, ౧ శ్లోకము సనత్సుజాతీయమునను, ౧ మనుబృహస్పతిసంవాదమునను, ౨౪ శ్లోకములు శుకానుప్రశ్నమందును, ౧ తులాధారజాజలిసంవాదమునను, ౧ శ్లోకము వసిష్ఠకరాళసంవాదమునను-యాజ్ఞవల్క్యజనకసంవాదమునను, ౧౪ శ్లోకము నారాయణీయధర్మములయందును, ౨౪ శ్లోకములు గీతలయందును, మిగిలినవి భీష్మ, ద్రోణ, కర్ణ, స్త్రీపర్వములయందును నున్నవి. వీనిలో దాదాపుగ నన్ని స్థలములయందును శ్లోకములు పూర్వాపరసందర్భానుసారముగఁ దగిన స్థలములయందే యున్నవి. ప్రక్షిప్తములు కావని స్పష్టముగఁ గన్పట్టుచున్నవి. వీనిలో కొన్ని శ్లోకములు గీతలలోనే సిద్ధాంతదృష్టిచేఁ దెలుపఁబడినవి. ఉదాహరణమే మన "సహస్రయుగపర్యంత" (౮. ౧౭) అను శ్లోకము కాలము గణించుటకు పూర్వమే, సంవత్సరము, యుగము, ఆ మీఁదా చెప్పవలసియుండెను. మహాభారతము శాంతి (శాం. ౨౩౧). మనుస్మృతియందును ఈశ్లోకమునకు పూర్వమే నాల్గు యుగముల లక్షణములు చెప్పఁబడినవి; కాని గీతలలో యుగము మొదలగువాని లక్షణములఁ జెప్పకయే యీశ్లోకము చెప్పఁబడినది. ఇట్లు విచారించిచూచిన మహాభారతమునందలి యితర ప్రకరణములలో నున్న శ్లోకము గీతయందుండియే గ్రహింపఁబడినదని చెప్పుటకు వీలులేదు. ఇన్ని ప్రకరణములలోనుండి గీతలోని శ్లోకములన్నియుఁ గైకొనఁబడినవని చెప్పుటకు వీలులేదు. కావున గీతలను, ఈ ప్రకరణములను రచించినవాఁ డొక్కఁడే యాయుండవలయునని యనుమానము చేయవలసియున్నది. మనుస్మృతి వర్ణితముగ [illegible] నున్నవి. వానిలో కొన్నిటి నిచ్చట [illegible] చున్నాము—భోక్తా క్లీబత్వేన వా (గీ. ౧. ౩౨), నైతత్త్వయ్యుపపద్యతే (గీ. ౨. ౩), త్రాయతే మహతో భయాత్ (౨. ౪౦), అశాంతస్య కుతః సుఖమ్ (౨. ౬౬), ఉత్సీదేయు రిమే లోకాః (౩. ౨౪), మనో దుర్నిగ్రహం చలమ్ (౬. ౩౫), మహాత్మా భూతభావనః (౯. ౫), మోఘాశా మోఘకర్మాణః (౯. ౧౨), సమః సర్వేషు భూతేషు (౯. ౨౯), దీప్తానలార్కద్యుతిం... (౧౧. ౧౯), సర్వభూతహితే రతాః (౧౨. ౪), తుల్యనిందాస్తుతిః (౧౨. ౧౯), సంతుష్టో యేన కేనచిత్ (౧౨. ౧౯), సమలోష్టాశ్మకాంచనః (౧౪. ౨౪), త్రివిధా కర్మచోదనా (౧౮. ౧౮), నిర్మమః శాంతః (౧౮. ౫౩), బ్రహ్మభూయాయ కల్పతే (౧౮. ౫౩), ఇ. ఇ.

లోని యనేకశ్లోకములు మహాభారతమునందుఁ గాన్పించుచుండునటులే, * గీతల యందున్న "సహస్రయుగపర్యంతం..." (౮.౧౭) అను శ్లోకము కొంతపాఠభేదముతోను, "శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్" (గీ. ౩. ౩౫. మఱియు ౧౮.౪౭) అను శ్లోకార్ధములోని "శ్రేయాన్" అనుదానికి మాఱుగా "వరం" అను మార్పుతోను, "సర్వభూతస్థ మాత్మానం .." అను శ్లోకార్ధము (గీ. ౬. ౨౯) "సర్వభూతేషు చాత్మానం..." అను మార్పుతోను, మనుస్మృతియందుఁ గాన్పించుచున్నది. (మను. ౧. ౭౩; ౧౦. ౯౭; ౧౨. ౯౧); మహాభారతమునందలి యనుశాసనికపర్వమునందు మాత్రము "మనునా ఽభిహితం శాస్త్రం" (అను. ౪౭. ౩౫) అని మనుస్మృతివచనము స్పష్టముగ నుల్లేఖింపఁబడినది.

శబ్దసాదృశ్యమునకు మాఱుగా నర్థసాదృశ్యమును జూచినను నీయనుమానమే దృఢమగును. గీతలయందలి కర్మయోగమార్గమునకును, ప్రవృత్తిపరమగు నారాయణీయధర్మములకును గల సామ్యమును నేను పూర్వప్రకరణములలో నిరూపించియే యున్నాను. వాసుదేవునివలన సంకర్షణుఁడును, సంకర్షణునివలన ప్రద్యుమ్నుఁడును, ప్రద్యుమ్నునివలన ననిరుద్ధుఁడును, ననిరుద్ధునివలన బ్రహ్మదేవుఁడును బుట్టిరని నారాయణీయధర్మములోఁ జెప్పఁబడిన (మ. భా. శాం ౩౩౯. ౭౧, ౭౨) వ్యూహాత్మకమగు సృష్టియొక్క యుపపత్తి గీతలలో నుండి గ్రహింపఁబడినది కాదు. ఇంతియకాక, గీతలయందున్న ధర్మములకును, నారాయణీయధర్మములకును మఱికొన్ని భేదములున్నవి, సత్యమే; కాని పరమేశ్వరునిసంబంధమగు చతుర్వ్యూహకల్పనను గీత యొప్పుకొన్నను, వాసుదేవసంబంధమగు నేకవ్యూహభక్తియే రాజమార్గము. ఇతరదేవతాభక్తియు వాసుదేవభక్తియే యగును. భక్తులు నాలుగువిధములుగ నుందురు. భగవద్భక్తుఁడు స్వధర్మానుసారముగ స్వకర్మలం జేయుచు యజ్ఞచక్రము నడిపింపవలయును. సన్న్యాసముఁ గైకొనుట యోగ్యము కాదు; అను నీ మొదలగు సిద్ధాంతములను విచారించితిమేని గీతయందున్న ధర్మములును భాగవతధర్మములును ఒకటిగనే యున్నటులు కాన్పించును. మఱియు వివస్వంతుఁడు, మనువు, ఇక్ష్వాకువు మొదలగు వారియొక్క సంప్రదాయపరంపరయును రెంటికి నొకటిగనే యున్నదని భా

* మనుస్మృతియందలి యేయేశ్లోకములు మహాభారతమునఁ గానఁబడుచున్నవో వానినన్నిటిని బ్యూలర్ సాహేబుగారు 'ప్రాచ్యధర్మపుస్తకమాలయందు' ప్రకటింపఁబడిన మనుస్మృతియొక్క యింగ్లీషుతర్జుమాయందు చెప్పియున్నారు. (S. B. E. Vol. XXV. PP 533 ff.)

ర్యము చెప్పఁబడినది. ఇటులనే గీతలయందలి వేదాంతము, లేక, యాధ్యాత్మికజ్ఞానము సనత్సుజాతీయము, శుకానుప్రశ్నము, యాజ్ఞవల్క్యజనకసంవాదము మొదలగు ప్రకరణములయందుఁ గాని గీతయందుఁ గాని ప్రతిపాదింపఁబడిన బ్రహ్మజ్ఞానముతో సమానముగనే యున్నదని యీయా ప్రకరణములు చదివినచో తెల్లముగఁ దెలియును. కాపిలసాంఖ్యశాస్త్రమందలి యిరువదియైదు తత్త్వములను, 'గుణోత్కర్ష' సిద్ధాంతము నంగీకరించి, దానికంటె ప్రకృతిపురుషులకు పరమగు తత్త్వము నిత్యమని చెప్పినట్లే, సాంఖ్యులయొక్క యిరువదియైదు తత్త్వములకుఁ బరముగనున్న యిరువదియారవతత్త్వము నెఱింగినఁ గాని కైవల్యప్రాప్తి కాదని శాంతిపర్వము నందు వసిష్ఠకరాళజనకసంవాదము గాను, యాజ్ఞవల్క్యజనకసంవాదముగాను సవిస్తరముగఁ బ్రతిపాదింపఁబడినది. కర్మయోగము, అధ్యాత్మికజ్ఞానము నను నీరెండువిషయముల సంబంధమునందే యీవిచారసామ్యము కన్పట్టుటయే కాక, గీతలలోని యితరవిషయములతో సమానములగు ప్రకరణములును మహాభారతము నందనేకస్థలములయందుఁ గన్పట్టుచున్నవి. ఉదాహరణ మేమన : గీతలయందలి ప్రథమాధ్యాయముయొక్క యారంభమున దుర్యోధనుఁడు రెండుసేనలను, ద్రోణాచార్యులసమీపమున వర్ణించె నట్లే భీష్మపర్వములోని యేఁబదియొకటవ యధ్యాయమునందును మరల ద్రోణాచార్యులతోనే వర్ణించి చెప్పెను. ప్రథమాధ్యాయముయొక్క యుత్తరార్ధమునందర్జునునకుఁ గలిగిన విషాదముతో సమానముగనే ధర్మరాజు శాంతిపర్వారంభమునఁ బొందినవిషాదము వర్ణింపఁబడినది. భీష్మద్రోణుల వధింపవలసివచ్చినప్పుడు దీర్ఘవిషాదమే యర్జునునకుఁ గలిగినట్లు చెప్పఁబడినది. (భీష్మ. ౯౭. ౪-౭; మఱియు ౧. ౮. ౮౯-౯౪,) ఎవరికొఱకు యీభోగములన్నియు సంపాదింపవలయునో వారినే చంపిన పిదప గెలుపు కలిగినను నుపయోగమేమి యున్న దను గీతారంభమందలి భావము (గీ. ౧. ౩౨, ౩౩) కాని యుద్ధము కొరకు వెల్ల వారిని వధించిన పిదప నావిషాదమే దుర్యోధనునకు సైతము కలిగెను. (శల్య. ౩౧. ౪౨-౫౧) గీతయొక్క రెండవయధ్యాయముయొక్క ప్రారంభమునందే సాంఖ్యయోగము, కర్మయోగము నను రెండుమతములను చెప్పినట్లే, నారాయణీయధర్మమునందును, శాంతిపర్వాంతర్గతమైన జాపకోపాఖ్యాన, జనకసులభాసంవాదముల యందును నాలుగమునే చెప్పఁబడినవి (శాం. ౧౯౬ మఱియు ౩౨౦). మఱియు మూఁడవయధ్యాయమున, అకర్మకంటె కర్మ శ్రేష్ఠమని చెప్పినదానికే, కర్మ చేయనిచో పొట్టపోసికొనుట యైనను లేదని యరణ్యపర్వారంభమున ద్రౌపది యుధిష్ఠిరునకుఁ జెప్పెను. (వన. ౩౨). అనుగీతలయందును ఈతత్త్వమే మరలఁ జెప్పఁబడినది.

శ్రౌతధర్మములు, లేక, స్మార్తధర్మములు యజ్ఞయాగము లనియు, యజ్ఞములును, ప్రజలును బ్రహ్మదేవునిచే నొకసారియే నిర్మింపఁబడిరనియు ననునది మొదలుగాఁ గల గీతలలో నున్న విషయము నారాయణీయధర్మములయందును, శాంతిపర్వమున గొన్ని ప్రదేశములయందును (శాం. ౨౬౭), మనుస్మృతియందును గలదు (మను. ౩) స్వధర్మానుసారముగఁ గర్మలు సేయుటయందు పాపము లేదను విషయము తులాధార జాజలిసంవాదమునందును, బ్రాహ్మణవ్యాధసంవాదమునందును చెప్పఁబడినది (శాం. ౨౬౦ – ౨౬౩ మఱియు వ. ౨౦౬ – ౨౧౫). ఇంతియకాక, గీతలయందలి యేడవ యధ్యాయమునందును, ఎనిమిదవ యధ్యాయమునందును సృష్టిక్రమము సంక్షేపముగ వర్ణింపఁబడియుండె, శాంతిపర్వమునందలి శుకానుప్రశ్నములో విస్తృతము వర్ణింపఁబడియున్నది (శాం. ౨౩౧). ఆఱవయధ్యాయమున వర్ణింపఁబడిన పాతంజలయోగమునందలి యమనియమాదులు మొదలు మరల శుకానుప్రశ్నమందును (శాం. ౨౩౯), పిదప శాంతిపర్వమునందలి ౩౦౦-వ యధ్యాయమునందును, అనుగీతలయందును సవిస్తరముగ వర్ణింపఁబడినవి. (అశ్వ. ౧౯). అనుగీతలయందలి గురుశిష్యసంవాదమున నున్న మధ్యమోత్తమవస్తువుల వర్ణనమును, (అశ్వ. ౩౫ మఱియు ౪౭) గీతలయందలి పదియవయధ్యాయములోని విభూతివర్ణనమును, విశేషముగ సమానార్థకములుగనే యున్నవని చెప్పవచ్చును. గీతలయం దర్జునునకుఁ జూపఁబడిన విశ్వరూపమే దుర్యోధనాది కౌరవులకును, యుద్ధానంతరము ద్వారకకుఁ బోవుచు మార్గము నందుత్తంకునకును, నారాయణుఁడు నారదునకును, దాశరథి పరశురామునకును చూపించిరని మహాభారతమునందుఁ జెప్పఁబడినది (ఉ. ౧౩౦; అశ్వ. ౫౫; శాం. ౩౩౯; వన. ౯౯). గీతలయందలి విశ్వరూపవర్ణనమే యీనాలుగు ప్రదేశములయందలి వర్ణనలకంటె సరసముగను విస్తృతముగ నున్నది; కాని యద్వైతాధ్యాత్మముయొక్క దృష్టితో వర్ణింపఁబడిన వివరములో నొకదానియందుకంటె నొకదాని యందు నూతనమేమియు లేదని సహజముగనే కన్పట్టును. సత్త్వము, రజస్సు, తమస్సు, అను మూఁడుగుణముల సృష్టివైచిత్ర్య మెట్లు వర్ణింపఁబడెను; త్రిగుణములకు లక్షణము లేవి? మఱియు సర్వవిధముల కర్తృత్వము గుణములంబట్టి యుండునే కాని యాత్మనుబట్టి యుండదని గీతలయందలి పదునాలుగు, పదునేడవ యధ్యాయములలో నిరూపింపఁబడినట్లే యనుగీతయందును (అశ్వ. ౩౬–౩౯) శాంతిపర్వమునందును ననేకస్థలములయందుఁ జెప్పఁబడినది. (శాం. ౨౮౫ మఱియు ౩౦౦-౩౧౧). ఇంతయేల, గీతలలో వర్ణింపఁబడినవిషయసందర్భమును బట్టి

కొన్ని విషయములయొక్క వివేచన మిక్కిలి విపులముగఁ జేయఁబడినది. మఱియు గీతలోని విషయవివేచన పద్ధతియు భిన్నముగనే యున్నది. గీతయందున్న సర్వ విచారముతో సమానమగు విచారము మహాభారతమునందు నాయాస్థలములలోఁ గొంచె మెచ్చుతక్కుగఁ జెప్పఁబడినట్లు కాన్పించుచున్నది. మఱియు ఏ విచార సామ్యమువలననే, కొద్దియో గొప్పయో శబ్దసామ్యమును గలదని వేఱుగఁ జెప్ప నక్కఱ లేదని సారాంశము. మార్గశీర్షమాసము నందలి యాధిక్యసాదృశ్య మును విలక్షణముగనే యున్నది. గీతలో "మాసానాం మార్గశీర్షోఽహం" (గీ. ౧౦. ౩౫) అని యీమాసము ముఖ్యమైనదని చెప్పఁబడెను. యనుశాసనిక పర్వ మునందైతము దానధర్మ ప్రకరణములో నుపవాసము చేయఁదగినమాసములయొక్క పేళ్లను చెప్పునప్పుడు రెండుపర్యాయములును మార్గశీర్షమాసము మొదలు గానియు లెక్కింపఁబడెను. (అను. ౧౦౬ మఱియు ౧౦౯) గీతయందున్న యాత్మౌపమ్యము, లే, సర్వభూతహితదృష్టి గాని, మోక్షధర్మకర్మాధిగతవికాధ్యా త్మికభేదము గాని, దేవయాన, పితృయాణ గతులభేదము గాని మహాభారతమునఁ బెక్కుచోట్లఁ జేర్కొనఁబడినవి; కాని యీవిషయమై యనేకప్రకరణములలో సవిస్తరముగ వివేచింపఁబడి యుండుటచే వానిని మఱలఁ జెప్పనవసరము కానరాదు.

భాషాసాదృశ్యమును బట్టి కాని యర్థసాదృశ్యమును బట్టి కాని మహా భారతమున వాసుదేవుఁడర్జునునకుఁ జెప్పఁబడిన గీతలోని విషయమును విచారించినను గీత యనునది ప్రస్తుతమున్న మహాభారతమునకు నొకభాగము గావున, మహా భారతమును రచించినవాఁడే గీతను సైతము రచియించెనని యనుమానప్రమాణ ముచే నిశ్చయింపవలసియున్నది. ఈప్రమాణముల నన్నిటిని జూచినఁ గాని, వానియందలి యొకవో సాహసము వలన కాని, కొందఱు గీత ప్రక్షిప్త మని నిశ్చయించుటకుఁ బ్రయత్నించుచున్నను నీప్రత్యక్షమునఁ జూచు చున్నారు; కాని బాహ్యప్రమాణముల నప్రమాణములుగ నిశ్చయించి సహా యక సంప్రదాయము ప్రస్తావమున గూర్చి వారివిచారపద్ధతి యెట్టిదనఁగా నాస్త్రీయ మనుటకంటె నగ్రాహ్యము. అందువలన గీత మహాభారత ములో నేల చెప్పఁబడినదియు ననసంశయమునకు నివారకమగు నంతరంగ సమాధానము లేకపోయినను లోపమున్న. ఈ ప్రకరణారంభమునఁ జెప్పిన ట్లు గీత యొక జ్ఞానపరమైనది గాని, లేక, భక్తిపరమైనది గాని కాదు. మహాభారతమున నిర్ణయించిన ప్రమాణభూతులగు మహాత్ములయొక్క చరిత్రము.

లోని నీతి కర్తవ్యమును గాని, లేక, రహస్యమును గాని చెప్పుటకై మహాభారతము నందు కర్మయోగపరముగ గీతను జెప్పవలసివచ్చిన దనియు, మహాభారతమున నిప్పు డున్నచోటకంటె గీత మఱియొకచోట కావ్యదృష్టితో జూచినను భారతమున నెచ్చోటను గానరాదని సిద్ధించి పిదప గీత మహాభారతమున దగు కారణములతో ననేకస్థలములందే చెప్పబడి దనియు, ప్రక్షిప్తము కాదనియు తుట్టతుదకు సిద్ధాంతము తేలును. మహాభారతమువలెనే రామాయణముపైత మెల్ల వారును గౌరవించుచున్నారు, గొప్పదియునగు నార్షమహాకావ్యము గాన దానియం దును కథాసందర్భమును బట్టి, సత్యములును, పితృధర్మములును, మాతృధర్మము లును, రాజధర్మములును మొదలగువానియందలి రహస్యము వివేచింపబడినది. కాని యీరామాయణము మహాభారతమువలె ననేకసముదాయాత్మకము కాదు గనుక (అనగా: సూక్ష్మములగు ధర్మాధర్మములయొక్క యనేకన్యాయములతో నిండియుండుటకు సన్నివేశములచేతను శీలచరిత్రలను బోధించుటకై వాల్మీకి రచియించలేదు గాన) ధర్మాధర్మములను గాని, కార్యాకార్యములను గాని, నీతిని గాని బోధించువిషయమున మహాభారతముతో సమానమైనది కాదని వేఱుగ జెప్పవలెను. మహాభారతమనునది కేవల మార్షకావ్యముగ గాని, కేవల మితిహాస ముగ గాని యుండక, ధర్మాధర్మములయందలి సూక్ష్మవిషయములను నిరూపించు నొక సంహితగ నున్నది. 'ధర్మసంహిత' యనగ కర్మయోగము శాస్త్రీయ ముగను, తాత్త్వికముగను వివేచింపబడినచో, నేయితరగ్రంథమున నిది వివే చింపబడవలయును! వేదాంతగ్రంథములయందు ఈవిషయమును వివేచించుటకు వీలు లేదు. ధర్మసంహితయే యీవిచారమును జేయుటకు దగినది. మహాభారతకర్త దీనిని విచారింపకపోయినచో ధర్మాధర్మములయొక్క యీగొప్పసంగ్రహము, లేక, పాంచమవేదమును అసంపూర్ణముగనే యుండును. ఈయసంపూర్తి యను లోపమును నివారించుటకు సమస్తము భగవద్గీత మహాభారతములో జెప్పబడినది. కర్మయోగమును సమర్థించుటలో వేదాంతశాస్త్రమును గూర్చి, వ్యవహారమందు నైతి మత్యంతప్రవీణుడగు మహాభారతకర్తయగు తత్త్వజ్ఞాని యగుసత్పు రుషునిచేతనే గీత రచింపబడినది. ఇదియే మనకు మహాభాగ్యమని తెలిసికొన వలయును.

ఇప్పుడు భగవద్గీత మహాభారతములో నొకభాగమని యిట్లు సిద్ధమైనను దానియర్థమును గొంచెము మిక్కిలిగా విచారింపజేయవలయును. భారతము, మహా భారతము అను నీరెండుశబ్దములును నిప్పుడు సమానార్థకములే యనుకొను

చున్నాము. ఈ రెండుగ్రంథములును వాస్తవముగ వేర్వేఱుగ్రంథములు గలవి. వ్యాక రణముచేఁ జూచిన మేని భరతవంశమందలి రాజులయొక్క పరాక్రమ గ్రంథము ఏదైన వ్రాయఁబడినచో దానికి భారతమని పేరు. రామాయణము, భాగవతము మొదలుగ్రంథముల వ్యుత్పత్తి ఇట్టులనే యున్నది. ఈరీతిగను, ఏగ్రంథమున భారతయుద్ధము వర్ణింపఁబడినదో యది భారతమని మాత్రము చెప్పఁబడిన యెడల ఆగ్రంథ మెంత పెద్దదైయుండఁగూడదు? రామాయణగ్రంథము మాత్రము చిన్నదా! కాని యెవరును మహారామాయణ మనరు. 'మహాభారత' మని పేరేల వచ్చెను! మహత్త్వము, భారవత్త్వము అను రెండు గుణములను బట్టియు మహాభారత మని యీగ్రంథమునకుఁ బేరిడఁబడినదని మహాభారతమున నొకచోటఁ జెప్పఁబడినది (స్వర్గా. ౫. ౪౪); కాని [illegible] జూచితిమని మహాభారత మనఁగా, గొప్పభారత మని యర్థ మగును. ఈ యర్థమును [illegible] మొదట గొప్పభారతము [illegible] చిన్నభారతము [illegible] దాని లో గీతయు [illegible] యని సహజముగ సందేహ ముత్పన్న మగును. ప్రస్తుత మహాభారతమునందలి మాహాత్మ్యమునందు [illegible] మిగిలిన మహాభారత [illegible] యున్నదని చెప్పఁబడియున్నది (ఆ. ౧. ౧ ౧) పిదప [illegible] జయ మని పేరు [illegible] చెప్పఁబడినది (ఆ. ౬౨. ౨౦) 'జయ' [illegible] భారతయుద్ధము [illegible] పాండవుల యొక్క జయ మని [illegible] [illegible] భారతయుద్ధముయొక్క [illegible] గ్రంథము వర్ణింపఁబడిన దని [illegible] దానికి [illegible] వ్యాఖ్యానములు [illegible] [illegible] మహాభారతము [illegible] గ్రంథ [illegible]. [illegible] "[illegible] - [illegible] - [illegible] - భారత - మహాభారత [illegible]" (ఆ [illegible]) అని [illegible] భారత, మహాభారత [illegible] గ్రంథము [illegible] వృద్ధి [illegible] [illegible] చిన్నభారత [illegible] [illegible] మహాభారత [illegible] భారత [illegible]. ప్రస్తుతభారత [illegible] భారతమును [illegible]

వితరశిష్యులకును పాఠము చెప్పినట్లుల చెప్పఁబడినది (ఆ. ౧. ౧౦౩). తన వారి సుమంతుఁడు, జైమిని, పైలుఁడు, శుకుఁడు, వైశంపాయనుఁడు, అను శిష్యులైదుగురును వేర్వేఱుగ నైదు భారతసంహితలను, లేక, మహాభారతములను వ్రాసిరని స్పష్టముగఁ జెప్పఁబడినది. (ఆ. ౬౩. ౯౦) ఈయైదు మహాభారతములలోను వైశంపాయన మహాభారతమును జైమిని మహాభారతమునను అశ్వమేధపర్వము మాత్ర[illegible]. దానినే వ్యాసుఁడు [illegible] యొక్కటే కలదు. ఋషితర్పణమున ‘భారత-మహాభారత’ శబ్దములఁ బూర్వము సుమంతుఁడు మొదలగువారి పేరు [illegible] చెప్పఁబడిన [illegible]మున [illegible] స్పష్టముగఁ గాన్పించుచున్నది. ప్రస్తుతమీ విషయముగ విచారించ నక్కరలేదు. రా. బ. చింతామణిరావు వైద్య యనువారిచే మహాభారతమునకు వ్రాసిన టీకాగ్రంథమున నీ విషయమును విచారించి సిద్ధాంతము చేయఁబడినది. అదియే యథార్థముగ నున్నదని యెన్నుదను. కావున ప్రస్తుతము మనము చూచుచుండు మహాభారతము మొదటిది కాదనియు, భారతము మహాభారతము [illegible] మహాభారతముగఁ బరిణమించె ననియుఁ జెప్పవలయును. దీనిలో మూలభారతమందు గీత లేదని చెప్పుటకు సాధ్యము కాదు. సనత్సుజాతీయము, విదురనీతి, శుకానుప్రశ్నము, యాజ్ఞవల్క్య-జనకసంవాదము, విష్ణుసహస్రనామములు, అనుగీత, నారాయణీయధర్మములు మొదలగు ప్రకరణములవలె [illegible] గీతయు మహాభారతకర్త ప్రసంగానుసారముగఁ [illegible] వ్రాసినదే కాని నూతనముగ వ్రాయఁబడలేదనియు స్పష్టముగనే యున్నది. అయినను మహాభారతకర్త మూలభారతములోని గీతకుఁ గొంత మార్పుఁ జేయలేదని నిశ్చయముగఁ జెప్పుటకు వీలులేదు. “ఏడునూఱులశ్లోకములు గలయిప్పటిగీత ప్రస్తుతమహాభారతమున [illegible]భాగము గా, కొందఱు [illegible] చేర్చియుండిరి యనుచున్నారు. ఇప్పటి మహాభారతమునకున్న యిప్పటిగీతను బిదప నెవరు నిక్కముగ చేర్చియుండలేదు” అని యంతవఱకును [illegible] చెప్పవచ్చును. ఇట్టి మహాభారతమెప్పుడు పుట్టిన దనువిషయమును మొట్టమొదట [illegible] వాఙ్మయప్రాయము నిప్పుడు విచారించెదము.

భాగము ౨—గీతలు-ఉపనిషత్తులును.

ఇంకను గీతలకును నాయాయుపనిషత్తులకును గలపరస్పరసంబంధమేమిటో విచారింతము. ప్రకృతమహాభారతములోఁ బ్రతిస్థలమున నుపనిషత్తులు సామాన్యముగ గ్రహింపఁబడినవి. ఇంతియే కాక, బృహదారణ్యక - ఛాందోగ్యములలోని (బృ. ౧. ౩; ఛాం. ౧. ౨) ప్రాణేంద్రియముల వివాద మనుగీతలయందు (అశ్వ. ౨౩) వ్రాయఁబడి యున్నది. "న మే స్తేనో జనపదే" మొదలగునవి కైకేయాశ్వపతులచే నుచ్చరింపఁబడినశబ్దములు. (ఛాం. ౫. ౧౧. ౫) శాంతిపర్వమున నీరాజుయొక్క విషయముఁ జెప్పునపుడు వ్రాయఁబడినది. (శాం. ౭౭. ౮.) ఇటులనే "న ప్రేత్య సంజ్ఞాస్తి"— చచ్చినపిదప జ్ఞానియొక్క పేరేమియు నుండదు; కారణమేమన : అతఁడు బ్రహ్మములోనే కలిసిపోవుచున్నాఁడు—అని బృహదారణ్యకములో నున్నది. (బృ. ౪. ౫. ౧౩). శాంతిపర్వమునందలి జనకపంచశిఖ సంవాదమునం దీవిషయము వ్రాయఁబడినది. ఇటుకు ప్రశ్నోపనిషత్తును ముండకోపనిషత్తునను నున్న (ప్రశ్న. ౬. ౫; ముం. ౩. ౨. ౮) నదీసముద్రములయొక్క దృష్టాంతములు నామరూపవిముక్తుఁ డగు పురుషు నుద్దేశించి చెప్పఁబడినవి. ఇంతియ కాక యింద్రియములను గుఱ్ఱములకుఁ బోల్చి బ్రాహ్మణవ్యాధ సంవాదమునందును (వన. ౨౧౧), అనుగీతలయందును, బుద్ధిని సారథిగాఁ బోల్చుట కఠోపనిషత్తునం దున్నది. (క. ౧. ౩. ౩) శాంతిపర్వమున (౧౮౭. ౨౯. మఱియు ౩౩౧. ౪౪) నీరెండు స్థలములయందును "ఏష సర్వేషు భూతేషు గూఢాత్మా" (కఠ. ౩. ౧౨), "అన్యత్ర ధర్మా దన్యత్రాధర్మాత్" (కఠ. ౨. ౧౪) అను కఠోపనిషత్తులో నున్న శ్లోకములు, కొంచెము పాఠభేదముగఁ జెప్పఁబడినవి. శ్వేతాశ్వతరమునందలి "సర్వతః పాణిపాదం..." అను శ్లోకము మహాభారతమునందు గీతలయందును ననేకస్థలములయం దున్నదని యిదివఱకే చెప్పఁబడినది; కాని, యింతమాత్రముననే యీసాదృశ్యము పూర్తి కానేరదు. ఇంతియ కాక యుపనిషత్తులలోని యనేకవాక్యములు మహాభారతమునం దనేకస్థలములలో నున్నవి. వేయేల! మహాభారతమునందలి యాధ్యాత్మికజ్ఞాన మనేకముగ నుపనిషత్తులలో ప్రతిపాదింపఁబడినదే యని చెప్పవచ్చును.

మహాభారతమునందలి యాధ్యాత్మికజ్ఞానమువలెనే భగవద్గీతలలోని యాధ్యాత్మికజ్ఞానము నుపనిషత్తులలోనిదే. మఱియు గీతలయందున్న భక్తిమార్గము వైర

మీయధ్యాత్మజ్ఞానమును వదలకయే చెప్పఁబడినదనియును, ఈగ్రంథముయొక్క తొమ్మిదియవ ప్రకరణమునను, పదమూఁడవ ప్రకరణమునను నేను సవిస్తరముగ నిరూపించియున్నాను. కావున దాని నిచ్చో మరలఁ జెప్పక సంక్షేపముగఁ జెప్పవలెను: గీతయొక్క రెండవయధ్యాయమందున్న యాత్మయొక్క యశోచ్యత్వమును, యెనిమిదవయధ్యాయములోని యక్షరబ్రహ్మస్వరూపమును, పదమూఁడవయధ్యాయములోని క్షేత్రక్షేత్రజ్ఞవిచారమును ముఖ్యముగ జ్ఞేయబ్రహ్మస్వరూపము నను విషయములన్నియు, నక్షరములతోఁగూడ నుపనిషత్తులలోనుండి కైకొనియే గీతలలోఁ జెప్పఁబడినవి. ఉపనిషత్తులలోఁ గొన్ని గద్యములుగను, కొన్ని పద్యములుగ నున్నవి. వీనిలో గద్యాత్మకములగు నుపనిషత్తులయందున్న వాక్యములు పద్యములగు గీతలలో నున్నవి యున్నట్లు చెప్పుటకు వీలులేదు. అయినను "ఏది యున్నదో యది యుండనే యున్నది. ఏది లేదో యది లేనేలేదు."(గీ. ౨.౧౬) "యం యం వాపి స్మరన్ భావం..."(గీ. ౮.౬) మొదలగువిచారము ఛాందోగ్యమున నున్నది. మఱియు "క్షీణే పుణ్యే" (గీ. ౯. ౨౧) "జ్యోతిషాం జ్యోతిః" (గీ. ౧౩ ౧౭) లేక, "మాత్రాస్పర్శాః" (గీ. ౨. ౧౪). అనువిచారణయు వాక్యములును బృహదారణ్యకములోనివే యని యుపనిషత్తులఁ జదివినవారికి సహజముగనే కాన్పించును; కాని గద్యాత్మకములగు నుపనిషత్తులను గాక పద్యాత్మకములగు నుపనిషత్తులను గైకొన్నను ఈసామ్య మింతకంటెను బాగుగనే వ్యక్తమగును. కాఁగా మేమవ: ఈపద్యాత్మకములగునుపనిషత్తులయందున్న కొన్నిశ్లోకము లున్నవి యున్నట్లే భగవద్గీతలో నైతెము గాన్పించుచున్నవి. కఠోపనిషత్తులోని యాఱేడుశ్లోకములు పూర్తిగఁ గాని, లేక, కొంతశబ్దభేదముతోఁగాని గీతల నందుఁ జెప్పఁబడినవి. గీతలయొక్క రెండవయధ్యాయమున "ఆశ్చర్యవత్ పశ్యతి" (౨. ౨౯) అను శ్లోకము కఠోపనిషత్తునందలి రెండవవల్లిలో "ఆశ్చర్యో వక్తా..."(కఠ. ౨. ౭) అనుశ్లోకముతో సమానముగ నున్నది. "న జాయతే మ్రియతే వా కదాచిత్" అనుశ్లోకమును (గీ. ౨. ౨౦), "యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి..." (గీ. ౮.౧౧) అనుశ్లోకార్థమును గీతయందును కఠోపనిషత్తునందును నేమియు మార్పు లేక యొకటిగనే యున్నవి. (కఠ. ౨. ౧౯ మఱియు ౨. ౧౫) "ఇంద్రియాణి పరాణ్యాహుః" (గీ. ౩. ౪౨) అను గీతలలోని శ్లోకము కఠోపనిషత్తునం దున్నదని (కఠ ౩. ౧౦) పూర్వమందే చెప్పఁబడినది. అటులే గీతయందున్న పదునైదవయధ్యాయములోని యశ్వత్థవృక్షముయొక్క రూపకము కఠోపనిషత్తునుండియు, "న తద్భాసయతే సూర్యో..."(గీ. ౧౫. ౬) అనుశ్లోకము కఠోపనిషత్తునుండియు శ్వేతాశ్వతరములో

నుండియును, గైకొని కొంచెము శబ్దభేదముగ గీతయందు వ్రాయఁబడినది. శ్వేతా శ్వతరోపనిషత్తునందలి యితరములగు ననేక కల్పనలును, శ్లోకములును, గీతయందున్నవి. మాయాశబ్దము మొట్టమొదట శ్వేతాశ్వతరోపనిషత్తునం దుండెను. దానిలో నుండి యాశబ్దము గీతలలోనికిని, మహాభారతములోనికిని గైకొనఁబడియుండు నని తొమ్మిదవ ప్రకరణములో నేను నిరూపించియున్నాను. ఇంతియకాక గీతలలోని యారవయధ్యాయమునందు "శుచౌ దేశే ప్రతిష్ఠాప్య" (గీ. ౬. ౧౧) అని యోగాభ్యాసమునకు యోగ్యములని చెప్పఁబడిన స్థలములను గుఱించిన శ్లోకములు "సమే శుచౌ..." (శ్వే. ౨. ౧౦) అను శ్వేతాశ్వతరోపనిషత్తునందలి మంత్రము నుండియును, "సమం కాయశిరోగ్రీవం..." (గీ. ౬. ౧౩) అను శ్లోకము "త్రిరున్నతం స్థాప్య సమం శరీరం" (శ్వే. ౨. ౮) అను శ్వేతాశ్వతరోపనిషత్తునందలి మంత్రమునందుండియును గైకొనఁబడినట్లు శబ్దసామ్యమునుబట్టియే స్పష్టమగును. అటులనే "సర్వతః పాణిపాదం..." అను శ్లోకమును, దానికి ముందున్న శ్లోకమునందలి సగమును గీతయందును (౧౩. ౧౩) శ్వేతాశ్వతరోపనిషత్తునందును మార్పుమియు లేక కాన్పించుచున్నవి (శ్వే. ౩. ౧౬). మఱియు "అణోరణీయాంసం", లేక, "ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్" అను పదములును గీతలలోను (౮. ౯), శ్వేతాశ్వతరోపనిషత్తునందును నొకరీతిగనే యున్నవి (శ్వే. ౩. ౯, ౨౦). ఇంతియ కాక గీతలయందును, నుపనిషత్తులయందును గల శబ్దసాదృశ్యమును జూచితిమేని "సర్వభూతస్థ మాత్మానం" (గీ. ౬. ౨౯). "వేదైశ్చ సర్వై రహమేవ వేద్యః" (గీ. ౧౫. ౧౫) అను నియర్థ శ్లోకములు రెండును కైవల్యోపనిషత్తునందును (కై. ౧. ౧౦; ౨. ౩) నున్నవి యున్నటులనే కాన్పించుచుండుట నిజమే కాని యీశబ్దసాదృశ్యవిషయమై విశేషముగా విచారించుటలోఁ బ్రయోజన మేమియు లేదు. గీతలలోని వేదాంత ముపనిషత్తులలోని వేదాంతము ననుసరించియే ప్రతిపాదింపఁబడిన దను విషయములో నెవరికిని సందేహము లేదు. ఉపనిషత్తుల వివేచనకును, గీతలవివేచనకును నేమైన భేద మున్నదా? లేదా? యనియు, ఉండెనేని యాభేద మేది? యనువిషయమే ముఖ్యముగ విచారింపఁ దగినది; కాన, ప్రకృతము దానిని గూర్చియే విచారింతము.

ఉపనిషత్తు లనేకము లుండినను వానిలోఁ గొన్నిటిభాషను జూచిన, గొన్ని ప్రాచీనోపనిషత్తులకు సమకాలికములు గావని యనుమాన పడఁదగినంత నవీనములుగఁ గన్పట్టును. కావున గీతలయందును, నుపనిషత్తులయందును ప్రతిపాద్య

ములగువిషయములయొక్క సాదృశ్యమును జూచుచు, బ్రహ్మసూత్రములయందు గ్రహింపఁబడిన యుపనిషత్తులనే ముఖ్యముగ నీప్రకరణమునందు పోలికనిమిత్తమై కైకొంటిని. ఈయుపనిషత్తుల యర్థమును, గీతలయందలియధ్యాత్మసంబంధమును జూచితి మేని, నిర్గుణపరబ్రహ్మస్వరూపము రెండింటిలో నొక్కటిగ నున్నను, నిర్గుణమునుండి సగుణ మెట్లు వెలువడినదియుఁ జెప్పునప్పు డవిద్యాశబ్దమునకు మాఱుగ మాయా-అజ్ఞానశబ్దములే గీతలలో వాడఁబడినవని కన్పట్టును. మాయాశబ్దము శ్వేతాశ్వతరములో నున్నది ; కాని నామరూపాత్మకము నవిద్యకే యిది పర్యాయశబ్దముగ నున్నది. ఈవిషయము పూర్వమున తొమ్మిదవప్రకరణములోఁ జెప్పఁబడినది. మఱియు శ్వేతాశ్వతరోపనిషత్తులోని కొన్ని శ్లోకము లేమాత్రము మార్పు లేకయే గీతలలోఁ బ్రయోగింపఁబడినవని పూర్వమందుఁ జెప్పియే యున్నాము. “సర్వం ఖల్విదం బ్రహ్మ” (ఛాం. ౩. ౧౪. ౧), లేక, “సర్వమాత్మానం పశ్యతి” (బృ. ౪. ౪. ౨౩), లేక, “సర్వభూతేషు చాత్మానం” (ఈశ. ౬) అను సిద్ధాంతము (అనఁగా: ఉపనిషత్తులయందు మొత్తముమీఁద నున్న యధ్యాత్మజ్ఞానము) గీతలలో సంగ్రహముగఁ జెప్పఁబడినను, నామరూపాత్మకము నవిద్యకు, మాయ యను పే రుపనిషత్తులలో రూఢమైన పిదప, గీతాగ్రంథము పుట్టినదని దీనింబట్టి మొదటనే యనుమానము చేయఁబడును.

ఇప్పు డుపనిషత్తులయందును గీతలయందు నున్న యుపపాదనములో భేదమేమని విచారించితి మేని గీతయందు కాపిలశాస్త్రమునకుఁ బ్రాముఖ్యము చెప్పఁబడినట్లు కన్పట్టును. బృహదారణ్యకము, ఛాందోగ్యము నను జ్ఞానపరములగు నుపనిషత్తులలో సాంఖ్యప్రక్రియయొక్క పేరైనను స్పష్టముగఁ జెప్పఁబడలేదు. మఱియు కఠము మొదలగు నుపనిషత్తులలో నవ్యక్తము, మహత్తు మొదలగుసాంఖ్యశాస్త్రమునందలి శబ్దము లున్నను వానికి సాంఖ్యప్రక్రియానుసారముగ నర్థము చేయక వేదాంతశాస్త్రానుసారముగ నర్థము చెప్పవలయునని స్పష్టముగఁ గాన్పించును. మైత్ర్యుపనిషత్తునందలి యుపపాదనకు నాన్యాయమే ప్రవర్తించును. సాంఖ్యప్రక్రియ నీతీరున బహిష్కరించుట యను ప్రయత్నముచేతనే వేదాంతసూత్రములయందు పంచీకరణమునకుబదులుగ ఛాందోగ్యోపనిషత్తు నాధారముగఁ గైకొని త్రివృత్కరణముచేతనే సృష్టియందలి నామరూపాత్మకము వైచిత్ర్యమున కుపపత్తి చెప్పఁబడినదని తేలినది. (వే. సూ. ౨. ౪. ౨౦). సాంఖ్యమతమును పూర్తిగ వదలి యాధ్యాత్మికశాస్త్రమునందలి క్షరా

క్షరవివేచనము చేయు పద్ధతి గీతలలో స్వీకరింపఁబడలేదు. అయినను సాంఖ్యసిద్ధాంత మున్నది యున్నటులె గీతలలో గ్రహింపఁబడలేదని యెఱుంగవలయును. త్రిగుణాత్మకమును, నవ్యక్తమును నగు ప్రకృతినుండి గుణోత్కర్షచే వ్యక్తసృష్టియంతయు నెట్లు సృజింపఁబడెననువిషయమును, సాంఖ్యసిద్ధాంతానుసారముగ పురుషుఁడు నిర్గుణుఁ డగుటచే, ద్రష్టయే యగు నను వారిమతము సైతము గీతలలో నొప్పుకొనఁబడియే యున్నది; కాని ప్రకృతి పురుషు లిరువురును స్వతంత్రులు కారనియు, ఈయిరువురు నుపనిషత్తులయందుఁ జెప్పఁబడిన యాత్మరూపి యగు పరబ్రహ్మముయొక్క స్వరూపమే (అనఁగా: విభూతియే) యనియు, ద్వైతసాంఖ్యజ్ఞానముకంటె నద్వైతవేదాంతముయొక్క ప్రాబల్య మీతీరు స్థాపింపఁబడి సాంఖ్యులయొక్క క్షరాక్షరవిచారము గీతలయందుఁ జెప్పఁబడినది. ఉపనిషత్తులలోని బ్రహ్మాత్మైక్య మను నద్వైతమతమును ప్రవేశపెట్టఁబడిన ద్వైతులగు సాంఖ్యుల సృష్ట్యుత్పత్తిక్రమముయొక్క సంబంధము గీతలయందువలెనే మహాభారతమునందలి యితరములగు నాధ్యాత్మికవివేచనఁ జేయు ప్రకరణములయందును గలదు. దీనినిఁబట్టి గీతలును, మహాభారతము నను నీరెండు గ్రంథములును నొకరిచేతనే చెప్పఁబడినవని పూర్వమునందుఁ జేయఁబడిన యనుమానమే బలపఱుపఁబడెను.

వ్యక్తోపాసన, లేక, భక్తిమార్గము నంగీకరింపని యుపనిషత్తులకంటె గీతలలో బాగుగ నుపపాదింపఁబడిన ఈ విషయము. కేవలయజ్ఞయాగాదికర్మలు జ్ఞానదృష్టిచే న్యూనములని గీతలయందువలె నుపనిషత్తులయందును నొప్పుకొనబడినవి; కాని వ్యక్తోపాసన, మానవదేహధారి యగు పరమేశ్వరునియొక్క యుపాసన ప్రాచీనములగు నుపనిషత్తులలో స్పష్టముగఁ గాన్పింపదు. అవ్యక్తమును, నిర్గుణమునగు పరబ్రహ్మస్వరూప మనుభవగోచర మగుట బహుకష్టము. కావున మనస్సు, ఆకసము, సూర్యుఁడు, అగ్ని, యజ్ఞము మొదలగు సగుణములయిన ప్రతీకముల నుపాసింపవలయు ననుసిద్ధాంత ముపనిషత్కారులకును మాననీయముగనే యున్నది; కాని యుపాసనవిషయములోఁ బ్రాచీనోపనిషత్తులయందుఁ జెప్పఁబడిన ప్రతీకములయందు మనుష్యదేహధారియగు పరమేశ్వరునియొక్క స్వరూపము ప్రతీకముగ నెక్కడను లేదు. రుద్రుఁడు, శివుఁడు, విష్ణువు, అచ్యుతుఁడు, నారాయణుఁడు, అను నీప్రతీకము లన్నియుఁ బరమాత్మయొక్క రూపములే యని మైత్ర్యుపనిషత్తునందుఁ (మై. ౭. ౭) జెప్పఁబడినది. శ్వేతాశ్వతరోపనిషత్తునందు 'మహేశ్వరుఁడు' మొదలగు శబ్దములున్నవి. "జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః" (శ్వే. ౫.౧౩), లేక, "యస్య దేవే పరా భక్తిః" (శ్వే. ౬. ౨౩) మొదలగు వచనములును

శ్వేతాశ్వతరములో నున్నవి; కాని యీవచనములనుబట్టి, నారాయణుఁడు, విష్ణువు మొదలగుశబ్దములను విష్ణువుయొక్క మానవదేహరూపముగు నవతారమే యర్థ మని నిశ్చయించుటకు సాధ్యము గాదు. కారణ మేమన: రుద్రుఁడు,విష్ణువు నను నిరువురు దేవతలును వైదికులే (అనఁగా: ప్రాచీనులే). "యజ్ఞో వై విష్ణుః" (తై. సం. ౧. ౭ ౪) అని చెప్పఁబడినట్లు, ప్రాచీనములగు యజ్ఞయాగములనే విష్ణురూపముగ నుపాసింపవలయు నని వెనుకఁ జెప్పఁబడినదియు పూర్వము చెప్పఁబడిన యుపనిషత్తులయందే ప్రాచీనము కాదేఁ దని చెప్పుటకు సాధ్యము కాదు. అయినను మానవరూపములను ధరించిన యవతారములయొక్క కల్పనయు నప్పుడే పుట్టియుండునని చెప్పిన నదియును వొప్పుగ నసంభవము కాదు. కారణ మేమన: శ్వేతాశ్వతరోపనిషత్తునందున్న భక్తిశబ్దమును యజ్ఞరూపముయొక్క యుపాసనకు సంబంధింపఁ జేయుట,చూపఁగ నంత యుక్తముగఁ గాన్పింపదు. మహానారాయణము,నృసింహతాపని, రామతాపని, గోపాలతాపని మొదలగు నుపనిషత్తులయందున్న వచనములు శ్వేతాశ్వతరోపనిషత్తులోని వచనములకంటె నధికస్పష్టముగ నుండుటచేత వానియందై యట్టిదొక యుపయోగమునకై యవకాశము లేదనుమాట నిజమే; కాని యీయుపనిషత్తులయొక్క కాలమును నిశ్చయించి చెప్పుటకు సాధనములు లేమిచే వైదికధర్మమునందు మానవరూపధారియగు విష్ణువుయొక్క భక్తి యెప్పుడుత్పన్నమైన దను ప్రశ్నకు నుపనిషత్తులనుండి సరియగు సమాధానము లభ్యపడదు. అయినను వైదికభక్తిమార్గము మిక్కిలి ప్రాచీనముగ నున్నదని యితరపద్ధతులచే బాగుగ సిద్ధమగును. "భక్తి"—అనఁగ నేయొకవిషయమై భక్తి యుండునదియు మగు నని సూత్రము నుజెప్పి (పా. ౪. ౩. ౯౫.), "వాసుదేవార్జునాభ్యాం వుఞ్" (పా. ౪. ౩. ౯౮.) అను సూత్రమునఁ వాసుదేవునియందు భక్తిగలవాఁడు 'వాసుదేవకు'డనియు నర్జునునియందు భక్తిగలవాఁడు 'అర్జునకు'డనియు పాణిని సూత్రములను జెప్పెను. పతంజలమహాభాష్యమున నీసూత్రమునకు వ్యాఖ్యానమును జేయుచు వాసుదేవశబ్ద మీసూత్రమునందు క్షత్రియునియొక్క గాని భగవంతునియొక్క గాని పేరై యుండు దని చెప్పినారు. దీనిలో పతంజలిభాష్యముయొక్క కాలము క్రైస్తశకమునకు కొంత పూర్వము సుమారు రెండువందలయేఁబదిసంవత్సరములయి యుండు నని భాష్యకారులు నిర్ధారించఁబడినది, పాణినియొక్క కాలము దీనికంటెను నెంతయు నెంతో ప్రాచీనముగ నుండవలయు నను విషయములో వాద మేమియు లేదు. ఇంతియే కాక బౌద్ధధర్మగ్రంథములయందును భక్తి వ్యాపింపఁబడియున్నది. బౌద్ధధర్మగ్రంథములమహాయానపంథలో భక్తియొక్క తత్త్వ మిక్కిలిగ వ్యా

పించియుండుటకు శ్రీకృష్ణునియొక్క భాగవతధర్మములే కారణములై యుండు నని వెనుక సవిస్తరముగ నిరూపించియున్నాను. కావున నే తిక్కునగ లెక్క చూచినను బుద్ధునికంటె పూర్వమందె (అనఁగా: క్రీస్తుశకమునకంటె పూర్వము సుమారు ఆఱింటికంటె నెక్కుడయగు శతాబ్దముల క్రిందటనె) మనదేశమందు భక్తిమార్గము పూర్ణముగ స్థాపింపఁబడినదని నిర్వివాదముగ సిద్ధమగుచున్నది. నారద పంచరాత్రము గాని, శాండిల్యునియొక్క గాని నారదునియొక్క గాని భక్తిసూత్రములు గాని, పిదప తర్వాత పుట్టిన భక్తిమార్గముయొక్క గాని, లేక, భాగవతధర్మములయొక్క గాని ప్రాచీనత్వమునకు నేమియు భంగము రాదు. ప్రాచీనోపనిషత్తులలోఁ జెప్పఁబడిన సగుణోపాసన నుండియే మెల్లగా భక్తి మార్గము క్రమక్రమముగ బయలు వెడలినది. పాతంజలయోగమునందు చిత్త స్థైర్యమును సంపాదించుకొనుటకేదియో యొకవ్యక్తమును, ప్రత్యక్షము నగువస్తు వును కన్నులయెదుట నుంచికొనవలయును గాన, దానిని బట్టి భక్తిమార్గమునకు కొంతబలములు గలిగినవనియు, భక్తిమార్గమే యితరదేశములనుండియు హిందూ దేశమునకు రాలేదనియు, నట్లు రానక్కఱలేదనియు గీతారహస్యములోనుండు వివేచనవలన స్పష్టముగఁ దెలియును. హిందూదేశమున నిట్లు వెలువడిన భక్తి మార్గమును, మఱియు విశేషముగ వాసుదేవభక్తిని, ఉపనిషత్తులయందున్న వేదాంత దృష్టితో సమర్థించుట యనునది గీతలలో నుండు ప్రతిపాదనలో నొక విశేష భాగముగనున్నది.

కాని కర్మయోగముతో భక్తికిని బ్రహ్మజ్ఞానమునకును సంబంధము గలుగఁ జేయుట యనునది యంతకంటెను నధిక మాహాత్మ్యము గలవిషయము. చాతుర్వర్ణ్య కర్మలు గాని, లేక, యజ్ఞయాగాదికర్మలు గాని యుపనిషత్తులయందప్రధా నము అని చెప్పఁబడినను చిత్తశుద్ధ్యర్థమై వానినిఁ జేయవలయును, చిత్తశుద్ధి గలి గినపిదప వానిని వదలిపెట్టుట మంచిది కాదని కొన్ని యుపనిషత్తులలోనే చెప్పఁ బడినది. అయినను గొప్ప గొప్ప యుపనిషత్తులయొక్క యభిప్రాయము సామా న్యముగ కర్మసన్న్యాసమునే బోధించునదని చెప్పవలయును. "కుర్వన్నేవేహ కర్మాణి" యని యీశావాస్యోపనిషత్తునం దున్నట్లు, మఱికొన్ని యుపనిషత్తులలో నైతే యామరణాంతము కర్మ చేయుచునే యుండవలయునని విధింపఁబడినది; కాని యధ్యాత్మజ్ఞానమునకును, సాంసారికకర్మలకును గలవిరోధమును పరిహరించి చిర కాలమునుండి యాచరింపఁబడు కర్మయోగము గీతలయందు సమర్థింపఁబడినట్లు, ఏయుపనిషత్తునందును బాగుగ సమర్థింపఁబడలేదు. లేదేల! ఈవిషయమున నుప

నిషత్కారులయొక్క సిద్ధాంతముకంటె గీతయొక్క సిద్ధాంతము వేఱుగనే యున్నదని చెప్పవచ్చును. గీతారహస్యపు పదునొకండవ ప్రకరణమున నీవిషయము సవిస్తరముగ విచారింపఁబడినది గాన నిక్కడ దానివిషయమై యొక్కవగ వ్రాయ నవసరము లేదు.

గీతయందలి యాఱవయధ్యాయమునందుఁ జెప్పఁబడిన యోగసాధనముల యొక్క నిర్దేశము పాతంజలయోగసూత్రములందు సవిస్తరముగను, మార్గప్రదర్శకముగను వివేచింపఁబడుటచే, నీసూత్రము లావిషయమునకుఁ బ్రమాణగ్రంథ మని యెన్నుచున్నారు. ఈసూత్రములు నాలుగధ్యాయములై యున్నవి. వీనిలో ప్రథమాధ్యాయ ప్రారంభముననే "యోగశ్చిత్తవృత్తినిరోధః" అని యోగశబ్దార్థమును వివరించి "అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః"—"ఈనిరోధ మభ్యాసవైరాగ్యములచే సాధ్య మగును"—అని చెప్పినపిదప యమనియమాసన ప్రాణాయామాదులగు యోగసాధనములను జెప్పుచు, మూఁడవ నాల్గవ యధ్యాయములలో 'అసంప్రజ్ఞాత' (అనఁగా : నిర్వికల్పక)సమాధిచే అణిమాదులైన యలౌకికములగు సిద్ధులును సామర్థ్యములు నెట్లు లభించునదియు, నీసమాధిచే చివరకు బ్రహ్మనిర్వాణరూప మైనమోక్ష మెట్లు సంభవించునదియు నిరూపింపఁబడినది. భగవద్గీతలయందును మొదట చిత్తనిరోధము చేయుటయొక్క యావశ్యకతయు (గీ. ౬. ౨౦), పిదప నభ్యాసము, వైరాగ్యము నను నీరెండు సాధనములచేతను చిత్తము నిరోధింపవలయు ననియు (గీ. ౬. ౩౫), చెప్పి తుదకు నిర్వికల్పసమాధి నెట్లు లభ్యసింపవలసినదియు, దానియం దెట్టిసుఖమున్నదియు చెప్పఁబడినది; కాని యంతమాత్రముచే పాతంజలయోగమార్గము భగవద్గీతలకు సమ్మత మగునని కాని, పాతంజలసూత్రములు భగవద్గీతకంటె పూర్వముననే యున్నవని కాని చెప్పుటకు సాధ్యము కాదు. పాతంజలసూత్రములయందుఁ జెప్పఁబడినట్లు సమాధి సిద్ధించుటకై ముక్కు మూసికొని యాయువు నంతను వ్యయము చేయవలయునని భగవంతుఁ డెక్కడను చెప్పలేదు. కర్మయోగసిద్ధ్యర్థ మావశ్యక మగు బుద్ధియొక్క సమత్వమును బొందుటకు సాధన మని గీతలలో చిత్తవృత్తినిరోధమును, సమాధియుఁ జెప్పఁబడినవి. కావున నీవిషయములో పాతంజలసూత్రములకంటె శ్వేతాశ్వతర, కఠోపనిషత్తులతోడనే గీతల కెక్కువ సామ్య మున్నదని చెప్పవలయును. ధ్యానబిందు, ఛురికా, యోగతత్త్వము అను నీయుపనిషత్తులు యోగముయొక్క స్వరూపమునే చెప్పుచున్నవి; కాని వాని యందు యోగ మనునదే ముఖ్యవిషయ మగుటచే యోగమందలిమాహాత్మ్యమీ

మెక్కుడని యని యంతటను స్తుతి చేయఁబడెను. కావున కర్మయోగమే శ్రేష్ఠ మని చెప్పునట్టి గీతలలో నియొక పక్షమునకు నుపనిషత్తులన్నిటికిని సంబంధము కలుగఁజేయుట యుక్తము కాదు. మఱియు నది సిద్ధమును కానేరదు. ధామ్సన్ దొరచే నింగ్లీషుభాషలోనికి తర్జుమా చేయఁబడిన గీతాగ్రంథమునందలి యుపోద్ఘాతములో గీతలయందున్న కర్మయోగము పాతంజలయోగమునకే యొకరూపాంతరమని వ్రాయఁబడినది; కాని యీవిషయము శాస్త్రము సంధించుటకు వీలులేదు. గీతలయందున్న యోగశబ్దముయొక్క సత్యమగు నర్థము తెలియకపోవుటచే నాతఁడిట్లు భ్రమపడెనని మేము చెప్పుచున్నాము. కారణమేమన: గీతలయందలి కర్మయోగము ప్రవృత్తిపరముగను, పాతంజలయోగము దానికి కేవలము విరుద్ధముగను (అనఁగా: నివృత్తిపరముగను) నున్నవి. ఈరెంటిలో నొకదాని నుండి మఱియొకటి పుట్టుటకు వీలులేదు. అట్లే గీతలయందును చెప్పఁబడినది. ఏలయన? యోగశబ్దమునకు 'కర్మయోగ' మని ప్రాచీనార్థముగను పాతంజలసూత్రములలో నాశబ్దమునకే 'చిత్తవృత్తినిరోధరూప మగు యోగ' మను నర్థము విశేషముగఁ జెప్పవలసివచ్చె ననియుఁ జెప్పవచ్చును. ఇది యుక్తమైన యర్థముఁగాక పూర్వకాలమందు జనకాదులచే నాచరింపఁబడిన నిష్కామకర్మాచరణమార్గములో గీతలలోని యోగము (అనఁగా: కర్మమార్గము) సమానముగ నున్నది. మనువు, ఇక్ష్వాకువు మొదలగువారిపరంపరనుండి యది ప్రవర్తించి, యింతవఱకు ప్రచారములో నున్న భాగవతధర్మములనుండి గ్రహింపఁబడినది గాని పాతంజలయోగమును బట్టి నిర్మింపఁబడినది కాదు; అనువిషయము నిర్వివాదముగనే యున్నది.

గీతయు నుపనిషత్తులు ననువీరంటికిని సాదృశ్యవైషమ్యములు శేషవిషయములలో నున్నదియు నీనిబట్టి తెలియును. ఈవిషయములలో ననేకములు గీతారహస్యములో నక్కడక్కడ విచారింపఁబడినవి. కావున సంక్షేపముగ గీతలలోని బ్రహ్మజ్ఞానము నుపనిషత్తులయొక్క యాధారముచేసనే చెప్పఁబడిన దైనను నది యుపనిషత్తులయందున్న యధ్యాత్మజ్ఞానమునే యనుసరింపక, యీ యధ్యాత్మజ్ఞానము మీఁదనే వాసుదేవభక్తియొక్కయు, సాంఖ్యశాస్త్రమునఁ జెప్పఁబడిన సృష్ట్యుత్పత్తిక్రమముయొక్కయు (అనఁగా: క్షరాక్షరజ్ఞానముయొక్కయు) భారమును వైచుటచే సామాన్యజనుల కాచరించుటకు సులభమును, నిత్యజీవితములయందును శ్రేయస్కరము నైనవైదికకర్మయోగధర్మమే, గీతలలో ముఖ్యముగఁ బ్రతిపాదింపఁబడినదని సంక్షేపముగఁ జెప్పుచున్నాఁడను. ఉపనిషత్తులకంటె గీతలయందున్న యాధిక్యమిదియే. కావున బ్రహ్మజ్ఞానమునఁ దక్క మిగిలిన యితరవిషయములలో

సన్న్యాసపరములగు నుపనిషత్తులలో నేకవాక్యతను సంపాదించుటకొఱకు గీత అను సాంప్రదాయికదృష్టితో తికమకఁ జేయుట యుక్తము కాదు. రెండింటియందు నున్నయాధ్యాత్మజ్ఞానమొక్కటియే యనుమాట సత్యమే. అయినను అధ్యాత్మజ్ఞానరూప మగు శిర స్సొకటియైనను సాంఖ్య కర్మమార్గము లను నిరంకుశవైదిక ధర్మములును సమానబలము గలిగిన రెండు బాహువులు గాన నీశావాస్యోపనిషత్తు నందువలె జ్ఞానసహితకర్మయే గీతలయందు స్పష్టముగఁ జెప్పఁబడిన దని గీతారహస్యముయొక్క పదునొకండవ ప్రకరణమున స్పష్టముగ నే నిరూపించినాఁడను.

భాగము 3—గీతలు - బ్రహ్మసూత్రములును.

జ్ఞానప్రధానములును, భక్తిప్రధానములును, యోగప్రధానములును నయిన యుపనిషత్తులు, భగవద్గీతలు ననునీరెండింటికిని సాదృశ్య మెంతకలదు, వైషమ్య మెంత కలదని యిట్లు విచారించిన పిదప బ్రహ్మసూత్రములతో గీతలను నిజముగ పోల్చిచూపవలసినంత యావశ్యకము లేదు. కారణ మేమనఁ: ఆయా యుపనిషత్తులలో నాయాఋషులచే వేర్వేఱువిధమునఁ జెప్పఁబడినయధ్యాత్మసిద్ధాంతముయొక్క పద్ధతినే వివేచనఁ జేయుటకై బాదరాయణులు బ్రహ్మసూత్రములు చెప్పుటకుఁ బ్రవర్తించిరి గాన, నాబ్రహ్మసూత్రములయం దుపనిషత్తులలో నున్న దానికంటె వేఱగువిచారమును జేయుటకు వీలు లేదు. అయినను భగవద్గీతయొక్క పదమూఁడవ యధ్యాయములో క్షేత్రక్షేత్రజ్ఞవిచారము నారంభమునందే—

"ఋషిభి ర్బహుధా గీతం ఛందోభి ర్వివిధైః పృథక్,
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః."

క్షేత్రక్షేత్రజ్ఞులు "అనేకప్రకారములను వివిధములగు ఛందస్సులచేతను, (అనేకులగు) ఋషులచేతను, వేర్వేఱగు హేతుయుక్తములును, పూర్ణముగ నిశ్చయాత్మకములును నగు బ్రహ్మసూత్రపదములచేతను వివేచనఁ జేయఁబడిరి." (గీ. ౧౩. ౪.)—అని బ్రహ్మసూత్రములను స్పష్టముగ జెప్పఁబడినవి. మఱియు నీబ్రహ్మసూత్రములును, ప్రస్తుతమందున్న వేదాంతసూత్రములును వేఱు కావని యందుచేని, ప్రస్తుతమందున్న వేదాంతసూత్రములయనంతరము గీత పుట్టినదని చెప్పవలసి వచ్చును. కావున నీబ్రహ్మసూత్రము లేవని, గీతాకాలదృష్టితోఁ దప్పక విచారింప

వలెనే వచ్చును. * కాని మేము [illegible] ప్రస్తుతముండున్న వేదాంతసూత్రములు గాక బ్రహ్మసూత్రము లనుపేరు గలమఱియొక గ్రంథ మిప్పుడు లభ్యపడదు. అట్టిగ్రంథ మొకటి యున్నటుల చెప్పబడలేదు. మఱియు ప్రస్తుతమున నుండు బ్రహ్మసూత్రములకు [illegible] గీత పుట్టినదని చెప్పుటయు బాగుగ నుండదు. కాన మేము: గీత కీ బ్రహ్మసూత్రములకంటె ప్రాచీనములని పరంపరాగతముగ [illegible] ఈయుక్తి [illegible] శాంకరభాష్యమున ను "బ్రహ్మసూత్రపదై" అనుదానికి "శ్రుతులయందు, లేక, ఉపనిషత్తులయందుగాని యున్న బ్రహ్మప్రతిపాదకములగు వాక్యములు" అను అర్థము వ్రాసిన శాంకరభాష్యము కు వ్యాఖ్యానము చేసిన ఆనందగిరి, రామానుజాచార్యులును, మధ్వాచార్యులు మొదలగు భాష్యకారులు, "బ్రహ్మసూత్రపదైశ్చైవ" అను పదము "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" మొదలగు [illegible] బ్రహ్మసూత్రముల [illegible] [illegible] ఇప్పు [illegible] విచారము "ఋషుల [illegible]" (పృథక్) చెప్పబడి [illegible] [illegible] "[illegible]" [illegible] చెప్పబడి నది. ఈప్రకారముగ "[illegible]" [illegible] అను పదము [illegible] శ్లోకమున క్షేత్రక్షేత్రజ్ఞ విచారము [illegible] [illegible] [illegible] కాక [illegible] [illegible] "[illegible]" [illegible] 'ఋషిభిః' [illegible] బ్రహ్మసూత్రములయం [illegible] "హేతుయుక్తమును, నిశ్చయాత్మకము" [illegible] [illegible] మహాభారతమున [illegible]

* ఈవిషయము [illegible] విచారింపబడి [illegible] ఇంతయు కాక [illegible], ఈవిషయము [illegible] "[illegible]" [illegible] గ్రంథము ప్రకటింపబడినది.

నుండుటచే "నైయ్యాయికరీతిగ కార్యకారణభావము నేర్పఱచి చేయఁబడిన ప్రతిపాదన" యని యాశబ్దమున కర్థమగును. జనకునియెదుట సులభచేఁ జేయఁబడిన సంభాషణమును గాని, శిష్టతను (గౌరవమునకై) కౌరవసభకుఁ బోయినప్పుడు శ్రీకృష్ణమూర్తిచేఁ జేయఁబడిన సంభాషణమును గాని యుదాహరణముగఁ గైకొందము. మొదటిసంభాషణ "హేతుమంతము నర్థవంతము" (శాం. ౩౨౦. ౧౯౧), రెండవది "సహేతుకము" (ఉద్యో. ౧౩౧. ౨) అని మహాభారతములోనే చెప్పఁబడినది. దీనినిబట్టి, సాధకబాధకములగు ప్రమాణములను చూపించి, తుదకు నిస్సందేహముగ ననుమానము చేయఁబడిన ప్రతిపాదనకే "హేతుమద్భిర్వినిశ్చితైః" అనువిశేషణము సంబంధించును. ఒకచో నొకటిగను, మఱియొకచో నింకొకటిగను ఉపనిషత్తులయందు సంకీర్ణముగఁ బ్రతిపాదింపబడు శబ్దములు పనికిరావని సిద్ధమగును. కావున నొకవైపు "ఋషిభిః బహుధా వివిధైః పృథక్" అను పదములకును, వేఱొకవైపు "హేతుమద్భిర్వినిశ్చితైః" అను పదములయొక్క విరోధార్థకమగు సాహచర్యము దృఢపఱుప వలసినచో, గీతలయందున్న పూర్వోక్తశ్లోకములో, "ఋషులచే వివిధచ్ఛందస్సులయందును చేయఁబడినదియు, ననేకవిధములైనదియు, వేర్వేఱైనదియు" నగువిచారమే (అనఁగా: ఉపనిషత్తులయందున్న సంకీర్ణములును వేర్వేఱైన వాక్యములును, మఱియు "హేతుయుక్తములును నిశ్చితార్థకములు నగు బ్రహ్మసూత్రపదములు" అనుశబ్దములచే సాధకబాధకప్రమాణముల నిరూపించి తుదకు నిస్సందేహముగు సిద్ధాంతముగ నిశ్చయింపఁబడిన బ్రహ్మసూత్రగ్రంథమునందున్న వివేచనమే) యభిప్రేతమై యున్నదని చెప్పక తీరదు. రెండవదియు నిట్లే యని యొకటి గలదు. అది యెట్లనఁగా: ఉపనిషత్తులయందున్న విచారములనేకులగు ఋషీశ్వరులకు ననేకవిధములుగఁ బొడకట్టినవగుటచే (అనఁగా: విపరీతములుగానైనను) చెప్పఁబడియున్నవి గాన, వానిని విచారించి యేకవాక్యతఁ జేసినఁగాని యుపనిషత్తుల భావార్థము బాగుగఁ దెలియనేరదని మనము నిడికొనవలయును. కావున నుపనిషత్తులను వలెనే వానికార్యకారణభావములను నిరూపించి యేకవాక్యతను బోధించు వేదాంతసూత్రములను సైతము వివేచింపవలసియున్నది.

గీతలయందున్న శ్లోకమున కీరీతిగ నర్థము చేసితిమేని యుపనిషత్తులును బ్రహ్మసూత్రములును గీతకంటె పూర్వమునను రచియింపఁబడియుండవలయునని స్పష్టమగుచున్నది. వీనిలో నతిముఖ్యములగు నుపనిషత్తుల విషయమై వాద మేమియు

లేదు. కారణ మేమి యన: ఈ యుపనిషత్తులయందు శ్లోకములే పదముల యొక్కపైకి మాత్రము లేక గీతలయందుండునట్లు కాన్పించుచున్నవి; కాని బ్రహ్మసూత్రముల విషయమై సంశయించుట కవకాశము కలదు. కారణ మేమన: బ్రహ్మసూత్రములయందు 'భగవద్గీత' యనుశబ్దము ప్రత్యక్షముగ లేకపోయినను, కొన్నిసూత్రములయందు 'స్మృతి' శబ్దముచే భగవద్గీతయే నిర్దేశింపఁబడిన దని భాష్యకారు లొప్పుకొనుచున్నారు. బ్రహ్మసూత్రములలో శాంకరభాష్యానుసారముగ 'స్మృతి' శబ్దముచేత గీతయే చెప్పఁబడినది వానిలో నీ క్రింద చెప్పఁబడినవి ముఖ్యములైనవి.

బ్రహ్మసూత్రములు— అధ్యాయము, పాదము, సూత్రము.	గీతలు— అధ్యాయము, శ్లోకము.
౧. ౨. ౬. స్మృతేశ్చ.	గీత. ౧౮. ౬౧. "ఈశ్వరః సర్వభూతానాం" మొ. శ్లోకములు.
౧. ౩. ౨౩. అపి చ స్మర్యతే.	గీత. ౧౫. ౬. "న తద్భాసయతే సూర్యః" మొ.
౨. ౧. ౩౬. ఉపపద్యతే చాప్యుపలభ్యతే చ.	గీత. ౧౫. ౩. "న రూప మస్యేహ తథోపలభ్యతే." మొ.
౨. ౩. ౪౫. అపి చ స్మర్యతే.	గీత. ౧౫. ౭. "మమైవాంశో జీవలోకే జీవభూతః...". మొ.
౩. ౨. ౧౭. దర్శయతి చాథో అపి స్మర్యతే.	గీత. ౧౩. ౧౨. "జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి..." మొ.
౩. ౩. ౩౧. అనియమః సర్వాసామవిరోధః శబ్దానుమానాభ్యాం.	గీత. ౮. ౨౬. "శుక్లకృష్ణే గతీ హ్యేతే...." మొ.
౪. ౧. ౧౦. స్మరంతి చ.	గీత. ౬. ౧౧. "శుచౌ దేశే..." మొ.
౪. ౨. ౨౧. యోగినః ప్రతి చ స్మర్యతే.	గీత. ౮. ౨౩. "యత్ర కాలే త్వనావృత్తి మావృత్తిం చైవ యోగినః .." మొ.

పూర్వోక్తములగు నెనిమిదిస్థలములలోఁ గొన్నిటియందు సందిగ్ధముగఁ గన్పట్టినను మామతమున నాలవదియు (బ్ర. సూ. ౨. ౩. ౪౫), నెనిమిదవదియు

(బ్ర. సూ. ౪. ౨. ౨౧.) రెండుస్థలములయందు నిస్సందేహముగనే యున్నది. మఱియు ఈవిషయమున శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు, వల్లభాచార్యులు మొదలు పలువురు భాష్యకర్తలమతమును నొక్కవిధముననే యున్నదని తెలిసికొనవలయును. జీవాత్మ పరమాత్మలసంబంధ మేమి యని విచారించుచు, సృష్టియందున్న యితరపదార్థములవలె జీవాత్మ పరమాత్మవల్ల పుట్టలేదని "నాత్మా ఽశ్రుతే ర్నిత్యత్వాచ్చ తాభ్యః." (బ్ర. సూ. ౨. ౩. ౧౭) అను సూత్రముచే నిర్ణయించి జీవాత్మ, పరమాత్మయొక్క 'అంశ' మని "అంశో నానావ్యపదేశాత్ ..." (బ్ర. సూ. ౨. ౩. ౪౩) అను సూత్రమునందు చెప్పి, పిదప "మంత్రవర్ణాచ్చ" (౨. ౩. ౪౪) అని శ్రుతి నాధారముగాఁ జేసికొనుచు "అపి చ స్మర్యతే" (౨. ౩. ౪౫) "అనఁగా: స్మృతియందు నిట్లే యున్నది." యను సూత్రములు చెప్పఁబడినవి. ఈస్మృతి "మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః" (గీ. ౧౫. ౭) అను గీతలయందున్నవచనమని యందఱు భాష్యకారులును చెప్పుచున్నారు; కాని వీని యన్నిటికంటె కడపట చెప్పిన యుదాహరణము మిక్కిలి నిస్సందేహముగ నున్నది. దేవయాన, పితృయాణము లను రెంటియందును నాఱుమాసము లుత్తరాయణమును, నాఱుమాసములు దక్షిణాయన మని చెప్పను. ఆరెండుశబ్దముల కర్థము కాలపరముగాఁ జేయక, బాదరాయణాలవా రీశబ్దములకు నాయా కాలాభిమానిదేవత లని యర్థ మని యెన్నుచున్నా రని (వే. సూ. ౪. ౩. ౪) పూర్వమున పదియవప్రకరణముననే చెప్పఁబడినది. దక్షిణాయనోత్తరాయణశబ్దములకు కాల మనునర్థ మెప్పుడును చెప్పఁగూడదా యనుసందేహము కలిగి "యోగినః ప్రతి చ స్మర్యతే" (బ్ర. సూ. ౪. ౨. ౨౧), అనఁగా: ఈకాలము "స్మృతియందు యోగులకు విహితముగ నున్నది" అని యీసూత్రము చెప్పఁబడినది. మఱియు "యత్ర కాలే త్వనావృత్తి మావృత్తిం చైవ యోగినః" (గీ. ౮. ౨౩) అను గీతావచనములో నీకాలము యోగులకు విహితమని స్పష్టముగఁ జెప్పఁబడినది. దీనింబట్టి భాష్యకారులు చెప్పినరెండుస్థలములయందైనను బ్రహ్మసూత్రములలో నున్నశబ్దములచే భగవద్గీతయే వివక్షితమని చెప్పవలసివచ్చును.

కాని భగవద్గీతయందు బ్రహ్మసూత్రములు స్పష్టముగ నుల్లేఖింపఁబడినవనియు, బ్రహ్మసూత్రములయందున్న స్మృతిశబ్దముచే భగవద్గీతయే నిర్దేశింపఁబడినదనియు, చెప్పినయెడల రెండింటికిని కాలమును బట్టి విరోధము కలుగును. కారణమేమన: భగవద్గీతలయందు బ్రహ్మసూత్రములు స్పష్టముగ నుల్లేఖింపఁబడియుండుటచే బ్రహ్మసూత్రములు గీతకంటె పూర్వమే పుట్టినవని సిద్ధమగుచున్నది. బ్రహ్మసూత్రము

యందున్న 'స్మృతి' శబ్దముచే గీతయే యుద్దేశింపబడెనందుమేని గీత, బ్రహ్మ సూత్రములకంటె పూర్వము రచియింపబడినదని నిశ్చయమగును. ఒకసారి బ్రహ్మ సూత్రములు గీతకంటె ప్రాచీనములని యందుమేని మరల నాసూత్రములు గీతల యందంతటను పుట్టించుటకు వీలులేదు. కావున నీ ప్రతిబంధమును దప్పించుకొను టకు గీతలయందున్న "బ్రహ్మసూత్రపదైః" అనుశబ్దముచే శాంకరభాష్యమునం దున్నయర్థము నే గ్రహింతుమేని "హేతుమద్భిర్వినిశ్చితైః" మొదలగుపదముల యొక్క స్వారస్య మేమియు నుండదు. మఱియు బ్రహ్మసూత్రములయందున్న 'స్మృతి'శబ్దముచే గీత గాక మఱియేదైనను స్మృతి వివక్షిత మని యందుమేని క్రమముగ భాష్యకారులందఱును పొరపడినారని చెప్పవలసివచ్చును. వారు పొరపడినారని చెప్పినను స్మృతిశబ్దముచేత నేమి వివక్షిత మని యనుట కును వీలులేదు. అట్లైన నీ సందేహనివారణ మెట్లు? మహాభారతమున నీ సందే హము నివృత్తియగుటకు మార్గ మొకటియే యున్నది. బ్రహ్మసూత్రములను రచిం చినవారే మూలభారతమును గీతలను జూచి ప్రకృతమున్నరీతిగ రచియించినారందు మేని యేమియు విరోధ ముండనేరదు. బ్రహ్మసూత్రములను వ్యాససూత్రములని చెప్పుట పరిపాటియై యున్నది. "శేషత్వాత్ పురుషార్థవాదో యథాన్యేష్వితి జైమి నిః" (వే.సూ.౩.౪.౨) అనుసూత్రముయొక్క శాంకరభాష్యమునకు టీక చేయుచు, జైమిని వేదాంతసూత్రకారులగు వ్యాసులకు శిష్యుడని యానందగిరి చెప్పెను. మఱియు వారి భాష్యమునందు చివరనుండు నమస్కారములో నైనను "శ్రీమద్వ్యాసప యోనిధిర్నిధిరయం" అని బ్రహ్మసూత్రములను వర్ణించెను. మహాభారతకారులగు వ్యాసులకు, పైలుడు, శుకుడు, సుమంతుడు, జైమిని, వైశంపాయనుడు నని యైదుగురు శిష్యులు కలరు. వారికి వ్యాసులవారు మహాభారతమును పాఠముచెప్పిరి యనుకథను ప్రస్తుతమున్న మహాభారతముయొక్క యాధారముచేతనే నేను వెనుక వ్రాసియున్నాను. ఈరెండు విషయములను మనస్సున నునిచికొని విచారించితి మేని మూలభారతమునకును దదంతర్గతగీతలకును ప్రకృతమునందున్న స్వరూపమును వ్రాయుటయు, బ్రహ్మసూత్రములను రచియించుటయు ననుకార్యముల నొక బాద రాయణులగు వ్యాసులే చేసియుందురని యూహింపవచ్చును. ఇట్లనుటచే బాద రాయణులవారు ప్రకృతమందున్న మహాభారతమును రచించినారని నాయభిప్రా యము కాదు. మహాభారతగ్రంథ మభివృద్ధియగుటచే బాదరాయణులయొక్క సమయమునను దానిలో నున్నకొన్నిభాగములు లుప్తములు గాని విస్తరితములు

గాని యై యుండవచ్చును. కావున నా కాలమందు లభించిన మహాభారతము యొక్క భాగములను శోధించి యెక్కడెక్కడ గ్రంథము సందేహముగ నుండునట్లు గాని, లేక, యపరిశుద్ధ మని కాని, లేక, యపూర్ణ మని కాని గాన్పించినదో, యక్కడెక్కడ నెల్ల దాని శుద్ధముగఁ గాని, పూర్ణముగఁగాని చేసి, యనుక్రమణికలు మొదలైనవన్నియు గూర్చి బాదరాయణాచార్యులవారీ గ్రంథమును పునరుజ్జీవితముగఁ జేసినారని కాని, లేక, దానిని ప్రకృతస్వరూపముతో వ్రాసినారని కాని మాయభిప్రాయము. మహారాష్ట్రవాఙ్మయములో పైతము జ్ఞానేశ్వరి యేకనాథునిచే యిటులే శుద్ధము చేయఁబడినదని ప్రసిద్ధి కలదు. సంస్కృతమందున్న వ్యాకరణమహాభాష్యము నొకానొకప్పుడు లుప్తమగుటచే చంద్రశేఖరాచార్యుల వారు మరల దానిని స్థాపించుటను, లేక, యుద్ధరించుటను ప్రయత్నించినటుల కథ కలదు. మహాభారతమున దశ యితర ప్రకరణములలో గీతలయందున్న శ్లోకములేల యున్నవను ప్రశ్నకు నేఁ జెప్పిన సమాధానము నిప్పుడు సంపూర్తికముగ నయినది. మరియు గీతయందు బ్రహ్మసూత్రముల స్పష్టముగ నుదాహరించుటయు, బ్రహ్మసూత్రములయందు గీతను స్మృతియని నిర్దేశించుటయు నెట్లు సంభవించె నను ప్రశ్నకు సమాధానము స్పష్టమగును. ప్రస్తుతమందున్న గీతలకాధారభూతము మూల గీత, బాదరాయణులవారికన్నను పూర్వమందుండుటచే దానిని బ్రహ్మసూత్రములయందు స్మృతియని నిర్దేశించిరి మరియు మహాభారతమును శుద్ధము చేయుచు సూత్రశ్లోకముల బ్రహ్మసూత్రములయందు సవిస్తరముగ విచారింపఁబడినని గీతయందు చెప్పఁబడెను.* ప్రకృతమందుండు గీత

* బ్రహ్మసూత్రములు వేదాంతమునకు ముఖ్యగ్రంథ మైనటుల, గీతాగ్రంథము కర్మయోగమునకు ప్రధానగ్రంథమని పూర్వప్రకరణములో నేను చెప్పియున్నాను. గీతలును బ్రహ్మసూత్రములు నొకే వానిచే (అనఁగా: వ్యాసునిచేతనే) రచియింపఁబడెనని మేము చేసినయనుమానము సత్యమగునేని వ్యాసులవారి యారంభశాస్త్రములకు గర్త యని చెప్పవలెను. నే నిదియు ననుమానముచే సిద్ధపఱచినటుల పూర్వమందు చెప్పియున్నాను; కాని సంస్కరణములోఁ గ్రొత్తగ దాక్షిణాత్యపాఠము ననుసరించి కృష్ణాచార్యులచే ముద్రితమైయున్న మహాభారత గ్రంథమున శాంతిపర్వములోని ౨౧౨-౨-౧ యధ్యాయమున (వార్ష్ణేయాధ్యాత్మ ప్రకరణమున), ప్రథమయోగము యొక్క [illegible] మున వేదాంతశాస్త్రములును నీతిశాస్త్రములు నెట్లు నిర్మింపఁబడెను అని చెప్పుము—

లలోనున్న బ్రహ్మసూత్రములయొక్క ప్రస్తావనతో సమానమగు సూత్రగ్రంథముయొక్క మఱియొక ప్రస్తావన పైతము ప్రస్తుతమహాభారతములో నున్నది. అనుశాసనపర్వమందున్న యష్టావక్రదిక్సంవాదమందు "అనృతాః స్త్రియ ఇత్యేవం సూత్రకారో వ్యవస్యతి" (అను. ౧౯. ౬) అనువాక్యమే యిందులకు తార్కాణము. అటులే శతపథబ్రాహ్మణమును (శాంతి. ౩౧౮. ౧౬-౨౩), పంచరాత్రమును (శాంతి. ౩౪౯.౧౦౪), యాస్కుని నిరుక్తమును (శాంతి. ౩౪౨. ౭౧), మనువును (అను. ౩౭. ౧౬) మఱియొకచోట స్పష్టముగ నిర్దేశింపఁబడినవి; కాని

"వేదాన్తకర్మయోగం చ వేదవిద్బ్రహ్మవిద్విభుః,
ద్వైపాయనో నిజగ్రాహ శిల్పశాస్త్రం భృగుః పునః."

అని ముప్పదినాల్గవశ్లోకముగ వ్రాయఁబడినది. ఈశ్లోకమున 'వేదాన్తకర్మయోగం' అని యేకవచనాంతమగు నొకపదముగనే ప్రయోగింపఁబడె ననునప్పుడు, 'వేదాన్తము మఱియు కర్మయోగము' అని సమాహారద్వంద్వసమాసముగఁ దెలియవలయును. వేయేల? 'వేదాన్తం కర్మయోగం చ' యని మొదటపాఠ ముండి, వ్రాయునప్పుడుగాని, అచ్చువేయునప్పుడుగాని 'న్తం' అను దానియందున్న యనుస్వారము పోయి యుండునని తోఁచుచున్నది. వేదాంతము-కర్మయోగము అను నీ రెండుగ్రంథములును వ్యాసునకు లభించినట్లు భృగువునకు శిల్పశాస్త్రము లభించినది యని యీశ్లోకమున విడఁదీసి స్పష్టముగఁ జెప్పఁబడినది. కాని యీశ్లోకము బొంబాయిలో గణపత కృష్ణాజీచే ప్రచురింపఁబడిన భారతపుస్తకమునఁ గాని, కలకత్తాముద్రిత పుస్తకమునఁగాని కాన్పింపదు. కుంభకోణపుస్తకములోనున్న ఈ ౨౧౨-వ యధ్యాయము బొంబయి కలకత్తా పుస్తకములలో ౨౧౧-వ యధ్యాయముగ నున్నది. కుంభకోణ పాఠమునందున్న యీశ్లోకము నామిత్రులగు డా. గణేశ కృష్ణ గర్దే గారిచే నాకుఁ జూపఁబడినందులకు వారికృతకృత్యతకు నేను పాత్రుఁడను. దానినిబట్టి కర్మయోగశబ్దముచే గీతయే యక్కడ వివక్షిత మయినందున గీతలకును వేదాంతసూత్రములకును వ్యాసులవారే కర్త అయినట్లు యీశ్లోకమునందు వ్రాయఁబడినది. మహాభారతముయొక్క యెన్నఁడు పుస్తకములలో నొకపుస్తకమునందే యీపాఠము కన్పట్టుచున్నందున దీనియందు పైతము కలుగవచ్చును; కాని, యేది యెట్లున్నను వేదాంతశాస్త్రమునకును కర్మయోగమునకును గ్రంథకర్త ఒక్కఁడే యను మా యనుమానము క్రొత్తది గాని నిరాధారము గాని కానేరదని పైశ్లోకము నుండి సిద్ధమగును.

గీతలవలె మహాభారతముయొక్క సర్వభాగములును కంఠపాఠము చేయుట పరిపాటి గాక పోవుటచే గీతలయందే కాక మహాభారతమునందలి యితర ప్రదేశములయందును నున్న యితర గ్రంథములయొక్క యుల్లేఖము కాలనిర్ణయమున కెంతవఱకు నమ్మఁదగినదో విచారింపవలయును. కారణ మేమన: ఎవరును కంఠపాఠము చేయని గ్రంథమున నేవిషయమైనను నేశ్లోకమైనను ప్రక్షిప్తముగఁ జేర్చుట కేదో యొకసమయము తటస్థింపక పోనేరదు. అయినను ప్రస్తుతగీతలలో నున్న బ్రహ్మసూత్రములయొక్క యుల్లేఖ మపూర్వము గనుకనే నమ్మఁదగినది కాదనువిషయమును మాత్రము తెలియఁజేయుటకై యీరెండవయుల్లేఖమును నుపయోగించిన నుపయోగింపవచ్చును.

"బ్రహ్మసూత్రపదైశ్చైవ..." అనుశ్లోకమునందలిపదములయొక్క యర్థస్వారస్యమును విమర్శించి భగవద్గీతయందు ప్రస్తుతమున్న బ్రహ్మసూత్రములే, లేక, వేదాంతసూత్రములే యుల్లేఖింపఁబడినవని పైన నిశ్చయింపఁబడినది; కాని భగవద్గీతయందు బ్రహ్మసూత్రముల నుల్లేఖించుటకును, పదియు పదమూఁడవ యధ్యాయమునందే (అనఁగా: క్షేత్రక్షేత్రజ్ఞవిచారమునందే) చేయుటకును మఱియొక ప్రబల మగుకారణము కల దని మాయూహ. భగవద్గీతయందలి వాసుదేవభక్తియొక్క తత్త్వము మూలభాగవతధర్మములనుండి కాని, లేక, పాంచరాత్రధర్మములనుండి కాని గ్రహింపఁబడినను వాసుదేవునివలన సంకర్షణుఁడును(అనఁగా: జీవుఁడు), సంకర్షణునివలన ప్రద్యుమ్నుఁడును (మనస్సు), ప్రద్యుమ్నునివలన ననిరుద్ధుఁడును (అహంకారము), బుట్టిరను చతుర్వ్యూహ పాంచరాత్రధర్మములయందు మొట్టమొదట జీవునియొక్కయు, మనస్సుయొక్కయు నుత్పత్తి విషయమై చెప్పఁబడిన మతము భగవద్గీతకు సమ్మతము కాదని పూర్వప్రకరణమునఁ జెప్పిరియే యున్నాను. జీవాత్మ యితరమగు నేవస్తువునందుండియు పుట్టలే దని వేదాంతసూత్రములయం దున్నది (వే. సూ. ౨. ౩. ౧౭). అజీవుఁడు సనాతన పరమాత్మయొక్క నిత్యమగునంశమే (వే. సూ. ౨. ౩. ౪౩) యని బ్రహ్మసూత్రములయొక్క సిద్ధాంతము. దానిని బట్టి బ్రహ్మసూత్రములయందలి రెండవయధ్యాయమునందలి రెండవపాదమందు, "వాసుదేవునివలన సంకర్షణుఁడు పుట్టె నను భాగవతధర్మీయ మగుజీవోత్పత్తి యసంభవము" (వే. సూ. ౨. ౨. ౪౨.) అని దూషించి "జీవునకు మనస్సనునది యొకయింద్రియము గాన జీవునివలన ప్రద్యుమ్నుఁడు (మనస్సు) పుట్టుటకును వీలులేదు (వే. సూ. ౨. ౨. ౪౩). కారణ

మేమన: లోకవ్యవహారమును జూచితిమేని కర్తవలన కారణము, లేక, సాధనముగాని పుట్టనటుల స్పష్టముగఁ దెలియును.” అని భాగవతధర్మముల యుత్పత్తిక్రమమునే బాదరాయణులవారును సయుక్తికముగ ఖండించిరి. దీనికి భాగవతధర్మములమతము వారు, “నేను వాసుదేవుఁడను (ఈశ్వరుఁడను), సంకర్షణుఁడను (జీవుఁడను), ప్రద్యుమ్నుఁడను (మనస్సు), అనిరుద్ధుఁడను (అహంకారము). ఈ నలువురును సమానులే' యని జ్ఞాని యెఱుంగుచున్నాఁ”డనియు, మఱియు “వారి యొకరి నుండి మఱియొకరియుత్పత్తి లాక్షణిక”మనియుఁ జెప్పుదురు; కాని యిటు లొప్పుకొన్నను నొకమనుష్యుఁ డగుపరమేశ్వరునకు మాఱుగ నలువురిని జెప్పవలసివచ్చును. కావున నీసమాధానమును సరియైనది కాదని బ్రహ్మసూత్రములయందుఁ జెప్పఁబడినది. తుదకుఁ బరమేశ్వరుని పిదప జీవుఁడు పుట్టినాఁడను మతము వేదములకు (అనఁగా: ఉపనిషత్తులకు) విరుద్ధము కావున నొప్పుకొనఁదగినది కాదని బాదరాయణుల వారు స్థిరపఱచిరి. (వే. సూ. ౨. ౨. ౪౪, ౪౫.) భగవద్గీతయందున్న భాగవతధర్మములలో కర్మపరమగు భక్తితత్త్వ ముపపాదింపఁబడిన దనుమాట సత్యమే. అయినను జీవుఁడు వాసుదేవునకుఁ బుట్టినవాఁడు కాఁడు. నిత్యమగు పరమాత్మయొక్క ‘అంశమే’యని గీతలలో సైతము సిద్ధాంతము చేయఁబడినది. (గీ. ౧౫. ౭) జీవునిసంబంధమైన యీసిద్ధాంతము మూలభాగవతధర్మములలో లేదు. కావున నాసిద్ధాంతమునకుఁ బ్రమాణ మేదియో చెప్పవలయును. కారణ మేమన: అట్లు ప్రమాణమును చెప్పనిచోఁ జతుర్వ్యూహరూపములగు భాగవతధర్మములయందున్న ప్రవృత్తిపరమగు భక్తితత్త్వమువలెనె జీవునియుత్పత్తి విషయమైన కల్పనయును గీతలకు సమ్మతమని పొరపాటుపడుట కవకాశ ముండును. కావున క్షేత్ర క్షేత్రజ్ఞవిచారమునందు జీవాత్మయొక్క స్వరూపము చెప్పవలసివచ్చిన ప్పుడే (అనఁగా: గీతలపదమూఁడవయధ్యాయముయొక్క యారంభముననే) క్షేత్రజ్ఞునియొక్క (అనఁగా: జీవునియొక్క) స్వరూపవిషయమై మామతము భాగవతధర్మానుసారముగ నిరూపింపఁబడలే దనియు, నుపనిషత్తులయందున్న ఋషులయొక్క మతానుసారముగనే నిరూపింపఁబడినదనియు సిద్ధాంత మగును. మఱియు నాయాఋషులచే, నాయాయుపనిషత్తులఁబట్టి వేర్వేఱుగ నుపపాదింపఁబడినవిషయముల కన్నింటికిని బ్రహ్మసూత్రములయందు చేయఁబడిన యేకవాక్యతయే (వే. సూ. ౨. ౩. ౪౩) మాకు సమ్మతమనియు సిద్ధాంతమగును. ఇట్లు విచారించితిమేని భాగవతధర్మములపై బ్రహ్మసూత్రములచేఁ జేయఁబడిన యాక్షేపము

తగులనిరీతిని భాగవతధర్మములయందున్న భక్తిమార్గము మాత్రమే గీతలయందు చేర్పఁబడినట్లు కాన్పించుచున్నది. రామానుజాచార్యులు తమవేదాంతభాష్యమునందు పూర్వోక్తము లగుసూత్రములయొక్క యర్థమును మార్పఁజేసిరి (వే. సూ. రా. భా. ౨. ౨. ౪౨-౪౫); కాని యీయర్థము క్లిష్టముగాన మాకు సమ్మతము కానేరదు. రామానుజభాష్యమునందున్న యర్థమునే థిబో యంగీకరించినట్లు కన్పట్టుచున్నది. థిబో వ్రాఁతనుబట్టి యతని కీవాదస్వరూపము బాగుగ గోచరింపలేదని తెలియుచున్నది. మహాభారతమున శాంతిపర్వమునందు కడపట చెప్పఁబడిన నారాయణీయములైన, లేక, భాగవతములైన ధర్మములలో సైతము వాసుదేవునకు జీవుఁడు (అనఁగా: సంకర్షణుఁడు) పుట్టినాఁడని చెప్పక "ఆవాసుదేవుఁడే (స ఏవ) సంకర్షణుఁడు, అనఁగా: జీవుఁడు, లేక, క్షేత్రజ్ఞుఁడు" అని మొదటఁ జెప్పి (శాం. ౩౩౯. ౩౯ మఱియు ౮౧) ౩౩౪. ౨౭-౨౯; సంకర్షణునకు పిదప ప్రద్యుమ్నుఁడు అను నీక్రమముమాత్రము చెప్పఁబడినది. మఱియు కొన్నిస్థలములయందు భాగవతధర్మములు చతుర్వ్యూహములని కొందఱును, త్రివ్యూహములని కొందఱును, ద్వివ్యూహములని యింకకొందఱును, నేకవ్యూహమని మఱికొందఱును నిటుల స్పష్టముగఁ జెప్పిరి (మ. భా. శాం. ౩౪౭. ౫౮); కాని భాగవతధర్మములయం దీయనేక పక్షముల నొప్పికొనక, వానిలో క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క పరస్పరసంబంధమైన యుపనిషత్తులకును, బ్రహ్మసూత్రములకును సంబంధించునది మాత్రమేయగు నొకమతమే ప్రస్తుతగీతలలో స్వీకరింపఁబడినది. మఱియు నీవిషయమును గమనించితిమేని గీతలయందు బ్రహ్మసూత్రముల నుల్లేఖింపవలసివచ్చుటకు కారణము బాగుగ స్పష్టమగును. వేయేల? మూలగీతలయం దీసంస్కార మొకటే చేయఁబడెనని చెప్పినను చెప్పవచ్చును.

భాగము ౨—భాగవతధర్మముల యుదయము-గీతయు.

ఉపనిషత్తులయం దున్న బ్రహ్మజ్ఞానము, కాపిలసాంఖ్యమునందున్న క్షరాక్షరవిచారము వను నీరెంటికిని భక్తిని నిష్కామకర్మను విశేషముగ సంబంధింపఁజేసి కర్మయోగమును శాస్త్రీయపద్ధతిలో పూర్ణముగ సమర్థించుటయే గీతాగ్రంథమున ముఖ్యముగ ప్రతిపాద్యమగు విషయమని గీతార్థమాహాత్మ్యమం దనేకస్థలములయం

దును, నీప్రకరణమందు ప్రారంభముననుచెప్పఁబడినది; కాని యిన్ని విషయముల నేకవాక్యముఁ జేయుట యను గీతాసరణిని (అనఁగా:గీతామార్గమును) పూర్ణముగ నెఱుంగనివారికి, లేక, యిన్ని విషయముల నేకవాక్యత చేయుట యత్యంతాసాధ్యమని యెన్నువారికి గీతలయందున్న అనేకవిధానములు పరస్పరవిరుద్ధములుఁగ నున్నవని తోఁచును. ఉదాహరణమేమన:—ఈజగత్తునందున్న దంతయు నిర్గుణబ్రహ్మమే యని పదమూఁడవయధ్యాయమునందును, దీనికి విరుద్ధముగ సర్వము సగుణుఁడే యైన వాసుదేవుఁడే యని యేడవయధ్యాయమునందును చెప్పఁబడినది(గీ.౭.౧౯). పరస్పరవిరుద్ధముగ నొకప్పుడు "నాకు శత్రుమిత్రులు సమానులుగనే యున్నా"రనియు (౯. ౨౯), మఱియొకచోట "జ్ఞానియు భక్తిగలపురుషుఁడును నా కధికప్రియు"లనియు (౭. ౧౭; ౧౨. ౧౯) భగవంతుఁడు చెప్పెనని యాక్షేపకులు చెప్పుచున్నారు; కాని నిజము చూచితిమేని విరోధములేకుండ నొక విషయమునే యొకప్పు డధ్యాత్మదృష్టిచేతను, మఱియొకప్పుడు భక్తిదృష్టిచేతను విచారమును చేయునప్పుడు మాపులకుఁ గాన్పించువిధానములు చేయవలసివచ్చినను వ్యాపకమగు తత్త్వజ్ఞానముయొక్క దృష్టిచే గీతలలో తుదకు వాని కేకవాక్యత చేయఁబడినదని గీతారహస్యమున నే ననేకపర్యాయములు స్పష్టముగ నిరూపించియే యున్నాను. అయినను దీనిపై నైతమనేకులు,—అవ్యక్తబ్రహ్మజ్ఞానమును, పరమేశ్వరునియొక్క భక్తియును నీరెంటికి నిట్లు సంబంధ మిప్పుడు కల్పించుటకు సాధ్యమైనను మూలగీతలయం దీసంబంధ మున్నదని చెప్పుటకు సాధ్యము కాదనియు, మూలభూతమగు గీత ప్రకృతగీతలవలె విరోధప్రచురము కాదనియు, దానియందు వేదాంతులు కాని, సాంఖ్యశాస్త్రాభిమానులు కాని లిమతము శాస్త్రములయొక్క విషయములను పిదపఁ జేర్చిరనియు నాక్షేపించుచున్నారు. ఉదాహరణము:— ప్రో. గార్బె యను నతఁడు మూలగీతలలో భక్తితో సాంఖ్యయోగములను వానికిమాత్రము సంబంధము నిరూపింపఁబడుటచేత,తర్వాత వారు వేదాంతముతోడను,మీమాంసకులయొక్క కర్మమార్గముతోడను, భక్తికి సంబంధము కల్పించి యుందురని చెప్పుచున్నాఁడు. మఱియు మూలగీతలయం దీరీతిగ తర్వాత నెన్ని శ్లోకములు ప్రక్షిప్తములైనదియు, తన యభిప్రాయప్రకారము వాశ్లోకములపట్టికయు, నతనిచే గీతలపైఁ జేయఁబడిన జర్మనుభాషాంతరీకరణములోఁ దుదకుఁ జెప్పఁబడినది. ఈకల్పనయంతయు తప్పే యని మా యభిప్రాయము. ధర్మములయందలి యాయాయంశములయొక్క యైతిహాసికపరంపరయును, గీతలయందున్న యీ సాంఖ్యయోగశబ్దముల సత్యమైన యర్థ

మును బాగుగ నెఱుంగకపోవుటచేతను, తత్త్వజ్ఞానవిరహితములగు (అనఁగా : కేవలభక్తిపరము లైన) క్రైస్తవధర్మములయొక్క యితిహాసములే యీ లేఖకుల యొక్క యెదుట నెక్కువగ నుండుటచేతను నిట్టి భ్రమ కలిగెను. క్రైస్తవధర్మములు ప్రారంభమునఁ గేవలభక్తిపరములుగ నుండెను. గ్రీకుపండితులో, లేక, యితర తత్త్వజ్ఞానులో యాధర్మములలో తత్త్వజ్ఞానమును పిదపఁ జేర్చిరి; కాని యీదేశములో నట్లు కాదు. హిందూదేశమున భక్తిమార్గముయొక్క యుదయమునకు పూర్వమే మీమాంసకులయొక్క యజ్ఞమార్గమును, నుపనిషత్కారులయొక్క తత్త్వజ్ఞానమును, సాంఖ్యులయొక్క యోగమును పరిపక్వస్థితిలోనికే వచ్చియున్నవి. ఆహేతువుచే సర్వశాస్త్రములందును, వానియందు విశేషించి యుపనిషత్తుల యందును నున్న బ్రహ్మజ్ఞానమును వదలి స్వతంత్రముగఁ బ్రతిపాదింపఁబడిన భక్తిమార్గము మాదేశమున నున్నవారికి సమ్మతమగుటకు మొదటనుండియు వీలులేదు. మఱియు నియసంభవమును బాగుగ గమనించితిమేని గీతలయందున్న ధర్మప్రతిపాదనయొక్క స్వరూపము తొలుతనుండియు ననేకవిషయములలోఁ బ్రకృతపు గీతలయం దున్న ప్రతిపాదనవలెనె యుండవలయు నని యొప్పుకొనవలసివచ్చును. గీతారహస్యమునందున్న వివేచన యీవిధముననే చేయఁబడినది. అయినను విషయము గొప్పదియగుటచే గీతాధర్మములయొక్క మూలరూపమును, పరంపరయు నను వాని విషయమునఁ నైతిహాసికదృష్టిచే మామతమెట్టిదేమని నిష్పన్నమగునదియు సంక్షేపముగఁ జెప్పుచున్నాను.

వైదికధర్మములయొక్క యత్యంత ప్రాచీనమగు స్వరూపము భక్తిప్రధానమైనది గాని, జ్ఞానప్రధానమైనది గాని, లేక, యోగప్రధానమైనదిగాని కాదనియు, యజ్ఞమయముగ (అనఁగా: కర్మప్రధానమైనదిగ) నుండెననియు, వేదసంహితయందును బ్రాహ్మణమునను, ముఖ్యముగ నీయజ్ఞయాగాదికర్మపరమగు ధర్మమే ప్రతిపాదింపఁ బడినదనియు గీతారహస్యముయొక్క పదియవప్రకరణమున వ్రాయఁబడినది. ఈధర్మమే పిదప జైమినీయమీమాంసా సూత్రములలో శాస్త్రీయపద్ధతితో వివేచింపఁబడినది. ఆపద్ధతికే పిదప 'మీమాంసకమార్గ' మని పేరిడిరి; కాని మీమాంస యనుపేరు క్రొత్తదైనను యజ్ఞయాగాదిధర్మములు ప్రాచీనము లైనవే. కావున ఇతిహాసదృష్టితోఁ జూచితిమేని వైదికధర్మముల కిది మొదటిమెట్టుగ నున్నదని చెప్పవచ్చును. ఇందులకు సందేహము లేదు. మీమాంసకమార్గమున కీపేరు రాకమునుపు దీనికి త్రయీధర్మ మని (అనఁగా: మూఁడు

వేదములచేతను ప్రతిపాదింపఁబడినధర్మమని) పేరుండెను. అదియే గీతలలోఁ జెప్పఁబడినది.(౯.౨౦ మఱియు ౨౧) కర్మమయమగు త్రయీధర్మ మిట్లు ప్రవర్తించుచుండ, "కర్మలచే (అనఁగా: బాహ్యమగు యజ్ఞయాగాదుల కేవలపటాటోపముచే) పరమేశ్వరునిజ్ఞాన మెటుల గలుగును? జ్ఞాన మనునది యొక మానసస్థితియే. కావున పరమేశ్వరస్వరూపమును విచారించినఁగాని జ్ఞానము గలుగుటకు వీలు లేదు." అనునది మొదలుగాఁగల విషయములును, కల్పనలును వెలువడి క్రమక్రమముగ వానియందే యౌపనిషదికమైన జ్ఞానము పుట్టినదని ఛాందోగ్యోపనిషత్తుయొక్క ప్రారంభమునం దున్న యుపక్రమణికలో స్పష్టమగును. ఈయౌపనిషదికమగు బ్రహ్మజ్ఞానమునే పిదప వేదాంతమని పేర్కొనిరి; కాని, మీమాంసాశబ్దమువలె వేదాంతశబ్దము సైతము పిదప వాడఁబడుచున్నను, బ్రహ్మజ్ఞానము, లేక, జ్ఞానమార్గ మాకారణమున క్రొత్తదిగ నేర్పడలేదు. కర్మకాండము పిదప జ్ఞానకాండము బయలుదేరినది నిజమే. అయినను రెండును ప్రాచీనములైనవియే యని యెఱుఁగనగు. కాపిలసాంఖ్యమును నది జ్ఞానమార్గమునకే మఱియొకస్వతంత్రమగు శాఖయై యున్నది. బ్రహ్మజ్ఞానమద్వైతమును, సాంఖ్యము ద్వైతము నగుటచే సృష్ట్యుత్పత్తిక్రమసంబంధములో సాంఖ్యులవిచారము భిన్నముగ నున్నదని గీతారహస్యమునఁ జెప్పఁబడినది; కాని యౌపనిషదులవగు అద్వైతియొక్క బ్రహ్మజ్ఞానము, సాంఖ్యులయొక్క ద్వైతజ్ఞానమునను నీరెండును మొదటినుండియు నిట్లు ప్రత్యేకములైనను కేవలజ్ఞానదృష్టితోఁ జూచితిమేని, రెండింటియొక్క మార్గములును, అంతకు పూర్వమునం దున్న యజ్ఞయాగాదికర్మమార్గమునకు సమానముగనే విరుద్ధములుగ నున్నట్లు గాన్పించును. కావున కర్మకును జ్ఞానమునకును సంబంధ మెటుల కలుగఁజేయవలయు నని సహజముగఁ దోఁచుటచే నుపనిషత్కాలమునందే యీవిషయములో రెండుపక్షము లుండెను. కర్మజ్ఞానములు రెండును సర్వదా పరస్పరవిరుద్ధము లగుటచే జ్ఞానము గలిగినపిదప కర్మలను వదలివైచుట ప్రశస్తమే కాక యావశ్యకమును నగునని బృహదారణ్యకాద్యుపనిషత్తులును, సాంఖ్యశాస్త్రమును చెప్ప నారంభించెను. మఱియు దీనికి విరుద్ధముగ "జ్ఞానము కలిగినను కర్మలను వదలకూడదు. వైరాగ్యముచే నిష్కామబుద్ధిని సంపాదించి జగత్తునందు వ్యవహారసిద్ధ్యర్థమై జ్ఞాని యున్ని కర్మలను జేయవలయును." అని యీశావాస్యాదికములగు నితరోపనిషత్తులు ప్రతిపాదింప నారంభించినవి. ఈ యుపనిషత్తులయొక్క భాష్యములలో నీభేదమును నివారించుటకు ప్రయత్నము చేయఁబడినది; కాని శాంకరభాష్యమునం దున్న

యీసాంప్రదాయికార్థము క్లిష్టకల్పనవల్లనే వచ్చినది గాన నీయుపనిషత్తులను స్వతంత్రరీతిగ విచారించునపు డాయర్థమును గ్రహించుటకు వీలులేదనియు, గీతారహస్యమునందలి పదునొకండవప్రకరణముతుదఁ జేయఁబడిన వివేచనమునుబట్టి స్పష్టమగును. యజ్ఞయాగాది కర్మలు, బ్రహ్మజ్ఞానము, ననునీరెండింటికే యిట్లు సంబంధమును గలుగఁజేయ ప్రయత్నింపలేను. ఇఁక నేమనఁగా: కాపిలసాంఖ్యమునందు మొదట స్వతంత్రముగ వెలువడినక్షరాక్షరజ్ఞానమునకును, నుపనిషత్తులయందున్న బ్రహ్మజ్ఞానమునకు నెంతము సాధ్యమైనంత వఱకేకవాక్యతఁ జేయుటకు ప్రయత్నించుట యీకాలముననే యారంభమైన దని మైత్ర్యుపనిషత్తునందలి వివేచనను బట్టి స్పష్టముగఁ గాన్పించును. బృహదారణ్యకము మొదలుగాఁ గలిగిన ప్రాచీనోపనిషత్తులయందు కాపిలసాంఖ్యము నొప్పికొనలేదు; కాని మైత్ర్యుపనిషత్తునందు సాంఖ్యులయొక్క పరిభాషను పూర్తముగ గ్రహించి యొక పరబ్రహ్మముచేతనే సాంఖ్యులయొక్క యిరువదినాలుగు తత్త్వములు నిర్మింపఁబడినవని తుదకుఁ జెప్పఁబడినది. అయినను కాపిలసాంఖ్యశాస్త్రమును వైరాగ్యపరముగనే (అనఁగా: కర్మకు విరుద్ధముగనే) యున్నది. కావున మొత్తముపైఁ జూచితిమేని, (౧) యజ్ఞయాగాదికర్మలను జేయుమార్గము, (౨) జ్ఞానముతోడను వైరాగ్యముతోడను కర్మసన్న్యాసము చేయుట (జ్ఞాననిష్ఠ గాని సన్న్యాసమార్గముగాని యనునదియు), (౩)జ్ఞానముతోడను, వైరాగ్యముతోడను నెప్పటికిని కర్మలను జేయుట (అనఁగా జ్ఞానకర్మసముచ్చయమార్గము)అని మూఁడు పక్షములు వైదికధర్మములందు పూర్వకాలముననే వెలువడియుండునట్లు కాన్పించుచున్నది. వీనిలో జ్ఞానమార్గమునుండియే యోగము, భక్తియు నను నీయితరశాఖలు రెండును పిదప నిర్మితము లైనవి పరబ్రహ్మజ్ఞానము కలుగుటకు బ్రహ్మచింతన మనుష్యకర్తవ్యమే కాని యీచింతన మనే (అనఁగా: మననమును, లేక, ధ్యానమునే) చేయుటకు చిత్తము నేకాగ్రముగఁ జేయవలసివచ్చినందున పరబ్రహ్మముయొక్క యేదో యొక సగుణమగు ప్రతీకమును మొదట కన్నులయెదుట నుంచవలయునని ఛాందోగ్యాది ప్రాచీనోపనిషత్తులయందు చెప్పఁబడినది. ఈవిధముగ బ్రహ్మోపాసనఁ జేయుటచేఁ గలిగిన చిత్తైకాగ్రతయే ముఖ్యమైనదని చెప్పఁబడుటచే చిత్తనిరోధరూపమగు యోగము వేఱుమార్గ మాయెను. మఱియు సగుణప్రతీకమునకు మాఱుగ పరమేశ్వరుని యొక్క వ్యక్తమును మానవరూపము నగు ప్రతీకము,నుపాసనార్థము గ్రహించితిమేని యప్పుడే భక్తి కొంచెముకొంచె మారంభమై తుదకు భక్తిమార్గము బయలు వెడలెను. అభక్తిమార్గము, లేక, భక్తియొక్క కల్పన యౌపనిషదికజ్ఞానము

నందుండి కాక వేఱుగను స్వతంత్రముగ నుద్భవించినది కాదు. ఇతరదేశము నందుండి మనభరతఖండమునకు వచ్చినదియు కాదు. బ్రహ్మచింతనార్థమై తొలుత యజ్ఞమందలి యంగములయొక్కయు నాకాశాదికము మొదలగుసగుణములు వ్యక్తములు నగు బ్రహ్మప్రతీకములయొక్కయు నుపాసన ప్రారంభమై, తుదకు బ్రహ్మప్రాప్త్యర్థమే రామ కృష్ణ వాసుదేవ నృసింహాదులయొక్కయు భక్తి (అనగా: ఒకవిధమగునుపాసన) యారంభమైనదని క్రమయుక్తమగు నొకమార్గము సర్వోపనిషత్తులను విచారించితిమేని మొత్తముపై వెలువడును. వీనిలో యోగ మార్గమునందలి యోగతత్త్వము మొదలగు గ్రంథములును, భక్తిమార్గమునందలి నృసింహతాపని, రామతాపని మొదలగు నుపనిషత్తులకంటె నర్వాచీనములని వాని యందలి భాషనుబట్టియే స్పష్టమగుచున్నది కావున ఛాందోగ్యము మొదలగు ప్రాచీనోపనిషత్తులలో నున్నకర్మ, జ్ఞానము, లేక, సన్న్యాసము, జ్ఞానకర్మసముచ్చయము ననుమూడుపక్షములును బుట్టినపిదప యోగమార్గ - భక్తిమార్గములకు ప్రాధాన్యము వచ్చినదని యైతిహాసికదృష్టితోఁ జెప్పవలసివచ్చును; కాని యీయోగము భక్తియు ననుసాధనము లిట్లు తర్వాత ప్రధానములుగ గ్రహింపఁబడినను నంతకు పూర్వమునందున్న బ్రహ్మజ్ఞానముయొక్క శ్రేష్ఠత్వమునకు దానిమూలమున న్యూనత కలుగలేదు. అట్లు కలుగుటకును వీలులేదు. కావున యోగప్రధానములును, భక్తి ప్రధానములు నగునుపనిషత్తులలో నున్న బ్రహ్మజ్ఞానమే భక్తికిని, యోగమునకును చరమసాధ్య మగును. మఱియు రుద్ర, విష్ణు, అచ్యుత, నారాయణ, వాసుదేవా దులయందలిభక్తియు పరమాత్మనందలి, లేక, పరబ్రహ్మమందలి భక్తియే యగు నని చెప్పఁబడినది. (మైత్ర్యు. ౭. ౭; రామపూ. ౧౬; అమృతబిందు. ౨౨. మొదలగునవి చూడుము). వైదికధర్మములయందప్పుడప్పుడాత్మజ్ఞానులచేఁ బ్రవర్తింపఁ జేయఁబడినధర్మాంగము లన్నియు నంతకు పూర్వమునందున్నధర్మాంగముల నుండియే పుట్టినవి. మఱియు నూతనములగు ధర్మాంగములను బూర్వమందున్న ధర్మాంగములతోఁ గలుపుట యనునది వైదికధర్మము లారంభమైనది మొదలు కాని జరుగుచుండుపద్ధతియే. వేర్వేఱగు ధర్మాంగముల కేకవాక్యతఁ జేయ నుద్దేశించియే, స్మృతికారు లాశ్రమవ్యవస్థాధర్మములను పిదపఁ బ్రతిపాదించిరనియు, వేర్వేఱగు ధర్మాంగముల కేకవాక్యతఁ జేయుట యను ప్రాచీనపద్ధతిని గమనించినచో, గీతాధర్మ మొక్కటియే యీపూర్వాపరపద్ధతిని వదలి ప్రవర్తించినదని చెప్పుట సయుక్తికము కాదనియు నిందలిసారాంశము.

బ్రాహ్మణగ్రంథములయందున్న యజ్ఞయాగాదికర్మయు, నుపనిషత్తులయందున్న బ్రహ్మజ్ఞానమును, కాపిలసాంఖ్యమును, చిత్తనిరోధరూపకమగుయోగమును, భక్తియు ననునివైదికధర్మములయొక్క ముఖ్యములగు నంగములకును, వానియొక్క యుత్పత్తిక్రమమునకును సామాన్యమగు నితిహాస మింతదనుక(జెప్పబడినది. ఇప్పుడు గీతలయం దీసమస్త మగుధర్మాంగములను బ్రతిపాదించుటకు కారణ మేమి?, అనగా: ఈవిషయము లన్నియు వేర్వేఱగునుపనిషత్తులలోనుండి గీతలలోనికి(గైకొనబడినవా? లేక, నడుమనేదైన మఱియొక్క మెట్టున్నదా?, యనువిషయమును విచారింతము. కేవలబ్రహ్మజ్ఞానమును వివేచించు కఠాద్యుపనిషత్తులయందున్న కొన్నిశ్లోకము లున్నవియున్నటులే గీతలలోనికి గ్రహింపబడినవి. జ్ఞానకర్మసముచ్చయపక్షమును బ్రతిపాదించుచు జనకాదులయొక్క యౌపనిషదిక దృష్టాంతము తీయబడినది. దీనినిబట్టి గీతాగ్రంథము, ముఖ్యముగ నుపనిషత్తుల ననుసరించియే రచింపబడినదని తెలియుచున్నది; కాని గీతలయందు గీతాధర్మముల పరంపరను జూచితి మేని యదియు నుపనిషత్తులలో నెచ్చోటను గానరాదు. గీతలయందు ద్రవ్యమయమగు యజ్ఞముకంటె జ్ఞానమయమగుయజ్ఞము శ్రేష్ఠ మని నిశ్చయింపబడినటులే (గీ. ౪. ౩౩) ఛాందోగ్యోపనిషత్తునందును నొకచో (ఛాం. ౩. ౧౬, ౧౭) మనుష్యునియొక్క జీవిత మొకవిధమగుయజ్ఞముగ నున్నదని చెప్పి యిట్టియజ్ఞముయొక్క మహత్త్వమును వర్ణించుచు "ఈయజ్ఞవిద్య 'ఘోర అంగిరస్సు' అనుపేరు గల ఋషీశ్వరుడు దేవకీపుత్త్రుడగు కృష్ణునకు(జెప్పెను" అని చెప్పబడినది. ఈదేవకీపుత్త్రుడగు కృష్ణుడును, గీతలయందున్నకృష్ణుడును నొక(డే యనుట కాధార మేమియు లేదు. అయిన నిరువురు నొకరే యని క్షణమాత్ర మంగీకరించినను జ్ఞానయజ్ఞము ప్రధాన మని చెప్పునట్టి గీతయందు 'ఘోర అంగిరస్సు' ఎక్కడ నుదాహరింపబడలేదని తెలిసికొనవలయును. ఇంతియకాక జనకునిమార్గము జ్ఞానకర్మసముచ్చయాత్మకమైనను నాకాలమం దీమార్గమున భక్తి చేరియుండలేదని బృహదారణ్యకోపనిషత్తువలన స్పష్టమగుచున్నది. కావున భక్తియుక్తమగు జ్ఞానకర్మసముచ్చయమతముయొక్క సాంప్రదాయికపరంపరయందు జనకుని లెక్కించుటకు వీలులేదు. అట్లు గీతయందును చెప్పబడలేదు. గీతాధర్మములను యుగారంభమున, భగవంతుడు మొదట వివస్వానునకు, వివస్వానుడు మనువునకును, మను విక్ష్వాకునకును నుపదేశించిరి; కాని కొంతకాలమున కది నష్టమగుటచే నర్జునునకు మరల చెప్పవలసివచ్చెనని గీతలలో చతుర్థాధ్యాయముయొక్క యారంభమునందు (గీ. ౪. ౧-౩) చెప్పబడినది. గీతాధర్మముయొక్క పరంపర

నెఱుంగుట కీశ్లోకమత్యంతమహత్త్వముగలదైనను, టీకాకారులు దానియొక్క శబ్దార్థమును చెప్పువిషయములో విశేషముగ వ్యాఖ్యానము చేసినట్లు కన్పట్టదు. అటుల చేయుటయు వారి కిష్టము లేనట్లు తోఁచుచున్నది. కారణ మేమన: గీతాధర్మము మొట్టమొదట నొక విశేషమార్గమును దెల్పువదియని చెప్పుటచే మఱియొక సాంప్రదాయికమతమునకుఁ గొంచె మైనను న్యూనత రాకపోవదు; కాని గీతలయందున్న యీపరంపర మహాభారతాంతర్గతమగు నారాయణీయోపాఖ్యానమునందు వ్రాయఁబడినభాగవతధర్మములయొక్క పరంపరయందు చివరనున్న త్రేతాయుగమునందలి పరంపరతో పూర్ణముగ కలసియున్నదని గీతారహస్యముయొక్క ప్రారంభమునను, గీత. ౪. ౧ మఱియు ౩ శ్లోకములపై నున్నటిప్పణియందును సప్రమాణముగ స్పష్టముచేసి నిరూపింపఁబడినది. భాగవతధర్మములయొక్కయు గీతాధర్మములయొక్కయు పరంపరకుఁ గల యైక్యమును జూచితిమేని గీతాగ్రంథము భాగవతధర్మసంబంధమైనదిగ నున్నదని చెప్పవలసివచ్చును. ఈవిషయమై సంశయమున్నచో "గీతయందు భాగవతధర్మములే చెప్పఁబడినవి" అని (మ. భా. శాం. ౩౪౮. ౧౦) మహాభారతమునందున్న వైశంపాయనునియొక్క వాక్యములను బట్టి యది పూర్ణముగ నశించును. 'గీత యనునది యౌపనిషదికజ్ఞానమునకు (అనఁగా: ఉపనిషత్తులలో ప్రతిపాదింపఁబడిన వేదాంతమునకు) స్వతంత్రగ్రంథము కానేరదు. దానియందు భాగవతధర్మములు ప్రతిపాదింపఁబడినవి' అని యిట్లు సిద్ధమైనపిదప భాగవతధర్మములను వదలి చేయఁబడిన గీతలయొక్క యేచర్చయైనను పూర్తి కానిదియు, భ్రామకము, లేక, పొరపుచ్చునదియుఁ గావచ్చునని చెప్పనక్కఱలేదు. కావున భాగవతధర్మము లెప్పుడు పుట్టినవనియు, వానికి మూలస్వరూప మెట్లుండుననియు నిట్టిప్రశ్నల విషయమై ప్రస్తుతము కలుగఁబోవు జ్ఞానము నిచ్చో సంక్షేపముగ వివరించెదము. ఈభాగవతధర్మములకే నారాయణీయములనియు, సాత్వతములనియు, లేక, పాంచరాత్రధర్మములనియు మఱియొక పేరు గలదని గీతారహస్యమందు పూర్వమందే చెప్పఁబడినది.

ఉపనిషత్కాలానంతరమునను బుద్ధునికి పూర్వమందును నున్న వైదికధర్మగ్రంథములలో ననేకములు నశించెను. కావున గీతకాక యితరములగునవి—మహాభారతమునందలి శాంతిపర్వముయొక్క చివర నున్న పదునెనిమిది యధ్యాయములలో నిరూపింపఁబడిన నారాయణీయోపాఖ్యానమును, శాండిల్యసూత్రములును శ్రీమద్భాగవతమును, నారదపాంచరాత్రములును, రామానుజాచార్యుల గ్రంథములును మాత్రమే యిప్పుడు దొరకునట్టి భాగవతధర్మీయములగు ముఖ్యగ్రంథ

ములు. వీనిలో రామానుజాచార్యులయొక్క గ్రంథములు క్రమముగ సాంప్రదాయిక దృష్టితో (అనఁగా: భాగవతధర్మములకు విశిష్టాద్వైత వేదాంతముతో) సంబంధమును కలుపునిమిత్తమై శాలివాహనశకమునందలి పండ్రెండవ శతాబ్దము ప్రాంతమున వ్రాయఁబడినవి కావున నీ గ్రంథముల నవలంబించి భాగవతధర్మములయొక్క మూలస్వరూపమును నిశ్చయించుటకు వీలులేదు. ఇట్లే మధ్వాచార్యులు మొదలుగాఁగల యితర వైష్ణవ సంప్రదాయ ప్రవర్తకుల గ్రంథములును పనికిరావు. శ్రీమద్భాగవత మీగ్రంథములకంటె ప్రాచీనమైనదే; కాని మహాభారతమునందు (అనఁగా: గీతలలో సైతము) నిరూపింపఁబడిన సన్న్యాసపరములగు భాగవతధర్మములయందు భక్తిని పూర్తిగ నిరూపింపలేదనియు, భక్తిలేని సన్న్యాసము శోభింపదనియు, విచారించి వ్యాసులు తాను జేసినపని శేవగించుకొనెననియు, వారిమనస్సునందలి యీసందేహమును తీర్చునిమిత్తమై నారదులు వచ్చి యుపాయమును జెప్పఁగా భక్తియొక్క మార్గమును ప్రతిపాదించు భాగవతమును వ్యాసులు రచియించిరనియు నొకకథ భాగవతముయొక్క ప్రారంభమునందే కలదు (భాగ. స్కం. ౧ అ. ౪ మఱియు ౫ చూడు) ఈకథ నైతిహాసికదృష్టితో విచారించితిమేని భారతమునందున్న భాగవతధర్మములలోఁ జెప్పఁబడిన నైష్కర్మ్యముయొక్క ప్రాధాన్యము కాలక్రమమున తఱిఁగి దానికి మాఱుగ భక్తికి ప్రాధాన్యము వచ్చినప్పుడే భక్తిప్రధానములగు భాగవతధర్మములను ప్రతిపాదించుటకై భాగవత మను గ్రంథము తర్వాత రచింపఁబడినదని కన్పట్టును. నారద పాంచరాత్రగ్రంథమును శుద్ధభక్తిపరమైనదియే యగుటవలన దానియందు ద్వాదశస్కంధములు గలభాగవతమును, బ్రహ్మవైవర్తపురాణమును, విష్ణుపురాణమును, గీతలును, మహాభారతమును పేళ్లు గుచ్చి స్పష్టముగ నిర్దేశింపఁబడినవి. (నా. పం. ౨. ౭. ౨౮-౩౨; ౩. ౧౪. ౭౩; మఱియు ౪. ౩. ౧౫౪) అప్పుడున్న భాగవతధర్మములయొక్క మూలస్వరూపమును నిశ్చయించుటకై యీగ్రంథము భాగవతపురాణముకంటె తక్కువ సాహాయ్యము గలదని యిందువలన స్పష్టమగుచున్నది. నారదసూత్రములును, శాండిల్యసూత్రములు నను గ్రంథములు నారదపాంచరాత్రములకంటె నొకవేళ ప్రాచీనములైనను నారదసూత్రములయందు వ్యాసులును, శుకులును పేర్కొనఁబడియుండుటచే (నా. సూ. ౮౩) వారు భారతభాగవతములయనంతరకాలమునం దుండువారనియు, శాండిల్యసూత్రములయందు భగవద్గీతలయందున్న శ్లోకములే యుండుటచే (శా. సూ. ౯. ౧౫ మఱియు ౮౩) యీసూత్రములు నారదసూత్రములకంటె ప్రాచీ

నము (వా. సూ. ౨౩) అయినను, గీతా - మహాభారతములకు పిదపనే వెలువడిన దనుట కేమియు సంశయములేదు. కావున భాగవతధర్మములయొక్క మూలమును ప్రాచీనమునగు స్వరూప మేదియో నిర్ణయించుట చివరకు మహాభారతాంతర్గతమగు నారాయణీయోపాఖ్యానము ననుసరించియే చేయవలసివచ్చును. భాగవతపురాణము (౧. ౩. ౨౪), నారద పాంచరాత్రము (౪. ౩. ౧౫౬-౧౫౯; ౪. ౮. ౮౧) ను నీరెండుగ్రంథములయందును బుద్ధుఁడు విష్ణుమూర్తియొక్క యవతార మని చెప్పఁబడినది; కాని నారాయణీయాఖ్యానమున వర్ణింపఁబడినదశావతారములలో బుద్ధునిపేరే లేదు. అందు మొదటియవతారము హంసావతారమనియు, పిదప కృష్ణావతారము, తర్వాత కల్క్యవతారమనియుఁ జెప్పఁబడినది. (మ. భా. శాం. ౩౩౯. ౧౦౦) దీనింబట్టియు నారాయణీయోపాఖ్యానము భాగవతపురాణముకంటెను నారదపాంచరాత్రములకంటెను ప్రాచీన మని సిద్ధమగుచున్నది. బ్రహ్మముయొక్క యవతారమే యగు నరనారాయణు లను పేరులుగలిగిన యిరువురుఋషులచే నారాయణీయములు (అనఁగా: భాగవతధర్మములు) ప్రారంభమునఁ బ్రవర్తింపఁజేయఁబడిన వనియు, నవి చెప్పినపిదప నారదమహర్షి శ్వేతద్వీపమునకు వెళ్లినపుడు, భగవంతుఁడు నారదునకు స్వయముగ నాధర్మముల మొదట నుపదేశించె ననియు, నారాయణీయోపాఖ్యానమున నున్నది. భగవంతుఁడున్న శ్వేతద్వీపము క్షీరసముద్రమున నున్నది. క్షీరసముద్రము మేరుపర్వతమునకు నుత్తరముగ నున్నది యనునది మొదలుగాఁ గలనారాయణీయాఖ్యానమునందలి వర్ణనము ప్రాచీనమగు పౌరాణికబ్రహ్మాండవర్ణనము ననుసరించియే యున్నది గాన దాని విషయమై యేమియు విశేష మున్నట్లెవరును చెప్పరు; కాని వేబరను పాశ్చాత్యసంస్కృతపండితుఁ డీకథనే మార్చి భాగవతధర్మమునందున్న భక్తితత్త్వము శ్వేతద్వీపమునుండి (అనఁగా: హిందూదేశముకంటె వేఱగుదేశాంతరమునుండి) హిందూదేశమునకు వచ్చిన దనియు, నీభక్తితత్త్వమునకా కాలమున నున్న క్రైస్తవధర్మమే మూల మనియు (అనఁగా: మఱియొకదేశమున నాధర్మము ప్రచారములో లేనందున క్రైస్తవదేశమునందుండియే గ్రహించి, భక్తియొక్క కల్పన భాగవతీయధర్మములలో నిరూపింపఁబడిన దనియు) నొకగొప్పసంగతిఁ జెప్పెను! కాని పాణినికి వాసుదేవభక్తియొక్క తత్త్వము తెలిసియే యున్నది. బౌద్ధజైనధర్మములయందును భాగవతధర్మము, లేక, భక్తి పేర్కొనఁబడినది. పాణినియు, బుద్ధుఁడును క్రీస్తుకంటె సైతము పూర్వకాలికు లనువిషయము నిర్వివాదము కావున వేబరు చెప్పినపూర్వోక్తవిషయము పాశ్చాత్యపండితులచే సైత

మిప్పుడు నిర్మూలమని నిశ్చయింపఁబడినది. భక్తి యను ధర్మాంగము మనదేశమం దున్న జ్ఞానపరములగు నుపనిషత్తుల తర్వాత ప్రచారమునకు వచ్చినదని పైనఁ జెప్పఁబడినది. కావున జ్ఞానపరములైన యుపనిషత్తులయనంతరమునను, బుద్ధునకు పూర్వమునను వాసుదేవభక్తిపరమగు భాగవతధర్మము వెలువడినదను విషయము మాత్రము నిర్వివాదమే. బుద్ధునకంటె నెన్నిశతాబ్దములు పూర్వము * భాగవతధర్మములు బయలువెడలె ననువిషయము మాత్రము మిగిలియున్నది. దానికి నిశ్చయాత్మకమగు సమాధానమును జెప్పలేకపోయినను కొంచెము మెచ్చుతగ్గుగ నాకాలమును జెప్పవచ్చునని ముందున్నవివేచనవలనఁ గాన్పించును.

---

* 'భక్తిమార్గ' (పాళీ—భత్తిమా) అను శబ్దము థేరగాథయందు (శ్లో. ౩౭౦) ప్రయోగింపఁబడినది. ఒకజాతకమునందును భక్తిశబ్దము ప్రయోగింపఁబడినది. ఇంతియకాక ప్రసిద్ధుఁడును ఫ్రెంచిపాళీపండితుఁడు నగు సేనార్టు (Senart) చే 'బౌద్ధధర్మములయొక్క మూలము' అనువిషయమున ౧౯౦౯-వ సంవత్సరము చేయఁబడిన వ్యాఖ్యానమున బౌద్ధధర్మములకు మున్ను భాగవతధర్మములు బయలువెడలిన వని స్పష్టముగఁ జెప్పఁబడినది. "No one will claim to derive from Buddhism, Vishnuism or the Yoga. Assuredly Buddhism is the borrower."............"To sum up, if there had not previously existed a religion made up of the doctrines of Yoga of Vishnuite legends, of devotion to Vishnu-Krishna, worshipped under the title of Bhagavata, Buddhism would not have come to birth at all." సేనార్టు అనువానియొక్క యీనిబంధము *The Indian Interpreter* అను పేరు గలిగినదియు, పూనాలో ప్రసిద్ధిఁ జెందినదియు నగు మిషనరి త్రైమాసిక పత్రికయొక్క అక్టోబరు నెల ౧౯౦౯, మరియు జనవరి ౧౯౧౦ నంబరులయందు భాషాంతరరూపముగ ప్రసిద్ధిఁజెందినది. పైఁజెప్పినవాక్యములు జనవరి నంబరులో పుట.౧౭౭ మరియు ౧౭౮ లోఁ గాన్పించును. డా.బుల్హార్ పైరీతి నిట్లు చెప్పుచున్నాఁడు."The ancient Bhagavata, Satvata or Pancharatra sect devoted to the worship of Narayana and his deified teacher Krishna-Devakiputra dates from a period long anterior to the rise of Jainas in the 8th Century B. C."—*Indian Antiquary*. Vol XXIII. (1894) P. 248. ఈ విషయమైపై విశేషమగు వివేచన మీ పరిశిష్టప్రకరణ మాఱవభాగమందు చేయఁబడినది. చూడుము.

శ్రీకృష్ణుఁ డర్జునున కుపదేశించినభాగవతధర్మములంతకు మునుపే లోపించి నవని (గీ. ౪. ౨) గీతలయందు చెప్పఁబడియున్నది. ఈధర్మముయొక్క తత్త్వజ్ఞానమందు పరమేశ్వరునకు వాసుదేవుఁ డనియు, జీవునకు సంకర్షణుఁ డనియు, మనస్సునకు ప్రద్యుమ్నుఁ డనియు, నహంకారమున కనిరుద్ధుఁ డనియు, పేరు లిడఁబడినవి. వీరిలో వాసుదేవుఁడే శ్రీకృష్ణుఁ డను నామము గలవాఁడు. సంకర్షణుఁ డతనికి పెద్దన్నగారు (అనఁగా: బలరాముఁడు). ప్రద్యుమ్నుఁడును ననిరుద్ధుఁడు నను నవి శ్రీకృష్ణునియొక్క పుత్త్రునకును పౌత్త్రునకును నామములు. శ్రీకృష్ణమూర్తి యాదవకులమునఁ బుట్టి భాగవతధర్మముల నుపదేశించినందున భాగవతధర్మములను సాత్వతములని రెండవపేరు కలిగెను. దీనిం బట్టి శ్రీకృష్ణుఁడు జన్మించిన కులమునను, వారిజ్ఞాతులయందును నీధర్మము ప్రవృత్తమయ్యెననియు, నప్పుడే శ్రీకృష్ణుఁడు తన ప్రియమిత్త్రునకు (అనఁగా: అర్జునునకు) నాధర్మము నుపదేశము చేసెననియు స్పష్టమగుచున్నది. పౌరాణికకథయు నటులే యున్నది. ఇంతియకాక, శ్రీకృష్ణుఁడును, నాఁటి సాత్వతమార్గమువా రెల్లరును నేకకాలముననే స్వర్గస్థులైరని కథయున్నందున, కృష్ణావతారానంతరమున వారి జ్ఞాతులలో నీసంప్రదాయ మాచరణములో నున్నదని చెప్పుటకు సాధ్యము కాదు. శ్రీకృష్ణుఁ డిట్లు ప్రవర్తింపఁజేసినధర్మము నొకవేళ నారాయణీయ మను పేరుతోఁ గాని, పాంచరాత్రమను పేరుతోఁ గాని కొద్దియో, గొప్పయో ప్రచారములో నుండియుండును. మఱియు నటువెనుకటి సాత్వతజాతియందు ప్రచారము గలిగినపిదప దానికి సాత్వతములని పేరు వచ్చియుండుననియు, ననంతరమందు శ్రీకృష్ణుఁడు నర్జునుఁడు ననువారు నరనారాయణులయవతారములే యనునూహతో నీధర్మములకు భాగవతధర్మము లని నామము గలిగియుండుననియు, నిటు లీధర్మములకు వేర్వేఱుపేరు లుండుట కొకవిధమగు నైతిహాసికోపపత్తి చెప్పవచ్చును కావున, ముగ్గురో, నలుగురో శ్రీకృష్ణులు పుట్టియొక్కొక్కరు తమకు శక్యమగునంతవఱకు క్రమక్రమముగ నీధర్మములను సంస్కరింపఁ జేసిరని చెప్పవలసినయవసరము లేదు. అట్లు చెప్పుటకుఁ బ్రమాణమేమియుఁ గానరాదు. మూలధర్మములయందుఁ గ్రొత్తక్రొత్త మార్పులు కలువడినవి; కాని బుద్ధుఁడును, క్రీస్తువును, మహమ్మదును, నొక్కొక్కరే మతస్థాపకులైనను వారివారిధర్మములందు సైతము కాలక్రమమున ననేకము లగునవియు, మంచివో చెడువో యైనవియు మార్పులు కలిగినట్లు స్పష్టముగఁ గాన్పించుచున్నది. దీనిని బట్టి అనేక బుద్ధులు, అనేక క్రీస్తువులు, అనేక మహమ్మదులు న్నారని యెవ్వరు నొప్పుకొనరు.

అటులే మూలభాగవతధర్మములకును కాలక్రమమున వేర్వేఱుగుస్వరూపములు ప్రాప్తము లగుటచేతను, శ్రీకృష్ణునివిషయమై కాలక్రమమున వేర్వేఱుగుకల్పనలు రూఢము లగుటచేతను, అనేకులగు శ్రీకృష్ణు లుండుటకుఁ గారణము లేదని మాయభిప్రాయము. ఏధర్మమైనను కాలక్రమమున నిట్టి మార్పులను బొందుట సహజము. కావునఁ ననేకులగు శ్రీకృష్ణులు గాని, బుద్ధులు గాని, క్రీస్తులు గాని కలరని చెప్పనక్కఱలేదు. * శ్రీకృష్ణుఁడు, యాదవులు, పాండవులు, లేక, భారతయుద్ధము ననునివిషయము లైతిహాసికములును, వాస్తవికములుఁ గావనియు, కల్పితములనియు ననేకులగుతార్కికులు, —అందునను కొందఱు పాశ్చాత్యతార్కికులును —తలఁచుచున్నారు. మఱియు ననేకులు మహాభారత మొకగొప్ప యధ్యాత్మవిషయకమగురూపకముగా నున్నదని యందురు; కాని మనదేశమునందున్న ప్రమాణములగు ప్రాచీనగ్రంథముల నన్నిటిని జూతురేని యీశంక నిరాధారమని, నిష్పక్షపాతుఁ డగుప్రతిమనుజుఁడును నొప్పుకొనవలసివచ్చును. ఈకథలకు నితిహాసమే మూలాధారమనునదిమాత్రము నిర్వివాదమై యున్నది. నలువురైదుగురు శ్రీకృష్ణులు లేరనియు, నైతిహాసికపురుషుఁ డొక్కఁడే యనియు మామత మని యిందలిసారాంశము. ఇప్పుడే శ్రీకృష్ణునియొక్క కాలము విచారింతము. శ్రీకృష్ణ,

* శ్రీకృష్ణచరిత్రయందు పరాక్రమము, భక్తి, వేదాంతము ననునవియేకాక గోపికలతోఁ గూడి చేయఁబడిన రాసక్రీడయు వర్ణింపఁబడినది. ఈవిషయములు పరస్పరవిరుద్ధములు గాన, మహాభారతమునందలి శ్రీకృష్ణుఁడు వేఱనియు, గీతలలో నున్న శ్రీకృష్ణుఁడు వేఱనియు గోకులమందలి శ్రీకృష్ణుఁడు వేఱనియు నిప్పటి పండితు లనేకులు ప్రతిపాదించుచున్నారు. ఇట్టియభిప్రాయమే డా. భండార్కరుచే "వైష్ణవశైవాదిపంథ" అను నాంగ్లేయగ్రంథమందు స్వీకరింపఁబడినది; కాని యిది యుక్తముగ లేదని నాయభిప్రాయము. గోపికలకథలయందుఁ జేయఁబడిన శృంగారరసవర్ణనము తర్వాతఁ జేయఁబడినది. అంతమాత్రముచే శ్రీకృష్ణుఁ డని పేరుగలమనుష్యు లనేకులు పుట్టిరని యంగీకరించుట యనావశ్యకము. అట్టికల్పనకు నాధార మేమియు లేదు. ఇంతియకాక గోపికలకథ భాగవతకాలమునందే మొదట ప్రచారములోనికి రాలేదు. శకకాలారంభమునందు, అశ్వఘోషునిచే రచింపఁబడిన బుద్ధచరిత్రమందు (౪. ౧౪) భాసునిబాలచరిత మను నాటకమందు సైతము (౩.౨) గోపికలు వర్ణింపఁబడిరి. అప్పుడీ విషయము డా. చింతామణిరావుపక్షము, డా. భండార్కరుగారిపక్షముకంటె మిక్కిలి సయుక్తికముగఁ దోఁచుచున్నది.

యాదవు, పాండవులయొక్కయు, భారతయుద్ధముయొక్కయు, కాల మొక్కటియే (అనఁగా: కలియుగారంభము). గానపురాణములయందున్న గణితము ననుసరించితి మేని, అప్పటినుండి యిప్పటికి నైదువేలవత్సరములకంటె నెక్కువయే యైనదనియు, నిదియే శ్రీకృష్ణునియొక్క సత్యమైనకాల మనియు, రా. బ. చింతామణిరావు వైద్య అనువారిచేఁ బ్రతిపాదింపఁబడినది. * కాని పురాణములలో వర్ణింపఁబడిన పాండవులకాలము మొదలు శకకాలమునకుఁ బుట్టినరాజులయొక్క తరములను విచారించితి మేని యది వేఱుగనుండును. కావున "పరీక్షిన్మహారాజు జన్మము మొదలు నందునియొక్క యభిషేక పర్యంతము ౧౧౧౫, (లేక, ౧౦౧౫) సంవత్సరము లగుచున్నవని (భాగ. ౧౨. ౨. ౨౬; మఱియు విష్ణు. ౪. ౨౪. ౩౨) భాగవతమునందును, విష్ణుపురాణమునందు నున్నవచనములయొక్క యాధారమునుబట్టి క్రిస్తుశకమునకు పూర్వము ౧౪౦౦ సంవత్సరములు జరిగినట్లు విద్వాంసులచే నిప్పుడు నిశ్చయింపఁబడినది. మఱియు నీకాలమును స్వీకరించితిమేని శ్రీకృష్ణుఁడు భాగవతధర్మములను యెంతతక్కువగ గణించినను ౧౪౦౦ సంవత్సరములు క్రీస్తుజననమునకు పూర్వమే (అనఁగా: బుద్ధునికంటె సుమారు ౮౦౦ సంవత్సరములు) ప్రవర్తింపఁ జేసెనని తేలెను. శ్రీకృష్ణుఁడు, పాండవులు అనువారైతిహాసికపురుషులైనను శ్రీకృష్ణుఁ డనుక్షత్రియవీరుని క్రమముగ మొదట మహాపురుషుఁ డనియు, ననంతరమున విష్ణువనియు, తుదకుఁ బూర్ణపరబ్రహ్మ మనియు బ్రాహ్మణు లంగీకరించు నప్పటికి బహుకాలము గతించియుండును కావున భాగవతధర్మము లుత్పన్నమైనకాలమును, భారతయుద్ధముయొక్క కాలము నొకటే యని చెప్పుటకు వీలులేదని యనేకు లనుచున్నారు. కావున నీయూహలచే నేమియు ప్రయోజనము గన్పట్టదు. ఎవరిని దేవుఁ డని యెన్న వలయును, ఎవరిని యటు లనరా దనువిషయమున నాధునికులయూహకును, మూఁడు నాలుగు వేలసంవత్సరములకంటె పూర్వమునందున్న వారి యూహకును (గీ. ౧౦. ౪౧) చాల భేద మున్నది. మఱియు, జ్ఞాని తానె బ్రహ్మమయుఁడగుచున్నాఁడని

* రావుబహదూర్ చింతామణిరా వనువారు, వారిమతమును వారిచే ముద్రింపఁబడినమహాభారతముపైని టీకాత్మకమగు నాంగ్ల గ్రంథమున వ్రాసియున్నారు. మఱియు నీవిషయము నక్కడమున్న దక్కన్ కలాశాలయొక్క సాంవత్సరికోత్సవసందర్భమున ౧౯౧౪ సంవత్సరమున వారొనర్చిన యుపన్యాసమున వివరించియున్నారు.

శ్రీకృష్ణునికంటె పూర్వమందున్న యుపనిషత్తులలో సిద్ధాంతీకరింపఁబడినది. (బృ. ౪. ౪. ౬) మైత్ర్యుపనిషత్తునందు, రుద్ర, విష్ణు, అచ్యుత, నారాయణాదు లెల్లరును బ్రహ్మస్వరూపులే (మైత్ర్యు. ౫. ౫) యని స్పష్టముగఁ జెప్పఁబడినది. శ్రీకృష్ణుఁడు పరబ్రహ్మత్వమును బొందుటకై విలంబమగుటకుఁ గారణమేమి? ఇతిహాసమును జూచితిమేని, బుద్ధుఁడు 'తాను బ్రహ్మభూతుఁ' డైనట్లు చెప్పుకొనువాఁడఁట. (సేలసు సూ. ౧౪; థేరగాథ. ౮౩౧) బుద్ధుఁడు జీవించియుండఁగనే దేవుఁ డనుగౌరవమును బొందుచుండె ననియు, మరణానంతరమందు వెంటనే యాతనికి 'దేవాధిదేవత్వము'యొక్క, లేక, వైదికధర్మములయందున్న పరమాత్మయొక్క స్వరూపము, ప్రాప్తించుటచే నాతనిని పూజించుటయు ప్రారంభింపఁబడిన దనియుఁ బ్రమాణభూతములగు బౌద్ధగ్రంథములనుబట్టి కాన్పించుచున్నది. క్రీస్తుసైత మటులే గౌరవింపఁబడెను. బుద్ధుఁడును క్రీస్తువు ననువారివలెనే శ్రీకృష్ణుఁడు సన్న్యాసముఁ గైకొనలేదు. భాగవతధర్మములను, నివృత్తిపరముగఁ జెప్పలేదను మాట నిజమే; కాని యంతమాత్రముచే, బౌద్ధధర్మములయొక్కయు, క్రైస్తవధర్మములయొక్కయు, మూలపురుషులకువలె భాగవతధర్మములయొక్క ప్రవర్తకులకును ప్రారంభమునందుండి బ్రహ్మమునయొక్క గాని, లేక, దేవునియొక్క గాని స్వరూపము ప్రాపించుట కేమియు నభ్యంతరము లేదు.

శ్రీకృష్ణునికాల మిట్లు నిశ్చయింపఁబడినపిదప, భాగవతధర్మములయొక్క యుదయమును నాకాలమునందే యాయె ననిచెప్పుట ప్రశస్తమును సయుక్తికమును నై యున్నది. పాశ్చాత్యపండితులు సామాన్యముగ నటులొప్పుకొనక పోవుటకు కారణము వేఱుగనే యున్నది. ఋగ్వేదముయొక్క కాలమే క్రీస్తువునకుఁ బూర్వమున ౧౫౦౦ గాని ౨౦౦౦ గాని సంవత్సరములకంటె నెక్కువప్రాచీనము గాదని యీపండితులలో ననేకు లిప్పటికిని చెప్పుచునే యున్నారు. కావున భక్తిపరములగు భాగవతధర్మములు క్రీస్తుశకముకంటె సుమారు ౧౪౦౦ సంవత్సరములు పూర్వము వెలువడినవని చెప్పుటకు వారిలెక్కను బట్టి వారికే యసంగతముగఁ దోఁచుచున్నది. కారణమేమన: ఋగ్వేదానంతరమున, యజ్ఞయాగాది కర్మలకు ప్రతిపాదకమగు యజుర్వేదమును బ్రాహ్మణగ్రంథములును, అనంతరము జ్ఞానపరములగు నుపనిషత్తులును సాంఖ్యశాస్త్రమును, తుదకు భక్తిపరములగు గ్రంథములును, నను నీక్రమము వైదికధర్మవాఙ్మయమును బట్టి నిర్వివాదముగ సిద్ధమగును. కేవలభాగవతధర్మముల గ్రంథములను జూచి

నను, ఔపనిషదిక జ్ఞానము, సాంఖ్యశాస్త్రము, చిత్తనిరోధరూప మగుయోగము మొదలగు ధర్మాంగములు, భాగవతధర్మములు వెలువడుటకుఁ బూర్వమే ప్రచలితములై యుండెనని స్పష్టముగఁ గాన్పించుచున్నది. కాలము కొంత తగ్గించినను ఋగ్వేదానంతరమందును, భాగవతధర్మములు వెలువడుటకుఁ బూర్వమునను ఈ వేర్వేఱగు ధర్మాంగముల యొక్క ప్రాదుర్భావమును, వృద్ధియు నగులోపల పది పండ్రెండుశతాబ్దము లైనను గడచి యుండునని చెప్పవలసివచ్చును; కాని భాగవతధర్మములను శ్రీకృష్ణుఁడు తనకాలమునందు (అ.గా: క్రీస్తుకు పూర్వము సుమారు ౧౪౦౦ సంవత్సరములనాఁడు) ప్రవృత్తింపఁ జేసెనని యొప్పికొనినను ఈపండితునిమతమున ఈధర్మాంగములయొక్క వృద్ధియగుటకుఁ దగినయవకాశము సైత ముండదు. కారణమేమనఁ: ఋగ్వేదముయొక్క కాలమే యీపండితుఁడు క్రీస్తుకంటె పూర్వము ౧౫౦౦ సంవత్సరములుగాని, ౨౦౦౦ సంవత్సరములు గాని యై యుండునని యెన్నుకొనుచున్నాఁడు. అటులైన నూఱుసంవత్సరములక్రిందఁ గాని యెక్కువగ లెక్కించిన నైదాఱువందలసంవత్సరముల క్రిందటఁ గాని, భాగవతధర్మము లుత్పన్నములైనవని చెప్పవలసివచ్చును. ఈకారణమున వెనుకఁ జెప్పినట్లు లేదో యొకనిరసవిషయము నాధారముగఁ గైకొని దానికి శ్రీకృష్ణునియొక్క గాని, భాగవతధర్మములయొక్క గాని సంబంధమును గల్పించి, భాగవతధర్మములయొక్క యుదయము బుద్ధునియనంతరమున నాయెనని చెప్పుటకు సైతము కొంతమంది పాశ్చాత్త్యపండితులు సిద్ధముగనే యున్నారు; కాని జైనగ్రంథములలోను, బౌద్ధగ్రంథములలోను ఈభాగవతధర్మముఁ ప్రత్యేకముగ వ్రాయఁబడుటవలన భాగవతధర్మములు బుద్ధునికంటె ప్రాచీనములై యుండునని స్పష్టముగఁ గాన్పించుచున్నవి. కావున భాగవతధర్మోదయకాలమును, ఋగ్వేదాది గ్రంథములయొక్క కాలమును, నేను వ్రాసిన "ఓరాయన" మనుగ్రంథమందుఁ బ్రతిపాదింపఁబడినట్లు వెనుకకు జరుపవలయు నని డా. బ్యూహ్లర్ అను వానిచేఁ జెప్పఁబడినది. * పాశ్చాత్త్యపండితులచే కొన్నిసందిగ్ధములగు నూహలయొక్క బలముచే నిశ్చయింపఁబడిన వైదికగ్రంథముయొక్క కాలము సత్యమైనది కానందున, వైదికకాలముయొక్క పూర్వమర్యాద క్రీస్తుకంటె పూర్వమున ౪౫౦౦ సంవ

*డా. బ్యూహ్లర్ చే రచియింపఁబడిన *Indian Antiquary*, September 1894 (Vol. XXIII. pp. 238—249)లో 'ఓరాయన' గ్రంథముపై చేసిన విమర్శనమును జూడుము.

త్సరములకంటె తక్కువ యని చెప్పుటకు వీలులేదని వేదమందున్న యుదగయన
స్థితిదర్శకములగు వాక్యములయొక్క యాధారముచే 'ఓరాయన' గ్రంథము
నందు నాచే స్పష్టముగ నిరూపింపఁబడినది. ఈయనుమాన మిప్పుడనేకులగు
పాశ్చాత్త్యపండితులకు సమ్మతముగనే యున్నది. ఋగ్వేదకాల మిట్టులు వెనుకకు
జరిపితిమేని, అనఁగా: వైదికధర్మములయొక్క యన్నియంగములవృద్ధికిని యోగ్య
మగు నవకాశము నిచ్చితిమేని, భాగవతధర్మోదయకాలమును సంకోచింపఁజేయనవ
సరము లేదు. "ఋగ్వేదానంతరమున నుత్పన్నమైన బ్రాహ్మణాదిగ్రంథములలో
కృత్తిక మొదలుకొని నక్షత్రములను లెక్కించుట సంప్రదాయమగుటచే నాబ్రా
హ్మణములయొక్క కాలము క్రీస్తుకు పూర్వమునందు సుమారు ౨౫౦౦ సంవత్సర
ములని చెప్పవలసివచ్చును" అని మహారాష్ట్రభాషయందు కై. శంకరబాలకృష్ణ
దీక్షితునిచే తన భారతీయజ్యోతిశ్శాస్త్రముయొక్క యితిహాసమునందు నిరూపింపఁ
బడినది; కాని యుదగయనస్థితినిబట్టి గ్రంథములకాలమును నిర్ణయించుపద్ధతి యుప
నిషత్తులవిషయములలో నుండునట్లు మా కిప్పుడును కాన్పింపలేదు. రామతాపిని
వంటి భక్తిపరమైనట్టిది గాని, లేక, యోగతత్త్వమువంటి యోగపరమగునట్టిది గాని
యగు నుపనిషత్తులయొక్క భాషయు, రచనయు ప్రాచీనముగఁ గన్పట్టదు. ఇంత
మాత్రముచే నన్నియుపనిషత్తులకాలమును, బుద్ధునికంటె నాలుగైదువందల సంవ
త్సరములకంటె ప్రాచీనమై యుండదని యనేకు లూహించుచున్నారు; కాని
పూర్వోక్తవిధమున కాలనిర్ణయముఁ జేయునెడల నిది తప్పని తోఁచును. జ్యోతి
షముమూలమున నన్నియుపనిషత్తులకాలమును నిశ్చయించుట సాధ్యము కానిమాట
నిజమే. అయినను ముఖ్యములగు నుపనిషత్తులయొక్క కాలమును నిశ్చయించుట
కీరీతి మిక్కిలి యుపయోగించును. భాషయొక్క శైలిని జూచినను, మైత్ర్యుపని
షత్తు పాణినికంటె ప్రాచీనముగనే యున్నదని ప్రొ. మాక్సుముల్లరుచేఁ జెప్పఁబడి
నది. * కారణమేమన ఈయుపనిషత్తునందు,—మైత్రాయణీసంహితయందే కైకి
కాన్పించు వియు, పాణినియువ్యాకరణమున ప్రచారములో లేనివియు (అనఁగా:
ఛాందసములైనవియు) నగు ననేకసంధులు గలవు; కాని, మైత్ర్యుపనిషత్తన్నిం
టిలో మొదటిది (అనఁగా: అతిప్రాచీనమగు నుపనిషత్తు) కాదు. మైత్రాయణ్యుపనిష
త్తునందున్న బ్రహ్మజ్ఞానమును, సాంఖ్యమునకును రెంటికిని సంబంధము కలదు. ఇంతి

---

* See Sacred Books of the East Series, Vol. XV. Intro. pp. xlviii—lii.

యశాక, యాయాస్థలములయందు ఛాందోగ్యము, బృహదారణ్యకము, తైత్తిరీయము కఠము, ఈశావాస్యము ననునుపనిషత్తులయందున్న వాక్యములును శ్లోకములును మైత్ర్యుపనిషత్తులో ప్రమాణార్థమై గ్రహింపఁబడినవి. ఈయుపనిషత్తులయొక్క నామములు మైత్ర్యుపనిషత్తులో ప్రత్యక్షముగ వ్రాయఁబడలేదు. అయినను నీవాక్యములను వ్రాయుచు 'ఏవం హ్యాహ' అనియు, 'ఉక్తం చ'(=చెప్పఁబడినది). అనియు నిట్లు పరవాక్యదర్శకములగు పదము లుండుటచే నావాక్యములు మఱియొక గ్రంథములోనివనియు, మైత్ర్యుపనిషత్కారుఁడు స్వయముగఁ జెప్పినవి కావనియు నిస్సంశయముగఁ జెప్పవచ్చును. మఱియు నివి యెక్కడివైనదియు నితరములగు నుపనిషత్తులను జూచి సహజముగ నిశ్చయింపవచ్చును. ఇప్పుడీమైత్ర్యుపనిషత్తునందు, కాలరూపమగు, లేక, సంవత్సరరూపమగు బ్రహ్మముయొక్క వివేచన చేయఁబడునప్పుడు (మైత్ర్యు. ౬. ౧౪) "మఘానక్షత్రము మొదలుకొని యనుసగ శ్రవిష్ఠ (అనఁగా: ధనిష్ఠానక్షత్రము) యొక్క సగముభాగము వెకిచ్చుపర్యంతము (మఘాద్యం శ్రవిష్ఠార్ధం) దక్షిణాయన మగుచున్నది. మఱియు సార్పము (అనఁగా: ఆశ్లేషానక్షత్రము) మొదలుకొని విపరీతక్రమముగ (అనఁగా: ఆశ్లేష, పుష్యమి, ఈ మొదలగు ప్రకారముగ వెనుకకు) లెక్కించుచుపోయిన ధనిష్ఠానక్షత్రముయొక్క అర్ధభాగపర్యంతము నుత్తరాయణ మగును" అని పఠింపఁబడినది. ఈయుదగయనస్థితిదర్శకములగు వచనము లాకాలమున నుండునట్టి యుదగయనస్థితినే యనుసరించి యుండవలయు నని స్పష్ట మగుచున్నది. మఱియు దానింబట్టి యీయుపనిషత్తుయొక్క కాలనిర్ణయమును గణితశాస్త్రమూలమున సులభముగఁ జేయవచ్చును; కాని యీవిధమున కాలనిర్ణయము నెవరును చేయలేదు. మైత్ర్యుపనిషత్తునందు చెప్పఁబడిన యీయుదగయనస్థితి వేదాంగజ్యోతిషమందున్న యుదగయనస్థితికంటె ప్రాచీనమైనది. కారణ మేమన: వేదాంగజ్యోతిషమునందుదగయనముయొక్క యారంభము ధనిష్ఠానక్షత్రముయొక్క ఆరంభమునుండి యగునని స్పష్టముగ నున్నది. మఱియు మైత్ర్యుపనిషత్తునం దారంభము ధనిష్ఠార్ధము మొదలుకొని చేయఁబడినది. మైత్ర్యుపనిషత్తునందున్న శ్రవిష్ఠార్ధ మనుశబ్దమున నర్థమనుపదమునకు 'సరిగా సగము' అని యర్థము గ్రహింపవలయునా? లేక, "ధనిష్ఠ, శతతార యనునీరెంటి మధ్యమున నెక్కడనైనను" అని యర్థము చేయవలయునా! యను నివిషయమున మతభేదములు కలవు; కాని యేమి చెప్పినను వేదాంగజ్యోతిషమునకు పూర్వమందున్న యుదగయనస్థితి

మైత్ర్యుపనిషత్తునందు వర్ణింపఁబడినది. మఱియు నాకాలమునందుండిన స్థితి యదియే యై యుండును. ఈవిషయమై సందేహము లేదు. కావున వేదాంగజ్యోతిష కాలముయొక్క యుదగయనము మైత్ర్యుపనిషత్కాలమందలి యుదగయనము కంటె సుమారు నక్షత్రములో సగము వెనుకకు వచ్చియుండునని చెప్పవలయును. వేదాంగజ్యోతిషమందున్న యుదగయనస్థితి క్రీస్తుశకముకంటె సుమారు ౧౨౦౦ సంవత్సరములు గాని, లేక, ౧౪౦౦ సంవత్సరములు గాని పూర్వమై యుండవచ్చునని జ్యోతిశ్శాస్త్రగణితమునుబట్టి సిద్ధమగును; మఱియు నుదగయనములోని సగము భాగము వెనుకఁ బడుటకు సుమారు ౪౮౦ అబ్దము లగుననియు, మైత్ర్యుపనిషత్తు క్రీస్తుపుకంటె పూర్వము ౧౮౮౦ మొదలు ౧౬౮౦ వత్సరములలోపుగ నెప్పుడైనను పుట్టియుండు ననియు గణితముచే నిష్పన్నమగుచున్నది. తుట్టతుద కీయుపనిషత్తు వేదాంగజ్యోతిషముకంటె ప్రాచీనమైనదను విషయమున నెట్టి సంశయమేమియు నుండదు. మైత్ర్యుపనిషత్తులో నుల్లేఖింపఁబడిన ఛాందోగ్యము మొదలగు నుపనిషత్తులు మైత్ర్యుపనిషత్తుకంటెను ప్రాచీనము లని వేఱుగ చెప్పనక్కఱలేదు గదా ఋగ్వేదము యొక్క కాలము క్రీస్తుకంటె పూర్వము సుమారు ౪౫౦౦ వత్సరము లనియు, యజ్ఞయాగాదిపరమైన బ్రాహ్మణముల కాలము క్రీస్తుకు పూర్వమందు సుమారు ౨౫౦౦ వత్సరములనియు, ఛాందోగ్యము మొదలగు జ్ఞానపరము లగు నుపనిషత్తుల కాలము క్రీస్తుకు పూర్వము ౧౬౦౦ సంవత్సరము లనియు నిర్ణయమైనపిదప భాగవతధర్మములయొక్క యుదయము, అభివృద్ధి వీనియొక్క కాలము నవీన పాశ్చాత్యపండితులు చెప్పుటకు వీలు లేదు. అవునలెను, దూషింపలెను నున్న శ్రీకృష్ణుఁడు, భాగవతధర్మములకు నువానికి సమకాలికత్వమును చెప్పుటకు భయపడ నవసరము లేదు. మఱియు బౌద్ధగ్రంథకారులచే వర్ణింపఁబడిన నితరములగు నితిహాసములవల్ల సిద్ధమైనవస్తుస్థితికిని సంబంధము బాగుగ కుదురును. ఈసమయమునందే వైదిక కాలము సమాప్తమై సూత్రములయొక్కయు, స్మృతులయొక్కయు కాలము నారంభమై యుండును.

* వేదాంగజ్యోతిషకాలమును గూర్చి మా *Orion* (ఓరాయనము) అను నాంగ్లేయ గ్రంథమునను, కై. వేంకటబాలకృష్ణదీక్షితులచే రచింపఁబడిన 'భారతీయజ్యోతిశ్శాస్త్రేతిహాసము' అను మహారాష్ట్రగ్రంథమునను (పుట. ౮౭-౯౪ మఱియు ౧౨౭-౧౩౯) వివేచన చేయఁబడినది, చూడుము. దానియందే యుదగయనములనుబట్టి వైదికగ్రంథముల కాలము స్థితము విచారింపఁబడినది.

భాగవతధర్మములయొక్క యుదయము క్రీస్తుకంటె పూర్వమందు సుమారు ౧౪౦౦ సంవత్సరము (అనఁగా: బుద్ధునికంటె సుమారు ఏడెనిమిదినూఱుల వత్సరము) లయి యుండునని పైన చెప్పిన కాలగణనముంబట్టి సిద్ధ మగును. ఈకాలము బహు ప్రాచీనముగనే యున్నది. అయినను బ్రాహ్మణగ్రంథములయందున్న కర్మమార్గముసైతము దీనికంటె ప్రాచీనమనియు, నుపనిషత్తులయందును, సాంఖ్యశాస్త్రమునందును ప్రతిపాదింపఁబడిన జ్ఞానమును, భాగవతధర్మములు వెలువడుటకంటె పూర్వమునను ప్రచలితములై సర్వమాన్యములై యున్నవనియు పైనఁ జెప్పఁబడియున్నది. ఇట్టిస్థితిలో పూర్వోక్తమగు జ్ఞానమును గాని, ధర్మాంగములను గాని యుపేక్షింపక, శ్రీకృష్ణునివంటి చతురుఁడును, జ్ఞానియు నైనవాఁడు తనధర్మమును ప్రవర్తింపఁజేసెదనని కాని, వాని ప్రవర్తింపఁ జేసినను, నాకాల మందలి రాజన్యులకును, బ్రాహ్మణులకును నది మాన్యమై లోకమున నది వ్యాపించిన దని కాని కల్పించుట నాకేమియు యుక్తమని తోఁపదు. క్రీస్తు తనభక్తిపరము లగు ధర్మముల నే యూహూదీయులకు మొదట నుపదేశించెనో వారిలో నాకాల మున ధార్మికమైన తత్త్వము లేకపోవుటచే తనభక్తిప్రధానమగు ధర్మమును తత్త్వజ్ఞానముతో సమ్మేళనముఁ జేయుట కావశ్యకత లేకపోయెను. బైబిలుయొక్క ప్రాచీనమైన నియమములలోఁ జెప్పఁబడిన కర్మమయమగు ధర్మము ననుసరించియే యీ నాభక్తిమార్గము బయలువెడలిన దని చెప్పుటచేతనే క్రీస్తుయొక్క ధర్మోపదేశకార్యము సంపూర్ణ మాయెను. క్రీస్తువుసైత మింతవఱకే ప్రయత్నించెను. కాని, క్రీస్తుధర్మములయొక్క యీవిషయమును, భాగవతధర్మములయొక్క యితిహాసముతోఁ బోల్చు సమయమున, భాగవతధర్మము లెవరిలో నేకాలమున ప్రవృత్తములైనవో నాకాలమున వైదికకర్మమార్గమునే కాక, బ్రహ్మజ్ఞానమును, కాపిల సాంఖ్యశాస్త్రసాంఖ్యమును సైతము పూర్ణముగ నెఱింగి యీమూఁడుధర్మాంగములకు నేకవాక్యతను జేయుటను సైత మప్పుడు వారు నేర్చుకొనిరని మనస్సున నుంచుకొనవలయును. ఇట్టిజనులతో వైదికకర్మకాండమును, నౌపనిషదికజ్ఞానమును, సాంఖ్యజ్ఞానమును దూరముగ నుంచి, కేవలభక్తితో భాగవతధర్మములను స్వీకరింపుఁడని చెప్పుట యుక్తముగా నుండదు. బ్రాహ్మణములు మొదలగువైదికగ్రంథములలో వర్ణింపఁబడినదియు, నాకాలమున వ్యాపించియున్నదియు నగు యజ్ఞయాగాది కర్మలకు ఫల మేమి? యని యుపనిషత్తులయందుఁ గాని, సాంఖ్యశాస్త్రమందుఁ గాని చెప్పఁబడిన జ్ఞానము వ్యర్థ మేనా? యనియు, భక్తికిని,చిత్తనిరోధరూపమగు యోగమునకును సంబంధ మెట్లు కుదురు? ననియు,సహజముగ బయలువెడలు ప్రశ్న

లకు తగినసమాధానము చెప్పిననే కాని భాగవతధర్మములు ప్రచారములోనికి వచ్చుటకు వీలులేదు. కావున భాగవతధర్మముల యన్నింటిలోని విషయముల నన్నింటిని మొదటనుండి చర్చించుట యావశ్యకమగునని న్యాయదృష్టికిఁ దోఁచును. మహాభారతాంతర్గతనారాయణీయోపాఖ్యానమునుబట్టియు నీ సిద్ధాంతమే దృఢమగును. ఈ యుపాఖ్యానమున భాగవతధర్మములతో నౌపనిషదికమైన బ్రహ్మజ్ఞానము కలుపఁబడినది. నాలుగు వేదములు, సాంఖ్యము, యోగము నను నీయైదును భాగవతధర్మములలోఁ జేరియున్నవి కావున వానికి పాంచరాత్రధర్మము లనియు పేరు గలదు. (మ. భా. శాం. ౩౩౯. ౧౦౭) మఱియు "వేదములయందలియారణ్యకములు సైతము (అనఁగా: ఉపనిషత్తులు) ఒకదాని కొకటి యంగములగును." (శాం. ౩౪౮. ౮౨) అని చెప్పఁబడినది. పాంచరాత్రశబ్దము యొక్క వ్యుత్పత్తి వ్యాకరణరీతిచే సిద్ధము కాకపోయినను అన్నిమతములయందలి జ్ఞానమున కేకవాక్యత భాగవతధర్మములయొక్క యారంభముననే చేయఁబడినది యనువిషయము మాత్రమే స్పష్టమగును. అయినను భక్తితో నితరములగు ధర్మాంగములను నేకవాక్యత చేయుటయు భాగవతధర్మములయందలి ప్రధానవిషయము కాదు. భక్తియొక్క ధర్మతత్త్వము భాగవతధర్మములచేతనే మొదటఁ బ్రవర్తింపఁబడలేదు. రుద్రుని యొక్క గాని, లేక, విష్ణువుయొక్క గాని యేదో యొకస్వరూపమునందలి భక్తి భాగవతధర్మములు వెలువడుటకు మున్నే యారంభింపఁబడియుండెను. మఱియు నుపాస్యమే దైనను నది బ్రహ్మముయొక్క ప్రతీకము, లేక, యొకవిధమగు రూపమే యను కల్పనయు పూర్వకాలముననే వెలువడియుండె నని మైత్ర్యుపనిషత్తులోని పైఁ జెప్పినవాక్యములను బట్టి స్పష్టమగును. (మై త్ర్యు. ౪. ౬) రుద్రుఁడు మొదలగు నుపాస్యములకు మాఱుగ వాసుదేవుఁడే యుపాస్యుఁడని భాగవతధర్మములయందుఁ జెప్పఁబడినమాట నిజమే; కాని యెవరిని భజించినను నాభజన యొక భగవంతునకే చెందును. మఱియు రుద్రుఁడును, భగవంతుఁడును నను వారిరువురు వేరని భగవద్గీతలయందును, నారాయణీయోపాఖ్యానమునందును చెప్పఁబడినది. (గీ. ౯. ౨౩; మ. భా. శాం. ౩౪౧. ౨౦-౩౬ చూడుము) కావున కేవలవాసుదేవభక్తి యనునదియే భాగవతధర్మములకు ముఖ్యలక్షణ మని చెప్పుటకు వీలులేదు. ఏసాత్వతజ్ఞాతులలో భాగవతధర్మము వెలువడెనో వానియందు సాత్యకి మొదలగు పురుషులును, పరమభగవద్భక్తులగు భీష్మార్జునులును, సాక్షాత్తుగ శ్రీకృష్ణుఁడును పరాక్రమముతోఁ గూడిన యనేక కార్యములను జేయుచు చేయించుచు నుండిరి. కావున నాధర్మమునే యనుసరించి భగవద్భక్తులును, నాకాలమున ప్రచారములో

నున్న చాతుర్వర్ణ్యధర్మానుసారముగ యుద్ధము మొదలగు వ్యావహారిక కర్మలను చేయ వలయుననియే మూలభాగవతధర్మములయం దెంతయు ముఖ్యవిషయము. భక్తిమార్గము నవలంబించి వైరాగ్యయుక్తమగు తీవ్రబుద్ధితో సంసారమును వదలి విరక్తులగుట కాలమున సైతము బొత్తిగ లేక పోలేదు; కాని యిదంతయు సాత్వతముయొక్క, లేక, శ్రీకృష్ణునియొక్క భాగవతధర్మములలో ముఖ్యసిద్ధాంతము కాదు. భక్తిచే పరమేశ్వరుని జ్ఞానము కలిగినపిదప భగవద్భక్తుఁడు పరమేశ్వరునివలె జగత్తుయొక్క ధారణపోషణల నిమిత్తమె ప్రవర్తింపవలయునని శ్రీకృష్ణుని యుపదేశమునందలి సారాంశము. వీనిలో బ్రహ్మజ్ఞానులు సైతము నిష్కామకర్మలం జేయుట కేమియు నాటంకముండదని యుపనిషత్కాలములయందు జనకాదులచే నిశ్చయింపఁబడినది; కాని, యీసమయమందు భక్తి వారిలోఁ జేరక పోవుటయే కాక జ్ఞానము కలిగినపిదప కర్మలను జేయవలయునా? వలదా? యనువిషయము వారివారియిచ్ఛానుసారముగ (అనఁగా: వైకల్పికముగ) నుండెడిది. (వే.సూ.౩. ౪. ౧౫) శుద్ధమైన నివృత్తికంటె నిష్కామకర్మపరమైన ప్రవృత్తిమార్గమే (నైష్కర్మ్యమే) మిక్కిలి శ్రేయస్కరమని భాగవతధర్మములయందలి సిద్ధాంతము. మఱియు కర్మలను జ్ఞానముతోపాటే కాక భక్తితో సైతము యోగ్యమగు సమ్మేళనము చేయఁబడినది. భాగవతధర్మములయందగున్నవియు, స్మార్తధర్మములకంటె వేఱైనవియు నగు ధర్మములకు మూలప్రవర్తకులగు నరనారాయణులును, నిటులే యున్న కర్మలను నిష్కామబుద్ధితోఁ జేయుచు నుండిరనియు, నిటులే యెల్లవారును కర్మలనుజేయుచు నుండుట యావశ్యకమనియు మహాభారతమున నొకచోట చెప్పఁబడినది. (మ. భా. ఉద్యో. ౪౮. ౨౧, ౨౨) నారాయణీయోపాఖ్యానమునందు మాత్రము "ప్రవృత్తిలక్షణశ్చైవ ధర్మో నారాయణాత్మకః" "నారాయణీయములు, లేక, భాగవతధర్మములు ప్రవృత్తిపరము (అనఁగా : కర్మపరము) లై యున్నవి" (భా. శాం. ౩౪౭. ౮౧)—అని వానిలక్షణము స్పష్టముగఁ జెప్పఁబడినది. నారాయణీయములు, లేక, మూలభాగవతములగు ధర్మములలోను నిష్కామప్రవృత్తిరూపమగు తత్త్వమునకే నైష్కర్మ్యమని పేరు. ఇదియే మూలభాగవతధర్మములయందగు సిద్ధాంతము; కాని కొంతకాలమునకీ సిద్ధాంతముయొక్క వ్యాప్తి తగ్గెను. వైరాగ్యపరమగు వాసుదేవభక్తి యీ ధర్మములలో ప్రధానముగ నంగీకరింపఁబడె నని భాగవతమును బట్టి స్పష్టమగుచున్నది. మఱియు నారదపాంచరాత్రములలో మాత్రము భక్తిపరలైన మంత్రతంత్రములు సైతము భాగవతధర్మములయందుఁ జేర్పఁబడినవి. అయిన నివి యీ ధర్మములయొక్క మూలస్వరూపములు కావని భాగవతమును బట్టియే స్పష్టమగు

చున్నది. కారణ మేమన : నారాయణీయములు, లేక, సాత్వతములగు ధర్మముల విషయమై చెప్పవలసిన సమయము వచ్చినపుడు సాత్వతునియొక్క, లేక, నారాయణఋషియొక్క (అనఁగా : భాగవతములగు) ధర్మములును, నైష్కర్మ్యలక్షణములుగ నున్నవని భాగవతమునఁ జెప్పఁబడినది. (భాగ. ౧. ౩. ౮ మఱియు ౧౧. ౪. ౬). పిదప నిట్టి నైష్కర్మ్యధర్మమునందున్న భక్తికి తగినంత ప్రాధాన్యము చెప్పఁబడకపోవుటచే భక్తిపరమైన భాగవతపురాణము చెప్పవలసి వచ్చినదని చెప్పఁబడినది. (భాగ. ౧. ౫. ౧౨) దీనినిబట్టి మూలభాగవతధర్మములు నైష్కర్మ్యప్రధానములు (అనఁగా: నిష్కామకర్మయే ప్రధానముగాఁ గలవి) అనియుఁ, బిదపఁగొంతకాలమునకు వానియొక్క స్వరూపము మాఱి భక్తిప్రధానములైన వనియు నిర్వివాదముగనే సిద్ధమగును. జ్ఞానమునకు భక్తితోడను నిత్యసంబంధమును గలుగఁజేయు మూలభాగవతధర్మములయందును నాశ్రమవ్యవస్థారూపమగు స్మార్తమార్గమునందును భేదమేమి? కేవలసన్న్యాసపరమగు జైనబౌద్ధధర్మముల ప్రచారముచే భాగవతధర్మములయందున్న కర్మయోగ మణఁచి వేయఁబడినందున దానికి మఱియొక (అనఁగా : వైరాగ్యపరమగు) స్వరూపము ఎట్లు వచ్చినదనియు బౌద్ధధర్మముల యేఁపుఁ దగ్గిన పిదప వెలువడిన వైదికసంప్రదాయములలోఁ గొన్నింటిచేతఁ గడకు భగవద్గీతయందలి సన్న్యాసపరమగు స్వరూపమును, గొన్నింటిచేత భక్తిపరమగు స్వరూపమును, మఱికొన్నింటిచేత విశిష్టాద్వైతపరమగుస్వరూపమును, నెట్లు కల్పించినారను నిట్టి యైతిహాసిక ప్రశ్నలయొక్క వివేచనము వెనుకనే చేయఁబడినది. అందుచేత నిచ్చో మరలఁ జెప్పనవసరము లేదు.

వైదికధర్మములయొక్క సనాతనమైన ప్రవాహమునందు భాగవతధర్మములెప్పుడు పుట్టినవనియు, మొదట నవి కర్మప్రధానములో, లేక, ప్రవృత్తిపరములో యై యుండినను, పిదప నవి భక్తప్రధానము లయినవనియు, రామానుజాచార్యులవారికాలమున విశిష్టాద్వైతరూప మైనదియు, పైనఁ జేయఁబడిన సంక్షిప్త వివేచనవలనఁ దెలియును. భాగవతధర్మములయొక్క యీవేర్వేఱగు స్వరూపములలో మొట్టమొదటనున్న (అనఁగా:నిష్కామకర్మపరమైన)స్వరూపము మాత్రమే గీతాధర్మములయొక్క స్వరూపము.ఇప్పుడిట్టి మూలగీతలయొక్క కాలము విషయమై యేమి యూహ చేయవచ్చునో సంక్షేపముగఁ జెప్పుచున్నాఁడను. శ్రీకృష్ణునియొక్కయు, భారతయుద్ధముయొక్కయు కాల మొకటే (అనఁగా: క్రీ. పూ సుమారు ౧౪౦౦ సంవత్సరములే) యైనను మూలగీతయు, మూలభారతము నను

భాగవతధర్మములసంబంధమైన ప్రధానగ్రంథములు రెండును నాకాలముననే పుట్టినవని చెప్పుట సాధ్యము కాదు. ఏమతధర్మమైనను బయలువెడలినవెంటనే యామతగ్రంథములు సిద్ధములై యుండవు. భారతమును గీతలును వట్టులే మతధర్మములు వెలువడంగనే వెలువడినవనుటకు వీలులేదు. భారతయుద్ధమైనపిదప పాండవులకు పౌత్రుఁడగు జనమేజయుఁడు సర్పయాగము చేసినప్పుడు వైశంపాయనులు గీతాసహితమగు భారతమును తొలుత నతనికి చెప్పెను. దానినే సూతుఁడు శౌనకునకుఁ జెప్పెను. పిదప భారతము ప్రవృత్తమైన దని కథ ప్రస్తుతమహాభారతముయొక్క ప్రారంభమునఁ వ్రాయఁబడినది. సౌతి మొదలుగాఁగల పౌరాణికులద్వారా వెలువడినపిదప నిది కావ్యమయమగు గ్రంథముయొక్క స్థాయికమైనస్వరూపము లభించులోపల నేమాత్రమైనను కాలము గడచి యుండవలయునని స్పష్టమగుచున్నది; కాని, యీ గడచినకాల మెంత యైనదియు నిశ్చయించుట కిప్పుడు సాధనము లేవియు లేవు. అయినను భారతయుద్ధమైనపిదప సుమారు ౫౦౦ సంవత్సరములలోపలనే యార్షమహాకావ్యాత్మకమగు మూలభారతము నిర్మింపఁబడియుండునని చెప్పుట యొకసాహసము కాదు. కారణ మేమన: బౌద్ధధర్మములను బోధించు ధర్మగ్రంథములు, బుద్ధనిర్వాణానంతర మింతకంటె శీఘ్రముగ బయలువెడలెను. ఆర్షమహాకావ్యమున నాయకుని పరాక్రమమును మాత్రమే వర్ణించుటచేత కార్యనిర్వాహము కానేరదు. నాయకుఁడు చేయవలసినకార్యము యోగ్యమైనదియు, అయోగ్యమైనదియు నైతము చెప్పవలసి వచ్చును. వేయేల? ఆర్షమహాకావ్యములో నిది యొకముఖ్యకార్య మని సంస్కృతవాఙ్మయమునుబట్టియే కాక యితరవాఙ్మయములయందలి యిట్టిమహాకావ్యములనుబట్టియుఁ గన్పట్టును. ఇప్పటివారియూహలనుబట్టి విచారించితిమేని, నాయకుని కృత్యములను పరిశుద్ధమగు నీతిదృష్టితో సమర్థింపవలయును; కాని, పూర్వకాలమునఁ నిప్పటివలె ధర్మమునకును, నీతికిని భేదము పరిగణింపఁబడకపోవుటచే దీనిని సమర్థించుటకు ధర్మదృష్టి దప్ప మఱియొకమార్గము లేకపోయెను. మఱియు భారతమునందలి నాయకుల కన్వయించునట్టి, లేక, వారిచేతనే ప్రవర్తింపఁజేయఁబడినట్టి భాగవతధర్మములయాధారముచేతనే వారికృత్యములను సమర్థించుట యావశ్యక మని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. మఱియు భాగవతధర్మములే కాక యాకాలమున బయలువెడలినయితరములగు వైదికధర్మమార్గములు నైతము కొంచెము కొంచెముగఁ గాని, పూర్తిగఁ గాని నిష్ప్రభములే యై యుండుటచే వానియందున్న ధర్మతత్త్వముయొక్క యాధారముచే భారతమునందలి నాయకుల

యొక్క పరాక్రమకృత్యములను పూర్ణముగ సమర్థించుటకు వీలులేకపోయెను. కావున మహాకావ్యాత్మకమగు మూలభారతములోనే కర్మయోగపరములగు భాగవత ధర్మములను నిరూపించుట యావశ్యక మాయెను. గీత యానిరూపణరూపమై యున్నది. మఱియు భాగవతధర్మములయొక్క మూలస్వరూపమును యుక్తియుక్తముగ ప్రతిపాదించుటకు, యథార్థముగ మొదటిగ్రంథము కాకపోయినను మూలగ్రంథ మగుటచే దానియొక్క కాలము సుమారు ౯౦౦ సంవత్సరములై యుండవచ్చు నని యూహింపవచ్చును. ఇట్లూహించుట కేమియు నభ్యంతరము లేదు. గీత యనునది భాగవతధర్మములను బోధించు మొదటిగ్రంథము కాకపోయినను పైని చెప్పినట్లు ముఖ్యగ్రంథమైనను కావచ్చును; కాన, దానియందు ప్రతిపాదింపఁబడిన నిష్కామకర్మయోగ మాకాలమున నాచరణలో నున్న యితరధర్మమార్గములతో — అనఁగా: కర్మకాండతోడను, ఔపనిషదజ్ఞానముతోడను, సాంఖ్యముతోడను, చిత్తనిరోధకరూపమగు యోగముతోడను, భక్తితోడను — విరోధింపకుండనే యున్నదని నిరూపించుట యావశ్యకము. వేయేల? ఇటులే మతముతోడను విరోధింపకుండుటయే యాగ్రంథమునకుఁ గలుగుముఖ్యప్రయోజన మనియుఁ జెప్పవచ్చును. వేదాంతము, మీమాంసయు నను నీమార్గప్రదర్శకములగు గ్రంథములు పిదప బయలువెడలియుండుటచే మూలగీతలయందు వానిని ప్రతిపాదించుటకు వీలు కలుగకపోయెను. కావుననే గీతలలోనున్న వేదాంతము ప్రక్షిప్తమై యుండునని యనేకు లెన్నుచున్నారు; కాని యీమార్గప్రదర్శకములగు వేదాంతము, మీమాంసయు ననుశాస్త్రములు పిదప రచింపఁబడినవైనను వానియందుఁ బ్రతిపాదింపఁబడినవిషయము మిక్కిలి ప్రాచీనమైనదని పైనఁ జెప్పఁబడినది. కావున ఏవిషయము మూలగీతలయందుఁ జెప్పఁబడుట యొకదోషము కాదు. అయినను మూలభారతమునుబట్టి మహాభారతము రచియింపఁబడినపుడు మూలమునందున్న గీతలు బాగుగ మాఱలేదనియు నే చెప్పను. ఏమతమునైనను నన్నిదేశములయందును నప్పుడప్పుడు భేదములు గలిగి యనేకము లైనయుపమతములు నిర్మితములగుచుండునని యితిహాసములంబట్టి కాన్పించును. భాగవతధర్మములవిషయమును నిటులే యుండవచ్చును. నారాయణీయోపాఖ్యానమునందే కొందఱు భాగవతధర్మములు చతుర్వ్యూహములు (అనఁగా: వాసుదేవుఁడు, సంకర్షణుఁడు, ప్రద్యుమ్నుఁడు, అనిరుద్ధుఁడు) కలవనియు, కొందఱు త్రివ్యూహములు గలవనియు, మఱికొందఱు ద్వివ్యూహములే యనియు, నింకను కొందఱ కేకమే కలదనియు చెప్పుదురని స్పష్టముగఁ జెప్పఁబడినది (మ. భా. శాం. ౩౪౮. ౫౭). ఇటులే మఱికొన్నిమతభేద

ములు తర్వాతనెలువడియుండవచ్చును. అటులే యౌపనిషదికము, సాంఖ్యము నైన జ్ఞానమును వృద్ధియగుచునే యుండెను. కావున మూలగీతలయందు స్థాలిత్య మేమైన నున్నచో దానిని తొలఁగించి యవి వృద్ధిపొందుచున్న పిండబ్రహ్మాండముల జ్ఞానములోఁ బూర్తిగఁ గలసిపోవునట్లు చేయుట యస్వాభావికముగాని, మూల గీతలయుద్దేశమునకు విరుద్ధముగాని కాదు. కావుననే ప్రస్తుతమందున్న గీతలయందు బ్రహ్మసూత్రము లుల్లేఖింపఁబడినవని పైన "గీతలు-బ్రహ్మసూత్రములు" అనుశీర్షిక క్రింద నిరూపింపఁబడినది. మఱియు గీతలయం దిట్టివి మఱికొన్ని మార్పు లుండ వచ్చును. అయినను మూలగీతాగ్రంథమున నిట్టి హెచ్చుతగ్గుల నైనను విశేషము చూపుట సాధ్యము కాదు. గీతకు ప్రస్తుతమందున్న ప్రామాణ్యము మహాభార తానంతరమున వచ్చినట్లుగఁ గన్పట్టదు. బ్రహ్మసూత్రముల యందే 'స్మృతి' శబ్ద ముచే గీత ప్రమాణార్థమై స్వీకరింపఁబడినదని పైఁ జెప్పఁబడినది. మూలభారతము మహాభారతమైనప్పుడు మూలగీతలయందు విశేషము భేద ముండును నేని యీ ప్రామా ణ్యమున కాటంకము వచ్చియే యుండును; కాని, యటులుగాక యీ ప్రామాణ్య మంతకంతెను వృద్ధి యగుచునే యుండెను. కావున మూలగీతలయం దేమేని భేద మున్నచో నది యొకగొప్ప కాదు. మూలమునందున్న యర్థము దేనిచే పరిపోషింపఁ బడునో యట్టి యది యుండెనలయా నని యనుమానింప వలసివచ్చును. గీతకు నొకపరి యిట్లు ప్రాప్తమైనస్వరూపమే యింతపర్యంతమును స్థిరముగ నుండెను. పిదప దానిలో మార్పేమియు జరుగలేదు. అని యాయా పురాణములయందు ప్రస్తుత మందున్న భగవద్గీతను బోలునట్లుగఁ జెప్పఁబడిన యనేకములగు గీతలఁబట్టి స్పష్ట మగును. కారణమేమన: ఈపురాణము లన్నింటిలో నతి ప్రాచీనమగుపురాణము కంటె నైతము కొన్ని శతకములనుండి యైనను ప్రస్తుతమందున్న గీత పూర్ణముగ ప్రమాణభూతము కానిచో, నాకారణముననే మార్పుటకు వీలులేక దానిని బోలునట్లు మఱియొకగీత చెప్పఁబడినదను కల్పనయే తోఁచుటకు వీలులేదు. అటు లనే ప్రతిసాంప్రదాయికటీకాకారుఁడును, గీతలయందున్న యొకశబ్దమునకే బలాత్కారముగ వేఱేయగునర్థము చెప్పి గీతార్థమును తమసంప్రదాయమున కను కూలముగ నున్నదని నిరూపించుటకై శ్రమపడవలసిన యవసరమును లేదు. ప్రస్తు తము గీతలలో నున్నకొన్ని సిద్ధాంతములు పరస్పరవిరుద్ధములుగఁ గాన్పించుచున్నవి. కావున ప్రస్తుతమందున్న మహాభారతమునందలి గీతలలో నైతము పిదప నప్పుడ ప్పుడు మార్పు చేయఁబడియుండునని యనేకు లూహించుచున్నారు; కాని, యీ

విరోధము వాస్తవికము కాదనియు, నిరి ధర్మప్రతిపాదనము చేయు పూర్వాపర వైదికపద్ధతియొక్క స్వరూపమును బాగుగఁ దెలిసికొనకపోవుటచేఁ గలుగు భ్రమ యనియు నాగ్రంథముననే చెప్పఁబడినది. ప్రాచీనములగు నాయాధర్మాంగముల యేకవాక్యతను జేసి ప్రవృత్తిమార్గమును విశేషముగ సమర్థించు భాగవతధర్మములు వెలువడినపిదప సుమారు ౫౦౦ సంవత్సరములకు, అనఁగా: క్రీస్తుకంటె పూర్వమున సుమారు ౯౦౦ సంవత్సరములకు, ఆమూలభాగవతధర్మములనే ప్రతిపాదించు మూలభారతమును గీతయుఁ బుట్టియుండు ననియు, భారతము మహాభారతముగ పరిణమించునప్పు డీమూలగీతలయం దాయర్థమును బోధించుమార్పుమాత్రమె చేయఁబడినను గీతలయొక్క ముఖ్యస్వరూపముమాత్ర మప్పుడును మారలేదనియు, ప్రస్తుతమహాభారతమున గీతలఁ జేర్చిన పిదప దానియందు మరల మార్పేమియుఁ గలుగలేదనియు, అట్లు కలుగుటకు సాధ్యము గాకపోయె ననియు నివివేచనను బట్టి ముఖ్యముగఁ దెల్లమగునని యిందలి సారాంశము మూలగీతయొక్క గాని, మూలభారతముయొక్క గాని స్వరూపవిషయమును, కాలవిషయమునను నిర్ణయ మెల్లవారిచేతను స్థూలదృష్టితోఁ జేయఁబడినది. కారణమేమన: ఆనిర్ణయమును జేయుటకు గలసినంతసామగ్రి యిప్పుడు లభింపదు; కాని ప్రస్తుతమందున్న మహాభారతమును, ప్రస్తుత మున్నగీతయు ననువానివిషయము మట్టుల గానేరదు. వానియొక్క కాలనిర్ణయమునకై యనేకములగు సాధనములు లభించుచునే యున్నవి. కావున నాచర్చ చేసినపిదప నుండు ప్రకరణభాగముఁ బ్రత్యేకముగ చేయఁబడినది. ప్రస్తుతమందున్నగీతయు, ప్రస్తుతమందున్న మహాభారతమును (అనఁగా: ప్రారంభమునుండి, క్రమక్రమముగ మార్పుఁ జెంది తుద కిప్పటికి తేలినగీతయు మహాభారతము) నను నివియే మూలగ్రంథములు గాని, తత్పూర్వమునం దున్నవి మూలగ్రంథములు కావని చదువరు లెఱుంగవలయును.

భాగము ౫—ఇప్పటి గీతయొక్క కాలము.

భగవద్గీత యనునది భాగవతధర్మములకు ప్రధానగ్రంథము. ఈభాగవతధర్మములు క్రీస్తుకంటె సుమారు పదునాలుగుశతాబ్దముల (క్రీ. పూ. ౧౪౦౦) క్రిందటను, తదనంతరమున కొన్నిశతాబ్దములకు పిదప మూలగీతయు బయలుదేరి యుండు

నని స్థూలదృష్టిచే పై నిశ్చయింపఁబడినది. మఱియు మూలభాగవతధర్మములు నిష్కామకర్మప్రధానము లయినవనియు, వానికే భక్తిప్రధానమైనరూపాంతరము కలిగి యుదకు విశిష్టాద్వైతము సైతము వానిలో నెట్లు చేరినదియుఁ జెప్పఁబడినది. మూలగీతలవిషయమై కాని, లేక, మూలభాగవతధర్మములవిషయమై కాని యింత కంటె విశేషముగ వ్రాయుట కిప్పుడైనను సాధనములు లేవు. మఱియు పదిపను నైను సంవత్సరములనుపూర్వమున ప్రస్తుతమహాభారతముయొక్కయు, ప్రస్తుతగీత యొక్కయు సంబంధము సైతము మఱుఁగై యుండెను. కాని. డా. భాండార్కర్, రా. కాశీనాథపంత్ తెలంగ్, రా. శంకరబాలకృష్ణ దీక్షితులు, రావుబహదూర్ చింతామణిరావు వైద్య మొదలగువారియొక్క ప్రయత్నమునే, ప్రస్తుతమునందు భారతముయొక్కయు, ప్రస్తుతమునందున్నగీతయొక్కయు కాలమును నిర్ణయించు టకు అనేక ప్రమాణములు దొరకఁబడినవి. మఱియు నిటీవలనింక నొకటిరెండు ప్రమాణములు 'కై. త్ర్యంబకగురునాథకాళె' యనువారిచే నిరూపింపఁబడినవి. వీని నన్నింటిని క్రోడీకరించి, నాకు దెలిసినంతవఱకు వానియందలి ప్రామాణ్యమును నిరూపించుటకు పరిశిష్టమగు నీభాగము నిమిత్తము వ్రాసితిని. ఈపరిశిష్టప్రకరణము యొక్క ప్రారంభముననే యిప్పటిమహాభారతమును, ఇప్పటిగీతయును నొకరిచేతనే రచింపఁబడినవని సప్రమాణముగ నిరూపించితిని. ఈరెండుగ్రంథములు నొకరే రచియించిరి, ఒకకాలముననే పుట్టినవి యగుటవలన మహాభారతముయొక్క కాల మునుబట్టి గీతయొక్క కాలమును సైతము నిర్ణయముచేసినటులే యగును. కావున ఈభాగమున నిప్పటిమహాభారతగ్రంథకాలమును స్థిరపఱచుటకుఁ గలముఖ్యములైన ప్రమాణములను చెప్పి పిదప నిప్పటిగీతాగ్రంథకాలమును నిర్ణయము చేయుట కుపయోగించు ప్రమాణములను ప్రత్యేకముగ వ్రాసితిని. కావున మహాభారతము యొక్క కాలమును నిర్ణయించుటకుఁ గల ప్రమాణము లొకవేళ నెవరికైన సందిగ్ధ ములుగఁ దోఁచినను, గీతయొక్క కాలనిర్ణయమునకు దానివలన నేమియు బాధ యుండదు.

మహాభారతకాలనిర్ణయము —మహాభారత మనుగ్రంథ మతివిస్తీర్ణ మైనది; కాని యిప్పుడున్న మహాభారతమున కొంచెమెచ్చుతక్కువగ లక్షశ్లోక ములు గలవు. హరివంశమును సైతము గలిపినను లక్షసంఖ్య పూర్తి కానేరదని, రావు బహదూరు వైద్యునిచే వ్రాయఁబడినమహాభారతమునకు టీకవలె నుండు నాంగ్లేయ భాషకు భాషాంతరీకరణమైన గ్రంథముయొక్క మొదటిపరిశిష్టమున నిరూపింపఁ

బడినది.* అయినను భారతము మహాభారతమైనపిదప గొప్పగ్రంథముగ పరిణమిం చినగ్రంథమనేకస్థలములయందిప్పుడున్నదానివలెనే యుండునని నిరాటంకముగఁ జెప్పవచ్చును. ఈమహాభారతమునందు యాస్కునియొక్క నిరుక్తమును మనుసం హితయును, భగవద్గీతయందు బ్రహ్మసూత్రములును సల్లేఖింపఁబడిన వని పైనఁ జెప్పఁబడినది. ఇంతియె కాక, యిప్పుడు దానియొక్క కాలమును నిర్ణయించు టకు లభించుప్రమాణములేవి యన :—

౧. ఈపదునెనిమిదిపర్వములు గలిగినగ్రంథమును, హరివంశమును 'జావా' దేశమునకును, 'బాలీ బేటు' అనుదేశమునకును నాలుగైదుశతాబ్దములకంటె పూ ర్వమే కొనిపోఁబడినవి. ఆదేశములయందున్న ప్రాచీనమగు'కవి'యను భాషలోనికి భాషాంతరీకరణము చేయఁబడినవి. ఈభాషాంతరములలో ఆది, విరాట, ఉద్యోగ, భీష్మ, ఆశ్రమవాసి, ముసల, ప్రస్థానిక, స్వర్గారోహణము లను నెనిమిది పర్వ ములు బాలీబేటులో కలవు. వానిలోఁ గొన్ని ముద్రితములై యున్నవి. కవి భాషయందు భాషాంతరీకరణము చేయఁబడినను దానియందక్కడక్కడ మహాభా రతమునందలి మూలసంస్కృతశ్లోకము లుదాహరణమునకె వ్రాయఁబడియున్నవి. వీనిలో నుద్యోగపర్వమునందున్నశ్లోకములను నేను పరీక్షించి చూచితిని. అవి యన్నియుం బ్రస్తుతమందు కలకత్తాలో ముద్రితమైన మహాభారతమునందలి యుద్యోగపర్వములోని యధ్యాయములలో నచటనచట నక్కడక్కడ కాన్పించు చున్నవి. దీనిఁ బట్టి లక్షశ్లోకములు గలమహాభారత మిప్పటికి నాలుగుశతాబ్దము లకు (శకసంవత్సరములకు) పూర్వముననే, యనఁగ కనీసము రెండువందలసంవత్సర ములకంటె వెనుకనైనను భరతఖండమునం ప్రమాణభూతముగ నుండి యుండవచ్చు నని సిద్ధమగుచున్నది. కారణమేమన: అట్లు గానిచో జావాదేశమునకును బాలీబేటు దేశమునకును గొనిపోవ నవసరమేమి? టిబెట్ భాషలోనికి సైతము మహాభారతము భాషాంతరీకరింపఁబడెను; కాని యది దీనివెనుక చేయఁబడినది. †

* *The Mahabharata : a criticism* P. 185. రా. బ. వైద్యుల మహాభారతమునకు టీకాత్మకమగు నీపుస్తకమును తొలుదొలుత ప్రమాణముగఁ జూపెదను.

† జావా, బాలిబేటులందున్న మహాభారతము విషయమై *The Modern Review*, July 1914, pp. 32—38 అనుదానిలో వ్రాయఁబడినది, చూఁడుము. మఱియు టిబెట్ భాషయందలి మహాభారతముయొక్క సంపూర్ణమగు నుల్లేఖము Rockhill's *Life of the Buddha*, P. 228 note 1. లో వ్రాయఁబడినది.

౨. చేది సంవత్సరములు ౧౯౭, అనఁగా : ౩౬౭ శకాబ్దములు గల గుప్త రాజులయొక్క యొకశిలాశాసన మిప్పుడు కాన్పించినది. దానియందు మహాభారత మను గ్రంథము లక్షశ్లోకములు గలది యని స్పష్టముగ నిర్దేశింపఁబడినది. దానింబట్టి శకాబ్దములు ౩౬౭ నకు పూర్వమే యొకటి రెండు శతాబ్దములకు వెనుక నదియుండు నని కన్పట్టుచున్నది *

౩. ఇప్పుడు ప్రసిద్ధములైన భాసకవి నాటకములలోఁ బెక్కునాటకములు మహాభారతమునందలి యాఖ్యానములనుబట్టియే రచియింపఁబడినవి. అనఁగా: భాసునికాలమున మహాభారత ముండె ననియు, లోకులు దానిని ప్రమాణముగ నంగీకరించుచుండి రనియు స్పష్టమగుచున్నది. భాసకవికృత 'బాలచరిత' మను నాటకమున శ్రీకృష్ణుని బాల్యవృత్తాంతమును, గోపికలవిషయము నుల్లేఖింపఁబడినవి. కావున హరివంశముసైత మాకాలమున నుండి యుండవచ్చును. భాసుఁడు కాళిదాసుకంటె పూర్వకవి యనుట నిర్వివాదమైనది. భాసకృతనాటకములను సంపాదకుఁడగు పండిత. త. గణపతిశాస్త్రిచే భాసుఁడు చాణక్యునికంటె ప్రాచీనుఁడని స్వప్నవాసవదత్త యను నామముగల నాటకముయొక్క ప్రస్తావనయందు వ్రాయఁబడినది. కారణ మేమి యనఁగా: భాసుని నాటకమున స్పష్టముగఁ గాన్పించుచున్న యొకశ్లోకము చాణక్యునిచే రచియింపఁబడిన యర్థశాస్త్రమునందును కలదు. అక్కడ నది మఱియొకరిదని యుల్లేఖింపఁబడినది. కాని, ఈ కాలము సందిగ్ధమనినను, భాసకవికాలము క్రీస్తుశకమున రెండవది గాని, మూఁడవది గాని యగుశతకముకంటె నెక్కువ నూతన మని చెప్పుటకు వీలులేదని మాత్రమే నేను చెప్పుదును.

౪. అశ్వఘోషుఁ డను నొక బౌద్ధకవి శాలివాహనశకారంభమున పుట్టెనని బౌద్ధగ్రంథములనుబట్టి నిశ్చయింపఁబడినది. ఈయశ్వఘోషుఁడు బుద్ధచరిత్రమనియు, సౌందరానంద మనియు పేరు గలరెండు బౌద్ధధర్మబోధకములగు సంస్కృతమహాకావ్యములను రచించెను. అవి ప్రస్తుతమున ముద్రితములై ప్రసిద్ధిఁ గాంచియున్నవి. ఈరెండింటియందును భారతకథ యుల్లేఖింపఁబడినది.

---

* ఈశిలాలేఖనము *Inscriptionum Indicarum* అను గ్రంథముయొక్క మూఁడవఖండమందు ౧౩౪-వ పుటలో సంపూర్ణముగ వ్రాయఁబడినది. మఱియు శంకరబాలకృష్ణదీక్షితులవారిచే ప్రచురింపఁబడిన మహాభారతీయ జ్యోతిశ్శాస్త్రమునందు (పు. ౧౦౮) నుల్లేఖము చేయఁబడినది.

ఇంతియె కాక యశ్వఘోషునిచే రచియింపఁబడినట్లు చెప్పఁబడు, వజ్రసూచి కోపనిషత్తుయొక్క వ్యాఖ్యానరూపమగు నొకగ్రంథము కలదు. ఈవజ్రసూచి కోపనిషత్తు నతఁడే రచియించె ననియుఁ జెప్పవచ్చును. ప్రొ. వేబరనువాతఁ డీగ్రంథమును ౧౮౬౦-వ సంవత్సరములో జర్మనిదేశమునం దచ్చు వేయించెను. దానియందు హరివంశమునందలి శ్రాద్ధమాహాత్మ్యములోని "సప్తవ్యాధా దశార్ణేషు..." (హరి. ౨౪. ౨౦ మఱియు ౨౧) మొదలగు శ్లోకములును, మహాభారతములోని మఱికొన్ని శ్లోకములును (ఉదాహరణార్థమై మ. భా. శాం. ౨౬౧. ౧౭) వ్రాయఁబడినవి. దీనినిబట్టి శకకాలమునకు పూర్వమున హరివంశముతోఁ జేరి ప్రస్తుతముం గున్నలక్షశ్లోకములు గలమహాభారత ముండె నని కాన్పించుచున్నది.

౫. అశ్వలాయన గృహ్యసూత్రమునందు (౩. ౪. ౪) భారతమును, మహాభారతమును వేఱుగ నుల్లేఖింపఁబడి యున్నవి. బౌధాయనధర్మసూత్రములలో నొకస్థలమున (౨. ౨. ౨౬) మహాభారతమునందలి యయాతి-ఉపాఖ్యానము నందున్న యొకశ్లోకము వ్రాయఁబడినది (మ. భా. ఆ. ౭౮. ౧౦); కాని యీ యొక్క శ్లోకమునుబట్టియే బౌధాయనులకంటె పూర్వమున మహాభారత ముండె నని, నిశ్చయముగ నూహించుట సాధ్యము కాదని బుహ్లర్ దొర చెప్పుచున్నాఁడు; * కాని యట్లు చెప్పుట యుక్తమైనది కాదు. కారణమేమి యన: బౌధాయనులగృహ్యశేషసూత్రములయందు విష్ణుసహస్రనామము లుల్లేఖింపఁబడినవి. (బౌ. గృ. శే. ౧. ౨౨. ౮) ఇంతియేకాక యాసూత్రములలోనే (౨. ౨౨. ౯.) పిదప గీతలలోని "పత్రం పుష్పం ఫలం తోయం..." అను శ్లోకమును (గీ. ౯. ౨౬) వ్రాయఁబడినది. బౌధాయనసూత్రములయందున్న యీ యుల్లేఖము మొదట, కై. త్ర్యంబకగురునాథకాశేచేఁ బ్రచురపఱుపఁబడినది. † మఱియు దానింబట్టి బుహ్లర్ గారియొక్క పూర్వపక్షము నిర్మూలమగును. అశ్వలాయనునకును, బౌధాయనునకును మహాభారతము బాగుగఁ దెలియునని చెప్ప

* See Sacred Books of the East Series, Vol. XIV. Intro. p. XLI.

† కై. త్ర్యంబకగురునాథకాశే గారిసంపూర్ణలేఖము *The Vedic Magazine and Gurukula Samachar*, Vol. VII. Nos. 6, 7 pp. 528—532. అనుదానిలో ముద్రితమై యున్నది. ప్రొ. కాశే యని లేఖకుని పేరు పొరపాటున అచ్చువేయఁబడినది.

వెలసివచ్చెను. బౌధాయనుఁడు క్రీస్తుశకమునకంటె పూర్వమున సుమారు నాలుగు శతాబ్దముల ప్రాంతమున పుట్టి యుండునని బుహ్లరు చేతనే యితర ప్రమాణములను బట్టి నిశ్చయింపఁబడినది.

౬. మహాభారతమునందే విష్ణువుయొక్క యవతారములను చెప్పినచోట నాయవతారములలో బుద్ధునియొక్క పేరు లేదు. మఱియు నారాయణీయో పాఖ్యానమునందు (మ. భా. శాం. ౩౩౯.౧౦౦) దశావతారములయొక్క పేరు లున్నచోట 'హంస' అను ప్రథమావతారమును చెప్పి కృష్ణానంతరమున నొకసారే కల్కిని జేర్చి పది యను సంఖ్యపూర్తి చేయఁబడినది. అయినను వనపర్వమునందు కలియుగముయొక్క భవిష్యత్ స్థితిని చెప్పినప్పుడు, "ఏడూకచిహ్నా పృథివీ న దేవగృహభూషితా"—అనఁగా: భూమిపై దేవాలయములకు మాఱుగ నేడూకము లుండును—అని వర్ణింపఁబడినది. (మ.భా.వన. ౧౯౦.౬౭) బుద్ధునియొక్క కేశమును గాని, దంతమును గాని, యేదో యొకస్మరింపఁజేయునట్టివస్తువును గాని పాతిపెట్టి దానిపై కట్టిన స్తంభము గాని మందిరము గాని, లేక, యిల్లు గాని యేడూక మనబడును. దీనినే యీకాలమున మహారాష్ట్రభాషలో 'డాగోబా' యని చెప్పెదరు. డాగోబా యనుశబ్దము సంస్కృతి 'ధాతుగర్భ' (=పాళీ డాగబ) శబ్దముయొక్క యపభ్రంశము. 'ధాతు' యనఁగా: 'లోపల నునుపఁబడిన స్మారక వస్తువు' అని యర్థము. సింహళమునను బర్మాదేశమునను నిట్టి డాగోబాలు ప్రతిచోట్లను గలవు. దీనిం బట్టి బుద్ధుఁడు పుట్టినపిదపనైనను, నతని నవతారములలో లెక్కించుటకు పూర్వమునందైనను మహాభారతము పుట్టియుండ గొన్నించుచున్నది. మహాభారతమునందు బుద్ధుఁ డనియు, ప్రతిబుద్ధుఁ డనియు శబ్దము లనేకస్థలములయందుఁ బ్రయోగింపఁబడినవి. (శాం. ౧౯౪. ౫౮; ౩౦౭.౪౭; ౩౪౩.౫౨); కాని యాపదమునకు "జ్ఞాని, జ్ఞాత, లేక, స్థితప్రజ్ఞుఁడైనపురుషుఁడు" అని మాత్రమే యర్థ మచ్చట నిర్దేశింపఁబడినది. బౌద్ధధర్మములలోనుండి యీశబ్దములను గ్రహించినట్లు కన్పట్టదు. కరయేల? బౌద్ధులచేతనే యీశబ్దములు వైదికధర్మములలోనుండి గ్రహింపఁబడి యుండు నని యూహించుట కిదియొక ప్రబలమైనకారణము.

౭. మహాభారతముయొక్క నక్షత్రముల లెక్కకు కృత్తిక మొదలు గాని యశ్విని గాదు. (మ. భా. అను. ౬౪ మఱియు ౮౯). మేషము, వృషభము మొదలుగాఁ గలరాసుల లెక్కయును చెప్పఁబడలేదు. ఈవిషయము కాలనిర్ణయమును గుఱించి మిక్కిలి గొప్పది. కారణ మేమనఁ: గ్రీకుదేశీయులయొక్క సహవాసముచే మేష-వృషభాదిరాసుల ప్రచారము హిందూస్థానమునకు రాకపూర్వము

(అనఁగా: అలగ్జాండరు కాలమునకు పూర్వమున) మహాభారతగ్రంథము పుట్టి యుండునని దానింబట్టి సహజముగనే యూహింపఁబడును; కాని దీనికంటెను గొప్పది యగువిషయము మఱియొక టున్నది. శ్రవణము మొదలు నక్షత్రములను లెక్కించుటయే యనుగీతయందు (మ. భా. అశ్వ. ౪౪. ౨ మఱియు ఆది. ౭౧. ౩౪.) చెప్పఁబడినది. విశ్వామిత్రుఁడు శ్రవణము మొదలుకొని నక్షత్రములను లెక్కపెట్టుట నారంభించినట్లున్నది. అప్పుడు శ్రవణనక్షత్రము మొదలుకొనియే యుత్తరాయణ మారంభ మగుచుండుటచే నట్లు లెక్కింపఁబడెనని టీకాకారులు నుడివిరి. అంతకంటె నా స్థలమున వేఱొకయర్థము బాగుగ నుండనేరదు. వేదాంగ జ్యోతిషకాలమందు ధనిష్ఠానక్షత్రమున నుత్తరాయణ మారంభమగుచు నుండెను. ధనిష్ఠయం దుదగయనకాలము జ్యోతిర్గణితమును బట్టి శకకాలముకంటె పూర్వమున సుమారు ౧౫౦౦ సంవత్సరము లుండును. మఱియు జ్యోతిర్గణితమునుబట్టి యుదగయన మొకనక్షత్రము వెనుకఁ బడుటకు సుమారు ౧౦౦౦ వత్సరములు పట్టును. ఈలెక్కను బట్టి శ్రవణారంభమున నుదగయనము కాఁబోవుకాలము శకముకంటె పూర్వమున ౫౦౦ వత్సరము లుండును. అనఁగా: శకమునకు పూర్వము ౫౦౦ వత్సరముల ప్రాంతమునఁ మహాభారతము పుట్టి యుండునని గణితముచే నిరూపింప వచ్చును. కై. శంకరబాలకృష్ణదీక్షితుఁడు, తన భారతీయ జ్యోతిశ్శాస్త్రమునం దీవిధముననే యూహించినట్లు వ్రాసెను. (భా. జ్యో. పు. ౮౭-౯౦, ౧౧౧ మఱియు ౧౪౭ చూడు) ఈప్రమాణమునందలి విశేషమేమన: దీనింబట్టి ప్రస్తుత మహాభారతముయొక్క కాలము శకముకంటె ౫౦౦ సంవత్సరములకంటె పూర్వ మని చెప్పుటకు వీలులేదు.

౮. రావుబహదూర్ వైద్యునిచే వ్రాయఁబడిన మహాభారతముయొక్క టీకాత్మకమైన యింగ్లీషుగ్రంథములో చంద్రగుప్తుని కొలువుకూటమున (ఇ. స. పూర్వమందు సుమారు ౩౨౦ సంవత్సరములక్రింద) నుండినట్టి మెగస్థనీస్ అను పేరు గలగ్రీకున్యాయవాదికి మహాభారతమునందలి కథలు తెలిసియున్నవని నిర్దేశింపఁబడి యున్నది. మెగస్థనీసుయొక్క గ్రంథ మిప్పుడు సంపూర్ణముగ లభ్యపడదు; కాని యందుండి యితరులచే గ్రహింపఁబడినవచనముల నన్నిటిని సమకూర్చి మొదట జర్మనిభాషలో నచ్చొత్తించిరి. పిదప దానిని మక్క్రిండ్ల అనువాఁ డింగ్లీషునకు మార్చెను. ఈపుస్తకమునందు (పుట. ౨౦౦-౨౦౫) వర్ణింపఁబడినహిరాక్లీసనువాఁడె శ్రీకృష్ణుఁ డనియు, నతనిపూజ మెగస్థనీసుకాల

మున శౌరసేను లను జనులు చేయుచుండి రనియు, ఈ శౌరసేనిజనులు మథురలో నున్నారనియుఁ జెప్పఁబడినది.* ఇంతియేకాక హేరక్లీసనువాఁడు, డాయొనిసస్ అనుమూలపురుషునియొద్ద నుండి లెక్కింప, పదునైదవవాఁడై యున్నాఁడని దాని యందు చెప్పఁబడినది. మహాభారతమునందు (మ. భా. అను. ౧౪౭. ౨౫-౩౩) నిటులే శ్రీకృష్ణుఁడు దక్షప్రజాపతివద్దనుండి లెక్కింప పదునైదవపురుషుఁడని చెప్పఁబడినది. అయితే మెగస్థనీసు చేసిన కర్ణప్రావరణుఁడు, ఏకపాదుఁడు, లలాటాక్షుఁడు మొదలగు విలక్షణజనులయొక్క కాని (పు. ౭౪), లేక, బంగారమును త్రవ్వి తీయుచున్న చీమలయొక్క (పిపీలికా) గాని వర్ణనయును (పు. ౯౪) మహాభారతమునఁ గాన్పించుచున్నది. (మ. భా. సభా. ౫౧ మఱి ౫౨) దీనిని బట్టియు మఱికొన్ని యితరప్రమాణములను బట్టియు మహాభారతగ్రంథమే కాక శ్రీకృష్ణచరిత్రయును, శ్రీకృష్ణపూజయును మెగస్థనీసుయొక్క కాలమున ప్రచారములోనికి వచ్చియున్న దని స్పష్టమగుచున్నది.

---

* See M'Crindle's *Ancient India-Megasthenes and Arrian* pp. 200-205. మెగస్థనీసుయొక్క యీ వ్రాయుము పిదప నూతనశోధన వలన చమత్కారముగ దృఢపఱుపఁబడినది. బొంబయిరాజధాని Archæological Department యొక్క ౧౯౦౪-వ సం. Progress Report మాత్రము ఇక్కడి ప్రాశస్త్యము నొందినది. దానిలో గ్వాలియరుసంస్థానమునందలి భిలసా యనుపట్టణసమీపమున బెస్‌నగర్ అను గ్రామమునందున్న ఖాంబబాబా (స్తంభ రూపముగుకింద్రీ) అను గారుడధ్వజస్తంభమునందలి వ్రాఁతలో నాస్తంభ మెదుట వాసుదేవుని దేవాలయము హెలిఓడోరసు అనుపేరు గల నొకహిందూమతావలంబకుఁడగు నొకయవనునిచే (అనఁగా: ఒక గ్రీసుదేశస్థునిచే) స్థాపింపఁబడినది. ఆయవనుఁ డక్కడనున్న భగభద్రుఁడను రాజుయొక్క కొలువుకూటమున, తక్షశిలయం దుండిన అంటిఅల్కిడస్ అను పేరు గల గ్రీకురాజు తరపున రాయబారిగ నుండెనని వ్రాయఁబడినది. క్రీ. పూ. ౧౪౦-వ సం. అంటిఅల్కిడసు రాజ్యము చేయుచుండెనని వారినాణెములను బట్టియు యిప్పుడు నిశ్చయింపఁబడుచున్నది. కావున నాసమయమున వాసుదేవభక్తి ప్రచారములో నుండుటయే కాక, యవనులు సైతము వాసుదేవుని దేవాలయములు కట్టించిరని పూర్ణముగ తేర్పడినది. మెగస్థనీసునకే కాక పాణినికి సైతము వాసుదేవభక్తి స్మరణలో నుండెనని పూర్వమే చెప్పఁబడియే యున్నది.

పైనఁ జెప్పఁబడిన ప్రమాణములలో నొకదానితో నొకదానికి సంబంధము లేదనియు వేర్వేఱుగ నున్నవనియుఁ దెలిసికొంటిమేని ప్రస్తుతమున్న మహాభారత మెంత తగ్గించి లెక్కించినను శకమునకంటె పూర్వమున సుమారు ౫౦౦ సంవత్సరముల నాఁ డుండెనని నిస్సంశయముగఁ గన్పట్టును. కొన్ని శ్లోకములు పిదప నొక వేళ నెవ్వరైనను దానిలోఁ జేర్చియు నుండవచ్చును; కొన్నింటిని తీసివైచియు నుండవచ్చును; కాని ప్రస్తుతగీతయొక్క నొకానొక శ్లోకమును గుఱించినది కాదు. మొత్తముపై ముఖ్యగ్రంథమును గుఱించినది. మఱియు నీముఖ్యగ్రంథము శకకాలముకంటె నైదుశతాబ్దములు పూర్వముననే యుండెననుట యిపుడు సిద్ధ మగుచున్నది. గీతయనునది పూర్వగ్రంథముయొక్క భాగమే యనియు, దానిలో వెనుకఁ జేర్పఁబడినది కాదనియు, నీప్రకరణారంభముననే నేను నిరూపించితిని. అప్పుడు గీతకును నీకాలమే చెప్పవలసివచ్చును. మూలగీత దీనికంటె పూర్వము నుండవచ్చును. కారణ మేమనఁ దానియొక్క పరంపర బహు ప్రాచీనమై యుండవలయును అని యీప్రకరణముయొక్క నాల్గవభాగమునందు నిరూపింపఁబడినది; కాని యేమి చెప్పినను దానియొక్కకాలము, మహాభారతముకంటె పిదప నని చెప్పుట సాధ్యము కాదనువిషయము నిర్వివాదముగనే యున్నది. పైప్రసంగమును బట్టి మాత్రమే యీవిషయము సిద్ధము కానేరదు. ఇఁక నేమనఁ దానివిషయమై స్వతంత్రములగు ప్రమాణములుఁ గలవు.

గీతాకాలనిర్ణయము— పైనఁ జెప్పఁబడిన ప్రమాణములయందు గీతయొక్క స్పష్టమగునిర్దేశము లేదు. మహాభారతమునుబట్టి యీకాలము నిర్ణయింపఁబడినది. ఇప్పుడు గీత స్పష్టముగ నుల్లేఖింపఁబడిన ప్రమాణములను క్రమముగ నిచ్చి వ్రాయుచున్నాను; కాని, యంతకు మునుపే డా. తెలంగుచే గీత యాపస్తంబులవారికంటె మిక్కిలి ప్రాచీనమైనదని (అనఁగా: క్రీస్తునకు సుమారు 300 సంవత్సరములకంటె బహు ప్రాచీనమైనదని) నిశ్చయింపఁబడినదనియు డా. భాండారుకరుచే "వైష్ణవ శైవాదిమతములు" అను నొక యింగ్లీషుగ్రంథమున నెక్కువగా చర్చింపఁబడి యీకాలమే స్వీకరింపఁబడినదనియు చెప్పవలయును.* ప్రొ. గార్బే యనువాతఁడు తెలంగుచే నిశ్చయింపఁబడినకాలము సరి

* See Telang's *Bhagavadgita* S. B. E. Vol. VIII Intro. pp. 21 and 34; Dr. Bhandarkar's *Vaishnavism, Shaivism and other Sects*, p. 13; Dr. Garbe's *Die Bhagavadgita* p. 64.

యగునది కాదనియు నాలగీతలు క్రీస్తుకన్న పూర్వమున రెండవశతాబ్దమునం బుట్టెననియు, క్రీస్తుపుట్టినపిదప రెండుశతాబ్దములను వానిలో మార్పు కలిగిన దనియు చెప్పెను; కాని గార్బేయొక్క యీ ప్రమాణములు సరియైనవి కావని యీక్రింద వ్రాయంబోవు ప్రమాణములంబట్టి స్పష్టమగును.

౧. గీతల కిప్పుడు ఉపలభ్యమగు టీకలలోను, భాష్యములలోను శాంకరభాష్యము మిక్కిలి ప్రాచీనమైనది. శ్రీశంకరాచార్యులు మహాభారతమునం దున్న సనత్సుజాతీయమను ప్రకరణమునకును భాష్యము వ్రాసిరి. వారు తమ గ్రంథమున మహాభారతమునందున్న అనుగీత, మనుబృహస్పతిసంవాదము, శుకానుప్రశ్నము, వీనియందుండు వచనముల ననేకస్థలములయందు ప్రమాణముగ స్వీకరించిరి. కావున మహాభారతమును, గీతయును వారికాలమున ప్రమాణభూతములుగ నంగీకరింపంబడుచున్నట్లు స్పష్టమగుచున్నది. శ్రీశంకరాచార్యులయొక్క జన్మకాల మొక సాంప్రదాయికశ్లోకముయొక్క యాధారమును బట్టి ౭౧౦ శక సంవత్సరములైనట్లు స్థిరమగునని ప్రొ. కాశీనాథ బాపు పాఠకుగారిచే నిశ్చయింపబడినది; కాని మా యుద్దేశమును బట్టి యీకాల మింకను నూఱుసంవత్సరములు ప్రాచీనమయియుండ వలయును. కారణమేమి: సంక్షేపశారీరకముయొక్క 'దర్పణప్రకాశ' మను పేరు గలిగిన గ్రంథమునందు "తిష్యప్రయోగాసాన్వితశాకే," అనంగా: ౬౪౨ శక సంవత్సరమున శ్రీశంకరాచార్యులు గుహాప్రవేశము చేసిరని చెప్పంబడినది. మఱియు వారపుడాయువున, నాచార్యులవారి యాయుస్సు ౩౨ సంవత్సరములు గాన వారి జన్మకాలము ౬౧౦ శకసంవత్సరములని సిద్ధమగుచున్నది. ఈకాలమే ప్రొ. పాఠకునిచే నిశ్చయింపంబడిన కాలముకంటె మిక్కిలి సయుక్తికమై యున్నదని మాయూహ. మఱియు దానినిగూర్చి విస్తరించి విచారము చేయుట యిచట సాధ్యము కానేరదు. గీతలయొక్క శాంకరభాష్యములో ననేకులగు పూర్వటీకాకారులు ఉల్లేఖింపంబడిరి. మఱియు వారిమతములను ఖండించి గీతలకు నూతనమైన భాష్యమును రచించితి మని తమభాష్యారంభమునకే శ్రీశంకరులు వ్రాసియున్నారు. కావున శంకరులజన్మకాలము ౬౧౦ శకసంవత్సరములని యున్నను, ౭౧౦ యని యున్నను నంతకంటె పూర్వము రెండు, మూడు శతాబ్దములక్రిందటనైనను, అనంగా: నాలుగుశతాబ్దముల ప్రారంభమున గీత వెలువడియుండె ననుట నిర్వివాదముగనే యున్నది. ఇప్పుడింకను ప్రాచీనమని యొందఱెట్లు సమర్థింతురో చూతముగాక.

౨. కై. తెలంగు, కాళిదాసునకును, బాణభట్టునకును గీత తెలిసి యున్నదని నిరూపించియున్నాఁడు. కాళిదాసుని రఘువంశమునందలి (౧౦. ౩౧) విష్ణుస్తుతిలో "అనవాప్తమవాప్తవ్యం న తే కించన విద్యతే" అను శ్లోకము "నానవాప్తమవాప్తవ్యం" అను గీతలయందున్న (౩. ౨౨) శ్లోకముతో సదృశముగ నున్నది. మఱియు బాణభట్టుని కాదంబరియందు "మహాభారతమివానంతగీతాకర్ణనానందితనరం" అని యొక శ్లేషప్రధానమైన వాక్యమునందు గీత స్పష్టముగ నుల్లేఖింపఁబడినది. కాళిదాసునియొక్కయు, భారవియొక్కయు స్పష్టముగ నుల్లేఖము ౫౫౬ శకవత్సరములు గలయొక శిలాశాసనమున నుండుటవలన, కై. పాండురంగ గోవిందశాస్త్రి పారఖీ యనువాఁడు రచియించిన బాణభట్టునకు సంబంధించిన మరాఠీనిబంధనమున నిరూపింపఁబడినట్లు, బాణభట్టు, ౫౨౨ శకవత్సరముల ప్రాంతమున హర్షరాజుయొక్క సభయందుండెనని యిప్పుడు నిశ్చయింపఁబడినది.

౩. జావా బేటా యను ద్వీపమునకు కొనిపోఁబడిన మహాభారతమున నున్న భీష్మపర్వమునందు గీతాప్రకరణము కలదు. దానియందు గీతలలోని యాయా యధ్యాయములయందలి నూఱు-నూటయిరువదియైన శ్లోకముల మొదలి పదము చెందక యున్న వి.౧౨,౧౫,౧౬,౧౭ అధ్యాయములయందున్న శ్లోకములు మాత్రము దానియందు లేవు. అయినను అప్పటిగీతయు నిప్పటిగీతయు నొకటే యని చెప్పవచ్చును. కారణమేమన: కవి-భాషలోనికి భాషాంతరీకరింపఁబడిన గీతయందుండు సంస్కృత శ్లోకములు, నడుమనడుమ భాషాంతరీకరణమునకు నడ్డమగుటకో యనఁగాని, యుదాహరణకో యనఁగాని వ్రాయఁబడియున్నవి. అంతేగాని ఆసమయమున గీతలలో నీశ్లోకములు మాత్రమే కలవని యూహించుట యుక్తము కాదు. "డా. నరహర గోపాల సర్దేశాయీ" అను నాతఁడు జావా బేటా ద్వీపమునకు పోయినప్పుడీవిషయము నాతఁడు తెలిసికొనినట్లు కలకత్తాయందలి మాడరన్ రివ్యూ అను పేరుగల మాసపత్రికలోని ౧౯౧౪ సం. జూలై మాసపుపత్రికయందును, నంతమునుపు పునహాయందు ప్రచురింపఁబడు చిత్రమయజగత్తను మాసపత్రికయందును ప్రచురింపఁబడినది. దీనింబట్టి నాలుగైదు శతాబ్దములకంటె పూర్వమున సుమారు ౧౫౦౦ సంవత్సరముల నాఁడైనను మహాభారతమున భీష్మపర్వమునందు గీత యుండెననియు, దానియందున్న శ్లోకములు ప్రస్తుతము గీతలలోనికి క్రమక్రమముగ వచ్చినవనియు సిద్ధమగుచున్నది.

౪. ఈగ్రంథముయొక్క మొదటిప్రకరణమున, విష్ణుపురాణము, పద్మ

పురాణము మొదలగు గ్రంథములలో నుండు భగవద్గీతశైలి ననుసరించి రచియింపఁ బడిన యితరములగు గీతలు గాని, లేక, గీతయొక్క యుల్లేఖములు గాని యివి యివి యని స్పష్టముగఁ జెప్పఁబడినవి. భగవద్గీత నిటు లనుకరించుట కాకాలమందు భగవద్గీత ప్రమాణమును, పూజ్యమును నై యుండుటయే కారణము. లేనిచో నెవరును దాని ననుకరింపనే యనుకరింపరని స్పష్ట మగుచున్నది. కావున నీపురాణములలో మిక్కిలి ప్రాచీన మగుపురాణముకంటెను భగవద్గీత రెండుమూఁడునందలసంవత్సరము లైనను ప్రాచీనమై యుండవలయు నని సిద్ధ మగుచున్నది. పురాణకాలము యొక్క ప్రారంభము క్రీస్తుశకమునందలి రెండవశతాబ్దమునకంటె నెక్కువ నవీన మనుటకు వీలుగాదు. కావున గీతయొక్క కాలము శకారంభముకంటె కొంచె మైనను ప్రాచీనముగ నుండవచ్చును.

౫. కాళిదాసబాణులకు గీత తెలిసియున్నదని పైన చెప్పఁబడినది. కాళిదాసునకంటె పూర్వమున, భాసకవినాటకములు మాత్రమే ప్రసిద్ధములు. వానిలో 'కర్ణభార' మనుపేరు గలనాటకమున—

"హతో౽పి లభతే స్వర్గం జిత్వా తు లభతే యశః,
ఉభే బహుమతే లోకే నాస్తి నిష్ఫలతా రణే":

అను పండ్రెండవశ్లోకము గీతలయందున్న "హతో వా ప్రాప్స్యసి స్వర్గం." (గీ. ౨.౩౭) అనశ్లోకముతో సమానార్థకముగ నున్నది. మఱియు భాసకవికి మహాభారతముయొక్క పూర్ణపరిచయ ముండునటు లాతనియితరనాటకముల వలన స్పష్టమగు చుండుటచే, పైన చెప్పఁబడిన శ్లోకము గీతలయందున్న శ్లోకమును జూచియే వ్రాసియుండునని నిస్సంశయముగ నూహింపవచ్చును. అనఁగా: భాసకవికంటె పూర్వమందు నితము మహాభారతమును, గీతయు నుండెనని సిద్ధ మగుచున్నది. భాసకవియొక్కకాలము శకమునకు పూర్వమున రెండుమూఁడు శతాబ్దము లై యుండునని పండిత, త. గణపతిశాస్త్రిచేత నిశ్చయింపఁబడినది; కాని యితనికాలము శకానంతరము నొకటిరెండుశతాబ్దము లై యుండవలయునని యనేకు లనుచున్నారు. ఈయనేకులు చెప్పునదియే సత్య మనినను, భాసునికంటె పూర్వమున నొకటి రెండుశతాబ్దము లైనచో, శకారంభము భారతము గీతయు సర్వమాన్యము లగుగ్రంథముల యుండె నని పైనచెప్పిన ప్రమాణములవలన సిద్ధ మగును.

౬. కాని దీనికంటె సుస్పష్టి (అనఁగా: ప్రాచీన గ్రంథకారులు గీతల యందలి శ్లోకములను గ్రహించుటచే) బలవత్తరమగు ప్రమాణములను,

డా. త్ర్యంబకగురునాథకాళేగారు గురుకులముయొక్క 'వైదిక మాగజైన్' అను పేరు గలిగిన నాంగ్లేయమాసపత్రికయందు (పుస్తక. ౭ అంక ౬—౭. పుట. ౫౮౯—౫౯౭, మార్గశీర్షమును పౌషమును, సంవత్ ౧౯౭౦.) ప్రచురించిరి. వీ రిట్లు ప్రచురింపక మునుపు గీతలయొక్క యుల్లేఖము, సంస్కృతకావ్యములకంటెను, పురాణములకంటెను, ప్రాచీనమగు నే గ్రంథమునందును నుదాహరణార్థమై యున్నట్లు కనఁబడదనియు, సూత్రగ్రంథములయందును కానరాదనియు, నాకారణమున సూత్రకాలము సమాప్తమైనపిదప క్రీస్తుశకముకంటె పూర్వమున రెండవశతాబ్దముకంటె నధిక ప్రాచీనకాలమున గీత పుట్టియుండదనియు పాశ్చాత్త్య సంస్కృత పండితులు తలఁచుచుండెడివారు; కాని, డా. కాళేగారి యీయభిప్రాయము తప్పని నిరూపింపఁబడినది. బౌధాయన గృహ్యశేషసూత్రమున (౨. ౨౨. ౯)—

దేశాభావే ద్రవ్యాభావే సాధారణే కుర్యాన్మనసా వార్చయేదితి. తదాహ భగవాన్—

"పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః." ఇతి

అని గీతలలోని (౯. ౨౬) శ్లోకము "తదాహ భగవాన్" అని స్పష్టముగ జెప్పఁబడినది; మఱియు పిదప భక్తిముఖ్యములైన యీమంత్రములను జెప్పవలయును— భక్తిమద్భిః ఏతాన్ మంత్రా నధీయీత—అని చెప్పఁబడినది. మఱియు నిగృహ్యసూత్రముననే యీప్రశ్నము కడపట "ఓం నమో భగవతే వాసుదేవాయ" అను ద్వాదశాక్షరమంత్రమును జపించినచో నశ్వమేధఫలము లభించునని చెప్పఁబడినది. దీనినిబట్టి బౌధాయనులకంటెను పూర్వమునుండియే గీత ప్రచారములో నున్నదనియు, వాసుదేవపూజయును నెల్లవారిచే నంగీకరింపఁబడుచుండెననియు పూర్తిగ సిద్ధమగుచున్నది. ఇంతియకాక బౌధాయనులచే రచియింపఁబడిన పితృమేధసూత్రములలో తృతీయ ప్రశ్నారంభమునందె—

"జాతస్య వై మనుష్యస్య ధ్రువం మరణమితి విజానీయాత్ తస్మాజ్జాతే
న ప్రహృష్యేన్మృతే చ న విషీదేత్".

అనువాక్యము కలదు. దానిని వారు "జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ, తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి" అను గీతలయందున్న శ్లోకమునుం బట్టి యూహించి యుందురని సహజముగఁ గన్పట్టును. మఱియు పైన చెప్పఁబడిన సూత్రము నైనను గీతయందలి "పత్రం పుష్పం" అను శ్లోకమును జూచియే వ్రాసియుండు ననుట నిస్సంశయముగఁ జెప్పవచ్చును. మహా

భారతముననే యున్నయట్టి యొక శ్లోకము బౌధాయనసూత్రములయందుఁ గాన్పిం
చుచున్న దని పైనఁ జెప్పఁబడియున్నది. బౌధాయనుల కాల మాపస్తంబుల
కాలముకంటె పూర్వ మొకటి రెండుశతాబ్దంబులై యున్నది. ఆపస్తంబుల
కాలము క్రీస్తుకంటె పూర్వమునందు మూఁడుశతాబ్దములకన్న లోపుగా నుండఁ
గూడ దని బ్యూలరుదొర నిశ్చయించెను;* కాని యీకాల మింకను కొంత
నవీన మని చెప్పవలయునని తెలఁజెదను. కారణమేమన: మహాభారతమునందు
మేషవృషభాదిరాసులవే ఉల్లేఖింపఁబడలేదు. బౌధాయనులయొక్క "మీన
మేషయోః మేషవృషభయో ర్వా వసంతః" అనువచనము కాలమాధవమున
వ్రాయఁబడినదని, కై. శంకర బాలకృష్ణ దీక్షితులయొక్క జ్యోతిశ్శాస్త్రమునం
దును (పు. ౧౨౭) చెప్పఁబడినది. దీనిబట్టి మహాభారతము బౌధాయనులకంటె
ప్రాచీన మైనది యనియు, రాశినామములకంటె పూర్వమున సుమారు నాలుగు
శతాబ్దముల నాఁడైనను బౌధాయనులును, సుమారు రెండుశతాబ్దముల నాఁడు మహా
భారతమును గీతయు నుండియుండవలయు నని నిశ్చయముగ నూహింపఁబడినది.
కై కాశీగారు బౌధాయనులకాలము క్రీస్తునకు పూర్వ మేడెనిమిది శతాబ్దము
లని చెప్పిరి; కాని ఆ సమయమునది కాల రాశిసంబంధమగు బౌధాయనవచ
నము కాశీగారు గమనింపలేదు.

౩. పైఁ జెప్పిన ప్రమాణములనుబట్టి యిప్పుడుండు గీత శకముకంటె పూర్వ
మైదుశతాబ్దముల నాఁడుండెననియు, బౌధాయనులకు నాశ్వలాయనులకును దెలిసియే
యున్న దనియు, నది మొదలు తుదకు శ్రీశంకరాచార్య సమయము దానిపరంపర
యెడతెగక యుండుటయు నిరూపింపవచ్చుననియు, తెలవారికి స్పష్టముగఁ గాన్పిం
చును; కాని యీనిరూపణ మంతయు వైదికధర్మగ్రంథములలోనిది. ఇఁక సం
నిరూపింపఁబోవు ప్రమాణము లవైదికేతర గ్రంథములలోనివి, అనఁగా: బౌద్ధ
వాఙ్మయములోనివి; గాన వానిచే గీతయొక్క పైఁజెప్పిన ప్రాచీనత్వ మత్యధిక బలవ
త్తరమును, నిస్సందేహమును నగును. బౌద్ధధర్మములకంటె పూర్వమునందే, భాగ
వతధర్మము ఉదయించి ప్రబలినను విషయమున 'బ్యూలర్' పండితునియొక్కయు,
ప్రసిద్ధుఁడగు ఫ్రెంచి పండితుఁడగు 'సెనార్ట్' అనువానియొక్కయు మతములు
పూర్వమున చెప్పఁబడినవి. బౌద్ధధర్మము లెట్లు వృద్ధి పొందినదియు, హిందువుల
ధర్మములలో నవి యెట్లు సంబంధమునదియు, మొదలగువిషయములను దీనికి

* See Sacred Books of the East Series, Vol. II. Intro. p. xliii. and also the same Series Vol. XIV. Intro. p. xliii.

వెనుకఁ జెప్పఁబోవు ప్రకరణభాగమున ప్రత్యేకముగ విచారించితిని. ఈకాలమున గీతయొక్క కాలసంబంధములో మాత్ర మెంత యుల్లేఖించుట యావశ్యక మగునో యంతమాత్రమే సంక్షేపముగ వ్రాయుచున్నాను. భాగవతధర్మములు బౌద్ధధర్మములకంటె ప్రాచీనము లైనను అంతమాత్రముచే గీతలు బుద్ధునికంటె పూర్వమున బుట్టినవని నిశ్చయము కానేరదు. కారణ మేమన: భాగవతధర్మములును, గీతాగ్రంథమును నొకకాలముననే పుట్టిన వని చెప్పుటకు నిర్దుష్టము లైన ప్రమాణములు లేవు. కావున బౌద్ధగ్రంథకారులు, గీతాగ్రంథమును స్పష్టముగ నెన్నుటనైన నుద్దేశించిరా? లేదా? యని విచారించుట యావశ్యకము. బౌద్ధగ్రంథములయందు నాలుగు వేదములును, వేదాంగములును, వ్యాకరణమును, జ్యోతిషమును, ఇతిహాసమును, నిఘంటువును, మొదలగు వైదికధర్మములను బోధించు గ్రంథములు బుద్ధునికాలమునకు పూర్వమే పుట్టిన వని స్పష్టముగ వ్రాయఁబడినది. కావున వైదికధర్మములు బుద్ధునికంటె పూర్వమందే పూర్ణ[illegible] యుండెననుట నేమియు సందేహము లేదు. తదనంతరమందు బుద్ధుఁడు కనిపెట్టిన నూతనమార్గము ఆధ్యాత్మదృష్టిచే, అనాత్మవాదముగ నున్నను, ఆచారదృష్టిచే ఉపనిషత్తులలోని సన్న్యాసమార్గమే దాని యందు ననుకరింపఁ బడినదని కడప నుండు ప్రకరణభాగమున నిరూపింపఁదగును; కాని యశోకునియొక్క కాలమున బౌద్ధధర్మములయొక్క యీస్థితి మారుటచే బౌద్ధభిక్షువులు [illegible] ధర్మప్రచారము, పరోపకారము మొదలగు కార్యములను [illegible] గ్రీసుదేశములవఱకును వ్యాపించినట్లు కాన్పించుచున్నది. అరణ్యములో నుండుట మాని లోకసంగ్రహార్థము కార్యములను చేయుటకు బౌద్ధయతులు ప్రవర్తించిరని యిప్పటికిని బౌద్ధధర్మేతిహాసములయందలి గొప్పవిషయము. బౌద్ధధర్మములను బోధించు ప్రాచీనగ్రంథములను జూచిన మేని, పూర్వము యతిత్వావస్థను బొందిన భిక్షు లేమియుఁ జేయక ఖడ్గవిషాణమువలె వనమున నుండవలయు నని సుత్తనిపాతలలో ఖగ్గవిసాణసుత్తమందు చెప్పఁబడినది. మహావగ్గమునందు (౫. ౧. ౨౭) బుద్ధుని శిష్యుఁ డగు సోణకోళివిసునియొక్క కథయందు "నిర్వాణపదమును బొందినభిక్షువు 'కతస్స పటిచయో నత్థి కరణీయం న విజ్జతి'—ఏమియు చేయవలసిన యావసరముండదనియు, చేసినదానిని [illegible] భోగింప నవసరము లే"దనియు చెప్పఁబడినది. ఇది శుద్ధసన్న్యాసమార్గము. దీనికి నౌపనిషదికసన్న్యాసమార్గములో పూర్ణమైన సామ్యము కలదు. "కరణీయం న విజ్జతి" యను వాక్యము "తస్య కార్యం న విద్యతే" అను గీతావాక్యముతో సమానార్థక మగుటయే కాక, యందలి శబ్దములును నవియే

ధైయున్నట్లు కాన్పించుచున్నవి; కాని బౌద్ధభిక్షువులయొక్క మొట్టమొదటి యీ సన్న్యాసపరమగు నాచారమును మార్చుకొని వారు పరోపకార మనుకార్యమును చేయ నారంభించినపుడు ప్రాతమతమునకును, క్రొత్తమతమునకును వివాదము వెలువడినది. అంత ప్రాచీనులు తమమార్గము గొప్పమార్గ మని (వృద్ధపంథ యనెడివారు. నవీనులు తమమార్గమునకు 'మహాయాన' మని పేరిడికొని ప్రాచీపంథము 'హీనయానము' (అనఁగా: తక్కువమార్గము) అనెడివారు. అశ్వఘోషుడీమహాయానపంథలోనివాఁ డగుటచే బౌద్ధయతులు పరోపకారకార్యమును చేయవలయు ననుమతి మాతినికి సమ్మతముగ నుండెను. కావున సౌందరానందకావ్యముయొక్క చివర నందునకు ప్రవ్రజ్యను పొందినపిదప నాతనికి మొదట—

“అవాప్తకార్యోఽసి పరాంగతింగతో న తేఽస్తి కించిత్కరణీయమణ్వపి,”

“నీకార్యము నెరవేరినది. ఉత్తమగతి నీకు లభించినది. ఇప్పుడు నీకు (స్వీయమైనది) తిలమాత్రమైనను కర్తవ్యము మిగులలేదు”, (సౌం. ౧౮. ౫౪) అనియు—

“విహాయ తస్మాదిహ కార్యమాత్మనః కురు స్థిరాత్మన్ పరకార్యమప్యథో.”

“కావున నిపుడు నీకార్యములను వదలి స్థిరబుద్ధి గలవాఁడవై పరకార్యములను జేయుము” అని బుద్ధుఁడు చెప్పినట్లు స్పష్టముగఁ గాన్పించుచున్నది. (సౌం. ౧౮. ౫౭). బుద్ధుఁడు ప్రాచీనగ్రంథములలోఁ జెప్పినట్టి త్యాగపరమగు నుపదేశమును, [illegible] దరానందకావ్యమున [illegible] బుద్ధునిచే [illegible] మును [illegible] ముగ [illegible] నున్నవి. ఈయశ్వఘోషునియొక్క సిద్ధాంతము మూఁడవ యధ్యాయమునందున్న “తస్య కార్యం న విద్యతే...తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర.” —“నీవు చేయఁదగిన దేదియు లేదు; కావున ప్రాప్తములగు కర్మములను నిష్కామబుద్ధితోఁ జేయుము” (గీ. ౩. ౧౭, ౧౯) —అను సిద్ధాంతముతో నర్థమాత్రముతోనే కాక శబ్దములతో సైతము సామ్యమును బొందియున్నది. దీనిఁబట్టి యశ్వఘోషుఁ డీసిద్ధాంతమును గీతనుండి గ్రహించి యుండవచ్చునని యూహింపవలసియున్నది. కారణమేమన: అశ్వఘోషునికంటె పూర్వమునే మహాభారతము కలదని నిరూపింపఁబడినది. మఱియొక [illegible] ప్రమాణమునే యవలంబించి చూపెదను. ఇంక నేమన: బౌద్ధులయొక్క మొదటి సన్న్యాసమార్గమునందు మహాయానపంథయందే [illegible] కర్మయోగపరమగు సిద్ధాంతము మహాయానపంథకు ప్రముఖపురస్కర్తయైన నాగార్జునునకు గురువగు రాహుల

భద్రునకు మొదటఁ దోఁచుటకు 'జ్ఞాని యగు శ్రీకృష్ణుఁడును, గణేశుఁడును' కారణ భూతు లైరని తారానాథుఁ డనుపేరుగల్గి టిబెట్‌భాషలో నున్న బౌద్ధధర్మీయుల బౌద్ధధర్మములయొక్క యితిహాసమున వ్రాయఁబడినది. ఈగ్రంథము రష్యను భాషలో నుండి జర్మనుభాషకు భాషాంతరీకరణము గావింపఁబడినది. ఇంగ్లీషు భాషలో లేదు. దానిభాషాంతరీకరణమును డా. కెర్ను అనువానిచే ౧౮౯౬ సంవత్సరమున వ్రాయఁబడినబుద్ధధర్మములను బోధించు గ్రంథమునుండి గ్రహించితిని.* ఇప్పటి శ్రీకృష్ణుఁ డనుపేరుగల భగవద్గీతయే యుద్దేశింపఁబడినదని డా. కెర్ను చెప్పుచున్నాఁడు. మహాయానపంథయొక్క బౌద్ధగ్రంథములలో 'సద్ధర్మపుండరీక' మనుపేరుగల గ్రంథమునందును భగవద్గీతలయందున్న శ్లోకములవంటి కొన్నిశ్లోకములు గలవు; కాని దీనియొక్కయు, నితరవిషయములయొక్కయు విచారము రాఁబోవు ప్రకరణభాగమునఁ జేయఁబడియున్నది. మూలబౌద్ధధర్మములు సన్న్యాసప్రధానములై యుండెను, దానినుండి భక్తిప్రధానము, కర్మప్రధానము నగుమహాయానపంథ బయలు వెడలుటకు భగవద్గీత కారణమైనదని బౌద్ధగ్రంథకారులే చెప్పిరి. అశ్వఘోషునియొక్క కావ్యమున నున్నవిషయములను, గీతలయందున్న విషయములకును [illegible] సామ్యమును బట్టియు, దానికి ప్రాబల్యము వచ్చెనని మాత్రమే యిట్లుఁ జెప్పఁగలిగియున్నది. మహాయానపంథను ప్రథమప్రవర్తయైన నాగార్జునుఁడు శకమునకు సుమారు నూఱు, నూటయేఁబది సంవత్సరములు పూర్వము పుట్టియుండెనని పాశ్చాత్యపండితులు చెప్పుచున్నారు. ఈమహాయానమార్గము [illegible] కాలమున నై యుండవలయు నని స్పష్టముగు మన్నది. అంతేగాక భగవద్గీత మహాయానబౌద్ధపంథ బయలువెడలుటకంటె పూర్వమున — [illegible] పూర్వమునందే — అనఁగా క్రీస్తుకు పూర్వము మూఁడునాలుగుశతాబ్దముల నాఁటికి పుట్టియుండవలయునని బౌద్ధగ్రంథములను బట్టియు, బౌద్ధగ్రంథకారులు స్వయముగ వ్రాసిన బౌద్ధగ్రంథముల యితిహాసమును బట్టియు స్పష్టముగ సిద్ధమగును.

పైన చెప్పినప్రమాణముల నన్నిటిని విచారించిన మీఁదట ప్రస్తుతమున్న భగవద్గీత, శకమునకు పూర్వము ఐదుశతాబ్దములనాఁడు పుట్టియుండిన దనువిషయమై

* See Dr. Kern's *Manual of Indian Buddhism*, Grundriss, III. 8. p. 122. మహాయానపంథయొక్క 'అమితాయుసుత్త' యను పేరు గలిగిన ముఖ్యగ్రంథము చీనాభాషలో ఇ. స. ౧౪౮ సుమారున భాషాంతరీకరణము గావింపఁబడినది.

రీతివిధమగు సంశయము నుండదు. డా. భాండారకరు, కై. తెలంగు, రా. బ. చింతామణిరావు వైద్య, కై. దీక్షితులు ననువారియొక్క మతము చాలవఱ కిట్టిదే యున్నదనియు, నదియే యీప్రకారమున గ్రాహ్యమనియుం జెప్పవలయును. ప్రొ. గార్బెయొక్క మతము మాత్రము వేఱు. దాని కాధారము గీతయందలి నాల్గవయధ్యాయమునందున్న సంప్రదాయపరంపరను దెలుపుశ్లోకములోనే “యోగో నష్టః”—అనఁగా: యోగము నశించినది—అనువాక్యమును గైకొని యచ్చో యోగశబ్దార్థము ‘పాతంజలయోగ’మని చెప్పెను; కాని, యోగశబ్దమున కచ్చో పాతంజలయోగమని యర్థము కాదు, ‘కర్మయోగమే’ యర్థమని నేను పూర్వమందే సప్రమాణముగ నిరూపించితిని. కావున, ప్రొ. గార్బెయొక్క మతము తప్పని యగ్రాహ్యమునై యున్నది. ఇప్పటి గీతలయొక్క కాలము శకకాలమునకు పూర్వమందు నైదుశతాబ్దములకుఁ దిగువకు మారుటకు సాధ్యము కాదని నిర్వివాదమై యున్నది. మూలగీత దీనికిఁ బైతము కొన్ని శతాబ్దములైనను తప్పక ప్రాచీనమైనదిగ నుండవలయునని యీనుకటి ప్రకరణములోఁ జెప్పఁబడినది.

భాగము ౬—గీత - బౌద్ధగ్రంథములు.

ఇప్పటి గీతకాలనిర్ణయమునకుఁ బనికివచ్చు ప్రస్తావనము నెత్తుకొని బౌద్ధగ్రంథములనుబట్టి నిశ్చయించుటకు, గీతయొక్కయు, బౌద్ధగ్రంథములయొక్కయు, తేక, బౌద్ధధర్మములయొక్కయు సామాన్యముగ సాదృశ్యవైదృశ్యముల నిచ్చో విచారించుట కొంత యావశ్యకము. గీతయందుఁ జెప్పఁబడిన స్థితప్రజ్ఞుఁడు, ప్రవృత్తిమార్గములో నుండుటయే శాస్త్రములయందలి విశేషమని పూర్వమున ననేకపర్యాయములు చెప్పఁబడినది; కాని యీవిశేషగుణమును క్షణమాత్ర మొకప్రక్క నునిచి యట్టి పురుషుని మానసికములును, దేహికములునైన సుగుణములనే విచారించినచో గీతయందు వర్ణింపఁబడిన స్థితప్రజ్ఞునియొక్కయు (గీ. ౨. ౫౫-౭౨), బ్రహ్మనిష్ఠుఁడగు పురుషునియొక్కయు (౫. ౧౮-౨౮; ౫. ౧౫-౨౨), భక్తియోగియొక్కయు (౧౨. ౧౩-౧౯) లక్షణములయందును, నిర్వాణపదమునకుఁ గర్తయగు సన్న్యాసియొక్కయు, అనఁగా: పూర్ణావస్థను బొందిన బౌద్ధభిక్షువుయొక్కయు వేర్వేఱగు బౌద్ధగ్రంథములయందుఁ జెప్పఁబడిన లక్షణములయందును విలక్షణమైన సామ్యమున్నట్లు కనఁబడుచున్నది. (ధమ్మపద

శ్లో. ౩౬౦-౪౨౩ మఱియు సుత్తనిపాతలలో మునిసుత్తను, ధమ్మికసుత్తను చూడుడు.) వేరొకలా? స్థితప్రజ్ఞునివలెనే సత్యమగు భిక్షువు 'శాంతుఁడును', 'నిష్కాముఁడును', 'నిర్మముఁడును', 'నిరాశియు' (నిరస్సిత), 'సమదుఃఖసుఖుఁడును', 'నిరారంభుఁడును', 'అనికేతనుఁడును', లేక, 'అనివేశనుఁడును', లేక, 'సమనిందాస్తుతియు', 'మానావమానములను, లాభాలాభములను సమములైనవానిగ నెన్నువాఁడును' నై యుండునని యున్నదంతటియుఁ, గొంచెము శబ్దసామ్యముంబట్టియు స్పష్టమగుచున్నది. (ధమ్మపద ౪౦, ౪౧ మఱియు ౯౧; సుత్తని. మునిసుత్త ౧. ౭ మఱియు ౧౪; ద్వయతానుపస్సనసుత్త ౨౧-౨౩; మఱియు వినయపిటక చుల్లవగ్గ. ౭. ౪. ౭. చూడుడు.) జ్ఞానికి ప్రకాశముగఁ దోఁచునదియే యజ్ఞాని కంధకారముగఁ దోఁచును—"యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ" (గీ. ౨. ౬౯) ఈవిచారము ద్వయతానుపస్సనసుత్తయందలి ౪౦-వ శ్లోకమునందును, "అనోసనేచ్యో న నోనేతి"—అనఁగా: తాను త్రాసమును బొందఁడు, లోకులను స్వయము త్రాసమును బొందింపఁడు—అని గీతలయందున్న "యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః" (గీ. ౧౨. ౧౫) అనువర్ణనతో సమానమగు వర్ణనమును, మునిసుత్తయందు ౧౦-వ శ్లోకమునఁ జెప్పఁబడినది. అటులే సల్లసుత్తయందు "పుట్టినవాఁ డెల్లను గిట్టును" అనియు, లేక, "భూతములయొక్క యాదియు నంతమును నవ్యక్తము గాన దానిని గుఱించి శోకించుట వ్యర్థ" మనియు (సల్లసుత్త ౧ మఱియు ౯; మఱియు గీ. ౨. ౨౭ మఱియు ౨౮) మొదలగు గీతలయందలివిచారమే కొంచెము శబ్దభేదముతో స్పష్టమగుచున్నది. మఱియు గీతలయందలి దశమాధ్యాయమునందును, అనుగీతలయందును (మ. భా. అశ్వ. ౪౩, ౪౪) "సర్వోత్తమవస్తువులలో సూర్యుఁడను, నక్షత్రములలో చంద్రుఁడను, వేదమంత్రములలో గాయత్రిని" అను మొదలగు వర్ణనయంతయు నావిధముననే, సేలసుత్తయొక్క ౨౧, ౨౨ శ్లోకములయందును మఱియు మహావగ్గ ౬. ౩౫. ౮. అను గ్రంథమునందును చేయఁబడియున్నది. ఇంకను పెక్కు శబ్దసాదృశ్యములును, అర్థసాదృశ్యములును, మి. తెలంగనువారిచే రచింపఁబడిన గీతలయొక్క యింగ్లీషుభాషాంతరములోఁ జేర్చిన టిప్పణిలో నిరూపింపఁబడినవి. అయిన నీసాదృశ్యము లిటుల యేల యున్నవాయని యనియు, నీ విచారము మొదట బౌద్ధములోనిదా? లేక, వైదికధర్మములలోనిదా? యనియు, దానినిబట్టి యేమని యూహింపవలయు? ననియు, నిటులే యనేకవిధముల బయలువెడలువిష

యములను నిర్ణయించుట కిప్పుడున్న సాధనములు చాలనివగుటచే నైనఁ జెప్పిన చమత్కారకారకములగు శబ్దసాదృశ్యమును, నర్థసాదృశ్యమును నిరూపించుట కంటె, కై. తెలంగుగారు విషయములో విశేషమేమియు వ్రాయలేదు; కాని యిప్పుడున్న బౌద్ధధర్మములవిషయమై కలిగిన విశేషజ్ఞానమును బట్టి యీప్రశ్నముయొక్క నిర్ణయము సమన్వయించును. కావున బౌద్ధధర్మములయొక్క, యీజ్ఞానము నిచ్చో సంక్షేపముగఁ జెప్పుచున్నాము. కై. తెలంగుగారు చేసిన యింగ్లీషు భాషాంతరమున ప్రకటింపఁబడిన "ప్రాచ్యధర్మగ్రంథమాల" యందే పిదప ప్రాచ్య విద్వాంసులచేఁ బ్రకటింపఁబడిన యింగ్లీషుభాషాంతరములను బట్టి చాలవఱకీజ్ఞానము సంగ్రహింపఁబడినది. ప్రమాణార్థమై చూపింపఁబడిన బౌద్ధగ్రంథములయొక్క స్థలనిర్దేశము సైత మీమాలయందున్న భాషాంతరముల ననుసరించియే యున్నది. కొన్నిస్థలములయందున్న పాళీభాషయందలిశబ్దములు గాని, వాక్యములు గాని, పాళీభాషలోని మూలగ్రంథములనుబట్టి వ్రాయఁబడినవి.

జైనధర్మములవలె బౌద్ధధర్మములును వైదికధర్మములను తండ్రియందుండి తనకు రావలసినంతసంపత్తును పంచుకొని, కాలాంతరమునఁ వేఱున్నకొమారుని వలె నున్నవి. అనఁగా: అవి పరకీయములు కావనియు, తత్పూర్వమందున్న బ్రాహ్మణధర్మములయందే యుత్పన్నమై యొకకాలమునందే యనియు విదితయము నిస్సంశయముగ సిద్ధమైనది. సింహళము, బ్రహ్మదేశములో నున్నమహావంశ, లేక, దీపవంశాది ప్రాచీనపాళీగ్రంథములయందున్న బుద్ధనిర్వాణకాలాద్యమేలిన రాజులయొక్కయు గురుశిష్యపరంపరయొక్కయు వర్ణనను బట్టి లెక్కించి చూచితిమేని గౌతమబుద్ధుఁడు ౮౦ సంవత్సరములవయస్సు గలవాఁడై క్రీస్తుశకమునకు పూర్వము ౫౪౩-వ సంవత్సరమున మరణమునుబొందినట్లు నిష్పన్నమగుచున్నది; కాని వీనిలో కొన్నివిషయము లసంబద్ధములై యున్నవి. కారణమేమనఁ: ప్రొ. మాక్సుమల్లరను సమనశాండీగణితమును సూక్ష్మముగఁ జర్చించి బుద్ధునియొక్క సత్యమైననిర్వాణకాలము క్రీ. పూ. ౪౭౭ సంవత్సరములై యుండునని చెప్పెను. డా. బుల్హర్ అనువారుఁ డాకాలమే యశోకునియొక్క శిలాశాసనమునుబట్టి సిద్ధమగునని నిరూపించెను. అయినను ప్రొ. హిహ్ డేవిడ్స్, లేక, డా. కర్న మొదలగుపండితు లీకాలమునకు పిదకంటె ౬౫, లేక, ౧౦౦ సంవత్సరములు వెనుకనుండవలయునని చెప్పుచున్నారు. మఱియు ప్రొ. గాయగర్ అనువారుఁ డీమతము నన్నిటిని పరీక్షించి క్రీస్తుశకమునకంటె పూర్వము ౪౮౩ సంవత్సరమునే బుద్ధుని

సత్యమైన నిర్వాణకాలమని నిశ్చయించెను. * దీనిలో నేకాలమును స్వీకరించినను బుద్ధుఁడు జన్మించుటకంటె పూర్వమునందే వైదికధర్మములు ప్రాబల్యమును బొందిన వనియు, నుపనిషత్తులే కాక ధర్మసూత్రములవంటి గ్రంథములును తత్పూర్వము నందే కల వనియు నిర్వివాదముగ సిద్ధమగును.

కారణమేమన: పాళీభాషయందున్న ప్రాచీనములగు బౌద్ధధర్మగ్రంథముల లోనే, "నాలుగు వేదములును, వేదాంగములును, వ్యాకరణము, జ్యోతిషము, ఇతిహాసము, నిఘంటువు" మొదలగువిద్యలయందు పారంగతుఁడగు నొక సత్య శీలుఁడైన బ్రాహ్మణగృహస్థు, లేక, జటిలుఁడగు తపస్వి మొదలగువారితో గౌతమ బుద్ధుఁడు స్వపక్షమును [illegible] వాదించి వారికి సన్యాసధర్మమునందలి దీక్ష నిచ్చి నాఁడని చెప్పఁబడినది. (సుత్తనిపాతములలో, సేలసుత్తమునందున్న సేలయొక్క వర్ణన మును, వత్థుగాథను ౩౦-౪౫ చూడుఁడు) మఱియు కొన్ని యుపనిషత్తులయందును (కఠ. ౧. ౧౯; ముం. ౧. ౨. ౧౦), అట్లే గీతయందును (౨. ౪౦-౪౫; ౯. ౨౦, ౨౧) [illegible] కర్మలను న్యూనత చెప్పఁబడినట్లే, తేవిజ్జసుత్త యందు (త్రైవిద్యసూత్రమునందు) [illegible] బుద్ధుఁడు [illegible] ఉపయోగము లేదని చెప్పి, [illegible] బ్రాహ్మణులకు 'బ్రహ్మసహవ్యతాయ' (బ్రహ్మసహవ్యత్వము బ్రహ్మసాయుజ్యత) యని చెప్పఁబడు స్థితి యెట్లు ప్రాప్తమగు నదియు, [illegible] బ్రాహ్మణధర్మములయందున్న కర్మకాండమును, జ్ఞానకాండమును—లేక, గార్హస్థ్యధర్మమును, సన్యాసమును, అనఁగా: ప్రవృత్తియు నివృత్తియు—అను రెండు నిష్ఠలును ప్రత్యక్షముగ బౌద్ధము లైనపిదప [illegible] బౌద్ధధర్మములు వెలువడినవని విశదమవ స్పష్టమగును. [illegible] పూర్వమునందున్న కొన్ని నియమములను స్థిరపఱచుటయు, [illegible] కావున, ఏ

---

* బుద్ధునియొక్క నిర్వాణకాలము [illegible] ప్రా. మాక్స్ముల్లరుచే చేయఁ బడిన ధమ్మపదముయొక్క ఆంగ్లభాషాంతరీకరణపు భూమికలో (S. B. E. Vol. X. Intro pp. xxxv--xlv) వ్రాయఁబడినది. డా. గైగరు [illegible] ౧౯౧౨ సంవత్సరము ప్రకటింపఁబడిన [illegible] ముయొక్క భాషాంతరీకరణము యొక్క ప్రస్తావనలో చేయఁబడిన యీ గ్రంథముయొక్క పరీక్షణమును చూడుఁడు. (*The Mahavamsa* by Dr. Geiger, Pali Text Society. Intro p. xxii *f*)

విధమున విచారింప బౌద్ధధర్మములయందు వైదికధర్మములయందున్న యేయేవిషయ ములు స్థిరపఱుపఁబడినవియు, ఏవేవి వదలఁబడినవియు నిపుడు విచారింతము. ఈ విచారము గార్హస్థ్యధర్మము, సన్న్యాసము ననురెండుదృష్టులతోఁ జేయవలయును; కాని బౌద్ధధర్మములు మొట్టమొదట సన్న్యాసమార్గములోనివే (అనఁగా: నివృత్తి పరములైనవియే) యగుటచే రెండువిధములగుంపు సన్న్యాసధర్మములను విచా రించి, రెండువిధములను గార్హస్థ్యధర్మములయొక్క తారతమ్యమును విచారింతము.

వైదికసన్న్యాసధర్మములను జూచిన నేమి కర్మమయమగు సృష్టియందున్న వ్యవహారము లన్నియు తృష్ణామూలకములు గావున నేఁగ బంధకములగును. దానిలో నుండి (అనఁగా : జననమరణము లను భవచక్రములో నుండి) యాత్మను సర్వథైన విముక్తి గలుగుటకు మనస్సును నిష్కామముగను విరక్తముగను జేసి దానిని దృశ్యసృ ష్టికి మూలకారణమును, నాత్మస్వరూపమును, నిత్యము నైన పరబ్రహ్మమునందు స్థిర ముగ నిలుపుటయు, నా నాటికి కర్మలను బొత్తిగా వదలి యాయాత్మనిష్ఠయందే యెప్పుడును మునిఁగియుండుటయు నను విని యందలి ముఖ్యసిద్ధాం తములు. దీనిలో స్వర్గప్రాప్తిసాధనమైన యాగాదికము, గౌణము నై యున్నది. దాని యందలివ్యవహారము కర్మవిపాకానుసారము గ నడుచుచున్నది.

"కమ్మునా వత్తతీ లోకో కమ్మునా వత్తతీ పజా (ప్రజా),
కమ్మనిబంధనా సత్తా (సత్త్వాః) రథస్సాణీవ యాయతో."

(సు. ని. వాసే. సు. ౬౧)

"కర్మచేతనే లోకములయొక్కయు ప్రజలయొక్కయు ప్రవృత్తి జరుగు చున్నది. బండి నడచుటకు శీలకడియున్నట్లు ప్రతిప్రాణియు కర్మబద్ధమై యున్నది." అను వైదికధర్మమునకు జ్ఞానకాండమునందున్న సిద్ధాంతము. వేయేల? జననమరణప్రవాహమును బ్రహ్మదేవుఁడు, ఇంద్రుఁడు, మహేశ్వరుఁడు, ఈశ్వరుఁడు, యముఁడు మొదలగు వేదములో బోధింపఁబడు దేవతలను, నాయా దేవతలయొక్క స్వర్గాదికములు గాని పాతాళాదికములు గాని యగులోకము లను, బ్రాహ్మణధర్మమునందు చెప్పఁబడిన వీనియొక్క యనిత్యమును నైతము బుద్ధుఁ డొప్పుకొనియే యుండెను. కొన్ని నే, నామరూపములు, కర్మవిపాకము, అవిద్య, ఉపాదానము, ప్రకృతి మొదలగు సాంఖ్యవేదాంతశాస్త్రములయం దున్న శబ్దములను, బ్రహ్మాదులగు గల వేదప్రతిపాదితులగు దేవతలకథలను (బుద్ధునియొక్క శ్రేష్ఠ్యమును స్థాపించుటకు) ఏమాత్రమో భేదముతో బౌద్ధ గ్రంథములయం దన్నిదిక్కులను చెప్పఁబడినవి. దృశ్యసృష్టి నశ్వరము, అని

త్యమునవియు, దానివ్యవహారము కర్మవిపాకమునుబట్టి నడుచు చున్నదనియు, కర్మసంబంధములోని వైదికధర్మములయం దున్న సిద్ధాంతములు బుద్ధునికి మాన్యము లైనను, నామరూపాత్మకసర్వసృష్టియొక్క యారంభమునందు నామరూపవ్యతిరిక్తమును నాత్మస్వరూపము నగు పరబ్రహ్మమనుంటి యొకనిత్యమును సర్వవ్యాపకమును నగువస్తువు కలదను వైదికధర్మములయొక్క, అనఁగా: ఉపనిషత్కారులయొక్క, సిద్ధాంతము మాత్రము బుద్ధునకు సమ్మతము కాదు. ఇదియే యీరెండుధర్మముల కుండున్న గొప్పభేదము. ఆత్మ, లేక, బ్రహ్మము వాస్తవికము కాదనియు, భ్రమ యనియు, ఆత్మానాత్మవిచారము, లేక, బ్రహ్మచింతనమను భ్రమలో పడి యెవరును తమకాలమును వ్యర్థము చేయరాదనియు గౌతమబుద్ధుఁడు స్పష్టముగఁ జెప్పెను. (సబ్బాసవసుత్త. ౯-౧౩ చూడుము) బుద్ధుఁ డేవిధమునను నాత్మ కలదని యొప్పుకొనఁడని దీఘనికాయములోని బ్రహ్మజాలసుత్తములను బట్టియు స్పష్టమగును.* 'ఆత్మయు బ్రహ్మము ననునవి యొకపదార్థమా? వేర్వేఱు పదార్థములా' యనునవి మొదలగు ౬౨ భిన్నములైన ప్రశ్నపక్షములను చేసి, యివి యన్నియు మిథ్యాదృష్టిలోనివే యని యీసుత్తమునందు చెప్పఁబడినది. మఱియు, మిళిందప్రశ్నమునందును బౌద్ధధర్మములయందు నొకటైనే యాత్మ యను వాస్తవమైన వస్తువు లేదని నాగసేనుఁడు గ్రీకుదేశపురాజగు మిళిందునకు (మినాండరునకు) స్పష్టముగఁ జెప్పెనని యున్నది. (మి. ప్ర. ౨.౩.౬ మఱియు.౨.౭.౧౫) ఆత్మయు, బ్రహ్మము రెండును భ్రమలే, సత్యములు కావు, అని యొప్పుకొనిన యెడల ధర్మము వాస్తిగా నశించియే పోవును. కారణ మేమన: మిగిలిన వన్నియు ననిత్యములే కాక, నిత్యసుఖ మనునది గాని, దానియనుభవముగలవాఁడు గాని యుండఁడు. ఈకారణము చేతనే, శ్రీశంకరాచార్యులు ఈమతము తర్కశాస్త్రము చేతనైనను గ్రాహ్యము కాదని సిద్ధాంతము చేసిరి; కాని తొలుతటియుండిన బౌద్ధధర్మము లుండినవి యని మాత్రమే యిప్పుడు విచారించుచుంటిమి గాన, ఈవాదము నిచ్చట విస్తరింపక బుద్ధుఁడు తనధర్మమున కేమి యుపపత్తిని జెప్పెనో చూతము. ఆత్మ యొక్క యస్తిత్వము బుద్ధుఁ డొప్పుకొనక పోయినను (౧) కర్మవిపాకమునుబట్టి నామరూపాత్మకమగు దేహము (ఆత్మ కాదు) నశ్వరమైన జగత్తునందు పలుమారు

* బ్రహ్మజాలసుత్త ఇంగ్లీషులోనికి భాషాంతరము చేయఁబడలేదు; కాని దాని క్లుప్తమును వివేచనము 'ర్హీస్ డేవిడ్స్' అనువానిచే S. B. E. Vol XXVI. Intro. pp. xxiii—xxv లో వ్రాయఁబడినది, చూడుము.

జనన మొందవలసివచ్చుననియు,(౨) ఈ పునర్జన్మచక్రమునుండి (అనఁగా: మొత్తము మీఁద సంసారమే దుఃఖమయము మగుటచే దానినుండి) తప్పించుకొని స్థిరమగు శాంతిని, లేక, సుఖమును పొందుట యావశ్యకమనియు, ఈ రెండు విషయములను మాత్రము బుద్ధుఁడు పూర్తిగ నొప్పుకొనెను. సాంసారిక దుఃఖము లున్నవనియు, వాని నవశ్యము నిరాకరింపవలయుననియు నొప్పుకొనెనేని, యీ దుఃఖమును నివారించుకొని యత్యంతసుఖమును పొందుటకు మార్గమేమి? యని వైదికధర్మముల యందున్న ప్రశ్న మరల రాఁగలదు. కావున దానికి తగినసమాధానము చెప్పి తీరవలయును. యజ్ఞయాగాదికర్మలచే సంసారచక్రమునుండి విముక్తి కాదని యుపనిషత్కారులే చెప్పియున్నారు. బుద్ధుఁడింతకంటెను ముందుగ విచారించి యాకర్మలన్నియు హింసాత్మకములు గాన, పూర్తిగ వదలివేయఁదగిన వనియు, నిషిద్ధము లనియుఁ జెప్పెను. అటులే 'బ్రహ్మ'మనునదియు నొక భ్రమయే, యను నాతఁడు దుఃఖనివారణార్థమై చెప్పఁబడిన బ్రహ్మజ్ఞానమను మార్గము కూడ భ్రాంతి కారకమును, నిరర్థకమును నగును; కాని దుఃఖమయమగు సంసారచక్రము నుండి విముక్తిఁ బొందుటకు బుద్ధుఁ డేయుపాయమును జెప్పెను:— ఏరోగ మైనను నివారించుటకు దానికి మూల మేదియో విచారించి నిశ్చయించి దానిని తొలఁగించుటకు మంచివైద్యుఁడు ప్రయత్నించునట్లు, సాంసారిక దుఃఖము లను రోగములను నివారణ చేయుటకు (౩) దానికి కారణ మేమి యని తెలిసికొని, (౪) యాకారణమే దేనిచేత నశించునో యట్టిమార్గము నంగీకరించు పురుషుఁడు స్వీకరింపవలెను. [illegible] విచారించుట కాదు పెంచుటయే, తృష్ణ, లేక, వాసనయను యీ మూలమగు మనుష్యుని కర్మములకు మూలము; గావున నొకవాసనాత్మకమగు దేహము నశించిన పిదప, మిగిలియున్న యీవాసనాత్మకబీజమునుండియే మఱియొక వాసనాత్మకమైన దేహము పలుమారు పుట్టుచుండునట్లు కాఁబోవును. మఱియు పునర్జన్మమను దుఃఖమయమగు సంసారము నుండి విముక్తిఁ బొందుటకు యింద్రియనిగ్రహమును, ధ్యానమును, వైరాగ్యము చేసి, కృప పూర్ణముగ నలవరించిన పిదప సన్న్యసించి, లేక, భిక్షువుగ మారుట యను నదియే ముఖ్యమగు మార్గమనియు, ఈవైరాగ్యయుక్తమగు సన్న్యాసముచేతనే స్థిరమగు శాంతిసుఖము నిశ్చయము ప్రాప్తమగునని బుద్ధుఁడు చెప్పెను. అనఁగా: యజ్ఞయాగాదులు, లేక, ఆత్మానాత్మవిచారము నను నట్టివాని వదలి సాంసారిక దుఃఖము లున్నవనుట, వానికి కారణము, వానిని నిరోధించుట, లేక, నివారించుట యందలి యావశ్యకత, వానిని సమూలముగ నశింపఁజేయు వైరాగ్యరూపమగు

సాధనము—లేక, బౌద్ధపరిభాషానుసారముగ ననుక్రమముగ దుఃఖము, సముదయము, నిరోధము, మార్గము—అను నాలుగు దృశ్యవిషయములమీఁదనే బౌద్ధధర్మము లనుకట్టడము కట్టఁబడియున్నదని తాత్పర్యము. తమధర్మములయందలి యీ నాలుగుమూలభూతములగు తత్త్వములకే 'ఆర్యసత్యము'లని బుద్ధుఁడు పేరిడెను. ఉపనిషత్తులయందున్న యాత్మజ్ఞానమునకు మారుగ నాలుగార్యసత్యములను దృశ్యములగు పునాదులమీఁదనే బౌద్ధధర్మములు నిర్మింపఁబడినవైనను, స్థిరమగు శాంతిని, లేక, సుఖమును బొందుటకు తృష్ణను, లేక, వాసనను క్షీణింపఁజేసికొని మనస్సును నిష్కామముగఁ జేసికొనవలయునని బుద్ధుఁ డుపదేశించినమార్గము (నాల్గవసత్యము), మోక్షప్రాప్తికై యుపనిషత్తులయందుఁ జెప్పఁబడిన మార్గమునను నిరాకును నిజముగ విచారించిన వేఱు కావు. రెండుధర్మములయందును మనస్సుయొక్క నిర్విషయస్థితియే తుదకు దృశ్యమైన సాధ్యముగ నున్నదని స్పష్టమగుచున్నది; కాని బ్రహ్మము నాత్మయు నొకటే యనుపనిషత్కారులు, మనస్సుయొక్క యీ నిష్కామావస్థనే 'ఆత్మనిష్ఠ', 'బ్రహ్మసంస్థ', 'బ్రహ్మభూతత', 'బ్రహ్మనిర్వాణము' (గీ. ౫. ౧౭-౨౮; ఛాం. ౨. ౨౩. ౧) అనఁగా: బ్రహ్మమందాత్మయొక్క లయమును జేసికొనుట యని, యిట్టియవస్థకు పేరు పెట్టుచున్నారు. బుద్ధుఁడు దానికి 'నిర్వాణ' మని మాత్రమే, అనఁగా: "విరామమును బొందుట, లేక, దీప మారిపోయినట్లు వాసనలు నశించుట" యని మాత్రమే క్రియాదర్శకమగు పేరును పెట్టియున్నాఁడు. ఇదియే యీరెండుధర్మములయందును గలభేదము. కారణ మేమనఁ: బ్రహ్మము, లేక, ఆత్మ యనునది భ్రమ యని చెప్పిన పిదప 'విరామ' మన నేమి? యనియు, అది యెవ్వరికి లభ్యమగుననియు నడుగ నక్కఱ లేదు (సుత్తనిపాతలలో రతనసుత్త ౧౪ మఱియు వంగీససుత్త ౧౨ మఱియు ౧౩ చూడుము); మఱియు నేర్పఱుపఁగూడని గూఢమగు విషయమును విచారించుచు కాలయాపన చేయఁగూడదని బుద్ధుఁడే స్పష్టముగఁ జెప్పెను. (సబ్బాసవసుత్త. ౯-౧౩ మఱియు మిలిందప్రశ్న ౪.౨. ౪ మఱియు ౫ చూడుము) ఈస్థితిని పొందినపిదప మఱియొకచోటును ప్రాప్తమగు నను సామాన్యక్రియకు సంబంధించిన 'మరణ' మనుశబ్దము బౌద్ధధర్మానుసారముగ నైతము నిర్వాణ మను నర్థమునఁ బ్రయోగింపఁబడుచున్నది. నిర్వాణ మనునది మరణ మాత్రమే కాదు; "మరణముయొక్క మరణము," లేక, యుపనిషత్తులలో చెప్పినట్టుల "మృత్యువును దాఁటుటకుఁ గలమార్గము". ఏమనఁగా: ఈస్థితిని పొందెనేని వానికి, సర్పముచే వదలివేయఁబడినకుబుసముపై నాసర్పమునకు మమకార ముండనట్లే, తనశరీరమును

నూహార్యైన నుండవని బృహదారణ్యకోపనిషత్తులో (౪. ౪. ౭) నీయఁబడిన దృష్టాంతము నిజమైన బౌద్ధభిక్షువులు చెప్పుచు సుత్తనిపాతయందున్న ఉరగ సుత్తయందలి యోగములో స్వీకరించిరి. మఱియు నాత్మనిష్ఠుఁడైన పురుషుఁడు పాపపుణ్యములచే నెప్పుడును లిప్తుఁడు కాఁడనియు (బృ. ౪. ౪. ౨౩), మాతృవధ పితృవధలవంటి పాపములు సైతము నంటవనియు నున్న వైదికధర్మములయందలి తత్త్వము సైతము (కౌషీ. బ్రా. ౩.౧) ధమ్మపదము బౌద్ధగ్రంథములలోఁ గూడ నున్నదని చెప్పఁబడినది (ధమ్మ. ౨౯౪ మఱియు ౨౯౫ మఱియు మిళిందప్రశ్న ౪. ౫. ౭ చూడుము). బ్రహ్మమునొక్కయు, నాత్మయొక్కయు నస్తిత్వమును బుద్ధుఁ డొప్పుకొనక పోయినను, మనస్సును శాంతముగను, విరక్తముగను, నిష్కామముగను చేయుట మొదలగు నుపనిషత్తులలోఁ జెప్పఁబడిన మోక్షప్రాప్తిసాధనములే బుద్ధనిమతమున నిర్వాణప్రాప్తికి నావశ్యకములగుటచే బౌద్ధయతులయొక్కయు, వైదికసన్న్యాసులయొక్కయు నడతలు చూచుటకు స్థితినిబట్టి యొకటిగనే యున్నవనియు, కాఁబట్టి పాపపుణ్యములయొక్క బాధ్యతవిషయమునఁ గాని జన్మమరణముల విషయమునఁ గాని వైదిక సన్న్యాసధర్మములయందున్న సిద్ధాంతములే బౌద్ధధర్మములయందును స్థిరములగుచున్నవనియు సారాంశము. కాని, వైదికధర్మములు గౌతమబుద్ధునికంటె ప్రాచీనములగుటచే విషయము తొల్లిటినుండియు వైదికధర్మములోనిదై యున్నదను విషయమున సందేహ మేమియు లేదు.

వైదికములును బౌద్ధములు నైన సన్న్యాసధర్మములయందలి భేదాభేదములు చెప్పఁబడినవి. ఇప్పుడు గార్హస్థ్యధర్మములను బుద్ధుఁ డేయుల జెప్పెనో విచారింతము. ఆత్మానాత్మవిచారముయొక్క, తత్త్వజ్ఞానమును జెప్పదనక సాంసారికసుఖములయొక్క యస్థిరత్వము మొదలగు దృశ్యముల నాధారముగాఁ జేసి బౌద్ధధర్మములను కట్టడము కట్టఁబడిన దైనను కొంతమంది యూహునకు పాశ్చాత్యపండితుని యొక్క కేవలాధిభౌతికధర్మములవంటి గాని—లేక, గీతాధర్మములవలెను గాని—బౌద్ధధర్మములు మొదటినుండి ప్రవృత్తిపరములు గావని యెఱుంగవలయును. ఉపనిషత్తులయందున్న యాత్మజ్ఞానమువంటి సిద్ధాంతమును బుద్ధుఁ డొప్పికొననిమాట సత్యమే; కాని సంసారమును బొత్తిగ వదలి, మనస్సును నిర్విషయముగను, నిష్కామముగను చేయుటయే మనుష్యుని కీజగత్తున పరమకర్తవ్యమను బృహదారణ్యకోపనిషత్తునందలి యాజ్ఞవల్క్యునిసిద్ధాంతము (బృ. ౪. ౪. ౬) బౌద్ధధర్మములయందును కలదుగాన, బౌద్ధధర్మములు తొల్లిటినుండియు సన్న్యాసపరములే

లై యున్నవి. సంసారమును వదలి వేయక గృహస్థాశ్రమమునందే యుండుట వలన పరమసుఖము, లేక, యర్హతావస్థ యెప్పుడును సంభవింపదని బుద్ధునియొక్క యుపదేశముల కన్నింటికి తాత్పర్యము. అయినను దానియందు గార్హస్థ్యధర్మము బొత్తిగ వివేచింపఁబడక పోలేదు. సన్న్యాసమును గ్రహింపకుండనే, బుద్ధుఁడు, బుద్ధునియొక్క ధర్మము, బౌద్ధభిక్షువులయొక్క సంఘము, (అనఁగా: మేళాలు, లేక, గుంపులు) వను మూఁటియందును విశ్వాసము నుంచి “బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి” అని సంకల్పము చెప్పి యీమూఁడింటిని శరణుఁ జొచ్చు లోకులను బౌద్ధగ్రంథములలో నుపాసకులని పేరుపెట్టఁబడినది. ఇట్టివారే బౌద్ధమతమున గృహస్థులనఁ జెప్పఁబడువారలయును. ఈయుపాసకులు తమ గార్హస్థ్యము లెట్లు జరుపవలయు ననువిషయమై సందర్భము వచ్చినప్పుడు బుద్ధుఁడే యక్కడ నుపదేశించెను. (మహాపరినిబ్బాణసుత్త ౧. ౨౪). వైదికము లైన గార్హస్థ్యధర్మములలో హింసాత్మకములగు శ్రౌతయజ్ఞయాగములును, చాతుర్వర్ణ్యభేదమును బుద్ధునకు సమ్మతములు కావు. స్మార్తపంచమహాయజ్ఞములను, దానాదిపరోపకారధర్మములను మాత్రము బౌద్ధధర్మగ్రంథములందు [illegible] మాత్రము ముల్లేఖింపఁబడినవి. పంచమహాయజ్ఞములు ప్రతిగృహస్థునిచేత (అనఁగా: ఉపాసకునిచేతను) నాచరింపఁ బడవలయునని బుద్ధుఁడు చెప్పెను. అహింస, సత్యము, అస్తేయము, సర్వభూతదయయు (ఆత్మ, సమ్మతము కాకపోయినను) ఆత్మౌపమ్యదృష్టియు, శౌచమును, లేక, మనఃపూతతయు, సత్పాత్రదానము (అనఁగా: బౌద్ధభిక్షువులకు, లేక, బౌద్ధభిక్షుసంఘములకు నన్నవస్త్రము లొసఁగుట) మొదలగుధర్మములను బౌద్ధులు నుపాసకు లనుష్ఠింపవలయునని, బుద్ధుఁడు స్పష్టముగఁ జెప్పియున్నాఁడు. బౌద్ధధర్మములయందు వీనికి శీలమని పేరిడి, పంచమహాయజ్ఞములవలె నీశీలధర్మములను, బ్రాహ్మణధర్మములయందున్న ధర్మసూత్రములనుండియో, ప్రాచీనస్మృతిగ్రంథములనుండియో (మను. ౬. ౯౨ మఱియు ౧౦. ౬౩) బుద్ధుఁడు గ్రహించియుండునని యీరెంటిని పోల్చి చూచినచో విస్పష్టమగును. * వేయేల? ఈయాచారము విషయమున, బుద్ధుఁడు బ్రాహ్మణధమ్మికసుత్త మనుగ్రంథమున ప్రాచీనబ్రాహ్మణుల స్తుతిని స్వయముగనే చేసియున్నాఁడు. మఱియు మనుస్మృతియందలి కొన్నిశ్లోక

---

* See Dr. Kern's *Manual of Buddhism* (Grundriss III. 8. p. 68.)

ములు ధమ్మపదమం దక్షరశః మైన మార్పు లేక వ్రాయఁబడినవి (మను ౨. ౧౨౧ మఱియు ౫. ౪౫ మఱియు ధమ్మపద ౧౦౯ మఱియు ౧౩౧ చూడుము); కాని పంచమహాయజ్ఞములును, [illegible]ములును మున్నగువిషయమే వైదికగ్రంథములలో నుండి బౌద్ధధర్మములలోనికి గ్రహింపఁబడలేదు. ఇంకనూ మనః గృహస్థాశ్రమమందు పూర్ణముగ మోక్షప్రాప్తి యెప్పుడును కలుగదని వైదికధర్మముల యందు ప్రారంభము నుండి [illegible] ప్రతిపాదింపఁబడిన మతము సైతము బుద్ధునిచే స్వీకరింపఁబడినది. ఉదాహరణ మేమనః సుత్తనిపాతములోని ధమ్మికసుత్తయం దుపాసకులకు [illegible] పోల్చ గృహస్థు [illegible] స్వయం ప్రకాశముగ [illegible] నిచ్చును కాని, [illegible] సక్రము నుండి ముక్తి కలుగుటకు [illegible] [illegible] వదలి [illegible] యుండ వలెను [illegible] బుద్ధుఁడు స్పష్టముగఁ జెప్పినాఁడు (ధమ్మికసుత్త ౧౭ [illegible] మఱియు. బృ. ౪. ౪. ౬; మఱియు మ. భా. వన. ౨. ౬౩ చూడుము). [illegible] [illegible] [illegible] [illegible] కాలమాప [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యుటకై "ఏమనఁగా, [illegible] [illegible], [illegible] [illegible] లేవు గాన, వారపుత్రాలలో నుండి [illegible] [illegible] [illegible] బ్రహ్మప్రాప్తి కలుగును" అని యొకసారి [illegible] బుద్ధుఁడు [illegible] మందేని [illegible] [illegible] చెప్పఁబడెను (తే. సు. ౧. ౩౭; ౩. ౫౫); మఱియు బుద్ధుఁడు తన [illegible] [illegible], [illegible], [illegible] వదలి [illegible] [illegible] స్వీకరించిన [illegible] [illegible] [illegible] విషయము ప్రసిద్ధముగనే యున్నది. బుద్ధుని [illegible], బుద్ధునికంటె పూర్వమే సమాధ్య[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యూపశేషము [illegible] [illegible]; కాని మఱి బుద్ధుని [illegible] [illegible] కాఁడు. కట్టువస్త్రములు, [illegible] వస్త్రములు మొదలగు [illegible] [illegible] [illegible], అహింసావ్రతము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కంటె సధర్మప్రకృతి [illegible] [illegible], ఇప్పటికిని [illegible] [illegible] యుండుటయు [illegible] గల గొప్పభేదము. తాను తినుటకై చంపఁబడిన జంతువుల మాంసమును 'పవిత్త' (సం. ప్రవృత్త), అనఁగా: 'సిద్ధమైనమాంసము' (పులులు, సింహము మొదలగు [illegible] జంతువులను వదలిపెట్టి) బుద్ధుఁడును తిని, 'పవిత్త' మాంసమును తినవచ్చునని, మాంసభక్షకులగు బౌద్ధభిక్షు

కులు కొందఱికి ఆజ్ఞ యిచ్చెను. మఱియు వస్త్రములను ధరింపక దిగంబరులై తిరుగుట దోషమని బౌద్ధభిక్షుధర్మములయందు చెప్పఁబడినది. (మహావగ్గ. ౬. ౩౧. ౧౪ మఱియు ౮. ౨౮. ౧). అనాత్మవాదియగు భిక్షుఁడవు కావలసినదని బుద్ధుఁడు స్పష్టముగ నుపదేశించెను, కాయక్లేశమయమగు నుగ్రతపస్సు బుద్ధునకు సమ్మతము కాదనియు (మహావగ్గ ౫.౧.౧౬ మఱియు గీ. ౬. ౧౬), బౌద్ధభిక్షువులయొక్క విహారములయందు (అనఁగా: వారుండుటకై కట్టఁబడిన మఠములయందు) మెత్తముపై స్వాస్థయు, శరీరమును విశేషము కష్టపెట్టక ప్రాణాయామము మొదలుగాఁగలయోగాభ్యాసము నాచరించుచు నుండవలయుననియు నియమములు కలవని యిందలి సారాంశము. ‘అర్హతావస్థ’, లేక, ‘నిర్వాణసుఖము’ ప్రాప్తమగుటకు గృహస్థాశ్రమమును వదలివైచియే తీరవలయు ననుసిద్ధాంతము వారియందు పూర్ణముగ స్థిరమై యుండుటచే బౌద్ధధర్మములు సన్న్యాసపరములే యని చెప్పవచ్చును.

బ్రహ్మజ్ఞాన మనునది గాని, యాత్మానాత్మవిచారమనునది గాని, క్రమాత్మకమైనయొకగొప్ప వ్వల యని బుద్ధునియొక్క ముఖ్యాభిప్రాయమైనను, దుఃఖమయమగు సంసారచక్రమునుండి విముక్తుఁడై నిరంతరమగుశాంతిని సుఖమును సంపాదించుటకు, వైరాగ్యముచే మనస్సును నిర్విషయము చేయుట యను నుపనిషత్తులయందలి సన్న్యాసమార్గీయులయొక్క సాధనమునే బుద్ధుఁడు స్వీకరించియున్నాఁడు. చాతుర్వర్ణ్యభేదములను, లేక, హింసాత్మకములగు యజ్ఞయాగములను దప్ప వైదిక గార్హస్థ్యధర్మములయందున్న నీతినియమములనే బౌద్ధధర్మములయందు కొంతమార్చి గ్రంథములలో నున్న వైదికసన్న్యాసులయొక్క వర్తనయు, బౌద్ధభిక్షువులయొక్క, లేక, అర్హతులయొక్క నడవడులును, అహింస మొదలగు నీతిధర్మములును రెండుమతములయందును—అనేకస్థలములయందు శబ్దములతో సైతమొకవిధముననే—స్పష్టముగఁ గాన్పించుట యాశ్చర్యము కాదు. ఈవిషయములన్నియు మొట్టమొదటి వైదికధర్మములలోనివే కాని యీవిషయము మాత్రమే బుద్ధునిచే వైదికధర్మములలోనుండి గ్రహింపఁబడలేదు. దశరథజాతకమువంటి బౌద్ధధర్మములయందున్నజాతకగ్రంథములును, నిటులే ప్రాచీనములగు వైదికములైన పురాణేతిహాసములయందలి కథలును బుద్ధధర్మానురూపముగ రచింపఁబడిన రూపాంతరములై యున్నవి. బౌద్ధులే కాక, జైనులు సైతము తమయభినవములగు పురాణములయందు వైదికకథలకిటులే రూపాంతరములను రచియించిరి. మఱియు క్రీస్తుయొక్క యనంతరమున, మహమ్మదీయధర్మములయం దొకక్రైస్తవచరిత్ర

యిటులే మార్పు వ్రాయఁబడిన దని * సేల్ కూడ వ్రాసియున్నాఁడు. వెలుపలనుండి ప్రాచీనవిషయములను [illegible] స్వభావసిద్ధి, [illegible] వైదిక విషయముల యొక్క కథలను, ప్రాచీనమైన శ్లోకములయొక్క [illegible] నిటులే మార్పు [illegible] జనసమూహముల స్పష్ట [illegible]. ఉపనిషత్తులను, [illegible] సూత్రములను, మనుస్మృతియు [illegible] కథలను, విచారములను [illegible] గ్రంథములయందు [illegible] సూత్రము మార్పు లేక [illegible] గ్రహింపఁబడినవి. “[illegible]” (మ. భా. [illegible]), లేక, “ఇతరుల [illegible]” [illegible] (మ. భా. [illegible]), “[illegible] పూనినను, [illegible] సమానముగనే యున్నవి” అని [illegible] (మ. భా. [illegible]), [illegible] మహా భారతము [illegible] గ్రంథములలో [illegible] మహాభారతము [illegible] సహజముగ [illegible] ; [illegible] సూత్రములు, మనుస్మృతి మొదలగు వైదిక గ్రంథములు [illegible] గ్రంథములలో స్పష్టముగ [illegible] మహాభారతముయొక్క [illegible] మహా భారతము [illegible] మహాభారతము [illegible] పూర్వకాలిక [illegible] మహా భారతముయొక్క [illegible] ప్రాచీనములని [illegible] సూత్రముల

* See Sale's *Koran*, "To the Reader" (Preface), p. x, and the Preliminary Discourse, Sec. IV. p. 58 (Chandos Classics Edition).

యుల్లేఖము కలదు. బ్రహ్మసూత్రములయందు బౌద్ధమతఖండన మున్నదని మునుపే చెప్పఁబడినది. కావున నిదియు నివారింపఁబడినది. గీత బౌద్ధగ్రంథములకంటె ప్రాచీనమైన దని నిర్వివాదముగ సిద్ధించుటకు స్థితప్రజ్ఞునియొక్క వర్ణన మొదలగు స్థలముల రెండిటియందును నున్న శబ్దములకు సాదృశ్యము కలదని పూర్వమందు నిరూపింపఁబడినదియునే. కాక బౌద్ధగ్రంథములయం దితరములైన సాధనము లేమైనను కావచ్చునో, గావింపవలె యిప్పుడు విచారింతము.

బౌద్ధధర్మముల మూలస్వరూపము శుద్ధనిరాత్మవాద మనియు, నివృత్తిపర మనియు పైఁ జెప్పఁబడినది; కాని దాని కాస్వరూపము చిరకాలము నిలువలేదు. భిక్షువులయొక్క యాచారములు [illegible]మైన మతోద్యమములు గలిగి యున్నను మరణా నంతరమున దానిలో ననేకములగు నుపనాఖ్యలు [illegible] కొనుటయే కాక, ధార్మికముగ [illegible] ముఖ్యభేదము కలిగెను. అత్మాశ్రవదని చెప్పుటయందున "[illegible] నాత్మజ్ఞానముయొక్క [illegible]వాదములోఁ బ్రవేశింపక వైరాగ్యము [illegible] మనస్సును విశ్వాసముగఁ జేసికొనుట [illegible]; అత్మ [illegible], [illegible] మనోనిగ్రహ [illegible] చేసికొనుటకు మొదట ప్రయత్నము [illegible]"—అను యీ బుద్ధునియొక్క యుపా యని చెప్పఁబడియుండి. బ్రహ్మము గాని, యాత్మ గాని [illegible] యాతని యుద్దేశ్యము కాదు. కారణ మేమనఁ: తేవిజ్జసుత్తము [illegible] బుద్ధుఁడే 'బ్రహ్మసహవ్యతాయ [illegible]' యని [illegible]. సేలసుత్తమందు, థేరగాథయందు, "నేను బ్రహ్మభూతుఁడనై యున్నాను" అని తన్ను వర్ణించుకొనెను.(సేలసు.౧౪; థేర గా.౮౩౧); కాని యీ [illegible] యాత్మ, లేక, బ్రహ్మము అను వానిలో నేదో యొక నిత్యముగనుండు వస్తువు [illegible] లేదు. మనకుఁ గాన్పించు దంతయు క్షణికముగ, లేక, శూన్యముగ నున్నది, లేక, "కాన్పించు మున్న దంతయు జ్ఞానమే యున్నది, జ్ఞానము తప్ప మరియున దేమియు లేదు" అని యాత్మ [illegible] జ్ఞానవిషయమున ననేకములగు [illegible] వాదములను నాగ్రహపూర్వకము లగు విధమ పుట్టిన ననువిషయము నిర్వివాదముగ నున్నది.(వే.సూ.శాం.భా.౨.౨.౧౮-౩౨ చూడుము.) ఈ నిరీశ్వర [illegible], లే, యనాత్మవాదములు [illegible]నే, క్షణికవాద మనియు, శూన్యవాద మనియు, విజ్ఞానవాద మనియు చెప్పుచున్నారు; కాని మన విషయమునకు [illegible] విచారింపవలసినది లేదు. మనవిషయము [illegible]. కావున దానిని స్థాపించుట కావశ్యక ముగునంతను,

అనఁగా: 'మహాయాన'మని పేరు గలిగినయొక మార్గముయొక్క విషయము మాత్ర మిచ్చో సంక్షేపముగఁ జెప్పుచున్నాఁడను. బుద్ధునియొక్క తొంటియుపదేశమున నాత్మ, లేక, బ్రహ్మము (పరమాత్మ, లేక, పరమేశ్వరుఁడు) గాఁగమని చెప్పినచో భక్తిచేత పరమేశ్వరుని పొందుటకు మార్గమును తానే తనకాలమున నుపదేశించి పోవుటకు వీలులేకపోయెను. మఱియు నతనిధ్యేయమగు మూర్తియు, చరిత్రక్రమమును లోకులనేత్రములయెదుట నున్నంతవఱకు నిమార్పును చేయనవసరము లేకపోయెను; కాని యీధర్మము పిదప సామాన్యజనులకు ప్రియ మగుటకును, దాని ప్రచారము విశేషము జరుగుటకును, సంసారము వదలి భిక్షువులై నిగ్రహములో కూర్చుండుచోటనే నిర్వాణమును పొందుట యను నిరీశ్వరనివృత్తిని బోధించుట యావశ్యక మాయెను. వేయేల? సామాన్యులగు బుద్ధభక్తు లాకాలమున బయలువెడలిన వైదికభక్తిమార్గము ననుకరించి బుద్ధునియొక్క యుపాసననే స్వయముగ తొలుత చేయ నారంభించియు నుండవచ్చును; కాని బుద్ధునియొక్క నిర్వాణానంతరమునందు త్వరితముగనే బౌద్ధధర్మాచార్యులగు పండితులు బుద్ధుఁడే "స్వయంభువును, అనాద్యనంతుఁడు నగుపురుషోత్తముని" యొక్క యవతార మనియు, బుద్ధుఁడు నిర్వాణమును పొందుట యనునది లీలామాత్రమే యనియు, నిజమైనబుద్ధుఁ డెప్పుడును నశించువాఁడు కాఁడనియు, నెప్పుడును శాశ్వతుఁడుగనే యుండుననియు, నీలోకులందఱు నతనిబిడ్డలే కావున నాతఁ డెల్లవారియెడలను సముఁడుగ నుండుననియు, నెవ్వరిమీఁదను ప్రేమను గాని ద్వేషమును గాని చెందఁడనియు, ధర్మమునుగడియారము చెడిపోవు నేని 'ధర్మకృత్య' ములకొఱకు కాయనయే యాయాసమయములయందు బుద్ధునిరూపములో నవతరించు ననియు, దేవాదిదేవుఁడగుబుద్ధుని భజించుటచేతను, నాతనివిగ్రహము నెదుట భజించుటచేతను, వేయేల? యాతనికి భక్తితో కొన్నికమలములను గాని, మఱి యేదైనపిడికెడుపుష్పములు గాని సమర్పించుటచేతను, మనుష్యులకు సద్గతి ప్రాప్తించునని బౌద్ధగ్రంథములలోఁ బ్రతిపాదింపఁబడుచు వచ్చెను. (సద్ధర్మపుండరీక. ౨. ౭౭-౯౮; ౫.౨౨ మఱియు మిళిందప్రశ్న 3.౭. ౭ చూడు)* మనుజునియొక్క జీవితకాలమంతయు దురాచరణములోనే కడచినను, మరణించు

* 'సద్ధర్మపుండరీక' మను గ్రంథము ప్రాచ్యపుస్తకమాలయందు ౨౧ ఖండములో భాషాంతరము సేయఁబడినది. ఈ గ్రంథము ప్రథమమున సంస్కృతభాషయందు వ్రాయఁబడినది. ఆసంస్కృతగ్రంథము సైత మిప్పుడు ముద్రితమైయున్నది.

కాలమున నైన నరుఁడు బుద్ధుని శరణుఁ జొచ్చునేని స్వర్గము నొందక మానఁ డనియు మిళిందప్రశ్నమునఁ జెప్పఁబడినది (మి. ప్ర. ౩. ౭. ౨). మఱియు నెల్ల వారి "అధికారమును, స్వభావమును, జ్ఞానమును, నొకవిధముగనే యుండవు గాన ననాత్మపరమగు నివృత్తిపరమార్గముకంటె నితరమగు భక్తి యను మార్గమును, (యానమును) బుద్ధుఁడే దయాళువై 'తననేర్పుచే' నిర్మించె" నని సద్ధర్మపుండరీకమునందలి రెండవ మూఁడవయధ్యాయములయందు సవిస్తరముగఁ జెప్పఁబడినది. నిర్వాణపదమును బొందుటకు భిక్షుధర్మమే స్వీకరింపఁబడవలయునని, బుద్ధునిచే స్వయముగఁ జెప్పఁబడిన ధర్మతత్త్వమును బొత్తిగ వదలుట కెప్పుడును వీలు లేకపోయెను. కారణమేమన: అటులొనర్చుట యనఁగా బుద్ధునియొక్క ప్రథమోపదేశమును నశింపఁ జేయుటయే యగును; కాని భిక్షువైనను, అరణ్యమున 'ఖడ్గమృగము' వలె, నేకాకియై యుదాసీనుఁడై యుండక ధర్మప్రచారాదిలోకహితములను, పరోపకారములను నిరీప్సితుఁడై (నిరీప్సిత) బుద్ధిపూర్వముగఁ జేయుట యనునదియే బౌద్ధభిక్షువులకుఁ గర్తవ్యమని చెప్పవచ్చును. * మఱియు నీమతమే మహాయానమార్గమును బోధించు సద్ధర్మపుండరీకాదిగ్రంథములలోఁ బ్రతిపాదింపఁబడినది. "గృహస్థాశ్రమమునుండి నిర్వాణపదమును బొందుటకు బొత్తిగ వీలులేకపోదు. వేయేల? ఇట్టి యుదాహరణము లనేకములు గలవు." అని నాగసేనునిచే మిళిందునకు చెప్పఁబడినది (మి. ప్ర. ౬. ౨. ౪). ఈవిచారమునకు ననాత్మవాదపరములును కేవల సన్న్యాసపరములు నగు మొదటి బుద్ధధర్మములయందే కాక, శూన్యవాదులయొక్కయు విజ్ఞానవాదులయొక్కయు మతమున నైనను యోగ్యమగు నుపపత్తి కుదురదని యెల్లరకును సహజముగఁ దెలియును. మఱియు బుద్ధధర్మములయందే యున్నయనేకుల కీవిచారము బుద్ధునియొక్క మొదటియుపదేశమునకు విరుద్ధముగ నున్నట్లు మొదటఁ దోఁచెను; కాని, పిదప నీక్రొత్తమతమే సహజముగ లోకుల కెక్కువ సమ్మతమైనది యాయెను. మఱియు బుద్ధుని మొదటి యుపదేశము ననుసరించి ప్రవర్తించుట 'హీనయాన' (చిన్నమార్గము) మనియు, నీక్రొత్తమతము ననుస

* 'సుత్తనిపాత'మను గ్రంథమందు ఖగ్గవిసాణసుత్తయందలి ౪౧-వ శ్లోకమునకు "ఏకో చరే ఖగ్గవిసాణకప్పో" అనునది ధ్రువపదము (అనఁగా: పల్లవి). ఖగ్గవిసాణమనఁగా ఖడ్గమృగము. దానివలె బౌద్ధభిక్షువు మఠములో నొకఁడే యుండవలయునని దీనియర్థము.

రించుట ‘మహాయాన’(గొప్పమార్గము)మని యూపేర్లు పెట్టఁబడెను. ; చైనా, టిబేట్ జపాను మొదలైన దేశములలో నిప్పుడు ప్రచారములో నుండు బౌద్ధధర్మము ‘మహాయాన’ మార్గమును బోధించునదే. మఱియు బుద్ధుని నిర్వాణానంతరము బౌద్ధధర్మము లతిత్వరగా వ్యాపించుట మహాయానమార్గమందలి భిక్షుసంఘముయొక్క కర్మోద్యోగమే కారణము; బౌద్ధధర్మమునందు బయలువెడలిన యీసుధారణ (సంస్కారము) శాలివాహనశకమునకంటె పూర్వము సుమారు ౩౦౦ సంవత్సరముల వాఁడు పుట్టియుండునని డా. కెర్నుచే నిశ్చయింపఁబడినది * కారణ మేమన: కనిష్కుఁడను రాజు కాలమునందు బౌద్ధభిక్షువులయొక్క మహోపద్రవము నందే యుండుటచే మహాయానమార్గమందలి భిక్షువులే కారణమని బౌద్ధగ్రంథములయందు వ్రాయఁబడియున్నది. ఈమహాయానమార్గమందలి ‘అమితాయుసుత్త’ మనుపేరు గల ప్రధానసూత్ర గ్రంథము క్రీస్తుశకము ౧౫౦వ

---

* హీనయానమార్గమునకు, మహాయానమార్గమునకుఁగల భేదమును గుఱించి యిట్లు డా. కెర్ను ఇట్లు చెప్పుచున్నాఁడు. "Not the Arhat, who has shaken off all human feeling, but the generous, self-sacrificing, active Bodhisattva is the ideal of the Mahayanists, and his attractive side of the creed has, more perhaps than anything else, contributed to their wide conquests, whereas S. Buddhism has not been able to make converts except where the soil had been prepared by Hinduism and Mahayanism."—*Manual of Indian Buddhism*, p. 69. Southern Buddhism అనఁగా హీనయానమతము. మహాయానమార్గమున భక్తి ప్రధానము కలదు. "Mahayanism lays a great stress on devotion, in this respect as in many others harmonising with the current of feeling in India which led to the growing importance of *Bhakti*." *Ibid.* p. 124.

See Dr. Kern's *Manual of Indian Buddhism*, pp. 6, 69 and 119. మిళిందప్రశ్న (మిళిందపన్హమనుపాలిగ్రంథము) మహారాజు క్రి. శ. పూర్వము ౧౪౦, లేక, ౧౫౦ ప్రాంతమున హిందుస్థానము వాయవ్యమున నున్న బాక్ట్రియాదేశమునకు రాజ్యము చేయుచుండెను. ఇప్పుడు నాగసేనుఁడారాజునకు బౌద్ధధర్మదీక్ష నిచ్చినట్లు మిళిందప్రశ్నము వ్రాయఁబడినది. బౌద్ధధర్మప్రచారమను కార్యమును మహాయానమార్గమున నున్నజనులే చేయుచుండుటచే, మహాయానమార్గ మప్పుడు ఉద్భవించెనని స్పష్టమైనది.

సంవత్సర ప్రాంతమున చైనాభాషలోనికి భాషాంతరము చేయఁబడినది. ఆగ్రంథ మిప్పుడున్నది. అయిన నీకాల మింతకంటెను ప్రాచీనమై యుండవలయునని యున్నది. కారణ మేమనఁ: క్రీ. పూ. ౨౩౦ సంవత్సరముల సుమారున నశోకుఁడు చేయించిన శిలాశాసనమున, సన్న్యాసపరములగు నిరీశ్వర బౌద్ధధర్మములు విశేషముగ నుల్లేఖింపఁబడక భూతదయాపరమగు ప్రవృత్తిపర బౌద్ధధర్మమే యంతటను నుపదేశింపఁబడెను. అప్పుడున్న (అనఁగా: తత్పూర్వమందున్న) బౌద్ధధర్మములకే మహాయానమార్గమందున్న ప్రవృత్తిపరమగు స్వరూపము వచ్చుట కారంభమైన దని స్పష్టముగ నున్నది. బౌద్ధయతియగు నాగార్జునుఁ డీమార్గమునకు ప్రముఖుఁడగు ప్రచారకుఁడే కాని దానిని కనిపెట్టినవాఁడు గాఁడు.

ప్రపంచము, లేక, పరమాత్మయొక్క యస్తిత్వము నొప్పికొనక, మనస్సును నిర్విషయము చేయుట యను నుపనిషత్తులయందున్న నివృత్తిమార్గమును మాత్రమే యొప్పుకొనునవియు, ప్రారంభమునుండి నిరీశ్వరవాదపరములే యైనవియు నగు బుద్ధునియొక్క ధర్మములలోనుండియే పిదప క్రమక్రమముగ స్వాభావిక రీతినే భక్తిపరమగు ప్రవృత్తిమార్గము బయలు వెడలుటకు వీలులేక పోవుట వలన, బుద్ధునియొక్క నిర్వాణానంతరము వెంటనే బౌద్ధధర్మములకుఁ గలిగిన కర్మప్రధానము భక్తిస్వరూపమును బౌద్ధధర్మములకంటె వేఱగు తత్త్వములమందున్న మతములే కారణములై యుండవలయునని స్పష్టమగుచున్నది. ఈ కారణము లేని విచారించుట కారంభించితి మేని భగవద్గీత వైపునకు దృష్టి ప్రసరింపక యుండదు. కారణ మేమనఁ: భరతఖండమునం దాకాలమున వ్యాపించినధర్మములలో జైనధర్మములును, ఉపనిషద్ధర్మములును, పూర్తిముగ నివృత్తిపరములే యైయున్నవి. మఱియు వైదికధర్మములయందున్న పాశుపతము, శైవము మొదలగు మార్గములు భక్తిపరము లైనను, ప్రవృత్తిమార్గమును భక్తియు నను వానికి కలయిక భగవద్గీతయందువలె స్పష్టముగా చెప్పఁబడియుండ లేదని నేను గీతారహస్యమునందలి పదునొకండవ ప్రకరణమున స్పష్టముగ నిరూపించినాఁడను. గీతయందు భగవంతుఁడు తనను పురుషోత్తముఁడని పేరు పెట్టుకొనెను. నేను పురుషోత్తముఁడను, సర్వలోకములకు 'తండ్రిని', 'తాతను' అనియు (౯. ౧౭), ఎల్లవారియెడలను 'సముఁడ'నై యున్నాననియు, నా కెవరును శత్రుమిత్రులు కారనియు (౯. ౨౯), నేనజుఁడను నవ్యయుఁడను నైనను ధర్మసంరక్షణార్థమై యాయాసమయములయం దవతరించుచున్నాననియు (౪. ౬—౮), మను

ష్యుఁ డెంతదురాచారుఁడైనను నన్ను సేవించుటచే సాధువు అగుననియు (౯.౩౦), లేక, నాకు భక్తితో నెవ్వఁడైన నొక పుష్పమును గాని, పత్రమును గాని, లేక, కొంచె ముదకమును గాని యిచ్చినను నేను దానిని సంతోషముతో గ్రహింతు ననియు (౯. ౨౬), "జ్ఞానులకు భక్తియనునది సులభమగు మార్గమనియు (౧౨.౫) భగవద్గీతలయందుఁ జెప్పఁబడినది. మఱియు, బ్రహ్మనిష్ఠుఁడు లోకసంగ్రహార్థమై ప్రవృత్తిధర్మములనే యాచరింపవలయునను సిద్ధాంతముమాత్రము గీతలయందుఁ దప్ప మఱియొక్కడను సవిస్తరముగఁ బ్రతిపాదింపఁబడలేదు. కావున వాసనాక్షయరూపమగు కేవలనివృత్తిపరమగు మార్గము మొదట బుద్ధధర్మములోని కుపనిషత్తులలో నుండి గ్రహించినట్లే పిదప మహాయానమార్గమందు ప్రవృత్తిపరమగు భక్తితత్త్వము పైతము భగవద్గీతనుండియే స్వీకరింపఁబడినదని యూహింపవలసి వచ్చును. మఱియు నిది యనుమానప్రమాణముచే నవలంబించి యుండలేదు. టిబెట్ భాషయందున్న బౌద్ధధర్మములయొక్క యితిహాసమును గుఱించి బౌద్ధ ధర్మీయుఁ డగు తారానాథుఁడు రచియించిన యొక గ్రంథమున మహాయానమార్గమునకు ప్రముఖుఁడును, పురస్కర్తయు నగు "నాగార్జునుని గురువగు రాహులభద్రుఁడను వాఁడు, బౌద్ధదీక్షను కైకొన్న బ్రాహ్మణుఁ డనియు, ఈ బ్రాహ్మణునకు (మహాయానమార్గమందు) కల్పన తోఁచుటకు జ్ఞానులగు శ్రీకృష్ణుఁడు, గణేశుఁడును కారణభూతులని స్పష్టముగ వ్రాయఁబడినది. మఱియొక టిబెటు గ్రంథమునందును నిటులనే వ్రాయఁబడినది. * తారానాథుని గ్రంథము బహుప్రాచీన మయిన దనుట నిజమే; కాని దానియందున్న విషయము ప్రాచీనాధారము

---

* See Dr. Kern's *Manual of Indian Buddhism*, p. 122. "He (Nagarjuna) was a pupil of the Brahmana Rahulabhadra, who himself was a Mahayanist. This Brahmana was much indebted to the sage Krishna and still more to Ganesha. This quasi-historical notice, reduced to its less allegorical expression, means that Mahayanism is much indebted to the Bhagavadgita and more even to Shivaism." 'గణేశ' శబ్దముచే, డా. కెర్న్ శైవమార్గమని యెన్నినట్లు కాన్పించుచున్నది. డా. కెర్న్ ప్రాచ్యధర్మ పుస్తకమాలయందు సద్ధర్మపుండరీక మను గ్రంథమును భాషాంతరీకరణము నొనర్చి దాని ప్రస్తావనయం దీమతమునే ప్రతిపాదించినాఁడు. (S. B. E. Vol. **XXI.** **Intro. pp. xxv-xxviii**).

లేక వ్రాయఁబడలేదని చెప్ప నవసరము లేదు. కారణ మేమన: బౌద్ధగ్రంథకారుఁ డెవఁడును స్వీయమగుధర్మపంథమునందున్నతత్త్వములను చెప్పునపు డాధారకముగ పరకీయుల ధర్మముల నెట్టు లుల్లేఖించుట సంభవింపదు. కావున బౌద్ధగ్రంథకారులే స్వయముగ నీవిషయమునందు శ్రీకృష్ణునియొక్క నామనిర్దేశము జేయుట యొక గొప్పవిషయము. కారణ మేమన: భగవద్గీత యొకటి తప్ప శ్రీకృష్ణునిచేఁ జెప్పఁబడిన వేఱొక ప్రవృత్తిపరమగు భక్తిగ్రంథము వైదికధర్మములయందు లేకపోవుటచే 'మహాయానమార్గము' బయలువెడలక ముందు భాగవతధర్మము లే కాక, భాగవతధర్మములను బోధించు శ్రీకృష్ణునిచేఁ జెప్పఁబడినగ్రంథము సైతము, అనఁగా: భగవద్గీతయును, నప్పుడు ప్రచారములో నుండెనను విషయము నిస్సంశయ పూర్వకముగ సిద్ధమగును. మఱియు డా. కెర్న అనుమానించుటయును నిదియే. భగవద్గీత బౌద్ధధర్మములలోని మహాయానమార్గముకంటె ప్రాచీనమని నిశ్చయించినపిదప, దానివలె మహాభారతమును నాకాలమున నుండి యుండవలెనని యూహింపవచ్చును. బుద్ధుని జాతకగ్రంథములో నుండుటచే వానియొక్క పాత్రములన్నియు నొకచోట సంక్షేపముగఁ జెప్పఁబడినవని గ్రంథములయందుఁ జెప్పఁబడినమాట నిజమే; కాని యిప్పుడు కొన్ని ముఖ్యమగు విషయములను బౌద్ధగ్రంథములను బట్టి నాకాలమున నుండియు నుండెనని దానవలన సిద్ధము కానేరదు. మహాపరినిబ్బాణసుత్త యిప్పటి బౌద్ధగ్రంథములలో ప్రాచీనగ్రంథమని చెప్పుదురు; కాని దానియందు పాటలీపుత్రపట్టణవిషయమున (అనఁగా: పాట్నాను గుఱించి) నున్న యుల్లేఖమునుబట్టి యాగ్రంథము బుద్ధనిర్వాణానంతరము కాలము నెంతతగ్గించినను సుమారు నూఱు సంవత్సరములకంటె పూర్వమునందైనను పుట్టియుండదని, ప్రొ. ఱీస్ డేవిడ్స్ అనుమానించుచున్నాడు. బుద్ధానంతరము నూఱుసంవత్సరములలో బౌద్ధధర్మయతులయొక్క రెండవపరిషత్తు జరుపఁబడెను. అదియే వినయపిటకముయొక్క కట్టకడపటి ముఖ్యగ్రంథముయొక్క చివరను వ్రాయఁబడినది. వినయపిటకమో గ్రంథములయందుండి సారభాగముండు వ్రాయఁబడి ప్రాచీనములగు వినయపిటకాదిబౌద్ధగ్రంథము లీపరిషత్తు జరిగిన పిమ్మట నే పుట్టినవి స్పష్టముగఁ గాన్పించుచున్నది. అశోకుని పుత్రుఁడు మహేంద్రుఁడు మొదల క్రీస్తుపూర్వమునందు ౨౪౧-వ సంవత్సరము ప్రాంతమున సింహాలద్వీపమునందున్న బౌద్ధధర్మములను ప్రచారములోనికిఁ దెచ్చుట కారంభించినప్పు

* See S. B. E. Vol. XI. Intro. pp. xv-xx and p. 58.

డీగ్రంథ మొక్కటియుఁ గానిపోఁబడెను. అనంతరము నూటయేఁబదిసంవత్సరముల సుమారునకు, నది యచ్చో పుస్తకరూపముగ వ్రాయఁబడినదని బౌద్ధగ్రంథకారులే వ్రాసిరి. ఈగ్రంథమును నోటికి రాఁజేయువాడుక యుండెను. కాఁబట్టి మహేంద్రుని కాలము మొదలు దానియందేమాత్రము మార్పు లేదని యంగీకరించినను, బుద్ధుని నిర్వాణానంతర మీగ్రంథమున, మొదట సిద్ధమైనప్పుడు గాని, లేక, పిదప మహేంద్రునియొక్క గాని యశోకునియొక్క గాని కాలముపర్యంతమును, నాకాలమునందు వ్యాపించియున్న వైదికగ్రంథములనుండి యేమియు గ్రహింపఁబడలేదని చెప్పుటకు సాధ్యము కాదు. కావున మహాభారతము బుద్ధానంతరకాలిక మైనను, అది 'అలగ్జాండర్' అనువానికంటె పూర్వకాలికము, అనఁగా: క్రీ. పూ. ౩౨౫ సంవత్సరములకంటె ప్రాచీన మని యితర ప్రమాణములను బట్టి సిద్ధమగుటచే మనుస్మృతియందున్న శ్లోకములవలె దానియందున్న శ్లోకములును, మహేంద్రుఁడు సింహళమునకుఁ గొంపోయిన పుస్తకమున స్పష్టముగఁ గాన్పించుట యంతమాత్రము సంభవింపఁదగనిది కాదు. బుద్ధునియొక్క మరణానంతర మతనియొక్క ధర్మము ప్రచారములోనికి వచ్చుటకు పూర్వమే, వెంటనే ప్రాచీనములగు వైదికగాథలు పెక్కు మహాభారతమునందుఁ జేర్పఁబడినవనియు, బౌద్ధగ్రంథములలోఁ గన్పడు భారతశ్లోకములను బౌద్ధగ్రంథకారులు భారతమునుండి గ్రహించిరనియు, మహాభారతకారుఁడు బౌద్ధగ్రంథములలోనుండి గ్రహింపలేదని కేవల స్పష్టమగుచున్నదనియు, కాని బౌద్ధగ్రంథకారులీశ్లోకములను మహాభారతమునుండి [illegible] గీతాముఖమున నా[illegible]ధారభూతము[illegible], [illegible] ఇత్యాద్యనేక [illegible] యొక్క వైదిక గ్రంథములలోనుండి గ్రహించియుండవలెననియు, కావున నీ మహాభారతముయొక్క కాలనిర్ణయము, పై చెప్పఁబడిన శ్లోకసాదృశ్యము లపూర్ణముగఁ గానేరదనియు, నొకవేళ యున్నను (౧) కేవలానాత్మవాదపరములును సన్న్యాసపరములును నగు మొట్టమొదటిబౌద్ధధర్మములయందియే, పిదప క్రమక్రమముగను స్వాభావికముగను భక్తిపరములును ప్రవృత్తిపరములు నగుసిద్ధాంతములు వెలువడుటకు వీలులేకపోవును, (౨) మహాయానపంథమునయొక్క యుత్పత్తిసంబంధములో బౌద్ధగ్రంథములు తమంతట తామే యిచిన శ్రీకృష్ణునియొక్క నామనిర్దేశము, (౩) గీతలయందలి భక్తిపరములును ప్రవృత్తిపరములును నగుసిద్ధాంతములకు మహాయానపంథలో నున్నమతములతో నుండువట్టి సాదృశ్యమును శబ్దసాదృశ్యమును, మఱియు (౪) బౌద్ధధర్మములవలె నాకాలమున వెలువడిన రెండవవైదికమార్గ

ముందుగాని, లేక, వైదికమార్గమతమునందుగాని ప్రవృత్తిపరమగు భక్తిమార్గము లేకుండుటయు ననునీ నాలుగువిషయములనుబట్టియు, మహాయానమార్గము బయలు వెడలక మునుపే భాగవతధర్మములు ప్రచారములో నుండె ననియు, నాకాలమున భగవద్గీతయు సర్వసమ్మతమై యుండె ననియు, నీగీతయొక్క యాధారముచేతనే మహాయానమార్గము బయలువెడలిన దనియు, శ్రీకృష్ణప్రణీతగీతలయందున్న సిద్ధాంతములు బౌద్ధధర్మములోనుండి స్వీకరింపబడినవి కావనియు, నిస్సంశయముగ నిష్పన్నమగునని యిందలి సారాంశము. పైనఁ జెప్పబడిన యితరప్రమాణములను బట్టి చేయబడిన ప్రస్తుతపుగీతయొక్క కాలనిర్ణయము దీనితోఁ బూర్ణముగ నేకవాక్యతను జెందియున్నది.

భాగము ౭—గీత-క్రైస్తవుల బైబిలు.

హిందూదేశమునందు భక్తిప్రధానములగు భాగవతధర్మములయుదయము క్రీస్తునకు పూర్వము సుమారు పదునాల్గుశతాబ్దములకాలమున నయియుండుననియు, మఱియు క్రీస్తునకు పూర్వము వెలువడి ప్రారంభమునుండి సన్న్యాసపరములైన బౌద్ధధర్మములయందు ప్రవృత్తిపరమగు భక్తితత్త్వము ప్రవేశించుటకు శ్రీకృష్ణప్రణీతములగు గీతయే కారణ మని బౌద్ధగ్రంథకర్తల యభిప్రాయము, అనునవి మొదలగువిషయములు పైనఁ జెప్పినప్రమాణములచే నిశ్చితములైన పిదప, గీతలయందున్నయు నేకసిద్ధాంతములు క్రైస్తవులబైబిలున (అనఁగా: బైబిలుయొక్క క్రొత్తకరారు (న్యూటెస్టమెంటు) నందు) స్పష్టముగఁ గాన్పించుచున్నవని యుపపత్తిఁ జూపి క్రైస్తవధర్మములలోని సిద్ధాంతము గీతలలోనికి గ్రహింపబడి యుండునని యనేకగ్రంథములలో క్రైస్తవమతవులు చేసినప్రతిపాదనలును, మఱియు ముఖ్యముగ డా. లారిన్సు అనువానిచే క్రీస్తుశకము ౧౮౬౯-వ సం. జర్మనుభాషలోనికి మార్చి ప్రకటింపబడిన గీతాగ్రంథమునందు వానికాలమును గుఱించి ప్రతిపాదింపబడినవిషయము లన్నియును నిర్మూలము లని స్వయముగనే సిద్ధమగును. లారిన్సను వాఁడు తనపుస్తకములో (అనఁగా: గీతలయొక్క జర్మనుభాషాంతరములో) చివర భగవద్గీతయు-బైబిలు—ముఖ్యముగ క్రొత్తకరారు (న్యూటెస్టమెంటు)—అనువానియందున్న శబ్దసాదృశ్యముల సుమారు నూఱు కంటె నధికస్థలములయందుఁ జూపియుండెను. వానిలో కొన్ని విలక్షణములును విమర్శించుటకు తగినవియునై యున్నవి. "నేను నాతండ్రియందును,

నీవు నాయందును, నేను నీయందును నున్నారము, అని యాదినమున మీకుఁ దెలియును.'' (జాన్. ౧౪. ౨౦) అను బైబిలువాక్యము గీతయందున్న ''యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి'' (గీతా. ౪. ౩౫), మఱియు ''యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి'' (గీ. ౬. ౩౦) అను గీతావాక్యములతో శబ్దమును బట్టియు అర్థమును బట్టియు సమానముగనే యున్నదని చెప్పవచ్చును. అట్లే యోహానందలి (౧౪. ౨౧) ''ఎవరు నన్ను ప్రేమించుచున్నారో వారిని నేను ప్రేమించుచున్నాను'' అను బైబిలువాక్యము గూడ ''ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః''. (గీ. ౭. ౧౭) అను గీతావాక్యముతో సన్నిహితముగాఁ గలిసియున్నది. దీనిని బట్టియు నిట్టి యనేక వాక్యములను బట్టియు గీతాశ్లోకములను [illegible] బాగుగఁ [illegible] డా. లారినసర్, గీత క్రీస్తువునకు పిమ్మట సుమారు ౫౦౦ సంవత్సరములకు పుట్టియుండునని చెప్పెను. డా. లారినసర్ పుస్తకమునందున్న యీభాగము ''ఇండియన్ ఆంటిక్వెరి'' అను పుస్తకము [illegible] భాగములో నింగ్లీషుభాషయందుఁ బ్రకటింపఁబడెను. మఱియు కె. తెలంగు గారు భగవద్గీతల నింగ్లీషుభాషలోనికి [illegible] పీఠికలో* డా. లారినసరనువాని యూహలను పూర్తిగ ఖండించిరి. డా. లారినసర్ అనువారిని పాశ్చాత్యులును, [illegible] పండితులలో గణింపఁబడరు. [illegible] జ్ఞానమును [illegible] ముగ [illegible]; [illegible] మాక్సుముల్లరు మొదలగు పాశ్చాత్య [illegible] పండితులు [illegible] కావు. గీతయొక్క [illegible] క్రీస్తునకు మున్నే పుట్టెనని నిశ్చయించినపిదప గీతలలోను, బైబిలులోను [illegible] శబ్దసాదృశ్యములను, అర్థసాదృశ్యములను [illegible] డా. లారినసర్ ఎట్లుగ్రహించెనో కాని, [illegible] యదియే పలుమారు ప్రత్యక్షముగ [illegible] చెప్పుటలో నేమియు నసత్యము లేదు. నిజము విచారించినచో డా. లారినసరుని సిద్ధాంతము [illegible] మిచ్చె

* See *Bhagavadgita* translated into English Blank verse with notes & etc, by K. T. Telang, 1875, (Bombay). This book is different from the translation in the S. B. E. Series.

వనావశ్యకము. అయిన ననేకములగు గొప్ప యింగ్లీషుగ్రంథములలో నిప్పటికిని నియసత్యముగుమతము ఆమోదింపఁబడుట స్పష్టముగఁ గన్పట్టుచుండుటచే నీవిషయమై, నవీనశోధనలయందుండి నిష్పన్నమయిన ఫలితార్థమును సంక్షేపముగ నిచ్చి చెప్పుట యావశ్యకము. రెండుగ్రంథములలో సిద్ధాంత మొకవిధముననే యున్నదను విషయమును మాత్రమే యాలోచించి వానిలో నేది ప్రాచీనమైనది, యేది నవీనమైనదని నిర్ణయించుటకు వీలులేదని తోఁచుతనే యిటులఁగనఁబడును. ఈరెంటిలో నొకదానిలోని సన్నివేశము మఱియొకదానిలోనికి గ్రహింపఁబడెనని సమానముగనే యూహింపవచ్చును. కావున రెండుగ్రంథముల కాలమును మొదట ప్రత్యేకముగ నిర్ణయించి పిదప నీరెంటి సామ్యమునుబట్టి దీనిచే నీగ్రంథమునుండి యీవిషయము గ్రహింపఁబడెనని నిశ్చయింపవలసియున్నను. ఇంతియే కాక సమానములగు రెండువిచారములు వేర్వేఱుదేశములయందు వేర్వేఱుగ నిరువ్యక్తుల కొక్కకాలమునందే కాని, వేఱుకాలములయందుఁగాని స్వయముగఁ బోఁవచ్చును గాన, రెండుగ్రంథములయందును నున్నవిచారములకు సామ్యమును జూచినపుడు, స్వతంత్రముగ నుద్భవించినవియో?, లేదా? యనియు, నేయేదేశములయందు గ్రంథములు పుట్టినవో యారెండుదేశముల కప్పుడప్పుడు పరస్పరసంబంధములు కలుగుచుండుటచే నొకదేశమునుండి యీవిచారము మఱియొకదేశమునకు పోవుటకు కొంచెమైన నవకాశముండునా? లేదా? యనియు విచారింపవలసియున్నను. ఈరీతిగ నన్నివిషయముల నాలోచించితిమేని క్రైస్తవగ్రంథములనుండి గీతలలోని కేవియైనను గ్రహించుటకు వీలుగాకపోవుటయే. కాక క్రైస్తవుల బైబిలునందు కాన్పించునట్టి గీతలలోని విషయములవంటివిషయములు బైబిలులోనికే బౌద్ధధర్మములలోనుండి—అనఁగా గీతలలోనుండిగాని, లేక, వైదికధర్మములనుండిగాని—క్రీస్తుచేతనో, లేక, యతని శిష్యులచేతనో గ్రహింపఁబడియుండవచ్చునని స్పష్టమగును. మఱియుఁ గొందఱు పాశ్చాత్యపండితులును నిప్పుడీవిధముగ చెప్పుటకును నారంభించిరి. ఇట్లు క్రైస్తమతము మఱియొకమతమునుండి యుపదేశింపఁబడుటను జూచిన కొందఱు వీరక్రైస్తవు లాశ్చర్యముతో నీవిషయము నొప్పుకొనకపోవుట యొకవింత కానేరదు; కాని యిట్టిగృహస్థులని మన మీవిషయము ధార్మికము గాదనియు, నైతిహాసిక మనియు, సంహాసముయొక్క పద్ధతుల ననుసరించియు, ప్రస్తుత ముందున్న జ్ఞానమును బట్టియు, శాంతముగ విచారించితిమేని, తుదకు బయలువెడలు సిద్ధాంతము నెల్లవారును—ముఖ్యముగ నీవిచారసాదృశ్య మనువిషయమును

ప్రారంభించిన వారు—మిక్కిలి యానందముతోడను, నివృత్తిపరబుద్ధితోడను స్వీకరించుటయే న్యాయ్యమును సయుక్తికమును నగునని యూ చెప్పవలయును.

యహూదీ జైనలనగా, అనగా [illegible]యొక్క ప్రాతికరాదు (ఓల్డు టెస్టమెంటు)నందు ప్రతిపాదింపఁబడిన ప్రాచీనయాజ్ఞికధర్మములు సంస్కరింపఁబడి, నూతనకరారునందు క్రైస్తధర్మములుగ బయల్పడెను. యహూదీభాషయందు దేవుని 'ఇలోహా' (అరబ్బీ 'ఇలాహ') అని చెప్పుదురు; కాని మోజెస్ అనువానిచే నిర్ణయింపఁబడి నియమముల ననుసరించి యహూదీధర్మములయందుఁ జెప్పఁబడు ముఖ్యమగు పరమేశ్వరునకు 'యెహోవ్హా' అని యొక పేరును పెట్టియున్నారు. 'యెహోవ్హా' అను శబ్దము మొదట యహూదీభాషలోనిది కాదు. ఖాల్డీ భాషలో నున్న 'యహ్వే' (సంస్కృతము 'యహ్వ') అను శబ్దమునుండి యుత్పన్నమైనదని పాశ్చాత్యపండితులే యిప్పుడు నిశ్చయించిరి. యహూదీలు ప్రవృత్తిసాధకులు గాన; యజ్ఞయాగములు, పశువులను గాని, యితరద్రవ్యములను గాని హోమమును జేసియు, దేవునిచేఁ జెప్పఁబడిన ధర్మనియమముల నాచరించియు పరమేశ్వరుని సంతుష్టునిఁ జేయుటయు, దానివలన నిహలోకమందు తమకును, తమ జాతులకును, కల్యాణమును సంపాదించుకొనుటయు, వారిధర్మమందున్న ముఖ్యమగు వాచారము. సంక్షేపముగఁ జెప్పవలయు నేని, వైదికధర్మములయందున్న కర్మకాండవలెనే యహూదీధర్మమును యజ్ఞమయముగను ప్రవృత్తిపరముగను నున్నదని చెప్పవలయును. ఇందులకు విరుద్ధముగ "నాకు (హింసాకారకములగు) యజ్ఞములక్కఱలేదు. నేను (ఈశ్వరునియొక్క) కృపను కోరుచున్నాను" (మాథ్యూ. ౯. ౧౩) "ధనము, ప్రభువు నను రెంటిని సాధించుట శక్యము కాదు" (మాథ్యూ. ౬. ౨౪) "ఎవరికి నిత్యత్వము పొందవలయునని యిచ్ఛయున్నదో వారు తల్లిదండ్రుల నదలి నాశ్రయింపవలయును." (మాథ్యూ. ౧౯. ౨౧) అని శిష్యులయందు క్రీస్తు ప్రవృత్తికాని తనశిష్యులను ధర్మప్రచారమునకొఱకు దేశాంతరములకుఁ బంపినప్పుడు "నీవు నీయొద్ద బంగారమును గాని, వెండిని గాని, రెండంగరఖాలు మొదలగువానిని కాని యుంచుకొనవలదు," మొదలగు సన్న్యాసధర్మములలోని నియమముల ననుసరించి నేమని చెప్పెను. (మాథ్యూ. ౧౦. ౯-౧౩) ఈ కాలపువారును క్రైస్తవులు క్రీస్తుయొక్క యీ యుపదేశములను చెట్టుపెట్టి యుంచినమాట నిజమే. శ్రీశంకరాచార్యులకు ముందుకు వచ్చియుండునిప్పటిశంకరాచార్యులేమిగులు, గుఱ్ఱములు మొదలుగాఁ గలవానితో నుండుటవలన, శాంకరసంప్రదాయము రాజకీయము కానట్లే,

యర్వాచీనమగు క్రైస్తవరాష్ట్రముయొక్క యీప్రవర్తనమువలన, మొదటి క్రైస్తవధర్మములును, ప్రవృత్తిపరములుగ నున్నవని చెప్పుటకు సాధ్యము కానేరదు. వైదికధర్మము ప్రారంభమునందు కర్మకాండాత్మకమై యుండగా పిదప జ్ఞానకాండ మెట్లుదయమైనదో, యటులే యహూదీధర్మములనుండి క్రైస్తవధర్మములును బయలువెడలెను; కాని వైదికమగు కర్మకాండమునందు మెల్లమెల్లగను క్రమక్రమముగను జ్ఞానకాండముయొక్కయు, భక్తిపరమగు భాగవతధర్మములయొక్కయు నుత్పత్తియు, వృద్ధియు ననేకసంవత్సరములకు జరుగుచునున్నవి. అటులన క్రైస్తవధర్మముల వృద్ధికాదలేదు. క్రీస్తునకు పూర్వము సుమారు రెండువందలసంవత్సరములకుమున్ను ఎస్సీ లేక ఎస్సీన అనుపేరు గలిగిన సన్యాసులయొక్క మార్గము యహూదీదేశమున [illegible] యితిహాసమునుండి తెలియుచున్నది. ఈ ఎసీనులు యహూదీధర్మమునందే [illegible] వారైనను హింసాత్మకములగు యజ్ఞయాగములను వదలి తమజీవితకాలమంతయును నిరుపద్రవమగు స్థలమునందుండి [illegible] కాలయాపనము చేయుచుండిరి. మఱియు [illegible] నిరుపద్రవములగు పనులను చేయుచుండిరి. [illegible], [illegible] వదలుట, హింసాత్మకములగు [illegible], [illegible]తో [illegible]లో నుండి [illegible] లక్షించిన [illegible] యుని రేయున్నట్లు [illegible] మఱియు [illegible] [illegible] పిదప [illegible] వని ప్రమాణము [illegible]. [illegible]ముఖ్యమగు మతము [illegible] పశ్చిమతీరమున [illegible]. మఱియు [illegible] సన్యాసులతో [illegible]. స్వయముగ క్రీస్తును, వతనిశిష్యులును 'ఎసీ' [illegible] నిర్దేశించి (మాథ్యూ ౫. ౧౭; ౧౯. ౧౨; జేమ్స్. ౫. ౧౨; కృత్యే. ౪. ౩౨-౩౫) యీరేసుక్రీస్తుమార్గావలంబకులు యీసన్యాసధర్మమునే విశేషముగ ప్రచారములోనికి తెచ్చిరనియు దోచుచున్నది; కాని, క్రీస్తుయొక్క సన్యాసపూర్వమగు భక్తిమార్గపుపరంపర యితఁడు ఎసీ మార్గము నవలంబించి యున్నదన్నను మొదట కర్మమయము మతయహూదీధర్మములయందు సన్యాసపరమగు ఎసీనులమతమైనను లోకమునకెట్లు బయలుపడిన దనవిషయమై కొంచెమైనను

సయుక్తికమగునుపపత్తిని చెప్పుట యైతిహాసికదృష్టిచే నావశ్యకమగును. క్రీస్తు ఏకేశ్వరమతములోనివాఁడు కాఁడని యనేకులు చెప్పుదురు; కాని యిది సత్యమని యంగీకరించినను బైబిలుయొక్క క్రొత్తకరారున చెప్పఁబడిన సన్న్యాసపరము లగుధర్మములను ముఖ్యకారణ మేమని కాని, లేక, కర్మప్రధానమగు యహూదీధర్మములందు వానికొక్కసారి ప్రాదుర్భావ మెట్లు కలిగినదని గాని, మొదలుప్రశ్నలకు సమాధానము చెప్పినయట్లు విడిచిపెట్టుటకు వీలు లేదు. ఏవిషయమైనను నొకసారియే యొక్కడను నుత్పన్నము కానేరదు. మెల్ల మెల్లగ బహుకాలమునుండి వృద్ధి పొందుచుండును. ఇట్టివృద్ధి యెట్లు గాన్పించదో యట్టివిషయము తెలుసుకొనుటకై తర్కశాస్త్రయుక్తి యను సమాజశాస్త్రముయొక్క సామాన్యసిద్ధాంత మిప్పుడు నిశ్చయింపఁబడును. ఈ ప్రశ్నను ప్రాచీనక్రైస్తవ గ్రంథకారులు తెలుసుకొనలేరు. కాని నేటి బౌద్ధధర్మములయొక్క పరిచయము, సమాన ధర్మము సూత్రములు తెలుసుకొనుటకు పూర్వమునందు (అనఁగా క్రీస్తుశకముయొక్క ... శతాబ్ద ...) ... గ్రీకులయొక్క ... వైరాగ్యముయొక్క — ... జ్ఞానముచే కర్మముల ... ధర్మమువంటి ఏకేశ్వర ... సన్న్యాసమార్గము ... శోధనలచేత ... సిద్ధాంతము ... అయినను యహూదీధర్మములలోనే యెక్కడని సన్న్యాసములను ఏకేశ్వర, లేక, క్రీస్తుధర్మము ... సమానముగ ... వాని యహూదీధర్మములకంటె భిన్నములు ... భోధకులగు ... మతము. వానికి యహూదీధర్మములకు సంబంధించని యితర కారణము ... వైదికమతము ... క్రీస్తుశకముయొక్క ... పండితుల ... మనము ...

వైరాగ్యముయొక్క ... జ్ఞానమునకును, బౌద్ధధర్మములయందున్న ... జ్ఞానమునకును విశేషసాదృశ్యము కలదని కోల్ బ్రూక్ అనువాఁడు చెప్పెను.* కావున పైన చెప్పఁబడినసిద్ధాంతము సత్యమని యంగీకరించినను ఏ మార్గమునకు

* See Colebrooke's Miscellaneous Essays, Vol. I pp. 399, 400.

జనకత్వము హిందూదేశమువైపునకే వచ్చునని చెప్పవచ్చును; కాని యింత కష్టపడి చెప్పుటకును నిప్పు డేమి యవసరము లేదు. ఏసీ, లేక, క్రీస్తు ధర్మములకు పైథాగోరియన్ సంఘముతో నున్నసామ్యముకంటె, కేవలము ఏసీ ధర్మములయొక్కయే కాక, క్రీస్తుచరిత్రమునకును, క్రీస్తుయొక్క యుపదేశములకు సైతము బుద్ధునియొక్క ధర్మములతో శతగుణముగ నధికమైనసామ్య మున్నదని, బౌద్ధగ్రంథములను బైబిలుయొక్క క్రొత్తకరారుతోఁ బోల్చి చూచితిమేని స్పష్టముగఁ గాన్పించును. క్రీస్తువును బ్రమపెట్టుటకు సైతాను ప్రయత్నించినట్లును, క్రీస్తునకు నిద్రావస ప్రాప్తమునుసమయమునందు నలుబదిదినము లుపవసించినట్లును, బుద్ధునకు సైతము మారుఁడు మోహమును గలిగించుటకు ప్రయత్నించె ననియు, నాసమయమునఁ బుద్ధుఁడు నలుబదితొమ్మిదిదినము (ఏడువారము) లుపవసించి నట్లును బుద్ధచరిత్రలో వర్ణింపఁబడినది. అటులనే పూర్వమగు తనశ్రద్ధయొక్క ప్రభావముచే నీటిపై నడచుటయు, దేహముయొక్క కాంతిని నొక్కసారిగ సూర్యకాంతికంటెఁ దానినిగ మార్చుటయు, లేక, శరణుఁజొచ్చినవారలకును, వేశ్యలకును సైతము సద్గతి నిచ్చుటయు మొదలగువిషయములు బుద్ధునియొక్కయు, క్రీస్తుయొక్కయు చరిత్రలయం దొకవిధముననే యున్నవి. "నీవు నీయొక్క యిరుగుపొరుగువారిని, వైరులను సైతము ప్రేమింపుము." అనునవి మొదలగు క్రీస్తుయొక్క ముఖ్యమైన నైతికోపదేశములు సెంటు మత్యువెక్కడ నేమాత్రము మార్పులేక బౌద్ధధర్మములలో నంతకు మునుపే ప్రసిద్ధములై యున్నవి. భక్తియొక్క సిద్ధాంతము మొట్టమొదటిబౌద్ధగ్రంథములలో లేదు. అదియుఁ పిదప, అనఁగా: క్రీ. పూ. సుమారు రెండుమూఁడు శతాబ్దములకాలమున, మహాయానబౌద్ధమార్గములోనికి భగవద్గీతనుండి కొనిపోఁబడినదని పైనఁ జెప్పఁబడియే యున్నది; కాని యీసామ్య మింతవఱకుమాత్రమే కాదు. చిన్నవియుఁ పెద్దవియు నగు ననేకములైన యితరములగు విషయములలో క్రైస్తవధర్మముల యందును, బౌద్ధధర్మములయందును నట్టిసామ్యమే కలదని, మి. ఆర్థర్ లిల్లీ యను వానిచే తనపుస్తకమున నాధారములతో వ్యక్తము చేసి నిరూపింపఁబడినది. వేయేల! క్రీస్తువును 'క్రాసు'మీఁద నెక్కించి వధించుటచే క్రైస్తవులకు పవిత్రమును పూజ్యమునగు నా'క్రాసు'యొక్క చిహ్నమును సైతము, వైదికములు బౌద్ధములు నగుధర్మముల నాచరించుజనులు 'స్వస్తికము'యొక్క రూపముతో క్రీస్తునకంటె పూర్వమునుండ నేకవత్సరములనుండి సైతము శుభదాయకముగ నెన్ని యున్నారు. మఱియు ఈజిప్టు మొదలగు ప్రాచీనఖండములయందున్న

దేశములయందే కాక కొలంబసునకు పూర్వము కొన్నిశతాబ్దముల కాలమునకే అమెరికాయందలి పెరూ, మెక్సికో దేశములయందుగూడ స్వస్తిక మను చిహ్నము శుభప్రదమని యంగీకరింపఁబడి యుండె నని ప్రాచీనులగు శోధకులు నిశ్చయించిరి. [illegible] క్రీస్తునకు పూర్వమునందే [illegible] పూజ్యమైన స్వస్తికచిహ్నముయొక్క యుపయోగము, క్రైస్తవులు తర్వాత నొకవిధ ముగఁ గావించికొని [illegible] యూహింపవలసియున్నది. బౌద్ధభిక్షువులకును ప్రాచీన క్రైస్తవధర్మోపదేశకులకును (విశేషించి చూచినయెడల పాదిరీలకు) వస్త్రధారణ మునను [illegible] విశేషము సామ్యము కలదు. ఉదాహరణ మేమనఁగా [illegible] (అనఁగా: [illegible]) [illegible] క్రైస్తవులకు పూర్వమునందే ప్రచారము నుండెను. మఱియు మాలికలను [illegible] ప్రచారమును చేయుట [illegible] పూర్వమునందే [illegible] [illegible].

[illegible], [illegible], [illegible] దేశముల [illegible], [illegible] గలవిలక్షణ [illegible] వ్యాపకమును [illegible] [illegible] ప్రచారమును [illegible]. * [illegible] సామ్యము [illegible] గ్రంథములయందు [illegible].

† See *The Secret of the Pacific*, by C. Reginald Enock, 1912, pp. 248—252.

* ఈవిషయమును గూర్చి [illegible] అనువారిచే, *Buddhism in Christendom* అను పేరుగల [illegible] గ్రంథము వ్రాయఁబడినది. [illegible] *Buddha and Buddhism* అను పేరుగల గ్రంథముయొక్క [illegible] భాగములలోఁ [illegible] సవిస్తరముగను స్పష్టముగను నిరూపించెను. [illegible] ప్రకరణము [illegible] ఈ భాగమునందు [illegible] గ్రంథముయొక్క [illegible]. *Buddha and Buddhism* అను గ్రంథము The World's Epoch-makers' Series లో 1900 సం. ప్రచురింపఁబడినది. ఆగ్రంథముయొక్క [illegible] ప్రకరణమునందును బౌద్ధ క్రైస్తవమతములయందున్న సాదృశ్యములు [illegible] చూపింపబడినవి.

అను పేరుతో నాసియాఖండమునందు వ్యాపించిన క్రైస్తవమార్గమునుండి గ్రహించియుందురని కొందఱు క్రైస్తవపండితులు చెప్ప నారంభించిరి; కాని యీ విషయము సంస్థాపించుటకు వీలులేదు. కారణ మేమన: నెస్టోరియన్ మార్గముయొక్క ప్రవర్తకుఁడే క్రీస్తు పిదప సుమారు ౪౩౧ సంవత్సరముల కాలమునఁ బుట్టెను. మఱియు క్రీస్తుకంటె పూర్వమందు సుమారు ౫౦౦ సంవత్సరముల కాలమున, అనఁగా: నెస్టోరియన్‌కంటె పూర్వమందు సుమారు ౯౦౦ సంవత్సరముల కాలమున బుద్ధుఁడు పుట్టెను. కావున నశోకునియొక్క సమయమందు—అనఁగా: క్రీ. పూ. ౨౫౦ సంవత్సరముల నాఁడే — బౌద్ధధర్మము హిందూదేశమందును, సమీపమునందున్న దేశములయందును విస్తీర్ణముగ వ్యాపించియుండుటచే బుద్ధచరిత్రాదిగ్రంథములును నప్పటికి పుట్టియుండెను. ఈ యశోకుని శిలాశాసనములను బట్టి యిప్పుడు నిస్సంశయముగఁ దెల్పుచున్నది. బౌద్ధధర్మముయొక్క ప్రాచీనత్వ మీ తీరున నిర్వివాదమై యుండుటచే క్రైస్తధర్మములయందు నా బౌద్ధధర్మములయందుఁ గను స్పష్టముగఁ గనవచ్చు సాదృశ్యము (౧) రెండును వేర్వేఱుగఁ బుట్టియుండవలయునని కాని, లేక, (౨) బౌద్ధధర్మములోని యీ తత్త్వములు క్రైస్తులు గాని, యూదిశిష్యులు గాని గ్రహించియుండవలెనని కాని, రెండేవిధములను సమర్థించుటకు తగిన సాదృశ్యము లేదని కొందఱు బుద్ధుని యొక్కయు, క్రీస్తునియొక్కయు జీవితకాల మెంతటిదో యెఱుఁగుదురు. వేర్వేఱు దేశములయందు స్వతంత్రముగ ని ప్రత్యేకముగఁ బుట్టెనని చెప్పెదరు; కాని కొంత విచారించినయెడల నిది సమాధానకారము గాదని యెల్లవారికిని సహజము గనే తోఁచును. కారణ మేమన: ఒకానొకని మొక్కయెడ నైన స్వతంత్రముగఁ బుట్టినయెడల నది యెప్పుడును క్రమక్రమముగానే పుట్టియుండును గాన దానియొక్క వృద్ధిక్రమమును మనము చెప్పవచ్చును. ఉదాహరణ మేమన: వైదిక ధర్మ కాండమునుండి జ్ఞానకాండమును, జ్ఞానకాండమునుండి (అనఁగా: ఉపనిషత్తులలోనుండియే) భక్తి వైరాగ్యము, పాతంజలయోగమును, పిదప బౌద్ధధర్మము నను నిట్లు బయలు వెడలినదో యంతయు క్రమముగఁ బుట్టినదని నిరూపింపవచ్చును; కాని యూదుమతములను యూహుదీధర్మములలో సన్న్యాసపరములగు 'ఎసీ' ధర్మములు, లేక, క్రీస్తుధర్మము లీ ప్రకారముగ బయలువెడలలేదు.

---

* See *Buddhist Suttas*, S. B. E. Series, Vol. XI. p. 163.

అవి యొక్కసారిగనే పుట్టినవి. మఱియు నవి యిట్లొక్కసారిగనే పుట్టుటకు యహూదీధర్మములకంటె వేఱుకొన్ని కారణములు సంభవించిన వనియు, మఱి కొన్ని విషయములను, ప్రాచీనక్రైస్తవపండితులు నొప్పుకొందురనియు పైనం జెప్పంబడినది. ఇంతియకాక, క్రైస్తవధర్మములయందును, బౌద్ధధర్మములయందును గన్పట్టుసామ్య మారెండుధర్మములను స్వతంత్రములుగం బుట్టె ననుటకు వీలు లేనంత విలక్షణముగను పూర్ణముగ నున్నది. యహూదీల కాకాలమున బౌద్ధ ధర్మములయొక్క పరిచయమగుట కేమాత్రమును వీలు లేదని సిద్ధమైనయెడల నాసంగతివేఱు; కాని యలెగ్జాండరుయొక్క కాలము మొదలు అశోకునికాల ము (అనంగా: క్రీస్తునకు పూర్వము సుమారు ౨౫౦ సంవత్సరములకాల మున) మాత్రము,— పశ్చిమదిక్కున నున్న యలెగ్జాండ్రియా— గ్రీసు దేశములపర్యంతమును వ్యాపించినదని యితిహాసమునుండి స్థిరమగుచున్నది. అశోకునియొక్క శిలాశాసనమున, తాను యవనరాజులతోడను, నాచుట్టుపట్ల నున్నదేశములవారితోడను, గ్రీసురాజగు అంటియోకస్ అనువానితోడను సంధు లొనర్చికొనిన ట్లున్నది. అటులే క్రీస్తు జన్మించినప్పుడు తూర్పువైపునకు గొందఱు జ్ఞానులు జెరూసలేము పర్యంతము పోయిరని బైబిలులో నుతము చెప్పంబడినది (మాథ్యూ. ౨. ౧). ఈజ్ఞానులు 'మగి' (అనంగా: ఇరాణీదేశపు ధర్మములు కలవారు) అయివారు హిందూదేశమునందుండువారు కారని క్రైస్తవులు చెప్పుచున్నారు; కాని యేమని చెప్పినను నర్థ మొక్కటియే. కారణమేమన: ఆకాలమునకు పూర్వమందే బౌద్ధధర్మములు కాశ్మీరమునందును, కాబూలునందును వ్యాపించెను. తూర్పువైపున ఇరాణీపర్యంతమును, తుర్కస్థానముపర్యంత మును బౌద్ధసంఘమే యుండెనని యితిహాసమునుండి స్పష్టమగుచున్నది. ఇంతియ కాక క్రీస్తుయొక్క దినములలో భరతఖండమందలి యొక యతి యెఱుపుసముద్రము యొక్క యొడ్డునను, అలెగ్జాండ్రియా సమీపదేశములను [illegible] ననియు [illegible] స్పష్టముగ వ్రాసియున్నాడు.* కావున క్రీస్తునకు పూర్వ మున రెండుమూడు శతాబ్దములకే యహూదీజనులకు బుద్ధధర్మయతుల యతుల ప్రవేశము మిక్కిలి సంభవమనుటయందు సందేహము లేదని

* See *Plutarch's Morals—Theosophical Essays* translated by C. N. King, (George Bell & Sons) pp. 96, 97. పాలీభాష యందున్న మహావంశమను గ్రంథమున (౨౯. ౩౯) యవనుల (అనంగా: గ్రీకుల)

తాత్పర్యము. మఱియు నీసంబంధము సిద్ధమైనచో యహూదీజనులలో ప్రారంభమున సన్న్యాసపరమగు ఏసీయును, పిదప సన్న్యాసయుక్తమగు భక్తిపరములైనక్రీస్తుధర్మములను ప్రాదుర్భావములగుటకు బౌద్ధధర్మమే విశేషకారణమైయుండునని సహజముగ నిష్పన్నమగును. ఇంగ్లీషు గ్రంథకారుఁడగు లిలీ యను వాఁడీవిషయమునే యూహించెను. మఱియు దానిని బలపఱచు ఫ్రెంచి పండితులగు 'ఎమిల్ బుర్నఫ్' అనువాఁడును, 'రోస్ని' * యనువాఁడును తత్సదృశములగు మతములను స్వగ్రంథములలో వ్రాసిరని యుదాహరణము నిచ్చెను. మాక్సిమను జర్మనీ దేశమున 'లెప్సిగ్' పట్టణమునందలి తత్త్వజ్ఞానశాస్త్రమునకు అధ్యాపకుఁడగు ప్రొ. సేదెన్ అనువానిచే నీవిషయమున నతనిగ్రంథములలో నీమతమే ప్రతిపాదింపఁబడినది. క్రీస్తుధర్మములును, బౌద్ధధర్మములును నన్నివిషయములలో సమానముగ నుండవు. అయినను కొన్నివిషయములలో సామ్యముండినను, కొన్నివిషయములలో వైషమ్యము నెంతయు విస్తారముగనే యుండును. మఱియు దానినిబట్టి క్రీస్తుధర్మము బౌద్ధధర్మములలోనుండి బయలుదేరిన వనుమతము గ్రాహ్యముగ నంగీకరింపఁగూడదని జర్మన్ ప్రొఫసర్ ప్రాడెరను వాఁడును తనగ్రంథములలో వ్రాసియున్నాఁడు; కాని యాతఁడు చెప్పినది ముఖ్యవిషయమును వదలియు నుండుట నేమియు ప్రయోజనకారి కానేరదు. క్రైస్తవధర్మములును, బౌద్ధధర్మములును సర్వాంశములలో నొకటిగనే యున్నవని యెవరును చెప్పరు. కారణ మేమన: అట్లుండెనేని యీరెండుధర్మములు వేర్వేఱుగ

యొక్క అలసందా (యోన-నగర ఉలసందా) అనుపట్టణము నిర్మింపఁబడియె. అక్కడనుండి క్రైస్తసంవత్సరమునకు కొన్నియేఁడులపూర్వమున కొన్నివాళ్లనాఁడు సిలోనులోని నొక నాలయమును కట్టించుమందు ననేకులు బౌద్ధయతులు ఉత్సవార్థమై యేఁగిరనియు వ్రాయఁబడినది. మహావంశమను గ్రంథము నాంగ్లభాషలో వ్రాసినవాఁడు, 'అలసందా'పట్టణము ఈజిప్టులోని అలెగ్జాండ్రియా యని యర్థము చేయుచు, మిలిందప్రశ్నము నందును అలసందా వనము చెప్పఁబడిన యొక గ్రామ మనుట మిక్కిలి గ్రాహ్య మగును; కాని యీయుక్తి నిలువనేరదు. కారణ మేమన: ఈజిప్తుదేశమును యోనకులపట్టణ మని చెప్పుదుము? ఇంతియకాక పైనఁ జెప్పఁబడినయశోకునిశిలాశాసనము లందే యోనకులరాజ్యమునకు బౌద్ధభిక్షువులను పంపినట్లు స్పష్టముగ వ్రాయఁబడినది.

* See Lillie's *Buddha and Buddhism* pp. 158. *ff*.

చెప్పఁబడెను. మొదట కర్మమయము మాత్రమే యగు యహూదీలధర్మమునందలి సుధారణను, అనఁగా: సన్న్యాసయుక్తమగు [illegible] క్తిమార్గమును ప్రతిపాదించు ధర్మము [illegible] మేమి [illegible] ముఖ్యమైన ప్రశ్నయై యున్నది. మఱియు క్రీస్తునకు [illegible] ప్రాచీనములగు [illegible] ములయొక్క [illegible] మేని, సన్న్యాసప్రధానమగు భక్తి యొక్క [illegible] క్రీస్తు [illegible] మునకే [illegible] కని [illegible] [illegible] క్రీస్తు [illegible] నేమి [illegible] [illegible] [illegible] కాఁబట్టి [illegible] ప్రత్యక్షముగాఁ [illegible] కాదు. [illegible] [illegible] [illegible] క్రీస్తు [illegible] కలిగిన [illegible] ముగ [illegible] [illegible] [illegible] [illegible] యొక్క [illegible] [illegible] [illegible] పట్టుదల [illegible] ప్రశస్తమైన [illegible] మాత్రమే [illegible] యూహించుటనుబట్టి క్రీస్తునకు [illegible] వ్రాసిన యితర [illegible] ములు [illegible] మునకు గలిసియుండుటకు వీలు లేకపోదని స్పష్టముగఁ [illegible] మఱియు [illegible] ముటకు వీలు

లేనిచో క్రీస్తువుయొక్కయు, బుద్ధునియొక్కయు చరిత్రములలోను, నుపదేశములలోను స్పష్టముగ విలక్షణమగు సామ్యము ప్రత్యేకముగ నే కలిగియుండునని యటుతరు [illegible] గ్నట్లు. * [illegible] యొక్క [illegible] మార్గము, జన [illegible] యొక్క [illegible] (వైరాగ్యము), ఉపనిషత్తు [illegible] యొక్క [illegible] ఆచారము [illegible] సన్న్యాసము [illegible] రూపమగు [illegible] మోగమును, [illegible] ములు, [illegible], [illegible] ములు, అనగా: [illegible] మొదట [illegible] బ్రహ్మజ్ఞాన మును, [illegible] సన్న్యాస [illegible] సన్న్యాస పద్ధమగు [illegible] ములు [illegible] వానియందే [illegible] బుద్ధుని [illegible] ప్రకటింప [illegible] వ్యాపించినపిదప [illegible] సిద్ధాంత [illegible] క్రీస్తు [illegible] ములు [illegible] కొన్ని [illegible] సన్న్యాస [illegible] క్రీస్తు [illegible] ములనుండి, అనగా: [illegible] హిందువులు [illegible] మెప్పుదును [illegible] ము.

* [illegible] (Romesh Chunder Dutt's *History of Civilization in Ancient India* Vol. II. Chap. XX. pp. 328—340.

ఇట్లు ప్రకరణారంభమునఁ జెప్పఁబడిన గౌణవిషయములును విచారింపఁ బడినవి. భారతఖండమునం దిప్పుడు వ్యాపించియున్న భక్తిమార్గమువలన భగవద్గీత కట్టి పరిణామము సంభవించిన దనియు మొదలైన విషయములగు కొన్ని గొప్ప ప్రశ్నలు దీనిని సంబంధించియే యయుల విషయములుండును; కాని యీప్రశ్నలు గీతా గ్రంథమునకు సంబంధించినవని చెప్పుటకంటె హిందూస్థానముయొక్క యర్వా చీనములగు నితిహాసములకు సంబంధించియున్నవని చెప్పుట యుక్తము. కావున విశేషించి యీపరిశిష్టప్రకరణము సమాప్తమైనదికాని మన మనుకొన్నదాని కంటె నెక్కుడుగ వృద్ధిపొందినది. అయినను గీతయొక్క బహిరంగపరీక్ష నిప్పు సమాప్తిఁ జేయుచున్నాము.

ఇది పరిశిష్టప్రకరణము.

శ్రీమద్భగవద్గీతారహస్యము.

గీతాశ్లోకములు, ఆంధ్ర భాషాంతరీకరణము టిప్పణులును.

ఉపోద్ఘాతము.

జ్ఞానముచేతను, శ్రద్ధచేతను, వానికంటెను విశేషముగ భక్తిచేతను సులభ
మగు రాజమార్గమున నిలుగుచుండుటయును బుద్ధిని సమముగఁ జేసికొని స్వధర్మాను
సారముగఁ దమకు ప్రాప్తములగు కర్మలను నిష్కామబుద్ధితో లోకసంగ్రహార్థమై యామరణాంత
ము చేయుచుండుటయే ప్రపంచమునందు జనులకు కర్తవ్యము; గాన, వానివలననే, యిహ
పరలోకములయందలి శుభము కల్గు ననియు, మోక్షప్రాప్త్యర్థమై కర్మలను వదలి
వేయుటగాని, మరి యేదైనను నొకదానిని స్వీకరించుటఁగాని యవసరము కా
దనియు, నిదియే గీతాశాస్త్రముయొక్క ఫలితార్థమనియు గీతారహస్యమున నాయా
ప్రకరణములలో సవిస్తరముగఁ బ్రతిపాదింపఁబడినది. ఇట్టియీ కర్మయోగ
పరముగు, గీతయందు పదునెనిమిది యధ్యాయములును సరిసముగ నెట్లు, సంగతి
మగునదియు, కర్మయోగపరముగ గీతోక్తములయందును, నితరములగు మోక్షసాధ
నములందలి యేయేభాగ మేయేవిధముగ గ్రహింపఁబడినదియు, నీ గీతారహస్య
మునఁ బదునాల్గవ ప్రకరణమునందు జెప్పఁబడినది. వాస్తవముగ విచారించిన నిఁక
నైన గీతాశ్లోకములకు ననుక్రమానుసారముగఁ బ్రాకృతభాషయందు సరళ
మగు నర్థము చెప్పుటయే మిగిలినపని; కాని గీతయొక్క ప్రత్యధ్యాయమునం
దును, విషయవిభాగ మెట్లు లున్నదియు, కొన్నికొన్ని కఠినశ్లోకములయందు
టీకాకారులు స్వసంప్రదాయసిద్ధికొఱకు పదముల నెట్లు క్రిందికిని మీఁదికిని
లాగుచున్నదియు విమర్శించుటకైతము గీతారహస్యమునందున్న సామాన్యవివేచన
వలన శక్యముగాక యుండెను. కాన నిట్టివిషయములను విచారించి పూర్వాపర
సందర్భము నచ్చటచ్చట బాగుగ నిరూపించుటకై భాషాంతరమునకు సంబంధించిన
టీకారూపములగు కొన్నిటిప్పణులను వ్రాయుట యావశ్యక మాయెను.
అయినను గీతారహస్యమున సవిస్తరముగ వర్ణింపఁబడిన విషయములను దిగ్దర్శ
నమాత్రముననే చెప్పి, యావిషయము గీతారహస్యమున నే ప్రకరణమున నున్న
దియుఁ జెప్పఁబడినది. ఈటిప్పణులన్నియు మూలగ్రంథముకంటె వేఱైనవని
యెఱుంగవలయు ననుదేశముతో నావిషయము [ ] నిట్టి చతుష్కోణరేఖలలో
నుంచఁబడినది. మరియు నావరుసయందు నిలువుగ నున్న చుక్క లీవిషయమునకు

గుర్తుగ నుంచుటకు. శ్లోకములకు వీలగునంతవఱకు వచ్చు నుండు సందర్భమునుబట్టియే వ్రాయఁబడినది. పలుమాఱు మూలమునందలి శబ్దములకు స్వాభావికార్థమును జూపుటయుఁ బిదప దానికి ప్రాకృతభాషయం దర్థముఁ జెప్పుటయు, చిన్నచిన్న టిప్పణులు వ్రాయవలసివచ్చినచో, వానిని భాషాంతరములలోనే సంగ్రహించుటయుఁ జేయఁబడినది. ఏటులైనను సంస్కృతభాషయొక్కయు ప్రాకృతభాషయొక్కయు పద్ధతులు వేఱు గాన, మూలశ్లోకముయొక్క పూర్ణమగు నర్థమును ప్రాకృతభాషయందు వ్యక్తపఱచుటకై కొన్నిశబ్దములు ప్రయోగింపవలసివచ్చును. మఱికొన్ని సమయములలో మూలమునందున్న శబ్దములకు భాషాంతరమునఁ బ్రమాణముఁ జూపవలసివచ్చును. ఈవిషయము తెలియుటకై ( )యిట్టి గోళాకారమగు రేఖలు గీయఁబడియున్నవి. సంస్కృతగ్రంథమునందున్న శ్లోకములసంఖ్యను నేను మొదటనే వేసియుంటిని, కాని శ్లోకము వ్రాసిన టీకను చూడవలసినచో భాషాంతరమునందున్న యాసంఖ్యకంటెఁ బూర్వము నిశ్లోకమునుఁ జదువవలయును. భాషాంతరముయొక్కరీతిని టిప్పణమును వదలివేచి భాషాంతరమునుమాత్రమే చదువుచున్న వానియందరియర్థ మెక్కడను పొరఁబడకుండునట్లుగ నేర్పఱుపఁబడినది. అటులనే మూలమునం దొకవాక్యమే యొక్కడ ననేకశ్లోకములయందు చెప్పఁబడునో యక్కడ నాశ్లోకముమాత్రమే భాషాంతరమందున్న యర్థము గ్రాహ్యమగునట్లేర్పాటు చేయఁబడినది. కానఁ గొన్నిశ్లోకములయందు భాషాంతరమునఁ జూపుమనే చదువవలయును. ఇట్టిశ్లోకము లన్నిస్థలములయందును శ్లోకములయొక్క భాషాంతరమునకు వెనుక, విస్తారము చేయుట వదలితిని. ఏది యెట్లున్నను, భాషాంతరీకరణము భాషాంతరీకరణమే యని యెఱుంగవలయును. సులభముగ ముఖ్యార్థమును వెల్లడించునట్లు సాధ్యమైనంతవఱకు నేను భాషాంతరీకరణముఁ జేయుటకు ప్రయత్నించితిని. కాని సంస్కృతభాషయందలి లాక్షణికార్థములును, ననేకము లగువ్యంగ్యార్థములును, నేమాత్రమును నెమ్మిగ్గు లేకుండ నిమ్మనటుల నితరభాషలోనికి భాషాంతరీకరణముఁ జేయుటకు సాధ్యము కాదన నిక విశేషించి ప్రాకృతమును, రసవంతమును, శ్లోకములోని యన్నివిషయములను బోధించుచుయు, యిప్పటికిప్పుడే క్రొత్తక్రొత్తగ మిల నిపనదియు, నగు భగవంతునిచే రచియింపఁబడిన యీ సంస్కృతగీతాగ్రంథమువిషయమున నేమి చెప్పవలయును? అనఁగా: సంస్కృతభాష నెఱింగినవాండ్రు గీతయందుగల శ్లోకములకు ననేకవిధములగు లాక్షణికార్థములను వ్యంగ్యార్థములను చమత్కారముగఁ జెప్పినట్లు నాయీగీతల భాషాంతరీకరణమునుమాత్రమే చదువుకొనినవారు చెప్పలేకపోవుట సహజమే యని తెల్పి

ర్యము. వేయి చెప్పినను భాషాంతరీకరణముఁ జేయునప్పుడు పొరబాటులకు సైతము విశేష మవకాశ ముండును. కావున వీలయినంతవఱకును ప్రతిమానవుఁడును, గీతా మూలగ్రంథమును సంస్కృతమును చదువనేరని వాఁడుఁగూడ దనిమిక్కిలి పట్టుదలతో నెల్లవారిని ప్రార్థించుచున్నాను. "భాషాంతరములోఁగూడ సంస్కృత శ్లోకములను వ్రాయుట యవసరము కాదు. గీతయొక్క ప్రతియధ్యాయమునందలి విషయమును సులభముగఁ దెలిసికొనుటకై సమస్తవిషయములను, అధ్యాయానుసారముగ శ్లోకానుక్రమణిక, వేదాంతసూత్రములకుఁ గల "అధికరణమాల" వలె మొదట వేఱుగ వ్రాయఁబడినది. ప్రతిశ్లోకమును సవిస్తరముగఁ జదువక, యనుక్రమణికను బట్టి గీతలయందున్న శ్లోకముల నొకచోటఁ జేర్చి చదివెనేని, గీతయొక్క తాత్పర్యవిషయమై యనేకులకు ప్రకృతమునం దుండు భ్రమ నివారించును. కారణ మేమన: సాంప్రదాయిక టీకాకారులు గీతలోఁ గొన్నిశ్లోకములకు బలాత్కారముగ తమ సంప్రదాయ సిద్ధికొఱకు మఱియొక యర్థముఁ గల్పించిరి. కాని, యవి తేలికగఁ బూర్వాపరసందర్భములను గమనించక చేయఁబడినవి. ఉదాహరణము:—(గీ. ౩. ౧౯; ౬. ౩; ౧౮. ౨ చూడు.) ఇట్టి గీతలోఁ జొచ్చి చూచినచో గీతయొక్క భాషాంతరమును, గీతారహస్యము ననునవి పరస్పరోపకారకము లని చెప్పుట కత్యంతరము లేదు. నేను చెప్పినదియును పూర్తిగఁ దెలిసికొనవలయు ననువారు రెండుభాగములఁ జూడవలయును. భగవద్గీతలు పెక్కుఁబడు, నోటికి వచ్చియుండుటచే వానియందు విశేషముగఁ బాఠభేదములు లేవు. అయినను నిప్పటి వఱకు లభించునట్టి గీతయొక్కఁ గలభాష్యములలో నతిప్రాచీనమగు శంకరభాష్యము గ్రహించిన పాఠములనే నేను ప్రమాణములుగ గ్రహించితిని.

గీతలయధ్యాయములయందలి విషయములను శ్లోకానుసారముగఁ దెలుపు ననుక్రమణిక.

[టిప్పణి—గీతయొక్క యధ్యాయములయందలి విషయముల యీయనుక్రమణికయందు శ్లోకానుసారముగఁ జేయఁబడిన విభాగముఁ దెలిసికొనుటకై ముద్రింపఁబడిన సంస్కృతశ్లోకములకు మొదట [ ] యిట్టి గుఱుతు వేయఁబడెను. భాషాంతరములో నా శ్లోకము మొదలు వేఱగు పేరా (పేరగ్రాఫ్) యారంభింపఁబడును.—]

మొదటియధ్యాయము - అర్జునవిషాదయోగము.

౧. ధృతరాష్ట్రుఁడు సంజయుని అడుగుట. ౨-౧౧. దుర్యోధనుఁడు ద్రోణాచార్యుల సమక్షమున నుభయపక్షములయందలి సైన్యమును వర్ణించుట. ౧౨-౧౯. యుద్ధారంభమునఁ బరస్పర ప్రణామసూచకము లగు శంఖనాదములు. ౨౧-౨౭. అర్జునరథము నెదుటికి తోలుకొనిపోవుట. అర్జునుఁడు సేనను జూచుట. ౨౮-౩౭. ఉభయసేనలయందు నున్న తన బంధువులనుఁ జంపిన కులక్షయ మగునని యాలోచించి యర్జునుఁ డొందిన విషాదము. ౩౮-౪౪. కులక్షయము మొదలగు పాతకముల పరిణామము. ౪౫-౪౭. యుద్ధముఁ జేయఁగూడదని నిశ్చయించి యర్జునుఁడు ధనుర్బాణములను వీడుట ... . (పుట. ౮౧౭—౮౪౭)

రెండవయధ్యాయము - సాంఖ్యయోగము.

౧-౩. శ్రీకృష్ణుని ప్రోత్సాహము. ౪-౧౦. అర్జునుఁడు చెప్పిన సమాధానము, కర్తవ్యమూఢతయు, ధర్మనిర్ణయార్థమై శ్రీకృష్ణుని శరణునొందుటయు. ౧౧-౧౩. ఆత్మయొక్క యశోచ్యత్వము. ౧౪-౧౫. దేహమును, సుఖదుఃఖములును ననిత్యములని చెప్పుట. ౧౬-౨౫. సదసద్వివేకము, ఆత్మకు నిత్యత్వాదిస్వరూపమునుఁ జెప్పి దానివిషయమైన యశోచ్యత్వమును సమర్థించుట. ౨౬-౨౭. ఆత్మయొక్క యనిత్యత్వపక్షమున సమాధానము. ౨౮. సాంఖ్యశాస్త్రానుసారముగ వ్యక్తభూత

ములయొక్క యనిత్యత్వము, నశోచ్యత్వము. ౨౯-౩౦. ఆత్మ లోకులకు దుర్జ్ఞేయ మనుమాట (తెలిసికొనుటకు కష్టమైనది.) నిజమే; కాని ఎవ్వ నిజముగు జ్ఞానము కొంది శోకమును పోగొట్టుకొన్నమాట. ౩౧-౩౮. క్షాత్త్రధర్మానుసారముగ యుద్ధముయొక్క యావశ్యకత. ౩౯. సాంఖ్యమార్గానుసారముగఁ బ్రతిపాదనమును ముగించి కర్మయోగమును బ్రతిపాదించ నారంభించుట. ౪౦. కర్మయోగము యొక్క స్వల్పమగు నాచరణమును క్షేమకరమే యని చెప్పుట. ౪౧. వ్యవసాయాత్మక యగుబుద్ధియొక్క స్థైర్యము. ౪౨-౪౪. కర్మకాండానుయాయులగు మీమాంసకుల యస్థిర బుద్ధిని వర్ణించుట. ౪౫-౪౬. [illegible] యోగస్థము నగుబుద్ధితోఁ గర్మములఁ జేయుచుండు మని యుపదేశించుట. ౪౭. కర్మయోగము యొక్క చతుస్సూత్రి. ౪౮-౫౦. కర్మయోగముయొక్క లక్షణములను, కర్మకంటె కర్మయొక్క బుద్ధి శ్రేష్ఠత్వముఁ బ్రతిపాదించుట. ౫౧-౫౩. కర్మయోగము వలన మోక్షప్రాప్తి. ౫౪-౭౦. అర్జునుఁడు ప్రశ్నించగాఁ గర్మయోగియగు స్థితప్రజ్ఞుని లక్షణములను, వానియందే ప్రసంగానుసారముగ విషయాసక్తులవ కామాదుల యుత్పత్తిక్రమమును జెప్పుట ౭౧-౭౨ బ్రాహ్మీస్థితి.

.... (పుట. ౮౪౮—౮౦౯)

మూఁడవ యధ్యాయము - కర్మయోగము.

౧-౨. కర్మలను [illegible] యని యర్జునుఁ డడుగుట. ౩-౮. సాంఖ్యము (కర్మసన్న్యాసము) కర్మయోగము నను రెండు నిష్ఠలు కలవు; కర్మ లెవ్వనిని విడువవు; గనుక కర్మయోగమే శ్రేష్ఠ మని నీవు యింద్రియములను నిగ్రహించి నిష్కామబుద్ధితో నియతకర్మల నాచరించుమని యుపదేశించుట. ౯-౧౬. మీమాంసకులచే విహితమగు యజ్ఞార్థ కర్మలను నిష్కామబుద్ధితోఁ జేయుచుండుమని యుపదేశించుట. యజ్ఞచక్రముయొక్క యనాదిత్వమును, జగద్ధారణకై దాని యావశ్యకతయును. ౧౭-౧౯. జ్ఞానికి స్వార్థము లేదు. కావుననే ప్రాప్తములగు కర్మలను నిష్కామబుద్ధితోఁ జేయుచుండుము; కారణము కర్మ లెవ్వనిని విడిచిపెట్టవని చెప్పుట. ౨౦-౨౪; జనకాదుల దృష్టాంతము; లోకసంగ్రహము యొక్క మహత్త్వమును, స్వయముగ భగవంతుని దృష్టాంతము. ౨౫-౨౯. జ్ఞానియొక్కయు, నజ్ఞానియొక్కయు కర్మలయందలి భేదము; జ్ఞాని నిష్కామ కర్మలను జేయుచు నజ్ఞానులను సదాచరణమునందుఁ బ్రవర్తింపఁ జేయుట యావశ్యక మని చెప్పుట. ౩౦. జ్ఞానియగు పరమేశ్వరార్పణబుద్ధితో

యుద్ధముఁ జేయుమని యర్జునున కుపదేశించుట. ౩౧-౩౨. శ్రద్ధతో భగవంతుని యొక్క యీ యుపదేశానుసారముగ నాచరించినవారి ఫలమును, నాచరింప నందువలన ఫలమును. ౩౩-౩౪. ప్రకృతి ప్రాబల్యమును, ఇంద్రియ నిగ్రహమును. ౩౫. నిష్కామకర్మలను సయితము స్వధర్మానుసారముగఁ జేయవలయును. వానినిఁ జేయునపుడు మరణించినను మంచిదే. ౩౬-౪౧. మనుజుఁడు కోరకపోయినను పాపముఁ జేయించునది కామము, దాని నింద్రియనిగ్రహమునచే జయింపవలయును. ౪౨-౪౩. ఇంద్రియముల శ్రేష్ఠత్వముయొక్క క్రమమును ఆత్మజ్ఞాన ప్రాప్తికి ముఖ్యముగ దన్నియమమును .... (పుట. ౮౯౦—౯౧౯)

నాల్గవయధ్యాయము - జ్ఞానకర్మసన్న్యాసయోగము.

౧-౩. కర్మయోగము యోగముయొక్క సంప్రదాయ [illegible]. ౪-౯. జన్మ రహితుఁ [illegible] లు, [illegible] ఎట్లు [illegible] దేల యెత్త [illegible] ౯-౧౦. [illegible] ముల [illegible] యొక్క [illegible] ౧౧-౧౨. [illegible] ఫలము. [illegible] ఫలార్థమయి [illegible] ౧౩-౧౫. [illegible] కర్మలు [illegible] కర్మ [illegible] కర్మలఁ జేయుమని యుపదేశించుట [illegible] ౧౬-౨౩. [illegible] ము, [illegible] ము, [illegible] ము, [illegible] ము; [illegible] ము, [illegible] ము, [illegible] ౨౪-౩౩. [illegible] ములు [illegible] ముల [illegible] ముల [illegible] ము లని [illegible] ౩౪-౩౭. [illegible] ము, జ్ఞానము [illegible] పవిత్రము [illegible] ౩౮-౪౦. జ్ఞాన ప్రాప్తి యొక్క [illegible] ము, [illegible] ము, [illegible] ము ౪౧-౪౨; (కర్మ-) యోగముయొక్క [illegible] యోగమును [illegible] చెప్పుట, [illegible] ము [illegible] యుపదేశించుట .... (పుట. ౯౨౦—౯౪౭)

అయిదవయధ్యాయము - సన్న్యాసయోగము.

౧-౨. సన్న్యాసము శ్రేష్ఠమా? కర్మయోగము శ్రేష్ఠమా? [illegible] ముగఁ బ్రశ్నించుట, రెండును మోక్షప్రదము లయినను వానిలో కర్మయోగమే శ్రేష్ఠమైనదని భగవంతునియొక్క [illegible] యైన సమాధానము ౩-౬. సంకల్పము వదలినందున కర్మయోగి నిత్యసన్న్యాసియే యగుచున్నాఁ డనియుఁ గర్మ లేనిది

సన్న్యాసియు సిద్ధినొందఁ జాలఁడు, కారణము, కర్మమును దత్త్వముచే విచారింప, [illegible] యగుట. ౭-౧౨. మనస్సు [illegible] సన్న్యసింపఁ జేసి యింద్రియ ములతో మాత్రము కర్మఁ జేయుచున్న కర్మయోగి సదా యలిప్తుఁడును, శాంతుఁ డును, ముక్తుఁడును నని చెప్పుట. ౧౪-౧౫. సత్యముగు కర్తృత్వము, భోక్తృ త్వము ప్రకృతికే కలదు. [illegible] లాతఁడు గలఁడని గాని, పరమేశ్వరు వకుఁ గలదని గాని [illegible] చెప్పుట. ౧౬-౧౭. అజ్ఞానము నశించుటచేఁ బునర్జన్మము నుండి విముక్తుఁ [illegible]. ౧[illegible]-౨౬. బ్రహ్మజ్ఞానమును [illegible] సమదర్శి యొక్క [illegible], సర్వభూతహితార్థమై కర్మలను జేసి [illegible] యోగి [illegible] బ్రహ్మభూతుఁడును, సమాధిస్థుఁడును, ముక్తుఁడు [illegible] చెప్పుట ౨౯. కర్మయోగము తెలిసికొను [illegible] వాఁడు, పరమేశ్వరుని [illegible] సర్వభూత ములకు మిత్రుఁడని [illegible] ఫలము. ....(పుట. ౯౪౮—౯౬౦)

ఆఱవయధ్యాయము - ధ్యానయోగము.

౧-౨. ఫలాశ [illegible] కర్మము [illegible] సన్న్యాసియు, యోగియు [illegible] సన్న్యాసి [illegible] చెప్పుట. ౩-౪. కర్మయోగసిద్ధికొఱకు [illegible] కర్మ [illegible] లక్షణము లును. ౫-౬. యోగమును [illegible] యొక్క [illegible]. ౭-౯. జితాత్ముల [illegible] సమబుద్ధి గలవాఁడే శ్రేష్ఠుఁడు. ౧౦-౧౭. ధ్యానయోగము [illegible] ఆసనము, ఆహార విహారముల [illegible]. ౧౮-౨౩. [illegible] యోగసమాధియందు [illegible] ఆత్యంతిక సుఖము. ౨౪-౨౬ - మనస్సును మెల్లమెల్లగ [illegible] సాధ్యము గను, [illegible] చెప్పుట. ౨౭-౨౮. యోగియే బ్రహ్మభూతుఁడు, [illegible] అని చెప్పుట. ౨౯-౩౨. యోగికి సర్వభూతము [illegible] చెప్పుట. ౩౩-౩౬. అభ్యా సము చేతను వైరాగ్యము చేతను [illegible] నిగ్రహించుట. ౩౭-౪౫. అశ్రద్ధుని [illegible] [illegible] ప్రయత్న [illegible] ప్రయత్నము [illegible] పూర్ణసిద్ధి లభించునట్లు చెప్పుట. ౪౬-౪౭ తపస్వికంటెను, జ్ఞానికంటెను, కేవల కర్మ కంటెను [illegible] కర్మయోగియే శ్రేష్ఠుఁడగుటవలనఁ, కావున నర్జునుని (కర్మ)యోగి యగుట మపదేశించుట. (పు. ౯౬౧—౯౮౮)

ఏడవయధ్యాయము - జ్ఞానవిజ్ఞానయోగము.

౧-౩. కర్మయోగసిద్ధికొఱకు జ్ఞానవిజ్ఞానోపదేశముల యారంభము. సిద్ధి కొఱకు ప్రయత్నించువారే యరుదని చెప్పుట. ౪-౬. క్షేత్రక్షేత్రవిచారము. భగవంతునియొక్క రెండువిధములగు అపరప్రకృతియు, జీవరూప మగుపరా ప్రకృతియు, దానివలన సమస్తమగు ప్రపంచము కలుగుట. ౭-౧౨. దాని యందలి నానాత్వకము మొదలుగాఁగల సర్వభాగములయందును వ్యాపించియున్న పరమేశ్వరస్వరూపము [illegible] న్యాయమున [illegible]. ౧౩-౧౫. ఇట్టిదే పరమేశ్వరునియొక్క [illegible] మాయయను [illegible] వారు [illegible]. ౧౬-౧౯. [illegible] నాల్గువిధములగు వారు. వారిలో జ్ఞాని శ్రేష్ఠుఁడు. [illegible] బ్రాంతియు, భగవ త్ప్రాప్తిరూప [illegible] ఫలము [illegible] కొఱకు దేవతోపాసన; కాని [illegible] ఫలము నే యిచ్చుట. ౨౪-౨౮. భగవంతునియొక్క సత్యమగు స్వరూపము [illegible], కాని మాయ చేతను ద్వంద్వమోహము చేతను [illegible]; [illegible] మోహములు [illegible] పోవుటచే స్వరూపజ్ఞానము కలుగుట. ౨౯-౩౦. బ్రహ్మము, అధ్యాత్మము; కర్మము, అధిభూతము, అధిదైవము, [illegible] పరమేశ్వరుఁడు [illegible] తెలిసికొనుటచే [illegible] జ్ఞానము కలుగుట. (పుట. ౯౮౯—౧౦౦౪)

ఎనిమిదవయధ్యాయము - అక్షరబ్రహ్మయోగము.

౧-౪. [illegible] బ్రహ్మము అధ్యాత్మము కర్మమును, అధి భూతమును, అధిదైవమును, అధియజ్ఞమును, అధిదైవమును, వ్యాఖ్యానములు చేయుట, వానియన్నిటిలో నొకఁడే యున్నాఁడని చెప్పుట. ౫-౮. అంతకాలము నందు [illegible] ముక్తి కలుగుట; కాని, [illegible] మనస్సునందున్న విషయమే యంతకాలమునందు [illegible] కాన భగవంతుని సర్వదా స్మరింపు మనియు, యుద్ధము చేయుమని యుపదేశించుట. ౯-౧౩. అంతకాలమందు పర మేశ్వరునియొక్క [illegible] కర్మముయొక్క, [illegible] మగుధ్యాన మును, దానియొక్క ఫలమును. ౧౪-౧౬. నిత్యము [illegible] చేయుటచేఁ గలుగు బ్రహ్మలోకప్రాప్తి [illegible]. ౧౭-౧౯. బ్రహ్మదేవుని దినము; [illegible] వ్యక్తమునుండి సృష్టియు, రాత్రియొక్క ప్రారంభమున దానియందే లయమును. ౨౦-౨౨. ఈ యవ్యక్తమునకు పరము పరమందున్న యవ్యక్తము [illegible]; అతని భక్తిచే ప్రాప్తి,

[illegible] జ్ఞానము. ౨౩–౨౬. దేవయాన పితృయానమార్గములు; [illegible] ఈమార్గములయొక్క [illegible] ప్రాప్తమగుచుండు [illegible] ఉపదేశము.

.... (పుట. ౧౦౦౬—౧౦౨౨)

తొమ్మిదవ అధ్యాయము. రాజవిద్యారాజగుహ్యయోగము.

౧–౩. [illegible] ప్రత్యక్షము [illegible]

[illegible]

(పుట. ౧౦౨౩—౧౦౩౨)

పదియవ అధ్యాయము. విభూతియోగము.

౧–౩. [illegible]

మగు విభూతియు, యోగము. ఈశ్వరునియందుండియే బుద్ధ్యాదిభావములు, సప్తఋషులును, మనువును, మఱియుఁ బరంపరగా నందఱు పుట్టుట. ౭-౧౧. ఈయనుఁ దెలిసికొనిన భక్తులకు జ్ఞానము లభించును. దానికి సైతము బుద్ధిసిద్ధిని భగవంతుఁడే యిచ్చుచున్నాఁడు. విభూతిని, యోగమునుఁ జెప్పుమని యర్జునుఁడు భగవంతుని ప్రార్థించుట. ౧౯-౪౦. భగవంతునియొక్క యనంతములగు విభూతులలోఁ గొన్నిగొన్ని విభూతులను వర్ణించుట ౪౧-౪౨. విభూతిగలదియు, శ్రీమంతమును నూర్జితము నయిన ప్రతిపదార్థము పరమేశ్వరునియొక్క తేజస్సుయంశమునై యున్నది.

.... (పుట. ౧౦౩౩—౧౦౫౭)

పదునొకండవయధ్యాయము - విశ్వరూపదర్శనయోగము.

౧-౪. [illegible] విశ్వరూపమునుఁ జూపుమని [illegible] ప్రార్థించుట. ౫-౮. [illegible] దివ్యమగు విశ్వరూపమునుఁ జూచుటకై యర్జునునకు దివ్యదృష్టిని భగవానుఁ డిచ్చుట. ౯-౧౪. విశ్వరూపమును సంజయుఁడు వర్ణించుట. ౧౫-౩౧. విస్మయముతోను, భీతితోను నర్జునుఁడు విశ్వరూపమును స్తుతించుట; ప్రసన్నుఁడవై నీవెవరవో చెప్పుమని [illegible]. ౩౨-౪౬. అర్జునుని [illegible] స్తుతి; [illegible] విశ్వరూపమునుఁ [illegible]. ౪౭-౫౧. విశ్వరూపమునుఁ జూచుట [illegible] భక్తిచేతనే [illegible]. ౫౨-౫౫. [illegible] విశ్వరూపదర్శనము [illegible] భక్తిచేతనే [illegible]. [illegible] సర్వభూతములయందు [illegible]

(పుట. ౧౦౫౮—౧౦౭౫)

పండ్రెండవయధ్యాయము - భక్తియోగము.

౧. పూర్వాధ్యాయమునందలి [illegible] భగవంతుని [illegible] యర్జునుఁడు ప్రశ్నించుట. [illegible] వాసన [illegible] ౨-౮. ఈ రెండు మార్గములలో [illegible] వాసన [illegible] మఱియు [illegible] వాసన సులభమైనది. [illegible] ఫలము నిచ్చునది. ఆకారముగల [illegible] నుపదేశించుట. ౯-౧౨. భగవంతుని యందు చిత్తమును [illegible] యభ్యాసము. జ్ఞానము, ధ్యానము మొదలగు [illegible] ఫలత్యాగము శ్రేష్ఠము. ౧౩-౧౯. భక్తిమంతుఁ [illegible] భగవత్ప్రీతికి [illegible]. ౨౦. ఈధర్మము నాచరించు [illegible] భగవంతునకు [illegible]. (పుట. ౧౦౭౬—౧౦౮౬)

పదమూడవయధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము.

౧. ౨. క్షేత్రముయొక్కయు క్షేత్రజ్ఞునియొక్కయు జ్ఞానము. వానిఁ దెలిసికొనుటయే పరమేశ్వరునియొక్క జ్ఞానము. ౩-౪. ఉపనిషత్తులయందు బ్రహ్మసూత్రములయందును నున్న ఈ క్షేత్రక్షేత్రజ్ఞవిచారము. ౫-౬. క్షేత్రస్వరూపలక్షణము. ౭-౧౧. జ్ఞానముయొక్క స్వరూపలక్షణము. తద్విరుద్ధమైన యజ్ఞానము. ౧౨-౧౭. జ్ఞేయముయొక్క స్వరూపలక్షణము. ౧౮. ఇదంతయుఁ దెలిసికొనిన [illegible]ఫలము. ౧౯-౨౧. ప్రకృతిపురుషవివేకము. ప్రకృతి కర్త్రి పురుషుఁడు అకర్త యనియు, భోక్తయు, ద్రష్టయు నగువాఁడు. ౨౨-౨౩. పురుషుఁడే యీదేహమునందు [illegible] పరమాత్మ. ఈ ప్రకృతిపురుషజ్ఞానముచే పునర్జన్మ లేదనుట. ౨౪-౨౫. ఆత్మజ్ఞానముయొక్క మార్గము—ధ్యానము, సాంఖ్యయోగము, కర్మయోగము, శ్రద్ధాపూర్వక [illegible]. ౨౬-౨౮. క్షేత్రక్షేత్రజ్ఞసంయోగము—స్థావరజంగమసృష్టియు, దానియం దవినాశియైనవాఁడే పరమేశ్వరుఁడు. స్వప్రయత్నముచే [illegible]. ౨౯-౩౦. ప్రకృతి కర్త్రి [illegible] సర్వభూతములు [illegible] బ్రహ్మప్రాప్తి. ౩౧-౩౩. ఆత్మ అనాదియు నిర్గుణమును, ఆకాశమువలె [illegible] సూర్యునివలె ప్రకాశకమయినను [illegible]. ౩౪. ఈ క్షేత్రక్షేత్రజ్ఞవిభాగము [illegible]. (పుట ౧౦౮౭—౧౧౦౪)

పదునాల్గవయధ్యాయము - గుణత్రయవిభాగయోగము.

౧-౨. జ్ఞానవిజ్ఞానాంతర్గతమగు [illegible] గుణభేదము విచారించుట. [illegible] ప్రకృతి [illegible] పరమేశ్వరుఁడు [illegible]. ౫-౮. సత్త్వము, రజస్సు, తమస్సు [illegible]. ౧౦-౧౩. [illegible]. ౧౪-౧౮. [illegible] ఫలము [illegible]. ౧౯-౨౦. త్రిగుణాతీతుఁడై [illegible]. ౨౧-౨౫. అర్జునుని ప్రశ్నపై త్రిగుణాతీతుని లక్షణము [illegible]. ౨౬-౨౭. [illegible] త్రిగుణాతీతావస్థ [illegible] ధర్మమునకు [illegible] పరమేశ్వరుఁడే [illegible]. (పు. ౧౧౦౫—౧౧౧౩)

పదునైదవయధ్యాయము - పురుషోత్తమయోగము.

౧-౨. అశ్వత్థరూపమగు బ్రహ్మవృక్షమునకు, వేదోక్తములను సాంఖ్యో

క్షత్రములు నయినవస్తువులను నిరూపించుట. ౩-౬. అసంగశస్త్రముతో దీనిని ఛేదించుట. ఇదియే దానికి పరమగు అవ్యయపద ప్రాప్తికి మార్గము. అవ్యయపద వర్ణనము. ౭-౧౧. జీవునియొక్కయు, లింగశరీరముయొక్కయు స్వరూపమును సంబంధమును తెలిసికొనుట కష్టము. ౧౨-౧౫. పరమేశ్వరుని సర్వవ్యాపిత్వము. ౧౬-౧౮. క్షరాక్షరలక్షణములు. వానికి బరమగు పురుషోత్తముడు. ౧౯-౨౦. ఈ గుహ్యమగు పురుషోత్తమజ్ఞానముచే సర్వజ్ఞత్వము కృతకృత్యత్వము.

.... (పుట. ౧౧౧౪—౧౧౨౭)

పదునాఱవయధ్యాయము - దైవాసురసంపద్విభాగయోగము.

౧-౩. దైవసంపదయొక్క యిరువదియాఱు గుణములు. ౪. ఆసురీసంపదయొక్క లక్షణములు. ౫. దైవీసంపద మోక్షకారకమును, ఆసురీసంపద బంధకారకమును. ౬-౨౦. ఆసురులను విస్తారముగ వర్ణించుట. వారికి ప్రాప్తించు నరకగతి. ౨౧-౨౨. నరకమునకు త్రివిధములగు ద్వారములు. కామము, క్రోధము, లోభము, వీనిని వర్జించుట శ్రేయస్కరము. ౨౩-౨౪. శాస్త్రానుసారముగ కార్యాకార్యనిర్ణయమును జేసి, తగిన కార్యములను చేయవలెను. (పుట. ౧౧౨౮—౧౧౩౭)

పదునేడవయధ్యాయము - శ్రద్ధాత్రయవిభాగయోగము.

౧-౪. అర్జునుని ప్రశ్నలమీదట ప్రకృతిస్వభావానుసారముగ సాత్త్వికాది త్రివిధశ్రద్ధలను వర్ణించుట. శ్రద్ధ చొప్పున పురుషుడు. ౫-౬. ఆసురతపస్సు. ౭-౧౦. సాత్త్వికమును, రాజసమును, తామసమును నయిన ఆహారము. ౧౧-౧౩. త్రివిధములగు యజ్ఞములు. ౧౪-౧౬. శారీరము, వాచికము, మానసికము నగు తపస్సులయొక్క మూడు భేదములు. ౧౭-౧౯. వీనిలో ప్రత్యేకము సాత్త్వికాదిభేదము వలన త్రివిధము. ౨౦-౨౨. సాత్త్వికాది త్రివిధదానములు. ౨౩. ఓం తత్ సత్ అను బ్రహ్మనిర్దేశము. ౨౪-౨౭. వీనిలో ఓం అనుదానిచే ఆరంభసూచకమును, తత్ అనుదానిచే నిష్కామసూచకమును, సత్ అనుదానిచే ప్రశస్తమైన కర్మము చెప్పబడినది. ౨౮. ఇతరము అసత్తయినది అనగా: నసత్తు ఇహపరలోకములయందు నిష్ఫలము. (పుట. ౧౧౩౮—౧౧౪౯)

పదునెనిమిదవయధ్యాయము - మోక్షసంన్యాసయోగము.

౧-౨. అర్జునుని ప్రశ్నానుసారము సంన్యాసత్యాగశబ్దములకు కర్మయోగమార్గానుసారముగ వివరము. ౩-౬. కామ్యకర్మముల త్యాజ్యములగుటచే నిర్ణయము. యాగాదికర్మములను ఫలాసక్తిని విడిచి నిష్కామబుద్ధితో నవశ్యము(

చేయవలయును. ౭-౯. కర్మత్యాగము సాత్త్వికమనియు, రాజసమనియు, తామసమనియు మూఁడువిధములైనది. వీనిలో ఫలాశనువదలి కర్తవ్యకర్మముఁ జేయుటయే సాత్త్వికత్యాగము. ౧౦-౧౧. కర్మఫలత్యాగమునకే సాత్త్వికత్యాగమని పేరు. కారణమేమనగా: కర్మ యెవ్వరిని వదలదు. ౧౨. కర్మయొక్క త్రివిధమగు ఫలమును సాత్త్వికత్యాగికి బంధకము కానేరదు. ౧౩-౧౫. ఏకర్మసంఘటిల్లుటకును అయిదుకారణములు. ఒకమనుష్యుఁడే కాఁడు. ౧౬-౧౭. కావున నేను చేయుచున్నాననునహంకారబుద్ధి వదలిపోవునేని, చేసియు నలిప్తుఁడగుచున్నాఁడు. ౧౮-౧౯. కర్మచోదనయొక్కయుఁ గర్మసంగ్రహముయొక్కయు, సాంఖ్యోక్తములగు లక్షణములనుఁ త్రైవిధ్యమును. ౨౦-౨౨. జ్ఞానము సాత్త్వికాదిగుణభేదముచేఁ త్రివిధము. "అవిభక్తం విభక్తేషు" అనునది సాత్త్వికము. ౨౩-౨౫. కర్మయొక్క త్రైవిధ్యము, ఫలాశారహితమగుకర్మము సాత్త్వికము. ౨౬-౨౮. కర్తయొక్క త్రైవిధ్యము. నిస్సంగుఁడగుకర్త సాత్త్వికుఁడు. ౨౯-౩౨. బుద్ధియొక్క త్రైవిధ్యము. ౩౩-౩౫. ధృతియొక్క త్రైవిధ్యము. ౩౬-౩౯. సుఖముయొక్క త్రైవిధ్యము. ఆత్మబుద్ధిప్రసాదజము సాత్త్వికము. ౪౦. జగత్తు సంతకును గుణభేదముచేఁ త్రైవిధ్యము. ౪౧-౪౪. చాతుర్వర్ణ్యమునకు గుణభేదముచే నుపపత్తి. బ్రాహ్మణునకు, క్షత్రియునకు, వైశ్యునకు, శూద్రునకు స్వభావజన్యములగుకర్మలు. ౪౫-౪౬. చాతుర్వర్ణ్యవిహితమగు స్వకర్మాచరణముచేతనే తుదకు సిద్ధి. ౪౭-౪౯. పరధర్మాచరణము భయావహము. స్వకర్మము దోషసహితమయినను త్యాజ్యముకాదు. స్వధర్మానుసారముగఁ గర్మలను నిస్సంగబుద్ధితోఁ జేయుటచేతనే నైష్కర్మ్యసిద్ధి. ౫౦-౫౬. సర్వకర్మలఁ జేసినను సిద్ధి యెట్లు లభించునో నిరూపించుట. ౫౭-౫౮. ఈమార్గమునే స్వీకరింపు మని యర్జునున కుపదేశించుట. ౫౯-౬౩. ప్రకృతిధర్మముముం దహంకారము నిలువదు. ఈశ్వరుని శరణుపొంద వలయును. ఈగుహ్యమును తెలిసికొని నీ మనస్సువచ్చినట్లు ప్రవర్తింపుము" అని యర్జునున కుపదేశించుట. ౬౪-౬౬. సర్వధర్మములను వదలి "నన్ను శరణొందను చేని సర్వపాపములనుండి నిన్ను నేను తరింపఁ జేయుదును." అని భగవంతుఁడు చిట్టచివరకుఁ జేసినయుపదేశము. ౬౭-౬౯. కర్మయోగమార్గసంప్రదాయము ప్రచారములో నుంచుట శ్రేయస్కరము. ౭౦-౭౧. దానిఫలశ్రుతి. ౭౨-౭౩. కర్తవ్యమోహము నశించినందున నర్జునుఁడు యుద్ధమునకు సన్నద్ధుఁడగుట. ౭౪-౭౮. ధృతరాష్ట్రునికథను చెప్పి సంజయుఁ డుపసంహారముఁ జేయుట. (పుట. ౧౧౫౦—౧౧౮౮)

శ్రీమద్భగవద్గీతా.

ప్రథమోఽధ్యాయః.

ధృతరాష్ట్ర ఉవాచ.

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః,
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ. ౧

మొదటియధ్యాయము.

[భారతయుద్ధారంభమున శ్రీకృష్ణుఁ డెట్టు ఉపదేశించినది లోకములో నెట్లు ప్రచారము (వాడుక)లోనికి వచ్చెనో విచారింతము. యుద్ధారంభమున వ్యాసులు ధృతరాష్ట్రునియొద్దకేఁగి "యుద్ధమును జూడవలయునని నీకు కోరిక యుండెనేని దృష్టి నిచ్చెదను, చూడుము" అని చెప్పెననియు, "నాకంటితో నాకుల క్షయమును జూచుటకు నిచ్ఛగింపను" అని ధృతరాష్ట్రుఁడు చెప్పెననియు, అప్పుడు వ్యాసులు సంజయునకు దేహమునందుండియే తాను గూర్చుండిన ప్రదేశముననే ప్రత్యక్షముగ నిఖిలజ్ఞానమును గలుగఁజేయునట్టి దివ్యదృష్టి నిచ్చి "ధృతరాష్ట్రునకు యుద్ధవిషయమును జెప్పుము" అని నియమించి తనయాశ్రమమున కేఁగెననియు (మ.భా.భీష్మ.౨), నాటియాజ్ఞానుసారముగ పదవ యుద్ధమునందు భీష్ముఁడు పరాజితుఁడైరని సంజయుఁడు చెప్పఁగా నాతఁడు భీష్మునివిషయమై శోకించి "యుద్ధమందు జరిగినవిషయము నంతయుఁ జెప్పుము" అని సంజయు నడిగెననియు, సంజయుఁడు మొదట నుభయపక్షములయందున్న సైన్యమును వర్ణించి పిదప ధృతరాష్ట్రుని ప్రశ్నానుసారముగ గీతను జెప్పుటకు ప్రారంభించెననియు, ఈవిషయమునె పిమ్మట వ్యాసులు తనశిష్యులకును, ఆనంతరము వారిశిష్యులలో వైశంపాయను లనువారు జనమేజయునకును, తుదకు సౌతి యనువాఁడు శౌనకునకును జెప్పిరనియు విషయము భారతమునఁ జెప్పఁబడినది. ముద్రింపఁబడిన మహాభారతప్రతు లన్నింటిలోను భీష్మపర్వమునందలి ౨౫ మొదలు ౪౨వ యధ్యాయముచివర వఱకు గీత చెప్పఁబడినది.—]

ధృతరాష్ట్రుఁ డడిగెను—(౧) సంజయా! కురుక్షేత్ర మను పుణ్యభూమి

సంజయ ఉవాచ.

§§ దృష్ట్వా తు పాండవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా,
ఆచార్య ముపసంగమ్య రాజా వచన మబ్రవీత్. ౨

యందు గుమికూడిన నా కుమారులుఁ బాండురాజకుమారులును యుద్ధముఁ జేయఁ దలఁచి యేమి చేసిరి ?

[హస్తినాపురముయొక్క నాలుగువైపులను నున్న సమప్రదేశమునకు కురుక్షేత్ర మని పేరు ఇప్పటి ఢిల్లీపట్టణ మీ బయలునందే కట్టఁబడినది. కౌరవులకును పాండవులకును మూలపురుషుఁ డగు కురుఁ డను పేరిరాజు ఈ బయలును నాఁగలిచే చాల నాయాసపడి దున్నుచుండెను. కావుననే క్షేత్ర (చేను) మని చెప్పఁబడుచున్నది. పిదప నీక్షేత్రమునం దెవరు తపస్సు చేయుదురో, లేక, యుద్ధమునందు మృతినొందెదరో, వారు స్వర్గము నొందుదురని యింద్రుఁడు కురువునకు వరమిచ్చెను. పిదప నీక్షేత్రమును కురువు దున్నుట మానివైచెనని మహాభారతమునం దొకకథ చెప్పఁబడినది. (మ. భా. శల్య. ౫౩). ఈయింద్రునివరముచేతనే యీక్షేత్రము ధర్మక్షేత్రము, లేక, పుణ్యభూమి యని చెప్పుచు వచ్చిరి. ఈ ప్రదేశమునందు పరశురాముఁ డిరువదియొక్కమారు రాజులఁ జంపి భూమిని క్షత్రియశూన్యముగఁ జేసి పితృతర్పణము చేసెనని యొకకథ కలదు. మఱియు తర్వాత నైత మీక్షేత్రమునందు గొప్పగొప్పయుద్ధములు జరిగెను.]

సంజయుఁ డనెను—(౨) అప్పుడు వ్యూహముగ నమర్పఁబడిన పాండవసైన్యమును జూచి దుర్యోధనమహారాజు (ద్రోణ) ఆచార్యులయొద్ద కేఁగి యిట్లు చెప్పుటకు నారంభించెను.

[కౌరవులయొక్క సైన్యమును మొదట భీష్ములు వ్యూహముగ నిర్మింపఁగాఁ బాండవసైన్యము కౌరవసైన్యముకంటెఁ దక్కువదై యుండుటచే ధృష్టద్యుమ్నుఁడు యుద్ధశాస్త్రానుసారముగఁ దన సైన్యమును వజ్ర మను పేరటి వ్యూహముగ నమర్చెనని మహాభారతమున గీతలకంటె వెనుక నున్న యధ్యాయమునఁ జెప్పఁబడినది. (మ. భా. భీ. ౧౯. ౪-౭; మను. ౭. ౧౯౧) పిదప యుద్ధమునందు ప్రతిదినమును నీవ్యూహములు మాఱుచుండెను.]

పశ్యైతాం పాండుపుత్త్రాణా మాచార్య మహతీం చమూమ్,
వ్యూఢాం ద్రుపదపుత్త్రేణ తవ శిష్యేణ ధీమతా.
అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి,
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః. ౪
ధృష్టకేతు శ్చేకితానః కాశిరాజశ్చ వీర్యవాన్,
పురుజి త్కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః. ౫
యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్,
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః. ౬

(3) ఓయాచార్యా! నీశిష్యుఁడును బుద్ధిమంతుఁడు నగు ధృష్టద్యుమ్నునిచే వ్యూహముగ రచింపఁబడిన పాండుపుత్త్రులయొక్క యీగొప్పసేనను జూడుము. (౪) ఈపాండవసైన్యమున శూరులును, మహాధనుర్ధరులును, యుద్ధము చేయుటలో భీమార్జునులతో సమానులు నగు యుయుధానుఁడును (సాత్యకి), విరాటుఁడును, మహారథుఁడగు ద్రుపదుఁడును, (౫) ధృష్టకేతువును, చేకితానుఁడును, వీర్యవంతుఁడగు కాశీరాజును, పురుజిత్తుఁడును, కుంతిభోజుఁడును, నరశ్రేష్ఠుఁడగు శైబ్యుఁడును, (౬) ఇట్టిపరాక్రమము గలిగిన యుధామన్యుఁడును, వీర్యశాలియగు నుత్తమౌజుఁడును, సుభద్రాపుత్త్రు (అభిమన్యు)ఁడును, ద్రౌపదియొక్క (ఏవురు) పుత్త్రులును, వీరందఱు మహారథులై యున్నారు.

[పదివేల ధనుర్ధరులగు యోధులతో నేకాకిగ యుద్ధము చేయువాఁడు మహారథుఁడని చెప్పఁబడును. రెండుపక్షములందు నున్న సేనలలో నెవరు రథికులో, యెవరు మహారథులో, యెవ రతిరథులో యుద్యోగపర్వమునందు ౧౬౪-వ యధ్యాయము మొదలు ౧౭౧-వ యధ్యాయమువఱకుం గల యెనిమిదియధ్యాయములయందుఁ జెప్పఁబడినది. ధృష్టకేతు వనువాఁడు శిశుపాలుని కుమారుఁడనియు, పురుజిత్కుంతిభోజ పదములు రెండును నిరువురపేళ్లు కావనియు, కుంతి, యేకుంతిభోజమహారాజునకు దత్తు యియ్యఁబడెనో యాతనికి పురుజిత్తనువాఁడు ఔరసుఁడనియు, కుంతిభోజ మనునది యతనియొక్క వంశనామమనియు, నతఁడు యుధిష్ఠిరభీమార్జునులకు మేనమామ యనియు నుద్యోగపర్వమునఁ జెప్పఁబడినది (మ. భా. ఉ. ౧౭౧. ౨). యుధామన్యుఁడును, ఉత్తమౌజుఁడును పాంచాల్యులు; చేకితానుఁ డనువాఁ డొకయాదవుఁడు; యుధామన్యుఁడును, ఉత్తమౌజుఁడును నర్జునునకు యుద్ధమందు చక్రరక్షకులుగ నుండిరి. శైబ్యుఁ డనువాఁడు శిబిదేశమునకు రాజు.]

అస్మాకం తు విశిష్టా యే తా న్నిబోధ ద్విజోత్తమ,
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తా న్బ్రవీమి తే. ౭
భవా న్భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః,
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవ చ. ౮
అన్యే చ బహవః శూరా మదర్థే త్యక్తజీవితాః,
నానాశస్త్రప్రహరణాః సర్వే యుద్ధవిశారదాః. ౯
అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్,

(౭) ఓ ద్విజశ్రేష్ఠుడా! ఇఁక మనపక్షమున ప్రముఖులగు సేనానాయకులయొక్క పేర్లను చెప్పుచున్నాను. సావధానముగ వినుము. (౮) నీవును, భీష్ముఁడును, కర్ణుఁడును, యుద్ధమందు జయము నొందు కృపాచార్యుఁడును, అశ్వత్థామయు, వికర్ణుఁడును (దుర్యోధనుని నూర్గురు సోదరులలో నొకఁడు), సోమదత్తుని కొమరుఁడును (భూరిశ్రవస్సు), (౯) వీరు గాక యింక నితరులు అనేకులగు శూరులును, నాకొఱకై ప్రాణముల నిచ్చుటకు సిద్ధులును, నానావిధములగు శస్త్రములచే యుద్ధము చేయువారును, యుద్ధమందు ప్రవీణులునై యున్నారు. (౧౦) ఇట్లు భీష్మరక్షితమగు మనసైన్యము, అపర్యాప్తము, అనఁగా: అపరిమితము; కాని భీమునిచే రక్షింపఁబడిన వారిసేన పర్యాప్తమై యున్నది, అనఁగా: పరిమితమైనది, లేక, లెక్కపెట్ట శక్యమైనది.

[ఈశ్లోకమునందు పర్యాప్తాపర్యాప్తశబ్దములయొక్క యర్థమును గుఱించి మతభేదము కలదు. 'పర్యాప్త'శబ్దమునకు 'పరిపూర్ణ'మని యర్థము సామాన్యముగ నుండుటచే, 'పాండవులసైన్యము పూర్ణమైన' దనియు, 'మనసైన్యమపూర్ణము (అపర్యాప్తము)గ నున్న'దనియు, దుర్యోధనుఁ డాడెనని యనేకు లర్థము చేయుచున్నారు; కాని యీ యర్థము బాగుగ లేదు. పూర్వమందు ఉద్యోగపర్వములో ధృతరాష్ట్రునకు తన సైన్యమును వర్ణించి చెప్పుచు పైఁ జెప్పఁబడిన ప్రముఖులగు సేనానాయకుల నామములఁ జెప్పి "నా సైన్యము గొప్పది, గుణవంతము నగుటచే నాకే జయము కలుగును" అని దుర్యోధనుఁడు చెప్పెను (ఉ. ౫౪. ౬౦-౭౦); అటులే భీష్మపర్వమందును మొదట ద్రోణాచార్యులయొద్ద సైన్యమును వర్ణించుచు దుర్యోధనుఁడు గీతలలోనున్న పైశ్లోకమువంటి శ్లోకముల నియక్షరములతోడనే యుచ్చరించెను (భీష్మ. ౫౧. ౪-౬); మఱియు, సైన్యము నంతయు ప్రోత్సాహ

పర్యాప్తం త్విద మేతేషాం బలం భీమాభిరక్షితమ్. ౧౦

[పలుమ నిమిత్తమై వార్ష్ణముతో నిట్లు పరిగణించినందున నిస్థలమునందున్న యపర్యాప్తశబ్దమునకు "అమర్యాదితము, అపరిమితము, లేక, అగణితము" అని అర్థము చెప్పవలయును గాని మఱియొక యర్థము చెప్పఁదగదు. పర్యాప్త శబ్దమునకు "నాలుగుమూలలను (పరి) చుట్టుకొనుటకు యోగ్య మయినది (ఆప్ = ప్రాపణే)" అని ధాత్వర్థము; కాని "ఈ కార్యమునకుఁ బర్యాప్త మయినది", లేక, "ఇతనికి పర్యాప్త మయినది" యని యిట్లు పర్యాప్తశబ్ద మునకు పూర్వమందు నుపూర్వ్యర్థకమగు మఱియొక పదమును బ్రయోగించితే అని "ఆయాపనికి పూర్ణముగ నుండునది" యని కాని, లేక, "సమర్థ మైనది" యని కాని యర్థ మగును. 'పర్యాప్త' శబ్దమునకు పూర్వమునందేమియు శబ్దము లేనిచో (అనఁగా: వెనుక పదము లేని పర్యాప్తశబ్దమునకు) "పూర్తము, పరిమితము, లెక్క పెట్టుటకు శక్యము" అని యర్థ మగును. ప్రకృతశ్లోకమునందు 'పర్యాప్త' శబ్దమునకు పూర్వమునందు మఱియొక శబ్దము లేనందున రెండవ యర్థమే యిచ్చట వివక్షితము. భారతమునందే కాక మఱియొకచోట నయినను నట్లే ప్రయోగములున్నట్లు బ్రహ్మానందగిరి టీకలో వ్రాయఁబడినది. దుర్యోధనుఁడు భయపడి తనసైన్యము అపర్యాప్తము (అనఁగా: అపూర్ణము) అని చెప్పుచుండునని యనేకులు యుక్తిఁ జెప్పిరి; గాని యది యుక్తమైనది కాదు. కారణ మేమనఁగా: దుర్యోధనుఁడు భయపడినట్లు భారతమునం దెచ్చటను చెప్పఁబడకపోవుటయే కాక, దుర్యోధనునిసైన్యము గొప్పది యని తెలిసినందున పాండవులు వజ్రమను పేరుగల వ్యూహమును రచించిరనియు, కౌరవుల గొప్ప సైన్యమును జూచి ధర్మరాజు విషాదము నొందెననియు భీష్మపర్వమునఁ జెప్పఁబడినది (మ. భా. భీష్మ. ౧౯. ౫ మఱియు ౨౧. ౧). పాండవసైన్యమునకు సేనాపతియగు ధృష్టద్యుమ్నుఁ డుండఁగా 'భీమునిచే రక్షింపఁబడిన' యని చెప్పుటకు కారణమేమనఁగా: ముందుచెప్పిన విధమున పాండవులచే రచియింపఁబడిన వజ్ర వ్యూహపురక్షణకొఱకు దానియగ్రభాగమునందు భీముఁ డుండెను; కావున సేనారక్షకుఁడుగా భీముఁడే యున్నట్లు దుర్యోధనునియెదుట కనఁబట్టుచుండెను. (మ. భా. భీష్మ. ౧౯. ౪-౧౧, ౩౩, ౩౪). కావుననే భారతమున నీరెండుసేనలను 'భీష్మనేత్ర' మనియు 'భీమనేత్ర' మనియు గీతకు పూర్వ మందున్న యధ్యాయములోఁ (మ. భా. భీ. ౨౦. ౧. చూడు) జెప్పఁబడినవి.]

అయనేషు చ సర్వేషు యథాభాగ మవస్థితాః,
భీష్మ మే వాభిరక్షంతు భవంతః సర్వ ఏవ హి. ౧౧

§§ తస్య సంజనయ న్హర్షం కురువృద్ధః పితామహః,
సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్. ౧౨

తత శ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః,
సహ సైవాభ్యహన్యంత స శబ్ద స్తుములో ఽభవత్. ౧౩

తత శ్శ్వేతై ర్హయై ర్యుక్తే మహతి స్యందనే స్థితౌ,
మాధవః పాండవ శ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః. ౧౪

(౧౧) ఆయిన నిర్దిష్టమైన అయనములయందును (అనగా : సైన్యము యొక్క వేర్వేరు ప్రవేశద్వారములయందును) మీరందరును కలిసియుండి భీష్ములనే యన్ని ప్రక్కలనుండియు రక్షింపవలయును.

[సేనాపతియగు భీష్ముఁడు స్వతః పరాక్రమశాలియు, ఎవరికి నోడనివాఁడు నని యెఱిఁగియు, మీరందరు నన్ని ప్రక్కలనుండియు భీష్ముని సంరక్షించుఁడని దుర్యోధనుఁడు చెప్పుటకు కారణ మేమియన: ఈసంగతిని దుర్యోధనుఁడు మఱియొకచో (మ. భా. భీ. ౧౫. ౧౫-౨౦; ౯౯. ౪౦, ౪౧). శిఖండిమీఁద శస్త్రము వదలనని భీష్మునిప్రతిజ్ఞ కలదు కావున శిఖండివలన భీష్మునకు హాని సంభవింపకుండ నందఱును మిక్కిలి జాగరూకతతో మెలఁగవలయు నని.—

అరక్ష్యమాణం హి వృకో హన్యాత్ సింహం మహాబలమ్,
మా సింహం జంబుకే నేవ ఘాతయేథాః శిఖండినా.

“మహాబలవంతమగు సింగము రక్షింపఁబడనియెడల తోడేలు సయితము దానిని చంపును; అట్లు నక్కవంటి శిఖండివలన సింగమువంటి భీష్మున కపాయము రాకుండ కనిపెట్టియుండుఁ” డని తాత్పర్యము. శిఖండిని దక్క యితరుల నెవరినైనను లొంగఁదీయుటకు భీష్ముఁడు స్వయముగ సమర్థుఁ డగుటచే భీష్ముల కితరసహాయమువలని యపేక్ష యనవసరము.]

(౧౨) ఇంతలో దుర్యోధనుఁడు సంతసించుటకొఱకు, ప్రతాపశాలియు, వృద్ధుఁడునగు కౌరవపితామహుఁడు (సేనాపతియగు భీష్ముఁడు) సింహమువలె గొప్పగర్జనము చేసి (యుద్ధములోని స్వాగతమును సూచించు) తన శంఖము నూఁదెను. (౧౩) దానితో ననేకములగు శంఖములును, భేరులును (నౌబతులు), పణవములును, ఆనకములును, గోముఖములును (రణవాద్యములు) ఒక్కసారిగ మ్రోగుటచే, ఆనాదము నలుదిక్కులకు విశేషముగ వ్యాపించెను. (౧౪) అనం

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః,
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః. ౧౫

అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః,
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ. ౧౬

కాశ్యశ్చ పరమేష్వాసః శిఖండీచ మహారథః,
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః. ౧౭

ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే,
సౌభద్రశ్చ మహాబాహుః శంఖాన్దధ్మః పృథక్ పృథక్. ౧౮

స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్,
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్. ౧౯

అథవ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః,
ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః. ౨౦

తెరమందు తెల్లనిగుఱ్ఱములం బూన్చిన రథముపై నుండు మాధవుఁడును (శ్రీకృష్ణుఁడును), పాండవుఁడును (అర్జునుఁడును, పీరు తమపక్షముపై తము సిద్ధముగ నున్నదని ప్రత్యుత్తరము నిచ్చుటకై) దివ్యములగు శంఖములఁ బూరించిరి. (౧౫) హృషీకేశుఁడు, అనఁగా: శ్రీకృష్ణుఁడు పాంచజన్యమును (ఈ పేరు గల శంఖమును), అర్జునుఁడు దేవదత్తమును నూఁదిరి. భయంకరమగు కర్మను చేయు వృకోదరుఁడు, అనఁగా: భీముఁడు పౌండ్రమను పెద్ద శంఖము నూఁదెను; (౧౬) కుంతీపుత్రుఁడగు ధర్మరాజు అనంతవిజయమును, నకులసహదేవులు సుఘోషము, మణిపుష్పకము నను వానిని, (౧౭) మహాధనుర్ధరుఁడగు కాశిరాజును, మహారథుఁడగు శిఖండియు, ధృష్టద్యుమ్నుఁడును, విరాటుఁడును, జయించుటకు సాధ్యుఁడు గాని సాత్యకియు, (౧౮) ద్రుపదుఁడును, ద్రౌపదియొక్క (అయిదుగురు) కుమారులును, మహాబాహుఁడగు సౌభద్రుఁడును (అభిమన్యుఁడును) నను వీరందఱును, ఓ రాజా! (ధృతరాష్ట్రా!) నాలుగువైపులనుండియుఁ దమతమశంఖముల వేర్వేఱుగ నూఁదిరి. (౧౯) ఆకాశమును భూమిని నిండించు నాదముల ధ్వని కౌరవుల హృదయములఁ బగులఁగొట్టెను. (౨౦) పిదప కౌరవులు యుద్ధసన్నద్ధులై నిలువఁబడుటను జూచి యుద్ధమునకై శస్త్రములు వదలు సమయము వచ్చినప్పుడు, ధ్వజముపై హను

హృషీకేశం తదా వాక్యమిద మాహ మహీపతే,

అర్జున ఉవాచ.

సేనయో రుభయో ర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత. ౨౧
యావ దేతా న్నిరీక్షేఽహం యోద్ధుకామా నవస్థితాన్,
కై ర్మయా సహ యోద్ధవ్య మస్మిన్ రణసముద్యమే. ౨౨
యోత్స్యమానా నవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః,
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధే ర్యుద్ధే ప్రియచికీర్షవః. ౨౩

సంజయ ఉవాచ.

ఏవ ముక్తో హృషీకేశో గుడాకేశేన భారత,
సేనయో రుభయో ర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్. ౨౪

మంతుఁడు గలయుద్ధానఁడు ధనుస్సునెత్తి (౨౧) ఓ రాజా (ధృతరాష్ట్రా)! శ్రీకృష్ణునితో నిట్లనెను— అర్జునుఁడు చెప్పుచున్నాఁడు— ఓ యచ్యుతా! నారథమును రెండుసేనల నడుమను కొంచెము నిలుపుము. (౨౨) ఇచ్చటికి యుద్ధము చేయవలయునని సన్నద్ధులైన వీరిని నేను చూడఁగలను. మఱియు నీ యుద్ధభూమియందు నే నెవరితో యుద్ధము చేయవలయునో, (౨౩) దుర్బుద్ధియగు దుర్యోధనుఁడు యుద్ధమునందు ప్రియము కలుగఁజేయ సమకట్టినవారిలో నెవరెవరు సిద్ధముచేసి నో, నేను చూచెదను—అని యర్జునుఁడు చెప్పుచున్నాఁడు— (౨౪) ఓ ధృతరాష్ట్రా! గుడాకేశుఁడు (అనఁగా: ఆలస్యమును జయించినవాఁడు) ఇట్లనఁగా హృషీకేశుఁడు (ఇంద్రియములకు స్వామి యగు శ్రీకృష్ణుఁడు) అర్జునునియొక్క యుత్తమమగు రథమును తీసికొనిపోయి రెండు సేనలయొక్క మధ్యభాగమున నిలువఁబెట్టెను.

[ఇచ్చట హృషీకేశ గుడాకేశశబ్దముల కర్థము టీకాకారుల ననుసరించి వ్రాయఁబడినది. నారదపాంచరాత్రములయందు సయితము హృషీకము లనఁగా ఇంద్రియము లనియు, వానికి నేతయైన స్వామి యనియు హృషీకేశ పదమునకు నిర్వచనము చేయఁబడియున్నది. (నా. పం. ౫. ౮. ౧౭; మఱియు అమరకోశముయొక్క క్షీరస్వామివ్యాఖ్యయందు హృషీకము లనఁగా ఇంద్రియములనియు, ఈశబ్దము "హృష్ = ఆనందము నిచ్చు" అను ధాతువునుండి వెలువడిన దనియు, ఇంద్రియములు మనుజున కానందము నిచ్చునవి గాన హృషీకములని వానికి పేరనియు వ్రాయఁబడినది. అయినను హృషీ

భీష్మద్రోణప్రముఖతః సర్వేషాం చ మహీక్షితామ్,
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి. ౨౫

కేశ-గుడాకేశ శబ్దములకు పూర్వోక్తమగు అర్థము సరియైనది యగునా? కానేరదా? యని సంశయము కలుగును. కారణ మేమి యన: హృషీక ములనగా నింద్రియములనియు, గుడాక యన నిద్ర, లేక, యాలస్య మనియు, ప్రచారమునను [illegible]. కావున హృషీకేశ-గుడాకేశ శబ్దము లకు మఱియొకవిధమున వ్యుత్పత్తులను జెప్పవచ్చును. హృషీక + ఈశ అనియు, గుడాక + ఈశ అనియు పదచ్ఛేదము [illegible], హృషీ + కేశ అనియు, గుడా + కేశ అనియు పదముల విడదీయవచ్చును; మఱియు హృషీ యనగా. హర్షము [illegible], లేక, ప్రశస్తములైన, కేశ ములు గల [illegible] అనియు, గుడా యనగా: గూఢము, లేక, దట్టము లైన, [illegible] అనియు నర్థము చేయవచ్చును. భారతము నకు టీకాకారులగు నీలకంఠాచార్యులు గుడాకేశశబ్దమును గీత.౧౦.౨౦ శ్లో కములలో [illegible] సూచించెను. మఱియు '[illegible]' అని సూతుని [illegible] కలదు. కావున హృషీకేశశబ్దమునకు పైఁజెప్పినరెండవ వ్యుత్పత్తియు [illegible] చెప్పుటకు వీలు లేదు. [illegible] మహాభారత ములో శాం. పర్వా [illegible] నారాయణీయోపాఖ్యానమందు విష్ణుమూ ర్తియొక్క ముఖ్యములగు నామములను నిర్వచనము చేయుచు 'హృషి' అనఁగ [illegible] 'కేశ' [illegible] కిరణములని యర్థము చేసి సూర్య చంద్రరూపమగు [illegible] కిరణములచే సర్వజగత్తును హర్షింపఁజేయు చున్నాఁడు కావున నతనిని హృషీకేశుఁ డని చెప్పుచున్నారని చెప్పఁ బడినది. (శాం. ౩౪౧. ౪౭ మఱియు ౩౪౨. ౬౪, ౬౫ చూడు; ఉద్యో. ౬౯. ౯) మఱియు నటులే కేశశబ్దము [illegible] కిరణ మను నర్థముగల కేశ శబ్దమునుండి [illegible] వ్యుత్పత్తి [illegible] చెప్పఁబడినది.(శాం. ౩౪౧. ౪౭) [illegible] నేయర్థమును [illegible], శ్రీకృష్ణునకు నర్జునునకు [illegible] పేరులు వచ్చుటకు నన్నివిధములచే యోగ్యములగు కారణములు నిప్పుటకు [illegible]; కాని, యీదోషము నిరుక్తిసంబంధమైనది కాదు.అత్యంతము రూఢ మగువిశేషనామములకు నిరుక్తి చెప్పవలయు నంతమేని, యిట్టి ప్రతిబంధము వచ్చుట మిక్కిలి సహజమే.

(౨౫) భీష్మద్రోణులయొక్కయు, సందఱురాజులయొక్కయు నెదుట

తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్,
ఆచార్యాన్మాతులాన్భ్రాతౄన్ పుత్రాన్పౌత్రాన్సఖీంస్తథా
శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయో రుభయో రపి,
తాన్ సమీక్ష్య స కౌంతేయ స్సర్వాన్ బంధూ నవస్థితాన్
కృపయా పరయావిష్టో విషీద న్నిద మబ్రవీత్,

అర్జున ఉవాచ.

దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్
సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి,
వేపథు శ్చ శరీరే మే రోమహర్ష శ్చ జాయతే.
గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్చైవ పరిదహ్యతే,
న చ శక్నో మ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః.
నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ,
న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజన మాహవే.

"అర్జునా (ఇక్కడ) ఒక్కచోటనే చేరిన కౌరవులఁ జూడుము." అని (కృష్ణుఁ) చెప్పెను. (౨౬) అప్పుడక్కడనున్న పెద్దలును, పితృవ్యులును, ఆచార్యులు మామలును, భ్రాతలును, పుత్రులును, మనుమలును, మిత్రులును, (౨౭) శ్వశురులును, స్నేహితులును, రెండుసైన్యములయందు నున్నటుల గాన్పించిరి. (ఇట్లు) చేరవారందఱు తనబంధువులుగ నుండుటఁ జూచి కుంతీపుత్రుఁడగు నర్జునుఁ (౨౮) అతికరుణతోఁ గూడినమనస్సు గలవాఁడగుటచే ఖిన్నుఁడై యిటుల చెప్ప నారంభించెను.

అర్జునుఁడు చెప్పుచున్నాఁడు—ఓ కృష్ణా! యుద్ధము చేయఁదలఁచి మనుష్యులతో (ఇక్కడ) చేరిన స్వజనమును జూచి (౨౯) నా దేహావయవములు శిథిలము లగుచున్నవి. నోటి తడి యారిపోవుచున్నది. శరీరము వణఁకుచు రోమాంచితము చెందెను; (౩౦) గాండీవము (అర్జునుని ధనుస్సు) చేతినుండి జారుచున్నది. నా యొడలంతట దాహము కలుగుచున్నది నిలువలేను. నా మనస్సు భ్రమ చెందినదానివలె నున్నది. (౩౧) ఓయి కేశవా! నాకన్నిలక్షణములును విపరీతముగనే తోఁచుచున్నవి. స్వజనమును యుద్ధమునందుఁ జంపి శ్రేయము(అనఁగ

న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ,
కిం నో రాజ్యేన గోవింద కిం భోగై ర్జీవితేన వా. ౩౨
యేషా మర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ,
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనాని చ. ౩౩
ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః,
మాతులాః శ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధిన స్తథా.
ఏతా న్న హంతు మిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన,
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే. ౩౫
నిహత్య ధార్తరాష్ట్రా న్నః కా ప్రీతిః స్యా జ్జనార్దన,
పాప మేవాశ్రయే దస్మా న్హత్వైతా నాతతాయినః. ౩౬
తస్మా న్నార్హా వయం హంతుం ధార్తరాష్ట్రా న్స్వబాంధవాన్,
స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ. ౩౭

కల్యాణము) కలుగునట్లు కాన్పించదు. (౩౨) ఓకృష్ణా నాకు విజయాపేక్ష లేదు. నాకు రాజ్యముగాని సుఖము లైనను గాని. ఓగోవిందా నాకీరాజ్య మేల? దాని యుపభోగ మేల? బ్రతుకేల? (౩౩) ఎవరికొఱకు రాజ్యమును గాని, యుప భోగమును గాని, సుఖమును గాని కోరదగినదియో వారే యీజీవితమందును, సంపదయందును నాశ వదలి యుద్ధమునకు నిలుచు కున్నారు. (౩౪) ఆచార్యులును, పినతండ్రులును, పుత్త్రులును, తాతలును, మామలును, శ్వశురులును, మనుమలును, బావమఱదులును, వియ్యంకులు (సంబంధులును), (౩౫) నన్ను చంపుటకు సిద్ధు లయినను వారిని గాక ఓమధుసూదనా ఒక భూమికై ప్రభుత్వ మన నేల? త్రైలోక్యరాజ్య మిచ్చెద నన్నను వారిని జంపుట కిచ్ఛ యింపను. (౩౬) ఓజనార్దనా ఈకౌరవులఁ జంపి నా కేమి శ్రేయము గలుగును? వీ రాతతాయులైనను వీరిని జంపినందున మాకు పాపమే లభించును; (౩౭) కావున మాబంధువులగు కౌరవులను నేనే చంపుట యోగ్యము కాదు: కారణ మేమి యన: ఓమాధవా మేమే మావారిని జంపి యెట్లు సుఖము నొందుదుము!

[అగ్నిదో గరద శ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః, క్షేత్రదారహర శ్చైతా న్షడేతే ఆతతాయినః. (వసిష్ఠస్మృతి. ౩. ౧౬)—అనఁగా ఇండ్లు తగులపెట్టువాఁడును, విషముపెట్టువాఁడును, చేతిలో శస్త్రమునుంచుకొని

§§ యద్యప్యేతే న పశ్యంతి లోభోపహతచేతసః,
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్. ౩౮
కథం న జ్ఞేయ మస్మాభిః పాపా దస్మా న్నివర్తితుమ్,
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భి ర్జనార్దన. ౩౯

: చంపుటకు వచ్చువాఁడును, ధనమును దోఁచుకొనిపోవువాఁడును, భార్యను గాని భూమినిగాని హరించువాఁడును అను నిరువురును ఆతతాయు లనఁబడుదురు — ఈ దుష్టులను నిస్సంశయముగఁ జంపవలయును. దానివలన నేమియు పాపము లేదు అని మనువు (మను. ౮. ౩౫౦.౩౫౧) చెప్పెను.

(౩౮) లోభముచే మతి చెడినవారికి కులక్షయమువలన కలుగు దోషమును, మిత్రద్రోహమువలనఁ గలుగు పాతకమును గాన్పింపవు. (౩౯) అయినను ఓ జనార్దనా! కులక్షయముఁ జేయుటవలనఁ గలుగుదోషము మాకు స్పష్టముగఁ గాన్పించుచుండఁగా ఆ పాపమును జేయవల దను దృఢసంకల్ప మేల మాకు కలుగదు?

: [యుద్ధమునందు గురువధమును, సుహృద్వధమును, కులక్షయమును జేయవలయునని మొదటనే తెలిసియుండఁగ యుద్ధము చేయుటకు నిశ్చయముం జేసిన నర్జునునకుఁ గలిగిన యీవ్యామోహమునకుఁ గారణ మేమి? గీతలలో ముందు రాఁబోవువిషయమునకును, దీనికి సంబంధ మేమి? ప్రథమాధ్యాయమునకుఁ గల్గు మహత్త్వ మేమి? మొదలగు ప్రశ్నలకు విచారము గీతారహస్యము యొక్క మొదటి ప్రకరణమునందును, పదునాల్గవ ప్రకరణమునందును జేసితిని, దానిని జూడుఁడు. లోభమువలన బుద్ధి చెడుటవలన దుష్టులకుఁ దమదౌష్ట్యము తెలియక పోయినను బుద్ధిమంతుఁడైనవాఁడు దుష్టులసహవాసమున దుష్టుఁడు కాఁగూడదు — న పాపే ప్రతిపాపః స్యాత్ — సుఖముగ కూర్చుండవలయును, మొదలగు నీమహావాక్యసిద్ధాంతము లీసమయములయం దెంతమాత్రము సంబంధించవు, వాని కెంతవఱకు వాచరింపవలసినదియుఁ దెలిసికొనుట యెంతయుఁ గష్టతరమగు నొకగొప్ప విషయము. దానికి గీతానుసారముగ నేమి సమాధానము చెప్పఁబడినదియు, గీతారహస్యమునందలి పండ్రెండవ ప్రకరణమునందు (పుట. ౫౪౪—౫౪౯) నిరూపింపఁబడినది. గీతయందలి పిమ్మటి యధ్యాయములలో నున్న వివేచనలు

కులక్షయే ప్రణశ్యంతి కులధర్మాః సనాతనాః,
ధర్మే నష్టే కులం కృత్స్న మధర్మోఽభిభవ త్యుత. ౪౦

అధర్మాభిభవా త్కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః,
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః. ౪౧

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ,
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః. ౪౨

దోషై రేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః,
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మా శ్చ శాశ్వతాః. ౪౩

ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన,
నరకే నియతం వాసో భవతీ త్యనుశుశ్రుమ. ౪౪

[మొదటియధ్యాయమునం దర్జునునకు కలిగినశోకము బోఁగొట్టుటకై రచియింపఁబడిన గీతావిషయమును గమనించితిమేని, గీతాతాత్పర్య మేమియో స్పష్టముగఁ దెలియును. భారతయుద్ధమునం దొకరాష్ట్రమునందే యొక మతమువారికే విరోధము వచ్చి, యొకరి నొకరు చంపికొనుటకు సిద్ధపడుటవలన నీవిషయము వెలువడెను. కాని, సర్వపురాణేతిహాసములయందును, ఇట్టి విషయములు కలిగినస్థలములయం దంతటను నీవిషయమె తటస్థించుచున్నది. అది యట్లుండు నిమ్ము. కులక్షయమువలన ముందు కలుగఁబోవు ననర్థములన్నింటిని, ఇప్పు డర్జునుఁడు స్పష్టముగఁ జెప్పుచున్నాఁడు.]

(౪౦) కులక్షయ మగునేని సనాతనములగు కులధర్మములు నష్టము లగును. (కుల)ధర్మములు చెడిపోయెనేని కులములన్నియు నధర్మములచే వ్యాప్తము లగును. (౪౧) ఓకృష్ణా అధర్మము వ్యాపించినచోఁ గులస్త్రీలు చెడిపోవుదురు. ఓవార్ష్ణేయా! స్త్రీలు చెడుదురేని వర్ణసంకర మగును. (౪౨) వర్ణసంకర మయినచో నా కులఘాతకులును, (సర్వ)కులములును నిశ్చయముగ నరకమును చెందుదురు. మఱియు పిండదానతర్పణాదిక్రియలు లుప్తము లగుటవలన వారిపితృదేవతలు సైతము నరకములోఁ బడుదురు. (౪౩) కులఘాతకులయొక్క యీవర్ణసంకరకారకము లగు దోషములచే పురాతనమైన జాతిధర్మములును, కులధర్మములును నశించును. (౪౪) ఓ

§§ అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్,
యద్రాజ్యసుఖలోభేన హంతుం స్వజన ముద్యతాః. ౪౫
యది మా మప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః,
ధార్తరాష్ట్రా రణే హన్యు స్తన్మే క్షేమతరం భవేత్. ౪౬

సంజయ ఉవాచ.

ఏవ ముక్త్వా౽ర్జునః సంఖ్యే రథోపస్థ ఉపావిశత్,
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః. ౪౭

జనార్దనా! యేమనుజులయొక్క కులధర్మములు నశించునో వారికి నరకవాసము నిశ్చయముగ సమకూరునని మనము వినుచున్నాము.

(౪౫) రాజ్యసుఖలోభమున స్వజనులను జంపుటకు సన్నద్ధుల మగుచున్నాము! అయ్యయో నిజముగ మేమెంత గొప్పపాపమును జేయ నూహించితిమో చూడుము (౪౬) ఎంతకైన నేను శస్త్రహీనుఁడనై ప్రతీకారము చేయకయేయున్న నన్ను శస్త్రధారులగు కౌరవులు చంపుదురేని నాకు గొప్ప మేలగును. సంజయుఁడు చెప్పుచున్నాఁడు— (౪౭) అని చెప్పి రణభూమిలో శోకముచే దుఃఖించినమనస్సు గలవాఁడై యర్జునుఁడు తనచేతిలో నున్న ధనుర్బాణములను వదలి రథముపైఁ జదికిలఁబడి కూర్చుండెను.

[రథముపై నిలుచుఁబడి యుద్ధము చేయుటవ్యాకము కాన "రథముపైఁ దన చోట కూర్చుండెను" అనుటచే నర్జునుఁడైనను యుద్ధము చేయుట యుచిత మని తలఁచుట లేదని యర్థము స్పష్టమగుచున్నది. భారతకాలమునందలి రథములు తఱచుగ రెండుచక్రములు గలవిగ నుండువి. గొప్పరథములకు నాల్గుగుఱ్ఱములు కట్టుచున్నవియును, రథికుఁడును సారథియును ముందువైపున నొకచోట వెనుక వైపున మఱియొకచోటనైనను కూర్చుండునట్లును మహాభారతమందక్కడక్కడ రథములవర్ణనవలనఁ బట్టి స్పష్టముగఁ గన్పట్టుచున్నది. రథ మెవరిది యని యెఱుంగుటకు ప్రతిరథముపైఁదను నొకవిధముగ గుర్తుతోఁ గూడినజండాను (ధ్వజమును) నిలుపఁ బెట్టుచుందురు. అర్జునునిధ్వజముపై వానరుఁడు ప్రత్యక్షముగఁ గూర్చుండియుండువిషయము ప్రసిద్ధముగనే యున్నది.]

ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే అర్జునవిషాదయోగో నామ ప్రథమోఽధ్యాయః. ౧.

ఈ రీతిగ భగవంతుఁడు చెప్పిన యుపనిషత్తునందు బ్రహ్మవిద్యాంతర్గతమగు యోగ-అనఁగా: కర్మయోగ - శాస్త్రము శ్రీకృష్ణుఁడు అర్జునుఁడు ననువారి సంవాదమునందలి అర్జునవిషాదయోగ మను ప్రథమాధ్యాయము ముగిసినది.

[గీతలయందు కేవల బ్రహ్మవిద్య యని కాక బ్రహ్మవిద్యను సంబంధించిన కర్మయోగము కూడను ప్రతిపాదింపఁబడిన సంకల్పమున కర్థ మని గీతారహస్యమునందలి (పుట. ౪) (పు. ౫౨) పేజీలలోను ౧౧-వ ప్రకరణము (పుట. ౪౫౬) పేజీలోను వ్రాయఁబడినది చూడుఁడు. ఈ సంకల్పము మహాభారతములో లేకపోయినను గీతలకు సన్న్యాసమార్గావలంబుల టీకలు వెలువడుటకు మున్నే పుట్టియుండును. కారణ మేమి యనఁ: సన్న్యాసమార్గావలంబులును నేపండితుఁడును నిట్టి సంకల్పమును వ్రాయుండు. గీతలయందు సన్న్యాసమార్గము ప్రతిపాదింపలేదనియు కర్మయోగశాస్త్రమే సంవాదాత్మకముగ ప్రతిపాదింపఁబడినదనియు దీనివలన స్పష్టముగఁ దెలియును. సంవాదాత్మక పద్ధతికిని, శాస్త్రీయము పద్ధతికిని నుండు భేదము గీతారహస్యమునందలి పదునాల్గవ ప్రకరణ ప్రారంభమునఁ జెప్పఁబడినది.

ద్వితీయోఽధ్యాయః.

సంజయ ఉవాచ.

తం తథా కృపయావిష్టమశ్రుపూర్ణాకులేక్షణమ్,
విషీదంతమిదం వాక్యమువాచ మధుసూదనః. ౧

శ్రీభగవానువాచ.

కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్,
అనార్యజుష్టమస్వర్గ్యమకీర్తికరమర్జున. ౨
క్లైబ్యం మా స్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే,
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప. ౩

రెండవయధ్యాయము.

సంజయుఁడు చెప్పెను— (౧) ఇట్లు కనికరముచే నావరింపఁబడినవాఁడును, కన్నీటితోఁ గూడి నేత్రములు గలవాఁడునై, దుఃఖించుచున్న యర్జునుని గురించి మధుసూదనుఁడు (శ్రీకృష్ణుఁడు) ఇట్లు చెప్పుచున్నాఁడు.—శ్రీభగవంతుఁడు చెప్పెను— (౨) ఓ యర్జునా! ఆర్యులచే, అనఁగా సత్పురుషులచే, (ఎప్పుడు) నాచరింపఁబడనిదియు, స్వర్గమును పొందింపనిదియు, అపకీర్తికరమైనదియు, నగునదైన కల్మషము (కశ్మలము) విషమసమయమునందు నిన్నెట్లు ప్రాప్తించినది? (౩) ఓ పార్థా! ఇట్లు నపుంసకుఁడవు (అనఁగా: మగతనము లేనివాఁడవు) కాకుము. ఇది నీకుఁ దగదు. ఓ శత్రువులఁ దపింపఁజేయువాఁడా! హృదయమునందలి యీ నీచమగు దౌర్బల్యమును వదలిపెట్టి యుద్ధమునకు సన్నద్ధుఁడవు కమ్ము.

[పరంతపశబ్దమునకు నిట్లే యర్థమును వ్రాసితిని; కాని యనేకస్థలముల యందు ప్రయోగింపఁబడిన విశేషణరూపములగు సంబోధనలు గాని, లేక, కృష్ణార్జునులయొక్క పేరులు గాని, గీతలయందు హేతుగర్భములు, లేక, సాభిప్రాయములుగఁ బ్రయోగింపఁబడినవని యనేకులగు టీకాకారులు

అర్జున ఉవాచ.

శ్లో॥ కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన,
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన. ౪

గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే,
హత్వార్థకామాంస్తు గురూనిహైవ
భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్. ౫

[illegible] 'అర్జునా' [illegible], 'కృష్ణా' [illegible] వానికి భాషాంతర [illegible]]

అనువాదము [illegible] - (౪) మధుసూదనా! ఓ శత్రుసూదనా! పరమపూజ్యులగు భీష్మద్రోణులతో యుద్ధమునందు బాణములతో నే నెట్లు ప్రతియుద్ధము చేయుదును! (౫) మహాత్ములగు గురువులను చంపక యీ లోకమునందు బిచ్చమెత్తుకొని కడుపు నింపుకొనుటయైనను మంచిదిగదా. ధనలోలుపులగు గురువులను చంపి యీ [illegible] భోగములను భోగింపవలసియున్నది.

['గురువులను' [illegible] 'గురుష్వా' [illegible] అర్థమును గ్రహింపవలయును. కారణ మేమి యనగా: విద్య [illegible] చేసినగురువు ద్రోణుడు [illegible]. యుద్ధారంభమున [illegible] గురువుల యొక్క, అనగా: భీష్మద్రోణ శల్యులయొక్క పాదములకు వందనము లాచరించి వారి యాశీర్వాదముల నొందుటకు, యుధిష్ఠిరుడు [illegible] కవచమును తీసివేసి, [illegible] వారియొద్దకు వెళ్లగా, శిష్ట సంప్రదాయము ననుసరించుచున్న యుధిష్ఠిరుని [illegible] వారందఱును దుర్యోధనుని పక్షమున యుద్ధము చేయు కారణము నిట్లు చెప్పిరి—
అర్థస్య పురుషో దాసః దాసస్త్వర్థో న కస్యచిత్,
ఇతి సత్యం మహారాజ బద్ధోఽస్మ్యర్థేన కౌరవైః.

న చైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః,
యానేవ హత్వా న జిజీవిషామ
స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః. ౬

కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః,
యచ్ఛ్రేయః స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్. ౭

న హి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యచ్ఛోకముచ్ఛోషణమింద్రియాణామ్,

"మనుష్యుఁ డర్థమునకు దాసుఁ డైయున్నాఁడు, అర్థ మేయొకనికి దాసు రాలుగాదు, అనునది నిజమే. ఓ మహారాజా! దుర్యోధనుఁడు కౌరవులు నన్ను అర్థముచే బంధించిరి" (మ. భా. భీ. అ. ౪౫ శ్లో. ౩౫, ౫౦, ౭౬). 'అర్థకామాన్' అనుపైఁ జెప్పఁబడినట్టి మూలమునందలి యర్థము నే సూచించుచున్నది.]

(౬) నేను జయింపఁగలనా లేక, నన్ను వారు జయింపఁగలరా? ఈ రెంటిలో నేది శ్రేయస్కరమో నాకు తెలియకున్నది. ఎవరిని చంపి బ్రతుకుటకు నిచ్చగింపమో యట్టి కౌరవులే యుద్ధమునకు నిలువఁబడియున్నారు.

[ఈ శ్లోకమునందలి 'గరీయః' శబ్దమును, కర్మాకర్మలయొక్క లాఘవ గౌరవములను నిర్ణయించునట్టి 'అనేకుల కధికసుఖము గలుగఁజేయుట' యనునది మొదలుగాఁగల సాధనము లున్నను నెవ్వనికి జయము గలిగిన మంచిదియో నిర్ణయించుట నా సాధనములమూలమునఁ జేయలేకపోయెను అని స్పష్టమగుచున్నది యదియును, ఎవరికి జయము గల్గుట మంచిదో దానిని 'అనేకుల కధికసుఖ'మను న్యాయముచే నిశ్చయించుటకు సాధ్యము కాదు అని యీ మొత్తముమీఁద నభిప్రాయము. గీతారహస్యము పుట. ౧౧౫ నుండియు ౧౧౬-౧౧౭ చూడుము.

(౭) దైన్యముచే నా స్వాభావికవృత్తి నష్టమై (నా) ధర్మము విమూఢమై, అనఁగా: కర్తవ్యము విమూఢమై నా మనస్సునకుఁ దగిలినందున నేను నిన్ను నడుగుచున్నాఁడను; నిశ్చయించి యేది శ్రేయస్కరమగునో యది నాకు చెప్పుము.

అవాప్య భూమా వసపత్న మృద్ధం
రాజ్యం సురాణా మపి చాధిపత్యమ్. ౮

సంజయ ఉవాచ.

ఏవ ముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతపః,
న యోత్స్య ఇతి గోవింద ముక్త్వా తూష్ణీం బభూవ హ. ౯
త మువాచ హృషీకేశః ప్రహస న్నివ భారత,
సేనయో రుభయో ర్మధ్యే విషీదంత మిదం వచః. ౧౦

నేను నీకు శిష్యుఁడను. నిన్ను శరణుఁజొచ్చిన నాకు బోధ చేయుము. (౮) కారణమేమన: పృథ్విపై నసపత్న నిష్కంటకము, సమృద్ధము నైనరాజ్యము గాని, దేవతలపై (స్వర్గమున) నధికారము గాని లభించినను, ఇంద్రియములను శోషింపఁజేయునా శోకమును పోఁగొట్టుసాధనములుగ నాకేమియుఁ గన్పట్టవు. సంజయుఁడు చెప్పుచున్నాఁడు:—(౯) ఈరీతిగ శత్రువులను తపింపఁజేయునా గుడాకేశుఁడు, అనఁగా: అర్జునుఁడు, హృషీకేశునితో (శ్రీకృష్ణునితో) చెప్పి "నేను యుద్ధము చేయను" అని యూరకుండెను. (౧౦) (తర్వాత) ఓ భారతా (ధృతరాష్ట్రా)! రెండుసైన్యములమధ్య దుఃఖించిన యర్జునుని శ్రీకృష్ణుఁడు కొంచెము నవ్వుచున్నవాఁడువలె నిట్లనెను.

[క్షత్రియధర్మ మొకవైపునను, గురుహత్యాదుల కులక్షయము నవెడి వానివలనఁ గల్గు పాతకభీతి మఱియొకవైపునను, లాగుచుండఁగ "చావవలయునా? లేక, చంపవలయునా?" యను సంశయములోఁబడి, యుద్ధమును చేయుట చాలించి సన్యాసము నెత్తికొనుటకు సిద్ధముగ నున్న యర్జునునకు నీజగత్తులో ముఖ్యముగఁ జేయవలసినదానిని భగవంతుఁ డుపదేశము చేయుచున్నాఁడు. యుద్ధమువంటిఘోరకృత్యముచే నాత్మకల్యాణము గలుగదని యూహ. కావున నే పరబ్రహ్మజ్ఞానమును సంపాదించికొని, తన యాత్మయొక్క పూర్ణకల్యాణమును సాధించికొనిన పెద్ద లీజగత్తువం దెట్లు ప్రవర్తించుచున్నదియుఁ దెలియఁజేయుట మొదలుకొనియే గీతలయం దుపదేశ మారంభింపఁబడినది. జగత్తునందలి నడవడికను మాయిక మేని యాత్మజ్ఞానము గలవారు తమజీవితకాలమును గడుపుమార్గము లనాది నుండియు రెండువిధములఁ గాన్పించుచున్నవని భగవంతుఁడు చెప్పుచున్నాఁడు.

శ్రీభగవానువాచ.

§§ అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే,
గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః. ౧౧

(గీత. ౩. ౩; మఱియు గీతారహస్య. ప్రకరణము. ౧౧ చూడుము). ఆత్మ
జ్ఞానమును సంపాదించినపిదప శుకమహర్షివంటివారు సంసారమును వద
భిక్షాటనము చేయుచు తిరుగుచున్నారు. జనకునివంటి మఱికొందఱు ఆత్మ
జ్ఞానులు జ్ఞానము కలిగినపిదపసైతము స్వధర్మానుసారముగ లోకకల్యాణా
ర్థమై జగత్తునందలి యనేకములగు వ్యాపారములయందు తమకాలమును
గడుపుచున్నారు. మొదటిమార్గమును సాంఖ్య మనియు, లేక, సాంఖ్యని
యనియు, రెండవమార్గమును కర్మయోగ మనియు, లేక, యోగ మనియు
పేర్కొనుచున్నారు (శ్లో. ౩౯ చూడుము); కాని యీరెండునిష్ఠలు ప్రచా
ములో నున్నను, కర్మయోగము వానిలో శ్రేష్ఠ మని గీతాసిద్ధాంతము
నుత్తరగ్రంథమున చెప్పబోవుచున్నాము (గీ. ౫. ౨). అర్జునుని మ
స్సిప్పుడు సన్న్యాసనిష్ఠయం దాసక్తి గలిగియుండెను. కావున నామా
మందున్నతత్త్వజ్ఞానము చెలిసె యతనితప్పు నతనికి తెలియఁ జెప్పి పిద
౩౯-వ శ్లోకమునుండి కర్మయోగమును ప్రతిపాదించుటకు భగవంతు
డారంభించెను. సాంఖ్యమార్గము నవలంబించువాఁడు జ్ఞానము కలిగి
పిదప కర్మలు చేయకపోయినను, ఆమతమునందలి బ్రహ్మజ్ఞానమునకును
కర్మయోగమునందలి బ్రహ్మజ్ఞానమునకు నేమియు భేదము లేదు. కావు
సాంఖ్యమతమును బట్టి చూచినను, ఆత్మ యవినాశియు నిత్యము నైనచో
"నేను వారి నెట్లు చంపుదును?" అని నీవు దడదడలాడుట వ్యర్థమే
కదా యని కొంచెము పరిహాసముగ భగవంతుఁడు మొదట చెప్పు
చున్నాఁడు]

శ్రీ భగవంతుఁడు చెప్పుచున్నాఁడు—(౧౧) ఎవరికొఱకు దుఃఖింపనక్కఱ
యుండదో వారిని గుఱించి నీవు శోకించుచున్నాఁడవు. మఱియు జ్ఞానసంబంధ
మగు వాంఛికవాదమును చేయుచున్నావు. ఎవరి ప్రాణము పోయినను, నెవరి
ప్రాణము లున్నను జ్ఞాని వారినిగుఱించి శోకింపఁడు.

[ఈశ్లోకమునందు ప్రాణముపోయినవారిని గుఱించియు, బ్రతికియున్న
వారినిగుఱించియు శోకింపఁ డని యున్నది. వీరిలో పోయినవారినిగుఱించి

న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః,
న చైవ న భవిష్యామః సర్వే వయ మతః పరమ్. ౧౨
దేహినోఽస్మి న్యథా దేహే కౌమారం యౌవనం జరా,
తథా దేహాంతరప్రాప్తి ర్ధీర స్తత్ర న ముహ్యతి. ౧౩

శోకించుట సహజ మగుటచే నట్లు శోకింపఁగూడదని యుపదేశింప నవసరమా; కాని, బ్రతికియున్నవారిని గురించి యేల శోకింపరాదని శంకించి టీకాకారులు దానికి యుక్తమైన హేతువు చెప్పలేకున్నారు; మఱియు నేఁటివారలు మరియు నజ్ఞానులు నలుగురికి ప్రాణము లుండుటయే శోక కారణ మని చెప్పిరి; కాని యింతసూక్ష్మవిచారణ చేయుచు కూర్చుండక, శోకించుట యనఁగా: మంచిచెడుగలనాలోచించుట, లేక, లెక్కచేయుట యని వ్యాపకమగునర్థమును చెప్పుకొనినచో నాశంకయే యుండదు. జ్ఞానుల కాయువృద్ధిక్షయములును సమానములుగనే యుండు నని మాత్రమే యిందలి తాత్పర్యము.

(౧౨) ఇదివఱకు నేనెప్పుడును లేకపోలేదు. నీవును నీరాజులును లేకపోలేరు. మనమందఱము నిఁక ముందు లేకపోము అని తెలిసికొనవలయును.

[ఈశ్లోకమునకు వ్యాఖ్యానము చేయుచు రామానుజభాష్యమున 'నేను' అనఁగా: పరమేశ్వరుఁడును, 'నీవు రాజులు' అనఁగా: నితరములగు నాత్మలు, నియమివులును పూర్వమందును, ఇప్పుడును నుండువారే యయిన యెడల, పరమేశ్వరుఁడును నాత్మయు ననఁగా జీవుఁడును వేఱుగ స్వాతంత్రములును నిత్యములు నని యీశ్లోకమునందు సిద్ధమగుచున్నది యని వ్రాసిరి; కాని యీకల్పన సాంప్రదాయికులయాగ్రహమును దెలియపఱచు చున్నది. కారణ మేమన: ఇచ్చో నందఱును నిత్యులని మాత్రమే చెప్పఁబడినది; గాని వారికిఁ గలపరస్పరసంబంధ మేమో చెప్పఁబడలేదు. చెప్పవలసిన యవసరమును లేదు. ఇటిసందర్భము వచ్చినచోట నందఱిశరీరముల యందు నున్న దేహియగు నాత్మను నేను, అనఁగా: ఒకేపరమేశ్వరుఁడను, అను నద్వైతసిద్ధాంతము, తర్వాతి గీతలయందు (గీ.౫. ౮; ౧౩. ౩౧) స్పష్టముగఁ జెప్పఁబడియున్నది.]

(౧౩) దేహమును ధరించిన యెల్లవారికిని ఏదేహమునందు, పసితనమును, పడుచుతనమును, ముసలితనమును సంభవించునటులే యీదేహము నశించిన

§§ మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః,
ఆగమాపాయినో ఽనిత్యా స్తాం స్తితిక్షస్వ భారత. ౧౪

పిదప మఱియొక దేహము ప్రాప్తించును. (కావున) ఈవిషయమున జ్ఞానియగు పురుషుఁడు మోహమునొందఁడు.

[నేను వీరి నెట్లు చంపుదు నను మోహమునకు అర్జునుని మనస్సునందున్న యొక విధమగు భీతి, శోక, మోహము; కావున భీతి శోకములఁ జేయుటకు మరణమన నేమిటో యనువిషయమును తత్త్వదృష్టితో భగవంతుఁడు విచారించుచున్నాఁడు. (శ్లో. ౧౧. ౩౦) మనుష్యుఁ డనఁగా కేవలదేహరూపమగు వస్తువుమాత్రమే కాదు. దేహమును, ఆత్మయనను నిరంటియొక్క సంఘాతము. వీనిలో నేను అనునది యహంకారరూపముచే వ్యక్తమగు నాత్మ. ఇది నిత్యము అమరము (మరణరహితము) నయియున్నది. అది నేఁడును కలదు, నిన్నయు నుండెను, రేపును నుండఁగలదు. కావున నాత్మకుఁ జచ్చుట గాని, చంపుట గాని సంభవింపదు. కావున దాని విషయమై శోకింపఁ గారణము లేదు. మిగిలినది దేహము. ఇది నాశవంతమును, అనిత్యమును నన్న సంగతి స్పష్టము, నేఁడు గాని, రేపు గాని, నూఱేండ్లకుఁ గాని నశించుట నిశ్చితమైయే యున్నది — అద్య వా అబ్దశతాంతే వా మృత్యుర్వై ప్రాణినాం ధ్రువః — (భాగ. ౧౦. ౧. ౩౮) మఱియు నొకదేహము నశించినను, పిదప కర్మానుసారముగ మఱియొక దేహము రాకమానదు. కావున దానిని గుఱించి శోకించుట న్యాయ్యము కాదు. దేహము నాత్మయనునీ రెంటిని దృష్టితో విచారించితి మేని చచ్చినవానిని గుఱించి శోకించుట వ్యర్థమగును. ఇది వ్యర్థమని నిశ్చయింపఁబడినను ప్రకృతిదేహము నశించుచున్నప్పుడు ఉత్పత్తిము నిల్లుము స్నేహముల దానినిగుఱించి యేల శోకింపఁగూడదో చెప్పవలయును. కావున భగవంతుఁ డిప్పుడు శీతోష్ణ సుఖదుఃఖముల స్వరూపములఁ జెప్పుచు వానిగూర్చి శోకించుట నిశ్చయము యుక్తము కాదని చెప్పుచున్నాఁడు.]

(౧౪) ఓ కుంతీపుత్రా! శీతోష్ణములను, శీత, సుఖ-దుఃఖముల నిచ్చునట్టివి, మాత్రలకు అనఁగా: బాహ్యసృష్టియందున్న పదార్థములకు, (ఇంద్రియములతో) కలుగు సంయోగములు. వీనియుత్పత్తి గాని నాశమును గలవు. (కావున) ఇవి యనిత్యములు, అనఁగా: నశ్వరములైనవి. ఓ భారతా! (శోకింపక) వాని నీవు సహిం

యం హి న వ్యథయంత్యేతే పురుషం పురుషర్షభ,
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే. ౧౫

పుము. (౧౫) ఏలన: నరశ్రేష్ఠా, సుఖదుఃఖములు సమానములుగ నుండుటచే వీనిచే బాధింపఁబడని జ్ఞాని, యమృతత్వమును, అనఁగా: అమృతమగు బ్రహ్మముయొక్క స్థితిని, పొందఁగలఁడు.

[బ్రహ్మాత్మైక్యజ్ఞానమును, నామరూపాత్మకమైన జగత్తు మిథ్యయను జ్ఞానమును లేనివారు బాహ్యపదార్థములకు నింద్రియముల సంయోగముచేఁ గలుగు శీతోష్ణములను, సుఖదుఃఖములను, మొదలగు వికారములను సత్యము లనుకొని యాత్మయందు వాని నధ్యారోపించుచుండుట వారికి దుఃఖమీడ గలుగును; కాని యీవికారములన్నియు ప్రకృతిసంబంధము లయినవనియు, ఆత్మ యకర్తయనియు, నశించునవి యనియు తెలిసికొనినవారికి రెండును సమానములుగనే యుండునవియు, మఱియు నిష్కామబుద్ధిచే వీనిని సహింపవలయు ననియు భగవంతుఁ డిక్కడ సంక్షేపముగ చెప్పి యీయర్థమునే తర్వాత నున్న యధ్యాయములలో నిక్కడికంటె విస్తారముగ వివరించెను. 'మాత్రా' శబ్దమునకు "మీయంతే ఏభిః ఇతి మాత్రాః" అనఁగా: దేనిచే బాహ్యపదార్థములు లెక్కింపఁబడుచున్నవో, అనఁగా: తెలిసికొనఁబడుచున్నవో యవి—అనఁగా ఇంద్రియములు—అని శాంకరభాష్యము నందర్థము చేయఁబడినది; కాని మాత్ర లన నింద్రియములచే లెక్కింపఁబడు శబ్దరూపాది బాహ్యపదార్థములే యని యర్థము చేసి, వానికి నింద్రియములతోఁ గలసంయోగమే మాత్రాస్పర్శ మని యనేకు లర్థము చేయుచున్నారు. నే నాయర్థమునే యిష్టముగ స్వీకరించుచున్నాను. కారణ మేమన: గీతలో తర్వాతి శ్లోకమునం దున్న విచారమునే చేయుచోట (గీ. ౫. ౨౧-౨౩) 'బాహ్య-స్పర్శము' అను శబ్దము కలదు. కాన 'మాత్రాస్పర్శ' శబ్దమునకు నేను చెప్పినయర్థము చేసినచో, ఈ రెండుశబ్దములును పరస్పరతుల్యము లగును; కాని యీ రెండు శబ్దములు పరస్పరసంబంధము కలిగియుండినను, మాత్రాస్పర్శశబ్దము పురాతనముగఁ గాన్పించుచున్నది. కారణ మేమన: మనుస్మృతియందు (౬. ౭) ఈయర్థమునందే మాత్రా శబ్దము ప్రయోగింపఁబడినది. బృహదారణ్యకోపనిషత్తునందు, జ్ఞాని చనిపోయినపిదప వానియొక్క యాత్మకు మాత్రలతోఁ నసంసర్గము (మాత్రాఽసంసర్గము) అగును, అనఁగా: అతఁడు

§§ నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః,
ఉభయోరపి దృష్టోఽన్తస్ త్వనయోస్తత్త్వదర్శిభిః. ౧౬

ముక్తి [illegible] అని చెప్పబడియున్నది (బృ. మాధ్య. ౪. ౫. ౧౪; వే. సూ. శాం. భా. ౧. ౪. ౨౨). శీతోష్ణములు, సుఖదుఃఖములు [illegible] రెండు పదములు ఉపలక్షణములు కావు; వాని యర్థములలో [illegible]-ద్వేషము, సత్తు-అసత్తు, మృత్యువు-అమృతత్వము మొదలైన పరస్పరవిరుద్ధములగు ద్వంద్వము లన్నియు చేరును. ఈ ద్వంద్వము లన్నియు మాయాసృష్టిసంబంధము లైనవి. [illegible] ద్వంద్వములను [illegible] యీ ద్వంద్వములను [illegible] ద్వంద్వమునుండి విముక్తుడైనవాని [illegible] బ్రహ్మప్రాప్తి [illegible] స్పష్టముగ [illegible]. (గీ. ౭. ౨౮; [illegible] గీతారహస్య. ప్రకరణము ౯. పుట ౩౦౯-౩౧౦ [illegible]). ఈ యర్థము [illegible] శాస్త్రదృష్టిచే స్పష్టము [illegible].

(౧౬) ఏది లేదో (అసత్) [illegible] ఏది యున్నదో (సత్) [illegible]. సత్, అసత్ [illegible] తత్త్వజ్ఞాను [illegible] అనగా [illegible] నిర్ణయించినారు.

[ఈ శ్లోకము [illegible] ‘[illegible]’ [illegible] ‘[illegible]’ ‘సిద్ధాంతి’ ‘కృతాంత’ (గీ. ౧౮. ౧౩) [illegible] శబ్దము [illegible]. [illegible] “[illegible]” (శాం. ౩౫౧) అని ‘[illegible]’ శబ్దము [illegible] ‘సత్’ అనగా బ్రహ్మము, ‘అసత్’ అనగా [illegible] ముదృశ్య ము జగత్తు, [illegible] శ్లోకమునందు [illegible] యున్నది (గీ. ర. ప్ర. ౯. పుట. ౩౧౫-౩౩౩-౩౩౪-౩౩౫ [illegible]). “ఏది యున్నదో యది లేనిది కానేరదు” [illegible] సిద్ధాంతము మాయా! సత్కార్యవాదమువలె [illegible] దానికి [illegible] భేదమున్నది తెలిసికొనవలయును. విత్తు నుండి చెట్టు పుట్టి, ట్లో [illegible] పుచ్చుకొనుచుండి ము

యొకవస్తువు నిర్మింపఁబడినదని చెప్పుట సత్కార్యవాదము. ప్రకృతశ్లోకమం దిద్విధమగు విషయము లేదు గాన 'సత్' అనఁగా, ఏదియున్నదో దాని యస్తిత్వము(భావము), 'అసత్' అనఁగా, నేది లేదో దానియొక్క అభావము, అను నీరెండును నిత్యములును, నెప్పుడును స్థిరములుగ నుండునవియు నని మాత్రమే చెప్పఁదగినవిషయము. రెంటికి యథాక్రమముగ భావాభావము లర్థమనియు, అవి నిత్యములని యొప్పుకొనినయెడల నేది సత్తో యది నాశమగుటవలన దానికి నిత్యత్వము రానేరదనియు చెప్పనక్కఱ లేకయే సిద్ధమగును; కాని యీయనుమానమును, సత్కార్యవాదమున మొదటనే స్థిరముగ స్వీకరింపఁబడిన యొకవస్తువునుండి మఱియొకవస్తువుయొక్క కార్యకారణరూపమగు నుత్పత్తియు నను నీరెండును నొకవిధమైనవి కావు. (గీ. ర. ప్ర. ౯. పృ. ౨౧౦ చూడుడు.) ఈశ్లోకమునందున్న 'నాసతో విద్యతే భావః' అను మొదటిచరణమునందు 'విద్యతే భావః' అనుపదములను 'విద్యతే + అభావః' అని విడఁదీసి, 'అసత్' అనఁగా: నవ్యక్త ప్రకృతికి, 'అభావము' అనఁగా: నాశము కానేరదని మాధ్వభాష్యములో నర్థము వ్రాయఁబడినది; మఱియు రెండవచరణమునందు నేహేతువుచే సత్పదార్థముపైతము నశింపదని చెప్పఁబడినదో యాహేతువుచే 'అసత్' 'సత్' అను నీరెండును నిత్యములే యని తమద్వైతసంప్రదాయానుసారముగ మధ్వాచార్యులు మొత్తముపై నర్థము వ్రాసిరి; కాని యీయర్థము సరళమైనది కాదు. బలాత్కారముగఁ జేయఁబడినది. కారణ మేమి యనఁ: అసత్, సత్ అనుపరస్పరవిరుద్ధములగు శబ్దార్థములచేతనే అభావము, భావము ననునీరెండువిరుద్ధశబ్దములె యిక్కడ ప్రయోగింపఁబడినవి యని స్వాభావికముగఁ గాన్పించుచున్నది; మఱియు రెండవచరణమునందు, అనఁగా:'నాభావో విద్యతే సతః' అనుచోట, 'నాభావః' అనుపదమున, అభావశబ్దమునే తీసికొనవలసివచ్చి నేని, మొదటిపాదమునందు భావశబ్దమే యుండవలయునని స్పష్టమగుచున్నది. ఇంతియకాక 'అసత్' 'సత్' అను నీరెండును నిత్యములని చెప్పుటకు 'అభావః' 'విద్యతే' యను రెండుపదములును రెండుపర్యాయములు ప్రయోగింప నవసరములేదు; కాని మధ్వాచార్యుల వారు చెప్పిన ట్లీద్విరుక్తి యాదరార్థ మన్నను, వ్యక్తము, లేక, దృశ్యమగు సృష్టియందున్నవాఁడగు మనుష్యునియొక్క శరీరము నశ్వర మని(అనఁగా: అనిత్యమని) పదునెనిమిదవశ్లోకమున స్పష్టముగఁ జెప్పఁబడినది. కావున

అవినాశి తు త ద్విద్ధి యేన సర్వ మిదం తతమ్,
వినాశ మవ్యయ స్యాస్య న కశ్చి త్కర్తు మర్హతి. ౧౭
అంతవంత ఇమే దేహా నిత్య స్యోక్తాః శరీరిణః,
అనాశినోఽప్రమేయస్య తస్మా ద్యుధ్యస్వ భారత. ౧౮

[ఆత్మ నాశె దేహము నిత్యమని గ్రహించుటకు వీలు లేదు. ఒకటి నిత్యమును, మఱియొకటి యనిత్యమని స్పష్టముగనే కన్పట్టుచున్నది. అయినను సాంప్రదాయికులు తమతమమతమున కనుగుణముగ నర్థము చెప్పుచుందురను విషయము చదువరులకుఁ దెలియఁజేయుటకై మాధ్వభాష్యమునందలి యీశ్లోకార్థమును దృష్టాంతముగ నిచ్చట వ్రాసితిని. అది యట్లుండనిమ్ము; ఏది సత్స్వరూపమో యది యెప్పుడును నాశ మొందదు. కావున సత్స్వరూపమగు నాత్మను గుఱించి శోకింప నక్కఱలేదు. మఱియు నామరూపాత్మకమగు, అనఁగా: దేహాదిరూపమగు, లేక, సుఖదుఃఖాదిరూపమగు వికారము తత్త్వదృష్టిచే మొదటనుండియు నశించునదే యగుటచే దానినాశము విషయమై శోకించుటయు నుచితము కాదు. కాన 'ఎవ్వరిని గుఱించి శోకింపఁగూడదో వారిని గుఱించి నీవు శోకించుచున్నావు.' అని యిదివరకు కారంభమునందు చెప్పఁబడినవిషయమే సిద్ధమైనది. ఇప్పుడు సదసచ్ఛబ్దములయర్థమునే, తర్వాతను రెండు శ్లోకములయందు వివరించి చెప్పుచున్నాఁడు—]

(౧౭) ఈసమస్తము (జగత్తు) దేనిచే విస్తరింపఁజేయఁబడినదో, లేక, వ్యాపింపఁజేయఁబడినదో యది,(మూలమున నాత్మస్వరూపమగు నాబ్రహ్మము)అవినాశి యని తెలిసికొనుము. అవ్యయమగు నీతత్త్వము నెవరును నశింపఁజేయలేరు.

[పూర్వశ్లోకమున నేది 'సత్' అని చెప్పఁబడినదో దానిని గుఱించియే చెప్పుచున్నాఁడు. శరీరమున కధిపతి (అనఁగా: ఆత్మ) నిత్యుఁడని చెప్పి యిప్పుడు నిత్య మని, లేక, అసత్ అని దేని ననవలయునో చెప్పుచున్నాఁడు—]

(౧౮) నిత్యమును, అవినాశియు, అచింత్యము, శరీరమున కధిపతియు నగు దానికి (ఆత్మకు) సంభవించుచున్నట్టి యీశరీరములు నశ్వరములని, అనఁగా: అనిత్యము లని చెప్పఁబడినవి. కావున నో భారతా! నీవు యుద్ధము చేయుము!

య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్,
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే. ౧౯
న జాయతే మ్రియతే వా కదాచి
న్నాయం భూత్వా భవితా వా న భూయః,
అజో నిత్యః శాశ్వతో౽యం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే. ౨౦
వేదావినాశినం నిత్యం య ఏనమజ మవ్యయమ్,
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హంతి కమ్. ౨౧

[ఇట్లు నిత్యానిత్యవిచారము చేసిన పో, "నేను మనుష్యుల చంపుచున్నా" ననుతలంపే యసత్యమైనది గాన యుద్ధము చేయకపోవుట కర్జునుఁడు చెప్పినకారణము నిర్మూలమగునని సారాంశము. ఈవిషయమునే యిప్పు డిక్కడ స్పష్టముగ వివరించుచున్నాఁడు—]

(౧౯) (శరీరమునకు దక్ప, లేక, యాత్మయే) చంపుచున్నాఁడనుకొను వాఁడును, ఆత్మయే చంపఁబడుచున్నాఁడనుకొనువాఁడును నుభయులు నెఱియ నెఱుఁగరు కారణ మేమియన: ఇది (ఆత్మ) చంపునదియు కాదు చంపఁబడున దియు కాదు.

[ఎందుచేత ననఁగా: ఆత్మయనునది స్వభావముచే నిత్యము, అకర్తయు నై యున్నది. ఈసత్యమునుబట్టి ప్రకృతియే చేయుచున్నది. ఈశ్లోకమును, పిమ్మట శ్లోకమును కఠోపనిషత్తునందున్నవి (కఠ ౨.౧౮, ౧౯) మహాభారతమునందును నింక నితరస్థలములందును, కాలము సర్వము గ్రసింపఁబడి యున్నదనియు, ఈకాలమునొక్క క్రీడకే "చంపుచున్నాఁడు, చచ్చుచు న్నాఁడు" అనునవి లౌకిక సంజ్ఞలనియుఁ జెప్పఁబడినది (శాం ౨౫.౧౫). గీతయందును నైతము (౧౧.౩౩) "భీష్మద్రోణాదులను కాలస్వరూపముగ నేనే చంపియున్నాను. నీవు కేవలము నిమిత్తమాత్రము గమ్ము" అని భక్తిమార్గము నుపదేశించునపు డీతత్త్వమే భగవంతునిచే నర్జునునకు మరల చెప్పఁబడినది.

(౨౦) ఇది (ఆత్మ) యెప్పుడును జన్మించునదియు, మరణము నొందు నదియుఁ గాదు; ఇది యొకప్పుడుండి నదియు, మఱియొకప్పుడుండనిదియుఁ గాదు. ఇది అజమును, నిత్యమును, శాశ్వతమును, పురాతనము నై యున్నది. మఱియు శరీరము వధింపఁబడినను చంపఁబడదు. (౨౧) ఓ పార్థా! ఈ యాత్మ యవినా

వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి,
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ. ౨౨
నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః,
న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః. ౨౩
అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవ చ,
నిత్యః సర్వగతః స్థాణు రచలోఽయం సనాతనః. ౨౪
అవ్యక్తోఽయ మచింత్యోఽయ మవికార్యోఽయ ముచ్యతే,
తస్మా దేవం విదిత్వైనం నానుశోచితు మర్హసి. ౨౫

తయు, నిత్యమును, అజమును, అవ్యయము నని యెఱింగినవాఁ డెవరైన నెట్లు చంపును? ఎట్లు చంపించును? (౨౨) మనుజుఁడు ప్రాతవైన వస్త్రములను వదలి క్రొత్తవస్త్రములను గ్రహించునట్లు దేహి (అనఁగా: శరీరమునకు అధిపతి యగు వాత్మ) క్రొత్త శరీరమును బొందుచుండును.

[వస్త్రములయొక్క యీసామ్యము వాడుకలోనే యున్నది. మహాభారతమున మతియొకచో నొకగృహమును (శాలను) వదలిపెట్టి మతియొక గృహమునందు ప్రవేశించుట దృష్టాంతముగ స్వీకరింపఁబడినది (శాం. ౧౫. ౫౬); మతియు నొకయమేరికాకవి గ్రంథకర్త యీవిషయమునే, పుస్తకమునకు క్రొత్తయట్ట వేసినట్లని దృష్టాంతము నిచ్చి వ్యక్తీకరించెను. వెనుక నున్న పదమూఁడవశ్లోకములో బాల్య, యౌవన, వార్ధక్యము లను వస్థలను గురించి చెప్పినట్లే యిప్పుడు శరీరములన్నింటిని గురించియుఁ జెప్పఁబడినది.

(౨౩) దీనిని, అనఁగా: ఈయాత్మను, శస్త్రములు నఱకలేవు అగ్ని తగులఁబెట్టలేదు. జలము తడుపలేరదు. వాయువు శుష్కింపఁజేయలేదు. (౨౪) (ఎప్పుడును) తెగనిదియుఁ, గాల్పఁబడనిదియుఁ, దడియనిదియు,ఎండిపోనిదియు నగు నీయాత్మ, నిత్యమును,సర్వతటను వ్యాపించినదియు, స్థిరమును,అచలమును, సనాతనమును (అనఁగా: చిరంతనమును) నై యున్నది. (౨౫) ఈయాత్మనే యవ్యక్తము, అనఁగా: ఇంద్రియములకు గోచరము కానిది యనియు, అచింత్యము, అనఁగా: మనస్సుచేఁ దెలిసికొనుటకు శక్యముకానిది అనియు, అవికార్యము, అనఁగా: దీనికి

§§ అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్,
తథాపి త్వం మహాబాహో నైనం శోచితు మర్హసి. ౨౬
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ,
తస్మా దపరిహార్యేఽర్థే న త్వం శోచితు మర్హసి. ౨౭

లేదియును లేవికారము నందఁగా నుపాధియు నుండ నేరదు అనియు చెప్పుచున్నారు. కావున నిది (ఆత్మ) యివ్విధమున నున్నదని యెఱిఁగి దానినిగుఱించి శోకింపకుము.

: [ఈవర్ణన యుపనిషత్తులలోనుండి గైకొనఁబడినది. ఈలక్షణములు నిర్గుణాత్మసంబంధములైనవి; సగుణాత్మసంబంధములైనవి కావు. కారణమేమన: అవికార్యము, నచింత్యము ననువిశేషణములు సగుణమునకు సంబంధింపవు. (గీతారహస్య ప్రకరణము ౯ చూడు). ఆత్మవిషయమున వేదాంతశాస్త్రము నందలి కడపటిసిద్ధాంతముయొక్క యాధారమున శోకింపకుండుట కీయుపపత్తి చెప్పఁబడినది. 'మేము ఆత్మ నిత్యమని యొప్పుకొనకపోవుటచే నీ యుపపత్తి మాకు పనికిరాదని పూర్వపక్షమొకరైనను చేయుదురు. కావున నీపూర్వపక్షమును ముందుగ శంకించుకొని భగవంతుఁ డిట్లుత్తర మిచ్చుచున్నాఁడు—]

(౨౬) ఒకవేళ నీయాత్మ (నిత్యము గాక శరీరమువలెనే) యెప్పుడును జన్మించునదియు, నెప్పుడును మృతినొందునదియు నని నీవన్నను, ఓమహాబాహూ! అప్పుడును దానినిగుఱించి శోకించుట యుక్తము గాదు. (౨౭) కారణ మేమి యన: ఎవరు జన్మించిరో వారికి మృత్యువు తప్పదు. ఎవరు చత్తురో వారికి పుట్టుక యుఁ దప్పదు. కావున (ఈ) యపరిహార్యవిషయమునుగుఱించి (పైఁ జెప్పిన మతము ననుసరించియు) శోకించుట యుచితము గాదు.

: [పూర్వోక్తములగు రెండుశ్లోకములయందును చెప్పఁబడినది సిద్ధాంత పక్షము కాదనియు, 'అథ చ-అథ వా' యను శబ్దములచే నదుమనే వచ్చిన పూర్వపక్షమున కిది సమాధానమనియుఁ దెలిసికొనవలయును. ఆత్మ నిత్యమనియన్నను, అనిత్యమని యన్నను, నుభయపక్షములయందును శోకింప నవసరము లేదు, అని మాత్రమే నిరూపింపవలసియున్నది. గీతయొక్క నిజమగుసిద్ధాంతము ఆత్మ సత్తు, నిత్యము, అజము, అవికార్యము, అచింత్యము, నిర్గుణము నని మొదటనే చెప్పఁబడియున్నది. అది యట్లుండనిమ్ము; దేహా మనిత్య మని శోకించుట యుక్తము కాదనువిషయమునకే మఱియొక

§§ అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత,
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా. ౨౮

§§ ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన
మాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః,

యుక్తిని (అనఁగా: సాంఖ్యశాస్త్రానుసారముగ నుపపత్తిని) చెప్పుచున్నాఁడు—]

(౨౮) సర్వభూతములు నారంభమునందు నవ్యక్తములును, మధ్యకాలమున వ్యక్తములును, మరణసమయమునందు మరల నవ్యక్తములే యై యున్నవి. ఓ భారతా! (అన్ని పదార్థములయొక్క యీ స్థితి) యిట్లే యగుచుండ వానివిషయమున శోకమేల యుండవలయును!

[అవ్యక్తశబ్దమునకే యింద్రియములకు గోచరము కానిది యని యర్థము. మొదల నొక యవ్యక్తద్రవ్యముండియే క్రమక్రమముగ సర్వవ్యక్తపదార్థములును పుట్టి తుదకు ప్రళయకాలమునందా వ్యక్తసృష్టియంతయు తిరిగి యవ్యక్తమునందు లయమగుచున్నది (గీ. ౮.౧౮), అను సాంఖ్యసిద్ధాంతము ననుసరించియే యీశ్లోకమందున్నవాదము యుక్తమయి యున్నది. సాంఖ్యులయొక్క యీసిద్ధాంతము గీతారహస్యమునందలి ౭, ౮ ప్రకరణములలో బాగుగ వివరింపఁబడినది చూడుము. ఏపదార్థముయొక్క వ్యక్తస్థితి యెన్నఁడేని నెప్పుడైనను నాశనము నొందునది యయినచో, స్వభావముగనే నశించు వ్యక్తస్వరూపము విషయమయి శోకింపవలసిన యవసరము లేదు. ఈశ్లోకమే 'అవ్యక్త'శబ్దమునకు మారుగ 'అభావ' శబ్ద ప్రయోగము చేసి మహాభారతమున స్త్రీపర్వమునందు చెప్పఁబడినది (మ. భా. స్త్రీ. ౨. ౬). పిమ్మట "అదర్శనా దాపతితాః పునశ్చాదర్శనం గతాః, న తే తవ న తేషాం త్వం తత్ర కా పరిదేవనా" (స్త్రీ. ౨. ౧౩), అని 'అదర్శన (అనఁగా: దృష్టికి కాన్పింపకపోవుట)శబ్దము సైతము మరణము నుద్దేశించియే యుపయోగింపఁబడినది. సాంఖ్యవేదాంతము ననుసరించు శాస్త్రములంబట్టియు, శోకించుట వ్యర్థమే యగుచో, నాత్మ యనిత్యమైనదని చెప్పినను నీవిషయమే సిద్ధమగు నెవలను లోకులు మృత్యువు విషయమై యేల శోకించుచున్నారన, ఆత్మస్వరూపవిషయమైన యజ్ఞానమూలముననే యట్లు శోకింతురనునది దీనికి నుత్తరమగును. కారణమేమియన—]

ఆశ్చర్యవచ్చైన మన్యః శృణోతి
శ్రుత్వా ప్యేనం వేద న చైవ కశ్చిత్. ౨౯
దేహీ నిత్య మవధ్యోఽయం దేహే సర్వస్య భారత,
తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితు మర్హసి. ౩౦

(౨౯) కొందఱీయాత్మ నాశ్చర్యముగ (అద్భుతమనియెన్ని) చూచుచున్నారు. మఱికొందఱాశ్చర్యముగఁ జెప్పుచున్నారు. ఇంక కొందఱాశ్చర్యముగ వినుచున్నారు. మాఱుము కాని (యారీతిగఁ జూచినను, వినినను, చెప్పినను) వీరిలో నొక్కఁడును దీనిని (యథార్థముగ) నెఱుఁగఁడు.

[శ్రోత్రియస్తులు కాని యాచార్యులతో గొప్పగొప్పవా రాత్మవిషయమున నెంతవిచారము చేసినను, దానిసత్యస్వరూపమును దెలిసికొనువారు కొద్దిమందిరయి యుండుటచే మృత్యువువిషయమై పెక్కురు శోకించెదరు; కాని నీవట్లు చేయక పూర్ణముగ విచారణచే నాత్మయొక్క స్వరూపమును యథార్థముగఁ దెలిసికొమ్ము, శోకమును వదలుము అని దీనియర్థము. కఠోపనిషత్తునం (కఠ. ౨. ౭.) దీనితగనె యాత్మ వర్ణింపఁబడినది.]

(౩౦) సర్వశరీరములయందుండెడు శరీరాధిపతి (ఆత్మ) యెప్పుడును నవధ్యమే, అనఁగా: ఎప్పుడును వధింపఁబడుటకు సాధ్యమైనది కాదు; కాన నో భారతా (ఓ యర్జునా) యేభూత విషయమునయినను శోకించుట నీకుఁ దగదు.

[సాంఖ్యము, లేక, సన్న్యాసము అనెడుమార్గములందున్న తత్త్వజ్ఞానమునుబట్టి యాత్మ యనునది మరణశూన్యమయినది యనియు, దేహమనునది స్వభావముచేతనే యనిత్యమయి యుండుటచే నెవరయిన చచ్చినను, చంపినను శోకింప నవసరము లేదనియు నింతవఱకును సిద్ధాంతము చేయఁబడినది; కాని, దీనినిబట్టి యొకని చంపినను పాపము లేదని యెంతురేమో, యట్లెన్నరాదు. అట్లు చంపుట గొప్పతప్పే యయి యున్నది. చచ్చుట, చంపుట యనుశబ్దముల యర్థములు వేఱు గాన, చచ్చుట, చంపుట యనఁగనే భీతిని వదలుటను మాత్రమే మొదట నిట్లు చెప్పఁబడినది. మనుష్యుఁడన నాత్మయొక్కయు, దేహముయొక్కయు సముచ్చయము. వీనిలో నాత్మ మరణశూన్య మయినదగుటచే చచ్చుట గాని, చంపుట గాని యాత్మకు సంభవింపదు. మిగిలినది దేహము. అది స్వభావముగనే యనిత్యము గాన నది నశించినచో దానివిషయమై శోకింపవలసినయవసర మేమియు లేదు.

§§ స్వధర్మ మపి చావేక్ష్య న వికంపితు మర్హసి,
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే. ౩౧

కాని యదృచ్ఛచేఁ గాని కాలగతిచేఁ గాని యొకఁడైన చచ్చినప్పుడు గాని యొవరినైన చంపినప్పుడు గాని లక్ష్యము సేయక శోకించుటను వదలిపెట్టి నను, యుద్ధమువంటి ఘోరకర్మ చేయుటకు స్వయముగ ప్రవృత్తుఁడైనపుడు లోకులదేహమును మనమేల నశింపఁజేయవలయు ననుప్రశ్నకు దీనిచే సమాధానము కుదురదు. కారణ మేమన: దేహ మనిత్యమైనను, నాత్మకు స్థిరముగు కల్యాణము, లేక, మోక్షమును సంపాదించుటకు దేహమను నదియే ముఖ్యసాధన మగుటచే నాత్మహత్యఁ జేసికొనుట గాని, లేక, తగిన కారణము లేనిదే యితరులను జంపుట గాని శాస్త్రానుసారముగ ఘోర పాతకములే యగుచున్నవి. కాన చచ్చినవారలకు శోకించుట యోగ్యము కాకపోయినను, ఒకరి నొకరు చంపవలయు ననువిషయమునకు వేఱ యిన సబబగు నుపపత్తి చెప్పవలయును. దీనికే ధర్మాధర్మవివేక మని యందురు. గీతలయందు ముఖ్యప్రతిపాద్యవిషయ మిదియే యై యున్నది. కావున మొదట సాంఖ్యమార్గమునకు సమ్మతమైనదియు, చాతుర్వర్ణ్యవ్యవస్థ ననుసరించినదియు నగుయుద్ధము చేయుట యనునది క్షత్రియునకు కర్తవ్యమగుటచే, చచ్చుటనుగుఱించి కాని, చంపుటను గుఱించి కాని, నీవు శోకింపఁ దగక పోవుటయే కాక యుద్ధమందు చచ్చుట, చంపుట యను నీరెండు విషయములును క్షాత్రధర్మానుసారముగ నీకు ప్రాప్తములైన కర్తవ్యములే యగుచున్నవని భగవంతుఁడు చెప్పుచున్నాఁడు—]

(౩౧) ఇంతియ కాక స్వధర్మమును విచారించినను నీసమయమునందు యుద్ధము మానుకొనుట యుక్తము కాదు. కారణ మేమన: ధర్మోచితమగు యుద్ధము కంటె క్షత్రియునకు శ్రేయస్కరమగునది వేఱొండు లేదు.

[స్వధర్మమను నీయుపపత్తి తర్వాత నైతము రెండుసార్లు చెప్పఁబడినది (గీ. ౩. ౩౫ మఱియు ౧౮. ౪౭). సన్న్యాసమార్గానుసారముగఁ గాని, లేక, సాంఖ్యమార్గానుసారముగఁ గాని, కర్మసన్న్యాసరూపమగు చతుర్థాశ్రమము కడపటిది యైనను, తత్పూర్వమున బ్రాహ్మణుఁడు బ్రాహ్మణధర్మమును, క్షత్రియుఁడు క్షత్రియధర్మమును, చాతుర్వర్ణ్యవ్యవస్థానుసారముగ పాలించి గృహస్థాశ్రమమును పూర్తి చేసికొనవలయునని మన్వాది

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వార మపావృతమ్,
సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధ మీదృశమ్. 3౨
అథ చేత్త్వ మిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి,
తతః స్వధర్మం కీర్తిం చ హిత్వా పాప మవాప్స్యసి. 33
అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తే உవ్యయామ్,
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే. 3౪
భయా ద్రణా దుపరతం మంస్యంతే త్వాం మహారథాః,
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్. 3౫

[స్మృతికారు లందఱు చెప్పి యుండుటచే గృహ్యశాస్త్రమునం దర్జునునకు యుద్ధము చేయుట యోగ్యమని యీశ్లోకమునకును దీనివెంబడి శ్లోకమునకును తాత్పర్యము.]

(3౨) మఱియు స్వయముగను సులభముగను లభించిన స్వర్గద్వారమై యున్న యీయుద్ధ మదృష్టవంతులగు క్షత్రియునకే ప్రాప్తించును. (33) కావున (నీ)ధర్మమున కనుకూలమగు నీయుద్ధమును నీవు చేయకపోయితివేని స్వధర్మమును, కీర్తిని పోగొట్టుకొని పాపము నొందుదువు; (3౪) ఇంతియకాక యెల్లరును నీ కెప్పటికిని నశింపనియపకీర్తిని ప్రకటింతురు. సంభావితుని కపకీర్తి మరణముకంటె నధిక మగును.

[ఈవిషయమే శ్రీకృష్ణునిచే యుధిష్ఠిరునకు నుద్యోగపర్వమునందు చెప్పఁబడినది (మ.భా.ఉ. ౭౨.౨౪). "కులీనస్య చ యా నిందా వధో వా உమిత్రకర్శనాం, మహాగుణో వధో రాజన్ న తు నిందా కుజీవికా" అని యక్కడ నున్నశ్లోకము; కాని దానికంటెను గీతయందున్న యీయర్థము సంక్షిప్తముగఁ జెప్పఁబడియుండుటచేతను గీతాగ్రంథముపైత మధిక ప్రచారములో నుండుటచేతను "సంభావితస్య .." మొ. గీతలోనున్న వాక్యము లోకులనోటికి వచ్చియుండుటచే వేదమువలె దాని నుపయోగించుచున్నారు. గీతయందలి మఱికొన్నిశ్లోకము లిట్లే యందఱినోటికిని వచ్చియున్నవి. ప్రకృతమున నపకీర్తిస్వరూపమును జెప్పుచున్నాఁడు—]

(3౫) యుద్ధములోనుండి నీవు భయముతో పఱిగిడితి వని (అందఱు) మహారథులును ననుకొందురు. మఱియు నిన్ను గొప్పవాఁడవని గౌరవించు—

అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యంతి తవాహితాః,
నిందన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్. ౩౬
హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్,
తస్మా దుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః. ౩౭
సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ,
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి. ౩౮

దఱును పరాక్రమము లేనివాఁడనని యనుకొందురు. (౩౬) నీశత్రువులు నీ సామర్థ్యమును నిందించి నిన్ననరానిమాటలనందురు. ఇంతకంటె మిక్కిలి దుఃఖకరమైన సంగతి యేమున్నది? (౩౭) చచ్చితేని స్వర్గము నొందెదవు. జయించితివేని పృథ్వి ననుభవించెదవు. కాన నోయర్జునా యుద్ధమునకు నిశ్చయించుకొని లెమ్ము.

[సాంఖ్యమతానుసారముగ దేహములను నిత్యములని యెంచినను, చచ్చుటను గురించి యెవరును శోకించఁదగదనుటయే కాక, స్వధర్మానుసారముగ యుద్ధమును జేయుట ముఖ్యమగు కర్తవ్యమని పైని చెప్పఁబడిన వివేచనచే సిద్ధించినను, యుద్ధమునందు చేయఁబడిన హత్యలనంగఁగలుగు పాపము కర్తకుఁ గలుగునా? యుండదా? యను ప్రశ్నకు సమాధాన మిచ్చి చెప్పుచున్నాఁడు. వాస్తవముగఁ జూచితిమేని యీ యుక్తివాదము కర్మయోగమార్గము ననుసరించి యుండుటచే నామార్గమునకు నిచ్చుటకే ప్రస్తావనయై యున్నది.]

(౩౮) సుఖదుఃఖములను, లాభాలాభములను, జయాపజయములను సమానముగ నాలోచించి యనంతరము యుద్ధము నారంభింపుము. అట్లు చేసితివేని నీకేమియు పాప ముండదు.

[జగత్తునందు జీవితకాలమును గడుపు మార్గములు రెండు; ౧ సాంఖ్యమార్గము, ౨ యోగమార్గము. వీనిలో నే సాంఖ్యముయొక్క, లేక, సన్న్యాసమార్గముయొక్క సిద్ధాంతముల ననుసరించి యర్జునుఁడు యుద్ధమును విడిచి భిక్షమెత్తుకొనుటకు సిద్ధమాయెనో, యా సన్న్యాసమార్గమునందలి తత్త్వజ్ఞానమును బట్టియే యాత్మను గూర్చి కాని, లేక, దేహమును గూర్చి కాని శోకించుట యుచితము కాదనియు, సుఖదుఃఖముల సమబుద్ధిచే సహింపవలయుననియు, స్వధర్మమనుసరించి క్షత్రియుఁడు యుద్ధము చేయుటయే భాగ్యమనియు, నీ యుద్ధము సమబుద్ధిచే చేయఁబడెనేని

§§ ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు,
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి. ౩౯

యేమియును పాప ముండదనియు, నర్జునునకు భగవంతుఁడు స్పష్టముగ నిరూపించెను. అయిన నెప్పుడో యొకప్పుడు సంసారమును వదలి సన్న్యాసమును గైకొనుటయే ప్రతిమనుజునకు పరమకర్తవ్యమని వీరిమతము గాన, ఇష్టమగునేని యిప్పుడే యుద్ధమును వదలి సంన్యసింపఁ గూడదా? యని కాని, స్వధర్మమును మాత్రమే లపరిపాలింపవలయునని గాని, వీనివిషయమై కలుగు సందేహములు సాంఖ్యమతమునఁ నివారింపఁబడవు. కావున నర్జునుని మొదటియాక్షేపణ మటులే యున్నదని చెప్పినను చెప్పవచ్చును. కాన నిప్పుడు భగవంతుఁ డేమి చెప్పుచున్నాఁడన:—]

(౩౯) సాంఖ్యమతానుసారముగ, అనఁగా: సన్న్యాసనిష్ఠానుసారముగ, నీకీబుద్ధి, అనఁగా: జ్ఞానము, లేక, యుపపత్తి చెప్పఁబడినది. ఇప్పుడే బుద్ధితోఁ గూడినయెడల (కర్మ చేసికపోయినను) ఓ పార్థా! నీవు కర్మబంధమును వదలుకొనెదవో, యట్టి యీ (కర్మ) యోగమునందున్న బుద్ధిని, అనఁగా: జ్ఞానమును (నీకు చెప్పుచున్నాను) వినుము.

[భగవద్గీతారహస్యమును తెలిసికొనుటకు ఈ శ్లోకము మిక్కిలి ముఖ్యమయినది. సాంఖ్యశబ్దముచే కాపిలసాంఖ్యము, లేక, కేవలవేదాంతమును, యోగశబ్దముచే పాతంజలయోగమును, అనునర్థ మిచ్చట నుద్దేశింపఁబడదు. సాంఖ్యమన: సన్న్యాసమార్గమనియును, యోగమన: కర్మమార్గమనియు నర్థము లిచ్చట గ్రహింపవలయు నని గీతలలోని ౩. ౩-వ శ్లోకమునుండి స్పష్టమగుచున్నది. ఈరెండుమార్గములును స్వతంత్రములైనందున, వీని ననుసరించువారిని సైతము వేరుగ 'సాంఖ్యులు'=సన్న్యాసమార్గీయులనియు, 'యోగులు' = కర్మయోగమార్గీయులనియు చెప్పుచున్నారు. (గీ. ౫.౫) వీరిలో సాంఖ్యమతమువారు ఎప్పుడో యొకప్పుడు, తుదకైనను కర్మలను వదలి వేయుటయే శ్రేష్ఠమని యందురు. గాన "యుద్ధ మేల చేయవలయును?" అను నర్జునుని శంకకు పూర్తిగు సమాధాన మీ మతమునందలి సిద్ధాంతమును బట్టి చెప్పుటకు వీలులేదు. కాన, సన్న్యాసము గైకొనక జ్ఞానము కలిగినపిదప సైతము నిష్కామబుద్ధితో నెల్లప్పుడును కర్మలను చేయుచుండుట యనునదియే ప్రతిమనుజునకును సత్యముగు పురు

§§ నేహాభిక్రమనాశో ఽస్తి ప్రత్యవాయో న విద్యతే,
స్వల్ప మప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్. ౪౦
§§ వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునందన,
బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయో ఽవ్యవసాయినామ్. ౪౧

[పార్థ మని యీకర్మనిష్ఠయందలి సిద్ధాంతమో, యీ కర్మయోగమందలి, లేక, యోగమార్గమందలి సిద్ధాంతమును చెప్పుట కిప్పు డారంభించె గీత యందున్న కడపటి ముఖ్యాధ్యాయమునందు ననేక కారణములను జూపియు, ఆనేకశంకలను నివారించియు నీమార్గమే బలపఱుపఁబడినది. గీతల యందున్నదియు, భగవంతునిచే స్వయముగ చేయఁబడినదియు నగువిషయ నిరూపణమునందలి యీ విశేషమును గమనించినచో, గీతలయందు కర్మ యోగమే ప్రతిపాదింపఁబడిన దనువిషయము నెమియు సందేహ ముండదు. కర్మయోగమునందలి ముఖ్యములగు సిద్ధాంతములను మొదట చూపుచున్నాడు.—]

(౪౦) ఈ మతమున, (అనఁగా: ఈ కర్మయోగమార్గమున నొకసారి యారంభింపఁబడినకర్మకు నాశనము సంభవింపదు. మఱియు (పిమ్మట) విఘ్న ములు రానేరవు. ఈధర్మము కొంచె మయినను (అచరింపఁబడెనేని) గొప్ప భయమునుండి రక్షించును.

[ఈసిద్ధాంతమునందలి మహత్త్వము గీతారహస్యమునందలి పదియవ ప్రకరణమునందు (పుట. ౨౮౦) నిరూపింపఁబడినది. గీతలయందే ముందు ముందు విశేషముగ విచారము చేయఁబడినది. (గీ. ౬. ౪౦-౪౬) కర్మ యోగమార్గమున నొకజన్మమందు సిద్ధి గాకపోయినను, చేసినకర్మ వ్యర్థము కాక రాఁబోవు జన్మమందది యుపయోగించును. ప్రతిజన్మము నందు నిట్టి కర్మయోగము వృద్ధిపొందుచు తుదకెప్పటికైనను నిజముగ సద్గతి లభించునని దీని తాత్పర్యము. కర్మయోగమునందలి మఱియొక గొప్ప సిద్ధాంతము నిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౪౧) ఓ కురునందనా! వ్యవసాయాత్మకమగు, అనఁగా: కార్యాకార్య ముల నిశ్చయించు, బుద్ధి (ఇంద్రియరూపి యగునది) యీమార్గమునందు నేకము అనఁగా: ఏకాగ్రముగ నుంచవలయును. కారణ మేమన: ఎవనియొక్క బుద్ధి (ఈ ప్రకారముగ నేకము) నిశ్చయము లేదో వానిబుద్ధి, అనఁగా: వాసన యనేక శాఖలు గలదియు, ననంతమును (అనేక విధములయినది) అగుచున్నది.

§§ యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్యవిపశ్చితః,
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతి వాదినః. ౪౨

[బుద్ధి శబ్దమునకు సంస్కృతమునం దనేకార్థములు గలవు. వానిలో జ్ఞానార్థమునం దీశబ్దము ౩౯-వ శ్లోకమునం బ్రయోగింపఁబడినది. మఱియు ముందు ౪౯-వ శ్లోకమున 'బుద్ధి' శబ్దమునకే "తెలిసికొనుట, కోరుట, వాసన, లేక, హేతువు" అని యర్థము; కాని బుద్ధిశబ్దమునకు పూర్వము నందు "వ్యవసాయాత్మికా" అను విశేషణముండుటచే, వ్యవసాయమన కార్యాకార్యముల నిశ్చయించు బుద్ధీంద్రియమని యీశ్లోకమున పూర్వార్థమందున్న బుద్ధిశబ్దము నర్థము (గీతారహస్యము ప్రకరణము. ౬. పు. ౧౩౫-౧౩౮ చూడు); ఏ విషయమునైనను బుద్ధీంద్రియముచే మంచి చెడుగుల విచారించిన పిదప తదనుసారముగ కర్మ చేయవలయు నను నిచ్ఛ (వాసన) మనస్సునందు వెలయును. కాన నియిచ్ఛకు, లేక, వాసనకు బుద్ధి యనియే పేర్కొనుచున్నారు; కాని యప్పుడు 'వ్యవసాయాత్మికా' అను విశేషణము పూర్వమునందు ప్రయోగింపరు. భేదమును తెలియఁజేయుట యావశ్యక మగునేని, 'వాసనాత్మకబుద్ధి' యని చెప్పగును. ఈశ్లోకమునందలి శేషచరణమున 'బుద్ధి'యని మాత్రమే యున్నది. దానికి 'వ్యవసాయాత్మికా' అను విశేషణము లేదు. కావున, 'బుద్ధయః' అను బహువచనముచే "వాసనలు, కల్పనాతరంగము" అని యర్థము; కావున "ఎవరికి వ్యవసాయాత్మకబుద్ధి, అనఁగా: నిశ్చయించు బుద్ధీంద్రియము స్థిరముగ లేదో, వారి మనస్సునందు ప్రతిక్షణమును క్రొత్త తరంగములు, లేక, వాసన లుత్పన్నము లగుచున్నవి." అని మొత్తముపై శ్లోకార్థము. బుద్ధి శబ్దమునకు 'నిశ్చయించు నింద్రియము' 'వాసన' యను [illegible] రెండర్థములని బాగుగ గుర్తించుకొననిచో, కర్మయోగమునందున్న బుద్ధివివేచనయందలి మర్మము స్పష్టముగ తెలియనేరదు. వ్యవసాయాత్మకబుద్ధి స్థిరము, లేక, ఏకాగ్రము కానిచో ప్రతిదినమును వేర్వేఱగు వాసనలచే మనస్సు వ్యగ్రమగుటచే "నేఁడు పుత్త్రప్రాప్తికై యీ కర్మ చేయుదము. రేపు స్వర్గప్రాప్తికా కర్మ చేయుదము" అను వ్యసనములో మనుష్యుఁడెట్లు చిక్కుకొనునో దాని నిప్పుడు వర్ణించుచున్నాఁడు.—]

(౪౨) ఓ పార్థా (కర్మకాండ ప్రతిపాదకములగు) వేదములయందున్న (ఫలశ్రుతిరూపములగు) వాక్యములచే భ్రమపడి స్వర్గముకంటె వేఱగు ఫలము

కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్,
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి. ౪౩
భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసాం,
వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే. ౪౪

లేదని వివరించి చెప్పు మూఢులు—(౪౩) "అనేకములగు (యజ్ఞయాగాది) కర్మలచేతనే (తిరిగి) జన్మించుటయను ఫలము ప్రాప్తించును గాన (ప్రతిజన్మమందును) భోగమును, ఐశ్వర్యము ననుభవింపవచ్చు"నని చమత్కారముగ చెప్పుదురు. వారు స్వర్గమునందు మాత్రమే యభిలాష గలవారలు, అనఁగా: కామ్యబుద్ధి గలవారలు. (౪౪) పూర్వోక్తవాక్యములనే వారి మనస్సు లగ్నమయి యుండుటచే, వారు భోగమందును నైశ్వర్యమందును నిమగ్నులగుచున్నారు. మఱియు నాకారణముచే వారియొక్క వ్యవసాయాత్మకబుద్ధి, అనఁగా: కార్యాకార్యముల నిశ్చయించు బుద్ధి నిశ్చయముగను సమాధిని పొందలేదు, అనఁగా: ఒకచోటను స్థిరమైనది కాఁజాలదు.

[పూర్వమున చెప్పఁబడిన మూఁడు శ్లోకములు కలసి యొక వాక్యము. దానియందు శ్రౌతస్మార్తకర్మలవలన నేమి కార్యము సిద్ధించుటకై కర్మ చేయవలెనని కదా? వేదోక్తమైనయొక యితరఫలముకొఱకైన, ఇటులే చెప్పునను స్వర్గముకొఱకే యజ్ఞయాగాదికర్మల చేయుటయందు నిమగ్నులును, జ్ఞానరహితకర్మఠులును నగు మీమాంసకుల మతము చెప్పఁబడినది. ఈమత ముపనిషత్తుల యాధారముననే చెప్పఁబడినది. ఉదాహరణము, ముండకోపనిషత్తునందు—

"ఇష్టాపూర్తం మన్యమానా వరిష్ఠం నాన్యచ్ఛ్రేయో వేదయన్తే ప్రమూఢాః,
నాకస్య పృష్ఠే తే సుకృతేఽనుభూత్వేమం లోకం హీనతరం వా విశంతి."

"ఇష్టాపూర్తమునే శ్రేష్ఠము, మఱియొకటియు శ్రేష్ఠమైనది కాదని తెలిసికొను విమూఢులు స్వర్గమున పుణ్యము ననుభవించి పిదప క్రిందనున్న యీ మనుష్యలోకమునకు మరల వత్తురు." (ముండ. ౧. ౨. ౧౦)—అని చెప్పఁబడినది. అట్టి జ్ఞానవిరహితకర్మఠులు కఠోపనిషత్తునందును ఈశావాస్యమునందును నిందింపఁబడినారు. (కఠ. ౨. ౫ ఈశ. ౯, ౧౨) పరమేశ్వరవిషయకమగు జ్ఞానమును సంపాదించుకొనక కేవలకర్మలయందే నిమగ్నులైన యాజకులకు (గీ. ౯. ౨౧. చూడు) ఆయాకర్మలచే

§§ త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున,
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్. ౪౫

స్వర్గాదిఫలములు గలుగుట నిజమే కాని, వారివాసన నేఁడీకర్మయందును, రేపాకర్మయందును నుండి, స్వేచ్ఛగా నలుప్రక్కలకును పరుగిడుచుండును. కావున స్వర్గమునకు రాకపోకలు లభించినను వానికి మోక్షము మాత్రము కలుగదు. మోక్షప్రాప్తికి బుద్ధీంద్రియమును, స్థిరమును నేకాగ్రమును జేయవలయును. అదియేకాగ్రత నెట్లు చేయవలసినదియు ముందు నాఱవయధ్యాయమునఁ జెప్పఁబడును. ఇప్పుడీవిషయమును మాత్రమే చెప్పుచున్నాఁడు—]

(౪౫) ఓయర్జునా (కర్మకాండప్రతిపాదకమగు) వేదము(ఇట్లు) త్రైగుణ్యవిషయములతో నిండియుండును గాన నీవు నిస్త్రైగుణ్యుఁడవు, అనఁగా: త్రిగుణాతీతుఁడవును, నిత్యసత్త్వస్థుఁడవును, సుఖదుఃఖాది ద్వంద్వములచే నలిప్తుఁడవును, యోగక్షేమములు మొదలగు స్వార్థములందు నిమగ్నుఁడవుకానివాఁడవును, ఆత్మనిష్ఠుఁడవును కమ్ము.

[త్రైగుణ్యమనఁగా: సత్త్వము, రజస్సు, తమస్సు అనుమూఁడుగుణములను గలప్రకృతి యొక్క సంసారమని యర్థము; గావున, ఈసంసారము సుఖదుఃఖములు, జననమరణములు మొదలగు నశించుస్వభావము గలద్వంద్వములతో నిండియున్నదనియు, సత్త్వమగు బ్రహ్మము దానికంటె పరముగనున్నదనియు గీతారహస్యమునందు (పుట. ౩౧౨-౩౨౦) స్పష్టముగ నిరూపింపఁబడినది. ప్రకృతిసంబంధమయిన, అనఁగా: మాయాసంబంధమయిన, యీసంసారమున సుఖములఁ బొందుటకు మీమాంసకమార్గానులంబులు శ్రౌతములగు యజ్ఞయాగాదికములను చేయుచున్నారు, మఱియు వారు వానియందే నిమగ్నులగుచున్నారు, అని యీయధ్యాయమందలి ౪౩-వ శ్లోకమునఁ జెప్పఁబడినది. పుత్రప్రాప్తికొఱకు నొకయజ్ఞము, వర్షముకొఱకు మఱియొకయజ్ఞము యాగములను చేయుచున్నారు. ఈకర్మలన్నియు నిహలోకమునందు యోగక్షేమము కలుగుటకై చేయఁబడుచున్నవి. మోక్షము కోరవలసినవారు వైదికకర్మకాండమున నున్నవియు, త్రిగుణాత్మకమయినవియు మఱియు యోగక్షేమసంపాదకములగునవియు నగు నీకర్మలను వదలి తమచిత్తమును దీనికి పరమందున్న బ్రహ్మమునందుఁ జేర్చ

వలయునని స్పష్టముగు మన్నది. మఱియు నిరాకులైరయి నిర్ద్వంద్వ నిర్యోగ క్షేమశబ్దములు పూర్వముగా చెప్పఁబడినవి. వైదికకర్మకాండయం దున్న కామ్యకర్మలను వదలివేయుఁడు మేని యోగక్షేమము లెట్లు సంభవించు నని యిక్కడ సందేహము కలుగును. [గీ. ర. పుట ౪౦౩-౪౩౭ చూడుము); కాని దానికి సమాధానము నిచ్చుటకొఱకే, ముందు ౯-వ యధ్యాయమునందు చెప్పఁబడిన అక్కడ నే యోగక్షేమములను భగవంతుఁడే కలుగఁజేయునని చెప్పఁబడినది మఱియు 'యోగక్షేమ' శబ్దములు గీతలలో నీరెండుస్థలములందే ప్రయోగింపఁబడినవి (గీ ౯ ౨౨. మఱియు దానిపై మాటిప్పణి చూడుము) నిత్యసత్త్వస్థ పదమునకు త్రిగుణాతీతుఁ డనియే యర్థము కొరకు మేము సత్త్వగుణము యొక్క నిత్యోత్కర్ష చేతనే త్రిగుణాతీతావస్థ ప్రాప్తమగును గాన నదే నిత్యసత్త్వస్థ యని చెప్పఁబడినది (గీ ౧౪. ౧౪ పై టీ ౨౦, గీ ర. పుట ౨౨౪ ౨౨౫ చూడుము). మీమాంసకుల యొక్క యోగక్షేమకారకములు, త్రిగుణాత్మకములునగు కామ్యకర్మలను వదలి, సుఖదుఃఖద్వంద్వముల నోర్చి బ్రహ్మనిష్ఠుఁ డవు, లేక, యాత్మనిష్ఠుఁడ వగు మని యిచ్చట నుపదేశము చేయఁబడినదని తాత్పర్యము; కాని, యాత్మనిష్ఠుఁడ వగుము ఈ కర్మముల నన్నింటిని స్వరూపముచేతనే [illegible] వదలివైవు మని యర్థము కాదను [illegible] ముందు వారి జ్ఞప్తియందుంచు కొనవలయును. పూర్వశ్లోకమునందు [illegible] కామ్యకర్మలు నిరసింపఁబడినవి; [illegible] వానికి [illegible] చెప్పఁబడినది. ఈ [illegible] కర్మల [illegible] కాని [illegible]. వాని [illegible] కామ్యబుద్ధి [illegible] ఈ కామ్యబుద్ధులు మనస్సున [illegible] యజ్ఞయాగాదులు [illegible] మోక్షమునకు ప్రతిబంధకములు కానేరవు (గీ ర పుట ౪ [illegible] ౪౦౬) కావు మీమాంసకుల యజ్ఞయాగాదికర్మలనే [illegible] సంగమును వదలి చిత్తశుద్ధికొఱకును, లోకసంగ్రహముకొఱకును నవశ్యము చేయవలయునని భగవంతుఁడు తన [illegible] నిశ్చితమును, ఉత్తమమును నగుమతమును ౧౮-వ యధ్యాయము యొక్క యారంభమునందు చెప్పియున్నాఁడు (గీ. ౧౮. ౬). గీతల యం దీరీతి [illegible] యీ యధ్యాయమునందలి శ్లోకమునందు నిరూపింపఁబడిన మీమాంసకుల

యావా నర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే,

సంబంధమగు కర్మకాండయొక్క న్యూనతయందున్న కామ్యబుద్ధి నుద్దేశించి చేయఁబడినది; కాని క్రియమాత్రమే యుద్దేశించి చేయఁబడినది కాదని స్పష్టమగును. ఈయభిప్రాయమునే మనస్సున నిడికొని భగవంతుఁడును—

వేదోక్తమేవ కుర్వాణో నిస్సంగోఽర్పిత మీశ్వరే,
నైష్కర్మ్యాం లభతే సిద్ధిం రోచనార్థా ఫలశ్రుతిః.

"వేదములయందు వేదోక్తకర్మలకు చెప్పఁబడిన ఫలశ్రుతి రోచనార్థము (అనఁగా: ఈకర్మలయందు కర్తలకు నుత్సాహమును గలుగఁజేయు నిమిత్తమే) చెప్పఁబడినది. కావున నీకర్మలను ఫలాశతో చేయక నిస్సంగబుద్ధితో (అనఁగా: ఫలాశను వదలి యీశ్వరార్పణబుద్ధితో) చేయువారలకు నైష్కర్మ్యమను సిద్ధి గలుగును"—అని చెప్పియున్నాఁడు (భాగ. ౧౧. ౩. ౪౬). అందుచే, వేదమునందలి కర్మ నిందలకై చేయవలయునని చెప్పఁబడెను, కేవలము యష్టవ్యము లను మాటతో (అనఁగా: యజ్ఞములు తమకు కర్తవ్యము లనుతలంపుతో) నీయజ్ఞములను చేయవలయును. కామ్యబుద్ధిని విడిచిపెట్టవలయును. యజ్ఞములను విడిచిపెట్టకూడదు (గీ. ౧౮. ౧౧). మఱియు నీరీతిగనే యితరకర్మలను నైతము చేయవలయు ననుంది గీతలయందలి యుపదేశసార మని తాత్పర్యము. మఱియు నాయర్థమే యుత్తరశ్లోకమున వ్యక్తము చేయఁబడినది.

(౪౬) నలుప్రక్కల నుదకము పూర్ణముగ నుండఁగా నుదపానమునకు (బావికి) నెంతప్రయోజనమో (అనఁగా: ఏమియు ప్రయోజన ముండదని తాత్పర్యము), జ్ఞానప్రాప్తి కలిగిన బ్రాహ్మణునకును నిసమస్త(కర్మకాండాత్మకమగు) వేదమువలన నంతియే ప్రయోజన ముండును. (అనఁగా: కేవలకామ్యకర్మరూపమగు వైదికకర్మకాండయొక్క యపేక్ష వానికుండదు).

[ఈశ్లోకముయొక్క ఫలితార్థము విషయమయి మతభేదములు లేవు. కాని దానియందున్న శబ్దములను టీకాకారులు వ్యర్థముగ చీకాకుపఱచిరి. 'సర్వతః సంప్లుతోదకే' యనునది సప్తమ్యంతమగు సామాసిక పదము; కాని సప్తమ్యంతము మాత్రమే యని కాని, లేక, యుదపానమునకు విశేషణ మని కాని యనుకొనక 'సతి సప్తమి' యని యందుకొని "సర్వత

తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః. ౪౬

స్వల్పోదకే సతి ఉదపానే యావానర్థః (న స్వల్ప మపి ప్రయోజనం విద్యతే) తావాన్ విజానతః బ్రాహ్మణస్య సర్వేషు వేదేషు అర్థః" అని యీవో కొన్ని లేనిపదముల నధ్యాహారము తెచ్చుకొన నవసరము లేకయే సరళమగు నన్వయము కుదురును. "నలుదిక్కులయందును జలమే వ్యాప్తమయి యుండుటచేత (అనాయాసముగ త్రాగుటకు సరసమగునుదకము లభించినచో) నెట్లుగ వాపీకూపాదులను విచారింపరో, యట్లులనే జ్ఞానము సిద్ధించినవానికి యజ్ఞయాగాదివైదికకర్మలవలన నుపయోగ మేమియు నుండదని దానికి సరళమగునర్థము చెప్పవచ్చును. కారణ మేమన: వైదిక కర్మలు స్వర్గప్రాప్త్యర్థమే కాక, మోక్షసాధకమగు జ్ఞానప్రాప్తి కలుగుటకు సైతము చేయఁదగినవి. ఈజ్ఞానప్రాప్తి మొదటనే కలిగినవారికి వైదిక కర్మల నాచరించుటవలన క్రొత్తగ నచ్చున దేమియు లేదు. ఈకారణము చేతనే "జ్ఞానులగు వారికి జగత్తునందు కర్తవ్య మేమియు నుండదు". అని మూఁడవయధ్యాయములో (౩.౧౭) చెప్పఁబడినది. గొప్ప చెఱువునందుఁగాని, లేక, యేటియందుఁగాని, యనాయాసముగ త్రాగుటకు వలసినంత నీరున్నప్పుడు నూతి నెవరు శ్రద్ధగాఁ జూతురు? ఇట్టిసమయములయం దెవరును కూపాదుల నపేక్షింపరు. సనత్సుజాతీయమందలి కడపటియధ్యాయమునం దీశ్లోకమే కొంచెము శబ్దభేదముతోఁ జెప్పఁబడినది (మ. భా. ఉద్యో. ౪౫. ౨౬). మాధవాచార్యుల వ్యాఖ్యయందును దానియర్థము నేను పైనఁ జెప్పినరీతిగనే వ్రాయఁబడినది; మఱియు శుకానుప్రశ్నమునందు జ్ఞానకర్మలతారతమ్యవివేకము దెలుపునప్పుడు "న తే (జ్ఞానినః) కర్మ ప్రశంసంతి కూపం నద్యాం పిబన్నివ"—ఏటిలో నీరుండఁగా జనులు కూపాదుల గౌరవింపనట్లు జ్ఞానులు కర్మల నొకగొప్పవానినిగఁ జూడరు." అని స్పష్టముగఁ జెప్పఁబడినది (మ. భా. శా. ౨౪౦. ౧౦). అటులే పాండవగీతయందు ౧౭-వ శ్లోకమున వాసుదేవుని వదలి యితరదేవతల నుపాసించువాఁడు—"తృషితో జాహ్నవీతీరే కూపం వాంఛతి దుర్మతిః"—గంగయొడ్డునఁ గూర్చుండి దప్పిఁ దీర్చుకొనుటకై బావిని వెదకునట్టిమూర్ఖుఁడగును—అని కూపాదిదృష్టాంతము చూపఁబడినది. వైదికములగు సంస్కృతగ్రంథములయందు మాత్రమే యీదృష్టాంతము చెప్పఁబడలేదు;

పాళీభాషలోని బౌద్ధగ్రంథములయందును నీదృష్టాంతమే గ్రహింపఁ
బడినది. ఆశను సమూలముగ నశింపఁజేసినవానికి పిమ్మట పొందఁదగినవస్తు
వేమియు నుండదనువిషయము బౌద్ధధర్మమునందును గలదు. కావున నా
విషయమును చెప్పునపుడు దానికి దృష్టాంతముగ "ఉదానము" అనుపేరి
పాళీగ్రంథమునందు (౭. ౯)— "కిం కయిరా ఉదపానేన ఆపాచే
సబ్బదా సియుం"— అన్నిదిక్కుల నెల్లప్పుడు ఉదకము లభించునపుడు
కూపము తీయుటవలన ప్రయోజన మేమి?—అని యున్నది. ఇంటిలో
నీటికొళాయియుంచినచో బావి నెవరును లక్ష్యము చేయరను విషయము
గొప్పపట్టణములయందు నేఁటికిని తెలిసియే యున్నది. దీనినిబట్టియు, విశే
షముగ శుకానుప్రశ్నయందున్నవివేచనను బట్టియు, గీతలయం దున్న
దృష్టాంతమునందలి స్వారస్యము తెలియును. కాన శ్లోకమునకు పైన
నేఁజెప్పినయర్థమే సరళముగను యుక్తముగను నున్నట్లు కాన్పించును.
కాని యీయర్థముచే వేదమునకు కొంచెమైనను గౌణత్వము వచ్చునని
తలఁచికాని, లేక, జ్ఞానమునందే సర్వకర్మములును చేరియుండుటచే జ్ఞాని
కర్మ చేయవలసిన యావశ్యకత యుండదని సాంప్రదాయిక సిద్ధాంత
మును విచారించి కాని, గీతలటీకాకారు లీశ్లోకమునందున్న పదములకు
కొంచెము వేఱుగ నన్వయమును జెప్పిరి. మఱియు నీశ్లోకమున ప్రథమ
చరణమునందు 'తావాన్' అనుపదమును, రెండవచరణమునందు 'యావాన్'
అనుపదమును అధ్యాహారము చేసికొని "ఉదపానే యావా నర్థః తావా
నేవ సర్వతః సంప్లుతోదకే యథా సంపద్యతే తథా యావాన్ సర్వేషు
వేదేషు అర్థః తావాన్ విజానతః బ్రాహ్మణస్య సంపద్యతే" (అనగా:
కూపము స్నానపానాదికార్యర్థమై యెంత యుపయోగించునో గొప్ప
తటాకమును (సర్వతః సంప్లుతోదకే) నంతయే యుపయోగించును.
అటులే వేదములవలన నెంత యుపయోగమున్నదో యంత యుపయోగ
మే జ్ఞానులకు వారిజ్ఞానమువలనఁ గలుగవచ్చును—అని యర్థము చెప్పు
చున్నారు; కాని యీయన్వయమునందు మొదటిచరణమున 'తావాన్'
అనియు, రెండవచరణమున 'యావాన్' అనియు రెండుపదము లధ్యా
హృతములు గావలసివచ్చును; గావున నే యీయన్వయము నొప్పుకొనను.
నేఁజెప్పిన యన్వయమున నర్థమును, ఏపదముయొక్కయు నధ్యాహార మును

§§ కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోఽస్త్వకర్మణి. ౪౭

[... లేకయే కర్మలను గాన వానియందు ప్రతిపాద్య మగు వేదము-
యందలి కర్మకాండమునకు మాత్రము గౌరవ మిచ్చుట విపరీత మయి
యున్నదని పూర్వశ్లోకము నుండియే విదిత మగుచున్నది; కాని జ్ఞానులకు
యజ్ఞయాగాదికర్మలే యక్కఱలేదని చెప్పుటచే జ్ఞాని కర్మ చేయఁ
గూడదు. పూర్తిగ విడిచిపెట్టవలయునని యనేకులు చేయునట్టి వాదము
మాత్రము గీతలకు సమ్మతము కాదు. కాఁగా మనము: ఈకర్మలయొక్క
ఫలము జ్ఞానికి నక్కఱలేక పోయినను, ఫలార్థమే కాక యజ్ఞయాగాది
కర్మలు శాస్త్రవిహితములును కర్తవ్యములును గాన, కర్మల నెప్పుడును
వదలుటకు వీలులేదు. ఫలాశ లేకపోయినను విహితములగు నిత్యకర్మలవలె
యజ్ఞయాగాదికర్మలను సయితము నిస్సంగబుద్ధితో జ్ఞానులు చేయుచునే
యుండవలయునని ౧౮-వ యధ్యాయమున భగవంతుఁడు తనసిద్ధాంతమగు
మతమును స్పష్టముగఁ జెప్పెను (పూర్వశ్లోకముమీఁదను, గీ. ౩.౧౯ మీఁద
నున్న వారియొక్క టీకను చూడుఁడు); ఈసిద్ధాంతపరముగనే ముందు
శ్లోకమునందుఁ జెప్పినాఁడు.—]

(౪౭) కర్మను చేయుటకు మాత్రమే నీకధికారము; ఫలము (లభించు
టకుఁగాని, లభింపకపోవుటకుఁగాని) ఎప్పుడును నీయధీనము కాదు; కావున
నాకర్మల నిశ్చయముగు ఫలము కావలయునని యాశించి మనమున నిడికొని కర్మ
చేయకుము; మఱియుఁ గర్మలను చేయకపోవుటయందు సయితము నీవాగ్రహమును
బొందఁదగదు.

[ఈశ్లోకమునందలి నాలుగు పాదములును నొకదానియర్థమును మఱి
యొకటి పూర్ణము చేయుచున్నవి; గాని కర్మయోగముయొక్క రహస్య
మంతయు సంక్షేపములో చక్కఁగఁ జెప్పుటకు వీలయినది. ఏదెటుల?
ఈనాలుగుచరణములను కర్మయోగముయొక్క చతుస్సూత్రియే యని
చెప్పవచ్చును. "కర్మను చేయుటయందు మాత్రమే నీ కధికారము కల"దని
మొదట చెప్పఁబడినది; కాని కర్మలయొక్క ఫలము కర్మలనుసంబంధించియే
యుండుటచే 'చెట్టుపెరిగెనా పండును వారిదే' యనున్యాయమునుబట్టి కర్మ

§§ యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ,
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే. ౪౮

[చేయుట కధికారము గలవారే ఫలమున కధికారులు లేల కారని శంకింప వచ్చును. కాని నాశంకను నిరాకరించునిమిత్తమయి "ఫలము విషయమయి నీకధికారము లేదు" అని స్పష్టముగ విధింపఁబడినది. పిదప "ఫలాశను మనంబున నిడికొని కర్మ చేయరాదు" అని దానినుండి నిష్పన్నమగు మూఁడవసిద్ధాంతము చెప్పఁబడినది ("కర్మఫలహేతుః కర్మఫలే హేతుః యస్య స కర్మఫలహేతుః" అని బహువ్రీహిసమాసము); కాని కర్మయు దానియొక్క ఫలమును కలిసియే యుండుటచే ఫలాశనువలెనే కర్మను పైతము వదలవలయునని యొవరైనఁ జెప్పఁబోవుదురేమో! అది సత్యము కాదని చెప్పుటకు ఫలాశను విడువుము; కాని దానివలెనే "కర్మ అను పైతము విడిచిపెట్టుట యను నాగ్రహమును చెందకుము" అని తుదకు స్పష్టముగ నుపదేశింపఁబడినది. కర్మ చేయుమనుటచే ఫలాశతో కర్మ చేయుమని యర్థము కాదనియు, ఫలాశను విడిచిపెట్టుమనుటచే కర్మను వదలుమని యర్థము కాదనియు, ఫలాశను వదలి కర్తవ్యకర్మ నవశ్యము చేయువలయుననియు, కర్మలయం దాసక్తిని జెందకూడదనియు, కర్మలను వదలుటయుఁ గూడ దనియు—త్యాగో న యుక్త ఇహ కర్మసు నాపి రాగః (యోగ. ౫. ౨. ౫౪)—అని యోగవాసిష్ఠమున నున్న విషయమే యిచ్చట ప్రతిపాద్యమనియు నిందలిసారాంశము. మఱియు నియమ్యమునకే, ఫలము లభించుట యనువిషయము మనస్వాధీనముగ లేనందున నితరములగు పంచకారణములు దానికి ననుకూలములగునని నిరూపణ చేసి, ౧౮-వ యధ్యాయమునందు మగుల దృఢీకరింపఁబడినది (గీ. ౧౮. ౧౪-౧౬ మఱియు గీతారహస్య. ప్ర ౫ పుట. ౧౫౫ మఱియు ప్ర. ౧౨ చూడుము). ఇప్పుడు దీనినే యోగము, లేక, కర్మయోగము అని చెప్పుచున్నారని కర్మయోగమునకు స్పష్టమగు లక్షణమును చెప్పుచున్నాఁడు—]

(౪౮) ఓధనంజయా! ఆసక్తిని వదలివైచి, కర్మ సిద్ధించినను, నిష్ఫలమైనను సమానముగఁ బ్రవర్తించుము'యోగస్థుఁడ'వై కర్మలను చేయుము; (కర్మ సిద్ధించుట, లేక, నిష్ఫలమగుట యను విషయమున) సమానమగు (మనో)-వృత్తికే (కర్మ-)యోగ

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగా ద్ధనంజయ,
బుద్ధౌ శరణ మన్విచ్ఛ కృపణాః ఫలహేతవః. ౪౯
బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే,
తస్మా ద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్. ౫౦

మని పేరు. (౪౯) కారణ మేమన: ఓ ధనంజయా! బుద్ధియొక్క (సమానత్వ మను) యోగముకంటె (బాహ్య మగు) కర్మ మిక్కిలి కనిష్ఠమైనది. (కాన నీ సామ్య) బుద్ధిని శరణాగతుండవుము. ఈ ఫలహేతువులు, అనఁగా: ఫలమును గోరి కర్మలఁ జేయువారు, కృపణులు, అనఁగా: దీనులు, లేక, క్రిందిమెట్టువారు అగుదురు. (౫౦) (సామ్య)బుద్ధియుక్తుఁ డయినవాఁ డీలోకమున పుణ్యపాపముల చేత నలిప్తుఁ డగును. కాన యోగము నాశ్రయింపుము. (పుణ్యపాపములంటక యుండునటులు) కర్మ చేయుట యను చాతుర్యమే (కౌశలము, లేక, యుక్తియే)(కర్మ-) యోగము.

[ఈ శ్లోకమునందు చెప్పఁబడిన కర్మయోగలక్షణములు మిక్కిలి గొప్పవి. వానివిషయమున గీతారహస్యమునందలి యోగప్రకరణమున (పుట. ౭౮–౯౮) నందు వివేచనము చూడుము; కాని వానిలో నైతిము కర్మకంటె బుద్ధి శ్రేష్ఠ మని ౪౯-వ శ్లోకమున నిరూపింపఁబడిన కర్మయోగము యొక్క సిద్ధాంత మింకను గొప్పది. బుద్ధిశబ్దమునకు పూర్వమునందు 'వ్యవసాయాత్మికా' అను విశేషణము లేమిచే దాని కీశ్లోకమునందు వాసన, లేక, తెలిసికొనుట యని యర్థము గ్రహింపవలయును. బుద్ధి యనఁగా: జ్ఞానమని యర్థము చేసికొని, యనేకు లీశ్లోకమునకు జ్ఞానముకంటె కర్మ తక్కువ దను తాత్పర్యమును జెప్పుచున్నారు; కాని యీయర్థము నిజమైనది కాదు. కారణ మేమన: పూర్వము ౪౮-వ శ్లోకమునఁ జేయఁబడిన సమత్వవర్ణన, పరమునున్న ౪౯-వ శ్లోకమునందును ఓమ్మటను జేయఁబడుచున్నది గాన, బుద్ధి యనఁగా సమత్వబుద్ధి యనియే యిచ్చో నర్థము చేసికొనవలయును. ఏకర్మయొక్క మంచిచెడుగు లైనను, కర్మ నవలంబించి యుండవు. కావున కర్మ యొకటియే యైనను, కర్తయొక్క బుద్ధినిబట్టి యది శుభము గాని, యశుభము గాని యగుచున్నది; కావున కర్మకంటె బుద్ధియే శ్రేష్ఠ మయినది; ఈ మొదలగు నీతితత్త్వముల విచారణ గీతారహస్యమునందలి ౪,౧౨,౧౫ ప్రకరణములయందు చేయఁబడినది గాన నిచ్చో నా విషయమును చర్చింపము (గీ. ర. పుట. ౧౨౦-౫౨౮, ౬౫౨-౬౫౭).

§§ కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః,
జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛ న్త్యనామయమ్. ౫౧
యదా తే మోహకలిలం బుద్ధి ర్వ్యతితరిష్యతి,
తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ. ౫౨

[వాసనాత్మకబుద్ధిని సమముగను, శుద్ధముగ నుండుటకు కార్యాకార్యము నిర్ణయించువ్యవసాయాత్మకబుద్ధిని మొదట స్థిరము చేసికొనవలయునని పూర్వము ౪౧-వ శ్లోకమున చెప్పఁబడినది. కావున సామ్యబుద్ధి యను శాకశబ్దముచేతనే స్థిరమగు వ్యవసాయాత్మకబుద్ధియు, శుద్ధవాసన (వాసనాత్మకబుద్ధి)యు అను రెండును తెలియఁబడుచున్నవి. ఈసామ్యబుద్ధియే శుద్ధమగు నాచరణమునకుఁ గాని, కర్మయోగమునకుఁ గాని మూలము గాన ౪౯-వ శ్లోకమునందును, కర్మలు చేసినను కర్మలయొక్క బాధ తగలని యుక్తి, లేక, యోగమును నీకు చెప్పుచున్నానని భగవంతుఁడు చెప్పినదాని ననుసరించి యీశ్లోకమునందు కర్మలు చేయుచో, బుద్ధిని స్థిరముగను పవిత్రముగను సమముగను శుద్ధముగను నుంచుట యనునదియే యుక్తి యనియు, లేక, కౌశల మనియు, దనినే యోగ మని చెప్పుచున్నా రనియు యోగశబ్దము రెండుపర్యాయములు వ్యాఖ్యానము చేయఁబడినది. ౫౦-వ శ్లోకమునందు "యోగః కర్మసు కౌశలమ్" అనుశ్లోకమున కీవిధముగ సరళమైనయర్థము కుదురుచుండ ననేకులు "కర్మసు యోగః కౌశలం" "కర్మలయందున్నయోగమునే కౌశల మందు"రని తలక్రిందుగ నర్థము చేయుటకొఱకు ప్రయత్నము చేసిరి; కాని 'కౌశల'శబ్దమును వ్యాఖ్యానము చేయుటకు నిక్కడ నేమియు నవసరము లేకపోవుటయే కాక, యోగమునకు లక్షణము చెప్పుటయే ప్రస్తుతి మవసరముగుటచే నీయర్థము సత్య మని చెప్పుటకు వీలులేదు. ఇంతియకాక "కర్మసు కౌశలం" అని సరళమగు నన్వయము కుదురుచుండ "కర్మసు యోగః" అని తలక్రిందులు చేయుటయు యోగ్యము కాదు. ఇట్లు సామ్యబుద్ధిచే సర్వకర్మలను చేయుచుండినను వ్యవహారలోపము రాకుండ పూర్ణమగు సిద్ధి, లేక, మోక్షము కలుగక తప్పదని చెప్పుచున్నాఁడు—]

(౫౧) (సమత్వ) బుద్ధిచే యుక్తులగు జ్ఞానులు కర్మఫలమును వదలి పెట్టుటచే జన్మబంధమునుండి ముక్తులగుచు (పరమేశ్వరునియొక్క) దుఃఖవిరహితమగు పదమును జెందుదురు. (౫౨) ఎప్పుడు, నీయొక్క బుద్ధి, మోహసంబంధమై

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా,
సమాధావచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి. ౫౩

మలినమైనవియు, ఆవరణమును దాఁటిపోవునో, అప్పుడు ఇదివఱకు వినఁబడినవియు, ఇఁకముందు వినఁబోవునవియు నీకు అసహ్యములుగఁ దోఁచును.

[అనఁగా: విశేష మేమియు వినవలసినది లేదని తోఁచును. కారణ మేమన; ఏవిషయము వినుటవలన యేఫలప్రాప్తి కావలసి యున్నదో, యదంతయు నీకు మొదటనే ప్రాప్తమయి యున్నది. 'నిర్వేద' శబ్దమును సంసారవిషయికముగ నెంచువారును, వైరాగ్యమునకును దఱుచుగ నుపయోగించుచున్నారు. ఈశ్లోకమునందా శబ్దమునకు సామాన్యముగ 'అసహ్యపడుట' లేక, 'అలసటనొందుట', యని మాత్రమే యర్థము వివక్షితము. ఈయసహ్యపడుట ముఖ్యముగ పూర్వమునందుఁ జెప్పఁబడిన త్రైగుణ్యవిషయములగు శ్రౌతకర్మనుగూర్చియే యని ముందు శ్లోకముం బట్టి కాన్పించును.]

(౫౩) (నానావిధములగు) వేదవాక్యములచే భ్రమఁజెందిన నీయొక్క బుద్ధి సమాధివృత్తియందు స్థిరమును నిశ్చలము నయినప్పుడు (ఈసామ్యబుద్ధిరూపమగు) యోగము నీకు ప్రాప్తమగును.

[పూర్వమున ౨.౪౪-వ శ్లోకమున చెప్పినట్లు వేదవాక్యములయందలి ఫలశ్రుతులచే భ్రమపడి, యీఫలమునకై యీకర్మను జేయుమనియు, ఆఫలమునకై యాకర్మను జేయుమనియుఁ జెప్పఁబడిన యనేకములగు కర్మప్రతిపాదకశ్రుతులను వినుటచే బుద్ధి స్థిరము గాక పోవుటయే గాక మఱింత భ్రమను కలతను బొందుననియు, కావుననే యనేకములగు నుపదేశములను వినుట యనుకార్యమును వదలి, చిత్తమును నిశ్చలమగు సమాధిలో నుంచుమనియు, అట్టిదైన సామ్యబుద్ధిరూపమగు కర్మయోగము నీకు లభించుటచే విశేషమగు నుపదేశములయావశ్యకత యుండదనియు, కర్మలు చేసినను వానిపాపము నీకు తగులనేరదనియు, ఇటులే కర్మయోగియొక్క బుద్ధి గాని ప్రజ్ఞ గాని స్థిరమయినదో వానిని స్థితప్రజ్ఞుఁ డని చెప్పుచున్నారనియు నిందలిసారాంశము. వానివర్తన మెట్లుండునని యర్జునుఁ డడుగుచున్నాఁడు.]

అర్జున ఉవాచ.

§§ స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ,
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్. ౫౪

శ్రీభగవానువాచ.

ప్రజహాతి యదా కామాన్సర్వాన్ పార్థ మనోగతాన్,
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే. ౫౫
దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః,
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే. ౫౬
యః సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభమ్,
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౭

అర్జునుఁడు చెప్పుచున్నాఁడు—(౫౪) ఓ కేశవా! ఎవఁడు సమాధిస్థుఁడగు స్థితప్రజ్ఞుఁ డని చెప్పఁబడును? ఆ స్థితప్రజ్ఞునియొక్క సంభాషణ, కూర్చుండుట, నడుచుట మొదలగునవి యెటు లుండును? (అది నాకు చెప్పుము.)

[ఈశ్లోకమునందు 'భాషా'శబ్దము 'లక్షణ' మనునర్థమునఁ బ్రయోగింపఁబడినది. మఱియు దానియందున్న 'భాష్' ధాతువు ననుసరించి "ఎవఁడు చెప్పఁబడును?" అని దానియొక్క యర్థమును భాషాంతరము చేసినాము. స్థితప్రజ్ఞునియొక్క వర్తనముగా: కర్మయోగశాస్త్రముయొక్క పుట్టిల్లని గీతారహస్యముయొక్క ౧౨-వ ప్రకరణమునందు (పు. ౫౦౪-౫౨౪) స్పష్టముగ నిరూపింపఁబడినది. మఱియు దానింబట్టి ఇతహైఁ చేయఁబడునర్థనయొక్క మహత్త్వము తెలియును.]

(౫౫) శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు—ఓ పార్థా! మనస్సునందున్న కోరికల నన్నిటిని, (అనఁగా: వాసనలను వదలి తనయందే సంతుష్టుఁడై యెవ్వఁ డుండునో అప్పుడు వానిని స్థితప్రజ్ఞుఁడని చెప్పవలయును. (౫౬) దుఃఖమునం దెవరిమనస్సు ఖేదము నొందదో, సుఖమునం దెవరికి నాసక్తి లేదో, అనురాగము, భయము, క్రోధము నెవరికి లేవో, వానిని స్థితప్రజ్ఞుఁడగు ముని యని చెప్పుచున్నారు. (౫౭) అన్నివిషయములయందు నెవరిమనస్సు నిస్సంగమైనదో, కాలానుసారముగ ప్రాప్తములగు శుభాశుభములయం దెవరికి నానందము గాని, విషా

యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః,
ఇంద్రియాణీంద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౫౮
విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః,
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే. ౫౯

దము గాని లేదో, వానియొక్క బుద్ధి స్థిరమైనది (అని చెప్పవలయును). (౫౮) తాఁబేలు తన (హస్తపాదాది) అవయవముల నన్నిఁటిని ప్రక్కలకు ముడుచుకొను నటు లెవఁ డింద్రియములయొక్క (శబ్దస్పర్శాది) విషయములనుండి తన యింద్రియముల నుపసంహరించుకొనునో యతనిబుద్ధి స్థిర మయినది (అని చెప్పవలయును). (౫౯) నిరాహారుఁడగు వానికి విషయములు నివర్తించినను వానియందున్న రసము, అనఁగా: అభిలాష వదలదు; కాని పరబ్రహ్మముయొక్క యనుభవము కలిగినపిదప (సర్వవిషయములను, వానియందున్న) అభిలాషయు వదలిపోవును.

[ఇంద్రియము లన్నమునుండి పోషింపఁబడును కాన నుపవాసము చేయుటచే నింద్రియము లశక్తము లయినందున నవి స్వయముగనె తమతమ విషయముల సేవించుటకు నసమర్థము లగుచున్నవి. కాని విషయోపభోగేచ్ఛ మాత్రము వదలిపోవుటయు లేక బలాత్కారముగ నశక్తతారూపమగు నొక బాహ్య క్రియయై యున్నది. మనస్సునందున్న విషయవాసన (రసము) దానివలన తక్కువ కానేరదు. కావున వాసన లేకుండఁ జేయుటకు నట్టి బ్రహ్మజ్ఞానము సంపాదింపవలయును. మఱియు నీరీతిగ బ్రహ్మానుభవము సంఘటిల్లిన పిదప మనస్సును నింద్రియములను తమంతట తామే స్వాధీనము లగును. ఇంద్రియములు స్వాధీనములగుటకు నిరాహారాదు లగు నుపాయము లక్కఱ లేదని మొత్తముమీఁద శ్లోకమునకు భావార్థము. మఱియు ధ్యానయోగులయొక్క యాహారము మితముగ నుండవలయు ననియు, ఆహారవిహారాదుల నన్నిఁటిని పూర్తిగ వదలిపెట్టఁగూడదనియు, ఆఱవ యధ్యాయమునందు స్పష్టముగ చెప్పఁబడినది. (గీ. ౬. ౧౬, ౧౭ మఱియు ౩. ౬, ౭ చూడుము). శరీరమును కృశింపఁజేయు నిరాహారాదిసాధనములు గౌణము లయినందునను త్యాజ్యము లని నిశ్చయించి యుక్తములగు నాహారవిహారములును, బ్రహ్మజ్ఞానము ననుసరించు యింద్రియనిగ్రహము నకు ముఖ్యసాధనము లని గీతాసిద్ధాంతమని తెలిసికొనవలయును. ఈ శ్లోకమునందలి రసశబ్దమునకు జిహ్వాచే ననుభవింపఁదగిన తీపి, చేదు మొద

యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః,
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః. ౬౦
తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః,
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౬౧

అగు రసములని యర్థము చేసికొనినచో, నుపవాసములచే మిగిలినయింద్రియములయొక్క విషయములు వదలిపోయినను జిహ్వయొక్క రసము, అనఁగా: తినవలయును, త్రాగవలయు ననునిచ్ఛ తక్కువ కాకపోఁగా అనేక దినములు నిరాహారముగ నుండుటచేత నది మిక్కిలి తీవ్రమగునని యనేకు లర్థము చేయుదురు; మఱియు భాగవతమునం దిట్టియర్థము గల యొకశ్లోకము గలదు (భాగ. ౧౧. ౫. ౨౦). కాని గీతలయందున్న యీ శ్లోకమునకు నిటు లర్థము చేయుట యోగ్యము కాదని మామతము. కారణమేమన: రసవర్ణనములో నది సంబంధింపదు. ఇంతియకాక భాగవతమందు 'రస'శబ్దము లేదు. మఱియు గీతలయందున్న శ్లోకముయొక్క రెండవ చరణమునకు నక్కఱ లేదు. కావున భాగవతమునందును, గీతలయందును నున్న శ్లోకము లేకయర్థము గలవియే యనుట యుక్తము కాదు. బ్రహ్మసాక్షాత్కారము లేక పూర్ణమగునింద్రియనిగ్రహము గలుగుట శక్యము కాదను నియర్థమే యికనున్న రెండుశ్లోకములలో నిప్పుడు మిక్కిలి స్పష్టముగ చెప్పుచున్నాఁడు—]

(౬౦) ఓకుంతీపుత్రా కారణమేమన:(ఇంద్రియదమనార్థమే) ప్రయత్నించు విద్వాంసులయొక్క మనస్సును సైత మీ మథించువగములగు నింద్రియములు బలాత్కారముగ నెడత్రోవలకుఁ గొనిపోవును. (౬౧) (కావున) ఈయింద్రియముల నన్నింటిని వశపఱచుకొని యుక్తుఁడవును, అనఁగా: యోగయుక్తుఁడవును, మత్పరాయణుఁడవును నయి యుండవలయును. ఈరీతి నింద్రియము లెవరికి స్వాధీనములైనవో వారియొక్క బుద్ధియే స్థిరమయినది యగును (అని చెప్పవలయును).

ఈశ్లోకమునందు మితాహారముచే నింద్రియముల నిగ్రహించుకొని, బ్రహ్మజ్ఞానప్రాప్తికొఱకు మత్పరాయణుఁడవు, (అనఁగా: ఈశ్వరునియందు చిత్తమును నెలకొల్పినవాఁడవు), కావలయు నని చెప్పఁబడినది. మఱియు దానియందున్న కారణము ౫౯-వ శ్లోకమునకు నేను చేసినయర్థమునుబట్టి స్పష్టమగును. మనువుసయితము "బలవా నింద్రియగ్రామో విద్వాంసమపి

ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే,
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే. ౬౨

కర్షతి"-(మను. ౨.౨౧౫) అని కేవలము ఇంద్రియనిగ్రహము చేయువు రుషులకు మార్గమును చూపించెను; మఱియు దానియొక్క యనువాదమే పూర్వమందున్న ౬౧వ శ్లోకమున చేయఁబడినది. స్థితప్రజ్ఞత్వమును కోరువారు రాగాదివిహారములను మితముగఁ జేయుచు బ్రహ్మజ్ఞానమును సంపాదించుకొనవలయుననియు, మనకు బ్రహ్మజ్ఞానము కలిగినవెంటనే మనస్సు నిర్విషయ మగుననియు, శరీరక్లేశము బాహ్య మగును పోయి మని యు, సత్యమయినది కాదనియు ఏమాఁడుశ్లోకములయందును గల సారాంశము. మఱి 'మత్పరాయణః' పదముచే భక్తిమార్గము నైతము ఈనియందు సూచింపఁబడెను (గీ. ౯.౩౪ చూడు). పైశ్లోకమునందున్న 'యుక్త' శబ్దమునకు 'యోగముచే సిద్ధుఁడు, లేక, నిష్పన్నమయినవాఁ'డని యర్థము. గీత. ౬.౧౪ లో నున్న 'యుక్త' శబ్దమునకు నియమితుఁడని యర్థము; కాని గీతలోఁ జెప్పఁబడిన యీశబ్దమునకు "సామ్యబుద్ధిరూపమగు యోగమును తెలిసికొని తదనుసారముగ శాంతితో దుఃఖములనన్నిటిని సహించు నేర్పువన్న వాఁ"డని మిగిలినయన్ని స్థలములను నర్థము చేసికొనవలయును (గీ. ౫.౨౩. చూడుము). ఇటు లలవడినవ్యాసునకే 'స్థితప్రజ్ఞుఁ' డందురు. అట్టియుని స్థితే సిద్ధావస్థ యందురు. మఱియు ఈయుపసర్గ యీయధ్యాయము యొక్కయు ౫,౧౨-౬ యధ్యాయములయొక్కయు చివరను వర్ణింపఁబడినది విషయములయం దలికలాపమునకులి, స్థితప్రజ్ఞుఁడగుటకు నేమి కావలెనని నదియు చెప్పఁబడినది. ఇప్పుడు విషయములయం దలికలాప మెట్లు పుట్టునో చెప్పి యాయలికాప చేత కామక్రోధాదివికారములు పుట్టుననియు, వాని వలన తుదకు మనుజునకు హాని యెట్లు కలుగుననియు, నిరూపించి వాని యందుండి విముక్తి యెట్లు సంపాదింపవలసినదియు, రెండోవు శ్లోకముల యందు చెప్పుచున్నాఁడు—]

(౬౨) విషయముల చింతించుపురుషునకు నావిషయములయందు సంగము (సంబంధము) వృద్ధి బొందుచుండును. ఈసంగమునుండి కామము, అనఁగా: విషయములంతయు కావలయునను కోరిక, యుత్పన్న మగును. ఈకామము తృప్తిగొందుట

క్రోధా ద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః,
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి.   ౬౩
రాగద్వేషవియుక్తైస్తు విషయా నింద్రియై శ్చరన్,
ఆత్మవశ్యై ర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి.   ౬౪
ప్రసాదే సర్వదుఃఖానాం హాని రస్యోపజాయతే,
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే.   ౬౫

కవకాశము గలిగెనేని యాకామమునుండియే క్రోధము పుట్టును. (౬౩) క్రోధమునుండి సమ్మోహము, అనఁగా: అవివేకము, బయలు వెడలును. సంమోహమునుండి స్మృతిభ్రమ, స్మృతిభ్రంశమునుండి బుద్ధినాశము, బుద్ధినాశమువలన పురుషుని యొక్క సర్వస్వమును నశించును; (౬౪) కాని తనయాత్మ, అనఁగా: అంతఃకరణము, స్వాధీనముగ నుండువాఁడు, రాగద్వేషమునుండి విముక్తములును, తనకు స్వాధీనములై యున్నవియు నగు నింద్రియములచేత విషయములలో సంచరించుచున్నను, చిత్తముచేతను ప్రసన్నుఁడగును. (౬౫) చిత్తము ప్రసన్నమగునేని, యతనియొక్క దుఃఖములన్నియు నశించును. కారణ మేమన: వారియొక్క బుద్ధియు తత్కాలముననే స్థిర మగును.

[ఈ రెండు శ్లోకములయందును, విషయములను, లేక, కర్మలను వదలక వానియందలి సంగమును మాత్రము వదలి, స్థితప్రజ్ఞుఁడు విషయములయందే నిస్సంగబుద్ధితో ప్రవర్తించుచున్నాఁ డనియు, అతనికి కలిగిన శాంతి కర్మత్యాగమువలన కలిగినది కాదనియు, ఫలాశాత్యాగమువలన కలిగినదనియు, స్పష్టముగఁ జెప్పఁబడినది తెలిసికొనవలయును. కారణ మేమన: ఈవిషయమునఁ గాక యితరవిషయమునందు స్థితప్రజ్ఞునకును, సన్న్యాసమార్గమువలంబించిన స్థితప్రజ్ఞునకును భేద మేమియు లేదు. ఇంద్రియసంయమనము, కోరికలు లేకుండుట, శాంతియు, అను గుణము లిద్దరికిని కావలసినదే యున్నవి; కాని గీతయందు చెప్పఁబడిన స్థితప్రజ్ఞుఁడు కర్మసన్న్యాసమును చేయక, లోకసంగ్రహార్థమయి కర్మల నన్నింటిని నిష్కామబుద్ధితో చేయుచునే యుండును. సన్న్యాసమార్గావలంబి యగు స్థితప్రజ్ఞుఁడు కర్మలఁ జేయఁడు. ఈ యిరువురిలో నిదియే భేదము (గీ.3.౨౫ చూడు); కాని యీ భేదము గౌణమనుకొని సన్న్యాసమార్గీయులగు గీతటీకాకారులు స్థితప్రజ్ఞునియొక్క పైఁజెప్పఁబడినవర్ణ

నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా,
న చాభావయతశ్శాంతి రశాంతస్య కుతస్సుఖమ్. ౬౬
ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే,
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసి. ౬౭
తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః,
ఇంద్రియాణీంద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. ౬౮

కలు సన్న్యాసమార్గసంబంధమైనవే యని సాంప్రదాయాగ్రహముచే ప్రతిపాదించుచున్నారు. అది యట్లుండ నిమ్ము. ఏకచిత్త మిట్లు ప్రసన్నము కాలేని వానిని గురించి స్థితప్రజ్ఞుని స్వరూపము నిప్పు డధికముగ వ్యక్తము చేయుచున్నాడు—]

(౬౬) పూర్వోక్తప్రకారముగ యోగయుక్తుడు కానివానికి (స్థిరమయిన) బుద్ధియు, భావనయు, అనగా: దృఢబుద్ధిరూపమగు నిష్ఠయు నుండదు. భావన లేనివారికి శాంతియు నుండదు. శాంతిలేనివారికి సుఖ మెట్లు కలుగును? (౬౭) (విషయములయందు) సంచరించుచున్న, అనగా: ఇంద్రియములను వెనుక లగ్నమయియుండు మనస్సు— నీటియందున్న నావను గాలివలె— పురుషునియొక్క బుద్ధిని హరించుచుండును. (౬౮) కావున ఓ మహాబాహూ! అర్జునా! ఇంద్రియములను విషయములనుండి నలువైపుల నిగ్రహించుకొనినవాని బుద్ధియే స్థిర మయినది (అని చెప్పవలయును).

[మనోనిగ్రహము చేసి యింద్రియముల నిగ్రహించుట సర్వసాధనములకును మూలమగును. ఇంద్రియములు విషయములయందు వ్యగ్రములై స్వేచ్ఛగా సంచరించుచుండెనేని యాత్మజ్ఞానమును సంపాదించుకొనవలెననెడి (వాసనాత్మకమగు) బుద్ధియే పుట్టదు. బుద్ధి లేనిచో దానివిషయమయి దృఢమగు నుద్యోగము సయితము చేయుట సంభవింపదు. అందుమూలమున శాంతియు సుఖము నైన నుండదని సారాంశము. అయిన నింద్రియనిగ్రహ మనగా: ఇంద్రియములను బొత్తిగ నణచివైచి కర్మల నన్నింటిని బొత్తిగ విడచివైచుట యని యర్థము కాదు. ౬౪-వ శ్లోకమునందు చెప్పబడినట్లు నిష్కామబుద్ధితో కర్మలు చేయవలయునని గీతయొక్క యభిప్రాయము. ఈవిషయము గీతారహస్యమునందలి నాలవప్రకరణము నందు నిరూపింపబడినది.]

యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ,
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః. ౬౯
ఆపూర్యమాణ మచలప్రతిష్ఠం
సముద్ర మాపః ప్రవిశంతి యద్వత్,
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వే
స శాంతి మాప్నోతి న కామకామీ. ౭౦

(౬౯) జనులకు నేది రాత్రియో దానియందు స్థితప్రజ్ఞుడు మేల్కొనుచున్నాడు. సర్వప్రాణులు మేల్కొనుసమయము మునికి రాత్రిగఁ దోఁచును.

[ఈశ్లోకమున విరోధాభాసాలంకారము. అజ్ఞానమున నంధకారమనియు, జ్ఞానమున ప్రకాశ మనియు నర్థము. (గీ. ౧౪ ౧౧) "అజ్ఞానుల కేది యుక్కుఁ లేదని తోఁచునో, అనఁగా: వారికి నేది యంధకారమో, యది జ్ఞానికి కావలసియుండును; మఱియు నజ్ఞానులు దేనియందు దమరక్తు లగుదురో (అనఁగా: అజ్ఞానులకు వెలుతురుగా నుండునది జ్ఞానికి చీకటిగఁ దోఁచును), అది జ్ఞానులకు నక్కఱలేనిది యగును" అని యీశ్లోకమున కర్థము. ఉదాహరణము — జనులు కామ్యకర్మలు ముఖ్యము లనుకొందురు. వానియందే సామాన్యులు సుఖులై యుందురు. మఱియు జ్ఞానులకు కావలసిననిష్కామకర్మ యితరుల కక్కఱ లేదు.]

(౭౦) నలువైపులనుండియు (ఉదకముచేత) నిండింపఁబడినను తనహద్దును దాటని సముద్రమునందు జలములెట్లు చేరునట్లు, ఎవ్వనియందును విషయములన్నియు (అతని శాంతిని చెడఁగొట్టకుండ) ప్రవేశించునో, వాఁడే (నిజముగ) శాంతిని బొందును. కామములు కోరెడివాఁడు (శాంతిని బొందుట) దుర్లభము.

[శాంతిని సంపాదించుకొనుటకయి కర్మలను చేయకూడదని యీశ్లోకమున కర్థము కాదు. సామాన్యులమనస్సు ఫలాశచే క్షోభ మందును గాన వారి మనస్సునందలి శాంతి చెడిపోవును; కాని స్థితప్రజ్ఞుని మనస్సు ఫలాశచే క్షోభము నొందదు గాన, ఎన్నికర్మలు చేసినను వారిమనస్సునందలిశాంతి చెడిపోదు. కావున సముద్రునివలె నతఁడు శాంతుఁడై యాకర్మలను చేయుచునే యుండును. మఱియు దానివలన నతనికి సుఖదుఃఖముల బాధ యుండదు, అని భావార్థము (పై శ్లోకమును, ౫౪-వ శ్లోకమును, గీ. ౪. ౧౯ చూడుము). ఇఁక విషయమును ముగించి స్థితప్రజ్ఞుని యొక్క స్థితికంటె శ్రేష్ఠమైన స్థితిని చెప్పుచున్నాఁడు.—]

§§ విహాయ కామాన్యః సర్వాన్పుమాంశ్చరతి నిఃస్పృహః,
నిర్మమో నిరహంకారః స శాంతి మధిగచ్ఛతి. ౭౧
ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి,
స్థిత్వాఽస్యా మంతకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి. ౭౨

(౭౧) కర్మల నన్నింటిని వదలి నిస్పృహుఁడై (వ్యవహారమున) సంచరించుచు, మమత్వము నహంకారము లేనిపురుషునకే శాంతి లభించును.

['చరతి'(ఆచరించుచున్నాఁడు) అను పదమునకు సన్న్యాసమార్గీయులగు టీకాకారులు "భిక్ష నెత్తికొని తిరుగుచున్నాఁ" డని యర్థము చేయుచున్నారు; కాని యది సరియైనది కాదు. పూర్వమున ౬౪,౬౭ శ్లోకములయందు 'చరన్' 'చరతాం' అను పదములకు చెప్పఁబడినయర్థమునే యిచ్చోటను సైతము గ్రహింపవలయును. స్థితప్రజ్ఞుఁడు భిక్షమెత్తికొనవలయునని గీతలలో నెక్కడను చెప్పలేదు. పైఁగా ౬౪-వ శ్లోకమునందు నింద్రియములను స్వాధీనములుగ నుంచుకొని "యతనివిషయములలో సంచరించుచుండవలయు"నని సైతము చెప్పఁబడినది. కాన 'చరతి' అనఁగా: 'ఆచరించుచున్నాఁడు,' 'జగత్తుయొక్క వ్యవహారమును చేయుచున్నాఁడు' అనియే యర్థమును చేయవలయును. 'నిస్పృహుఁడును', నేర్పరియగు పురుషుఁడు (స్థితప్రజ్ఞుఁడు) వ్యవహారము నెట్లు చేయుచుండును, శ్రీసమర్థులవారు దాసబోధలో నుత్తరార్ధమునఁ జక్కఁగఁ జెప్పిరి. గీతారహస్యములో ౧౪-వ ప్రకరణములో నున్న విషయ మిదియే.]

(౭౨) ఓ పార్థా! బ్రాహ్మీస్థితి యన నిదియే. ఇట్టి స్థితి లభించినపిదప నెవరును మోహము నొందరు; మఱియు నంతకాలమునందు, అనఁగా: మరణసమయమునందు సయితమీ స్థితియందే యుండును గాన నతనికి బ్రహ్మనిర్వాణము, అనఁగా: బ్రహ్మమునందు కలసిపోవుట యనుస్వరూపము గల మోక్షము, లభించును.

[బ్రాహ్మీస్థితి యనునది కర్మయోగమునందలి చిట్టచివరకుఁ గలుగు నుత్తమోత్తమమగు స్థితి యయి యున్నది (గీ. ర. ప్ర. ౯. పుట. ౩౧౭ మఱియు ౩౪౦-౩౪౧ చూడు); అది లభించినపిదప తిరిగి మోహమును బొందఁ డనునది దానియందలి విశేషము. ఈవిశేషము నిచ్చోఁ జెప్పుటకు కారణమేమన: మనుజాన కైనను లోకావలోకనాఁడు క్షణమాత్రము బ్రాహ్మీస్థితి యొక్క యనుభవ మొకవేళఁ గలుగుట సంభవించినను, దానివలన స్థిరముగ

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే సాంఖ్యయోగో నామ
ద్వితీయోఽధ్యాయః.

లాభ మేమియు లేదు. కారణ మేమన: ఏమనుజుం డైనను మరణసమయమునం దీస్థితి లేకపోవునేని, యామరణసమయమున మనస్సులో నున్న వాసనానుసారముగ మరల జన్మమెత్తక తప్పదు (గీ. ర. పు. ౩౯౭ చూడుము.) కాన బ్రాహ్మీస్థితిని జెప్పుచు శ్లోకమునందు "అంతకాలేఽపి" అంతకాలమందు కూడ స్థితప్రజ్ఞునియొక్క యీయవస్థ స్థిరముగ నుండి తీరవలయునని ముఖ్యముగఁ జెప్పఁబడినది. అంతకాలమందు మనస్సు శుద్ధముగ నుండుట యావశ్యకమని యుపనిషత్తులయందును (ఛాం. ౩.౧౪.౧; ప్ర. ౩. ౧౦), గీతయందును (గీ. ౮. ౫-౧౦.) చెప్పఁబడినది. వాసనాత్మకములగు కర్మ లనేకజన్మము లెత్తుటకు కారణభూతము లయినందున తుదను మరణసమయమందయినను వాసన శూన్యము కావలయునని స్పష్టమయినది. మఱియు నది మరణసమయమునందు శూన్యమగుటకు మొదటినుండియు నట్టి యభ్యాసము కావలయు నను తాత్పర్యమువలన సిద్ధమగుచున్నది. మరణసమయమందు వాసన శుద్ధముగ నుండవలయు నను విషయము వైదికధర్మములయందు మాత్రమే కాక యితరధర్మములయందుసైత మొప్పుకొనఁబడినది (గీ. ర. పు. ౭౦౭ చూడు).

ఈరీతిగ భగవంతునిచే గానము చేయఁబడిన (చెప్పఁబడిన) యుపనిషత్తులయందు బ్రహ్మవిద్యాంతర్గతమైన యోగ—అనఁగా: కర్మయోగ—శాస్త్రమందలి శ్రీకృష్ణార్జునులసంవాదమునందున్న సాంఖ్యయోగ మనుపేరుగల రెండవయధ్యాయము సమాప్తమయినది.

[ఈ యధ్యాయముయొక్క యారంభమునందు సాంఖ్యముయొక్క, లేక, సన్న్యాసమార్గముయొక్క వివేచన ముండుటచే దీనికి సాంఖ్యయోగ మనుపేరిడఁబడినది; కాని యంతమాత్రముచేతనే యీయధ్యాయమందంతయు నావిషయమే ప్రతిపాద్యమని యెన్నరాదు. ఒకయధ్యాయమున తఱుచుగ ననేకవిషయములుండును. వానిలో నారంభమునందున్నవిషయమును గాని, లేక, ముఖ్యమగువిషయమును గాని గ్రహించి, దానికనుగుణముగ నాయధ్యాయమునకు పేరు పెట్టఁబడును. గీతారహస్యమందు ప్రకరణము ౧౪. పు. ౭౧౩ చూడు.]

తృతీయోఽధ్యాయః.

అర్జున ఉవాచ.

జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన,
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ. ౧
వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే,
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్. ౨

[భీష్మద్రోణాదులను నేఁ జంపుచున్నానని భీతిగలుగుట వెఱ్ఱితన మని సాంఖ్యమార్గమునందలి యాత్మయొక్క నిత్యత్వమునుబట్టియు, అశోచ్యత్వమునుబట్టియు సిద్ధమయినను స్వధర్మమును కొంచెము విచారణ చేసిన పిదప గీతయందున్న ముఖ్యవిషయమగు కర్మయోగము రెండవయధ్యాయమునం దారంభింపఁబడెను; మఱియు కర్మలను చేసినను, వాని పాపపుణ్యముల బాధ తగులకుండ నుండుటకై వానిని సామ్యబుద్ధితోఁ జేయుటయే యొక యుక్తి, లేక, యోగ మని చెప్పి యిట్లు సమమయినబుద్ధి గలవాఁడును, కర్మయోగియు నైనస్థితప్రజ్ఞునియొక్క స్థితియుఁ జెప్పఁబడెను. అయిన నంతమాత్రముచే కర్మయోగముయొక్క వివేచన పూర్ణము కాలేదు. ఏకర్మయైనను సామ్యబుద్ధితోఁ జేయఁబడినచో దానియొక్క పాపము తగులదనుమాట నిజమె; కాని కర్మకంటె సమబుద్ధియే శ్రేష్ఠ మనునది నిర్వివాద మైనందున (గీ. ౨. ౪౯), స్థితప్రజ్ఞునివలె బుద్ధిని సమముగఁ జేసికొనిన చాలును. కావున కర్మలను జేసియే తీరవలయునని దానివలన సిద్ధము కానేరదని యర్జునుఁ డీవిషయము నడిగినపిదప, కర్మలు చేయవలయునని భగవంతుఁ డీయధ్యాయమునందును పిమ్మటియధ్యాయములందును ప్రతిపాదించుచున్నాఁడు.]

అర్జునుఁ డడుగుచున్నాఁడు— (౧) ఓ జనార్దనా! కర్మకంటె (సామ్య-) బుద్ధియే శ్రేష్ఠమని నీమతి యగు నేని, ఓ కేశవా! నన్ను (యుద్ధమను) ఘోరకర్మయం దేల ప్రవర్తింపఁ జేయుచున్నావు? (౨) చూపులకు వ్యామిశ్రమువలె, అనఁగా: ముగుదానివలె నున్న భాషణచే నాబుద్ధిని నీవు భ్రమ చెందించుచున్నావు.

శ్రీ భగవానువాచ.

§§ లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయాఽనఘ,
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్. 3

గావున శ్రేయమును కల్యాణమును గలుగునట్టియొక దానినే నిశ్చయించి నాకుఁ జెప్పుము.

భగవంతుఁడు చెప్పుచున్నాఁడు—(3) ఓ పాపశూన్యుఁడవగు నర్జునుఁడా. పూర్వమునందు (అనఁగా: రెండవయధ్యాయమునందు) జ్ఞానయోగముచే సాంఖ్యులను, కర్మయోగముచే యోగులకును నీలోకమున రెండునిష్ఠలు నాచేఁ జెప్పఁబడినవి.

[‘పురా’=పూర్వమునందు (అనఁగా: రెండవయధ్యాయమునందు) అని యర్థమును నే చేసితిని. అది సరళముగ నున్నది. కారణ మేమన: రెండవ యధ్యాయమునందు మొదట సాంఖ్యమతము ననుసరించి జ్ఞానము చెప్పఁబడినది. అనంతరము కర్మయోగనిష్ఠ యారంభింపఁబడెను; కాని ‘పురా’ అనఁగా, సృష్ట్యారంభమునందని సైత మర్థము చేయవచ్చును. కారణ మేమన: మహాభారతమందు నారాయణీయములగు ధర్మములు నిరూపింపఁబడినచోట, సాంఖ్యము, యోగము (నివృత్తియు ప్రవృత్తియు) అను నీ రెండునిష్ఠలు స్వతంత్రరీతిని భగవంతుఁడు జగదారంభమునందే సృజించెనని చెప్పఁబడినది (శాం. ౩౪౦. మఱియు ౩౪౭ చూడుము). నిష్ఠాశబ్దమునకు వెనుక మోక్షశబ్ద మధ్యాహృత మయినందున, ఏమార్గమునఁ బ్రవర్తించినచో తుదకు మోక్షము లభించునో యామార్గమని యర్థము కావున గీతానుసారముగ నట్టినిష్ఠలు రెండు కలవు. మఱియు నారెండును స్వతంత్రములే; కాని, యొకదాని కొకటి యంగము కాదనునది మొదలుగాఁగలవిషయముల యొక్క విస్తృతమగు వివేచనము గీతారహస్యమందలి పదునొకండవ ప్రకరణమున (పుట. ౪౧౭ — ౪౩౫) చేయఁబడియుండుటచే నది మరల నిచ్చో విచారింపనవసరము లేదు. ఈ రెండునిష్ఠలలోనున్న భేదమును కోష్ఠక రూపముగ గీతారహస్యమందలి పదునొకండవప్రకరణమున చిట్టచివర చెప్పఁబడినది (గీ. ర. పు. ౪౫౫). మోక్షము నిచ్చురెండునిష్ఠలును చెప్పఁబడినవి. ఇప్పుడు తదంగమును, నావశ్యకము నగునైష్కర్మ్యసిద్ధిని స్పష్టముగ నిరూపించుచున్నాఁడు—]

న కర్మణా మనారంభా న్నైష్కర్మ్యం పురుషో ఽశ్నుతే,
నచ సన్న్యసనా దేవ సిద్ధిం సమధిగచ్ఛతి. ౪
న హి కశ్చి త్క్షణ మపి జాతు తిష్ఠ త్యకర్మకృత్,
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజై ర్గుణైః. ౫

(౪) (కాని) కర్మలను ప్రారంభింపక పోవుటమాత్రముచేత నెవ్వరికిని నైష్కర్మ్యమును సిద్ధింపదు. కర్మలయొక్క సన్న్యాసము (త్యాగము) చేయఁబడినంతమాత్రముచేతనే మోక్షమును లభింపదు. (౫) కారణ మేమన: ఎవ్వడైనను (ఏదో యొకకర్మ) చేయకుండ క్షణమాత్రమైన నుండలేడు. ప్రకృతియొక్క గుణములు పరతంత్రుఁడగు ప్రతిమనుజుని (ఒకానొకప్పుడైనను) కర్మను చేయు నట్లు ప్రవర్తింపఁజేయుచున్నవి.

[నాలుగవశ్లోకముయొక్క మొదటిచరణమునందు ‘నైష్కర్మ్య’మనఁగా ‘జ్ఞాన’ మని యర్థము చెప్పుకొని “కర్మ నాచరింపనియెడల జ్ఞానముకలుగ నేరదు, అనఁగా: కర్మలచేతనే జ్ఞానము కలుగును. కారణము:—కర్మలు జ్ఞానమునకు సాధనములై యున్నవి” అని సన్న్యాసమార్గీయులగు టీకాకారు లీశ్లోకమునకు తమసంప్రదాయానుసారముగ నర్థమును జేసిరి; కాని యీయర్థము మాత్రము సరళమయినదియు, సరియైనదియు కాదు. నైష్కర్మ్యశబ్దము, వేదాంతము-మీమాంస యను రెండుశాస్త్రములయందును పెక్కుస్థలములను ప్రయోగింపఁబడినది. మఱియు సురేశ్వరాచార్యుల యొక్క ‘నైష్కర్మ్యసిద్ధి’ యను పేరుగల గ్రంథ మీ విషయమునే బోధించును. అయినను నైష్కర్మ్యసిద్ధియొక్క యీసిద్ధాంతము నవీనమైనది కాదు. సురేశ్వరాచార్యులకంటె పూర్వమునదే కాక, మీమాంసా వేదాంతశాస్త్రములయొక్క సూత్రములు రచింపఁబడుటకంటెను పూర్వమునందే కలదు. కర్మలన్నియు బంధకములుగనే యుండవలయునని నియమము లేదు. కావున, వైద్యుఁడు పాదరసమును నుపయోగపఱచుటకై ముందుగ మారణము (శుద్ధి) చేసి పిదప నుపయోగపఱచునట్లు కర్మలు చేయకమునుపు వాని బంధకత్వము నశించునట్టియుపాయము చేయవలయును. ఇట్టియుక్తితో కర్మ చేయువారియొక్క స్థితినే నైష్కర్మ్య మని చెప్పుదురు. ఇట్టి యాచరణముచే బంధకత్వరహితమగు కర్మ మోక్షప్రతిబంధకము కాదు. ఇఁక నిస్థితి నెట్లు సంపాదించుకొనవలయునో చెప్పు

టరయే మోక్షశాస్త్రమునందున్న ముఖ్యవిషయము. "నిత్యములును, నైమిత్తికములు నగుకర్మలను చేయవలయును. కామ్యములును, నిషిద్ధములును నగు కర్మలను చేయకూడదు. ఈవిధముగఁ బ్రవర్తించినచో కర్మలయొక్క బంధకత్వము పోవుటవల్ల నైష్కర్మ్యావస్థ సులభముగ సంభవించును" అని మీమాంసకులు చెప్పుదురు; కాని మీమాంసకుల యీయుక్తి యసంగతమని వేదాంత శాస్త్రముయొక్క సిద్ధాంతము గీతారహస్యమునందలి పదియవ ప్రకరణము౦ను (పుట. ౩౭౭) విచారింపఁబడినది. "కర్మలనే చేయనిచో, వానివలనఁ గలుగు బాధమాత్ర మెట్లు సంభవించును? కాన నైష్కర్మ్యావస్థ ప్రాప్తమగుటకు సర్వకర్మలను వదలవలయును" అని మఱికొందఱు చెప్పుదురు. వీరిమతమును బట్టి 'నైష్కర్మ్య'మన కర్మశూన్యతయే; కాని యీమతము సరియగునది కానందున దానివలన మోక్షము సైతము[1] సంభవింపదని నాల్గవశ్లోకమునందు చెప్పఁబడినది. మఱియు నైదవశ్లోకమునందు దానికి కారణము చెప్పఁబడినది. కర్మ వదలవలయునని మనస్సున నున్నను, దేహమున్నంతవఱకు నిద్రపోవుట, కూర్చుండుట మొదలగు కర్మ తెప్పదును వదలవు (గీ. ౫. ౮ మఱియు ౧౮.౧౧) కావున నెన్నఁడును కర్మశూన్యఁ డెప్పుడును కానేరఁడు. కాన కర్మశూన్యత్వస్వరూపమగు నైష్కర్మ్య మశక్య మని యిందలి సారాంశము. కర్మరూపమగు వ్యాపారమెప్పుడును మృతినొందదు. కాన నది దేనిచే నిర్విషమగునో యట్టియుక్తి నొక్క దానిని సంపాదింపవలయును. కర్మలయందున్న తన యాసక్తిని వదలుట యనునదియే యట్టియుక్తి యని గీతయందలి సిద్ధాంతమని యనేక స్థలములయందు చెప్పఁబడినది. సర్వకర్మలనువదలుట యనునది నైష్కర్మ్యము కాకపోయినను, సన్న్యాసమార్గీయులు కర్మల నన్నింటిని సన్న్యసించి (అనఁగా: త్యజించి) మోక్షమును సంపాదింపుకొనవచ్చు నని చెప్పుదురు గాన, మోక్షమును సిద్ధింపఁజేసికొనుటకు కర్మలను వదలిపెట్టుట యావశ్యక మని యొవరైన చెప్పుదురు; కాని యీపూర్వపక్షమునకు గీత యిట్లుత్తర మిచ్చుచున్నది. సన్న్యాసమార్గీయులకు మోక్షము లభించును, నిజమె; కాని యది వారు కర్మలను వదలినందున లభించునది కాదు. మోక్షసిద్ధి యనునది వారిజ్ఞానమునకు ఫల మని చెప్పవలసివచ్చును. కర్మలను వదలుటమాత్రముచే మోక్షము లభించుచో, రాతికి సైతము మోక్షము లభింపవలయును. కాన (౧) నైష్కర్మ్యమన కర్మశూన్యత కాదనియు,

కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్,
ఇంద్రియార్థాన్విమూఢాత్మా మిథ్యాచారః స ఉచ్యతే. ౬.
యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున,
కర్మేంద్రియైః కర్మయోగ మసక్తః స విశిష్యతే. ౭

[(౫) కర్మలను వదలి వేయవలెననని చెప్పినను కోరని వవి వదలిపోవని యు,(౩)కర్మలను వదలి వేయుట యనునది మోక్షము నొందుట కుపాయము కాదనియు, ఈమూఁడు విషయములు సిద్ధము లగుచున్నవి; ఈవిషయమే పూర్వశ్లోకమునందు చెప్పఁబడినది. ఈమూఁడు విషయములును సిద్ధము లైనపిదప పదునెనిమిదవ యధ్యాయమున చెప్పఁబడిన తీరున 'నైష్కర్మ్యసిద్ధి' (గీ. ౧౮.౪౯ మఱియు ౫౯ చూడుఁడు) లభించుటకు కర్మలను వదలివేయక జ్ఞానముచే నాసక్తిని నశింపఁజేసికొని, కర్మలను సర్వదా చేయుట యను నదియే ముఖ్యకర్తవ్యము. కావున మేమునఁ జ్ఞానమె మోక్షమునకు సాధన మైనను, కర్మసన్యాసముగ నుండుటకు నెవ్వనికిని శక్యము కానందున నాకర్మలయొక్క బంధకత్వము లేకుండుటకై యాసక్తిని విడనాడి వాని నవశ్యము చేయవలయును. దీనినే కర్మయోగమని చెప్పుదురు. మఱియు నిదియే జ్ఞానకర్మసముచ్చయాత్మకమగు మార్గము, ఇంకను విశేష యోగ్యత గలదనఁగా శ్రేష్ఠ మనియు నిప్పుడు చెప్పుచున్నాఁడు—]

(౬) (హస్తపాదాది) కర్మేంద్రియములను నియమించుకొని, మనస్సుచే నేమో యింద్రియములయొక్క విషయములను చింతన చేయుచుండువాఁడు, వానిని మిథ్యాచారుఁడని చెప్పుదురు. (౭) కాని, యోయర్జునా! మనస్సుచే నింద్రియములను నిరోధించి యనాసక్తమగు బుద్ధితో కర్మేంద్రియములచే(మాత్రము)కర్మల నాచరించువాని యోగ్యత గొప్పది.

[కర్మయోగమునందు కర్మకంటె బుద్ధి శ్రేష్ఠము (గీ. ౨. ౪౯), అని వెనుకటి యధ్యాయమున చెప్పఁబడినవిషయమే యీరెండుశ్లోకములయం దును స్పష్టము చేయఁబడినది. మనస్సు శుద్ధము గాక లోకభయ మాత్రము చేఁ గాని, లోకులు మంచివాఁ డనవలయునని కాని బాహ్యేంద్రియ ముల వ్యాపారమాత్రమును నిరోధించువాఁడు వేషధారి గాని, సత్యముగు సదాచారుఁడు కాఁడు, అని యీశ్లోకమునందు స్పష్టముగ చెప్పఁబడినది. "కలౌ కర్తా చ లిప్యతే"—కలియుగమున దోషము బుద్ధియం దుం

నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః,
శరీరయాత్రాఽపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః. ౮

[డను, కర్మయందే యుండును—అనువచనము ననుసరించి బుద్ధి యెటు లున్నను కర్మ ముఖ్యముగ నుండకపోయిన చాలును, అని చెప్పువారు పై శ్లోకమునందు చెప్పఁబడిన గీతాసిద్ధాంతమును ముఖ్యముగ జ్ఞప్తి యందుంచుకొనవలయును. నిష్కామబుద్ధితో కర్మ చేయుయోగియే కర్మయోగి యని గీతలయందు చెప్పఁబడుచున్నాఁడని, యీపైశ్లోకమువలన స్పష్ట ముగుచున్నది. ఈ కర్మయోగ మార్గమీశ్లోకమునందు చెప్పఁబడిన దాంభిక మార్గముకంటె శ్రేష్ఠమైనది యయినను సన్న్యాసమార్గముకంటె శ్రేష్ఠము కాదని యీశ్లోకమునకు సన్న్యాసమార్గీయులగు టీకాకారు లర్థము చేయుచున్నారు; కాని యీపూర్వపక్షము సాంప్రదాయికమగు నాగ్రహముచే బయల్పడినది. కారణ మేమన : సన్న్యాసమార్గముకంటెను కర్మయోగ మధిక యోగ్యతి గలదియు శ్రేష్ఠమైనది యని యీశ్లోకము నందే కాక మరిల నైదవయధ్యాయముయొక్క యారంభమునందును నింక నితరస్థలములందును స్పష్టముగఁ జెప్పఁబడినది (గీ. ర. పు. ౪౨౨, ౪౨౩ చూడు). ఇట్లు కర్మయోగము శ్రేష్ఠమైనందున నర్జునుఁ డిప్పుడు దీనినే యాచరింపవలయునని భగవంతుఁ డుపదేశించుచున్నాఁడు—]

(౮) (స్వధర్మానుసారముగ) నియతిమైన—అనఁగా: నియమింపఁబడిన, కర్మము నీవు చేయుము కారణమేమన: కర్మను చేయకపోవుటకంటె చేయుటయే యెక్కుడు మంచిది. ఇంతియకాక (బాగుగ విచారించుకొన్నను) కర్మ చేయక పోయినచో (తినుటకు ను లభింపకపోవును. అందుచే) నీయొక్క శరీరసంరక్షణము సంభవింపదు.

['ఇంతియకాక' (అపి చ) యను పదమునుచే శరీరయాత్ర యనునది నికృష్ట ముగు హేతువని చెప్పఁబడినది. ఇప్పుడు 'నియతము' అనఁగా: 'నియమింపఁ బడినకర్మ' యేది యైనది యును, అది, యేయే యితరులు గొప్పకారణముచే నవ శ్యము చేయవలసినదియును నిరూపించుటకై యీ ప్రకరణము నారంభించు చున్నాఁడు. యజ్ఞయాగములు మొదలగు శ్రౌతకర్మ లప్పుడు లుప్తప్రాయ ములైనందున వివిధమయముయొక్క గొప్పతన మిప్పటిచదువరులకు తెలి యదు; కాని గీతలయొక్క కాలమునం దీయజ్ఞయాగాదులు పూర్ణముగ

§§ యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః,
తదర్థం కర్మ కౌంతేయ ముక్తసంగః సమాచర. ౯

ప్రచారములో నున్నందున 'కర్మ' శబ్దముచే నివియే ముఖ్యముగ తెలుపఁబడు చుండెను. ఆ కారణమున నీ ధర్మకార్యములు చేయవలయునా? వలదా? యను విషయమును, చేయవలయునేని యెట్లు చేయవలయు ననువిషయమును గీతాధర్మమునందు వివేచించుట యావశ్యకమై యున్నది. యజ్ఞములనఁగా: జ్యోతిష్టోమాది శ్రౌతయజ్ఞములే యని కాని, లేక, అగ్నియందు ద్రవ్యము నైవను హోమము చేయుట యని మాత్రమే కాని యర్థము కాదు (గీ.ర. ౩౨ చూడు). సృష్టిని నిర్మించిన పిదప దానిని సరిగముగఁ బ్రవర్తింపచేయుట కయి, అనఁగా: లోకసంగ్రహార్థమయి ప్రజల కందఱకును బ్రహ్మదేవుఁడు చాతుర్వర్ణ్యవిహితములగు నేయేకర్మలను విధించెనో యవి యన్నియు 'యజ్ఞ' శబ్దముచేఁ జెప్పఁబడును (మ.భా.అను.౪౮. ౩; మఱియు గీ. ర. పు. ౩౯౭-౪౦౫; చూడు). మఱియు నీకర్మలే ధర్మశాస్త్రమునందు చెప్పఁబడినందున నివియే 'నియతకర్మలు', అనఁగా: 'నియమింపఁబడినకర్మ' లనుశబ్దముచే నిర్దేశితము. కావున శ్రౌతములగు యజ్ఞయాగాదులు ప్రస్తుతము లుప్తప్రాయములైనను యజ్ఞచక్రముయొక్క యీ వివేచన యీ కాలమందును నిరర్థకము కాదని చెప్పవలయును. అది యట్లుండె నిమ్ము; శాస్త్రమును బట్టి యీకర్మలన్నియు కామ్యములే, అనఁగా: మనుజున కీ జగత్తునందు కల్యాణము కల్గుటకును వానికి సుఖముకొఱకును చెప్పఁబడినవే; కాని వెనుక రెండవయధ్యాయమునందు (గీ. ౨. ౪౧-౪౪) మీమాంసకుల కీకామ్యములగు కర్మలు మోక్షమునకు ప్రతిబంధకములు గావున నే తక్కువవి యని సిద్ధాంతీకరించిరి. ఇప్పుడా కర్మలనే చేయవలయునని ప్రాప్తమగుచున్నది; కాని, ఈకర్మలయొక్క శుభాశుభమగు లేపము, లేక, బంధకత్వము నష్టమైనందున వానిని చేయుచున్నను నైష్కర్మ్య మెట్లు ప్రాప్తమగును? అనువిషయ ముత్తరశ్లోకమునందు విస్తృతముగ వివేచింపఁబడినది. అది యంతయు భారతమునందు చెప్పఁబడిన భాగవతధర్మముల ననుసరించి యున్నది. (మ. భా. శాం. ౩౪౦ చూడు)

(౯) యజ్ఞముకొఱకు చేయఁబడినకర్మలు దక్క నితరములగు కర్మలచే నీలోకము బంధింపఁబడుచున్నది. అందులకై, అనఁగా: యజ్ఞార్థమయి (చేయఁ దగిన) కర్మలను (నైతము) ఫలాశను వదలి చేయుము.

[ఈశ్లోకముయొక్క ప్రథమచరణమునందు మీమాంసకులయొక్కయు, రెండవదానియందు గీతయొక్కయు సిద్ధాంతములు చెప్పఁబడినవి. యజ్ఞాది కర్మలే హేతువువలన వేదములచేఁ బ్రతిమనుజునకును విధింపఁబడినవో, యేహేతువుచేత నీశ్వరనిర్మితమగు సృష్టియొక్క వ్యవహారమును నడిపించుటకు నీయజ్ఞచక్రమావశ్యకమైనదో, యాహేతువుచేతనే యీకర్మలను వదలిపెట్టుట యెవరికిని సాధ్యము కాఁజాలదు. వదలివేసినచో నతఁడు శ్రౌతధర్మములచే వంచితుఁడని తెలిసికొనవలయును. మఱియు ప్రతికర్మయొక్క ఫలము మనుష్యుఁడు భోగించియే తీరవలయు నని కర్మవిపాకశాస్త్రముయొక్క సిద్ధాంతము. కావున నాశాస్త్రమును బట్టి యజ్ఞార్థమై చేయఁబడిన కర్మలయొక్క శుభాశుభఫలములను సైతము మనుజుఁడు తప్పక భోగింపవలయునని ప్రాప్తమగుచున్నది, అని మీమాంసకులు చెప్పుదురు. యజ్ఞములు చేయవలయునని వేదములే యాజ్ఞాపించినందున, యజ్ఞార్థము చేయఁబడుకర్మలన్నియు నీశ్వరునకు సమ్మతములైనవే. కావున నాకర్మలు కర్తకు బంధకములు కానేరవని మీమాంసకులకు సమాధానము చెప్పవలయును. కాని, 'యజ్ఞములు' దక్క తినపొట్టకొఱకు మాత్రమే మనుజుఁడు సేయు కర్మలన్నియు యజ్ఞార్థములు కావు. పురుషునకే లాభదాయకములు; కాని మీమాంసకులు వానిని పురుషార్థకర్మలని యందురు. యజ్ఞార్థములు గాని యితరములగు కర్మలయొక్క శుభాశుభఫలము లన్నియు పురుషులు భోగించియే తీరవలయునని మీమాంసకులు నిశ్చయించిరి. ఈసిద్ధాంతమే పైశ్లోకమునందలి మొదటిచరణమందు చెప్పఁబడినది (గీ. ర. ప్ర. 3. పు. ౭౨-౭౮ చూడు). యజ్ఞమన విష్ణువని గౌణార్థము చెప్పి, యజ్ఞార్థమన విష్ణుప్రీత్యర్థమయిన, లేక, పరమేశ్వరార్పణపూర్వకమయిన యని టీకాకారులు చేసినయర్థము క్లిష్టమును, పాండిత్యప్రకర్షమును దెలుపునదియు నని తలఁచెదను; కాని యజ్ఞములకొఱకై చేయఁబడినకర్మలు దక్క యితరములగుకర్మల నేమియు చేయకపోయినేని మనుజుఁడు కర్మబంధము నుండి ముక్తుఁడగునా? యని యిచ్చట నొక్క ప్రశ్న బయలువెడలును. కారణమేమన: యజ్ఞ మనునదియు కర్మయే కావున నది దానియొక్క స్వర్గప్రాప్తిరూపమగు శాస్త్రోక్తఫలము నీయకమానదు; కాని స్వర్గప్రాప్తిరూపమగు నీఫలము మోక్షప్రాప్తికి విరుద్ధమని గీతయందలి రెండవ యధ్యాయమున స్పష్టముగఁ జెప్పఁబడినది. (గీ. ౨.౪౦-౪౪; మఱియు

౨౦, ౨౧ చూడుము). కాన యజ్ఞముకొఱకు సైతము గృహస్థుఁడు నియత
ముగఁ జేయఁదగినకర్మలన్నియు ఫలాశను వదలి, అనఁగా: కేవలము కర్త
వ్యములుగా చేయవలయునని పైశ్లోకమునందలి సిద్ధాంతభాగమునందు మరల
విధింపఁబడినది. మఱియు నాయర్థమే, పిమ్మట సాత్త్వికయజ్ఞముల వ్యాఖ్యా
నము చేయునప్పుడు ప్రతిపాదింపఁబడినది (గీ. ౧౭. ౧౧ మఱియు
౧౮.౬) ఈరీతిగ నిష్కర్మలను యజ్ఞార్థమే ఫలాశను వదలి చేయఁబడ
వేని (౧) అవి యజ్ఞార్థమే చేయఁబడినందున మీమాంసకులమతమును బట్టి
కాని, యితరములను [illegible] బట్టి కాని బంధకములు గానేరవు.
మఱియు (౨) ఫలాశను వదలి చేయఁబడినందున, వానికి స్వర్గప్రాప్తిరూప
మును, శాస్త్రోక్తములయిన [illegible] ఫలము గాక మోక్షప్రాప్తియే
ఫలమగు [illegible] శ్లోకముయొక్క తాత్పర్యము. మఱియు యిదియే ౧౮–౬
శ్లోకమునందును, మఱియు [illegible] ఆతని శ్లోకము
నందును మరల చెప్పఁబడినది. కొన్ని బంధకములు కావు. "యజ్ఞా
ర్థమై కర్మ చేయవలయును" అను దీనివలన [illegible] శ్లోకములోనే "యజ్ఞా
ర్థమై చేయఁబడుకర్మలను ఫలాశ వదలి చేయఁబడవలయును" అని [illegible]
[illegible] స్పష్టముగ చెప్పఁబడియున్నదని తాత్పర్యము; కాని మీ
మాంసకులసిద్ధాంతము [illegible] ప్రతిపాదించుట [illegible] పమును
చేసి యజ్ఞకార్యములు [illegible] కర్మల [illegible]
[illegible] కర్మలన్నింటిని వదలి సన్న్యసించుట మేలు కదా
యని కొందఱు [illegible]. కాని అని [illegible] యీప్రశ్నమునకు
స్పష్టముగా [illegible]. కారణ మేమన యజ్ఞచక్రమును
దక్క [illegible] నడిపింప వలయును. లేకున్న జగత్తు
యొక్క [illegible] యీ యజ్ఞచక్రము బ్రహ్మదేవునిచే
మొదట స్థాపింపఁబడినది. మఱియు జగత్తుయొక్క సుస్థితియే, అనఁగా:
సంగ్రహమే [illegible] చక్రము [illegible] నడచుటకు
కార్యము కాదు; [illegible] శ్లోకములో చెప్పఁబడినది. యజ్ఞ
శబ్దమున [illegible] మాత్రమే యర్థము కాదు. వానియందు
స్మార్తయజ్ఞములను, చాతుర్వర్ణ్యములవారిచే యథాధికారముగఁ జేయఁబడు
పనియు నగు సర్వవ్యావహారికకర్మలను వానిలోనే చేరునని యీప్రకరణ
మునందు చెప్పఁబడు ముఖ్యముగ జ్ఞాపకముంచుకొనవలయును.

సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః,
అనేన ప్రసవిష్యధ్వ మేష వోఽస్త్విష్టకామధుక్. ౧౦
దేవాన్భావయతానేన తే దేవా భావయంతు వః,
పరస్పరం భావయంతః శ్రేయః పర మవాప్స్యథ. ౧౧
ఇష్టాన్భోగాన్హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః,
తైర్దత్తా నప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః. ౧౨

(౧౦) ప్రారంభమున యజ్ఞముతోపాటనే ప్రజల సృజించి బ్రహ్మదేవుఁ డిట్లు చెప్పెను. "(ఈ యజ్ఞముల యొక్క) యోగముచే మీరు వృద్ధినొందుదురు గాక; యది మీకు కామధేనువు, అనఁగా: ఇష్టముల మనోరథముల పూర్తిఁ జేయునది యగుఁ గాక; (౧౧) యజ్ఞములచే దేవతలను మీరు [illegible] పరచుచుండుఁడు. దేవతలు మిమ్ము సంతుష్టి పరతురు గాక; ఇట్లు పరస్పరము సంభావన చేసికొనుచున్న వారయిన మీరు పరమమగు శ్రేయః ప్రాప్తి నొందుదురు. (౧౨) కారణ మేమన: యజ్ఞములచే సంతుష్టులైన దేవతలు మీరు కోరఁబడిన (ఇష్టమైన) భోగములను మీకు నిచ్చెదరు. వారు మీకిచ్చినదానిని వారికి మరల నీయక తాముమాత్రమే యుపభోగించువారు నిజముగ దొంగ లగుదురు."

[బ్రహ్మదేవుఁడు ఈ సమస్తసృష్టిని, అనఁగా: స్వర్గాదిసర్వలోకములను, నిర్మించినపిదప [illegible] లోకముల కొఱకై ధారణపోషణ మెట్లు సంభవించునని విచారించి తుదకు [illegible] భగవంతుని [illegible] తలఁచెను. [illegible] లోకములయొక్క ధారణపోషణములకై ప్రవృత్తిపరమగు యజ్ఞచక్రమును నిర్మించెననియు, దేవతలను మనుజులను నిట్టి యజ్ఞములచేఁ బ్రవర్తింపఁజేసి యొకరినొకరు సంరక్షించుకొండని చెప్పెననియు మహాభారతమున నారాయణీయోపాఖ్యానములోఁ జెప్పఁబడియున్నది. అదియుయే పూర్వశ్లోకమున [illegible] శబ్దములను కొంత మార్చి చెప్పఁబడినది (మ. భా. శాం. ౩౪౦.౩౮ [illegible] చూడుము). పైనఁ జెప్పఁబడినవిషయమునఁ బట్టి ప్రవృత్తిపరమగు భాగవతధర్మముల సిద్ధాంతము గీతలయందు ప్రతిపాదింపఁబడిన దనుసిద్ధాంత మధికముగ దృఢ మగుచున్నది; కాని భాగవతధర్మములయందు యజ్ఞములయందుండు హింస గర్హింపఁబడియున్నది (మ. భా. ౩౩౬–౩౩౮ చూఁడుము). పశుయజ్ఞములకు ప్రతినిధిగ ద్రవ్యమయయజ్ఞములు [illegible] అంగీకరింపఁబడినవి. [illegible]

యజ్ఞశిష్టాశిన స్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,
భుంజతే తే త్వఘం పాపా యే పచ న్త్యాత్మకారణాత్. ౧౩

: ములు, జ్ఞానయజ్ఞములు [illegible] యజ్ఞములే యన్నింటిలోను శ్రేష్ఠములైన వను
: మతియు [illegible] వారుకలోనికి వచ్చినది (గీ. ౪. ౨౩-౩౩). చాతుర్వర్ణ్యము
: నకు [illegible] బడిన కర్మలన్నియు యజ్ఞములే యనియు, సమాజముయొక్క
: యోగక్షేమములను ధారణపోషణలు జరుగుటకు నియజ్ఞకర్మలు, లేక, యజ్ఞ
: చక్రము బాగుగ [illegible] నడిపింపవలయుననియు స్పష్టమగుచున్నది
: (మను. ౧. [illegible] చూడుము). నేయుల [illegible] ముందు [illegible] శ్లోకమునం జెప్పం
: బోవులోక సంగ్రహమును, ఈ యజ్ఞచక్రమును లోక [illegible] ముగనే యున్నవి
: (గీతా. [illegible] ప్ర. ౧౧ చూడుము). [illegible] దేవలోక మనుష్యలోకములయొక్క
: సంగ్రహార్థమై [illegible] నిర్మింపబడిన యీయోగ
: సంగ్రహకార్యకర్మను [illegible] లో నుండుట యావశ్యక మని
: [illegible] చెప్పబడినది. ఈవిషయమే ముందు శ్లోకమున
: స్పష్టముగ నిరూపింపబడినది—]

(౧౩) యజ్ఞము చేయగా మిగిలిన ద్రవ్యమును గ్రహించుశిష్టులు సర్వపాపములనుండి విముక్తులగుదురు. (యజ్ఞమును చేయక) తనకొఱకుమాత్రమే (అన్నమును) వండికొను [illegible] పాపాత్ములు పాపమును భక్షించుచున్నారు.

: [ఋగ్వేదమునందలి ౧౦. ౧౧౭. ౬ మంత్రమునం దీవిషయమే
: చెప్పబడినది. "నార్యమణం పుష్యతి నో సఖాయం కేవలాఘో భవతి
: కేవలాదీ"—"ఎవడు అర్యముని గాని, స్నేహితుని గాని, పోషింపడో,
: తనకొఱకే భుజించుచున్నాడో వాడు పాపి యని చెప్పంగవల
: యును"—అని మంత్రమున కర్థము. అటులే మనుస్మృతియందును—
: "అఘం స కేవలం భుంక్తే యః పచ త్యాత్మకారణాత్, యజ్ఞశిష్టా
: శనం హ్యేత త్సతా మన్నం విధీయతే." (౩. ౧౧౮)—ఎవడు తనకొఱకే
: (అన్నమును) వండుకొనుచున్నాడో వాడు పాపమునే భక్షించుచున్నాడు.
: యజ్ఞమును చేయగా మిగిలిన ద్రవ్యము 'అమృత' మనియు, ఇతరులందఱు
: అను భుజింపగా మిగిలిన ద్రవ్యము (భుక్తశేషము) 'విఘస' మనియు
: (మను. ౩. ౨౮౫) చెప్పబడును గాన వట్టియన్నమే శిష్టులకు ఉచిత మని
: చెప్పబడినది (గీ. ౪. ౩౧ చూడుము). అది యెటులుండిన నిత్య యజ్ఞాది

అన్నా ద్భవంతి భూతాని పర్జన్యా దన్నసంభవః,
యజ్ఞా ద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః. ౧౪
కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్,
తస్మా త్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్. ౧౫

[కర్మలు తిలతండులముల నగ్నిలో వైచి తగులఁబెట్టుటకుఁగాని, స్వర్గమాత్ర ప్రాప్తికొఱకుఁగాని యేల కావో, జగత్తుయొక్క ధారణపోషణములనిమిత్తమై యవి యేల కావలయునో, జగత్తంతయు యజ్ఞముల నెటుల వలంబించి యున్నదో యావిషయ మిప్పు డంతకంటె సుస్పష్టముగ చెప్పుచున్నాఁడు—]

(౧౪) ప్రాణులన్నియు నన్నముచేతనే పుట్టుచున్నవి. అన్నము పర్జన్యుఁడు వర్షించుటవలనఁ పుట్టుచున్నది. పర్జన్యుఁడు యజ్ఞమువలనఁ పుట్టుచున్నాఁడు. కర్మలనుండి యజ్ఞము ఉద్భవిల్లుచున్నది.

[మనుస్మృతియందును మనుజుల కావశ్యకమగు నన్నముయొక్క యుత్పత్తి యిట్లు చెప్పఁబడినది. "యజ్ఞమున నగ్నిలో వేల్వఁబడినయాహుతి సూర్యుని చేరును. సూర్యునివలన (అనఁగా: పరంపరగా యజ్ఞమునుండియే) పర్జన్యుఁడును, పర్జన్యునివలన నన్నమును, నన్నమువలన ప్రజయు నుత్పన్నమగుచున్నది," అని మనుస్మృతిలోఁ జెప్పఁబడినది (మను. ౩. ౭౬); ఈవిషయము మహాభారతమునను నిటులే చెప్పఁబడియున్నది (మ. భా. శాం. ౨౬౨. ౧౧ చూడు). తైత్తిరీయోపనిషత్తునను (౨.౧) నీపరంపర నింతకు పూర్వమునకు నెట్టి, "పరమాత్మనుండి మొదట నాకాశమును, దానినుండి వాయువును, వాయువునుండి యగ్నియును, దానినుండి జలమును, జలమునుండి పృథ్వియును బుట్టఁగా, పృథ్వియందునుండి యోషధులును, ఓషధులయందునుండి యన్నమును, అన్నమునందునుండి పురుషుఁడును బుట్టె" నని చెప్పఁబడినది. కావున దాని ననుసరించియే కర్మపర్యంతము చెప్పఁబడిన సర్వప్రాణులయొక్కయు పూర్వపరంపరను ప్రకృతితోడను, ప్రకృతిని తుదకు శుద్ధమగు నక్షరపరబ్రహ్మముతోడను చేర్చి యిప్పుడు పూర్ణము చేయుచున్నాఁడు.—]

(౧౫) కర్మ, బ్రహ్మమునుండి, అనఁగా: ప్రకృతినుండి పుట్టినదని తెలిసి కొమ్ము. ఈ బ్రహ్మమక్షరమునుండి, అనఁగా: పరమేశ్వరునుండి బయలువెడలి

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః,
అఘాయు రింద్రియారామో మోఘం పార్థ స జీవతి. ౧౬

వది. కాన సర్వగతమగు బ్రహ్మమే యజ్ఞమునం దెప్పుడు వధిష్ఠించి యున్నది (అని తెలిసికొనుము.)

[ఈశ్లోకమందలి 'బ్రహ్మ' శబ్దమునకు 'ప్రకృతి' యని యర్థము చెప్పక కొందఱు 'వేద' మని యర్థము చెప్పుచున్నారు; కాని 'బ్రహ్మము', అనఁగా వేదము పరమేశ్వరునివలన నెలువడిన దను నర్థమీవాక్యమునకు కుదిరినను "సర్వగతమగు బ్రహ్మ యజ్ఞమునం దున్నది" అను వాక్యమునందలి యర్థము నాకంత బాగుగ నగపడదు. కావున "మమ యోనిర్మహద్బ్రహ్మ" (గీ.౧౪.౩) అనుశ్లోకమునందలి 'బ్రహ్మ' పదమునకు ప్రకృతి యని యర్థము కాన తదనుసారముగ 'బ్రహ్మ'శబ్దము నిచట నిక్కడ నిశ్చితము జగత్తునకు మూలభూతమగు ప్రకృతియే యని శంకరాచార్యుల భాష్యమున చెప్పఁబడిన యర్థమే నాకు బాగుగఁ గాన్పించుచున్నది. ఇంతియకాక మహాభారతమున శాంతిపర్వమునం దీయుప్రకరణముననే యున్న "అనుయజ్ఞం జగత్సర్వం యజ్ఞశ్చానుజగత్సదా" (శాం.౨౬౭.౩౪)—యజ్ఞము వెనుక జగత్తును, జగత్తు వెనుక యజ్ఞమును—అని యున్నది. బ్రహ్మ మనఁగా ప్రకృతి యని యర్థము చేసికొనుటచే నీశ్లోకమునకు నీవాక్యము కలియును. కారణమేమన: జగత్తనఁగా ప్రకృతి యని యర్థము. పరమేశ్వరునుండి ప్రకృతియును, త్రిగుణాత్మకప్రకృతినుండి జగత్తునందున్న సర్వకర్మలును నెట్లు నిష్పన్నములగుచున్నవో గీతారహస్యమునందలి యేడు ఎనిమిదియను ప్రకరణములందు సవిస్తరముగఁ జెప్పఁబడినది. అటులే దేవతలు మొదట యజ్ఞములు చేసియే సృష్టించినారని పురుషసూక్తమునందును చెప్పఁబడినది—]

(౧౬) ఓ పార్థా! యిట్లు (జగత్తుయొక్క ధారణార్థమై) ప్రారంభింపఁబడిన చక్రమును (అనఁగా: కర్మలయొక్క,లేక, యజ్ఞములయొక్క ఘటీయంత్రమును) జగత్తునందు ప్రవర్తింపఁజేయనివానియాయుష్యము పాపరూపమయినది. కాన యింద్రియలంపటులయొక్క (అనఁగా: దేవతలకు నియమింపక స్వయముగనే సుఖపడువారియొక్క) జీవనము వ్యర్థమగును.

[బ్రహ్మదేవుని చేతనే—మానవుల చేఁ గాదు—లోకముల ధారణపోషణా

యస్త్వాత్మరతి రేవ స్యా దాత్మతృప్తశ్చ మానవః,
ఆత్మన్యేవ చ సంతుష్ట స్తస్య కార్యం న విద్యతే. ౧౭
నైవ తస్య కృతే నార్థో నాకృతే నేహ కశ్చన,
న చాస్య సర్వభూతేషు కశ్చి దర్థవ్యపాశ్రయః. ౧౮
తస్మా దసక్తః సతతం కార్యం కర్మ సమాచర,
అసక్తో హ్యాచర న్కర్మ పర మాప్నోతి పూరుషః. ౧౯

[ఇట్టి యజ్ఞమయములగు కర్మలు, లేక, చాతుర్వర్ణ్యముయొక్క వృత్తులు సృజింపఁబడినందున సృష్టిక్రమమును ప్రవర్తింపచేయుటయును (శ్లోక. ౧౪), తనకార్యనిర్వాహమును (శ్లోక. ౮) అను రెంటినిమిత్తమును నావృత్తి యావశ్యకమై యున్నది. కాని యజ్ఞచక్రమును నాసక్తితో నడపుట యీ జగత్తునందు చెప్పఁబడును వలవాటులో నున్నదని దీనివలన సిద్ధమైనది; అనఁగా: మీమాంసకులయొక్క, లేక, త్రయీధర్మమందున్న, కర్మకాండను (యజ్ఞచక్రము) గీతాధర్మములయందనాసక్తబుద్ధియనెడు యుక్తిచే నిష్కామముగ నెట్లాచరింపవలసినదియు చెప్పఁబడినది (గీతా. ర. ప్ర. ౧౧. పు. ౨౯౫-౨౯౭ చూడుము); కాని యాత్మజ్ఞానియగు పురుషునకు నిక్కడనే మోక్షము లభించును గాన, నతఁడు సంపాదింపఁదగినదంతయు నతనికి ప్రాప్తించియే యున్నది. ఈ జగత్తునందతఁడేకర్మయు చేయ నక్కఱ లేదనియు, చేయుటవలన హితము కూడ దనియు సన్న్యాసమార్గీయులగు వేదాంతు లనేకుల నెదరు. కావున వారికి గీతలలోని యుత్తరము నిప్పుడు మూఁడు శ్లోకములతో చెప్పుచున్నాఁడు—]

(౧౭) కాని కేవల మాత్మయందే రతుఁడును, ఆత్మయందే తృప్తుఁడును, మరి సంతుష్టుఁడు నైనవానికి (స్వయముగ చెప్పఁదగిన) కార్యము లేదియు వు. (౧౮) కావున నిక్కడ (అనఁగా: ఈ జగత్తునందు) నేవిషయమయి చేయుటవలన నతనికి లాభ మేమియు నుండదు. చేయక పోవుటచే నష్టము నైత ను. సర్వభూతములయందును తనకు స్వయముగ చెప్పఁదగిన యర్థము లేదు నాగియుండవు. (౧౯) తస్మాత్, అనఁగా జ్ఞాని యీరీతిగ నేవిధమగు నపే ం నుండదు గనుక, నీవు సతతము (ఫలమునందు) ఆసక్తి నుంచక (నీయొక్క) కర్మలను తప్పక చేయవలయును. కారణ మేమన: ఆసక్తిని విడచి కర్మ చేయు జ్ఞానికి పరమగతి లభించును.

[౧౭-వ శ్లోకము మొదలు ౧౯-వ శ్లోకమువఱకును టీకాకారులు బహువిపర్యాసముగ నర్థమును చేసిరి. కాన వానికి సరళమగు భావార్థమును మొదట చెప్పుచున్నాము. మూఁడు శ్లోకములును కలసి హేత్వనుమానములతోఁ గూడుకొనిన యొకవాక్యమే యై యున్నది. వీనిలో ౧౭, ౧౮ శ్లోకములయందు జ్ఞాని కర్మ చేయకుండుటకు సామాన్యముగఁ జెప్పఁదగిన కారణముల ననువదించి, దానినిబట్టియే గీత చేయునట్టి యనుమానమే, 'తస్మాత్' అను కారణబోధకశబ్దమును మొదటఁ బ్రయోగించి ౧౯-వ శ్లోకములో వ్రాయఁబడినది; నిద్రించుట, కూర్చుండుట, లేచుట, వేయేల! బ్రతికియుండుట మొదలగు కర్మలు చేయవలదని చెప్పినమాత్రముచే వదలి పెట్టుటకు సాధ్యములైనవి కావు. కాన కర్మలు వదలిపెట్టుటచే నైష్కర్మ్యము సిద్ధింపదు. అనైష్కర్మ్యము, సిద్ధిని సంపాదించుకొనుటకు నైతే ముపాయముగూడ కాదని యీయధ్యాయారంభమున నాలుగైదు శ్లోకములయందు స్పష్టముగఁ జెప్పఁబడినది; కాని, దీనిపై సన్న్యాసమార్గీయులు "నీవు సిద్ధిని సంపాదించుకొనువిషయమై కర్మలను వదలిపెట్టుట లేదు. ఎవ్వరైన నీజగత్తునందు చేయాదంతయు, తనకుఁగాని, లేక, యితరులకుఁగాని లాభము కల్గుటకై చేయుదురు; కాని, మనుజునకు పరమసాధ్యమగు సిద్ధావస్థ, లేక, మోక్షము జ్ఞానికి జ్ఞానముచేతనే ప్రాప్తమగును. కావున తర్వాత నాజ్ఞాని యేమియు సంపాదించుకొన నక్కఱలేదు (శ్లో. ౧౭). అతఁ డేవిషయము నైనను చేసినను చేయకపోయినను నొక్కటియే. లోకోపకారార్థమై యతనిచే కర్మలు చేయఁబడవలయునని యందుమేని, యతఁడు లోకమున వ్యవహరింపవలసినదియు లేదు (శ్లో. ౧౮). కావున నతఁ డేల కర్మ చేయవలయు నని పూర్వపక్షము చేయుదురు; కాని, కర్మను చేయుటయు, చేయకుండుటయు నతనికి సమానమే యైనచో కర్మ చేయఁగూడదను నాగ్రహము మాత్రము నేల యుండవలయును! శాస్త్రమువలన ప్రాప్తములగు కర్మల నన్నింటిని నాగ్రహశూన్యమగు బుద్ధితో చేసి విముక్తుఁడవు కమ్ము. ఈజగత్తునందు జ్ఞానియైనను, నజ్ఞానియైనను కర్మ వదలకపోవుటయు, జ్ఞాని కాకర్మలవలన స్వీయమగు ప్రయోజన మేమియు లేకుండుటయు, పరస్పరవిరుద్ధములుగ కాన్పించును కాని గీతలో నిది యొకగొప్పవిషయముగ తోఁపనందునను, కర్మను వదలిపెట్టుటకు సాధ్యము కానందునను, నాకర్మను [illegible]

నని చెప్పుచున్నది. స్వార్థబుద్ధి యుండక పోవుటచేతనే యిప్పుడు నిష్కామ బుద్ధితో కర్మను చేయవలయును. మఱియు 'తస్మాత్' అనుపదమును జేర్చి ౧౯-వ శ్లోకమునందు యిట్లును కర్మోపదేశము చేయఁబడియుండుటచే దానిని దృఢపఱచుటకునిమిత్తమై, జ్ఞానులందఱిలోను శ్రేష్ఠుఁడగు భగవంతునకు కర్తవ్యమేమియు లేకపోయినను, తర్వాత ౨౨-వ శ్లోకమున నాకర్మలను చేయుచునే యున్నాఁడను దృష్టాంతము చూపఁబడినది. సన్న్యాసమార్గీయులు చెప్పునట్టి జ్ఞానియొక్క స్థితినే బాగుగ విచారించి దానివలనను కర్మసన్న్యాసపక్షము సిద్ధము కానందున, నిష్కామకర్మల జేయుటను చేయవలయు ననుపక్షమే ముఖ్యమైనట్టి యుత్తమమైనదని గీత చెప్పుచున్నదని యిందలి తాత్పర్యము; కాని కర్మ త్యాగమునకున్న యీయుక్తివాదమును, సిద్ధాంతమును, సన్న్యాసమార్గీయులగు టీకాకారులకు సమ్మతము కానందున నై చెప్పఁబడిన కార్యకారణభావమును, మొత్తముపై నర్థసందర్భమును, పిదపఁ జెప్పఁబడిన భగవంతునిదృష్టాంతమును (శ్లో. ౭, ౮, ౯, ౨౨, ౨౫ మొదలగునవి చూడుము), ఈ టీకాకారులు సమర్థించినందున పైమూఁడు శ్లోకములను విడఁదీసి స్వతంత్రములని చెప్పిరి. వానిలో మొదటి రెండు శ్లోకములకును, జ్ఞానికి స్వయముగ కర్తవ్యమేమియు లేకపోవుట యనునది మొదలుగాఁ గలయుపపత్తియే నిందలి ముఖ్యసిద్ధాంతమని యుక్తులు కల్పించి, దాని నాధారముగ జ్ఞానులు కర్మను వదలవలయునని భగవంతుఁడు చెప్పుచున్నాఁడని ప్రతిపాదించిరి. అట్లునేని మూఁడవ (అనఁగా: ౧౯-వ) శ్లోకమునందు "ఆసక్తిని వదలి కర్మలను జేయుము" అని అర్జునునకు వెంటనే చేయఁబడిన యుపదేశము సందర్భశూన్యమగును. కావున నిప్రతిబంధకములను బోఁగొట్టుటకునిమిత్తము కర్మ చేయుమని యర్జునునకు చేయఁబడిన యుపదేశము అజ్ఞానియను నాతనితో చేయఁబడినదని టీకాకారులు సమాధానము చెప్పినారు; కాని యిట్లు చెప్పినను ౧౯-వ శ్లోకమునందలి 'తస్మాత్' అను పదము నిరర్థకమగుటయే గాక, యీయధ్యాయమునందున్న పూర్వాపరసందర్భమునకును, జ్ఞానియాసక్తిని వదలి కర్మలను చేయవలయుననుటకు ప్రదేశములయి యున్న యుపపత్తులకును, భగవంతుఁడు ముందు చెప్పఁబోవు స్వీయదృష్టాంతమునకును, విరోధము సిద్ధమే యగును (గీ. ౨. ౪౭; ౩. ౭, ౩౫; ౪, ౨౩; ౬. ౧; ౧౦. ౬-౯; మఱియు గీ. ర. ప్ర. ౧౧. పు. ౪౪౩-౪౪౭ చూడుము). ఇట్లుగాక, కర్మనుచేసినను, నిష్కర్మయోగమా

మున [illegible] బంధకము కాదో (గీ. ౨. ౯౯) యాకర్మయోగముయొక్క విశేషణమే, యీయుద్యానముననంగ [illegible], నావివేచన యొక్క [illegible] "కర్మలను [illegible] చేయుట యుత్తమ" మని [illegible] [illegible] విషయ [illegible] కాదా [illegible] యొక్క [illegible] కర్మలు [illegible] చెప్పబడినది. ముక్తు [illegible] —

"[illegible]
[illegible]"

"[illegible] చెప్పబడినది [illegible] (యోగ. [illegible]) [illegible] —

"[illegible]
[illegible]"

"[illegible] కర్మల [illegible] చెప్పబడినది (యోగ. [illegible]) [illegible] "[illegible]" [illegible] —
[illegible] (యోగ. [illegible]) [illegible] —

"[illegible]
[illegible]."

కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః,
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి. ౨౦

"ఇతరములను [illegible] వ్రలతో [illegible] నరేను చేయుతగినపని యేమియు నుండదు. ఈ కారణముచేతనే (అసక్తః) [illegible] కర్తవ్యముల నసక్త బుద్ధితో చేయుచుండుము" అను అర్థముగల శ్లోకము కలదు (గణేశగీత ౨-౧౯). [illegible] ప్రశ్నయమువారు [illegible] యీ యభిప్రాయశ్లోకములను [illegible] వైన [illegible] ముగ నున్నట్లు కాన్పించుచున్నది. గీతలో [illegible] యీ యభిప్రాయశ్లోకములను ప్రత్యేకించి విడివిడియుమంత యు [illegible] శ్లోకము [illegible] చెప్పఁబడినది. దానియందలి [illegible] యేమియు సందేహము లేదు. గీతయం దున్న యీ [illegible] (మార్గము) యందు బౌద్ధ [illegible] (గీ. ర. పు. ౭[illegible] మఱియు ౭[illegible] చూడుము). [illegible] జ్ఞానులకు స్వార్థము లేకపోయినంతమాత్రముచే [illegible] కర్తవ్యమును నిష్కామబుద్ధితో చేయుట యను నిష్కామకర్మమోక్ష మునకు ప్రతిబంధకము కాకపోవుటయే కాక దానిమూలముననే సిద్ధి కలుగు నని [illegible] బలపఱచుటకై యిప్పుడు దృష్టాంతమును చెప్పుచున్నాడు.—]

(౨౦) జనకాదులచే నిట్లే కర్మలచేతనే సిద్ధి సంపాదింపఁబడినది. అట్లు లోకసంగ్రహదృష్టితో కర్మ చేయుటయు నీ కుచితమైన పని.

[నిష్కామకర్మలచే కలుగు [illegible] యను నుదాహరణ మీశ్లోకమున [illegible] చెప్పఁబడినది. [illegible] మొదలు [illegible] ప్రతిపాదిత [illegible] పఁబడినది. జ్ఞానులకు లోకులతో నేమియు ప్రయోజనము లేకపోయినను కర్మ చేయుట తప్పనందున వారు నిష్కామకర్మను చేయవలయునని [illegible] యున్నది; కాని కర్మ చేయుట తప్పదను సిద్ధాంతము [illegible] సామాన్యులకు [illegible] ముచే [illegible]. [illegible] పరిహార్య ముగుట [illegible] కర్మ చేయవలయునని [illegible] ప్రయోజన మేమియు లేదనుటయు స్పష్టముగనే యున్నది. కాని లోకసంగ్రహ మునకు తాము కర్మ చేయుటయనునది జ్ఞానులకును మిక్కిలి గొప్పసంగతి

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే. ౨౧

[illegible] నిరూపించుట [illegible] పరిచేసినది. [illegible] పదములకు [illegible] ముగు [illegible]

(౨౧) శ్రేష్ఠుడు [illegible]

[illegible]

న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నానవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి. ౨౨

యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౨౩

ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహమ్,
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః. ౨౪

[illegible] విరుద్ధముగా [illegible]. కాబట్టి [illegible] ఉదాహరణముచే భగ[illegible] బాగుగ స్పష్టము చేయుచున్నారు.—]

(౨౨) ఓ పార్థా! నాకు ముల్లోకములలో కర్తవ్యము లేదు; ఇదివరలో లేనిదియు, ఇప్పుడు [illegible] పొందవలసినదియు నాకు [illegible] లేదు. అయినను నేను కర్మలను [illegible] చేయుచున్నాను. (౨౩) ఏలయన నేను ఓ పార్థా! [illegible] కర్మలను [illegible] చేయక పోయితినేని మనుజులు అన్ని విధముల నా మార్గమునే అనుసరింతురు. (౨౪) నేను కర్మలను చేయక పోయితినేని యీ లోకములు ఉత్సన్నములగును. నేను సంకరము చేయువాడ నగుదును. [illegible] ప్రజలకు [illegible] కలుగును.

[illegible] శ్రీకృష్ణ [illegible] ఉదాహరణము [illegible] శ్లోకములు [illegible] బాగుగ స్పష్టము చేసెను. [illegible] కర్తవ్యమేమియు లేకపోయినను [illegible] ౧౭-౧౯ శ్లోకములలో [illegible] పూర్ణముగ [illegible] యున్నాడు. [illegible] (గీ. ర. [illegible] చూడుము). [illegible] చెడిపోయినను, [illegible] సాంఖ్యమార్గీయులు [illegible] కర్మయోగమార్గీయులు [illegible] పోయినను, శ్రీకృష్ణ [illegible] ప్రాప్తములగు [illegible]. ఇదియే యీ రెండు మార్గముల యందును ముందు గొప్పభేదము (గీ. ర. ప్ర. ౧౧. పు. ౪౯౭ చూడుము).

> సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
> కుర్యాద్విద్వాంస్తథాసక్తః చికీర్షుర్లోకసంగ్రహమ్. ౨౫
> న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసంగినామ్,
> జోషయేత్సర్వకర్మాణి విద్వాన్ యుక్తః సమాచరన్. ౨౬

: భగవంతుఁడు తాను కర్మలను చేయుచున్నట్లు చెప్పియే యున్నాఁడు. ఇప్పుడు జ్ఞానియొక్కగాని, అజ్ఞానియొక్కయు కర్మయందలి భేదమును వివరించి అజ్ఞానులను [illegible] జ్ఞాని [illegible] నేమి చేయవలయునో చెప్పుచున్నాఁడు—

(౨౫) కాని [illegible] లోకసంగ్రహము చేయవలయునని తలఁచుచున్న జ్ఞాని (విద్వాంసుఁడు) కర్మయందు [illegible] అజ్ఞానులవలెనే కర్మ చేయును; కాని [illegible]. (౨౬) కర్మలయం దాసక్తులగు అజ్ఞానుల బుద్ధిని జ్ఞాని చెదరఁగొట్టరాదు. (తాను) యుక్తుఁడై, అనఁగా యోగయుక్తుఁడై, సర్వకర్మలను [illegible] వారు [illegible] సంతోషపూర్వకముగ [illegible] కర్మలను చేయునట్లు చేయవలెను.

: [అజ్ఞానుల బుద్ధిని చెదరఁగొట్టరాదు అని యీశ్లోకముయొక్క అర్థము. [illegible] ముందు [illegible] శ్లోకమున [illegible] చెప్పెను; కాని [illegible] లోకసంగ్రహమనఁగా [illegible] యీశ్లోకమున [illegible] కాదు. [illegible] శ్లోకమున జ్ఞాని లోకసంగ్రహమును [illegible] చెప్పఁబడెను. మఱియు లోకసంగ్రహమున [illegible]; "లోకసంగ్రహము [illegible] జ్ఞాని కర్మ [illegible] కాదు. [illegible] జ్ఞానము కలుగకపోవుట [illegible]" [illegible] భగవంతుఁడు [illegible] సర్వభూతహితమునకు [illegible] (సాంఖ్యశాస్త్రము [illegible]) [illegible] జ్ఞానమును మాత్రమే [illegible] సన్మార్గమును సమర్థించుటకొఱకే యీబ్రహ్మజ్ఞానమును [illegible]. మఱియు "ఒకజ్ఞాని యిట్లు చెప్పుచున్నాఁడు" అని [illegible] మాత్రమే చెప్పుటకు [illegible]. [illegible] జ్ఞాని [illegible] కర్మలను వదలివేయుటవలన అజ్ఞానులు నిరుద్యోగులగుటకు నది యొకదృష్టాంత మగును. లోకు లీవిధముగ [illegible], వ్యర్థులును, నిరుద్యోగులును

ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః,
అహంకార విమూఢాత్మా కర్తాహ మితిమన్యతే. ౨౭

నగుటయే బుద్ధిభేద మని [illegible] బడినది. మఱియు లోకులబుద్ధి కిట్లు భేదము [illegible] జ్ఞాని [illegible] కాదు. కావన జ్ఞాను లగువారు లోకసంగ్రహార్థము, [illegible] లోకులను [illegible] తులనుగను, సదా [illegible] చేయుటయు, తాము [illegible] దుండి [illegible], [illegible] లోకు [illegible] యీ [illegible] గీతయం [illegible] సిద్ధాంతము చేయబడినది (గీతా. [illegible] చూడు.); [illegible] యీ యభిప్రాయము [illegible] జ్ఞాను [illegible] కర్మలను చేయువలయు [illegible], జ్ఞాను [illegible] కర్మలను చేయువారై [illegible] నసేవు లని టీకాకారు [illegible] వ్యాఖ్యానము చేయుచు [illegible] చెప్పుటకే కాని, లోకుల [illegible] జ్ఞానులగ [illegible] కర్మ [illegible] కాని [illegible] చేయగూడదని [illegible] లోకసంగ్రహము [illegible] ముగ [illegible] కాని గీతయం [illegible] తాత్పర్యము [illegible] గీతయం [illegible] కార్యము [illegible], లోకుల [illegible] చేయుటయే కాక, యుక్తమగు [illegible] జ్ఞానులు [illegible] కర్మలను [illegible] (గీతా [illegible] ప్ర. ౧౧. ౧౨. చూడు). [illegible] లోకసంగ్రహ [illegible] జ్ఞాని [illegible] కలుగుచున్నను. కాని జ్ఞానియు, అజ్ఞానియు సంసా [illegible] మేమైనదియు [illegible] చెప్పుచున్నాడు].

(౨౭) ప్రకృతియొక్క (సత్త్వము, రజస్సు, తమస్సు అను) గుణములచే సర్వ విధములగు కర్మలును [illegible], అజ్ఞాని యహంకారముచే 'నేను కర్త'

తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః,
గుణాగుణేషు వర్తంత ఇతి మత్వా న సజ్జతే. ౨౮
ప్రకృతేర్గుణసంమూఢాః సజ్జంతే గుణకర్మసు,
తానకృత్స్నవిదో మందాన్ కృత్స్నవిన్న విచాలయేత్. ౨౯

[illegible]

[illegible]

§§ మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా,
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః. 30

§§ యే మే మతమిదం నిత్యమనుతిష్ఠంతి మానవాః,
శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి కర్మభిః. 31

యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతమ్,
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః. 32

§§ సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి,
ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి. 33

(30) (కావున ఓ అర్జునా!) అధ్యాత్మబుద్ధితో సర్వకర్మల నాకు సమర్పణము చేసి (ఫలముయొక్క) ఆశను, మమత్వమును విడిచి, నిశ్చింతుడవై యుద్ధమును చేయుము.

[ఈ యుపదేశానుసారముగ నాచరించినచో నేమి ఫలము కల్గునదియు, ఆచరింపకపోయిన నేమియగు [illegible] ననుదియు నిప్పుడు చెప్పుచున్నాడు—]

(31) దోషములెంచక శ్రద్ధావంతులై నా యీ యుపదేశానుసారముగ నిత్యమును కర్మల నాచరించువారు కూడను కర్మబంధముల నుండి ముక్తులగుదురు. (32) కాని యసూయాయుక్తులవారలై యీ నామతము నాచరింపనివారు సర్వజ్ఞానవిమూఢులై, అనగా: మూర్ఖులై నాశమగుదురని తెలిసికొనుము.

[జ్ఞానయుక్తబుద్ధితో కర్మల నన్నింటిని చేయుమని ప్రవృత్తిమార్గమే శ్రేయస్కరమని [illegible] ప్రవృత్తిమార్గము [illegible] ప్రతిపాద్యమగుచున్నది. [illegible] కర్మయోగనిరూపణమును పూర్తి చేయుటకై ప్రకృతియొక్క ప్రాబల్యమును, దాని నిరోధించుటకై యింద్రియనిగ్రహమును గూర్చి చెప్పుచున్నాడు—]

(33) జ్ఞానియగు పురుషుడు స్వభావానుసారముగనే ప్రవర్తించుచున్నాడు. సర్వభూతములును (తమతమ) ప్రకృతి ననుసరించియే ప్రవర్తించు

ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ,
తయోర్న వశమాగచ్ఛేత్ తౌ హ్యస్య పరిపంథినౌ. ౩౪

[illegible] (౩౪) ప్రతీంద్రియమున [illegible] రాగద్వేషములు (రెండును) వ్యవస్థితములై యుండును, [illegible]

[illegible]

§§ శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్,
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః. 35

: చెప్పినటుల, బుద్ధులను బట్టి [illegible] విశేష [illegible] కలదు; కాని యింద్రియ
: ములను [illegible] త్యాగము చేయక నిష్కామ
: బుద్ధితో [illegible] చేయవలయునని నిర్ణయమయినను, జ్ఞాని యుద్ధము
: వంటి [illegible] , [illegible] , వ్యాపా
: రము, [illegible] కర్మలను
: [illegible] కాదని [illegible]
: [illegible] —]

(35) [illegible] దాని
[illegible] , [illegible] , విగుణము,
[illegible] స్వధర్మానుసార
ముగ [illegible] (కాని) పరధర్మము
[illegible].

: [స్వధర్మ [illegible] చాతుర్వర్ణ్య [illegible] ముగ
: [illegible] శాస్త్రము [illegible] వ్యాపార [illegible] . మాక్ష
: [illegible] చాతుర్వర్ణ్య [illegible] యొక్క
: [illegible] (గీ. [illegible]) శాస్త్రకారులచే
: [illegible] జ్ఞాను లయినను వారు
: [illegible] కర్మాచరణము
: కలదు. [illegible] శాస్త్ర [illegible] యుక్తము కాదని
: [illegible] (గీతా. [illegible])
: [illegible]) "[illegible]" అని
: [illegible] . చాతుర్వర్ణ్య
: [illegible] లలో
: [illegible] చేయుట
: [illegible] శ్రేయస్కర
: [illegible] . కాబట్టి చాతుర్వర్ణ్యవ్యవస్థను బట్టి
: [illegible] . [illegible] !

అర్జున ఉవాచ.

§§ అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః,
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః. ౩౬

శ్రీభగవానువాచ.

కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః,
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్. ౩౭

[illegible]

(౩౭) [illegible]

ధూమే నావ్రియతే వహ్ని ర్యథాఽఽదర్శో మలేనచ,
యథోల్బే నావృతో గర్భ స్తథా తే నేద మావృతమ్. ౩౮
ఆవృతం జ్ఞాన మేతేన జ్ఞానినో నిత్యవైరిణా,
కామరూపేణ కౌంతేయ దుష్పూరే ణానలేన చ. ౩౯
ఇంద్రియాణి మనో బుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే,
ఏతై ర్విమోహయ త్యేష జ్ఞాన మావృత్య దేహినమ్. ౪౦
తస్మా త్త్వ మింద్రియా ణ్యాదౌ నియమ్య భరతర్షభ,
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్. ౪౧
ఇంద్రియాణి పరా ణ్యాహు రింద్రియేభ్యః పరం మనః,
మనసస్తు పరా బుద్ధి ర్యో బుద్ధేః పరతస్తు సః. ౪౨

...లదియు, మిక్కిలి పాపియు, క్రోధముగ పరిణమించునదియు నగు ఈ కామమే శత్రువని యెరుంగుము (౩౭) పొగచే నగ్నియు, ముఱికిచే నద్దమును గప్పఁబడి నట్లును, మావిచే గర్భము ఆవరింపఁబడినట్లును దీనిచే నీ సమస్తము నావరింపఁబడి యున్నది. (౩౮) ఓ కౌంతేయా! [illegible] పూరింపరానిదియు, జ్ఞానికి నిత్యవైరియు, కామరూపము నైనయీ యగ్నిచే జ్ఞాన మప్పుడు నావరింపఁబడియున్నది.

[“న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి, హవిషా కృష్ణ వర్త్మేవ భూయ ఏవాభివర్ధతే” (మను. ౨. ౯౪) — కామము కామముల [illegible] శాంతింపదు; [illegible] అని మనువు చెప్పిన శ్లోకమున కీ యనువాదమే యయి యున్నది. (గీతా. ర. ప్ర. ౫. పృ. ౧౨౩. చూడు.]

(౪౦) ఇంద్రియములును, మనస్సును, బుద్ధియు ననునవి దీనికి నధిష్ఠానము లని, అనఁగా వాసస్థానములని, చెప్పఁబడినవి. ఇది వీని యాధారముచే జ్ఞానము నావరించి మనుష్యునకు మోహము గలుగఁజేయుచున్నది. (౪౧) కాన భరతశ్రేష్ఠా! ఇంద్రియములను మొదట నిగ్రహించుకొని, జ్ఞానమును(అధ్యాత్మమును), విజ్ఞానమును (విశిష్టమగు జ్ఞానమును) నశింపఁజేయు నీ పాపిని నీవు సమూలముగ నశింపఁజేయుము.

(౪౨) ఇప్పుడేమని చెప్పుచున్నాఁ డనఁగా: (స్థూలమగు బాహ్యపదార్థము

ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మాన మాత్మనా,
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్. ౪౩

అనుబట్టి యీ పదార్థములను తెలిసికొన [illegible]) ఇంద్రియములు పరములు, అనగా: శ్రేష్ఠములు; ఇంద్రియములకంటె శ్రేష్ఠమైనది మనస్సు; మనస్సుకంటెను శ్రేష్ఠమైనది (వ్యవసాయాత్మికమగు) బుద్ధి; బుద్ధికంటెను శ్రేష్ఠమైనది [illegible] (౪౨).(౪౩) ఓ మహాబాహూ! [illegible] బుద్ధికి [illegible] తెలిసికొని [illegible] కామరూపమగు శత్రువును సంహరింపుము.

[కామము [illegible]

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే కర్మయోగో నామ
తృతీయోఽధ్యాయః. 3.

[illegible] కర్మల చెప్పి [illegible]ము విస్తరింప [illegible] గీతలయందలి యధ్యాయము [illegible]

ఈ [illegible] గానముచే [illegible] (చెప్పబడిన) ఉపనిషత్తులందు బ్రహ్మవిద్యా [illegible] యోగ — [illegible] కర్మయోగ — శాస్త్రమందలి శ్రీకృష్ణార్జునుల సంవాదమున [illegible] కర్మయోగ మనుపేరు గల మూడవయధ్యాయము సమాప్తము.

చతుర్థోఽధ్యాయః.

శ్రీ భగవానువాచ.

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్,
వివస్వాన్మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్. ౧

ఏవం పరంపరాప్రాప్తమిమం రాజర్షయో విదుః,
స కాలేనేహ మహతా యోగో నష్టః పరంతప. ౨

స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః,
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్. 3

[illegible]

శ్రీ భగవంతుడు చెప్పుచున్నాడు.—(౧) అవ్యయమును, అనగా ఎప్పుడును నశింపనిదియు, లేక, [illegible] యోగమును నేను వివస్వంతునకు, అనగా సూర్యునకు చెప్పితిని. వివస్వంతుడు (సూర్యుడు) మనువునకు చెప్పెను. మనువు ([illegible]) ఇక్ష్వాకునకు చెప్పెను. (౨) ఈ పరంపరగా ప్రాప్తమైన (యోగమును) రాజర్షులు తెలిసికొనిరి. శత్రుతాపనా! (అర్జునా!) [illegible] ఆ యోగము లోకమునందు నశించెను. (3) ఆ (సర్వరహస్యములలో)ను ఉత్తమమైనది [illegible]

మార్గమే) నీవు నాకు భక్తుఁడవును, స్నేహితుఁడవును కాన నీకిప్పు డుపదేశించితిని.

[ఈమూఁడుశ్లోకములందును యోగ మనుపదముచే సాంఖ్యము, యోగము అను జీవితకాలమును గడుపుటకై చెప్పఁబడిన రెండుమార్గములలో యోగ మన: కర్మయోగము (సామ్యబుద్ధితో కర్మలు చేయుమార్గము) అను నర్థమే యుద్దేశింపఁబడినదని గీతారహస్యమునందలి [illegible] ప్రకరణము నందు (పు. [illegible]) నేను నిరూపించితిని. గీతలయందు మనకుఁ జెప్పఁబడినయీమార్గముయొక్క పరంపర యీమార్గముయొక్క మూలమును తెలిసికొనుటకు మిక్కిలి ముఖ్యమైన [illegible] దాని [illegible] మహాభారతాంతర్గత మైన నారాయణీయోపాఖ్యానమునందు నిరూపింపఁబడిన భాగవతధర్మములలో [illegible] మొదట [illegible] చెప్పఁబడినది—

> [illegible]
> [illegible]
> ఏవమేష మహాన్ ధర్మః స తే పూర్వం నృపోత్తమ,
> కథితో హరిగీతాసు సమాసవిధికల్పితః.

"[illegible] మహాధర్మమే [illegible] పూర్వము హరిగీతలయందు, అనఁగా: భగవద్గీతలయందు సమాసవిధి [illegible] చెప్పఁబడినది." అని [illegible] జనమేజయునకుఁ జెప్పెనని మహాభారతమున నున్నది (మ. భా. శాం. [illegible]. ౯,౧౦). [illegible] "యుక్తమునందు [illegible] చెప్పఁబడిన" దని మరల చెప్పఁబడినది (మహా. భా. [illegible]). దీనిని బట్టి గీతలయందున్న యోగము, అనఁగా కర్మయోగము భాగవతధర్మములయందున్నదని స్పష్టమగుచున్నది (గీతా. ర. పు. [illegible]). గ్రంథ [illegible] గీతలయందు దానిసంప్రదాయపరంపర [illegible] నుండియు చెప్పఁబడలేదు; వివస్వంతుఁడు, మను వు, ఇక్ష్వాకువు [illegible] మాత్రమే చెప్పఁబడినది. దీనికి నిజమగునర్థము నారాయణీయధర్మములయొక్క పరంపర నందు చూచినచో స్పష్టమగును. అందు బ్రహ్మ

[illegible]

[illegible]

[illegible]

అర్జున ఉవాచ.

§§ అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః,
కథ మేత ద్విజానీయాం త్వ మాదౌ ప్రోక్తవా నితి. ౪

[illegible]

అర్జును డిట్లు అడిగెను:— (౪) [illegible]

[illegible]

శ్రీభగవానువాచ.

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున,
తా న్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప. ౫
అజో౽పి స న్నవ్యయాత్మా భూతానా మీశ్వరో౽పి సన్,
ప్రకృతిం స్వా మధిష్ఠాయ సంభవా మ్యాత్మమాయయా. ౬

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు—(౫) ఓయర్జునా! నీవు నేనును ననేక జన్మములెత్తితిమి. వాని నన్నింటిని నేనెఱుంగుదును. ఓపరంతపా! నీ వెఱుంగవు. (ఇదియే మన యిద్దఱకును గలభేదము). (౬) నేను (సర్వ) భూతములకును నధిపతిని; జన్మవిరహితుఁడను; కాని నాయొక్క యాత్మస్వరూపము మార్పును వికారమును బొందకపోయినను, నాయొక్క ప్రకృతినే యధిష్ఠించి నే నామాయచే జన్మించుచున్నాఁడను.

[ఈశ్లోకములందున్న యధ్యాత్మజ్ఞానమునందు కాపిలసాంఖ్యము, వేదాంతము యనుదిరువురుమతములయొక్క సంబంధమే చెప్పఁబడినది. ప్రకృతి స్వయముగ నే సృష్టిని నిర్మించుచున్నదని సాంఖ్యులమతము; కాని వేదాంతుల ప్రకృతియనునది పరమేశ్వరునియొక్క యొకవిధమగు స్వరూపమని యందురు. కాన ప్రకృతిని పరమేశ్వరుఁ డధిష్ఠించియున్నాఁడనఁగా, ప్రకృతినుండి వ్యక్తసృష్టి నిర్మింపఁబడినదని యర్థమని చెప్పుచున్నారు. ఈయవ్యక్తస్వరూపమునుండి జగత్తంతను నిర్మించునట్టి పరమేశ్వరునియొక్క యచింత్యశక్తికే 'మాయ' యని భగవద్గీతయందు చెప్పఁబడినది. ఇటులే శ్వేతాశ్వతరోపనిషత్తునందును "మాయాం తు ప్రకృతిం విద్యా న్మాయినం తు మహేశ్వరం" అనఁగా: "ప్రకృతి యనునదియే మాయ. పరమేశ్వరుఁ డినమాయకు నధిపతి" (శ్వే. ౪. ౧౦), మఱియు "అస్మా న్మాయీ సృజతే విశ్వ మేతత్"—దీనినుండి మాయయొక్క యధిపతి సృష్టిని జేయుచున్నాఁడు (శ్వే. ౪. ౯), అని చెప్పఁబడినది. ప్రకృతిని మాయ యని యేల యందురు? ఈమాయయొక్క స్వరూప మేమి? మాయచే సృష్టి యెట్లు పుట్టునది యెట్టిదిమి? అనువాని మొదలగు ప్రశ్నలు మిక్కిలి సుస్పష్టముగ గీతారహస్యమునందలి ౯-వ ప్రకరణమునందు వర్ణింపఁబడినవి. అవ్యక్తుఁడగు పరమేశ్వరుఁడు వ్యక్తుఁ డెటులగు చున్నాఁడో, అనఁగా: కర్మ లెట్లుకల్పనముచేనట్లు కొన్పించుచున్నాఁడో,

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత,
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్. ౭
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. ౮
§§ జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః,
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున. ౯

చెప్పి, యీపరమేశ్వరుఁడేల యెప్పు డెట్లు చేయుచున్నాఁడో దానిని స్పష్టము చేయుచున్నాఁడు—].

(౭) ఓ భారతా! ఎప్పు డెప్పుడు ధర్మము చెడి యధర్మము ప్రబలమగుచున్నదో యప్పు డప్పుడు నేను స్వయముగ జన్మము (అవతారమును) నెత్తుచున్నాను. (౮) సాధువుల సంరక్షణకొఱకును దుష్టుల నాశముచేయుటకొఱకును, ప్రతియుగమునందును, ధర్మసంస్థాపనముఁ జేయుటకును జన్మించుచున్నాను.

[ఈ రెండుశ్లోకములయందును 'ధర్మ' శబ్దమునకు కేవల పారలౌకికమగు వైదిక ధర్మ మనియే యర్థము కాదు. చాతుర్వర్ణ్యముల ధర్మములు, న్యాయము, నీతి, మొదలగువిషయములును దానియందు ముఖ్యముగఁ జేరును. జగత్తునందన్యాయము, అనీతి, దుష్టత్వము, విచ్చలవిడి యంతటను వ్యాపించి సాధువులకు వంచనయు దుష్టులకు ప్రోత్సాహమును బయల్వెడలు నేని తాను నిర్మించిన జగత్తుయొక్క కట్టుబాటును స్థిరముగ నిల్పవలయుననియు, ఆజగత్తునకు కల్యాణము కావలయు ననియు, తేజశ్శాలియు, పరాక్రమశాలియు నగుపురుషుఁడుగ (గీ. ౧౦. ౪౧) నవతారము నెత్తి భగవంతుఁడు సమాజముయొక్క చెడిపోయినదానిని తిరిగి బాగుగ జేయుచున్నాఁ డని యీశ్లోకముయొక్క తాత్పర్యము. ఈరీతిగ నవతారము నెత్తి భగవంతుఁడు చేయుచున్న పనికే 'లోకసంగ్రహ' మని మఱియొకపేరు. ఈపని నాత్మజ్ఞాను లగువారు వైగము, యథాశక్తిగను, యథాధికారముగను చేయవలయు నని వెనుకటి యధ్యాయమునందు చెప్పఁబడినది (గీ. ౩. ౨౦). పరమేశ్వరుఁ డెప్పు డవతారము నెందుల కెత్తునో చెప్పఁబడినది. ఇప్పు డీతత్త్వము నెఱింగి యీరీతిగ మెలఁగుచున్నవారికిఁ గల్గుగతిని చెప్పుచున్నాఁడు:—]

(౯) ఓ యర్జునా! నాయొక్క యిట్టిదివ్యము లగుజన్మకర్మలయందు దున్న తత్త్వమును తెలిసికొనువాఁడు దేహత్యాగానంతరమునందు తిరిగి జన్మము నెత్త

వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః,
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః. ౧౦

§§ యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౧౧

నాలో ఐక్యము నొందును. (౧౦) రాగమును, భయమును, క్రోధమును, పోఁగొట్టుకొని మత్పరాయణులయి నన్నాశ్రయించిన యనేకు లట్లు జ్ఞానరూప మగు తపస్సుచే శుద్ధులై నాలో ఐక్యము నొందిరి.

[భగవంతునియొక్క దివ్యజన్మమును తెలిసికొనుటకు, సాక్షాత్తుగ [illegible] —]

(౧౧) ఎవరు నన్ను ఏ ప్రకారముగ భజించుచున్నారో వారికి నేను తదనుసారముగనే ఫలము నిచ్చుచున్నాను. ఓ పార్థా! ఏ విధమున మనుష్యులు నాయొక్క మార్గమునే అనుసరించి వచ్చుచుందురు.

[మమ వర్త్మానువర్తంతే.." మొదలగు ఈ యుత్తరార్థము పూర్వము వచ్చెను (3. ౨3) కొంచెము భిన్న [illegible] చెప్పఁబడినది.

కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః,
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా. ౧౨
§§ చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః,
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్. ౧౩

దానివలన గీతలయొక్క పూర్వాపరసందర్భానుసారముగ నర్థ మెట్లు చేయవలెనో [illegible] తెలిసికొనవచ్చును. అది యట్లుండనిమ్ము; ఏమార్గమున బోయినను పరమేశ్వరుని పొందుటయే నిశ్చయమైనయెడల జనులనేకమార్గముల నేల పోవుచున్నారో చెప్పుచున్నాడు—]

(౧౨) (కర్మబంధనముయొక్క నాశమును కోరువారికే గాక, కేవల) కర్మఫలమును గోరు లోకము ఇచట (ఈ) కర్మఫలము మనుష్యలోకమునందు శీఘ్రముగనే ప్రాప్తమగును. కావున నిహలోకమున దేవతలను పూజించుచున్నారు.

[ఈవిషయము [illegible] గీతాధ్యాయమున మరల జేయబడును (గీ. ౭. ౨౧, ౨౨ చూడుము). పరమేశ్వరారాధనచే నిత్యసుఖఫలము మోక్షము కావున దానికొఱకు [illegible], [illegible], నేకాంతము - గుణోపాసన [illegible] పూర్ణముగ నెరవేర్చినప్పుడే ప్రాప్తమగును; కాని యింత మానవలోకమున [illegible], [illegible] మిక్కిలి యాలస్యముగ [illegible]. [illegible] యజ్ఞయాగముయొక్క ఫలము, అనగా: కర్మల ఫలము ఈ లోకమునందే యిప్పుడో యొకప్పుడో కావలసియుండును. కావున [illegible] దేవతల [illegible], అనగా: దేవతల నుపాసించవలెనని, యీలోకమునకు [illegible] (గీతార. ప్ర. ౧౩. పు. [illegible]). కాని, యిట్టియుపాసన [illegible] పరమేశ్వరుని యొక్క పూజయే. ఈమార్గము క్రమముగ [illegible] పర్యవసానమందు నిష్కామబుద్ధిగ [illegible] మోక్షము గల్గునని దైవిము గీతయందు చెప్పబడినది (గీ. ౭. ౧౯). ధర్మసంస్థాపనము చేయుటకై పరమేశ్వరుడవతరించు చున్నాడని పూర్వము చెప్పబడినది. ధర్మసంస్థాపనము చేయుటకు నేమి [illegible] యిప్పుడు సంక్షేపముగ చెప్పుచున్నాడు—]

(౧౩) బ్రాహ్మణుడు, క్షత్రియుడు, వైశ్యుడు, శూద్రుడు అనువాల్గు వర్ణముల వ్యవస్థను గుణములయొక్కయు, కర్మలయొక్కయు భేదమునుబట్టి నేనే [illegible]జించితిని. నేను దానికి కర్తను అయినను, అకర్తను, అనగా: దానిని చేయని [illegible]వ్యయుడను నన్ను నని తెలిసికొనుము.

న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే. ౧౪
ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః,
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్. ౧౫

[illegible] (గీ. ౫.౧౪ చూడుము). "[illegible]" అని [illegible] (గీ. ౧౩. ౧౪) [illegible] (౧౮. ౫౧–౬౧) [illegible] —]

(౧౪) [illegible] కర్మఫలము [illegible] సాధింప లేరవు.

[illegible] —]

(౧౫) [illegible] చేయుము.

[illegible] కర్మ [illegible] కాని కర్మలు

§§ కిం కర్మ కి మకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః,
తత్తే కర్మ ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్. ౧౬
కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః,
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః. ౧౭

[విడిచి పెట్టుటచే (అనగా: అకర్మచేత నే) మోక్షము గల్గునని సన్న్యాసమార్గీయులు చెప్పుటకు కారణమేమి యని సందేహము గల్గును. కాన, కర్మయేదియో, అకర్మయేదియో నిశ్చయముగ చెప్పవలెనని యకర్మ యనగా కర్మత్యాగము కాదనియు, నిష్కామకర్మనే యకర్మ యని యనవలెననియు గూడ రెండు శ్లోకములందు సిద్ధాంతము చేయుచున్నాడు—]

(౧౬) కర్మయేది, అకర్మయేది యని నిశ్చయించుటయందు బుద్ధిమంతులు కూడ భ్రమపడుదురు; కాని దేని నెరిగినచో పాపమునుండి ముక్తుడవగుదువో యా కర్మను నీకు చెప్పుచున్నాను.

['అకర్మ' యనుపదము నఞ్ సమాసము. దానియందున్న అ—నఞ్ అనుదానికి వ్యాకరణమునుబట్టి, 'అభావము', లేక, 'అప్రాశస్త్యము' అను రెండర్థములు చెప్పవచ్చును. ఈ యర్థములు రెండును నిర్విశేషితములు కావని చెప్పుట సాధ్యము కాదు. అయినను గీతాశ్లోకము నందు 'అకర్మ' యని కర్మయొక్క అభావమునకే యర్థము చెప్పబడి యుండుటచే, ఈశ్లోకమునందలి యకర్మశబ్దమునకు సన్న్యాసమార్గీయులు 'కర్మలయొక్క స్వరూపత్యాగ' మని చెప్పినట్టి కర్మత్యాగమే యొక్కటే ముఖ్యముగ గ్రహింపబడినది. కేవలము సన్న్యాసమార్గీయులు చెప్పినయట్టి కర్మలను విడిచిపెట్టుట నిజమునకు 'అకర్మ' కానేరదు. దానికి కారణము వేఱుగ నున్నదని నిరూపించుటకే యీ ప్రకరణమునందు శ్లోకములో చెప్పబడినట్లు కాన్పించుచున్నది.]

(౧౭) కర్మయొక్క గతి గహనము; (కాన) ముందుగ కర్మ యనగా నేమి వికర్మ (విపరీతమైనకర్మ) యనగా నేమియో, అకర్మ (కర్మలను చేయకపోవుట)

కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః,
స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్. ౧౮

యను శ్లోకము నెఱిఁగికొనవలయును. (౧౮) కర్మయందకర్మమునియు, అకర్మయందు కర్మమునియు నెవనికిఁ దోఁచునో యాపురుషుఁడు మనుష్యులందఱిలోను జ్ఞానియు, యుక్తుఁడు, అనఁగా: యోగయుక్తుఁడును, సర్వకర్మలను చేయుచున్నవాఁడును నగును.

[ఈ శ్లోకమునందును, దీనితర్వాతనున్న [illegible] శ్లోకములయందును, కర్మము, అకర్మము, వికర్మము స్పష్టపఱుపఁబడినవి. వీనిని గుఱించి చెప్పఁదగినదానిలో [illegible] గీతారహస్యము [illegible] కర్మత్యాగము, కర్మ, [illegible] చెప్పఁబడినవి ([illegible]). ఈ [illegible] కర్మాకర్మవికర్మల [illegible] చెప్పఁబడినది [illegible] స్పష్టపఱు[illegible] కాని [illegible] సన్న్యాసమార్గీయులు సర్వకర్మలను స్వరూపముతో [illegible] కాని [illegible] ప్రయత్నము [illegible] మీమాంసకులు [illegible] కర్మ [illegible] కర్మలన్నియు వికర్మలని [illegible] మీమాంసకుల [illegible] కర్మ [illegible] ధర్మశాస్త్రముల మీమాంస [illegible] కర్మము [illegible] కర్మలను [illegible] కర్మలను చేయు [illegible] మీమాం[illegible] కర్మలను [illegible] సన్న్యాసమార్గీయుఁడు గాని [illegible] విచారించిరి గాని 'కర్మశూన్యత' యను నర్థమున 'అకర్మ' శబ్దమునుపయోగ[illegible]

చేతిక్రియను నుండుటకు వీలు లే దని, అనఁగా: ఏమనుజుఁడైనను ఎప్పుడును కర్మశూన్యుఁ డగుట శక్యము కా దని మొదటనే సిద్ధ మగును (గీ. ౩. ౫; ౧౮. ౧౧); కాఁగ మేమన: శయనించుటగాని, కూర్చుండుటగాని, వేరేల? జీవించియుండుట యయినను నెవ్వనిని వదలిపెట్టదు. కాన కర్మశూన్యత యగుటకు వీలు లేనియెడల యేకర్మ యన నేమియో నిశ్చయింప వలసియున్నది. కావున కర్మ యన, నేదియో యొకపని కా దనియు, ఆకర్మ వలనఁ గలుగఁబోవు శుభాశుభపరిణామమును బట్టి కర్తృత్వమును, అకర్తృత్వమును నిశ్చయింప వలయు ననియు, సృష్టి యనునదియే కర్మ గాన, మనుష్యుఁడు సృష్టియం దున్నంతవఱకును, అతనిని కర్మ వదలిపెట్టనేరదనియు, కాన కర్మాకర్మల విచారము మాఁ [illegible] యెంతవఱకు బాధించు నను విషయమును స్థిరము విచారింప వలయు ననియు, ఏకర్మ చేసినను తిన్న బాధింపదో దానికి కర్తృత్వము, అనఁగా: బంధకత్వము పోయిన దనియే చెప్పవలయు ననియు గీత సమాధానము [illegible] న్యమున్నది. మఱియు నీకర్మయొక్క కర్తృత్వము, అనఁగా: బంధకత్వము [illegible] నశించినది యగా కర్మ [illegible] యగును. అకర్మ మనఁగా కర్మశూన్యత యని లౌకికార్థ మనుమాట సత్యమే; కాని శాస్త్రీయదృష్టిచే [illegible] నది యుచ్చ పడకిరాదు. కాని మేమనస్స్వస్థముగ కూర్చుండుట, అనఁగా కర్మను చేయ కుండుటయు [illegible] కర్మ [illegible] కాన్పించుచున్నది. [illegible] — తనబోధ [illegible] ను చెప్పుచుండునప్పుడు విచారింపక స్వస్థముగఁ గూర్చుండుట తప్పు [illegible] కర్మ [illegible] కర్మశూన్యత్వ మయినను నది కర్మయే, — వేరేల: అది [illegible] — అనుమాన, కర్మ [illegible] శాస్త్రమును బట్టి దానియొక్క [illegible] ముగుపరిణామము [illegible] [illegible]. కాన [illegible] [illegible] మునఁగ [illegible] మయ [illegible] ముగ [illegible] అకర్మ యయితము (అప్పుడప్పుడు [illegible]) కర్మ యగును. మఱియు కర్మఁ జేసినను కర్మ [illegible] శాస్త్రదృష్టిచే నాకర్మ [illegible] (అనఁగ. అకర్మ) అగును. [illegible] [illegible] కాని. ఈవిషయమే మున్ముందు శ్లోకములందు [illegible] విధములఁ జెప్పఁబడినది. కర్మఫలముయొక్క బంధనము [illegible] గ పోవుట కొఱకై మను నిష్కామబుద్ధితో, అనఁగా: ఫలాశను వదలి నిష్కామబుద్ధితో, చేయుట యనునదియే గీతాశాస్త్రానుసారముగ [illegible]

[illegible]

నివృత్తిరపి మూఢస్య ప్రవృత్తిరుపజాయతే,
ప్రవృత్తిరపి ధీరస్య నివృత్తిఫలభాగినీ.

[illegible]

యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః,
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః. ౧౯
త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః,
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః. ౨౦
నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః,
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్. ౨౧

[illegible] —]

(౧౯) [illegible] సమారంభములు, అనఁగా: ప్రయత్నము లన్నియు [illegible] జ్ఞానాగ్నిచే దగ్ధమయిన కర్మలుగల [illegible] పండితుఁ డని జ్ఞానులు చెప్పుచున్నారు.

[illegible] కర్మలు [illegible] వదలి పెట్టుట యని [illegible] (శాం. సూ. భా. [illegible]). [illegible] “సర్వారంభ పరిత్యాగీ” — [illegible] వదలిపెట్టినవాఁడు — [illegible] వాక్యమునకు (గీ. ౧౨-౧౬ [illegible]) [illegible] చెప్పుచున్నాఁడు —]

(౨౦) కర్మఫలాసక్తిని వదలి [illegible] నిత్యతృప్తుఁడును నిరాశ్రయుఁడును, అనఁగా: [illegible] కర్మఫలములయొక్క సాధనముల [illegible] వదలినవాఁడు, కర్మలు చేయుచుండు [illegible] (అని చెప్పఁబడెను) (౨౧) ఫలవాసనను వదలివేసినవాఁడును, [illegible] త్యాగము [illegible] శారీరకములు మాత్రమే యగు, అనఁగా: [illegible] కర్మలు చేయుచున్నను వానికి పాపము నుండదు.

యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః.
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే. ౨౨

గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః,
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే. ౨౩

[illegible]

(౨౨) [illegible] (౨౩) [illegible]

[ఇదివరలో మూఁడవయధ్యాయాంతమున (3. 9) యజ్ఞార్థము చేయఁ
బడిన కర్మలు మీమాంసకుల యనుసారముగ బంధకములు కావనియు,
అవియు యాసక్తి విడచి చేయఁబడును గాని స్వర్గప్రదములు గాక మోక్షప్రదము
లగునని యుఁ జెప్పఁబడినవి యను మా యిశ్లోకమునందును చెప్పఁబడి
నది. "సమగ్రమగు లయమును [illegible]మున్నది" యను వాక్యమునందు
సమగ్రపదము చాల ముఖ్యమైయున్నది. మీమాంసకులు స్వర్గసుఖమే పరమ
సాధ్యమని యందురు. మఱియు వారి మార్గమునబట్టి స్వర్గసుఖము పొందింపఁ
జేయు కర్మలు బంధకములు కావు; కాని గీతయొక్క దృష్టి స్వర్గము
కంటె పైమెట్టున నున్నది, అనఁగా: మోక్షమున నున్నది. మఱియు ఈ
దృష్టిచే స్వర్గప్రదములగు కర్మలును బంధకములే యగును. కావున, యజ్ఞార్థ
ములగు కర్మలు [illegible] చేయఁబడును గావున సమగ్రముగ లయమును,
అనఁగా: స్వర్గప్రదములు నయినను కాక మోక్షప్రదములగుటకు, పొందునని
చెప్పఁబడినది. ఇటు వరకు ఈ యధ్యాయమునందున్న యజ్ఞప్రకరణప్రతిపాదన
మందును, మూఁడవయధ్యాయమునందలి ప్రతిపాదనమందును, పోకగొప్ప
భేదము కలదు. మూఁడవయధ్యాయమునందు శ్రౌతము, స్మార్తము నగు
యజ్ఞములు [illegible] చెప్పఁబడినవి; కాని భగ
[illegible] నర్థించి తెలుసుకొను
[illegible] మాత్రమే యని కాని,
[illegible] గాని,
[illegible] మాత్రమే యని కాని యనుకొనకుము. అన్ని
[illegible] —ఇది వారి కాదు—
[illegible] నిత్యమర్థము
[illegible] ప్రధానభాగము. మఱియు ఇందుగ "స
[illegible]"లో, అనఁగా: [illegible], [illegible] తెలిసి
[illegible] కొన్ని
[illegible] పోకగొప్ప
[illegible] దేవతలను
[illegible] బ్రహ్మముయొక్కయు [illegible]
[illegible]. అనఁగా: మీమాంసకులయొక్క [illegible] చెప్ప
బడినదానికి [illegible] సంబంధించును. కావ [illegible]
లేకుండ [illegible] కర్మలను లోకసంగ్రహార్థముగ చేయవలె[illegible]

§§ బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్,
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా. ౨౪
దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే,
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి. ౨౫

[illegible]

(౨౪) [illegible]

[illegible]

(౨౫) [illegible]

[illegible]

శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి,
శబ్దాదీన్విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి. ౨౬
సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే,
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే. ౨౭

[illegible]

(౨౬) [illegible] (౨౭) [illegible]

[illegible] (౧) [illegible] (౨) ఇంద్రియ [illegible]

అన్నివిధముల నదరి యింద్రియముల [illegible] జంపికొనుట; (3) ఇంద్రియములయొక్క వ్యాపారముకే కాక ప్రాణములయొక్క వ్యాపారమును [illegible]

[illegible]

ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా యోగయజ్ఞా స్తథాఽపరే,
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః. ౨౮
అపానే జుహ్వతి ప్రాణం ప్రాణే ఽపానం తథాఽపరే,
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః. ౨౯

[illegible]]

(౨౮) ఇట్లు [illegible] యతులు (అనగా [illegible]) [illegible] ద్రవ్యరూపయజ్ఞమును, మరికొందరు తపోరూప యజ్ఞమును, [illegible] యోగరూపమగు యజ్ఞమును, ఇంకొందరు స్వాధ్యాయ రూపమగు యజ్ఞమును, అనగా [illegible] యజ్ఞమును, [illegible] చేయుచున్నారు. (౨౯) ప్రాణాయామమునందు [illegible] ప్రాణాపానముల [illegible] ప్రాణాయామము [illegible] చేయుచున్నారు.

[[illegible] "యోగరూపమగు యజ్ఞము" [illegible] ప్రాణ [illegible] (ఛాం. [illegible]) [illegible] ప్రాణము [illegible]]

అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి,
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః. ౩౦
యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్,
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ. ౩౧

[illegible] ప్రాణమును [illegible] (అనఁగా: ఉచ్ఛ్వాసమును) [illegible] ప్రాణాయామము [illegible] ప్రాణాపానములు [illegible] (ప్రశ్న. ౩. ౫.) [illegible] (ప్రశ్న. ౩. ౫. మైత్ర్యు. ౭. ౯ చూడు). [illegible] దాస్పష్టము].

(౩౦) ఆనేకులు ఆహారమును నియమించుకొని ప్రాణములందే ప్రాణముల యొక్క హోమము చేయుచున్నారు. ఈ అందఱును యజ్ఞములచే [illegible] గావింపఁబడినవారు, యజ్ఞవేత్తలును, (౩౧) (మఱియు) అమృతాన్నములు, అనఁగా: యజ్ఞమును చేయఁగా

(యజ్ఞము చేయఁగా) మిగిలిన పదార్థమును భుజించువారు వగుటచే సనాతనమగు బ్రహ్మమును బొందు దురు. యజ్ఞము చేయనివారికి ఇహలోకమే సిద్ధము కానేరదు. ఓకురుశ్రేష్ఠా! (ఇక) పరలోక మెట్లు లభించును?

[వేదవిధి ననుసరించి యజ్ఞము చేయుట మనుజులకు ముఖ్యకర్తవ్యమై నను, ఈ యజ్ఞము అనేకవిధములుగా కావచ్చును; ప్రాణాయామము చేసినను, తపస్సు చేసినను, వేదాధ్యయనము చేసినను, పశుయజ్ఞమును చేసినను, తిలతండులములను గాని యాజ్యమును గాని హోమము చేసినను, నైవేద్యము వైశ్వదేవము మొదలుగాఁగలిగిన పంచగృహయజ్ఞములను చేసినను ఫలాసక్తి వదలి చేసినచో నవి యన్నియు వ్యాపకమగు నర్థముచే యజ్ఞములే యగుననియు నిదవ సాంగత్యము; కాని యజ్ఞశేషమును భక్షించు విషయమున మీమాంసకులచేఁ జెప్పఁబడిన సిద్ధాంతము నిందులోఁ బ్రతియజ్ఞమునకును సంబంధించినట్లు చెప్పఁబడును. మీమాంసకుల దృష్టిలో "యజ్ఞార్థమై చేయఁబడినకర్మలు బంధకములు గావు" అను నియమము ముఖ్యమయినది ఆవిషయము పూర్వమందు ఇరువదిమూఁడవశ్లోకమునందు చెప్పఁబడినది (గీ. ౩. ౯ మీఁద టీకను జూడుము). ప్రతిగృహస్థుఁడును పంచమహాయజ్ఞములను చేసి యతిథులు మొదలగువారు భుజించఁగా మిగిలిన యన్నమును తానును భుజింపవలెనని ధర్మశాస్త్రనియమము. ఇట్లు ప్రవర్తించినచో గృహస్థాశ్రమము సఫలమయి సద్గతిప్రద మగును. "విఘసం భుక్తశేషం తు యజ్ఞశేషం తథామృతమ్," (మను. ౩. ౨౮౫)—అతిథి మొదలగువారు భుజింపఁగా మిగిలినపదార్థము విఘస మనియు, యజ్ఞము చేయఁగా మిగిలిన దమృత మనియు చెప్పఁబడినది. ప్రతిగృహస్థుఁడును నిత్యమును విఘసాశి యమృతాశి యని మనుస్మృతియందును నితరస్మృతులయందును చెప్పఁబడినది (గీ. ౩. ౧౩. మఱియు గీ. ర. పృ. ౪౧౧ చూడుము). సామాన్యగృహయజ్ఞములు సంబంధించినవిధానమే పైన చెప్పియున్నవిధములగు యజ్ఞములను సంబంధించిన వనియు, యజ్ఞార్థమై చేయఁబడినకర్మమేయిది బంధకము కాకపోవుటయే కాక యాకర్మలలో నాశ్రేష్ఠములగు కర్మలు స్వార్థపరమార్గమునకై చేయఁబడినను బంధకములు కావనియు భగవంతుఁడిచ్చట చెప్పుచున్నాఁడు (గీతా. ర. ప్ర. ౧౨. పృ. ౪౩౩ చూడుము). "యజ్ఞములు చేయనిది యిహలోకము నైతము సిద్ధము కాదు"

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే,
కర్మజాన్విద్ధి తాన్ సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే. ౩౨

అను [illegible] వాక్యము [illegible], [illegible] యున్నది. “యజ్ఞము లేనిచో వాన కురియదు. వర్షము కురియనిచో ఇహలోక యాత్రయుం జరుగదు,” అని మాత్రమే దాని యర్థము కాదు. ఇంక నేమనః—‘యజ్ఞ’ శబ్దమునకు వ్యాపకార్థమును చేసికొని [illegible] యము నయినను ప్రతిమనుజుండును వదలినంగాని [illegible] సమాజ మునకు క్షేమము కలిగి జగత్తుయొక్క వ్యవహారము చక్కగా జరుగ దను సామాజికతత్త్వము [illegible] చెప్పుచున్నది. “ప్రతి మనుజుండును తన స్వాతంత్ర్యమును వదలుకొనినంగాని యితరులకు సమాజ ముగ స్వాతంత్ర్యము కలుగదు,” అని పాశ్చాత్యులు సామాజిక శాస్త్రకారులు చెప్పుచున్న [illegible]. ఈ విషయమును గీతయందలి [illegible] చెప్పవలసినచో “ప్రతి మనుజుండును తన స్వాతంత్ర్యమును కొంచెము కొంచెముగ [illegible] యజ్ఞము చేసినంగాని యిహలోకపు వ్యవహారము చక్కగా జరుగదు” అని చెప్పవలయును. ఇట్టి వ్యాపకము విస్తృతము నగు అర్థముచే యజ్ఞమును [illegible], [illegible] ప్రతిమనుజుండును [illegible] చెప్పబడినది.]

(౩౨) ఈరీతిగ ననేకవిధములగు యజ్ఞములు బ్రహ్మముఖమున [illegible] వెలసినవి. అన్నియు కర్మలవలన జనించినవని తెలిసికొనుము. ఇవ్విధమున తెలిసికొంటివేని ముక్తుడ వగుదువు.

[[illegible] ద్రవ్యమయములగు [illegible] ములు [illegible]; [illegible] శాస్త్రములయందు చెప్పబడినవి; కాని [illegible] ముఖమునందు [illegible] చెప్పబడిన [illegible] సందేహము కలిగినచో, దానిని తొలగించుటకై [illegible]

శ్రేయాన్ ద్రవ్యమయాద్ యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప,
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే. 33

సాక్షాత్తుగ బ్రహ్మయొక్క ముఖమునుండె పుట్టినవని యిప్పుడు చెప్పఁబడి నది. మీమాంసకులయొక్క సంకుచితార్థము నేకాక యజ్ఞవిధియొక్క వ్యాపక మగుస్వరూపమును స్థితము తెలిసికొన్నవానియొక్క బుద్ధి సంకు చితము కాదు. కావున బ్రహ్మస్వరూపమును స్థితము తెలిసికొనుట కర్త వ్యకర్మ మనుటను ఉదాహరణమునకు భావార్థము. ఇప్పుడు ఈయన్ని యజ్ఞ ములలోన శ్రేష్ఠమేదానిని చెప్పుచున్నాఁడు—]

(33) ఓ పరంతపా! ద్రవ్యమయమగు యజ్ఞముకంటె జ్ఞానమయమగు యజ్ఞము శ్రేష్ఠమైనది. కారణ మేమనఁగా: ఓ పార్థా! అన్నివిధముల నన్నియజ్ఞము లకును జ్ఞానమునందే పర్యవసానము.

[ఈ 'జ్ఞానయజ్ఞ' మను శబ్దము గీతయందు మీఁద రెండుమూడు స్థలములయందు ప్రయోగింపఁబడినది (గీ. ౯. ౧౫. మఱియు ౧౮. ౭౦.). తాను చేయు ద్రవ్యమయ మైన యజ్ఞమును పరమేశ్వర ప్రీత్యర్థమై చేయుచున్నాఁడు. పరమేశ్వరునియొక్క ప్రాప్తి యాతనిస్వరూపజ్ఞానము కలిగిననేగాని కలు గదు. కాన పరమేశ్వరస్వరూపము తెలిసికొని, యాజ్ఞానమునకుఁ దగు నటుల ప్రవర్తనములచే పరమేశ్వర ప్రాప్తి కలిగించుకొనుటకు సాధన మని యు, ఇదే జ్ఞానయజ్ఞ మనఁబడు నని చెప్పుచున్నారు. ఈయజ్ఞము మానస మును, బుద్ధిసాధ్యము నయినదియు కావున ద్రవ్యమయముకంటె దీని యోగ్యత యెప్పుడు మిక్కిలి యధికము. జ్ఞానయజ్ఞమువలననున్న యీ జ్ఞానమే మోక్షశాస్త్రమునందు ముఖ్యమైనది కావున నిర్జ్ఞానముచేతనే సర్వ కర్మలును నశించును. ఏమి చేసినను తుదకు పరమేశ్వరునిజ్ఞానము కలుగ వలయును. జ్ఞానము లేనిదే మోక్షము సిద్ధింపదు, అని గీతయొక్క చరమ సిద్ధాంతము. అయినను "కర్మ జ్ఞానమునందే పర్యవసానము నొందును" అను వచనమునకు జ్ఞానము కలిగినపిదప కర్మలను వదలివేయవలయునని యర్థము కాదని గీతారహస్యమున ౧౦-౧౧ ప్రకరణములలో సవిస్తరముగఁ ప్రతిపాదింపఁబడినది. స్వప్రయోజనార్థమై కాకపోయినను, లోక సంగ్రహార్థమై కర్తవ్యము అనుతెలంపుతో సర్వకర్మలను చేయుచునే యుండవలయును. మఱియు నది జ్ఞానముతోడను సామ్యబుద్ధితోడను చేయఁ

§§ తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా,
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః. ౩౪
యజ్జ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాండవ,
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి. ౩౫
అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః,
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి. ౩౬

[illegible]

(౩౪) [illegible]

(౩౫) [illegible]

[illegible]

(౩౬) పాపాత్ములందరిలోను మిక్కిలి పాపాత్ముఁడవయినప్పటికిని,

యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున,
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా. ౩౭

§§ న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే,
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి. ౩౮

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః,
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిమచిరేణాధిగచ్ఛతి. ౩౯

అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి,
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః. ౪౦

ఈ జ్ఞానముచేత సర్వపాపములను దాటగలవు. (౩౭) ప్రజ్వలించిన అగ్నిహోత్రము కట్టెల నన్నింటిని భస్మము చేయునట్టుల, ఈ జ్ఞానరూపమగు అగ్నిహోత్రము సర్వకర్మలయొక్క (శుభాశుభము లను బంధనములను) భస్మము చేయును.

[జ్ఞానియొక్క లక్షణములు చెప్పబడినవి. ఈ జ్ఞానము ఏ యుపాయము చేత సంపాదింపవలయునో — దానిని చెప్పుచున్నాడు]

(౩౮) జ్ఞానముతో సమానమైన పవిత్రమైనది యీలోకమునందు నిజముగ మఱియొకటి లేనేలేదు. ఆ జ్ఞానమును (కర్మ)యోగము సిద్ధించినవాడు కాలక్రమమున స్వయముగ తనయందు సంపాదించుకొనును.

[౩౭-వ శ్లోకమునందు 'కర్మ' శబ్దమునకు కర్మలవలన బంధనము అని యర్థము. (గీ. ౪. ౧౯ చూడుము). ఇందుయొక్క తేలిన సారాంశము నిష్కామకర్మలచే జ్ఞానమును సంపాదించుకొనుట యనునది జ్ఞానము గలుగుటకు ముఖ్యము, లేక, బుద్ధిమార్గ ప్రధానమార్గము; కాని స్వయముగ తమబుద్ధిచే ఇట్టిగా జ్ఞానము సంపాదింపలేనివారికొఱకు శ్రద్ధ యనెడి మఱియొక మార్గము నిప్పుడు చెప్పుచున్నాడు —]

(౩౯) ఈ జ్ఞానము శ్రద్ధావంతుడును ఇంద్రియనిగ్రహము గలిగినవాడును తత్పరుడును నైనవానికి లభించును. మఱియు జ్ఞానమును సంపాదించుకొనిన వెంటనే వానికి పరమశాంతి లభించును.

[బుద్ధిచే ప్రాప్తమగు జ్ఞానమును, శాంతియు శ్రద్ధచే నిదియు గల్గునని తాత్పర్యము (గీ. ౧౩. ౨౫ చూడుము). అయినను ఎవనికి బుద్ధియు శ్రద్ధయు లేదో, వాడు —]

(౪౦) కాని, జ్ఞానమును, శ్రద్ధయు లేక సంశయము గలవాడు

§§ యోగసంన్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్,
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ. ౪౧

తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః,
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత. ౪౨

నాశము నొందును. సంశయము [illegible] ఇహలోకమును, పరలోకమును లేవు. సుఖమును లేదు.

[జ్ఞానప్రాప్తికి [illegible] బుద్ధిగను, [illegible] మార్గములు చెప్పబడినవి. [illegible] జ్ఞానము [illegible], కర్మయోగము [illegible] యోగమే [illegible] చేయుము [illegible] —]

(౪౧) [illegible] (కర్మ-) యోగము నాశ్రయించి కర్మలను, [illegible] కర్మబంధము [illegible] జ్ఞానము [illegible] సంశయములు గల [illegible] జ్ఞానికి కర్మలు [illegible] (౪౨) [illegible] జ్ఞానము [illegible] సంశయమును జ్ఞాన [illegible] (కర్మ-) యోగము నాశ్రయించుము. [illegible] (యుద్ధమునకు) [illegible].

[ఈ [illegible] కర్మలయొక్క [illegible] యోగ మును [illegible] చెప్పబడినట్లే (గీ. ౧౧; [illegible]) [illegible] జ్ఞానముయొక్క [illegible] (కర్మ) యోగము యొక్క [illegible] యోగమును [illegible] జ్ఞానముయొక్క [illegible] యోగముయొక్క, [illegible] కర్మలను [illegible] కర్మలు [illegible] కర్మబంధములు [illegible], [illegible] జ్ఞానము [illegible] సంశయములు [illegible] యోగము [illegible] కర్మయోగము నాశ్రయించి [illegible] యోగము నాశ్రయించి యుద్ధము [illegible] యోగశాస్త్రము [illegible] కర్మ

ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే జ్ఞానకర్మసన్న్యాసయోగో నామ
చతుర్థోఽధ్యాయః. ౪.

యోగ' మను గ్రంథమే లోకమాన్యుని గీతారహస్యము ప్ర. ౩. పృ. ౫౦లో నిరూపింపబడినది. జ్ఞానము యొక్కయు, యోగము యొక్కయు సముచ్చయమే "జ్ఞానయోగవ్యవస్థితిః" అను పదముచే ముందు (గీ. ౧౬. ౧.) దైవీ సంపత్తియొక్క లక్షణములయందు చెప్పబడును.

ఈ రీతిగ భగవంతునిచే గానము చేయబడిన (చెప్పబడిన) యుపనిషత్తుల యందు బ్రహ్మవిద్యాంతర్గతమైన యోగ—అనగా కర్మయోగ—శాస్త్రమందలి శ్రీకృష్ణార్జునుల సంవాదమునందున్న జ్ఞానకర్మసన్న్యాసయోగ మను పేరుగల నాల్గవయధ్యాయము సమాప్తమయినది.

['జ్ఞానకర్మసన్న్యాస' పదమునందున్న 'సన్న్యాస' పదమునకు స్వరూపము . 'కర్మత్యాగ' మర్థము కాదనియు, నిష్కామబుద్ధితో పరమేశ్వరుని యందు కర్మలను 'అర్పణము చేయుటయే' యర్థమనియు జ్ఞప్తియందుంచుకొనవలయును. అదియే స్పష్టముగ మునుముందు ఐదవ యధ్యాయము యొక్క యారంభమున చెప్పబడినది.]

పంచమోఽధ్యాయః.

అర్జున ఉవాచ.

సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి,
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్. ౧

[illegible]

(౧) అర్జునుఁ డడుగుచున్నాఁడు—ఓకృష్ణా! ఒకసారి సన్న్యాసమును

శ్రీభగవానువాచ.

సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ,
తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే. ౨

[illegible] సారి కర్మయోగమును (అనగా: కర్మలను చేయుచుండవలయును అను మార్గమును) ఉత్తమ మని చెప్పుచున్నావు; [illegible] యీ రెంటిలోను నిజముగ శ్రేయము, అనగా: మిక్కిలి ప్రశస్తమైనది [illegible] నిశ్చయముగ నాకుఁ జెప్పుము. (౨) శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు:— కర్మసన్న్యాసము, కర్మయోగము [illegible] రెండు మార్గములు, రెండును నిఃశ్రేయసకరములే, అనగా: మోక్షమును లభింపఁజేయును సరియే; కాని (అనగా: మోక్షప్రాప్తిచే రెండును సమానమైన యోగ్యతలు గలవియైనను) యీ రెంటిలోను కర్మసన్న్యాసముకంటె కర్మయోగమే [illegible] మైనది.

[పైన చెప్పఁబడిన రెండు సమాధానములు కూడను నిస్సందేహములు గను స్పష్టములుగ నున్నవి. మొదటి శ్లోకమునందున్న శ్రేయస్ [illegible] వ్యాకరణ [illegible] ముగ నత్యంత ప్రశస్తము, మిక్కిలి మంచిది అని [illegible] కాని, [illegible] మార్గముల [illegible] తారతమ్యము విషయమై [illegible] విడిగి ప్రశ్నకు 'కర్మయోగో విశిష్యతే'— కర్మయోగము గొప్ప— [illegible] చెప్పఁబడినది. [illegible] సిద్ధాంతము, జ్ఞానము కలిగినపిదప [illegible] [illegible] సాంఖ్యమార్గమునకు [illegible] [illegible], స్పష్టముగ [illegible] యీ ప్రశ్నోత్తరములను [illegible] [illegible] ముగ [illegible] చేసిరి. అంత [illegible] ప్రయోజనము [illegible] 'విశిష్యతే' ([illegible], [illegible], [illegible]) [illegible] భగవంతుఁడు కర్మయోగమును స్తుతి చేసెను. కాని [illegible] [illegible] వాదము, [illegible] స్తోత్రము [illegible] మాత్రమే యట్లు చెప్పఁబడినది [illegible], భగవంతునియొక్క [illegible] కాదనియు చెప్ప [illegible], [illegible] సమాధానపడిరి. జ్ఞానము కలిగినపిదప కర్మలక్కఱలేదని [illegible] ముఖ్యమైనదో, "ఈ రెంటిలోను సన్న్యాసము శ్రేష్ఠము" అని [illegible] భగవంతుఁడు చెప్పలేఁడా! కాని [illegible] "కర్మల [illegible], కర్మలను వదలివేయుటయు నను రెండుమార్గములును మోక్షప్రదములే" యని [illegible]

మొదటి వర్గమునందు చెప్పి, పిదప 'తు' అనఁగా 'కాని' అను పదము నుపయోగించి 'తయోః' అనఁగా పై రెండు మార్గములలోను కర్మను వదలు మార్గముకంటె, కర్మ చేయుట యను పక్షమే మిక్కిలి ప్రశస్తము (శ్రేయము), అని భగవంతుఁడు నిస్సందేహముగ నిర్ణయించియుండుటచే, సాంఖ్యనిష్ఠయందు జ్ఞానప్రాప్త్యనంతరము చేయవలసిన [illegible], పిదప సిద్ధావస్థయందు [illegible] లోకసంగ్రహార్థము [illegible] [illegible] ముగ [illegible]. గీతయందలి మూఁడవ యధ్యాయమున పైవిధముగనే చెప్పఁబడినది (గీ. ౩. ౭). అచ్చట [illegible] 'విశిష్యతే' యను పదము తర్వాత శ్లోకము, అనఁగా గీ. ౩. ౮ యందు "[illegible] కర్మ [illegible]" [illegible] చెప్పఁబడినది. ఉపనిషత్తులలో [illegible] [illegible] చెప్పఁబడిన దనుమాట నిజమే; కాని [illegible] మార్గము [illegible], [illegible] మార్గము [illegible] చెప్పఁబడలేదు; [illegible] కాదు. ఉపనిషత్తులందు చెప్పఁబడిన యాశ్రమవ్యవస్థామార్గము మోక్షప్రదము కాదని గీత చెప్పుట లేదు. కాని, కర్మయోగము, సంన్యాసమార్గము [illegible] మోక్షప్రదము [illegible], అనఁగా మోక్షదృష్టిచే [illegible] [illegible] మిక్కిలి ప్రశస్తము, [illegible] సిద్ధాంతము. [illegible] [illegible] కాని [illegible] [illegible]. గీతారహస్యమునందలి [illegible] ప్రకరణమునందు (మరల [illegible]) [illegible] చెప్పఁబడినది. [illegible] చెప్పలేదు. [illegible] మిక్కిలి ప్రశస్తమగు మార్గ [illegible] చెప్పినపిదప వ్యవహారమునందు [illegible]

§§ జ్ఞేయః స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి,
నిర్ద్వంద్వో హి మహాబాహో సుఖం బంధాత్ప్రముచ్యతే. 3
సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి న పండితాః,
ఏకమప్యాస్థితస్సమ్యగుభయోర్విందతే ఫలమ్. ౪
యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే,
ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి. ౫
సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః,
యోగయుక్తో మునిర్బ్రహ్మ న చిరేణాధిగచ్ఛతి. ౬

[ఈ రెండు మార్గములును భిన్నములుగ [illegible] యథార్థముగ [illegible] [illegible] [illegible] —]

(3) [illegible] (ద్వేషింపడో), మఱియు (దేనిని) కోరడో వాడు (కర్మ [illegible]) నిత్యసన్న్యాసియే యని [illegible]. కావున ఓ మహాబాహో [illegible] (సుఖ దుఃఖాది) ద్వంద్వములనుండి ముక్తుడగునో, వాడు [illegible] (కర్మ [illegible]) బంధములనుండి సులభముగ ముక్తుడగును. (౪) సాంఖ్యము (కర్మసన్న్యాసము), యోగము (కర్మయోగము) అను రెండును [illegible] [illegible] [illegible] చెప్పుదురు. పండితులట్లు చెప్పరు. ఈ రెంటిలో [illegible] [illegible] [illegible] [illegible] ఫలమును [illegible]. (౫) [illegible] స్థానమును సాంఖ్యులు [illegible] [illegible] యోగులును [illegible] [illegible] [illegible]. సాంఖ్యము, యోగము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చెప్పవలెను. (౬) ఓ మహాబాహో (కర్మ)సన్న్యాసమును [illegible] యోగము [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఏముని కర్మ యోగయుక్తుడగునో [illegible] బ్రహ్మము నొందుటకు [illegible] [illegible].

[సాంఖ్యమార్గము [illegible] లక్ష్యము [illegible] కర్మయోగము [illegible], [illegible] కర్మలను [illegible] [illegible] [illegible] [illegible] లక్ష్యము [illegible], [illegible] [illegible] [illegible] మార్గము [illegible] [illegible]

§§ యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః,
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే. ౭

నైవ కించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్,
పశ్యఞ్శృణ్వన్స్పృశఞ్జిఘ్రన్నశ్నన్గచ్ఛన్స్వపఞ్శ్వసన్. ౮

ప్రలపన్విసృజన్గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి,
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్. ౯

[illegible]

(౭) [illegible]

[illegible] (౮) [illegible]

(౯) [illegible]

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః,
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా ॥ ౧౦

కాయేన మనసా బుద్ధ్యా కేవలైరింద్రియైరపి,
యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే ॥ ౧౧

[ఇదివఱకు శ్లోకములో [illegible] వానియందు [illegible] వ్యాపార[illegible] [illegible]]

(౧౦) [illegible] పద్మపత్రమువలె [illegible] (౧౧) కర్మయోగి [illegible] మనస్సు [illegible] [illegible]

[కాయికము, వాచికము, మానసికము మొదలగు [illegible] కర్మ[illegible] [illegible] శరీరము, మనస్సు, బుద్ధి [illegible]

యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీమ్,
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే. ౧౨

సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే సుఖం వశీ,
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్న కారయన్. ౧౩

[illegible]

(౧౨) యుక్తుఁడైనవాఁడు, అనఁగా యోగయుక్తుఁడైనవాఁడు, కర్మఫలములను విడిచిపెట్టి [illegible] శాంతిని పొందును; మఱియు అయుక్తుఁడైనవాఁడు, అనఁగా యోగయుక్తుఁడు కానివాఁడు, కామముచేత [illegible] వాసనచే, అనఁగా [illegible] ఫలమునందు [illegible] బంధింపఁబడును. (౧౩) సర్వకర్మలను మనస్సుచే (సాక్షాత్తుగఁ గాదు) సంన్యసించి జితేంద్రియుఁడగు దేహధారి (ప్రాణి) తొమ్మిదిద్వారములు గల్గిన ఊరు (దేహరూపపట్టణము) లో [illegible] ఏమియు చేయకను, ఏమియు చేయింపకను సుఖముగ నుండును.

[illegible]

§§ న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః,
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే. ౧౪
నాదత్తే కస్యచి త్పాపం న చైవ సుకృతం విభుః,
అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః. ౧౫

[ఇంద్రియము, మనేంద్రియము అనునవి శరీరముయొక్క తొమ్మిది ద్వారములని యెఱుంగవలయును. ఇది యట్లుండ నిమ్ము; కర్మయోగి కర్మలను చేసినను యుక్తుఁ డెట్లగు ననువిషయమున కధ్యాత్మదృష్టితో నిపుడు భావమును చెప్పుచున్నాఁడు—]

(౧౪) ప్రభువు, అనఁగా నాత్మ, లేక, పరమేశ్వరుఁడు లోకుల కర్తృత్వమును గాని, కర్మలను గాని, కర్మఫలముల సంయోగమును గాని, నిర్మింపఁడు. స్వభావము, అనఁగా ప్రకృతియే (సమస్తమును) చేయుచున్నది. (౧౫) విభువు, అనఁగా సర్వవ్యాపకుఁడగు నాత్మ, లేక, పరమేశ్వరుఁడు ఎవనియొక్కయు పాపమును గాని, పుణ్యమును గాని గ్రహింపఁడు. జ్ఞాన మజ్ఞానము ముసుఁగుచే నావరింపఁబడినందున (అనఁగా మాయచే) ప్రాణి మోహము నొందుచున్నాఁడు.

[ఈ రెండు శ్లోకములయందు నున్న విషయము మూలభూతమగు సాంఖ్యశాస్త్రమందలి సిద్ధాంతము (గీతారహస్య. పు. ౨౧౯, ౨౨౦, ౨౨౧ చూడుము). వేదాంతులయొక్క మతమునందు ఆత్మయు పరమేశ్వరుఁడే కాన, నాత్మయొక్క రెండు విషయములను వేదాంతులు పరమేశ్వరునకును సంబంధింపఁ జేయుచున్నారు. సాంఖ్యులు, ప్రకృతి-పురుషుఁడు అను రెండు తత్త్వములు గలవని చెప్పి కర్తృత్వమంతయు ప్రకృతిసంబంధమైనదే యనియు నాత్మ యుదాసీనుఁ డనియు చెప్పుదురు; కాని, వేదాంతులు వానికంటె గొంచె మెక్కువగ నాలోచించి యారెంటికి మూలభూతుఁడైనవాఁ డొక్కఁడు నిర్గుణుఁడగు పరమేశ్వరుఁ డనియు, అతఁడు సాంఖ్యులయొక్క యాత్మవలె నుదాసీనుఁడును అకర్తయనియు, కర్తృత్వమంతయు మాయయందే (అనఁగా: ప్రకృతియందే) యుండు ననియుఁ జెప్పుదురు (గీతార. పు. ౨౬౭). అజ్ఞానమూలమున సామాన్యమనుజుల కీవిషయము తెలియనేరదు; కాని, కర్మయోగి కర్తృత్వాకర్తృత్వసంబంధమగు భేదమును తెలిసికొన్నవాఁడగుటచే కర్మలు చేసినను నిర్లిప్తుఁడుగనే యుండు నని యిట్లు చెప్పుచున్నాఁడు.—]

§§ జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశిత మాత్మనః,
తేషా మాదిత్యవ జ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్. ౧౬

తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః,
గచ్ఛం త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః. ౧౭

§§ విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని,
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః. ౧౮

(౧౬) కాని [illegible] జ్ఞానముచే [illegible] జ్ఞానము సూర్యునివలె పరమార్థతత్త్వమును ప్రకాశింపజేయుచున్నది. (౧౭) మరియు [illegible] పాపము జ్ఞానముచే [illegible].

[illegible]

(౧౮) పండితులు (జ్ఞానులు) [illegible] విద్యావినయయుక్తుఁ డగు బ్రాహ్మణుని [illegible] (౧౯) [illegible] బ్రహ్మము [illegible] బ్రహ్మమందే [illegible].

[illegible] 'బ్రహ్మ[illegible]' [illegible] "బ్రహ్మ [illegible]" [illegible]

ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః,
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః. ౧౯

న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్,
స్థిరబుద్ధి రసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః. ౨౦

బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విన్దత్యాత్మని యత్సుఖమ్,
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే. ౨౧

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే,
ఆద్యన్తవన్తః కౌన్తేయ న తేషు రమతే బుధః. ౨౨

సంసారమును జయించినయెడ బ్రహ్మసంస్థుడైనవానికి మాత్రమే మత్రము కర్తలను చేయుట సర్వేంద్రియ యీవాక్యము చెప్పబడియుండవచ్చునని తోచుచున్నది. ఈయర్థమే యుపనిషత్తులయొక్క సమాప్తియందు స్పష్టముగ నిరూపింపబడినది (ఛాం. ౨. ౨౩. ౧ చూడుము). బ్రహ్మజ్ఞానము గలిగినపిదప ప్రాయశ్చిత్త మేమియు లేదనుటచే దీనికే అనాసక్తియని చెప్పుచున్నారు (గీతార. ప్ర. ౧౦. పు. ౪౧౦ చూడుము). ఇదియే యధ్యాత్మవిద్యకు పరమావధియై యున్నది. చిత్తవృత్తి నిరోధరూప పాతంజలయోగసాధనము కూడ నట్టి యీయవస్థకే ముందు రాబోవు నధ్యాయమునందు సవిస్తరముగ జెప్పబడినది. ఈయధ్యాయమునందు కర్మయోగశాస్త్రమే విశేషముగ నిరూపింపబడినది.]

(౨౦) ప్రియము, (అనగా) ఇష్టమైన వస్తువు ప్రాప్తమైనపిదప సంతోషమును జెందగూడదు. మరియు అప్రియము ప్రాప్తమాయెనని ఖేదము నొందగూడదు. (ఇట్టి) స్థిరబుద్ధిగల్గి మోహమును జెందని పురుషుడే బ్రహ్మవేత్త యనియు, బ్రహ్మమునందు స్థితుడనియు (చెప్పవలయును). (౨౧) బాహ్యపదార్థములతో (ఇంద్రియములకు గల్గు) సంయోగమునందు, అనగా: విషయోపభోగమునందు, ఆసక్తము గాని మనస్సు గలవానికి యాత్మయందున్న సుఖము లభించును. (౨౨) బాహ్యపదార్థములయొక్క సంయోగము చేతనే కలుగు భోగములు ఆదియు నంతమును గలిగినవి దుఃఖములకే కారణము లగును. ఓ కౌంతేయా!

శక్నోతీహైవ యః సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్,
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః. ౨౩
§§ యోఽన్తఃసుఖోఽన్తరారామస్తథాన్తర్జ్యోతిరేవ యః,
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి. ౨౪
లభన్తే బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః,
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితే రతాః. ౨౫
కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్,

వానియందు బుద్ధిమంతుఁడు రమింపఁడు [illegible] కాఁడు. (౨౩) శరీరమును విడిచిపెట్టు వఱకును, అనఁగా: అమరణాంతము కామక్రోధములచేఁ గలుగు వేగము నిరోధించుటకు (ఇంద్రియసంయమనముచే) సమర్థుఁడగువాఁడే యుక్తుఁడును (నిజమైన) సుఖియు నగును.

[గీతలయందలి [illegible] సుఖదుఃఖములను సహించుకొనవలయునను విషయము (గీ. ౨. ౧౪.) యిక్కడ విస్తృతముగ నిరూపింపఁబడినది. గీ. ౨. ౧౪-౧౫ శ్లోకములందు సుఖదుఃఖములకు 'ఆగమాపాయి' అను శబ్దము ప్రయోగము చేయఁబడినది. ఇక్కడ ౫-౨౨ శ్లోకమున 'ఆద్యన్తవన్తః' అను ప్రయోగము చేయఁబడినది. మాత్రాస్పర్శములను బాగుగ [illegible] సహించుట యన్న విషయము [illegible] చెప్పఁబడినది. సుఖదుఃఖములను [illegible] సమబుద్ధితో సహించుట యనునది [illegible]. గీ. ౨. ౧౪ మీఁద టీకను చూడుము.]

(౨౪) ఇట్లు (బాహ్యములగు సుఖదుఃఖముల వదలిపెట్టి) అంతరంగమునందే సుఖము ననుభవించువాఁడును, తనలోనే యారామము పొందువాఁడును, అట్లే ప్రకాశము పొందినవాఁడును అగు (కర్మ-) యోగి, బ్రహ్మరూపుఁ డగును. అతనికే బ్రహ్మనిర్వాణము, అనఁగా: బ్రహ్మమునందు కలిసిపోవుట యను మోక్షము ప్రాప్తమగును. (౨౫) ఏ ఋషుల ద్వంద్వబుద్ధి నశించెనో, అనఁగా: అన్నిటియందును ఒక్క పరమేశ్వరుఁడే యున్నాఁడను తత్త్వము తెలిసినదో, యెవరి పాపములు నశించెనో, [illegible] సర్వభూతములకును హితము చేయుటయందు తత్పరులైరో, వారికి బ్రహ్మనిర్వాణరూప

అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్. ౨౬

స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాంతరే భ్రువోః,
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ. ౨౭

యతేంద్రియమనోబుద్ధిర్మునిర్మోక్షపరాయణః,
విగతేచ్ఛాభయక్రోధో యః సదా ముక్త ఏవ సః ౨౮

§§ భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్,

గు మోక్షము లభించును. (౨౬) కామక్రోధరహితులును, ఆత్మసంయమము గలవారును, ఆత్మజ్ఞానసంపన్నులును నగు యతులకు అభితః, అనగా: అంతటను, ఎదుట నుండి యున్నను, అనగా: మోక్షప్రాప్తికముందే బ్రహ్మనిర్వాణరూపమగు మోక్షము లభించును. (౨౭) బాహ్యపదార్థములతో (ఇంద్రియముల సుఖదుఃఖదములగు) సంయోగములను లక్ష్యము చేయక, దృష్టిని కనుబొమ్మల మధ్యనుండి, మఱియు ముక్కునందుండి బయటికి వచ్చుచున్న ప్రాణమును, అపానమును సమానముగ చేసినట్టియు, (౨౮) ఇంద్రియములు, మనస్సు, బుద్ధి అను వానిని సంయమించినట్టియు, ఇచ్ఛ, భయము, క్రోధము అను వానిని వదలినట్టియు, మోక్షపరాయణుడగునట్టియు ముని యెప్పుడును ముక్తుడే యని చెప్పవలయును.

[ఈవిషయము జీవన్ముక్తునకు సంబంధించినదని గీతారహస్యమునందలి తొమ్మిదవ (పు. ౩౧౪, ౭౮౧) మఱియు పదియవ (పు. ౭౧౧) ప్రకరణములయందును స్పష్టముచేయబడినది; కాని యిది సన్న్యాసమార్గము నవలంబించినవారికి యని టీకాకారులు చెప్పినట్లు మాత్రము మాకు సమ్మతి మయినది కాదు. సన్న్యాసము, కర్మయోగము అను రెండు మార్గములయందును శాంతి యొక్క విధము గూడ నొకటియే యని మాత్రమే చెప్పవచ్చును; కాని యీవిషయము సన్న్యాసమార్గమునకు సంబంధించును, దానికి సంబంధించదని చెప్పము; కాని యీయధ్యాయారంభమునందు కర్మయోగము శ్రేష్ఠమని నిశ్చయించబడినదివుప ౨౫-వ శ్లోకమునందు జ్ఞాని సర్వభూతములకు హితము చేయుటయందు ప్రత్యక్షముగ తత్పరుడై యుండునని చెప్పుటచేత యిది యంతయు కర్మయోగి జీవన్ముక్తునిగూర్చి చెప్పబడినదే కాని సన్న్యాసినిగూర్చి చెప్పబడినది కాదని స్పష్టముగ

సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి. ౨౯

ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే సన్న్యాసయోగో నామ
పంచమోఽధ్యాయః. ౫.

[[illegible] (గీ. ౯. ౪. [illegible]) [illegible]
[illegible] సర్వభూత [illegible] [illegible]
[illegible] —]

(౨౯) (నన్ను) యజ్ఞములకును తపస్సులకును భోక్తను, (స్వర్గము మొదలుగాఁగల) సర్వలోకములకును గొప్పయీశ్వరుఁడను, సర్వభూతములకును స్నేహితుఁడను నైనట్టి నన్ను (ఈవిధముగా) తెలిసికొని శాంతిని పొందుచున్నాఁడు.

ఈరీతిగ శ్రీభగవంతునిచే గానము చేయఁబడిన(చెప్పఁబడిన) యుపనిషత్తుల యందు బ్రహ్మవిద్యాంతర్గతమైన యోగము—శాస్త్రమందలి శ్రీకృష్ణార్జునుల సంవాదమున సన్న్యాసయోగము పేరుగల అయిదవ యధ్యాయము సమాప్తమయినది.

షష్ఠాధ్యాయః.

శ్రీభగవానువాచ

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః,

ఆఱవయధ్యాయము.

[[illegible] జ్ఞానము [illegible] యేమియు [illegible] నవసరము లేకపోయినను [illegible] మనస్సు [illegible] కర్మ [illegible] కాని [illegible] కర్మ [illegible] కర్మ [illegible] మనస్సు [illegible] కర్మసన్న్యాసము [illegible] శ్రేయ [illegible] కర్మ [illegible] యోగము [illegible] అధ్యాయము [illegible] యింద్రియములు, మనస్సు, బుద్ధి [illegible] జ్ఞానము [illegible] (3. 40) [illegible] మొదట [illegible] చెప్పెను. ఈ [illegible] (1) [illegible] జ్ఞానవిజ్ఞానము [illegible] కర్మ [illegible] కర్మసన్న్యాసము, కర్మయోగము [illegible] మిక్కిలి మంచి [illegible] నవి [illegible] కర్మలు [illegible] పోయినను నది నిష్కామబుద్ధితో [illegible] బ్రహ్మనిర్వాణరూపముగ [illegible] మొదలుగాఁ గలవిషయములు ప్రతిపాదింపఁబడినవి. ఇతుడు కర్మయోగమునకు నావశ్యము సంబంధించు విని

ములో కర్మయోగమనునది సన్న్యాసమునకు సంగము, అనఁగా: మొదటిసాధనమైయున్నది; కాని యీయర్థము సాంప్రదాయిక మగు నాగ్రహముచే చేయఁబడినది; కాని సత్యమైనది కాదు. కారణమేమన: (౧) కర్మఫలమును గోరక, 'కర్తవ్యకర్మ'ను జేయు పురుషుఁడే నిజమగు యోగి, అనఁగా, యోగారూఢుఁ డగును. కర్మలను చేయనివాఁడు (అక్రియుఁడు) నిజమయిన యోగికాఁ డని యీయధ్యాయమునందలి ప్రథమశ్లోకమునందే భగవంతుఁడు చెప్పినతో మూఁడవశ్లోకమునందు యోగారూఢునకు కర్మయొక్క శమమును జేయవలయునని లేక, కర్మలను వదలివేయవలయునని భగవంతుఁడు చెప్పినాఁ డని చెప్పుట పూర్తిగ నసాధ్యముగ నుండును. శాంతి గలిగినపిదప యోగారూఢుఁడు కర్మ చేయఁగూడదని సన్న్యాసమార్గీయులమతమయినను గీతకు నిదియు సమ్మతము కానందున కర్మయోగి సిద్ధావస్థయందు సైతము యావజ్జీవము భగవంతునివలె నిష్కామబుద్ధితో కర్మల నన్నింటిని కర్తవ్యము లనుతలంపు మాత్రము చేయుచునే యుండవలయునని యనేక ప్రదేశములయందు స్పష్టముగ నుపదేశింపఁబడినది (గీ. ౨. ౭౧; ౩. ౭ మఱియు ౧౯; ౪. ౧౯-౨౧; ౫. ౭-౧౨; ౧౨. ౧౨; ౧౮. ౫౬, ౫౭; మఱియు గీతారహస్య. ప్ర. ౧౧ మఱి ౧౨ చూడు). (౨) రెండవ కారణమేమన: 'శమము' అనుశబ్దమునకు 'కర్మయొక్క శమము', అను నర్థ మెక్కడనుండి వచ్చినది? 'శమ'శబ్దము భగవద్గీతయందు మూఁడునాల్గు స్థలములయందు ప్రయోగింపఁబడినది. (గీ. ౧౦. ౪; ౧౮. ౪౨.) ఆస్థలములయందును, వ్యవహారమునందును దానికి 'మనశ్శాంతి' యని యర్థము స్పష్టముగ నున్నది; కాని యీశ్లోకమునందే 'కర్మయొక్క శాంతి'యని యర్థ మేల చేయవలయును? అనుశంకను నివారించుటకై గీతలకు పైశాచభాష్యములో "యోగారూఢస్య తస్యైవ" యనుశ్లోకమునందలి "తస్యైవ" అను సర్వనామమును 'యోగారూఢ'శబ్దముతో నన్వయింపక, 'తస్య' అనుశబ్దము నపుంసకలింగశబ్దమునకు వచ్చిన షష్ఠీవిభక్తియని యనుకొని "తస్యైవ కర్మణః శమః" (తస్య అనఁగా: పూర్వార్ధమందు చెప్పఁబడిన కర్మయొక్క శమము) అని యర్థము చేయఁబడినది; కాని యీయన్వయము సరళమైనది కాదు. కారణమేమన: యోగాభ్యాసము చేయునట్టి యేపురుషునియొక్కయైన యీశ్లోకముయొక్క పూర్వార్ధమందు చేయఁబడినదో యతనికే తర్వాత, అనఁగా: అభ్యాసము పూర్తియైనపిదప, స్థిర

ముగ స్థితిని చెప్పుటకై యుత్తరార్ధ మారంభింపఁబడిన దనువిషయమున సందేహ మేమియు లేదు. కాన 'తస్యైవ' అనుపదమునకు 'కర్మణః ఏవ' అను నర్థము చేయుటకు వీలు లేదు. ఒకవేళ నట్లు చేసికొందుమేని దానిని 'శమ'పదముతో నన్వయింపక "కారణ ముచ్యతే" అనుపదముతో నన్వయించితి మేని "శమః యోగారూఢస్య తస్యైవ కర్మణః కారణ ముచ్యతే" అని యన్వయించుటచే దానికి "శమ మనునది యోగారూఢునియొక్క కర్మకే కారణ మగు" నని గీతయందు మొత్తముమీఁద నున్న యుపదేశము ననుసరించుటచే సరియైన యర్థము కుదురును. (3) టీకాకారులయర్థము నొప్పుకొనకూడ దనుటకు మూఁడవ కారణ మేమన: సన్న్యాసమార్గానుసారముగ, యోగారూఢునకు తన్నాతి కర్తవ్య మేమియు నుండనేరదు, శమమునం యాతనికర్తవ్యములన్నియు పరిసమాప్తి యగు నను విషయము సత్యమయినచో 'యోగారూఢునకు శమము కారణమగు'నను వాక్యమందలి యీ 'కారణ' శబ్దము సార్థక మగును. 'కారణశబ్ద' మెల్లప్పుడును నితరాపేక్ష గల్గినది. 'కారణ' మనఁగనే దానికి 'కార్య' మేదియో యొకటి యుండవలయును. మఱియు సన్న్యాసమార్గానుసారముగ యోగారూఢునకు కర్తవ్య మేమియు చేయవలసినదిగా నుండదు. శమము మోక్షమునకు సాధన మని చెప్పితి మేని యది సంబంధింపదు. కారణ మేమన: మోక్షమునకు జ్ఞానము సాధనము కాని శమము కాదు. మంచిది; శమము జ్ఞానప్రాప్తికి కారణము (సాధనము) అని చెప్పితిమేని యోగారూఢునిగురించిచినదే, అనఁగా: పూర్వావస్థ నొందినవానిగురించియే యిక్కడ చెప్పఁబడుచున్నది. గాన యతనికి జ్ఞానప్రాప్తికన్న యితరసాధనముచే పూర్వము వచ్చియే యుండవలెను. ఇఁక శమము దేనికి 'కారణ' మగును? అను ప్రశ్నకు సన్న్యాసమార్గీయులగు టీకాకారులు తగినదైన సమాధానమును చెప్పుటకు వీలులేదు; కాని వారియొక్క యీయర్థమును వదలి, విచారించితిమేని యుత్తరార్ధమున కర్థము చేయునప్పుడు పూర్వార్ధమందున్న 'కర్మ' పదము సాన్నిధ్యసామర్థ్యముచే సహజముగ మనస్సున స్ఫురించును; కాని యోగారూఢునకు స్వార్థము లేకపోయినను లోకసంగ్రహార్థ మగుకర్మ త్యాజ్యము కామిచే (గీ.3.౧౭-౧౯ చూడు) దానిని చేయుటకు 'శమ' మనునది 'కారణము, అనఁగా: సాధన మని యర్థ మిప్పుడు నిష్పన్నమగుచున్నది. "యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీమ్" (గీ.5.౧౨) — యోగి

కర్మఫలమును త్యజించుటచే పూర్ణముగు శాంతి నొందును—అని పూర్వా ధ్యాయమునందు చెప్పఁబడినదనియు [illegible] యుక్తమే సిద్ధమగుచున్నది. కారణమేమనఁగా: దానియందు శాంతికి కర్మత్యాగములో సంబంధము చెప్పక కేవలఫలాశను మాత్రము త్యజించుటలోనె చెప్పఁబడినది. అన్యప్రనే యోగిచే చేయఁబడుకర్మసన్న్యాసము 'మనసా' అనఁగా: మనస్సుచే చేయఁబడవలయును.(గీ. ౫. ౧౩) శరీరములో, అనఁగా: ఇంద్రియములలో మాత్రము అతఁడు కర్మలను చేయుచుండవలయునని స్పష్టముగ నున్నది. వామ తిమున నలంకారశాస్త్రమునం దన్యోన్యాలంకారము చెప్పుచున్న ట్లర్థ పర్యావృత్తి, లేక, [illegible] ప్రస్తుతశ్లోకమునందు సాధింపఁబడినది. పూర్వార్ధమునందు కర్మము 'శమము'నకు సాధనము కారణ మగునని చెప్పిన పిదప దానికి విపరీతముగ 'శమ' మునకు 'కర్మ' సాధనము కారణ మగు ననియు, ఉత్తరార్ధమునందు చెప్పఁబడినది. మొదట సాధనావస్థయందు 'కర్మ' యోగమునకు, అనఁగా: యోగసిద్ధికి కారణ మగునని భగవంతుఁడు చెప్పెను. అనఁగా: యథాశక్తి నిష్కామకర్మలను చేయుచుండుటచే చిత్తము శాంత మగుటయు, దానివలన తుదకు యోగసిద్ధి గలుగుటయు సంభవించును; కాని యోగి యోగారూఢుఁడయి సిద్ధావస్థకు వచ్చిన కర్మమునకును, శమము నకు నడుమ కార్యకారణభావము మారును గాన, కర్మ శమమునకు కారణము కాదు. శమమే కర్మకుఁ గారణ మగును. అనఁగా: యోగారూఢుఁడు తనకర్తవ్యకర్మలను కర్తృత్వము లేని ఫలాశను వదలి శాంతచిత్తముతోఁ జేయు మనే యుండును న తాత్పర్యము. సిద్ధావస్థయందు కర్మలు వదలిపెట్ట వలయునని యీశ్లోకమునకు భావార్థము కాదనియు, 'కర్మ'మునకు 'శమ' మునకును మధ్య నున్న సాధనావస్థయందలి కార్యకారణభావమే సిద్ధావస్థ యందు మారుననియు గీత చెప్పుచున్నదని యిదే తాత్పర్యము. (గీతా. ర. ప్ర. ౧౧. పు. ౨౯౬–౨౯౭ చూడుము) కర్మయోగి తుదకు కర్మలను వదలి వేయవలయునని గీతయందు ఎక్కడను చెప్పఁబడలేదు. మఱియు గీతల కట్టి యర్థమును లేదు. కావున నవి గానిచోట్ల లేని యొక సంబంధమును కల్పించుకొని, గీతలలో నున్నయీ శ్లోకమునకు సన్న్యాస పరముగ నర్థము చెప్పుకొనిరి. గీతార్థము ప్రవృత్తిమూలమే దనేకులకు దుర్బోధముగ నుండుట కిదియే కారణము. యోగారూఢుఁడు కర్మలను చేయవలయునని యనంతరపు ముందుశ్లోకమును బట్టియు, వ్యాఖ్యానమును బట్టియు వ్యక్త మగుచున్నది.—]

యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే,
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే. ౪

§§ ఉద్ధరే దాత్మనాఽఽత్మానం నాత్మాన మవసాదయేత్,
ఆత్మైవ హ్యాత్మనో బంధు రాత్మైవ రిపు రాత్మనః. ౫

బంధు రాత్మాఽఽత్మన స్తస్య యే నాత్మైవాత్మనా జితః,
అనాత్మనస్తు శత్రుత్వే వర్తే తాత్మైవ శత్రువత్. ౬

(౪) కాగా, ఏమన: ఎప్పుడు ఇంద్రియముల (శబ్దస్పర్శాది) విషయములతో నను, కర్మలతో నను సక్తుడుగా ఉండడో, యప్పుడు సర్వసంకల్పములను, అనగా: కామ్యబుద్ధిరూపములగు ఫలాశను — (మాత్రమే, కర్మలను కాదు) సన్న్యాసము చేయువా నో యప్పు డతనిని యోగారూఢుడని చెప్పుదురు.

[ఈశ్లోకము వెనుకటి శ్లోకముతో సంబంధించినదని యనియు, వేయేల? ముందున్న శ్లోకములను సంబంధించియున్న దనియు స్థితము చెప్పవచ్చును. కనుకనే యోగారూఢుడు కర్మలను వదలి వేయక ఫలాశను మాత్రమే కాని, కామ్యబుద్ధిమాత్రమే కాని వదలి, శాంతచిత్తముతో నిష్కామకర్మలను చేయుచుండవలెనని గీతాభిప్రాయము స్పష్టముగుచున్నది. 'సంకల్పముయొక్క సన్న్యాస' మను శబ్దము ఈ శ్లోకమునందు ప్రయోగింపబడియున్నది. కాని సర్వోన్నతమైన ఈ శ్లోకమునందును గ్రహింపవలయును. ఫలాశాత్యాగరూపమగు సన్న్యాసము కర్మయోగమునందే యున్నది. కాన ఫలాశను వదలి కర్మలను చేయువాడే నిజముగా సన్న్యాసి యనియు, అనగా: యోగారూఢుడనియు చెప్పవలయును. ఎప్పుడైతే సన్న్యాసమునకు యోగము గాని, లేక, ఫలాశాసన్న్యాసము గాని సిద్ధించుట యనువిషయము ప్రతి మనుజునకు స్వాధీనమైనదే యున్నది. స్వయముగా ప్రయత్నించనేని యతని కది సిద్ధింపక పోదని చెప్పుచున్నాడు.—]

(౫) (మనుజుడు) తనంతట తానే తన్నుద్ధరించుకొనవలయును. తాను తన్ను (ఎప్పుడును) దిగజారనీయరాదు. కారణ మేమన. (ప్రతిమనుజుడును) తనకు తానే బంధువు (అనగా: సహాయముచేయువాడు) గాని శత్రువు గాని యగును (అని చెప్పబడినది). (౬) ఎవడు తనను తాను జయించెనో వాడు తనకు తానే బంధువగుచున్నాడు. ఎవడు తనను, తాను తెలిసికొనలేడో, వాడు తనకు తానే శత్రు వగుచున్నాడు.

§§ జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః,
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానాపమానయోః. ౭

[ఈ రెండు శ్లోకములయందును సాత్త్విక స్థితి ... చెప్పబడినది. [illegible] ... చెప్పబడుచున్నది. [illegible]

(౭) [illegible]

[illegible] ... చెప్పబడియున్నది. [illegible]

జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః,
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః. ౮

సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబంధుషు,
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే. ౯

ఆత్మా క్షేత్రజ్ఞ ఇత్యుక్తః సంయుక్తః ప్రాకృతైర్గుణైః,
తైరేవ తు వినిర్ముక్తః పరమాత్మేత్యుదాహృతః.

"ఆత్మయే [illegible], అనఁగా: ప్రకృతిసంబంధము లైన గుణము లతో (అనఁగా [illegible] మొదలుగాఁ గల కారములతో) బద్ధ మై [illegible], లేక, [illegible] యని [illegible] [illegible] పరమాత్మ [illegible]" అని చెప్పఁబడినది (మ. భా. శాం. [illegible]). [illegible] [illegible] గీతావాక్యము [illegible] [illegible] గీతయం [illegible] [illegible], పరమాత్మయు కాని, లేక, శుద్ధము [illegible] 'పరమాత్మ' యను [illegible] 'పర' 'ఆత్మ' [illegible] పదములుగ [illegible] 'సమాహిత' [illegible] [illegible]; కాని [illegible] [illegible]]

(౮) [illegible] జ్ఞానము చేతను, విజ్ఞానము చేతను, అనఁగా: [illegible] [illegible] [illegible] జయించినవాఁడు, [illegible] అనఁగా [illegible] [illegible] దలఁచువాఁడు, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అనఁగా: [illegible] [illegible] (౯) [illegible], [illegible], [illegible], మధ్యస్థుఁడు, ద్వేషి, బంధువు, [illegible], సాధువులయందును, పాపులయందును, సమబుద్ధి గల [illegible] [illegible] చెప్ప [illegible].

యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః,
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థా మధిగచ్ఛతి. ౧౫

లగు నుపనిషత్తులయందలి యోగవర్ణనముతో మిక్కిలి సంబంధించి యున్నది. హఠయోగమునందు నింద్రియనిగ్రహమును బలాత్కారముగఁ జేయుచున్నారు. అటుల చేయక "మనసైవేంద్రియగ్రామం వినియమ్య"— మనస్సుచేతనే యింద్రియముల నిగ్రహించి— అని యీ యధ్యాయమునందె ముందు ౨౪-వ శ్లోకమునందు చెప్పఁబడినది. దీనిని బట్టి హఠయోగము గీతలయందు వివక్షితము కాదని స్పష్టమగుచున్నది. అటులే జన్మమంతయు యోగాభ్యాసమునందే గడపవలయునని చెప్పుటకు వీలులేదనియు నీయధ్యాయమునందె కడపట చెప్పఁబడినది. ఇప్పు డీ యోగాభ్యాసముయొక్క ఫలమునే నిరూపించుచున్నాఁడు.—]

(౧౫) ఇట్లెల్లప్పుడును యోగాభ్యాసము చేయుచుండుటచే, మనస్సు స్వాధీనమగుటవలన (కర్మ-) యోగికి నాయందుండు నట్టియు, తుదకు నిర్వాణప్రదమును, అనఁగా: నాయొక్క స్వరూపమునందు లయమును చేయునట్టియు శాంతి కలుగును.

[ఈశ్లోకమునందు 'సదా' యనుశబ్దముచే ప్రతిదినము ౨౪ గంటలును అని యర్థము చేసికొనఁగూడదు. ప్రతిదినము నొకగడియయైనను యథాశక్తిగ నీయభ్యాసము చేయవలయునని యిచ్చట వివక్షితము. (౧౦-వ శ్లోకముమీఁద టీకను చూడుము.) ఇట్లు యోగాభ్యాసమును చేయుచు మచ్చిత్తుఁడవును, మత్పరాయణుఁడవును కమ్మని చెప్పుటకు కారణ మేమన: పాతంజలయోగ మనునది మనస్సును నిరోధించుకొనుట యను కేవలము శక్తి, లేక, క్రియ యయియున్నది. ఈసాముచే మనస్సు స్వాధీనమయినను, అయేకాగ్రమగు మనస్సును భగవంతునియం దుంచక మఱియొకవిషయమునందుపైన నుంచవచ్చును; కాని యేకాగ్రమగు చిత్తము నిటుల వ్యర్థము చేయక, పరమేశ్వరస్వరూపమును తెలిసికొనుటకే యుపయోగింపవలయును. అట్లుపయోగించినపుడే యీయోగము సుఖకరమగును. లేనిచో నిది క్లేశకరము మాత్రమే యగు నని గీత చెప్పుచున్నది. ఈవిషయమే ముందున్న ౨౮-౩౦ శ్లోకములయందును, ఈయధ్యాయముయొక్క కడపట ౪౭-వ శ్లోకమునందును విరల చెప్పఁబడి

నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంత మనశ్నతః,
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున. ౧౬
యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా. ౧౭

[యోగనియమము నిరర్థక యింద్రియనిగ్రహమును మాత్రము, లేక, వ్యాయామమును మాత్రము చేసినవారు జారణము, మారణము, వశీకరణము మొదలగు లోకోపద్రవమును గలుగఁజేయు కర్మలయందు మాత్రము ప్రవీణులగుచున్నారు. ఈయోగ గీతలకే గాక, యేవిధమైన మోక్షమార్గమునకు సమ్మతమయినది కాదు. అప్పుడు మరల యీ యోగక్రియనే విశేషముగ విస్తరించుచున్నాఁడు—]

(౧౬) ఓ యర్జునా ఈయోగ మధికముగ తిండితినువానికిని, బొత్తిగ తిననివానికిని, ఎప్పుడును నిద్రఁబోవువానికిని, ఎల్లప్పుడును మేల్కొనియుండువానికిని సిద్ధించదు. (౧౭) ఎవని కాహారవిహారములు తగుటుల నుండునో, కర్మాచరణము తగుమాత్రముండునో, నిద్రయు, మేల్కొనుటయు నెవనికి విపరీతముగ నుండదో, యట్టివానికి (ఈ) యోగము దుఃఖమును పోఁగొట్టును, అనఁగా: సుఖదాయక మగును.

[ఈశ్లోకమునందు ‘యోగ’మనఁగా పాతంజలయోగముయొక్క క్రియయని యు, ‘యుక్త’ మనఁగా తగినంతల నియతమైన, లేక, పరిమితమైన యనియు నర్థము. ఇంతవరకు వచ్చిన శ్లోకములలో నొకటిరెండుస్థలము లందు నైతము, యోగమనఁగా పాతంజలయోగమే యర్థము అయినను అంతమాత్రముచేత నీయధ్యాయమునందు పాతంజలయోగమే స్వతంత్రముగ ప్రతిపాద్యమని యర్థము కాదు. కర్మయోగమును సిద్ధింపఁజేసికొనుట యనునదియు జీవితకాలమునందుఁ బ్రధాన మగుకర్తవ్య మగుటచే దానికి సాధనమును మాత్రమే పాతంజలయోగము చెప్పఁబడిన దని పూర్వమునందు స్పష్టముగఁ జెప్పఁబడినది. ఈశ్లోకమునందలి “కర్మలను యోగ్యముగ నాచరించుట” యను శబ్దములచే నయితే నితరకర్మలను వదలి వేయక యీయోగము నభ్యసించవలయు నని స్పష్టముగ నున్నది. ఇప్పుడు యోగులను గూర్చెను వర్ణించి పిదప సమాధిసుఖముయొక్క స్వరూపమును వర్ణించుచున్నాఁడు—]

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా,
యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి. ౨౦

సుఖమాత్యంతికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీంద్రియమ్,
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః. ౨౧

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః,
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ౨౨

తం విద్యాద్ దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్,
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా. ౨౩

(౨౦) [illegible]

(౨౧) [illegible]

(౨౨) [illegible]

[illegible]

సంకల్పప్రభవాన్ కామాంస్త్యక్త్వా సర్వానశేషతః,
మనసైవేంద్రియగ్రామం వినియమ్య సమంతతః. ౨౪
శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్. ౨౫
యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరమ్,
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్. ౨౬

[illegible]

[illegible]

[illegible] (౪.౧.౩.౩)

ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్,
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూతమకల్మషమ్. ౨౭

యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః,
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యన్తం సుఖమశ్నుతే. ౨౮

[illegible]

(౨౮) [illegible]

[illegible]

§§ సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ॥ ౨౯
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. ౩౦
సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే. ౩౧

(౨౯) ఎవని బుద్ధి (ఈవిధము) యోగయుక్తమై నాయందు సమదృష్టి [illegible] సర్వభూతములు [illegible] సర్వభూతములను [illegible] (౩౦) [illegible] పరమేశ్వరుని [illegible] సమస్తమును [illegible]

[illegible]

(౩౧) ఏకత్వబుద్ధిని (అనఁగా: సర్వభూతాత్మైక్యబుద్ధిని) మనస్సునం దుంచుకొని, సర్వభూతములయందుండు, నన్ను (పరమేశ్వరుని) భజించు (కర్మ-)

ఆత్మౌపమ్యేన సర్వత్ర, సమం పశ్యతి యోఽర్జున,
సుఖం వా యది వా దుఃఖం సయోగీ పరమో మతః. ౩౨

అర్జున ఉవాచ.

§§ యోఽయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన మధుసూదన,
ఏతస్యాహం న పశ్యామి చంచలత్వాత్ స్థితిం స్థిరామ్. ౩౩
చంచలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్,
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్. ౩౪

యోగి [illegible] (౩౨) ఓ యర్జునా [illegible] (ఆత్మౌపమ్య) [illegible] (కర్మ-) యోగి [illegible] (ఉత్కృష్టుడుగ) [illegible]

[illegible] అధ్యాత్మ [illegible] సాంఖ్య [illegible] యోగనిష్ఠ [illegible]

(౩౩) [illegible] (౩౪) కారణ [illegible] చంచల మైనది యూ, [illegible] సాధ్య మైనదియూ, బలిష్ఠమైనదియూ, దృఢ మైనదియూ, (అనగా: స్వాధీనము చేసికొనుటకు సాధ్యము

శ్రీభగవానువాచ.

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్,
అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే. ౩౫
అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః,
వశ్యాత్మనా తు యతతా శక్యోऽవాప్తు ముపాయతః. ౩౬

[illegible]

[illegible]

[illegible]

[illegible]

అర్జున ఉవాచ

§§ అయతిః శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః,
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి. ౩౭
కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి,
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి. ౩౮

[illegible]

అర్జునుడు చెప్పుచున్నాడు:—(32) ఓ కృష్ణా! శ్రద్ధ యుండినను [illegible] యోగము [illegible] మోక్షము [illegible] పొందును?

(౩౮) ఓ మహాబాహువైన శ్రీకృష్ణా! [illegible]

ఏతన్మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః,
త్వదన్యస్సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే. ౩౯

ప్రాప్తిమార్గమునందు స్థిరుడుకాక, యిటునటుగూడ చెడిపోయినట్లు గాలిచే చెదరిపోయిన మేఘమువలె (ఛిన్నాభ్రమివ) నశించడు గదా? (౩౮) హే కృష్ణా! యీ నా సందేహమును నీవే నిశ్శేషముగ దీర్చవలయును. ఈ సందేహమును దీర్చుటకు నీకన్న వేరెవ్వడును దొరకడు.

[illegible]

శ్రీభగవానువాచ.

పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే,
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి. ౪౦

ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీస్సమాః,
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. ౪౧

అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్,
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్. ౪౨

తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్,
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునందన. ౪౩

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః,
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే. ౪౪

[illegible] జ్ఞానము గాని సాధనముగ నంగీకరించి ప్రతివానికిని నొకజన్మమున సంపూర్ణముగ [illegible]. కాని [illegible] డిచ్చిన [illegible] సాధనముల కన్నింటికిని సామాన్య ముగ [illegible] చెప్పవలయును.—]

శ్రీభగవానుడు చెప్పెను—(౪౦) ఓ పార్థా! ఇహలోకమందు గాని పరలోకమందు గాని యట్టివానికి [illegible] వినాశము లేదు. కారణ మేమనగా: నాయనా! కల్యాణకర్మములు చేయువాడెవడును దుర్గతిని పొందడు. (౪౧) యోగభ్రష్టుడు (అనగా కర్మయోగమునుండి భ్రష్టుడైనవాడు) పుణ్యకర్తలు చేరు [illegible] లోకములకు చేరి [illegible] పవిత్రులగు శ్రీమంతుల [illegible] జన్మించును. (౪౨) లేదా, బుద్ధిమంతులగు (కర్మ) యోగుల కులమునందే జన్మించును. ఇట్టి జన్మ (యీ) లోకమునందు మిక్కిలి దుర్లభము. (౪౩) దానియందు దనకు (అదియే [illegible]) పూర్వజన్మమందలి బుద్ధిసంస్కారము [illegible] ప్రాప్తమగును; [illegible] (యోగ) సిద్ధికై [illegible] ప్రయత్నించును. (౪౪) పూర్వజన్మసంబంధమైన యా తన అభ్యాసము చేతనే యతడు (స్వాధీనముగ నిచ్చ లేకపోయినను) పూర్ణసిద్ధివైపునకు లాగబడును. ఎటులనగా (కర్మ) యోగము యొక్క జిజ్ఞాసు

> ప్రయత్నా ద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
> అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిమ్. ౪౫

అనఁగా: జ్ఞానము సంపాదించుకొనవలెనను నభిలాష కల్గినవాఁడు యతఁడు సైతము శబ్దబ్రహ్మకంటెఁ బరమునకుఁ జేరును. (౪౫) ఇట్లు ప్రయత్నము చేయుచు నుండఁగ నుండఁగ పాపములనుండి ముక్తుఁడై (కర్మ-) యోగి యనేకజన్మముల నొంది సంసిద్ధుఁడయి తుదకు నుత్తమగతి నొందును.

[ఈశ్లోకమునందు యోగి, యోగభ్రష్ట, యోగి శబ్దములు, కర్మయోగము, కర్మయోగమునుండి భ్రష్టుఁడైనవాఁడు, కర్మయోగి యను నర్థముల యందే ప్రయోగింపఁబడినవి. కారణమేమనఁ: శ్రీమంతులకులమందు జన్మించుట యను నిది యితరుల కిష్టమయి యుండు నని చెప్పుటకు వీలు లేదు. మొదట శక్యమగునంత శుద్ధబుద్ధితో కర్మయోగము నాచరించుటకు నారంభింపవలయును. కొంచెమైనను నిట్లు చేయఁబడు కర్మయే యీజన్మమందు కాకపోయిన ముందుగలజన్మలయందును గొప్పగొప్పసిద్ధులను సంపాదించుకొనుటకు కారణములై తుదకు పూర్ణమగు సద్గతి కలుగుటకు కారణములగు నని భగవంతుఁడు చెప్పుచున్నాఁడు. "ఈధర్మము కొంచెముగ నాచరింపఁబడినను గొప్పభయమునుండి రక్షింపఁ జేయుచున్నది." (గీ. ౨.౪౦) అనేక జన్మలెత్తినపిదప వాసుదేవుని గాంచును (౭.౧౯) అను శ్లోకము సిద్ధాంతమునకే బలపఱచుచున్నది. (విశేషముగ వివేచన గీతారహస్య ప్ర. ౧౦. పృ. ౨౮౬-౨౯౧ నందు చేయఁబడినది గాన చూడుము). ౪౪-వ శ్లోకమునందు శబ్దబ్రహ్మశబ్దమునకు వైదికములగు యజ్ఞయాగాదికామ్యకర్మలని యర్థము. కారణమేమనఁ: ఈకర్మలు వేదవిహితము లగుటచే వేదముపై శ్రద్ధయుంచికొనియే వానిని చేయుచుందురు. మఱియు వేదమన, సృష్టికంటెను పూర్వమందుండుశబ్దము (అనఁగా: శబ్దబ్రహ్మ యగును): ఎవరైనను మొదట కర్మల నన్నిఁటిని కామ్యబుద్ధితోడనే చేయుచుందురు. కాని యీకర్మలచే చిత్తశుద్ధి యొకప్పుడయినతోడనే యప్పటికి తగినంతయే నిష్కామబుద్ధితో కర్మలు చేయవలయు ననిచ్ఛ పుట్టును. కావున.—

> ద్వే బ్రహ్మణి వేదితవ్యే శబ్దబ్రహ్మ పరం చ యత్,
> శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరం బ్రహ్మాధిగచ్ఛతి.

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున. ౪౬

"బ్రహ్మ రెండువిధములుగ నున్నదని తెలిసికొనవలయును. అందు శబ్దబ్రహ్మమొకటి. రెండవది దానికంటె పరముగ నున్నది. (నిర్గుణము) శబ్దబ్రహ్మను బాగుగ నెఱింగినపిదప దానికంటె పరమగు (నిర్గుణ) బ్రహ్మను పొందును."—అని యుపనిషత్తులయందును, మహాభారతమునందును జెప్పఁబడినది. (మైత్ర్యు. ౬. ౨౨. అమృతబిందు ౧౭; మ. భా. శాం. ౨౩౧. ౬౩; ౨౬౯. ౧). జ్ఞానియగు పురుషునకు శబ్దబ్రహ్మయందున్న కామ్యకర్మలను జేయుటయం దేగి ప్రకర్షనను, తుద కాకర్మలనే లోకసంగ్రహార్థమై చేయవలయునని చెప్పుకర్మయోగ ముఖ్యమగును. మఱియు నిష్కామకర్మయోగము కొఱకైనను మొదట నాచరించుట సంభవిల్లును. అనంతరము "స్వల్పారంభాః క్షేమకరాః" యను న్యాయముచే నిష్కామాచరణమే యాయుపనిషద్విషయాల్పములనంచు ముందుకు క్రమముగఁ జేర్చు యోగాల నిదానముగ పూర్ణము సిద్ధి నొందించునుఁ జేయును. "కర్మ-యోగమును తెలిసికొనవలయునని యిచ్ఛకలిగినను వాఁడు శబ్దబ్రహ్మకంటె పరముగు దానిం జేరును." అని ౪౪-వ శ్లోకమునందు చెప్పఁబడిన దాని కిదియే తాత్పర్యము. కొంత మేమును నిట్టి జ్ఞాన (కర్మ-యోగ) రూపముగు నిష్కామ ధర్మము మొదలు లెటుచున్నది; మఱియు నొకసారి యీయిచ్ఛాధర్మము మొదలఁ బొందినచో నీ జన్మయందు కాకపోయిననుమంచి కెన్ని జన్మములలోనైన పూర్ణ మగు సిద్ధిని సంపాదించుకొని శబ్దబ్రహ్మకంటె పరముగ నున్న బ్రహ్మను బొందక మానఁడు. జనకాదు లీసిద్ధిని నొకజన్మమునం సంపాదించుకొనిరని చూచుచుంటిమిగనే తోఁచును. కాని యథార్థముగ విచారించిచూచిన వారికియు గతమైన యనేకజన్మల సంబంధమైన సంస్కారములు గలిగి యుండునని తోఁచక మానదు. అది యట్లుండనిమ్ము. (కర్మ-) యోగముయొక్క యల్పమయిన యాచరణము నైతము, వేయేల? జిజ్ఞాసయైతే నిట్లు తప్పక కల్యాణకారక మగుటచే, దానిచేత నె తుదకు మోక్షప్రాప్తియు నిశ్చయముగ నగునని భగవంతుఁ డిప్పు డిట్లు చెప్పుచున్నాఁడు.—]

(౪౬) తపస్వులకంటెను, జ్ఞానులకంటెను, కర్మిలకంటెను (కర్మ-) యోగి శ్రేష్ఠుఁడని తెలిసికొనుచున్నాను. కావున నోయర్జునా! నీవు యోగివి కమ్ము.

[ఈశ్లోకమునందు తపస్వి యనఁగా: నరణ్యమునకు పోయి యుపవాసములు మొదలగు కాయక్లేశకరములగు వ్రతములచేగాని, హఠయోగమునందలి సాధనాదులచేగాని, సిద్ధిని సంపాదించుకొన్నవారని యర్థము. కావున సామాన్యముగ నయినను నీశబ్దమునకు నిదియె యర్థము. జ్ఞాని యనఁగా : చెప్ప నక్కఱలేకుండగనే "జ్ఞానయోగేన సాంఖ్యానాం" (గీ. 3. 3) అనుశ్లోకమున జెప్పఁబడిన జ్ఞానపదమునకు సాంఖ్యమార్గముచే గర్మలను వదలివేసి సిద్ధిని సంపాదించికొనెడిసాంఖ్యనిష్ఠు లని యర్థము. అటులే యీశ్లోకమునందలి "కర్మిభ్యః" అనుపదమునకు గీతయందలి (గీ. ౨. ౪౨-౪౪; ౯. ౨౦,౨౧) శ్లోకములలోఁ జెప్పఁబడిన కామ్యకర్మలనే చేయునట్టియు, స్వర్గపరాయణులగునట్టియు మీమాంసకులగు కర్మఠు అని యర్థము, ఈమూఁడుమార్గములను బట్టి ప్రతిమనుజుఁడును తమతమ మార్గముచేతనే సిద్ధి లభించు నని చెప్పుచుండును. కాని తపస్వులకంటెను, కర్మఠులగు మీమాంసకులకంటెను, జ్ఞాననిష్ఠులగు సాంఖ్యులకంటెను (కర్మ-) యోగియేగాక, కర్మయోగ మనుమార్గముసైతము శ్రేష్ఠమయినది. మఱియు నీసిద్ధాంతమె పూర్వమునం దకర్మకంటె కర్మ శ్రేష్ఠమైనది. (గీ. 3. ౮), కర్మసన్న్యాసముకంటె కర్మ-యోగము గొప్పది" (గీ ౫. ౨) అను శ్లోకములయందు జెప్పఁబడినది. (గీతా.ర. ప్ర ౧౧. పు ౪౨౨,౪౨3 చూడు) వేయేల? తపస్వి, మీమాంసకులు, జ్ఞానమార్గీయులు ననువారిలో ప్రతివానికంటెను కర్మ-యోగి శ్రేష్ఠుఁడు. కావునఁనే పూర్వమునందు యోగస్థుఁడవై కర్మలను జేయుము. (గీ. ౨. ౪౮; గీతా. ర. పు. ౭౯) లేక, "యోగము నాశ్రయించి లెమ్ము" (౪.౪౨) అని యర్జునునకుపదేశించినటులే యిక్కడను "నీవు కర్మ-యోగివి కమ్ము" అని మరల స్పష్టముగ నుపదేశించెను. మఱియు కర్మ-యోగ మిట్లు శ్రేష్ఠమని యంగీకరింపఁబడని యెడల "ఆహేతువువలన నీవు యోగివి కమ్ము" అను నుపదేశమందున్న "తస్మాత్"-(గనుక) అనుపదము నిరర్థక మగును. కాని సన్న్యాసమార్గీయులగు టీకాకారుల కీసిద్ధాంత మెట్లు సమ్మత మగును? కావున జ్ఞాని యనుపదమునకు నర్థమును మార్చి, జ్ఞానియనఁగా : శబ్దజ్ఞానము మాత్రమే గాని,పుస్తకజ్ఞానము మాత్రమే గాని కలిగినవాఁడని యర్థముఁ గావించిరి. కాని యీయర్థము ముఖ్యముగ సాంప్రదాయికమగు నాగ్రహముచే జెప్పఁబడినది. కర్మవదలివేయు జ్ఞానమార్గము తక్కువది

యోగినా మపి సర్వేషాం మద్గతేనాన్త రాత్మనా,
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః. ౪౭

[ఇట్లు కర్మ-యోగ మార్గము భక్తి మార్గము కంటె హెచ్చైనదని ...] యనియే గీతయొక్క యభిప్రాయ మను విషయము టీకాకారుల కక్కఱ లేదు. కారణ మేమన : నట్లొప్పికొనినచో వారిసాంప్రదాయము గౌణ మయిన దగును. మఱియు నీకారణముననే "కర్మయోగో విశిష్యతే" (గీ. ౫. ౨) అనుదానికిని వారర్థమును మార్పు చేసిరి. కాని దీనియొక్క పూర్ణ విచారము గీతారహస్యము ౧౧-వ ప్రకరణమునందు (పు. ౪౨౨) చేయఁబడియుండుటచే నీశ్లోకమునకు నేను వ్రాసిన యర్థపువిషయమై విశేషవిచారముఁ జేయను. కర్మ-యోగ మనుమార్గమే గీతానుసారముగ నన్నింటిలోను శ్రేష్ఠ మని మాత్రము మాయభిప్రాయము. ఇప్పుడు కర్మ యోగులలో నైన మెట్టితారతమ్యము చూడవలయునో దానిని చెప్పుచున్నాఁడు]

(౪౭) అయిన నన్ని (కర్మ-) యోగులలోను, ఎవఁడు నాయం దంతః కరణము నుంచి శ్రద్ధచే నన్ను భజించుచున్నాఁడో యాతని నేనందఱిలో నుత్తముఁడైన యుక్తుఁ డని (అనఁగా: నుత్తమమగు సిద్ధిఁబొందిన కర్మ-యోగి) తలచుచున్నాను.

[కర్మయోగమునందు నైతము భక్తిరూప మగు ప్రేమ గలియుటచే పాలలో పంచదార పడినట్లగును గాన నాకర్మయోగి భగవంతునకు మిక్కిలి ప్రియుఁ డగు నని యీశ్లోకమునకు తాత్పర్యము. ఇట్లనుటచే నిష్కామ కర్మయోగముకంటెను, భక్తి శ్రేష్ఠమని యర్థము కాదు. కారణ మేమన: ముందు (౧౨) పండ్రెండవయధ్యాయమునందు ధ్యానముకంటె కర్మ ఫలత్యాగము శ్రేష్ఠమని భగవంతుఁడే స్పష్టముగఁ జెప్పియున్నాఁడు. (గీ. ౧౨. ౧౨) నిష్కామకర్మయొక్కయు, భక్తియొక్కయు సముచ్చయము శ్రేష్ఠ మనుమతమును, నిష్కామకర్మయోగమంతయు వ్యర్థమనియు, భక్తియనునదియే శ్రేష్ఠమనియు చెప్పుమతమును భిన్నములే. గీతాసిద్ధాంతము మొట్టమొదటిది, భాగవతపురాణముయొక్కపక్షము రెండవది. క్రియాయోగమంతయు నధ్యాత్మజ్ఞానవిఘాతిక మని భాగవతమున (భాగ. ౧ ౫. ౩౪) నిశ్చయింపఁబడినది. "నైష్కర్మ్యమప్యచ్యుతభావవర్జితం నశోభతే జ్ఞాన మలం నిరంజనమ్." నైష్కర్మ్య మనఁగా: నిష్కామ

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే ధ్యానయోగో నామ
షష్ఠోఽధ్యాయః. ౬

కర్మయును (భాగ. ౧౧. ౩. ౪౬) భగవద్భక్తి లేనిచో శోభింపదు వ్యర్థమగును. (భాగ. ౧. ౫. ౧౨. మఱియు ౧౨. ౧౨. ౫౨) అని భాగవతమందు మొదటిస్కంధమునను కడపటిస్కంధమునను జెప్పఁబడినది. భాగవతకారునకు భక్తియందు మాత్రమే కటాక్షముండుటచే నాయాస్థలముల యందు భగవద్గీతలోఁ జెప్పఁబడిన మతమునుసైతము నిరాకరించి ప్రవర్తించునని యీశ్లోకమునందుండి వ్యక్తమగును. మహాభారతమందును, గీతల యందును, భక్తి తగినంతగ వర్ణింపఁబడలే దని తలఁచియే వ్రాయఁబడిన భాగవతపురాణమునందుఁ జెప్పిన శ్లోకములవంటి వింకను గొన్ని యుండ వచ్చును. అది యొకయాశ్చర్యము కాదు. కాని, నేను గీతాతాత్పర్యమునే విచారింపవలసినవాఁడను. భాగవతములో చెప్పినట్టి విషయమును జూడ నక్కఱ లేదు. ఈ రెంటియొక్క ప్రయోజనములును కాలములును వేర్వేఱుగనే యున్నవి. ఈహేతువుచే వానిరెండింటికి నేకవాక్యత చేయుట యుక్తము కాదు. అది యట్లుండనిమ్ము; కర్మయోగమునందలి సామ్యబుద్ధిని సంపాదించుటకు నేసాధనము లపేక్షితములో వానిలో పాతంజలయోగమునందున్న సాధనము లీయధ్యాయమునందు నిరూపింపఁబడినవి. జ్ఞానము, భక్తియు, నను నిరెండును నితరసాధనములుగ నున్నవి. మఱియు నిఁక చెప్పఁబోవు అధ్యాయము మొదలుకొని వానినిరూపణ యారంభింపఁబడు చున్నది.—]

ఈరీతిగ భగవంతునిచే గానము చేయఁబడి. ధ్యానయోగ మనుపేరి యాఱవ యధ్యాయము సమాప్తమయినది.

సప్తమోఽధ్యాయః.

ఏడవయధ్యాయము.

[కర్మయోగము, సాంఖ్యయోగమువలెనే (మార్గమువలెనే) మోక్షప్రద మగును. కాని స్వతంత్రము దానికంటె శ్రేష్ఠమయినదియు నై యున్నది. మఱియు నీమార్గము స్వల్పముగ నాచరింపఁబడినను వ్యర్థము కాదని ప్రతిపాదించి యీమార్గముయొక్క సిద్ధినిమిత్తము కావలసినయింద్రియనిగ్రహమే ప్రకారముగఁ జేయవలసినదని నిరూపింపఁబడినది. కాని యింద్రియనిగ్రహము బాహ్యక్రియమాత్రమె యైనచో దాని నేల సాధింపవలయునో యింతవఱకు విచారింపఁబడలేదు. "కామక్రోధాదు లయినశత్రువు లింద్రియములయందుఁ బ్రవేశించి జ్ఞానవిజ్ఞానముల నశింపఁజేయుచున్నారు. (౩.౪౦,౪౧) కాన మొదట నీయింద్రియముల నిగ్రహించి, నీశత్రువుల జయించికొనుము" అని భగవంతుఁడె యింద్రియనిగ్రహముయొక్క ప్రయోజనమును మూఁడవయధ్యాయమునందుఁ జెప్పినాఁడు. మఱియును బూర్వాధ్యాయమునందును నింద్రియముల నిగ్రహించుకొని "జ్ఞానవిజ్ఞానములచేఁ దృప్తుఁ డయినపురుషుఁడు, పరమేశ్వరుని సర్వభూతములయందును, సర్వభూతములను పరమేశ్వరునియందును జూచుచున్నాఁడు." (౬.౨౯) అని చెప్పెను. కాన నింద్రియనిగ్రహ మెట్లు చేయవలయునో చెప్పినపిదప, జ్ఞానవిజ్ఞానము లనగ నేమియో, పరమేశ్వరుని బూర్ణముగ నెఱింగి కర్మలను వదలివేయక కర్మయోగమార్గమునందున్న యేవిధి నాచరించుటచే తుదకు నిస్సంశయముగ మోక్షము లభించునో యిప్పుడు తప్పక చెప్పవలసివచ్చినది. మఱియు నీవిషయమే యేడవయధ్యాయము మొదలు పదునేడవ యధ్యాయముచివరవఱకును, పదునొకం డధ్యాయములలోఁ జెప్పఁబడినది; కడపటియధ్యాయమునందు (అనఁగా: పదునెనిమిదవయధ్యాయమున) కర్మయోగమంతయు నుపసంహరింపఁబడినది. సృష్టియందలి యనేకవిధము లగునట్టియు, ననేకములగు నశ్వరపదార్థములయన్నింటిలో

నవినాశి యగుపరమేశుఁ డొక్కఁడే నిండియున్నాఁ డని తెలిసికొనుటకే జ్ఞాన మని పేరు. మఱియు నిత్యుఁడైన పరమేశ్వరునియొక్కనిచేతనే, వివిధములును, నశ్వరములును అగుపదార్థము లెట్లుత్పన్నము లైనవో తెలిసికొనుటకు విజ్ఞాన మనిపేరు. (గీ. ౧౩.౩౦) మఱియు దీనినే క్షరాక్షర విచారమని చెప్పెదరు. ఇంతియకాక శరీరమందు (అనఁగా: క్షేత్రమునందు) ఆత్మయని చెప్పఁబడుదానియొక్క సత్యమగుస్వరూపము ఎట్టిదియు తెలిసికొనుటచేత పరమేశ్వరస్వరూపముయొక్క బోధ గల్గును. ఇట్టి విచారమునే క్షేత్రక్షేత్రజ్ఞవిచారమని చెప్పుచున్నారు. వీనిలో క్షర-అక్షర విచారమును మొదట నారంభించి పిదప క్షేత్ర-క్షేత్రజ్ఞవిచారమును పదమూఁడవయధ్యాయమునందు చేయుచున్నాఁడు. కాని పరమేశ్వరుఁ డొక్కఁడైనను నతనియొక్క యవ్యక్తస్వరూపము బుద్ధికిమాత్రమే తెలియఁదగినదైనను, వ్యక్తము, ప్రత్యక్షగమ్యమని, యుపాసనయొక్క దృష్టిచే దానియందు రెండుభేదములు గలవు. కాని బుద్ధిచే పరమేశ్వరు నెట్లు తెలిసికొనవలసినదియు, శ్రద్ధచేతఁగాని, భక్తిచేతఁగాని, వ్యక్తస్వరూపము నుపాసించి, దానిమూలమున నవ్యక్తము నెట్లు తెలిసికొనవలసినదియు, నిరూపణముండే చెప్పవలసియుండును. అప్పుడీవిచారమునకంతకును పదునొకండధ్యాయములు పట్టునేని యది యొకయాశ్చర్యము కానేరదు. ఇంతియకాక యీరెండుమార్గములచేతను, పరమేశ్వరునియొక్క జ్ఞానమును, నింద్రియనిగ్రహమును స్వయముగనే పొందవలసియుండుటచేత, నింద్రియనిగ్రహమునుమాత్రమే సంపాదించుకొనెడి పాతంజలయోగమార్గముకంటె జ్ఞానము, భక్తియు ననునీరెండుమార్గములయొక్క యోగ్యతయు మోక్షధర్మములయందధికముగ నంగీకరింపఁబడినది. అయినను నీవివేచనమంతయు కర్మ-యోగమార్గముయొక్క యుపపాదములో నంతర్భూతమైనది. స్వతంత్రమైనది కాదని దృష్టియందుంచుకొనవలయును. అనఁగా: గీతయొక్క మొదటియాఱధ్యాయములందును, కర్మయు, రెండవషట్కమునందు భక్తియు, మూఁడవషట్కమునందు జ్ఞానము అని గీతయందు చేయఁబడినస్వతంత్రములగు మూఁడువిభాగములను యథార్థముగ విచారించితిమేని సత్యమైనవి కావు. స్థూలముగఁ జూచితిమేని యీమూఁడువిషయములు వర్ణింపఁబడినవే; కాని యవి స్వతంత్రములు

శ్రీభగవానువాచ.

మయ్యాసక్తమనాః పార్థ యోగం యుంజన్మదాశ్రయః,
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు. ౧
జ్ఞానం తేఽహం సవిజ్ఞాన మిదం వక్ష్యా మ్యశేషతః,
యజ్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే. ౨

[కావు. (కర్మ-) యోగమునకు నంగములుగ విచారింపఁబడినవని గీతారహస్యమునందలి పదునాల్గవ ప్రకరణమునందు (ప్ర. ౧౪. పు. ౬౨౫-౬౨౯) ప్రతిపాదింపఁబడినవి. కాన నిచ్చో నావిషయములను మరలఁ జెప్పను. ఏవిషయధ్యాయమును భగవంతుఁ డెట్లు లారంభించెనో చూతము.—]

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు. (౧) ఓ పార్థా! నాయందు చిత్తము నుంచియు, నన్నే యాశ్రయించియు కర్మయోగము నాచరించుచు నీవు నన్ను యథాప్రకారముగ (విధగను) పూర్ణముగను నిస్సంశయముగను నెట్లు తెలిసికొందువో దానిని వినుము. (౨) విజ్ఞానముతోఁ గూడుకొనిన యీజ్ఞానమును నేమియు శేషములేకుండునటుల నీకు నేను చెప్పుచున్నాను. దేనిని తెలిసికొనుటచే నీలోకమునందు మరలఁ దెలిసికొనఁదగిన దేమియు నుండదో దానిని చెప్పుచున్నాను.

[మొదటిశ్లోకమునందు "నన్నే యాశ్రయింపుము" అనుశబ్దములం బట్టియు, ముఖ్యముగ యోగశబ్దమునుబట్టియు, పూర్వాధ్యాయమునందు వర్ణింపఁబడి కర్మయోగము సిద్ధించుకొఱకే జ్ఞానవిజ్ఞానములు చెప్పఁబడినవి. కాని స్వతంత్రములైనవి కావనువిషయము స్పష్టమగుచున్నది. (గీతా. ర. ప్ర. ౧౪. పు. ౬౨౮ చూడుము). ఈశ్లోకమునందే కాక గీతలలో మఱియొకచోటను సైతము "మద్యోగమాశ్రితః" (గీ. ౧౨.౧౧) "మత్పరః" (గీ. ౧౮.౫౭; ౧౧.౫౫) అనుశబ్దములు కర్మయోగము ననుసరించియే యున్నవనియు, కావున పరమేశ్వరుని యాశ్రయించి, యీయోగము నాచరింపవలయునని గీత చెప్పుచున్నదో యాయోగము పూర్వమందున్న యాఅధ్యాయములయందును ప్రతిపాదింపఁబడిన కర్మయోగమే యని చెప్పుటకు సందేహ మేమియు లేదు. విజ్ఞానశబ్దమునకు 'అనుభవసిద్ధమైన బ్రహ్మజ్ఞానము, లేక, బ్రహ్మసాక్షాత్కారము' అని యనేకు లర్థము చెప్పుచున్నారు. కాని పైనచెప్పినట్లు పరమేశ్వరజ్ఞానమునకే సమష్టిరూపము

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే,
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః. 3

[(జ్ఞానమును) వ్యష్టిరూపము (విజ్ఞానము) నని రెండుభేదములు కలవనియు, నవియే జ్ఞానవిజ్ఞానశబ్దములచే నిర్దేశింపఁబడుచున్న వనియు నాకుఁ దోఁచుచున్నది. (గీ. ౧౩ ౩౦ మఱియు ౧౮.౨౦ చూడుు) రెండవశ్లోకమునందున్న "మఱలఁ దెలిసికొన వలసి దేమియు నుండదు" అను శబ్దము లుపనిషత్తుల యాధారముచేతనే ప్రయోగింపఁబడినవి. ఛాందోగ్యోపనిషత్తునందు శ్వేతకేతువు తండ్రిని "యేన...అవిజ్ఞాతం విజ్ఞాతం భవతి"—"ఏ యొక వస్తువును తెలిసికొనుటచే నంతయుఁ దెలియఁబడుచున్నదో యా దేది?" యని ప్రశ్నింపఁగా "యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృన్మయం విజ్ఞాతం స్యాద్వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం" (ఛాం. ౬ ౧.౪)—"నాయనా యొక మట్టిముద్దయం దేమి యున్నదియు, తెలియఁబడునేని, మిగిలిన మృణ్మయపదార్థములన్నియు, నామృత్తికయొక్క వేర్వేఱగు నామరూపముల ధరించినవికారములే గాని మఱియొక టేమియు గాదని తెలియునో"—యటులే బ్రహ్మను తెలిసికొనుటచే మఱియొక వస్తువును తెలిసికొనవలసిన దుండదు. అని వివరింపఁబడినది; మఱియు ముండకోపనిషత్తునందును (ము. ౧. ౧. ౩) "కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి" "దేనిని తెలిసికొనినచో నితరము లగువస్తువులన్నియుఁ దెలియఁబడును" అని యారంభమునందే ప్రశ్నింపఁబడెను. దీనిం బట్టి యొక పరమేశ్వరునియొక్క జ్ఞానవిజ్ఞానములు కలిగిన పిదప జగత్తునందు మఱియేమియుఁ దెలిసికొనవలసిన యవసరముండదని స్పష్టమగుచున్నది. కాఁబట్టి యేమనఁగా జగత్తుయొక్క మూలతత్త్వ మొక్కటియే. అదియే నామరూపభేదముచే జగత్తునంతటను నిండియున్నది. అది దక్క యితరవస్తు వేదియు జగత్తునందు లేదు; అను నద్వైతసిద్ధాంతమే యిచ్చో నుద్దేశింపఁబడినట్లు కాన్పించుచున్నది. అట్లు కానిచో రెండవశ్లోకమునందలి ప్రతిజ్ఞ సార్థక మయినది కాకపోవును.]

(3) వేలకొలది జనలలో నొకానొకండే సిద్ధిని సంపాదించుకొనవలయునని యత్నించును; ప్రయత్నించుచున్నవారిలో సైతము నొకానొకనికే నాయొక్క సత్యమైనజ్ఞానము కల్గును.

భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ,
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా. ౪

అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్,
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్. ౫

ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ,
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా. ౬

మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ,
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ. ౭

[ప్రయత్నించు పురుషులు సిద్ధపురుషు లని యిచ్చట చెప్పఁబడినను పరమేశ్వరజ్ఞానము గల్గినపిదపనే వారికి సిద్ధి కలుగును. కాని యూరకఁ గలుగదని తెలిసికొనవలయును. ఈపరమేశ్వరజ్ఞానమున క్షరాక్షర విచారమనియు, క్షేత్రక్షేత్రజ్ఞ విచారమనియు రెండుభాగములు గలవు. వానిలో క్షరాక్షరవిచారము నిప్పు డారంభించుచున్నాఁడు —]

(౪) నాయొక్క ప్రకృతియే-పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము (ఈయైదు సూక్ష్మభూతములు.) మనస్సును, బుద్ధియు, అహంకారమును అని ఎనిమిదివిధములుగ విభజింపఁబడినది (౫) ఇది 'అపరా' (అనఁగా: నికృష్టము) ప్రకృతి. ఓబాహువా! యర్జునా! ఇదిగాక దేనిచే నీజగత్తు ధరింపఁబడుచున్నదో యట్టి 'పరా' (అనఁగా: శ్రేష్ఠమైనది) శ్రేణిలోని జీవస్వరూపము నారెండవప్రకృతి యని యెఱుంగుము. (౬) ఈరెంటినుండియు సర్వభూతములు నుత్పన్నములగుచున్న వని యెఱుంగుము. నేనే జగత్తున కంతకును ప్రభువును (అనఁగా: మూలభూతుఁడను) ప్రళయము (అనఁగా: చివర) నయి యున్నాను. (౭) ఓధనంజయా నాకంటె పరమగు నేమియు లేదు. దారమున దనేక మణులు గ్రుచ్చఁబడినటుల నాయందివి యన్నియుఁ గూర్చఁబడియున్నవి.

[ఈనాలుగు శ్లోకములలోను క్షర + అక్షరజ్ఞానముయొక్క సారమంతయు నిరూపింపఁబడినది. మఱియు నివియే ముందుశ్లోకములలో విస్తరింపఁబడినది. సాంఖ్యశాస్త్రమునందు సృష్టికంతకును నచేతనమైన (అనఁగా: జడమైన) ప్రకృతియు, సచేతనుఁడైన పురుషుఁడును స్వతంత్రములగు రెండుతత్త్వములు కారణము లని చెప్పి యీరెండుతత్త్వముల

నుండియు, పదార్థము లన్నియు నుత్పన్నములైన వనియు, నీరెంటి కంటెను పరముగ మూడవతత్త్వము లేదనియు ప్రతిపాదింపఁబడినది; కాని, గీతలకు నీయద్వైతము సమ్మతము కాదు. ఒక పరమేశ్వరునకే, ప్రకృతియు, పురుషుఁడు అను రెండువిభూతులుగల వనిచెప్పి జడప్రకృతి యనునది కనిష్ఠమగు స్వరూపమనియు, జీవము (అనఁగా: పురుషుఁడను వాఁడు) శ్రేష్ఠమగు స్వరూప మయిన విభూతి యనియు, నాలుగైదు శ్లోకములయందుఁ జెప్పఁబడిన దనియు, నీరెంటియందుండి స్థావరజంగమ సృష్టియంతయు నుత్పన్నమైన దనియుఁ జెప్పఁబడినది. (గీ.౧౩. ౨౬ చూడుము) వీనిలో జీవభూతమగు శ్రేష్ఠ ప్రకృతియొక్క విచారము; క్షేత్రజ్ఞుఁ డనునామాతో ముందు పదమూఁడవయధ్యాయమునందు విస్తరింపఁబడినది. మిగిలినది జడప్రకృతి. ఇవి స్వాతంత్ర్యాలు కావనియు, పరమేశ్వరుని యధీనమై యుండి, సృష్టినంతయు నిర్మించుచున్న దనియు, గీతయొక్క సిద్ధాంతము. (గీ. ౯. ౧౦) ప్రకృతి గీతలో స్వతంత్రాలని యంగీకరింపఁబడకపోయినను సాంఖ్యశాస్త్రమునందు నిర్ణయింపఁబడిన భేదములే కొంచెము మార్పుతో గీతయందును చెప్పఁబడినవి. (గీ. తా. ర. ప్ర. ౯. పు. ౧౭౭-౧౯౦); మఱియు పరమేశ్వరునియొక్క మాయచే జడప్రకృతి యుత్పాదింపఁబడినదని (గీ. ౭. ౧౪) ప్రకృతినుండి పదార్థము లెట్లు నిర్మింపఁబడినవియు, సాంఖ్యులచేఁ బ్రతిపాదింపఁబడిన సిద్ధాంతము పైతము (అనఁగా: గుణోత్కర్షయొక్క తత్త్వమును) గీతలకు సమ్మతమే. (గీతా. ర. ప్ర. ౯. పు ౨౭౧ చూడుము) సాంఖ్యులు ప్రకృతియు, పురుషుఁడును కలసి మొత్తముపై యిరువదియైదు తత్త్వము లని యందురు. వీనిలో ప్రకృతియం దిరువదిమూఁడు (౨౩) తత్త్వములు బయలు వెడలుచున్నవి. ఈయిరువదిమూఁడింటిలో స్థూలభూతము లైదును, పది యింద్రియములును, మనస్సు అను పదునారును మిగిలిన యేడు తత్త్వములనుండియు బయలుదేరినవి. (అనఁగా: వానివికారము లైయున్నవి.) కాన, "మూలతత్త్వము లెన్ని" యని విచారించునపుడీ పదునారింటిని వదలుచున్నారు. మఱియు వీనిని వదలివేయుదుమేని బుద్ధి (మహాన్) అహంకారము, పంచతన్మాత్రలు (సూక్ష్మభూతములు) ను కలిసి యేడే మూలతత్త్వములు మిగిలియుండును. సాంఖ్యశాస్త్రమున నీయేడింటికిని ప్రకృతివికృతు లని యందురు. ఈ యేడు ప్రకృతివికృతు

§§ రసోఽహ మప్సు కౌంతేయ ప్రభాస్మి శశిసూర్యయోః,
ప్రణవ స్సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు. ౮

లును, మూలప్రకృతియును గలిసి యిరువదినాలుగువిధములగు ప్రకృతియే యగుచున్నది; మఱియు మహాభారతమునందు (శాం. ౩౧౦. ౧౦. ౧౫) దీనినే యష్టవిధమగు ప్రకృతి యనిచెప్పిరి. కాని యేడు, ప్రకృతివికృతులతో మూలప్రకృతిని లెక్కించుట గీతలకు యోగ్యమని తోఁచలేదు. కారణ మేమనఁ బ్రకృతి యొకటి మూలమనియు, దానికి నేడువికారములనియు భేదమును నిరూపించుటకు వీలులేదు. కావ నేడు ప్రకృతివికృతులును మనస్సును కలసి మూలప్రకృతి యెనిమిదివిధములుగ నుండు నని గీతలయందలి వర్గీకరణమునకును, మహాభారతమునందలి వర్గీకరణమునకును కొంచెము భేదము కలదు. (గీతా. ర. పు. ౨౧౬). సాంఖ్యులు చెప్పినట్టుల ప్రకృతి స్వతంత్రురాలని గీత యొప్పుకొనకపోయినను, ముందున్న విస్తృతమగు నిరూపణము రెండుపక్షములలో నొకటిగనే యున్నదని జ్ఞప్తియం దుంచుకొనవలయునని యిందలిసారాంశము. గీతలయందు వలెనే యుపనిషత్తులయందును పరబ్రహ్మమునుండియే సామాన్యముగ:—

ఏతస్మా జ్జాయతే ప్రాణో మనః సర్వేంద్రియాణి చ,
ఖం వాయు ర్జ్యోతి రాపః పృథివీ విశ్వస్య ధారిణీ.

"దీనినుండి (పురుషునినుండి) ప్రాణము, మనస్సును, అన్నియింద్రియములును ఆకాశమును, వాయువు, అగ్నియు; జలమును, విశ్వమును ధరించు పృథివియు నను నివియన్నియు నుత్పన్నము లగుచున్నవి" అని చెప్పఁబడినది. (ముండ ౨. ౧. ౩; కై ౧. ౧౫; ప్రశ్న ౬. ౪) (మఱియు విశేషముగఁ దెలిసికొనుటకై గీతారహస్యముయొక్క యెనిమిదవ ప్రకరణమును జూడుము). పృథివి మొదలగు పంచతత్త్వములును "నేనే" యని నాల్గవ శ్లోకమునఁ జెప్పఁబడినది; ఇప్పు డీతత్త్వములయం దేగుణములు గలవో యవియును "నేనే" యనియుఁ జెప్పి పదార్థములన్నియు సూత్రములోని మణులవలె గుంభితము లై యున్న వని పూర్వము చెప్పఁబడిన విషయమునే స్పష్టీకరించుచున్నాఁడు.—]

(౮) ఓ కౌంతేయా! జలములో రసము నేను. చంద్రసూర్యులలోని కాంతిని నేను. ప్రణవము (ఓంకారము) నేను. ఆకాశమునందలి శబ్దము నేను.

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ,
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు. ౯
బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్,
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్. ౧౦
బలం బలవతామస్మి కామరాగవివర్జితమ్,
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ. ౧౧
యే చైవ సాత్త్వికా భావా రాజసాస్తామసాశ్చ యే,
మత్త ఏవేతి తాన్ విద్ధి న త్వహం తేషు తే మయి. ౧౨

అందఱిలో నున్న పౌరుషమును నేనే యయి యున్నాను. (౯) పృథివియందున్న పుణ్యగంధము (అనఁగా: సువాసన) నేను. అగ్నియందున్న తేజస్సు నేను. సర్వభూతములయందున్న జీవనశక్తియును, తపస్సు చేయువారియొక్క తపస్సును నేనే. (౧౦) ఓ పార్థా! సర్వభూతములకు సనాతన మగు బీజమును, నేనే యని తెలిసికొమ్ము. బుద్ధిమంతులయొక్క బుద్ధిని నేను. తేజశ్శాలురయొక్క తేజస్సు సైతము నేనే. (౧౧) కామమును (వాసన) రాగము (అనఁగా: విషయాసక్తి) గాక బలవంతులలో బలమును నే నయియున్నాను. మఱియు నో భరతశ్రేష్ఠా! ధర్మమునకు విరుద్ధముగాని భూతములయం దున్న కామమును నేనే యయి యున్నాను. మఱియు సాత్త్వికములును, రాజసములును, తామసములు నగు భావము (పదార్థములు) అన్నియు నావలన బయలువెడలిన వనియుఁ దెలిసికొమ్ము. కాని యవి నాయందున్నవి. నేను వానియందు లేను

["అవి నాయందున్నవి, నేను వానియందు లేను" అనువాక్యము నందలి యర్థము మిక్కిలి గంభీరముగ నున్నది. మొదటి (అనఁగ: తేటగా నున్న) యర్థమే మనపదార్థములన్నియు పరమేశ్వరునియందుండి వెలువడిన వైనందున మణులయందున్న దారముగా నీ పదార్థములయందున్న గుణధర్మములును పరమేశ్వరుఁడే యయినను, పరమేశ్వరునివ్యాప్తి యంతటితో నాగలేదనియు, దీనిని వ్యాపించి పరముఁడును నాపరమేశ్వరుఁడే యున్నాఁడనియుఁ దెలిసికొనవలయును; మఱియు నిదియే ముందు "ఈజగత్తంతయు నేనొక యంశముచే వ్యాపించియున్నాను" (గీ ౧౦.౪౨) అను శ్లోకమునందుఁ జెప్పఁబడినది. కాని యీయర్థము గాక, మఱియొక యర్థము సైతము తప్పక వివక్షితమయియున్నది. అదేమన, త్రిగుణాత్మక

త్రిభిర్గుణమయైర్భావైరేభి స్సర్వమిదం జగత్,
మోహితం నాభి జానాతి మామేభ్యః పరమవ్యయమ్. ౧౩
దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే. ౧౪

మగుజగత్తునందున్న నానాత్వము నావలనఁ నిర్మింపఁబడినట్లు కాన్పించి నను, నానానాత్వము నాయొక్క నిర్గుణస్వరూపమునం దుండదు; మఱియు నీ రెండవయర్థమును మనస్సులో నుంచుకొని "భూతభృత్ నచ భూతస్థః" (౯. ౪ మఱి ౫) మొదలగుపరమేశ్వరునియొక్క యలౌకికములగు శక్తులు వర్ణింపఁబడినవి. (గీ. ౧౩. ౧౪-౧౬) పరమేశ్వరునియొక్క వ్యాప్తి యీరీతిగ సర్వజగత్తుకంటె నధికమైనచో నిజమయిన పరమేశ్వర స్వరూపము తెలియఁగుటకు నీమాయికమగు జగత్తుకంటెను పరముగ విచారింపవలయునని స్పష్టమగుచున్నది; మఱియు నీవిషయమునే స్పష్టముగఁ బ్రతిపాదించుచున్నాఁడు.—]

(౧౩) (సత్త్వమును, రజస్సును, తమస్సు నను నీ) త్రిగుణాత్మకములగు పదార్థములచే మోహితమైన యీ జగత్తంతయును, దీనికంటె పరముగ నున్న వాఁడును నవ్యయుఁడు (నిర్గుణుఁడు) నగువాఁడును నగు నన్ను తెలిసికొనలేదు.

[మాయ, లేక యజ్ఞానమనునది త్రిగుణాత్మకములగు దేహేంద్రియములధర్మముగాని యాత్మధర్మము కానేరదు. ఆత్మ జ్ఞానమయుఁడును, నిత్యుఁడును, నయియున్నాఁడు—వాని నింద్రియములు భ్రమింపఁజేయుచున్నవి. అని మాయాసంబంధమున గీతారహస్యమునందలి తొమ్మిదవప్రకరణమున చెప్పఁబడిన సిద్ధాంతమే అద్వైతమతమునందలి సిద్ధాంతము. అదియే పైశ్లోకమునందు చెప్పఁబడినది. (గీతా. ౭. ౨౪. మఱియు. గీ. ర. ప్ర ౯. పు. ౩౨౩-౩౩౭ చూడు.—]

(౧౪) గుణాత్మకమును, దివ్యము నగునామాయ దుస్తరమైనది. కాన నన్నే శరణుఁజెందువారీమాయను తరింతురు.

[సాంఖ్యశాస్త్రమునందు చెప్పఁబడిన త్రిగుణాత్మకప్రకృతినే గీతయందు భగవంతుఁడు తనమాయ యని చెప్పుచున్నాఁడని దీనింబట్టి స్పష్టమగుచున్నది. మహాభారతమందలి నారాయణీయోపాఖ్యానమందు భగవంతుఁడు నారదునకు విశ్వరూపముఁ జూపి—

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ,
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు. ౯
బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్,
బుద్ధి ర్బుద్ధిమతా మస్మి తేజ స్తేజస్వినామహమ్. ౧౦
బలం బలవతా మస్మి కామరాగ వివర్జితమ్,
ధర్మా విరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ. ౧౧
యేచైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే,
మత్త ఏవేతి తాన్ విద్ధి న త్వహం తేషు తే మయి. ౧౨

అందఱిలో నున్న పౌరుషమును నేనే యయి యున్నాను. (౯) పృథివియందున్న పుణ్యగంధము (అనఁగా: సువాసన) నేను. అగ్నియందున్న తేజస్సు నేను. సర్వభూతములయందున్న జీవనశక్తియును, తపస్సు చేయువారియొక్క తపస్సును నేనే. (౧౦) ఓ పార్థా! సర్వభూతములకు సనాతన మగుబీజమును, నేనే యని తెలిసికొమ్ము. బుద్ధిమంతులయొక్క బుద్ధిని నేను తేజశ్శాలురయొక్క తేజస్సు సైతము నేనే. (౧౧) కామమును (వాసన) రాగము (అనఁగా: విషయాసక్తి) గాక బలవంతులలో బలమును నే యయియున్నాను. మఱియు నో భరతశ్రేష్ఠా! ధర్మమునకు విరుద్ధముగాని భూతములయం దున్నకామమును నేనే యయి యున్నాను. మఱియు సాత్త్వికములును, రాజసములును, తామసములు నగుభావము (పదార్థములు) అన్నియు నావలన బయలు వెడలిన వనియుఁ దెలిసికొమ్ము. కాని యవి నాయందున్నవి. నేను వానియందు లేను

: [“అవి నాయం దున్నవి, నేను వానియందు లేను” అనువాక్యము
: నందలి యర్థము మిక్కిలి గంభీరముగ నున్నది. మొదటి (అనఁగ: తేటగా
: నున్న) యర్థమే మనపదార్థములన్నియు పరమేశ్వరునియందుండి వెలువడిన
: వైనందున మణులయందున్న దారమువలె నీ పదార్థములయందున్న గుణ
: ధర్మములును పరమేశ్వరుఁడే యయినను, పరమేశ్వరునివ్యాప్తి యంత
: టితో నాగలేదనియు, దీనిని వ్యాపించి పరముందును నాపరమేశ్వరుఁడే
: యున్నాఁడనియుఁ దెలిసికొనవలయును; మఱియు నీవిషయమే ముందు
: “ఈజగత్తంతయు నేనొక యంశముచే వ్యాపించియున్నాను” (గీ ౧౦.౪౨)
: అను శ్లోకమునందుఁ జెప్పఁబడినది. కాని యీయర్థముగాక, మఱియొక
: యర్థము సైతము తప్పక వివక్షితమయియున్నది. అదేమన, త్రిగుణాత్మక

త్రిభిర్గుణ మయై ర్భావై రేభి స్సర్వమిదం జగత్,
మోహితం నాభి జానాతి మామేభ్యః పరమవ్యయమ్. ౧౩
దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే. ౧౪

[మనుజగత్తునందున్న నా సాత్త్వము నాచేఁ నిర్మింపఁబడినట్లు కాన్పించినను, నా నా సాత్త్వము నాయొక్క నిర్గుణస్వరూపమునం దుండదు; మఱియు నీ రెండవయర్థమును మనస్సులో నుంచుకొని "భూతభృత్ నచ భూతస్థః" (౯. ౪ మఱి ౫) మొదలగుపరమేశ్వరునియొక్క యలౌకికమగు శక్తి ముందు వర్ణింపఁబడినది. (గీ. ౧౩. ౧౪-౧౬) పరమేశ్వరునియొక్క వ్యాప్తి యీరీతిగ సర్వజగత్తుకంటె నధికమైనచో నిజమయిన పరమేశ్వర స్వరూపము తెలియుటకు నీమాయికమగు జగత్తుకంటెను పరముగ విచారింపవలయునని స్పష్టమగుచున్నది; మఱియు నీవిషయమునే స్పష్టముగఁ బ్రతిపాదించుచున్నాఁడు.—]

(౧౩) (సత్త్వమును, రజస్సును, తమస్సు నను నీ) త్రిగుణాత్మకములగు పదార్థములచే మోహితమైన యీ జగత్తంతయు, దీనికంటె పరముగ నున్న వాఁడును నవ్యయుఁడు (నిర్గుణుఁడు) నగువాఁడును నగు నన్ను తెలిసికొనలేదు.

[మాయ, లేక యజ్ఞానమునది త్రిగుణాత్మకములగు దేహేంద్రియములధర్మముగాని యాత్మధర్మము కానేరదు. ఆత్మజ్ఞానమయుఁడును, నిత్యుఁడును, నయియున్నాఁడు—వాని నింద్రియములు భ్రమింపఁజేయుచున్నవి. అని మాయాసంబంధమున గీతారహస్యమునందలి తొమ్మిదవప్రకరణమున చెప్పఁబడిన సిద్ధాంతమే అద్వైతమతమునందలి సిద్ధాంతము. అదియే శ్లోకమునందు చెప్పఁబడినది. (గీతా. ౩. ౨౪. మఱియు. గీ. ర. ప్ర ౯. పు. ౨౩౩-౨౩౭ చూడు.—]

(౧౪) గుణాత్మకమును, దివ్యమును నగునామాయ దుస్తరమైనది. కాన నన్నే శరణుజెందువా రీమాయను తరింతురు.

[సాంఖ్యశాస్త్రమునందు చెప్పఁబడిన త్రిగుణాత్మకప్రకృతినే గీతయందు భగవంతుఁడు తనమాయ యని చెప్పుచున్నాఁడని దీనింబట్టి స్పష్టమగుచున్నది. మహాభారతమందలి నారాయణీయోపాఖ్యానమందు భగవంతుఁడు నారదునకు విశ్వరూపముఁ జూపి—

న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యంతే నరాధమాః,
మాయయాపహృతజ్ఞానా ఆసురం భావ మాశ్రితాః. ౧౫
చతుర్విధా భజంతే మాం జనాః సుకృతినోఽర్జున,
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ. ౧౬
తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే,
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహం స చ మమ ప్రియః. ౧౭
ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్,
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్. ౧౮

మాయా హ్యేషా మయా సృష్టా యన్మాం పశ్యసి నారద,
సర్వభూతగుణై ర్యుక్తం నైవం త్వం జ్ఞాతు మర్హసి.
"ఓ నారదా నీవు చూచుచున్నది నాచే కల్పింపఁబడినమాయ యయి యున్నది. సర్వభూతముల యొక్క గుణములతో నేను కూడికొనియున్నా నని నీవనుకొనకుము—" అని చెప్పినట్లు యున్నది. (శాం. ౩౩౯-౪౪) ఆసిద్ధాంతమే యిక్కడ చెప్పఁబడినది. మాయ యన నేమియో గీతారహస్యమున ౯, ౧౦ ప్రకరణముల నిరూపింపఁబడినది చూడుము—]

(౧౫) మాయచే నశించిన జ్ఞానము గలవారును, మూఢులును, దుష్కర్ములును నగు నరాధములు ఆసురబుద్ధికి లోఁబడినందున నన్ను శరణుజొరరు.

[మాయయందు మగ్నులగు లోకులు పరమేశ్వరుని మఱచిపోదు రనియు, నాశము పొందుదు రనియు చెప్పఁబడెను. ఇప్పుడు పరమేశ్వరుని శరణుజొచ్చి భజించువారిని వర్ణించుచున్నాఁడు.—]

(౧౬) ఓ భరతశ్రేష్ఠుఁడ వగు నర్జునుఁడా ఆర్తులు (రోగపీడితులు), జిజ్ఞాసులు (జ్ఞానమును తెలిసికొనవలయు నని కోరిక గలవారు), అర్థార్థులు (ద్రవ్యము మొదలగువానిని గోరువారును), జ్ఞానులు ననునాల్గుతెగలవారు నన్ను సేవింతురు. మఱియు జ్ఞాని పరమేశ్వరుని తెలిసికొని కృతార్థుఁడగుటచే నేమియు సంపాదించుకొన నవసరము లేకపోయినను నిష్కామబుద్ధితో నన్ను భజించును, (౧౭) వీనిలో ననన్యభావమున, నన్ను భజించువాఁడును, ఎల్లప్పుడును నిష్కామబుద్ధితో వ్యవహరించువాఁడును నగు జ్ఞాని గొప్పవాఁడు; జ్ఞానికి నేను మిక్కిలి ప్రియుఁడను. జ్ఞాని నాకత్యంతమును ప్రియుఁడు. (౧౮) ఈభక్తులెల్లరును మంచివారలు; కాని

బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్మాం ప్రపద్యతే,
వాసుదేవ స్సర్వ మితి సమహాత్మా సుదుర్లభః. ౧౯

వారెల్లరలోను జ్ఞానియె 'నేనే' యని నామతము. కారణమేమన: యుక్తచిత్తుఁ డగుచు నందఱకును నుత్తమోత్తమగతియగు నాయందె వాఁడు స్థిరుఁడై యుండును. అనేకజన్మము లెత్తినపిదప "సర్వమును వాసుదేవుఁడే" యని యనుభవములోనికి దెచ్చుకొని జ్ఞానవంతుఁడు నన్ను బొందుచున్నాఁడు. అట్టిమహాత్ముఁడు మిక్కిలి దుర్లభుఁ డగును.

[ప్రకృతి, పురుషుఁడు నను నీరెండును నాస్వరూపములే యనియు, నేనే [illegible]కత్వములో నలుప్రక్కల నిండియున్నాననియు తనయొక్కస్వరూపమును క్షరాక్షరదృష్టితోఁ దెలిపి యీస్వరూపమును భజించుటచే పరమేశ్వరునియొక్కజ్ఞానము గల్గునని భగవంతుఁడు పైనచెప్పినదానియం దున్నతాత్పర్యమును బాగుగ దృష్టియం దుంచుకొనవలయును. వ్యక్తోపాసన గాని, యవ్యక్తోపాసన గాని యందఱును చేయవలసినదే. కాని యీరెంటిలో వ్యక్తోపాసన మిక్కిలి సులభమయిన దగుటచే దానినే యిక్కడ చెప్పుచున్నాఁడు. దానికే భక్తి యని పేరు. అయినను స్వార్థబుద్ధితో నానాక కారణముచే పరమేశ్వరుని భజించుటయైనను భక్తిమార్గము నికృష్టమయినది. పరమేశ్వరజ్ఞానము కావలయు ననుతలంపుతో భజించువాఁడు (జిజ్ఞాసువు) నయినను నికృష్టుఁడే యని తెలిసికొనవలయును. కారణమేమన: యతనిజ్ఞాన మిప్పటికిని పరిపూర్తి కాలేదని యతనియొక్క జిజ్ఞాసుత్వావస్థను బట్టియే స్పష్టమగుచున్నది. అయినను వీరందఱును భజించువారగుటచే నుదారులు (అనఁగా: మంచిమార్గమున నడుచువారు) అని చెప్పఁబడినది. (శ్లోక. ౧౮) కాని జ్ఞానప్రాప్తిచే కృతార్థుఁడయి, యీజగత్తునందు చేయఁదగినదికాని, లేక పొందఁదగినది కాని లేనివాఁ డగుజ్ఞాని (గీ. ౩. ౧౭-౧౯) నిష్కామబుద్ధితో చేయుభక్తి (భాగ. ౧. ౭. ౧౦) యన్నింటికంటెను శ్రేష్ఠమయినదని మొదట మూఁడుశ్లోకములకును తాత్పర్యము ప్రహ్లాదనారదాదులభక్తి యీశ్రేష్ఠవర్గములోనిదే. ఈకారణముననే భక్తియోగమున "పరమేశ్వరునందు నిర్హేతుకము, నిరంతరము నయినభక్తి" యని భాగవతమునందు భక్తియొక్కలక్షణము చెప్పఁబడినది. (భాగ. ౩. ౨౯. ౧౨; మఱియు గీతార. ప్ర. ౧౩. పు. ౪౭౭ చూడు]

కామై స్తై స్తై ర్హృతజ్ఞానాః ప్రపద్యన్తే ఽన్యదేవతాః,
తం తం నియమ మాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా.
యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితు మిచ్ఛతి,
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధా మ్యహమ్. ౨౧

['ఏకభక్తిః' అనియు, 'వాసుదేవః' అనియు ౧౭వ ౧౯వ శ్లోకములయం దున్న పదములు భాగవతధర్మములయం దున్నవి. వేయేల? పైనచెప్పిన భక్తులయొక్క విభాగమంతయు భాగవతధర్మములనుండియే గ్రహింపఁబడినదనియు చెప్పవచ్చును. కారణమేమన : మహాభారతమునం దీధర్మములను జెప్పుచు—

చతుర్విధా మమజనా భక్తా ఏవం హి మే శ్రుతమ్,
తేషా మేకాన్తి నః శ్రేష్ఠా యే చైవా నన్యదేవతాః.
అహ మేవ గతి స్తేషాం నిరాశీః కర్మకారిణామ్.
యే చ శిష్టా స్త్రయో భక్తాః ఫలకామా హి తే మతాః,
సర్వే చ్యవనధర్మా స్తే ప్రతిబుద్ధస్తు శ్రేష్ఠభాక్.

(మహా. భా. శాం. ౩౪౧. ౩౩-౩౫) అని నాల్గుతెగల భక్తులను మొదట నెత్తుకొని యనంతర మనన్యదైవతుఁడును, నేకాంతికుఁడును, ఫలాశారహితుఁడై కర్మలను చేయువాఁడును నగు భక్తుఁడొకఁడె. మిగిలిన మువ్వురు భక్తులును కర్మలను చేయుచు నేదో యొక యుద్దేశము మనస్సున నిడికొని భజించుచున్నారు. కావున చ్యవనశీలురును, నేకాంతి ప్రతిబుద్ధులును (అనఁగా: తెలిసికొన్నవారు) శ్రేష్ఠులని చెప్పఁబడినది. మఱియు నటుపిమ్మట "సర్వభూతాధివాస శ్చ వాసుదేవ స్తతో హ్యహమ్"—సర్వభూతములయందును నేను వసించుచున్నాను కావున నన్ను వాసుదేవుఁ డనుచున్నారు—అని వాసుదేవశబ్దమున కాధ్యాత్మికమగు వ్యుత్పత్తి చెప్పఁబడినది. (శాం. ౩౪౧. ౪౦) అది యట్లుండనిమ్ము. అంతటను నొక పరమేశ్వరుఁడే యున్నచో వేర్వేఱగు దేవతలను లోకు లేల యుపాసించుచున్నదియు, నిట్టియుపాసకులకు నేమిఫలము సిద్ధించునదియు నిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౨౦) తమతమ ప్రకృతినియమానుసారముగ నాయా (స్వర్గాదిఫలములయందలి) వెట్టివెట్టికోరికల నొందినలోకు లాయాయుపాసనలయొక్క కోరికల ననుసరించుచు నితర (వేర్వేఱు) దేవతలను భజించుచున్నారు—(౨౧) ఏయే

స తయా శ్రద్ధయా యుక్త స్తస్యారాధన మీహతే,
లభతే చ తతః కామా న్మయైవ విహితా న్హి తాన్. ౨౨
అంతవత్తు ఫలం తేషాం తద్భవ త్యల్పమేధసామ్,
దేవా న్దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి. ౨౩

భక్తు లేరూపమును (అనఁగా: దేవతలను) శ్రద్ధతో నుపాసింపనిచ్ఛయించు చున్నారో వారివారి కా శ్రద్ధనే నేను స్థిరపఱచుచున్నాను. (౨౨) కావ, నా శ్రద్ధతో యుక్తుఁడైన వాఁడా దేవతయొక్క యారాధనము చేయుట కారంభించును; కాని నాచే నిర్మింపఁబడిన యాకామఫలములను మాత్రమే యాతఁడు సంపాదించుకొనుచున్నాఁడు. (౨౩) కాని యీయల్పబుద్ధిగలవారికి కలిగెడు ఫలములు నశ్వరము లయియున్నవి. (మోక్షమువలె స్థిరములుగ నుండునవికావు.) దేవతలను భజించువారు దేవతల నొందుచున్నారు. నాభక్తులు నన్ను బొందుచున్నారు.

[పరమేశ్వరుఁడు మోక్షము నిచ్చువాఁ డయినను సంసారమునందు కోరఁబడునట్టి యనేకములయిన నిష్టవస్తువుల నిచ్చుశక్తి దేవతకే యున్నదీ; కావున నా దేవతలనే యుపాసింపవలయును, అని సామాన్యజను లెన్నెదరు. దేవతలయొక్క యుపాసన యిట్లు ప్రాప్తమయినపిదప పుట్టినప్పటినుండియు నెవరికెట్టి శ్రద్ధ యుండునో దాని ననుసరించి (గీ.౧౭. ౧-౬ చూడు) కొంద ఱశ్వత్థమును, కొందఱు పనివానిమంచు పనిని, పూజించుట కెట్లభ్యాసపడ గలరో పైశ్లోకమునందు సుందరముగఁ జెప్పఁబడినది. దీనియందు ముందుగ గమనింపవలసినవిషయమేమన: వెవ్వేఱుదేవతలయొక్క యారాధనచే ప్రాప్త మగుఫలము, నాయాయిదేవత యిచ్చుచున్నదని మన మనుకొన్నను, నదియు నొకవిధముగ పరమేశ్వరునియొక్క యారాధనమే యగును. (గీ.౯.౨౩) ఫలములను మాత్రము పరమేశ్వరుఁడే యిచ్చుచున్నాఁడు. (శ్లో.౨౨); ఇంతియుకాక, ఏదేవతనైన యారాధింతమని బుద్ధిని సైతము పూర్వకర్మాను సారముగ పరమేశ్వరుఁడే యిచ్చుచున్నాఁడు. (శ్లోక.౨౧) కారణ మేమన: నిజగత్తునందు పరమేశ్వరునికంటె నితరమైన దేవతయు లేదు. వేదాంత సూత్రములయందును (౩.౨.౩౮-౪౧) నుపనిషత్తులయందును నీవిషయమే సిద్ధాంతము చేయఁబడినది. (కౌషీ.౩.౮) ఈవెవ్వేఱుదేవతలను భజింపఁగా, బుద్ధిస్థిరమును, శుద్ధము నగుటచే తుదను నొకఁడును, నిత్యుఁడు నగుపర

అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః,
పరం భావ మజానంతో మమావ్యయ మనుత్తమమ్. ౨౪
నాహం ప్రకాశః సర్వస్య యోగమాయా సమావృతః,
మూఢో ఽయం నాభిజానాతి లోకో మామజ మవ్యయమ్ ౨౫

మేశ్వరునియొక్క జ్ఞానము కల్గుటయే యీ వేర్వేఱు ఉపాసనలవలన గలుగు నుపయోగము. కాని యంతకుముందు కలుగు ఫలములన్నియు ననిత్యములయిన వనియు, నీఫలాశయుండు ముగ్ధుఁడు కాక, జ్ఞానియగు ప్రతివాఁడును భక్తుఁ డగుటకుఁ బ్రయత్నింపవలయు ననియు భగవంతుఁ డుపదేశించెను. అన్నిపనులను చేయువాఁడను, నన్నిఫలముల నిచ్చువాఁడను నయినను, వారివారికర్మానుసారముగ ఫలముల నిచ్చువాఁడను గాన (గీ.౪.౧౧) నిజముగ విచారించిన నేనేమియు చేయువాఁడను కానని చెప్పెను.(గీ.౫.౧౪) (గీతారహస్యమునందలి ౧౦, ౧౩, ప్రకరణములయందు, ౩౬౭, ౭౪౪ పుటలయందు దీనినిగూర్చి విశేషముగ చర్చింపఁబడినది, కాన చూడుము) ఇప్పుడు దేవతారాధనముయొక్క ఫలమును పరమేశ్వరుఁడే యిచ్చుచున్నాఁ డనుమాటను మఱచిపోయి ప్రకృతిస్వభావానుసారముగ లోకు లీదేవతలను కొలువఁబడుచున్నారని పైన చెప్పినవిషయమును స్పష్టీకరించుచున్నాఁడు—]

(౨౪) బుద్ధిహీనులు నాయొక్క శ్రేష్ఠము, సర్వోత్తమము నవ్యయము నగురూపమును తెలిసికొనలేక యవ్యక్తుఁడనైన నన్ను వ్యక్తుఁడ ననుకొనుచున్నారు. (౨౫) నేను నా యోగరూపమగు మాయచే నాచ్ఛాదితుఁడ నగుటచే నెల్లవారికిని స్వస్వరూపముతోఁ గన్పట్టను. నే నజుఁడను, నవ్యయుఁడను నని మూఢులు తెలిసికొనలేరు.

[యోగ మనఁగా నవ్యక్తస్వరూపమును వదలిపెట్టి వ్యక్తస్వరూపమును ధరించెడి యుక్తి. (గీ ౪.౬; ౭.౧౫; ౯.౭ చూడుము) దీనినే వేదాంతులు మాయ యని చెప్పుచున్నారు. మఱియు నీయోగమాయచే పరమేశ్వరుఁ డాచ్ఛాదితుఁడగు నేని వ్యక్తిస్వరూపధారుఁ డగుచున్నాఁడు. వ్యక్తిసృష్టి మాయికమును, ననిత్యమును నవ్యక్తుఁడగు పరమేశ్వరుఁడు మాత్రము సత్యుఁడును, నిత్యుఁడునునై యున్నాఁడని యీశ్లోకముయొక్క భావార్థము. కాని యిక్కడను నితరస్థలములయందును, మాయాశబ్దమునకు నలౌకికమగు, లేక

విలక్షణమగు శక్తి యని యర్థము చేసికొని, యనేకు లీమాయ యసత్యమైనది కాదనియు పరమేశ్వరునివలెనే నిత్యమయినదనియు ప్రతిపాదించుచున్నారు. మాయాస్వరూపము గీతారహస్యమందలి తొమ్మిదవ ప్రకరణమునందు సవిస్తరముగ విచారింపబడి యచ్చో చెప్పనదేమన: మాయ యనునది పరమేశ్వరునియొక్క యే యొకానొక విలక్షణమును ననాదియు నగులీల యని యద్వైతవేదాంతులును నొప్పుకొందురు. కారణ మేమన: మాయ యనునది యింద్రియములచే నుత్పాదింపబడినదియు, దృశ్యమైనదియు నైనను, నింద్రియములు పరమేశ్వరునియొక్క సత్తచేతనే యీకార్యమును చేయుచున్నవి గాన మాయ తుదకు పరమేశ్వరునియొక్క లీలయే యని చెప్పవచ్చును. ఈమాయ తత్త్వమును బట్టి చూడగా సత్యమైనదా? లేక మిథ్యాభూతమైనదా? యనునదిమాత్రమే యిట వివాదాంశము. మఱియు నిర్గుణమై యే నామరూపాత్మకమగు మాయచే నవ్యక్తుడగు పరమేశ్వరుడు వ్యక్తుడుగా దలపబడుచున్నాడో యామాయచేతనే దానిని యలౌకికశక్తి యనిగాని మఱియొకటి యనిగాని యనవచ్చును. అజ్ఞానముచే నుత్పన్నమైన, కాన్పించునట్టిదవు లేక మోహము గాన సత్యమగు పరమేశ్వరతత్త్వము, దీనికంటె భిన్నముగ నున్నదని యద్వైతవేదాంతమును ననుసరించియే, గీతయొక్కయు సిద్ధాంత మున్నదని పై శ్లోకమునుండి స్పష్టమగును. లేకపోయినచో 'అబుద్ధి' యని గాని, 'మూఢ' యని గాని పదమును ప్రయోగించుటకు కారణమేమియు నుండదు. కాన మాయ సత్యమైనది కాదనియు, పరమేశ్వరుడొక్కడే సత్యుడై యున్నాడనియు నిందలి సారాంశము—మాయచే మోహితులగుటచే లోకు లనేకదేవతలను వెంబడించుచున్నారని గీత చెప్పుచున్నది. బృహదారణ్యకోపనిషత్తునందును (బృ. ౧. ౪. ౧౦) ఆత్మయను, బ్రహ్మయను నొక్కటే యని యెఱుంగక భేదభావముతో వేర్వేఱు దేవతలను పూజించువారు దేవతలకు పశువులని (అనగా: గోవు మొదలగు పశువులవలన మనుష్యులకు లాభమైన ట్లీయజ్ఞానులగు భక్తులవలన దేవతలకు మాత్రమే లాభము కలదనియు వారిభక్తులకు మోక్షము గలుగదని) చెప్పబడినది. మాయయందు మగ్నులై యనేకదేవతలను భేదభావముతో నుపాసించువారివర్ణన సమాప్తమయినది. ఇప్పు డామాయనుండి క్రమక్రమముగ విముక్తి యెట్లగునదియు చెప్పుచున్నాడు —]

వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున,
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన. ౨౬
ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారత,
సర్వభూతాని సమ్మోహం సర్గే యాంతి పరంతప. ౨౭
యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్,
తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః. ౨౮
§§ జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతంతి యే,
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్. ౨౯
సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః,
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః. ౩౦

(౨౬) భూత భవిష్యద్వర్తమాన కాలములందుం గుత్పన్నములయిన సర్వప్రాణులను నేనెఱుంగుదును. కాని, ఓ యర్జునా! నన్నెవరును తెలిసికొనలేరు. (౨౭) కారణమేమన: ఓ భారతా! ఓ పరంతపా! ఇంద్రియముల యొక్క యిచ్ఛాద్వేషములవలన గల్గు (సుఖదుఃఖాది) ద్వంద్వముల మోహముచే ఈ సృష్టి యందలి సర్వభూతములును భ్రమం జెందుచున్నవి. (౨౮) కాని పాపములన్నియు నశించుటచే పుణ్యాత్ములగు వారు (సుఖదుఃఖాది) ద్వంద్వముల యొక్క మోహము నుండి ముక్తులయి దృఢవ్రతులగుచు నన్ను భజించుచున్నారు.

[ఇట్లు మాయనుండి ముక్తులయినపిదప వారి యొక్క స్థితి యెట్లుండునో ముందు చెప్పుచున్నాడు—]

(౨౯) (ఈరీతిగ) నన్నాశ్రయించి జరామరణములనుండి ముక్తులగుటకు ప్రయత్నించువారు ఆ బ్రహ్మమును, నధ్యాత్మమును, సమస్తకర్మలను తెలిసికొను చున్నారు. (౩౦) మఱియు నధిభూతము, నధిదైవతము, నధియజ్ఞము ననునవి సైతము నేనే యైనట్లు తెలిసికొన్నవారు యుక్తచిత్తులు. వారు మరణసమయమునందు సైతము నన్ను తెలిసికొనుచున్నారు.

[అధ్యాత్మము, అధిభూతము, అధిదైవము, అధియజ్ఞము నన నేమో ముందటి యధ్యాయమునందు జెప్పఁబడినది. మరణసమయమునందు మనుజుని యొక్క మనస్సునందే బుద్ధి ప్రబలమై యుండునో దానను సారముగ ముందుజన్మ గలుగునని, ధర్మశాస్త్రముయొక్కయు, నుపనిషత్తులయొక్క

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే జ్ఞానవిజ్ఞానయోగో నామ
సప్తమోఽధ్యాయః. ౭

యీ సిద్ధాంతము ననుసరించి "మరణసమయమునందు సైతము" అని యీ చివరశ్లోకమునందు చెప్పఁబడినది. అయినను మరణమునకంటె పూర్వము పరమేశ్వరుని పూర్తిముగ తెలిసికొనిన గాని యంత్యకాలమునందే యీజ్ఞానము గల్గుటకు శక్యము కాదని చివరశ్లోకమునందున్న 'అపి' యనుపదముచే స్పష్టమగుచున్నది (గీ. ౨. ౭౨ చూడు) ముందటి యధ్యాయమునం దీవిషయము విస్తరింపఁబడినది. అధిభూతాదిశబ్దములచే ముందటియధ్యాయము యొక్క ప్రస్తావనయే యీ రెండుశ్లోకములయందును చేయఁబడెననియుఁ జెప్పవచ్చును—]

ఇట్లు శ్రీభగవంతునిచే చెప్పఁబడిన, యుపనిషత్తులయందు బ్రహ్మవిద్యాంతర్గతమగు (కర్మ-) యోగశాస్త్రమునందు శ్రీకృష్ణార్జునుల సంవాదమందలి జ్ఞానవిజ్ఞానమను పేరుగల యేడవయధ్యాయము సమాప్తమయినది.

అష్టమోఽధ్యాయః.

ఎనిమిదవ యధ్యాయము.

[కర్మయోగాంతర్గతములగు జ్ఞానవిజ్ఞానముల నిరూపణమే యీయధ్యాయమునందును జేయఁబడినది. బ్రహ్మము, అధ్యాత్మము, కర్మ, అధిభూతము, అధిదైవము, అధియజ్ఞము నని పూర్వాధ్యాయము కడపట పరమేశ్వర స్వరూప మనేక ప్రకారములుగఁ జెప్పఁబడినది. కాన వాని కర్థములు చెప్పి వానియందలి యథార్థమును మొదట వివేచన చేయుచున్నాఁడు. కాని యీవివేచన శబ్దములకు మిక్కిలి సంక్షిప్తముగ వ్యాఖ్యానము చేయుటచేత దీని నియుపపత్తిరణకియంగు కొ[illegible]ము బాగుగ వివరించుట యావశ్యకమైనది. బాహ్యసృష్టిని చూచి సృష్టికర్తనేకు లనేకవిధములఁ గల్పించుచున్నారు. సృష్టియందున్న నిఖిలపదార్థములును పంచభూతముల యొక్క వికారములే యగుటచే నీపంచమహాభూతములు దక్క వీనికి మూలభూతమగు మఱియొక తత్త్వమేదియు లేదని కొంద ఱందురు. గీతయందలి చతుర్థాధ్యాయమునందుఁ జెప్పఁబడినట్లుగ సృష్టియంతయు యజ్ఞములనుండి యుత్పన్నమయినది కాన, పరమేశ్వరుఁడు యజ్ఞనారాయణస్వరూపుఁడగుటచే యజ్ఞములచేతనే యాయనను పూజింపవలయునని పలువురు ప్రతిపాదించుచున్నారు. సృష్టియందగు వ్యాపారమును జడపదార్థములు, తమంతట తామే చేయనేరవు. కాని వానిలోఁ బ్రతిదానియందును యెవఁడో యొకచేతనపురుషుఁడు గాని, లేదియో యొకదేవత గాని యుండును. ఆదేవతయే వ్యవహారమును జేయుచున్నది. కాని నాదేవతను మన మారాధింపవలయును. ఉదాహరణము. సూర్యుఁడనెడు జడమును, పాంచభౌతికము నగుగోళమునందున్న సూర్యుఁడను పేరుగలపురుషుఁడె ప్రకాశము నిచ్చుట మొదలగు కర్మలఁ జేయును. కావున నతఁడే యుపాస్యుఁ డని కొంద ఱందురు. ప్రతిపదార్థమునందును నాపదార్థముకంటె వేఱొకదేవత వసించుచున్నదని చెప్పుట యుక్తము

కాదు. మనుష్యశరీరమున నాత్మ నివసించుచున్నటుల ప్రతివస్తువునందును నావస్తువుయొక్కయే, యేదో యొకానొక సూక్ష్మమగు రూపము(అనఁగా: నాత్మవంటిసూక్ష్మశక్తి) వసించుచుండును గాన, నదియె యావస్తువునకు మూలమం గన్నదియు, సత్యమును నగుస్వరూపము. ఉదాహరణము- స్థూలము లగుపంచమహాభూతములందు సూక్ష్మములగు పంచతన్మాత్రలును, హస్తపాదాదిస్థూలేంద్రియముల యందు సూక్ష్మేంద్రియములును మూలభూతములయి యున్నవని మఱికొందఱందురు. ప్రతిమనుజునియొక్కయు నాత్మస్థితము వేర్వేఱుగ నుండుటచే పురుషు లసంఖ్యులుగ నున్నారను సాంఖ్యమత మీనాల్గవమతమునే యవలంబించి యున్నది; కాని ప్రకృతమునం దీసాంఖ్యమతము 'నధిదేహమును' వర్గమునందుఁ జేర్పఁబడినట్లు కన్పట్టుచున్నది. ఈనాలుగుపక్షములకే క్రమముగ నధిభూతము, అధియజ్ఞము, అధిదైవతము, నధ్యాత్మము నని పేళ్లు. 'అధి' యను నుపసర్గ నేశబ్దమునకైనను వెనుక ప్రయోగింతుమేని 'తమధికృత్య', 'తద్విషయక' 'దానిలోని' లేక 'దానియందుండెడి' యని యర్థమగును. ఈ యర్థానుసారముగ నధిదైవతమన ననేకదేవతలయం దుండుతత్త్వ మని యర్థము "అధ్యాత్మశబ్దమునకు "ఒకయాత్మయే యన్నింటియందు నున్నది యని ప్రతిపాదించుశాస్త్రము." అని సామాన్యగు నర్థము; కాని యీయర్థము సిద్ధాంతపక్షములోనిది (అనఁగా: ననేకములగు వస్తువులయందును మనుష్యులయందును స్థితి మనేకములగు నాత్మలు కలవా యని చేయఁబడు పూర్వపక్షముయొక్క సిద్ధాంతములోనిది) యగుటచే వేదాంతశాస్త్రముచే నాత్మైక్యమనునది సిద్ధాంతీకరింపఁబడినది. కాన, నాపూర్వపక్షము విచారింపవలసివచ్చినప్పుడు ప్రతిపదార్థముయొక్కయు సూక్ష్మమగు స్వరూపము (అనఁగా: నాత్మ) వేఱు యని యందురు. ప్రకృతమునం దధ్యాత్మశబ్దమున కీయర్థమే చెప్పఁబడినది. ఒక వివేచనమే యధ్యాత్మము, అధిదైవతము, అధిభూతము ననుదృష్టిచే నిట్టుల భిన్నమైనదియో మహాభారతమునందు మనుష్యుని యింద్రియములయొక్క యుదాహరణములో స్పష్టము చేయఁబడినది. (మ. భా. శాం. ౩౧౩; మఱియు, అశ్వ ౪౧ చూడు.) మనుజునియొక్క యింద్రియములవివేచనము 'అధిభూతము, అధ్యాత్మము, అధిదైవతము నని మూఁడువిధములుగ చేయవచ్చు'నని మహాభారతకారుఁడు

చెప్పుచున్నాఁడు. ఈ యింద్రియములచే గ్రహింపఁదగినవిషయములు— అనఁగా: చేతులతోఁ దీసికొనఁదగినదియును, వీనులచే వినఁదగినదియు, కన్నులతోఁ జూడఁదగినదియు, మనస్సుతో విచారింపఁదగినదియు) అన్నియు నధిభూతములే. మఱియు హస్తపాదాదికములయొక్క సాంఖ్యశాస్త్రోక్తమగు సూక్ష్మస్వభావము (అనఁగా: సూక్ష్మేంద్రియములు) లీయింద్రియములకు నధ్యాత్మములు; కాని యీవానినన్నిటిని వదలి యధిదైవతదృష్టిచే విచారింతుమేని హస్తములకు దేవత యింద్రుఁడనియు, పాదములకు విష్ణువనియు, గుదమునకు మిత్రుఁడనియు, నుపస్థకు ప్రజాపతియనియు, వాక్కున కగ్నిహోత్రుఁడనియు, నేత్రములకు సూర్యుఁడనియు, శ్రోత్రములకు దిక్కులనియు, లేక యాకసమనియు, జిహ్వకు జలమనియు, నాసికకు పృథ్వియనియు, త్వక్కునకు వాయువనియు, మనస్సునకు చంద్రుఁడనియు, నహంకారమునకు బుద్ధియనియు, బుద్ధికి పురుషుఁడనియు నధిదేవతలు గల రనిచెప్పి యీదేవతలె యాయా యింద్రియములయొక్క వ్యాపారములను చేయుచున్నారని చెప్పుదురు. ఉపనిషత్తులయందును, నుపాసనార్థమై బ్రహ్మస్వరూపమునకుఁ జెప్పఁబడిన ప్రతీకములయందు మనస్సు, అధ్యాత్మప్రతీకమనియు, సూర్యుఁడుగాని, యాకసముగాని యధిదైవత ప్రతీకమనియు, చెప్పఁబడినది. (ఛాం. ౩. ౧౮. ౧) అధ్యాత్మము, అధిదైవతమను భేద ముపాసనకొఱకు మాత్రమే చేయఁబడినదికాదు. ఇంక శేమన: వాక్కు, చక్షుస్సు, శ్రోత్రములు మొదలుగాఁగల యింద్రియములును, ప్రాణము ననువానిలో నేది శ్రేష్ఠమైనది యను ప్రశ్నమును నిర్ణయించుటకొఱకును చేయఁబడినది. కావున నాప్రశ్న మొకప్పుడు చక్షుస్సు, శ్రోత్రమునను సూక్ష్మేంద్రియములను బ్రహ్మయొక్క పాదములునుగ గ్రహించి యధ్యాత్మ దృష్టితోడను, ఒకానొకప్పు డాయింద్రియములకే యగ్ని, సూర్యుఁడు, ఆకసము ననువారిని దేవతలనుగా గ్రహించి యధిదైవత దృష్టితోడను నుపనిషత్తులలో విచారింపఁబడినది. (బృ. ౧. ౫. ౨౧—౨౩; ఛాం ౧. ౨-౩; కౌషీ. ౪. ౧౨,౧౩) అధిదైవతము, అధిభూతము, అధ్యాత్మము మొదలగు భేదములు చిరకాలమునుండియుఁ బ్రచారములో నే యున్నవనియు, పరమేశ్వరస్వరూపము విషయమై తేఁబడిన యీ వివిధములగు కల్పనలలో నేది నిజమైనది, యను ప్రశ్నయు నప్పటినుండియు, నున్నదియే

అర్జున ఉవాచ.

కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ,
అధిభూతం చ కిం ప్రోక్తమధిదైవం కిముచ్యతే. ౧

అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్మధుసూదన,
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః. ౨

యనియు నిందలి సారాంశము. సర్వభూతములయందును, సర్వదేవతలయందును, సర్వమగు నధ్యాత్మమందును, సర్వలోకములయందును, సర్వయజ్ఞములయందును, సర్వదేహములయందును నంతర్యామి వ్యాపించియుండెననియు, నవి యతనిని తెలిసికొనకపోయినను, వానిని యాడించుపరమాత్మ యొక్కఁడున్నాఁడనియు బృహదారణ్యకోపనిషత్తునందు యాజ్ఞవల్క్యుఁ డుద్దాలకుఁడను వారుణేయునవానికిఁ జెప్పెను (బృ. ౩. ౭). ఉపనిషత్తులయందలి యీసిద్ధాంతమే వేదాంతసూత్రములయందలి యంతర్యామ్యధికరణమునందు స్వీకరింపఁబడినది. (వే. సూ. ౧. ౨. ౧౮-౨౦), అక్కడనే సర్వాంతర్యామియగు నితత్త్వము సాంఖ్యులు చెప్పునట్టి ప్రకృతిగాని, జీవాత్మగాని కాదనియు, పరమాత్మయే యనియు స్థిరపఱుపఁబడినది. ఈ సిద్ధాంతము ననుసరించియే మనుజునియొక్క దేహమునందును, సర్వభూతములయందును (నధిభూతమును) సర్వయజ్ఞములయందును (నధియజ్ఞమును) సర్వదేవతలయందును (నధిదైవతమును) సర్వకర్మలయందును సర్వవస్తువులయొక్క సూక్ష్మమగు (అనఁగా: నధ్యాత్మమగు) స్వరూపమునందును నొక పరమేశ్వరుఁడే నిండియుండుటచే దేవత, యజ్ఞము మొదలుగాఁగల నానాత్వము గాని, లేక వివిధప్రకారములగు జ్ఞానములు గాని, సత్యములైనవి కావని భగవంతుఁ డిప్పు డర్జునునకుఁ జెప్పుచున్నాఁడు. ఏడవయధ్యాయముయొక్క చివరయం దధిభూతము మొదలుగాఁగల శబ్దముల నుచ్చరించుటచే వానియొక్క యర్థమును తెలిసికొనవలయునని యిచ్ఛ కలిగినందున మొదట నర్జునుఁ డిట్లు ప్రశ్నచేయుచున్నాఁడు.—]

అర్జునుఁ డడుగుచున్నాఁడు— (౧) ఓ పురుషోత్తమా! ఆబ్రహ్మమనఁగ నేమి? అధ్యాత్మమనఁగ నేమి? కర్మయన నేమి? దేని నధిభూతమనవలయును? దేని నధిదైవత మని చెప్పుచుందురు? (౨) ఓమధుసూదనా! అధియజ్ఞ మెటు లుండునో, యీదేహమునం దది యేదియో? (అనఁగా: నధిదేహమున కేమియో!)

శ్రీ భగవానువాచ.

అక్షరం బ్రహ్మ పరమం స్వభావో౽ధ్యాత్మముచ్యతే,
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః. ౩

అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్,
అధియజ్ఞో౽హమేవాత్ర దేహే దేహభృతాంవర. ౪

ఇంద్రియములను నిగ్రహించుకొన్నవారంద అంతికాలమందు నిన్నెట్లు తెలిసికొనవలయునో చెప్పుము.

: [బ్రహ్మము, అధ్యాత్మము, అధిభూతము, అధియజ్ఞము, ననుశబ్దములు
: పూర్వాధ్యాయమునందున్నవి. కాని యిప్పు డర్జునుఁడు వానిని గాక యధి
: దేహ మనగ నేమని నూతనముగ నొకదాని నడుగుచున్నాఁడని జ్ఞప్తియం
: దుంచుకొందుమేని ముందు చెప్పఁబోవు సమాధానముయొక్క యర్థమును
: దెలిసికొనుటకు ప్రతిబంధక ముండదు.—]

శ్రీ భగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౩) (అందరికంటెను) నుత్కృష్టుఁడైన యేయక్షరుఁడు గలఁడో (అనఁగా: నెప్పుడును నాశనముకొందని తత్త్వముగలదో) యదియే బ్రహ్మము. ప్రతివస్తువునకును నున్న మూలభావము (స్వ-భావము) నధ్యాత్మ మని చెప్పుచున్నారు. (అక్షర బ్రహ్మమునుండి) తన్మాత్రలు మొదలుగాఁగలిగిన (చరాచర) పదార్థముల నుత్పాదింపఁజేయు విసర్గము(అనఁగా: సృష్టివ్యాపారము) కర్మ యని చెప్పఁబడును.

(౪) (జన్మించినట్టి యధిభూతములయొక్క యు) క్షరమగు (అనఁగా: నామ రూపాత్మకమగు, లేక నశ్వరమునగు) స్థితియే యధిభూతము;(ఈ పదార్థములయం దుండు)పురుషుఁడు (అనఁగా: సచేతనమగు నధిష్ఠాత) అధిదైవతము. శరీరధారులలో శ్రేష్ఠుఁడవగు నోయర్జునా అధియజ్ఞము (అనఁగా: సకలయజ్ఞములకు నధిపతి యని చెప్పఁబడువాఁడను) నేనే. ఈదేహమునందు (అధిదేహ) నేనే యున్నాను.

: [మూఁడవశ్లోకమునందలి పరమశబ్దము బ్రహ్మశబ్దమునకు విశేషణము
: కాదు. అక్షరమునకు విశేషణము. సాంఖ్యశాస్త్రమునం దవ్యక్తమగు
: ప్రకృతిని సైత మక్షరమని చెప్పుచున్నారు. (గీ. ౧౫. ౧౬). కాని వేదాం
: తుల మతమునందలి బ్రహ్మ యీయవ్యక్తమును, నక్షరము నగు ప్రకృతి
: కంటె నుయితము పరమైయున్నది. (ఈ యధ్యాయమునందలి ౨౦, ౨౧

శ్లోకములను చూడు) కాఁబట్టి యొకయక్షరశబ్దమే ప్రయోగింపఁబడినచో, సాంఖ్యులప్రకృతియనియు బ్రహ్మము అనియు రెండర్థములను చెప్పవచ్చును. ఈసంశయమును నివారించునిమిత్తమై 'యక్షర' శబ్దమునకు పరమందున్న 'పరమ' అనువిశేషణమును ప్రయోగించి బ్రహ్మయని వ్యాఖ్యానము చేయఁబడినది. (గీతార. ప్ర. ౯. పు. ౨౭౨, ౨౭౫. చూడు) స్వభావశబ్దమునకు మహాభారతమందు పైఁజూపిన యుదాహరణము ననుసరించి యేపదార్థముయొక్కయైనను సూక్ష్మస్వరూపమని నే నర్థమును చేసినాను. నాసదీయసూక్తమునందు దృశ్యమగు జగత్తు పరబ్రహ్మయొక్క విసృష్టి (విసర్గము) యని చెప్పఁబడినది. (గీతార. పు. ౩౮౯) ప్రస్తుతమందువిసర్గశబ్దమున కాయర్థమే చేసికొనవలయును. విసర్గమనఁగా: యజ్ఞమునందలి హవిరుత్సర్గమని యర్థము చేసికొన నక్కఱలేదు. ఈదృశ్యసృష్టినే 'కర్మ' యని యేల చెప్పినదియు, గీతారహస్యముయొక్క పదియవ ప్రకరణమునందు (పు. ౩౫౯) సవిస్తరముగ నిరూపింపఁబడినది చూడుము. క్షర మనఁగా: పదార్థమాత్రము యొక్క నామరూపాత్మకమగు వినశ్వరమగు స్వరూపము; దీనికంటె పరమందున్న యక్షరతత్త్వము బ్రహ్మయని తెలిసికొనవలయును. పురుషశబ్దముచే సూర్యునియందున్న పురుషుఁడును, నుదకముయొక్క దేవత, లేక, వరుణదేవుఁడు మొదలయిన నచేతనులగు నట్టియు, సూక్ష్మదేహధారు లగు నట్టియు, దేవతలు వివక్షితులయినందున హిరణ్యగర్భుఁడును నాపురుషశబ్దార్థమునందే చేరును. అధియజ్ఞశబ్దమునకు భగవంతుఁ డిచ్చె వ్యాఖ్యానము చేయలేను. కారణ మేమనఁ: యజ్ఞము విషయమై వెనుక మూఁడవ, నాల్గవయధ్యాయములయందు సవిస్తరముగఁ జెప్పఁబడినది. మఱియు "నేనే సర్వయజ్ఞములకును ప్రభువును, భోక్తను" నని తిరిగి ముందును చెప్పఁబోవుచున్నాడు. (గీ. ౯. ౨౪; ౫. ౨౯; మఱియు మ. భా. శాం. ౩౭౧ చూడు) అధ్యాత్మము మొదలగువానియొక్క లక్షణముల నీరీతిగ చెప్పినపిదప తుదకు నధియజ్ఞమని దేనిని చెప్పుచున్నారో యదియే నాస్వరూపమయి యీదేహమునందున్నదని (అనఁగా: మనుష్యదేహమునందున్న యధిదైవమును నధియజ్ఞమును నేనే యయియున్నా నని) సంక్షేపముగఁ జెప్పఁబడినది. సాంఖ్యుల ప్రతిదేహమునందును వేర్వేఱగు నాత్మ (పురుషుఁడు) యున్నదనియు,

నాయాత్మ లసంఖ్యములనియుఁ జెప్పుదురు. కాని వేదాంత శాస్త్రమునం దీమత మంగీకరింపఁబడక దేహము లనేకములయినను, వానియన్నింటియందును నొకయాత్మయే యున్నదని సిద్ధాంతము చేయఁబడినది. (గీతా. ర. పు. ౨౩౬—౨౩౯) ఈసిద్ధాంతమే 'యధిదేహమునునేనే' యనువాక్యము నందలి నేనే యయియున్నా ననుశబ్ద మొక యధియజ్ఞమును గాని, యొక యధిదేహమును గాని యుద్దేశించి చెప్పఁబడినదికాదు. అధ్యాత్మము మొదలగు పూర్వపదములతో దానికి సంబంధము వివక్షితమయినది. కాన వేర్వేఱగు యజ్ఞములను జూచినను, ననేక పదార్థములయందున్న యనేక దేవతలను జూచినను, వినశ్వరములగు పంచమహాభూతములను జూచినను ప్రతి పదార్థముయొక్క సూక్ష్మభాగమును, లేక వేర్వేఱగు నాత్మను జూచినను, బ్రహ్మనుజూచినను, కర్మనుజూచినను, లేక వేర్వేఱగు మనుష్యులయొక్క దేహములను జూచినను, ప్రతిస్థలమునందును నేనే(అనఁగా నొక పరమేశ్వరతత్త్వమే) యున్నానని మొత్తముపై యర్థమగును. అధిదేహముయొక్క స్వరూపము స్వతంత్రముగ నిచ్చో వర్ణింపఁబడలేదనియు, నధియజ్ఞమును వ్యాఖ్యానము చేయుచు దానియం దధిదేహము పర్యాయముగఁ జెప్పఁబడిన దనియుఁ గొందఱు చెప్పుచున్నారు. కాని యాభిప్రాయము నాకు మంచిదిగఁ గన్పట్టదు. కారణమేమన: గీతలయందే కాక, యుపనిషత్తులయందును, వేదాంతసూత్రములయందును (బృ. ౩. ౭. వే. సూ. ౧. ౨. ౨౦) ఏవిషయము చెప్పఁబడినచోట నధిభూతము మొదలయినవానియొక్క స్వరూపమునువలెనే శారీరమగు నాత్మనుసైతము విచారించి యంతటను నొకపరమాత్మయే యున్నదని సిద్ధాంతము చేయఁబడినది. అటులే గీతలయందును, నధిదేహమువిషయమై మొదట ప్రశ్న చేయఁబడుటచే నిక్కడ దానిని వేఱుగఁ జెప్పుట యావశ్యకమైనది యని చెప్పుట సయుక్తికమగును. ఉన్న దంతయు పరబ్రహ్మమే యయినయెడల నధిభూతము మొదలగువాని స్వరూపము చెప్పునప్పుడు వానియందు పరబ్రహ్మను గణనసేయుట యావశ్యకము కాదని తోఁపవచ్చును. కాని బ్రహ్మము వేఱనియు, నాత్మ వేఱనియు, దేవత వేఱనియు, యజ్ఞనారాయణుఁడు వేఱనియు ననేక భేదములు కల్పించి నానావిధములగు నుపాసనల జేయువారి ననుసరించి యానానాత్వము వర్ణింపఁబడియుండుటచే వారన్నట్లు కలుగఁబోవు భేదముయొక్క లక్షణమును మొదటఁ జెప్పి పిదప "ఇదంతయు నేనే" యని

§§ అంతకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కళేబరమ్,
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః. ౫
యం యం వాపి స్మరన్భావం త్యజత్యంతే కళేబరమ్,
తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావితః. ౬

సిద్ధాంతము చేయఁబడిన దని తెలిసికొనినచో నీసందేహమును బొడమదు. అట్లుండుగాక; అధిభూతము, అధిదైవతము, అధ్యాత్మము, అధియజ్ఞము, అధిదేహము మొదలుగాఁగల పదములు ఉపాసనార్థమై వేర్వేఱుగఁ గల్పింపఁబడినవి యైనను, నీనానాత్వము సత్యమయినది కాదనియు, నిజముగ పరమేశ్వరుఁ డొక్కఁడే యంతటను వ్యాపించియున్నాఁడనియు, నీభేదమందున్న యథార్థమును జెప్పి యిప్పు డంతకాలమందు సర్వవ్యాపి యగు భగవంతు నెట్లు తెలిసికొనవలయు నను నర్జునునియొక్క కడపటి ప్రశ్నకు నుత్తరము చెప్పుచున్నాఁడు.—]

(౫) మఱియు నెవఁ డంతకాలమునందు నన్నే స్మరించుచు దేహమును వదలివేయుచున్నాఁడో, వాఁడు నాస్వరూపము నొందుచున్నాఁడు. ఇందుకు సందేహము లేదు. (౬) లేదా ఓ కౌంతేయా! ఎప్పుడును (అనఁగా: జన్మయంతయు) దానియందె యనురక్తమగునటు లభ్యసించినమనుజుఁడే యేభావమును స్మరించుచు తుదను దేహమును వదలివేయునో యాభావమునే పిమ్మట పొందును.

[ఐదవశ్లోకమునందు మరణసమయమునందు పరమేశ్వరుని స్మరించుటయందుగల యావశ్యకతయు, ఫలమును చెప్పఁబడినది. కాని యింతమాత్రముచే మరణకాలమునందు స్మరించుటయే చాలునని యెవరయిన పొరఁబడవచ్చునని యూహించి యీఆఱవశ్లోకమునందు, యావజ్జీవమును మనస్సునందున్నవిషయము మరణకాలమునందు నైతము విడువదని చెప్పి మరణకాలమునందే కాక యావజ్జీవమును పరమేశ్వరుని స్మరించుటయొక్కయు నుపాసించుటయొక్కయు నావశ్యకత సిద్ధము చేయఁబడినది. (గీతా. ర. ప్ర.౧౦. పు. ౩౯౬) ఈసిద్ధాంతము పరిశీలింతుమేని యంతకాలమునందు పరమేశ్వరుని భజించువారు పరమేశ్వరు నొందుదు రనియు, దేవతలను స్మరించువారు దేవతలను బొందుదురనియు, స్వయముగనే సిద్ధమగును. (గీ. ౭. ౨౩; ౮. ౧౩ మఱియు ౯. ౨౫ చూడు) కారణ మేమన: ధ్యాం

> తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ,
> మయ్యర్పితమనోబుద్ధి ర్మామేవై ష్యస్యసంశయమ్. ౭
> అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా,
> పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్. ౮

దోగ్యోపనిషత్తునందు చెప్పినట్లు "యథాక్రతు రస్మిఁల్లోకే, పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి" (ఛాం. ౩. ౧౪. ౧)— ఈలోకమున మనుజుఁడెట్టి క్రతువుగలవాఁడో (అనఁగా : సంకల్పముగలవాఁడో) అట్టి గతినే మరణానంతరమునఁ బొందును. ఇతరములగు నుపనిషత్తులలోసైత మిట్టి వాక్యములే యున్నవి. (ప్రశ్న. ౩. ౧౦; మైత్ర్యు. ౪. ౬). కాని యా వర్ణనము నేకభావమునందే మనస్సనురాగమును జెందిననేకాని, యంత కాలమునందలి యాతనయందును, ఆభావన కల్గుటకు వీలులేదు. అని గీత యిచ్చోఁ జెప్పుచున్నది. (వే. సూ. ౪. ౧. ౧౨), అను సిద్ధాంతము నను సరించి భగవంతుఁ డర్జునున కిట్లు చెప్పుచున్నాఁడు.—]

(౭) కాన సర్వకాలములయందును నన్ను స్మరించుచుండుము. మఱియు యుద్ధము చేయుము. నాయందు మనస్సును బుద్ధిని సమర్పించితివేని (యుద్ధము చేసినను) నన్నే పొందుదువు. దీనియందు సంశయ మేమియులేదు (౮) ఓ పార్థా! చిత్తమును రెండవవైపునకుఁ బోనియ్యక యభ్యాసముయొక్క సాయముచే స్థిరపఱచి, దివ్యుఁడగు పరమపురుషునిధ్యానము చేయుచుండువాఁడని యాతనినే పొందుదువు.

[భగవద్గీతయందు సంసారమును వదలి భక్తి యొక్కటియే చేయఁదగినది యని ప్రతిపాదించునట్టివారు ముఖ్యమైన దనియేడవ శ్లోకమునందలి సిద్ధాంతమును పూర్ణముగ గమనింపవలయును. మోక్షము పరమేశ్వరుని యొక్క జ్ఞానయుక్తమగు భక్తిచే లభించుననియు, మరణసమయమునందు సైత మాభావనయే స్థిరముగ నుండుటకై యావజ్జీవమును నాయభ్యాసమునే చేయుచుండవలయు ననియు నిర్వివాదముగ నున్నవిషయమే. కాని యందుకొఱకు కర్మలను వదలిపెట్టవలయు నని గీతలయందలి యభిప్రాయముకాదు. ఇంతియగాక భగవద్భక్తులు స్వధర్మానుసారముగ ప్రాప్తము లగుకర్మల నన్నింటిని నిష్కామబుద్ధితోఁ జేయవలయుననియే గీతాశాస్త్రపు సిద్ధాంతము. ఆసిద్ధాంతమే "నన్నెల్లప్పుడును చింతింపుము, యుద్ధమును

§§ కవిం పురాణమనుశాసితార మణోరణీయాంసమనుస్మరేద్యః,
సర్వస్య ధాతారమచింత్యరూప మాదిత్యవర్ణంతమసః పరస్తాత్. ౯
ప్రయాణకాలే మనసాచలేన భక్త్యా యుక్తో యోగబలేన చైవ,
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్యసమ్యక్ సతంపరంపురుషముపైతిదివ్యమ్.
యదక్షరం వేదవిదో వదంతి విశంతి యద్యతయో వీతరాగాః,
యదిచ్ఛంతో బ్రహ్మచర్యంచరంతి తత్తేపదంసంగ్రహేణప్రవక్ష్యే.
సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ,
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణామ్. ౧౨
ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్మామనుస్మరన్,
యః ప్రయాతి త్యజన్దేహం స యాతి పరమాం గతిమ్. ౧౩

: కూడ చేయుము" అనుశబ్దములచే స్పష్టపఱుపఁబడినది. అది యట్లుండు
: గాక. పరమేశ్వరార్పణబుద్ధితో యాజ్ఞనము నిష్కామకర్మను చేయు
: (కర్మ-) యోగి యంతకాలమున నైతము దివ్యుఁడగుపురుషు నెట్టుల చింతిం
: చునో యిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౯) కవియు (అనఁగా : సర్వజ్ఞుఁడును) పురాతనుఁడును, శాసించువాఁడును, అణువుకంటెనుకూడ చిన్నవాఁడును, అన్నింటికిని ధాతయు (అనఁగ నాధారభూతుఁడును లేక కర్తయు) అచింత్యస్వరూపుఁడును, చీకటికి వెలుపలభాగమున నున్న సూర్యునివలె దేదీప్యమానుఁడు నగుపురుషుని స్మరించువాఁడును (౧౦) అంతకాలమునందు (ఇంద్రియనిగ్రహరూపమగు) యోగముయొక్క సామర్థ్యము చేతను, భక్తిచేతను యుక్తుఁడయి మనస్సును స్థిరముగఁజేసి, ప్రాణమును కనుబొమలమధ్యయందు బాగుగ నునిచి భజించువాఁడును నగు పురుషుఁ డాపరమపురుషుని పొందును (౧౧) వేదవేత్తలు దేని నక్షరమని చెప్పుచున్నారో, వీతరాగుఁడై యతి దేనియందుఁ బ్రవేశించుచున్నాఁడో, దేనిని కోరి బ్రహ్మచర్యవ్రతమునాచరించుచున్నాఁడో యాపదమును (అనఁగా: ఓంకారబ్రహ్మను) నీకు సంక్షేపముగఁ జెప్పుచున్నాను. (౧౨) అన్నిఁ (యింద్రియరూపములగు) ద్వారములను నరికట్టియు, మనస్సును హృదయమందు నిరోధించియు తనప్రాణమును శిరస్సునఁ జేర్చియు, యోగధారణమును జెందియు (౧౩) "ఓం" అను నేకాక్షరబ్రహ్మను జపించుచు నన్ను స్మరించుచు దేహమును వదలిపోయువాఁ డుత్తమగతి నొందును.

§§ అనన్యచేతాః సతతం యో మాం స్మరతి నిత్యశః,
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః. ౧౪
మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్,
నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః. ౧౫

[౯-౧౧ శ్లోకముల వర్ణింపఁబడిన పరమేశ్వరస్వరూప ముపనిషత్తుల లోనుండి గ్రహింపఁబడినది. తొమ్మిదవశ్లోకమునందున్న "అణోరణీయాన్" అనుపదములును, చివరిచరణమును శ్వేతాశ్వతరోపనిషత్తునం దున్నది. (శ్వేత 3. 8 మఱియు 9) ౧౧వ శ్లోకముయొక్క పూర్వార్ధము నందలి యర్థమును నుత్తరార్ధమునందలి శబ్దములును కఠోపనిషత్తునం దున్న వి. (కఠ ౨. ౧౫) కఠోపనిషత్తునందు "తత్తే పదం సంగ్రహేణ బ్రవీమి" అనుచరణమునకు ముందు "ఓమిత్యేతత్" అని స్పష్టముగ చెప్పఁబడినది. దీనిఁబట్టి ౧౧వ శ్లోకమునందున్న యక్షరశబ్దములకు 'ఓం' అనెడి వర్ణ రూప మగు బ్రహ్మ లేక 'ఓం' అనెడిశబ్ద మర్థమని తెలిసికొనవలయును. మఱియు పదమూఁడవశ్లోకమునందును నోంకారోపాసనయే యుద్దేశింపఁ బడినదని స్పష్టముగ వెల్లడియగుచున్నది. (ప్రశ్న. ౫ చూడు.) అయినను నక్షరమన నవినాశియగు బ్రహ్మయనియు, పదమనఁగ బ్రహ్మస్థానమనియు నీయర్థములు గీతాకర్తయొక్క మనస్సున లేవని చెప్పుటకు సాధ్యముకాదు. కారణమేమన 'ఓం' అనునది వర్ణమాలయందున్న యొక యక్షరమగుటచే బ్రహ్మయొక్క ప్రతీకమని యొక యర్థమే కాదు గాన 'యవినాశి' యనునర్థమును నున్నదని చెప్పవచ్చును. (ముందు ౨౧వ శ్లోకమును చూడు.) కావున పైనవ్రాసిన (౧౧) శ్లోకముయొక్క భాషాంతరమందు 'అక్షర' మనియు 'పదము'నియు నర్థద్వయము గల్గిన మూలము నందలిశబ్దములనే నేను ప్రయోగించినాను. ఈయుపాసనచే గలుగఁబోవు నుత్తమగతినే యిపుడు స్పష్టముగ నిరూపింపఁబోవుచున్నాఁడు.—]

(౧౪) ఓ పార్థా! అనన్యభావముచే నెల్లప్పుడును, నన్ను ప్రతిదినమునను స్మరించునట్టి నిత్యయుక్తులగు (కర్మ-)యోగులకు నేను సులభుఁడను (అనఁగా: వారు నన్ను పొందుట సులభము). (౧౫) నన్ను పొందినపిదప పరమసిద్ధి నొందిన మహాత్ములకు, దుఃఖమున కునికిపట్టును నశాశ్వతమును పునర్జన్మ ప్రాప్తము కాదు.

ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున,
మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే. ౧౬
§§ సహస్రయుగపర్యంతమహర్యద్బ్రహ్మణో విదుః,
రాత్రిం యుగసహస్రాంతాం తేఽహోరాత్రవిదో జనాః. ౧౭

(౧౬) ఓయర్జునా! బ్రహ్మలోకము మొదలుకొని స్వర్గాదిలోకములవఱకును, గల లోకములన్నియు (ఎప్పుడో యొకప్పుడు) పునరావర్తనమును (తిరిగివచ్చుట) పొందును. కాని, యోకౌంతేయా నన్ను బొందినవానికి పునర్జన్మయుండదు.

[పదునాఱవశ్లోకమునందలి 'పునరావర్తిన' శబ్దమునకు పుణ్యమునను భవించినపిదప భూలోకమునకు తిరిగి వచ్చువాఁడని యర్థము. (గీ. ౯. ౨౧; మ. భా. వన. ౨౬౦ చూడుము) యజ్ఞము, దేవతారాధన, వేదాధ్యయనము, మొదలుగాఁగలకర్మలచే నింద్రలోకమును, వరుణలోకమును, సూర్యలోకమును, వేయేల? బ్రహ్మలోకముసైతము ప్రాప్తమయినను పుణ్యాంశము సమాప్తమయినపిదప నక్కడనుండి మరల వెనుకకుఁదిరిగివచ్చి యీలోకమునందు జన్మింపవలసి వచ్చును. (బృ. ౪. ౪. ౬), లేక గుట్టతుదకు బ్రహ్మలోకము నశించినపిదపనైనను, పునర్జన్మమనుచక్రములోఁబడుట యావశ్యకమగును. కావున నీగతులన్నియు నికృష్టములైనవి యనియు పరమేశ్వరునియొక్క జ్ఞానముచేతనే తిరిగిజన్మించుట లేకపోవుటచే నీగతియే సర్వశ్రేష్ఠమనియు, పదునాఱవశ్లోకమునందలి భావార్థము (గీ. ౯. ౨౦, ౨౧). బ్రహ్మలోకప్రాప్తియును నవిత్యమని చివర చెప్పఁబడిన దానిని సమర్థించుటకయి బ్రహ్మలోకముసైతము ప్రతిసృష్టియందును, నుత్పత్తిని, లయమును మరల మరల నెట్లు పొందుచున్నదియు నిప్పుడు చెప్పుచున్నాఁడు —]

(౧౭) అహోరాత్రములనగ నేమియో (యథార్థముగ) తెలిసికొనినవారు కృత, త్రేత, ద్వాపర, కలియను చతుర్యుగములుకలసి యొకమహాయుగమనియు, వేయిమహాయుగములయొక్క కాలము బ్రహ్మదేవునియొక్క యొకదినమనియు నట్టివేయియుగము లాయనకు నొకరాత్రి యగుననియుఁ దెలిసికొనుచున్నారు.

[ఈశ్లోకము పూర్వమందున్న యుగమానముయొక్క కోష్ఠకమును జేయక గీతలయందు చెప్పఁబడినది మఱియు దానియర్థమును మతియొక చోట వ్రాయఁబడిన కోష్ఠకమునుండి తెలిసికొనవలయును. ఈకోష్ఠకమును

అవ్యక్తాద్వ్యక్తయ స్సర్వాః ప్రభవంత్యహరాగమే,
రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రైవావ్యక్తసంజ్ఞకే. ౧౮
భూతగ్రామ స్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే,
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే. ౧౯
§§ పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః,

[గీతలయందున్న యీశ్లోకము మహాభారతమునందును (శాం. ౨౩౧. ౩౧) మనుస్మృతియందును (మను. ౧. ౭౩) చెప్పఁబడియున్నది. యాస్కుని యొక్క నిరుక్తమునందును నాయర్థమే గ్రహింపఁబడినది. (నిరుక్త. ౧౪.౯). బ్రహ్మదేవునియొక్క దివసమునకే కల్పమని పేరు. అవ్యక్తమనఁగా, సాంఖ్య శాస్త్రమునందు చెప్పఁబడిన యవ్యక్త ప్రకృతి యని ముందుశ్లోకమునందు చెప్పఁబడినది. అవ్యక్తము పరబ్రహ్మముకాదు. కారణ మేమనఁగా: బ్రహ్మరూపమగునవ్యక్త మీశ్లోకమునందు గ్రహింపఁపడిన యవ్యక్తముకంటె పరముగను, వేఱుగను, నున్నది యని, ముందు యిరువదవ (౨౦)వ శ్లోకమునందు స్పష్టముగఁ జెప్పఁబడినది. అవ్యక్తమునుండి వ్యక్తమెట్లు సృష్టింపఁబడును? దానికర్థమగు వివరణమును, కల్పములయొక్క యు, కాలమానముయొక్కయు, లెక్కకము గీతారహస్యముయొక్క యెనిమిదవ (జగ) ప్రకరణమునందు (పు. ౨౬౧-౨౬౨) చెప్పఁబడి నది చూడు.—]

(౧౮) ఈ(బ్రహ్మదేవునియొక్క) దివస మారంభమగునేని యవ్యక్తము నుండి వ్యక్తమంతయు (పదార్థము)లయిలు వెడలును. రాత్రియందు పూర్వోక్త మగు నవ్యక్తమందు లయించుచున్నది. (౧౯) భూతములయొక్క యీసముదాయ మే (యీరీతిగ) తిరిగితిరిగి జన్మించి యవశ్యమయినదయి (అనఁగా, తన కిచ్ఛ యున్నను లేకపోయినను యంత్రమునందు వేయఁబడిన దానివలె) రాత్రి యా రంభముకాఁగానే లయమునొందుచున్నది. ఓ పార్థా! దివసారంభముకాఁగానే తిరిగి పుట్టుచున్నది.

[అనఁగా: పుణ్యకర్మలచే నిత్యమగు బ్రహ్మలోకవాసము ప్రాప్తించినను ప్రళయకాలమందు బ్రహ్మలోకము నశించునది యగుటచే ప్రాణులం తిరిగి నూతనకల్పారంభమునందు జన్మింపక తప్పదు. అది తప్పుటకు గలయొక్క మార్గమును ఇపుడు చెప్పుచున్నాఁడు.—]

యస్స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి. ౨౦
అవ్యక్తోఽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్,
యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ. ౨౧
పురుష స్స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా,
యస్యాంతఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్. ౨౨

(౨౦) కాని పైనచెప్పిన యవ్యక్తముకంటె పరమందున్నదియు, సనాతనము నగునదియు మఱియొక యవ్యక్తపదార్థము సర్వభూతములు నశించినను, నశించునది కాదు. (౨౧) ఏ యవ్యక్తము నక్షరమనియు చెప్పుచున్నారో యదియే పరమమని (అనఁగా: నుత్కృష్టమని, కడపటిగతియని) చెప్పఁబడెను (మఱియు) దేనిఁబొందిన తిరిగి జన్మించుట లేదో యట్టి నాయొక్క పరమస్థానమును నదియే.

(౨౨) ఓ పార్థా! యెవరిలోపల నన్నిభూతములును న్నవో, యెవనిచే నీసమస్తము విస్తరింపఁజేయఁబడెనో, లేక వ్యాపింపఁజేయఁబడినదో యాపరముఁడు (అనఁగా: శ్రేష్ఠుఁడైనపురుషుఁడు) అనన్యభక్తిచేత నే పొందఁదగినవాఁడు.

[౨౦, ౨౧ వ శ్లోకములు రెండును నొకవాక్యమే; వీనిలో ౨౦ వ శ్లోకమునందున్న యవ్యక్తశబ్దము మొదట సాంఖ్యులయొక్క ప్రకృతిని (అనఁగా: పదునెనిమిదవ శ్లోకమునందున్న యవ్యక్తమగు ద్రవ్యమును) ఉద్దేశించి ప్రయోగింపఁబడినది. తర్వాత సాంఖ్యుల ప్రకృతికి పరమందున్న పరబ్రహ్మమునుద్దేశించి ప్రయోగింపఁబడినది; మఱియు నీరెండవ యవ్యక్తమునే యక్షరమనియు చెప్పుచున్నారని ౨౧ వ శ్లోకమునందు చెప్పఁబడినది; అటులనే యీయధ్యాయముయొక్క యారంభమునందును "అక్షరం బ్రహ్మపరమం" అని చెప్పఁబడినది. అవ్యక్తశబ్దమువలెనే యక్షరశబ్దమును గీతలయందు రెండువిధములుగ నుపయోగింపఁబడినది. సాంఖ్యులు చెప్పునట్టి ప్రకృతిమాత్రమే యవ్యక్తమును, నక్షరమును కాదు. ఇంక నేమన: "సర్వభూతములును నశించినను నెవఁడు నశింపఁడో" ఆపరమేశ్వరుఁడును, లేక బ్రహ్మయును, నక్షరము, నవ్యక్తమును నను శబ్దములచేఁ జెప్పఁబడు నని యిందలి సారాంశము. పదునైదవ (౧౫వ) యధ్యాయమునందు పురుషోత్తము లక్షణములను జెప్పుచు వాఁడు క్షరము, నక్షరము ననుని రెంటికంటెను పరమందున్నాఁడని చెప్పఁబడియున్న దాని యందున్న యక్షరశబ్దము సాంఖ్యులయొక్క ప్రకృతి నుద్దేశించియే ప్రయోగింపఁ

§§ యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః,
ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ. ౨౩
అగ్నిర్జ్యోతిరహః శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్,
తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః. ౨౪
ధూమో రాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్,
తత్ర చాంద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే. ౨౫

బడినదని యీ క్రిందనుండి స్పష్టమగుచున్నది (గీ ౧౫. ౧౬-౧౮ చూడు). 'అవ్యక్తము', 'అక్షరము' అను నీవిశేషణములు రెండును నొకప్పుడు సాంఖ్యులయొక్క ప్రకృతికిని, మరియొకప్పుడు ప్రకృతికంటె పరముగనున్న పరబ్రహ్మమును నిర్దేశించి గీతలయందు యోజింపబడిన వని యెఱుంగవలయునని యిందుగల తాత్పర్యము. (గీతా. ర. పు ౨౩౩, ౨౩౪ చూడు) (వ్యక్తావ్యక్తములకు పరముగనున్న బ్రహ్మస్వరూపము గీతారహస్యముయొక్క తొమ్మిదవ ప్రకరణమునందు స్పష్టముగ నిరూపింపబడినది) అక్షరబ్రహ్మము (అనఁగా: నిర్వాణముఁ జెందిన మనుజుఁడు తిరిగి జన్మించుటయను సంసారమునుండి విముక్తుఁడగుచున్నాఁడో దానిని) వర్ణించుటయయినది ఇప్పుడు మృతినొందిన పిదప నెవరికి ననావృత్తియో, (అనఁగా: తిరిగి జన్మింప నక్కఱలేదో), యెవరి కావృత్తికలుగునో (అనఁగా: స్వర్గమునుండి వెనుకకు మరలి వచ్చి పునర్జన్మ మెత్తవలసి వచ్చునో) వారియిరువురకును గల కాలముయొక్కయు, గతియొక్కయు భేదమును చెప్పుచున్నాఁడు.—]

(౨౩) హే భరతశ్రేష్ఠా యిప్పుడు నిను (కర్మ-)యోగి యేకాలమునందు మృతినొంది తిరిగి యీలోకమున జన్మించుటకురాఁడో, యేకాలమునందు మృతిఁ జెందుటచే తిరిగి యీలోకము జన్మించునో యాకాలమును జెప్పుచున్నాను. (౨౪) అగ్ని, జ్యోతిస్సు, (మంట) దివసము, శుక్లపక్షము, ఉత్తరాయణ మాఱు మాసములు అను కాలమున మరణించిన బ్రహ్మవేత్తలు మృతిఁజెందినపిదప బ్రహ్మము పొందుచున్నారు. (తిరిగి జన్మింపరు) (౨౫) (అగ్ని) ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయన మాఱుమాసములు అనుకాలమున (మృతిజెందిన) (కర్మ-)యోగి చంద్రునియొక్క తేజస్సును పొంది (అనఁగా: చంద్రలోకము దగ్గఱకు వెళ్లి) తిరిగి (పుణ్యము క్షీణించిన పిదప) వచ్చుచున్నాఁడు.

శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతశ్శాశ్వతే మతే,
ఏకయా యాత్యనావృత్తి మన్యయా వర్తతే పునః. ౨౬
§§ నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన,
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున. ౨౭
వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్,
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా యోగీ పరం స్థానముపైతి చాద్యమ్. ౨౮

(౨౬) ఈరీతిగ శుక్లము, కృష్ణము (అనగా: ప్రకాశమయము, అంధకారమయము) అని జగత్తుకు శాశ్వతములగు రెండుగతులు (అనగా స్థిరములగు మార్గములు) గలవని చెప్పఁబడినవి. ఒకమార్గమున బోయినవారు తిరిగి రారు. మఱియొకమార్గమునఁ బోయినవారు తిరిగి వత్తురు.

[ఈరెండు గతులును దేవయానమనియు (శుక్లము) పితృయాణమనియు (కృష్ణము) లేక యర్చిరాదిమార్గమనియు, ధూమ్రాదిమార్గమనియు నుపనిషత్తులలోఁ జేర్కొనఁబడినవి ఋగ్వేదమునందును నీమార్గములు చెప్పఁబడినవి. మృతినొందిన మనుజునియొక్క దేహమునకు నగ్ని సంస్కారానంతరమున (అగ్నినుండి) నీరెండుమార్గములును, ఆరబ్ధము లగుచున్నవి; కాన నిరువదియైదవ (౨౫వ) శ్లోకమునందు పూర్వశ్లోకమునందలి యగ్నిపదమును నధ్యాహారము చేసికొనవలయును. పూర్వశ్లోకమునందు వర్ణింపఁబడిన మార్గమునకును, రెండవమార్గమునకును గలభేదమును జెప్పుటయే యిరువదియైదవ (౨౫వ) శ్లోకమును జెప్పుటకు కారణమగుటచే నగ్నిశబ్దము మరల నాశ్లోకమునందు బ్రయోగింపఁబడలేదు. (ఈవిషయమై విశేషవిచారము గీతారహస్యమునందలి పదవ (౧౦వ) ప్రకరణము చివర (పు. ౮౨౫-౮౧౨ చూడఁబడినది చూడుఁడు) దానినుండి పైశ్లోకముయొక్క భావార్థము స్పష్టముగఁ దెలియును. ఈరెండు మార్గములయందలి యథార్థమును దెలిసికొనుటచే కలుగు ఫలము నిప్పుడు చెప్పుచున్నాఁడు—]

(౨౭) ఓ పార్థా! ఈరెండుమార్గములను (యథార్థముగ) దెలిసికొనిన యే(కర్మ-) యోగియును మోహము నొందఁడు; కాన నో యర్జునా! నీవు సర్వకాలము (కర్మ-) యోగయుక్తుఁడవు కమ్ము.

(౨౮) దీనిని (పైఁ జెప్పినతత్త్వమును) తెలిసికొనునేని, వేదములయందును, యజ్ఞములయందును, తపస్సులయందును, దానములయందును చెప్పఁ పుణ్య

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే అక్షరబ్రహ్మయోగోనామ అష్టమోఽధ్యాయః. ౮

ఫలము చెప్పఁబడినదో దానిని నంతను (కర్మ-)యోగి యతిక్రమించును. దానికి పరమందున్న యాద్యస్థానమును బొందుచున్నాఁడు.

[ఏమనుష్యుఁడు దేవయాన పితృయాణములనెడి యీరెండుమార్గముల యందలి తత్త్వమును దెలిసికొనునో (అనఁగా: దేవయానమార్గముచే మోక్షము లభించినందున తిరిగి జన్మించవలసిన యవసరము లేదనియు, పితృయాణమార్గము స్వర్గము నిచ్చునదియైనను మోక్షప్రదము కాదనియు తెలిసికొన్నాఁడో) వాఁడీహేతువుచే వీనిలో తనకు నిజముగ కల్యాణమునిచ్చుమార్గమును స్వీకరించును. మోహముచే క్రిందనున్న నికృష్టమార్గమునందుఁ బడఁడని స్పష్టమయియున్నది; మఱియు నీవిషయము ననుసరించియే "ఈరెండు 'సృతులను' (మార్గములను) యథార్థముగ తెలిసికొన్నవాఁడు" అనుశబ్దములు మొదటిశ్లోకమునందు ప్రయోగింపఁబడినవి. దేవయానము, పితృయాణము ననురెండుమార్గములలో నేదియెచ్చోటికి పోవునో (కర్మ-) యోగికి తెలియును. కావున వీనిలో నేది యుత్తమమార్గమో దానినే సహజముగ స్వీకరించును. మఱియును స్వర్గమును గుఱించి పోవుటకును, వచ్చుటకును సాధనమైన మార్గమునువదలి, దానికి పరమందున్న మోక్షపదమును బొందుదమని యత్నించునని యీశ్లోకముయొక్క భావార్థము. మఱియు నిరువదియేడవ (౨౭-వ) శ్లోకమునందారీతిగ నాచరింపుమని యర్జునున కుపదేశము సైతము చేయఁబడినది.—]

ఈరీతిగ భగవంతునిచే గానముచేయఁబడిన యక్షరబ్రహ్మయోగమను నెనిమిదియవ యధ్యాయము సమాప్తమయినది.—

నవమోఽధ్యాయః.

తొమ్మిదవ యధ్యాయము.

[(కర్మ-)యోగము నాచరించు పురుషుఁడు పరమేశ్వరుని పూర్ణముగఁ దెలిసి కొని, మనస్సుయొక్క శాంతిని, లేక ముక్తావస్థను నెట్లు పొందునో నిరూపించుటకై జ్ఞానవిజ్ఞానములయొక్క నిరూపణము, నేడవ యధ్యాయమునం దారంభించి, నక్షరుఁడును, నవ్యక్తుఁడు నగు పురుషునియొక్క స్వరూపము చెప్పఁబడినది మఱియు నంతకాలమునందుసైత మాస్వరూపము మనస్సునందు స్థిరముగ నుండవలయు ననియు, పాతంజలయోగానుసారముగ సమాధిఁ బొంది యోంకారోపాసన నెట్లు చేయవలసినదియు పూర్వాధ్యాయమునందు చెప్పఁబడినది. కాని, యక్షరబ్రహ్మము యొక్క జ్ఞానము గలుగుటయే మొదటకష్టము. సమాధి యంతకంటెను కష్ట సాధ్యము. అట్టిసమాధి కావలయునని చెప్పితిమేని సామాన్యజను లీమార్గము వదలివేయుదు రనుసందేహమును మనస్సున నిడికొని యెల్లవారికి పరమేశ్వర జ్ఞానము సులభముగ సాధ్యమగుటకొఱకు రాజమార్గమును భగవంతుఁ డిప్పుడు చెప్పు చున్నాఁడు. దీనినె భక్తిమార్గ మనిచెప్పుచున్నారు. ఇది గీతారహస్యమునందలి (౧౩ వ) పదమూఁడవ ప్రకరణమునందు సవిస్తరముగ వివేచింపఁబడినది. ఈమార్గ మునందు పరమేశ్వరస్వరూపము ప్రేమచేఁ బొందఁ దగినదియును, వ్యక్తమై నదియు(అనఁగా: ప్రత్యక్షముగ తెలియునదియు)నై యున్నది. మఱియు నావ్యక్త స్వరూపమే, తొమ్మిది, పది, పదునొకండు, పండ్రెండు (౯,౧౦,౧౧, ౧౨)వ వగు నాలుగధ్యాయములయందును విస్తృతముగ నిరూపింపఁబడినది. అయినను నీభక్తిమార్గముసైతము స్వతంత్రమైనది కాదనియు, నేడవ యధ్యాయమునందు (కర్మ-) యోగసిద్ధికొఱ కారంభింపఁబడిన జ్ఞానవిజ్ఞానములయందొక భాగమయి యున్నదనియు జ్ఞప్తియందుంచుకొనవలయును. మఱియు నీయధ్యాయముయొక్క యారంభముసైతము పైన చెప్పఁబడిన జ్ఞానవిజ్ఞానములకు నంగ మను మాటతో ప్రారంభింపఁ బడినది.—]

శ్రీభగవానువాచ.

ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే,
జ్ఞానం విజ్ఞానసహితం యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్. ౧

రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్,
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్. ౨

అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప,
అప్రాప్య మాం నివర్తంతే మృత్యుసంసారవర్త్మని. ౩

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు. (౧) నీవు అసూయలేనివాఁడవుకావున నిప్పుడు గుహ్యములలో గుహ్యమైనదియు, విజ్ఞానసహితమైనట్టి జ్ఞానమును, దానిని దెలిసికొనుటచే పాపములనుండి ముక్తుఁడగుటకు నీకు జెప్పుచున్నాను. (వినుము.) (౨) ఇది (జ్ఞానము) గుహ్యముల యన్నిటికిని (రాజు) శ్రేష్ఠమయినది. రాజవిద్య యనఁ విద్యల యన్నింటిలోను శ్రేష్ఠమయినది. ఇది పవిత్రమును, నుత్తమమును, ప్రత్యక్షముగఁ దెలియునదియు, నాచరించుటలో సుఖకరమును, నవ్యయమును, ధర్మ్యమునై యున్నది. (౩) ఓ పరంతపా! ఈ ధర్మమునందు శ్రద్ధలేనివారు, నన్ను బొందక మృత్యువుతోఁ గూడిన సంసారమువంక మరలుచున్నారు. (అనఁగా: వారికి మోక్షము సిద్ధింపదు).—

[రెండవ శ్లోకమునందున్న రాజవిద్య, రాజగుహ్య, ప్రత్యక్షావగమ యను పదముల యొక్క యర్థము, గీతారహస్యమునందలి పదమూఁడవ (౧౩వ) ప్రకరణమునందు (పు. ౫౬౮-౫౭౪) విచారింపఁబడినది. ఈశ్వరప్రాప్తిని గలుగఁజేయు సాధనము ఉపనిషత్తుల యందు విద్య యని చెప్పఁబడినది. రహస్యముగనుంచుట యను సంప్రదాయమై యుండెను. భక్తిమార్గము, లేక వ్యక్తపరమేశ్వరుని యొక్క యుపాసన, యను నీవిద్య యీగుహ్యవిద్యల యన్నింటిలోను శ్రేష్ఠమైనది. ఇంతియకాక, యీధర్మము ప్రత్యక్షముగ నేత్రములకుఁ గానిపించునది. కావున నిది యాచరించుటకు సులభముగనున్న దని చెప్పఁబడినది. అయినను నిక్ష్వాకువు మొదలగు రాజులయొక్క పరంపరనుండియు నీయోగము ప్రచారములోనికి వచ్చియుండుటచే (గీ.౪-౨) ఈమార్గము రాజులయొక్క యనఁగా గొప్పవారియొక్క విద్య యను నర్థము చేరినదై రాజవిద్యయనియుఁ జెప్పఁదగి యున్నది. ఏ యర్థమున,

§§ మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా,
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః. ౪
న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్,
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః. ౫
యథాకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్,
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ. ౬

గ్రహించినను నిది యక్షరము, లేక యవ్యక్తము నగు బ్రహ్మము యొక్క జ్ఞానమును ననుసరించినది. కావున రాజవిద్యాశబ్దముచే భక్తిమార్గమే యిచ్చో వివక్షితమని స్పష్టమగుచున్నది. అట్లుండినను; ఈరీతిగ నారంభమునందే యీమార్గమును ప్రశంసించి భగవంతుడిప్పుడు దానిని విస్తారముగ వర్ణించుచున్నాడు.—]

(౪) నేను నాయొక్క యవ్యక్త స్వరూపముచే నీజగత్తునంతను విస్తరించినాను లేక వ్యాపించినాను. నాయందు సర్వభూతములును నున్నవి. నేను వానియందు లేను. (౫) మఱియు నాయందు సర్వభూతములును లేవు నాయొక్క యీశ్వరశక్తి, లేక యోగసామర్థ్య మేవిధమున నున్నదో చూడుము! భూతములను బుట్టించు నాయొక్క యాత్మ భూతములను భరించుచున్నను, భూతములయందు లేదు. (౬) అంతటను వీచుచున్న గొప్పవాయువు యెల్లప్పుడును నాకాశమందున్నట్లు సర్వభూతములు నాయందున్నవని తెలిసికొమ్ము.

[పరమేశ్వరుడు నిర్గుణుడును, సగుణుడును నయి యుండుటచే నీ విరోధాభాసము గల్గుచున్నది. (ఏడవ యధ్యాయమునందలి పండ్రెండవ (౧౨వ) శ్లోకముయొక్క టీకను, గీతారహస్యమునందలి తొమ్మిదవ (౯వ) ప్రకరణమున పు. ౨౭౫, ౨౭౨ మఱియు ౨౭౩ చూడుము). ఇటు లాశ్చర్యముగల్గునటులు దనరూపమును వర్ణించి యర్జునుని జిజ్ఞాసను బురికొల్పి, యిప్పుడు తననుండి వ్యక్తమెట్లు సృజింపబడినదియును, తనవ్యక్తస్వరూప మేదయినదియు పూర్వమునను (గీ. ౭. ౪–౧౫; ౮. ౧౭–౨౦) యేడవ, యెనిమిదియవ యధ్యాయములయందు వర్ణింపబడినదానికంటె కొంచెము భేదముగ ప్రసంగానుసారముగ భగవంతుడు మరల చెప్పుచున్నాడు. 'యోగ' శబ్దమునకు 'యలౌకికసామర్థ్యము', లేక 'యుక్తి' యని యర్థము చేసికొన్నను నవ్యక్తము వ్యక్తమగుట యను 'యోగము' లేక 'యుక్తి'

§§ సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికామ్,
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్. ౭
ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః,
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్. ౮
న చ మాం తాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ,
ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు. ౯
మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్,
హేతునాఽనేన కౌంతేయ జగద్విపరివర్తతే. ౧౦

యనగే 'మాయ' యగునని గీత (౭-౨౫) శ్లోకముయొక్క టీకయందును గీతారహస్యమునందలి తొమ్మిదవ ప్రకరణమునందును (పు. ౩౨౨-౩౨౪) ప్రతిపాదింపఁబడినది. ఈ యోగము పరమేశ్వరునకు నత్యంతము సులభము. కేవలము యీ పరమేశ్వరునకు దాసురాలగుటచే, పరమేశ్వరుని యోగేశ్వరుఁడని (గీ. ౧౮. ౭౫) చెప్పుచున్నారు. ఈ యోగసామర్థ్యము చేత జగత్తుయొక్క యుత్పత్తిలయాదు లెట్లు చేయఁబడుచున్నవో యిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౭) ఓ కౌంతేయా! కల్పాంతమునందు సర్వభూతములును నా ప్రకృతి నొందుచున్నవి. కల్పారంభమునందు (అనఁగా బ్రహ్మదేవుని పగటియొక్క యారంభమునందు) నేనే వానిని మరల నిర్మించుచున్నాను. (౮) నేను నాయొక్క ప్రకృతిని స్వాధీనము చేసికొని, యా ప్రకృతికి స్వాధీనములగుటచే నవశములైన (వారి వారి కర్మలచే బద్ధులయిన) యీభూతములయొక్క సముదాయము నంతను మరల మరల సృజించుచున్నాను. (౯) కాని ఓ ధనంజయా! (సృష్టిని నిర్మించుటయను) ఆ కర్మయందు నాకు నాసక్తి లేనిచే నేనుదాసీనునివలె నున్నాను గాన నాకర్మలు నన్ను బంధింపనేరవు. (౧౦) నేనధ్యక్షుఁడనై ప్రకృతినుండి చరాచర సృష్టినంతను ప్రసవింపఁజేయుచున్నాను. కావున నో కౌంతేయా! జగత్తున కుత్పత్తిలయములు జరుగుచున్నవి.

[బ్రహ్మదేవుని పగటికాల (కల్పము) మారంభమగు నేని యవ్యక్తప్రకృతినుండి వ్యక్తసృష్టి కలుగుచున్నదని (నిర్మింపఁబడుచున్నదని) పూర్వాధ్యాయమునందు చెప్పఁబడినది. (౮.౧౮). కాని పరమేశ్వరుఁడు ప్రతిమనుజునియొక్కయు కర్మననుసరించియే వానికి మంచిదిగాని, చెడుదిగాని

§§ అవజానంతి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్,
పరం భావమజానంతో మమ భూతమహేశ్వరమ్. ౧౧
మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః,
రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః. ౧౨
§§ మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః,
భజంత్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్. ౧౩.

యగు జన్మలనిచ్చు వాఁడగుటచే, తాను కర్మలచే నలిప్తుఁడుగ నున్నాఁడను నది మొదలగు విషయము లిచ్చో విశేషముగఁ జెప్పఁబడినవి. శాస్త్రీయ ప్రతిపాదనయందీ విషయములన్నియు నొక ప్రకారముననే చెప్పవచ్చును. గీతలయందున్న పద్ధతి సంవాదాత్మకం బగుటచే నొక విషయమే ప్రసంగానుసారము కొంచెముకొంచెముగను, మఱియొకచో మఱికొంచెమును చెప్పఁబడినది. పదవశ్లోకమునందు “జగద్విపరివర్తతే” యను పదములు వివర్తవాదము నంగీకరించియే యున్నవని యనేకులందురు. కాని జగత్తున కుత్పత్తిలయములు జరుగుచున్నవి; అనఁగా: వ్యక్తము, అవ్యక్తమును మరల నవ్యక్తము వ్యక్తముగను నగుచున్నది యను దానికంటె ‘విపరివర్తతే’ యను పదమునకు విశేషార్థముండునట్లుల నాకు తోఁచదు. శాంకరభాష్యమునందును చెప్పలేదు. కర్మచే మానవుఁ డెట్లుండునది యను గీతారహస్యము నందలి పదవప్రకరణమునందు వివేచింపఁబడినది. చూడుము.—]

(౧౧) సర్వభూతములకును గొప్పయీశ్వరుఁడునగు నాయొక్క యుత్కృష్టమగు స్వరూపమును దెలియనట్టి మూఢులు నన్ను మానుషదేహమును ధరించిన వానిగాఁదలచి యవమానము చేయుచున్నారు. (౧౨) వారియొక్క యాశలు నిష్ఫలములైనవియు, కర్మలు వ్యర్థములైనవియు, జ్ఞానము ఫలశూన్యమును, చిత్తము భ్రష్టమయినదియు నగుటచే వారు మోహాత్మకమును, రాక్షసమును, నాసురమగు స్వభావము నాశ్రయించియున్నారు.

[అసురపురుషులను వర్ణించి యిప్పుడు దైవస్వభావము గలవారిని వర్ణించుచున్నాఁడు—].

(౧౩) కాని, యో పార్థ నా దైవీ ప్రకృతి నాశ్రయించియున్న మహాత్ములు సర్వభూతములకును, నవ్యయుఁడైనట్టి యాద్యస్థానమునుగఁ దెలిసికొని యనన్యభావ

సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః,
నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే. ౧౪
జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మాముపాసతే,
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్. ౧౫
§§ అహం క్రతురహం యజ్ఞః స్వధాఽహమహమౌషధమ్,
మంత్రోఽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్.

ముగలవారై నన్ను భజించుచున్నారు. (౧౪) మరియు, యత్నశీలురును, దృఢవ్రతులును, నిత్యయుక్తులు నగుచు, నన్నెల్లప్పుడును కొనియాడుచు, వందనము చేయుచు భక్తితో నుపాసించుచున్నారు. (౧౫) అట్లే యితరులు సర్వతోముఖుఁడనైన నన్నేకత్వము చేతను (అనఁగా: నభేదభావముచేతను) పృథక్త్వము చేతను (అనఁగా భేదభావము చేతను) లేక బహువిధములగు జ్ఞానయజ్ఞముల చేతను యజించి యుపాసించుచున్నారు.

[జగత్తు ... స్వభావమునకుఁ గాప్పించు దైవస్వభావమునకు నట్టియు, రాక్షసస్వభావమునకు నట్టియు పురుషులను ... రూపముగ వర్ణించి, యావిషయము ... పదునాఱవ యధ్యాయమునందు విస్తరించుచున్నాఁడు. జ్ఞానయజ్ఞ మనఁగ పరమేశ్వరస్వరూపమును జ్ఞానముచే ... తెలిసికొని దాని వలన సిద్ధి ... పొందుకొనుటయే ... యని ప్రాధాన్యమునందు చెప్పఁబడియే యున్నది. (గీ. ౪. ౩౩ పైన టిప్పణి చూడుము) కాని పరమేశ్వరునియొక్క యీజ్ఞానము ... ద్వైతమును, ... ద్వైతమును మొదలగు ననేక ప్రకారములైనది ... కావున జ్ఞానయజ్ఞములు ... యేర్పడినవి ... కాని జ్ఞానయజ్ఞము లన్నియు ననేకములైనను, పరమేశ్వరుఁడు విశ్వతోముఖుఁడు ... యజ్ఞము లన్నియు వానిని ... పరమేశ్వరునకే చెందునని పదునైదవ శ్లోకమునందలి తాత్పర్యము. 'ఏకత్వము' ... ను, 'పృథక్త్వము' చేతను మొదలగు పదములను బట్టి ద్వైతాద్వైత విశిష్టాద్వైతాది సంప్రదాయములు ... ప్రాచీనములైనను వికల్పములు ... కాలము ముందటనే యున్నవని స్పష్టమగుచున్నది. ఈశ్లోకమునందు ... చెప్పఁబడిన పరమేశ్వరునియొక్క యేకత్వ, పృథక్త్వ ... సిద్ధిని ... దానిని ... చెప్పుచున్నాఁడు.—]

(౧౬) క్రతువు (అనఁగా: శ్రౌతయజ్ఞము) నేను, యజ్ఞము (అనఁగా: స్మార్తయజ్ఞము) నేను, స్వధయును (అనఁగా: శ్రాద్ధములందు పితృదేవతల కర్పింపఁబడు

పితాఽహమస్య జగతో మాతా ధాతా పితామహః,
వేద్యం పవిత్రమోంకార ఋక్సామ యజురేవ చ. ౧౭
గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్,
ప్రభవః ప్రళయః స్థానం నిధానం బీజమవ్యయమ్. ౧౮
తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ,
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున. ౧౯

నన్నమును) నేను, ఔషధము (అనగా : వనస్పతులనుండి యజ్ఞార్థమై బయలు దేరిన యన్నమును) నేను, (యజ్ఞమునందు హోమముచేయుటయందు చెప్పఁబడు)మంత్రములను నేను. ఆజ్యమును నేను, అగ్నియు నేను, (అగ్నియందు హోమము చేయఁబడిన) యాహుతియు నేనే.

[క్రతువును, యజ్ఞమును అను శబ్దములు మొదట సమానార్థకములే కాని, యజ్ఞశబ్దముయొక్క యర్థము, తర్వాత వ్యాపకమయినందున, దేవపూజ వైశ్వదేవము, నతిథిసంతర్పణము, ప్రాణాయామము, జపము మొదలుగా గల కర్మలును యజ్ఞశబ్దముచేఁ జెప్పఁబడినవి. (గీ. ౪. ౨౩-౩౦), అట్లు క్రతుశబ్దమున కర్థము వ్యాపకముకాలేదు. శ్రౌతధర్మములయం దశ్వమేధాదియజ్ఞములకును ఈశబ్దమే ప్రయోగింపఁబడియుండుటచే నాయర్థమే తర్వాత స్థిరమైనది. కాన, ఈస్థలమునందు క్రతుశబ్దమునకు శ్రౌతయజ్ఞములనియు నర్థము చేసికొనవలయునని శాంకరభాష్యమునందు చెప్పఁబడినది. మఱియు నియర్థమే పైన వ్రాయఁబడినది. కారణమేమన, నటుల భేదము చెప్పకపోయినయెడల క్రతు, యజ్ఞశబ్దములు సమానార్థకములగుటచే నీశ్లోకమునందది నిష్ప్రయోజనముగ రెండవపర్యాయము చెప్పినదోషము వచ్చును.—]

(౧౭) ఈజగత్తునకుఁ దండ్రిని, తల్లిని, ధాతను (ఆధారభూతుఁడను) పితామహుఁడను (తాతను) నేను, పవిత్రమైనవస్తువును, జ్ఞేయమైనవస్తువును, ఓంకారమును, ఋగ్వేదమును, సామవేదమును, యజుర్వేదమును, నేనే. (౧౮) (అందఱకు) గతిని, (ఎల్లవారికి) పోషకుఁడను, ప్రభువును, సాక్షిని, నివాసమును, శరణమును, సఖుఁడను, ఉత్పత్తిని, ప్రళయమును, స్థితిని, నిధానమును, నవ్యయమగు బీజమును నేనే. (౧౯) ఓయర్జునా! నేను వేడినికలుగఁజేయుచున్నాను. దానిని లేకయుండుటను జేయుచున్నాను. అమృతమును, మృత్యువును, సత్తును, నసత్తును నేనే యయి యున్నాను.

[పరమేశ్వరుని స్వరూపమిట్టి దని స్పష్టముగ ౧౦, ౧౧, ౧౨వ యధ్యా యములయందు నిరూపింపఁబడినది. కాని యిట్టి విభూతిమాత్రమే గాక పరమేశ్వరునకు జగత్తునందలి భూతములతోనున్న సంబంధము, తల్లిదండ్రులు, మిత్రులు మొదలయినవారితో నున్న సంబంధమునకు సమానమైయున్నదని విశేషముగఁ జెప్పఁబడినది. ఈ రెండు విధములగు వర్ణనలలోను కొంచెము భేద మున్నది. [illegible] సృష్టికి కలుగు [illegible], నాశ [illegible] యను విరుద్ధములో నొక క్రియయగు సృష్టికి [illegible], [illegible] నష్టమును కలుగజేయు [illegible], [illegible] సృష్టి విరుద్ధమైన పరమేశ్వరుఁడే [illegible]. ఈయుక్తి ప్రాయ మునకే మున్ను నిడికొని పూర్వ [illegible] (గీ. ౭–౧౨) సాత్త్వికములును, రాజసములును, తామసములు నగు పదార్థములన్నియు నా [illegible] వని [illegible] చెప్పియున్నాడు. [illegible] పదునాల్గవ యధ్యాయమునందు [illegible] విస్తర ముగఁ జెప్పఁబడినది. ఈ సృష్టితో [illegible] యొక [illegible] సత్, అసత్ అను విరుద్ధపదములకు యథార్థముగ నుండి [illegible]. [illegible] గ్రంథ మున (గీ. ౧౩. ౧౬–౧౭) [illegible] నున్నది కాని 'సత్' అనఁగా [illegible], [illegible] 'వినాశి' యనియు [illegible] సాధారణముగ (గీ. ౨–౧౬) యిట్టి [illegible]. [illegible] సత్, అసత్ అనెడి ద్వంద్వ [illegible] వ్యవహారమునందలి, నాసదీయ సూక్తమునందు [illegible]. అయినను నాసదీయ సూక్తమునందు 'సత్' అను శబ్దము దృశ్యసృష్టి [illegible] ప్రయో గింపఁబడినది. గీతలో 'సత్' అను శబ్దమును 'పరబ్రహ్మ' యను నర్థమునఁ బ్రయోగింపఁబడినది. దృశ్యసృష్టి 'అసత్' [illegible]. ఇదియే [illegible] (గీతా. ర. ప్ర. [illegible]) భేదము; కాని [illegible] 'సత్', 'అసత్' శబ్దములు రెండును [illegible] ప్రయోగింపఁబడినవో వానియందు దృశ్యసృష్టియు, పర బ్రహ్మయు నను విరెండును [illegible] స్పష్టముగుచున్నది. కాని [illegible] 'సత్' [illegible], [illegible] దానిని 'అసత్'

§§ త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే
తే పుణ్యమాసాద్య సురేంద్రలోకమశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్.
తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి,
ఏవం త్రయీధర్మమనుప్రపన్నా గతాగతం కామకామా లభంతే.

[అనియు నీవు చెప్పినను, రెండును పరమేశ్వరస్వరూపము లేయని నిరూపించుటకై 'సత్' 'అసత్' అను శబ్దములను వ్యాఖ్యానము చేయక, 'సత్', 'అసత్', లు నేనే యై యున్నానని సామాన్యముగఁ జెప్పఁబడిన దనియు, ఇట్టిదగు భావార్థమును చెప్పవచ్చును. (గీ. ౧౧. ౩౭ మఱియు ౧౩.౧౨ మాడుము) పరమేశ్వరుని స్వరూపము ఇట్లనేకమయినను నేకత్వబుద్ధితో నుపాసించుటయును, ననేకత్వబుద్ధితో నుపాసించుటయును ననువానిలో నున్న భేదమును ఇప్పుడు చెప్పుచున్నాఁడు:—]

(౨౦) త్రైవిద్యులు అనఁగా ఋక్, యజుస్సు, సామము అను మూఁడు వేదములయందు చెప్పిన కర్మ చేయువారును, సోమపులు (సోమపానము చేయువారును) నిష్పాపులునగువారు నన్ను యజ్ఞములచేఁ బూజించి స్వర్గలోకము నొందుదమని యిచ్ఛయించుచున్నారు. వారింద్రునియొక్క పుణ్యలోకమును జేరి స్వర్గమునందు దేవతలయొక్క ననేకములగు దివ్యభోగముల ననుభవించుచున్నారు. (౨౧) ఆ విశాలమగు స్వర్గలోకము ననుభవించి పుణ్యము క్షయించిన పిదప మఱల జన్మనెత్తి మృత్యులోకమునకు వచ్చుచున్నారు. ఇట్లు త్రయీధర్మముల (అనఁగా: మూఁడు వేదములయందలి యజ్ఞయాగాది శ్రౌతధర్మముల) నాచరించువారును, కామ్యములగు నుపభోగములను గోరువారును (స్వర్గము ననుభవించి) రాకపోకల జేయుచుందురు.

[యజ్ఞయాగాది కర్మములచేఁగాని, నానావిధములగు దేవతలయారాధనచేఁగాని కొంతేని కాలము స్వర్గమునందుండినను, పుణ్యాంశము నశించిన పిదప మఱల భూలోకమునకు రావలెనను సిద్ధాంతము పూర్వము నందనేకపర్యాయములు చెప్పఁబడినది. (గీ. ౨.౪౨-౪౪; ౪.౩౪; ౬.౪౧; ౭.౨౩; ౮. ౧౬ మఱియు ౨౫) మోక్షమిట్టిది గాదు. నిత్యమయినది. అనఁగా నొక పర్యాయము పరమేశ్వరు నొందినపిదప తిరిగి జననమరణ చక్రములోఁ బడఁడు. మహాభారతమునందు (వన. ౨౬౦) వర్ణింపఁబడిన స్వర్గసుఖమును నిట్టిదె. కాని యజ్ఞయాగాదులచేతనే వృష్టి మొదలయినవి యుత్పన్నము

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్. ౨౨
§§ యేఽప్యన్యదేవతాభక్తా యజంతే శ్రద్ధయాన్వితాః,
తేఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకమ్. ౨౩

లాయెనుగాని యజ్ఞయాగములను వదలినచో నిజగృహమందలి యోగక్షేమము (అనఁగా నిర్వాహము) ఎట్లగునని శంకకలుగును. (గీ. ౨. ౪౫ మీఁదటి టిప్పణి చూడుము. గీ. ర. పు. ౪౦౩ చూడుము.) కావున ఈ శ్లోకమునుగలిపియే దానికిప్పుడుత్తరము చెప్పుచున్నాఁడు.—]

(౨౨) ఎవరు అనన్యనిష్ఠులయి నన్నుచింతించుచు నన్నుపాసించుచున్నారో యట్టి నిత్యయోగయుక్తులయిన పురుషులయొక్క యోగక్షేమములను నేనువహించుచున్నాను.

[అప్రాప్తమగు వస్తువు సంపాదించుకొనుట యోగము. తనకున్న వస్తువును రక్షించుకొనుట క్షేమము. అని యోగక్షేమశబ్దములకు వ్యాఖ్యానము (శాంతిపర్వము ౧౧౦ మఱియు ౨౫-౭ శ్లోకములను చూడుము) చేయఁబడియుండుటచే వానికి నిత్యముమీఁద సంసారమునందు కావలసిన వ్యవహారములు వానియొక్క నిర్వాహమని యర్థము. కర్మయోగమార్గమున నీ శ్లోకమునకేమి యర్థమని గీతారహస్యమునందలి పండ్రెండవ ప్రకరణమునందు (పు. ౪౩౨, ౪౩౩) విచారింపఁబడినది. నారాయణీయధర్మమునందును నిట్లే.

మనీషిణో హి యే కేచిత్ యతయో మోక్షధర్మిణః,
తేషాం విచ్ఛిన్నతృష్ణానాం యోగక్షేమవహో హరిః.

అని చెప్పఁబడినది. (మ. భా. శాంతి. ౩౪౮. ౭౨) ఈపురుషుఁడేకాంతభక్తుఁడైనను ప్రవృత్తిమార్గమునఁ బోవుచున్నవాఁడని (అనఁగా నిష్కామబుద్ధిచే కర్మలఁ జేయుచున్నాఁడని) యర్థము చెప్పఁబడినది. అదియట్లుండనిమ్ము. ఇప్పుడు బహుత్వముతోఁ బరమేశ్వరుని సేవించువారికి కడపట గల్గుఫలమును చెప్పుచున్నాఁడు.—]

(౨౩) ఓ కౌంతేయా! భక్తిశ్రద్ధాయుక్తులయి యితరదేవతలను యజించువారు పైతము పర్యాయముగ నన్నే యజించినవారగుదురు; కాని యీయజనము శాస్త్రోక్తమయి

అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ,
న తు మామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతి తే. ౨౪

పదికాదు. (౨౪) కారణమేమన సర్వయజ్ఞములకును భోక్తను, స్వామిని నేనే యయియున్నాను. నాయొక్క తత్త్వము తెలియకపోవుటచే వారు మఱల జనన మరణ ప్రవాహమునం బడుదురు.

[ఈ రెండు శ్లోకములందుఁ గున్న సిద్ధాంతములో నున్న గొప్పతనము గీతారహస్యమునందలి పదమూఁడవ ప్రకరణమునందు (పు. ౫౯౦-౫౯౩) వివేచింపఁబడినది. ప్రతిదేవతయును భగవంతునియొక్క యొకవిధమగు స్వరూపమే యైయున్నదను తత్త్వము వైదికధర్మములలో నతిచిరకాలమునుండియు వాడుకలో నే యున్నది. ఉదాహరణము. ఋగ్వేదమునందే "ఏకం సద్విప్రా బహుధా వదంత్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః" (ఋ. ౧. ౧౬౪. ౪౬) పరమేశ్వరుఁ డొకఁడే యైనను పండితు లాతని నగ్నియనియు, యముఁడనియు, మాతరిశ్వుఁడనియు ననేకవిధములుగ పల్కుచున్నారు అని చెప్పఁబడినది; మఱియు దాని ననుసరించియె దీనిపైయధ్యాయమునందు పరమేశ్వరుఁ డొక్కఁడైనను నాతనియొక్క విభూతు లనేకములని చెప్పఁబడినది. అందుచేతనే మహాభారతాంతర్గతమగు నారాయణీయోపాఖ్యానమునందు చతుర్విధభక్తులలోను కర్మ చేయు నేకాంతికభక్తుఁడు శ్రేష్ఠుఁడు. (గీ. ౭. ౧౯ మీఁది టిప్పణి చూడుము) అని చెప్పి పిదప—

బ్రహ్మాణం శితికంఠం చ యాశ్చాన్యా దేవతాః స్మృతాః,
ప్రబుద్ధచర్యాః సేవంతో మామేవైష్యంతి యత్పరమ్.

"బ్రహ్మదేవునిగాని, శివునిగాని, యితరదేవతలనుగాని, భజించుసాధువులును నన్నే పొందుచున్నారు. (మ. భా. శాం ౩౪౧. ౩౫) అని చెప్పఁబడినది. (భాగ. ౧౦. పూ. ౪౦. ౮-౧౦ చూడుము) నారాయణీయోపాఖ్యానమునందును—

యే యజంతి పితౄన్ దేవాన్ గురూంశ్చైవాతిథీంస్తథా,
గాశ్చైవ ద్విజముఖ్యాంశ్చ పృథివీం మాతరం తథా.
కర్మణా మనసా వాచా విష్ణుమేవ యజంతి తే,

"దేవతలు, పితరులు, గురువులు, అతిథులు, బ్రాహ్మణులు, గోవులు మొదలయినవానిని సేవించువారు పర్యాయముగ విష్ణునే యజించుచున్నారని

యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః,
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మామ్. ౨౫

చెప్పఁబడినది. (మ. భా. శాం. ౩౪౫. ౨౮, ౨౯). భక్తి ముఖ్యముగ గ్రహింపఁబడుటచే దేవతాస్వరూప మగు ప్రతీకము గౌణమగును. లేక, విధి భేదమున్నను, [illegible] భాగవత ధర్మములు స్పష్టముగఁ జెప్పుచున్నవి, [illegible] శైవు లలో [illegible]; ఏదేని నుపాసించినను [illegible] సిద్ధాంతము నిజమయినను [illegible] లేకపోవుటచే మోక్షమార్గము తప్పిపోయినందున [illegible] దేవతల నుపాసించువారికి వారి [illegible] కర్మఫలముల [illegible] యిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౨౫) దేవతలయొక్క వ్రతము చేయువారు దేవతలను, పితరులయొక్క వ్రతము చేయువారు పితరులను, [illegible] భూతములను, [illegible] నన్నును [illegible].

[[illegible] వారి [illegible] భావానుసార ముగ [illegible] వారికి లభించును; అయినను ఆ ఫలములన్నియు [illegible]. [illegible] యిచ్చు వని పూర్వము [illegible] (గీ. ౭. ౨౦-౨౩) మఱచఁగూడదని యిందలి తాత్పర్యము. [illegible] “యజ్ఞముల కన్నిటికి నేనే భోక్తను” అని [illegible] చెప్పినదాని కిదియే తాత్పర్యము. మహాభారతమునందును—

యస్మిన్ యస్మింశ్చ విషయే యో యో యాతి వినిశ్చయమ్,
స తమేవాధిగచ్ఛతి [illegible].

“ఎవఁడే యే భావమునందు కృతనిశ్చయుఁడగుచున్నాఁడో, వాఁడాయా భావమున [illegible] పొందుచున్నాఁడు” అని చెప్పఁబడినది. (శాం. ౩౫. ౩). “యం యథా యథోపాసతే తదేవ భవతి” అని శ్రుతియుఁ జెప్పుచున్నది. (గీ. ౮. ౬ మీఁదటిప్పణి చూడుము). సాత్త్వికచేత దేవతల నుపాసించువారికి (అనఁగా : [illegible] దేవతల నారాధించువారికి)

§§ పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః. ౨౬

: లభించుఫలమును మొదటిచరణమునందు చెప్పినపిదప, రెండవచరణ
: మునం దనన్యభావముచే భగవంతుని భజించువారికి నిజమయిన భగవ
: త్ప్రాప్తి కలుగు నని యర్థము చెప్పఁబడినది. ఇప్పుడు భగవంతుఁడు తన
: భక్తుఁడు తనకేమి సమర్పించుచున్నదియు విచారింపక యతనిభావమును
: మాత్రమే విచారించి యతనియొక్క భక్తిని స్వీకరించుచున్నాఁ డనునది
: భక్తిమార్గమునందలి గొప్పతత్త్వ మని చెప్పుచున్నాఁడు.—]

(౨౬) ఏదో యొకానొకపత్రమునుగాని, పుష్పమునుగాని, ఫలమును గాని, యథాశక్తిగ కొంచె ముదకమునయినను, భక్తితో నాకర్పించునట్టి ప్రయతాత్మునియొక్క అనఁగా: నియతచిత్తునియొక్క యీభక్తియను కానుకను నేనా నందముతో స్వీకరించుచున్నాను.

: [కర్మకంటె బుద్ధి శ్రేష్ఠము (గీ. ౨. ౪౯) అను కర్మయోగమునందలి
: సిద్ధాంతమునే భక్తిమార్గమునందు మఱియొకవిధమున పైశ్లోకమునందు
: వర్ణింపఁబడినది. (గీతా. ర. ప్ర. ౧౫. పు. ౬౫౨-౬౫౪ చూడుఁ). ఈ
: విషయమయి సుదామునియొక్క (కుచేలునియొక్క) యటుకులసంగతి
: ప్రసిద్ధమై యున్నది. భాగవతపురాణమునం దీశ్లోకము కుచేలోపాఖ్యా
: నమునందే చెప్పఁబడినది. (భాగ. ౧౦. ఉ. ౮౧. ౪). పూజాద్రవ్యములు
: స్వల్పముగ నున్న ననువిషయమును నధికముగ నున్న ననువిషయమును నెప్పు
: డును మనుజునియొక్క స్వాధీనములోనే యుండదు. కావున యథాశక్తిగ
: ప్రాప్తమగు కొంచెమైన పూజాద్రవ్యముచేతనే గాక శుద్ధమగుభావముతో
: సమర్పింపఁబడిన మానసికమగుపూజాద్రవ్యముచేతసైతము భగవంతుఁడు
: సంతుష్టుఁ డగుచున్నాఁ డని శాస్త్రములయందు చెప్పఁబడినది. దేవుఁడు
: భావము నపేక్షించును. పూజాద్రవ్యము నపేక్షించువాఁడు కాఁడు. మీ
: మాంసకులమార్గముకంటె భక్తిమార్గమునందలి విశేష మిదియే. యజ్ఞ
: యాగములు చేయుటను మిక్కిలి పటాటోపముజేసి, విశేషద్రవ్యము
: సంపాదింపవలసివచ్చును. కాని, భక్తియజ్ఞ మొకతులసీదళముచే సైతము
: పూర్తియగును. దుర్వాసులవారు తమయింటికి వచ్చినప్పుడు ద్రౌపది యిట్టి
: యజ్ఞమునే చేసి భగవంతుని సంతోషింపఁజేసిన దని మహాభారతమునందు

§§ యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్,
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణమ్. ౨౭
శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబంధనైః,
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి. ౨౮

చెప్పఁబడినది. అది యట్లుండనిమ్ము; భగవద్భక్తులు తమకర్మలను చేయు నట్టుల, నీవును చేయుమని యర్జునున కుపదేశించి దానివలన గలుగుఫలము నిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౨౭) ఓ కౌంతేయా! నీవు చేయునదియు, భుజించునదియు, హోమము చేయునదియు, దానము చేయునదియు, తపము చేయునదియు, నాకు నర్పింపుము. (౨౮) ఇట్లు చేయుటచే (కర్మలను చేసినను,) కర్మలయొక్క శుభాశుభ ఫలరూప మగుబంధనమునుండి నీకు ముక్తి కలుగును. మరియు (కర్మఫలములను) త్యజించుట యను సన్న్యాసయోగముతో యుక్తాత్ముఁడవు(అనఁగా: శుద్ధాంతఃకరణము కలిగినవాఁడవు) నై ముక్తుఁడవై నన్ను పొందగలవు.

[ఈ చివరి శ్లోకమునందు [illegible] బుద్ధితో కర్మల నన్నింటిని చేయు టలయేను. [illegible] ; మఱియు నిమిత్తము [illegible] శ్లోకములను [illegible] "బ్రహ్మార్పణం బ్రహ్మహవిః" (గీ. ౪. ౨౪) [illegible] జ్ఞానయజ్ఞముయొక్క [illegible] యొక్క పరిభాష ననుసరించి [illegible] శ్లోకమునందు చెప్పఁబడినది. (గీతా. ర. ప్ర. ౧౩. పు. [illegible] చూడుము) "మయి సర్వాణి కర్మాణి సన్న్యస్య" (గీ. ౩. ౩౦) "నాయందు కర్మముల నన్నింటిని [illegible] చేయుము." అని యర్జునునకు [illegible] ముఖ్యముగ చెప్పఁబడినది. మఱియు నైదవ యధ్యాయమునందు "బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః" [illegible] కర్మలను చేయువానికి కర్మలేప ముండదు" (౫. ౧౦) అని మాటల చెప్పఁబడినది. గీతలనుబట్టి చూడఁగ నిదియే నిజమగు సన్న్యాస మని తోఁచును. (గీ. ౧౮. ౨) ఈరీతిగ నఁగా: కర్మఫలాశను విడచి, (సన్న్యస్య) సర్వకర్మలను చేయువాఁడే నిత్యసన్న్యాసి యగును (గీ. ౫. ౩), కర్మత్యాగరూపమగు సన్న్యాసము గీతలకు సమ్మతము గాదు. ఈరీతిగఁ జేయఁబడు కర్మలు మోక్షమునకుఁ బ్రతి బంధకములుకావని పూర్వమునందనేక స్థలములయందు(గీ. ౨. ౬౪; ౩. ౧౯; ౪. ౨౩; ౫. ౧౨; ౬. ౧; ౮. ౭) చెప్పఁబడినది. ఈవిషయమునే మరల

§§ సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతితు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్. ౨౯

అపి చేత్సు దురాచారో భజతే మా మనన్యభాక్,
సాధురేవ స మంతవ్య స్సమ్యగ్వ్యవసితో హి సః.   ౩౦

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వ చ్ఛాంతిం నిగచ్ఛతి,
కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి.   ౩౧

ఈయిరువదియెనిమిదవ శ్లోకమునందు చెప్పెను. భాగవతపురాణమునందును, నృసింహరూపుఁడగు భగవంతుఁడు ప్రహ్లాదునకు "మయ్యావేశ్య మనస్తాత కురు కర్మాణి సర్వదా"—నాయందు చిత్తమును నిలిపి సర్వకర్మలను చేయుము—అని యుపదేశించెను. (భాగ. ౭-౧౦-౨౩) తర్వాత భగవద్భక్తులు సర్వకర్మలను నారాయణార్పణము చేయవలయు నని యేకాదశస్కంధమందు భక్తియోగముయొక్క తత్త్వము చెప్పఁబడినది. (భాగ. ౧౧. ౨. ౩౬ మఱియు ౧౧.౧౧.౨౪ చూడుఁడు) అది యటులుండనిమ్ము; భక్తిమార్గము సులభమని యీయధ్యాయారంభమందు చెప్పఁబడినది. ఇప్పుడు దాని యందలి సమత్వరూపమును మఱియొక గొప్పవిశేషమును చెప్పుచున్నాఁడు.—]

(౨౯) నేను సర్వభూతములకును సమానుఁడనుగానే యున్నాను. నాకు (ఒకఁడు) ద్వేష్యుఁడుగాని (అనఁగా: అప్రియుఁడు) మఱియు (ఒకఁడు) ప్రియుఁడు(అనఁగా:నిష్టమైనవాఁడు) కాఁడు.కాని యెవరు నన్ను భక్తితో భజించుచున్నారో వారు నాయందును, నేను వారియందు నుందుము. (౩౦) మిక్కిలి దురాచారియైనను, నన్నన్యభావములో భజించినచో నతఁడు సాధువే యని తెలిసికొనవలయును. కారణమేమియన: వాని బుద్ధికి మంచినిశ్చయముగలిగి యున్నది. (౩౧) వాఁడు శీఘ్రముగ ధర్మాత్ముఁడగును. మఱియు నిత్యమగుశాంతి నొందును. ఓకౌంతేయా' నాయొక్క భక్తుఁ డెప్పుడును నాశనము నొందఁ డని నీవు బాగుగ తెలిసికొనుము.

[భగవద్భక్తుఁడు దురాచారియైనను భగవంతున కిష్టుఁడేయగు నని ముప్పదవ శ్లోకార్థమును చేయరాదు. మొదట నెట్టిమనుజుఁడైనను(అనఁగా:దురాచారియైనను) నొకసారి పరమేశ్వరునిపైఁ దనబుద్ధిని నిల్పెనేని పిదప నతఁ డేమియును దుష్కర్మను చేయఁడు. మఱియు నతఁడు క్రమక్రమముగ

మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాం గతిమ్. ౩౨

ధర్మాత్ముఁడై సిద్ధి నొందును. ఈసిద్ధిచే వానిపాపములు పూర్ణముగ తుదకు నశించు నని మాత్రమె భగవంతుఁడు చెప్పుచున్నాఁడు. కావున నాఱవ యధ్యాయమునందు (౬. ౪౪) కర్మయోగమును తెలిసికొనవలయునని కోరికమాత్రమే పుట్టినను చక్రములోఁ బడవేయఁబడినవానివలె యవశుఁడై మనుజుఁడు శబ్దబ్రహ్మమునకు పైపరమగు పదమును బొందు నని చెప్పఁబడిన సిద్ధాంతమునే యిప్పుడు భక్తిమార్గమునకు సంబంధింపఁజేసి చూపించినాఁడని యిందలి సారాంశము. పరమేశ్వరుఁడు సర్వభూతములయందును సమానుఁడుగ నుండు ననువిషయమునే యిప్పుడు విశేషముగ వివరించుచున్నాఁడు.—]

(౩౨) కారణ మేమనఁ: ఓ పార్థా! నన్నాశ్రయించి, స్త్రీలును, శూద్రులును, నంత్యజులు మొదలగు పాపయోనులును సైతము పరమగతి నొందుచున్నారు.

[౩౨ వ శ్లోకమునఁ గల్గిన పాపయోనిశబ్దము విశేష్యము కాదనియు, స్త్రీలకును, వైశ్యులకును, శూద్రులకును విశేషణమనియు, అందుకు కారణము పూర్వజన్మమునందు దేహి యొక్క పాపము చేసిననే గాని స్త్రీ-వైశ్య-శూద్రులై యెవరును జన్మింపరనియు కొందఱు టీకాకారులు వ్రాసిరి. వారిమతమున పాపయోనిశబ్దము సామాన్యముగను స్త్రీలు వైశ్యులు, శూద్రులు అను భేద ముదాహరణార్థముగను చెప్పఁబడినది. కాని మాకీయర్థము సమ్మతమైనదికాదు. పాపయోనిశబ్దమున కీకాలమున దొరకినమువారిచే నపరాధులని యెన్నఁబడినవారని యర్థము విశాలమైనందున యావన్మందివారికిని భగవద్భక్తిచే సిద్ధిగల్గునని యీశ్లోకమునందలి తాత్పర్యము. స్త్రీలును, వైశ్యులును, శూద్రులును వర్గములోనివారు కారు. ఇఁక వారికి మోక్షము సిద్ధించుటకు ప్రతిబంధ మేమన: వేదశ్రవణమునకు వారనధికారు లనుటయే. కావుననే భాగవతపురాణమునందు—

స్త్రీశూద్రద్విజబంధూనాం త్రయీ న శ్రుతిగోచరా,
కర్మశ్రేయసి మూఢానాం శ్రేయ ఏవం భవేదిహ,
ఇతిభారతమాఖ్యానం కృపయా మునినా కృతమ్.

"స్త్రీలు, శూద్రులు, కలియుగమునందలి నామధారులగు బ్రాహ్మణులు

కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా,
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్. 33

§§ మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః. 3౪

నను వారికీనులకు వేదములు వినఁబడదగనందున వారు మూఢులుగ నుండ కూడదని వ్యాసులవారు దయగలవారై మహాభారతమును ముఖ్యముగ గీతను వారికల్యాణార్థమయి రచించిరి” అని చెప్పఁబడినది. (భాగ. ౧.౪. ౨౫) భగవద్గీతలయందున్న పై శ్లోకము కొంచెము పాఠభేదముతో నను గీతలలో నున్నది. (మ. భా. అశ్వ ౧౯. ౬౧, ౬౨). జాతియొక్కయు, వర్ణము యొక్కయు, స్త్రీపురుషులయొక్కయు, లేక నలుపు, తెలుపు మొదలగు రంగులు మొదలగువానియొక్కయు భేదమును లక్ష్యముసేయక యెల్ల రకును సద్గతినిచ్చు భగవద్భక్తి యను రాజమార్గముయొక్క నిజమగు గొప్ప తనము, మహారాష్ట్రమునందలి సంతమండలి (సత్పురుషసముదాయము) యొక్క యితిహాసములనుబట్టి యందఱకును తెలియును. (పై శ్లోకమునకు విశేషముగు విచారము గీతారహస్యము ప్ర. ౧౩. పు. ౬౩౪-౬౦౬)లో చేయఁబడినది చూడుఁడు). ఈధర్మము నాచరించువిషయమయి యర్జునునకు 33 వ శ్లోకముయొక్క యుత్తరార్థమునందు చేయఁబడినయుపదేశమే ముందును జేయఁబడుచున్నది.—]

(33) ఇఁక పుణ్యమతులగు బ్రాహ్మణులును, నాకు భక్తులగు రాజర్షులును (క్షత్రియులును) నను వారివిషయము చెప్పనేల ? ఈయనిత్యమును అసుఖమును (అనఁగా : దుఃఖము నిచ్చునదియు నగు మృత్యు) లోకమునందు నీవుంటివి కాన, నన్ను భజింపుము. (3౪) నాయందు మనస్సు నుంచుము. నాభక్తుఁడవు కమ్ము. నాయొక్క యజనపూజనలఁ జేయుము. నన్ను నమస్కరింపుము. ఇట్లు మత్పరాయణుఁడవై నీయొక్క యోగము నవలంబించితివేని నన్నే పొందుదువు.

[యథార్థముగ విచారింతుమేని 33 వ శ్లోకమునందె యీ యుపదేశ మారంభింపఁబడినది. ప్రకృతియొక్క వ్యాపారము (అనఁగా: నామరూపాత్మక మగు దృశ్యసృష్టి) అనిత్యమును, పరమాత్మయే నిత్యము ననెడు యధ్యాత్మశాస్త్రముయొక్క సిద్ధాంతము ననుసరించి యనిత్యపదము 33 వ శ్లోకమునందుఁ బ్రయోగింపఁబడినది. మఱియు నసుఖపద మీసంసారము

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే రాజవిద్యారాజగుహ్యయోగో నామ

నవమోఽధ్యాయః. ౯

నందు సుఖముకంటె దుఃఖ మధికముగ నున్నదను సిద్ధాంతము ననువదించుచున్నారు. అయినను దీని నధ్యాత్మమార్గము ననుసరించినది కాదు. భక్తిమార్గము ననుసరించినది. కాన 'పరబ్రహ్మ'కు 'పరమాత్మ'యను శబ్దములను ప్రయోగింపక "నన్ను భజింపుము, నాయందు మనస్సు నుంపుము, నన్ను నమస్కరింపుము," అని వ్యక్తిస్వరూపమును తెలియఁజేయు నుత్తమపురుష ప్రయోగముచే భగవంతుఁ డుపదేశించెను. ఈరీతిగ భజించి మర్త్యరాజ్యమునందే సంన్యాసయోగము (కర్మ - యోగమును) నవలంబించితివేని (గీ. ౮. ౧ చూడు) కర్మబంధమునుండి ముక్తుఁడవై నిస్సంశయముగ నన్ను పొందుదు వని భగవంతుఁ డిందు చెప్పుచున్నాఁడు. మఱియు నీయుపదేశమే ౧౧ వ యధ్యాయమునందు కడపట మరల చేయఁబడినది. గీతయందలి రహస్యము లివియే యనిరి. ఒకప్పు డిది యధ్యాత్మదృష్టితోడను, నొకప్పుడు భక్తిదృష్టితోడను చెప్పఁబడెను. ఇదియే భేదము.—]

ఈరీతిగ భగవంతునిచే గా ముపదేశింపఁబడిన రాజవిద్యారాజగుహ్య మను పేరుగల తొమ్మిదవ యధ్యాయము సమాప్తమాయెను.

దశమోఽధ్యాయః.

శ్రీభగవానువాచ.

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః,
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా. ౧
న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః,
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః. ౨
యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్,
అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే. ౩

పదియవ యధ్యాయము.

[కర్మయోగసిద్ధికొఱకు పరమేశ్వరసంబంధమైన వ్యక్తస్వరూపముయొక్క యుపాసనకు సంబంధించిన రాజమార్గము పూర్వాధ్యాయమునందు చెప్పఁబడినది. కాన దానినే యీయధ్యాయమునందు కొంచెము వర్ణించి, యర్జునుఁ డడుగగా పరమేశ్వరునియొక్క యనేకము లగువ్యక్తరూపములను (అనఁగా: విభూతులను) తుదకు వర్ణించుచున్నాఁడు. మఱియు దానిని వినుటవలన ప్రత్యక్షమైనరూపమును జూడవలయు నని యర్జునునకు కోరిక గలుగఁగా ౧౧ వ యధ్యాయమునందు భగవంతుఁడు తనవిశ్వరూపమును జూపి యర్జునుని కృతార్థునిఁ జేసెను.—]

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు:—(౧) ఓ మహాబాహువా! (నాసంభాషణముచే) సంతుష్టుఁడ వగునీయొక్క హితమునకై మరల చెప్పఁబోవు విషయమును వినుము. (౨) నాయొక్క యుత్పత్తి దేవతలగణములకును, మహర్షులకు నైతము తెలియదు. కారణ మేమనఁగా: దేవతలకును, మహర్షులకును, అన్నివిధములచేతను, నేనే యాదికారణము. (౩) నేను (పృథివి మొదలుగాఁగల యన్ని) లోకములకును గొప్ప యీశ్వరుఁడ నగుటచే నాకు జన్మయును, నాదియు లేదని తెలిసికొనువాఁడే మనుష్యులలో మోహవిరహితుఁడై సర్వపాపములనుండియు విముక్తుఁ డగుచున్నాఁడు.

§§ బుద్ధిర్జ్ఞానమసమ్మోహః క్షమా సత్యం దమశ్శమః,
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవ చ. ౪
అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽయశః,
భవంతి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః. ౫

[[illegible] తెలుపుటకే యిది చెప్పబడెను. [illegible] పదపుట్టిన [illegible] (గీతా. [illegible]) [illegible] —]

(౪) బుద్ధి, జ్ఞానము, అసమ్మోహము, క్షమ, సత్యము, దమము, శమము, సుఖము, దుఃఖము, భవము (పుట్టుట), అభావము (నాశము) అటులే భయము, అభయము (౫) అహింస, సమత, తుష్టి (సంతోషము) తపము, దానము, యశము, అయశము, మొదలగు నానావిధములగు ప్రాణుల యొక్క భావములు నావలననే పుట్టెడివి.

[[illegible] శాస్త్రమునందు [illegible] బుద్ధి [illegible] భావములను [illegible] (గీతా. [illegible]) [illegible] కర్మస్వతంత్రమనెడి [illegible] భావములచే [illegible] శాస్త్రమునందు చెప్పబడినది (మనుస్మృతి [illegible]

మహర్షయః సప్త పూర్వే చత్వారో మనవస్తథా,
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః. ౬

మును చూడుము) తపము, దానము, యజ్ఞము మొదలగు శబ్దముల చే తత్పరము లయిన బుద్ధియొక్క భావములే నిక్షిప్తములయినవి. భగవంతుఁ డిప్పుడు చెప్పునదేమనగా:—]

(౬) సప్తమహర్షులును, వారికి పూర్వమందున్న నలుగురు మనువులును ఎవరినుండి (ఈలోకమునందున్న) ప్రజలు గలిగిరో వారును, నాయొక్క మానసులే (అనఁగా: మనస్సుచే నిర్మింపఁబడిన భావములే) యై యున్నారు.

[ఈశ్లోకమునందున్న శబ్దములు సులభముగ నుండినను, నేపౌరాణిక పురుషుల నుద్దేశించి యీశ్లోకము చెప్పఁబడినదో వారివిషయములలో టీకాకారులకు విశేషమతభేదములు కలవు. ముఖ్యముగ 'పూర్వే', 'చత్వారః' అను పదములను నేపదముతో నన్వయము చేయవలయు ననువిషయమున, నదేవిధ మనేకవిధములుగ చెప్పిరి. సప్తమహర్షులు ప్రసిద్ధులయ్యే యున్నారు. కాని బ్రహ్మదేవునియొక్క యొకకల్పమందు పదునాలుగుమన్వంతరములు (గీతార. పు. ౨౬౧-౨౬౭ చూడుము) కావున ప్రతిమన్వంతరము నను మనువును, దేవతలును, మహర్షులును వేర్వేరుగ నుందురు. (హరివంశము ౧. ౭; విష్ణు. ౩. ౧; మత్స్య. పు. ౯-చూడుము). కాన 'పూర్వే' యనుపదమును, సప్తమహర్షులకు విశేషణముగఁజేసి ప్రకృతవైవస్వత మన్వంతరమునకు పూర్వమునందున్న చాక్షుషమన్వంతరమునందలి సప్తమహర్షులె యిచ్చట వివక్షితులయి యున్నారని యనేకులు చెప్పుచున్నారు. ఈసప్తర్షులు భృగ్వాదులు, అనఁగా: భృగువు, నభుఁడు, వివస్వతుఁడు, సుధాముఁడు, విరజుఁడు, అతినాముఁడు, సహిష్ణుఁడు అనువారలు; కాని యీయర్థము సరియైనదికాదని నాయభిప్రాయము. కారణమేమన ప్రకృతమందున్న అనఁగా: వైవస్వతునికంటె పూర్వము(అనఁగా: నేమన్వంతరమునందు గీత చెప్పఁబడినదో యుదానికంటె పూర్వము)నయున్నమన్వంతరమునందలి సప్తర్షుల నిచ్చట చెప్పుటకు కారణము లేదు. కాన ప్రస్తుతమునందున్న మన్వంతరములోని సప్తర్షులనే గ్రహింపవలయును. వీరికి, మరీచి, అంగిరస్సు, అత్రి, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వసిష్ఠుఁడనని పేర్లు. మహాభారతమున శాంతిపర్వమునందు నారాయణీయోపాఖ్యానములో

వ్రాయఁబడినవి. (మ. భా. శాం. ౩౩౫ అ౭, ౨౮; ౩౪౦. ౬౪ మఱియు ౬౫); వారు యిన్నో విరక్తులని నామతము. కారణమేమన: నారాయణీయ (లేక భాగవతములను) ధర్మము లెవ్వాని విధులతో కూడ గీతయందు ప్రతిపాద్యములై యున్నవి. (గీ. ర. పు. ౧౨ చూడు) అయినను మరీచి మొదలుగాఁగల సప్తర్షులయొక్కయు పై చెప్పిన పేరులలో అంగిరస్సుయొక్క స్థానమున భృగువు నప్పుడప్పుడు చెప్పినట్లు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. మఱియు కొన్నిస్థలములయందు, కశ్యపుఁడు, అత్రి, భరద్వాజుఁడు, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు, జమదగ్ని, వసిష్ఠుఁడును ప్రస్తుతపు యుగమునందున్న సప్తర్షులని చెప్పఁబడినదని, యిక్కడ చెప్పుట యావశ్యకమయియున్నది. (విష్ణు. ౩. ౧. ౩౨ మఱియు ౩౩; మత్స్య. ౯. ౨౭ మఱియు ౨౮; మ. భా. అను. ౯౩. ౨౧); మరీచిమొదలుకొని పైన చెప్పఁబడిన సప్తర్షులలోను భృగువును, దక్షుని పరిగణించి, విష్ణుపురాణమునందు తొమ్మండుగురనియు, (విష్ణు ౧. ౭. ౫-౬) వారియందే నారదుని సైతము లెక్కించి బ్రహ్మయొక్క పదుగురు మానసపుత్రులని మనుస్మృతియందు చెప్పఁబడినది. (మను. ౧. ౩౪-౩౫) మఱియు మరీచ్యాది శబ్దములయొక్క వ్యుత్పత్తి భారతమునందు చెప్పఁబడినది. (మ. భా. అను. ౮౫) కాని సప్తమహర్షులెవరనినమాత్రమే మనము విచారింపవలసినది. తొమ్మండుగురు పదుగురు నరు మానసపుత్రులుగాని, లేక వారియొక్క నామవ్యుత్పత్తులగాని యిన్నో విచారింపవలసిన యావశ్యకత లేదు. 'పూర్వమందయిన' అనఁగా: పూర్వపుమన్వంతరమునందయిన సప్తమహర్షులని యర్థము కావించినను టకు సాధ్యము కాదని స్పష్టమయి యున్నది. ఇప్పుడు పూర్వమందయిన నలుగురు అనఁగానే మనువులను విశేషముచేసి యనేకులు చేసిన యర్థమెంతవరకు సయుక్తికముగ నున్నదో చూతము. ముఖ్యముపై మన్వంతరములు పదునాలుగు (౧౪). మఱియు ఈ పదునాల్గింటికి పదునల్గురు మనువులు. వానిలో నీ దేశము గొప్పన రెండు వర్గములు కలవు. మొదటి యేడ్గురికిని స్వాయంభువు, స్వారోచిషుఁడు, ఔత్తమి, తామసుఁడు, రైవతుఁడు, చాక్షుషుఁడు, వైవస్వతుఁడు నని పేర్లు. వీరిని స్వాయంభువాదిమనువులనెదరు. (మను. ౧. ౬౨ మఱియు ౬౩) వీరిలో నార్గురుమనువులు గడచిరి. ప్రస్తుతము ఏడవవాఁడగు వైవస్వతుని మన్వంతరము జరుగుచున్నది. ఇతని యనంతరము రాఁబోవు యేడ్గురిమనువులలో మొదటి

వానికి(భాగ.౮.౧౩.౭)సావర్ణికమనువని పేరు. వారికి సావర్ణి, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి,ధర్మసావర్ణి,రుద్రసావర్ణి,దేవసావర్ణి,ఇంద్రసావర్ణియనిపేర్లు. (విష్ణు. ౩.౨; భాగవత. ౮. ౧౩; హరివం. ౧. ౭).మనువు లిట్లు వేర్వేఱు సప్తకములుగ నుండుటచే నేవర్గమందయినను పూర్వమందున్న అనఁగా: మొదటివారైన నలువురే గీతలయందు వివక్షింపఁబడినవారు అనుదానికి కారణమును చెప్పుటకు వీలుకాదు. సావర్ణికమనువులలో మొదటివాఁడు గాక పిమ్మటను నలుగురు అనఁగా: దక్ష-బ్రహ్మ-ధర్మ-రుద్రసావర్ణులు లోక కాలమునందే పుట్టిరని బ్రహ్మాండపురాణమునందున్న (౪. ౧) కథనుబట్టి యీనలువురు సావర్ణికమనువులే గీతయందు వివక్షితులైనారని యనేకులు చెప్పుచున్నారు. సావర్ణికమనువు లందఱును పిమ్మట కాఁబోవువారే యగుటచే "నెవరినుండి లోకములో నున్న ప్రజ లుత్పన్నులయిరో" అని భూత కాలమును తెలియఁజేయు ముందున్న వాక్యము కాఁబోవు సావర్ణికమనువులను చెప్పనేరదు. అని కొందఱు ఈమతము నాక్షేపించుచున్నారు. ఇంత మాత్రముచే పూర్వమందున్న నాలుగు అనుశబ్దమునకు మనుశబ్దముతో నర్థము చెప్పుట యుక్తము కాదు. కాని "పూర్వమునందున్ననాలుగు" అను ఈరెండుశబ్దములును, స్వతంత్రరీతిగ పూర్వమందున్న నెవరో నలువురు ఋషులు లేక పురుషులను సంబంధించియున్నవని చెప్పవలసి వచ్చును. మఱియు నట్లు చెప్పితిమేని పూర్వమందున్న నలువు రెవ రను ప్రశ్నము సహజముగనే వెలువడును. ఏటీకాకారు లేరీతిగ నర్థమును చెప్పిరో వారియొక్క మతమునందు సనక, సనందన, సనాతన, సనత్కుమారులు (భాగ.౩.౧౨.౪) అనువారలు నలువురు ఋషులును నగుచున్నారు. కాని యీయర్థమున నలువురు ఋషులును బ్రహ్మదేవునియొక్క మానస పుత్రులే కాని వారందఱు జన్మమొదలుకొని సన్న్యాసులయి యుండుటచే ప్రజావృద్ధిని చేయువారు కాఁదను బ్రహ్మదేవుఁడు వారిపై కోపగించెనని భాగవతమునం దుండుటచే (భాగ. ౩. ౧౨; విష్ణు ౧. ౭) "ఎవరినుండి యీలోకమునందున్న ప్రజలు పుట్టిరో"—'యేషాం లోక ఇమాః ప్రజాః' అను వాక్యమీనలువురుఋషులకును బొత్తుగ సంబంధించదని యాక్షేపము కలుగును. ఇంతియకాక, ఋషులు నలువురని పురాణములలో వర్ణించినను భారతమునందు నారాయణీయమునందు (అనఁగా: భాగవత) ధర్మములయందు నలువురిలోను సనుఁడు, కపిలుఁడు, సనత్సుజాతుఁడు

వను నీముగ్గురు కలిసి యేడుగురు బ్రహ్మమానసపుత్త్రులనియు మొదట నుండియు నివృత్తిధర్మమునందే యున్నారనియుఁ జెప్పఁబడినది. (మ. భా. శాం. ౩౪౦-౬౨, ౬౩). సనకాదిఋషు లిద్దఱు రని గ్రహింపఁబడుదు రేని వారిలో నలువురినిమాత్రము గ్రహించుటకు కారణము కాన్పించదు. అటులైన పూర్వమునందున్న నలువు రెవరు? అను ప్రశ్నకు నారాయణీయములు లేక భాగవతధర్మములయొక్క పురాణకథచేతనే సమాధానము చెప్పఁబడినది కారణమేమనఁ: భాగవతధర్మముతే గీతలయందు ప్రతిపాద్యము లని మా మతమునందలి సిద్ధాంతము గాన, భాగవతధర్మమునందు సృష్ట్యుత్పత్తి యెట్లు చెప్పఁబడినదో చూచితిమేని, మరీచి మొదలగు సప్తఋషులకంటె పూర్వమునందు వాసుదేవుఁడు (ఆత్మ), సంకర్షణుఁడు (జీవుఁడు), ప్రద్యుమ్నుఁడు (మనస్సు), అనిరుద్ధుఁడు (అహంకారము) అను నీనాల్గుమూర్తులుత్పన్నము లయినవనియు వానిలో కడపటివాఁడగు అనిరుద్ధునివలన అనఁగా: బ్రహ్మదేవునివలన మరీచ్యాదిపుత్త్రులు పుట్టిరనియు చెప్పఁబడినట్లు స్పష్టముగఁ గాన్పించుచున్నది. (మ. భా. శాం. ౩౩౯. ౩౪-౪౦——మరియు ౬౦-౭౨; ౩౪౦. ౨౭-౩౧) వాసుదేవుఁడు, సంకర్షణుఁడు, ప్రద్యుమ్నుఁడు, అనిరుద్ధుఁడు అను నీనలుగురే చతుర్వ్యూహ మని పేరు. ఈ నలుగురును స్వతంత్రు లని భాగవతధర్మములయం దొక యొకతెగవారి మతము. మఱియొక తెగవా రీనలుగురిలోనే యొకరిద్దరో ముగ్గురో ప్రధాను లని యందురు. కాని యీకల్పన లన్నియు సమ్మతములయినవి కావు. గీత యేకవ్యూహమును బోధించును. అనఁగా: నొకపరమేశ్వరునినుండియే చతుర్వ్యూహాదికమంతయు పుట్టిన దని ప్రతిపాదించుచున్నట్లు నేను గీతారహస్యమున నిరూపించితిని. (గీతార. పు ౨౬౪, ౨౬౫. ౭౩౭ చూడుము) కాని వ్యూహాత్మకములగు వాసుదేవాదిమూర్తులను స్వతంత్రము లని యనక యీ నాలుగవ్యూహములను నొకపరమేశ్వరునియొక్క (అనఁగా: సర్వవ్యాపి యగు వాసుదేవునియొక్క) (గీ. ౭-౧౯) భాగములే యని యీశ్లోకమునందు నిర్ణయింపఁబడినది. ఈదృష్టితో జూచితిమేని 'పూర్వమునందున్న నలువురు' అనుశబ్దములు భాగవతధర్మానుసారముగ సప్తమహర్షులకంటె పూర్వమునందు నుత్పన్నమైన వాసుదేవుఁడు మొదలుగాఁగలిగి చతుర్వ్యూహమునకు సంబంధించినట్లు గాన్పించును. భాగవతధర్మములయొక్క చతుర్వ్యూహాదిభేదములు పూర్వమునుండి

§§ ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః,
సోఽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః. ౭
అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే,
ఇతి మత్వా భజంతే మాం బుధా భావసమన్వితాః. ౮
మచ్చిత్తా మద్గతప్రాణా బోధయంతః పరస్పరమ్,
కథయంతశ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ. ౯
తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్,
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతి తే. ౧౦

ప్రచారములోనే యున్నదని భారతమునందే చెప్పఁబడినది. (మ.భా.శాం. ౩౪౮-౫౧,; ఈకల్పనను నేను నవీనముగ చేయలేదు. మహర్షులు (అనఁగా: మరీచ్యాదులనియు) పూర్వమందలి నలుగురు (అనఁగా: వాసుదేవాదిచతుర్వ్యూహ మనియు) మనువులు (అనఁగా: నాకాలముకంటె పూర్వమును, నాకాలమునందు నున్న స్వాయంభువాది పదునలుగురు మనువులు) ననియు నిందలి సారాంశము. భారతమునందున్న నారాయణీయోపాఖ్యానాను సారముగ నే నీశ్లోకము నిట్లు వ్యాఖ్యానించితిని. అనిరుద్ధుఁడు (అహంకారము) మొదలగు నాలుగుమూర్తులును పరమేశ్వరునివిభూతు లని మహాభారతమున మఱియొకస్థలమున కల్పింపఁబడినది. (మ. భా. శాం. ౩౧౧. ౭,౮ చూడుఁడు) పరమేశ్వరునియొక్క భావములు చెప్పఁబడినవి. వీనిని తెలిసికొని యుపాసన చేయుటచే కలుగునట్టిఫలము నిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౭) నాయొక్క విభూతియును (విస్తారము) యోగమునందును (ఈవిస్తరింపఁజేయుశక్తి లేక సామర్థ్యము) నున్నతత్త్వమును తెలిసికొన్నవారికి స్థిరమయిన (కర్మ-) యోగము ప్రాప్తించుటను సంశయము లేదు. (౮) నేను సమస్తమునకు నుత్పత్తిస్థానమును, మఱియు నావలన సర్వవస్తువులును ప్రవర్తించినవి. ఈవిషయమును తెలిసికొని బుద్ధిమంతులు, భావయుక్తులగుచు నన్ను భజించుచున్నారు. (౯) నాయందు చిత్తమును నిలుపుచు, నాయందు జీవప్రాణముల నర్పించియు, పరస్పరము బోధించుకొనుచు, నాకథలను చెప్పుకొనువారు, తమలోపల తామే యెప్పుడును సంతోషించుచు, రమించుచు నుందురు. (౧౦) ఈవిధమున నెప్పుడును యుక్తులయి (అనఁగా: సమాధియుక్తులయి) ప్రీతిపూర్వకముగ నన్ను భజించువారికి నన్ను పొందుటకుఁ దగిన (సమత్వ-) బుద్ధిరూపమయిన యోగ

తేషామేవానుకంపార్థమహమజ్ఞానజం తమః,
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా. ౧౧
అర్జున ఉవాచ.
§§ పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్,
పురుషం శాశ్వతం దివ్య మాదిదేవమజం విభుమ్. ౧౨
ఆహుస్త్వా మృషయ స్సర్వే దేవర్షి ర్నారద స్తథా,
అసితో దేవలో వ్యాస స్స్వయం చైవ బ్రవీషి మే. ౧౩

మును నేనే యిచ్చుచున్నాను. (౧౧) మఱియు వారి ననుగ్రహించునిమిత్తమై వారియొక్క యాత్మభావమునందు (అనఁగా: వారి అంతఃకరణమునందు) ప్రవేశించి, ప్రకాశించుచున్న జ్ఞానదీపముచే(వారిమనస్సునందలి)అజ్ఞానమువలన గలిగిన యంధకారమును నశింపఁజేయుచున్నాను.

[ఏడవ యధ్యాయమునందా మూడే శిలయందలి భక్తినిసయితము పరమేశ్వరుఁడే యిచ్చుచున్నాఁడని పై పదియవశ్లోకమునందు చెప్పఁబడినది. కాని కర్మ-యోగముయొక్క జిజ్ఞాస యొకపర్యాయ మారంభమైనపిదప చక్రములోపడ్డదానివలె క్రమక్రమముగ మనుజుఁడు పూర్ణమగుసిద్ధిని బొందునని పూర్వమునందు (గీ. ౬. ౪౪) చెప్పఁబడినదానితో భక్తిమార్గమున నున్న యీసిద్ధాంతము సమానార్థకముగనే యున్నది. జ్ఞానదృష్టిచే (అనఁగా: కర్మవిపాకప్రక్రియానుసారముగ) నిది కర్తృత్వ మాత్మస్వాతంత్ర్యమువలన ప్రాప్తమగునని చెప్పఁగరు. ఆత్మయును పరమేశ్వరుఁడే కాన, భక్తిమార్గమునందీఫలములను (లేక యీబుద్ధిని) పరమేశ్వరుఁడే వారివారి పూర్వకర్మానుసారముగ నిచ్చుచున్నాఁడని చెప్పఁబడుచున్నది. (గీ. ౭-౨౦ మఱియు గీతార. ప్ర. ౧౩ పు. ౫౯౦ చూడుము). ఇట్లు భగవంతుఁడు భక్తిమార్గమునందున్న తత్త్వమును జెప్పినపిదప.—]

అర్జునుఁడు ప్రశ్న చేయుచున్నాఁడు—(౧౨) నీవే పరబ్రహ్మమును, శ్రేష్ఠమగు స్థానమును, పరమపవిత్రమగు వస్తువునై యున్నావు; దివ్యుఁడు శాశ్వతుఁడునగు పురుషుఁడును, నాదిదేవుఁడును, జన్మశూన్యుఁడును సర్వవిభువును (అనఁగా: సర్వవ్యాపి) నని (౧౩) నిన్ను ఋషులును, దేవర్షియగు నారదుఁడును, అసితుడును, దేవలుఁడును, వ్యాసులవారును చెప్పుచున్నారు. నీవును నాకు నావిషయమునే స్వయముగ చెప్పుచున్నావు.

సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ,
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవాః. ౧౪
స్వయమేవాఽత్మనాఽఽత్మానం వేత్థ త్వం పురుషోత్తమ,
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే. ౧౫
వక్తుమర్హస్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః,
యాభిర్విభూతిభిర్లోకా నిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి. ౧౬
కథం విద్యామహం యోగిం స్త్వాం సదా పరిచింతయన్,
కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవన్మయా ౧౭
విస్తరేణాఽత్మనో యోగం విభూతిం చ జనార్దన,
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్.

(౧౪) ఓ కేశవా! నీవు నాకు చెప్పినవియెల్ల నంతయును సత్యమని తలం
వను. ఓ భగవానుఁడా! నీయొక్క వ్యక్తిని (అనఁగా: నీయొక్క మూలమును)
తలుగాని రాక్షసులుగాని యెవ్వరు నెఱుఁగరు. (౧౫) ఓ భూతభావనా!
భూతేశా! యోదేవదేవా! యోజగత్పతీ! యోపురుషోత్తమా! నిన్ను నీవు
తనే తెలిసికొనుచున్నావు. (౧౬) నీయొక్క విభూతులు దివ్యములైనవి.
నిచే నీజగత్తునంతను వ్యాపించియుందువు. కావున నీవే (కృపయుంచి) నాకా
యమును పూర్ణముగఁ జెప్పుము (౧౭) ఓ యోగీశ్వరుఁడా! యెల్లప్పుడును నీ
తనము చేయుచు నేను నిన్నెట్లు తెలిసికొనవలయునో? మఱియు నో భగవానుడా!
యేపదార్థములలో నిన్ను నేను ధ్యానింపవలయునో నాకుఁ జెప్పుము. (౧౮)
నార్దనా! నీయొక్క విభూతిని, యోగమును, తిరిగి విస్తారముగ నాకుఁ జెప్పుము.
రణ మేమన, నమృతతుల్యమగు (నీయొక్క భాషణమును) విని నేను తృప్తి
ందకయున్నాను.

[విభూతి, యోగశబ్దము లీయధ్యాయమున నేడవ శ్లోకమునందు చెప్పఁ
బడినవి. వానినే యిచ్చో నర్జునుఁడును ననువదించెను. యోగశబ్దమున కర్థ
మును వెనుక నేడవ యధ్యాయమున నిరువదియైదవ శ్లోకమున వ్రాయఁబడి
నది. భగవంతునియొక్క విభూతి నర్జునుఁడు విచారించుట యాయావిభూ
తులను, దేవతలని ధ్యానము చేయుటకొఱకు గాదు. ఇఁక నేమన: నీవిభూ
తులయందు సర్వవ్యాపియగు పరమేశ్వరునియొక్క భావననే యుంచు
కొనుటకు విచారింపఁబడినవని ౧౭ వ శ్లోకమునందు చెప్పఁబడినవిషయ

శ్రీభగవా నువాచ.

§§ హంత తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః,
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నా స్త్యంతో వి స్తరస్య మే. ౧౯
అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః,
అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ ౨౦
ఆదిత్యానా మహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్,
మరీచి ర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ. ౨౧
వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః,
ఇంద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా. ౨౨

ము ను గమనింపవలయును. కారణ మేమన: పరమేశ్వరుఁ డొక్కఁడే యన్నిస్థలములయందును నున్నాఁడని తెలిసికొనుటకును, పరమేశ్వరుని యొక్క వెవ్వేఱువిభూతులు వెవ్వేఱుదేవతలయి యున్నవని తెలిసికొనుట కును భక్తిమార్గదృష్టిచే విశేషముగా భేద మున్నదని భగవంతుఁడు పూర్వ మువందే (గీ. ౭. ౨౦-౨౪, ౯. ౨౨-౨౫) చెప్పియున్నాఁడు.—]

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు. (౧౯) ఓకురుశ్రేష్ఠుఁడా! మంచిది అటులే చెప్పెదను. కాని నాయొక్క దివ్యవిభూతులలో ముఖ్యములైనవానిని చెప్పెదను. కారణ మేమన: నాయొక్క విస్తారమునకు నంతము లేదు

[ఈవిభూతివర్ణనానుసారముగనే యనుశాసనిక పర్వమునందును (౧౪. ౩౧౧-౩౨౧) అనుగీతలయందును (అశ్వ ౪౩-౪౪) పరమేశ్వరునియొక్క రూపము వర్ణింపఁబడినది కాని గీతలలో నున్నవర్ణనము దానికంటె మిక్కిలి సరసముగ నుండుటచే నిదియే యితరస్థలముల ననువదింపఁబడుచున్నదని స్పష్టమగుచున్నది. ఉదాహరణమునకై భాగవతపురాణముయొక్క పదు నొకండవ స్కంధమునందలి పదునాఱవయధ్యాయము నందిట్టివిభూతివర్ణ నమునే భగవంతుఁ డుద్ధవునకు నిరూపించెను. అది యీయధ్యాయమునందున్న వర్ణనవలె నున్నదని యక్కడనే (భాగ. ౧౧. ౧౬ ౬-౮) యారంభము నందు జెప్పఁబడినది.—]

(౨౦) ఓగుడాకేశుఁడా! సర్వభూతములలోపల నున్నయాత్మను నేనే. మఱియు (సర్వ) భూతములయొక్క యాదియు, మధ్యయు, నంతమును నేనే. (౨౧) ద్వాదశాదిత్యులలో విష్ణువును నేనే, తేజస్సులలో కిరణము లనెడు మాల గలిగిన సూర్యుఁడను, (యేడు లేక ముప్పదితొమ్మిది) మరుత్తులలో మరీచిని నేనే యయియున్నాను. నక్షత్రములలో చంద్రుఁడను నేనే. (౨౨) నేను వేద

ములలో సామవేదమునై యున్నాను. దేవతలలో నింద్రుఁడనై యున్నాను. ఇంద్రియములలో మనస్సునై యున్నాను. భూతములలో చేతన (అనఁగా: ప్రాణముల యొక్క కదలుట) నేనే యయియున్నాను.

["వేదములలో సామవేదమును నేను" అనుటచే సామవేదము ముఖ్యమని యర్థము. ఇట్లే మహాభారతమునం దానుశాసనికపర్వమున "సామవేదశ్చ వేదానాం యజుషాం శతరుద్రియమ్" (౧౪. ౩౧౭) అని చెప్పఁబడినది. కాని యనుగీతలయందు "ఓంకారః సర్వవేదానాం" (అశ్వ. ౪౪. ౬) అని యోంకారమే వేదములన్నింటిలోను శ్రేష్ఠమని చెప్పఁబడినది. గీతలయందును వెనుక (౭. ౮) "ప్రణవః సర్వవేదేషు" అని చెప్పఁబడినది. అటులె "ఋక్సామయజు రేవ చ" (గీ. ౯. ౧౭) అను వాక్యమునందు సామవేదమునకంటె ఋగ్వేదమునకు నగ్రస్థాన మియ్యఁబడినది. లోకములో సామాన్యజ్ఞానము నటులే యున్నది. ఈపరస్పరవిరుద్ధము లగువిధానములపై యనేకు లనేకకల్పనలఁ జేసిరి. ఛాందోగ్యోపనిషత్తునందు ఓంకారమే "ఉద్గీథ"మను పేరు గలది యనియు నీయుద్గీథము సామవేదముయొక్క సారమయి యున్నదనియు, సామవేదము ఋగ్వేదముయొక్క సారమనియు చెప్పఁబడినది. (ఛాం. ౧. ౧. ౨) ఛాందోగ్యమునందలి యీవాక్యముచే, వేదాంతములయన్నింటిలో శ్రేష్ఠమైన దేది యనువిషయమై పైనచెప్పినవిధానములకు నేకవాక్యతను జేయవచ్చును. కారణమేమనఁ: సామవేదము మఱియొక వేద మయినను దానియందున్న మూలమంత్రములు ఋగ్వేదమునుండియే గ్రహింపఁబడినవి; కాని; యంతమాత్రముచే తృప్తిఁ జెందక గీతలయందు సామవేదమున కియ్యఁబడిన ప్రాధాన్యమున కేదో యొకగూఢమగు కారణముండవలయు ననియనేకులు చెప్పుచున్నారు. ఛాందోగ్యోపనిషత్తున సామవేదమునకు ప్రాధాన్య మియ్యఁబడినను మనువు "సామవేదముయొక్క ధ్వని యశుచిగ నున్న" దని చెప్పెను (మను. ౪. ౧౨౪). కాని సామవేదమునకు ప్రాధాన్య మిచ్చుగీత మనువుకంటె ప్రాచీనమయినదయి యుండునని కొంద ఱూహించిరి. గీతయొక్క కర్త సామవేది యగుటచే వారు సామవేదమున కిచ్చో ప్రాధాన్యము నిచ్చినారని మఱికొందఱు చెప్పుచున్నారు. కాని "వేదములలో సామవేదమును నేను" అనుదాని కింతదూర ముపపత్తి చెప్పుటకు పఱుగిడుట యనవసరమని యెన్నెదను. భక్తిమార్గమునందు పరమేశ్వరునియొక్క గానపరమగు స్తుతికి తప్పక ప్రాధాన్య మీయఁబడియుం

రుద్రాణాం శంకరశ్చాస్మి, విత్తేశో యక్షరాక్షసామ్,
వసూనాం పావకశ్చాస్మి, మేరు శ్శిఖరిణా మహమ్. ౨౩
పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్,
సేనానీనామహం స్కంద స్సరసామస్మి సాగరః. ౨౪
మహర్షీణాం భృగురహం గిరా మస్మ్యేకమక్షరమ్,
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః. ౨౫

దును. ఉదాహరణము నారాయణీయధర్మములయందు 'వేదేషు సపురాణేషు సాంగోపాంగేషు గీయసే" (మ. భా. శాం. ౩౩౮. ౨౩) అని నారదులు భగవంతుని స్తోత్రము చేసిరి. వసురాజు "జప్యంజగౌ"—జప్యమును గానము చేయుచుండెను! (శాం. ౩౩౭. ౨౭; మఱియు ౩౪౨. ౭౦-౮౧ చూడుము). అని 'గై' ధాతువును మరల ప్రయోగించెను. కాని భక్తిపరములగు ధర్మములచే యజ్ఞయాగాదిక్రియాత్మకము లగు వేదములకంటె గానపరమగు వేదమునకు (అనఁగా: సామవేదమునకు) అధిక మగుమహత్త్వము చెప్పఁబడుట యొక్క సామర్థ్యము కాదు. మఱియు మామతానుసారముగ నిదియు "వేదములలో సామవేదము నేను" అని చెప్పుటకు సరళమున, సులభము గు కారణముగ నున్నది.—]

(౨౩) మఱియు నేకాదశరుద్రులలో శంకరుఁడను నేనే, యక్షరాక్షసులలో కుబేరుఁడను అష్టవసువులలో పావకుఁడను నేను, సప్తపర్వతములలో మేరువును నేను (౨౪) ఓ పార్థా! పురోహితులలో ముఖ్యుఁడగు బృహస్పతిని నేనే యని తెలిసికొనుము. సేనానాయకులలో నేను స్కందుఁడను (కుమారస్వామిని), జలాశయములలో సముద్రుఁడను నేనే. (౨౫) మహర్షులలో భృగువును నేను, అక్షరములలో నేకాక్షరమును (ఓంకారమును) నేనే. యజ్ఞములలో జపయజ్ఞమును నేనే, స్థావరములలో (స్థిరపదార్థములలో) హిమాలయమును నేనే.

["యజ్ఞములలో జపయజ్ఞమును నేను" అనువాక్యము మిక్కిలి గొప్పదే; అనుగీతలయందు (మ. భా. అశ్వ. ౪౪-౮) "యజ్ఞానాం హుత ముత్తమమ్" అనఁగా: యజ్ఞములందు అగ్నిహోత్రములో హవిస్సును సమర్పించుటచే సిద్ధమగు యజ్ఞ ముత్తమ మని చెప్పఁబడినది. మఱియు నిదియు వైదికులగు కర్మకాండతత్పరులయొక్క మతము. కాని భక్తిమార్గమునందు హవిర్యజ్ఞముకంటె నామయజ్ఞమును, జపయజ్ఞమును గొప్పవి గాన గీత

అశ్వత్థస్సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః,
గంధర్వాణాం చిత్రరథస్సిద్ధానాం కపిలో మునిః. ౨౬
ఉచ్చైశ్శ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్,
ఐరావతం గజేంద్రాణాం నరాణాం చ నరాధిపమ్. ౨౭
ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్,
ప్రజనశ్చాస్మి కందర్పస్సర్పాణామస్మి వాసుకిః. ౨౮
అనంతశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్,
పితౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్. ౨౯

యందు "యజ్ఞానాం జపయజ్ఞోస్మి" యను వాక్యము చెప్పఁబడినది. మఱి యొకయజ్ఞమును చేసినను చేయకపోయినను జపముచేతనే బ్రాహ్మణుఁడు సిద్ధి నొందుచున్నాఁడని మనువును నొకచోట (౨-౮౭) చెప్పినాఁడు. భాగవతమునందు "యజ్ఞానాం బ్రహ్మయజ్ఞోహం" అని పాఠాంతరము కలదు.—]

(౨౬) వృక్షము లన్నింటిలో నశ్వత్థమును (రావిచెట్టును) దేవర్షులలో నారదుఁడను, గంధర్వులలో చిత్రరథుఁడను, సిద్ధులలో కపిలమహాముని, (౨౭) గుఱ్ఱములలో నమృతమథనసమయమునందు పుట్టిన యుచ్చైశ్శ్రవ మను గుఱ్ఱమును నేనే. గజశ్రేష్ఠములలో నైరావతమును నేనే, మఱియు మనుజులలో రాజును (౨౮) ఆయుధములలో వజ్రమును నేను. గోవులలో కామధేనువును నేనే. మఱియు ప్రజలను పుట్టింపఁజేయు మన్మథుఁడను నేనే, సర్పములలో వాసుకిని నేనే (౨౯) మఱియు నాగములలో ననంతుఁడను నేనే; యాదస్సులలో (జలమునందు నివసించు జంతువులలో) వరుణుఁడను నేను; మఱియు పితృదేవతలలో నర్యముఁడను నేను; నియమించువారిలో యముఁడను నేను.

[వాసుకి యనువాఁడు సర్పములకు రాజనియు, అనంతుఁ డనగా: శేషుఁ డనియు నిశ్చితమైనది. ఆయర్థమే యమరకోశమునందును మహాభారతము నందును చెప్పఁబడినది. (మ. భా. ఆది. ౩౫-౩౯ చూడు) కాని నాగముల యందును సర్పములయందును భేదము స్పష్టముగఁ జెప్పుటకు సాధ్యము కాదు. మహాభారతమునందలి యాస్తీకోపాఖ్యానమున నీశబ్దములు సమానార్థములుగ నే ప్రయోగింపఁబడినవి. అయిన నిచ్చో సర్పశబ్దముచేతను, నాగశబ్దముచేతను, సామాన్యముగ సర్పములజాతులు రెండని చెప్పఁబడి

ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్,
మృగాణాం చ మృగేంద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ౩౦
పవనః పవతామస్మి రామశ్శస్త్రభృతామహమ్,
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ. ౩౧
సర్గాణామాదిరంతశ్చ మధ్యం చైవాహమర్జున,
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్. ౩౨
అక్షరాణామకారోఽస్మి ద్వంద్వ స్సామాసికస్య చ,
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః. ౩౩

: నట్లు కాన్పించుచున్నది. శ్రీధరటీకయందు సర్పము విషయుక్తమనియు
: నాగము నిర్విషమైనదనియు చెప్పఁబడినది. మఱియు రామానుజభాష్య
: మునందు సర్ప మొకశిరస్సు గలదియు, నాగ మనేకశిరస్సులు గలది
: యనియు భేదము నిరూపింపఁబడినది. కాని యీరెండుభేదములును నిజ
: ముగఁ గాన్పింపవు. కారణ మేమనఁ; గొన్నిచోట్ల నాగముయొక్క ముఖ్యము
: లైన కులములనే చెప్పునపుడు 'అనంతుఁడును, వాసుకియు' ముఖ్యముగఁ
: జెప్పఁబడిరి. మఱియు నీరెండు ననేకశిరస్సులు కలవియును, విషముతోఁ
: గూడినవియు నైయున్నవి. కాని యనంతుఁ డగ్నివర్ణముఁ గలవాఁడనియు,
: వాసుకి పీతవర్ణముగల వాఁడనియు వర్ణింపఁబడినది. భాగవతములో నున్న
: పాఠము గీతలలో నున్నట్లే యున్నది.—]

(౩౦) మఱియు దైత్యులలో ప్రహ్లాదుఁడను నేనే, మ్రింగువారలలో కాలమునై యున్నాను. మఱియు పశువులలో మృగేంద్రుఁడను (సింహమును) నేను; మఱియు పక్షులలో గరుడుఁడను. (౩౧) వేగముగలవారిలో వాయువును నేనే, శస్త్రధారులలో రాముఁడను నేనే, చేపలలో మకరమును నేనే; నదులలో గంగను నేనే. (౩౨) ఓయర్జునా! సృష్టికంతకు, నాదియు, నంతమును, మధ్యమును నేనే; విద్యలలో నధ్యాత్మవిద్యను, వాదించువారలలో వాదమును నేనే.

: [వెనుక యిరువది యవశ్లోకమునందు సచేతనములగు భూతములకు
: నాదియు, మధ్యము, నంతమును నేనే యని చెప్పఁబడినది. మఱియు నిప్పుడు
: చరాచరసృష్టికంతకును నాదియు, మధ్యము, నంతమును నేనే యని
: చెప్పఁబడినది. ఇదియే నీరెంటికిని భేదము.—]

(౩౩) అక్షరములలో నకారమును నేనే; మఱియు సమాసములలో (ఉభ

మృత్యుః సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్,
కీర్తిః శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా. ౩౪
బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్,
మాసానాం మార్గశీర్షోఽహ మృతూనాం కుసుమాకరః. ౩౫

ఉపదప్రధాన మగు) ద్వంద్వమును నేనే; నిమేషము, ముహూర్తము మొద లగువానిలో నక్షయమగు కాలమును నేనే. సర్వతోముఖుఁడను (అనఁగా: నలు ప్రక్కల ముఖములుఁగల ధాత) బ్రహ్మదేవుఁడను నేనే. (౩౪) మఱియు నంద అను నశింపఁజేయుమృత్యువును, తిరిగి జన్మించువారికి నుత్పత్తిస్థానమును నేనే; స్త్రీలలో కీర్తి, శ్రీ, వాణి, స్మృతి, మేధ, ధృతి, క్షమ యనునవన్నియు నేనే.

[కీర్తి, శ్రీ, వాణి మొదలగుశబ్దములచే నాయాయిదేవతలు వివక్షితు లయిరి. వీనిలో వాణి, క్షమ యనురెండును గాక మిగిలినయయిదును (పుష్టి, శ్రద్ధ, క్రియ, లజ్జ, మతి యనునైదును) కలిసి పది యగును. ఈపదు గురును దక్షునికన్యకలు. వీరందఱును ధర్మునకిచ్చి వివాహము చేయఁ బడిరి. కాన వీరు ధర్మునిపత్నులని మహాభారతమున (ఆది. ౬౬. ౧౩, ౧౪) చెప్పఁబడినది.—]

(౩౫) అటులే సామలలో (అనఁగా : గానము చేయఁదగిన వైదికములగు స్తోత్రములయందు) బృహత్సామమును, ఛందస్సులలో గాయత్రీఛందస్సును నేను. మాసములలో మార్గశీర్షమాసమును నేను, ఋతువులలో వసంతుఁడను నేనే.

[మాసములలో మార్గశీర్షమాసమునకు నగ్రస్థాన మిచ్చుట యాకాలము నందు పండ్రెండుమాసములను లెక్కించునపుడు మార్గశీర్షమాసము మొద లుఁగ లెక్కపెట్టుటయను నలవాటుండుటచే నట్లు చెప్పఁబడియుండును. (మ. భా. అను ౧౦౬ మఱియు ౧౦౯; మఱియు వాల్మీకిరామాయణము ౩. ౧౬ చూడు). భాగవతము ౧౧. ౧౬. ౨౭ యందును నిట్లే చెప్పఁ బడినది. మృగశీర్షనక్షత్రమునకు నాగ్రహాయణి యనియు, వర్షారంభనక్షత్ర మనియు పేరుండుటచే మృగశీర్ష మొదలుకొని నక్షత్రముల లెక్కించుట ప్రచారములో నున్నప్పుడు, మృగశీర్షనక్షత్రమునకు మొదట నగ్రస్థానము సంభవించెనని యును మొదలగు విచారములను నాయొక్క (ఒరాయన్) గ్రంథమున చూడుము. గ్రంథవిస్తరభీతిచే నిచ్చట వ్రాయలేదు.—]

ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్,
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్.
వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః,
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనా కవిః. ౩౭
దండో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్,
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్.
యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున,
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్. ౩౯
నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప,
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా. ౪౦
§§ యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా,
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంఽశసంభవమ్. ౪౧
అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున,

(౩౬) మోసము చేయువారలలో జూదమును. తేజస్వంతులయొక్క తేజస్సును నేను. విజయశాలురగు పురుషులయొక్క విజయమును నేను; నిశ్చయము గలవారియొక్క నిశ్చయమును నేను; సత్త్వశీలురయొక్క సత్త్వమును నేను. యాదవులలో వాసుదేవుఁడను నేను. (౩౭) పాండవులలో ధనంజయుఁడను, మునులలో వ్యాసుఁడను నేను, కవులలో శుక్రాచార్యుఁడను కవిని; (౩౮) శిక్షించువారల యొక్క శిక్షను నేను. జయేచ్ఛగలవారలయొక్క నీతి యనఁగ: నుపాయమును నేను, మఱియు రహస్యములలో మౌనమును నేనే; జ్ఞానులయొక్క జ్ఞానమును నేనే (౩౯) అట్లే ఓయర్జునా! సర్వభూతములకు బీజమును నేను, నేను లేకయుండు నట్టిచరాచరభూత మేదియు లేదు. (౪౦) ఓపరంతపా! నాయొక్క దివ్యములగు విభూతులకు నంతము లేదు. విభూతులయొక్క సవిస్తారము దిగ్దర్శనార్థము చెప్పఁ బడినది.

: [ఈరీతిగ ముఖ్యములగు విభూతులను చెప్పి యీప్రకరణము నిప్పు
: డుపసంహరించుచున్నాఁడు.—]

(౪౧) ఏయేవస్తువు వైభవముతోడను, లక్ష్మితోడను, ప్రభావముతోడను కూడియున్నదో యదియంతయు నాసంబంధమైన తేజస్సుయొక్క యంశముచే నుత్పన్నమైనదనియే తెలిసికొమ్ము. (౪౨) లేక ఓయర్జునా! అక్కడక్కడ నుండు

విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్. ౪౨

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే విభూతియోగో నామ
దశమోఽధ్యాయః. ౧౦

నావస్తువులను తెలిసికొననేల? సంక్షేపముగ చెప్పుచున్నాను వినుము. నా యొక్క యొకటియే యగు అంశముచేతను ఈజగత్తునంతను వ్యాపించియున్నాను.

[చివరశ్లోకము "పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి" అను పురుషసూక్తమునందలి ఋక్కుయొక్క (ఋ.౧౦.౯౦.3) యాధారముచేఁ జెప్పఁబడినది. ఈమంత్రము ఛాందోగ్యోపనిషత్తునందును(ఛాం.3.౧౨.౬) కలదు. అంశశబ్దమునకు గీతారహస్యమునందలి తొమ్మిదవ ప్రకరణముకడపట (పు. 335. మఱియు 336)అర్థము చేయఁబడినది చూడుము. భగవంతుఁడు తనయొక్క యొకయంశము చేతనే జగత్తునంతటను వ్యాపించియున్నచో వీనియన్నింటికంటెను భగవంతునియొక్క సమస్తపుమహిమ, మిక్కిలి గొప్పదిగనే యుండవలయునని స్పష్టమగుచున్నది; మఱియు నావిషయమును చెప్పవలయునను తలంపుతోడనే కడపటిశ్లోకము చెప్పఁబడినది. పురుషసూక్తమునందు "ఏతావానస్య మహిమాఽతో జ్యాయాంశ్చ పూరుషః"—ఇదంతయు నాతనిమహిమయయి యున్నది. దీనికంటె పురుషుఁడు శ్రేష్ఠుఁడని స్పష్టముగనే చెప్పఁబడియున్నది—].

ఇట్లు భగవంతునిచే గానముచేయఁబడిన విభూతియోగమను పేరి పదవ యధ్యాయము సమాప్తమయినది.

ఏకాదశోఽధ్యాయః.

అర్జున ఉవాచ.

మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్,
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ. ౧
భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా,
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్. ౨
ఏవమేతద్యథాఽఽత్థ త్వమాత్మానం పరమేశ్వర,
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ. 3
మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో,
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మానమవ్యయం. ౪

పదునొకండవ యధ్యాయము.

[పూర్వాధ్యాయమునందు భగవంతుఁడు తన విభూతిని వర్ణింపగా పరమేశ్వరునియొక్క యీ విశ్వరూపమును జూడవలెనని తలఁచి యర్జునుఁడు విశ్వరూపమును జూపుమని యడుగ భగవంతుఁ డతనికి జూపిన విశ్వరూప మీయధ్యాయమున వర్ణింపబడినది. గీతలలో నిదియే యుత్తమమగు నధ్యాయమని గణింపఁబడినది. ఏలయన: ఇతరములగు గీతలను రచించినవారు సైతము దీనినే యనుకరించిరి. కావున నంతసరసముగ వర్ణింపఁబడినట్లు తెలియును. మొదట యర్జునుఁ డిట్లు ప్రశ్నించుచున్నాఁడు.—]

అర్జునుఁ డడుగుచున్నాఁడు. (౧) నాయందలి యనుగ్రహముచే నధ్యాత్మమను పేరుగల యీ గుహ్యమగు యీ గుహ్యమును నీవు చెప్పితివి గాన, నాయొక్క మోహము నశించినది. (౨) ఓ కమలపత్రాక్షా! అటులనే భూతములయొక్క యుత్పత్తిలయములను (నీ నాశరహిత మగు మాహాత్మ్యమును నీవల్ల నేను సవిస్తరముగ వింటిని. (3) ఓ పరమేశ్వర! ఓ పురుషోత్తమా! ఇప్పుడు నీవు వర్ణించునటుల నీయొక్క యీశ్వరసంబంధ మగురూపమును నేను ప్రత్యక్షముగ చూడ నిచ్ఛయించుచున్నాను. (౪) ఓ యోగీశ్వరా! అట్టిరూపమును నేను చూడవచ్చునని నీకుఁ దోఁచెనేని నీయొక్క యవ్యయ మగుస్వరూపమును నాకుఁ జూపుము.

శ్రీభగవానువాచ.

§§ పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః,
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ. ౫

[ఏడవ యధ్యాయమునందు జ్ఞానవిజ్ఞానములను జెప్ప నారంభించి యేడు, ఎనిమిది యధ్యాయములయందు పరమేశ్వరునియొక్క యక్షరమగు లేక యవ్యక్తమగురూపమును తొమ్మిదవ యధ్యాయమునను, పదియవ యధ్యాయమునను ననేకము లగువ్యక్తరూపములను దెలియఁజెప్పి వానినె యధ్యాత్మ మని యర్జునుఁడు మొదటిశ్లోకమునందుఁ బేర్కొనెను. మఱియు నొక యవ్యక్తమునుండి యనేకము లగువ్యక్తపదార్థము లెట్లు నిర్మింపఁబడునో యేడు (౭. ౪-౧౫), ఎనిమిది (౮. ౧౬-౨౧), తొమ్మిది (౯. ౪-౮) అధ్యాయములయందు వర్ణింపఁబడిన యావిషయమే భూతములయొక్క యుత్పత్తి లయశబ్దములచేత రెండవ శ్లోకమునందు వివక్షితమై యున్నది. మూఁడవ శ్లోకముయొక్క పూర్వోత్తరార్థములను వేర్వేఱగు రెండువాక్యములుగ కల్పించి వానికి "ఓ పరమేశ్వరా! నీవు నీయొక్క యేస్వరూపమును వర్ణించితివో అది నిజమే (అనఁగా: నేను తెలిసికొన్నాను) అనియు నో పురుషోత్తమా! నేను యిప్పుడు నీయొక్క యీశ్వరసంబంధ మగురూపమును చూడఁగోరుచున్నాను. అనియు, నర్థము చెప్పుచున్నారు. (గీ. ౧౦. ౧౪ చూడు) కాని రెంటిని గలిపి యేకవాక్యముగఁ జెప్పిన బాగుగనుండును. మఱియు 'పరమార్థప్రప' యనుటీకయందట్లేకవాక్యము చేయఁబడినది. నాల్గవ శ్లోకమునం దున్న యోగేశ్వరశబ్దమునకు యోగములకు (యోగులకు కాదు) ఈశ్వరుఁ డని యర్థము. (గీ. ౧౮. ౭౫) యోగమనఁగా: నవ్యక్తరూపమునుండి వ్యక్తసృష్టిని నిర్మించెడుసామర్థ్యము లేక యుక్తి యని యర్థ మని పూర్వమునందు (గీ. ౭. ౨౫; మఱియు ౯. ౫) చెప్పఁబడినది. ఆసామర్థ్యముచేత నే విశ్వరూపమును జూపవలయును గాన యోగీశ్వర! యనుసంబోధన మిచ్చట సహేతుకముగ ప్రయోగింపఁబడినట్లు కాన్పించుచున్నది.—]

(౫) ఓ పార్థా! నాయొక్క యనేకవిధములైనట్టియు, ననేకములగు రంగులు గలట్టియు, నాకారములు కలిగిన యీనందలకొలదిగాని, లేక వేలకొలదిగాని దివ్యము లగురూపములను జూడుము.

పశ్యాఽఽదిత్యాన్ వసూన్ రుద్రాన్ అశ్వినౌ మరుతస్తథా,
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాఽఽశ్చర్యాణి భారత. ౬
ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్,
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి. ౭
న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా,
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్. ౮

సంజయ ఉవాచ.

ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః,

(౬) ఇదిగో! చూడు హే భారతా! (ద్వాదశ) ఆదిత్యులను (అష్ట) వసువులను, (ఏకాదశ) రుద్రులను (ఇద్దరు) అశ్వినీ కుమారులను, అట్లే (నలుబదితొమ్మిది) మరుద్గణములను పూర్వమెన్నడును జూడని యనేకాశ్చర్యములను చూడుము.

[నారాయణీయోపాఖ్యానములందు నారదునకు జూపిన విశ్వరూపము నందు ద్వాదశాదిత్యుల [illegible] ముందు భాగము అష్టవసువులను, కుడివైపున ఏకాదశరుద్రులను, ఎడమభాగమున నిరువురు అశ్వినీకుమారులను అని [illegible] చెప్పబడినది (మభా. శాం. ౩౪౦-౩౪౨) కాని యిరితమే యంతట [illegible] కొన్ని [illegible] (మభా. శాం. ౧౩౦ చూడు) ఆదిత్యులను, వసువులను, రుద్రులను, అశ్వినీకుమారులను, మరుద్గణములు నను వీరెల్ల వేదములందు చెప్పబడినవి. వారిలో నాదిత్యులు క్షత్రియు లనియు, మరుద్గణములు వైశ్యులనియు, అశ్వినీకుమారులు శూద్రులనియు, [illegible] మహాభారతమునందు (శాం. ౨౦౮. ౨౩, ౨౪) చెప్పబడినది. శతపథబ్రాహ్మణము (౧౪. ౪. ౨. ౨౩ చూడు).—]

(౭) ఓ గుడాకేశా! నా దేహమునందే యొకచోట నున్న చరాచరజగత్తు నంతయు, మరియు నీవు చూడవలయునని కోరునట్టి దేనినైనను, (నా దేహమునందు) చూడుము (౮) కాని నీయొక్క యీ చక్షుస్సుచే నన్ను జూడలేవు. నీకు నేను దివ్యదృష్టి నిచ్చుచున్నాను. దానిచే నా యొక్క యీశ్వరసంబంధమైనయోగమును అనగా: యోగసామర్థ్యమును జూడుము.

దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్. ౯
అనేకవక్త్రనయన మనేకాద్భుతదర్శనమ్,
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్. ౧౦
దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్,
సర్వాశ్చర్యమయం దేవ మనంతం విశ్వతోముఖమ్. ౧౧
దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా,
యది భాస్సదృశీ సా స్యాద్భాస స్తస్య మహాత్మనః. ౧౨
తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా,
అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా. ౧౩
తతస్స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః,
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలి రభాషత. ౧౪

సంజయుఁడు చెప్పుచున్నాఁడు—(౯) అని చెప్పి యోరాజా! ధృతరాష్ట్రా! యోగములకు గొప్పయీశ్వరుఁ డగుహరి యర్జునునకు తన శ్రేష్ఠమగు నీశ్వరసంబంధమైన రూపము (అనఁగా: విశ్వరూపము) చూపఁబడినది. (౧౦) దానికి యనఁగా: నావిశ్వరూపమునకు ననేకములగు ముఖములును, నేత్రములు నుండెను. వానియం దనేకములగు నద్భుతములు గోచరించుచుండెను. (౧౧) మఱియు దానిపై ననేకవిధములగు దివ్యములైన యలంకారము లుండెను. మఱియు దానిపై ననేకవిధము లగుదివ్యములైన యాయుధము లెత్తఁబడి ([illegible]) యుండెను. (౧౨) అది యనంతమును, విశ్వతోముఖమును, అన్నివిధములగు నాశ్చర్యములచే నిండియున్న దేవునియొక్క దివ్యమగు సుగంధముచేఁ బూయఁబడినదియు, దివ్యములగు పుష్పములను వస్త్రములను ధరించినదియు, నాకాశమునందు వేవురు సూర్యులయొక్క కాంతి యొకపర్యాయమే నెలకొనినచో నెట్లుండునో యాకాంతితో కొంచెము పోలియుండునదియు, (౧౩) దేవదేవునియొక్క యాశరీరమునందు నానావిధముల విభజింపఁబడిన జగత్తంతయు నొకస్థలమునందె యున్నట్లు లర్జునునకు కన్పించెను. (౧౪) మఱియు నాశ్చర్యమున మునిగినవాఁడగుటచే నతనిశరీరము గగుర్పొడిచిన వెంట్రుకలుగలది యయ్యెను. మఱియు శిరస్సుచే నమస్కరించియు, హస్తములు ముకుళించియు, నాయర్జునుఁడు భగవంతునితో మాటలాడుచున్నాఁడు ఆదేమన:—

అర్జున ఉవాచ.

§§ పశ్యామి దేవాంస్తవ దేవ దేహే సర్వాంస్తథా భూతవిశేష
సంఘాన్, బ్రహ్మాణమీశం కమలాసనస్థం ఋషీంశ్చ సర్వాను
రగాంశ్చ దివ్యాన్. ౧౫
అనేకబాహూదరవక్త్రనేత్రం పశ్యామి త్వాం సర్వతోఽనంత
రూపమ్, నాంతం న మధ్యం న పునస్తవాదిం పశ్యామి విశ్వే
శ్వర విశ్వరూప. ౧౬
కిరీటినం గదినం చక్రిణం చ తేజోరాశిం సర్వతో దీప్తిమం
తమ్, పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతా ద్దీప్తానలార్క
ద్యుతిమప్రమేయమ్. ౧౭
త్వమక్షరం పరమం వేదితవ్యం త్వమస్య విశ్వస్య పరం నిధా
నమ్, త్వమవ్యయః శాశ్వతధర్మగోప్తా సనాతనస్త్వం పురు
షో మతో మే. ౧౮

అర్జునుఁడు పలుకుచున్నాఁడు. (౧౫) ఓ దేవా! నీయొక్క దేహమునందు దేవత లెల్లవారిని, నానావిధములగు భూతముల యొక్క సముదాయమును, అటులే దేవతల కందఱకును స్వామియగు, కమలాసనమునందు కూర్చున్న బ్రహ్మదేవుఁడును, ఋషు లందఱును, వాసుకి మొదలగు దివ్యములగుసర్పము లన్నియును, నాకు కాన్పించుచున్నవి. (౧౬) అనేకములయిన బాహువులు, అనేకములయిన యుదరములు, అనేకములయిన ముఖములును, అనేకములగు నేత్రములును గలిగి యనంతరూపములు గలిగిన నిన్నే నేను నలుప్రక్కలను చూచుచున్నాను; కాని ఓ విశ్వేశ్వరా! విశ్వరూపా! నీకు అంతమును, మధ్యమును, నాదియును నున్నటులు నా కెచ్చటను కనఁబడదు. (౧౭) కిరీటమును, గదను, చక్రమును ధరించి నలుప్రక్కల కాంతితో తేజఃపుంజమై ప్రజ్వల్యమానమగు నగ్నిసూర్యులవలె దేదీప్యమానమై యీనాత్రములతోఁ జూచుటకు నశక్యముగ నిండియున్న నిన్నే నాకు నలుదిక్కులను కాన్పించుచున్నావు. (౧౮) నీవే గుదను జ్ఞేయుఁడవగు నక్షరుఁడవు. అనఁగా: బ్రహ్మవు నీవే. ఈ ప్రపంచమునకు కడపటి యాధారభూతుఁడవు నీవే. యవ్యయుఁడవును, శాశ్వతమైన ధర్మమునకు రక్షకుఁడవును, సనా

అనాదిమధ్యాంత మనంతవీర్యమనంతబాహుం శశిసూర్య
నేత్రమ్, పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం స్వతేజసా
విశ్వమిదం తపంతమ్. ౧౯

ద్యావాపృథివ్యోరిదమంతరం హి వ్యాప్తం త్వయైకేన దిశ
శ్చసర్వాః, దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం లోకత్రయం
ప్రవ్యథితం మహాత్మన్. ౨౦

అమీ హి త్వాం సురసంఘా విశంతి కేచిద్భీతాః ప్రాంజల
యోగృణంతి, స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాః స్తువంతి
త్వాం స్తుతిభిః పుష్కలాభిః. ౨౧

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా విశ్వేఽశ్వినౌ మరుత
శ్చోష్మపాశ్చ, గంధర్వయక్షాసురసిద్ధసంఘా వీక్షంతే త్వాం
విస్మితాశ్చైవ సర్వే. ౨౨

తన పురుషుఁడవు నని నాకుఁ దోఁచుచున్నది. (౧౯) ఆదియు, మధ్యము, నంత
ము, లేనిదియు, నెవరికి యనంతబాహువులు కలవో, చంద్రుఁడును, సూర్యుఁ
డును నెవరికి నేత్రములో, ప్రజ్వలించుచున్నయగ్నిహోత్రమే యెవరికి ముఖ్యమో,
యట్టి యనంతశక్తి గలవి వీయొక్క తేజస్సుచే నీజగత్తునంతను తపింపఁజేయుచు
న్నటుల నేను చూచుచున్నాను. (౨౦) కారణ మేమన: నాకసముయొక్కయు,
పృథ్వియొక్కయు,మధ్య నున్న యంతరమునంతను,సర్వదిక్కులను నీవొక్కఁడవే
వ్యాపించియున్నావు. మఱియు నీయొక్క యీ యద్భుతమును నుగ్రమును నగురూ
పమును జూచి యోమహాత్మా లోకత్రయమును భీతిచే (ప్రవ్యథితం) కంపము
నొందుచున్నది. (౨౧) దేవగణములు నీయందు ప్రవేశించుచున్నవి. మఱియు
కొందఱు భయముచే చేతులు ముకుళించి ప్రార్థించుచున్నారు. మఱియు "స్వస్తి,
స్వస్తి" యని చెప్పుచు ననేకవిధము లగుస్తోత్రములచే మహాత్ములయొక్కయు,
సిద్ధులయొక్కయు గణములు నిన్ను స్తోత్రము చేయుచున్నవి. (౨౨) అటులే
రుద్రులును, ఆదిత్యులును, వసువులును, సాధ్యగణములును, విశ్వేదేవతలును, (ఇరు
వురు)అశ్వినీకుమారులును, మరుద్గణములును, ఊష్మపులును(పితృలును), గంధర్వులు,
యక్షులు, రాక్షసులు, సిద్ధులు, వనువారియొక్క గణములన్నియు ప్రతిచోటను
విస్మితములై మిమ్మును చూచుచున్నవి.

* శ్రాద్ధకాలమునందు పితృదేవతల కర్పింపఁబడినయన్నమును వేడి

రూపం మహత్తే బహువక్త్రనేత్రం మహాబాహో బహుబాహూరుపాదమ్, బహూదరం బహుదంష్ట్రాకరాళం దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాఽహమ్ ౨౩

నభఃస్పృశం దీప్తమనేకవర్ణం వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్, దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా ధృతిం న విందామి శమం చ విష్ణో. ౨౪

దంష్ట్రాకరాళాని చ తే ముఖాని దృష్ట్వైవ కాలానిలసన్నిభాని, దిశో న జానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ జగన్నివాస ౨౫

వేడిగ నున్నంతవరకే వారు గ్రహింతురు. కావున వారికి 'ఊష్మపు' అని పేరు. (మను. 3. ౨౩౭) పితృదేవతలయొక్క గణములు సోమసదులనియు, అగ్నిష్వాత్తులనియు, బర్హిషదులనియు, సోమపులనియు, హవిష్మంతులనియు, ఆజ్యపులనియు, సుకాలినులనియు నేకవిధములుగ మనుస్మృతియందు (౩. ౧౯౫-౨౦౦) చెప్పబడినవి. ఆదిత్యాదిదేవతలు వేదమునందు చెప్పబడిరి. పైనున్న శ్లోకమును చూడుము. బృహదారణ్యకోపనిషత్తునందు (3. ౯-౨) అష్టవసువులును, ఏకాదశరుద్రులును, ద్వాదశాదిత్యులును, ఇంద్రుడును, ప్రజాపతియును కలసి ముప్పదిమువ్వురుదేవతలని చెప్పబడినది. మహాభారతము ఆదిపర్వమునను అ. ౬౫, ౬౬ శాంతిపర్వమునను అ. ౨౦౮. వీరియొక్క నామములు విస్తారముగను చెప్పబడినవి —]

(౨౩) ఓ మహాబాహూ! నీయొక్క యీ గొప్పదియును, అనేక ముఖములు గలదియును, అనేక నేత్రములు, అనేక బాహువులు, అనేకములగు నూరువులు గలదియును అనేకము లగు పాదములు, అనేకము లగు నుదరములు, అనేకము లగు కోరలు గలిగి యుండుటచే వికృతముగ కాన్పించురూపమును జూచి లోకము లన్నియును, నేనును, భీతిఁ జెందినాము. (౨౪) ఓ మహావిష్ణువా! ఆకాశము నొరయుచున్నదియును, తేజశ్శాలియును, అనేకము లగురంగులు గల్గినదియును, తెరువఁబడిన ముఖములు గల్గినదియును, గొప్పవై ప్రదీప్తము లగు నేత్రములు గల నిన్నుఁ జూచి యంతరాత్మ వ్యాకులమునొందుటచే, నాయొక్క ధైర్యము పోయినది. శాంతియు నశించినది. (౨౫) మఱియు దంతములచే వికృతములైనవియును మఱియు ప్రళయకాలమందున్న యగ్నివంటి నీయొక్క యీముఖమును జూచిన నాకు దిక్కులు తెలియుట

అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్త్రా స్సర్వే సహైవావని
పాలసంఘైః, భీష్మో ద్రోణస్సూతపుత్త్ర స్తథాఽసౌ సహాస్మ
దీయై రపి యోధముఖ్యైః. ౨౬

వక్త్రాణి తే త్వరమాణా విశంతి దంష్ట్రాకరాలాని భయాన
కాని, కేచిద్విలగ్నా దశనాంతరేషు సందృశ్యంతే చూర్ణితై
రుత్తమాంగైః. ౨౭

యథా నదీనాం బహవోఽంబువేగా స్సముద్రమేవాభిము
ఖా ద్రవంతి, తథా తవామీ నరలోకవీరా విశంతి వక్త్రాణ్యభి
విజ్వలంతి. ౨౮

యథా ప్రదీప్తం జ్వలనం పతంగా విశంతి నాశాయ సమృద్ధ
వేగాః, తథైవ నాశాయ విశంతి లోకా స్తవాపి వక్త్రాణి సమృ
ద్ధవేగాః. ౨౯

లేలిహ్యసే గ్రసమానస్సమంతా ల్లోకాన్ సమగ్రాన్ వదనై
ర్జ్వలద్భిః, తేజోభి రాపూర్య జగత్సమగ్రం భాస స్తవోగ్రాః
ప్రతపంతి విష్ణో. ౩౦

లేను. సుఖమును తోఁచదు. (అటులైనది) ఓ జగన్నివాసా ఓ దేవదేవా ప్రసన్నుఁడ
వగుము. (౨౬) రాజులయొక్క సంఘములతోఁ గూడ ధృతరాష్ట్రుని పుత్త్రులంద
ఱును, భీష్ముఁడును, ద్రోణుఁడును, అటులె యీసూతపుత్త్రుండును (కర్ణుఁడు),
మా పక్షమునం దున్నముఖ్యులగు యోధులును; (౨౭) నీయొక్క వికృతమైన
కోరలుగల్గినవియు, ననేకములైనవియు, భయంకరములైనవియు నగుముఖముల
యందు మిక్కిలి వేగముతో పడుచున్నారు. మఱియు కొందఱు దంతములయందు
చిక్కుకొనుటచే వారితలలు చూర్ణమైనటుల కాన్పించుచున్నవి. (౨౮) నదులలోని
జలమంతయు ప్రవాహములుగా సముద్రమందు మిక్కిలి వేగముతో ప్రవేశించు
లాగున నీశూరులందఱు ప్రజ్వలించుచున్న నీముఖములందు ప్రవేశించుచున్నారు.
(౨౯) మండుచున్న యగ్నిహోత్రమునందు మరణముకొఱకు మిక్కిలివేగముతో
మిడుతలు పడునట్లు నీయొక్క యనేకము లగునోళ్లయందు (ఈజనులు) మరణార్థ
మయి యతివేగముగ ప్రవేశించుచున్నారు. (౩౦) ఓవిష్ణూ లోకములన్నింటిని
నీయొక్క జాజ్వల్యమానము లగుముఖములచే మ్రింగుచు, నీయొక్క జిహ్వాను కద
ల్చుచున్నావు. మఱియు తేజస్సుచే జగత్తునంతను వ్యాపించుటవలన నీయుగ్రమగు

ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో నమోఽస్తు తే దేవవర
ప్రసీద, విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం న హి ప్రజా
నామి తవ ప్రవృత్తిమ్. ౩౧

శ్రీభగవానువాచ.

కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో లోకాన్ సమాహర్తు
మిహ ప్రవృత్తః, ఋతేఽపి త్వాం న భవిష్యన్తి సర్వే యేఽవ
స్థితాః ప్రత్యనీకేషు యోధాః. ౩౨

తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్ భుఙ్క్ష్వ
రాజ్యం సమృద్ధమ్, మయైవైతే నిహతాః పూర్వమేవ నిమి
త్తమాత్రం భవ సవ్యసాచిన్. 33

ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ కర్ణం తథాఽన్యానపి
యోధవీరాన్, మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్. ౩౪

కాంతి నలువైపులకు [illegible] (౩౧) ఉగ్రరూపమును ధరించిన నీవెవం
డవో నాకు చెప్పుము. దేవతలలో శ్రేష్ఠుండా! నీకు నమస్కారము చేయుచున్నాను.
ప్రసన్నుడవు కమ్ము. ఆదిపురుషుండవగు నిన్ను తెలిసికొనగోరుచున్నాను.
కారణమేమన: నీయొక్క ప్రవృత్తిని నాను [illegible].

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౩౨) నేను లోకములను క్షయింపఁ
జేయుటకై వృద్ధిఁబొందిన కాలమునై యున్నాను. నాకీయుద్ధముచే లోకు
లను సంహరించుటకుఁ బూనినాను. నీవు లేకపోయినను, [illegible] : నీవేమియుఁ
జేయకపోయినను [illegible] యోధులందఱును నశింతురు; (33)
కావున నీవు లెమ్ము; యశస్సును సంపాదింపుము. మఱియు శత్రువులను
జయించి సమృద్ధమగు రాజ్యము [illegible] నేను వీరిని పూర్వమునందే
చంపియున్నాను. (కావున) [illegible] నీవు నిమిత్తమాత్రముగ
నుండుము. (౩౪) ద్రోణుని, భీష్ముని, జయద్రథుని, కర్ణుని, యితరులగువీరులైన
యోధులను నేను పూర్వమునందే చంపియున్నాను. వారిని నీవు చంపుము. లొం
దరపడకుము. యుద్ధముచేయుము. యుద్ధమునందు నీవు శత్రువులను జయింతువు.

[సారాంశ మేమన: ఉద్యోగపర్వమందు శ్రీకృష్ణుఁడు సంధిచేయు
టకొఱకు పోయినపుడు దుర్యోధనుఁడు మంచిమాట లేమిచెప్పినను, వినఁ

సంజయ ఉవాచ.

§§ ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాంజలిర్వేపమానః కిరీటీ, నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం సగద్గదం భీతభీతః ప్రణమ్య. ౩౫

అర్జున ఉవాచ

స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ, రక్షాంసి భీతాని దిశో ద్రవంతి సర్వే నమస్యంతి చ సిద్ధసంఘాః. ౩౬

కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్ గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే, అనంత దేవేశ జగన్నివాస త్వమక్షరం సదసత్తత్పరం యత్. ౩౭

అని తెలిసికొని, విష్ణువు "కాలపక్వమిదం మన్యే సర్వక్షత్రం జనార్దన" (మ. భా. ఉ. ౧౪౨.౩౩) ఈ సూత్రము తెల్లనగు "కాలపక్వమయి యున్నారు" అని శ్రీకృష్ణుని ప్రత్యక్షముగ చెప్పినవిషయమునే, యీ ప్రత్యక్షమగునట్టి రూపమునే శ్రీకృష్ణుడు తనయొక్క విశ్వరూపమునుండి యర్జునునకు జూపించెను. శ్లోకము ౨౬-౩౧ చూడుము. దుష్టుడు తన కర్మచేతనే చచ్చునది సిద్ధమగును. కాని వానిని చంపువాడు కేవలము నిమిత్తమాత్రుడగుట సంభవించు దోషము తనకులేదని కర్మవిపాక ప్రక్రియయొక్క సిద్ధాంతము పైని ౩౩వ శ్లోకమునందు చెప్పబడినది.—]

సంజయుడు చెప్పుచున్నాడు:—(౩౫) కేశవుని సంభాషణను విని మిక్కిలి భీతుడై గద్గదస్వరముతో వణకుచు చేతులు జోడించి, నమస్కరించి యర్జునుడు శ్రీకృష్ణునితో మరల చెప్పుచున్నాడు.—(౩౬) ఓ హృషీకేశా! జగత్తు (అంతయు) నీయొక్క గుణకీర్తనములచే నానందమును నొందుచున్నది; మఱియు (దానియందు) అనురాగముగలది యగుచున్నది. రాక్షసులు నిన్ను భయపడి (పది)దిక్కులకు పలుగులిడుచున్నారు. మఱియు సిద్ధపురుషులయొక్క సంఘములు నిన్నే నమస్కరించుచున్నారు. (ఇవన్నియు యోగ్యముగనే జరుగుచున్నవి). (౩౭) ఓ మహాత్మా! బ్రహ్మదేవునకును నాదికారణుడవును, వానికంటెను శ్రేష్ఠుడవు నగు నిన్ను వారెల నమస్కరింపకయుందురు? ఓ యనంతా! దేవదేవా! జగన్నివాసా! ఓ

త్వమాదిదేవః పురుషః పురాణ స్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్, వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ త్వయా తతం విశ్వమనంతరూప. ౩౮

వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాంకః ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ, నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః పునశ్చ భూయోఽపి నమో నమస్తే. ౩౯

సత్తువును, నసత్తువును నైయున్నావు. ఈరెంటికిని పరముగనున్న యక్షరుఁడవును నీవే యైయున్నావు.

[సదసచ్ఛబ్దములయొక్క యర్థము మిక్కుటముగ వ్యక్తము, అవ్యక్తము అనుశబ్దములతో గాని, క్షరాక్షరశబ్దములతో గాని సమానముగ నే యున్నదని (గీత. ౯. ౧౯; ౧౧. ౩౭; ౧౫. ౧౬.) శ్లోకములను బట్టి తోచును. సదసత్తులకు పైని పరమగునున్నతత్త్వమే యక్షరము పరబ్రహ్మ యని గీతయందు (౧౩. ౧౨) నేను సత్తును గాను, అసత్తును గా నని స్పష్టముగ నే చెప్పఁబడినది. అక్షరశబ్దము గీతయందొకప్పుడు ప్రకృతి యనునర్థమునను, ఒకప్పుడు పరబ్రహ్మ యనునర్థమునను ప్రయోగింపఁబడుచున్నది. (గీత. ౮. ౧౯; ౧౩. ౧౨; మఱియు ౧౫. ౧౬ చూడుము).—]

(౩౮) నీవు ఆదిదేవుఁడవు (పురాణపురుషుఁడవు) నీవే యీజగత్తునకు ముఖ్యమైన యాధారమవు. జ్ఞాతవును, జ్ఞేయమును నీవే. ఓ యనంతరూపా! నీవే శ్రేష్ఠమగు స్థానమును, నీవే యీవిశ్వమును వ్యాపించినవాఁడవు (౩౯) వాయువును, యముఁడవును, అగ్నియును, వరుణుఁడవును, చంద్రుఁడవును, ప్రజాపతివి అనఁగా: బ్రహ్మదేవుఁడవును, ప్రపితామహుఁడవును నీవే. నిన్ను వేయిసారులు నమస్కరించుచున్నాను.

[బ్రహ్మదేవునిచే మరీచ్యాది సప్తమానసపుత్త్రులును నిర్మింపఁబడిరి. మరీచివలన కశ్యపుఁడును, కశ్యపునివలన ప్రజలును పుట్టిరి (మ. భా. ఆ. ౬౫. ౧౧); కాన నీ మరీచ్యాదులనే ప్రజాపతు లని చెప్పుచున్నారు (మ. భా. శాం. ౩౪౦. ౬౫). కావున ప్రజాపతిశబ్దమునకు కశ్యపాదిప్రజాపతులని కొందఱు అర్థము చెప్పుచున్నారు. కాని ప్రజాపతిశబ్దమిచట నేకవచనముగ నున్నది; కాన ప్రజాపతి యనఁగా: బ్రహ్మదేవుఁడే యనునర్థము బాగుగ నుండు నట్లు తోచుచున్నది. ఇంతియ కాక బ్రహ్మదేవుఁడు మరీచ్యాదులకు తండ్రి యనఁగా: వారందఱకును పితామహుఁడు (తాత) అగుటచే నిచ్చట ప్రపి

నమః పురస్తాదథ పృష్ఠతస్తే నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ,
అనంతవీర్యామితవిక్రమస్త్వం సర్వం సమాప్నోషి తతోఽ
సిసర్వః. ౪౦

సఖేతి మత్వా ప్రసభం యదుక్తం హే కృష్ణ హే యాదవ
హే సఖేతి, అజానతా మహిమానం తవేదం మయా ప్రమా
దాత్ప్రణయేన వాఽపి. ౪౧

యచ్చావహాసార్థ మసత్కృతోఽసి విహారశయ్యాసనభోజ
నేషు, ఏకోఽథ వాఽప్యచ్యుత తత్సమక్షం తత్క్షామయే త్వా
మహమప్రమేయమ్. ౪౨

తామహాత్ముడు (మహాత్మా) అనుపదము స్వతంత్రము నుండుటచే నది సార్థకమని
వ్యక్తమగుచున్నది.—]

(౪౦) నీకు ముందునుండి నమస్కరించుచున్నాను. వెనుకనుండి నమస్కరించుచున్నాను. ఓ సర్వాత్మకా! అన్ని ప్రక్కలనుండియు నమస్కారము నీకగుగాక; నీయొక్క శౌర్యము అనంతము. నీయొక్క పరాక్రమము అమితము అగుటచే నెల్లవారికంటెను పూర్ణుడవై యున్నావు. కావున సర్వమంతయును నీవేయై యున్నావు.

[ముందునుండి, వెనుకనుండి 'నమస్కారము' అనుశబ్దము పరమేశ్వరుని యొక్క సర్వవ్యాపిత్వమును తెలియజేయుచున్నది. ఉపనిషత్తులయందున్న "బ్రహ్మైవేదమమృతం పురస్తాత్ బ్రహ్మ పశ్చాత్ బ్రహ్మ దక్షిణతశ్చోత్తరేణ, అధశ్చోర్ధ్వంచ ప్రసృతం బ్రహ్మైవేదం విశ్వమిదం వరిష్ఠమ్"(ముం. ౨. ౨. ౧౧; ఛాం. ౭. ౨౫) అను బ్రహ్మయొక్క వర్ణనననుసరించి భక్తిమార్గమునందీ "నమస్కారాత్మక" స్తుతి చేయబడినది.—]

(౪౧) నీయొక్క యీమహిమను తెలియక స్నేహితుడవనుకొని యోరీ కృష్ణా! యోరీ యాదవా! యోరీ సఖుడా! యని ప్రమాదముచేగాని, స్నేహముచేగాని యగౌరవముగ మాటలాడినదానిని (౪౨) మరియు నోయచ్యుతా! యాహారవిహారములయందును, పరుండుట, కూర్చుండుట మొదలగువానియందును, నేకాకివిగ నున్నప్పుడుగాని, నలుగురిలో నున్నప్పుడుగాని హాస్యముకొరకు నిన్నవమానము చేసినదానినంతయును, నన్ను క్షమింపవలయు నని యప్రమేయుడవయిన నిన్ను నేను ప్రార్థించుచున్నాడను.

పితాఽసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురుర్గ
రీయాన్, న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో లో
కత్రయేఽప్యప్రతిమప్రభావ. ౪౩
తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయే త్వామహ
మీశమీడ్యమ్, పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియా
యార్హసి దేవ సోఢుమ్ ౪౪

(౪౩),(౪౪) కావున ఈడ్యుఁడవు, సమర్థుఁడవు నయిననీవు ప్రసన్నుఁడవగు
మని కాయముచే నమస్కరించి నిన్ను ప్రార్థించుచున్నాను. ఓ దేవా! తండ్రి
పుత్రునియొక్కయు, స్నేహితుఁడు స్నేహితునియొక్కయు నపరాధమును
క్షమించినట్లు ప్రియుఁడవు (అనఁగా: నీవు) ప్రియునకొఱకు (అనఁగా: నిష్టుఁడ
నయిన నాకొఱకు) లేక నా ప్రియకొఱకు నాయపరాధముల నన్నింటిని క్షమింపుము.

["ప్రియః ప్రియాయార్హసి" యను పదములలో "ప్రియుఁడవు ప్రియ
రాలికొఱకై" అని యర్థము చెప్పుచున్నారు. కాని యిది సరి
యైనదని యెన్నఁడను. కారణమేమనఁగా "ప్రియాయార్హసి" యనుచో
"ప్రియాయ—అర్హసి" యనిగాని "ప్రియాయాః—అర్హసి" యనిగాని
పదవిభాగము చేయుట వ్యాకరణరీత్యా సరి. మఱియు "ఇవ" యను
ఉపమార్థకశబ్దము పైవాక్యములోనుండి యధ్యాహారముగ గ్రహిం
చఁబడినది. కాని "ప్రియః ప్రియాయార్హసి" యను మూఁడవ
వాక్యము నుపమేయముగ నుండుట యుక్తమని తోఁచుచున్నది. పుత్రుని
యొక్క (పుత్రస్య) సఖునియొక్క (సఖ్యుః) అను ఉపమానాత్మకము
లగు షష్ఠ్యంతపదములవలె, ఉపమేయమగుటను, ప్రియాయాః
(ప్రియురాలియొక్క) అను షష్ఠ్యంతపదము యుండుట మిక్కిలి సమం
జసముగ నుండును; కాని "స్వరసంధిశ్ఛందసి" యను న్యాయము ననుస
రించి మన మిచ్చట సంధి చేసికొనవలెను. 'ప్రియాయాః' యను
షష్ఠ్యంతమయిన స్త్రీలింగపదము లేదు. 'ప్రియాయార్హసి' అని వ్యాక
రణవిరుద్ధముగ స్త్రీలింగముగ పదమును విభజించుటకంటె, నట్లు
విభజింపఁబడిన స్త్రీలింగపదము వలన యర్థము చెడును; కాన 'సహ' శబ్దము
నధ్యాహారముచేసి "ప్రియః ప్రియాయాః"—ప్రియుఁడు తన ప్రియు
రాలియొక్క—అని మూఁడవ వాక్యమును కల్పించుటకంటె, నాకల్పించిన

అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా భయేన చ ప్రవ్యథితం మనో మే, తదేవ మే దర్శయ దేవ రూపం ప్రసీద దేవేశ జగన్నివాస. ౪౫

కిరీటినం గదినం చక్రహస్తమిచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ, తేనైవ రూపేణ చతుర్భుజేన సహస్రబాహో భవ విశ్వమూర్తే. ౪౬

వాక్యము [illegible] గారముగ నుండుటచే, ప్రసంగవిరుద్ధముగ నుండు టయును యుక్తము కాదు; గాన మూలవాక్యమును నుపమానముగ నంగీకరించుట నాకు యుక్తమని తోఁచదు. ఇంతియకాక పుత్రస్య, సఖ్యుః, ప్రియాయాః అను మూఁడు పదములును ఉపమానములే యయినయెడల నుపమేయము [illegible] పదము మూలమున లేకపోవుటచే 'మే' యని గాని "మమ" యని గాని అధ్యాహారము చేసికొనవలసివచ్చును. మఱియు [illegible] యుపమానమునందును, ఉపమేయమునందును, [illegible] [illegible] [illegible] మఱియొక [illegible] [illegible]. రెండవపక్షమున [illegible] ప్రియాయాః + అర్హసి యని వ్యాకరణవిరుద్ధమును సరళము నైన పదచ్ఛేదమును చేసికొనినచో నుపమేయము [illegible] పొందవలసిన చోట "ప్రియాయాః" యని [illegible] వాక్యదూషణయే యగును. మఱియు [illegible] కాదు. కావున మేమనః [illegible] నీయొక్క [illegible] యున్నది. మఱియు నతేక స్థలములయందు [illegible]. 'అర్హసి' యని టీకయందు నే చేసినటులనే యర్థము చేయఁబడినది.—]

(౪౫) ఎప్పుడును చూడనిదానిని చూచినందున నాకు మిక్కిలి సంతసమైనది. మఱియు భయముచే నా మనస్సు వ్యాకులమైనది. ఓ జగన్నివాసా? దేవ దేవా! ప్రసన్నుఁడవగుము. మఱియు నో దేవా నీయొక్క పూర్వరూపమును జూపుము. (౪౬) కిరీటమును గదను ధరించినవానిగా, హస్తమున చక్రమును ధరించినవానిగా, పూర్వమునందువలె నిన్ను చూడ నిచ్ఛగించుచున్నాను. కావున, ఓ సహస్రబాహూ! ఓ విశ్వమూర్తి! యా నాలుగు భుజములుగల రూపముతోడనే కనఁబడుము.

శ్రీభగవానువాచ

§§ మయా ప్రసన్నేన తవార్జునేదం రూపం పరం దర్శితమాత్మయోగాత్, తేజోమయం విశ్వమనంతమాద్యం యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్. ౪౭

న వేదయజ్ఞాధ్యయనైర్న దానైర్న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః, ఏవంరూపశ్శక్య అహం నృలోకే ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర. ౪౮

మా తే వ్యథా మా చ విమూఢభావో దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్, వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం తదేవ మే రూపమిదం ప్రపశ్య. ౪౯

సంజయ ఉవాచ

ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా స్వకం రూపం దర్శయామాస భూయః, ఆశ్వాసయామాస చ భీతమేనం భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా. ౫౦

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౪౭) ఓ యర్జునా! నీవిషయమున ప్రసన్నుఁడనైతిని; నీవు దక్క — యితరులు పూర్వమునం దెప్పుడు చూడనట్టి యీ తేజోమయమును, అనంతమును, ఆద్యమును, ముఖ్యమునునగు విశ్వరూపమును, నాయోగసామర్థ్యముచేత నీకు చూపితిని. (౪౮) ఓ కౌరవశ్రేష్ఠా! వేదములచేతను, యజ్ఞములచేతను, స్వాధ్యాయములచేతను, దానములచేతను, కర్మలచేతను, యుగ్రములగు తపస్సులచేతను యిట్టి నాయొక్క స్వరూపము నీవుదక్క — యొకరికిని మనుష్యలోకమునందు చూచుటకు శక్యముకాలేదు. (౪౯) ఇట్టి నా ఘోరరూపమును చూచి నీవు తత్తరపడకుము. మూఢతను చెందకుము. భయమును వదలి సంతోషముతో నాయొక్క మొదటిరూపమును చూడుము. సంజయుఁడు చెప్పుచున్నాఁడు.—(౫౦) అనిపలికి వాసుదేవుఁ డర్జునునకు తన (పూర్వమందున్న) రూపమును మరల జూపెను. తిరిగి సౌమ్య మగురూపమును ధరించి యీ మహాత్ముఁడు భయపడిన యర్జునునకు ధైర్యము చెప్పెను.

[విశ్వరూపవర్ణనమునందలి యీ ముప్పదియారు శ్లోకములయొక్కయు గీతలయందలి ద్వితీయాధ్యాయమునందున్న ౫-౮, ౨౦, ౨౨, ౨౯, మఱియు ౭౦ శ్లోకములయొక్కయు, ఎనిమిదియవ యధ్యాయమునందలి

అర్జున ఉవాచ.

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన,
ఇదానీమస్మి సంవృత్తః సచేతాః ప్రకృతిం గతః. ౫౧

శ్రీ భగవానువాచ.

§§ సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ,
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః. ౫౨
నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా,
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా. ౫౩
భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున,
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప. ౫౪

[౯, ౧౦, ౧౧, ౨౫ శ్లోకములయొక్కయు, తొమ్మిదవ యధ్యాయమునందలి ౨౦, ౨౧ శ్లోకములయొక్కయు, పదునైదవ యధ్యాయమునందలి ౨-౫ మఱియు ౧౫ శ్లోకములయొక్కయు వృత్తి యొక్కటియె యనఁగా: పదునొకండక్షరములు గల్గిన చరణములు గల్గియున్నవి. మఱియు వానియందు గణములయొక్క నియమము లేనందున కాళిదాసుని కావ్యమందున్న ఇంద్రవజ్ర, ఉపేంద్రవజ్ర, ఉపజాతి, దోధక, శాలిని మొదలగువృత్తములయొక్క దేని ననుసరించిన దని యెన్నుటకు వీలులేదు. అనఁగా: ఈవృత్తరచన యార్షము, అనఁగా: వేదసంహితయందలి "త్రిష్టుప్" వృత్తముయొక్క గతి ననుసరించి చేయఁబడినది. మఱియు నిందుచే గీత మిక్కిలి ప్రాచీనమయినయదని సిద్ధాంతము బలవత్తరమగుచున్నది. గీతారహస్యము పరిశిష్టప్రకరణము పు. ౭౦౬. ౭౦౭ చూడుము.—]

అర్జునుఁడు అడుగుచున్నాఁడు:—(౫౧) ఓ జనార్దనా! నీయొక్క యీ సౌమ్యమును మానుషమును నగురూపమును జూచి యిప్పుడు మనస్సు స్వస్థమగుటచే పూర్వమునందువలె సావధానుఁడనై యున్నాను. శ్రీ భగవంతుఁడు చెప్పుచున్నాఁడు:—(౫౨) నీచే చూడఁబడిన నాయొక్క స్వరూపమును చూచుట మిక్కిలి కష్టము. దేవతలుసైత మీరూపమును జూడవలయు నని యెన్నుదురు. (౫౩) నీవు నన్ను చూచినటుల, వేదములచేత గాని, దానములచే గాని, యజ్ఞములచే గాని, యేవారును నన్ను చూచుటకు వీలులేదు. (౫౪) ఓ యర్జునా! యో పరంతపా!

§§ మత్కర్మకృ న్మత్పరమో మద్భక్త స్సంగవర్జితః,
నిర్వైర స్సర్వభూతేషు య స్స మామేతి పాండవ. ౫౫

యనన్యభక్తిచేమాత్రమే యీరీతిగ నన్ను తెలిసికొనుటయు, నన్ను చూచుటయు, నాయందు ప్రవేశించుటయు సంభవించును.

[భక్తిచేతను పరమేశ్వరుని మొదట తెలిసికొనవలయును. పిదప తుదకు భక్తులకు పరమేశ్వరుని తాదాత్మ్యము కలుగు ననుసిద్ధాంతమే పూర్వమందుర. ఈమతమే ముందు ౧౮. ౫౫ శ్లోకములయందును చెప్పఁబడినది. దానియొక్క స్పష్టీకరణము గీతారహస్యమునందలి ౧౩వ ప్రకరణమునందు (పు. ౫౮౯-౫౯౧) నే చేసితిని చూడుము. ఇప్పుడర్జునునకు సకలగీతార్థసారమును సంక్షేపముగ చెప్పుచున్నాఁడు.—]

(౫౫) ఓ పాండవా! కర్మల నన్నింటిని నాసంబంధమైనవి యనఁగా: పరమేశ్వరునిసంబంధములైనవి యనుబుద్ధితో చేయువాఁడును, మత్పరాయణుఁడును, సంగరహితుఁడును, సర్వభూతములయందును వైరము లేనివాఁడును నగు నాభక్తుఁడు నన్నుఁ బొందుచున్నాఁడు.

[పరమేశ్వరార్పణబుద్ధితో ననఁగా: జగత్తునం దున్నకర్మలన్నియు పరమేశ్వరునివే యనుకొని, వాఁడే నిజముగ కర్తయనియు, కారయిత యనియు; మన మీకర్మలను నిమిత్తమాత్రము చేయుచున్నా మనియు, వాఁడు చేయించుచున్నాఁ డని నిరభిమానబుద్ధితో జగత్తునం దున్న వ్యవహారములను భగవద్భక్తులు చేయవలయు ననిదియె తాత్పర్యము. (పైన ౩౩వ శ్లోకము చూడుము) అనఁగా: వాకర్మలు శాంతికి గాని, మోక్షప్రాప్తికి గాని, ప్రతిబంధకములుగా వని పైశ్లోకమున కర్థమగును. మఱియు నీశ్లోకమునందు గీతాశాస్త్రముయొక్క తాత్పర్య మంతయు నిమిడియున్న దని శాంకరభాష్యమునందును చెప్పఁబడినది. గీతలయం దున్న భక్తిమార్గ మేమియు పని చేయక హరి హరి యని చెప్పునది కాదు గాన, ప్రజ్వల్యమాన మగుభక్తితోడను, నుత్సాహముతోడను, నిష్కామకర్మల నన్నింటిని చేయు మని చెప్పుచున్న దని దీనివలన స్పష్ట మగుచున్నది. నిర్వైరుఁ డనఁగా: సన్న్యాసమార్గీయులు చెప్పినటుల నిష్క్రియుఁ డనునర్థ మిచ్చోట వివక్షితము కా దని వ్యక్తముచేయుటకై 'మత్కర్మకృత్' అనఁగా: కర్మలన్నియు పరమేశ్వరునివి, నావి కా వని తెలిసికొని పరమేశ్వరార్పణబుద్ధితో వానిని

ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే విశ్వరూపదర్శనంనామ
ఏకాదశోఽధ్యాయః. ౧౧.

: చేయుము అని యీ విశేషణముచే కలుపఁబడినది. ఈ విషయమై గీతారహస్యమునందలి పన్నెండవ ప్రకరణమునందు (పు. ౫౪౧-౫౫౦) సవిస్తరముగ విచారణ చేయఁబడినందున యిచ్చో విశేషము చర్చింపఁబడదు.

ఈరీతిగ భగవంతునిచే గానముచేయఁబడిన విశ్వరూపదర్శన మను పేరి పదునొకండవయధ్యాయము సమాప్తమయినది.

ద్వాదశోఽధ్యాయః.

అర్జున ఉవాచ.

ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే,
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః. ౧

పండ్రెండవ యధ్యాయము.

[కర్మయోగసిద్ధికొఱకే యేడవయధ్యాయమునందు జ్ఞానవిజ్ఞానములనిరూపణ మారంభింపఁబడి యెనిమిదవదానియందు నక్షరమును, ననిర్దేశ్యమును నవ్యక్తము నగు బ్రహ్మయొక్క స్వరూపము చెప్పఁబడెను. పిమ్మట తొమ్మిదవయధ్యాయమునందు భక్తియనెడు ప్రత్యక్ష మగురాజమార్గముయొక్క నిరూపణ మారంభింపఁబడి పది పదునొకండవయధ్యాయములయందు తదంతర్గత మగువిభూతివర్ణనమును, విశ్వరూప దర్శనము ననురెండుపాఖ్యానములు చెప్పఁబడినవి. పిదప భక్తితోడను, నిస్సంగ బుద్ధితోడను, నన్నికర్మలను చేయవలయు నని సర్వార్థసారము ననుసేయున దను నొకండవ యధ్యాయము చివర నర్జునున కుపదేశింపఁబడెను. పిదప కర్మ-యోగ సిద్ధికొఱకు, ఏడు, ఎనిమిది యధ్యాయములయందు, శాస్త్రీయవిచారపూర్వకముగ పరమేశ్వరునియొక్క యవ్యక్తస్వరూపమే శ్రేష్ఠ మని నిర్ధరించి యవ్యక్తము యొక్క, లేక యక్షరముయొక్క యుపాసన (౭. ౧౯ మఱియు ౨౪; ౮. ౨౧) చెప్పఁబడినది. మఱి యుక్తచిత్తముతో యుద్ధము చేయు మని (౮-౭) యుపదేశింపఁ బడినది. పిమ్మట తొమ్మిదవ యధ్యాయమునందు వ్యక్తోపాసనారూప మగు ప్రత్యక్ష ధర్మమును చెప్పి సర్వకర్మలను పరమేశ్వరార్పణబుద్ధితో చేయవలయు నని (౯. ౨౭; ౩౪; మఱియు ౧౧. ౫౫) చెప్పఁబడెను. ఈ రెండింటిలోను శ్రేష్ఠమార్గ మేది యనుప్రశ్నయుం గున్నవ్యక్తోపాసన యనునిష్ఠయనను భక్తి యని యర్థము కాని యీభక్తి కేవలము నవిశేషోపాస్యవస్తువులసంబంధమై దనునర్థ మిచ్చట వివక్షితము కాదు గాన, యుపాస్యము, ఒక ప్రతీక మైనను, దానియందు సర్వవ్యాపి యగుపరమేశ్వరుఁడు కలఁడని, భావించి చేయఁబడిన భక్తియే నిజ మగు వ్యక్తోపాసనగ నున్నది. అదియే యీయధ్యాయమున నుద్దేశింపఁబడినది.—]

అర్జునుఁ డడుగుచున్నాఁడు.—(౧) ఇట్లెప్పుడును యుక్తులై యునఁగా:

శ్రీభగవానువాచ.

§§ మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే,
శ్రద్ధయా పరయోపేతాస్తే మే యుక్తతమా మతాః. ౨
యే త్వక్షర మనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే,
సర్వత్రగమచింత్యం చ కూటస్థమచలం ధ్రువమ్. 3
సన్నియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః,
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః ౪
క్లేశోఽధికతరస్తేషా మవ్యక్తాసక్తచేతసామ్,
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే. ౫
యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః,
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే. ౬
తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్,

యోగయుక్తులయి, యేభక్తులు నీయొక్కగాని, యవ్యక్తమైనయక్షరముయొక్క (బ్రహ్మయొక్క) గాని యుపాసన చేయుచున్నారో, వారలలో నుత్తమమైన, (కర్మ-)యోగవేత్త యెవరు? భగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౨) నాయందు మనస్సును నిలిపి యెల్లప్పుడును యుక్తచిత్తులై పరమశ్రద్ధతో నన్నుపాసించువారే యందఱిలోను నుత్తములగుయుక్తులు, అనఁగా: నుత్తమయోగు లని నాయభిప్రాయము. (3) కాని యెవరు, అనిర్దేశ్యము (అనఁగా: ప్రత్యక్షముగ చూపిం పుటకు శక్యముకానిది) నవ్యక్తమును, సర్వవ్యాపియు, నచింత్యమును, కూటస్థమును, (అనఁగా: నన్నింటికిఁ బైకూర్చుండునదియు) నచలమును, నిత్యమును నయిన యక్షరమును (అనఁగా: బ్రహ్మము) (౪) ఇంద్రియముల నన్నింటిని, నిగ్రహించి యంతటను సమబుద్ధిగలవారై యుపాసన చేయుచున్నారో! యా సర్వ భూతములయొక్క హితమునందు రతులు అయినవారును (వారునూడ) నన్నే పొందుచున్నారు.

(౫) (అయినను) వారియొక్క చిత్త మవ్యక్తమునం దాసక్తమగుటచే వారికి మిక్కిలి క్లేశము కలుగును. కారణ మేమన: (దేహధారులును, వ్యక్తులు నగుమనుజులకు) నవ్యక్తోపాసనయొక్క మార్గము కష్టముచె సిద్ధముగ నున్నది. (౬) కాని యెవరు నాయందు సర్వకర్మల నర్పించి మత్పరాయణులు అయి, యనన్య

భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్. ౭

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ,

నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః. ౮

యోగముతో నన్ను ధ్యానించి భజించుచున్నారో (౭) అట్టి మచ్చిత్తులగు లోకుల నో పార్థా! విలంబము చేయక యీమృత్యుమయ మగు సంసారసాగరమునుండి నే నుద్ధరించుచున్నాను. (౮) కావున, నాయందే మనస్సు నుంచుము. నాయందు బుద్ధిని స్థిరము చేసికొమ్ము. అటుల చేసిన పిమ్మట నీవు నాయందే నివసింతువు. దీని యందు సంశయ మేమియు లేదు.

[భక్తిమార్గముయొక్క శ్రేష్ఠత యిందు చెప్పబడినది. రెండవ శ్లోకము [illegible] యోగి [illegible] సిద్ధాంతమును చెప్పి పిదప, మూడవశ్లోకమునందు 'తు' [illegible] యను అవ్యయమును ప్రయోగించి, దానిని [illegible] శ్లోకమును నెకవాక్యము చేసి రెండు శ్లోకములయందును [illegible] నన్నే పొందు చున్నారని చెప్పబడినది. కాని యింతకంటెను వ్యక్తోపాసనయొక్క మార్గము, మిక్కిలి [illegible] ప్రదమని [illegible] శ్లోకమున చెప్పి యారు, ఏడు శ్లోకములయందు [illegible] వ్యక్తోపాసనయొక్క సౌలభ్యమును వర్ణించి యెనిమిదవ శ్లోకమునందు [illegible]" మని యర్జునున కుప దేశించెను. "పదునొకండవ (౧౧) యధ్యాయముకడపట (గీ. ౧౧.౫౫) చేయబడిన [illegible], [illegible] ప్రశ్నగుండా, యిచ్చట దృఢతరం పబడినది." అని యిందలి [illegible]ము. భక్తిమార్గమునందు గల సౌల భ్యము గీతారహస్యమునందలి పదమూడవ ప్రకరణమునందు సవిస్తరముగ విచారింపబడినది. గాన దాని నిచ్చట పునరుక్తము చేయము. అవ్యక్తోపా సన, క్లిష్టమైనదయినను, తుదకును మోక్షప్రదమే యనియు, భక్తిమార్గ మున నైనకర్మలను వదలక, యాకర్మలనే యీశ్వరార్పణబుద్ధితో నవశ్య ముగ చేయవలయు ననియు, భక్తిమార్గీయులు జ్ఞప్తియం దుంచుకొనవలయు ననియు [illegible] శ్లోకమునందు "నాయందు సర్వకర్మలను సన్న్యసించి" యను శబ్దములు ప్రయోగింపబడిన [illegible]మాత్రమే చెప్ప [illegible]. భక్తియోగమునందున్న కర్మలను పూర్తిగ వదల నక్కఱలేదు. ఇంక సేమన: పరమేశ్వరునకు వానిని [illegible]: వానియొక్క ఫలముల నర్పింప

§§ అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరం
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ. ౯
అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ,
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి. ౧౦
అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః,
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్. ౧౧
శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే,
ధ్యానాత్కర్మఫలత్యాగ స్త్యాగాచ్ఛాంతి రనంతరమ్ ౧౨

గలయూ నని, ఇంకి స్పష్టముగునన్నము. నిస్సంగుడైనవాడు "నాకిష్టు(డు" అని భగవంతుడు ఈయధ్యాయముకడపట చెప్పుటయును నిష్కామ కర్మయోగమార్గమును దృఢపఱచుటకే యని తెలిసికొనవలయును. బొత్తుగ కర్మలను వదలుటకొఱకు కాదనియు దీనివలన స్పష్టమగుచున్నది. అది యటు లుండనిమ్ము; భక్తిమార్గముయొక్క సౌలభ్యమును, శ్రేష్ఠత్వమును పతియున సమర్థించి యిప్పుడు పరమేశ్వరునియం దెట్లు చిత్తవృత్తి స్థిరపడుటకు నుపాయములును, సాధనములును నేవియో చెప్పి వానియం దున్న తారతమ్యములనుసైతము స్పష్టపఱచుచున్నారు.—]

(౯) ఇప్పుడు చెప్పినట్లు నాయందు నిశ్చలముగ చిత్తము నుంచుట నీవలన కానిచో ఓ ధనంజయా! అభ్యాసముయొక్క సాహాయ్యముచే నన(గా: పదేపదే ప్రయత్నించి నన్ను పొందవలయు నని యుత్సాహపడుము. (౧౦) అభ్యాసము చేయుటకును నసమర్థుడ వగుదు వేని, నన్ను పొందునిమిత్తములు (శాస్త్రముల యందు చెప్పబడిన జ్ఞాన-ధ్యాన-భజన-పూజనాదులగు) కర్మలను చేయుచుండుము. మదర్థమై నీవు కర్మలను చేసినను సిద్ధి నొందుదువు. (౧౧) కాని దీనిని చేయుటకును నీ వసమర్థుడ వగుదు వేని మద్యోగమును (అన(గా: మదర్పణపూర్వక మగు యేయోగము, (అన(గా: కర్మ-యోగము కలదో దానిని) ఆశ్రయించి, నియతాత్ముడవై (అన(గా: మెల్ల మెల్లగ చిత్తమును నిరోధించుచు) పిదప సర్వకర్మలయొక్క ఫలమును త్యజింపుము. (౧౨) కారణ మేమన: అభ్యాసముకంటె జ్ఞానము మిక్కిలి మంచిది. జ్ఞానముకంటె ధ్యానము మిక్కిలి యోగ్యత(గలది ధ్యానముకంటె కర్మఫలత్యాగము మిక్కిలి శ్రేష్ఠమైనది. మఱియు నీకర్మఫలముయొక్క త్యాగమువలన తర్వాతి వెంటనే శాంతి కలుగును.

[ఈశ్లోకము కర్మ-యోగమును సమర్థించుటకై మిక్కిలి గొప్పది; మఱియు దానియందు భక్తియుక్తమగుకర్మ-యోగము నిరూపించుటను అభ్యాసము, జ్ఞానము, ధ్యానము, కర్మలు మొదలగు గల్గిన సాధనములను చెప్పి, వీనికిని నితర సాధనములకును తారతమ్యమును విచారించి తుదకు కడపటిది యని ౧౨ వ శ్లోకమునందు కర్మఫలత్యాగముయొక్క (అనఁగా: నిష్కామకర్మ-యోగముయొక్క) శ్రేష్ఠత్వము వర్ణింపఁబడినది. నిష్కామకర్మ-యోగముయొక్క యీశ్రేష్ఠత్వ మిచ్చటనే వర్ణింపఁబడలేదు. ఇంక నేమన: పూర్వమున మూఁడవ (౩. ౮), అయిదవ (౫. ౨), ఆఱవ (౬. ౪౬) అధ్యాయములయందును నిట్టి శ్రేష్ఠత్వము స్పష్టముగ వర్ణింపఁబడినది. ఇదనుసారముగనే ఫలత్యాగరూపమైన కర్మ-యోగము సాధించుటకై మిక్కిలిక్కువ సరియని ఉపదేశింపఁబడినది (గీతా. ర. ప్ర. ౧౧-౧, ౧౨-౩ చూడుము.) కాని గీతావ్యాఖ్యాకారులకు ఇట్టి మార్గము లేక ప్రదాయము గలవారికిది విరుద్ధముగ నుండును. కాన వారు ఈ శ్లోకమునందును, ముఖ్యముగ పంద్రెండవ శ్లోకమునందును, సాధ్యపదములయొక్క యర్థమును మార్చుటకు ప్రయత్నించి యున్నారు. కేవల జ్ఞానమార్గీయులు (అనఁగా: సాంఖ్యలగు) టీకాకారులకు, జ్ఞానముకంటె కర్మఫలత్యాగము శ్రేష్ఠ మని నిశ్చయించుట యిష్టము లేదు. కాన జ్ఞానశబ్దము [illegible] జ్ఞానమును గ్రహింపవలయు ననిగాని, లేక కర్మఫలత్యాగముయొక్క ప్రశంస యర్థవాదమని (అనఁగా: స్తుతి యని) [illegible] వారు చెప్పుచున్నారు. అటులే పాతంజలయోగమార్గీయులకు ధ్యానముకంటె కర్మఫలత్యాగము గొప్పది యనినిశ్చయించుట సమ్మతము కాదు. మఱి కేవల భక్తిమార్గీయులకు (అనఁగా: [illegible] దనువారికి) కర్మఫలత్యాగముయొక్క శ్రేష్ఠత్వము ([illegible]) సమ్మతము కాదు. పాతంజలయోగము, జ్ఞానము, భక్తి యను నీ మూఁడుసంప్రదాయములకంటెను వేఱగుసంప్రదాయమును (అనఁగా: గీతయందున్న భక్తియుక్త మగుకర్మయోగసంప్రదాయము) ప్రస్తుతము విచ్ఛేదించి యంతమయినది. కావున నీసంప్రదాయమును ప్రతిపాదించిన, లేక వ్రాసిన టీకాకారులు లేరు. కాన ప్రస్తుతమునందు గీతలపై గాన్పించు వ్యాఖ్యానము లన్నిటియందును కర్మఫలత్యాగముయొక్క శ్రేష్ఠత్వ మర్థవాదాత్మకము (స్తుతి) అనియే నిశ్చయింపఁబడినది. కాని యిది తప్పని

నే తలఁచెద. గీతలయందు నిష్కామకర్మయోగమే ప్రతిపాద్య మని యంగీక
రింపఁబడినచో నీశ్లోకముయొక్క యర్థమువిషయమై ప్రతిబంధక మేమియు
నుండ నేరదు. కర్మను వదలినచో నేమియు నడువ నేరదు. నిష్కామకర్మలను
తప్పక చేయవలయును. అని చెప్పుటయేని స్వరూపముతో కర్మలను
త్యజించు జ్ఞానమార్గమును, లేక యింద్రియములయొక్క వ్యాయామమునే
బోధించు పాతంజలయోగము, లేక సర్వకర్మలను వదలు భక్తిమార్గము నను
నవియే కర్మయోగముకంటె తక్కువ యోగ్యత కల వని నిశ్చిత మగు
చున్నది. నిష్కామకర్మయోగ మీరీతిగ శ్రేష్ఠ మని స్థిరపడినపిదప దాని
యందు నభ్యాసముచే భక్తియుక్తమయిన సామ్యబుద్ధిని సంపాదించు నుపా
యము తెల్పఁగా తెలుపుటయే మిగిలిన పని. దీనికి నభ్యాసము, జ్ఞానము,
ధ్యానము నను వివిధోపాయములు. వీనిలో నభ్యాసము శక్యము కానిచో
జ్ఞాన ధ్యానములలో నొకదాని నైన స్వీకరింపవలయును. ఈ యుపా
యము నాచరించుటకు చెప్పినక్రమమున సులభ మని గీత చెప్పుచు
న్నది. మరియు నివి యన్నియు సాధ్యము కానిచో కర్మయోగము నాచరించుట
తక్క మార్గాంతరము లేదని పంద్రెండవ (౧౨వ) శ్లోకమున చెప్పఁ
బడినది. ఇప్పుడు అభ్యాసమును, జ్ఞానమును, ధ్యానమును శక్యములు గాని
వారికి కర్మయోగము సాధ్య మెట్లగును అని సందేహము వెలువడును.
అప్పుడు కర్మయోగము సర్వులకును సులభ మని చెప్పుటయే నిరర్థక మని
యనేకులకు నిశ్చయింపఁబడినది. దానిని కొంచెము విచారించితిమేని దీని
కంటె మంచి సమాధానము దొరకదని కాన్పించును. కాని పంద్రెండవ శ్లోక
మునందు కర్మఫలత్యాగ మను కర్మసంన్యాసమే చేయుము మని చెప్పలేదు.
ఇఁక నేమన: భగవంతునికి సమర్పించిన కర్మయోగమును మొదట నవ
లంబించి పిదప మెల్ల మెల్లగ నవిరుద్ధమును సిద్ధింపఁజేసికొనవలయు
నని చెప్పఁబడినది. మరియు నిట్లు లభ్యము చేసికొనిన నేమియు నసంగత
ముగ నుండదు. కర్మఫలత్యాగముయొక్క స్వల్పాచరణమే గాక (గీ.
౨. ౪౦) జిజ్ఞాసయైన (గీ. ౬.౪౪ మరియు దానిపైనున్న నాటిప్పణి
చూడుము) గలిగినచో మనుజుడు క్రమముగ పోయినవానివలె తుదకు సిద్ధినిఁ
జెందును అని పూర్వాధ్యాయమునందే చెప్పఁబడినది. కావున కర్మయోగము
నాశ్రయించుట (అనఁగా: నామార్గము నాచరింపవలయు నని మనస్సులో
నుంచుకొనుటయే) యామార్గమునందు సిద్ధిని సంపాదించుకొనుటకు మొదటి

§§ అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ,
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ. ౧౩
సంతుష్ట స్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః,
మయ్యర్పితమనోబుద్ధి ర్యో మద్భక్త స్స మే ప్రియః. ౧౪

సాధనము, లేక మార్గము. మఱియు నీసాధన మభ్యాస, జ్ఞాన, ధ్యానముల కంటె సులభముగా దని యేలను చెప్పును? మఱియు పండ్రెండవ శ్లోకము యొక్క భావార్థము నిదియే. భగవద్గీతలయందే గాక సూర్యగీతలయందు నైతము—

జ్ఞానా దుపాస్తి రుత్కృష్టా కర్మోత్కృష్ట ముపాసనాత్,
ఇతి యో వేద వేదాంతైః స ఏవ పురుషోత్తమః.

"జ్ఞానముకంటె నుపాసన (ధ్యానము) లేక, భక్తి యుత్కృష్టమైన దనియు, నుపాసనకంటె కర్మ — (అనఁగా: నిష్కామ మయినది) శ్రేష్ఠమైన దనియు నీవేదాంతతత్త్వమును తెలిసికొన్నవాఁడే పురుషోత్తముఁ డనఁబడును."—అని చెప్పఁబడినది. (సూర్య గీ ౪. ౭౭) కర్మఫలత్యాగరూపమైనయోగమే (అనఁగా: జ్ఞాన, భక్తియుక్త మయిన నిష్కామకర్మ-యోగమే) యన్నిమార్గములలోను శ్రేష్ఠ మయినది యని భగవద్గీతయొక్క సిద్ధాంతమతము గాన దాని కనుకూలమయినదియే గాక పోషకమును నగు యుక్తివాదము నైతము పండ్రెండవ శ్లోకమునందు చెప్పఁబడిన దని సారాంశము. ఇతరము లగు నేసంప్రదాయములను నిది సంబంధింపనిచో వానిని వదలివేయవలయును; కాని యర్థమును నిష్కారణముగ మార్చఁగూడదు. అది యటు లుండనిమ్ము; కర్మఫలత్యాగము నితరుల శ్రేష్ఠ మని నిశ్చయించి యిప్పు డామార్గమునఁ బ్రవర్తించువానికి (కర్మలను బొత్తిగ వదలువారికి కాదు.) తుదను ప్రాప్తమగు నదియును, శాంతియు నగుస్థితిని వర్ణించి యిట్టి భక్తుఁడే నాకు మిక్కిలి శ్రేష్ఠుఁ డని భగవంతుఁడు కడపట చెప్పుచున్నాఁడు.—]

(౧౩) ఏవారిని ద్వేషింపనివాఁడును, సర్వభూతములయందును మిత్రభావముతో సంచరించువాఁడును, దయగలవాఁడును, మమత్వబుద్ధియు, నహంకారమును లేనివాఁడును, సుఖదుఃఖములు సమానముగ నున్నవాఁడును, క్షమ గలవాఁడును, (౧౪) ఎల్లప్పుడు సంతుష్టుఁడును సంయమము గలవాఁడును, దృఢనిశ్చయము గలవాఁడును, నాయం దుంపఁబడిన మనోబుద్ధులు గలవాఁడును

యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః,
హర్షామర్షభయోద్వేగై ర్ముక్తో యస్స చ మే ప్రియః. ౧౫
అనపేక్షశ్శుచి ర్దక్ష ఉదాసీనో గతవ్యథః,
సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః. ౧౬
యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి,
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః. ౧౭
సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః,
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగవివర్జితః ౧౮
తుల్యనిందాస్తుతి ర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్,
అనికేతః స్థిరమతి ర్భక్తిమాన్ మే ప్రియో నరః. ౧౯

యగు నాకు భక్తుఁడును నగు(కర్మ-)యోగి నాకు మిక్కిలి ప్రియుఁడు. (౧౪) ఎవరిని లోకులు వ్యాకులపెట్టరో, లోకుల నెవఁడు వ్యాకులపెట్టఁడో యట్టి వాఁడును, హర్షము, క్రోధము, భయము, విషాదము ననువానిచే వికారము నొందనివాఁడును నాకు ప్రియుఁడు. (౧౫) నిరపేక్షుఁడును, శుచియును, దక్షుఁడును(అనఁగా: నేకార్యమునం దాలస్యము లేక చేయువాఁడును)- ఫలవిషయమై యుదాసీనుఁడు- ఎవరిని యేవికారమును చలింపచేయ నేరదో మఱియు నెవఁడు కామ్యఫలములయొక్క యారంభముల నన్నింటిని యనఁగా: నుద్యోగముల నన్నింటిని వదలెనో యట్టి నాభక్తుఁడు నాకిష్టుఁడు. (౧౬) ఎవఁడు (దేనివిషయమున నైనను) ఆనందము నొందఁడో, ద్వేషింపఁడో, శోకింపఁడో, యిచ్ఛగింపఁడో, శుభాశుభములను (కర్మఫలములను) వదలినాఁడో యట్టిభక్తి గలిగినపురుషుఁడు నాకిష్టుఁడు (౧౭) శత్రువులును, మిత్రులును, మానావమానములును, శీతోష్ణములును, సుఖదుఃఖములును నెవరికి సమానములుగ నుండునో, ఎవరికి దేనియందును నాసక్తి లేదో, (౧౮) నిందాస్తుతులు రెండును నెవరికి సమానము లైనవో, మితభాషి యెవఁడో, సంప్రాప్త మయినదానిచేతనే సంతుష్టుఁ డగువాఁ డెవఁడో, చిత్తము స్థిరమయినది యగుటచే నెవఁ డనికేతుఁడో (అనఁగా: నెవనియొక్క కర్మఫలాశారూపమైననివాస మెచ్చటను లేదో) యట్టిభక్తి గలపురుషుఁడు నాకిష్టుఁడు.

[అనికేతశబ్దము గృహస్థాశ్రమమును వదలి, సన్న్యసించి, బిచ్చ మెత్తుకొనుచు, మఠములలో నుండుయతులను వర్ణించినప్పుడును ననేకస్థలము

యందు ప్రయోగింపఁబడుచున్నది. (మను. ౬. ౨౫. చూడుము) దాని కిల్లులేనివాఁ డనిభావార్థము. కాని యీయధ్యాయమునం దున్న 'నిరగ్నిః', 'సర్వారంభపరిత్యాగీ' 'అనికేతః' అను పదములను నితరస్థలములయం దున్న “త్యక్తసర్వపరిగ్రహః” (౪. ౨౧) 'వివిక్తసేవీ' (౧౮. ౫౨) మొదలగు శబ్దములంబట్టి 'ఇల్లు వాకిలి వదలి యడవులకు పోవలెను' అను మతములలో నుండి జీవితకాలమును గడుపువాఁ డని సన్న్యాసమార్గమునం దతి ముఖ్య విషయమే గీతలయందుఁ బ్రతిపాదింపఁబడిన దని సన్న్యాసమార్గీయు లగు టీకాకారులు చెప్పిరి. [illegible] సందర్భములయం దున్న శ్లోకములను [illegible]; కాని యీ కేవలసన్న్యాస పర మగునట్టియు సన్న్యాసమార్గమునకు [illegible] గ్రహించినను గీతా వాక్యములకు [illegible] కాదు. కాని యేమన: నిరగ్నియు, నిష్క్రియుఁడు నగుట గీతానుసారముగ నిజమగు సన్న్యాసము కాదు. ఫలాశను మాత్రమే వదలవలయును కాని కర్మమును వదలరాదను. అని గీతయొక్క [illegible] సిద్ధాంతము [illegible] పలుమార్లు చెప్పఁ బడియే యున్నది. (గీ. ౬. ౧; ౧౮. ౧, ౨ చూడుము) కావ 'యనికేత' పదమునకు “ఇల్లు వాకిలి వదలిన” [illegible] యర్థము చేసికొనరాదు. గీతలయం [illegible] యర్థము చేసికొనవల యును. గీ. ౪. ౨౦ శ్లోకము [illegible] కర్మఫలము నాశ్రయింపని పురుషు నకే “నిరాశ్రయుఁడు” అను విశేషణము ప్రయోగింపఁబడినది. గీతా. ౬. ౧ శ్లోకమునందు “అనాశ్రితః కర్మఫలం” అను శబ్దములను నాయర్థ మందే ప్రయోగింపఁబడినవి. “ఆశ్రయము, నికేతము” అను శబ్దములకు [illegible] నొకటే యర్థము. కావున యనికేతుఁ డనఁగా, గృహాదార లను వదలినవాఁ డని యర్థము [illegible] గృహాదారాదులయందు మగ్న ముగాని మనస్సుగలవాఁ డని [illegible]. “ఏమాయొక్క సమారంభ ములు ఫలాశారహితములో వానికర్మలు [illegible] దగ్ధము లగుచున్నవి” (గీ. ౪. ౧౯) అను శ్లోకములో [illegible] ననఁగా : “కామ్యము లగు నారంభములను (అనఁగా : కర్మలను) విడచువాఁడు.” అని యర్థము కావింపవలసివచ్చును. ఇది. గీ. ౧౨. ౧౬ మరియు ౧౪. ౨౫, [illegible] శ్లోకములయందు సిద్ధమగుచున్నది. కావున గృహాదారాదులయందును, లేక జగత్తునందలి యితరవ్యవహారములయందును నున్న [illegible]ముగలవారికి

§§ యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే,
శ్రద్దధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః. ౨౦

వానిమూలమున [illegible] గలుగుచున్నది. కాన నివిషయముల యన్నింటి యందు [illegible] చిత్తమును [illegible] దనిమాత్రమే గీత చెప్పుచున్న దనియు మనస్సుయొక్క యీవైరాగ్యస్థితిని చూపుటకే గీతల యందు "అనికేతః, సర్వారంభపరిత్యాగీ" మొదలగుశబ్దములు స్థితప్రజ్ఞుని యొక్క [illegible] యతుల యొక్క [illegible] కర్మత్యాగము [illegible] సన్న్యాసులయొక్క వర్ణనల [illegible] ప్రయోగింపబడినవనియు, నంత మాత్రముచే కర్మత్యాగరూప [illegible] మే గీతలయందు ప్రతిపాద్యమని చెప్పుట న్యాయముకాదనియు, కారణ మేమన: వైరాగ్య బుద్ధి [illegible] వైరాగ్య [illegible] నిశ్చయముగా [illegible] బుద్ధిచేత [illegible] ఫలాశ [illegible] ప్రాప్తమగుకర్మల నన్నింటిని [illegible] గీతలయొక్క [illegible] మగుసిద్ధాంత మని [illegible] 'అనికేత శబ్దము' [illegible] గీతలలో వచ్చినచో నంత మాత్రమున [illegible] కర్మసన్న్యాసమే గీతలయందు ప్రతిపాదింపబడిన దని చెప్పరాదు.—]

(౨౦) [illegible] చెప్పబడిన యీయమృతతుల్య మగుధర్మమును మత్పరు లగుచు శ్రద్ధతో నాచరించుభక్తులు నాకు మిక్కిలి యిష్టు లగుచున్నారు.

[భక్తుడు [illegible] జ్ఞానియగువాడు శ్రేష్ఠుడు [illegible] పూర్వమందున్నవర్ణ నను (గీ. ౭. ౧౭; ౬. ౪౭) [illegible] భగవంతుడు, పరమభగవద్భక్తుడగుకర్మయోగి, [illegible] నిని యీశ్లోకమునందు వర్ణించి చెప్పెను. గీ. ౯. ౨౯ [illegible] శ్లోకము [illegible] భగవంతుడే "నాకెల్లరును సమా నులే, ఒకడు ద్వేష్యుడనియు, [illegible] ప్రియుడనియు భేదములేదు." అని చెప్పినాడు. పైకి [illegible] బుద్ధియుగము [illegible] గాని, సగుణోపాసనము గాని, భక్తిమార్గము గాని [illegible] మనది యొకవర్ణన మని [illegible] తాత్పర్య [illegible] కర్మవిపాకదృష్టిచే గాని చెప్పఁ* బడిన దని [illegible] యీవిరోధ [illegible] గీతారహస్య

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే భక్తియోగో నామ
ద్వాదశోఽధ్యాయః. ౧౨

: మునందలి పదమూఁడవ (౧౩వ) ప్రకరణమునకు కడపట (పు. ౫౯౧-
: ౫౯౨) యీవిషయమై చేయఁబడిన వివేచనము చూడుము —]

ఈరీతిగ భగవంతునిచే గానము చేయఁబడిన భక్తియోగమను పేరి పండ్రెండవయధ్యాయము సమాప్తమయినది.

త్రయోదశోఽధ్యాయః.

పదమూఁడవ యధ్యాయము.

[అనిర్దేశ్యుఁడును, నవ్యక్తుఁడు నగు పరమేశ్వరుని బుద్ధియందు చింతించుటచేఁ దుదకు మోక్షము లభించుట నిజమయినను దానికంటె శ్రద్ధతో పరమేశ్వరునియొక్క ప్రత్యక్షమును, వ్యక్తము నగు స్వరూపమును భజించి పరమేశ్వర బుద్ధితో సర్వకర్మలను చేయుచుండుటచే నామోక్షమే సులభోపాయముగ లభించు నని పైయధ్యాయమునందు సమర్థింపఁబడినది. కాని యేడవ యధ్యాయమున జ్ఞానవిజ్ఞానములను చెప్పుటకు నారంభించుట యింతమాత్రముచేతనే సమాప్తము కాదు. పరమేశ్వరుని పూర్ణముగఁ దెలిసికొనుటకు బాహ్యసృష్టియొక్క క్షరాక్షరవిచారమువలెనే, మనుష్యునియొక్క శరీరమును, ఆత్మను, లేక క్షేత్రమును, క్షేత్రజ్ఞుని విచారింపవలసియున్నది. అటులే జడప్రకృతివలన వ్యక్తపదార్థము లన్నియు నిర్మింపఁబడుచున్న వని సామాన్యముగఁ దెలిసినను ప్రకృతియొక్క యే గుణముచే నిది యంతయు బయలువెడలుచున్నదో, దానియొక్క క్రమ మేదియో, చెప్పవలెనేగాని జ్ఞానవిజ్ఞానములయొక్క నిరూపణము పూర్తిగఁ గానేరదు. కావున పదమూఁడవ యధ్యాయమునందు మొదట క్షేత్రక్షేత్రజ్ఞవిచారమును, పిదప నాలుగధ్యాయములయందును గుణత్రయవిభాగమును చెప్పి పదునెనిమిదియవ యధ్యాయమున మొత్తముపై నున్న విషయము లన్నియు నుపసంహరింపఁబడినవి. కడపటి యీ అధ్యాయములును స్వతంత్రములైనవి కావనియు, కర్మయోగసిద్ధికొఱకు నేడవయధ్యాయమున నారంభింపఁబడిన జ్ఞానవిజ్ఞానములనిరూపణము పూర్ణముగ నీయీ అధ్యాయములయందును చేయఁబడిన దనియు నిందలి సారాంశము. (గీతార. ప్ర. ౧౪. పు. ౬౩౨-౬౩౪ చూడు) గీతలయొక్క యనేకపుస్తకములయం దీపదమూఁడవయధ్యాయారంభమున "అర్జున ఉవాచ — ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ, ఏతద్వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ" — అను శ్లోకము వ్రాయఁబడియున్నది. "అర్జునుఁ డడుగుచున్నాఁడు. ప్రకృతిని,

శ్రీభగవానువాచ.

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే,
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః. ౧
క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత,
క్షేత్రక్షేత్రజ్ఞయో ర్జ్ఞానం యత్తజ్జ్ఞానం మతం మమ. ౨

పురుషుని, క్షేత్రమును క్షేత్రజ్ఞుని, జ్ఞానమును, [illegible] నేమియో [illegible] యని కోరి [illegible] అని యర్థము. కాని క్షేత్రక్షేత్రజ్ఞ విచారము [illegible] యీశ్లోకము [illegible] శ్లోకమును ప్రక్షిప్తమనుచున్నారు. అట్లు కాని [illegible] శ్లోకముల యొక్క సంఖ్య [illegible] నేడు వందలకంటె [illegible] శ్లోకమును ప్రక్షిప్తమని తలంచియే [illegible] మును గావించితిని.—]

శ్రీ [illegible] చెప్పుచున్నారు.—(౧) ఓ కౌంతేయా! యీశరీరమే క్షేత్రమని చెప్పఁబడు [illegible] క్షేత్రజ్ఞుఁడని యీశాస్త్రము [illegible] (౨) [illegible] సర్వక్షేత్రములయం దున్న క్షేత్రజ్ఞుఁడను నేనే, [illegible] క్షేత్రక్షేత్రజ్ఞుల [illegible] జ్ఞానమే నాయొక్క (పరమేశ్వరుని యొక్క) [illegible]

[మొదటిశ్లోకమున [illegible] క్షేత్ర క్షేత్రజ్ఞుల [illegible] చెప్పఁబడినది; రెండవశ్లోకము [illegible] "పరమేశ్వరుఁడ నైన నేను, లేక [illegible] బ్రహ్మ [illegible] కలను" అని క్షేత్రజ్ఞునియొక్క స్వరూపము చెప్పఁబడినది. రెండవశ్లోకమునం దున్న [illegible] క్షేత్రజ్ఞుఁడే గాక క్షేత్రము సయితము నేనే [illegible] కాని మేమన: క్షేత్రము, లేక శరీరమే పంచమహాభూతములచే [illegible] ప్రకృతి నుండి [illegible] ప్రకృతి పరమేశ్వరునియొక్క [illegible] విభూతియే యని, వేదము, [illegible] వ్యాఖ్యానములయందు [illegible] బడినది. (౭. ౪; ౮. ౪; ౯. ౮ చూడుము) క్షేత్రము లేక శరీర మిట్లు పంచమహాభూతములు

§§ తత్ క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్,
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ౩
ఋషిభిర్బహుధా గీతం ఛందోభిర్వివిధైః పృథక్,
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః. ౪

యందుండి యుత్పన్నమయినందున క్షరాక్షరవిచారమునందు క్షరమని చెప్పబడినదానియందే క్షేత్రమును జేరుచున్నది. మఱియు క్షేత్రజ్ఞుడన పరమేశ్వరుండే కావున క్షరాక్షరవిచారమువలెనె క్షేత్రక్షేత్రజ్ఞవిచారము నైనను పరమేశ్వరునియొక్క జ్ఞానమున కొక్కభాగమై యున్నది. (గీతార. ప్ర. ౧౪౧, ౧౪౫, ౧౪౯ చూడుడు) ఈయభిప్రాయమునే మనస్సున నిడికొని రెండవ శ్లోకమునకొందరు "క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క జ్ఞానమే నాయొక్క (పరమేశ్వరునియొక్క) జ్ఞానము" అనువాక్యము ప్రయోగింపబడినది. అద్వైతవేదాంతము నంగీకరింపనివారు "క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి" యనువాక్యమును ఉపయోగించి "క్షేత్రజ్ఞుడను పరమేశ్వరుండను" [illegible] మీవాక్యముచే [illegible] ప్రతిపాదింపఁబడెనని చెప్పుదురు; మఱికొందఱు నాయొక్క (మమ) యనుపదమును జ్ఞానశబ్దముతో నన్వయింపక మతము (అంగీకరింపఁబడినది) అనుశబ్దముతో నన్వయించి "దీనియొక్క జ్ఞానమునే, నేను జ్ఞానమని యెన్నుచున్నాను" అని యర్థమును చేయుచున్నారు. కాని యీయర్థము సరియైనదికాదు. దేహమునందు వసించు నాత్మను (అధ్యాత్మము) నేనే యగుదును. "లేక పిండమందున్నదే బ్రహ్మాండమందును కలదు" అని యీయిరువది యధ్యాయారంభమునందే వర్ణింపఁబడినది. ఏడవ అధ్యాయమునను క్షేత్రము నాయొక్క పరాప్రకృతి (౭. ౫) అని చెప్పఁబడినది. పిమ్మట నీయధ్యాయమునందున్న ౨౨, ౩౧ శ్లోకములయందును నటులనె చెప్పఁబడినది. అని యట్లుండనిమ్ము; ఇప్పుడు క్షేత్రక్షేత్రజ్ఞవిచారము నెవ్వరెవ్వరు చేసినదియును చెప్పుచున్నాడు-]

(౩) క్షేత్రమనఁగా: నేమియో నది యెట్టిదియో, దానివికార మెద్దియో, దానియందున్ను దేనినుండి యేది యుత్పన్నమగుచున్నదియో యటులే క్షేత్రజ్ఞుఁడెవఁడో, యాతనిసామర్థ్య మేమియో నేను సంక్షేపముగఁ జెప్పుచున్నాను వినుము. (౪) అనేకవిధములుగ వివిధములగు ఛందస్సులచేతను కార్యకారణ

రూప మగు హేతువుల చూపించి పూర్ణముగ నిశ్చయింపఁబడిన బ్రహ్మసూత్రముల యందలి పదముల చేతను వివిధముగ గానము చేయఁబడినది.

[ఈశ్లోకమునం దున్న బ్రహ్మసూత్ర శబ్దముచేఁ బ్రస్తుతమం దున్న వేదాంతసూత్రములు నిర్దిష్టమైన వని గీతారహస్యమునందలి పరిశిష్టప్రకరణమునందు నేను సవిస్తరముగ నిరూపించితిని. (గీతార. పు. ౭౨౫,౭౨౯-౭౩౫, ౭౩౯ చూడు) ఉపనిషత్తు లొకఋషికృతములగు గ్రంథములు కావు. అనేక ఋషులచే ననేక కాలములయందును ననేకస్థలముల యందును నధ్యాత్మవిచారసంబంధములో స్ఫురించినవిచారములు పరస్పరసంబంధము లేక యుపనిషత్తులయందు చేర్పఁబడినవి. కావున నుపనిషత్తులు సంకీర్ణముగ నున్నట్లును ననేకస్థలములయందు పరస్పరవిరుద్ధములుగ నుండునట్లును కానవచ్చుచున్నవి. పైశ్లోకముయొక్క ప్రథమపాదమునం దున్న 'వివిధ' 'పృథక్' అను శబ్దము లుపనిషత్తులయొక్క యీసంకీర్ణస్వరూపమునే యుద్దేశించి ప్రయోగింపఁబడినవి. ఉపనిషత్తు లీరీతి సంకీర్ణములును పరస్పరవిరుద్ధములు నగుటచే వానియం దున్నసిద్ధాంతమున నేకవాక్యత కలుగఁజేయుటకై బాదరాయణుల వారు బ్రహ్మసూత్రములను, లేక వేదాంతసూత్రములను రచించిరి. వానిలో నుపనిషత్తులయం దున్న విషయముల నన్నింటిని విచారించి ప్రతివిషయమునకు నన్ని యుపనిషత్తులలో నుండియు నొకసిద్ధాంతమే చేయవలసినదియు, సప్రమాణముగ కార్యకారణాదిరూప హేతువులను నిరూపించి పూర్ణముగ సిద్ధాంతము చేయఁబడినది. అనఁగా: నుపనిషత్తులయందలి రహస్యము తెలియుటకై వేదాంతసూత్రము లత్యావశ్యకము లగును. కావ నీశ్లోకమునందు రెండును నుల్లేఖింపఁబడినవి. బ్రహ్మసూత్రముల యందలి రెండవ యధ్యాయముయొక్క మూఁడవపాదమున మొదటిపదునారుసూత్రములయందును క్షేత్రమును, పిదప పాదసమాప్తిపర్యంతము క్షేత్రజ్ఞుఁడును విచారింపఁబడిరి. బ్రహ్మసూత్రములయం దీవిచారముండుటవలన వానికి శారీరసూత్రములు అనఁగా: శరీరమును లేక క్షేత్రమును విచారించుసూత్రము లని చెప్పుచున్నారు. అది యట్లుండనిమ్ము; క్షేత్రక్షేత్రజ్ఞవిచారము నెవ రెవరు చేసిరో చెప్పఁబడినది. ఇప్పుడు క్షేత్ర మనగా నేమియో చెప్పుచున్నాఁడు—].

§§ మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవ చ,
ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః. ౫
ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః,
ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్. ౬

(౫) పృథివ్యాది (స్థూలములయిన) పంచమహాభూతములును నహంకారము బుద్ధి(మహాన్)యు నవ్యక్తము (ప్రకృతి) అటులె పది (సూక్ష్మములగు) యింద్రియములును, మనస్సనునది యొకటియు, పంచేంద్రియములయొక్క (శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము ననుసూక్ష్మములగు) నైదువిషయములును, (౬) ఇచ్ఛయు, ద్వేషము, సుఖము, దుఃఖము, సంఘాతము, చేతన (ప్రాణాదులయొక్క వ్యక్తమగువ్యాపారము) ధృతి (ధైర్యము) అను (౩౧) తత్త్వములయొక్కయు) సముదాయము సవికారముగ క్షేత్రమని చెప్పఁబడినది

[క్షేత్రమనఁగను దానియొక్క వికారములనఁగను నిలక్షణము చెప్పఁబడినది. అయిదవశ్లోకమునందు సాంఖ్యులయొక్క యిరువదియైదుతత్త్వములలోను, పురుషుని దక్క, మిగిలిన యిరువదినాలుగుతత్త్వములును చెప్పఁబడినవి. ఈయిరువదినాలుగుతత్త్వములయందే మనస్సును జేరును గాన నిచ్ఛయు ద్వేషము మొదలగాఁగల మనోధర్మములను వేఱుగఁ జెప్పవక్కఱలేకుండెను. కాని కాణాదులయొక్క మతమునందు నివన్నియు నాత్మసంబంధమయినవి. ఈమతము స్వీకరింపఁబడునేని యీగుణములు క్షేత్రమునందు జేరునా? యని శంక గలుగును. కావున క్షేత్రశబ్దమునకు నిస్సందిగ్ధముగ వ్యాఖ్యానము చేయుటకై క్షేత్రమునందే యిచ్ఛాద్వేషాది ద్వంద్వములకు నిచ్చో స్పష్టముగ సమావేశము చేయఁబడినది. దానియందే ధైర్యాధైర్యాది యితర ద్వంద్వములలక్షణమును జేరును. అన్నిఁటియొక్క సంఘాతము (అనఁగా: సముదాయము) క్షేత్రముకంటె స్వతంత్రకర్త గాదని నిరూపించుటకు నవి క్షేత్రములో లెక్కపెట్టఁబడినవి. చేతనాశబ్దమునకే యనేకస్థలములయందు చైతన్యమని యర్థము కలదు. కాని ప్రకృతమందు చేతన యనఁగా: జడదేహమునందలి ప్రాణాదులయొక్క దృగ్గోచరము లగువ్యాపారములు. లేక బ్రతికియుండుట యను చేష్ట యనిమాత్రమే యర్థము వివక్షితమైనదని, జడమునందీచేతన దేని నుండి యుత్పన్నమగుచున్నదో యట్టిచిచ్ఛక్తి చైతన్యము క్షేత్రజ్ఞరూప

అమానిత్వ మదంభిత్వ మహింసా క్షాంతి రార్జవమ్,
ఆచార్యోపాసనం శౌచం స్థైర్య మాత్మవినిగ్రహః. ౭

ఇంద్రియార్థేషు వైరాగ్య మనహంకార ఏవ చ,
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనమ్. ౮

అసక్తి రనభిష్వంగః పుత్రదారగృహాదిషు,
నిత్యం చ సమచిత్తత్వ మిష్టానిష్టోపపత్తిషు. ౯

[... మగా క్షేత్రమునకంటె భిన్నముగా నున్నదని పైన ఐదవ శ్లోకమునందు చెప్పబడెను. [illegible] (౧౩-౩౩) వ్యాఖ్యానము చేయబడెను. ఆ శ్లోకమునందలి 'సంఘాతః' యను పదమునకు "ఇవన్నియు కలసి యేర్పడిన సముదాయము" అని యర్థము. గీతారహస్యమునందలి [illegible] ప్రకరణము యొక్క [illegible] విచారము చేయబడినది. (పు. ౧౯౧-౧౯౨-౧౯౩ [illegible] క్షేత్రక్షేత్రజ్ఞ [illegible] : [illegible] మని మొదట [illegible], పిదప క్షేత్రజ్ఞ [illegible] : [illegible] విచారింపబడినది. ఇప్పుడు [illegible] జ్ఞానము [illegible] యొక్క స్వరూపము [illegible] చెప్పుచున్నారు; పిదప జ్ఞేయము యొక్క [illegible] చెప్పబడెను. [illegible] ములను [illegible] క్షేత్రక్షేత్రజ్ఞ జ్ఞానమే [illegible] మేమన : క్షేత్రక్షేత్రజ్ఞయో ర్జ్ఞానం [illegible] చెప్పబడినది. [illegible] క్షేత్రక్షేత్రజ్ఞుల యొక్క జ్ఞానమే [illegible]. ఆత్మస్వరూపమే [illegible] శ్లోకములలో [illegible] చెప్పబడినది. [illegible] నాలుగు [illegible] చెప్పెదను.—]

(౭) మానము లేకుండుట, దంభము లేకుండుట, అహింస, క్షమ, సరళత్వము, గురుసేవ, శుచిత్వము, స్థైర్యము, మనోనిగ్రహము, (౮) ఇంద్రియముల విషయములయందు విరక్తి, అహంకారము లేకపోవుట, జన్మము, మృత్యువు, జర, వ్యాధి, దుఃఖము అనునవి [illegible] దోషము లని యెన్నుకొనుటయు(?), (౯) (కర్మలయందు) అనాసక్తియు, భార్యాపుత్రులు, గృహము లోనగువాని యందు లంపటుడు కాకుండుట, ఇష్టమైనను అనిష్టమైనను, ప్రాప్తమయినను

మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ,
వివిక్తదేశసేవిత్వ మరతి ర్జనసంసది. ౧౦
అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థ దర్శనమ్,
ఏతత్ జ్ఞానమితి ప్రోక్త మజ్ఞానం యదతో௨న్యథా. ౧౧

నొకవిధముననే యుండు చిత్తవృత్తి నుండుట (౧౦) నాయందు ననన్యభావముచే వ్యభిచరింపని భక్తియు ఏకాంతమైన ప్రదేశమునం దుండుట సామాన్య జనులయొక్క సమూహమును కోరకుండుట. (౧౧) అధ్యాత్మజ్ఞానము నిత్యమనుకొనుట, తత్త్వజ్ఞానముయొక్క సిద్ధాంతమును పరిశీలించుటయును ననునవి జ్ఞానమని చెప్పఁబడుచున్నవి. ఇవిగాక మిగిలినది యజ్ఞానమై యున్నది.

[క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క జ్ఞానమును ప్రకృతిపురుషులసంబంధమైన వివేకములన గీరి జ్ఞానమని సాంఖ్యులమతము ఇదియే యీయధ్యాయమునం దిదివఱకు చెప్పఁబడినది. (౧౩. ౧౯–౨౩; ౧౪.౧౯). అటులె "అవిభక్తం విభక్తేషు" అనియు జ్ఞానస్వరూపమనెడు వ్యాపకమగులక్షణము [illegible] యీయధ్యాయమున (౧౮. ౨౦) చెప్పఁబడినది. కాని క్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానము [illegible] మానసికమున నున్నదని బుద్ధిచే తెలిసికొనుట [illegible] మోక్షశాస్త్రమునకు విపక్షితము కాదు. [illegible] ముయొక్క పరిణామము [illegible] నాజ్ఞాన మపూర్ణమైనది. లేక యు [illegible] శాస్త్రముయొక్క సిద్ధాంతము. కావున జ్ఞానమనగా [illegible] తెలిసికొనుట యనఁదగదు. మానము, దంభము, [illegible], అహింస, అనాసక్తి, సమబుద్ధి మొదలగునవి పైని యయిదుశ్లోకములయందు చెప్పఁబడిన యిరువదిగుణములును మనుష్యునియొక్క శరీరమునందు కొన్పించునేని యదే జ్ఞానమని చెప్పవలయునని జ్ఞానముయొక్క వ్యాఖ్యానము పై శ్లోకములయందు చేయఁబడినది. (గీతార. ప్ర. ౯. పు. ౩౬౦. మరియు ౩౩౯ చూడుము) పదియవ శ్లోకమునందు, వివిక్తప్రదేశమునం దుండుట, మరియు జనసమూహములు నచింపకఁబోవుట యని [illegible] చెప్పవలసినయంశములనుబట్టి సన్న్యాసమార్గమే గీతలో నుద్దేశింపఁబడినదని, సమర్థించుటకు కొందరు ప్రయత్నించుచున్నారు; కాని యీ [illegible] సత్యము కాదు. [illegible] యుక్తమైనదికాదని పూర్వము [illegible] నేను చెప్పియున్నాను (గీ. ౧౨.౧౯ పై

జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యద్జ్ఞాత్వాఽమృతమశ్నుతే,
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే. ౧౨
సర్వతః పాణిపాదం తత్సర్వతోఽక్షిశిరోముఖమ్,
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి. ౧౩
సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్,
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ. ౧౪

వాటిప్పణిని, గీతారహస్యము పు. 3౯౯ చూడుము) జ్ఞానమనఁగా నేమియో యింతవఱకు చెప్పబడినది. [illegible] జ్ఞానము అనఁగా దారాపుత్త్రములు లేక లోకులయొక్క సముదాయము [illegible] దనాసక్తి యనువిష యమై, యేవివాదమును లేదు. ఈజ్ఞానము గల్గినపిదప నియనాసక్తబుద్ధి చేతనే దారాపుత్త్రాదులవిషయమున [illegible] అనిగాని, లేక గృహము [illegible] జగత్తుయొక్క వ్యవహారము నాచ రింపవలదని గాని [illegible] కేవలము జ్ఞానముయొక్క వ్యాఖ్యానముచేత [illegible] సిద్ధాంతమును చేయుట న్యాయము కాదు. కొందఱు మనుష్యులు [illegible] పలుతావులలో జ్ఞానికర్మలనే లోకసంగ్రహము [illegible] అని చెప్పి, [illegible] తనయొక్క [illegible] (గీ. 3. ౧౯-౨౬; ౪. ౧౪) [illegible] జగత్తుయొక్క వ్యవహారము కేవలము [illegible] సమర్థరామదాసుగారిచరిత్రవల్ల స్పష్టమగును. (దాసబోధ ౧౯. ౬. ౨౯ మఱియు ౧౯. ౯. ౧౧ చూడుము.) ఇది జ్ఞానముయొక్క లక్షణము. ఇప్పుడు జ్ఞేయముయొక్క స్వరూపమును చెప్పుచున్నాఁడు.—]

(౧౨) (ఇప్పుడు) దేని నెఱిఁగిన నమృతము (మోక్షము) లభించుచున్నదో దానిని (నీకు) చెప్పుచున్నాను. అది యనాది (అన్నిఁటికి) పరముగనున్న బ్రహ్మ మగును. అది సత్తని చెప్పుటకుగాని యసత్తని చెప్పుటకుగాని సాధ్యముగాదు. (౧౩) దానికి నన్నివైపులను హస్తపాదము లున్నవి; అన్నివైపులను నేత్రములును, శిరస్సులును, ముఖములును కలవు. అన్నివైపులను శ్రోత్రములుగలవు. అదియే యీలోకమునం దంతటను వ్యాపించియున్నది. (౧౪) (దానియందు సర్వేంద్రి

బహిరంతశ్చ భూతానామచరం చరమేవ చ,
సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్. ౧౫
అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్,
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ. ౧౬
జ్యోతిషామపి తజ్జ్యోతి స్తమసః పరముచ్యతే,
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య ధిష్ఠితమ్. ౧౭

యములసంబంధమయిన గుణములయొక్క యాభాసము కలదు. అయినను దానికి నేయింద్రియమును లేదు. అది యసక్తమయినది. వేఱుగ నుండియును, సమస్తమును ధరించును. నిర్గుణముగ నుండియు గుణముల నుపయోగించును. (౧౫) అది సర్వభూతములయొక్క లోపలను, వెలుపలను నుండును. అచరమును చరమును నైనది. సూక్ష్మమగుటచే నవిజ్ఞేయమైనది. దూరమున నున్నను సమీపమునందె యుండును. (౧౬) (తత్త్వతః) అది నిజముగ నవిభక్తమైనది. అఖండమయినది. (అయినను) సర్వభూతములయందును నానాత్వముచే వేఱువేఱైనదానివలె నున్నది. మఱియు సర్వభూతములను ధరించును. సంహరించును. ఉత్పన్నము చేయునదియును నదియే యనియెఱుంగవలయును. (౧౭) దానినే తేజస్సులకు తేజస్సనియు, అంధకారమునకు పరముగనున్నదనియుఁ జెప్పుచున్నారు. జ్ఞానమును తెలిసికొనదగినదియు (జ్ఞేయము) జ్ఞానగమ్యమును, అనఁగా: జ్ఞానముచేతనే తెలియునదియును నదియే యగుటచే అందఱిహృదయములయందును నదియే యధిష్ఠించి యున్నది.

[అచింత్యము, నక్షరము నగుపరబ్రహ్మముయొక్క (అనఁగా: దేనిని క్షేత్రజ్ఞుఁడని, పరమాత్మయని చెప్పుచున్నారో (గీ. ౧౩. ౨౨) దానియొక్కయే) వర్ణనము నెనిమిదియవ యధ్యాయమునం దున్న అక్షరమగు బ్రహ్మయొక్క వర్ణనమునకు (గీ. ౮. ౯-౧౧) నుపనిషత్తులయొక్క యాధారముచే చేయఁబడినది. పదుమూఁడవ శ్లోక మంతయు (శ్వే ౩. ౧౬) మఱియు "సర్వేంద్రియ సంబంధము లయినగుణములయొక్క యాభాస కల్గినది. అయినను సర్వేంద్రియవిరహిత మయినది. అను ముందుశ్లోకము యొక్క పూర్వార్థమును శ్వేతాశ్వతరోపనిషత్తునందే శబ్దములతోనే యున్నది. (శ్వే. ౩. ౧౭), మఱియు "దూరమునం దున్నదయినను సమీపమునం దున్నదే" యనుశబ్దము లీశావాస్యమునందును (౫) ముండకోపనిషత్తు

నందును (శ్వే. ౧౭) స్పష్టముగ జెప్పఁబడియున్నవి. అటులే తేజస్సులకు "తేజస్సు" అనుశబ్దములు బృహదారణ్యకమునందును (బృ. ౪. ౪. ౧౬) "అంధకారమునకంటె పరమైనది" అనుశబ్దములు శ్వేతాశ్వతరమునందును (శ్వే. ౮) నున్నవి. "వీనిసత్, మఱియు అసత్ అని చెప్పుటకు సాధ్యము కాదో" అనునది ఋగ్వేదమునందలి "నాసదాసీత్ నోసదాసీత్" అను ప్రసిద్ధమగు బ్రహ్మప్రకరణసూక్తమును, (ఋ. ౧౦. ౧౨౯) అనుసరించియే యున్నది. సదసచ్ఛబ్దముల [illegible] గీతారహస్య ప్ర. ౯. పుట. ౨౨౨. మఱియు. ౨౨౪. [illegible] గీతా. ౯. ౧౯ శ్లోకము [illegible]. గీతా. ౯. ౧౯ లో సత్తును, అసత్తును నేనే" యని చెప్పఁబడినందున, [illegible] బ్రహ్మ సత్ కాదని యు, విరుద్ధము [illegible] కాని నిజముగఁ జూచిన విరోధము [illegible] "[illegible] (క్షర) [illegible] స్వరూపము [illegible] పరముగ నున్నది. [illegible]" అనుసిద్ధాంతము ప్రత్యేకముగ "[illegible]" (౯. ౩౯) [illegible] గీతాశ్లోకములందును [illegible] (౧౫, ౧౬, ౧౭) [illegible] స్పష్టముగఁ జెప్పఁబడిన [illegible]; [illegible] బ్రహ్మ యని చెప్పుట [illegible] పరముగఁ జెప్పుచున్నదని యు, [illegible] నానారూపాత్మకముగఁ గాన్పించినను [illegible] ప్రశ్నలు గీతారహస్యమున [illegible] ప్ర. [illegible] పుట ౨౦౫ మొదలు [illegible] శ్లోకము "[illegible]" [illegible] "[illegible] మిని" యనుదానికి [illegible] జగత్తు [illegible] నానాత్వము [illegible] ఏకత్వమే సత్యమైనదని [illegible] ములయందు ప్రయోగింపఁబడినది. ఉదాహరణము. "ద్వైతమివ భవతి"; "యు ఇహ నానేవపశ్యతి" మొదలగువానినిఁ జూడుము (బృ. ౨. ౪. ౧౪; ౪. ౪. ౧౯; ౪. ౩. ౭). కావున నానానామరూపాత్మకమగుమాయ, భిన్న

§§ ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః,
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే. ౧౮

యనియు దానియం దవిభక్తముగ నున్నబ్రహ్మమాత్రమే సత్యమైనది యనియు నద్వైతసిద్ధాంతమే గీతలయందు ప్రతిపాదింపఁబడియున్న దని స్పష్టముగఁ గాన్పించుచున్నది. 'అవిభక్తం విభక్తేషు' అనఁగా: నానాత్వమునందు నేకత్వమును చూచుట యనునది సాత్త్వికమైనజ్ఞానముయొక్క లక్షణ మని గీ. ౧౮. ౨౦లో మరల చెప్పఁబడినది. "ఈసాత్త్వికజ్ఞానమే బ్రహ్మము," అనునది మొదలుగాగలవిచారము గీతారహస్యమునందలి యధ్యాత్మప్రకరణమునందు చేయఁబడినది. (గీతార. ప్ర. ౯. పు. ౨౯౦, ౨౯౧, ౨౯౨ ఇంగ్లీషు ప్ర. ౬. ౧౩౬, ౧౪౪, ౧౪౫ చూడుము.)—]

(౧౮) ఈరీతిగ క్షేత్రమును, జ్ఞానమును, జ్ఞేయమును నేదియో సంక్షిప్తముగఁ జెప్పఁబడినవి. వీనిని తెలిసికొను నేని నాయొక్క భక్తుఁడు నాస్వరూపమును బొందుచున్నాఁడు.

[అధ్యాత్మ (లేక వేదాంత) శాస్త్రముయొక్క యాధారముచే నింతవఱకును క్షేత్రమును, జ్ఞానమును, జ్ఞేయమును విచారింపఁబడినది. వీనిలో జ్ఞేయమనఁగనే క్షేత్రజ్ఞుఁడు లేక పరబ్రహ్మమనియు, జ్ఞానమనఁగా రెండవ శ్లోకమునందు చెప్పఁబడిన క్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానమనియును స్పష్టమగుటచే పరమేశ్వరునియొక్క జ్ఞానమంతయు నిరూపింపఁబడినది. క్షేత్రక్షేత్రజ్ఞ విచారమున: పరమేశ్వరునియొక్క జ్ఞానమగుటచే దానియొక్క ఫలము మోక్ష మయ్యేయుండవలయు నని పిమ్మట యర్థమునందుండి సిద్ధమగుచున్నది. మఱియు నాసిద్ధాంతమే (౧౮) పదునెనిమిదవ శ్లోకమునందు చెప్పఁబడినది. వేదాంతశాస్త్రమునందలి క్షేత్రక్షేత్రజ్ఞవిచారము ముగిసినది. కాని ప్రకృతినుండియే పాంచభౌతికమైనవికారమగు క్షేత్రముత్పన్నమగుటచేతను, సాంఖ్యులు పురుషుఁ డని చెప్పువాని నధ్యాత్మశాస్త్రమునం దాత్మయని పేర్కొనుటచేతను క్షేత్రక్షేత్రజ్ఞవిచారమనఁగనే సాంఖ్యదృష్టిచే ప్రకృతిపురుషవివేకమైయున్నది. సాంఖ్యులవలె ప్రకృతియు పురుషుఁడు నను నిరెండుతత్త్వములును గీతాశాస్త్రమునందు స్వతంత్రముగ నంగీకరింపఁబడలేదు. ఈరెండును నొకపరమేశ్వరునియొక్కయే కనిష్ఠము, శ్రేష్ఠము నగురూపము లని యేడవ యధ్యాయము

§§ ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి,
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్. ౧౯
కార్యకరణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే,
పురుషఃసుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే. ౨౦

నందుఁ జెప్పఁబడినది. (౭ ౪,౫) కాని సాంఖ్యులయొక్క ద్వైతమునకు ప్రతి నిధిగ [illegible] మున [illegible] యొక్క [illegible] మునకు పర్యాయ మంగీకరింపఁబడి నిమ్మట ప్రకృతిపురుషులను సంబంధించిన సాంఖ్యులయొక్క జ్ఞానము గీతలకును సమ్మతము కాని [illegible] క్షేత్రక్షేత్రజ్ఞ మునకే ప్రకృతిపురుష వివేక మనునది [illegible] మని [illegible] దని చెప్పవచ్చును. (గీతార. ప్ర. ౭ [illegible] కాని [illegible] ద్వైతము [illegible] చెప్పఁబడిన క్షేత్రక్షేత్రజ్ఞ జ్ఞానమునే [illegible] సాంఖ్యులయొక్క [illegible] ననుసారముగఁ జెప్పుచు సాంఖ్యులయొక్క [illegible] ప్రకృతిపురుషవివేక మనరూపా [illegible] ముతున్నారు.—]

(౧౯) ప్రకృతి పురుషు [illegible] లని తెలిసికొమ్ము. వికారములు, గుణములు [illegible] ప్రకృతినుండి [illegible] లగు నని తెలిసికొనుము.

[[illegible] ప్రకృతి [illegible] రెండును పురు [illegible], [illegible] అని [illegible] దని యు, కావున [illegible] కాదని యుఁ జెప్పి [illegible]. (గీ. [illegible]) కాని "ప్ర [illegible] డి యొప్పడు బడుచున్న" [illegible] చెప్పిన [illegible] కాకపోయినను పురుషుఁడు (జీవుఁడు) [illegible] యొక్క [illegible] (గీ. ౧౫. ౭) మగుట [illegible] మాత్రము [illegible]. ఈవిష యమై [illegible] (గీతారహస్య ప్ర. ౭. [illegible] ఫు. ౨౧౬, ౨౧౭-౨౨౩-౨౨౪ [illegible] ౧ [illegible] చేయఁబడినది చూడుఁడు).—]

(౨౦) కార్యమనగ దేహమును, కారణమనగ నింద్రియములును ననునీ రెంటియొక్క కర్తృత్వమునకు ప్రకృతి కారణ మని చెప్పుచున్నారు. మఱియు

పురుషః ప్రకృతిస్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్,
కారణం గుణసంగోఽస్య సదసద్యోనిజన్మసు. ౨౧

§§ ఉపద్రష్టాఽనుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః,
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః. ౨౨

కర్త కాకపోయినను, సుఖదుఃఖముల ననుభవించుటకు పురుషుఁడు (క్షేత్రజ్ఞుఁడు) కారణమని చెప్పఁబడుచున్నాఁడు.

[ఈశ్లోకమున 'కార్యకరణ' యనుదానికి మాఱుగ 'కార్యకారణ' యనియును పాఠముగలదు. సాంఖ్యులయొక్క మహత్తత్త్వము మొదలుగ గలయిరువదిమూఁడు తత్త్వములును నొకదానియందుండి యొకటి యిట్టి కార్యకారణక్రమముచేత నుత్పన్నము లయినందున వ్యక్తసృష్టియంతయు ప్రకృతియందుండి బయలువెడలుచున్న దని దానియర్థము. ఈయర్థమేమియు నసంగతమైనది కాదు. అయినను క్షేత్రక్షేత్రజ్ఞవిచారమునందు క్షేత్రముయొక్క యుత్పత్తివిచారము ప్రస్తుతమున కాదు. జగత్తు ప్రకృతినుండి యెట్లు బయలువెడలినదియు పూర్వమునందు ౭-౮ యధ్యాయములయందు చెప్పఁబడినది. కాన కార్యకరణ యనుపాఠమే యిచ్చట ప్రశస్తమైనది. శాంకరభాష్యమునందును కార్యకరణ యనుపాఠమే స్వీకరింపఁబడినది.—]

(౨౧) కారణ మేమియన: ప్రకృతియందుండు పురుషుఁ డధిష్ఠితుఁడైనచో ప్రకృతియొక్క గుణముల ననుభవించును. ప్రకృతిసంబంధమైన యీగుణములయొక్క యీసంయోగము మంచియోనులయందుగాని చెడుయోనులయందుగాని పురుషుఁడు జన్మించుటకు కారణ మగుచున్నది.

[ప్రకృతియొక్కయు పురుషునియొక్కయు పరస్పరసంబంధమును గుఱించియు, భేదమును గుఱించియు సాంఖ్యశాస్త్రమునందు చెప్పఁబడినది. (గీతార. పు. ౨౦౬-౨౧౭ చూడుఁడు) వారిలో పురుషునే వేదాంతులు పరమాత్మ యని చెప్పుదు రని, సాంఖ్యవేదాంతములకు పరస్పరసంబంధమును చెప్పుదురు. ఇట్లు చెప్పుటచేత ప్రకృతిపురుషవిచారమునకును క్షేత్రక్షేత్రజ్ఞవిచారమునకును పూర్ణముగు నేకవాక్యత గల్గును.—]

(౨౨) ప్రకృతియొక్క గుణములను ఉపద్రష్ట (అనఁగా: దగ్గఱ నుండి చూచువాఁడు,) అనుమంతయనువాఁడు, భర్త (అనఁగా: ప్రకృతిగుణములను

య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ,
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే. ౨౩

§§ ధ్యానేనాత్మని పశ్యంతి కేచిదాత్మానమాత్మనా,
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే. ౨౪

వృద్ధిపొందించువాఁడు) మఱియు నుపభోగించువాఁడు. ఇట్టివానినే యీదేహమునఁ దున్న పురుషుఁడనియు, పరమేశ్వరుఁడనియు, పరమాత్మయనియు చెప్పుచున్నారు. (౨౩) పురుషుఁడు (నిర్గుణుఁడును) ప్రకృతి గుణములు గలదియును నని తెలిసికొనినవాఁ డెట్లు ప్రవర్తించుచున్నను వానికి తిరిగి జన్మము కలుగదు.

[పురుషుఁడనఁగ దేహమునందున్న పరమాత్మ యని ౨౨ శ్లోకమునందు సిద్ధాంతము చేయఁబడినది. సాంఖ్యశాస్త్రానుసారముగ పురుషునకున్న యుదాసీనత్వమును, అకర్తృత్వమును, నాత్మయొక్క యకర్తృత్వ మగుచున్నది. మఱియు సాంఖ్యులయొక్క యుపపత్తికి వేదాంతములో నేకవాక్యత గల్గుచున్నది. సాంఖ్యులు వేదాంతులకు శత్రువులని యనేకులగు వేదాంతగ్రంథకర్తలు తెలిపి సాంఖ్యులయొక్క యుపపత్తి పూర్తిగ త్యాజ్యమనుచున్నారు. కాని గీతలయం దట్లు చెప్పలేదు. క్షేత్రక్షేత్రజ్ఞ విచారము నొకప్పుడు వేదాంతదృష్టితోను మఱియొకప్పుడు (వేదాంతుల యద్వైతమతమును వదలివేయక) సాంఖ్యదృష్టి చేతను ప్రతిపాదింపఁబడినది. ఇందువలన గీతాశాస్త్రముయొక్క సమబుద్ధి వ్యక్తమగుచున్నది. వేదాంతులకు నుపనిషత్తులయందును గీతలయందును నున్న వివేచనములోని యిది యొక గొప్పభేద మని చెప్పవచ్చును. (గీ. ర. పరిశిష్ట. పుట. ౯౨౩ చూడుము) సాంఖ్యులయొక్క ద్వైతవాదము గీతలకు సమ్మతము కాకపోయినను సాంఖ్యులయొక్క ప్రతిపాదనయందున్న సయుక్తిక మగువిషయము మాత్రము గీతలకు సమ్మతమే యని దీనింబట్టి స్పష్టమగుచున్నది. క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క జ్ఞానమనగనే పరమేశ్వరునియొక్క జ్ఞాన మని రెండవ శ్లోకమునందు చెప్పఁబడినది. పిండమందును, జగత్తునందును నున్న పరమేశ్వరునియొక్క జ్ఞానమును సంపాదించి మోక్షమును సంపాదించుకొనుటకు మార్గ మేదియో ప్రసంగమునుబట్టి సంక్షేపముగఁ జెప్పుచున్నాఁడు—]

(౨౪) కొందఱు స్వయముగనే తమయందు ధ్యానముచే నాత్మను చూచుచున్నారు. కొందఱు సాంఖ్యయోగముచేతను, కొందఱు కర్మయోగముచేతను

అన్యే త్వేవమజానంతః శ్రుత్వాన్యేభ్య ఉపాసతే,
తేఽపి చాతితరంత్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః. ౨౫
§§ యావత్సంజాయతే కించిత్సత్త్వం స్థావరజంగమమ్,
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్తద్విద్ధి భరతర్షభ. ౨౬
సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్,
వినశ్యత్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి. ౨౭
సమం పశ్యన్హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్,
న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్. ౨౮

చూచుచున్నారు; (౨౫) కాని యిట్లు స్వయముగ జ్ఞానము కలుగనివారితరుల యుపదేశమును విని (శ్రద్ధతో పరమేశ్వరుని) భజించుచున్నారు. విన్నవిషయమును ప్రమాణమని యంగీకరించి యాచరించు పురుషులును మృత్యువు నతిక్రమించుచున్నారు.

[పాతంజలయోగానుసారముగ ధ్యానము, సాంఖ్యమార్గానుసారముగ జ్ఞానము గల్గినపిదప కర్మసన్న్యాసమును, కర్మయోగమార్గము ననుసరించి నిష్కామబుద్ధితో పరమేశ్వరార్పణపూర్వకము కర్మలను చేయుటయును, జ్ఞానము లేకపోయినను శ్రద్ధతో నాప్తవాక్యముల విశ్వసించి పరమేశ్వరుని భజించుటయు (గీ. ౪. ౩౯) అను నాత్మజ్ఞానముయొక్క వెవ్వేఱగు మార్గములు ఈరెండుశ్లోకములయందును చెప్పఁబడినవి, ఏమార్గము నవలంబించినను చివరకు భగవంతునియొక్క జ్ఞానము గల్గి మోక్షము సిద్ధించును. అయినను లోకసంగ్రహదృష్టిచే కర్మయోగము శ్రేష్ఠమని పూర్వమందు చేయఁబడిన సిద్ధాంతము దీనిచే బాధితముకాదు. ఇట్లు సాధనములఁ జెప్పినపిదప మొత్తముపై నున్న విషయములను సామాన్యముగ ముందు శ్లోకమునందుప సంహరించినందున దానియందును, కాపిలసాంఖ్యమునకు వేదాంతశాస్త్రముతో సంబంధము గలుగఁజేయఁబడినది.—]

(౨౬) ఓ భరతశ్రేష్ఠా! స్థావరజంగమరూపమైన యేవస్తువైనను, క్షేత్రజ్ఞులయొక్క సంయోగమువలననే పుట్టును అని యెఱుఁగుము (౨౭) సర్వభూతముల యందును సమానముగ నే యుండునదియు సర్వభూతములు నశించినను నశించనదియు నగు పరమేశ్వర స్వరూపమును చూచువాఁడు నిజముగ తత్త్వము తెలిసినవా రని చెప్పవలయు (౨౮) ఈశ్వరుఁడు సర్వత్ర సమానముగ నే యున్నాఁడని తెలిసి

§§ ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః,
యః పశ్యతి తథాత్మాన మకర్తారం స పశ్యతి. ౨౯
యదా భూతపృథగ్భావ మేకస్థ మనుపశ్యతి,
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా. ౩౦
§§ అనాదిత్వా న్నిర్గుణత్వా త్పరమాత్మాయ మవ్యయః,
శరీరస్థోఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే. ౩౧
యథా సర్వగతం సౌక్ష్మ్యా దాకాశం నోపలిప్యతే,
సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే. ౩౨

కాని [illegible] మార్గములలో [illegible] మన్నాడు.

[ఈ శ్లోకము [illegible] ఉపనిషత్తు [illegible] శ్లోకము [illegible] గీతారహస్యము [illegible] ప్రకరణము [illegible] సర్వభూతములను [illegible] చెప్పిన పిదప దీనిని తెలిసికొని [illegible] చెప్పినాము.—]

(౨౯) [illegible] ప్రకృతియే చేయుచున్నదని [illegible] నిజమగు తత్త్వమును తెలిసికొనెనని చెప్పవలయును. (౩౦) ఎప్పుడు సర్వభూతముల [illegible] ఏకముగ [illegible] నొకటిగా [illegible] యని తెలిసికొనునో యప్పుడు బ్రహ్మప్రాప్తమగును.

[అతి [illegible] ఇట్లుగనో యిప్పుడు చెప్పినాము.—]

(౩౧) [illegible] (౩౨) [illegible]

యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః,
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత. 33
క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమంతరం జ్ఞానచక్షుషా,
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాంతి తే పరమ్. 34

సూర్యునిపై [illegible] నాకి [illegible] మండ నేరదు. అట్లనే ఆత్మ దేహమందు [illegible] నాకి (దేహియొక్క) లేపము కలుగదు. (33) [illegible] సూర్యుడు [illegible] ప్రకాశింపజేయునో [illegible] క్షేత్రములన్నింటిని [illegible].

(38) [illegible] క్షేత్రజ్ఞులయొక్క [illegible], సర్వభూతములకు (మూలప్రకృతి) ప్రకృతియొక్క మోక్షమును తెలిసికొన్నవారు పరబ్రహ్మము [illegible].

[మూర్తిగా [illegible] భూతప్రకృతి [illegible] మోక్షము [illegible] ఆత్మయొక్క [illegible] ప్రకృతి [illegible] వానికే మోక్షము కల్గును. [illegible] సాంఖ్యులయొక్క [illegible] శాస్త్రీయ [illegible] ప్రకృతి [illegible] ప్రతిపాదించుచున్నారు. (సాంఖ్యకారిక [illegible] ప్ర. పే. ౬౨, ౬౧ చూడు) ఈ సాంఖ్యసిద్ధాంతము [illegible] ప్రకృతియొక్క మోక్షము అనుశబ్దము [illegible] మున్నది. కాని [illegible] ప్రకృతి [illegible] పంచమహాభూతములను [illegible] ఆత్మకు మోక్షము [illegible] విధముల కర్మము చెప్పుచున్నారు. అని యిట్లు వినుము; ఇది క్షేత్ర క్షేత్రజ్ఞ వివేక మను జ్ఞానచక్షువుచే

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగో నామ
త్రయోదశోఽధ్యాయః. ౧౩.

తెలియునది (గీ. ౧౩. ౩౪). కాని తొమ్మిదవ యధ్యాయమునం దున్న రాజవిద్య ప్రత్యక్షము (చర్మచక్షుస్సుచే తెలియునది) గీ. ౯. ౨, విశ్వరూపదర్శనము పరమభగవద్భక్తులకును, కేవలము దివ్యచక్షుస్సుచేతనే తెలియఁదగినది (గీ. ౧౧-౮) ఇది తొమ్మిది, పదునొకండు, పదమూఁడవ యధ్యాయములయం దున్న జ్ఞానవిజ్ఞాన నిరూపణమందలి భేద మని తెలిసికొనవలయును.—]

ఈరీతిగ భగవంతునిచే గానము చేయఁబడిన ప్రకృతి పురుషవివేకము అనగ క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగ మను పేరుగలిగిన పదమూఁడవ యధ్యాయము సమాప్తమయినది.

చతుర్దశోఽధ్యాయః.

పదునాల్గవ యధ్యాయము.

శ్రీభగవానువాచ.

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్,
యజ్ జ్ఞాత్వా మునయః సర్వే పరాం సిద్ధిమితో గతాః. ౧
ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః,

[పదమూఁడవ యధ్యాయమునందు క్షేత్రక్షేత్రజ్ఞ విచార మొకపర్యాయము వేదాంతదృష్టితోను, నొకపర్యాయము సాంఖ్యదృష్టితోను చెప్పఁబడిన దనియు నీజగత్తున కంతకును ప్రకృతియే కర్త యనియు పురుషుఁ (క్షేత్రజ్ఞుఁడు) డుదాసీనుఁ డనియు ప్రతిపాదింపఁబడినది. కాని ప్రకృతియొక్క యీ కర్తృత్వ మేవిధమున బ్రవర్తింపుచున్నదియు నిప్పటికిని విచారింపఁబడలేదు. కావున నొక ప్రకృతియందుండియే నానావిధ సృష్టియు ముఖ్యముగ సజీవ సృష్టియు నెట్లుగలుగునదియు నీయధ్యాయమునఁ నిరూపింపఁబడుచున్నది. మానవ సృష్టిని మాత్రమే విచారించితిమేని యీవిషయము క్షేత్రమును సంబంధించినది (అనఁగా: శరీరమును సంబంధించినది) యగుటచే, నది క్షేత్రక్షేత్రజ్ఞవిచారము నందు చేరవచ్చును. కాని స్థావరసృష్టిసహితము త్రిగుణాత్మక మగు ప్రకృతియొక్క వ్యాప్తియే గాన నీప్రకృతిసంబంధములగు నాభేదములయొక్క వివేచనమే క్షరాక్షరవిచారముయొక్కయు భాగము కావచ్చును. కాన క్షేత్రక్షేత్రజ్ఞ విచారమును క్లుప్త మగునామమును వదలి యేడవయధ్యాయమునందు చెప్ప నారంభింపఁబడిన జ్ఞానవిజ్ఞానములే యిప్పుడు నీకు మిగుల స్పష్టముగ చెప్పఁబడుచున్న వని యీయధ్యాయారంభమునందు భగవంతుఁ డారంభించెను. సాంఖ్యశాస్త్రము ననుసరించి యీవిషయము సవిస్తరముగ గీతారహస్యమునందలి యెనిమిదవ ప్రకరణమునందు నిరూపింపఁబడినది. త్రిగుణములయొక్క వ్యాప్తి, యనుగీతలయందును, మనుస్మృతియందలి పండ్రెండవ యధ్యాయమునను వర్ణింపఁబడినది.—]

శ్రీకృష్ణభగవానుఁడు చెప్పుచున్నాఁడు.—(౧) మఱియును జ్ఞానములలో నుత్తమ మగుజ్ఞానము నిప్పుడు నీకు మరలఁ జెప్పుచున్నాను. దేనిని తెలిసికొనుటచే

సర్గేఽపి నోపజాయంతే ప్రళయే న వ్యథంతి చ. ౨

§§ మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్,
సంభవః సర్వభూతానాం తతో భవతి భారత. ౩
సర్వయోనిషు కౌంతేయ మూర్తయః సంభవంతి యాః,
తాసాం బ్రహ్మ మహద్యోనిరహం బీజప్రదః పితా. ౪

§§ సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః,
నిబధ్నంతి మహాబాహో దేహే దేహినమవ్యయమ్. ౫
తత్ర సత్త్వం నిర్మలత్వాత్ప్రకాశకమనామయమ్,
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ. ౬
రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగసముద్భవమ్,

మును లందఱు నీలోకమునుండి శ్రేష్ఠమైన సిద్ధి నొందిరో (౨) (దానిని) ఈ జ్ఞానము నాశ్రయించి నాయొక్క సారూప్యము నొందినవారు సృష్టియొక్క యుత్పత్తికాలమునందును జన్మించరు. ప్రళయకాలమునందును వ్యథ నొందరు. (అనఁగా: జననమరణముల నుండి యన్ని విషయముల చేతను విముక్తులగుదురు.)

[ఇది ప్రస్తావన ఇప్పుడు ప్రకృతి నాయొక్క స్వరూపమే యని తొలుత చెప్పి సాంఖ్యులయొక్క ద్వైతమును తోసివైచినపిదప ప్రకృతియొక్క గుణములగు సత్త్వరజస్తమస్సులచే సృష్టియందున్న నానావిధములగు వ్యక్తపదార్థము లెట్లు సృజింపఁబడినవనుటయు వేదాంతశాస్త్రమునకు విరోధము గాని తెఱంగుల నిరూపించుచున్నాఁడు.—]

(౩) ఓభారతా! మహద్బ్రహ్మ (అనఁగా: ప్రకృతియనునది) నాకు యోనియై యున్నది. నేను దానియందు గర్భమునుంచుచున్నాను. అంతట దానియందుండి సర్వభూతములును బుట్టుట కారణమగును. (౪) ఓకౌంతేయా! (పశుపక్ష్యాది) సర్వయోనులయందును బుట్టుచున్న దేహముల యన్నింటికి నామహద్బ్రహ్మయే యోనియై యున్నది. నేను బీజదాతయగు తండ్రిని. (౫) ఓమహాబాహువా! ప్రకృతినుండి యుత్పన్నములైన సత్త్వరజస్తమోగుణములు దేహమందున్న యవ్యయమగు (అనఁగా: నిర్వికారమగు) నాత్మను దేహమునందు బంధించివేయుచున్నది. (౬) ఓపాపరహితుఁడవగు నర్జునుఁడా! వీనిలో నిర్మలమయినదియు, ప్రకాశింపఁజేయునదియు, ఏదోషమును లేనిదియు నగుసత్త్వగుణము సుఖముయొక్కయు, జ్ఞానముయొక్కయు సంగమముచే ప్రాణులను బంధింపుచున్నది.

తన్నిబధ్నాతి కౌంతేయ కర్మసంగేన దేహినమ్. ౭
తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్,
ప్రమాదాలస్యనిద్రాభి స్తన్నిబధ్నాతి భారత. ౮
సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత,
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సంజయత్యుత. ౯

(౭) రజోగుణముయొక్క స్వభావము రాగస్వరూపమైనదనియు, తృష్ణచేతను నాసక్తిచేతను బుట్టునదనియు తెలిసికొనుము. ఓకౌంతేయా! అది ప్రాణులను కర్మసంగముచే(అనఁగా: కర్మచేయుటయందు మనుష్యునియొక్క సంగముచేత) బంధించి వేయుచున్నది. (౮) ఓభారతా! తమోగుణము అజ్ఞానమువలనఁ బుట్టినదనియు ప్రాణులనన్నింటిని మోహింపఁజేయునదనియు, తెలిసికొనుము. ఇది జ్ఞానము నావరించి ప్రమాదమును కర్తవ్యమూఢతయందు (అనఁగా: కర్తవ్యమును మఱచిపోవుటయందు) నాసక్తిని గలుగఁజేయుచుండును. (౯) సత్త్వగుణము సుఖమునందుఁ బ్రవర్తింపఁజేయును. రజోగుణము కర్మమునందుఁ బ్రవర్తింపఁజేయును. ఆసక్తిని యుత్పన్నముజేయుచున్నది. తమోగుణము జ్ఞానము నావరించి ప్రమాదకార్యములయందు ప్రవర్తింపఁజేసి కర్తవ్యమూఢతయందు నాసక్తిని యుత్పన్నముఁ జేయుచుండును.

[సత్త్వరజస్తమోగుణములకు వేర్వేఱుగ విలక్షణములు చెప్పఁబడినవి. కాని యీగుణము లెప్పుడును వేర్వేఱుగ నుండవు. మూఁడును నొక్కచోటనే యుండును. ఉదాహరణము:—ఏమంచికార్యమైనను చేయుట సత్త్వగుణముయొక్క లక్షణమైనను మంచిపని చేయుటయందు ప్రవృత్తి గల్గుట రజోగుణసంబంధమగుధర్మము. కావున సాత్త్వికస్వభావమునందైనను కొంతైనను రజోగుణము మిశ్రమై యుండకమానదు. ఇందుచే తమస్సుయొక్క మిథునము (జంట) సత్త్వమనియు, సత్త్వముయొక్క మిథునము రజస్సనియు ననుగీతయందుఁ జెప్పఁబడినవి. (మ. భా. అశ్వ. ౩౯) వానియొక్క యన్యోన్యాశ్రయముచే లేక యవియన్నియు నొకదానితో నొకటి కలయుటచేత యుండుచున్న పదార్థములన్నియు పుట్టుచున్నవని చెప్పఁబడుచున్నది (సాం. కా. ౧౨. గీతార. పు. ౨౧౧—౨౧౩ చూడుం.) ఈతత్త్వమునే మునుపట చెప్పి పిదప సాత్త్వికములైనట్టియు, రాజసములైనట్టియు, తామసములైనట్టియు స్వభావములయొక్క లక్షణములను చెప్పుచున్నాఁడు.—]

§§ రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత,
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా. ౧౦
సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే,
జ్ఞానం యదా తదా విద్యాద్వివృద్ధం సత్త్వమిత్యుత. ౧౧
లోభః ప్రవృత్తిరారంభః కర్మణామశమః స్పృహా,
రజస్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ. ౧౨
అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ,
తమస్యేతాని జాయంతే వివృద్ధే కురునందన. ౧౩
§§ యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రలయం యాతి దేహభృత్,
తదోత్తమవిదాం లోకానమలాన్ ప్రతిపద్యతే. ౧౪
రజసి ప్రలయం గత్వా కర్మసంగిషు జాయతే,
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే. ౧౫
కర్మణ స్సుకృతస్యాహుః సాత్త్వికం నిర్మలం ఫలమ్,

(౧౦) రజస్తమస్సుల నణచి సత్త్వము విజృంభించును. (అప్పుడు దానిని సాత్త్వికమని చెప్పవలయును); అట్లే సత్త్వతమస్సుల నణచి రజస్సును, సత్త్వరజస్సుల నణచి తమస్సును, విజృంభించును. (పైకెక్కుచున్నవి). (౧౧) ఈ దేహము నందలి ద్వారముల యన్నిటియందును (ఇంద్రియముల యందు) ప్రకాశమాన మగు (నిర్మలమగు) జ్ఞాన ముత్పన్న మైనప్పుడు సత్త్వగుణము వృద్ధిపొందిన దని తెలిసికొనవలయును. (౧౨) ఓ భరతశ్రేష్ఠుఁడా! రజోగుణము వృద్ధిపొందు నేని లోభమును, కర్మలయందు ప్రవృత్తియు నానియారంభమును అతృప్తియు నిచ్ఛయు గలుగును. (౧౩) ఓ కురునందనా! తమోగుణము వృద్ధినొందు నేని యంధకారమును, ఏమియుఁ జేయక పోవలయు ననుకోరికయుఁ గర్తవ్యమును మఱచుటయును, మోహమును బుట్టును.

[మనుజుఁడు ప్రకృతియందలి త్రిగుణములవలన వాని స్వభావమునందు గల్గు భేదము చెప్పఁబడినది. ఇప్పుడు మూఁడు తెగల గుణములను గలమనుజులకు లభించు గతిని చెప్పుచున్నాఁడు.—]

(౧౪) సత్త్వగుణము వృద్ధిఁ బొందినపుడు ప్రాణి మరణించిన నో, నుత్తమ మగు తత్త్వమును దెలిసినవారియొక్క (అనఁగా: దేవతలు మొదలగువారియొక్క) నిర్మలములగు (స్వర్గాది) లోకములను పొందును. (౧౫) రజోగుణము ప్రబల

రజసస్తు ఫలం దుఃఖ మజ్ఞానం తమసః ఫలమ్. ౧౬
సత్త్వాత్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ,
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ. ౧౭
ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థా మధ్యే తిష్ఠంతి రాజసాః,
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛంతి తామసాః. ౧౮

మైనప్పుడు ఫలాసక్తిచే నేని కర్మలయం దాసక్తమైన (జనులయందు) జన్మమెత్తును. తమోగుణము ప్రబలమైనప్పుడు మృతుండైననేని (పశుపక్ష్యాది) మూఢయోనుల యందు జన్మించును. (౧౬) పుణ్యకర్మము నిర్మలమును, సాత్త్వికము నగుఫలము గల్గు ననియు రాజసకర్మము దుఃఖఫలమనియు తామసకర్మ కజ్ఞానము ఫలమనియు చెప్పఁబడినది. (౧౭) సత్త్వగుణమువలన జ్ఞానమును, రజోగుణమువలన కేవలము లోభమును, బుట్టును. తమోగుణమువలన ప్రమాదమును, మోహమును మాత్రమే గాక యజ్ఞానము సైతము బుట్టును. (౧౮) సాత్త్వికు లయినపురుషు లూర్ధ్వగతిని (అనఁగా: స్వర్గాది లోకములను) పొందుదురు. రాజసులు మధ్యమగతిని (అనఁగా: మనుష్యలోకమును) పొందుదురు. కనిష్ఠమైన గుణవృత్తిచే తామసు లధోగతిని పొందుదురు.

[సత్త్వగుణోద్రేకముగలవాఁడు ధార్మికుఁడును పుణ్యకర్మలను చేయువాఁడు నగును కాన వానికి స్వర్గము లభించును. తామసుఁ డధర్మము నాచరించి యధోగతిని పొందుచున్నాఁ డని సాంఖ్యకారికలయందు చెప్పఁబడినది (సాం. కా. ౪౪). ఈ పదునెనిమిదవ శ్లోకము అనుగీతలయందలి త్రిగుణ వర్ణనయందును నియతాక్షరములతోడనే చెప్పఁబడినది (మ. భా. అశ్వ. ౩౯. ౧౦. మను. ౧౨. ౪౦ చూడు). కాని సాత్త్వికకర్మలచే స్వర్గము లభించినను, స్వర్గసుఖ మనిత్యమగుటచే పరమపురుషార్థము దానివలన సిద్ధింపదు. ఈ పరమపురుషార్థమును, లేక మోక్షమును బొందుటకై యుత్తముఁ డగు సాత్త్వికుఁ డయియుండుటయే గాక ప్రకృతి వేఱనియును (నేను) పురుషుఁడు వేఱని జ్ఞానము సైతము గలుగవలయు నని సాంఖ్యుల సిద్ధాంతము. దీనినే సాంఖ్యులు త్రిగుణాతీతావస్థ యని చెప్పుదురు. ఈస్థితి సత్త్వము, రజస్సు, తమస్సు అనుమూఁడుగుణములకంటె పరిమించియుండునదయినను నది సాత్త్వికావస్థయొక్క పరాకాష్ఠయే గాన, దానిని సామాన్యముగ సాత్త్వికవర్గమునందే జేర్చుచున్నారు. కావున క్షేత్రజ్ఞ యగు సాల్గవయవస్థను

§§ నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టాఽనుపశ్యతి,
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి. ౧౯
గుణానేతానతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్,
జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే. ౨౦

అర్జున ఉవాచ.

§§ కైర్లింగైస్త్రీన్ గుణానేతానతీతో భవతి ప్రభో,
కిమాచారః కథం చైతాంస్త్రీన్ గుణానతివర్తతే. ౨౧

కల్పింపఁబడిన యీసరము లేకనే గీతారహస్యమునందలి యేడవ ప్రకరణము కడపట (పు. ౨౨౫) చెప్పఁబడినది. అయినను ప్రకృతియు, పురుషుఁడు నను సాంఖ్యులయొక్క ద్వైతము గీతకు సమ్మతము కానందున, ప్రకృతిపురుషులకు పరముగనున్న యాత్మస్వరూపుఁడగు పరబ్రహ్మను నిర్గుణబ్రహ్మ యని తెలిసికొనినవాఁడే త్రిగుణాతీతుఁడని చెప్పవలయు నని సాంఖ్యులయొక్క సిద్ధాంతమే గీతయందు మఱియొక విధముఁ జెప్పఁబడినది. ఈయర్థమే వెనుకశ్లోకములయందు వర్ణింపఁబడుచున్నది.—]

(౧౯) ద్రష్టయనఁగా: ఉదాసీనముగఁ జూచు పురుషుఁడు. ప్రకృతిగుణములు దక్క మఱియొక కర్త లేఁడని తెలిసికొనినపుడును, త్రిగుణములకంటె పరమందున్న తత్త్వమును తెలిసికొన్నప్పుడును వాఁడు నన్ను బొందుచున్నాఁడు. (౨౦) దేహధారియగు మనుజుఁడు దేహోత్పత్తికి కారణభూతములయిన నీమూఁడు గుణములను గడచి, జన్మజరామరణములయొక్క దుఃఖములయందుండి ముక్తుఁడయి యమృతము.(అనఁగా: మోక్షము) ననుభవించును.

[వేదాంతులు మాయ యనుదానినే సాంఖ్యులు త్రిగుణాత్మక ప్రకృతి యనుచున్నారు. కావున త్రిగుణాతీతుఁడగుట యన, మాయనుండి విముక్తుఁడయి పరబ్రహ్మను తెలిసికొనుటయే (గీ. ౨. ౪౫); దీనినే బ్రాహ్మీస్థితి యందురు (గీ. ౨. ౭౨; ౧౮-౫౩). అధ్యాత్మశాస్త్రమునందు చెప్పఁబడిన యీ త్రిగుణాతీతుని లక్షణములను విని వానిని బాగుగ నెఱుంగవలయు నని యర్జునునకు కోరిక పొడముటచే వెనుక రెండవ యధ్యాయమున స్థితప్రజ్ఞవిషయమై యడిగినటులే (౨-౫౪) యిప్పుడును నర్జునుఁ డడుగుచున్నాఁడు.]

అర్జునుఁ డడుగుచున్నాఁడు.—(౨౧) ఓ ప్రభూ! ఏలక్షణములచే నీమూఁడు

శ్రీభగవానువాచ.

ప్రకాశంచ ప్రవృత్తించ మోహమేవచ పాండవ,
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి. ౨౨
ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే,
గుణా వర్తంత ఇత్యేవ యోఽవతిష్ఠతి నేంగతే. ౨౩
సమదుఃఖసుఖః స్వస్థః సమలోష్టాశ్మకాంచనః,
తుల్యప్రియాప్రియో ధీరస్తుల్యనిందాత్మసంస్తుతిః. ౨౪
మానావమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః,
సర్వారంభపరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే. ౨౫

గుణములను గడచునో? ఆ త్రిగుణాతీతుని యొక్క యాచార మెట్లుండునో? వాఁడీమూఁడుగుణముల నెట్లుగడచునో? నాకు చెప్పుము. భగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౨౨) ఓ పాండవా ప్రకాశమును, ప్రవృత్తియును, మోహమును అనఁగా:నుక్రమముగ సత్త్వరజస్తమోగుణములయొక్క కార్యములు (ఫలములు) ప్రాప్తము అయినను వానినెవఁడు ద్వేషింపఁడో, ప్రాప్తములు కాకపోయినను వానినభిలషింపఁడో,(౨౩)(కర్మఫలము విషయమై)యెవఁ డుదాసీనుఁడై యుండునో(సత్త్వరజస్తమో) గుణము లెవనిని చలింపలేవో గుణములు తమంతట తామే కార్యములు చేయుచున్న వని తెలిసికొని యెవఁడు స్థిరుఁడగునో, చలింపఁడో (అనఁగా: వికారము నొందఁడో) (౨౪) ఎవనికి సుఖదుఃఖములు సమానముగ నుండునో, యెవఁడు స్వస్థుఁడో, అనఁగా: తనయందే స్థిరుఁడుగను నుండునో, మృత్తికయు, రాయియు, బంగారమును నేరికి సమానములుగ నుండునో, ప్రియమును, నప్రియమును, నిందయు, స్తుతియును, నెవరికి సమానములుగ నుండునో (౨౫) ఎవరికి మానమును, నవమానమును సమములో, మిత్రుఁడును, శత్రుఁడును సమానులో ప్రకృతి యన్నింటిని చేయుచున్న దని తెలిసికొనుటచే (నెవరికి సర్వ (కామ్య) ఉద్యోగములును విడిపోయినవో యాపురుషుఁడు త్రిగుణాతీతుఁ డని చెప్పుదురు.

[త్రిగుణాతీతుఁడైన పురుషునియొక్క లక్షణములు నాచారములును నెటులుండు నను ప్రశ్నకు నిది సమాధానము. ఈ లక్షణములును, రెండవ యధ్యాయమునందున్న స్థితప్రజ్ఞునియొక్కయు (౨-౫౫. ౭౨); పండ్రెండవ యధ్యాయమునందున్న భక్తునియొక్కయు (౧౨. ౧౩-౨౦) లక్షణములును సమానములుగనే యున్నవి. వేయేల? సర్వారంభపరిత్యాగీ

§§ మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే,
సగుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే. ౨౬
బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహమమృతస్యావ్యయస్యచ,

తుల్యనిందాస్తుతిః, ఉదాసీనః మొదలగు కొన్ని విశేషణములు నైతము రెండు మూఁడు స్థలములయందును నొక్కవిధముగ నే యున్నవి. దీనింబట్టి పూర్వాధ్యాయమునందు (౧౩. ౨౪-౨౫) చెప్పఁబడిన నాల్గుమార్గములలో, నేమార్గము నవలంబించినను సిద్ధిని పొందుపురుషునియొక్క లక్షణములును, నాచారములును, నన్నిమార్గములయందును నొకవిధముగనే యుండు నని స్పష్టమగుచున్నది. అయినను వెనుక మూఁడు, నాల్గు, అయిదు మొదలగు యధ్యాయములలో నిష్కామకర్మలే వారిని వదలవని యొకరీతిగనే చేయఁబడిన సిద్ధాంతము బాధింపఁబడదు గావున నీ స్థితప్రజ్ఞుఁడును, భగవద్భక్తుఁడును, త్రిగుణాతీతుఁడును కర్మయోగమార్గములోనివారే యని యెఱుంగవలయును. "సర్వారంభపరిత్యాగీ" యనుదానికి నర్థము (౧౨-౧౬) శ్లోకముయొక్క టిప్పణియందు చెప్పఁబడినది. చూడుము. సిద్ధావస్థ పొందినపురుషునియొక్క యీవర్ణనలు స్వతంత్రములయినవి యని కల్పించి సన్న్యాసమార్గీయులగు టీకాకారులు తమసంప్రదాయమే గీతలయందు ప్రతిపాదింపఁబడినదని చెప్పుచున్నారు. కాని యీయర్థము పూర్వాపరసందర్భములకు విరుద్ధమైనదియు, నసత్యమైనదియు నని గీతారహస్యమునందలి ౧౧, ౧౨ ప్రకరణములయందు (పు. ౪౪౭, ౪౪౯, మఱియు ౫౧౭) నేను సవిస్తరముగ ప్రతిపాదించినాను. అది యట్లుండనిమ్ము; అర్జునునియొక్క రెండు ప్రశ్నలకును సమాధానము చెప్పఁబడినది. ఇప్పుడు పురుషుఁడు త్రిగుణముల నేవిధమున నతిక్రమించునదియుఁ జెప్పుచున్నాఁడు.—]

(౨౬) మఱియు నెవఁడు (కర్మల నన్నింటిని నాకే యర్పించునట్టి) అవ్యభిచారమగు (ఏకనిష్ఠ గలిగిన) భక్తియోగముచే నన్ను సేవించుచున్నాఁడో వాఁడీమూఁడుగుణముల నతిక్రమించి బ్రహ్మభూతావస్థను సంపాదించుకొనుటకు సమర్థుఁడగును.

[త్రిగుణాతీతావస్థ సాంఖ్యమార్గసంబంధమై యుండ, కర్మపరమయిన భక్తియోగముచే నది యెట్లు ప్రాప్తించు ననుశంక యీశ్లోకమున గలుగవచ్చును. కాన భగవంతుఁ డిట్లు చెప్పుచున్నాఁడు —]

శాశ్వతస్యచ ధర్మస్య సుఖస్యైకాంతికస్య చ. ౨౭

ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే గుణత్రయవిభాగయోగో నామ
చతుర్దశోఽధ్యాయః. ౧౪.

(౨౭) కారణమేమన: నేనే యమృతమును, నమృతము నగు బ్రహ్మయొక్కయు శాశ్వతమైన ధర్మముయొక్కయు, నైకాంతికమైనది యు(అనగా: పరమావధియైన) నత్యంత సుఖముయొక్కయు కడపటిస్థానమైనవాడను.

[సాంఖ్యులయొక్క ద్వైతమును వదలిన పిదప యంతటను నొక పరమేశ్వరుడే యుండుటచే నాతనియందలి భక్తిచేతనే త్రిగుణాతీతావస్థయు ప్రాప్తమగు నని యీశ్లోకమునకు భావార్థము. అయినను పరమేశ్వరుడొక్కడుగనే యున్నాడని యంగీకరించినపిదప, సాధనవిషయమున గీతను నేవిధమునగు నాగ్రహము లేదు (గీ ౧౩. ౨౪, మఱియు ౨౫ చూడుము). భక్తిమార్గము సులభమగుటచే నెల్లరకును గ్రాహ్యమని గీతలలో చెప్పబడి దిసజమే. అయినను నితరమార్గములు త్యాజ్యము అని గీతలయం దెచ్చోటను చెప్పబడలేదు. గీతలయందు భక్తియే ప్రతిపాదింపబడు నని కొందఱును, జ్ఞానమే బోధింపబడు నని కొందఱును, యోగమే యని కొందఱును వారివారి సంప్రదాయములయందభిమానము గలవారలై యిట్లు గీతలను వ్యాఖ్యానించుచు వచ్చిరి. గీతలయందు నిజముగ ప్రతిపాద్యవిషయము వేఱుగనే యున్నది. మార్గమేదియైనను పరమేశ్వరుని తెలిసికొనినపిదప సంసారమందున్నకర్మలను లోకసంగ్రహార్థమై చేయవలయునా? లేక వలదా? యనునది గీతయందలి ముఖ్యమైన విషయమై యున్నది. కర్మయోగము శ్రేష్ఠమని పూర్వమునందే దానికి స్పష్టమైన సమాధానము చెప్పబడినది.

ఈరీతిగ భగవంతునిచే గానము చేయబడిన గుణత్రయవిభాగ మను పేరి పదునాల్గవ యధ్యాయము సమాప్తము.

పంచదశోఽధ్యాయః.

పదునేనవ యధ్యాయము.

శ్రీభగవానువాచ.

ఊర్ధ్వమూలమధశ్శాఖమశ్వత్థం ప్రాహురవ్యయమ్,
ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్. ౧

[క్షేత్రక్షేత్రజ్ఞవిచారమును సంబంధించి పదమూఁడవ యధ్యాయమునందు తత్సదృశ మగుసాంఖ్యులయొక్క ప్రకృతిపురుషవివేకము చెప్పఁబడినది. మఱియు పదునాల్గవ యధ్యాయమునందు ప్రకృతియొక్క గుణత్రయముచే నొక్కొక్క మనుజునికిని స్వభావభేద మెట్లు ప్రాప్తమగునదియు, దానివలన సాత్త్వికాది గతిభేదము లెట్లు కలుగునదియుఁ జెప్పి, త్రిగుణాతీతావస్థ లేక యధ్యాత్మదృష్టిచే బ్రాహ్మీస్థితి యేదియో, దాని నెట్లు సంపాదించుకొనవలసినదియు వివేచింపఁబడినది. ఈనిరూపణ లన్నియు సాంఖ్యులయొక్క పరిభాషలో నున్నమాట నిజమే. అయినను నవి సాంఖ్యులయొక్క ద్వైతము నొప్పుకొనక, ప్రకృతియు, పురుషుఁడును, నేపరమేశ్వరునియొక్క విభూతులని యా పరమేశ్వరునియొక్క జ్ఞానవిజ్ఞానము లను దృష్టితో నిరూపింపఁబడినవి. పరమేశ్వరస్వరూపము వివిధముల నిరూపించుటయే గాక యధియజ్ఞము, నధ్యాత్మమును, నధిదైవతమును మొదలగు భేదముల నెనిమిదవ యధ్యాయమునందు జెప్పి యంతటను నొకపరమేశ్వరుఁడే నిండియున్నాఁడనియు, క్షేత్రమం దున్న క్షేత్రజ్ఞుఁడును వాఁడే యనియు పూర్వమునఁ జెప్పఁబడినది. ఇప్పుడు పరమేశ్వరునిచేతనే నిర్మింపఁబడిన సృష్టియొక్క వ్యాప్తిని, లేక పరమేశ్వరునియొక్క నామరూపాత్మక మగువిస్తారమునే యశ్వత్థవృక్షరూపముగను వర్ణించుటకు బీజమేమియో మొదటచెప్పి పిదప పరమేశ్వరునియొక్క స్వరూపముల నన్నింటిలోని శ్రేష్ఠమగుపురుషోత్తమస్వరూప మీయధ్యాయమునందు వర్ణింపఁబడుచున్నది.—]

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు.— (౧) మొదలు పైనను, కొమ్మలు క్రిందను నుండి యేది యెప్పటికిని నశింపని దనియు, వేదములు దీని యాకులనియు, జెప్పిరో యా యశ్వత్థవృక్షమును దెలిసికొనినవాఁడే వేదముల నెఱింగినవాఁడు.

[ఇది బ్రహ్మవృక్షముయొక్క (అనఁగా: సంసారవృక్షముయొక్క వర్ణన "సంసారము లేక ప్రపంచము" అనఁగా: దారాపుత్రాదులతోనుండి నిత్యమును వ్యవహరించుట యర్థమని సాధారణముగ వాడుకయై యున్నది. కాని ప్రకృతమునం దీసంకుచితార్థము సూచింపఁబడలేదు. సంసారమన "కన్నులయెదుట కాన్పించు జగత్తంతయు, లేక దృశ్యసృష్టియంతయు" నని యర్థము. దీనినే సాంఖ్యులు "ప్రకృతియొక్క విస్తార" మనియుఁ (బ్రహ్మారణ్య మనియు) జెప్పిరి; (మ. భా. అశ్వ. ౩౫. ౪౭. చూడుము.) ఒక సూక్ష్మమైన బీజమునుండి గొప్పదియును, నాకాశము నొరయునదియు నగు వృక్షము బయల్పడినట్టుల, నొకయవ్యక్తుఁ డగుపరమేశ్వరునియం దుండి దృశ్యసృష్టిరూపముగను, ద్వైతముగను వెలువడిన యీదనుకల్పన లేక రూపకము, వైదిక ధర్మములయందే గాక యితరము లగు ప్రాచీనధర్మముల యందును స్పష్టముగఁ గాన్పించుచున్నది. ప్రాచీ యూరోపియభాషల యందు దానికి విశ్వవృక్షము, లేక జగద్వృక్షమని పేరు. ఋగ్వేదమునందు (౧. ౨౪. ౭) వరుణలోకమునం దొక వృక్షము కల దనియు, నావృక్ష సంబంధములైన కిరణములయొక్క మూలము పైన (ఊర్ధ్వమున) నుండు ననియు, దాని కిరణములు పైనుండి క్రిందికి (నిచీనాః) వ్యాపించుచున్న వనియు, వర్ణింపఁబడినది; మఱియు విష్ణుసహస్ర నామములయందు "వారుణో వృక్షః" వరుణునియొక్క వృక్షము అనునది పరమేశ్వరునియొక్క వేయి నామములలో నొక నామ మని చెప్పఁబడినది. యముఁడును పితరులును, నే సుపలాశవృక్షములయొక్క క్రిందకూర్చుండి సహపానము చేయుచు న్నారో; (ఋ. ౧౦. ౧౩౫. ౧) యనియు, దేనియొక్క "యగ్రభాగ మున రుచియగు పిప్పల ముండునో, దేనిపై రెండు సుపర్ణములు పక్షు లుండునో" యనియు (ఋ. ౧. ౧౬౪. ౨౨) "నేపిప్పలమును (అశ్వత్థ మును) వాయుదేవత(మరుద్గణము) కదలించుచున్నదో" యనియు (ఋ. ౫. ౫౪. ౧౨) ఋగ్వేదమున చెప్పఁబడిన వృక్షము నుదియే. అథర్వవేదమునందు దేవసదనమైన యశ్వత్థవృక్షము మూఁడవస్వర్గలోకమునం (వరుణలోకము నం) దున్నది యని వర్ణింపఁబడినది. యు (అథర్వ ౫. ౪. ౩, మఱియు ౧౯. ౩౯. ౬) నీవృక్షమే యైనట్లు కాన్పించుచున్నది. అగ్ని లేక యజ్ఞ ప్రజాపతి పితృయాణకాలమునందు దేవలోకమునుండి లేచిపోయి యీ వృక్షముక్రింద శమ్యము (గుఱ్ఱము)యొక్క రూపమును ధరించి యొకవత్స

రము రహస్యముగనుండినందున నీవృక్షమున కశ్వత్థ మని పేరువచ్చినటుల తైత్తిరీయబ్రాహ్మణమునందు (౩. ౮. ౧౨. ౨) నిర్వచనము చెప్పఁబడినది; (మ. భా. అను. ౮౫ చూడు.) అనేకులు నిరుక్తకారులు పిత్ర్యాణమందలి దీర్ఘరాత్రులయందు సూర్యుని గుఱ్ఱములు యమలోకమునందీవృక్షముక్రింద విశ్రాంతిని జెందుచుండును గాన దీనికి నశ్వత్థమని (అనఁగా: గుఱ్ఱములుండుస్థలము) నామము వచ్చెనని చెప్పుచున్నారు. 'అ'=కాదు అనియు, 'శ్వ'=అనఁగ రేపనియు, 'త్థ'=అనఁగా: నుండునది యనియు నాధ్యాత్మికమగు నిరుక్తి పిదప కల్పింపఁబడినది. నామరూపాత్మక మగు మాయయొక్క స్వరూపము క్షణికము, లేక ప్రతిక్షణమునందు మాఱునది యగుటచే నది "రేపటివఱకు నుండునది కాదు" అని యశ్వత్థశబ్దమున కర్థము చెప్పవచ్చును. నిజమే. కాని యీయభిప్రాయ మిచ్చో నుద్దేశింపఁబడినదికాదని "యవ్యయము." అనఁగా: నెప్పుడును వ్యయము (నాశము) నొందనిదియను విశేషణమువలన స్పష్టమగుచున్నది. రావిచెట్టు మొదటనుండియు నశ్వత్థ మనిచెప్పఁబడుచున్నది. కఠోపనిషత్తునందు (౬.౧)—

> ఊర్ధ్వమూలోఽవాక్శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః,
> తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే.

అని చెప్పఁబడిన బ్రహ్మమయమును నమృతమును నగు నశ్వత్థవృక్షము నిదియే. భగవద్గీతలోని పద్యము కఠోపనిషత్తునుండియే గ్రహింపఁబడెనని "ఊర్ధ్వమూల మధశ్శాఖం" అను పదసాదృశ్యమును బట్టియే వ్యక్త మగుచున్నది. పరమేశ్వరుఁడు స్వర్గమునందుండుటచే, నచ్చోనుండి వెలువడిన జగద్వృక్షముక్రిందకు (అనఁగా: మనుష్యలోకమునకు) వచ్చుటచే నీవృక్షముయొక్క మూలము (అనఁగా: పరమేశ్వరుఁడు) పైనున్నదనియు, నావృక్షముయొక్క యనేకశాఖలు (అనఁగా: జగత్తుయొక్క విస్తారము) క్రిందికి నంకురించిన వనియు వర్ణింపఁబడినది. కాని మఱ్ఱిచెట్టుయొక్క యూడలు పైనుండి క్రిందికి వృద్ధినొందును గాన "సంసారవృక్షము వటవృక్షముగ నుండవలయును, రావిచెట్టుగ నుండరాదు" అని మఱియొక కల్పనయును ప్రాచీనధర్మగ్రంథములలో స్పష్టముగ కాన్పించుచున్నది. ఉదాహరణము.—అశ్వత్థవృక్షము సూర్యునిదొక్కటియు, "న్యగ్రోధో వారుణోవృక్షః" న్యగ్రోధమనగా (న్యక్) క్రిందికి (రోధ) వృద్ధినొందునది (అనఁగా: "వటవృక్షము=వరుణునియొక్క వృక్షము") అని వర్ణింపఁబడినది.

(గోభిలగృహ్యసూత్రములు ౪. ౭. ౨౪) మార్కండేయ ఋషి ప్రళయకాలము నందు బాలరూపుఁడగు పరమేశ్వరుఁడు (అప్రళయకాలమునందును నాశము నొందనివాఁడు గనుక నే) అవ్యయ మగు నొక న్యగ్రోధముపై (అనఁగా: వట వృక్షముయొక్క స్కంధముపై) జూపఁబడె నని మహాభారతమునందు వర్ణింపఁబడినది. అటులే ఛాందోగ్యోపనిషత్తునందు అవ్యక్తస్వరూపుఁ డగు పరమేశ్వరునియందుండి తుచ్ఛము ను, దృశ్యము నగుజగ మెట్లు నిర్మింపఁ బడినదియో చూపుటకు న్యగ్రోధముయొక్క విజమే దృష్టాంతముగఁ జెప్పఁ బడినది (ఛాం. ౬. ౧౨. ౧). శ్వేతాశ్వతరోపనిషత్తునందును జగద్వృ క్షము వర్ణింపఁబడినది (శ్వే. ౬. ౬). కాని యీవృక్ష మేదియు నచ్చో స్పష్టముగ జెప్పఁబడలేదు. ముండకోపనిషత్తునం (౩. ౧) దీ వృక్షము తోడనే రెండుపక్షులు (జీవాత్మయు పరమాత్మయు) కూర్చుండు ననియు వానిలో నొకటి పిప్పలములను (అనఁగా: రావిచెట్టుఫలములను) తిను ననియు ఋగ్వేదమునఁ జెప్పఁబడినట్లే చెప్పఁబడినది. రావిచెట్టనియు, మఱ్ఱిచెట్ట నియు మాత్రమే గాక యీసంసారవృక్షముయొక్క స్వరూపమునకు నౌదుంబరవృక్ష (మేడి లేక అత్తిచెట్టు) మను మూఁడవకల్పనయుఁ గలదు. ఇది పురాణములలో దత్తాత్రేయులవారి వృక్ష మని చెప్పఁ బడినది. పరమే శ్వరుని మాయచే నుత్పన్నమైన జగత్తు ఒకగొప్పరావి చెట్టనియు, మఱ్ఱి చెట్టనియు, మేడిచెట్టనియు వీమూఁడుకల్పనలును ప్రాచీనగ్రంథములలోఁ గన్పట్టుచున్నవి. ఈకారణముచేతనే "న్యగ్రోధోదుంబరోశ్వత్థః" అని విష్ణువునకు వృక్షరూపము లగుమూఁడు నామము లున్నవనియు (మ. భా. అను. ౧౪౯. ౧౦౧) వీమూఁడువృక్షములే వాడుకలో సైతము దేవతాత్మ కములనియు, పూజార్హములనియు నంగీకరింపఁబడుచున్న వనియు నిందలి సారాంశము. ఇంతియేకాక విష్ణుసహస్రనామములును, గీతలును, మహా భారతములోని భాగములే గాన విష్ణుసహస్రనామములయందు ఔదుం బరము, వటము, అశ్వత్థ మని మూఁడు వేఱగు నామములు చెప్పఁబడినచో నశ్వత్థశబ్దముచే గీతలయందైనను రావి (ఔదుంబరముగాని, వటవృక్షము గాని కానేరదు) యనునర్థము నే చేసికొనవలయును. మూలమునందున్న యర్థ మును నదియే. "ఛందాంసి=వేదములు దేనియొక్క యాకులో" ఈవాక్యము నందలి ఛందాంసి యనుశబ్దమునందు ఛద్=కప్పుట యనుధాతువు నుపయో గించి (ఛాం. ౧. ౪. ౨ చూడు.) వృక్షమును కప్పునాకులతో వేదములకు

శ్లో/ అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా గుణప్రవృద్ధా విషయప్రవాలాః, అధశ్చ మూలాన్యనుసంతతాని కర్మానుబంధీని మనుష్యలోకే. ౨

సామ్యము వర్ణింపఁబడినది. ఈవృక్ష మన్నియు వైదిక పరంపరానుసారముగ నుండుటచే దీనిని తెలిసికొనినవాఁడు వేదవేత్త యని చెప్పవలయు నని తుదకు చెప్పఁబడినది. ఇట్లు వైదిక వర్ణనను జేసియిప్పు డీవృక్షమును మఱి యొకవిధముగ, అనఁగా: సాంఖ్యశాస్త్రానుసారముగ వర్ణించు చున్నాఁడు.—]

(౨) సత్త్వాదిగుణములచే పెంచఁబడినట్టియు (శబ్ద-స్పర్శ-రూప-రస-గంధములను) విషయములను చిగుళ్ళు గలవియు నగు దీని కొమ్మలు క్రిందను, పైనను వ్యాపించియున్నవి; మఱియు తుదకు కర్మలయొక్క స్వరూపమును బొందెడి దానియొక్క వేళ్ళు క్రిందను (అనఁగా: మానుషలోకము నందు) వృద్ధినొందుచు బహుమూలము వ్యాపించినవి.

[సాంఖ్యశాస్త్రానుసారముగ ప్రకృతిపురుషులు రెండును తత్త్వములే యారంభమున నుండును. పురుషుఁ డయినను త్రిగుణాత్మకప్రకృతి తనదు కాటమును పెట్టుటకు నారంభించినపిమ్మట మహదాదులగు నిరువదిమూఁడు తత్త్వములును సృష్టింపఁబడును. ఈ బ్రహ్మాండవృక్ష మెట్లు నిర్మితమగు నదియు గీతారహస్యమునందలి యెనిమిదవ ప్రకరణమునందు (పు. ౨౪౧) సవిస్తరముగ నిరూపింపఁబడినది. కాని వేదాంతశాస్త్రముయొక్క దృష్టిచే ప్రకృతి స్వతంత్ర మైనది కాదు. పరమేశ్వరునియొక్క యొక యంశయే యైయున్నది. త్రిగుణాత్మక ప్రకృతియొక్క యీవ్యాప్తిని స్వతంత్రమైన వృక్షమని వేదాంతశాస్త్ర మొప్పుకొనదు. ఈశాఖ లూర్ధ్వమూలమైన యశ్వత్థవృక్షముయొక్క శాఖలయని వేదాంతశాస్త్రముయొక్క సిద్ధాంతము. ఈసిద్ధాంతమునను సరించి, మొదటిశ్లోకము వర్ణింపఁబడినదియు, వైదిక మగునదియు, నధశ్శాఖమైన వృక్షముయొక్క "త్రిగుణములచే బయల్పడిన కొమ్మలు క్రిందనేగాక పైనను వ్యాపించిన" వని యిప్పుడు కొంచెము వేఱుగ వర్ణింపఁబడినది. కావున కర్మవిపాక ప్రక్రియ ననుసరించి యటుల చెప్పఁ బడినది యని తెలిసికొనవలయును. అనుగీతయందున్న బ్రహ్మవృక్షము యొక్క వర్ణనయుం దీవృక్షమునకు వైదికమును, సాంఖ్యము నగువర్ణనల

§§ న రూపమస్యేహ తథోపలభ్యతే నాంతో న చాదిర్న చ సంప్రతిష్ఠా, అశ్వత్థమేనం సువిరూఢమూలమసంగశస్త్రేణ దృఢేన ఛిత్త్వా. ౩

తతః పదం తత్పరిమార్గితవ్యం యస్మిన్ గతా న నివర్తంతి భూయః, తమేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ. ౪

యొక్క సంబంధమును కలుపుగొనుటయాలోచింపక కేవలము సాంఖ్యశాస్త్రమునందుండి ఇరువదియైదు తత్త్వములుగల బ్రహ్మవృక్షమే వర్ణింపఁబడినది; (మ.భా.అశ్వ. ౩౫. ౨౨, ౨౩, మఱియు గీతార. ప్ర.౯.పు. ౨౪౧ చూడుము.) కాని గీతయందట్లు చెప్పక దృశ్యసృష్టిరూపమగు వృక్షమును సంబంధముచే పరమేశ్వరునియొక్క వేదములయందు కానవచ్చుచున్న వర్ణనయును సాంఖ్యశాస్త్రోక్తమగు ప్రకృతిసంబంధమైన వ్యాప్తియొక్కయును, లేక బ్రహ్మాండవృక్షముయొక్కయును వర్ణనలును ఈ రెండుశ్లోకములయందును చెప్పఁబడినవి. మోక్షమునొందుటకు త్రిగుణాత్మకమును, నూర్ధ్వమూలమును నగువృక్షముయొక్క వ్యాప్తినుండి ముక్తుఁడు కావలయును. ఈవృక్షము మొదలునైతె మెచ్చోనుండునో తెలిసికొనుటకు వీలులేనంత యసాధ్యమైనది. కాని యీమహావృక్షమును నశింపఁజేసి దానికిమూలమునందున్న యమృతతత్త్వము తెలుసుకొనుటకు మార్గము నిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౩) కాని (పైని వర్ణించినటుల) యిహలోకమునందు దాని యొక్క స్వరూపము గోచరింపదు. (దాని యంతమును, నాదియు, నాధారస్థానమును కనఁబడదు) మిక్కిలి లోతుకు పాతుకొని పోఁగల యీయశ్వత్థము ననాసక్తి యను బలిష్ఠమగు పట్టాకత్తితో ఛేదించి, (౪) పిదప (సృష్టిక్రమముయొక్క యీ) "పురాతన మగు ప్రవృత్తి యెవరివలన వెలువడినదో యా యాద్యపురుషునే నేను పొందుచున్నాను." (అను సంకల్పముచే) నెచ్చోటికి పోఁగా వెనుకకు తిరిగిరాఁడో యా స్థానమును శోధింపవలయును.

[సృష్టియొక్క సంసారమన: నామరూపాత్మక మగుకర్మయే. ఈకర్మ యనాదియైనది. దానిని నశింపఁజేయుట యన దానియందున్న యాసక్తి బుద్ధిని వదలుటయే. మఱియొకవిధమున దానిని నశింపఁజేయుటకు సాధ్య

లేదు. కారణమేమన: నదిస్వభావమునుబట్టి యనాదియు నవ్యయమునైనది. ఈవివేచనలు గీతారహస్యమునందలి పదవ ప్రకరణమునందు (పు. ౩౯౭-౩౯౪. ౩౯౫ చేయఁబడినవి, చూడుము.) కర్మ యనాది యను సిద్ధాంతమే మూఁడవ శ్లోకమునందు "దానియొక్క స్వరూపముగాని, యాద్యంతములు గాని తెలియవు" అను శబ్దములచే వ్యక్తము చేయఁబడినది. మఱియు నీకర్మ వృక్షమును నశింపఁజేయుట కనాసక్తి యనునది యొకటియే సాధన మని చెప్పఁబడినది. అటులే యుపాసన చేయుచున్నప్పుడే భావము మనస్సునం దుండునో దాని ననుసరించియే ఫలమును లభించును. (గీ. ౮-౬) కాన వృక్షచ్ఛేదన మను క్రియ జరుగునప్పుడు మనస్సునెట్టి భావము యుండవల యునో నాల్గవ శ్లోకమునందు స్పష్టము చేయఁబడినది. "తమేవ చాద్యం పురుషం ప్రపద్యే" అని శాంకరభాష్యమునందు గ్రహింపఁబడిన పాఠ మునందు వర్తమానకాలికమును ఉత్తమపురుషైకవచనాంతమును నగు "ప్రపద్యే" యను క్రియాపదమునకుబదులు నియమము కావింపవలసి వచ్చి నది. దానియందు "ఇతి" యను పదము నంటించి నేదో యొకటి నధ్యాహా రము చేసికొనవలసివచ్చును. ఈప్రతిబంధమును తప్పించుకొనుటకు శ్రీరా మానుజభాష్యమునందు వ్రాయఁబడిన "తమేవ చాద్యం పురుషం ప్రపద్యే ద్యతః ప్రవృత్తిః" అను పాఠాంతరము నంగీకరించుటమేలు. "ఏస్థానమునకు పోయిన తిరిగి వెనుకకు రానక్కఱలేదో యాస్థానమును శోధించి నిశ్చ యింపవలయును. (మఱియు) దేనినుండి సర్వసృష్టియు నుత్పన్నమైనదో దా నినే పొందవలయును" అనియర్థము చేయవలసివచ్చును. కాని "ప్రపద్" అనుధాతు వాత్మనేపదమగుటచే "ప్రపద్యేత్" అని దానికి విధ్యర్థ మందు ప్రథమపురుషరూపము కానేరదు. 'ప్రపద్యేత్' అనునది పరస్మైప దమునందలి రూపముగా వ్యాకరణదృష్టిచే తప్పగును. ఈకారణముచే శాంకరభాష్యమునందలి పాఠము స్వీకరింపఁబడలేదు. మఱియు నదియే యుక్తమైనది. ఛాందోగ్యోపనిషత్తునందలి కొన్ని మంత్రములలో 'ప్రపద్యే' యను పదమునకు 'ఇతి' శబ్దమును చేర్పక నీప్రకారముగనే యుపయోగము చేసికొనఁ బడినది; (ఛాం. ౮. ౧౪. ౧) 'ప్రపద్యే' యనుక్రియాపద ముత్తమపురుషమైయున్న వ్యక్తితో ననఁగా నీయుపదేశమును చేయుశ్రీకృష్ణు నితో దానిని సంబంధింపఁ జేయుటకు వీలులేదని చెప్పనక్కఱలేదు. ఇప్పు డీరీతిన నాచరించుటచే లభించుఫలమును చెప్పుచున్నాఁడు.—]

నిర్మానమోహా జితసంగదోషా అధ్యాత్మనిత్యా వినివృత్తకా
మాః, ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైర్గచ్ఛంత్యమూఢాః
పదమవ్యయం తత్. ౫

న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః,
యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ. ౬

§§ మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః,
మనఃషష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి. ౭

(౫) మానమును, మోహమును లేనివారును, నాసక్తి, దోషమును జయించినవారును, నధ్యాత్మజ్ఞానమునం దెప్పుడును స్థిరులైనవారును, నిష్కాములును, సుఖదుఃఖములను ద్వంద్వములనుండి ముక్తులయిన జ్ఞానులవ్యయమగు స్థానము నొందుచున్నారు. (౬) ఏది పొందఁబోయి మరలరారో (యట్టిదే) నాయొక్క పరమమగుస్థానము దానిని సూర్యుఁడుగాని, చంద్రుఁడుగాని, యగ్నిగాని, ప్రకాశింపఁజేయలేరు.

[వీనిలో నాఱవ శ్లోకము శ్వేతాశ్వతరములోను (౬. ౧౪) ముండకములోను (౨. ౨. ౧౦) కఠములోను (౫. ౧౫) నున్నది. సూర్యుఁడు, చంద్రుఁడు, నక్షత్రములు మొదలగునవి యన్నియు నామరూపములయొక్క పక్షములోనివే యనియు, బ్రహ్మ యీనామరూపముల నన్నింటికంటె పరముగ నుండు ననియు, పరబ్రహ్మయొక్క తేజస్సుచే సూర్యచంద్రాదులు ప్రకాశింపఁజేయఁబడుచున్నారనియు పరబ్రహ్మ ప్రకాశించుటకును మఱియొకవస్తువుయొక్క యపేక్ష లేదనియు, స్పష్టముగ సిద్ధమగుచున్నది. పైశ్లోకమునందున్న 'పరమం, ధామ' యనుశబ్దములకు పరబ్రహ్మయర్థము. ఈబ్రహ్మయందు తాదాత్మ్యము నొందుటయే బ్రహ్మనిర్వాణమోక్షము. వృక్షమనురూపముచే నధ్యాత్మశాస్త్రమునందుఁ జెప్పఁబడిన పరబ్రహ్మము యొక్క జ్ఞానము వివేచింపఁబడినది. ఇప్పుడు పురుషోత్తమస్వరూపమునుఁ జెప్పవలయును; "కాని యెచ్చోటి కేగిన మరలరాఁడో" యని చివర చెప్పఁబడినదానింబట్టి సూచింపఁబడిన జీవునియొక్క యుత్క్రాంతిని, దానిని సంబంధించిన జీవుని స్వరూపమును, మొదటఁ జెప్పుచున్నాఁడు.—]

(౭) నాయొక్క సనాతన మగునంశమే జీవలోకమునందు (కర్మభూమియందు) జీవుఁడయి ప్రకృతియందుండి, మనస్సుతోఁగూడి యాఱైన నవఁగా:

శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః,
గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్. ౮
శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ,
అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే. ౯

మనస్సును, ఆయిదు (సూక్ష్మ) యింద్రియములను ప్రకృతిలో నాఱగు నింద్రియములను, (అనఁగా: మనస్సును (సూక్ష్మ) ఇంద్రియములను) తనవైపునకు నాకర్షించుచున్నది. దీననే లింగశరీర మని చెప్పుచున్నారు. (౮) ఈశ్వరునకు (అనఁగా: జీవునకు) శరీరము (స్థూల) ప్రాప్తించినప్పుడును, అ (స్థూల) శరీరమునుండి యతఁడు దాటిపోయినప్పుడును, గంధముయొక్క పుష్పము మొదలగు నాశ్రయములనుండి వాయువు గంధమునువలె (జీవుఁడు) వైనననిని (మనస్సును పంచేంద్రియములను) కూడనే తీసికొని పోవుచున్నాఁడు. (౯) శ్రోత్రము, చక్షుస్సు, త్వక్కు, జిహ్వ, నాసికయు, నటులే మనస్సును నను వానియందు నిలిచియుండి (యీ) జీవుఁడు విషయముల నుపభోగించుచున్నాఁడు.

[ఈ మూఁడుశ్లోకములలోను మొదటిదానియందు సూక్ష్మము, లేక లింగశరీర మేదియో చెప్పి పిదప నాలింగశరీరము స్థూలదేహమునందెట్లు ప్రవేశించుచున్నదో, దానియందుండి పైకెట్లు పోవుచున్నదో, మఱియు దానియందుండి విషయముల నెట్లు భోగించుచున్నదో, యీ మూఁడు స్థితులను వర్ణింపఁబడినవి. సాంఖ్యమతానుసారముగ నీసూక్ష్మశరీరము, మహత్తత్త్వము మొదలుకొని సూక్ష్మ పంచతన్మాత్రపర్యంతము లగు పదునెనిమిది తత్త్వములయొక్క సముదాయమై యున్నది; వేదాంతసూత్రములయందు (౩. ౧. ౧) పంచసూక్ష్మభూతములను, ప్రాణమును, దానియందుఁ జేర్పఁబడినవి; (గీతారహస్య. ప్ర. ౮. పు. ౨౫౩-౨౫౪ చూడు.) అటులే మైత్ర్యుపనిషత్తునందు (౬. ౧౦) సూక్ష్మశరీరము పదునెనిమిదితత్త్వములయొక్క సముదాయ మని చెప్పఁబడినది. దీనిఁబట్టి మనస్సును పంచేంద్రియములు ననుశబ్దములచే సూక్ష్మశరీరమునం దున్న యితర తత్త్వములయొక్క సంగ్రహమునైతే మిచ్చో నుద్దేశింపఁ బడినదని చెప్పవలయును. జీవాత్మ పరమేశ్వరునియందుండి ప్రతిసమయమునందును క్రొత్తక్రొత్తగ పుట్టునది కానేరదు. అది పరమేశ్వరునియొక్క సనాతన మగు నంశయయి యున్నది (గీ.౨.౨౪.చూడు). ఈసిద్ధాంతము వేదాంతసూత్రములయందు

ఉత్క్రామంతం స్థితం వాపి భుంజానం వా గుణాన్వితమ్,
విమూఢా నానుపశ్యంతి పశ్యంతి జ్ఞానచక్షుషః. ౧౦
యతంతో యోగినశ్చైనం పశ్యంత్యాత్మన్యవస్థితమ్,
యతంతోఽప్యకృతాత్మానో నైనం పశ్యంత్యచేతసః. ౧౧
§§ యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్,
యచ్చంద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ౧౨

స్థితము 'నిత్య' 'అంశ' శబ్దములచే చెప్పఁబడినది. (వే. సూ. ౨. ౩. ౧౮ మఱియు ౪౩); తెలియుచున్న క్షేత్రక్షేత్రజ్ఞవిచారము బ్రహ్మసూత్రములలోనుండి గ్రహింపఁబడినదని పదమూఁడవ యధ్యాయమునఁ జెప్పఁబడినవిషయము (౧౩.౪) దీనిచే బలపడుచున్నది (గీ.ర.పరి.పు.౮౩౪-౮౩౫ చూడుము.) అంశశబ్దమునకు ఘటాకాశము మొదలగుదానివలె నంశమని యర్థము చెప్పుకొనవలయును. కోసి తీయఁబడిన యంశ కాదని గీతారహస్యమునందలి తొమ్మిదవ ప్రకరణమునందు (పు. ౩౩౫) నిరూపింపఁబడినది. శరీరమును ధరించుటయు, శరీరమును వదలిపెట్టుటయు విషయములనుపభోగించుటయు ననునీమూఁడు క్రియలును నిర్గుణుఁడగుచుండ.—]

(౧౦) శరీరమునుండి వెడలిపోవునదియు, శరీరమునందుండి గుణములతోఁగూడి (స్వయముగ కాదు) యుపభోగించునదియు నగునీజీవుని మూఢులు తెలిసికొనలేరు. జ్ఞానచక్షుస్సుచేఁ జూచువారు (అతనిని) తెలిసికొనుచున్నారు (౧౧) అటులే ప్రయత్నముచేయుయోగులు తమయందున్న యీయాత్మను తెలిసికొనుచున్నారు. కాని యెవరియొక్క యాత్మ (అనఁగా: బుద్ధి) సంస్కరింపఁబడలేదో యట్టియజ్ఞులు ప్రయత్నమును చేసినను దీనిని తెలిసికొనలేరు.

[పది పదునొకండవ శ్లోకములయందు జ్ఞానచక్షుస్సుచే, లేక కర్మయోగమార్గముచే, నాత్మజ్ఞానము కల్గునని చెప్పి జీవునియొక్క యుత్క్రాంతి వర్ణనము పూర్తిచేయఁబడినది. వెనుక నేడవ యధ్యాయమునందు చెప్పినట్లు (గీ.౭.౮-౧౨ చూడుము.) ఆత్మసంబంధమైన సర్వవ్యాపిత్వముయొక్క ప్రస్తావనవిషయమయి కొంచెము మరల చెప్పి, పిదప పదునాఱవ శ్లోకము మొదలుకొని పురుషోత్తమస్వరూపము చెప్పఁబడినది.—]

(౧౨) ఏతేజస్సు సూర్యునియందుండి జగత్తంతటిను ప్రకాశింపఁజేయుచున్నదో, యేతేజస్సు చంద్రునియందును, నగ్నియందును నున్నదో యది నాతే

గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా,
పుష్ణామి చౌషధీః సర్వాః సోమో భూత్వా రసాత్మకః. ౧౩
అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః,
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్. ౧౪
సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతిర్జ్ఞానమపో
హనం చ, వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో వేదాంతకృద్వే
దవిదేవ చాహమ్. ౧౫

జస్సే యని తెలిసికొనుము (౧౩) అట్లే పృథ్విలోఁ బ్రవేశించి నేనే (సర్వ) భూతములను నా తేజస్సుచే ధరించుచున్నాను. మఱియు రసాత్మకమైన సోముఁడనై (చంద్రుఁడనునై) సర్వౌషధులను, అనఁగా వనస్పతులనుఁ బోషించుచున్నాఁడను.

[సోమశబ్దమునకు సోమవల్లి (సోమలత) యనియు చంద్రుఁడనియు రెండర్థములు గలవు. చంద్రుఁడే రేతోగాత్ముఁడును, వంశవంతుఁడును శుభ్రమైనవాఁడునై యున్నాఁడో యట్లే సోమవల్లియునుండు నని వేదములయందు చెప్పఁబడినది అయినప్పటికిని వనస్పతులకు రాజని చెప్పఁబడినది. అయినను పూర్వాపరసందర్భములంబట్టి యిచ్చోఁ జంద్రుఁడే యర్థము. చంద్రునియొక్క తేజస్సు నేనే యని యీశ్లోకమునందు చెప్పిన పిదప వనస్పతులను బోషించు చంద్రునిగుణమును, నేనే యని యీశ్లోకమునందే, చెప్పఁబడినది. చంద్రుఁడు జలమయుఁడగుటచే నీగుణ మతని యందున్నందున దానినుండి వనస్పతులు వృద్ధిఁబొందుచున్నవని మఱియొక చోట సైతము చెప్పఁబడినది.—]

(౧౪) నేను వైశ్వానరరూపుఁడ నగు నగ్నిహోత్రుఁడనై ప్రాణులయొక్క దేహమునందుండి ప్రాణముతోడను నపానముతోడను కూడినవాఁడనై (భక్ష్యము, చోష్యము, లేహ్యము, పేయము) నాలుగువిధములగు నన్నమును పచనము చేయుచున్నాను. (౧౫) అట్లే యందఱియొక్క హృదయములను నేనే యధిష్ఠించి యుంటిని. స్మృతియు, జ్ఞానమును, అపోహమును (తన్నాశము) నావలన నే గలుగుచున్నవి. సర్వవేదముల చేతను దెలిసికొనఁ దగినవాఁడను నేనే. వేదాంతములను చేయువాఁడను, వేదములను దెలిసికొనినవాఁడను నేనే.

[ఈశ్లోకముయొక్క రెండవచరణము కైవల్యోపనిషత్తునందున్నది. (కై. ౨. ౩) కాని యిచ్చోటునందు "వేదైశ్చసర్వైః" అనుదానికి మాఱుగ

§§ ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ,
క్షరః సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే. ౧౬
ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః,
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః. ౧౭
యస్మాత్క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః,
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః. ౧౮

: "వేదైరనేకైః" అని మాత్రమే పాఠభేదమున్నది. దీనినే "వేదాంతమను శబ్దము గీతాకాలమందు ప్రచారములో లేదనియు నీశ్లోకము ప్రక్షిప్తమై యుండును, లేదా, దానియందున్న వేదాంతశబ్దమున కేదో మఱియొక యర్థముండి యుండుననియు" ననేకులు చేసినయూహ నిర్మూలమైనది. వేదాంతశబ్దము ముండకమునందును (ముం. ౩. ౨. ౬) శ్వేతాశ్వతరమునందును (౬. ౨౨) కాన్పించుచున్నది. శ్వేతాశ్వతరమునందలి కొన్నిమంత్రములు శబ్దములనైన మార్పక గీతయందు ప్రయోగింపబడినవి. ఇప్పుడు పురుషోత్తమలక్షణము తెల్పియో సయుక్తిపూర్వకముగఁ జెప్పుచున్నాఁడు.—]

(౧౬) ఈలోకమున క్షరుఁడనియు నక్షరుఁడనియు నిరువురు పురుషులు గలరు. క్షరుఁడన నశ్వరములగు సర్వభూతములనియు, కూటస్థుఁడనఁగా: ఈసర్వభూతములయొక్క మూలమునందుండు (మాయయందు ప్రకృతిరూపమై) యేయవ్యక్తతత్త్వము గలదో దానినక్షరమనియుఁ జెప్పుచున్నారు. (౧౭) కాని యెవఁడు పురుషోత్తముఁడో వాఁడీరెండింటికంటెను వేఱుగనున్నాఁడు. వానిని పరమాత్మయని చెప్పుచున్నారు. అవ్యయుఁడగు నీశ్వరుఁడే త్రైలోక్యమును వ్యాపించి (త్రైలోక్యమును) పోషించుచున్నాఁడు. (౧౮) ఏకారణముచే నేను క్షరముకంటె పరమందున్నవాఁడను, అక్షరముకంటె నుత్తముఁడను నైయున్నానో యాకారణముచే లోకవ్యవహారమునందును, వేదములయందును పురుషోత్తముఁడను శబ్దముచేఁ బ్రసిద్ధుఁడనయి యున్నాను.

: [౧౬వ శ్లోకమునందున్న క్షరము అక్షరము అనుశబ్దములును, వ్యక్తము అవ్యక్తము—లేక వ్యక్తసృష్టియు, నవ్యక్తప్రకృతియు ననుసాంఖ్యశాస్త్రమునందలి రెండుశబ్దములతో సమానార్థములై యున్నవి. వీనిలో క్షరమనఁగా: నశ్వరమగు పంచభూతాత్మకవ్యక్తపదార్థమనియర్థము స్పష్టమయి యున్నది. కాని యక్షరమనువిశేషణము పూర్వమునందనేకపర్యాయములు

పరబ్రహ్మ యనునర్థమునను సైతము ప్రయోగింపఁబడియున్నది. (గీ. ౮. ౩; ౮. ౨౧; ౧౧. ౩౭; ౧౨. ౩ చూడుము.) ప్రకృతి[illegible]యొక్క విలక్షణముల యందలి యక్షరశబ్దమునకు పరబ్రహ్మ మని యర్థము కాదు. సాంఖ్యుల యొక్క యక్షర మను ప్రకృతియే యర్థమని యంగీకరింపవలయును. ఈసం దేహము కలిగినందుననిమిత్తమే యక్షర మనఁగా నవ్యక్తము (ప్రకృతి) యని ౧౬వ శ్లోకమునందు ముఖ్యముగ వ్యాఖ్యానము చేయఁబడినది. (గీతారహ స్య. పు. ౨౦౭, ౨౩౩-౨౩౩) వ్యక్తసృష్టికిని యవ్యక్త (ప్రకృతికిని పరమం దున్న యక్షరబ్రహ్మమొకఁడును (గీ. ౮. ౨౦-౨౨ పైన నాటీకను చూడుము), మఱియు నీరెండును (వ్యక్తసృష్టియు [illegible]క్షరము (ప్రకృతి) యను వానికంటెను పరముగనున్న పురుషోత్తముఁడను నీమూఁడును యథా ర్థముగ నొక్కఁడే [illegible]. దీనినే పురుషోత్తమ యని చెప్పుచున్నా రనియు, వీనిమాత్రము [illegible] క్షేత్ర[illegible]నామముచే [illegible]చుచున్నాఁ డనియు పదమూఁడవయధ్యాయమున చెప్పఁబడినది. (గీ. ౧౩. ౩౧) దీని నుండి క్షరాక్షర[illegible]మునకు [illegible] [illegible]గుమూలతత్త్వమైన యక్షరబ్రహ్మయే క్షేత్ర క్షేత్రజ్ఞ[illegible]మునకును పర్యవసానమనియు లేక పిండమందును బ్రహ్మాండమందును నొక్క[illegible] తత్త్వముఁడే యున్నాఁ డనియు సిద్ధమగుచున్నది. [illegible]ము [illegible]తే [illegible]భూతము, నద్ధి యజ్ఞము మొదలగువాని[illegible], లేక [illegible]సమును సర్వత్రప్రత్యక్షము నందున్న తత్త్వమే [illegible]నియుఁ జెప్పఁబడినది. జగత్తునందున్న యీ యైక్యమును తెలిసికొన్నవాఁడును "సర్వభూతములయందు నొకటియా త్మయే" (గీ. ౬. ౨౯) కలదని జ్ఞానమును [illegible]ముచు మనస్సున నిలి పినవాఁడును (వే. సూ. ౪. ౧. ౧౨; గీ. ౨. ౬౧) కర్మయోగము నాచరించు చుండగనే పరమేశ్వరుని పొందుచున్నాఁడని యీజ్ఞానవిజ్ఞానప్రకరణము నకు ముఖ్యతాత్పర్యము. కర్మలను [illegible], పరమేశ్వరభక్తిమాత్రము చేత మోక్షము లభింపక పోదని[illegible]. కాని, గీతలయందున్న జ్ఞానవిజ్ఞాననిరూ పణముల కది తాత్పర్యము కాదు. జ్ఞానముచేఁగాని, భక్తిచేఁగాని పరిపూర్తి యగు నిష్కామబుద్ధితో సాంసారికకర్మల నన్నింటిని చేయువలయునని యు, వానిని చేయుచుండగనే మోక్షము లభించుననియు నిరూపించుటకై యీజ్ఞానవిజ్ఞానములయొక్క నిరూపణ యారంభింపఁబడినదని యెఱుఁగవ

§§ యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్,
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత. ౧౯
ఇతి గుహ్యతమం శాస్త్రమిదముక్తం మయానఘ,
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్ కృతకృత్యశ్చ భారత. ౨౦

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే పురుషోత్తమయోగో నామ
పంచదశోఽధ్యాయః. ౧౫.

యధ్యాయారంభముననే చెప్పఁబడినది. అది యట్లుండనిమ్ము. ఇప్పుడు దీనిని తెలిసికొనిన ఫలము రెంటిలలో చెప్పుచున్నాఁడు.—]

(౧౯) ఇట్లు నేను పురుషోత్తముఁడ నని మోహమునుఁ జెందక యెవఁడు తెలిసికొనుచున్నాఁడో వాఁడు సర్వజ్ఞుఁడై సర్వభావములచేతను నన్నే భజించుచున్నాఁడు (౨౦) ఓ నిష్పాపుఁడగు భారతా! యిట్లీ గుహ్యముల యన్నింటిలోను గుహ్యమగు శాస్త్రము నాచేఁ జెప్పఁబడినది. దీనిని తెలిసికొనుటచే మనుష్యుఁడు బుద్ధిమంతుఁడై (అనఁగా: బుద్ధుఁడు, లేక జ్ఞానియై) కృతకృత్యుఁడగును.

[బుద్ధిమచ్ఛబ్దమునకు బుద్ధుఁడు (తెలిసికొన్నవాఁడు) అని యిచ్చోటి యర్థము. కారణమేమి: భారతమునం (శాం. ౨౪౭. ౧౧) దీయర్థముననే బుద్ధ శబ్దమును, కృతకృత్యశబ్దమును ప్రయోగింపఁబడినవి. బుద్ధశబ్దమునకు బౌద్ధావతారమను నర్థము మహాభారతమునం దెక్కడను లేదు. (గీతారహస్య. పరి. పు. ౭౬౯ చూడుము.—]

ఈరీతిగ భగవంతునిచే గానము చేయఁబడిన పురుషోత్తమప్రాప్తియోగమనెడు పదునేనవ యధ్యాయము సమాప్తమయినది.

షోడశోఽధ్యాయః.

పదునాఱవ యధ్యాయము.

శ్రీభగవానువాచ.

అభయం సత్త్వసంశుద్ధి ర్జ్ఞానయోగవ్యవస్థితిః,
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్. ౧
అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాంతి రపైశునమ్,
దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీ రచాపలమ్. ౨

[పురుషోత్తమయోగ మను క్షర-అక్షరజ్ఞానముయొక్క పరమావధి ముగిసినది. మఱియు నిజముగ విచారించితిమేని, కర్మయోగము నాచరించుచుండ నందుచేతనే పరమేశ్వరునిజ్ఞానము కలిగి మోక్ష మెట్లుగల్గునదియు నిరూపించుటకయి యేడవ యధ్యాయము మొదలుకొని జెప్పుట కారంభింపఁబడిన జ్ఞానవిజ్ఞానము లిచ్చో సమాప్తములైనందున నిక నుపసంహారముమాత్రమే మిగిలియుండెను. అయినను తొమ్మిదవయధ్యాయమునందు (౯. ౧౨) రాక్షసు లగుమనుజులు నాయొక్క యవ్యక్తము, శ్రేష్ఠము నగుస్వరూపమును దెలిసికొన లేరని భగవంతుఁడు సంక్షేపముగఁ జెప్పినవిషయమునే విస్తరించుటకయి యీయధ్యాయ మారంభింపఁబడినది; మఱియు మనుజులయం దిట్టిభేద మేలకలుగవలయునో తర్వాత రెండు నధ్యాయములలోఁ జెప్పి పిమ్మట పదునెనిమిదవ యధ్యాయమునందు గీత నంతను నుపసంహరించుచున్నాఁడు.—]

భగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౧) ఓభారతా! అభయమును, శుద్ధమగు సాత్త్వికవృత్తియును, జ్ఞానయోగవ్యవస్థితియు (అనఁగా: జ్ఞానమార్గముయొక్కయు, కర్మయోగముయొక్కయు తారతమ్యవ్యవస్థను జేయుటయును), దాతృత్వము, దమము, యజ్ఞము, స్వాధ్యాయము, (అనఁగా: స్వధర్మానుసారముగఁ బ్రవర్తించుట) తపస్సు, సరళత, (౨) అహింస, సత్యము, క్రోధము, లేకుండుట, త్యాగము. (కర్మఫలత్యాగము) శాంతి, అపైశున్యము, క్షుద్రబుద్ధిని

తేజః క్షమా ధృతి శ్శౌచమద్రోహో నాతిమానితా,
భవంతి సంపదం దైవీ మభిజాతస్య భారత. 3

విడనాడి యుదారబుద్ధితో నుండుట, సర్వభూతములయందును దయ, లంపటుఁడు కాకుండుటయు, మృదుత, (దుష్కార్యములయందలి) లజ్జయు, చాపల్యము లేకుండుట, అనఁగా: వ్యర్థపనులు చేయక పోవుట (3) తేజస్విత, క్షమ, ధృతి, శుచిగనుండుట, ద్రోహము చేయక పోవుట, అను నీగుణములు దైవీసంపత్తునందు జన్మించిన పురుషునకు ప్రాప్తములగును.

[దైవీసంపదయొక్క యీయిరువదియారు గుణములును, పదమూఁడవ యధ్యాయమునఁ జెప్పఁబడిన జ్ఞానముయొక్క యిరువదిలక్షణములును (గీ. ౧౩, ౭-౧౧) నిజముగ విచారించిన వేఱుకావు. ఈహేతువుబట్టి ముందుశ్లోకములయందు నజ్ఞానము - నాసురీసంపదయందుఁ జేర్పఁబడినది. ఈయిరువదిగుణములయొక్క పట్టికయందున్న ప్రతిశబ్దమునకును సర్వాంశలలోను వేర్వేఱగునర్థములను జెప్పుటకు వీలులేదు. అట్టి యుద్దేశమును లేదు. ఉదాహరణము:— అహింసను గొందఱు కాయికమనియు, వాచికమనియు, మానసికమనియు విభజించి క్రోధముచే నితరులమనస్సును నొప్పించుట యనునది యొకవిధమగు హింసయే యని చెప్పుచున్నారు. శుచిగనుండుటనుసైతము నిట్లే త్రివిధముగానే మనస్సుయొక్క శుచిత్వమందు క్రోధము చెందకుండుటయు, ద్రోహము చేయకుండుటయు మొదలగు గుణములును చేరును. మహాభారతము శాంతిపర్వమున ౧౬౦వ యధ్యాయము మొదలు ౧౬౩వ యధ్యాయమువఱకును వరుసగ దమము, సత్యము, లోభము ననునవి సవిస్తరముగ వర్ణింపఁబడినవి. వీనిలో దమము నందే, క్షమ, ధృతి, అహింస, సత్యము, ఆర్జవము, లజ్జ మొదలగు నిరువది యొకటిగాని, ముప్పదిగాని గుణములను జేర్చెను. (శాం. ౧౬౦). సత్యము యొక్క నిరూపణమందు (శాం. ౧౬౨) సత్యము, సమత, దమము, అమాత్సర్యము, క్షమ, లజ్జ, తితిక్ష, అనసూయత, యాగము, ధ్యానము, ఆర్యత (లోకకల్యాణేచ్ఛ) ధృతి, దయ, అను పదమూఁడుగుణములును, సత్యము నందే చేరునని చెప్పఁబడినది. అచ్చటనే యీశబ్దములకు వ్యాఖ్యానము కృతము చేయఁబడినది. ఒకగుణమునందే యీతీరున ననేకగుణములఁ జేర్చుట యనునది పాండిత్యముచేఁ జేయఁబడినదై యున్నది. ప్రతిగుణమును

§§ దంభో దర్పోఽతిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ,
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపదమాసురీమ్. ౪
§§ దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా,
మా శుచః సంపదం దైవీమభిజాతోఽసి పాండవ. ౫

గుఱించియు నొకొక్క ప్రత్యేక గ్రంథము వ్రాయవలసివచ్చును. దైవీ సంపత్తుయొక్క సాత్త్వికస్వరూపము పూర్తిగఁ దెలియవలెనుటకే పైశ్లోకమునందు గుణములయొక్క సముచ్చయమంతయుఁ జేయఁబడినది. మఱియు నొకానొకశబ్దమున నేదైన నొకయర్థ మిముడనిచో మఱియొక శబ్దమునఁ దిముడ్చవలయు ననుతలంపునను, నట్లుచేయఁబడినది. అది యట్లుండ నిమ్ము; పైపట్టికయం దున్న జ్ఞానయోగవ్యవస్థితిశబ్దమునకు గీత ౪. ౪౧-౪౨ శ్లోకముల యాధారముచే కర్మయోగపరముగ నర్థముచేసితిని. త్యాగశబ్దమునకును, ధృతిశబ్దమునకును, వ్యాఖ్యానము భగవంతునిచేతనే పదునెనిమిదవ యధ్యాయమున జేయఁబడినది చూడుఁడు. (౧౮. ౪ మఱియు ౨౯) దైవీ సంపత్తునందుఁ జేరుగుణములను చెప్పి యిప్పుడు తద్విరుద్ధపక్షము నందున్న యాసురీ, లేక రాక్షసీ సంపత్తును వర్ణించుచున్నాఁడు.—]

(౪) ఓ పార్థా! దంభము, దర్పము, అతిమానము, క్రోధము, పారుష్యము అనఁగా: నిష్ఠురత, అజ్ఞానము ననునవి యాసురీసంపత్తునందు (అనఁగా: రాక్షస సంపత్తునందు) జన్మించినవారికి (ప్రాప్తములగును.)

[మహాభారతమునందు, శాంతిపర్వము ౧౬౪, ౧౬౫ అధ్యాయముల యందు వీనిలోఁ గొన్నిదోషములు వర్ణింపఁబడినవి. తుదకు స్వకంపుఁడని దెలిసిన యనలయునో యావిషయముకూడ చెప్పఁబడినది. అజ్ఞానమను నది యాసురీసంపత్తుయొక్క లక్షణమని యీశ్లోకమునందుఁ జెప్పఁబడి నందున జ్ఞానమనునది దైవీసంపత్తుయొక్క లక్షణమని స్పష్టమగుచునే యున్నది. జగత్తునందు కాన్పించుచున్న ద్వివిధములగు స్వభావములను నిట్లువర్ణించెను.—]

(౫) (వీనిలో) దైవీసంపత్తు (పరిణామమునందు) మోక్షదాయకమనియు, నాసురీసంపత్తు బంధకమనియు, చెప్పుచున్నారు.—ఓ పాండవా! నీవు దైవీసంపత్తునందు జన్మించినవాఁడవు. శోకింపకు మనియుపదేశించెను.

[దైవీ సంపద గలవారికిని, యాసురీ సంపద గలవారికిని గలుగు గతి

§§ ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ,
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు. ౬
ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః,
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే. ౭
అసత్య మప్రతిష్ఠం తేజగ దాహు రనీశ్వరమ్,
అపరస్పరసమ్భూతం కిమన్య త్కామహైతుకమ్. ౮

సంక్షేపముగఁ జెప్పఁబడినది. ఇప్పుడాసురసంపద గలవారిని విస్తారముగ వర్ణించుచున్నాఁడు. —]

(౬) ఈలోకమునందు జీవులు రెండువిధములుగఁ బుట్టుచున్నారు. ఒకఁడు దైవుఁడును, మఱియొకఁడాసురుఁడును. వీరిలో దైవ (ప్రకారముయొక్క) వర్ణనముగఁ జేయఁబడినది. ఇప్పుడో పార్థా ' యాసుర (ప్రకారముగు) వర్ణనను నేను జేయుచున్నాను వినుము.

[పూర్వాధ్యాయములయందు కర్మయోగి యెట్లు ప్రవర్తింపవలసినదియు, బ్రాహ్మీస్థితి యెట్లుండునదియు, లేక స్థితప్రజ్ఞుఁడు, భగవద్భక్తుఁడు, త్రిగుణాతీతుఁ డనియెవరిని చెప్పవలసినదియు, జ్ఞానమనఁగా: నేమియో యదియు ని మొదలగు విషయములు చెప్పఁబడినవి. ఈ యధ్యాయముయొక్క మొదటి మూఁడుశ్లోకములయందునుఁ జేయఁబడిన దైవీసంపత్తుయొక్క వర్ణనమే, దైవీప్రకృతిగలవాని వర్ణనముగాన దైవవర్గముయొక్క వర్ణనము విస్తారముగ పూర్వమందు చేయఁ బడినదని, చెప్పఁబడినది. ఆసురసంపత్తి తొమ్మిదవ యధ్యాయమునందు (గీ. ౧౧ మఱియు ౧౨) కొంచెము ల్లేఖింపఁబడినది. కాని యచ్చోటనుండు వర్ణన పూర్తికానిదగుటచే దాని నీయధ్యాయమునందిప్పుడు సంపూర్ణముగ వాక్రుచ్చుచున్నాఁడు.—]

(౭) ప్రవృత్తియు (ననఁగా : నేమిచేయవలసినదియు) నివృత్తియు (ననఁగా: నేదిచేయకూడదో యదియు) నాసురులకు తెలియదు. శుచిత్వ, యాచారము, సత్యము ననునవి వారియందుండవు. (౮) వీరు (ఆసురులు) జగత్తంతయు నసత్యమని యు నప్రతిష్ఠమనియు (నిరాధారము) ననీశ్వరమనియు (అనఁగా : పరమేశ్వరుఁడు లేకనే యుండునది) అ-పరస్పరసంభూతమనియు (అనఁగా : నొకదానియందుండి మఱియొకటి పుట్టలేదనియు) కామ్యంనే కామముదక్క (అనఁగా : మనుష్యుల యొక్క విషయోపభోగముల దక్క) యీజగత్తునకు మఱి యొక ప్రయోజనమేమియు లేదనియుఁ జెప్పుదురు.

[ఈశ్లోకముయొక్క భావార్థము స్పష్టముగనున్నను దానియందలి పద
ములకర్థము విషయమై మిక్కిలి మతభేదములు గలవు. మన్మతానుసారముగ
వేదాంతము, లేక కాపిలసాంఖ్యము ననుసరించు శాస్త్రములయొక్క జగ
ద్రచనావిషయకమైన సిద్ధాంతము నొప్పుకొనని చార్వాకాదినాస్తికుల
మతములను వర్ణించినదియు, కాన నిశ్లోకమునందున్న పదములు సాంఖ్యుల
యొక్కయు, నధ్యాత్మశాస్త్రమునందున్నదియు నగుసిద్ధాంతములకు విరుద్ధ
ముగనర్థములుగలవిగ నేయున్నవి. వేదాంతులు జగత్తు నశ్వరమని చెప్పి
దానియందున్న యవినాశియగు సత్యమును—సత్యస్య సత్యం (బృ. ౨.౩-౬)
శోధించి తీయుచున్నారు. ఆ సత్యమగుతత్త్వమే జగత్తునకు మూలాధా
రము, లేక ప్రతిష్ఠ యనియందురు.—బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా (తై. ౨.౫)
కాని యాసురబుద్ధిగలవారు, అనగా : దీనియందు సత్యములేదో
యట్టిదనియు, నశ్రుద్ధమప్రతిష్ఠము (అనగా : దీనికి ప్రతిష్ఠకాని యా
ధారముకాని లేదో యట్టి) అనియందురు. కాని యధ్యాత్మశాస్త్రము
నందు ప్రతిపాదింపబడిన యవ్యక్తమగు పరబ్రహ్మ పూర్తిగ నాసురులకు
సమ్మతము కాకపోయినను, శాస్త్రమునందున్న వ్యక్తమగు విశ్వమని వా
రొప్పుకొనుచున్న యనుమతి కలుగనట్లు కాననీశ్వర (అన్ + ఈశ్వర)
అనువదించిన పరస్పరయోగము నాసురులు తత్త్వము దీన్నియందును లే
దని యందురని చెప్పబడినది. జగత్తునకు మూలాధారము నిరీశ్వరమగు
కరింపక పోవుటచేత "ఆత్మన ఆకాశః సంభూతః। ఆకాశాద్వాయుః।
వాయోరగ్నిః। అగ్నేరాపః। అద్భ్యః పృథివీ। పృథివ్యా ఓషధయః। ఓషధీ
భ్యోఽన్నమ్। అన్నాత్పురుషః" మొదలగు వచనములయందున్న (తై.
౨. ౧) సృష్టిక్రమమును, లేక, ప్రకృతిపురుషులను స్వతంత్రములగు
రెండు మూలతత్త్వములను నంగీకరించి సత్త్వరజస్తమస్సులను గుణత్ర
యముయొక్క నాన్యోన్యసంబంధముచే నంగా : పరస్పరమిశ్రణముచే
వ్యక్తపదార్థములన్నియు నుత్పన్నములైనవి యనుసాంఖ్యశాస్త్రమునందున్న
సృష్ట్యుత్పత్తిక్రమమును వదలవలసివచ్చును. కారణమేమన : వీరాలసు లేక
పరంపర మనుగడింపబడినదో, దృశ్యసృష్టియందున్న పదార్థముల దగ్గర
నుండి వెనుకకు పోనుపోను నిరంతరమగు కేవల మూలమునుండి తీరవలయు నని
యంగీకరింపవలసివచ్చును. కాన యాసురులు జగత్తునందున్న పదార్థములు
(అ-పరస్పరసంభూతములు) అనగా. నొకదానినుండి యొకటియు క్రమ

ముగా నుత్పన్నములైనవి) అని యంగీకరింపరు. జగత్తుయొక్క రచనా విషయమై యొకపర యిట్లనుకొనినపిదప మనుజుఁడు ప్రాణములనే ప్రధానములని నిశ్చయించి వానియొక్క కామవాసనలను, తృప్తిపొందించుట కొఱకే జగత్తునందున్న పదార్థములున్నవనియు వానికి మఱియొక ప్రయోజన మేమియు లేదనియు చెప్పవలసివచ్చును, లేకయే ప్రాప్తమగును. ఈయర్థమే "కిమన్యత్కామహైతుకం" కామములదక్క వానికి రెండవకారణ మేమియుండదును. అనుశబ్దములచే నీశ్లోకముయొక్క చివరను ముందుశ్లోకమునందును నియ్యదియే చెప్పఁబడినది. అనేకులగు టీకాకారులు "అపరస్పర సంభూత" అనుదానికి 'కిమన్యత్' అను పదముతో నన్వయించి "పరస్పరము (అనఁగా: స్త్రీపురుషుల సంయోగమునుండి) పుట్టినది మఱియొకటి కాన్పించునా? కాదు. ఈపదార్థమే కన్పట్టునిదో యీజగత్తు కామహేతుకముగనే (అనఁగా: స్త్రీపురుషులయొక్క కామేచ్ఛచేతనే) నిర్మింపఁబడినది" అనియర్థము చెప్పుచున్నారు. మఱికొందఱు "అపరశ్చ పరశ్చ, అపరస్పరౌ అనువిలక్షణ సమాసవిగ్రహమును చేసి, అపరస్పర యనఁగనే స్త్రీపురుషులు వారినుండి యీజగత్తు పుట్టుటచే దానికి స్త్రీపురుషులయొక్క కామమే హేతువుగ నున్నది మఱియొక కారణమేదియు లేదు" అని యీపదములకే యర్థమును చెప్పుచున్నారు. కాని యీయన్వయము సరళమైనది కాదు. మఱియు నపరశ్చ పరశ్చ యనువానికి సమాసము అపర-పర యని రూపమగును. మధ్యను అపరస్పర యని సకారము రాదు. ఇంతియకాక అసత్యం, అప్రతిష్ఠం మొదలగు పూర్వమందున్న పదములను జూచినను అపరస్పర సంభూతశబ్దము, నఞ్, సమాసముగనే యుండవలయు ననికాన్పించుచున్నది. మఱియు నపరస్పర సంభూతశబ్దములచే సాంఖ్యశాస్త్రమునందు గుణములనుండి గుణములయొక్క యేయన్యోన్యజననము వర్ణింపఁబడినదో యదియే యిచ్చోట వివక్షితమని చెప్పవలసివచ్చును (గీతారహస్య పు. ౨౧౧ మఱియు ౨౧౨, ౨౧౩ చూడుము). "అన్యోన్య", "పరస్పర" శబ్దములు రెండును సమానార్థకములు. సాంఖ్యశాస్త్రములో నొకదానితో మఱియొకదానికి గలుగువిరోధమును జెప్పుచు నీరెండు శబ్దములను ప్రయోగింపఁబడినవి. (మ.భా. శాం. ౩౦౫; సాం. కా. ౧౨ మఱియు ౧౩ చూడుము); గీతలయొక్క మాధ్వభాష్యమునం దీయర్థమునే స్వీకరించి జగత్తునందలి వస్తువులొకదానివలన నొకటి యెట్లుత్పన్నమగు

ఏతాం దృష్టిమవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః,
ప్రభవంత్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః ౯
కామమాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః,
మోహాద్గృహీత్వాఽసద్గ్రాహాన్ ప్రవర్తంతేఽశుచివ్రతాః ౧౦
చింతామపరిమేయాం చ ప్రలయాంతాముపాశ్రితాః,
కామోపభోగపరమా ఏతావదితి నిశ్చితాః. ౧౧
ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః,
ఈహంతే కామభోగార్థమన్యాయేనార్థసంచయాన్. ౧౨

మన్నదియు నిరూపించుటకు "అన్నాద్భవంతి భూతాని ఇత్యాది—" అగ్నిహోత్రమునందు వేయఁబడిన యాహుతి సూర్యునిచేరును. కాని యజ్ఞమునుండి వృష్టి, వృష్టినుండి యన్నము, అన్నమునుండి ప్రజలును బుట్టుచున్నారు—అను నర్థముగల గీతలయందున్న శ్లోకమే ప్రమాణముగఁ జెప్పఁబడినది (గీ. ౩. ౧౪; మను ౩.౭౬ చూడు) కాని తైత్తిరీయోపనిషత్తునందున్న వచనములు దీనికంటె మిక్కిలి ప్రాచీనములును వ్యాపకములును గాన వానినే నేను పైఁ ప్రమాణముగ గ్రహించితిని. అయినను గీతలయందలి ఆ–పరస్పర సంభూతపదముచేత నుపనిషత్తులయందలి సృష్ట్యుత్పత్తిక్రమమే విశేషముగ వివక్షితమని నే ననుకొన్నదను. అది యట్లుండనిమ్ము; జగత్తుయొక్క రచనావిషయమై చెప్పఁబడిన యాసురమతము వారియొక్క ప్రవర్తనముపై నెట్లుపరిణమించునదియు నిప్పుడు చెప్పుచున్నాఁడు. పైశ్లోకమునందు కడపటనుండు కామహైతుక మనుపదమునకు యిదివివరణము.—]

(౯) ఇట్టియూహతో నల్పబుద్ధులు గలనష్టాత్ములును, దుష్టులును క్రూరకర్మల నాచరించుచు, జగత్తును నశింపఁజేయుటకొఱకుఁ బుట్టుచున్నారు. (౧౦) (మఱియు) ఎప్పుడును పూర్ణముకాని కామముల (అనఁగా: విషయోపభోగేచ్ఛలను) నాశ్రయించి దంభము, మానము, మదము ననువానిచే వ్యాపింపఁబడినవారు (అసురులు) మోహముచేత నసద్గ్రహమును (అనఁగా: నబద్ధపుకల్పనలను) మనస్సునందు చేసికొని దుర్మార్గప్రపనులను జేయుచున్నారు. (౧౧) అటులనే యామరణాంతమును (లెక్కలేని సుఖోపభోగములయొక్క) చింతలచే నాకులులయి కామోపభోగములయందు మగ్నులయి యదియే పరమసాధ్య మని నిశ్చయించుచున్నారు. (౧౨) అనేకు లట్టి పాశములచే బద్ధులై, కామక్రోధపరాయణులై,

ఇదమద్య మయా లబ్ధమిమం ప్రాప్స్యే మనోరథమ్,
ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్. ౧౩
అసౌ మయా హతః శత్రుర్హనిష్యే చాపరానపి,
ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ ౧౪
ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా,
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః. ౧౫
అనేకచిత్తవిభ్రాంతా మోహజాలసమావృతాః,
ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ. ౧౬
ఆత్మసంభావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః,
యజంతే నామయజ్ఞైస్తే దంభేనావిధిపూర్వకమ్ ౧౭
అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః,
మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః. ౧౮
తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్,

సుఖోపభోగములకొఱకై అన్యాయముగ పుష్కలముగ ధనము నార్జించుటయందు నభిమానముగలవారగుచున్నారు. (౧౩) నేడిదినమున నింతసంపాదించితిని. రేపాకోరికను నెఱవేర్చుకొందును. ఈధనము నాదగ్గర నున్నది. అదియును నాదేయగును. (౧౪) ఈశత్రువుల, నేజంపితిని. ఇంకను కొందఱిని నేను చంపుదును. నే నీశ్వరుఁడను. (నేనే) ఉపభోగించువాఁడను, నేను సిద్ధుఁడను, బలాఢ్యుఁడను, సుఖిని, (౧౫) నేను సంపన్నుఁడను. గొప్పకులమందుఁబుట్టితిని. నాతో సమానుఁడెవఁడు? నేను యజ్ఞమును జేయుదును, దానములిచ్చెదను, నేనానందము నొందుదును. అని యజ్ఞానముచే మోహమునొంది (౧౬) యనేకప్రకారములగు కల్పనలచే భ్రాంతులయి మోహజాలములోఁబడి విషయోపభోగములయందాసక్తులయిన యాయసురులశుచి యగునరకమందుఁ బడుచున్నారు! (౧౭) ఆత్మశ్లాఘనమునుఁ జేసికొనువారును, స్తబ్ధులును, ధనముయొక్కయు మానముయొక్కయు మదముతోఁ గూడినవారును, నగునాసురులు దంభముతో శాస్త్రవిధిని వదలి కేవల నామమాత్రములగు యజ్ఞములచేయుచుందురు. (౧౮) అహంకారముచేతను, బలముచేతను, కామముచేతను, దర్పముచేతను, క్రోధముచేతను నిండినవారై తమయొక్కయు, నితరులయొక్క దేహమందున్న నన్ను (పరమేశ్వరుని) ద్వేషించుచు,

క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు. ౧౯
ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని,
మామప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాంగతిమ్. ౨౦
§§ త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః,
కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత్. ౨౧
ఏతైర్విముక్తః కౌంతేయ తమోద్వారైస్త్రిభిర్నరః,
ఆచరత్యాత్మనః శ్రేయస్తతో యాతి పరాం గతిమ్ ౨౨
§§ యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః,
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్. ౨౩
తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ,
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి. ౨౪

నిందించుచు (౧౯) అశుభకర్మలను జేయుచు, ద్వేషించువారును, క్రూరులు నగు నీనరాధములను (ఈ) సంసారమునందు పాపయోనులయందే యెప్పుడును పడవేయుచుందును. (౨౦) ఓ కౌంతేయా! మూఢులు ప్రతిజన్మయందును నాసుర యోనులనే పొందుచు నీమూఢులు నన్ను పొందక మిక్కిలి యధోగతి నొందుదురు.

[ఆసురులకు వాని ప్రాప్తమగు గతి వర్ణింపబడినది. ఇప్పుడు దీనియందుండి యెట్లు విముక్తులగుదురో చెప్పుచున్నాఁడు.—]

(౨౧) కామము, క్రోధమును, లోభము ననునవి మూఁడువిధము లగు నరకద్వారములు. అవి మనలను నాశనముజేయుచున్నవి. కావున నీమూఁడింటిని వదలవలయును. (౨౨) ఓ కౌంతేయా! ఈ మూఁడు తమోద్వారములనుండియు విముక్తుఁడగు నేని మనుజుఁడు దనకు దేనివలన మేలుగలుగునో దానినే యాచరింప నారంభించి పిదప నుత్తమగతి నొందును.

[మూఁడునరకద్వారములను వదలిపోవునేని సద్గతి లభించు నని స్పష్టముగనే తెలియుచున్నది; కాని యేవిధమున బ్రవర్తించుటచే వదలునో చెప్పలేదు. కావున నామార్గము నిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

(౨౩) ఎవఁడు శాస్త్రోక్తవిధిని వదలి యిచ్ఛచొప్పున జేయుచున్నాఁడో వానికి సిద్ధిలభింపదు, సుఖములేదు, ఉత్తమగతియు లభింపదు. (౨౪) కావున కార్యాకార్యవ్యవస్థితిని (అనఁగా: కర్తవ్యమేదియో, యకర్తవ్యమేదియో) నిర్ణ

ఇతి శ్రీభగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే దైవాసురసంపద్విభాగయోగో నామ
షోడశోఽధ్యాయః.

యించుటకు నీవు శాస్త్రమునే ప్రమాణముగ గ్రహింపవలయును. శాస్త్రమునఁ జెప్పఁబడినదాని నెఱింగి తదనుసారముగఁ గర్మలఁ జేయుట యీలోకమున నీకు కర్తవ్యము.

[ఈ శ్లోకమునందుండు 'కార్యాకార్యవ్యవస్థితి' యను పదమును బట్టి కర్తవ్యశాస్త్రముయొక్క (అనఁగా: నీతిశాస్త్రముయొక్క) కల్పనము కన్నుల యెదుట నిడికొని గీత యుపదేశింపఁబడినదని స్పష్టమగుచున్నది. దీనినే కర్మయోగశాస్త్రమని చెప్పుచున్నారని గీతారహస్యమునందు (పు. ౬౫-౭౦) స్పష్టముగ నిరూపింపఁబడినది.—]

ఇట్లు భగవంతునిచే గానము చేయఁబడిన దైవాసురసంపద్విభాగయోగమను పేరు గల్గిన పదునాఱవ యధ్యాయము సమాప్తమయినది.

సప్తదశోఽధ్యాయః.

అర్జున ఉవాచ.

యే శాస్త్రవిధిముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః,
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః. ౧

పదునేడవయధ్యాయము.

[కర్మయోగశాస్త్రానుసారముగ జగత్తుయొక్క ధారణపోషణములఁ జేయువారిని, జగత్తును నశింపఁజేయువారిని నిట్లు వర్ణించినపిదప మనుజులలో నిట్టి భేదమేల గలుగు నని సందేహము సహజముగఁ గలుగును. "ప్రకృత్యా నియతాః స్వయా"—వారివారి ప్రకృతిచే నియమితులగుదురు (అనఁగా: నట్లుండుట వారికి స్వభావము) అని యేడవయధ్యాయమున నీశంకకు సామాన్యముగ సమాధానము చెప్పఁబడినది (౭. ౨౦) కాని సత్త్వరజస్తమస్సు లనుగుణము లప్పుడు విశేషింపఁబడనందున నీ ప్రకృతిజన్యము లగు భేదములకు సవిస్తరమయిన యుపపత్తి యచ్చోఁ జెప్పఁబడలేదు. కాన పదునాల్గవ యధ్యాయము గుణత్రయమును వివరించి, యిప్పుడు వానివల్లనే ప్రాణులయొక్క స్వభావవైచిత్ర్యము నెట్లు గలుగునదియుఁ జెప్పి జ్ఞానవిజ్ఞానములయొక్క సంపూర్ణముగ లక్షణ మీయధ్యాయములయందుఁ జెప్పఁబడినది. ఆట్లే తొమ్మిదవ యధ్యాయమునందున్న భక్తిమార్గమునను సైత మనేక భేదము లేల గల్గినవో యీయధ్యాయమునందలి యుపపత్తిచే తెలిసికొనఁబడును (౯. ౨౩, ౨౪ చూడు).—]

అర్జునుఁ డడుగుచున్నాఁడు.—(౧) ఓకృష్ణా! శ్రద్ధతోఁ గూడినవాఁడైనను శాస్త్రమునందలి విధిని విడిచి యజనము చేయువానియొక్క నిష్ఠ (అనఁగా: మనస్సుయొక్క స్థితి) యెట్టిదని తెలిసికొనవలయును? సాత్త్వికమైనదా? రాజసమైనదా? తామసమైనదా?

[పూర్వాధ్యాయము కడపట శాస్త్రమునందలి విధిని, లేక నియమమును, పాలింపవలయు నని చెప్పినపిదప నర్జునుని కీశంక కలిగెను. శాస్త్రమునందు నమ్మకమున్నను మనుజుఁ డజ్ఞానముచేఁ బొరఁబడును. ఉదాహరణము. సర్వవ్యాపి యగుపరమేశ్వరునియొక్క భజనపూజనములు సేయ

శ్రీభగవానువాచ.

త్రివిధా భవతి శ్రద్ధా దేవానాం సా స్వభావజా,
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు. ౨
సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత,
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధః స ఏవ సః. ౩

వలయు ననుశాస్త్రవిధిని వదలి యితరదేవతల పూజించుచున్నాఁడు (గీ. ౯. ౨౩) అయినను నట్టిపురుషునియొక్క నిష్ఠ (అనఁగా: నవస్థ లేక స్థితి) యెట్టిదని యర్జునుఁ డడిగెను. అపనమ్మకముచే శాస్త్రములను ధర్మములను తిరస్కరించువారి విషయమయి (అనఁగా: నాసురులనుగూర్చి) యీ ప్రశ్న చేయఁబడలేదు అయినను ప్రసంగానుసారముగ వారి కర్మలయొక్క ఫలములు సైత మీయధ్యాయమునందు వర్ణింపఁబడుచున్నవి.—]

భగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౨) సమస్త జీవులయొక్కయు నీ శ్రద్ధ స్వభావమునుబట్టి సాత్త్వికమనియు, రాజసమనియు, తామసమనియు మూఁడు విధములు. అది యెట్లో వినుము. (౩) ఓ భారతా! అందఱకును శ్రద్ధ వారివారి పూర్వజన్మసంస్కారముతోఁ గూడిన యంతఃకరణము ననుసరించి కలుగును. మనుష్యుఁడు శ్రద్ధామయుఁడై యున్నాఁడు. ఎవనికి దేనియందు శ్రద్ధ యుండునో యటులే వాఁడగును.

[రెండవ శ్లోకమునందు సత్త్వశబ్దమునకు దేహస్వభావము, లేక యంతఃకరణ మనునర్థము కఠోపనిషత్తున చెప్పఁబడినది. (కఠ. ౬. ౭) వేదాంతసూత్రములయొక్క శాంకరభాష్యమునందు క్షేత్రక్షేత్రజ్ఞపదములు ప్రయోగింపఁబడినవి (వే. సూ. శాం. భా. ౧. ౨. ౧౨). రెండవ శ్లోకమునందున్న స్వభావశబ్దమును, మూఁడవ శ్లోకమునందున్న సత్త్వశబ్దమును, నీశ్లోకమున సమానార్థకములై యున్నవని సారాంశము. కారణమేమన: స్వభావమనఁగా: ప్రకృతి యనియు, ప్రకృతియందుండియే బుద్ధియు, నంతఃకరణమును బుట్టెననియు, నీ సిద్ధాంతము సాంఖ్యులకును వేదాంతులకును సమ్మతమే ఎవని కెట్టి శ్రద్ధగలదో వాఁ డట్లగుచున్నాఁ డను సిద్ధాంతము. "దేవతలను భజించువారు దేవతలను బొందుదురు" మొదలగు పూర్వమునందుఁ జెప్పఁబడిన సిద్ధాంతములకు సామాన్యమైన యనువాద మైయున్నది (గీ. ౭. ౨౦-౨౩; ౯. ౨౫). గీతారహస్యమునందలి పద

యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః,
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజంతే తామసా జనాః. ౪

[మూఁడవ ప్రకరణమునం దీవిషయమును నేను విచారించితిని; (గీతార. పు. ౫౭౭-౫౮౦ చూడు) ఎవరి కెట్టినిశ్చయము గలదో వారి కట్టిఫలము గలుగును. ఈనిశ్చయము గలుగుటయు, గలుగకుండుటయు ప్రకృతి స్వభావము నవలంబించి యుండు నని చెప్పినపిదప దాని నెట్లు బాగు చేసికొనవలయునో యని మరల ప్రశ్న వెలువడును. ఆత్మ స్వతంత్ర మైనది యగుటచే నిదేహస్వభావ విషయాభ్యాసముచేతను, వైరాగ్యము చేతను మెల్లమెల్లగ క్రమేణ మార్పవచ్చు ననునది దానికి సమాధానము. ఈవిషయము గీతారహస్యమునం దదిలి పదియవ ప్రకరణమునందు (పు ౩౭౦, ౩౭౧-౩౭౪. ౩౭౭ వివరింపఁబడినది చూడుము.) ప్రస్తుతమున శ్రద్ధాభేద మేల? యనియు నది యెట్లుగలుగుచున్న దనియు మనము విచారింపవలసి యున్నది. కాన ప్రకృతి స్వభావానుసారముగ శ్రద్ధ మారునని చెప్పిన పిదప నిప్పుడు ప్రకృతియును సత్త్వ రజస్తమోగుణములతో యుక్తమై యుండుటచేతనే, శ్రద్ధకును మనుజుల స్వభావమునకును, నెట్లు త్రివిధ భేదము గల్గుచుండునదియు వానికేమి పరిణామము గల్గునదియుఁ జెప్పు చున్నాఁడు.—]

(౪) సాత్త్వికములగు (సత్త్వగుణ ప్రధానములయిన) స్వభావముగలిగిన వారు దేవతలను యజించుచున్నారు; రాజసులు యక్షరాక్షసుల నుపాసించు చున్నారు. మిగిలినవారు (అనఁగా: తామసులు) ప్రేతలను భూతగణములను యజించుచున్నారు.

[శాస్త్రములయందు శ్రద్ధగలిగిన మనుజులను సత్త్వాది ప్రకృతిగుణములయొక్క భేదముచేఁ బొందుచున్న మూఁడుభేదములును వారియొక్క స్వరూపములును చెప్పఁబడినవి. ఇప్పుడు శాస్త్రమువిషయమై శ్రద్ధలేని కామపరాయణులయొక్కయు దాంభికులయొక్కయు వర్గమేదియో చెప్పు చున్నాఁడు. వీరు సాత్త్వికులు కారని స్పష్టమయ్యేయున్నది. కాని వారు కేవలము తామసులని చెప్పుటకును వీలులేదు. కారణమేమన: వారికర్మలు శాస్త్రవిరుద్ధములైనను వానిని చేయుటయందు వారికి ప్రవృత్తికలదు. ప్రవృత్తి రజోగుణధర్మమై యున్నది. ఇట్టివారు సాత్త్వికు లనిగాని,

§§ అశాస్త్రవిహితం ఘోరం తప్యంతే యే తపో జనాః,
దంభాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః. ౫
కర్శయంతశ్శరీరస్థం భూతగ్రామమచేతసః,
మాం చైవాంతశ్శరీరస్థం తాన్విద్ధ్యాసురనిశ్చయాన్. ౬
§§ ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః,
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు ౭

రాజసులనిగాని, తామసులనిగాని చెప్పుటకు వీలులేదు. కాన దైవీవర్గమనియు నాసురీవర్గమనియు రెండువర్గములను గల్పించి వానిలో నికృష్టుల నాసురివర్గమునందు జేర్చవలయు నని సారాంశము. ఈయర్థమే ముందున్న రెండుశ్లోకములయందును జెప్పఁబడినది.—]

(౫) (కాని) ఎవరు దంభాహంకారములతోఁ గూడినవారయి కామముయొక్కయు నాసక్తియొక్కయు బలముచే శాస్త్రవిరుద్ధమయిన ఘోరతపస్సును జేయుచున్నారో వారవివేకులయిన యాసురబుద్ధి గలవారని యెఱుంగుము. (౬) మఱియు నెవరు శరీరమునందున్న పంచమహాభూతములు మొదలగువాని సముదాయమునే గాక శరీరములోనుండు నన్నుసైతము కష్టపెట్టుచున్నారో వారవివేకులయిన యాసురబుద్ధిఁ గలవారని యెఱుంగుము.

[ప్రకృతిస్వభావమును బట్టి సాత్త్వికమును, రాజసమును, తామసమును గాఁగలవు. తదనుసారముగ వారికర్మలలో భేదముండును. వారికర్మానురూపముగ వారికి వేర్వేఱుగతి ప్రాప్తమగును. అయిన నింతమాత్రముచేతనే ప్రతిమనుజుఁడును నాసురివర్గములోనివాఁడు కాఁడు. ఇఁకనేమన: నాత్మస్వాతంత్ర్యము నుపయోగించుకొనియు, శాస్త్రప్రమాణముగఁ బ్రవర్తించుచు, ప్రకృతిస్వభావమును క్రమేణ సంస్కరించుకొనుటకుఁ బ్రతిమనుజుఁడును బ్రయత్నింపవలయును. ఇట్లుచేయక దుష్టమగు ప్రకృతిస్వభావముయొక్క యభిమానమునే వహించి శాస్త్రవిరుద్ధమైన యాచరణమునే చేయువా రాసురిబుద్ధిగలవారని చెప్పవలయు నని యీశ్లోకముయొక్క భావార్థము. ఇప్పుడు శ్రద్ధానుసారముగనే యాహారము, యజ్ఞము, తపస్సు, దానము ననునవి సత్త్వరజస్తమస్సులనెడి ప్రకృతిగుణములచే నెట్లు వేర్వేఱగుచున్నదియు, నాకారణమున స్వభావవైచిత్ర్యముసైత మెట్లుగల్గుచున్నదియుఁ జెప్పుచున్నాఁడు—].

(౭) ప్రతిమనుజునకును నిష్టమగు నాహారముసైతము మూఁడువిధములుగ

ఆయుస్సత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః,
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాః సాత్త్వికప్రియాః. ౮
కట్వమ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః,
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః. ౯
యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్,
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్. ౧౦

నున్నది. అట్టే యజ్ఞమును, తపస్సును, దానమును మూఁడువిధములు. వానిభేదమును జెప్పుచున్నాను వినుము. (౮) సాత్త్వికపురుషునకు రుచించు నాహారమాయుష్యమును సాత్త్వికవృత్తిని, బలమును, నారోగ్యమును, సుఖమును, ప్రీతిని వృద్ధిపొందించును; మఱియు రసయుక్తమును, స్నిగ్ధమును నై శరీరమందుఁ బ్రవేశించి చిరకాలముండునదియు మనస్సునకు నానందదాయకమును నగును. (౯) రాజసపురుషులకు నిష్టమగు నాహారము కారముగను, పులుపుగను, నుప్పగను, మిక్కిలి వేడియైనదిగను, మండునదిగను, రూక్షమైనదిగను, దాహమునుఁ జేయునదిగను, దుఃఖమును, శోకమును, రోగమును పుట్టించునదిగను నుండును.

[సంస్కృతమునందు కటు వనఁగా: కారముగనుండునది యు తిక్తము చేదని యర్థమైనందున దీని ననుసారముగనే సంస్కృత వైదిక గ్రంథములయందు మిరియములు కారముగలవియని యు, వేపాకు చేదనియు వర్ణింపఁబడెను. (వాగ్భటసూత్ర. అ. ౧౦. చూడు) కటు, తిక్త శబ్దములకు యథాక్రమముగ కారము చేదు అని యపభ్రంశరూపములు.—]

(౧౦) తామసపురుషులకు నిష్టమగు నాహారము, చాలసేపటికి క్రింద వండఁబడినదిగను, రసశూన్యమైనదిగను, దుర్గంధముగలదిగను, చద్దిదిగను నుచ్ఛిష్టమైనదిగను, నపవిత్రమైనదిగను నుండును.

[సాత్త్వికమనుజులకు సాత్త్వికమును, రాజసులకు రాజసమును, తామసులకు తామసమును నగు నాహారము రుచించును. ఇంతియకాక యాహారము సాత్త్వికముగనున్నచో మనుష్యునియొక్క వృత్తియు క్రమముగ సాత్త్వికము కాఁగలదు. "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః" అని యుపనిషత్తులలోఁ జెప్పఁబడినది. (ఛాం. ౭. ౨౬. ౨) కారణమేమన: మనస్సును బుద్ధియుఁ బ్రకృతి యొక్క వికారములగుటచే, నాహారము సాత్త్వికమగు నేని తదనుసారముగ బుద్ధియు, తనంతట తానే సాత్త్వికమగును. ఆహారము

§§ అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే,
యష్టవ్యమేవేతి మనః సమాధాయ స సాత్త్వికః. ౧౧
అభిసంధాయ తు ఫలం దంభార్థమపి చైవ యత్,
ఇజ్యతే భరతశ్రేష్ఠ! తం యజ్ఞం విద్ధి రాజసమ్. ౧౨
విధిహీనమసృష్టాన్నం మంత్రహీనమదక్షిణమ్,
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే. ౧౩
§§ దేవద్విజగురుప్రాజ్ఞపూజనం శౌచమార్జవమ్,
బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే. ౧౪

: యొక్క — భేదము నిరూపింపఁబడినది. ఇప్పుడిట్లే యజ్ఞములయందలి మూఁడు భేదములను చెప్పుచున్నాఁడు.—]

(౧౧) ఫలాశనుఁ జెందక యజ్ఞమునుఁ జేయుట, తనకర్తవ్యమని యెన్నుకొని శాస్త్రవిధిప్రమాణముగ శాంతచిత్తముతోఁ జేయఁబడు యజ్ఞము సాత్త్వికము. (౧౨) ఓ భరతశ్రేష్ఠా! ఫలమును గోరిగాని, దంభార్థమైగాని (అనఁగా: నైశ్వర్యమునుఁ జూపుటకై) చేయఁబడుయజ్ఞము రాజసమని యెఱుంగుము.

(౧౩) శాస్త్రవిధిని వదలి యన్నదానమును, మంత్రములను దక్షిణలను శ్రద్ధయులేకుండఁగ చేయఁబడిన యజ్ఞము తామసమని చెప్పుచున్నారు.

: [ఆహారములవలెను, యజ్ఞములవలెను, తపస్సుసైతము త్రివిధము. కాని మొదట కాయికము, వాచికము, మానసికము నని తపస్సును మూఁడువిధములుగ విభజించి యనంతరము ఈ మూఁడింటికిని ప్రత్యేకముగ సత్త్వరజస్తమోగుణములచేఁ గలుగు త్రైవిధ్యము వర్ణింపఁబడినది. తపస్సు అనఁగా: నరణ్యమునకేగి పాతంజలయోగముచే శరీరమును కష్టపెట్టుకొనుట యనుసంక్షేపమగు నర్థమిచ్చో వివక్షితముకాదు. యజ్ఞయాగాది కర్మలును వేదాధ్యయనమును, చాతుర్వర్ణ్యానుసారముగ వారివారికర్తవ్యములగుకర్మలును, (ఉదాహరణము:— క్షత్త్రియుఁడు యుద్ధమునుఁ జేయుట, వైశ్యుఁడు వ్యాపారమునుఁ జేయుట మొదలగునవియున్నియు) వారివారి తపస్సులే యైయున్నవని తపశ్శబ్దమునకు మనువుచే వ్రాయఁబడిన వ్యాపకార్థమే (మను. ౧౧. ౨౩౬) గీతయందలి యీశ్లోకమున నుద్దేశింపఁబడియున్నది.—]

(౧౪) దేవతలయొక్కయు, బ్రాహ్మణులయొక్కయు, విద్వాంసులయొ

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్,
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే. ౧౫
మనఃప్రసాదః సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః,
భావసంశుద్ధిరిత్యేతత్తపో మానసముచ్యతే. ౧౬
§§ శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః,
అఫలాకాంక్షిభిర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే. ౧౭
సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్,
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్. ౧౮

కళ్ళయు పూజనమును, శుచిత్వము, సరళత, బ్రహ్మచర్యము, అహింసయనునవి శారీరకతపస్సులు (అనఁగా: కాయికతపస్సు) అని చెప్పుచున్నారు. (౧౫) (మనస్సునకు) నుద్వేగము నియ్యనివియు, సత్యమును ప్రియమును, హితకరమును నైన భాషణమును, స్వాధ్యాయమును (అనఁగా: స్వకర్మయొక్క యభ్యాసమును) వాచికమైన తపస్సని చెప్పుచున్నారు (౧౬) మనస్సును ప్రసన్నముగనుంచుట, సౌమ్యత, మౌనము, (అనఁగా: మునివలె ప్రవృత్తి మున్నగు) మనోనిగ్రహము, శుద్ధభావన, అనునవి మానసతపస్సులని చెప్పుచున్నారు.

[౧౫వ శ్లోకమునందలి సత్య, ప్రియ, హితశబ్దములు "సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాన్న బ్రూయాత్ సత్యమప్రియమ్, ప్రియం చ నానృతం బ్రూయాదేష ధర్మః సనాతనః" (మను. ౪. ౧౩౮);—సత్యము మాటలాడవలయును, ఇష్టముగ మాటలాడవలయును, సత్యమైనను అప్రియము నాడరాదు, ఇది సనాతన ధర్మము—అను మనువచనము ననుసరించి యున్నట్లు కన్పట్టుచున్నది. అయినను "అప్రియస్య చ పథ్యస్య వక్తా శ్రోతా హి దుర్లభః" అని మహాభారతమునందు విదురుఁడు దుర్యోధనునకుఁ జెప్పియున్నాఁడు (సభా. ౬౩. ౧౭ చూడు.) కాయికము, వాచికము, మానసికమునను మూఁడువిధము లగుతపస్సును మరల నెట్లు విభజింపఁబడెనన.—]

(౧౭) ఈ త్రివిధమైన తపస్సును, ఫలాశనుండని యధిక మగు శ్రద్ధతోడను, యోగయుక్తమగుబుద్ధితోడను, మనుజునిచేఁ జేయఁబడినచో నది సాత్త్వికమని చెప్పఁబడుచున్నది. (౧౮) లేక సత్కారము, మానము, లేక పూజకావలయు ననిగాని, లేక దంభముకొఱకుగాని చేయఁబడిన తపస్సును చలమయిన

మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః,
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్. ౧౯

§§ దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే,
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్. ౨౦

యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః,
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్. ౨౧

అదేశకాలే యద్దానమపాత్రేభ్యశ్చ దీయతే,
అసత్కృతమవజ్ఞాతం తత్తామసముదాహృతమ్. ౨౨

(అస్థిరమగు) తపస్సును, నిశ్చయముగా: శాస్త్రమున రాజసమని చెప్పఁబడినది. (౧౯) వెఱ్ఱిపట్టుదలచే తన్ను పీడించుకొనదియు లేక (జారణ, మారణాదికర్మలచే) లోకులను పీడించుటకై చేయఁబడునదియు నగుతపస్సు తామస మనుచున్నారు.

[తపస్సునందలి భేదములు నిరూపింపఁబడినవి. ఇప్పుడు దానమునందలి త్రివిధమగు భేదమును చెప్పుచున్నాడు.—]

(౨౦) దానముచేయుట తనకు కర్తవ్యమనుబుద్ధితో యోగ్యమగు స్థలమును, కాలమును, పాత్రమును విచారించి ప్రత్యుపకారమును కోరక చేయుదానము సాత్త్వికమని చెప్పఁబడినది. (౨౧) కాని (చేయఁబడిన) యుపకారమునకు బదులుగగాని, లేక ముందేదో యొక యాశ నుంచుకొనిగాని తప్పించుకొనలేక చేయఁబడుదానము రాజస మనిచెప్పఁబడినది. (౨౨) అయోగ్యస్థలమునందును, నకాలమునందును, నపాత్రయందును, సత్కారరహితముగగాని, లేక యవమానపూర్వకముగగాని చేయఁబడుదానము తామసమని చెప్పుచున్నారు.

[ఆహారము, యజ్ఞము, తపస్సు, దానము ననువానివలెనే, జ్ఞానము, కర్మ కర్త, బుద్ధి, ధృతి, సుఖము ననునవియు, త్రివిధములుగ ముందరియధ్యాయమునందు వర్ణింపఁబడినవి.(గీ.౧౮. ౨౦. ౩౯) ఈయధ్యాయమునందున్న గుణభేదప్రకరణము సమాప్తమయినది. ఇప్పుడు బ్రహ్మను నిర్దేశించి పైనఁ జెప్పఁబడిన సాత్త్వికకర్మలయొక్క శ్రేష్ఠత్వమును, కర్తవ్యతను సిద్ధింపఁ జేయుచున్నాఁడు. కారణ మేమన: పైనుండు వివేచనముం బట్టి కర్మ సాత్త్వికమైనను, రాజసమైనను, తామసమైనను దోషమయమును దుఃఖకరమును నగుటచే నీకర్మలన్నింటిని వదలిననే గాని బ్రహ్మప్రాప్తి కలుగదనుసిద్ధాంతము నిజమయినచో, నాకర్మ సాత్త్వికమనియు, నీకర్మ

§§ ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః,
బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా. ౨౩

రాజసమనియు, చెప్పుటకు కారణ మేమి యని శంక కలుగవచ్చును. సాత్త్వికము, రాజసము, తామసము అను కర్మలయొక్క భేదము పరబ్రహ్మ కంటె వేరైనది కాదని యీ యాక్షేపమునకు గీతలయందు సమాధానము చెప్పఁబడినది. బ్రహ్మముగ నేమియో యనిచెప్పఁబడిన సంకల్పమునందే సాత్త్వికకర్మలును, సత్కర్మలును చేరుననియు, కావున ఈకర్మలధ్యాత్మదృష్టిచె త్యాజ్యములు కావనియు నిర్వివాదముగ నే సిద్ధమగుచున్నది (గీతార. పు. ౩౩౮ చూడు.) పరబ్రహ్మముయొక్క స్వరూపము విషయమై మనుజునిచేఁ బొందఁబడిన జ్ఞానమంతయు "ఓం తత్ సత్" అను మూఁడుశబ్దములయొక్క నిర్దేశమునందిమిడియున్నది. వీనిలో 'ఓం' అనునది అక్షరబ్రహ్మముగుటచే దానికి నుపనిషత్తులయందు వెవ్వేఱుగ నర్థము చేయఁబడినది; (ప్రశ్న. ౫; కఠ. ౨. ౧౫-౧౭; తైత్తి. ౧. ౮; ఛాం. ౧. ౧; మైత్ర్యు. ౬. ౩. ౪; మాండూక్య. ౧. ౧౨.) ఈశ్వరరూపమగు బ్రహ్మయే జగత్తుయొక్క యారంభమునం దుండుటచే క్రియలన్నియు నచ్చోటనుండి యారంభమైనవి. 'తత్' = అది. అనఁగా: సామాన్యమైనకర్మకంటె పరమందున్న అనఁగా: నిష్కామబుద్ధితో ఫలాశను వదలి చేయఁబడిన సాత్త్వికకర్మయనియు, 'సత్' అనఁగా: ఫలాశ యున్నను శాస్త్రప్రమాణముగఁ జేయఁబడిన శుద్ధమయిన కర్మయనియు నీ సంకల్పమునకు నర్థము. ఈ యర్థానుసారముగ నిష్కామబుద్ధితో జేయఁబడిన సాత్త్వికకర్మలును పరబ్రహ్మయొక్క సామాన్యము, సర్వసామాన్యము నగుసంకల్పమునందుఁ జేరుచున్నవి. కాన ఈకర్మలు త్యాజ్యములని చెప్పువా రన్యాయమాడినవా రగుదురు. 'తత్' 'సత్' అను రెండుకర్మలు దక్క అసత్ అనఁగా: చెడుకర్మ మిగిలియున్నది. కాని యది ఇహలోక పరలోకముల రెండింటియందును నిష్ఫలమగుటచే నది యీ సంకల్పమునందు జేరదు. అని కడపటి శ్లోకమునందు నిరూపింపఁబడినది.—]

(౨౩) పరమాత్మ "ఓం తత్సత్" అని మూఁడువిధములుగ (శాస్త్రములయందు) నిర్దేశము చేత (నే) పూర్వమునందు బ్రాహ్మణులును, వేదములును, యజ్ఞములును, నిర్మింపఁబడినవి.

§§ తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపఃక్రియాః,
ప్రవర్తంతే విధానోక్తా స్సతతం బ్రహ్మవాదినామ్. ౨౪
తదిత్యనభిసంధాయ ఫలం యజ్ఞతపఃక్రియాః,
దానక్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః. ౨౫
సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే,
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ! యుజ్యతే. ౨౬
యజ్ఞే తపసి దానే చ స్థితి స్సదితి చోచ్యతే,
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే. ౨౭

[సర్వసృష్టియొక్కయు ప్రారంభమునందు బ్రహ్మదేవుఁడను మొదటి బ్రాహ్మణుఁడును, వేదములును, యజ్ఞములును బుట్టినవని పూర్వమునందె (గీ. ౩. ౧౦) చెప్పఁబడినది. కాని యిదంతయు, నేపరబ్రహ్మయందుండి నిర్మింపఁబడినదో యాపరబ్రహ్మయొక్క స్వరూపము "ఓం తత్సత్" అను నీమూఁడుశబ్దములయందు నున్నది. కాన "ఓం తత్సత్" అను సంకల్పము సృష్టికంతకును మూలమయి యున్న దని యీ శ్లోకమునకు భావార్థము. ఇప్పు డీసంకల్పమునం దున్న మూఁడుపదములను కర్మయోగదృష్టితో మఱి యొకవిధమున నిరూపించుచున్నాఁడు.—]

(౨౪) "తస్మాత్" అనఁగా: నీసంకల్పమునం దుండి జగత్తు ప్రారంభింపఁబడినది గాన బ్రహ్మవాదులయొక్క యజ్ఞములును, దానములును, తపస్సులును, నితరములగుశాస్త్రోక్తకర్మలును నెప్పుడును ఓం అని యుచ్చరించి యాచరింపఁబడుచున్నవి. (౨౫) "తత్" అను శబ్దముచే ఫలాశను విడిచి యజ్ఞము తపస్సు దానము మొదలగు యనేకవిధములగుక్రియలను, మోక్షార్థులు చేయుచున్నారు. (౨౬) అస్తిత్వ మనునర్థమునను, సాధుత్వ మనునర్థమునను (అనఁగా: మంచితనము) 'సత్' అనుశబ్దము ప్రయోగింపఁబడుచున్నది. మఱియు నోపార్థా! యిటులె ప్రశస్తమగు కర్మను బోధించుటకును సచ్ఛబ్దము ప్రయోగింపఁబడుచున్నది. (౨౭) యజ్ఞము, తపస్సు, దానము, ననువానియందలి స్థితియు (అనఁగా: స్థిరభావ నుంచుటయనునదియు) 'సత్' అని చెప్పఁబడుచున్నది. ఈ హేతువు కొఱకై చేయఁదగినకర్మలకును సత్ అనిపేరు.

[యజ్ఞము, తపస్సు, దానము మొదలగు ధార్మికకృత్యములు, వాని విషయమై చేయఁబడుచున్న కర్మకే మీమాంసకులు యజ్ఞార్థమైన కర్మ లని

§§ అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్,
అసదిత్యుచ్యతే పార్థ! న చ తత్ప్రేత్య నో ఇహ. ౨౮

: సామాన్యమగు పేరు పెట్టియున్నారు. ఈ కర్మలు సేయునప్పుడు ఫలాశ యున్నను, నది ధర్మమున కనుకూలమగుటచే నీకర్మలు 'సత్' అనువర్గమునం దంతర్భూతములగుచున్నవి. కాన నిష్కామకర్మలన్నియు "తత్"=అది (అనఁగా: పరమందయినది) అను వర్గమునందు జేరును. ఈరీతిగ ప్రతికర్మ యొక్కయు నారంభమునందుండు "ఓం తత్సత్" అను బ్రహ్మసంకల్ప మునం దీరెండుకర్మలును జేయుటచే నిరెండుకర్మలును బ్రహ్మప్రాప్తి కనుకూలమైనవే యని చెప్పఁబడినవి (గీతారహస్య. పు.౩౩౫ చూడుము). మిగిలిన యసత్కర్మలయొక్క సంగతి యేమియో యిచ్చోట జెప్పుచున్నాఁడు.—]

(౨౮) అశ్రద్ధతోఁ జేయఁబడిన హోమమును, దానమును, తపస్సును వేయేల? చేయఁబడినదంతయు (కర్మ) "అసత్" అని చెప్పఁబడినది. ఓపార్థా! ఆ కర్మ యీలోకమునగాని పరలోకమునగాని లాభింపదు కాదు.

[తాత్పర్య మేమన: బ్రహ్మస్వరూపమునకు బోధకమగు సర్వసమ్మతమైన సంకల్పమునందే, నిష్కామబుద్ధితోఁ జేయఁబడిన, లేక కేవలము కర్తవ్య మనుబుద్ధితోఁ జేయఁబడిన సాత్త్వికకర్మయును శాస్త్రానుసారముగ సమబుద్ధితోఁ జేయఁబడిన ప్రశస్తకర్మయును, లేక సత్కర్మయుఁ జేరును. మిగిలినకర్మలు వ్యర్థములైనవే. బ్రహ్మనిర్దేశమునం దేకర్మలుఁజేరునో, బ్రహ్మదేవునితోఁగూడ నేకర్మ లుత్పన్నమైనవో (గీ. ౩. ౧౦); యేకర్మ లెవరికిని వదలుటకు సాధ్యములుకావో, వానిని వదలుమని చెప్పుట యోగ్యము కాదని యిందువలన సిద్ధమగుచున్నది. "ఓంతత్సత్" అను బ్రహ్మనిర్దేశమునకు పైనచెప్పిన కర్మయోగపర మగునర్థము నీయధ్యాయమునందే, కర్మవిభాగ ములోఁ గలిపిచెప్పుట కిదియే కారణము. కారణ మేమన: కేవలము పరబ్రహ్మస్వరూపము వెనుక నదమూఁడవ యధ్యాయమునందును, తత్పూర్వ మునందును వర్ణింపఁబడియే యున్నది. 'ఓంతత్సత్' అనుదానికి మొదటి యర్థ మేమియో గీతారహస్యమునందలి తొమ్మిదవప్రకరణముయొక్క చివర పు. ౩౩౫. చెప్పఁబడినది. సచ్చిదానందశబ్దములచే బ్రహ్మనిర్దేశింపఁబడుట ప్రస్తుతము ప్రచారములో నున్నది. కాని యట్లుచేయక "ఓంతత్సత్" అనుబ్రహ్మనిర్దేశమే యిచ్చోఁ జేయఁబడియుండుటచే సచ్చిదానంద మను

ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే శ్రద్ధాత్రయవిభాగయోగో నామ
సప్తదశోఽధ్యాయః. ౧౭.

[బ్రహ్మనిర్దేశము సామాన్యమైన బ్రహ్మనిర్దేశరూపముగ నొకవేళ గీతలయనంతరమందు ప్రచారమునకు వచ్చెనేమో యని దీనింబట్టి యూహింపవచ్చును.—]

ఈరీతిగ భగవంతునిచే గానముచేయఁబడిన శ్రద్ధాత్రయవిభాగ మనుపేరి పదునేడవయధ్యాయము సమాప్తమైనది.

అష్టాదశోఽధ్యాయః.

పదునెనిమిదవ యధ్యాయము.

[పదునెనిమిదవ యధ్యాయము గీతాశాస్త్రమున కంతకు నుపసంహారమగుచున్నది. కాన నింతవఱకును జెప్పఁబడిన విషయముల నన్నిటిని నిచ్చో సంగ్రహముగ సింహావలోకనముచేఁ జూతము. (విశేషముగ తెలుసుకొనుటకై గీతారహస్యము ప్ర. ౧౪. చూడుఁ.) స్వధర్మానుసారముగ ప్రాప్తమైన యుద్ధమును వదలి భిక్షాటనకు సిద్ధుఁడైన యర్జునుని స్వకర్తవ్యమునందు ప్రవర్తింపఁజేయుటకొఱకు గీత యుపదేశింపఁబడిన దని ప్రథమ అధ్యాయమునుం బట్టి స్పష్టమైయున్నది. గురుహత్య మొదలగుదోషయుక్తములగుకర్మలను చేయుటచేఁ దనకు కల్యాణము కలుగదని యర్జునుఁడు సందేహించుచుండెను. కాన నాత్మజ్ఞానులు స్వీకరించిన జీవితకాలమును గడపు రెండువిధము లగుమార్గములును రెండవ యధ్యాయము యొక్క ప్రారంభమునందుఁ జెప్పఁబడినవి. మొదటిది సాంఖ్యము. (సన్న్యాసము.) రెండవది (కర్మ-) యోగము. ఈ రెండుమార్గములును మోక్షప్రదము లైనను వానిలోనైతము కర్మయోగమే మిక్కిలి శ్రేయస్కర మని తుదకు సిద్ధాంతము చేయఁబడినది. (గీ. ౫-౨) వీనిలో కర్మయోగమునందు బుద్ధి శ్రేష్ఠమని యందురు. బుద్ధి స్థిరమును సమమును అయినచో కర్మలు బాధింపవు. కర్మ యెవరికి విడిచిపెట్టుటకు సాధ్యముకాదు. విడిచిపెట్టను కూడదు. ఫలాశను మాత్రము వదలినఁ జాలును. తనయొక్క యుపయోగముకొఱకు కాకపోయినను లోకసంగ్రహార్థమైనను చేయవలయును. బుద్ధి మంచిదైనచో జ్ఞానమునకును కర్మకును విరోధ ముండదు. పూర్వమునుండున్న పరంపరను విచారింతుమేని జనకాదు లిట్లు ననే యాచరించి రనునది మొదలుగాఁగల యుక్తివాదములు మూడవ యధ్యాయము మొదలు నైదవ యధ్యాయమువఱకును జెప్పఁబడినది. కర్మయోగసిద్ధ్యర్థమై యపేక్షింపఁబడు బుద్ధి యెట్లు సమముజేసికొనవచ్చునో యీ కర్మయోగము నాచరించుచుండగ, దానిచేతనే తుదకు మోక్ష మెట్లు సిద్ధించునో, యటుపిమ్మట

విచారింపదగినది. ఈ సమత్వమునొందుటకై యింద్రియముల నిగ్రహించి యొక పరమేశ్వరుఁడే సకలభూతములయందును నున్నాఁడని పూర్ణముగ తెలిసికొనవలయును. వేఱొకమార్గము లేదు. దీనిలో నింద్రియనిగ్రహము నాఱవ యధ్యాయమునందు వర్ణించి, యేడవ యధ్యాయము మొదలుకొని పదునేడవ యధ్యాయమువఱకును కర్మయోగము నాచరించుచుండగనే పరమేశ్వరుని జ్ఞాన మెట్లు కలుగునదియు, నాజ్ఞాన మేవిధమైనదియుఁ జెప్పఁబడినది. వీనిలో నేడవ దానియందును నెనిమిదవదానియందును క్షరాక్షరములయొక్క లేక వ్యక్తావ్యక్తములయొక్క జ్ఞానవిజ్ఞానములను వివరించి, పరమేశ్వరునియొక్క వ్యక్తరూపముకంటె నవ్యక్తము శ్రేష్ఠమైనను పరమేశ్వరుఁ డొక్కఁడే యనుబుద్ధిని చెదరనీయక వ్యక్తమునే యుపాసించుట ప్రత్యక్షావగమ్యము గనుకనే యందఱకును సులభమను విషయము తొమ్మిదవ యధ్యాయము మొదలు పండ్రెండవ యధ్యాయమువఱకును చెప్పఁబడినది. పిదప క్షరాక్షరవిచారము నవ్యక్తమని చెప్పఁబడునదియే మనుష్యులశరీరమునందలి యాత్మ యని చెప్పఁబడు క్షేత్రక్షేత్రజ్ఞవిచారము పదమూఁడవ యధ్యాయమునందు చేయఁబడినది. పిదప నొకయవ్యక్తమునుండియె, ప్రకృతియొక్క గుణములచే జగత్తునందలి వివిధస్వభావముగల మనుజులును, లేక యితరమగు నానావిధవ్యాప్తియు (సంసారము) నెట్లు వెలువడినదో యను నీక్షరాక్షరవిజ్ఞానాంతర్గతములగు విషయములను పదునాల్గవ యధ్యాయము మొదలిడికొని పదునేడవ యధ్యాయమువఱకు నాలుగధ్యాయములయందును సవిస్తరముగ విచారించి జ్ఞానవిజ్ఞాననిరూపణము సమాప్తము చేయఁబడినది. అయినను పదేపదే "నీవు కర్మ చేయుమనియే" యర్జునున కుపదేశము చేయఁబడినందున పరమేశ్వరుని భజించి శుద్ధాంతఃకరణముతో పరమేశ్వరార్పణపూర్వకముగ స్వధర్మము ననుసరించి కేవలము కర్తవ్యములే యని యామరణాంతము సర్వకర్మలను చేయుచునే యుండవలయు ననుకర్మయోగపరముగు జీవితకాలమును గడపు మార్గమే యన్నింటిలో నుత్తమమయినదని సిద్ధాంతము చేయఁబడినది. భగవంతుఁడు జ్ఞానమూలకమును, భక్తిప్రధానమును నగుకర్మయోగము నిట్లు సాంగోపాంగముగ వివేచించినపిదప దానియొక్క ధర్మములను పదునెనిమిదవ యధ్యాయమున నుపసంహరించి యర్జునుని స్వేచ్ఛగ యుద్ధమునందుఁ బ్రవర్తింపఁజేసెను. గీతలయందు సర్వోత్తమ మని ప్రతిపాదింపఁబడిన యీ మార్గమునందు నీవు చతుర్థాశ్రమమును స్వీకరించి సన్న్యాసివి కమ్మని యర్జునునకు చెప్పలేదు. అయిన

అర్జున ఉవాచ.

సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్,
త్యాగస్య చ హృషీకేశ పృథక్కేశినిషూదన. ౧

ఈ మార్గము నాచరించుమనుష్యుఁడు నిత్యసన్న్యాసిగనె (గీ.౫.3) యుండు నని చెప్పఁబడినది. కాన చతుర్థాశ్రమరూపమగు సన్న్యాసమును గైకొని సర్వకర్మల నెప్పుడైనను వదలవలయు ననుసిద్ధాంత మీకర్మయోగమార్గమునం దున్నదా? లేదా? యనియు, లేనిచో సన్న్యాసము త్యాగము నను నీరెండుశబ్దములకును నర్థమేమి యని యర్జునుఁ డడుగుచున్నాఁడు. (గీతారహస్య పు. 3౪౪-3౪౭ చూడు).—]

అర్జునుఁ డడుగుచున్నాఁడు.—(౧) ఓ మహాబాహువా! ఓ హృషీకేశా! యో కేశిదైత్యనిషూదనా! సన్న్యాసమునం దున్న తత్త్వమును, త్యాగమునందలి తత్త్వమును వేర్వేఱుగ నెఱుంగఁ గోరుచున్నాను.

[సన్న్యాసము త్యాగము ననుశబ్దములకు నిఘంటుకారులచే వ్రాయఁబడిన యర్థముగాని, లేక వానియందలి భేదమునుగాని విచారించుటకై యీ ప్రశ్న చేయఁబడలేదు. ఈరెంటికిని తాత్పర్యము 'వదలిపెట్టుట' యని యర్జునునకుఁ దెలియకపోలేదు. ఇఁక నేమన:—భగవంతుఁడు కర్మలను వదలివేయవలయు నని యెచ్చోటను నుడువక నాల్గు, అయిదు, ఆఱు అధ్యాయములయందును (౪. ౪౧; ౫. ౧౩; ౬.—౧.) సన్న్యాసమును వర్ణించిన యితరస్థలములయందును కేవలము ఫలాశను త్యజించి (గీ.౧౨-౧౧) సర్వకర్మలను పరమేశ్వరునియందు సన్న్యాసమును (అర్పణమును) చేయుమని నుడివెను. (3-30; ౧౨-౬); ఉపనిషత్తులయందును 'న కర్మణా న ప్రజయా ధనేన, త్యాగేనైకే అమృతత్వమానశుః' (కై. ౧. ౨; నారాయణ ౧౨. 3)—సర్వకర్మలను త్యజించియే యనేకులు మోక్షమును సంపాదించుకొనిరి. అనియు "వేదాంతవిజ్ఞానసునిశ్చితార్థాః సన్న్యాసయోగాద్యతయః శుద్ధసత్త్వాః" (ముండక 3. ౨-౬)—కర్మత్యాగరూపమైన సన్న్యాసయోగముచే శుద్ధులగు యతులు—అనియు 'కిం ప్రజయా కరిష్యామః' (బృ. ౪. ౪. ౨౨)—మాకు పుత్రపౌత్రములయిన ప్రజలతో నేమిప్రయోజన మున్నది?—అనియు కర్మత్యాగపరమగు సన్న్యాసధర్మమును బోధించువచనములు కాన్పించుచున్నవి. అనఁగా: భగవంతుఁడు త్యాగసన్న్యాసశబ్దములు రెండును స్మృతిగ్రంథములయందు ప్రతిపా

శ్రీభగవానువాచ.

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః,
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః. ౨

దింపఁబడిన నాలుగాశ్రమములలోను కర్మత్యాగరూపములయిన సన్న్యాసాశ్రమపరము లని చెప్పక యితరమగు నేయర్థమునందైన నాశబ్దములఁ బ్రయోగించెనేమో యని యర్జునుఁ డెన్నుకొని యావిషయమును బాగుగ వివరింపవలయు నని యడిగెను. (గీతారహస్య. ప్ర. ౧౧. పు. ౪౮౦-౪౮౨ చూడుము.)—]

శ్రీభగవంతుఁడు చెప్పుచున్నాఁడు.—(౨) కామ్యములు నాఁబడు కర్మల యొక్క న్యాసమును (అనఁగా: వదలుటను) బుద్ధిమంతులు సన్న్యాసమని చెప్పుచున్నారు. మఱియు సర్వకర్మలయొక్క ఫలములను వదలుట పండితులు త్యాగమని చెప్పుచున్నారు.

[కర్మయోగమార్గమునందు దేనిని సన్న్యాసమనియు, దేనిని త్యాగమనియుఁ జెప్పుదురో యీశ్లోకమున స్పష్టముగఁ జెప్పఁబడినది. కాని సన్న్యాసమార్గీయు లగుటీకాకారుల కీమతము సమ్మతము కానందున వారీశ్లోకమును మిక్కిలి తికమకఁ జేసిరి. శ్లోకప్రారంభమునందే కామ్యశబ్దము ప్రయోగింపఁబడినది కాని మీమాంసకులు చెప్పు నిత్యము, నైమిత్తికము, కామ్యము, నిషిద్ధము మొదలగు కర్మలయొక్క భేద మిచ్చట వివక్షితము కాదు. వీనిలో కామ్యములైన కర్మలనే వదలివేయవలయు నని భగవంతుఁ డుపదేశించినట్లు టీకాకారులు చెప్పుచున్నారు; కాని సన్న్యాసమార్గీయులకు నిత్యము, నైమిత్తికము లగుకర్మలు సేయనక్కఱలేదు. కాన నిత్యములు నైమిత్తికములు నగుకర్మలు కామ్యకర్మములలోనే చేర్పఁబడిన వని వారు చెప్పవలసివచ్చును ఇట్లు చెప్పినను యీశ్లోకముయొక్క యుత్తరార్ధమునందు, ఫలాశను వదలవలయును, కర్మలను వదలఁగూడ దని చెప్పఁబడినది. (పిదప నాఱవ శ్లోకమును చూడుము). సంగతము కానందున తుదకు కర్మమార్గముయొక్క స్తుతి భగవంతునిచేఁ జేయఁబడిం దనియు, భగవంతునకు నిజమగు నభిప్రాయము, కర్మలను వదలివేయవలయుననియే యనియుఁ దమ కిష్టమువచ్చినట్లు టీకాకారు లర్థముఁ జెప్పి సమాధానము నొందుచున్నారు. సన్న్యాసము మొదలగువానికి సాంప్రదాయికుల యుద్దేశము ననుసరించి యీశ్లోకమునకు సరియగు నర్థము కుదురదని దీనివలన స్పష్టమగు

చున్నది. దీనికి నిజమైన యర్థము కర్మయోగపరము. అనఁగా : ఫలాశను వదలి యామరణాంతమును సర్వకర్మలను చేయవలయు నను సిద్ధాంతము పూర్వమునందు గీతలలో ననేక పర్యాయములు చెప్పఁబడినదాని ననుసరించియే చేయవలయును. అది సరళముగనే యుండును. కామ్యశబ్దమునకు మీమాంసకులు చెప్పునట్టియగు నిత్యములును, నైమిత్తికములును, కామ్యములును, నిషిద్ధములు నైనకర్మ లర్థమైనపిదప నీకర్మవిభాగ మిచ్చో నుద్దేశింపఁబడినది కాదని ముందుగఁ దెలిసికొనవలయును. కర్మయోగమార్గమునందు సర్వకర్మలను కామ్యములనియు, (అనఁగా: ఫలాశను మనస్సున నిడికొని చేయఁబడిన వనియు) నిష్కామములైన వనియు, (అనఁగా: ఫలాశను వదలి చేయఁబడిన వనియు) రెండువిధములుగ విభజించుచున్నారు. మనుస్మృతియందలి యథాక్రమముగ ప్రవృత్తికర్మలనియు, నివృత్తికర్మలనియు పేర్కొనఁబడినవి. (మను. ౧౨. ౮౮-౯౦ చూడుఁడు). కర్మలు నిత్యములైనను, నైమిత్తికములైనను, కామ్యములైనను, కాయికమైనను, వాచికములైనను, మానసికములైనను, సాత్త్వికాదిభేదములు గలవి యయినను, మఱియొకవిధమైనను, నవియన్నియు కామ్యములు, నిష్కామములు నను రెండువర్గములలో నేదోయొకవర్గములోనివై తీరవలయును. కారణ మేమన: ఫలాశ యుండుటయు, లేకుండుటయు నను రెండింటికంటె వేఱగు భేదము సంభవింపదు. ఏకర్మల కేఫలము శాస్త్రమునందుఁ జెప్పఁబడినదో (ఉదాహరణము. పుత్త్రప్రాప్తికొఱకు పుత్త్రేష్టి, యాఫలముకొఱకు చేయఁబడినకర్మ కామ్యమగు నది) యాఫలమును మనస్సునఁ గోరక, యాకర్మ కేవలము కర్తవ్య మనుతలంపున చేయఁబడినచో నది నిష్కామ మని చెప్పవలయును. సర్వకర్మలను కామ్యమనియు, నిష్కామమనియు (లేక మనువుయొక్క పరిభాషానుసారము) ప్రవృత్తమనియు నివృత్తమనియు రెండువిధములుగ విభజించినపిదప కర్మయోగి సర్వవిధములయిన కామ్యకర్మలను బొత్తుగ వదలివేయుచున్నాఁడు; కాన కర్మయోగమునందును కామ్యకర్మలను సన్న్యసింపవలయుననియే సిద్ధాంత మగుచున్నది. పైన చెప్పఁబడి కర్మలయొక్క రెండువర్గములలోను నిష్కామకర్మలు మిగిలియున్నవి. ఈ నిష్కామకర్మలను కర్మయోగి చేయవలయు నని గీతలయందలి ముఖ్యమైన యభిప్రాయ మనుమాట నిజమె; కాని వానియందు సైతము ఫలాశను బొత్తిగా త్యజింపవలయును. (గీ. ౬.౨) కాన త్యాగ

త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః,
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే. 3
నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ,
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధః సంప్రకీర్తితః. ౪

మును గుఱించిన సిద్ధాంతముస్నేతము గీతాధర్మములయందు స్థిరముగనే యున్నది. కర్మల నన్నింటిని వదలిపెట్టకపోయినను సన్న్యాసము, త్యాగము నను నీరెండుసిద్ధాంతములును కర్మయోగమార్గమునందుండ నేరున్నవని యర్జునునకుఁ దెలియుటనిమిత్తమై సన్న్యాసమన కామ్యకర్మలయొక్క యత్యంతత్యాగమనియు, త్యాగమన చేయఁబడుచున్నకర్మలయందు ఫలాశాత్యాగమనియు నియర్థములు రెండును నీశ్లోకమునందుఁ జెప్పఁబడినవని సారాంశము. కావు. సన్న్యాసము (లేక సాంఖ్యము) యోగము నను నీరెండును నొక్కటియే యని నిరూపించుచు సన్న్యాసశబ్దమునకును (గీ. ౫-౩-౬ మఱియు ౬. ౧. చూడుఁడు) నియధ్యాయమునందే 'త్యాగ' శబ్దమునకును నర్థము చెప్పఁబడినది. (గీ. ౧౮.౧౧) కావుఁ నిచ్చోటను నాయర్థమునే చేయవలయును. బ్రహ్మచారియు, గృహస్థుఁడును, వానప్రస్థుఁడు ననుక్రమమున "తుదను ప్రతిమనుజుఁడును సర్వకర్మత్యాగరూపమైన సన్న్యాసమును (లేక చతుర్థాశ్రమమును) గైకొన్ననేగాని మోక్షప్రాప్తి లేదని చెప్పు స్మార్తమార్గము మిచ్చోట ప్రతిపాద్యము కాదు. సన్న్యాసియొక్క కాషాయవస్త్రము ధరించి, కర్మయోగి సర్వకర్మలను త్యజింపకపోయినను సన్న్యాసముయొక్క నిజమగు తత్త్వమును పాలించుచునే యుండును గావున, కర్మయోగమునకు స్మృతిగ్రంథములతో విరోధము లేదని దీనిం బట్టి సిద్ధమగుచున్నది. ఇప్పుడు సన్న్యాసమార్గముయొక్కయు మీమాంసకమార్గముయొక్కయు మధ్య నున్న కర్మవిషయమైనవాదము నుపన్యసించి యీవిషయమై కర్మయోగశాస్త్రముయొక్క కడపటినిర్ణయము చెప్పుచున్నాఁడు.—]

(3) కర్మ దోషయుక్తముగావున దానిని బొత్తిగ వదలివేయవలయు నని యనేకులు పండితులు చెప్పుచున్నారు. మఱియు యజ్ఞము, దానము, తపస్సు, కర్మయు ననువాని నెప్పుడును విడువఁగూడదని మఱికొందఱు చెప్పుచున్నారు. (౪) అయిన నో భరతశ్రేష్ఠా త్యాగమువిషయమై నానిర్ణయమును వినుము. ఓ పురుష

> యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్,
> యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్. ౫
> ఏతాన్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ,
> కర్తవ్యానీతి మే పార్థ నిశ్చితం మతముత్తమమ్. ౬

శ్రేష్ఠుఁడా త్యాగము మూఁడువిధములని చెప్పఁబడినది. (౫) యజ్ఞము, దానము, తపస్సు, కర్మములను వానిని వదలఁగూడదు; వానిని (కర్మలను) జేయుచునే యుండవలయును. యజ్ఞము, దానము, తపస్సు ననునవి విద్వాంసులనుసైతము పవిత్రము చేయును. అనఁగా చిత్తశుద్ధిని గలుగఁజేయును. (౬) కాన నో పార్థా! (యజ్ఞదానాది) కర్మలనుసైతము నాసక్తిని విడిచి, ఫలములను త్యజించి (యితరము లయిన నిష్కామకర్మలను వలెనె లోకసంగ్రహార్థమై) చేయవలయును అని నాయొక్క ముఖ్యాభిప్రాయము. కావున నిదియే యుత్తమమైనది.

[కర్మలకు ఫలాశనుబట్టి దోషము (బంధకత్వము) కలుగును గాని వానిని చేయుటవలన లేదు. కాన ఫలాశను వదలి నిష్కామబుద్ధితో కర్మల నన్నింటిని చేయవలయు ననుకర్మయోగముయొక్క సిద్ధాంతము పూర్వము అనేక పర్యాయములు చెప్పఁబడుటచే నాని కిది యుపసంహారమై యున్నది. సర్వకర్మలును దోషయుక్తము కావున నే త్యాజ్యములను సన్న్యాసమార్గము నందలి సిద్ధాంతము గీతకు సమ్మతము కాదు. (గీ.౧౮.౪౮ మఱియు ౪౯ చూడుము) గీత కేవలము కామ్యకర్మలయొక్క సన్న్యాసమును చేయుమని చెప్పును; కాని ధర్మశాస్త్రములందు ప్రతిపాదింపఁబడిన కర్మలను జూచితిమేని యవన్నియు కామ్యములే యగుటచే (గీ. ౨. ౪౨-౪౪) వానిని సైతము సన్న్యాసము చేయవలయు నని యిప్పుడు చెప్పవలసియున్నది. అటుల చేయుదుమేని యజ్ఞచక్రము మునిగిపోయి (౩-౧౬) సృష్టియే నశించిపోవుటయు సంభవించును. అప్పు డేమి చేయవలయు ననుప్రశ్నకు గీత యజ్ఞదానాదికర్మలు స్వర్గాదిఫలముల నొందుటకొఱకు చేయుమని శాస్త్రములయం దుపదేశింపఁబడినను యజ్ఞము చేయుట, దానము చేయుట, తపస్సు చేయుట మొదలగునవి నాకుఁ గర్తవ్యములు. (గీ ౧౭-౧౧. ౧౭. మఱియు ౨౦ చూడుము) అని నిష్కామబుద్ధితో లోకసంగ్రహార్థమై చేయుటకు సాధ్యములు కావని యుత్తరమిచ్చుచున్నది. కా. లోకసంగ్రహార్థమై స్వధర్మానుసారముగ నితరము లగు నిష్కామకర్మలు చేయఁబడుచున్నటులనే యజ్ఞయాగాదికర్మలనుసైతము ఫలాశను నాసక్తిని వదలి చేయవలయును.

§§ నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే,
మోహాత్తస్య పరిత్యాగస్తామసః పరికీర్తితః. ౭
దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్,
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్. ౮
కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున,
సంగం త్యక్త్వా ఫలం చైవ స త్యాగః సాత్త్వికో మతః. ౯

[కారణ మేమన: నవి యజ్ఞదాన తపస్సులు (చిత్తశుద్ధికారకములు) పరోపకారబుద్ధిని వృద్ధి పొందించుచున్నవి. మూలమునందున్న "ఏతాన్యపి=ఈ కర్మలున్నూ" అను పదములకు ఇతరములగు నిష్కామకర్మల వలెనే యజ్ఞదానాదికర్మలను సహితము చేయవలెను. ఇందు ఫలాశను వదలిగాని లేక ఆసక్తితోగాని ఒక మేరకు కర్తవ్యబుద్ధితో మాత్రము యాగకర్మలను చేయవలెనని స్పష్టమగుచున్నది. మనుష్యుడు నిష్కామబుద్ధిచే కర్మలను చేయుచున్నను, మనమొక్క మానస్సునవదలి ఫలాశ వదలిపోవుటచే ఆ కర్మలు మోక్షప్రాప్తికి ప్రతిబంధకములుగాక యున్నవి. యజ్ఞములకు బాగుగ నైకర్మ్యము గలుగఁజేయునని కర్మయోగశాస్త్రముయొక్క నిశ్చితమగు సిద్ధాంతము (గీ. ర. ౪౫ పై పాటిప్పణి చూడుము). మీమాంసకులయొక్క కర్మమార్గమునకును, గీతయందున్న కర్మయోగమునకును గల భేదము గీతారహస్యమునందు (పు ౪౦౧-౪౦౫ ౪౬౮-౪౬౯) మిక్కిలి స్పష్టముగఁ జూపఁబడియుండుటచే నాపాఠము మిక్కిలి విశేషముగ చర్చింపఁబడదు. ఇది యిట్లుండ నర్జునుని యొక్క ప్రశ్నను బట్టి సన్న్యాస, త్యాగ శబ్దములయొక్క యర్థ మిట్లు కర్మయోగదృష్టిచే విశదింపఁ బడినపిదప సాత్త్వికాదిభేదములచే కర్మ చేయుటయందు నెందు భేదము లేదియో చెప్పి యీయర్థము నే దృఢము చేయుచున్నాఁడు.—]

(౭) (స్వధర్మానుసారముగ) నియతములగుకర్మయొక్క సన్న్యాసము (అనఁగా: త్యజించుట), (ఎవరికిని) యోగ్యమైనదికాదు. మోహముచేఁ జేయఁబడిన యీ త్యాగము తామసమనఁబడును. (౮) శరీరమునకు కష్టము గలుగు ననుభీతిచే (అనఁగా: దుఃఖకరములగునని తలంపుతో మాత్రమే) కర్మను వదలితిమేని యీ త్యాగము రాజసమగుటచే త్యాగమునకు లభింపఁదగినఫల మతనికి సిద్ధింపదు. (౯) ఓయర్జునా! సంగమును వదలి నిత్యమగుకర్మను విధిగనుక చేయువలయు

న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే,
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః. ౧౦
న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః,
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే. ౧౧

ననుతలంపుతోఁ జేయుచు ఫలమును వదలినచో నాత్యాగము సాత్త్వికమనఁ బడును.

[పైని శ్లోకమున 'నియత' పదమునకు నిత్యనైమిత్తికాదిభేదములు గల కర్మలలో, నిత్యకర్మ యర్థమని యనేకులు చెప్పుచున్నారు. అది న్యాయ్యము కానేరదు. "నియతం కురుకర్మ (గీ. ౩. ౮). అనుస్థలమునం దున్న 'నియత' పదముయొక్క యర్థమునే యిచ్చోటను స్వీకరింపవలయును. మీమాంసకుల పరిభాష యిచ్చో వివక్షితము కానేరదని పైన చెప్పఁబడియే యున్నది. 'నియత' శబ్దమునకు మాఱుగ 'కార్య'శబ్దము గీతలయందు ౩.౧౯ శ్లోకమునం దున్నది. ఇక్కడి తొమ్మిదవ శ్లోకమునందు, 'కార్య', 'నియత' శబ్దము లొక్కచోట ప్రయోగింపఁబడినవి. స్వధర్మానుసారముగ ప్రాప్తములయిన యేకర్మలను వదలివేయక వానినే కర్తవ్యము లనుమానాలో చేయుట (గీ. ౩. ౧౯ చూడు). సాత్త్వికత్యాగమని చెప్పఁబడుచున్నది. మఱియు కర్మయోగశాస్త్రమునందు దీనినే త్యాగమనిగాని, సన్న్యాసమని గాని చెప్పుదురు. ఈ యధ్యాయారంభమున రెండవ శ్లోకమునఁ జెప్పఁబడిన విషయమునకే యిది సమర్థకము. 'త్యాగ' సన్న్యాసశబ్దములయొక్క యర్థమున కిది వివరణము. ఇప్పుడీసిద్ధాంతము ననుసరించియే నిజముగు త్యాగియు, సన్న్యాసియు నెవఁడో చెప్పుచున్నాఁడు.—].

(౧౦) ఒకకర్మ 'అకుశలమని' (అకల్యాణకరమని) దానిని ద్వేషింపకయు, మఱియొకకర్మ కల్యాణకరమని, లేక లాభదాయకమని దానియం దనురక్తినిఁ జెందకయు నుండువాఁడే సత్త్వశీలుఁ డగుబుద్ధిమంతుఁడును సంశయవిరహితుఁ డైనత్యాగి యనియు (అనఁగా: సన్న్యాసి యనియు) చెప్పవలయును (౧౧)కారణ మేమన: దేహధారి యైనవాఁడు కర్మను నిశ్శేషముగఁ ద్యజించుటకు వీలులేదు. కావున కర్మలను వదలక, కర్మఫలములనుమాత్రము వదలినవాఁడే నిజమగుత్యాగి, సన్న్యాసి, యని చెప్పఁబడును.

[కర్మను వదలక ఫలాశనుమాత్రము వదలి త్యాగియైనవానికి ఫల మేవిధమునను, బంధకము కాదని యిప్పుడు చెప్పుచున్నాఁడు.—]

§§ అనిష్టమిష్టం మిశ్రంచ త్రివిధం కర్మణః ఫలమ్,
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్. ౧౨

§§ పంచైతానిమహాబాహో కారణాని నిబోధ మే,
సాంఖ్యే కృతాంతే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్. ౧౩

అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్,
వివిధాచ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమమ్. ౧౪

శరీరవాఙ్మనోభిర్యత్కర్మ ప్రారభతే నరః,
న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః. ౧౫

§§ తత్రైవం సతి కర్తార మాత్మానం కేవలం తు యః,
పశ్యత్యకృతబుద్ధిత్వాన్న స పశ్యతి దుర్మతిః. ౧౬

(౧౨) అత్యాగులకు మరణించిన పిదప 'యనిష్టము, ఇష్టము, మిశ్రము నను ముివ్విధములగు ఫలములు ప్రాప్తము లగును. ఫలమును సన్న్యసించినవానికి (అనఁగా: ఫలాశను వదలి కర్మ చేయువానికి) నిఫల మెప్పుడును ప్రాప్తము కాదు. అనఁగ నవి బంధింపనేరవు.

[త్యాగము, త్యాగీ, సన్న్యాసియును వానివిషయమైనవిచారము పూర్వమునం (గీ. ౩. ౪-౭; ౫.-౨. ౧౦; ౬.౧) దనేక స్థలములయందు చేయఁబడినందున యావిషయమే యిచ్చో నుపసంహరింపఁబడినది. అన్ని కర్మలయొక్కయు సన్న్యాసము గీతల కెప్పుడును నిష్టము కాదు. ఫలాశను త్యజించువాఁడే గీతానుసారముగ నిజమైన సన్న్యాసి (లేక నిత్యసన్న్యాసి గీ. ౫. ౩) నిజమైనత్యాగ మనఁగా: మమత్వయుక్తమైన ఫలాశయొక్క త్యాగమే (అనఁగా : నహంకారబుద్ధియొక్క త్యాగమే) యగును. ఈ సిద్ధాంతమునే దృఢపఱుచుటకై యిప్పుడింకను కారణములు సెప్పుచున్నాఁడు.—]

(౧౩) ఓమహాబాహూ! సర్వకర్మలును సిద్ధించుటకు సాంఖ్యులయొక్క సిద్ధాంతమునందు చెప్పఁబడిన యైదుకారణములను నేను చెప్పుచున్నాను వినుము. (౧౪) అధిష్ఠానము (స్థానము) కర్త, వేర్వేఱగు సాధనములు, అనేకవిధములగను వెర్వేఱుగనుండు (కర్తయొక్క) వ్యాపారమును నటులే యైదవది దైవమును. (౧౫) శరీరముచేతను, వాక్కుచేతను, మనస్సుచేతను మనుజుఁడు సేయ నారంభించిన శాస్త్రోక్తములుగాని, యశాస్త్రీయములుగాని యగుకర్మల కన్నింటికిని నివైదే కారణములు. (౧౬) నిజమయినస్థితి యిటులుండ బుద్ధి సంస్కరింపఁ

> యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే,
> హత్వాఽపి స ఇమాంల్లోకాన్ న హంతి న నిబధ్యతే. ౧౭

బడినది కాదు గనుక, నేనొక్కడనే కర్తనై యున్నానని యనుకొనెడు దుర్మతి కేమియు తెలియదు. (అని చెప్పవలయును) (౧౭) ఎవనికి నేను చేయుచున్నానను భావన లేదో, మరియెవని బుద్ధి యలిప్తమో యతడు లోకులను చంపినను, చంపినవాడు కాడు. మరియు నాతని కది బంధకములును కావు.

[పదునేడవ శ్లోకమునందు గల సాంఖ్య బుద్ధి నానుతు వేదాంతశాస్త్రమునందున అనేకులు టీకాకారులు చెప్పిరి. కాని పదునాల్గవ శ్లోకము నారాయణీయధర్మముల (మ. భా. శాం. ౩౪౭–౮౭) యందొకయక్షర మైన మార్పులేక యున్నది. అందువల్ల పూర్వాపరముగా యీ గ్రంథమున ప్రకృతి పురుషులను కాపిలసాంఖ్యమునందు గల్పిత సిద్ధాంతము లక్షింపబడియుండుటచే, సాంఖ్యశాస్త్రముచే నిర్ణీతులగు కాపిలసాంఖ్యమే యుద్దేశింపబడెనని నా యభిప్రాయము. కర్మఫలములను నాయర్జునుడు కోరగూడదు. అనగా: నేనే చేయుచున్నానని యహంకారబుద్ధిని మనస్సులో నుంచుకొనగూడదు. ఈ సిద్ధాంతము పూర్వ మనేకస్థలములయందు గీతల లోనే చెప్పబడెను. (గీ. ౨. ౧౯; ౩. ౨౭; ౫. ౮–౧౧; ౧౩. ౨౯) కర్మఫలములు సిద్ధించుటకు మనుష్యుని యొక్కడే కారణభూతుడు కాడని చెప్పి యీ విషయము సిద్ధము చేయబడినది. (గీతార. ప్ర. ౧౧ చూడుము.) మనుజుడు జన్మించినది మొదలు లోకమునందు ప్రకృతిస్వభావానుసారముగ జరుగుచుండు వ్యవహారము లెప్పుడును జరుగుచునే యున్నవి. మనుజుడు నేను చేయుచున్నానని తలచునదంతయు నతని ప్రయత్నముయొక్క ఫలము మాత్రమే కానేరదు. అతని ప్రయత్నముయొక్కయు, జగత్తునందలి యితర వ్యాపారములు లేక చేష్టలు మొదలయిన యన్నిటియొక్కయు సాయముచేతనే యా కార్యము జరుగుచున్నదని పదునాల్గవ శ్లోకమున కర్థము. ఉదాహరణము:— వ్యవసాయమనునది యొకమనుజునియొక్క ప్రయత్నము మాత్రమే యవలంబించి యుండదు. క్షేత్రము, బీజము, జలము, నాగలి, ఎద్దులు మొదలగువాని యొక్క గుణధర్మములయొక్కయు, వ్యాపారములయొక్కయు సాహాయ్యము క్షేత్రము ఫలించుటకు కావలసివచ్చును. అటులే మనుజుని

యొక్క ప్రయత్నము సిద్ధించుటకు జగత్తునందలి వివిధమగు వ్యాపారము లును సాహాయ్యము చేయవలసియుండును. వానిలో కొన్ని వ్యాపారములను మనము తెలిసికొనియుండుటచే వానియొక్క యానుకూల్యతను చూచు కొనియే మనము ప్రవర్తించుచున్నాము. కాని మనయత్నములకు ననుకూల ముగఁ గాని, ప్రతికూలముగఁ గాని కొన్ని సృష్టివ్యాపారములు గలవు. కాని యవి మనకుఁ దెలియవు. దీనినే దైవమని చెప్పుచున్నారు. మఱియు కార్యము సంఘటిల్లుటకు నిది యైదవకారణ మని చెప్పఁబడినది. మనుజుని ప్రయత్నము సఫలమగుటకై యీసామగ్రు లన్నియు నావశ్యకములు. కావున వానిలో నొక్కొకభాగము మనస్వాధీనములో నున్నప్పుడుగాని, లేనప్పుడుగాని, తానీపనిని జేయుచున్నానని యభిమానము నొందుటయు, లేక తనయొక్క కర్తృత్వఫలము కావలయు నని కోరుటయు మూర్ఖత్వ మునకు లక్షణమని స్పష్టమగుచున్నది. (గీతార. పు. ౨౫౦ మఱియు ౨౫౧) అయినను ఫలాశను వదలినవారు తమకుఁ దోచినట్లు కుకర్మను చేయవచ్చు నని పదునేడవశ్లోకమున కర్థము చేయరాదు. సామాన్య మనుజుఁడు నేఁటిదంతయు స్వార్థలోభముతోఁ జేయుచుండుటచే నతఁ డొకప్పుడు దుష్కర్మను చేయవచ్చును. కాని స్వార్థమును, లోభమును, ఫలాశయును పూర్ణముగ నశించి, సర్వభూతములయం దును సమదృష్టిగలవా రెవరికిని నహితమును జేయుటకు వీలులేదు. కారణ మేమన: దోషము బుద్ధియం దుండునదిగాని, కర్మయం దుండునది కాదు. కాన యెవరియొక్క బుద్ధి శుద్ధమును, పవిత్రము నయినదని మొదట నిశ్చయమైనదో వారు చేసిన యొకానొక పని లోకులదృష్టికి విపరీతముగఁ గాన్పించినను దానిని వారు చేయుటకు కారణము శుద్ధమైనదిగ నే యుండ వలయు నని న్యాయమువలన ప్రాప్తమగుననియు, దానివిషయమై శుద్ధబుద్ధి గల మనుజుని యుత్తరవాదినిగ గ్రహింపఁగూడదనియు పదునేడవశ్లోక మునకు తాత్పర్యము. స్థితప్రజ్ఞునియొక్క (అనఁగా: శుద్ధబుద్ధిగలవాని యొక్క) నిష్పాపత్వవిషయమైన యీసిద్ధాంత ముపనిషత్తులయందును చెప్పఁబడినది. (కౌషీ. ౩. ౧. మఱి పంచదశి ౧౪-౧౬-౧౭ చూడు). ఈ విషయమై గీతారహస్యమునందలి పండ్రెండవప్రకరణమునందు(పు. ౫౧౨-౫౧౮) పూర్ణముగ వివేచింపఁబడియుండుటచే నిచ్చో విశేషముగ విస్త రింపఁబడదు. అర్జునుని ప్రశ్నవల్ల నుపస్థితమైన సన్న్యాస, త్యాగ శబ్దముల

§§ జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా,
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః. ౧౮

జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః,
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి. ౧౯

యొక్క యర్థము నిట్లు విమర్శించి యహంకారబుద్ధిని, ఫలాశను వదలి స్వధర్మానుసారముగ ప్రాప్తములగు కర్మలను చేయుట యనునదియే సాత్త్వికమైన (లేక నిజమైన) త్యాగమనియు, కర్మలను వదలుట సత్యమైన త్యాగము కాదనియు, నిరూపించి పదునేనవయధ్యాయమునం దారంభింపఁబడిన కర్మలయొక్క సాత్త్వికాదిభేదముల విచారమునే యిప్పు కర్మయోగసిద్ధాంతముచేఁ బూర్తిచేయుచున్నాఁడు.—]

(౧౮) జ్ఞానమును, జ్ఞేయమును, జ్ఞాతయు నని కర్మచోదన మూఁడువిధములు. మఱియు కరణము, కర్మ, కర్త యని కర్మసంగ్రహము మూఁడు విధములు. (౧౯) జ్ఞానము, కర్మ, కర్త యనునవి మూఁడును (ప్రత్యేకము) సత్త్వము, రజము, తమము (అను గుణభేదములచే) మూఁడుమూఁడు విధములుగ నున్నవని గుణసంఖ్యా శాస్త్రమునందు (అనఁగా : కాపిలసాంఖ్యశాస్త్రమునందు) చెప్పఁబడినది. అది యున్నటుల (నీకు చెప్పుచున్నాను) వినుము.

[కర్మచోదనయును, కర్మసంగ్రహమును ననుశబ్దములు పారిభాషికములు. ఏకర్మయైనను నింద్రియములచేఁ జేయఁబడకమునుపు మనస్సుచే నిశ్చయింపఁబడవలెను. కాన నిమానసికవిచారమును కర్మచోదన (అనఁగా : కర్మను చేయుటకు ప్రథమమైనప్రేరణ) యని చెప్పుచున్నారు. ఇది సహజముగ జ్ఞానమును, జ్ఞేయమును, జ్ఞాతయు నని మువ్విధములయి యున్నది. ఉదాహరణము:— కుండలమును జేయకమునుపు, తాను దీనిని చేయవలయు నని యనుకొనుటయు (జ్ఞేయమును) అది యిట్లుండు ననియు (జ్ఞానము) కుమ్మరి (జ్ఞాత) తన మనస్సుచే నిశ్చయించుచున్నాఁడు. ఇది కర్మచోదన. మనస్సుచే నీరీతిగ నిశ్చయించిన పిదప నాకుమ్మరి (కర్త) మృత్తిక, చక్రము మొదలగుసాధనములను (కరణములను) సంపాదించుకొని ప్రత్యక్షముగ భాండములను (కర్మ) పూర్తిచేయుచున్నాఁడు. ఇది కర్మసంగ్రహము. కుండలు చేయుట యనునది కుమ్మరిదేయైనను కుండ యనునది, మృత్తికయొక్క కార్యమనియు,

§§ సర్వభూతేషు యేనైకం భావ మవ్యయ మీక్ష్యతే,
అవిభక్తం విభక్తేషు తద్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్. ౨౦

పృథక్త్వేన తు యద్జ్ఞానం నానాభావాన్పృథగ్విధాన్,
వేత్తి సర్వేషు భూతేషు తద్జ్ఞానం విద్ధి రాజసమ్. ౨౧

యత్తు కృత్స్నవదేకస్మిన్ కార్యే సక్త మహైతుకమ్,
అతత్త్వార్థవ దల్పం చ తత్తామస ముదాహృతమ్. ౨౨

చెప్పుచున్నారు. కర్మచోదనాశబ్దము మానసికములగు (లేక యంతఃకరణమునందున్న) క్రియలను బోధించునది యగుటచే, కర్మసంగ్రహశబ్దముచే నామానసిక క్రియనె సంబంధించిన బాహ్యక్రియ నిరూపింపఁబడుచున్నదని దీనివలన స్పష్టమగుచున్నది. ఏకర్మనైనను పూర్ణముగ విచారింపవలసినచో చోదన, కర్మసంగ్రహము నను నీరెంటిని చూచుకొనవలయును. వీనిలో జ్ఞానము, జ్ఞేయము, జ్ఞాత (క్షేత్రజ్ఞుఁడు) అనువాని కధ్యాత్మదృష్టిచే లక్షణములు పూర్వమునందు (౧౩. ౧౮) చెప్పఁబడినవి. అయినను క్రియారూప మగుజ్ఞానముయొక్క లక్షణము కొంచెము వేఱగుటచే నీమూటిలో జ్ఞానముయొక్కయు, రెండవమూటిలో కర్మయొక్కయు, నిరూపణము నిప్పుడు చేయుచున్నాఁడు.—]

(౨౦) విభక్తమైనదియు (అనఁగా: వేర్వేఱగు సర్వభూతములయందును వేర్వేఱుగ నుండియు) నవిభక్తమైనదియు, నవ్యయమైనదియు నగుభావము (లేక తత్త్వము) న్నదియని యేజ్ఞానముచే నెఱుంగఁబడునో యది సాత్త్వికజ్ఞానమని యెఱుంగుము. (౨౧) సర్వభూతములయందును వేర్వేఱగు నానాభావములని పృథక్త్వబోధము గలిగించు జ్ఞానము రాజసమని తెలిసికొనుము. (౨౨) ఇదియే సర్వస్వమని యేదోయొక విషయమునం దేకారణము లేకయును, తత్త్వార్థమునకు వ్యతిరేకముగను గలుగు నల్పజ్ఞానము తామసమని చెప్పఁబడుచున్నది.

[నానావిధములగు జ్ఞానములయొక్క యీ లక్షణములు మిక్కిలి వ్యాపకములై యున్నవి. తన దారాపుత్రాదులే సంసారమంతయు ననుజ్ఞానము తామసము. ఇంతకంటె కొంచెముదూరముగ విచారించెనేని బుద్ధి మిక్కిలి వ్యాపకమై తమ గ్రామమందును, పిదప దేశమందును నుండుమనుజులెల్లరును తనవారే యని తోఁచును; అయినను నాయా గ్రామములయందుండు

వారుగాని, లేక దేశములయందుండువారుగాని వేర్వేఱుగనే యున్నారను నూహామాత్రము దృఢముగనే యుండును. ఈజ్ఞానము రాజసము. ఇంతకంటె మఱికొంతదూరము నాలోచించెనేని సర్వభూతములయందును నొకయాత్మయే కలదని తెలియును. ఈజ్ఞానము పూర్ణము, సాత్త్వికమునై యున్నది. విభక్తములయం దవిభక్తమును లేక నానాత్వమునం దేకత్వమును తెలిసికొనుట జ్ఞానముయొక్క లక్షణమని సారాంశము. ఇట్టే "నేహ నానాస్తి కించన", ఈజగత్తునందు నానాత్వము లేదని తెలిసికొనినవాఁడు ముక్తుఁడును "మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" (బృ.౪.౪.౧౯)—"ఎవఁడు జగత్తునందు నానాత్వమును జూచుచున్నాఁడో వాఁడు జననమరణచక్రమునందు పడుచున్నాఁడు" అని బృహదారణ్యకమునందును, కఠోపనిషత్తునందును జెప్పఁబడినది. (కఠ. ౪. ౧౧) ఈజగత్తున దెలిసికొనదగినదంతయు నిదియే గావున (గీ. ౧౩. ౧౬) నిదియే జ్ఞానముయొక్క పరమావధియై యున్నది. కారణ మేమన, సర్వము నొక్కటియే యైనపిదప నేకీకరణమను జ్ఞానక్రియ కవకాశమే యుండనేరదు. (గీతార. పు. ౩౧౭. చూడు) ఏకీకరణముచేయు జ్ఞానమనెడుక్రియ యెట్లు జరుగునదియు గీతారహస్యమునందలి తొమ్మిదవ ప్రకరణమునందు నిరూపింపఁబడినది. (పు. ౨౯౨ మఱియు ౨౯౩) ఈ సాత్త్వికజ్ఞానమే మనస్సున నిండియున్నచో దేహస్వభావమును, దానికి గలుగుపరిణామమే దైవీసంపత్తని పదునాఱవయధ్యాయము నారంభమునందే చెప్పఁబడినది. పదమూఁడవ యధ్యాయమునం (౧౩. ౭–౧౧) దీదేహస్వభావమే జ్ఞానమని పేర్కొనఁబడినది. దీనింబట్టి జ్ఞానశబ్దమునకు (౧) ఏకీకరణమను మానసక్రియయొక్క పూర్ణతయును, (౨) అపూర్ణతనుండి దేహస్వభావమున గలుగు పరిణామమును నిరండర్థములును గీతలయందు వివక్షితములని కాన్పించుచున్నవి. కాన నిరువదియవశ్లోకమునందు చెప్పఁబడిన జ్ఞానముయొక్క లక్షణములు దృష్టికి మానసికములగు క్రియాస్వరూపములుగఁ గాన్పించినను దానియందే యీజ్ఞానముచే దేహస్వభావమున కల్గుపరిణామమును నిహితము చేయుట ఇష్టమని గీతారహస్యమునందలి తొమ్మిదవ ప్రకరణమునందు (పు. ౩౩౭–౩౪౦) స్పష్టము చేయఁబడినది. అది యటులుండనిమ్ము; జ్ఞానముయొక్క భేదము చెప్పఁబడినది. ఇప్పుడు కర్మయొక్క భేదమును చెప్పుచున్నాఁడు.—]

§§ నియతం సంగరహిత మరాగద్వేషతః కృతమ్,
అఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్వికముచ్యతే. ౨౩
యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః,
క్రియతే బహులాయాసం తద్రాజస ముదాహృతమ్. ౨౪
అనుబంధం క్షయం హింసా మనపేక్ష్య చ పౌరుషమ్,
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే. ౨౫

(౨౩) ఫలప్రాప్తిని కోరని మనుష్యునిచే ప్రీతియైనను, ద్వేషమైనను మనస్సునందుంచుకొనక ఆసక్తిని వదలి (స్వధర్మానుసారముగ) నాచరింపఁబడిన కర్మ సాత్త్వికమని చెప్పఁబడును. (౨౪) కాని కామమును (ఫలాశను) కోరిగాని, లేక యహంకారబుద్ధితోఁగాని మిక్కిలి యాయాసపడి చేసిన కర్మ రాజసమని చెప్పఁబడును. (౨౫) అనుబంధమును (అనఁగా: ముందు రాఁబోవు శుభాశుభ ఫలమును) నాశమును, హింసను, తనసామర్థ్యమును విచారింపకయే మోహముచే నారంభింపఁబడిన కర్మ తామసమని చెప్పఁబడుచున్నది.

[ఈ మూఁడువిధములగు కర్మములయందును కర్మలన్నియుం జేరును. నిష్కామకర్మయే సాత్త్వికమని (అనఁగా: ఉత్తమమని) యేల చెప్పవలసి వచ్చెనో గీతారహస్యమునందలి పదునొకండవ ప్రకరణమునందు చెప్పఁబడినది. ఇది కేవలమైన యకర్మయే యగును. (గీ. ౪. ౧౮ పైన టిప్పణి చూడుడు.) కర్మకంటె బుద్ధి శ్రేష్ఠమని గీతలయొక్క సిద్ధాంతమగుటచే కర్మయొక్క లక్షణముల చెప్పునప్పుడు కర్తృసంబంధమగుబుద్ధి ప్రతిసమయమునందు నుల్లేఖింపఁబడుచున్నది. కర్మయొక్క బాహ్యమైన పరిణామము ననుసరించియే యది సాత్త్వికమా? తామసమా? యని నిశ్చయింపఁబడదని తెలిసికొనవలయును. (గీతార. ప్ర. ౧౨. పు. ౫౨౭, ౫౨౮ చూడుడు.) అటులే ఫలాశ త్యజింపఁబడినచో వెనుకముందులనుగాని, లేక సారాసారవిచారమునుగాని చూడకఁ దోఁచిన దంతయుఁ జేయవచ్చునని యెన్నఁగూడదని యిరువదియైదవశ్లోకమునుబట్టి సిద్ధమగుచున్నది. కారణ మేమన: ననుబంధమును ఫలమును చూడక చేయఁబడినకర్మ తామసమగుచున్నది. సాత్త్వికము కాదని యిరువదియైదవశ్లోకమునందు స్పష్టముగఁ జెప్పఁబడినది. (గీతార. పు. ౫౨౭, ౫౨౮ చూడుడు.) ఇప్పుడీసిద్ధాంతము ననుసరించియే కర్తలలో భేదమును చెప్పుచున్నాఁడు —]

§§ ముక్తసంగోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః,
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే. ౨౬
రాగీ కర్మఫలప్రేప్సుర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః,
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః. ౨౭
అయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికోఽలసః,
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే. ౨౮

(౨౬) ఆసక్తిలేనివాఁడును, నేనదియని గాని, నాసంబంధమైనది యని గాని యనుకొననివాఁడును, కార్యము సిద్ధించినను, లేకపోయినను (మనస్సునందు) వికారముఁ జెందనివాఁడును (అయిన) ధైర్యమును పట్టుదలయును గలవాఁడును నై కర్మలను జేయువాఁడు సాత్త్వికుఁ డనఁబడును. (౨౭) విషయాసక్తుఁడును, లోభియు (సిద్ధించుటలనను, సిద్ధింపకపోవుటలనను యథాక్రమముగ) హర్షముతోడను శోకముతోడను కూడుకొనువాఁడును, హింసించువాఁడును, అశుచియు నగుకర్త రాజసుఁ డనఁబడుచున్నాఁడు. (౨౮) చలచిత్తుఁడును, నవివేకియు, జడుఁడును, వంగనివాఁడును, నితరులపనులను చెఱచువాఁడును, సోమరియు, దుఃఖించువాఁడును, కొంచెపుపనిని నెలలకొలఁది జేయుచుండువాఁడును నగుకర్త తామసుఁ డని చెప్పఁబడును.

[౨౮ వ శ్లోకమునందు 'నైష్కృతిక' (నిః + కృతి = ఛేదించుట, నఱుకుట) శబ్దమునకు నితరులకార్యమును చెఱచువాఁడు, లేక చెడఁజేయువాఁడని యర్థము; కాని దీనికి బదులుగ కొందఱు "నైకృతిక"యని పాఠమును గ్రహించుచున్నారు. నికృతుఁ డనఁగా: శఠుఁడని యమరకోశమునం దర్థము వ్రాయఁబడియున్నది. కాని శఠుఁ డనువిశేషణము పూర్వమునందు చెప్పఁబడుటచే నేను 'నైష్కృతిక' యనుపాఠమునే గ్రహించితిని. అది యట్లుండనిమ్ము; ఈమువ్వురుకర్తలలోను సాత్త్వికకర్త, యుక్తకర్త, లేక కర్మయోగి యగుచున్నాఁడు. ఫలాశను వదలినను, కర్మలను చేయుద మనుప్రయత్నమును, నుత్సాహమును, సారాసారవిచారమును దృఢముగ నెయుండునని యీశ్లోకమువలన స్పష్టమగుచున్నది. జగత్తుయొక్క త్రివిధమగు వ్యాప్తినే బుద్ధికిని, ధృతికిని, సుఖమునకును నిప్పుడు సంబంధింపఁజేయుచున్నాఁడు. ఇచ్చట బుద్ధియనఁగా: రెండవ యధ్యాయమున (౨. ౪౧) చెప్పఁబడిన వ్యవసాయాత్మకబుద్ధి లేక నిశ్చయించు

§§ బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు,
ప్రోచ్యమానమశేషేణ పృథక్త్వేన ధనంజయ. ౨౯
ప్రవృత్తించ నివృత్తించ కార్యాకార్యే భయాభయే,
బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ! సాత్త్వికీ. 30
యయా ధర్మమధర్మంచ కార్యం చాకార్యమేవ చ,
అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థ! రాజసీ. 3౧
అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా,
సర్వార్థాన్ విపరీతాంశ్చ బుద్ధిస్సా పార్థ! తామసీ. 3౨
§§ ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేంద్రియక్రియాః,
యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ! సాత్త్వికీ. 33

: నింద్రియమని యర్థము కాదు. ఈ విషయము గీతారహస్యమునందలి యా
: అవ ప్రకరణము పు. ౧౭౬–౧౯౦లో విచారింపబడినది చూడుము.—]

(౨౯) ఓ ధనంజయా! బుద్ధికిని ధృతికిని గుణములవలన గలుగు మూఁడు విధము లగుభేదములను వేర్వేఱుగను, నిశ్శేషముగను చెప్పుచున్నాను వినుము. (30) ఓ పార్థా! ప్రవృత్తిని, (అనఁగా: నేవిషయమునయినను చేయ నారంభించుటను), నివృత్తిని (అనఁగా: నేవిషయమునయినను చేయకుండుటను) కార్యమును (అనఁగా: నేపని చేయుటకు తగినదియో దానిని) అకార్యమును (అనఁగా: నేది చేయఁగూడనిదియో దానిని) దేనివలన భయపడవలయునో, దేనివలన భయపడకూడదో యాసంగతులను, బంధమోక్షములు దేనివలన గలుగునో, యావిషయమును తెలిసికొనినబుద్ధి, సాత్త్వికము. (3౧) ఓ పార్థా! యేబుద్ధి ధర్మముయొక్కయు, నధర్మముయొక్కయు, లేక కార్యముయొక్కయు, నకార్యముయొక్కయు యథార్థమును నిర్ణయింపలేదో యది రాజసము. (3౨) ఓ పార్థా! తమస్సుచే వ్యాప్తమగుటవలన నధర్మమును ధర్మమనుకొనునదియు, నన్నివిషయముల విపరీతముగా గ్రహించునదియు నగుబుద్ధి తామసము.

: [బుద్ధి యిట్లు విభజింపఁబడినది. సదసద్వివేక మనునది స్వతంత్ర మగు
: దేవత కాకపోవుటచే దానిని సాత్త్వికబుద్ధియందే చేర్పవలయు ననునది
: మొదలుగాగల వివేచనము గీతారహస్యమునందు పు. ౧౯౦ చేయఁబడినది.
: ఇప్పుడు ధృతియొక్క భేదమును చెప్పుచున్నాఁడు.—]

(33) ఓ పార్థా! ఏ యవ్యభిచారి యగు (అనఁగా: నికడ నాకడ భ్రష్టము

యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున,
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతి స్సా పార్థ! రాజసీ. ౩౪
యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ,
నవిముంచతి దుర్మేధా ధృతి స్సా పార్థ! తామసీ. ౩౫

గాని) ధృతితోఁ గూడిన పురుషుఁడు, మనస్సుయొక్కయు, ప్రాణములయొక్కయు, నింద్రియములయొక్కయు వ్యాపారములను (కర్మఫలత్యాగరూపమగు) యోగముచే ధరించుచున్నాఁడో యాధృతి సాత్త్వికము. (౩౪) ఓయర్జునా! పార్థా! ఏధృతిచే ధర్మము, అర్థము, కామము అను పురుషార్థములను (ధర్మార్థకామ్యముల యందలి) ప్రసంగానుసారముగ ఫలమును గోరు పురుషుఁడు ధరించుచున్నాఁడో యాధృతి రాజసము. (౩౫) ఓ పార్థా! ఏధృతిచే మనుష్యుఁడు దుర్బుద్ధిఁ గలవాఁడై నిద్ర, భయము, శోకము, విషాదము, మదము వీనివానిని వదలఁడో యాధృతి తామసము.

[ధృతిశబ్దమునకు ధైర్యమని యర్థము. కాని శారీరకమగు ధైర్యమిచ్చోట వివక్షితము కాదు. ఈప్రకరణమునందు ఈశబ్దమునకు దృఢనిశ్చయమని యర్థము. నిర్ణయించు పని బుద్ధిదే యయియున్నది. బుద్ధిచే యోగ్యముగ నిర్ణయింపఁబడినదానిని స్థిరముగ నుంచవలయును. నిశ్చయమున కీరీతిగ దార్ఢ్యము సంపాదించుకొనుట యనునది మనోధర్మమై యున్నది. కాన ధృతి లేక మానసికస్థైర్యము మనోనిగ్రహము, బుద్ధులు రెండింటియొక్క సాయముచే నుత్పన్నమగు నని చెప్పఁబడినది. కాని యవ్యభిచారిణి యనఁగా: ఇకడకు నాకడకు పరుగిడని స్థైర్యముచే మనస్సుయొక్కయు, ప్రాణములయొక్కయు, నింద్రియములయొక్కయు వ్యాపారములను నడపించునది యని మాత్రమే చెప్పుటచే సాత్త్వికధృతియొక్క లక్షణములు పూర్తిగ కానేరవు. ఈవ్యాపారము దేనిపై ప్రవర్తింపవలసినదియు, లేక యీవ్యాపారముయొక్క కర్మ యేమని చెప్పవలసినదియు నా 'కర్మయోగ' శబ్దముచేఁ జెప్పఁబడినది. అనఁగా: యోగశబ్దమున కేకాగ్రచిత్తమని మాత్రమే యర్థమని చెప్పినఁ జాలదు. కాన నేను కర్మఫలత్యాగరూపమగుయోగ మర్థమని పూర్వాపరసందర్భ మనుసరించి చెప్పితిని. సాత్త్వికకర్మయు, సాత్త్వికకర్తయు మొదలగువానిలక్షణములు చెప్పుచున్నప్పుడు ఫలముయొక్క యాసక్తిని వదలుట యనుగుణము ప్రధాన మని యంగీక

§§ సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ,
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాంతం చ నిగచ్ఛతి. ౩౬
యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్,
తత్సుఖం సాత్త్వికం ప్రోక్తమాత్మబుద్ధిప్రసాదజమ్. ౩౭
విషయేంద్రియసంయోగాద్యత్తదగ్రేఽమృతోపమమ్,
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్. ౩౮

రించినటులే, సాత్త్వికధృతియొక్క లక్షణములు చెప్పినప్పుడును, అగుణమే ప్రధానమని యంగీకరింపఁబడవలయును. ఇంతియకాక రాజసమైన ధృతి ఫలమునాకాంక్షించునదియే యని ముందుశ్లోకమునందే చెప్పఁబడినది. కాన సాత్త్వికధృతి దానికి విరుద్ధముగను నఫలాకాంక్షిగను (అనఁగా : ఫలమును కోరనిదిగను) నుండవలయు నని ముందుశ్లోకమును బట్టి సిద్ధమగుచున్నది. నిశ్చయముయొక్క దార్ఢ్యము మానసిక క్రియకే సంబంధించియున్నదనియు, దానిని మంచిదానినిగఁగాని, లేక చెడుదానిగగాని, చేయుటకు క్రియను సంబంధింపఁజేయుకార్యమెట్టులున్నదని ముందుగ నాలోచింపవలయుననియు, నిద్ర, ఆలస్యము మొదలగు కార్యములయందే దృఢనిశ్చయము నుంచునది యది తామసమగుననియు, ఫలాశచే నిత్యము నైమిత్తికము లగు కార్యములను చేయుటయందుంచెడిది రాజసమగుననియు, ఫలాశాత్యాగరూపమైన యోగమునందు దృఢనిశ్చయమై యుండెడిది యది సాత్త్వికమగుననియు ధృతియొక్క భేదము చెప్పఁబడిన దని సారాంశము. ఇటులే సుఖమును గుణభేదముచే మూఁడుప్రకారము లెటులగు నగుచున్నదో చెప్పుచున్నాఁడు.—]

(౩౬) ఓ భరతశ్రేష్ఠా! సుఖమునందును మూఁడుభేదముల నిప్పుడు చెప్పుచున్నాను వినుము. అభ్యాసముచే (అనఁగా నెల్లప్పుడును పరిచయము కలుగుటచే) నెచ్చో రమించునో, యెచ్చో దుఃఖము నొందకుండునో (౩౭) ఏది యారంభమునందు విషమువలె నుండియు, పరిణామమున నమృతతుల్యముగ నగునో, యాత్మనిష్ఠ కలిగినబుద్ధియొక్క ప్రసన్నతవలన గలుగు (అనఁగా : నాధ్యాత్మికమయిన) నా సుఖము సాత్త్విక మని చెప్పఁబడినది. (౩౮) ఇంద్రియములయొక్కయు వానివిషయములయొక్కయు కలయికవలనఁ గలుగునదియు (అనఁగా : నాధిభౌతికమగునదియు), మొదట నమృతమువలె నున్నను పరిణామమున విషమువలె నుండు

> యదగ్రే చానుబంధే చ సుఖం మోహనమాత్మనః,
> నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్. ౩౯
> నతదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః,

నదియు నగుసుఖము రాజసమని చెప్పఁబడినది. (౩౯) ప్రారంభమునందును, పరిణామమునందును తనకు మోహమును గలుగఁజేయునదియు, నిద్ర, ఆలస్యము, ప్రమాదము (అనఁగా: కర్తవ్యమును మఱచుట) అను వానివలనఁ గలుగుసుఖము తామసమని చెప్పఁబడినది.

[౩౭వ శ్లోకమునందున్న యాత్మబుద్ధిప్రసాదమునకు నాత్మనిష్ఠబుద్ధి యని యర్థముఁ జెప్పితిని. కాని యాత్మయనఁ 'దన' యని యర్థముచేసి, యాపదమునకు 'తనబుద్ధి' యనియు నర్థముఁ జేయవచ్చును. కాని యేమైన: పైనుక (౬.౨౧) అత్యంతసుఖము బుద్ధిచేతనే గ్రహింపఁ దగినదనియు, నతీంద్రియమనియుఁ జెప్పఁబడినది. ఏదియర్థము చేసికొన్నను తాత్పర్య మొక్కటియే యగును. సత్త్వము నిత్యము నగుసుఖము ఇంద్రియోపభోగమునందు లేకపోవుటచే బుద్ధిగ్రాహ్యమే యని చెప్పినను నిది సత్యమును, నాత్యంతికమును, బుద్ధిచే గ్రాహ్యమును నగుటకు [illegible] లయు నని విచారించినచో బుద్ధి యాత్మనిష్ఠ మయిననే గాని యీ [illegible] యగుసుఖము లభింప దని గీతలలో నాలుగ [illegible] బట్టి స్పష్టమగుచున్నది. (గీ. ౬. ౨౧, ౨౭.) 'బుద్ధి' యింద్రియ మగునా? కాని [illegible] యొక వైపునుండి త్రిగుణాత్మక ప్రకృతిని జూచుచున్నదనియు, రెండవ వైపునుండి యీ వ్యాప్తికి నారంభమునందు (అనఁగా: సర్వభూతములయందు) నేకముగ నున్నదియు, నాత్మస్వరూప మగు పరబ్రహ్మమును చూచుచున్న దనియుఁ జెప్పఁబడినది. కావున నింద్రియనిగ్రహము త్రిగుణాత్మకప్రకృతియందలి వ్యాప్తినుండి బుద్ధిని మఱల్చి నాసిక [illegible] పాతంజలయోగసాధ్య మగునంతిస్థితను నాత్మనిష్ఠను సంపాదించినచో నది ప్రసన్నమగుటచే నిత్యమును, నాత్యంతికమును నగుసుఖము మనుజునకు ననుభవగోచర మగునని తాత్పర్యము. ఆధ్యాత్మికసుఖముయొక్క శ్రేష్ఠత్వము విషయమై గీతారహస్యమునందలి తొమ్మిదవ ప్రకరణమునందు (పు. ౧౫౫-౧౫౯) చేయఁబడిన వివరణమును చూడుము. ఇప్పుడీ త్రిగుణ మగుభేదమే యీజగత్తునందు నిండియున్న దని సామాన్యముగఁ జెప్పుచున్నాఁడు.—]

సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిః స్యాత్త్రిభిర్గుణైః. ౪౦

(౪౦) ఈపృథివియందుఁగాని, యాకాశమునందుఁగాని, దేవలోకమునందుఁ
గాని, ప్రకృతియొక్క యీ గుణత్రయముచే విముక్తమైన పదార్థ మేమియులేదు.

[పదునెనిమిదవ శ్లోకము మొదలుకొని యింతవఱకు జ్ఞానము, కర్మ,
కర్త, బుద్ధి, ధృతి, లేక సుఖము ననువానియొక్క భేదమును నిరూపించి మొత్త
ముపై జగత్తునందు ప్రకృతియొక్క గుణభేదముచే వైచిత్ర్య మెట్లుకలు
గుచున్న దని యర్జునునకుఁ దెలియఁజేసి యీ యన్నింటిలో సాత్త్వికము
శ్రేష్ఠము గ్రాహ్యము నని భగవంతుఁ డుపదేశించెను. ఈ సాత్త్విక
ప్రకారముల యన్నింటియందును, శ్రేష్ఠమగు స్థితియే గీతలయందు 'త్రిగు
ణాతీతావస్థ' యని చెప్పఁబడినది. త్రిగుణాతీతము లేక నిర్గుణము
ననునది గీతానుసారముగ నొక స్వతంత్రమైన (అనఁగా : నాల్గవది యగు)
భేదము కాదని గీతారహస్యమునందలి యేడవ ప్రకరణమునందు (పు.
౨౨౫) చెప్పఁబడినది. మఱియు నిట్టి వ్యాయములోపనే మనుస్మృతి
యందును సాత్త్వికగతియే యుత్తమము, మధ్యమము, కనిష్ఠము నని విభ
జింపఁబడి యుత్తమమైన సాత్త్వికము మోక్షప్రద మైనదనియు, మధ్య
మమైన సాత్త్వికము స్వర్గప్రద మనియుఁ జెప్పఁబడినది (మను. ౧౨.
౪౮-౫౦; ౮౯-౯౧ చూడు.) అది యట్లుండనిమ్ము; జగత్తునందలి ప్రకృతి
యొక్క వైచిత్ర్యము పూర్ణముగ నిరూపింపఁబడినది. ఇప్పుడీగుణవిభాగ
ముచేతనే చాతుర్వర్ణ్యవ్యవస్థ యెట్లు గలిగినదియు నిరూపింపఁబడుచున్నది.
స్వధర్మానుసారముగ తమకు నియతము లైనకర్మలను ఫలాశ నువదలి, ధృతిని
ఉత్సాహమును, సారాసారవిచారమును, దృఢముగనుంచుకొని, చేయుట
యనునదియే యీజగత్తునందలి కర్తవ్య మని పైన యనేకస్థలములయందు
చెప్పఁబడినది (౧౮. ౭-౯; ౨౩; ౩. ౮ చూడు.) కాని యీకర్మ నిత్య
మగుటకు కారణ మిప్పటికని నేకడను చెప్పఁబడలేదు. వెనుక చాతుర్వ
ర్ణ్యవ్యవస్థయొక్క త్రోటక ముల్లేఖింపఁబడుటచే (౪. ౧౩); కర్తవ్యా
కర్తవ్యనిర్ణయము శాస్త్రానుసారముగ చేయవలయు నని చెప్పఁబడినది
(గీ. ౧౬. ౨౪); కాని జగత్తుయొక్క వ్యవహారము బాగుగనడుపుటకు
(గీతారహస్య. పు. ౪౬౧-౫౫౧. ౬౮౦-౬౯౧ చూడు.) నే గుణకర్మ
విభాగముయొక్క సిద్ధాంతము ననుసరించి చాతుర్వర్ణ్యరూప మగుశాస్త్ర
వ్యవస్థ నిర్మింపఁబడినదో నది పూర్ణముగ నేకడను వివరింపఁబడియుండ

బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరంతప,
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః. ౪౧
శమో దమస్తపశ్శౌచం క్షాంతిరార్జవమేవ చ,
జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రహ్మకర్మ స్వభావజమ్. ౪౨
శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనమ్,
దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్. ౪౩
కృషిగోరక్ష్యవాణిజ్యం వైశ్యకర్మ స్వభావజమ్,
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్. ౪౪

[గీ. కావున స్వధర్మానుసారముగ సమాజమునందలి ప్రతిమనుజునియొక్క కర్తవ్యము నియతముగ నున్నది (అనగా నిశ్చయింపఁబడియున్నదో) యా చాతుర్వర్ణ్యము యొక్క గుణత్రయవిభాగముచే నుపపత్తిని చెప్పి ప్రతివర్ణమునకు నట్టి నియతములైన కర్తవ్యకర్మలను నిపుడు చెప్పుచున్నాడు.—]

(౪౧) ఓ పరంతపా! బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులయొక్క కర్మలు వారియొక్క స్వభావజన్యములైన (అనగా ప్రకృతిసిద్ధములగు) గుణములనుబట్టి వేర్వేరుగ విభజింపఁబడినవి. (౪౨) శమము, దమము, తపస్సు, శుచిగ నుండుట, శాంతి, సరళత (ఆర్జవము) జ్ఞానము, (అనగా అధ్యాత్మజ్ఞానము), విజ్ఞానము, (అనగా వివిధజ్ఞానము), ఆస్తిక్యబుద్ధి, ఇవి బ్రాహ్మణులయొక్క స్వభావజన్యము లైనకర్మలు. (౪౩) శౌర్యము, తేజస్విత, ధైర్యము, దక్షత, యుద్ధములో వెనుదీయకుండుట, దాతృత్వము, ప్రభుత్వము చేయుట యనునవి క్షత్రియులకు స్వభావజన్యము లగుకర్మలు. (౪౪) కృషి, గోరక్షణము, (అనగా పశుపాలనము మొదలగు వ్యాపారములు) వ్యాపారము యనునవి వైశ్యులయొక్క స్వభావజన్యము లైనకర్మలు. అట్లే సేవించుట శూద్రునకు స్వభావజన్యమగుకర్మ.

[చాతుర్వర్ణ్యవ్యవస్థ స్వభావజన్య మైనగుణభేదముచే చెప్పఁబడినది. ఈ యుపపత్తి గీతలయందే యపూర్వముగ నున్నదికాదు. మహాభారతము నందున్న వనపర్వమునందు నహుష యుధిష్ఠిరులయొక్కయు, ద్విజ-వ్యాధుల యొక్కయు సంవాదములయందును, (వన. ౧౮౦-౨౧౧) శాంతిపర్వమునందలి భృగుభరద్వాజసంవాదమునందును, (శాం. ౧౮౮) అనుశాసనపర్వమునందు ఉమామహేశ్వరసంవాదమునందును (అను. ౧౪౩) అశ్వమేధ

§§ స్వే స్వే కర్మణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః,
స్వకర్మనిరతః సిద్ధిం యథా విందతి తచ్ఛృణు. ౪౫
యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్,
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః. ౪౬

[పర్వమందలి [illegible] (అ. ౩౯. ౧౧) గుణభేదముయొక్క యుపపత్తి కొం[illegible]తోఁ జెప్పఁబడియున్నది. జగత్తునందలి వివిధవ్యవహారములును ప్రకృతియొక్క గుణభేదముల చేతనే నడచుచున్న వని పూర్వమునందే చెప్పఁబడినది. ఏ [illegible] చేయవలసినదియోఁ చాతుర్వర్ణ్యవ్యవస్థచే నిశ్చయింపఁబడినది [illegible]. ఇట్టి ప్రకృతిసంబంధమైన గుణభేదముయొక్క [illegible]. ఇప్పుడీకర్మలే ప్రతిమనుజుఁడును నిష్కామబుద్ధితోఁ (అనఁగా: పరమేశ్వరార్పణబుద్ధితోఁ) జేయవలయును. లేనిచో జగత్తులోని వ్యవహారము [illegible]. అని ప్రతిమనుజుఁడును ప్రవర్తించె[illegible] సిద్ధిఁ బొందును. సిద్ధిని సంపాదించుకొనుటకు [illegible] స్థానము చేయనక్కఱలేదు. అని చెప్పుచున్నాఁడు.]—

(౪౫) అపుడు [illegible] గుణముల ననుసరించి ప్రాప్తములైన కర్మలయందు [illegible] తను మగుసిద్ధి నొందును. స్వకర్మయందుతత్పరుఁడైన [illegible] యెట్లు [illegible] వినుము. (౪౬) ఎవనినుండి సర్వభూతములును ప్రవర్తించెనో, [illegible] వానిచే నిసర్వజగత్తును వ్యాపింపఁబడినదో వారియొక్క పూజ ([illegible]) ప్రాప్తము లయినకర్మలచేఁ (కేవల వాక్కుచేఁ గాని, [illegible] కాదు) జేయుఁడు నేని మనుజులకు దానిచే తనే సిద్ధి ప్రాప్తమగును.

[చాతుర్వర్ణ్యానుసారముగ ప్రాప్తములైనకర్మలను నిష్కామబుద్ధితో, లేక పరమేశ్వరార్పణబుద్ధితోఁ జేయుటయే విరాట్స్వరూపి యగు పరమేశ్వరునియొక్క [illegible] విధమగు యజనపూజనములే యగు ననియుఁ జెప్పఁబడినది (గీతా. పు. [illegible]). ఇప్పుడీ [illegible] భేదమువలన స్వభావముచే ప్రాప్తములగు [illegible] కొకప్పుడు దోషయుక్తములుగను, నిర్దోషములుగను నుండవచ్చును. ఉదాహరణము: ప్రకృతి స్వభావము [illegible] వ్యాపారము [illegible] హింసించుటచే నది సదోషముగఁ

§§ శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్,
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్. ౪౭
సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్,
సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః. ౪౮
అసక్తబుద్ధిః సర్వత్ర జితాత్మా విగతస్పృహః,
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి. ౪౯

[శాస్త్రీయముగా ... నిశ్చితములయిన ... స్వధర్మమును విడిచి ... (గీ. 3. 35) లేక యేమైనను సరియే యనుకొని స్వకర్మను చేయవలయునా యను ప్రశ్నకును, చేయవలయునేని యెట్లు చేయవలెను అను ప్రశ్నకును సమాధానము ఈ యధ్యాయమునందు మొదట (౧౮. ౬) యజ్ఞయాగాదికర్మల నుద్దేశించి చెప్పబడిన దానినే యనుసరించి ... చెప్పుచున్నాడు.—]

(౪౭) పరుల యొక్క ధర్మము సులభముగా నాచరించుటకు శక్యమైనను దానికంటె తనధర్మమే (అనగా: చాతుర్వర్ణ్యవిహిత స్వధర్మమే) విగుణమైనను (అనగా: సదోషమైనను) మిక్కిలి శ్రేయస్కరమై యున్నది. తన స్వభావసిద్ధముగ (అనగా: గుణస్వభావము ననుసరించి నిర్ణయింపబడిన చాతుర్వర్ణ్యవ్యవస్థ చేత విధింపబడిన) కర్మలను చేయుచున్నప్పుడు దోషముగ పాపమును పొందనేరడు. (౪౮) ఓ కౌంతేయా! సహజకర్మము సదోషమైనను (అనగా: పుట్టుకతో మొదలు గుణకర్మవిభాగముచే నియతములయినవి) యవి సదోషములుగ నున్నను విడువకూడదు. కారణమేమన: పొగచే నగ్ని యావరింపబడినట్లు సర్వారంభములు (ఉద్యోగములు) ఏదో యొకానొక దోషముతో గూడియుండును. (౪౯) కాన దేనియందును ఆసక్తిని పొందక మనస్సును స్వాధీనము చేసికొని నిష్కామబుద్ధితో ప్రవర్తించినచో కర్మఫలముల యొక్క సన్న్యాసము చేత పరమమగు నైష్కర్మ్యసిద్ధి ప్రాప్తమగును.

[పరధర్మముకంటె స్వధర్మము మంచిదని యిది (గీ. 3. 35) నైష్కర్మ్యసిద్ధి ప్రాప్తించుటకు కర్మలను విడువవలసిన యావశ్యకత లేదనియు (గీ. 3. 4) పూర్వము చెప్పబడిన విచారమే యుపసంహారాత్మకముగ నీ యధ్యాయమునందు స్పష్టముగ వివరింపబడినది. నైష్కర్మ్యమనగా నదియే, దీనిని నిజమగు నైష్కర్మ్యసిద్ధి యని చెప్పవలయునో

(గీ. ౩. ౪) పై టిప్పణియందు స్పష్టముగ నిరూపించితిని. సన్న్యాస మార్గీయుల దృష్టి మోక్షమునకే మాత్రమే యుండును గనియు భగవంతుడు మోక్షము, లోకసంగ్రహము నను రెంటిని సమానముగనే చూచుచు న్నాఁడనియుఁ దెలిసికొనుమేని యీ సిద్ధాంతమునందలి మహత్త్వము సహజముగఁ గాన్పించును. లోకసంగ్రహార్థమె (అనఁగా: సమాజము యొక్క ధారణపోషణార్థమై) జ్ఞానవిజ్ఞానయుక్తుఁడైన పురుషునివలెనే రణాంగణమునందు ఖడ్గమును గైకొని యుద్ధము చేయువాఁడగు క్షత్రి యునివలెను, కృషికర్మఁ జేయువాఁడును, వేఁట చేయువాఁడును, సాలె వాఁడును, లోహకారుఁడును, కుంభకారుఁడును, మాంసమును విక్ర యించు వ్యాధుఁడును గూడ మోక్షయోగ్యులయియున్నారు. కర్మలను వద లినగాని మోక్షము సిద్ధించదని చెప్పుచు తమతమ వ్యాపారములను వదలివైచి సన్న్యాసమును గైకొనుమని నానావాదములతో కర్మసన్న్యాసమార్గీ యులు వీరిని విశేషముగ ప్రక్క పెట్టుదురు; గాని గీతలయొక్క యుద్దేశ మిట్టి సంకుచితమైనది కాదు. కావునఁ దమయధికారము ననుసరించి ప్రాప్త మైన వ్యాపారములను వదలి యితరుల వ్యాపారములు మంచివని వానిని చేయనారంభించుట యోగ్యము కాదని గీత చెప్పుచున్నది. ఏవ్యాపార మునందైనను నేదో యొకదోషముండక తప్పదు. ఉదాహరణము: బ్రాహ్మ ణునకు ముఖ్యముగ విహితమైన శాంతియందుసైత మొకదోషము కలదు. (౧౮. ౪౮) క్షమావంతుఁడైన పురుషుని లోకులు 'అసమర్థుఁడని యెన్నుట' యను గొప్పదోషము కలదు (మ. భా. శాం. ౧౬౦. ౩౪). వ్యాధుని వ్యాపారమున మాంసవిక్రయమును చేయుట యనునదియు కష్ట మయినపనియే. (మ. భా. వన. ౨౦౬) కాని యంతమాత్రముచే స్వకర్మను వదలుట మంచిది కాదు. ఏకర్మను చేయువాఁడైనను లోకపరిస్థితిని స్వీక రింపఁబడినకర్మ యెంతకష్టమైనదిగ నప్రియమైనదిగ నున్నను దానినే యాసక్తి వదలివైచి చేయవలయును. కారణ మేమన: మనుజునియొక్క గొప్ప తనమును, కొద్దితనమును వ్యాపారము నవలంబించియుండదు. ఏయుద్దేశ ములో నాకర్మలను చేయుచున్నాఁడో యాబుద్ధియందు వానియోగ్యత యధ్యాత్మదృష్టి నవలంబించియున్నది. (గీ. ౨. ౪౯) ఎవఁడు తనయొక్క మనస్సు శాంతముగుటచే సర్వభూతాంతర్గత నగు నైక్యమును తెలిసికొనెనో వాఁడు కర్మనుబట్టిగాని, జాతినిబట్టిగాని వ్యాపారము చేయువాఁడైనను

§§ సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే,
సమాసేనైవ కౌంతేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా. ౫౦
బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ,
శబ్దాదీన్విషయాంస్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ. ౫౧
వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః,
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః. ౫౨
అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్,
విముచ్య నిర్మమః శాంతో బ్రహ్మభూయాయ కల్పతే. ౫౩

[కటికవాఁడైనను నిష్కామబుద్ధితో వ్యాపారములను చేయును గాన, స్నానసంధ్యాదులు [illegible] మోక్షము [illegible] కర్మలను విడలుట [illegible] బుద్ధితో వ్యాపారములను జేయుచున్న వానికిని లభించును [illegible] శ్లోకమున స్పష్టముగ చెప్పఁబడినది. భాగవతధర్మముల [illegible] ముఖ్య రహస్య మిదియే. ఈరీతిగ నాచరించుచు [illegible] యశస్సు [illegible] (సమర్థరామదాస) యొక్క [illegible] స్పష్టముగ [illegible] ప్ర. ౧౩. పు. ౬౦౫-౬౦౬ చూడు.) [illegible] చేతనే తుదకు మోక్షము [illegible] చెప్పుచున్నాఁడు.—]

(౫౦) ఓ కౌంతేయా (ఈరీతిగ) సిద్ధి లభించినపుడు (అనగా మనస్సు) జ్ఞానముయొక్క పరమావధి యగునిట్టి బ్రహ్మ మెట్లు ప్రాప్తమగునో దానిని సంక్షేపముగ నేను చెప్పుచున్నాను వినుము. (౫౧) విశుద్ధబుద్ధితోఁ గూడుకొనినవాఁడై, ధైర్యముతోఁ దన్ను సంయమించుకొని శబ్దాది యింద్రియముల విషయముల విడచి రాగద్వేషములను వదలి (౫౨) ఏకాంతముగ స్థలమునందున్నవాఁడై, మితాహారియై మనోవాక్కాయములను స్వాధీనములో నుంచుకొని నిత్యమును ధ్యానయుక్తుఁడును విరక్తుఁడునై (౫౩) (ఇట్లే యహంకారమును) బలమును, గర్వమును, కామమును, క్రోధమును, పరిగ్రహమును, అభిమానమును, వదలివైచి శాంతుఁడును మమత్వరహితుఁడును నైనవాఁడు బ్రహ్మభూతుఁ డగు

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి,
సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్. ౫౪
భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మి తత్త్వతః,
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్. ౫౫
సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః,
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్. ౫౬

టకు సమర్థుఁడగుచున్నాఁడు. (౫౪) బ్రహ్మభూతుఁడగునేని ప్రసన్నచిత్తుఁడై దేనిని కోరఁడు. మఱియు దేనిని ద్వేషింపఁడు. సర్వభూతములయందు సముఁడై నాయందు పరమభక్తిని సంపాదించుకొనును. (౫౫) నే నెంతవాఁడనో, నే నెవఁడనో యని లెస్స (నాయందుగల) భక్తిచే నాతఁడు నిజముగాఁ దెలిసికొనును. ఇట్లు నాయొక్క తాత్త్వికజ్ఞానము గల్గినపిదప వాఁడు నాయందే ప్రవేశించును. (౫౬) నన్నే యాశ్రయించుకొని సర్వకర్మలను నియమముగఁ జేయుచున్నను, నాయొక్క యనుగ్రహముచే శాశ్వతమును నవ్యయమును నగుస్థానము నొందును.

[పైన వర్ణింపఁబడిన సిద్ధావస్థ కర్మయోగిసంబంధమైనదే. కర్మసన్న్యాసమును చేయువానిది కాదని యెఱుంగవలయును. ఆరంభమునందే (అనఁగా: ౪౫, ౪౬ శ్లోకములయందు దాసత్త్వని పదలి కర్మలను చేయువారి వర్ణన చేయఁబడినందున తుదకు "సర్వకర్మలను చేయుచున్నాను" అని ౫౬వ శ్లోకమునందు చెప్పఁబడినది. భక్తునియొక్క లేక త్రిగుణాతీతుని యొక్క వర్ణనవలెనే యీవర్ణనయుఁ జేయఁబడినది. వేయేల ? కొన్నిశబ్దము లావర్ణనలో నుండియే గ్రహింపఁబడినవి. ఉదాహరణము:—౫౩వ శ్లోకమునందున్న 'పరిగ్రహ' శబ్ద మాఱవ యధ్యాయమునందున్న (౬. ౧౦) యోగియొక్క వర్ణనయందుఁ బ్రయోగింపఁబడినది. ౫౪వ శ్లోకమునందున్న 'నశోచతి, నకాంక్షతి' యనుపదములు ౧౨వ యధ్యాయమున భక్తిమార్గముయొక్క వర్ణనలో నున్నవి. (౧౨. ౧౭) 'వివిక్తము' (అనఁగా: నిర్జనమగు) యేకాంతమగు స్థలమునందుండు నను శబ్దములు పూర్వమునందు (గీ. ౧౩. ౧౦) శ్లోకమునందు కలవు. కర్మయోగి ప్రాప్తమగు నీకడపటి స్థితియును కేవలము మానసికదృష్టిచే నొక్కటియే యై యుండుటచే

§§ చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః,
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్త స్సతతం భవ. ౫౭

[సన్న్యాసాదులు తిమమతమును బోధించునవియే యని సన్న్యాసమార్గీయు లగు టీకాకారులు చెప్పుదురు. కాని యీ యర్థము సత్యమైనది కాదని పూర్వమునం దనేక పర్యాయములు చెప్పఁబడినది. అది యట్లుండనిమ్ము; సన్న్యాస మనఁగా: కర్మను వదలివేయుట కాదు. ఫలాశను వదలుటయే సన్న్యాస మని చెప్పవలయును. గాన యజ్ఞయాగాదికర్మలు నిత్యములైనను, కామ్యములైనను, నైమిత్తికములైనను, నిషిద్ధములగు నన్నికర్మలను గాక, ఫలాశ లేక నత్యాగములతోను, సమబుద్ధితోను, చేయవలయు నని యీయధ్యాయారంభమునఁ బ్రతిపాదింపఁబడినది. పిదప జగత్తునందున్న కర్మలు, కర్త, బుద్ధి మొదలగు సర్వోపాయములను గుణభేదముచే నానావిధము లైనను, వానిలో సాత్త్వికములైనవి శ్రేష్ఠములైనవనియు, చాతుర్వర్ణ్యవ్యవస్థచే స్వధర్మానుసారము లగుకర్మల నన్నిటిని యాసక్తివిరహితుఁడై చేయుటచేతనే పరమేశ్వరుని యొక్క యజనపూజనాదులు సంఘటిల్లి వానివలననే క్రమక్రమముగా పరబ్రహ్మసిద్ధిరూప మోక్షము లభించు ననియు, మోక్షమునకొఱకు కితరములగు ననుష్ఠానమును చేయవలసిన యవసరము లేదనియు, లేక కర్మత్యాగరూప మగుసన్న్యాసమును వెలయు గ్రహింప నవసరము లేదనియు నొక కర్మయోగము వలననే మోక్షమును, సర్వసిద్ధులును ప్రాప్తము లగుననియు, గీతారహస్యమునందలి ఫలితార్థము చెప్పఁబడినది. ఇప్పుడు ఈకర్మయోగమార్గమునే స్వీకరింపవలయు నని యర్జునునకు నుపదేశించుచున్నాఁడు.—]

(౫౭) మనస్సుచే సర్వకర్మలను నాకర్పించి మత్పరాయణుఁడ వగుచు (సామ్య) బుద్ధియోగముయొక్క యాశ్రయముచే నాయం దెప్పుడును చిత్తము నుంచుము.

[“బుద్ధియోగ” శబ్దము పూర్వమునందు రెండవ యధ్యాయమునందు ప్రయోగింపఁబడినది. (౨. ౪౯) అక్కడ, ఫలాశను పొందక కర్మలను చేయుట యనుయుక్తి యని, లేక సమత్వబుద్ధి యని దాని కర్థము. ఈయర్థమే యిప్పుడును వివక్షితమైనందున కర్మకంటె బుద్ధి శ్రేష్ఠ మని రెండవ

మచ్చిత్త స్సర్వదుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యసి,
అథ చేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినంక్ష్యసి. ౫౮
§§ యదహంకారమాశ్రిత్య న యోత్స్య యితి మన్యసే,
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి. ౫౯
స్వభావజేన కౌంతేయ నిబద్ధః స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్యస్యవశోఽపి తత్. ౬౦
ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,
భ్రామయన్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా. ౬౧
తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత,
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్. ౬౨

యధ్యాయమునందు చెప్పఁబడిన సిద్ధాంతమునకు యిది యుపసంహారమై యున్నది. కర్మసన్న్యాసమనఁగా నేమియో దానియందు "మనస్సుచేత (సాక్షాత్కర్మచేతఁగాదు) గాక కేవల బుద్ధిచేతనే నాకు సర్వకర్మల నర్పించి" అను శబ్దములచేఁ జెప్పఁబడినది. ఆయర్థమే వెనుక గీతయందు ౩. ౨౦; ౫. ౧౩ వర్ణింపఁబడినది.—]

(౫౮) నాయందు చిత్తము నుంచితివేని నాయొక్క యనుగ్రహముచే సర్వసంకటములను (అనఁగా: కర్మయొక్క శుభాశుభఫలములను) తరించెదవు. కాని యహంకారముచే నామాట వినక పోయెదవేని నాశము నొందుదువు.

[౫౮ వ శ్లోకములోపల నహంకారముయొక్క యేపరిణామము చెప్పఁబడినదో దానినే యిప్పుడు విశేషముగ వివరించుచున్నాఁడు.—]

(౫౯) నేను యుద్ధము చేయనని యహంకారమును నీవు చెందెదవేని నీయొక్క యానిశ్చయము వ్యర్థము. ప్రకృతి (అనఁగా: స్వభావము) నీచే నాపనినిఁ జేయించును. (౬౦) ఓ కౌంతేయా! స్వీయ మగుస్వభావజన్య మైనయా కర్మచేత బద్ధుఁడ వగుటచే మోహమువలన దేనిని నీవు చేయుట కిచ్ఛగించవో దానినే పరతంత్రుఁడవయి (అనఁగా: ప్రకృతియొక్క స్వాధీనుఁడవయి) నీవు చేయవలసివచ్చును. (౬౧) ఓయర్జునా! ఈశ్వరుఁడు సర్వభూతములయొక్క హృదయమునందు నుండి యంత్రముమీఁద నెక్కించినటుల సర్వభూతములను (తనమాయచే) త్రిప్పుచున్నాఁడు. (౬౨) కావున నోభారతా! సర్వభావముల

ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా,
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు. ౬౩

చేతను నాతనినే శరణునొందుము. అతని యనుగ్రహముచే పరమ మగు శాంతి, నిత్యమైన స్థానమును ప్రాప్తమగును. (౬౩) ఈరీతిగ గుహ్యములలో గుహ్యమగు జ్ఞానము నాచేఁ జెప్పఁబడినది. దీనిని పూర్ణముగ విచారించి, నీ యిచ్ఛ వచ్చినటులఁ జేయుము.

[పై శ్లోకమునందుఁ జెప్పఁబడిన కర్మపారతంత్ర్యముయొక్క గూఢమగు సిద్ధాంతమునందలి విచారము, గీతారహస్యము. పదియవ ప్రకరణమునందు చేయఁబడినది చూడుము. ఆత్మ స్వయముగ స్వతంత్రమైనను జగత్తుయొక్క (ప్రకృతియొక్క) వ్యవహారమును జూచుచున్నను కర్మయనెడి ఘటీయంత్రము నానాదిక్కుల నడచుచున్నందున దానిపై నాత్మయొక్క యధికార మేదియు లేదని స్పష్టముగఁ గాన్పించుచున్నది. తా నిచ్ఛయించక పోయినను జేయుటేల? తనకు నష్టమైనను, కష్టములును, సహస్రములు సంకటములు వచ్చినను నడచుచున్నందున దాని యొక్క వ్యాపారముల పరిణామము నిత్యము యాత్మయం దారోపింపఁబడు చున్నది. లేక యావ్యాపారములయందలి యిష్టమైనకొన్ని భాగములను మనము చేయవలసివచ్చును. చేయనిచో నను తప్పదు. ఇట్టి సమయములయందు నిపుణుఁ డగుపురుషుఁడు తనబుద్ధిని నిశ్చలముగ నుంచుకొనియును, సుఖదుఃఖ ములను సమానముగ నెంచుకొనియును కార్యములనుఁ జేయుచున్నాఁడు. మూఢుఁడు వానిపాశములలోఁ బద్ధుఁడగుచున్నాఁడు. ఈ యిరువురియొక్క యాచరణమునందును నిదియే స్పష్టభేదము. "భూతములు ప్రకృతియొక్క యలవాటును బట్టి నడచును. అచ్చో నిగ్రహము పనిచేయనేరదు." (గీ. ౩. ౩౩) అని భగవంతుఁడు మూఁడవ యధ్యాయమునను చెప్పియున్నాఁడు. ఇట్టి సమయములయందు కర్మలయం దాసక్తిని జెందరాదు. ఇంతకంటె మోక్ష శాస్త్రమును, నీతిశాస్త్రమును, నేమియుఁ జెప్పుటకు శక్తమైనది కాదు. ఆధ్యాత్మదృష్టిచేఁ జేయు విచారమైనను; కాని భక్తిదృష్టిచే ప్రకృతియై నను నీశ్వరునియొక్క యంశయే. కాన ౬౧, ౬౨ శ్లోకములలో నీశ్వ రునకే సర్వకర్తృత్వమును జెప్పినందున నీసిద్ధాంతమే యిక్కడ చెప్పఁ బడినది. జగత్తునందుఁ నడచుచున్న వ్యవహారమునంతను పరమేశ్వరుఁడు

§§ సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః,
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్. ౬౪
మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే. ౬౫
సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ౬౬

తనకుఁ దోఁచిన ట్లొనర్చుచున్నాఁడు. కావున నహంకారబుద్ధిని వదలి విద్వాంసుఁడు తనయాత్మను పరమేశ్వరునియొక్క యధీనము చేయుటయే యోగ్యమైనది. ౬౩వ శ్లోకమునందు "నీయిచ్ఛ వచ్చినట్లు చేయుము" అని భగవంతుఁడు చెప్పినది నిజమే కాని దానియొక్క యర్థము మిక్కిలి గంభీరమైయుండిగ నున్నది. జ్ఞానముచేతను, భక్తిచేతను బుద్ధి సామ్యావస్థను జెందునేని, చెడుకోరికయే యుండదు. గాన నిట్టి జ్ఞానియొక్క యిచ్ఛా స్వాతంత్ర్య మతనికిగాని యితరులకుగాని యెప్పుడును నపాయకరము గానేరదు. "కాన నీజ్ఞానము నీవు తెలిసికొందువేని (విమృశ్య) నీవు స్వయం ప్రకాశుఁడ వగుదువు. పిదప (ముందుకొను) నీవు స్వేచ్ఛగఁ జేయుకర్మలె ధర్మ్యములును, ప్రమాణములును నగును. ఈవిధ మగుస్థితప్రజ్ఞానియొక్క యవస్థ నీకు ప్రాప్తమైనపిదప నీయిచ్ఛను ప్రతిబంధించుకొన నక్కఱ యుండదు" అని దానియందలి భావార్థము. అది యటులుండనిమ్ము; జ్ఞానము కంటె గీతయందు భక్తికే యెక్కువ మాహాత్మ్యము చెప్పఁబడిన దని గీతారహస్యమునందలి పదునాల్గవ ప్రకరణమునందు నేను నిరూపించియున్నాను. ఈసిద్ధాంతము ననుసరించి మొత్తముపై గీతాశాస్త్రమును నిప్పుడు భక్తిపరముగ నుపసంహరించుచున్నాఁడు.—]

(౬౪) సర్వగుహ్యములలో గుహ్యమైన యొకవిషయమును తుదకు మరల చెప్పుచున్నాను వినుము. నీవు నాకత్యంతము నిష్టుఁడ వగుటచే నీయొక్క హితార్థమై యీ విషయమును చెప్పుచున్నాను. (౬౫) నాయందు మనస్సు నుంచుము. నన్ను భజింపుము. నన్నుద్దేశించి యజనము చేయుము. నన్నుగురించి వందనము చేయుము; అట్లు చేయుదువేని నీవు నన్నే పొందుదువు. సత్యము. ప్రతిజ్ఞ చేయుచున్నాను. కారణ మేమన : నాకు నవిష్టుఁడవు. (భక్తుఁడవు) (౬౬) సర్వధర్మము

లను వదలి నన్నొక్కనినే శరణుజొందుము. నేను నిన్ను సర్వపాపములనుండియు ముక్తునిగఁ జేయుదును భయపడకుము.

[కేవలజ్ఞానమార్గీయు లగు టీకాకారులకు నీశ్లోకపు మగునుపసంహారము రుచింపదు. కాన ధర్మశబ్దమునందే యధర్మమునఁ గూడఁ జేర్చి "ధర్మాధర్మములను, కృతమును, అకృతమును, భూతమును భవ్యమును, నను నన్నింటిని వదలి వీనికంటె పరముగ నున్న పరబ్రహ్మనే తెలిసికొనుము" అని యుపదేశింపఁ బడిన దని చెప్పుదురు. కఠోపనిషత్తులో నుపదేశింపఁబడిన మంత్రముతో (కఠ. ౨. ౧౪) నీశ్లోకము సమానార్థక మైనందున నీనియందు నిర్గుణబ్రహ్మను శరణుజొందుము అని చెప్పినట్లు చెప్పుదురు. కఠోపనిషత్తులోని మంత్రము మహాభారతమునందు నిర్గుణబ్రహ్మ నిరూపణమునందున్నది. (శాం. ౩౨౯. ౪౦; ౩౩౧. ౪౪). కాని యీ స్థలములయందును ధర్మాధర్మ పదములు స్పష్టముగ నున్నట్లు గీతయందు లేవు. గీతలో నిర్గుణబ్రహ్మ మంగీకారమే కాని, సగుణ పరమేశ్వరునియొక్క శ్రేష్ఠ మగు వ్యక్తరూప మని గీతయందు నిర్ణయింపఁబడినది నిజమే. (గీ. ౭. ౨౪) అయినను వ్యక్తోపాసన సులభము నుకు శ్రేష్ఠము నని యిదియు గీతయొక్క సిద్ధాంతము. (గీ. ౧౨. ౫) కాన భగవంతుఁ డగు శ్రీకృష్ణుఁ డిచ్చట వ్యక్తస్వరూపమునే యుద్దేశించి మాట్లాడుచుండుటచే నీ యుపసంహారము సరిపడి మైనదే యని నాయొక్క సిద్ధాంతము. అంతేగాక నిర్గుణబ్రహ్మ మీస్థలమునందు వివక్షితము కాదు. ధర్మశబ్దమునకు నహింసాధర్మము, సత్యధర్మము, మాతాపితృసేవాధర్మము, గురుసేవాధర్మము, యజ్ఞయాగధర్మము, దానధర్మము, సన్న్యాసధర్మము మొదలుగ గలిగిన యనేకమార్గములు శాస్త్రమునందు పరమేశ్వరప్రాప్త్యర్థమై చెప్పఁబడినవో యవియే యిచ్చట నుద్దేశింపఁబడిన వని చెప్పవలయును. మఱియు మహాభారతముయొక్క శాంతిపర్వమునందును (శాం. ౩౫౪) అనుగీతయందును (అశ్వ. ౪౯) ఈవిషయము చర్చింపఁ బడిన స్థలములయందును, వివిధ మార్గములే ధర్మశబ్దముచే స్పష్టపఱుపఁ బడినవి; కాని యిట్టి ధర్మములయొక్క కోలాహలములోఁ బడక "నన్నొక్కనినే భజింపుము నిన్ను నేను తరింపఁజేయుదును. భయపడకుము." అని భగవంతుఁ డిచ్చట గీతయందు ప్రతిపాద్య మగుధర్మము నుద్దేశించి నిశ్చయముగఁ జెప్పుచున్నాఁడు. (గీతార. ప్ర. ౧౩. పు. ౬౧౬, ౬౦౪,

§§ ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన,
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి. ౬౭

య ఇదం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి,
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః. ౬౮

న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః,
భవితా న చ మే తస్మాదన్యః ప్రియతరో భువి ౬౯

§§ అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః,
జ్ఞానయజ్ఞేన తేనాహమిష్టః స్యామితి మే మతిః. ౭౦

శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః,

: ౬౧౮ చూడు.) నన్ను దృఢముగ పూజించి మత్పరాయణ మగుబుద్ధితో
: స్వధర్మానుసారముగ ప్రాప్తము లగుకర్మలను చేయుచుండుము. అట్లు
: చేయుదు నేని యిహలోకమునందును పరలోకమునందును నీకు కల్యాణము
: కలుగును. భయపడకుము. అని యర్జునుని నిమిత్తముగ జేసికొని భగవం
: తుడు అందరు కెల్లవారిని నాదరించుచున్నాడని సారాంశము. దీనినే కర్మ
: యోగ మనుచున్నారు. ఇదియే గీతార్థమునకంతకును సారము—
: ఇప్పుడు గీతార్థముయొక్క జ్ఞానమూలమును, భక్తిప్రధానము నగు
: కర్మయోగముయొక్క పరంపరను ముందెట్లు నడపింపవలయునో చెప్పు
: చున్నాడు.—]

(౬౭) ఇది (గుహ్యము) ఎవరికి తపస్సులేదో, యెవరికి భక్తిలేదో, యెవ రికి వినవలయు నని కోరికలేదో నన్నెవడు నిందించునో వానికి నీవెప్పుడును దీనిని చెప్పకుము. (౬౮) ఎవడీపరమగుహ్యమును నాయొక్క భక్తులకు తెలుపునో, వానికి నాయందు పరమభక్తి గలిగి వాడు నన్నే పొందును. సంశయములేదు. (౬౯) మఱియు నతనికంటె నాకు ప్రియముచేయువాడు, మనుజులలో మఱి యొకడుండడు. మఱియు నీభూమియందు వానికంటె నాకు మిక్కిలి యిష్టుడు పుట్టనుసైతము పుట్టడు.

: [పరంపరను స్థాపించుటకొఱకు కీయుపదేశమును సంబంధించినదే
: యిప్పుడు ఫలశ్రుతిని జెప్పుచున్నాడు.—]

(౭౦) మన యిరువురియొక్క యీ ధర్మసంవాదమును చదివినవాడు

రాజన్ సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమమద్భుతమ్.
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః. ౭౬
తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః,
విస్మయో మే మహాన్ రాజన్ హృష్యామి చ పునః పునః. ౭౭
యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః,
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ. ౭౮

[యోగమునందలి యుక్తి కౌశలము, గూఢము, అని సామాన్యముగ నర్థము. ఈ యుక్తిచేతనే యనేకరూపము లగుపడునట్లు తన మాయచే (అనగా: కౌశలముచే) చేసికొనుచున్నాఁడని భగవంతుఁడు చెప్పుచున్నాఁడు. కాని కర్మయోగమునందలి యుక్తులయందు శ్రేష్ఠమేది యని విచారింతుమేని పరమేశ్వరుఁడు మొట్టమొదట వ్యక్తమయి యీ యుక్తిచేతను స్వయముగనే వ్యక్తరూపమును ధరించెను కనుక యుక్తి లేక యోగ మన్నిఁటిలోను శ్రేష్ఠమైనదని చెప్పవలసియున్నది. గీతయందీ యోగమే యైశ్వర యోగము (ఈశ్వరసంబంధ మగు యోగము) (గీ. ౯. ౫; ౧౧. ౮) అని చెప్పఁబడినది; వేదాంతమునందు మాయ యని చెప్పఁబడునది యిదియే. (గీ. ౭. ౨౫) ఈ యలౌకిక మగు యోగమును సాధించువారికి మిగిలిన యుక్తులు హస్తగతములగును. పరమేశ్వరుఁడీ యోగమునకు మాయకు నధిపతియై యున్నాఁడు కావున నాతని యోగేశ్వరుఁ డని (అనగా: యోగములకు స్వామి) నామము వచ్చినది. యోగమనఁగా: పాతంజల యోగ మనునర్థము ప్రకరణవిహితము కాదు.—]

(౭౬) ఓ రాజా! (ధృతరాష్ట్రా) కేశవునియొక్కయు, అర్జునునియొక్కయు నీ యద్భుతమును, పుణ్యకారకము నగు సంవాదమును తలఁచుకొనుటచే నేను మాటిమాటికి సంతోషము బయలుపడుచున్నాను; (౭౭) మఱియు నో రాజా! శ్రీహరి యొక్క యత్యద్భుత మగు విశ్వరూపస్మరణము నాకు మిక్కిలి విస్మయము కలుగుచున్నది. మాటిమాటికి హర్షము బయలుదేరుచున్నది. (౭౮) ఎక్కడ యోగేశ్వరుఁ డగు శ్రీకృష్ణుఁడును, ధనుర్ధరుఁ డగు నర్జునుఁడు నుండునో, అక్కడనే లక్ష్మియు, విజయమును, శాశ్వత మగు నైశ్వర్యమును, నీతియు నుండు నని నేను తలఁచుచున్నాను.

ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే మోక్షసన్న్యాసయోగో నామ అష్టాదశోఽధ్యాయః. ౧౮.

[సారాంశ మేమన: నెక్కడ యుక్తియు, శక్తియు నేకీభవించినవో యాకడ బుద్ధియు, సిద్ధియుఁ దప్పక నివసించును. కేవలము యుక్తిచేఁ గాని, శక్తిచేఁ గాని కార్యము కానేరదని నియతముగ సిద్ధాంతమై యున్నది. జరాసంధుని వధనిమిత్తమై యుక్తులు పన్నుచుండ యుధిష్ఠిరుఁడు శ్రీకృష్ణునకు "అనయం బలం జడం ప్రాహుః ప్రణేతవ్యం విచక్షణైః" (సభా. ౨౦-౧౬); బలము బుద్ధిహీన జడమైనది. దానికి నేర్పరి యగువాఁడు మార్గమును జూపింపవలయును" అని చెప్పెను. మఱియు శ్రీకృష్ణుఁడును, "మయి నీతిర్బలం భీమే" (సభా. ౨౦.౩) నాయందు నీతియు, భీమునియందు శరీరబలమును అని చెప్పి భీమసేనుని కూడి వెంటఁ దోడ్కొనిపోయి యతనిచే జరాసంధుని వధను యుక్తిచేఁ జేయించెను. కేవలము నీతిని బోధించువాఁడు సగము చతురుఁ డనియే యెఱుంగవలయును. యోగేశ్వరుఁ డనఁగా: యోగమునకు లేక యుక్తికి నీశ్వరుఁడు. మఱియు ధనుర్ధరుఁ డనఁగా: యుద్ధము చేయువాఁ డని యర్థము. కావున నీ రెండు విశేషణములు శ్లోకమునందు సహేతుకముగఁ బ్రయోగింపఁబడినవి.—]

ఈరీతిగ భగవంతునిచే గానముచేయఁబడిన (అనఁగా: చెప్పఁబడిన) యుపనిషత్తులయందు బ్రహ్మవిద్యాంతర్గతమగు యోగ-కర్మ-యోగ - శాస్త్రమునందలి శ్రీకృష్ణునియొక్కయు, అర్జునునియొక్కయు సంవాదమునందలి మోక్షసన్న్యాసమని పేరొందఁబడిన పదునెనిమిదవ యధ్యాయము సమాప్తమైనది.

["మోక్షసన్న్యాసయోగ" శబ్దమునందున్న "సన్న్యాస" శబ్దమునకు నీ యధ్యాయారంభమునందు చెప్పినటుల "కామ్యకర్మలయొక్క-సన్న్యాసమని యర్థము. చతుర్థాశ్రమరూపమగు సన్న్యాసము వివక్షితము కానేరదని యెఱుంగవలయును. స్వకర్మను విడనాడక దానిని పరమేశ్వరునియందు మనస్సుచే సన్న్యాసమును (అనఁగా: సమర్పణమును) చేయుటచే మోక్షము ప్రాప్తించునని యీ యధ్యాయమున ప్రతిపాదింపఁబడుటచే నిది మోక్షసన్న్యాసయోగమని పేరొందఁబడినది.—]

ఈరీతిగ బాలగంగాధరతిలకునిచే రచియింపఁబడిన శ్రీమద్భగవద్గీతాయొక్క రహస్యసంజీవని మను పేరి మహారాష్ట్రభాషాంతరమునకు టీక యగు సమాప్తమైనది.

శ్లో. మహారాష్ట్రం బాలో ద్విజకులజ గంగాధర సుతో
వసన్ పుణ్యక్షేత్రే తిలక కులనామా శ్రుతిరతః,
విరచ్యేదం శౌరేః పదమనయ ద్వ్యాత్మ శతే
రహస్యం గీతాయా మునిగణయుతేఽచ్ఛిన్ శకే మతే.

ఓమ్ తత్సత్, బ్రహ్మార్పణమస్తు.
శాంతిః పుష్టిస్తుష్టిశ్చాస్తు.

ఇట్లు బాలగంగాధరతిలకునిచే వ్రాయఁబడిన గీతారహస్యమునకు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే మహారాష్ట్రభాషనుండి యాంధ్రభాషలోనికి యనువాదము చేయఁబడినది.

సమాప్తము.

చెన్నపురి: వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారి
౧౯౧౮. ముద్రాక్షరశాలయందు ముద్రితము — 1918.

తప్పొప్పుల పట్టిక.

శ్రీలోకమాన్య బాలగంగాధరతిలక మహాశయునిచే మహారాష్ట్రభాషయందు రచింపఁబడిన యీమహాగ్రంథమును తెనిగించి ముద్రించునపుడు పని చేయువారందఱును (అనఁగా తెనిగించినవారును, సాఫు వ్రాయువారును, ముద్రణాలయమును, ప్రూఫుదిద్దువారును) నొక్క గ్రామమున నుండకపోవుటచే నీగ్రంథమునఁ బ్రమాదములు కొన్ని కానయ్యెను. ఈమహాగ్రంథమంతయు నచ్చొత్తించిన పిదప నీగ్రంథవిషయమున నత్యాదరము గలకొందఱు పెద్దమనుష్యుల సహాయముచే సాధ్యమైనంత వఱకును సంస్కరించుటకు వీలైనది. కాన చదువరులు గ్రంథ మసంగతముగఁ దోఁచినచోట నీతప్పొప్పులపట్టికనుఁ జూచుకొనవలయును.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧	౪	తేజోవంతి	తేజస్వంతి
౨	౧౫	భగవానునితో	భగవానుని
౪	౨౦	పశిష్ఠ	నొక
౬	౨౨	తెమవిశిష్ట	తెమతెము
౭	౧౯	గీతా	గీత
,,	౨౨	తత్త్వపారాయణ	తత్త్వసారాయణ
౯	౨౪	బిమ్మట	పూర్వము
౧౦	౭	పాతిక పాలో పరక పాలో	పాతిక యో పరక యో
౧౧	౨౫	నట్లును	నట్లు
౧౨	౨౩	యునూహింప	యూహింప
,,	౨౪	మితిచే	మితిచేత నే
,,	,,	లక్ష్యమే	లక్ష్యము
౧౩	౧౨	యను	మను
,,	౨౪	స్పృష్టి	స్పష్టి
౧౪	౭	జనమేజయుఁడు	జనమేజయునకు

తప్పొప్పుల పట్టిక.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౪	౮	[illegible]	[illegible]
,,	౧౦	మనువి	మనువుని
౧౫	౨౨	[illegible]ము	[illegible]మున
౧౬	౧౧	ప్ర[illegible]	[illegible]
,,	౨౭	లటి	[illegible]ట్టి
౧౮	౧౮	సృష్టితో	సృష్టి[illegible]
,,	౨౦	బ్రహ్మ[illegible]	బ్రహ్మయొక్క[illegible]
౨౦	౧౧	చమత్కృ[illegible]	చమత్కృ[illegible]
,,	౨౫	[illegible]	[illegible]
౨౨	౧	[illegible]	[illegible]
౨౪	౭	[illegible]	[illegible]
,,	౧౨	[illegible]	[illegible]
,,	౧౩	[illegible]త్వము	[illegible]త్వము
,,	౧౪	[illegible]	[illegible]
,,	౧౫	మీద	[illegible]
,,	౧౬	[illegible]	[illegible]
,,	౨౩	[illegible]	[illegible]
౨౭	౩౧	[illegible]	[illegible]
౨౯	౧౯	[illegible]	ము[illegible]
,,	౩౩	[illegible]	[illegible]
,,	౨౪	[illegible]	[illegible]
౨[illegible]	౨౨	[illegible]	[illegible]
,,	౨౩	[illegible]	[illegible]
౨౯	౯	[illegible]	[illegible]
౩౦	౨౩	[illegible]	[illegible]
౩౧	౧౬	[illegible]	[illegible]ము[illegible]
౩౩	౨౯	[illegible]	[illegible]
,,	,,	[illegible]	[illegible]
౪౦	౩	ము[illegible]	ము[illegible]
,,	౧౭	దగు	[illegible]గు
౪౨	౩	కాపత్య)	కాపత్ని)

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౪౨	౧౫	విపరీతముగా	వ్యతిరేకముగా
,,	౧౯	ప్రమాణములని	ప్రమాణములునని
౪౩	౩	బుద్ధక్రీస్తు	బౌద్ధక్రైస్తవ
,,	౬	హింస	అహింస
,,	౧౬	చేతను లేక	చేతను
,,	౨౬	నీతిననుసరించి	చే
౪౪	౧౧	యున్నవి అనగా	యున్నవి
,,	౧౫	సారము నే	సార
౪౫	౧౫	స్వీకారముగా నేరదు	స్వీకారములుగా నేరవు
,,	౨౨	వాడెను	వాడెగను
౪౭	౬	నీర	చిర
౪౯	౪	యముల	యములకు
౫౦	౪	ఉదాహరణము సిజ్విక్	సిజ్విక్
,,	౫	దాని నే	దానినే యుదాహరణమునకై
౫౪	౨౨	గంగల	గంగకే
౫౬	౧౪	కర్తుడు చెప్పెను	కెర పర్యాయమునగలదు
,,	౧౬	త్రింశ్రే	త్రి జ్వలితంశ్రే
౫౭	౨౬	సుఖవిధ	సుఖవిధ
,,	,,	యొముక యగువజ్రము	యొముక
,,	౨౮	రోగ	లోకి
,,	౩౦	తేః యొముకను	యొముకను
౬౧	౧౧	ప్రత్యక్షరముండుటచే	నేమియు మార్పు లేకుండనున్నది
౬౪	౧౫	వశ్యాల	వశ్యకత
౬౫	౭	హార్దేన	హార్దేన
౬౬	౨	నక్త్వ	నక్త్వా
,,	౧౨	పాత్రా	పాత్ర
౬౭	౮	కాలధర్మ	కాలమునందలిధర్మ
,,	౨౫	నిష్పవచ్చిన	[illegible]క్షించిన
౬౮	౨	సామాన్య	మాన్య
,,	౪	లకు	లను
,,	౨౧	ఎంతవిచార	విచార

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౬౯	౧	దైనను గర్తాకర్తృ లదైనను	యొక్క గానికర్తాకర్తృలయొక్క
,,	౨౫	ములుసంగ్రహింపఁబడినవి	ములసంగ్రహించెను [గాని
౭౪	౩	గుణించిరియే	గుణించినదియే
,,	౧౨	బడినదిభగవద్గీతబడినవేద	బడినదివేద
,,	౧౩	ఇత్యాదియజ్ఞ	అని భగవద్గీతయందలి రెండవ యధ్యాయమునఁ జెప్పినట్లుయజ్ఞ
,,	౨౫	లని	లనని
౭౫	౧౩	జెప్పును	జేయును
,,	౨౩	పాద్యము	పాదింపఁబడును
,,	౨౯	జానిచె	జాని
౭౮	౨౦	నను	నముల
౭౯	౨౬	నన్నది	నున్నమాట
౮౦	౬	మును	మునకు
,,	౧౦	లోనన్ను	నోనన్ను
,,	౨౬	జెప్పిను	జెప్పిరి
౮౨	౩	ఇంతవిషయమి	ఈవిషయమంతయుని
,,	౨౯	కశ్మ	కర్మ
౮౬	౨౧	దనియు	దియు
౮౯	౧౧	వచ్చియుండుటచే	నుండుటచే
౯౦	౧	సధర్మ	స్వధర్మ
,,	౧౭	యితి	ఇతి
,,	౨౧	మున్నాడు	మున్నారు
౯౧	౧౭	జేసియున్నాము	జేయుదుము
,,	౧౮	మేమంగీ	నేఁగీ
,,	౨౨	యోగము	యాగకర్మము
,,	,,	మామోక్ష	మనమోక్ష
,,	౨౩	మేము	మనము
,,	౨౮	మాశాస్త్ర	మనశాస్త్ర
,,	,,	బడినదను	బడునను

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౯౪	౨౭	ముండును	ముండదు
౯౫	౧౫	ప్రాప్తి	మును
౯౬	౬	ములుగా	ముగా
౯౮	౨౩	ఏలన: ఏసద్గుణము	అదియేమన: సద్గుణము
,,	౩౦	కార్యము	గుణము
౧౦౦	౨౩	గనిపట్టుట	గనిపెట్టుట
౧౦౧	౧౨	గురు	గౌరవ
౧౦౩	౬	కటోపల	నికషోపల
౧౦౪	౫	రన్ను	రునెన్ను
౧౦౫	౨౦	అని	అనియుండలి
౧౧౨	౧	ముందు	ముందును
,,	౧౫	తెట	సిబ్బ
౧౧౪	౨౧	వెంబడిని	చిట్టచివరిది
౧౨౨	౨	లేక	యుం లేక
౧౨౪	౨౦	తత్త్వము	త్త్వము
,,	౨౩	త్త్వము	త్త్వము
౧౩౧	Heading.	అధిభౌతిక సుఖవాదము	సుఖదుఃఖవివేకము
,,	౫	లని	లునని
,,	౧౮	లలో	ల
,,	౨౧	గాదు	లేదు
౧౩౨	౨౯	విల	విల్లి
౧౩౩	Heading.	అధిభౌతిక సుఖవాదము	సుఖదుఃఖవివేకము
,,	౧౯	యుండుటచే	నది
౧౩౫	Heading.	అధిభౌతిక సుఖవాదము	సుఖదుఃఖవివేకము
,,	౬	దినము	దినమును
౧౩౬	౧	గీతా	గీతయొక్క
,,	,,	గానేరదు	గాదు
౧౩౯	౧	మేయయినని	మైనదియే
,,	౪	ముకొజాలను	ముండదు
౧౪౨	౧౬	నాగరికులను	నాగరికులునను

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౪౨	౧౮	పను	డునను
,,	౨౯	నాటుట	బుడుట
౧౪౪	౧౩	మునెను	ములనెను
,,	౨౯	యువశ్యము	యువసరిము
౧౪౬	౨౪	ముని	యునియొక
౧౪౭	౮	కౌశల్యము	కౌశలము
౧౫౧	౧	మరియుగ	గ
,,	౭	కిం పె	కింనుంపె
,,	౨౦	కృత్యము	కృతము
,,	౨౧	కృత్య	కృత
౧౫౩	౬	ములు	ముల
,,	౨౮	యుగు	యును
౧౫౪	౧౪	కవ	వ
,,	౧౯	వగుటచే	వైనప్పుడు
,,	౨౪	కౌశల్యము	కౌశలము
౧౫౫	౫	పక్కారము	డునక్కారము
౧౫౬	౨	వైపు	వైపునకు
,,	౨౩	శ్లోకము	శ్లోకముయొక్క
౧౫౭	౨	ఉవి నే	ఇదియే
౧౫౯	౨౯	మొదటిదానిను	మొదటను
౧౬౦	౨౨	కౌటసమూల	సమూల
౧౬౧	౧౯	నందే	[illegible]
,,	,,	సత్తకును	సత్తినను
౧౬౧	౧౮	యశస్సునకును	యశస్సును
,,	,,	సంపత్తికిని	సంపత్తియు
౧౬౨	౨	బాటు	బాటుగ
౧౬౩	౨౩	కొన్న	కొ
౧౬౯	౧	స్వభా	నదిస్వభా
,,	౮	మాత్యస్య	మాత్సర్య
౧౬౮	౧౧	పానము	స్థాన
౧౬౭	౯	సలుప	దానినిసలుప

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౭౦	౨౩	ముఖ్యమగు	ముఖ్యములగు
౧౭౧	౨౩	లన్నింటి	లయన్నింటి
౧౭౨	౨	మాశాస్త్ర	మనశాస్త్ర
,,	౧౯	సేయుంవి	సేయుంనది
౧౭౩	౭	మంతము	మతము
,,	,,	నిరయము, అను	నిరయమునను ?
౧౭౪	౨	రినగు	రునను
,,	౫	లేదని	ను లేదని
,,	౨౩	తెన్నమరు	తెన్నుమరు
౧౭౭	౯	చర్మమును	చర్మమునను
౧౭౮	౨౮	లన్నిటిముం	లన్నిటినిముం
౧౭౯	౧౬	దని రూ	దమని రూ
౧౮౧	౧౧	జెప్పబడి	జేయబడి
౧౮౨	౧౬	గించుటచే	గింపబడుటచే
,,	౨౦	బంధముచే	బంధమునుబట్టి
౧౮౩	౨౦	ఖేదరూప	రూప
,,	,,	నోటనుండి	నోటినుండి
౧౮౫	౮	బుద్ధి	బుద్ధికి
,,	౨౧	గలిగి	గలుగనందున
,,	౨౩	నికర	నికర్ష
౧౮౮	౬	లేనిది	లేని
,,	౧౦	లందువిన	అవిప
౧౯౦	౯	ముగనున్న	ముగనునున్న
౧౯౧	౨౦	నిరీక్షించుట	బరీక్షించుట
౧౯౩	౧౨	గాని	గానియిది
,,	౧౭	ములను	ములును
౧౯౪	౨	యున్నారు	యున్నవి
౧౯౮	౧	జానికి	జానకును ✓
౨౧౧	౨౦	నుండుటచే	నుండును
౨౧౨	౬	నదియగుటచే	ను
౨౧౩	౫	అగుటచేదాని	దాని

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౨౧౩	౧౦	రూపము	రంగు
౨౧౪	౧౮	యంద	యందు
౨౧౫	౭	కంపెన	ఇతర
,,	౧౯	కేయగా	కేటుగా
౨౧౬	౫	నానుటర్యేయున్నది	ను
౨౧౮	౨౩	దేనినొప్ప	గానియొప్ప
౨౨౨	౭	లోనున్న	పిటలోనున్న
,,	౧౯	విశిష్ట	విశేష
౨౨౩	౨౧	మోను	మును
౨౨౫	౨౨	లనియంగీకరించుటచే	లనియు
౨౨౬	౨	ముందుటచే	మున్నదనియు
౨౨౮	౨౪	మర్తతా	మహర్తా
౨౩౦	౧౬	దర	కైదర
౨౩౩	౫	మను [కి	మన
౨౩౪	౩	ప్రకృతియొక్కయీబుద్ధిదృష్టి	దృష్టికి
,,	౫	గుటచే	గుచు
౨౩౫	౧౩	యనంతముగు	యునంతములగు
౨౩౬	౧౬	దమోత్కర్ష	దమోగుణోత్కర్ష
౨౩౭	౨౩	ఓష్టము	ఓష్ఠము
౨౩౮	౭	కేవలక	కేవల
,,	౧౫	తేలి	తేలిన
౨౪౨	౧	భేదము. ఈయిరువది	భేదము. సాంఖ్యులీయిరువది
,,	౨	ఏమును సాంఖ్యులో	ఏమునొ
,,	౨౦	మ్యత్యు	మృత్యు
౨౪౩	౧౧	తత్త్వముఁనే	తత్త్వముఁకే
౨౪౭	౪	యేర్పడుటచే	యేర్పడి
౨౪౯	౭	కోటిజాతులు	కోటిబీజజాతులు
౨౫౦	౮	మనుని	మానవుని
౨౫౭	౧	రచింప	ఏచింప
,,	౨౬	సంబంధించియుండు	యన్వయించు
౨౫౯	౧౮	ప్రజల	ప్రబల

పుట.	పజ్త్కి.	తప్పు.	ఒప్పు.
౨౬౨	౧౪	ఇట్టిని	ఇట్టివి
౨౬౩	౧౨	నుత్పన్నముగుటచే	త్పన్నమై
౨౬౪	౨౨	పడెన నెడి	పడిరి నెడి
౨౬౫	౧	నుండవలయు	నుండి యుండవలయు ✓
౨౬౭	౩	ప ర్తిలెను	ప్రవర్తిలెను
,,	౧౨	లగుటచే	లనియు
,,	౨౯	కాకపోవుటచే	కారనియు
౨౭౨	౫	యీశ్వరిః	ఈశ్వరిః
౨౭౩	౬	ఆకారము	ఆకాశము
,,	౨౯	బడున్నవి	బడుచున్నవి
౨౭౪	౨౬	డను	డును
౨౭౫	౧	లేకపోవుటచే	లేరు
౨౭౬	౨౦	పురుషముచే	పురుషుచే
,,	౨౧	సృష్టియు	సృష్టియగును
,,	౨౯	వ్యక్తముగు	వ్యక్తుండగు
౨౭౭	౧౮	గును. మరియు	మరనియు
,,	౧౯	బొందను	బొందరనియు
,,	౨౧	జేయుటచేనతడు	జేయుచు
౨౭౮	౨౧	పగుటచేన	డు. ఆ
౨౭౯	౨౪	నగుటచే	నేకాని
౨౮౦	౧౩	కారము	కారముగు
౨౮౧	౩	స్వయమనవ్యక్తము	స్వ్యుడునవ్యక్తుడు
౨౮౨	౧౫	బ్రహ్మయొక్క	బ్రహ్మను
౨౮౪	౯	అసత్తును	అసత్తును
౨౮౫	౭	యని	యనియు
౨౮౬	౫	రూపియగు	రూపమగు
,,	౭	నితోలుత	నని యుందొలుత
౨౮౭	౧	ననియునను	ననియు
,,	,,	విషయముకు	విషయముల
,,	౮	లగుటచేనా	లయియా
౨౮౯	౨౩	శక్తి	శక్తికి ✓

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౨౯౧	౫	లగు వేదాంతి	లగు గ్రంథములందున్న వేదాంతి
౨౯౩	౧౩	నామమును	నామమునను
,,	౧౯	మొదలగు వేశ్యలు	వేశ్యలు
,,	౨౦	పెట్టును	లపెట్టును
౨౯౯	౪	ప్రశ్నములు	ప్రశ్న
౩౦౪	౨	[illegible]	[illegible]
౩౦౬	౨	[illegible]	[illegible]
౩౦౭	౨	నాశిమంతియు	నాశితము
,,	౬	చెప్పుటచే	చెప్పి
,,	౨౩	మొదలుకొని	మొదలుగాగల
౩౧౨	౧౪	రూపులగ	రూపులగ
౩౧౪	౪	ముగ్బహు	ముగిసిన బహు
౩౧౭	౧౦	సిత్తనా	సిత్తనా
౩౨౨	౬	[illegible]	[illegible]
,,	౨౪	[illegible]	దాయక భాగ్య
,,	,,	[illegible]	[illegible]
౩౨౩	౨౦	కొక	నోక
,,	౨౪	సత్యమును	యసత్యమును
౩౨౪	౨౫	కాలేదను	కానేరదను
,,	౨౭	నున్నది	నున్నవి
౩౨౫	౨౮	[illegible]	[illegible]
౩౨౭	౫	[illegible]	[illegible]
౩౨౮	౨౬	నగు	నను
౩౩౧	౧౧	వాని	మువాని
౩౩౪	౨౦	అను చేరిపబడినది	అని చేర్పబడినది
౩౩౫	౪	మరియు	అనియు
,,	౧౩	పూర్వమును	పూర్వముగు
౩౩౬	౩	మరియు	అనియు
,,	౨౫	యంత్రములు	వంశములు
౩౩౮	౬	యొక్క	నందలి
,,	,,	ముగు	ములగు

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౩౩౮	౧౨	లేదనియు	నిదియు
౩౪౩	౧౮	దృష్టితో	దృష్టిచే
,,	,,	మోక్షమును	సూక్ష్మము
౩౪౮	౨౫	డెవడున్నాడో	డుంగు
౩౪౯	౧౮	ఎవరు కెనరి	ఎవరెవరి
,,	౨౨	నది	మది
౩౫౪	౨౩	నిర్ణయించి	నిర్ణయింపబడి
,,	౨౮	బోధకములు	బోధకములగు
౩౫౯	౧౮	యైనను	యోయొక
౩౬౦	౧౦	మెంనున	ము
,,	౧౨	యుండుటచే	కలవు
,,	౧౮	పురుషుని	పురుషులను
,,	౨౯	మగుటచే	మనియు
,,	,,	నిరాకృతి	యూరాకృతి
౩౬౧	౧	కెలవేలను	కానేరను
	౧౯	మేయని	మెనదే
౩౬౩	౬	నామరూపములు	నామరూపములును
,,	౭	కన్నెప్పుడు	కన్నయునెప్పుడు
౩౬౫	౧౩	నామరూపము	నామమునురూపమును
,,	,,	నామరూపము	నామమునురూపమును
,,	౧౫	నిజన్మ	యూజన్మ
౩౬౬	౨౧	మించి	మంచి
౩౬౭	౨౧	మాయ	నాము
౩౭౦	౮	విచారింపనలయునో	విచారింపబడవలయునో
,,	౨౫	గర్తత్వ	గర్తృత్వ
,,	౧౧	రూపములు	రూపములే
,,	౨౭	మనుజుని	మనుజునకు
౩౭౨	౩౭	సంచితముగు	సంచితములగు
౩౭౩	౨౩	లోనుండి	లోని
,,	,,	మైం	మురైన
౩౭౪	౬	నుండును	ప్రయోగింపబడినవి

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౩౭౪	౧౪	విపాకక్రియ	విపాకప్రక్రియ
,,	౨౦	గర్భే	గర్భాలవి
౩౭౭	౨	నయు	గాన
౩౭౮	౧౧	ముగు	ములగు
,,	౨౭	జ్ఞానమే	జ్ఞానమునిదియే
౩౭౯	౧౪	తొందక	తేవ
,,	,,	నశింపని	నశిస
,,	౧౮	యంబడి	నడి
,,	౧౯	యాన్య	వాన్య
౩౮౦	౧	తత్త్వము	తత్త్వమున
,,	౧౩	భూతములనా	భూతములగుయోగములనా
౩౮౨	౪	పదపదార్థ	పదపదార్థయుక్త
,,	౫	పొందు	పొందుటకు
,,	,,	[illegible]	[illegible]
,,	,,	మూడు	మూడు
,,	౧౩	క	[illegible]
౩౮౩	౨౧	యోనాబంధ	యోనానాబంధన
౩౮౫	౫	తత్త్వము	తత్త్వము
౩౮౬	౧౬	కలదన	కలదన
౩౮౮	౭	సాధనమూల	సాధనములమూల
,,	౨౭	స్వాధీనత	ముఖ్యత
,,	౨౭	లక్షణమునుచేయుదను	లసాధ్యములగును
౩౮౯	౨౫	కాలము	కాలమే
,,	౨౩	ము	ముగు
౩౯౦	౧౧	ముగును	ములగును
౩౯౨	౨౦	ముసాధ్యత	సాధ్యత
౩౯౪	౧	యాతుభములు	యాతుభాతుభములు
,,	౧౧	ముగును	ములగును
,,	౨౩	జేసి	జేసికొని
,,	౨౪	ముగు	ములగు
౩౯౫	౧౯	లేనిది	లేనివి

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౩౯౫	౧౯	నదియు	వినయమగు
,,	౨౯	పించును	పింపకమానదు
౩౯౬	౫	యొకరీతిని	కరీతిగను
,,	,,	నుండక	ననుండక
౩౯౭	౧౦	మరణ	చేమరణ
,,	౧౯	అనారబ్ధ	పరమేశ్వరజ్ఞానమనారబ్ధ
,,	౨౭	గలది	గలదని
౩౯౮	౨	ప్రకరణమును	యీప్రకరణమును
,,	౯	భేదములు	మార్గములు
౩౯౯	౩	యును	యగ్రావ్యములేవియను
,,	౨౫	ప్రతిపాదకులను	ప్రతిపాదకులకు
,,	౨౬	ప్రతిపాదకులను	ప్రతిపాదకులకు
,,	,,	ప్రస్తుతము	పేర్లుప్రస్తుతము
,,	,,	నున్నది	నున్నవి
౪౦౦	౨౩	నున్నది	నున్నవి
౪౦౧	౨	లనువారని	లను
౪౦౪	౧౯	స్వర్గలో	స్వర్గలో
,,	౨౬	యజియు	యనియు
౪౦౬	౨౮	మును	మునను
౪౦౮	౧౭	సూత్రము	సూత్రముల
౪౧౩	౫	నేకముగ	డునేకముగ
,,	౬	మనుటచేతః	మనియని
౪౧౪	౧౦	మెచ్చుట	మనోర్చ్యులయు
,,	౧౫	తప్ప	గాని
,,	౨౮	చెయుండుటచే	ది
,,	౨౯	మిదియేయగును	మిదియే
౪౧౫	౨	గాకపోవుటచే	గాదు
,,	౧౦	నిష్కామము	నిష్కామమగు
౪౧౬	౧౬	గమనమునకు తేఁ	జెప్ప
౪౧౭	౭	నిత్యే	నిత్యేయనువాడు
,,	౧౦	ముగునిసంగతి	ముగ

తప్పొప్పుల పట్టిక.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౫౧౬	౧౪	విషయమై	విషయమున
,,	౨౬	నేక	నొక
,,	౨౯	యని	యనని
౫౧౭	౨	మతీయుం	అనియుం
,,	౪	యనుచు	యనియుననుచు
,,	౧౫	మగు	ములగు
౫౧౯	౨	లోనో	లో గాని
,,	౩	నో గానిలో దేనియందు	గాని
,,	౬	మగు	మునగు
,,	౭	మను	మునను
,,	౧౯	స్వాతంత్ర్యములన	స్వాతంత్ర్యములగ చేయున
,,	౨౮	మొదటి[illegible]క్యముకా	[illegible]
౫౨౦	౭	బంధమైన	బంధముతో
,,	౧౮	మగు	ములగు
,,	౧౯	మొదటన్నది	శబ్దమునకర్థము
౫౨౧	౩	చూపియుండుటచే	చూపి[illegible]
,,	౫	మతీయుం 'అపర'	'అపర'
,,	౨౬	ములగు	ము[illegible]
,,	,,	మండిరియు	మండియు
,,	,,	గినన్న	నదియన్న
౫౨౨	౧	మగులచే	మే ✓
,,	౩	స్వీయములగు	చకిత్సపబడి
,,	౫	మార్గము	మార్గ
,,	౧౯	అనియున్నను దాని.....నడిగెను	అని నొనటు ప్రవర్తించుట మే అని తోచుటచే వర్ణను దీ విషయము నడిగెను.
,,	౨౭	యోగమున	యోగమున
౫౨౩	౧౫	విప్రకారముగన	నవియు
,,	౧౮	బడిన	బడిన
,,	౨౪	యుంచి	యుంచబడి
౫౨౪	౩	కలం వదలని	కలంచిన

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు
౪౨౪	౪	స్పష్టముగనున్నది	యట్లు చెప్పుదరని స్పష్టమగుచున్నది
౪౨౫	౮	కృష్ణునకును	కృష్ణుడును
,,	౯	సులసును	సులును
,,	౧౫	బుదిచే	బుద్ధితో
,,	,,	కర్ణలుదగ్ధపుగుట	కర్ణములునుదగ్ధములగుట
౪౨౬	౫	సూత్రర	విత్తర
,,	౧౦	ప్రాప్తసుగు	ప్రాప్తములగు
౪౨౬	౧౨	యువిముం	ముం
,,	౨౪	వవలం	నవలం
౪౨౭	౨౦	శారీరము	శారీరమగు
,,	౨౧	నిసువురష	ని
,,	౨౩	చున్నాడు	చున్నారు
౪౨౮	౯	దనక	దనయ
,,	౨౯	మిచ్చెనో	లనిచ్చెనో
౪౨౯	౧౪	జెప్పవలసి	జేయవలసి
,,	౧౯	యయి	జేయబడి
౪౩౦	౧౨	రెంపెన	మఱియొక
,,	౨౬	విరజేత్	నవిరజేత్
౪౩౧	౬	శుక	శుకులు
,,	౧౯	వప్పి	చప్పబడి
౪౩౩	౨౦	సూత్రములో	సూత్రములలో
౪౩౪	౧౪	పాఠము	పాఠమును
,,	,,	మునకు	మును
,,	౨౦	బుట్టుట	బుట్టినది
౪౩౫	౧౧	కంపించియుండుటచేన	కంపబడియున్నది
,,	౨౩	యతులు	యతులో
౪౩౬	౧౧	కామిచే	కాదనియు
౪౩౮	౧౨	ములకులోని	మూలమైన
,,	౧౫	శ్లోకమై	శ్లోకము సమానముగనే
,,	౧౭	వర్ణమునకుగాని	వర్ణమునుగాని

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౫౩౮	౨౧	కర్మసన్న్యాసము .... చెప్పుచున్నవి.	వైదికధర్మములయందు ద్వివిధమగు గర్మసన్న్యాసము (సాంఖ్యము), నిష్కామ కర్మము (యోగము) అను రెండు స్వతంత్రమార్గములు నిష్పన్నములగుచున్నను అవి వైకల్పికములుగాననియుగీతయొక్క కోరును గాని సన్న్యాసము కంటె కర్మయోగము గొప్ప
,,	౨౪	ముందుచున్నా	మూంటే
౫౩౯	౭	మిప్పటికి	మప్పటికి
,,	౧౨	మగు	ములగు
౫౪౦	,,	త్యాగము చేయుటలో	త్యాగము
,,	౪	యుండైన	లోని
,,	౨౧	మనుభవించు	మునొందు
౫౪౧	౨	గావని	గావునని
,,	౧౪	వాడు	నాడు
,,	౨౨	అనేజగత్తునందు	అనే
౫౪౨	౩	తప్పక	ఎప్పుడును
,,	౭	మానముయొక్క	మాన
,,	౧౦	వైర్యాగ్యము	వైరాగ్యము నొందుట
,,	౧౮	కేకారణము మిగిలియుండదు	కేమియు కారణములేదు
,,	౨౧	రీతినే	స్వభావముచేతనే
,,	౨౭	వదలుట జ్ఞానికి	వదలక
౫౪౩	౧	విపరీతముగ	ఇంతియగాక
,,	౬	మటియు	అనియు
,,	౧౧	యోజింప	ప్రయోగింప
,,	౧౭	కోరికలను	కోరికలను
,,	,,	వాసనలును	వాసనలను
,,	౨౪	వదలుట	వదలుటకు

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౪౪౪	౩	వాసనచేతను	వాసనచేతగాని
,,	,,	చేతనునవి	చేతగానియవి
,,	౧౨	యుండడ	తీర
,,	౧౭	యనియేమి	యగు
,,	౧౯	అనేకులకీ	అనుని
,,	,,	నతనికి	యతనికి
,,	౨౭	గలదిగనున్నది	గలది
౪౪౫	౭	సను	ను
,,	౧౧	మును	ములను
,,	,,	మును	ములను
,,	౧౨	ములు	కార్యములు
,,	౧౭	'నాది'	నాకు
,,	౨౩	యున్నది	యున్నవి
,,	౨౯	పోవును	యేపోవును
,,	౩౦	యైన	యున్నైన
౪౪౬	౨౧	మైన	ములైన
౪౪౭	౧	దేనుటయే	దేనుటకే
,,	౧౦	వాదము	వాదమే
౪౪౭	౧౨	మఱియునాది	నాది
,,	౨౫	నాయొక్క	నావియనియే
౪౪౮	౮	కానందున	కాను
,,	౨౭	చున్నానని కారణమును	చున్నదియు
౪౪౯	౧	నతిథి—వీరి	నతిథులనువారి
,,	౨౧	ఇచ్ఛ, అగ్రహము	ఇచ్ఛను నాగ్రహమును
,,	౨౮	మైనదో	మునైనదో
,,	,,	మఱి	మఱిది
౪౫౦	౧౧	ముగునని	ముగునని యు
,,	౨౦	జ్ఞాతమునజ్ఞాతమైన	జ్ఞాతములు నజ్ఞాతములునైన
౪౫౧	౮	అను	అనునది
,,	౧౧	వంచున్న	నంగున్న
౪౫౨	౪	బుద్ధిచే	బుద్ధితో

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౪౫౨	౧౩	విడువదని	విడువదనువిషయమును
,,	౧౭	విరక్తుడు	విరక్తుడై
,,	౧౮	తెమతెమ	తన
,,	౧౯	నదిరియే	నదియే
,,	౨౬	గ్రహించెనేని	గ్రహింతురేని
,,	౨౭	యతని	వారి
౪౫౩	౧౪	సమ	సమర్థనము
౪౫౪	౮	నేర్పుటను	నేర్పుటవలన
,,	,,	గీతలలో నేమి	గీతలను నేమియు
,,	౧౫	సంగ్రహమునకు	సంగ్రహపదమునకు
,,	౧౬	వారిపై	వారికి
,,	౨౫	మార్గమునకు	మార్గమున
౪౫౫	౫	యిచ్ఛ	యూహ
,,	౯	దానియందు	దానివలన
,,	,,	పితరులును	పితరులును తృప్తిఁ జెందింపఁబడు చున్నవారు
,,	,,	యొక్క	యందలి
౪౫౮	౧౮	రూపమునకే	రూపము చేతనో
౪౫౯	౧౧	రేఁ	ఏఁ
,,	,,	పదార్థ	పరార్థ
౪౬౧	౯	సాధుమని	సాధమని
,,	౧౭	మనసునవము	సమము
,,	౨౪	అని	కాన
,,	౨౫	చెప్పఁబడినది	చేయఁబడినది
౪౬౩	౧౭	చెప్పుటి	చెప్పినట్టి
,,	౧౮	లేకవసిష్ఠ	వసిష్ఠ
,,	౨౯	వనియుడి	వనునది
౪౬౪	౨౧	క్రమేట	క్రమముగ
౪౬౫	౨౮	కాచరింప	కనాచరింప
,,	౨౨	సక్తరూప	సక్తిరూప
,,	౨౮	స్పష్ట	నష్ట

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౪౬౬	౩	ములును	ములను
,,	౨౦	వ్యాజ్యై	వ్యాజ్య
౪౬౭	౧౭	యందునిచ్చి	యందిచ్చి
౪౬౮	౨	సమ	రస
,,	౭	పీయు	వేయు
,,	,,	జెప్పెను	జెప్పబడెను
,,	౯	రూపక	రూప
,,	౧౮	అగ్జునుడు	ముని
,,	,,	కొనియుపదు	కొనియె యర్జునుడుపదు
,,	౨౫	త్రైముల	శ్రమములను
౪౬౯	౧౩	గార్హాస్త్య	గార్హస్థ్య
,,	,,	యితరా	ఇతరా
,,	౨౧	మున్నది?	మున్నది? యనియు
౪౭౧	౨౫	భాగవతమని	భాగవతమునను
౪౭౨	౫	మాత్రమేయని	మాత్రమే
,,	౨౪	నిర్దేశింపక	నిర్దేశింపఁబడక
౪౭౩	౩	కొనుటయే	కొనుటయునననదియే
౪౭౪	౧౯	ములగు	ములగుఁట్టియు
౪౭౫	౧౫	ఆత్మే	ఆత్మ
,,	౧౯	నాబ్రా	బ్రా
,,	౨౧	యొక్కయే	యొక్క
,,	,,	కాన్వా	కావు
,,	౨౫	పాద్యమైనను	పాదింపబడినను
౪౭౬	౨౦	యాచరణ	యాచరణము
,,	౨౫	లక్ష్యము	యులక్ష్యము
౪౭౮	౩౦	మగుటచె	మనియు
౪౭౯	౧	మేదియో	మును
,,	,,	బడినది	బడినవి
,,	౪	జెప్పితి	గణించితి
,,	౭	యుండలి	కొను
౪౮౦	౧౬	మజ్ఞాన	మజ్ఞాన

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౪౮౩	౬	కొనిన	కొనినయెడల
,,	౨౩	కూర్చుండుట	కూర్చుండుటవలన
౪౮౫	౧౨	యోగి మై	యోగియుక్తమైన
,,	౨౪	జేయుటకేదానినే	జేయుటకుదానికే
౪౮౬	౧	ప్రత్యాహా	ప్రతియాహా
,,	౨౯	వానియు	వానియందు
౪౮౮	౧	త్ర ము	యాత్రము
౪౮౯	౨౬	చాతు	చాతుర్వ
౪౯౧	౨౩	యు చ్చ	మునిచ్చ
౪౯౨	౧౬	మొక్క	యుపస
౪౯౫	౧౮	తము	మా
౪౯౬	౧౫	యునియు	యుని
,,	౨౫	కలదను	గలను
౪౯౮	౧౬	కర్మయము	కర్మమునుమాట
౪౯౯	౨౩	యున్నని	యున్ననియుక్తము
౫౦౧	౧౬	నుండు ని	నుండుని
౫౦౪	౫	సుతీ	సుతీ
౫౦౬	౬	సృష్టి	సృష్టి
౫౦౭	౧౫	డునుటుట	డునుండుట
౫౦౮	౩	వాటి	వానితము
,,	౨౮	లనువాని	లనునువాని
,,	౨౯	వ్యాప్తమును	తెలియును
౫౧౦	౨౨	యుంగకింప	యునంగకరింప
౫౧౨	౨౧	నెప్పుడే	నెప్పుడున
౫౧౩	౧౫	వారికర్లను	కర్లను
౫౧౪	౨౦	కొ	క్షి
,,	౨౭	ద నను	తేద నను
౫౧౫	౪	మునుండదో	ముండదో
౫౧౬	౬	ఎప్పుడుదా	ఎప్పుడునుదా
,,	౧౧	నెప్పుడు	నెప్పుడును
౫౧౭	౨౬	నైదకించి	నైవకించి

పుట.	పజ్క్తి.	తప్పు.	ఒప్పు.
౫౧౭	౯	మను	మునను
,,	౧౩	శాంతిని	ఇతరుడు శాంతిని
,,	౧౯	మూలము వలన	మూలమున
౫౧౯	౧	ప్రజ్ఞానను	ప్రజ్ఞానకువలె
,,	౩	శాస్త్రమున	శాస్త్రమును
,,	౬	వేయునని	వేయునను
౫౨౧	౧౧	పూర్వ్యావస్థ . . . తాత్పర్యము	పూర్వావస్థలోనుండి వ్యవహారములోనికి వచ్చినప్పు డత్యుత్తమములై ధర్మాధర్మములయందు కొద్దియోగొప్పయోమార్పు చేయక తప్పదనునది నిర్వివాద మేయని తాత్పర్యము.
౫౨౧	౧౫	పూర్వ్యావస్థ	పూర్వావస్థ
,,	౧౬	ధర్మలో	ధర్మములో
౫౨౨	౧౩	మేదియని	మేదియో
,,	౨౭	జేరనివియే	జేరినవియునద్యే
౫౨౩	౯	యుని	యనని
౫౨౪	౮	నియమములును నే	నియమములనునవియే
,,	౧౪	వచనకృతం	వచాంకృతం
౫౨౬	౮	గ్రీసు	గ్రీను
౫౨౯	౧౦	మగునుమతియు	మగునని యు
,,	౧౧	లభించునుఅని	లభించునని యు
,,	౧౯	యధ్యాత్మిక	యాధ్యాత్మిక
౫౩౧	౨౯	మతియొక	మతియే
౫౩౨	౮	మాత్రము	మాత్రముచే
౫౩౩	౨౭	యును	యనను
౫౩౪	౬	హితముయొక్క	హితమును
,,	౭	య నేకులకు	న నేకులకు
౫౩౫	౧	వట్లునడు మటకు	వకట్లునడుపవలయునని
౫౩౬	౧౯	జీవంతి	జీవితుం
,,	౨౭	యాచించపక	యోజింపక

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౫౩౬	౧౫	సీసును	పీసును
,,	,,	తెనయాప	తివ్వాప
౫౩౭	౧౦	స్వల్పము అ	సల్పాత్కరములుగలదియైనా
,,	౧౪	యోగము యొక్క యా	యోగము యొక్క యోగ్యతనా
౫౩౯	౨౩	దగినను వా	దగినయును వా
౫౪౦	౧౩	అ	అరం
,,	౨౭	లవ	లనని
౫౪౧	౬	శాస్త్రమునను	శాస్త్రమునందును
౫౪౨	౩౦	సాక్తిము	సనాక్తిము
౫౪౩	౯	శ్రేవమని	శ్రేయమని
,,	౧౪	ప్రఫ్యంతం	ప్రధ్యంతం
౫౪౫	౨౬	క	క
౫౪౬	౧౮	కొనాలునవరమును	కొనుట, వరము
,,	౧౩	కేయునటి	కేయుటయునటి
౫౪౭	౭	యుంతో	వాంతో
,,	౧౧	కేముసే	కేమే
,,	౧౭	తమ్మాధ	తేమాధ
,,	౧౯	నాసము	పరము
౫౪౯	౭	సంగ	సందీ
,,	౧౧	అసాధు	అసాధు
,,	౧౩	సాధువులచే	సాధుత్వముచే
,,	౧౬	సామోపచారము	సామోపాయము
౫౫౦	౧౧	క లను	కలు
౫౫౧	౨౫	పవారము	పవాజము
౫౫౨	౫	మనుష్యనాతునకు	ప్రతిమనుష్యునకును
౫౫౩	౭	తాత్పర్యము	తాత్పర్యము
,,	౨౦	కేవలశాస్త్ర	కేవలసార్థ
౫౫౫	౨౬	కేర్పుటచి	కేర్పుటచి
౫౫౬	౧౨	వరయాస్తు	వరయాన్నిస్థితి
,,	౧౬	నుంచుటు	కేయుట
,,	౨౨	గాన్పించి	గనుపటచి

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు
౫౫౮	౨౯	యని	యో
,,	౩౦	వచ్చును	వలసివచ్చును
౫౬౧	౧౯	మనుజులెల్ల	మనుజులకెల్ల
,,	౨౦	మగువయున్నతి	మగువనున్నతి
౫౬౩	౨౯	చేతివ్య	[illegible]తివ్య
౫౬౪	౭	వ్యవహారికలో	వ్యావహారికలో
౫౬౫	౧౨	అనిత్యములైన	అనిత్యములునైన
౫౬౭	౪	బడిన	బడివి
,,	౧౬	ద్వితీయం	ద్వితీయం
,,	౨౯	మున్నక్తము	ముద్యుక్తము
౫౬౯	౨౬	త్రిద్రూపేషుల	త్రివ్రూపేషుల [దమును
౫౭౨	౩	లోకపరమేశ్వరు దేయునియా	గనోకపరమేశ్వరు దేకల
౫౭౪	౨	ప్రదేశమునకు	ప్రదేశము
౫౭౫	౧౩	యొక్కటెనను	మొక్కటియోనను
,,	౧౫	సుఖదుఃఖకారకము	సుదుఃఖకారకము
,,	౨౫	ప్రజలను	విద్యలను
౫౭౬	౧౬	మిత్రువులు	మిత్రులు
,,	౨౭	లేమిచే	లేవనియుం తోచుటచే
౫౭౯	౧౨	నిరాకారుడగుట	నిరాకారుడై
౫౮౦	౨౪	శక్తిము	శక్తికి
,,	౩౦	సమయము	సమయములు
౫౮౧	౮	దానికి	వానికి
,,	,,	నున్నదని	నున్నాడని
౫౮౨	౮	యిత్తునియా	యిత్తురను
౫౮౩	౨	చెందుదుము	చెందుదుము
౫౮౫	౨౪	నేని	[illegible]ని
౫౮౬	౫	లపరి	లనపరి
౫౮౯	౧౬	లుగిను	లుగినున్నను
౫౯౦	౫	లుదక్క	లునాదక్క
౫౯౨	౧౩	మూట	మూటి
౫౯౪	౭	మగుటచే	మనియూ

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౫౯౪	౭	దనియు	దనియును
౫౯౫	౧	ప్రతివాదము	వాదప్రతివాదములు
౫౯౬	౨౭	యును	యన
౫౯౮	౧౮	ఇచ్చినను	ఇమ్మువాఁడని చెప్పినను
,,	౨౮	వియే	వియునే
౫౯౯	౧	యుంగు	యుంగును
,,	౫	లగునేని	లగుటచే
౬౦౧	౧౧	దనిపర	దనియుపర
,,	౨౪	చేసిను	చేసినను
,,	౨౩	యేక విధమైన	యొక విధమైన
౬౦౩	౧౭	నున్నదియు	నున్నవియు
,,	౧౮	బడి దియు	బడినవియు
,,	౨౮	భావార్థమై యున్నఁడు యున్నది	భావార్థము
౬౦౫	౨౩	నోపి	యేపి
౬౦౭	౧౩	మునలె	మునలెనుండును
౬౦౯	౪	విచారగముచే	విచారము చేయుటచే
,,	౬	తోనయుంగు	తోనను
,,	౯	దీనిని	ఇది
౬౧౧	౧౫	సంధివింమును	దోమును
,,	౧౭	నదియై	నవియై
౬౧౨	౯	బహుల యును	పలయును
౬౧౪	౯	తునిశక్యము	తునికి శక్యము
౬౧౫	౨౧	మగుటచే	మువగుటచే
౬౧౬	౩	జొమ్ముట	జమ్ముట
౬౧౯	౨౪	చేయనివాఁడు	చేయనివాఁడు
౬౨౦	౨౭	సిద్ధము చేసి	సిద్ధమైనదనియు
౬౨౧	౧	వివేచనము	వివేచనము
౬౨౨	౧౩	గాని	కాని
౬౨౩	౩	నుట	వినుట
,,	౪	పోయినచో	పోవుటచే
,,	౧౬	ధ్యాయిము	ధ్యాయము

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౬౨౫	౧౦	నాయు	న్యాయు
౬౨౯	౧౨	ములయుంను	ములకును
౬౩౦	౧౫	శౌకంఠపయధ్యాయము	శౌకంఠద్యాయముల
,,	౨౩	శౌకఠ	శౌకస్వఠ
,,	౨౬	స్థిగముగను	స్థిరమును
౬౩౧	౧౬	యొక్కయే	యొక్క
౬౩౨	౧౧	బడినను	పడినది
,,	౧౭	శ్వాసుఠగు	శ్వాసుఠవగు
౬౩౪	౨౦	చెప్పటను	చెప్పట
౬౩౫	౨౬	లన్నిటికిని	లకన్నింటికిని
౬౩౬	౧౩	వాడేదృశ్యస్పష్టి	దృశ్యస్పష్టి
,,	౨౩	ప్రాప్తముగు	ప్రాప్తములగు
౩౯	౨౦	యున్నవని	యున్నదని
౪౭	౫	కాను ఉపనిషత్తుల	కాదనియుపనిషత్తుల
,,	౧౬	డుమునట్లు	నడచునట్లు
౪౯	౪	అన్యాయమును	అన్యాయ్యమును
,,	౨౭	నీతమీమాంసా	నీతయుమీమాంసయు
౫౦	౪	విషయమైనవి	విషయమైనది
,,	౧౩	నానియుంగు	దానియుంగు
౫౧	౫	పైతమునిట్టి	పైతమిట్టి
,,	౨౦	ఏకవిషయ	యొకవిషయ
,,	౨౩	డాయుసను	డాయసను
౫౫	౧౪	కందరకంటె	యుందరికంటె
౫౭	౨౯	మస్సుశుద్ధము	మనస్సంతిశుద్ధము
౬౦	౨	దగినదికాదని	దగినవికావని
౬౨	౪	సారాసారముయొక్క	సారాసారవిచారముయొక్క
౬౩	౭	మూల్యముతై	మూల్యమునై
౬౪	౬	ననియిచ్చు	ననునిచ్చు
౬౫	౨	ముగుటచేతను	మైనది ఉప
౬౬	౨	విచారించునే	విచారించుచునే
,	౯	మనుజునియొక్క	మనుజులు

తప్పొప్పుల పట్టిక.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౨౨౨	౧౬	సంబంధముగురించి	సంబంధమునుగురించిన
౨౨౭	౧౪	దముయొక్క	దములయొక్క
౨౨౮	౨౩	క్రీస్తుపండితుఁ	క్రైస్తవపండితుఁ
౨౨౯	౧౧	నారాదాయని	నా? కట్టరాదా? యను
౨౭౦	౭	నదృశ్యముగు	దృశ్యముగు
౨౭౧	౨౧	ప్రాణ	ప్రాణములను
౨౭౪	౩	కంతికుఁ	కంతికును
,,	౪	లోకి	లోనికి
౨౭౫	౨౦	మగుటచే	మనిషుం
,,	౨౧	మనియొప్పుకొని	మనిషుం నొప్పుకొని
౨౭౨	౩	వానితో	వానిలో
,,	౧౨	నెల్ల యూ	నెల్లది
,,	౧౨	పరమై	పరములై
౨౭౮	౪	చెప్పునుగు	చెప్పును
,,	౧౫	మనుజులందఱకును	మనుజులకంతఱకును
,,	౨౯	సన్న్యాసముగనే	సన్న్యాసపరములుగనే
౨౭౯	౧౭	రూపకముగు	రూపముగు
,,	౨౨	చెప్పఁబడినది	చెప్పినాను
౨౮౧	౨౫	కారకములగ	కారకములుగ
౨౮౩	౨౮	గూడినది	గూడనిది
౨౮౭	౫	చెవివదని	చెవిరని
,,	౨౦	దాఁచి	దాఁడ
౨౮౮	౧౮	కొఱకునే	కొఱకే
౨౮౯	౨౯	నకొక	నకునునొక
౨౯౧	౨	నొప్పి	నొప్పు
,,	౨౩	యొప్పి	యొప్పు
,,	౨౪	జాతము	జాతమును
,,	౨౭	లకును	లును
,,	,,	లకును	లును
౨౯౨	౨౩	నగోచరము	గోచరము
,,	౨౪	మేయు	మేఁ

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౯౩	౨	తప్పినచో	తప్పునిచో
౧౯౫	౫	మని	మను
,,	౨౩	ఉన్న	ఉన్నాడను
—	౨౭	నుపన్యసించుట	సన్యసించుట
౨౦౦	౨౭	కావ్యదృష్టి చెప్పితము యోగ్యముగ నేయం	యోగ్యముగను
౨౦౪	౧౯	చెప్పఁబడినది	చెప్పను
౨౧౧	౨౩	సంబంధ	సంపూర్ణ
౨౧౪	౨౪	యొక్క	యందలి
౨౧౨	౪	దనిసి	దనియసి
౨౧౭	౨౧	మను	మున
,,	౨౭	మునను	మను
౨౨౧	౨౬	యున్నవి	యున్నది
౨౨౯	౩	ధ్యాత్మిజ్ఞా	ధ్యాత్మికజ్ఞా
౨౩౦	౨౭	నవి	నది
,,	౨౩	యాంతబహువచన	యా బహువచనాంత
౨౩౪	౨౦	థాన్యే	యథాన్యే
,,	౨౬	బాధ	బాద
౨౪౭	౭	అన	అని
౨౪౯	౫	ములు	ములకు
౨౫౦	౯	జ్ఞానతు	జ్ఞాతు
,,	౧౯	దానికి	వానికి
౨౫౧	౧౧	చూతు రేని	చూచెనేని
,,	౧౭	పాతుడగు	పాతయుగు
,,	౨౧	వైష	వైషవ
౨౫౭	౧౪	కృష్ణుఁడు	కృషుని
,,	,,	యొంత	సెంత
౨౫౪	౭	ప్రవృత్తింప	ప్రసత్తింప
,,	౨౧	చున్నవి	చున్నది
౨౫౭	౨౯	గానివెప్ప	గానిచెప్ప
౨౬౭	౭	ఐవి	ఐని

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౭౬౨	౨	చెప్పుట	చెప్పుటను
౭౬౭	౧౧	పస్తానిక	ప్రస్తానిక
౭౯౧	౨౨	మేకడి	మేరడి
౮౦౫	౬	మొనదని	మొనరరేదని
౮౩౫	౨	వ్యాగ్రధం	వ్యాగ్రఢం
,,	౫	కాః	కాక
౮౩౬	౨	తాన్వ్రి	తాన్వి
౮౪౦	౨౨	వ్యాప్తికేము	వ్యాప్తికము
౮౪౧	౨౪	నిష్ప్వ	నిష్ప్రవ
౮౪౩	౬	శాస్త్రాః	సాగ్రాః
,,	౨౭	తేష న తే	నను దేతే
౮౫౪	౨౮	గలవు	గలను
౮౫౬	౫	లను	లనను
,,	౭	కప్రిత్వము	కవత్వము
౮౫౮	౬	పని	మువని
౮౬౧	౨౦	యాపట	నపట
౮౬౪	౧౨	మనేల	నేల
౮౬౯	౭	స్వాన సామయమున	స్వన సామయమున
,,	౨౩	యానవి	యని
౮౭౪	౧	కేశేషు	శేషేషు
౮౭౫	౬	సదసు	సదసము
౮౮౯	౨౬	దంగాటు	దంగాటను
౮౯౪	౧౦	(గీ. ౪౮. ౪౮)	(గీ. ౧౮. ౪౮.)
౯౦౫	౧౭	పని	పనిముద్రము
,,	౧౯	రని	డని
౯౦౬	౮	చెప్పు	దెప్పు
,,	౧౫	వార్త	వాగ్ర
౯౦౮	౧	జనాః	జనః
౯౦౯	౩	వ్యాగ్రహం	హ్యాగ్రహం
,,	౫	ఈశ్వే	ఈత్వే
౯౧౦	౧	యదా	యథా

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౯౨౦	౧౦	నాసత్తి	నాసక్తి
,,	౨౪	ఆ, సర్వ...)ను	(సర్వ...)ఉ
,,	,,	కర్తృయోగ	నాకర్తృయోగ
౯౨౭	౬	మశ్చ	మనశ్చ
౯౩౫	౬	స్వక్త్వ	త్వక్త్వ
౯౪౭	౧౦	మన	మను
,,	౨౬	బడినవి	బడినది
౯౪౫	౯	గ్న	యాగ్న
౯౪౯	౧౯	ములను	ముల
,,	౨౧	పోవుటవలన	పోవును
౯౫౩	౧౫	ములను	ముల
౯౫౮	౧౮	సహించ	సహిం
,,	౧౯	మూర్తము	మూర్తనను
౯౫౯	౨౭	యోగి	యోగియొక్క
౯౬౬	౧	స్వామజ్య	స్వామజ్జ
౯౬౮	౧	తౌనః	తనః
,,	౧౦	కముఖను	రేకముఖమునను
,,	౧౫	బడినవి	బడినది
౯౭౪	౨౦	బడినది	బడినవి
౯౭౫	౨	ష్టి(గా)వ్యా	(గా)వ్యా
,,	౧౬	వియోగము అనగా	వియోగకరము
,,	౨౩	స్పృత్తి	స్పృత్తి
౯౭౭	౧౫	మూత్తి	నత్తి
౯౭౮	౧౮	బుట్టతీటయు	బుటకీట
౯౭౯	౨౧	నను	మను
౯౮౦	౨౭	నిచ్ఛావహా	నిచ్ఛాకూ
౯౮౧	౪	కచ్ఛినోన్న	కచ్ఛినోన్న
౯౮౩	౩	కృతాం	కృతాక్
౯౮౬	౧౫	చేకర్త	దకర్త
౯౯౫	౨౫	పవర్థ	పదార్థ
౯౯౬	౧౮	దనియు	వనియు

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు
౯౯౭	౪	ముకేవ	మాకేన
౯౯౮	౧౭	దుష్కృతులు	దుష్కృత్యులు
౯౯౯	౯	శైకత్వ	దైకత్వ
౧౦౦౩	౧	మను	మగు
౧౦౧౨	౧౩	యార్థ	నర్థ
౧౦౧౫	౯	ఓంఇతే	ఓమిత్యే
,,	౧౦	తెజం	త్యజే
౧౦౧౮	౨	సంజ్ఞ	సంజ్ఞ
,,	౨౨	యావశ్య	యావశే
౧౦౨౧	౬౯	బడినవి	బడినది
౧౦౨౪	౯	మగు	మునగు
౧౦౨౭	౮	లస్కో	లిప్త్వా
౧౦౨౯	౩	స్వాత్మ	స్వాత్మ
౧౦౩౬	౧౭	ఈజ్ఞాన	అనుజ్ఞాన
౧౦౩౮	౧౫	విశేష	విశేషణ
౧౦౩౯	౪	యుక్తేవ	యుక్త్యా
౧౦౪౨	౨	దుఃఖ	దుఃఖం
౧౦౪౪	౨౯	చనిరి	చిరి
౧౦౪౯	౫	త్యక్తేషేణ	స్వకేషేణ
౧౦౫౨	౨౫	పాంతి	పాంతి
౧౦౫౮	౧౫	ఏలనన	ఏలయన
౧౦౫౯	౨౭	లైనది	లైనవి
,,	౨౮	గలది	గలవి
౧౦౬౦	౨౭	రోగి	యోగి
౧౦౬౩	౨	నక్రం	నక్రం
౧౦౬౪	౨౮	లైనవియు	లైనదియు
౧౦౬౫	౨౦	వదియు	నవియు
,,	,,	నదియు	నవియు
౧౦౬౬	౬	పితాం	పిత్రాం
,,	౮	తూర్యంథుత్వ	తూర్యఘోషః
౧౦౬౭	౨	మాపా:	మావః

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౦౬౮	౨౫	చాగ్యుల	చ్యాముల
౧౦౬౯	౧౫	నివి	నిది
౧౦౭౦	౩	ప్రభావః	ప్రభావ
౧౦౭౨	౭	పంశక్యః	పశ్యకశ్య
,,	౯	మున	పున
,,	౨౭	మహాత్మ్య	మాహాత్మ్య
౧౦౭౮	౨౮	చెప్పుచురు	చెప్పుగును
౧౦౮౦	౧౦	మేన	మైన
౧౦౮౧	౧౫	శ్లోకముచు	శ్లోకమున
౧౦౮౨	౪	మేధ్య	మధ్య
౧౦౯౦	౪	దని	వని
,,	౮	ననధ్యా	నధ్యా
౧౦౯౧	౧౯	చేరదా	చేరవా
౧౦౯౭	౧	చున్నది	చున్నవి
౧౦౯౮	౧౮	తెంత్రములు	తెంగులు
,,	,,	భువలు	భువులు
౧౧౦౦	౪	యోగేణ	యోగేన
,,	,,	యోగేణ	యోగేన
౧౧౦౧	౧[illegible]	అశ్యత్వే	అన్యత్వే
,,	,,	త్వానేధ్య	తు త్వా నైన్య
౧౧౦౨	౧౯	యేమి	నేమి
[illegible]	౧౪	యనుట	యగుట
[illegible]౯	౨౯	క్రొత్తవి	క్రొత్తది
౧౧౧౦	౭	గునసే	గుణా నే — ?
౧౧౧౧	౯	తాస్స	తస్స
౧౧౧౨	౫	యున్నది	యున్నవి
౧౧౧౪	౮	ననియు	నదియు
౧౧౧౬	౧	ఋషి	ఋషిచే
౧౧౧౮	౨	వాలాః	వాళాః
,,	౨౩	శాఖత	శాఖల
౧౧౨౨	౧౯	మాత్ర	మాత్రల ✓

తప్పొప్పుల పట్టిక.

14-8-22

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౧౨౪	౨	సర్వాః	స్వర్వాః
౧౧౨౮	౧౨	కింము	నిసింము
,,	౨౭	నని యూ	నది యూ
౧౧౨౭	౩	స్థితిః	స్థితిః
౧౧౨౯	౧౧	జ్ఞాయునా	జ్ఞానవా
౧౧౩౨	౨	కపి	యూ
,,	,,	వరాము	మూము
౧౧౩౩	౮	కిమన్యా	కిమన్య
౧౧౩౫	౧౪	కొలుకు	కొలుక
,,	౯	యొక్క దేహ	యొక్క యూదేహ
౧౧౩౯	౧౧	మిన్న ని	మిన్న వి
౧౧౪౮	౫	కొక్తనవికావని	వేశ్య దికాదని
,,	౧౮	మైనది	ముక్తైనది
౧౧౫౩	౩	ప్రాహుః శాస్త్ర	ప్రాహుస్స్వ
౧౧౫౫	౧౩	శాస్త్రి	శాస్త్ర
౧౧౫౯	౭	విపరీతం	విపరీతం
౧౧౬౦	౨	మాహాత్మ్య	మాహాత్మ్యక
,,	౩	కుయొ	కుని
౧౧౬౭	౭	కృష్ణిగో	కృష్ణిగో.
౧౧౬౫	౨	సాండు	యూండు
౧౧౬౯	౩	యుతి	ఇతి
,,	౪	శ్యేషు	శ్యేషు
,,	,,	యస్తే	యస్తే
౧౧౭౦	౨౫	స్త్రము	శాస్త్రము
౧౧౭౨	౧౦	నదును	నగుచున్నవి. అది
౧౧౭౩	౧౫	ధర్మముల	ధర్మమున
౧౧౭౪	౨	కచ్చి	కచ్చి
,,	,,	శ్యామై	శ్యామై

చెన్నపురి: వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే.
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము:—1919.